మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్‌ను సత్కరిస్తున్న శ్రీప్రకాష్ విద్యా సంస్థల డైరెక్టర్ వాసు ప్రకాష్ తదితరులు

భళా... బాలల చిత్ర కళ!!

జయంత్యుత్సవాల నేపథ్యంలో 81 మంది విద్యార్థులు.. చార్‌కోల్, వాటర్ కలర్, అక్రిలిక్ వంటి వాటిని ఉపయోగించి 150 అద్భుత కళాకృతులను రూపొందించారు. వాటన్నింటితో ఏర్పాటు చేసిన ప్రదర్శనను శుక్రవారం మార్గదర్శి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శైలజా కిరణ్ ప్రారంభించారు. ఆయా చిత్రాలను తిలకించి ప్రశంసించారు. విద్యార్థులతో మాట్లాడి ఆ విశేషాలు తెలుసుకున్నారు.

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జీవితంలో ముఖ్య ఘట్టాలతో కూడిన ఇక్కడి చిత్రాల్లో జీవకళ ఉట్టిపడుతోంది. ఇవేమీ చేయి తిరిగిన చిత్రకారులు గీసినవి కాదు. విశాఖలోని శ్రీప్రకాష్ విద్యా నికేతన్‌కు చెందిన 9 నుంచి 16 ఏళ్ల వయసు గల విద్యార్థులు తీర్చిదిద్దినవే. పటేల్

– ఈనాడు, విశాఖపట్నం

ప్రదర్శనలో ఉంచిన కొన్ని చిత్రాలు

జి.మాడుగులలో 6.3 డిగ్రీల ఉష్ణోగ్రత

చింతపల్లి, న్యూస్‌టుడే: జి.మాడుగులలో శుక్రవారం ఉదయం 6.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి తెలిపారు. అరకులోయలో 6.7, హుకుంపేటలో 7.1, చింతపల్లి, పెదబయలులో 7.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ముంచేస్తుంది.. ముంచేస్తుంది!

పొగమంచుతో తరచూ ప్రమాదాలు | పర్యాటకుల మృత్యువాత

ఈనాడు డిజిటల్, పాడేరు

గత నెలలో విశాఖకు చెందిన కొంతమంది స్నేహితులు పర్యాటక ప్రదేశాల సందర్శనకు వచ్చారు. వంజంగి వ్యూపాయింట్ చూసి.. తెల్లవారుజామున కారులో అరకు వెళ్తుండగా హుకుంపేట వద్ద వంతెనను ఢీకొట్టారు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

▼ చింతపల్లికి చెందిన ముగ్గురు స్నేహితులు ఇటీవల ద్విచక్రవాహనంపై వంజంగి వ్యూపాయింట్ చూసేందుకు అధిక వేగంతో వెళ్తున్నారు. పొగమంచు కారణంగా రోడ్డు కనిపించక.. పాడేరు మండలం గబ్బంగి దగ్గర రోడ్డుపక్క హెచ్చరిక బోర్డును బలంగా ఢీకొట్టారు. ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. ఇద్దరికి గాయాలయ్యాయి.

ఏజెన్సీలో చలికాలమంతా కనిష్ఠ డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ప్రస్తుతం ఉదయం, సాయంత్రం వేళల్లో పొగమంచు అలుముకుంటోంది. తెల్లవారుజామున మరింతగా ఆవరిస్తుండటంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడం లేదు. సందర్శకులకు స్థానిక పరిస్థితులపై అవగాహన ఉండటం లేదు. మైదాన ప్రాంతాల తరహాలో వాహనాలు జోరుగా నడపడంతో ముప్పు గుర్తించేలోగా పరిస్థితి చేయి దాటిపోతోందని ట్రాఫిక్, రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు.

దుర్ఘటనలకు కారణాలివే..

- మంచు ఉన్న సమయాల్లో, మలుపుల్లో డ్రైవర్లు వేగం తగ్గించక పోవడం.
- పొగమంచు సమయంలో రోడ్డు సరిగా కనిపించక పోవడం.
- తెల్లవారుజామున పొగమంచు అందాలను చూడాలని రాత్రివేళలో ప్రయాణాలు సాగించడం.
- బయట నుంచి వచ్చిన సందర్శకులకు ఘాట్‌రోడ్డుపై అవగాహన లేకపోవడం.

గతేడాది జిల్లాలో జరిగిన ప్రమాదాలు

ప్రమాదాలు: 246
మృతులు: 154
క్షతగాత్రులు: 230

ఈ జాగ్రత్తలు పాటించాలి

- పొగమంచు అధికంగా ఉన్న సమయాల్లో రాకపోకలు ఆపివేయాలి. వీలైనంతవరకు ఉదయం 4 నుంచి 7 గంటల మధ్య ప్రయాణాలు చేయకూడదు.
- హారన్ మోగిస్తూ నడపాలి. వాహనాలకు హై బీమ్ లైట్లకు బదులు లోబీమ్, ఫాగ్ లైట్లు వాడాలి.
- తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే.. వాహనాన్ని నెమ్మదిగా నడుపుతూ డిప్పర్ లైట్లు వేస్తూ ఆర్పుతూ ఎదురుగా వస్తున్న వాహనానికి సంకేతాలు పంపించాలి. డేంజర్ లైట్లు తప్పనిసరిగా వేయాలి.

ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం..: దట్టమైన పొగమంచు సమయాల్లో ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి. వాహన సైడ్ అద్దాలపై మంచు తుంపర్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. రోడ్డు స్పష్టంగా కనిపించకపోతే.. సురక్షితమైన ప్రదేశంలో వాహనాన్ని ఆపాలి. వీలైనంతవరకు పొగమంచు తగ్గిన తర్వాతనే ప్రయాణం ప్రారంభించాలి. కీలక మలుపుల్లో బ్యారికేడ్లు, హెచ్చరిక బోర్డులు పెట్టి వాహనాల వేగాన్ని తగ్గిస్తున్నాం. క్రమంగా పొగమంచు ద్వారా జరుగుతున్న ప్రమాదాలను నియంత్రిస్తున్నాం.

– అమిత్ బర్దార్, ఎస్పీ, అల్లూరి జిల్లా

సందడికి వేళాయె!

ఈనాడు, విశాఖపట్నం: పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 31 వరకు 'విశాఖ ఉత్సవ్'ను బీచ్ రోడ్డుతో పాటు మరి కొన్ని ప్రత్యేక వేదికల్లో నిర్వహించనున్నారు.

పిల్లలు, పెద్దలకు నచ్చేలా పలు కార్యక్రమాలను జిల్లా అధికారులు రూపొందించారు. ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి శనివారం ఉత్సవాన్ని ప్రారంభించనున్నారు.

ఆర్‌కే బీచ్: ఆర్‌కేబీచ్ కేంద్రంగా ప్రధాన ఉత్సవ వేదిక ఉంటుంది. ఇక్కడ ప్రతి రోజూ సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు వివిధ కార్యక్రమాలు జరుగుతాయి. డ్రోన్ షో, కార్నివాల్, మ్యూజికల్ షోలు ఉంటాయి. ప్రారంభ ఉత్సవం కూడా ఇక్కడే.

గోకుల్ పార్క్: 25 నుంచి 31 వరకు కార్యక్రమాలు ఉంటాయి. సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. రుషికొండ బీచ్‌లో రోజూ సాహస క్రీడలు నిర్వహిస్తారు. హెలిరైడ్స్, పారామోటరింగ్, పారా సైలింగ్, స్కూబా డైవింగ్, కయాకింగ్ ఉంటాయి. ఆసక్తి ఉన్నవారు http://www.visakhautsav.org ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి.

అనకాపల్లి ఉత్సవ్ (జనవరి 29, 30): బొజ్జన్నకొండ (ధ్యాన, వారసత్వ సంపద కార్యక్రమాలు) ★ ఉపమాక, నూకాంబిక ఆలయాలు (జానపద నృత్యాలు) ★ కొండకర్లఆవ (ఎకో టూరిజం వర్క్‌షాపు, బోటింగ్) ముత్యాలపాలెం, రేవుపోలవరం (పారామోటరింగ్) ★ ఎన్టీఆర్ మైదానంలో 29న రామ్ మిరియాల, 30 సింగర్ సునీత కార్యక్రమాలు.

అరకు ఉత్సవ్ (జనవరి 30 నుంచి ఫిబ్రవరి 1): సైక్లింగ్, ట్రెక్కింగ్, నృత్యాలు, నేచర్ వాక్, కాఫీ ఫెస్టివల్ నిర్వహిస్తారు.

సిద్ధమవుతున్న వేదికలు

కేకే లైన్ డబ్లింగ్ పనులకు పచ్చజెండా

అనంతగిరి/గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తవలస-కిరండూల్ రెండో రైల్వే లైన్ పనులకు మార్గం సుగమమైంది. గతంలో అటవీశాఖ అనుమతులు లేకపోవటంతో పనులు నిలిచిపోయాయి. సుమారు ఎనిమిది నెలల క్రితం అప్పటి డీఎఫ్‌ఓ సందీప్‌రెడ్డి, అటవీశాఖ బృందంతో కలిసి పనులు నిలిపివేశారు. తాజాగా ఈ పనులకు స్టేజ్-1 అనుమతులను అటవీశాఖ ఇచ్చినట్లుగా రైల్వేశాఖ పేర్కొంది. అనంతగిరి, అరకులోయ మండలాల పరిధిలో బొడ్డవర నుంచి కరకవలస వరకు పనులు నిర్వహించేందుకు అనుమతులు ఇచ్చినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పలు కంపార్ట్‌మెంట్ల పరిధిలో సుమారు 95 హెక్టార్ల అటవీశాఖ భూమిలో పనులు జరగనున్నాయి. స్టేజ్-1 అనుమతుల్లో కేవలం చిన్నచిన్న పనులు చేపట్టేందుకు మాత్రమే వీలుందని, స్టేజ్-2 అనుమతులు వచ్చిన తరవాతనే పూర్తిస్థాయి పనులు చేపట్టనున్నట్లు సెక్షన్ అధికారులు సీతారాం, సత్యం తెలిపారు.

తైడా సమీపంలో జరుగుతున్న టన్నెల్ పనులు

ఘనంగా అక్షరాభ్యాసాలు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: మాఘశుద్ధ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని అరకులోయ బీవీకే పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన అక్షరాస్వీకార మహోత్సవం సందడిగా జరిగింది. మండలంలో 109 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ముఖ్యఅతిథిగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అల్లంగి గాసి, విజ్ఞాన భారతి పాఠశాల ప్రబంధ కారిణి సభ్యులు అప్పలరాం, సతీష్ పట్నాయక్, ప్రధానాచార్యులు వెంకటరావు పాల్గొన్నారు.

అక్షరాభ్యాసం చేయిస్తున్న చిన్నారులు, తల్లిదండ్రులు

ఉపాధ్యాయురాలిపై చర్యలు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల మండలం కులుపాడు ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయురాలు బి.భోగేశ్వరిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె.రామకృష్ణారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జూన్ 2023 నుంచి సదరు ఉపాధ్యాయురాలు విధులకు గైర్హాజరవుతున్నట్లు చెప్పారు. ఏడురోజుల్లో వ్యక్తిగతంగా రాతపూర్వక సంజాయిషీ ఇస్తూ.. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి హాజరు కావాలన్నారు. కాని పక్షంలో సీసీఏ రూల్స్ 1991 ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు

పాడేరు, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా పాడేరులో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు రక్తదానం చేశారు.

రక్తదాన శిబిరం ప్రారంభించిన జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, తెదేపా నాయకులు

ఎండ కాసిందెంత.. చినుకు రాలిందెంత?

చింతపల్లి, న్యూస్‌టుడే

మరికొద్ది క్షణాల్లో మీ ప్రాంతంలో ఉరుములు, మెరుపులతో పిడుగులు పడొచ్చు. రాబోయే మూడు రోజులు ఆకాశం మేఘావృతమై ఉంటుంది. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. తుపాను కారణంగా ఒక్క రోజులోనే 4 సెంటీమీటర్ల వర్షపాతం కురిసిందంటూ వార్తలు తరచూ వింటుంటాం. ఇటీవల కాలంలో నేరుగా సెల్‌ఫోన్లకూ సంక్షిప్త సందేశాలు వస్తున్నాయి. రాబోయే రోజుల్లో వాతావరణం ఎలా ఉంటుందన్న విషయం చాలా వర్గాలకు ఎంతో ఉపయోగపడుతుంది. ప్రాణ, ఆస్తినష్టాలను తగ్గించేందుకు ముందస్తు వాతావరణ వివరాలు అవసరమవుతాయి.

వ్యవసాయ పరిశోధనా స్థానంలోని ఆటోమేటిక్ వెదర్ స్టేషన్

▼ కాలానికి అనుగుణంగా రైతులు వాతావరణ ఆధారిత వ్యవసాయాన్ని ఆచరిస్తున్నారు. ఒకప్పుడు వాతావరణ ఆధారిత వ్యవసాయం కొద్దిప్రాంతాలకే పరిమితం అయ్యేది. నేడు గిరిజన మండలాల్లోనూ అమలవుతోంది. చింతపల్లిలో వాతావరణ ఆధారిత వ్యవసాయాన్ని శాస్త్రవేత్తలు కొన్నేళ్లుగా అమలు చేస్తున్నారు.

▼ చింతపల్లి కేంద్రంగా భారత వాతావరణ పరిశోధనా సంస్థ (ఐఎండీ) సౌజన్యంతో వాతావరణ పరిశీలనా కేంద్రం ఏర్పాటైంది. గ్రామీణ కృషి మౌసం సేవ (జీకేఎంఎస్) ద్వారా ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 'గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవ పథకం' పేరుతో ఈ కేంద్రాన్ని నిర్వహిస్తోంది. వచ్చే ఐదు రోజుల్లో వాతావరణం ఎలా ఉంటుందన్న దానిపై ముందుగానే శాటిలైట్ సాయంతో తెలుసుకుని రైతులకు చేరవేస్తున్నారు.

స్థానికంగా 1985లో వ్యవసాయ పరిశోధనా స్థానం ఏర్పాటు కాగా.. పదేళ్లకు వాతావరణ పరిశీలనా కేంద్రం, 2010లో ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ ఏర్పాటయ్యాయి. రైతులకు కాలానుగుణంగా సలహాలు ఇస్తున్నట్లు విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం వాతావరణ విభాగం నిపుణులు డాక్టర్ ఎస్‌వీజే కుమార్ పేర్కొన్నారు.

చింతపల్లి ఆటోమేటిక్ వెదర్ స్టేషన్‌లో పక్కాగా నమోదు

▼ వర్షపాతం కొలిచేందుకు 40 సెంటీమీటర్ల ఎత్తు, 11.3 వ్యాసార్థంతో స్థూపాకారపు బీకరును ఉపయోగిస్తారు. భూమిపై పడిన వర్షపు నీరు ఎంత శాతం ఆవిరిగా మారుతుందన్నది కొలిచే సాధనమూ ఉంది. దీన్ని ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్న సమయాల్లో నమోదు చేస్తారు. గాలి దిశ, వేగం కొలిచే సాధనం ద్వారా గాలి గంటకు ఎన్ని కిలోమీటర్ల వేగంతో వీస్తుందన్నది తెలుస్తుంది.

▼ ఉష్ణోగ్రత మాపకాల ద్వారా అత్యధిక, అత్యల్ప ఉష్ణోగ్రతలు తెలుసుకుంటారు. ఉదయం, మధ్యాహ్నం వేళల్లో ఉష్ణోగ్రతలు నమోదు చేస్తారు. రోజులో ఎన్ని గంటలు సూర్యరశ్మి ఉందన్నది తెలుసుకునే మరో సాధనం ఉంది. గాలిలో తేమ శాతం లెక్కగట్టే పరికరాలున్నాయి.

దిల్లీ గణతంత్ర వేడుకలకు ఆహ్వానం

దిల్లీ బయల్దేరిన లబ్ధిదారు కుటుంబసభ్యులు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: దేశ రాజధాని దిల్లీలో నిర్వహించే గణతంత్ర వేడుకలకు హుకుంపేట మండలం మట్టుజోరుకు చెందిన పీఎం జన్‌మన్ గృహ లబ్ధిదారు గెమ్మెలి ధారమ్మ కుటుంబం హాజరవ్వనుంది. పాడేరు ఐటీడీఏ పరిధిలో పీఎం జన్‌మన్ గృహాలు అధికంగా నిర్మించారు. లబ్ధిదారులూ వేగంగా గృహాలు నిర్మించుకున్నారు. దీంతో గణతంత్ర వేడుకలకు ఆహ్వానం అందినట్లు డీఈఈ రాజుబాబు పేర్కొన్నారు.

మోదకొండమ్మ తీర్థం రేపు

పాడేరు పట్టణం: మన్యంప్రజల ఆరాధ్య దైవం పాడేరు మోదకొండమ్మ తీర్థం ఈ నెల 25న (ఆదివారం) నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించనున్నారు. తీర్థంలో భాగంగా ఆదివారం వేకువజాము నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

అర్జీదారులకు భరోసా కల్పించండి

పాడేరు, న్యూస్‌టుడే: అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి.. దరఖాస్తుదారులకు భరోసా కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీపూజ ఆదేశించారు. పాడేరు ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించారు. ఐటీడీఏ పీఓ, ఇన్‌ఛార్జి సహాయ కలెక్టర్ సాహిత్, డీఆర్‌ఓ అంబేడ్కర్, ఆర్డీఓ లోకేశ్వరరావు తదితరులు వినతులు స్వీకరించారు. పీఓ మాట్లాడుతూ.. ప్రతి అర్జీని నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. వివిధ సమస్యలపై 102 అర్జీలు అందాయి. రహదారులు, అంగన్‌వాడీ, పాఠశాల భవనాలు నిర్మించాలని, ఉద్యోగ ఉపాధి కల్పించాలని, ఇల్లు మంజూరు చేయాలని ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయి. గిరిజన సంక్షేమ శాఖ, భూగర్భ జలవనరుల శాఖ ఉప సంచాలకురాలు పరిమళ, డి.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్ నంద్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీ, జిల్లా వైద్యాధికారి కృష్ణమూర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఐటీడీఏ పీవో శ్రీపూజ, చిత్రంలో ఇన్‌ఛార్జి సహాయ కలెక్టర్ సాహిత్, డీఆర్‌ఓ అంబేడ్కర్, ఆర్డీఓ లోకేశ్వరరావు

అందరి మనసులు గెలుచుకున్న లోకేశ్

పాడేరు, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు శుక్రవారం జిల్లావ్యాప్తంగా కూటమి నేతలు ఘనంగా నిర్వహించారు. పాడేరులో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో మోదకొండమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. యువగళం పాదయాత్రతో ప్రజా సమస్యలు తెలుసుకొని అందరి మనసులు గెలుచుకున్న నాయకుడు లోకేశ్ అని కొనియాడారు. ఎంపీపీ రత్నకుమారి, తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు బొర్రా విజయరాణి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

✦ గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ పాడేరులోని క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పాడేరు పట్టణంలో తెదేపా నేతలు వేర్వేరుగా వేడుకలు నిర్వహించారు. మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు కాంతమ్మ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, ఏపీటీడీసీ డైరెక్టర్ కిల్లు వెంకటరమేష్‌నాయుడు, సర్పంచులు పాంగి పాండు రంగస్వామి, వెంకటరమణరాజు, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

మోదకొండమ్మకు పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, తెదేపా నాయకులు

తెదేపాలో చేరికలు

ఎలమంచిలి: అచ్యుతాపురం మండల వైకాపా ఉపాధ్యక్షుడు దరిమిరెడ్డి నాయుడుబాబు, రామన్నపాలెం గ్రామంలోని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి తెదేపాలో చేరారు. ఎలమంచిలి తెదేపా కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు బొండా జగన్నాథం, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు శుక్రవారం వీరందరికీ కండువాలు వేసి ఆహ్వానించారు. వీరి చేరికతో ఆ గ్రామంలో వైకాపా మొత్తం ఖాళీ అయిందని చలపతిరావు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి తెదేపాలో చేరామని నాయుడుబాబు చెప్పారు. నేతలు గొర్లె నానాజీ, ధర్మిరెడ్డి సన్యాసిరావు, అప్పలనాయుడు, ధూళి రంగ నాయకులు, కొలుకులూరి విజయబాబు, దాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విధి చేసిన గాయం.. అయినా.. వీరిదే జయం

బ్యాడ్మింటన్‌లో రాణిస్తున్న క్రీడాకారులు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే

ఆ ఇద్దరి యువకుల్ని.. విధి వక్రీకరించినా, పట్టు వదల్లేదు. అడ్డంకులు ఎదురైనా వారిలో ఆత్మవిశ్వాసం తగ్గలేదు. నిత్యం కఠోర సాధన చేస్తూ, ఇష్టమైన క్రీడలో పైచేయి సాధిస్తూ శెభాష్ అనిపించుకుంటున్నారు. వారే ఉమ్మడి విశాఖకు చెందిన అప్పారావు, దేవరాజ్.

చిన్నతనం నుంచీ...

■ వీరిద్దరికీ చిన్నతనం నుంచీ బ్యాడ్మింటన్ అంటే ఎంతో ఇష్టం. పాఠశాల, కళాశాల స్థాయిలో అనేక పోటీల్లో పాల్గొని సత్తా చాటారు. అనుకోకుండా జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరికీ ఒక్కో కాలి మోకాలి పైభాగం వరకు తొలగించేశారు.

■ ఆ తర్వాత నెమ్మదిగా కోలుకుని ఇష్టమైన బ్యాడ్మింటన్‌ను సాధన చేస్తూ, పారా బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొంటూ ప్రతిభ చూపుతున్నారు. కోర్టులో సర్వ్‌లు, స్మాష్‌లతో హోరెత్తిస్తున్నారు. 2028లో లాస్‌ఏంజెల్స్‌లో జరిగే పారా ఒలింపిక్స్‌లో బ్యాడ్మింటన్ పోటీల్లో పతకాలు సాధించడమే లక్ష్యంగా సాగుతున్నారు.

ధైర్యంగా ముందడుగు...

మాది ఆరిలోవ. డిగ్రీ చదివాను. మొదటి నుంచీ బ్యాడ్మింటన్ అంటే ఇష్టం. 2018లో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా బస్సు ఢీకొన్న ఘటనలో కాలు పూర్తిగా తొలగించారు. తరువాత జీవితంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నా. తల్లిదండ్రులు జోజి, కనక ప్రోత్సాహంతో బ్యాడ్మింటన్‌లో ప్రతిభ చూపాలనే లక్ష్యంతో మళ్లీ ధైర్యంగా సాధన ప్రారంభించా. ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో రజతం, డబుల్స్‌లో కాంస్య పతకాలు సాధించా. ఎంవీపీకాలనీలోని ఎస్-3 స్పోర్ట్స్ ఎరీనాలో రోజూ సాధన చేస్తున్నా. ఇంకా వివాహం కాలేదు. –ఆర్.దేవరాజ్.

ఒడిదొడుకులు ఎదుర్కొన్నా.. 'మాది నర్సీపట్నం సమీప గన్నవరం. డిగ్రీ చదివాను. భార్య నాగలక్ష్మి, కుమార్తె ఉన్నారు. తల్లి దండ్రులు పాపారావు, పార్వతీతో కలిసి 2012లో లారీపై ఏలూరు పొలం పనులకు వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆ ఘటనలో అమ్మ మృతి చెందింది. నేను తీవ్రంగా గాయపడ్డా. మోకాలు పైభాగం వరకు తొలగించడంతో విశాఖ మిరాకిల్ చర్చి ప్రతినిధులు రూ.2 లక్షలతో కృత్రిమ కాలు పెట్టించారు. తర్వాత మా కుటుంబం ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొంది. అక్క, బావ, చెల్లి సహకారంతో బ్యాడ్మింటన్ సాధనవైపు దృష్టి సారించా. ఎంవీపీకాలనీ ఎస్-3 ఎరీనా, ఎస్.ఆర్.బ్యాడ్మింటన్ అకాడమీ అందిస్తున్న సహాయక సహకారాలతో వివిధ పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తున్నా. వైశ్యరాజు జ్యువెలరీ సంస్థ రూ.2.50 లక్షలు ఆర్థిక సాయం చేయడంతో ఈనెల 13 నుంచి 18 వరకు ఈజిప్టులో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో ఎస్ఎల్-3 విభాగంలో పాల్గొన్నా. ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణ, రజత పతకాలు గెలుపొందా.

– ఎం.అప్పారావు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు యాదవ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

✦ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' యాదవ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

✦ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జనవరి 24న), రేపు(ఆదివారం, జనవరి 25న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

✦ మరిన్ని వివరాలకు 9154918858, 8008621414 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, విశాఖపట్నం

బల్బు పెట్టుకున్నా తప్పేనా?

విద్యుత్తు విజిలెన్స్ సిబ్బందిపై రైతుల ఆగ్రహం

మునగపాక, న్యూస్‌టుడే: ఏపీ ట్రాన్స్‌కో విజిలెన్స్ అధికారులు మునగపాకలో చేపట్టిన వ్యవసాయ విద్యుత్తు మోటార్ల తనిఖీ వివాదాస్పదమైంది. మోటార్ల వద్ద విద్యుత్తు బల్బులు వినియోగిస్తున్నారంటూ గురువారం తనిఖీకి వచ్చిన విజిలెన్స్ సిబ్బంది సుమారు పది మంది రైతులకు రూ. ఏభై వేలు చొప్పున అపరాధ రుసుం విధించారు. విజిలెన్స్ అధికారుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మునగపాక చెరువు కాలువ ప్రాంతంలోని మళ్ల పరిధిలో విద్యుత్తు మోటారును శుక్రవారం తనిఖీ చేస్తున్న ట్రాన్స్‌కో విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ ఈశ్వరరావును రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆడారి మహేష్, ఉల్లెరి సూరకనరాంగ రావు, ఆడారి గంగమహేష్ తదితరులు నిలదీశారు. బల్బు వేయకపోతే విద్యుత్తు సరఫరా అవుతుందో, లేదో ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు వ్యవసాయ రంగానికి విద్యుత్తు సరఫరా చేస్తున్నారని, చీకట్లో చెరకు క్రషింగ్ ఎలా చేయాలని అడిగారు. చాలా మంది రైతులు పాడి పశువుల కోసం ప్రత్యేకంగా గృహ విద్యుత్తు మీటర్లు ఏర్పాటు చేసుకుని, వీటి పైనే పశువుల దాణాకు గడ్డి కటింగ్ చేస్తున్నారన్నారు. వీరికి కూడా అపరాధ రుసుం వేయడం అన్యాయమన్నారు. దాదాపు ఆపసోపాలతో విద్యుత్తు సంస్థ సెక్షన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇంటి విద్యుత్తు మీటర్లపై గడ్డి కోత యంత్రం వినియోగించరాదని, వ్యవసాయ విద్యుత్తు సరఫరా సమయంలో కొంతమంది రైతులు ఫ్యాన్లు ఏర్పాటు చేసినట్టు తమకు ఫిర్యాదు వచ్చిందని, వాటిపైనే దర్యాప్తు చేస్తున్నామని విజిలెన్స్ హెచ్‌సీ ఈశ్వరరావు తెలిపారు. రైతులు ప్రశ్నించడంతో ఎటువంటి అపరాధ రుసుం విధించకుండానే విజిలెన్స్ సిబ్బంది వెనుదిరిగారు.

ట్రాన్స్‌కో విజిలెన్స్ సిబ్బందిని నిలదీస్తున్న రైతుసంఘం నాయకులు, రైతులు

అనకాపల్లి ఉత్సవ్‌కు ఘనంగా ఏర్పాట్లు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: జిల్లా ఏర్పడిన తరువాత తొలిసారి నిర్వహిస్తున్న అనకాపల్లి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ తెలిపారు. ఉత్సవాలు సహజసిద్ధ అందాలకు నెలవైన కొండకర్ల ఆవ నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. ఆవలో శుక్రవారం పర్యటించిన ఎమ్మెల్యే ఏర్పాట్లపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఉత్సవాలకు వచ్చేవారికి ఇబ్బంది లేకుండా బయో టాయిలెట్స్, విద్యుద్దీప అలంకరణ, పార్కింగ్, సెల్ఫీపాయింట్, తాగునీరు వంటి సదుపాయాలు కల్పించాలని అధికారులను సూచించారు. విజ్ఞానవంతమైన స్టాల్స్, కొండకర్ల ఆవ చరిత్ర తెలిసేలా బ్యానర్లు ఉండాలన్నారు.

ఉత్సవ ఏర్పాట్లపై సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

రోడ్డు ప్రమాదాల నివారణలో యువతదే కీలకపాత్ర

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణలో యువత కీలక పాత్ర పోషించాలని వాహన తనిఖీ ఇన్‌స్పెక్టర్ గోపీకృష్ణ పేర్కొన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అనకాపల్లిలోని డైట్ కళాశాలలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రమాదం జరిగిన తొలి గంటలో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించేలా యువత చొరవ చూపాలన్నారు. శిరస్త్రాణం లేకుండా ద్విచక్ర వాహనాలు నడపొద్దన్నారు. యువత రహదారి భద్రతా నిబంధనలు పాటిస్తూ దీనిపై ప్రచారం చేయాలన్నారు. డైట్ కళాశాల ప్రిన్సిపల్ వైకుంఠరావు, రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లకార్డులతో డైట్ కళాశాల విద్యార్థులు

జనసైనికుల సాయం.. తాగునీటికి తీరిన కష్టం

నక్కపల్లి, న్యూస్‌టుడే

కాలనీ ఉన్నా తాగునీటి కోసం స్థానికులు పడుతున్న కష్టాలు జనసైనికుల చొరవతో తొలగిపోయాయి. వారి సొంత నిధులతో ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకు వారికి కొత్త ఆనందాన్నిచ్చింది. నక్కపల్లి మండలం జానకయ్యపేట శివారులో కొండపై కాలనీ ఇచ్చారు. ఇక్కడ ప్రస్తుతం 25 కుటుంబాల వరకు ఉంటున్నాయి. రోడ్డు, కాలువలు లేక సమస్యల నడుమే వీరంతా జీవనం సాగిస్తున్నారు. తాగునీటి కోసం బోరు ఏర్పాటు చేసి దీనికి ఓ పైపు పెట్టి వదిలేశారు. స్థానికులంతా కొద్ది నెలలుగా పైపు వద్దకు వచ్చి మోటారు వేసుకుని నీటిని పట్టుకుంటున్నారు. దీని కారణంగా ఓ వైపు విద్యుత్తు ఖర్చు పెరగడంతో పాటు, నీరు వృథాగా పోయేది.

ట్యాంకు వద్ద నీటిని పట్టుకుంటున్న కాలనీ వాసులు

ఇబ్బందులు తీరాయి

చాన్నాళ్లగా నీటికోసం మేమంతా అనేక కష్టాలు పడ్డాం. ఈ సమస్య గుర్తించి జనసేన పార్టీ యువకులు ముందుకు వచ్చి ట్యాంకు కట్టించారు. గతంలో మాదిరిగా నీటికోసం బెంగపడే పరిస్థితులు లేవు. ఎప్పుడు కావాలంటే అప్పుడు నీరు అందుబాటులో ఉంటుంది. దీంతో పాటు ఇళ్ల వరకు కుళాయిలు వచ్చాయి. ప్రస్తుతం తాగునీటి పరంగా మా ఇబ్బందులు తీరాయి, చాలా ఆనందంగా ఉంది. అధికారులు రోడ్లు, కాలువల ఏర్పాటు చేస్తే సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం లభిస్తుంది.

– ఎ.నాగరత్నం, డి.సత్య, డి.కనకమహలక్ష్మి

✦ ముఖ్యంగా రాళ్లు తేలిన రోడ్డుమీద రోజూ తమకు కావల్సిన నీటిని తీసుకెళ్లడం కష్టతరంగా మారింది. దీంతో సమస్య తెలుసుకున్న గ్రామానికి చెందిన జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు, పంపనబోయిన తులసీరావు తదితరులు తమ శ్రేణులతో కలిసి ముందుకు వచ్చారు. ఈ మేరకు ఇక్కడి సమస్య శాశ్వత పరిష్కారానికి ట్యాంకు నిర్మాణం ఒక్కటే మార్గమని భావించారు. దీంతో అంతా కలిసి ఖర్చు భరించడానికి సిద్ధమయ్యారు. ఈ క్రమంలో రూ. లక్ష వరకు వెచ్చించి సుమారు 8 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకు నిర్మించడంతోపాటు, స్థానికులు నీటిని పట్టుకోడానికి వీలుగా అనుసంధానంగా వీధుల్లో మూడు కుళాయిలు ఏర్పాటు చేయించారు.

ఏకలవ్య విద్యార్థులకు వితరణ

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: పెదబయలు ఏకలవ్య పాఠశాల పదోతరగతి విద్యార్థులకు సీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్టడీమెటీరియల్ పంపిణీ చేశారు. విద్యార్థులు ఈ స్టడీమెటీరీయల్‌ను వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ అమిత్‌కుమార్ ఆనంద్, వైకాపా మండల అధ్యక్షులు మజ్జి చంద్రుబాబు, కొండబాబు, వంతాల ఆనందరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ చూపుతున్న విద్యార్థులతో ఫౌండేషన్ ప్రతినిధులు

ఆర్అండ్‌బీ ఈఈ హఠాన్మరణం



పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు డివిజన్ ఆర్అండ్‌బీ (రోడ్లు,భవనాల శాఖ) కార్య నిర్వాహక ఇంజినీర్ **బాలసుందరబాబు** విశాఖలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో శుక్రవారం హఠాన్మరణం చెందారు. ఈయన స్వగ్రామం డాక్టర్ బీఆర్‌అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం. పాడేరు డివిజన్ ఈఈగా పదోన్నతిపై 2021లో ఆయన విధుల్లో చేరారు. మరో ఐదు నెలల్లో పదవీ విరమణ పొందనున్నారు. అల్లూరి జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లాలో రహదారుల అభివృద్ధికి ఈయన చర్యలు తీసుకున్నారు. ఈయన మృతికి అధికారులు, ఉద్యోగులు సంతాపం తెలిపారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

జి.మాడుగుల, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు సమష్టి కృషి చేద్దామని ఎంపీపీ అప్పలరాజు అన్నారు. జి.మాడుగుల మండల పరిషత్తు కార్యాలయంలో సీడీపీవో కె.బి.చంద్రమణిదేవి ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. డ్రాపవుట్ పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించాలన్నారు. బాల్య వివాహాలతో ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా.. మాతా, శిశు మరణాలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఎంఈవో బాబూరావు, సర్పంచి రాంబాబు, తెదేపా నాయకుడు మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలన పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

అంగన్‌వాడీ కేంద్రాలకు మెడికల్ కిట్ల సరఫరా

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని మండలాల అంగన్‌వాడీ కేంద్రాలకు శుక్రవారం సీడీపీఓ ఇందిరాదేవి మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. రెండో విడతగా మూడు ప్రాజెక్టులకు కిట్‌లు సరఫరా అయ్యాయి. ఎలమంచిలి, ఎర్రవరం తదితర కేంద్రాలకు ఆమె స్వయంగా అందించి వినియోగాన్ని వివరించారు. అంగన్‌వాడీ పిల్లలకు బాలింతలకు, గర్భిణులకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అంగన్‌వాడీ పర్యవేక్షకులు రమ్య, శ్రీకాంత్, ఎస్.లక్ష్మి, అప్పలరత్నం తదితరులు పాల్గొన్నారు.

చెరువులో మట్టి అక్రమ తవ్వకాలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గొలగాం పంచాయతీ శివారు పాత తలారివానిపాలెం కోమటి చెరువులో శుక్రవారం అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. కొందరు ముఠాగా ఏర్పడి యంత్రాలతో మట్టిని తవ్వి ట్రాక్టర్లపై తరలిస్తున్నారు. స్థానికుల ఫిర్యాదుతో తహసీల్దార్ ఆనందరావు వీఆర్వో చంద్రశేఖర్‌ను ఆదేశించడంతో ఆయన తవ్వకాలు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈలోగా యంత్రాలు, ట్రాక్టర్లతో అక్రమార్కులు అక్కడి నుంచి జారుకున్నారు. వీఆర్వో మాట్లాడుతూ. . సర్వే నంబరు 172లో 7.43 ఎకరాల్లో చెరువు ఉందన్నారు. మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

జైలులో జట్టుకట్టారు.. చోరీలతో కొల్లగొట్టారు!

ఇద్దరు నిందితుల అరెస్టు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: జైలులో ఏర్పడిన పరిచయాలతో జట్టు కట్టి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పాయకరావుపేట పోలీసులు అరెస్టు చేశారు. నర్సీపట్నం డీఎస్పీ పి. శ్రీనివాసరావు శుక్రవారం సాయంత్రం పట్టణ పోలీసుస్టేషన్ శుక్రవారం వివరాలు వెల్లడించారు.

కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం నేలపల్లికి చెందిన పలివెల చరణ్ డిగ్రీ చదివి ఆటో నడుపుతున్నాడు. అక్కడే గంజాయి అమ్మకాలు చేపట్టాడు. ఇతనిపై అమలాపురం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదవడంతో జైలుకు వెళ్లాడు. కాకినాడకు చెందిన మజ్జి నరేంద్రకుమార్, ఏలూరుకు చెందిన భూపతి దుర్గాప్రసాద్, మరో బాల నేరస్థుడితో జైలులో పరిచయమైంది. వీరంతా కలిసి బైకులు ఎత్తుకుపోవడం, ఇళ్ల దొంగతనాలు మొదలుపెట్టారు. అక్కడ వీరి నేరాలు అక్కడి వారందరికీ తెలిసిపోవడంతో తుని, పాయకరావుపేటలో చోరీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. తుని పట్టణంలోని బ్యాంకు కాలనీలోని బొమ్మాళి అలియాస్ లోవరాజు ఇంట్లో మకాం వేశారు. తుని, పాయకరావుపేట, కాకినాడ ప్రాంతాల్లో 16 బైకులను దొంగిలించారు.

పాయకరావుపేటలో బైకులను పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

గుడులు.. ఇళ్లే లక్ష్యం

బైకులతోపాటు ఆలయాల్లోనూ, ఇళ్లలోనూ రాత్రిపూట దొంగతనాలకు పాల్పడటం ప్రారంభించారు. తాళాలు వేసిన ఇళ్లకు పగటిపూట రెక్కీ నిర్వహించేవారు. పాయకరావుపేట దుర్గానగర్‌లోని రామాలయంలో, ఇదే మండలం మంగవరం గుడిలో వెండి విగ్రహాలు, హుండీ ఎత్తుకుపోయారు. తుని పట్టణ పరిధిలో మూడు దొంగతనాలు, కాకినాడ, పిఠాపురం, జగ్గంపేట, అన్నవరం ప్రాంతాల్లో పెద్దఎత్తున దొంగతనాలకు పాల్పడ్డారు. పాయకరావుపేటలోని కె.శ్రీను, కె.సత్యవినయ్ ఇళ్లలోనూ దొంగతనాలకు పాల్పడి వెండి, బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. పేటలోని దుర్గాకాలనీ, దుర్గానగర్‌కు చెందిన కొంతమంది యువకులతో కలిసి పందెం కోళ్లు, గొర్రెపోతులు, మేకపోతుల దొంగతనాలకు పాల్పడ్డారు. వీరి నుంచి 700 గ్రాముల వెండి, రెండు తులాల బంగారం, ఒక బైకు స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ శ్రీనివాసరావు చెప్పారు. చోరీ చేసిన బైకులను పాయకరావుపేటకు చెందిన జాన్ అనే వ్యక్తికి అప్పగించే వారన్నారు. జాన్‌తో కలిసి అభి, హరి అనే మరో ఇద్దరు బైకులను పలు ప్రదేశాల్లో దాచిపెట్టి అమ్మితే వచ్చిన నగదును నిందితులకు ఇచ్చేవారని తెలిపారు. ఈ కేసుల్లో పలివెల చరణ్, మరో బాల నేరస్థుడిని అరెస్టు చేశామని చెప్పారు. మిగిలిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని వివరించారు. నేరస్థులను పట్టుకునేందుకు సీఐ అప్పన్న ఆధ్వర్యంలో ఎస్సైలు ఆలీ, పురుషోత్తం, సిబ్బంది మదీనా, సతీష్ కృషి చేశారని అభినందించారు.

ఓటును నిజాయతీగా సద్వినియోగం చేసుకోండి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: ఎటువంటి ప్రలోభాలకు గురవకుండా.. నిజాయతీగా ఓటును వినియోగించుకోవాలని తహసీల్దారు కుమారస్వామి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా అరకులోయ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగాయి. తహసీల్దారు, ప్రిన్సిపల్ చలపతిరావు ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో క్విజ్ పోటీల్లో విద్యార్థులు

పరారీ నిందితుల అరెస్టు

కశింకోట, న్యూస్‌టుడే: గంజాయి కేసులో పరారీలో ఉన్న నిందితులను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సీఐ స్వామినాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల కారు డిక్కీలో 30 కేజీల గంజాయి తరలిస్తుండగా తనిఖీల్లో పట్టుబడింది. ఈ కేసులో పరారీలో ఉన్న పంచదార్ల లోవరాజు, రమణను తాళ్లపాలెం - నర్సీపట్నం రహదారిలో అచ్చెర్ల కూడలిలో అదుపులోకి తీసుకున్నారు. వడ్డాది మాడుగుల స్టేషన్‌లో 2020 సంవత్సరంలో గంజాయి కేసులో లోవరాజు అరెస్టు అయి బెయిల్‌పై బయటకు వచ్చాడు. రమణ ఏజెన్సీలో గంజాయి కొనుగోలు చేసి మైదాన ప్రాంతాల్లో విక్రయిస్తుంటాడు. అతడిపై ఏడు కేసులు ఉన్నాయని సీఐ చెప్పారు.

నిందితులతో సీఐ స్వామినాయుడు, ఎస్సై లక్ష్మణరావు, సిబ్బంది

JOBS

హైదరాబాద్/ గుంటూరులోని సీసీటీవీ/ నెట్‌వర్కింగ్ కంపెనీకి ఫ్రెషర్స్ కావలెను, శాలరీ 15000/ వరకు. ✆ 9731722666, 9731567105.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

సమస్యలుంటే పరిష్కరిస్తాం

నక్కపల్లి, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతంలో నిర్వాసితులకు సంబంధించిన న్యాయమైన సమస్యలుంటే వాటిని తక్షణం పరిష్కరిస్తామని అడ్డురోడ్డు ఆర్‌డీఓ వి.వి.రమణ వెల్లడించారు. మండలంలోని బుచ్చిరాజుపేటకు చెందిన పలువురు రైతులు సర్పంచి కాళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నక్కపల్లి కార్యాలయంలో శుక్రవారం ఆర్‌డీఓను కలిసి మాట్లాడారు. పరిహారాలు రావాల్సి ఉందని, నిర్వాసిత కాలనీలో పూర్తిస్థాయిలో సదుపాయాలు లేవన్నారు. ఇతర సమస్యలు ఉన్నాయన్నారు. వీటన్నింటిని పరిశీలించి తగు చర్యలు చేపడతామన్నారు. మీరంతా ఇళ్లను ఖాళీ చేసి, సహకారం అందించాలని కోరారు. ఉప తహసీల్దారు నారాయణరావు పాల్గొన్నారు.

అల్లిపూడి బాధిత కుటుంబాలకు పరామర్శ

నాతవరం, న్యూస్‌టుడే: వైకాపా నాయకుల హింసాత్మక రాజకీయాలను సహించేదిలేదని తెదేపా రాష్ట్ర కార్యదర్శి విజయ్ స్పష్టం చేశారు. అల్లిపూడిలో వైకాపా కార్యకర్తల దాడిలో ప్రాణం కోల్పోయిన బంగారయ్య కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. గాయపడిన కుటుంబాలకు భరోసా ఇచ్చారు. తిరుగు ప్రయాణంలో నాతవరం నాయకులతో మాట్లాడారు. స్థానిక సచివాలయంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు రాజేష్, సత్యనారాయణ, వెంకట రమణ, కొండబాబు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

రోలుగుంట, న్యూస్‌టుడే: నిండుగొండ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న లాలం హిమబిందుకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధిని శుక్రవారం ఎమ్మెల్యే రాజు అందజేశారు. స్థానిక నాయకుల విజ్ఞప్తిమేరకు మంజూరైన రూ. 43,756లను ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం అందజేశారు.

జనసేన బలోపేతానికి కృషి

నర్సీపట్నం/అర్బన్, కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: నర్సీపట్నం నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఆ పార్టీ సమన్వయకర్త సూర్యచంద్ర చెప్పారు. రామారావుపేటలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాట్లాడుతూ.. క్రియాశీలక సభ్యత్వాలు 700 నుంచి 5 వేలకు పెంచినట్లు పేర్కొన్నారు. రాజకీయంగా దెబ్బతీసేందుకు మహిళను అడ్డుపెట్టుకుని కొందరు బురదజల్లేందుకు చేస్తున్న యత్నాలను అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యోగం పేరుతో మోసం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: డీఎస్సీలో ఎస్‌జీటీ పోస్టు ఇప్పిస్తానని మహిళ నుంచి నగదు తీసుకుని మోసం చేసిన వ్యక్తిని రోలుగుంట పోలీసులు అరెస్టు చేశారు. అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ తుహిన్‌సిన్హా శుక్రవారం వివరాలు వెల్లడించారు. రోలుగుంట మండలానికి చెందిన మహిళ డీఎస్సీ రాశారు. ఈమె భర్తకు పరిచయం ఉన్న ప్రకాశం జిల్లా నాయుడుపాలెంకు చెందిన ఎరగొర్ల శ్రీను తనకు సీఎం కార్యాలయంలోని ఉన్నతాధికారులతో పరిచయం ఉందని నమ్మించాడు. రూ. 15 లక్షలు ఇస్తే ఉపాధ్యాయ పోస్టు ఇప్పిస్తానని చెప్పడంతో తొలుత రూ.10 లక్షలు ఇచ్చారు. ఉపాధ్యాయ పోస్టు రాకపోవడంతో నిలదీయగా విజయవాడకు చెందిన షేక్ సలీంతో లోకేశ్ పీఏగా మాట్లాడించారు. పోస్టింగ్ వస్తుందని అతడు చెప్పడంతో బాధితురాలు రూ. 2.13 లక్షల నగదు యూపీఐ ద్వారా చెల్లించారు. ఎంతకీ ఉద్యోగం రాకపోవడంతో మోసపోయానని గ్రహించిన ఆమె పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు శ్రీను, సహకరించిన సలీంను అరెస్టు చేశారు. నిందితులు శ్రీనుపై గతంలో ప్రకాశం జిల్లా, విజయవాడలో ఎస్సై, లైన్‌మెన్ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఇద్దరి నుంచి రూ. 13.5 లక్షలు వసూలు చేసి మోసం చేసిన కేసులున్నాయని ఎస్పీ చెప్పారు. నిందితులిద్దరినీ కోర్టుకు హాజరుపరిచి రిమాండుకు తరలించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవరైనా చెబితే నమ్మవద్దని, కష్టపడి చదివి పరీక్ష రాస్తేనే ఉద్యోగాలు వస్తాయని గ్రహించాలని సూచించారు. సమావేశంలో అనకాపల్లి డీఎస్పీ శ్రావణి, కొత్తకోట సీఐ కోటేశ్వరరావు., రోలుగుంట ఎస్సై రామకృష్ణారావు పాల్గొన్నారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

డీఎస్పీ కార్యాలయం తనిఖీ

అనకాపల్లి డీఎస్పీ కార్యాలయం, పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తుహిన్‌సిన్హా శుక్రవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు.

తల్లిదండ్రుల్లేని శిశువు గుర్తింపు

పాడేరు, న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి మండలం రింతాడ పంచాయతీ తిములబంధ గ్రామంలో తల్లిదండ్రులు లేని మూడు నెలల పాప ఉన్నట్లు స్థానిక గ్రామ బాలల సంరక్షణ కమిటీ గుర్తించినట్లు ఐసీడీఎస్ పీడీ ఝాన్సీరామ్ పడాల్ తెలిపారు. ప్రస్తుతం పాపను తలారిసింగిలోని ప్రత్యేక దత్తత శిశు గృహానికి తరలించినట్లు పేర్కొన్నారు. శిశువుకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు 30 రోజుల్లోగా తమను సంప్రదించాలని, లేనిపక్షంలో అనాథగా ప్రకటించి దత్తత ఇవ్వనున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు 89191 56124, 78160 52452 నంబర్లలో సంప్రదించాలన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	140	135
లైవ్	167	155
డ్రెస్డ్	242	280
స్కిన్‌లెస్	276	290

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు: 89853 66570 | అరకులోయ: 63034 86346 | చింతపల్లి: 94404 07658

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టు జూనియర్ కళాశాలకు వెళ్లే మార్గంలో భారత్‌గ్యాస్ గోదాము సమీపంలో రోడ్డు పక్కన చెత్త పేరుకు పోయి దుర్వాసన వస్తోంది. - శ్రీనివాస్, స్థానికుడు ✓: చెత్త నుంచి సంపద కేంద్రానికి వినియోగించేలా తేవాలని ప్రతిపాదించాం. సమస్య పరిష్కరిస్తాం. - సింహాచలం, పంచాయతీ కార్యదర్శి, ముంచంగిపుట్టు

సమస్య: కుమడ నుంచి జామిగుడ మీదుగా ఒడిశా సరిహద్దు వరకు నిర్మించిన రహదారి పలు చోట్ల కోతకు గురైంది. తక్షణమే మరమ్మతులు చేయించాలి - సిద్దేశ్వరరావు, జామిగుడ, ✓: గుత్తేదారుతో ఇప్పటికే మాట్లాడాం. మరమ్మతులు చేయిస్తాం - అశోక్, పీఐయూ, జేఈ, పెదబయలు

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు మండల నోబుల్ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.సింహాచలం, కేడీ పైలు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం సంఘ పాడేరు మండల గౌరవ అధ్యక్షులుగా బి.కొండబాబు, అధ్యక్షులుగా ఎం.చిన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా పి.సింహాద్రి, ఉపాధ్యక్షులుగా బి.పొంబాబులు, కార్యదర్శిగా కె.కుమారి, కోశాధికారిగా ఎస్.బాలన్నలను ఎన్నుకున్నారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎన్.నీలకంఠరాజు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

పడవలే దిక్కు.. ప్రయాణం బిక్కుబిక్కు!

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: జోలాపుట్టు జలాశయం పరిధిలో విస్తరించిన మత్స్యగెడ్డ పరివాహకంలో ఉన్న గ్రామాల గిరిజనులు ప్రమాదమని తెలిసినా పడవ ప్రయాణం సాగిస్తున్నారు. సుజనకోట పంచాయతీలోని కుమ్మరిపుట్టు, పెదగుడ పంచాయతీలోని గలగండ, దారెల పంచాయతీలోని పెదపేట గ్రామాల సమీపంలో రాకపోకలు సాగించేందుకు నాటుపడవలను ఆశ్రయిస్తున్నారు. ప్రమాదమని తెలిసినా రాకపోకలకు మరో సదుపాయం లేక పడవలే దిక్కవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఏళ్ల వ్యవధిలో సుమారు 50 మంది గిరిజనులు పడవ ప్రమాదంలో ప్రాణాలు విడిచారు.

కుమ్మరిపుట్టు వద్ద పడవపై ప్రయాణం సాగిస్తున్న గిరిజనులు

గతంలో జరిగిన ఘటనలు..

★ పెదగుడ పంచాయతీలోని గలగండ వద్ద రెండుసార్లు నాటుపడవ మునిగి ఎనిమిది మంది మృతి చెందారు.
★ ఏనుగురాయి పంచాయతీలోని కుంబిగుడ వద్ద పడవ మునిగి ఆరుగురు చనిపోయారు.
★ కుమ్మరిపుట్టు వద్ద పడవ బోల్తా పడి ఉపాధ్యాయుడు మృతి చెందాడు.
★ దారెల పంచాయతీలోని పెదపేట సమీపంలో పడవ ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు విడిచారు.
★ రెండేళ్ల క్రితం పెదపేట వద్ద పడవ బోల్తాపడి ఒక యువకుడు మృతి చెందాడు.
★ గతంలో కుమ్మరిపుట్టు వద్ద మత్స్యగెడ్డలో మునిగి ఆరుగురు చిన్నారులు చనిపోయారు.

ప్రమాదాలకు కారణాలు..

★ మత్స్యగెడ్డలో ప్రజలు రాకపోకలు సాగించే ప్రదేశాల్లో వంతెనలు నిర్మించకపోవడం ★ ప్రమాదకర ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు లేకపోవడం ★ మత్స్యగెడ్డ పరివాహకంలో ఉన్న అన్ని గ్రామాలకు రోడ్డు, రవాణా సేవలు సమకూరకపోవడం ★ గిరిజనులు రాకపోకలు సాగించేందుకు నాటుపడవలను ఆశ్రయించడం

ఏం చేయాలంటే..

మత్స్యగెడ్డలో ప్రమాదాలు జరుగకుండా.. కుమ్మరిపుట్టు, గలగండ, పెదపేట గ్రామాల వద్ద మత్స్యశాఖ అధికారులు స్టీమర్‌బోట్లు ఏర్పాటు చేయాలి. ప్రతి గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలి. పరివాహక గ్రామాల్లో చేపలు పట్టే గిరిజనులకు శిక్షణ ఇచ్చి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి.

జాతినేతల విగ్రహాల శుభ్రం

చింతపల్లి, న్యూస్‌టుడే: గణతంత్ర దిన వేడుకలు సమీపిస్తున్న వేళ చింతపల్లిలో జాతి నేతలు, మహనీయుల విగ్రహాలను సీఆర్పీఎఫ్ జవాన్లు శుభ్రం చేశారు. సీఆర్పీఎఫ్ బి-234 బెటాలియన్ సహాయ కమాండెంట్ డి.వినీత ఆధ్వర్యంలో జవాన్లంతా ఈ పనుల్లో పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్, ఉపజిల్లా కార్యాలయం ఆవరణలోని అల్లూరి, మహాత్మాగాంధీ, మదర్‌థెరిస్సా విగ్రహాలను శుభ్రం చేశారు.

చింతపల్లిలో అల్లూరి విగ్రహం వద్ద పరిసరాలు శుభ్రం చేస్తున్న జవాన్లు

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

చింతపల్లి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని చింతపల్లి ఎస్సై వీరబాబు అన్నారు. శుక్రవారం సాయంత్రం చింతపల్లిలోని పలు ప్రధాన కూడళ్లలో వాహన తనిఖీలు చేపట్టారు. లైసెన్సులు, శిరస్త్రాణం లేకుండా వెళ్తున్నవారిని గుర్తించి ఈ-చలానాలు విధించారు. నిబంధనలు పాటించనివారికి కౌన్సెలింగ్ ఇవ్వడంతోపాటు.. కేసులు నమోదు చేస్తున్నామన్నారు.

చింతపల్లిలో ఈ-చలానాలు విధిస్తున్న ఎస్సై వీరబాబు

సోలార్.. పట్టించుకోరా?

తురకలవలస బాలికోన్నత పాఠశాలలో శిథిలమైన పరికరాలు

మన్యంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆశ్రమ పాఠశాలల్లో ఏర్పాటుచేసిన సోలార్ పరికరాలు మరమ్మతులకు గురయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో పాఠశాలల్లో వీటిని పట్టించుకోలేదు. ప్రస్తుతం విద్యార్థులు చలికి వణుకుతూ చన్నీళ్ల స్నానం చేయాల్సి వస్తోంది. కొంతమంది సరిగా స్నానాలు చేయకపోవడంతో చర్మవ్యాధుల బారిన పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మరమ్మతులు చేయించాలని పలువురు విన్నవిస్తున్నారు. - పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే

అలంకారప్రాయంగా బోరు

కురిడి పంచాయతీ జంగిడివలస గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చేతిపంపు అలంకారప్రాయంగా దర్శనమిస్తోంది. చిన్నారులకు నీరందని పరిస్థితి నెలకొంది. నిర్వాహకులు వారి ఇళ్ల నుంచి నీరు తీసుకొచ్చి చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చేతిపంపునకు మరమ్మతు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. - డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

సచివాలయాలు పూర్తయ్యేదెన్నడో!

వైకాపా ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభించిన సచివాలయ భవనాలు నిర్మించడంలో ఆ ప్రభుత్వం విఫలమైంది. అరకులోయ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎంపీ తనూజారాణి మామయ్య చెట్టి పాల్గుణ స్వగ్రామమైన సీకరిలో సచివాలయం నేటికీ అసంపూర్తిగా దర్శనమిస్తోంది. ఎమ్మెల్యే స్వగ్రామం సీకరిలో ఐదేళ్ల పదవిలో ఉన్నా భవనం పూర్తికాలేదంటే ఇతర గ్రామాల్లో పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ప్రజలు, ఉద్యోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు స్పందించి నిర్మాణాలు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు. - పెదబయలు, న్యూస్‌టుడే

సీకరిలో సచివాలయం ఇలా..

ప్రహరీ.. పూర్తిచేయరా మరి!

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించిన నాడు- నేడు పనులు అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్నాయి. రూ.కోట్లు వెచ్చించినా పనులు పూర్తవ్వలేదు. పెదబయలు మండలం సీతారి పంచాయతీ వెలుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణం పూర్తి చేయడంలో అలసత్వం వహించారు. పిల్లర్లు వేసి గోడ పూర్తి చేయకుండా వదిలేశారు. పశువులు లోపలికి చేరి పరిసరాలు పాడు చేస్తున్నాయని విద్యార్థులు, తల్లిదండ్రులు చెబుతున్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

అసంపూర్తిగా వెలుపాలెం పాఠశాల ప్రహరీ

శిథిల భవనం తొలగింపు

కొయ్యూరు, న్యూస్‌టుడే: రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోని శిథిల భవనాన్ని శుక్రవారం తొలగించారు. ఇక్కడ నూతనంగా ల్యాబ్ నిర్మించారు. దీనికి అతి దగ్గరగా పాడైన భవనం ఉంది. పాతది భవనాన్ని తొలగిస్తే తప్ప దానిని వినియోగించలేని పరిస్థితి ఉందని ఉన్నతాధికారులకు స్థానిక వైద్యాధికారులు తెలియజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో శిథిల భవనాన్ని తొలగించారు.

ఎంపీపీకి సత్కారం

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నూతనంగా ఎన్నికైన ఎంపీపీ మినల, సబ్బారావు దంపతులను అనంతగిరి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో హెచ్ఎం శ్యామసుందరరావు నేతృత్వంలో సత్కరించారు. మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.

విద్యార్థులకు సౌకర్యాల కల్పన

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మంచినీటి బోరు ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ నిధులు రూ. 1.50 లక్షలతో ఏర్పాటుచేసిన దీన్ని శుక్రవారం స్థానిక జడ్పీటీసీ సభ్యురాలు రోషిణి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు కనీస సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వర్తక సంఘం ప్రతినిధి రాజారావు పాల్గొన్నారు.

బోరు ప్రారంభిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు రోషిణి తదితరులు

వైభవంగా వసంత పంచమి వేడుకలు

పాడేరు అక్షర పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసాలు

చింతపల్లి విజ్ఞానభారతి విద్యాలయంలో..

పాడేరు/పట్టణం, చింతపల్లి గ్రామీణం, జి.మాడుగుల, న్యూస్‌టుడే: వసంత పంచమి వేడుకలను శుక్రవారం జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. దేవాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పాడేరు భారతీయ విజ్ఞాన భారతి, అక్షర, గౌతమి, మోదమాంబ పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. చింతపల్లి విజ్ఞానభారతి పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ విద్యాకేంద్రం కార్యదర్శి పీటర్ సత్యనారాయణ హాజరయ్యారు. 87 మంది విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. ఎంపీటీసీ సీతామహాలక్ష్మి, ఎంఈవో ప్రసాద్, ప్రిన్సిపల్ వెంకటేష్, పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాజారావు, కరస్పాండెంట్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు. జి.మాడుగుల బీవీకే పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కరస్పాండెంట్ ఎం.మత్స్యరాజు, ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయులు సునీత, కమల, వాణి, జ్యోత్స్న, కావ్యశ్రీ, లీల, చైతన్య, ప్రమీల పాల్గొన్నారు.

హుకుంపేట, ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: హుకుంపేట బీవీకే పాఠశాలలో 86 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం చేసినట్లు ప్రిన్సిపల్ అప్పలనాయుడు తెలిపారు. ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయతీలోని బొండాపుట్టు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు ఆధ్వర్యంలో సరస్వతి పూజ నిర్వహించారు.

పాడేరు భారతీయ విజ్ఞాన భారతి పాఠశాలలో..

జి.మాడుగుల బీవీకేలో..

హుకుంపేట బీవీకేలో..

బొండాపుట్టు పాఠశాల ఆవరణలో..

45 మంది రక్తదానం

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: పెదబయలు మండల పరిషత్ కార్యాలయంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఐటీడీఏ పీడీ మ్యూస్సిరామ్ పడాల్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 45 మంది రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్ ఛైర్మన్ సొనాయి గంగరాజు, ఎంపీడీవో శ్యామ్‌సుందర్, తహసీల్దారు త్రినాథ్, ఎంఈవోలు కృష్ణమూర్తి, పుష్పజోషఫ్, సీడీపీవో ప్రమీల, ఏవో పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న ఐటీడీఏ పీడీ మ్యూస్సిరామ్ పడాల్, ఎంపీడీవో శ్యామ్‌సుందర్ తదితరులు

ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న జీసీసీ మాజీ ఛైర్మన్ ఎంవీవీ ప్రసాద్

త్వరితగతిన గృహ నిర్మాణాలు

సీలేరు: రింతాడ పంచాయతీ ఇందిరానగర్‌లో గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. జీసీసీ మాజీ ఛైర్మన్ ఎంవీవీ ప్రసాద్ మాట్లాడుతూ.. గృహాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు పి.కొండలరావు, పీఏసీఎస్ ఛైర్మన్ నూకరాజు, ఎంపీటీసీ రమణబాబు పాల్గొన్నారు.

అంబులెన్సులో ప్రసవం

సీలేరు, న్యూస్‌టుడే: దుప్పులవాడ పంచాయతీ డి.అగ్రహారానికి చెందిన కిలో వెంకమ్మ గర్భిణి. శుక్రవారం ఉదయం ఆమెకు పురిటినొప్పులు వచ్చాయి. ఆశా కార్యకర్త ఏపీ జెన్కో సీఎస్‌ఆర్ అంబులెన్స్‌కు సమాచారం అందించారు. డ్రైవర్ గణేష్.. ఈఎంటీ రవిచంద్ర గ్రామానికి వెళ్లి వెంకమ్మను సీలేరు పీహెచ్‌సీకి తీసుకొస్తుండగా.. ధారకొండ కూడలి వద్దకు వచ్చేసరికి పురిటినొప్పులు ఎక్కువయ్యాయి. వాహనాన్ని ఆపి.. ఆశా కార్యకర్త సాయంతో ఆమెకు పురుడుపోశారు. అనంతరం సీలేరు పీహెచ్‌సీ వైద్యాధికారి నారాయణరావు సూచన మేరకు తల్లీబిడ్డను పీహెచ్‌సీకి తీసుకొచ్చారు.

తల్లీబిడ్డతో అంబులెన్స్ సిబ్బంది

ఉపాధి పథకం నిర్వీర్యానికి కుట్ర

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ సభ్యుడు చిన్నస్వామి డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం పేరుకు జాతిపిత గాంధీజీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ అరుకు సంతబయలు శుక్రవారం జరిగిన సంతలో ఆ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ఉపాధి పథకం నిర్వీర్యానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. సోమేశ్వరరావు, ప్రవీణ్, భగత్‌రాం, భీమారావు పాల్గొన్నారు.

నేతాజీకి నివాళి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరాక్రమ దివస్‌ను శుక్రవారం నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆజాద్ హింద్‌ఫౌజ్ సేన స్థాపనతో స్వతంత్ర పోరాటంలో ఆయన పాత్రను అధ్యాపకులు విజయలక్ష్మి, నాగబాబు వివరించారు. అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూర్బాలో విచారణ

కొయ్యూరు, న్యూస్‌టుడే: కొయ్యూరు కస్తూర్బా విద్యాలయంలో శుక్రవారం జీసీడీవో కవిత, ఎస్ఎస్ఏ జిల్లా అకౌంట్ అధికారి ఎల్.సత్యనారాయణ, సూపరింటెండెంట్ ప్రసాద్, స్థానిక ఎంఈవో రాంబాబు విచారణ చేపట్టారు. గతేడాది నవంబర్‌లో కస్తూర్బా పాఠశాలలోని కొన్ని సరకులు బయటకు వెళ్లాయనే ఆరోపణలపై విచారణ జరిపిన అనంతరం.. అప్పటి ఎస్‌వో పరిమళ, కుక్ సుజాతలను సస్పెండ్ చేశారు. ఈ విషయంపై కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశాలతో మళ్లీ పూర్తిస్థాయిలో విచారించినట్లు అధికారులు తెలిపారు. పాఠశాలలో మెనూ అమలు తీరు పరిశీలించారు.

విచారణ చేస్తున్న జీసీడీవో కవిత, ఎస్ఎస్ఏ అకౌంట్ అధికారి సత్యనారాయణ

మహిళ భద్రతే లక్ష్యం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: సమాజంలో మహిళల భద్రతే లక్ష్యంగా పోలీసు శాఖ పనిచేస్తోందని ఎస్సై సురేష్ అన్నారు. అరుకు సచివాలయ ఆవరణలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ శక్తి యాప్‌ను అమలు చేస్తోందన్నారు. బాలికల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే పోక్సో కేసులు నమోదు చేస్తామన్నారు. పంచాయతీ కార్యదర్శి గుణలక్ష్మీ, మహిళా పోలీసులు, గిరిజనులు పాల్గొన్నారు.

అరుకులో మాట్లాడుతున్న ఎస్సై సురేష్

ప్రశాంతంగా పరీక్షలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మానవ విలువలు, పర్యావరణవిద్యపై నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 21న మానవ విలువలు పరీక్ష నిర్వహించారు. ప్రిన్సిపల్ కొండన్నదొర పర్యవేక్షణలో శుక్రవారం పర్యావరణ విద్యపై పరీక్ష జరిగింది. ఈ పరీక్షకు 313 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.

ముంచంగిపుట్టులో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. నర్సీపట్నం- కొరుప్రోలు వద్దనున్న విద్యుత్తు సరఫరా కేంద్రాల్లో 133 కేవీలో అంతరాయం, బ్రేక్‌డౌన్ కారణంగా సరఫరా నిలిచిపోయిందని విద్యుత్తుశాఖ అధికారి సన్నీ రాంబాబు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల అనంతరం సరఫరాను పునురుద్ధరించారు.

గ్రామకమిటీల ఏర్పాటు పూర్తిచేయండి

కొయ్యూరు, న్యూస్‌టుడే: వైకాపా బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషిచేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ అతిథిగృహ ఆవరణలో వైకాపా ముఖ్య నేతలు, కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ, గ్రామస్థాయిల్లో కమిటీల ఏర్పాటు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఎంపీపీ రమేష్‌బాబు మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ప్రొటోకాల్ ఉల్లంఘిస్తున్నారన్నారు. వైకాపా మండల అధ్యక్షుడు బి.అప్పారావు, మండల ఉపాధ్యక్షురాలు నూకాలమ్మ, నేతలు అచ్యుత్, రాజులమ్మ, సూరిబాబు, ముసిలినాయుడు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: గ్రామస్థాయిలో పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తున్న కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు కల్పించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్ర అన్నారు. ముంచంగిపుట్టులో నిర్వహించిన వైకాపా విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా ఒక్క పింఛను మంజూరు చేయలేదని అన్నారు. ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, నియోజకవర్గ పరిశీలకులు సత్యారావు, ఎంపీపీ సీతమ్మ పాల్గొన్నారు.

కొయ్యూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

కాఫీ రైతులకు పరిహారం చెల్లించాలి

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు ఏజెన్సీలో సేంద్రియ కాఫీ పండిస్తున్న ఆదివాసీ రైతులకు బెర్రీబోరర్ నష్ట పరిహారం వెంటనే చెల్లించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్‌దేవ్ డిమాండ్ చేశారు. బెర్రీ బోరర్ వ్యాధితో కాఫీ పంటను నష్టపోయిన రైతులకు కిలోకు రూ.200 చెల్లించాలని కోరుతూ శుక్రవారం పాడేరు ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. అరకులోయ, డుంబ్రిగుడ మండలాల్లో 38 గ్రామాల పరిధిలో 151 ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లిందన్నారు. రైతులకు అరకొరగా పరిహారం ప్రకటించి.. నేటికీ అందివ్వలేదన్నారు. అనంతరం సహాయ కలెక్టర్ సాహిత్‌కు వినతిపత్రం అందజేశారు. ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మొద్దు, సహదేవ్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు దొన్ను, కొండలరావు, గురుమూర్తి, రామ్మూర్తి, చంద్రయ్య, ఆనందరావు పాల్గొన్నారు.

పాడేరు ఐటీడీఏ గేటు వద్ద కాఫీ రైతులు, గిరిజన సంఘం నాయకుల నిరసన

ఉప్పలో చీరలు పంపిణీ చేస్తున్న జీసీసీ ఛైర్మన్ శ్రావణ్‌కుమార్, నాయకులు

విద్యాభివృద్ధికి లోకేశ్ కృషి

హుకుంపేట, అరకులోయ, న్యూస్‌టుడే: తెదేపా యువనేత, మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను జీసీసీ ఛైర్మన్ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఉప్పలో శుక్రవారం నిర్వహించారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి లోకేశ్ కృషి చేస్తున్నారన్నారు. అరకులోయలో ఆర్టీసీ జోన్ ఛైర్మన్ దొన్నుదొర ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎండపల్లివలసలోని అనాథ శరణాలయంలోని చిన్నారులకు పెన్నులు, పుస్తకాలను పంపిణీ చేశారు. లక్ష్మణుడు, ఆనందరావు పాల్గొన్నారు.

కొయ్యూరు, జి.మాడుగుల, చింతపల్లి గ్రామీణం, సీలేరు: డౌనూరులో తెదేపా మండల మహిళా అధ్యక్షురాలు బి.సత్యవతి కేక్ కట్ చేశారు. చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి.దేవి, నేతలు జోగారావు, రాజులమ్మ, శ్రీను పాల్గొన్నారు. జి.మాడుగులలో జరిగిన వేడుకల్లో తెదేపా నాయకులు చిట్టిబాబు, కొండలరావు, కళ్యాణం, రామరాజు పాల్గొన్నారు. చింతపల్లిలో ఆ పార్టీ నాయకులు చల్లంగి జ్ఞానేశ్వరి, పూర్ణచంద్రరావు, రీమల ఆనంద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఎంవీవీ ప్రసాద్ ఆధ్వర్యంలో పెదబరడ పంచాయతీ నరహరివీధిలోని వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. చల్లంగి లక్ష్మణరావు, బేతాళుడు పాల్గొన్నారు. సంకాడ పంచాయతీ కుమ్మరాపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంవీవీ ప్రసాద్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మండల తెదేపా అధ్యక్షుడు పి.కొండలరావు, గంటా నళిని పాల్గొన్నారు. గూడెంకొత్తవీధిలో టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కళి కళ్యాణి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

అరకులోయ వేడుకల్లో ఆర్టీసీ జోన్ ఛైర్మన్ దొన్నుదొర, నాయకులు

చింతపల్లిలో కేక్ కోస్తున్న తెదేపా నాయకులు

జంతు సంరక్షణతోనే జీవవైవిధ్యం

చింతపల్లి, న్యూస్‌టుడే: జంతు సంరక్షణతోనే జీవవైవిధ్యం ముడిపడి ఉందని లోతుగెడ్డ పశువైద్యాధికారిణి డాక్టర్ సౌజన్యదేవి అన్నారు. వంగసార గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం జంతు సంక్షేమం, వాటి పరిరక్షణకు అమల్లో ఉన్న చట్టాలు, వన్యప్రాణుల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. వైద్యాధికారి డాక్టర్ ఉపేంద్ర, ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావు, ఉపాధ్యాయులు, పశుసంవర్ధకశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వంగసారలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పశువైద్యాధికారిణి సౌజన్యదేవి

డౌనూరులో మాట్లాడుతున్న పశువైద్యాధికారి రాజేష్‌కుమార్

కొయ్యూరు, న్యూస్‌టుడే: జీవజంతు కళ్యాణ్ దివస్ సందర్భంగా డౌనూరు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు జంతు సంక్షేమంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పశువైద్యాధికారి మాట్లాడుతూ.. 1972లో జంతుసంరక్షణ చట్టాన్ని ప్రభుత్వం చేసిందన్నారు. జంతువులను ఉద్దేశపూర్వకంగా, నిర్లక్ష్యంగా బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులవుతారన్నారు. ధర్మవరం, రామన్నపాలెం, చిట్టింపాడు గ్రామాల్లోని 18 కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేశారు. హెచ్ఎం రవికుమార్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

(c) eenadu

2027, జులై నాటికి వంతెన ప్రారంభిస్తాం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: గుంటూరు నగరంలోని రైల్వే వంతెన పనులను 2027, జులై నాటికి పూర్తి చేసి ప్రారంభిస్తామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. వంతెన నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. రైల్వే పట్టాలపై ఉన్న వంతెన కూల్చివేత పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. త్వరలోనే వంతెనను పూర్తిగా కూల్చివేస్తారన్నారు. దీనిని తొలగించేందుకు 17 మంది ఉన్నతాధికారుల నుంచి సంతకాలు అవసరం అయ్యాయన్నారు. రెండు నెలలకు పైగా తీవ్రంగా కృషి చేస్తేనే అనుమతులు సాధించామన్నారు. ఇలాంటి వాస్తవాలు తెలియకుండా కొందరు మాట్లాడే మాటలను, సృష్టించే అపోహలను ప్రజలు నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

వంతెన పనులు పరిశీలిస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

సమన్వయంతో గణతంత్ర వేడుకలు నిర్వహించాలి

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో నిర్వహించే గణతంత్ర వేడుకలను విజయవంతం చేయటానికి అధికారులందరూ సమన్వయంతో సాగాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు. శుక్రవారం ఈ వేడుకల కోసం జరగుతున్న ఏర్పాట్లను ఆమె ఎస్పీ వకుల్ జిందాల్, అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ సెక్యూరిటీ లైజనింగ్ సమావేశంలో అధికారులతో భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా బెటాలియన్ జవాన్లు, పోలీసులు పరేడ్ రిహార్సల్స్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌డబ్ల్యూ ఎస్పీ ఆరిఫ్ అఫీజ్, గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, మున్సిపల్ కమిషనర్ మయూరి అశోక్, జిల్లా అదనపు ఎస్పీ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
అమరావతి
గుంటూరు
శనివారం జనవరి 24, 2026

రోగులతో ఆప్యాయంగా మాట్లాడండి

- అప్పుడే వైద్య వృత్తికి సార్థకత
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: 'వైద్యులు చికిత్స అందించడమే కాదు.. రోగులతో మాట్లాడేందుకు కాస్త సమయం కేటాయించాలి. వారిలో ధైర్యం నింపాలి. అప్పుడే వృత్తికి సార్థకత చేకూరుతుంది' అని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు అన్నారు. చినకాకాని వద్ద ఉన్న ఎన్నారై వైద్యశాల, మెడికల్ కళాశాలలో ఆడిటోరియం, క్యాథ్‌ల్యాబ్‌లను ఆయన ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అభ్యర్థికి తెలుగు భాష వస్తేనే ఉద్యోగం ఇస్తామన్న నిబంధనను ఉభయ తెలుగు రాష్ట్రాల సీఎంలు అమల్లోకి తేవాలని, తెలుగులోనే జనంతో ఉత్తరప్రత్యుత్తరాలు చేయాలన్నారు. 'ఈనాడు' పత్రిక ద్వారా మాతృభాషకు విశేష సేవ చేసిన రామోజీ రావుకు అదే గొప్ప నివాళి అవుతుందన్నారు.

క్యాథ్‌ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, చిత్రంలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

మోదీనా..? అద్వాణీనా..?

మీరు జీవితంలో ఎదుర్కొన్న అతిపెద్ద సవాల్ ఏంటి? దాన్ని ఎలా అధిగమించారు అని భావన అనే విద్యార్థిని ప్రశ్నించగా.. '2014లో యువ నాయకుడి సారథ్యంలో ఎన్నికలకు వెళ్లాలన్న అంశంపై చర్చ జరిగింది. అద్వాణీ.. మోదీలో ఎవరో ఒకరికి మద్దతు ఇవ్వాల్సిన పరిస్థితి. అద్వాణీ నాకు గురుతుల్యులు. ఆ సమయంలో పార్టీ విజయానికి మోదీ నాయకత్వం కీలకం. అప్పుడు తీవ్ర మానసిక సంఘర్షణకు గురయ్యాను. చివరికి 'నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్స్ట్.. సెల్ఫ్ లాస్ట్' అనే సిద్ధాంతంతో ఆలోచించి మోదీకి మద్దతు ఇచ్చాను' అని పేర్కొన్నారు.

యువతలో నచ్చింది.. నచ్చనివి ఇవే..

నేటి యువతలో మీకు నచ్చిన, నచ్చని అంశాలు ఏమిటని విజయవాణి అడగ్గా.. 'గతంలో మాదిరిగా అనవసరపు ఆందోళనలు, సమ్మెలకు దిగకుండా చదువుపై దృష్టి పెట్టడం మంచి అంశం. కొంత మంది ప్రేమ పేరుతో చంపడం లేదా ఆత్మహత్యలకు పాల్పడడం, మత్తు పదార్థాలు వినియోగించడం, తల్లిదండ్రులపై నిర్లక్ష్య ధోరణి వంటి అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి' అని సమాధానం ఇచ్చారు.

ఆలోచనలు ఘనం.. ఆవిష్కరణల వనం

- విజ్ఞాన్స్‌లో ఘనంగా ఏపీ స్పేస్ టెక్ సమిట్ - 2026
- వైవిధ్య అంతరిక్ష ప్రాజెక్టులతో ఆకట్టుకున్న చిన్నారులు

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - పొన్నూరు

ఆలోచనలు మెరిశాయి.. ఆవిష్కరణలు ఆకట్టుకున్నాయి.. అడుగడుగునా ఉట్టిపడిన ప్రతిభ, అంతకు మించి కళ్లకు కట్టిన చిన్నారుల ఉత్సుకత. . వెరసి వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా సాగుతోన్న ఏపీ స్పేస్ టెక్ సమిట్ - 2026 కార్యక్రమంలో రెండోరోజైన శుక్రవారం వైవిధ్య అంతరిక్ష ప్రాజెక్టులు సందడి చేశాయి. రక్షణ సిబ్బందికి అవసరమైన నిఘా పరికరాన్ని ఒకరు సిద్ధం చేయగా... వ్యోమగాములు భూమి పైకి తక్కువ ఖర్చుతో చేరేలా మరో బృందం రూపొందించిన విధానం ప్రత్యేకంగా నిలిచింది.. మార్స్‌పై మొక్కల పెంపకంతో ఇంకొకరు, విపత్తులను గుర్తించే ఉపగ్రహాల నమూనాతో మరికొందరు.. ఇలా విభిన్న ఆలోచనలకు రూపమివ్వడం విశేషం. మధ్యాహ్నం విజ్ఞాన్స్ గ్రీన్‌ఫీల్డ్స్‌లో కెమికల్ రాకెట్ లాంచింగ్స్ ఈ సమిట్‌లోనే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

డిజాస్టర్ ప్రిడిక్టబుల్ శాటిలైట్

ఉపగ్రహాల్లోని థర్మల్ సెన్సార్లు ఉష్ణోగ్రతలను అధ్యయనం చేస్తుంటాయి. ఆ త్రీడీ మోడల్‌లో దీన్ని రూపొందించారు. అగ్నిపర్వతాల విస్ఫోటనానికి ముందు ట్రాన్స్‌మీటర్లు, సెన్సార్ల ద్వారా ఉపగ్రహాలు ముందస్తుగా గుర్తించడానికి వీలుగా ఈ ప్రాజెక్టు రూపొందించారు. భూకంపాలకు ల్యాండ్ స్లైడ్, సునామీలకు వేవ్ స్లైడ్ సెన్సార్లను వినియోగించుకోవచ్చు.

హనీష్ (హైదరాబాద్)

ఫెర్రో ఫ్లూయిడ్ సిస్టమ్

అంతరిక్షం నుంచి భూమికి వ్యోమగాములు ప్రయాణించే క్యాప్సూల్‌కు అధిక ఇంధనం అవసరం లేకుండా దీన్ని తీర్చిదిద్దారు. క్యాప్సూల్‌లో ఫెర్రో ఫ్లూయిడ్ వినియోగించి.. ఎలక్ట్రోమేగ్నటిక్ సర్క్యూట్ లోపల నుంచి క్యాప్సూల్‌ను ప్రవేశింపజేయడం వల్ల ఇంధన వ్యయం తగ్గడంతో పాటు.. భూమి సమీపానికి చేరేటప్పుడు వేగాన్ని నియంత్రించేలా దీన్ని తీర్చిదిద్దారు.

ఆకాష్, రణధీర్ (విజ్ఞాన్ గ్లోబల్ స్కూల్, మదీనాగూడ, హైదరాబాద్)

ఉపగ్రహం డాకింగ్ సిస్టమ్

ఐఎస్ఎస్‌లో డాకింగ్ అనేది కీలకమైన ప్రక్రియ. అందులో ఎలాంటి లోపం జరిగినా తీవ్ర ప్రమాదాలకు ఆస్కారం ఉంటుంది. ప్రస్తుతం డాకింగ్ ప్రక్రియ ఎలా జరుగుతోంది? అందులో ఎలాంటి మార్పులు చేస్తే సత్ఫలితాలు సాధించవచ్చో వివరాలతో ఈ ప్రాజెక్టు రూపొందించారు.

ధ్రువ్, చాణక్య

జటాయు (రక్షణశాఖ సిబ్బందికి నిఘా పరికరం)

నిరుపయోగంగా ఉన్న వస్తువులతో తయారు చేశారు. పక్షి ఆకారంతో ఉన్న ఇది రక్షణ శాఖ సిబ్బందికి నిఘా పరికరంగా ఉపయోగపడుతుంది. శత్రుస్థావరాల వద్ద పరిస్థితిని ప్రత్యక్షంగా వీక్షించేలా సెన్సార్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారు. చెట్ల కొమ్మలపై వాలేందుకు అనువుగా తీర్చిదిద్దారు. ఇందుకు రూ.600 వ్యయమైంది.

ప్రియాన్షు ఘోష్, శ్రేయాష్ (గీతం, విశాఖపట్టణం)

మార్స్‌పై మొక్కలను ఇలా పెంచవచ్చు

మార్స్‌పై విభిన్న వాతావరణ పరిస్థితి ఉంటుంది. మొక్కలు పెరగడానికి అనువుగా ఉండదు. ఆ సమస్యను అధిగమించేందుకు హైడ్రోఫోనిక్స్ విధానంలో మొక్కలు పెంచేలా రూపొందించారు. యూవీ లైట్లతో అవసరమైన సూర్యరశ్మి, మొక్కల రక్షణకు గ్రీన్‌హౌస్.. ఇలా అనేక ఏర్పాట్లు ఇందులో ఉన్నాయి.

- ప్రశంసాబెన్ని, సహస్ర, ఓజస్వి (శుభానికేతన్ స్కూల్, కాకినాడ)

రక్షణశాఖ నాలుగు ఉపగ్రహాలివే..

రక్షణశాఖ ప్రధానంగా కమ్యూనికేషన్, స్పై, నావిగేషన్, ఎర్లీ వార్నింగ్ శాటిలైట్స్ ఉపయోగిస్తుంది. శత్రువుల కదలికలను ఏ విధంగా పసిగడుతుంటాయి.. ఇతర దేశాల యుద్ధ విమానాలను నియంత్రించడంలో వీటి పాత్ర ఎలా ఉంటుంది.. అనే వివరాలతో రూపొందించారు. దీన్ని తయారు చేయడానికి వారం రోజుల సమయం పట్టగా, రూ.5 వేల వరకు వ్యయమైంది.

భవిక, కేతన, ధనుశ్రీ (హైదరాబాద్)

చెత్త సేకరణలో రాష్ట్ర స్థాయిలో పొన్నూరు అగ్రస్థానం

పొన్నూరు, న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పాటు, ఇంటింటి చెత్త సేకరణలో పొన్నూరు పురపాలక సంఘం రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆ శాఖ ఉన్నతాధికారులు ప్రకటించారు. గత వైకాపా పాలనలో చెత్త సమస్యతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ కమిషనర్ ఎం.రమేషుబాబుతో చెత్త సేకరణపై చర్చించి.. ఇంటింటికి వెళ్లి సేకరించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మహిళలు కూడా చెత్తను రహదారిపై పడేయకుండా కార్మికుల చేతికి ఇవ్వడంతో పరిసరాలు శుభ్రంగా మారాయి. కొంత కాలం కిందట ప్రభుత్వం ఫోన్ నంబరు ద్వారా చెత్త సేకరణపై అభిప్రాయాలను సేకరించింది. అందులో 1,169 మందిని ప్రశ్నించగా.. ఇంటింటికి వచ్చి చెత్త సేకరిస్తున్నారని 89 శాతం, చెత్తను సేకరించడం లేదని 11 శాతం, ముఖ్య ప్రాంతాల్లో చెత్త కుప్పలు తొలగిస్తున్నారని 79.5 శాతం, సక్రమంగా తొలగించడం లేదని 20.5 శాతం మంది సమాధానం చెప్పినట్లు అధికారులు వెల్లడించారు.

చెత్త తరలింపును పరిశీలిస్తున్న కమిషనర్ రమేషుబాబు

- ప్రతి రోజు చెత్త సేకరణ: 30 మెట్రిక్ టన్నులు..
- కార్మికుల సంఖ్య :150

ఒక్కో ఖాతాకు.. రూ.60వేలు

స్థాయిని, వ్యక్తిని బట్టి వెచ్చించిన సూర్య

ఈనాడు, అమరావతి: బెట్టింగ్, సైబర్ నేరాలకు ఉపయోగించే అద్దె ఖాతాలను తెరిపించేందుకు ఒక్కో దానికి రూ.60వేల వరకు వివిధ స్థాయిల్లో కమీషన్ల రూపంలో మోసగాళ్లు వ్యయం చేస్తున్నారు. ఇటీవల విజయవాడలో వెలుగుచూసిన మ్యూల్ ఖాతాల కేసు దర్యాప్తులో పలు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. నిందితులు సూర్య (ఏ1), సౌభాగ్యలక్ష్మి (ఏ4) మూడు రోజుల కస్టడీ శుక్రవారంతో ముగిసింది. వీరిని మూడో ఏసీజేఎం కోర్టులో న్యాయాధికారి ఎదుట పోలీసులు హాజరుపర్చారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు.

ఆ ముగ్గురి నుంచే అధికం.. నల్లమేకల వేణుగోపాల్, గోపీకృష్ణ, మౌలాలి కీలకపాత్ర పోషించినట్లు తేలింది. అప్పట్లో ఓ ప్రైవేటు బ్యాంకులో పనిచేసిన మౌలాలి 80 నుంచి 90 వరకు, గోపీకృష్ణ.. 40, వేణుగోపాల్ 17 ఖాతాలు తెరిపించి సూర్యకు అందజేశారు. ప్రతి ఖాతాదారుడికి రూ.10వేలు, కృష్ణారెడ్డికి రూ.20 వేలు, మౌలాలికి రూ.25వేల వంతున సూర్య సర్దుబాటు చేసేవాడు. తనకు వచ్చే 0.5శాతం కమీషన్‌లో నుంచి ఇలా ప్రతి అంచెలోని వ్యక్తికి అందజేసేవాడు. ఫిలిప్పీన్స్‌లో ఉన్న ప్రవంతికి ఎంత ముట్టేది? అన్నది ఇంకా తేలలేదు. పల్నాడు జిల్లాకు చెందిన వేణుగోపాల్, గోపీకృష్ణ, మౌలాలిని కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. వీరి కోసం గాలిస్తున్నారు. మాజీ బ్యాంకు ఉద్యోగి అయిన మౌలాలి.. నగరంలో ఉన్న ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి కూడా మాయమాటలు చెప్పి ఖాతాలు తెరిపించినట్లు దర్యాప్తులో తేలింది.

నిండని ఖజానా.. మెండుగా నజరానా..

జీఎంసీ రెవెన్యూ విభాగంలో కొందరు సిబ్బంది ఇష్టారాజ్యం

ఈనాడు - అమరావతి

కొల్లి శారద మార్కెట్ ఆశీలు వసూలు టెండరును గతేడాది జూన్‌లో ఓ గుత్తేదారు రూ.60 లక్షలకు దక్కించుకున్నారు. వారం వ్యవధిలో పాత మొత్తంలో 1/4వ వంతు చెల్లించారు. మిగిలింది మూడు నెలలకోసారి చెల్లించాల్సి ఉండగా ఎగ్గొట్టేశారు. గత ఏడు నెలలుగా రూ.44.50 లక్షల బకాయి పేరుకుపోయింది. ఉన్నతాధికారుల నోటీసులకు స్పందించడం లేదు. రెవెన్యూ విభాగంలోని ముగ్గురు సిబ్బంది అతనికి అండగా ఉన్న విషయం బహిరంగ రహస్యం.

గాంధీపార్కు పక్కనే ఉన్న వేంకటేశ్వర విజ్ఞాన మందిరం ఎదురుగా ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ బాధ్యతను గతేడాది ఏప్రిల్‌లో దక్కించుకున్న గుత్తేదారు అనంతరం విముఖత చూపించారు. అంతే. . జీఎంసీ రెవెన్యూ విభాగం రూ.3 లక్షల ధరావతు సొమ్ము వెనక్కి ఇచ్చేసింది. నిబంధనలకు విరుద్ధంగా గెజిట్ నోటిఫికేషన్ షరతులను తుంగలో తొక్కి నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

సొంత లాభం కోసం జీఎంసీ ఆదాయానికి గండి కొట్టేయడం.. జేబులు నింపుకోవడానికి గుత్తేదారులతో చేతులు కలపడం ద్వారా రెవెన్యూ విభాగం దారి తప్పుతోంది.

అదనపు కమిషనర్ హెచ్చరికలను లెక్క చేయకుండా అడ్డదారిలో కథ నడిపిస్తూ.. ఖాళీ స్థలాల పన్ను, ఆస్తి పన్ను పేరు మార్పు, మదింపు... ఇలా ఏ పనికైనా ఒక రేటు నిర్ణయించేసింది. కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన ఫీజులతోపాటు.. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు అదనంగా ముట్టజెప్పాల్సిన పరిస్థితి. ఇందుకోసం ప్రతి ఒక్కరూ ఇద్దరి నుంచి ముగ్గురు సహాయకులను నియమించుకోవడం గమనార్హం. రెవెన్యూ విభాగంలో ఎలాంటి పత్రాలు కావాలన్నా. . ఏ పని జరగాలన్నా.. వీరిని కలవాల్సిందే. కొంత మంది ఆర్ఐల లాగిన్లు వారి సహాయకుల వద్దే ఉన్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

ఇదెక్కడి చోద్యం

నగరపాలక సంస్థ ఖజానా నింపాల్సిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఇందుకు భిన్నంగా గుత్తేదారులను వెనకేసుకొస్తున్నారు. నెలల తరబడి బిల్లులు చెల్లించకపోయినా పెద్ద మనసు చూపుతున్నారు. డీసీలు పర్యవేక్షణను గాలికొదిలేయడం, ఏసీ మీదే ఒత్తిడి పడడం.. ఈ క్రమంలో ఆర్ఐలు ఆడిందే ఆటగా తయారవడం వెరసి రెవెన్యూ విభాగం పనితీరు గాడి తప్పింది. చివరకు పన్నుల వసూళ్లలో షోకాజ్ నోటీసులిచ్చినా.. స్పందన అంతంతమాత్రంగానే ఉంటోంది. మరో రెండు నెలల్లో డిమాండ్‌కు తగ్గట్టుగా వసూళ్ల లక్ష్యాన్ని పూర్తి చేయాలని స్పష్టంగా నిర్దేశించినా.. నత్త నడకను తలపిస్తుండడం గమనార్హం. ఎక్కువమంది ఏళ్ల తరబడి ఒకేచోట పాతుకుపోవడం, ఆదాయం వచ్చే ప్రాంతాల కోసం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పోటీ పడుతుండడం గమనార్హం.

మీ నైపుణ్య శిక్షణకు.. మీకోసం

రుణం పొందొచ్చు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే

మారుతున్న ఆధునిక యుగంలో ఉద్యోగం, ఉపాధి కావాలంటే నైపుణ్యాలు తప్పనిసరి. అటువంటి నైపుణ్య శిక్షణలు అందించే సంస్థలు అనేకం ఉన్నాయి. అందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన సంస్థల్లో నైపుణ్య శిక్షణ పొందాలనుకునే వారికి ప్రభుత్వం రుణ సదుపాయాన్ని అందిస్తుంది. అవకాశం వచ్చినా ఆర్థిక ఇబ్బందుల కారణంగా యువత మధ్యలోనే వెనుదిరుగుతున్నారు. ఈ క్రమంలో యువత ప్రభుత్వం అందిస్తున్న రుణాన్ని సద్వినియోగం చేసుకుని నైపుణ్య శిక్షణ పొందొచ్చు.

ఆ సంస్థల్లో సీటు వస్తే..

శిక్షణ పొందే విద్యార్థులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు నైపుణ్యం కింద రుణాలు మంజూరు చేస్తారు. నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే ధ్రువపత్రాలు, డిప్లొమా, డిగ్రీ కోర్సులకు సంబంధించి బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయి. ఐటీఐ, పాలిటెక్నిక్, గుర్తింపు పొందిన యూనివర్సిటీలు, టెక్నికల్, నాన్‌టెక్నికల్ విభాగాల్లో ఎన్ఎస్‌క్యూఎఫ్ ప్రమాణాలతో ఉన్న సంస్థల్లో సీటు వస్తే రుణాన్ని పొందేందుకు అర్హులు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా సంస్థల వివరాలను స్పష్టం చేశాయి. ట్యూషన్స్, పరీక్షలు, ప్రయోగశాలలు, సామగ్రి, పుస్తకాలు తదితర వాటి కోసం రుణాలు ఉపయోగపడతాయి.

రూ.50 వేల నుంచి రూ.7.50 లక్షల వరకు

క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ స్కీమ్ ఫర్ స్కిల్ డెవలప్‌మెంట్ కింద రూ.4 లక్షల వరకు ఎటువంటి పూచీకత్తు అవసరం లేకుండానే రుణం అందిస్తారు. వీటి కోసం విద్యాలక్ష్మి పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి. రూ.4 లక్షల వరకు మార్జిన్ అవసరం లేదు, ఆపై రుణం తీసుకుంటే 5 శాతం మార్జిన్ సమకూర్చుకోవాలి. రూ.50 వేల రుణానికి మూడేళ్లు, రూ.50 వేల నుంచి రూ.లక్షకు ఐదేళ్లు, రూ.లక్ష నుంచి రూ.7.5 లక్షల వరకు ఏడేళ్ల లోపు కట్టుకోవచ్చు.

ప్లాట్ల కేటాయింపుపై అసంతృప్తి

ఈనాడు-అమరావతి, తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని ప్రాంతంలో రైతులకు ప్లాట్లను ప్రాధాన్యం లేని ప్రాంతాల్లో ఇస్తున్నారంటూ ఏడుగురు రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. ఇటీవల భూములిచ్చిన వారికి, ప్రత్యామ్నాయ ప్లాట్లు ఇవ్వాల్సిన వారికి శుక్రవారం సీఆర్డీఏ అధికారులు ఈ-లాటరీ నిర్వహించారు. ఉదయం 12 గ్రామాలవారికి, మధ్యాహ్నం ఉండవల్లి రైతులకు లాటరీ తీశారు. ఉదయం లాటరీలో మందడం, వెలగపూడి, ఉద్ధండరాయుని పాలెం రైతులు.. వారి గ్రామాల పరిధిలోనే ప్రాధాన్యం ఉన్న ప్రాంతాల్లో ప్లాట్లు కేటాయించాలని కోరారు. ప్రస్తుతం కేటాయిస్తున్నవి అనుకూలంగా లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. పెనుమాక, ఉండవల్లి గ్రామాలవారికి వెలగపూడి, మందడంలో ప్లాట్లు ఇచ్చి.. . స్థానికులకు మారుమూల ప్రాంతాల్లో కేటాయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏయే ప్రాంతాల్లో ప్లాట్లు ఉన్నాయో లాటరీకి ముందు ఎల్‌పీఎస్ మ్యాపుల్లో చూపిస్తామని చెప్పిన అధికారులు.. ఇప్పుడు గ్రౌండ్ ఫ్లోర్‌కు వెళ్లి చూసుకోమని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. మ్యాప్‌లో ప్లాట్లు చూసుకునేవరకు ఈ-లాటరీ నిలిపేయాలని కోరారు. అక్కడికెళ్లి మ్యాప్‌లు పరిశీలించిన రైతులు.. . వెలగపూడిలో 20 వేల గజాల నివాస స్థలం ఖాళీగా ఉండగా... ఇటీవల 10 వేల గజాలను వేరే గ్రామానికి చెందినవారికి కేటాయించారని, మిగిలింది తమకు ఇవ్వాలని కోరారు. ప్రాధాన్యం లేనిచోట, మలుపులు, శ్మశానాల పక్కన, దక్షిణం బజారు ఉన్న ప్లాట్లను ఇస్తున్నారని, సీఆర్డీఏ అధికారులు సరైన సమాధానం చెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేసి బయటకు వెళ్లిపోయారు. దీంతో అధికారులు మిగిలినవారికి ప్లాట్ల కేటాయింపు పూర్తి చేశారు.

లాటరీ వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఫిబ్రవరిలో ప్రారంభించనున్న ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వర్సిటీ రిజిస్ట్రార్ ఎం.వి.రమణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. చిరుధాన్యాలు- ఉత్పత్తి, విలువ ఆధారిత ఉత్పత్తులు, వర్మీ కంపోస్ట్-ఉత్పత్తి, సేంద్రియ సూత్రీకరణలు కోర్సుల్లో ప్రవేశానికి ఫిబ్రవరి 7 లోపు రూ.1,500 చొప్పున ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు అర్హులన్నారు. పూర్తి సమాచారం కోసం www.angrau.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 7 గంటల్లోపు 90632 19959, 94413 55595, 80960 85560 నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

(c) eenadu

బైబిల్ మిషన్ మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

❖ రేపటి నుంచి ప్రార్థనలు

విశ్వాసుల కోసం ఏర్పాటు చేసిన పందిళ్లు

పెదకాకాని, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట ప్రాంగణంలో ఈ నెల 25 నుంచి బైబిల్ మిషన్ 88వ మహోత్సవాలు ప్రారంభకానున్నాయి. విశ్వాసుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కన్వీనర్ రెవరెండ్ జె.శామ్యూల్ కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. మూడు రోజుల పాటు మహోత్సవాలు జరుగనున్నాయి. దేశ, విదేశాల నుంచి వచ్చే విశ్వాసుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని పందిళ్లు, తాగునీరు, వసతి, భోజనం వంటి మౌలిక సౌకర్యాలను ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వైద్య, విద్యుత్తు, అగ్నిమాపక శాఖ అధికారులు, సీసీ కెమెరాల నిఘాతో పోలీసులు బందోబస్తు కొనసాగనుంది. తొలి రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు తిరిగి సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 వరకు ప్రార్థనలు ఉంటాయి.

ప్రజలను సన్మార్గంలో నడిపించేందుకే..

ప్రభు బోధనలు అందిస్తూ ప్రజలను సన్మార్గంలో నడిపించడమే ఈ మహోత్సవాల ముఖ్య ఉద్దేశమని కన్వీనర్ రెవరెండ్ జె.శామ్యూల్ కిరణ్ తెలిపారు. ప్రేమ, దయ, త్యాగం, క్షమాగుణం వంటి లక్షణాలు ప్రతి ఒక్కరూ అలవర్చుకునేందుకు ఈ ప్రాంగణం దోహదపడుతుందని చెప్పారు.

28న ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఆర్టీసీలో ఐటీఐ అప్రెంటిస్‌షిప్ చేసేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి.. ఎంపికైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 28న విజయవాడ విద్యాధరపురంలోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీలో హాజరుకావాలని జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఐటీఐ మార్కుల జాబితా, ఎన్‌సీవీటీ, కుల ధ్రువీకరణపత్రం, ఆధార్‌కార్డు, ఎన్‌ఎస్ఎస్/స్పోర్ట్స్, దివ్యాంగులైతే సంబంధిత సర్టిఫికెట్లు, పాన్‌కార్డు లేదా డ్రైవింగ్ లైసెన్సులతోపాటు ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్టు తీసుకురావాలన్నారు. వివరాలకు 73829 00591, 73829 00299, 79897 90054 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

అంతరిక్షమే... నాలుగో యుద్ధ క్షేత్రం

డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్ డాక్టర్ జి.సతీష్‌రెడ్డి

ఈనాడు, అమరావతి - న్యూస్‌టుడే, పొన్నూరు: 'అంతరిక్షం కేవలం పరిశోధనలకే పరిమితం కాదు. నేడు దేశ రక్షణలో అంతర్భాగమైంది. భూమి (ఆర్మీ), ఆకాశం (ఎయిర్ ఫోర్స్), నీరు (నేవీ) తర్వాత అంతరిక్షమే నాలుగో యుద్ధ క్షేత్రం..' అని డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక సలహాదారు డాక్టర్ జి.సతీష్‌రెడ్డి చెప్పారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీ వేదికగా విజ్ఞాన్, ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ, అనంత్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్-2026'లో శుక్రవారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జి.సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఒక్క క్షణం అంతరిక్ష సాంకేతికత నిలిచిపోతే.. మన కమ్యూనికేషన్ వ్యవస్థ, బ్యాంకింగ్, రవాణా, వ్యవసాయం, చివరికి టీవీ ఛానెల్స్ కూడా మూతపడతాయన్నారు. సామాన్యుడి దైనందిన జీవితం స్తంభించిపోతుందని చెప్పారు. 2016లో మన దేశంలో కేవలం 458 స్టార్టప్‌లే ఉండేవని ఇప్పుడా సంఖ్య 2 లక్షలకు చేరువలో ఉందన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య, కులపతి పావులూరి సుబ్బారావు, ఏపీ స్పేస్‌టెక్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ వి.శేషగిరిరావు, ఏపీ స్పేస్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు, సీఈవో మేఘన కూరపాటి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి, వేదికపై శేషగిరిరావు, సుబ్బారావు, కృష్ణకిశోర్

● విజ్ఞాన్ యూనివర్సిటీతో బెంగళూరులోని అమ్మో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఓపెల్ ఆర్బిట్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, న్యూఢిల్లీలోని సాటెక్ ఇండస్ట్రీ అసోసియేషన్ ఇండియా, హైదరాబాద్‌లోని క్యాలిబస్ ఫార్మా సొల్యూషన్స్ వంటి కంపెనీలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

● సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్ పోటీల్లో మొదటి బహుమతిని తిరుపతిలోని అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కాలేజీ (అటానమస్) విద్యార్థులు వై.కళ్యాణ్‌రెడ్డి, కె.జోతిర్మయి, కె. పవన్‌సాయికుమార్, ఆచార్, కె.లిలిత్, సి. సాయి, చరిత్ర్, ఎస్.సాహిత్య; ద్వితీయ బహుమతిని గుడివాడలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు సిహెచ్. శరత్ చంద్రిక, సుదర్శన్, వై.శ్రీరామ్ చరణ్, వి.జయచంద్ర, కె. పుల్లయ్య, ఎన్.వర్షిణి గెలుచుకున్నారు.

పరిశోధన రంగంలో సిబార్ ముందడుగు

తక్కెళ్లపాడు(పెదకాకాని), న్యూస్‌టుడే: దంతవైద్య పరిశోధన రంగంలో సిబార్ ముందడుగు వేసిందని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ తెలిపారు. తక్కెళ్లపాడులోని సిబార్ దంత వైద్య కళాశాలలో కొత్తగా ఏర్పాటు చేసిన డిజిటల్ డెంటిస్ట్రీ ల్యాబ్‌ను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల్లో వైద్య పరిశోధనలకు తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఇందుకోసం అంతర్జాతీయ సంస్థలు, విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందం చేసుకున్నామన్నారు. యాజమాన్యాలు వాటిని సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలన్నారు. సిబార్ డీన్ లింగమనేని కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. కంప్యూటర్ ఆధారిత డిజైన్ సహాయంతో కృత్రిమ దంతాలను అమర్చడం, స్మైల్ డిజైనింగ్‌కు డిజిటల్ డెంటిస్ట్రీ దోహదపడుతుందని చెప్పారు. సిబార్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమోహన్, ప్రిన్సిపల్ డాక్టర్ రమణారెడ్డి, భారత దంతవైద్య మండలి సభ్యురాలు డాక్టర్ రేవతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ల్యాబ్ ప్రారంభిస్తున్న చంద్రశేఖర్, పక్కన కృష్ణప్రసాద్, కృష్ణమోహన్

చంటిబిడ్డతో పరీక్షకు హాజరు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఎన్ని అవాంతరాలు ఎదురైనా పరీక్షలో పాస్ కావాలనే సంకల్పంతో ఓ మహిళ చంటిబిడ్డతో పరీక్షకు హాజరైంది. తూర్పుగోదావరి జిల్లా గోకవరం పరీక్షా కేంద్రంలో ఏఎన్‌యూ దూరవిద్యాలో నిర్వహిస్తున్న బీఏ పరీక్షకు మూడు నెలల చంటి బిడ్డతో మంగాదేవీ శుక్రవారం హాజరైంది. బిడ్డను పక్కనే పడుకోబెట్టి పరీక్ష రాసింది. తల్లిగా బాధ్యతలు నిర్వహిస్తూనే విద్యాభ్యాసాన్ని కొనసాగించాలనే పట్టుదల, నిబద్ధతతో పలువురికి ఆదర్శంగా నిలిచింది.

చంటి బిడ్డను పక్కన పెట్టుకుని పరీక్ష రాస్తున్న మంగాదేవి

రాజ్యాంగాన్ని రక్షించకపోతే హక్కులు కోల్పోతాం

మాట్లాడుతున్న రమేష్ పట్నాయక్, సుబ్బారావు, ప్రభాకర్, ఈశ్వరయ్య, నాగేశ్వరరావు, అజయ్‌కుమార్, మాల్యాద్రి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: భాజపా అనుసరిస్తున్న మతోన్మాద, మనువాద విధానాలకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలని ఏపీ రాష్ట్ర విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్, అఖిల భారత విద్యా హక్కుల వేదిక ఉపాధ్యక్షుడు రమేష్ పట్నాయక్ అన్నారు. ఆల్ ఇండియా దళిత రైట్స్ మూమెంట్ (ఏఐడీఆర్‌ఎం), దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) జాతీయ సమితి సమావేశాలు శుక్రవారం గుంటూరులో ప్రారంభమయ్యాయి. కొత్తపేటలోని సీపీఐ కార్యాలయంలో మనుస్మృతి-భారత రాజ్యాంగం-అంబేడ్కర్ ఆలోచన అనే అంశంపై సదస్సులో రమేష్ పట్నాయక్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్మిక, రైతుల, మహిళల, దళితుల ఉద్యమాలు కేవలం ఆర్థిక డిమాండ్లకే పరిమితం కాకుండా భాజపా అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా సాగాలన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించకపోతే హక్కులను కోల్పోతామన్నారు. సమావేశంలో డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు, అధ్యక్షులు ప్రభాకర్, నాయకులు మాల్యాద్రి, అరుణ్‌కుమార్, మురళీధర్‌తోపాటు ఇతర రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రెండు జిల్లా కోర్టుల్లో పీపీల నియామకం

కోటేశ్వరరావు

సాంబశివరావు

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: గుంటూరు నగరంలో అదనపు జిల్లా న్యాయస్థానాల్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మూడో అదనపు జిల్లా న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా తన్నీరు సాంబశివరావు, కుటుంబ న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వెలిదండి చినకోటేశ్వరరావును నియమించింది. వీరిద్దరూ మూడేళ్లపాటు ఈ పదవుల్లో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నూతన వసతిగృహ భవన నిర్మాణానికి విరాళం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన నూతన వసతిగృహ భవన నిర్మాణానికి దాతలు కొమ్మినేని మహేశ్వరరావు, వెంకటేశ్వరరావులు రూ.6 లక్షల విరాళం అందజేశారు. పెదనందిపాడు మండలం రావిపాడుకు చెందిన వీరు విరాళం చెక్కును గుంటూరులో సమితి అధ్యక్షుడు మల్లెల హరీంద్రనాథ్ చౌదరి, కార్యదర్శి కన్నెగంటి బుచ్చయ్య చౌదరికి శుక్రవారం అందజేశారు. దాతలు మాట్లాడుతూ తల్లిదండ్రులు శేషమ్మ, లక్ష్మీనారాయణల గౌరవార్థం ఈ విరాళం అందజేశామన్నారు. కోశాధికారి కావూరి రవిచంద్ర, పెద్ది సాంబశివరావు, పోసాని వెంకటప్పయ్య, మైనేని సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

హరీంద్రనాథ్ చౌదరి, బుచ్చయ్యచౌదరిలకు చెక్కు అందజేస్తున్న మహేశ్వరరావు, వెంకటేశ్వరరావు

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	72,383
అమ్మకాలు:	79,560
నిల్వలు:	12,257

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	13,500-22,000
నంబర్ 5	13,500-22,000
341	14,000-24,500
సూపర్ 10	13,500-21,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-20,500
బాడిగ	14,000-23,000
దేవనూరు డీలక్స్	14,000-25,000
ఆర్మూర్	12,000-17,500

ఏసీ కామన్ వెరైటీ

334	13,500-19,500
నెంబర్5	13,500-21,000
341	13,000-22,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,500-20,000
బాడిగ	13,500-21,000
దేవనూరు డీలక్స్	14,000-22,000
తాలు	7,000-11,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

91.9 FM Vijayawada — ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు — శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

వైద్యుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

విజయవాడ(గవర్నర్‌పేట), న్యూస్‌టుడే: వైద్యుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏపీ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని డాక్టర్స్ డెమోక్రటిక్ ప్యానల్ ప్రకటించింది. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ నందకిషోర్, డాక్టర్ కార్తీక్ నేతృత్వంలో ఈ ప్యానల్ సభ్యులు శుక్రవారం విజయవాడలోని ఒక హోటల్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ తమ ప్యానల్ తరపున మొత్తం 13 మంది సభ్యులు పోటీ చేస్తున్నామని తెలిపారు. మా ప్యానల్ ఎన్నికల్లో విజయం సాధిస్తే ఏపీ మెడికల్ కౌన్సిల్‌కు సొంత భవనం నిర్మిస్తామన్నారు. ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ జయధీర్, డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి, డాక్టర్ అర్జున్‌కుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ జయశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తాడేపల్లిలోని కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.

ప్రిన్సిపల్‌పై కత్తితో పూర్వ విద్యార్థి దాడి

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌పై పూర్వ విద్యార్థి కత్తితో దాడి చేసిన సంఘటన ఇది. నల్లపాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పెద్దపలకలూరు సమీపంలోని ఎన్‌ఆర్‌ఐ జూనియర్ కళాశాలలో మూడేళ్ల కిందట పంగలూరి శివరామకృష్ణ ఇంటర్ చదివాడు. ప్రస్తుతం నగరంలోని ఓ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. అతడు ఇంటర్ చదివే సమయంలో ప్రవర్తన సక్రమంగా లేనందున ప్రిన్సిపల్ రామకృష్ణ హాస్టల్ నుంచి బయటకు పంపాడు. దాన్ని మనసులో పెట్టుకుని కక్షపెంచుకున్న శివరామకృష్ణ.. శుక్రవారం ఎన్‌ఆర్‌ఐ కళాశాలకు వెళ్లి ప్రిన్సిపల్‌ను కలిశాడు. ఇద్దరూ మాట్లాడుకుంటూ గది బయటకు వస్తున్న క్రమంలో వెంట తెచ్చుకున్న కత్తితో దాడి చేశాడు. అక్కడే ఉన్న సిబ్బంది అడ్డుకోవడంతో పరారయ్యాడు. బాధితుడు ప్రస్తుతం నగరంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. క్యాంపస్ ఇన్‌ఛార్జి మహేంద్ర ఫిర్యాదు మేరకు పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు.

యువత ఓటర్లుగా నమోదయ్యేలా ప్రేరణ

కలెక్టరేట్: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఈ నెల 25న ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో శుక్రవారం ఎన్నికల నమోదు అధికారులు, జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కల్పించేందుకు విభిన్న కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. యువతను ఇందులో భాగస్వాములను చేయాలని సూచించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 157, రిటైల్ ధర - 184, చికెన్ విత్‌స్కిన్ - 267, చికెన్ స్కిన్‌లెస్ - 304.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 257 చికెన్ స్కిన్‌లెస్ - 292.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 170, 179, 190 చికెన్ విత్ స్కిన్ - 330 చికెన్ స్కిన్‌లెస్ - 340.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా

నేడు, రేపు కమ్మ సామాజిక వర్గం కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ సామాజికవర్గం అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. గుంటూరు ఈనాడు కార్యాలయంలో (9వ లైను, పోలీసుస్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (24 జనవరి 2026, శనివారం), రేపు (25 జనవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
92475 20500 & 95501 28306
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

నృసింహస్వామి ఆలయ పాలక మండలి సభ్యుల ప్రమాణస్వీకారం

ప్రమాణ స్వీకారం చేస్తున్న కమిటీ సభ్యులు

మంగళగిరి గ్రామీణం, మంగళగిరి, న్యూస్‌టుడే: శ్రీలక్ష్మీనరసింహస్వామి ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణస్వీకారం శుక్రవారం దిగువ నరసింహస్వామి దేవస్థానంలో ఘనంగా జరిగింది. నూతనంగా ఎంపికైన మండలి సభ్యులతో కార్యనిర్వహణాధికారి (కమిషనర్) కోగంటి సునీల్ ప్రమాణస్వీకారం చేయించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేలా కృషి చేయాలని సూచించారు. సభ్యులుగా దీవి అనంత పద్మనాభాచార్యులు, మల్లాది వేదవతి, రుద్రు త్రిశూల, దామర్ల నాగలక్ష్మి, మాజేటి కృష్ణకుమారి, మేకల మోహనరావు, పేరం లీలావతి, గుర్రపుసాల శ్రీలక్ష్మి, కొక్కెరపాటి పూర్ణచంద్రరావు, బళ్ళ ఉమామహేశ్వరరావు, చెల్లూరి వీర వెంకట సత్యనారాయణ, తుల్లిమిల్లి రామకృష్ణ, భీమవరపు శేషిరెడ్డి మొత్తం 13 మంది బాధ్యతలు స్వీకరించారు. తర్వాత దిగువ నరసింహస్వామి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గంజి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మిర్చియార్డు వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు

మిర్చి వాహనాల రాకపోకలకు గోడ కొంత మేర తొలగించి దారి చేశారిలా..

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చియార్డు వద్ద నల్లపాడు రోడ్డులో వంతెన నిర్మాణంలో ఉన్న నేపథ్యంలో సీజన్ ప్రారంభమవుతున్నందున ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పడమర వైపు బి-బ్లాక్ వద్ద ఉన్న ప్రహరీని కొంతమేరకు తొలగించి వాహనాలు రాకపోకలు సాగించేలా ట్రాఫిక్ మళ్లిస్తున్నారు. సీజన్ ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్నందున యార్డుకు వచ్చే మిర్చి బస్తాల వాహనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో ఇవి మరింతగా పెరిగే అవకాశముంది. నల్లపాడు రోడ్డు వైపు ప్రస్తుతం వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అటువైపు రాకపోకలు సాగించాలంటే ట్రాఫిక్ సమస్యలు రెట్టింపు అవుతాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని మిర్చియార్డు పశ్చిమం వైపు ఉన్న గోడను తొలగించి వాహనాలు ఆదర్శనగర్ మీదుగా రాకపోకలు సాగించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టు, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్ రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్కం. ✆ 9050130793.

REAL ESTATE

PLOT FOR SALE — GENERAL

గుంటూరు, సిటీ పరిధిలో 1250 చ||గ|| తూర్పు ఫేస్ ప్లాట్స్ సేల్, గోరంట్ల, ఆదిత్రి యెల్లోరా ప్రక్కన రేట్ గజం 15000. 8790894569.

COMMERCIAL SPACE FOR SALE — GENERAL

AP NTR జిల్లా పెనుగంచిప్రోలు 6ఎ|| మామిడితోటతో మంచి ఆదాయం కలిగిన కళ్యాణ మండపాలు-2 (A/C, Non A/C) అన్ని వసతులతో 12.5Crకే అమ్మకం. ✆ 77997 95599.

PROPERTY FOR SALE — GENERAL

85 SQyds (12.9X60) north face commercial building at 7/2 Arundelpet GNT price ₹1.30 cr Rent ₹52k P.M. ✆ 92962 50461.

AGRICULTURE LANDS — GENERAL

133 ఎకరాలు, రెండు పక్కల వాగు, పుష్కలమైన నీటి వసతి. ఒంగోలుకు 45 KM. మర్రిపూడి (M), చిమట(v). Ph: 8977500558.

TO LET

Tolet 1050 Sft, 2BHK Flat, 5th Floor, 100% Vaasthu, at Sai Visista Apartments, Block I Kothapattabipuram, Guntur. 7416881819.

COMMERCIAL

Nice Commercial Building for Long Term Rent 3Fls with Lift & Cellar N/E Corner of 6/1 Arundelpet-Ravi, GNT. ✆ 7330724620.

JOBS

Wanted Phy, Chy JLs -2 Wardens -4 Computer Operator -1 Only ladies (For Hostel) & Office Staff. Contact ✆ 99496 77159.

Req- Supervisors for Working at a renowned packaging Industry in Guntur. Qual: Degree/ B.Tech. Ph: 81799 68499/ 73373 60770.

Wanted Lady AO/ Incharge, English, Science, e.v.s primary ladyteachers. Contact Apple Techno School, Krishna babunagar, Gujjan gundla, Guntur. 63010 36083.

సూపర్‌వైజర్స్, M.S. Office లో అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. బోయపాలెం, వంకాయల పాడులోని ప్రముఖ ఫ్యాక్టరీ కొరకు. ✆: 86869 35606.

గుంటూరులోని రియల్ బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50), టెలికాలర్స్ (10), DDO లు (10) కావలెను. 78010 32689.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజినందు Academic Incharge గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము: 25,000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: డిగ్రీ నుండి పి.జి.వరకు. వయస్సు: 30 నుండి 45 సంవత్సరాలు. సంప్ర|| ఫోన్ నెంబర్: 9248713335.

గుంటూరులోని టూవీలర్ షోరూం నందు పనిచేయుటకు 5Yrs. Exp. GM, 3Yrs Exp. మేనేజర్, అకౌంటెంట్, 2Yrs. Exp. సేల్స్/ సర్వీస్/ టెక్నీషియన్స్ (ITI) కావలెను. ✆: 8341622655.

రిసెప్షనిస్ట్, ఆఫీస్ అడ్మిన్ (లేడీస్) కావలెను. అర్హత: ఏదైన డిగ్రీ, అనుభవం గల వారికి ప్రాధాన్యత. మందిర డెవలపర్స్, అరండల్‌పేట, 12/3, గుంటూరు. ✆: 8121020349.

AGM/RM/BM కావలెను. P.G., వివిధ రంగాలలో 10 సం|| అనుభవం, 45 సం||లలోపు వారు గుంటూరులో పనిచేయుటకు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

నిరుద్యోగ యువతకు Tally, MS Office, స్పోకెన్ ఇంగ్లీష్, Java, Python కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించబడును. భోజనం, వసతితో 78423 70066.

AMR IndiaLtd. కృష్ణ జిల్లాలో ఫీల్డ్‌అసిస్టెంట్(M) కావలెను. జీ:21K & వసతి, వ.40సం. అ:10th. ఇంటర్వ్యూస్: 23 to 31st, Jan. గుంటూరు. 0863 4051359, 9515978778.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899.

గుంటూరులో గల నర్సింగ్ కాలేజి నందు పనిచేయుటకు ఇంటర్ మరియు డిగ్రీ చదివిన 30 సంవత్సరాలు పైబడిన లేడి వార్డెన్ మరియు కారు,ఆటో నడుపుటకు డ్రైవర్‌కావలెను. సంప్రదించవలసిన ఫోన్ :81224 61164.

గుంటూరు, గుజ్జనగుండ్ల, నిర్మల్ లేబొరేటరీ నందు పనిచేయుటకు బ్లడ్ శాంపిల్ కలెక్షన్ బాయ్స్ కావలెను. జీ 10k. 88869 16669, 88860 55669.

గుంటూరు కొత్తపేటలోని ప్రముఖ హాస్పిటల్ నందు స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్ట్, లాబ్ టెక్నీషియన్స్ కావలెను. రెస్యూమ్ వాట్సాప్. 98496 60254.

SECURITY GUARDS

గుంటూరులో పేరుపొందిన కాలేజీలో సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావలెను. 12 గంటలు డ్యూటీ. సంప్ర: 6305140127, 6281938283, SRSF.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- | 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- | 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

మాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: నెం.302బి, జైన్ సద్గురు ఇమేజ్‌స్ క్యాపిటల్ పార్క్, ఇమేజ్ గార్డెన్స్ రోడ్, విఐపి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500081
టెలి: 040-49951666, ఇ-మెయిల్: co@maximusarc.com

స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) యొక్క నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(ల)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ (M/s. మాక్సిమస్ ARC లిమిటెడ్)కు తనఖా పెట్టబడిన/ ఛార్జిచేయబడిన మరియు M/s. మాక్సిమస్ ARC లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువతెలిపిన స్థిరాస్తి, M/s. మాక్సిమస్ ARC లిమిటెడ్‌కు 31.12.2025 నాటికి ఉన్న మొత్తం బకాయి రూ.18,96,61,124/- (పద్దెనిమిది కోట్ల తొంభై ఆరు లక్షల అరవై ఒక్క వేల ఒక్క వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలను (సదరు బకాయి 08.08.2023 తేదీ నాటి అసైన్‌మెంట్ అగ్రిమెంట్ ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే M/s. మాక్సిమస్ ARC లిమిటెడ్‌కు అప్పగించబడింది) 1) మెసర్స్ శ్రీ గౌరంగ ఎంటర్‌ప్రైజెస్ మరియు 2) డా. కోడె శశి కిరణ్ & డా.అలపాటి లలిత సుధ అలియాస్ కోడె లలిత సుధ (రుణగ్రహీతలు) మరియు గ్యారంటర్లు అనగా i) డా|| కోడె శశి కిరణ్, ii) డా|| అలపాటి లలిత సుధ అలియాస్ కోడె లలిత సుధ మరియు iii) శ్రీ కోడె సత్య ప్రసాద్ నుండి రాబట్టుకునేందుకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" ప్రాతిపదికన 13.02.2026న విక్రయించబడును.
లాట్ 1 కొరకు రిజర్వు ధర: రూ.2,750 లక్షలు. ధరావతు: రూ.275 లక్షలు

స్థిరాస్తి సంక్షిప్త వివరణ

క్ర. సం.	ఆస్తి వివరణ
లాట్-1	1. అలపాటి లలిత సుధ అలియాస్ కోడె లలిత సుధ పేరున గల గుంటూరు, కొత్తపేట్, ఓల్డ్ క్లబ్ రోడ్డు, బస్టాండు రోడ్డు & మంగళగిరి రోడ్డు, మణిపురం బ్రిడ్జి దగ్గర గల డోర్ నెం. 12-11-1 దగ్గర, బ్లాక్ నెం.2, ప్రస్తుత బ్లాక్ నెం. 12, వార్డ్ నెం.5, T.S.నెం.37లో 380 చ.గజాలు లేదా 317.71 చ.మీటర్ల విస్తీర్ణం గల వాణిజ్య భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: అలపర్తి ప్రియనందన భూమి, దక్షిణం: ఓల్డ్ క్లబ్ రోడ్డు, పడమర: అలపర్తి లక్ష్మీకుమారి యొక్క భూమి, ఉత్తరం: మేకపాటి సురేష్ భూమి. 2. అలపాటి లలిత సుధ అలియాస్ కోడె లలిత సుధ పేరున గల గుంటూరు, కొత్తపేట్, ఓల్డ్ క్లబ్ రోడ్డు, బస్టాండు రోడ్డు & మంగళగిరి రోడ్డు, మణిపురం బ్రిడ్జి దగ్గర డోర్ నెం. 12-11-1 దగ్గర, బ్లాక్ నెం.2, ప్రస్తుత బ్లాక్ నెం.12, వార్డ్ నెం.5, T.S.నెం.37లో 379 చ.గజాలు లేదా 316.8 చ.మీటర్ల విస్తీర్ణం గల వాణిజ్య భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: దేచిరాజు వెంకటరావుకు చెందిన భూమి, దక్షిణం: ఓల్డ్ క్లబ్ రోడ్డు, పడమర: శ్రీమతి అలపర్తి లలిత సుధకు చెందిన భూమి, ఉత్తరం: మేకపాటి సురేష్‌కు చెందిన భూమి. 3. అలపాటి లలిత సుధ అలియాస్ కోడె లలిత సుధ పేరున గల గుంటూరు, కొత్తపేట్, ఓల్డ్ క్లబ్ రోడ్డు, బస్టాండు రోడ్డు & మంగళగిరి రోడ్డు, మణిపురం బ్రిడ్జి దగ్గర డోర్ నెం. 12-11-1 దగ్గర, బ్లాక్ నెం. 2, ప్రస్తుత బ్లాక్ నెం.12, T.S.నెం. 37లో 1000 చ.గజాలు లేదా 836.11 చ.మీటర్ల విస్తీర్ణం గల వాణిజ్య భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: అలపర్తి లలిత సుధకు చెందిన ఆస్తి, దక్షిణం: ఓల్డ్ క్లబ్ రోడ్డు, పడమర: మున్సిపల్ డొంక, ఉత్తరం: కోడె శశికిరణ్ & అలపర్తి లలిత సుధకి చెందిన భూమి. 4. శ్రీ కోడె శశికిరణ్ & అలపాటి లలిత సుధ అలియాస్ కోడె లలిత సుధ పేరున గల గుంటూరు, కొత్తపేట్, ఓల్డ్ క్లబ్ రోడ్డు, బస్టాండు రోడ్డు & మంగళగిరి రోడ్డు, మణిపురం బ్రిడ్జి దగ్గర డోర్ నెం.12-11-1 దగ్గర, బ్లాక్ నెం.2, ప్రస్తుత బ్లాక్ నెం.12, వార్డ్ నెం.5, T.S.నెం. 37లో 1550 చ.గజాలు లేదా 1295.95 చ.మీటర్ల విస్తీర్ణం గల వాణిజ్య భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: దేచిరాజు వెంకటరావు స్థలం, దక్షిణం: అలపర్తి లలిత సుధ & ఇతరులు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్. పైన తెలిపిన ఆస్తులు మొత్తం 60325 (సుమారు) చ.అడుగుల నిర్మిత విస్తీర్ణంతో 3 సెల్లార్లు మరియు గ్రౌండ్ ఫ్లోర్ కలిగి నిర్మించబడిన అసంపూర్తి కట్టడాలపై 3309 చ.గజాల విస్తీర్ణపు పట్టణ వాణిజ్య భూమి ఒకదానికి ఒకటి కలిసి ఏకమొత్తంగా ఉన్నది.

రిజర్వు ధర: రూ.2,750 లక్షలు, ధరావతు: రూ. 275 లక్షలు

తెలిసిన ఏవేని ఎన్‌కంబ్రెన్స్‌లు: లేవు

ఆస్తుల తనిఖీ తేదీ మరియు సమయం: 02.02.2026న ఉ. 11.00 గం. నుండి సా. 4.00 గం.వరకు

వేలం విధానం: https://www.auctionbazaar.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం.

అన్ని లాట్లకు ధరావతు చెల్లింపునకు మరియు బిడ్ దాఖలుకు ఆఖరి తేదీ మరియు సమయం: 12.02.2026న సా. 5.00 గం.లోపు

లాట్ 1 కొరకు ఇ-వేలం తేదీ: 13.02.2026, ఉ. 10.00 గం. నుండి ఉ.11.00 గం. మధ్య.

బిడ్ పెంపుదల: రూ.10,00,000/-

అమ్మకానికి సంబంధించిన వివరమైన నియమ నిబంధనలకు, మాక్సిమస్ ARC లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వారి వెబ్‌సైట్ అనగా www.maximusarc.com/tenders నందు ఇవ్వబడిన లింకును చూడండి.

ఔత్సాహిక కొనుగోలుదార్లు ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 29ఎ క్రింద వారు అనర్హులువ్వలేదని నిర్ధారిస్తూ "నోటరైజ్డ్ అఫిడవిట్" దాఖలు చేయవల్సి ఉంటుంది.

తేది: 21.01.2026 స్థలం: హైదరాబాద్
సం/- (కె. హరికృష్ణ) అధీకృత అధికారి, మాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్ - +91 9666488000

తెనాలి

•తెనాలి •పొన్నూరు

క్రమశిక్షణతో కూడిన జీవన విధానంతో మెరుగైన ఆరోగ్యం

మాట్లాడుతున్న వివేకేవీరారెడ్డి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆందోళన, అలసట, నిద్రలేమి, ఒత్తిడి తదితరాల నుంచి దూరంగా ఉంటూ, ప్రోటీన్, ఫైబర్ పోషకాలతో మితాహారం, క్రమశిక్షణతో కూడిన జీవన విధానంతో మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చని హృద్రోగ నిపుణుడు డాక్టర్ వివేకేవీరారెడ్డి తెలిపారు. తెనాలి ఎన్ఆర్‌కే అండ్ కేఎస్ఆర్ గుప్తా డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సులో ఆయన గుండె, థైరాయిడ్, మధుమేహం, రక్తపోటు తదితర వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రిన్సిపల్ గోగినేని విజయకృష్ణ, మేనేజర్ శ్రీనివాసరావు, అధ్యాపకులు పర్యవేక్షించారు.

వ్యాధులపై అవగాహన పెంచండి

పరికరాల వినియోగాన్ని పరిశీలిస్తున్న కొండారెడ్డి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: డెంగ్యూ, మలేరియా, స్క్రబ్ టైఫస్ వంటి కీటక జనిత వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన పెంచి అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఎంటమాలజికల్ కన్సల్టెంట్ కొండారెడ్డి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం తెనాలి పట్టణంలో మలేరియా అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. దోమల నిర్మూలనకు వాడుతున్న పరికరాలు, మందులను నిశితంగా పరిశీలించారు. కాలువల్లో మురుగు నీటి పారుదలకు అడ్డులేకుండా చూడాలని చెప్పారు. అనంతరం కార్యాలయంలో దస్త్రాలను పరిశీలించారు.

సాంకేతిక సమస్యలతో రైతులకు వెతలు

రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రిజిస్ట్రేషన్లకు ఇబ్బందులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తొలి విడత రీ సర్వే పూర్తయిన కొన్ని గ్రామాలకు సంబంధించిన రెవెన్యూ తాజా సమాచారం, రిజిస్ట్రేషన్ విభాగంలో నమోదు కాని నేపథ్యంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదాహరణకు.. తెనాలి మండలం పెదరావూరుకు చెందిన కుటుంబం స్థానికంగా తమకు ఉన్న ఎకరం భూమిని విక్రయించడానికి సుదూర ప్రాంతం నుంచి వచ్చారు. ఆర్థిక లావాదేవీలన్నీ పూర్తయిన తర్వాత రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ నమోదు చేసుకోవడానికి ప్రయత్నించగా.. అందులో ఎల్‌పీఎం (ల్యాండ్ పార్సిల్) నంబరు కనిపించక ప్రక్రియ ముందుకు సాగడం లేదు. వారు సమస్య పరిష్కారం కోసం అటు రెవెన్యూ, ఇటు రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఇది కేవలం ఉదాహరణ మాత్రమే. మరి కొంత మంది రైతులు కూడా ఇదే తరహా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. అధికారులు సమగ్ర విశ్లేషణతో సమస్యను సత్వరం పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

సరికొత్త ఆలోచనలు.. భవితకు అడుగులు

ఏపీ స్పేస్ టెక్ సమిట్ - 2026లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

పొన్నూరు, న్యూస్‌టుడే

నేటి యువత సరికొత్త ఆలోచనల వైపు అడుగులు వేస్తున్నారు. కొత్త విషయాలను పట్టుదలతో నేర్చుకోవాలనే ఆసక్తి కనబరుస్తున్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ఏపీ స్పేస్ టెక్ సమిట్-2026లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సమిట్‌పై వారి అభిప్రాయాలను ఒకసారి పరిశీలిద్దాం.

ఉపగ్రహాలపై అవగాహన పెరిగింది - పి.సాయి గణేష్

గతంలో ఉపగ్రహాలు ఎలా తయారు చేస్తారో.. ఎలా ఉపయోగిస్తారో తెలియదు. సమిట్‌లో అనేక ప్రయోగాలను చూశాను. ఉపగ్రహాలపై అవగాహన కలిగింది. ఇలాంటి సమిట్లు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు చాలా విషయాలను తెలుసుకునే అవకాశం ఉంటుంది. పరిశోధన రంగంపై పట్టు సాధించడానికి దోహదపడుతుంది.

చాలా విషయాలు తెలుసుకున్నా - కృష్ణసాయి

ఇక్కడికి రావడం వల్ల అనేక విషయాలపై అవగాహన వచ్చింది. విద్యార్థులకు చిన్నతనం నుంచి పరిశోధన రంగంపై అవగాహన కలిగి ఎక్కువ ప్రయోగాలు చేయడానికి ఈ సమిట్ దోహదపడుతుంది. ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తే విద్యార్థులకు మరింత మేలు జరుగుతుంది.

పరిశోధన రంగంలో రాణిస్తా - డి.వెంకట పవన్

సమిట్‌కు రావడం చాలా సంతోషంగా ఉంది. విద్యార్థులు రూపొందించిన ప్రయోగాలను పరిశీలించా. ప్రయోగాలు చేసే సమయంలో వచ్చిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నా. దీంతో పరిశోధన రంగంలోకి అడుగు పెట్టాలనే ఆలోచన వచ్చింది. భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేస్తా.

మంచి అవకాశం - తులసి

సమిట్‌ను చూడటం విద్యార్థులకు మంచి అవకాశంగా భావిస్తున్నా. ఉపగ్రహాల గురించి అవగాహన పెంచుకున్నా. సహచర విద్యార్థుల సహకారంతో అడుగులు ముందుకు వేస్తా. భవిష్యత్తులో ప్రయోగాలు చేయడానికి కావాల్సిన వనరులను సమకూర్చుకుని అందులో రాణించడానికి కృషి చేస్తా.

వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం అంగలకుదురు దాసరిపాలెంలో శ్రీవాసుదాసు స్వామివారి జయంతి వేడుకల్లో భాగంగా రెండోరోజు శుక్రవారం శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి వ్రతం వైభవంగా నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు ములుపట్ల విశ్వనాథశర్మ శ్రీసత్యనారాయణ స్వామి వ్రత కథలను వివరించారు. పీఠాధిపతి శ్రీసీతారామదాసు స్వామి పర్యవేక్షించారు.

వ్రత కథలను వివరిస్తున్న విశ్వనాథశర్మ

25న చెస్ పోటీలు



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

పొన్నూరు: పొన్నూరు చెస్ అకాడమీ, లయన్స్ క్లబ్ పొన్నూరు, నిడుబ్రోలు సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి లయన్స్ క్లబ్‌లో చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. 10వ తరగతి లోపు బాల బాలికలు పోటీల్లో పాల్గొనవచ్చని వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం గోడ పత్రికను ఆవిష్కరించారు.

పీజీ పునఃమూల్యాంకన ఫలితాల విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పీజీ మొదటి, రెండో సెమిస్టర్ పునఃమూల్యాంకన ఫలితాలను శుక్రవారం సీఈ ఆలపాటి శివప్రసాద్ విడుదల చేశారు. ఎమ్మెస్సీ డాటా సైన్స్ మొదటి సెమిస్టర్, ఎమ్మెస్సీ బోటనీ రెండో సెమిస్టర్, కెమిస్ట్రీ రెండో సెమిస్టర్ ఫలితాలను విడుదల చేశారు.

అధికారులు సూచించిన మందులు పిచికారీ చేయాలి

పొన్నూరు, న్యూస్‌టుడే: జొన్న పైరులో కాండం తొలుచు పురుగు నివారణకు వ్యవసాయ అధికారులు సూచించిన పురుగు మందులకు పిచికారీ చేయాలని లాం ఫాం సీనియర్ శాస్త్రవేత్త డయానా గ్రీస్ తెలిపారు. శుక్రవారం మండలంలోని వెల్లలూరులో ఏడీఏ రామకోటేశ్వరితో కలిసి జొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.

పొదిలి సెంటర్‌ను రద్దు చేసిన ఏఎన్‌యూ

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: దూర విద్యా పరీక్షల్లో అవకతవకలకు పాల్పడుతున్న ప్రకాశం జిల్లా పొదిలి సెంటర్‌ను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సీడీఈ సమన్వయకర్త ఆచార్య రామచంద్రన్ శుక్రవారం రద్దు చేశారు. కేటాయించిన కేంద్రంలో కాకుండా వేరే చోట పరీక్షలు నిర్వహించడం, ఎవరికీ తెలియకుండా చీఫ్ సూపరింటెండెంట్‌లను మార్చడంపై ఈ నెల 20న పరిశీలకులు ఏఎన్‌యూకు సమాచారం అందజేశారు. ఈ వరుస ఘటనలపై నిజానిజాలు తేల్చాలని ఆచార్యులు తులసీదాస్, సుధాకర్‌లతో వర్సిటీ కమిటీని నియమించింది. వీరు శుక్రవారం పొదిలిలో పర్యటించి.. అక్రమాలు నిజమేనని తేల్చారు. అదేవిధంగా శుక్రవారం నిర్వహించిన పరీక్షను 45 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభించినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో పొదిలి సెంటర్‌ను రద్దు చేస్తూ సీడీఈ సమన్వయకర్త రామచంద్రన్ ఉత్తర్వులు జారీ చేశారు. పక్కనే ఉన్న దర్శి శ్రీకృష్ణాదేవరాయ కళాశాలకు సెంటర్‌ను మార్చామని.. శనివారం నుంచి దర్శిలోనే పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణ జీవో ప్రకారం పదోన్నతులు కల్పించండి

వీసీ ఆచార్య గంగాధర్‌కు వినతి పత్రం ఇస్తున్న ఈసీ సభ్యులు సుమంత్‌కుమార్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణలో సుప్రీంకోర్టు తీర్పు.. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం పదోన్నతులు, ప్రవేశాలు కల్పించాలని ఈసీ సభ్యులు ఆచార్య సుమంత్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్‌కు ఆయన వినతి పత్రం అందజేశారు. విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న దినసరి, ఒప్పంద, రెగ్యులర్ సిబ్బందికి ఆ జీవో ప్రకారం పదోన్నతులు ఇవ్వాలని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉద్యోగులు రాజేంద్రప్రసాద్, సుధాకర్, సాంబయ్య, రమేష్, కనకరాజు, వంశీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

25న పాతరెడ్డిపాలెం తిరునాళ్ల

చేబ్రోలు, న్యూస్‌టుడే: చేబ్రోలులోని పాతరెడ్డిపాలెం పునీత చిన్నప్ప చర్చి 129వ వార్షిక తిరునాళ్లకు ముస్తాబైంది. ఈ నెల 25న తిరునాళ్ల జరగనున్న నేపథ్యంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో యువకులకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా ఈ నెల 16న జెండాను ఆవిష్కరించారు. అప్పటి నుంచి నవదిన ప్రార్థనలు నిర్వహిస్తున్నారు.

❖ 1897లో నాటి మిల్ హిల్ గురువులైన ఫాదర్ హైబర్స్, పునీత చిన్నప్ప దేవాలయ నిర్మాణం చేపట్టారు. 1850కు ముందు గండికోటకు చెందిన కొందరు ఓలేరు గ్రామంలో స్థిరపడ్డారు. అక్కడ నుంచి పాస్టర్ హైబర్స్ సహకారంతో 30 కుటుంబాలు పాతరెడ్డిపాలెం గ్రామానికి వలస వచ్చారు. వారందరూ ప్రార్థన చేసుకునేందుకు గానూ 1897 జనవరి 25న చర్చి అందుబాటులోకి వచ్చింది. నాటి నుంచి ఏటా జనవరి 25న వార్షిక తిరునాళ్ల చేయడం ఆనవాయితీగా వస్తుంది.

❖ తిరునాళ్లలో భాగంగా 25న గుంటూరు పీఠాధిపతి చిన్నాబత్తిన భాగ్యయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక దివ్య పూజాబలి తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు విచారణ గురువు మల్లవరపు బాలశౌరి తెలిపారు.

ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: తెలుగునాడు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఏఎన్‌యూలోని నేతాజీ విగ్రహానికి రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం పూలమాల వేసి నివాళులర్పించారు. ఆచార్య త్రిమూర్తిరావు, అధ్యాపకులు డాక్టర్ దేవకాంత్, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు హేమంత్, అధ్యాపకులు పూర్ణచంద్ర, ఉమాశంకర్, రవిచంద్ర, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: విశ్వసాహితి కళావేదిక జిల్లా కమిటీ తెనాలి ఆధ్వర్యంలో శుక్రవారం నాజర్‌పేట కమలశ్రీ సాహితీ నిలయంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: నేతాజీని ఆదర్శంగా తీసుకుని నేటి తరం ముందుకు సాగాలని వాస్తవ్ భగీరథ్ సంస్థ అధ్యక్షుడు అడపా సంపత్‌రాయుడు పేర్కొన్నారు. సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా శుక్రవారం తెనాలి గాంధీచౌక్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కమిషనర్ రామఅప్పలనాయుడు వర్చువల్‌గా హైకోర్టుకు హాజరు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీర్ల నిర్వాకంతో తెనాలి మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు గురువారం వర్చువల్‌గా హైకోర్టుకు హాజరయ్యారు. గతంలో పురపాలికలో చేసిన ఓ అభివృద్ధి పనికి సంబంధించిన డిపాజిట్ సుమారు రూ.లక్ష మున్సిపల్ ఇంజినీర్లు సకాలంలో చెల్లించక తాత్సారం చేయడంతో సదరు గుత్తేదారు హైకోర్టును ఆశ్రయించారు. ఆ మొత్తాన్ని వెంటనే చెల్లిస్తామని కమిషనర్ న్యాయమూర్తికి వివరణ ఇచ్చి చెల్లింపులు చేశారు. .

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బాధితుడికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

పొన్నూరు, న్యూస్‌టుడే: అనారోగ్యంతో చికిత్స పొందిన పలువురికి ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. పట్టణంలోని వివిధ వార్డులకు, మండలంలోని పలు గ్రామాలకు చెందిన 15 మందికి రూ.8,89,558 విలువ చేసే చెక్కులను అందించారు. పట్టణ, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం తేలప్రోలుకు చెందిన మహిళకు వైద్య చికిత్స నిమిత్తం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవతో సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.3.75 లక్షలు మంజూరు కాగా, తెదేపా పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్ సంబంధిత పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందించారు.

ఎల్ఆర్ఎస్ కాలపరిమితి 3 నెలలు పొడిగింపు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: అనధికార లేఔట్ల, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం కాలపరిమితిని ప్రభుత్వం మరో మూడు నెలలు పొడిగించినట్లు మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు ప్రారంభ రుసుము కింద రూ.10 వేలు చెల్లించాలని ఆయన పేర్కొన్నారు. దీని ప్రాముఖ్యత గురించి ప్లానింగ్ కార్యదర్శులు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు లేఔట్ల, ప్లాట్ల యజమానులకు తెలియజేయాలని ఆయన సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి గాంధీనగర్ కవిరాజా పార్కు రోడ్డు చివర పాలాద్రి కాలువపై ఉన్న వంతెన గోడలపై కొంత మంది ఆకతాయిలు కూర్చుంటున్నారు. దీని వల్ల రాకపోకలు సాగించే వారికి చాలా ఇబ్బందిగా ఉంది. **- రాజశేఖర్, గాంధీనగర్**
✔ పెట్రోలింగ్ బృందాలను పంపిస్తాం. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. ? తెనాలి పట్టణ నెహ్రూ రోడ్డులో ముఖ్యంగా మలుపు వద్ద రోజూ ట్రాఫిక్‌జాం అవుతోంది. **- సుధాకర్, నెహ్రూ రోడ్డు** ✔ రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సిబ్బందిని నియమించి సమస్యను పరిష్కరిస్తాం. **- బి.జనార్దనరావు, డీఎస్పీ**
✦ తెనాలి పట్టణ నాజరుపేట బొమ్మదేవర వారి వీధిలో మురుగు కాలువలు పూడిపోయాయని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించి సమస్య పరిష్కరించారు. ✦ నాజరుపేట సింగ్ రోడ్డులో నిర్మాణ వ్యర్థాల గుట్టలుగా పడి ఉన్నాయని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించి.. సమస్య పరిష్కరించారు. ✦ ఐతానగర్ గోలిడొంక రోడ్డులో నూతన నిర్మాణానికి పట్టాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించి. . పట్టాలు ఏర్పాటు చేయించారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

? పొన్నూరు 28వ వార్డులో సిమెంటు రహదారి నిర్మించడం లేదు. రాకపోకలు సాగించడం చాలా ఇబ్బందికరంగా ఉంది. **- షేక్ రియాజ్, 28వ వార్డు** ✔ నిధులు రాగానే రహదారి నిర్మించే విధంగా చూస్తాం. **- షేక్ హసీనా, పురపాలక సంఘం సహాయ ఇంజినీరు** ? పొన్నూరు 8వ వార్డులో రెండు రోజులుగా చెత్తను తొలగించడం లేదు. **- ఎ.జయలక్ష్మి, 8వ వార్డు** ✦ పట్టణ పరిధి విద్యానగర్‌లోని మురుగు నీటి కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను కార్మికులు తొలగించారు. ✦ డీవీసీ కాలనీలో పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేశారు. **- న్యూస్‌టుడే, పొన్నూరు**

26న మహిళలకు ఉచిత వైద్య శిబిరం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సంతాన లేమి సమస్యతో ఇబ్బంది పడుతున్న మహిళల కోసం ఈ నెల 26న తెనాలిలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. బస్టాండ్ ఎదురుగా ఈ కన్వెన్షన్‌లో ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు శిబిరం ఉంటుందని చెప్పారు.

వైభవంగా వసంత పంచమి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: రామలింగేశ్వరపేట దుర్గాపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం వసంత పంచమిని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వసంత పంచమి విశిష్టతను తెలిపారు. ప్రత్యేక పూజలు చేసి భక్తులకు వేదాశీర్వచనం చేశారు. ఈవో హరిప్రసాద్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంచారు.

యువనేత లోకేశ్ జన్మదిన వేడుకలు

పొన్నూరులో..

తెనాలిలో కేక్ కోస్తున్న తెదేపా నాయకులు

తెనాలిలో పేదలకు దుప్పట్ల పంపిణీ

పెదకాకానిలో..

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు కేకులు కోసి సంబరాలు చేసుకున్నారు. పలు ప్రాంతాల్లో అన్న, వస్త్రా దానాలు చేశారు. **- న్యూస్‌టుడే బృందం**

కొల్లిపరలో..

తెనాలి చెంచుపేటలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు..

ఏఎన్‌యూ వద్ద జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు

చేబ్రోలులో..

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

పొన్నూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ తెలిపారు. పట్టణంలో ఇటీవల చోటు చేసుకున్న అత్యాచార ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం బాధితురాలి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకుంటుందని భరోసా కల్పించారు. బాధితురాలికి న్యాయం జరిగేలా దోషికి కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం తరుపున రూ.3 లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.

ప్రాథమిక పాఠశాలలో అభివృద్ధి పనులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మారంబజార్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో రూ.12 లక్షలతో మౌలిక వసతులు, సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ జె.రామ అప్పలనాయుడు పేర్కొన్నారు. వీరు శుక్రవారం ఆ పాఠశాలలో పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉద్యోగాలకు 38 మంది విద్యార్థినుల ఎంపిక

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి జేఎంజే మహిళా కళాశాల్లో ప్రముఖ కంపెనీలు శుక్రవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో డిగ్రీ చివరి ఏడాది చదువుతున్న 38 మంది విద్యార్థినులు ఉద్యోగాలు పొందినట్లు కరస్పాండెంట్ సిస్టర్ థెరసమ్మ గాదె, ప్రిన్సిపల్ సిస్టర్ శాంత తెలిపారు. ఎంపికైన వారిని అభినందించారు.

పత్రికా ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణము, 25వ వార్డు, డోరు నెం. 20-2-27 నివాసి అయిన షేక్ సుబాని కుమారుడు, షేక్ బాషీద్ ఉత్తర్వులపై యావన్మందికి ఈ ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా ఈ దిగువ ఆస్థిని నా క్లయింటు పొన్నూరు, 27వ వార్డు నివాసి లేటు షేక్ మస్తాన్ కుమార్తె అయిన షేక్ ఖాదర్ మస్తానీ నుండి ప్రతిఫలానికి కొనదలచినాడు. సదరు ఆస్థి కొనుగోలుపై ఎవ్వరికైనా ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నచో ఈ రోజు నుండి 30 రోజులలో ఈ దిగువ తెలిపిన చిరునామాకు తెలియపరచగలరు. ఈ 30 దినముల గడువు దాటిన తరువాత సదరు ఆస్థిని నా క్లయింటు నిష్పేచి ఆస్తిగా పరిగణించి రిజిష్టర్డు దస్తావేజు ద్వారా కొనుగోలు చేసెదరు. ఈ రోజు నుండి 30 దినముల తరువాత వచ్చిన ఆక్షేపణలు, అభ్యంతరాలు పరిగణలోనికి తీసుకొనబడవని ఈ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

షెడ్యూలు: గుంటూరు డి., పొన్నూరు సబ్‌డి., పొన్నూరు మున్సిపాలిటీ, 22వ నెంబరు బ్లాకులో, ఇటికంపాడు ఏరియాలో డి.నెం.362/8లో య.0.86 సెంట్లలో **తూర్పు:** మున్సిపల్ రోడ్డు 36 1/2 లింకులు, **దక్షిణము:** షేక్ ఇలాస్ గారి ఇంటి స్థలము 74 లింకులు, **పడమర:** లేటు పినపాల రాఘవదాసు స్థలము 36 1/2 లింకులు, **ఉత్తరము:** కరిముల్లా వగైరాల స్థలము 73 లింకులు. ఈ హద్దుల మధ్య 0.02 3/4 సెంట్లు స్థలము యావత్ యీజ్మెంటు హక్కులతో సహా.

పొన్నూరు,
తేది.22-01-2026

గొట్టిపాటి సాంబశివరావు, న్యాయవాది
డోరు నెం.1-7-72, వైష్ణవి నగర్,
పొన్నూరు పట్టణము, గుంటూరు జిల్లా,
సెల్ నెం. 9676518576

పోలీసునని బెదిరించి.. చైన్ లాక్కుని పరారీ

చేబ్రోలు: మండలంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న హర్షవర్ధన్ అతని స్నేహితుడు శేకూరు వైపు వెళ్తుండగా.. గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్రవాహనంపై వచ్చి వారి వాహనానికి అడ్డుగా నిలిపాడు. మీ ఇద్దరిపై కేసులు ఉన్నాయని.. వెంటనే పోలీస్ స్టేషన్‌కు రావాలని బెదిరింపులకు పాల్పడ్డాడు. కేసులు ఎత్తివేసేలా చూస్తానని మాటలతో మభ్యపెట్టి హర్షవర్ధన్ మెడలో ఉన్న చైన్‌ను లాక్కుని పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎలా వెళ్లాలి.. ఎక్కడ నిలపాలి..!

పార్కింగ్ స్థలాల కేటాయింపుల్లో జాప్యం ★ రహదారులపైన నిలుపుతున్న వాహనాలు

పొన్నూరు, న్యూస్‌టుడే

పట్టణం: పొన్నూరు	వార్డులు: 31
కుటుంబాలు: 19,075	జనాభా: 61,500
ద్విచక్ర వాహనాలు: 23,500	
ఇతర వాహనాలు: 10 వేలు	

ఎస్‌పీపీ రహదారికి వెళ్లే మార్గంలో ఇలా..

పొన్నూరు పట్టణంలో వాహనాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. పట్టణ పరిధిలోని ఎస్‌పీపీ, జీబీసీ, రోటరీక్లబ్, కసుకర్రు, రేపల్లె, బాపట్ల రహదారులతో పాటు తదితర ప్రాంతాలు ఎప్పుడూ చూసినా రద్దీగా ఉంటున్నాయి. ఆ మార్గాల్లో అడుగు తీసి వేయలేనంత ఇరుకుగా మారాయి. ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు వాహనదారులు నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధానం కారణం.. వాహనాలు రహదారులపై నిలపడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. కానీ అధికారులు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు పార్కింగ్ స్థలాలు కేటాయిస్తామని ఎప్పటికప్పుడు మాటలతోనే కాలయాపన చేస్తున్నారు.

సమయానికి వెళ్లలేకపోతున్నాం..: అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు అత్యవసర సమయాల్లో ఈ రహదారిలో వెళ్లాలంటే సమయానికి వెళ్లలేకపోతున్నామని ఆయా శాఖల అధికారులు చెబుతున్నారు. దీనికి తోడు గత తెదేపా హయాంలో జీబీసీ రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన కాలిబాట మార్గాలు ఆక్రమణలకు గురికావడంతో రాకపోకలు నిర్వహించడానికి పాదచారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు మేల్కొని త్వరితగతిన పార్కింగ్ స్థలాల కేటాయింపునకు తగు చర్యలు చేపట్టాలని పుర ప్రజలు కోరుతున్నారు. 'అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుని పార్కింగ్ స్థలాలను గుర్తించి అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటాం'. అని పొన్నూరు పురపాలిక సంఘం పట్టణ ప్రణాళిక విభాగం అధికారి రఘురాం తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పెదకాకాని, న్యూస్‌టుడే: తెనాలి చెంచుపేటకు చెందిన ముక్కు శైలేంద్ర (62) వ్యక్తిగత పనుల నిమిత్తం గురువారం గుంటూరు వైపు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. వెంకటకృష్ణాపురం దాటిన తరువాత రోడ్డుపై గేదె అడ్డురావడంతో వాహనం అదుపు తప్పి కిందపడ్డారు. వెంటనే స్థానికులు ఆయన్ను గుంటూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. కుమార్తె శ్వేత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాధారణ ఇంట్లో అసాధారణ సొత్తు..!

తెనాలి మహేంద్ర కాలనీలో తెల్లవారుజామున పోలీసుల తనిఖీలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి పట్టణ బాలాజీరావుపేట మహేంద్ర కాలనీకి శుక్రవారం తెల్లవారుజామున 3:30 గంటలకు గుంటూరు నుంచి వచ్చిన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందం, తెనాలి పోలీసులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. నేరుగా ఒక రేకుల షెడ్డు ఇంట్లోకి వెళ్లి తనిఖీ చేశారు. కూలి పనులు చేసే దంపతులకు చెందిన ఆ ఇల్లు పైకి రేకుల షెడ్డుగా ఉన్నా.. లోపల ఏసీలతో పాటు సకల సౌకర్యాలు ఉన్నాయి. ఆ ఇంట్లో పోలీసులు 700 గ్రాముల బంగారం, 15 కేజీల ముడి వెండి, రూ.5.5 లక్షల నగదును (ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం మొత్తం విలువ రూ.1.50 కోట్లు) గుర్తించారు. అనంతరం ఆ కుటుంబానికి చెందిన అదే ప్రాంతంలోని మరో మూడు ఇళ్లను, తెనాలి మండలం పెదరావూరు కాలనీలోని మరో ఇంట్లో తనిఖీలు చేశారు. పోలీసులు గుర్తించిన వస్తువులు, నగదు ఆ దంపతుల అల్లుడికి చెందినవని, అతను విజయవాడలో ఉంటాడని పోలీసులు విచారణలో తెలుసుకున్నారు. ఒక బృందం వెంటనే అక్కడికి వెళ్లింది. అయితే అతను అక్కడ లేరు. పోలీసులు ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని సూచించారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో తెనాలి పోలీసుల వద్దకు వచ్చిన అతను.. ఆ వస్తువులు తనవేనని. . తాను రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పాటు ఒక చాక్లెట్ కంపెనీలో విధులు నిర్వహిస్తానని, అత్తా మామ ఎప్పుడూ ఇంట్లోనే ఉంటారు, రక్షణగా ఉంటుందని ఇక్కడ వాటిని పెట్టినట్లు వెల్లడించారని తెలిసింది. పోలీసులు సంబంధిత బిల్లులు సరి చూసుకుని ఆదాయపు పన్ను శాఖ వారికి సమాచారం అందించే ప్రయత్నంలో ఉన్నారు.

9వ వర్ధంతి

మీరు భౌతికముగా మా నుండి దూరమై
9 వసంతములు గడచినను మీ మధురస్మృతులు
మా మదిలో మెదులుతూనే ఉంటాయి. మీ పవిత్ర
ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: హేమలత
కుమారుడు - కోడలు: ఈదర హరీన్ - లక్ష్మీ
మనుమడు: రేయాన్స్
కుమార్తె - అల్లుడు:
వడ్లమూడి శర్వాణి - మోహన్ రత్నబాబు
మనుమళ్ళు: మహదేవసాయి, మహవీర్ సాయి
మనుమరాలు: మనస్వీ

కీ॥శే॥ ఈదర శివరామకృష్ణ ప్రసాద్
(వీనస్ ప్రసాద్)
ఐతానగర్ - తెనాలి, మరణం: 24.01.2017

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

రూ.36 లక్షలతో కల్వర్టు నిర్మాణం

పేరకలపూడి(దుగ్గిరాల), న్యూస్‌టుడే: పేరకలపూడిలో రూ.36 లక్షలతో మురుగు కాల్వపై కల్వర్టు నిర్మాణానికి శుక్రవారం తెదేపా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఎంపీపీ షేక్ జబీన్, తెదేపా మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, మాజీ ఎంపీపీ వెనిగళ్ల శ్రీకృష్ణప్రసాద్, పేరకలపూడి ఎంపీటీసీ సభ్యుడు తాళ్ల అశోక్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీ మెడికల్ కౌన్సిల్ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు

తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్‌కు వచ్చేనెల 9న ఆన్‌లైన్ విధానంలో జరిగే ఎన్నికల్లో భాగంగా వైద్యులు డాక్టర్ రవీంద్రనాయక్, ఏపీ పీహెచ్‌సీడీఏ రాష్ట్ర అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, నెల్లూరుజిల్లా అధ్యక్షులు డాక్టర్ హుస్సేనీ శుక్రవారం నామినేషన్లను దాఖలు చేశారు. తాడేపల్లిలోని కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి చక్రధర్ బాబుకు తమ నామినేషన్ల పత్రాలను అందజేశారు. ఇప్పటి వరకు దాదాపు 50 మంది నామినేషన్లు వేశారు.

గణతంత్ర నృత్య ప్రదర్శనకు ఎంపిక

యశస్వి

గుంటూరు రూరల్: గణతంత్ర దినోత్సవాల సందర్భంగా దిల్లీలో నిర్వహించనున్న ఎస్ఎన్ఐసీలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల తరపున కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చేందుకు విజ్ఞాన్ నిరుల కళాశాలలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న యశస్వి శుభగాయత్రి ఎంపికయ్యారని ప్రిన్సిపల్ రాధిక తెలిపారు. యశస్వి ప్రధాన మంత్రి మోదీ సమక్షంలో నాట్య ప్రదర్శన చేయనున్నట్లు చెప్పారు. ఛైర్మన్ రత్తయ్య, వైస్‌ఛైర్మన్ కృష్ణదేవరాయలు, తదితరులు అభినందించారు

మంత్రి లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా తెదేపా కేంద్ర కార్యాలయంలో మంగళగిరికి చెందిన జీఎస్ సాయిశ్రీ వేసిన లోకేశ్ చిత్రాల ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు.
✦ మంగళగిరిలో ఏర్పాటు చేసిన మెగా మ్యూజికల్ షోలో యువత సందడి. - ఈనాడు, అమరావతి

శుచి ఉండేలా.. రుచి అదిరేలా..

అన్నక్యాంటీన్ల పర్యవేక్షణకు కమిటీలు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పేదవాడి ఆకలి తీర్చేందుకు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను మరింత పటిష్ఠ పరచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. నామమాత్రపు ధరకే కడుపు నిండా భోజనం, అల్పాహారం ఇక్కడ అందుతుండడంతో కార్మికులు, కూలీలకు, రోజువారీ వేతన జీవులు ఊరట చెందుతున్నారు. ఇంతకు తాము రోజంతా కష్టించి పనిచేస్తే వచ్చే సొమ్ములో ఆహారానికి ఖర్చు చేయాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ డబ్బులు మిగులుతున్నాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా రాజధాని ముఖద్వారంగా ఉన్న మంగళగిరి పట్టణానికి నిత్యం ఎంతో మంది సందర్శకులు, కూలీలు వస్తుంటారు. వారందరికీ రుచి, శుచితో కూడిన భోజనం అందించే లక్ష్యంతో సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. తాడేపల్లి, నులకపేట, మంగళగిరిలో క్యాంటీన్లు కొనసాగుతున్నాయి. దుగ్గిరాల పరిధిలో క్యాంటీన్ సిద్ధమవుతోంది.

భోజనం చేస్తున్న మహిళలు, చిన్నారులు

కమిటీలో సభ్యులు వీరే.. సంరక్షణ కమిటీలో ఛైర్మన్, అయిదుగురు సభ్యులు ఉంటారు. వివిధ కార్పొరేషన్లకు డైరెక్టర్లుగా ఉన్న వారికి ఛైర్మన్‌గా నియమించారు. మెంబర్లుగా వార్డు శానిటైజేషన్ సెక్రటరీ, మెప్మా నుంచి ఒకరు, నగర పాలక సంస్థ నుంచి ఒకరు, మహిళా పోలీస్ ఒకరు చొప్పున ఉంటారు.

విధులివీ.. ★ రోజు భోజన నాణ్యతను పరీక్షించడం ★ క్యాంటీన్ ప్రాంగణం, వంట గది, భోజన హాళ్లు పరిశుభ్రం చేయించారు. ★ క్యాంటీన్ సమయపాలన ★ తాగునీరు, ఇతర సదుపాయాల, సీసీ టీవీల పనితీరు పరిశీలన ★ వంట చేసే వారు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటిస్తున్నారా లేదా?, కంచాలు, ఇతర వంట సామగ్రి శుభ్రతను పర్యవేక్షించడం ★ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించడం. కమిటీల ఏర్పాటుతో ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు వీలవుతుందని మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ అలీంబాషా తెలిపారు.

'స్కూళ్లకు రంగులు వేస్తే చదువు వస్తుందా..?'

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడులో తెదేపా నాయకుల ఆధ్వర్యంలో సోమేశ్వర స్వామి కల్యాణ మండపం, జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశాలలో ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పాల్గొని మాట్లాడారు. గత పాలనలో పాఠశాలలకు రంగులు వేశారని రంగులు వేస్తే పిల్లలకు చదువులు వస్తాయా అని ఆయన ప్రశ్నించారు. రామాలయ ప్రాంగణంలో నాయకులతో కలసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు రాత పుస్తకాలను అందించారు. కొద్ది సేపు ఉపాధ్యాయుడిగా వ్యవహరించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. తెదేపా నాయకులు అన్నాబత్తిన జయలక్ష్మి, వెంకటేశ్వరరావు, హనుమంతరావు, చెంచయ్య, రఘురామారావు, రాంబాబు, సత్యహర్ష, శివరామకృష్ణయ్య, ఉపేంద్రరావు, శివన్నారాయణ, రవి, ఖలీల్, సుధాకర్, రామరాజు, సుమంత్, ఎన్.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య సేవలు

పుల్లడిగుంట(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: పుల్లడిగుంటలో మంత్రి లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక తెదేపా నాయకులు ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు శుక్రవారం ప్రారంభించారు. ఎన్ఆర్ఐ ఉప్పుటూరి రామ్‌చౌదరి ఆర్థిక సహకారంతో, ఉప్పుటూరి చినరాములు సేవాట్రస్ట్ సమకూర్చిన దాణా బస్తాలు, మందులను పాడి రైతులకు ఉచితంగా అందించారు. అనంతరం భారీ కేకు కోశారు. ప్రత్తిపాడు యార్డు వైస్ ఛైర్మన్ నార్నె బాబు, సొసైటీ పర్సన్‌ఇన్‌ఛార్జి అత్తోట బాలకృష్ణ, ఉప్పుటూరి గోవర్ధనరావు, కిరణ్‌కుమార్, మన్నవ గోపీకృష్ణ, చిరుకూరి విజయ్, మర్రి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, నాయకులు

'చోరీ అనే పదానికి నిలువెత్తు సాక్ష్యం వైకాపా'

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: చోరీ అనే పదానికి నిలువెత్తు సాక్ష్యం వైకాపా అని ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులు విమర్శించారు. మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా తెదేపా నాయకుల ఆధ్వర్యంలో ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే రోగులకు, పేదలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తమకు చోరీ చేయాల్సిన అవసరం లేదని, 43 ఏళ్ల సుదీర్ఘమైన చరిత్ర కలిగిన చంద్రబాబు నుంచి ప్రపంచం నేర్చుకుంటుందని అన్నారు. ప్రజలను నట్టేట ముంచి అప్పుల పాలు చేసిన వైకాపా అధినేత జగన్ నోటి నుంచి వచ్చే మాటకు విలువ లేదని స్పష్టం చేశారు. రీసర్వే చేసి రాళ్లకు, పట్టాదారు పాస్‌పుస్తకాలపై జగన్ ఫొటోలు వేయించుకున్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో రైతుల పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజముద్ర వేయించి ఇచ్చామని చెప్పారు. వైద్యశాలలో కాన్పు చేయించుకున్న బాలింతతో ఎమ్మెల్యే మాట్లాడారు. బిడ్డ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని నగదు సాయం చేశారు. పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

మంగళగిరి గ్రామీణం: కాజ గ్రామంలో శ్రీనివాసరావు

మంగళగిరి గ్రామీణం: పెదవడ్లపూడిలో జవ్వాది కిరణ్‌చంద్ తదితరులు

తాడేపల్లి: కొమ్మారెడ్డి కిరణ్ సమకూర్చిన ల్యాప్‌టాప్‌ను విద్యార్థినికి అందజేస్తున్న మంత్రి సవిత

మంగళగిరి: జనసేన కార్యాలయంలో చిల్లపల్లి తదితరులు

అభివృద్ధి, సంక్షేమం లోకేశ్‌తోనే సాధ్యం

ఘనంగా పుట్టిన రోజు వేడుకలు

మంగళగిరి: కేక్ కోస్తున్న గుంటూరు పార్లమెంటు తెదేపా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, అబ్దుల్లా, జానకీదేవి

న్యూస్‌టుడే బృందం: రాష్ట్రంలో, మంగళగిరి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం మంత్రి లోకేశ్‌తోనే సాధ్యమని తెదేపా నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను మంగళగిరి, తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల వ్యాప్తంగా ఘనంగా జరిపారు. ఆయా మండలాల తెదేపా అధ్యక్షులు, గ్రామ ధ్యక్షుల ఆధ్వర్యంలో భారీ కేకులు కోశారు. అన్నదానాలు, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు యువత ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. 'మన మంగళగిరి.. మన లోకేశ్' అంటూ నినాదాలు చేశారు. ✦ గుంటూరు రూరల్ మండలం దాసరిపాలెం, చౌడవరం గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేశారు. వేడుకలకు ఎమ్మెల్యే రామాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కోశారు.

యువనేత పోరాటంతోనే విజయం

తుళ్లూరు, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వంలో తెదేపా నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి దాడులు జరుగుతున్న సమయంలో మంత్రి నారా లోకేశ్ చేసిన పోరాటం వల్లే తెదేపా అధికారంలోకి వచ్చిందని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. తుళ్లూరులోని తెదేపా కార్యాలయంలో ఆయన భారీ కేకు కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. తుళ్లూరు మండలం తెదేపా అధ్యక్షుడు ధనేకుల వెంకట సుబ్బారావు, పుట్టి రామచంద్రరావు, దామినేని శ్రీనివాసరావు, బంధ్ల పట్టాభిరామయ్య పాల్గొన్నారు. బాలయ్య యువసేన అధ్యక్షుడు నెలకుదిటి చంద్ర ఆధ్వర్యంలో భారీ కేకు కోసి పంచారు. పలు చోట్ల పేదలకు పండ్లు పంపిణీ చేశారు.

తుళ్లూరులో కేకు కోస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, నాయకులు

మేడికొండూరులో కేకు కోస్తున్న తెదేపా శ్రేణులు..

తాడేపల్లి: ప్రాతూరు రోడ్డులో పడవల మహేష్, బోగి వినోద్, కనికళ్ల చిరంజీవి తదితరులు

దుగ్గిరాల: చిలువూరులో ఎంపీపీ, శ్రీఅనిత, జయలక్ష్మి తదితరులు

తాడికొండ అడ్డరోడ్డులో..

వైభవం.. వీరభద్రస్వామి కల్యాణం


అలంకరణలో వీరభద్రస్వామి

కొమ్మూరు(కాకుమాను), న్యూస్‌టుడే: కొమ్మూరులో కాళీ భద్రకాళీ సమేత ఉద్దండ వీరభద్రస్వామి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి పంచామృతాభిషేకాలు చేశారు. ఉత్సవమూర్తులకు పలువురు దంపతులతో వైభవంగా కల్యాణం జరిపారు. బియ్యంతో స్వామి వారికి ఆనకట్టు కార్యక్రమం చేసి స్వామి వారి వద్ద ఉంచారు. అవే బియ్యాన్ని తిరిగి రాత్రికి లెక్కించారు. బొమ్మిడాల నారాయణమూర్తి దంపతులు, పులిపాక రవికుమార్ దంపతులు, లావు రత్తయ్య, కూనిశెట్టి శ్రావణ్‌కుమార్, వట్టికూటి హరిబాబు, శ్రీదేవి దంపతులు, అత్తోటి చంద్రశేఖర్ దంపతుల, కూనిశెట్టి వంశీ, రావి శివరామకృష్ణయ్య, గ్రామస్థుల సహకారంతో వేడుకలు ఘనంగా చేశారు. సత్తెనపల్లికి చెందిన సాంబయ్య కళాకారుల బృందం దేవతా వేషధారణలతో చేసిన నృత్యం ఆకట్టుకుంది. పళ్లెర మహోత్సవం, అన్నదానం ఏర్పాటు చేశారు.

గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలి

విన్నర్ ట్రోఫీ అందుకున్న జట్టుతో ప్రిన్సిపల్ తదితరులు

గుంటూరు రూరల్: గెలుపు, ఓటమిలతో సంబంధం లేకుండా విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. చౌడవరంలోని ఆ కళాశాలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇంటర్ కాలేజియేట్ సాఫ్ట్ బాల్ (మెన్) టోర్నమెంట్ పోటీలు శనివారం ముగిశాయి. పోటీల్లో చిలకలూరిపేటకు చెందిన సీఆర్ డిగ్రీ కళాశాల జట్టు విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకుంది. ఆర్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. ట్రోఫీలో మెరుగైన ప్రదర్శన కనబర్చిన క్రీడాకారులతో ఏఎన్‌యూ జట్టును సెలక్షన్ కమిటీ సభ్యులు ఎంపిక చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు విజేతలకు బహుమతులు అందజేశారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

అంకితభావం, నైపుణ్యంతో విజయం తథ్యం

తుళ్లూరు, న్యూస్‌టుడే: ఎంచుకున్న ఉద్యోగం లేదా పనిలో పట్టుదలతో నైపుణ్యం పెంపొందించుకొని అంకితభావంతో కృషి చేస్తే జీవితంలో విజయం సాధించటం సులభమవుతుందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం తుళ్లూరులోని స్కిల్ హబ్ భవనంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సౌజన్యంతో సీఆర్డీఏ ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొత్తం 411 మంది అభ్యర్థులు హాజరు కాగా 127 మందికి ఉద్యోగాలు లభించాయి. మరో 53 మంది తదుపరి రౌండ్లకు ఎంపికయ్యారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు ఆర్వీఆర్, ఎన్‌సీసీ, ఎంవీఆర్, బీఎస్ఆర్, బీఎస్‌సీపీఎల్, ఎల్ అండ్‌టీ వంటి సంస్థల ప్రతినిధులు ముఖాముఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఆర్డీఏ సామాజిక సంక్షేమ అభివృద్ధి గ్రూప్ డైరెక్టర్ రాములు, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి ప్లేస్‌మెంట్ అధికారి అరుణ, శంకర్, క్రాంతి కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టెండర్ ప్రకటన

గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, నెక్కల్లు గ్రామం, నందు గల శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానమునకు చెందిన ఈ క్రింద తెలిపిన పనులకు గాను రిజిస్టర్ కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనులకు గాను టెండర్ షెడ్యూల్సును నెక్కలు గ్రామంలో గల దేవస్థానముల ఆఫీసు నందు తేది 23-01-2026 నుండి ది.29-01-2026 సాయంత్రం గం.04-00 వరకు మాత్రమే టెండర్ దరఖాస్తులు పొందవచ్చును. టెండర్ దరఖాస్తులతోపాటు టెండర్ దరావత్తు, సైకము డి.డి. గాని, నగదు గాని చెల్లించి రసీదును పొంది ఇందుతో జతపరచవలెను. పూర్తిచేసిన టెండర్లు ది.06-02-2026 ఉదయం 12-00 గంటల వరకు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం గం.4 గంటలకు సీల్డ్ టెండర్లను కార్యనిర్వహణాధికారి వారిచే తెరువబడును. పూర్తి వివరముల కొరకు నెక్కల్లు దేవస్థానముల కార్యాలయం నందు పనిదినములలో సంప్రదించగలరు.

పని పేరు	అంచనా విలువ	టెండరు ధరావత్తు	టెండర్ షెడ్యూల్ ఖరీదు	పని పూర్తి చేయు కాలము
1) అర్చక క్వార్టర్ నిర్మాణం	5 లక్షలు	రూ. 5000/-	రూ. 500/-	3 నెలలు
2) ప్రహరీ గోడ మరియు ఇతర అభివృద్ధి పనులు	5 లక్షలు	రూ. 5000/-	రూ. 500/-	3 నెలలు

ఇట్లు: కార్యనిర్వాహణాధికారి

వాగ్దేవీ వందనం.. చదువుల సంబరం

పెదనందిపాడు, న్యూస్‌టుడే: వసంతపంచమి సందర్భంగా శుక్రవారం పెదనందిపాడు ఎల్ఎం పాఠశాలలో, నాగులపాడు శ్రీనివాస పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం కనుల పండువగా నిర్వహించారు. పాఠశాల పాలకవర్గ గౌరవ అధ్యక్షుడు శేషగిరిరావు, కార్యదర్శి, కరస్పాండెంట్ నగరాజకుమారి, సభ్యులు పాల్గొన్నారు.

కాకుమాను కాకుమాను మండల విద్యా వనరుల కేంద్రం కార్యాలయం ఆవరణలోని ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఎంఈఓ-2 విజయభాస్కర్ విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వచనం చేశారు. హెచ్ఎం అంకారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెదనందిపాడు: ఎల్ఎం పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం

అన్నదాన కార్యక్రమాలు

తాడేపల్లి, మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా ఉండవల్లిలో లింగంశెట్టి అసోసియేట్స్ కన్సల్టెంట్ అధినేత కిషోర్ ఆధ్వర్యాన శుక్రవారం రెండు వేల మందికి అన్నదానం నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకుడు ముమ్మిడి వీరవెంకట సత్యనారాయణ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు జంగాల వెంకటేష్, లింగంశెట్టి కిషోర్ సంయుక్తంగా తొలుత కేక్ కోశారు. మండల తెదేపా అధ్యక్షుడు దాసరి కృష్ణ, రాయపూడి కిరణ్, వల్లభాపురం శంకర్, తోటా సాంబశివరావు, బసివిరెడ్డి, శ్రీశైలం దేవస్థానం పాలకవర్గ సభ్యులు శంకరశెట్టి పిచ్చియ్య, అనీల్‌కుమార్ పాల్గొన్నారు. మంగళగిరి మండలం పెదవడ్లపూడి, పెదబావి సెంటర్, చింతలగుంట, ఎల్ఐసీ కూడలి, వెంకట్రావు యూత్ ఆధ్వర్యాన కిరణ్‌చంద్ కేక్ కోశారు. ఈ సందర్భంగా వెయ్యిమందికి అల్పాహారాన్ని అందజేశారు. గ్రామపార్టీ అధ్యక్షుడు యేళ్ల శివరామయ్య, మాదల రమేష్‌బాబు, కొడవలి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి కూడలిలో..

పోరాట యోధుడు నేతాజీ

పెదనందిపాడు, న్యూస్‌టుడే: దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ధీరుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అని వక్తలు పేర్కొన్నారు. ఆయన జయంతి సందర్భంగా శుక్రవారం పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో, అశోక ఉన్నత పాఠశాలలో చిత్రపటాలకు ప్రిన్సిపల్ వీరరాఘవయ్య, ఎంపీడీవో లక్ష్మీదేవి, లక్ష్మీనారాయణ, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అశోక పాఠశాలలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎన్‌సీసీ అధికారి పాతూరి శ్రీనివాస్, పాఠశాల అధ్యక్షురాలు నాగేశ్వరమ్మ, ఏవో స్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మేడికొండూరు: ఎన్ఆర్ఐఐటీ కళాశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, సిబ్బంది

మేడికొండూరు: మండలంలోని ఎన్ఆర్ఐఐటీ కళాశాలలో శుక్రవారం సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ప్రిన్సిపల్, డాక్టర్ సంజయ్, అకడమిక్ డైరెక్టర్ కోటా శ్రీనివాస్, ఏవో సీతారామయ్య, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైకాపా పాలనలో రాష్ట్రం నిర్వీర్యం

మేడికొండూరు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ అరాచక పాలనతో రాష్ట్రం నిర్వీర్యం అయ్యిందని డీసీసీబీ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు పేర్కొన్నారు. మంత్రి నారా లోకేశ్ జన్మదినం పురస్కరించుకుని తెదేపా నాయకుల ఆధ్వర్యంలో మేడికొండూరులో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. హరిబాబు మాట్లాడుతూ లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రతో వైకాపా దుర్మార్గ పాలనకు కాలం చెల్లించిందన్నారు. ముందుగా నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి పూల దండ వేశారు. లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా కేకు కోసి, మిఠాయిలు పంచారు. ప్రథమ స్థానంలో జీఆర్‌సీ ఆర్‌కే (బాపట్ల), మేడికొండూరు(ద్వితీయ), ఫిరంగిపురం(తృతీయ) స్థానాల్లో నిలవగా.. ఆ తర్వాత స్థానాల్లో వింజనంపాడు, కొండ్రుపాడు జట్లు ఉన్నాయి. మొత్తం రూ.లక్ష విలువైన నగదు ప్రోత్సాహకాలను విజేతలకు అందించారు.

రాకెట్ నమూనాకు గుర్తింపు

వెంకట్ నీరజ్

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడుకు చెందిన జి. వెంకట్ నీరజ్ ఓపెన్ రాకెట్ సిమ్యులేషన్ సాఫ్ట్‌వేర్ లో చేసిన రాకెట్ డిజైన్ మోడల్ జాతీయ స్థాయిలో ఉత్తమ మోడల్‌గా ఎంపికైంది. వెంకట్ నీరజ్ నంబూరులోని వివా ది స్కూల్ 11వ తరగతి చదువుతున్నాడు. సినోడిల్ స్పేస్ ల్యాబ్, నెహ్రూ ప్లానిటోరియం, ప్రమిని స్పర్స్ మ్యూజియం, లైబ్రరీ (దిల్లీ) నుంచి ధ్రువీకరణ పత్రం అందుకున్నాడు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్ 2026లోనూ నమూనాను ప్రదర్శించి ఆ సంస్థ అధినేత లావు రత్తయ్య నుంచి అభినందనలు అందుకున్నాడు.

ఫీజు చెల్లించడానికి వెళ్తే కక్షతో దాడి

కాకుమాను, న్యూస్‌టుడే: వల్లూరులో కొంతమంది వ్యక్తులు గోపి అనే వ్యక్తిని కక్షతో కొట్టి దాడి చేశారు. ఎస్సై పృథ్వీ ఏక్‌నాథ్ తెలిపిన వివరాల మేరకు వల్లూరులో ప్రత్తిపాటి సాంబశివరావు, నాగమల్లేశ్వరరావులు ఈ నెల 14వ తేదీన పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లారు. అదే గ్రామానికి చెందిన మునగాల వెంకటరెడ్డి, చంద్రలు గొడవ పెట్టుకున్నారు. అదే రోజు సాయంత్రం తిరిగి మల్లేశ్వరరావు కుమారుడు ప్రత్తిపాటి గోపికృష్ణను తిట్టి కొట్టారు. అయినప్పటికి వారు గొడవలు ఎందుకని సర్దుకున్నారు. అయితే గోపి కృష్ణ తన పిల్లల ఫీజు డబ్బులు చెల్లించేందుకు గురువారం శేఖర్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. ఇదే అదనుగా కక్ష కట్టిన ముగ్గురు వెంకటరెడ్డి, చంద్ర, శేఖర్‌లు గోపి కృష్ణపై దాడి చేసి గాయపరిచారు. నడవలేని స్థితిలో ఉన్న అతన్ని బాపట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుడు భార్య లక్ష్మీ తిరుపతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు కట్టి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

నిరంతర పరిశోధన, ఆవిష్కరణలతో మెరుగైన వైద్య సేవలు

మాట్లాడుతున్న ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: నిరంతర పరిశోధన, ఆవిష్కరణలతోనే మెరుగైన వైద్యసేవలందించవచ్చని ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పుల్లల చంద్రశేఖర్ అన్నారు. పొత్తూరులోని కేర్ దంత వైద్యకళాశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులు నిరంతర పరిశోధనలు చేయాలని, అప్పుడే మంచి ఆవిష్కరణలు చేసే అవకాశం ఉంటుందన్నారు. నూతన ఆవిష్కరణలతో మెరుగైన వైద్యసేవలందించే వీలుంటుందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపన ఛైర్మన్ డాక్టర్ రసూల్ సయ్యద్, ప్రిన్సిపల్ జాకీర్‌హుస్సేన్, మెహబూబ్, సురేష్, స్మిత తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

మేడికొండూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనపై శుక్రవారం కేసు నమోదైంది. మేడికొండూరు పోలీసుల వివరాల మేరకు.. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం గురువాయిపాలేనికి చెందిన మన్నం రాజేష్‌కుమార్(18) నరసరావుపేటలోని ఓ ప్రయివేట్ కళాశాలలో ఇంటర్ రెండో ఏడాది చదువుతున్నాడు. ఈ నెల 21వ తేదీ సాయంత్రం పేరేచర్లలో ఒక ఫంక్షన్ నిమిత్తం ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. మేడికొండూరు పరిధిలోని ఓ కర్మాగారం వద్ద అటుగా వెళ్తున్న గుర్తు తెలియని ట్రాక్టర్ అతడిని ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలైన రాజేష్‌కుమార్‌ను స్థానికులు అంబులెన్స్‌లో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 22వ తేదీ రాత్రి రాజేష్ మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. శుక్రవారం మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆర్ఏసిపిసి, డోర్ నెం.28-1-52, కన్నావారితోట, గుంటూరు-522004

సంక్షిప్త డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) రుణగ్రహీత పేరు మరియు చిరునామా: [illegible] మేడికొండూరు-522 438, గుంటూరు జిల్లా (ఆంధ్రప్రదేశ్).

II) లోన్ ఖాతా నంబరు: [illegible] 41494970923

III) చెల్లించవలసిన బాకీ మొత్తం: తేది.13-01-2026 నాటికి రూ.30,40,210/- [illegible] తేది: 14.01.2026 నుండి [illegible]

IV) డిమాండ్ నోటీసు తేది: 10-01-2026 ఎన్‌పిఏ తేది: 13-01-2026

ఆస్తి వివరములు: [illegible]

తేది : 23-01-2026
ప్రదేశం : గుంటూరు
అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

ఘనంగా ఆత్మార్పణ దినం

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఏటుకూరురోడ్డులోని శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం కనుల పండువగా నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కుంకుమపూజల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం అమ్మవారి విగ్రహాలను పలురకాల పుష్పాలతో అలంకరించి గ్రామోత్సవం జరిపారు. వేడుకల్లో ఏపీ ఆర్యవైశ్య మహాసభ ఈసీ మెంబరు కొనకళ్ల సత్యం, కోట శేషగిరి, నగేష్, మైలవరపు ప్రవీణ్, కె.శ్రీనివాస్, కుసుమకుమారి, షర్మిళ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... టమాట 22, వంగ 25, బెండ 20, పచ్చిమిర్చి 37, కాకర 30, క్యారెట్ 32, క్యాబేజి 23, బీర 38, దొండ 49, బంగాళదుంప 24, ఉల్లిపాయలు 25, గోరుచిక్కుళ్లు 45, దోస 40, పొట్ల 20, చామ 23, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 10, మెంతికూర 5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 25, కీర 30, క్యాప్సికం 55, అల్లం 75, ఫ్రెంచి బీన్స్ 55, సొర 10, అరటి 8. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

వైభవంగా వసంత పంచమి వేడుకలు

బాలలకు సామూహిక అక్షరాభ్యాసం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నగరంలోని ఆలయాల్లో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తపేట, రైలుపేట, గుంటూరువారి తోట, నెహ్రూనగర్, కాకుమానువారి తోట, సీతానగర్, శ్రీనగర్, వసంతరాయపురం, పరమయ్యకుంట, ఆర్టీసీ కాలనీ తదితర ప్రాంతాల్లోని అమ్మవారి ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేశారు. అర్చకులు సరస్వతీదేవి వద్ద విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు.

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: సీతానగర్‌లోని శ్రీసరస్వతీ కమిటీ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా సరస్వతీ పూజ, బాలబాలికలకు సామూహిక అక్షరాభ్యాసం వైభవంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ డీఈ సుబ్బారావు, డైరెక్టర్లు వరలక్ష్మి, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వే సమస్యలు కోకొల్లలు

కుప్పలుతెప్పలుగా పెండింగ్ దరఖాస్తులు

పట్టాభిపురం, నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

డివిజన్లు: 57
దరఖాస్తుల పెండింగ్: 3,000 పైగానే..

✦ **కృష్ణనగర్‌కు చెందిన ప్రవీణ్** చౌడవరం వద్ద తనకున్న స్థలాన్ని విక్రయించి ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కాలని భావించి గతేడాది మార్చిలోనే సర్వే కోసం దరఖాస్తు చేశారు. ఇచ్చిన గడువు పూర్తయినా.. సర్వే మాత్రం చేయలేదు. సిబ్బంది కొరత కారణంగా తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇటీవల సర్వేయర్ స్థలం వద్దకు వెళ్లొచ్చారే తప్ప ప్రక్రియ పూర్తి చేయలేదు. ఇప్పటికీ సమస్య పెండింగ్‌లోనే ఉంది.

✦ **విద్యానగర్‌లో ఉంటున్న బిల్డర్ కోటేశ్వరరావు..** బహుళ అంతస్తుల భవన నిర్మాణానికి ప్లాను కోసం దరఖాస్తు చేసుకునేందుకు సర్వే ధ్రువపత్రం అవసరమైంది. ఆరు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు సర్వే పూర్తి కాలేదు. ధ్రువపత్రం అందలేదు.

✦ **సంగడిగుంటకు చెందిన భాను ప్రకాష్‌కు** ఆర్టీసీ కాలనీలో స్థలం ఉంది. ఇల్లు నిర్మించాలని ప్లాన్ కోసం దరఖాస్తు చేసేందుకు సర్వే సర్టిఫికెట్ అవసరమైంది. ఆయన తొమ్మిది నెలల క్రితం దరఖాస్తు చేశారు. ఇప్పటికీ సర్వే పూర్తి కాలేదు. సర్టిఫికెట్ అందలేదు.

దరఖాస్తుదారుల అవస్థలు

వేలల్లో పేరుకుపోయిన అర్జీలతో అనేక మంది దరఖాస్తుదారులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. పట్టణ ప్రణాళిక సర్వే విభాగంలో ఇద్దరు సర్వేయర్లు మాత్రమే ఉన్నారు. ఖాళీ స్థలాల క్రయవిక్రయాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు సర్వే ధ్రువపత్రం తప్పనిసరిగా అడుగుతున్నారు. స్థలంలో నూతనంగా భవన నిర్మాణం చేసేందుకు పట్టణ ప్రణాళిక విభాగం నుంచి ప్లాను అనుమతి దరఖాస్తు చేసేందుకు కూడా సర్వే ఎండార్స్‌మెంట్ పత్రం అవసరమౌతుంది. దీనికోసం అనేక మంది స్థలాల సర్వే కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. ✦ సర్వే దరఖాస్తుకు రూ.2 వేల వరకు ఫీజుల రూపంలో చెల్లించాలి. కొన్నిసార్లు గడువు పూర్తయినా సర్వే పూర్తికాకపోవడంతో కట్టిన చార్జీలు వృథా అవుతున్నాయి. దీనికి తోడు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు.

✦ **సర్వే అర్జీలు** దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంటున్న అంశంపై ఫిర్యాదులు ఎక్కువగా రావడంతో జీఎంసీ అధికారులకు ఏం చేయాలో పాలు పోవడం లేదు. పని భారం పెరుగుతోందని, సర్వేయర్ల పోస్టుల సంఖ్య పెంచాలని సంఘ నేతలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. జనాభాతో పాటు విస్తీర్ణం పెరిగిన నేపథ్యంలో సిబ్బందిని సైతం పెంచాలని కోరారు.

అభివృద్ధి పనుల్లో ప్రమాణాలు పాటించాలి

డ్రెయిన్ గోడ కొలతలు పరిశీలిస్తున్న కమిషనర్ మయూర్ అశోక్

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరంలో చేపట్టే పలు రకాల అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ గడువులోగా పూర్తి చేయాలని కమిషనర్ కె.మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ ముత్యాలరెడ్డి నగర్, కోదండరామయ్య నగర్, ఇన్నర్‌రింగు రోడ్డు, నగరాల్లోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పని పూర్తయ్యాక థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ధ్రువపత్రం సమర్పించాల్సి ఉంటుందన్నారు. సీసీ రోడ్లు, డ్రెయిన్‌ల నిర్మాణ సమయాల్లో మౌలిక సదుపాయాల కార్యదర్శులు అక్కడే ఉండి ప్రమాణాలతో జరిగేలా చూడాలని చెప్పారు. అనంతరం లక్ష్మీపురం హెచ్ ఎల్‌ఆర్ పరిశీలించి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో అసహనం వ్యక్తం చేశారు. తాగునీరు సరఫరా సమయంలో క్లోరిన్ నమూనాలు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. డ్రెయిన్‌లలో, ఖాళీ స్థలాల్లో చెత్తను గమనించి శానిటరీ ఇన్‌స్పెక్టర్, కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యాంగ్‌వర్క్‌లు చేపట్టడం లేదని, ఇక నుంచి రోజువారీ పర్యటనల్లో భాగంగా వాటిని కూడా పరిశీలిస్తానని చెప్పారు. డీసీ బి.శ్రీనివాసరావు, ఎస్‌ఈ వెంకటేశ్వరరావు, ఈఈ వేణు, డీఈఈ రమేష్, ఏసీపీ రెహ్మాన్, ఎస్‌ఎస్ ఐజాక్ తదితరులు పాల్గొన్నారు. ★ పర్యటనలో భాగంగా అమరావతి రోడ్డు ఐడీ హాస్పటల్ సమీపంలోని అన్నక్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు.

అర్హులందరికీ ఓటు హక్కు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అర్హులైనవారందరూ ఓటు హక్కు కలిగి ఉండాలని... నమోదు ప్రక్రియపై బీఎల్వోలు విస్తృతంగా అవగాహన కలిగించాలని జీఎంసీ కమిషనర్ మయూర్ అశోక్ చెప్పారు. శుక్రవారం జీఎంసీ కౌన్సిల్ హాలులో పశ్చిమ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి జీఎంసీ అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఈఆర్‌వోలు రాంబాబు, బి.శ్రీనివాసరావు, మేనేజరు బాలాజీబాషా తదితరులు పాల్గొన్నారు.

ఆటల్లో గెలుపోటములు సహజం

విజేతలతో సయ్యద్ అమీర్ మెహబూబ్, భాష్యం విద్యాసంస్థల ఎండీ సాకేత్‌రామ్

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ఆటల్లో గెలుపోటములు సహజమని.. వాటిలో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చని ప్రముఖ క్విజ్ మాస్టర్ డాక్టర్ సయ్యద్ అమీర్ మెహబూబ్ అన్నారు. శుక్రవారం భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో గోరంట్ల పఠవరగరి క్యాంపస్‌లో సెంట్రల్ లెవెల్ బ్రెయిన్ లెజెండ్ క్విజ్ పోటీలను ఆయన ప్రారంభించారు. పోటీలకు క్విజ్ మాస్టర్ వ్యవహరించి కార్యక్రమాన్ని ఆద్యంతం ఉత్కంఠభరితంగా నిర్వహించారు. భాష్యం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్ మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, కఠోరశ్రమతోనే విజయం సొంతమవుతుందన్నారు. మొదటి రౌండ్ క్విజ్ పోటీల్లో 3వ తరగతి నుంచి 6వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి రెండు స్థానాల్లో నిలిచిన విజేతల వివరాలు.. 3వ తరగతి-వి.దర్శకార్తిక్ (ఆర్టీసీ కాలనీ), ఎ.సత్తార్‌రయ్యాన్(కానూరు, కృష్ణా); 4వ తరగతి-పి.బాలసాయిగణేష్(చీరాల), బి.వెంకటఆద్యారెడ్డి(ఆర్టీసీ కాలనీ); 5వ తరగతి-కె.చిన్మయ్‌రామ్(ఏఎస్‌రావునగర్, హైదరాబాద్), బి.నాగలాస్యశ్రీ(మచిలీపట్నం); 6వ తరగతి-సీహెచ్ శ్వేతారెడ్డి(గుంటూరు), మేఘశ్యాం(పిఠాపురం). విజేతలకు సయ్యద్ అమీర్ మెహబూబ్, సాకేత్‌రామ్‌లు పతకాలు, జ్ఞాపికలు అందజేశారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్

పట్నంబజారు, న్యూస్‌టుడే: విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని తూర్పు విభాగం ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్ సూచించారు. పొన్నూరురోడ్డులోని శ్రీ చైతన్యకళాశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఒకే వాహనంపై ముగ్గురు ప్రయాణించరాదని, వాహనం నడిపే సమయంలో తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అతి వేగంగా వాహనాలు నడిపితే ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేస్తారన్నారు. ట్రాఫిక్ ఎస్.ఐ.రవీంద్ర, కళాశాల నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐద్వా జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

జెండా ఆవిష్కరించిన అరుణ, కల్యాణి, షకీలా తదితరులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఈ నెల 25 నుంచి 28 వరకు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఐద్వా జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి అరుణ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఐద్వా జెండాలను ఆవిష్కరించి సమావేశం నిర్వహించారు. ఐద్వా నగర కార్యదర్శి కల్యాణి, నాయకులు షకీలా, అనురాధ, పద్మ, హైమావతి, శివమ్మ, నందిని, లక్ష్మి పాల్గొన్నారు.

ఎన్నికల హామీల అమలు ఘనత లోకేశ్‌దే

వేడుకల్లో పిల్లి మాణిక్యరావు, కోవెలమూడి రవీంద్ర, మహమ్మద్ నసీర్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: మంత్రి లోకేశ్.. తనని తాను చెక్కుకున్న శిల్పం అని తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు పేర్కొన్నారు. తెదేపా జిల్లా కార్యాలయంలో మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు శుక్రవారం నిర్వహించారు. మాణిక్యరావుతో పాటు మేయర్ కోవెలమూడి రవీంద్ర, తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ కేకు కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. తెదేపా నాయకులు చిట్టాబత్తిన చిట్టిబాబు, కసుకుర్తి హనుమంతరావు, కంచర్ల శివరామయ్య, గోళ్ల ప్రభాకర్, నాయుడు ఓంకార్, తెలుగు మహిళ నాయకురాళ్లు భీమినేని వందనాదేవి, పాకాల వెంకటపద్మావతి, అన్నాబత్తుని జయలక్ష్మి పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ వినూత్న ఆలోచనలతో విద్యా విప్లవానికి నాంది పలికారని ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. ఆయన తన క్యాంపు కార్యాలయంలో లోకేశ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే నసీర్‌తో పాటు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఏపీఐఐసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్ కేక్ కట్ చేశారు. మెగా రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయించిన ఘనత లోకేశ్‌కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు చిట్టాబత్తిన చిట్టిబాబు, దాసరి రాజా మాస్టారు, డిప్యూటీ మేయర్ షేక్ సజిల, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు..

నగరపాలకసంస్థ: ప్రజలకు ఇచ్చిన మాటపై నిలబడే నాయకుడు మంత్రి నారా లోకేశ్ అని మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. శుక్రవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా మేయర్ ఛాంబర్‌లో డిప్యూటీ మేయర్ సజిల, కార్పొరేటర్లతో కలిసి కేక్ కోశారు. మేయర్ మాట్లాడుతూ.. యువగళం పాదయాత్రలో ఆయన చేసిన వాగ్దానాలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 18 నెలల్లోనే నెరవేర్చారు అన్నారు.

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నెహ్రూనగర్‌లోని శ్రీవికాస్ విద్యాసంస్థల ఆవరణలో మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థల మాజీ ఛైర్మన్ దాసరి రాజా మాస్టర్ పాల్గొన్నారు.

మేయర్ ఛాంబర్‌లో.....

కేక్ కోస్తున్న రాష్ట్ర గ్రంథాలయ సంస్థల మాజీ ఛైర్మన్ దాసరి రాజామాస్టర్

మురుగునీటితో ఇబ్బందులు ఎన్నాళ్లు

నందివెలుగు మార్గంలో రైల్వే వంతెన నిర్మాణానికి ఆనుకొని ఉన్న సీసీ రోడ్డుపై మురుగునీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. డ్రెయిన్‌లో మట్టి అడ్డుపడటంతో మురుగునీరు వెళ్లే మార్గంలేక రోడ్డుపై ప్రవహిస్తోంది. రోజుల తరబడి ఇదే పరిస్థితి ఉన్నా.. కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవటం లేదు. అటుగా రాకపోకలు సాగిస్తున్న వారిపై నీటి తుంపర్లు పడుతున్నాయి. **- న్యూస్‌టుడే, ఆటోనగర్ (పెదకాకాని)**

పైకప్పు ఏర్పాటు చేయరూ..

ఏలూరుబజారులోని మెయిన్ డ్రెయిన్‌పై పైకప్పు లేక వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొద్దిరోజుల కిందట ఈ ప్రాంతంలో సైడు కాలువలు నిర్మించారు. వాటిపై పైకప్పులు వేయలేదు. కొందరు వ్యాపారులు సొంత ఖర్చులతో చెక్కబల్లలు ఏర్పాటు చేశారు. వ్యాపార సముదాయాల ఎదుట కాలువలపై వాటిని ఏర్పాటు చేయాలని పలుమార్లు కార్పొరేషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా అధికారులు ఇంతవరకు చర్యలు తీసుకోలేదని వ్యాపారులు తెలిపారు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

ఎంత చెప్పినా చెవికెక్కదే!

ఆర్టీసీ బస్టాండు ముందు భాగంలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. బస్టాండు లోంచి వచ్చే ప్రయాణికుల కోసం కొందరు ఆటో డ్రైవర్లు ఆటోలను రహదారులపై ఇష్టానుసారంగా నిలిపేస్తున్నారు. దీనివల్ల వెనుకగా వచ్చే వాహనాలు ముందుకు కదలని పరిస్థితి. ఇదే ప్రాంతంలో కొంతమంది చిరు వ్యాపారులు రోడ్లను ఆక్రమించారు. ట్రాఫిక్ సమస్యకు ఇదీ ఓ కారణమే. తెనాలి, విజయవాడ, బాపట్ల వైపు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సుల్ని ఇదే ప్రాంతంలో నిలుపుతున్నారు. హారన్ మోతలతో దద్దరిల్లుతోంది. ఇటీవల ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్లతో అవగాహన సదస్సు నిర్వహించి ఆటోలను రహదారులపై పార్కింగ్ చేయొద్దని సూచించారు. అయినా పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

శిథిలావస్థలో బస్టాప్.. ప్రయాణికులకు ఇబ్బందులు

కాకానిరోడ్డు, పరమయ్యకుంట, మంగళదాస్‌నగర్, ఆదిత్యానగర్, గడ్డిపాడుకు వెళ్లే రహదారిలో దశాబ్దాల కిందట బస్టాప్‌లు నిర్మించారు. వాటిపై పర్యవేక్షణ లేక కొన్నిచోట్ల ఆక్రమణలకు గురికాగా, మరికొన్నిచోట్ల శిథిలావస్థకు చేరాయి. కాకానిరోడ్డులోని బస్టాప్‌లో కుర్చీలు మాయమవడంతో పాటు ఫ్లోరింగ్ పాడై, పైకప్పుతో ఉన్న రేకులు తుప్పుపట్టాయి. రోడ్లపైనే ప్రయాణికులు బస్సుల కోసం పడిగాపులు పడాల్సి వస్తోంది. **-న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు**

వైభవంగా కనకదుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం

భక్తులకు అన్నదానం చేస్తున్న ఆలయ నిర్వాహకులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: పొన్నూరు రోడ్డులోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం ఆలయ 27వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఉదయం 7 గంటలకు వేదపండితులు గణపతి పూజ నిర్వహించి అమ్మవారికి అభిషేకాలు చేశారు. కుంకుమ పూజల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాలను నగర ప్రధాన రహదారుల్లో ఊరేగించారు. వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి మోరబోయిన నరసింహారావు, ఉపాధ్యక్షుడు మద్దిరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, కోశాధికారి కల్లి శ్రీనివాసరెడ్డి, సంయుక్త కార్యదర్శి మల్లం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ముంబై వృద్ధాశ్రమంలో వేడుకలు

కేక్ కట్ చేస్తున్న డాక్టర్ శనక్కాయల రాజకుమారి, డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం ముంబై అంధేరి వెస్ట్ ప్రాంతంలోని జీవన్ ఆశ వృద్ధాశ్రమంలో అహల్య ఐవీఎఫ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, అక్కడి వారికి తెలుగింటి భోజనంతో విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజకుమారి శనక్కాయల డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, అల్లం నాగేశ్వరరావు, శ్రీనివాస్, సురేష్, జీవన్‌ఆశ కేర్‌టేకర్ సిస్టర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

ఏఏఎస్‌సీవో పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: సమగ్ర శిక్షా కార్యాలయంలో అసిస్టెంట్ ఆల్టర్నేటివ్ స్కూలింగ్ కోఆర్డినేటర్ (ఏఏఎస్‌సీవో) పోస్టుకు ఫారిన్ సర్వీస్ నిబంధనల ప్రకారం డిప్యుటేషన్‌పై పని చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని డీఈవో సలీంబాషా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, జడ్పీ, మున్సిపల్ యాజమాన్యాల పరిధిలో పని చేస్తూ 55 సంవత్సరాల్లోపు వయసున్న స్కూల్ అసిస్టెంట్‌లైతే ఐదేళ్ల అనుభవం, ఎస్జీటీలైతే 8 సంవత్సరాల అనుభవం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఈ నెల 31 సాయంత్రంలోగా అందజేయాలన్నారు.

ఎన్‌సీసీ యూనిట్ ప్రారంభం

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: పట్టాభిపురం నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాలలో నూతనంగా జాతీయ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) యూనిట్‌ను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమానికి 10(ఎ) ఆంధ్ర బాలికల బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎస్‌వీఎస్ సుదర్శన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హెచ్‌ఎం వీరబాబు, ఎన్‌సీసీ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీమేధా కళాశాలలో సరస్వతీ పూజ

సరస్వతి పూజలో నందకిషోర్

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: జ్ఞానానికి, కళలకు, సంగీతానికి అధిదేవత, చదువుల తల్లి సరస్వతి దేవి అని, వసంత పంచమిని ఆమె పుట్టిన రోజుగా నిర్వహించుకోవడం మన సంప్రదాయమని శ్రీమేధా సంస్థల ఛైర్మన్ అన్నా నందకిషోర్ అన్నారు. శుక్రవారం కొత్తపేట లక్ష్మీభవన్ క్యాంపస్‌లో వసంత పంచమి - సరస్వతి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రానున్న పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో విజయం సాధించాలని శ్రీమేధ డైరెక్టర్ అన్నా శ్రీలక్ష్మి ఆకాంక్షించారు. వేడుకల్లో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలతో అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వండి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని అంగన్‌వాడీ కార్మికుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు రమణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఐసీడీఎస్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందించారు. నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని, అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని, ఐసీడీఎస్‌ను ప్రైవేటీకరించరాదని తదితర డిమాండ్లతో ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. నాయకులు శ్రీనివాసరావు, తార, భాగ్యరేఖ, శివలీల పాల్గొన్నారు.

నిరంతర పరిశోధన, ఆవిష్కరణలతో మెరుగైన వైద్య సేవలు

మాట్లాడుతున్న ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: నిరంతర పరిశోధన, ఆవిష్కరణలతోనే మెరుగైన వైద్యసేవలందించవచ్చని ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పుల్లల చంద్రశేఖర్ అన్నారు. పొత్తూరులోని కేర్ దంత వైద్యకళాశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులు నిరంతర పరిశోధనలు చేయాలని, అప్పుడే మంచి ఆవిష్కరణలు చేసే అవకాశం ఉంటుందన్నారు. నూతన ఆవిష్కరణలతో మెరుగైన వైద్యసేవలందించే వీలుంటుందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపన ఛైర్మన్ డాక్టర్ రసూల్ సయ్యద్, ప్రిన్సిపల్ జాకీర్‌హుస్సేన్, మెహబూబ్, సురేష్, స్మిత తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ మరో మూడు నెలలు పొడిగింపు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ పరిధిలో 2025 జూన్ 30లోపు ఏర్పాటైన అనధికార, అక్రమ లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్‌ఆర్‌ఎస్)కు దరఖాస్తు చేసుకునేందుకు మరో మూడు నెలలు పొడిగించినట్లు కమిషనర్ మయూర్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర నేడు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం 'జీరోగ్యాప్ శానిటేషన్ ఆంధ్ర' థీమ్‌తో కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కమిషనర్ మయూర్ అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరం, జీఎంసీ, పీవీకే నాయుడు మార్కెట్ ప్రాంతాల్లో ఉన్న మరుగుదొడ్లను శుభ్రపరిచే కార్యక్రమం చేపడతామన్నారు. వార్డు సచివాలయాల వారీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

సుభాష్ చంద్రబోస్‌కు నివాళి

విగ్రహానికి పూలమాలలువేసిన కూటమి నాయకులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య ఉద్యమంలో సుభాష్ చంద్రబోస్ పోరాటం ఆదర్శనీయమని జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి అన్నారు. శుక్రవారం కొత్తపేటలో సుభాస్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్ పోతురాజు సమత చంద్రశేఖర్ నాయకులు భార్గవ్, అంజి, సుబ్బారావు, స్వామి, శ్రీనివాస్, మహేష్, వెంకట్ పాల్గొన్నారు.

30న చలో విజయవాడ

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న చైతన్య, వలి, బన్నీ, అజయ్, నాగూర్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: గత ఎన్నికలకు ముందు కూటమి ఇచ్చిన హామీ ప్రకారం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి అమలు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంగాల చైతన్య, షేక్ వలి డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తపేటలోని కార్యాలయంలో జిల్లా నాయకులతో సమావేశం నిర్వహించారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 30న నిర్వహిస్తున్న చలో విజయవాడ... నిరుద్యోగ రణభేరి కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గోడప్రతులు ఆవిష్కరించారు. బన్నీ, అజయ్, నాగూర్ పాల్గొన్నారు.

వైభవంగా భావనారుషిస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కొత్తపేటలోని భద్రావతి సమేత భావనారుషి స్వామి దేవస్థానంలో శుక్రవారం వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గణపతిపూజ, ధ్వజారోహణ, స్వామివారి ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. 24న లక్ష్మీగణపతి హోమం, 25న స్వామివారి కల్యాణోత్సవం జరుగుతుందని ఆలయ సేవా సమితి సభ్యులు తెలిపారు.

జాగ్రత్తలతోనే మోసాల నుంచి రక్షణ

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఇ-మెయిల్‌లు, వైబ్‌సైట్‌ల ద్వారా వస్తున్న లింక్‌లు, ఎస్‌ఎంఎస్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా యువజన సేవలు, స్టెప్ విభాగం మేనేజర్ బి.రాధిక అన్నారు. ఆంధ్ర క్రైస్తవ కళాశాల ఫిజియోథెరపీ విభాగంలో స్టెప్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. రాధిక మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

ముగ్గురిపై కేసు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బీమా పేరుతో నగదు తీసుకుని తమ ఆసుపత్రికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారంటూ మాజీ మేనేజర్ శ్రీకాంత్, న్యాయవాది నైనా, ప్రైవేటు బీమా కంపెనీ ఏజెంట్ సాంబశివరావులపై వైద్యులు ప్రగతిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ వీరయ్యచౌదరి తెలిపారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజినల్ ఆఫీసు, విజయవాడ.
4వ అంతస్తు, ధూమ్ కాంప్లెక్స్, శ్రీనివాసనగర్, బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008.

ఆవరణ తరలించుటకై బహిరంగ ప్రకటన

మా లక్ష్మీపురం బ్రాంచ్, గుంటూరును దిగువ పేర్కొనిన నూతన ప్రాంగణమునకు మార్చుటకు ప్రతిపాదించబడినదని మా లక్ష్మీపురం బ్రాంచ్, గుంటూరు వినియోగదారులందరికీ తెలియజేయడమైనది.

లక్ష్మీపురం బ్రాంచి, C/o. కుర్రా నాగార్జున, 5-66-212, 3వ లైను, అశోక్‌నగర్, లక్ష్మీపురం, గుంటూరు-520002. ఫోన్స్: 6304906665 , 9177574492

కావున లక్ష్మీపురం బ్రాంచ్, గుంటూరులోని వినియోగదారులందరూ **ది.27.01.2026 తేదీ నుండి** పైన పేర్కొన్న ప్రాంగణములో తమ వ్యాపార లావాదేవీలు జరుపుకోవలసినదిగా అభ్యర్థించడమైనది. శాఖ ప్రాంగణం మారుతున్న దృష్ట్యా, వినియోగదారులు దయచేసి మాకు సహకరించవలసిందిగా కోరుతున్నాము. దీనివల్ల మీకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాము.

తేది.23-01-2026, ప్రదేశము: విజయవాడ సం/- రీజనల్ హెడ్

(c) eenadu

గుంటూరు పశ్చిమ

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా జేకేసీ కళాశాల రోడ్డులో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని డీఈఈ గురువయ్య తెలిపారు. లక్ష్మీపురం మెయిన్ రోడ్డు, చంద్రమౌళినగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

జాగ్రత్తలతోనే మోసాల నుంచి రక్షణ

మాట్లాడుతున్న జిల్లా స్టెప్ విభాగం మేనేజర్ రాధిక

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఇ-మెయిల్‌లు, వెబ్‌సైట్‌ల ద్వారా వస్తున్న లింక్‌లు, ఎస్‌ఎంఎస్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా యువజన సేవలు, స్టెప్ విభాగం మేనేజర్ బి.రాధిక అన్నారు. నగరంలోని ఆంధ్ర క్రైస్తవ కళాశాల ఫిజియోథెరపీ విభాగంలో స్టెప్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. రాధిక మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వకూడదని సూచించారు. సమావేశంలో ఫిజియోథెరపీ కళాశాల కరస్పాండెంట్ బెంజిమెన్, ప్రిన్సిపల్ ప్రశాంతి, జిల్లా సైబర్ సెల్, స్టెప్ విభాగాల సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుపరిపాలనకు ఓటు హక్కు కీలకం

జిల్లాపరిషతు(గుంటూరు), న్యూస్‌టుడే: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం లాంలోని వర్సిటీ పరిపాలన భవన్‌లో కార్యక్రమం నిర్వహించారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఎం.వి.రమణ ఓటు హక్కుపై ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు.

జిల్లాపరిషత్తు: ప్రజాస్వామ్యంలో సుపరిపాలనకు ఓటు హక్కు కీలకమని జిల్లాపరిషత్తు ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లాపరిషత్తు కార్యాలయంలో ఉద్యోగులతో ప్రతిజ్ఞ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గణాంక అధికారి పి.శామ్యూల్‌పాల్, ఏవోలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

కాలువల్లో పూడికతీత: బ్రాడీపేట ప్రధాన వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి పారుదలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయించారు.

వ్యర్థాల తొలగింపు: శ్రీరామనామక్షేత్రం ప్రధాన వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ చందు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సిబ్బందిని పంపి వీధుల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలు తొలగించారు. **-న్యూస్‌టుడే, నగరంపాలెం**

ఘనంగా ఓంకారేశ్వర స్వామి కల్యాణం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బ్రాడీపేట 2/13 లోని సిద్ధేశ్వరీ పీఠపాలిత ఓంకార క్షేత్రంలో శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజున గంగాభువనేశ్వరి సమేత ఓంకారేశ్వర స్వామి కల్యాణం నిర్వహించారు.

వీణాపాణికి వీణానాదార్చన

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీపంచమి సందర్భంగా వీణానాదంతో అమ్మవారికి నాదార్చన శుక్రవారం రాత్రి జరిగింది. బ్రాడీపేట గౌరీశంకర నిలయంలో శ్రీభారతి సంగీత నిలయం వ్యవస్థాపక అధ్యక్షురాలు భారతీదేవి ఆధ్వర్యంలో ఆమె శిష్య బృందంతో కలిసి వీణానాదార్చన చేశారు. సరస్వతి అమ్మవారిపై కీర్తనలు వీణపై పలికించారు. తొలుత అమ్మవారికి పువ్వులతో పూజ చేశారు.

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 15, వంగ 26, బెండ 30, పచ్చిమిర్చి 30, కాకర 38, బీర 39, క్యాలిఫ్లవర్ 25, క్యాబేజి 23, క్యారెట్ 32, దొండ 42, బంగాళదుంప 22, ఉల్లిపాయలు 24, గోరు చిక్కుళ్లు 43, దోస 35, సొర 12, పొట్ల 24, అరటికాయ 10, పెద్దచిక్కుళ్లు 35, చామదుంప 23, బీట్‌రూట్ 23, కీరదోసకాయ 29, బీన్స్ 68, క్యాప్సికమ్ 54, కొత్తిమీర 20, ఆకుకూరలు 10, నిమ్మకాయలు 30, అల్లం 75, వెల్లుల్లి 165. **– న్యూస్‌టుడే, పట్టాభిపురం**

యశస్సుకు ప్రతిరూపం.. యశస్వి నృత్య విలాసం

ప్రధాని ఎదుట నృత్యాభినయం చేసే అవకాశం

యశస్వి శుభగాత్రి కూచిపూడి నృత్యం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే

తెలుగులమ్మ మాగాణంలోని కూచిపూడి అందెల రవళుల వెలుగులను జాతీయ స్థాయిలో ప్రతిధ్వనింపజేసేందుకు సిద్ధమవుతోంది గుంటూరుకు చెందిన బీరక యశస్వి శుభగాత్రి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు మణిమకుటం కూచిపూడి నృత్యం. ఈ నృత్యంలో ఇప్పటికే ప్రతిభ సాధించిన యశస్వి తెలుగింటి నృత్య ప్రతినిధిగా ఇతర రాష్ట్రాల కళాకారులతో కలిసి దిల్లీలో జాతీయ స్థాయిలో జరిగే వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ల ఎదుట నృత్యాభినయం చేసే అవకాశాన్ని చేజిక్కించుకుంది.

రెండు తెలుగు రాష్ట్రాల ప్రతినిధిగా..

గణతంత్ర వేడుకల సందర్భంగా దిల్లీలో నిర్వహించనున్న స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్-పీఎం ర్యాలీలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల తరఫున కూచిపూడి నృత్య ప్రదర్శన ఇవ్వడానికి యశస్వి ఎంపికైంది. ఈ ప్రదర్శన ప్రధాని మోదీ సమక్షంలో ఈ నెల 28న జరుగుతుంది. ప్రస్తుతం ఆమె విజ్ఞాన్ నిరుల కళాశాలలో బీటెక్ ఐటీ విభాగంలో తృతీయ సంవత్సరం చదువుతోంది.

నృత్య ప్రతిభకు నిలువెత్తు రూపం

చిన్నప్పటి నుంచి యశస్వి నృత్యం నేర్చుకుంది. కూచిపూడి నృత్యం, భరతనాట్యంలో డిప్లొమాలు పూర్తి చేసింది. ఎన్నో వేదికలపై ప్రదర్శనలు ఇచ్చింది. దూరదర్శన్‌లో కళాకారిణిగా గుర్తింపు పొందింది. నర్తన మయూరి, నాట్య కళా సౌగంధి తదితర 25 బిరుదులు ఆమె సొంతం. ఇప్పుడు దిల్లీలో ప్రధాని ఎదుట నృత్య ప్రదర్శన ఇవ్వడానికి సిద్ధమైంది. ఈ స్థాయికి చేరుకోవడంలో తన తండ్రి, గురువు గుంటూరులోని డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల కూచిపూడి నృత్య అధ్యాపకుడు బీరక సురేష్‌బాబు, కళాశాల ఛైర్మన్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక ప్రోత్సాహం, మార్గనిర్దేశం ఎంతగానో ఉన్నాయని యశస్వి 'న్యూస్‌టుడే'కు చెప్పింది.

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర నేడు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం 'జీరోగ్యాప్ శానిటేషన్ ఆంధ్ర' థీమ్‌తో కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కమిషనర్ మయూర్ అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరం, జీఎంసీ, పీవీకే నాయుడు మార్కెట్ ప్రాంతాల్లో ఉన్న మరుగుదొడ్లను శుభ్రపరిచే కార్యక్రమం చేపడతామన్నారు. వార్డు సచివాలయాల వారీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

ఎల్‌ఆర్‌ఎస్ మరో మూడు నెలలు పొడిగింపు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ పరిధిలో 2025 జూన్ 30లోపు ఏర్పాటైన అనధికార, అక్రమ లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్‌ఆర్‌ఎస్)కు దరఖాస్తు చేసుకునేందుకు మరో మూడు నెలలు పొడిగించినట్టు కమిషనర్ మయూర్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నిరంతర పరిశోధన, ఆవిష్కరణలతో మెరుగైన వైద్య సేవలు

మాట్లాడుతున్న ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: నిరంతర పరిశోధన, ఆవిష్కరణలతోనే మెరుగైన వైద్య సేవలందించవచ్చని ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పుల్లల చంద్రశేఖర్ అన్నారు. పొత్తూరులోని కేర్ దంత వైద్యకళాశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులు నిరంతర పరిశోధనలు చేయాలని, అప్పుడే మంచి ఆవిష్కరణలు చేసే అవకాశం ఉంటుందన్నారు. నూతన ఆవిష్కరణలతో మెరుగైన వైద్య సేవలందించే వీలుంటుందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపన ఛైర్మన్ డాక్టర్ రసూల్ సయ్యద్, ప్రిన్సిపల్ జాకీర్‌హుస్సేన్, మెహబూబ్, సురేష్, స్మిత తదితరులు పాల్గొన్నారు.

అంజుమన్ భూముల రక్షణకు సంతకాల సేకరణ

గోరంట్ల, న్యూస్‌టుడే: మంగళగిరిలోని అంజుమన్ భూముల పరిరక్షణకు నల్ల చెరువులో సంతకాల సేకరణ చేపట్టామని వైకాపా నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా శుక్రవారం తెలిపారు. 30న నగరంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి గులాం రసూల్, వైకాపా నాయకులు, ముస్లింలు పాల్గొన్నారు.

ఆటల్లో గెలుపోటములు సహజం

విజేతలతో సయ్యద్ అమీర్ మెహబూబ్, సాకేత్‌రామ్

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ఆటల్లో గెలుపోటములు సహజమని.. వాటిలో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చని ప్రముఖ క్విజ్ మాస్టర్ డాక్టర్ సయ్యద్ అమీర్ మెహబూబ్ అన్నారు. శుక్రవారం భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో గోరంట్ల పదోతరగతి క్యాంపస్‌లో సెంట్రల్ లెవల్ లెక్సికన్ లెజెండ్స్ క్విజ్ పోటీలను ఆయన ప్రారంభించారు. పోటీలకు క్విజ్ మాస్టర్‌గా వ్యవహరించి కార్యక్రమాన్ని ఆద్యంతం ఉత్కంఠభరితంగా నిర్వహించారు. భాష్యం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్ మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, కఠోరశ్రమతోనే విజయం సొంతమవుతుందన్నారు. మొదటి రోజు క్విజ్ పోటీల్లో 3వ తరగతి నుంచి 6వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి రెండు స్థానాల్లో నిలిచిన విజేతల వివరాలు.. 3వ తరగతి-ఎ.దర్శకార్తిక్ (ఆర్టీసీ కాలనీ), ఎ.సత్తారయ్యన్(కానూరు, కృష్ణా); 4వ తరగతి-పి.బాలసాయిగణేష్(చీరాల), బి.వెంకటఆద్యారెడ్డి(ఆర్టీసీ కాలనీ); 5వ తరగతి-కె.చిన్మయ్ రామ్(ఎస్‌ఆర్‌రావునగర్, హైదరాబాద్), బి.నాగలాస్యశ్రీ(మచిలీపట్నం); 6వ తరగతి-సి.హెచ్.శ్వేతారెడ్డి(గుంటూరు), మేఘశ్యాం (పిఠాపురం). విజేతలకు సయ్యద్ అమీర్ మెహబూబ్, సాకేత్‌రామ్‌లు పతకాలు, జ్ఞాపికలు అందజేశారు.

గోతులు పూడ్చేందుకు చర్యలు

నగరంలోని ప్రధాన రహదారుల వెంట నీడనిచ్చే సామాజిక మొక్కలు నాటేందుకు గోతులు తవ్వారు. రెండు వారాల క్రితం గోతులు తవ్వి అలాగే వదిలేయడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై 'ఈనాడు'లో 'మొక్కలు నాటరు.. గోతులు పూడ్చరు' శీర్షికతో ఈనెల 22న చిత్ర వార్త ఇచ్చాం. దీనికి స్పందించిన అధికారులు రహదారి వెంట తవ్విన గోతులను పూడ్చేందుకు చర్యలు చేపట్టారు. **- న్యూస్‌టుడే, నగరపాలకసంస్థ**

ప్రాణధార వృథా.. పట్టించుకోక వ్యధ!

కృష్ణనగర్ మెయిన్ రోడ్డులో పైపులైన్ల లీకులతో మంచినీరు వృథాగా పోతోంది. దీనివల్ల రోడ్డు సైతం అధ్వానంగా తయారవుతోంది. ఆ మార్గంలో వాహనచోదకులు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. రెండు వారాలుగా ప్రాణధార వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారుల స్పందించి పైపులైనుకు మరమ్మతులు చేసి నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

రోడ్డుపైనే నిర్మాణ సామగ్రి.. రాకపోకలెలా?

రహదారులపై ఇష్టం వచ్చినట్లు భవన నిర్మాణ సామగ్రి కుప్పలుగా పోయడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నవభారత్‌నగర్ ఒకటో లైను రెండో అడ్డరోడ్డులో నెలలుగా ఓ భవన నిర్మాణ యజమాని రోడ్డుపైనే ఇసుక కుప్పలు, ఇటుక రాళ్లు పేర్చారు. ఇసుక రోడ్డు మీదకు జారడంతో వాహనచోదకులు పడిపోయి ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్లపై భవన నిర్మాణ సామగ్రి వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, పట్టాభిపురం**

భక్తిశ్రద్ధలతో శ్రీపంచమి వేడుకలు

సామూహిక ప్రార్థనలు చేస్తున్న విద్యార్థులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై ఆలయపాలక మండలి, బాల తీదార్మిక విజ్ఞాన పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీపంచమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొంగంటి వేంకట శ్రీరంగనాయకి, బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు, మస్తానయ్య, లంకా విజయబాబు, బొర్రా ఉమామహేశ్వరరావు, ఊటుకూరి నాగేశ్వరరావు, కన్నెగంటి బుచ్చయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఏటీ అగ్రహారం: శ్రీసత్యసాయి విద్యావిహార్, జీకేఆర్ హైస్కూల్, ప్రాడిజి విద్యాలయం, టీజేపీఎస్ కళాశాలలో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. సరస్వతీదేవి పూజలు, సామూహిక అక్షరాభ్యాసాలు చేయించారు.

ప్రజల హృదయాల్లో లోకేశ్‌కు సుస్థిర స్థానం

క్యాంప్ కార్యాలయంలో కేకు కోస్తున్న మాధవి

తెదేపా నగర కార్యాలయంలో ..

కుర్రా అప్పారావుకు కేకు తినిపిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పట్టాభిపురం, జిల్లాపరిషత్తు, కలెక్టరేట్, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ ప్రజల హృదయాల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారని ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆమె కేకు కోశారు. ◆ నవభారత్‌నగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, మిర్చియార్డు ఛైర్మన్ కుర్రా అప్పారావు కేకు కోశారు. ◆ తెదేపా నగర కార్యాలయంలో ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, ముత్తినేని రాజేష్ తదితరులు వేడుకలు నిర్వహించారు. ◆ రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో సాయిదీనజన సేవా సమితి అనాథ ఆశ్రమంలో విద్యార్థులకు జిల్లా పార్టీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు పుస్తకాలు, ప్యాడ్లు పంపిణీ చేశారు. ◆ 39వ డివిజన్‌లో తెదేపా నాయకులు షేక్ రుస్తుంబాబు, సింగంశెట్టి వీరయ్య ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం జరిగింది. ◆ లోకేశ్ పుట్టినరోజు వేడుకలు జడ్పీ కార్యాలయంలో నిర్వహించారు. క్రిస్టినా, ఆమె భర్త సురేష్‌కుమార్ కేకు కోశారు. ◆ నారా లోకేశ్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి ఆధ్వర్యంలో మల్లికార్జునపేటలోని సెయింట్ ఆన్స్ మనోవికాస కేంద్రంలో వేడుకలు నిర్వహించారు. కేంద్రంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఆనంద్‌రెడ్డి పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ◆ మంత్రి లోకేశ్.. తనని తాను చెక్కుకున్న శిల్పం అని తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు పేర్కొన్నారు. తెదేపా జిల్లా కార్యాలయంలో లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మేయర్ రవీంద్ర, ఎమ్మెల్యే నసీర్ కేకు కోసి కార్యకర్తలకు పంచారు.

సాయినాథ వృద్ధాశ్రమంలో దుస్తులు అందిస్తున్న డీసీఎంఎస్ ఛైర్మన్ హరిబాబు

జిల్లా పార్టీ కార్యాలయంలో కేకు కోస్తూ...

విద్యార్థులు క్రీడా స్ఫూర్తి చాటాలి

విన్నర్ ట్రోఫీ అందుకున్న జట్టుతో ప్రిన్సిపల్ తదితరులు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: గెలుపు, ఓటమిలతో సంబంధం లేకుండా విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆర్వీ ఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. చౌడవరంలోని ఆ కళాశాలలో ఏఎన్‌యూ ఇంటర్ కాలేజియేట్ సాఫ్ట్ బాల్ (మెన్) టోర్నమెంట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. పోటీల్లో చిలకలూరిపేటకు చెందిన సీఆర్ డిగ్రీ కళాశాల జట్టు విన్నర్ ట్రోఫీ, పిడుగురాళ్లకు చెందిన కేహెచ్‌అండ్ ఎల్‌ఎస్ స్కాలర్స్ డిగ్రీ కళాశాల జట్టు రన్నర్ ట్రోఫీ అందుకున్నాయి. ఆర్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు తృతీయ స్థానం, నరసరావుపేట వాగ్దేవి డిగ్రీ కళాశాల నాలుగో స్థానంలో నిలిచాయి. ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు విజేతలకు బహుమతులు అందజేశారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, డాక్టర్ రవీంద్ర, డాక్టర్ శ్రీనివాసరావు, యూనివర్సిటీ టోర్నమెంట్ పరిశీలకులు డాక్టర్ సూర్యనారాయణ, సెలక్షన్ కమిటీ సభ్యులు ప్రీతమ్ ప్రకాష్, బుచ్చిబాబు, పాతూరి శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

పోరాట యోధుడు సుభాష్ చంద్రబోస్

స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లోని వీసీ హాలులో ఆయన చిత్రపటానికి కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోరాట యోధుడు సుభాష్ చంద్రబోస్ దేశానికి చేసిన సేవలు, త్యాగాన్ని కొనియాడారు. కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు. **– కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే**

ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి ముఖ్యం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సంతృప్తి స్థాయి మరింత మెరుగుపడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో ఐవీఆర్‌ఎస్ ద్వారా ప్రజలందించిన సమాచారంపై వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఆర్టీసీ బస్టాండుల్లో ప్రయాణికులకు ఆర్వో తాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని, దుకాణాల్లో ఎమ్మార్పీకే విక్రయించేలా తనిఖీలు చేయాలన్నారు. ప్రయాణికులతో డ్రైవర్లు, కండక్టర్లు మర్యాదగా నడుచుకునేలా చూడాలన్నారు. రవాణా శాఖ అధికారులు లైసెన్సుల జారీ, వాహనాల రిజిస్ట్రేషన్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. సమావేశంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, డీటీసీ సీతారామిరెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆర్టీసీ ఆర్‌ఎండీ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు రుణాలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించడానికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకర్లు రుణాల మంజూరు చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో జిల్లా పరిశ్రమలు, ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు మంజూరు చేసిన రుణాలను మార్చి 8వ తేదీ నాటికి నూరుశాతం గ్రౌండింగ్ అయ్యేలా చూడాలన్నారు. స్మార్ట్ మీటర్లపై వ్యాపారవేత్తలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో వివిధ పరిశ్రమల రాయితీలకు సంబంధించి 18 క్లెయిమ్‌లకు రూ.1,63,91,972 మంజూరు చేస్తూ కలెక్టర్ ఆమోదించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం ఎ.జయలక్ష్మి, ఏపీపీసీబీ ఈఈ ఎండీ నజీనాబేగం, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎంఎల్‌ఎన్ రావు, డీపీఓ నాగసాయికుమార్, ఉపాధి అధికారి దుర్గాబాయి, ఎల్డీఎం మహిపాల్‌రెడ్డి, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

26న రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సభ

నగరంపాలెం, న్యూస్‌టుడే: ఈనెల 26న పొన్నూరులో నిర్వహించే రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సభను జయప్రదం చేయాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ల అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆంధ్రక్రైస్తవ కళాశాల ఎదురుగా ఉన్న అంబేడ్కర్ భవన్‌లో రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సభ గోడప్రతులను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాలమహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు, వివిధ సంఘాల నాయకులు అశోక్‌కుమార్, అనిల్, హేమప్రసాద్, నీలాంబరం, విజయభాస్కర్, యోహాన్, డేవిడ్ విలియమ్స్, శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

సరస్వతీ దేవి పూజలో నందకిశోర్

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: జ్ఞానానికి, కళలకు, సంగీతానికి అధిదేవత, చదువుల తల్లి సరస్వతీ దేవి అని, వసంత పంచమిని ఆమె పుట్టిన రోజుగా నిర్వహించుకోవడం మన సంప్రదాయమని శ్రీమేధా సంస్థల ఛైర్మన్ అన్నా నందకిశోర్ అన్నారు. శుక్రవారం కొత్తపేట లక్ష్మీభవన్ క్యాంపస్‌లో వసంత పంచమి - సరస్వతి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రానున్న పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో విజయం సాధించాలని శ్రీమేధ డైరెక్టర్ అన్నా శ్రీలక్ష్మి ఆకాంక్షించారు. వేడుకల్లో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్చారణలతో అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాతృ మరణాలు అరికట్టాల్సిందే

నగరంపాలెం, న్యూస్‌టుడే: జిల్లాల్లో మాతృ మరణాలను అరికట్టేందుకు దృష్టి సారించాలని డీఎంహెచ్‌వో కె.విజయలక్ష్మి అన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలోని డీఎంహెచ్‌వో ఛాంబర్‌లో ఉమ్మడి జిల్లా స్థాయి మాతృ మరణాలపై సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. డిసెంబరులో సంభవించిన రెండు మాతృ మరణాలకు గల కారణాలపై కమిటీ సభ్యులతో సమీక్షించారు. మాతృ మరణాలు తాడేపల్లి డ్రైవర్స్ కాలనీ, పొన్నూరు సాంబశివనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోనివని, రెండు మరణాలు నివారించతగినవేనని కమిటీ సభ్యులు నిర్ధారించారు. కార్యక్రమంలో మాతృమరణాల నోడల్ అధికారి, వ్యాధినిరోధక టీకాల అధికారి శ్రావణ్ కుమార్, రంగారావు, దాసరి శ్రీనివాసులు, అన్నపూర్ణ, రోహిణిరత్నశ్రీ, సుజాత, ప్రియాంక, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వినియోగదారులకు సంతృప్తికర సేవలందించాలి

దీపారాధన చేసి రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి రవికుమార్, రవీంద్ర, మాధవి, నసీర్, యుగంధర్

పట్టాభిపురం: గుంటూరులో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా గార్డెన్స్‌లో రెస్టారెంట్, కన్వెన్షన్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. గార్డెన్స్ ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన సిగ్నేచర్ డైన్ రెస్టారెంట్‌ను మంత్రితో పాటు ఎమ్మెల్యేలు గల్లా మాధవి, మహమ్మద్ నసీర్, మేయర్ కోవెలమూడి రవీంద్ర శుక్రవారం ప్రారంభించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ వినియోగదారులకు సంతృప్తికర సేవలందించాలని సూచించారు. సంస్థ ఎండీ మన్నవ యుగంధర్ మాట్లాడుతూ సిగ్నేచర్ డైన్ రెస్టారెంట్, కన్వెన్షన్‌ను సరికొత్త హంగులతో వెజ్, నాన్‌వెజ్ రెస్టారెంట్, బాంకెట్, కాన్ఫరెన్స్ హాల్, ఫంక్షన్ హాల్, గ్రాండ్ బెడ్‌రూమ్, గ్రాండ్ కంఫర్ట్, ఎగ్జిక్యూటివ్, గ్రాండ్ క్లబ్ సూట్ రూమ్స్ అన్ని రకాల వసతులతో ఏర్పాటు చేసామన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజినల్ ఆఫీసు, విజయవాడ.
4వ అంతస్తు, ధూమ్ కాంప్లెక్స్, శ్రీనివాసనగర్, బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008.

ఆవరణ తరలించుటకై బహిరంగ ప్రకటన

మా లక్ష్మీపురం బ్రాంచ్, గుంటూరును దిగువ పేర్కొనిన నూతన ప్రాంగణమునకు మార్చుటకు ప్రతిపాదించబడినదని మా లక్ష్మీపురం బ్రాంచ్, గుంటూరు వినియోగదారులందరికీ తెలియజేయడమైనది.

లక్ష్మీపురం బ్రాంచి, C/o. కుర్రా నాగార్జున, 5-66-212, 3వ లైను, అశోక్‌నగర్, లక్ష్మీపురం, గుంటూరు-520002. ఫోన్స్: 6304906665 , 9177574492

కావున లక్ష్మీపురం బ్రాంచ్, గుంటూరులోని వినియోగదారులందరూ ది.27.01.2026 తేదీ నుండి పైన పేర్కొన్న ప్రాంగణములో తమ వ్యాపార లావాదేవీలు జరుపుకోవలసినదిగా అభ్యర్థించడమైనది. శాఖ ప్రాంగణం మారుతున్న దృష్ట్యా, వినియోగదారులు దయచేసి మాకు సహకరించవలసిందిగా కోరుతున్నాము. దీనివల్ల మీకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాము.

తేది.23-01-2026, ప్రదేశము: విజయవాడ — సం/- రీజనల్ హెడ్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్‌లోన్ సెంటర్ (ఆర్ఎసిపిసి), డోర్ నెం.26-1-52, కన్నావారితోట, గుంటూరు-522004

సంక్షిప్త డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : శ్రీమతి మామిడాల విజయలక్ష్మి (లేటు), భర్త : సాంబశివరావు, ఫ్లాట్ నెం.501, శంకరి రెసిడెన్సీ, రెడ్డి కాలేజ్ రోడ్డు, ఇస్కాన్ టెంపుల్ రోడ్డు, మల్లారెడ్డి నగర్, గుంటూరు - 522004. ప్రాతినిధ్యం వహిస్తున్న లీగల్ వారసులు: 1. శ్రీ మామిడాల సుజిత్ కుమార్, తండ్రి : సాంబశివరావు, ఫ్లాట్ నెం.501, శంకరి రెసిడెన్సీ, రెడ్డి కాలేజ్ రోడ్డు, ఇస్కాన్ టెంపుల్ రోడ్డు, మల్లారెడ్డి నగర్, గుంటూరు - 522004. 2. కుమారి మామిడాల ప్రసన్న లక్ష్మి, తండ్రి : సాంబశివరావు, ఫ్లాట్ నెం.501, శంకరి రెసిడెన్సీ, రెడ్డి కాలేజ్ రోడ్డు, ఇస్కాన్ టెంపుల్ రోడ్డు, మల్లారెడ్డి నగర్, గుంటూరు - 522004.

II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: హోమ్ లోన్ : 39745170818.

III) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.31-12-2025 నాటికి రూ.30,24,342/- (అక్షరాల ముప్పై లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.

IV) డిమాండ్ నోటీసు తేది : 31-12-2025 — ఎన్‌పిఏ తేది: 30-12-2025

V) ఆస్తి వివరములు: శ్రీమతి మామిడాల విజయలక్ష్మి (లేటు), భర్త: సాంబశివరావు గారికి చెందిన ఆస్తి: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, టౌన్ సర్వే కాని, రెడ్డి కాలేజ్ రోడ్డు, నల్లపాడు డి.నెం.149/ఎ లోని ఎ.3.64 సెంట్లు, దీనిలో ఎ.1.82 సెంట్లు, దీనిలో 6948 చ॥గ॥లు విస్తీర్ణం, దీనిలో 446.33 చ॥గ॥లు విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.9 మరియు 446.33 చ॥గ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.10, వెరశి మొత్తం 892.66 చ॥గ॥ల స్థలం మరియు అందు నిర్మించిన శంకరి రెసిడెన్సీ అను పేరుగల అపార్ట్‌మెంట్. హద్దులు: తూర్పు: మెట్టు కృష్ణారెడ్డి గారి ప్లాట్ నెం.11 - 78'-0", దక్షిణం: 30 అ॥ల వెడల్పు రోడ్డు - 103'-0", పడమర: మెట్టు కృష్ణారెడ్డి గారి ప్లాట్ నెం.8 - 78'-0", ఉత్తరం: మెట్టు భాస్కర రెడ్డి మొ॥ వారికి చెందిన ఆస్తి - 103'-0". పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 892.66 చ॥గ॥లు లేదా 746.36 చ॥మీ॥ల స్థలం, దీనిలో

షెడ్యూల్-బి: పైన తెలిపిన షెడ్యూల్-ఎ లో 535.596 చ॥గ॥లు (2వ డెవలపర్స్ స్థలం) మొత్తంలో 44.633 చ॥గ॥లు లేదా 37.32 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థలంతో నిర్మించిన శంకరి రెసిడెన్సీ నాల్గవ అంతస్తు నందు 1125 చ॥అ॥ల పరిధిలో (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియాలతో కలిపి) ఒక ఫ్లాట్ నెం.501 మరియు కామన్ మరియు ఉమ్మడి హక్కులతో, సదుపాయములతో అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో పైన తెలిపిన వాటా స్థలంలో స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక కార్ పార్కింగ్‌తో సహాగల ఆస్తి. హద్దులు: తూర్పు: కామన్ కారిడార్ & మెట్లు, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై మరియు లిఫ్ట్.

(రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4444/2020, తేది.21-10-2020 ప్రకారం)

పైన చెప్పబడిన ఋణగ్రహీత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చుట్టుగుంట సెంటర్ బ్రాంచ్ (12681), గుంటూరు వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనల ననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. ఋణగ్రహీత మరణించినందున బ్యాంకు వారు లీగల్ వారసులకు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున/ లీగల్ వారసుల సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు లీగల్ వారసులు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 31-12-2025 — అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

సీమ వరదాయినిగా.. అనంత వాహినిగా

- హంద్రీ-నీవాలో రికార్డు స్థాయిలో నీటి తరలింపు
- 191 రోజుల్లో 40.31 టీఎంసీల కృష్ణా జలాల ఎత్తిపోత

హంద్రీ-నీవా కాలువలో నీటి ప్రవాహం

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: రాయలసీమ వరప్రదాయిని హంద్రీ-నీవా ప్రాజెక్టు అరుదైన ఘనత సాధించింది. ప్రాజెక్టు చరిత్రలో తొలిసారిగా ప్రస్తుత నీటి సంవత్సరంలో 191 రోజుల్లో 40 టీఎంసీలకు పైగా నీటిని తరలించారు. ఈ ఏడాది జులై 17న శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి మల్యాల పంపుహౌస్ ద్వారా నీటి ఎత్తిపోతలకు సీఎం చంద్రబాబు స్విచాన్ చేశారు. ఇప్పటిదాకా 40.31 టీఎంసీల నీటిని తరలించారు. ఇందులో ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలో 1.57 టీఎంసీలు వాడుకోగా, అనంతపురం జిల్లా సరిహద్దుకు 38.74 టీఎంసీలు చేరాయి.

◆ ఇప్పటిదాకా ఒక సీజన్‌లో ఇంత తక్కువ సమయంలో 40 టీఎంసీలకు పైగా నీటిని ఎత్తిపోసిన దాఖలాలు లేవు. 2021-22 సీజన్‌లో 265 రోజుల పాటు పంప్‌హౌస్‌లు నడిపించి 40.01 టీఎంసీల నీటిని తరలించారు. ప్రస్తుత సీజన్‌లో మార్చి నెలాఖరు వరకూ ఎత్తిపోతల కొనసాగించే ఆస్కారముంది. నిర్దేశిత లక్ష్యం 50 టీఎంసీల నీటి తరలింపు మార్చి మొదటి వారానికే చేరుకునే అవకాశముంది. ఎన్డీయే ప్రభుత్వం రూ.3,800 కోట్లు వెచ్చించి, ప్రధాన కాలువను వెడల్పు చేయడంతో నీటి ప్రవాహ సామర్థ్యం పెరిగింది.

◆ అనంతపురానికి తొలిసారిగా 2013లో కృష్ణా జలాలు ఎత్తిపోశారు. అప్పట్లో మొదటి నీటి సీజన్‌లో 5.35 టీఎంసీల మేర తరలించారు. తర్వాత 2021-22లో 34, 2019-20లో 30 టీఎంసీల చొప్పున తరలించారు.

శ్రీసత్యసాయికి 21.59 టీఎంసీలు

ప్రస్తుతం మల్యాల పంప్‌హౌస్ వద్ద 2,343 క్యూసెక్కుల చొప్పున ఎత్తిపోస్తుండగా, అనంతపురం జిల్లా సరిహద్దుకు 2,160 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. ఇప్పటికే అనంతపురం జిల్లాకు 38.74 టీఎంసీల నీరు రాగా, 3.39 టీఎంసీల మేర వినియోగించారు. 35.34 టీఎంసీల నీరు జీడిపల్లి జలాశయానికి చేరగా, అక్కడి నుంచి ఎప్పటికప్పుడు కాలువల ద్వారా చెరువుల్లోకి మళ్లిస్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు 21.59 టీఎంసీలు విడుదల చేశారు. గొల్లపల్లి, మారాల, చెర్లోపల్లి జలాశయాలతో పాటు మడకశిర, పుంగనూరు ఉప కాలువలకూ నీటి ప్రవాహం కొనసాగుతోంది.

50 టీఎంసీల వరకు తరలించి మరో రికార్డు సృష్టించాలి: సీఎం

ఈనాడు, అమరావతి: హంద్రీ-నీవా నుంచి 50 టీఎంసీల నీటిని రాయలసీమకు తరలించి, మరో రికార్డు సృష్టించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాయలసీమ ప్రాంతంలోని జలాశయాలు, చెరువులను నీటితో నింపాలని, అన్ని చెరువులు, జలాశయాలు నిండినప్పుడే తనకు సంతోషమని తెలిపారు. సీమను సస్యశ్యామలం చేసినందుకు శుక్రవారం రాయలసీమ జిల్లాలకు చెందిన మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్‌రెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. హంద్రీ-నీవా నుంచి 40టీఎంసీలు తరలించి రికార్డు సృష్టించామని, ఇక్కడితో ఆగకూడదని సీఎం సూచించారు. హంద్రీ-నీవా ద్వారా సీమ జిల్లాలకు 50 టీఎంసీలు తరలించాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని ఆదేశించారు. ఫిబ్రవరి నెలాఖరు లేదా మార్చి మొదటి వారం లోగా అదనంగా 10 టీఎంసీలను తరలించి, మొత్తంగా 50 టీఎంసీల నీటిని తరలించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి రామానాయుడు సీఎంకు తెలిపారు.

చంద్రబాబు చిత్తశుద్ధికి ఇది నిదర్శనం: కాలవ శ్రీనివాసులు

హంద్రీనీవా ద్వారా రాయలసీమకు 191 రోజుల్లో 40 టీఎంసీల కుపైగా నీటి తరలింపు ఓ రికార్డని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఇది రాయలసీమ ప్రజలు, రైతాంగంపై సీఎం చంద్రబాబుకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఓ ప్రకటనలో స్పష్టం చేశారు.

ప్రభుత్వాలు సబ్సిడీని ఏటా చెల్లించాల్సిందే

- ట్రూఅప్ అంటే.. ఛార్జీలు పెంచడం కాదా?
- 2026-27 విద్యుత్ టారిఫ్‌పై నిపుణులు, సంఘాలు

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏపీ విద్యుత్తు మండలి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ చేస్తుండగా.. బయట విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నేతలు

ఈనాడు, అమరావతి: విద్యుత్ సంస్థలకు ప్రభుత్వాలు చెల్లించాల్సిన సబ్సిడీలు, ప్రభుత్వ విభాగాలు వినియోగించిన విద్యుత్‌కు బిల్లులు ఏటా చెల్లించకపోవడంతో డిస్కంలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయని విద్యుత్‌రంగ నిపుణులు పేర్కొన్నారు. రూ.25వేల కోట్ల బకాయిలు వసూలు కావాలని డిస్కంలు ఏఆర్‌ఆర్‌లో చూపాయన్నారు. మిగులు విద్యుత్ ఉన్నట్లు డిస్కంలు చూపాయని.. ఇంకా బహిరంగ మార్కెట్ కొనుగోళ్లకు కమిషన్ ఎందుకు అనుమతులిచ్చిందని ప్రశ్నించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి డిస్కంలు ప్రతిపాదించిన ఏఆర్‌ఆర్, విద్యుత్ ఛార్జీలపై విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రెండోరోజు బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణను రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) చేపట్టింది. పలువురు నేరుగా, మరికొందరు వర్చువల్‌గా అభిప్రాయాలను వెల్లడించారు. కమిషన్ ఛైర్మన్ వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ.. 'బకాయిల వసూలుకు ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నాం. సబ్సిడీ మొత్తాన్ని ఏటా పూర్తిగా డిస్కంలకు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నాం. రూఫ్‌టాప్ ప్రాజెక్టుల్లో వినియోగదారుల నుంచి తీసుకున్న విద్యుత్‌కు ప్రతినెలా బిల్లులు చెల్లించేలా డిస్కంలకు ఇప్పటికే ఇచ్చిన ఉత్తర్వులను పక్కాగా అమలుచేయాలని మరోసారి ఆదేశిస్తాం' అని పేర్కొన్నారు. విచారణలో పలువురు వెల్లడించిన అభిప్రాయాలు..

అది ఛార్జీలు పెంచడం కాదా?

– ఎంవీ ఆంజనేయులు, విద్యుత్ వినియోగదారుల ఐక్య వేదిక కన్వీనర్

'టారిఫ్ పెంచలేదని డిస్కంలు చెబుతూ.. ఆ తర్వాత ట్రూఅప్, ఎఫ్‌పీపీసీఏ ఛార్జీల పేరుతో అదనపు భారాలు వేస్తున్నాయి. అది ఛార్జీలు పెంచడం కాదా? ప్రభుత్వం నుంచి, ప్రైవేటు కంపెనీల నుంచి రావాల్సిన బకాయిలు రూ.25,383 కోట్లు వచ్చే మార్చిలోగా వసూలుచేయాలి'

స్మార్ట్ మీటర్లతో ప్రయోజనమేంటి?

– జి.కోటేశ్వరరావు, సీపీఐ ప్రతినిధి

'ప్రతిపక్షంలో ఒకలా అధికారంలోకి రాగానే మరోలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. స్మార్ట్ మీటర్లను ఇప్పుడు యథావిధిగా కొనసాగిస్తున్నారు. ట్రూఅప్ ఛార్జీలతో అద్దె ఇళ్లలో ఉన్న వారు ఇబ్బందులు పడుతున్నారు.'

◆ 75 హెచ్‌పీ కనెక్షన్ కావాలంటే.. రూ.3 లక్షలతో ఏర్పాట్లు చేసుకోవచ్చని, డిస్కం మాత్రం రూ.12లక్షలు కట్టించుకుంటోందని షేక్ మస్తాన్ వలి అన్నారు. అదనపు లోడ్ డిపాజిట్ ఛార్జీలను చిన్న పరిశ్రమలు తట్టుకోలేవని చెప్పారు. కొవిడ్ సమయంలో ఆక్సిజన్ సరఫరాకు వినియోగించిన విద్యుత్తుకు ఇప్పుడు ఎఫ్‌పీపీసీఏ ఛార్జీలు వేయడమేంటని ఎమర్జెన్సీ మెడికల్ ఆక్సిజన్ సరఫరాదారు రాజేష్‌బాబు మండిపడ్డారు. రూఫ్‌టాప్ సౌర విద్యుత్తు ప్లాంట్లలో కిలోవాట్‌కు 144 యూనిట్లకు మించి తీసుకోబోమని డిస్కంలు చెబుతూ, అంతకంటే ఎక్కువ ఇచ్చినా చెల్లించకపోవడం వినియోగదారులను మోసం చేయడమేనని టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ ప్రతినిధి సాంబిరెడ్డి విమర్శించారు. వాటర్‌ప్లాంట్లకు కేటగిరీ-2 కింద బిల్లులు వస్తున్నాయని, దాన్ని కేటగిరీ-3గా మార్చాలని విజయవాడ వాటర్‌ప్లాంట్స్ అసోసియేషన్‌కు చెందిన శంకర్ కోరారు. ఆంధ్ర సుగర్స్ లిమిటెడ్‌లోని క్లోరో ఆల్కలై యూనిట్‌కు టారిఫ్ కేటగిరీ మార్చాలని ఆ సంస్థకు చెందిన నరేంద్రనాథ్ చౌదరి కోరారు. క్యాప్టివ్ ప్లాంటు నుంచి వసూలు చేస్తున్న గ్రిడ్ సపోర్ట్ ఛార్జీలు భారంగా మారినట్లు చెప్పారు. అదనపు లోడ్ కోసం దరఖాస్తు చేసి రెండు నెలలైనా స్పందించట్లేదని ఒంగోలు ష్రింప్ హేచరీస్ అసోసియేషన్ ప్రతినిధి ఎస్‌వీఎస్ చౌదరి అన్నారు.

'వెచ్చదనం' ముగ్గురి ప్రాణాలు తీసింది!

- నిప్పుల కుంపటితో ఊపిరాడక భార్య, భర్త, కుమారుడు మృతి

మధు, సత్యవతి దంపతులు ★ మోస్య మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

పార్వతీపురం మన్యం (జియ్యమ్మవలస), న్యూస్‌టుడే: వెచ్చదనం కోసం ఇంట్లో వేసిన నిప్పుల కుంపటి ఒకే కుటుంబంలోని ముగ్గురి ప్రాణాలు తీసింది. మరో చిన్నారిని ప్రమాదంలోకి నెట్టింది. ఈ విషాద ఘటన పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలంలో చోటుచేసుకుంది. డీఎస్పీ రాంబాబు, సీఐ తిరుపతిరావు వివరాల మేరకు.. వనజ గ్రామానికి చెందిన మీనక మధు(35), సత్యవతి(30) దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. పెద్ద పాప మాధురి చినమేరంగి కేజీబీవీలో, రెండో అమ్మాయి మోక్ష తాతగారి ఊరు జియ్యమ్మవలస మండలం బొమ్మికలో ఉంటూ చదువుతున్నారు. మిగిలిన ఇద్దరు పిల్లలు అయేషా(6), మోస్య(బాబు)(4) తల్లిదండ్రుల వద్దే ఉంటున్నారు. వీరు నలుగురు ఎప్పటిలాగే గురువారం రాత్రి ఇంట్లో నిద్రపోయారు. ఉదయం ఎంతకీ నిద్ర లేవకపోయే సరికి చుట్టుపక్కల వారు, బంధువులు.. తలుపులు తెరిచి చూశారు. మధు, సత్యవతి, అయేషా, మోస్య కదలిక లేకుండా ఉన్నారు. వారిని సమీపంలోని చినమేరంగి సామాజిక ఆసుపత్రికి తరలించగా.. మధు, సత్యవతి, మోస్య అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. అయేషాను పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖకు తరలించారు. ఇంట్లో వెచ్చదనం కోసం నిప్పుల కుంపటి పెట్టడం, తలుపులు మూసేయడంతో కార్బన్ మోనాక్సైడ్ వెలువడి ఊపిరి ఆడక వారు మరణించినట్లు ప్రాథమికంగా తేలినట్లు డీఎస్పీ, సీఐ చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మళ్లీ ఎన్జీటీకి పంపాలా? మేమే నిర్ణయం తీసుకోవాలా?

ఇసుక అక్రమ తవ్వకం కేసులో కక్షిదారులకు సుప్రీంకోర్టు ప్రశ్న

ఈనాడు, దిల్లీ: "ఇదివరకు కోర్టు జారీచేసిన ఉత్తర్వులను అనుసరించి జైప్రకాశ్ పవర్ వెంచర్స్ రూ.7 కోట్ల పరిహారం మొత్తం డిపాజిట్ చేసింది. ఇప్పుడు ధర్మాసనం ముందు రెండు మార్గాలున్నాయి. ఈ కేసును మళ్లీ ఎన్జీటీకి పంపి వారు విధించిన రూ.18 కోట్ల జరిమానాలో పిటిషనర్ చెల్లించిన రూ.7 కోట్లను మినహాయిస్తే మిగిలిన మొత్తం ఎవరు చెల్లించాలన్న అంశాన్ని తేల్చమని చెప్పడం... లేదంటే సుప్రీంకోర్టే ఈ కేసును విచారించి నిర్ణయం వెలువరించడం.. ఈ రెండింటిలో మీకు ఏది కావాలో చెప్పండి" అని వైకాపా హయాంలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాల కేసులో సుప్రీంకోర్టు కక్షిదారులను ప్రశ్నించింది. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిపినందుకు రూ.18 కోట్ల జరిమానా చెల్లించాలని ఎన్జీటీ జారీ చేసిన ఆదేశాలను సవాల్ చేస్తూ జైప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ దాఖలు చేసిన కేసుపై శుక్రవారం విచారణ చేపట్టిన జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఏజీ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు స్పందించింది. అయితే జైప్రకాశ్ పవర్ వెంచర్స్ తరఫున హాజరుకావాల్సిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ రాకపోవడంతో దానిపై అభిప్రాయం చెప్పడానికి కేసును వాయిదా వేయాలని వారి తరఫున జూనియర్ న్యాయవాది కోరారు. ఎన్జీటీలో కేసు దాఖలు చేసిన దండా నాగేంద్రకుమార్ తరఫు న్యాయవాది సిద్ధార్థలూథ్రా మాత్రం సుప్రీంకోర్టే దీన్ని విచారించాలని కోరారు. అనంతరం జస్టిస్ సంజయ్ కరోల్ ఈ కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 11కి వాయిదా వేశారు.

పాంబన్ పాత రైల్వే వంతెనకు ఇక సెలవు

తొలగింపు పనులు ప్రారంభం

పాంబన్ పాత రైల్వే వంతెన (మధ్యలోనిది)

చెన్నై(ప్యారిస్), న్యూస్‌టుడే: తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో ఉన్న పాంబన్ పాత రైల్వే వంతెనను తొలగించే పనులు ప్రారంభమయ్యాయి. మండపం-రామేశ్వరం ద్వీపాన్ని కలిపే చారిత్రక చిహ్నంగా ఉన్న పాంబన్ పాత రైల్వే వంతెనను 1914లో ప్రారంభించారు. సుమారు 2.3 కి.మీ పొడవు ఉంటుంది. పడవలు వెళ్లేలా పట్టాల మధ్య లిఫ్ట్ తరహాలో ఏర్పాటు చేసిన వంతెన ఇది. 1964లో వచ్చిన తుపాను ధాటికి ధ్వంసమైన తర్వాత మళ్లీ పునరుద్ధరించారు. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతుండటంతో కొత్త బ్రిడ్జికి 2019లో శంకుస్థాపన చేసి 2020లో పనులు మొదలుపెట్టారు. గతేడాది ప్రధాని మోదీ కొత్త బ్రిడ్జిని ప్రారంభించారు. దేశంలోనే మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెనగా పేరుగాంచింది. అయితే, పడవలు వెళ్లేందుకు దీన్ని తెరిచినప్పుడల్లా పాత వంతెనను కూడా తెరవాల్సి వస్తోంది. దీంతో పాత బ్రిడ్జిని తొలగించేందుకు రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ చర్యలు చేపట్టింది. నాలుగు నెలల్లో పనులు పూర్తి చేయనుంది.

ఖాకీలనూ వదలని కంత్రీలు

- ఫోర్జరీ కేసులో తల్లీకొడుకుల అరెస్టు
- ఏకంగా 20 మంది కానిస్టేబుళ్లకు టోకరా

వివరాలు వెల్లడిస్తున్న కంకిపాడు పోలీసులు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆస్తులు కాజేయడంలో పేరుగాంచిన మహిళ తన కుమారుడి సహకారంతో ఫోర్జరీ డాక్యుమెంట్లను సృష్టించి మోసం చేసిన కేసులో కంకిపాడు పోలీసులకు చిక్కిన ఉదంతం శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం పెదవడ్లపూడికి చెందిన యేళ్ల జయలక్ష్మికి పెనమలూరు మండలం పోరంకిలో కొంత వ్యవసాయ భూమి ఉంది. ఆ భూమిపై యనమలకుదురు గ్రామానికి చెందిన పైడిపాముల లక్ష్మీకుమారి పవర్ ఆఫ్ అటార్నీ తనకు ఉన్నట్లు ఫోర్జరీ సంతకాలతో డాక్యుమెంట్లు సృష్టించి ఆమె కుమారుడు సందీప్ పేరుపై రిజిస్ట్రేషన్ చేసింది. అనంతరం ఆ భూమిని అమ్మకానికి పెట్టారు. విషయం తెలియని భూయజమాని జయలక్ష్మి భూమిని అమ్మకానికి పెట్టగా.. కొనుగోలు చేసేందుకు వచ్చిన వారు ఈసీ తీయమనడంతో అసలు విషయం బయటపడింది. దీంతో జయలక్ష్మి పోలీసులను ఆశ్రయించారు. విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లగా.. కంకిపాడు సీఐ మురళీకృష్ణ, ఎస్సై సందీప్ దర్యాప్తు చేయాలని ఆదేశించారు. నిందితులు యనమలకుదురులోని సాయిబాబా గుడి సమీపంలోని హేమలత టవర్స్‌లో ఉంటున్నట్లు గుర్తించి.. అదుపులోకి తీసుకుని విచారించగా ఫోర్జరీ చేసిన డాక్యుమెంట్లతో అమ్మకానికి పెట్టినట్లు తెలిసింది. శుక్రవారం నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు.

నిందితురాలిపై 8 కేసులు

నిందితురాలిపై పటమటలో మూడు, ఆగిరిపల్లిలో 2, గవర్నరుపేటలో 1, పెనమలూరులో 1, కంకిపాడులో 1 కేసు నమోదయ్యాయి. ఈ కేసులన్నీ ఇదే విధమైన మోసాలకు పాల్పడినందున నమోదైనట్లు తెలుస్తోంది.

పరువు పోతుందని బయట పడక..

నిందితురాలు బిల్డర్ అవతారమెత్తి గవర్నరుపేటలో ఓ కానిస్టేబుల్‌కు పటమటలోని ఠాగూర్ రోడ్డులో ఇల్లు కట్టిస్తానని నమ్మించింది. అతని నుంచి 2018లో రూ.2 లక్షలు తీసుకుని ఐదేళ్ల పాటు తిప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఓ జైలు సూపరింటెండెంట్‌కు తక్కువ ధరకే స్థలాలు ఇప్పిస్తానని టోపీ పెట్టింది. ఈ తరహాలో 20 మంది కానిస్టేబుళ్లు మోసపోయినట్లు తెలుస్తోంది. ఈ విషయం బయటకు తెలిస్తే నామోషీగా ఉంటుందని బహిర్గతం కాలేకపోయారని సమాచారం.

రెండు, మూడు రిజిస్ట్రేషన్లతో అమ్మకాలు

నిందితురాలు భూములను తనకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండటానికి ఒకే భూమిని ఇద్దరు, ముగ్గురికి రిజిస్ట్రేషన్ చేయించేది. దీంతో వాళ్లలో వాళ్లే పోట్లాడుకుని తన దగ్గరికి రారనే ఆలోచనతో ఇలా చేసి ఉంటుందని పోలీసులు తెలిపారు.

ఈ-లాటరీలో రైతులకు 496 ప్లాట్ల కేటాయింపు

తుళ్లూరు, న్యూస్‌టుడే

ప్లాటు కేటాయింపు పొందిన రైతులకు ప్రొవిజినల్ సర్టిఫికెట్లు అందిస్తున్న సీఆర్డీఏ అధికారులు

ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన 275 మంది రైతులకు శుక్రవారం రాయపూడిలోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ఈ లాటరీ విధానంలో మొత్తం 496 రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కురగల్లు, వెలగపూడి, మందడం, నిడమర్రు, పెనుమాక, తుళ్లూరు, నెక్కల్లు, అనంతవరం, నేలపాడు, దొండపాడు, పిచ్చుకులపాలెం, లింగాయపాలెం, ఉద్దండరాయునిపాలెం, మల్కాపురం గ్రామాలకు చెందిన రైతులకు ఈ లాటరీ నిర్వహించిన 80 మంది రైతులకు 115 ప్లాట్లు కేటాయించారు. ☛ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ల్యాండ్ పూలింగ్‌లో 9.14 అగ్రిమెంట్ ద్వారా 2015 నుంచి రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన ఉండవల్లి గ్రామానికి చెందిన రైతులకు ఈ లాటరీ విధానంలో 195 మంది రైతులకు 381 నివాస, వాణిజ్య ప్లాట్లను కేటాయించి ప్రొవిజినల్ సర్టిఫికెట్లు అందజేశారు. ఆయా ప్లాట్లు ఎక్కడ ఉన్నాయో చూపేందుకు జి.ఐ.ఎస్ సిబ్బంది, గ్రామ సర్వేయర్లను నియమించామని, రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. సీఆర్డీఏ ప్లానింగ్ విభాగ డైరెక్టర్ బి.సురేష్ కుమార్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

☛ కాగా, రాజధాని ప్రాంతంలో ప్లాట్ల కేటాయింపులో తమకు అన్యాయం జరిగిందని పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు.

పట్టించుకోవడం లేదు

ఉద్దండరాయునిపాలెం గ్రామానికి చెందిన నీరుకొండ స్వప్న, కె.విజయలక్ష్మికి చెందిన 5900 గజాల నివాస ప్లాటు ఎల్.ఏలో వచ్చింది. ఆ ప్లాటును రద్దు చేసి వేరే చోట కేటాయించమంటే సీఆర్డీఏ అధికారులు పట్టించుకోవటం లేదు. **- మాదల వెంకటేశ్వరరావు, ఉద్దండరాయునిపాలెం**

ప్రాధాన్యత లేని ప్రాంతాల్లో ఇస్తున్నారు..

వెలగపూడి గ్రామంలో 10 వేల గజాల నివాస స్థలం ఖాళీగా ఉంది. దాంట్లో ఈ లాటరీ విధానంలో ప్లాటు కేటాయించాలని కోరుతున్నాం. కానీ మూలమలుపులు, ప్రాధాన్యత లేని చోట ప్లాట్లు కేటాయిస్తున్నారు.

-మాదల నాగశ్వేత, వెలగపూడి

శ్మశానం పక్కన ఇస్తే ఎలా?..

ఎల్.ఏలో నాకు 600 గజాల ప్లాటు వచ్చింది. ఆ ప్లాటును రద్దు చేసి వేరే చోట కేటాయించమని అర్జీ పెట్టుకున్నాం. ఖాళీలు లేవు స్మశానం పక్కన ఇస్తాం తీసుకోండని అధికారులు చెబుతున్నారు.

-ఎం.వెంకట రత్తయ్య, మందడం

పెట్టుబడుల ఆకర్షణలో లోకేశ్ కీలకం

పుట్టినరోజు కేకు కోస్తున్న ఎమ్మెల్యే మాధవి, కనపర్తి శ్రీనివాసరావు, దేగల ప్రభాకర్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోటీ పడుతూ పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానం సాధించిన ఘనత మంత్రి నారా లోకేశ్‌కే దక్కిందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వికాస్ నగర్ నుంచి లాడ్జి సెంటర్ వరకు డీజేలతో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు లోకేశ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. లాడ్జి సెంటర్‌లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మాధవి, ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్, తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, కనపర్తి శ్రీనివాసరావు కేకు కోశారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ చదువు, సంస్కారాన్ని రాష్ట్రాభివృద్ధికి ఏవిధంగా ఉపయోగించాలో స్పష్టమైన ప్రణాళికతో లోకేశ్ ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, తెదేపా నాయకులు సింహాద్రి కనకాచారి, వేములపల్లి శ్రీరాంప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, ఎల్లావుల అశోక్, నూకవరపు బాలాజీ, సుఖవాసి శ్రీనివాసరావు, ఎర్రమాల విజయ్‌కిరణ్, నూల్బారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్రూతలూగించిన లైవ్‌షో

పాట పాడుతున్న గాయకుడు రేవంత్, బృంద సభ్యులు

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా మంగళగిరిలో 'ప్రైడ్ ఆఫ్ మంగళగిరి' పేరుతో ఆహ్లాదకరమైన వాతావరణంలో కొండపనేని టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసిన మెగా మ్యూజికల్ షో యువతను ఉర్రూతలూగించింది. సంగీత ప్రేమికులు, సంగీతాభిమానులు వేలాదిగా తరలివచ్చారు. ముఖ్యంగా సింహా, అఖండ, ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని పాటలకు యువత నృత్యాలు చేశారు. మహిళలు కూడా పెద్ద ఎత్తున్న తరలివచ్చారు. 'మన లోకేశ్..మన మంగళగిరి' అంటూ ప్లకార్డులు చేతపట్టుకుని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన మంగళగిరి చరిత్ర, ఇక్కడ పుట్టిన ప్రముఖుల జీవిత విశేషాలు ఆకట్టుకున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చాక. . అంతకముందు లోకేశ్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు.

'అరెస్టుల భయంతో జగన్ డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు'

తాడేపల్లిలో 42 కిలోల కేకు కోస్తున్న మంత్రి సవిత, కిరణ్ తదితరులు

తాడేపల్లి, మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: తాడేపల్లిలో జరిగిన మంగళగిరి ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకల్లో మంత్రి సవిత పాల్గొన్నారు. తెదేపా నాయకుడు కొమ్మారెడి కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 42 కిలోల కేకును ఆమె స్థానిక నాయకులతో కలిసి కోశారు. 300 మందికి చీరలు, చదువులో ప్రతిభ చూపుతున్న ఓ విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేశారు. స్థానిక ప్రాతూరు క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించిన వేడుకల్లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి లోకేశ్ పాలనలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొస్తున్నారని కొనియాడారు. అరెస్టుల భయంతోనే జగన్ డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. విచారణలో విజయసాయి రెడ్డి ఏం చెబుతారోనని జగన్ భయంతో వణికిపోతున్నారన్నారు. అధికారం కోసం జగన్ శవయాత్ర చేసినా ప్రజలు పట్టించుకోరన్నారు. పాదయాత్ర సంగతి అటుంచి ఆయన ముందు అసెంబ్లీకి వచ్చి పులివెందుల సమస్యలపై మాట్లాడాలని సూచించారు. తొలుత కార్యకర్తలు, యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ కమిషనర్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి, నాయకులు కుప్పం రాజశేఖర్, దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

654 మంది రక్తదానం..: మంత్రి నారా లోకేశ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరి భోగి ఎస్టేట్స్ ప్రాంగణంలో ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మొత్తం 654 మంది అభిమానులు రక్తదానం చేశారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై రక్తదాతలను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రానికి ఏపీ హబ్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కృషి చేస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా మంత్రి లోకేశ్ పేరుతెచ్చుకుంటున్నారన్నారు. మంగళగిరి ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటూ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. తొలుత నిర్వహించిన వేడుకల్లో పాల్గొని కేకు కోశారు.

మంగళగిరి : రక్తదాన శిబిరంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్

వైకాపా చేసిన పనులే వ్యతిరేకత తెచ్చాయి

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: వైకాపా చేసిన పనుల వల్లే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'తన కష్టాన్ని తెదేపా చోరీ చేస్తుందని జగన్ మాట్లాడుతున్నారు. ఆయన అసలు విషయాలపై వివరణ ఇవ్వకుండా సగమే చెప్పి వదిలేశారు. రాష్ట్రంలో చాలా గ్రామాలను సర్వే చేశారు, తద్వారా కేంద్ర ప్రభుత్వం ఇన్సెంటివ్ కింద రాష్ట్రాలకు నిధులు అందిస్తుంది. వైకాపా అధికారంలో ఉండగా ల్యాండ్ రీసర్వే పనులకు సంబంధించిన రికార్డులను అందించకపోవడం వల్ల కేంద్రం ఇవ్వాల్సిన నిధులు ఆపేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు జరిపి 2.97 లక్షలకు పైగా అర్జీలు స్వీకరించి పరిష్కరించాం. కేంద్రం నియమాలు పాటించడంతో ఇన్సెంటివ్ నిధులు అందాయి. జగన్ ప్రభుత్వంలో రూ.20 కోట్లు ఖర్చు పెట్టి పాస్ పుస్తకాలపైనా, ప్రజలు కొనుక్కున్న భూముల్లో సర్వే రాళ్లపైనా జగన్ ఫొటోలు వేసుకున్నారు. ముఖ్యంగా ల్యాండ్ టైటిలింగ్ చట్టం ద్వారా స్థానికంగా ఉండే భూ వివాదాలన్నీ కోర్టులకు వెళ్లకుండా, హైకోర్టులో మాత్రమే తేల్చుకోవాలని స్పష్టం చేశారు. అలా ఎంత మంది వెళ్లగలరు? ఎంతని ఖర్చు పెట్టగలరు? సమస్యలు పరిష్కరించుకునేందుకు హైకోర్టుకు వెళ్లకుంటే. . ఆ భూములన్నీ ఎక్కడ కబ్జాలపాలవుతాయోనని ప్రజలు భయపడ్డారు. ప్రజల భూముల డాక్యుమెంట్లు మీ దగ్గర పెట్టుకుంటానని ప్రకటించారు. ఇలాంటి పనుల వల్లే ప్రజల్లో వైకాపా ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చింది. ల్యాండ్ సర్వే, రీసర్వేల వల్ల కాదు. ఇందులో క్రెడిట్ చోరీ ఎక్కడా లేదు. కేవలం జగన్ నార్సిజం వల్ల ఆ పరిస్థితి ఏర్పడింది. వైకాపా ప్రభుత్వంలో జగన్ ఫొటోలు ముద్రించిన పాస్ పుస్తకాలను చూపించి మాట్లాడాలి. అసలు నిజాలు చెప్పకుండా ప్రజలను మభ్యపెట్టొద్దు'.. అని హెచ్చరించారు.

భూ ఆక్రమణపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు

పక్కదోవ పట్టించేందుకు పలువురు వైకాపా నాయకుల యత్నం..?

తాడికొండ: తాడికొండలో నకిలీ పత్రాలతో 9.47 ఎకరాల భూమిని ఆక్రమించిన ఘటనపై బాధితులు ఆన్‌లైన్‌లో ఉన్నాతాధికారులకు ఫిర్యాదు చేశారు. తాడికొండకు చెందిన వంగర హనుమంత సుబ్రహ్మణ్యశాస్త్రి మరణించినట్లు తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించిన వారిపై పోలీస్ యంత్రాంగం విచారణ చేపట్టింది. ఈ ఆక్రమణకు పాత్రధారులైన వైకాపా నాయకులు ఇప్పటికే విషయాన్ని మళ్లింపు చేసే ప్రయత్నంలో ఉన్నారు. తాడికొండ తహసీల్దార్ కార్యాలయంలోని ఓ అధికారితో కుమ్మక్కైనట్లు సమాచారం. బాధితులు వంగర హనుమంత సుబ్రహ్మణ్యం అమెరికా నుంచి ఈ విషయం ఇప్పటికే కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఇప్పటికే విదేశాల్లో ఉంటున్న తాడికొండ మండలానికి చెందిన పలువురు ఎన్నారైలు తమ భూములను ఆన్‌లైన్ అడంగల్‌లో విరివిగా పరిశీలిస్తూ బంధువులతో భూమిని తనిఖీ చేయిస్తున్నారు. ప్రత్యేక పోలీసు విభాగాలు దర్యాప్తు ముమ్మరం చేస్తున్నాయి. బాధితుడు హనుమంత సుబ్రహ్మణ్యశాస్త్రి అమెరికా నుంచి తాడికొండకు పయనమయ్యారు. తాడికొండ తహసీల్దార్ కార్యాలయం నుంచి పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు అందింది. నకిలీ పత్రాలు సృష్టించిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే వివాదాస్పద భూమిపై క్రయవిక్రయాలు జరగకుండా హోల్డ్ చేశారు. దీని వెనుక ఓ బడా కబ్జాదారుడి ప్రధాన పాత్ర ఉన్నట్లు గ్రామంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి.

(c) eenadu

కమనీయం... కల్యాణ మహోత్సవం

మోహినీపుర వాసుడైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దివ్య కల్యాణ మహోత్సవం మోపిదేవి ఆలయంలో శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వీక్షించారు. - మోపిదేవి, న్యూస్‌టుడే

అక్షర వసంతం.. ఆనందం అనంతం..

వసంత పంచమి సందర్భంగా శుక్రవారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ ఆలయం భక్తులతో రద్దీగా మారింది. ఉదయం 5గంటల నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. వసంత పంచమి సందర్భంగా దుర్గమ్మను సరస్వతీ దేవిగా అలంకరించారు. సాయంత్రం 6గంటల వరకు 65వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

- విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే

ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌కు.. రీటెండర్లు

- ముందుకురాని గుత్తేదారులు.. నిబంధనల సడలింపు
- ఈ నెల 27న మళ్లీ పిలిచేందుకు కసరత్తు

ఈనాడు, అమరావతి

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో రూ.470 కోట్లతో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌కు సంబంధించి మిగులు పనుల కోసం గత నెలలో పిలిచిన టెండర్లకు గుత్తేదారుల నుంచి స్పందన రాలేదు. ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్(ఈపీసీ) విధానంలో పిలిచిన టెండర్లకు కనీసం ఒక్కరు కూడా ముందుకొచ్చి బిడ్లను దాఖలు చేయలేదు. మిగులు పనులను మూడు నెలల్లో పూర్తి చేయాలని టెండరు నిబంధనల్లో పెట్టారు. కీలకమైన దశలో ఉన్న పనులు కావడంతో. . ఎంత సమయంలో పూర్తిచేయాలనేది నిర్ణయించి, బడ్జెట్ అంచనాలు రూపొందించి.. పనులు చేపట్టడం కష్టమవుతుందని, అందుకే బిడ్లను దాఖలు చేయలేదంటూ గుత్తేదారుల నుంచి అభిప్రాయాలొచ్చినట్టు తెలిసింది.

★ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ పనులు ఇప్పటికే 80శాతం పూర్తయ్యాయి. వాస్తవంగా 2022 చివరి నాటికే పూర్తవ్వాల్సి ఉన్నా గుత్తేదారు సంస్థ ఎన్‌కేజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ తీరుతో తీవ్ర జాప్యమైంది. దీంతో మిగిలిన 20 శాతం పనుల్లో జాప్యం జరగకుండా ఉండేందుకు.. ఎన్‌కేజీ ఇన్‌ఫ్రాను భారత విమానయాన సంస్థ(ఏఏఐ) తప్పించేసింది. మిగులు పనుల పూర్తికి మరో కొత్త సంస్థను ఎంపిక చేసేందుకు గత నెలలో టెండర్లను పిలిచి.. జనవరి 6 వరకూ సమయం ఇచ్చారు. ఎవరూ రాకపోవడంతో మరో ఐదు రోజులు పొడిగించారు. అయినా స్పందన లేకపోవడంతో టెండర్లను రద్దు చేశారు.

ఏ పని ఎంత ఉందనేది గుర్తించి.. ప్రస్తుతం నిబంధనలు సడలించి మళ్లీ కొత్తగా టెండర్లను పిలిచేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే దీనిపై విజయవాడ విమానాశ్రయం నుంచి నివేదికను సైతం ఏఏఐకి పంపించారు. ఈనెల 27న కొత్తగా మళ్లీ టెండర్ నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్టు తెలిసింది. ఈసారి ఈపీసీ విధానంలో కాకుండా.. ఏఏ పనులు ఎంత మిగిలాయనే దానిని బట్టి టెండర్లు పిలవనున్నారు. ఒక్కో పని ఎంత పూర్తయింది, ఇంకా ఎంత ఉంది, దానికి ఎంత ఖర్చు, సమయం పడుతుందనేది నిర్ణయించి.. వేర్వేరుగా కేటాయించేందుకు కసరత్తు చేస్తున్నారు.

ఊళ్లన్నారు.. ఊబిలోకి దింపారు..

జగనన్న కాలనీల్లో కష్టాల కహానీ..

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం, న్యూస్‌టుడే, గుడివాడ

జగనన్న కాలనీల్లో వసతుల లేమి లబ్ధిదారులకు నిత్యనరకమైంది. 'మేము కడుతున్నవి కాలనీలు కాదు. ఊర్లకు ఊర్లే నిర్మిస్తున్నాం' అని గత ముఖ్యమంత్రి జగన్ ఊదరగొట్టారు. చాలాచోట్ల వీధిదీపాలు, తాగు, వాడుక నీరు, రోడ్లు, డ్రెయినేజీ వంటి ఏ వసతి కల్పించలేదు. 'వసతులు ఏర్పాటు చేస్తాం. ఇళ్లు కట్టుకోండి.. లేదంటే స్థలాలు వెనక్కి తీసుకుంటాం. ఎప్పటికీ ప్రభుత్వ సాయం అందదు' అని వైకాపా నేతలు లబ్ధిదారులను ఒత్తిడి చేసి అనువుగానిచోట కట్టించారు. చాలా మంది పునాదుల్లోనే నిలిపేయగా.. ఆ మాటలు నమ్మిన కొందరు పేదలు అద్దెలు భరించలేక, అప్పులు చేసి ఇల్లు కట్టుకుని నిత్యనరకం అనుభవిస్తున్నారు. మెరక పేరుతో చేయని పనులకు బిల్లులు పెట్టుకొని అప్పటి ప్రజాప్రతినిధులు రూ.కోట్లు మింగేశారు. కూటమి ప్రభుత్వంలో అయినా సమస్యలు తీరతాయని లబ్ధిదారులు ఆశతో ఉన్నారు.

మంజూరైన ఇళ్లు	88,438
పూర్తయినవి	33,707
వివిధ దశల్లో ఉన్నవి	29,381
పునాదులూ వేయనివి	25,350
రద్దు చేసినవి	23,389

అడవిలో ఇళ్లు కట్టినట్టు కనిపిస్తున్న ఈ కాలనీ పెనమలూరు నియోజకవర్గంలోని గోడవర్రులోనిది. సుమారు 1100 మందికి స్థలాలు కేటాయించారు. ఇక్కడ 50 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వర్షం వస్తే రోడ్డు ఏరులా మారుతోంది. వసతుల లేమితో ఇల్లు కట్టుకునేందుకు చాలా మంది ముందుకు రాక ఖాళీ స్థలాలు అడవిలా మారాయి.

పరిశీలన

చెరువులోకి ఇళ్లు ఎలా వచ్చాయనిపిస్తోంది కదా. వర్షం పడితే గుడివాడలోని జగనన్న కాలనీ ఇలా తయారవుతుంది. ఓ మాజీ మంత్రి మెరక పేరుతో చేయని పనులకు బిల్లులు పెట్టుకొని రూ.కోట్లు మింగేశారు. నాటి పాపం లబ్ధిదారులకు శాపంగా మారిందిలా.

ఏడాదిన్నరగా ఇక్కట్లు



బయట అద్దెలు భరించలేక అప్పులు చేసి ఇల్లు కట్టుకున్నాం. 350 మంది నిర్మాణాలు చేసుకున్నారు. ఏడాదిన్నర నుంచి 15 కుటుంబాలు ఇక్కడ నివాసం ఉంటున్నాయి. రోడ్లు వేయలేదు. చిన్న వర్షం వచ్చినా ఇంట్లోకి వెళ్లలేకపోతున్నాం. కాలనీ అడవిలా మారిపోయింది. - **నాగలక్ష్మి, వేల్పూరు**

ఉన్నతాధికారులకు నివేదించాం

లేఔట్లలో వసతుల లేమిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. పంచాయతీల ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది మార్చి 31నాటికి నిర్మాణాలు పూర్తి చేసుకోకుంటే ప్రభుత్వం నుంచి బిల్లుల మంజూరు గడువు పూర్తవుతుంది.

- **ఎస్.పోతురాజు, జిల్లా గృహనిర్మాణసంస్థ పీడీ**

జాతీయ కబడ్డీ పోటీల విజేత హరియాణా

విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు తదితరులు

గుడివాడ, న్యూస్‌టుడే : గుడివాడలోని నందమూరి తారక రామారావు క్రీడా ప్రాంగణంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 69వ జాతీయ అండర్- 14 కబడ్డీ పోటీల్లో శుక్రవారం ఫైనల్‌లో హిమాచల్‌ప్రదేశ్‌పై హరియాణా జట్టు విజయం సాధించింది. నాకౌట్ పద్ధతిలో నిర్వహించిన పోటీల్లో 27 రాష్ట్రాల జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌లో హరియాణా 51 పాయింట్లు, హిమాచల్‌ప్రదేశ్ 24 పాయింట్లు సాధించగా.. 27 పాయింట్ల తేడాతో హరియాణా ఎస్జీఎఫ్ జాతీయ కబడ్డీ విజేతగా నిలిచింది. హిమాచల్‌ప్రదేశ్ 2వ స్థానంలో నిలిచింది. మరో పక్క, 3వ స్థానం కోసం మహారాష్ట్ర, తమిళనాడు పోటీ పడగా మహారాష్ట్ర విజేతగా నిలిచింది. తమిళనాడు 4వ స్థానం పొందింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు తదితరులు విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

దమ్ము చక్రం.. దారి ధ్వంసం

రహదారులపై దమ్ము చక్రాల ట్రాక్టర్లను నడుపుతుండటంతో, దీని కారణంగా రోడ్డు దెబ్బతింటుండటం చెబుతున్నా రైతులు పొలాలకు ట్రాక్టర్లకు దమ్ము చక్రాలను బిగించి వెళ్తున్నారు. కంకిపాడు మండలం ఈడుపుగల్లు నుంచి పునాదిపాడు వెళ్లే ప్రధాన రహదారిలో ఇలా దమ్ము చక్రాలతో ట్రాక్టర్‌ను తీసుకెళ్తున్నారు. -ఈనాడు, అమరావతి

అడుగిడితే జోగి.. అడుగడుగునా యాగీ..

- విజయవాడ- హైదరాబాద్ రహదారిపై స్తంభించిన ట్రాఫిక్
- పోలీసులు అడ్డుకున్నా.. గొడవ పడి మరీ బలప్రదర్శన

పోలీసులతో దురుసుగా మాట్లాడుతూ..

ఈనాడు, అమరావతి- న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం: నకిలీ మద్యం కేసులో బెయిల్‌పై విడుదలైన జోగి రమేష్, అతని తమ్ముడు రాము తమ అనుచరులతో కలిసి అనధికారంగా కార్లు, ద్విచక్ర వాహనాలతో జాతీయ రహదారిపై శుక్రవారం హల్‌చల్ చేశారు. విజయవాడ జిల్లా జైలు నుంచి విడుదలైన తర్వాత.. వారు, తమ అనుచరులు కలిసి కార్లతో ర్యాలీగా విజయవాడ- హైదరాబాద్ ఎన్‌హెచ్- 65 మీదుగా ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం రింగ్ వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి డీజేలు పెట్టి.. బాణసంచా కాలుస్తూ.. ఊరేగింపుగా ఇబ్రహీంపట్నం ఫెర్రీ సమీపంలోని జోగి ఇంటికి వెళ్లేందుకు వైకాపా శ్రేణులు సన్నాహాలు చేశారు. జోగి సోదరులు, అనుచరుల కార్లు రింగ్ వద్దకు రాగానే.. అరుస్తూ.. డీజే పెట్టి.. జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు [illegible] హంగామా ఆరంభించగా పోలీసులు డీజేను తొలగించారు. ర్యాలీని అడ్డుకోవడంతో ఆగ్రహంతో జోగి రమేష్, రాము ఇద్దరూ కారులో నుంచి బయటకొచ్చి, అనుచరులతో కలిసి పోలీసులతో గొడవకు దిగారు.

ఇబ్రహీంపట్నం రింగ్ వద్ద గుమికూడిన వైకాపా శ్రేణులు

అనుమతి లేకున్నా వినకుండా.. ర్యాలీకి అనుమతి లేదంటూ.. జోగి రమేష్ కారును మాత్రం ఇంటికెళ్లమంటూ విజయవాడ పశ్చిమ ఏసీపీ దుర్గారావు సూచించారు. దీంతో జోగి ఆగ్రహంతో ఊగిపోతూ.. 'నువ్వు ఎవరు ట్రాఫిక్‌ను ఆపడానికి' అని ప్రశ్నించారు. 'నువ్వు ట్రాఫిక్ దగ్గర ఏం చేస్తున్నావ్, గతంలో ర్యాలీలు జరగలేదా ఏం ఏసీపీ.. ఎందుకు ఇదీ' అంటూ వెటకారంగా మాట్లాడారు. అందరినీ వదలాల్సిందేనంటూ పట్టుబట్టారు. ఈ సమయంలో జోగి అనుచరులు పోలీసులను చుట్టుముట్టి.. ఈలలు, అరుపులతో నినాదాలు చేశారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించడంతో.. విధిలేక పోలీసులు జోగి, అతని అనుచరుల కార్లన్నింటినీ విడిచిపెట్టడంతో ర్యాలీగా ఇంటి వరకూ హంగామా చేస్తూ వెళ్లారు. అనుమతి లేకుండా ర్యాలీ, ఊరేగింపు చేపట్టినందుకు జోగి రమేష్, అతని సోదరుడిపై పోలీసులు కేసు నమోదు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

చికెన్ బిర్యానీకి పోటీగా.. ఇడ్లీ.. దోశ

ఈనాడు- ఈనాడు డిజిటల్, అమరావతి

విజయవాడ వాసులు చికెన్ బిర్యానీ ఇష్టంగా తింటారనేది తెలిసిందే. కానీ ఇడ్లీ, దోశలు కూడా అంతేస్థాయిలో లాగించేస్తున్నారనే విషయం ఆసక్తికరం. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేస్తే.. ఇంటికి ఆహారాన్ని తీసుకొచ్చే సంస్థల్లో ఒకటైన స్విగ్గీ 2025 ఏడాదికి సంబంధించిన వివరాలను తాజాగా విడుదల చేసింది. విజయవాడ పరిధిలో 2025 జనవరి 1 నుంచి నవంబరు 30 వరకు తమ సంస్థ ద్వారా ఏ ఆహారం ఎక్కువగా వినియోగదారులకు చేర్చారనే విషయాలను తెలియజేసింది.



7.78 లక్షల ఆర్డర్లు..

★ విజయవాడలో గత కొన్నేళ్లుగా చికెన్ బిర్యానీదే అగ్రస్థానం. ఈసారి కూడా 11 నెలల వ్యవధిలో 7.78 లక్షల చికెన్ బిర్యానీలను ఆహార ప్రియులకు స్విగ్గీ డెలివరీ చేసింది. ★ రెండో స్థానంలో 3.2 లక్షల ఆర్డర్లతో ఇడ్లీ, మూడో స్థానంలో 2.7 లక్షల వెజ్ దోశలను నగరవాసులు ఇంటికి తెప్పించుకుని తిన్నారు.

నగరవాసుల తొలి ప్రాధాన్యం ఈ మూడింటికే..

★ భోజనం తర్వాత, ముందు ఆరగించే గులాబ్ జామ్, పూర్ణం బూరెలు, బొబ్బట్లు, బూందీ లడ్డూ, కాజూ బర్ఫీ, చాక్లెట్ కేక్, అప్రికాట్ కేక్.. లాంటివీ లాగిస్తున్నారు. ★ బెంగాలీ, పంజాబీ వంటకాలను ఆస్వాదించే వాళ్లూ పెరుగుతున్నట్టు సంస్థ వెల్లడించింది. గతంతో పోలిస్తే ఈసారి 30 నుంచి 35శాతం పెరిగారు. ★ సమయాన్ని బట్టి ఉదయం అల్పాహారంలో ఇడ్లీ, వెజ్‌దోశతో పాటు ఉల్లి దోశ, పూరీ, వడలతో పాటు నగ్గెట్స్, వెజ్ పిజ్జా, ఫ్రెంచ్‌ఫ్రైస్‌లూ అధికంగానే తింటున్నారు. ★ మాంసాహార ప్రియులు మాత్రం స్నాక్స్‌గా.. చికెన్ బర్గర్, చికెన్ ఫ్రై, చికెన్ పిజ్జా, చికెన్ పాప్‌కార్న్‌లు తింటున్నారు.

పూర్ణం బూరెలు.. బొబ్బట్లు..

బెజవాడ జంక్షన్‌కు డిమాండ్ పెరిగింది..

విజయవాడ జంక్షన్‌లో రైల్వే ప్రయాణికుల కోసం.. ఫుడ్ ఆన్ ట్రైన్ ద్వారా ఆర్డర్లను అందజేస్తున్నారు. ఈ ఆర్డర్లలో బెజవాడ జంక్షనే అగ్రస్థానంలో నిలిచింది. గతేడాదితో పోలిస్తే 2025లో ఆర్డర్ల సంఖ్య 233శాతం పెరిగినట్టు సంస్థ ప్రకటించింది. దేశంలోనే అత్యధిక ఆర్డర్లలో ఇది ఒకటి కావడం గమనార్హం.

వయసు గెలిచి.. విజయాలతో నిలిచి

వెయిట్ లిఫ్టింగ్‌లో జాతీయ స్థాయిలో రాణింపు ❖ అంతర్జాతీయ పోటీలకు ఎంపిక

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భీమేశ్వరరావు

పెడనకు చెందిన వరదా భీమేశ్వరరావు(63) పవర్ లిఫ్టింగ్‌లో రాణిస్తున్నారు. వయసు పెరుగుతున్నా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ పతకాలు సాధిస్తున్నారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో పలు పతకాలను సాధించిన ఆయన తాజాగా అంతర్జాతీయ స్థాయిలో ఈనెల 26 నుంచి నేపాల్‌లో ప్రారంభంకానున్న పోటీలకు వెళ్తున్నారు. చేనేత కుటుంబానికి చెందిన భీమేశ్వరరావు తన 20వ ఏట నుంచి పవర్ లిఫ్టింగ్‌పై ఆసక్తితో సాధన చేస్తూ వివిధ స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటున్నారు. పెడనకు చెందిన కోచ్ పుచ్చల సుబ్రహ్మణ్యం సూచనలతో మరింతగా రాణిస్తూ 2019 నుంచి వరుసగా పతకాలను సాధిస్తూ వస్తున్నారు. 2019లో ఒంగోలులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలో 377.50 కిలోల విభాగంలో స్వర్ణ పతకం, 2014లో జగ్గయ్యపేటలో రాష్ట్ర స్థాయి పోటీల్లో రజత పతకం, 2024లో హైదరాబాద్‌లో జాతీయ స్థాయి పోటీలో 345 కిలోల విభాగంలో స్వర్ణ పతకం సాధించారు. ఈ ఏడాది బెంగళూరులో జాతీయ స్థాయి పోటీల్లో 365 కిలోల విభాగంలో 3 స్వర్ణం, ఒక రజతం గెలుచుకున్నారు. పెడన నుంచి అంతర్జాతీయ పోటీలకు వెళ్తున్న మొదటి వెయిట్ లిఫ్టర్‌గా పేరు గడించారు. – పెడన, న్యూస్‌టుడే

లోకేశ్ స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలి

హెల్మెట్ల పంపిణీలో తెదేపా యువనేత డీలేష్ తదితరులు

పోరంకి, న్యూస్‌టుడే : రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలని తెదేపా యువ నేత బొర్రా డీలేష్ అన్నారు. నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం పోరంకి సెంటర్లో విజయవాడ దుర్గగుడి ఛైర్మన్ బొర్రా గాంధీ సహకారంతో అందించిన 150 హెల్మెట్లను ఆయన కుమారుడు డీలేష్ అందించారు.

అవనిగడ్డలో న్యాయస్థానాల వేడుకలు నేడు

అవనిగడ్డ, న్యూస్‌టుడే : స్థానిక న్యాయస్థానాలు ఏర్పడి వందేళ్లకు పైగా పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం 10 గంటలకు సెంచరీ, సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్లు నిర్వహిస్తున్నట్లు న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు సనకా రఘురామ్ ప్రసాద్ చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్యక్రమాలకు హైకోర్టు న్యాయమూర్తులు హాజరవుతారని చెప్పారు.



ఒక్కో ఖాతాకు.. రూ.60వేలు

- స్థాయిని, వ్యక్తిని బట్టి వెచ్చించిన సూర్య
- అద్దె ఖాతాల కేసులో వెలుగులోకి కీలక అంశాలు

ఈనాడు, అమరావతి

బెట్టింగ్, సైబర్ నేరాలకు ఉపయోగించే అద్దె ఖాతాలను తెరిపించేందుకు ఒక్కో దానికి రూ.60వేల వరకు వివిధ స్థాయిల్లో కమీషన్ల రూపంలో మోసగాళ్లు వ్యయం చేస్తున్నారు. ఈ మొత్తాన్ని ఖాతాదారులకు, సహకరించినవారికి వివిధ స్థాయిల్లో ఇస్తున్నారు. రూ.కోట్లలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు వినియోగించే ఈ ఖాతాలకు భారీ స్థాయిలో వెచ్చిస్తున్నారు. ఇటీవల విజయవాడలో వెలుగుచూసిన మ్యూల్ ఖాతాల కేసు దర్యాప్తులో పలు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. నిందితులు సూర్య (ఏ1), సౌభాగ్యలక్ష్మి (ఏ4) మూడు రోజుల కస్టడీ శుక్రవారంతో ముగిసింది. విచారణ అనంతరం వీరిని సాయంత్రం నగరంలోని మూడో ఏసీజేఎం కోర్టులో న్యాయాధికారి తిరుమలరావు ఎదుట పోలీసులు హాజరుపర్చారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు.

వారి నుంచే అధికం

ప్రధానంగా ముగ్గురి నుంచే నిందితుల ఖాతాలను తీసుకున్నట్లు చెప్పారు. నల్లమేకల వేణుగోపాల్, గోపీకృష్ణ, మౌలాలి ఈ వ్యవహారంలో కీలకపాత్ర పోషించినట్లు తేలింది. అప్పట్లో ఓ ప్రైవేటు బ్యాంకులో పనిచేసిన మౌలాలి అందరి కంటే ఎక్కువగా 80 నుంచి 90 వరకు, గోపీకృష్ణ.. 40, వేణుగోపాల్ 17 ఖాతాలు తెరిపించి సూర్యకు అందజేశారు. ప్రతి ఖాతాదారుడికి రూ.10వేలు, కృష్ణారెడ్డికి రూ.20వేలు, మౌలాలికి రూ.25వేలు వంతున సూర్య సర్దుబాటు చేసేవాడు. తనకు వచ్చే 0.5శాతం కమీషన్‌లో నుంచి ఇలా ప్రతి అంచెలోని వ్యక్తికి అందజేసేవాడు. ఫిలిప్పీన్స్‌లో ఉన్న స్రవంతికి ఎంత ముట్టేది? అన్నది ఇంకా తేలలేదు.

పరారీలో ముగ్గురు నిందితులు

అద్దె ఖాతాల వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన పల్నాడు జిల్లాకు చెందిన వేణుగోపాల్, గోపీకృష్ణ, మౌలాలిని కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. వీరు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వీరి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ ముగ్గురు దొరికితే పలు విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. మాజీ బ్యాంకు ఉద్యోగి అయిన మౌలాలి.. నగరంలో ఉన్న ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి కూడా మాయమాటలు చెప్పి ఖాతాలు తెరిపించినట్లు దర్యాప్తులో తేలింది. వీరు ఖాతాలు తెరిచిన బ్యాంకులకు సమాచారం కోసం పోలీసులు లేఖలు రాయనున్నారు. వివరాలు వచ్చిన తర్వాత ఖాతాదారులను పిలిపించి ప్రశ్నించనున్నట్లు తెలిసింది.

సీసీ కెమెరాలు గుర్తించాయ్!

★ కుటుంబాల చెంతకు అదృశ్యమైన మహిళ, బాలిక

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే

★ ప్రసాదంపాడుకు చెందిన ఒక మహిళ (50) కుటుంబ సమస్యలతో ఈనెల 19న ఇంటి నుంచి వెళ్లిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి విజయవాడ..ఆ తరువాత శ్రీకాళహస్తిలో అణువణువు గాలించారు. చివరకు నరసరావుపేటలో ఉన్నట్లు గుర్తించి కుటుంబీలకు అప్పగించారు. ★ పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక బాలిక (13) ఈనెల 21న ఉదయం 6 గంటల సమయంలో ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. పోలీసులు కూచిపూడిలో బాలిక ఉన్నట్లు గుర్తించి.. తీసుకొచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు.

సీసీ ఫుటేజీలో మహిళ

ఈ రెండు కేసుల్లో ఇంట్లో నుంచి వెళ్లిపోయిన వారిని గుర్తించడంలో సీసీ కెమెరాలు ముఖ్య భూమిక పోషించాయి. అదృశ్యం కేసు నమోదు కాగానే వారిని గుర్తించేందుకు నగరాన్ని జల్లెడ పడుతున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్టీఆర్ జిల్లాలో 10,550 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిలో ముఖాలు, వాహనాల నంబరు ప్లేట్లను గుర్తించే కెమెరాలు ఉన్నాయి. వీటినే పోలీసులు కేసు దర్యాప్తుల్లో వినియోగిస్తున్నారు.

నగరాన్ని జల్లెడ పట్టి.. ప్రసాదంపాడుకు చెందిన మహిళ మిస్సింగ్ కేసు దర్యాప్తును పోలీసులు వేగంగా చేశారు. వారి ఇంటికి సమీపంలో ఒక దుకాణం, ఒక అపార్టుమెంట్ దుకాణం వద్ద ఉన్న సీసీ కెమెరాల ద్వారా మహిళ ఆటో ఎక్కినట్లు గుర్తించారు. అక్కడ నుంచి వరుసగా ఉన్న కెమెరాలను చూసుకుంటూ రామవరప్పాడు రింగ్ వద్ద ఆర్టీసీ బస్సు ఎక్కినట్లు, ఆ తరువాత ఉదయం 5.30 గంటల సమయంలో బస్టేషన్‌లో ఆమె కదలికలను గుర్తించారు. ఆ తరువాత శ్రీకాళహస్తిలో ఉన్నట్లు గుర్తించి అక్కడకు చేరుకున్నారు. అక్కడ ఒక మహిళతో మాట్లాడినట్లు సీసీ కెమెరాలో గుర్తించారు. ఆమె చెప్పిన మేరకు నరసరావుపేటకు చేరుకుని అక్కడ మహిళను గుర్తించి విజయవాడకు తీసుకొచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు. బాలికను సైతం ఇలాగే గుర్తించి కూచిపూడి నుంచి తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

నారా లోకేశ్ ట్వీట్: 'ఎన్టీఆర్ జిల్లా పోలీసులు కొన్ని గంటల్లోనే తప్పిపోయిన మహిళను కనుగొన్నారు. ఆందోళన చెందుతున్న కుటుంబానికి ఉపశమనం కలిగించారు. వారి బాధను అర్థం చేసుకుని సమస్యను పరిష్కరించినందుకు ధన్యవాదాలు. ప్రజాసేవకు ఎప్పుడూ కట్టుబడి ఉందాం..' అంటూ ఎన్టీఆర్ జిల్లా పోలీసులను అభినందిస్తూ మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు.

ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో వ్యవహరిద్దాం

ఉద్యోగులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ బాలాజీ

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసంతో వ్యవహరించాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులు, ఉద్యోగులకు స్పష్టం చేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, ఇతర ఉద్యోగులతో భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసంతో... ఉంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ యువతను ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం చేయడం జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రధాన ఉద్దేశమన్నారు. డీఆర్వో చంద్రశేఖరరావు, జేసీ నవీన్, గుడివాడ ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం, ఏపీ జేఏసీ ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో రాధిక, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

(c) eenadu

జగన్ పొర్లుదండాలు పెట్టినా జనం నమ్మరు

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే: జగన్‌రెడ్డి రాష్ట్రమంతా పొర్లుదండాలు పెట్టినా జనం నమ్మరని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ జన్మదినం పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో శుక్రవారం మంత్రి ఆధ్వర్యాన ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి రవీంద్ర మాట్లాడుతూ జగన్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో రప్పా.. రప్పా అంటూ మూగజీవాలను నరికి రక్తాభిషేకాలు, నిండు గర్భిణి కడుపుపై తన్నడం, ఇళ్లపై దాడులు వంటి రాక్షసచర్యలకు తెగబడితే, లోకేశ్ జన్మదినం రోజున రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఐదేళ్లపాటు అరాచకాలు, అవినీతి, అక్రమాలకు కేంద్ర బిందువుగా నిలిచిన జగన్ తన రాజకీయ భవిష్యత్తు కోసం ఆపసోపాలు పడుతున్నారని, చివరకు ఆయన భవిష్యత్తుపై పార్టీ నాయకులకే నమ్మకం లేకుండా పోయిందన్నారు. తెదేపా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీరంకి గురుమూర్తి, గోపు సత్యనారాయణ, నాయకులు గోపిచంద్, బాబా ప్రసాద్, స్వామి, వెంకటేశ్వరరావు, నాని, నారాయణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేకు కోసి తినిపిస్తున్న ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల, గురుమూర్తి తదితరులు

కార్యకర్తల సంక్షేమానికి మంత్రి లోకేశ్ కృషి

అవనిగడ్డ, న్యూస్‌టుడే : కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తూ, వారికి అందుబాటులో ఉండే నాయకుడు మంత్రి నారా లోకేశ్ అని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. లోకేశ్ జన్మదినం పురస్కరించుకుని అవనిగడ్డ వంతెన కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జగన్ పాలన నుంచి రాష్ట్ర ప్రజలను కాపాడటమే లక్ష్యంగా కష్టం నుంచి లోకేశ్ యువగళం పాదయాత్ర చేపట్టారని చెప్పారు. వైకాపా ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు సృష్టించినా, ఎన్ని కేసులు పెట్టినా పోరాడిన నాయకుడని కొనియాడారు. జగన్ మళ్లీ పాదయాత్ర చేస్తానని ప్రకటించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ వెళ్లి ఎన్నో పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొస్తున్నారని చెప్పారు. తొలుత వసుమతపులిగడ్డ కూడలి నుంచి నాయకులను తెదేపా జెండాలతో ర్యాలీగా అవనిగడ్డ తీసుకువచ్చి, అవనిగడ్డలో ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు, ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మోపిదేవి, నాగాయలంక, చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

పసుపు జెండాలతో ర్యాలీ

బోధన రుసుముల బకాయిలు విడుదల చేయాలి

రాఘవయ్యపార్కు కూడలి (కృష్ణలంక), న్యూస్‌టుడే: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి సంక్షేమ హాస్టళ్ల సౌకర్యాలు మెరుగుపరచాలని దళిత బహుజన ఫ్రంట్ డిమాండ్ చేసింది. బాలోత్సవ భవన్‌లో సంఘం అధ్యక్షుడు కొరివి వినయ్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, ఉపకారవేతనాలపై సమాలోచన సదస్సు నిర్వహించారు. ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాల్లో వైకాపా భాగస్వామిగా ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వం బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందన్నారు. ఆంధ్ర భవన్‌ల్లో 600 హాస్టళ్లకు అన్ని సౌకర్యాలతో పక్కా భవనాలు నిర్మించాలన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, వసతి, మంచినీటి సౌకర్యం సక్రమంగా లేని కారణంగా విద్యార్థులు మరణించారని పేర్కొన్నారు. ఏజెన్సీ ఏరియా పాఠశాలల్లో విద్యార్థులకు తగిన భద్రత, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేడీ శీలం, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి, ఏపీ బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లాడి దేవకుమార్, రిపబ్లిక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి దేవిప్రసాద్, ఆయా పార్టీలకు చెందిన నేతి మహేష్, పి.వరప్రసాద్, ప్రసన్న, రాజేష్, రవిచంద్ర పాల్గొన్నారు.

విక్టరీ చాటుతున్న నాయకులు

రుణం చెల్లించలేదని ఇల్లు జప్తు

ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ తీరుతో ఇంటి యజమాని ఆత్మహత్య

ఓంప్రసాద్ (పాతచిత్రం)

పెదపారుపూడి, న్యూస్‌టుడే : ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ ఇల్లు జప్తు చేసిందని అవమాన భారంతో ఇంటి యజమాని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెదపారుపూడి మండలంలోని యలమర్రులో శుక్రవారం ఇది జరిగింది. గ్రామానికి చెందిన గేదేల హరి ఓంప్రసాద్ (44) ఇంటి నిర్మాణం కోసం రెండేళ్ల క్రితం రూ.10,98,000 విజయవాడలోని ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ నుంచి రుణం తీసుకున్నాడు. ఇందులో కొంత చెల్లించాడు. గత సంవత్సరం నుంచి ఆర్థిక ఇబ్బందుల వల్ల మిగతా రుణం కట్టలేకపోయాడు. దీంతో ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు కోర్టుకు వెళ్లగా అనుకూలంగా ఉత్తర్వులు వచ్చాయి. గురువారం ఉదయం ఓంప్రసాద్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు వాటిని చూపించి.. ఇంటి గోడకు ఉత్తర్వుల ప్రతిని అంటించి ఇంటికి తాళం వేశారు. ఈ అవమానాన్ని భరించలేక ఓంప్రసాద్ శుక్రవారం తెల్లవారుజామున గ్రామంలో ఉన్న రామాలయం గుమ్మానికి ముందు ఉన్న గేటుకు టవల్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య స్వప్న, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఓంప్రసాద్ వ్యవసాయ కూలీ. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.శ్రీధర్ బాబు తెలిపారు.

ఆసుపత్రి భవనంపై నుంచి దూకి యువకుడి ఆత్మహత్య

గుడివాడ, న్యూస్‌టుడే : మద్యానికి బానిసైన ఓ యువకుడు గుడివాడ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి భవనంపై నుంచి దూకి చికిత్స పొందుతూ మృతి చెందాడు. నందివాడ మండలం పాత రామాపురం గ్రామానికి చెందిన ఇంటి రామారావు కుమారుడు ప్రవీణ్ (32). ఇతని భార్య కువైట్‌లో ఉపాధి నిమిత్తం వెళ్లింది. వీరికి ఉన్న ఇద్దరు మగ పిల్లలు, ప్రవీణ్ రామారావు వద్దే ఉంటున్నారు. కొంత కాలంగా మద్యానికి బానిసైన ప్రవీణ్ ఇటీవల బాగా మద్యం తాగుతూ భోజనం చేయడం లేదు. రెండు రోజులుగా మద్యం తాగకుండా పిచ్చి పిచ్చిగా ప్రవర్తిస్తున్న ప్రవీణ్‌కు ఏమైందో అని తండ్రి గుడివాడ ఏరియా ఆసుపత్రికి శుక్రవారం ఉదయం తీసుకుని వచ్చాడు. అయితే ఓపీ చీటీ రాయించుకుని డాక్టర్ వద్దకు చికిత్సకు తీసుకుని వెళ్తున్న ప్రవీణ్ ఒక్కసారిగా తండ్రి నుంచి నేను చనిపోతా అంటూ వెంటనే ఆసుపత్రి భవనం పైకి వెళ్లి కిందకు దూకాడు. ఎడమ కాలు, చేతులు విరగడంతో పాటు అంతర్గతంగా శరీరంలో గాయాలయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతి చెందాడు. గుడివాడ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇన్‌స్టాలో పరిచయం.. బాలుడి ఇంటికెళ్లిన బాలిక

పటమట, న్యూస్‌టుడే: ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన మైనర్ బాలుడి వద్దకు మైనర్ బాలిక ఇల్లు విడిచి వెళ్లడం కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం.. విజయవాడ గ్రామీణ మండలం ప్రసాదంపాడుకు చెందిన 16 ఏళ్ల బాలిక పదో తరగతి ఫెయిల్ అయింది. ఓ దుకాణంలో పని చేస్తోంది. ఇన్‌స్టాలో తరచూ ఒకరితో ఛాటింగ్ చేస్తుండగా తల్లి మందలించింది. ఈ నెల 21వ తేదీ రాత్రి ఆమె సమీపంలోని అమ్మమ్మ ఇంటికి వెళ్లింది. అదే రోజు రాత్రి అమ్మ వద్దకు వెళ్తున్నానని అమ్మమ్మకు చెప్పింది. కానీ బస్సు ఎక్కి ఇన్‌స్టాలో పరిచయమైన మైనర్ బాలుడి వద్దకు వెళ్లింది. 22న కూతురు ఇంటికి రాకపోవడంతో తల్లి తన అమ్మకు ఫోన్ చేసింది. కిందటి రోజు రాత్రే ఇంటికి వచ్చినట్లు ఆమె తెలిపింది. బాలికకు ఫోన్ చేయగా.. స్విచ్ఛాఫ్ వచ్చింది. 22న రాత్రే పటమట పోలీసులకు తల్లి ఫిర్యాదు చేసింది. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు బాలుడి ఇన్‌స్టా ఐడీ ద్వారా లోకేషన్ కనిపెట్టారు. పామర్రు నియోజకవర్గం కూచిపూడిలో ఉన్నట్లు గుర్తించి అక్కడికి వెళ్తుండగా... బాలుడి కుటుంబ సభ్యుల నుంచి బాలిక కుటుంబ సభ్యులకు ఫోన్ వచ్చింది. బాలిక తమ వద్ద ఉందని తీసుకొస్తున్నామని చెప్పారు. దాంతో పోలీసులు బాలిక, బాలుడిని పటమట స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఆమెను తల్లికి అప్పగించారు. వాస్తవానికి బాలికను చూసిన బాలుడి తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ఇంటికి వెళ్లాలని చెప్పినా.. ఆమె నిరాకరించింది. కుటుంబ సభ్యుల ఫోన్ నంబరు కూడా ఇవ్వలేదు. చివరికి చనిపోతానని కూడా బెదిరించింది. ఎలాగోలా ఆమెను ఒప్పించి విజయవాడ తీసుకువస్తుండగా. . పోలీసులు ఎదురుపడ్డారు. స్టేషన్‌కు తీసుకెళ్లారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 257 చికెన్ స్కిన్‌లెస్ - 292.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 172, 181, 192 చికెన్ విత్ స్కిన్ - 334 చికెన్ స్కిన్‌లెస్ - 344.

వెటర్నరీ ఆస్పత్రిని సందర్శించిన గుజరాత్ అధికారులు

ఈనాడు, అమరావతి: విజయవాడలోని ఎన్టీఆర్ వెటర్నరీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని శుక్రవారం గుజరాత్ పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు డాక్టర్ కిరణ్ వాసవా, ఇతర అధికారులు సందర్శించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యసేవలు, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిర్వహణ తీరు, ఔట్ పేషెంట్ వార్డులను అధికారులు పరిశీలించారు.

APS RTC
టెండరు ప్రకటన
పల్లె వెలుగు

కృష్ణా జిల్లా పరిధిలోని వివిధ డిపోలకు సంబంధించిన బస్ స్టేషన్/ గ్యారేజీలు/టాయిలెట్స్ లను క్లీనింగ్, స్వీపింగ్, మెయింటెనెన్స్ చేయుటకు మరియు బస్ స్టేషన్ నందు ఎంక్వైరీ కౌంటర్ నిర్వహించుటకు అనుభవము, ఆసక్తి కలిగిన సంస్థలు/వ్యాపారుల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో తేదీ.27-01-2026 నుండి తేదీ.09-02-2026 వరకు అన్ని ఆఫీస్ పనిదినములలో ఉ.గం.10.30 ని.ల నుండి సా.గం.05.00 గం.ల వరకు అమ్మబడును. 2) పూర్తి [illegible] http://www.apsrtc.ap.gov.in(tenders) [illegible] APSRTC [illegible]
Ro.M1/737(1)/2026-DPTO(KRI), తేదీ:22.01.2026 [illegible]

ఖాకీలనూ వదలని కంత్రీలు

- ఫోర్జరీ కేసులో తల్లీకొడుకుల అరెస్టు
- ఏకంగా 20 మంది కానిస్టేబుళ్లకు టోకరా

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆస్తులు కాజేయడంలో పేరుగాంచిన మహిళ తన కుమారుడి సహకారంతో ఫోర్జరీ డాక్యుమెంట్లను సృష్టించి మోసం చేసిన కేసులో కంకిపాడు పోలీసులకు చిక్కిన ఉదంతం శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..గుంటూరు జిల్లా మంగళగిరి మండలం పెద వడ్లపూడికి చెందిన యేళ్ల జయలక్ష్మికి పెనమలూరు మండలం పోరంకిలో కొంత వ్యవసాయ భూమి ఉంది. ఆ భూమిపై యనమలకుదురు గ్రామానికి చెందిన పైడిపాముల లక్ష్మీకుమారి పవర్ ఆఫ్ అటార్నీ తనకు ఉన్నట్లు ఫోర్జరీ సంతకాలతో డాక్యుమెంట్లు సృష్టించి ఆమె కుమారుడు సందీప్ పేరుపై రిజిస్ట్రేషన్ చేసింది. అనంతరం ఆ భూమిని అమ్మకానికి పెట్టారు. విషయం తెలియని భూయజమాని జయలక్ష్మి భూమిని అమ్మకానికి పెట్టగా.. కొనుగోలు చేసేందుకు వచ్చిన వారు ఈసీ తీయమనడంతో అసలు విషయం బయటపడింది. దీంతో జయలక్ష్మి పోలీసులను ఆశ్రయించారు. విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లగా.. కంకిపాడు సీఐ మురళీకృష్ణ, ఎస్సై సందీప్ దర్యాప్తు చేయాలని ఆదేశించారు. నిందితులు యనమలకుదురులోని సాయిబాబా గుడి సమీపంలోని హేమలత టవర్స్‌లో ఉంటున్నట్లు గుర్తించి.. అదుపులోకి తీసుకుని విచారించగా ఫోర్జరీ చేసిన డాక్యుమెంట్లతో అమ్మకానికి పెట్టినట్లు తెలిసింది. శుక్రవారం నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు.

వివరాలు వెల్లడిస్తున్న కంకిపాడు పోలీసులు

నిందితురాలిపై 8 కేసులు

నిందితురాలిపై పటమటలో మూడు, ఆగిరిపల్లిలో 2, గవర్నరుపేటలో 1, పెనమలూరులో 1, కంకిపాడులో 1 కేసు నమోదయ్యాయి. ఈ కేసులన్నీ ఇదే విధమైన మోసాలకు పాల్పడినందున నమోదైనట్లు తెలుస్తోంది.

పరువు పోతుందని బయట పడక..

నిందితురాలు బిల్డర్ అవతారమెత్తి గవర్నరుపేటలో ఓ కానిస్టేబుల్‌కు పటమటలోని ఠాగూర్‌రోడ్డులో ఇల్లు కట్టిస్తానని నమ్మించింది. అతని నుంచి 2018లో రూ.2 లక్షలు తీసుకుని ఐదేళ్లపాటు తిప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఓ జైలు సూపరింటెండెంట్‌కు తక్కువ ధరకే స్థలాలు ఇప్పిస్తానని టోపీ పెట్టింది. ఈ తరహాలో 20 మంది కానిస్టేబుళ్లు మోసపోయినట్లు తెలుస్తోంది. ఈ విషయం బయటకు తెలిస్తే నామోషీగా ఉంటుందని బహిర్గతం కాలేకపోయారని సమాచారం.

రెండు, మూడు రిజిస్ట్రేషన్లతో అమ్మకాలు

నిందితురాలు భూములను తనకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండటానికి ఒకే భూమిని ఇద్దరు, ముగ్గురికి రిజిస్ట్రేషన్ చేయించేది. దీంతో వాళ్లలో వాళ్లే పోట్లాడుకుని తన దగ్గరికి రారనే ఆలోచనతో ఇలా చేసి ఉంటుందని పోలీసులు తెలిపారు.

నూతన దంపతులకు పట్టువస్త్రాలను అందిస్తున్న ఆలయ వంశపారంపర్య ధర్మకర్త యార్లగడ్డ శివరామప్రసాద్‌తో ఆలయ ఈవో

విద్యుత్తు దీపాలంకరణతో దేవాలయం, మోపిదేవి కూడలి

కల్యాణమూర్తికి పట్టువస్త్రాల సమర్పణ

మోపిదేవి, న్యూస్‌టుడే : మోపిదేవి సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో నిర్వహించిన కల్యాణంలో చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల వంశ పారంపర్య ధర్మకర్త యార్లగడ్డ శివరామప్రసాద్ తొలిసారిగా పాల్గొన్నారు. వేదపండితులు, అర్చక బృంద వేద మంత్రోచ్ఛారణలతో కల్యాణం నిర్వహించగా భక్తులు తన్మయత్వానికి లోనై తిలకించారు. అర్చకులు మంగళసూత్రాలను భక్తులకు చూపారు. కల్యాణం అనంతరం ట్రస్టీ, ఆలయ ఈవోలు పట్టు వస్త్రాలను నూతన దంపతులకు పట్టు పీతాంబరాలను ఆలయ ప్రధానార్చకుడు పవన్‌కుమార్‌శర్మకు అందించగా, అలంకరించారు. కలెక్టర్ బాలాజీ, రథం దాత అట్లూరి నారాయణరావు పాల్గొన్నారు. నంది వాహనంపై గ్రామోత్సవం చేశారు. అంతకు ముందు శేష వాహనంపై మోపిదేవి నుంచి రావివారిపాలెం వరకు గ్రామ విహారం చేశారు. ఆలయం వద్ద ఎదురు కోలోత్సవం నిర్వహించారు.

విద్యుత్తు వెలుగుల్లో మోహినీపురం.. విద్యుత్తు వెలుగుల్లో మోహినీపురం విరాజిల్లుతోంది. శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల రెండో రోజైన శుక్రవారం ఉదయం గోపూజ తదితర కార్యక్రమాలు చేశారు. విశేష పూజలు చేశారు. భక్తులు నాగదేవతకు పాలు పోసి.. స్వామిని దర్శించారు. ఆలయ ప్రాంగణంలో కోసూరు పాలెం ముద్దుల మురళీ కోలాట బృందం చేసిన ప్రదర్శన అలరించింది.

నేటి కార్యక్రమాలివే : అట్లూరి నారాయణరావు రూ.1.20 కోట్లతో తయారు చేయించిన టేకు రథం ఉదయం 12.18 నిమిషాలకు మంత్రి దుర్గేష్, సినీనటుడు నారా రోహిత్, దేవదాయ శాఖ కమిషనర్ సమక్షంలో దేవాలయానికి అప్పగిస్తారు. ❖ రాత్రి 8 గంటలకు స్వామి రథోత్సవం నిర్వహిస్తారు.

ఫిగర్ స్కేటింగ్‌లో మెరిసిన తేజేష్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: లడఖ్‌లో ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు జరుగుతున్న 6వ ఎడిషన్ ఖేలో ఇండియా వింటర్ గేమ్స్‌లో భాగంగా నగరానికి చెందిన పడిగ తేజేష్ ఫిగర్ స్కేటింగ్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఆడి రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. గత ఏడాది నవంబరు 15 నుంచి 26వ తేదీ వరకు డెహ్రాడూన్‌లో జరిగిన జాతీయ ఫిగర్ స్కేటింగ్ జట్టు శిక్షణ శిబిరంలో పాల్గొన్నాడు. ఈ ఏడాది అక్టోబరులో జరిగే వరల్డ్ గేమ్స్‌లో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. తేజేష్ ప్రస్తుతం కేఎల్‌యూ (హైదరాబాద్)లో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు.

ప్రపంచం భారత్‌ను అగ్రగామిగా చూస్తుంది

కానూరు, న్యూస్‌టుడే: సాంకేతిక విద్యలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో మార్పులు అవసరమని ఇస్రో మాజీ సైంటిఫిక్ సెక్రటరీ అండ్ డైరెక్టర్ వైవీఎన్ కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జరిగిన పరిశోధనా సదస్సు- 2026 కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేడు ప్రపంచం భారత్‌ను శాస్త్ర సాంకేతిక రంగాలలో అగ్రగామిగా చూస్తుందని, చంద్రయాన్-3, గగన్‌యాన్ మిషన్‌లు భారత దేశ శాస్త్ర రంగాల విజయాలని కొనియాడారు. మణిపూర్ ఎన్ఐటీ డైరెక్టర్ డీవీఎల్ఎన్ సోమయాజులు మాట్లాడుతూ ప్రస్తుతం స్టార్టప్‌లు, ఏఐలకు మంచి డిమాండ్ ఉందన్నారు. ఎఫ్ట్రానిక్స్ అధినేత దాసరి రామకృష్ణ, పారిశ్రామికవేత్త డాక్టర్ ఆర్ ప్రభాకరన్, సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులు, నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు ఏవీ రాజశేఖర్, రాజీవ్‌కుమార్, శ్రీనివాస్ మాట్లాడారు. జాతీయ స్థాయిలో వివిధ కళాశాలల నుంచి విచ్చేసిన విద్యార్థులు పరిశోధనా రంగ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య, ఉపకులపతి వెంకటేశ్వరరావు, ప్రో వైస్ ఛాన్సలర్ ఏవి రత్న ప్రసాద్, రిజిస్ట్రార్ రవిచంద్, ప్రోగ్రాం కన్వీనర్ మన్నే సునీత, సీఎస్ఈ విభాగాధిపతి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇస్రో మాజీ సైంటిఫిక్ సెక్రటరీ అండ్ డైరెక్టర్ వైవీఎన్ కృష్ణమూర్తిని సన్మానిస్తున్న ఉపకులపతి వెంకటేశ్వరరావు, ప్రో వైస్ ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్ తదితరులు

షష్టి కల్యాణ మహోత్సవాలు ఆరంభం

నందివాడ (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే : నందివాడ మండలం రుద్రపాక శివారు గాజులపాడులో ప్రసిద్ధి చెందిన శ్రీవల్లీ దేవసేన సమేత నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 47వ షష్టి కల్యాణ మహోత్సవాలను శుక్రవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులు పాటు నిర్వహించనున్న కల్యాణ మహోత్సవాల్లో భాగంగా తొలి రోజు శుక్రవారం ఉదయం నుంచి భక్తులు పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించి పుట్టమన్ను స్వీకరించారు. స్వామికి పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు అట్లూరి విద్యాసాగర్ దంపతుల ఆధ్వర్యంలో ఉభయదాతలుగా స్వామి ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు.

పుట్టలో పాలు పోస్తున్న భక్తులు

ఉత్సాహంగా రంగోత్సవం పోటీలు

ఈనాడు, అమరావతి: సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి రంగోత్సవ పోటీలు విజయవాడలో శుక్రవారం ఉత్సాహంగా జరిగాయి. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ సాంస్కృతిక చైతన్యాన్ని నింపే లక్ష్యంతో ఈ పోటీలు సాగాయి. రాష్ట్ర వ్యాప్తంగా 250 మంది విద్యార్థులు వీటిల్లో పాల్గొన్నారు. ప్రధానంగా జానపద నృత్యం, పాత్రధారణ, చేతిరాత, చిత్రలేఖనం, రంగోళి విభాగాల్లో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు.

91.9FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
కాపు/నాయుడు/తెలగ కుల వధూవరులకు సువర్ణావకాశం
నేడు, రేపు కాపు/నాయుడు/తెలగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/నాయుడు/తెలగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు** (24 & 25 **జనవరి 2026**) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 92475 20500
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఉద్యోగులందరూ అంకిత భావంతో పనిచేయాలని జడ్పీ ఛైర్మన్ ఉప్పాల హారిక అన్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న 20 మంది జూనియర్ అసిస్టెంట్లు, ఐదుగురు టైపిస్టులకు సీనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు కల్పించారు. శుక్రవారం వారికి ఛైర్‌పర్సన్‌తోపాటు సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో ఆనంద్‌కమార్ కలిసి నియామక పత్రాలు అందించారు. ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు.

రైతు ఉత్పత్తి సంఘాల ఏర్పాటుకు చర్యలు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలపరచడానికి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, బ్యాంకుల ప్రతినిధులతో కలెక్టరేట్‌లో జిల్లా పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ. .సంఘంలోని సభ్యులు తమకున్న విస్తీర్ణంలో కొంత భాగమైనా తప్పని సరిగా ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. రైతులకు కావలసిన సేవలు అందించడంలో ముందుంటూ, బాగా పనిచేసిన సంఘాలను గుర్తించి, వారికి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వెసులుబాటు కల్పిస్తామన్నారు. జేసీ ఎస్.ఇలక్కియా, డీఏవో డి.ఎం.ఎఫ్.విజయకుమారి, డీఆర్డీఏ పీడీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా వర్సిటీ సాఫ్ట్‌బాల్ పోటీలు నేడే

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఆంధ్రా లయోలా కళాశాల మైదానంలో ఈ నెల 24వ తేదీన కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పురుషుల సాఫ్ట్‌బాల్ పోటీలు నిర్వహించి, వర్సిటీ జట్టు ఎంపిక చేస్తామని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి జె.నవీన లావణ్యలత తెలిపారు. పోటీలో తలపడే ఆసక్తి గల కళాశాలలు, జట్టు లేకుండా ఎంపిక పోటీలో వ్యక్తిగతంగా పాల్గొనే క్రీడాకారులు 24వ తేదీ ఉదయం 9 గంటలకు మూడు సెట్ల అర్హత పత్రాలతో పాటు క్రీడాకారుల గుర్తింపు కార్డుతో కళాశాల మైదానంలో పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి పి.గోపికి రిపోర్టు చేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 92480 18778 నంబరులో సంప్రదించాలని సూచించారు.

స్టార్ షట్లర్ సూర్య చరిష్మకు సన్మానం

విజయవాడ క్రీడలు: స్టార్ షట్లర్ తమిరి సూర్య చరిష్మను డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ ఉప కులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి శుక్రవారం వర్సిటీలో సన్మానించారని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి .త్రిమూర్తి తెలిపారు. ఇటీవల నగరంలో జరిగిన జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో చరిష్మ వ్యక్తిగత విభాగంలో పసిడి, టీమ్ విభాగంలో కాంస్య పతకాలు సొంతం చేసుకుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో చరిష్మ తండ్రి నవీన్‌బాబు, కోచ్ కె.భాస్కర్ పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

REAL ESTATE

FLAT FOR SALE

CURRENCY NAGAR
Vijayawada, Currency Nagar near Aayush Hospital, Kamala Residency, 3BHK Furnished, N/E Face, 1800 Sft. Car Park. 93465 56390

GENERAL

S.V. NILAYAM
CRDA Semi Gated Community
2 BHK (1250 S.Ft.) & 3 BHK (1450 S.Ft.) Flats.
నిడమానూరు సెంటర్‌లో ప్రైమ్ లొకేషన్‌లో అందుబాటు ధరలలో గృహప్రవేశమునకు సిద్ధముగా అన్ని సౌకర్యములతో ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు
Bank Loan Available
✆ 77024 67477 80744 99872

LAND FOR SALE

తారురోడ్డుని అనుకుని 4ఎకరాలు. గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి 12కి.మీ. ఇండస్ట్రియల్ జోన్ వీరపనేని గూడెంకి 1కి.మీ. 4 ఎకరాలు రూ. 5కోట్లు. సంప్ర: ✆ 83175 28192

PLOT FOR SALE

CRDA+RERA 159 Broker Free Registration Ready Villa Plots in Nandigama for outright bulk sale to direct buyers for Rs. 7000/Yd Call: 90521 09435

గొల్లపూడి ఖలీల్‌భాయ్ రెస్టారెంట్ ఎదురు రోడ్డులో E/S ఫేస్ 42x53 కొ||తో 247చ||గ||ల లేఅవుట్ ప్లాటు గజం: 35000/-లకే. (నో బ్రోకర్స్). ✆ 81429 75999

అమరావతి AP CRDA పరిధిలో శ్రీ భ్రమర ఐకాన్ సిటీ, ఫేస్-3 లో 167 గజాల ప్లాట్ నం. 25 అమ్మకానికి కలదు. సంప్రదించండి. ✆ 98492 97148

CRDA అప్రూవ్డ్ లేఅవుట్ గజం ధర కేవలం 5999 అమరావతి క్యాపిటల్‌కు అతిదగ్గరలో డెవలప్ అవుతున్న ప్రైమ్ లొకేషన్ ఇన్వెస్ట్‌మెంట్‌కు సరైన, ఎంపిక. ✆ 85559 63700/ 96183 72028.

COMMERCIAL SPACE FOR SALE

AP NTR జిల్లా పెనుగంచిప్రోలు 6ఎ|| మామిడితోటతో మంచి ఆదాయం కలిగిన కళ్యాణమండపాలు-2 (A/C, Non A/C) అన్ని వసతులతో 12.5 CRకే అమ్మకం. ✆ 77997 95599.

LEASE/ RENT

Co-working spaces at ₹15,000/month. Opp. Manyavar Showroom, MG Road, Vijayawada. Call: 73307 17770.

AGRICULTURE LANDS

133 ఎకరాలు, రెండు పక్కల వాగు, పుష్కలమైన నీటి వసతి. ఒంగోలుకు 45 KM. మర్రిపూడి (M), చిమట(V). Ph: 8977500558

JOBS

Wanted Part-time and Full-time BDS Doctors (2 Years Experience) in Nandamuri Nagar, VJA-15 ✆ 76609 66673, 76609 66674.

Wanted Female Telecallers. Freshers/ Exp. Qul: Inter/ any Graduate. Sal: 10K to 18K, Timing: 9.30 to 6.30. ✆ 95814 27333.

Wanted Male Admin Incharges Qualification any Degree. Age Limit 25 to 45 Years (Mustbe Married) Salary upto: 20,000/-. Working Location: Master Minds College, Vijayawada. Contact: 9676196218.

విజయవాడనందు గల ప్రముఖ డయాగ్నొస్టిక్ సెంటర్‌నందు పనిచేయుటకు ఫిమేల్ కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. ✆ 94907 55383.

VJA-2 గవర్నర్‌పేట ఫైలెట్ సర్వీస్ స్టేషన్ IOCL పెట్రోల్‌బంక్ నందు సేల్స్‌మెన్స్‌గా పనిచేయుటకు M/F కావలెను. ✆ 94412 49912, 92463 75420

విజయవాడలోని ప్రముఖ విద్యా సంస్థలో వివిధ బ్రాంచ్‌ల నందు టెలీకాలర్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్, క్లాస్‌రూమ్ ఇన్‌ఛార్జ్‌లు, వార్డెన్లు కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ. జీతం. 12000-25000. ✆ 99486 60855

రెసిడెంటల్ స్టాఫ్ క్రిస్టియన్ ఇన్‌స్టిట్యూట్ విజయవాడ నందు DTP ఆపరేటర్, ఆఫీస్ అసిస్టెంట్, డ్రైవర్స్, సెక్యూరిటీ, కిచెన్ స్టాఫ్, గార్డెనర్స్ కావలెను. ✆ 94936 94989

AMR IndiaLtd. కృష్ణ జిల్లాలో ఫీల్డ్‌అసిస్టెంట్ (M) కావలెను. జీ:21K & వసతి, వ.40సం. అ:10th. ఇంటర్వ్యూ: 23 to 31st, Jan. గుంటూరు. 0863 4051359, 9515978778.

విజయవాడలో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన లేడీ టెలీకాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం+అలవెన్స్‌లు కలవు. ✆ 82970 14789.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

విజయవాడ, గవర్నర్‌పేట్ రామమందిరం వీధిలో గల ఆటోస్పేర్స్‌షాపులో పనిచేయుటకు హెల్పింగ్ బాయ్స్ కావలెను. Q. 10th Min,వ:18- 30లోపు టైమ్ ఉ|| 9-30.గం. రా.9గం|| వరకు ఆదివారం సెలవు ✆ 94403 42389, 80081 23141

విజయవాడ బందరురోడ్డులో ప్రముఖ 3స్టార్ హోటల్ నందు పనిచేయుటకు అనుభవమున్న ★ ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ ★ కిచెన్ సూపర్‌వైజర్స్ ★ హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్ ★ బెల్‌బాయ్ కావలెను. ✆ 99515 19777

USAలో 2Y బాబును చూసుకోవడానికి వీసాకల్గిన ఆడ కేర్‌టేకర్ కావలెను. జీతం+ భోజనం +ఉచిత వసతి ✆92469 98571, 92469 99571.

వాంటెడ్ ఇంటర్ పాసయ్,20- 40Yrs, M/F కస్టమర్ రిలేషన్ మేనేజర్స్.జీ: 10-15 వేలు+ ఇన్సెంటివ్, VJA లోకల్‌వారు మాత్రమే 7095791736, 93816 91391

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మచిలీపట్నం
• మచిలీపట్నం • పెడన

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం నేడు

పెడన, న్యూస్‌టుడే: మండలంలోని లంకలకలవగుంట శివారు బోడగుంటలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వార్ల కల్యాణోత్సవం శనివారం ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు ఉత్సవాల నిర్వాహకుడు జె.శివాజీ తెలిపారు. అనంతరం అన్న సమారాధన ఉంటుందని చెప్పారు. 25న రథసప్తమి సందర్భంగా స్వామి వారి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

సజావుగా జేఈఈ

పెడన (గ్రామీణం, న్యూస్‌టుడే: నందమూరు వాసవీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం జేఈఈ మెయిన్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 180 మంది విద్యార్థులకు 172, మధ్యాహ్నం 180కి 174 మంది హాజరైనట్లు ప్రిన్సిపల్ బి.ఆర్.ఎస్ రెడ్డి తెలిపారు. పరీక్షా కేంద్ర సాంకేతిక సహాయకుడిగా పి.అశోక్ కుమార్ వ్యవహరించారన్నారు.

ధర వరలు

టమాట 17, వంగ 24, బెండ 32, పచ్చిమిర్చి 32, కాకర 36, క్యాబేజీ 20, క్యారట్ 30, దొండ 40, బంగాళదుంప 23 ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 32, దోస 35, సొర 10,అరటికాయ 7.6, చిక్కుళ్లు 24, బీర 24, చామదుంప 26,మునగ 12/10, కంద 42, బీట్‌రూట్ 24, కీరదోస 30, బీన్స్ 58, క్యాప్సికం 60, అలసందలు 30, చిలకడదుంప 32,కొత్తిమీర 12/06, పుదీనా 15/05 శనివారం ఉదయం 7 గంటలకిది ఈ ధరలు వర్తిస్తాయి. సమస్యలుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తిని 9182361295 నంబరులో సంప్రదించవచ్చు.

సినిమాలు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: రేవతి: భర్తమహాశయులకు విజ్ఞప్తి, సిరిరేవతి: ... పతి: అనగనగా ఒక రాజు, సిరిపద్మ: మన శంకరవరప్రసాద్ గారు సిరివెంకట్: రాజాసాబ్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందన: ★ నగరంలోని జవ్వారుపేటలో రహదారి సమీపంలో ఉన్న చెత్తను తొలగించకపోవడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈసమస్యను స్థానికులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి చెత్త తొలగించారు.

★ నగరంలోని రేవతి కూడలి నుంచి కోనేరు సెంటరుకు వెళ్లే ప్రధాన రహదారిలో ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. ఈసమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి గుంతను పూడ్చారు.

- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

అర్జీల స్వీకరణ

పెడన, న్యూస్‌టుడే: శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బారులో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి ప్రజలు తరలివచ్చి సమస్యలపై ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్‌కు అర్జీలు అందజేశారు. గూడూరు మండలంలో దేవాదాయ భూములకు సంబంధించి నాలుగు అర్జీలు అందాయని అధికారులు చెప్పారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్.. నిషేధం ఎక్కడ?

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

బందరు నగరాన్ని ప్లాస్టిక్ రహితం చేయాలని వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా క్షేత్రస్థాయిలో విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అడపా దడపా తనిఖీలు చేసి జరిమానాలు విధించడం తప్ప పటిష్ఠమైన చర్యలు తీసుకోక పోవడంతో నగరంలో ప్లాస్టిక్ విక్రయాలతోపాటు వినియోగం కూడా విస్తృతంగా సాగుతోంది. కూరగాయల దుకాణాల దగ్గర నుంచి తినుబండారాలు, మెస్‌లు, హోటల్స్ ఇలా అన్ని ప్రాంతాల్లోనూ ఇవి విస్తృతంగా కనిపిస్తున్నాయి. ప్లాస్టిక్ కవర్ల విక్రయించే దుకాణదారులతోపాటు వాటిని కొనుగోలు చేసే వినియోగదారులకు కూడా జరిమానా విధిస్తామని అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరికలకు మాత్రమే పరిమితం అవుతున్నారు. బస్టాండ్ సెంటరు, కోనేరు సెంటరు, లక్ష్మీటాకీస్ సెంటరు, రాజాగారి సెంటరు, రామానాయుడుపేట సెంటరు ఇలా అన్ని ప్రాంతాల్లోని దుకాణాల్లో ప్లాస్టిక్ విక్రయాలు కొనసాగుతున్నాయి.

కాల్వల నిండా అవే వ్యర్థాలు.. పశువుల అవస్థలు

గతంలో ప్రజారోగ్య విభాగ అధికారితోపాటు సచివాలయ ఉద్యోగులతో కలిపి బృందాలు ఏర్పాటు చేసి నగరవ్యాప్తంగా దుకాణాలతోపాటు గోదాములు తనిఖీ చేస్తామని చెప్పడమే కానీ ఆ దిశగా ఎక్కడా అమలైన దాఖలాలు లేవు. సచివాలయాల పరిధిలోని పాతదుస్తులు, ప్లాస్టిక్ వస్తువులు తదితరాలు ఇళ్లనుంచి సేకరించడంతో పాటు ఇచ్చినవారి పేర్లు, ఇంటి నెంబరు, ఇతర వివరాలు నమోదు చేయాలని ఆదేశించింది. అదీ అమలుకు నోచుకోలేదు. ప్రస్తుతం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. వివిధ డివిజన్‌ల నుంచి సేకరిస్తున్న చెత్తలో ఎక్కువ శాతం ప్లాస్టిక్ వస్తువులే ఉంటున్నాయి. నగరంలో ఏ కాల్వ చూసినా ఈ వ్యర్థాలతో నిండి కనిపిస్తున్నాయి. వివిధ ఆహార పదార్థాలతో నిండిన కవర్లను చెత్తకుప్పల్లో వేయడం ద్వారా వాటిని తిన్న పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయి. ఇటీవల పశువైద్యులు ఓ ఆవుకు శస్త్రచికిత్స చేసి 50కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలు బయటకు తీశారు. ఇప్పటికైనా పొంచి ఉన్న ముప్పును గుర్తించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా అధికారులు చొరవ తీసుకోవాలి.

నగరంలోని ఓ మార్ట్ సమీపంలో రహదారి పక్కన కాల్వలో ప్లాస్టిక్ వ్యర్థాలు

తనిఖీలు చేస్తున్నాం: బాపిరాజు, నగరపాలకసంస్థ కమిషనర్

ప్లాస్టిక్ నిషేధం పటిష్ఠంగా అమలు చేసేందుకు సచివాలయాల వారీగా తనిఖీలు చేస్తున్నాం.. నిబంధనలకు విరుద్ధంగా చేతి సంచులు విక్రయిస్తే చట్టపర చర్యలు తీసుకుంటాం. వస్త్రసంచులు వినియోగించాలని కోరుతున్నాం. ప్రజలు సహకరిస్తే సమస్యకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడుతుంది. ఆదిశగా చైతన్యం ప్రజలను చేస్తున్నాం.

వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులు

నమూనా చెక్కు అందజేస్తున్న యూబీఐ మేనేజర్

పెడన, న్యూస్‌టుడే: వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులు జారీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిందని యూనియన్ బ్యాంక్ పెడన శాఖ మేనేజర్ రవీంద్ర తెలిపారు. ఈ పథకం కింద పట్టణంలో అర్హత సాధించిన ఐదుగురు వీధి వ్యాపారులకు శుక్రవారం క్రెడిట్ కార్డులు అందజేశారు. ఈ కార్డు ద్వారా నెలకు రూ.50 వేల వరకు నగదు తీసుకోవచ్చని 30 రోజుల వరకు వడ్డీ ఉండదని.. ఆ తర్వాత క్రెడిట్ కార్డు వడ్డీ నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. అనంతరం పీఎం స్వనిధి పథకం కింద 20 మంది వీధి వ్యాపారులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున రూ.10 లక్షల రుణాలు అందజేశారు. కార్యక్రమంలో మెప్మా టౌన్ మిషన్ మేనేజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల సముదాయ సమావేశాలు నేడు

పెడన (గ్రామీణం, న్యూస్‌టుడే): జిల్లాలోని 25 మండలాల్లో 97 క్లస్టర్ సముదాయాల్లో పాఠశాలల సముదాయ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎస్ ఏఎంవో ఆర్. శ్యాంసుందరావు తెలిపారు. పాఠశాల సహాయక ఉపాధ్యాయులకు మండల కేంద్రాల్లో, ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఆయా క్లస్టర్లలో సమావేశాలు మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటాయని తెలిపారు. విద్యార్థుల హాజరు పరిశీలన సమీక్ష, ఎస్ఎస్సీ పరీక్షల సన్నద్ధత, సామర్థ్యం ఆధారిత మూల్యాంకనం, వచ్చే నెల లక్ష్యాలపై సమీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

బందోబస్తు మధ్య డ్రెయిన్ ధ్వంసం

పరిస్థితి సమీక్షిస్తున్న కమిషనర్. పక్కన ఎస్సై

పెడన, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ బస్టేషన్ పక్కన ఉన్న శ్రీక్షి ప్రసిద్ధి గణపతి ఆలయం ఎదురుగా ఇటీవల నిర్మించిన డ్రెయిన్‌ను శుక్రవారం పోలీసు బందోబస్తుతో కమిషనర్ కొండయ్య, టీపీవో సాంబశివరావు, సచివాలయ ఉద్యోగులు జేసీబీతో ధ్వంసం చేయించారు. ఈ డ్రెయిన్‌ను ఇటీవల హిందూ బంధువుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నాదెళ్ల కోటేశ్వరరావు నిర్మించారు. అయితే రహదారి ఆక్రమించి నిర్మిస్తున్నారని పేర్కొంటూ రెండ్రోజుల కిందట కమిషనర్ అక్కడికి వెళ్లి పనులను నిలిపి వేయాలని ఆదేశించారు. అయిన వినకుండా నిర్వాహకులు నిర్మాణం పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు ఆ డ్రెయిన్ ధ్వంసం చేయించారు. పూజా క్రతువులకు మున్సిపల్ డ్రెయిన్ ఆటంకంగా ఉందన్న కారణంతో కొద్దిగా ఆధునికీకరించి నిర్మించామని కోటేశ్వరరావు వివరణనిచ్చారు. రూరల్ సీఐ నాగేంద్రప్రసాద్ పర్యవేక్షణలో ఎస్సై గంట్ల సత్యనారాయణ, వివిధ పోలీసుస్టేషన్ల నుంచి వచ్చిన సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

మరమ్మతులకు రూ.25 లక్షలు విడుదల

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రెండు గ్రామాల్లోని సామూహిక రక్షిత మంచినీటి పథకాలకు ప్రత్యేక నిధులు మంజూరయ్యాయి. ఉప్పలకలువగుంటకు రూ.15 లక్షలు, నందిగామకు రూ.10 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో మోటార్లు, వాల్వులు తదితర మరమ్మతులు చేపట్టనున్నారు. టెండర్లు పిలిచి ఈ పనుల్ని అప్పగించనున్నట్లు ఇన్‌ఛార్జి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణు తెలిపారు. చెన్నూరులో రహదారి పక్కన బోదెలు తవ్వడానికి రూ.15 లక్షల నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. వర్షాకాలంలో నీరు నిల్వ లేకుండా ఉండేందుకు పనులు చేపడుతున్నట్లు చెప్పారు. శనివారం నుంచి ఈ పనులు ప్రారంభం అవుతాయని వివరించారు.

నిబద్ధత గల ప్రజాసేవకుడు లోకేశ్

రక్తదానం చేస్తున్నవారిని అభినందిస్తున్న మంత్రి రవీంద్ర, కొనకళ్ల తదితరులు

మల్కాపట్నంగుప్తాసెంటరులో లోకేశ్ యువసేన ఆధ్వర్యంలో కేకు కోస్తున్న హసీమ్‌బేగ్, నాయకులు

తెదేపా నియోజకవర్గ కార్యాలయంలోని వైద్యశిబిరంలో వృద్ధులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు, సిబ్బంది

మచిలీపట్నం(గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే: నిబద్ధత గల నాయకుడు, ప్రజాసేవకుడు లోకేశ్ అని పలువురు నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం బందరు, పెడన నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. నగరంలో తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం, కళ్లజోళ్ల పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాదు ఆధ్వర్యంలో కోనేరు సెంటరులో భారీ అన్న సమారాధన నిర్వహించారు. లోకేశ్ యువసేన ఆధ్వర్యంలో గుప్తాసెంటరులో కేకు కోసి అన్నదానం నిర్వహించారు. ఏపీ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీమ్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు. బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో పూజలు జరిపించారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌డైరెక్టర్ పీవీ ఫణికుమార్, ఈవో సమ్మెట ఆంజనేయ స్వామి, నాయకులు పాల్గొన్నారు. తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో 350మంది రక్తదానం చేయగా, 500 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేసినట్లు నాయకులు తెలిపారు. గూడూరులో కేకు కోయడంతోపాటు స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న పండితులు, భక్తులు

మచిలీపట్నంరూరల్: మచిలీపట్నంలో జరిగిన రక్తదాన శిబిరంలో కరఅగ్రహారం తెదేపా యూనిట్ ఇన్‌ఛార్జి బత్తిన నాగరాజు ఆధ్వర్యంలో రక్తదానం చేసిన యువకులు సర్టిఫికెట్లు పొందారు.

పెడన: ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పెడనలో నిర్వహించారు. గుడివాడ రోడ్డులోని పీహెచ్‌సీ రోగులకు పళ్లు పంచారు. తోటమూల కార్యాలయంలో ఎమ్మెల్యే కేక్ కోశారు.

బంటుమిల్లి : బంటుమిల్లి అంబేడ్కర్ కూడలి వద్ద తెదేపా శ్రేణులు కేకు కోశారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆరోగ్య కేంద్రాలలో పండ్లు ఇచ్చారు. మండల కన్వీనర్ కూనపురెడ్డి వీరబాబు, మల్లేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఒడుగు తులసీరావు, డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ, పీఏసీఎస్ ఛైర్మన్ యిల్లారి లీలాకృష్ణ, సర్పంచి రేవు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భాస్కరపురం(మచిలీపట్నం): 26వ డివిజన్ తెదేపా కోశాధికారి జిలాని క్యాన్సర్‌తో మరణించిన అబ్దుల్ షకూర్ కుటుంబానికి శుక్రవారం రూ.10వేల ఆర్థికసాయం అందించారు.

కృత్తివెన్ను: మండలంలోని తెదేపా కార్యాలయం వద్ద ఏఎంసీ ఛైర్మన్ ఒడుగు తులసీరావు, మండల తెదేపా అధ్యక్షుడు నాగిడి చెన్న కేశవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కృత్తివెన్ను, చినపాండ్రాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వృద్ధులకు, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కృత్తివెన్ను తెదేపా కార్యాలయంలో కేకుకోసి సంబరాలు చేసుకున్నారు.

గూడూరు సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

పెడన: వేడుకల్లో ఎమ్మెల్యే, పార్టీ శ్రేణులు

బంటుమిల్లి: దుప్పట్లు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

కృత్తివెన్ను తెదేపా కార్యాలయంలో

ఓటు హక్కు వజ్రాయుధం

పెడన: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపకులపతి రాంజీ

మానవహారం నిర్వహించిన వైద్య ఉద్యోగులు

బల్లిపర్రు గురుకులంలో

కృష్ణా విశ్వవిద్యాలయం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ఓటు హక్కు ప్రజల చేతుల్లో వజ్రాయుధంలాంటిదని కృష్ణావిశ్వవిద్యాలయ ఉపకులపతి కె.రాంజీ అన్నారు. జాతీయ ఓటరుదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును అందరూ స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అన్నారు. కుల, మత, ప్రాంత, లింగ ఇలా ఎలాంటి వివక్షకు తావులేకుండా ఓటువేసి దేశపౌరులుగా తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎన్.ఉష,పరీక్షల నియంత్రణాధికారి వీరబ్రహ్మాచారి, వివిధ విభాగాల అధిపతులు ఎం.శ్రావణి, రాంబాబు, సల్మా, శేషారెడ్డి, శాంతి కృప, రవి తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: అందరం ఓటు హక్కు వినియోగించుకుందాం...ఓటరుగా గర్విద్దాం అంటూ వైద్య సిబ్బంది నినదించారు. శుక్రవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాలయ ప్రాంగణంలో ఉద్యోగులతో డీఎంహెచ్‌వో యుగంధర్ ప్రతిజ్ఞ చేయించారు. ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని వినియోగించుకోవడం అందరి బాధ్యత అని ఆయన తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని సూచించారు. అనంతరం ఉద్యోగులందరూ మానవహారం నిర్వహించారు.

పెడన, న్యూస్‌టుడే: ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పెడనలో శుక్రవారం అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు ప్రాధాన్యాన్ని ప్రజలకు తెలియజేస్తూ స్థానిక బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమై ర్యాలీ పుర వీధుల మీదుగా సాగింది. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కుకు అత్యంత ప్రాధాన్యముందని తహసీల్దార్ కె.అనిల్ కుమార్ చెప్పారు. మున్సిపల్ కమిషనర్ డి.కొండయ్య, కళాశాల ప్రిన్సిపల్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

పెడన గ్రామీణం: బల్లిపర్రు గురుకుల పాఠశాల, కళాశాలలో శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంఈవో-2 వైవీ హరనాథ్, ప్రిన్సిపల్ రూతమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫర్నిచర్ వితరణ

పంపిణీ చేసిన సామగ్రితో బ్యాంకు అధికారులు, ఉపాధ్యాయులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని చిలకలపూడి పాండురంగ నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాలకు ఐడీబీఐ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.87,500 విలువైన 18 టేబుళ్లు, 18 కుర్చీలు, 4 బీరువాలు, 4 ర్యాక్‌లు అందించారు. పాఠశాల హెచ్ఎం సూర్యవతి, ఉపాధ్యాయులు యూవి కృష్ణమూర్తి, గంగరాజు, శివరామకృష్ణ, మురళీ, ఎండీ సంధాని, వెంకట్ తదితరులు బ్యాంకు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. బ్యాంకు మచిలీపట్నం, ఉయ్యూరు బ్రాంచి మేనేజర్‌లు ఏ.ఫణికుమార్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

గోమాతను పూజిద్దాం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: గోమాతను పూజిస్తే సకలదేవతలను పూజించినట్లేనని పలువురు పేర్కొన్నారు. వాసుదేవ గోశాలలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలతోపాటు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్ గోవు విశిష్టతను వివరించారు. జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి సీహెచ్ నరసింహులు గోవుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ పరంగా అందిస్తున్న సేవలను వివరించారు. పశుసంవర్ధకశాఖ అధికారులు ఎల్.నాగేశ్వరరావు తదితరులసిబ్బందితో కలిసి గోవులకు టీకాలు వేశారు. గోశాల నిర్వాహక సభ్యులు పల్లపాటి అభినవ్, గో ప్రేమికులు జన్ను వెంకట గణేష్ పాల్గొన్నారు.

ఆవులకు టీకాలు వేస్తున్న వైద్యులు

ప్రత్యేకపూజలు.. సామూహిక అక్షరాభ్యాసం

అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, వారితల్లిదండ్రులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: వసంతపంచమి సందర్భంగా శుక్రవారం నగరంలోని బాలాజీ విద్యాలయంలో ప్రత్యేక పూజలు, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. పూజలు నిర్వహించిన పండితులు పోతుకూచి ఆంజనేయకుమార్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం చేసిన చిన్నారులు సరస్వతీదేవి అనుగ్రహంతో ఉన్నతంగా రాణిస్తారన్నారు. ఫౌండర్ ప్రిన్సిపల్ తుర్లపాటి గిరీష్‌బాబు, హెచ్ఎం కొమరగిరి హిమబిందు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారితల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్పెల్ బీలో ఉత్తమ ప్రతిభ

ప్రశంసాపత్రం, జ్ఞాపికతో విద్యార్థి నాగ శ్రావణి, ఉపాధ్యాయులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే : మండలంలోని చోరంపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థి మోకా యశోద నాగ శ్రావణి కాకినాడలో నిర్వహించిన జోనల్ స్థాయి స్పెల్ బీ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ఆర్‌జేడీ జి.నాగమణి చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకొన్నారు. విద్యార్థినిని హెచ్ఎం మల్లికార్జురావు, సర్పంచి రేవు నాగలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు తిరుమలశెట్టి నాగలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

నేతాజీ సేవలు చిరస్మరణీయం

సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సయ్యద్ పీర్ తదితరులు

బోస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామ ప్రముఖులు

పల్లెపాలెం పాఠశాలలో నేతాజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తూ..

మచిలీపట్నం(గొడుగుపేట),న్యూస్‌టుడే: మహనీయుడు, పోరాటయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. నగరంలోని పలు కార్యాలయాలతోపాటు వివిధ సంస్థల ఆధ్వర్యంలో నేతాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అజ్మీర్‌బాబా సేవా సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వైజ్‌మెన్ క్లబ్ అధ్యక్షులు సయ్యద్‌పీర్, కె.శోభన్‌బాబులు పాల్గొని నేతాజీ సేవలను కొనియాడారు. సంస్థ ప్రతినిధులు అడవి శ్రీనివాస్, సుబ్బారావు, ఇస్మాయిల్, షేర్ అలీ, సయ్యద్ బాజీ, షారూక్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

చిట్టిపాలెం(మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: చిట్టిపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచి నరిశెట్టి రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్లెపాలెం(కృత్తివెన్ను),న్యూస్‌టుడే: లక్ష్మీపురం పల్లెపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టి.వి.ప్రసాద్ ఉపాధ్యాయులు, విద్యార్థులు నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

కృత్రిమ మేధపై అవగాహన అవసరం

శిక్షణ పొందిన విద్యార్థులతో ప్రిన్సిపల్ జగన్మోహనరావు, అధ్యాపకులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ కృత్రిమ మేధపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జగన్మోహనరావు అన్నారు. ప్రధానమంత్రి ఉచ్ఛతర్ శిక్ష అభియాన్‌లో భాగంగా హైదరాబాద్‌కు చెందిన బ్లాక్‌బక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గత నాలుగు రోజులుగా విద్యార్థులకు ఏఐపై అవగాహన కల్పించారు. శుక్రవారం కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులకు శిక్షణ పత్రాలు అందించారు. అధ్యాపకులు దేవ జయరాజు, హిమాలినీ దేవి, రామారావు, జ్యోత్స్న, చలం ప్రసాద్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ కిట్ల పంపిణీ

విద్యార్థులతో బాలాజీ, ఉపాధ్యాయులు

పెడన: చేవేంద్ర జడ్పీ హైస్కూలు విద్యార్థులకు బ్యాడ్మింటన్ కిట్లను న్యాయవాది లంకిశెట్టి బాలాజీ శుక్రవారం పంపిణీ చేశారు. బ్యాడ్మింటన్‌లో జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో గుర్తింపు పొందిన కె.ప్రసాద్, మాదిరెడ్డి కుమార్ బాబు, కె.కృష్ణమూర్తి ఈతరహా కార్యక్రమాలు చేపట్టి క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. పది మంది విద్యార్థులకు క్రీడా పరికరాలను అందజేశారు. హెచ్ఎం పాండురంగారావు, రాజేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా దొంతులమ్మ ఉత్సవాలు

భక్తి గీతాలు ఆలపిస్తున్న మహిళలు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: ఉల్లింగిపాలెంలో దొంతులమ్మ ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు అధికసంఖ్యలో దైవదర్శనం చేసుకున్నారు. సాయంత్రం శ్రీ శారదా కళానిలయం వారు నిర్వహించిన భక్తిసంగీత కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

హమాలీ ఖర్చులు జమ చేయాలి

బంటుమిల్లి, న్యూస్‌టుడే : 2025-26 ఏడాదిలో ధాన్యం తోలిన రైతులకు అయిన హమాలీ ఖర్చులను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేయలేదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇన్‌ఛార్జి తహసీల్దార్ కాగిత వన పూర్ణచంద్రరావుకు వినతి పత్రం అందించారు. వెంటనే హమాలీ ఖర్చులు విడుదల చేయాలని కోరారు. గత ఏడాది తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం ఇంకా అందలేదని తెలిపారు. కార్యక్రమంలో సుజ్ఞానం జనార్దనరావు, లంకదాసుల అజయ్ ఘోష్, మాజేటి శివ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ప్రవక్త మనవడు హుస్సేన్ అలైహి సలాం జయంతిని పురస్కరించుకుని శుక్రవారం 27వ డివిజన్, 35వ డివిజన్‌లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరకులు, పాలును మిర్జా రియాజ్ హుస్సేన్ పంపిణీ చేశారు. ఇమామ్ హుస్సేన్ త్యాగాలను స్మరించుకున్నారు. ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

బాల్య వివాహాలు ప్రోత్సహించవద్దు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ప్రస్తుత ఆధునిక సమాజంలో బాల్య వివాహాలను ఏమాత్రం ప్రోత్సహించవద్దని, వీటిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వీరవల్లి సీఎస్ఐ ప్రార్థనా మందిరంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో బాల్య వివాహాలు చేసేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సుహాసిని, రమాదేవి, ఇందిరాకుమారి, హేమలత, లలితకుమారి పాల్గొన్నారు.

నగరాల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నగరాల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ని శుక్రవారం విజయవాడ పశ్చిమ శాసనసభ్యుడు సుజనా చౌదరి కానూరులోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. నగరాల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాయన బాబూజీ, ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరస్వామి, కోశాధికారి రాజగిరి సోమేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

కానూరు మురళీనగర్‌లో కొన్ని రోజులుగా చెత్త తీయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ షేక్ నజీర్ సిబ్బంది చేత చెత్త సమస్య పరిష్కరించారు. - **కానూరు, న్యూస్‌టుడే.**

శివారు గ్రామం... పారిశుద్ధ్యం అధ్వానం

రామవరప్పాడు, ప్రసాదంపాడు, న్యూస్‌టుడే

రామవరప్పాడు, ప్రసాదంపాడులో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో రోడ్ల పక్కన ఎక్కడపడితే అక్కడా చెత్తకుప్పలు వెలుస్తున్నాయి. కొందరు బాధ్యత లేకుండా ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడకు వ్యర్థాలు తెచ్చి పోస్తున్నారు. రామవరప్పాడు, ప్రసాదంపాడు పంచాయతీలు గన్నవరం నియోజకవర్గంలో అతి పెద్దవి. ఈ రెండు పంచాయతీల పరిధిలో సుమారు 60 వేల నుంచి 70 వేల మంది నివసిస్తుంటారు. రోజుకు 25 నుంచి 30 టన్నుల వరకు చెత్త, వ్యర్థాలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రధానంగా డంపింగ్ యార్డుకు స్థలం లేకపోవడం, దాని ఏర్పాటుపై అధికారులు, పాలకులు చర్యలు తీసుకోకపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. మరోపక్క చెత్త గుట్టలుగా పేరుకుని దుర్గంధం వెదజల్లుతోంది. కొన్ని చోట్ల చెత్తకు ఏకంగా నిప్పు పెడుతున్నారు. చెత్త సమస్య కారణంగా దోమల వృద్ధి విపరీతంగా పెరిగిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు వ్యర్థాలు తొలగించడంతో పాటు రోడ్డు పక్కన చెత్త వేయకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ప్రసాదంపాడు: సాయిబాబా ఆలయం రోడ్డులో వ్యర్థాలు

రక్తదానం సామాజిక బాధ్యత

శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, సమరం తదితరులు

పటమట, న్యూస్‌టుడే: రక్తదానం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ముఖ్యంగా యువత సేవాభావంతో ముందుకు రావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. శుక్రవారం నలంద డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. యువత ఆధునిక విజ్ఞానాన్ని సమాజ హితానికి వినియోగించాలని సూచించారు. 103 మంది విద్యార్థులు 85 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా ఛైర్మన్ జి.సమరం, నలంద విద్యాసంస్థల ఛైర్మన్ అట్లూరి విజయబాబు, ప్రిన్సిపల్ అనురాధ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలతోనే ఉపాధి అవకాశాలు

మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి, వేదికపై రాజేశ్, రాంబ్రహ్మం, ప్రసాద్

తేలప్రోలు(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో రెండ్రోజుల పాటు జరగనున్న టెక్నికల్ ఫెస్ట్-2026 శుక్రవారం ప్రారంభించారు. కళాశాల ఛైర్మన్ సుంకర రాంబ్రహ్మం అధ్యక్షతన నిర్వహించిన ఫెస్ట్‌లో ముఖ్య అతిథులుగా విజయవాడ టెక్ మహీంద్రా హెడ్ శ్రీనివాసరెడ్డి, హెచ్‌సీఎల్ సీనియర్ మేనేజర్ రాజేశ్‌లు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ..ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు యువ పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని సూచించారు. కళాశాల ఛైర్మన్ రాంబ్రహ్మం, ప్రిన్సిపల్ ప్రసాద్ మాట్లాడారు. అతిథులను యాజమాన్యం ఘనంగా సత్కరించింది. వివిధ సాంస్కృతిక, క్రీడా పోటీల విజేతలకు ఛైర్మన్ రాంబ్రహ్మం బహుమతులు అందజేశారు.

తాగునీటి సమస్య తీర్చండి

✤ ప్రత్యేక దృష్టితోనే మౌలిక వసతి కల్పన

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఏటా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పంచాయతీల్లో సరైన సదుపాయాలు కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమైందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించినప్పటికీ జలజీవన్ మిషన్ పనులను అధికారులు పూర్తి స్థాయిలో చేపట్టకపోవడమే అందుకు కారణంగా తెలుస్తోంది. గన్నవరంలో మంచినీటి ప్లాంట్ మరమ్మతులు పేరుతో ఆరు నెలలకు ఓసారి ప్లాంట్ మూసివేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత వైకాపా నిర్లక్ష్యంతో బోర్ల నీటినే ప్రజలు తాగాల్సిన దుస్థితి నెలకొనగా.. కూటమి ప్రభుత్వంలో కూడా అదే పరిస్థితి అన్నట్లు క్షేత్రస్థాయిలో విమర్శలొస్తున్నాయి. బాపులపాడు, ఉంగుటూరు, గన్నవరం, విజయవాడ గ్రామీణ మండలాల్లోని 84 పంచాయతీల్లో తాగునీటి సమస్యను అధికారులు గుర్తించారు. కేంద్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్‌లో భాగంగా నియోజకవర్గంలో 163 పనులకు గాను రూ.58.67కోట్ల నిధులను కేటాయించిన సంగతి తెలిసిందే. అయినా నేటికీ నియోజకవర్గ పాటు ఇతర గ్రామాల్లోనూ తాగునీటి అవస్థలు తప్పడం లేదు.

గన్నవరం ప్రజలకు తాగునీటిని అందించే కోనాయి చెరువు

కంకిపాడు ఎస్సై-2గా దాసు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: కంకిపాడు ఎస్సై-2గా కెవై దాసు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన డి.శ్రీనుతాతాచార్యులు పెనమలూరుకు బదిలీ కాగా ఆయన స్థానంలో చల్లపల్లిలో పని చేసిన దాసు ఇక్కడకు వచ్చారు. శుక్రవారం ఉదయం సీఐ మురళీకృష్ణను కలిసి రిపోర్టు చేసి.. ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు.

నైతిక విలువలకు ప్రాధాన్యమివ్వాలి

ప్రతిజ్ఞ చేస్తున్న పురపాలక సంఘం ఛైర్మన్ వల్లభనేని నాని, కమిషనర్ రామారావు, సిబ్బంది

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ప్రతి వ్యక్తి నైతిక విలువలతో ఓటును సద్వినియోగించుకోవాలని ఉయ్యూరు పురపాలిక సంఘం ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ అన్నారు. పురపాలిక కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కమిషనర్ జె.రామారావు అధికారులు, సిబ్బందితో ఓటు హక్కు వినియోగ ప్రతిజ్ఞ చేయించారు. ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో ఏర్పాటైన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ శివనాథ్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు వినియోగం అంశంలో జరిగిన పోటీల్లో విజేతలకు ప్రత్యేకాధికారి సత్యనారాయణ బహుమతులు అందించారు.

గొడవలు జరిగితే సమాచారం ఇవ్వండి

పాయకాపురం, న్యూస్‌టుడే: నున్న పోలీసు స్టేషన్ పరిధిలోని బార్ అండ్ రెస్టారెంట్, వైన్‌షాపుల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని విజయవాడ నార్త్ ఏసీపీ స్రవంతిరాయ్ విజ్ఞప్తి చేశారు. నున్న పోలీసు స్టేషన్ పరిధిలోని బార్, వైన్స్ దుకాణదారులతో ఆమె కార్యాలయంలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. మీమీ దుకాణాల ఆవరణలోని కాని, లోపల కాని ఎవరైన గొడవ పడినా, కొట్టుకున్నా వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఒకవేళ పెద్ద గొడవ జరిగి అది బార్‌లోనే జరిగిందని తెలిసి పోలీసులకు సమాచారం లేకపోతే నిర్వాహకులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పోరంకి: అన్నదానం కార్యక్రమంలో అనుమోలు ప్రభాకరరావు, బోడే వెంకట్రామ్, యార్లగడ్డ సుచిత్ర

కంకిపాడులో దివ్యాంగులతో కేక్ కోస్తున్న తెదేపా నాయకులు

నున్నలో అంగన్‌వాడీ కేంద్రాల్లో చాపలను అందజేస్తున్న కిషోర్‌బాబు

ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు శుక్రవారం పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు కేకులు కోసి, మిఠాయిలు పంచి పెట్టారు. మండలాల్లోని గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

- **న్యూస్‌టుడే బృందం**

పెనమలూరు ఎమ్మెల్యే కార్యాలయంలో దివ్యాంగులకు మూడుచక్రాల సైకిళ్లను అందజేస్తున్న తెదేపా నేతలు

గన్నవరం తెదేపా కార్యాలయంలో కేక్ కత్తిరిస్తున్న ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, కూటమి నాయకులు

దంత సంరక్షణ ఎంతో అవసరం

సిబ్బందికి, ప్రయాణికులకు పరీక్షలు నిర్వహిస్తున్న సుధాకర్

ఉయ్యూరు, న్యూస్‌టుడే: దంత సంరక్షణలో భాగంగా ప్రతి వ్యక్తి దంత పరీక్షలు చేయించుకోవాలని కృష్ణా జిల్లా దంత వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ రావులపల్లి సుధాకర్ అన్నారు. ఉయ్యూరు బస్టాండ్‌లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఆర్టీసీ, రవాణా శాఖల నేతృత్వంలో సౌభాగ్య దంత వైద్యశాల సౌజన్యంతో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ డీఎం కె.ఎస్.ఆర్.కె. ప్రసాద్ పాల్గొన్నారు.

నున్న మీదుగా భారీ వాహనాలొస్తే కఠిన చర్యలు

నున్న, న్యూస్‌టుడే: నున్న మీదుగా భారీ వాహనాలొస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఏడీసీపీ షిరిన్‌బేగం అన్నారు. శుక్రవారం ట్రాఫిక్ సీఐ కిశోర్‌బాబుతో కలిసి ఆమె నున్న జంక్షన్, రామచంద్రాపురం ప్రాంతాలలో ప్రత్యేక పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ...నగరంలో సురక్షితమైన, సవ్యమైన రవాణా వ్యవస్థను కల్పించడమే లక్ష్యంగా సీపీ రాజశేఖర్‌బాబు కష్టపడుతున్నారన్నారు. ట్రాఫిక్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొండచిలువను చంపిన రైతులు

కరకట్టపై కొండచిలువను చూపుతున్న రైతులు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: మద్దూరులో రెండ్రోజులుగా హడలెత్తిస్తున్న కొండచిలువను రైతులు శుక్రవారం హతమార్చారు. రెండ్రోజుల క్రితం ఓ రైతుకు కొండచిలువ కనిపించింది. దానిని చూసి భయపడిన అతను ఇతరుల సాయం కోరేందుకు ప్రయత్నించే లోపు మాయమైంది. అప్పటి నుంచి చుట్టుపక్కల గాలించగా శుక్రవారం ఓ గడ్డివాములో కదలికలు గుర్తించి దానిని చంపేశారు.

సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు

విగ్రహం వద్ద దాతలు, ఉపాధ్యాయులు విద్యార్థులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: వసంత పంచమిని పురస్కరించుకుని కానుమోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ దాతలు కళ్లేపల్లి నారాయణరావు, లక్ష్మీ దంపతులు అమ్మవారికి పూలమాల వేసి, విద్యార్థులతో కలిసి పూజలు చేశారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

జంతు సంరక్షణ అందరి బాధ్యత

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, పర్యవేక్షిస్తున్న ఏడీఏ ప్రమీలారాణి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: జంతు సంరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని బాపులపాడు పశుసంవర్ధక శాఖ ఏడీ ప్రమీలారాణి సూచించారు. జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా శుక్రవారం వేలేరు నవోదయలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జంతువుల పట్ల ఏ విధంగా వ్యవహరించాలి, వాటి వల్ల ఏదైనా అనర్థాలు జరిగితే తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వివరించారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్, రేమల్లె పశువైద్యాధికారిణి సుధారాణి పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

పాడిపశువును పరీక్షిస్తున్న ఏడీ శ్రీనివాసరావు

పెదపులిపాక, (పెనమలూరు), న్యూస్‌టుడే: పెదపులిపాకలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరంలో 300 గొర్రెలు, 50 మేకలకు నట్టల నివారణ మందులు, పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ శాఖ ఏడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖలో పశు పోషకులకు అనేక పథకాలున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

మార్కెట్ ధరల పెంపుపై సమాలోచనలు

తహసీల్దార్ మురళీకృష్ణతో చర్చిస్తున్న సబ్‌రిజిస్ట్రార్ జయరాజు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: భూముల మార్కెట్ ధరల పెంపునకు వీలుగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిన నేపథ్యంలో బాపులపాడు మండలంలో గ్రామాల వారీగా ధరల సవరణపై అధికారులు కసరత్తు కొలిక్కి తెచ్చారు. ఈ మేరకు శుక్రవారం కానుమోలు సబ్‌రిజిస్ట్రార్ జయరాజు తహసీల్దార్ మురళీకృష్ణతో సమావేశమయ్యారు. బాపులపాడు మండలంలోని 21 గ్రామాల్లో కేటగిరిల వారీగా భూముల ప్రస్తుత విలువ, ఎంత మేరకు పెంచాలన్న దానిపై సంప్రదింపులు జరిపారు. వేలేరులో రైల్వే ట్రాక్‌ను ఆనుకుని కొన్ని సర్వే నంబర్లలో ఉన్న భూములకు గతంలో ఎకరా రూ.84 లక్షల మేర అత్యధిక ధర నిర్ణయించారని, ఈ ధర తగ్గించాలని కొందరు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు సమర్పించిన నేపథ్యంలో ప్రత్యక్షంగా ఈ భూముల్ని పరిశీలించారు. తుది నివేదికను జేసీకు, జిల్లా రిజిస్ట్రార్‌కు అందజేస్తామని సబ్‌రిజిస్ట్రార్ తెలిపారు.

ఘనంగా ఓటర్ల దినోత్సవం

ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీవో జోగేశ్వరరావు, డీటీ మల్లిక

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శుక్రవారం మండల వ్యాప్తంగా నిర్వహించారు. అన్ని పోలింగ్ కేంద్రాలు, సచివాలయాల వద్ద అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ ఓటర్లను సన్మానించి, ఓటు హక్కు ఆవశ్యకత వివరించారు. బాపులపాడులో తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీవో జోగేశ్వరరావు, డీటీ మల్లిక ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. ఈవోపీఆర్డీ లక్ష్మయ్య, సబ్‌రిజిస్ట్రార్ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాత వెంకటేశ్వరరావు దంపతులకు రసీదు అందజేస్తున్న ఛైర్మన్ రాధాకృష్ణ

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి పెనమలూరు శివారు యనమలకుదురుకు వడ్లమూడి వెంకటేశ్వరరావు, నళిని దంపతులు రూ.1,00116 విరాళం అందజేశారు. శుక్రవారం ఆలయ ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణకు చెక్కు అందజేశారు. ఛైర్మన్ వారికి అమ్మవారి ప్రసాదాలను, చిత్రపటం అందజేశారు.

లక్ష్మీతిరుపతమ్మ ఆలయాభివృద్ధికి విరాళాలు

కమిటీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్‌కు నగదు అందజేస్తున్న దాతలు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పాత గన్నవరంలోని లక్ష్మీతిరుపతమ్మ ఆలయానికి శుక్రవారం పలువురు దాతలు విరాళాలను ఆలయ కమిటీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్‌కు అందజేశారు. ఆలయ అభివృద్ధికి విజయవాడకు చెందిన ఉప్పులూరి సురేశ్ జ్ఞాపకార్థం ఆయన భార్య సరళ రూ.50,016.. తిరుపతమ్మ కల్యాణ వేదిక అభివృద్ధికి గన్నవరానికి చెందిన మండవ పూర్ణచంద్రరావు జ్ఞాపకార్థం ఆయన భార్య రాజ్యలక్ష్మి, కుమారుడు రాజశేఖర్, ప్రభకుమారి దంపతులు రూ.50,116 విరాళంగా అందజేశారు.

అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఓ యువతి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి గన్నవరం న్యాయస్థానం ఆరు నెలల జైలు శిక్ష విధించింది. పోలీసుల కథనం ప్రకారం.. ఉంగుటూరు మండలం వెంకటరామపురానికి చెందిన కన్నా ఇమ్మానియేలు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. ప్రైవేట్ టీచర్‌గా పనిచేసే ఓ యువతి తరచూ అతడి ఆటోలో నందమూరు నుంచి లంకపల్లి ప్రయాణం చేసేవారు. 2023లో సదరు యువతి పట్ల ఇమ్మానియేలు అసభ్యంగా ప్రవర్తించడంతో ఆమె పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని గన్నవరం కోర్టులో ప్రవేశపెట్టారు. అతడిపై నేరం రుజువు కావడంతో ఆరు నెలల జైలు విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. పిటిషనర్ తరపున ఏపీపీ మాధవి వాదనలు వినిపించగా.. సాక్షులను పోలీసులు ప్రవేశపెట్టారు.

పారదర్శకంగా పొదుపు సంఘాల కార్యకలాపాలు

అవగాహన కల్పిస్తున్న ఏపీవో శ్రీనివాస్

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన కార్యకలాపాలన్నీ పారదర్శకంగా, పక్కాగా ఉండేలా 'ఈ-నారి' విధానాన్ని ప్రభుత్వం తీసుకోస్తుందని వెలుగు ఏపీఎం శ్రీనివాస్ అన్నారు. మండల వ్యాప్తంగా ఎంపిక చేసిన 'ఈ-నారి' ప్రతినిధులకు శుక్రవారం వెలుగు కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..పొదుపు సంఘాల పుస్తకాల నిర్వహణ, రుణాలు, చెల్లింపులు తదితరాల్లో అవకతవకలు చోటు చేసుకోకుండా ఉండేందుకు మన డబ్బులు-మన లెక్క పేరుతో కొత్త యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. దీని ద్వారా డ్వాక్రా మహిళలు వారి పొదుపు మొత్తాలు, రుణాలు, వాయిదాల చెల్లింపుల వివరాలను చరవాణి ద్వారా తెలుసుకువచ్చని వివరించారు.

ప్రతి సమస్య పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే

అర్జీ పరిశీలిస్తున్న బోడే ప్రసాద్

కంకిపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ విధాన నిర్ణయాలు మినహా తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ స్పష్టం చేశారు. కంకిపాడు మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ డే) నిర్వహించారు. దరఖాస్తులు పూర్తి, వాటి పరిశీలన, ఆన్‌లైన్ చేయడం, కొన్ని అర్జీలపై తక్షణ చర్యల వరకు ప్రక్రియ కొనసాగింది. సామాజిక పింఛన్లు, ఇళ్ల స్థలాలకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చాయి. దరఖాస్తు చేసి ఏడాదైనా ఇంకా పింఛన్లు మంజూరు కాలేదని పలువురు దివ్యాంగులు వాపోయారు. ఉప్పులూరు దేవాలయ భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్థులు వినతి పత్రం సమర్పించారు. ఎంపీడీవో అనూష, ఎంపీపీ రాజ్యలక్ష్మి, తహసీల్దారు భవనారాయణ, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలన సామాజిక బాధ్యత

ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

పెనమలూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అరికట్టడం సామాజిక బాధ్యతగా గుర్తించాలని ఐసీడీఎస్ గోసాల సెక్టార్ సూపర్‌వైజర్ ఎల్.సులోచనారాణి తెలిపారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని గంగూరులో శుక్రవారం నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు నిర్వహించిన ర్యాలీని ఆమె ప్రారంభించి మాట్లాడారు. బాల్య వివాహాలు చేసిన వారికి కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

NOTICE

BEFORE THE HON'BLE XIV ADDITIONAL DISTRICT CUM ADDITIONAL :FAMILY COURT JUDGE AT VIJAYAWADA

F.C.O.P.No: 291/2020

Between:
Ponugupati Subhakar ..Petitioner
And
Ponugupati Vaishnavi ..Respondent

To
Ponugupati Vaishnavi, W/o. Ponugupati Subhakar, D/o. Srinivasa Rao, R/o. Sri Vyshnavi Residence, Flat No:402, Chowdary Street, Penamaluru, Krishna district, A.P, Pin - 521 139

It is to inform you the respondent in the above case that, the Petitioner filed a Petition against you before the Hon'ble XIV Addl. District Cum Addl. Family Court, Vijayawada. The matter is coming for your appearance on 09-02-2026 By 10.30 AM before the Hon'ble Court. Otherwise, the matter will be decided Ex-Parte in your absence.

//By Court Order//
Chevuri Ramaswamy
Advocate
Gandhinagar,Vijayawada

అగ్రరాజ్యంలో కొలువు.. స్వగ్రామానికి ఆదరువు

ఆదర్శంగా నిలుస్తున్న ఎన్నారై కసుకుర్తి రాజా

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే:

సాటి మనిషిని ఆదుకోవాలనే తపన.. సేవ చేయాలనే గుణం ఉంటే మనం ఎక్కడున్నా చేయూతనివ్వచ్చనే దానికి నిదర్శనంగా నిలుస్తున్నారు ప్రవాస భారతీయుడు కసుకుర్తి రాజా. బాపులపాడు మండలం వీరవల్లికి చెందిన ఈయన ఉద్యోగ రీత్యా అమెరికాలోని న్యూజెర్సీలో స్థిరపడ్డారు. రాజాకు మొదట్నుంచి సొంత ఊరంటే ఉన్న అభిమానంతోనే స్వగ్రామంలో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం తానా కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ఈయన ఆరేళ్లుగా పలు సేవ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. జన్మ భూమికి ఎంతోకొంత మేలు చేయాలనే తపనతో నిరాటంకంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాజా పేర్కొంటున్నారు.

కరోనా వేళ..

కరోనా సమయంలో లాక్‌డౌన్ ప్రకటించినప్పుడు పేదలకు రూ.లక్ష విలువ చేసే బియ్యం పంపిణీ చేయించారు. పోలీసులకు శానిటైజర్లు, మాస్కులను అందజేశారు. ఉయ్యూరు, రోటరీ ఆసుపత్రి సహకారంతో గతంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి పేదలకు శస్త్రచికిత్సలు చేయించి, కళ్లజోళ్లు సమకూర్చారు. దివ్యాంగ విద్యార్థులకు చలి నుంచి రక్షణ కల్పించేందుకు 100 రగ్గులు పంపిణీ చేశారు.

రైతులకు ఉపకరణాలు పంపిణీ

చదువుకున్న బడికి..

తాను చదువుకున్న వీరవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 'తానా' సహకారంతో డిజిటల్ తరగతి గది ఏర్పాటు చేయించారు. 'తానా' రీజినల్ ఛైర్మన్‌గా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థులకు రాత పుస్తకాలు అందించే 'బ్యాక్ ప్యాక్' పథకంలో కీలక భాగస్వామిగా ఉంటూ, ఏటా మండలంలోని అన్ని జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు.

రైతుకు చేయూత:

రైతులకు రూ.50 లక్షల వ్యయంతో పవర్ స్ప్రేయర్లు, రక్షణ కిట్లు, టార్పాలిన్లు సమకూర్చారు. స్థానిక రైల్వే గేటు పరిసర ప్రాంత ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందిని తెలుసుకుని రూ.లక్ష వ్యయంతో బోరు ఏర్పాటు చేయించారు.

(c) eenadu

ఇద్దరు నేత్రదానం

పామర్రు, మొపిదేవి : పామర్రుకి చెందిన సురవరపు కృష్ణ భార్య శివలీల (60) శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. కుటుంబ సభ్యుల అనుమతితో ఆమె నేత్రాలను తాడిగడపకు చెందిన ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలకు దానం చేశారు. వైద్యులు శివలీల కార్ని యాలను సేకరించారు. మోపిదేవికి చెందిన గద్దె బాబూరావు గురువారం మృతి చెందగా ఆయన కార్నియాలు వైద్యులు సేకరించారు.

స్క్రబ్ టైఫస్ కలకలం

పామర్రు, న్యూస్‌టుడే : స్థానిక వీరాంజనేయ కాలనీలో ఒకరికి స్క్రబ్ టైఫస్ వ్యాధి సోకింది. ఈయనకు కొద్ది రోజులుగా విపరీతమైన జ్వరం రావడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోగా వ్యాధి నిర్ధారణ అయింది. విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

సత్యదేవుని బ్రహ్మోత్సవాల కరపత్రికల ఆవిష్కరణ

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే : స్థానిక సంతరోడ్డులోని రెండో అన్నవరంగా ప్రసిద్ధి చెందిన శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థాన 76వ వార్షిక బ్రహ్మోత్సవాల కరప్రతులను శుక్రవారం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆవిష్కరించారు. ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ఆలయ బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి రవికుమార్, మాజీ ఛైర్మన్ వల్లభనేని వెంకట్రావ్, మురాల నరేశ్, పోలవరపు వెంకట్రావ్, కొప్పురావూరి రవీంద్ర, అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసాచార్యులు, సూరపనేని పరంధామయ్య, బొర్రా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పులూరు సంఘటన బాధాకరం

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : ఉప్పులూరు సంఘటన బాధాకరమని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. కంకిపాడు మండలం ఉప్పులూరులో కోడి పందేల బరిలో హింసకు గురైన తోట్లవల్లూరు బాధితులను, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కుమార్ రాజా, తెదేపా జిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి శుక్రవారం పరామర్శించారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ చెందిన కూలీల దాడి చేయడం హేయమైన చర్య అని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కేసు వివరాలు తెలుసుకుని దోషులను శిక్షపడేలా చూడాలని పోలీసు అధికారులను కోరారు. బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రథసప్తమి వేడుక వేకనూరులో 25న..

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే : జిల్లాలోని అవనిగడ్డ మండలం వేకనూరులో గ్రామానికి చెందిన తుంగల వీర వసంతరావు-ఇందిర దంపతులు రూ.కోటిన్నరతో అరసవల్లిలోని సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని పోలిన ఆలయం నిర్మించి విగ్రహాన్ని 16 ఏళ్ల క్రితం ప్రతిష్ఠించారు. మరో రూ.50 లక్షలతో ఆధునికీకరించారు. ఏటా రథసప్తమి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం రథసప్తమి పురస్కరించుకుని ఉదయం 5 గంటలకు సూర్యనారాయణ స్వామికి విశేష అభిషేకాలు చేసి, నిజ రూప దర్శనం కల్పిస్తారు. 10.30కు శాంతి కల్యాణం, అనంతరం అన్న సమారాధన, సాయంత్రం 4 గంటలకు గ్రామోత్సవం నిర్వహిస్తారు.

సూర్యనారాయణ స్వామి

రాణిస్తాం.. లక్ష్యం సాధిస్తాం

జాతీయ కబడ్డీ పోటీల్లో రాష్ట్ర జట్ల కెప్టెన్ల ఆత్మవిశ్వాసం

గుడివాడ, న్యూస్‌టుడే

ఆడబిడ్డలు తగ్గేదేలే అంటూ కబడ్డీలో తలపడుతున్నారు. వారంతా ఆయా రాష్ట్రాల్లో మారుమూల ప్రాంతాలకు చెందిన పేదింటి పిల్లలు. కానీ ఆటలో సత్తా చాటుతూ జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. దీంతో గుడివాడ నందమూరి తారక రామారావు స్టేడియంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో కెప్టెన్‌గా సారథ్యం వహించారు. ఈ సందర్భంగా వారిని పలకరించగా.. తమ కుటుంబ నేపథ్యం, లక్ష్యం వివరించారు.

గుర్తింపు తెచ్చుకోవాలని....



నా పేరు **మాన్వి.** రాజస్థాన్‌లో మాది సామాన్య రైతు కుటుంబం. కబడ్డీ నాకు గుర్తింపు తెచ్చింది. భరత్‌పూర్‌లోని ఓ చిన్న గ్రామం నుంచి ఈ రోజు జాతీయ పోటీల్లో పాల్గొంటున్నా. సాధన వల్ల, కోచ్ చెప్పిన మెలకువల వల్ల ఇది సాధ్యమైంది. చిన్న రైతు కుమార్తె కష్టపడి ఈ స్థాయికి చేరుకుంది అని రుజువు చేసుకోవడానికి ఆడుతున్నా.

ఆరేళ్లుగా ఆడుతున్నా...

నా పేరు **వర్ష కుమారి.** బిహార్ రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా మూడోసారి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. ఆరేళ్ల నుంచి కబడ్డీ ఆడుతున్నా. మాది చిన్న కారు రైతు కుటుంబం. జాతీయ కబడ్డీ పోటీల్లో రాణించి.. ఉపాధి పొంది.. స్థిరపడాలని ఆశిస్తున్నాను. పట్టుదలతో శ్రమిస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని మా నాన్న బలంగా నమ్ముతారు.. అందుకే శ్రమిస్తున్నా.

ఐదో సంతానమైనా ప్రోత్సహించారు

నా పేరు **అరుషి.** హిమాచల్ ప్రదేశ్‌లోని షిలాయి ప్రాంతంలోని మారుమూల కండో గ్రామం మాది. నాన్న ఓ దుకాణంలో పని చేస్తారు. నేను ఐదో సంతానం. కబడ్డీలో నన్ను కుటుంబ సభ్యులు ప్రోత్సహించారు. వారి ఆశలు నెరవేర్చి క్రీడల ద్వారా మంచి ఉద్యోగం సాధిస్తా. మా కుటుంబ స్థితి మారడానికి ఇదే నాకు సరైన మార్గం.

జట్టు సమన్వయం అవసరం

నా పేరు **జయోనా డాజిల్.** దక్షిణ కర్ణాటకకు చెందిన ఓ చిన్న కార్మికుని కుమార్తెను. రాష్ట్ర కబడ్డీ కెప్టెన్‌గా ఎంపికవడం.. జాతీయ పోటీల్లో పాల్గొనడం ఓ మధురానుభూతి. ఇక్కడ విజేతగా నిలిస్తే మంచి ఉద్యోగం పొంది కుటుంబానికి అండగా ఉండవచ్చు. ఇదే ఆలోచనతో పట్టుదలతో సాధన చేస్తున్నా. జట్టు మొత్తం సమన్వయంతో శ్రమిస్తే పోటీల్లో విజయం సాధ్యమవుతుంది.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక

పామర్రు, న్యూస్‌టుడే : 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రగతి పథంలో పామర్రు' కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక పీ 4 కార్యాలయంలో నిర్వహించారు. ప్రజల నుంచి అభ్యర్థనలు స్వీకరించి పరిష్కారాలు కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే కుమార్ రాజా అన్నారు. 21 సమస్యలు రాగా 10 తక్షణ పరిష్కారాలు అందించామన్నారు. జనసేన ఇన్‌ఛార్జి నరేష్, ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

రెండు చోట్ల ఎరువుల అమ్మకాలు నిలుపుదల

కొక్కిలిగడ్డ- కొత్తపాలెం (మోపిదేవి), న్యూస్‌టుడే : కొక్కిలిగడ్డ, కె.కొత్తపాలెం సొసైటీల్లో ఎరువుల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు అంతర్గత తనిఖీ బృంద అధికారి, గన్నవరం ఏడీఏ ఎం.సునీల్ పేర్కొన్నారు. శుక్రవారం వీటిలో ఎరువుల నిల్వలు, బిల్లు పుస్తకాలు, స్టాకు బోర్డులు ఆయన తనిఖీలు చేశారు. కె.కొత్తపాలెంలో స్టాకు బోర్డు లేకపోవటం, నిల్వలు నమోదు చేయక పోవటాన్ని నిర్లక్ష్యంగా భావించినట్లు చెప్పారు. కొక్కిలిగడ్డలో నిబంధనలకు విరుద్ధంగా బిల్లు పుస్తకం ఉందని పేర్కొన్నారు. ఏవో హెప్సిబా రాణి, సంఘ సీఈవోలు పాల్గొన్నారు.

భగవద్గీత శ్లోకాల పోటీలు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే : స్థానిక ఏఏఎన్ఎం, వీవీఆర్ఎస్ఆర్ హైస్కూల్‌లో విద్యార్థులకు భగవద్గీత శ్లోకాల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా న్యాయ నిర్ణేతలుగా గురుకుల పాఠశాల విశ్రాంత ప్రిన్సిపల్ ద్రోణవర్ధుల ముక్తేశ్వర్, పద్మశ్రీ ఘంటశాల స్మారక సంగీత కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకట మురళీకృష్ణ, విశ్రాంత రైల్వే ఉద్యోగి బాపట్ల నాగేశ్వరరావు వ్యవహరించారు. విద్యార్థుల్లో భాగవత, భారత, రామాయణం వంటి పురాణ ఇతిహాసాల పట్ల ఆసక్తిని పెంచుకుని జ్ఞానం సంపాదించేలా ప్రోత్సహించాలని సూచించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కుంజుమన్, విద్యా డైరెక్టర్ నారాయణం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విజేతలతో అతిథులు

ఇసుక క్వారీ ఏర్పాటుకు చర్యలు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : మండలంలోని నార్లువల్లూరులో క్వారీని మాన్ సీజన్ కారణంగా అక్టోబరు 15 వరకు ఇసుక తవ్వకాలు నిలిపివేశారు. సీజన్ పూర్తయిన తర్వాత కృష్ణానదికి నవంబరు చివరి వరకు వరద ప్రవాహం కొనసాగుతూనే ఉంది. వరద తగ్గాక క్వారీ నిర్వాహకులు కృష్ణానది పాయలో రహదారి నిర్మాణానికి శుక్రవారం నుంచి పనులు మొదలు పెట్టారు.

అవనిగడ్డలో కేకు కోస్తున్న వెంకట్రామ్, చిట్టిబాబు

మోపిదేవి : సుబ్రహ్మణ్యేశ్వరుని సన్నిధిలో పూజలు

నాగాయలంకలో...

గుడివాడ : కేకు తినిపించుకుంటున్న ఎమ్మెల్యే రాము, రావి

కోడూరులో...

శ్రీకాకుళంలో కూటమి నాయకులు

చోరగుడిలో ...

రాష్ట్రాభివృద్ధికి మంత్రి లోకేశ్ విశేష కృషి

న్యూస్‌టుడే, బృందం : రాష్ట్రాభివృద్ధికి, పెట్టుబడుల సాధనకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విశేష కృషి చేస్తున్నారని నేతలు పేర్కొన్నారు. లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం జిల్లాలో తెదేపా, జనసేన నేతలు కేకులు కోశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

వల్లూరుపాలెంలో కేకు కోస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, మండల అధ్యక్షుడు వీరపనేని శివరామప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్

పామర్రు : మిఠాయిలు అందిస్తున్న ఎమ్మెల్యే కుమార్ రాజా

బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయరూ...

అవనిగడ్డ మండలంలోని దక్షిణ చిరువోలు లంకకు బీటీ రోడ్డు వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఉన్న రహదారిని అభివృద్ధి చేసే క్రమంలో కల్వర్టు నిర్మాణానికి కృష్ణా కరకట్ట వరకు జీఎస్బీ రోడ్డు వేసి వదిలేశారు. సన్న కంకర లేచి నడక దారే నరకప్రాయంగా మారింది. జీఎస్బీ రహదారిని బీటీ రోడ్డుగా మార్చాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రహదారిపై లేచిన కంకర

-దక్షిణ చిరువోలులంక (అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే

జీవధారకు గ్రహణం.. తీరేదెలా దాహం?

ప్రజల దాహం తీర్చే పంప్‌హౌస్ నిర్వహణపై పంచాయతీ అధికారుల తీరు గ్రామస్థుల ఆగ్రహానికి కారణమవుతోంది. అవనిగడ్డ మండలంలోని దక్షిణ చిరువోలు లంక పంప్‌హౌస్ చుట్టూ ముళ్లకంపలు మొలిచి, పిచ్చిగడ్డి పెరుగుతున్నా శుభ్రం చేయించలేదు. వాటర్ ట్యాంకు నుంచి నీరు లీకవుతున్నా పట్టించుకోక గోడలు నాని కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. పంప్‌హౌస్ పూర్తిగా ధ్వంసమయ్యే వరకు చర్యలు తీసుకోరా అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



-దక్షిణ చిరువోలులంక (అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే

నాగాయలంక : విగ్రహం వద్ద నివాళి

అవనిగడ్డ : విగ్రహానికి పూలమాల వేస్తున్న వెంకట్రామ్

కోడూరు : విద్యుత్తు కార్యాలయం వద్ద

నేతాజీ దేశభక్తి ఆదర్శం

న్యూస్‌టుడే, బృందం : మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని ఏఎంసీ మాజీ ఛైర్మన్ మండవ బాలవర్ధిరావు అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి పురస్కరించుకుని శుక్రవారం నాగాయలంకలో ఆయన విగ్రహం వద్ద తెదేపా నేత, నేతాజీ సేవా సమితి అధ్యక్షుడు లకనం నాగాంజనేయులు ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు.

భారత స్వాతంత్ర్య సమరంలో సుభాష్ చంద్రబోస్ పోరాటం మరువలేనిదని నాయకులు పేర్కొన్నారు. జిల్లాలో శుక్రవారం బోస్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు.

పశ్చిమ బెంగాల్‌లో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

పెడసనగల్లులో ర్యాలీ

కూచిపూడి పోలీస్‌స్టేషన్ వద్ద ప్రతిజ్ఞలో తహసీల్దార్ మస్తాన్, ఎస్సై సురేష్, సిబ్బంది

అవనిగడ్డ : కేడీసీసీ బ్యాంకు ఉద్యోగుల ప్రతిజ్ఞ

ఘనంగా ఓటర్ల దినోత్సవం

న్యూస్‌టుడే,బృందం : ఈనెల 25న నిర్వహించే ఓటర్ల దినోత్సవంలో భాగంగా జిల్లాలో శుక్రవారం ఓటర్ల దినోత్సవ అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఓటర్ల దినోత్సవ ప్రాముఖ్యతపై అవగాహన కలిగిస్తూ ప్రతిజ్ఞ చేశారు.

ఘంటసాల కేవీకేలో ప్రతిజ్ఞ చేస్తున్న శాస్త్రవేత్తలు

పెదపారుపూడి : తహసీల్దారు కార్యాలయం వద్ద..

కోడూరు : లక్ష్య పాఠశాలలో..

బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు

తోట్లవల్లూరు : తోట్లవల్లూరులో స్థానిక చర్చి వద్ద శుక్రవారం బాల్య వివాహాలు చేయకూడదని అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అలా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

పామర్రు గ్రామీణం : బాల్య వివాహ రహిత రాష్ట్రమే లక్ష్యంగా మనందరం పని చేద్దామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని పెదమద్దాలిలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్యవివాహాల వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని, కనుక వీటిని నివారించాలని సూచించారు. స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

తరలివచ్చిన భక్తులు

మోపిదేవి, న్యూస్‌టుడే : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం శుక్రవారం రాత్రి నిర్వహించగా భక్తులు పాల్గొన్నారు. కలెక్టర్ బాలాజీ హాజరై వేడుక వీక్షించారు.

పాల్గొన్న భక్తులు

పాల్గొన్న కలెక్టర్ బాలాజీ తదితరులు

నేటి నుంచి గంగానమ్మ జాతర

పామర్రు : పామర్రులో గంగానమ్మ ఆలయంలో శనివారం ఉదయం నుంచి ఫిబ్రవరి 1 వరకు జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బొమ్మారెడ్డి రామిరెడ్డి తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

కోడూరు తూర్పు (కోడూరు), న్యూస్‌టుడే : రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అవనిగడ్డ నియోజకవర్గ యువ నాయకుడు మండలి వెంకట్రామ్ అన్నారు. కోడూరు తూర్పు వైపు ఉన్న పీఏసీఎస్ బ్యాంకులో మూడు శాతం రాయితీ రుణ ప్రయోజనాలు రైతులకు అందించే కార్యక్రమంలో ఆయన శుక్రవారం పాల్గొన్నారు. పీఏసీఎస్ బ్యాంకు అధ్యక్షులు పూతబోయిన కరుణ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సొసైటీ పరిధిలో 2023- 24 ఆర్థిక సంవత్సరానికి 741 మంది రైతులకు రూ.13.46 లక్షల మూడు శాతం రాయితీ రుణ ప్రయోజనాలను ఆయా రైతుల ఖాతాల్లోకి మంజూరైనట్లు ప్రకటించారు. బ్యాంకు సీఈవో అర్జా నగరాయులు, డీసీ అధ్యక్షులు దేవనబోయిన వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు ఏఎంసీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

సూర్య నమస్కారాల పోటీలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే : ఆరోగ్య భారతి కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రథసప్తమి వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక ఎస్వీఎల్ క్రాంతి కళాశాల విద్యార్థులకు సూర్య నమస్కారాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య భారతి జిల్లా అధ్యక్షుడు జి.విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ సూర్యుడు ప్రత్యక్ష దైవమని, సూర్యరశ్మితో సమస్త జీవకోటి జీవనం సాగిస్తోందని చెప్పారు. సూర్య నమస్కారాలు చేయడం వల్ల శరీరంలో కదలికలతో ఆరోగ్యం చక్కబడుతుందన్నారు. పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రత్యేక బహుమతులు అందించారు. కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆరోగ్య భారతి ప్రతినిధులు వంగర శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.



సూర్య నమస్కారాలు చేస్తున్న విద్యార్థులు

ఆధ్యాత్మిక చైతన్య వేదిక కార్యక్రమాలు జయప్రదం చేయండి

కోడూరు: కోడూరులోని పాంచజన్య గీతా పారాయణ సంఘం ఆధ్వర్యంలో 24, 25 తేదీల్లో కోడూరు తితిదే కల్యాణ మండపంలో నిర్వహించనున్న హిందూ ఆధ్యాత్మిక ఐక్య వేదిక కార్యక్రమాలను జయప్రదం చేయాలని పాంచజన్య గీతా పారాయణ సంఘ సభ్యులు శుక్రవారం కోరారు. ఈ సందర్భంగా కల్యాణ మండపంలో నిర్వహించే వేదిక పనులను వారు పర్యవేక్షించారు. 24న ఉదయం నుంచి సాయంత్రం వరకు తాళం భజన పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

గుడివాడ, న్యూస్‌టుడే : పురపాలక పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయంలో అదనపు సంచాలకుడు ఎ.సుబ్బారెడ్డికి ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు మల్లు రఘునాథరెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్ శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, డీఏ బకాయిలను నగదు రూపంలో చెల్లించాలని, పదోన్నతులు కల్పించాలని, ఖాళీలను భర్తీ చేయాలని పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

ఆలయ నూతన కార్యవర్గం

గుడివాడ : గుడివాడ జగన్నాథపురంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్‌గా లింగం శ్రీరామప్రసాద్, ధర్మకర్తలుగా నిమ్మగడ్డ వెంకట రామకృష్ణారావు, పి.రాజేశ్వరరావు, వేదాంతం కృష్ణవేణి, కొడాలి విజయలక్ష్మి, గూడపాటి సుజాత, పంతంగి హేమ, జోగి సాంబశిరావు, చందు శ్రీనివాస్, వేదాంతం అప్పలాచార్యులతో ఆలయ పర్యవేక్షణాధికారి ఉయ్యూరు సుధాకర్ ప్రమాణ స్వీకారం చేయించారు.

మద్యం అక్రమ విక్రేతల అరెస్టు

గుడివాడ : గుడివాడ ఎక్సైజ్, జిల్లా ఎక్సైజ్ అధికారులు నియోజకవర్గంలో శుక్రవారం దాడులు చేసి అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. చిన ఎరుకపాడులో మద్యం అక్రమంగా అమ్ముతున్న సూరగాని వీరాంజనేయులు నుంచి 12 మద్యం సీసాలు, గుడ్లవల్లేరులో గుడివాడ శ్రీకాళహస్తీశ్వర కాలనీకు చెందిన పులపా ఇందిర నుంచి 7 సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై పి.హేమ సుస్మిత తెలిపారు.

ఉచిత నేత్ర వైద్య పరీక్షలు

అవనిగడ్డ : జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్ డిపోలో ఉద్యోగులు, కార్మికులకు నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ, వేకనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన శిబిరంలో డాక్టర్ శివరామకృష్ణ, ఇతర వైద్యులు పరీక్షలు చేశారు. డిపో మేనేజర్ కె.హనుమంతరావు, అసిస్టెంట్ డిపో మేనేజర్ (ట్రాఫిక్) సీహెచ్ శ్రీలక్ష్మి, ఏవో శ్రీధర్, వైద్య ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్ కె.తారక రామారావు పాల్గొన్నారు.

జీవ జంతు కల్యాణ దివస్ ప్రారంభం

మోపిదేవి, న్యూస్‌టుడే : జీవ జంతు కల్యాణ దివస్ కార్యక్రమాన్ని శుక్రవారం మోపిదేవిలో ప్రారంభించినట్లు జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి నరసింహులు తెలిపారు. మోపిదేవి శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి గోశాలలో గోవులను పరీక్షించి బలహీనంగా ఉన్న వాటిని గుర్తించి మందులు అందించినట్లు తెలిపారు. మండల పశు వైద్యాధికారి నందకిషోర్, ఆలయ పర్యవేక్షకులు మధుసూదనరావు, నాగేశ్వరరావు, ఎండీఎన్ ప్రసాద్, సహాయ పశు సిబ్బంది పాల్గొన్నారు.

మూడు రోజుల శిక్షణ కార్యక్రమం

చల్లపల్లి, న్యూస్‌టుడే : పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయ ఆదేశాల మేరకు చల్లపల్లి సుప్రీం ఎల్‌టీసీ ట్రైనింగ్ సెంటర్‌లో శుక్రవారం డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. పరిశీలకురాలు రాధాకృష్ణకుమారి, మచిలీపట్నం డీఎల్‌పీవో ఎం.డి.రజావుల్లా చెత్త నుంచి సంపద తయారీపై మార్గదర్శకాలు వివరించారు.

ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

చినముత్తేవి (కూచిపూడి), న్యూస్‌టుడే : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని సీపీఎం మొవ్వ మండల కమిటీ కరపత్రాలు పంపిణీ చేసింది. మొవ్వ మండలం చినముత్తేవిలో శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ ఉపాధిని దెబ్బకొట్టే నూతన చట్టాన్ని వ్యతిరేకించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. పార్టీ మొవ్వ మండల కమిటీ కార్యదర్శి శీలం నారాయణరావు, ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.

మోపిదేవి : చిన్నారులకు అక్షరాభ్యాసం

గుడ్లవల్లేరు ఏఏఎన్ఎం పాఠశాలలో..

అవనిగడ్డ : పూజలు చేస్తున్న ఉపాధ్యాయినులు

వైభవంగా వసంత పంచమి

న్యూస్‌టుడే, బృందం : వసంత పంచమి (శ్రీపంచమి)ని పురస్కరించుకుని జిల్లాలోని పలు పాఠశాలల్లో శుక్రవారం సరస్వతీ దేవి విగ్రహాలు, చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. పలువురు చిన్నారులకు తల్లిదండ్రులు అక్షరాభ్యాసాలు చేయించారు.

(c) eenadu

సీమ వరదాయినిగా.. అనంత వాహినిగా

- హంద్రీ-నీవాలో రికార్డు స్థాయిలో నీటి తరలింపు
- 191 రోజుల్లో 40.31 టీఎంసీల కృష్ణా జలాల ఎత్తిపోత

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: రాయలసీమ వరప్రదాయిని హంద్రీ-నీవా ప్రాజెక్టు అరుదైన ఘనత సాధించింది. ప్రాజెక్టు చరిత్రలో తొలిసారిగా ప్రస్తుత నీటి సంవత్సరంలో 191 రోజుల్లో 40 టీఎంసీలకు పైగా నీటిని తరలించారు. ఈ ఏడాది జులై 17న శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి మల్యాల పంపుహౌస్ ద్వారా నీటి ఎత్తిపోతలకు సీఎం చంద్రబాబు స్విచాన్ చేశారు. ఇప్పటిదాకా 40.31 టీఎంసీల నీటిని తరలించారు. ఇందులో ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలో 1.57 టీఎంసీలు వాడుకోగా, అనంతపురం జిల్లా సరిహద్దుకు 38.74 టీఎంసీలు చేరాయి.

◆ ఇప్పటిదాకా ఒక సీజన్‌లో ఇంత తక్కువ సమయంలో 40 టీఎంసీలకు పైగా నీటిని ఎత్తిపోసిన దాఖలాలు లేవు. 2021-22 సీజన్‌లో 265 రోజుల పాటు పంప్‌హౌస్‌లు నడిపించి 40.01 టీఎంసీల నీటిని తరలించారు. ప్రస్తుత సీజన్‌లో మార్చి నెలాఖరు వరకూ ఎత్తిపోతల కొనసాగించే ఆస్కారముంది. నిర్దేశిత లక్ష్యం 50 టీఎంసీల నీటి తరలింపు మార్చి మొదటి వారానికే చేరుకునే అవకాశముంది. ఎన్డీయే ప్రభుత్వం రూ.3,800 కోట్లు వెచ్చించి, ప్రధాన కాలువను వెడల్పు చేయడంతో నీటి ప్రవాహ సామర్థ్యం పెరిగింది.

◆ అనంతపురానికి తొలిసారిగా 2013లో కృష్ణా జలాలు ఎత్తిపోశారు. అప్పట్లో మొదటి నీటి సీజన్‌లో 5.35 టీఎంసీల మేర తరలించారు. తర్వాత 2021-22లో 34, 2019-20లో 30 టీఎంసీల చొప్పున తరలించారు.

హంద్రీ-నీవా కాలువలో నీటి ప్రవాహం

శ్రీసత్యసాయికి 21.59 టీఎంసీలు

ప్రస్తుతం మల్యాల పంప్‌హౌస్ వద్ద 2,343 క్యూసెక్కుల చొప్పున ఎత్తిపోస్తుండగా, అనంతపురం జిల్లా సరిహద్దుకు 2,160 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. ఇప్పటికే అనంతపురం జిల్లాకు 38.74 టీఎంసీల నీరు రాగా, 3.39 టీఎంసీల మేర వినియోగించారు. 35.34 టీఎంసీల నీరు జీడిపల్లి జలాశయానికి చేరగా, అక్కడి నుంచి ఎప్పటికప్పుడు కాలువల ద్వారా చెరువుల్లోకి మళ్లిస్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు 21.59 టీఎంసీలు విడుదల చేశారు. గొల్లపల్లి, మారాల, చెర్లోపల్లి జలాశయాలతో పాటు మడకశిర, పుంగనూరు ఉప కాలువలకూ నీటి ప్రవాహం కొనసాగుతోంది.

50 టీఎంసీల వరకు తరలించి మరో రికార్డు సృష్టించాలి: సీఎం

ఈనాడు, అమరావతి: హంద్రీ-నీవా నుంచి 50 టీఎంసీల నీటిని రాయలసీమకు తరలించి, మరో రికార్డు సృష్టించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాయలసీమ ప్రాంతంలోని జలాశయాలు, చెరువులను నీటితో నింపాలని, అన్ని చెరువులు, జలాశయాలు నిండినప్పుడే తనకు సంతోషమని తెలిపారు. సీమను సస్యశ్యామలం చేసినందుకు శుక్రవారం రాయలసీమ జిల్లాలకు చెందిన మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్‌రెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. హంద్రీ-నీవా నుంచి 40టీఎంసీలు తరలించి రికార్డు సృష్టించామని, ఇక్కడితో ఆగకూడదని సీఎం సూచించారు. హంద్రీ-నీవా ద్వారా సీమ జిల్లాలకు 50 టీఎంసీలు తరలించాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని ఆదేశించారు. ఫిబ్రవరి నెలాఖరు లేదా మార్చి మొదటి వారం లోగా అదనంగా 10 టీఎంసీలను తరలించి, మొత్తంగా 50 టీఎంసీల నీటిని తరలించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి రామానాయుడు సీఎంకు తెలిపారు.

చంద్రబాబు చిత్తశుద్ధికి ఇది నిదర్శనం: కాలవ శ్రీనివాసులు

హంద్రీనీవా ద్వారా రాయలసీమకు 191 రోజుల్లో 40 టీఎంసీల కుపైగా నీటి తరలింపు ఓ రికార్డని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఇది రాయలసీమ ప్రజలు, రైతాంగంపై సీఎం చంద్రబాబుకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఓ ప్రకటనలో స్పష్టం చేశారు.

ప్రభుత్వాలు సబ్సిడీని ఏటా చెల్లించాల్సిందే

- ట్రూఅప్ అంటే.. ఛార్జీలు పెంచడం కాదా?
- 2026-27 విద్యుత్ టారిఫ్‌పై నిపుణులు, సంఘాలు

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏపీ విద్యుత్తు మండలి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ చేస్తుండగా.. బయట విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నేతలు

ఈనాడు, అమరావతి: విద్యుత్ సంస్థలకు ప్రభుత్వాలు చెల్లించాల్సిన సబ్సిడీలు, ప్రభుత్వ విభాగాలు వినియోగించిన విద్యుత్‌కు బిల్లులు ఏటా చెల్లించకపోవడంతో డిస్కంలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయని విద్యుత్‌రంగ నిపుణులు పేర్కొన్నారు. రూ.25వేల కోట్ల బకాయిలు వసూలు కావాలని డిస్కంలు ఏఆర్ఆర్‌లో చూపాయన్నారు. మిగులు విద్యుత్ ఉన్నట్లు డిస్కంలు చూపాయని.. ఇంకా బహిరంగ మార్కెట్ కొనుగోళ్లకు కమిషన్ ఎందుకు అనుమతులిచ్చిందని ప్రశ్నించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి డిస్కంలు ప్రతిపాదించిన ఏఆర్ఆర్, విద్యుత్ ఛార్జీలపై విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రెండోరోజు బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణను రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) చేపట్టింది. పలువురు నేరుగా, మరికొందరు వర్చువల్‌గా అభిప్రాయాలను వెల్లడించారు. కమిషన్ ఛైర్మన్ వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ.. 'బకాయిల వసూలుకు ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నాం. సబ్సిడీ మొత్తాన్ని ఏటా పూర్తిగా డిస్కంలకు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నాం. రూఫ్‌టాప్ ప్రాజెక్టుల్లో వినియోగదారుల నుంచి తీసుకున్న విద్యుత్‌కు ప్రతినెలా బిల్లులు చెల్లించేలా డిస్కంలకు ఇప్పటికే ఇచ్చిన ఉత్తర్వులను పక్కాగా అమలుచేయాలని మరోసారి ఆదేశిస్తాం' అని పేర్కొన్నారు. విచారణలో పలువురు వెల్లడించిన అభిప్రాయాలు..

అది ఛార్జీలు పెంచడం కాదా?

– ఎంవీ ఆంజనేయులు, విద్యుత్ వినియోగదారుల ఐక్య వేదిక కన్వీనర్

'టారిఫ్ పెంచలేదని డిస్కంలు చెబుతూ.. ఆ తర్వాత ట్రూఅప్, ఎఫ్‌పీపీసీఏ ఛార్జీల పేరుతో అదనపు భారాలు వేస్తున్నాయి. అది ఛార్జీలు పెంచడం కాదా? ప్రభుత్వం నుంచి, ప్రైవేటు కంపెనీల నుంచి రావాల్సిన బకాయిలు రూ.25,383 కోట్లు వచ్చే మార్చిలోగా వసూలుచేయాలి'

స్మార్ట్ మీటర్లతో ప్రయోజనమేంటి?

– జి.కోటేశ్వరరావు, సీపీఐ ప్రతినిధి

'ప్రతిపక్షంలో ఒకలా అధికారంలోకి రాగానే మరోలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. స్మార్ట్ మీటర్లను ఇప్పుడు యథావిధిగా కొనసాగిస్తున్నారు. ట్రూఅప్ ఛార్జీలతో అద్దె ఇళ్లలో ఉన్న వారు ఇబ్బందులు పడుతున్నారు.'

◆ 75 హెచ్‌పీ కనెక్షన్ కావాలంటే.. రూ.3 లక్షలతో ఏర్పాట్లు చేసుకోవచ్చని, డిస్కం మాత్రం రూ.12లక్షలు కట్టించుకుంటోందని షేక్ మస్తాన్ వలి అన్నారు. అదనపు లోడ్ డిపాజిట్ ఛార్జీలను చిన్న పరిశ్రమలు తట్టుకోలేవని చెప్పారు. కొవిడ్ సమయంలో ఆక్సిజన్ సరఫరాకు వినియోగించిన విద్యుత్తుకు ఇప్పుడు ఎఫ్‌పీపీసీఏ ఛార్జీలు వేయడమేంటని ఎమర్జెన్సీ మెడికల్ ఆక్సిజన్ సరఫరాదారు రాజేష్‌బాబు మండిపడ్డారు. రూఫ్‌టాప్ సౌర విద్యుత్తు ప్లాంట్లలో కిలోవాట్‌కు 144 యూనిట్లకు మించి తీసుకోబోమని డిస్కంలు చెబుతూ, అంతకంటే ఎక్కువ ఇచ్చినా చెల్లించకపోవడం వినియోగదారులను మోసం చేయడమేనని ట్యాక్స్‌పేయర్స్ అసోసియేషన్ ప్రతినిధి సాంబిరెడ్డి విమర్శించారు. వాటర్‌ప్లాంట్లకు కేటగిరీ-2 కింద బిల్లులు వస్తున్నాయని, దాన్ని కేటగిరీ-3గా మార్చాలని విజయవాడ వాటర్‌ప్లాంట్స్ అసోసియేషన్‌కు చెందిన శంకర్ కోరారు. ఆంధ్ర సుగర్స్ లిమిటెడ్‌లోని క్లోరో ఆల్కలై యూనిట్‌కు టారిఫ్ కేటగిరీ మార్చాలని ఆ సంస్థకు చెందిన నరేంద్రనాథ్ చౌదరి కోరారు. క్యాప్టివ్ ప్లాంటు నుంచి వసూలు చేస్తున్న గ్రిడ్ సపోర్ట్ ఛార్జీలు భారంగా మారినట్లు చెప్పారు. అదనపు లోడ్ కోసం దరఖాస్తు చేసి రెండు నెలలైనా స్పందించట్లేదని ఒంగోలు ష్రింప్ హేచరీస్ అసోసియేషన్ ప్రతినిధి ఎస్‌వీఎస్ చౌదరి అన్నారు.

'వెచ్చదనం' ముగ్గురి ప్రాణాలు తీసింది!

- నిప్పుల కుంపటితో ఊపిరాడక భార్య, భర్త, కుమారుడు మృతి

పార్వతీపురం మన్యం (జియ్యమ్మవలస), న్యూస్‌టుడే: వెచ్చదనం కోసం ఇంట్లో వేసిన నిప్పుల కుంపటి ఒకే కుటుంబంలోని ముగ్గురి ప్రాణాలు తీసింది. మరో చిన్నారిని ప్రమాదంలోకి నెట్టింది. ఈ విషాద ఘటన పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలంలో చోటుచేసుకుంది. డీఎస్పీ రాంబాబు, సీఐ తిరుపతిరావు వివరాల మేరకు.. వనజ గ్రామానికి చెందిన మీసాల మధు(35), సత్యవతి(30) దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. పెద్ద పాప పాచిపెంటలోని కేజీబీవీలో, రెండో అమ్మాయి మొక్క తాతగారి ఊరు జియ్యమ్మవలస మండలం బొమ్మికలో ఉంటూ చదువుతున్నారు. మిగిలిన ఇద్దరు పిల్లలు ఆయేషా(6), మోస్య(బాబు)(4) తల్లిదండ్రుల వద్దే ఉంటున్నారు. వీరు నలుగురు ఎప్పటిలాగే గురువారం రాత్రి ఇంట్లో నిద్రపోయారు. ఉదయం ఎంతకీ నిద్ర లేవకపోయే సరికి చుట్టు పక్కల వారు, బంధువులు.. తలుపులు తెరిచి చూశారు. మధు, సత్యవతి, ఆయేషా, మోస్య కదలిక లేకుండా ఉన్నారు. వారిని సమీపంలోని చినమేరంగి సామాజిక ఆసుపత్రికి తరలించగా.. మధు, సత్యవతి, మోస్య అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయేషాను పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖ తరలించారు. ఇంట్లో వెచ్చదనం కోసం నిప్పుల కుంపటి పెట్టడం, తలుపులు మూసేయడంతో కార్బన్ మోనాక్సైడ్ వెలువడి ఊపిరి ఆడక వారు మరణించినట్లు ప్రాథమికంగా తేలినట్లు డీఎస్పీ, సీఐ చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మధు, సత్యవతి దంపతులు ★ మోస్య మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

మళ్లీ ఎన్జీటీకి పంపాలా? మేమే నిర్ణయం తీసుకోవాలా?

ఇసుక అక్రమ తవ్వకం కేసులో కక్షిదారులకు సుప్రీంకోర్టు ప్రశ్న

ఈనాడు, దిల్లీ: "ఇదివరకు కోర్టు జారీచేసిన ఉత్తర్వులను అనుసరించి జైప్రకాశ్ పవర్ వెంచర్స్ రూ.7 కోట్ల పరిహారం మొత్తం డిపాజిట్ చేసింది. ఇప్పుడు ధర్మాసనం ముందు రెండు మార్గాలున్నాయి. ఈ కేసును మళ్లీ ఎన్జీటీకి పంపి వారు విధించిన రూ.18 కోట్ల జరిమానాలో పిటిషనర్ చెల్లించిన రూ.7 కోట్లను మినహాయిస్తే మిగిలిన మొత్తం ఎవరు చెల్లించాలన్న అంశాన్ని తేల్చమని చెప్పడం.. లేదంటే సుప్రీంకోర్టే ఈ కేసును విచారించి నిర్ణయం వెలువరించడం. .. ఈ రెండింటిలో మీకు ఏది కావాలో చెప్పండి" అని వైకాపా హయాంలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాల కేసులో సుప్రీంకోర్టు కక్షిదారులను ప్రశ్నించింది. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిపినందుకు రూ.18 కోట్ల జరిమానా చెల్లించాలని ఎన్జీటీ జారీ చేసిన ఆదేశాలను సవాల్ చేస్తూ జైప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ దాఖలు చేసిన కేసుపై శుక్రవారం విచారణ చేపట్టిన జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్‌వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ప్రశ్నించింది. అయితే జైప్రకాశ్ పవర్ వెంచర్స్ తరఫున హాజరుకావాల్సిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ రాకపోవడంతో దానిపై అభిప్రాయం చెప్పడానికి కేసును వాయిదా వేయాలని వారి తరఫు జూనియర్ న్యాయవాది కోరారు. ఎన్జీటీలో కేసు దాఖలు చేసిన దండా నాగేంద్రకుమార్ తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా మాత్రం సుప్రీంకోర్టే దీన్ని విచారించాలని కోరారు. అనంతరం జస్టిస్ సంజయ్ కరోల్ ఈ కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 11కి వాయిదా వేశారు.

పాంబన్ పాత రైల్వే వంతెనకు ఇక సెలవు

తొలగింపు పనులు ప్రారంభం

చెన్నై(ప్యారిస్), న్యూస్‌టుడే: తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో ఉన్న పాంబన్ పాత రైల్వే వంతెనను తొలగించే పనులు ప్రారంభమయ్యాయి. మండపం-రామేశ్వరం దీవులను కలిపే ప్రధాన చిహ్నంగా ఉన్న పాంబన్ పాత రైల్వే వంతెనను 1914లో ప్రారంభించారు. సుమారు 2.3 కి.మీ. పొడవు ఉంటుంది. పడవలు వెళ్లేలా పట్టాల మధ్య లిఫ్ట్ తరహాలో ఏర్పాటు చేసిన వంతెన ఇది. 1964లో వచ్చిన తుపాను దాటికి ధ్వంసమైన తర్వాత మళ్లీ పునరుద్ధరించారు. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతుండటంతో కొత్త బ్రిడ్జికి 2019లో శంకుస్థాపన చేసి 2020లో పనులు మొదలుపెట్టారు. గతేడాది ప్రధాని మోదీ కొత్త బ్రిడ్జిని ప్రారంభించారు. దేశంలోనే మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెనగా పేరుగాంచింది. అయితే, పడవలు వెళ్లేందుకు దీన్ని తెరిచినప్పుడల్లా పాత వంతెనను కూడా తెరిచి వుంచాల్సి వస్తోంది. దీంతో పాత బ్రిడ్జిని తొలగించేందుకు రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ చర్యలు చేపట్టింది. నాలుగు నెలల్లో పనులు పూర్తి చేయనుంది.

పాంబన్ పాత రైల్వే వంతెన (మధ్యలోనిది)

ఉగ్రవాదంతో మానవ జాతికే ప్రమాదం

పార్లమెంట్‌ను కాపాడిన వీర జవాన్ల త్యాగం చిరస్మరణీయం ● మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ఈనాడు, అమరావతి, విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

దేశ ప్రజాస్వామ్య సౌధాన్ని దెబ్బతీసి, భారతీయులను బలహీనపరచాలనే ఉగ్రవాదుల కుట్రను.. మన వీర జవాన్లు రక్తం చిందించి తిప్పికొట్టారని.. మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఉగ్రవాదమే తమ జాతీయ విధానంగా చేసుకున్న పాకిస్థాన్.. ఉగ్రవాదులను మనపైకి పంపిస్తోందన్నారు. భారత పార్లమెంటుకు రక్షణగా కమలేష్ కుమారి లాంటి భద్రతా సిబ్బంది నిలబడి.. తమ ప్రాణాలను అర్పించి నేటితరానికి ఆదర్శంగా నిలిచారని వెంకయ్యనాయుడు కొనియాడారు. వారి త్యాగాలను ఎన్నటికీ మరచిపోకూడదన్నారు. భారత పార్లమెంట్‌పై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి జరిపి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విజయవాడలోని చిగురుపాటి కృష్ణవేణి పాఠశాలలో అమరజవాన్లకు నివాళులర్పించే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. పార్లమెంట్‌పై ఉగ్రమూకలు దాడి చేసిన సమయంలో తాను కూడా పార్లమెంట్‌లోనే ఉన్నానని గుర్తు చేశారు. 'ఉగ్రవాదం మానవ జాతికే శత్రువు. పాకిస్థాన్‌కు ఆర్థికంగా సాయాన్ని అందించే దేశాలపైనా అంతర్జాతీయ సమాజం కఠినంగా వ్యవహరించాలి. ఉగ్రవాదానికి మతం, ప్రాంతం, సరిహద్దులు లేవు. కేవలం విధ్వంసం మాత్రమే దాని ప్రధాన లక్ష్యం. మానవత్వానికే ఇదో పెద్ద సవాలు. ఈ ఉగ్ర మూకలకు మన పొరుగుదేశం కేంద్రంగా మారింది. శాంతియుతమైన భారత్ ఇంతవరకు ఏ దేశంపైనా దాడి చేయలేదు. తుపాకీ గొట్టంలోని తూటా కంటే.. మన ఓటు శక్తి చాలా ఎక్కువ. తుపాకీతో ఏదీ సాధించలేరు. శాంతితోనే అభివృద్ధి సాధ్యం.' అని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు, వేదికపై యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, చిగురుపాటి వరప్రసాద్, హాజరైన విద్యార్థులు

వాళ్లకి ఇంకా బుద్ధి రాలేదు..

'పాకిస్థాన్‌లోని జైషే మొహమ్మద్ అధినేత మసూద్ అజర్ పేరుతో ఇటీవల సామాజిక మాధ్యమాల్లో ఓ ఆడియో తిరుగుతోంది. వేలాది మంది ఆత్మాహుతి దళాలతో మన దేశం మీదకి దాడికి సిద్ధంగా ఉన్నారని అంటున్నాడు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు అతనికి చావుతప్పి కన్ను లొట్టపోయింది. అయినా ఇంకా బుద్ధి రాలేదని అర్థమవుతోంది. అవసరం వస్తే.. మళ్లీ బుద్ధి చెప్పేందుకు భారత్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. తనను అంతా మరచిపోయారనే.. బతికున్నానని చెప్పడానికే.. ఇలాంటి ప్రగల్భాలు పలుకుతున్నాడు. అవన్నీ ఒట్టి గాలి మాటలే.' అంటూ వెంకయ్యనాయుడు కొట్టిపడేశారు. అవేవీ మనల్ని భయపెట్టలేవన్నారు. పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యానికి విలువ లేదని, ఎన్నికైన ప్రధానిని కూడా తొలగించి సైన్యం పాలన చేస్తుందన్నారు. వాళ్ల సైన్యం ఎప్పుడూ యుద్ధ కాంక్ష, పగతో ఉంటుందని, మనపై వాళ్లు నిరంతరం చేసే కుట్రలను తిప్పికొడుతూనే ఉన్నామని పేర్కొన్నారు. అమాయక యువతను మతం పేరుతో రెచ్చగొట్టి ఆత్మాహుతి బాంబర్లుగా మార్చడం.. పిరికిపందలు చేసే చర్యలన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏవో వ్యాఖ్యలు చేస్తూనే ఉంటారని, మన ప్రధాని నరేంద్రమోదీ వాటిపై ఏమాత్రం స్పందించాల్సిన అవసరం లేదన్నారు. కానీ సమయం వచ్చినప్పుడు ఏం చేయాలో అది చేసి చూపిస్తారని వెంకయ్యనాయుడు అన్నారు. విశ్రాంత డీజీపీ మన్నం మాలకొండయ్య మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనంతర దేశంలోని వివిధ ప్రాంతాల్లో అనేక సమస్యలు వచ్చాయని, వీటిలో 32వేల మందికి పైగా పోలీసులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ చిగురుపాటి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడల నిర్వహణతో గుడివాడకు వన్నె

గుడివాడ, న్యూస్‌టుడే: ఎందరో మహానుభావులు జన్మించిన గుడివాడకు జాతీయ క్రీడల నిర్వహణతో వన్నె వచ్చిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఐదు రోజులుగా సాగుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 69వ జాతీయ అండర్- 14 కబడ్డీ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా హరియాణా, హిమాచల్ ప్రదేశ్ మధ్య ఫైనల్ మ్యాచ్‌ను ఆయన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న తదితరులతో కలిసి తిలకించారు. అనంతరం మాట్లాడుతూ గుడివాడ ఎంతో మంది ఉత్తములకు జన్మనిచ్చిందని.. కానీ గత పాలకులు గుడివాడ పరువు, ప్రతిష్ఠ దిగజార్చారని.. ఎమ్మెల్యే రాము దాన్ని తిరిగి తెస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే రాము మట్లాడుతూ రానున్న కాలంలో గుడివాడలో మరిన్ని జాతీయ క్రీడలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఏపీ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్ని గుడివాడలో క్రికెట్ పిచ్ ఏర్పాటుకు హామీ ఇవ్వడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియంలో కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, జనసేన గుడివాడ బాధ్యుడు బూరగడ్డ శ్రీకాంత్, గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ అధినేత సజ్జా బర్నబాస్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శులు అరుణ, ఎస్.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, తెదేపా నాయకులు

రన్నరప్ ట్రోఫీని హిమాచల్ ప్రదేశ్ జట్టుకు అందజేస్తూ..

క్యూపీఆర్ఐ సంస్థతో ఎన్టీఆర్ వర్సిటీ ఒప్పందం

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో చేరే విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో వీసీ డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి.. క్యూపీఆర్ఐ ప్రతినిధులతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు.

పత్రాలు మార్చుకుంటున్న వీసీ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి, క్యూపీఆర్ఐ సంస్థ ప్రతినిధులు

బలమైన మహిళా ఉద్యమాలు అవసరం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ యత్నాలను అడ్డుకునేందుకు బలమైన మహిళా సమాఖ్య ఉద్యమాలు రావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపునిచ్చారు. విజయవాడ ఐఎంఏ హాలులో రెండు రోజులుగా జరుగుతున్న జాతీయ మహిళా సమాఖ్య కౌన్సిల్ సమావేశాలు శుక్రవారం ముగిశాయి. సమావేశంలో అక్కినేని వనజ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని విచ్ఛిన్నం చేస్తుందన్నారు. సమావేశం అమెరికా యుద్ధోన్మాద చర్యలను తీవ్రంగా వ్యతిరేకించింది. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చడాన్ని తప్పు పట్టింది. సమాఖ్య జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సైదా సయుద్దీన్ హమీన్, నిషా సిద్ధు నేతృత్వంలో వివిధ అంశాలపై చర్చించారు. సమావేశంలో డాక్టర్ కొన్నికా రాయ్, డాక్టర్ కె.రజని, శ్యామ్‌శ్రీ బాస్, పెన్మత్స దుర్గాభవాని, కన్వల్‌సిత్ కౌర్, అత్తిలి విమల, పద్మావతి, యామిని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు ఆమోదించారు. ☛ మణిపూర్‌లో శాంతి నెలకొల్పేందుకు ఇరువర్గాలతో చర్చలు నిర్వహించాలి. ☛ 33 శాతం మహిళా రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలి. ☛ మహిళలపై అత్యాచారాలను నియంత్రించాలి.

జాతీయ మహిళా సమాఖ్య కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

ఆకట్టుకుంటున్న ఇంద్రియ లోగో గజెల్

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : విజయవాడ ఎంజీ రోడ్డులోని ఇంద్రియ నగల షోరూం వద్ద లోగోకు సంబంధించిన గజెల్‌ను 30 అడుగుల ఎత్తులో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. దాన్ని శుక్రవారం షోరూం ప్రతినిధులు ప్రారంభించారు. అది వినూత్నంగా.. ఎంతో ఆకర్షణీయంగా ఉంది. షోరూంకు వచ్చిన వినియోగదారులు, నగర ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. ఇంద్రియ మార్కెటింగ్ హెడ్ శాంతిస్వరూప్ పాండా మాట్లాడుతూ.. అందరికీ సరికొత్త డిజైన్లతో కూడిన బంగారు, వజ్రాభరణాలు అందుబాటు ధరల్లో ఉన్నాయని, మేకింగ్ ఛార్జీలు కూడా తక్కువని పేర్కొన్నారు. ప్రజలు షోరూంని సందర్శించాలని కోరారు.

దుర్గమ్మ సేవలో మంత్రులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మను వసంత పంచమి సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత, మంత్రి సవిత వేర్వేరుగా అమ్మవారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయ ఈవో వీకే శీనానాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ అమ్మవారి ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

మంత్రులు అనిత, సవితలకు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఈవో శీనా నాయక్, ఛైర్మన్ రాధాకృష్ణ తదితరులు

ఏపీపీఎస్సీ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈనెల 27వ తేదీ నుంచి 31 వరకు వివిధ ఉద్యోగ నోటిఫికేషన్లకు సంబంధించి జరగనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జేసీ ఎస్.ఇలక్కియా ఆదేశించారు. జూనియర్ లెక్చరర్(లైబ్రేరియన్ సైన్స్), ఏఈఈ (సివిల్), ఉద్యాన శాఖ అధికారులు, సహాయ మోటారు ఇన్‌స్పెక్టర్లు ఇలా మొత్తం 17 నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరీక్షల ఏర్పాట్లపై శుక్రవారం సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ..ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్తు తదితర సదుపాయాలను కల్పించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలన్నారు. ఏపీపీఎస్సీ సహాయ కార్యదర్శి ఎస్.నాగూర్‌షరీఫ్, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల సౌకర్యాలకు ప్రాధాన్యం

విజయవాడ డివిజన్ ఆదాయం రూ.4,629 కోట్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యం ఇస్తామని డీఆర్ఎం మోహిత్ సొనాకియా పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది కృషి ఫలితంగా ఈ ఆర్థిక సంవత్సరం డిసెంబరు చివరి నాటికి విజయవాడ డివిజన్‌కు రికార్డు స్థాయిలో రూ.4,629 కోట్ల ఆదాయం సమకూరినట్లు వెల్లడించారు. శుక్రవారం డీఆర్ఎం కార్యాలయంలో నిర్వహించిన డీఆర్‌యూసీసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 6.49 శాతం ఆదాయం పెరిగినట్లు చెప్పారు. సరకు రవాణా ద్వారా రూ.3,345 కోట్ల ఆదాయం లభించిందన్నారు. అమృత్ భారత్ పథకం కింద డివిజన్ పరిధిలోని ముఖ్య రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. పండగల నేపథ్యంలో విజయవాడ మీదుగా 272 ప్రత్యేక రైళ్లు నడిపినట్లు తెలిపారు. మూడో కొత్త రైల్వే మార్గం పనులు తుది దశకు చేరుకున్నాయని, డివిజన్ పరిధిలో 126.82 కిమీ మేర అత్యాధునిక సిగ్నలింగ్ వ్యవస్థ అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఈ సందర్భంగా డీఆర్‌యూసీసీ సభ్యులు ప్రయాణికుల సమస్యలను డీఆర్ఎం దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎం కొండా శ్రీనివాసరావు, సీనియర్ డీసీఎం బి.ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న డీఆర్ఎం

నకిలీ మద్యం కేసులో నిందితులకు రిమాండ్ పొడిగింపు

ఈనాడు, అమరావతి: నకిలీ మద్యం కేసులో నిందితులకు న్యాయస్థానం రిమాండ్ పొడిగించింది. నిందితులకు విధించిన రిమాండ్ శుక్రవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో విజయవాడ కారాగారంలో ఉన్న ధారబోయిన ప్రసాద్, జినేష్, శిబులను పోలీసులు కోర్టులో వ్యక్తిగతంగా, నెల్లూరు, మదనపల్లి కారాగారాల్లో ఉన్న జనార్దనరావు, జగన్మోహన్‌రావు సహా 13 మందిని వీసీ ద్వారా న్యాయాధికారి ఎదుట హాజరుపర్చారు. వీరికి వచ్చే నెల 5వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయాధికారి లెనిన్ బాబు ఉత్తర్వులిచ్చారు.

(c) eenadu

విజయవాడ బస్టాండ్ పక్కనే ఉన్న శ్రీశక్తి పీఠంలో సామూహిక అక్షరాభ్యాసాలు..

సరస్వతీ అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించుకుంటున్న విద్యార్థులు

అక్షర వసంతం.. ఆనందం అనంతం..

వసంత పంచమి సందర్భంగా శుక్రవారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ ఆలయం భక్తులతో రద్దీగా మారింది. ఉదయం 5గంటల నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. వసంత పంచమి సందర్భంగా దుర్గమ్మను సరస్వతీ దేవిగా అలంకరించారు. సాయంత్రం 6గంటల వరకు 65వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

-విజయవాడ వన్‌టౌన్, కృష్ణలంక, న్యూస్‌టుడే

అందుబాటులో 2,528 టన్నుల యూరియా

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రబీ పంటల సాగు నేపథ్యంలో ఈనెల 23వ తేదీ నుంచి రాబోయే తొమ్మిది రోజులకు 1,250 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ప్రస్తుతం 2,528 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని ఆమె వివరించారు.

ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌కు.. రీటెండర్లు

- ముందుకురాని గుత్తేదారులు.. నిబంధనల సడలింపు
- ఈ నెల 27న మళ్లీ పిలిచేందుకు కసరత్తు

ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ ప్రస్తుత పరిస్థితి

ఈనాడు, అమరావతి

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో రూ.470 కోట్లతో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌కు సంబంధించి మిగులు పనుల కోసం గత నెలలో పిలిచిన టెండర్లకు గుత్తేదారుల నుంచి స్పందన రాలేదు. ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్(ఈపీసీ) విధానంలో పిలిచిన టెండర్ల కోసం ఒక్కరు కూడా ముందుకొచ్చి బిడ్లను దాఖలు చేయలేదు. మిగులు పనులను మూడు నెలల్లో పూర్తి చేయాలని టెండరు నిబంధనల్లో పెట్టారు. కీలకమైన దశలో ఉన్న పనులు కావడంతో.. ఎంత సమయంలో పూర్తిచేయాలనేది నిర్ణయించి, బడ్జెట్ అంచనాలు రూపొందించింది. పనులు చేపట్టడం కష్టమవుతుందని, అందుకే టెండర్లకు బిడ్లను దాఖలు చేయలేదంటూ గుత్తేదారుల నుంచి అభిప్రాయాలొచ్చినట్లు తెలిసింది.

★ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ పనులు ఇప్పటికే 80శాతం పూర్తయ్యాయి. వాస్తవంగా 2022 చివరి నాటికే పూర్తవ్వాల్సి ఉన్నా గుత్తేదారు సంస్థ ఎన్‌కేజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ తీరుతో తీవ్ర జాప్యమైంది. దీంతో మిగిలిన 20 శాతం పనుల్లో జాప్యం జరగకుండా ఉండేందుకు.. ఎన్‌కేజీ ఇన్‌ఫ్రాను భారత విమానయాన సంస్థ(ఏఏఐ) తప్పించేసింది. మిగులు పనుల పూర్తికి మరో కొత్త సంస్థను ఎంపిక చేసేందుకు గత నెలలో టెండర్లను పిలిచి.. జనవరి 6 వరకు సమయం ఇచ్చారు. ఎవరూ రాకపోవడంతో మరో ఐదు రోజులు పొడిగించారు. అయినా స్పందన లేకపోవడంతో టెండర్లను రద్దు చేశారు.

ఏ పని ఎంత ఉందనేది గుర్తించి.. ప్రస్తుత నిబంధనలు సడలించి మళ్లీ కొత్తగా టెండర్లను పిలిచేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే దీనిపై విజయవాడ విమానాశ్రయం నుంచి నివేదికను సైతం ఏఏఐకి పంపించారు. ఈనెల 27న కొత్తగా మళ్లీ టెండర్ నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు తెలిసింది. ఈసారి ఈపీసీ విధానంలో కాకుండా.. ఏ పనులు ఎంత మిగిలాయనేది.. దానిని బట్టి టెండర్లు పిలవనున్నారు. ఒక్కో పని ఎంత పూర్తయింది, ఇంకా ఎంత ఉంది, దానికి ఎంత ఖర్చు, సమయం పడుతుందనేది నిర్ణయించి.. వేర్వేరుగా కేటాయించేందుకు కసరత్తు చేస్తున్నారు.

పీల్చేది.. రోగాలే..!

గతేడాది కంటే పెరిగిన పీఎం10

ఈనాడు, అమరావతి

విజయవాడ నగరాన్ని కాలుష్యం కమ్మేస్తోంది. తాజా గణాంకాల ప్రకారం నగరంలో కాలుష్య స్థాయి పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. గాలిలో నాణ్యత పెంచేందుకు కేంద్రం కేటాయించిన నిధులను గత వైకాపా సర్కారు పథకాలకు మళ్లించింది. దీంతో కొత్త నిధుల విడుదలకు నిబంధనలు ప్రతిబంధకంగా మారాయి.

ముప్పు ముంగిట..

★ దేశంలోని 131 అత్యంత కాలుష్య నగరాల్లో విజయవాడ ఉంది. 2020-21లో కొవిడ్ నేపథ్యంలో పీఎం10 (పర్టిక్యులేట్ మ్యాటర్) కాలుష్య పరిమాణం 56 పాయింట్లు నమోదైంది. అత్యధికంగా 2022-23లో 72 పాయింట్లు నమోదు కావడం ఆందోళన కలిగించింది. ఈ ఏడాది సైతం 65 పాయింట్లు ఉంది. ప్రమాణాల ప్రకారం పీఎం10(కాలుష్య స్థాయి) 60 పాయింట్ల వరకు ప్రభావం ఉండదు. నగరంలో గత ఆరేళ్లుగా 56 నుంచి 72 మధ్య నమోదు కావడం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది.

ఏడాది	పీఎం10
2020-21	56
2021-22	67
2022-23	72
2023-24	62
2024-25	64
2025-26	65

వాహనం నుంచి వెలువడుతున్న పొగ

వాహనాల వల్లే అధికం..

★ నగరంలో బెంజ్‌సర్కిల్, భవానీపురం, రామవరప్పాడు, ఎంజీరోడ్డు, పాలిక్లినిక్ రోడ్ ఇలా 13 ప్రాంతాల్లో ఎక్కువ మోతాదులో కాలుష్యం నమోదవుతోంది.

రూ. 71.18 కోట్లు మాయం..

★ 2026 నాటికి గాల్లో పీఎం-10 కాలుష్య కారకాలను 40శాతం తగ్గించడమే లక్ష్యంగా కేంద్రం 2019లో ఎన్‌సీఏపీ(నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం)ని ప్రారంభించింది. కాలుష్య నివారణకు పార్కులు, ఫౌంటెన్ల ఏర్పాటు, సిమెంటు రహదారుల నిర్మాణం.. నగరంలో పారిశుద్ధ్యం యంత్రాల కొనుగోలు చేపట్టాలి.

★ బెజవాడకు 2020 నుంచి 2023 మధ్య రూ. 124.35కోట్లు కేటాయించారు. ఇందులో రూ.53.17 కోట్లు మాత్రమే వినియోగించింది. మిగిలిన మొత్తాన్ని పథకాలకు దారి మళ్లించింది. నిబంధనల ప్రకారం 75శాతం పనులు చేసి చెల్లిస్తేనే తదుపరి బిల్లులు వస్తాయి. దీంతో కూటమి సర్కారు వచ్చాక గత రెండేళ్లలో రూ.63 కోట్లు మంజూరైనా నిధులు జమ కావడం లేదు.

అవగాహన కార్యక్రమాలు పెడుతున్నాం

★ దీనిపై పీసీబీ ఈఈ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాలుష్య నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు పెడుతున్నాం. ప్రజలు సైతం విద్యుత్తు వాహనాలు వాడాలి. వాహనాల కండిషన్ సవ్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపారు.

% కొంతకాలం కిందట తిరుపతి ఐఐటీ బృందం చేసిన అధ్యయనంలో వాహనాల ద్వారా 33.1శాతం, నిర్మాణ రంగం, రహదారుల నుంచి 24శాతం కాలుష్యం ఉత్పత్తి అవుతోంది. పరిశ్రమల వల్ల దాదాపు 10శాతం కాలుష్యమవుతున్నట్లు తేలింది.

జాతీయ కబడ్డీ పోటీల విజేత హరియాణా

విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు తదితరులు

గుడివాడ, న్యూస్‌టుడే : గుడివాడలోని నందమూరి తారక రామారావు క్రీడా ప్రాంగణంలో ఐదు రోజులుగా నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 69వ జాతీయ అండర్- 14 కబడ్డీ పోటీల్లో శుక్రవారం ఫైనల్‌లో హిమాచల్‌ప్రదేశ్‌పై హరియాణా జట్టు విజయం సాధించింది. నాకౌట్ పద్ధతిలో నిర్వహించిన పోటీల్లో 27 రాష్ట్రాల జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌లో హరియాణా 51 పాయింట్లు, హిమాచల్‌ప్రదేశ్ 24 పాయింట్లు సాధించగా.. 27 పాయింట్ల తేడాతో హరియాణా ఎస్జీఎఫ్ జాతీయ కబడ్డీ విజేతగా నిలవగా.. హిమాచల్ ప్రదేశ్ 2వ స్థానంలో నిలిచింది. మరో పక్క 3వ స్థానం కోసం మహారాష్ట్ర, తమిళనాడు పోటీ పడగా మహారాష్ట్ర విజేతగా నిలిచింది. తమిళనాడు 4వ స్థానం పొందింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు తదితరులు విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

అడుగిడితే జోగి.. అడుగడుగునా యాగీ..

- విజయవాడ- హైదరాబాద్ రహదారిపై స్తంభించిన ట్రాఫిక్
- పోలీసులు అడ్డుకున్నా.. గొడవ పడి మరీ బలప్రదర్శన

ఈనాడు, అమరావతి- న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం: నకిలీ మద్యం కేసులో బెయిల్‌పై విడుదలైన జోగి రమేష్, అతని తమ్ముడు రాము తమ అనుచరులతో కలిసి అనధికారికంగా కార్లు, ద్విచక్ర వాహనాలతో జాతీయ రహదారిపై శుక్రవారం హల్‌చల్ చేశారు. విజయవాడ జిల్లా జైలు నుంచి విడుదలైన తర్వాత.. వారు, తమ అనుచరులు కలిసి కార్లతో ర్యాలీగా విజయవాడ- హైదరాబాద్ ఎన్‌హెచ్- 65 మీదుగా ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం రింగ్ వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి డీజేలు పెట్టి.. బాణసంచా కాలుస్తూ.. ఊరేగింపుగా ఇబ్రహీంపట్నం ఫెర్రీ సమీపంలోని జోగి ఇంటికి వెళ్లేందుకు వైకాపా శ్రేణులు సన్నాహాలు చేశారు. జోగి సోదరులు, అనుచరుల కార్లు రింగ్ వద్దకు రాగానే.. అరుస్తూ.. డీజే పెట్టి.. జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను ఆపేసి మరీ.. హంగామా ఆరంభించగా పోలీసులు డీజేను తొలగించారు. ర్యాలీని అడ్డుకోవడంతో ఆగ్రహంతో జోగి రమేష్, రాము ఇద్దరూ కారులో నుంచి బయటకొచ్చి, అనుచరులతో కలిసి పోలీసులతో గొడవకు దిగారు.

ఇబ్రహీంపట్నం రింగ్ వద్ద గుమికూడిన వైకాపా శ్రేణులు

పోలీసులతో దురుసుగా మాట్లాడుతూ..

అనుమతి లేదన్నా వినకుండా.. ర్యాలీకి అనుమతి లేదంటూ.. జోగి రమేష్ కారును మాత్రం ఇంటికెళ్లమంటూ విజయవాడ పశ్చిమ ఏసీపీ దుర్గారావు సూచించారు. దీంతో జోగి ఆగ్రహంతో ఊగిపోతూ.. 'నువ్వు ఎవరు ట్రాఫిక్‌ను ఆపడానికి? కార్లన్నింటినీ పంపించు. నువ్వు ట్రాఫిక్ దగ్గర ఏం చేస్తున్నావ్?, గతంలో ర్యాలీలు జరగలేదా? ఏం ఏసీపీ.. ఏందయ్యా ఇదీ?' అంటూ వెటకారంగా మాట్లాడారు. అందరినీ వదలాల్సిందేనంటూ పట్టుబట్టారు. ఆ సమయంలో జోగి అనుచరులు పోలీసులను చుట్టుముట్టి.. ఈలలు, అరుపులతో నినాదాలు చేశారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించడంతో.. విధిలేక పోలీసులు జోగి, అతని అనుచరుల కార్లన్నింటినీ విడిచిపెట్టడంతో ర్యాలీగా ఇంటి వరకూ హంగామా చేస్తూ వెళ్లారు. అనుమతి లేకుండా ర్యాలీ, ఊరేగింపు చేపట్టినందుకు జోగి రమేష్, అతని సోదరుడిపై పోలీసులు కేసు నమోదు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

చికెన్ బిర్యానీకి పోటీగా.. ఇడ్లీ.. దోశ

ఈనాడు- ఈనాడు డిజిటల్, అమరావతి

విజయవాడ వాసులు చికెన్ బిర్యానీ ఇష్టంగా తింటారనేది తెలిసిందే. కానీ ఇడ్లీ, దోశలు కూడా అంతేస్థాయిలో లాగించేస్తున్నారనే విషయం ఆసక్తికరం. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేస్తే.. ఇంటికి ఆహారాన్ని తీసుకొచ్చే సంస్థల్లో ఒకటైన స్విగ్గీ 2025 ఏడాదికి సంబంధించిన వివరాలను తాజాగా విడుదల చేసింది. విజయవాడ పరిధిలో 2025 జనవరి 1 నుంచి నవంబరు 30 వరకు తమ సంస్థ ద్వారా ఏ ఆహారం ఎక్కువగా వినియోగదారులకు చేర్చారనే విషయాలను తెలియజేసింది.

7.78 లక్షల ఆర్డర్లు..

★ విజయవాడలో గత కొన్నేళ్లుగా చికెన్ బిర్యానీదే అగ్రస్థానం. ఈసారి కూడా 11 నెలల వ్యవధిలో 7.78 లక్షల చికెన్ బిర్యానీలను ఆహార ప్రియులకు స్విగ్గీ డెలివరీ చేసింది. ★ రెండో స్థానంలో 3.2 లక్షల ఆర్డర్లతో ఇడ్లీ, మూడో స్థానంలో 2.7 లక్షల వెజ్ దోశలను నగరవాసులు ఇంటికి తెప్పించుకుని తిన్నారు.

నగరవాసుల తొలి ప్రాధాన్యం ఈ మూడింటికే..

★ భోజనం తర్వాత, ముందు ఆరగించే గులాబ్ జామ్, పూర్ణం బూరెలు, బొబ్బట్లు, బూందీ లడ్డూ, కాజూ బర్ఫీ, చాక్లెట్ కేక్, అప్రికాట్ కేక్.. లాంటివీ లాగిస్తున్నారు. ★ బెంగాలీ, పంజాబీ వంటకాలను ఆస్వాదించే వాళ్లూ పెరుగుతున్నట్టు సంస్థ వెల్లడించింది. గతంతో పోలిస్తే ఈసారి 30 నుంచి 35శాతం పెరిగారు. ★ సమయాన్ని బట్టి ఉదయం అల్పాహారంలో ఇడ్లీ, వెజ్‌దోశతో పాటు ఉల్లి దోశ, పూరీ, వడలతో పాటు నగ్గెట్స్, వెజ్ పిజ్జా, ఫ్రెంచ్‌ఫ్రైస్‌లూ అధికంగానే తింటున్నారు. ★ మాంసాహార ప్రియులు మాత్రం స్నాక్స్‌గా.. చికెన్ బర్గర్, చికెన్ ఫ్రై, చికెన్ పిజ్జా, చికెన్ పాప్‌కార్న్‌లు తింటున్నారు.

పూర్ణం బూరెలు.. బొబ్బట్లు..

బెజవాడ జంక్షన్‌కు డిమాండ్ పెరిగింది..

విజయవాడ జంక్షన్‌లో రైల్వే ప్రయాణికుల కోసం.. ఫుడ్ ఆన్ ట్రైన్ ద్వారా ఆర్డర్లను అందజేస్తున్నారు. ఈ ఆర్డర్లలో బెజవాడ జంక్షనే అగ్రస్థానంలో నిలిచింది. గతేడాదితో పోలిస్తే 2025లో ఆర్డర్ల సంఖ్య 233శాతం పెరిగినట్టు సంస్థ ప్రకటించింది. దేశంలోనే అత్యధిక ఆర్డర్లలో ఇది ఒకటి కావడం గమనార్హం.

ఒక్కో ఖాతాకు.. రూ.60వేలు

- స్థాయిని, వ్యక్తిని బట్టి వెచ్చించిన సూర్య
- అద్దె ఖాతాల కేసులో వెలుగులోకి కీలక అంశాలు

ఈనాడు, అమరావతి

బెట్టింగ్, సైబర్ నేరాలకు ఉపయోగించే అద్దె ఖాతాలను తెరిపించేందుకు ఒక్కో దానికి రూ. 60వేల వరకు వివిధ స్థాయిల్లో కమీషన్ల రూపంలో మోసగాళ్లు వ్యయం చేస్తున్నారు. ఈ మొత్తాన్ని ఖాతాదారులకు, సహకరించినవారికి వివిధ స్థాయిల్లో ఇస్తున్నారు. రూ.కోట్లలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు వినియోగించే ఈ ఖాతాలకు భారీ స్థాయిలో వెచ్చిస్తున్నారు. ఇటీవల విజయవాడలో వెలుగుచూసిన మ్యూల్ ఖాతాల కేసు దర్యాప్తులో పలు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. నిందితులు సూర్య (ఏ1), సౌభాగ్యలక్ష్మి (ఏ4) మూడు రోజుల కస్టడీ శుక్రవారంతో ముగిసింది. విచారణ అనంతరం వీరిని సాయంత్రం నగరంలోని మూడో ఏసీజేఎం కోర్టులో న్యాయాధికారి తిరుమలరావు ఎదుట పోలీసులు హాజరుపర్చారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు.

వారి నుంచే అధికం

ప్రధానంగా ముగ్గురి నుంచే నిందితుల ఖాతాలను తీసుకున్నట్లు చెప్పారు. నల్లమేకల వేణుగోపాల్, గోపీకృష్ణ, మౌలాలి ఈ వ్యవహారంలో కీలకపాత్ర పోషించినట్లు తేలింది. అప్పట్లో ఓ ప్రైవేటు బ్యాంకులో పనిచేసిన మౌలాలి అందరి కంటే ఎక్కువగా 80 నుంచి 90 వరకు, గోపీకృష్ణ.. 40, వేణుగోపాల్ 17 ఖాతాలు తెరిపించి సూర్యకు అందజేశారు. ప్రతి ఖాతాదారుడికి రూ.10వేలు, కృష్ణారెడ్డికి రూ.20వేలు, మౌలాలికి రూ.25వేలు వంతున సూర్య సర్దుబాటు చేసేవాడు. తనకు వచ్చే 0.5శాతం కమీషన్‌లో నుంచి ఇలా ప్రతి అంచెలోని వ్యక్తికి అందజేసేవాడు. ఫిలిప్పీన్స్‌లో ఉన్న స్రవంతికి ఎంత ముట్టేది? అన్నది ఇంకా తేలలేదు.

పరారీలో ముగ్గురు నిందితులు

అద్దె ఖాతాల వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన పల్నాడు జిల్లాకు చెందిన వేణుగోపాల్, గోపీకృష్ణ, మౌలాలిని కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. వీరు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వీరి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ ముగ్గురు దొరికితే పలు విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. మాజీ బ్యాంకు ఉద్యోగి అయిన మౌలాలి.. నగరంలో ఉన్న ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి కూడా మాయమాటలు చెప్పి ఖాతాలు తెరిపించినట్లు దర్యాప్తులో తేలింది. వీరు ఖాతాలు తెరిచిన బ్యాంకులకు సమాచారం కోసం పోలీసులు లేఖలు రాయనున్నారు. వివరాలు వచ్చిన తర్వాత ఖాతాదారులను పిలిపించి ప్రశ్నించనున్నట్లు తెలిసింది.

సీసీ కెమెరాలు గుర్తించాయ్!

★ కుటుంబాల చెంతకు అదృశ్యమైన మహిళ, బాలిక

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే

★ ప్రసాదంపాడుకు చెందిన ఒక మహిళ (50) కుటుంబ సమస్యలతో ఈనెల 19న ఇంటి నుంచి వెళ్లిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి విజయవాడ.. ఆ తరువాత శ్రీకాళహస్తిలో అణువణువు గాలించారు. చివరకు నరసరావుపేటలో ఉన్నట్లు గుర్తించి కుటుంబీలకు అప్పగించారు.

★ పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక బాలిక (13) ఈనెల 21న ఉదయం 6 గంటల సమయంలో ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. పోలీసులు కూచిపూడిలో బాలిక ఉన్నట్లు గుర్తించి.. తీసుకొచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు.

సీసీ ఫుటేజీలో మహిళ

ఈ రెండు కేసుల్లో ఇంట్లో నుంచి వెళ్లిపోయిన వారిని గుర్తించడంలో సీసీ కెమెరాలు ముఖ్య భూమిక పోషించాయి. అదృశ్యం కేసు నమోదు కాగానే వారిని గుర్తించేందుకు నగరాన్ని జల్లెడ పడుతున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్టీఆర్ జిల్లాలో 10,550 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిలో ముఖాలు, వాహనాల నంబరు ప్లేట్లను గుర్తించే కెమెరాలు ఉన్నాయి. వీటినే పోలీసులు కేసు దర్యాప్తుల్లో వినియోగిస్తున్నారు.

నగరాన్ని జల్లెడ పట్టి.. ప్రసాదంపాడుకు చెందిన మహిళ మిస్సింగ్ కేసు దర్యాప్తును పోలీసులు వేగంగా చేశారు. వారి ఇంటికి సమీపంలో ఒక దుకాణం, ఒక అపార్టుమెంట్ దుకాణం వద్ద ఉన్న సీసీ కెమెరాల ద్వారా మహిళ ఆటో ఎక్కినట్లు గుర్తించారు. అక్కడ నుంచి వరుసగా ఉన్న కెమెరాలను చూసుకుంటూ రామవరప్పాడు రింగ్ వద్ద ఆర్టీసీ బస్సు ఎక్కినట్లు, ఆ తరువాత ఉదయం 5.30 గంటల సమయంలో బస్టేషన్‌లో ఆమె కదలికలను గుర్తించారు. ఆ తరువాత శ్రీకాళహస్తిలో ఉన్నట్లు గుర్తించి అక్కడకు చేరుకున్నారు. అక్కడ ఒక మహిళతో మాట్లాడినట్లు సీసీ కెమెరాలో గుర్తించారు. ఆమె చెప్పిన మేరకు నరసరావుపేటకు చేరుకుని అక్కడ మహిళను గుర్తించి విజయవాడకు తీసుకొచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు. బాలికను సైతం ఇలాగే గుర్తించి కూచిపూడి నుంచి తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

నారా లోకేశ్ ట్వీట్: 'ఎన్టీఆర్ జిల్లా పోలీసులు కొన్ని గంటల్లోనే తప్పిపోయిన మహిళను కనుగొన్నారు. ఆందోళన చెందుతున్న కుటుంబానికి ఉపశమనం కలిగించారు. వారి బాధను అర్థం చేసుకుని సమస్యను పరిష్కరించినందుకు ధన్యవాదాలు. ప్రజాసేవకు ఎప్పుడూ కట్టుబడి ఉందాం..' అంటూ ఎన్టీఆర్ జిల్లా పోలీసులను అభినందిస్తూ మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు.

(c) eenadu

యువతకు మంచి భవిష్యత్తే లోకేశ్ లక్ష్యం

కేక్ కోస్తున్న ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే ఉమా, మాజీ ఎమ్మెల్సీ వెంకన్న తదితరులు

పటమట, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ అరాచక విధానాలను నిలదీసి, ప్రజలకు అండగా నిలిచి ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో మంత్రి లోకేశ్ కీలక పాత్ర పోషించారని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, రాష్ట్ర యువతకు మంచి భవిష్యత్తు అందించడమే లక్ష్యంగా ఆయన ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. శుక్రవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ శివనాథ్ ఆధ్వర్యంలో లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఉమా, దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్‌మీరా, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. మంత్రి లోకేశ్‌పై ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ రచించిన గీతాన్ని ఎంపీ ఆవిష్కరించారు. లోకేశ్ ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు స్వామిదాసు నేతృత్వంలో ఫాదర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శివనాథ్ మాట్లాడుతూ... ప్రపంచ స్థాయి కంపెనీలను రాష్ట్రానికి రప్పించేందుకు లోకేశ్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.8 లక్షల చెక్కును లబ్ధిదారుడి కుటుంబ సభ్యుడు బాణవతు వెంగళరావుకు అందజేశారు. నాయకులు బొప్పన భవకుమార్, చెన్నుపాటి గాంధీ, చెరుకూరి రాజేశ్వరరావు, ఎరుబోతు రమణారావు, పేరేపి ఈశ్వర్, చెన్నుపాటి ఉషారాణి, జాస్తి సాంబశివరావు, సంజయ్ వర్మ, సోలంకి రాజు, పరిశపోగు రాజేష్, పామర్తి కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

శభాష్.. ధీరజ్



యోగాసనాల్లో శ్రీకృష్ణ పతకాల సాధన

న్యూస్‌టుడే-విజయవాడ క్రీడలు

నగరానికి చెందిన దేవరాజుగట్టు ధీరజ్ శ్రీకృష్ణ మార్షల్ ఆర్ట్స్‌తో పాటు యోగాసన పోటీల్లో సత్తా చాటుతున్నాడు. పదో తరగతి చదువుతున్న ధీరజ్... శశికళ, నాగరాజు దంపతుల చిన్న కుమారుడు. 2019లో మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ప్రారంభించాడు. యూట్యూబ్‌లోనూ కొన్ని వీడియోలు చూసి నాన్-చాక్, స్వాడ్ (కత్తి)తో ప్రదర్శన ఇవ్వడంపై సాధన చేశాడు. కొవిడ్ కాలంలో యోగాపై దృష్టి సారించాడు. దీనిలోనే రాణించాలని తరువాత దిల్లీ, ముంబయిలోని శిక్షకుల పర్యవేక్షణలో అడ్వాన్స్డ్ యోగాసనాలపై శిక్షణ తీసుకున్నాడు. 2021లో తొలిసారి నగరంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఆన్‌లైన్ యోగాసన పోటీల్లో బాలుర సబ్ జూనియర్ విభాగంలో పసిడి పతకం సాధించాడు. వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో తలపడి ఇప్పటిదాకా 40కి పైగా పసిడి పతకాలు సొంతం చేసుకున్నాడు.

సాధించిన విజయాలు కొన్ని..

- 2022-24 వరకు రుషికేష్‌లో జరిగిన అంతర్జాతీయ యోగాసన పోటీల్లో మూడేళ్లూ పసిడి పతకాలు సాధించాడు.
- గత ఏడాది నవంబరులో హిమాచల్ ప్రదేశ్‌లోని 'ఉనా'లో జరిగిన జాతీయ స్థాయి పోటీలో పసిడి కైవసం చేసుకున్నాడు.
- గత ఏడాది జనవరిలో సింగపూర్‌లో జరిగిన ఏషియన్ స్థాయి పోటీలో ఒక పసిడి, 2 రజతం, ఒక కాంస్యం సాధించాడు.
- గత ఏడాది జూన్ 17, 18వ తేదీల్లో నిర్వహించిన యోగాంధ్ర-2025లో పసిడి పతకం వరించింది.
- యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విశాఖలో నిర్వహించిన ప్రదర్శనలో ఆసనాలు వేశాడు. ప్రధాని మోదీ అభినందనలు పొంది 'ఆంధ్రప్రదేశ్ యోగా స్టార్' బిరుదు అందుకున్నాడు.
- గత ఏడాది ఆగస్టు 29న విశాఖలో నిర్వహించిన కార్యక్రమంలో 'ఛాంపియన్' అవార్డును మంత్రి లోకేశ్ చేతుల మీదుగా తీసుకున్నాడు.
- విజయవాడ క్లబ్‌లో ఎఫ్‌టీపీసీ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి 'ఎక్సలెన్సీ అవార్డు-2025'ను అందుకున్నాడు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
కాపు/నాయుడు/తెలగ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు కాపు/నాయుడు/తెలగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/నాయుడు/తెలగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు, రేపు (24 & 25 జనవరి 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లకు వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు

95501 28306 & 92475 20500 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

వైద్యుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

విజయవాడ(గవర్నర్‌పేట), న్యూస్‌టుడే: వైద్యుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏపీ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని డాక్టర్స్ డెమోక్రటిక్ ప్యానల్ ప్రకటించింది. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ నందకిషోర్, డాక్టర్ కార్తీక్ నేతృత్వంలో ఈ ప్యానల్ సభ్యులు శుక్రవారం విజయవాడలోని ఒక హోటల్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ.. ఈ సారి తమ ప్యానల్ తరఫున మొత్తం 13 మంది సభ్యులు పోటీ చేస్తున్నామని తెలిపారు. గతంలో మేము తీసుకొచ్చిన సంస్కరణలను దృష్టిలో ఉంచుకుని వైద్యుల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. మా ప్యానల్ ఎన్నికల్లో విజయం సాధిస్తే ఏపీ మెడికల్ కౌన్సిల్‌కు సొంత భవనం నిర్మిస్తామన్నారు. వైద్యుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, డిమాండ్ల సాధనకు మా ప్యానల్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ జయధీర్, డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి, డాక్టర్ అర్జున్‌కుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ జయశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తాడేపల్లిలోని కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.

ఉత్సాహంగా రంగోత్సవ పోటీలు

ఈనాడు, అమరావతి: సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి రంగోత్సవ పోటీలు విజయవాడలో శుక్రవారం ఉత్సాహంగా జరిగాయి. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, సాంస్కృతిక చైతన్యాన్ని నింపే లక్ష్యంతో ఈ పోటీలు సాగాయి. రాష్ట్ర వ్యాప్తంగా 250 మంది విద్యార్థులు వీటిల్లో పాల్గొన్నారు. ప్రదర్శనగా జానపద నృత్యం, పాత్రధారణ, చేతిరాత, చిత్రలేఖనం, రంగోలీ విభాగాల్లో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. ప్రతి విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీడీలు ప్రసన్న కుమార్, రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాల స్థాయిలో ప్రదర్శించే ప్రతిభ జీవితాంతం గుర్తుండిపోతుందని, పట్టుదల, అంకితభావంతో కృషి చేస్తే విజయం తప్పక వరిస్తుందని సూచించారు. సృజనాత్మకత వ్యక్తిత్వ వికాసానికి ఎంతో తోడ్పడుతుందని తెలిపారు.

ఫిగర్ స్కేటింగ్‌లో మెరిసిన తేజేష్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: లద్దాఖ్‌లో ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు జరుగుతున్న 6వ ఎడిషన్ ఖేలో ఇండియా వింటర్ గేమ్స్‌లో భాగంగా నగరానికి చెందిన పడిగ తేజేష్ ఫిగర్ స్కేటింగ్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఆడి రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. గత ఏడాది నవంబరు 15 నుంచి 26వ తేదీ వరకు డెహ్రాడూన్‌లో జరిగిన జాతీయ ఫిగర్ స్కేటింగ్ జట్టు శిక్షణ శిబిరంలో పాల్గొన్నాడు. ఈ ఏడాది అక్టోబరులో జరిగే వరల్డ్ గేమ్స్‌లో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. తేజేష్ ప్రస్తుతం కేఎల్‌యూ (హైదరాబాద్)లో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు.

ఇన్‌స్టాలో పరిచయం.. బాలుడి ఇంటికెళ్లిన బాలిక

పటమట, న్యూస్‌టుడే: ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన మైనర్ బాలుడి వద్దకు మైనర్ బాలిక ఇల్లు విడిచి వెళ్లడం కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం.. విజయవాడ గ్రామీణ మండలం ప్రసాదంపాడుకు చెందిన 16 ఏళ్ల బాలిక పదో తరగతి ఫెయిల్ అయింది. ఓ దుకాణంలో పని చేస్తోంది. ఇన్‌స్టాలో తరచూ ఒకరితో ఛాటింగ్ చేస్తుండగా తల్లి మందలించింది. ఈ నెల 21వ తేదీ రాత్రి ఆమె సమీపంలోని అమ్మమ్మ ఇంటికి వెళ్లింది. అదే రోజు రాత్రి అమ్మ వద్దకు వెళ్తున్నానని అమ్మమ్మకు చెప్పింది. కానీ బస్సు ఎక్కి ఇన్‌స్టాలో పరిచయమైన మైనర్ బాలుడి వద్దకు వెళ్లింది. 22న కూతురు ఇంటికి రాకపోవడంతో తల్లి తన అమ్మకు ఫోన్ చేసింది. కిందటి రోజు రాత్రే ఇంటికి వచ్చినట్లు ఆమె తెలిపింది. బాలికకు ఫోన్ చేయగా.. స్విచ్ఛాఫ్ వచ్చింది. 22న రాత్రే పటమట పోలీసులకు తల్లి ఫిర్యాదు చేసింది. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు బాలుడి ఇన్‌స్టా ఐడీ ద్వారా లోకేషన్ కనిపెట్టారు. పామర్రు నియోజకవర్గం కూచిపూడిలో ఉన్నట్లు గుర్తించి అక్కడికి వెళ్తుండగా... బాలుడి కుటుంబ సభ్యుల నుంచి బాలిక కుటుంబ సభ్యులకు ఫోన్ వచ్చింది. బాలిక తమ వద్ద ఉందని తీసుకొస్తున్నామని చెప్పారు. దాంతో పోలీసులు బాలిక, బాలుడిని పటమట స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఆమెను తల్లికి అప్పగించారు. వాస్తవానికి బాలికను చూసిన బాలుడి తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ఇంటికి వెళ్లాలని చెప్పినా.. ఆమె నిరాకరించింది. కుటుంబ సభ్యుల ఫోన్ నంబరు కూడా ఇవ్వలేదు. చివరికి చనిపోతానని కూడా బెదిరించింది. ఎలాగోలా ఆమెను ఒప్పించి విజయవాడ తీసుకువస్తుండగా.. పోలీసులు ఎదురుపడ్డారు. స్టేషన్‌కు తీసుకెళ్లారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 257 చికెన్ స్కిన్‌లెస్ - 292.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 172, 181, 192 చికెన్ విత్ స్కిన్ - 334 చికెన్ స్కిన్‌లెస్ - 344.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర Bank of Maharashtra | జోనల్ ఆఫీస్ విజయవాడ

1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం.59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఆం.ప్ర.-520007. టెలిఫోన్:0866-2431225. ఈ-మెయిల్:zmvijayawada@mahabank.co.in

(అనుబంధం - IV -A) [See proviso to 8(6) & 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) & 9(1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి / లను అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, విజయవాడ జోన్ వారిచే భౌతికంగా స్వాధీనత చేసుకోబడినది మరియు దిగువ తెలిపిన ఋణగ్రహీతల నుండి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర యొక్క బకాయి తేది.26.09.2023 నాటికి రూ.6,54,54,722.51 పై. (అక్షరాలా ఆరు కోట్ల యాభై నాలుగు లక్షల యాభై నాలుగు వేల ఏడు వందల ఇరవై రెండు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే) ప్లస్ వర్తించని వడ్డీ రూ.14,74,668/- (అక్షరాలా పద్నాలుగు లక్షల డెబ్బై నాలుగు వేల ఆరు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) తేది.26.09.2023 వరకు మరియు దీనిపై తేది.27.09.2023 నుండి 11.80% వడ్డీ (2% పెనాల్టీ వడ్డీ మినహాయించి) ప్లస్ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు సహా రాబట్టుకొనుటకు తేదీ.09-02-2026న "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" @ Baanknet పోర్టల్ (https://baanknet.com) ద్వారా విక్రయించుటకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వారు నిర్ణయించినారు.

మెస్సర్స్ వీరమ్మతల్లి ఫుడ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, సూర్యారావుపేట బ్రాంచ్-9440171220 / 9989898975, అధీకృత అధికారి: హెచ్.ఆనంద్‌బాబు, సెల్: 9573711249

ఋణగ్రహీత(లు), హామీదారులు: 1) మెస్సర్స్ వీరమ్మ తల్లి ఫుడ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, (ఋణగ్రహీత), 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.301, బ్లాక్ ఎ, అభ్యాస్ లేక్ వ్యూ రెసిడెన్సీ, నిజాంపేట్ గ్రామం, హైదరాబాద్-500090, తెలంగాణ. 2) శ్రీ గాజుల గణేష్ విష్ణు కుమార్ (డైరెక్టర్), (ఋణగ్రహీత & హామీదారు), 301, ఫ్లాట్ నెం.353, వీధి నెం.08, కాకతీయ హిల్స్, మాదాపూర్, హైదరాబాద్-500081. మరొక చిరునామా: డి.నెం.40-3/1-54, సత్యనారాయణ వీధి, ఫార్చ్యూన్ మురళీ పార్క్ హోటల్ ఎదురుగా, విజయవాడ-520010. 3) శ్రీ కొక్కిరాల సత్య ప్రసాద్ (డైరెక్టర్), (ఋణగ్రహీత & హామీదారు), 301, ఫ్లాట్ నెం.353, వీధి నెం.08, కాకతీయ హిల్స్ మాదాపూర్, హైదరాబాద్-500081, మరొక చిరునామా: ఫ్లాట్ నెం.301 ఎ-బ్లాక్, అభ్యాస్ లేక్ వ్యూ రెసిడెన్సీ, నిజాంపేట్-500090. 4) యజమాని లేటు శ్రీ గాజుల సుబ్బారావు (మరణించిన హామీదారు/తనఖాదారు), ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టరీత్యా వారసులు: ఎ) శ్రీమతి గాజుల షర్మిల (భార్య/చట్టరీత్యా వారసురాలు), డి.నెం.26-15-1, ఉండపల్లి వారి వీధి, గాంధీనగర్, విజయవాడ, ఆం.ప్ర.-520003. బి) శ్రీమతి గాజుల సీతామహాలక్ష్మి (తల్లి / చట్టరీత్యా వారసురాలు), బి-బ్లాకు, ఫ్లాటు నెం.303, శ్రీ మహేంద్ర ఎన్‌క్లేవ్, తాడేపల్లి, గుంటూరు, ఆం.ప్ర.-522501. సి) శ్రీ గాజుల గణేష్ విష్ణు కుమార్ (కుమారుడు / చట్టరీత్యా వారసులు), (చిరునామా పై వరుస నెం.2 లో తెలిపిన విధంగా).

వేలం కొరకు ఆస్తి :
1) రిజర్వ్ ధర: రూ.7,65,00,000/- (అక్షరాల ఏడు కోట్ల అరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)
2) ధరావత్తు: రూ.76,50,000/- (అక్షరాల డెబ్బై ఆరు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)
3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు మాత్రమే)

ఆస్తి వివరములు: యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ పటమట యస్ఆర్ఓ జ్యూరిస్‌డిక్షన్ పరిధిలోని, చీ ం నా నెం.100, డి.నెం.40-3/1-54, అసెస్‌మెంట్ నెం.1073109544, సత్యనారాయణ వీధి, కృష్ణానగర్, బ్లాకు నెం.4, వార్డు నెం.29, ఆర్.వార్డు నెం.11 పద్ద 591.50 చ.గ.లు. యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ, లబ్బీపేట, కృష్ణానగర్, పాత అసెస్‌మెంట్ నెం.13191, 9172, 6840, తదుపరి అసెస్‌మెంట్ నెం.26122ఎమ్, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.1073109544, మున్సిపల్ వార్డు నెం.29, యన్‌టియస్ నెం.100, బ్లాకు నెం.4, రెవెన్యూ వార్డు నెం.11 లోని 591 ½ చ.గ.లు విస్తీర్ణం కు సమానమైన 494-674 చ.మీ.లు విస్తీర్ణం గల స్థలములో గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్థులతో గల ఆర్‌సిసి నివాసిత భవనము భవనము. హద్దులు: ఉత్తరం: శ్రీ డి.ఎల్ కృష్ణమూర్తి గారి ఆస్తి, తూర్పు: శ్రీ ఎ.సీతారామయ్య మరియు ఇతరులు ఆస్తి, పడమర: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: మున్సిపల్ రోడ్డు. బ్యాంకుకు తెలిసినంతవరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేవు స్వాధీనత స్వభావం: భౌతికంగా

ముఖ్యమైన తేదీలు: ఇ-వేలం తేది: 09-02-2026 మ. 1.00 నుండి సా. గం.5-00 వరకు అపరిమిత 5 ని॥లు ప్రతిసారి పొడిగింపు, అనగా వేలం ముగియుటకు ముందుగా ఆమోదించిన బిడ్ ఉన్న ప్రతిసారి 5 ని॥లు పొడిగించబడును.
ఆస్తి తనిఖీ తేది: తేది.27-01-2026 నుండి తేది.05-02-2026 ఉదయం గం.10-00 నుండి సాయంత్రం గం.05-00 వరకు

బిడ్ దరఖాస్తు / కెవైసి డాక్యుమెంట్లు/ ధరావత్తు ఋజువు మొదలగునవి సమర్పించుటకు ఆఖరి తేది: baanknet.com వారి నిబంధనల ప్రకారం
ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ : PSB Alliance (baanknet.com) ,
పోర్టల్ / వెబ్‌సైట్ : https://baanknet.com
సహాయం కొరకు: ఈ-మెయిల్: support.BAANKNET@psballiance.com, ఫోన్ నెం.: 8291220220

బిడ్డర్లు ఈ-వేలం అమ్మకంనకు సంబంధించిన నియమ నిబంధనల కోసం మరియు ఇతర వివరాల కోసం బ్యాంక్ వారి యొక్క వెబ్ సైట్ అనగా "https://www.bankofmaharashtra.in/propsale.asp' నందు ఏర్పాటు చేసిన లింక్ చూడవలసినదిగా సూచించడమైనది. మరియు BAANKNET పోర్టల్ (https://baanknet.com) నందు కూడా చూడవచ్చును.

ముఖ్య గమనిక: విశాఖపట్నంలోని డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (DRT)లో పెండింగ్‌లో ఉన్న S.A 361/2024 ఫలితానికి వేలం అమ్మకపు ప్రక్రియలు లోబడి ఉంటాయి. ఎప్పటికప్పుడు సదరు కేసులో ఆమోదించబడిన ఉత్తర్వులు/నిర్దేశాలకు లోబడి వేలం అమ్మకపు ప్రక్రియతో కొనసాగే హక్కును బ్యాంక్ కలిగి ఉంది.

తేది : 23.01.2026, ప్రదేశం : విజయవాడ అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

వాహనచోదకులకు శిరస్త్రాణమే రక్షణ కవచం

జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ తదితరులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వాహనచోదకుల ప్రాణాలకు శిరస్త్రాణం (హెల్మెట్) రక్షణ కవచం లాంటిదని, దీనిని విధిగా ధరించి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా, పోలీసు శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద తొలుత ర్యాలీని పచ్చజెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ ఏడాది ఆఖరు వరకు సంబంధిత శాఖలు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. శిరస్త్రాణం ధరించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల్లో ప్రాణాలు కాపాడుకోవచ్చని, చైతన్యవంతులను చేయడం ఎంతో అవసరమన్నారు. డీసీపీ ఎస్.కె.షరీనా బేగం మాట్లాడుతూ.. శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి, జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీలో ఏపీపీ వంశీధర్‌గౌడ్, ఆర్.టి.ఒ.లు ఆర్.ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఎండీ అలీ, కె.శివ రంగారావ్, ఎ.ఉదయ్ శివప్రసాద్, సీహెచ్.గీతాంజలి, కె.బి.ఎస్.కళాశాల ఏవో నారాయణరావు, మహిళలు పాల్గొన్నారు. ఎంజీ (బందరు) రోడ్డు మీదుగా ర్యాలీ సాగింది.

బోధన రుసుముల బకాయిలు విడుదల చేయాలి

ఐక్యత చాటుతున్న నాయకులు

రాఘవయ్యపార్క్ కూడలి (కృష్ణలంక), న్యూస్‌టుడే: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేసి సంక్షేమ హాస్టళ్ల సౌకర్యాలు మెరుగుపరచాలని దళిత బహుజన ఫ్రంట్ డిమాండ్ చేసింది. బాలోత్సవ భవన్‌లో సంఘం అధ్యక్షుడు కొరివి వినయకుమార్ అధ్యక్షతన శుక్రవారం ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, ఉపకారవేతనాలపై సమాలోచన సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాల్లో వైకాపా భాగస్వామిగా ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వం బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందన్నారు. అద్దె భవనాల్లోని 600 హాస్టళ్లకు అన్ని సౌకర్యాలతో పక్కా భవనాలు నిర్మించాలన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, వసతి, మంచినీటి సౌకర్యాల సక్రమంగా లేని కారణంగా విద్యార్థులు మరణించారని పేర్కొన్నారు. విజ్ఞాన ఏపీయూ ఆత్మ పారిశ్రామికవేత్తలకు తగిన భద్రత, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏపీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జేడీ శీలం, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి, ఏపీ బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లాడి దేవకుమార్, రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి దేవిప్రసాద్, ఆయా పార్టీలకు చెందిన నేతి మహేష్, పి.వరప్రసాద్, ప్రసన్న, రాజేష్, రవిచంద్ర పాల్గొన్నారు.

కుటుంబసభ్యుల ధ్రువపత్రం జారీకి లంచం

అనిశా చేతికి చిక్కిన వీఆర్వో.. కేసు నమోదు

అనిశాకు చిక్కిన వంజరపు వెంకటేశ్

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: కుటుంబసభ్యుల ధ్రువపత్రం కోసం రూ.45 వేల లంచం తీసుకున్న 231 నంబరు సచివాలయం వార్డు రెవెన్యూ సెక్రటరీ వంజరపు వెంకటేశ్‌ను అనిశా అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ప్రధానసూత్రధారి అయిన 229 సచివాలయం వార్డ్ రెవెన్యూ సెక్రటరీ గుడ్డేటి విజయగాంధీ పరారీలో ఉన్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి...రామలింగేశ్వరపేటకు చెందిన వృద్ధుడు కూచిభొట్ల వెంకట పర్వతేశ్వర రవి కుమార్ కుటుంబసభ్యుల ధ్రువపత్రం కోసం దరఖాస్తు చేసుకున్నారు. రెవెన్యూ సెక్రటరీ విజయగాంధీని సంప్రదించగా రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ తరువాత మీ కోసమని ఒక సున్నా తీసేసి..రూ.50 వేలు ఇవ్వాలనడంతో రవికుమార్ అంగీకరించారు. ఆ తరువాత అనిశా అధికారులను సంప్రదించగా వారు వలపన్ని లంచం సొమ్ముతో పంపించారు. అయితే విజయగాంధీ అందుబాటులో లేకపోవడంతో 231 సచివాలయ రెవెన్యూ కార్యదర్శి వంజరపు వెంకటేశ్ అక్కడకు వచ్చారు. తానే వీఆర్వోనని.. సర్టిఫికెట్ ఇచ్చేది తానేనని చెప్పి లంచం సొమ్ము ఇమ్మన్నారు. అయితే డబ్బులు విజయగాంధీకే ఇస్తానని రవికుమార్ పట్టుపట్టారు. ఫోన్‌లో సంప్రదించిన తరువాత వెంకటేశ్‌కు డబ్బులు ఇవ్వగా అనిశా అధికారులు దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతనిపై కేసు నమోదు చేశారు. గాంధీ అక్కడకు రాకుండా పరారయ్యారు. అతని కోసం గాలింపు చేపట్టారు.

కృష్ణా వర్సిటీ సాఫ్ట్‌బాల్ పోటీలు నేడే

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఆంధ్రా లయోలా కళాశాల మైదానంలో ఈ నెల 24వ తేదీన కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పురుషుల సాఫ్ట్‌బాల్ పోటీలు నిర్వహించి, వర్సిటీ జట్టు ఎంపిక చేస్తామని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి జె.నవీన లావణ్యలత తెలిపారు. పోటీలో తలపడే ఆసక్తి గల కళాశాలలు, జట్టు లేకుండా ఎంపిక పోటీలో వ్యక్తిగతంగా పాల్గొనే క్రీడాకారులు 24వ తేదీ ఉదయం 9 గంటలకు మూడు సెట్ల అర్హత పత్రాలతో పాటు క్రీడాకారుల గుర్తింపు కార్డుతో కళాశాల మైదానంలో పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి పి.గోపికి రిపోర్టు చేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 92480 18778 నంబరులో సంప్రదించాలని సూచించారు.

న్యాయం చేశాకే రహదారి పనులు చేపట్టాలి

గొల్లపూడి, న్యూస్‌టుడే : జక్కంపూడిలోని రైతులు, 60:40 స్థల యజమానులతో సంప్రదించకుండా ఖమ్మం- విజయవాడ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని స్థల యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం జక్కంపూడిలో ఆయా నిర్మాణ పనుల వద్ద స్థల యజమానులు నిరసన తెలిపారు. 60:40 స్థలాల యజమానుల సంఘం అధ్యక్షుడు ధనేకుల వెంకట సుబ్బారావు, కోశాధికారి ఆలూరి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఈ రహదారి 60:40 స్థలాల్లోంచి వెళ్తుందని, దీంతో తామంతా నష్టపోతున్నామన్నారు. గతంలో 60:40 నిష్పత్తిలో తమ పొలాలను ప్రభుత్వానికి ఇచ్చామన్నారు. ప్రస్తుతం ఆ స్థలాల్లోంచి ఖమ్మం రహదారి వెళ్తుందని, ఏవిధమైన భూసేకరణ చేయకుండా, నష్టపరిహారం చెల్లించకుండా పనులు చేపట్టడం తగదన్నారు. స్థల యజమానులు బసవయ్య, మహేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు పోరాటం

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నిరంకుశ చట్టాలను అమల్లోకి తెస్తోందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు పేర్కొన్నారు. బాలోత్సవ భవన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెలలో జరిగిన పార్టీ కేంద్ర కమిటీ సమావేశాలు, విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశాల్లో కీలక అంశాలు, ప్రమాదకర సంస్కరణలపై చర్చించినట్లు చెప్పారు. ఉపాధి హామీ చట్టాన్ని గతంలో మాదిరిగానే అమలు చేయాలని ఈనెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 5 వరకు పార్టీ ఇంటింటి ప్రచారాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. జనవరి 30న మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు పోరాడతామని ప్రతిజ్ఞ చేయడంతోపాటు 2వ తేదీ వరకు సంతకాల సేకరణ చేపట్టి గ్రామ సచివాలయాల్లో మహాజర్లు సమర్పిస్తామన్నారు. 'వీబీ జీ రామ్ జీ'తో ప్రజలకు తీవ్రమైన హాని జరుగుతుందని, కేంద్రం తనకు నచ్చిన రాష్ట్రాలకు నిధులిచ్చుకునేలా చట్టంలో మార్పులు చేసి పనిదినాల్లో కోత పెట్టిందన్నారు. చట్టం అమల్లోకి వస్తే రాష్ట్రాలు అప్పుల పాలై సామాజిక న్యాయం దెబ్బతింటుందన్నారు. లేబర్‌కోడ్లతో కార్మికులు కనీస హక్కులు కోల్పోతారని, ఎనిమిది గంటల పనివిధానం రద్దవుతుందన్నారు. ప్రమాదకర మినీ అణు విద్యుత్తు కేంద్రాలను విదేశీ వ్యక్తులు నేరుగా ఏర్పాటు చేసుకునేలా బిల్లు తెస్తున్నారని, ప్రమాదాలు తలెత్తితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. సీడ్ బిల్లు వల్ల కార్పొరేట్ సంస్థలకు లాభాలు వస్తాయని, వ్యవసాయం దెబ్బతింటుందని హెచ్చరించారు. ప్రైవేటీకరణకంటే ప్రమాదకర పీపీపీ విధానాన్ని గత వైకాపా, ప్రస్తుత తెదేపాలు అనుసరిస్తున్నాయన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడారు.

స్టార్ షట్లర్ సూర్య చరిష్మకు సన్మానం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్టార్ షట్లర్ తమిరి సూర్య చరిష్మను డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ ఉప కులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి శుక్రవారం వర్సిటీలో ఘనంగా సన్మానించారని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి తెలిపారు. ఇటీవల నగరంలో జరిగిన జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో చరిష్మ వ్యక్తిగత విభాగంలో పసిడి, టీమ్ విభాగంలో కాంస్య పతకాలు సొంతం చేసుకుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో చరిష్మ తండ్రి నవీన్‌బాబు, కోచ్ కె.భాస్కర్ పాల్గొన్నారు.

91.9 FM Vijayawada ఈ FM 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజీ స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

రీసర్వేపై అందిన ఫిర్యాదులు పరిష్కరించండి

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో భూముల రీసర్వేని తాత్కాలికంగా ఆపి..ఇప్పటివరకు ప్రభుత్వానికి అందిన ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకొని, రైతులకు న్యాయం చేయాలని లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాసిన లేఖను విడుదల చేసిన అనంతరం బాబ్జి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో భూముల రీసర్వేలో రైతులకు నష్టం కలిగించే పొరపాట్లు చాలా జరిగిందన్నారు. అందుకే ప్రభుత్వానికి 8,75,986 మంది రైతుల నుంచి ఫిర్యాదులు అందాయన్నారు. రీసర్వే పేరుతో అధికారులు తప్పులు చేశారు. శిక్షణ లేని కొందరు అధికారులు, డబ్బులు రైతులకు పాస్ పుస్తకాల్లో విస్తీర్ణం తగ్గించారని ఆరోపించారు. రాష్ట్రంలో పీజీఆర్ఎస్ కూడా తూతూమంత్రంగా నడుస్తోందని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఆశయం మంచిదే అయినా.. జిల్లా, రాష్ట్ర స్థాయిలో కొన్ని చోట్ల రెవెన్యూ అధికారులు తీరు బాగోలేదని, తగిన సిబ్బంది లేక అధికారుల ఒత్తిడికి సర్వేయర్లు, దిగువ స్థాయి సిబ్బంది తమకు తోచిన నివేదికలు అందిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో పార్టీ నాయకులు ఉప్పులూరి రవితేజ, బి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వెటర్నరీ ఆస్పత్రిని సందర్శించిన గుజరాత్ అధికారులు

ఈనాడు, అమరావతి: విజయవాడలోని ఎన్టీఆర్ వెటర్నరీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని శుక్రవారం గుజరాత్ పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు డాక్టర్ కిరణ్ వాసవా, ఇతర అధికారులు సందర్శించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యసేవలు, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిర్వహణ తీరు, ఔట్ పేషెంట్ వార్డులను అధికారులు పరిశీలించారు. ఆసుపత్రిలోని సౌకర్యాలు, ఓపీ వివరాలు, అందిస్తున్న వైద్య సేవలను ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు గుజరాత్ బృందానికి వివరించారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు బాగున్నాయని ఏపీ పశు సంవర్ధకశాఖతో పాటు, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ బృందం అభినందనలు తెలిపింది.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

REAL ESTATE

FLAT FOR SALE

CURRENCY NAGAR

Vijayawada, Currency Nagar near Aayush Hospital, Kamala Residency, 3BHK Furnished, N/E Face, 1800 Sft. Car Park. 93465 56390

GENERAL

S.V. NILAYAM
CRDA Semi Gated Community
2 BHK (1250 S.Ft.) & 3 BHK (1450 S.Ft.) Flats.
నిడమానూరు సెంటర్‌లో ప్రైమ్ లొకేషన్‌లో అందుబాటు ధరలలో గృహప్రవేశమునకు సిద్ధముగా అన్ని సౌకర్యములతో
ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు
Bank Loan Available
✆ 77024 67477 80744 99872

LAND FOR SALE

తారురోడ్డుని ఆనుకుని 4ఎకరాలు. గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుండి 12కి.మీ. ఇండస్ట్రియల్ జోన్ వీరపనేని గూడెంకి 1కి.మీ. 4 ఎకరాలు రూ. 5కోట్లు. సంప్ర: ✆ 83175 28192

PLOT FOR SALE

CRDA+RERA 159 Broker Free Registration Ready Villa Plots in Nandigama for outright bulk sale to direct buyers for Rs. 7000/Yd Call: 90521 09435

గొల్లపూడి ఖలీల్‌భాయ్ రెస్టారెంట్ ఎదురు రోడ్డులో E/S ఫేస్ 42x53 కొ॥తో 247చ॥గ॥ల లేఅవుట్ ప్లాటు గజం: 35000/-లకే. (నో బ్రోకర్స్). ✆ 81429 75999

అమరావతి AP CRDA పరిధిలో శ్రీ భ్రమర ఐకాన్ సిటీ, ఫేస్-3 లో 167 గజాల ప్లాట్ నం. 25 అమ్మకానికి కలదు. సంప్రదించండి. ✆ 98492 97148

CRDA అప్రూవ్డ్ లేఅవుట్ గజం ధర కేవలం 5999 అమరావతి క్యాపిటల్‌కు అతిదగ్గరలో డెవలప్ అవుతున్న ప్రైమ్ లొకేషన్ ఇన్వెస్ట్‌మెంట్‌కు సరైన, ఎంపిక. ✆ 85559 63700/ 96183 72028.

COMMERCIAL SPACE FOR SALE

AP NTR జిల్లా పెనుగంచిప్రోలు 6ఎ॥ మామిడితోటతో మంచి ఆదాయం కలిగిన కళ్యాణమండపాలు-2 (A/C, Non A/C) అన్ని వసతులతో 12.5 CRకే అమ్మకం. ✆ 77997 95599.

LEASE/ RENT

Co-working spaces at ₹15,000/month. Opp. Manyavar Showroom, MG Road, Vijayawada. Call: 73307 17770.

AGRICULTURE LANDS

133 ఎకరాలు, రెండు పక్కల వాగు, పుష్కలమైన నీటి వసతి. ఒంగోలుకు 45 KM. మర్రిపూడి (M), చిమట(V). Ph: 8977500558

JOBS

Wanted Part-time and Full-time BDS Doctors (2 Years Experience) in Nandamuri Nagar, VJA-15 ✆ 76609 66673, 76609 66674.

Wanted Female Telecallers. Freshers/ Exp. Qul: Inter/ any Graduate. Sal: 10K to 18K, Timing: 9.30 to 6.30. ✆ 95814 27333.

Wanted Male Admin Incharges Qualification any Degree. Age Limit 25 to 45 Years (Mustbe Married) Salary upto: 20,000/-. Working Location: Master MInds College. Vijayawada. Contact: 9676196218.

విజయవాడనందు గల ప్రముఖ డయాగ్నొస్టిక్ సెంటర్‌నందు పనిచేయుటకు ఫిమేల్ కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. ✆ 94907 55383.

VJA-2 గవర్నర్‌పేట పైలెట్ సర్వీస్ స్టేషన్ IOCL పెట్రోల్‌బంక్ నందు సేల్స్‌మెన్స్‌గా పనిచేయుటకు M/F కావలెను. ✆ 94412 49912, 92463 75420

విజయవాడలోని ప్రముఖ విద్యా సంస్థలో వివిధ బ్రాంచ్‌ల నందు టెలికాలర్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్, క్లాస్‌రూమ్ ఇన్‌ఛార్జ్‌లు, వార్డెన్లు కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ. జీతం. 12000-25000. ✆ 99486 60855

రెసిడెంటల్ స్టాఫ్ క్రిస్టియన్ ఇన్‌స్టిట్యూట్ విజయవాడ నందు DTP ఆపరేటర్, ఆఫీస్ అసిస్టెంట్, డ్రైవర్స్, సెక్యూరిటీ, కిచెన్ స్టాఫ్, గార్డెనర్స్ కావలెను. ✆ 94936 94989

AMR IndiaLtd. కృష్ణ జిల్లాలో ఫీల్డ్‌అసిస్టెంట్ (M) కావలెను. జీ:21K & వసతి, వ.40సం. అ:10th. ఇంటర్వ్యూ: 23 to 31st, Jan. గుంటూరు. 0863 4051359, 9515978778.

విజయవాడలో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన లేడీ టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం+అలవెన్స్‌లు కలవు. ✆ 82970 14789.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ప్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

విజయవాడ, గవర్నర్‌పేట్ రామమందిరం వీధిలో గల ఆటోస్పేర్స్‌షాపులో పనిచేయుటకు హెల్పింగ్ బాయ్స్ కావలెను. Q. 10th Min,వ:18- 30లోపు టైమ్ ఉ॥ 9-30.గం. రా.9గం॥ వరకు ఆదివారం సెలవు ✆ 94403 42389, 80081 23141

విజయవాడ బందరురోడ్డులో ప్రముఖ 3స్టార్ హోటల్ నందు పనిచేయుటకు అనుభవంఉన్న ★ ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ ★ కిచెన్ సూపర్‌వైజర్స్ ★ హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్ ★ బెల్‌బాయ్ కావలెను. ✆ 99515 19777

USAలో 2Y బాబును చూసుకోవడానికి వీసాకల్గిన ఆడ కేర్‌టేకర్ కావలెను. జీతం+ భోజనం +ఉచిత వసతి ✆92469 98571, 92469 99571.

వాంటెడ్ ఇంటర్ పాసయ్,20-40Yrs, M/F కస్టమర్ రిలేషన్ మేనేజర్స్.జీ: 10-15 వేలు+ ఇన్సెంటివ్, VJA లోకల్‌వారు మాత్రమే 7095791736, 93816 91391

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరువూరు

• తిరువూరు • మైలవరం

రాజశ్యామలాదేవి నవరాత్రోత్సవం

కంభంపాడు(ఎ.కొండూరు), న్యూస్‌టుడే : మండలంలోని కంభంపాడు శివాలయంలో రాజశ్యామలాదేవి నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఆలయంలోని విజయదుర్గాంబిక అమ్మవారిని అర్చకులు శ్యామలాదేవిగా అలంకరించి విశేష పూజలు చేశారు.

శ్యామలాదేవిగా అలంకారం

వైభవంగా దీపాలంకరణ సేవ

నెమలి(గంపలగూడెం): మండలంలోని నెమలి వేణుగోపాల స్వామి గుడిలో శుక్రవారం అష్టోత్తర శత దీపాలంకరణ సేవను వైభవంగా నిర్వహించారు. అర్చకుడు గోపాలాచార్యుల ఆధ్వర్యంలో రుత్విక బృందం, భక్తులు దీపాలు వెలిగించారు. అద్దాల మండపంలో రుక్మిణి, సత్యభామా సమేత వేణుగోపాల స్వామి ఉత్సవమూర్తులకు పవళింపు వేడుకను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందన : తిరువూరు పట్టణం 18వ వార్డులోని డ్రెయిన్లలో మట్టి, చెత్త పేరుకున్నాయని స్థానికుడు శివ ప్రసాద్ 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన శానిటరీ అధికారి సంతోష్ తమ సిబ్బందిని పంపించి డ్రెయిన్లను శుభ్రం చేయించారు.

✦ తిరువూరు పట్టణం 10వ వార్డులోని మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకుని నీటి పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు ప్రసన్న కుమార్ 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను మున్సిపల్ అధికారులకు తెలిపారు. వెంటనే స్పందించిన శానిటరీ అధికారి తమ సిబ్బందిని పంపి డ్రెయిన్లను శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించి సమస్య పరిష్కరించారు. – న్యూస్‌టుడే, తిరువూరు

✦ చెవుటూరు ఎస్సీ ఏరియాలో కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగక అవస్థలు పడుతున్నామని స్థానికులు సమస్యను ఈనాడు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా అధికారులకు తెలిపారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి రమాదేవి, సర్పంచి పిన్నిబోయిన శ్రీదేవి సిబ్బందితో విద్యుత్తు దీపాలకు మరమ్మతులు చేయించి వెలుగులు నింపారు. – న్యూస్‌టుడే, జి.కొండూరు

నిబంధనలకు అనుగుణంగా భూ రీసర్వే

శిక్షణార్థులకు సూచనలిస్తున్న తిరువూరు ఆర్డీవో మాధురి

తిరువూరు, న్యూస్‌టుడే : స్థానిక బాలికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న భూ రీసర్వే శిక్షణా కార్యక్రమాన్ని ఆర్డీవో కె.మాధురి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణార్థులతో మాట్లాడుతూ భూ రీసర్వే ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, జాగ్రత్తతో నిర్వహించాలని సూచించారు. సరిహద్దులు నిర్ధారణలో స్పష్టత ఉండాలని, భూ రికార్డులు సమగ్రంగా పరిశీలించి క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించాలన్నారు. తిరువూరు డివిజన్ పరిధిలోని డిప్యూటీ తహసీల్దార్లు, సర్వేయర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ రథం ప్రారంభం నేడు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : స్వచ్ఛ రథం ప్రారంభం కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించనున్నామని ఎంపీడీవో శకుంతల శుక్రవారం తెలిపారు. కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, కలెక్టర్ లక్ష్మీశ పాల్గొంటారని చెప్పారు. మండల అధికారులు అందరూ పాల్గొనాలని కోరారు.

అంగన్‌వాడీ చిన్నారుల ఆరోగ్యానికి భరోసా

ఇబ్రహీంపట్నం గ్రామీణం, కొండపల్లి, న్యూస్‌టుడే

అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ఇటీవల చిన్నారులకు చదువు, ఆటలు, కథలు, మంచి అలవాట్లు, పూర్వ గణితం వంటి అంశాలున్న నవ చేతన, ఆధార శిల అనే పుస్తకాలను అందజేసింది. ప్రస్తుతం కేంద్రాల్లోని విద్యార్థుల ఆరోగ్యం కోసం మందుల పెట్టెలను ఇచ్చింది. ఇందులో అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక వైద్యం చేయడానికి అవసరమయ్యే మందులున్నాయి. వైకాపా ప్రభుత్వం కేంద్రాలకు ఈ కిట్లను అందించకుండా అటకెక్కించింది. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక ఇప్పటికే రెండు సార్లు కిట్లు అందజేసింది. ఈ క్రమంలో కేంద్రంలోని చిన్నారులు అనారోగ్యానికి గురైనా, ఆటపాటల్లో గాయపడినా ప్రాథమిక వైద్యం అందిస్తారు. దీనిపై ఆయాలకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ కూడా ఇచ్చారు.

సర్వసాధారణం : చిన్నారులకు కాలానుగుణ వ్యాధులు, చిన్న చిన్న ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడడం సర్వసాధారణం. వీరి కోసం 11 రకాల మందులు ఉన్న కిట్లను కేంద్రాలకు సరఫరా చేశారు. మైలవరం ఐసీడీఎస్ పరిధిలోని ఇబ్రహీంపట్నం, మైలవరం, జి.కొండూరు మండలాల్లోని 243 కేంద్రాలకు వీటిని అందజేశారు. దీంతో 11 వేల మంది చిన్నారులకు ఆరోగ్య భద్రతపై భరోసా లభించింది. కిట్టులో గాయాలకు, చెవి పోటు, జ్వరానికి, దగ్గు, జలుబు, నీళ్ల విరేచనాలు తదితర వాటి నివారణకు ఉపయోగపడే మందులు ఉన్నాయి. అవి ఎలా పని చేస్తాయి? ఏ మోతాదులో ఉపయోగించాలో అవగాహన కల్పించారు.

కేంద్రాలపై పర్యవేక్షణ : ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో కార్యక్రమాలు పరిశీలిస్తున్నాం. చదువు, ఆటపాటలతో పాటు మౌలిక వసతులు కల్పిస్తున్నాం. చిన్నారుల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం ముందు చూపుతో ప్రతి కేంద్రానికి కిట్లు సరఫరా చేసింది. అవసరమైన సమయాల్లో తగిన మోతాదులో వాటిని వాడాలని కార్యకర్తలకు తెలియజేశాం. **- పుష్పలత, సీడీపీవో, మైలవరం**

ముఖ్యమంత్రి సహాయనిధితో పేద ప్రజలకు మేలు

మైలవరం, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా అందజేస్తున్న ఆర్థిక సాయంతో ఎంతో మంది పేదలకు మేలు కలుగుతోందని స్థానిక శాసన సభ్యుడు వసంత కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని 43 మందికి మంజూరైన చెక్కులను స్థానిక ఆయన కార్యాలయంలో లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. 30 మందికి రూ.9,23,564లు మంజూరు కాగా, మరో 13 మందికి రూ.20,02,578 విలువైన ఎల్ఓసీలను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

నేత్రదానం అభినందనీయం

జానకమ్మ, కృష్ణకుమారి (పాత చిత్రాలు)

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని తోటమూలకు చెందిన నాళ్ల కృష్ణకుమారి(74) మృతి చెందగా కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను శుక్రవారం విజయవాడ అగర్వాల్ కంటి ఆసుపత్రికి దానం చేశారు. లయన్స్ క్లబ్ ప్రతినిధి జి.కృష్ణారెడ్డి చొరవతో నేత్ర దానం ఆవశ్యకతను వివరించడంతో కుటుంబ సభ్యులు అంగీకరించారు.

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : తాను తనువు చాలించినా ఆ నేత్రాలు లోకాన్ని చూస్తూనే ఉండాలని ఓ వృద్ధురాలు భావించారు. ఇబ్రహీంపట్నానికి చెందిన పి.జానకమ్మ(70) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఆమె కుమారుడు రఘు తల్లి కోరిక మేరకు నేత్రాలను దానం ఇవ్వడానికి సిద్ధమై శంకర్ ఐ బ్యాంకుకు సమాచారమిచ్చారు. వైద్యులు వచ్చి తగిన జాగ్రత్తలతో వాటిని సేకరించి ఐ బ్యాంకుకు తరలించారు.

ఘనంగా వసంత పంచమి వేడుక

ఊటుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు

మైలవరం లీలావతి స్కూల్‌లో సరస్వతీ దేవి పూజ

మైలవరం, న్యూస్‌టుడే : వసంత పంచమిని పురస్కరించుకుని స్థానిక లీలావతి పాఠశాలలోని విద్యార్థులతో సరస్వతీ దేవికి పూజలు చేయించారు. వసంత పంచమి విశిష్టతను ప్రధానోపాధ్యాయుడు ఉడతా లక్ష్మీనారాయణ వివరించారు.

ఎన్టీటీపీఎస్ ఏ- కాలనీలో..

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని పలు గ్రామాల్లో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. పెనుగొలనులో అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు కార్యకర్తల ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం చేశారు. ఊటుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో వాసవీ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో సరస్వతీ దేవి విగ్రహానికి పూజలు నిర్వహించారు. విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు ఇచ్చారు.

పెనుగొలనులో చిన్నారులకు అక్షరాభ్యాసం

రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు లోకేశ్ కృషి

మైలవరంలో కేకు కోస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

తిరువూరులో ద్విచక్ర వాహన ర్యాలీ

చిలుకూరు అంగన్‌వాడీ కేంద్రంలో..

ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు మంత్రి నారా లోకేశ్ విశేషంగా కృషి చేస్తున్నారని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేకులు కోసి బాణసంచా కాల్చారు. పలు చోట్ల రక్తదాన శిబిరాలు, అన్నదానాలు, వస్త్ర దానాలు చేశారు. **- న్యూస్‌టుడే, బృందం**

విస్సన్నపేట తెదేపా కార్యాలయంలో రక్తదాన శిబిరం

గంపలగూడెంలో..

ఎ.కొండూరులో..

గొల్లపూడిలో కూటమి నాయకులు

నాగులూరులో..

కొండపల్లిలో అన్నదానం

కవులూరులో..

ప్రకటన

మా క్లయింట్లు, 1) ఇదుపులపాటి వర్జిని, భర్త: లేటు నాగ మల్లేశ్వరరావు, 2) ఇదుపులపాటి లావణ్య, తండ్రి: లేటు నాగ మల్లేశ్వరరావు, 3) ఇదుపులపాటి జితేంద్రనాద్, తండ్రి: లేటు నాగ మల్లేశ్వరరావు, నివాసం: ఫ్లాటు నెం. 401, శ్రీ ఆంజనేయ రెసిడెన్సీ, గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, ఎన్.టి.ఆర్. జిల్లా వారల సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

ఈ దిగువ దాఖలా షెడ్యూలు ఆస్తులను పార్టీషను మరియు డిక్లరేషను గురించి మా క్లయింట్లు ప్రతివాదులైన 1) ఇదుపులపాటి ఉమా మహేశ్వరరావు, 2) ఇదుపులపాటి రిషిత, 3) ఇదుపులపాటి తనుష్య, (మైనరు అయినందున ఈమె తండ్రి గార్డియను ఇదుపులపాటి ఉమా మహేశ్వరరావు) మరియు 4) ఇదుపులపాటి నాగరత్నం వారిపై శ్రీయుత 13వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, విజయవాడలో ఓ.ఎస్. నెం. 198/2025దావాను వేయటం జరిగినది. సదరు దావా పెండింగులో వున్నది.

పై తెలిపిన దావా పెండింగులో వుండగానే ప్రతివాదులు అడుగులుగా మేర్లు మార్చుకొని దావా షెడ్యూలు ఆస్తులను విక్రయించుటకు ప్రయత్నించుచున్నారు. కావున షెడ్యూలు ఆస్తులను ఎవ్వరైనను క్రయం పొందిన యెడల అటువంటి విక్రయాలు చెల్లనేరవు మరియు మా క్లయింట్లను బైండవ్వజాలవు.

దావా షెడ్యూలు ఆస్తులు: అయిటం నెం. 1 : ఎన్.టి.ఆర్. జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, ఇబ్రహీంపట్నం గ్రామములో గల ఆస్తికి రీ. సర్వే నెం. 287/5ఎ, 287/5బి రు దాఖలా య. 0-67 సెంట్లు శేరీ మెరక భూమికి **హద్దులు: తూర్పు:** ఐ.వెంకట శివయ్య గారి భూమి, **దక్షిణం:** పోరంబోకు (బ్యాంకు), **పడమర:** సిహెచ్. శివరామయ్య గారి భూమి, **ఉత్తరము:** గాదిపాటి పకీరయ్య మరియు ఇతరుల భూమి.

అయిటం నెం. 2: ఎన్.టి.ఆర్. జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, ఇబ్రహీంపట్నం గ్రామములో గల ఆస్తికి రీ. సర్వే నెం. 316/1బి2 రు దాఖలా య. 0-56 సెంట్లు శేరీ మెరక భూమికి **హద్దులు: తూర్పు:** ఐ.సుబ్బారావు గారి భూమి, **దక్షిణం:** సిహెచ్.శివరామకృష్ణ మరియు ఇతరుల భూమి, **పడమర:** ఐ.రాధాకృష్ణమూర్తి గారి భూమి, **ఉత్తరము:** పి.సత్యనారాయణ మరియు ఇతరుల భూమి.

అయిటం నెం. 3: ఎన్.టి.ఆర్. జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి గ్రామ పంచాయతీలో చేరిన గుంటుపల్లి గ్రామములో గల ఆస్తికి రీ. సర్వే నెం. 217/1 రు దాఖలా య 1-00 సెంట్లు శేరీ మెరక భూమికి **హద్దులు: తూర్పు:** ఐ. సుబ్బారావు గారి భూమి, **దక్షిణం:** ఇరిగేషను బోదె, **పడమర:** ఐ. రాధాకృష్ణమూర్తి గారి భూమి, **ఉత్తరము:** ఐ.సుబ్బారావు గారి భూమి.

అయిటం నెం. 4: ఎన్.టి.ఆర్. జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి గ్రామ పంచాయతీలో చేరిన గుంటుపల్లి గ్రామములో గల ఆస్తికి రీ. సర్వే నెం. 36/2 రు దాఖలా పూరా య. 2-09 సెంట్లలో య. 0.52 సెంట్లు శేరీ మెరక భూమికి **హద్దులు: తూర్పు:** మారుపూడి విష్ణువర్ధనరావు గారి భూమి, **దక్షిణం:** మారుపూడి ప్రభాకరరావు గారి భూమి, **పడమర:** పెద్దిరెడ్డి నాగేశ్వరరావు గారి భూమి, **ఉత్తరము:** పెద్దిరెడ్డి వెంకట రామయ్య గారి భూమి.

అయిటం నెం.5: ఎన్.టి.ఆర్. జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి గ్రామపంచాయతీలో చేరిన గుంటుపల్లి గ్రామములో గల ఆస్తికి రీ. సర్వే నెం. 287/5, అసెస్‌మెంట్ నెం. 974, డోరు నెం. 6-96రు లోని చ.గ. 487.0రు ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** చెరుకూరి శివరామకృష్ణ గారి ఆస్తి, **దక్షిణం:** చెరుకూరి శివరామకృష్ణ గారి ఆస్తి, **పడమర:** దారి మరియు ఐ.రాధాకృష్ణమూర్తి గారి ఆస్తి, **ఉత్తరము:** ఐ.భాస్కరరావు గారి ఆస్తి.

అయిటం నెం. 6: ఎన్.టి.ఆర్. జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ రూరల్ మండలం, పైడూరుపాడు గ్రామపంచాయతీలో చేరిన పైడూరుపాడు గ్రామములో గల ఆస్తికి రీ. సర్వే నెం. 124/3 రు దాఖలా య. 1-26 సెంట్లు భూమికి **హద్దులు: తూర్పు:** పోరంబోకు, **దక్షిణం:** పంట కాలువ, **పడమర:** గొల్లపూడి కనకదుర్గాప్రసాద్ మరియు గొల్లపూడి ఏకనాద్ గార్ల భూమి, **ఉత్తరము:** గొల్లపూడి రాజారావు మరియు గొల్లపూడి రాజా నందిశర్మ గార్ల భూమి.

అయిటం నెం. 7: ఎన్.టి.ఆర్. జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి గ్రామపంచాయతీలో చేరిన గుంటుపల్లి గ్రామములో గల ఆస్తికి రీ. సర్వే నెం. 225 రు దాఖలా పూరా య. 1-71 సెంట్లలో య. 0.42 సెంట్లు శేరీ మెరక భూమికి **హద్దులు: తూర్పు:** డొంక, **దక్షిణం:** పెద్దిరెడ్డి కరుణశ్రీ గారి భూమి, **పడమర:** కాజ భూమి, **ఉత్తరము:** పెద్దిరెడ్డి శేషయ్య గారి భూమి.

కురేటి శ్రీనివాసరావు
వాదుల తరపు న్యాయవాది, విజయవాడ. సెల్: 88858 86659

నిర్వహణ లోపం.. పర్యవేక్షణ శూన్యం

తిరువూరు, న్యూస్‌టుడే

శిథిలావస్థకు చేరిన పంచాయతీ రాజ్, రోడ్లు, భవనాల శాఖ బంగ్లా

తిరువూరు పట్టణంలో రూ.కోట్లు ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ ఆస్తులపై పర్యవేక్షణ లేక శిథిలావస్థకు చేరుకున్నాయి. ఒకప్పుడు ప్రజలకు సేవలందించేందుకు వినియోగించిన కార్యాలయ భవనాలు నేడు పాడు పడిపోతున్నాయి. సరైన నిర్వహణ, కాలనుగుణంగా మరమ్మతులు చేపట్టక పోవడంతో ప్రస్తుతం అధ్వానంగా తయారయ్యాయి. పలు శాఖలకు చెందిన భవనాలు కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. కొన్ని చోట్ల తలుపులు, కిటికీలు తెగిపోయి, లోపల చెత్త చెదారం, ముళ్ల పొదలు పెరిగాయి.

ఇందుకు కారణం..

ఇవి వినియోగంలో లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయ లోపం, బాధ్యతయుత పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి శిథిలావస్థలోని ప్రభుత్వ ఆస్తులపై సమగ్ర సర్వే నిర్వహించాలని, వాటి పరిస్థితిని అంచనా వేసి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అవసరం లేని భవనాలను ఇతర శాఖలకు కేటాయించడం లేదా ప్రజాప్రయోజనాలకు వినియోగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇలా నిర్లక్ష్యంగా వదిలేస్తే రూ.కోట్లు ప్రజాధనం వృథా కావడంతో పాటు భవనాలు కూలిపోయి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

ఆక్రమణలతో సరి.. చర్యలేవి మరి?

విస్సన్నపేట, న్యూస్‌టుడే

కొండపర్వ మెరకలు నుంచి నూజివీడు రోడ్డు పక్కగా రాణి గారి ఫంక్షన్ హాల్ నుంచి సత్తుపల్లి రహదారి వరకు విస్సన్నపేట పరిధిలో 2 కి.మీ ప్రవహించే ఇసుకవాగు ఆక్రమణలతో నిండిపోయింది. దీంతో వానకాలం వరద నీరు సక్రమంగా పోయే మార్గం లేక మండల కేంద్రం ముంపునకు గురవుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పూర్వం ఇసుక వాగు ద్వారా వరద మొత్తం గ్రామంలోని పెద్ద చెరువులోకి ప్రవహించేది. కాలక్రమేణా వాగు నిర్వహణను అధికారులు పట్టించుకు పోవడంతో ఆక్రమణలతో పాటు పిచ్చి చెట్లు, పొదలు అల్లుకుపోయి అడవిని తలపిస్తోంది. ప్రతి ఏటా వరదలు పోటెత్తి పట్టణంలోని తిరుపతమ్మ పేటని ముంచెత్తడంతో సుమారు 100 కుటుంబాల వారు ముంపునకు గురికావాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు.

కట్టను ఎత్తు పెంచితే.. దీని పరిధిలో 1000 ఎకరాల ఆయకట్టు ఉంది. పేద ప్రజలు ఎక్కువగా సేద్యంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇసుక వాగులోని ఆక్రమణలను తొలగించి జంగిల్ క్లియరెన్స్ చేస్తే విస్సన్నపేటకు ముంపు ప్రమాదం తప్పుతుంది. ఆయకట్టుకు పుష్కలంగా సాగునీరు అందుతుందని నివాసితులు, సాగుదారులు అభిప్రాయ పడుతున్నారు. ఇసుక వాగు దక్షిణం వైపు కట్టను ఎత్తు పెంచి రహదారి వేస్తే విస్సన్నపేట పరిధిలోని కమ్మటూరు, గొల్లగూడెం, నిమ్మతోట బజారు, నందేటి వారి బజారు ప్రజలు సత్తుపల్లి రోడ్డుకు చేరడానికి వీలుగా ఉంటోంది. రహదారి నిర్మించడం ద్వారా కట్ట ఎత్తు పెరిగి పంట పొలాలు ముంపు బారిన పడకుండా కాపాడవచ్చని ఆయకట్టు రైతులు తెలుపుతున్నారు.

అడవిని తలపిస్తున్న విస్సన్నపేట పరిధిలోని ఇసుక వాగు

రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

గుంటుపల్లి (ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే : రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఎస్‌సీఆర్ ఎంప్లాయీస్ సంఘ్ డిప్యూటీ కార్యదర్శి, వ్యాగన్ వర్కు షాపు శాఖ కార్యదర్శి గద్దా సురేష్ తెలిపారు. గుంటుపల్లి వ్యాగన్ వర్కుషాపు ఎంప్లాయీస్ సంఘ్ శాఖ నూతన ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కె.కిశోర్, పి.బి సుబ్రహ్మణ్యంల అభినందన సభ వ్యాగన్ వర్కుషాపు సంఘ్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనకు సంఘ్ రాజీలేని పోరాటాలను సాగించి ఫలితాలు సాధించిందని వివరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు కార్మికుల హక్కుల సాధనకు కృషి చేస్తూ తమ కార్మిక సంఘానికి పేరు తీసుకురావాలని కోరారు. నాయకులు దాసరి డేవిడ్ రాజ్, విమల్‌సాయి, శివనాగేశ్వరరావు తదితరులు మాట్లాడారు. అనంతరం నూతనంగా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వారిని నాయకులు, కార్మికులు ఘనంగా సత్కరించారు.

కిశోర్, సుబ్రహ్మణ్యంలను సత్కరిస్తున్న నాయకులు

ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని వినతి

కోడూరు(ఎ.కొండూరు), న్యూస్‌టుడే : మండలంలోని కోడూరులో ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రామ్‌ప్రదీప్, డి.శరత్ బాబు, ఉపాధ్యాయులు వి.తేజస్విని, టి.సుప్రియ, బి.నాగేంద్రరావు ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. 2026-27 విద్యా ఏడాదిలో విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించి కరపత్రాలు అందించారు.



విద్యార్థులు, తల్లిదండ్రులకు కరపత్రాలు అందిస్తున్న ఉపాధ్యాయులు

'శివుని గుడి వద్ద అన్యమత ప్రార్థనలు తగదు'

విస్సన్నపేట, న్యూస్‌టుడే : కొండపర్వలోని వృద్ధాశ్రమాన్ని నిర్వాహకులు నాగరాజు, అనంత రాణి పట్టించుకోకుండా, అందులో సొంత వ్యాపారం నిర్వహిస్తున్నారని గ్రామస్థులు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా ప్రసిద్ధ శివుడి గుడి వద్ద అన్యమత ప్రార్థనలు నిర్వహిస్తూ ప్రజల ఐక్యతకు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఏవో ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు.

నేతాజీ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

మైలవరం, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఉప ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డి తెలిపారు. నేతాజీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కళాశాలలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ అధికారి శివహరిప్రసాద్, ఉమామహేశ్వరరెడ్డి, కోఆర్డినేటర్ పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

కాచవరం ప్రాథమిక పాఠశాలలో ఫొటోలు ప్రదర్శిస్తూ..

మైలవరం: నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

గొల్లపూడి : ధైర్య సాహసాలు, పట్టుదలకు ప్రతీక నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గొల్లపూడిలోని ఆయన కార్యాలయంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి ఉమా ఘనంగా నివాళులర్పించారు.

గొల్లపూడిలో నివాళులర్పిస్తున్న ఉమా

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

ప్రతిజ్ఞ చేస్తున్న వెంకటరత్నం, రవికుమార్ తదితరులు

జి.కొండూరు, న్యూస్‌టుడే : బాల్య వివాహాలను నిర్మూలించి బాల్య వివాహాల రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దుకునేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు ఇవ్వాలని అంగన్‌వాడీ సిబ్బంది రమాదేవి పిలుపునిచ్చారు. వెలగలేరులో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రదర్శనలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాలతో వాటిల్లే నష్టాలను గ్రామస్థులకు వివరించారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి కిలారు వెంకటరత్నం, వీఆర్వో యాకుబ్, చిరుమామిళ్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

కొండపల్లి, న్యూస్‌టుడే : బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అన్నారు. కొండపల్లి మసీదు సెంటర్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. అనంతరం మసీదు సెంటర్ నివాసితులతో ప్రతిజ్ఞ చేయించారు.

వీధి వ్యాపారులు ఆర్థికంగా బలోపేతం కావాలి

తిరువూరు: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మెప్మా ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఆత్మ నిర్భర్ నిధి 2.0 కార్యక్రమం నిర్వహించారు. ఇందులో కమిషనర్ మనోజ మాట్లాడుతూ ప్రధాన మంత్రి స్వనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకుని వీధి వ్యాపారులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆమె కోరారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపడితే దిగుబడి

జి.కొండూరు, న్యూస్‌టుడే : పూత, పిందె దశలోని మామిడి పంటకు సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడి సాధించవచ్చని నూజివీడు మామిడి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ బి.కనకమహాలక్ష్మి తెలిపారు. చెవుటూరు, కోడూరులోని మామిడి తోటలను ఆమె శుక్రవారం పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.

పశు ఆరోగ్య వైద్య శిబిరం ప్రారంభం

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : మూలపాడు పశు వైద్యశాల వద్ద శుక్రవారం జరిగిన పశు ఆరోగ్య వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచి భాగ్యలక్ష్మి, మూలపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు గరికపాటి శ్రీను ప్రారంభించారు. పశు వైద్యురాలు శైలుమాధురి, సిబ్బంది నరేంద్ర, సాయి, కుటుంబరావు పాల్గొన్నారు.

కొండపల్లి, న్యూస్‌టుడే : జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా టీకాల కార్యక్రమాన్ని కొండపల్లి పశు వైద్యశాలలో శుక్రవారం నిర్వహించారు. పురపాలిక సంఘ ఛైర్మన్ చిట్టిబాబు, వైస్ ఛైర్మన్ శ్రీను, వైద్యులు ఎం.హనుమంతరావు, శ్రీనివాసరావు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
యస్‌యంఇ గన్నవరం బ్రాంచి (63643), డోర్ నెం:8-128, మొదటి అంతస్థు, రాయ్ నగర్, గన్నవరం, కృష్ణా జిల్లా-521101.

స్వాధీనత ప్రకటన
APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు))

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్, యస్‌యంఇ గన్నవరం బ్రాంచి, గన్నవరం [illegible] సెక్షన్ 13(2) [illegible] తేది 06-09-2025 నాటికి మొత్తము బకాయి రూ.1,56,26,636/- (అక్షరాల ఒక కోటి యాభై ఆరు లక్షల ఇరవై ఆరు వేల ఆరు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) (లోన్ అకౌంట్ నెం: 33745467145, 40582694665) [illegible] శ్రీ కొమ్ము శివ దుర్గా ప్రసాద్, తండ్రి: కె.వి రంగారావు, డోర్ నెం:1-2, [illegible] జి.కొండూరు మండలం [illegible] డోర్ నెం:64-4-2, [illegible] విజయవాడ [illegible] ది:06-09-2025 [illegible] జారీచేయడమైనది.

[illegible] 13(4) [illegible] 2002 [illegible] ది:20-01-2026 [illegible]

[illegible] ది.06-09-2025 నాటికి రూ.1,56,26,636/- (అక్షరాల ఒక కోటి యాభై ఆరు లక్షల ఇరవై ఆరు వేల ఆరు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) [illegible]

[illegible] సెక్షన్(8) [illegible] సెక్షన్ 13 [illegible]

స్థిరాస్తి వివరణ

ప్రాపర్టీ నెం.1: కృష్ణా జిల్లా, విజయవాడ [illegible] డోర్ నెం.54-14-132 [illegible] 613.3 చ.గజాల [illegible] 5379/1978, తేది:25-11-1978 [illegible]

ప్రాపర్టీ నెం.2: కృష్ణా జిల్లా [illegible] డోర్ నెం.54-14-132 [illegible] 373 చ.గజాల [illegible] శ్రీమతి కొమ్ము శ్రీలక్ష్మి [illegible] 6476/1979, తేది:24-09-1979 [illegible]

తేది : 20-01-2026
ప్రదేశం : గన్నవరం

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

ఉత్తమ బీఎల్వో సుధశ్రీ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పెనుగంచిప్రోలుకు చెందిన వీఆర్వో పర్సా సుధశ్రీ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ బూత్ లెవల్ అధికారిణి(బీఎల్వో)గా ఎంపిక య్యారు. ఓటర్ల నమోదు, ఇతర ఎన్నికల ప్రక్రియలో అత్యుత్తమంగా పని చేసినందుకు ఆమెను రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక చేశారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఫిబ్రవరి 25న నిర్వహించనున్న ఓటరు దినోత్సవ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమెకు పురస్కారాన్ని అందజేయనున్నారు. గతంలో మండల, జిల్లా స్థాయిలో ఉత్తమ బీఎల్వోగా ఎంపికయ్యారు. నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, తహసీల్దారు శాంతలక్ష్మి సుధశ్రీని అభినందించారు.

తిరుపతమ్మ కల్యాణానికి గోటి తలంబ్రాలు సిద్ధం

ఆలయంలో తలంబ్రాలు కలుపుతున్న మహిళలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: శ్రీగోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి కల్యాణ మహోత్సవానికి గోటి తలంబ్రాలను సిద్ధం చేశారు. ఫిబ్రవరి ఒకటో తేదీ రాత్రి 9 గంటలకు అమ్మవారి కల్యాణం జరగనుంది. దీని కోసం గ్రామంలోని మహిళలు గోటితో వడ్లను వలిచి తలంబ్రాలు సిద్ధం చేశారు. వీటిని శుక్రవారం స్థానిక అమ్మవారి విడిది మండపం వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా మహిళలు అమ్మవారి ఆలయం వద్దకు తీసుకెళ్లారు. అనంతరం ముత్తయిదువలందరూ కలిసి తలంబ్రాలు బియ్యం కలిపారు. వీటిని అమ్మవారి కల్యాణంలో వినియోగిస్తారు. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు కనగనరపు వెంకటేశ్వర శాస్త్రి, కల్లూరి శ్రీవాణి, అధికారులు, సర్పంచి వేల్పుల పద్మకుమారి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి అమ్మవారి చిత్రపటం ఇస్తున్న ఈవో మహేశ్వరరెడ్డి, కమిటీ సభ్యుడు రమేష్‌బాబు

దేవాదాయ శాఖ మంత్రికి ఆహ్వానం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి వివాహ మహోత్సవానికి రావాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఈవో మహేశ్వరరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యుడు చుంచు రమేష్‌బాబు ఆహ్వాన పత్రిక అందజేశారు. తాడేపల్లిలో శుక్రవారం ప్రత్యేకంగా ఆయనను ఇంటి వద్ద కలిసి ఆహ్వాన పత్రిక, అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు, వేదపండితులు వేద ఆశీర్వచనాలు ఇచ్చారు. అనంతరం విజయవాడలో పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబును కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. కార్యక్రమంలో ఆలయ ఈఈ రమాదేవి, ఏఈవో జంగం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందన: ❖ పట్టణంలోని శాంతి నగర్‌లో మురుగు కాల్వలు పూర్తిగా నిండి దుర్వాసన వస్తోందని, దీనివల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణరావుకు తెలియజేశారు. ఆయన స్పందించి డ్రెయిన్లలో పూడిక తీయించారు.

? పట్టణంలోని తొర్రగుంటపాలెంలో పలుచోట్ల వీధిలైట్లు సరిగా వెలగకపోవడంతో రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేశారు. ✔ వెంటనే సిబ్బందితో మరమ్మతులు చేయిస్తామన్నారు. - న్యూస్‌టుడే, జగ్గయ్యపేట గ్రామీణం

మహిళల సాధికారతే సమాజాభివృద్ధికి మూలం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వత్సవాయి గ్రామంలో బి.వెంకటేశ్వర్లు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం శుక్రవారం ప్రారంభించారు. భవిష్యత్తులో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

దారి పొడవునా ఇసుక.. కళ్లు కనిపించక!

న్యూస్‌టుడే, పెనుగంచిప్రోలు

మున్నేరు కాజ్‌వేపై..

మున్నేరు కాజ్‌వేపై ఇసుక ప్రమాదకరంగా ఉంది. నది నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తున్న సమయంలో కనీస జాగ్రత్తలు తీసుకోకపోవటం జనం ప్రాణాల మీదకు తీసుకొస్తోంది. ట్రాక్టరు ట్రక్కుకు మించి లోడింగ్ చేస్తూ కనీసం పరదాలు కప్పకుండానే రవాణా చేస్తుండటం వల్ల ఇసుక రోడ్డుపై పడుతోంది. ఆ సమయంలో రోడ్డుపై వెళ్తున్న వారి కళ్లల్లో పడుతుండటంతో ఇబ్బందిపడుతున్నారు. ద్విచక్ర వాహనదారుల కళ్లల్లో ఇసుకపడి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గాలి వీచినప్పుడు దారిలో పడిన ఇసుక రేణువులు కళ్లల్లో పడుతున్నాయి. సాధారణంగా ట్రక్కు ఎత్తు వరకే నింపి దానిపై పరదాలు కప్పితే రోడ్డుపై పడకుండా ఉంటుంది. కానీ ఎక్కువ లోడ్ చేస్తుండటంతో ఇసుక మున్నేరు కాజ్‌వేపైన, అప్రోచ్‌రోడ్డు, పాతవేమరం రోడ్డుపైన పడి పేరుకుపోతోంది. కాజ్‌వే నుంచి వేమవరం వైపు రోడ్డు మలుపు వద్ద ఇసుక ఎక్కువగా ఉండి అత్యంత ప్రమాదకరంగా మారింది. ఖమ్మం, ఎన్టీఆర్ జిల్లాల నుంచి ఈరోడ్డులో పెనుగంచిప్రోలు అమ్మవారి ఆలయానికి భక్తులు వస్తుంటారు. రోడ్డు మలుపులో ఇసుక ఉండటం వల్ల తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్రవాహనాలు జారి చోదకులు కిందపడుతుండటంతో అనేక మంది క్షతగాత్రులుగా మారుతున్నారు. ఈ రోడ్డు మలుపులో ఎదురవుతున్న సమస్యలను పరిశీలించి మాజీ ఎమ్మెల్సీ తొండెపు దశరథజనార్దన్ పలు సూచనలు చేసినా ఇప్పటికీ అధికారుల్లో కదలిక లేదు. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే పెనుగంచిప్రోలు గ్రామంలో ఇసుక ట్రాక్టర్లతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. తిరుపతమ్మ ఆలయానికి వచ్చే యాత్రికుల వాహనాలతో రద్దీగా ఉండే శుక్ర, ఆదివారాల్లోనూ ట్రాక్టర్లు ప్రమాదకరంగా నడుపుతున్నారు. పోలీసు, ఆర్‌అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

వినతిపత్రం పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య

పల్లగిరి(నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తోందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం పల్లగిరి గ్రామంలో పల్లగిరి, కమ్మవారిపాలెం, రాఘవాపురం గ్రామాల సమస్యలపై ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలో జలజీవన్ మిషన్ ద్వారా 28 పనులు ఎల్‌ఎస్‌ఆర్ సంస్థ గుత్తేదారు వదిలేశారని, దీని వల్ల తాగునీటి సమస్య తీరలేదన్నారు. ఈ సంస్థ టెండరును రద్దుచేసి మళ్లీ టెండర్లు పిలిచి పనులు పూర్తిచేయాలని కలెక్టర్, ఎంపీ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లానన్నారు. పెండింగ్‌లో ఉన్న పక్కాగృహాల బిల్లుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏడాదిన్నర పాలనలోనే రూ.80 లక్షల అభివృద్ధి పనులు చేశామన్నారు. గ్రామంలో రేషన్ బియ్యం, సరకులను డీలర్ సక్రమంగా ఇవ్వక ఇబ్బంది పడుతున్నామని బాధితులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సమస్యను జేసీ దృష్టికి తీసుకెళ్తానని, ఫిబ్రవరి 1 నుంచి రేషన్‌కార్డు లబ్ధిదారులందరికీ సక్రమంగా సరకులు పంపిణీ చేస్తామని తహసీల్దారు ఎన్.సురేష్‌బాబు స్పష్టంచేశారు. కొత్తగా ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాల్లో తప్పులు సవరించాలని రైతులు కోరారు. పైలట్ ప్రాజెక్టు ద్వారా తాగునీరు మురికిగా వస్తున్నాయని కొందరు ఫిర్యాదు చేశారు. కమ్మవారిపాలెం ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా మార్చాలని, గ్రామంలో కొత్తగా ట్యాంకు నిర్మించిన నిరుపయోగంగా మారిందని తెదేపా నాయకులు కోటేశ్వరరావు, సాంబశివరావు, వెంకటరమణ, ఆశా ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎంపీడీవో ఆర్‌ఎస్ ప్రసాదరావు, గృహనిర్మాణ శాఖ ఏఈ వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ డీఈఈ రమేష్, పీఏసీ నేత రామ్‌జీ, ఏపీవో శరత్‌బాబు, రూరల్ విద్యుత్తు ఏఈ పూర్ణచంద్రరావు, తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, గద్దె సురేష్, తెదేపా నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి యువనేత లోకేశ్ కృషి

లోకేశ్ జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, వైద్యులు, సిబ్బంది

నందిగామ, కంచికచర్ల, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధికి యువనేత రాష్ట్ర ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్ ఎంతో కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో, వంద పడకల ప్రభుత్వ వైద్యశాలలో లోకేశ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ మనబోతుల శ్రీరామ్, ఏరియా వైద్యశాల కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, సూపరింటెండెంట్ సత్యనారాయణ ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు. కంచికచర్లలో సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొని 45 కేజీల కేకు కోసి పంచారు. కోగంటి బాబు, నాయకులు పాల్గొన్నారు.

చందర్లపాడు: తెదేపా కార్యాలయంలో ఎన్ఎస్పీ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు కేక్ కోసి పంపిణీ చేశారు. నాయకులు సుధాకర్, సాంబశివరావు, సోమేశ్వరరావు, శ్రీనివాసరావు, నూకయ్య, షేక్ సైదా, విశ్వనాథం, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

నందిగామ గ్రామీణం: చందాపురం, రాఘవాపురం, పల్లగిరి గ్రామాల్లో పలు చోట్ల కేకులు కోసి పంచారు. పల్లగిరిలో ప్రభుత్వ విప్ సౌమ్య, నాయకులు పాల్గొన్నారు. నందిగామ కౌన్సిలర్ అమరయ్య లచ్చపాలెం వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. దుర్గానగర్ కనకదుర్గమ్మ దేవాలయంలో దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీరామ్ అర్చన చేయించారు.

జగ్గయ్యపేటలో రక్తదాన శిబిరం

రక్తదానం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తనయుడు శ్రీరాం కృష్ణపవన్, పాల్గొన్న నెట్టెం, తాతయ్య తదితరులు

జగ్గయ్యపేట గ్రామీణం: మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉక్కు కళా వేదికలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం, తెదేపా సమన్వయ కమిటీ సభ్యుడు శ్రీరాం చిన్నబాబు ముఖ్యఅతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి రక్తదాతలను అభినందించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని 50 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మల్లెల సీతమ్మ, నూకల కుమార్‌రాజా, మేక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నందిగామకు డయాలసిస్ సెంటర్

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ వంద పడకల ప్రభుత్వ వైద్యశాలకు డయాలసిస్ కేంద్రాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలోని ప్రధానమంత్రి జాతీయ డయాలసిస్ (ఎన్‌హెచ్‌ఎమ్-పీఎమ్ఎన్‌డీపీ)కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ఆరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో డయాలసిస్ కేంద్రాలు మంజూరు చేశారు. శుక్రవారం ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య విలేకరులతో మాట్లాడుతూ డయాలసిస్ కోసం విజయవాడ, గుంటూరుకు వెళ్లకుండా ఇక్కడే చేయించుకోవచ్చని చెప్పారు. ప్రధానమంత్రి మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు సౌమ్య కృతజ్ఞతలు చెప్పారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం

నందిగామ గ్రామీణం: పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం రాఘవాపురం, పల్లగిరి, చందాపురం గ్రామాల్లో విలేజ్‌క్లినిక్ భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఒక్కో భవనం నిర్మాణానికి రూ.36 లక్షలు మంజూరు చేశారు. నియోజకవర్గంలో రూ.11 కోట్లతో 16 విలేజ్‌క్లినిక్ భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, సొసైటీ అధ్యక్షుల సాంబశివరావు, సురేష్, వైద్యాధికారులు విజయకృష్ణ, గౌతమి, తహసీల్దారు సురేష్‌బాబు, ఎంపీడీవో ప్రసాదరావు, సీహెచ్‌వోలు, నాయకులు పాల్గొన్నారు.

13 మంది జూదరుల అరెస్టు

కంచికచర్ల, న్యూస్‌టుడే: స్థానిక వాటర్ ప్లాంట్ బజారులోని ఓ ఇంటిలో నిర్వహిస్తున్న జూద శిబిరంపై పోలీసులు శుక్రవారం దాడిచేసి 13 మందిని అదుపులోకి తీసుకొన్నారు. వారి నుంచి రూ. 28,750 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పి. విశ్వనాథ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కట్టంగూరు: విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై నల్గొండ జిల్లా కట్టంగూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చందర్లపాడు మండలం కోనాయిపాలేనికి చెందిన గడ్డం వెంకట్(29) మృతిచెందారు. హైదరాబాద్‌లో కారుడ్రైవర్‌గా పనిచేస్తున్న వెంకట్ స్వగ్రామం నుంచి గురువారం రాత్రి హైదరాబాద్‌కు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ఈయన ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మృతిచెందారని ఎస్‌ఐ రవీందర్ తెలిపారు.

నరకం చూడాలంటే.. ఆ దారిలో ప్రయాణించాల్సిందే

చందర్లపాడు, నందిగామ గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బీ రహదారి అధ్వానంగా మారింది. గుంతలు పడి, అంచులు కుంగిపోయి, పగుళ్లు ఏర్పడి రాకపోకల్లో వాహనదారులు నరకం చూస్తున్నారు. రాష్ట్ర రహదారిగా ప్రకటించినప్పటి నుంచి నేటివరకు అభివృద్ధి చేపట్టలేదు. తూతూమంత్రంగా మరమ్మతులు చేస్తున్నారు. దుమ్ము లేచి కళ్లలో పడుతోందని, ప్రయాణం కష్టతరం అవుతుందని ద్విచక్ర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 9వ నెంబరు నుంచి 14వ నెంబరు మైలు రాయి వరకు రోడ్డు అభివృద్ధికి రూ.2.85 కోట్లు మంజూరైనట్లు ప్రకటించి నెలలు గడుస్తున్నా పనులు చేపట్టలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినా రహదారి అభివృద్ధిపై దృష్టి సారించకపోవటంపై వాహనచోదకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, చందర్లపాడు

చందర్లపాడు సమీపంలో రహదారిపై గుంతలు

జీతాల్లేవ్.. వసతుల్లేవ్!

నెలల తరబడి చేసిన పనికి జీతాలు రాకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని పలు పంచాయతీల్లో కార్మికులకు 4 నుంచి 6 నెలల జీతాల బకాయిలు ఉన్నట్లు కార్మిక సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. అపరిశుభ్రత ప్రాంతాల్లో పని చేసే కార్మికులకు కల్పించాల్సిన వసతులను గ్లౌజులు, మాస్కులు ఇవ్వకుండా కేవలం రెండు జతల యూనిఫాం అందించి గుత్తేదారు చేతులు దులుపుకుంటున్నారు. కంచికచర్లలో 65 మంది, గొల్లపూడిలో 240 మంది, చిల్లకల్లులో 14 మంది పారిశుద్ధ్య కార్మికులకు కొన్ని నెలలుగా వేతనాలు పడలేదు. జీతాలు సకాలంలో రాకపోవడంతో కుటుంబ పోషణ ఇబ్బందికరంగా ఉందని కార్మికులు వాపోతున్నారు. సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో తాము తరచూ జబ్బుల బారిన పడుతున్నామని వాపోతున్నారు. - కంచికచర్ల, న్యూస్‌టుడే

కంచికచర్లలో గ్లౌజులు, మాస్కులు లేకుండానే విధులు..

అమ్మవారి భజనలో పాల్గొన్న దీక్షాస్వాములు

వైభవంగా అమ్మవారి భజన

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రంగుల మండపం వద్ద శ్రీరాం బ్రదర్స్ ఆధ్వర్యంలో తిరుపతమ్మతల్లి అమ్మవారి భజన కార్యక్రమాన్ని ఉత్సవ సేవకులు వైభవంగా నిర్వహించారు. రేపల్లె గురుస్వామి ఎన్.వి.స్వామి అమ్మవారి పాటలతో భక్తులను మంత్రముగ్ధులను చేశారు. అమ్మవారి చరిత్రను నాటక రూపంలో కళ్లకు కట్టినట్లు చూపించారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, శ్రీరాం చిన్నబాబు, రంగాపురం రాఘవేంద్ర, చుంచు రమేష్, తదితరులు పాల్గొన్నారు. కాగా అమ్మవారికి అయ్యప్ప స్వామి దేవాలయం తరఫున సభ్యులు పసుపు, కుంకుమ, పట్టువస్త్రాలు, స్వీట్లు, పూలు, పండ్లతో సారె సమర్పించారు.

వసంత పంచమి వేడుకలు

పెనుగంచిప్రోలు: చిన్నారితో అక్షరాభ్యాసం చేయిస్తున్న రవికుమార్

జగ్గయ్యపేట రూరల్: పూలతో అలంకరించిన శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారు

కంచికచర్ల: ప్రత్యేక అలంకరణలో మహాలక్ష్మి అమ్మవారు

నందిగామ గ్రామీణ: సరస్వతీమాతను దర్శించుకున్న భక్తులు

వసంత పంచమి వేడుకలు పురస్కరించుకొని నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లోని ఆలయాల్లో సరస్వతి మాతకు పూజలు చేశారు. పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. పలు పాఠశాలల్లోనూ వేడుకలు నిర్వహించారు.
- న్యూస్‌టుడే యంత్రాంగం

నందిగామ గ్రామీణ: పుష్పాలంకరణలో మాలికాపురత్తమ్మ

అవగాహనతో నేరాలకు అడ్డుకట్ట

పరిటాల (కంచికచర్ల): అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై నాని నరేందర్ సూచించారు. సైబర్ నేరాలు జరిగే తీరుపై స్థానిక ప్రజలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లాటరీలు, బహుమతులు వచ్చాయంటూ కాల్స్‌ను నమ్మవద్దని చెప్పారు. అపరిచితులకు బ్యాంకు ఖాతా నంబరు, ఓటీపీ వంటివి చెప్పకూడదని, ఏదైనా నేరం జరిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి

గంద్రాయిలో ..

స్టీల్ ప్లాంట్ నేతాజీ పార్కులో..

నందిగామ: సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఏసీపీ తిలక్



నందిగామ: మాట్లాడుతున్న న్యాయవాది నారాయణరావు పక్కన న్యాయమూర్తి రియాజ్

నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో శుక్రవారం పాఠశాలలు, కార్యాలయాల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. - న్యూస్‌టుడే యంత్రాంగం

నందిగామ: నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

వ్యాపారిని మభ్యపెట్టి.. నగల చోరీ

మధిర పట్టణం, న్యూస్‌టుడే: ముగ్గురు మహిళలు.. బంగారం కొనుగోలు చేసేందుకు వచ్చినట్లుగా నటించి కొన్ని నగలు చోరీచేసి చిన్నగా జారుకున్నారు. దొంగిలించిన నగలను విక్రయించేందుకు వచ్చి మరుసటి రోజే పోలీసులకు పట్టుబడ్డారు. పట్టణ సీఐ రమేష్ కథనం ప్రకారం.. మధిరలోని అంబేడ్కర్ కూడలి సమీపంలో ఉన్న వెంకటరమణ జ్యుయలర్స్ దుకాణంలోకి గురువారం మధ్యాహ్నం నందిగామకు చెందిన ముగ్గురు మహిళలు వచ్చి చెవి జుంకాలు చూపించమని అడిగి పలురకాల మోడళ్లు చూస్తున్నట్లు నటించారు. ఈ నేపథ్యంలో కొన్ని దొంగిలించి తమకు ఆ నగలు నచ్చలేదంటూ ఉడాయించారు. అనంతరం చోరీ ఉదంతాన్ని సీసీ కెమెరాలోనూ గుర్తించిన యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీ చేసిన ముగ్గురు మహిళలు తిరిగి శుక్రవారం ఆ నగలను విక్రయించేందుకు వచ్చి మధిరలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఎస్సై నవిత గుర్తించారు. వారిని తనిఖీ చేయడంతో అపహరించిన నగలతో పట్టుబడ్డారు. నిందితులను పట్టుకున్న పట్టణ ఎస్సై కిషోర్ కుమార్, ఎస్సై నవితను సీఐ అభినందించారు. నిందితులు గతంలోనూ ఇలాంటి చోరీలకు పాల్పడ్డారని ఆయన తెలిపారు. పట్టణంలోని బంగారు దుకాణాల యజమానులంతా సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయం

తోపుడు బండ్లు పంపిణీ చేస్తున్న సంస్థ ఛైర్మన్ రవికుమార్, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: చేతన ఫౌండేషన్ ఛైర్మన్ వెనిగళ్ల రవికుమార్-రేణుక దంపతులు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం కొనియాడారు. పట్టణంలోని శ్రీశుభమస్తు కల్యాణ మండపంలో చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఎన్ఆర్ఐ వెనిగళ్ల రవికుమార్-రేణుక దంపతుల ఆధ్వర్యంలో కాకతీయ కమ్మ సేవా సమితి సౌజన్యంతో రూ.5 లక్షల విలువైన వస్తువులను ఉచితంగా పంపిణీ చేశారు. 20 మంది చిరు వ్యాపారులకు తోపుడుబండ్లు, ఆరుగురు పేద మహిళలకు కుట్టు మిషన్లు, వెట్ గ్రైండర్లు అందించారు. శ్రీరాం తాతయ్య, నెట్టెం రఘురాంలు ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. సంస్థ ఛైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ 2016లో చేతన ఫౌండేషన్‌ను ప్రారంభించామని, దీని ద్వారా దేశంలో నిరుపేదల ఆకలి తీర్చడంతో పాటు విద్యార్థుల చదువుకు చేయూత అందిస్తున్నామన్నారు. సంస్థ ద్వారా దేశంలో సుమారు 1.14 లక్షల మంది చిరు వ్యాపారులను ఆదుకొన్నామన్నారు. కార్యక్రమంలో కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు కొల్లి స్టాలిన్, కార్యదర్శి బొజ్జా రాజేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు కనపర్తి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

రూ.2.23 కోట్ల విలువైన చెక్కులందజేత

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వత్సవాయి గ్రామంలో శుక్రవారం కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు, రైతులకు పంట రుణాల పంపిణీ చేశారు. రూ.2.23కోట్ల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ముఖ్యఅతిథులుగా పాల్గొని చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వత్సవాయి మండలంలోని అన్ని సహకార సంఘాల అధ్యక్షుడు, నాయకులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న కృష్ణకుమారి

వీధి వ్యాపారులకు రుణాల పంపిణీ

నందిగామ, న్యూస్‌టుడే: ఆత్మ నిర్భర్ 2.0 పథకంలో వీధి వ్యాపారులకు రుణాలు పంపిణీ చేశారు. స్థానిక బాబూ జగ్జీవన్‌రాం ఫంక్షన్ హాలులో శుక్రవారం మెప్మా ఆధ్వర్యంలో 891 మంది వీధి విక్రయదారులకు రూ.2.24 కోట్లు రుణాలను మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 1465 మందికి రూ.4.13 కోట్లు రుణాలు పంపిణీ చేశారన్నారు. కార్యక్రమంలో దాసరి సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీరామ్, తెదేపా పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, మెప్మా డీపీఎం యూబీఏ సుగుణ, సీఎంఎం నిర్మలకుమారి, సీఓటీలు దుర్గ, పుల్లయ్య, ఆర్పీలు పాల్గొన్నారు.

భద్రత నిబంధనలు పాటించాలి

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న హైవే, టోల్ ప్లాజా, ట్రాఫిక్ అధికారులు

కీసర (కంచికచర్ల), న్యూస్‌టుడే : రహదారి భద్రత నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా భావించాలని ఎన్‌హెచ్‌ఏఐ పీడీ విద్యా సాగర్ అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా కీసర టోల్ ప్లాజా వద్ద వాహనదారులకు శుక్రవారం భద్రతపై అవగాహన కల్పించారు. హెల్మెట్ వినియోగం, సీటు బెల్టు ధరించడం వలన ఉపయోగాలను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వాహనదారులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. డీఎం సుమంత్, స్వర్ణ టోల్ ప్లాజా సీఓఎం రాజారావు, ట్రాఫిక్ ఎస్సై నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిపాలన అధికారిగా దుర్గామల్లేశ్వరి

జుజ్జూరు (వీరులపాడు), న్యూస్‌టుడే : వీరులపాడు మండల పరిపాలన అధికారిగా దుర్గామల్లేశ్వరి శుక్రవారం జుజ్జూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆమె కంచికచర్ల ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించారు.

విజయవాడ తూర్పు

బడ్జెట్ అంచనాలకు స్థాయీ సంఘం ఆమోదం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రూ.1968.02 కోట్ల అంచనాలతో కూడిన నగర పాలక సంస్థ 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ అంచనాలను స్థాయీ సంఘం సభ్యులు ఆమోదించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం స్థాయీ సంఘం సమావేశం నిర్వహించారు. పలు సవరణలు, పద్దుల్లో వివిధ మార్పులతో కౌన్సిల్‌లో ప్రవేశ పెట్టాలని అధికారులకు సభ్యులు సూచించారు. మరోవైపు 2025-26 ఆర్థిక సంవత్సర సవరణ బడ్జెట్‌ను రూ.1129.94 కోట్లకు ఆమోదించారు. నూతన ఆర్థిక సంవత్సర ప్రారంభ నిల్వను రూ.245.03 కోట్లుగా, అంతిమ నిల్వను రూ.115.03 కోట్లుగా లెక్కించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నగరాభివృద్ధితో పాటు, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నూతన ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. నగర స్వచ్ఛత, ప్రజారోగ్యానికి తగిన ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో వివిధ విభాగాల అధికారులు ఎ.రవీంద్రరావు, కె.అర్జునరావు, సత్యకుమారి, జి.సృజన, ఎ.శ్రీధర్, చంద్రశేఖర్, పి.వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

2026-27 ఏడాది బడ్జెట్ అంచనాలు (రూ.కోట్లలో)

ఆదాయం..	వ్యయం..
రెవెన్యూ రాబడి - 923.37	రెవెన్యూ ఖర్చులు- 798.98
క్యాపిటల్ - 971.09	క్యాపిటల్ - 1217.14
డిపాజిట్లు, అడ్వాన్సులు- 73.56	రుణాలు, తిరిగి చెల్లింపులు - 8.02
మొత్తం 1968.02	డిపాజిట్లు, అడ్వాన్సులు - 73.56

ప్రతి సమస్యకు పరిష్కారం : ఎమ్మెల్యే గద్దె

ప్రజలతో మాట్లాడుతున్న రామ్మోహన్

పటమట న్యూస్‌టుడే: ప్రజా దర్బార్‌లో ప్రజలు తెలియజేసిన ప్రతి సమస్యకు కూటమి ప్రభుత్వం తప్పనిసరిగా పరిష్కారం చూపుతుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. అశోక్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని చెప్పారు. కార్పొరేటర్లు, నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నైపుణ్య ప్రదర్శన.. బహుమతుల సాధన

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అందుకు వివిధ ప్రాంతాల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపుతున్నారు. భవిష్యత్తులో కొలువు సాధనకు కావాల్సిన వనరులను సమకూర్చుకుంటున్నారు. తాజాగా నగరంలోని సిద్ధార్థ మహిళా కళాశాలలో 'లక్ష్య2కె26' పేరుతో నిర్వహించిన పోటీల్లో వివిధ కళాశాలల నుంచి సుమారు 400 మంది విద్యార్థులు హాజరయ్యారు. సత్తా చాటిన కొందరు విద్యార్థులపై కథనం.

మంట లేని వంటకాలు

సహజంగా గ్యాస్, కట్టెలు, విద్యుత్తు పొయ్యి మీద వంట చేస్తారు. కానీ విద్యార్థులు మంట లేని వంటలు తయారు చేశారు. డ్రైఫ్రూట్ లడ్డూ, పోహ చాట్, కుర్‌కురే చాట్, పానకం, బ్రెడ్ కేక్ తదితర ఆహార పదార్థాలను ప్రదర్శించారు. భళా అనిపించారు. కొన్నిసార్లు ఇంట్లో వండుకొనే పరిస్థితి లేనప్పుడు వాటిని తయారు చేసుకొని తినవచ్చని వివరించారు.

నాయకత్వ లక్షణాల పెంపుతో..

పరిశ్రమ, వ్యాపార రంగంలో రాణించాలంటే ఏం చేయాలి? ఎలాంటి ఆలోచనలు కలిగి ఉండాలనే అంశంపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో పాల్గొన్నారు. తమ ఆలోచనలను తెలియజేశారు. సభ్యులు, సిబ్బందితో బృంద నాయకుడు ఎలా వ్యవహరించాలి. ఎలా ప్రోత్సహిస్తే ఆశించిన ఫలితాలు వస్తాయో వివరించారు. రీల్స్ మేకింగ్, సినిమా క్విజ్ తదితర పోటీల్లో బహుమతులు సాధించారు.

అడ్డంకులు అధిగమిస్తేనే విజయం

లక్ష్యాన్ని ఎంచుకొని ఎన్ని అడ్డంకులు వచ్చినా పట్టుదలతో ముందుకెళ్తే విజయం సొంతమవుతుంది. గతేడాది నలంద డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో యాడ్ మేకింగ్‌లో ప్రథమ, కృష్ణా జిల్లా యువజనోత్సవాల్లో వక్తృత్వంలో ద్వితీయ, సైన్స్ దినోత్సవం సందర్భంగా స్టెల్లా కళాశాలలో నిర్వహించిన వక్తృత్వం పోటీలో ప్రథమ, పీబీ సిద్ధార్థ కళాశాలలో ఏర్పాటు చేసిన మాక్ పార్లమెంట్‌లో ప్రథమ బహుమతి సాధించాను.

– పి.ప్రజాపతి, ఎంబీఏ

పోటీతత్వం పెరిగింది

పోటీలకు హాజరు కావడం వల్ల పోటీతత్వం పెరిగింది. జయాపజయాలను సమానంగా స్వీకరించాలని తెలుసుకున్నా. ఓటమి ఎదురైనప్పుడు కుంగిపోకుండా లోపాలు సవరించుకొని ముందుకు వెళ్లడం వల్ల కొన్ని పోటీల్లో విజయాలు సొంతమయ్యాయి. ప్రదర్శనల్లో విద్యార్థులు పాల్గొంటే మేలు

– ధ్రితి, బీబీఏ

పిల్లలు సత్ప్రవర్తన అలవర్చుకోవాలి

భవానీపురం, న్యూస్‌టుడే: విద్యాధరపురం కబేళా సెంటర్‌లోని బాలుర పరిశీలన గృహాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. రామకృష్ణయ్య శుక్రవారం సందర్శించారు. పరిశీలన గృహం రికార్డులను పరిశీలించి, పిల్లలతో మాట్లాడి వారికి కల్పించే సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదులను పెట్టుకోవాలని ఆర్థిక స్తోమత లేని వారికి ఉచిత న్యాయ సేవలు అందిస్తామని పేర్కొన్నారు. పిల్లలు మంచి ప్రవర్తన అలవర్చుకోవాలని, నేర ప్రవృత్తి నుంచి బయటపడాలని పేర్కొన్నారు. పరిశీలన గృహం పర్యవేక్షణాధికారి పి.రామాంజనేయులు, న్యాయవాది మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సహకరించండి

పటమట, న్యూస్‌టుడే: బార్, వైన్ షాపుల నిర్వాహకులు నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని సెంట్రల్ ఏసీపీ దామోదర్ పేర్కొన్నారు. శుక్రవారం పటమటలోని ఓ హోటల్‌లో సెంట్రల్ డివిజన్‌లోని బార్, వైన్ షాపు నిర్వాహకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమయపాలన పాటించాలని, బార్, వైన్ షాపుల ప్రాంగణంలో జరిగే నేరాలు, రౌడీ, సస్పెక్ట్ షీటర్ల సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే దుకాణం లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. సీఐలు వి.పవన్ కిషోర్, వెంకట రమణ, వాసిరెడ్డి శ్రీను, ఎస్సై రేవతి, దుర్గాదేవి పాల్గొన్నారు.

50 పైసల వడ్డీకే 2 వీలర్స్‌పై ఫైనాన్స్
2 వీలర్స్ కొత్తవి, పాతవి మరియు ఎలక్ట్రికల్ వెహికల్స్‌పై 6% వడ్డీ (50 పైసలు)కే ఫైనాన్స్ ఇవ్వబడును.
ది. 26-1-2026 నుండి 31-01-2026 వరకు మాత్రమే
ప్రియాంక ఫైనాన్స్, విజయవాడ-2.
98488 39877

త్రిశక్తి పీఠంలో సామూహిక అక్షరాభ్యాసాలు

ప్రత్యేక అలంకరణలో సరస్వతి అమ్మవారు

కృష్ణలంక, న్యూస్‌టుడే: శ్రీపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని త్రిశక్తి పీఠంలో సామూహిక అక్షరాభ్యాసాలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 600 మంది చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. ఆలయంలోని శ్రీమహాసరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సరస్వతి, రాజశ్యామల హోమాలు నిర్వహించారు. చిన్నారులకు పూజా సామగ్రి, పలకలు, పెన్నులు, నోటు పుస్తకాలు అందించారు. పాయసం, పులిహోర, దద్ధోజనాన్ని ప్రసాదంగా పెట్టారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కార్యదర్శి పి.జగదీష్ కుమార్, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. బీహెచ్ విజయకిరణ్, గొల్లపూడి సత్యం, విజయ్, విశ్వేశ్వరయ్య, జగన్, రాజు, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సిద్ధేశ్వరానంద భారతి అవతరణోత్సవం

కృష్ణలంక, న్యూస్‌టుడే: కుర్తాళం పీఠాధిపతి శ్రీసిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి అవతరణోత్సవాన్ని కృష్ణలంకలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాత పోస్టాఫీసు వీధిలోని సిద్ధేశ్వరి పీఠం మహా సంస్థానంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు, మృత్యుంజయ హోమం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. పీఠం కార్యదర్శి పి.గోపాలకృష్ణ, ఏవో వి.విశ్వేశ్వరయ్య, భక్తులు పాల్గొన్నారు

16 మందికి అపరాధ రుసుం విధింపు

విచారిస్తున్న జడ్జి లెనిన్‌బాబు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజారోగ్య సమస్యలు సృష్టించిన వారిపై చర్యలు తప్పవని నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు హెచ్చరించారు. నగరపాలక సంస్థ సర్కిల్-2 కార్యాలయంలో శుక్రవారం మొబైల్ కోర్టు నిర్వహించారు. సమస్యలు సృష్టిస్తూ. ఆటంకాలు కల్పిస్తున్న వారిని ప్రవేశపెట్టారు. జడ్జి లెనిన్‌బాబు 16 మందిని విచారించారు. రూ. 4830 అపరాధ రుసుం విధించి వసూలు చేయించారు. ప్రజారోగ్య విభాగం అధికారులు మాట్లాడుతూ... రహదార్లపైన చెత్త వేయడం, ఆవులు, కుక్కలు, పందులు వదలడం, మురుగు నీటి పారుదలకు ఆటంకాలు కలిగించడం, ట్రేడ్ లైసెన్సు పొందకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని, న్యాయస్థానంలో హాజరుపరుస్తామని అన్నారు. అధికారులు ప్రభుదాస్, అన్నపూర్ణ, సలీం మహ్మద్, శివరామ ప్రసాద్, సురేంద్రనాథ్, వడ్డాది శ్రీనివాసరావు, జైపాల్, శివరామకృష్ణ, యేసు రత్నం, మేరుగా రాజేష్, బుజ్జిబాబు, గోపిరాజా పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు 'స్వనిధి' రుణాలు

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఇన్‌ఛార్జి కమిషనర్ చంద్రశేఖర్, అధికారులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి 'స్వనిధి' రుణాలు సద్వినియోగం చేసుకొని నగరంలోని వీధి వ్యాపారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నగర పాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ డి.చంద్రశేఖర్ తెలిపారు. నగర పాలక సంస్థ యూసీడీ ఆధ్వర్యంలో శుక్రవారం సర్కిల్-2 పరిధిలోని జీఎస్ఆర్ కల్యాణ మండపంలో ప్రధాన మంత్రి స్వనిధి కింద 42 మంది వీధి వ్యాపారులకు రూ.1.26 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కులు, క్రెడిట్ కార్డులు పంపిణీ చేశారు. ఇన్‌ఛార్జి కమిషనర్ మాట్లాడుతూ... నగరంలోని 4620 మంది వీధి వ్యాపారులకు రూ.8.12 కోట్లు ఇప్పటి వరకు రుణంగా అందించామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్టేట్ అధికారి ఎ.శ్రీధర్, యూసీడీ అధికారులు జి.జగదేశ్వరి, పి.ఉమామహేశ్వరిదేవి, ఎం.శ్రీకాంత్, ఎస్‌బీఐ మేనేజర్ ప్రవీణ్, మేరీ జ్యోత్స్న, జీఎస్.సుజాత, ఎస్.రెడ్డిలత తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో దోమల నివారణకు ప్రజలు సహకరించాలని నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు సూచించారు. ఫ్రైడే-డ్రైడే సందర్భంగా అయోధ్య నగర్, రామలింగేశ్వరనగర్‌లతో పాటు, మూడు నియోజకవర్గాల్లోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. లార్వాని గుర్తించి నిర్మూలించడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చని, అందుకు ప్రజలు సహకరించాలని అన్నారు. ఇళ్లలో పాత్రలు, వస్తువులతో పాటు, చుట్టుపక్కల ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఎయిర్‌కూలర్లు, గ్రైండర్లు, పూల కుండీలు, కొబ్బరి బోండాల్లో నీరు నిల్వ ఉంటే పారబోయాలని సూచించారు.

అభివృద్ధిలో లోకేశ్‌ది కీలక పాత్ర

కరెన్సీనగర్ : నాలుగో డివిజన్‌లో...

విజయవాడ సిటీ : ఎనిమిదో డివిజన్‌లో..

ఆటోనగర్‌లోని తెదేపా జిల్లా కార్యాలయంలో..

న్యూస్‌టుడే బృందం: తూర్పు నియోజకవర్గంలో శుక్రవారం మంత్రి లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకులు కోసి పంచిపెట్టారు. దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. ఆయన పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని కొనియాడారు. పార్టీ కార్యకర్తల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

పటమట: రక్తదానం చేస్తున్న గద్దె క్రాంతి కుమార్, పక్కనే తెదేపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు అనురాధ

కృష్ణలంక: కేకు కత్తిరిస్తున్న తెదేపా నాయకులు

రక్తదానం సామాజిక బాధ్యత

శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, సమరం తదితరులు

పటమట, న్యూస్‌టుడే: రక్తదానం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ముఖ్యంగా యువత సేవాభావంతో ముందుకు రావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. శుక్రవారం నలంద డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. యువత ఆధునిక విజ్ఞానాన్ని సమాజ హితానికి వినియోగించాలని సూచించారు. 103 మంది విద్యార్థులు 85 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా ఛైర్మన్ జి.సమరం, నలంద విద్యాసంస్థల ఛైర్మన్ అట్లూరి విజయబాబు, ప్రిన్సిపల్ అనురాధ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీలో ప్రతిభ

విద్యార్థినిని అభినందిస్తున్న మురళీకృష్ణ

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఇటీవల భోపాల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి అండర్ 19 బాలికల రైఫిల్ షూటింగ్ విభాగంలో ఎంజీ రోడ్డు ఇంద్ర టవర్స్‌లోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థిని సిరంగి తన్వ్య రజత పతకం సాధించినట్లు ఎగ్జిక్యూటివ్ ఏజీఎం మద్దినేని మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారం కళాశాలలో ప్రతిభ చూపిన విద్యార్థినిని ఆయన అభినందించారు. ఏజీఎం పి.రామకృష్ణ, డీన్ బి.రవీంద్ర, ప్రిన్సిపల్స్ ఎం.మల్లిక, బి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు ప్రోత్సాహం

నగదు బహుమతులు అందుకున్న విద్యార్థులతో శంకరరావు తదితరులు

పటమట, న్యూస్‌టుడే: పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఇతర విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని తమ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని స్వర్ణభారతి విద్యాసంస్థల డైరెక్టర్ ఆలూరి శంకరరావు పేర్కొన్నారు. శుక్రవారం పటమటలోని స్వర్ణభారతి పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన ఐదుగురి విద్యార్థులను సన్మానించారు. అనంతరం ఆలూరి శంకరరావు, సురేష్... ప్రతిభ కనబర్చిన మోహన వెంకట వీరబాబు, భావన ప్రియ, సీహెచ్ స్వాతిలకు రూ.లక్ష చొప్పున, దేవేంద్రనాథ్, సంకీర్తనలకు రూ.50 వేల చొప్పున నగదు బహుమతి అందజేశారు. వసంత పంచమి సందర్భంగా సరస్వతి పూజ నిర్వహించారు. పిల్లలకు అక్షరాభ్యాసాలు చేశారు.

నగరాల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నగరాల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ని శుక్రవారం విజయవాడ పశ్చిమ శాసనసభ్యుడు సుజనా చౌదరి కానూరులోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. నగరాల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాయన బాబూజీ, ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరస్వామి, కోశాధికారి రాజగిరి సోమేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రతిభ చూపాలి

విజయవాడ సిటీ : సిద్ధార్థ మహిళా కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష్య2కె26 నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జేఎల్‌కే అండ్‌కో సంస్థ మేనేజింగ్ పార్టనర్ జి.లక్ష్మణ్‌కుమార్, సిద్ధార్థ మహిళా కళాశాల కన్వీనర్ సీహెచ్ కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు బహుముఖ ప్రతిభ కనబరచాలని సూచించారు. వివిధ పోటీల్లో విజేతలకు ప్రిన్సిపల్ వీవీఎస్ కుమార్ బహుమతులు అందజేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హోమ్ లోన్ సెంటర్-1 (ఆర్ఎసిపిసి-1)-05252, కె.కె.టవర్స్, మొదటి అంతస్తు, యం.జి.రోడ్డు, విజయవాడ-520 010, యన్‌టిఆర్ జిల్లా.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసు)

ఈ దిగువ తెలిపిన రుణగ్రహీత/లు 1. శ్రీమతి పట్టెల శ్రీదేవి (భార్య), కో-అప్లికెంట్ భర్త: (లేటు) పి. శ్రీనివాసరావు, 2. శ్రీ పట్టెల నాగశివ (కుమారుడు), తండ్రి: (లేటు) పి. శ్రీనివాసరావు, 3. శ్రీమతి కమ్మెల సంధ్య, తండ్రి: (లేటు) పి. శ్రీనివాసరావు బ్యాంక్ నుండి వారు పొందిన రుణ సదుపాయముల యొక్క అసలు మరియు వడ్డీ తిరిగి చెల్లింపు చేయుటలో విఫలమైనారు మరియు రుణ ఖాతాలు నిరర్ధక ఆస్తులు (యన్‌పిఏ) గా వర్గీకరించబడినవని ఈ ప్రకటనమూలముగా తెలియచేయుటమైనది. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 యొక్క 13(2) విభాగం పరిధిలో చివరగా తెలిపిన వారి చిరునామాలకు నోటీసులు జారీ చేయబడినవి. కానీ అవి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి అందువలన వాటికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియచేయుటమైనది.

క్ర. నెం.	ఋణగ్రహీత(లు) పేర్లు	ఆస్తుల వివరములు / అమలు చేయవలసిన సెక్యూర్డ్ ఆస్తుల చిరునామా	నోటీసు తేది	ఎన్‌పిఎ తేది	బకాయి మొత్తం (నోటీసు తేది నాటికి)
1.	శ్రీమతి పట్టెల శ్రీదేవి, భర్త: (లేటు) శ్రీనివాసరావు, డి.నెం: 40-9-19/1, 3బి1, కెజిబి దునియ అపార్ట్‌మెంట్, గుప్తా కళ్యాణ మండపము వెనుక, మునిసిపల్ ఎంప్లాయీస్ కాలని, విజయవాడ-520010, యన్‌టిఆర్ జిల్లా. మరణించిన శ్రీ పట్టెల శ్రీనివాసరావు యొక్క చట్టపరమైన వారసులు 1. శ్రీమతి పట్టెల శ్రీదేవి (భార్య), భర్త: (లేటు) శ్రీనివాసరావు, డి.నెం: 40-9-19/1, 3బి1, కెజిబి దునియ అపార్ట్‌మెంట్, గుప్తా కళ్యాణ మండపము వెనుక, మునిసిపల్ ఎంప్లాయీస్ కాలని, విజయవాడ-520010, యన్‌టిఆర్ జిల్లా. 2. శ్రీ పట్టెల నాగశివ (కుమారుడు) తండ్రి: (లేటు) శ్రీనివాసరావు, డి.నెం: 40-9-19/1, 3బి1, కెజిబి దునియ అపార్ట్‌మెంట్, గుప్తా కళ్యాణ మండపము వెనుక, మునిసిపల్ ఎంప్లాయీస్ కాలని, విజయవాడ-520010, యన్‌టిఆర్ జిల్లా. 3. శ్రీమతి కమ్మెల సంధ్య, తండ్రి: (లేటు) శ్రీనివాసరావు, డి.నెం: 40-9-19/1, 3బి1, కెజిబి దునియ అపార్ట్‌మెంట్, గుప్తా కళ్యాణ మండపము వెనుక, మునిసిపల్ ఎంప్లాయీస్ కాలని, విజయవాడ-520010, యన్‌టిఆర్ జిల్లా. హోమ్ లోన్ అకౌంట్ నెం: 37811305340, యస్‌బిఐ-హోమ్ టాప్-అప్: 37811313453	బ్యాంకుకు తనఖా పెట్టబడిన డాక్యుమెంట్ నెం.2871/2008, తేది:21-06-2008 షెడ్యూల్-ఎ: కృష్ణా జిల్లా, పటమట యస్ఆర్ఓ, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, విజయవాడ, పటమట, ఆచార్యరంగా నగర్, మునిసిపల్ ఎంప్లాయీస్ కాలని రీ సర్వే నెం.25/1, మునిసిపల్ వార్డు నెం.28/3, పాత అసెస్‌మెంట్ నెం.26815ఎ/1 మరియు 26901హెచ్/92, కొత్త అసెస్‌మెంట్ నెం.225756, డోర్ నెం.40-9-19/1, 3బి1 లోని విస్తీర్ణం 896.32 చ॥గ॥లు లేక 794.44 చ॥మీ॥ల స్థలములో నిర్మించబడిన అపార్ట్‌మెంట్ "కెజిబి దునియ అపార్ట్‌మెంట్" యొక్క హద్దులు: తూర్పు: శ్రీ కోనేరు భద్రయ్య యొక్క ఆస్తి, దక్షిణం: శ్రీ కోనేరు బాలయోగి యొక్క ఆస్తి, పడమర: గవర్నమెంట్ యొక్క ఆస్తి ప్రస్తుతం గుప్తా కళ్యాణ మండపం, ఉత్తరం: మునిసిపల్ రోడ్డు. షెడ్యూల్-బి: ఎ షెడ్యూల్ లో నిర్మించబడిన "కెజిబి దునియ అపార్ట్‌మెంట్", మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.బి1, ప్లింత్ ఏరియా 1300 చ॥అడుగులు కామన్ ఏరియాతో కలుపుకొని, కారు పార్కింగ్ మరియు అన్ని ఉమ్మడి సౌకర్యాలతోపాటు మొత్తం విస్తీర్ణం 896.32 చ॥గ॥లు లేక 794.44 చ॥మీ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 42.68 చ॥గ॥లు లేక 35.68 చ॥మీ॥లు శ్రీ పట్టెల శ్రీనివాసరావు గారికి చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.2871/2008, తేది:21-06-2008 నకు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: వరండా మరియు ఓపెన్ టు స్కై.	17-01-2026	12-05-2025	తేది:17-01-2026 నాటికి రూ.61,20,122/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలగునవి

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సర్వీసు కొరకు చర్యలు చేపట్టటమైనది. పైన తెలిపిన రుణగ్రహీత/లు మరియు / లేదా హామీదారు/లు (వర్తించునది) ను ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 దినముల లోగా బకాయి మొత్తమును చెల్లించ వలసినదిగా కోరటమైనది. అట్లు చెల్లించని ఎడల, నోటీసు తేదీ నుండి 60 దినములు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 యొక్క 13వ విభాగంలోని (4)వ ఉప-విభాగం పరిధిలో తదుపరి చర్యలు చేపట్టబడతాయి. సదరు చట్టం యొక్క 13వ విభాగంలోని (8)వ ఉప-విభాగం పరిధిలోని నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తగిన సమయం కలదని రుణగ్రహీతలకు సూచించటమైనది.

తేది: 17-01-2026, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

యస్‌యంఇ గన్నవరం బ్రాంచి (63643), డోర్ నెం:8-128, మొదటి అంతస్థు, రాయ్ నగర్, గన్నవరం, కృష్ణా జిల్లా-521101.

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం-2002 ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్, యస్‌యంఇ గన్నవరం బ్రాంచి, గన్నవరం, కృష్ణా జిల్లా యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(2) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన ఋణము మొత్తము ది.06-09-2025వ తేదీ నాటికి మొత్తము బకాయి రూ.1,56,26,636/- (అక్షరాల ఒకకోటి యాభైఆరులక్షల ఇరవైఆరువేల ఆరువందల ముప్పైఆరు రూపాయిలు మాత్రమే) (లోన్ అకౌంట్ నెం: 33745467145, 40582694665) మరియు తదుపరి వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ ఋణగ్రహీతలు: మెస్సర్స్ శ్రీ తులసి సర్వీస్ స్టేషన్, ప్రొప్రయిటర్: శ్రీ కొమ్మ శివ దుర్గా ప్రసాద్, తండ్రి: కె.వి రంగారావు, డోర్ నెం:1-2, మెయిన్ రోడ్, పినపాక, జి.కొండూరు మండలం, యన్‌టిఆర్ జిల్లా మరియు హామీదారులు శ్రీమతి కొమ్మ శ్రీలక్ష్మి, భర్త: కొమ్మ శివ దుర్గా ప్రసాద్ మరియు శ్రీ కొమ్మ శివ దుర్గా ప్రసాద్, తండ్రి: కె.వి రంగారావు, డోర్ నెం:64-4-2, రామాలయం వీధి-520010, పటమటలంక, వెంకటేశ్వరపురం, విజయవాడ వీరిని కోరుతూ ది:06-09-2025 వ తేదీన డిమాండు నోటీసును జారీచేయడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు ది:20-01-2026న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి భారతీయ స్టేట్ బ్యాంక్, యస్‌యంఇ గన్నవరం బ్రాంచి, గన్నవరం, కృష్ణా జిల్లా యొక్క మొత్తం బకాయి ది.06-09-2025 నాటికి రూ.1,56,26,636/- (అక్షరాల ఒకకోటి యాభైఆరులక్షల ఇరవైఆరువేల ఆరువందల ముప్పైఆరు రూపాయిలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఋణగ్రహీతలు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరము

ప్రోపర్టీ నెం.1: కృష్ణా జిల్లా, విజయవాడ యస్ఆర్ఓ, గుణదల, శ్రీనగర్ కాలని, రెవిన్యూ వార్డు నెం.2, గుణదల ఆర్‌యస్ నెం.455/2బి, డోర్ నెం.54-14-13ఎ లోని మొత్తం విస్తీర్ణం ఎ॥0.45 సెంట్లలోని 613.3 చ॥గ॥ల విస్తీర్ణములో నిర్మించిన ఎసిసి షీట్స్ రూఫ్ షెడ్డు శ్రీమతి కొమ్మ శ్రీలక్ష్మి (అలియాస్ పర్వతనేని శ్రీలక్ష్మి) భర్త: కె. శివ దుర్గా ప్రసాద్ గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.5379/1978, తేది:25-11-1978 నకు హద్దులు: తూర్పు: యస్ శ్రీరాములు మొ॥ వారి ఆస్తి, దక్షిణం: పి. వజ్రమ్మ యొక్క ఆస్తి, పడమర: నేషనల్ హైవే రోడ్డు, ఉత్తరం: వి. భవాని శంకరరావు యొక్క ఆస్తి.

ప్రోపర్టీ నెం.2: కృష్ణా జిల్లా, విజయవాడ యస్ఆర్ఓ, గుణదల, శ్రీనగర్ కాలని, రెవిన్యూ వార్డు నెం.2, గుణదల ఆర్‌యస్ నెం.455/3బి, డోర్ నెం.54-14-13ఎ లోని మొత్తం విస్తీర్ణం ఎ॥0.50 సెంట్లలోని 373 చ॥గ॥ల విస్తీర్ణములో నిర్మించిన ఎసిసి షీట్స్ రూఫ్ షెడ్డు శ్రీమతి కొమ్మ శ్రీలక్ష్మి (అలియాస్ పర్వతనేని శ్రీలక్ష్మి) భర్త: కె. శివ దుర్గా ప్రసాద్ గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.6476/1979, తేది:24-09-1979 నకు హద్దులు: తూర్పు: పి. హైమావతి యొక్క ఆస్తి, దక్షిణం: పి. వజ్రమ్మ యొక్క ఆస్తి, పడమర: వెండీ పర్వతనేని శ్రీలక్ష్మి యొక్క ఆస్తి, ఉత్తరం: వి. భవాని శంకరరావు యొక్క ఆస్తి.

తేది : 20-01-2026
ప్రదేశం: గన్నవరం

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విజయవాడ పశ్చిమ

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

భవానీపురం, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా భవానీపురంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాను రెండు గంటల పాటు శనివారం నిలిపివేస్తున్నట్లు ఈఈ పి. రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌బీ కాలనీ, ప్రియదర్శిని కాలనీ, టీచర్స్‌కాలనీ, ఐరన్ యార్డు, దర్గా స్థలాలు, అవుట్ ఏజెన్సీ, ఆత్మకూరు రోడ్డు, బాజీబాబా మందిరం రోడ్డు, ఆదుజకు మారి వీధి, సభాపతి రోడ్డు, స్వాతి రోడ్డు, తదితర ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

చిట్టినగర్, న్యూస్‌టుడే: పాల ఫ్యాక్టరీ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని 11 కె.వి. విద్యుత్తు లైన్ల మరమ్మతుల నిమిత్తం శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ రవీంద్రబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్‌గాంధీ నగర్, దీన్‌దయాళ్‌నగర్, సౌమ్య థియేటర్ వెనుక భాగం, స్విమ్మింగ్‌పూల్ ప్రాంతం, కేఎల్‌రావు పార్కు, వీధిలోని ఆరోగ్య కేంద్రం ప్రాంతం, మురళీకృష్ణ బిళ్ల కంపెనీ, సౌమ్య థియేటర్, హాస్టల్ రోడ్డు, లంబాడీపేట గాంధీబొమ్మ సెంటర్, ఫైర్ స్టేషన్, లలితాబార్ ఎదురు, కుండల మార్కెట్, చిట్టిపార్కు, వెనుక భాగం, సింహాచలం వీధి ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని వివరించారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్: 90320 99986

స్పందనకు వందనం: ★ సొరంగమార్గం గంగానమ్మ ఆలయం వద్ద పూడిక పేరుకుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. ★ అర్జునవీధి ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన వెటర్నరీ విభాగం అధికారులు కుక్కలను పట్టారు. - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

? విద్యాధరపురం చెరువుసెంటర్‌లో రోడ్డుపై చెత్త తీయడం లేదు. - నాగమణి, స్థానికురాలు

✔ పరిశీలించి చెత్త తరలిస్తాం. - డి.రాజు, స్థానిక శానిటరీ అధికారి

? కబేళా నుంచి సితార కూడలి వరకు మధ్యలో ఉన్న రోడ్డులో గుంతలు ఉన్నాయి. - రామరాజు, స్థానికుడు

✔ గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాస్, సర్కిల్-1 ఈఈ - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

దోమల నివారణకు చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో దోమల నివారణకు ప్రజలు సహకరించాలని నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు సూచించారు. డ్రై-డే సందర్భంగా అయోధ్య నగర్, రామలింగేశ్వరనగర్‌తో పాటు, మూడు నియోజకవర్గాల్లోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. లార్వాని గుర్తించి నిర్మూలించడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చని, అందుకు ప్రజలు సహకరించాలని అన్నారు. ఎయిర్‌కూలర్లు, గ్రైండర్లు, పూలకుండీలు, కొబ్బరి బొండాల్లో నీరు నిల్వ ఉంటే పారబోయాలని సూచించారు. సిబ్బంది ఇంటింటికీ వెళ్లి దోమల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అధికారులు మాట్లాడుతూ.. దోమల నిర్మూలకు మందులు పిచికారీ, ఫాగింగ్ చేస్తున్నామని వెల్లడించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాత వెంకటేశ్వరరావు దంపతులకు రసీదు అందజేస్తున్న ఛైర్మన్ రాధాకృష్ణ

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి పెనమలూరు మండలం యనమలకుదురుకు వల్లమొడి వెంకటేశ్వరరావు, నళిని దంపతులు శుక్రవారం రూ.1,00116 విరాళం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆలయ ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణకు చెక్కు అందజేశారు. ఛైర్మన్ వారికి విరాళం రసీదు అందజేశారు.

ఎక్కాలంటే భయం.. దిగాలంటే కష్టం

రెయిలింగ్ కోసం ప్రజల విజ్ఞప్తులు

చిట్టినగర్, న్యూస్‌టుడే

పశ్చిమ నియోజకవర్గంలో కొండ ప్రాంతం ఎక్కువగా ఆవరించి ఉంది. స్థలాభావంతో అధిక శాతం జనాభా కొండలపై ఆవాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. వారికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. అయితే కొన్ని ప్రాంతాల్లో మెట్లు ఏటవాలుగా ఎత్తుగా ఉన్నాయి. ఎక్కి దిగాలంటే అవస్థలు పడుతున్నామని పలువురు స్థానికులు వాపోతున్నారు. ఎమ్మెల్యే సుజనాచౌదరి స్పందించి ఎత్తు మెట్లకు రెయిలింగ్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల నివాసితులు కోరుతున్నారు.

అవస్థలు పడుతున్న వృద్ధురాలు

నియోజకవర్గ వివరాలు:

పశ్చిమ జనాభా	: సుమారు 4 లక్షల పైగా..
కొండ ప్రాంతాల్లో జనాభా	: సుమారు 1.15 లక్షలు
ఓటర్లు	: సుమారు 80 వేలు పైనే
రెయిలింగ్ వల్ల ప్రయోజనం	: సుమారు 40 వేల మందికి

ఏయే ప్రాంతాల్లో

పాల ఫ్యాక్టరీ ఎదురుగా కొండ ప్రాంతంలోని పలు వీధులు, లంబాడీపేట, టేనర్‌పేట, చిట్టినగర్, ఆంజనేయవాగు, ఫోర్ మెన్ బంగ్లా, టైలర్‌పేట, గొల్లపాలెంగట్టు, ప్రైజర్‌పేట, వించిపేట, కబేళా, నాలుగు స్తంభాల సెంటర్, విద్యాధరపురం.

ఎక్కేందుకు సాయం తప్పనిసరి..

మేము భీమనవారిపేట కొండ ప్రాంతంలో 50 ఏళ్లకు పైగా సొంతింటిలో నివసిస్తున్నాం. ప్రతి అవసరానికి కిందకు రావాల్సిందే. వయో భారంతో మెట్లు ఎక్కలేక, దిగలేక ఇబ్బంది పడుతున్నాం. మోకాలు నొప్పులు వస్తున్నాయి. ఒకరి సాయం తీసుకొని ఎక్కాల్సి వస్తుంది. కింద దిగువన ఉండాలంటే అద్దెలు అధికంగా ఇవ్వాలి. మెట్లకు రెయిలింగ్ ఏర్పాటు చేయిస్తే దాన్ని ఆసరాగా చేసుకుని ఎక్కడానికి అవకాశం ఉంటుంది. **- సుబ్బాయమ్మ, భీమనవారిపేట**

అధికారులు చర్యలు తీసుకోవాలి

మేము ఆంజనేయవాగు కొండ ప్రాంతంలో కొండపైన ఇల్లు కట్టుకుని నివసిస్తున్నాం. ఇళ్లకు వెళ్లాలంటే మెట్లు బాగా ఎత్తుగా ఉంటాయి. ఆంజనేయ వాగు, ఈద్గా వెనుక భాగం, బ్రహ్మం గారి మఠం వీధిలో మెట్ల బాగా ఎత్తుగా ఉండడం వల్ల ఎక్కలేని పరిస్థితి. వేసవిలో అయితే ఎండకు ఆయాసం, దాహంతో అవస్థలు పడుతున్నాం. కాసేపు సేద తీర్చుకుని ఎక్కాలి. అన్ని సౌకర్యాలు బాగున్నా మెట్ల మార్గంలో రెయిలింగ్ అవకాశం కల్పిస్తే మేలు. ఆ దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. **- ఏసు, ఆంజనేయవాగు**

పిల్లలు సత్ప్రవర్తన అలవర్చుకోవాలి

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.రామకృష్ణయ్య

భవానీపురం, న్యూస్‌టుడే: విద్యాధరపురం సెంటర్‌లోని బాలుర పరిశీలన గృహాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.రామకృష్ణయ్య శుక్రవారం సందర్శించారు. పరిశీలన గృహం రికార్డులను పరిశీలించి, పిల్లలతో మాట్లాడి వారికి కల్పించే సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదులను పెట్టుకోవడానికి ఆర్థిక స్తోమత లేని వారికి ఉచిత న్యాయ సేవలు అందిస్తామని పేర్కొన్నారు. పిల్లలు మంచి ప్రవర్తన అలవర్చుకోవాలన్నారు. నేర ప్రవృత్తి నుంచి బయటపడాలని పేర్కొన్నారు. పరిశీలన గృహం పర్యవేక్షణాధికారి పి.రామ్మోహన్‌రెడ్డి, న్యాయవాది మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

16 మందికి అపరాధ రుసుం విధింపు

విచారిస్తున్న జడ్జి లెనిన్‌బాబు, పక్కన అధికారులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజారోగ్య సమస్యలు సృష్టించిన వారిపై చర్యలు తప్పవని నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు హెచ్చరించారు. నగరపాలక సంస్థ సర్కిల్-2 కార్యాలయంలో శుక్రవారం మొబైల్ కోర్టు నిర్వహించారు. సమస్యలు సృష్టిస్తూ.. ఆటంకాలు కల్పిస్తున్న వారిని ప్రవేశపెట్టారు. జడ్జి లెనిన్‌బాబు 16 మందిని విచారించారు. రూ.4830 అపరాధ రుసుం విధించి వసూలు చేయించారు. ప్రజారోగ్య విభాగం అధికారులు మాట్లాడుతూ... రహదార్లపైన చెత్త వేయడం, ఆవులు, కుక్కలు, పందులు వదలడం, మురుగు నీటి పారుదలకు ఆటంకాలు కలిగించడం, ట్రేడ్ లైసెన్సు పొందకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని, న్యాయస్థానంలో హాజరుపరుస్తామని అన్నారు. అధికారులు ప్రభుదాస్, అన్నపూర్ణ, సలీం మహ్మద్, శివరామ ప్రసాద్, సురేంద్రనాథ్, వడ్డాది శ్రీనివాసరావు, జైపాల్, శివరామకృష్ణ, యేసు రత్నం, రాజేష్, బుజ్జిబాబు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

చిట్టినగర్, న్యూస్‌టుడే: కొత్తపేట కుమ్మరివీధిలో నివాసముంటున్న మహిళకు వివాహమై భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త ఆటో డ్రైవర్. ఇంటి అద్దె విషయమై భార్యాభర్తలకు ఈనెల 22న గొడవ జరిగింది. సాయంత్రం భర్త ఆటోకు వెళ్లి తిరిగి 8 గంటలకు ఇంటికి వచ్చారు. భార్య కనిపించలేదు. దీంతో పిల్లలను అడిగితే బయటకు వెళ్లి వస్తానని చెప్పిందని వివరించారు. ఎంతకీ రాకపోవడంతో అన్ని చోట్లా వెతికినా ఆమె ఆచూకీ తెలియలేదు. ఈ మేరకు భర్త పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యాధరపురం: చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీ శివనాథ్, మాజీ ఎమ్మెల్సీ వెంకన్న నాయకులు

భవానీపురం లారీస్టాండు వద్ద కేకు కోస్తున్న నాయకులు

చిట్టినగర్‌లో తెలుగు యువత ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

రాష్ట్ర అభివృద్ధికి మంత్రి లోకేశ్ ఎనలేని కృషి

చిట్టినగర్, భవానీపురం, విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధి కోసం విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నిత్యం కృషి చేస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కుమారుడు కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ పేర్కొన్నారు. పశ్చిమ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్. మాధవ్ ఆధ్వర్యంలో మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు చిట్టినగర్ కూడలిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తండ్రి సీఎం చంద్రబాబుతో పోటీ పడుతున్నారని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలని అన్నారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. ★ పాతబస్తీలోని పలు కూడళ్లలో.. ★ విద్యాధరపురం 39వ డివిజన్ తెదేపా అధ్యక్షుడు కె.శివ ఆధ్వర్యంలో నాలుగు స్తంభాల సెంటర్ వద్ద.. ★ భవానీపురంలోని శివాలయం సెంటర్‌లో నిర్వహించిన వేడుకల్లో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అతిథులుగా హాజరై కేకు కోశారు. అనంతరం మహిళలకు చీరలు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

గణపతిరావు రోడ్డులో కేక్ కోస్తున్న నాయకులు

సరస్వతీ దేవిగా దుర్గమ్మ

ఇంద్రకీలాద్రిపై శుక్రవారం వసంత పంచమి సందర్భంగా మల్లికార్జున మహా మండపం ఆరో అంతస్తులో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. - విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే

అధికారుల అలసత్వం.. భక్తుల భద్రత ప్రశ్నార్థకం

దుర్గాఘాట్‌లో కంచె ఇలా..

దుర్గగుడి అధికారుల అలసత్వం కారణంగా భక్తుల భద్రత ప్రమాదంలో ఉన్నట్లు పరిస్థితి తయారైంది. దేవాదాయ శాఖ మంత్రులు, ఈవోలు ఎందరు మారినా అధికారుల తీరులో మాత్రం మార్పులు రావడం లేదని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్గాఘాట్‌లో భక్తుల భద్రతకు చర్యలు తీసుకోమని ఇంజినీరింగ్ అధికారులకు పలుమార్లు ఆదేశించినా ఫలితం మాత్రం శూన్యమని ప్రజలు ఆరోపిస్తున్నారు. భక్తులు ఘాట్ వద్ద కృష్ణానదిలో పవిత్ర స్నానాలు చేద్దామని వస్తారు. అధికారులు మాత్రం వారి మనోభావాలను గౌరవించకుండా రూ.లక్షలు వెచ్చించి జల్లు స్నానాలకు పరిమితం చేయడం గమనార్హం. రక్షణ, మనోభావాలను దృష్టిలో ఉంచుకొని భద్రతా కంచెను ఏర్పాటు చేయడంతో పాటు నదిలో స్నానం చేసేందుకు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఇంద్రకీలాద్రి**

నిధులున్నా.. నిర్లక్ష్యమే..!

భవానీపురం హెచ్‌బీకాలనీలోని నగరపాలక సంస్థ కల్యాణ మండపం సమీపంలో సామాజిక స్థలానికి రక్షణ కరవైంది. గతంలో ఈ స్థలాన్ని కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నం చేశారు. దీంతో నగరపాలక సంస్థ అధికారులు సామాజిక స్థలం చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయించారు. సామాజిక స్థలం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే సుజనాచౌదరి ఆరు నెలల కిందట శంకుస్థాపన చేశారు. రూ.29.67 లక్షలతో ప్రహరీ నిర్మాణం చేపట్టనున్నారు. కానీ ఇప్పటికి ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభించలేదు. సంబంధిత అధికారులు స్పందించి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, భవానీపురం**

తవ్వారు.. వదిలేశారు

తాగునీటి పైపులైను మరమ్మతుల కోసం తవ్వి వదిలేయడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. లంబాడీపేట, ఉప్పు వెంకటనారాయణ వీధి, అడ్డరోడ్డులో రోడ్డు తవ్వేసి 15 రోజులకు పైగా గడుస్తుంది. రాత్రి సమయంలో గొయ్యి కనిపించక అందులో పడిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పైపులైనుకు మరమ్మతులు చేసి దాన్ని పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

వేగనిరోధకాల నిర్మాణం

భవానీపురంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో వేగనిరోధకాల నిర్మాణానికి నగరపాలక సంస్థ అధికారులు చర్యలు చేపడుతున్నారు. జాతీయ రహదారి మీద నుంచి ఆర్టీసీ వర్క్ షాపు రోడ్డులోకి వచ్చే చోట వేగనిరోధకాన్ని నిర్మిస్తున్నారు. వేగనిరోధకాలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై పలుమార్లు 'ఈనాడు'లో వార్తలు ప్రచురితమయ్యాయి. ఆర్టీసీ వర్క్ షాపురోడ్డు, క్రాంబ్వేరోడ్డులోని పలు ప్రాంతాల్లోనూ నిర్మాణం చేపడుతున్నారు. వీటి నిర్మాణంతో ప్రమాదాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని వాహన చోదకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, భవానీపురం**

క్షేత్రస్థాయిలో జనసేన బలోపేతానికి చర్యలు

మాట్లాడుతున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, పక్కన జిల్లా అధ్యక్షుడు ఉదయభాను, నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి పేర్కొన్నారు. విజయవాడలోని తూర్పు, పశ్చిమ, మధ్య నియోజకవర్గాలకు చెందిన నాయకులతో భవానీపురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆత్మీయ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిఠాపురం మాదిరిగా త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా కమిటీల నిర్మాణం చేపడతామని వెల్లడించారు. పార్టీని బలోపేతం చేసేందుకు, రానున్న ఎన్నికల్లో సత్తా చాటేందుకు వీలుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్క నాయకుడికి బాధ్యతలు అప్పగిస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని సూచించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉదయభాను మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పార్టీ కార్యకర్తలు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. త్వరలో పార్టీ క్రియాశీల సభ్యత్వాలు ప్రారంభమవుతాయని చెప్పారు. సమావేశంలో పలువురు పార్టీ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, కార్పొరేటర్లు అప్పాజీ, రాజేష్, బహదూర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విద్యాంజలి హైస్కూల్‌లో సామూహిక అక్షరాభ్యాసం

కూరపాటి చంద్రశేఖరరావు హైస్కూల్‌లో..

డీఎస్ఎం పాఠశాలలో..

ఘనంగా వసంత పంచమి వేడుకలు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతబస్తీలోని పలు పాఠశాలల్లో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా సరస్వతీ యాగం, ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు.

భవానీపురం, న్యూస్‌టుడే: వసంత పంచమి సందర్భంగా విద్యాధరపురం డీఎస్ఎం పాఠశాలలో అక్షరాభ్యాసం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. కార్పొరేటర్ నరేంద్ర రాఘవ, భాజపా నాయకులు లింగాల అనిల్‌కుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల జీవితాలపై చిత్రాలు అభినందనీయం

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కళాసాగర్ తదితరులు

భవానీపురం, న్యూస్‌టుడే: గిరిజన చిత్రకారుడు బొండా జగన్మోహనరావు రూపొందించిన చిత్రాలతో కూడిన క్యాలెండర్‌ను భవానీపురం హెచ్‌బీకాలనీలోని ఆర్ట్ గ్యాలరీలో ఆవిష్కరించారు. శ్రీకృష్ణదేవరాయ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆ కార్యక్రమం నిర్వహించారు. 64 కళలు.కామ్ సంపాదకులు కళాసాగర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. నాగరిక సమాజానికి దూరంగా అడవుల్లో, కొండల్లో నివసించే గిరిజనుల జీవితాలపై వందలాది చిత్రాలను గీయడం సంతోషకరమని వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామినేని వెంకటేశ్వరరావు, చిత్రకారుడు పి.చంద్రశేఖర్, నాయకులు అల్లం పూర్ణచంద్రరావు, పైలా పాపారావు, గర్రె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ అంచనాలకు స్థాయీ సంఘం ఆమోదం

చర్చిస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, సభ్యులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రూ.1968.02 కోట్ల అంచనాలతో కూడిన నగర పాలక సంస్థ 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ అంచనాలను స్థాయీ సంఘం సభ్యులు ఆమోదించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం స్థాయీ సంఘం సమావేశం నిర్వహించారు. పలు సవరణలు, పద్దుల్లో వివిధ మార్పులతో కౌన్సిల్‌లో ప్రవేశ పెట్టాలని అధికారులకు సభ్యులు సూచించారు. మరోవైపు 2025-26 ఆర్థిక సంవత్సర సవరణ బడ్జెట్‌ను రూ.1129.94 కోట్లకు ఆమోదించారు. నూతన ఆర్థిక సంవత్సర ప్రారంభ నిల్వను రూ.245.03 కోట్లుగా, అంతిమ నిల్వను రూ.115.03 కోట్లుగా లెక్కించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నగరాభివృద్ధితో పాటు, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నూతన ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. నగర స్వచ్ఛత, ప్రజారోగ్యానికి తగిన ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. వివిధ విభాగాల అధికారులు ఎ.రవీంద్రరావు, కె.అర్జునరావు, సత్యకుమారి, జి.సృజన, ఎ.శ్రీధర్, చంద్రశేఖర్, పి.వెంకట నారాయణ పాల్గొన్నారు.

2026-27 ఏడాది బడ్జెట్ అంచనాలు (రూ.కోట్లలో)

ఆదాయం..		వ్యయం..	
రెవెన్యూ	– 923.37	రెవెన్యూ ఖర్చులు	– 798.98
క్యాపిటల్	– 971.09	క్యాపిటల్ ఖర్చులు	– 1217.14
డిపాజిట్లు, అడ్వాన్సులు	– 73.56	రుణాలు, తిరిగి చెల్లింపులు	– 8.02
		డిపాజిట్లు, అడ్వాన్సులు	– 73.56
మొత్తం	1968.02	మొత్తం	– 2097.70

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

తుమ్మలపల్లి వద్ద నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: ప్రజాభిప్రాయాలు బుట్టదాఖలు చేసే నియంత్రణ మండలి విధానాలను విడనాడాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఏపీ విద్యుత్తు నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా తుమ్మలపల్లి క్షేత్రయ కళాక్షేత్రం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్తు నియంత్రణ మండలి తన స్వయం ప్రతిపత్తిని కాదని పాలకుల నిర్ణయాలను అమలు చేసే ఒక యంత్రాంగంగా మారిందన్నారు. విద్యుత్తు ఛార్జీలు పెంచమని, ట్రూఅప్ ఛార్జీలను, స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించినప్పటికీ అమలు చేయడం లేదన్నారు. స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలన్నారు. అనంతరం విద్యుత్తు నియంత్రణ మండలి ఛైర్మన్ బి.వెంకటరామిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సీపీఐ నాయకులు లంకా దుర్గారావు, వీరభద్రరావు, భాస్కరరావు పాల్గొన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి


నేతాజీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కూటమి నాయకులు

చిట్టినగర్: స్వాతంత్ర్య పోరాటంలో సుభాష్ చంద్రబోస్ పోరాట పటిమ తీరు అమోఘమని భాజపా నాయకులు పోతిన భేసుకంటేశ్వరుడు అన్నారు. భాజపా చిట్టినగర్ మండల అధ్యక్షుడు హరిప్రసాద్, శ్రీరామనామ సంకీర్తన బృందం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం చిట్టినగర్ కూడలిలో నేతాజీ జయంతి శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటం వద్ద ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కూర్మారావు, నరేష్, జేజిబాబు, ప్రవీణ్‌కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

50 పైసల వడ్డీకే 2 వీలర్స్‌పై ఫైనాన్స్
2 వీలర్స్ కొత్తవి, పాతవి మరియు ఎలక్ట్రికల్ వెహికల్స్‌పై 6% వడ్డీ (50 పైసలు)కే ఫైనాన్స్ ఇవ్వబడును.
ది. 26-1-2026 నుండి 31-01-2026 వరకు మాత్రమే
ప్రియాంక ఫైనాన్స్, విజయవాడ-2.
✆ 98488 39877

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజినల్ ఆఫీసు, విజయవాడ.
4వ అంతస్తు, ధూమ్ కాంప్లెక్స్, శ్రీనివాసనగర్, బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008.
ఆవరణ తరలించుటకై బహిరంగ ప్రకటన
మా విజయవాడ బ్రాంచ్‌ను దిగువ పేర్కొనిన నూతన ప్రాంగణమునకు మార్చుటకు ప్రతిపాదించబడినదని మా విజయవాడ బ్రాంచ్ వినియోగదారులందరికీ తెలియజేయడమైనది.
గ్రౌండ్ ఫ్లోర్, 27-19-13, వార్డు నెం.9, రెవెన్యూ వార్డు నెం.5, బ్లాక్ నెం.5, డి.నెం.11-15-5, రెవెన్యూ వార్డు నెం.39A, విన్నకోటివారి స్ట్రీట్, విజయవాడ-520001. ఫోన్: 6304906629, 9959600325
కావున విజయవాడ బ్రాంచ్‌లోని వినియోగదారులందరూ ది.27.01.2026 తేదీనుండి పైన పేర్కొన్న ప్రాంగణములో తమ వ్యాపార లావాదేవీలు జరుపుకోవలసినదిగా అభ్యర్థించడమైనది. శాఖ ప్రాంగణం మారుతున్న దృష్ట్యా, వినియోగదారులు దయచేసి మాకు సహకరించవలసిందిగా కోరుతున్నాము. దీనివల్ల మీకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాము.
తేది.23-01-2026, ప్రదేశము: విజయవాడ సం/- రీజనల్ హెడ్

(c) eenadu

విజయవాడ మధ్య

తిరుపతమ్మ కల్యాణోత్సవానికి సీపీకి ఆహ్వానం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: పెనుగ్రంచిప్రోలు శ్రీలక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానంలో నిర్వహించే కల్యాణ మహోత్సవ పెద్ద తిరునాళ్లకు పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబును ఆహ్వానించారు. ఆలయ ఛైర్మన్ రమేష్, ఈఈ రమాదేవి, దేవస్థానం అధికారులు, అర్చకులు శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి వచ్చి సీపీకి వేదాశీర్వచనం అందించారు. పుణ్య దంపతులు గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి కల్యాణ మహోత్సవానికి హాజరు కావాలని ఆహ్వానపత్రికను అందించారు. కార్యక్రమంలో రూరల్ డీసీపీ బి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్.వి.రాజశేఖరబాబుకు ఆహ్వానపత్రిక అందిస్తున్న ఆలయ ఛైర్మన్ రమేష్, ఈఈ రమాదేవి తదితరులు

ప్రజల అర్జీలకు వెంటనే పరిష్కారం చూపాలి: ఎమ్మెల్యే

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అధికారులను ఆదేశించారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పలు డివిజన్ల నుంచి వచ్చిన ప్రజల వినతిపత్రాలను ఆయన స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, వైద్య సహాయం, రహదారులు, డ్రెయిన్లు తదితర అంశాలపై వచ్చిన అర్జీలకు జవాబుదారీతనంతో పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. గత 19 నెలల్లో సీఎం సహాయనిధి ద్వారా రూ.5 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించడంతోపాటు అభివృద్ధి పనులకు రూ.300 కోట్లకుపైగా వ్యయం చేసినట్లు వెల్లడించారు.

26 నుంచి నాటకోత్సవాలు

విజయవాడ సాంస్కృతికం: ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ సౌజన్యంతో తపస్వి కల్చరల్ ఆర్ట్స్, ఆంధ్ర నాటక కళా సమితి, కొడాలి బ్రదర్స్ సంయుక్త నిర్వహణలో ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవాలు జరపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో నిర్వాహకులు కార్యక్రమ ప్రచార పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్వి కల్చరల్ ఆర్ట్స్ గౌరవాధ్యక్షుడు వేమూరి నాగేశ్వరశర్మ మాట్లాడుతూ ఈనెల 26, 27, 28 తేదీల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో రోజుకు రెండు నాటికల ప్రదర్శనలు ఉన్నట్లు వివరించారు. ఆంధ్ర నాటక కళా సమితి అధ్యక్షుడు నన్నపనేని నాగేశ్వరరావు మాట్లాడుతూ నెలవారీ కార్యక్రమాలకు వేదికల కొరత ఉందని, ఘంటసాల కళాశాలలోని ఖాళీ స్థలంలో వేదిక ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తపస్వి కల్చరల్ ఆర్ట్స్ వ్యవస్థాపకుడు, కార్యదర్శి సూర్యదేవర జగన్నాథరావు మాట్లాడారు. కార్యక్రమంలో తపస్వి కల్చరల్ ఆర్ట్స్ ఉపాధ్యక్షుడు దొంతాల ప్రకాష్, కోశాధికారి బాయన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రచారపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

రైతు ఉత్పత్తి సంఘాల ఏర్పాటుకు చర్యలు

ఎన్టీఆర్ కలెక్టరేట్: ప్రకృతి వ్యవసాయ రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలపరచడానికి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, బ్యాంకుల ప్రతినిధులతో కలెక్టరేట్‌లో జిల్లా పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సంఘంలోని సభ్యులు తమకున్న విస్తీర్ణంలో కొంత భాగమైనా తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. రైతులకు కావలసిన సేవలు అందించడంలో ముందుంటూ, బాగా పనిచేసిన సంఘాలను గుర్తించి, వారికి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వెసులుబాటు కల్పిస్తామన్నారు. జేసీ ఎస్.ఇలక్కియా, డీఏవో డి.ఎం.ఎఫ్.విజయకుమారి, డీఆర్డీఏ పీడీ నాంచారరావు పాల్గొన్నారు.

25న ప్రకృతి వైద్య విధానాలపై అవగాహన

సీతారాంపురం, న్యూస్‌టుడే: సీతారాంపురం కడియాలవారి వీధిలోని నూతన అపార్టుమెంట్‌లో పతంజలి ఉచిత యోగా శిక్షణ, ధ్యానం, ఆరోగ్య, ఆహార కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 25న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆరోగ్యం, ప్రకృతి వైద్య విధానాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని ఉప్పలపాటి గాంధీ తెలిపారు. ప్రముఖ వైద్యులు రామ్మోహనరావు, కేవై రామచంద్రరావు గుండె, మధుమేహం, రక్తపోటు, ఇతర దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలపై సహజమైన పరిష్కార మార్గాలను వివరిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 79012 93438 ఫోన్ నంబరులో సంప్రదించాలన్నారు.

నిర్వహణలో నిర్లక్ష్యం

విజయవాడ నగరంలో ప్రధాన కూడళ్లలో ప్రజలకు మలమూత్ర విసర్జన కోసం ఇబ్బందులు కలగకుండా మూత్రశాలలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం చాలాచోట్ల నిర్వహణ గాలికి వదిలేయడంతో నిరుపయోగంగా మారాయి. స్వర్ణ ప్యాలెస్ కూడలిలో విజయవాడ గ్రామీణ తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన మూత్రశాల నిర్వహణలేక, నిర్లక్ష్యానికి గురవడంతో ఆ గదుల్లో స్థానికులు వ్యర్థాలు వేసుకునేందుకు ఉపయోగిస్తున్నారు. మరో వైపు తహసీల్దార్ కార్యాలయం పక్కనే బస్‌షెల్టర్ ఏర్పాటు చేసినా బస్సులు రహదారిపై ముందే ఆపుతుండడంతో ఇది వృథాగా పడి ఉంది. బస్సుల కోసం ప్రయాణికులు ఇలా చెట్టు నీడనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. **- ఈనాడు, అమరావతి**

విజయవాడ గ్రామీణ తహసీల్దార్ కార్యాలయం ముందు చెట్టు నీడనే బస్సుల కోసం ప్రయాణికుల నిరీక్షణ

స్వర్ణ ప్యాలెస్ కూడలిలో నిరుపయోగంగా మూత్రశాల

కేకు కోస్తున్న ఉమామహేశ్వరరావు, పక్కన నాయకులు కార్యకర్తలు

కేకు కోస్తున్న సిద్ధార్థ, బాలస్వామి, సాంబశివరావు

అంగన్‌వాడీ చిన్నారులకు పలకలు, బిస్కెట్లు అందిస్తున్న శ్రీమంత్, అనిల్‌కుమార్

యువత భవితకు లోకేశ్ భరోసా

అజిత్‌సింగ్‌నగర్, సూర్యారావుపేట, మధురానగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కేకు కోసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీతోపాటు పీ4 పథకంలో భాగంగా మూడు తోపుడు బండ్లు, ఒక ఇస్త్రీ బండి, ఒక టిఫిన్ బండిని లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా నారా లోకేశ్ కృషి చేస్తున్నారన్నారు. ★ న్యూరాజరాజేశ్వరి పేటలో రాష్ట్ర నాగవంశ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ఎరుబోతు రమణారావు ఆధ్వర్యంలో కేకు కోసి మిఠాయిలు పంచారు.

ఖాకీలనూ వదలని కంత్రీలు

- ఫోర్జరీ కేసులో తల్లీకొడుకుల అరెస్టు
- ఏకంగా 20 మంది కానిస్టేబుళ్లకు టోకరా

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆస్తులు కాజేయడంలో పేరుగాంచిన మహిళ తన కుమారుడి సహకారంతో ఫోర్జరీ డాక్యుమెంట్లను సృష్టించి మోసం చేసిన కేసులో కంకిపాడు పోలీసులకు చిక్కిన ఉదంతం శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం పెదవడ్లపూడికి చెందిన ఎల్ జయలక్ష్మికి పెనమలూరు మండలం పోరంకిలో కొంత వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిపై యనమలకుదురు గ్రామానికి చెందిన పైడిపాముల లక్ష్మీకుమారి పవర్ ఆఫ్ అటార్నీ తనకు ఉన్నట్లు ఫోర్జరీ సంతకాలతో డాక్యుమెంట్లు సృష్టించి ఆమె కుమారుడు సందీప్ పేరుపై రిజిస్ట్రేషన్ చేసింది. అనంతరం ఆ భూమిని అమ్మకానికి పెట్టారు. విషయం తెలియని భూయజమాని జయలక్ష్మి భూమిని అమ్మకానికి పెట్టగా.. కొనుగోలు చేసేందుకు వచ్చిన వారు ఈసీ తీయమనడంతో అసలు విషయం బయటపడింది. దీంతో జయలక్ష్మి పోలీసులను ఆశ్రయించారు. విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లగా.. కంకిపాడు సీఐ మురళీకృష్ణ, ఎస్సై సందీప్ దర్యాప్తు చేయాలని ఆదేశించారు. నిందితులు యనమలకుదురులోని సాయిబాబా గుడి సమీపంలో హేమలత టవర్స్‌లో ఉంటున్నట్లు గుర్తించి.. అదుపులోకి తీసుకుని విచారించగా ఫోర్జరీ చేసిన డాక్యుమెంట్లతో అమ్మకానికి పెట్టినట్లు తేలింది. శుక్రవారం నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు.

వివరాలు వెల్లడిస్తున్న కంకిపాడు పోలీసులు

నిందితురాలిపై 8 కేసులు

నిందితురాలిపై పటమటలో మూడు, ఆగిరిపల్లిలో 2, గవర్నరుపేటలో 1, పెనమలూరులో 1, కంకిపాడులో 1 కేసు నమోదయ్యాయి. ఈ కేసులన్నీ ఇదే విధమైన మోసాలకు పాల్పడినందున నమోదైనట్లు తెలుస్తోంది.

పరువు పోతుందని బయట పడక..

నిందితురాలు బిల్డర్ అవతారమెత్తి గవర్నరుపేటలో ఓ కానిస్టేబుల్‌కు పటమటలోని రాజారోడ్డులో ఇల్లు కట్టిస్తానని నమ్మించింది. అతని నుంచి 2018లో రూ.2 లక్షలు తీసుకుని ఐదేళ్ల పాటు తిప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఓ జైలు సూపరింటెండెంట్‌కు తక్కువ ధరకే స్థలాలు ఇప్పిస్తానని టోపీ పెట్టింది. ఈ తరహాలో 20 మంది కానిస్టేబుళ్లు మోసపోయినట్లు తెలుస్తోంది. ఈ విషయం బయటకు తెలిస్తే నామోషీగా ఉంటుందని బహిర్గతం కాలేకపోయారని సమాచారం.

రెండు, మూడు రిజిస్ట్రేషన్లతో అమ్మకాలు

నిందితురాలు భూములను తనకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండటానికి ఒకే భూమిని ఇద్దరు, ముగ్గురికి రిజిస్ట్రేషన్ చేయించేది. దీంతో వాళ్లలో వాళ్లే పోట్లాడుకుని తన దగ్గరికి రారనే ఆలోచనతో ఇలా చేసి ఉంటుందని పోలీసులు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

గాంధీనగర్, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మూడో ట్రాఫిక్ సీఐ కొత్తూరు కిషోర్‌బాబు కోరారు. ట్రాఫిక్ రూల్స్‌పై శుక్రవారం స్థానిక ఏకేటీపీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. శిరస్త్రాణం ప్రాధాన్యాన్ని వివరించారు. సీటు బెల్టు వినియోగం, రహదారి దాటేటప్పుడు పాటించాల్సిన నిబంధనలను వివరించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఐ జీవీఎం కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉమన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

పాయకాపురం, న్యూస్‌టుడే: శనివారం ఉదయం 8:30 నుంచి 11:30 గంటల వరకు లైన్ మరమ్మతుల నిమిత్తం పాయకాపురం, ప్రకాష్‌నగర్, ప్రశాంతినగర్, శాంతినగర్, దేవినేని గాంధీపురం ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రవీంద్రబాబు తెలిపారు.

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: ఫీడర్ మరమ్మతుల నిమిత్తం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు డాబా కొట్లు సెంటర్ ప్రధాన రహదారి, లారీల బజార్, కృష్ణ హోటల్ సెంటర్, వాటర్ ట్యాంక్ రోడ్డు, యాడ్ రోడ్డు, స్మైల్ హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ పి.రవీంద్రబాబు తెలిపారు.

సంస్కృతం జీవ భాష

మాచవరం, న్యూస్‌టుడే: ప్రాచీన భాషల్లో ఒకటైన సంస్కృతం ఇప్పటికీ జీవ భాషగా ప్రస్తుత సమాజంలో ఉందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆచార్యుడు పి.వరప్రసాద్‌మూర్తి పేర్కొన్నారు. స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తిరుపతిలోని కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్తంగా శుక్రవారం కళాశాలలో నిర్వహించిన ఒక రోజు కార్యశాలకు ఆయన వక్తగా హాజరయ్యారు. తిరుపతిలోని సంస్కృత వికాస కేంద్రం సంచాలకుడు డాక్టర్ సీతారామశాస్త్రి మాట్లాడుతూ భారతీయ భాషా సమితి ద్వారా రాజ్యాంగంలో ప్రస్తావించిన 22 భాషల వికాసం కోసం చేస్తున్న సేవలను కొనియాడారు. కళాశాల ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడారు. సదస్సుకు కళాశాల సంస్కృత విభాగాధ్యక్షుడు ఉపద్రష్ట వెంకటరమణమూర్తి అధ్యక్షత వహించారు. సదస్సులో 80 మందికి పైగా సంస్కృత శిక్షకులు, ఉపన్యాసకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థి వినిష్ రిషి ఘనత

విజయవాడ క్రీడలు: దుర్గాపురానికి చెందిన విద్యార్థి కానూరి వినిష్ రిషి జాకీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సాధించాడు. ఇటీవల సంస్థ ఆన్‌లైన్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి స్పెల్ బీ పోటీలో వినిష్ రిషి తొలి రౌండ్‌లో విజేతగా నిలవగా.. రెండో రౌండ్‌లో రన్నరప్‌గా నిలిచాడని రిషి తల్లిదండ్రులు కుసుమకుమారి, శ్రీకాంత్ తెలిపారు. ఈ ప్రతిభ ఆధారంగా రిషి ఘనత సాధించాడని వెల్లడించారు. ఇందుకు సంబంధించిన పతకం, ధ్రువీకరణ పత్రాన్ని జాకీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు వారు తపాలాశాఖ ద్వారా అందజేశారని తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా రిషిని పలువురు అభినందించారు.

స్వాతంత్ర్య సాధనలో నేతాజీ ముఖ్యభూమిక

బీబీఏ హాల్లో బోస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏకే బాషా, న్యాయవాదులు

ఆంధ్రరత్నభవన్‌లో..



రామ్మోహన్ గ్రంథాలయంలో..

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: సాయుధ పోరాటం ద్వారా బ్రిటీష్ వారిని వణికించి వారి గుండెల్లో నిద్రపోయిన నేతాజీ సుభాష్‌చంద్రబోస్ దేశ స్వాతంత్ర్య సాధనలో ముఖ్యభూమిక పోషించారని వక్తలు పేర్కొన్నారు. బోస్ జయంతి సందర్భంగా నగరవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళలర్పించారు.

✦ బీబీఏ హాల్లో బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా ఆధ్వర్యంలో నేతాజీ జయంతి నిర్వహించారు. కె.వి.రంగారావు, గురునాథం, పిల్లా రవి, వి.పద్మజ తదితరులు పాల్గొన్నారు. ✦ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్రరత్నభవన్‌లో నరహరిశెట్టి నరసింహారావు నేతృత్వంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వి.గురునాథం, మీసాల రాజేశ్వరరావు, బొర్రా రమణ, అల్లం రాజేష్ పాల్గొన్నారు. ✦ రామ్మోహన్ గ్రంథాలయంలో గ్రంథాలయం అధ్యక్షుడు చింతలపూడి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. దమ్మాల రామచంద్రరావు, పావులూరి చిదంబరేశ్వరరావు, విజయ్‌కుమార్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్, న్యూస్‌టుడే: విశ్వహిందూ పరిషత్ విజయవాడ మహానగర యువ విభాగం భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ముఠా కార్మికుల కూలి రేట్లు పెంచండి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: గవర్నర్‌పేటలో పనిచేస్తున్న ఫర్నిచర్, టైల్స్, ప్లైఉడ్, శానిటరీ ముఠా కార్మికులకు కూలి రేట్లు పెంచాలని, లేనిపక్షంలో పనులు బంద్ చేసి సమ్మె చేస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దోనేపూడి కాశీనాథ్ హెచ్చరించారు. శుక్రవారం గవర్నర్‌పేట ఆలీబేగ్‌వీధిలో ముఠా కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ ముఠా కార్మికులు చాలీ చాలని కూలితో కుటుంబాలను పోషించటం కష్టంగా మారిందన్నారు. యజమానులు తక్షణం యూనియన్ నాయకులతో చర్చలు జరిపి కూలి రేట్లు పెంచాలన్నారు. అనంతరం గవర్నర్‌పేటలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.దుర్గారావు, ఎం.బ్రహ్మయ్య, ఎం.సీతారాములు, సిహెచ్.నరసింహులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో దోనేపూడి కాశీనాథ్, దుర్గారావు, బ్రహ్మయ్య, సీతారాములు, కార్మికులు

ఆర్టీసీ ఆదాయానికి గండి కొడుతున్న షెడ్ తొలగించండి

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: రామవరప్పాడు రింగ్ వద్ద జాతీయ రహదారి సెంట్రల్ డివైడర్‌లో అనుమతులు లేకుండా షెడ్‌ను నిర్మించి ప్రయివేటు కార్ల ద్వారా ప్రయాణికులను చేరవేస్తూ ఆర్టీసీ ఆదాయానికి గండి కొడుతున్నారని ది విజయవాడ టాక్సీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబుకు తెలిపింది. శుక్రవారం అసోసియేషన్ అధ్యక్షుడు ముక్తినేని సాయిప్రసాద్, ప్రధాన కార్యదర్శి వై.నాగేంద్రకిషోర్ తదితరులు పోలీస్ కమిషనర్ కార్యాలయానికి వచ్చి అక్రమంగా నిర్మించిన షెడ్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఏలూరు, తణుకు, రాజమండ్రి తదితర ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేస్తున్నారని తెలిపారు. దీని కోసం ప్రయివేటు కార్ల యజమానుల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేశారని వివరించారు. ఇలా ప్రయివేటు క్యాబ్స్ నడపటం చట్టరీత్యా నేరమన్నారు. ఆర్టీసీ ఆదాయానికి గండి కొట్టే ఇలాంటి చర్యలను అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో కూడా వినతిపత్రం అందించామని తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

క్రీడా పోటీలు ప్రారంభం

మధురానగర్, న్యూస్‌టుడే: మధురానగర్ పసుపుతోట కరెంట్ ఆఫీస్ వద్ద భగీరథ ఫ్రెండ్స్ సర్కిల్, ఎస్ఎస్ యూత్ ఆధ్వర్యంలోని వాలీబాల్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతతో కలిసి వాలీబాల్ ఆడి వారిని ఉత్సాహ పరిచారు. అనంతరం నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు.

వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

హాజరైన పలు పాఠశాలల క్రీడాకారులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్, ట్యుటోరియల్స్ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరగనున్న అంతర్ పాఠశాలల క్రికెట్, కబడ్డీ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో తెదేపా యువనాయకుడు బొండా సిద్ధార్థ, అసోసియేషన్ ఛైర్మన్ వాసాబాబు, కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి, ట్యుటోరియల్స్ సంఘం ప్రతినిధులు ఎం.శ్రీహరిరావు, బి.గణేష్‌బాబు, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. బొండా సిద్ధార్థ క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రికెట్ పోటీలను టాస్ వేసి ప్రారంభించారు.

బడ్జెట్ అంచనాలకు స్థాయీ సంఘం ఆమోదం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రూ.1968.02 కోట్ల అంచనాలతో కూడిన నగర పాలక సంస్థ 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ అంచనాలను స్థాయీ సంఘం సభ్యులు ఆమోదించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం స్థాయీ సంఘం సమావేశం నిర్వహించారు. పలు సవరణలు, పద్దుల్లో వివిధ మార్పులతో కౌన్సిల్‌లో ప్రవేశ పెట్టాలని అధికారులకు సభ్యులు సూచించారు. మరోవైపు 2025-26 ఆర్థిక సంవత్సర సవరణ బడ్జెట్‌ను రూ.1129.94 కోట్లకు ఆమోదించారు. నూతన ఆర్థిక సంవత్సర ప్రారంభ నిల్వను రూ.245.03 కోట్లుగా, అంతిమ నిల్వను రూ.115.03 కోట్లుగా లెక్కించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నగరాభివృద్ధితో పాటు, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నూతన ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. నగర స్వచ్ఛత, ప్రజారోగ్యానికి తగిన ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. వివిధ విభాగాల అధికారులు ఎ.రవీంద్రరావు, కె.అర్జునరావు, సత్యకుమారి, జి.సృజన, ఎ.శ్రీధర్, చంద్రశేఖర్, పి.వెంకట నారాయణ పాల్గొన్నారు.

చర్చిస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, సభ్యులు

2026-27 ఏడాది బడ్జెట్ అంచనాలు (రూ.కోట్లలో)

ఆదాయం..		వ్యయం..	
రెవెన్యూ	923.37	రెవెన్యూ ఖర్చులు	798.98
క్యాపిటల్	971.09	క్యాపిటల్ ఖర్చులు	1217.14
డిపాజిట్లు, అడ్వాన్సులు	73.56	రుణాలు, తిరిగి చెల్లింపులు	8.02
		డిపాజిట్లు, అడ్వాన్సులు	73.56
మొత్తం	1968.02	మొత్తం	2097.70

గొడవలు జరిగితే సమాచారం ఇవ్వండి

పాయకాపురం, న్యూస్‌టుడే: నున్న పోలీసు స్టేషన్ పరిధిలోని బార్ అండ్ రెస్టారెంట్, వైన్స్‌షాప్‌ల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని విజయవాడ నార్త్ ఏసీపీ స్రవంతిరాయ్ విజ్ఞప్తి చేశారు. నున్న పోలీసు స్టేషన్ పరిధిలోని బార్, వైన్స్ దుకాణదారులతో ఆమె కార్యాలయంలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. మీమీ దుకాణాల ఆవరణలోని కాని, లోపల కాని ఎవరైన గొడవ పడినా, కొట్టుకున్నా వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఒక వేళ పెద్ద గొడవ జరిగి అది బార్‌లోనే జరిగిందని తెలిసి పోలీసులకు సమాచారం లేకపోతే నిర్వాహకులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నున్న సీఐ కృష్ణమోహన్, ఎస్సైలు పండుదొర, నాగేశ్వరరావు, సోనియా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఫ్లెక్సీలను ప్రదర్శించారు.

సమావేశంలో ఏసీపీ స్రవంతిరాయ్, సీఐ కృష్ణమోహన్

వీధి వ్యాపారులకు 'స్వనిధి' రుణాలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి 'స్వనిధి' రుణాలు సద్వినియోగం చేసుకొని నగరంలోని వీధి వ్యాపారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నగర పాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ డి.చంద్రశేఖర్ తెలిపారు. నగర పాలక సంస్థ యూసీడీ ఆధ్వర్యంలో శుక్రవారం సర్కిల్-2 పరిధిలోని జీఎస్ఆర్ కల్యాణ మండపంలో ప్రధాన మంత్రి స్వనిధి కింద 42 మంది వీధి వ్యాపారులకు రూ.1.26 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కులు, క్రెడిట్ కార్డులు పంపిణీ చేశారు. ఇన్‌ఛార్జి కమిషనర్ మాట్లాడుతూ... నగరంలోని 4620 మంది వీధి వ్యాపారులకు రూ.8.12 కోట్లు ఇప్పటి వరకు రుణంగా అందించామని వెల్లడించారు.

ఉపాధ్యాయ ఉద్యోగం పేరుతో మోసం

అనకాపల్లి పట్టణం: డీఎస్సీలో ఎస్జీటీ పోస్టు ఇప్పిస్తానని మహిళ నుంచి నగదు తీసుకుని మోసం చేసిన వ్యక్తిని రోలుగుంట పోలీసులు అరెస్టు చేశారు. అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ తుహిన్‌సిన్హా శుక్రవారం వివరాలు వెల్లడించారు. రోలుగుంట మండలానికి చెందిన మహిళ డీఎస్సీ రాశారు. ఈమె భర్తకు పరిచయం ఉన్న ప్రకాశం జిల్లా నాయుడుపాలెంకు చెందిన ఎరగొర్ల శ్రీను తనకు సీఎం కార్యాలయంలోని ఉన్నతాధికారులతో పరిచయం ఉందని నమ్మించాడు. రూ.15 లక్షలు ఇస్తే ఉపాధ్యాయ పోస్టు ఇప్పిస్తానని చెప్పడంతో తొలుత రూ.10 లక్షలు ఇచ్చారు. ఉపాధ్యాయ పోస్టు రాకపోవడంతో నిలదీయగా విజయవాడకు చెందిన షేక్ సలీంతో లోకేశ్ పీఏగా మాట్లాడించారు. పోస్టింగ్ వస్తుందని అతడు చెప్పడంతో బాధితురాలు రూ.2.13 లక్షల నగదు యూపీఐ ద్వారా చెల్లించారు. ఎంతకీ ఉద్యోగం రాకపోవడంతో మోసపోయానని గ్రహించిన ఆమె పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు శ్రీను, సహకరించిన సలీంను అరెస్టు చేశారు. నిందితులు శ్రీనుపై గతంలో ప్రకాశం జిల్లా, విజయవాడలో ఎస్సై, లైన్‌మెన్ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఇద్దరి నుంచి రూ.13.5 లక్షలు వసూలు చేసి మోసం చేసిన కేసులున్నాయని ఎస్పీ చెప్పారు. నిందితులిద్దర్నీ కోర్టుకు హాజరుపరిచి రిమాండుకు తరలించారు. ఉద్యోగాల ఇప్పిస్తామని ఎవరైనా చెబితే నమ్మవద్దని, కష్టపడి చదివి పరీక్ష రాస్తేనే ఉద్యోగాలు వస్తాయని గ్రహించాలని సూచించారు.

50 పైసల వడ్డీకే 2 వీలర్స్‌పై ఫైనాన్స్
2 వీలర్స్ కొత్తవి, పాతవి మరియు ఎలక్ట్రికల్ వెహికల్స్‌పై 6% వడ్డీ (50 పైసలు)కే ఫైనాన్స్ ఇవ్వబడును.
ది. 26-1-2026 నుండి 31-01-2026 వరకు మాత్రమే
ప్రియాంక ఫైనాన్స్, విజయవాడ-2.
98488 39877

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్ లోన్ సెంటర్-2 (ఆర్ఎసిపిసి-2), డి.నెం.54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ-520 008.

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని 13(2) క్రింద దిగువ వారికి
శ్రీ వెలివెల సాయి పవన్ తండ్రి: వెలివెల వెంకటేశ్వరరావు
డోర్ నెం. 25-3-7/1, సిరిపురపువారి వీధి, స్విమ్మింగ్ పూల్ దగ్గర, గాంధీ నగర్, విజయవాడ-520003, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.
మరియు
డోర్ నెం. 16, GRAMPIANS AVE WERRIBEEVIC3030, ఆస్ట్రేలియా
అకౌంట్ నెం: 40887607289 - హోమ్ లోన్
సార్/మేడమ్,
మీరు యన్ఆర్‌పి రోడ్ బ్రాంచి-40359, విజయవాడ-520003, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ నుండి ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిని తనఖా ఉంచి వివిధ లోన్ ఫెసిలిటీస్ సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు లోన్ ఋణము ది.09-01-2026 వ తేదీ నాటికి మొత్తము బకాయి రూ.1,31,17,076.00 (అక్షరాల ఒకకోటి ముప్పైఒకలక్ష పదిహేడువేల డెబ్బైఆరు రూపాయిలు మాత్రమే) మరియు ది.09-01-2026 నుండి ఒప్పందపరమైన వడ్డీ తదుపరి కాస్ట్స్, ఛార్జీలు, ఇతరములైన ఖర్చులు మొత్తము బకాయిగా ఉన్నవి.
తనఖాపెట్టిన స్థిరాస్తి వివరము
షెడ్యూల్-ఎ: కృష్ణా జిల్లా, ప్రస్తుతం యన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, విజయవాడ, గాంధీనగర్, సన్యాసిరాజు వీధి, రెవిన్యూ వార్డు నెం.8, బ్లాక్ నెం.30, యన్‌టియస్ నెం.886/2, పాత మునిసిపల్ వార్డు నెం.18, ప్రస్తుత మునిసిపల్ వార్డు నెం.42, అసెస్‌మెంట్ నెం.108172, కొత్త అసెస్‌మెంట్ నెం.1073044306, పాత డోర్ నెం.9బి, ప్రస్తుత డోర్ నెం.26-13-46 లోని విస్తీర్ణం 967.1/2 చ॥గ॥లలోని 800 చ॥గ॥ల స్థలమునకు హద్దులు: తూర్పు: కొంత విస్తీర్ణములోని సోము సురేష్ కుమార్ యొక్క ఆస్తి, కొంత విస్తీర్ణములోని పాలవతి సుభాష్ చంద్రబోస్ యొక్క ఆస్తి, దక్షిణం: చుక్కపల్లి అరవింద్ కుమార్ యొక్క ఆస్తి, పడమర: 40 అడుగుల వెడల్పుగల సన్యాసిరాజు వీధి, ఉత్తరం: చుక్కపల్లి అమర్ కుమార్ యొక్క ఆస్తి. ఈ నాలుగు హద్దుల మధ్యగల విస్తీర్ణం 800 చ॥గ॥లు లేక 669.14 చ॥మీ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 66 చ॥గ॥లు లేక 55.184 చ॥మీ॥ల స్థలం.
షెడ్యూల్-బి: ఎ షెడ్యూల్ లో నిర్మించబడిన "శ్రీ గౌరి శంకర్" అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.401, మూడవ అంతస్థు, శ్రీ వెలివెల సాయి పవన్, తండ్రి: శ్రీ వెంకటేశ్వరరావు గారికి చెందిన కన్వెయన్స్ డీడ్ నెం.4375/2022, తేది:11-04-2022 మరియు రెక్టిఫికేషన్ డీడ్ నెం.4799/2022, తేది:22-04-2022, విజయవాడ జెయస్ఆర్ఒ. హద్దులు: తూర్పు: లిఫ్ట్ మరియు ఉమ్మడి వరండా, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై.
ఈ నాలుగు హద్దుల మధ్యగల ఫ్లాట్ యొక్క ప్లింత్ ఏరియా 1744 చ॥అడుగులు, కామన్ ఏరియా 436 చ॥అడుగులు, పార్కింగ్ ఏరియా 120 చ॥అడుగులతోపాటు అన్ని ఫిక్చర్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, ఉమ్మడి హక్కులు, ఉమ్మడి సౌకర్యాలు, మెట్లు, లిఫ్ట్, కామన్ ఏరియాలు, వాటర్, డ్రైనేజి మరియు అన్ని హక్కులతో.
శ్రీ వెలివెల సాయి పవన్ తండ్రి: వెలివెల వెంకటేశ్వరరావు మీకు బ్యాంకు వారు మంజూరు చేసిన ఋణసౌకర్యం నిమిత్తం పైన ఉదహరించిన స్థిరాస్తులను తనఖా ఉంచినారు. పైన పేర్కొనబడిన చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ది.12-01-2026 వ తేదీన డిమాండ్ నోటీసును బ్యాంకువారు మీకు జారీచేయడమైనది. కానీ జారీ చేసిన నోటీసును ఋణగ్రహీతలు స్వీకరించనందున ఈ పత్రికా ప్రకటన జారీచేయడమైనది. బ్యాంకు వారు జారీచేసిన షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున ఖాతా క్రమము తప్పి ఆర్.బి.ఐ మార్గదర్శకాల ప్రకారం ది:08-01-2026 వ తేదీన ఎన్.పి.ఎగా (మొండిబకాయి) పరిగణించబడినది. సదరు పైన తెలిపిన ఋణమొత్తము మరియు ఒప్పందపరమైన వడ్డీ ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూరిటీపై SARFAESI చట్టం, 2002 లోని నిబంధనలు అమలు చేసేందుకు, చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అగు దిగువ సంతకందారునకు అధికారం కలదు. ఉద్దేశించబడిన చట్టంలో మరియు లేదా అమలులో ఉన్న ఏ చట్టం క్రింద మాకు లభించే ఏ ఇతర హక్కులకు భంగం కలుగకుండా ఇవి జారీచేయడమైనది.
తేది : 12-01-2026
ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సీమ వరదాయినిగా.. అనంత వాహినిగా

● హంద్రీ-నీవాలో రికార్డు స్థాయిలో నీటి తరలింపు
● 191 రోజుల్లో 40.31 టీఎంసీల కృష్ణా జలాల ఎత్తిపోత

హంద్రీ-నీవా కాలువలో నీటి ప్రవాహం

అనంతపురం (శ్రీనివాసనగర్), న్యూస్‌టుడే: రాయలసీమ వరప్రదాయిని హంద్రీ-నీవా ప్రాజెక్టు అరుదైన ఘనత సాధించింది. ప్రాజెక్టు చరిత్రలో తొలిసారిగా ప్రస్తుత నీటి సంవత్సరంలో 191 రోజుల్లో 40 టీఎంసీలకు పైగా నీటిని తరలించారు. ఈ ఏడాది జులై 17న శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి మల్యాల పంపుహౌస్ ద్వారా నీటి ఎత్తిపోతలకు సీఎం చంద్రబాబు స్విచాన్ చేశారు. ఇప్పటివరకు 40.31 టీఎంసీల నీటిని తరలించారు. ఇందులో ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలో 1.57 టీఎంసీలు వాడుకోగా, అనంతపురం జిల్లా సరిహద్దుకు 38.74 టీఎంసీలు చేరాయి.

◆ ఇప్పటివరకు ఒక సీజన్‌లో ఇంత తక్కువ సమయంలో 40 టీఎంసీలకు పైగా నీటిని ఎత్తిపోసిన దాఖలాలు లేవు. 2021-22 సీజన్‌లో 265 రోజుల పాటు పంపుహౌస్‌లు నడిపించి 40.01 టీఎంసీల నీటిని తరలించారు. ప్రస్తుత సీజన్‌లో మార్చి నెలాఖరు వరకు ఎత్తిపోతలు కొనసాగించే అస్కారముంది. నిర్దేశిత లక్ష్యం 50 టీఎంసీల నీటి తరలింపు మార్చి మొదటి వారానికే చేరుకునే అవకాశముంది. ఎన్డీయే ప్రభుత్వం రూ.3,890 కోట్లు వెచ్చించి, ప్రధాన కాలువను వెడల్పు చేయడంతో నీటి ప్రవాహ సామర్థ్యం పెరిగింది.

◆ అనంతపురానికి తొలిసారిగా 2013లో కృష్ణా జలాలు ఎత్తిపోశారు. అప్పట్లో మొదటి నీటి సీజన్లో 5.35 టీఎంసీల మేర తరలించారు. తర్వాత 2021-22లో 34, 2019-20లో 30 టీఎంసీల చొప్పున తరలించారు.

శ్రీసత్యసాయికి 21.59 టీఎంసీలు

ప్రస్తుతం మల్యాల పంపుహౌస్ వద్ద 2,343 క్యూసెక్కుల చొప్పున ఎత్తిపోస్తుండగా, అనంతపురం జిల్లా సరిహద్దుకు 2,160 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. ఇప్పటివరకు అనంతపురం జిల్లాకు 38.74 టీఎంసీల నీరు రాగా, 3.39 టీఎంసీల మేర వినియోగించారు. 35.34 టీఎంసీల నీరు జీడిపల్లి జలాశయానికి చేరగా, అక్కడి నుంచి ఎప్పటికప్పుడు కాలువల ద్వారా చెరువుల్లోకి మళ్లిస్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు 21.59 టీఎంసీలు విడుదల చేశారు. గొల్లపల్లి, మారాల, చెర్లోపల్లి జలాశయాలతో పాటు మడకశిర, పుంగనూరు ఉప కాలువలకూ నీటి ప్రవాహం కొనసాగుతోంది.

50 టీఎంసీల వరకు తరలించి మరో రికార్డు సృష్టించాలి: సీఎం

ఈనాడు, అమరావతి: హంద్రీ-నీవా నుంచి 50 టీఎంసీల నీటిని రాయలసీమకు తరలించి, మరో రికార్డు సృష్టించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాయలసీమ ప్రాంతంలోని జలాశయాలు, చెరువులను నీటితో నింపాలని, అన్ని చెరువులు, జలాశయాలు నిండితేనే తనకు సంతోషమని తెలిపారు. సీమను సస్యశ్యామలం చేసినందుకు శుక్రవారం రాయలసీమ జిల్లాలకు చెందిన మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్‌రెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. హంద్రీ-నీవా నుంచి 40టీఎంసీలు తరలించి రికార్డు సృష్టించామని, ఇక్కడితో ఆగకూడదని సీఎం సూచించారు. హంద్రీ-నీవా ద్వారా సీమ జిల్లాలకు 50 టీఎంసీలు తరలించాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని ఆదేశించారు. ఫిబ్రవరి నెలాఖరు లేదా మార్చి మొదటి వారం లోగా అదనంగా 10 టీఎంసీలను తరలించి, మొత్తంగా 50 టీఎంసీల నీటిని తరలించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి రామానాయుడు సీఎంకు తెలిపారు.

చంద్రబాబు చిత్తశుద్ధికి ఇది నిదర్శనం: కాలవ శ్రీనివాసులు

హంద్రీనీవా ద్వారా రాయలసీమకు 191 రోజుల్లో 40 టీఎంసీలకుపైగా నీటి తరలింపు ఓ రికార్డని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఇది రాయలసీమ ప్రజలు, రైతాంగంపై సీఎం చంద్రబాబుకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఓ ప్రకటనలో స్పష్టం చేశారు.

ప్రభుత్వాలు సబ్సిడీని ఏటా చెల్లించాల్సిందే

● ట్రూఅప్ అంటే.. ఛార్జీలు పెంచడం కాదా?
● 2026-27 విద్యుత్ టారిఫ్‌పై నిపుణులు, సంఘాలు

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏపీ విద్యుత్తు మండలి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ చేస్తుండగా.. బయట విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నేతలు

ఈనాడు, అమరావతి: విద్యుత్ సంస్థలకు ప్రభుత్వాలు చెల్లించాల్సిన సబ్సిడీలు, ప్రభుత్వ విభాగాలు వినియోగించిన విద్యుత్‌కు బిల్లులు ఏటా చెల్లించకపోవడంతో డిస్కంలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయని విద్యుత్‌రంగ నిపుణులు పేర్కొన్నారు. రూ.25వేల కోట్ల బకాయిలు వసూలు కావాలని డిస్కంలు ఏఆర్ఆర్‌లో చూపాయన్నారు. మిగులు విద్యుత్ ఉన్నట్లు డిస్కంలు చూపాయి.. ఇంకా బహిరంగ మార్కెట్ కొనుగోళ్లకు కమిషన్ ఎందుకు అనుమతిచ్చిందని ప్రశ్నించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి డిస్కంలు ప్రతిపాదించిన ఏఆర్ఆర్, విద్యుత్ ఛార్జీలపై విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రెండోరోజు బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణను రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) చేపట్టింది. పలువురు నేరుగా, మరికొందరు వర్చువల్‌గా అభిప్రాయాలు వెల్లడించారు. కమిషన్ ఛైర్మన్ ఠాకూర్ రామసింగ్ మాట్లాడుతూ.. 'బకాయిల వసూలుకు ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నాం. సబ్సిడీ మొత్తాన్ని ఏటా పూర్తిగా డిస్కంలకు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నాం. రూఫ్‌టాప్ ప్రాజెక్టుల్లో వినియోగదారుల నుంచి తీసుకున్న విద్యుత్‌కు ప్రతినెలా బిల్లులు చెల్లించేలా డిస్కంలకు ఇప్పటికే ఇచ్చిన ఉత్తర్వులను పక్కాగా అమలుచేయాలని మరోసారి ఆదేశిస్తాం' అని పేర్కొన్నారు. విచారణలో పలువురు వెల్లడించిన అభిప్రాయాలు..

అది ఛార్జీలు పెంచడం కాదా?

– ఎంవీ ఆంజనేయులు, విద్యుత్ వినియోగదారుల ఐక్య వేదిక కన్వీనర్

'టారిఫ్ పెంచలేదని డిస్కంలు చెబుతూ.. ఆ తర్వాత ట్రూఅప్, ఎఫ్‌పీపీసీఏ పేరుతో అదనపు భారాలు వేస్తున్నాయి. అది ఛార్జీలు పెంచడం కాదా? ప్రభుత్వం నుంచి, ప్రైవేటు కంపెనీల నుంచి రావాల్సిన బకాయిలు రూ.25,988 కోట్లు వచ్చే మార్చిలోగా వసూలుచేయాలి'

స్మార్ట్ మీటర్లతో ప్రయోజనమేంటి?

– జి.కోటేశ్వరరావు, సీపీఎం ప్రతినిధి

'ప్రతిపక్షంలో ఒకలా అధికారంలోకి రాగానే మరోలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. స్మార్ట్ మీటర్లను ఇప్పుడు యథావిధిగా కొనసాగిస్తున్నారు. ట్రూఅప్ ఛార్జీలతో అద్దె ఇళ్లలో ఉన్న వారు ఇబ్బందులు పడుతున్నారు.'

◆ 75 హెచ్‌పీ కనెక్షన్ కావాలంటే.. రూ.3 లక్షలతో ఏర్పాట్లు చేసుకోవచ్చని, డిస్కం మాత్రం రూ.12లక్షలు కట్టించుకుంటోందని షేక్ మస్తాన్ వలి అన్నారు. అదనపు లోడ్ డిపాజిట్ ఛార్జీలను చిన్న పరిశ్రమలు తట్టుకోలేవని చెప్పారు. కొవిడ్ సమయంలో ఆక్సిజన్ సరఫరా చేసినందుకు ఇప్పుడు ఎఫ్‌పీపీసీఏ ఛార్జీలు వేయడమేంటని మెడికల్ ఆక్సిజన్ సరఫరాదారు రాజశేఖరు మండిపడ్డారు. రూఫ్‌టాప్ సౌర విద్యుత్తు ప్లాంట్లలో కిలోవాట్‌కు 144 యూనిట్లకు మించి తీసుకోవటం లేదని డిస్కంలు చెబుతూ, అంతకంటే ఎక్కువ ఇచ్చినా చెల్లించక పోవడం వినియోగదారులను మోసం చేయడమేనని టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ ప్రతినిధి రెడ్డి విమర్శించారు. వాటర్‌ప్లాంట్లకు కేటగిరీ-2 కింద బిల్లులు వస్తున్నాయని, దాన్ని కేటగిరీ-3గా మార్చాలని విజయవాడ వాటర్‌ప్లాంట్స్ అసోసియేషన్‌కు చెందిన శంకర్ కోరారు. ఆంధ్ర సుగర్స్ లిమిటెడ్‌లోని క్లోరో ఆల్కలై యూనిట్‌కు టారిఫ్ కేటగిరీ మార్చాలని ఆ సంస్థకు చెందిన నరేంద్రనాథ్ చౌదరి కోరారు. క్యాప్టివ్ ప్లాంటు నుంచి వసూలు చేస్తున్న గ్రిడ్ సపోర్ట్ ఛార్జీలు భారంగా మారినట్లు చెప్పారు. అదనపు లోడ్ కోసం దరఖాస్తు చేసి రెండు నెలలైనా స్పందించట్లేదని ఒంగోలు ష్రింప్ హేచరీస్ అసోసియేషన్ ప్రతినిధి ఎస్‌వీఎస్ చౌదరి అన్నారు.

'వెచ్చదనం' ముగ్గురి ప్రాణాలు తీసింది!

● నిప్పుల కుంపటితో ఊపిరాడక భార్య, భర్త, కుమారుడు మృతి

మధు, సత్యవతి దంపతులు ★ మోస్య మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

పార్వతీపురం మన్యం (జియ్యమ్మవలస), న్యూస్‌టుడే: వెచ్చదనం కోసం ఇంట్లో వేసిన నిప్పుల కుంపటి ఒకే కుటుంబంలోని ముగ్గురి ప్రాణాలు తీసింది. మరో చిన్నారిని ప్రమాదంలోకి నెట్టింది. ఈ విషాద ఘటన పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలంలో చోటుచేసుకుంది. డీఎస్పీ రాంబాబు, సీఐ తిరుపతిరావు వివరాల మేరకు.. వనజ గ్రామానికి చెందిన మీసాల మధు(35), సత్యవతి(30) దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. పెద్ద పాప మానస కురుపాం కేజీబీవీలో, రెండో అమ్మాయి మోక్ష తాతగారి ఊరు జియ్యమ్మవలస మండలం బొమ్మికలో ఉంటూ చదువుతున్నారు. మిగిలిన ఇద్దరు పిల్లలు అయేషా(6), మోస్య(బాబు)(4) తల్లిదండ్రుల వద్దే ఉంటున్నారు. వీరు నలుగురు ఎప్పటిలాగే గురువారం రాత్రి ఇంట్లో నిద్రపోయారు. ఉదయం ఎంతకీ నిద్ర లేవకపోయే సరికి చుట్టుపక్కల వారు, బంధువులు.. తలుపులు తెరిచి చూశారు. మధు, సత్యవతి, అయేషా, మోస్య కదలిక లేకుండా ఉన్నారు. వారిని సమీపంలోని చినమేరంగి సామాజిక ఆసుపత్రికి తరలించగా.. మధు, సత్యవతి, మోస్య అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. అయేషాను పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖ తరలించారు. ఇంట్లో వెచ్చదనం కోసం నిప్పుల కుంపటి పెట్టడం, తలుపులు మూసేయడంతో కార్బన్ మోనాక్సైడ్ వెలువడి ఊపిరి ఆడక వారు మరణించినట్లు ప్రాథమికంగా తేలినట్లు డీఎస్పీ, సీఐ చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మళ్లీ ఎన్జీటీకి పంపాలా? మేమే నిర్ణయం తీసుకోవాలా?

ఇసుక అక్రమ తవ్వకం కేసులో కక్షిదారులకు సుప్రీంకోర్టు ప్రశ్న

ఈనాడు, దిల్లీ: "ఇదివరకు కోర్టు జారీచేసిన ఉత్తర్వులను అనుసరించి జైప్రకాశ్ పవర్ వెంచర్స్ రూ.7 కోట్ల పరిహారం మొత్తం డిపాజిట్ చేసింది. ఇప్పుడు ధర్మాసనం ముందు రెండు మార్గాలున్నాయి. ఈ కేసును మళ్లీ ఎన్జీటీకి పంపి వారు విధించిన రూ.18 కోట్ల జరిమానాలో పిటిషనర్ చెల్లించిన రూ.7 కోట్లను మినహాయిస్తే మిగిలిన మొత్తం ఎవరు చెల్లించాలన్న అంశాన్ని తేల్చమని చెప్పడం... లేదంటే సుప్రీంకోర్టే ఈ కేసును విచారించి నిర్ణయం వెలువరించడం... ఈ రెండింటిలో మీకు ఏది కావాలో చెప్పండి" అని వైకాపా హయాంలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాల కేసులో సుప్రీంకోర్టు కక్షిదారులను ప్రశ్నించింది. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిపినందుకు రూ.18 కోట్ల జరిమానా చెల్లించాలని ఎన్జీటీ జారీ చేసిన ఆదేశాలను సవాల్ చేస్తూ జైప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ దాఖలు చేసిన కేసుపై శుక్రవారం విచారణ చేపట్టిన జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఏజీ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు స్పందించింది. అయితే జైప్రకాశ్ పవర్ వెంచర్స్ తరఫున హాజరుకావాల్సిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ రాకపోవడంతో దానిపై అభిప్రాయం చెప్పడానికి కేసును వాయిదా వేయాలని వారి తరఫున జూనియర్ న్యాయవాది కోరారు. ఎన్జీటీలో కేసు దాఖలు చేసిన దండా నాగేంద్రకుమార్ తరఫు న్యాయవాది సిద్ధార్థలూథ్రా మాత్రం సుప్రీంకోర్టే దీన్ని విచారించాలని కోరారు. అనంతరం జస్టిస్ సంజయ్ కరోల్ ఈ కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 11కి వాయిదా వేశారు.

పాంబన్ పాత రైల్వే వంతెనకు ఇక సెలవు

తొలగింపు పనులు ప్రారంభం

పాంబన్ పాత రైల్వే వంతెన (మధ్యలోనిది)

చెన్నై(ప్యారిస్), న్యూస్‌టుడే: తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో ఉన్న పాంబన్ పాత రైల్వే వంతెనను తొలగించే పనులు ప్రారంభమయ్యాయి. మండపం-రామేశ్వరం ద్వీపాన్ని కలిపే చారిత్రక చిహ్నంగా ఉన్న పాంబన్ పాత రైల్వే వంతెనను 1914లో ప్రారంభించారు. సుమారు 2.3 కి.మీ పొడవు ఉంటుంది. పడవలు వెళ్లేలా పట్టాల మధ్య లిఫ్ట్ తరహాలో ఏర్పాటు చేసిన వంతెన ఇది. 1964లో వచ్చిన తుపాను ధాటికి ధ్వంసమైన తర్వాత మళ్లీ పునరుద్ధరించారు. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతుండటంతో కొత్త బ్రిడ్జికి 2019లో శంకుస్థాపన చేసి 2020లో పనులు మొదలుపెట్టారు. గతేడాది ప్రధాని మోదీ కొత్త బ్రిడ్జిని ప్రారంభించారు. దేశంలోనే మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెనగా పేరుగాంచింది. అయితే, పడవలు వెళ్లేందుకు దీన్ని తెరిచినప్పుడల్లా పాత వంతెనను కూడా తెరవాల్సి వస్తోంది. దీంతో పాత బ్రిడ్జిని తొలగించేందుకు రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ చర్యలు చేపట్టింది. నాలుగు నెలల్లో పనులు పూర్తి చేయనుంది.

ఉగ్రవాదంతో మానవ జాతికే ప్రమాదం

పార్లమెంట్‌ను కాపాడిన వీర జవాన్ల త్యాగం చిరస్మరణీయం ● మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు, వేదికపై యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, చిగురుపాటి వరప్రసాద్, హాజరైన విద్యార్థులు

ఈనాడు, అమరావతి, విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

దేశ ప్రజాస్వామ్య సౌధాన్ని దెబ్బతిసి, భారతీయులను బలహీనపరచాలనే ఉగ్రవాదుల కుట్రను.. మన వీర జవాన్లు రక్తం చిందించి తిప్పికొట్టారని.. మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు పేర్కొన్నారు. ఉగ్రవాదమే తమ జాతీయ విధానంగా చేసుకున్న పాకిస్తాన్.. ఉగ్రవాదులను మనపైకి పంపిస్తోందన్నారు. భారత పార్లమెంటుకు రక్షణగా కమలేష్ కుమారి లాంటి భద్రతా సిబ్బంది నిలబడి.. తమ ప్రాణాలను అర్పించి నేటితరానికి ఆదర్శంగా నిలిచారని వెంకయ్యానాయుడు కొనియాడారు. వారి త్యాగాలను ఎన్నటికీ మరచిపోకూడదన్నారు. భారత పార్లమెంట్‌పై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి జరిపి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విజయవాడలోని చిగురుపాటి కృష్ణవేణి పాఠశాలలో అమరజవాన్లకు నివాళులర్పించే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్యానాయుడు మాట్లాడుతూ.. పార్లమెంట్‌పై ఉగ్రమూకలు దాడి చేసిన సమయంలో తాను కూడా పార్లమెంట్‌లోనే ఉన్నానని గుర్తు చేశారు. 'ఉగ్రవాదం మానవ జాతికే శత్రువు. పాకిస్తాన్‌కు ఆర్థికంగా సాయాన్ని అందించే దేశాలపైనా అంతర్జాతీయ సమాజం కఠినంగా వ్యవహరించాలి. ఉగ్రవాదానికి మతం, ప్రాంతం, సరిహద్దులు లేవు. కేవలం విధ్వంసం మాత్రమే దాని ప్రధాన లక్ష్యం. మానవత్వానికే ఇదో పెద్ద సవాలు. ఈ ఉగ్ర మూకలకు మన పొరుగుదేశం కేంద్రంగా మారింది. శాంతియుతమైన భారత్ ఇంతవరకు ఏ దేశంపైనా దాడి చేయలేదు. తుపాకీ గొట్టంలోని తూటా కంటే.. మన ఓటు శక్తి చాలా ఎక్కువ. తుపాకీతో ఏదీ సాధించలేరు. శాంతితోనే అభివృద్ధి సాధ్యం.' అని వెంకయ్యానాయుడు పేర్కొన్నారు.

వాళ్లకి ఇంకా బుద్ధి రాలేదు..

'పాకిస్తాన్‌లోని జైషే మొహమ్మద్ అధినేత మసూద్ అజర్ పేరుతో ఇటీవల సామాజిక మాధ్యమాల్లో ఓ ఆడియో తిరుగుతోంది. వేలాది మంది ఆత్మాహుతి దళాలతో మన దేశం మీదకి దాడికి సిద్ధంగా ఉన్నారని అంటున్నాడు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు అతనికి చావుతప్పి కన్ను లొట్టపోయింది. అయినా ఇంకా బుద్ధి రాలేదని అర్థమవుతోంది. అవసరం వస్తే.. మళ్లీ బుద్ధి చెప్పేందుకు భారత్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. తనను అంతా మరచిపోయారనే.. బతికున్నానని చెప్పడానికే.. ఇలాంటి ప్రగల్భాలు పలుకుతున్నాడు. అవన్నీ ఒట్టి గాలి మాటలే.' అంటూ వెంకయ్యానాయుడు కొట్టిపడేశారు. అవేవీ మనల్ని భయపెట్టలేవన్నారు. పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యానికి విలువ లేదని, ఎన్నికైన ప్రధానిని కూడా తొలగించి సైన్యం పాలన చేస్తుందన్నారు. వాళ్ల సైన్యం ఎప్పుడూ యుద్ధ కాంక్ష, పగతో ఉంటుందని, మనపై వాళ్లు నిరంతరం చేసే కుట్రలను తిప్పికొడుతూనే ఉన్నామని పేర్కొన్నారు. అమాయక యువతను మతం పేరుతో రెచ్చగొట్టి ఆత్మాహుతి బాంబర్లుగా మార్చడం.. పిరికిపందలు చేసే చర్యలన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏవో వ్యాఖ్యలు చేస్తూనే ఉంటారని, మన ప్రధాని నరేంద్రమోదీ వాటిపై ఏమాత్రం స్పందించాల్సిన అవసరం లేదన్నారు. కానీ సమయం వచ్చినప్పుడు ఏం చేయాలో అది చేసి చూపిస్తారని వెంకయ్యానాయుడు అన్నారు. విశ్రాంత డీజీపీ మన్నం మాలకొండయ్య మాట్లాడుతూ.. స్వాతంత్య్రం అనంతర దేశంలోని వివిధ ప్రాంతాల్లో అనేక సమస్యలు వచ్చాయని, వీటిలో 32వేల మందికి పైగా పోలీసులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ చిగురుపాటి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడల నిర్వహణతో గుడివాడకు వన్నె

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, తెదేపా నాయకులు

రన్నరప్ ట్రోఫీని హిమాచల్ ప్రదేశ్ జట్టుకు అందజేస్తూ..

గుడివాడ, న్యూస్‌టుడే : ఎందరో మహానుభావులు జన్మించిన గుడివాడకు జాతీయ క్రీడల నిర్వహణతో వన్నె వచ్చిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఐదు రోజులుగా సాగుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 69వ జాతీయ అండర్- 14 కబడ్డీ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా హరియాణా, హిమాచల్ ప్రదేశ్ మధ్య ఫైనల్ మ్యాచ్‌ను ఆయన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న తదితరులతో కలిసి తిలకించారు. అనంతరం మాట్లాడుతూ గుడివాడ ఎంతో మంది ఉత్తములకు జన్మనిచ్చిందని.. కానీ గత పాలకులు గుడివాడ పరువు, ప్రతిష్ఠ దిగజార్చారని.. ఎమ్మెల్యే రాము దాన్ని తిరిగి తెస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ రానున్న కాలంలో గుడివాడలో మరిన్ని జాతీయ క్రీడలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఏపీ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్ని గుడివాడలో క్రికెట్ పిచ్ ఏర్పాటుకు హామీ ఇవ్వడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియంలో కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, జనసేన గుడివాడ బాధ్యుడు బూరగడ్డ శ్రీకాంత్, గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ అధినేత సజ్జా బర్నబాస్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శులు అరుణ, ఎస్.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

క్యూపీఆర్ఐ సంస్థతో ఎన్టీఆర్ వర్సిటీ ఒప్పందం

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో చేరే విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో వీసీ డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి.. క్యూపీఆర్ఐ ప్రతినిధులతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు.

పత్రాలు మార్చుకుంటున్న వీసీ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి, క్యూపీఆర్ఐ సంస్థ ప్రతినిధులు

బలమైన మహిళా ఉద్యమాలు అవసరం

జాతీయ మహిళా సమాఖ్య కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ యత్నాలను అడ్డుకునేందుకు బలమైన మహిళా సమాఖ్య ఉద్యమాలు రావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపునిచ్చారు. విజయవాడ ఐఎంఏ హాలులో రెండు రోజులుగా జరుగుతున్న జాతీయ మహిళా సమాఖ్య కౌన్సిల్ సమావేశాలు శుక్రవారం ముగిశాయి. సమావేశంలో అక్కినేని వనజ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని విచ్ఛిన్నం చేస్తుందన్నారు. సమావేశం అమెరికా యుద్ధోన్మాద చర్యలను తీవ్రంగా వ్యతిరేకించింది. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చడాన్ని తప్పు పట్టింది. సమాఖ్య జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సైదా సయుద్దీన్ హమీన్, నిషా సిద్దు నేతృత్వంలో వివిధ అంశాలపై చర్చించారు. సమావేశంలో డాక్టర్ కొన్నికా రాయ్, డాక్టర్ కె.రజని, శ్యామ్‌శ్రీ బాస్, పెన్మత్స దుర్గాభవాని, కన్వల్‌సిత్ కౌర్, అత్తిలి విమల, పద్మావతి, యామిని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు ఆమోదించారు. ☛ మణిపూర్‌లో శాంతి నెలకొల్పేందుకు ఇరువర్గాలతో చర్చలు నిర్వహించాలి. ☛ 33 శాతం మహిళా రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలి. ☛ మహిళలపై అత్యాచారాలను నియంత్రించాలి.

ఆకట్టుకుంటున్న ఇంద్రియ లోగో గజెల్

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : విజయవాడ ఎంజీ రోడ్డులోని ఇంద్రియ నగల షోరూం వద్ద లోగోకు సంబంధించిన గజెల్‌ను 30 అడుగుల ఎత్తులో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. దాన్ని శుక్రవారం షోరూం ప్రతినిధులు ప్రారంభించారు. అది వినూత్నంగా.. ఎంతో ఆకర్షణీయంగా ఉంది. షోరూంకు వచ్చిన వినియోగదారులు, నగర ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. ఇంద్రియ మార్కెటింగ్ హెడ్ శాంతిస్వరూప్ పాండా మాట్లాడుతూ.. అందరికీ సరికొత్త డిజైన్లతో కూడిన బంగారు, వజ్రాభరణాలు అందుబాటు ధరల్లో ఉన్నాయని, మేకింగ్ ఛార్జీలు కూడా తక్కువని పేర్కొన్నారు. ప్రజలు షోరూంని సందర్శించాలని కోరారు.

దుర్గమ్మ సేవలో మంత్రులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మను వసంత పంచమి సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత, మంత్రి సవిత వేర్వేరుగా అమ్మవారిని దర్శించుకున్నారు.

మంత్రులు అనిత, సవితలకు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఈవో శీనా నాయక్, ఛైర్మన్ రాధాకృష్ణ తదితరులు

శుక్రవారం ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయ ఈవో వీకే శీనానాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ అమ్మవారి ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

ఏపీపీఎస్సీ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈనెల 27వ తేదీ నుంచి 31 వరకు వివిధ ఉద్యోగ నోటిఫికేషన్లకు సంబంధించి జరగనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జేసీ ఎస్.ఇలక్కియా ఆదేశించారు. జూనియర్ లెక్చరర్(లైబ్రేరియన్ సైన్స్), ఏఈఈ (సివిల్), ఉద్యాన శాఖ అధికారులు, సహాయ మోటారు ఇన్‌స్పెక్టర్లు ఇలా మొత్తం 17 నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరీక్షల ఏర్పాట్లపై శుక్రవారం సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ..ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్తు తదితర సదుపాయాలను కల్పించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలన్నారు. ఏపీపీఎస్సీ సహాయ కార్యదర్శి ఎస్.నాగూర్‌షరీఫ్, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల సౌకర్యాలకు ప్రాధాన్యం

విజయవాడ డివిజన్ ఆదాయం రూ.4,629 కోట్లు

అధికారులతో సమీక్షిస్తున్న డీఆర్ఎం

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యం ఇస్తామని డీఆర్ఎం మోహిత్ సొనాకియా పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది కృషి ఫలితంగా ఈ ఆర్థిక సంవత్సరం డిసెంబరు చివరి నాటికి విజయవాడ డివిజన్‌కు రికార్డు స్థాయిలో రూ.4,629 కోట్ల ఆదాయం సమకూరినట్లు వెల్లడించారు. శుక్రవారం డీఆర్ఎం కార్యాలయంలో నిర్వహించిన డీఆర్‌యూసీసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 6.49 శాతం ఆదాయం పెరిగినట్లు చెప్పారు. సరకు రవాణా ద్వారా రూ.3,345 కోట్ల ఆదాయం లభించిందన్నారు. అమృత్ భారత్ పథకం కింద డివిజన్ పరిధిలోని ముఖ్య రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. పండగల నేపథ్యంలో విజయవాడ మీదుగా 272 ప్రత్యేక రైళ్లు నడిపినట్లు తెలిపారు. మూడో కొత్త రైల్వే మార్గం పనులు తుది దశకు చేరుకున్నాయని, డివిజన్ పరిధిలో 126.82 కిమీ మేర అత్యాధునిక సిగ్నలింగ్ వ్యవస్థ అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఈ సందర్భంగా డీఆర్‌యూసీసీ సభ్యులు ప్రయాణికుల సమస్యలను డీఆర్ఎం దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎం కొండా శ్రీనివాసరావు, సీనియర్ డీసీఎం బి.ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ మద్యం కేసులో నిందితులకు రిమాండ్ పొడిగింపు

ఈనాడు, అమరావతి: నకిలీ మద్యం కేసులో నిందితులకు న్యాయస్థానం రిమాండ్ పొడిగించింది. నిందితులకు విధించిన రిమాండ్ శుక్రవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో విజయవాడ కారాగారంలో ఉన్న ధారబోయిన ప్రసాద్, జినేష్, శిబులను పోలీసులు కోర్టులో వ్యక్తిగతంగా, నెల్లూరు, మదనపల్లి కారాగారాల్లో ఉన్న జనార్దనరావు, జగన్మోహన్‌రావు సహా 13 మందిని వీసీ ద్వారా న్యాయాధికారి ఎదుట హాజరుపర్చారు. వీరికి వచ్చే నెల 5వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయాధికారి లెనిన్ బాబు ఉత్తర్వులిచ్చారు.

(c) eenadu

మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్‌ను సత్కరిస్తున్న శ్రీప్రకాష్ విద్యా సంస్థల డైరెక్టర్ వాసు ప్రకాష్ తదితరులు

భళా... బాలల చిత్ర కళ!!

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జీవితంలో ముఖ్య ఘట్టాలతో కూడిన ఇక్కడి చిత్రాల్లో జీవకళ ఉట్టిపడుతోంది. ఇవేమీ చేయి తిరిగిన చిత్రకారులు గీసినవి కాదు. విశాఖలోని శ్రీప్రకాష్ విద్యా నికేతన్‌కు చెందిన 9 నుంచి 16 ఏళ్ల వయసు గల విద్యార్థులు తీర్చిదిద్దినవే. పటేల్ జయంత్యుత్సవాల నేపథ్యంలో 81 మంది విద్యార్థులు.. చార్‌కోల్, వాటర్ కలర్, అక్రిలిక్ వంటి వాటిని ఉపయోగించి 150 అద్భుత కళాకృతులను రూపొందించారు. వాటన్నింటితో ఏర్పాటు చేసిన ప్రదర్శనను శుక్రవారం మార్గదర్శి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శైలజా కిరణ్ ప్రారంభించారు. ఆయా చిత్రాలను తిలకించి ప్రశంసించారు. విద్యార్థులతో మాట్లాడి ఆ విశేషాలు తెలుసుకున్నారు.

– ఈనాడు, విశాఖపట్నం

ప్రదర్శనలో ఉంచిన కొన్ని చిత్రాలు

గౌరీ పరమేశ్వరుల జాతరకు ముస్తాబు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: గౌరీపరమేశ్వరుల జాతరకు వేల్పుల వీధి ముస్తాబైంది. ప్రధాన రహదారిలోని ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రథంపై శనివారం స్వామి వారి ఊరేగింపుతో జాతర ప్రారంభమవుతుంది.

భూగర్భజలాలు కలుషితం కాకుండా చర్యలు

కలెక్టరేట్: జాతీయ హరిత ట్రైబ్యునల్ మార్గదర్శకాలకు అనుగుణంగా చెత్త సేకరణ జరగాలని కలెక్టర్ విజయకృష్ణన్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. మురుగు నీరు తాగునీటి వనరుల్లో కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలు కలుషిత కాకుండా మురుగునీటి శుద్ధి కేంద్రాలను నిర్మించాలని కోరారు. జోనల్ కమిషనర్ చక్రవర్తి, నర్సీపట్నం, ఎలమంచిలి మున్సిపల్ కమిషనర్లు సురేంద్ర, రాజు పాల్గొన్నారు.

సందడికి వేళాయె!

ఈనాడు, విశాఖపట్నం: పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 31 వరకు 'విశాఖ ఉత్సవ్'ను బీచ్ రోడ్డుతో పాటు మరి కొన్ని ప్రత్యేక వేదికల్లో నిర్వహించనున్నారు. పిల్లలు, పెద్దలకు నచ్చేలా పలు కార్యక్రమాలను జిల్లా అధికారులు రూపొందించారు. ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి శనివారం ఉత్సవాన్ని ప్రారంభించనున్నారు.

★ ఆర్‌కే బీచ్: ఆర్‌కేబీచ్ కేంద్రంగా ప్రధాన ఉత్సవ వేదిక ఉంటుంది. ఇక్కడ ప్రతి రోజూ సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు వివిధ కార్యక్రమాలు జరుగుతాయి. డ్రోన్ షో, కార్నివాల్, మ్యూజికల్ షోలు ఉంటాయి. ప్రారంభ ఉత్సవం కూడా ఇక్కడే.

★ ఆసక్తి ఉన్న వారు http://www.visakhautsav.org ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి.

సిద్ధమవుతున్న వేదికలు

అనకాపల్లి ఉత్సవ్ (జనవరి 29, 30)

★ బొజ్జన్నకొండ (ధ్యాన, వారసత్వ సంపద కార్యక్రమాలు) ★ ఉపమాక, నూకాంబిక ఆలయాలు (జానపద నృత్యాలు) ★ కొండకర్లఆవ (ఎకో టూరిజం వర్క్‌షాపు, బోటింగ్) ★ ముత్యాలపాలెం, రేవుపోలవరం (పారామోటరింగ్) ★ ఎన్టీఆర్ మైదానం : 29న రామ్ మిరియాల, 30 సింగర్ సునీత కార్యక్రమాలు.

అరకు ఉత్సవ్ (జనవరి 30 నుంచి ఫిబ్రవరి 1)

★ సైక్లింగ్, ట్రెక్కింగ్, నృత్యాలు, నేచర్ వాక్, కాఫీ ఫెస్టివల్ నిర్వహిస్తారు.

మీరే ఆ హీరో!

ప్రాణాలు కాపాడితే పారితోషికం, ప్రశంస

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

■ కశింకోట వద్ద కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రుడిని ఆసుపత్రికి తీసుకు రావడం ఆలస్యమైంది. తలకు తీవ్ర గాయమవడంతో రక్తస్రావమై ప్రాణాలు కోల్పోయాడు.

■ కొప్పాక జాతీయరహదారి వద్ద ద్విచక్రవాహన ప్రమాదంలో క్షతగాత్రుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్‌కి ఫోన్ చేశారు. ఇది రావడం ఆలస్యమైంది అక్కడ ఉన్న వారు అంతా చూస్తున్నారే తప్ప ఆసుపత్రికి తీసుకెళ్లాలన్న ఆలోచన ఎవరూ చేయలేదు.

రోడ్డు ప్రమాదంలో గాయపడి బాధితులు కళ్ల ముందే విలవిలాడుతున్నా. ఆసుపత్రికి తీసుకెళ్తే తరవాత పోలీసు కేసుల్లో చిక్కుకుంటామేమోనన్న భయంతో చాలామంది సాయం చేయడానికి ముందుకు రావడం లేదు. ఫలితంగా సకాలంలో వైద్యం అందక చాలామంది మృత్యువాత పడుతున్నారు. గంటలోపు ఆసుపత్రికి తీసుకెళ్లగలిగితే చాలావరకు ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రికి చేర్చిన వారిని ఉత్తమ పౌరులుగా గుర్తించి పారితోషికం అందిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆపద వేళ సాయం అందించిన వారిని గుడ్ సమారిటన్ కింద రూ. 5 వేల నగదు అందిస్తామని పేర్కొంది. 2022లో ఈ కార్యక్రమం ప్రవేశపెట్టినా జిల్లాలో ఈ మూడేళ్లలో ఒక్కరూ ఈ గుడ్ సమారిటన్‌గా ఎంపిక కాలేదు.

■ **రాహ్‌వీర్‌గా పేరు మార్పు :** రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచేలా కేంద్ర ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో అంబులెన్స్ కోసం వేచి చూడకుండా క్షతగాత్రులను తొలిగంటలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడేవారిని రాహ్‌వీర్‌గా (రహదారి భద్రత సూపర్‌హీరో) గుర్తిస్తారు. వీరికి అందించే పారితోషికం రూ. 5 వేల నుంచి రూ. 25 వేలకు పెంచింది. వైద్యులు వీరి వివరాలను ఫారంలో నింపి పోలీసులకు పంపుతారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో చర్చించి రాహ్‌వీర్‌గా గుర్తించి నగదు బహుమతిని అందజేస్తారు. ప్రమాదాల్లో మృతుల సంఖ్య తగ్గించడానికి ప్రజలు ముందుకు వచ్చి క్షతగాత్రులకు సాయం అందించాలని రవాణా శాఖాధికారులు ప్రచారం చేస్తున్నారు. పోలీస్ కేసుల్లో చిక్కుకుంటామనే అపోహలు విడనాడి... రాహ్‌వీర్‌లుగా నిలవాలని అధికారులు ప్రచారం చేస్తున్నారు.

జిల్లాలో రోడ్డు ప్రమాదాల వివరాలు

ఏడాది	ప్రమాదాలు	క్షతగాత్రులు	మృతులు
2024	699	726	320
2025	531	533	255

ఆసుపత్రికి క్షతగాత్రుడి తరలింపు

■ **రాహ్‌వీర్‌గా మారండి:** రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రికి చేరిస్తే వారి ప్రాణాలు నిలుస్తాయి. దీన్ని అంతా గ్రహించాలి. చాలామంది పోలీస్ కేసులు ఉంటాయని భయపడుతున్నారు. అలాంటివేవీ ఉండవు. గోల్డెన్ అవర్‌లో క్షతగాత్రులను ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన వారిని రాహ్‌వీర్‌గా గుర్తించి రూ. 25 వేల నగదు అందిస్తాం. దీనిపై జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నాం.

– మనోహర్, జిల్లా రవాణా శాఖాధికారి, అనకాపల్లి

సాగుకు సాంకేతిక సాయం

అన్నదాతలకు మార్గదర్శకంగా యాప్‌లు

ఎలమంచిలి, న్యూస్‌టుడే

దేశానికి వెన్నుముక అన్నదాత. అయితే వ్యవసాయంలో కొత్త పుంతలు తొక్కుతున్న సాంకేతికత రైతులు అందిపుచ్చుకోలేక పోతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు చాలా మంది కార్యాలయానికే పరిమితమై క్షేత్రస్థాయికి వెళ్లడంలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు ఖర్చుచేసి లాభదాయక సాగు పద్ధతులను తెలుపుతూ యాప్‌లు నిర్వహిస్తున్నాయి. అనకాపల్లి జిల్లాలో 2.50 లక్షల మంది వరకు రైతులున్నారు. వీరు వ్యవసాయానికి సంబంధించి ఏ సమాచారం కావాలన్నా ఈయాప్‌లను సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించుకుంటే సాగు లాభదాయకంగా మారుతుంది.

అగ్రి సెంట్రల్ యాప్

పంట తెగుళ్ల ఫొటో తీస్తే చీడపీడలను నిర్ధారించి ఏమందులు వాడలో సూచిస్తుంది. రైతుకి అర్థమయ్యేలా చక్కగా తెలియజేస్తుంది. మార్కెట్‌లో పంటల ధరల వివరాలు, ముందు రోజుతో పోలిస్తే పెరిగాయా తగ్గాయా, స్థానిక వాతావరణ పరిస్థితులు వివరిస్తుంది. వాతావరణంపై పది నుంచి 15 రోజుల వివరాలు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, తాజా వ్యవసాయ వార్తలు, ఇతర సమాచారం అందుబాటులో ఉంటుంది. తెలుగు, తమిళంలో ఈ సమాచారం ఉంటుంది.

ఎన్‌పీఎస్ఎస్

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఐసీఏఆర్, ఎన్ఆర్ఐపీఎం, ఈఎన్‌పీఎస్ఎస్ యాప్‌లను రూపొందించింది. ఏఐ ఆధారంగా ఇవి పనిచేస్తాయి. చీడపీడల నివారణ కోసం ప్రత్యేకంగా తయారు చేసిన ఈయాప్‌లో పురుగు మందులు ఎలా వాడాలి, ఎంత మోతాదులో ఏసమయంలో పంటపై చల్లాలి రైతులు తెలుసుకోవచ్చు.

పాడిపంటలు

రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పాడి పంటలు యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తోంది. ఇందులో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి వివరిస్తున్నారు. వీడియోలు పెడుతున్నారు. వ్యవసాయ ఉద్యాన పంటలు సాగుచేసి మంచి ఆదాయం పొందుతున్న రైతుల అనుభవాలు ఇందులో ఉంటాయి. వారి ఫోన్ నంబర్లు ఉంటాయి. అవసరమైతే వారితో మాట్లాడి వారి సలహాలు సాగు చేస్తున్న విధానం తెలుసుకోవచ్చు. పాడి పశువుల పెంపకం, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు ఎలా సాధించాలి, అంతర పంటలు, వ్యవసాయం వినూత్న విధానాలు తెలుసుకోవచ్చు.

నాపంటలో సమస్తం..

ఉద్యాన, వ్యవసాయ, పంటల పూర్తి సమాచారం నా పంటలో ఉంటుంది. యాప్‌లోకి వెళ్లి ఏపంటపై క్లిక్ చేస్తే దాని సంరక్షణకు సంబంధించిన పూర్తి వివరాలు వస్తాయి. వివిధ రాష్ట్రాల్లో మార్కెట్ ధరలు పంటల దిగుబడి ఎలా ఉందో తెలుసుకోవచ్చు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల దుకాణాల వివరాలు డీలర్ల పేర్లు వారి ఫోన్ నంబర్లు ఇందులో ఉంటాయి. పంట నిల్వకి అవసరమైన గోదాములు ఎక్కడున్నాయి వాటిలో పరిస్థితి అద్దెల వివరాలు తెలుసుకోవచ్చు. అద్దెకు లభించే పరికరాల వివరాలతో పాటు ఎవరైనా రైతు తన వద్ద ఉన్న పరికరాలు అద్దెకు ఇవ్వాలన్నా దీన్ని ఉపయోగించుకోవచ్చు.

విస్తృతంగా ప్రచారం చేస్తున్నాం...

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ యాప్‌ల వల్ల రైతులకు చాలా ప్రయోజనం ఉంది. రైతులు దీనిపై ఆసక్తి చూపుతున్నారు. రైతులంతా దీన్ని ఉపయోగించుకోవాలన్నదే తమ ఆశయం. ఇందుకు సమయం పడుతుంది. నెట్ సదుపాయం ఉన్న అన్ని ఫోన్‌లలో ఈ యాప్‌లు వాడుకోవచ్చు.

– ఎం.ఆశాదేవి. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, అనకాపల్లి

ఉత్కంఠగా జాతీయ పారాకబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: విశాఖ మెడ్‌టెక్ జోన్‌లోని ఇండియా ఎక్స్‌పోసిటీ ప్రాంగణంలో 3వ జాతీయ స్థాయి పారా కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏఎంటీజెడ్ (ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్) ఆధ్వర్యంలో ఇండియన్ పారాకబడ్డీ అసోసియేషన్, వీలింగ్ హ్యాపీనెస్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ పోటీలను పద్మశ్రీ, ఖేల్‌రత్న అవార్డుల గ్రహీత, వీలింగ్ హ్యాపీనెస్ ఫౌండేషన్ ఛైర్మన్, పారాలింపిక్ విజేత డాక్టర్ దీపామాలిక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారుల్లో ఆత్మస్థైర్యం, శారీరక దృఢత్వం, మానసికోల్లాసం పెంపొందించడానికి ఈ పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అందరూ క్రీడాస్ఫూర్తితో మెలగాలంటూ ప్రతిజ్ఞ చేయించారు.

● ఈ పోటీల్లో 20రాష్ట్రాల నుంచి 20 కబడ్డీ జట్లకు చెందిన 280 మంది క్రీడాకారులు, 70 మంది కోచ్‌లు, జట్టు మేనేజర్లు, రిఫరీలు పాల్గొన్నారు. ఈనెల 26వ తేదీ వరకు ఈ పోటీలు జరుగుతాయని, అనంతరం విజేత జట్లకు జ్ఞాపికలు అందిస్తామన్నారు. ఈ పోటీలకు హాజరైన వారికి రవాణా, భోజన, వసతి సౌకర్యాలు కల్పించినట్లు మెడ్‌టెక్ జోన్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భరతనాట్యం ప్రదర్శన ఆకట్టుకుంది.

జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభిస్తున్న దీపామాలిక్, చిత్రంలో అమిత్‌కుమార్‌శర్మ, దేవికామాలిక్ తదితరులు

● తొలి రోజు పోటీలు వివిధ రాష్ట్రాలకు చెందిన జట్ల మధ్య రసవత్తరంగా నువ్వానేనా అన్నట్లు సాగాయి. ఈ టోర్నమెంట్‌లో ఫైనల్‌తో కలుపుకొని మొత్తం 47 మ్యాచ్‌లు జరుగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టివ్ టెక్నాలజీస్ హెడ్ అమిత్‌కుమార్ శర్మ, ఏఎంటీజెడ్ హెచ్‌ఆర్ విభాగ హెడ్ గీతా వరలక్ష్మి, ఏఎంటీజెడ్ ఈవెంట్స్, కమ్యూనికేషన్స్ విభాగ హెడ్ రిమిథాపా, ఇండియన్ పారా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షురాలు దేవికామాలిక్, అసిస్టివ్ టెక్నాలజీస్ బిజినెస్ డిపార్టుమెంట్ ప్రతినిధి కిల్లంపల్లి వెంకటేష్, మెడ్‌టెక్ జోన్, పారా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నమామి వీణా పుస్తకధారిణి

జిల్లాలో పలుచోట్ల శుక్రవారం వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. పాయకరావుపేటలో విద్యార్థులు భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ చేశారు.

– పాయకరావుపేట, న్యూస్‌టుడే

ఘనంగా లోకేశ్ జన్మదిన వేడుకలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు జిల్లావ్యాప్తంగా శుక్రవారం నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో రక్తదాన శిబిరం జరిగింది. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, తెదేపా జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, గవర సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, నారాయణరావు పాల్గొన్నారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అన్న క్యాంటీన్‌లో ప్రజలకు ఉచితంగా భోజనాలు అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు ఆధ్వర్యంలో నూకాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రక్తదానం చేస్తున్న తెదేపా నాయకులు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు యాదవ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

✦ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' యాదవ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

✦ వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జనవరి 24న), రేపు(ఆదివారం, జనవరి 25న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

✦ మరిన్ని వివరాలకు 9154918858, 8008621414 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం

(c) eenadu

జనసైనికుల సాయం.. తాగునీటికి తీరిన కష్టం

నక్కపల్లి, న్యూస్‌టుడే

కాలనీ ఉన్నా తాగునీటి కోసం స్థానికులు పడుతున్న కష్టాలు జనసైనికుల చొరవతో తొలగిపోయాయి. వారి సొంత నిధులతో ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకు వారికి ఆనందాన్నిచ్చింది.

నక్కపల్లి మండలం జానకయ్యపేట శివారులో కొండపై కాలనీ ఇచ్చారు. ఇక్కడ ప్రస్తుతం 25 కుటుంబాల వరకు ఉంటున్నాయి. రోడ్డు, కాలువలు లేక సమస్యల నడుమే వీరంతా జీవనం సాగిస్తున్నారు. తాగునీటి కోసం బోరు ఏర్పాటు చేసి దీనికి ఓ పైపు పెట్టి వదిలేశారు. స్థానికులంతా కొద్ది నెలలుగా పైపు వద్దకు వచ్చి మోటారు వేసుకుని నీటిని పట్టుకుంటున్నారు. దీని కారణంగా ఓ వైపు విద్యుత్తు ఖర్చు పెరగడంతో పాటు నీరు వృథాగా పోయేది. రాళ్లు తేలిన రోడ్డుపై రోజూ నీటిని తీసుకెళ్లడం కష్టతరంగా మారింది. దీంతో సమస్య తెలుసుకున్న గ్రామానికి చెందిన జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు, పంపనబోయిన తులసీరావు తదితరులు కార్యకర్తలతో కలిసి ముందుకు వచ్చారు. ఈ మేరకు ఇక్కడి సమస్య శాశ్వత పరిష్కారానికి ట్యాంకు నిర్మాణం ఒక్కటే మార్గమని భావించారు. అందరూ కలిసి ఖర్చు భరించడానికి సిద్ధమయ్యారు. ఈ క్రమంలో రూ. లక్ష వరకు వెచ్చించి సుమారు 8 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకు నిర్మించడంతోపాటు, స్థానికులు నీటిని పట్టుకోడానికి వీలుగా అనుసంధానంగా వీధుల్లో మూడు కుళాయిలు ఏర్పాటు చేయించారు.

ట్యాంకు వద్ద నీటిని పట్టుకుంటున్న కాలనీ వాసులు

ఇబ్బందులు తీరాయి

చాన్నాళ్లగా నీటికోసం మేమంతా అనేక కష్టాలు పడ్డాం. ఈ సమస్య గుర్తించి జనసేన పార్టీ యువకులు ముందుకు వచ్చి ట్యాంకు కట్టించారు. గతంలో మాదిరిగా నీటి కోసం బెంగపడే పరిస్థితులు లేవు. ఎప్పుడు కావాలంటే అప్పుడు నీరు అందుబాటులో ఉంటుంది. దీంతో పాటు ఇళ్ల వరకు కుళాయిలు వచ్చాయి. ప్రస్తుతం తాగునీటి పరంగా మా ఇబ్బందులు తీరాయి, చాలా ఆనందంగా ఉంది. అధికారులు రోడ్లు, కాలువల ఏర్పాటు చేస్తే సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం లభిస్తుంది.

– ఎ.నాగరత్నం, డి.సత్య, డి.కనకమహలక్ష్మి

జైలులో జట్టుకట్టారు.. చోరీలతో కొల్లగొట్టారు!

ఇద్దరు నిందితుల అరెస్టు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: జైలులో ఏర్పడిన పరిచయాలతో జట్టు కట్టి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పాయకరావుపేట పోలీసులు అరెస్టు చేశారు. నర్సీపట్నం డీఎస్పీ పి. శ్రీనివాసరావు శుక్రవారం సాయంత్రం పట్టణ పోలీసు స్టేషన్ శుక్రవారం వివరాలు వెల్లడించారు.

పాయకరావుపేటలో బైకులను పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం నేలపల్లికి చెందిన పలివెల చరణ్ డిగ్రీ చదివి ఆటో నడుపుతున్నాడు. అక్కడే గంజాయి అమ్మకాలు చేపట్టాడు. ఇతనిపై అమలాపురం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదవడంతో జైలుకు వెళ్లాడు. కాకినాడకు చెందిన మజ్జి నరేంద్రకుమార్, ఏలూరుకు చెందిన భూపతి దుర్గాప్రసాద్, మరో బాల నేరస్థుడితో జైలులో పరిచయమైంది. వీరంతా కలిసి బైకులు ఎత్తుకుపోవడం, ఇళ్ల దొంగతనాలు మొదలు పెట్టారు. అక్కడ వీరి నేరాలు అక్కడి వారందరికీ తెలిసిపోవడంతో తుని, పాయకరావుపేటలో చోరీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. తుని పట్టణంలోని బ్యాంకు కాలనీలోని బొమ్మాళి అలియాస్ లోవరాజు ఇంట్లో మకాం వేశారు. తుని, పాయకరావుపేట, కాకినాడ ప్రాంతాల్లో 16 బైకులను దొంగిలించారు.

గుడులు.. ఇళ్లే లక్ష్యం

బైకులతోపాటు ఆలయాల్లోనూ, ఇళ్లలోనూ రాత్రిపూట దొంగతనాలకు పాల్పడటం ప్రారంభించారు. తాళాలు వేసిన ఇళ్లకు పగటిపూట రెక్కీ నిర్వహించేవారు. పాయకరావుపేట దుర్గానగర్‌లోని రామాలయంలో, ఇదే మండలం మంగవరం గుడిలో వెండి విగ్రహాలు, హుండీ ఎత్తుకుపోయారు. తుని పట్టణ పరిధిలో మూడు దొంగతనాలు, కాకినాడ, పిఠాపురం, జగ్గంపేట, అన్నవరం ప్రాంతాల్లో పెద్దఎత్తున దొంగతనాలకు పాల్పడ్డారు. పాయకరావుపేటలోని కె.శ్రీను, కె.సత్యవినయ్ ఇళ్లలోనూ దొంగతనాలకు పాల్పడి వెండి, బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. పేటలోని దుర్గాకాలనీ, దుర్గానగర్‌కు చెందిన కొంతమంది యువకులతో కలిసి పందెం కోళ్లు, గొర్రెపోతులు, మేకపోతుల దొంగతనాలకు పాల్పడ్డారు. వీరి నుంచి 700 గ్రాముల వెండి, రెండు తులాల బంగారం, ఒక బైకు స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ శ్రీనివాసరావు చెప్పారు. చోరీ చేసిన బైకులను పాయకరావుపేటకు చెందిన జాన్ అనే వ్యక్తికి అప్పగించే వారన్నారు. జాన్‌తో కలిసి అభి, హరి అనే మరో ఇద్దరు బైకులను పలు ప్రదేశాల్లో దాచిపెట్టి అమ్మితే వచ్చిన నగదును నిందితులకు ఇచ్చేవారని తెలిపారు. ఈ కేసుల్లో పలివెల చరణ్, మరో బాల నేరస్థుడిని అరెస్టు చేశామని చెప్పారు. మిగిలిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని వివరించారు. నేరస్థులను పట్టుకునేందుకు సీఐ అప్పన్న ఆధ్వర్యంలో ఎస్సైలు ఆలీ, పురుషోత్తం, సిబ్బంది మదీనా, సతీష్ కృషి చేశారని అభినందించారు.

ఇంజినీరింగ్ విద్యార్థినిపై అత్యాచారం

భీమునిపట్నం: ఇంజినీరింగ్ విద్యార్థినిపై సహ విద్యార్థి అత్యాచారానికి పాల్పడిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు భీమిలి సీఐ తిరుమలరావు శుక్రవారం తెలిపారు. విశాఖకు చెందిన యువకుడు (24), అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రాంతానికి చెందిన యువతి (20) ఇక్కడ ఓ ఇంజినీరింగ్ చదువుతున్నారు. వీరిద్దరి మధ్య స్నేహం ఏర్పడింది. ఈనెల 21న ఇద్దరూ భీమిలి బీచ్, తగరపువలస ప్రాంతానికి వెళ్లారు. అక్కడ తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు ఫిర్యాదు చేయడంతో నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ చెప్పారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు మెడికల్ కిట్ల సరఫరా

ఎలమంచిలి: ఎలమంచిలి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సీడీపీఓ ఇందిరాదేవి శుక్రవారం మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. రెండో విడతగా మూడు ప్రాజెక్టులకు కిట్లు సరఫరా అయ్యాయని చెప్పారు.

సమస్యలుంటే పరిష్కరిస్తాం

నక్కపల్లి: పారిశ్రామిక ప్రాంతంలో నిర్వాసితుల సమస్యలుంటే పరిష్కరిస్తామని ఆర్డీఓ రమణ చెప్పారు. బుచ్చిరాజుపేటకు చెందిన పలువురు రైతులు సర్పంచి శ్రీనివాసరావుతో కలిసి శుక్రవారం ఆర్డీవోను కలిసి సమస్యలను విన్నవించారు.

బల్బు పెట్టుకున్నా తప్పేనా?

విద్యుత్తు విజిలెన్స్ సిబ్బందిపై రైతుల ఆగ్రహం

మునగపాక, న్యూస్‌టుడే: ఏపీ ట్రాన్స్‌కో విజిలెన్స్ అధికారులు మునగపాకలో చేపట్టిన వ్యవసాయ విద్యుత్తు మోటార్ల తనిఖీ వివాదాస్పదమైంది. మోటార్ల వద్ద విద్యుత్తు బల్బులు ఏర్పాటు చేసుకున్నారంటూ గురువారం తనిఖీ వచ్చిన విజిలెన్స్ సిబ్బంది సుమారు 50 మంది రైతులకు రూ. వెయ్యి చొప్పున అపరాధ రుసుం విధించారు. విజిలెన్స్ అధికారుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మునగపాక చెరువు కాలువ ప్రాంతంలోని మళ్ల పరశురామ్ విద్యుత్తు మోటారును శుక్రవారం తనిఖీ చేస్తున్న ట్రాన్స్‌కో విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ ఈశ్వరరావును రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆడారి మహేష్, ఉల్లూరి నూకాలసింగరావు, ఆడారి గంగమహేష్ తదితరులు నిలదీశారు. బల్బు వేయకపోతే విద్యుత్తు సరఫరా అవుతుందో, లేదో ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు వ్యవసాయ రంగానికి విద్యుత్తు సరఫరా చేస్తున్నారని, బల్బుల్లేని చెరకు క్రషింగ్ ఎలా చేయాలని అడిగారు. చాలామంది రైతులు పాడి పశువుల కోసం ప్రత్యేకంగా గృహ విద్యుత్తు మీటర్లు ఏర్పాటు చేసుకుని, పశువుల దాణాకు గడ్డి కటింగ్ చేస్తున్నారన్నారు. వీరికి కూడా అపరాధ రుసుం వేయడం అన్యాయమన్నారు. దాడులు ఆపకపోతే విద్యుత్తు సంస్థ సెక్షన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇంటి విద్యుత్తు మీటర్లపై గడ్డికోత యంత్రం వినియోగించడంతో, వ్యవసాయ విద్యుత్తు సరఫరా సమయంలో కొంతమంది రైతులు ప్యాన్లు ఏర్పాటు చేసినట్లు తమకు ఫిర్యాదు వచ్చిందని, వాటిపైనే దర్యాప్తు చేస్తున్నామని విజిలెన్స్ హెచ్‌సీ ఈశ్వరరావు తెలిపారు. రైతులు ప్రశ్నించడంతో ఎటువంటి అపరాధ రుసుం విధించకుండానే విజిలెన్స్ సిబ్బంది వెనుదిరిగారు.

ట్రాన్స్‌కో విజిలెన్స్ సిబ్బందిని నిలదీస్తున్న రైతు సంఘం నాయకులు, రైతులు

అనకాపల్లి ఉత్సవ్‌కు ఘనంగా ఏర్పాట్లు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: జిల్లా ఏర్పడిన తరువాత తొలి సారి నిర్వహిస్తున్న అనకాపల్లి ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రభుత్వం పక్కాగా ఏర్పాట్లు చేస్తోందని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ తెలిపారు. ఉత్సవాలు సహజసిద్ధ అందాలకు నెలవైన కొండకర్ల ఆవ నుంచి ప్రారంభమవుతాయన్నారు. ఆవలో శుక్రవారం పర్యటించిన ఎమ్మెల్యే ఏర్పాట్లపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఉత్సవాలకు వచ్చేవారికి ఇబ్బంది లేకుండా బోటు టాయిలెట్స్, విద్యుద్దీపాలంకరణ, పార్కింగ్, సెల్ఫీపాయింట్, తాగునీరు వంటి సదుపాయాలు కల్పించాలని అధికారులను సూచించారు. విజ్ఞానవంతమైన స్టాల్స్, కొండకర్ల ఆవ చరిత్ర తెలిసేలా బ్యానర్లు ఉండాలన్నారు.

ఉత్సవ ఏర్పాట్లపై సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

చలపతిరావు ఆధ్వర్యంలో తెదేపాలో చేరిన నాయకులు, కార్యకర్తలు

తెదేపాలో రామన్నపాలెం వైకాపా నాయకుల చేరిక

ఎలమంచిలి, న్యూస్‌టుడే: అచ్యుతాపురం మండలం వైకాపా ఉపాధ్యక్షుడు దరిమిరెడ్డి నాయుడుబాబు, రామన్నపాలెం గ్రామంలోని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి తెదేపాలో చేరారు. ఎలమంచిలి తెదేపా కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు బొండా జగన్నాథం, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు శుక్రవారం వీరందరికీ కండువాలు వేసి ఆహ్వానించారు. వీరి చేరికతో ఆ గ్రామంలో వైకాపా మొత్తం ఖాళీ అయిందని చలపతిరావు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి తెదేపాలో చేరామని నాయుడుబాబు చెప్పారు. నేతలు గొర్లె నానాజీ, ధర్మిరెడ్డి సన్యాసిరావు, అప్పలనాయుడు, ధూళి రంగనాయకులు, కొలుకులూరి విజయబాబు, దాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వదేశాగమన శుభాకాంక్షలు

గౌ॥ శ్రీ గొంతిన రాము గారు
కార్పొరేట్ క్లబ్ మెంబర్, LIC of India, సబ్బవరం
హాంకాంగ్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మకమైన ఎల్.ఐ.సి. ఆఫ్ ఇండియా కార్పొరేట్ క్లబ్ మెంబర్ కన్వెన్షన్‌లో పాల్గొని ఇండియాకి తిరిగివస్తున్న ఈ నాలుగు జిల్లాల నందు ఏకైక కార్పొరేట్ క్లబ్ మెంబర్
శ్రీ గొంతిన రాము గార్కి
మా హృదయపూర్వక స్వాగతం... సుస్వాగతం..
వెంకట గాంధీ
సీనియర్ బిజినెస్ అసోసియేట్
మరియు టీమ్ - ఎల్.ఐ.సి. ఆఫ్ ఇండియా, అనకాపల్లి

ఉపాధ్యాయ ఉద్యోగం పేరుతో మోసం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: డీఎస్సీలో ఎస్‌జీటీ పోస్టు ఇప్పిస్తానని మహిళ నుంచి నగదు తీసుకుని మోసం చేసిన వ్యక్తిని రోలుగుంట పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ తుహిన్‌సిన్హా శుక్రవారం వివరాలు వెల్లడించారు. రోలుగుంట మండలానికి చెందిన మహిళ డీఎస్సీ రాశారు. ఈమె భర్తకు పరిచయం ఉన్న ప్రకాశం జిల్లా నాయుడుపాలెంకు చెందిన ఎరగొర్ల శ్రీను తనకు సీఎం కార్యాలయంలోని ఉన్నతాధికారులతో పరిచయం ఉందని నమ్మించాడు. రూ. 15 లక్షలు ఇస్తే ఉపాధ్యాయ పోస్టు ఇప్పిస్తానని చెప్పడంతో తొలుత రూ.10 లక్షలు ఇచ్చారు. ఉపాధ్యాయ పోస్టు రాకపోవడంతో నిలదీయగా విజయవాడకు చెందిన షేక్ సలీంతో లోకేశ్ పీఏగా మాట్లాడించారు. పోస్టింగ్ వస్తుందని అతడు చెప్పడంతో బాధితురాలు రూ. 2.13 లక్షల నగదు యూపీఐ ద్వారా చెల్లించారు. ఎంతకీ ఉద్యోగం రాకపోవడంతో మోసపోయానని గ్రహించిన ఆమె పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు శ్రీను, సహకరించిన సలీంను అరెస్టు చేశారు. నిందితుడు శ్రీనుపై గతంలో ప్రకాశం జిల్లా, విజయవాడలో ఎస్సై, లైన్‌మెన్ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఇద్దరి నుంచి రూ. 13.5 లక్షలు వసూలు చేసి మోసం చేసిన కేసులున్నాయని ఎస్పీ చెప్పారు. నిందితులిద్దరినీ కోర్టుకు హాజరుపరిచి రిమాండుకు తరలించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవరైనా చెబితే నమ్మవద్దని, కష్టపడి చదివి పరీక్ష రాస్తేనే ఉద్యోగాలు వస్తాయని గ్రహించాలని సూచించారు. సమావేశంలో అనకాపల్లి డీఎస్పీ శ్రావణి, కొత్తకోట సీఐ కోటేశ్వరరావు., రోలుగుంట ఎస్సై రామకృష్ణారావు పాల్గొన్నారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

డీఎస్పీ కార్యాలయం తనిఖీ

అనకాపల్లి డీఎస్పీ కార్యాలయం, పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తుహిన్‌సిన్హా శుక్రవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణలో యువతదే కీలకపాత్ర

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణలో యువత కీలక పాత్ర పోషించాలని వాహన తనిఖీ ఇన్‌స్పెక్టర్ గోపీకృష్ణ పేర్కొన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అనకాపల్లిలోని డైట్ కళాశాలలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రమాదం జరిగిన తొలి గంటలో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించేలా యువత చొరవ చూపాలన్నారు. శిరస్త్రాణం లేకుండా ద్విచక్ర వాహనాలు నడపొద్దన్నారు. యువత రహదారి భద్రతా నిబంధనలు పాటిస్తూ దీనిపై ప్రచారం చేయాలన్నారు. డైట్ కళాశాల ప్రిన్సిపల్ వైకుంఠరావు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లకార్డులతో డైట్ కళాశాల విద్యార్థులు

పరారీ నిందితుల అరెస్టు

కశింకోట, న్యూస్‌టుడే: గంజాయి కేసులో పరారీలో ఉన్న నిందితులను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సీఐ స్వామినాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల కారు డిక్కీలో 30 కేజీల గంజాయి తరలిస్తుండగా తనిఖీల్లో పట్టుబడింది. ఈ కేసులో పరారీలో ఉన్న పంచదార్ల లోవరాజు, రమణను తాళ్లపాలెం - నర్సీపట్నం రహదారిలో అచ్చెర్ల కూడలిలో అదుపులోకి తీసుకున్నారు. వడ్డాది మాడుగుల స్టేషన్‌లో 2020 సంవత్సరంలో గంజాయి కేసులో లోవరాజు అరెస్టు అయి బెయిల్‌పై బయటకు వచ్చాడు. రమణ ఏజెన్సీలో గంజాయి కొనుగోలు చేసి మైదాన ప్రాంతాల్లో విక్రయిస్తుంటాడు. అతడిపై ఏడు కేసులు ఉన్నాయని సీఐ చెప్పారు.

నిందితులతో సీఐ స్వామినాయుడు, ఎస్సై లక్ష్మణరావు, సిబ్బంది

చెరువులో మట్టి అక్రమ తవ్వకాలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గొలగాం పంచాయతీ శివారు పాత తలారివానిపాలెం కోమటి చెరువులో శుక్రవారం అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. కొందరు ముఠాగా ఏర్పడి యంత్రాలతో మట్టిని తవ్వి ట్రాక్టర్లపై తరలిస్తున్నారు. స్థానికుల ఫిర్యాదుతో తహసీల్దార్ ఆనందరావు వీఆర్వో చంద్రశేఖర్‌ను ఆదేశించడంతో ఆయన తవ్వకాలు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈలోగా యంత్రాలు, ట్రాక్టర్లతో అక్రమార్కులు అక్కడి నుంచి జారుకున్నారు. వీఆర్వో మాట్లాడుతూ.. సర్వే నంబరు 172లో 7.43 ఎకరాల్లో చెరువు ఉందన్నారు. మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	140	135
లైవ్	167	155
డ్రెస్డ్	242	280
స్కిన్‌లెస్	276	290

EENADU eClassifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

BUILDING CONSTRUCTION

Your Dream Home built with quality from Planning to Finishing. Areas: Atchuthapuram, Yellamanchili & Parawada. 9885824528.

REAL ESTATE

FLAT FOR SALE

AKKAYYAPALEM

2 BHK flats 950 sft Ready to occupy. North & South facing. Opp celebrations restaurant, Narasimha Nagar, NH5 Highway 48 busstop. Ph: 8374764888

MADDILAPALEM

2BHK South Facing HB Colony Nearby Krishna College Apollo Pharmacy Opposite Rs.45Lakh. Ph: 9618630772.

MURALINAGAR

New 2BHK Flat for Sale. Madhavadhara Near East Park, East Facing, Car Parking & Lift available. 9866321992.

PENDURTHI

పెందుర్తి, శారదాపీఠం 1080 Sft., W/F, 4thఫ్లోర్, 2BHK (8y. Old) 32L & మెయిన్‌రోడ్ 5thఫ్లోర్, 930 Sft, S/F, 2BHK (6y. Old) 30L & క్రాంతినగర్, జోగులమ్మబస్‌స్టాప్ 4thఫ్లోర్, E/F, 2 BHK 740+Car పార్కింగ్ 26L అమ్మకం. 7075553377

SEETHAMMADHARA

HB Colony 2450 Sft New 3BHK Fully Smart Ready Flat, Touch Switches, Lift, Generator, Parking, No GST. Ph: 7893126804

SUJATHANAGAR

3BHK with modern wood work, E/F, 1350 sft 6yrs old, 100ft Road 50L & 2BHK 1060 sft, W/F 2yrs old 38L ✆7997274447, 8639168165.

GENERAL

Chinawaltair Road Opp. 3Town Police Station 3BHK E/W 1539 Sft. Ready to Occupy in 3 Months Contact: 9573493811.

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

N-E Corner House for Sale (Cellar+G+1) 121 Sq.yrds. Good Residential area at Veduravada Atchuthapuram. ✆ 9885824528.

GAJUWAKA

218 Sq.Yds. N/F House G+1 Pent House VUDA approved at Official Colony Rd.:1, Srinagar, Gajuwaka. 8125011164, 7989303082.

KURMANNAPALEM

HOUSE FOR SALE
267 Sq.yards Independent Villa 3 Big Specious Bed Rooms and 2 Wash Rooms, North Facing at KURMANNAPALEM VUDA Phase -V Near Duvvada Railway Station @ 2.5 Crores.
✆9866115125

N A D

E/F 120 Sq.yds. Individual Houses for Sale in Yellapuvanipalem, Near Vimannagar, NH-5, Opp. to Airport. ✆ 7398312345.

PENDURTHI

డూప్లెక్స్ హౌస్ N/F. 100 గు॥లో పెందుర్తి దగ్గర రాజయ్యపేటలో 6Lane హైవేకి అతి దగ్గర్లో (200 మీటర్ల దూరం) 8096206939, 9603053573.

VZM ROAD

విజయనగరం కార్పొరేషన్ పరిధిలో 150 SQYDS VMRDA అప్రూవడ్ స్థలంలో ఇండివిడ్యువల్ ఇల్లు సైట్+2BHK హౌస్ 38లక్షలు మాత్రమే 90% బ్యాంకులోన్‌తో అమ్మబడును. ✆ 8247755114.

LAND FOR SALE

VZM ROAD

18 ఎకరాలు (మామిడితోట & జీడితోట) అమ్మకానికి కలదు దత్తి విలేజ్‌కి 1km దూరంలో ఉంది దత్తిరాజేరు మండలం విజయనగరం జిల్లా ✆8096477999.

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

BHEEMILI

1355 SqYds Plot NH-5 2KM from 'Y' Jn., to Bheemili, &2KM from Anandapuram Beside Urban Wood Layout. @10K. Per SqYd. 9866281672

భీమునిపట్నం మండలం చిప్పాడ వద్ద DTCP అనుమతి పొందిన West Facing (36x50) గల 200 గు॥ అమ్మకానికి కలదు. Cont: 9066668787

BHOGAPURAM

Newly Launched Commercial Venture at Bhogapuram all Facings & 366 Sq.Yds. Tagarapuvalasa "Y" Jn. towards Airport Road. Suitable for all types of Business. 9992273747.

CMR Gold Fields @ Savaravelli Jn. towards Sun Ray Resort Road Premium Plots E/N Facing 251, 267, 402, 533 Sq.Yds. 9676283999.

COMMERCIAL PLOTS FOR SALE
366 Sq. yds
TAGARAPULVALSA "Y"JN
Towards Airport Road
Newly launched Commercial venture at BHOGAPURAM
Direct highway facing
✆9866844433

భోగాపురం ఎయిర్‌పోర్ట్కు బీచ్‌కి సమీపంలో VMRDA, RERA అప్రూవ్డ్ ప్లాట్స్ AYINADA, KONADA, కొత్తవలసలో ఓపెన్ ప్లాట్స్. సంప్ర: 9701598389.

GAJUWAKA

జగ్గు జంక్షన్ గాజువాక సమీపంలో E/W Facing 100 చ॥గు॥ల ప్లాట్లు అమ్మకానికి కలవు. గజం రేటు 20,000/-. 7093097815, 9000143999

KOTHAVALASA

1274 Sq.Yd. VUDA N/S/W Corner bits, 40 Feet Roads Kothavalasa 500 Mtrs Distance from Raipur 6 Lines Highway. Ph.: 8008770421.

TAGARAPUVALASA

గు॥ రూ. 16,499/- తగరపువలస (V) వెనుక VMRDA ప్లాట్లు & బీచ్‌కి 800 మీ॥లో కోస్టల్‌కారిడార్ ఆనుకుని. Ph.: 9494371119, 9182716948.

VZM ROAD

విజయనగరం రామనారాయణ టెంపుల్ దగ్గరలో VMRDA & RERA అప్రూవల్ గేటెడ్ కమ్యూనిటీ లే అవుట్‌లో రెడీ టు కన్‌స్ట్రక్షన్, 167, 200 చ॥గు॥ ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్స్ 15 బిట్స్ కలవు. 15 రోజులలో రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. ✆ 7330811149.

GENERAL

వారాహి ఫామ్‌హౌస్ వైజాగ్‌లో 290Sq.Yd. (6 సెంట్లు) స్థలం ఆఫర్ 5,55,555/- (1 BHK, రెయిన్‌డాన్స్ & పూల్) MNR స్కూల్, 9393120181, 7675873076

LEASE/ RENT

GENERAL

Chinamushidiwada VUDA Layout (BRTS 500 Meters) 1900 Sft. G-Floor Lease/ Rent. Off./ Education/ Godowns etc. 9948521798.

Commercial Space with Sea View for Rent/ Lease 2100 Sft 3rd Flr, Ideal for Clinics Physiotherapy, Wellness, Spa, Yoga Studio At: Visalakshinagar, Vizag. Cont: 8309688292, 9849009429.

TO LET

COMMERCIAL

GENERAL

Comm. Space for Rent for Banks & Offices 2000 Sft G/F, Main road Railway New Colony, Opp. Sri Kanya Theatre. Ct: 9052004158.

JOBS

Wanted Experienced Below 30Yrs. Male Receptionist cum Accountant Office at Akkayyapalem. Cont: 9246624406.

BIM ERA is Hiring Telecallers & Data Entry Operators for Internship & Full Time with 0-1 yrs Exp. Call: 9133665544.

Wanted Branch Manager & Vice President & Sr. Vice President for a reputed Real Estate & Construction Company. Salary + Comm. Contact: 8374373299.

@@ Multinational Co. Needs 1. Admn. Manager (Rtd./VRS) Experience in Office. 2. Telecaller. Good Salary. Ph: 9848551846.

Req Admin & Wealth Managers only for Rtd Govt & Pvt & VRS, LIC, Navy & Army Part/Full sal: 30k. Ph: 9704923618, 7207713145.

Wanted Male Admin Incharges, Marketing Staff and Female Telecallers (Must be Married). Qualification Any Degree, Age Limit: 25 to 45 Years. Salary: 12000/- to 22000/-. Working Location: Master Minds College, Vizag. Contact: 8008557071, 9248722267.

Hiring Manager Automotive experience, Team Management with Customer Skills & Sales. ✆ 8790593333.

Wanted Part -Time Office Boy/ Net Operator. Timings: Morning 6 to 10 & Evening 6 to 10. Cont: 9848281659, 9000920204.

Accountant Walk-in: Tally Prime, GST Filling Min. 3 Yrs. Exp. for a reputed Tourism Firm. 20-22K Salary. Ph.: 9010305305.

Experienced Beautician for Diza's Beauty Clinic. MVP Colony, Sec-2, Behind Vijaya Hospital. Contact: 6304189103.

Wanted Civil Supervisors, Office Asst. Location: SagarNagar, Visakhapatnam Contact: 7674888220, 7674888221

JOB VACANCY
POSITION
MARKETING EXECUTIVES
Experience: 1-2 Years
POSITION
A.C. TECHNICIANS & HELPERS.
Experience: 1-2 Years
BLUE STAR MADHURAWADA
9390115553
9390115554

REAL ESTATE REQUIREMENT DRIVE
Looking for DYNAMIC, DEDICATED, HARD WORKING AND TALENTED
MARKETING TEAM
MALE / FEMALE
VRS, Govt. & Private Employess, Teachers, Defence who are retired but not tired. We respect your age and experience.
INTERVIEWS ON SATURDAY & SUNDAY
Cont: M. RAMANA MURTHY
B.S. LAYOUT, VIZAG
✆9440584194

విశాఖపట్నంలోని ప్రముఖ ఇంటర్మీడియట్ విద్యాసంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 20k To 40k. ✆ 85209 34222.

ప్రముఖ పేరుపొందిన కంపెనీలో పనిచేయుటకు రిటైర్డ్ పర్సన్స్ / హౌస్‌వైఫ్స్ టెలీకాలర్స్ M/F కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత కలదు. సంప్ర॥ 7330799416.

ప్రముఖ ట్రావెల్స్ కంపెనీనందు విశాఖపట్నంలో పనిచేయుటకు అనుభవం కలిగిన బస్సు మరియు కార్ డ్రైవర్స్ కావలెను. ఫోన్ : 8985532284, 7989331448

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ) కావలెను. ఇంటర్‌నేషనల్ రిప్యూటెడ్ మేట్రిమోనియల్ కన్సల్టెన్సీ వైజాగ్ బ్రాంచి కొరకు. ఫోన్: 9989997766.

ప్రముఖ కార్పొరేటు సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది తక్షణమే కావలెను. రిటైర్డ్/ VRS / ప్రైవేట్/ గృహిణులు / నిరుద్యోగులకు సదావకాశం. ✆ 9676595920.

USAలో 2Y బాబును చూసుకోవడానికి వీసా కల్గిన ఆడ కేర్ టేకర్ కావలెను. జీతం+ భోజనం+ ఉచిత వసతి ✆ 9246998571, 9246999571.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు అనుభవంకల్గిన రికవరి ఎగ్జిక్యూటివ్స్, సిస్టమ్ ఆపరేటర్స్, మేనేజర్స్ కావలెను. మంచి జీతం+ ఇన్సెంటివ్స్. 8019250190, 8885066228.

కూర్మన్నపాలెం గెస్ట్‌హౌస్‌లో పని చేయుటకు రిసెప్షనిస్ట్/ ఇన్‌ఛార్జ్ (M) వెంటనే కావలెను. 10 సం॥లు లాడ్జిలో అనుభవం & గాజువాక ఏరియావారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 9848191882.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

SECURITY GUARDS

వైజాగ్ సిటీలో పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ సెక్యూరిటీ గార్డ్స్. జీతం: 25,000/-, 32,000/-. PF, ESI. ✆ 6300071128.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

రాజా: **రాజాసాబ్**, వెంకటేశ్వర: **భర్త మహాశయులకు విజ్ఞప్తి**, సత్యనారాయణ స్క్రీన్1: **అనగనగా ఒకరాజు**, స్క్రీన్2, పర్తిసాయి, రామచంద్ర: **మన శంకర వరప్రసాద్‌గారు**, షిర్డిసాయి: **నారీనారీ నడుమమురారి**

అచ్యుతాపురం: శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: **మన శంకర వరప్రసాద్‌గారు** స్క్రీన్-2: **నారీనారీ నడుమమురారి**

ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలన్న ప్రయత్నాలను సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు తెలిపారు. రామయ్యపట్నంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలతో కలిసి 'పనిహక్కును కాపాడుకుందాం' గోడపత్రికను ఆవిష్కరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

యోగాలో దిట్టలు ఈ చిన్నారులు

రాణిస్తున్న జీవీఎంసీ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

విద్యార్థులకు చదువుతోపాటు.. ఆరోగ్యం కోసం కూటమి ప్రభుత్వం పాఠశాలల్లో పలు మార్పులు తీసుకొస్తోంది. మెనూ, పరీక్షల విధానంలో ఇప్పటికే మార్పులు తీసుకొచ్చింది. ఏడాదిగా పాఠశాలల్లో విద్యార్థులతో యోగా సాధన చేయిస్తోంది. అనకాపల్లి పట్టణంలోని జీవీఎంసీ బాలికోన్నత పాఠశాల వ్యాయామోపాధ్యాయురాలు ప్రతిరోజూ ఆటలతోపాటు విద్యార్థినులతో యోగా సాధన చేయిస్తున్నారు. దీంతో ఆసక్తి పెంచుకున్న ఈ విద్యార్థినులు పాఠశాలతోపాటు బయట యోగా గురువుల వద్ద కూడా నేర్చుకుంటున్నారు. యోగాసనాల్లో సత్తాచాటుతున్నారు. పలు పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నారు. వీరికి యోగా ఆరోగ్యం.. పతకాలు సాధించి పెడుతోంది. చదువుపై ఏకాగ్రత పెంచుతోంది.

యోగా సాధనలో చిన్నారులు

రాష్ట్రస్థాయిలో ప్రతిభ

పాఠశాలలో యోగాసనాలు నేర్పిస్తున్నారు. రెండేళ్ల నుంచి సాధన చేస్తున్నాను. గత ఏడాది జిల్లాస్థాయి పోటీలో రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాను. రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయస్థానం వచ్చింది. ప్రతీ రోజు క్రమం తప్పకుండా సాధన చేస్తాను. – **కె. లావణ్య, తొమ్మిదో తరగతి**

క్రమశిక్షణ అలవడుతుంది

యోగాసనాలతో ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ అలవడుతుంది. రోజూ క్రమం తప్పకుండా నిర్దేశించిన సమయానికి యోగాసనాలకు వెళ్లడం నేర్చుకున్నాను. దీనివల్ల ఉదయం అనుకున్న సమయానికి మేల్కొంటున్నాను. పాఠశాలకు సమయానికి రావడం అలవాటైంది. ప్రతిభతో జిల్లాస్థాయిలో బహుమతి వచ్చింది. – **జి.లక్ష్మిసంతోషి, ఏడో తరగతి**

జిల్లాస్థాయిలో రాణించి

జిల్లాస్థాయి యోగా పోటీలో నాకు ద్వితీయ బహుమతి వచ్చింది. ఆసనాలతో ఆరోగ్యం సమకూరుతుంది. దీన్ని గుర్తించి ఆసనాలు నేర్చుకున్నాను. గురువు వద్ద ప్రతీ రోజు సాధన చేస్తున్నారు. మరిన్ని పోటీల్లో పాల్గొనేలా నేర్చుకుంటున్నాను. – **కె.బాల భవ్యశ్రీ, తొమ్మిదో తరగతి.**

పాఠశాల విద్యార్థులకు అవసరం

విద్యార్థులకు చదువుతోపాటు యోగాసనాలు ముఖ్యమని ప్రభుత్వం నేర్పిస్తుంది. గత ఏడాది నుంచి పాఠశాలలో వీటిని నేర్పిస్తున్నారు. మండల స్థాయి పోటీల్లో రాణించి డివిజన్ పోటీలకు ఎంపికయ్యాను. ప్రతీరోజు నేర్చుకుంటున్నాను. – **పి.లిఖితశ్రీ,. ఏడో తరగతి**

గట్టు కడితేనే... ముప్పు తప్పేది

తాండవ నదిలో గట్టు కొట్టుకుపోయిన ప్రాంతం

పాయకరావుపేట, న్యూస్‌టుడే

తాండవ నది ప్రమాదకరంగా మారుతోంది. తరచూ వస్తున్న వరదలకు నది ప్రవాహ దిశ మారడంతో దీనికి రెండు వైపులా ఉన్న గట్టు కొట్టుకుపోతోంది. ముఖ్యంగా మంగవరం, సత్యవరం గ్రామాల మధ్య వరద ముప్పు నివారణకు రాతి గట్టు నిర్మించాల్సి ఉంది. 2012లో వచ్చిన నీలం తుపాను ధాటికి సత్యవరం సమీపంలో పెదరామభద్రపురం వైపు ఉన్న గట్టు పూర్తిగా కొట్టుకుపోయింది. అప్పట్లో నవంబరు 2వ తేదీ రాత్రి గట్టుకు కోత పడటంతో వరద నీరు పంట భూముల్లోకి చేరడంతో పాటు సత్యవరం గ్రామాన్ని చుట్టుముట్టింది. దీంతో రెండు రోజులపాటు నీటి ఉద్ధృతి తగ్గలేదు. ఏటి గట్టు కొట్టుకుపోవడంతోనే ఈ దుస్థితి వచ్చింది. ఆ తర్వాత వచ్చిన వరద నీటి తాకిడికి అరట్లకోట, కొత్తూరు, మాసాహెబ్‌పేట, సత్యవరం ప్రాంతాల్లో గట్లు బలహీనపడ్డాయి. కొన్ని చోట్ల మట్టి జారిపోయి నదిలో కలిసిపోయింది. ఎత్తు తగ్గిపోయింది. దీంతో ఏమాత్రం నదిలో నీరు వచ్చినా ఏటి ఒడ్డు భూముల రైతులు బిక్కుబిక్కుమంటూ ఉండాల్సి వస్తోంది. ఎత్తు తక్కువగా ఉన్న చోట్ల నీరు పంట భూముల్లోకి చేరుతుండటంతో నష్టపోతున్నారు. ప్రధానంగా ఈ గ్రామాల పరిధిలో తమలపాకు, అరటి పంటలు ఎక్కువగా పండిస్తుంటారు. కోతతో భూములు ఏటి పాలవుతున్నట్లు అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గట్టు కడితేనే...

ముఖ్యంగా మంగవరం, సత్యవరం మధ్య గట్టు కొట్టుకుపోయిన చోట్ల రాతిపేర్పు వేయాల్సి ఉంది. దీంతోపాటు అరట్లకోట, కొత్తూరు సమీపంలోనూ పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. ఈ ప్రాంతాల్లో రాతితో గట్టు నిర్మిస్తే ముంపు తప్పుతుంది. కోతకు అడ్డుకట్ట పడే అవకాశముంది. అధికారులు దీనికి సంబంధించి చర్యలు తీసుకోవాల్సి ఉంది. కాగాగట్టు బలహీనపడిన చోట వాటిని పటిష్ఠపర్చడానికి ఇటీవలే రూ.84లక్షలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని జలవనరుల శాఖ డీఈఈ ఎంవీ సురేష్‌కుమార్ తెలిపారు. నిధులు మంజూరైన వెంటనే గట్టు పటిష్ఠపరుస్తామన్నారు.

రేగుపాలెం రోడ్డంతా గోతులే

ఎలమంచిలి, న్యూస్‌టుడే

ఎలమంచిలి - రేగుపాలెం ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతింది. అడుగడుగునా గోతులు పడి అధ్వానంగా మారింది. ఈ మార్గంలో రాకపోకలు సాగించాలంటేనే వాహన చోదకులు భయపడుతున్నారు. రోడ్లు భవనాల శాఖ ఆధీనంలో ఉన్న ఈ రోడ్డుకి చాలా ఏళ్ల నుంచి మరమ్మతులు చేపట్టలేదు. కొన్నిచోట్ల గోతులు పూడ్చినా మళ్లీ పడ్డాయి. భారీ వాహనాల రాకపోకల కారణంగా రోడ్డు ఇలా తయారైంది. అధికారులవద్దే బండరాళ్ల లారీలు ఈ మార్గంలో తిరుగుతున్నాయి. ఎలమంచిలి పట్టణంలో రోడ్డు దెబ్బతినడంతో ఈ బండరాళ్ల లారీలను అడ్డుకున్నారు. దీంతో ఈ వాహనాలు జాతీయ రహదారి నుంచి రేగుపాలెం మీదుగా చుట్టూ తిరిగి రాంబిల్లి వెళ్తున్నాయి. వీటి కారణంగా ఎన్నిసార్లు గోతులు పూడ్చినా మళ్లీ పడుతున్నాయని అధికారులు చెపుతున్నారు తప్ప కొత్తగా రోడ్డు నిర్మించడంలేదు. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ రోడ్డుకి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ఎలమంచిలి, మల్లవరం, లైనుకొత్తూరు, రేగుపాలెం వాసులు కోరుతున్నారు.

పూర్తిగా దెబ్బతిన్న రేగుపాలెం రోడ్డు

త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

రాంబిల్లి, న్యూస్‌టుడే: గాజువాక-ఎలమంచిలి రహదారిలో కొత్తూరు ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాలకు సమీపంగా శుక్రవారం ఉదయం కారు బోల్తాపడింది. అచ్యుతాపురం వైపు వెళ్తున్న కారు రోడ్డు దాటుతున్న కుక్కను తప్పించే క్రమంలో మంచు ప్రభావంతో అదుపు తప్పి కల్వర్టును ఢీకొట్టి పల్టీలు కొట్టింది. రహదారిపై తలకిందులుగా పడి ఉన్న కారును స్థానికులు పైకిలేపి అందులో ఉన్న ఇద్దరిని బయటకు తీశారు. అచ్యుతాపురం మండలం వెదురువాడకు చెందిన ఈ ఇద్దరు సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారని స్థానికులు చెప్పారు.

వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులందరికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆత్మనిర్భర్ పథకం కింద మంజూరైన క్రెడిట్ కార్డులను శుక్రవారం ఛైర్‌పర్సన్ రమాకుమారి అందించారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు భాజపా నాయకులు ఆడారి శ్రీధర్, మళ్ల కొండబాబు, సుందరపు బాబ్జీ, మెప్మా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

మునగపాక, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను ప్రోత్సహించొద్దని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మేనకేశ్ అన్నారు. తోటాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బాల్య వివాహ ముక్త భారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు.

బ్యాంకు ఉద్యోగుల నిరసన

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రొంగలి రాము, మండల కార్యదర్శి సోమునాయుడు డిమాండ్ చేశారు. ఈ నెల 27న చేపట్టే సమ్మెకు మద్దతుగా శుక్రవారం అచ్యుతాపురంలో సీఐటీయూ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులు నిరసనకు దిగారు. ఉద్యోగులు హరికృష్ణ, శేఖర్, వాసుదేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో డార్మిటరీ

నక్కపల్లి: ఉపమాక వెంకన్న ఆలయానికి ఎదురుగా తితిదే నిధులు రూ. 1.70 కోట్లతో నిర్మించే డార్మిటరీ పనులను నక్కపల్లి సహకార సంఘం అధ్యక్షుడు కొప్పిశెట్టి బుజ్జి శుక్రవారం ఆయన ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, తితిదే ఇన్‌స్పెక్టర్ కూర్మేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. తోలేటి శ్రీను, కొంకిపూడి స్వామి, మేడిశెట్టి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాల పంపిణీ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ జన్మదిన వేడుకలను శుక్రవారం నిర్వహించారు. మహాత్మజ్యోతిరావు పులే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు క్రీడాసామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొణతాల భాస్కరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష, వ్యాయామ ఉపాధ్యాయులు మదన్‌మోహన్ పాల్గొన్నారు.

క్రీడాపరికరాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నీలిమ

రథసప్తమి వేడుకలకు రాజుపాలెం ముస్తాబు

కనులపండువగా సూర్యనారాయణస్వామి కల్యాణం

కల్యాణం నిర్వహిస్తున్న ప్రధాన అర్చకులు కల్యాణ్‌కుమార్

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: రాజుపాలెం కొండపై సూర్యనారాయణస్వామి కల్యాణం శుక్రవారం కనులపండువగా జరిగింది. రథసప్తమి పురస్కరించుకుని కల్యాణ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధానార్చకులు కల్యాణ్‌కుమార్ ఆధ్వర్యంలో అర్చక బృందం ఈ తంతు నిర్వహించారు. ఆదివారం రథసప్తమి సందర్భంగా దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందుల్లేకుండా క్యూలైన్లు సిద్ధం చేశారు. పది చోట్ల పార్కింగ్ స్థలాలు కేటాయించారు. సూర్యనారాయణమూర్తి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జబర్దస్త్-2026 డైనమిక్ డ్యాన్స్ షో, 20 మంది కళాకారులతో తప్పెటగుళ్ళు, వెంకటలక్ష్మి బృంద సభ్యులతో బుర్రకథ ఏర్పాటుచేస్తున్నారు.

★ రథసప్తమి వేడుకలకు సంబంధించిన గోడపత్రికను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ జనసేన కార్యాలయంలో ఆవిష్కరించారు. దేవస్థానం కమిటీ ఛైర్మన్ బొజ్జెడ మురళితో కలిసి ఆలయాన్ని సందర్శించారు. ఎస్పీ తుహిన్‌సిన్హా ఆలయాన్ని పరిశీలించారు. డీఎస్పీ శ్రావణి, సీఐలు అశోక్ కుమార్, ప్రేమ్ కుమార్, స్వామి నాయుడు పాల్గొన్నారు.

ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ తుహిన్ సిన్హా, ఆలయ కమిటీ ప్రతినిధులు

భక్తిశ్రద్ధలతో గ్రామాల్లో జాతరలు

అనకాపల్లి గ్రామీణం/ పట్టణం, న్యూస్‌టుడే: పలు గ్రామాల్లో శుక్రవారం జాతరలు జరిగాయి. అనకాపల్లి మండలం గొలగాం పంచాయతీ శివారు కనకరాజు కాలనీలో గౌరీ దుర్గాదేవి జాతర శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని పూలదండలు, గాజులతో అలంకరించారు. కోడూరు, భూపతిపాలెం గ్రామాల్లో సీతారాముల తీర్థం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తగరంపూడిలో నూకాంబిక, అభయ ఆంజనేయ స్వామి తీర్థం నిర్వహించారు. ముగ్గులు, షటిల్ బ్యాడ్మింటన్, ఎండ్లబండి పోటీలు నిర్వహించారు.

ఎలమంచిలి గ్రామీణం: షేకాలీపాలెంలో నలమారమ్మ తీర్థం సందర్భంగా కోలాటాలు, భజనలు ఏర్పాటు చేశారు.

అచ్యుతాపురం: నునపర్తి వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి శాంతి కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ధర్మకర్త బొజ్జా అప్పారావు, అప్పలకొండ దంపతులు హోమ క్రతువు చేశారు. ప్రధాన అర్చకులు గండికోట వెంకట బ్రహ్మర్షి నివాస్ శర్మ, పండితులు రుద్రయ్య, అర్చకులు శర్మ పాల్గొన్నారు.

నెహ్రూచౌక్ (అనకాపల్లి): గవరపాలెం శ్రీగౌరీ పంచాయతన దేవాలయంలో గౌరీపరమేశ్వరుల ఊంజల్ సేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు గోపాలకృష్ణశర్మ, సూర్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో మళ్ల కాశీవిశ్వనాథం, భాగ్యమహాలక్ష్మి దంపతులు పాల్గొన్నారు.

కందూరి స్తంభం ప్రతిష్ఠలో పూజారులు, భక్తులు

ప్రత్యేక అలంకరణలో గొలగాంలో దుర్గాదేవి

సుభాష్ చంద్రబోస్ గొప్ప దేశభక్తుడు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), కశింకోట, న్యూస్‌టుడే: నేతాజీ సుభాష్ చంద్రబోస్ గొప్ప దేశభక్తుడని మున్సిపల్ ఉన్నత పాఠశాల 1975 పూర్వవిద్యార్థులు కొనియాడారు. పట్టణంలోని జీవీఎంసీ పట్టణ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, కార్యదర్శి మళ్ల లోకేష్, పిల్లా రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు బ్రహ్మాజీ పాల్గొన్నారు. పట్టణంలో అబ్దుల్‌కలాం సేవా సంఘ ఆధ్వర్యంలో స్థానిక రింగ్‌రోడ్డులో నేతాజీ విగ్రహానికి పూలమాల వేశారు. కశింకోట అగ్రహారం వీధిలో నేతాజీ విగ్రహానికి భాజపా నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. సన్యాసిరావు, అప్పారావు, నాయుడు, రాజు, విశ్రాంత సైనిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఈశ్వరరావు, సూరిబాబు పాల్గొన్నారు.

అనకాపల్లి జీవీఎంసీ పాఠశాలలో ..

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ కృషి చేస్తోందని ఆ సంఘం రాష్ట్ర పూర్వ కార్యదర్శి వెంకటపతిరాజు అన్నారు. పెదబొగ్గం ఉన్నత పాఠశాలలో సంఘం నూతన క్యాలెండర్లను జిల్లా గౌరవాధ్యక్షుడు కె.ఎల్.ఎన్.ధర్మారావు, ఉపాధ్యాయులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. సీపీఎస్ ఉద్యోగులకు సంబంధించి ఇటీవల విడుదల చేసిన కరవు భత్యంలో తేడాలను పరిష్కరించేలా చూస్తామన్నారు. నాయకులు ఎస్.ఫల్గుణరావు, డి.శ్రీనివాసరావు, యేడిద కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు విడుదల చేస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

కార్యకర్తల్లో భరోసా నింపిన లోకేశ్

అనకాపల్లిలో వస్త్రాలు పంపిణీ చేస్తున్న రత్నాకర్

నూకాలమ్మ ఆలయంలో ఎమ్మెల్యే కొణతాల పూజలు

అనకాపల్లి పట్టణం, మునగపాక, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కార్యకర్తల్లో ఆయన భరోసా నింపుతున్నారని తెదేపా నేతలు పేర్కొన్నారు. అనకాపల్లిలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దాడి రత్నాకర్ పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అనకాపల్లి నూకాలమ్మ ఆలయంలో శ్రీరాజశ్యామల దేవి హోమం నిర్వహించారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పూర్ణాహుతి సమర్పించారు. మునగపాకలో రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో తెదేపా నాయకులు తిమ్మరాజుపేట, వాడ్రాపల్లి, అరబుపాలెంలో పేదలకు నిత్యావసర సరకులు, పంపిణీ చేశారు. తెదేపా మండల మాజీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, దాడి ముసిలినాయుడు, జనసేన నాయకులు ఆడారి గణేష్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, పంపిణీ చేశారు.

పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల: పాయకరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు పంచారు. తెదేపా మండల, పట్టణ శాఖల అధ్యక్షులు చించలపు ప్రదీప్, యాళ్ల వరహాలబాబు పాల్గొన్నారు. నక్కపల్లి ఆసుపత్రిలో పీఏసీఎస్ అధ్యక్షుడు కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో దుప్పట్లు అందించారు. ఎస్.రాయవరం తెదేపా మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, ప్రధాన కార్యదర్శి అల్లు నరసింహమూర్తి, కొరుప్రోలు పీఏసీఎస్ ఛైర్మన్ గుర్రం రామకృష్ణ అడ్డురోడ్డులో పేదలకు దుప్పట్లు, భోజనాలు పంపిణీ చేశారు. పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు కోటవురట్ల ఆరోగ్య కేంద్రంలో రోగులకు తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మండల అధ్యక్షులు పెట్ల లింగన్ననాయుడు, జానకీ శ్రీను చేతుల మీదగా పండ్లు, రొట్టెలను అందించారు.

అచ్యుతాపురం దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో మాజీ ఎమ్మెల్సీ నాగజగదీశ్వరరావు

నక్కపల్లి ఆసుపత్రిలో దుప్పట్లు పంచుతున్న నాయకులు

అచ్యుతాపురం, ఎలమంచిలి: అచ్యుతాపురం దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజదీశ్వరరావు తెదేపా నేతలు పీలా తులసీరామ్, అప్పారావు, వెంకట రమణతో కలిసి వేడుకలు నిర్వహించారు. ఎలమంచిలి వేదపాఠశాల, కొక్కిరాపల్లి ప్రేమ సమాజంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, తెదేపా నాయకులు నానాజీ, విజయబాబు నిత్యావసరాలు అందించారు

భక్తిశ్రద్ధలతో వసంతపంచమి

ధర్మవరం-అగ్రహారం పాఠశాలలో..

అనకాపల్లి పట్టణం/ గ్రామీణం, నెహ్రూచౌక్, న్యూస్‌టుడే: పాఠశాలల్లో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. అనకాపల్లి ప్రశాంతి నికేతన్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. తుమ్మపాల జడ్పీ పాఠశాలలో పాఠశాల కమిటీ ఛైర్మన్ బలరాం సరస్వతీదేవి విగ్రహానికి పూలమాల వేసి పూజలు చేశారు. పట్టణంలోని ఉడ్‌పేట హ్యాపీకిడ్స్ పాఠశాలలో కరస్పాండెంట్ శేశెట్టి గిరీష్‌కుమార్ వేడుకలు నిర్వహించారు.

నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల, న్యూస్‌టుడే: నక్కపల్లి కస్తూర్బాలో సరస్వతీదేవి స్తోత్రాలు పఠించారు. ధర్మవరం-అగ్రహారం జడ్పీ ఉన్నత పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహానికి ప్రధానోపాధ్యాయిని ప్రశాంతి, పూజలు చేశారు. దార్లపూడి సరస్వతి దేవి ఆలయంలో అర్చకులు కార్తీక్ ఆరుగురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కోటవురట్ల మండలం కొడవటిపూడి పాఠశాలలో ఆ పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ యలమంచిలి శ్రీను, కోటవురట్ల, జల్లూరు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సరస్వతీదేవి పూజలు చేశారు. సర్పంచి అప్పారావు, ఎంపీటీసీ సభ్యులు ప్రకాశ్, వెంకటరమణ పాల్గొన్నారు.

ఎలమంచిలి గ్రామీణం, మునగపాక, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఎలమంచిలి మండలం జంపపాలెం, సోమలింగపాలెం, కొక్కిరాపల్లి పాఠశాలల్లో నిర్వహించిన పూజల్లో ఉపాధ్యాయులు సరోజ్ కుమార్, పాపాజీరావు పాల్గొన్నారు. మునగపాక మండలం పాటిపల్లి ఆదర్శపాఠశాలలో టి సిరసపల్లి సేవా వికాస్ సంస్థ ఆధ్వర్యంలో 83మంది విద్యార్థులకు అభ్యసన సామగ్రి అందజేశారు. భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) నాయకుడు మేరుగు నూకరాజు పూడిమడక అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పలకలు, పుస్తకాలు అందించారు.

జంపపాలెం పాఠశాలలో...

డిప్యుటేషన్‌పై డిప్యూటీ ఎంపీడీఓ

పాయకరావుపేట: పేటడిప్యూటీ ఎంపీడీఓ కె.డేవిడ్‌ను డిప్యుటేషన్‌పై అనకాపల్లి కలెక్టర్ కార్యాలయానికి పంపారు. పేట ఎంపీడీఓగా (జీఎస్ డబ్ల్యూఎస్) ఎస్.జీవన్‌లతకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

CHANGE OF NAME

I, **RAJANA KRISHNAVENI** W/o. **LALAM APPALA RAJU** residing at D.No. 26-36, Rammurty Nagar, Yellamanchili, Yellamanchili Municipality, Anakapalli District-531055, Andhra Pradesh. Consider my name as **LALAM KRISHNAVENI** (After Marriage) to **RAJANA KRISHNAVENI** (Before Marriage)

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: తుమ్మపాల గవరపేటలో మురుగు కాలువలను శుభ్రం చేయడం లేదు. దోమల వ్యాప్తి అధికంగా ఉంది. – **రాజశేఖర్, తుమ్మపాల** ✓: కాలువలను శుభ్రం చేయించి సమస్యను పరిష్కరిస్తాం. – **ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి**

ఎలమంచిలి: ?: పట్టణంలోని పోలిమేరమ్మ గుడి వద్ద ఇసుక అక్రమంగా నిల్వవేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. – **ఎం.రమణ ఎలమంచిలి**

✓: ఈ ప్రాంతాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటాం. ఇసుక నిల్వచేసి అధిక ధరలకు అమ్మడం నేరం. దీనిపై నిఘా ఉంచుతాం. – **వరహలరావు, తహసీల్దార్, ఎలమంచిలి**

పాయకరావుపేట: ?: పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో డ్రైనేజీలో మురుగు తొలగించాలి. పాఠశాల సమీపంలో రోడ్డుపైనే మురుగు చేరుతోంది. – **శ్రీను, స్థానికుడు** ✓: కాలువల్లో పేరుకుపోయిన మురుగు తొలగిస్తాం. – **కె.డేవిడ్, ఈవో**

పాయకరావుపేట గ్రామీణం?: నామవరం జగనన్నకాలనీకి రహదారి సౌకర్యం లేదు. దీంతో రాత్రి వేళ కాలనీకి వెళ్లాలంటే అవస్థలు పడుతున్నాం. – **శ్రీను, కాలనీవాసి** ✓: రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. మంజూరైన వెంటనే పనులు చేపడతాం. – **డేవిడ్, డిప్యూటీ ఎంపీడీవో**

అచ్యుతాపురం :?: ఖాజీపాలెం నుంచి జగ్గన్నపేటకు వెళ్లే మార్గంలో విద్యుద్దీపాలు లేక రోడ్డు కనిపించడంలేదు. రాత్రి సమయంలో ప్రయాణం భయంగా ఉంటుంది. – **వీరునాయుడు, జగ్గన్నపేట** ✓: విద్యుత్తు స్తంభాలు రోడ్డు పక్కన లేకపోవడంతో దీపాలు వేయలేకపోయాం. ఉన్నచోట వేయడానికి చర్యలు తీసుకుంటాం. – **భానుప్రకాశ్, ఏఈ**

ఓటే సామాన్యుల ఆయుధం

రాంబిల్లి, న్యూస్‌టుడే: పాలకులను ఎన్నుకునేందుకు ఓటే సామాన్యుల ఆయుధమని తహసీల్దారు ఎ.శ్రీనివాసరావు చెప్పారు. మండలంలో 51 పోలింగ్ కేంద్రాల్లో శుక్రవారం ఓటు హక్కు వినియోగం, ఓటరుగా చేరడంపై అవగాహన కల్పించారు. అనంతరం ఓటర్లను చైతన్యం చేయడంపై ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. ఆర్.ఐ. రవికుమార్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

నక్కపల్లి, కోటవురట్ల, న్యూస్‌టుడే: నక్కపల్లి డిగ్రీ కళాశాలలో విద్యార్థులు శుక్రవారం ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శివయ్య ఆధ్వర్యంలో ఓటు ఆవశ్యకతపై ముందుగా అవగాహన కల్పించారు. అధ్యాపకులు కిరణ్‌కుమార్, పృథ్వీరాజ్ పాల్గొన్నారు. కోటవురట్ల మండలం కొడవటిపూడిలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ వంటాకుల శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి, విద్యార్థులు, అధికారులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. సర్పంచి అప్పారావు, ఎంపీటీసీ సభ్యులు ప్రకాశ్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రేగుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఓటుహక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. ప్రపంచంలో అన్ని దేశాల కంటే పటిష్ఠమైన ఎన్నికల వ్యవస్థ భారతదేశంలోనే ఉందన్నారు. వీఆర్వో జగన్నాథరావు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొడవటిపూడిలో విద్యార్థులు, అధికారుల ర్యాలీ

అర్హతలున్నా రుణాలు ఇవ్వరా

నక్కపల్లి, న్యూస్‌టుడే: పట్టాదారు పాసు పుస్తకాలు ఉండి.. ఆన్‌లైన్‌లో వివరాలన్నీ ఉన్నా.. బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వడం లేదంటూ జి.జగన్నాథపురానికి చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నానేపల్లి గోవింద్, కరణం అనిల్‌కుమార్, వరహాలు, రేణుక, వరహాలు, పద్మ శుక్రవారం మాట్లాడుతూ తమకు తాజాగా రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. వ్యవసాయ రుణాల కోసం వెళితే గొడిచెర్ల, పాయకరావుపేట, నక్కపల్లికి చెందిన వివిధ బ్యాంకు శాఖల అధికారులు తిరస్కరించారన్నారు. రైతుల తమ వివరాలను అందిస్తే పరిశీలించి బ్యాంకు అధికారులతో మాట్లాడతానని తహసీల్దారు ఆర్.నరసింహమూర్తి అన్నారు.

శ్రీశ్రీశ్రీ గౌరీపరమేశ్వరుల సంబర మహోత్సవం
వేల్పులవీధి - అనకాపల్లి

నేడు అనకాపల్లిలో 172 సం॥రాల చరిత్ర కలిగి జిల్లాలోనే వినూత్నరీతిలో విజయవంతంగా జరుగుతున్న వేల్పులవీధి శ్రీశ్రీశ్రీ గౌరీపరమేశ్వరుల సంబర మహోత్సవానికి విచ్చేయుచున్న అశేష భక్తజనావళికి స్వాగత శుభాకాంక్షలు తెలియజేస్తూ...

Ananda OPTICALS & WATCH STORES
Near Four Road Junction
Opp. Gajuwaka Bus Stop, Anakapalli.
Cell: 9849836934
మా ప్రత్యేకత: ఏ కళ్ళజోడు అయిన 15 నిమిషాల్లో తయారు చేసి వెంటనే ఇవ్వబడును.

SVR Constructions & Developers
B.S.RAJU
Mg. Director
Laxminarayana Nagar
Anakapalli
Cell: 7530009022, 9849034044

ONLY 5 FLATS LEFT
KNR's MB HEIGHTS
2 BHK FLATS
❖ Granite Door & Window Frames
❖ Teak Wood Main Door & Door & Door Frame
❖ 6 Feet Tiles for All Common Areas
Occupancy By FEB-26

(c) eenadu

అల్లిపూడి బాధిత కుటుంబాలకు పరామర్శ

నాతవరం, న్యూస్‌టుడే: వైకాపా నాయకుల హింసాత్మక రాజకీయాలను సహించేదిలేదని తెదేపా రాష్ట్ర కార్యదర్శి విజయ్ స్పష్టం చేశారు. అల్లిపూడిలో వైకాపా కార్యకర్తల దాడిలో ప్రాణం కోల్పోయిన బంగారయ్య కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. గాయపడిన కుటుంబాలకు భరోసా ఇచ్చారు. తిరుగు ప్రయాణంలో నాతవరం నాయకులతో మాట్లాడారు. స్థానిక సచివాలయంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు రాజేష్, సత్యనారాయణ, వెంకట రమణ, కొండబాబు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

రోలుగుంట: నిండుగొంది గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న లాలం హిమబిందుకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధిని శుక్రవారం ఎమ్మెల్యే రాజు అందజేశారు. స్థానిక నాయకుల విజ్ఞప్తిమేరకు మంజూరైన రూ.49,756లను ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం అందజేశారు. గుమ్మలూరు చంద్రమౌళి, సుర్ల బాబులు నాయుడు పాల్గొన్నారు.

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

వైభవంగా అడవి రాజులబాబు జాతర

గొలుగొండ, న్యూస్‌టుడే: చీడిగుమ్మల, ఎర్రవరం సమీపంలోని అటవీ ప్రాంతంలో అడవి రాజుల బాబు జాతరను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇటు మైదాన అటు సరిహద్దు మన్యం ప్రాంతాల నుంచి జనం భారీగా తరలివచ్చి రాజులబాబును దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గుడి ప్రధాన రహదారిని ఆనుకుని ఉండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఎస్సై రామారావు జాగ్రత్తలు తీసుకున్నారు.

ఎర్రవరంలో రాజులబాబు గుడి వద్ద తీర్థానికి వచ్చిన భక్తులు

గుంతలు లేని రహదారులే లక్ష్యం

రావికమతం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ శాఖల పరిధిలోని రోడ్లు అన్నింటినీ గుంతలు లేని రోడ్లుగా మార్చుతామని ఎమ్మెల్యే కేఎస్‌ఎన్‌ఎస్ రాజు హామీ ఇచ్చారు. రావికమతం నుంచి గుడ్డిప వరకు రూ.3 కోట్లతో చేపట్టిన ఆర్‌ఈసీ రోడ్డు అభివృద్ధి పనులను రావికమతం కూడలి వద్ద ఎమ్మెల్యే రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.ఎన్ రోడ్డు సహా నాలుగు మండలాల పరిధిలోని గ్రామీణ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, బి.ఎన్ రోడ్డులో మేడివాడ, రోలుగుంట, వడ్డాది దగ్గర భారీ గోతుల్లో ఆర్టీసీ బస్సులు కూరుకుపోయి నిలిచిపోయిన సందర్భాలున్నాయని చెప్పారు. ఇప్పటికే ఇలాంటి రోడ్లను గుర్తించి మరమ్మతు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు. ఆర్‌అండ్‌బీ మంత్రి, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబును కలిసి నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితిని వివరించడంతో రావికమతం నుంచి గుడ్డిప వరకు ఆర్‌ఈసీ రోడ్డు అభివృద్ధికి రూ. 3 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. తోటకూరపాలెం వరకు బ్యాలెన్స్ రోడ్డు అభివృద్ధికి మొదటి విడతగా రూ.60 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. చోడవరం సుగర్ ఫ్యాక్టరీ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఆర్‌అండ్‌బీ ఎస్.ఈ. జాన్ సుధాకర్, ఈఈ సాంబశివరావు, డీఈ విద్యాసాగర్, జేఈ సాయి శ్రీనివాస్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కొండనాయుడు, తెదేపా మండల అధ్యక్షుడు శంకరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, సర్పంచి మంగ మోదినాయుడు, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీ నాగేశ్వరరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఈసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజు

ఈ-నారీ.. వెలుగుకు దారి

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఈ-నారీ వ్యవస్థ సేవలు అందుబాటులోకి రానున్నాయి. మహిళా పొదుపు సంఘాల నిధులు పక్కదారి పట్టకుండా చూడడానికి తొలి వారిలో సాంకేతికత పట్ల అవగాహన పెంపొందించేందుకు ఈ వ్యవస్థను ప్రవేశ పెట్టారు. ఇందులోని నారీమణులకు ప్రస్తుతం శిక్షణ పూర్తయింది. ఇప్పుడు వీరంతా గ్రామాల్లోని సంఘాల మహిళల్లో చైతన్యం కలిగించేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. వీరి ద్వారా నిధులు దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుందని భావిస్తున్నారు.

నర్సీపట్నంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు

★ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయి. క్షేత్రస్థాయిలో తగిన పర్యవేక్షణ లోపించడంతో వీటి సొమ్ములు చాలా వరకు దుర్వినియోగమవుతున్నాయి. డీఆర్‌డీఏ, వెలుగు సంస్థల్లోని ఈ పరిస్థితిపై ఫిర్యాదులు ఎక్కువయ్యాయి. వీటి నివారణకు ఈ-నారీ వ్యవస్థ పనిచేసేలా మార్గదర్శకాలు రూపొందించారు. సంఘాల్లో పదో తరగతి విద్యార్హత ఉండి ఆండ్రాయిడ్ ఫోన్ వాడకంపై అవగాహన ఉన్నవారిని సర్వే ద్వారా గుర్తించి ఈ-నారీలుగా ఎంపిక చేశారు.

★ జిల్లాలో 39,785 సంఘాలు ఉన్నాయి. వీటి నుంచి 5,788 మందిని ఈ-నారీలుగా ఎంపిక చేశారు. 1277 మంది వీవోలు కొనసాగుతున్నారు. 1830 మంది సీఆర్పీలను నియమించారు. పొదుపు, బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి, సీఐఎఫ్ పథకాల రుణాలు మంజూరు చేయడం, యూనిట్ల ఏర్పాటు, ఉపాధి కల్పనకు ప్రోత్సహించడం అలాగే పథకాలపై అవగాహన కల్పించడం వంటి పనుల్లో వీరు భాగస్వాములు కానున్నారు. జిల్లాలోని వీరందరిలో చాలా మందికి ఇప్పటికే శిక్షణ తరగతులు పూర్తయ్యాయి. ఒకటి, రెండు రోజుల్లో మిగతావి పూర్తికానున్నాయి.

★ ఒక్కో ఈ-నారీకి పది గ్రూపుల బాధ్యతలు కేటాయించారు. శిక్షణ పొందిన వారంతా ఈ నెల27 తేదీ లేదా ఆపై తేదీల నుంచి తమ సేవలు అందించనున్నారు. వీరు తమ గ్రూపుల్లోని సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేస్తారు. ముందుగా అందరి చేత మన డబ్బు- మన లెక్క యాప్‌ను డౌన్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకుంటారు. సభ్యులు చేసిన అప్పులు, ప్రతి నెల చెల్లింపులు తదితర అన్నింటినీ యాప్‌లో నమోదు చేస్తారు. ఇకపై అంకెలతో కూడిన పాస్‌వర్డ్ కేటాయిస్తారు. దీని ద్వారా సభ్యులందరికీ తమ పొదుపులు, రుణాల వివరాలపై పారదర్శకతకు తోడు అవి దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వీలు కల్గుతుందని డీఆర్‌డీఏ సంస్థల నిర్మాణం డీపీఎం వెంకటరమణ తెలిపారు.

మంచు.. లాభాలు పెంచు

చోడవరం, న్యూస్‌టుడే: కొద్ది రోజులుగా పెరుగుతున్న మంచు ఆకుకూరలు, కూరగాయల సాగుదారులకు లాభాలు కురిపిస్తోంది. మంచు బిందువులు ఆకుకూరల సాగుకు అనుకూలంగా ఉండటంతో ఏటా నవంబరు నుంచి ఫిబ్రవరి నెలాఖరు వరకు దిగుబడి బాగుంటుంది. దీంతో చోడవరం, కె.కోటపాడు, చీడికాడ, దేవరాపల్లి మండలాల్లోని నర్సాపురం, అడ్డూరు, దాలివలస, చౌడువాడ, యండపల్లి, శిరిజాం, మర్రివలస తదితర గ్రామాలకు వెళ్లే మార్గాల్లో తాజా ఆకుకూరలు దర్శనమిస్తాయి. ఈ ప్రాంతాల్లో దాదాపు 51 ఎకరాల మేర వీటి సాగు జరగడంతో రైతులు పొలం పనుల్లో తలమునకలవుతున్నారు. ఆకుకూరలతో ఆదాయం పంట ఖర్చులకు ఇబ్బంది ఉండదని నర్సాపురానికి చెందిన దేముడమ్మ తెలిపారు. చల్లని వాతావరణం కారణంగా ఈ ఉత్పాదనలు మంచి లాభాలు అందిస్తున్నాయి.

నర్సాపురంలో మంచుతో సాగవుతున్న పొలాల్లో ఆకు కూరలు

ముమ్మరంగా రబీ నాట్లు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది కస్పా పొలాల్లో ముమ్మరంగా వ్యవసాయ పనులు జరుగుతున్నాయి. రబీలో వరినాట్లు వేయడానికి ట్రాక్టర్లతో పొలాలను దమ్ము పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో కొంగలు, ఇతర పక్షులు పురుగుల కోసం పొలాల్లో వాలుతున్నాయి. భూమిలోని పురుగులను తింటున్నాయి.

పెదనందిపల్లి కొండపైకి రోడ్డు సౌకర్యం

దేవరాపల్లి, న్యూస్‌టుడే : పెదనందిపల్లి సత్యనారాయణమూర్తి దేవాలయానికి చేరుకోవడానికి ఈ ఏడాది తాత్కాలికంగా రోడ్డు సౌకర్యం కలిగింది. ఆలయ ధర్మకర్త పేరీ సత్యనారాయణ సుమారు రూ.లక్ష ఖర్చుచేసి భక్తుల సౌకర్యార్థం మట్టి రోడ్డు నిర్మించారు. సుమారు 800 మీటర్ల దూరం ఉన్న మార్గాన్ని వాహనాల రాకపోకలకు వీలుగా తీర్చిదిద్దారు. భవిష్యత్తులో ప్రభుత్వ సహకారంతో సీసీ రోడ్డు నిర్మించే నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

తాత్కాలికంగా నిర్మించిన రోడ్డు

జనసేన బలోపేతానికి కృషి

నర్సీపట్నం/అర్బన్, కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: నర్సీపటనం నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఆ పార్టీ సమన్వయకర్త సూర్యచంద్ర చెప్పారు. రామారావుపేటలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాట్లాడుతూ.. క్రియాశీలక సభ్యత్వాలు 700 నుంచి 5 వేలకు పెంచినట్లు పేర్కొన్నారు. రాజకీయంగా దెబ్బతీసేందుకు మహిళను అడ్డుపెట్టుకుని కొందరు బురదజల్లేందుకు చేస్తున్న యత్నాలను అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి హరినాథ్, దొర బాబు, వెంకట రమణ, సాంబ మూర్తి, ప్రసాద్ బాబు, దేవీ పాల్గొన్నారు.

పాతకృష్ణదేవిపేటలో నినాదాలు చేస్తున్న జనసైనికులు

రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

మాకవరపాలెం, న్యూస్‌టుడే: కస్తూర్బాగాంధీ విద్యాలయంలో చదువుతున్న బాలికలు శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సీడీపీవో జమీమా సూచించారు. స్థానిక కేజీబీవీ పాఠశాలను శుక్రవారం సందర్శించారు. అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంఈవో మూర్తి, ప్రిన్సిపల్ త్రివేణి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీ పోస్టర్ ఆవిష్కరణ

చీడికాడ, న్యూస్‌టుడే : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వక్త-2026 రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీలు నిర్వహించేందుకు జోరుగా సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రచార గోడపత్రికలను చీడికాడ మండలం తురువోలు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రామకృష్ణారావు, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సోమేశ్, ఏపీటీఎఫ్ మండలాధ్యక్షుడు జి.పి.ఎ.నాయుడు, ఉపాధ్యాయులు కలిసి ఆవిష్కరించారు. మండలస్థాయిలో పోటీల్లో సత్తాచాటిన వారిని ఫిబ్రవరి 14న జిల్లాస్థాయి పోటీలకు సిద్ధం చేస్తామన్నారు. రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 27, 28 తేదీల్లో జరగనున్నట్లు పేర్కొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణలో జనవిజ్ఞాన వేదిక సభ్యులు తదితరులు

మొక్కల పెంపకం

చీడికాడ, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటి, వాటిని పరిరక్షించాలని ఏపీఓ గంగునాయుడు అన్నారు. చీడికాడ మండలం జి.కొత్తపల్లి వద్ద ఉన్న కస్తూర్బా విద్యాలయంలో సర్పంచి సూర్యనారాయణ, ప్రిన్సిపల్ భారతి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపి, టీపే జగదీశ్, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

లోసంగిలో బడిఈడు పిల్లల గుర్తింపు

రోలుగుంట, న్యూస్‌టుడే: గిరిజన పంచాయతీ అర్ల శివారు లోసంగిలో బడిఈడు పిల్లల గుర్తింపు కార్యక్రమానికి ఎంఈఓ జాన్‌ప్రసాద్ శ్రీకారం చుట్టారు. కొద్దిరోజులుగా కొనసాగుతున్న ఎన్‌సీఆర్‌టీ కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగానే గ్రామంలో పాఠశాల ఏర్పాటుకు సంబంధించి గ్రామ జనాభా, బడిఈడు పిల్లలు తదితర వివరాలను సేకరించారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని జాన్‌ప్రసాద్ తెలిపారు.

మేటి క్రీడాకారులుగా రాణించాలి

నాతవరం, న్యూస్‌టుడే: విద్యార్థులు మేటి క్రీడాకారులు రాణించాలని ఎస్సై తారకేశ్వరరావు సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా జడ్పీ పాఠశాలలో శుక్రవారం క్రీడా పరికరాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఎన్‌సీసీ శిక్షణకు ఎంపికైన వారికి కిట్లు అందజేశారు. హెచ్‌ఎం సత్యనారాయణ, వ్యాయామోపాధ్యాయిని అనూరాధ, దేవుళ్లు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు అందజేస్తున్న ఎస్సై తారకేశ్వరరావు

మంచానికే పరిమితమైన వారికి సేవలు

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: మంచానికే పరిమితమైన వయోవృద్ధులకు ఇంటి వద్దనే సేవలు అందిస్తున్నట్లు ఏజ్ కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్.ఎస్. రాజు తెలిపారు. స్థానిక ఆర్క్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో గురువారం ప్రసాద్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అందిస్తున్న సేవలను వివరించారు.

అభివృద్ధి పనుల పరిశీలన

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనులు పరిశీలించామని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సుమారు రూ.30 లక్షలతో పనులు చేస్తున్నట్లు చెప్పారు.

పారిశుద్ధ్యం మెరుగుపర్చడం తప్పనిసరి

కె.కోటపాడు: పారిశుద్ధ్య పనులు మెరుగుపర్చడం అవసరమని రాష్ట్ర విలేజీ ఇమర్జన్ ట్రైనింగ్ రీసోర్స్ పర్సన్‌లు మెహిద్దిన్‌ఖాన్, టి.వెంకటరమణ పేర్కొన్నారు. చౌడువాడలో శుక్రవారం 12 మండలాలకు చెందిన డిప్యూటీ ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులకు మూడురోజుల శిక్షణ కార్యక్రమాలను ఎంపీడీఓ సాంబశివరావు, సర్పంచి దాడి ఎరుకునాయుడు ప్రారంభించారు.

నర్సీపట్నంలో కేక్ కోస్తున్న విజయ్

కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం

నర్సీపట్నం అర్బన్, దేవరాపల్లి, మాడుగుల, న్యూస్‌టుడే: కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా తెదేపా నేత లోకేశ్ అందరికీ బీమా సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చారని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. నర్సీపట్నంలో నిర్వహించిన లోకేశ్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన కేక్‌కోసి కార్యకర్తలతో పంచుకున్నారు. ★ దేవరాపల్లి మండలంలోని ములకలాపల్లిలో తెదేపా నాయకుడు వెంకన్నదొర అధ్యక్షతన రాష్ట్ర విద్యామంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ★ మాడుగులలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు నందారపు సన్యాసిరావు ఆధ్వర్యంలో మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.


రొట్టెలు అందజేస్తున్న మాడుగుల తెదేపా నాయకులు

ముకలాపల్లిలో వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి

రోలుగుంటలో పిల్లలకు పుస్తకాల పంపిణీ

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

దేవరాపల్లి, న్యూస్‌టుడే : పెదనందిపల్లిలో సచివాలయానికి ఎదురుగా ఉన్న ప్రధాన మార్గంలోని రెండు కల్వర్టులపై వేసిన సిమెంటు పలకలు విరిగిపోయాయి. వాటి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. – సత్యనారాయణ, పెదనందిపల్లి, ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి విరిగిన వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటే చేయిస్తాం. – పంచాయతీ అభివృద్ధి అధికారిణి, పెదనందిపల్లి

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: లక్ష్మీపురం గ్రామంలో ప్రధాన రహదారి పక్కన వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. – నాగ అప్పారావు, వాహనచోదకులు, ✓: డంపింగ్‌యార్డు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.– ఎస్.భవాని, సర్పంచి

గొలుగొండ, న్యూస్‌టుడే: కొత్తమల్లంపేట, గింజర్తి, రేఖపల్లి తదితర ప్రాంతాల్లో వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్తు సరఫరాకు ఏర్పాటు చేసిన స్తంభాలు వాలిపోయి ఆందోళన కలిగిస్తున్నాయి. – శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త, ✓: సమస్యను రైతులు మా దృష్టికి తీసుకొచ్చారు. తీగలు సరిచేస్తాం. – రాజుబాబు, లైన్ ఇనెస్పెక్టరు, ఏపీఈపీడీసీఎల్

అయ్యన్న విద్యాసంస్థల్లో చిన్నారుల వస్త్రధారణ

సరస్వతీ నమస్తుభ్యం

న్యూస్‌టుడే బృందం : వసంత పంచమిని పురస్కరించుకుని చదువుల తల్లి సరస్వతీదేవికి ఘనంగా పూజలు జరిగాయి. నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో సామూహిక అక్షరాభ్యాసాలు, ఊరేగింపులు ఆకట్టుకున్నాయి. మాడుగులలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ చేతుల మీదుగా సరస్వతీదేవి విగ్రహావిష్కరణకు తెదేపా నేతలు తరలివచ్చారు.

నర్సీపట్నంలో పల్లకీలో జ్ఞాన సరస్వతిదేవి ఊరేగింపు

గాంధీగ్రామంలోని విజ్ఞాన్ స్కూల్‌లో అక్షరాభ్యాసం

నేడు పశు ఆరోగ్య శిబిరాలు

చీడికాడ: మాడుగుల, వీరనారాయణం, సిరిజాం, చీడిపల్లి గ్రామాల్లో శనివారం పశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ ఏడీఏ చిట్టినాయుడు చెప్పారు.

LOST OF PASSPORT

I, THARAKESWARA RAO VULABALA S/o. VULABALA YELLAYYA NAIDU, residing at Butchempata(Vi) Rolugunta (Md) Anakapalli Dist., have lost my passport (Passport No: B5523103) while traveling Bucthempeta to Tanellimetta, Narsipatnam by bike on 22-01-2026. If found, kindly return it to the above address or contact me at

9966936699

రసవత్తరంగా కబడ్డీ పోటీలు

దేవరాపల్లి, న్యూస్‌టుడే : సీతంపేటలో శుక్రవారం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. మరిడిమాంబ అమ్మవారి తీర్థం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పోటీలకు అనకాపల్లి, విశాఖ, విజయనగరం, అల్లూరి జిల్లాల నుంచి 22 జట్లు వచ్చాయి. రసవత్తరంగా జరుగుతున్న ఈ పోటీలను వందలాది మంది తిలకిస్తున్నారు. అమ్మవారిని జడ్పీటీసీ సభ్యుడు కర్రి సత్యం దర్శించుకున్నారు.

అంకుపాలెంలో 25నుంచి..

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: చోడవరం మండలం అంకుపాలెం గ్రామంలో దుర్గాంబిక అమ్మవారి తీర్థం సందర్భంగా ఈనెల 25తేదీ నుంచి 27 వరకు మూడురోజులపాటు మహిళలు, పురుషులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు.

సీతంపేటలో తలపడుతున్న కబడ్డీ క్రీడాకారులు

ఓటుతో సత్తా చాటుదాం

దేవరాపల్లి, నర్సీపట్నం, రావికమతం, న్యూస్‌టుడే : ముందస్తు జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు శుక్రవారం జరిగాయి. జాతీయ ఓటర్ల దినం ఆదివారం కాగా ఆ రోజు పాఠశాలలకు సెలవు కావడంతో అధికారుల సూచన మేరకు పాఠశాలల్లో ముందుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తహసీల్దారు పి.లక్ష్మీదేవి తెలిపారు. చోడవరం పట్టణం, మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం.రవి జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జడ్పీ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో మూడోస్థానంలో నిలిచాడు. మాడుగుల మండలంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో అవగాహన కల్పించారు.

రావికమతంలో ర్యాలీ అనంతరం ప్రతిజ్ఞ

ప్రతిజ్ఞ చేస్తున్న డీఎఫ్‌వో శామ్యూల్ తదితరులు

గురురత్న అవార్డుకు ఎంపిక

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: కృష్ణదేవిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల జువాలజీ అధ్యాపకుడు అంకంరెడ్డి శ్రీనివాసరావు గురురత్న అవార్డుకు ఎంపికయ్యారు. చెన్నైలోని ఏఎంఈటీ విశ్వవిద్యాలయం, డాక్టర్ జె.రామచంద్ర టైమ్స్ ఫౌండేషన్ సంయుక్తంగా అవార్డుకు ఎంపిక చేశాయి. విద్యాబోధన, ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ద్వారా అందించిన వివరాలు మేరకు అవార్డుకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ చెప్పారు. శ్రీనివాసరావును అధ్యాపకులతో కలిసి శుక్రవారం అభినందించారు.

ఫలసాయం తరలింపు కుదరదు

దేవరాపల్లి, న్యూస్‌టుడే : కోర్టులో కేసు నడుస్తున్నందున మారేపల్లికి చెందిన రామాలయ భూముల్లోని ఫలసాయాన్ని తరలించడం కుదరదని జిల్లా ప్రాంతీయ దేవాదాయ శాఖ ఈఓ బి.మురళీ కృష్ణ స్పష్టం చేశారు. మారేపల్లి రామాలయానికి చెందిన 46.54 ఎకరాల దేవుడి మాన్యం ఉందని ఇందులో కొంతభూమిని పలువురు విక్రయించడం, దానిలో వ్యవసాయం చేస్తున్నట్లు తెలియడంతో 2023లో కోర్టులో కేసు వేశామన్నారు. అనుమతులు లేకుండా ఈ భూమిలోని సరుగుడు కలపను నరికి వేసి తరలిస్తున్నారని తాము దేవరాపల్లి పోలీసు స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశామన్నారు. ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ కోర్టు వివాదం తేలేంత వరకు ఎవరూ భూమిపైకి వెళ్లొద్దన్నారు.

వివరాలను చూపిస్తున్న ఈఓ మురళీకృష్ణ

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్
ప్రీమ్స్-1: అనగనగా ఒకరాజు
ప్రీమ్స్-2: మన శంకర వరప్రసాద్ గారు

చినముషిడివాడలో రేపు ఉచిత వైద్య శిబిరం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడలోని మసీద్ ఎ నూరానిలో హెల్ప్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మసీదు అధ్యక్షుడు షేక్ [illegible] తెలిపారు. ఆదివారం ఉదయం 7గంటల నుంచి జరిగే ఈ శిబిరంలో ఉచిత కంటి, మధుమేహ సంబంధిత పరీక్షలు జరుగుతాయని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాడిరైతుల సంక్షేమానికి కృషి

పరవాడ, న్యూస్‌టుడే: పాడిరైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని అనకాపల్లి జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి రామ్మోహన్‌రావు అన్నారు. పరవాడ మండలం నాయుడుపాలెం గ్రామంలో శుక్రవారం ఎన్టీపీసీ యాజమాన్యం సహకారంతో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ప్రభుత్వం 85శాతం రాయితీతో అందిస్తున్న పశుబీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం 463 పశువులకు వైద్య పరీక్షలు చేపట్టి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. పరవాడ ఏడీ కీర్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: పాత సబ్బవరంలో చెత్త పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. -ఎస్.సూర్యనారాయణ. ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి

?: గొట్టివాడ కాలనీ మరిడిమ్మ గుడి సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. -జి. సర్వంరావు, గొట్టివాడ కాలనీ. ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. -చైతన్య, వార్డు సచివాలయ అధికారి

వేపగుంట, న్యూస్‌టుడే: ?: నరవ శివాలయం వీధిలో కాలువలు శుభ్రతకు నోచుకోలేదు. -సత్యనారాయణ. ✓: కాలువలను సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. -కృష్ణ, 88వవార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

నేడు మెగా ఉద్యోగ మేళా

పెందుర్తి, న్యూస్‌టుడే: శ్రీబాలాజీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం మెగా ఉద్యోగ మేళా జరుగుతుందని ఛైర్మన్ కె.నాగేశ్వరరావు తెలిపారు. పెందుర్తిలోని శ్రీబాలాజీ డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగే ఈ శిబిరంలో 20కి పైగా సంస్థలు సుమారు 500 ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు. ఔత్సాహిక యువత పాల్గొనాలని కోరారు.

ఉత్సాహంగా బాలికల కబడ్డీ పోటీలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం మొగలిపురం సీతారాముల తీర్థాన్ని పురస్కరించుకుని గ్రామంలో నిర్వహిస్తున్న ఉత్తరాంధ్ర స్థాయి బాలికల కబడ్డీ పోటీలను పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, గండి వంశీ ప్రారంభించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జట్లు దక్కించుకోగా నాలుగో స్థానంలో అనకాపల్లి జిల్లా జట్టు నిలిచింది. వీరికి వరుసగా రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలు, రూ.5వేలు నగదు బహుమతులను గండి బాబ్జీ అందించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

క్రీడాకారులతో గండి బాబ్జీ, వంశీదీప్ తదితరులు

ధ్రువపత్రాలు అందజేత

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అసకపల్లిలోని ఎంఎస్ఎంఈలో ప్రపంచ బ్యాంకు సౌజన్యంతో శిక్షణ పొందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శుక్రవారం యోగ్యతా పత్రాలు పంపిణీ చేశారు. ఎంఎస్ఎంఈ కన్వీనర్ విజయకుమార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 60మందికి అనకాపల్లి జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారి ప్రసాద్, సబ్బవరం యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్, పరిశ్రమల ప్రోత్సాహక అధికారి త్రివేణి సంబంధిత పత్రాలను అందించి అభినందనలు తెలిపారు.

మండల పరిషత్‌లో వార్షిక తనిఖీలు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ సీఈవో పి.నారాయణమూర్తి శుక్రవారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పలు దస్త్రాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ సమీపంలో నిర్మాణంలో ఉన్న డీపీఆర్‌సీ భవనాన్ని పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయనను పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు, పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. పంచాయతీరాజ్ డీఈఈ రమణమూర్తి, ఏఈ స్వాతి, జూనియర్ సహాయకుడు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ సీఈవో నారాయణమూర్తిని సత్కరిస్తున్న ఎంపీడీవో గుండు అప్పలరాజు తదితరులు

పార్టీ అభివృద్ధికి కృషి

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గ వైకాపా సమావేశం సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాంపురంలోని కార్యాలయంలో జరిగింది. ఆ పార్టీ నేతలు గుడివాడ అమర్‌నాథ్, శోభా హైమావతి అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పెందుర్తి కూడలి వద్ద కూలిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పరిశీలించారు. సంబంధిత విగ్రహాన్ని పార్టీ ఆధ్వర్యంలో తిరిగి పునర్నిర్మిస్తామని వారు పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై విజయసాయిరెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. పైలా శ్రీనివాసరావు, గండి రవికుమార్, శరగడం చిన అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో బాలికల ప్రతిభ

రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పతకాల సాధన...

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ పరిసర ప్రాంతాల్లోని పలు గ్రామాలకు చెందిన బాలికలు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహంతో చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకుంటున్నారు. క్రీడలకు కొంత సమయం కేటాయించి కోచ్‌ల వద్ద ప్రత్యేక తర్ఫీదు పొందుతూ కఠోరసాధన చేస్తున్నారు. తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా వివిధ పోటీల్లో పతకాలు సాధిస్తున్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పలువురు విజేతల మనోగతం వారి మాటల్లోనే..

క్రీడలంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. క్రీడల్లో రాణించాలనే లక్ష్యంతో పీడీ పర్యవేక్షణలో కఠోర సాధన చేస్తున్నా. స్వగ్రామం నాయుడుపాలెం శివారు రాముడుగారి ఊరు. తండ్రి శ్రీనివాసరావు కారుడ్రైవర్. తల్లి శివలక్ష్మీ గృహిణి. ఎన్టీపీసీ బాలభారతి పబ్లిక్‌స్కూల్లో పదోతరగతి చదువుతున్నా. గత నెలలో గొర్లెవానిపాలెంలో జరిగిన జిల్లా, రాష్ట్ర స్థాయి థాంగ్‌టా పోటీల్లో 2బంగారు పతకాలు సాధించి ఈనెల 28న దిల్లీలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. గతంలో 400 × 100 రాష్ట్ర స్థాయి రిలే పరుగు పోటీలో, దిల్లీలో జాతీయ స్థాయి రిలేలో రజత పతకాలు సాధించా. క్రీడల్లో ఆల్‌రౌండర్ కావడంతో పాటు ప్రభుత్వ కొలువు సాధించాలనే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నా. జాతీయస్థాయిలోనూ పతకం సాధిస్తా.

-కె.సాయి రాగిని

బాల్యం నుంచి స్విమ్మింగ్ పట్ల ఆసక్తి పెంచుకుని రాణిస్తున్నా. నాలుగేళ్లుగా ఎన్నో మెలకువలు తెలుసుకున్నా. నాన్న మధుబాబు స్విమ్మింగ్ కోచ్. అమ్మ మణి టీచర్. కూర్మన్నపాలెం సుదీక్ష కళాశాలలో ఇంటర్ తొలి ఏడాది చదువుతున్నా. గత నవంబరులో విశాఖలో జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి 50మీటర్ల బటర్‌ఫ్లై ఈత పోటీల్లో రజతం కైవసం చేసుకుని డిసెంబరులో దిల్లీలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నా. గతంలో రాష్ట్రస్థాయి ఫిన్‌స్విమ్మింగ్, పెంటాథ్లాన్, ఈత పోటీల్లో 2 పసిడి, 3 కాంస్యం, ఒక రజత పతకం కైవసం చేసుకున్నా. జిల్లా స్థాయి బాక్సింగ్, రైఫిల్ షూటింగ్, సాఫ్ట్‌బాల్ పోటీల్లో పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నా. అంతర్జాతీయస్థాయి స్విమ్మర్ కావాలనేదే లక్ష్యం.

-ధార్మిక శివాన్విత

అమ్మానాన్నల ప్రోత్సాహంతో అథ్లెటిక్స్‌లో సత్తా చాటుతున్నా. స్వగ్రామం పిట్టవానిపాలెం. ఎన్టీపీసీ బాలభారతి పబ్లిక్‌స్కూల్లో పదోతరగతి చదువుతున్నా. నాన్న శ్రీనివాసరావు ఎన్టీపీసీ ఉద్యోగి. తల్లి ప్రభ గృహిణి. దీపాంజలి నగర్‌లో ఉంటున్నాం. గత నవంబరులో శ్రీకాకుళంలో జరిగిన ఎస్‌జీఎఫ్ 400రిలే పరుగు పోటీల్లో పసిడి పతకం సాధించా. గతంలో దిల్లీలో జరిగిన జాతీయ స్థాయి 1500, 800, 400 మీటర్ల పరుగులో 3 బంగారు పతకాలు కైవసం చేసుకున్నా. 4 × 100 జాతీయస్థాయి రిలే పోటీలో కాంస్యం సాధించా. జిల్లాస్థాయి త్రోబోల్ పోటీల్లో బంగారు పతకం కైవసం చేసుకున్నా. మున్ముందు అంతర్జాతీయ స్థాయి పోటీల్లోనూ సత్తా చాటుతా.

-బి.సంధ్యారాణి

మౌలిక వసతుల కల్పనే ప్రథమ కర్తవ్యం

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మేయర్ పీలా శ్రీనివాసరావు, చిత్రంలో పలువురు అధికారులు, నాయకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులు కల్పించడమే ప్రథమ కర్తవ్యంగా పని చేస్తున్నామని జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. 96వ వార్డులో శుక్రవారం రూ.3.46 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలోని అన్ని వార్డుల్లోనూ సమానంగా అభివృద్ధి జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. తొలుత వార్డు పరిధిలోని పులగవానిపాలెం, నల్లక్వారీ, మహాలక్ష్మీనగర్, బీసీకాలనీ, హనుమాన్ ఆలయం, సూర్యానగర్, తదితర ప్రాంతాల్లో సీసీ రహదారులు, కాలువలు, కల్వర్టులు, బహిరంగ వ్యాయామశాలల పనులను పీలా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి జెడ్పీ శంకరరావు, డీఈ ప్రవీణ్‌కుమార్, ఏఈ శివరామ్‌ప్రసాద్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు, నాయకులు వేగి దివాకర్, ఆళ్ల రమేశ్, పెంటకోట రాజేంద్రప్రసాద్, పీలా జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత

తక్షణమే ఖాళీ చేసి వెళ్లిపోవాలి: ఆర్డీవో

ఘటనా స్థలంలో ఆక్రమణదారులు, పోలీసులు, పీవోడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మితో మాట్లాడుతున్న ఆర్డీవో సుధాసాగర్

వేపగుంట, న్యూస్‌టుడే: చీమలాపల్లిలో సుమారు ఎకరా స్థలంలో ఆక్రమణలను తొలగించేందుకు అధికార యంత్రాంగం వెళ్లగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ మేరకు శుక్రవారం యంత్రాలతో వెళ్లిన రెవెన్యూ, పోలీసు అధికారులను ఆక్రమణదారులు అడ్డుకుని వాగ్వాదానికి దిగారు. అందరూ బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఆక్రమణదారుల తరఫున పీవోడబ్ల్యూ అధ్యక్షురాలు లక్ష్మి, స్థానిక సభ్యురాలు ఇందిర తదితరులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పెందుర్తి ఎస్.ఐ.లు భాస్కరరావు, స్వామినాయుడు ఎంత చెప్పినా వారు అక్కడి నుంచి కదల్లేదు. మధ్యాహ్నం ఆర్డీవో ఎస్.సుధాసాగర్, తహసీల్దారు ఐ.వెంకటఅప్పారావు ఘటనా స్థలానికి చేరుకుని ఆక్రమణదారులతో మాట్లాడారు. సంబంధిత స్థలంపై ప్రస్తుతం న్యాయస్థానంలో వ్యాజ్యం ఉన్నందున ఇక్కడ ఎవరూ పాకలు వేయడానికి వీల్లేదని, తక్షణం ఖాళీ చేసి వెళ్లిపోవాలని హెచ్చరించారు. ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం కింద దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి నివాసం కల్పిస్తామని ఆర్డీవో చెప్పడంతో వారంతా వెనక్కి తగ్గారు. రెండు రోజులు సమయం కావాలని కోరగా అధికారులు సానుకూలంగా స్పందించారు. రెండు రోజుల్లో ఖాళీ చేయకుంటే సిబ్బందే ఆక్రమణలన్నింటినీ తొలగిస్తారని స్పష్టం చేశారు. వీఆర్వోలు, సుమారు 20మంది పోలీసులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్‌కు నివాళి

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా శుక్రవారం చినముషిడివాడ రైల్‌విహార్ కాలనీలోని ఆయన విగ్రహానికి నివాసితులు ఘనంగా నివాళులు అర్పించారు. వుడా కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నకోట రాము నేతృత్వంలో సంఘం ప్రతినిధులు నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం డిగ్రీ కళాశాలలోనూ ఈ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ బి.శంకర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.ఎస్.సత్యనారాయణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాలనీవాసులు

మ్యాజిక్ డ్రెయిన్‌తో బహుళ ప్రయోజనాలు

ఎస్‌ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: గ్రామాల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణంతో బహుళ ప్రయోజనాలు కలుగుతున్నాయని విశాఖ జిల్లా డ్వామా పీడీ రాఘవేంద్ర పేర్కొన్నారు. పెందుర్తి మండలం ఎస్‌ఆర్‌పురం గ్రామంలో ప్రయోగాత్మకంగా నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్‌ను కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఉప కార్యదర్శి ఆశిష్‌గుప్తా, ఇంజినీరింగ్ డైరెక్టర్ షణ్ముఖ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డ్రెయిన్ పనితీరును పీడీ రాఘవేంద్ర అధికారులకు వివరించారు. కేంద్ర అధికారులు గ్రామస్థులతో మాట్లాడి మ్యాజిక్ డ్రెయిన్ ఉపయోగాలపై ఆరా తీశారు. గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేసి ఆశిష్‌గుప్తాను శాలువాతో సత్కరించారు.

ఎస్‌ఆర్‌పురంలో మ్యాజిక్ డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉప కార్యదర్శి ఆశిష్‌గుప్తా, తదితరులు

సర్పంచి దూడి విజయలక్ష్మి, డ్వామా ఏపీడీ ఆంజనేయులు, పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు, ఏపీవో గోవిందరావు, ఈసీ రమేశ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండడం ద్వారా కుటుంబ వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆర్థికవేత్త గుడిపాటి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రిన్సిపల్ ఫ్లోరా, కరస్పాండెంట్ థియోఫిలస్ ఆధ్వర్యంలో సీఐఈఎల్, మిరై అసెట్ మ్యూచువల్ ఫండ్ సంస్థ సహకారంతో చేపట్టిన ఈ సదస్సులో ఆర్థిక అక్షరాస్యత, పొదుపు, బడ్జెట్, తదితర అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు. పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు

వృద్ధులకు, వికలాంగులకు దుప్పట్లు, పండ్లు అందిస్తున్న గండి బాబ్జీ, తెదేపా శ్రేణులు

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం పెందుర్తిలో ఘనంగా జరిగాయి. మండల తెదేపా అధ్యక్షుడు కునిగంటి కనకరాజు, అవగడ్డ అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెందుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు దుప్పట్లు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. వేగి పరమేశ్వరరావు, రెడ్డి నారాయణరావు, శానాపతి శంకర్రావు, గండి వంశీదీప్, తదితరులు పాల్గొన్నారు.

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంటలో కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు యువసేన, వార్డుకమిటీ నాయకుల ఆధ్వర్యంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు కేక్ కోసి అందరికీ పంచిపెట్టారు. నాయకులు గంట్ల దేముడు, మామిడి కిరణ్, సాలాపు రమణ, కంపర శ్రీను, అమరపిన్ని చిన్న, గనిశెట్టి సూరిబాబు, గంట్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు. వరలక్ష్మీనగర్ గ్రేసియస్ వింగ్స్‌హోమ్ అనాథపిల్లల ఆశ్రమంలో స్థానిక తెదేపా నాయకులు, కాలనీవాసులు కేక్ కోసి అనాథ పిల్లలకు పంచిపెట్టారు. అనంతరం అల్పాహారాన్ని సమకూర్చారు. పురుషోత్తపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, మిఠాయిలు అందజేశారు.

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రిలో జీవీఎంసీ 79వ వార్డు అధ్యక్షుడు కరణం జగదీష్ ఆధ్వర్యంలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. స్థానిక కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ★ శాతవాహననగర్ కుంచమాంబ ఆలయంలో 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన చేపట్టారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరంలోనూ ఈ వేడుకలు జరిగాయి. పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ కేకు కోసి అందరికీ తినిపించారు. అనంతరం పేదలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. మంత్రి నారా లోకేశ్ రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషిని కొనియాడారు. గండి వంశీదీప్, గండి ముత్యాలునాయుడు, గండి దేముడు, పీబీవీఎస్ఎన్ రాజు, రెడ్డి నారాయణరావు తదితరులు కూడా మాట్లాడారు. అంతకుముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వేపగుంట కూడలిలో..

పరవాడ, న్యూస్‌టుడే: భరణికం అనాథాశ్రమంలోనూ స్థానిక తెదేపా నేతలు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు కేక్ కోసి పిల్లలకు తినిపించారు. నిత్యావసరాలు, నోటు పుస్తకాలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ★ జీవీఎంసీ 77వవార్డు నమ్మిదొడ్డి తెదేపా కార్యాలయం వద్ద పాల అచ్చిలనాయుడు కేక్ కోసి కార్యకర్తలకు తినిపించారు. తర్వాత 100 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. పాల నగేష్, దేముడు, సోమునాయుడు పాల్గొన్నారు.

★ పరవాడ, వాడచీపురుపల్లి పీహెచ్‌సీలలో రోగులతో పాటు గొర్లెవానిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు వియ్యపు చిన్నా, మాసవరపు అప్పలనాయుడు, అట్టా సన్యాసి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

భరణికం అనాథాశ్రమంలో..

పెట్రో ఉత్పత్తుల అక్రమ నిల్వలపై దాడి

పెందుర్తి, పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెందుర్తి మండలం గుర్రమ్మపాలెం ఏపీఐఐసీ లేఅవుట్‌లోని అక్రమ పెట్రో ఉత్పత్తుల నిల్వలపై నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. పౌరసరఫరాల శాఖ ఉప తహసీల్దార్ కె.శ్రీనివాసరావుతో కలిసి ఆ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. రెండు ట్యాంకర్లలో 35వేల లీటర్ల పెట్రో నిల్వలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బాధ్యుడైన పి.శ్రీనివాసరాజుపై చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్సు సీఐ భాస్కరరావు పేర్కొన్నారు.

స్వాధీనపర్చుకున్న లారీతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, అధికారులు

ఇష్టం లేని కోర్సు.. విద్యార్థి ఆత్మహత్య

వసంతకుమార్ (పాతచిత్రం)

చిప్పాడ (తగరపువలస), న్యూస్‌టుడే: ఇష్టంలేని కోర్సులో చేర్చారన్న మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భీమిలి మండలం చిప్పాడ పంచాయతీ సిటీనగర్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలు సీఐ తిరులమరావు వెల్లడించారు. బోని వసంతకుమార్ (18) తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ జువాలజీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తనకు ఇష్టం లేని సబ్జెక్టు తీయించారంటూ ఒత్తిడికి గురై కళాశాలకు సరిగా వెళ్లకపోవడంతో పలుమార్లు లెక్చరర్లు మందలించారు. తల్లిదండ్రులు సైతం రోజూ కళాశాలకు వెళ్లి బాగా చదువుకోవాలని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ప్రైవేటు పనులు చేసుకునే తల్లిదండ్రులు శ్రీను, రాజ్యలక్ష్మి గురువారం రాత్రి ఇంటికి తిరిగివచ్చేసరికి ఇంటి గది తలుపులు వేసి ఉన్నాయి. ఇరుగుపొరుగు సహాయంతో విరగ్గొట్టి చూడగా గదిలోని సీలింగ్ ఫ్యాన్‌కి ఉరేసుకుని విగతజీవిగా కనిపించాడు. మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించి శుక్రవారం పంచనామా నిర్వహించారు. మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చెప్పారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

పరవాడ, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై మహాలక్ష్మి అన్నారు. పరవాడ మండం లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈగల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ★ పరవాడ సంతబయలు వద్ద పోలీసులు వివిధ చట్టాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఎస్సై కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ★ పరవాడ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న గూడ్స్ వాహనాలపై పోలీసులు చర్యలు చేపట్టారు. ఎన్టీపీసీ, ఫార్మాసిటీ ప్రాంతాల్లో 3 వాహనాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు సీఐ మల్లికార్జునరావు పేర్కొన్నారు.

శ్మశానవాటిక సమస్యకు పరిష్కారం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం మల్లునాయుడుపాలెం గ్రామంలోని శ్మశానవాటిక సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. ఇటీవల ఈ సమస్యపై సబ్బవరం తహసీల్దారు బి.చిన్నికృష్ణకు అంబేడ్కర్ యువజన సేవా సంఘం ఫిర్యాదు చేయగా ఆయన చొరవ చూపి సమస్య పరిష్కరించారు. గ్రామంలోని ఇతర రెవెన్యూ సమస్యలను కూడా పరిష్కరించడంతో తహసీల్దార్‌ను శుక్రవారం సన్మానించారు. ఎంపీటీసీ సభ్యుడు బంగారునాయుడు, ఇన్‌ఛార్జి వీఆర్వో శేఖర్, సర్వేయర్ నాయుడు పాల్గొన్నారు.

సరస్వతీ నమస్తుభ్యం..

శారదాపీఠంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసాల్లో పాల్గొన్న బాల బాలికలు, తల్లిదండ్రులు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పలు పాఠశాలలు, దేవాలయాల్లో సరస్వతీ పూజలు, సామూహిక అక్షరాభ్యాసాలు సంప్రదాయబద్ధంగా జరిగాయి. చినముషిడివాడలోని విశాఖ శారదాపీఠంలో సామూహిక అక్షరాభ్యాసాలు వైభవంగా జరిగాయి. పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి పర్యవేక్షణలో అర్చకులు శారదామాతకు విశేష అర్చనలు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షరాభ్యాసాలు చేయించారు. పెందుర్తి లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల విద్యార్థులు ఈ పూజల్లో పాల్గొన్నారు. తర్వాత పీఠం వార్షికోత్సవాల ప్రారంభం సందర్భంగా విశేష హోమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు.

ఎస్‌ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం ఎస్‌ఆర్‌పురం గ్రామంలో కొలువైన కనకదుర్గ సన్నిధిలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ధర్మకర్త కాయిత ఎర్రిబాబు ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరించారు. తర్వాత పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు.

ఎస్‌ఆర్‌పురంలో

ప్రత్యేక అలంకరణంలో అమ్మవారు

సబ్బవరం, న్యూస్‌టుడే: దేవీపురం శ్రీచక్ర ఆలయంలోనూ అక్షరాభ్యాసాలు జరిగాయి. ఈ సందర్భంగా వాగ్దేవి హోమం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఉచిత అన్నసమారాధన చేపట్టారు.

శ్రీనివాసుడికి వైభవంగా తిరుమంజన సేవ

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు చేశారు. వేద మంత్రాల నడుమ పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. నూతన వస్త్రాలతో అలంకరించి ధూపదీప సేవలు చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు కలియుగ దైవాన్ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా పరసలు

పురుషోత్తపురం(వేపగుంట), న్యూస్‌టుడే: పురుషోత్తపురం గ్రామదేవత **బొర్ర పైడిమాంబ** అమ్మవారి పరస శుక్రవారం ఘనంగా జరిగింది. భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయకమిటీ సభ్యులు భక్తులకు ప్రసాదాన్ని అందించారు. వేపగుంట పైడిమాంబ అమ్మవారి పరస కూడా ఘనంగా జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం దిబ్బలగొర్లెవానిపాలెంలో శుక్రవారం శ్రీసీతారాములు పరస ఘనంగా నిర్వహించారు. భక్తులు దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఏర్పాటు చేసిన భజనలు, కోలాటం తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సినిమాహాల్ కూడలిలో శుక్రవారం సిరిపురపు కుటుంబీకుల ఆధ్వర్యంలో బాలపేరంటాలు శ్రీఅక్కులమ్మతల్లి తీర్థం కనులపండువగా జరిగింది. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తదితరులు అక్కులమ్మతల్లిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3వేల మందికి అన్నసమారాధన చేపట్టినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. సాయంత్రం తీర్థంలో కోలాటం తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

అమ్మవారి సన్నిధిలో మాడుగుల ఎమ్మెల్యే బండారు తదితరులు

(c) eenadu

బకాయిల కొండ.. కరిగిస్తేనే ప్రగతికి అండ

గడువు సమీపిస్తున్నా వసూలు కాని పన్నులు

అశోక్‌నగర్(అనంతపురం), న్యూస్‌టుడే: నగర, పురపాలికల్లో ఆస్తి, నీటి పన్నుల బకాయిలు కొండలా పెరిగాయి. ప్రతి ఆర్థిక సంవత్సరానికి ఆర్నెళ్లకు ఒకసారి పన్నులు చెల్లిస్తే ప్రజలకు వడ్డీ భారం ఉండదు. ఎప్పటికప్పుడు ఆదిశగా ప్రజల్లో చైతన్యం కల్పించాల్సి ఉండగా కేవలం మార్చి సమీపించే సమయంలోనే అధికార యంత్రాంగం హడావుడి చేస్తుండటంతో ఆశించిన స్థాయిలో ఆదాయం సమకూరడం లేదు. వైకాపా హయాంలో నగర, పురపాలికల నుంచి వచ్చే ఆదాయం సైతం ప్రభుత్వ ఖజానాకు జమ అయితే ఆ సొమ్ము అప్పుడప్పుడు విదిల్చడంతో ప్రగతి పూర్తిగా పడకేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఆర్థిక సంవత్సరం నుంచి పురపాలికలకు వచ్చే ఆదాయం నుంచే ప్రజలకు కనీస మౌలిక వసతుల ఏర్పాటుకు వెసులుబాటు కల్పించారు. తాజాగా ఇచ్చిన ఉత్తర్వుల్లో సైతం ఆయా పురపాలికల్లో ఉన్న గోతులను సాధారణ నిధులను వినియోగించుకోవాలని మార్గదర్శకాలు జారీ చేశారు. ఎప్పటికప్పుడు చెల్లించే పన్నులతో పాటు బకాయిలు వసూలు చేస్తేనే ప్రగతి దిశగా సాగడంతోపాటు లక్ష్యం నెరవేరుతుంది.

లక్ష్యం రూ.133 కోట్లు

ఆర్థిక సంవత్సరం మార్చి 31వ తేదీకి ముగుస్తుంది. అప్పటి వరకు ఉమ్మడి అనంత జిల్లాలో రూ.133.23 కోట్లు వసూలు చేయాల్సి ఉన్నా ఆదిశగా చర్యలకు ఉపక్రమించిన దాఖలాలు కన్పించడం లేదు.

★ అనంతపురం నగరంలో వార్డు సచివాలయాల సిబ్బందితో కలిసి నగరపాలక రెవెన్యూ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నా పన్నులు చెల్లించేందుకు జనం ముందుకు రావడం లేదు.

★ అనంతపురం జిల్లాలో ఇళ్లు, ఖాళీ స్థలాలతో కలిసి మొత్తం 1,66,750 అసెస్‌మెంట్లు ఉంటే గత సంవత్సరం ఈ సమయానికి రూ.45.75 కోట్లు వసూలు అయ్యాయి. తాజాగా కేవలం రూ.37.01 కోట్లు మాత్రమే వసూలైంది.

నగర, పురపాలికల వారీగా ఇలా..

ప్రాంతం	అసెస్‌మెంట్లు	డిమాండ్ (రూ.కోట్లలో)	వసూళ్లు (రూ.కోట్లలో)
అనంతపురం	60603	80.94	29.33
గుంతకల్లు	32314	19.61	7.09
తాడిపత్రి	26819	12.35	5.99
రాయదుర్గం	19251	7.89	2.79
గుత్తి	14604	6.76	2.91
కళ్యాణదుర్గం	13159	8.36	2.19
హిందూపురం	41171	28.54	8.12
ధర్మవరం	36481	16.73	6.23
కదిరి	23302	11.43	5.21
పుట్టపర్తి	14734	8.63	2.36
పెనుకొండ	8696	3.28	1.71
మడకశిర	7525	3.58	0.93

హెచ్చరిక.. లెక్కచేయక!

బెంగళూరు హైదరాబాద్ జాతీయ రహదారిలో పామిడి మండల కేంద్రం ఉంది. ఈ గ్రామ కూడలిలో నిత్యం ప్రమాదాలు జరుగుతునే ఉంటాయి. పోలీసులు ఈ ప్రాంతాన్ని బ్లాక్‌స్పాట్ కిందకి చేర్చి హెచ్చరిక బోర్డులు కూడా పెట్టారు. అయినా సరే వాహనదారులు లెక్క చేయడం లేదు. జాతీయరహదారి మీద వేగంగా వచ్చే వాహనాలు కూడలిలో అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనాలను ఢీకొట్టే అవకాశం ఉంది. శుక్రవారం ఈ కూడలిలో ట్రాక్టరు నడిపే చోదకుడు రాంగ్ రూట్‌లోనే అవతలి రోడ్డుకు వెళ్లాడు. భారీ వాహనాల రాకతో రెప్పపాటులో ప్రమాదం తప్పింది. - **ఈనాడు అనంతపురం**

పట్టాలెక్కనున్న జీడిపల్లి-పేరూరు

❖ ఆగస్టు నాటికి నీరందించేలా ప్రణాళికలు

❖ ఎన్నికల హామీని నిలబెట్టుకోనున్న కూటమి ప్రభుత్వం

పేరూరు జలాశయం

ఈనాడు, అనంతపురం: రాప్తాడు, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో 75 వేల ఎకరాలకు సాగునీరందించే పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల (జీడిపల్లి-పేరూరు) పథకం మళ్లీ పట్టాలెక్కనుంది. వైకాపా ప్రభుత్వ హయాంలో పూర్తి నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టు పనులు ఆదివారం నుంచి మొదలుకానున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేరూరుకు కృష్ణా జలాలు తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత కృషి ఫలితాన్నిస్తోంది. 2019 తర్వాత ఆగిపోయిన పనుల్ని పూర్తిచేసేందుకు గుత్తేదారు సంస్థ ముందుకొచ్చింది. ఆగస్టు నాటికి పంపుహౌస్‌లతోపాటు కాలువ నిర్మాణం పూర్తి చేసి పేరూరుకు నీరందించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

గత ప్రభుత్వంలో గందరగోళం

వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీడిపల్లి-పేరూరు పథకాన్ని రీడిజైన్ పేరుతో గందరగోళం చేశారు. కొత్తగా దేవరకొండ, తోపుదుర్తి రిజర్వాయర్లకు శంకుస్థాపన చేశారు. గతంలో తెదేపా ప్రతిపాదించిన పుట్టకనుమను రద్దు చేశారు. అప్పటి స్థానిక ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి అసమర్థతతో పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కనీసం భూములిచ్చిన రైతులకు పరిహారం చెల్లించకుండా మోసం చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే పథకం పనులపై కసరత్తు మొదలుపెట్టింది. హంద్రీనీవాకు రూ.3,800 కోట్లు కేటాయించడంతో పెండింగ్ ప్రాజెక్టులకు ఊపిరిపోసినట్లయింది. ఇప్పటికే రైతులకు రూ.10 కోట్లు పరిహారం చెల్లించారు. మరో రూ.8 కోట్లు త్వరలోనే చెల్లించనున్నారు. మిగిలిన మొత్తాన్ని దశలవారీగా చెల్లించేలా ప్రణాళికలు రూపొందించారు.

★ ప్రధాన కాలువ పొడవు 53 కిలోమీటర్లు కాగా.. గతంలోనే 50 శాతానికిపైగా పనులయ్యాయి. ప్రస్తుతం మిగిలిన కాలువను పూర్తి చేయడంతో పాటు లిఫ్టులు, వందకుపైగా కాంక్రీట్ పనుల్ని పూర్తి చేయనున్నారు. తర్వాత సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ పనులపైనా దృష్టి సారిస్తామని హంద్రీనీవా అధికారులు పేర్కొంటున్నారు.

కరవు ప్రాంతానికి చంద్రన్న వరం

★ 2018లో సీఎం చంద్రబాబు జీడిపల్లి-పేరూరు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. కర్ణాటక ప్రాజెక్టుల కారణంగా పేరూరులోకి నీరు చేరడం తగ్గిపోవడంతో హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు అందించాలని సంకల్పించారు.

★ రూ.803 కోట్ల అంచనాతో మొదటి దశలో రూ.565 కోట్లకు టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టారు.

★ పథకంలో భాగంగా సోమరవాండ్లపల్లి, పుట్టకనుమ రిజర్వాయర్లు నిర్మించాలని నిర్ణయించారు.

★ 37 కిలోమీటర్ల ప్రధాన కాలువ పనులు పూర్తి చేశారు.

★ 988 ఎకరాలకు భూసేకరణ చేసి 67 ఎకరాలకు రూ.4.82 కోట్లు చెల్లించారు. సోమరవాండ్లపల్లి పనులు మొదలుపెట్టి పుట్టకనుమకు డీపీఆర్ సిద్ధం చేశారు.

శ్రీశృంగేరి శంకర మఠంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

పంచమి వేళ మంచిదని..

సరస్వతీ నమస్తుభ్యం.. అంటూ భక్తజనం విద్యాలక్ష్మిని స్తుతించారు. పంచమి శుక్రవారం కావడంతో లక్ష్మీదేవిని, సరస్వతీమాతను స్తుతిస్తూ వసంతపంచమి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. శారదానగర్‌లోని శ్రీశృంగేరి శంకర మఠం, మొదటి రోడ్డు శివాలయం, అశోక్‌నగర్‌లోని హరిహర దేవాలయం తదితర ఆలయాల్లో అక్షర శ్రీకారానికి వేదికలయ్యాయి. - **న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం**

99.18 శాతం గురువర్యులు హాజరయ్యారు

జేఎన్‌టీయూ: 'గురువర్యా.. హాజరేదయ్యా' అనే శీర్షికతో ఈనాడు దినపత్రికలో శుక్రవారం వెలువడిన కథనానికి ఉపాధ్యాయులు కదిలారు. అనంత జిల్లాలో 10,029 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. రోజూ వందల సంఖ్యలో ఉపాధ్యాయులు పాఠశాలలకు గైర్హాజరవుతున్నారు. ఈ విషయంపై ఈనాడు దినపత్రికలో కథనం వెలువడింది. శుక్రవారం 99.18 శాతం ఉపాధ్యాయులు పాఠశాలలకు హాజరయ్యారు. కేవలం 90 మంది మాత్రమే హాజరు నమోదు చేయలేదు. వారంతా అంధులైన ఉపాధ్యాయులు. అంధ ఉపాధ్యాయులు వారంలో ఒకసారి మాత్రమే హాజరు నమోదు చేసే వెసులుబాటుంది. వారు కూడా బడికి హాజరయ్యారు. దాదాపు 100 శాతం ఉపాధ్యాయులు బడిబాట పట్టారు.

ప్రతి పేదోడికీ ఇల్లు

■ మడకశిరలో 10వేల మందికి పట్టాల పంపిణీ

మడకశిర, న్యూస్‌టుడే : మడకశిర నియోజకవర్గంలో ఇల్లు లేని పేదోడు లేకుండా చేయడమే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం లోకేశ్ జన్మదిన వేడుకల్లో భాగంగా 10 వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, ఎంపీ బీకే పార్థసారథి, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, సినీ నటుడు శివబాలాజీ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. రాష్ట్రంలోనే అట్టడుగున ఉన్న మడకశిర నియోజకవర్గం నుంచి కర్ణాటక రాష్ట్రానికి వేల సంఖ్యలో వలసలు వెళ్లారని, వారందరికీ ఉపాధి కల్పించి వెనక్కి రప్పించడమే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఇందులో భాగంగానే 2 వేల మెగావాట్లతో సోలార్ ప్రాజెక్టు తీసుకొచ్చామని తద్వారా 20 వేల మందికి, డిఫెన్స్ పరిశ్రమతో 2 వేల మందికి, ఉపాధి కల్పిస్తామన్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారమే రెవెన్యూ డివిజన్, వక్క మార్కెట్ మంజూరు చేశారని అన్నారు. అమరాపురం చెరువుకు ఫిబ్రవరిలో కృష్ణా జలాలు అందించి సీఎం చేతుల మీదుగా జలహారతి నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, ఆర్డీవో ఆనంద్‌కుమార్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మహిళకు ఇంటి పట్టా అందజేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, హీరో శివబాలాజీ, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

నిజమైన సంక్రాంతి జరుపుకొన్నట్లుంది: కలెక్టర్

కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 10వేల ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం చూస్తుంటే లబ్ధిదారులు నిజమైన సంక్రాంతి జరుపుకొంటున్నట్లు ఉందని జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. గత నెల రోజుల నుంచి రెవెన్యూ అధికారులు కష్టపడి ఇళ్ల పట్టాలను సిద్ధం చేశారని అన్నారు.

ఆధ్యాత్మికత, వేదాలకు పుట్టినిల్లు భారత్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పురాతన కాలం నుంచి ఆధ్యాత్మికత, వేదాలకు పుట్టినిల్లు భారత్ అని ఆచరణలో ప్రతి ఒక్కరూ పాటించాలని ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జేరత్నాకర్ పేర్కొన్నారు. శుక్రవారం సాయికుల్వంత్ మందిరంలో ప్రపంచ గ్లోబల్ రెండో సదస్సు ఘనంగా జరిగింది. సదస్సును జ్యోతి వెలిగించి రత్నాకర్ ప్రారంభించారు. యజుర్వేద మందిరం నుంచి సాయి పూర్వ విద్యార్థులు వేదాలు పఠిస్తూ మందిరంలోకి చేరుకున్నారు. ప్రశాంతినిలయం సత్సంగ్‌భవన్‌లో భారతీయ వేద మంత్ర వైభవాన్ని, సత్యసాయి వేద విద్యకు ఇచ్చిన ప్రాధాన్యతను వివరిస్తూ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. సాయిహీరా గ్లోబల్ కన్వెన్షన్ మందిరంలో వేదం ప్రాధాన్యతను చర్చిస్తూ చర్చాగోష్ఠి నిర్వహించారు. సాయంత్రం అనురాధ మహేష్ బృందం సంగీతగాన కచేరి నిర్వహించారు. రెండు రోజులపాటు సాయిసన్నిధిలో జరిగే వేదం భారతీయ విధానం సదస్సులో దేశ, విదేశాలకు చెందిన సాయి భక్తులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న రత్నాకర్

శిక్షణ పొందుతున్న ఆర్ట్స్ కళాశాల విద్యార్థినులు

మైక్రోగ్రీన్స్.. అవకాశాల వేదిక

ఎస్కేయూ, న్యూస్‌టుడే: పెరట్లో ఆకుకూరల పెంపకం, సూక్ష్మ వ్యవసాయ ఉత్పత్తుల పంటల సాగు యువతకు, మహిళలకు ఉపాధి మార్గాలుగా మారనున్న నేపథ్యంలో ఆ రంగంలో కాసింత నైపుణ్యం సాధిస్తే అవకాశం ఎప్పుడు దొరికినా అందిపుచ్చుకోవచ్చు.

శిక్షణ : పీఎం ఉషా పథకం కింద 70 మంది విద్యార్థులకు మైక్రోగ్రీన్స్ పేరుతో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు సూక్ష్మ ఆకుకూరల పెంపకం (మైక్రో గ్రీన్స్)పై ఉచిత శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.

ఒప్పందం: శిక్షణకు ఆర్ట్స్ కళాశాలవారు ఎరీస్ అగ్రో లిమిటెడ్‌తో..

పాల్గొన్నవారు: వైస్ ప్రిన్సిపల్ సహదేవుడు, ఎరీస్ అగ్రో సంస్థ జోనల్ మేనేజరు శ్రీనివాసులు నాయుడు, కార్యక్రమ నిర్వాహకులు జయలక్ష్మి, అరుణ, లక్ష్మీ, అధ్యాపకులు చంద్రకళ, వనజ, జంషీద బేగం పాల్గొన్నారు.

నేర్చుకున్న అంశాలు: ఆకుకూరల పెంపకం, సూక్ష్మ వ్యవసాయ ఉత్పత్తుల ఎంపిక, మట్టి మిశ్రమం, విత్తనాలు నాటడం వంటి వాటిపై విద్యార్థులకు శిక్షణ ఇప్పించాం. మైక్రోగ్రీన్స్ వల్ల మహిళా సాధికారత సాధించవచ్చు.

- **ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ**



(c) eenadu

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నేటి (శనివారం) ఉదయం ఆరు నుంచి 6.45 గంటల వరకు స్వామివారి దర్శనం ఉంటుంది. ఖాద్రీశునికి 7 గంటల నుంచి 9 గంటల వరకు అభిషేక, సర్వసేవ సేవలు. తర్వాత 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వ దర్శనం ఉంటుంది. భక్తుల రద్దీని బట్టి దర్శన సమయం పొడిగిస్తారు.

గుంతకల్లు పట్టణం: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం వేకువజామున 4.15 గంటల నుంచి పంచామృతాభిషేకం, 5.30 నుంచి 6 గంటల వరకు స్వామివారికి అలంకరణ, 6 గంటల నుంచి ఆర్జిత సేవలు, ఉచిత దర్శనం, 8.30 నుంచి నిత్యహోమం. 11.30 గంటలకు నివేదన. మధ్యాహ్నం 2 గంటల నుంచి స్వామికి మహా మంగళహారతి, రాత్రి 7.00కు వెండిరథం ప్రాకారోత్సవం. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది.

పైన ప్రవాహం.. చివరన నైరాశ్యం!

పీఏబీఆర్ కుడి కాలువకు నీటి సరఫరాపై తకరారు!

ఈఈ, డీఈలతో చర్చిస్తున్న ఎస్‌ఈ సుధాకర్‌రావు

అనంతపురం (శ్రీనివాసనగర్): రెండు జిల్లాల పరిధిలోని ఉరవకొండ, శింగనమల, రాప్తాడు, అనంత, ధర్మవరం ప్రాంతాల్లో విస్తరించిన పీఏబీఆర్ కుడి కాలువ నీటి ప్రవాహంపై తెరచాటుగా 'రాజకీయ' తకరారు నడుస్తోంది. ఈ కాలువకు నీరు విడుదల చేసి ఇప్పటికి సరిగ్గా 54 రోజులు గడుస్తున్నా ఆఖరు (112కి.మీ.) నీరు చేరడం గగనమైంది. పీఏబీఆర్ జలాశయం వద్ద 770 క్యూసెక్కుల మేర ప్రవాహం మొదలైనా.. 98 కి.మీ. వరకే చేరాయి. ఇక్కడికి కేవలం 20 క్యూసెక్కులు మించి ప్రవాహం కొనసాగలేదు. శుక్రవారం ఉదయం నాటికి పత్తలపల్లి సమీపాన 81కి.మీ. వద్ద 100 క్యూసెక్కుల వరకు ప్రవాహం నమోదైనట్లు తెలుస్తోంది. దాదాపు రెండు మాసాలు కావస్తున్నా ప్రధాన కాలువ ఆఖరికి నీరు చేరకపోవడంపై 'హెచ్చెల్సీ' అధికారులు తలలు పట్టుకున్నారు. ఇంకా ధర్మవరం ఉప కాలువకు నీరు ఇవ్వాల్సి ఉంది. ప్రధాన కాలువకే దిక్కులేదు. ఉప కాలువపై నీలినీడలు కమ్ముకున్నాయి.

సామర్థ్యం 800.. పారేది 770 క్యూసెక్కులు

డిసెంబరు ఒకటో తేదీన ఈ కుడి కాలువకు నీరు విడుదల చేశారు. వారం వ్యవధిలోనే 4 కి.మీ. వద్ద కాలువ గట్టు తెగింది. దీంతో నీటి ప్రవాహ వేగానికి ఆటంకం ఏర్పడింది. శాశ్వత మరమ్మతు తర్వాత నీటి సామర్థ్యాన్ని పెంచారు. అయినా సరే.. కాలువలో నీటి ప్రవాహ వేగం సక్రమంగా కొనసాగుతోంది. ఈ కుడి కాలువ ప్రవాహ సామర్థ్యం 800 క్యూసెక్కులు. ప్రస్తుతం 770 క్యూసెక్కులు ప్రవహిస్తున్నాయి. కాలువ నిండుగా నడుస్తోంది. ఇంతకు మించి ప్రవాహ సామర్థ్యాన్ని పెంచితే కాలువ ఉనికికే ప్రమాదం.

గండ్లు.. గస్తీ..

గడిచిన 54 రోజుల్లో ఒక టీఎంసీకిపైగా నీరు ఇచ్చారు. అయినా సరే ఆఖరుకు నీరు చేరకపోవడంపై 'హెచ్చెల్సీ' అధికారులు తంటాలు పడుతున్నారు. శుక్రవారం అత్యవసరంగా సమావేశం అయ్యారు. ఎస్‌ఈ సుధాకర్‌రావు సమక్షంలో ఈఈ ఎస్‌ఈ పెంచలయ్య, ఈఈలు వెంకటేశ్వర్లు, శశిరేఖ, డీఈలు విశ్వనాథరెడ్డి, సూర్యనారాయణ, ఏఈలు ఓబిరెడ్డి, కవిత, శ్రీనివాసులు సమావేశమై చర్చించారు. ధర్మవరం నియోజకవర్గ పరిధిలో అక్కడి ఆర్డీటీ సైతం కాలువపైనే తిరుగాడారు. గుంతకల్లు అనంత గ్రామీణ మండలం మన్నీల సమీపంలో కాలువకు ఐక గండి కొట్టారు. శుక్రవారం దాన్ని పూడ్చారు. ఈ కాలువ మధ్యలో రైతులు గండ్లు పెడుతున్నారు. ఆఖరుకు నీరు చేరడం కష్టమైంది. పూర్తి స్థాయిలో గస్తీ లేకపోతే నీటి ప్రవాహం ముందుకు పోదని సమాచారం. 'రాజకీయ' వివాదం తలెత్తే ఆస్కారం ఉంది.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

విశ్వబ్రాహ్మణ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లి పందిరి', విశ్వబ్రాహ్మణ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, జనవరి 24న), రేపు (ఆదివారం, జనవరి 25న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099, 91547 72006** ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫోటోలను పైన ఉన్న వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

మడకశిర ఇండోర్ స్టేడియానికి దీపిక పేరు

మడకశిర, న్యూస్‌టుడే: మడకశిర ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని క్రీడా వికాస కేంద్రానికి శుక్రవారం భారత అంధుల మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక పేరును నామకరణం చేశారు. జిల్లాల దీపిక సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి బి.కిశోర్ తెలిపారు. ఇందులో భాగంగానే ఆమె పేరును రాయించామని ఆయన పేర్కొన్నారు.

దీపిక పేరుతో క్రీడా వికాస కేంద్రం

కోటంకలో నేటి నుంచి ఉత్సవాలు

గార్లదిన్నె (గ్రామీణం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని కోటంక గ్రామ సమీపంలో కొండల మధ్య వెలసిన గుంటి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 24 నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు మహోత్సవాలు పురస్కరించుకుని శని, ఆదివారాలు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఈవో ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సు సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చేనెల 7న రాత్రి రథోత్సవం, 8న స్వామివారి కల్యాణం, తిరునాల జరగనుంది. 14న రాత్రి స్వామి గ్రామోత్సవం, 15న 108 శివలింగాలకు విశేష పూజలు నిర్వహించనున్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విడిది, నీటి వసతిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఈవో వివరించారు.

అలంకరణలో గుంటి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

బ్యాటింగ్‌లో తేలిపోయిన ఆంధ్ర ఆటగాళ్లు

అనంతపురం క్రీడలు: ఆంధ్ర, విదర్భ జట్ల మధ్య జరుగుతున్న రంజీమ్యాచ్ రసకందాయంలో పడింది. అందరూ ఊహించినట్లుగానే విదర్భ జట్టు పటిష్ఠత కొరవలేని విజృంభించింది. మొదటి ఇన్నింగ్స్‌లో సులువుగా విసిరిన 295 పరుగుల లక్ష్యాన్ని ఆంధ్ర అధిగమించలేక చతికిలపడింది. రెండోరోజు పిచ్ బౌలింగ్‌కు అనుకూలించడంతో ఏకంగా 13 వికెట్లు నేలకూలాయి. తొలిరోజుతో పోల్చితే రెండోరోజు వికెట్ల పతనం ప్రారంభమైంది. మూడోరోజు ఇలాగే కొనసాగితే మ్యాచ్ ఫలితం తేలుతుంది. విదర్భ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 295 పరుగులకే ఆలౌట్ కాగా.. ఆంధ్ర జట్టు 228 పరుగులకే కుప్పకూలడం విశేషం. జట్టులో ఆల్‌రౌండర్లు ఉన్నా....జట్టును ఆధిక్యం దిశగా నడిపించడంలో విఫలమయ్యారు. ఆంధ్ర బౌలరు కేఎస్‌ఎన్ రాజు ఐదు వికెట్లు కూల్చడం కొంత ఊరట. మరో బౌలరు కె.సాయితేజ మూడు వికెట్లు తీయడంతో విదర్భ జట్టు మూడు వందల పరుగుల మైలురాయి దాటలేకపోయింది. ఎం.అభిషేక్‌రెడ్డి (73), సౌరభ్‌కుమార్ (62) కె.నితీష్‌కుమార్‌రెడ్డి (35)లు రాణించినా జట్టుకు భారీస్కోరు అందించలేకపోయారు. విదర్భ బౌలర్లు నచ్చుదే, ఠాకూర్, రెండేలు బౌలింగ్‌లో విజృంభించి ఆంధ్ర బ్యాటింగ్ లయపై దెబ్బకొట్టారు. ఈ మ్యాచ్ ఫలితం తేలేలా నడుస్తోంది. భారత క్రికెట్ జట్టు సెలెక్టర్ ప్రజ్ఞాన్ ఓజా, ఆర్డీటీ పీడీ మాంచోఫెర్రర్, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నూర్‌మహమ్మద్, సంయుక్త కార్యదర్శి ఎన్.సర్దార్, కౌన్సిలర్ అన్సర్‌ఖాన్‌లు మ్యాచ్‌లను పర్యవేక్షించారు. రంజీమ్యాచ్‌ను తిలకించడానికి పలువురు క్రికెటర్లు, అభిమానులు పెద్దఎత్తున హాజరయ్యారు.

భారత క్రికెట్ సెలెక్టర్ ప్రజ్ఞాన్ ఓజాతో మాంచో, మాజీ రంజీ క్రికెటర్లు

అభిషేక్‌రెడ్డి (73)

నాలుగు రోజులు బ్యాంకులకు సెలవు

హిందూపురం, న్యూస్‌టుడే: శనివారం(24) నాలుగో శనివారం, 25న ఆదివారం, 26న గణతంత్ర దినోత్సవం, 27న బ్యాంకు ఉద్యోగుల సమ్మె కారణంగా వరసగా నాలుగు రోజులు బ్యాంకులు పనిచేయవని అధికారులు తెలియజేశారు. ఈ విషయాన్ని బ్యాంకు ఖాతాదారులు గమనించాలని వారు విజ్ఞప్తి చేశారు.

పావురాల పందేలకు కళ్లెం!

పోలీసుల ముమ్మర తనిఖీలు

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం, రాయదుర్గం పట్టణం: శాంతికి ప్రతీకలైన పావురాలతో కొందరు జూదం ఆడుతూ జేబులు నింపుకొంటున్నారు. ఇలాంటి వాటికి కళ్లెం వేసేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా పెడుతున్నా.. వారి కళ్లుగప్పి అడపాదడపా జరుగుతూనే ఉన్నాయి. కళ్యాణదుర్గం- బెంగళూరు వెళ్లే బస్సుల్లో పందెం కోసం తీసుకెళ్తున్న పావురాలను ఇటీవల పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. పట్టణం, చుట్టుపక్కల వీటిపై జూదం ఆట పెచ్చు మీరుతుండడంతో పోలీసులు మరింత దృష్టి సారించాల్సి అవసరం ఉంది.

దుర్గంలో పెంచుతున్న పావురాలు

కళ్యాణదుర్గంలో నిత్యకృత్యం

కొందరు పావురాలు పెంచి వాటికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి జూదంకు సిద్ధం చేస్తున్నారు. వీటి పెంపకంలో ఎక్కడా తేడా లేకుండా చూసుకుంటారు. కిలోమీటర్ల దూరం నుంచి పందేలు పెట్టడం, కళ్యాణదుర్గం- అనంతపురం, పావగడ, చెళ్లికెర, బెంగళూరు తదితర దూర ప్రాంతాల నుంచి పావురాలు వచ్చేలా మార్గాలు చూపుతూ గంటల సమయ వ్యవధిని నిర్ణయిస్తుండటం గమనార్హం. ఉదయం బస్సుల్లో పావురాలను పెట్టెల్లో తీసుకెళ్లి అనుకున్న చోటి నుంచి వదిలేస్తే.. అవి కొన్ని గంటల్లో లక్ష్యానికి చేరుకుంటాయి. దీనిపై రూ.లక్షల్లో పందెం కాయడం రాయదుర్గం, కళ్యాణదుర్గం ప్రాంతాల్లో నిత్యకృత్యమైంది. కూలీలు, చిరు వ్యాపారుల నుంచి బడాబాబుల వరకు ఇదే వృత్తిగా చేసుకుని రోజువారిగా వీటిని నడిస్తున్నారనేది స్పష్టమవుతోంది. పావురాలను ఒకచోట గుంపుగా చేసి పందెం నిర్ణయించాక.. ఆయా మార్గాల్లో నిర్వాహకులు వాహనాలపై వెళ్లి లక్ష్యం వద్ద పావురాల కోసం ఎదురు చూస్తారు. పావురం వాటికి శిక్షణ ఇచ్చిన వారి వద్దకు చేరుకునేలా ఈలలు వేయడం, వాటికి ఇప్పటికే నేర్పిన శబ్దాలు చేయడం తదితరాలు చేస్తుంటారు.

కేసులతోపాటు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం

ఇప్పటికే పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహిస్తున్నాం. బెంగళూరు బస్సుల్లో పది పావురాల పెట్టెలు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశాం. ప్రత్యేక నిఘాతో వీటి పెంకందారులు, జూదం ఆడుతున్న వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నాం. తనిఖీలు ముమ్మరం చేస్తాం.

- హరినాథ్, పట్టణ సీఐ

రాయలసీమ కరవు, వలసలకు నిలయం

పెనుకొండ, న్యూస్‌టుడే: రాయలసీమ కరవు, వలసలకు నిలయంగా మారిందని ఆర్‌వీవీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శ్రీసత్యసాయి డిగ్రీ కళాశాలల్లో రాయలసీమ అస్తిత్వం, కరవు, వలసలు, అభివృద్ధి, సీమ విద్యార్థుల హక్కులను తెలియజేస్తూ రాయలసీమ విద్యావంతుల వేదిక 5వ మహాసభల సందర్భంగా తీసుకువచ్చిన మన రాయలసీమ, గవిగట్టు పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు చూపుతున్న ఆర్‌వీవీ అధ్యక్షుడు, ప్రిన్సిపల్ తదితరులు

జగన్ పాదయాత్రతో రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదు

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్

మడకశిర, న్యూస్‌టుడే : ప్రజలను కష్టాలపాలు చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్ ఏ మొహం పెట్టుకుని పాదయాత్ర చేస్తారని, దీని వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ అన్నారు. శుక్రవారం మడకశిరలో నిర్వహించిన ఇళ్ల పట్టాల కార్యక్రమంలో పాల్గొని అనంతరం విలేకరులతో ఎంపీ బీకే పార్థసారథితో కలిసి మాట్లాడారు. జగన్ చిన్నాన్నను గొడ్డలితో హత్య చేయించి హత్యా రాజకీయాలకు తెరలేపి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేశారని ఆరోపించారు. గతంలో తండ్రి శవాన్ని పక్కనబెట్టుకుని కుర్చీ కోసం ఆరాటపడ్డారని, అది దొరక్కపోవడంతో అప్పట్లో పాదయాత్ర చేశారని, నేడు ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభకు వెళ్లకుండా తిరిగి కుర్చీ కోసం పాకులాడుతూ పాదయాత్ర డ్రామా మొదలు పెట్టారని ఎద్దేవా చేశారు. జగన్ శేష జీవితాన్ని అతి త్వరలో శ్రీకృష్ణ జన్మస్థానంలో గడపడం ఖాయమన్నారు. పాదయాత్ర నిన్ను కాపాడలేదని నీ ఆత్మ విజయసాయిరెడ్డే చెబుతున్నారని ఇది గుర్తుంచుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో తన తాత రాజారెడ్డి, తండ్రి రాజశేఖర్‌రెడ్డి సొత్తులా రైతుల పాసుపుస్తకాలపై తన ఫొటోను ముద్రించుకుని ల్యాండ్ టైట్లింగ్ యాక్టు పేరుతో భూములను కబ్జా చేయాలని ప్రయత్నించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో రాజముద్రతో పాసుపుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేశ్‌లు ఎముకలు కొరికే చలిలో దావోస్‌లో పర్యటించి రాష్ట్రానికి మరో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకువస్తున్నారని అన్నారు.

25న జిల్లా తెదేపా కార్యవర్గం ప్రమాణం

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : జిల్లా తెదేపా నూతన కార్యవర్గం సభ్యులను పార్టీ అధిష్ఠానం నియమించింది. వారంతా కొలువుదీరనున్నారు. ఈనెల 25న అనంతపురం రాంనగర్‌లోని కమ్మభవన్‌లో ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని, జిల్లాలోని వివిధ విభాగాల కమిటీల సభ్యులు, డైరెక్టర్లు, ఛైర్మన్లు, తెదేపా శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని జిల్లా అధ్యక్షుడు పూలనాగరాజు పిలుపునిచ్చారు. మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ, ఎమ్మెల్యే, ముఖ్య నాయకులంతా వస్తున్నారు. కార్యవర్గ సభ్యులంతా తప్పక హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆక్రమణకు గురైన భూమి పరిశీలన

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: దండువారిపల్లి రెవెన్యూ గ్రామంలో మారెక్క, మారెన్న దంపతులకు చెందిన భూమి ఆక్రమణకు గురైందని 'ఈనాడు'లో 'భూమి కబ్జా చేశారయ్యా' అనే శీర్షికన శుక్రవారం కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన తహసీల్దార్ శ్రీధరమూర్తి భూ ఆక్రమణపై ఆర్ఐ ప్రశాంత్‌ను విచారణకు ఆదేశించారు. దీంతో ఆయన, రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆక్రమణకు గురైన భూమిని పరిశీలనకు వెళ్లారు. అయితే భూమిని ఆక్రమించిన మారెప్ప తన బంధువులతో అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆర్ఐ. పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించడంతో శాంతించారు. వారు మాట్లాడుతూ సమస్యకు సంబంధించి ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత నివేదిక తహసీల్దారుకు సమర్పిస్తామని తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా, యాడికి మండలం, **గుడిపాడు** గ్రామంలో ఉన్న **సాగర్ సిమెంట్స్ లిమిటెడ్** యొక్క **1200 TPH** సామర్థ్యం గల కొత్త క్రషర్‌తో పాటు ఓవర్ ల్యాండ్ బెల్ట్ కన్వేయర్‌ను ఏర్పాటు చేయడానికి పర్యావరణ అనుమతిలో సవరణ కోసం భారత ప్రభుత్వం, న్యూఢిల్లీలోని పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ (MOEF) గుడిపాడు సున్నపురాయి గనులకు పర్యావరణ అనుమతి మంజూరు చేసినట్లు తెలియజేయడమైనది. ఈ పర్యావరణ అనుమతి మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల సంఖ్య **F. No. IA-J-11015/231/2012-IA.II (NCM),తేది:20-01-2026** ద్వారా జారీ చేయబడినది. ఈ అనుమతి ఉత్తర్వుల ప్రతిని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (APPCB) కార్యాలయంలో పరిశీలించవచ్చును. అలాగే పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ **http://parivesh.nic.in** లో కూడా చూడవచ్చును.

సాగర్ సిమెంట్స్ లిమిటెడ్, గుడిపాడు

ఫైనాన్స్ కంపెనీ మోసానికి పరిహారం చెల్లించాలని తీర్పు

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: ఫైనాన్స్ కంపెనీ మోసానికి పరిహారం చెల్లించాలని వినియోగదారుల కమిషన్ తీర్పును వెలువరించింది. నగరంలోని తిప్పయ్య ద్విచక్ర వాహనాల దుకాణంలో నగరానికి చెందిన న్యాయవాది అశోక్ శ్రీరామ ఫైనాన్స్ ద్వారా ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేశాడు. రూ. 12,500 అదనంగా వాహన యజమాని నుంచి ఫైనాన్స్ కంపెనీ వారు వసూలు చేశారు. వాయిదాలు సకాలంలో చెల్లిస్తున్నప్పటికీ అదనంగా వసూలు చేశారని బాధితుడు అశోక్ వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించాడు. ఈ వివాదంపై కమిషన్ ఇరువర్గాల వాదనలను పరిశీలించింది. ఫైనాన్స్ కంపెనీ సేవాలోపం రుజువు కావడంతో అదనంగా వసూలు చేసిన రూ.12,500 చెల్లించాలని, షోరూం, ఫైనాన్స్ సంస్థ ఇద్దరు కలసి పరిహారం రూ.25 వేలు, కోర్టు ఫీజులు కింద రూ.5000 చెల్లించాలని ఉత్తర్వుల్లో కమిషన్ పేర్కొంది.

ఆరోపణలు నిరూపించకపోతే ధర్నా చేస్తా

మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి జేసీ ప్రభాకర్‌రెడ్డి సవాల్

తాడిపత్రి, న్యూస్‌టుడే: పంచాయతీ నిధుల విషయంలో తమపై చేసిన ఆరోపణలను నిరూపించాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సవాల్ విసిరారు. వారం రోజుల్లో ఆరోపణలు నిరూపించకపోతే పెద్దారెడ్డి తండ్రి రామిరెడ్డి విగ్రహం ముందు, తర్వాత ఇంటి ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. పెద్దారెడ్డి ఆరోపణలు చేసిన ఆలూరు, వెలమకూరు, గంగదేవిపల్లి, ఇగుడూరు, భోగసముద్రం, దిగువపల్లి గ్రామాల్లో వైకాపా సర్పంచిలే ఉన్నారని.. వారి సంతకాలు లేకుండా నిధులు ఎలా డ్రా చేస్తారని ప్రశ్నించారు. పెద్దారెడ్డి జీవితమంతా ఆరోపణలు చేయడం, నిరూపించమంటే తప్పించుకుని తిరగడమేనని విమర్శించారు. తాడిపత్రిలో రెండు వారాలుగా తెదేపా, వైకాపా నాయకులు అవినీతి ఆరోపణలు చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం పెద్దారెడ్డి ఇంటి వద్దకు వెళ్లి ఐదేళ్లలో ఆయన చేసిన అభివృద్ధిపై చర్చిస్తామని తెదేపా కౌన్సిలర్లు పిలుపునివ్వడంతో ఉద్రిక్తత నెలకొంది. అల్లర్లు జరగకుండా ఏఎస్పీ రోహిత్‌కుమార్‌చౌదరి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి, తెదేపా కౌన్సిలర్లు, నాయకులతో కలిసి పెద్దారెడ్డి తండ్రి కేతిరెడ్డి రామిరెడ్డి విగ్రహం వద్దకు ర్యాలీగా బయలుదేరారు. పోలీసులు అడ్డుకోవడంతో కాసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం రామిరెడ్డి విగ్రహం వద్దకు చేరుకుని వినతిపత్రం అందించారు. పెద్దారెడ్డి కలెక్టర్‌కు అందించిన ఫిర్యాదుపై నిజనిర్ధారణ చేయాలని ఎంపీడీవో చలపతి, తహసీల్దార్ సోమశేఖర్‌కు వినతి పత్రం అందించారు. పెద్దారెడ్డి ఇంటివద్దకు తెదేపా నాయకులు వెళ్లి ఘర్షణ చేస్తారనే ఉద్దేశంతో సుమారు 550 మంది పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి, తెదేపా కౌన్సిలర్లు

'గన్ లైసెన్సు రెన్యువల్ చేయకపోవడం అవమానంగా భావిస్తున్నాం'

తాడిపత్రి: తాను, తన కుమారుడు అస్మిత్‌రెడ్డి గన్ లైసెన్సు రెన్యువల్ కోసం హోంమంత్రి అనితకు 8 సార్లు లేఖలు రాసినా, దరఖాస్తు చేసుకున్నా పట్టించుకోవడం లేదని జేసీ ప్రభాకర్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. తనకు కాకపోయినా ఎమ్మెల్యేగా ఉన్న తన కుమారుడికైనా లైసెన్సు రెన్యువల్ చేయవచ్చు కదా అని ప్రశ్నించారు. ఇందులో తప్పు ఎవరిదో తెలియదని.. కాని దీన్ని తాము అవమానకరంగా భావిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, ప్రొడక్ట్స్, బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా ద్వారా విడిపించి కొంటాము. సాయి క్వాలిఫైడ్ గోల్డ్ ట్రేడింగ్ ✆ 7382114647.

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టు, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెలకం. ✆ 9050130793.

REAL ESTATE

HOUSE FOR SALE

New House for sale @ KVR Layout, HDP 30x50 సైజు, నార్త్ ఫేసింగ్, 40ft రోడ్, ఆర్కిటెక్ట్ డిజైన్, 3Yrs వారంటీ, బెడ్స్ గ్యారేజ్. ✆ 7674041416

PLOT FOR SALE

[illegible] 4.01 [illegible] సంప్ర: 9014241439.

JOBS

ఎస్.ఆర్ డెవెన్స్ అకాడమీ, [illegible] సెల్: 9780029999

Wanted: డిప్లొమా/B.Tech ఆర్హత కలిగిన అభ్యర్థులు I.T.I. [illegible] సెల్: 9440566143, 9440968212.

[illegible] ✆ 99120 11499, 99120 11899

HUMAN RESOURCES

Claisys Software. Location: Ananatapur. Job Title: IT Recruiter. Openings: 5. Work Timings: 6:30 PM to 03:30 AM. Interview date: 27/01/2026. Interested candidates can apply through whatsapp: 9392696943.

SECURITY GUARDS

కర్నూలులోని ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 12 గII డ్యూటీ 15 వేలు జీతం+ESI, PF. అర్హత: 10th P/F, రూము వసతి కలదు. సంప్ర:91829 64173.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU Classifieds — 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

జిల్లా కలెక్టరు వారి కార్యాలయము (పం.వి), అనంతపురము జిల్లా

టెండర్ ప్రకటన

Lr.నెం.44/2026/బి3 (ఎం) తేది : 23-01-2026

అనంతపురము జిల్లాలో మండలాలలో మండలం ఒక యూనిట్‌గా 'స్వచ్ఛ రథం' నిర్వహణ కోసం దరఖాస్తులు అర్హులైన వ్యక్తులు/సంస్థలు/స్క్రాప్ డీలర్లు/ ఆపరేటర్ల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది. ప్రతి మండలము ఒక యూనిట్ కొరకు విడివిడిగా దరఖాస్తులు చేసుకోవాలి. వర్తించే గరిష్ఠ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్:-

(మోడల్-1కి రూ.25,000/- నెలకు మోడల్-2కి రూ.21,000/- నెలకు)

ఫేజ్-2 (ఫిబ్రవరి 28లోపు ప్రారంభం) మండలాలు: 1) బ్రహ్మసముద్రం, 2) శింగనమల 3) ఉరవకొండ, 4) పామిడి, 5) గార్లదిన్నె, 6) పెద్దవడుగూరు, 7) బొమ్మనహాళ్, 8) గుత్తి, 9) పెద్దపప్పూరు, 10) రాప్తాడు, 11) కూడేరు, 12) ఆత్మకూరు, 13) బుక్కరాయసముద్రం, 14) వజ్రకరూరు **(దరఖాస్తు స్వీకరణ ఫిబ్రవరి I నుండి 7వ తేది వరకు)**

ఫేజ్-3 (మార్చి 31లోపు ప్రారంభం) మండలాలు: 1) కంబదూర్ 2) యల్లనూరు 3) బెలుగుప్ప 4) రాయదుర్గం 5) విడపనకల్ 6) గుంతకల్లు 7) నార్పల 8) కుందుర్పి 9) పుట్లూరు 10) కళ్యాణదుర్గం 11) శెట్టూరు 12) కనేకల్ 13) గుమ్మగట్ట **(దరఖాస్తు స్వీకరణ మార్చి 1వ తేది నుండి 7వ తేది వరకు)**

● స్క్రాప్ డీలింగ్, ఘన వ్యర్థాల సేకరణ లేదా పునర్వినియోగపరచదగిన పదార్థాల నిర్వహణలో కనీసం మూడు (3) సంవత్సరాల ధృవీకరించదగిన అనుభవం కలిగి ఉండాలి.

● స్క్రాప్ లేదా పునర్వినియోగపరచదగిన పదార్థాల డీలింగ్ కోసం చెల్లుబాటు అయ్యే ట్రేడ్ లైసెన్స్/ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి.

దరఖాస్తుదారుడు దరఖాస్తుకు ఈ క్రింది పేర్కొనిన వాటిని జతపరచాలి

● ఆధార్/పాన్ కాపీ. ● నివాసం లేదా సంస్థ రిజిస్ట్రేషన్ రుజువు. ● అనుభవ ధృవీకరణ పత్రం మరియు సహాయక పత్రాలు. ● స్క్రాప్ డీలింగ్/MRF ఆపరేషన్ కోసం ట్రేడ్ లైసెన్స్. ● GST రిజిస్ట్రేషన్ (వర్తిస్తే). ● గత మూడు సంవత్సరాల టర్నోవర్ స్టేట్మెంట్ మరియు IT రిటర్న్‌లు. ● స్వచ్ఛ రథం కోసం ప్రతిపాదించబడిన వాహనం వివరాలు (RC కాపీ, డ్రైవింగ్ లైసెన్స్, కాలుష్య ధృవీకరణ పత్రం, బీమా ధృవీకరణ పత్రం, ఫిట్‌నెస్ సర్టిఫికేట్). ● బ్యాంక్ పాస్ బుక్. ● ఉమ్మడి ఆపరేషన్ వివరాలు, వర్తిస్తే (స్క్రాప్ డీలర్ అమరిక + వాహన యజమాని + ఆపరేటర్) ● అధికారుల నుండి నెలకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పొందడానికి బిడ్డర్ కోట్ చేసిన మొత్తం సీలింగ్ (మోడల్-Iకి రూ.25,000, మోడల్-IIకు రూ.21,000 మించకూడదు.) ● పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్

సంప్రదింపు వివరాలు:-

దరఖాస్తుదారుడు రూ.10,000/- డిమాండ్ డ్రాఫ్ట్‌ను MPDO చిరునామాతో దరఖాస్తుతో పాటు సంబంధిత MPDOలకు సమర్పించాలి. **ఇది తిరిగి చెల్లించబడదు.**

● టెండర్ ఆమోదించుటకు గాని రద్దుపరచుటకు గాని మరియు వాయిదా వేయుటకు గాని జిల్లా పంచాయతీ అధికారి మరియు కన్వీనర్ వారికి పూర్తి అధికారము కలదు.

ఇతర వివరములకు (డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ (DC) సెల్.నెం. 9440732391) జిల్లా పంచాయతీ అధికారి వారి కార్యాలయము వారిని సంప్రదించవలెను.

జిల్లా పంచాయతీ అధికారి, అనంతపురము.

వెంకటాపురంలో పరిటాల రవి వర్ధంతి ఏర్పాట్లు

రామగిరి, న్యూస్‌టుడే: మాజీ మంత్రి, దివంగత తెదేపా నాయకుడు పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి ఏర్పాట్లు వెంకటాపురంలో చేపట్టారు. రామగిరి మండలం వెంకటాపురంలో ఏర్పాట్లను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు పర్యవేక్షించారు. ప్రతి ఏటా రవి వర్ధంతి పురస్కరించుకొని పెద్ద ఎత్తున అభిమానులు, తెదేపా శ్రేణులు వెంకటాపురం తరలివస్తారు. శనివారం నిర్వహించే కార్యక్రమానికి అభిమానుల కోసం అన్నదానం చేసేందుకు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. బెంగళూరు నుంచి తెప్పించిన పూలతో ఘాట్ అలంకరణ చేపట్టారు. శనివారం ఉదయం పరిటాల కుటుంబ సభ్యులు ఘాట్‌కు నివాళులు అర్పించిన తరువాత అభిమానులకు ఘాట్ సందర్శన చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా, పొరుగు రాష్ట్రాలు తెలంగాణ, కర్ణాటక నుంచి వచ్చే అభిమానులకు పార్కింగ్ సదుపాయం, ఘాట్ సందర్శన, అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారని అభిమానులు, తెదేపా శ్రేణులు వారికి సహకరించాలని తెలిపారు.

ఘాట్ అలంకరణకు తెప్పించిన పూలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సునీత, కుటుంబ సభ్యులు

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు విష్ణువర్ధన్

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం చిన్న ముష్టూరు వద్ద ఉన్న ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చివరి ఏడాది ఈఈఈ చదువుతున్న విష్ణువర్ధన్ రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ అష్రఫ్‌అలీ, పీడీ వెంకటేశ్ నాయక్ పేర్కొన్నారు. కిందటి నెలలో అనంతపురం పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన పాలిటెక్నిక్ క్రీడా పోటీల్లో ప్రతిభ చాటడంతో, అధికారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారన్నారు. ఈ పోటీలు ఈనెల 28న తిరుపతిలో జరుగనున్నాయి. విద్యార్థిని వారు ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ నిత్యలావణ్య, అధ్యాపకులతో కలిసి అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ అష్రఫ్‌అలీ, పీడీ వెంకటేశ్‌నాయక్

వెనుతిరిగిన దేవాదాయ సహాయ కమిషనర్!

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ గవిమఠం దేవాదాయ సహాయ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకోవడానికి శుక్రవారం వచ్చిన ఆ శాఖ జిల్లా ఏసీ మల్లికార్జున ప్రసాద్ బాధ్యతలు తీసుకోకుండానే వెనుదిరిగారు. ఇక్కడ ఇన్‌ఛార్జి ఏసీగా ఉన్న దేవాదాయ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రాణి బాధ్యతలు ఇవ్వడానికి సమయం కోరడంతో కొత్తగా వచ్చిన అధికారి బాధ్యతలు తీసుకోకుండానే వెనుదిరిగి పోయారు.

యూరియా కలిసిన నీరు తాగి 39 పొట్టేళ్ల మృతి

రాప్తాడు, న్యూస్‌టుడే: కలుషిత నీరు తాగి 39 పొట్టేళ్లు మృతి చెందిన ఘటన శుక్రవారం రాప్తాడు మండల కేంద్రంలో జరిగింది. గ్రామానికి చెందిన బుల్లె గంగాధర్ తన మొక్కజొన్న తోటకు నీటిని అందించేందుకు యూరియా కలిపి డ్రిప్ ద్వారా వదిలాడు. ఆ సమయంలో విద్యుత్తు నిలిచిపోవడంతో యూరియా పూర్తిగా సరఫరా కాక పైపుల్లోనే నిలిచిపోయింది. ఇది గమనించని రైతు తన పొలంలోనే షెడ్డు ఏర్పాటు చేసుకొని పెంచుతున్న 65 పొట్టేళ్లకు అదే నీరు అందించాడు. ఆ నీరు తాగిన అవి అస్వస్థతకు గురయ్యాయి. రైతు స్థానిక పశువైద్య అధికారి ప్రకాష్‌కు తెలియజేయడంతో అక్కడకు వెళ్లి పరిశీలించారు. చికిత్స చేయడంతో 26 పొట్టేళ్లను కాపాడగా, మిగిలిన 39 పరిస్థితి విషమించి చనిపోయాయి. 4 లక్షల వరకు నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు.

ఇరవై మూడు మంది విద్యార్థులకు అస్వస్థత

కణేకల్లు, న్యూస్‌టుడే: 43ఉడేగోళం ప్రాథమిక పాఠశాలకు చెందిన 23 మంది విద్యార్థులు శుక్రవారం సాయంత్రం అస్వస్థతకు గురయ్యారు. మధ్యాహ్నం 116 మంది విద్యార్థులు భోజనం తిని ఆటల పోటీల్లో పాల్గొని సాయంత్రం ఇంటికి చేరుకున్నాక వాంతులు చేసుకున్నారు. తల్లిదండ్రులు ఆందోళనతో విద్యార్థులను కణేకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు షరీఫ్, అబ్దుల్ సలామ్ విద్యార్థులను పరీక్షించి ఆరోగ్యం నిలకడగా మారాక రాత్రి 11 గంటలకు ఇళ్లకు పంపించారు. ఎండలో ఎక్కువసేపు ఆడుకోవడంతో డీహైడ్రేషన్ లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు తెలిపారు. హెచ్ఎం నారాయణస్వామి, ఎస్సై నాగమధు, డీటీ విశ్వనాథ్, తెదేపా, వైకాపా నాయకులు విద్యార్థులను పరామర్శించారు.

విద్యార్థులను పరామర్శిస్తున్న అధికారులు, నాయకులు

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

వేతన సవరణ సంఘాన్ని నియమించండి

ఏపీటీఎఫ్ నాయకులను సన్మానిస్తూ..

ఉరవకొండ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన వేతన సవరణ సంఘం విషయంలో తగు చర్యలు తీసుకోలేదని ఏపీటీఎఫ్-1938 రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. శుక్రవారం పలు విద్యాలయాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిన సందర్భంగా మాట్లాడారు. ఆ సంఘం ఉరవకొండ మండలాధ్యక్షుడిగా తలారి గోపాల్, ప్రధాన కార్యదర్శిగా ఆదినారాయణ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు హనుమప్ప, సాకే భాస్కర్, కిశోర్, మనోహర్, దాదాఖలందర్, భాస్కర్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చొరవ

ఉరవకొండ, న్యూస్‌టుడే: పయ్యావుల కాలనీ-1కి రూ.8 లక్షలతో చేపడుతున్న తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులను కాలనీవాసులతో కలిసి తెదేపా నాయకుడు ప్యారం కేశవనంద, వార్డు సభ్యుడు రామాంజనేయులు ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు వడ్డే మారెన్న, లాలుస్వామి, రాతింటి మల్లికార్జున, ఈరన్న, నాగరాజు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు

పేదల జీవితాల్లో వెలుగులు

కళ్యాణదుర్గం న్యూస్‌టుడే: పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్‌పర్సన్ తలారి గౌతమిసోమశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం కార్యాలయంలో పీఎం స్వనిధి పథకంలో భాగంగా వీధి వ్యాపారులకు రుణాలు, క్రెడిట్ కార్డులను పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారుకు చెక్ ఇస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ తలారి గౌతమిసోమశేఖర్

సామూహిక అక్షరాభ్యాసం

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలోని సరస్వతి శిశు విద్యామందిరంతోపాటు పలు ప్రైవేటు పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ ఆనంద్ మహాస్వామీజి శ్రీ సరస్వతి మాత, వసంతపంచమి విశిష్టతల గురించి విపులంగా వివరించారు. హెచ్‌ఎం రాజేశ్వరి, మాతాజీలు చంద్రకళ, మహాదేవి, పాఠశాల కమిటీ సభ్యులు గంగాధర, శివకుమార్, వేణుగోపాల్‌శెట్టి పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పలు పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు సంగప్ప, నరసింహాచారి, సునీత సంగప్ప, హెచ్‌ఎం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: ఉరవకొండ దుర్గాభవాని ఆలయంలోనూ ప్రత్యేక పూజలు కొనసాగాయి.

వరిసాగు.. పెరిగిన జోరు

అధిక ఖర్చులతో రైతుల ఇక్కట్లు

న్యూస్‌టుడే, బొమ్మనహాళ్, కణేకల్లు, గుమ్మఘట్ట: జిల్లాలో తుంగభద్ర జలాలు అందుబాటులో ఉన్న మండలాల్లో వరినాట్లు కొనసాగుతున్నాయి. వరదల వల్ల కర్ణాటక నుంచి బీటీ ప్రాజెక్టుతోపాటు హెచ్చెల్సీకి నీరు చేరడంతో రైతులు నాట్లు మొదలెట్టారు. నవంబరు చివరి వారంలో మొదలైన వరినాట్లు ఇప్పుడు నాట్లకు వచ్చింది. గుమ్మఘట్ట మండలం ప్రాజెక్టు ఎడమ కాలువ కింద 15 డిస్ట్రిబ్యూటరీ నుంచి 9 వరకు ఉన్న 3900 ఎకరాలకు, కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలంలోని 6వ డిస్ట్రిబ్యూటర్ నుంచి చివరి ఆయకట్టు వరకున్న 2200 ఎకరాలకు నీటిని విడుదల చేశారు. దీంతో ఎక్కువగా బొమ్మనహాళ్, కణేకల్లు, డి.హీరేహాళ్ మండలాల్లోని శింగనహళ్లి, శ్రీరంగాపురం క్యాంపు, లింగదహాళ్, కొలగానహళ్లి, ఉద్దేహాళ్, యర్రగుంట, గోనేహాళ్, అంబాపురం, తుంబిగనూరు, గంగలాపురం నాగలాపురం తదితర గ్రామాల్లో నాట్లు జోరుగా వేస్తున్నారు.

ఎరువుల ధరలకు రెక్కలు

ఏటా పెరుగుతున్న ఖర్చులు, కూలి రేట్లు, ఆకర్షణ నీటి వసతుల రైతులను నిరాశపరుస్తున్నాయి. ఎకరాల్లో నాటు వేయడానికి రూ. 5500 వరకు నమస్తోంది. దీంతో చాలామంది పత్తి పంటపై మక్కువ చూపుతున్నారు. ఈ రబీలో 50 వేల ఎకరాలు సాగయ్యే పరిస్థితి ఉంది. దీంతో ప్రస్తుతం వరి నారుకు డిమాండ్ పెరిగింది. డిమాండ్ ఉన్నందున సెంటు వరి నారు రూ.2200 నుంచి రూ. 2400 వరకు ఉంది. పెరిగిన వరినార్లతో అన్నదాతలు బెంబేలెత్తుతున్నారు. దీనికితోడు రసాయన ఎరువులకు రెక్కలు వచ్చాయి. 50 కిలోల కాంప్లెక్స్ రూ.1450 నుంచి ఒక్కొక్క కంపెనీ బస్తా రూ.1500 ఉంది. ఏనుగు మార్కు ఫ్యాక్టు అయితే రూ.1550, డీఏపీ రూ. 1350 వరకు ఉంది. ఖరీఫ్‌లో యూరియా కొరత ఉన్నందున రబీలో అలా జరగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

లింగదహాళ్‌లో కొనసాగుతున్న నాట్లు

సేద్యంలో మెలకువలు పాటించాలి

- ఏవో సాయికుమార్

రబీలో వరి నాట్లు వేయడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. తగిన దూరం తప్పనిసరిగా పాటించాలి. ఎరువుల కొరత రాకుండా తగిన చర్యలు తీసుకుంటాం. రైతులు ఇష్టారీతిన మోతాదుకు మించి ఎరువులు, పురుగు మందులు వాడరాదు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: ఉరవకొండలో వీరశైవనగర్ నుంచి లత్తవరం వైపు వెళ్లే దారి బురదగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. **-అమర్, ఉరవకొండ**

సమాధానం: పరిశీలించి లీకేజీ నివారణకు చర్యలు తీసుకుంటాం. **-విజయ్య, ఏఈఈ**

– న్యూస్‌టుడే, ఉరవకొండ

సమస్య: ఎస్ఆర్.కోట నుంచి దొడగట్ట దారిలో గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. **- ఎస్ఆర్.కోట**

సమాధానం: బీటీ వేయించేలా చర్యలు తీసుకుంటాం. **-సురేష్‌రెడ్డి, ఏఈ**

సమస్య: మురడి ఎస్సీ కాలనీలో సచివాలయం వెనుక ఉన్న నీళ్ల ట్యాంకు వద్ద డ్రైనేజీ పేరుకుపోవడంతో అపరిశుభ్రత నెలకొంది.

-కాలనీవాసులు

సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-సోమనాథ్, కార్యదర్శి**

సమస్య: ఎం.హనుమాపురం ఎస్సీ కాలనీలో చెత్త పేరుకుపోయింది. **-ప్రకాష్‌రెడ్డి**

సమాధానం: చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **-సోమనాథ్, ఇన్‌ఛార్జి కార్యదర్శి**

– న్యూస్‌టుడే, డి.హీరేహాళ్

ఓటుహక్కు నిర్భయంగా వినియోగించుకోవాలి

కళ్యాణదుర్గం, ఉరవకొండ, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్), రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ హర్షలత అధ్యక్షతన జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు తప్పనిసరిగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి రవిశంకర్, అధ్యాపకులు శ్యాంప్రసాద్, వెంకటేశులు, చాముండేశ్వరి, షౌకత్ అలి, గోపి, గణేష్‌రావు, ఈశ్వర్ రెడ్డి, చెంచుబాబు తదితరులు పాల్గొన్నారు. ● ఓటర్లు తమ ఓటును నిర్భయంగా వినియోగించుకున్నప్పుడే సమర్థమైన ప్రభుత్వం ఎన్నిక కావడానికి అవకాశం ఉంటుందని ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. అధ్యాపకులు సిరాజ్ అలీఖాన్, ఎన్ఎస్ఎస్ పీవోలు వెంకటరాముడు, పరమేశ్ పాల్గొన్నారు.

ఉరవకొండ: వక్తృత్వ పోటీలో ఉపన్యసిస్తున్న విద్యార్థిని

పశుబీమా సద్వినియోగంతో మేలు

శెట్టూరు: రైతులు పశు బీమాను సద్వినియోగం చేసుకోవాలని డీడీ ఉమామహేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. కైరేవులో నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. ఏడీ నాగలింగేశ్వరరెడ్డి, వైద్యులు ప్రసాద్, సహాయకులు చక్రవర్తి, చైతన్య, పార్థసారథి, సురేష్, నవీన్, శ్రీనివాసులు, రేఖ పాల్గొన్నారు.

కొండపై చిరుత ఉందని.. నిప్పు!

కళ్యాణదుర్గం గ్రామీణం: దేవాదులకొండ, ముదిగట్టు, ఒంటిమిద్ది గ్రామాల సమీపంలోని కొండలో చిరుతను గురు, శుక్రవారాల్లో స్థానికులు గుర్తించారు. రక్షణ పొందేందుకు శుక్రవారం నిప్పు పెట్టంతో మంటలు ఎగిసిపడ్డాయి. అటవీశాఖ అధికారులు చిరుతను బంధించేలా చర్యలు తీసుకోవాలని గ్రామీణులు కోరుతున్నారు. రేంజర్ రామచంద్రుడు మాట్లాడుతూ చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

డి.హీరేహాళ్: డి.హీరేహాళ్ ఎస్‌బీఐ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మేనేజరు రాజేష్ డి.హీరేహాళ్, హెచ్.సిద్దాపురం ఉన్నత పాఠశాల్లోని విద్యార్థులకు శుక్రవారం నాప్‌కిన్స్, ఇతర కిట్లు పంపిణీ చేశారు. హెచ్‌ఎం అబ్దుల్ మునఫ్, గౌరిశంకర్, సిబ్బంది ఎర్రిస్వామిరెడ్డి, శ్రీనివాసులు, అశోక్, నాగరాజు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గంలో కేకు కోస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

రాయదుర్గంలో కాలవ భరత్ తదితరులు..

ఘనంగా మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు

తెదేపా నాయకులు ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ ప్రాంతాల్లోని పలు మండలాల్లో ఘనంగా నిర్వహించారు. పలువురు కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. **- న్యూస్‌టుడే బృందం**

కణేకల్లులో...

ఉరవకొండలో..

మురుగును తొలగించిన అధికారులు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: కల్లు దేవనహళ్లిలో పేరుకుపోయిన పారిశుద్ధ్యంపై 'ఈనాడు'లో 18న 'మురుగు తొలగేదెన్నడు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన ఎంపీడీవో విజయ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి బాబా పక్రుద్దీన్ జేసీబీతో మురుగును బుధవారం తొలగించారు.

ఎట్టకేలకు తారు వేశారు

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండల పరిధిలోని గుంతకల్- ఉరవకొండ ప్రధాన దారి రాగులపాడు వద్ద ప్రమాదకరంగా ఉన్న ప్రాంతంలో అధికారులు శుక్రవారం తారు వేసి మరమ్మతులు చేయించారు. కిందటి నెల 12న 'ఈనాడు'లో 'దారిలో గుంతలు.. చోదకుల ఇబ్బందులు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. దీంతో అటుగా ప్రయాణించే చోదకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

కణేకల్లు, న్యూస్‌టుడే: హులికెరలో తాళం వేసి దేవర పూజకు వెళ్లిన చాకలి రామన్న ఇంట్లో శుక్రవారం చోరీ జరిగింది. గుర్తుతెలియని దుండగులు ఇంటి పైకప్పు నుంచి చొరబడి రూ.70 వేల నగదుతోపాటు అర తులం బంగారపు ఉంగరాన్ని చోరీ చేసినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రాయదుర్గంకు కొత్త సబ్‌స్టేషన్లు

రాయదుర్గం: రాయదుర్గం నియోజకవర్గానికి కొత్తగా మూడు విద్యుత్తు సబ్‌స్టేషన్లు మంజూరుకు విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చినట్లుగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం మంత్రిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించినట్లుగా ఆయన పేర్కొన్నారు. దశలవారీగా సబ్‌స్టేషన్లు, నియంత్రికలు మంజూరవుతాయని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

నేడు మండల సభ

కుందుర్పి, న్యూస్‌టుడే: కుందుర్పి మండల పరిషత్ సాధారణ సమావేశం శనివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు ఏవో లక్ష్మీశంకర్ తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

ఇది ప్రధాన దారే... నమ్మండి

ఈ చిత్రాన్ని చూస్తే మురుగు కాలువ అనిపిస్తుంది.! కాని ఇది ఉరవకొండ- కణేకల్లు ప్రధాన రహదారి.!! నింబగల్లులోని ఈ దారి అంచున మురుగు కాలువలు లేకపోవడంతో ఇళ్లలోని నిరుపయోగమైన నీరు ప్రధాన దారిలోకే చేరుతున్నాయి. ఈ మురుగు నుంచే నిరంతరం వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. దీంతో దారే మురుగు కాలువగా దర్శనం ఇస్తోంది. ఇక్కడి నుంచి వస్తున్న దుర్వాసనతో స్థానికులు, వాహనదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా పంచాయతీ, ఆర్అండ్‌బీ అధికారులు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఉరవకొండ**

నిరుపయోగంగా నీటి ట్యాంకు..!

ఉరవకొండ- రాయంపల్లి దారి వైపు ఉన్న ఎస్ఎల్ఎన్ కాలనీలోని చిన్న ట్యాంకుకు ఏడు నెలలుగా నీటి సరఫరా నిలిచిపోయింది. నివాస గృహాల మధ్య ఇది నిరుపయోగంగా మారింది. మోటారుకు మరమ్మతులు చేయించి నీటి సరఫరా పునరుద్ధరణకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. దీని కారణంగా స్థానికులు నీటికి అవస్థలు పడుతున్నారు. నీటిని దూరం నుంచి తెచ్చుకోవాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. దీనిని పంచాయతీ అధికారులు చూస్తున్నా.. తమకేదీ పట్టదన్నట్లు ఉంటున్నారు.

- న్యూస్‌టుడే, ఉరవకొండ

నిబంధనలతో ప్రమాదాల నివారణ

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: వాహనాలు నడిపే సమయంలో రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించొచ్చని ఎంవీఐ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ తిప్పేస్వామి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నీలవేణి, మస్తాన్‌వలీ, సందీప్, బాదుషా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంవీఐ శ్రీనివాసులు

హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలి

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలని రాయదుర్గం అర్బన్ సీఐ జయనాయక్ తెలిపారు. ఇటీవల జరిగిన పలు ప్రమాదాల్లో హెల్మెట్లు లేకుండా వాహనాలు నడిపిన వారే ఎక్కువగా ప్రాణాలు కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. అతి వేగం ప్రాణాలకు ముప్పని, కేసులు నమోదు తప్పదని హెచ్చరించారు.

సూర్యదేవుని సేవలో విశ్రాంత డీజీపీ

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం బూదగవిలోని సూర్యదేవాలయాన్ని విశ్రాంత డీజీపీ అరవిందరావు శుక్రవారం సాయంత్రం సందర్శించారు. సూర్యదేవుని మూల విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసి స్వామిని దర్శించుకున్నారు. అర్చకులు స్వామి వారి ప్రసాదం అందించారు. కార్యక్రమంలో ఆలయ ఆధునికీకరణ దాత కాశీభట్ల అనంత రామ శర్మ, కమిటీ ఛైర్మన్ చిరంజీవి, సీఐ మహానంది పాల్గొన్నారు.

ప్రసాదం స్వీకరిస్తున్న విశ్రాంత డీజీపీ అరవిందరావు

దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించండి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: దామాషా ప్రకారం దళితులకు ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించాలని ఎల్ఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాజ్యాంగం ప్రకారం దామాషా పద్ధతిన గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మారెన్న, చెన్నమల్ల, మోహన్, రాజు, రూపేష్ పాల్గొన్నారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

ఎరువుల తయారీపై శ్రద్ధ తీసుకోవాలి

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: సంపద తయారీ కేంద్రాల్లోని తడి, పొడి చెత్తలో వానపాములు వదలి వర్మీ కంపోస్టు ఎరువు తయారు చేసి పంచాయతీలు ఆదాయం పెంచుకోవాలని అబ్జర్వర్ సత్యవాణి, సాంకేతిక సహాయకులు అమర్‌నాథ్, జిల్లా కోఆర్డినేటర్ సౌజన్య పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్, తహసీల్దార్ మునివేలు, కోర్డినేటర్ వరలక్ష్మి, ఉప ఎంపీడీవో వెంకటరమణ, కార్యదర్శులు పల్లవి, శివన్న పాల్గొన్నారు.

బీఎల్వోలకు సామగ్రి అందజేత

శెట్టూరు, న్యూస్‌టుడే: శెట్టూరు తహసీల్దారు కార్యాలయంలో బీఎల్వోలకు తహసీల్దారు ఈశ్వరమ్మ శుక్రవారం టీషర్ట్స్, ఫ్లెక్సీలు, కప్పులతోపాటు ఇతర సామగ్రి పంపిణీ చేశారు. ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె వివరించారు. ఉప తహసీల్దారు అనిల్‌కుమార్‌రెడ్డి, సీనియర్ సహాయకుడు గోవిందరెడ్డి, ఆర్ఐ గౌతమ్, బీఎల్వోలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

భూములు ఆక్రమిస్తే చర్యలు

కంబదూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములు, ఇంటి పట్టాల స్థలాలు ఆక్రమించే ప్రయత్నం చేస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దారు బాలకిషన్ శుక్రవారం తెలిపారు. ప్రభుత్వం స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు రద్దవుతాయన్నారు. ఎంపీడీవో సూర్యనారాయణ, తహసీల్దారు ప్రకటనలో పేర్కొన్నారు.

'పార్టీ బలోపేతంపై దృష్టి'

ఉరవకొండ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గౌతమ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ సిద్ధాంతం, అధ్యక్షుడి ఆశయాలకు అనుగుణంగా గ్రామ స్థాయిలో పార్టీని విస్తృతం చేస్తామన్నారు. త్వరలోనే వార్డు, గ్రామ, మండలస్థాయి నూతన కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. సమావేశంలో ఆయా మండలాల జనసేన పార్టీ కన్వీనర్లు చంద్రశేఖర్, కేశవ్, నాగేశ్, సుధీర్, నాయకులు దేవేంద్ర, రాజేశ్, హరి, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

గౌరవ వేతనం ఇవ్వాలని నిరసన

వజ్రకరూరు, న్యూస్‌టుడే: కిందటి 28 నెలలుగా గౌరవ వేతనం ఇవ్వలేదని వజ్రకరూరు ఎంపీపీ దేవిబాయి ఆధ్వర్యంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సర్వసభ్య సమావేశానికి వెళ్లకుండా శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. గౌరవ వేతనం ఎప్పుడిచ్చేది చెప్పేవరకు సమావేశానికి రామని ఆందోళన చేశారు. ఎంపీడీఓ శివాజీరెడ్డి సర్దిచెప్పే ప్రయత్నం చేసినా వినకపోవడంతో ఆయన మండల సభను వాయిదా వేశారు.

ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ శివాజీరెడ్డి

వైభవంగా రథోత్సవం

కుందుర్పి వీధుల్లో రథోత్సవం

కుందుర్పి, న్యూస్‌టుడే: కుందుర్పిలో శుక్రవారం శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను మధ్యాహ్నం బ్రహ్మరథోత్సవంపై కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పలువురు రథాన్ని లాగారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పాల్గొని పూజలు నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, మేళతాళాలతో రథోత్సవం వైభవంగా సాగింది.

రాజరాజేశ్వరీదేవికి పూజలు

రాయదుర్గం గ్రామీణం: బొమ్మక్కపల్లి సమీపంలో ప్రసిద్ధి చెందిన రాజరాజేశ్వరీదేవీ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి సుప్రభాత సేవ, గంగ పూజ, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, లలిత సహస్ర నామార్చన, మహా మంగళహారతి నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు రాయదుర్గం, బళ్లారి తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

బొమ్మక్కపల్లిలో...

బూదగవి సూర్య దేవాలయంలో రథసప్తమికి ఏర్పాట్లు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం బూదగవి సూర్య దేవాలయంలో ఈనెల 25న రథసప్తమి వేడుకల సందర్భంగా చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. కళ్యాణ వేదికతోపాటు, హోమ గుండాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. భక్తుల సంఖ్యకు అనుగుణంగా అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వహణ కమిటీ అధ్యక్షుడు చిరంజీవి చెప్పారు.



(c) eenadu

గుంతకల్లు
• గుంతకల్లు • శింగనమల • తాడిపత్రి

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఓటు హక్కుపై అవగాహన ప్రదర్శన

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని ప్రభుత్వ ఉన్న పాఠశాలలో శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఉప తహసీల్దార్ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఓటు విలువపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరికీ అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అఖిల భారత రైల్వే స్కౌట్స్ జంబోరీలో సత్తా

గుంతకల్లు: అఖిల భారత రైల్వే జంబోరీలో గుంతకల్లు రైల్వే స్కౌట్స్‌అండ్‌గైడ్స్ జిల్లా వాలంటీర్లు సత్తా చాటారు. హౌరాలో జండోరీ ఈనెల 17నుంచి 22వరకు జరిగింది. శుక్రవారం జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో గుంతకల్లుకు చెందిన వాలంటీర్లు బ్యాండ్ ప్రదర్శనలో ప్రథమ బహుమతి సాధించారు. మార్చ్ ఫాస్టు, ఎగ్జిబిషన్, క్యాంప్ క్రాఫ్ట్ తదితర అంశాల్లో రెండవ గ్రేడు పొందారు. వీరికి గుంతకల్లుకు జోనల్ స్కౌట్ శిక్షకురాలు విజయకళ నాయకత్వం వహించారు. కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ హనుమేశ్‌బాబు, గైడ్ క్యాప్టెన్ కమలాదేవి పాల్గొన్నారు.

బహుమతులు సాధించిన స్కౌట్స్ అండ్ గైడ్స్ వాలంటీర్లు

మేమున్నాం.... మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులో ఆలూరు రోడ్డులో, ట్రావెల్స్ బంగ్లా రహదారిలో కుక్కలు బెడద ఎక్కువగా ఉంది. మెయిన్ రోడ్లల్లో శునకాలు ద్విచక్ర వాహనాల వెంట పడుతున్నాయి

-నరేశ్, స్థానికుడు

సమాధానం: పరిశీలించి, సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటాం

-నయిమ్ అహ్మద్, గుంతకల్లు పురపాలక సంఘం

- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

ఇంటి పన్నులు... వసూళ్లకు ఆపసోపాలు

గుత్తి, తాడిపత్రి, గుంతకల్లు: ఇంటి పన్నుల కోసం పంచాయతీ కార్యదర్శులు ఆపసోపాలు పడుతున్నారు. గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లో కార్యదర్శులు ఇంటి పన్నుల వసూలుకు అనేక అవస్థలు పడుతున్నారు. ఆస్తి పన్నులు చెల్లించాలని కోరుతుండగా ప్రజలు తమను పన్నుల గురించి అడగొద్దని అంటుండటంతో వారు అవాక్కు అవుతున్నారు. తాము ఎన్నడూ పన్నులు చెల్లించలేదని, అన్నీ సర్పంచులే చూసుకుంటున్నట్లు ప్రజలు చెబుతున్నారు. కొన్నేళ్ల నుంచి గ్రామాల్లో సర్పంచులు ప్రతి ఏటా వారే ప్రజల తరపున ఇంటిపన్నుల సొమ్మును చెల్లించి తరువాత తాము వీధి దీపాలు, నీటి పథకాల మోటార్లకు మరమ్మతులు చేయించామని నకిలీ బిల్లులు పెట్టుకుని తిరిగి తమ సొమ్మును రాబట్టుకునేవారు. దీంతో సర్పంచుల ప్రమేయం లేకుండా కార్యదర్శులు నేరుగా గ్రామాల్లో ప్రజలను పన్నులు చెల్లించాలని కోరుతున్నారు. మార్చి నాటికి పన్నులను రాబట్టాలని ప్రతి ఇంటికి తిరుగుతున్నారు. ఇప్పటికీ అనేక పంచాయతీల్లో పన్నులను ప్రజలే కట్టినట్లు చూపిస్తూ సర్పంచులే కడుతున్నారు.

నియోజకవర్గం	జనాభా	పంచాయతీలు	నివాసగృహాలు
గుంతకల్లు	94,179	70	30,130
తాడిపత్రి	2,06,450	83	60,014
శింగనమల	3,85.670	117	40,500

వందశాతం రాబడతాం..

గ్రామాల్లో ఇంటి పన్నులు ప్రజల నుంచి వందశాతం రాబడతాం. పన్నుల వసూలుకు కార్యదర్శులు ఇంటింటికి తిరుగుతున్నారు. ఆన్‌లైన్‌లోనే ప్రజలు పన్నులు చెల్లించాల్సిఉంది. అక్కడక్కడా సర్పంచులు పన్నులను ప్రజల తరపున చెల్లిస్తున్నారేమో. తాము మాత్రం ప్రజల నుంచే పన్నులు వసూలు చేస్తున్నాం. ప్రజలకు తమ బాధ్యతలను తెలియజేస్తున్నాం. - నరసింహారెడ్డి, ఈవోఆర్డీ, గుత్తి

మైనర్ పంచాయతీల్లో పరిస్థితి అధ్వానం...

మూడు నియోజకవర్గాల్లోని మైనర్ పంచాయతీల్లో పరిస్థితి అధ్వానంగా తయారైంది. నిధులు లేకనే పాలకులు, అధికారులు ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు, వసతులను మెరుగు పరచలేకపోతున్నారు. మేజర్ పంచాయతీల్లోనే ప్రజల నుంచి ఆస్తిపన్నులు వస్తున్నాయి. మైనర్ పంచాయతీలకు ఏడాది కొకసారి రూ. లక్ష సొమ్ము రావడం లేదు. సర్పంచులు ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రజలతో పన్నులు వసూలుకు వెనుకంజ వేస్తున్నారు. క్వారీలు, గనులు ఉన్న పంచాయతీలకు మాత్రమే సినరీస్ ఛార్జీలు వస్తున్నాయి. ఆర్థిక సంఘం నిధులు మాత్రమే జనాభాకు అనుగుణంగా వస్తున్నాయి. మేజర్ పంచాయతీల్లోనే అరకొరగా ప్రగతి పనులు సాగుతున్నాయి. మైనర్ పంచాయతీలు కేవలం ప్రభుత్వ నిధులపైనే ఆధారపడ్డాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం హయాంలో కాలనీల్లో సిమెంట్‌రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తోంది.

'రీ సర్వే పనులు వేగవంతం చేయాలి'

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: రీ సర్వే పనులు వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పేర్కొన్నారు. గుత్తి మండలంలోని ఊబిచెర్ల గ్రామ సమీపంలో రీ సర్వే పనులను శుక్రవారం మధ్యాహ్నం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది రైతులకు ఇబ్బంది లేకుండా సర్వే పనులు పూర్తి చేయాలని సూచించారు. సంవత్సరాల తరబడి భూ సమస్యలతో సతమతమవుతున్న రైతన్నలకు న్యాయం చేస్తామన్నారు. గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ పుణ్యవతి, ఉప తహసీల్దార్ సూర్యనారాయణ, ఆర్ఐ హనుమాన్ ప్రసాద్, వీఆర్వో ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న జేసీ విష్ణుచరణ్

రోడ్డు భద్రతే ప్రాణరక్షణ

గుత్తి, న్యూస్‌టుడే : రోడ్డు భద్రతే ప్రాణ రక్షణ అని గుంతకల్లు ఎంవీఐలు మనోహర రెడ్డి, రాజబావు, ఏఎంవీ లహరి పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకుని గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యం, అధికారులు శుక్రవారం గుత్తిలోని టోల్‌ప్లాజా వద్ద వాహనదారులకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అతి వేగం, ఓవర్‌టేకింగ్, మద్యం తాగి నడపడం వల్లే ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. కాలేజీ ఎండీ రఘునాథరెడ్డి, డైరెక్టర్ శ్రీవాణి, కరస్పాండెంట్ వీసీ పద్మ తమ్మ, ఏవో ఇంతియాజ్‌బాషా పాల్గొన్నారు.

లేఔట్లు, భవనాలను క్రమబద్ధీకరించుకోండి

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి పురపాలికలో అనధికారిక లేఅవుట్‌లు, భవనాలు ప్రజలు క్రమబద్ధీకరణ చేసుకోవాలని కమిషనర్ జబ్బార్‌మియా కోరారు. శుక్రవారం ఆయన తన ఛాంబర్‌లో పట్టణ ప్రణాళిక అధికారులతో పాటు కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. భవన నిర్మాణాల క్రమబద్ధీకరణకు మార్చి 31వరకు సమయం ఉందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి మారుతీ ప్రసాద్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ అయ్యప్పస్వామి, వార్డు సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

28న ఓటర్ల జాబితాపై సమావేశం

శింగనమల, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 28న నియోజకవర్గంలోని అన్ని పార్టీ నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల డిప్యూటీ ఎన్నికల అధికారి హబీబా కుహును ప్రకటనలో తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలోని పోలింగ్ బూత్‌లు, ఓటర్ల జాబితా సవరణ, ఫారం 6,7,9 వంటి అంశాలపైన చర్చిస్తామన్నారు. ఆ సమావేశానికి రాజకీయ నాయకులందరూ హాజరుకావాలని తెలిపారు.

కొండమీదరాయుడికి ఎమ్మెల్యే పట్టువస్త్రాలు సమర్పణ

పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ తదితరులు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: కొండమీదరాయుడి బ్రహ్మోత్సవాలు ఈ నెల 25 నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ కుటుంబ సభ్యులతో కలసి స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. స్థానిక బస్టాండ్ నుంచి పట్టువస్త్రాలు తీసుకుని దేవాలయం వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రదర్శనగా వచ్చారు. అనంతరం వెంకటరమణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అంతకు ముందు [illegible] తెదేపా మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, కేశన్న, అశోక్, నారాయణస్వామి ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్యకర్తలు అడ్డుకున్నారు. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలకు కార్యకర్తలను పిలవకుండా వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. బస్టాండు సర్కిల్ వద్ద అధిక సంఖ్యలో కార్యకర్తలు గుమిగూడటంతో ఉద్రిక్తత నెలకొంది. కొందరు వ్యక్తులు కార్యకర్తలపై రాళ్లు, నీళ్ల సీసాలు విసరడంతో పోలీసులు కల్పించుకొని ఇరువర్గాలను సమాధానపరిచారు. ఏదైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, ఇలాంటివి చేయడం సరికాదని చెప్పడంతో ఆందోళన విరమించారు.

తాడిపత్రి: వేడుకలో మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి

గుత్తిలో రాష్ట్ర కార్మిక శాఖ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడుయాదవ్

బుక్కరాయసముద్రంలో..

నార్పలలో..

చెన్నంపల్లిలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎంఎస్ఎంఈ ఛైర్మన్ చౌడికి కృష్ణ

ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను గుంతకల్లు, తాడిపత్రి, యాడికి, గుత్తి, పామిడి, నార్పల, యల్లనూరు, పెద్దవడుగూరు, బుక్కరాయసముద్రంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేంద్రగౌడ్, రాష్ట్ర కార్మిక శాఖ బోర్డుఛైర్మన్ వెంకటశివుడుయాదవ్ పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

- న్యూస్‌టుడే బృందం

గుంతకల్లులోని తిలక్‌నగర్‌లో తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేంద్రగౌడ్, నాయకులు

నిట్టూరు నిలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పామిడి, న్యూస్‌టుడే: పట్టణంలోని తలవాకట్ల వీధిలోని శ్రీసరస్వతి విద్యా మందిర ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన నిట్టూరు నిలయం భవనాలను శుక్రవారం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణానికి తన వంతుగా రూ. 2లక్షల విరాళం ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులతో కలిసి కేకు కోశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయబృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంతో ఉపాధ్యాయులు, దాతలు

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

శింగనమల, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక అదృశ్యం కావడంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. బాలిక శింగనమలలోని ఓ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతూ వసతిగృహంలో ఉంటోంది. సంక్రాంతి సెలవులకు ఊరికి వెళ్లింది. తిరిగి గురువారం వసతిగృహానికి వచ్చింది. మధ్యాహ్నం భోజనం తరువాత కళాశాలకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో వసతిగృహ సిబ్బంది బాలిక తల్లిదండ్రులు, ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. శుక్రవారం డీసీఈఓ కవిత, ఎంఈవో శివప్రసాద్ వసతిగృహాన్ని పరిశీలించారు. కళాశాలకు చేరుకొని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కౌలుట్లయ్య తెలిపారు.

ఇంటర్ విద్యార్థి..

గుత్తి, న్యూస్‌టుడే : మండలంలోని వన్నేదొడ్డికి చెందిన ఇంటర్ విద్యార్థి మహేశ్ బాబు(18) అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. వారం రోజులుగా అతడు కాలేజీకి వెళ్లకపోవడంతో తండ్రి మందలించాడు. మనస్తాపానికి గురై గురువారం కాలేజీకి వెళుతున్నట్లు చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఇంటికి రాకపోవడంతో తండ్రి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి

గుంతకల్లు పట్టణం: ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని పీడీఎస్‌యూ నియోజకవర్గ కార్యదర్శి వినోద్ డిమాండ్ చేశారు. ప్రైవేటు కళాశాలల్లో మౌలిక వసతులు లేవన్నారు.

వైభవంగా వసంత పంచమి

సరస్వతిదేవి విగ్రహానికి పూజిస్తున్న మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా తదితరులు

పామిడి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఫారెస్టు బంగ్లా సమీపంలోని శ్రీసరస్వతీ విద్యా మందిర ప్రాథమిక పాఠశాలలో సరస్వతీ మాత జయంతిని పురస్కరించుకుని సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా, అనంతపురం సమితి కార్యదర్శి రమేశ్ బాబు, రాఘవయ్య హాజరయ్యారు. సుమారు 120 మంది బాల బాలికలకు స్వీకారం చేయించారు.

గుంతకల్లు పట్టణం: గుంతకల్లులో సరస్వతి విద్యా మందిరంలో శుక్రవారం వసంత పంచమిని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు దామోదర్‌నాయుడు ఆధ్వర్యంలో పంచమి సందర్భంగా 46మంది పిల్లలకు అక్షరభ్యాసం కార్యక్రమం జరిగింది.

ఒక్క నిమిషం ఆగుదాం.. జాతీయ గీతాన్ని ఆలపిద్దాం

తాడిపత్రి, న్యూస్‌టుడే: వాహనదారులు, ప్రజలు ఒక్క నిమిషం ఆగి జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుదామని రోటరీక్లబ్ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అశోక్ పిల్లర్ వద్ద సామూహిక జాతీయ గీతాలపన కార్యక్రమం రెండో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అందరిలో దేశభక్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు.

జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న రోటరీక్లబ్ సభ్యులు

నీటి వృథా.. అరికట్టేదెవరు?

మండలంలోని వీరేపల్లి గ్రామానికి సరఫరా అయ్యే తాగునీరు రోజు వృథాగా పోతున్నా అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వహిస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. ట్యాంకు నిండిన తర్వాత నీరు వృథాగా పారుతున్నాయి. వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉండటంతో. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పెద్దవడుగూరు

కంది కొనుగోలు కేంద్రం ఏర్పాటు

శింగనమల, న్యూస్‌టుడే : మండల కేంద్రంలో మార్క్‌ఫెడ్ వారి ఆధ్వర్యంలో కంది పంట వేసిన రైతులకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసింది. క్వింటా రూ. 8వేలతో కొనుగోలు చేస్తుందని మండల వ్యవసాయధికారి అన్వేష్ కుమార్ పేర్కొన్నారు. కందిలో తేమ 12 శాతం లోపు ఉండాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఈ క్రాప్ బుకింగ్ చేసుకొని రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన వారివి తీసుకుంటామని తెలిపారు. కర్షకులు తమ వెంట పాసు పుస్తకం, ఆధార్ కార్డు బ్యాంకు బుక్కు తీసుకురావాలని ఆయన వివరించారు.

విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

గుంతకల్లు, న్యూస్‌టుడే : విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం డైరీలను ఆయన శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తమ విద్యను అందించడం ఉపాధ్యాయుల బాధ్యతన్నారు. విద్యకు సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు వినియోగించుకోవాలని సంఘం రాష్ట్ర అసోసియేట్ కార్యదర్శి కాశీనాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తిప్పేస్వామి, నాటరాజు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న వంతెన నిర్మాణ పనులు

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లు పట్టణ శివారులోని బళ్లారి రైలు మార్గంలో ఉన్న పడమరగుంతకల్లు రైల్వే స్టేషన్ జంక్షన్‌గా మారబోతుంది. దీంతో భవనాల నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. త్వరలో లోడింగ్ కేంద్రం కానుంది. మల్లప్పగేటు స్టేషన్, నంచెర్ల స్టేషన్ల నుంచి రెండు రైల్ ఓవర్ రైల్ మార్గాలను దీనికి అనుసంధానం చేయనున్నారు. దీంతో గూడ్సుల రాకపోకలు అధికం కానున్నాయి. దీనికి అనుగుణంగా రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. నంచెర్ల స్టేషన్ నుంచి ఈ స్టేషన్‌కు రూ. 90 కోట్లతో రైలు మార్గాన్ని నిర్మిస్తున్నారు. మరో మార్గాన్ని రూ. 300 కోట్లతో నిర్మించడానికి అధికారులు సర్వే చేస్తున్నారు. పడమరగుంతకల్లు స్టేషన్ లోడింగ్, అన్‌లోడింగ్‌కు వినియోగించనున్నారు. అందుకు కావాల్సిన కార్మికుల కోసం ఇప్పటికే భవనాలను నిర్మించే పనులను అధికారులు పూర్తిచేశారు. ఏడాదిలోగా పనులను పూర్తి చేయాలన్న లక్ష్యంగా పెట్టుకున్నామని అధికారులు తెలిపారు. ఇక్కడ స్టేషన్, లోడింగ్ ప్రారంభమైతే గుంతకల్లు స్టేషన్‌పై ఒత్తిడి తగ్గే అవకాశముంది.

రైలుమార్గంలో భాగంగా కొనసాగుతున్న పనులు

పాడి ఆవులను సంరక్షించుకోవాలి

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: పాడి రైతులు పశువులకు సోకే జబ్బులను నయం చేసుకుని వాటి నుంచి పాల ఉత్పత్తిని పెంపొందించుకోవాలని పశువైద్యాధికారి రమేశ్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని కొట్టాలపల్లిలో రైతులకు ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన రైతులు పశువులు, గొర్రెలను తీసుకొచ్చి వైద్య చికిత్సలు చేయించుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి పరమేశ్వర్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రిని తనిఖీ చేసిన అధికారులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని శుక్రవారం తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో దేవదాసు తనిఖీ చేశారు. పేషంట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్ ప్రధాన పరికరాల, నర్సుల కొరత ఉందని ఈ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని ఎంపీడీవో పేర్కొన్నారు. సూపరింటెండెంట్ జయవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంకర దారిలో కష్టాల ప్రయాణం

యాడికి, న్యూస్‌టుడే: యాడికి మండలంలోని పలు పల్లెల దారులు అధ్వానంగా మారాయి. ఈ రోడ్ల వెంట రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో వేసిన ఎన్. చిక్కేపల్లి నుంచి బోయరెడ్డిపల్లె వరకు ఉన్న రోడ్డు, ప్రస్తుతం గుంతలు, కంకర తేలి ఛిద్రమవడంతో ప్రయాణానికి ఆటంకంగా మారింది. అలాగే యాడికి నుంచి పచ్చారుమేకల పల్లి వెళ్లే దారి మధ్యలో అక్కడక్కడా గుంతలు పడి ప్రమాదకరంగా ఉంది. అదే దారిలోని కల్వర్టు కుంగి ప్రమాదకర స్థితికి చేరుకుంది. రాయలచెరువు నుంచి రామరాజుపల్లి వెళ్లే దారి కూడా గుంతలతో నిండిపోయింది. ఇటీవల వాహనదారులు ప్రమాదానికి గురై గాయాలపాలయ్యారు. కూటమి ప్రభుత్వం చొరవ చూపించి గ్రామీణ రోడ్లను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అధ్వానంగా సి.లక్షుంపల్లి రోడ్డు

చదరంగంలో చిచ్చరపిడుగులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు పట్టణానికి చెందిన చిన్నారులు చదరంగంలో ప్రతిభ చాటుతున్నారు. శిక్షకుల వద్ద మెలకువలు నేర్చుకుని జాతీయ, అంతర్జాతీయ చెస్ పోటీల్లో ఎత్తుకు పై ఎత్తులు వేసి ప్రత్యర్థులను చిత్తు చేసి పాయింట్లు సాధిస్తున్నారు. వారే సాయి ప్రణీశ్, కార్తీకేయన్

మొదలు పెడితే విజయమే

పట్టణంలో మండి బజారులో నివాసం ఉంటున్న వంకదార వీరేంద్ర కుమారుడు రోటరీ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న సాయి ప్రణీశ్ చదరంగంలో రాణిస్తున్నాడు. 2025 ఫిబ్రవరి, ధర్మవరంలో జరిగిన అంతర్జాతీయ రాపిడ్ ఓపెన్ చెస్ టోర్నీలో 7రౌండ్లు గాను 5 పాయింట్లు సాధించి తృతీయ స్థానంలో నిలిచాడు. అదే ఏడాది అక్టోబరు, కర్నూలులో జరిగిన ఇంటర్నేషనల్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నీలో 5వస్థానం సాధించాడు. ఆ ఏడాది డిసెంబరు, బళ్లారిలో జరిగిన టోర్నీలో 4.5 పాయింట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు.

ట్రోఫీ, పతకాలతో సాయి ప్రణీశ్

కప్పు, ప్రశంస పత్రంతో కార్తీకేయన్

ఆట ఆడితే ప్రత్యర్థికి.. : పట్టణానికి చెందిన కార్తీకేయన్ భాష్యం స్కూల్‌లో ఆరో తరగతి చదువుతున్నాడు. నాన్న ఓబుళయ్య ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. తండ్రి ప్రోత్సాహం, కోచ్ అనిల్ కుమార్ వద్ద మెలకువలను నేర్చుకుని చదరంగంలో రాణిస్తున్నాడు. 2025, జూలై, మైసూరులో రాపిడ్ ఇంటర్నేషనల్ టోర్నీలో 9 రౌండ్లు గాను 5రౌండ్లలో విజయం సాధించాడు. 2025, ఆగస్టు హైదరాబాదులో ఇంటర్నేషనల్ పోటీల్లో 9రౌండ్లగాను 4రౌండ్లలో విజయం సాధించాడు. ఆ ఏడాది డిసెంబరు బెంగళూరులో క్లాసిక్ టోర్నీలో పాల్గొని 1430 రేటింగ్ సాధించాడు.

Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తాడిపత్రి శాఖ, అనంతపురము జిల్లా.

స్థిరాస్తి విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొనబడినట్టి, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి, దిగువ తెలిపిన రుణగ్రహీత(ల) & హామీదారు(ల) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **పాపంపేట శాఖ** కు రావాల్సిన బకాయి **Rs.6,39,582.26 (రూపాయలు ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందల ఎనభై రెండు మరియు ఇరవై ఆరు పైసలు మాత్రమే)** మరియు దానిపై తదనంతర వడ్డీ ఛార్జీలు మరియు వ్యయాలు రాబట్టుకొనుటకు **27.02.2026** తేదీన **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది"** మరియు **"ఏది అక్కడ ఉన్నదో అదే"** ప్రాతిపదికన విక్రయించబడతాయని ఇందుమూలముగా ముఖ్యంగా రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. **రిజర్వు ధర, బయానా కూడా దిగువ తెలుపబడినవి.**

రుణగ్రహీత పేరు మరియు చిరునామ/ కో-అప్లికెంట్/గ్యారంటార్లు

1) **శ్రీ మేకల గంగ రాజు**, తండ్రి: లక్ష్మి నారాయణ, డోర్.నెం.1-4, దోసలేడు గ్రామము, పుట్లూరు మండలము, అనంతపురము జిల్లా-515414

2) **శ్రీ అంకే ఆంజనేయులు**, తండ్రి: ఎ. సంజన్న, డోర్.నెం.1-35, దోసలేడు గ్రామము, పుట్లూరు మండలము, అనంతపురము జిల్లా-515414.

ఆస్థి వివరములు

అనంతపురము ఆర్.డి మరియు ఎస్.ఆర్.డి తాడిపత్రి, పుట్లూరు మండలము, దోసలేడు గ్రామము, దోసలేడు పంచాయితి, సర్వే నెం.299-ఎ, ఎసి.0.09 పైకి, ఎసి.0.02 1/2 లేదా 0.010 హెక్టార్ల భూమి. ఈ ఆస్థి శ్రీ మేకల గంగరాజుకు చెందినది.

సరిహద్దులు: తూర్పు: రస్తా, **పడమర:** గండ్లూరు నాగిరెడ్డికి చెందిన ఖాళీ స్థలము, **ఉత్తరము:** ఎగ్జిక్యూటెంట్స్‌కు చెందిన ఇల్లు, **దక్షిణము:** గుత్త వెంకటగిరికి చెందిన ఖాళీ స్థలము **కొలతలు: విస్తీర్ణము:** 112.33 చ॥గ॥లు.

వేలం తేది మరియు సమయము

27.02.2026, మధ్యాహ్నం 12.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు.
రిజర్వు ధర: రూ.12,45,000/- (అక్షరాలా రూపాయలు పన్నెండు లక్షల నలభై ఐదు వేలు మాత్రమే).
చెల్లించవలసిన ధరావత్తు : రూ.1,24,500/-
(అక్షరాల రూపాయలు ఒక్క లక్ష ఇరవై నాలుగు వేల ఐదు వందలు మత్రమే).
ధరావతు చెల్లించడానికి ఆఖరు తేది:26.02.2026

సవివరమైన నియమ నిబంధనలకొరకు ఈ క్రింద తెలిపిన లింక్‌ను రెఫర్ చేయవలెను. రిజిస్ట్రేషన్ తదితర వివరములకు సంప్రదించవలసిన **వెబ్‌సైట్:https://baanknet.com** ధరావత్తు మరియు రీఫండ్ వంటి వివరములకు సంప్రదించవలసిన **ఇ-మెయిల్:** ubin0805221@unionbankofindia.bank లేదా బ్రాంచి మేనేజర్, శ్రీ రవి కుమార్ చవాన్, సెల్: 8790612618, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిపత్రి బ్రాంచి గారిని సంప్రదించగలరు. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమములకు చూడవలసిన **వెబ్‌సైట్:**
https://baanknet.com and https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx

తేది: 23-01-2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశము:తాడిపత్రి శాఖ, అనంతపురము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

(c) eenadu

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

అనుగ్రహ భాషణానికి ఏర్పాట్లు పూర్తి

ముస్తాబైన వేదిక

అనంత సాంస్కృతికం: ఎస్ఎస్‌బీఎన్ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం నుంచి మూడు రోజులపాటు విజయేశ్వరీదేవి అనుగ్రహ భాషణం కార్యక్రమానికి వేదిక ముస్తాబైంది. నెల్లూరు జిల్లా వెంకల కొన మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమం కరుణామయి భగవతి విజయేశ్వరీదేవి ఈ వేదిక నుంచి మూడు రోజులపాటు దివ్య సందేశాలు ఇవ్వనున్నట్లు సేవా ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాప్తాడు: 6304766286
తపోవనం: 8008573010
ఆత్మకూరు: 9701452321,

సమస్య: హౌసింగ్ బోర్డు ప్రధాన రోడ్డు నుంచి నవోదయ కాలనీ సమీపంలో చెట్టు కొమ్మలు తొలగించి అలాగే వదిలేశారు. - నరసింహాశాస్త్రి

సమాధానం: వెంటనే చెట్టు కొమ్మలు తరలిస్తాం.

సమస్య: పాతూరు మార్కెట్ రోడ్డులో ఆవులు అడ్డంగా ఉండటంతో వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉండటంతో కింద పడుతున్నాం. - గోపాలకృష్ణ

సమాధానం: ఆవుల యజమానులకు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటాం.

(పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి నరసింహా సమాధానాలు ఇచ్చారు.) – న్యూస్‌టుడే, అశోక్‌నగర్

పార్కు నిర్వహణ శూన్యం

ఆదాయంపై ఉన్న శ్రద్ధ నిర్వహణపై లేదే

తెగిపోయిన ఊయల

దెబ్బతిన్న జారుడు బండ హ్యాండ్ గ్రిప్

ఆత్మకూరు, న్యూస్‌టుడే: సెలవుల్లో ఎక్కువ మంది సమీపంలో పార్కుల సందర్శన ఇటీవల కాలంలో విపరీతంగా పెరుగుతోంది. జిల్లా కేంద్రానికి సమీపంలో పంపనూరు నగరవనం ఉండటంతో ఎంతోమంది సందర్శకులు వస్తున్నారు. పంపనూరులోని ఆలయానికి వచ్చే ఎక్కువమంది భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి నగరవనానికి వస్తుంటారు. నగరవనం ప్రారంభించిన నాటి నుంచి వాటి నిర్వహణ చేపట్టలేదు. రెండు సంవత్సరాల నుంచి ఇక్కడికి వచ్చే సందర్శకుల సంఖ్య పెరుగుతోంది. నగరవనంలోకి వచ్చే వారి నుంచి రూ.20 వసూలు చేస్తున్నారు. ఆది, మంగళవారాల్లో సందర్శకుల సంఖ్య ఎక్కువగా ఉంటోంది.

పొంచి ఉన్న ప్రమాదాలు: చిన్నారులు ఎక్కువగా జారుడు బండను ఇష్టపడతారు. జారుడు బండకు ఏర్పాటు చేసిన సపోర్ట్ హ్యాండ్ పూర్తిగా విరిగిపోయింది. చిన్నారులు పైకి ఎక్కిన అనంతరం తోపులాట జరిగితే కిందపడే ఆస్కారం ఉంది. జారుడు బండ నుంచి వచ్చిన తరువాత కింద పెద్ద గుంత పడింది. వర్షాకాలంలో ఆట వస్తువుల కింద నీరు నిలిచి బురదగా మారుతోంది.

● చిన్నారులకు ఏర్పాటు చేసిన ఊయలలు దెబ్బతిని తెగిపోయాయి. పలు క్రీడా వస్తువులు విరిగిపోయాయి. మరమ్మతులు చేయకుండా పూర్తిగా పక్కన ఉంచారు. ఏళ్ల గడుస్తున్నా అటవీ శాఖ అధికారులు వాటిని మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

● చిన్నారుల బాధ్యతలు చూసుకోవాల్సిన అధికారులు కేవలం సందర్శకుల నుంచి వచ్చే ఆదాయంపైనే శ్రద్ధ చూపుతున్నారు. చిన్నారులకు ఏర్పాటు చేసిన ఆట వస్తువులపై పెద్దలు ఆడుకోకుండా సిబ్బందిని ఏర్పాటు చేయాల్సి ఉంది.

ధర్నా చేస్తున్న బాధితులు, నేతలు

'డోర్ నంబర్లు ఇవ్వకుంటే ఊరుకోం'

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: పట్టాలు ఇచ్చి ఇంటి గుత్తలు వేసి డోరు నంబర్లు ఇవ్వకుంటే ఊరుకోబోమని సీపీఎం నగర కార్యదర్శి రామిరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం నగరపాలక కార్యాలయం వద్ద బాధితులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, కమిషనరుకు మొర పెట్టుకున్నారు. నగరంలోని శ్రీనగర్‌లో 20 ఏళ్లుగా నివసిస్తున్నారని మూడేళ్ల క్రితం ఇంటి పట్టాలు ఇచ్చారన్నారు. అక్కడ నివసిస్తున్న నివాసాలకు ఇంటి పన్నులు, డోరు నంబర్లు ఇవ్వకుండా నగరపాలక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. గతంలోనే ధర్నా నిర్వహించినా పట్టించుకోవడం లేదన్నారు. పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని కమిషనరు బాలస్వామి హామీ ఇచ్చారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకటనారాయణ, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

వైకాపా క్లస్టర్ ఇన్‌ఛార్జుల నియామకం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఆరు క్లస్టర్లు ఏర్పాటు చేసి ఇన్‌ఛార్జిలను నియమించామని వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, పరిశీలకులు నరేష్‌రెడ్డి తెలిపారు. 1వ క్లస్టర్‌కు కొండ్రెడ్డి ఓబిరెడ్డి, రెండుకు లక్ష్మన్న, మూడుకు రిజ్వాన్, నాలుగుకు రాజారెడ్డి, ఐదుకు రాధాకృష్ణ, ఆరుకు మహమ్మద్ వసీంను నియమించామన్నారు.

అదెన్నకు అభినందనలు

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్‌గా జిల్లాకు చెందిన గాజుల ఆదెన్న నియమితులైన విషయం తెలిసిందే. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును నూతన కమిషనర్ గాజుల ఆదెన్న మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో కొనసాగడం సంతోషకరం. పౌరులకు మరింత సమర్థంగా సేవలు అందించి, చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని ఆదెన్నకు సీఎం ఆదేశించారు. అనంతరం మంత్రి లోకేశ్‌ను కూడా గాజుల ఆదెన్న మర్యాద పూర్వకంగా కలుసుకోగా లోకేశ్ ప్రత్యేకంగా అభినందించారు.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్షిదారుడయిన సాకే వెంకటేష్, తండ్రి సాకే వెంకటరాముడు, డోర్ నెం. 4-2-670, సోమనాథ నగర్, అనంతపురం గారికి హక్కు అనుభవం గల ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంట్స్ 1) 4348/1990 తేది: 04-06-1990 షఫీవుల్లా తండ్రి: ఎం.డి.హనివుల్లా, మర్తాడు గ్రామం, గార్లదిన్నె మండలం, 2) 7722/2005 తేది: 17-06-2005 గౌరం నారాయణరెడ్డి, తండ్రి: జి.ఓబిరెడ్డి, రుద్రంపేట గ్రామం, అనంతపురం రూరల్, 3) 699/2006 తేది: 19-01-2006 ఎస్.భాగ్యలక్ష్మి, భర్త: ఎస్.రవీంద్రరెడ్డి, బిదినంచెర్ల, సింహాద్రిపురం మండలం గార్ల పేరుతో వున్న ఒరిజినల్ పత్రములు మోటార్ సైకిల్‌పై రామ్‌నగర్ నుండి అనంతపురం పట్టణంలోని పాతవూరులో వున్న కూరగాయల మార్కెట్‌కు పోవుచుండగా పోగొట్టుకొని పోయినవి. ఈ విషయము అనంతపురం Iవ పట్టణ పోలీసు స్టేషను నందు ఫిర్యాదు చేసి వారినుంచి ఒక సర్టిఫికెట్ పొందివున్నామని కావున తమ వద్ద ఒరిజినల్ లింకు పత్రములు నకలు మాత్రమే వున్నవని తెలిపియున్నారు. కావున ఎవరికైన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి సదరి పత్రములు గురించి గానీ ఆక్షేపణలున్నచో ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలోపల నాకు తెలుపు కోరుచున్నాను.

షెడ్యూలు

అనంతపురం రి.డి., అనంతపురం సబ్.డి.కి చేరిన కక్కలపల్లి గ్రామం పొలంలోని సదరు పంచాయతీ ఏరియాలోని ఆస్తి వివరం.

బాబు వివరం: సర్కారు ఖుష్కి, సర్వే నెం. 120/5, A.C : 2.87 పైకి A.C : 0.03, ప్లాట్ నెం: 48, హెచ్.ఎస్. 0.012. **చెక్కుబందీ: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం: 49, **పడమర:** ప్లాట్ నెం. 91, **ఉత్తరం:** ప్లాట్ నెం. 47. **కొలతలు: తూర్పు- పడమర:** 52 అడుగులు లేక 15.85 మీటర్లు, **ఉత్తరం-దక్షిణం:** 25 అడుగులు లేక 7.67 మీటర్లు.

చిలమకూరి శ్రీనివాసులు, అడ్వకేటు, అనంతపురం. సెల్: 9490122008

పేరూరు కాలువ పనులు పునఃప్రారంభం..

ఆత్మకూరు, న్యూస్‌టుడే: జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు డ్యాంకి నీరందించే కాలువ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెదేపా మండల కన్వీనర్ శ్రీనివాసులు, రాప్తాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుధాకర్ నాయుడు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సమీపంలో పేరూరు కాలువ పనులను శుక్రవారం తెదేపా నాయకులు, హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు పరిశీలించారు. జీడిపల్లి నుంచి పేరూరు డ్యాంకి నీరు తీసుకువెళ్లి ప్రజలకు సాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత పనులు చేపట్టారన్నారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పనులు పూర్తి చేయడం చేతకాక కర్ణాటక నుంచి నీరు తీసుకువస్తామని గొప్పలు పలికాడని మండిపడ్డారు. కేవలం వర్షాలు ఎక్కువగా వచ్చి డ్యాం నిండితే తాను నీటిని ఇచ్చినందునే నీరు వచ్చిందని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. త్వరలోనే కాలువ పనులు పూర్తి కానున్నాయని వివరించారు. హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ స్వరూప్‌కుమార్, తెదేపా నాయకులు శశాంక్ చౌదరి, వెంకటనారాయణ, కార్తిక్ పాల్గొన్నారు.

పీఎస్ హెచ్‌ఎంల సమస్యలు పరిష్కరించండి

అనంతపురం విద్య: ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు కోరారు. డీఈవో ప్రసాద్‌బాబుకు పీఎస్ హెచ్‌ఎం సంఘం నాయకులు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల విధులు ఇతర పాఠశాలల ప్రాధానోపాధ్యాయుల తరహా లోనే కేటాయించాలన్నారు. అదనపు విధులు, భారం తగ్గించాలన్నారు. జిల్లా అధ్యక్షులు నారాయణస్వామి, ప్రధాన కార్యదర్శి రమణప్రసాద్, గోవిందరెడ్డి, వెంకటరమణ, మర్రిస్వామి, ఈశ్వరయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

రుణం చెల్లింపులో సంఘాలది రికార్డు: ఎమ్మెల్యే

మహిళా సంఘాలకు నమూనా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండా చెల్లించడంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు రికార్డు సృష్టించారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం నగరపాలక ఆవరణలో స్వయం సహాయక సంఘాలకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా స్వనిధి రుణాలు పంపిణీ చేశారు. మొత్తం 970 మందికి రూ.2.40 కోట్ల రుణాలకు సంబంధించిన నమూనా చెక్కును అందజేశారు. దేశంలో తొలిసారిగా డ్వాక్రా సంఘాలకు తీసుకొచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబు అని గుర్తు చేశారు. గతంలో స్వనిధి ద్వారా రూ.10 వేలు ఇస్తుండగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.50 వేలు ఇవ్వడంతో స్వయం సహాయక సంఘాలు సొంతంగా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం ఏర్పడిందన్నారు. కమిషనరు బాలస్వామి, మెప్మా పీడీ విశ్వజ్యోతి, లీడ్‌బ్యాంకు అధికారి హేమలత, నగరపాలక కార్యదర్శి సునీత, మెప్మా అధికారులు భవాని, కాటమయ్య పాల్గొన్నారు.

46వసారి రక్తదానం

కమలానగర్: నటుడు చిరంజీవి స్ఫూర్తితో అనంత నగరానికి చెందిన అనంత ఆసరా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు శేషాద్రి శుక్రవారం 46వ సారి రక్తదానం చేశారు. ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మహిళ ఎర్రమ్మకు బీ పాజిటివ్ సింగిల్ డోనర్ ప్లేట్లెట్లు అవసరమని ఫోన్ రావటంతో శేషాద్రి రక్తదానం చేసినట్లు తెలిపారు.

తోటి ఉద్యోగి కుటుంబానికి చేయూత

అనంత నేరవార్తలు: స్టేషన్‌లో అందరితో కలిసి ఉద్యోగం చేసి.. రెండు నెలల కిందట అకాల మరణం చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి తోటి ఉద్యోగులు బాసటగా నిలిచారు. తమకు తోచిన ఆర్థిక సాయం అందజేసి పెద్దమనసు చాటుకున్నారు. ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సతీశ్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. శుక్రవారం కానిస్టేబుల్ సతీమణి మంజుకు సీఐ వెంకటేశ్‌నాయక్ రూ.72 వేల నగదు సాయాన్ని అందజేశారు.

విద్యార్థిని అదృశ్యం

అనంత నేరవార్తలు: అనంతపురం ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని శుక్రవారం అదృశ్యమైంది. నగరంలో ఓ ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతోంది. ప్రైవేట్ వసతి గృహంలో ఉంటోంది. శుక్రవారం విద్యార్థిని కళాశాలకు వెళ్లలేదు. గమనించిన కళాశాల యాజమాన్యం క్యాంపస్‌లో ఆరా తీశారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. గాలించినా ఆచూకీ లభించలేదు. వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేశారు.

భార్య హత్య కేసు.. భర్తకు రిమాండ్

అనంత నేరవార్తలు: నగరంలో ఎల్లమ్మ కాలనీలో మూడు రోజుల క్రితం వివాహిత హత్య.. ఆమెపై అనుమానంతోనే జరిగిందని వన్‌టౌన్ పోలీసులు తేల్చారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. పామిడికి చెందిన వీరాంజనేయులు, బిందెల కాలనీకి చెందిన లక్ష్మీగంగులు పదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. భర్త తాపీమేస్త్రీగా, భార్య హోటల్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. భార్య వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం కల్గి ఉందనే అనుమానంతో తరచూ వేధిస్తూ చివరకు హత్యచేశాడు. పోలీసులు నిందితున్ని శుక్రవారం అరెస్టు చేశారు. జిల్లా కోర్టు ఎదుట హాజరు పరచగా, కోర్టు రిమాండు విధించింది.

మార్చి 10లోగా బయోమైనింగ్ పూర్తి

బయోమైనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఛైర్మన్ పట్టాభిరామ్, కమిషనరు బాలస్వామి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరం శివారులో ఉన్న డంపింగ్ యార్డులో బయోమైనింగ్ ప్రక్రియ మార్చి 10లోగా పూర్తి చేస్తామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన డంపింగ్ యార్డును పరిశీలించారు. వాస్తవానికి ఈ నెలాఖరులోగా పూర్తి చేయాల్సి ఉండగా వ్యర్థాలను వేరు చేసే ప్రక్రియ సాంకేతిక కారణాలతో జాప్యం కావడం వల్లే పూర్తి చేయలేక పోయారన్నారు. కొత్తగా వచ్చే చెత్తను నిల్వ ఉంచడానికి 2.14 ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నారు. మార్చి 21న మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛత దినోత్సవానికి పచ్చదనం ఉండే విధంగా నగరపాలక చొరవ చూపాల్సి ఉంటుందన్నారు. అనంతపురంలో ఇప్పటి దాకా 45191మెట్రిక్ టన్నులు తరలించారన్నారు. రాష్ట్రంలో 90 లక్షల చెత్తను ప్రాసెసింగ్ పూర్తి చేశామన్నారు. కమిషనరు బాలస్వామి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టరు భవాని రవికుమార్, ఈఈ షాకీర్ పాల్గొన్నారు.

జగన్‌కు మళ్లీ కారాగారమే: పట్టాభి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనతోపాటు ఆయన ఆప్తులు చేసిన స్కాంలన్నీ ఆధారాలతో సహా బయటకు వస్తున్నాయి. జగన్ కేసులన్నీ కొలిక్కి వస్తుండటంతో ఆయన మళ్లీ శేష జీవితాన్ని కారాగారంలో వెళ్లదీయాల్సిందేనని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. శుక్రవారం ఆయన అనంతపురం పర్యటన సందర్భంగా మాట్లాడుతూ.. ఆయన ఆత్మగా భావించే విజయసాయిరెడ్డి పాదయాత్ర అనవసరం అని చెబుతున్నారన్నారు. జగన్ చేయబోయేది పాదయాత్ర కాదని కేవలం డ్రామా యాత్రలు మాత్రమే అన్నారు. అసెంబ్లీకి రారు.. జీతాలు మాత్రం కావాలి. అప్పుడు మిథున్‌రెడ్డి కంపెనీ ఖాతాలోకి డబ్బులు ఎలా పడ్డాయో విజయసాయి రెడ్డి చెబుతున్నారు. 2.0 అంటూ మళ్లీ వస్తామంటే ఎవరు నమ్మరన్నారు. డిజిటల్ బుక్కులు, డ్రామా బుక్కులు అన్నీ భ్రమలేనని మళ్లీ భరించే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన సందర్భంగా ఎన్ని కోట్ల పెట్టుబడులు, ఎన్ని ఉద్యోగాలు వస్తున్నాయో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సాగుతుండటంతో గూగుల్‌తో పాటు ఇతర దిగ్గజ కంపెనీలు క్యూ కడుతున్నాయన్నారు.

సేవా కార్యక్రమాలతో సంబరం

కేకు కోస్తున్న పూలనాగరాజు, శ్రీధర్‌చౌదరి, దగ్గుపాటిప్రసాద్ తదితరులు

పార్టీ శ్రేణులతో కలిసి టవర్ క్లాక్ వద్ద కేకు కట్ చేస్తున్న డాక్టర్ ఉమర్ ముక్తార్

దివ్యాంగ విద్యార్థులతో కలిసి కేకు కట్‌చేస్తున్న గౌస్‌మొయిద్దీన్

ఆత్మకూరు: ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్డు పంపిణీ చేస్తూ..

రాంనగర్: మంత్రి లోకేశ్ పుట్టిన వేడుకలను జిల్లా అంతటా నిర్వహించారు. కేకులు కోసి సంబరాలు చేసుకున్నారు. రాంనగర్‌లో జిల్లా తెదేపా కార్యాలయం వద్దకు తెదేపా శ్రేణులు భారీగా తరలివచ్చారు. జిల్లా అధ్యక్షుడు పూలనాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ కేకు కోసి అందరికీ తినిపించారు. అర్బన్ తెదేపా కార్యాలయంలో మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. బళ్లారి బైపాస్, రైల్వేస్టేషన్, గుత్తిరోడ్డులోని అన్న క్యాంటీన్లలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాంనగర్‌లో ఏపీ మాంసాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రకాశ్‌నాయుడు వేడుక నిర్వహించారు.

● **కమలానగర్:** జడ్పీ మాజీ ఛైర్మన్ చమన్ తనయుడు, నూర్‌బాష దూదేకుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఉమర్ ముక్తార్ ఆధ్వర్యంలో వేడుక ఘనంగా నిర్వహించారు. ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం టవర్ క్లాక్ వద్ద కేకు కోసి పంచిపెట్టారు. చేనేత జౌళీశాఖ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు కేక్ కట్ చేశారు.

● **ఆజాద్‌నగర్:** తపోవనంలోని 'ది రూరల్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్‌మెంట్ ట్రస్టు'- మానసిక వికలాంగ విద్యార్థుల సమక్షంలో వేడుక నిర్వహించారు. నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు గౌస్‌మొయిద్దీన్ పాల్గొన్నారు.

రుద్రంపేట: పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కేకు పంచారు.

ఆశ్రమంలో అన్నదానం

కమలానగర్: హౌసింగ్‌బోర్డులో మీనాక్షమ్మ సమ్మిళిత వికలాంగుల ఆశ్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్

అనంతపురం బ్రాంచి, అనంతపురం. ఫోన్ : 08554-244220

సీల్డ్ టెండర్లు మరియు వేలం

(SARFAESI చట్టం రూల్ 9(1) క్రింద నోటీసు)

SARFAESI చట్టంలోని సెక్షన్13(2) క్రింద బ్యాంక్ అధీకృత అధికారి డిమాండ్ నోటీసులను తే 20-02-2025 న రూ. 4,42,496/- (అక్షరములా నాలుగు లక్షల నలభై రెండు వేల నాలుగు వందల తొంభై ఆరు రూపాయిలు మాత్రమే) తేది 31-01-2025 నాటికి దర్మిలా వడ్డీ మరియు ఖర్చులతో చెల్లించవలసినదిగా 1) షేక్ మహబూబ్ పీరా, S/o. షేక్ అబ్దుల్ రెహమాన్, 2) షేక్ దిల్షాద్, W/o.షేక్ మొహబూబ్ పీరా వారికి నోటీసులు ఇచ్చియున్నారు. మరియు SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తే 02-06-2025 దీన ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్, అనంతపురం బ్రాంచి, అనంతపురం వారికి తనఖా పెట్టిన ఈ దిగువ సుదహరించిన స్థిరాస్థిని SARFAESI చట్టం సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ స్వాధీనం చేసుకున్నారు. మరియు "ఎక్కడ వున్నది అక్కడ, ఎలా వున్నది అలాగ" వేలం వేయుటకు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, అనంతపురం బ్రాంచి, అనంతపురం, ఫోన్ : 08554-244220 వద్ద **తేది 27-02-2026 ఉదయం 10-00** గంటలకు సీల్డ్ టెండరు మరియు బహిరంగ వేలం ద్వారా అమ్ముటకు ఈ దిగువ సంతకం చేసిన అధీకృత అధికారి నిర్ణయించినారు.

సీల్డు టెండర్లు ఓపెన్ చేయు తేది : 27-02-2026 శుక్రవారం ఉదయం 10-00 గంటలకు

సీల్డు టెండర్లు మరియు వేలం వేయు స్థలం : ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, అనంతపురం బ్రాంచి, అనంతపురం

తనఖా ఆస్థి వివరములు	బకాయి మొత్తం (రూ.) 31-12-2025 తేది నాటికి	రిజర్వు ధర రూ.	బయానా రూ. (EMD 10%)
అనంతపురం మున్సిపాలిటీ, సర్వే నెం. 130 పరిధిలో అనంతపురం, పాపంపేట, ఆజాద్‌నగర్‌లో పాత వార్డు నెం. 4, ప్రస్తుత వార్డు నెం. 6, పాత డోర్ నెం. 6/563, ప్రస్తుత డోర్ నెం. 6-557-5గాగల తీరుబండ ఇల్లు అయిన ఆస్థి. **హద్దులు :** తూర్పు : సాదిఖ్ వలీ గారి ఇల్లు, దక్షిణం : రోడ్డు, పడమర : ఎస్. సఫీ గారి ఇల్లు, ఉత్తరం : ఎస్. సఫీ గారి ఖాళీ స్థలం. **విస్తీర్ణం : 33.18 చ॥గజములు**	4,84,533/-	8,50,000/-	85,000/-

మరిన్ని వివరములకు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ వెబ్‌సైట్ www.vcbl.bank.in లింక్ నందు చూడవచ్చును లేదా అధీకృత అధికారి, అనంతపురం బ్రాంచి, అనంతపురం నందు బ్యాంకు పని వేళలలో సంప్రదించవచ్చును.
రిజర్వు ధరలో 10% బయానా మొత్తంగా ఆర్.టి.జి.ఎస్./నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, అనంతపురం బ్రాంచి, అనంతపురం నకు తేది 26-02-2026 సాయంత్రం 6-00 గంటల లోపు చెల్లించవలెను.
బ్యాంకుకు తెలిసిన/తెలియనటువంటి బాకీ/టాక్స్‌లు ఏమైనా ఉన్నట్లయితే వేలం ద్వారా కొనుగోలు చేసినవారు చెల్లించవలసి వుంటుంది. ఆ మొత్తాన్ని ఫైనల్ బిడ్‌కు జతచేయబడుతుంది.
వేలం విధానం మరియు నియమ నిబంధనల కొరకు అధీకృత అధికారి వారిని గానీ మరియు బ్యాంక్ వెబ్‌సైట్ www.vcbl.bank.in నందు గానీ సంప్రదించగలరు.

తేది : 23-01-2026, అనంతపురం **అధీకృత అధికారి, అనంతపురం బ్రాంచి**

మెరుగైన ఫలితాలు సాధించాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: రానున్న ఇంటర్ పరీక్షల్లో కళాశాల నుంచి మెరుగైన ఫలితాలను సాధించాలని జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి గురువయ్య శెట్టి సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి పరిశీలించారు. విద్యార్థులకు నిత్యం ప్రత్యేక తరగతులు నిర్వహించి వెనకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఫిబ్రవరి 26 నుంచి ప్రధాన పరీక్షలు ప్రారంభం కానున్న తరుణంలో విద్యార్థులకు మెలుకువలు నేర్పించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు వడ్డించారు.

ఫర్నిచర్ లైఫ్‌స్టైల్ ఎక్స్ పో ప్రారంభం

జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న నిర్వాహకులు

కమలానగర్, న్యూస్‌టుడే : అనంతపురం ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఫర్నిచర్ పాయింట్ సంస్థలు, ప్రాంప్ట్ ట్రేడ్ ఫేర్స్ ఎండీ ఉదయ్‌కుమార్ కలిసి ఫర్నిచర్ లైఫ్ స్టైల్ ఎక్స్ పోను శుక్రవారం జ్యోతి వెలిగించి ఘనంగా ప్రారంభించారు. ఈనెల 23 నుంచి 26 వరకు ఈ ఎక్స్ పో ఉంటుందని, 70శాతం తగ్గింపుతో అమ్మకాలు ఇస్తున్నామన్నారు. ఫర్నిచర్లు, సోపాలు 500 రకాలకు పైగా మోడల్స్ ఉన్నట్లు తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటలకు ఉంటుందని, అనంతపురం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ : 9361150255, 8825924372 నంబర్లను సంప్రదించాలన్నారు.

(c) eenadu

పనులు డొల్ల.. నాణ్యత కల్ల!

☛ పీఎంశ్రీ పాఠశాలల్లో అక్రమాలు
☛ నిర్మాణాలపై కొరవడిన పర్యవేక్షణ

ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత ప్రమాణాలు పెంపొందించడానికి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అత్యాధునిక వసతుల కల్పన ద్వారా నైపుణ్యాల అభివృద్ధి, నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం ద్వారా దేశ వ్యాప్తంగా పలు పాఠశాలలను ఎంపిక చేసింది. ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ) పథకం పేరిట ఈ పాఠశాలలకు నిధులు విడుదల చేసింది. పర్యవేక్షణ కొరవడి నాసిరకం పనులతో మమ అనిపిస్తున్నా పట్టించుకునే వారే కరవయ్యారు.

- న్యూస్‌టుడే, మదనపల్లె విద్య, సంబేపల్లె, కలకడ

కలకడలో మైదానం చదును చేస్తున్న పొక్లెయిన్

జిల్లాలో పీఎంశ్రీ పథకం కింద ఎంపిక చేసిన పాఠశాలల్లో బాల్యం నుంచే శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం మెరుగు పడేలా కెమిస్ట్రీ ల్యాబ్, మైదానాలు, కిచెన్ గార్డెన్ ఫెన్సింగ్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, రూఫ్ అండ్ హ్యాండ్ రెయిల్స్, సీడబ్ల్యూఎస్ఎన్ మరుగుదొడ్లు, కంప్యూటర్, లైబ్రరీ గదులు, సైన్స్ ల్యాబ్స్ వంటి వివిధ పలు రకాల పనులు చేపట్టాల్సి ఉంది. పాఠశాలల వారీగా నిధులు మంజూరు చేసి స్థానిక ప్రధానోపాధ్యాయులతో పాటు పాఠశాల పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణాలు నాణ్యంగా చేపట్టే విధంగా మార్గదర్శకాలను విడుదల చేశారు.

నాసిరకం ఆపై ప్రణాళికా లోపం..

■ మదనపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మైదానం అభివృద్ధికి రూ.5 లక్షలు మంజూరు చేయగా చుట్టూ పునాదితో ప్లాస్టింగ్ చేసి మధ్యలో మొరం మట్టి వేశారు. అయితే ఈ పనులు పూర్తయి మూడు నెలలు కాకుండానే ప్లాస్టింగ్ ఊడిపోతోంది. పనుల్లో నాణ్యత లోపం స్పష్టంగా కన్పిస్తోంది. రాళ్లు ఊడిపోయి విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. ఎత్తు పెంచడం వల్ల విద్యార్థులు మైదానంలోకి వెళ్లాలంటేనే ఇబ్బంది పడుతున్నారు. ■ సంబేపల్లె మండలంలో ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రయోగశాల కోసం ప్రతిపాదన పంపారు. ఇప్పటి వరకు అనుమతి రాలేదు. కాంపోనెంట్స్ కింద రూ.లక్ష నిధులు రాగా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు యూనీఫాం, శిక్షణకు, పాఠశాలలో నీటి ట్యాంకు, కుర్చీలు, ఇతర మౌలిక సదుపాయాలకు వినియోగించారు. ■ కలకడ మండలం ఏపీ మోడల్ స్కూల్‌లో ప్లే గ్రౌండ్ రూ.5 లక్షలు మంజూరు చేశారు. ఇంకా నిర్మాణ దశలోనే ఉంది. మట్టి పనులు పూర్తి చేయాల్సి ఉండగా పర్యవేక్షణ లేక పనులు పడకేశాయి.

విడుదలైన నిధుల వివరాలివి..

జిల్లాలో 39 పాఠశాలలను పీఎంశ్రీ కింద ఎంపిక చేశారు. వీటిలో 111 పనులకు రూ.467.40 లక్షలకు ప్రతిపాదనలు పంపారు. వీటిలో 91 పనులకు రూ.386 లక్షలు మంజూరయ్యాయి. అందులో రూ.381.30 లక్షలు విలువైన పనులు పూర్తి చేశారు. ఇంకా రూ.4.64 లక్షలు నిధులు ఎస్ఎంసీల పరిధిలో ఉంది.

నాణ్యతా లోపంపై చర్యలు తీసుకుంటాం

పీఎంశ్రీ పనుల్లో నాణ్యత లేకుంటే చర్యలు తీసుకుంటాం. కేంద్ర ప్రభుత్వం ఎంతో ఉన్నత లక్ష్యంతో బడుల్లో అత్యాధునిక మౌలిక వసతులు కల్పించాలన్న లక్ష్యంతో నిధులు మంజూరు చేసింది. గుత్తేదారులు నాసిరకం పనులు చేయకుండా హెచ్ఎం కమిటీ పర్యవేక్షించాలి. మైదానానికి మెట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. - సుబ్రహ్మణ్యం, డీఈవో

గణతంత్ర వేడుకలకు చింతపర్తి సర్పంచికి ఆహ్వానం

మహిత

చింతపర్తి (వాల్మీకిపురం), న్యూస్‌టుడే: మండలంలోని చింతపర్తి పంచాయతీ 2022-23 ఏడాదికి ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. ఈ మేరకు సర్పంచి అవ్వగారి మహితకు జనవరి 26వ తేదీన దిల్లీ ఎర్రకోటలో జరగనున్న 77వ గణతంత్ర దినోత్సవంలో పాల్గొనాలని కేంద్ర ప్రభుత్వం నుంచి ఆహ్వానం అందింది. దాదాపు రూ.2.50 కోట్ల నిధులతో చింతపర్తిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అత్యుత్తమంగా తీర్చిదిద్దారు. పంచాయతీ అభివృద్ధి సూచీలో చింతపర్తి ఉత్తమ పురస్కారాన్ని అందుకుంది. సర్పంచి మహిత మాట్లాడుతూ ఇంతటి అరుదైన గౌరవం దక్కడానికి కారకులైన సీఎం, ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య, చంద్రులపై శ్రీవారి ప్రభ

తంబళ్లపల్లె, (ములకలచెరువు), న్యూస్‌టుడే: తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో వెలసిన శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీవారు, శ్రీదేవి, భూదేవి సమేతంగా ఉదయం సూర్యప్రభ వాహనంపై, రాత్రి చంద్రప్రభ వాహనంపై పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. స్వామి వారిని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆగమ శాస్త్ర ప్రకారం శాస్త్రోక్తంగా తిరిచి ప్రధాన అర్చకులు కృష్ణప్రసాద్ భట్టర్, రమేష్ స్వామి బృందం సుప్రభాత సేవ, ప్రత్యేక పూజలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. మంగళవాయిద్యాలు, హరినామ సంకీర్తనలతో కోసువారిపల్లిలో ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్దఎత్తున నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆలయ సిబ్బంది నగేష్, కృష్ణమూర్తి, మురళీ, భక్తులు పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై శ్రీవారు

పేదింట.. సౌర వెలుగు

⏵ ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్లాంట్లు
⏵ జిల్లాలో 16,845 కుటుంబాలకు చేయూత

ఇంటిపై సౌర ఫలకాలు పరిశీలిస్తున్న ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, అధికారులు

వైకాపా ప్రభుత్వంలో విద్యుత్తు ఛార్జీల భారంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం పేదలకు వెసులుబాటు కల్పించడంపై దృష్టి సారించింది. గత ప్రభుత్వం ఉచిత విద్యుత్తు ఉపయోగించుకునే ఎస్సీ, ఎస్టీలను సైతం వివిధ కారణాలతో బిల్లులు చెల్లించాలని చెప్పడంతో అప్పట్లో వారు ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించిన కూటమి ప్రభుత్వం వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంది. అర్హులందరికీ ఉచిత విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించింది. తాజాగా వారందరికీ ఉచితంగా సోలార్ ప్లాంట్ మంజూరు చేయాలని నిర్ణయం తీసుకుంది. దీంతో ఆ శాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళికలు చేపట్టారు. జిల్లాలో 16,845 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో పనులు చేయడానికి అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారు. - న్యూస్‌టుడే, కంభంవారిపల్లి

ఒక్కో ఇంటికి 2 కిలోవాట్లు

ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యుత్ శాఖ అధికారులు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. కిలోవాట్‌కు రూ.56 వేలు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు. విద్యుత్‌శాఖ సిబ్బంది గ్రామాల వారీగా ఎస్సీ, ఎస్టీల ఎంత మంది ఉన్నారు, వారిలో నిబంధనలకు అనుగుణంగా ఉచిత విద్యుత్ పొందే లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారనే వివరాలను సేకరిస్తున్నారు. ఈ ప్రక్రియను తాజాగా పూర్తి చేశారు. జిల్లాలో అన్ని మండలాల పరిధిలో ఎంతమంది అర్హులున్నారని ఈ పథకం వర్తింపజేయాలన్న ఆదేశాలతో నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. సర్వేలో సౌర ఫలకలు ఏర్పాటు చేయడానికి అనువుగా ఉన్న ఇళ్లను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు.

త్వరలో ప్రారంభిస్తాం

ప్రభుత్వ ఆదేశాల అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్లాంట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇందుకు సంబంధించిన టెండరు ప్రక్రియ పూర్తయింది. త్వరలోనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా చర్యలు చేపడుతున్నాం.
- సోమశేఖర్‌రెడ్డి, విద్యుత్‌శాఖ ఎస్ఈ

జ్ఞాన భారతికి.. వసంత హారతి

సర్వ విద్యలకు ఆధారమైన వాగ్దేవి అవతరించిన రోజు... మాఘ మాసంలో ప్రారంభమయ్యే ప్రత్యేక పండగ వసంత పంచమి సందర్భంగా శుక్రవారం జిల్లావ్యాప్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నా, పెద్దా తేడాలేకుండా పుస్తకాలు, పెన్నులు అమ్మవారి దగ్గర పెట్టి పూజించారు. చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. సంగీత, నృత్య, సాహిత్యాలకు కూడా ఈ దేవియే మూలం కావడంతో నృత్యకేళి విలాసాలతో అమ్మవారిని స్తుతించారు.

శక్తి స్వరూపిణి ఆలయాల్లో జ్ఞాన సరస్వతిగా అమ్మ దర్శనమిచ్చారు. మదనపల్లెలోని కోర్టులో గంగమ్మ ఆలయంలో సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని చిత్రంలో చూడవచ్చు.
- న్యూస్‌టుడే, మదనపల్లె అర్బన్

పురమిత్ర.. ఎక్కడ?

పట్టణాల్లో లోపించిన అవగాహన

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణాలు, నగరాల్లో పురపాలక శాఖ అందించే వివిధ రకాల సేవలు, చెల్లింపులు, ఫిర్యాదుల నమోదుకు కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పురమిత్ర యాప్ డిజిటల్ వేదిక. పన్నుల చెల్లింపులు, ఫిర్యాదులు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, నీటి సరఫరా వంటి అంశాలకు సంబంధించి చరవాణి ద్వారానే ప్రజలు సేవలు పొందవచ్చని ప్రభుత్వం తెలిపింది. పౌర సేవలు పొందడానికి ఇకపై పురపాలక కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. ☛ పురపాలక ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి 'పురమిత్ర' యాప్‌కు రూపకల్పన చేశారు. అయితే తగిన ప్రచారం లేకపోవడంతో పూర్తి స్థాయిలో అమల్లోకి రావడం లేదు. ☛ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడంలోనే ముందుకు రావడం లేదు. గత తెదేపా ప్రభుత్వంలో ఈ-డిజిటల్ సేవలు అందుబాటులోకి తీసుకురాగా.. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటిని పక్కన పెట్టింది. దీంతో ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ☛ జిల్లాలోని పుంగనూరు, మదనపల్లె, రాయచోటి, బి.కొత్తకోట పురపాలికల్లో లక్షల మంది ప్రజలకు లబ్ధి చేకూర్చాల్సి ఉంది. అవగాహన లేమితో వందలకే పరిమితమైంది.

జిల్లాలో యాప్ వినియోగం ఇలా..

పురపాలక	డౌన్‌లోడ్	వినతులు	పరిష్కారం
పుంగనూరు	3,456	115	115
మదనపల్లె	7,150	643	630
బి.కొత్తకోట	3,100	142	142

● పనితీరు ఇలా..

పురమిత్ర యాప్‌ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించారు. ఫిర్యాదు వాయిస్ రూపంలో పంపినా అక్షరాల రూపంలో కన్పిస్తోంది. సమస్యలను ఫొటోలుగా తీసి పంపవచ్చు. సమస్యను యాప్‌లో పొందుపరిచిన వెంటనే సంబంధిత విభాగానికి చేరుతుంది. నిర్దేశిత గడువు లోగా సంబంధిత అధికారులు పరిష్కరించాల్సి ఉంటుంది. లేకుంటే ఉన్నతాధికారికి సమాచారం వెళ్తోంది.

ఏఏ సేవలంటే..

పురపాలక పరిధిలోని రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, అకౌంట్స్, పరిపాలన విభాగాల సేవలను పొందే అవకాశం ఉంది. యాప్ ద్వారా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధిదీపాలు, మురుగు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంది. జనన, మరణ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, పన్ను చెల్లింపులు, ట్రేడ్ లైసెన్సులు నవీకరణ వంటి సేవలను పొందవచ్చు. సమస్యను బట్టి మూడు రోజుల నుంచి 15-30 రోజుల గడువు లోగా పరిష్కరిస్తారు. ప్రజలు పంపిన సమస్యపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో చిత్రం తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. సమస్య అపరిష్కృత జాబితాలో చేరితే సంబంధిత అధికారిని బాధ్యుడిని చేస్తారు.

అద్దె ఇళ్లలోనే వారికి ఉగాది

ఒక్క లేఅవుట్‌లోనూ వంద శాతం లేదు

జిల్లాకు రూ.16.12 కోట్ల అదనపు సాయం

మదనపల్లె పట్టణం, గ్రామీణ, న్యూస్‌టుడే: ఉగాదికి రాష్ట్రంలో 5 లక్షల ఇళ్లు పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేయించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు లక్ష్యానికి అడ్డంకిగా తయారయ్యాయి. లేఅవుట్లలో సౌకర్యాల లేమితో నిర్మాణ పనులు ముందుకు సాగడంలేదు. రహదారులు, నీటి సమస్య మెజార్టీ కాలనీల్లో వేధిస్తోంది. నిర్మాణ సామగ్రి తరలించడానికి సరైన దారుల్లేవు. మరో వైపు చాలీచాలని నిధులతో నిర్మాణ పనులు పూర్తి చేయలేని లబ్ధిదారులు. ఇలాంటి అనేక సమస్యల నేపథ్యంలో అధికారులు లక్ష్యాలను ఎలా సాధిస్తారు.

కొండామర్రిపల్లె సమీపంలో పునాది దశలోనే ఆగిన నిర్మాణాలు

మౌలిక సదుపాయాలు కరవు

జిల్లాలో లేఅవుట్లు	369
నివేశన స్థలాలు	51,853
మంజూరైన ఇళ్లు	26,686
పూర్తయినవి	2,649

ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. ఎస్సీ, మైనార్టీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.70 వేలు ఆర్థికసాయం ప్రభుత్వం అందించింది. జిల్లాలో 6,815 మంది లబ్ధిదారులకు రూ.16.12 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులను అర్హులైన లబ్ధిదారులకు అందజేసి 2,649 ఇళ్లను పూర్తి చేశారు. జిల్లాలో 24 వేల ఇళ్లను ఉగాదికి పూర్తి చేయాల్సి ఉంది.

ఎక్కడెక్కడ ఎలా ఉన్నాయంటే..

● మదనపల్లె నియోజకవర్గంలో 65 లేఅవుట్లు ఏర్పాటు చేయగా చాలా వరకు గుట్ట ప్రాంతాల్లో ఉండటంతో లబ్ధిదారులు ఆసక్తి చూపలేదు. కొన్ని పునాదుల వరకు వచ్చి ఆగితే, ఇంకొన్ని గోడల వరకు, ఇంకొన్ని పైకప్పు వరకు వచ్చి ఆగిపోయాయి.

● గుట్టల్లో ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు సిమెంటు, ఇసుక, కమ్మీలు, ఇటుకలు తరలించాలంటే సరైన రహదారి సౌకర్యం లేదు. బాబుకాలనీ వెనుక భాగాన ఉన్న 4 లేఅవుట్లలో నేటికీ మౌలిక సదుపాయాలు కల్పించలేదు.

● మదనపల్లె పట్టణంలో 26 లేఅవుట్లు ఏర్పాటు చేసి 4,534 ఇళ్లు మంజూరు చేయగా, ఇందులో 1,364 పూర్తయ్యాయి. పోతబోలు లేఅవుట్లో 3,200 ఇళ్లు మంజూరు చేయగా ఇందులో 1,500 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. ● నీటి కొరత ఉండటంతో లబ్ధిదారులు రూ.600లు ఖర్చుపెట్టి ట్యాంకర్ల నీటిని కొనుగోలు చేసి నిర్మాణ చేపట్టారు. ఇక రోడ్లు నీటి వసతి కల్పించేందుకు తవ్వించిన బోర్లలో 10 పనిచేయడం లేదు.

మీకు తెలుసా

ఎక్స్‌పైరీ ఒక్కటే కాదు బ్రో

వినియోగదారులు కొనుగోలు చేసే పదార్థాల గడువు (ఎక్స్‌పైరీ) చూడకుండా కొనుగోలు చేస్తే నష్టపోతారు. సరకులను బట్టి ఎక్స్‌పైరీ, బెస్ట్ బిఫోర్, యూస్ టూ అని కూడా ఉంటాయి.

■ ఎక్స్‌పైరీ: కొనుగోలు చేసిన పదార్థాల వినియోగపు గడువును ఎక్స్‌పైరీ అంటారు. గడువు ముగిసిన తర్వాత అందులో బ్యాక్టీరియా పెరుగుతుంది. వివిధ రకాల మందులు, కాస్మోటిక్స్, సబ్బులు, షాంపూలు, తదితర వాటిపై ముద్రించిన తేదీని తప్పనిసరిగా చూడాలి.

■ బెస్ట్ బిఫోర్: ఆహార పదార్థాల పొట్లాలపై బెస్ట్ బిఫోర్ అనే పదం చూస్తుంటాం. ప్యాకెట్‌పై ముద్రించిన తేదీ వరకు అందులోని పోషకాలు, నాణ్యత, రుచి కలిగి ఉంటుందని అర్థం. బ్రెడ్లు, బిస్కెట్లు, ఇతర తినుబండారాలపై ఈ వివరాలు ముద్రిస్తారు.

■ యూస్ బై: ఆహార భద్రత నిబంధనల ప్రకారం వివిధ ఆహార పదార్థాలపై యూస్ బై అని ముద్రించి ఉంటుంది. అంతలోపే వీటిని వినియోగించాలి. పాలు, పెరుగు, మజ్జిగ, మాంసం, చేపలు, రెడీ టూ ఈట్ మీట్ మీల్స్, తదితర పాకెట్లపై వివరాలు నమోదు చేస్తారు. ఈ సమాచారం అందరికీ తెలియాల్సిందే.
- న్యూస్‌టుడే, లక్కిరెడ్డిపల్లె

స్వచ్ఛ రథం... వ్యర్థాల అంతమే పంతం

నేడు పీలేరు, మదనపల్లెలో ప్రారంభం

పల్లెల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను రూపుమాపేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. స్వచ్ఛ.. స్వర్ణ పంచాయతీలే లక్ష్యంగా తడి, పొడి చెత్త నిర్వహణ మెరుగుపరిచేందుకు కొత్త ప్రణాళికలను ప్రవేశపెడుతోంది. ఇప్పటికే ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నా పారిశుద్ధ్యం మెరుగుకావడం లేదు. దీంతో చాలా గ్రామాల్లో జల వనరులు, మురుగు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. వీటిని నిర్మూలించేందుకు ప్రభుత్వం స్వచ్ఛ రథాలను పల్లెలకు పంపించే కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా శనివారం పీలేరు, మదనపల్లె ప్రారంభించనున్నారు. గ్రామాలకు మాత్రమే ఈ రథాలను పంపనున్నారు.
- న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ, కంభంవారిపల్లె, పీలేరు గ్రామీణ

■ పైలట్ ప్రాజెక్టు కింద మదనపల్లె, పీలేరు మండలాలకు స్వచ్ఛరథాలను ఒక్కొక్కటిగా కేటాయించారు. తరువాత దశలవారీగా అన్ని మండలాలకు వీటిని విస్తరించి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దనున్నారు. ఈ వాహనాల ద్వారా ఇళ్ల నుంచి ప్లాస్టిక్, లోహపు వ్యర్థాలు, వస్తువులను ఇస్తే వారికి అవసరమైన నిత్యావసర సరకులను అందిస్తారు. దీంతో ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యల పరిష్కారానికి అవకాశాలున్నాయి. వీటి బాధ్యతలను ఆయా పంచాయతీలకు అప్పగించనున్నారు. ఈ వాహన డ్రైవర్‌కు మండల పరిషత్తు నుంచి వేతనం ఇవ్వనున్నారు.

12 రకాల నిత్యావసర వస్తువులు

ప్రజలు పాత వస్తువులను నిత్యావసర వస్తువులు తీసుకునేందుకు తొలూత పైలెట్ ప్రాజెక్టు కింద 12 రకాల వస్తువులు అందుబాటులో పెట్టారు. వస్తుమార్పిడి ఉద్దేశంగా సర్ఫ్ ప్యాకెట్లు, మినుములు, కొబ్బరినూనె, టూత్‌పేస్టు, షాంపూ ప్యాకెట్లు, టూత్ బ్రెష్‌లు, పెనులు, పెన్సిళ్లు ఇవ్వనున్నారు. అనంతరం డిమాండ్‌ను బట్టి వస్తువులు అందుబాటులోకి తీసుకురానున్నారు.

■ స్వచ్ఛరథం నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం నెలకు రూ.25 వేలు చొప్పున అందిస్తుంది. నిర్వాహకుడు కిలో పాత ఇనుముకు రూ.20, పాత పేపర్లకు రూ.15, పుస్తకాలకు రూ.10, అట్ట పెట్టెలకు రూ.10, స్టీలు వస్తువులకు రూ.20, ప్లాస్టిక్ సీసాలకు రూ.20, గాజు సీసాలకు రూ.2, అల్యూమినియం రూ.120 చొప్పున చెల్లించి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. పొడి చెత్త తీసుకుని దాని విలువకు తగ్గట్టుగా సరకులు ఇవ్వనున్నారు.

మీ భూమి.. ఆ మండలాలు కనిపించవేమి!

చౌడేపల్లె, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా పునర్విభజన జరిగి రోజులవుతున్నా. పూర్తిస్థాయిలో సమస్యలకు పరిష్కారం కనిపించడం లేదు. కొత్తగా జిల్లాలో కలిసిన చౌడేపల్లె, సోమల మండలాలు మీ భూమి పోర్టల్‌లో కనిపించడం లేదు. ఈ మేరకు రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిత్తూరు జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గంలోని సదుం, సోమల మండలాలు పీలేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోకి, చౌడేపల్లె, పుంగనూరు మండలాలు మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోకి వచ్చాయి. ప్రస్తుతం సోమల, చౌడేపల్లె మండలాలు అన్నమయ్య జిల్లాలోనూ, చిత్తూరు జిల్లాలోనూ కనపడక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ భూములపై తీసుకున్న రుణాలు రెన్యూవల్ చేయడానికి, అవసరాల నిమిత్తం క్రయ, విక్రయాలు జరపడానికి అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.


పోర్టల్‌లో కనపడని చౌడేపల్లె మండలం

మార్కెట్ విలువ భూమ్

☛ ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి ఉత్తర్వులు
☛ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో లెక్కింపు

ప్రభుత్వం భూముల మార్కెట్ ధరల విలువ పెంపుదలకు పచ్చజెండా ఊపింది. ఈ నెల 23వ తేదీ నుంచి సంయుక్త కలెక్టర్ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. ప్రధానంగా ఉమ్మడి జిల్లా పరిధిలోని 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో భూముల మార్కెట్ విలువలను రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు కలిసి లెక్కించనున్నారు. ప్రస్తుతం ఉన్న ధరలపై 10 నుంచి 40 శాతం వరకు మార్కెట్ విలువ పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.
- న్యూస్‌టుడే, రాయచోటి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువ పెంచడం ఇది రెండోసారి. గత ఏడాది ఫిబ్రవరిలో రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ విలువలు పెంచగా మళ్లీ ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుంచి అమలుకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే అత్యధికంగా విలువ ఉన్న ప్రాంతాల్లో తక్కువ మోతాదులో పెరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నారు.

◗ రాష్ట్రంలో జిల్లాల రీఆర్గనైజేషన్ తర్వాత భూముల మార్కెట్ విలువలు పెంచడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ప్రభావం పడే అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారు. వ్యవసాయ, నివాస స్థల, వాణిజ్య స్థలాలను కేటగిరీల వారీగా పరిగణించే అవకాశం ఉంది.
◗ ఈ నెల 23 నుంచి 31వ తేదీ వరకు పెంపు ప్రతిపాదనలు, ప్రాంతాల వారీగా ధరలు పెంపు, జిల్లా కమిటీ ప్రతిపాదన, పెంచిన ధరలను ఆయా సబ్ రిజిస్ట్రార్, రెవెన్యూ కార్యాలయాల్లో ప్రదర్శించడం, అభ్యంతరాలు స్వీకరించే పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఫిబ్రవరి 1 నుంచి పెంపు ధరలు అమలులోకి వచ్చేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
◗ జిల్లాలో మదనపల్లె, పీలేరు, రాయచోటి, పుంగనూరు, బి.కొత్తకోట, అంగళ్లు, వాల్మీకిపురం, కలికిరి ప్రాంతాల్లో భూముల ధరలు పెరగనున్నాయి.

పట్టణాల్లో పెరిగేదిలా..

◗ గత డిసెంబరు 29న రీఆర్గనైజేషన్‌లో భాగంగా రాజంపేట వైఎస్సార్ కడప, రైల్వేకోడూరు తిరుపతి జిల్లాలకు బదిలీ అయ్యాయి. జిల్లా కేంద్రం రాయచోటి నుంచి మదనపల్లెకు మార్పు చేశారు. రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, చిట్వేలి, పుల్లంపేట, రాజంపేట, సుండుపల్లి, మదనపల్లె, వాయల్పాడు, కలికిరి, పీలేరు, తంబళ్లపల్లె, బి.కొత్తకోట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను జిల్లా పరిధిలోనే ఉంచారు.
◗ మార్చి తర్వాత రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఆయా జిల్లాల పరిధిలోకి చేరనున్నాయి. ఈ కార్యాలయాల పరిధిలో భూములకు 1వ తేదీ నుంచి స్టాంప్ డ్యూటీ సెస్సు మరింత పెరగనుంది.

పండగలా మంత్రి లోకేశ్ పుట్టిన రోజు

రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిన రాయచోటి

రాయచోటి, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు జిల్లావ్యాప్తంగా శుక్రవారం పండగ వాతావరణంలో నిర్వహించారు.

రక్తదానం చేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ఊరూరా, వాడవాడలా పార్టీ శ్రేణులు అన్నదానం, రక్తదానం, ఆసుపత్రుల్లో పండ్లు పంపిణీ వంటి కార్యక్రమాలతో వేడుకగా నిర్వహించారు. రాయచోటిలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డితో పాటు 518 మంది తెదేపా నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు రక్తదానం చేయగా రాష్ట్రంలో కుప్పం తర్వాత రాయచోటి రెండో స్థానంలో నిలిచింది. దాతలకు మంత్రి పండ్లు, బెడ్లు, ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. మధ్యాహ్నం భోజన వసతి కల్పించారు. పార్టీ నియోజకవర్గ నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి, యువ నాయకుడు మౌర్యారెడ్డి, రాహుల్ రెడ్డి, అన్ని మండల శాఖల తెదేపా అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

కమ్మ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు కమ్మ/ నాయుడు కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', "కమ్మ/నాయుడు" కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (24 జనవరి 2026, శనివారం), రేపు (25 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైలను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91547 72006 91543 66099 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

• ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

చిన్నారుల వైద్యం.. కిట్టుతో సాధ్యం

పుంగనూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య అందిస్తున్నారు. ఆడుకుంటూ కింద పడి గాయపడినా, జలుబు, దగ్గు, చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తితే స్థానిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకెళ్లేవారు. ఇకపై అలాంటి ఇబ్బంది లేకుండా తక్షణ వైద్యం అందించేలా అవసరమైన మెడికల్ కిట్లను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం ద్వారా జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు కిట్లు చేరాయి.

కిట్టులో ఉన్న మందులు

జిల్లాలో వివరాలు..
- మండలాలు: 25
- ప్రాజెక్టులు: 9
- అంగన్‌వాడీ కేంద్రాలు: 1,463
- మినీ కేంద్రాలు: 329
- మూడేళ్లలోపు పిల్లలు: 36,517 మంది
- గర్భిణులు: 9,262 మంది
- బాలింతలు: 6,337 మంది

11 రకాల మందులు

ఒక్కో కిట్టులో 11 రకాల మందులు ఉన్నాయి. ఏ ఔషధం ఎలా, ఎంత మోతాదులో వినియోగించాలి అనే వివరాలు కిట్‌లోనే పొందుపరిచారు. వ్యాధి, మందు వివరాలు, ఇతర సూచనలను పేర్కొన్నారు. పిల్లల్లో జ్వరం, గాయాలు, కళ్ల ఎర్రబడటం, చెవి పోటు, దురదలు, గజ్జి, చేతులు శుభ్రం, దగ్గు, జలుబు, కలిగిన గాయాలు మొదలైన వాటికి మందులు కిట్టులో ఉన్నాయి. చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచారు.

ఎన్నో ప్రయోజనాలు..

ప్రభుత్వం సరఫరా చేసిన మెడికల్ కిట్‌తో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. పుంగనూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ప్రతి కేంద్రానికి కిట్లు సరఫరా చేశాం. వాటి వినియోగంపై కార్యకర్తలకు అవగాహన కల్పించాం. మారుమూల గ్రామాల్లో అనారోగ్యానికి గురైతే వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా చికిత్స అందించే అవకాశం ఉంటుంది. - రాజేశ్వరి, సీడీపీవో, పుంగనూరు

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే ధ్యేయం

పీలేరు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌బాబుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం మదనపల్లెలో వారానికి రెండు రోజులు తెదేపా జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌బాబు, మదనపల్లె, పీలేరు ఎమ్మెల్యేలు కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని ఎమ్మెల్యేలు కిశోర్‌కుమార్‌రెడ్డి, షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె, పుంగనూరు నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. మండలాల వారీగా సమస్యలు తెలుసుకున్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక కొందరు వైకాపా నాయకులు తెదేపాలో చేరారు, దీంతో నిజమైన కార్యకర్తలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. పార్టీ కోసం కృషి చేసిన వారిపై గతంలో అక్రమ కేసులు నమోదు చేశారని కొందరు తెలిపారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. పార్టీలో గ్రూపులు లేవని, అందరం కలిసి పని చేద్దామన్నారు. పార్టీ పదవుల్లో ఎమ్మెల్యేల ప్రమేయం లేదన్నారు. ప్రసాద్‌బాబు మాట్లాడుతూ వైకాపాను ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయిలో కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. బాధిత కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. అనంతరం కలెక్టర్ నిశాంత్‌కుమార్‌ను కలిసి జిల్లాలోని సమస్యలను వివరించారు. నాయకులు మధుబాబు, వెంకటేశ్, బాబుస్వామి, లక్ష్మన్న తదితరులు ఉన్నారు.

పరీక్షల విధుల నుంచి మినహాయించాలని వినతి

డీఈవో సుబ్రహ్మణ్యంకు వినతిపత్రం ఇస్తున్న ఎస్టీయూ, యూటీఎఫ్ నాయకులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల విధుల నుంచి 60 ఏళ్లు పైబడిన ఉపాధ్యాయులు, గర్భిణులు, చంటి పిల్లలున్న తల్లులు, దీర్ఘకాలిక వ్యాధులున్న, దివ్యాంగ ఉపాధ్యాయులను మినహాయించాలని ఎస్టీయూ, యూటీఎఫ్ నాయకులు శుక్రవారం డీఈవో సుబ్రహ్మణ్యానికి వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ.. పరీక్షకు ముందు, తర్వాత అరగంట చొప్పున విధులు నిర్వహించాలంటే ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతారన్నారు. గతేడాది పరీక్షల్లో, పేపర్లు దిద్దటం, ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి ఈఎల్ ఆర్జిత సెలవులు మంజూరు చేయాలన్నారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి మధుసూదన్, ఉపాధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి, మురళి, నాయకులు మోహన్‌యాదవ్, జాబీర్, రవిప్రకాష్, సుధాకర్‌నాయుడు ఉన్నారు.

ఆర్టీసీలో పదోన్నతులు వెంటనే కల్పించాలి

మాట్లాడుతున్న ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు

రాయచోటి, న్యూస్‌టుడే: ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లకు ఏడీసీ సీలుగా పదోన్నతులు కల్పించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు విమర్శించారు. శుక్రవారం రాయచోటిలోని నారాయణ కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులపై పనిఒత్తిడిని తగ్గించాలని, ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.వి.శివారెడ్డి, శ్రీనివాసరాజు, రాష్ట్ర కార్యదర్శి మహేశ్వర, రాష్ట్ర సంయుక్త రాజేష్, తిరుపతి జిల్లా కార్యదర్శి బి.ఎస్.బాబు, జోనల్ అధ్యక్షుడు వినోద్‌బాబు, జోనల్ కార్యదర్శి చెన్నారెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎంఎస్‌రావు, కార్యదర్శి పి.సూర్యమోహన్‌రాజు, కార్మికులు పాల్గొన్నారు. ● అనంతరం అన్నమయ్య జిల్లా ఎన్ఎంయూ గౌరవాధ్యక్షుడిగా మదనపల్లెకు చెందిన కోఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ విద్యాసాగర్‌నాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గణతంత్ర వేడుకలకు పక్కాగా ఏర్పాట్లు

ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న సబ్‌కలెక్టర్ కల్యాణి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి ఆదేశించారు. మదనపల్లె కేంద్రంగా తొలిసారి చేస్తున్న వేడుకలు మనందరం జరిగేలా చూడాలన్నారు. బెంగళూరు రోడ్డులోని బీటీ కళాశాల మైదానంలో పరేడ్ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. మార్చ్‌పాస్ట్ ట్రాక్ ఏర్పాటుకు పోలీసు అధికారుల సూచనలు తీసుకోవాలని ర.భ.శాఖ ఈఈ అరవిందాదేవికి సూచించారు. ప్రభుత్వ పథకాల స్టాల్స్ ఏర్పాటుపై దిశానిర్దేశం చేశారు. పురపాలక కమిషనర్ ప్రమీల, డీపీవో రాధమ్మ, డీఎల్‌డీవో అమర్‌నాథ్‌రెడ్డి, ఏఆర్ ఆర్ఐ పెద్దయ్య, రామకృష్ణ, సీఐ రఫీ, ఎస్ఐ దిలీప్‌కుమార్, ఆర్ఐ బాలసుబ్రహ్మణ్యం, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మృత్యుంజయేశ్వర ఆలయంలో సేవా టికెట్లు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: స్థానిక అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి ఆలయంలో సేవా టికెట్లు కొనుగోలు చేస్తేనే లోపలికి అనుమతి ఇస్తామని దేవాదాయ శాఖ అధికారులు శుక్రవారం పోస్టరు ఆవిష్కరించారు. 8 రకాల సేవలకు ధరలు నిర్ణయించారు. శనివారం నుంచి అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. దీన్ని అర్చకులు వ్యతిరేకించారు. అర్చనా వృత్తికి మండలంలోని తెల్లనీళ్ల పల్లె గ్రామం వద్ద 70 ఎకరాల భూమి కేటాయించారని, పరాధీనంలో ఉన్న భూమిని రక్షించి అప్పగించాలని కోరారు. తర్వాత టికెట్ పద్ధతిని అమలు చేయాలన్నారు. భూముల విషయం న్యాయస్థానంలో ఉందని, ప్రస్తుతం కమిషనర్ ఆదేశాలు అమలు చేయడమే లక్ష్యమని అధికారులు బదులిచ్చారు. మరోసారి ఆలోచించాలని అర్చకులకు ఒకరోజు గడవు ఇచ్చి సోమవారం నుంచి విధిగా సేవా టికెట్లు విక్రయించాలన్నారు. ఈవో రమణ, మాజీ ఈవో కమలాకర్ ఉన్నారు.

నేడు బహుజన లాయర్ల ఫోరం రాష్ట్ర సదస్సు

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: బహుజన లాయర్ల ఫోరం (బీఎల్ఎఫ్) రాష్ట్ర సదస్సు తిరుపతిలోని యూత్ హాస్టల్‌లో శనివారం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నాయకులు పేరాల జయచంద్ర, మోరా అజయ్‌కుమార్ తెలిపారు. ఉదయం పది గంటలకు న్యాయవాదుల సమస్యలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

సహాయనిధి.. పేదల పెన్నిధి

మదనపల్లెలో 492 మందికి రూ.4.03 కోట్లు

మదనపల్లె పట్టణం, కలికిరి, న్యూస్‌టుడే: ప్రమాదాల్లో కాళ్లు, చేతులు పోగొట్టుకున్న వారు.. అనారోగ్యంతో మంచానికే పరిమితమైన వారు.. వివిధ శస్త్రచికిత్సలు చేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలిచింది. ఒక్కో లబ్ధిదారుకు రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు సాయం అందుతుండటంతో పలువురు పేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నేరుగా ఇళ్లకు వెళ్లి.. : రూ.లక్షలు ఖర్చు పెట్టలేని పేదలు సహాయనిధి నుంచి ఆర్థిక సాయం పొంది వైద్య చికిత్సలు పొందుతున్నారు. మదనపల్లె నియోజకవర్గంలో ఇప్పటి వరకు 492 మంది లబ్ధిదారులకు రూ.4.03 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పార్టీలకు అతీతంగా అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించి సాయం అందిస్తున్నారు. లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను నేరుగా ఇళ్లకు వెళ్లి అందిస్తున్నారు.

లబ్ధిదారుకు సీఎంఆర్ఎఫ్ చెక్కు ఇస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

దరఖాస్తు వివరాలు..

లెటర్ ఆఫ్ క్రెడిట్: బాధితుడికి చికిత్స ప్రారంభించడానికి ముందే ఆసుపత్రి అంచనా వ్యయం ఆధారంగా సహాయం కోసం దరఖాస్తు చేసుకోవాలి.

రీయంబర్స్‌మెంట్: చికిత్స పూర్తయిన తర్వాత ఆసుపత్రి బిల్లుల ఆధారంగా ఖర్చు చేసిన మొత్తం తిరిగి పొందవచ్చు.

అవసరమైన పత్రాలు..

● సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు ఫారం ● రోగి ఆధార్ ● తెల్ల రేషన్‌కార్డు లేదా ఆదాయ ధ్రువ పత్రం. ● డిశ్చార్జి రిపోర్టు ● ల్యాబ్ రిపోర్టు, ఎక్స్‌రే, స్కాన్ రిపోర్టులు ● బ్యాంకు వివరాలు ● ఎమ్మెల్యే సిఫార్సు లేఖ.

రూ.లక్షకు పైగా ఇచ్చారు..

ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకున్నా. రూ.4 లక్షల వరకు ఖర్చు అయ్యాయి. ఆపరేషన్ చేయించుకున్న తర్వాత ముఖ్యమంత్రి సహాయనిధికి ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేసుకున్నాం. ప్రభుత్వం రూ.లక్షకు పైగా సాయం అందించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రుణపడి ఉంటా.

- లక్ష్మీదేవమ్మ, సప్తగిరినగర్

మందులు, మాత్రలు కొనుక్కున్నా..

అల్పాహార దుకాణం పెట్టుకుని కుటుంబాన్ని పోషిస్తున్నా. నాకు గుండె శస్త్రచికిత్స జరిగింది. సుమారు రూ.4 లక్షలు ఖర్చు అయ్యాయి. అప్పులు చేసి ఆపరేషన్ చేయించుకున్నాను. ప్రభుత్వం అందజేసే ముఖ్యమంత్రి సహాయనిధికి ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేస్తే రూ.61,444 వచ్చాయి. ఈ సొమ్ముతో అవసరమైన మందులు, మాత్రలు కొనుక్కున్నాను. - సింగ్

ఫిబ్రవరి 1న రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మదనపల్లెలోని జ్ఞానోదయ పాఠశాలలో ఫిబ్రవరి 1న మోహన్ చెస్ అకాడమీ, ఆల్ చిత్తూరు చెస్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు మోహన్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి చెస్ క్రీడాకారులు రానున్నట్లు చెప్పారు. విజేతలకు రూ.60 వేలు నగదు బహుమతి, 63 ట్రోఫీలు, 67 జ్ఞాపికలు, 50 పతకాలు గెలుచుకునే అవకాశం ఉందన్నారు. మదనపల్లె క్రీడాకారులకు 20 ప్రత్యేక బహుమతులు ఇస్తామన్నారు. చెస్ క్రీడాకారులు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 90081 90179ను సంప్రదించాలన్నారు.

పురిటి బిడ్డ తల్లిదండ్రులకు పిలుపు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మదనపల్లె మండలం బాలాజీ కాలనీ కోటవాండ్లపల్లె చర్చి వద్ద ఈనెల 9న పురిటి బిడ్డను వదిలి వెళ్లిన తల్లిదండ్రులు ఎవరైనా ఉంటే తగిన రికార్డులతో కార్యాలయానికి రావాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారిని హేమవతి తెలిపారు. పురిటి బిడ్డ ప్రసుత్తం శిశుగృహంలో ఉందన్నారు. 30 రోజులలోపు రాకపోతే చిన్నారిని అనాథగా ప్రకటించి ప్రభుత్వ షరతులు, నియమాల ప్రకారం మరొకరికి దత్తత ఇస్తామన్నారు. వివరాల కోసం శిశుగృహ మేనేజర్ 82470 83522, జిల్లా బాలల పరిరక్షణ అధికారి 70130 89364, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారి 94908 69638 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఫిబ్రవరి నుంచి డ్రోన్ పైలట్ల శిక్షణ

డ్రోన్ శిక్షణ గురించి చర్చిస్తున్న వర్సిటీ వీసీ నర్సింగరావు, రూసా సమన్వయకర్తలు

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ డ్రోన్ శిక్షణ కేంద్రంగా ఎదగనుందని, విద్యార్థులు, నిరుద్యోగులకు ఉపయోగపడేలా ఫిబ్రవరి నుంచి డ్రోన్ పైలట్ల శిక్షణ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు వర్సిటీ వీసీ ఆచార్య నరసింగరావు తెలిపారు. చిన్న, మధ్యస్థ తరగతి రోటర్‌క్రాఫ్ట్ వర్గం కింద రిమోట్ పైలట్ శిక్షణకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) నుంచి అనుమతులు లభించాయన్నారు. దీనిద్వారా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల్లో ముఖ్యమైన మైలురాయిని సాధించినట్లవుతుందని, ఈ ప్రాంతంలో ప్రముఖ డ్రోన్ నైపుణ్య అభివృద్ధి కేంద్రంగా వర్సిటీ నిలువనుందన్నారు. డీజీసీఏ ఆమోదించిన శిక్షణ 5-7 రోజుల వ్యవధిలో పూర్తవుతుందని, అభ్యర్థులకు పది సంవత్సరాల పాటు చెల్లుబాటయ్యే రిమోట్ పైలట్ సర్టిఫికేట్ అందజేస్తామన్నారు.

కార్యాచరణ సామర్థ్యం.. డ్రోన్ నావిగేషన్, గగనతల నిబంధనలు, భద్రతా సమ్మతి, అత్యవసర నిర్వహణ, మిషన్ ప్లానింగ్‌లో కార్యాచరణ సామర్థ్యాన్ని నిరుద్యోగులు పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి శిక్షణకు ఎంపిక చేసిన కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కింద ఎస్వీయూ అధికారిక శిక్షణ భాగస్వామి అయిన పి.బి.సి. ఏరోహబ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ప్రణవ్‌కుమార్ చిట్టే, రితేష్ కుమార్ సింగ్, వైస్-ఛాన్సలర్‌కు డీజీసీఏ ఆమోద పత్రాన్ని వ్యక్తిగతంగా అందజేశారు. రూసా సమన్వయకర్తలు కె.వి.సుచరిత, ఎం.బాలాజీ, సీఈవో వంశీ రాయల్ హాజరయ్యారు.

కన్యకాపరమేశ్వరికి ముత్యాల ఆభరణాలు

బి.కొత్తకోటలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ముత్యాల కవచం, గజమాలను పట్టణానికి చెందిన వ్యాపారి రావూరి రాజేంద్రప్రసాద్, కుటుంబ సభ్యులు కానుకగా అందజేశారు. రూ.లక్షకు పైగా విలువైన అభరణాలను శుక్రవారం రాత్రి ఆలయ కమిటీ సభ్యులకు ఇచ్చారు. వసంత పంచమి సందర్భంగా ఆభరణాలను అమ్మవారికి అలంకరించారు. - న్యూస్‌టుడే, బి.కొత్తకోట

పురిటికొచ్చి తల్లి.. కడుపులోనే బిడ్డ మృతి

ప్రైవేటు ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన

రాయచోటి, న్యూస్‌టుడే: కాన్పు కోసం ఆసుపత్రికి వచ్చిన నిండుగర్భిణి తీవ్ర రక్తస్రావం కావడంతో మృతిచెందిన ఘటన రాయచోటి పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చోటుచేసుకుంది. పెద్దమండెం మండలం చింతమానివారిపల్లెకు చెందిన వెంకటరమణ భార్య ఈశ్వరమ్మ(33) ప్రసవ నొప్పులతో రాయచోటిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో గురువారం రాత్రి చేరారు. ఆమెను పరీక్షించిన వైద్యులు గర్భంలోనే పసికందు మృతి చెందిందని, తొలగించేందుకు శస్త్రచికిత్స చేయాల్సి వస్తుందని బంధువులకు తెలిపి ఆపరేషన్ చేసి బిడ్డను తీశారు. ఆ సమయంలో తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమెను వెంటనే తిరుపతికి తరలించాలని వైద్యులు సూచించారు. అంబులెన్సులో తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే తల్లీబిడ్డ ప్రాణాలు పోయాయంటూ వారు తిరిగి అంబులెన్సును రాయచోటిలోని ఆసుపత్రి వద్దకు తీసుకొచ్చి ఆందోళనకు దిగారు. ఆసుపత్రి యాజమాన్యం వారికి అందించిన వైద్య సేవలను వివరించి తమ తప్పు ఏమీలేదని తేల్చిచెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది. మృతురాలికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని బంధువులు తెలిపారు. ఆపరేషన్ సమయంలో ఎలాంటి పొరపాటు జరగలేదని ఐదో కాన్పు కావడంతో ప్రాణాపాయం ఉంటుందని ముందే మృతురాలి బంధువులకు సమాచారం ఇచ్చామని వైద్యులు తెలియజేశారు.

ఆసుపత్రి ఎదుట రోదిస్తున్న మృతురాలి బంధువులు

ఆవుదూడపై లైంగిక దాడి

ములకలచెరువు, న్యూస్‌టుడే: ఆవుదూడపై మైనర్ లైంగిక దాడికి పాల్పడిన ఘటన అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండలంలో వెలుగు చూసింది. శుక్రవారం సంబంధిత వీడియో సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేసింది. బురకాయలకోట గ్రామంలో 17 ఏళ్ల లోపు వయసు ఉన్న నలుగురు బాలురు అయిదు రోజుల క్రితం ఓ ఆవు దూడను గ్రామ శివారుకు తీసుకువెళ్లారు. ఒకరు అత్యాచారానికి పాల్పడగా, మరొకరు వీడియో తీశారు. మరో ఇద్దరు అక్కడే ఉన్నారు. వీడియోను తమ స్నేహితులకు పంపించగా వైరల్ అయ్యింది. విషయం తెలుసుకున్న గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి హిందూ సంఘాల సభ్యులు గ్రామానికి చేరుకొని ఆందోళన చేపట్టారు. పోలీసులు నలుగురు బాలురను అదుపులోకి తీసుకొని ములకలచెరువు ఠాణాకు తరలించి విచారిస్తున్నారు. గ్రామంలో హింసాత్మక ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

వ్యక్తిగత కారణాలతో గన్‌మ్యాన్ ఆత్మహత్య

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ గన్‌మ్యాన్ చెన్నారెడ్డి (32) వ్యక్తిగత కారణాలతో గురువారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మదనపల్లె డీఎస్పీ మహేంద్ర తెలిపారు. శుక్రవారం చెన్నారెడ్డి మృతిపై దర్యాప్తు చేశారు. తోటి సీఆర్పీఎఫ్ జవాన్లు, చెన్నారెడ్డి బంధువులతో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ.. ఉద్యోగరీత్యా ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. అందరితో సరదాగా ఉండేవారని, ఆర్థిక ఇబ్బందులు కూడా లేవన్నారు. వ్యక్తిగత కారణాలతో మృతి చెందినట్లు భావిస్తున్నట్లు చెప్పారు. పుంగనూరు అర్బన్, రూరల్ సీఐలు సుబ్బరాయుడు, రాంభూపాల్, ఎస్సైలు అన్వర్‌బాషా, కేవీ రమణ ఉన్నారు.

పారిశ్రామిక, నైపుణ్యాభివృద్ధికి శ్రీసిటీతో ఎంవోయూ

అవగాహన ఒప్పందం చేసుకుంటున్న శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డి, ఏపీకేరెడ్డి తదితరులు

శ్రీసిటీ(వరదయ్యపాలెం), న్యూస్‌టుడే: అంతర్జాతీయ పారిశ్రామిక పోటీ ప్రపంచంలో ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాలు, మన్నిక సామర్థ్యమే ఆ దేశ ప్రతిష్ఠ, గుర్తింపును నిర్దేశిస్తాయని భారతీయ ప్రమాణాల బ్యూరో, ఏపీ జాయింట్ డైరెక్టరు ఏ.సాయికౌశిక్ అన్నారు. శ్రీసిటీ, ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజస్ ఇండియా(ఎఫ్ఎస్ఎంఈ), భారతీయ ప్రమాణాల బ్యూరో(బిస్) సంయుక్త ఆధ్వర్యంలో పరిశ్రమల్లో జాతీయ నాణ్యత ప్రమాణాల ఆచరణను ప్రోత్సహించే దిశగా శుక్రవారం శ్రీసిటీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో నాణ్యత ప్రమాణాల ప్రాముఖ్యత, ఎంఎస్ఎంఈలు, సాంకేతిక ప్రమాణాలు, క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్లు, ఐఎస్ఐ నిబంధనలపై అవగాహన కల్పించారు. అనంతరం దక్షిణ భారత దేశంలో పారిశ్రామికాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, చిన్న, మధ్య తరహా పరిశ్రమల భాగస్వామ్యం పెంపు లక్ష్యంగా శ్రీసిటీ ఎఫ్ఎస్ఎంఈ ఇండియా మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డి, ఎఫ్ఎస్ఎంఈ జాతీయ అధ్యక్షుడు ఏపీకే రెడ్డి ఎంవోయూపై సంతకాలు చేశారు.

జేఈఈ మెయిన్స్‌కు 2,076 మంది హాజరు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: తిరుపతిలోని రెండు కేంద్రాల్లో శుక్రవారం జరిగిన జేఈఈ మెయిన్స్ సెషన్ వన్ పరీక్షలకు మొత్తం 2,111 మంది విద్యార్థులకుగాను 2,076 మంది హాజరయ్యారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తిరుపతి సమన్వయకర్త టి.కైలాస్‌నాథ్ తెలియజేశారు.

పీఎం స్వానిధి లక్ష్యాల పూర్తికి కృషి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: పీఎం స్వానిధి 2.0 లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సీఎంఎం మధుసూదనరెడ్డి అన్నారు. శుక్రవారం క్రెడిట్ కార్డులు అందజేశారు. చిరువ్యాపారులు వ్యాపారాలను మరింత వృద్ధి చేసుకునేందుకు ఈ పథకం దోహదం చేస్తుందన్నారు. ఆర్పీలు పట్టణంలోని వ్యాపారులకు పథకంపై అవగాహన కల్పించి లక్ష్యాలు చేరుకోవాలన్నారు. సమావేశానికి ఇండియన్ బ్యాంకు మేనేజరు సుకుమార్, సీవోలు భానుప్రకాశ్, శారద పాల్గొన్నారు.

సాంప్రదాయ పద్ధతిలో దేవరెద్దు అంత్యక్రియలు

ఊరేగింపుగా తీసుకెళ్తున్న గ్రామస్థులు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మండంలోని సత్యప్రమాణాలకు నిలయమైన రాజనాల బండకు మండలంలోని పలు ప్రాంతాల నుంచి మూడు దేవరెద్దులు వస్తుంటాయి. వీటిలో కాగతి పంచాయతీ పెద్దూరు దేవరెద్దు అనారోగ్యంతో శుక్రవారం మృత్యువాత పడింది. 18 ఏళ్లపాటు సేవలు అందించిన ఎద్దు మృతదేహానికి సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు. పుట్టినిల్లు గాజులవారిపల్లెకు రెడ్డెప్ప, గ్రామస్థులు సారె తీసుకువెళ్లారు. పెద్దూరు గ్రామస్థులు స్వాగతం పలికారు. అనంతరం పల్లకీలో ఊరేగించి చింతతోపులో ఖననం చేశారు. పలు ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

శాఖల సమన్వయంతో రథసప్తమి వేడుకలు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తితిదే, పోలీసు, విజిలెన్స్ విభాగాల సమన్వయంతో శ్రీవారి రథసప్తమి వేడుకలు విజయవంతం చేయాలని ఎస్పీ సుబ్బరాయుడు, తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో జరిగే అన్ని వాహనసేవలు ఒక్కరోజులో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నందున మరింత నిఘా అవసరమని గుర్తుచేశారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చక్రస్నానం సందర్భంగా కోనేరు ప్రాంతంలో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తులు వచ్చి.. వెళ్లేందుకు వీలుగా మార్గాలు ఏర్పాటు చేయాలన్నారు. అదనపు ఎస్పీలు రవి మనోహరాచారి, రామకృష్ణ, నాగభూషణం, శ్రీనివాసులు, శ్రీనివాసరావు, వెంకటరాముడు, డీఎస్పీలు పాల్గొన్నారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్కం. ✆ 9050130793.

TO LET

3 Bed Room House on 2nd Floor with All Facilities, Location: Near Saraswati Sishu Mandir, Railwaycolony, Tirupati ✆ 99123 41800

JOBS

WANTED female hostel incharges qualification any Degree, Age limit: 25 to 45 years, Salary upto: 15000/-. working location: Master Minds College, Tirupati. Contact: 89781 80843.

Wanted Pre-Primary, Primary & High School Teachers for a Reputed School in Mangalam, TPT ✆ 8179467247.

Medical Representatives To Sumana Herbocetials for Both Rayalaseema & Telangana Req: Urgently. Qua: Degree P/F Fluent at Talking Whatsapp: 984914 7330/ 97015 17412.

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్ / మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్, క్లర్క్ లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆ 7659988728.

PRIMARY TEACHERS all Subjects, ఆయాలు, వాచ్‌మెన్ కావలెను. శ్రీ మాతృశ్రీ హైస్కూల్, రైల్వేకాలనీ, తిరుపతి. ✆ 9440729853.

M.S. హాస్పిటల్, తిరుపతిలో GNM/ B.Sc నర్సులు, DMO's, ఆయాలు, వార్డుబాయిస్, వాచ్‌మెన్, కుక్ కావలెను. ✆ 99490 85759, 98492 84543.

USAలో 2Y బాబును చూసుకోవడానికి వీసా కల్గిన ఆడ కేర్ టేకర్ కావలెను. జీతం+ భోజనం+ ఉచిత వసతి ✆ 9246998571, 9246999571

తిరుపతిలో మెడికల్ ల్యాబ్ టెక్నీషన్స్ కావలెను. Q: DMLT, B.Sc, MLT+ పారా మెడికల్ బోర్డ్ రిజిస్ట్రేషన్. 9030967624, 9492693382.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

DRIVERS

కరెంటు స్తంభాల లారీలు నడుపుటకు చిత్తూరు, నెల్లూరు, కడప ప్రాంతాలలో అనుభవం కలిగిన డ్రైవర్లు/ క్లీనర్లు కావలెను. Ph: 9849047522.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/- Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాయచోటి

• రాయచోటి • పీలేరు

తరిగొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి

నారసింహుడికి వైభవంగా పూజలు

గుర్రంకొండ, న్యూస్‌టుడే: తరిగొండ శ్రీలక్ష్మీనరసింహస్వామికి శ్రీపంచమి సందర్భంగా వైభవంగా పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉభయ దేవేర్లతో కొలువైన నరసింహునికి పట్టువస్త్రాలు, ప్రత్యేకాభరణాలతో అలంకరించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణ, భక్తుల గోవిందనామస్మరణల మధ్య ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఉమామహేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకాలు

గాలివీడు, న్యూస్‌టుడే: స్థానిక మండలంలోని గండిమడుగు క్షేత్రంలో ఉమామహేశ్వరస్వామికి అభిషేకాలు నిర్వహించారు. పాలేటమ్మ, నాగముణెమ్మ, అంజన్న, నవగ్రహాలు, అక్కదేవతల ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఉదయం నుంచి ఆలయానికి చేరుకొని నీటి మడుగులో పుణ్యస్నానాలు చేసి ప్రదర్శన అనంతరం మొక్కులు తీర్చుకున్నారు. వ్యాధిగ్రస్తుల కోసం అర్చనలు చేశారు

అలంకరణలో మూలవిరాట్

ముందే ఇరుకు.. అడ్డంగా స్తంభం

విద్యుత్తు శాఖ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు ఇబ్బందిగా మారుతోంది. రోడ్డుకు అడ్డంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కొత్తపేటలోని గంగిశెట్టి వీధి చివరిలో దారికి అడ్డంగా విద్యుత్తు స్తంభం ఉంది. ఓ వైపు కరెంటు స్తంభం మరో వైపు తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. మలుపు నుంచి వచ్చే బైకులు, ఆటోలకు నిత్యం అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళ పరిస్థితి మరింత అధ్వానంగా ఉండటంతో విద్యుత్ స్తంభాన్ని వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, రాయచోటి పట్టణం

కంకర వేశారు.. రోడ్డు మరిచారు

మండలంలోని నడిమికండ్రిక పంచాయతీ పేరంపల్లె-మొటుకు రహదారి వయా బండమీద ఇండ్లు మార్గంలో కంకర పరిచి తారు వేయడం మరిచారు. మూడేళ్లుగా ఈ కంకరలో వాహనాలు నడపలేక, నడిచి వెళ్లలేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. రెండు కిలో మీటర్ల మేర రహదారి ఇలా కంకరతోనే ఉంది. అప్పట్లో నియోజకవర్గ అభివృద్ధి నిధులతో రహదారి నిర్మించి తారువేయకుండా వదిలేశారు. ఉన్నతాధికారులు చొరవతీసుకుని మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గుర్రంకొండ

మునిగేలా.. మురుగు కాలువ

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇందిరానగర్‌లోని సుధాసుధీర్ వీధి ఎగువన మురుగు కాలువపై మూత ఏర్పాటు చేయలేదు. పక్కనే వేస్తున్న చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువలో పడి మురుగు ముందుకు కదలక పేరుకుపోతోంది. ఫలితంగా వ్యర్థ నీరంతా రోడ్డుపై పారుతూ దుర్వాసన వస్తోంది. ఇక్కడ పాదచారులు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

నిర్లక్ష్యానికి.. నిలువుటద్దం

కలికిరి, న్యూస్‌టుడే: పంచాయతీలోని దళితవాడ వద్ద గత పదేళ్ల కిందట న్యాప్‌కిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆ సమయంలో ఇక్కడ తయారు చేసే న్యాప్‌కిన్‌లు ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు పంపిణీ చేసేవారు. ప్రస్తుతం తయారీ కేంద్రాన్ని జిల్లా కేంద్రానికి మార్చుచేయడంతో ఇక్కడి భవనం నిరుపయోగంగా మారింది. దీంతో ఈ కేంద్రానికి సంబంధించిన భవనం నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా దర్శనమిస్తోంది.

పశువుల బీమాకు రాయితీ

కంభంవారిపల్లి (న్యూస్‌టుడే): రాయితీతో పశువులపై బీమా పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి సాధిక్ అన్నారు. శుక్రవారం మండలంలోని జిల్లేళ్లమంద, గర్నిమిట్ట గ్రామాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ప్రభుత్వం పాడి రైతులను ఆదుకోవడానికి గడ్డి విత్తనాలు, దాణా పంపిణీ చేస్తుందని తెలిపారు. పశువులకు చికిత్స చేసి, మందులు పంపిణీ చేశారు.

పీఎం స్వనిధి లబ్ధిదారులకు క్రెడిట్ కార్డుల పంపిణీ

రాయచోటి పట్టణం: వీధి విక్రయదారులకు ఇచ్చే క్రెడిట్ కార్డులు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని మెప్మా పీడీ లక్ష్మీదేవి సూచించారు. స్థానిక మెప్మా కార్యాలయం నందు వీధి విక్రయదారుల సమావేశం నిర్వహించారు. క్రెడిట్ కార్డులో తీసుకున్న రుణం ఖచ్చితమైన సమయానికి చెల్లించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమం కోసం అనేక రకాల పథకాలు ఇస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో 318 మంది లబ్ధిదారులకు రూ.85 లక్షల 45 వేల మెగా చెక్కును అందజేశారు. అలాగే ఐదు మందికి క్రెడిట్ కార్డులు పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ రవి, సీఎంఎం అబ్బాస్ అలీ ఖాన్, పలువురు బ్యాంకు మేనేజర్లు, మెప్మా సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

మంత్రి నాదెండ్ల మనోహర్‌ను సన్మానిస్తున్న పీలేరు జనసేన ఇన్‌ఛార్జి బెజవాడ దినేష్

జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

గుర్రంకొండ, న్యూస్‌టుడే: నూతనంగా ఏర్పడిన మదనపల్లె(అన్నమయ్య) జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని జనసేన పీలేరు నియోజకవర్గ బాధ్యుడు బెజవాడ దినేష్ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కోరారు. శుక్రవారం ఆయన మంత్రిని కలిసి జిల్లా ప్రకటించినందుకు కృతజ్ఞతలు చెప్పారు. రహదారులు, అభివృద్ధి, పారిశ్రామికవాడ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జనసేన నేతలు తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లిలో సంబరాల్లో నాయకులు ◆ రాజంపేట పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు ఎస్.ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో

ఘనంగా లోకేశ్ జన్మదిన వేడుకలు

రాయచోటి, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదినోత్సవాన్ని శుక్రవారం రాయచోటిలో ఘనంగా నిర్వహించారు. మంత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డితో పాటు 518 మంది తెదేపా నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు రక్తదానం చేశారు. నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మౌర్యారెడ్డి, రాహుల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **కలకడ:** మంత్రి నారాలోకేశ్ జన్మదినాన్ని తెదేపా నాయకులు మండల కేంద్రమైన కలకడలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సింగల్ విండో అధ్యక్షుడు వెంకట్రమనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌నాయుడు, నాయకులు బీవీస్వామి, వెంకట్రమణ తదితరులు ఉన్నారు. **పీలేరు:** నారా లోకేష్ జన్మదిన వేడుకలను తెదేపా నేతలు శుక్రవారం పీలేరులో నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** మంత్రి నారాలోకేశ్ విద్యావ్యవస్థను ఉన్నతంగా తీర్చిదిద్దారని మర్రిపాడు తెదేపా సీనియర్ నాయకుడు జయసూర్య అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ చౌడేశ్వరీ వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. **గుర్రంకొండ:** విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు శుక్రవారం స్థానిక తెదేపా మండల శాఖ అధ్యక్షుడు నాయిని జగదీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. **లక్కిరెడ్డిపల్లె:** మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని శుక్రవారం లక్కిరెడ్డిపల్లె ఏఎంసీ ఛైర్మన్ షఫీనాయక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. **సంబేపల్లె:** రాష్ట్రాన్ని ప్రగతి వైపు పరుగులు పెట్టిస్తున్న విజన్ ఉన్న నాయకుడు మంత్రి లోకేశ్ అని రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ ఛైర్మన్ నాగేశ్వర నాయుడు అన్నారు. రాయచోటి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మట్లి శ్రీనివాసుల నాయుడు తదితరులు పాల్గొన్నారు. **మర్రికుంటపల్లె(కలికిరి):** కొత్తగజ్జలోల్లపల్లె, మర్రికుంటపల్లె గ్రామాల్లో రాష్ట్ర జంగమ సంక్షేమ సంఘం కార్పొరేషన్ ఛైర్మన్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తెదేపా నాయకులు మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.

కేక్ కోస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాష్ట్రస్థాయి స్పెల్‌బీ పోటీలకు చింతపర్తి విద్యార్థినులు

చింతపర్తి (వాల్మీకిపురం), న్యూస్‌టుడే: మండలంలోని చింతపర్తి మోడల్ ప్రైమరీ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న హర్షిణి, రెండో తరగతి చదువుతున్న దేవికలు రాష్ట్రస్థాయి స్పెల్‌బీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం.నారాజు శుక్రవారం తెలిపారు. ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన డబ్ల్యూపీఎస్ (వరల్డ్ పవర్ ఛాంపియన్ షిప్) పోటీల్లో జోనల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 28న జిల్లా కేంద్రమైన కడపలో 8 జిల్లాకు చెందిన విద్యార్థులు (ఇంగ్లిష్ స్పెల్లింగ్) స్పెల్‌బీ పోటీల్లో పాల్గొన్నారు. ఈ నెల 31న విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి స్పెల్ బీ పోటీల్లో పాల్గొననున్నట్లు ఆంగ్ల శిక్షణ ఉపాధ్యాయురాలు శశికళ తెలిపారు. విద్యార్థినులను శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం యల్లప్ప, వనజ, అనురాధ, మల్లికార్జున తదితరులు అభినందించారు.

హర్షిణి, దేవిక

నట్టల నివారణ మందులు పంపిణీ.. రామాపురం, న్యూస్‌టుడే: మండలంలోని రాచపల్లె పంచాయతీలో బాలిరెడ్డిగారిపల్లెలో శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహించినట్లు ఉపసంచాలకులు మాలకొండయ్య అన్నారు. కార్యక్రమంలో పశువైద్య అధికారి సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తీర్ణత శాతం పెంచాలి.. రామాపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తీర్ణత శాతం పెంచాలని జిల్లా దేవాదాయశాఖ అధికారి విశ్వనాథ్ అన్నారు. ప్రభుత్వం విద్యకు అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పుష్పలత, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

ముందుగానే గుర్తిస్తే అధిక దిగుబడులు.. లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మామిడి తోటల్లో పూత దశలోనే సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు పొందవచ్చని మండల ఉద్యానశాఖ అధికారిణి సింధూరి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని దప్పేపల్లె పంచాయతీలోని మామిడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

పాడి రైతుకు వెన్నుదన్ను

✦ రూ. 288 ప్రీమియంతో రూ. 30 వేల బీమా

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ రైతుకు వెన్నుదన్నుగా నిలిచేందుకు శ్రీకారం చేపట్టింది. రైతు బీమా సంస్థకు రూ. 288 చెల్లిస్తే, పాడిపశువులు మృతి చెందినప్పుడు రైతులకు రూ.30 వేలు అందించి ఆదుకోవడానికి కసరత్తు ప్రారంభించింది. ఈ పథకంలో 85 శాతం ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుంది. రైతు వాటా 15 శాతం చెల్లిస్తే ఈ పథకం వర్తిస్తుంది.

పీలేరు మండలంలో పశువులకు చికిత్స చేస్తున్న అధికారులు

ఎవరెవరికి..

జీవనాధారంమైన పాడిపశువులు అకాల మరణంతో రైతులు నష్టపోకుండా ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ఈ పథకం అమలవుతోంది. పాడి పశువులున్న రైతులందరూ ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెంది దారిద్ర్య రేఖకు దిగువనున్న రైతులు ఈ పథకానికి అర్హులు. ఒక కుటుంబానికి గరిష్ఠంగా 10 పశువులకు బీమా చేసుకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది.

జిల్లాలో పశుసంపద వివరాలు	
ఆవులు	2,87,713
గొర్రెలు	14,59,985
మేకలు	2,24,068
గేదెలు	21,440

పరిహారం ఇలా..

ఒక సారి ప్రీమియం చెల్లిస్తే 3 సంవత్సరాల బీమా అందుతుంది. మేలు జాతి పాడి పశువులకు రూ.30 వేలు, నాటు జాతి పాడి పశువులకు రూ.15 వేలు ఆర్థిక సాయం అందించి ఆర్థికంగా భరోసానిస్తుంది.

దరఖాస్తు విధానం

సమీపంలోని పశువైద్యశాలల, స్వర్ణ గ్రామం ద్వారా ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. పశువులు బీమా సంస్థ ఏజెంటు, పశువైద్యుడి సమక్షంలో బీమా పత్రాలను జారీ చేస్తారు. పాడి పశువులు ప్రమాదాలు, వ్యాధుల కారణంగా మృతి చెందితే రైతులకు సత్వర పరిహారం అందుతుంది. ఈ పథకానికి అర్హులు. జనవరి 19 నుంచి 31 తేదీ వరకు అవకాశం ఉంటుంది.

పీలేరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఏబీవీపీ, ఆపస్ సంఘాలు

సుభాష్ చంద్రబోస్ యువతకు ఆదర్శం

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: దేశ ప్రజల కోసం ప్రాణాలనే తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడు సుబాష్ చంద్రబోస్ అని ఆపస్, ఏబీవీపీ సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం పీలేరులో ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి భారీ ర్యాలీ నిర్వహించారు. లెఫ్ట్‌నెంట్ వెంకట్రమణయ్య, పచ్చార్ల సుధాకర్, నిమ్మనపల్లె పురుషోత్తం, హతీష్, మనోజ్, దామోదర్ రాజు, తదితరులు పాల్గొన్నారు. ✦ సుభాష్ చంద్రబోస్ (నేతాజీ) ఆదర్శప్రాయులని పీలేరు ఎంఈవో పద్మావతి అన్నారు. శుక్రవారం నేతాజీ జయంతిని పురస్కరించుకుని మండల వనరుల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు కిరణ్మయి, ప్యారూఖాన్, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసాలు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరు మండల పరిధిలోని భవన పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ ఉపారమాదేవి చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ప్రిన్సిపల్ గుణలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. **గాలివీడు, న్యూస్‌టుడే:** మండలంలోని శెట్టివారిపల్లి ఎంపీపీ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా పిల్లలకు అక్షర అభ్యాసం చేయించారు. పాఠశాలలో పిల్లల తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. ఎంఈవో పిల్లి నాగరాజు, హెచెం రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. **చిన్నమండెం, న్యూస్‌టుడే:** చిన్నమండెం ఆదర్శ పాఠశాలలో శుక్రవారం వసంతి పంచమి సందర్భంగా సరస్వతి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ద్వారం దగ్గర ఉన్న సరస్వతిదేవి ప్రతిమకు అర్చకుల ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ పూజలు చేశారు. విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్ ఫలితాలు వందశాతం రావాలని ప్రార్థించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంఈవో నాగరాజు, ఉపాధ్యాయులు

పూజలో పాల్గొన్న విద్యార్థులు

ర్యాలీ విజయవంతం చేయండి

రాయచోటి, న్యూస్‌టుడే: 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 9.30 గంటలకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా రవాణా శాఖ అధికారి కె.ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని శివాలయం కూడలి నుంచి నేతాజీ కూడలి వరకు ర్యాలీ కొనసాగుతుందన్నారు. రాయచోటి డీఎస్పీ కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా హాజరు అవుతారని ఆయన తెలిపారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

సంబేపల్లె, న్యూస్‌టుడే: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎస్ ఐ రవికుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దేవపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శక్తి బృందంతో కలసి అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, గంజాయి, పోక్సో, రహదారి ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, మహిళలపై వేధింపులు, సైబర్ నేరాలు వంటి చట్టాలను విద్యార్థులకు వివరించారు. చట్టాలను, న్యాయ వ్యవస్థలను గౌరవించి నేర రహిత సమాజం కోసం అందరు కృషి చేయాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

సంబేపల్లె, న్యూస్‌టుడే: కర్నూల్- చిత్తూరు రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. సంబేపల్లె మండల కేంద్రంలోని శంకరపురానికి చెందిన శివ ద్విచక్ర వాహనంపై కలకడ వైపు వెళుతుండగా, లక్కిరెడ్డిపల్లె మండలం బెస్తపల్లెకు చెందిన లక్ష్మీదేవి సంబేపల్లె గ్రామం బోగ్గులవారిపల్లెకు వెళ్ళేందుకు ఎంపీడీఓ కార్యలయం వద్ద రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఆమెను ఢీకొంది. క్షతగాత్రులను 108 వాహనంలో రాయచోటి ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాసులు

రైతులు నష్టపోకుండా పరిహారం

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పరిశ్రమల స్థాపన ఇతర ప్రభుత్వ అవసరాల నిమిత్తం చేపట్టే భూసేకరణలో రైతులు నష్టపోకుండా పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. పీలేరులో జరుగుతున్న ఆర్వోబీ పనుల్లో భాగంగా డైరెక్టు పర్చేజ్ పథకం కింద ఎల్పీ నంబర్లు 119, 120లకు సంబంధించిన రోడ్డు ఏర్పాటుకు భూసేకరణలో రైతులకు అందించే పరిహారంపై శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో చర్చించారు. డైరెక్టు పర్చేజ్ పథకం ద్వారా భూ సేకరణ, పరిహారం చెల్లించడంతో నిబంధనలపై రైతులకు వివరించారు. తహసీల్దార్ శివకుమార్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని మార్కెట్, కొత్తపల్లిలలోని జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులు మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివితే పదిలో ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎ.శివారెడ్డి తెలిపారు. సుమారు 130 మంది విద్యార్థులకు మెటీరియల్ అందజేశామని ఆయన తెలిపారు. రాష్ట్ర నాయకులు రవీంద్రనాథరెడ్డి, అర్బన్ ఎస్టీయూ అధ్యక్షుడు అజీజుర్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత లేదు

గుర్రంకొండ, న్యూస్‌టుడే: జిల్లాలో ఎక్కడ యూరియా కొరత లేదని, రైతులు ఎవరూ అధైర్యపడకూడదని డీఏవో శివనారాయణ తెలిపారు. శుక్రవారం స్థానిక 1వ రైతు సేవాకేంద్రాన్ని, సుంకరవాండ్లపల్లె వద్ద పంట నమోదును తనిఖీ చేశారు. పీఎం కిసాన్ యోజనకు చిన్న, సన్నకారు రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలోని రైతు సేవా కేంద్రాల్లో సమృద్ధిగా యూరియా ఉందన్నారు. వరి సాగు దుక్కిలో జింక్ సల్ఫేట్ వాడుకోవాలన్నారు. వేరుసెనగ ఎకరానికి జిప్సం 200 కిలోలు వాడాలన్నారు. కార్యక్రమంలో ఏవో రత్నమ్మ, వీహెచ్ఏ మహమ్మద్ రైతులు పాల్గొన్నారు.

108 వాహనంలో ప్రసవం

కలకడ, న్యూస్‌టుడే: మండలంలోని ఎర్రకోటపల్లె పంచాయతీకి గొలపల్లెకు చెందిన మల్లికార్జున భార్య బుజ్జికి పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారం అందించారు. దీంతో 108 వాహన ఈఎంటీ వెంకటాచలపతి, పైలట్ శ్రీనివాసులు పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి తీసుకొస్తుండగా మార్గమధ్యలోనే నొప్పులు ఎక్కువ కావడంతో వాహనంలోనే కాన్పు అయింది. అనంతరం తల్లీబిడ్డను ఎర్రకోటపల్లె ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. ఇద్దరు సురక్షితంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.

నిరుపేదల ఆరోగ్యానికి కూటమి ముందడుగు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో నిరుపేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా ఉంటుందని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జర్రావారిపల్లెకు చెందిన వెంకట్రమణారెడ్డి కుమార్తె ప్రణతి (10) అనారోగ్యంతో బాధ పడుతుంది. మెరుగైన వైద్య సేవలు పొందేదుకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.55 వేల నగదు చెక్కును శుక్రవారం నగిరిపల్లెలో ఎమ్మెల్యే చేతులమీదుగా చిన్నారికి అందజేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు దాముదెడ్డి, జనసేన నాయకుడు ప్రభాకర్, తెదేపా నాయకులు రామకృష్ణ, మల్లయ్య, వెంకట్రమణ, ప్రసాద్, మునివెంకట, నాయకులు పాల్గొన్నారు.

చిన్నారి ప్రణతికి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

సొంత నిధులతో వీధికి బోర్డు

పీలేరు: ప్రభుత్వ నిధులతో వీధులకు బోర్డు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అయితే పీలేరు అజంతా మార్గంలో ఉన్న సుందరరాజులు వీధికి మాత్రం ఆయన కుటుంబసభ్యులు సొంత నిధులు వెచ్చించి బోర్డు ఏర్పాటు చేయించారు.

నైపుణ్యాలతో ఉపాధికి మార్గం .. మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకుంటే సులభంగా ఉద్యోగాలు సాధించే అవకాశం ఉందని బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి పేర్కొన్నారు. కళాశాలలో నైపుణ్యాల పెంపు కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ ఎడ్యుకేషన్, అక్రిడేషన్, ఇన్‌స్టిట్యూషనల్ గ్రోత్ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శిక్షణ ఇచ్చిన రిసోర్స్ సభ్యులు భవ్య, జాహ్నవీని సత్కరించారు. విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు.

ఈ- నారీమణులకు అవగాహన

కంభంవారిపల్లి (న్యూస్‌టుడే): సమాజ చైతన్యానికి ఈ- నారీమణుల పాత్ర ఎంతో కీలకమని వెలుగు ఏపీయం అనూరాధ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఈ - నారీపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి వ్యవసాయం, జీవనోపాధులపై అవగాహన కల్పించాలని అన్నారు. మహిళల ఆరోగ్యం, పోషక విలువలపై చైతన్య పరచాలని పేర్కొన్నారు. వెలుగు సమన్వయ కర్తలు నరసింహులు, వెంకట నారాయణ, మల్లికార్జున, చంద్రశేఖర్ పాల్గొన్నారు. **చిన్నమండెం, న్యూస్‌టుడే:** స్వయం సహాయక సంఘాల్లో మన డబ్బులు, మన లెక్కలపై ఈ నారీమణులు అవగాహన పెంచుకోవాలని ఏపీఎం రెడ్డెమ్మ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం కొత్తగా ఎంపికైన ఈ నారీలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్పీల ఆవశ్యకత, విధులు, బాధ్యతలు, మొబైల్, సంఘం పంచసూత్రాలు, జీవనోపాధులు, పుస్తకాల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సీసీలు పాల్గొన్నారు.

(c) eenadu

మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహించొద్దు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. శుక్రవారం ఆసుపత్రిని సందర్శించి సేవలపై ఆరా తీశారు. సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్, డాక్టర్ నవీన్, నర్సింగ్ సూపరింటెండెంట్ మంజుతో సమావేశమయ్యారు. అత్యవసర విభాగంలో రోగుల సమాచారం కోసం ఫోన్ చేస్తే సిబ్బంది ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుద్ధ జలం అందించే యంత్రాలు ఎందుకు బాగు చేయలేదని ప్రశ్నించారు. ఆసుపత్రిలో హెచ్‌డీఎస్ లేక పనులు పెండింగ్‌లో ఉన్నాయని, తాత్కాలిక కమిటీ వేసేలా కలెక్టర్‌తో చర్చిస్తానన్నారు. పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

చేపల చెరువుల వేలంతో ఆదాయం

నదుం, న్యూస్‌టుడే: మండలంలోని తాటిగుంటపాళెం పంచాయతీలోని చేపల చెరువులు వేలం వేశారు. పాలెం చెరువు ద్వారా రూ.6,500, సజ్జలవాని, గుర్రంవాని, పూలికుంట చెరువుల నుంచి మరో రూ.17,000 ఆదాయం వచ్చినట్లు ఎంపీడీవో రాధారాణి తెలిపారు.

కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం సాగిద్దామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని వలసపల్లెలో కార్మికులతో సమావేశమయ్యారు. నాలుగు కొత్త చట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న చేపట్టనున్న సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని కోరారు. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి తిరుమల, నాయకులు నరేష్, సుధాకర్, మల్లి తదితరులున్నారు.

ఉపాధి పనుల్లో అక్రమాలు: రికవరీకి ఆదేశం

కల్లూరు, న్యూస్‌టుడే: ఉపాధి పనుల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని డ్వామా పీడీ ఎ.రవికుమార్ తెలిపారు. శుక్రవారం పులిచెర్లలో 2024-25లో చేపట్టిన రూ.16.90 కోట్ల అభివృద్ధి పనులపై సామాజిక తనిఖీపై బహిరంగ సభ నిర్వహించారు. రూ.60,692 విలువైన పనుల్లో అవకతవకలు జరిగాయని గుర్తించి రికవరీకి ఆదేశించారు. పొలాల్లో తవ్విన సరిహద్దు కందకాలు ఎక్కువగా పూడ్చివేశారన్నారు. సింగిల్ విండో అధ్యక్షుడు ధనంజయనాయుడు, తెదేపా నాయకులు కుమార్‌రెడ్డి, రమేష్, ఎంపీడీవో రాజశేఖర్‌బాబు, అంబుడ్స్‌మెన్ వరదరాజులు, ఎస్‌ఆర్‌పీ కన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సేవల పెంపుపై దృష్టి

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు సేవలు పెంచనున్నట్లు ఈఈ ఎం.గంగాధరం అన్నారు. డివిజన్ కేంద్రంలో కొత్త కార్యాలయం శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వివిధ పథకాల్లో భాగంగా ప్రజలకు మరింత చేరువయ్యేలా కృషి చేస్తామన్నారు. త్వరలో జిల్లా కేంద్రంలో వివిధ శాఖల కార్యాలయాలు ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. ఏడీఈలు హరికుమార్, సురేంద్రనాయక్, గోవిందరెడ్డి, ఏఈలు ఉత్తన్న, రామలక్ష్మణ్, జేఏఈ గీత తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

సోమల, న్యూస్‌టుడే: రీసర్వేతో భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహసీల్దారు మధుసూదన్ పేర్కొన్నారు. మండలంలోని తమ్మినాయునిపల్లె గ్రామంలో రీసర్వే తీరును పరిశీలించారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. అధికారులకు రైతులు సహకరించాలని తహసీల్దారు కోరారు.

కల్వర్టు కూలేట్టు
రక్షణ గోడల కనికట్టు

వాల్మీకిపురం- నిమ్మనపల్లె మార్గం మలుపులో ప్రమాదకరంగా కల్వర్టు

మదనపల్లె గ్రామీణ, వాల్మీకిపురం, పుంగనూరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి మార్గంలో నిర్మించిన కల్వర్టులతో ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా పోయింది. చాలా చోట్ల కల్వర్టులను ముళ్లపొదలు కప్పేశాయి. మరికొన్ని చోట్ల రక్షణ గోడలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాహన చోదకులు ఏమాత్రం ఆదమరిచినా ముప్పు వాటిల్లే ప్రమాదముంది.

కానరాని మరమ్మతులు..

మదనపల్లె- పుంగనూరు రహదారిలోని బసినికొండ వద్ద కొండ వంకపై కల్వర్టు నిర్మించారు. ఈ మార్గంలో రోజూ రెండు వేలకు పైగా వాహనాలు వెళ్తుంటాయి. మదనపల్లె, చెన్నై, కృష్ణగిరి, పలమనేరు, చిత్తూరు, కుప్పం గుడియాతం తదితర ప్రాంతాలకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారు. పట్టణానికి చెందిన కొందరు వ్యర్థాలను వంకలో వేస్తున్నారు. దీంతో కల్వర్టు కనిపించడం లేదు. కృష్ణాపురం, 150వ మైలు, యాతాల వంక, సుగాలిమిట్ట ప్రాంతాల్లోనూ కల్వర్టులు కనిపించకుండా పోయాయి.

సూచిక బోర్డులు ఏవీ..

మదనపల్లె- వేంపల్లె మార్గంలో బహుదా కాలువపై కల్వర్టు వర్షాలకు పాడైంది. మట్టి వేసి పూడ్చడంతో ముళ్ల పొదలు పెరిగిపోయాయి. మునగమాకుపల్లె, అంకిశెట్టిపల్లె, చెంబుకూరు రోడ్డు, కోటావారిపల్లె, కొత్తపల్లె, బొమ్మనచెరువు నుంచి బెంగళూరు వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. ✶ మదనపల్లె నుంచి సీటీఎం మీదుగా తిరుపతి వెళ్లే దారిలో గుడిసివారిపల్లె, సీటీఎం క్రాస్‌రోడ్డులోని కల్వర్టులు మూసుకుపోయాయి. సూచిక బోర్డులు కూడా లేవు.

ఎత్తు పెంచేలా చర్యలు..

వాల్మీకిపురం నుంచి నిమ్మనపల్లె వైపు జాతీయ రహదారికి వెళ్లే మార్గంలో పనికిరాని మొక్కలు, ముళ్ల పొదలు పెరిగిపోయాయి. వాల్మీకిపురం నుంచి తిరుపతి, మదనపల్లె, బెంగళూరుకు వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. విషయం ర.భ.శాఖ ఏఈ బూరయ్య వద్ద ప్రస్తావించగా.. కల్వర్టుల వద్ద ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. కల్వర్టుల ఎత్తు పెంచుతామన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి

సోమల, న్యూస్‌టుడే: పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఎంఈవో విజయకుమారి సూచించారు. మండలంలోని సూరయ్యగారిపల్లె ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. పది విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించాలని సూచించారు.

నేడు నేత్ర వైద్య శిబిరం

పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరు విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు మునస్వామి మొదలియార్ తెలిపారు. మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్, శంకర్ నేత్రాలయం ఆధ్వర్యంలో వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. సమీప గ్రామాల ప్రజలు వచ్చి సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

కార్మిక సంక్షేమ బోర్డు పునఃప్రారంభించాలి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న కార్మిక సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలని పీలేరు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌బాబుకు మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు వినతిపత్రం ఇచ్చారు. శుక్రవారం మదనపల్లెలో వారిని కలిసి సమస్యలు తెలియజేశారు. వైకాపా వచ్చాక బోర్డును మూసివేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సూచించారు.

తెలుగు యువత మండలాధ్యక్షుడిగా శివకృష్ణ

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: నిమ్మనపల్లె మండలం తెలుగు యువత అధ్యక్షుడిగా వడ్డిపల్లెకు చెందిన బూర్సు శివకృష్ణ నియమితులయ్యారు. పార్టీలో అంకితభావంతో పనిచేసిన ఆయనను అధిష్ఠానం గుర్తించి పదవి ఇచ్చింది. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తానన్నారు. తనకు పదవి రావడానికి సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

బి.కొత్తకోట ఎంపీపీ తొలగింపు?

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట ఎంపీపీ లక్ష్మీనరసమ్మను పదవి నుంచి ప్రభుత్వం తొలగించింది. వైకాపాకు చెందిన ఈమెపై సొంత పార్టీకి చెందిన 10 మంది ఎంపీటీసీ సభ్యులు గతేడాది నవంబరులో అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టి నెగ్గారు. దీనిపై సబ్ కలెక్టర్ పంపిన నివేదిక ఆధారంగా ఎంపీపీని పదవి నుంచి తప్పిస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఉపఎంపీపీగా ఉన్న రాధమ్మ ఇన్‌ఛార్జి ఎంపీపీగా కొనసాగనున్నారు. శుక్రవారం సాయంత్రం వరకు ఉత్తర్వులు అందలేదని ఎంపీడీవో అబ్దుల్‌కుమార్ తెలిపారు.

రాళ్లు తేలిన దారిలో అవస్థలు

మదనపల్లె మండలంలోని మడికాయల శివాలయం రహదారి పనులు గత వైకాపా ప్రభుత్వ పాలనలో ప్రారంభించి సగంలో వదిలేశారు. రోడ్డుపై పిక్కరాయి వేయడంతో రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పనులు పూర్తయితే మదనపల్లె పట్టణంలోని మదనపల్లె బైపాస్ నుంచి బెంగళూరు రోడ్డుకు చేరే వీలుంటుంది. అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

వివాదం.. మురుగు తాండవం

రెండు వర్గాల వారు ఘర్షణ పడి మురుగు నీరు వెళ్లకుండా అడ్డగించారు. దీంతో రోడ్డుపైకి నీరు చేరింది. మంగళం పంచాయతీ కేంద్రంలో ఈ పరిస్థితి ఎదురైంది. దీంతో దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని, వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. ఎంపీడీవో, తహసీల్దారు, పోలీసులు సహకారంతో సమస్య పరిష్కరిస్తామన్నారు. - న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణం

వాలీబాల్ విజేత సూపర్ స్పార్టన్

విజయ సంకేతం చూపుతున్న జట్టు సభ్యులు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని చిట్టిపల్లె వద్ద వీటీకి క్రీడా మైదానంలో జరిగిన సీపీవీఎల్ వాలీబాల్ పోటీల్లో సూపర్ స్పార్టన్ విజేతగా నిలిచింది. సూపర్ కైజర్ రన్నర్స్ క్రైమం చేసుకుంది. విజేతకు రూ.7 వేలు, రన్నర్‌కు రూ.3 వేలు నగదు బహుమతి అందజేశారు. దాతలు వి.హరినాథ్, కె.సుధాకర్, ఎం.చంద్రభూషణ, రామచంద్ర, శ్రీనివాసులు, పీఏసీఎస్ ఛైర్మన్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

రేపు ఈయూ మహాసభ

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా నిర్మాణ మహాసభ ఈనెల 25న మదనపల్లె మిషన్ కాంపౌండ్‌లో ఉదయం 11 గంటలకు జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు సీపీబాబు తెలిపారు. యూనియన్ నిర్మాణంపై చర్చించనున్నట్లు చెప్పారు. నూతన కార్యవర్గం ఎన్నిక జరుగుతుందని చెప్పారు. సభ్యులు హాజరు కావాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి వినతి

పుంగనూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ఎరుకల వర్గం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తహసీల్దారు రాముకు సంఘ నాయకులు వినతిపత్రం అందించారు. శ్మశానవాటికకు స్థలం కేటాయింపు, మౌలిక వసతుల కల్పన, ఆర్థికాభివృద్ధి చెందడానికి ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా తహసీల్దారును సత్కరించారు. నాయకులు రామకృష్ణ, బాబు, విజయకుమార్, శ్రీనివాసులు, ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

విధుల నుంచి సంఘమిత్ర తొలగింపు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని రెడ్డివారిపల్లె సంఘమిత్ర సరితను విధుల నుంచి తొలగించినట్లు డీఆర్‌డీఏ పీడీ నాగేశ్వరరావు తెలిపారు. గత నెలలో పలువురు ఆమెపై ఫిర్యాదులు చేశారు. సభ్యులతో పొదుపు మాట్లాడుతున్నారని, అవకతవకలకు పాల్పడుతున్నారని, దుర్భాషలాడుతున్నారని పేర్కొన్నారు. డీపీఎంలు విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదికలు పంపించారు. ఈ నేపథ్యంలో సంఘమిత్రను తొలగించి మరొకరిని నియమించాలని ఆదేశాలు జారీ చేసినట్లు పీడీ తెలిపారు.

నీరుగట్టువారిపల్లెలో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, నాయకులు

పుంగనూరు ఎన్టీఆర్ కూడలిలో కేకు కోస్తున్న నాయకులు

సోమలలో సంబరాలు

ములకలచెరువులో..

మంత్రి లోకేశ్ పుట్టినరోజు వేడుకలు

న్యూస్‌టుడే, బృందం: రాష్ట్ర ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మదనపల్లెలో తెదేపా పట్టణాధ్యక్షుడు అరుణ్‌తేజ ఆధ్వర్యంలో రక్తదానం, పండ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు పాల్గొన్నారు. నీరుగట్టువారిపల్లెలో నాయకులు నాగరాజు, సిద్ధప్ప ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ✤ నిమ్మనపల్లెలో సింగల్‌విండో అధ్యక్షుడు పి.వెంకటరమణ, క్లస్టరు మాజీ అధ్యక్షుడు మునిరత్నం, బి.కొత్తకోటలో పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్‌తాజ్, పోల్ మేనేజ్‌మెంటు సమన్వయకర్త శ్రీనివాసులు, సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ✤ సోమలలో మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు, ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులునాయుడు, పీఏసీసీ ఛైర్మన్ శివశంకర్, రామసముద్రం, చెంబకూరు, నరసాపురంలో మండలాధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడ్, నాయకులు, యువత అధ్యక్షుడు రాజాయాదవ్, బీసీసెల్ అధ్యక్షుడు రెడ్డెప్ప, నాయకులు, రొంపిచెర్లలో పుంగనూరు ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వితరణ కార్యక్రమాలు జరిగాయి. ✤ పుంగనూరులో తెలుగుయువత రాష్ట్ర మాజీ కార్యదర్శి మధుసూదననాయుడు, నాయకులు ప్రకాష్, మధుసూదనరాయల్ తదితరులు పూజలు చేసి కేకు కోశారు. ✤ ములకలచెరువులో టీఎస్ఎన్‌వీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు దొరస్వామినాయుడు, మండల కన్వీనర్ సిద్ధ, చౌడేపల్లెలో మండల నాయకులు రమేష్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, కల్లూరులో రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, సింగిల్ విండో అధ్యక్షుడు ధనంజయనాయుడు, నాయకులు, సదుంలో బీసీ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టరు అమరనాథగౌడ్, ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులునాయుడు, పెదమండ్యంలో మండల కన్వీనర్ జి.వెంకటరమణ, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, పెద్దతిప్పసముద్రంలో పార్టీ మండలాధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కేకు కోశారు.

బాలికల హక్కులను కాపాడండి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: బాలికల హక్కులను కాపాడటం అందరి బాధ్యతని జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారిణి హైమావతి పేర్కొన్నారు. శుక్రవారం బాలికా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. బాలికలను రక్షిద్దాం.. చదివిద్దామన్నారు. పిల్లల రక్షణ కోసం 1098, 112, 181, 100కు ఫోన్ చేయాలన్నారు. బాలికల చట్టాల గురించి వివరించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి వినోద్, రక్షణ అధికారి వెంకటరవికుమార్, సోషల్ వర్కర్ శైలజ, కౌన్సిలర్లు షకీలా, సురేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విదేశాల్లో ఉపాధి అవకాశాలపై అవగాహన

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులకు విదేశాల్లో ఉన్న చదువులు, ఉద్యోగావకాశాలపై అవగాహన అవసరమని హైదరాబాద్‌కు చెందిన ఔరిసియా కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ అంబటి చక్రధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యతో మెరుగైన అవకాశాలు అంశంపై సదస్సు జరిగింది. ఇంజినీరింగ్ విద్యార్థులకు కెనడా, యూఎస్ఏ, జపాన్, ఆస్ట్రేలియా, తైవాన్ లాంటి దేశాల్లో ఉన్న ప్రముఖ విశ్వవిద్యాలయాలు అందిస్తున్న మాస్టర్స్, పీహెచ్‌డీ కోర్సుల గురించి వివరించారు. అల్యూమినీ రిలేషన్స్ అధికారిణి డాక్టర్ జి.నాగశ్వేత, ఆర్‌అండ్‌డీ అసోసియేట్ డీన్ డాక్టర్ శివయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.80 లక్షల పనులు..
చేసే వారే లేరు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ పాలనలో బి.కొత్తకోట నగర పంచాయతీలో గుత్తేదారులు వివిధ రకాల పనులు పూర్తి చేశారు. బిల్లుల చెల్లింపులో జాప్యం జరగడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటికీ కొందరు బిల్లులు చెల్లించాలని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఈ ప్రభావం ప్రస్తుత నగర పంచాయతీ పనులపై పడింది. కనీసం మురుగు కాలువ పనులు చేసేందుకు కూడా ఎవరూ ముందుకు రావడం లేదు.

బి.కొత్తకోట బైపాస్‌రోడ్డులో మురుగు కాలువ దుస్థితి

టెండర్లకు రావట్లే..

గత ఏడాది స్థానిక నగర పంచాయతీకి జేసీ పర్యవేక్షణలో ఉన్న పీకేఎం-ఉడా రూ.80 లక్షల నిధులు మంజూరు చేసింది. పట్టణంలోని 12 వేర్వేరు ప్రాంతాల్లో మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టేందుకు అధికారులు టెండర్లు ఆహ్వానించారు. రెండు పనులు చేసేందుకు సింగిల్ టెండర్లు దాఖలయ్యాయి. మిగిలిన పనులకు గుత్తేదారులు టెండర్లు వేయలేదు. పనులు చేస్తే బిల్లులు వస్తాయో.. రావోనన్న భయంతో గుత్తేదారులు వెనుకంజ వేస్తున్నారు. మురుగు కాలువల పనులు చేస్తే బిల్లులు సత్వరం చెల్లిస్తామని అధికారులు హామీ ఇచ్చినా స్పందన కరవైంది. పీకేఎం-ఉడా కార్యాలయంలో ఈ టెండర్ల దస్త్రం పెండింగ్‌లో ఉంది.

వీలైనంత త్వరగా చేస్తాం..

మరోవైపు కాలువల నిర్మాణంలో జాప్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు నిధులు ఖర్చు చేయాలని అధికార వర్గాలు చెబుతున్నాయి. విషయం పీకేఎం-ఉడా డీఈ మహేశ్ వద్ద ప్రస్తావించగా.. కాలువల పనులకు రీటెండర్లు పిలవడంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. వీలైనంత త్వరగా పనులు చేస్తామన్నారు.

వైభవంగా వసంతపంచమి పూజలు

అలంకరణలో చాముండేశ్వరి

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: పట్టణాలు, గ్రామాల్లో విష్ణు నామాన్ని మరింత విస్తరించేందుకు కృషి చేస్తున్నామని విశ్వాస్ గ్లోబల్ టీం శాఖ కన్వీనర్ శ్రీరామ ఉమాదేవి వెంకటేష్ అన్నారు. మదనపల్లె కృష్ణా కాంప్లెక్స్ ఆవరణలో ఛైర్మన్ ఎం.శశిధర్‌రావు పర్యవేక్షణలో విశ్వవిష్ణు సహస్ర నామ సంస్థాన్ (చెన్నై) కన్వీనర్ టి.జె.శ్రీధర్ ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణం నిర్వహించారు. ✤ వసంత పంచమి సందర్భంగా మదనపల్లె కోర్టులో గంగమ్మకు పూజలు చేశారు. ✤ **పుంగనూరు, కల్లూరు:** పుంగనూరు చాముండేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. విరూపాక్షి మారెమ్మ, అన్నపూర్ణేశ్వరి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ✤ కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో సరస్వతీ దేవికి పూజలు చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. హెచ్ఎం శ్రీవాణి అమ్మవారికి వెండి కన్నులు సమర్పించారు.

అంతుచిక్కని వ్యాధితో గొర్రెల మృత్యువాత

ములకలచెరువు, న్యూస్‌టుడే: అంతుచిక్కని వ్యాధితో 30 గొర్రెలు మృతి చెందాయి. మండలంలోని గొల్లవారిపల్లికి చెందిన సుగుణమ్మ డ్వాక్రా రుణం రూ.2 లక్షలతో 40 గొర్రెలు కొనుగోలు చేశారు. వాటిని మేపుతూ జీవనం సాగిస్తున్నారు. కొన్ని రోజుల నుంచి ఒక్కొక్కటిగా మృత్యువాత పడుతున్నాయి. ఇప్పటివరకు 30 చనిపోయినట్లు ఆమె తెలిపారు. విషయం పశువైద్య సిబ్బందికి తెలియజేశారు. వారు చేరుకొని పరీక్షించి ఎందుకు చనిపోతున్నాయో తెలియడం లేదన్నారు.

మిద్దెపై నుంచి పడి మహిళకు గాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మిద్దెపై నుంచి పడి మహిళ తీవ్రంగా గాయపడిన ఘటన పుంగనూరు మండలంలో శుక్రవారం జరిగింది. నాగయ్యపాలెం వీధికి చెందిన శాంతమ్మ దుస్తులు ఆరబెట్టేందుకు మిద్దెపైకి వెళ్లారు. అదుపుతప్పి కింద పడటంతో తీవ్రగాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ✶ ములకలచెరువు మండలం బురకాయలకోట వద్ద శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని మదనపల్లె మండలం దొనబైలుకు చెందిన నారాయణస్వామికి గాయాలయ్యాయి. ఎరువుల కోసం ములకలచెరువు వెళ్లి వస్తుండగా ప్రమాదానికి గురయ్యారు. పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి రిఫర్ చేశారు.

యువత రక్తదానం చేయాలి

రక్తదానం చేస్తున్న హెల్పింగ్ మైండ్స్ సంస్థ సభ్యులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: యువత రక్తదానానికి ముందుకు రావాలని ఒకటో పట్టణ ఎస్సై దిలీప్‌కుమార్ అన్నారు. శుక్రవారం నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ సంస్థ నిర్వాహకుడు అబుబకర్ సిద్ధిక్ ఆధ్వర్యంలో బెంగళూరు బస్టాండులో రక్తదాన శిబిరం నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు అర్పించారన్నారు. ఆయన యువతకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తే ప్రమాదంలో ఉన్న వారి ప్రాణాలు కాపాడొచ్చన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు బాలచంద్రనాయుడు, పవన్, నవీన్, ఆనంద్, అబ్దుల్లా, ఖాజా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-నారీ వ్యవస్థతో అవకతవకలకు అడ్డుకట్ట

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ నాగేశ్వరరావు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల్లో ఎలాంటి అవకతవకలు లేకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ-నారీ వ్యవస్థకు శ్రీకారం చుట్టిందని డీఆర్‌డీఏ పీడీ నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం నిమ్మనపల్లె వెలుగు కార్యాలయంలో ఈ-నారీలుగా ఎంపికైన సీఆర్పీలకు శిక్షణ ఇచ్చారు. ప్రతి సభ్యురాలు చరవాణిలో 'మన డబ్బులు.. మన లెక్కలు' యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. చెల్లించాల్సిన, చెల్లించిన మొత్తాలు, పొదుపు వివరాలు సులభంగా తెలుసుకోవచ్చన్నారు. డీపీఎం లక్ష్మీప్రసాద్‌రెడ్డి, డీఎంజీ గంగాధర్, ఏపీఎం మురళి, సీసీలు ఈశ్వరరెడ్డి, శారద, శాంతమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు సామగ్రి పంపిణీ

విద్యా సామగ్రి చూపుతున్న విద్యార్థులు, సిబ్బంది

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పదో తరగతి చదువుతున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి మోహన్ తెలిపారు. శుక్రవారం గూడూరుపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామగ్రిని ఎంఈవో-2 రెడ్డెన్నశెట్టి అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. హెచ్ఎం మహేష్‌నారాయణ, నాయకులు బుడ్డన్న, తులసీదాస్, శివశంకర్, కోటేనాయక్, శ్రీరాములరెడ్డి పాల్గొన్నారు.

నైపుణ్యముంటే ఉద్యోగాలు సొంతం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకుంటే సులభంగా ఉద్యోగాలు సాధించే అవకాశం ఉందని బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి పేర్కొన్నారు. కళాశాలలో నైపుణ్యాల పెంపు కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ ఎడ్యుకేషన్, అక్రిడేషన్, ఇన్‌స్టిట్యూషనల్ గ్రోత్ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శిక్షణ ఇచ్చిన రిసోర్స్ సభ్యులు భవ్య, జాహ్నవిని సత్కరించారు. విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. వాల్మీకిపురం ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దప్పరాజు, అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాఘవరెడ్డి, కన్వీనర్ డాక్టర్ చిన్నారెడ్డి పాల్గొన్నారు.

రిసోర్స్ సభ్యులను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి, అధ్యాపకులు

IN THE COURT OF HON'BLE DISTRICT JUDGE, CHITTOOR
CRL.M.P No. 605 OF 2025
Cr.NO 88 OF 2013
C.C.No. 5 OF 2015

Between:
M/s. Hitachi Cash Management Company Pvt. Ltd.,Having its Branch office at rep. by Mr. Praveen Kumar Branch Head, Hitachi Cash Management Services at Chittoor and Madanapalle. ...Petitioner
And:
The State of II Town Police Station, Madanapalle & 4 Others ...Respondents

NOTICE TO RESPONDENTS NO.2 TO 5

To
R-2. P. Lavanya Kumar s/o Reddeppa Reddy , D.No.7-47/3, Punganur now residing at D.No.15-543/C, Nagireddi Street, Madanapalli Town .
R-3. R.Bhagavan Singh s/o R.Balaji Singh, D.No. 15-14-3-C, Noothiradhakrishna Nagar, Madanapalli
R-4. T.Gangdhar s/o T.Papaiah , R/at D.No.III-161-181-3-C-7, S.B.I. Colony, Extension Near N.L.F. School Madanapalli Town .
R-5. R.Chandra Sekhar @ Chandra , R/at D.No. 13-12, R.R.N. Colony, Madanapalli Town .
Sir/Madam,
Whereas the Petitioner Company filed the above Crl.M.P.No.605 of 2025 on the File of Prl. District Judge Cum Sessions Judge ,Chittoor in Crime No. 88 of 2013 of II-Town P.S , Madanapalli and the same is numbered as C.C.No. 5 of 2015 on the file of the II Addl. Junior Civil Judge Cum Judicial 1st Class Magistrate , Madanapalli against the Respondents No. 1 to 5. The above matter is posted on **30-01-2026** for appearance of Respondents No. 2 to 5 . The matter will called on **30-01-2026 at about 10.30 AM** for your appearance. Hence you may attend before the Prl. District Court cum Sessions Judge , Chittoor either in person nor through an Advocate failing which, the matter will be decided on merits

(SRI D.JANARDHANA NAIDU),
Advocate,Chittoor,Cell : 9440958395

(c) eenadu

అక్షర ప్రదాయిని.. విజ్ఞానదాయిని

చందోలు శ్రీబండ్లమ్మ ఆలయంలో శ్యామల నవరాత్రోత్సవంలో భాగంగా శుక్రవారం పంచమి సందర్భంగా బాలలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారుల పేరు మీద సరస్వతీ పూజ చేయించారు. పూజా కంకణాలు, పలకా బలపాలు, స్వీట్లు దేవస్థానం తరఫున పంపిణీ చేశారు. బండ్లమ్మ అమ్మవారిని 'శ్రీవిద్య రాజాశ్యామల దేవి'గా అలంకరించారు. రాజ్యసభ మాజీ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. – న్యూస్‌టుడే, చందోలు (పిట్టలవానిపాలెం)

త్రికోటేశ్వరుడికి పట్టు వస్త్రాలు

ఈనాడు, నరసరావుపేట: మహాశివరాత్రి కోటప్పకొండ తిరునాళ్లలో త్రికోటేశ్వరస్వామి, అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణకు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు దేవాదాయశాఖ నుంచి రూ.20 వేలు విడుదల చేయనున్నారు. ఫిబ్రవరి 15న మహాశివరాత్రి రోజు స్వామివార్లకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నక్కపాయ గండి.. పూడ్చితేనే మేలండి

వరదొస్తే నీట మునుగుతున్న పంట పొలాలు

న్యూస్‌టుడే, భట్టిప్రోలు, కొల్లూరు

కృష్ణానదికి వరదలు వచ్చినప్పుడల్లా కొల్లూరు మండలం పెసర్లంక సమీపంలోని నక్కపాయ డొంకకు గండి పడటంతో వందల ఎకరాలు నీట మునుగుతున్నాయి. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు వరద సమయంలో పరిశీలించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీలు ఇవ్వడమే తప్ప కార్యాచరణ లేదు. కొన్నేళ్లుగా కృష్ణానదికి వరదలు వస్తుండటంతో నక్కపాయకు పడిన గండి క్రమేపీ పెరుగుతోంది. వరద నీరు విడుదల చేసినప్పుడు భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లోని 15 లంక గ్రామాల్లోని 5 వేల ఎకరాలకు పైగా వాణిజ్య పంటలు దెబ్బతిని రూ.లక్షల్లో నష్టం ఏర్పడుతోంది. 20 ఏళ్ల కిందట పడిన ఈ గండిని సమీప రైతులు రూ.లక్ష వరకు వెచ్చించి మట్టితో అడ్డుకట్ట వేశారు. గతంలో ఏడు లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేసినప్పుడు అడ్డు వేసిన మట్టి కొట్టుకుపోవడంతో ఏటా నష్టం వాటిల్లితోంది. తక్కువగా నీరు విడుదల చేసినా వెంటనే సమీప పొలాల్లోకి గండి ద్వారా నీరు చేరుతోంది. కట్ట వెంబడి ఉన్న పొలాల్లో నీరు వేగంగా ప్రవహిస్తుండటంతో పొలాలు సైతం కోతకు గురవుతున్నాయని రైతులు వాపోతున్నారు.

నక్కపాయ డొంకలో గండి పడి ప్రవహిస్తున్న వరద నీరు (పాత చిత్రం)

రైతులతోపాటు ఇటుక వ్యాపారులకు నష్టం

వరద వచ్చినప్పుడు గండి ప్రభావంతో రైతులతోపాటు ఇటుక బట్టీల వ్యాపారులు నష్టపోతున్నారు. బట్టీల్లో నీరు నెలల తరబడి నిల్వ ఉండటంతో రూ.కోట్లలో నష్టం వస్తుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. గత ఏడాది కలెక్టర్ ఆదేశాలు మేరకు వచ్చి అధికారులు అంచనాలు వేశారు. ప్రస్తుతం పనులు జరిగే అవకాశం ఉండటంతో ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. అధికారుల అంచనాల ప్రకారం రూ.8 కోట్లు కేటాయించి పనులు జరిగితే వరద వచ్చినప్పుడల్లా కొంతమేర నష్టం తగ్గుతుంది. గత వైకాపా ప్రభుత్వం గండిపై శ్రద్ధ తీసుకోలేదు. కూటమి ప్రభుత్వమైనా చర్యలు తీసుకుంటే బాగుంటుందని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌సీ జేఈ విజయరాజు మాట్లాడుతూ గండి పూడ్చేందుకు అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపామని తెలిపారు. నిధులు మంజూరైతే పనులు చేయిస్తామని చెప్పారు.

నైపుణ్యం పెంచు.. ఉద్యోగం వరించు..

రూ.లక్షల ప్యాకేజీతో సాఫ్ట్‌వేర్ కొలువులు

న్యూస్‌టుడే, బాపట్ల, ముంతావారిసెంటర్ (చీరాల అర్బన్)

బీటెక్‌లో కంప్యూటర్ సైన్స్‌తో పాటు కృత్రిమ మేధ (ఏఐ), సైబర్ భద్రత కోర్సులు చదివి నైపుణ్యాలున్న యువ ఇంజినీర్లకు రూ.18- 22 లక్షల వేతన ప్యాకేజీతో ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థలు కొలువులు ఇస్తున్నాయి. 2025-26 విద్యా సంవత్సరం ఇంజినీరింగ్ పూర్తి చేస్తున్న వారికి ఇది మంచి అవకాశమని విద్యా నిపుణులు అంటున్నారు. హెచ్‌సీఎల్, ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ సాఫ్ట్‌వేర్ కంపెనీలు నిపుణులైన యువ ఇంజినీర్లను వివిధ దశల్లో వడబోసి అధిక వేతన ప్యాకేజీతో ఉద్యోగాలకు ఎంపిక చేస్తున్నాయి.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 50 ఇంజినీరింగ్ కళాశాలలు, ఐదు డీమ్డ్ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. బీటెక్ కోర్సులు పూర్తి చేసి ఏటా 12 వేల మంది ఇంజినీరింగ్ పట్టభద్రులు బయటకు వస్తున్నారు. 2024-25లో ఉపాధి అవకాశాలపరంగా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నారు. యువ ఇంజినీర్లకు రూ.3.5 లక్షల నుంచి రూ.7 లక్షల ప్రారంభ వేతనంలో సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉద్యోగాలిచ్చాయి. గతేడాదిలో ఎంపికైన వారిలో 70 శాతం మందే ఉద్యోగాల్లో చేరారు. ఇంకా 30 శాతం మంది కంపెనీల పిలుపు కోసం ఎదురుచూస్తున్నారు.

పెరిగిన నియామకాలు

ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలు మంచి వృద్ధిని నమోదు చేశాయి. ఆదాయం పెరగడం, కొత్త ప్రాజెక్టులు రావడంతో 2025-26లో ఉద్యోగ నియామకాలను పెంచాయి. పెద్ద పెద్ద సంస్థలు రూ.13 లక్షల వేతనంతో ప్రతిభావంతులకు కొలువులు ఇచ్చాయి. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో ఇద్దరు విద్యార్థులు ఈ వేతనంతో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కృత్రిమమేధ, సైబర్ భద్రత రంగాల్లో నిపుణుల అవసరం చాలా ఉంది. హెచ్‌సీఎల్ టెక్ సంస్థ ఈ విభాగాల్లో నైపుణ్యమున్న విద్యార్థులకు రూ.18 లక్షల నుంచి 22 లక్షల వరకు వేతనమిస్తామని ఆఫర్ చేసింది. ఇన్ఫోసిస్ సంస్థ రూ.7 లక్షల నుంచి 21 లక్షల వరకు ప్యాకేజీని ప్రకటించింది. టీసీఎస్ గరిష్ఠంగా రూ.12 లక్షల వరకు వేతనం ఇవ్వనుంది.

వీరికే ప్రాధాన్యం

బీటెక్‌తో పాటు గ్లోబల్ సర్టిఫికేషన్ కోర్సులు చేసిన విద్యార్థులను కొలువులకు ఎంపికలో కంపెనీలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. పైథాన్, సీఎస్ఎ, సర్టిస్, సైబర్ సెక్యూరిటీ డిప్లొమా, ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్, ఎస్ఏపీ, కోబాల్, సూపర్‌సెట్, ఎస్‌క్యూఎల్ తదితర కోర్సులు చేయాలని ఉపాధి నిపుణులు సూచిస్తున్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల సీనియర్ ఆచార్యులు షేక్ నజీర్ మాట్లాడుతూ ఏఐ, సైబర్ భద్రతలో నైపుణ్యాలున్న యువ ఇంజినీర్లకు ఎక్కువ డిమాండ్ ఉందని.. సాఫ్ట్‌వేర్ కంపెనీలు భారీ వేతన ప్యాకేజీలు ప్రకటిస్తున్నాయని తెలిపారు. ప్రతిభ కలిగిన వారికి ఇది మంచి అవకాశమన్నారు.

ఆగనున్న రైళ్లు.. తీరనున్న వెతలు

బాపట్లలో రెండు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లకు హాల్టింగ్

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం బాపట్ల రైల్వేస్టేషన్‌లో ఎట్టకేలకు రెండు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ లభించింది. తిరువనంతపురం-చర్లపల్లి, రాధికాపూర్-ఎస్ఎంవీటీ బెంగళూరు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు బాపట్లలో ఆగనున్నాయి. తిరువనంతపురంలో ఈ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధాని మోదీ జెండా ఊపి శుక్రవారం ప్రారంభించారు. రైలులో ఎనిమిది స్లీపర్ బోగీలు, 11 జనరల్ బోగీలు, ఒక ప్యాంట్రీ కార్, రెండు దివ్యాంగుల బోగీలు ఉంటాయి. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు బాపట్ల స్టేషన్‌కు శనివారం ఉదయం 8.30 గంటలకు చేరుకుంటుంది. అదేరోజు సాయంత్రం నాలుగున్నర గంటలకు చర్లపల్లి వెళ్తుంది. హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు కొత్త రైలు అందుబాటులోకి వచ్చింది. గుంటూరు వెళ్లేవారికి ఉపయుక్తంగా ఉంటుంది. తిరుగు ప్రయాణంలో చర్లపల్లిలో మరుసటి రోజు ఉదయం 7.15 గంటలకు రైలు ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం 2.28 గంటలకు బాపట్ల వస్తుంది. తర్వాత రోజు మధ్యాహ్నం 2.45 గంటలకు తిరువనంతపురం చేరుకుంటుంది. తిరుపతి, తిరుత్తణి, కోయంబత్తూరు, శబరిమల వెళ్లే వారికి ప్రయాణ సౌలభ్యం కలగనుంది. ప్రతి మంగళవారం రాధికాపూర్ నుంచి బెంగళూరు వెళ్లే అమృత్ భారత్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ బాపట్లలో హాల్టింగ్ ఇచ్చారు. ఈ రైలు శనివారం ఉదయం 8.13 గంటలకు బాపట్ల స్టేషన్‌కు ఆగుతుంది. అదే రోజు రాత్రి 20.45 గంటలకు బెంగళూరు వెళ్తుంది. తిరుగు ప్రయాణంలో మరుసటి రోజు మధ్యాహ్నం 13.50 గంటలకు బెంగళూరులో రైలు బయలుదేరుతుంది. తర్వాత రోజు అర్ధరాత్రి అనంతరం 2.03 గంటలకు బాపట్ల వస్తుంది. బెంగళూరు, విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖ వెళ్లే ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటుంది. మరో రెండు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు చీరాల రైల్వేస్టేషన్లో హాల్టింగ్ ఇచ్చారు. సత్రాగచ్చి-తాంబరం, అలిపూర్‌దార్ నుంచి బెంగళూరు వెళ్లే అమృత్ భారత్ రైళ్లు కొత్తగా ఆగుతున్నాయి. చీరాల నుంచి చెన్నై, బెంగళూరు, విజయవాడ, వైజాగ్‌కు వెళ్లే వారికి సౌలభ్యంగా ఉంటుంది.

త్వరలో వందేభారత్‌కు స్టాపింగ్

కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్, రైల్వే బోర్డు అధికారులను పలుమార్లు కలిసి వినతిపత్రాలు అందజేసి ప్రయాణికుల అవసరాలు వివరించా. జిల్లా నుంచి కొత్తగా నాలుగు అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు వెళ్తుండగా రెండింటికి బాపట్లలో, మరో రెండింటికి చీరాలలో స్టాపింగ్ ఇచ్చారు. సంతోషంగా ఉంది. త్వరలో వందే భారత్ స్టాపింగ్ సాధిస్తా. –కృష్ణప్రసాద్, ఎంపీ

భద్రంగా నడపాలని.. భరోసా ఉండాలని..

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు శుక్రవారం బాపట్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక పాఠశాల నుంచి చేపట్టిన వాక్‌థాన్‌ను ఎంపీ కృష్ణప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పాతబస్టాండ్ కూడలిలో విద్యార్థులు మానవహారంగా ప్రదర్శన చేపట్టారు. –న్యూస్‌టుడే, బాపట్ల

జిల్లా దేవాదాయ శాఖాధికారిగా నాగయ్య

బాపట్ల: జిల్లా దేవాదాయ శాఖాధికారిగా మల్లవరపు నాగయ్య నియమితులయ్యారు. రథం బజారులోని కార్యాలయంలో ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నాగయ్య మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు.

ఏసీబీకి చిక్కిన డీఆర్వో

రూ.3 లక్షలు తీసుకుంటూ పట్టుబడిన అధికారి

నగదుతో పల్నాడు జిల్లా డీఆర్వో మురళి

ఈనాడు, నరసరావుపేట: క్యాటరింగ్ బిల్లుల చెక్ ఇచ్చేందుకు రూ.3లక్షల లంచం తీసుకుంటూ పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారి ఏకా మురళి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లోనే రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నరసరావుపేట పట్టణం రామిరెడ్డిపేటకు చెందిన కరీముల్లా సాగరమాత క్యాటరింగ్ సర్వీస్ నడుపుతున్నారు. 2023లో మాచర్లలో జరిగిన వరికపూడిశెల ఎత్తిపోతల ప్రాజెక్టు పనుల శంకుస్థాపనకు మాజీ సీఎం జగన్ భారీసభ ఏర్పాటు చేశారు. దీనికి హాజరైన ప్రజలకు 41,500 భోజనం ప్యాకెట్లు సాగరమాత క్యాటరింగ్ తరఫున సరఫరా చేశారు. అందుకు బిల్లులు రూ.36 లక్షలు అయ్యాయి. ఇందులో రూ.10 లక్షలు ముందుగా చెల్లింపులు జరిగిపోయాయి. మిగిలిన బిల్లు రూ.26 లక్షలకు చెక్కు ఇచ్చేందుకు రూ.3 లక్షల లంచం డీఆర్వో డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు కరీముల్లా ఏసీబీని ఆశ్రయించగా ఏసీబీ అదనపు ఎస్పీ మహేందర్, సీఐలు మన్మథరావు, సురేశ్, నాగరాజు, సుబ్బారావు, ఎస్సైలు సుబ్బయ్య, ఉరుకుంద, జయభరతరెడ్డి దాడులు చేశారు. ఆ సమయంలో డీఆర్వో నగదు లెక్కపెట్టి పాలిథిన్ కవర్‌లో తన ఛాంబర్‌లో దాచిపెట్టడంతో స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల కాలంలో డీఆర్వో స్థాయి అధికారి ఏసీబీకి పట్టుబడడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

శ్రద్ధగా చదువు.. మార్కులు సులువు..

పదో తరగతి విద్యార్థులకు సబ్జెక్టు నిపుణుల సూచనలు

న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్, ఉల్లిపాలెం (నగరం), వేమూరు

పదో తరగతి పరీక్షలు మార్చి 16 నుంచి జరగనున్న నేపథ్యంలో సబ్జెక్టు నిపుణులు విద్యార్థులకు పలు సూచనలు ఇస్తున్నారు. వాటిని పాటించి మంచి మార్కులు పొందవచ్చని చెబుతున్నారు.

సంభాషణలు సొంత మాటల్లో..

శ్రద్ధపెడితే తెలుగులో సులువుగా మార్కులు సాధించొచ్చు. ప్రశ్నా పత్రంలో అవగాహన-ప్రతిస్పందనకు 24, వ్యక్తీకరణ-సృజనాత్మకత 44, భాషాంశాలకు 32 చొప్పున మార్కులుంటాయి. పద్యపాఠాలు నాల్గింటిలోనూ చిన్న పద్యాలు 22 ఉన్నాయి. రాజధర్మం పాఠంలోనే 10 ఉన్నాయి. వీటికి ముందూ వెనుక ఉన్న పద్యాల భావాలను బాగా చదివితే ఎక్కువ మార్కులొస్తాయి. సంభాషణకు సంబంధించిన సమాధానాలను సులువుగా రాయవచ్చు. సంభాషణలను పూర్తిగా సొంత మాటల్లో రాయాలి. కరపత్రం, అభినందన పత్రం వంటివి పూర్తిగా వ్యావహారిక భాషలో సహజంగా రాయాలి. నినాదాలు లయాత్మకంగా, అంత్యప్రాసతో కూడి ఉండేలా స్వీయ శైలితో రాయాలి. కథను సమగ్రంగా సొంత మాటల్లో రాయాలి. పద్య పాఠాలలో ప్రాచీనమైనవైన ప్రత్యక్ష ద్వైవాలు, శతక మాధుర్యం, రాజధర్మం పాఠాలపై ప్రత్యేక దృష్టి పెట్టి చదవాలి. సవర్ణదీర్ఘ, గుణ, యణాదేశ, ఉత్వ, అత్వ, ఇత్వ సంధులపై పూర్తిగా అవగాహన ఉండాలి. ఎస్‌సీఈఆర్‌టీ ఇచ్చిన మూడు నమూనా పరీక్ష పత్రాల్లోని ప్రశ్నలకు జవాబులు బాగా చదవాలి. విద్యా జ్యోతి మెటీరియల్‌లోని 8, 4, 2 మార్కుల ప్రశ్నలకు ఇచ్చిన జవాబులు క్షుణ్ణంగా చదవాలి.

–శ్రీనివాసుల కల్యాణ చక్రవర్తి, తెలుగు ఉపాధ్యాయుడు, పేటేరు జడ్పీ పాఠశాల

హిందీలో తప్పులు లేకుండా రాయాలి

ప్రశ్నలకు సమాధానాలు ఇప్పటి నుంచే తప్పులు లేకుండా రాయడం అలవాటు చేసుకోవాలి. 4 మార్కుల ప్రశ్నలకు సమాధానం రాసేటప్పుడు ముందుగా పాఠం పేరు, కవి పేరు తప్పసరిగా రాయాలి. వందరోజుల యాక్షన్ ప్లాన్‌లో ఉన్న అన్ని అంశాలను క్షుణ్ణంగా చదివితే 100 మార్కులు పొందొచ్చు. 5 మార్కుల ప్రశ్నలకు లేఖక్ పరిచయ్‌లో విష్ణుప్రభాకర్, శ్రీకాకాకాలేవ్‌కర్, శ్రీప్రకాష్, కవి పరిచయంలో సుమిత్రానందనపంత్, ఆర్‌పీనిశంక్, రహీమ్, బిహారీ చదవాలి. 8 మార్కుల పద్య సారాంశాలు బరసతేచాదల్, కణ్-కణ్‌కా అధికారి, భక్తిపద్(రైదాసు, మీరాభాయీ), గద్య పాఠ సారాంశాలు ఈద్‌గాహ్, లోక్‌గీత్, జల్ హీజీవన్, ధరత్‌కెసవాల్ అంతరిక్షాకేజవాబ్, (పత్రలేఖన్) ఛుట్టీపత్ర్, మిత్ర్‌కోపత్ర్, (విహార యాత్రకావర్ణన్), పితాజీకోపత్ర్(విహార యాత్రకు, పరీక్షకు అవసరమైన డబ్బులు పంపమని), పుస్తక్ విక్రేతకానామ్ పత్ర్, కిసీ కాలేజ్‌మే ప్రవేశ్ పానే కేలియే ప్రాచార్యకే నామ్ పత్ర్ చదవాలి. 10 మార్కులవి రాష్ట్రీయత్యొహార్, విద్యార్థి అనుశాసన్, స్వచ్ఛభారత్, పర్యావరణ్ ఔర్ ప్రదూషన్, దీపావళి వీటితో పాటు గద్య, పద్య అనుచ్ఛేద్ (పేరాగ్రాఫ్) పఠిత్-అపఠిత్ ప్రశ్నలకు సమాధానాలు, (బాషాకీబాత్) గద్య, పద్య, ఉపాచక్ 4, 2 అన్ని ప్రశ్నలకు నూరు రోజుల యాక్షన్ ప్లాన్‌లో ఉన్న వాటిని క్షుణ్ణంగా చదవాలి.

–కొక్కిలిగడ్డ సుబ్బారావు, హిందీ ఉపాధ్యాయుడు, ఉల్లిపాలెం, జడ్పీ పాఠశాల

టెక్స్ట్‌వల్ కాంప్రెహెన్సివ్‌కు అదనంగా..

ఆంగ్లం సబ్జెక్టులో కాస్త వెనకబడిన విద్యార్థులు టెక్స్ట్‌వల్ కాంప్రెహెన్సివ్‌కు అదనంగా సెక్షన్-ఎ లో 16వ ప్రశ్నకు సంబంధించి పైచార్టు లేదా ట్రీ డయాగ్రామ్ ఆధారంగా ప్రశ్నలపై దృష్టిపెట్టాలి. 17వ ప్రశ్న- జంబుల్డ్ సెంటెన్స్ చదవాలి. సెక్షన్-బిలో 26వ ప్రశ్న- ఎడ్వైజ్, 30వ ప్రశ్న- ప్రిఫిక్స్-సఫిక్స్, 32వ ప్రశ్న- డిక్షనరీ స్కిల్స్‌పై సాధన చేయాలి. 34వ ప్రశ్న- మ్యాచింగ్ (యూనిట్-3, 4)ల నుంచి వచ్చే అవకాశం ఉంది. సెక్షన్-సిలో 35వ ప్రశ్న డైరీ ఎంట్రీస్, 36వ ప్రశ్న లెటర్ ఫార్మెట్, 37వ ప్రశ్న ఇన్ఫర్మేషన్ ట్రాన్స్‌ఫర్ కోసం (ట్రీఅండ్‌పై) నుంచి నేర్చుకోవాలి.

– తాడిబోయిన శ్రీనివాస యాదవ్, ఆంగ్లం ఉపాధ్యాయుడు

ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఫిబ్రవరిలో ప్రారంభించనున్న ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వర్సిటీ రిజిస్ట్రార్ ఎం.వి.రమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిరుధాన్యాలు- ఉత్పత్తి, విలువ ఆధారిత ఉత్పత్తులు, వర్మీకంపోస్ట్ - ఉత్పత్తి, సేంద్రియ సూత్రీకరణలు కోర్సుల్లో ప్రవేశానికి ఫిబ్రవరి 7 లోపు రూ.1,500 చొప్పున ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు అర్హులన్నారు. పూర్తి సమాచారం కోసం www.angrau.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 7 గంటల్లోపు 90632 19959, 94413 55595, 80960 85560 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

తెల్ల బర్లీ పొగాకు కొనుగోళ్లు ప్రారంభం

వినుకొండ: తెల్ల బర్లీ పొగాకు కొనుగోళ్లు శుక్రవారం ప్రారంభమయ్యాయి. చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద ఐటీసీ, ప్రకాశం జిల్లా కొరిశపాడు సమీపంలోని సీతారామపురంలో జీపీఐ, ముప్పవరంలో మద్ది లక్ష్మయ్య కంపెనీ ప్రతినిధులు రైతుల నుంచి పొగాకు కొన్నారు. సగటున మొదటిశ్రేణి పొగాకు క్వింటా ధర రూ.16500, ద్వితీయ శ్రేణి రూ.15,800, మూడో రకం రూ.12 వేలుగా నిర్ణయించారు. సాగు తగ్గడంతో ధర కాసింత ఆశాజనకంగా ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత సంవత్సరం 150 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తి కాగా, ఈసారి అందులో సగమే ఉంటుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పల్నాడుతోపాటు బాపట్ల, ప్రకాశం, మార్కాపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తెల్ల బర్లీ ఎక్కువగా సాగవుతుంది. కేంద్రం పొగాకుపై జీఎస్టీ పెంచినందున ధర తగ్గుతుందని భయపడ్డామని.. కానీ కొంత ఆశాజనకంగానే ఉందని వినుకొండ బర్లీ పొగాకు ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షుడు ముసికర శ్రీనివాసరెడ్డి తెలిపారు. మందపాటి ఆకుకు గిరాకీ ఉందని ఆయన రైతులకు సూచించారు.

పేదరిక రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం: ఎంపీ

బాపట్ల, న్యూస్‌టుడే: పేదరిక రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దుదామని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని ఎంపీ అధ్యక్షతన కలెక్టరేట్లో శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 12 బీచ్‌ల అభివృద్ధికి రూ.వెయ్యి కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించి కేంద్రానికి అందజేస్తానన్నారు. జిల్లాలో పర్యాటక రంగాభివృద్ధి ద్వారా వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. గుంటూరు-నిజాంపట్నం మధ్య ఆరు వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం త్వరలో ప్రారంభవుతుందని పేర్కొన్నారు. బాపట్ల-నిజాంపట్నం-రేపల్లె, బాపట్ల-మార్కాపురం మధ్య కొత్త రైల్వే లైన్లు నిర్మించాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద రహదారుల నిర్మాణం వేగంగా జరగటం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. జల్‌జీవన్ మిషన్ పనులు నత్తడనక సాగుతున్నాయని వేగం పెంచాలని ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్మాణంలో పురోగతి లేదని అసహనం వ్యక్తం చేశారు. అన్ని పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాకు త్వరలో డ్రైవింగ్ టెస్టింగ్ కేంద్రం వస్తుందన్నారు. కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ రైతుల నుంచి 1.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు. ఎంఎస్ఎంఈ పార్కుల నిర్మాణం, పరిశ్రమ స్థాపనకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జేసీ భావన, డీఆర్వో గంగాధర్ గౌడ్, జడ్పీ సీఈవో ప్రకాశం చిరంజీవి, గుంటూరు జడ్పీ డిప్యూటీ సీఈవో కృష్ణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ కృష్ణప్రసాద్, వేదికపై కలెక్టర్ వినోద్‌కుమార్

మురుగు శుద్ధి ఎప్పటికి!

పురపాలికల్లో అసంపూర్తిగా ఎస్‌టీపీల నిర్మాణం

న్యూస్‌టుడే, బాపట్ల, బెస్తపాలెం, పేరాల (చీరాల అర్బన్)

జిల్లాలోని పురపాలికల్లో మురుగు శుద్ధి ప్లాంట్(ఎస్‌టీపీ)ల నిర్మాణంలో పురోగతి ఉండటం లేదు. పట్టణాల్లో మురుగు కాలువల ద్వారా వస్తున్న నీటిని ప్లాంట్‌ల్లో శుద్ధి చేసి గృహ అవసరాలకు వినియోగించేలా ప్రణాళికలు రూపొందించి మొత్తం ఏడు ప్లాంట్లు మంజూరు చేశారు. భూసేకరణ పూర్తి కాక ప్రస్తుతం రెండింటి నిర్మాణమే జరుగుతోంది. అవి కూడా నత్తనడకన సాగుతున్నాయి.

❖ బాపట్లలో మూడు ఎస్టీపీలు నిర్మించటానికి అనుమతులు మంజూరయ్యాయి. మరుప్రోలువారిపాలెం, మూలపాలెం పరిధిలో భీమునిగుంటవాగు, ఈస్ట్‌స్వాంప్ మురుగుకాలువల నీటిని శుద్ధి చేయాల్సి ఉండగా నాలుగున్నర ఎకరాల భూమి అందుబాటులో లేక ప్లాంట్ల నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. భూసేకరణ ప్రక్రియ మూడేళ్లుగా కొలిక్కి రాలేదు. ఐదు మిలియన్ లీటర్ల మురుగు నీటి శుద్ధి నిలిచిపోయింది. పురపాలక డంపింగ్‌యార్డు వద్ద రూ.4.75 కోట్ల వ్యయంతో చేపట్టిన ఎస్టీపీ నిర్మాణం అసంపూర్తిగా ఉంది. గత డిసెంబరుకే పూర్తి కావాల్సి ఉన్నా పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. ఇది పూర్తయితే వెస్ట్, ఈస్ట్ స్వాంప్ మురుగుకాలువల్లో రోజూ మూడు మిలియన్ లీటర్ల మురుగు నీటి శుద్ధి జరుగుతుంది. మోటార్లు బిగించి శుద్ధి చేసే రసాయనాలు ప్లాంటులో ఉంచాల్సి ఉంది. రేపల్లెలో రెండు ఎస్టీపీల నిర్మాణానికి అనుమతులు ఉన్నా భూమి లేక పనులు ప్రారంభం కాలేదు.

బాపట్లలో మురుగు శుద్ధి ప్లాంట్ ఇలా..

❖ చీరాలలో మూడేళ్ల క్రితమే ఎస్టీపీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అమృత్ నిధి కింద రూ.8.25 కోట్ల నిధులు మంజూరు చేసింది. తీరా నిర్మాణం చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న సమయంలో స్థానికులు దీనివల్ల ఇబ్బందులు తలెత్తుతాయని ఆందోళన చేయడంతో పనులు ప్రారంభానికి అడ్డంకులు ఎదురయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీని నిర్మాణంపై దృష్టిసారించింది. మూడునెలల క్రితం పనులను సింగ్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సుమారు 1.24 ఎకరాల ప్రభుత్వ భూమిలో మొదలెట్టారు. ప్రస్తుతం బేస్ కాంక్రీట్ పనులు జరుగుతున్నాయి. ఏడాదిలోపు దీన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నామని అధికారులు చెబుతున్నారు. ఇది పూర్తయితే రోజుకు 75 మిలియన్ లీటర్ల వ్యర్థ జలాలను శుద్ధి చేయడానికి అవకాశం ఉంటుంది.

❖ ఇప్పటి వరకు పట్టణంలోని దండుబాట ప్రాంతంలో ఉన్న పదివార్డుల ప్రజలు వారి గృహాల్లో వినియోగించిన మురుగు నీరంతా కాలువల ద్వారా ఈపూరుపాలెం స్ట్రయిట్‌కట్‌లో కలుస్తోంది. ఈ నీటిని మూగజీవాలు తాగడంతో మృత్యువాత పడుతున్నాయని వాటి యజమానులు పలుమార్లు ఆందోళన చేశారు. ఎత్తిపోతల పథకాల ద్వారా ఈ నీటిని పది గ్రామాల ప్రజలు తమ పొలాలకు మళ్లిస్తున్నారు. ఫలితంగా ఆ భూములు నిస్సారంగా మారుతున్నాయని అన్నదాతలు వాపోతున్నారు. దీనిపై ఆందోళన చేయడంతో ఎస్‌టీపీ నిర్మాణానికి ఎట్టకేలకు నిధులు మంజూరయ్యాయి. ఇది పూర్తయితే వీరి వెతలు తీరనున్నాయి. పురపాలక డీఈ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నిర్మాణాలు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ముందుగానే పది పాఠాలు

మార్చి 16 నుంచి 9వ తరగతి విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు

- జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు : 239
- తొమ్మిదో తరగతి విద్యార్థుల సంఖ్య : 13,256

అమృతలూరు, ఉడ్‌నగర్ (చీరాల) న్యూస్‌టుడే: వేసవి సెలవులు ముగిసి నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన రోజు నుంచి పైతరగతి పాఠాలు చెప్పడం ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న విధానం. అయితే విద్యార్థులు చదువులో వెనుకబడుతున్నట్లు గుర్తించిన విద్యాశాఖ ఈ ఏడాది నుంచి కొత్త విధానం అమల్లోకి తీసుకురానుంది. కార్పొరేట్, ప్రైవేట్, కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థల్లో మాదిరి సెలవులకు ముందే పైతరగతి పాఠాలు బోధించనున్నారు. పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధనకు ఇది దోహదపడుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మార్చి 16వ తేదీ నుంచి బ్రిడ్జి కోర్సు అమలు చేయాలని నిర్ణయించారు. దీనికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఉన్నతస్థాయి నుంచి మార్గదర్శకాలు అందాయి. 9వ తరగతి సిలబస్‌ను ఫిబ్రవరికల్లా పూర్తిచేసి బ్రిడ్జి కోర్సుపై దృష్టి సారించనున్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు మార్చి 2న ఎస్‌ఏ-2 పరీక్షలు నిర్వహిస్తారు. మిగిలిన తరగతుల వారికి ఏప్రిల్ 16 నుంచి ఎస్‌ఏ-2 పరీక్షలు నిర్వహించనున్నారు. ❖ నెల రోజులపాటు బ్రిడ్జి కోర్సు బోధన చేస్తారు. పదో తరగతి సిలబస్‌లోని ముఖ్యాంశాలు, పరీక్ష విధానం, మాదిరి ప్రశ్నపత్రాలతో అవగాహన కల్పిస్తారు. తద్వారా పదో తరగతికి వచ్చేసరికి విద్యార్థులకు సంపూర్ణ అవగాహన వస్తుందని భావిస్తున్నారు. సెలవుల్లో విద్యార్థులు పది పాఠాలపై దృష్టి సారించేందుకు అవకాశం ఏర్పడనుంది.

ఒంగోలు గిత్తల రాజసం.. రైతుల ఆనంద పరవశం

చిలకలూరిపేటలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ సహకారంతో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈ నెల 18న ప్రారంభమైన ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఆరు రోజులపాటు ఆద్యంతం ఆసక్తిగా సాగాయి. శుక్రవారం మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు ముగిశాయి. ఒంగోలు గిత్తలు బరిలోకి దిగుతుంటే వేలాదిగా తరలివచ్చిన రైతులు ఆనందంగా ఈలలు వేస్తూ సందడి చేశారు. మొత్తం ఎనిమిది విభాగాల్లో పోటీలు నిర్వహించారు. చివరిగా సీనియర్స్ విభాగంలో రెండు రాష్ట్రాల నుంచి 16 ఒంగోలు ఎడ్ల జతలు పోటీ పడ్డాయి. 2.3 టన్నుల బండరాయిని 300 మీటర్ల దూరాన్ని ఆగకుండా లాగుతుంటే వేలాది మంది రైతులు కళ్లప్పగించి చూస్తుండిపోయారు. కేంద్ర మంత్రి పెమ్మసాని, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు హాజరై ఆసక్తిగా తిలకించారు. – న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ, పట్టణం

(c) eenadu

బంతిపూలు రోడ్డుపాలు

రైతన్నకు గిట్టుబాటు ధరలేక విరులు ఇలా రోడ్డుపాలయ్యాయి. సంక్రాంతిలో బంతిపూలు కేజీ రూ.100 వరకు ధర పలికింది. పండగ తర్వాత ఒక్కసారిగా రూ.20 పడిపోయింది. దీంతో గుంటూరు మార్కెట్ వరకు తీసుకెళ్లిన వాహనం బాడుగైనా రాని పరిస్థితులతో మార్టూరు మండలం కోలలపూడి రైతులు జాతీయ రహదారి పక్కనే ఇలా పారబోశారు.

- ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, మార్టూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ
జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి వారి కార్యాలయము, బాపట్ల, బాపట్ల జిల్లా.
ఆర్.సి.నెం.146/CH/A/2025. తేది.20.01.2026.

టెండరు నోటిఫికేషన్

బాపట్ల జిల్లాలోని 9 ఐ.సి.డి.యస్, ఐ.సి.పి.యస్, శిశుగృహ, ఒన్-స్టాప్ సెంటర్, బాలసదనం మరియు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి కార్యాలయముల అవసరమైన Recurring items అయిన స్టేషనరీ మొ॥ సరఫరా చేయుటకు అర్హులైన సంస్థల నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది. రూ.10,000/- (అక్షరముల పది వేల రూపాయలు) బ్యాంకు డ్రాఫ్ట్ రూపములో జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి, బాపట్ల, బాపట్ల జిల్లా పేరిట చెల్లించి టెండర్ దాఖలు చేయవలెను. తేది.23.01.2026 నుండి 30.01.2026, 5.00PM వరకు కార్యాలయ పని వేళలలో పొందవలెను. టెండరును 02.02.2026 తేదీన సాయంత్రం 4.00 గంటలకు శ్రీయుత సంయుక్త కలెక్టరు వారి కార్యాలయము నందు కమిటీ సమక్షంలో తెరువబడును. టెండర్ మార్పులు చేయుటకు, వాయిదా వేయుటకు మరియు రద్దు పరచుటకు ఈ క్రింది సంతకము వారికీ పూర్తి అధికారము కలదు. షరతులు వర్తించును. ఇతర వివరములకు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి వారి కార్యాలయము, బాపట్ల, బాపట్ల జిల్లా వారిని సంప్రదించగలరు.

సం/– సంయుక్త కలెక్టరు మరియు చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, బాపట్ల.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా

నేడు, రేపు కమ్మ సామాజిక వర్గం కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ సామాజికవర్గం అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. గుంటూరు ఈనాడు కార్యాలయంలో (9వ లైను, పోలీసుస్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (24 జనవరి 2026, శనివారం), రేపు (25 జనవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైళ్లను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
92475 20500 & 95501 28306
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

అదనపు ఎస్పీ బాధ్యతలు స్వీకరణ

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లా అదనపు ఎస్పీగా గోగినేని రామాంజనేయులు డీపీవోలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. బాపట్ల డీఎస్పీగా పనిచేస్తున్న ఆయనకు అదనపు ఎస్పీగా పదోన్నతి లభించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ ఉమామహేశ్వర్‌ను రామాంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. అదనపు ఎస్పీని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు కలిసి అభినందనలు తెలిపారు.

రామాంజనేయులు

బాలికా.. అన్ని రంగాలు నీవే ఇక

విద్య, క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థినులు

నేడు జాతీయ బాలికా దినోత్సవం

క్రీడల్లో రాణించిన గుళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల బాలికలు

కనగాల, గుళ్లపల్లి, (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: ◆ బాలికలు నేడు బాలుర కన్నా మిన్నగా ముందుకు దూసుకుపోతున్నారు. విద్య, క్రీడలు, సృజనాత్మకత, వృత్తి విద్య ప్రతిభ అంశాల్లో వారే ముందున్నారు. ప్రభుత్వం వీరి కోసం అనేక పథకాలను, భద్రత కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబరు అందుబాటులోకి తీసుకువచ్చింది. బాలికల పాఠశాల చదువు తరవాత జీవితంలో స్థిరపడేలా వారికి వృత్తి విద్య కోర్సులను అందిస్తోంది. ఆత్మరక్షణ కోసం బాలికలకు జిల్లాలోని 178 పాఠశాలల్లో కరాటే వంటి ఆత్మ రక్షణ విద్యలకు శిక్షణ అందిస్తోంది. నేడు జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

◆ వినయాశ్రమం ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని కావూరి వెంకటరమ్య గణతంత్ర దినోత్సవ వేడుకలకు దిల్లీలో పాల్గొనేందుకు ఎంపికైంది. కేంద్ర ప్రభుత్వం బాలికను ప్రత్యేక విమానంలో దిల్లీకి తీసుకెళ్తోంది. జిల్లా నుంచి ఈ సారి వేడుకలకు ఆహ్వానం అందుకున్న విద్యార్థిని ఈమె కావడం గమనార్హం.

◆ చెరుకుపల్లి మండలం గుళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వృత్తి విద్య కోర్సుల్లో 90 శాతం బాలికలే ఉన్నారు. వీరిలో పర్వీన్ బృందం ఆహార తయారీ, భద్రతలో జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచారు. రాష్ట్రస్థాయి పోటీల్లో టాప్-5లో నిలిచి సత్తాచాటారు. చదువుతో పాటు జీవనోపాధి కల్పించే ఇలాంటి వృత్తి విద్య కోర్సుల్లోనూ రాణిస్తున్నారు.

జిల్లాలో ఇదీ పరిస్థితి

- జిల్లాలో బాలికలు - **24 వేలకు పైగా** (బడి స్థాయిలో)
- కళాశాల స్థాయిలో విద్యార్థినులు - **10 వేలు**
- ఈ ఏడాది జిల్లాలో క్రీడల్లో పాల్గొన్నవారు **6105**
- జిల్లా స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన వారు - **1120**
- రాష్ట్రస్థాయిలో ఆడినవారు - **58 మంది**
- క్రీడలు కాకుండా ఇతర రంగాల్లో జిల్లా స్థాయిలో జరిగిన పోటీలు - **15**
- విజేతలుగా నిలిచిన వారు - **50 మంది** (డ్రామా, సృజనాత్మ కత, కళలు, వృత్తి విద్య, ప్రతిభ)
- జిల్లాలో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపింది- **8 మంది**

వారి హక్కులు సంరక్షిస్తున్నాం

జిల్లాలో బాలికల అభివృద్ధికి ప్రభుత్వ లక్ష్యం మేరకు పని చేస్తున్నాం. వారికి ఏ ఇబ్బంది వచ్చినా 1906 టోల్‌ఫ్రీ నెంబరుకు సాయం కోసం ఫోన్ చేయవచ్చు. ప్రతి మండలానికి ఒక కౌన్సిలర్‌ను ప్రభుత్వం అందించే అవకాశం ఉంది. వృత్తి విద్యా కోర్సుల్లోనూ బాలికలు విశేషమైన ప్రతిభ చూపారు. **-ముప్పా చారులత, జిల్లా బాలికాభివృద్ధి అధికారి, బాపట్ల**

రహదారి భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

బాపట్ల, న్యూస్‌టుడే: అధిక శాతం రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం వల్లే జరుగుతున్నాయని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో పురపాలక ఉన్నత పాఠశాల నుంచి వాక్‌థాన్‌ను ఆయన జెండా ఊపి శుక్రవారం ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలన్నారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులను చైతన్యవంతుల్ని చేస్తూ వాక్‌థాన్ నిర్వహించటం అభినందనీయమన్నారు. అందరితో ప్రతిజ్ఞ చేయించారు. డీఆర్వో గంగాధర్ గౌడ్, డీటీవో పరంధామరెడ్డి, డీఎంహెచ్‌వో విజయమ్మ, ఆర్ఎం విమల, పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి, సీఐ రాంబాబు, ఎంవీఐ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే నరేంద్రవర్మ, అధికారులు

లోకేశ్ నాయకత్వం స్ఫూర్తిదాయకం

బాపట్ల: మంత్రి నారా లోకేశ్ స్ఫూర్తిదాయకమైన నాయకత్వంలో రాష్ట్ర ఐటీ రంగంలో భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని స్టూవర్టుపురంలో మంత్రి లోకేశ్ జన్మదిన వేడుక శుక్రవారం నిర్వహించారు. ఎంపీ పాల్గొని కేకు కోశారు. ఎస్టీ విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు.

పాల ఉత్పత్తి పెంచేలా ప్రోత్సాహం

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో పాల ఉత్పత్తి పెంచేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని పశుసంవర్ధక శాఖ జేడీ వేణుగోపాల్ అన్నారు. ఈతేరులో పశు వైద్య శిబిరాన్ని సర్పంచి మార్తమ్మ శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వ్యాధి బారినపడిన పశువులకు సకాలంలో చికిత్స చేయించాలన్నారు. నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. పశువులు, గొర్రెలకు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఏడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను పోషకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు శివ, పశువైద్యాధికారి రేచల్ దివ్య, తెదేపా నేతలు నాగభూషణకుమారి, సాంబశివరావు పాల్గొన్నారు.

పశు పోషకుడికి మందులు పంపిణీ చేస్తున్న పశుసంవర్ధక శాఖ జేడీ వేణుగోపాల్

టీబీ నిర్మూలనకు కృషి

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: జిల్లాలో టీబీ నిర్మూలనకు వైద్యాధికారులు కృషి చేయాలని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. రామానంద ట్రస్ట్ సహకారంతో టీబీ రోగులకు పోషకాహార కిట్లను కలెక్టర్ వినోద్ కుమార్, ఎంపీ తెన్నేటి శుక్రవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ చికిత్స చేయించుకుని ఔషధాలు, పోషకాహారం తీసుకోవటం ద్వారా టీబీ నుంచి రోగులు బయటపడాలన్నారు. డీఎంహెచ్‌వో విజయమ్మ పాల్గొన్నారు.

పొదిలి సెంటర్ రద్దు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: దూర విద్యా పరీక్షల్లో అవకతవకలకు పాల్పడుతున్న ప్రకాశం జిల్లా పొదిలి సెంటర్‌ను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సీడీఈ సమన్వయకర్త ఆచార్య రామచంద్రన్ శుక్రవారం రద్దు చేశారు. కేటాయించిన కేంద్రంలో కాకుండా వేరే చోట పరీక్షలు నిర్వహించడం, ఎవరికీ తెలియకుండా చీఫ్ సూపరింటెండెంట్‌లను మార్చడంపై ఈ నెల 20న పరిశీలకులు ఏఎన్‌యూకు సమాచారం అందజేశారు. దీనిపై నిజానిజాలు తేల్చాలని ఆచార్యులు తులసీదాస్, సుధాకర్‌లతో వర్సిటీ కమిటీని నియమించింది. వీరు శుక్రవారం పొదిలిలో పర్యటించి.. అక్రమాలు నిజమేనని తేల్చారు.

మాట్లాడుతున్న రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి

గోవాడ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించండి

గోవాడ, (అమృతలూరు), న్యూస్‌టుడే: గోవాడ శైవక్షేత్రం వద్ద మహాశివరాత్రి సందర్భంగా జరగనున్న అయిదు రోజుల ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు సంబంధిత అధికారులు, భక్తులు సహకరించాలని రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి అన్నారు. తిరునాళ్ల ఏర్పాట్లపై దేవస్థానంలో శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు అందుబాటులో ఉంటూ అవసరమైన సేవలను సకాలంలో అందించాలన్నారు. డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రశాంతంగా తిరునాళ్ల ఉత్సవాలు జరిగేందుకు పెద్దసంఖ్యలో పోలీసులు సేవలందిస్తారని తెలిపారు. సర్పంచి మండవ విజయలక్ష్మి, ఎంపీపీ నరేంద్రకుమార్, ఆలయ ధర్మకర్తల మండలి కమిటీ ఛైర్మన్ పావులూరి రమేష్, తహసీల్దారు నెహ్రూబాబు, ఎంపీడీవో శేషమాంబ, ఆలయ ఈవో శ్రీనివాసవర్మ పాల్గొన్నారు.

ఈ-పంటకు తొలగిన చిక్కులు

రబీ నుంచి నూతన విధానం

బెస్తపాలెం, పేరాల(చీరాల అర్బన్), న్యూస్‌టుడే: ఇప్పటి వరకు ఈ-పంట నమోదులో ఏర్పడిన చిక్కులు, గందరగోళ పరిస్థితి నుంచి అన్నదాతకు ఉపశమనం కలిగిస్తూ వ్యవసాయ శాఖ ఈ ఏడాది రబీ సీజన్ నుంచి కొత్త విధానం అమల్లోకి తీసుకొచ్చింది. దీని ప్రకారం నమోదులో భాగంగా గ్రామ వ్యవసాయ సహాయకులు రైతుల ఫోన్ నంబరుకు మూడు విడతలుగా సంక్షిప్త సమాచారం పంపిస్తారు. తొలుత పంట నమోదు, తరువాత పంట వివరాల కోసం, చివరిగా ధ్రువీకరణ ఉంటోంది. ఫోన్లు వినియోగించలేని వారు సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదిస్తే వారు సహకారం అందించనున్నారు.

చీరాలలో ఈ-క్రాప్ నమోదు చేస్తున్న సిబ్బంది

జిల్లా వ్యాప్తంగా రబీలో 7.94 లక్షల భూకమతాల (ల్యాండ్ పార్శిల్)ను ఈ-క్రాప్ నమోదు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటి వరకు 1.05 లక్షల మేర నమోదు చేశారు. సాగు చేసినా చేయకపోయినా సర్వే నంబరులో ఉన్న భూమి వివరాలను ముందుగా యాప్‌లో నమోదు చేస్తున్నారు. దీనిపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా రైతులు రిజెక్ట్ ద్వారా తెలపవచ్చు. ఎటువంటి అనుమానాలు లేకపోతే అంగీకారంపై క్లిక్ చేయాలని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. అన్నదాతలకు రెండోసారి సమాచారం వస్తుందని, అలా వచ్చిన లింక్‌పై క్లిక్ చేసి, రైతు ఆధార్ నంబరు నమోదు చేయాలని, తదుపరి వచ్చిన ఓటీపీని నమోదు చేయగానే వివరాలు కనిపిస్తాయని చెప్పారు. అప్పుడు రైతులు అంగీకారం తెలపాలన్నారు. రైతులందరు తాము వేసే పంటను పారదర్శకంగా నమోదుకు ఈ విధానాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టినట్లు జిల్లా వ్యవసాయాధికారి కె.అన్నపూర్ణ తెలిపారు. ఈ అవకాశాన్ని కర్షకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కీటకజనిత వ్యాధుల నివారణకు చర్యలు

బాపట్ల, న్యూస్‌టుడే: కీటక జనిత వ్యాధుల నియంత్రణకు పటిష్ఠ చర్యలు అవలంబించాలని జిల్లా మలేరియా అధికారి నాగార్జునరావు అన్నారు. జిల్లా మలేరియా కార్యాలయంలోని ప్రయోగశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. రక్తపరీక్షలు జరుగుతున్న తీరు పరిశీలించారు. ప్రాంతీయ ఆసుపత్రిలో డెంగ్యూ జ్వరంతో చికిత్స పొందుతున్న మహిళను పరామర్శించారు.

లాడ్జిలో యువకుడి ఆత్మహత్య

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: లాడ్జిలో 28 ఏళ్ల యువకుడు శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. రేపల్లె ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పద్మావతి లాడ్జిలో నగరం మండలం చినమట్లపూడికి చెందిన శ్రీకాంత్ మద్యంలో క్రిమిసంహారక కలుపుకొని మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మధ్యాహ్నమైనా తలుపు తెరవకపోవడంతో అనుమానం వచ్చిన లాడ్జి సిబ్బంది తీసి చూడగా అపస్మారకస్థితిలో పడి ఉండటంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న వారు మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. శ్రీకాంత్ హైదరాబాద్‌లో ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఇటీవల స్వగ్రామం వచ్చాడు. కుటుంబ కలతలే ఆత్మహత్యకు కారణమని పోలీసులు చెబుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

కనగాల (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు బంగారం, నగదు అపహరించుకెళ్లారు. పోలీసుల కథనం ప్రకారం చెరుకుపల్లి మండలం కనగాల కొత్తపేటకు చెందిన షేక్ షౌకత్ ఆలీ ఆర్మీలో పని చేస్తూ ఈనెల 6న ఇంటికి సెలవులపై వచ్చాడు. ఈనెల 22న తన బావమరిది పెళ్లి కావడంతో భార్య, బిడ్డలు, తల్లితో సహా అతడు అత్తగారి ఇంటికి అక్కడి నుంచి తెనాలి పెళ్లికి వెళ్లాడు. శుక్రవారం ఉదయం అంతా కనగాల వచ్చారు. అత్తగారి ఇంట రిసెప్షన్ ఉండగా కుటుంబ సభ్యులంతా అక్కడే ఉండిపోయారు. స్నానం చేసి వెళ్లేందుకు ఇంటికి వచ్చిన ఆలీ తలుపులకు తాళం తొలగించి ఉండటాన్ని గమనించి ఇంటి వెనుకకు వెళ్లి చూడగా తలుపులు తెరిచి ఉన్నాయి. దీంతో విషయం స్థానికులకు చెప్పి పోలీసులకు సమాచారం అందించాడు. చెరుకుపల్లి ఎస్సై టి.అనిల్‌కుమార్ ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. బాపట్ల నుంచి క్లూస్ టీం సభ్యులు వచ్చి వేలిముద్రలు సేకరించారు. ఇంట్లో ఉంచిన రూ.4లక్షల నగదు, ఆరు సవర్ల బంగారు వస్తువులను దొంగలు చోరీ చేశారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్ టీం సభ్యులు

టిప్పర్ ఢీకొని మహిళ మృతి

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: టిప్పర్ ఢీకొని ఓ మహిళ మృతి చెందిన ఘటన భట్టిప్రోలులో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. . గ్రామానికి చెందిన కుక్కల శ్రీనివాసరావు గొర్రెల కాపరిగా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి అతని భార్య రాజకుమారి(37) భర్తకు భోజనం తీసుకొని మార్కెట్ యార్డు వైపు వెళుతోంది. వెనుక వైపు నుంచి వస్తున్న టిప్పర్ ప్రమాదవశాత్తూ ఆమెను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలికి కుమారుడు ఉన్నాడు. విషయం తెలుసుకొన్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొన్నారు. ఈమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివయ్య తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 157, రిటైల్ ధర - 184, చికెన్ విత్‌స్కిన్ - 267, చికెన్ స్కిన్‌లెస్ - 304.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 257 చికెన్ స్కిన్‌లెస్ - 292.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 170, 179, 190 చికెన్ విత్ స్కిన్ - 330 చికెన్ స్కిన్‌లెస్ - 340.

పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానం లోకేశ్‌దే

గుంటూరు, న్యూస్‌టుడే: అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోటీ పడుతూ పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానం సాధించిన ఘనత మంత్రి నారా లోకేశ్‌కే దక్కిందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వికాస్ నగర్ నుంచి లాడ్జి సెంటర్ వరకు డీజేలతో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవి, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, కనపర్తి శ్రీనివాసరావు కేకు కోశారు. జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, తెదేపా నాయకులు సింహాద్రి కనకాచారి, వేములపల్లి శ్రీరాంప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, ఎల్లావుల అశోక్, నూకవరపు బాలాజీ, సుఖవాసి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కేకు కోస్తున్న ఎమ్మెల్యే మాధవి, కనపర్తి శ్రీనివాసరావు, డేగల ప్రభాకర్

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజీ స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్స్, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

గుంటూరు, సిటీ పరిధిలో 1250 చ॥గ॥ తూర్పు ఫేస్ ప్లాట్స్ సేల్, గోరంట్ల, ఆదిత్రి యెల్లోరా ప్రక్కన రేట్ గజం 15000. 8790894569.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

AP NTR జిల్లా పెనుగంచిప్రోలు 6ఎ॥ మామిడితోటతో మంచి ఆదాయం కలిగిన కళ్యాణ మండపాలు-2 (A/C, Non A/C) అన్ని వసతులతో 12.5CRకే అమ్మకం. ✆ 77997 95599.

PROPERTY FOR SALE

GENERAL

85 SQyds (12.9X60) north face commercial building at 7/2 Arundelpet GNT price ₹1.30 cr Rent ₹52k P.M. ✆ 92962 50461.

AGRICULTURE LANDS

GENERAL

133 ఎకరాలు, రెండు పక్కల వాగు, పుష్కలమైన నీటి వసతి. ఒంగోలుకు 45 KM. మద్దిపూడి (M), చిమట(v). Ph: 8977500558.

TO LET

Tolet 1050 Sft, 2BHK Flat, 5th Floor, 100% Vaasthu, at Sai Visista Apartments, Block I Kothapattabipuram, Guntur. 7416881819.

COMMERCIAL

Nice Commercial Building for Long Term Rent 3Fls with Lift & Cellar N/E Corner of 6/1 Arundelpet-Ravi, GNT. ✆ 7330724620.

JOBS

Wanted Phy, Chy JLs -2 Wardens -4 Computer Operator -1 Only ladies (For Hostel) & Office Staff. Contact ✆ 99496 77159.

Req- Supervisors for Working at a renowned packaging Industry in Guntur. Qual: Degree/ B.Tech. Ph: 81799 68499/ 73373 60770.

Wanted Lady AO/ Incharge, English, Science, e.v.s primary ladyteachers. Contact Apple Techno School, Krishna babunagar, Gujjan gundla, Guntur. 63010 36083.

సూపర్‌వైజర్స్, M.S. Office లో అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. బోయపాలెం, వంకాయలపాడులోని ప్రముఖ ఫ్యాక్టరీ కొరకు. ✆: 86869 35606.

గుంటూరులోని రియల్ బూమ్ రియల్ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50), టెలీకాలర్స్ (10), DDO లు (10) కావలెను. 78010 32689.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజినందు Acedemic Incharge గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము: 25,000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. విద్యాఅర్హతలు: డిగ్రీ నుండి పి.జి.వరకు. వయస్సు: 30 నుండి 45 సంవత్సరాలు. సంప్ర॥ ఫోన్ నెంబర్: 9248713335.

గుంటూరులోని టూవీలర్ షోరూం నందు పనిచేయుటకు 5Yrs. Exp. GM, 3Yrs Exp. మేనేజర్, అకౌంటెంట్, 2Yrs. Exp. సేల్స్/ సర్వీస్/ టెక్నీషియన్స్ (ITI) కావలెను. ✆: 8341622655.

రిసెప్షనిస్ట్, ఆఫీస్ అడ్మిన్ (లేడీస్) కావలెను. అర్హత: ఏదైన డిగ్రీ, అనుభవం గల వారికి ప్రాధాన్యత. మందిర డెవలపర్స్, అరండల్‌పేట, 12/3, గుంటూరు. ✆: 8121020349.

AGM/RM/BM కావలెను. P.G., వివిధ రంగాలలో 10 సం॥ అనుభవం, 45 సం॥లలోపు వారు గుంటూరులో పనిచేయుటకు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

నిరుద్యోగ యువతకు Tally, MS Office, స్పోకెన్ ఇంగ్లీష్, Java, Python కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించబడును. భోజనం, వసతితో 78423 70066.

AMR IndiaLtd. కృష్ణ జిల్లాలో ఫీల్డ్‌అసిస్టెంట్(M) కావలెను. జీ:21K & వసతి, వ.40సం. అ:10th. ఇంటర్వ్యూ: 23 to 31st, Jan. గుంటూరు. 0863 4051359, 9515978778.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899.

గుంటూరులో గల నర్సింగ్ కాలేజి నందు పనిచేయుటకు ఇంటర్ మరియు డిగ్రీ చదివిన 30 సంవత్సరాలు పైబడిన లేడీ వార్డెన్ మరియు కారు,ఆటో నడుపుటకు డ్రైవర్‌కావలెను. సంప్రదించవలసిన ఫోన్ :81224 61164.

గుంటూరు, గుజ్జనగుండ్ల, నిర్మల్ లేబోరేటరీ నందు పనిచేయుటకు బ్లడ్ శాంపిల్ కలెక్షన్ బాయ్స్ కావలెను. జీ: 10k. 88869 16669, 88860 55669.

గుంటూరు కొత్తపేటలోని ప్రముఖ హాస్పిటల్ నందు స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్ట్, లాబ్ టెక్నీషియన్స్ కావలెను. రెస్యూమ్ వాట్సాప్. 98496 60254.

SECURITY GUARDS

గుంటూరులో పేరుపొందిన కాలేజీలో సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావలెను. 12 గంటలు డ్యూటీ. సంప్ర: 6305140127, 6281938283, SRSF,

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

వ్యాక్సినేషన్‌పై ఆరోగ్య సిబ్బందికి శిక్షణ

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లోని స్టాఫ్ నర్సు, ఏఎన్ఎంలకు ఇమ్యునైజేషన్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ నిర్వహించారు. ప్రస్తుతం చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందజేస్తున్న వ్యాధినిరోధక టీకాలతో పాటు రానున్న రోజుల్లో 9-14 ఏళ్ల బాలికలకు అందించే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ టీకాలపై అవగాహన కల్పించారు. వైద్యులు కిశోర్, రాజశేఖర్‌రెడ్డి, శ్రావణ్య, సాయి, రమేష్, జాన్‌ప్రసాద్, శ్రావణ్య, విష్ణుప్రియ, గౌతమి, జుబేర్, లతీక్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమం.. సంగం డెయిరీ లక్ష్యం

ఉల్లిపాలెం (నగరం), రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: పాడి రైతుల సంక్షేమానికి సంగం డెయిరీ నిరంతర కృషి చేస్తుందని సంగం డెయిరీ డైరెక్టర్ నర్రా వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. రేపల్లె ఏరియా, నగరం మండలం పరిధిలో పలువురు రైతులకు రూ. 4.30 లక్షల విలువైన చెక్కులు శుక్రవారం పంపిణీ చేశారు. జోనల్ మేనేజరు వీరేంద్ర, వైద్యుడు రాకేష్, బల్కుమిల్క్ ఇన్‌ఛార్జులు ఇస్మాయిల్, ప్రవీణ్, సూపర్‌వైజర్లు చైతన్య,శివశంకర్ పాల్గొన్నారు.

రేపల్లె: చెక్కు అందజేస్తున్న నర్రా వెంకటకృష్ణప్రసాద్

శిథిల భవనంలో ఆరోగ్య కేంద్రం

మండలంలోని భవనంవారిపాలెం వెల్‌నెస్ కేంద్రం భవన నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో శిథిలావస్థకు చేరిన సామాజిక భవనంలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశారు. భవనం శిథిలావస్థకు చేరడంతో సిబ్బంది బిక్కు బిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. భవనం చుట్టూ పిచ్చి మొక్కలు ఉండటం, గోడలు పగుళ్లు ఇవ్వటంతో పాటు విషపురుగుల సంచారంతో సిబ్బంది, గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నిర్మాణంలో ఉన్న వెల్‌నెస్ సెంటరు భవనాన్ని పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, భవనంవారిపాలెం (పిట్టలవానిపాలెం)

అడ్డుపడుతూ.. ఇబ్బంది పెడుతూ..

పట్టణ పరిధిలోని ఈస్ట్ శ్యాండ్ మురుగు డ్రెయిన్‌లో గుర్రపుడెక్క, అల్లుకుపోయింది. దీని పరిధిలో రైలుపేట ప్రాంతానికి చెందిన మురుగు ప్రవహిస్తోంది. కాలువ అడ్డంగా ఉండటంతో దోమలు ముసురుతున్నాయి. డ్రెయిన్ బాగు చేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు. ఈ విషయమై డ్రెయినేజీ శాఖ ఏఈ భరద్వాజ మాట్లాడుతూ కాలువలో గుర్రపుడెక్కతో పాటు పూడికతీత పనులకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, నిధులు మంజూరు అనంతరం పనులు చేపడతామని తెలిపారు -న్యూస్‌టుడే, రైలుపేట (బాపట్ల టౌన్)

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం పడ్డివారి పాలెం సావిత్రి గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బొరుగడ ప్రైజి ఈనెల 22న గుంటూరులో జోనల్ స్థాయిలో నిర్వహించిన సైలెట్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిందని హెచ్ఎం వేదాంతం బదరీనాథ్ తెలిపారు. ఈ నెల 31న జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో బాలిక పాల్గొంటుందన్నారు. ప్రతిభ కనబర్చిన ప్రైజిని శుక్రవారం ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

ప్రశంసా పత్రంతో విద్యార్థిని బొరుగడ ప్రైజి

గ్రామీణ రహదారులకు మహర్దశ

చెరుకుపల్లి న్యూస్‌టుడే: కూటమి పాలనలో గ్రామీణ రహదారులకు మహర్దశ వచ్చిందని అనగాని శివప్రసాద్ అన్నారు. నిజాంపట్నం మండలం అడవులదీవిలో రూ. 35 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు.

వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: వీధి వ్యాపారులు ఆర్థికంగా వృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని వక్తలు అన్నారు. రేపల్లె పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కార్యాలయంలో వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డు లాంచింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎం స్వనిధి కింద రూ.50 వేల రుణం తీసుకున్న 95 మందికి క్రెడిట్ కార్డు అందజేసి వినియోగించే విధానంపై అవగాహన కల్పించారు. 198 మంది వీధి వ్యాపారులకు రూ.67.05 లక్షల నమూనా చెక్కు అందజేశారు.

వ్యాపారులకు నమూనా చెక్కు అందజేస్తున్న అధికారులు

ఘనంగా లోకేశ్ జన్మదిన వేడుక

పడమర బాపట్లలో ప్రదర్శన నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ, నాయకులు

వేమూరు: రక్తదాన శిబిరంలో దాతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

న్యూస్‌టుడే బృందం: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుక బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లో శుక్రవారం ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. వెదుళ్లపల్లి బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నరేంద్రవర్మ పుస్తకాలు పంపిణీ చేసి బిర్యానీ వడ్డించారు. బధిర విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సాయంత్రం ఆలయంలో నరసింహస్వామి ఆలయంలో చిన్నారులతో కలిసి నరేంద్రవర్మ కేక్ కోశారు. వేమూరు లోని ఎన్టీఆర్ ఫురదేవిక వద్ద ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ప్రారంభించారు. ఈ శిబిరం ద్వారా 288మంది తెదేపా కార్యకర్తలు రక్త దానం చేశారు. దాతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. చెరుకుపల్లి మండలం బలుసులపాలెంలో సర్పంచి కొనకళ్ల నాగమల్లేశ్వరి, ఆర్ఎస్ఎస్ కేంద్ర కమిటీ సభ్యుడు

దుస్తులు అందజేస్తున్న తెదేపా నేత అనగాని శివప్రసాద్

కొనకళ్ల రవికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని తెదేపా నేత అనగాని శివప్రసాద్ ప్రారంభించారు. అంతకుముందు రేపల్లెలో కామరాజుగడ్డలోని వృద్ధాశ్రమంలో జట్టి వల జరిగిన అనగాని సత్యప్రసాద్ పుట్టినరోజు, లోకేశ్ జన్మదిన సందర్భంగా రెండు గ్రీఢ్డు, ఫ్రిడ్జితో పాటు వృద్ధులకు దుస్తులను శుక్రవారం శివప్రసాద్ అందజేశారు.

యువతకు ఆదర్శం సుభాష్ చంద్రబోస్

భట్టిప్రోలు, చెరుకుపల్లి, న్యూస్‌టుడే: యువతకు సుభాష్ చంద్రబోస్ ఆదర్శం అని వివేకానంద విగ్రహ సాధన కమిటీ కన్వీనరు బండారు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వాటర్ ట్యాంక్ బండ్ వద్ద శుక్రవారం సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం కోసం సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాట పటిమ ఆయన్ను ప్రజల హృదయాల్లో చిరస్మరణీయునిగా నిలిపాయని అఖిలపక్ష యువజన సంఘ నాయకుడు కోన విజయ్ అన్నారు. యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ జయంతి చెరుకుపల్లి సంత బజారులో నిర్వహించారు.

భట్టిప్రోలు: విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న కమిటీ సభ్యులు

విగ్రహావిష్కరణ

కూచిపూడి, (అమృతలూరు), న్యూస్‌టుడే: కూచిపూడిలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని శుక్రవారం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆవిష్కరించారు. గతంలో ఉన్న పాత విగ్రహం తొలగించి కొత్త విగ్రహాన్ని గ్రామస్థులు రూ.లక్ష వ్యయంతో ఏర్పాటు చేశారు. అనంతరం రాష్ట్రమంత్రి లోకేశ్ జన్మదినం సందర్భంగా 40 కిలోల కేకును ఎమ్మెల్యే కోశారు. ఇటీవల కూచిపూడి నుంచి పెదపూడి వరకు నూతనంగా నిర్మించిన తారు రోడ్డును ఆయన ప్రారంభించారు.

దాతల సహకారం అభినందనీయం

దాత తల్లిదండ్రులకు సన్మానం చేస్తున్న పాఠశాల సిబ్బంది

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: దాతల సహకారం అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి టి. నవీన్‌కుమార్ అన్నారు. గ్రామంలోని రామ చేంద్ర పబ్లిక్ పాఠశాలలో చదివిన ఎన్నారై రంగినేని శ్రీనివాసరావు తాను స్థాపించిన రంగినేని హరికిషన్ ఫౌండేషన్ ద్వారా చెరుకుపల్లి జడ్పీ పాఠశాలకు రూ.3 లక్షల విలువజేసే 10 కంప్యూటర్లు అందించడమే కాక పర్నిచర్ కూడా సమకూర్చారు. శుక్రవారం పాఠశాల యాజమాన్యం గ్రామంలోని రంగినేని శ్రీనివాసరావు తల్లిదండ్రులు రాంబాబు, అరుణలను ఆహ్వానించి వారి చేతులమీదుగా కంప్యూటర్లను ప్రారంభించారు.

ఆలయాల్లో వసంత పంచమి పూజలు

గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: గుళ్లపల్లి ఆనందీశ్వరస్వామి స్వామి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతీ అమ్మవారి పుట్టిన రోజుని వసంత పంచమిగా నిర్వహిస్తారని ఆలయ శాశ్వత ధర్మకర్త పొన్నపల్లి సత్యనారాయణ అన్నారు.

అమృతలూరు: బాలా త్రిపురసుందరీ దేవి

అమృతలూరు, న్యూస్‌టుడే: స్థానిక అమృతేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం వసంత పంచమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. బాలా త్రిపురసుందరీ దేవి అమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని పుస్తకాలతో అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శ్రీ మద్రామాయణ పారాయణం

కొల్లూరు, న్యూస్‌టుడే: శ్రీ మద్రామాయణ నవాహ్నిక జ్ఞాన యజ్ఞ 57వ వార్షికోత్సవాలు స్థానిక గోవర్ధన మండపంలో కోట వేంకట మహాదేవ శాస్త్రి రామాయణ ప్రవచనంతో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 31తో ఈ వార్షికోత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమం 56 ఏళ్ల కిందట ప్రారంభమై ఇప్పటికీ జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు.

పీఎం స్వానిధితో లబ్ధిదారులకు మేలు

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: పీఎం స్వానిధి ద్వారా వీధి వ్యాపారానికి వడ్డీ రహిత రుణాలు మంజూరు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూత అందిస్తున్నాయని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పీఎం స్వానిధి కింద పట్టణ పరిధిలో 442 మంది లబ్ధిదారులకు రూ.1.02 కోట్ల రుణాల నమూనా చెక్కును ఎమ్మెల్యే శుక్రవారం అందజేశారు.

తెదేపాలో చేరిక

పడమర బాపట్లలో ఏఎంసీ ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నుంచి నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే వేగేశన సమక్షంలో తెదేపాలో శుక్రవారం చేరారు. వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు.

జేఏసీ రాష్ట్ర సభ విజయవంతం చేయండి

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఏపీ జేఏసీ నాయకులు

బాపట్ల టౌన్, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఉద్యోగుల హక్కులు, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న ఏపీ జేఏసీకి ఉద్యోగులందరూ సహకారం అందించాలని జిల్లా జేఏసీ ఛైర్మన్ సురేష్‌బాబు అన్నారు. పట్టణంలోని రెవెన్యూ భవనంలో ఏపీ జేఏసీ 4వ అమరావతి రాష్ట్ర మహాసభ గోడప్రతులను శుక్రవారం జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం సురేష్‌బాబు మాట్లాడుతూ విజయవాడలో ఫిబ్రవరి 5న జరిగే ఏపీ జేఏసీ అమరావతి మహాసభ దిగ్విజయం చేసేందుకు ఉద్యోగులు వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

25న మెగా వైద్య శిబిరం

రెడ్డిపాలెం సెంటర్(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: మండలంలోని రెడ్డిపాలెం సెంటర్‌లోని విజేత విద్యాలయం వద్ద ఈనెల 25న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు విజేత విద్యాలయం వ్యవస్థాపకుడు డాక్టర్ పొన్నూరు శ్రీనివాసరావు తెలిపారు. పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఎయిర్ ఫోర్స్ స్కూల్ సూర్యలంక

ఖాళీలు (2026-27)

1.సూర్యలంక ఎయిర్‌ఫోర్స్ స్కూల్‌లో టీచింగ్ స్టాఫ్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

SL. NO	Post	Appointment	No of Vacancy
1.1	NTT	Regular	01

2.తప్పనిసరి అర్హతలు:

2.1. నర్సరీ టీచర్స్ ట్రైనింగ్ డిప్లొమా లేదా నర్సరీ/మాంటిస్సోరి/ప్రీ-ప్రైమరీటీచర్స్ ట్రైనింగ్‌లో డిప్లొమా లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుండి ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో డిప్లొమాతో సీనియర్ సెకండరీ. ఉన్నత అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు, నర్సరీ/మాంటిస్సోరి శిక్షణలో డిప్లొమా ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

2.2. జులై 01, 26 నాటికి 21 నుండి 50 సంవత్సరాల వయస్సు ఉండాలి.

2.3. మహిళా అభ్యర్థులు మరియు శారీరకంగా వికలాంగులైన అభ్యర్థులకు గరిష్టంగా ఐదు సంవత్సరాల వరకు వయస్సు సడలింపు ఇవ్వబడుతుంది.

2.4. ఆర్మీ, నేవీ లేదా ఎయిర్ ఫోర్స్‌లో ఆరు నెలల కంటే తక్కువ కాకుండా నిరంతర సేవ చేసిన మాజీ సైనికుల అభ్యర్థులు వారి వాస్తవ వయస్సు నుండి అటువంటి సేవ యొక్క వ్యవధిని తగ్గించుకోవడానికి అనుమతి ఉంటుంది మరియు ఫలితంగా వచ్చే వయస్సు ఆ పదవికి నిర్దేశించిన గరిష్ట వయోపరిమితిని మూడు సంవత్సరాల కంటే ఎక్కువ మించకపోతే, వారు వయోపరిమితికి సంబంధించిన షరతును నెరవేర్చినట్లు పరిగణించబడుతుంది. అటువంటి మాజీ సైనికుల అభ్యర్థులు, ఈ పదవికి ఎంపికైతే, సొసైటీ నిబంధనల ప్రకారం పాఠశాల నుండి కూడా పదవీ విరమణ చేస్తారు.

2.5. ఏదైనా ఎయిర్‌ఫోర్స్ పాఠశాలలో PGT/TGT/PRTగా లేదా NTTగా మూడు సంవత్సరాలు నిరంతర సేవ చేసిన, కానీ ప్రస్తుతం AF పాఠశాలలో పనిచేయని అభ్యర్థులకు ఎయిర్‌ఫోర్స్ పాఠశాలలో అందించిన అటువంటి సేవ మేరకు వయో సడలింపు ఇవ్వబడుతుంది.

2.6. ఇంగ్లీషులో చదవడం, వ్రాయడం మరియు సరళంగా కమ్యూనికేట్ చేయగలగాలి.

3. స్థిర జీతం మొత్తం : రూ.10,000/- (నెలవారీ).

4. సంబంధిత పత్రాల స్వీయ-ధృవీకరించబడిన ఫోటోకాపీలు మరియు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు దరఖాస్తును ఫిబ్రవరి 8 లోపు కింది చిరునామాకు సమర్పించవచ్చు. అభ్యర్థులకు ఎంపిక ప్రక్రియ గురించి SMS/టెలిఫోన్ ద్వారా తెలియజేయబడుతుంది. పాఠశాల చిరునామా & మెయిల్ ఐడి క్రింద ఇవ్వబడ్డాయి:

Address	Mail id
AF.School Suryalanka AF Station Suryalanka Bapatla (Dist). Andhra Pradesh-522101	www.afschoolsuryalanka@gmail.com

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎయిర్ ఫోర్స్ స్కూల్ సూర్యలంక

పారిశుద్ధ్య కార్మికులకు ట్రైసైకిళ్లు అందజేత

వేమూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో చెత్త సేకరణ చేసేందుకు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ నిధుల నుంచి మండల పరిధిలోని 16 పంచాయతీలకు 22 ట్రైసైకిళ్లను ఎమ్మెల్యే ఆనందబాబు అందజేశారు.

టిడ్కో గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె రెండో వార్డు శివారులో టిడ్కో గృహ నిర్మాణాన్ని వేగవంతం చేసి లబ్ధిదారులకు అందజేయాలని టిడ్కో ఇళ్ల సాధన సమితి ప్రతినిధులు కోరారు. స్థానిక తాలూకా ప్రాంగణంలో శుక్రవారం గృహ లబ్ధిదారుల సమావేశం నిర్వహించారు.

ఆర్టీసీ ఉద్యోగులకు వైద్య పరీక్షలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ఆర్టీసీ డిపోలో శుక్రవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా స్థానిక నాగార్జున నర్సింగ్ హోం ఆధ్వర్యంలో 12 మంది ఉద్యోగులకు వైద్య సిబ్బంది పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ఓల్డ్‌టౌన్, రైలుపేట రామకృష్ణ సేవా నిలయంలో శుక్రవారం వసంత పంచమి పురస్కరించుకుని 15 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.

మోపిదేవి వెంకటరమణ పూజలు

చందోలు (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: శ్యామల నవరాత్రి మహోత్సవం సందర్భంగా శుక్రవారం రాజ్యసభ మాజీ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ కుటుంబ సమేతంగా వచ్చి బంగ్లాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈవో నరసింహమూర్తి, ఛైర్మన్ కంభం చక్రధరరెడ్డి, కమిటీ సభ్యులు ఆయనకు అమ్మవారి జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు.

స్టడీ మెటీరియల్ అందజేత

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 12 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు.

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: సూర్యలంక వాయుసేన కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో పరాక్రమ దివస్ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌పై విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. మండలంలోని యాజలి జడ్పీ ఉన్నత పాఠశాల, కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు పోటీల్లో విజేతలుగా నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ ముద్దల బామాయణం ప్రశంసా పత్రాలు అందజేశారు.

SANGAM YOUR TRUST SINCE 1977

32వ వర్ధంతి నివాళులు



పాలకేంద్రాలను బలోపేతం చేసి
రైతులకు, పాల ఉత్పత్తిదారులకు అండగా నిలిచి,
సంగం డెయిరీ అభివృద్ధికి విశేష కృషి చేసిన
మా ప్రియతమ నేత,
మాజీ రెవెన్యూ శాఖామాత్యులు,
మాజీ సంగం డెయిరీ ఛైర్మన్
స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి గారి
వర్ధంతి సందర్భముగా వారికి
ఇవే మా నివాళులు...

కీ॥శే॥ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి గారు
జననం : 19-12-1942 మరణం : 24-01-1994

నర్రా వెంకటకృష్ణప్రసాద్ – డైరెక్టర్: సంగం డెయిరి
గుత్తికొండ లక్ష్మీ జ్ఞానానంద భగవాన్ – డైరెక్టర్: సంగం డెయిరి
మరీదు వెంకటేశ్వరరావు – డైరెక్టర్: సంగం డెయిరి

పి.గోపాలకృష్ణన్ – CEO, సంగం డెయిరి
పి.అనిల్‌కుమార్ – COO, సంగం డెయిరి
పాతూరి ఆదినారాయణ – రీజనల్ మేనేజర్, (CA & TG)
తేలప్రోలు వీరేంద్రకుమార్ – Zonal Manager (బాపట్ల జోన్)

యం.హరికృష్ణ – ఇన్‌ఛార్జి (ఓలేరు)
సజ్జా ప్రవీణ్ – ఇన్‌ఛార్జి (పిట్టలవానిపాలెం)
SK.MD ఇస్మాయిల్ – ఇన్‌ఛార్జి (అచ్యుతపురం)
ఎ.వేణుగోపి – (ఫీల్డ్ సూపర్‌వైజర్)
డి.గోపీచంద్ – (ఫీల్డ్ సూపర్‌వైజర్)

వి.చెన్నకేశవరావు – (ఫీల్డ్ సూపర్‌వైజర్)
డి.చిన్నబాబు – (ఫీల్డ్ సూపర్‌వైజర్)
బి.గోపి – (ఫీల్డ్ సూపర్‌వైజర్)
జి.శివశంకర్ – (ఫీల్డ్ సూపర్‌వైజర్)
కె.చైతన్య – (ఫీల్డ్ సూపర్‌వైజర్)

వెటర్నరీ డాక్టర్స్: వెంకట దినేష్, వీరంకి సాయితేజ, దేశమూల రాకేష్, N.V. ప్రదీప్, ఆఫీస్ అసిస్టెంట్: పి.ఉమామహేశ్వరావు

అచ్యుతపురం BMC	ధూళిపూడి MPWS అధ్యక్షులు: నర్రా వెంకటకృష్ణ ప్రసాద్ కార్యదర్శి: కంధ కోటిలింగం	నడిందిబ్బ MCC అధ్యక్షులు: కారంకి ఏడుకొండలు కార్యదర్శి: కారంకి వీరరాఘవయ్య	కారంకివారిపాలెం MPWS అధ్యక్షులు: బొర్రా కోటేశ్వరరావు కార్యదర్శి: కారంకి రామస్వామి	వీరంకివారిపాలెం MCC అధ్యక్షులు: శాంతి వెంకట సుబ్బారావు కార్యదర్శి: మన్యం సుబ్బారావు	అద్దంకివారిపాలెం MPWS అధ్యక్షులు: రాయన బాపనయ్య కార్యదర్శి: మేరా వీరాస్వామి
తోటపల్లి MPCS అధ్యక్షులు: రాధకృష్ణ కార్యదర్శి: బి.సురేషురాఘవులు	పడమటిపాలెం MPWS అధ్యక్షులు: పి.మహాలక్ష్మి కార్యదర్శి: సూరగాని శివనారాయణ	కొలగానివారిపాలెం MPWS అధ్యక్షులు: దాసరి సత్యసాయిబాబు కార్యదర్శి: గోపిశెట్టి లక్ష్మయ్య	చింకపాలెం MCC అధ్యక్షులు: దాసరి వీరబ్రహ్మం కార్యదర్శి: నల్లూరి చంద్రశేఖరరావు	పల్లపట్ల MCC అధ్యక్షులు: అంగిరేకుల శ్రీనివాసరావు కార్యదర్శి: ఓగిబోయిన శ్యామూల్	బొర్రవారిపాలెం MPCS అధ్యక్షులు: బొర్రా పిచ్చన్న కార్యదర్శి: బొర్రా శ్రీనివాసరావు
నాగళ్ళవారిపాలెం MPWS అధ్యక్షులు: వినపూడి సూర్యనారాయణ కార్యదర్శి: ముప్పరాజు నాగమల్లేశ్వరరావు	బొడ్డవారిపాలెం MPWS అధ్యక్షులు: బొడు మల్లికార్జునరావు కార్యదర్శి: చేబ్రోలు సుధాకరరావు	ప్రజ్ఞం Vendor అధ్యక్షులు: కూనపురెడ్డి నాగరాజు కార్యదర్శి: కూనపురెడ్డి రామయ్య	పల్లపట్ల Vendor అధ్యక్షులు: ఓగిబోయిన నాగమణి కార్యదర్శి: ఓగిబోయిన నాగరాజు	పట్టపువారిపాలెం Vendor అధ్యక్షులు: పట్టపు వెంకట సుబ్బారావు కార్యదర్శి: డొక్కు వెంకట సుబ్బారావు	అంకమ్మనగర్ Vendor అధ్యక్షులు: బొర్రా వెంకట గోవర్ధనప్రసాద్ కార్యదర్శి: డొక్కు వెంకట సుబ్బారావు
మంత్రిపాలెం Vendor అధ్యక్షులు: మేక శ్రీనివాసరావు కార్యదర్శి: కోడాలి సురేష్‌బాబు	ఉల్లిపాలెం Vendor అధ్యక్షులు: నర్రా శ్రీనివాసరావు కార్యదర్శి: కాట్రగడ్డ మల్లికార్జునరావు	లింగినేనివారిపాలెం MPWS అధ్యక్షులు: కొలగాని లక్ష్మయ్య కార్యదర్శి: శింగంశెట్టి వీరాస్వామి	కోనఫలం MPWS అధ్యక్షులు: అడుసుమల్లి నాగయ్య కార్యదర్శి: వల్లు వాణిశ్రీ	బి.మురారినాయుడు Vendor అధ్యక్షులు: బి.మురారినాయుడు	బి.మోహనరావు Vendor అధ్యక్షులు: బి.మోహనరావు
పిల్లలవారిపాలెం Vendor అధ్యక్షులు: అంబటి వెంకటసాయి కుమార్	పిల్లలవారిపాలెం MPCS అధ్యక్షులు: ఇమ్మడి రవీంద్రబాబు కార్యదర్శి: అంబటి సుబ్బారావు	యేలేటిపాలెం MPWS అధ్యక్షులు: ఎ.శ్రీనివాసరావు కార్యదర్శి: ఎ.సురేష	గాలివారిపాలెం MPWS అధ్యక్షులు: జొన్నా శివసాంబయ్య కార్యదర్శి: యు.రాఘవులు	బసవయ్యగారిపాలెం MCC అధ్యక్షులు: కె.వరప్రసాద్ కార్యదర్శి: వాకా శ్రీను	వీసాలవారిపాలెం MPWS అధ్యక్షులు: పోతంశెట్టి శ్రీనివాసరావు కార్యదర్శి: నర్రా శ్రీనివాసరావు
చిరకాలవారిపాలెం Vendor అధ్యక్షులు: చిరకాల వెంకటేశ్వరరావు	మత్తి లక్ష్మీ Vendor అధ్యక్షులు: మత్తి లక్ష్మీ	మత్తి రామకృష్ణ Vendor అధ్యక్షులు: మత్తి రామకృష్ణ	మత్తి వెంకటేశ్వరావు Vendor అధ్యక్షులు: మత్తి వెంకటేశ్వరరావు	ఈదుపల్లి MPMACS అధ్యక్షులు: చింతల వీరయ్య కార్యదర్శి: చింతల పద్మ	వెలమావారిపాలెం MPMACS అధ్యక్షులు: చందోలు జయరావు కార్యదర్శి: ఎస్.కె.షకీలా
రాజవోలు MPWS అధ్యక్షులు: ఉండ్రకొండ సాంబశివరావు కార్యదర్శి: చింతగాని సాంబయ్య	వెనిగండ్లవారిపాలెం MPWS అధ్యక్షులు: లుక్కా బాలకోటేశ్వరరావు కార్యదర్శి: కనపర్తి బాబూరావు	బెల్లంవారిపాలెం MPWS అధ్యక్షులు: ముకోల్లు రామమూర్తి కార్యదర్శి: పరిశ తిరుపతయ్య	పీతావారిపాలెం MCC అధ్యక్షులు: విచారపు రాఘవయ్య కార్యదర్శి: పరిశ తిరుపతయ్య	నగరం DAIRY FARM అధ్యక్షులు: పులి లక్ష్మణరావు	నగరం DAIRY FARM అధ్యక్షులు: ఈ.హరిబాబు
దాసరిపాలెం MPWS అధ్యక్షులు: మండే బిక్షాలు కార్యదర్శి: నున్న రాధాకృష్ణ	కూచినపూడి MPWS అధ్యక్షులు: నల్లపాటి రామకృష్ణప్రసాద్ కార్యదర్శి: నల్లపాటి చంద్రశేఖర్‌రావు	కొమరవోలు MPWS అధ్యక్షులు: మారెళ్ళ హనుమంతరావు కార్యదర్శి: షేక్ షబ్బీర్	గరువుపాలెం MPWS అధ్యక్షులు: కొలసాని కాశీ శ్రీనివాసరావు కార్యదర్శి: కొలసాని లక్ష్మీప్రసాద్	బావాజీపాలెం MPMACS అధ్యక్షులు: పలగాని వెంకటసుబ్బారావు కార్యదర్శి: యేమినేడి రామకోటయ్య	తోటకూరవారిపాలెం MCC అధ్యక్షులు: తోటకూర వెంకటేశ్వరరావు కార్యదర్శి: తోటకూర గాంధీజీ
బాలావారిపాలెం MCC అధ్యక్షులు: బాలసుందరారెడ్డి కార్యదర్శి: బాల వీరాంజనేయరెడ్డి	లుక్కావారిపాలెం MCC అధ్యక్షులు: లుక్కా నాగరాజు కార్యదర్శి: లుక్కా రామస్వామి	క్రోసూరివారిపాలెం Vendor అధ్యక్షులు: యేమినేడి వెంకటసుబ్బారావు	గుణ్ణంతిప్ప Vendor అధ్యక్షులు: గుండాల శ్రీనివాసరావు	అచ్యుతాపురం MPWS అధ్యక్షులు: పడమటి రామకృష్ణ కార్యదర్శి: పడమటి అరుణకుమారి	ఓలేరు BMC
దోనేపూడి MPWS అధ్యక్షులు: గుత్తికొండ లక్ష్మీజ్ఞానానందభగవాన్ కార్యదర్శి: సూర్యదేవర సుబ్బారావు	ఇసుకపల్లి MPWS అధ్యక్షులు: ముత్తవరపు స్వతంత్ర తేజకుమార్ కార్యదర్శి: అడిగోపుల వీరశంకర్	బేతపూడి- బిMCC అధ్యక్షులు: గుమ్మడి కమలాకర్ కార్యదర్శి: బొర్రా వీరభద్రరావు	బేతపూడి - ఎMCC అధ్యక్షులు: తాత నాగమల్లేశ్వరరావు కార్యదర్శి: కాటూరి వెంకటనారాయణ	రావిఅనంతవరం MPMACS అధ్యక్షులు: తుళ్ళూరు కుమార్ కార్యదర్శి: తుళ్ళూరు నాగశివశంకర్	వెల్లటూరు MPI అధ్యక్షులు: చన్నాకుల రామారావు కార్యదర్శి: కొక్కిలిగడ్డ విజయబాబు
వెల్లటూరు Vendor అధ్యక్షులు: ఉప్పాల మల్లిఖార్జునరావు	కళ్ళిఫలం MCC అధ్యక్షులు: వాకా చెన్నకేశవరావు(PIC) కార్యదర్శి: బొలగాని సాంబశివరావు	మోర్లవారిపాలెం MCC అధ్యక్షులు: మోర్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి: మోర్ల శివరామకృష్ణ	కోళ్ళపాలెం Vendor అధ్యక్షులు: రాజులపాటి వెంకట్రావు	పలెకోన MPMACS అధ్యక్షులు: దొడ్డక గోపీచంద్(PIC) కార్యదర్శి: ఉల్లింగుంట శ్రీధర్	కోనేటిపురం MPWS అధ్యక్షులు: పడమట దుర్గమ్మ కార్యదర్శి: మోర్ల చెంచులయ్య
పేటేరు MPWS అధ్యక్షులు: భూపతి రాఘవరావు కార్యదర్శి: గుర్రం మురహరిరావు/దుర్గాప్రసాద్	ఓలేరు MPMACS అధ్యక్షులు: ముత్తిరెడ్డి పున్నారావు కార్యదర్శి: వేములపల్లి సీతారామయ్య	జువ్వలపాలెం MPMACS అధ్యక్షులు: వేములపల్లి రాజేశ్వరమ్మ కార్యదర్శి: భూపతిబాబు	కనగాల MPWS అధ్యక్షులు: షేక్ ఫరూక్ అహ్మద్ కార్యదర్శి: షేక్ గులాం హుస్సేన్	ఐలవరం MPMACS కార్యదర్శి: ఈడే శ్రీనివాసరావు	తాతావారిపాలెం MPI అధ్యక్షులు: పడమటి వీరరాఘవయ్య కార్యదర్శి: యరగళ్ళ వెంకట్రామయ్య
ఉప్పాలవారిపాలెం MPI అధ్యక్షులు: ఉప్పాల గుడారంకయ్య కార్యదర్శి: ఉప్పాల వెంకటనారాయణ	పెనుమూడి MPMACS అధ్యక్షులు: కోటపాటి సురేష్ కార్యదర్శి: ఆరేపల్లి శ్రీనివాసరావు	జంగాలపాలెం MCC అధ్యక్షులు: కామరాజుగడ్డ చంద్రశేఖర్ కార్యదర్శి: యాజలి నాగేశ్వరరావు	మైనేనివారిపాలెం MPMACS అధ్యక్షులు: కొత్తపల్లి రామమోహనరావు కార్యదర్శి: ఉప్పూరి వెంకటేశ్వరావు	విశ్వేశ్వరం MCC అధ్యక్షులు: కేసన శ్రీనివాసరావు కార్యదర్శి: వాకా రాజేష్	పోటుమెర్రక Vendor అధ్యక్షులు: రేపల్లె సాయిబాబు కార్యదర్శి: రేపల్లె సుధ
చెన్నుపల్లివారిపాలెం MCC అధ్యక్షులు: ఆరాధ్యుల వేణుగోపి(PIC) కార్యదర్శి: జొన్నా నరసింహారావు	సింగుపాలెం MMACS అధ్యక్షులు: యార్లగడ్డ చంద్రశేఖరరావు కార్యదర్శి: కొల్లి రత్తయ్య	ఉప్పూడి MPWS అధ్యక్షులు: యార్లగడ్డ సాంబయ్య కార్యదర్శి: దామెర్ల తిరుమలరావు	చిన్నఅరవపల్లి MCC అధ్యక్షులు: భూపతి ఆంజనేయులు కార్యదర్శి: లోయ వెంకటసురేష్‌బాబు	కమ్మవారిపాలెం MPWS అధ్యక్షులు: వీరవల్లి సాంబశివరావు కార్యదర్శి: సౌజన్య	బొబ్బర్లంక MPMACS కార్యదర్శి: యలవర్తి గీతావల్లి
కైతేపల్లి MCC అధ్యక్షులు: మున్నూరెడ్డి వెంకటహనుమాన్‌బాబు కార్యదర్శి: ఎస్.వి.ఎల్.ప్రసాద్‌బాబు	గొరిగపూడి MPI అధ్యక్షులు: ఇక్కుర్తి వెంకటేశ్వరావు కార్యదర్శి: తుమ్మల లక్ష్మీనరసింహారావు	పిట్టలవానిపాలెం BMC	పిటలవానిపాలెం MPWS అధ్యక్షులు: కలిదిండి సుబ్బరాజు కార్యదర్శి: గోకరాజు కృష్ణమరాజు	చిన్నపూడివాడ MCC కార్యదర్శి: పాగోలు బాలకోటేశ్వరావు	పిట్టలవానిపాలెం Vendor అధ్యక్షులు: పరిశ వెంకటసాంబశివరావు
తాడివాకవారిపాలెం MCC అధ్యక్షులు: తాడివాక వెంకటసుబ్బారావు కార్యదర్శి: అరేపల్లి శ్రీనివాస్	మంతెనవారిపాలెం Vendor అధ్యక్షులు: కోరుమల్లి సాంబశివరావు	కాసానివారిపాలెం MPI అధ్యక్షులు: కాసాని రాంబాబు కార్యదర్శి: మన్నెం మునేశ్వరరావు	గొల్లపాలెం Vendor అధ్యక్షులు: కొండెపు సునీత	పెద్దపల్లిగొల్లపాలెం DF అధ్యక్షులు: బెల్లంకొండ కోటేశ్వరరావు	చినమట్లపూడి Vendor అధ్యక్షులు: సంపటి వెంకటేశ్వరరెడ్డి
సిరిపూడి MCC అధ్యక్షులు: పాగోలు చిదంబరరావు కార్యదర్శి: మాన్యం మణికుమార్	చిలకమ్మవారిపాలెం Vendor అధ్యక్షులు: గుర్రం నాగేశ్వరమ్మ	పెదపల్లిగొల్లపాలెం Vendor అధ్యక్షులు: ఈపూరు శ్రీనివాసరావు	చినమట్లపూడి Vendor అధ్యక్షులు: లచ్చి వీరలక్ష్మి	గుళ్ళపల్లి Vendor అధ్యక్షులు: మేకల యజ్ఞనారాయణ	కావూరు Vendor అధ్యక్షులు: గడ్డిపాటి వెంకటకృష్ణారావు
మెటగొడపాలెం MPWS అధ్యక్షులు: తుళ్ళూరి శరత్‌బాబు కార్యదర్శి: కాటూరి శివరామకృష్ణ	కావూరి MPCS అధ్యక్షులు: మండవ తాతాజీ కార్యదర్శి: పాకాల వీరాస్వామి	పొదలివారిపాలెం MPMACS అధ్యక్షులు: కంచి బ్రహయ్య కార్యదర్శి: కారంచేటి శివరామశర్మ	ఆరేపలి MPMACS అధ్యక్షులు: పరీశా వెంకటేశ్వర్లురెడ్డి కార్యదర్శి: వాకా వీరనాగమల్లేశ్వరావు	గూడవల్లి MPMACS అధ్యక్షులు: గోగినేని ప్రకాశరావు కార్యదర్శి: అడ్డగడ్డ హరిబాబు	గూడవల్లి Vendor అధ్యక్షులు: యలవర్తి సాంబశివరావు
యేమినేనివారిపాలెం MPMACS అధ్యక్షులు: యేమినేని భాస్కరరావు కార్యదర్శి: ఈపూరు వెంకటేశ్వరరావు	ఉచావారిపాలెం MPMACS కార్యదర్శి: షేక్ ఖాదర్‌వలి	చెరుకుపలి MPWS అధ్యక్షులు: జజ్జిర వెంకట్రావు కార్యదర్శి: లచ్చి బాలకృష్ణ	బలుసుపాలెం MPMACS అధ్యక్షులు: ఊదా సిసింద్రిచిట్టిబాబు కార్యదర్శి: బొర్రా మధుసూదనరావు	ఆరుంబాక MCC అధ్యక్షులు: రావూరి జగన్మోహనరావు కార్యదర్శి: తోట విజయలక్ష్మి	కామినేనివారిపాలెం MPWS అధ్యక్షులు: బొలగాని రామారావు కార్యదర్శి: బొలగాని మల్లేశ్వరి
తుమ్మలపాలెం MCC అధ్యక్షులు: పగడం నాగేంద్రరెడ్డి కార్యదర్శి: పగడం చలమారెడ్డి					

సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారులు - రేపల్లె ఏరియా

(c) eenadu

చీరాల

• చీరాల • పర్చూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల: 915484713 వేటపాలెం: 8008574099
చీరాల గ్రామీణ: 8919838695 పర్చూరు: 9063144743
మార్టూరు: 8008574106 ఇంకొల్లు: 8008574102
చినగంజాం: 8008574103

చీరాల, న్యూస్‌టుడే: సమస్య: పేరాల గోపాలస్వామి దేవస్థానం వెనుక వైపు రహదారి పక్కన చెత్త వేస్తుండటంతో ఇబ్బందిగా ఉంది. **- వెంకటరావు సమాధానం** : సిబ్బందిని పంపి తొలగిస్తాను. **- ప్రవీణ్, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు**

వేటపాలెం, న్యూస్‌టుడే: ★ కొత్తపేట వివేకానంద కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సమీపంలో వీధి లైటు గడిచిన రెండు వారాలుగా వెలగడంలేదు. రాత్రులు ఆ దారిన వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. - సుబ్బారావు, స్థానికుడు★ సిబ్బందిని పంపి అక్కడ లైటు ఏర్పాటు చేయిస్తా.
– టి.వెంకటేశ్వర్లు, ఇన్‌ఛార్జి కార్యదర్శి, కొత్తపేట

? పర్చూరులోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే మార్గంలో సైడ్ కాలువల్లో మురుగు నిలిచిపోయింది. దీంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి. స్థానికుడు, పర్చూరు ✔ రెండ్రోజుల్లో మురుగునీరు వెళ్లేలా చర్యలు చేపట్టి, దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ చల్లిస్తాం.
– ఎ.మస్తానరావు, పంచాయతీ కార్యదర్శి, పర్చూరు

చినగంజాం, న్యూస్‌టుడే: ? కడవకుదురు పరిధిలోని పాతపాడులో వీధి దీపాలు వెలగడం లేదు. సమస్యను పరిష్కరించండి. సుబ్బారావు, స్థానికుడు ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రెండు రోజుల్లో వీధి దీపాలకు మరమ్మతులు చేయించి, సమస్యను పరిష్కరిస్తా. **-పి. శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి, కడవకుదురు**

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రామకృష్ణ తెలిపారు. విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా ఇంకొల్లు, పావులూరు, గంగవరం, కొణికి గ్రామాలకు సరఫరా ఉండదని చెప్పారు.

ఘనంగా నాగలింగేశ్వరుడి ఆలయ వార్షికోత్సవం

దేశాయిపేట(వేటపాలెం),న్యూస్‌టుడే: ఆమోదగిరిపట్నంలోని నాగలింగేశ్వరస్వామి ఆలయం 35వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం మహాన్యాసపూర్వక మహారుద్రాభిషేకాన్ని, రాత్రికి స్వామివారి శాంతి కల్యాణాన్ని వేదపండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

భక్తిశ్రద్ధలతో రాధమ్మ జయంతి

పూనూరు(యద్దనపూడి), న్యూస్‌టుడే: రామకృష్ణ, శారదా మండలి వ్యవస్థాపకురాలు రాధమ్మ జయంతిని స్థానిక ఆశ్రమంలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా మఠంలోని అమ్మవార్లకు లలితా సహస్రనామ పారాయణం, శ్రీచక్రానికి పంచామృతాభిషేకం, లక్ష కుంకుమార్చన, విశేష హారతి, సంకీర్తన నిర్వహించడంతో పాటు అన్నప్రసాద వితరణ చేశారు.

అటవీ అభివృద్ధి సంస్థ ఏర్పాటయ్యేనా..
చెట్ల కోతకు అనుమతులు వచ్చేనా?

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే

చీరాల ప్రాంతంలోని పలు ఫారెస్ట్ బీట్‌లలో పెంచిన చెట్లు కోతకు సిద్ధంగా ఉన్నాయి. ఉన్నతాధికారుల నుంచి అనుమతులు లభించాల్సి ఉంది. గత ప్రభుత్వ హయాంలో కొత్త జిల్లాల ఏర్పడిన తర్వాత అటవీ అభివృద్ధి సంస్థ ఏర్పాటులో జాప్యం చోటుచేసుకుంది. ఈ సంస్థ సిఫార్సులు ఉంటేనే అడవిలో చెట్ల కోతకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇస్తుంది. దీంతో దాదాపు మూడేళ్లుగా సమీప గ్రామాలు హార్వెస్టింగ్ కోసం ఎదురు చూస్తున్నాయి. వన సంరక్షణ సమితులతో పాటు ప్రభుత్వానికి సైతం ఆదాయ వనరులు సమకూరడం లేదు. దీంతో ఈ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు నిలిచిపోతున్న పరిస్థితి ఏర్పడింది.



సర్వి తోట

చీరాల రేంజి ఫారెస్టు పరిధిలో ఒక సెక్టార్.. అందులో నాలుగు బీట్‌లు ఉన్నాయి. వీటిలో మూడు బాపట్ల జిల్లా పరిధిలో ఉండగా.. మరొకటి ఇటీవల ప్రకాశం జిల్లాలో కలిసిన అద్దంకి మండలానికి చెందిన కూకట్లపల్లి బీట్. చీరాల పరిధిలోని పెర్లవారిపాలెం బీట్ కింద 450 ఎకరాల్లో అడవి ఉంది. ఇందులో 125 ఎకరాలు నగరవనానికి కేటాయించగా మిగిలిన 325 ఎకరాలు, చినగంజాం పరిధిలోని మోటుపల్లి బీట్‌లో 650 ఎకరాలు, వేటపాలెం మండల పరిధి పుల్లరిపాలెం బీట్‌లో 575 ఎకరాల్లో సర్వి, జామాయిల్ చెట్లు మొత్తం మీద 1550 ఎకరాల్లో కోతకు సిద్ధంగా ఉన్నాయి. వీటి విలువ దాదాపు రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షలు ఉంటుందని అంచనా. వాస్తవానికి మూడేళ్ల క్రితమే వీటిని కోయించి, మార్కెట్‌కు తరలించాలి. వచ్చిన ఆదాయంలో వన సంరక్షణ సమితులకు 60 శాతం, ప్రభుత్వానికి 40 శాతం ఆదాయం వెళుతుంది. వన సంరక్షణ సమితుల ఆధ్వర్యంలో తాము ప్రాతినిధ్యం వహించే గ్రామాల్లో రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు వీటిని వినియోగిస్తారు. అలాగే ప్రభుత్వానికి సమకూరిన నిధులతో తిరిగి అడవులను అభివృద్ధి చేయాలి.

దీనిపై చీరాల రేంజి అధికారి జీవన్‌కుమార్‌ను వివరణ కోరగా.. జిల్లాలో అటవీ శాఖ అభివృద్ధి సంస్థ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మేరకు ప్రతిపాదనలు సైతం పంపించినట్లు చెప్పారు. వచ్చే ఏడాది కేంద్రం నుంచి అనుమతులు వచ్చే అవకాశం ఉందని వివరించారు.

ఆట పరికరాలు అందజేత

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో మేరా యువ భారత్ గుంటూరు వారి సహకారంతో కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని పరాక్రమ దివస్ నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ విద్యాసాగర్, ప్రిన్సిపల్ పుష్పరాజ్, సామాజికవేత్త కోటేశ్వరరావు పాల్గొన్నారు. విద్యార్థులకు ఆట పరికరాలు అందజేశారు.

పాడి రైతుల సంక్షేమమే లక్ష్యం

గొల్లపూడి(పర్చూరు), న్యూస్‌టుడే: పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధికారి బి. మురళీకృష్ణ చెప్పారు. శుక్రవారం మండల పరిధి గొల్లపూడిలో జాతీయ పశువ్యాధి నియంత్రణ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. పాడి రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం మేలుజాతి వీర్యాన్ని సరఫరా చేస్తుందని, ప్రతి పాడి రైతు ట్రిబుల్ ఎస్ వీర్యాన్ని రూ.150కే పొందొచ్చని తెలిపారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకురాలు డి.మాధవి మాట్లాడారు. వైద్యులు భాగ్యరాజు, అరుణలు గేదెలు, దూడలు, జీవాలకు నట్టల నివారణ మందులు అందించారు. దూడలకు అందాల పోటీలు నిర్వహించి మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అడుసుమల్లి పీఏసీఎస్ డైరెక్టర్ ఎం.వెంకటసుబ్బయ్య, రైతులు పాల్గొన్నారు.

అభ్యసన సామగ్రి వితరణ

గవినివారిపాలెం(చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: చీరాల మండలం గవినివారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజును పురస్కరించుకుని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు గ్రామ పెద్దలు శుక్రవారం పరీక్షల అట్టలు, జామెంట్రీ బాక్సులు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర అభ్యసన సామాగ్రి అందజేశారు. గవిని మణికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర పెద్దలు పాల్గొన్నారు.

యువనేత లోకేశ్ పుట్టిన రోజు వేడుక

చీరాల, వేటపాలెం, పర్చూరు, మార్టూరు, ఇంకొల్లు, చినగంజాం, న్యూస్‌టుడే:

చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లో శుక్రవారం విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నేతలు, కార్యకర్తలు కేకులు కోసి, మిఠాయిలు పంచారు. అన్నదానాలు చేశారు. ప్రభుత్వ వైద్యశాలల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. చీరాల గడియార స్తంభం వద్ద జరిగిన కార్యక్రమంలో పురపాలక సంఘం అధ్యక్షుడు ఎం. సాంబశివరావు, ఏఎంసీ ఛైర్మన్ కె.బాలగురు స్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి లోకేశ్ కీలక పాత్ర పోషించారన్నారు. నాశిక వీరభద్రయ్య, చంద్రమౌళి, పురుషోత్తం, బుచ్చేశ్వరరావు, సుబ్బయ్య, లలిత, నాగేంద్రమణి పాల్గొన్నారు. ◆ వేటపాలెంలో నాసిక వీరభద్రయ్య, పొగడదండ వెంకటేశ్వర్లు, నాగు, బుర్రా కవిత, దేవన విజయలక్ష్మి, గుత్తి వీర ప్రసాద్, షేక్ సుభాని, అందె శ్రీనివాసరావు, షేక్ షమీమ్ పాల్గొన్నారు. ◆ మార్టూరు వెంకయ్య ఆశ్రమంలోని వృద్ధులకు తెదేపా శ్రేణులు అన్నదానం చేశారు. పర్చూరు బొమ్మల కూడలిలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు షేక్ షంషుద్దీన్, ఆకుల శ్రీను పాల్గొన్నారు. ◆ ఇంకొల్లులో పర్చూరు ఏఎంసీ ఛైర్మన్ గుంజి వెంకట్రావు, రామకృష్ణ, సురేష్, హనుమయ్య, వెంకట్రావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రాంబాబు, ప్రసాద్ పాల్గొన్నారు. ◆ తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ ఆధ్వర్యంలో చినగంజాం మండలం కడవకుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు పంచారు. హెచ్ఎం కత్తె రామారావు, ఉపాధ్యాయులు, నేతలు ఎడ్ల మూడి శ్రీనివాసరావు, గుద్దేటి తిరుపతిరావు, పొట్టి శ్రీనివాసరావు, న్యాయవాది ఉదయభాస్కర్, చల్లా వెంకట్రావు, మద్రాసు ప్రసాద్ పాల్గొన్నారు.

చీరాల రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

వేటపాలెంలో తెలుగు తమ్ముళ్లు

ఇంకొల్లులో..

పర్చూరులో..

చినగంజాంలో..

అక్కడ వాహనం ఆగాల్సిందే!

జొన్నతాళి కూడలి వద్ద నిలిచిపోయిన వాహనాలు

మార్టూరు, న్యూస్‌టుడే: చెన్నై - కోల్‌కతా 16వ నంబరు జాతీయ రహదారిపై ప్రధాన కూడలి వద్ద వాహనాల రాకపోకలు నిలిచిపోవడం ప్రజలను అసహనానికి గురిచేస్తోంది. జాతీయ రహదారిపై మెరుగైన రవాణా, ప్రమాదాల నివారణకు కాంట్రాక్టు ఏజెన్సీ మార్టూరు మండలంలోని రాజుపాలెం, జొన్నతాళి కూడళ్ల వద్ద అండర్‌పాస్‌ల నిర్మాణం చురుగ్గా సాగుతోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాల రద్దీ పెరిగిన సమయంలో ముందుకు కదలాలంటే గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. రద్దీ సమయాల్లో వాహనాలు నిలవకుండా సజావుగా సాగేందుకు పహారా చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు వైద్య పరీక్షలు

రేపల్లె అర్బన్: రేపల్లె ఆర్టీసీ డిపోలో శుక్రవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా స్థానిక నాగార్జున నర్సింగ్ హోం ఆధ్వర్యంలో 12 మంది ఉద్యోగులకు వైద్య సిబ్బంది పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు.

సామాజిక భవనానికి మరమ్మతులు చేయరూ

చినగంజాం, న్యూస్‌టుడే: కొత్తపాలెం జనాభా సుమారు 800. ఒకే సామాజిక వర్గానికి చెందిన ప్రజలుంటారు. వారిలో ఎక్కువ శాతం ఉప్పు కొఠారు పనులపై ఆధారపడి జీవిస్తుంటారు. వీరంతా ఖాళీ సమయంలో సమావేశం కావడానికి గ్రామం నడిబొడ్డున సుమారు 20 ఏళ్ల క్రితం సామాజిక భవనం నిర్మించారు. ప్రస్తుతం భవనం శ్లాబు, ఫ్లోరింగ్ దెబ్బతింది. లోపల గోడలకు ఆకతాయిలు రంగులద్దారు. ఎవరైనా కాస్త ఆర్భాట కార్యక్రమమంటే ఇబ్బందిగా ఉంది. భవనం ముందు ఏర్పాటు చేసిన సిమెంటు బల్లలు దెబ్బతిన్నాయి. అధికారులు దాతలైనా ముందుకు వచ్చి మరమ్మతులు చేయించి, అందరికీ ఉపయోగపడేలా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కొత్తపాలెం గ్రామ నడిబొడ్డున శిథిలావస్థకు చేరిన సామాజిక భవనం

శ్లాబు, ఫ్లోరింగ్ దెబ్బతిని ఇలా..

వేమన పద్య కంఠస్థ పోటీలు

చీరాల, న్యూస్‌టుడే: తెలుగువారి సొంతమైన పద్యాలను విద్యార్థులు మర్చిపోతున్నారని, వీటిపై అవగాహన కల్పించేందుకు బత్తుల సర్వీస్ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని మున్సిపల్ ఛైర్మన్ ఎం.సాంబశివరావు పేర్కొన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు వేమన పద్యకంఠస్థ పోటీలు నిర్వహించారు. స్థానిక గ్రంథాలయం వద్ద జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ఛైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు మన తెలుగు భాష గొప్పదనాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. బత్తుల బ్రహ్మారెడ్డి, మురళీకృష్ణ, వడలి రాధాకృష్ణ, బాగి కృష్ణమూర్తి, హేమసుందరరావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఛైర్మన్, తదితరులు

నేతాజీ సేవలు చిరస్మరణీయం

చీరాల, వేటపాలెం, మార్టూరు, కారంచేడు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ సుభాష్‌చంద్రబోష్ సేవలు చిరస్మరణీయమని భాజపా నాయకులు పేర్కొన్నారు. నేతాజీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పేరాలలోని బోస్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఎం.వి.రమణారావు, పార్లమెంట్ కన్వీనర్ బి.హేమంత్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటుచేసి జైహింద్ నినాదంతో బ్రిటీష్ ప్రభుత్వాన్ని బోస్ గడగడలాడించారన్నారు. ఆయన స్ఫూర్తితో యువత దేశాభివృద్ధిలో భాగస్వాములవ్వాలన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు నాశన మణికుమార్, పోతుల సురేష్, తాడివలస దేవరాజు, నాగేశ్వరరావు, భరణీరావు తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో నేతాజీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న భాజపా నాయకులు

◆ వేటపాలెం బాలికోన్నత పాఠశాలలో 'క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ క్లబ్' ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయిని సరోజిని, క్లబ్ వ్యవస్థాపకుడు ఉమ్మిటి వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
◆ మార్టూరు మండలంలోని వలపర్ల నేతాజీ విద్యాసంస్థల్లో నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ కరీముల్లా మాట్లాడారు.
◆ కారంచేడు మండలం కొడవలివారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో నేతాజీ చిత్రపటానికి నివాళుర్పించారు. హెచ్ఎం ఎ.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

వలపర్లలో చంద్రబోస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బాలలు

టీకాలపై అప్రమత్తత అవసరం

పర్చూరు, న్యూస్‌టుడే: టీకాలు వేసే సమయంలో అప్రమత్తత అవసరమని చెరుకూరు, కారంచేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎం.గౌతమ్, పృథ్వీ చెప్పారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పర్చూరులోని ఓ ప్రైవేట్ భవనంలో ఇంకొల్లు, స్వర్ణ, దుద్దుకూరు, దగ్గుబాడు, కారంచేడు, ద్రోణాదుల, యద్దనపూడి, మార్టూరు, పర్చూరు, చెరుకూరు గ్రామాల్లోని ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలకు వ్యాధి నిరోధక టీకాలపై ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలకు అనుగుణంగా టీకాలను సకాలంలో అర్హులకు అందించడం, భద్రపరచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. టీకాలు వికటించిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్యాధికారులను సంప్రదించే విధానాలు వివరించారు. వైద్యులు ప్రశాంతి, సాయిప్రశాంతి, అంజలి, సాంబశివయ్య, నవీన, ఎంపీహెచ్ఈవో తాళ్లూరి సుధాకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినికి టీకా వేస్తున్న వైద్యసిబ్బంది

ఆడబిడ్డ ఆరోగ్యానికి ముందస్తు టీకా

పర్చూరు, న్యూస్‌టుడే: ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా ముందస్తు టీకాలు వేసినట్లు రోటరీక్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ అధ్యక్షుడు టి.కృష్ణమోహన్ చెప్పారు. శుక్రవారం స్థానిక రోటరీభవన్‌లో విద్యార్థినులకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ టీకాలు వేశారు. కార్యక్రమాన్ని క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ తాళ్ల రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. 762మంది బాలికలకు టీకాలు వేశారు. రోటరీ జిల్లా రీజనల్ వ్యాక్సిన్ ఛైర్మన్ కొల్లా సాంబశివరావు, రోటరీ ప్రతినిధులు కొల్లా శివరామకృష్ణ ప్రసాద్, కొల్లా నరేంద్రకుమార్, కె.ఆంజనేయులు, సీరం కంపెనీ మేనేజర్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వసంత పంచమి

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: స్వర్ణ రోడ్డులోని శివ దత్తక్షేత్రంలో శుక్రవారం వసంత పంచమి జ్ఞాన సరస్వతి అమ్మవారి జన్మదినం కావడంతో విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి క్షీరాభిషేకం, సరస్వతి పూజ, పూర్ణాహుతి, అన్నసంతర్పణ చేశారు. అంతకుముందు మహాగణపతి, లక్ష్మీనారాయణ, గోపూజ చేశారు. విద్యార్థులకు పద్యాల పోటీలు నిర్వహించి, విజేతలకు జ్ఞాపికలు అందజేశారు.

యనమదల పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి వచ్చిన ఎంఈవో గోపి, శ్రీనివాసరావు

మార్టూరు, యద్దనపూడి, న్యూస్‌టుడే: వసంత పంచమిని పురస్కరించుకుని వివిధ పాఠశాలల్లో శుక్రవారం శాస్త్రోక్తంగా సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. మార్టూరు శ్రీహర్షిణి విద్యాసంస్థల్లో ఛైర్మన్ గోరంట్ల రవికుమార్ చిన్నారులతో అక్షరాలు దిద్దించి, అక్షరాభ్యాసం చేయించారు. యనమదల ప్రభుత్వ పాఠశాలలో ఎంఈవో సీహెచ్.గోపి, హెచ్ఎం జి.శ్రీనివాసరావులు సామూహిక అక్షరాభ్యాసం చేయించి, బాలలకు విద్యా కిట్లు పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ గడ్డం ఆంజనేయులు, ఉపాధ్యాయులు పి.శ్రీనివాసరావు, నగరాజకుమారి, మేరిసుధ, లక్ష్మీభవాని, రాణి తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు, న్యూస్‌టుడే: పర్చూరు ఎస్‌జీఏస్ శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి సమేత శ్రీ అష్టలక్ష్మి సమేత దేవాలయంలో శుక్రవారం స్వామి,అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు.

పర్చూరు: ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళలు

ప్రజాదర్బారుకు 65 అర్జీలు

చీరాల, న్యూస్‌టుడే: తెదేపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బారుకు 65 అర్జీలు వచ్చాయి. వీటిని ఆయా శాఖలకు పంపి ప్రాధాన్యక్రమంలో పరిష్కరిస్తామని నాయకులు తెలిపారు.

వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ కృషి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: వీధి వ్యాపారులు ఆర్థికంగా వృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని వక్తలు అన్నారు. రేపల్లె పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కార్యాలయంలో వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డు లాంచింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎం స్వానిధి కింద రూ.50 వేల రుణం తీసుకున్న 95 మందికి క్రెడిట్ కార్డు అందజేసి వినియోగించే విధానంపై అవగాహన కల్పించారు. 198 మంది వీధి వ్యాపారులకు రూ.67.05 లక్షల నమూనా చెక్కు అందజేశారు.

దాతల సహకారం అభినందనీయం

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: దాతల సహకారం అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి టి. నవీన్ కుమార్ అన్నారు. గ్రామంలోని రాఘవేంద్ర పబ్లిక్ పాఠశాలలో చదివిన ఎన్నారై రంగినేని శ్రీనివాసరావు తాను స్థాపించిన రంగినేని హరిబాబు ఫౌండేషన్ ద్వారా చెరుకుపల్లి జడ్పీ పాఠశాలకు రూ.3 లక్షలు విలువచేసే 10 కంప్యూటర్లు అందించడమే కాక ఫర్నిచర్ కూడా సమకూర్చారు.

రాష్ట్రస్థాయిలో మెరిసిన గోమాతలు

మార్టూరు, యద్దనపూడి, న్యూస్‌టుడే: ఆర్థిక అభ్యున్నతి.. సంపద.. సంప్రదాయాలకు చిహ్నంగా భావించి గోవులను సాకుతూ గ్రామీణులు ప్రత్యేకతను చాటుతున్నారు. అందులోనూ ఒంగోలు జాతి పశువులకు పెద్దపీట వేస్తున్నారు. ఇటీవల సంక్రాంతిని పురస్కరించుకుని కృష్ణా జిల్లా గన్నవరం, పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో నిర్వహించిన ఒంగోలు జాతి గిత్తల బలప్రదర్శనలో ఒంగోలు జాతి ఆవుల అందాల పోటీలను తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించారు. వీటిలో బాపట్ల జిల్లా యద్దనపూడి, మార్టూరు మండలాలకు చెందిన రైతుల గోవులు మెరిశాయి. వింజనంపాడు గ్రామానికి చెందిన తూబాటి బాలకృష్ణ ఆవులు గన్నవరంలో జరిగిన పోటీల్లో ద్వితీయ, తృతీయ స్థానాలతో రూ.60 వేల నగదు, జ్ఞాపిక సాధించాయి. చిలకలూరిపేటలో నిర్వహిస్తున్న పోటీల్లో సీనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి నగదు బహుమతిని కైవసం చేసుకుంది. ఇదే పోటీల్లో కోలలపూడికి చెందిన సాదినేని ప్రసాద్ ఆవు పాలపళ్ల విభాగం నుంచి ద్వితీయ స్థానంలో నిలిచి పశుపోషకుల మన్ననలు అందుకుంది.

చిలకలూరిపేట, గన్నవరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఆవుల అందాల పోటీల్లో బహుమతులు సాధించిన వింజనంపాడు గోవు

చెత్త సేకరణ రిక్షాలు సద్వినియోగం చేసుకోండి

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఎనిమిది గ్రామ పంచాయతీలకు విజయవాడ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి తొలి విడిత కింద 22 చెత్త సేకరణ రిక్షాలు, 132 చెత్త డబ్బాలు కేటాయించినట్లు ఎంపీడీవో ఎన్.విజయ తెలిపారు. కావూరివారిపాలెం, దేవినూతల, ఈపూరుపాలెం, తోటవారిపాలెం, విజయనగర్‌కాలనీ, పిట్టువారిపాలెం, బుర్లవారిపాలెం, వాడరేవు గ్రామాలకు వీటిని శనివారం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన గ్రామాలకూ అందుబాటులోకి వస్తాయన్నారు. వాడరేవులో శనివారం పారిశుద్ధ్యం కోసం నిర్వహిస్తున్న సాసా కార్యక్రమాన్ని డ్వాక్రా, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయాల ఉద్యోగులు, గ్రామ నాయకులు విజయవంతం చేయాలన్నారు.

చీరాల ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్న చెత్త సేకరణ రిక్షాలు

బాధితులకు పరామర్శ

నాగండ్ల (ఇంకొల్లు), న్యూస్‌టుడే: నాగండ్లలో సంక్రాంతి సందర్భంగా జరిగిన దాడుల్లో గాయపడిన కుటుంబాలను రాష్ట్ర గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ప్రతినిధులు శుక్రవారం పరామర్శించారు. సంఘ కార్యదర్శి పి.వెంకట్రావు, బాపట్ల జిల్లా కార్యదర్శి బుర్రి ఆంజనేయులు బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారు మాట్లాడుతూ యాదవులపై అగ్రవర్ణాల దాడులు సహేతుకం కాదన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

అత్తపై అల్లుడి దాడి

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని స్వర్ణ గేటు వద్ద ఉంటున్న భూలక్ష్మి రామకృష్ణాపురంలోని తన కూతురు హారిక ఇంటికి రెండు రోజుల క్రితం వెళ్లారు. ఆ సమయంలో అల్లుడు తిరుపతి తన కుమార్తెను కొట్టడం చూసిన ఆమె అడ్డుగా వెళ్లడంతో ఈమెపైనా అతడు దాడిచేయడంతో రక్త గాయాలయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఒకటో పట్టణ మహిళా ఎస్సై జి.రాజ్యలక్ష్మి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

బూదవాడలో నేత్రదానం

ఇంకొల్లు: రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ ఆధ్వర్యంలో నేత్రదానం జరిగింది. బూదవాడకు చెందిన వజ్రాల పున్నారెడ్డి(77) శుక్రవారం మృతిచెందారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు రోటరీ అవయవ నేత్రదాన సలహా కేంద్రం ప్రతినిధులు రామమోహనరావు, జెట్టి స్వామి పెదకాకాని శంకర కంటి ఆస్పత్రి సిబ్బందిని పిలిపించి, మృతుడి కార్నియాలు సేకరించారు. దాత కుటుంబ సభ్యులను రోటరీ ప్రతినిధులు అభినందించారు.



పున్నారెడ్డి (పాత చిత్రం)

ఓటు హక్కు విలువ తెలియజేయండి

ఇంకొల్లు, న్యూస్‌టుడే: కొత్తగా ఓటుహక్కు పొందే వారికి ఓటు విలువ తెలియజేయాలని తహసీల్దార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈనెల 25న జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవ నిర్వహణపై శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో శిక్షణ నిర్వహించారు. పాఠశాలల్లో 9వ తరగతి వరకు నాభారత దేశం-నాఓటు హక్కు అంశంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయాలన్నారు.

బీఎల్వోలతో మాట్లాడుతున్న శ్రీనివాస్

కోనంకి(మార్టూరు), న్యూస్‌టుడే: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని ప్రధానోపాధ్యాయిని సుధారాణి అన్నారు. మండలంలోని కోనంకి ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా బాలలతో ఓటు విలువ తెలుసుకుని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

ముళ్లచెట్లతో పొంచి ఉన్న ముప్పు

చెరుకూరు, భూషాయపాలెం (పర్చూరు), న్యూస్‌టుడే: ముళ్ల చెట్లు రోడ్లపైకి కమ్ముకొచ్చి వాహనదారులకు ముప్పుగా మారాయి. మండల పరిధిలోని చెరుకూరు-భూషాయపాలెం రహదారిలో ఇరువైపులా ముళ్లచెట్లు విపరీతంగా పెరగడంతో తిప్పలు తప్పడం లేదని వాహనచోదకులు వాపోతున్నారు. అడుసుమల్లి నుంచి చెరుకూరు వరకు ఉన్న రోడ్డును పూర్తిస్థాయిలో నిర్మించడంతో అధిక సంఖ్యలో వాహనదారులు ఈ మార్గం ద్వారానే ప్రయాణాలు సాగిస్తున్నారు. చెరుకూరు శివారు భూషాయపాలెం గ్రామ ప్రారంభంలోని కీలక మలుపు వద్ద ఇవి రోడ్డుపైకి చేరడంతోపాటు ఆ ప్రాంతంలో విద్యుత్తు దీపాలు లేవని, రాత్రి సమయాల్లో ఈ చెట్ల కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని గ్రామ ప్రజలతోపాటు వాహనచోదకులు వాపోతున్నారు. కొన్ని సందర్భాల్లో ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించే క్రమంలో ముళ్లచెట్ల వల్ల గాయపడుతున్నామని ప్రజలు తెలుపుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని వాహన చోదకులతో పాటు పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో వి.ప్రద్యుమ్నకుమార్‌ను వివరణ కోరగా సమస్య మా దృష్టికి వచ్చింది. రెండు రోజుల్లో ముళ్లచెట్లు తొలగించి, సమస్యను పరిష్కరిస్తామన్నారు.

రహదారిపై కమ్ముకొచ్చి.. ఇలా

(c) eenadu

26న ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: తెలుగువారి ప్రియ పత్రిక 'ఈనాడు' దిగ్విజయంగా 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. ఈటీవీ.. మీటీవీ అంటూ మూడు దశాబ్దాలుగా ఈటీవీని తెలుగు ప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలకు తిరుపతి వేదిక కాబోతోంది. ఈనెల 26న తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ శ్రీతారకరామ స్టేడియంలో ఈ వేడుకలు సాయంత్రం 6 గంటల నుంచి జరగనున్నాయి. సినీ గీతాలు, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి బృందం.. సంగీత విభావరితో అలరించనున్నారు. బుల్లితెర ప్రయోక్త రవి యాంకర్‌గా వ్యవహరిస్తారు. ఆద్యంతం రసవత్తరంగా, ఆహ్లాదకర వినోద భరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి.



25న పాస్‌ల పంపిణీ

జనవరి 25న ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం జరిగే తారకరామ స్టేడియం వద్ద పరిమిత సంఖ్యలో పాస్‌లు పంపిణీ చేస్తారు.

- పాస్‌తో పాటు ప్రత్యేక ఆకర్షణగా ఇచ్చే రిస్ట్ బ్యాండ్‌లను ధరించిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.

ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

సీఎం కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

కలెక్టర్ సుమిత్‌కుమార్

పుత్తూరు, నగరి, నిండ్ర, న్యూస్‌టుడే: ఈ నెల 24న శనివారం సీఎం చంద్రబాబు పర్యటనకు సంబంధించి అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం నగరి డిగ్రీ కళాశాలలో పనులను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేసి మాట్లాడారు. శనివారం ఉదయం 11.20 గంటలకు నగరి బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారన్నారు. 11.30 గంటలకు శాప్ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్దకు చేరుకుని బహిరంగ సభలో పాల్గొంటారని చెప్పారు. అనంతరం 1.50 గంటలకు నగరి పట్టణంలోని బాలుర, బాలిక ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను పరిశీలిస్తారన్నారు. తర్వాత నగరి ఏరియా ఆసుపత్రికి చేరుకుని ప్రజలతో మమేకం అవుతారని పేర్కొన్నారు. 2.40 గంటలకు జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన పార్టీ క్యాడర్‌తో నిర్వహించే సమావేశంలో పాల్గొని 3.55 గంటలకు తిరుగు ప్రయాణం అవుతారని తెలిపారు. అంతకు ముందు అధికారులు హెలిప్యాడ్‌లో ట్రయల్ రన్ నిర్వహించారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, ఎస్పీ తుషార్ డూడీ సిబ్బందికి సూచనలు చేశారు.

సరస్వతీ యాగం.. అక్షర యోగం

కాణిపాకం, న్యూస్‌టుడే: వసంత పంచమి సందర్భంగా కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయంలో సరస్వతీయాగం, సామూహిక అక్షరాభ్యాసం కనులపండువగా సాగింది. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో 620 మంది చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. తెలంగాణలోని బాసర తర్వాత కాణిపాకంలో జరిగే అక్షరాభ్యాసాలకు ప్రత్యేక స్థానం ఉంది. చిన్నారులకు ఆలయం తరపున పలక, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ పాలకమండలి ఛైర్మన్ ఎం.మణినాయుడు, ఈవో పెంచల కిశోర్ మాట్లాడుతూ చిన్నారులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

సామూహిక అక్షరాభ్యాసంలో చిన్నారులు

అసంపూర్తిగా మల్లెమడుగు ప్రాజెక్టు

సీఎం సార్.. కావాలి మీ చేయూత..!

- నేడు నగరిలో చంద్రబాబు పర్యటన
- పలు సమస్యలకు పరిష్కారంపై ఆశలు

ఈనాడు– చిత్తూరు, న్యూస్‌టుడే, పుత్తూరు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. అయినా ఉమ్మడి జిల్లాలో ఇంకా పారిశ్రామిక, వ్యవసాయ, చేనేత, సాగునీటికి సంబంధించిన సమస్యలు ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం నగరికి వస్తున్న నేపథ్యంలో సమస్యలు పరిష్కారమవుతాయని.. అవసరమైన నిధులు మంజూరు చేస్తారని జిల్లా ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

నేతన్నలకు వెలుగెన్నడు?

నగరిలో దాదాపు 9వేల మరమగ్గాలున్నాయి. 16వేల కుటుంబాలకు చెందిన సుమారు 40వేల మంది ఈ వృత్తిపై ఆధారపడ్డారు. మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తామని గతేడాదే ప్రకటించారు. ఆగస్టు 7న చేనేత దినోత్సవం నుంచి ఈ పథకం అమలవుతుందని స్పష్టం చేసినా ఆచరణకు నోచుకోలేదు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు ఇస్తామని తెలిపినా అమలు కావడంలేదు.

గాలేరు- నగరి చకచకా కదిలితేనే

జీఎన్ఎస్ఎస్‌తో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 1.03 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లందుతాయి. 5 లక్షల మంది ప్రజల దాహార్తి తీరుతుంది. 2014- 19 మధ్య తెదేపా హయాంలో కొన్ని పనులు చేసినా వైకాపా హయాంలో తట్టెడు మట్టి ఎత్తలేదు. కూటమి వచ్చాక రెండు బడ్జెట్‌లలో నిధులు ప్రకటించారంతే. పర్యావరణ అనుమతులు కష్టమని రూ.వెయ్యి కోట్లతో ప్రత్యామ్నాయ ప్రణాళికలు చేసినా ఆమోదం లభించలేదు. మల్లెమడుగు ప్రాజెక్టు మధ్యలోనే ఆగిపోయింది.

కోశలనగరాన్ని త్వరగా అభివృద్ధి చేస్తేనే

విజయపురం మండలంలోని కోశలనగరం పారిశ్రామిక పార్కును 5,801 ఎకరాల్లో ఏర్పాటు చేయాలని తొలుత నిర్ణయించారు. అనంతరం 1,600 ఎకరాల ప్రతిపాదనను విరమించుకున్నారు. ప్రస్తుతం 2,042.13 ఎకరాలు ఏపీఐఐసీ ఆధీనంలో ఉంది. పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. సంబంధిత ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి త్వరగా అభివృద్ధి చేస్తే రెండు- మూడేళ్లలో ఈ ప్రాంత ముఖచిత్రమే మారిపోతుంది.

రంగు నీటి కాలుష్యానికి కళ్లెం వేస్తేనే

నగరిలో వస్త్రాలకు అద్దిన రంగుల్లో కొంతవరకే శుద్ధి చేస్తున్నారు. ఉన్న ఈటీపీ పూర్తి సామర్థ్యంతో పనిచేయడంలేదు. దాంతో నీటి కాలుష్యం ఆందోళన కలిగిస్తోంది. భవిష్యత్తులో భూగర్భ జలాలను వాడుకోలేని దుర్భర పరిస్థితి నెలకొనే ప్రమాదం ఉంది. వీకేఆర్‌పురం వద్ద ఉన్న ఏపీఐఐసీ పార్కును అభివృద్ధి చేసి అందులోకి యూనిట్లను తరలించడంతో పాటు తమిళనాడు తరహాలో శుద్ధిచేయాలి.

గణనాథా.. నీదరి చేరగా

అంతరాలయ దర్శనంలో మార్పులు..?

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయానికి వచ్చే సామాన్య భక్తులకు సైతం జనవరిలో అంతరాలయ దర్శనం అందుబాటులోకి రానుంది. ఈ మేరకు శనివారం జరగనున్న ఆలయ పాలకమండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు ఆలయ వర్గాల ద్వారా అందిన సమాచారం. స్వామివారి ఆలయ పునర్నిర్మాణం తర్వాత అంతరాలయ దర్శన అవకాశం కల్పించారు. ఇప్పటి వరకు కేవలం ప్రొటోకాల్, సిఫార్సులపై వచ్చే భక్తులు మాత్రమే స్వామివారిని దగ్గర నుంచి చూసే అవకాశం ఉండేది. కూటమి ప్రభుత్వంలో నూతన ఆలయ పాలకమండలిని నియమించారు. ప్రముఖులతో పాటు సామాన్య భక్తులకు అంతరాలయ దర్శనం కల్పించాలన్న ఉద్దేశంతో రూ.500 టికెట్ ధర, ప్రత్యేక సమయాలు కేటాయించనున్నట్లు తెలిసింది.

గడ్డి కోత యంత్రాలకు ప్రతిపాదనలు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాకు 1990 గడ్డి కత్తరింపు యంత్రాలు (చాఫ్ కట్టర్స్) సరఫరా చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ ఉమామహేశ్వరి శుక్రవారం తెలిపారు. వీటిని ప్రభుత్వం 50శాతం రాయితీపై ఇస్తారని తెలిపారు. మండలాల వారీగా పశుసంపదకు అనుగుణంగా కేటాయిస్తామని తెలిపారు. అంతర్జాలంలో నమోదు ప్రక్రియ ట్రయల్ రన్‌లో చేపట్టామన్నారు. త్వరలో యంత్రాలు అందిస్తామని తెలిపారు.

డిజిలక్ష్మి కరుణించమ్మా..!

న్యూస్‌టుడే చిత్తూరు (నగరపాలిక)

పట్టణాలు, నగరాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా తెరపైకి తెచ్చిన 'డిజి'లక్ష్మి పథకం ఆరంభ శూరత్వంలా మారింది. ఏడునెలల కిందట ప్రారంభం కావాల్సి ఉన్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడలా తయారైంది. సంఘాల సభ్యుల్లో అర్హులను ఎంపికచేసి వారితో 'డిజిలక్ష్మి' సీఎస్ఈ కేంద్రాలను ఏర్పాటు చేయించాల్సి ఉంది.

మెప్మా ఆధ్వర్యంలో ప్రతి 300 పేద కుటుంబాలకు ఒక డిజిలక్ష్మి సీఎస్ఈ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందులో భాగంగా నగరపాలికతోపాటు పురపాలక సంఘాల పరిధిలో కియోస్క్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. ఎస్ఎల్ఎఫ్ స్థాయిలో విద్యావంతులైన మహిళలు ఈ కేంద్రాల ఏర్పాటుకు అర్హులు. సంఘాల సభ్యురాలై ఉండి డిగ్రీ విద్యార్హతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం, నైపుణ్యం వారిని ఎంపిక చేశారు. జిల్లాలో 251 మంది అర్హులను గుర్తించారు.

వీరిలో 193 మంది సీఎస్‌సీ ఐడీని జనరేట్ చేశారు. వీరు మెప్మా ఆధ్వర్యంలో రూ.2.5 లక్షలు, రూ.3 లక్షలు చొప్పున బ్యాంకురుణం సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఐతే ఈ పెట్టుబడి సొమ్ము రుణం రూపంలో అందించే అంశంపై స్పష్టత రాకపోవడం ఆలస్యానికి కారణమని తెలుస్తోంది.

బహుళ ప్రయోజనాలు

డిజిలక్ష్మి సీఎస్ఈలో బ్యాంకింగ్, బీమా, పెట్టుబడులు, చెల్లింపులు, వ్యవసాయం, ఆరోగ్య సేవలు, ప్రయాణం, ఈ- మొబిలిటీ, నైపుణ్యాభివృద్ధి, రైల్వే, బస్సు టికెట్ల బుకింగ్, పురపాలక పన్నుల చెల్లింపులు తదితర 250 రకాల సేవలు పొందవచ్చు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక పథకాలకు దరఖాస్తు చేసుకొనే సదుపాయం ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంటుంది.

పట్టణాల వారీగా..

పట్టణం	సంఖ్య
చిత్తూరు	108
నగరి	43
పలమనేరు	39
పుంగనూరు	37
కుప్పం	24

భూముల మార్కెట్ విలువ పెంపు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో లెక్కింపు

న్యూస్‌టుడే, రాయచోటి

ప్రభుత్వం భూముల మార్కెట్ ధరల విలువ పెంపుదలకు పచ్చజెండా ఊపింది. ఈ నెల 23వ తేదీ నుంచి సంయుక్త కలెక్టర్ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. ప్రధానంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో భూముల మార్కెట్ విలువలను రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు కలిసి లెక్కించనున్నారు. ప్రస్తుతం ఉన్న ధరలపై 10 నుంచి 40 శాతం వరకు మార్కెట్ విలువ పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచన వేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువ పెంచడం ఇది రెండో సారి. గత ఏడాది ఫిబ్రవరిలో రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ విలువలు పెంచగా మళ్లీ ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుంచి అమలుకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే అత్యధికంగా విలువ ఉన్న ప్రాంతాల్లో తక్కువ మోతాదులో పెరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నారు.

- రాష్ట్రంలో జిల్లాల రీఆర్గనైజేషన్ తర్వాత భూముల మార్కెట్ విలువలు పెంచడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ప్రభావం పడే అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారు. వ్యవసాయ, నివాస స్థల, వాణిజ్య స్థలాలను కేటగిరీల వారీగా పరిగణించే అవకాశం ఉంది.
- ఈ నెల 23 నుంచి 31వ తేదీ వరకు పెంపు ప్రతిపాదనలు, ప్రాంతాల వారీగా ధరలు పెంపు, జిల్లా కమిటీ ప్రతిపాదన, పెంచిన ధరలను ఆయా సబ్ రిజిస్ట్రార్, రెవెన్యూ కార్యాలయాల్లో ప్రదర్శించడం, అభ్యంతరాలు స్వీకరించే పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఫిబ్రవరి 1 నుంచి పెంపు ధరలు అమలులోకి వచ్చేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

డ్రోనాస్త్రం

మారుమూల, అడవిలో ఉన్నాంలే అనుకుని మద్యం తాగినా, మాదకద్రవ్యాలు వినియోగించినా ఎవరూ చూడలేరనుకుంటే పొరపాటే. అడుగడుగునా పోలీసుల డ్రోన్ కెమెరాలు వెంటాడుతూ.. ఇట్టే పట్టేస్తున్నాయి. కొన్ని రోజుల నుంచి నగరంలో పోలీసుల డ్రోన్ కెమెరాలు ఎగురుతూ.. ఆకతాయిల ఆటలు కట్టడి చేస్తూ.. కటకటాలపాల్జేస్తోంది.

- నిఘా పెంచిన పోలీసులు
- అటవీ ప్రాంతాల్లోనూ వెంటాడుతూ..

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: నగరంలోని పోలీసు స్టేషన్‌లకు డ్రోన్ కెమెరాలు అందుబాటులోకి రావడంతో ఆకతాయిల గుండెల్లో గుబులు పుడుతోంది. పోలీసుల డ్రోన్ కెమెరాలు శబ్దం లేకుండా గాల్లో ఎగురుతూ ఫొటోలు, వీడియో రూపంలో చిత్రీకరిస్తూ ప్రత్యక్షంగా పట్టిస్తున్నాయి. పోలీసులు అక్కడికి వెళ్లిన తర్వాత కుంటి సాకులు చెప్పడానికి వీల్లేకుండా డ్రోన్ కెమెరాలు వారి నోర్లు మూయిస్తున్నాయి.

కేసుల నమోదుకు ఉపకరిస్తూ..

- నగర పరిధిలో రెండు అత్యాధునిక డ్రోన్ కెమెరాలు ఉన్నాయి. సుమారు నాలుగు కి.మీల ఎత్తు, నాలుగు కి.మీ దూరం వెళ్లే సామర్థ్యం, హై- రెజ్యుల్యూషన్ కెమెరాతో పనిచేస్తున్నాయి. కింద జరిగే ప్రతి సన్నివేశాన్ని నాణ్యతతో వీడియో రికార్డు చేస్తూ, ఫొటోలు తీస్తోంది. అసాంఘిక కార్యకలాపాలేవైనా జరుగుతున్నట్లు గుర్తిస్తే.. డ్రోన్ వీడియో, ఫొటోలనే సాక్ష్యాలుగా చూపి కేసులు నమోదు చేస్తున్నారు.

రక్షణగా కెమెరాలు

మైదానాలు, అటవీ వాకింగ్ ట్రాక్‌లో కాలినడక, జాగింగ్‌కు వెళ్లే వారికి డ్రోన్ కెమెరాలు రక్షణగా నిలుస్తున్నాయి. గతంలో ఆకతాయిలు మైదానాలు, అటవీ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ అటుగా వచ్చేవారిని బెదిరిస్తున్న విషయం తెలిసిందే. కొన్ని ప్రాంతాల్లో గొలుసు చోరీలు కూడా జరిగాయి. అలాంటి ఘటనలు జరగకుండా ప్రస్తుతం పట్టణ సీఐలు మహేశ్వర్, నెట్టికంఠయ్యలు వారి సిబ్బందితో పర్యవేక్షిస్తున్నారు.

- చిత్తూరు సబ్-డివిజన్ పరిధిలో పోలీసులు డ్రోన్ కెమెరాలు ఎగురవేసి..29 ప్రాంతాల్లో 17 కేసులు గుర్తించారు. బహిరంగ ప్రదేశంలో మద్యం తాగడం, నిషేధిత పదార్థాలు వినియోగించడం వంటి నేరాలపై ఆకతాయిలపై కేసులు నమోదు చేసి, కౌన్సెలింగ్ ఇచ్చారు.

సుజాత.. పరిశోధనల ఘనత

సీసీఆర్‌హెచ్ నుంచి రూ.33లక్షల ప్రాజెక్టు మంజూరు

హోమియోపతి మందుల పనితీరు, వాటి ప్రభావంపై పరిశోధనలు చేసేందుకు శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఫార్మసీ విభాగం ఆచార్యులు డి.సుజాతకు ముఖ్యమైన పరిశోధన ప్రాజెక్టు మంజూరైంది. హోమియోపతి వైద్య పరిశోధన రంగంలో మెరుగైన పరిశోధనలు చేసేందుకు సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సీసీఆర్‌హెచ్) దేశ వ్యాప్తంగా 30మందిని ఎంపిక చేసింది. ఏపీ నుంచి సుజాతను ఈ ప్రాజెక్టుకు ఎంపిక చేశారు. ఇందులో భాగంగా ఈమెకు రూ.33 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా తన పరిశోధన వివరాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

న్యూస్‌టుడే, తిరుపతి(మహిళా వర్సిటీ)

పరిశోధనల తీరును వివరిస్తున్న సుజాత

నెట్‌వర్క్ ఫార్మకాలజీ విధానంతో...

హోమియోపతి మందులు శరీరంలోని వివిధ జీవక్రియలపై ఎలా ప్రభావం చూపుతాయి, వాటి ఫలితాలపై లోతుగా అధ్యయనం చేసేందుకు సీసీఆర్‌హెచ్ ప్రతినిధులను నన్ను సంప్రదించారు. నేను ఒప్పుకోవడంతో ప్రధాన పరిశోధకురాలిగా ఒక ప్రాజెక్టును మంజూరు చేశారు. 'ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ఫార్మకాలజీ ఆధారంగా దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సకు ఎంపిక చేసిన హోమియోపతి మందుల మూల్యాంకనం' శీర్షికన ఈ పరిశోధన చేస్తున్నాను. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సలో ఉపయోగించే కొన్ని ముఖ్యమైన హోమియోపతి మందుల లక్ష్యాలను గుర్తించడం, వ్యాధులపై వాటి ప్రభావాన్ని శాస్త్రీయ ఆధారాలతో విశ్లేషించడం, వ్యాధుల నమూనాలను రూపొందించి పరీక్షించదగిన సిద్ధాంతాలను అభివృద్ధి చేయనున్నాం. దీంతో కొత్త చికిత్సా అవకాశాలు వెలుగులోకి రావడంతోపాటు హోమియోపతి పరిశోధనకు మరింత శాస్త్రీయ విశ్వసనీయత పెరుగుతుంది. మదర్ టింక్చర్ల వినియోగాన్ని విస్తరించడంలో ఈ పరిశోధన కీలక పాత్ర పోషించనుంది.

ఒత్తిడిని తగ్గించడానికి బయోకెమికల్ కిట్‌ను తయారు చేశా. బ్యాటరీలు, పెన్సిళ్లలో ఉండే లెడ్ చేతికి అంటుకుంటే అంత సులువుగా పోదు. విషపూరితమైన లెడ్ మనం తినే ఆహారంతో కలిసి శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఎముకలపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. అంటుకున్న లెడ్ పూర్తిగా తొలిగేలా హ్యాండ్ రబ్ సొల్యూషన్‌ను తయారు చేశా. గడువు ముగిసిన ప్లేట్‌లెట్స్‌ను వినియోగించి మరో పరిశోధన చేశా. ఈ ప్లేట్లెట్లను సాధారణంగా వినియోగించరు. వీటి నుంచి గాయాలను నయం చేసే త్రీడీ ప్రింటెడ్ బయో స్పాంజిలను తయారు చేశా.

5 మేజర్ ప్రాజెక్టులు

పరిశోధనలో 19, బోధనలో 17 ఏళ్ల అనుభవంతో యూజీసీ, ఐసీఎంఆర్, నిధిప్రయాస్, పీఎం ఉష నిధులతో 5 మేజర్ ప్రాజెక్టులను పూర్తి చేశాను. నా పరిశోధనలకు 4 పేటెంటు హక్కులు పొందాను.

భక్తుల సంతృప్తే లక్ష్యంగా రథ సప్తమి ఏర్పాట్లు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో ఈనెల 25న నిర్వహించనున్న రథసప్తమి వేడుకలకు భక్తుల సంతృప్తే లక్ష్యంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి తెలిపారు. శుక్రవారం సాయంత్రం తితిదే జేఈవో వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్‌వో మురళీకృష్ణతో కలిసి శ్రీవారి ఆలయ మాడవీధుల్లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాడవీధుల్లోని గ్యాలరీలు, అన్నప్రసాదాల పంపిణీకి తీసుకుంటున్న చర్యలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రథసప్తమి సందర్భంగా ఇప్పటికే తిరుమలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

భిక్షాటనకే బాలిక అపహరణ

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: రెండ్రోజుల కిందట తిరుపతిలో అదృశ్యమైన 13 నెలల బాలిక ఆచూకీని పోలీసులు గుర్తించారు. తిరుపతి చింతలచేను రోడ్డులో ఉంటున్న సుచిత్ర, మస్తాన్ దంపతుల కుమార్తె జయశ్రీని వీరి ఇంటి పక్కన ఉండే తమిళనాడుకు చెందిన మురుగన్, మారెమ్మ దంపతులు ఈనెల 20న అపహరించారు. నమోదు చేసిన పోలీసులు మూడు బృందాలతో తమిళనాడులోని కాట్పాడి, కాంచీపురం ప్రాంతాల్లో నిఘా పెట్టారు. నిందితులు బైక్‌పైనే బాలికను కాట్పాడికి తరలించినట్లు గుర్తించారు. అక్కడి మధ్యవర్తి ద్వారా మొదట రూ.25 వేలకు బాలికను విక్రయించగా వారు అదనపు డబ్బుల కోసం చెన్నైకి చెందిన మరోవ్యక్తికి విక్రయించినట్లు సమాచారం. బాలికను చెన్నైకి తీసుకెళ్లి భిక్షాటన చేయించే యత్నంలో ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని బాలికను స్వాధీనం చేసుకున్నారు. దంపతులతోపాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

పేదింట.. సౌర వెలుగు

- ఎస్సీ, ఎస్టీలకు సోలార్ ప్లాంట్లు
- జిల్లాకు లక్ష్యంగా 21 వేల కేటాయింపు

వైకాపా ప్రభుత్వంలో విద్యుత్తు ఛార్జీల భారంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం పేదలకు వెసులుబాటు కల్పించడంపై దృష్టి సారించింది. గత ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను ఉపయోగించుకునే ఎస్సీ, ఎస్టీలను సైతం వివిధ కారణాలతో బిల్లులు చెల్లించాలని చెప్పడంతో అప్పట్లో వారు ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించిన కూటమి ప్రభుత్వం వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంది. అర్హులందరికీ ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పించింది. తాజాగా వారందరికీ ఉచితంగా సోలార్ ప్లాంట్ మంజూరు చేయాలని నిర్ణయం తీసుకుంది. దీంతో ఆ శాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళికను చేపట్టారు. జిల్లాలో 21 వేల మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో పనులు చేయడానికి అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారు.

\- న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)

ఒక్కో ఇంటికి 2 కిలోవాట్లు

కిలోవాట్‌కు రూ.56 వేలు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు. విద్యుత్‌శాఖ సిబ్బంది గ్రామాల వారీగా ఎస్సీ, ఎస్టీలు ఎంత మంది ఉన్నారు, వారిలో నిబంధనలకు అనుగుణంగా ఉచిత విద్యుత్ పొందే లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారనే వివరాలను సేకరిస్తున్నారు. జిల్లాలో అన్ని మండలాల పరిధిలో ఎంతమంది అర్హులున్నా ఈ పథకం వర్తింపజేయాలన్న ఆదేశాలతో నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. సర్వేలో సౌర పలకలు ఏర్పాటు చేయడానికి అనువుగా ఉన్న ఇళ్లను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు. ఉచిత విద్యుత్ పొందుతున్న వారికి పూరి గుడిసెలు, రేకుల షెడ్లు ఉంటే, వారికి సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం సాధ్యం కాకపోవడంతో యథావిధిగా ఉచిత విద్యుత్ సౌకర్యం అందుతోందని అధికారులు చెబుతున్నారు.

త్వరలో పనులు ప్రారంభిస్తాం

సౌర పలకల ఏర్పాటు చేయడానికి మూడు కంపెనీలను ఎంపిక చేశాం. వీలైనంత త్వరగా పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఎస్సీ, ఎస్టీలకు దీనిపై అవగాహన కల్పిస్తున్నాం. – ఇస్మాయిల్ అహ్మద్, ఎస్ఈ, చిత్తూరు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

కమ్మ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు కమ్మ/ నాయుడు కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', 'కమ్మ/నాయుడు' కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (24 జనవరి 2026, శనివారం), రేపు (25 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91547 72006 91543 66099 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

• ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. • ఒంటరి వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

కొలువు వదిలి.. బ్రాండ్‌మ్యాన్‌గా

● నెలకు రూ.లక్ష ఆదాయం ● పలువురికి ఉపాధి కల్పిస్తున్న యువకుడు

పుత్తూరు, న్యూస్‌టుడే: నేటి యువత అనుకున్న లక్ష్యం వైపు అడుగులు వేసి విజయం సాధిస్తున్నారు. కొందరు సాఫ్ట్‌వేర్ రంగాన్ని వదిలి స్వగ్రామంలో సొంతంగా వ్యవసాయం, మరికొందరు పరిశ్రమలు పెట్టి రాణిస్తున్నారు. ● ఈ కోవలోనే పుత్తూరుకు చెందిన కిరణ్ తన గమ్యాన్ని మార్చుకుని సొంతంగా బేవరేజెస్ (డ్రింక్స్) తయారీ రంగంలో రాణిస్తూ పలువురి మహిళలకు ఉపాధి కల్పిస్తూ, నెలకు రూ.లక్ష వరకు ఆదాయాన్ని పొందుతున్నారు. పుత్తూరు పట్టణానికి చెందిన మహేష్, వనిత దంపతుల కుమారుడు కిరణ్. బీకాం కంప్యూటర్స్ చదివాడు. యూఎస్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా ఉద్యోగంలో చేరాడు. అయితే రాత్రి సమయంలో విధులు రావడంతో రెండేళ్లు పాటు చేసి మానేశాడు. అయితే అతని తండ్రి గేటుపుత్తూరులో కూల్‌డ్రింక్స్ దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఈ రంగంలోనే ఏదైనా సాధించాలని పట్టుదలతో ఉద్యోగం మానేసి తండ్రి వద్దకు వచ్చాడు. తాను బేవరేజెస్ కంపెనీ పెట్టాలని తన ఆలోచనలను తండ్రితో పంచుకున్నాడు. ఆయన కూడా తన కుమారుడు ఆలోచనతో ఏకీభవించి ఏర్పాటుకు సహకారం అందించారు.

పిల్లారిపట్టు రోడ్డులోని ఫ్యాక్టరీ యూనిట్

మల్టీ బ్రాండెడ్ కంపెనీ ఏర్పాటే లక్ష్యం..

భవిష్యత్తులో తాను మల్టీ బ్రాండెడ్ కంపెనీని ఏర్పాటు చేయాలని లక్ష్యం పెట్టుకున్నా. తల్లిదండ్రులు, భార్య ఇందు సహకారంతో ఈ రంగంలో రాణిస్తున్నాను. సాఫ్ట్‌వేర్ రంగం కంటే ఇందులో ఎంతో సంతృప్తిని ఇస్తోంది. భవిష్యత్తులో మరింత మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేస్తున్నాను. **- కిరణ్, పుత్తూరు**

ఎంఎస్ఎంఈ ద్వారా రుణం పొంది..

బేవరేజెస్ కంపెనీకి కావాల్సిన అనుభవం తండ్రి వద్ద నేర్చుకున్నాడు. ఎంఎస్ఎంఈ పథకంలో పుత్తూరులోని కెనరాబ్యాంకును సంప్రదించాడు. అధికారులు రూ.20లక్షలు మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో 2024 ఆగస్టులో పల్పియో 'పేరుతో' ప్రొడక్ట్ ప్రారంభించారు. గోవ్, పైనాపిల్, స్ట్రాబెరీ, కివీ వంటి రకాల డ్రింక్స్ తయారీ చేసి మార్కెట్ చేశారు. వాటిని తిరుపతి, శ్రీకాళహస్తి, పుత్తూరు, చిత్తూరు, వైల్డ్‌పారులు ప్రాంతాల్లో మార్కెట్ చేస్తున్నాడు. అన్ని ఖర్చులు పోనూ నెలకు రూ.లక్ష వరకు ఆర్జిస్తున్నాడు. ఇటీవల ఏర్పేడులోని ఐబలేలో జరిగిన కార్యక్రమంలో తన అనుభవాలను అక్కడి విద్యార్థులతో పంచుకున్నాడు.

డ్రింక్స్ తయారీలో మహిళలు

అల్లుకున్న అభిమానం

మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా నూలు పోగులతో ఆయన చిత్రం వేసి, అభిమానాన్ని చాటుకున్నారు. లక్ష్మీపురంకు చెందిన లోకేశ్ అభ్యర్థనలో గుడుపల్లెకు చెందిన కళాకారుడు పురుషోత్తం నారా లోకేశ్ చిత్రాన్ని నూలుపోగులతో వేశారు. ఇది తెదేపా నాయకులు, కార్యకర్తలను ఎంతగానో ఆకట్టుకుంది. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

తెదేపా జిల్లా కార్యాలయంలో కేకు కోస్తున్న ఎమ్మెల్యే గురజాల, జిల్లా నాయకులు

యువనేత జన్మదినం.. తెదేపా శ్రేణుల్లో సంబరం

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. చిత్తూరు నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు షణ్ముగ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్‌చౌదరి, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత ఆధ్వర్యంలో కేకు కోసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

గణతంత్ర వేడుకల షెడ్యూల్ ఇలా..

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఈ నెల 26న చిత్తూరులోని పోలీస్ శిక్షణా కేంద్రం మైదానంలో జరగనున్నాయి. ఈ మేరకు గణతంత్ర దినోత్సవ షెడ్యూల్‌ను డీఆర్వో మోహన్ కుమార్ శుక్రవారం విడుదల చేశారు. ఉదయం 8.55 గంటలకు ఎస్పీ ఆగమనం, 9.00కి ముఖ్య అతిథి కలెక్టర్ రాక, స్వాగతం, జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. 9.10కు గౌరవ వందనం స్వీకరణ, పరేడ్ తనిఖీ, 9.25కు కలెక్టర్ సందేశం ప్రారంభం. తర్వాత జిల్లా ప్రగతి శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రశంసా పత్రాల అందజేత, స్టాల్స్ సందర్శన, లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ ఉంటుందని అందులో వివరించారు.

ముస్తాబైన పరేడ్ మైదానం వేదిక

అన్నదానానికి ఎమ్మెల్యే రూ.1.01 లక్షల విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి అన్నదాన నిర్వహణకు పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్ రూ.1,01,320 నగదును ఆలయ పాలకమండలి ఛైర్మన్ ఎం. మణినాయుడు, ఈవో పెంచల కిశోర్‌కు శుక్రవారం అందజేశారు. ఆయనకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందించారు. ఎమ్మెల్యే స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు. కడపకు చెందిన శ్రీనివాస్ గణేశ్‌రెడ్డి రూ.లక్ష మొత్తాన్ని ఆలయ సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడుకు శుక్రవారం అందజేశారు.

విరాళం అందిస్తున్న పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్

బ్రహ్మోత్సవ కాంతులు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బ్రహ్మోత్సవ కాంతులతో గోపురాలు కొత్తకళ సంతరించుకుంటున్నాయి. వచ్చే నెల 10వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల సందర్భంగా నాలుగు ప్రవేశ గోపురాలతో పాటు రాజగోపురం, భిక్షాల గాలిగోపురంతో పాటు వివిధ గోపురాలు, మండపాలకు విద్యుద్దీపాలంకరణ పనులు సాగుతున్నాయి. సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో రాత్రింబవళ్లు పనులు వేగవంతంగా చేయాల్సి వస్తోంది. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 10 గంటలు, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. గురువారం శ్రీవారిని 64,571 మంది భక్తులు దర్శించుకోగా రూ.3.84 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

నేడు బహుజన్ లాయర్ల ఫోరం రాష్ట్ర సదస్సు

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: బహుజన్ లాయర్ల ఫోరం (బీఎల్ఎఫ్) రాష్ట్ర సదస్సు తిరుపతిలోని యూత్ హాస్టల్‌లో శనివారం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నాయకులు పేరాల జయచంద్ర, మోరా అజయ్‌కుమార్ తెలిపారు. ఉదయం పది గంటలకు న్యాయవాదుల సమస్యలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

శాఖల సమన్వయంతో రథసప్తమి వేడుకలు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తితిదే, పోలీసు, విజిలెన్స్ విభాగాల సమన్వయంతో శ్రీవారి రథసప్తమి వేడుకలు విజయవంతం చేయాలని ఎస్పీ సుబ్బరాయుడు, తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో జరిగే అన్ని వాహనసేవలు ఒక్కరోజులో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నందున మరింత నిఘా అవసరమని గుర్తుచేశారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చక్రస్నానం సందర్భంగా కోనేరు ప్రాంతంలో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తులు వచ్చి.. వెళ్లేందుకు వీలుగా మార్గాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సూచించారు. అదనపు ఎస్పీలు రవి మనోహరాచారి, రామకృష్ణ, నాగభూషణం, శ్రీనివాసులు, శ్రీనివాసరావు, వెంకటరాముడు, డీఎస్పీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ సుబ్బరాయుడు, చిత్రంలో తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణ

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

పాలసముద్రం, న్యూస్‌టుడే: పదిలో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి.. ఉత్తమ మార్కులు వచ్చేలా తర్ఫీదు ఇవ్వాలని డీఈవో రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెంగళరాజుకుప్పం, పాలసముద్రం ఉన్నత పాఠశాలలను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. విద్యార్థులకు చేతిరాతపై అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు రాసిన ప్రశ్నాపత్రాలు పరిశీలించి పలు సూచనలు చేశారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని కోరారు. ఎంఈవో గిరిజ, హెచ్ఎంలు శ్రీహరి, మీనాక్షి, సీఆర్పీలు పాల్గొన్నారు.

ప్రశ్నాపత్రాలు పరిశీలిస్తున్న డీఈవో రాజేంద్రప్రసాద్

జీఎస్టీ ఉంటేనే.. నీరు-చెట్టు బిల్లులు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: నీరు-చెట్టు బిల్లులకు అడ్డంకులు వెంటాడుతూనే ఉన్నాయి. రాష్ట్ర ఉన్నతాధికారుల తప్పిదాలతో బిల్లుల చెల్లింపులు ఆగిపోతున్నాయి. తాజాగా జీఎస్టీ నంబరు ఉంటేనే నీరు-చెట్టు బిల్లులు అప్‌లోడ్ అవుతాయని.. లేనిపక్షంలో చెల్లింపులు ఉండవని అధికారులు చెబుతున్నారు. జీఎస్టీ కారణంగా జిల్లాలో సుమారు 250-280 బిల్లులు ఆగిపోయే పరిస్థితి నెలకొంది. దీంతో గుత్తేదారులు ఆందోళనలో పడ్డారు. కూటమి ప్రభుత్వం నీరు-చెట్టు బిల్లులు చెల్లించి ఆదుకుంటోందని ఆశపడ్డ గుత్తేదారులను సాంకేతిక సమస్యలు, ఉన్నతాధికారుల అనాలోచిత నిర్ణయాలు నట్టేట ముంచుతున్నాయి. నీరు-చెట్టు బిల్లుల అప్‌లోడ్‌కు జీఎస్టీ తప్పనసరిగా ఉండాలని జిల్లా జల వనరుల శాఖ ఇన్‌ఛార్జి డీఎస్ఈ మురళికుమార్‌రాజు తెలిపారు. జీఎస్టీ లేని గుత్తేదారులను గుర్తించి వారికి నోటీసులిస్తున్నామన్నారు. జీఎస్టీ ఉండి.. మనుగడలో లేకపోతే తక్షణమే పునరుద్ధరించుకోవాలన్నారు. జీఎస్టీ లేనిపక్షంలో జీఎస్టీ నగదు తగ్గించి.. బిల్లులు నమోదు చేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఉద్యానశాఖ
జిల్లా ఉద్యాన అధికారి వారి కార్యాలయం

షార్ట్ టెండర్ నోటీసు

ఆర్.ఓ.సి.నెం. ఎ/26/2025 తేదీ : 23-01-2026

చిత్తూరు జిల్లాలోని 8 ఉద్యాన అధికారుల కేంద్రాలకు మామిడి ఫ్రూట్ కవర్లు (28X22 సెం.మీ) (టెండర్ షెడ్యూల్లో ఇచ్చిన విధంగా) కొనుగోలు చేసి సరఫరా చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గల FPO/FPC సంస్థల వారు దరఖాస్తు రుసుము రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) జిల్లా ఉద్యాన అధికారి, చిత్తూరు వారి పేరు మీద చిత్తూరులో అన్ని జాతీయ బ్యాంకుల్లో చెల్లుబాటు అగునట్లుగా డి.డి. తీసి టెండరు ఫారాలు 25.01.2026 ఉదయం గం॥ 10.30 ని॥ల నుండి 04-02-2026 సాయంత్రం 5.00 గంటల వరకు పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్లు 05-02-2026 సాయంత్రం 3.00 గంటల లోపల కలెక్టరు వారి కార్యాలయములోని జిల్లా రెవెన్యూ అధికారి వారి కార్యాలయములో డ్రాప్‌బాక్స్‌లో వేయవలెను. 05-02-2026 తేదీ సా॥ 5.00 గంటలకు జాయింట్ కలెక్టరు వారి కార్యాలయములో సదరు టెండర్లు తెరుపబడును. ఇతర వివరాలకు జిల్లా ఉద్యాన అధికారి, చిత్తూరు వారిని సంప్రదించగలరు.

జిల్లా ఉద్యాన అధికారి, చిత్తూరు జిల్లా.

జాయింట్ కలెక్టరు, ఛైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, చిత్తూరు జిల్లా.

రూ.3.20 కోట్లతో విద్యుత్తు శాఖ కార్యాలయం

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: చిత్తూరు గాంధీరోడ్డులోని విద్యుత్తు శాఖ అర్బన్ డివిజన్ ఈఈ కార్యాలయాన్ని రూ.3.20 కోట్ల వ్యయ అంచనాలతో కొత్త భవనాన్ని నిర్మించనున్నారు. ఈఈ, ఈఆర్వో కార్యాలయాలు అత్యాధునిక హంగులతో ఒకే భవన సముదాయంలో నిర్మించనున్నారని ఈఈ మునిచంద్ర తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిందన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఈఆర్వో కార్యాలయాన్ని తాత్కాలికంగా వేరే ప్రాంతానికి త్వరలో మార్చుతామని చెప్పారు. 10-15రోజుల్లో నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభించనున్నామని ఆయన తెలిపారు.

చిన్నారులకు టీకాలు తప్పనిసరి

చిత్తూరు (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ప్రభుత్వాసుపత్రుల్లోని వైద్యులు చంటి పిల్లలకు 13 రకాల ప్రాణాంతక వ్యాధులు రాకుండా వ్యాధి నిరోధక టీకాలు అందించాలని డీఎంహెచ్‌వో సుధారాణి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంపై శిక్షణ నిర్వహించారు. పిల్లలకు విధిగా టీకాలు అందించాలని చెప్పారు. క్రమంగా టీకాలు అందిస్తే.. శిశు మరణాలను పూర్తిగా తగ్గించొచ్చన్నారు. అన్ని పీహెచ్‌సీల్లో కోల్డ్ చెయిన్ సిస్టంతో పర్యవేక్షించాలని చెప్పారు. సూచనలు, సలహాలను అందించారు. జిల్లా టీకాల అధికారి హనుమంతరావు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

23వేల ఎకరాల్లో ఈ-పంట నమోదు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: రబీ సాగు విస్తీర్ణంలో ఇప్పటి వరకు 23వేల ఎకరాల్లో ఈ-పంట నమోదు పూర్తయిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి తెలిపారు. జిల్లాలో 3,33,666 ల్యాండ్‌పార్సిల్స్ (సర్వే సంఖ్యలు) నమోదు చేయాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 40,943 సర్వే నంబర్లు నమోదుతో.. 23 వేల ఎకరాల్లో ఈ-పంట నమోదు చేపట్టామన్నారు. నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ-పంట నమోదు చేస్తేనే ప్రభుత్వ సాగు ప్రోత్సాహక పథకాలు అందుతాయన్నారు. సాగైన ప్రతి పంటను నమోదు చేయాలని.. రైతులు ఆసక్తిగా ముందుకొచ్చి నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు.

జిల్లాకు చేరిన రసాయన ఎరువులు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: రబీ అవసరాల నిమిత్తం శుక్రవారం జిల్లాకు ప్రత్యేక వ్యాగన్‌లో రసాయన ఎరువులు చేరినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి తెలిపారు. డీఏపీ 900 టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 404 టన్నులు చేరిందన్నారు. యూరియా, కంప్లెక్స్, డీఏపీ కొరత లేదన్నారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మితే చర్యలుంటాయని ఆయన హెచ్చరించారు.

20,987 పశువులకు వైద్య సేవలు

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: ఉచిత పశు ఆరోగ్య శిబిరాలకు మంచి స్పందన లభిస్తోందని జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ ఉమామహేశ్వరి తెలిపారు. శుక్రవారం 158 గ్రామాల్లో 3,952 పశువులకు వైద్య సేవలందించామన్నారు. ఇప్పటి వరకు 20,987 పశువులకు వైద్యసేవలందించి 13,798 మంది పశుపోషకులకు లబ్ధి చేకూర్చామన్నారు. 450 గ్రామాల్లో పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్నామని ఆమె తెలిపారు.

ఎస్ఐఆర్‌కు సహకరించాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియకు సహకరించాలని డీఆర్వో మోహన్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఐఆర్‌లో భాగంగా బోగస్, మృతుల వివరాల్ని బీఎల్‌వోలకు తెలియజేయాలన్నారు. ఫారం-6,7,8 కలిపి 46,765 దరఖాస్తులు అందాయని, వీటిలో 37,062 వివరాలు ఈ-రోల్‌లో ఇన్‌క్లుషన్ అయ్యాయని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్వో మోహన్‌కుమార్

బిల్లుల చెల్లింపుల్లో అప్రమత్తత తప్పనిసరి

పుత్తూరు,న్యూస్‌టుడే: ఉద్యోగుల వేతనాలు, విశ్రాంత ఉద్యోగుల పింఛన్లు, ప్రభుత్వ బిల్లుల చెల్లింపుల్లో జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర ఖజానా శాఖ సంచాలకులు మోహన్‌రావు హెచ్చరించారు. పుత్తూరు ట్రెజరీని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. కార్యాలయానికి వచ్చే వారిని చులకనగా చూడవద్దన్నారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు మోహన్‌రావు, ఆదినారాయణరావును సన్మానించారు. విశ్రాంత ఉద్యోగులు సంఘం నాయకులు మాట్లాడుతూ డీఏ చెల్లింపుల్లో ఏర్పడిన లోటుపాట్లు సరిదిద్దాలని కోరారు. జిల్లా ఖజానా అధికారి లక్ష్మీకర్‌రెడ్డి, పుత్తూరు ఎస్టీవో సెల్వకుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రాధికారులు మోహన్‌రావు, ఆదినారాయణరావును సత్కరించిన విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు

ఫిబ్రవరి నుంచి డ్రోన్ పైలట్ల శిక్షణ

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ డ్రోన్ శిక్షణ కేంద్రంగా ఎదగనుందని, విద్యార్థులు, నిరుద్యోగులకు ఉపయోగపడేలా ఫిబ్రవరి నుంచి డ్రోన్ పైలెట్ల శిక్షణ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు వర్సిటీ వీసీ ఆచార్య నరసింగరావు తెలిపారు. చిన్న, మధ్యస్థ తరగతి రోటర్‌క్రాఫ్ట్ వర్గం కింద రిమోట్ పైలట్ శిక్షణకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) నుంచి అనుమతులు లభించాయన్నారు. దీనిద్వారా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల్లో ముఖ్యమైన మైలురాయిని సాధించినట్లవుతుందని, ఈ ప్రాంతంలో ప్రముఖ డ్రోన్ నైపుణ్య అభివృద్ధి కేంద్రంగా వర్సిటీ నిలువనుందన్నారు. డీజీసీఏ ఆమోదించిన శిక్షణ 5-7 రోజుల వ్యవధిలో పూర్తవుతుందని, అభ్యర్థులకు పదిసంవత్సరాల పాటు చెల్లుబాటయ్యే రిమోట్ పైలట్ సర్టిఫికేట్ అందజేస్తామన్నారు. డ్రోన్ నావిగేషన్, గగనతల నిబంధనలు, భద్రతా సమ్మతి, అత్యవసర నిర్వహణ, మిషన్ ప్లానింగ్‌లో కార్యాచరణ సామర్థ్యాన్ని నిరుద్యోగులు పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి శిక్షణకు ఎంపిక చేసిన కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కింద ఎస్వీయూ అధికారిక శిక్షణ భాగస్వామి అయిన పి.బి.సి. ఏరో హబ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ప్రణవ్‌కుమార్ చిట్టే, రితేష్ కుమార్ సింగ్, వైస్-ఛాన్సలర్‌కు డీజీసీఏ ఆమోద పత్రాన్ని వ్యక్తిగతంగా అందజేశారు. రూసా సమన్వయకర్తలు కె.వి.సుచరిత, ఎం.బాలాజీ, సీఈవో వంశీ రాయల్ హాజరయ్యారు.



డ్రోన్ శిక్షణ ప్రాంతాన్ని సందర్శిస్తున్న వర్సిటీ వీసీ నర్సింగరావు, రూసా సమన్వయకర్తలు

పట్టు రీలింగ్ యూనిట్ల నిర్వాహకులకు నోటీసులు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: నడపని రీలింగ్ యూనిట్ల నిర్వాహకులకు నోటీసులు జారీ చేస్తామని పట్టు పరిశ్రమ శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ అరుణకుమారి పేర్కొన్నారు. 'ఈనాడు'లో డిసెంబర్ 26వ తేదీన 'గాలికొదిలేశారు.. పత్తాలేని పట్టు రీలింగ్ యూనిట్ల నిర్వహణ' శీర్షికన కథనం ప్రచురితమైంది. కథనంపై ఆమె స్పందించారు. స్థానిక గంగాసాగరం వద్ద పట్టు పరిశ్రమ శాఖకు చెందిన రెండు రీలింగ్ యూనిట్లున్నాయి. వీటిని లీజుకు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారు. అయితే అవి కొన్ని నెలలుగా మూతపడ్డాయి. తక్షణమే రెండు యూనిట్లను ప్రారంభించాలని నిర్వాహకులకు నోటీసులు జారీ చేయాలని.. స్పందించకపోతే లీజు రద్దుకు చర్యలు చేపట్టాలని పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారులను ఆమె ఆదేశించారు.

14 మందికి రూ. 1.40 లక్షల జరిమానా

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన 14 మందికి న్యాయమూర్తి పరిమళ దేవి రూ.1.40 లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. చిత్తూరు ట్రాఫిక్ సీఐ లక్ష్మీనారాయణ నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. పట్టుబడిన వారిలో 14 మంది మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించి వారిని న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ. 10వేల చొప్పున 14 మందికి 1.40 లక్షలు జరిమానా విధించారు.

EENADU Classifieds

EDUCATION

DISTANCE EDUCATION

B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc(IT&CS), B.Sc (Ag), BBA, BCA, D.Pharm, B.Pharm, LLB, Ph.D, 10th, Inter. Noble Institute, Nellore. Ph: 8008303655, 9440278681

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

TO LET

3 Bed Room House on 2nd Floor with All Facilities, Location: Near Saraswati Sishu Mandir, Railwaycolony, Tirupati ✆ 99123 41800

JOBS

WANTED female hostel incharges qualification any Degree, Age limit: 25 to 45 years, Salary upto: 15000/-. working location: Master Minds College, Tirupati. Contact: 89781 80843.

Wanted Pre-Primary, Primary & High School Teachers for a Reputed School in Mangalam, TPT ✆ 8179467247.

Medical Representatives To Sumana Herbocetiocals for Both Rayalaseema & Telangana Req: Urgently. Qua: Degree P/F Fluent at Talking Whatsapp: 984914 7330/ 97015 17412.

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్ / మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్, క్లర్క్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆ 7659988728.

PRIMARY TEACHERS all Subjects, ఆయాలు, వాచ్‌మెన్ కావలెను. శ్రీ మాతృశ్రీ హైస్కూల్, రైల్వేకాలనీ, తిరుపతి. ✆ 9440729853.

M.S. హాస్పిటల్, తిరుపతిలో GNM/ B.Sc నర్సులు, DMO's, ఆయాలు, వార్డుబాయిస్, వాచ్‌మెన్, కుక్ కావలెను. ✆ 99490 85759, 98492 84543.

USAలో 2Y బాబును చూసుకోవడానికి వీసా కల్గిన ఆడ కేర్ టేకర్ కావలెను. జీతం+ భోజనం+ ఉచిత వసతి ✆ 9246998571, 9246999571

తిరుపతిలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. Q: DMLT, B.Sc, MLT+ పారా మెడికల్ బోర్డ్ రిజిస్ట్రేషన్. 9030967624, 9492693382.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ప్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

DRIVERS

కరెంటు స్తంభాల లారీలు నడుపుటకు చిత్తూరు, నెల్లూరు, కడప ప్రాంతాలలో అనుభవం కలిగిన డ్రైవర్లు/క్లీనర్లు కావలెను. Ph: 9849047522.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/- Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

స్వాగతం
సుస్వాగతం
నేడు నగరిలో
ప్రతిష్టాత్మకంగా జరగనున్న
స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర
కార్యక్రమానికి విచ్చేయుచున్న
గౌ॥ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
ఇవే మా స్వాగత సుమాంజలులు.
27 మరియు 2 వ వార్డు, పుత్తూరు మున్సిపాలిటీ.
తెలుగుదేశం పార్టీ

(c) eenadu

చిత్తూరు

•చిత్తూరు •పూతలపట్టు •గంగాధరనెల్లూరు •నగరి

25న ఉచిత కంటి వైద్య శిబిరం

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: జైన్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25న ఉచిత నేత్ర వైద్య శిబిరం జరుగుతుందని నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. నగరంలోని రాములవారిగుడి వీధిలోని జైన్ ప్రార్థనా మందిరంలో ఉదయం 7 నుంచి 10 గంటల వరకు శిబిరం ఉంటుందని ఆ సంఘం కార్యదర్శి సుభాష్‌జైన్ తెలిపారు. ఎంపికైన వారికి తిరుపతిలోని ఎస్వీ అరవింద కంటి ఆస్పత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వసంత పంచమి వేడుకలు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: వసంత పంచమి వేడుకలను నగరంలోని ర్యాంకర్స్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని సరస్వతి దేవి వేషధారణలో కనువిందు చేసింది. పాఠశాల డైరెక్టర్ జయశ్రీ, విశ్రాంత ఎంఈవో రామమూర్తినాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సరస్వతి దేవి వేషధారణలో పాఠశాల విద్యార్థిని

ఇటుగా రాకపోకలు ఎలా..?

ఆ గ్రామం అంతటా సీసీరోడ్డు. అయినా రోడ్డు అంతా మురుగు నీరే. ఇదేంటి సీసీరోడ్డుపై మురుగు ఎక్కడిదని అనుకుంటే పొరపాటే. సీసీ రోడ్లు ఉన్నా.. కాలువలు లేక ఇళ్ల నుంచి వెలువడే మురుగు రోడ్డుపైనే ప్రవహిస్తోంది. ఫలితంగా ఈ ప్రవాహంతో ఆ రోడ్లపై ప్రయాణించాలంటేనే నరకయాతన. ఇదెక్కడంటే చెర్లోపల్లె పంచాయతీ ఏనుగుండ్లపల్లెలోని మురుగు సమస్య. ఇప్పటికైనా అధికారులు స్పందించి, మురుగు ప్రవాహానికి అడ్డుకట్ట వేసి, సీసీరోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చిత్తూరు గ్రామీణ**

ప్రాంగణంలో ఎంపికైన ఆర్‌కే డిగ్రీ కళాశాల విద్యార్థులు

ఉద్యోగాలకు 50 మంది ఎంపిక

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: టెక్ మహేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో నగరంలోని ఆర్‌కే డిగ్రీ కళాశాల విద్యార్థులు 50మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌బాబు శుక్రవారం తెలిపారు. కళాశాలలో బీకాం, బీఎస్సీ, బీబీఏ తృతీయ సంవత్సర విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. ఫిబ్రవరి మొదటి వారంలో హైదరాబాద్‌లో ఉద్యోగంలో చేరనున్నారని చెప్పారు. వార్షిక వేతనంగా రూ.2.20లక్షలతో పాటు బీమా, భవిష్యనిధి అందజేయనున్నట్లు కంపెనీ ప్రతినిధులు ప్రకటించారన్నారు. శ్రీనివాసా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ కల్పజ అభినందనలు తెలిపారు.



(c) eenadu

పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకొంటున్నట్లు ఎమ్మెల్యే థామస్ తెలిపారు. కార్వేటినగరంలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మాట్లాడారు. యువత ప్రభుత్వం కల్పిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. వసతి గృహంలోని 120 మంది విద్యార్థినులకు రాత పుస్తకాలు, పెన్నులు, అట్టలు ఆయన పంపిణీ చేశారు. రాష్ట్ర కాలుష్య నివారణ మండలి సభ్యుడు నాగేశ్వరరాజు, సింగిల్ విండో అధ్యక్షుడు జనార్దన్‌రాజు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రవియాదవ్, మురళి, చెంగల్రాయులుయాదవ్ పాల్గొన్నారు.

ఆవలాపురి కాలనీలో ఆందోళన చేస్తున్న మహిళలు

ఆకతాయిల ఆగడాలు అరికట్టాలి

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: ఎస్ఎస్‌కొండ సమీపంలో ఇంటికి వెళ్తున్న బాలికలను వేధించిన ఆరుగురు ఆకతాయిలను అరెస్టు చేయాలని శుక్రవారం బాలికల తల్లులు స్థానిక మహిళలతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ కేసులోని ఆరుగురు నిందితులను అరెస్టు చేసే వరకు బాలికలను పాఠశాలకు పంపబోమని ఆవలాపురికాలనీలో బైఠాయించారు. విషయం తెలుసుకున్న ఎస్ఎస్‌కొండ హైస్కూల్ హెచ్‌ఎం కేశవులరెడ్డి, ఏఎస్ఐ మురళి ఘటనాస్థలానికి వెళ్లి, మహిళలతో మాట్లాడారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గరకు వస్తున్న నేపథ్యంలో బాలికలను పాఠశాలకు పంపాలని కోరారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా పోలీసుల నిఘా ఏర్పాటు చేస్తామని, నిందితులను శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు.

చిత్తూరు విద్యార్థినికి రాష్ట్రస్థాయి బహుమతి

సమగ్రశిక్షా ఏపీసీ రవీంద్రనాథ్‌రెడ్డి నుంచి బహుమతి అందుకుంటున్న నస్రీన్‌భాను

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి రంగోత్సవ్ పోటీలో చేతిరాత విభాగంలో చిత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని నస్రీన్ భాను తృతీయ బహుమతి సాధించారు. ఈ పోటీలు విజయవాడలో శుక్రవారం జరిగాయి. అందులో జిల్లా నుంచి ఎంపికైన విద్యార్థిని అక్షర చక్కటి చేతిరాత ద్వారా బహుమతి సాధించగా డీఈవో రాజేంద్రప్రసాద్, సమగ్రశిక్షా ఏపీసీ వెంకటరమణ, పాఠశాల హెచ్‌ఎం హసీనాబాషా విద్యార్థిని, తెలుగు ఉపాధ్యాయురాలు పాపయ్యను అభినందించారు.

ఆ మండలాలను తిరుపతి జిల్లాలో కలపండి

నగరి, న్యూస్‌టుడే: నగరి, నిండ్ర, విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలనే డిమాండ్‌ను సీఎం చంద్రబాబునాయుడు తీర్చాలని అఖిలపక్షం నాయకుడు డిమాండ్ చేశారు. నగరిలో శుక్రవారం వారు సమావేశమై మాట్లాడారు. నియోజకవర్గాన్ని రెండుగా విభజించి పుత్తూరు, వడమాలపేట మండలాలను తిరుపతి జిల్లాలో, నగరి, నిండ్ర, విజయపురం మండలాలను చిత్తూరు జిల్లాలో కలిపారు. అయితే గత ఎన్నికలకు ముందు మూడు మండలాలను తిరుపతి జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారన్నారు. దాన్ని తీర్చాలని కోరారు. నాయకులు కోదండయ్య, బాబు, సుదర్శన్‌రాజు, గోవిందస్వామి, దయానిధి పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో వసతిగృహ విద్యార్థుల ప్రతిభ

ఐరాల, న్యూస్‌టుడే: స్థానిక వసతిగృహ విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరచినట్లు వార్డెన్ సురేశ్ శుక్రవారం తెలిపారు. చిత్తూరు అంబేడ్కర్ భవన్‌లో జరిగిన చిత్రలేఖనం పోటీలో హేమచంద్ర, క్యారంబోర్డు పోటీలో దేవానంద్, సాత్విక్‌లో పాల్గొని ప్రథమ బహుమలు సాధించినట్లు ఆయన వివరించారు. వీరిని పలువురు అభినందించారు.

అటవీ సమీపం.. అడుగడుగునా ప్రమాదం

పోలినాయుడుపల్లిలో నాటు బాంబు పేలి గాయపడిన ఆవు

● విద్యుత్తు తీగలు, మందు గుండుతో వేట
● గాల్లో కలుస్తున్న ప్రాణాలు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: వేటగాళ్ల ఉచ్చులు యమపాశాలవుతున్నాయి. విద్యుత్తు తీగలు, పేలుడు పదార్థాల తీవ్రతకు వన్యప్రాణులు, మనుషులు ప్రాణాలు కోల్పోతున్నారు. అడవి పందులు, జింకలు, దుప్పులు, కుందేళ్ల వేట యథేచ్ఛగా సాగుతోంది. వందల సంఖ్యలో వన్య ప్రాణులు బలవుతుంటే.. బయటకు వచ్చే ఘటనలు నామమాత్రమే. మూడు చిరుతలు బలయ్యే వరకూ ఈ ప్రాంతంలో చిరుతలున్నాయని అటవీ శాఖ గుర్తించలేక పోయింది. క్షేత్రస్థాయిలో సిబ్బంది ఉన్నా వేటగాళ్లపై చర్యలు లేవన్న విమర్శలున్నాయి.

దురాశ తెచ్చిన చేటు

వన్యప్రాణుల వేటకు వెళ్లి మనుషులు సైతం మరణిస్తున్నారు. గతేడాది నవంబరులో బంగారుపాళ్యం మండలం బండ్లదొడ్డి వద్ద మామిడి తోటలో వన్యప్రాణుల వేట కోసం విద్యుత్తు తీగలు అమర్చారు. అదే గ్రామానికి చెందిన గోవిందప్ప, కుట్టి ఇనుప చువ్వలు తీసుకొని వేటకు వెళ్లారు. మామిడి తోటలో విద్యుత్తు తీగలు తగిలి వారిద్దరూ ప్రాణాలు కోల్పోయారు. ● యాదమరి మండలం వేపనపల్లి వద్ద గతంలో వేటగాళ్లు వన్యప్రాణుల కోసం అమర్చిన విద్యుత్తు తీగలకు చిక్కి ఇద్దరు వ్యక్తులు మరణించారు. పాచి గుంటలో వ్యవసాయ పొలంలోకి వెళ్లిన ఓ యువకుడు ఇలాగే బలయ్యాడు.

ఇబ్బడిముబ్బడిగా వన్యప్రాణులు

● ఈ నెల 10వ తేదీన జీడీనెల్లూరు మండలం పోలినాయుడుపల్లిలో ఆవు బాంబును కొరికి మృతి చెందింది. ● జంబువారిపల్లి సమీపంలో నాటు బాంబు పేలి ఏనుగు గాయపడింది. ● తాళ్లమడుగు అటవీ ప్రాంతంలో విద్యుత్తు షాక్‌తో చిరుతను వేటాడారు. కాలి గోళ్లు, దంతాలు తీసుకొని కళేబరాన్ని పడేశారు. చిరుతను వేటాడిన బంగారుపాళ్యం మండలం వెలుతురుచేనుకు చెందిన నలుగురిని అరెస్టు చేశారు.

మరిన్ని చర్యలు తీసుకుంటాం

వన్యప్రాణులను వేటాడితే చర్యలు చేపడతాం. గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం. రహస్యంగా పొలాల్లో తీగలు అమర్చుతున్నారు. వీరిపై స్థానికులు సమాచారమివ్వాలి. పొలాల వద్ద రైతులు రాత్రి వేళ అప్రమత్తంగా ఉండాలి. వ్యవసాయ పొలాల్లో ఘటనలు జరిగితే యజమానులే బాధ్యులవుతారు.

- పట్టాభి, ఎఫ్ఆర్వో, పశ్చిమ విభాగం

రక్షణ కరవు

చిత్తూరు, పూతలపట్టు, జీడీనెల్లూరు నియోజకవర్గాల్లోని అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల వేట యథేచ్ఛగా సాగుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఏదైనా ఘటన వెలుగులోకి వచ్చినప్పుడు హడావుడి చేసే అధికారులు, సిబ్బంది ఆపై మిన్నకుంటున్నారు. కఠినంగా వ్యవహరిస్తే జంతువులతో పాటు, మనుషుల ప్రాణాలు రక్షించవచ్చు.

వీటిని తొలగించలేరా..?

చిత్తూరు నుంచి తిరుపతి వెళ్లే మార్గంలో నగర శివారులోని దొడ్డిపల్లె వంతెనకు అమర్చిన కడ్డీలు ప్రమాదకరంగా ఉన్నాయి. సర్వీసు రహదారి పక్కనున్న రెయిలింగ్‌ను గతంలో ఓ వాహనం ఢీకొట్టింది. దీంతో ఇనుప రెయిలింగ్ రోడ్డుపైకి ఒరిగిపోయింది. ఇటుగా రాకపోకలు సాగించే వాహన చోదకులు రోడ్డు అంచుకు వస్తే తగిలి పడిపోయే ప్రమాదం ఉంది. ఇక రాత్రి వేళ ఇది పూర్తిగా కనిపించదని చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **-ఈనాడు, చిత్తూరు**

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

చిత్తూరు నగరం: సమస్య: బజారువీధిలో మురుగునీటి కాలువలు వ్యర్థాలతో పూడిపోయాయి. **- స్థానికులు**

సమాధానం: మురుగునీటి కాలువలో పూడికతీత పనులు చేపడతాం. **-లోకేష్, ఆరోగ్యాధికారి, నగరపాలక సంస్థ**

న్యూస్‌టుడే, పుత్తూరు: సమస్య: పట్టణంలోని ఎస్బీఐ కాలనీ ఎక్స్‌టెన్షన్‌లో కాలువల్లో పూడిక పేరుకుపోయింది. **-శివయ్య, పుత్తూరు**

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందితో తరచూ శుభ్రం చేయిస్తాం. **- నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్**

న్యూస్‌టుడే, వడమాలపేట: సమస్య: బుట్టిరెడ్డికండ్రిగలో వీధిదీపాలు రాత్రి వేళ వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. **-పరశురాం, స్థానికుడు**

సమాధానం: రెండ్రోజుల్లో వీధి దీపాలు అమర్చుతాం. **- దిలీప్, పంచాయతీ కార్యదర్శి**

గేట్‌వాల్వు మార్పు

చీలాపల్లె పంచాయతీ చెరుకూరు కండ్రిగ గ్రామంలో తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంకు గేటు వాల్వు దెబ్బతిని నీటి వృథా అవుతున్న సమస్యపై సర్పంచి అరుణ్‌కుమార్ స్పందించారు. సిబ్బందితో నూతన గేట్‌వాల్వు అమర్చారు. **- న్యూస్‌టుడే, గుడిపాల**

దెబ్బతిన్న ప్రహరీకి మరమ్మతు

స్పందనకు వందనం

స్థానిక రక్షిత మంచినీటి ట్యాంకు చుట్టూ గతంలో నిర్మించిన ప్రహరీ దెబ్బతిన్న సమస్యపై ఎంపీడీవో మనోహర్‌గౌడ్ స్పందించి మరమ్మతులు చేయించారు.

- న్యూస్‌టుడే, గంగాధరనెల్లూరు

మామిడి కవర్ల యూనిట్‌ను పరిశీలిస్తున్న ఉద్యానవనశాఖ ఏడీ కోటేశ్వరరావు

మామిడి కవర్ల తయారీ యూనిట్ ప్రారంభం

తవణంపల్లె, న్యూస్‌టుడే: మత్యం గ్రామంలో మామిడి కవర్ల తయారీ యూనిట్‌ను జిల్లా ఉద్యానవనశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కోటేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సుమారు రూ.12.5 లక్షలతో యూనిట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. మామిడి కవర్ల వలన కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు.

27న నిధి ఆప్కే నికట్ 2.ఓ

చిత్తూరు కలెక్టరేట్: ఈపీఎఫ్‌వో వినియోగదారుల సమస్యల పరిష్కారం నిమిత్తం ఈ నెల 27న కాణిపాకం క్రాస్ పైపల్లెలోని 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రంలో నిధి ఆప్కే నికట్ 2.ఓ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తిరుపతి ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్-2 సతీష్‌కుమార్ శుక్రవారం తెలిపారు.

నియామకం.. చిత్తూరు విద్య: సార్వత్రిక పాఠశాల జిల్లా కో ఆర్డినేటర్‌గా బంగారుపాళ్యం మండలం గుడ్లకట్టమంచి జడ్పీ ఉన్నత పాఠశాల పీజీటీ జయప్రకాష్‌నాయుడిని నియమించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన గతంలో సార్వత్రిక పాఠశాల కో ఆర్డినేటర్‌గా పనిచేశారు. ఇప్పటి వరకు జిల్లా విద్యాశాఖ ఏడీ-2 వెంకటేశ్వరరావు సార్వత్రిక పాఠశాల కో ఆర్డినేటర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించేవారు.

తోపుడు బండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్

తవణంపల్లె: కేకు కోస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

పెనుమూరు: సమీకృత వసతిగృహంలో కేకు కోస్తున్న ఎమ్మెల్యే థామస్

ఘనంగా నారా లోకేశ్ పుట్టినరోజు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు నాలుగు నియోజకవర్గాల్లో ఘనంగా జరిగాయి. చిత్తూరులో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెదేపా జిల్లా కార్యాలయం, కొంగారెడ్డిపల్లి, గుడిపాల అన్న క్యాంటీన్లలో అన్నదానం చేశారు. సాయంత్రం సీఎంటీఎస్ మైదానంలో పేదలకు ఆసరాగా ఉచితంగా తోపుడు బండ్లు, పానీ పూరీ బండ్లు, విద్యార్థినులకు సైకిళ్లు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. నాయకులు త్యాగరాజన్, అముద, చంద్రప్రకాష్, బాలాజీ పాల్గొన్నారు. **ఐరాల, తవణంపల్లె, బంగారుపాళ్యం:** పూతలపట్టు నియోజకవర్గంలోని ఐరాల, తవణంపల్లె, బంగారుపాళ్యం, యాదమరి మండలాల్లో లోకేశ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే మురళీమోహన్ అన్ని చోట్ల వేడుకల్లో పాల్గొని కేకు కోసి పంచిపెట్టారు. పలుచోట్ల అన్నదానం చేశారు. హరిబాబునాయుడు, గిరిధర్‌బాబు, నరసింహులునాయుడు, వెంకటేశ్వరచౌదరి, మోహన్‌నాయుడు, అమరేంద్రనాయుడు, రంజిత్‌రెడ్డి, జయచంద్రనాయుడు, ప్రకాష్‌నాయుడు, మురార్జీ యాదవ్ పాల్గొన్నారు. **పెనుమూరు:** మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం జీడీనెల్లూరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. కార్వేటినగరం సమీకృత వసతి గృహంలో ఎమ్మెల్యే థామస్ పాల్గొని కేకు కోసి విద్యార్థులకు, నాయకులకు పంచిపెట్టారు. జీడినెల్లూరులో ఏఎంసీ ఛైర్మన్ కృష్ణమ నాయుడు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. **పుత్తూరు, నగరి:** మంత్రి లోకేశ్ విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. నగరి టవర్‌క్లాక్ వద్ద కేకు కోసి సంబరాలు జరుపుకొన్నారు. పుత్తూరులోని ఎంబీ రోడ్డులో తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయబాబు కేకు కోశారు. గుణశేఖర్, బాలాజీ, మీరా, రవినాయుడు పాల్గొన్నారు.

నగరి: అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

ప్రతిభ చూపి.. పతకాలు సాధించి

● అందివచ్చిన ప్రోత్సాహం ● రాణిస్తున్న విద్యార్థులు

మహ్మద్ ఉమర్‌ని అభినందిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్ (పాతచిత్రం)

న్యూస్‌టుడే, చిత్తూరు విద్య

తల్లిదండ్రుల ప్రోత్సాహం.. ఉపాధ్యాయులు ఇస్తున్న శిక్షణ సద్వినియోగం చేసుకుని చక్కగా రాణిస్తున్నారా విద్యార్థులు.. ఓవైపు చదువులో ప్రతిభ చూపుతూ మరోవైపు జిల్లా, జాతీయ స్థాయి క్రీడల్లో సత్తా చాటుతున్నారు.. తమ పిల్లలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. ఉత్తమ ప్రతిభతో శెభాష్ అనిపించుకుంటున్నారు.

కరాటేలో పట్టున్న ఉమర్..

నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహమ్మద్ ఉమర్ ఏడో తరగతి చదువుతున్నాడు. తల్లి ఇర్ఫానా ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తుండగా తండ్రి మహమ్మద్ మదిన్ కార్పెంటర్. చిన్ననాటి నుంచి కరాటేపై ఉమర్‌కు ఆసక్తి ఉండటాన్ని గమనించిన తల్లిదండ్రులు శిక్షణ ఇప్పించారు. కశ్మీర్‌కు చెందిన ఓ పురాతన యుద్ధకళ స్కయ్‌లో శిక్షణ పొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జిల్లా నుంచి 12మంది ఎంపిక కాగా అందులో ఉమర్ ఒకడు. ఇక చదువులోనూ చక్కగా రాణిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు.

జానపదాల తేజస్విని..



తేజస్విని నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. తండ్రి భాస్కర్ తితిదేలో హోంగార్డు. తల్లి దీప్తి ఓ దుకాణంలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. చదువుతో పాటు సైన్స్ విషయాలపై ఆసక్తి చూపుతోంది. చిత్రాలు గీయడం సహా జానపద నృత్యాలపై మక్కువ. జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొని బహుమతులు సాధించింది. కార్వేటినగరంలో నిర్వహించిన జిల్లా స్థాయి రంగోత్సవ్‌లో జానపద నృత్యాలు ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది.

చక్కటి దస్తూరితో గుర్తింపు..

నస్రీన్‌భాను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు రేష్మ గృహిణి. తండ్రి ఖాదర్ బాషా ఆటో డ్రైవర్. తాము చదువుకోలేదని, తమ పిల్లలు బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో ఉండాలని వారు ఆశించారు. తల్లిదండ్రుల కష్టాలను చూస్తున్న పిల్లలు బాగా చదువుకోవాలని నిత్యం కష్టపడుతున్నారు. నస్రీన్‌భాను నృత్యం, వ్యాసరచన, వక్తృత్వ, పాటల పోటీల్లో పాల్గొని మొదటి బహుమతులు సాధిస్తోంది. పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ ర్యాంకు సాధించింది. చక్కటి చేతి రాతతో జిల్లా స్థాయి పోటీలో విజేతగా నిలిచి ఈ నెల 23న విజయవాడలో జరగనున్న రంగోత్సవ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననుంది. భగవద్గీత పోటీల్లో రాణిస్తూ డాక్టర్ కావాలనే లక్ష్యంతో చదువుతోంది.

కాణిపాకం పురవీధుల్లో ఊరేగుతున్న సిద్ధిబుద్ధి సమేత వరసిద్ధి వినాయకస్వామి

ఘనంగా గణనాథుడి గ్రామోత్సవం

కాణిపాకం, న్యూస్‌టుడే: వసంత పంచమి సందర్భంగా కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారు సిద్ధిబుద్ధి సమేతుడై శుక్రవారం రాత్రి పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఆలయ మాజీ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి ఉభయదారులుగా వ్యవహరించారు. స్వామివారి మూలమూర్తికి ప్రత్యేక అభిషేకం చేశారు. ఉత్సవమూర్తులను సర్వాలంకృతులను చేసి అలంకార మండపం వద్ద నివేదన సమర్పించారు. ఆలయ ఈవో పెంచల కిశోర్, ఈఈ వెంకటనారాయణ, ప్రధాన అర్చకుడు సోమశేఖర్ గురుకుల్, సూపరింటెంటెంట్లు కోదండపాణి, వాసు, ఇన్‌స్పెక్టర్ రవి, భక్తులు పాల్గొన్నారు.

కోదండ రామాలయంలో పూజలు.. తవణంపల్లె, న్యూస్‌టుడే: టి.పుత్తూరులోని శ్రీకోదండ రామాలయంలో వసంత పంచమి సందర్భంగా శుక్రవారం సరస్వతిదేవికి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పూజల అనంతరం తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఆలయ ధర్మకర్త సిద్ధేశ్వరరెడ్డి, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

శాకంబరిదేవిగా ద్రౌపదీదేవి

కార్వేటినగరం, న్యూస్‌టుడే: ధర్మరాజుల ఆలయంలో వెలసిన శ్రీద్రౌపదీదేవి శుక్రవారం శాకంబరి అలంకరణలో దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని మొక్కులు తీర్చుకొన్నారు. అన్నదానం నిర్వహించారు. రవియాదవ్, రవిరెడ్డి, సాయి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వసంతి పంచమి

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: వసంత పంచమి వేడుకల్ని నగరంలోని శ్రీ పొన్నియమ్మన్ ఆలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సరస్వతిదేవి చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం తల్లిదండ్రులు తమ బిడ్డలతో అక్షరాభ్యాసాన్ని ప్రారంభించారు. తల్లిదండ్రులు చిన్నారులను తమ ఒడిలో కూర్చోబెట్టుకుని అక్షరాలు దిద్దిస్తూ కనిపించారు. చిన్నారులకు పాఠశాలల్లో ఈ రోజే అడ్మిషన్లు చేయించారు.

చిత్తూరు పొన్నియమ్మ ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు

ప్రకృతి వ్యవసాయంతో ప్రయోజనం

పెనుమూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు ఓ ఉద్యమంలా చేపట్టాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శివశంకర్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలో పర్యటించి రైతులకు సూచనలు చేశారు. సిబ్బంది అవగాహన కల్పిస్తూ చైతన్యం తీసుకురావాలని చెప్పారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వస్తాయన్నారు. అధికారులు కవిత, గురు ప్రసాద్, హరికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

చలో నగరిని విజయవంతం చేయండి

వెదురుకుప్పం: తిరుపతికి సమీపంలోని వెదురుకుప్పం మండలాన్ని తిరుపతి జిల్లా పరిధిలో చేర్చాలని కోరుతూ మండల రైతుల తరపున సీఎంకు వినతి సమర్పించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీ పరమేశ్వర ఆగ్రో కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు హరినాథరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. నగరి నియోజకవర్గ కేంద్రానికి శనివారం ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో మండల వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చవటగుంట నుంచి ఉదయం 8గంటలకు బస్సు ఉంటుందన్నారు.

పదిలో నూరుశాతం ఉత్తీర్ణతకు కృషి

యాదమరి, న్యూస్‌టుడే : పదో తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణులు కావాలని డీవైఈఓ ఇందిర అన్నారు. శుక్రవారం కాశిరాళ్ల గొల్లపల్లి హైస్కూల్ ప్లస్‌ను ఆమె తనిఖీ చేశారు. వంద రోజుల కార్యక్రమంపై ఉపాధ్యాయులతో సమీక్షించి సలహాలు, సూచనలు చేశారు. ఓ విద్యార్థి సామర్థ్యాన్ని పరీక్షించారు. హెచ్‌ఎం లలిత, ఉపాధ్యాయులు ఉన్నారు.

డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

దైనందిని ఆవిష్కరణ

చిత్తూరు(సంతపేట): చిత్తూరు ప్రెస్‌క్లబ్ 2026 డైరీని కలెక్టర్ సుమిత్‌కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. ప్రెస్‌క్లబ్ నాయకులు రమేష్‌బాబు, కాళీశ్వర్‌రెడ్డి, లోకనాథన్, అశోక్, సుభాష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయమూర్తికి సత్కారం

దేవరాజులనాయుడిని సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ

పెనుమూరు, న్యూస్‌టుడే: కుప్పం న్యాయస్థానం ప్రత్యేక న్యాయమూర్తిగా దేవరాజుల నాయుడు ఇటీవల నియమితులయ్యారు. ఆయనను చిత్తూరులో కలిసిన పెనుమూరు మాజీ ఎంపీపీ హరిబాబు నాయుడు శాలువా కప్పి సన్మానించారు. తులసి, రాము పాల్గొన్నారు.

చక్కని బోధనతోనే ఆదరణ

గంగాధరనెల్లూరు: చక్కని పూర్వప్రాథమిక విద్యాబోధనతోనే అంగన్‌వాడీలకు ఆదరణ పెరుగుతుందని ఐసీడీఎస్ సీడీపీవో పద్మసునంద పేర్కొన్నారు. శుక్రవారం వసంతపంచమి సందర్భంగా పలు కేంద్రాల్లో అయిదేళ్లలోపు పిల్లల అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పౌష్టికాహారం, ఆంగ్లపదాలు నేర్పిస్తున్నామని తెలిపారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై గ్రామాల్లో అవగాహన పెంచాలని అంగన్వాడీ కార్యకర్తలను ఆమె కోరారు. కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు

యువతి అదృశ్యం

బంగారుపాళ్యం: మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి (21) అదృశ్యంపై కేసు నమోదు చేశామని సీఐ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

నెమళ్ల అప్పగింత

తవణంపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధి టి.పుత్తూరు గ్రామ సమీపంలోని మామిడి తోటలోకి అటవీప్రాంతం నుంచి మూడు నెమళ్లు వచ్చాయి. గ్రామస్థులు వాటిని కాపాడారు. అనంతరం పోలీసుల సమక్షంలో అటవీశాఖ అధికారులకు అప్పగించారు. ఎఫ్‌బీవో రెడ్డెప్ప, ఏబీవో ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.



పలమనేరు

•పలమనేరు • కుప్పం

కమనీయం.. శ్రీధ్యానాభిరామస్వామి కల్యాణం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: దాసార్లపల్లె సమీపంలోని కార్వేటికొండపై వెలసిన శ్రీధ్యానాభిరామస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం స్వామివారి కల్యాణోత్సవం కమనీయంగా జరిగింది. ఆలయంలో ఉదయం అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకం చేసి పూజలు చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించి కల్యాణ మండపంలో కొలువుదీర్చారు. మంగళవాయిద్యాలు, మంత్రోచ్చారణ, శ్రీరామనామస్మరణతో స్వామివారి కల్యాణం వేడుకగా జరిగింది. ఆంధ్ర-కర్ణాటక సరిహద్దు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

సరస్వతీదేవి గుడిలో మహాగణపతిహోమం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఉన్న సరస్వతీదేవి ఆలయంలో మహా హోమాన్ని నిర్వహించారు. శుక్రవారం వసంత పంచమి సందర్భంగా నిర్వాహకులు అభిషేకం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

పూజలో పాల్గొన్న భక్తులు

ఆలయాభివృద్ధికి ప్రతిపాదనలు

మాట్లాడుతున్న అమరనాథరెడ్డి

పలమనేరు, న్యూస్‌టుడే: నియోజకవర్గం పరిధిలోని ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. శుక్రవారం దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ ఎమ్మెల్యేను కలిశారు. మదనపల్లె డివిజన్ దేవాలయ ఇన్‌స్పెక్టర్ శేఖర్, ఈవో కమలాకర్ ఉన్నారు. **సాయిబాబా పూజలో ఎమ్మెల్యే:** పట్టణంలోని సాయిబాబా మందిరంలో 27వ వార్షికోత్సవ పూజల్లో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి దంపతులు పాల్గొన్నారు. బాబా పుష్పపల్లకి సేవను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే దంపతులకు ఆలయ నిర్వాహకులు తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులు

ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

పలమనేరు, గంగవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని మదర్ థెరెసా ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో మదనపల్లె జూనియర్ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. గత మూడు రోజులుగా జరుగుతున్న పోటీల్లో 32 టీమ్‌లు పాల్గొన్నట్లు కళాశాల కోఆర్డినేటర్ రాజేంద్రరెడ్డి తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు విజేతలుగా నిలిచిన మదనపల్లె జూనియర్ కళాశాల విద్యార్థులకు రూ.20 వేలు, రన్నర్స్‌గా తంబళ్లపల్లె టీమ్ రూ.10 వేల నగదు అందించారు.

శుద్ధజల యంత్రం వితరణ

రామకుప్పం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఆనిగానూరు, విజలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు వాటర్ ప్యూరిఫైర్లను వితరణ చేశారు. శుక్రవారం మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా గోవిందపల్లి గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త సుబాష్ ఈ సాయం చేశారు.

శుద్ధజల యంత్రం అందిస్తున్న తెదేపా నేతలు

గ్రంథాలయాల డిజిటలైజేషన్ జరగాలి

కుప్పం (గ్రామీణ), న్యూస్‌టుడే: సమాజంలో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా గ్రంథాలయాల డిజిటలైజేషన్ జరగాలని వీసీ దొరస్వామి పేర్కొన్నారు. ద్రవిడ విశ్వవిద్యాలయంలో వికసిత్ భారత్-2047 సాధనలో విశ్వవిద్యాలయ గ్రంథాలయాల పాత్రపై అనే అంశంపై రెండురోజుల జాతీయ సదస్సును కర్నూలు ఉర్దూ విశ్వవిద్యాలయం వీసీ పటాన్ షేక్ షావలి ఖాన్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్, అకడమిక్ డీన్ శ్యామల, ఆచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెరుగుతున్న చోరీలు.. ఆందోళనలో ప్రజలు

పలమనేరు, న్యూస్‌టుడే: ఇటీవల పలమనేరు పట్టణంలో చోరీలు ఎక్కువయ్యాయి. తెదేపా ప్రధాన నాయకుల ఇళ్లలో సైతం దొంగతనాలు జరిగాయి. పట్టణానికి సమీపంలోని కురప్పల్లె జగనన్న కాలనీలో చోరీలు పరిపాటి అయ్యాయి. కాలనీ వాసులు చోరుల కారణంగా భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పలు వస్తువులు కాజేస్తున్నా అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదు.

జగనన్న కాలనీలో..

కురప్పల్లె జగనన్న కాలనీలో తాగునీటి సరఫరా కోసం 13 మంచినీటి బోర్లు తవ్వించారు. 500 లీటర్ల సామర్థ్యం ఉన్న 100 ట్యాంకులు ఏర్పాటు చేశారు. ట్యాంకులకు ఏర్పాటు చేసిన పైపులు, కుళాయిలు, మోటారు తీగెలను, గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేస్తున్నారు. దాదాపు 25 ట్యాంకులు కనిపించడంలేదు.

ట్యాంకు ఎత్తుకుపోవడంతో ఖాళీగా ఉన్న దిమ్మె

గస్తీ లేదు

గతంలో పోలీసులు పట్టణంలోనే కాకుండా పల్లెల్లో కూడా గస్తీ తిరిగేవారు. ప్రస్తుతం పోలీసుల సంఖ్య తగ్గడంతో గస్తీ తిరగడం తగ్గించారు. చోరీలపై ప్రజల్లో అవగాహన పెంచి దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం ఇచ్చేలా చేయాలి.

విద్యుత్తు తీగలు మాయం

పలమనేరు, గంగవరం మండలాల పరిధిలో వ్యవసాయ బావుల వద్ద విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి అందులో ఉన్న రాగి తీగలు, మోటార్లకు బిగించిన రాగి తీగెలను దుండగులు చోరీ చేస్తున్నారు.

కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ప్రజలు స్వయంగా కెమెరాలు తమ ఇళ్లలో ఏర్పాటు చేసుకోవాలని పలమనేరు ఎస్సై స్వర్ణతేజ సూచించారు. ప్రజల్లో నిత్యం చోరీలకు సంబంధించి అవగాహన కల్పిస్తున్నాం. ఇంటికి తాళాలు వేసే సమయంలో తమకు సమాచారం ఇస్తే వారి నిఘా ఏర్పాటు చేస్తాం. అనుమానంగా ఎవరు కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలి.

ప్రముఖుల ఇళ్లలో..

ఇటీవల పలమనేరులో ఆర్వీ బాలాజీ ఇంట్లో చోరీ చేసిన 210 గ్రాముల బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తెదేపా నాయకుడు రామ్మూర్తినాయుడు ఇంట్లో చోరీకి గురైన 700 గ్రాముల బంగారం రికవరీ చేశారు. ఇటీవల మండలంలోని కొలమాసనపల్లె గ్రామానికి చెందిన మంజులమ్మ ఇంట్లో దుండగులు 500 గ్రాముల వెండి 40 గ్రాముల బంగారం, రూ.80 వేల నగదు చోరీ చేశారు. ఈ కేసును పోలీసులు ఇంకా ఛేదించలేకపోయారు. పలమనేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజన్న, లక్ష్మీనగర్‌కాలనీలో ఓ ఉపాధ్యాయుడి ఇంట్లో కూడా చోరీ జరిగింది.

బాటగంగమ్మకు అభిషేక పూజలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక శ్రీబాటగంగమ్మ ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఉదయం అర్చకులు అమ్మవారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణతో అర్చనలు, పూజలు జరిపారు. నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు.

వేదికపై వీసీ దొరస్వామి, విద్యాలయం ఛైర్మన్ గోపాల్ అగర్వాల్ తదితరులు

విద్యతోనే ఉజ్వల భవిత

శాంతిపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ.. ఉన్నత విద్యాభ్యాసం ద్వారా ఉజ్వల భవిష్యత్తును సాకారం చేసుకోవాలని ద్రవిడ వర్సిటీ ఉపకులపతి ఆచార్య దొరస్వామి పేర్కొన్నారు. స్థానిక పరమహంస యోగానంద విద్యాలయ వార్షికోత్సవాల్లో భాగంగా.. శుక్రవారం మునిపల్లె సభలో ఆయన పాల్గొన్నారు. పరమహంస విద్యాలయం ఛైర్మన్ గోపాల్ అగర్వాల్, చెన్నై లైవ్ లైఫ్ ఫౌండేషన్ సీఈవో డాక్టర్ కన్సన్ గిరీష్, ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్, వైస్ ప్రిన్సిపల్ పార్థిబన్, నాయకులు చలపతి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో కేక్ కోస్తున్న తెదేపా నాయకులు ❖ రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నాయకులు

ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం కుప్పంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. రాష్ట్రానికి అనేక పెట్టుబడులు రావడానికి మంత్రి లోకేశ్ ప్రధాన కారణమని అన్నారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా ఛైర్మన్ డా.సురేష్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ కుమార్ తదితరులు ఉన్నారు. **శాంతిపురం:** స్థానిక ఎన్టీఆర్ విగ్రహం ప్రాంగణంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, తెదేపా మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ విశ్వనాథనాయుడు పాల్గొన్నారు. **గంగవరం:** మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్షుడు సోమశేఖర్‌గౌడ్, సింగిల్ విండో అధ్యక్షుడు ప్రసాద్‌నాయుడు, సర్పంచ్ చంద్ర, ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు. **పలమనేరు:** పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెదేపా నాయకులు బలరామ్‌కుట్టి, నాగరాజు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు. లోకేశ్ మంచి నాయకుడిగా ఎదగాలని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే నాయకుడు లోకేశ్ అని కొనియాడారు. **బైరెడ్డిపల్లె:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెదేపా నాయకులు శుక్రవారం మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. తెదేపా మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు. **పెద్దపంజాణి, న్యూస్‌టుడే:** మంత్రి లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా నాయకులు తుంసమ్మగుడి సమీపంలో జీవదాత వృద్ధాశ్రమంలో పాలు, పండ్లు పంపిణీ చేశారు. లింగాపురం సర్పంచి రుద్రమూర్తి, సింగిల్ విండో డైరెక్టర్ గంగప్ప, శంకరప్ప, వేణుగోపాల్ నాయుడు, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం..

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల్లో భాగంగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని రెస్కో ఛైర్మన్ ప్రతాప్ కుమార్, ఎండీ సోమశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. కుప్పం పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక బాలుర, బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెదేపా మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడ్ పేర్కొన్నారు. పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని ఆయన తనిఖీ చేశారు. పాఠశాల సమస్యలను ఎమ్మెల్యే అమరనాథరెడ్డితో చర్చించి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ధైర్య స్పర్శ బోర్డు ఏర్పాటు

బైరెడ్డిపల్లెలో బోర్డు ఏర్పాటు చేస్తున్న ఎస్సై చందనప్రియ, సిబ్బంది

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక ఎస్సై చందనప్రియ ఆధ్వర్యంలో బైరెడ్డిపల్లె మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమీపంలో ధైర్య స్పర్శ బోర్డు ఏర్పాటు చేయించారు. భయానికి ముగింపు.. భద్రతకు ఆరంభం నినాదంతో పోలీసులు పనిచేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. జూదం ఆడటం, మద్యం అక్రమ రవాణా, గంజాయి వినియోగించడం చట్టరీత్యా నేరమని చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో బోర్డులు ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు వివరించారు.

వీధుల్లో మురుగు.. తొలగించేదెవరు?

గంగవరం మండలం తెట్టుమిట్ట గ్రామంలో వీధుల్లో మురుగునీరు ప్రవహిస్తోంది. రోడ్డు వేసి ఇరువైపులా మురుగునీటి కాలువలు నిర్మించకపోవడంతో వీధుల్లో పారుతోంది. పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. దోమల బెడద ఎక్కువగా ఉంటోందని గ్రామస్థులు వాపోతున్నారు. అధికారులు స్పందించి కాలువలు నిర్మించాల్సి ఉంది.

– న్యూస్‌టుడే, గంగవరం

నీటి కోసం నిరీక్షణ

మండలంలోని కుప్పిగానిపల్లెలో నీటి కోసం అవస్థలు పడుతున్నామని మహిళలు శుక్రవారం వాపోయారు. ఏడాదిన్నర క్రితం ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉన్న బోరుబావిలో నీరు అడుగంటడంతో నీటి సమస్య మొదలైంది. నీటి కోసం కుళాయిల వద్ద గంటల తరబడి నిరీక్షిస్తున్నామంటూ వారు తెలిపారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా సమస్య పరిష్కరించలేదని వారు వాపోయారు.

– న్యూస్‌టుడే, గుడుపల్లె

అలంకారప్రాయం.. పాలవెల్లువ కేంద్రం

బైరెడ్డిపల్లె మండలం తీర్థం గ్రామంలో గత ప్రభుత్వంలో నిర్మించిన జగనన్న పాలవెల్లువ కేంద్రం అలంకారప్రాయంగా మారింది. 2024 సాధారణ ఎన్నికల ముందు నాటి ఎమ్మెల్యే వెంకటేగౌడ దీనికి విద్యుత్తు సౌకర్యం కల్పించకుండానే ప్రారంభించారు. మహిళా సంఘాల సభ్యుల నుంచి పాల సేకరణకు అధికారులు సన్నాహాలు చేసినా నాడు ఎన్నికల ప్రక్రియతో అది ఆగింది. భవనానికి విద్యుత్తు సదుపాయం కల్పించి వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె

తారు వేస్తూ.. గుంతలు పూడుస్తూ

కృష్ణగిరి- పలమనేరు జాతీయ రహదారిలోని కుప్పం బైపాస్ మార్గం వంతెన నిండా గుంతలు ఏర్పడ్డాయి. దీంతో జాతీయ రహదారిలో ప్రయాణించే వాహనచోదకులు తీవ్ర ఇబ్బంది పడేవారు. త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనకు రానున్న నేపథ్యంలో ముందస్తుగా గుంతలను పూడ్చి, తారు వేస్తున్నారు.

- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

శ్మశాన స్థలం ఆక్రమణకు యత్నం

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: మండలంలోని ముత్తుకూరు గ్రామంలో దళితులకు కేటాయించిన శ్మశాన స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించేందుకు జేసీబీ యంత్రంతో చదును చేయించాడు. విషయం తెలుసుకున్న మాలనాడు మండల అధ్యక్షుడు మంజునాథ్ ఆధ్వర్యంలో గ్రామస్థులు పనులు అడ్డుకొని తహసీల్దారు హనుమంతుకు సమాచారం అందించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తప్పవని తహసీల్దారు తెలిపారు.

మున్సిపల్ కార్యాలయంలో విజిలెన్స్ తనిఖీ

పలమనేరు, న్యూస్‌టుడే: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో తిరుపతి విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం కార్యాలయంలోని వివిధ విభాగాల్లో విచారణ చేశారు. విజిలెన్స్ సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ తాము సాధారణ పర్యటనలో భాగంగా వచ్చామని చెప్పారు.

కుప్పం చెంతకు కృష్ణమ్మ జలం

కుప్పం కరవు తీరేలా కృష్ణమ్మ జలాలు ప్రవహిస్తుండటంతో చెరువులు నిండుకుండల్లా మారుతున్నాయి. కుప్పం నియోజకవర్గ పరిధిలోని వర్షాభావ పరిస్థితుల కారణంగా చెరువులన్నీ ఎండుముఖం పట్టేవి. హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు కుప్పంలోని పలు చెరువులకు చేరాయి. నేడు నియోజకవర్గ కేంద్రంలోని చెరువుకు కృష్ణా నీటితో నిండింది. ఎమ్మెల్సీ శ్రీకాంత్, పలువురు చెరువుకు హారతిచ్చి పూజలు చేశారు. – న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

దుమ్ము తొలగింది

స్పందనకు వందనం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సమీపంలో కడా ఆధ్వర్యంలో స్వాగత ఆర్చి నిర్మాణం చేపట్టారు. ఇందుకోసం రోడ్డును మూసి, పక్కనే ఉన్న స్థలంలోకి వాహనాల రాకపోకలను మళ్లించారు. అక్కడ మధ్యాహ్న వేళల్లో దుమ్ములేచి వాహనచోదకుల కళ్లలో పడుతుండేది. సమస్యపై 'ఈనాడు'లో బుధవారం 'కళ్లలో దుమ్ము కొడుతున్నా..' శీర్షికన వార్త ప్రచురించగా స్పందించిన పురపాలిక అధికారులు దుమ్ము లేస్తున్న సమయంలో నీళ్లు చల్లిస్తున్నారు. దీంతో వాహనచోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు నేత్ర వైద్య శిబిరం.. పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరు విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు మునస్వామి మొదలియార్ తెలిపారు. మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్, శంకర్ నేత్రాలయం ఆధ్వర్యంలో వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. సమీప గ్రామాల ప్రజలు వచ్చి సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

ఫొటో తొలగింపుపై ఫిర్యాదు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో శిలాఫలకం మీద ఉన్న ఫొటోలను తొలగించడంపై వైకాపా నాయకులు వైద్యాధికారికి డాక్టర్ మమతారాణికి ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఆవరణలో ఉన్న ఆసుపత్రి భవన ప్రారంభోత్సవ ఫలకంపై నాటి ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే, మంత్రుల ఫొటోలను తీసేశారని ఆరోపించారు. ఆసుపత్రి కమిటీ మాజీ సభ్యుడు చెంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు మురళీకృష్ణ, కౌన్సిలర్ నాగరాజు, ప్రహ్లాద, హేమంత్ పాల్గొన్నారు.

వైకాపా నేతల ఆర్థిక సాయం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని వెంగంవారిపల్లెకు చెందిన వైకాపా కార్యకర్త వెంకటేష్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఈయన మృతి పట్ల వైకాపా నాయకులు సంతాపం తెలిపారు. మృతుడి భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక సర్పంచి రవిచంద్ర, కడపనత్తం వైకాపా నాయకులు ప్రభాకర్ అతని కుటుంబ సభ్యులకు రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు.

మహిళా శక్తి.. స్వయం ఉపాధిలో స్ఫూర్తి

శాంతిపురం, న్యూస్‌టుడే: మహిళలు వంటింటికే పరిమితం కాకుండా.. పురుషులతో సమానంగా కష్టపడుతూ.. స్వయం ఉపాధి బాటలో పయనిస్తున్నారు. వ్యవసాయం, పాడి పరిశ్రమ, చిరు వ్యాపారాలు చేస్తూ.. కుటుంబానికి ఆదరువుగా నిలుస్తున్నారు. ప్రభుత్వ తోడ్పాటుతో సంఘాలుగా ఏర్పడి.. బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొంటున్నారు.

రుణం తీసుకుంటూ.. పొదుపు చేస్తూ

మండల పరిధిలో వేలాది మంది మహిళలు వెలుగు సంఘాల్లో సభ్యులుగా చేరి.. బ్యాంకుల్లో రూ. లక్షల్లో అప్పులు తీసుకొని ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారు. మండల వ్యాప్తంగా 1,337 మహిళా సంఘాలు ఉన్నాయి. వాటిలో 13,500 మంది సభ్యులుగా చేరి బ్యాంకుల్లో ఆర్థిక లావాదేవీలను సాగిస్తున్నారు. ఒక్కో సభ్యురాలు గరిష్ఠంగా రూ.3 లక్షల వరకు అప్పు తీసుకొని స్వయం ఉపాధి సాధిస్తున్నారు. ఓవైపు అప్పులను చెల్లిస్తూ.. మరోవైపు పొదుపు చేస్తున్నారు. అధిక శాతం మహిళలు పశుపోషణ, చిరు దుకాణాలు, టైలరింగ్, హోటళ్లు నిర్వహిస్తూ కుటుంబాలకు చేదోడుగా నిలుస్తున్నారు.

దుకాణంతో కుటుంబానికి తోడ్పాటు

మాది చెంగుబళ్ల పంచాయతీ సోగడబళ్ల. భర్త భరత్ వ్యవసాయం చేస్తారు. నేను ఇంటి వద్ద సరకుల దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్నాను. చిరు వ్యాపారంతో వస్తున్న ఆదాయం కుటుంబ జీవనానికి, బిడ్డల చదువులకు సరిపోతోంది. కుటుంబ పరిస్థితుల వల్ల ఉద్యోగాన్ని వదులుకున్నా.. ఇంటి వద్దనే కొట్టు ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధి సాధించడం గర్వంగా ఉంది. - **పద్మావతి**

పాడి ఆవుల పెంపకంతో

మాది రేగడదిన్నేపల్లె పంచాయతీ నల్లపరెడ్డివూరు. భర్త గోపాల్ వ్యవసాయం చేస్తుండగా.. నా వంతు కష్టంతో కుటుంబానికి తోడ్పడాలని పశు పోషణతో ఆదాయం గడిస్తున్నాను. రెండు ఆవులతో రోజుకు 15 లీటర్ల పాలు విక్రయిస్తున్నాను. ఖర్చులు పోను నెలకు రూ.20 వేల ఆదాయం లభిస్తోంది. బ్యాంకులో అప్పును సక్రమంగా చెల్లిస్తూ.. కొంత పొదుపు చేస్తున్నాను. పాడితో లభిస్తున్న ఆదాయంతో కుటుంబ జీవనానికి ఎలాంటి ఇబ్బంది లేదు. - **సుజాత**

అభిమానుల కోలాహలం

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా కుప్పం మండలం మల్లానూరులో ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో కేక్ కత్తిరించి, అన్నదానం చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా మంత్రి అడుగులు వేస్తున్నారని, రాష్ట్రానికి అధిక సంఖ్యలో పరిశ్రమలు వస్తున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాంబశివం, కడ సలహా కమిటీ సభ్యుడు రామచంద్రన్, నాయకులు రమేష్, దామోదర్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మల్లానూరులో మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకల్లో ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్‌కుమార్

ఆగిన పాఠశాల భవన నిర్మాణం

శాంతిపురం మండలం నల్లపరెడ్డివూరు ప్రాథమిక పాఠశాల అదనపు భవన నిర్మాణం అసంపూర్తిగా ఉంది. భవన అందుబాటులోకి రాకపోవడంతో విద్యార్థులకు సరిపడా గదులు లేవని స్థానికులు అంటున్నారు. అధికారులు స్పందించి భవన నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకు రావాల్సిందిగా కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, శాంతిపురం

రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మందికి గాయాలు

గంగవరం, న్యూస్‌టుడే: బెంగళూరు, చెన్నై జాతీయ రహదారిలో పత్తికొండ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మంది గాయపడ్డారు. పలమనేరు వైపు వస్తున్న ఆటోను బెంగళూరు నుంచి వస్తున్న కారు వేగంగా వచ్చి ఆటో వెనుకవైపున ఢీకొనడంతో తొమ్మిది మంది గాయపడ్డారు. వారిని 108 సిబ్బంది పలమనేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరికి తీవ్రంగా గాయాలు కావడంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా! నా కక్షిదారు మెస్సర్స్ శ్రీరాం ఫైనాన్స్ లి, Kuppam Branch మేనేజరు వారు ఇచ్చిన భోగట్టా ప్రకారం ఈ క్రింది కనిన షెడ్యూలు Kamakshi, W/o P.Kumaresh, residing at Door No.5-97, Dalavayakothapalli Village Kuppam post and Mandal, Chittoor District, Andhra Pradesh గారికి చెందిన స్థిరాస్తి సదరు ఆస్తి రిజిస్టరు తనఖా చేయించుకుని సదరు Kamakshi, W/o P.Kumaresh గారికి రుణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారము సంబంధించి ఈ క్రింద కనిన షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఎటువంటి జప్తులు, ఛార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 దినములలోగా క్రింద కనిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా కక్షిదారు బాధ్యులు కారు.

SCHEDULE

Chittoor Registration District - Kuppam Sub-Registration District - Kuppam Mandal -Previously Dalavayakothapalli Grama Panchayathi, now Kuppam Municipality area - vacant site situated at No.129 Chinnakurabalapalli H/o Dalavayakothapalli village in Sy.No.84/3- nearest Door No.4-61 - Vacant site measuring:- **East-West:** 30 feet (9.14 meters); **North-South:** 100 feet (30.49 meters); 3000 Sq. feet (or) 333.33 Sq. yards of vacant site situated within the following boundaries:- **East:** Vacant site of Kamala; **West:** House of Kumaresh; **North:** Road leading to Dalavayakothapalli; **South:** Vacant site of Muneppa

P.V.MADHUSUDHAN, B.Com, L.L.B., Advocate & Legal Adviser Cell No.: 9441391603

హంసవాహిని.. విద్యాప్రదాయిని..

ఆత్రేయపురం జ్ఞాన సరస్వతి క్షేత్రంలో శుక్రవారం వసంత పంచమి మహోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం పంచామృతాభిషేకం చేయించి, పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. దేవస్థానం మేనేజర్ వినయ్‌కుమార్‌రాజు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

- న్యూస్‌టుడే, ఆత్రేయపురం

షాపింగ్‌మాల్‌కు తీసుకెళ్లి.. నచ్చిన దుస్తులు కొనిచ్చి

విభిన్న ప్రతిభావంతులతో కలిసి లోకేశ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన మంత్రి సుభాష్

విద్యార్థులకు ఇష్టమైన దుస్తులు అందజేస్తున్న మంత్రి సుభాష్

రామచంద్రపురం, న్యూస్‌టుడే: వారంతా తల్లిదండ్రులులేని దివ్యాంగ పిల్లలు. ముచ్చుమిల్లిలోని న్యూలైఫ్ ఫౌండేషన్‌లో ఆశ్రయం పొందుతున్నారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వారికి నూతన దుస్తులు కొనిచ్చారు. శుక్రవారం 70 మందిని మంత్రి రామచంద్రాపురంలోని ఓ షాపింగ్ మాల్‌కు స్వయంగా తీసుకెళ్లారు. అక్కడ వారికి నచ్చిన దుస్తులను కొనిచ్చారు. అనంతరం వారితో లోకేశ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

ఎక్కడెక్కడ..? ఎంతెంత..?

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

జిల్లాలో భూముల విలువ పెంపు ప్రక్రియ ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి అమలులోకి రానుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాది క్రితం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పెంచారు. రిజిస్ట్రేషన్ల ద్వారా భారీగా ఆదాయం సమకూర్చుకునేందుకు వైకాపా హయాంలో 30 నుంచి 80 శాతం వరకు పెంచేశారు. పట్టణాల్లో ఏడాదికి ఒకసారి సవరించే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం పెంపు ప్రక్రియను చేపడుతున్నారు.

వచ్చేనెల నుంచి పట్టణ ప్రాంతాల్లో భూముల ధరలు పెంపు

గత ఏడాది 20 శాతం వరకు..

కూటమి ప్రభుత్వం గత ఏడాది గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 10-20 శాతం భూముల విలువను పెంచింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి పెంపునకు సంబంధించి జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా రిజిస్ట్రార్, కమిషనర్, రెవెన్యూ అధికారులతో కూడిన కమిటీ పర్యవేక్షణలో ఈ ప్రకియను చేపడతారు. తొలుత జాబితాలను సిద్ధం చేసి కార్యాలయాల్లో ప్రదర్శించి అభ్యంతరాలు స్వీకరించాల్సి ఉంది. దీనిని వారం రోజుల్లో పూర్తి చేసి అమలులోకి తెస్తారు. భూముల విలువలు ప్రాంతాలను బట్టి స్వల్పంగానే పెంచే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

ఏటా రూ.200 కోట్ల వరకు ఆదాయం

జిల్లాలో 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో ఏటా రూ.180-200 కోట్లు ఆదాయం సమకూరుతోంది. ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.160 కోట్లకు పైగా వచ్చింది. వచ్చే నెల నుంచి భూముల విలువ పెరిగితే ఆ మేరకు రిజిస్ట్రేషన్ ఆదాయంలోనూ పెంపు ఉంటుంది.

ప్రస్తుత మార్కెట్ విలువలు ఇలా..

ముమ్మిడివరంలోని గజం ధర రూ.3300-7,000 మధ్య ఉంది. ప్రధాన పట్టణం, బళ్లగేటుసెంటర్ మార్కెట్, టీటీఆర్ నగర్ తదితర ప్రాంతాల్లో గజం రూ.7 వేలు ఉంది. గ్రామీణ ఛాయలు ఉన్న వార్డుల్లో అగ్రహారం, సోమిదేవరపాలెం, మట్టాడిపాలెం తదితర ప్రాంతాల్లో గజం రూ.3,300 ఉంది. వ్యవసాయ భూములకు సంబంధించి ఎకరా రూ.26 లక్షల నుంచి రూ.55 లక్షలు వరకు ఉంది.

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం

భూముల విలువ పెంపు ప్రక్రియకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చేపడతాం. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అనుగుణంగా జిల్లా స్థాయి కమిటీలో నిర్ణయం తీసుకుని ప్రక్రియను చేపడతాం. -సీహెచ్ నాగలింగేశ్వర రావు, జిల్లా రిజిస్టార్, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా

అంతర్వేదిలో బీచ్ రోడ్డు ప్రారంభం

అంతర్వేది: అంతర్వేదిలో రూ.2కోట్లతో నిర్మించిన బీచ్, లైట్ హౌస్, వసంతమండపం రోడ్లను కలెక్టర్ మహేష్‌కుమార్, ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌లు శుక్రవారం ప్రారంభించారు. అంతర్వేది దేవస్థానంలో రూ.17.83 కోట్లతో నిర్మించిన తాగునీటి ప్రాజెక్టును ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈనెల 30న ప్రారంభిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ఈఈ రాజన్ పాల్గొన్నారు.

బీచ్ రోడ్డును ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

వారి పాపం.. చదువులకు శాపం

వైకాపా పాలనలో అధ్వానంగా 'నాడు- నేడు' పనులు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం, కాట్రేనికోన

ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేసి కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తామని అప్పటి వైకాపా ప్రభుత్వం నాడు-నేడు పేరిట హడావుడి చేసింది. ఇబ్బడిముబ్బడిగా పనులు మంజూరు చేసి నిధుల విషయంలో చేతులెత్తేసింది. అరకొర పనులు సైతం నాసిరకంగా మారాయి. అప్పటి నిర్లక్ష్యం, అక్రమాలు ప్రస్తుతం శాపంగా మారాయి. సిమెంటు, ఇనుప ఊచలు ఎక్కడికక్కడ ఉండటంతో ఇబ్బంది పడుతున్నారు.

జిల్లాలో రెండో విడత పనులు	
ఎంపిక చేసిన పాఠశాలలు	771
అదనపు తరగతి గదులు	465
మంజూరైన నిధులు (రూ.)	118.38 కోట్లు
ఖర్చుచేసిన నిధులు (రూ.)	75.99 కోట్లు

పొంచి ఉన్న ప్రమాదం

సిమెంటు, ఇనుము, నల్లకంకర వంటివి తరగతి గదులు, క్రీడా మైదానాల్లో వేసి వదిలేశారు. ఇనుము తుప్పుపట్టి, సిమెంటు గడ్డకట్టి పాడయ్యాయి. గడ్డకట్టిన సిమెంటు బస్తాలు, తుప్పుపట్టిన ఇనుప చువ్వలతో విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉంది. వీటిని ఇతర ప్రాంతాలకు తరలించాల్సి ఉంది.

కర్రివానిరేవు పాఠశాల వద్ద శిథిల షెడ్డుకూ నాడు-నేడులో నిధుల ఖర్చు

అరకొరగా వదిలేసి..

జిల్లాలో 'నాడు- నేడు' పథకంలో రెండు విడతల్లో పనులు చేశారు. తొలుత 420 పాఠశాలల్లో రూ.230 కోట్లు ఖర్చు చేశారు. రెండోసారి 771 పాఠశాలలకు రూ.257 కోట్లు మంజూరు చేశారు. తర్వాత రూ.118.38 కోట్లుకు కుదించారు. ఆ నిధులతో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీరు, ఇతర మౌలిక వసతుల పనులు చేపట్టారు. బిల్లులు చెల్లించకపోవడంతో చాలా వరకు అసంపూర్తిగా నిలిచాయి. కొన్ని నాసిరకంగా చేయడంతో అనతి కాలంలోనే పాడైపోయాయి.

లక్ష కలాల వితరణ మహోత్సవం

అయినవిల్లి: శ్రీపంచమి పర్వదినం సందర్భంగా అయినవిల్లి సిద్ధి వినాయక స్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారి పాదాల చెంత లక్ష కలాల వితరణ మహోత్సవం జరిగింది.

చిరునవ్వులు సమాధి

విలపిస్తున్న కుటుంబసభ్యులు

పి.గన్నవరం: జింకబొమ్మతో ఆడుకుంటుండగా అది మీద పడి జి.పెదపూడి ప్రాథమిక పాఠశాల 2వ తరగతి విద్యార్థిని దివి జాహ్నవి (7) మృతి చెందడంతో గ్రామంలో విషాదం అలముకుంది. ఇద్దరం పాఠశాలకు వెళ్లేవాళ్లం. చెల్లి చనిపోవటంతో బాధగా ఉందని ఆమె అక్క తేజశ్రీ చెప్పింది. కేసు నమోదు చేశామని ఎస్సై బి.శివకృష్ణ తెలిపారు. ● పాఠశాలలో మధ్యాహ్న భోజనాల తర్వాత ఇంటికెళ్లిపోయాను. అప్పుడు జాహ్నవి 'బై...బై...అమ్మమ్మ' అని చెప్పింది. ఇంటికెళ్లేసరికి ఈ ఘోరం జరిగినట్లు తెలిసిందని అమ్మమ్మ సత్యవతి విలపించారు. ● కుమార్తె మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు దివి దుర్గావరప్రసాద్, సుజాత సొమ్మసిల్లి పడిపోయారు. అమ్మా నీకు అప్పుడే నూరేళ్లు నిండిపోయాయా అంటూ వారు విలపిస్తున్న తీరు అక్కడ జనాలను కంటతడి పెట్టించింది.

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం: 12-09-1942

కీ॥శే॥ యాగలపాటి వెంకట దొరయ్య గారు

మరణం: 13-01-2026

వైస్‌ప్రెసిడెంట్: బెవరేజ్ డివిజన్ శ్రీ సర్వారాయ షుగర్స్ లిమిటెడ్ రాజమహేంద్రవరం

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, మా అందరికీ ప్రేమానురాగాలను పంచి, అందరినీ చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించే మహోన్నత వ్యక్తి కీ॥శే॥ యాగలపాటి వెంకట దొరయ్య గారి మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య : యాగలపాటి అమ్మాజి
కుమారులు : యాగలపాటి శ్రీనివాస రావు — కోడళ్లు : చరిత ప్రియ
యాగలపాటి కనక విజయ భాస్కర్ - : కృష్ణ తులసి
కుమార్తె : ఆరుమిల్లి అనంతలక్ష్మి సత్యవతి — అల్లుడు : వెంకటేశ్వరరావు
మనుమలు : వెంకట దొరయ్య, అభిరామ్ సాయి
మనుమరాండ్రు : శ్రీ రాజ రాజేశ్వరి - ఇంద్రసాయి పట్టాభిరామ్, రాధిక, సాహిత్య, శ్రియ
మునిమనుమడు : గీత్ వెంకటసాయి మరియు కుటుంబసభ్యులు

పెద్దకార్యం : ది.26-01-2026 సోమవారం, OAK రెసిడెన్సి, తిలక్‌రోడ్, రాజమహేంద్రవరం నందు జరుగును. Cell : 98496 97659, 94408 92902

(c) eenadu

తాళ్లరేవులోని మోడల్ ప్రాథమిక పాఠశాలలో చిన్నారితో అక్షరాలు దిద్దిస్తున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

అయినవిల్లి మండలం పెదపల్లి శ్రీరామపురంలో కలశాలకు పూజలు

ఆత్రేయపురం మండలం ర్యాలిలో విద్యార్థులు..

వీణాధారిణి.. విద్యాప్రదాయిని

వసంత పంచమి సందర్భంగా ఆలయాలు, విద్యాలయాల్లో శుక్రవారం చదువుల తల్లి సరస్వతీ దేవికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. చిన్నారులతో తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని పలు చోట్ల పిల్లలతో అక్షరాలు దిద్దించారు. - న్యూస్‌టుడే బృందం

27న ఈపీఎఫ్‌వో 'నిధి ఆప్‌కే నికట్'

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని ఆయా జిల్లాల్లో 'నిధి ఆప్‌కే నికట్'ను ఈ నెల 27న నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ రాధానాథ్ పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి అనపర్తిలోని జీబీఆర్ విద్యాసంస్థ వద్ద ఉదయం 9 గంటల నుంచి నికట్ జరుగుతుందన్నారు. మురమళ్లలోని వీరేశ్వరస్వామి ఆలయం (డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా), పిఠాపురం మున్సిపాలిటీ (కాకినాడ జిల్లా) వద్ద నిధి ఆప్‌కే నికట్ శిబిరాలు ఉంటాయని తెలిపారు. ఆయా జిల్లాల పరిధిలోని పీఎఫ్ సభ్యులు, పింఛనుదారులు, ఎస్టాబ్లిష్‌మెంట్లు హాజరై తమ సమస్యలపై ఫిర్యాదులు అందించవచ్చని, పింఛనుదారులు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించవచ్చని అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ తెలిపారు.

మాదిగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు మాదిగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (24 జనవరి 2026, శనివారం), రేపు (25 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

బాలికల భవితకు భరోసా..!

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

నేడు జాతీయ బాలికా దినోత్సవం

మరింత మెరుగైన రేపటి భవితవ్యం కోసం ఆడ పిల్లలకు సాధికారత అవసరం. వారి సంరక్షణలో భాగమైన హక్కులు, విద్య, పోషకాహారం, ఆరోగ్యం వంటి అంశాల్లో ఇప్పటికీ చిన్న చూపు కనిపిస్తోంది. పుట్టబోయేది ఆడ బిడ్డ అని తెలియగానే భ్రూణ హత్యలు, పుట్టిన తర్వాత అనేక అంక్షలు ఎదురవుతూనే ఉన్నాయి. వివక్షను తొలగించి సమాన అవకాశాలతో సామాజికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2008 జనవరి 24 నుంచి జాతీయ బాలికా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఒక అమ్మాయి శక్తిమంతమైతే ఆ కుటుంబం, సమాజం తద్వారా దేశమంతా శక్తిమంతం కానుందని భావన.

బాలిక హక్కులపై వివరిస్తున్న ఐసీడీఎస్ అధికారిణి

ఏటా ఓ ఇతివృత్తంతో..

బాలికల పక్షాన ఏటా ఒక ఇతివృత్తంతో అవగాహన, ప్రచార ప్రణాళిక అమలవుతోంది. 2024లో 'భవిష్యత్తు కోసం బాలికల దృక్పథం, 2025లో 'బాలికల సాధికారత.. భారతదేశ సాధికారత' ఇతివృత్తాలను ఇచ్చారు. ఈ ఏడాది 'ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలకు సాధికారత' అనే అంశాన్ని ప్రకటించారు.

లక్ష్యాలను నిర్దేశించి..

- బాలికలకు విద్య, ఆరోగ్యం, పోషకాహార ప్రాముఖ్యతను తెలియపర్చాలి.
- విద్య, ఉపాధిలో బాలురతో సమాన అవకాశాలు కల్పించాలి.
- లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, లింగ వివక్షకు వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశం.

ఈ నంబర్లలో సమాచారం ఇవ్వొచ్చు..

బాలల హక్కులకు భంగం కలిగినా, బాల్య వివాహాలు చేసినా **1098.** అత్యవసర స్థితిలో **112**, మహిళల రక్షణ కోసం **181**. టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతారు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో..

- అమలాపురం, ముమ్మిడివరం, రాజోలు, పి.గన్నవరం, కొత్తపేటలో ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటి పరిధిలో 18,500 మంది కిశోర బాలికలు (11-19 ఏళ్ల లోపు) నమోదయ్యారు.
- మిషన్ వాత్సల్య పథకంలో తల్లిదండ్రులను కోల్పోయిన వారికి నెలకు రూ.4 వేలు వంతున ఏడాదికి రూ.48వేలు ప్రోత్సాహం అందిస్తున్నారు. 350 మంది లబ్ధి పొందుతున్నారు. గతేడాది నవంబరు 27 నుంచి 'బాల్య వివాహ ముక్త భారత్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వీటిలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నారు.

65 బాల్య వివాహాలకు అడ్డుకట్ట..

- గడిచిన రెండేళ్లలో 65 బాల్య వివాహాలను అడ్డుకున్నారు. నాలుగు చోట్ల కేసులు పెట్టారు. బాల్య వివాహాల నిరోధం, లైంగిక వేధింపుల నియంత్రణ, చట్టపరమైన చర్యల గురించి అవగాహన కల్పిస్తున్నారు. క్షేత్ర స్థాయి సిబ్బంది నుంచి సమాచారం సేకరించి సకాలంలో స్పందించి నివారణ చర్యలు చేపడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం

బాలికలు.. అన్ని రంగాల్లో రాణించడానికి అందుబాటులో ఉన్న అవకాశాలను వివరిస్తున్నాం. బాలికల హక్కులు, బాల్య వివాహాలు, అక్రమ రవాణా, పోక్సో, బాలికా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నాం. కిశోర బాలికలకు వ్యక్తిగత శుభ్రత, ఇతర అంశాలను వివరిస్తున్నాం. - కె.నాగమణి, ఐసీడీఎస్ పథక సంచాలకులు.

రేపు హాకీ క్రీడాకారుల ఎంపిక

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: వచ్చేనెల 4వ తేదీ నుంచి 14 వరకూ కాకినాడ డీఎస్‌ఏ మైదానంలో కోకనాడ హాకీ గోల్డ్ కప్ టోర్నమెంట్ నిర్వహించనున్నామని క్లబ్ అధ్యక్షుడు ఎ.బాబ్జి తెలిపారు. స్థానిక పురుష హాకీ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ నెల 25న ఆదివారం ఉదయం 10 గంటలకు క్రీడాకారుల ఎంపిక జరుగుతాయన్నారు. పాల్గొనే వారు వివరాలకు 7075609268 నంబరులో సంప్రదించాలని సూచించారు.

వాడపల్లి ఆలయంలో నేడు

▲ వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వేకువజామున అర్చన, ఐశ్వర్యలక్ష్మీహోమం, సుప్రభాతసేవ, బాలభోగం, నివేదన అనంతరం 3.15 గంటలకు తొలిహారతి, తీర్థప్రసాద వితరణ. ▲ 4 గంటలకు దర్శనాలు ప్రారంభం. ▲ మధ్యాహ్నం 12.30 గంటలకు అర్చన, మహర్నివేదన అనంతరం దర్శనాలు. ▲ సాయంత్రం 6 గంటలకు అర్చన. ▲ రాత్రి 9 గంటలకు పవళింపు సేవ. - న్యూస్‌టుడే, ఆత్రేయపురం

నాటి నిర్లక్ష్యం.. పాఠశాలకు గండం

- జగన్ వస్తున్నారని పెచ్చులు కనిపించకుండా రంగులు
- నేడు ప్రమాదకరంగా శ్లాబు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: నాడు-నేడు పనులు హంగు ఆర్భాటాలతో ఎలా చేశారనేదానికి సాక్షాత్తూ అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వచ్చి రెండో దశ పనులకు శంకుస్థాపన చేసిన పి.గన్నవరంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల దర్పణం పడుతుంది. 2021 ఆగస్టు 16న ఇక్కడకు వచ్చి రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో చేసిన 'నాడు-నేడు' పనులను ప్రజలకు అంకితంచేసి రెండో దశ పనులను ఇక్కడి నుంచే ప్రారంభించారు. ఆ సమయంలో మొదటి దశలో ఎంపికచేసిన పి.గన్నవరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలను వివిధ మౌలిక వసతులకింద సుమారు రూ.1.90కోట్లు ఖర్చు పెట్టారు. అప్పటికే ఈ పాఠశాల భవనం శ్లాబు పెచ్చులూడుతుంది. ముఖ్యమంత్రి వస్తున్నారని పెచ్చులు కనపడకుండా వాటికి పైపూతలు పెట్టి రంగులు వేశారు. రానురాను శ్లాబు మరింత బలహీనపడి ఎక్కువగా పెచ్చులూడిపోతుంది. దీంతో ఉపాధ్యాయులు ముందుజాగ్రత్తగా అలాంటి గదుల్లో తరగతులు నిర్వహించకుండా పాఠశాలలోనే వేరే గదుల్లో సర్దుబాటు చేశారు. నాలుగు గదుల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధానోపాధ్యాయిని కె.ఉమాదేవి ప్రస్తుతం ఆందోళన వ్యక్తంచేశారు. తరగతులు నిర్వహిస్తున్న మరికొన్ని గదుల్లోనూ శ్లాబు పెచ్చులూడుతున్నాయన్నారు. సాక్షాత్తూ అప్పటి సీఎం పాల్గొన్న పాఠశాల తీరే ఇలా ఉంటే నాడు-నేడు పాఠశాలల పరిస్థితి ఎలా ఉందో చెప్పకనే చెబుతుంది.

16.8.2021న రాష్ట్రవ్యాప్తంగా నాడు-నేడు రెండో విడత పనులకు శంకుస్థాపన చేస్తూ పి.గన్నవరం జడ్పీ ఉన్నతపాఠశాల వద్ద స్థూపాన్ని ఆవిష్కరించిన జగన్‌మోహనరెడ్డి (పాతచిత్రం)

ప్రస్తుతం ఆ పాఠశాల శ్లాబు దుస్థితి

ఇత్తడి అశ్వవాహనం బహూకరణ

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారికి సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెంకు చెందిన బెల్లంకొండ, ఉండపల్లి కుటుంబాల వారు ఇత్తడి అశ్వవాహనాన్ని బహూకరించారు. 169కిలోల ఇత్తడితో తయారు చేసిన ఈవాహనం రూ.4లక్షలతో నిర్మించినట్లు దాతలు తెలిపారు. దీనికి అర్చకస్వాములు సంప్రోక్షణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఉత్సవ సేవ కమిటీ ఛైర్మన్ రమేష్‌రాజు, ఏసీ నాగవరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అశ్వవాహనం వద్ద దాతలు, అర్చకులు

బాలబాలాజీస్వామి దేవస్థానం ఏసీగా రాంబాబురెడ్డి

మామిడికుదురు, న్యూస్‌టుడే: అప్పనపల్లి బాలబాలాజీస్వామివారి దేవస్థానం సహాయ కమిషనర్‌గా ఎం.రాంబాబురెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన పెద్దాపురం మండలం కాండ్రకోట నూకాలమ్మ ఆలయ గ్రేడ్-1 ఈవోగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. అందరి సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు.

దమ్ము ట్రాక్టరు బోల్తాపడి డ్రైవర్ మృతి

కాట్రేనికోన, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తూ దమ్ము ట్రాక్టరు తిరగబడి డ్రైవర్ మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వేట్లపాలేనికి చెందిన గుత్తుల వేణుగోపాలరావు(42) అవివాహితుడు. తల్లితో కలసి ఉంటూ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తండ్రి రామకృష్ణ గతంలో మరణించారు. తల్లికి అతనే ఏకైక ఆధారం. శుక్రవారం సాయంత్రం గ్రామ సమీపంలో ఓ చేలో దమ్ము చేస్తుండగా ప్రమాదవశాత్తూ ట్రాక్టరు తిరగబడి వేణుగోపాలరావు దాని కింద బురదలో ఇరుక్కుపోయాడు. స్థానికులు అక్కడకి చేరుకుని మరో వాహనం సాయంతో ట్రాక్టర్‌ను అక్కడి నుంచి తొలగించారు. అతడు అప్పటికే మృతి చెందాడు. భర్త, కుమారుడు దూరమై అనాథగా మారిన తల్లి సత్యవేణి రోదించడం అక్కడివారిని కలచివేసింది. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఎస్సై అవినాష్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

బోల్తాపడిన ట్రాక్టర్

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-18,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	150-00
రిటైల్ లైవ్	177-00
డ్రెస్డ్	257-00
స్కిన్‌లెస్	292-00

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బండారులంక ఏసిబి బ్రాంచ్, బండారులంక, తూర్పు గోదావరి జిల్లా

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బిష్ణు రామానుజన్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.70056 48443, ఆస్తి తనిఖీ కొరకు : 98666 57175

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు/హామీదారులు: శ్రీ లక్ష్మి వెంకటేశ్వర జ్యూయలర్స్, ప్రొప్రయిటర్ : సింహాద్రి రామకృష్ణ కనక సత్యనారాయణ, డి.నెం. 2-1-37/2, మెయిన్ రోడ్డు, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా. హామీదారు: శ్రీ సింహాద్రి నాగ శరత్ చంద్రశేఖర్, తండ్రి : సన్యాసిరావు, డి.నెం.11-424, బాపూజీ విద్యా నగర్ కాలనీ, కొంకపల్లి, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా. డిమాండ్ నోటీసు తేది: 03-02-2025
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.01-02-2025 నాటికి రూ.43,14,576/- + భవిష్య వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

షెడ్యూల్ ఆస్తుల వివరములు

శ్రీ సింహాద్రి రామకృష్ణ కనక సత్యనారాయణ, తండ్రి : సన్యాసిరావు గారికి చెందిన ఆస్తి: తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం మండలం, వినాయక గుడి వీధి ఏరియా, అమలాపురం మున్సిపాలిటీ, అమలాపురం ఎస్ఆర్ఓ వద్ద జిరాయితీ డ్రై ఆర్.ఎస్.నెం.394/6 లోని ఉత్తరం వైపు 21.88 చ॥గ॥ల భూమి విస్తీర్ణంలో గల ఆర్‌సిసి కమర్షియల్ షాప్ యావత్తు ఆస్తి హద్దులు: తూర్పు : కెఎన్ఎఫ్ రోడ్డు - 9'01", దక్షిణం : మేడిచర్ల త్రిమూర్తులు ధాబా, ఉమ్మడి గోడ - 21'-08", పడమర : కేదారిశెట్టి సూర్యనారాయణ షాపు ఉమ్మడి గోడ - 9'-01", ఉత్తరం : వినాయక గుడి వీధి, మున్సిపల్ సిమెంట్ రోడ్డు - 21'-08".

రిజర్వు ధర : రూ.27,41,040/- ధరావత్తు : రూ.2,74,104/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

శ్రీ సింహాద్రి నాగ శరత్ చంద్రశేఖర్, తండ్రి : సన్యాసిరావు & శ్రీ సింహాద్రి రామకృష్ణ కనక సత్యనారాయణ, తండ్రి : సన్యాసిరావు గార్లకు చెందిన ఆస్తి: తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం మండలం, పేరూరు గ్రామం (కొంకపల్లి ఎవిఆర్ నగర్ ఏరియా), అమలాపురం ఎస్ఆర్ఓ వద్ద జిరాయితీ డ్రై ఆర్.ఎస్.నెం.697/2 లోని ఎ.0.03 సెంట్లు (145.2 చ॥గ॥లు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి హద్దులు: తూర్పు : రోడ్డు, దక్షిణం : సింహాద్రి చంద్రవతి గారి ఇల్లు, పడమర : కడియం రాము గారి ఇల్లు, ఉత్తరం : రోడ్డు.

రిజర్వు ధర : రూ.28,22,850/- ధరావత్తు : రూ.2,82,285/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 10-02-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:27-01-2026 నుండి 09-02-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 23-01-2026 ప్రదేశం: బండారులంక

అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

40 సం॥ల సేవా తపస్వి కి శుభాభినందనలు

శ్రీ Y.D.రామారావు గారు

Er. SVM చంద్రశేఖర్ స్వప్న సౌధ ఆర్కిటెక్ట్స్ & డిజైనర్స్ కాకినాడ

డా॥ నెక్కంటి నగేష్ బాబు డా॥ నెక్కంటి రాఘవ చౌదరి రాఘవ 24 గం॥ల ఎమర్జెన్సీ హాస్పిటల్

PHANEESH ADDURI Member: DRUCC, South Central Railway Secretary: The East godavari district & Cocanada Town Passengers Association Ex. Sarpanch: Turangi, Kakinada Rural

పి.కనకరాజు ఛైర్మన్ ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, కాకినాడ

COASTAL ADS, KAKINADA

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368.

బంగారం బ్యాంకులలో, ప్రైవేటు సంస్థలలో ఉన్నవి విడిపించి అధిక ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 82071.

BUSINESS OFFER

FINANCIAL SERVICES

HEALTH & CARE

రుమటాలజిస్ట్ 94929 41177

PROFESSIONAL SERVICES

VAASTU

REAL ESTATE
LAND FOR SALE
KAKINADA RURAL
GENERAL
PLOT FOR SALE
BHOGAPURAM
KAKINADA CITY
COMMERCIAL SPACE FOR SALE
GENERAL

TO LET
WANTED
JOBS
SECURITY GUARDS

సూరంపాలెం ప్రగతి ఇంజినీరింగ్ కాలేజ్ ఎదురుగాపున్న హాస్టల్‌కు బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ (BDM) ఫుల్‌టైమ్ కావలెను. భోజనం+ వసతి కలదు. 8309798009.

కావలెను: నిడదవోలు మం. శంకరాపురంలో హృదయాలయం

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

నైపుణ్యాలతో విద్యార్థులు దూసుకువెళ్లాలి

మామిడికుదురు, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ సామర్థ్యాలు, నైపుణ్యాలతో దూసుకువెళ్లాలని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అమలాపురానికి చెందిన వైద్య నిపుణుడు పి.సుబ్బారావు అన్నారు. ప్రవాస భారతీయుడు నయినాల శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మండల స్థాయిలో జరిగిన ప్రతిభా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు రూ.20 వేల నగదు బహుమతులు అందజేశారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు డి.సత్యనారాయణ, నయినాల తమ్మారావు, ఉపాధ్యాయులు గంగాభవాని, శివప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

కొత్తపేట: కొత్తపేటలో సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈఈ కె.రాంబాబు తెలిపారు. కొత్తపేట, వాడపాలెం, మందపల్లి, ఏనుగులమహల్, ఖండ్రిగ, అవిడి, కొత్తపాలెం, పలివెల, గంటి గ్రామాల్లో ఉండదన్నారు. ● **రావులపాలెం పట్టణం:** రావులపాలెం మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా ఉండదని ఈఈ రాంబాబు తెలిపారు. ● **రాజోలు, న్యూస్‌టుడే:** మండలంలోని పొన్నమండ విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో ములికిపల్లి ఫీడర్ వద్ద చెట్ల కొమ్మలు తొలగించే నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మెరకపాలెం, కూనవరం, ములికిపల్లి, చింతలపల్లి, పోతుమట్లలో సరఫరా నిలిపివేస్తున్నామని అమలాపురం ఈఈ రాంబాబు తెలిపారు.

రావులపాలెంలో నేడు ఉద్యోగమేళా

రావులపాలెం పట్టణం: రావులపాలెంలోని శ్రీసంహిత డిగ్రీ కళాశాలలో శనివారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ఛైర్మన్ దినేష్‌బాబు, ప్రిన్సిపల్ నాగబాబు తెలిపారు. 10 కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని, 10, ఇంటర్, డిగ్రీ, బీటెక్, పీజీ, ఎం.ఫార్మసీ చదివిన వారు అర్హులన్నారు.

ఎమ్మెల్యే బండారు ప్రజాదర్బార్

రావులపాలెం పట్టణం: రావులపాలెంలోని తెదేపా క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని పలువురు తమ సమస్యలపై ఎమ్మెల్యేకు అర్జీలు ఇచ్చారు. వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

50 మంది చిన్నారులకు వైద్యసేవలు

అయినవిల్లి, న్యూస్‌టుడే: నేదునూరు రవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నారులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అమలాపురం రోహిణి ఆసుపత్రి వైద్యుడు వివిఎస్ఎస్ఎన్ మూర్తి 50 మంది చిన్నారులకు వైద్యసేవలు అందించి మందులు పంపిణీ చేశారు. పాలగుమ్మి వెంకటకృష్ణ, జంగా నాగేశ్వరరావు, అంగర శివసాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేస్తామంటూ ప్రతిజ్ఞ

మామిడికుదురు: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మామిడికుదురులోని దీప్తి డిగ్రీ కళాశాల విద్యార్థులు స్థానిక 216 జాతీయ రహదారి కూడలిలో శుక్రవారం మానవహారంగా ఏర్పాటయ్యారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, ఎటువంటి ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా నిర్భయంగా ఓటు వేస్తామంటూ అంతా ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీ నిర్వహించారు. ఉప తహసీల్దార్ కె.శరణ్య, కళాశాల ప్రిన్సిపల్ ఎం.రంగారావు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ జయంతి

కొత్తపేట, మామిడికుదురు: నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాటతత్వం యువతకు ఆదర్శమని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం తెలిపారు. శుక్రవారం నేతాజీ జయంతి నిర్వహించారు. వాడపాలెంలో పాలాటి మాధవస్వామి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. తొగరు సీతారామాంజనేయులు, సంపతి కనకేశ్వరరావు, గొలకోటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. * నేతాజీ జయంత్యుత్సవాన్ని మామిడికుదురు పరిధి ఈర్లచెరువు మండల పరిషత్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. పలు పోటీల్లో ప్రతిభ చూపిన చొప్పల్ల జాస్మితకు ఎంఈవోలు లక్ష్మీనారాయణ, వెంకన్నబాబు, సర్పంచి మొహిద్దీన్ పురస్కారాన్ని అందజేశారు.

ఉత్సవాల్లో భక్తులకు హెల్ప్‌లైన్ మైక్‌లు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా ఈ సారి భక్తులకు హెల్ప్‌లైన్ మైక్‌ల విధానాన్ని తీసుకొచ్చారు. గత ఉత్సవాలకు అధికారులకు వాకీటాకీలు ద్వారా సమాచారం తెలుసుకొనగా, తదుపరి సీసీ కెమెరాలను పెట్టి ఏవిధమైన ఇబ్బందులు కలిగినా వెంటనే కమాండ్ కంట్రోల్ రూంలో చూసి భద్రత సిబ్బందిని అలర్ట్ చేసేవారు. ప్రస్తుతం హెల్ప్‌లైన్ మైక్‌లను భక్తులు రద్దీగా ఉన్న చోట్ల పెడతారు. వాటికి పైభాగంలో సీసీ కెమెరా అమర్చి ఉంటుంది. భక్తులకు ఏవిధమైన ఇబ్బంది కలిగినా వెంటనే హెల్ప్‌లైన్ మైక్‌ల కింద భాగంలో మీట ఉంటుంది. దానిని నొక్కితే వెంటనే కమెండ్ కంట్రోల్ రూంకి వెళ్తుంది. అక్కడ ఉన్న సిబ్బంది వారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి అధికారులను పంపిస్తారు. ఈ విధానాన్ని జేసీ నిశాంతి, ఇతర అధికారులు పరిశీలించి పరీక్షించారు.

దారులనూ కలిపేసుకున్నారు..!

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం, రావులపాలెం పట్టణం

కొత్తపేట నియోజకవర్గంలో పలు చోట్ల ఆర్అండ్‌బీ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయి. ప్రధాన రహదారులకు ఆనుకొని ఉన్నస్థలాల్లో కొందరు వ్యాపార దుకాణాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. మరి కొంత మంది ఓ అడుగు ముందుకేసి ఏకంగా ఇళ్లే నిర్మించుకుంటున్నారు. దీంతో ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట మండలాల్లోని ప్రధాన కూడళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

✦ ఆత్రేయపురం మండల కేంద్రంలోని బొబ్బర్లంక ప్రధాన కాలువ గట్టు సమీపంలో మీడియం డ్రెయిన్‌కు ఆనుకుని ఉన్న అమలాపురం బొబ్బర్లంక ర.భ రాష్ట్రీయ రహదారిలో రేవు నుంచి ఉచ్చిలి, పులిదిండి నుంచి వద్దిపర్రు, వెలిచేరు, పేరవరం, బొబ్బర్లంక కూడళ్ల వద్ద ఆర్అండ్‌బీ స్థలాల్లో ఇష్టారాజ్యంగా ఆక్రమించేయడంతో రాకపోకల సమయంలో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. ✦ వాడపల్లి ఆలయానికి వెళ్లే భక్తుల వాహనాలు అధిక సంఖ్యలో వస్తుండటంతో తరచూ ట్రాఫిక్ జామ్ అవుతోంది.

✦ రావులపాలెం మండలంలో ముక్తేశ్వరం కాలువ చెంతన ర.భ స్థలాల్లోకి వచ్చేసి పక్కా దుకాణాలు, గృహాలు కూడా నిర్మించేయడంతో ఇరుకుగా మారింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా అదే పరిస్థితి. ✦ కొత్తపేట మండల కేంద్రం ప్రధాన రహదారి, కౌశిక రోడ్డు, దేవరపల్లి పెదగూళ్లపాలెం తదితర చోట్ల రహదారులు వెంబడి దుకాణాలు, గృహాలు నిర్మించేయడంతో పరిస్థితి దారుణంగా తయారైంది.

✦ ఆలమూరు మండలంలో ప్రధాన గ్రామం వెంబడి, కొత్తూరు, వెదురుమూడి తదితర చోట్ల నడకమార్గాల్లో దుకాణాలు వంటివి ఏర్పాటు చేయడంతో ఇబ్బంది ఎదురవుతోంది.

కూడళ్లు కావడంతో గిరాకీ..

ప్రధాన కూడళ్ల వద్ద స్థలాలకు గిరాకీ పెరగడంతో కొందరు ఆక్రమణలకు పాల్పడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో సెంటు భూమి విలువ రూ.10 నుంచి 15 లక్షలు వరకు పలకడంతో సామాన్యుడు ఇంటి స్థలం కొనలేని దుస్థితి ఏర్పడింది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కొంతమంది సొంత స్థలాల మాదిరిగా అమ్మకాలు కూడా చేసేసుకుంటున్నారు. 99 ఏళ్ల లీజుకు ఇచ్చినట్టుగా రాతలు రాసుకుంటున్నారు.

పట్టించుకోని ఆర్అండ్‌బీ అధికారులు

ఆత్రేయపురం ర.భ రోడ్డు మీదుగా వచ్చిన దుకాణాలు

పరిశీలించి చర్యలు తీసుకుంటాం..

ఆర్అండ్‌బీ స్థలాల్లో ఆక్రమణలు గుర్తించడం జరుగుతోంది. రెవెన్యూ అధికారుల ద్వారా ఆయా స్థలాలను పరిశీలించి నోటీసులు జారీ చేస్తాం. త్వరలో బొబ్బర్లంక వంటి రహదారుల విస్తరణ చేయబోతున్నాం. ఈ విషయం గుర్తించి ఆక్రమణ దారులు సహకరించాలి. **- రాజేంద్ర, డీఈ, ఆర్అండ్‌బీ**

వేడుకగా లక్ష బిల్వార్చన

మామిడికుదురు: మండలంలోని పాశర్లపూడిలంకలో వేంచేసిన వల్లీ దేవసేన సమేత నాగేంద్రస్వామివారి ఆలయంలో శుక్రవారం లక్ష బిల్వార్చన వేదపఠనంతో జరిగింది. స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి సహస్ర కుంకుమార్చన నిర్వహించారు.

బాలిక మృతిపై ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

పి.గన్నవరం: జి.పెదపూడి పాఠశాలలో విద్యార్థిని దివి జాహ్నవి మృతిచెందటం బాధాకరమని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. తల్లిదండ్రులు దివి దుర్గావరప్రసాద్, సుజాతలకు ప్రభుత్వం నుంచి రూ.5లక్షలు ఆర్థికసహాయం అందిస్తామని ఆయన వెల్లడించారు. దీంతోపాటు విద్యాశాఖ, ఉపాధ్యాయులు కూడా ఆర్థికసహాయం చేసేందుకు ముందుకొచ్చారని ఆయన తెలిపారు. సర్పంచి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు పల్లి మోషే, కూటమి నాయకులు కొమ్ముల శ్రీనివాసరావు, ఇందుకూరి వరహాల రాజు, మద్దాల నాయుడు, బొరుసు రాము తదితరులు సంతాపం వ్యక్తంచేశారు.

ప్రశాంతంగా దర్శించుకునేలా చర్యలు చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామివారి కల్యాణోత్సవాలకు వచ్చే ప్రతి భక్తుడికి ప్రశాంతమైన దర్శన భాగ్యం కల్పించాలని కలెక్టర్ మహేష్‌కుమార్, ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. రేపటి నుంచి కల్యాణోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో వివిధ శాఖల అధికారులతో ఆలయ ఆవరణలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్సవాలకు 8లక్షలకుపైగా భక్తులు వచ్చే అవకాశం ఉంటుందని అంచనా వేశారు. వీరికి తగ్గ ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. కల్యాణ మండపంలో గ్యాలరీలు పకడ్బందీగా ఏర్పాటు చేసి అవసరానికి మించి టికెట్లు, పాస్‌లు ఇవ్వరాదని చెప్పారు. సముద్ర స్నానాల వద్ద ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించే విధంగా భద్రత కల్పించాలని చెప్పారు. పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్తు, తదితర వాటిపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. జేసీ నిశాంతి, అమలాపురం, కొత్తపేట, రామచంద్రపురం ఆర్డీవోలు మాధవి, శ్రీకర్, అఖిలలకు పలు విభాగాలకు బాధ్యతలను అప్పగించారు. అనంతరం ఆలయంలోని, సముద్రం చెంత, తాగునీటి ట్యాంకు తదితర ప్రదేశాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. దేవాదాయశాఖ డీసీ రమేష్‌బాబు, జిల్లా ఏసీ సత్యనారాయణ, ఏసీ నాగవరప్రసాద్, ఆలయ ఛైర్మన్ బహదూర్, ఉత్సవ సేవాకమిటీ ఛైర్మన్ రమేష్‌రాజు, అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

పాలగుమ్మిలో వేగనియంత్రికలను పరిశీలిస్తున్న డీటీవో శ్రీనివాసరావు

రాజోలు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. 37వ జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆయన శివకోటి నుంచి పాశర్లపూడి వరకు విస్తరించి ఉన్న బైపాస్ రహదారిని పరిశీలించారు. పలు గ్రామాల నుంచి అనుసంధానించి ఉన్న రోడ్లపై వేగనియంత్రికలను తొలగించడాన్ని గుర్తించామని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని ఏర్పాటు చేస్తామన్నారు.

లోకేశ్ పుట్టినరోజు వేడుకలు

ఆలమూరు, అంబాజీపేట, పి.గన్నవరం, రాజోలు, అంతర్వేది, మలికిపురం, రావులపాలెం పట్టణం: విద్యాశాఖ మంత్రి లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా పి.గన్నవరం, రాజోలు, కొత్తపేట నియోజకవర్గాల్లోని ప్రజాప్రతినిధులు రక్తదాన శిబిరాలు, పేదలకు దుప్పట్లు, వివిధ సామాజిక ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

రావులపాలెంలోని గౌతమి వంతెన సమీపంలో ఇసుక తిన్నెలపై లోకేశ్ చిత్రం

రావులపాలెంలో కేకు కోస్తున్న ఎమ్మెల్యే బండారు

పి.గన్నవరంలో కేకు కోస్తున్న రెడ్డి అనంతకుమారి, తదితరులు

అంబాజీపేటలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న తెదేపా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుత్తుల సాయి, గంధం పల్లంరాజు తదితరులు

మలికిపురం కూడలిలో ఎమ్మెల్యే దేవ, కూటమి నాయకులు

డ్వాక్రా సంఘాల ఆర్థిక లావాదేవీలు మెరుగ్గా నిర్వహించాలి

మలికిపురం, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాలు, సభ్యుల ఆర్థిక లావాదేవీలను మరింత మెరుగ్గా నిర్వహించేలా ఈ నారీ సభ్యులు కృషి చేయాలని డీఆర్‌డీఏ పీడీ ఆదిత్య అన్నారు. మలికిపురంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో జరుగుతున్న ఈ-నారీ శిక్షణ కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. ముఖ్యంగా మన డబ్బులు-మన లెక్కలు యాప్ వినియోగం, బ్యాంకింగ్ కార్యకలాపాలు వంటి బాధ్యతలను ఈ నారీ సభ్యులు సమర్థంగా నిర్వహించాలని కోరారు. ఏపీఎం షేక్ సయీద్, సమాఖ్య అధ్యక్షురాలు దివ్వి భవాని, శిరీష, సాయికుమారి పాల్గొన్నారు.

PUBLIC NOTICE

On instructions by my client M/s. Shriram Finance Ltd., Aryapuram Branch, Rajamahendravaram issue this notice to General Public. My client intends to sanction loan to Smt. INUMARTHI UMA NAGA SATYA VANI POLAMANI, W/o LINGA MURTHY, Bandarulanka, Amalapuram Mandalam on the security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.

SCHEDULE OF THE PROPERTY/TIES

Dr.B.R.Ambedkar Konaseema District, Amalapuram Mandalam, Amalapuram SRO Office Limits, Amalapuram Municipality Area Limits Arigelapalem Area, Amalapuram Gram Taluk Surya Nagar, Area Zerath Dry land RS No.:471/1 Pura Ac. 1.63 cents Northern side Ac.0.30 cents = 1452.00 Sq Yards land Covered by Eastern side part of Northern side an Extent of 256.66 Sq Yards= 214.57 Sq. mts. in Near D.No:5-4-92/4 Bounded by: **EAST:** Site Sold to Others by Nadimpalli Ramalinga Raju 33.00 ft; **WEST** : 25 ft Wide Road 33.00 ft; **NORTH :** Land of Gummadi Raja Rao 70.00 ft; **SOUTH :** 10 ft Wide Road 70.00 ft.

PLN PRASAD, B.Com., B.L., Advocate
Rajahmundry, D.No: 11-3-10, Seshaiahmetta
Dt. 23-01-2026. RAJAMAHENDRAVARAM-4, Cell. 98495 87025

శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం
వాడపల్లి గ్రామం, ఆత్రేయపురం మండలం, డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా.

సీల్డ్ టెండరు ప్రకటన

డా.బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామం శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానము నందు క్విక్ ఫోటోలు తీసుకొనే లైసెన్స్ హక్కునకు అప్పగించిన తేదీ నుండి రెండు సంవత్సరములు కాలపరిమితికి ది.12-02-2026 గురువారం పాట నిర్వహించుటకు బాక్స్ టెండరు కోరడమైనది.

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు	పాట వివరములు
1.	క్విక్ ఫోటోలు తీసుకొనే లైసెన్స్‌హక్కునకు అప్పగించిన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలపరిమితికి	1,00,000	బాక్స్ టెండరు దాఖలు : ది.12-02-2026 ఉదయం గం.11.00 లకు బాక్స్ టెండరు తెరుచు సమయం : ది.12-02-2026 ఉదయం గం.12.00
2.	ఖాళీ పెరుగు బకెట్లు మాత్రమే తీసుకొని పోవు హక్కునకు ది.01-02-2026 నుండి ది.31-01-2027 వరకు (సంవత్సర కాలపరిమితి)	5,000	బాక్స్ టెండరు దాఖలు: ది: 12-02-2026 ఉదయం గం.11.00 లకు బాక్స్ టెండరు తెరుచు సమయం: ది.12-02-2026 ఉదయం గం.12.00

ముఖ్య షరతులు: 1. ధరావతును - Tender Deposit, The Executive Officer, Sri Venkateswara Swamy Temple, Vadapalli పేరున ఏదైనా జాతీయ బ్యాంకు నుండి D.D. తీసి జతపర్చవలెను. మిగతా వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెం. 08855-271 888, Whatsapp: + 91-94910 00085.
2. టెండరు షెడ్యూలు ది.08-02-2026 నుండి ది.11-02-2026 సా.5.00 వరకు మాత్రమే ఆఫీసు పనిచేయు వేళల్లో దేవస్థానం ఆఫీసు నందు రూ. 500/- రుసుము చెల్లించి పొందగలరు.
3. పూర్తి షరతులు కార్యాలయము నందు పొందవలెను.

ది.23-01-2026 — ముదునూరి వెంకటరాజు, ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి — నల్లం సూర్య చక్రధరరావు, డిప్యూటీ కమిషనరు & కార్యనిర్వహణాధికారి
స్థలం: వాడపల్లి

టెండర్ మరియు బహిరంగ వేలం పాటల ప్రకటన

డా॥ B.R.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, పలివెల గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉమా కొప్పేశ్వర స్వామివారి దేవస్థానంలో ఈ క్రింద తెలియపరచిన వాటికి 4-2-2026 తేది బుధవారం ఉదయం 10 గంటలకు రాజమండ్రి దేవదాయ శాఖ తనిఖీదారువారి సమక్షంలో కార్యనిర్వహణాధికారి వారిచే టెండర్ కమ్ బహిరంగ వేలం పాట జరుగును.

పాట వివరములు

వ.నెం.	పాట వివరం	కాల పరిమితి	డిపాజిట్
1.	శ్రీ స్వామివారికి భక్తులచే సమర్పించు కొబ్బరికాయలు సగబాగం ప్రోగుచేసుకునే హక్కు	5-2-2026 నుండి 4-2-2027 వరకు అనగా ఒక సంవత్సర కాలం	రూ.20,000/-
2.	దేవాలయ ప్రాంగణంలో 78 కొబ్బరి చెట్ల నుండి కొబ్బరి కాయలు తీసుకునే హక్కు	-do-	రూ.20,000/-

ఇతర వివరములు కార్యాలయ పనివేళలలో తెలుసుకొనవచ్చును.
గ్రామం: పలివెల, ఛైర్మన్ మరియు
తేది: 23-1-2026. ధర్మకర్తల మండలి Sd/- కార్యనిర్వహణాధికారి

అక్షరాభ్యాసాలు.. అన్నప్రాసనలు

అయినవిల్లి: అయినవిల్లి సిద్ధివినాయక స్వామిఆలయంలో వసంత పంచమి పర్వదినం సందర్భంగా శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసన, అన్నప్రాసనలు అధిక సంఖ్యలో నిర్వహించారు. వివిధ రుసుముల ద్వారా రూ.5,66,814 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు.

పి.గన్నవరం, సఖినేటిపల్లి, మామిడికుదురు, రావులపాలెం పట్టణం, గ్రామీణం, మలికిపురం: పి.గన్నవరంలోని శ్రీపట్టాభిరామాలయంలో లక్షతులసిపూజ, హోమం, శాంతి కల్యాణం నిర్వహించారు. ✦ పి.గన్నవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కేశవదాసుపాలెం, పల్లిపాలెం, మోరి ఉన్నత పాఠశాలల్లో సరస్వతీ దేవికి పూజలు చేశారు. రావులపాలెంలోని శ్రీసత్యసాయి సేవా మందిరంలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ✦ పడమటిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు చేశారు.

అయినవిల్లి సిద్ధివినాయక ఆలయంలో అక్షరాభ్యాసాలు

రావులపాలంలో శ్రీసత్యసాయి సేవా మందిరంలో..

పి.గన్నవరంలోని జడ్పీఉన్నత పాఠశాలలో..

మంటల్లో గాయపడ్డ బాలుడి మృతి

అంబాజీపేట, న్యూస్‌టుడే: పుల్లేటికుర్రు వ్యాఘ్రేశ్వరానికి చెందిన పోలిశెట్టి శ్రీరామనిరంజన్ (14) ఈనెల 13న తనతండ్రితో కలిసి కొబ్బరితోటకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. కూలీలు చెత్తకు నిప్పంటించడంతో ప్రమాదవశాత్తూ నిరంజన్ కాలుజారి మంటల్లో పడిపోయినట్లు పేర్కొన్నారు. అక్కడున్న బాలుడు తండ్రి, చిన్నాన్నలు వెంటనే అమలాపురం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బాలుడు శుక్రవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై మృతుని సోదరుడు శ్రీలింగనందన్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై చిరంజీవి అన్నారు.

గోదావరిలో మునిగి వ్యక్తి మృతి

అయినవిల్లి, న్యూస్‌టుడే: వీరవల్లిపాలెంగ్రామానికి చెందిన అడపా శివ(40) ప్రమాదవశాత్తూ గోదావరిలో నీట మునిగి మృతి చెందినట్లు ఎస్సై జ్యోతి తెలిపారు. ఈనెల 20న ఇంటి నుంచి బయటకు వెళ్లి కనిపించలేదన్నారు. శుక్రవారం స్థానిక గోదావరిలో అతని మృతదేహం గుర్తించామన్నారు. ఈసంఘటనపై ఆయన భార్య శ్రావణి ఫిర్యాదుతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

ఆర్అండ్‌బీ ఈఈ హఠాన్మరణం

బాల సుందరబాబు (పాత చిత్రం)

పాడేరు పట్టణం: పాడేరు డివిజన్ ఆర్అండ్‌బీ (రోడ్లు, భవనాల శాఖ) ఈఈ బాలసుందరబాబు విశాఖలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో శుక్రవారం హఠాన్మరణం చెందారు. ఈయన స్వగ్రామం రావులపాలెం. పాడేరు డివిజన్ ఈఈగా పదోన్నతిపై 2021లో అక్కడ విధుల్లో చేరారు. మరో ఐదు నెలల్లో పదవీ విరమణ చేయనున్నారు. ఈయన మృతికి అధికారులు సంతాపం తెలిపారు.

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్‌కు గాయాలు

రాజోలు: తాటిపాకలో స్తంభంపై శుక్రవారం మరమ్మతులు చేస్తుండగా ఓ వ్యక్తి విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఈ ఘటనలో ఆదుర్రు గ్రామానికి చెందిన ప్రైవేటు ఎలక్ట్రీషియన్ బండి వెంకటేశ్వరరావుకు తీవ్ర గాయాలవ్వడంతో రాజోలు ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలించారు. తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై రాజేష్‌కుమార్ తెలిపారు.

విద్యార్థులకు అభినందన

అంబాజీపేట: స్పెల్‌బీ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు కోటిపల్లి వినంప్రసాయిలాస్య (సిద్ధార్థ నగర్), అంకం షణ్ముక(కె.పెదపూడి), పేరాబత్తుల యోజిత(వాకలగరువు) ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు జోనల్ స్థాయిలో ప్రతిభ చూపటంతో వారితో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను శుక్రవారం స్థానిక వనరుల కేంద్రం వద్ద సత్కరించారు. ఎంఈవోలు మోకా ప్రకాష్, కె.వెంకటేశ్వరరావులు అభినందించారు.

శక్తిమంతంగా ఎదిగి.. సాధికారత సాధించి

నేడు జాతీయ బాలికా దినోత్సవం

– న్యూస్‌టుడే, మామిడికుదురు

ప్లకార్డులతో చిన్నారుల నినాదం

చదువు, క్రీడలు, ఉద్యోగ సాధనలో అన్నింటా పురోగతి సాధిస్తున్న బాలికల్లో సామర్థ్యాలను పెంచడం, వారు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేలా ప్రోత్సాహాన్ని ఇవ్వడం వల్ల మరింత శక్తిమంతంగా ఎదిగేందుకు దోహదం చేస్తుంది. దీనిని సాకారం చేసేందుకు, అన్నింటా వారు ముందడుగు వేసేందుకు 2008 నుంచి ఏటా జనవరి 24న బాలికా దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. ● రాజోలు నియోజకవర్గంలో 2.42 లక్షల మంది జనాభా ఉన్నారు. ఇందులో 1,21,097 మంది మహిళలు. వీరిలో 11-14 ఏళ్ల బాలికలు 3,910, 15-18 ఏళ్ల వారు 3,391, వెరసి 7,301 మంది ఉన్నారు. ● భ్రూణ హత్యలను నివారించడం, బాలికా విద్యకు మరిన్ని అవకాశాలు కల్పించడం, వారి సంక్షేమానికి, రక్షణకు ప్రత్యేక పథకాలు, చట్టాల ద్వారా ప్రభుత్వం కృషి చేస్తోంది. ● ఈ ఏడాది బాలికా దినోత్సవంలో మరింత స్ఫూర్తిని నింపేందుకు గాను 'ఉజ్వల భవిత కోసం బాలికలను శక్తిమంతం చేయడం' నినాదంతో వారిలో ఉత్తేజం నింపనున్నారు. దీనికి సంబంధించి సాధించాల్సిన లక్ష్యాలపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టి ఆ దిశగా వారిలో చైతన్యం తెచ్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనుంది.

అన్ని అంశాలపై అవగాహన

బాలికా దినోత్సవంలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థినులకు నిర్దేశించిన ప్రత్యేక అంశాలపై అవగాహన కల్పిస్తాం. వారి విద్య, ఆరోగ్యం, ఉపాధి, ఉద్యోగావకాశాలకు సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలపై చైతన్యం తీసుకొస్తాం. బాలికల భద్రతకు చేపడుతున్న పోషణ్ అభియాన్, మిషన్ వాత్సల్య, సుకన్య సమృద్ధి యోజన తదితర వాటితో వారిని అన్ని విధాల ప్రోత్సహించేందుకు కార్యక్రమాలను వివరిస్తాం. **– సీహెచ్ ఇందిర, సీడీపీవో, రాజోలు**

బాలికా పురోగతిపై ప్రత్యేకంగా దృష్టి

విద్య, ఆరోగ్యం, సంరక్షణ, వారి హక్కులకు సంబంధించి బాలికలకు పూర్తి అవగాహన కల్పించేందుకు చేస్తున్న కార్యాచరణ మంచి ఫలితాల్ని ఇస్తోంది. అన్ని రంగాల్లోనూ వారి భాగస్వామ్యం పెంచి పురోగతి సాధించేలా కృషి చేస్తున్నాం. పోషకాహారం తీసుకునేలా, ఆరోగ్యవంతంగా ఉండేలా చేస్తున్న అవగాహనతో వారిలో చైతన్యం పెరిగింది. **– ఎం.ఎ.కె. భీమారావు, జీసీడీవో, అమలాపురం**

అమలాపురం
• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

బస్సును ప్రారంభిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

నిబద్ధతతో విధులు నిర్వహించాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉద్యోగ మేళాల్లో ఎంపికైన అభ్యర్థులు విధుల పట్ల నిబద్ధత, అంకిత భావం కలిగి ఉండాలని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. తమిళనాడులోని టాటా కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను కలెక్టరేట్ నుంచి శుక్రవారం ప్రత్యేక బస్సుల్లో పంపించారు. ఏవో విశ్వేశ్వరరావు, వికాస సంస్థ ప్రతినిధులు రమేష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల రక్తదానం

రక్తదానం చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగి

అమలాపురం గ్రామీణం: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అమలాపురం ఆర్టీసీ డిపోలో జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 50 మంది ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. డిపో మేనేజర్లు డి.ఎల్.ఎన్.శర్మ, వై.వి.వి.ఎన్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేను పారదర్శకంగా జరపాలి

మాట్లాడుతున్న జేసీ నిశాంతి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో నిర్వహిస్తున్న రీసర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జేసీ నిశాంతి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ అంశాలపై రీ సర్వే ద్వారా పూర్తి స్థాయి నివేదిక తయారు చేయాలన్నారు. భూ రికార్డుల నిర్వహణ, పట్టాదారు పాసుపుస్తకాల్లో ఎటువంటి తప్పులు లేకుండా మండల స్థాయిలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డీఆర్వో కె.మాధవి మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటూ, పారదర్శకతకు పెద్ద పీట వేయాలన్నారు.

రహదారుల నిర్మాణానికి కృషి

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. రూ.7.59 కోట్లతో నిర్మించనున్న ముమ్మిడివరం-కాట్రేనికోన ఆర్అండ్‌బీ రహదారి నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అయినాపురంలో రూ.62.14 లక్షలతో నిర్మించనున్న 6 సిమెంటు రహదార్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పెద మెట్లలంకలో ఇంటింటికీ కొళాయిని ప్రారంభించారు. అనాతవరం గ్రామంలో రూ.51.58 లక్షలతో నిర్మించనున్న 7 సీసీ రహదార్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

నాటి గొప్పలు.. నేటి తిప్పలు

పాఠశాలల్లో అసంపూర్తి నిర్మాణాలతో ఇక్కట్లు

ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి..

పరిశీలన

న్యూస్‌టుడే, అల్లవరం, కాట్రేనికోన, అమలాపురం పట్టణం

● అల్లవరం మండలం దేవర్లంక ప్రాథమిక పాఠశాలను నాడు-నేడు పథకంలో ఆధునికీకరిస్తామని పూర్తిగా తొలగించి సుమారు నాలుగేళ్లు కావస్తోంది. ఇప్పటి వరకు పూర్తి చేయలేదు. గత్యంతరంలేక పాఠశాలను స్థానికంగా ఉన్న టిడ్కో భవనాల సందుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు.

● అమలాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.96 లక్షల వ్యయంతో 9 అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు పెట్టారు. ఇప్పటి వరకు రూ.26 లక్షలు మాత్రమే విడుదల చేశారు. మిగిలిన రూ.70 లక్షల నిధులు పెండింగ్‌లో ఉండటంతో నిర్మాణం మధ్యలోనే నిలిచింది.

● అమలాపురం పట్టణంలో పలు ప్రభుత్వ పాఠశాల్లో నాడు-నేడు పనులునిధుల లేమి కారణంగా నిలిచిపోయాయి. ఇసుక, ఇటుకలు ఎక్కడికక్కడ వదిలేశారు. జడ్పీ బాలుర పాఠశాలలో నిర్మాణ భవనం వద్ద పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంది. జడ్పీ బాలికల పాఠశాలలో ఇటుకలు ప్రమాదకరంగా ఉన్నాయి.

పదో తరగతి విద్యార్థినుల పక్కనే ప్రమాదకరంగా ఇటుకలు

నాడు- నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు సమూలంగా మారుస్తామని గొప్పలు చెప్పిన గత వైకాపా ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి విద్యార్థులకు ఇక్కట్లనే మిగిల్చింది. అప్పటికే ఉన్న గదులను తొలగించి తర్వాత నిర్మాణాలను అసంపూర్తిగా వదిలేశారు. దీంతో ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ప్రమాదాలకు గురవుతున్నారు. అమలాపురం డివిజన్ వ్యాప్తంగా గత ప్రభుత్వం హయాంలో నాడు-నేడు పథకంలో పనులు ప్రారంభించారు. ప్రతి పాఠశాలలో అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. మొండి గోడలు, పునాదుల గుంతలు, పిల్లర్లు, ఇనుప చువ్వలు దర్శనమిస్తున్నాయి. అలాంటిచోట్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల పరిధిలో నాడు-నేడు పథకం రెండో విడతలో భాగంగా 198 పనులు మంజూరయ్యాయి. వీటికి రూ.33.71 కోట్లు మంజూరు చేశారు. ఇప్పటి వరకు రూ.24.10 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.

వివరాలు ఇవీ.. (రూ. కోట్లలో..)

నియోజకవర్గం	పనులు	నిధులు	ఖర్చు చేసింది
అమలాపురం	102	18.50	13.10
ముమ్మిడివరం	96	15.21	11.00

చెయ్యేరు అగ్రహారంలో తుప్పుపట్టిన ఇనుప ఊచలు

ఇనుప ఊచలతో వదిలేసి..

కాట్రేనికోన మండలంలో నాడు-నేడు పనులు జరిగిన కొన్ని పాఠశాలల్లో ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయి. గచ్చకాయలపోర, చెయ్యేరు అగ్రహారం ప్రాథమిక పాఠశాలల ఆవరణల్లో కంకర, ఇనుక ఊచలు ఉన్నాయి. పిల్లలు ఆడుకునే క్రమంలో పడితే గాయాలపాలయ్యే ప్రమాదం ఉంది. సాపేవారి పల్లి,

సాపేవారిపల్లి జడ్పీపాఠశాల ఆవరణలో నిర్మాణంలో నిలిచిన భవనం

గచ్చకాయలపోర జడ్పీఉన్నత పాఠశాల వద్ద అదనపు తరగతుల నిమిత్తం మొదలుపెట్టిన అదనపు తరగతుల భవనాలు పునాది దశ దాటలేదు. ఇక్కడా ఊచలు తుప్పుపట్టి ప్రమాదకరంగా ఉన్నాయి. గచ్చకాయలపోరలో జడ్పీపాఠశాల భవనం స్లాబ్ పెచ్చులూడుతుంది. కాట్రేనికోనలోని రాజానగరం, సత్తెమ్మచెట్టు, దొంతికుర్రు, చెయ్యేరులో రాయుడుపాలెం ప్రాథమిక పాఠశాలల చెంతన పాడైన పాత షెడ్లు ఉన్నాయి.

నేతాజీ ధైర్యసాహసాలకు ప్రతీక

రామచంద్రపురంలో నివాళి అర్పిస్తున్న మంత్రి సుభాష్

రామచంద్రపురం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సంగ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపించిన ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మంత్రి రామచంద్రపురం శివాలయం వీధిలోని నేతాజీ విగ్రహానికి నివాళులర్పించారు. అక్కల రిష్వంత్‌రాయ్, పోలిశెట్టి చంద్రశేఖర్, కడియాల రాఘవన్, తదితరులు పాల్గొన్నారు.

● రామచంద్రపురం శివాలయం ఎదుట నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళి అర్పించారు. రామచంద్రపురం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పిల్లి మురళి, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● రామచంద్రపురం పోలీస్‌స్టేషన్‌లో ఎస్.ఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు.

అమలాపురం పట్టణం: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని సీపీఐ నాయకుడు కె.సత్తిబాబు ఆధ్వర్యంలో అమలాపురం నారాయణపేటలో నిర్వహించారు. అమలాపురంలో మహిళా వాకర్స్ హెల్త్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు యర్రమిల్లి అనంతలక్ష్మి, కార్యదర్శి గోటేటి లక్ష్మి పాల్గొన్నారు.

లోకేశ్ పుట్టినరోజు వేడుకల్లో సేవా కార్యక్రమాలు

అమలాపురం పట్టణం న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ యువతకు ఉపాధి కల్పించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా అమలాపురంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. హౌసింగ్‌బోర్డుకాలనీ తెదేపా కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం లోకేశ్ చిత్రపటంతో ఉన్న భారీ కేకు కోశారు. తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చెరుకూరి సాయిరామ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు సుమారు 3వేల ఆల్‌ఇన్‌వన్ స్టడీ మెటీరియల్(పుస్తకాలు) అందజేశారు. అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, పెచ్చెట్టి విజయలక్ష్మి పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం వద్ద ఎమ్మెల్యే ఆనందరావు, కూటమి నాయకులు

అమలాపురం గ్రామీణం: బండారులంక పంచాయతీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. పేరూరులో డీసీఎంఎస్ ఛైర్మన్ చంద్రమౌళి నివాసంలో లోకేశ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు.

రామచంద్రపురం: బాలా త్రిపుర సుందరీ సమేత అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం, మంత్రి సుభాష్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏరియా ఆసుపత్రిలో మంత్రి సుభాష్ చేతుల మీదుగా రోగులకు 200 దుప్పట్లు పంపిణీ చేశారు. ● లోకేశ్ ఖ్యాతిని ఇనుమడింపజేస్తూ ప్రత్యేకంగా రచించిన పాటను మంత్రి సుభాష్, కూటమి పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరణ చేశారు. ● ముమ్మిడివరంలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఓగూరి భాగ్యశ్రీ, చెల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఐ.పోలవరం: ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. టి.కొత్తపల్లి సామాజిక ఆసుపత్రిలో రోగులకు ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పండ్లు అందించారు. సాగిరాజు సూరిబాబు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718 , ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

శ్మశాన వాటికలో తుప్పల తొలగింపు

స్పందనకు సందేశం

కాట్రేనికోన: కాట్రేనికోనలోని జిళ్లెలవారిపేటలో ఏపుగా పెరిగిపోయిన తుప్పల తొలగింపు పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టారు. ఇక్కడ శ్మశాన వాటికలో ఏపుగా తుప్పలు పెరగడంతో అంత్యక్రియలకు ప్రజలు ఇబ్బంది పడేవారు. సర్పంచి గంటి సుధాకర్ దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లగా ఆయన స్పందించి ఇక్కడ తుప్పలు తొలగించారు.

పుష్కరాల ఏర్పాట్లు ప్రారంభించాలి

సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం కలెక్టరేట్: గోదావరి పుష్కరాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఇప్పటి నుంచే ప్రారంభించాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. పుష్కర ఘాట్ల అభివృద్ధి, అనుసంధాన రోడ్ల నిర్మాణం, పుణ్యస్నానాలకు వచ్చే భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లకు సంబంధించిన అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. గత పుష్కరాలకు దొర్లిన తప్పులను సరి చేసుకుంటూ, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఘాట్ల సంఖ్య పెంపునకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. జేసీ నిశాంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృశ్య సమావేశం ద్వారా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించి 2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

ప్రజాస్వామ్యంలో ఓటుకు ప్రాధాన్యం

పామర్రు, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని భావి భారత పౌరులుగా ఎదుగుతున్న మీరంతా ఓటు విలువపై అవగాహన కల్పించుకోవాలని మండల తహసీల్దార్ శ్రీరామప్రసాద్ తెలిపారు. మండలకేంద్రం కె.గంగవరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఓటర్ల దినోత్సవం సందర్భంగా ముందస్తు అవగాహన సభ నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ కలిసి మానవహారంగా ఏర్పడి ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ సభకు ప్రధానోపాధ్యాయులు గిరిజాల వెంకట సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

కాట్రేనికోన: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని కాట్రేనికోన జడ్పీఉన్నత పాఠశాలలో తహసీల్దార్ రవికిరణ్, ఎంపీడీవో రాజేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు, విశిష్టతను తెలిపి విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఎంఈవో వెంకటరమణ, రేఖపల్లి అంబ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను శుక్రవారం అందజేశారు. 168 మందికి రూ.1.05 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆనందరావు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

అమలాపురం గ్రామీణం: రహదారి భద్రతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ అన్నారు. ఈదరపల్లిలోని అక్షిత డిగ్రీ కళాశాలలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు.

పాఠశాలలో విద్యార్థుల స్వచ్ఛభారత్

యానాం: సావిత్రినగర్‌లోని సుబ్రహ్మణ్య భారతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శుక్రవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. స్పెషల్ క్యాంప్‌లో భాగంగా పాఠశాల పరిసరాలను శుభ్రపరిచారు. గ్రామీణ ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే అనర్థాల గురించి వివరించేందుకు ర్యాలీ నిర్వహించారు. విద్యాశాఖాధికారి లక్ష్మణకుమార్, ప్రధానోపాధ్యాయిని [illegible], వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తాతారావు పాల్గొన్నారు.

యానాంలో పరాక్రమ దివస్

నేతాజీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న అధికారులు

యానాం: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ దివస్‌గా యానాంలో శుక్రవారం నిర్వహించారు. స్థానిక [illegible] సెంటర్‌లోని నేతాజీ విగ్రహానికి పరిపాలనాధికారి అంకితకుమార్ [illegible] పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రభుత్వ ఐటీఐలో మై భారత్ యానాం శాఖ యువజనాధికారి టి.గోపి ఆధ్వర్యంలో నేతాజీ జయంతి జరిగింది. సుభాష్ చంద్రబోస్ దేశం కోసం చేసిన సేవల గురించి ప్రిన్సిపల్ [illegible] కృష్ణమూర్తి వివరించారు.

సరస్వతీదేవీ.. నమోస్తుతే..

పామర్రు, న్యూస్‌టుడే: కె.గంగవరం మండలంలోని గ్రామాల్లో శుక్రవారం సరస్వతీదేవి పుట్టినరోజును వసంతపంచమిగా భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. కోటిపల్లి విజ్ఞానభారతిలో 25 మంది పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. పలకలు, బలపాలు, పుస్తకాలు పంపిణీ చేశారు. [illegible] తదితరులు పాల్గొన్నారు. పామర్రు, సత్యవాడ ఉన్నత పాఠశాలల్లో సరస్వతీదేవికి ఉపాధ్యాయులు విద్యార్థులచేత పూజలు చేయించారు.

ద్రాక్షారామ సూర్య పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

యానాం: శ్రీపంచమి సందర్భంగా స్థానిక గోపాల్‌నగర్లోని సరస్వతీదేవి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు మాధవభొట్ల ప్రభాకరశర్మ ఆధ్వర్యంలో దంపతులతో సరస్వతి హోమం చేసి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

ద్రాక్షారామ: వసంత పంచమిని పురస్కరించుకొని రామచంద్రపురం మండలం తోటపేట(ద్రాక్షారామ) సూర్య ఉన్నత పాఠశాలలో శుక్రవారం సరస్వతీ పూజను నిర్వహించారు. 30 మంది చిన్నారులతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.

రామచంద్రపురం: రామచంద్రపురం ప్రధాన రోడ్డు జ్ఞాన సరస్వతి అమ్మవారికి వసంత పంచమి సందర్భంగా వందలాది పెన్నులతో ప్రత్యేక పూజలు జరిగాయి.

ఐ.పోలవరం: వసంత పంచమి పురస్కరించుకుని మురమళ్ల, కేశనకుర్రు గ్రామాల్లోని సరస్వతీదేవి ఆలయాల్లో ప్రత్యేకపూజలు జరిగాయి. పెన్నులతో సరస్వతీదేవిని అభిషేకించి విద్యార్థులకు పంచిపెట్టారు.

బాలిక చదువు ఇంటికి వెలుగు

అంజి గీసిన చిత్రం

జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాట్రేనికోనకు చెందిన చిత్రకారుడు అంజి గీసిన చిత్రం ఆకట్టుకుంది. బాలికలు ఉన్నత చదువుల చదివేలా ప్రభుత్వాలు, సమాజం, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆశిస్తూ ఈ చిత్రం గీశానని అంజి తెలిపారు. - న్యూస్‌టుడే, కాట్రేనికోన

ఉపాధి పథకాన్ని కొనసాగించాలి

అల్లవరం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కొత్త చట్టాన్ని తక్షణం రద్దు చేయాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం తుమ్మలపల్లి, మర్రిచెరువు ప్రాంతాల్లో ఉపాధి వేతనదారులతో సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 12న నిర్వహించే దేశ వ్యాప్త స్తంభనను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ప్రచార పత్రికను ఆవిష్కరించారు.

డి.రావులపాలెం సర్పంచిగా సత్యనారాయణ

అల్లవరం, న్యూస్‌టుడే: డి.రావులపాలెం సర్పంచిగా కొల్లా సత్యనారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సర్పంచి ఉండ్రు భగవాన్ దాస్ రహదారి ప్రమాదంలో మృతి చెందడంతో ఉప సర్పంచిగా ఉన్న సత్యనారాయణకు పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించారు.

ఈ-పంట నమోదు వేగవంతం చేయాలి

ఉప్పలగుప్తం: ఈ-పంట నమోదు వేగవంతంగా చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం.వెంకటరామారావు సూచించారు. టి.చల్లపల్లిలో ఈ-పంట నమోదు ప్రక్రియను శుక్రవారం పరిశీలించారు. మండలంలో 5080 ఎకరాల్లో వరిపంట నాట్లు పూర్తి కాగా.. 1310 ఎకరాల్లో మాత్రమే ఈ-పంట నమోదు పూర్తయిందన్నారు.

ఉచిత నేత్రవైద్య శిబిరం

ముమ్మిడివరం: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం వేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో అమెరికాకు చెందిన ఓబెల్ ఫౌండేషన్ ఛైర్మన్ డా.భూపతిరాజు పందేటి సౌజన్యంతో పెన్మత్స చిట్టిరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం

ముమ్మిడివరం: ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఏఈఆర్ఓ, కమిషనర్ పి.రవివర్మ అధ్యక్షతన శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రజలు, కౌన్సిల్ సభ్యులు, బీఎల్ఓలు, సచివాలయ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

అమలాపురం పట్టణం: అమలాపురం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. డీఈ సత్యనారాయణ, టీపీఎస్ రాణి సంయుక్త, బండి వీరన్న పాల్గొన్నారు.

తెదేపా నాయకులతో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

ప్రజా సమస్యలే ప్రధాన అజెండా: సుభాష్

రామచంద్రపురం: ప్రజా సమస్యలే ప్రధాన అజెండా తెలుగుదేశం పార్టీ నాయకులు పనిచేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి సుభాష్ శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

అమలాపురం పట్టణం: కార్మిక వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జాతీయ సభ్యుడు తోకల ప్రసాద్ పిలుపునిచ్చారు. అమలాపురం సరసీవీ రామన్ పాఠశాలలో ఏఐటీయూసీ నాయకుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఫిబ్రవరి 27, 28 తేదీల్లో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జిల్లా మహాసభలు జరుగుతాయన్నారు.

చిరు వ్యాపారులకు అండగా ప్రభుత్వం

అమలాపురం పట్టణం: చిరు వ్యాపారులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్ష్యమని, వీధి వ్యాపారులకు ఆత్మనిర్భర్ నిధి పథకం కింద వడ్డీలేని రుణాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. అమలాపురం తెదేపా కార్యాలయంలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజరు సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో ఆత్మనిర్భర్ నిధి పథకం 2.0 కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చెరుకూరి సాయిరామ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి రూ.73 లక్షలు రుణాల చెక్కును అందజేశారు. అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా తెలుగు మహిళాధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, ఎం.పూర్ణిమ పాల్గొన్నారు.

క్రమశిక్షణ, పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించాలి

పామర్రు: పదోతరగతి విద్యార్థులందరూ ఉపాధ్యాయులు చెప్పినవి ఆకళింపు చేసుకుంటూ, విద్యాశాఖ ఇచ్చిన వంద రోజుల ప్రణాళికను అనుసరిస్తూ క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఉపవిద్యాశాఖాధికారి పి.వి.రామలక్ష్మణమూర్తి అన్నారు. ఆయన శుక్రవారం కె.గంగవరం మండలంలోని సత్యవాడ, కె.గంగవరం, సుందరపల్లి, ఉన్నత పాఠశాలలను సందర్శించారు. కె.గంగవరంలో దస్త్రాలను పరిశీలించారు. పదోతరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఎంఈవో చోడిశెట్టి ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు జి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం, ఎస్ఆర్‌కే సత్యారామ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

నీ ఆకస్మిక మృతి మాకు తీరనిలోటు.
నీ జ్ఞాపకాలు ఎప్పటికీ మాతోనే ఉంటాయి.
నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ., బాధాతప్త హృదయాలతో...
కుటుంబసభ్యులు
శ్రీ సలాది ఆదిమణికంఠ (బాబి)
పల్లంకుర్రు
జననం: 30-07-1987 మరణం: 13-01-2026
పెద్దకార్యం: ది.24-01-2026 శనివారం, పల్లంకుర్రులో మా స్వగృహమునందు జరుగును.

అమృతమూర్తికి
అశ్రునివాళి

3 దశాబ్దాలపాటు శ్రీ కళా వెంకట్రావు కో-ఆపరేటివ్ సొసైటీకి అధ్యక్షులుగా ఉండి ఎందరికో మార్గదర్శిగా నిలిచిన మహోన్నతవ్యక్తి, మా కుటుంబ పెద్ద మా నాన్న గారు
శ్రీ గోకరకొండ విజయరామారావు గారి
మృతికి చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
కీ.శే. శ్రీ గోకరకొండ విజయరామారావు గారు
Ex. ఛైర్మన్: శ్రీ కళా వెంకట్రావు కో-ఆపరేటివ్ సొసైటీ, అమలాపురం
జననం: 23-12-1947 మరణం: 14-01-2026
భార్య: గోకరకొండ శేషవేణి (లేటు)
కుమారులు: / కోడళ్లు:
డా॥ గోకరకొండ శ్రీనివాసబసవయ్య (USA) - సంతోషి మల్లిక
గోకరకొండ లక్ష్మీకాంత్ (శ్రీకాంత్) - లక్ష్మీచైతన్య
గోకరకొండ ఫణిధర్ - విజయలక్ష్మి (రోజ)
మనుమలు, మనుమరాండ్రు: యశ్వంత్, హేమ జయని, యతిన్, సంజయ్ రాయలు, విక్రమ్ రాయలు.
పెద్దకార్యం: ది.24-01-2026 శనివారం అమలాపురంలో డా॥ బసవయ్యనాయుడు వీధిలో మా స్వగృహమునందు జరుగును.

బాస్కెట్‌బాల్ పోటీల్లో విజేతగా తూర్పుగోదావరి

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో గురువారం నుంచి శుక్రవారం రాత్రి వరకు జరిగిన శ్రీమతి గన్నమని భానుమతి మెమోరియల్ 2వ త్రీ అండ్ త్రీ ఆంధ్రప్రదేశ్ సీనియర్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్ షిప్ బాస్కెట్‌బాల్ పోటీల్లో పురుషుల, మహిళల విభాగాల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జట్లు విజేతగా నిలిచాయి. మొత్తం 13 జిల్లాల నుంచి పురుషుల జట్లు, 11 జిల్లాల నుంచి మహిళల జట్లు ఈ పోటీల్లో తలపడ్డాయి. పురుషుల విభాగంలో రన్నర్స్‌గా అనంతపురం జట్టు, 3వ స్థానంలో చిత్తూరు జట్టు, మహిళల విభాగంలో రన్నర్స్‌గా విశాఖపట్నం, మూడవ స్థానంలో కృష్ణా బాస్కెట్‌బాల్ జట్లు నిలిచాయి.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పురుషుల జట్టుకు బహుమతి ఇస్తున్న ప్రముఖులు

ఈ విజేతలకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి, నాయుడు, కొండపల్లి రవికుమార్, డా.కోట సతీష్‌కుమార్, దుర్గారావు, బీఎస్ఎస్ శాస్త్రి తదితరులు జ్ఞాపికలు అందజేశారు. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఎంపికైన ఆంధ్రప్రదేశ్ పురుషుల, మహిళల జట్లుకు శిక్షణా క్యాంపు రామచంద్రపురంలోనే కొనసాగుతుందని చక్రవర్తి తెలిపారు. వీరు ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు దిల్లీలో జరిగే 5వ ఆల్‌ఇండియా త్రీ అండ్ త్రీ ఛాంపియన్ షిప్ బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొనున్నారు.

(c) eenadu

పుష్కర కాలం గుర్తుండేలా..!

● శాశ్వత ప్రాతిపదికన పనులు

● యంత్రాంగానికి ముఖ్యమంత్రి దిశానిర్దేశం

ఈనాడు రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: మరో 516 రోజుల్లో (వచ్చే ఏడాది జూన్ 26 నుంచి) గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పనుల ప్రతిపాదనలు, చేపట్టాల్సిన కార్యాచరణపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరు జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం సమీక్షించి పలు సూచనలు చేశారు. చేపట్టే పనులపై ప్రత్యేకాధికారి వీరపాండ్యన్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో వివరించారు. ఈ నెలాఖరులోగా సమన్వయకమిటీ సమావేశం నిర్వహించాల్సి ఉంది. వీటిపై ప్రతి నెలా సమీక్షించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

పుష్కర ఘాట్ అభివృద్ధి నమూనా చిత్రం

పురాణ ప్రాముఖ్య ఘాట్‌లుగా గుర్తించినవి

తూర్పుగోదావరి : రాజమహేంద్రవరంలో పుష్కరాల రేవు, కోటిలింగాలు, సరస్వతి, గౌతమి, కొవ్వూరు, నిడదవోలు, సీతానగరం, మండపేట. **కోనసీమ (వశిష్ఠ గోదారి)** : (గౌతమీ గోదారి): కపిలేశ్వరపురం, ఆలమూరు, రావులపాలెం ఘాట్ కోటిపల్లి, ర్యాలీ, అమలాపురం, అంతర్వేది (సంగమం) **పోలవరం జిల్లా:** పాపికొండలు, కూనవరం సంగమం, ఎటపాక

ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా..

● పుష్కర ఘాట్‌లను ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా గోదావరి తీరాన్ని ఆనుకొని, అవకాశం ఉన్న ప్రతీ చోటా వీటిని విస్తరించనున్నారు. ధవళేశ్వరం నుంచి సుమారు 44 కి.మీ మేర శాశ్వత ప్రాతిపదికన వీటిని ఏర్పాటు చేస్తారు. ప్రతీ ఘాట్‌కు పుష్కర ఘాట్‌గా నామకరణం చేయనున్నారు.

● నిడదవోలులో నూతనంగా పుష్కర వనాల పేరుతో తీర్చిదిద్దనున్నారు. అక్కడే పుష్కర స్పోర్ట్స్ హబ్ ఏర్పాటు చేస్తున్నారు.

అంచనాలకు అనుగుణంగా...

✦ పూర్వ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో 297 ఘాట్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పోలవరం 14, తూర్పుగోదావరి 102, కాకినాడ 6, కోనసీమ 175 చొప్పున ఘాట్‌లు అవసరమని వివరించారు. ✦ సుమారు రూ.1411.86 కోట్లతో 2571 పనులు చేసినట్లు పేర్కొన్నారు. ✦ గత పుష్కరాల్లో అమావాస్య తదితర ప్రత్యేక రోజుల్లో రోజుకు 58.26 లక్షల మంది పుణ్యస్నానాలు చేయగా, వచ్చే పుష్కరాల మొదటి, చివరి రోజు, వారాంతాలు, అమావాస్య ప్రత్యేక రోజుల్లో కోటి మంది పుణ్యస్నానాలు చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ✦ రాజమహేంద్రవరంలో ఒక మోడల్ ఘాట్ (ఆదర్శ స్నాన ఘట్టం) నిర్మాణానికి అనుమతులు కోరారు.

గోదావరి పరివాహక ప్రాంత విస్తరణకే రూ.1500 కోట్లు..?

పుష్కరాల పేరుతో గోదావరి పరివాహక ప్రాంతాన్ని శాశ్వత ప్రాతిపదికన విస్తరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీని కోసం ముందుగా దాదాపు రూ. 1500 కోట్ల విడుదలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు.

వీఐపీల కోసం ప్రత్యేకంగా..

ప్రముఖుల తాకిడిని తగ్గించడానికి గామన్ బ్రిడ్జి వద్ద రెండు వీఐపీ ఘాట్‌లు నిర్మిస్తారు. పుష్కర నగరాలు, రవాణా, వసతి సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లపై మరోసారి సమావేశంలో చర్చించి నిర్ణయించనున్నారు. దీని కోసం బడ్జెట్ ప్రత్యేకంగా కేటాయిస్తారు.

కృత్రిమ మేధ సాయంతో రద్దీ నియంత్రణ

ప్రయాగరాజ్ కుంభమేళాలో రద్దీ నియంత్రణలో కీలకంగా వ్యవహరించిన కృత్రిమ మేధ సాంకేతికతను వినియోగించనున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 63 రద్దీ ఘాట్‌లను గుర్తించగా, అక్కడ ఏఐ టెక్నాలజీ పోల్స్‌ను ఏర్పాటు చేస్తారు.

విమానాశ్రయంలో అప్రమత్తం

కోరుకొండ: రాజమహేంద్రవరం విమానాశ్రయంలో శుక్రవారం నుంచి రెడ్ అలర్ట్ ప్రకటించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెలాఖరు వరకు ఆంక్షలు విధించారు. ప్రయాణికుల రాకపోకలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. అనుమానితులను ఆరా తీసి, వాహనాల రాకపోకలనూ పరిశీలించనున్నారు. విమానాశ్రయం చుట్టూ గస్తీ పెంచారు.

వీణాపాణికి ప్రణామం

రాజమహేంద్రవరంలో శ్రీజ్ఞాన సరస్వతీ పీఠంలో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సందడి చేశారు. - న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం: 12-09-1942

మరణం: 13-01-2026

కీ॥శే॥ యాగలపాటి వెంకట దొరయ్య గారు
వైస్‌ప్రెసిడెంట్: బెవరేజ్ డివిజన్ శ్రీ సర్వారాయ షుగర్స్ లిమిటెడ్
రాజమహేంద్రవరం

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, మా అందరికీ ప్రేమానురాగాలను పంచి, అందరినీ చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించే మహోన్నత వ్యక్తి కీ॥శే॥ యాగలపాటి వెంకట దొరయ్య గారి మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య : యాగలపాటి అమ్మాజి
కుమారులు : యాగలపాటి శ్రీనివాస రావు — కోడళ్లు : చరిత ప్రియ
యాగలపాటి కనక విజయ భాస్కర్ - : కృష్ణ తులసి
కుమార్తె : ఆరుమిల్లి అనంతలక్ష్మి సత్యవతి — అల్లుడు : వెంకటేశ్వరరావు
మనుమలు : వెంకట దొరయ్య, అభిరామ్ సాయి
మనుమరాండ్రు : శ్రీ రాజ రాజేశ్వరి - ఇంద్రసాయి పట్టాభిరామ్, రాధిక, సాహిత్య, శ్రియ
మునిమనుమడు : గీత్ వెంకటసాయి మరియు కుటుంబసభ్యులు

పెద్దకార్యం : ది.26-01-2026 సోమవారం, OAK రెసిడెన్సి, తిలక్‌రోడ్, రాజమహేంద్రవరం నందు జరుగును. Cell : 98496 97659, 94408 92902

వికాసం కొలువుకు సోపానం..!

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

నిరుద్యోగ యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది. 'వికాస' ఆధ్వర్యంలో ఉద్యోగ మేళాలు నిర్వహించి వివిధ కంపెనీలు, సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 5,125 మంది కొలువులు పొందారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో 23,300 మంది నిరుద్యోగులకు ఉపాధి చూపాలన్న లక్ష్యంతో ప్రణాళిక రూపొందించారు. ఇప్పటి వరకు వికాసతో అనుసంధానమైన 180 సంస్థలతోపాటు ఈ సంవత్సరం టీసీఎస్, టెక్ మహీంద్రా, విప్రో, స్మార్ట్ ట్రెయిన్ వంటి సంస్థలు సైతం ముందుకొచ్చాయి. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయం వద్ద కనీసం అయిదు సంస్థలతో మినీ ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నారు.

హోసూరుకు బయలుదేరుతున్న బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్

తర్ఫీదు ఇచ్చి.. ఉపాధితో చూపి..

✤ డీడీయూజీకేవై శిక్షణ ద్వారా ఇప్పటి వరకు 13 బ్యాచ్‌లలో 449 మందికి శిక్షణ ఇచ్చారు. 425 మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. త్వరలో మరో వెయ్యి మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పనకు ఏర్పాట్లు చేస్తున్నారు. ✤ టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్‌కాన్ సహకారంతో పది వేల మంది నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి చూపనున్నారు.

టాటా ఎలక్ట్రానిక్స్‌లో 57 మందికి ఉద్యోగాలు

కర్ణాటక రాష్ట్రం హోసూరు ప్రాంతంలోని టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలో మొబైల్ ఆపరేటర్ ఉద్యోగాలకు జిల్లాకు చెందిన 57 మంది యువతులు ఎంపికయ్యారు. వీరంతా రెండు ప్రత్యేక బస్సుల్లో హోసూరుకు బయలుదేరారు. ఈ బస్సులను శుక్రవారం ఇన్‌ఛార్జి కలెక్టర్ వై.మేఘాస్వరూప్ జెండా ఊపి ప్రారంభించారు.

రక్తదానం చేస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు బీవీఆర్ చౌదరి చిత్రంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి తదితరులు

లోకేశ్ పుట్టినరోజు వేడుకల్లో రక్తదానం

కోరుకొండ: మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం బూరుగుపూడి గేటు వద్ద తెదేపా కార్యాలయంలో నిర్వహించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు, రుడా ఛైర్మన్ బీవీఆర్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది రక్తదానం చేశారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, గోరంట్ల రవిరామ్ రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందించారు.

అప్పులిచ్చి.. తిప్పలు

నాడు హామీ పత్రాలు లేకుండానే డీసీసీబీ రుణాలిచ్చేసిన వైనం

ఈనాడు, కాకినాడ: వైకాపా హయాంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నుంచి బలవంతంగా ప్రభుత్వ పథకాలకు రుణాలు ఇప్పించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 53 డీసీసీబీ బ్రాంచిల ద్వారా సుమారు రూ.42 కోట్లను ఇలా అందజేశారు. వాటిలో చాలావరకు రుణ గ్రహీతల పూచీకత్తు లేకుండానే ఇచ్చేయడం గమనార్హం. బ్యాంకర్లు వెళ్లి అడిగినా తిప్పి పంపిస్తున్నారు.

ఇవీ ఉదాహరణలు.. ● నాగమల్లితోట డీసీసీబీ బ్రాంచి పరిధిలో ఫిష్ ఆంధ్రా, టిడ్కో రుణాలకు పత్రాలు, కేవైసీ లేకుండానే రుణాలిచ్చేశారు. బ్యాంకు మేనేజర్ సంతకాలు లేకుండానే ఖాతాలకు జమ చేశారు. ● ఆలమూరు, అల్లవరం, అనపర్తి, అంగర, ఆత్రేయపురం, ద్రాక్షరామం, గండేపల్లి, జగ్గంపేట, కడియం, కాట్రేనికోన, కొత్తపేట, మలికిపురం, మురమళ్ల, పి.గన్నవరం, పెదపూడి, పెద్దాపురం, పిఠాపురం ఇలా అన్ని డీసీసీబీ బ్రాంచిల్లోను కస్టమ్ హైరింగ్ కేంద్రాలకు (సీహెచ్‌సీ) రుణాలివ్వడంలో నిబంధనలు పాటించలేదు.

బ్రాంచిల నుంచి ఇచ్చిన రుణాల వివరాలు

రుణ అంశం	రూ.కోట్లలో
పాలవెల్లువ	7.22
కస్టమ్ హైరింగ్ సెంటర్లు	30.61
జగనన్న తోడు	0.67
ఫిష్ ఆంధ్రా	3.41

నిర్వహణలోనూ నిర్లక్ష్యం..

డీసీసీబీ బ్రాంచిల నిర్వహణలో లోపాలను ఆడిట్ బృందం గుర్తించింది. సీసీ కెమేరాల ఫుటేజీలు 90 రోజుల పాటు నిక్షిప్తం అయ్యే సదుపాయం ఎక్కడా లేదు. బంగారు రుణాల మదింపునకు అప్రైజర్ల నియామకంలో ప్రమాణాలు పాటించలేదు. 'రుణాలను వాయిదాలు మీరకుండా రికవరీ చేయడంపై దృష్టిసారిస్తున్నాం. ఆడిట్‌లో గుర్తించిన లోపాలను సరిదిద్దేలా చర్యలు తీసుకున్నాం.' అని డీసీసీబీ సీఈవో ప్రవీణ్‌కుమార్ అన్నారు.

మాదిగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు మాదిగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (24 జనవరి 2026, శనివారం), రేపు (25 జనవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

బాలికల భవితకు భరోసా..!

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

నేడు జాతీయ బాలికా దినోత్సవం

మరింత మెరుగైన రేపటి భవితవ్యం కోసం ఆడ పిల్లలకు సాధికారత అవసరం. వారి సంరక్షణలో భాగమైన హక్కులు, విద్య, పోషకాహారం, ఆరోగ్యం వంటి అంశాల్లో ఇప్పటికీ చిన్న చూపు కనిపిస్తోంది. పుట్టబోయేది ఆడ బిడ్డ అని తెలియగానే భ్రూణ హత్యలు, పుట్టిన తర్వాత అనేక అంక్షలు ఎదురవుతూనే ఉన్నాయి. బాలికలు ఎదుర్కొంటున్న వివక్షను తొలగించి సమాన అవకాశాలతో సామాజికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2008 నుంచి జాతీయ బాలికా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఒక అమ్మాయి శక్తిమంతమైతే ఆ కుటుంబం, సమాజం తద్వారా దేశమంతా శక్తిమంతం కానుందని భావన.

బాలిక హక్కులపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి

ఏటా ఓ ఇతివృత్తంతో..

బాలికల పక్షాన ఏటా ఒక ఇతివృత్తంతో అవగాహన, ప్రచార ప్రణాళిక అమలవుతోంది. 2024లో 'భవిష్యత్తు కోసం బాలికల దృక్పథం, 2025లో 'బాలికల సాధికారత.. భారతదేశ సాధికారత' ఇతివృత్తాలను ఇచ్చారు. ఈ ఏడాది 'ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలకు సాధికారత' అనే అంశాన్ని ప్రకటించారు.

లక్ష్యాలను నిర్దేశించి..

● బాలికలకు విద్య, ఆరోగ్యం, పోషకాహార ప్రాముఖ్యతను తెలియపర్చాలి.
● విద్య, ఉపాధిలో బాలురతో సమాన అవకాశాలు కల్పించాలి.
● లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, లింగ వివక్షకు వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశం.

ఈ నంబర్లలో సమాచారం ఇవ్వొచ్చు..

బాలల హక్కులకు భంగం కలిగినా, బాల్య వివాహాలు చేసినా **1098.** అత్యవసర స్థితిలో **112,** మహిళల రక్షణ కోసం **181.** టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతారు.

తూర్పుగోదావరి జిల్లాలో..

● జిల్లాలో ఐసీడీఎస్ శాఖకు సంబంధించి ఏడు ప్రాజెక్టులు ఉన్నాయి. వీటి పరిధిలో నమోదైన కిశోర బాలికలు (11 నుంచి 19 ఏళ్లలోపు) 20,440 మంది ఉన్నారు. వీరిని 1869 బృందాలుగా విభజించారు. ● మిషన్ వాత్సల్య పథకం ద్వారా 344 మంది ప్రభుత్వం ద్వారా ఆర్థిక లబ్ధి పొందుతున్నారు. ● గతేడాది నవంబరు 27 నుంచి మార్చి 8వ తేదీ వరకు 'బాల్య వివాహ ముక్తభారత్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బాల్యవివాహాల నిరోధం, లైంగిక వేధింపుల నియంత్రణ, చట్టపరమైన చర్యలు, సాధికారత సంకల్పంతో జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

106 బాల్య వివాహాలకు అడ్డుకట్ట..

● 2024లో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు 60 చోట్ల నుంచి సమాచారం రాగా 53 వివాహాలను ప్రత్యేక బృందాలు ఆపించాయి. అప్పటికే జరిగిన ఏడు వివాహాలపై కేసులు నమోదయ్యాయి.

● 2025లో 55 బాల్య వివాహాలపై ఫిర్యాదు అందగా వాటిలో 53 నిలిపివేశారు. జరిగిన రెండు వివాహాలపై కేసులు పెట్టారు.

అవగాహనతోనే సాధికారత..

బాలికల హక్కులు, బాల్య వివాహాలు, అక్రమ రవాణా, పోక్సో బాలికా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నాం. బాలికా సాధికారత సంకల్పాన్ని నెరవేర్చేందుకు సమన్వయం అవసరం. వ్యక్తిగత శుభ్రత, మంచి, చెడు రకాల స్పర్శ, వేధింపులపై చైతన్యపరుస్తున్నాం.

- టి.శ్రీదేవి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్

27న ఈపీఎఫ్‌వో 'నిధి ఆప్‌కే నికట్'

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని ఆయా జిల్లాల్లో 'నిధి ఆప్‌కే నికట్'ను ఈ నెల 27న నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ రాధానాథ్ పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి అనపర్తిలోని జీబీఆర్ విద్యాసంస్థ వద్ద ఉదయం 9 గంటల నుంచి నికట్ జరుగుతుందన్నారు. మురమళ్లలోని వీరేశ్వరస్వామి ఆలయం (డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా), పిఠాపురం మున్సిపాలిటీ (కాకినాడ జిల్లా) యనమదుర్రులోని అశ్విని షిషరీస్ ప్రైవేట్ లిమిటెడ్ (పశ్చిమ గోదావరి జిల్లా), తుపాకులగూడెంలోని ఠాగూర్ లేబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్-1 (ఏలూరు జిల్లా) వద్ద నిధి ఆప్‌కే నికట్ శిబిరాలు ఉంటాయని తెలిపారు. ఆయా జిల్లాల పరిధిలోని పీఎఫ్ సభ్యులు, పింఛనుదారులు, ఎస్టాబ్లిష్‌మెంట్లు హాజరై తమ సమస్యలపై ఫిర్యాదులు అందించవచ్చని, పింఛనుదారులు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌లు సమర్పించవచ్చని అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ తెలిపారు.

యువత భవిష్యత్తు కోసం లోకేశ్ కృషి

గోరంట్ల నివాసం వద్ద కేకు కోస్తున్న రవి రామ్ కిరణ్

టి.నగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో యువత భవిష్యత్తు కోసం ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కష్టపడుతున్నారని తెదేపా నాయకులు డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ అన్నారు. గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి నివాసం వద్ద లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన కేక్ కోసి, పంపిణీ చేశారు. ఆయన రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు. ముందుగా బాణా సంచా కాల్చి, జై లోకేశ్ అంటూ నినాదాలు చేశారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ✦ ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్, మాల కపిల్ గ్రామ అభివృద్ధి ట్రస్ట్, జీసస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొవ్వూరు నియోజకవర్గ తాళ్లపూడి మండలం, మలకపల్లి గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అభిమానులు, నాయకులు సుమారు వంద మంది రక్తదానం చేశారు.

రేపు హాకీ క్రీడాకారుల ఎంపిక

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: వచ్చేనెల 4వ తేదీ నుంచి 14 వరకూ కాకినాడ డీఎస్ఏ మైదానంలో కోకనాడ హాకీ గోల్డ్ కప్ టోర్నమెంట్ నిర్వహించనున్నామని క్లబ్ అధ్యక్షుడు ఎ.బాబ్జి తెలిపారు. స్థానిక పురుష హాకీ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ నెల 25న ఆదివారం ఉదయం 10 గంటలకు క్రీడాకారుల ఎంపిక జరుగుతాయన్నారు. పాల్గొనే వారు వివరాలకు 7075609268 నంబరులో సంప్రదించాలని సూచించారు.

విద్యార్థుల నమోదుపై దృష్టి సారించాలి

కొవ్వూరులో డీవైఈవో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న విద్యాశాఖ ఆర్జేడీ నాగమణి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : పాఠశాల విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని.. రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదుపై దృష్టి సారించాలని ప్రాంతీయ విద్యా సంచాలకులు (ఆర్జేడీ- కాకినాడ జోన్-2) జి.నాగమణి అన్నారు. కొవ్వూరు మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయ కేంద్రం ఆవరణలో ఉప విద్యాశాఖాధికారి (డీవైఈవో) నూతన కార్యాలయాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ డీవైఈవో [illegible] తక్కువ కాలంలోనే కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు మాట్లాడుతూ డివిజన్ కార్యాలయ ఏర్పాటుతో పరిపాలన సౌలభ్యం పెరిగి మంచి ఫలితాలకు ఆస్కారం రానుందన్నారు. ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రతినిధి మంగెన శ్రీరామారావు, డీఈవో కార్యాలయ ఏడీ వెంకట్రాజు, కొయ్యలగూడెం డీవైఈవో రామన్నదొర, ప్రధానోపాధ్యాయుల సంఘ నాయకులు కె.సత్యనారాయణ, రామానుజం, ఫణి శేఖర్ రాజు, ఎంఈవోలు శ్రీదేవి, రామకిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బుద్ధగయ మాదిరిగా బుద్ధవిహార్

మాట్లాడుతున్న పీఠాధిపతి అనాలయో

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: బుద్ధగయలో మహాబోధి విహార్ స్థాయిలో బుద్ధవిహార్‌ను నిర్మించినట్లు బౌద్ధపీఠాధిపతి అనాలయో అన్నారు. ఉండ్రాజవరంలో నూతనంగా నిర్మించిన బుద్ధ విహార్‌లో ఈ నెల 25న జరిగే కలశ స్థాపన సందర్భంగా [illegible] సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బుద్ధవిహార్ 7 స్థూపాలపై 7 కలశాలు స్థాపించనున్నట్లు వెల్లడించారు. బౌద్ధ సాహిత్యం, ప్రత్యేకతలు తెలిపేలా రెండు పాటలను ఆవిష్కరించారు.

రెడ్‌క్రాస్ క్యాన్సర్ బ్లాక్ నిర్మాణానికి విరాళాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడలోని ప్రభుత్వ ఆస్పత్రి వెనుక రూ.7.08 కోట్లతో నిర్మిస్తున్న రెడ్‌క్రాస్ క్యాన్సర్ బ్లాక్ నిర్మాణానికి కొత్తగా రూ.50 లక్షల విరాళాలు అందినట్లు రెడ్‌క్రాస్ రాష్ట్ర ఛైర్మన్ వై.డి.రామారావు తెలిపారు. సీటీ స్కాన్, ఎక్స్‌రే విభాగ నిర్మాణానికి జెమిని ఎడిబుల్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సంస్థ రూ.25 లక్షలు, పైడా వెంకట నారాయణ సుశీల రాఘవ రత్నమ్మ అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు రూ.10 లక్షలు, ఆదిత్య విద్యాసంస్థల అధినేత ఎన్.శేషారెడ్డి రూ.10 లక్షలు, కె.పెద్దిరాజు రూ.5 లక్షలు అందించారని చెప్పారు. క్యాన్సర్ బ్లాక్ నిర్మాణం త్వరితగతిన జరుగుతుందని, ఇటీవల స్లాబు నిర్మాణం పూర్తయిందని రామారావు వెల్లడించారు.

నన్నయలో 'వందేమాతరం' వేడుకలు నేడు

రాజానగరం, న్యూస్‌టుడే: వందేమాతరం రాసి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం నన్నయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వీసీ ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. స్వతంత్ర పోరాటంలో కోట్లమంది భారతీయులలో స్ఫూర్తి నింపిన నాగ్ర[illegible] కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు నన్నయలో వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ వై.మేఘాస్వరూప్ తదితరులు పాల్గొంటారన్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, ఎస్‌కేవీటీ మహిళా కళాశాల, ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలల నుంచి ప్రదర్శనలు ఏర్పాటు చేశామన్నారు. వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొంటారన్నారు.

తిరుమలలో సరస్వతి హోమం

పూజలు చేస్తున్న తిరుమల విద్యాసంస్థల అధినేత తిరుమలరావు దంపతులు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని కాతేరు తిరుమల విద్యాసంస్థల్లో శుక్రవారం నాగాబట్ల కామేశ్వరశర్మ ఆధ్వర్యంలో వింజమూరి సుబ్బారావు బృందంతో సరస్వతీ హోమం వైభవంగా నిర్వహించారు. తిరుమల విద్యాసంస్థల అధినేత నున్న తిరుమలరావు, సరోజినిదేవి దంపతులు హోమాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు మంచి బుద్ధి కలిగి ఉండాలన్నారు. లక్ష్యాలను నెరవేర్చుకోవడంలో శ్రమ ఉన్నా భగవంతుడి ఆశీస్సులు కూడా ఉండాలన్నారు. మనపై మనకు విశ్వాసం పెంపొందించుకోవడానికి ఈ హోమం ఎంతో బలం ఇస్తుందన్నారు. వేల మంది విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ద్రవ్యాలతో పాల్గొన్నారు. విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ జి. సతీష్‌బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మీదుగా జన్ సాధారణ్ ప్రత్యేక రైళ్లు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: గుంటూరు డివిజన్‌లోని నంబూరులో జరిగే బైబిల్ మిషన్ వార్షిక సదస్సుకు వెళ్లేవారి అదనపు రద్దీ దృష్ట్యా జిల్లా మీదుగా జన్ సాధారణ్ ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26న కాకినాడటౌన్-గుంటూరు(07625), 27న గుంటూరు-కాకినాడటౌన్(07626) ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. సామర్లకోట, బిక్కవోలు, అనపర్తి, ద్వారపూడి, రాజమహేంద్రవరం, నిడదవోలు రైల్వేస్టేషన్లలో ఆగుతాయి.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368.

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BUSINESS OFFER

బంగారంబ్యాంకులలో, ముత్తూట్, మణప్పురం ఇతర ప్రైవేటుసంస్థల్లో తాకట్టులో ఉన్నది విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 9849138626

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

HEALTH & CARE

సంక్రాంతి శుభాకాంక్షలు
రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు
MD, DM (Rheumatology, NIMS, HYD)
24-1-2026 (శనివారం) 11 Am to 5 PM [illegible]
ఫోన్: 94929 41177
25-1-2026 (ఆదివారం) [illegible] 10 AM to 5 PM [illegible]
ఫోన్: 0884 2383366

PROFESSIONAL SERVICES

VAASTU

మీ ఇల్లు, ఆఫీసు, స్థలాలకు వాస్తు సలహేసుకోండి. [illegible] ✆ 9246624248.

REAL ESTATE

LAND FOR SALE

KAKINADA RURAL

కరప గ్రామంలో 1.4 ఎకరాల మెట్టభూమి మరియు 150 గజాల ఇండ్ల స్థలము అమ్మకమునకు కలవు. Cont. Cell: 80748 99712, 86888 84081.

GENERAL

పెద్దాపురం జగ్గంపేట రోడ్డు దగ్గర, కాట్రావులపల్లి గ్రామం, 2.5 ఎకరాల హౌస్ సైట్లకు అనుకూలం. ఫోన్: 96204 74470.

PLOT FOR SALE

BHOGAPURAM

Vizag Commercial Venture Newly Launched at Bhogapuram, Airport Road. Suitable for all Types of Business. 9992273747.

KAKINADA CITY

KKD పల్లంరాజునగర్ పవన్ గార్డెన్స్ [illegible] ✆ 9912130247.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

AP NTR జిల్లా పెనుగంచిప్రోలు [illegible] ✆ 77997 95599.

EENADU for Advertisement Contact: 8008597607

TO LET

WANTED

అమలాపురంనందు కార్పెట్ ఏరియాలో 1200-1500 చ॥అ॥ గల బిల్డింగ్ గవర్నమెంట్ ఆఫీస్ పెట్టుటకు అద్దెకు కావలెను. ఆసక్తి ఉన్నవారు ఎర్రవంతెన రోడ్లోని లీగల్ మెట్రాలజీ ఆఫీసును సంప్రదించగలరు.

JOBS

Wanted Male Counselors and Admission Dept. Staff Qualification any Degree. Age Limit: 25 to 45 Years having Experience in Educational Organisations will be preferable. Salary upto: 18,000/- working Location: Master Minds College, Rajahmundry. Contact: 9248733370.

Wanted Experienced Social Teacher for High School, Primary Teachers Akshara School, Razole. Ph: 08862-295566, 7672020375.

ఫ్యాక్టరీలో తేలికపాటి పనిచేయుటకు యువతి/యువకులు కావలెను. [illegible] 9000557999.

ల్యాంబ్రైజ్ Pvt. Ltd., [illegible] ✆ 70328 76262.

[illegible] Contact Cell: 93816 35350.

సూరంపాలెం ప్రగతి ఇంజినీరింగ్ కాలేజ్ ఎదురుగాపున్న హాస్టల్‌కు బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ (BDM) ఫుల్‌టైమ్ కావలెను. భోజనం+ వసతి కలదు. 8309798009.

కావలెను: నిడదవోలు మం. శంకరాపురంలో హృదయాలయం మానసిక దివ్యంగుల ఆశ్రమంలో పని చేయుటకు ఆయాలు జీతం18,000, వార్డెన్లు స్త్రీ/పు జీతం14,000, కేర్‌టేకర్ స్త్రీ/పు జీతం16,000, వంట చేయువారు జీతం 14,000. ✆ 94933 08199, 94920 07476.

రాజమండ్రిలో ప్రముఖ ఫర్నీచర్ షోరూం హోమ్ కంఫర్ట్స్ నందు పనిచేయుటకు ★ అకౌంటెంట్ ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ టెలీకాలర్ కావలెను. ✆ 93470 23002.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

వైజాగ్, మధురవాడలోని లేడీస్ హాస్టల్ నందు వంటపని చేయుటకు భార్యాభర్తలు మరియు వర్కర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 94934 90100.

SECURITY GUARDS

జై గణేష్ సెక్యూరిటీ సర్వీసెస్‌లో కొవ్వూరు, సగ్గొండ, తాడువాయిలలో సెక్యూరిటీ గార్డ్స్, 8 గంటల డ్యూటీ, జీతం: Rs. 15,000/-, PF, ESI, W/H. ✆ 63030 40953.

బాస్కెట్‌బాల్ పోటీల్లో విజేతగా తూర్పుగోదావరి జట్లు

విజేతగా నిలిచిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహిళల జట్టుకు జ్ఞాపిక ఇస్తున్న దృశ్యం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పురుషుల జట్టుకు బహుమతి ఇస్తున్న ప్రముఖులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో గురువారం నుంచి శుక్రవారం రాత్రి వరకు జరిగిన శ్రీమతి గన్నమని భానుమతి మెమోరియల్ 2వ త్రీ అండ్ త్రీ ఆంధ్రప్రదేశ్ సీనియర్ మెన్ అండ్ ఒమెన్ ఛాంపియన్ షిప్ బాస్కెట్ బాల్ పోటీల్లో పురుషుల, మహిళల విభాగాల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జట్లు విజేతగా నిలిచాయి. మొత్తం 13 జిల్లాల నుంచి పురుషుల జట్లు, 11 జిల్లాల నుంచి మహిళల జట్లు ఈ పోటీల్లో తలపడ్డాయి. పురుషుల విభాగంలో రన్నర్స్‌గా అనంతపురం జట్టు, 3వ స్థానంలో చిత్తూరు జట్టు, మహిళల విభాగంలో రన్నర్స్‌గా విశాఖపట్నం, మూడవ స్థానంలో కృష్ణా బాస్కెట్‌బాల్ జట్లు నిలిచాయి. ఈ విజేతలకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి, నాయుడు, కొండపల్లి రవికుమార్, డా.కోట సతీష్‌కుమార్, దుర్గారావు, బీఎస్ఎస్ శాస్త్రి తదితరులు జ్ఞాపికలు అందజేశారు. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఎంపికైన ఆంధ్రప్రదేశ్ పురుషుల, మహిళల జట్లుకు శిక్షణా క్యాంపు రామచంద్రపురంలోనే కొనసాగుతుందని చక్రవర్తి తెలిపారు. వీరు ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు దిల్లీలో జరిగే 5వ ఆల్‌ఇండియా త్రీ అండ్ త్రీ ఛాంపియన్ షిప్ బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొనున్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-18,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	150-00
రిటైల్ లైవ్	177-00
డ్రెస్డ్	257-00
స్కిన్‌లెస్	292-00

నెక్ సూచించిన కోడిగుడ్డు ధర
For the Information of Trade & Industry
తూర్పుగోదావరి జోన్ ఫ్రెష్ [illegible] 4-75 పై
[illegible] 08857-226908

గమనిక
[illegible]

చనిపోతానంటూ అదృశ్యమైన బాలిక

● గంటన్నరలో గుర్తించిన పోలీసులు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఫోన్ ఎక్కువగా చూస్తుందని తల్లిదండ్రులు మందలించడంతో చనిపోదామని ఇంటి నుంచి వెళ్లిపోయిన బాలికను మూడో పట్టణ పోలీసులు గంటన్నరలోనే గుర్తించి క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన ఘటన శుక్రవారం ఉదయం జరిగింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. నగరంలోని ఆర్యేనగర్‌కు చెందిన బాలిక(12) ఓ ప్రైవేటు పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. ఈ నెల 22న సాయంత్రం ఆమెను కుటుంబ సభ్యులు మందలించడంతో 23న తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకోవాలని ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆమె తాత 112కు ఫోన్ చేయగా వెంటనే మూడో పట్టణ పోలీసు స్టేషన్ సీఐ వి.అప్పారావు స్పందించారు. ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాలు, బాలిక వెంట తీసుకెళ్లిన ఫోన్‌లో ఇన్‌స్టాగ్రామ్ లొకేషన్ల ఆధారంగా తొర్రేడులో ఉందని గుర్తించి కేవలం గంటన్నరలోనే బాలికను వెనక్కి తీసుకొచ్చారు. బాలిక, ఆమె తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.

రైలు పట్టాలపై మృతదేహం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కొవ్వూరు- రాజమహేంద్రవరం మధ్య డౌన్‌లైన్ స్పీడ్ ట్రాక్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు తాడేపల్లిగూడెం రైల్వే ఎస్సై పి.అప్పారావు తెలిపారు. తెల్లవారుజామున పట్టాల మధ్య ఓ వ్యక్తి చనిపోయి ఉన్నట్లు ట్రాక్‌మేన్ సమాచారం ఇచ్చాడన్నారు. 40 నుంచి 55 ఏళ్ల లోపు ఉన్న వ్యక్తి ప్యాంటు, చొక్కా ధరించాడని, కుడి చేతికి వినాయకుడి ఉంగరం ఉందన్నారు. అంతకుమించి మృతుడి వివరాలు తెలియరాలేదన్నారు. మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. అతని ఆచూకీ తెలిస్తే 9247585733 7013360296 చరవాణులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ చిరునామా: డి.నెం: 6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09.11.2022న సి.పి.నెం: 69-76 ఆఫ్ 2022 లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేశారు. తదనంతరం ది.30.11.2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మారుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ [illegible]

ఋణగ్రహీత మరియు హామీదారుల యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయిపడ్డ మొత్తం
1. [illegible] 2. [illegible] 3. [illegible]	లోన్ నెం. RAJA4TF1901180002 ద్వారా రూ. 32,90,207/- [illegible] డిమాండ్ నోటీసు తేదీ: 28-10-2025

[illegible]

తేదీ: 20.01.2026
ప్రదేశం: రాజమండ్రి

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రాజమహేంద్రవరం

పోలీసుల సంక్షేమానికి కృషి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఎస్పీ నరసింహకిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవెన్స్ డే నిర్వహించారు. పోలీసు సిబ్బంది సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. దీనిలో భాగంగా పోలీసు సంపర్క్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీని ద్వారా ప్రతి శుక్రవారం 3-5 గంటల మధ్యలో జిల్లా పోలీసు యంత్రాంగం ఎస్పీకి ఫోన్‌లో సమస్యలు విన్నవించవచ్చన్నారు.

అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం

రాజవోలులోని అంగన్‌వాడీ కేంద్రం మూడేళ్లుగా అసంపూర్తిగా ఉంది. ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని అధికారులు చెబుతున్నారు. సమస్యపై సీడీపీవో గౌరమ్మ మాట్లాడుతూ నిధులు వస్తే నిర్మాణాలు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. – న్యూస్‌టుడే, బొమ్మూరు

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: **83282 39927, 80089 02897**

సమస్య: స్థానిక విద్యుత్తు కాలనీ ఆంధ్రా బ్యాంకు ఎదురుగా ఉన్న వాకర్స్ రోడ్డులో చాలా రోజులుగా డ్రెయిన్లు శుభ్రం చేయడం లేదు. దీంతో అవి పూడికతో నిండిపోయి మురుగునీరు పారక దుర్వాసన వెదజల్లుతోంది. **- అమరరాజు, స్థానికుడు**

సమస్య: స్థానిక వి.ఎల్.పురంలోని పలు వీధుల్లో డ్రెయిన్ల నిర్వహణ సక్రమంగా ఉండటం లేదు. పూడిక తొలగించకపోవడంతో మురుగు నిలిచి దోమలు విజృంభిస్తున్నాయి. **- రెడ్డి, స్థానికుడు**

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి డ్రెయిన్లు శుభ్రం చేయిస్తాం. **- వినూత్న, ఎంహెచ్‌వో – న్యూస్‌టుడే, వి.ఎల్.పురం**

దస్త్రాలన్నీ పోర్టల్‌లో నమోదు చేయాలి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: పోలీసుస్టేషన్లలో వివరాలు, దస్త్రాలను ఎప్పటికప్పుడు క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్(సీసీటీఎన్‌ఎస్) పోర్టల్లో అప్‌డేట్ చేయాలని ఎస్పీ డి.నరసింహకిషోర్ పేర్కొన్నారు. ఇటీవల జిల్లాలో విలీనమైన నాలుగు పోలీసుస్టేషన్ల సీఐలు, ఎస్సైలు శుక్రవారం రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈస్ట్‌జోన్ డీఎస్పీ బి.విద్య మండపేట టౌన్, మండపేట గ్రామీణం, అంగర, రాయవరం పోలీసుస్టేషన్ల వివరాలు, భౌగోళిక, రాజకీయ స్వరూపం, కేసులు, శాంతిభద్రతల సమస్యలు వంటివి ఎస్పీకి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని బ్లాక్ స్పాట్లలో డ్రోన్ నిఘా పెంచాలన్నారు. అనుమానిత ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ చేపట్టాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపటం, బహిరంగ మద్యం తాగడం అంశాలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహకిషోర్

26న దుకాణాలకు సెలవు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న వ్యాపార సంస్థలకు సెలవు దినమని రాజమహేంద్రవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ తెలిపారు. వర్తకులందరూ ఈ విషయాన్ని గమనించి ఆ రోజు తమ దుకాణాలను మూసివేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

బైబిల్‌మిషన్ మహోత్సవాలకు నిత్యావసరాలు

కడియం, న్యూస్‌టుడే: గుంటూరు బైబిలు మిషన్ 88వ మహోత్సవాలను పురస్కరించుకుని మిషన్ కార్యదర్శి రెవరెండ్ ప్రశాంతకుమార్, స్థానిక సంఘ పాస్టర్ మహిమరాజు, శాంతకుమారి ఆధ్వర్యంలో ఒకటిన్నర టన్ను బియ్యం, కాయగూరలు తదితరాలను సమకూర్చారు. ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచి యాదల సతీశ్‌చంద్రస్టాలిన్ సరకుల తరలించే లారీని జెండా ఊపి పంపించారు. కార్యక్రమంలో జేగురుపాడు బైబిలు మిషన్ సంఘస్తులు, యూత్ సభ్యులు, విశ్వాసులు పాల్గొన్నారు.

వారు ప్రోత్సహించారు.. వీరు సత్తా చాటారు..!

నేడు జాతీయ బాలికా దినోత్సవం

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: అమ్మాయిలు అబ్బాయిల కంటే ఏం తీసిపోవటం లేదు. అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నారు. ఈ కోవకే చెందుతారు రాజమహేంద్రవరానికి చెందిన కొందరు బాలికలు.. అతి చిన్న వయసులోనే జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడల్లో రాణిస్తున్నారు. నేడు జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా సత్తా చాటుతున్న వారిపై స్ఫూర్తిదాయక కథనం.

తండ్రే గురువు..

ఎస్‌కేవీటీ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పి.ఉషాజ్యోతి బిలియర్డ్స్, స్నూకర్స్ జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తోంది. తండ్రి హేమనాథ్ వద్ద శిక్షణ పొందుతున్న ఈమె గతేడాది మధ్యప్రదేశ్‌లో ఇండోర్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీ టాప్-8లో, హేబాల్‌పూల్‌లో టాప్-7లో నిలిచింది. ప్రస్తుతం సబ్ జూనియర్ బాలికల స్నూకర్ పోటీల్లో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాన్న బిలియర్డ్స్, స్నూకర్ పోటీల్లో ఉన్నత స్థాయికి చేరుకోలేకపోయారు. నాన్న కల నెరవేర్చేదిశగా ఈ క్రీడను ఎంచుకొని రాణిస్తున్నానని తెలిపింది.

కామన్‌వెల్త్‌లో మెరిసి..

రాజమహేంద్రవరం లాలాచెరువు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న జూహిత గుణ వెయిట్‌లిఫ్టింగ్‌లో అంతర్జాతీయస్థాయిలో రాణిస్తోంది. ఈమె తల్లిదండ్రులిద్దరూ చిరుద్యోగులు. వెయిట్‌లిఫ్టర్లు కూడా.. అయితేనేం తమ కూతుర్ని అంతర్జాతీయ క్రీడాకారిణిగా చూడాలనుకున్నారు. ఆర్థిక కష్టాలు వెంటాడినా నెలకు రూ.15వేలు నుంచి రూ.20వేల వరకు కోచింగ్ నిమిత్తం ఖర్చయినా తల్లిదండ్రులు పార్వతి, దేవిప్రసాద్ వెనుకడలేదు. తమకు వచ్చిన జీతాల్లోంచే, దాతల సహకారంతో ఆమె తర్ఫీదునిచ్చారు. దీంతో అతిచిన్న వయసులోనే అహ్మదాబాద్‌లో జరిగిన కామన్‌వెల్త్ క్రీడల్లో పసిడి పతకం సాధించింది. ఒలింపిక్స్‌లో పతకం సాధించటమే లక్ష్యమంటోంది జూహిత గుణ.

తండ్రి కళ్లలో ఆనందం కోసం

తండ్రి ఒకప్పుడు బ్యాడ్మింటన్ క్రీడాకారుడు. జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీలకు వెళ్లలేకపోయారు. అయితేనేం తన కుమార్తె ద్వారా లక్ష్యాన్ని సాధించాలనుకున్నారు. దీనికి అనుగుణంగానే కంద్రపు దుర్గఈశ జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటుతోంది. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని పలు పోటీల్లో పతకాలు సాధిస్తోంది. గతేడాది బల్గేరియన్, స్కాట్లాండ్, ఇంగ్లండ్, చెక్ రిపబ్లిక్ దేశాలపై వరుస విజయాలు నమోదు చేయగా తాజాగా డచ్, జర్మన్ పోటీలకు దేశం తరపున జూనియర్ ఇండియా జట్టుకు ఎంపికైంది. ఇదంతా తన తండ్రి కళ్లల్లో ఆనందం చూడటం కోసమేనంటున్నారు దుర్గఈశ.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్, న్యూస్‌టుడే: పట్టణంలో అత్యవసర మరమ్మతులకు శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొంతమూరులోని క్వారీ ప్రాంతం, కల్యాణ్‌నగర్, ఆదర్శనగర్, జంగాలకాలనీ, ఉద్యోగుల కాలనీ, నాలుగో వంతెన ప్రాంతం, శేషాద్రి లేఅవుట్, నూకాలమ్మ గుడి ప్రాంతం, ముస్లింపేట, అంబేడ్కర్‌పేట, అఫీషియల్‌కాలనీ, పంచాయతీ ప్రాంతం, కాతేరు రోడ్డు, బ్రాహ్మణ అగ్రహారం, బూసమ్మకాలనీ, వీవీ కొండయ్యనగర్, సాయిరాం కాలనీ, బొమ్మనకాలనీ, పరిమినగర్, కోలమూరు, రాయుడుపాకలు, వెంకటేశ్వర ప్లాస్టిక్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే : జిల్లాలో ప్రాథమిక రంగంలో పరిశ్రమలను నెలకొల్పేలా ఔత్సాహికులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ వై.మేఘస్వరూప్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ పోస్ట్ హార్వెస్టింగ్, డెయిరీ, పాల ఉత్పత్తులు, చేపల సీడ్స్‌కు సంబంధించిన యూనిట్‌లను స్థాపించేలా తమ పరిధిలోని ఔత్సాహికులను ప్రోత్సహించాలని వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య శాఖల అధికారులకు సూచించారు. జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్‌రామన్, జిల్లా ఉద్యానవన అధికారి ఎన్.మల్లికార్జునరావు, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక అధికారి సూర్యప్రకాశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సూచనలు చేస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘస్వరూప్

వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

గోకవరం : తంటికొండ గ్రామంలో వెంకటగిరిపై వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవస్థానం ఛైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రదక్షిణ, స్వస్తివాచనం, పాదసేవ, హారతి, సంకల్పం, విశ్వక్సేన పూజ, పుణ్యహవచనం తదితర పూజలతో పాటు హోమాలు జరిపారు. భక్తులు ఆలయానికి వచ్చి స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈవో చల్లా ఉదయబాబు నాయుడు, కమిటీ సభ్యులు బొట్టా రామకృష్ణ, చింతల నాగు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి..అన్నదానం చేసి..!

ఘనంగా లోకేశ్ జన్మదిన వేడుకలు

టి.నగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఒక బ్రాండ్ అని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కొనియాడారు. శుక్రవారం లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా కోరుకొండ రోడ్డులోని పెట్రోల్ బంక్ వద్ద కేకు కట్ చేశారు. అదే రోడ్డులో పచ్చదనం కోసం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరాన్ని పచ్చదనంతో నింపే క్రమంలో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ నివారణలో భాగంగా రైతు బజార్‌లో జ్యూట్‌బ్యాగ్‌లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ప్లాస్టిక్‌ను నివారించేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2 వేలు సంచులను చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజలకు అందించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ఏ మొఖం పెట్టుకొని పాదయాత్ర చేస్తారని ప్రశ్నించారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు నేతృత్వంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా మహిళలకు చీరలు, బియ్యం ప్యాకెట్లు అందజేశారు. ఆటో కార్మికులకు వస్త్రాలు, బియ్యం ప్యాకెట్లు అందజేశారు. ముందుగా కేకు కోశారు. ● నిరంతర శ్రామికుడు లోకేశ్ అని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ తెలిపారు. వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రియదర్శిని చెవిటి మూగ ఆశ్రమంలో కేకు కోశారు. అనంతరం దివ్యాంగురాలికి చక్రాల కుర్చీ పంపిణీ చేశారు. ● గోదావరి గట్టున ఉన్న వేణుగోపాల స్వామి ఆలయంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణుగోపాలరాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు.

వి.ఎల్.పురం : అఖిలభారత షెడ్యూల్డ్ కులాల రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, తెదేపా ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఖండవల్లి లక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నామవరంలోని మానవీయ ఐక్యసేవా సంస్థ వృద్ధాశ్రమంలో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. దీనిలో భాగంగా వృద్ధులకు, పేదలకు ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ మంత్రిగా ఎన్నో విజయవంతమైన కార్యక్రమాలు చేస్తున్న లోకేశ్ యువతకు భరోసా ఇచ్చే నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. తెదేపా నాయకులు సత్యవతి, బేబీ, నాగు, అఖిల్, మానవీయ ఐక్యసేవా సంస్థ నిర్వాహకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జ్యూట్ బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

చీరలు, వస్త్రాలు పంపిణీ చేస్తున్న శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు

ఇసుక..నిబంధనలకు మస్కా

నగరంలో ఇటీవల పలు ప్రాంతాల్లో ఇసుక లారీలు వేగంగా ప్రయాణిస్తున్నాయి. ఇసుకపై బరకం కప్పాలని ఆదేశాలున్నా కొందరు మాత్రం పాటించడం లేదు. వేగ నియంత్రికలు, చెట్ల కొమ్మలు వచ్చినప్పుడు లారీ వెనుక వచ్చే వారి కళ్లల్లో ఇసుక పడుతోంది. దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

శిథిలాలు తొలగించండి

స్థానిక కోటిపల్లి బస్టాండ్ ప్రాంతంలో బస్సులు బయటకు వచ్చే మార్గం వద్ద మ్యాన్‌హోల్ కుంగిపోయింది. దీనిపై 'ఈనాడు'లో ప్రచురించిన చిత్ర కథనానికి సంబంధిత శాఖ సిబ్బంది స్పందించి నూతన మూతలు ఏర్పాటు చేశారు. కానీ అక్కడే ఉన్న పలకల శిథిలాలను మాత్రం తొలగించలేదు. అవి ఊచలతో ప్రమాదకరంగా మారాయి. వీటిని తొలగించాలని నగరవాసులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

వైభవంగా వసంత పంచమి పూజలు

అలంకరణలో అమ్మవారు..

రాజమహేంద్రవరం సాంస్కృతికం, ఏవీఏ రోడ్డు : చదువుల తల్లి సరస్వతీదేవి జన్మదినం కావడంతో రాజమహేంద్రవరం నగరంలోని ఆలయాల్లో వైభవంగా పూజలు జరిగాయి. శుక్రవారం ఉదయం సరస్వతీ ఘాట్‌లోని శ్రీజ్ఞాన సరస్వతీ పీఠంలో వీణాధారిణియైన అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకం, వివిధ రకాల పూలు, పట్టువస్త్రాలతో అలంకరించారు. తల్లిదండ్రులు తమ బిడ్డలతో అమ్మ ఎదుట అక్షరాభ్యాసం చేయించి ఆశీస్సులు అందుకున్నారు. ఆలయ నిర్వాహకులు తోట సుబ్బారావు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో భక్తులు హాజరై దర్శించుకున్నారు. గోదావరిగట్టున ఉన్న శారదా పీఠంలో వసంత పంచమి సందర్భంగా అమ్మవారికి విశేష అలంకరణ, సామూహిక సరస్వతీ పూజలు నిర్వహించారు. ✦ మెరక వీధి నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలలో ప్రధానోపాధ్యాయుడు రామ్‌నగేష్ పాఠశాలలో సరస్వతి పూజ నిర్వహించి, సమీప మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు.

మెరకవీధి: పిల్లలతో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు

WANTED
We are Hiring
LADY FITNESS TRAINERS
- 02 no's (8 Hrs Duty)
Attractive Salary
Good Communication
& Client Handling Skills.
SprintOn
Fitness Studio
J.N.Road, RJY
✆ 99663 57897

బాలికలు సమస్యలను అధిగమించాలి

దేవీచౌక్, న్యూస్‌టుడే: బాలికలు సమాజంలో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు సూచించారు. శుక్రవారం కళాశాల సోషల్ వర్క్, మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. సంకల్ప కార్యక్రమం ద్వారా కళాశాలలో బాలికలకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సోషల్ వర్క్ డెవలప్‌మెంట్ కన్సల్టెంట్ బి.ధేను నాయక్ ప్రస్తుత చట్టాలు, బాలికల హక్కులు, ప్రభుత్వ అందిస్తున్న పథకాలు వివరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్, రంగోలీ, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్మూర్తి, డాక్టర్ కె.సీతామహాలక్ష్మి, డాక్టర్ పి.సురేఖ, రాణి, బి.దుర్గాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కందుకూరి రాజ్యలక్ష్మి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

జీవవైవిధ్యంపై జాతీయ సదస్సు

రాజమహేంద్రవరం సాంస్కృతికం : కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఇన్‌ఛార్జి ఎం.శ్రీదేవి ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ రాఘవ కుమారి నిర్వహణలో జరిగిన సదస్సులో ముందుగా కందుకూరి రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. సదస్సులో దేశవ్యాప్తంగా పలు కళాశాలలకు చెందిన నిపుణులు వృక్షశాస్త్రంలో సాంకేతికతలు, క్లిష్టమైన పరిష్కారానికి పెద్ద మొత్తంలో డేటా విశ్లేషణ, వాతావరణ మార్పుల ప్రభావాన్ని అర్థం చేసుకోవడంలో కీలక పాత్ర, మొక్కల జన్యు విశ్లేషణ, పంటల అభివృద్ధి, సుస్థిర వ్యవసాయం, జీవ వైవిధ్య సంరక్షణ తదితర అంశాలపై చర్చించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాల సాధనకు కృషి

మాట్లాడుతున్న ప్రాంతీయ విద్యా సంచాలకులు జి.నాగమణి

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఎంఈవోలు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రాంతీయ విద్యా సంచాలకులు జోన్-2 జి.నాగమణి అన్నారు. స్థానిక ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతేడాది తూర్పుగోదావరిజిల్లా పదోతరగతి ఫలితాల్లో 6వ స్థానంలో నిలిచిందన్నారు. ఈ సారి మరింతమెరుగైన స్థానంలో నిలవాలన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, ప్రతిరోజు పరీక్షలు నిర్వహించటం వల్ల విద్యార్థుల్లో భయం పోగొట్టవచ్చన్నారు. డీఎస్‌ఈవో కె.వాసుదేవరావు, సమగ్రశిక్ష ఎస్.సుభాషిణి, అధికారులు ఏడీ వెంకట్రాజు, జిల్లా అసిస్టెంట్ ఎగ్జామినేషన్స్ కమిషనర్ అమల, తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ త్యాగనిరతి స్ఫూర్తిదాయకం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తి, త్యాగనిరతి స్ఫూర్తిదాయకమని డాక్టర్ లంక సత్యనారాయణ అన్నారు. శుక్రవారం నేతాజీ జయంతి సందర్భంగా అన్నపూర్ణమ్మపేట బోస్ బొమ్మ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఆంగ్లేయులపై పోరాటం సాగించేందుకు హింద్ ఫౌజ్ సంస్థ స్థాపించారన్నారు. కార్యక్రమంలో దేవత సుధాకర్, గువ్వల వెంకటేశ్వరరావు, కింతాడ రమేష్‌బాబు, సిరికి నాయుడు, నరవ గోపాలకృష్ణ, నేతాజీ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించిన లంక సత్యనారాయణ తదితరులు

శిరస్త్రాణంతో ప్రాణ రక్షణ

ర్యాలీ చేస్తున్న మూడోపట్టణ పోలీసులు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: శిరస్త్రాణంతో ప్రాణాలకు రక్షణ ఉంటుందని, ద్విచక్రవాహనదారులంతా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మూడోపట్టణ పోలీసుస్టేషన్ సీఐ వర్రి అప్పారావు పేర్కొన్నారు. శుక్రవారం మూడో పట్టణ పోలీసుస్టేషన్ ఆధ్వర్యంలో శిరస్త్రాణం ప్రాధాన్యాన్ని వివరించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కంబాలచెరువు, చిరంజీవి బస్టాండు, హైటెక్ బస్టాండు, వై జంక్షన్ మీదుగా ర్యాలీ సాగింది. 200 మంది విద్యార్థులతో మానవహారంగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించారు.

వీధి వ్యాపారులకు ప్రభుత్వం అండ

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : స్వయం ఉపాధి అవకాశాలు, విద్య ద్వారా మహిళా సాధికారత సాధ్యమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రధానమంత్రి వీధి విక్రేతల ఆత్మనిర్భర్ నిధి 2.0లో భాగంగా 85 మంది వీధి వ్యాపారులకు రూ.25.10 లక్షల విలువైన రుణాల చెక్కును శుక్రవారం అందజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో తెదేపా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వీధి వ్యాపారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. వ్యాపార అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. మెప్మా సీఎంఎం భవాని, తెదేపా పక్ష నాయకుడు సూరపనేని చిన్ని, అర్బన్‌బ్యాంకు అధ్యక్షుడు మద్దిపట్ల శివరామకృష్ణ, సూర్యదేవర రంజిత్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అర్జెల్లి రామకృష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
కాతేరు బ్రాంచ్, డి.నెం.60-12-01, కోరుకొండ రోడ్, పి & టి కాలనీ, కాతేరు, రాజమండ్రి. ఫోన్ : 0883-2442782

ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) / చట్టరీత్యా వారసుల కు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) కు లోబడి జారీచేయబడిన నోటీసు

1) ఋణగ్రహీత యొక్క వివరాలు: 1) శ్రీమతి నడికోటి కృష్ణ వేణి, భర్త: శ్రీ రామ కృష్ణారావు, 2) శ్రీ నడికోటి వెంకట సూర్య గణపతి రావు, 3) శ్రీ నడికోటి మాధవి ... [illegible]
డిమాండ్ నోటీసు తేదీ : 18.03.2025 ... CLR LOAN A/C No:1194 & CLR LOAN A/C No: 1197 ... [illegible]

2) ఋణగ్రహీత యొక్క వివరాలు: [illegible]
డిమాండ్ నోటీసు తేదీ : 11.03.2025 ... MORT LOAN A/C No: 11446 ... [illegible]

[illegible]

తేది : 23.01.2026, ప్రదేశం : రాజమండ్రి సం/- అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

పోలీసుల సంక్షేమానికి కృషి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఎస్పీ నరసింహకిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవెన్స్ డే నిర్వహించారు. పోలీసు సిబ్బంది సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. దీనిలో భాగంగా పోలీసు సంపర్క్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీని ద్వారా ప్రతి శుక్రవారం 3-5 గంటల మధ్యలో జిల్లా పోలీసు యంత్రాంగం ఎస్పీకి ఫోన్‌లో సమస్యలు విన్నవించవచ్చన్నారు.

ఇటు విద్యార్థినిగా.. అటు అమ్మగా..

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఎన్ని అవాంతరాలు ఎదురైనా పరీక్షలో పాస్ కావాలనే సంకల్పంతో ఓ మహిళ చంటిబిడ్డతో పరీక్షకు హాజరయ్యారు. గోకవరం పరీక్షా కేంద్రంలో ఏఎన్‌యూ దూరవిద్యలో నిర్వహిస్తున్న బీఏ పరీక్షకు మూడు నెలల చంటి బిడ్డతో మంగాదేవి శుక్రవారం హాజరై బిడ్డను పక్కనే పడుకోబెట్టి పరీక్ష రాశారు. తల్లిగా బాధ్యతలు నిర్వహిస్తూనే విద్యాభ్యాసాన్ని కొనసాగించాలనే పట్టుదల, నిబద్ధతతో పలువురికి ఆదర్శంగా నిలిచారు.

26న దుకాణాలకు సెలవు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న వ్యాపార సంస్థలకు సెలవు దినమని రాజమహేంద్రవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ తెలిపారు. వర్తకులందరూ ఈ విషయాన్ని గమనించి ఆ రోజు తమ దుకాణాలను మూసివేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

బైబిల్‌మిషన్ మహోత్సవాలకు నిత్యావసరాలు

కడియం, న్యూస్‌టుడే: గుంటూరు బైబిలు మిషన్ 88వ మహోత్సవాలను పురస్కరించుకుని మిషన్ కార్యదర్శి రెవరెండ్ ప్రశాంత్ కుమార్, స్థానిక సంఘ పాస్టర్ మహిమరాజు, శాంతకుమారి ఆధ్వర్యంలో ఒకటిన్నర టన్ను బియ్యం, కాయగూరలు తదితరాలను సమకూర్చారు. ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచి యాదల సతీశ్‌చంద్రస్టాలిన్ సరకుల తరలించే లారీని జెండా ఊపి పంపించారు. కార్యక్రమంలో జేగురుపాడు బైబిలు మిషన్ సంఘస్తులు, యూత్ సభ్యులు, విశ్వాసులు పాల్గొన్నారు.

లారీలో సరకులు తరలిస్తున్న సభ్యులు

బాలిక.. విజయ గీతిక..

కోరుకొండ, రాజానగరం, సీతానగరం, న్యూస్‌టుడే: నేటితరం బాలికలు అన్నింట్లో రాణిస్తున్నారు. చదువుతో పాటు క్రీడలు, కళలు, శాస్త్ర, సాంకేతిక తదితర రంగాల్లో ప్రతిభ చాటుతున్నారు. ప్రోత్సహిస్తే జాతీయ స్థాయిలో సత్తాచాటుతారు. నేడు బాలిక దినోత్సవం సందర్భంగా..

ఆత్మరక్షణ విద్యతో ధైర్యం..

కోరుకొండలోని ఓ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నా. ఆత్మరక్షణ కోసం తైక్వాండో నేర్చుకుంటున్నాను. రెండేళ్ల నుంచి సాధన చేస్తున్నా. ఇటీవల జరిగిన బాలికల అండర్- 10లో విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో కాంస్య పతకం సాధించాను. ఆత్మరక్షణ విద్యలతో ధైర్యం పెరుగుతుంది.

- టి.విక్టోరియా, కోరుకొండ

జాతీయస్థాయిలో బంగారు పతకం..

నేను 9వ తరగతి చదువుతున్నా. నృత్యంలోనూ, కాంపిటేటివ్ పరీక్షల్లోనూ పట్టు సాధిస్తున్నాను. సైన్సు, మ్యాథ్స్ ఒలింపియాడ్, గోదావరి టాలెంట్ టెస్టుల్లో రాణించి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాను. తాజాగా జరిగిన జాతీయ స్థాయి నృత్య ప్రదర్శనలో పాల్గొని బంగారు పతకం సాధించాను.

- ఇమ్మంది జ్యోతిక, కోరుకొండ

అందులో నేనూ ఉన్నా..

నేను 7వ తరగతి చదువుతున్నాను. భరతనాట్యం, కూచిపూడి నృత్యంలో పట్టు సాధించడానికి కృషి చేస్తున్నా. జిల్లా, రాష్ట్రస్థాయిలో నృత్య ప్రదర్శనలు ఇచ్చాను. తిరుపతిలో ఇటీవల జరిగిన నృత్య నివేదన కార్యక్రమంలో నేను కూడా పాల్గొన్నా. దీనికి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ వచ్చింది. నాకు ప్రశంసా పత్రం, జ్ఞాపిక, పతకం ఇచ్చి సత్కరించడం చాలా సంతోషంగా ఉంది.

- ఎం.హర్షిత, కోరుకొండ

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్: అత్యవసర మరమ్మతులకు శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొంతమూరులోని క్వారీ ప్రాంతం, కల్యాణ్‌నగర్, ఆదర్శనగర్, జంగాల కాలనీ, ఉద్యోగుల కాలనీ, నాలుగో వంతెన ప్రాంతం, శేషాద్రి లేఅవుట్, నూకాలమ్మగుడి ప్రాంతం, ముస్లింపేట, అంబేడ్కర్‌పేట, అఫీషియల్ కాలనీ, పంచాయతీ ప్రాంతం, కాతేరు రోడ్డు, బ్రాహ్మణ అగ్రహారం, బూసమ్మకాలనీ, వీవీ కొండయ్యనగర్, సాయిరాం కాలనీ, బొమ్మనకాలనీ, పరిమినగర్, కోలమూరు, రాయుడుపాకలు, వెంకటేశ్వర ప్లాస్టిక్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

రహదారే డంపింగ్‌యార్డు కాదు

ధవళేశ్వరం సాయి బాబాగుడి నుంచి గోదావరి గట్టుకు వెళ్లే రహదారిపై చెత్త, వ్యర్థాలు పారబోసి డంపింగ్ యార్డులా మార్చేస్తున్నారు. దుర్వాసనకు అటుగా రాకపోకలు సాగించలేకపోతున్నామని వాహనదారులు చెబుతున్నారు. రహదారి మొత్తం వ్యర్థాలతో నిండిపోవడంతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్త తొలగించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ధవళేశ్వరం

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు		
ధవళేశ్వరం: 91212 29057	కడియం: 91212 29062
బొమ్మూరు: 91549 78039	మోరంపూడి: 94935 92696
రాజానగరం: 98492 36167	కోరుకొండ: 80085 74213

పైపులైను దెబ్బతిని

సమస్య: బొమ్మూరు టీచర్స్ కాలనీలో మురుగు కాలువ సమీపంలో పైపులైన్ పగిలి నీరు వృథా అవుతుంది. మూడు రోజులుగా నీరంతా కాలువలో కలుస్తుంది. రోడ్డు బురదగా ఉంటుంది. - శివ, స్థానికుడు

సమాధానం: మరమ్మతులు చేయించి నీటి వృథా నియంత్రిస్తాం. - కాశీ, గ్రామ కార్యదర్శి, బొమ్మూరు

- న్యూస్‌టుడే, బొమ్మూరు

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

సూచనలు చేస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): జిల్లాలో ప్రాథమిక రంగంలో పరిశ్రమలను నెలకొల్పేలా ఔత్సాహికులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ వై.మేఘాస్వరూప్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ పోస్ట్ హార్వెస్టింగ్, డెయిరీ, పాల ఉత్పత్తులు, చేపల సీడ్స్‌కు సంబంధించిన యూనిట్లను స్థాపించేలా తమ పరిధిలోని ఔత్సాహికులను ప్రోత్సహించాలని వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్య శాఖల అధికారులకు సూచించారు. జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్‌రామన్, జిల్లా ఉద్యానవన అధికారి ఎన్.మల్లికార్జునరావు, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక అధికారి సూర్యప్రకాశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాజానగరం మండలంలో..

● క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం కింద రంగంపేట మండలం వడిశలేరులో రూ.15 కోట్ల అంచనాతో ఏర్పాటు చేస్తున్న ఫర్నిచర్ క్లస్టర్‌ను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. ● రాజానగరం మండలం కలవచర్లలోని ఎంఎస్ఎంఈ పార్కులో గ్రాఫైట్, బంకమట్టితో క్రూసిబుల్స్ తయారీ పరిశ్రమ, సిరామిక్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధించి ఏపీఐఐసీ నుంచి భూమి కేటాయించాలి. ● 2025-26 సంవత్సరంలో రూ.16.31 కోట్ల మార్జిన్‌మనీతో 353 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాయన్నారు. నూతన పరిశ్రమల స్థాపనకు సింగిల్ డెస్క్ పోర్టల్‌లో వచ్చే దరఖాస్తులను పరిశీలించాలని, బ్యాంకు రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ● ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలి.

మెరుగైన ఫలితాల సాధనకు కృషి

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఎంఈవోలు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రాంతీయ విద్యా సంచాలకులు జోన్-2 జి.నాగమణి అన్నారు. స్థానిక ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతేడాది తూర్పుగోదావరిజిల్లా పదోతరగతి ఫలితాల్లో 6వ స్థానంలో నిలిచిందన్నారు. ఈ సారి మరింతమెరుగైన స్థానంలో నిలవాలన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, ప్రతిరోజు పరీక్షలు నిర్వహించటం వల్ల విద్యార్థుల్లో భయం పోగొట్టవచ్చన్నారు. డీఎస్ఈవో కె.వాసుదేవరావు, సమగ్రశిక్ష ఎస్.సుభాషిణి, అధికారులు ఏడీ వెంకట్రాజు, జిల్లా అసిస్టెంట్ ఎగ్జామినేషన్స్ కమిషనర్ అమల, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్ జన్మదినం.. నాయకుల సేవాపథం

కోరుకొండ, రాజానగరం: మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం నియోజకవర్గాల్లో వేడుకగా నిర్వహించారు. బూరుగుపూడి పరిధిలోని తెదేపా కార్యాలయంలో రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గంగిశెట్టి చంటిబాబు, రాష్ట్ర బీసీ సాధికార కమిటీ డైరెక్టర్ వంక మల్లిబాబు, నియోజకవర్గ టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, పార్టీ నాయకులు బచ్చు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న రఘురామ్

బొమ్మూరులో కేకు కోసి సంబరాలు..

కడియం: ఉద్యోగాల కల్పనకు మంత్రి నారా లోకేశ్ చేస్తున్న కృషి అభినందనీయమని మండల తెదేపా అధ్యక్షుడు వెలుగుబంటి రఘురామ్ కొనియాడారు. ప్రభుత్వాసుపత్రిలో బాలింతలకు, గర్భిణులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. అనంతరం కేకు కోసి అందరికీ పంచారు. చిలుకూరి ప్రభాకర్, వెంకటేశ్వరరావు, సుబ్బరాజు, వీరబాబు, శంకర్, కిశోర్, వసుం సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మూరు: బొమ్మూరులోని పలు ఆలయాల్లో తెదేపా నాయకులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. బొమ్మూరు కూడలిలో స్వీట్లు పంపిణీ చేశారు. విద్యాశాఖలో కీలక మార్పులు తీసుకురావడంలో లోకేశ్ కృషి చేస్తున్నారని మండల అధ్యక్షుడు మత్స్యేటి ప్రసాద్ అన్నారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని గ్రామ అధ్యక్షుడు భీమరశెట్టి రమేష్ తెలిపారు. వృద్ధాశ్రమంలో పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కామిని భాస్కర్, పలివెల సత్యనారాయణ, రాయుడు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

దస్త్రాలన్నీ పోర్టల్‌లో నమోదుచేయాలి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): పోలీసు స్టేషన్లలో వివరాలు, దస్త్రాలను ఎప్పటికప్పుడు క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్(సీసీటీఎన్ఎస్) పోర్టల్లో అప్‌డేట్ చేయాలని ఎస్పీ డి.నరసింహకిషోర్ పేర్కొన్నారు. ఇటీవల జిల్లాలో విలీనమైన నాలుగు పోలీసుస్టేషన్ల సీఐలు, ఎస్సైలు శుక్రవారం రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈస్ట్‌జోన్ డీఎస్పీ బి.విద్య మండపేట టౌన్, మండపేట గ్రామీణం, అంగర, రాయవరం పోలీసుస్టేషన్ల వివరాలు, భౌగోళిక, రాజకీయ స్వరూపం, కేసులు, శాంతిభద్రతల సమస్యలు వంటివి ఎస్పీకి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సబ్‌డివిజన్ పరిధిలోని బ్లాక్ స్పాట్లలో డ్రోన్‌నిఘా పెంచాలన్నారు. అనుమానిత ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ చేపట్టాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపటం, బహిరంగ మద్యం తాగడం అంశాలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు.

అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం

రాజవోలులోని అంగన్‌వాడీ కేంద్రం మూడేళ్లుగా అసంపూర్తిగా ఉంది. నిధుల లేమితో స్లాబు వరకు నిర్మించి వదిలేశారు. సొంత భవనం పూర్తి కాకపోవడంతో అద్దె భవనంలో కేంద్రాన్ని కొనసాగిస్తున్నారు. అద్దె పెరిగితే మరో ప్రాంతానికి వెళ్లాల్సిన పరిస్థితి. ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని అధికారులు చెబుతున్నారు. సమస్యపై సీడీపీవో గౌరమ్మ మాట్లాడుతూ నిధులు వస్తే నిర్మాణాలు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. - న్యూస్‌టుడే, బొమ్మూరు

బస్సులు లేక.. తిప్పలు తప్పక

తగిన సమయంలో ఆర్టీసీ బస్సులు అందుబాటులోకి రాక పోవడంతో విద్యార్థులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఇటీవల ఇక్కడ పలు ప్రమాదాలు జరిగాయి. అయినా తప్పని పరిస్థితిలో జాతీయదారిపై ఆటోలో వెనుక వైపు కూర్చుని ప్రమాదకర స్థితిలో ప్రయాణిస్తున్నారు. రాజమహేంద్రవరం నుంచి రాజానగరం వైపునకు ఆర్టీసీ షటిల్ సర్వీసులు ఎక్కువగా నడపాలని విద్యార్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రాజానగరం

ముందుకెళ్లని మురుగు..

దివాన్‌చెరువులోని సంతోష్‌నగర్ వీధిలో సీసీ రోడ్డు పక్కన డ్రెయిన్‌లో మురుగు పేరుకుపోయింది. మురుగు నీరు పోయే మార్గంలేక, డ్రెయిన్ నిండిపోయి సీసీ రోడ్డు అంచుల వరకు వచ్చింది. స్థానికులు నడిచేందుకు సైతం ఇబ్బంది పడే పరిస్థితి ఎదురైంది. తీవ్ర దుర్వాసన వస్తుందని అటుగా వెళ్లేవారు వాపోతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి మురుగు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, రాజానగరం

ప్రధాన మార్గం.. వెలుగులు దైవాధీనం..

బాలాజీపేట నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గంలో వీధి దీపాల్లో కొన్ని మాత్రమే వెలుగుతున్నాయి. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రాంతంలో సరిగా వెలగడంలేదని స్థానికులు చెబుతున్నారు. రాత్రుళ్లు రైల్వేస్టేషన్ నుంచి వచ్చే మార్గంలో రైల్వే స్కూల్ దగ్గర అంధకారంగా ఉండటంతో ప్రయాణికులు రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ఎల్ఈడీలు అన్ని వెలిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, బొమ్మూరు

పరిశ్రమలో ప్రమాదం.. ఇద్దరికి గాయాలు

గోకవరం, న్యూస్‌టుడే: గుమ్మళ్లదొడ్డి గ్రామంలోని అస్సాగో ఇథనాల్ పరిశ్రమలో శుక్రవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు గాయపడ్డారు. వివరాలివీ.. పరిశ్రమలో బాయిలర్ వద్ద నుంచి వేడి నీళ్లు చిమ్మి అక్కడ ఉన్న ఇద్దరు కార్మికులపై పడ్డాయి. దీంతో ఆ ఇద్దరు కార్మికులు గాయపడ్డారు. అక్కడ ప్రథమ చికిత్సకు సంబంధించిన సామగ్రి లేకపోవడంతో తారు వంటిది అంటించినట్లు తెలిసింది. దీంతో దెబ్బల తీవ్రత పెరగడంతో గోకవరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తెచ్చి చికిత్స అందించారు. ప్రస్తుతం కార్మికుల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది.

'సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన చేస్తాం'

గోకవరం, న్యూస్‌టుడే: అస్సాగో ఇథనాల్ పరిశ్రమ కాలుష్య సమస్యను పరిష్కరించకపోవడం దారుణమని కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ కన్వీనర్ మరోతు శివగణేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరిశ్రమ కారణంగా వచ్చే కాలుష్యంతో గుమ్మళ్లదొడ్డితో పాటు చుట్టుపక్కల గ్రామల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై ప్రజలతో కలిసి తాము శాంతియుతంగా నిరాహార దీక్షకు దిగితే పోలీసులు లాఠీఛార్జీ చేసి భగ్నం చేశారన్నారు. కమిటీని ఏర్పాటు చేసి నెల రోజులలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. ఈ నెల 31 లోగా సమస్యను పరిష్కరించకుంటే ఆందోళనకు దిగుతామన్నారు.

మురమండలో తాటాకిల్లు దగ్ధం

కడియం: మురమండ గ్రామంలో దివ్యాంగుడు భీమన సూరిబాబు, ఝాన్సీ నివాసముంటున్న తాటాకిల్లు ప్రమాదావశాత్తూ శుక్రవారం కాలిపోయింది. ఈ ఘటనలో బాధితులు నిరాశ్రయులుగా మారారు. సమాచారం అందుకున్న మండపేట అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించిన మంటలు వ్యాపించకుండా అదుపులోకి తెచ్చారు. రాజమహేంద్రవరం మార్కెట్ యార్డు డైరెక్టర్ దేవళ్ల రామ్మోహనరావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.2వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. వీఆర్వో ఏసుబాబు, ఇన్‌ఛార్జి ఈవో రాఘవ, ఉపసర్పంచి యర్రంశెట్టి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

కొంతమూరులో వ్యభిచార గృహంపై దాడి

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరం పోలీసుస్టేషన్ పరిధి కొంతమూరు పంచాయతీ పరిధిలోని ఓ కాలనీలో ఓ ఇంటి వద్ద వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ముగ్గురు విటులను, నిర్వాహకురాలిని, ఒక బాధితురాలిని గురువారం రాత్రి అదుపులోకి తీసుకున్నామని ఎస్సై ఎస్.ప్రియకుమార్ శుక్రవారం తెలిపారు. వారిని కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

కోరుకొండ, న్యూస్‌టుడే: తన భార్య కనిపించట్లేదని ఓ వ్యక్తి శుక్రవారం కోరుకొండ పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేశారు. సీతానగరం మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహిత కనిపించట్లేదు. దీనిపై కేసు నమోదు చేశారు.

శ్రీసత్యసాయి గురుకులంలో

ధవళేశ్వరం, మోరంపూడి: రాజమహేంద్రవరంలోని శ్రీసత్యసాయి గురుకులంలో శుక్రవారం శ్రీవసంత పంచమి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు పూజల్లో పాల్గొన్నారు. గురుకులం కరస్పాండెంట్ ఎ.శ్యాంసుందర్, ప్రిన్సిపల్ కె.గుర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజానగరం: తూర్పుగోనగూడెంలోని ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో వసంత పంచమి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో సరస్వతీ దేవి ఆలయంలో పూజలు చేశారు. విద్యార్థులకు పుస్తకాలు,

హంసవాహిని.. జ్ఞాన ప్రదాయిని..

పెన్నులు పంపిణీ చేశారు. ఛైర్మన్ కె.ఉపేంద్రరెడ్డి, వైస్ ఛైర్మన్ అనూషా రెడ్డి పాల్గొన్నారు. ● కలవచర్ల పరిధిలోని మినర్వా నెక్స్ట్‌జెన్ పాఠశాలలో 30 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ● దివాన్‌చెరువులోని ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయ ప్రాంగణంలోని కాశీఅన్నపూర్ణ ఆలయంలో అమ్మవారిని సరస్వతీ మాతగా అలంకరించారు. సుమారు 70 మంది విద్యార్థులు సరస్వతీ పూజ చేశారు. ● శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో పూజలు చేసి, పెన్నులు అందజేశారు.

కాశీఅన్నపూర్ణ అమ్మవారి ఆలయంలో

తంటికొండలో వెంకన్న బ్రహ్మోత్సవాలు

గోకవరం, న్యూస్‌టుడే: తంటికొండ గ్రామంలో వెంకటగిరిపై వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవస్థానం ఛైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రదక్షిణ, స్వస్తివాచనం, పాదసేవ, హారతి, సంకల్పం, విశ్వక్సేన పూజ, పుణ్యహవచనం తదితర పూజలతో పాటు హోమాలు జరిపారు. భక్తులు ఆలయానికి వచ్చి స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈవో చల్లా ఉదయబాబు నాయుడు, కమిటీ సభ్యులు బొట్టా రామకృష్ణ, చింతల నాగు తదితరులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న కమిటీ సభ్యులు, భక్తులు

రాజానగరం: దివాన్‌చెరువులో డీబీవీ రాజు టౌన్‌షిప్‌లో కొలువైన శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న పదకొండో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం లక్ష్మీ పద్మావతి అమ్మవారిని 108 పుష్పాలతో అలంకరించారు. అమ్మవారికి విశేష పూజలు చేశారు. ఆదివారంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ ఖండవిల్లి రాధాకృష్ణమాచార్యులు తెలిపారు.

ప్రమాదమని తెలిసినా.. పట్టించుకోరు!

పరిశీలన

కోరుకొండ, మోరంపూడి, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. నాడు- నేడు పథకం పనుల్లో భాగంగా ఇప్పటికీ కొన్నిచోట్ల ప్రమాదాన్ని సూచిస్తున్నాయి. విద్యార్థులకు ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన నెలకొంది. పనులు జరుగుతున్న క్రమంలో మధ్యలోనే ఆగిపోయిన పలు పనులు ప్రమాదకరంగా మారడం చర్చనీయాంశంగా మారింది.

ఇనుప ఊచలు.. వదిలేశారు

కోరుకొండ మండలం నరసాపురం ఉన్నత పాఠశాలలో నాడు- నాడు పథకంలో వైకాపా ప్రభుత్వం హయాంలో అదనపు తరగతి గదులు, ప్రహరీ నిర్మించారు. సకాలంలో నిధులు రాకపోవడంతో తరగతి గదులు మధ్యలోనే నిలిచిపోయాయి. భవనాల్లోని అంతస్తులో చుట్టూ పైభాగంలో గోడలు లేవు. కిటికీలకు రక్షణ లేదు. ప్రహరీ నిర్మాణం కోసం ఇనుప ఊచలు నిట్టనిలువుగా అప్పటి నుంచి అలాగే వదిలేయడంతో ప్రమాదకరంగా ఉన్నాయి.

రక్షణ ఏదీ!

కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. రెండతస్తుల భవనాల నిర్మాణాల్లో భాగంగా పై అంతస్తులో కిటికీలకు గాని, తరగతి గదుల్లో గాని రక్షణ చర్యలు లేవు. విద్యార్థులు భవనాల పైభాగంలోకి వెళ్లినప్పుడు ప్రమాదం జరుగుతుందేమో అని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. భవనాలకు బయటికి ఇనుప ఊచలు వేలాడటంపైనా ఉపాధ్యాయులూ భయపడుతున్నారు.

కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పైభవనంలో రక్షణ లేని కిటికీలు

భయపెడుతున్న విద్యుత్తు తీగలు

పిడింగొయ్యి గ్రామంలోని మండల ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యుత్తు తీగ వేలాడుతూ ప్రమాదకరంగా ఉంది. చిన్నారుల చేతికి అందేంత ఎత్తులో భవనానికి వేలాడుతుంది. పిల్లలు ఆడుకుంటూ పొరపాటున తగిలితే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. వాటిని అలా వదిలేయకుండా ప్లాస్టిక్ పైపులో తీగను పెట్టాలని లేదా రక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

మాట్లాడుతున్న వేణు, చిత్రంలో రాజా తదితరులు

బొమ్మూరు: వైకాపా బలోపేతం చేయడానికి, పునఃనిర్మాణంపై దృష్టి సారిస్తున్నామని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు పేర్కొన్నారు. బొమ్మూరులోని వైకాపా కార్యాలయంలో రూరల్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. వేణు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి సముచితస్థానం కల్పించి బలోపేతం చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి వచ్చి మార్పులు తీసుకురావాలన్నారు. 2029 ఎన్నికల లక్ష్యంగా వ్యూహంతో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. పార్లమెంటరీ ఇన్‌ఛార్జ్ గూడూరి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు గొందేశి శ్రీనివాసులరెడ్డి, నక్కా రాజబాబు, గిరజాలబాబు, నక్కా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

WANTED
We are Hiring
LADY FITNESS TRAINERS
- 02 no's (8 Hrs Duty)
Attractive Salary
Good Communication
& Client Handling Skills.
SprintOn
Fitness Studio
J.N.Road, RJY
✆ 99663 57897

(c) eenadu

నిడదవోలులో చెక్కు ప్రదర్శిస్తున్న పురపాలకసంఘం అధ్యక్షుడు

పీఎం స్వనిధి క్రెడిట్ కార్డులు అందజేత

నిడదవోలు: నిడదవోలు పురపాలక సంఘం కార్యాలయంలో ఛైర్మన్ భూపతి ఆదినారాయణ చేతుల మీదుగా వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి క్రెడిట్ కార్డులను శుక్రవారం పంపిణీ చేశారు. వీరు వడ్డీ వ్యాపారులపై ఆధారపడకుండా ఇది ఎంతగానో ఆర్థికంగా చేయూతను అందిస్తుందన్నారు. వీరికి మూడు విడతలుగా వడ్డీలేని రుణాలు అందజేస్తారన్నారు. సుమారు రూ.56 లక్షల విలువైన రుణాలను అందజేశారు. కౌన్సిలర్ పువ్వల రతీదేవి, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

అయిదో తరగతి, ఇంటర్‌లకు దరఖాస్తుల స్వీకరణ

గోపాలపురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గోపాలపురంలో ఉన్న డా.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్ మొదటి ఏడాది ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎన్.సుజనీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అదే విధంగా 6,7,8,9,10 తరగతులలో మిగిలి ఉన్న ఖాళీలకు సైతం అర్హత కలిగిన బాలురు, బాలికలు ఫిబ్రవరి 19వ తేదీ లోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. మార్చి 1న ఉదయం ఐదో తరగతికి, మధ్యాహ్నం 6,7,8,9,10 తరగతులకు ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రిన్సిపల్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
తాళ్లపూడి: 80085 74498
ఉండ్రాజవరం: 80085 74503
నల్లజర్ల: 97011 37112

సమస్య: దేవరపల్లి మండలం యర్నగూడెంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల సమీపంలో ప్రధాన రహదారిపై చెత్త పేరుకుపోవడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. శునకాలు, పందులు వ్యర్థాలను రోడ్డుపైకి లాగడంతో రాత్రుళ్లు ప్రయాణానికి ఇబ్బందికరంగా ఉంటోంది. **- వాహనదారుడు**

సమాధానం: సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తాం.
- అమ్మిరాజు, కార్యదర్శి, యర్నగూడెం

– న్యూస్‌టుడే, దేవరపల్లి

వయోజన విద్య.. అమలులో మిథ్య

● క్షేత్రస్థాయిలో ముందుకు సాగని కార్యక్రమం



ఇటీవల అందించిన అక్షర ఆంధ్ర పుస్తకం

గోపాలపురం, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అక్షర ఆంధ్ర కార్యక్రమం క్షేత్రస్థాయిలో ముందుకు సాగడం లేదు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ లక్ష్యం. దాని కోసం వయోజన విద్యను ప్రోత్సహిస్తున్నా క్షేత్రస్థాయిలో లక్ష్యం నీరుగారుతోంది. గతంలో సాక్షర భారత్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వయోజనులకు విద్యను అందించి పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి ధ్రువపత్రాలు అందించేవారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ కార్యక్రమాన్ని ఎవరు పట్టించుకోకపోవడంతో మూలకు చేరింది. తరువాత వచ్చిన కూటమి ప్రభుత్వం పేరు మార్చి అక్షర ఆంధ్ర-ఉల్లాస్ కార్యక్రమంగా శ్రీకారం చుట్టారు. గతేడాది దీనిపై కొందరికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి కొన్ని రకాల పుస్తకాలు ఆయా మండల కేంద్రాలకు ఇచ్చారు. ఉపాధి హామీ కూలీలు, స్వయం సహాయక సంఘాల మహిళలతో ఈసారి తరగతులు నిర్వహించాలని ధ్యేయంగా పెట్టుకున్నారు. కానీ ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించక అడుగులు ముందుకు పడటం లేదు.

డివిజన్‌లో ఇలా..

2023లో వార్డు, సచివాలయ సిబ్బందితో ఇంటింటా సర్వే చేసి ఒక్కో మండలంలో సుమారు 15 నుంచి 20 వేల మంది వరకు వయోజనులు ఉన్నట్లు లెక్కలు వేశారు. మొదటి విడతలో డివిజన్ పరిధిలో నిడదవోలు, చాగల్లు, పెరవలి మండలాల్లో ఈ కార్యక్రమం సక్రమంగా సాగింది. రెండో విడతలో పాత వాటితో పాటు గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల, కొవ్వూరు, ఉండ్రాజవరం, తాళ్లపూడి మండలాల్లో కార్యక్రమం మొదలు పెట్టారు. ఒక్కో మండలం నుంచి కనీసం రెండు వేలు పైబడి మహిళలు, పురుషులను గుర్తించారు. వారికి గ్రామాల్లో ప్రభుత్వ సంబంధిత భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువు చెప్పాలని సూచించారు.

కలిగే ప్రయోజనాలు...

వయోజన విద్యలో భాగంగా స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు, ఉపాధి హామీ పథకంలో పని చేసే పురుషులను ప్రతి రోజు సాయంత్రం వేళ ఒక చోటకు చేర్చి వాళ్లకు పాఠాలు చెప్పాలి. 90 రోజుల పాటు ఉండే ఈ కార్యక్రమంలో వారికి సులువుగా అక్షరాలు గుర్తించడం, రాయడం, చదవడం నేర్పిస్తారు. దీంతో స్వయంగా తమ పేరు, ఊరు రాయడంతో పాటు బ్యాంకుల్లో వేలిముద్ర అవసరం లేకుండా సంతకాలు చేయడం వస్తుంది. దీని కారణంగా అక్షరాస్యత పెరుగుతుందని ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం. కాని క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తి వ్యతిరేకంగా ఉందని చెప్పాలి. అధికారులు మాత్రం గ్రామాల్లో కార్యక్రమం ఎంతో సక్రమంగా సాగుతుందని చెబుతున్నారు. దీనిపై గోపాలపురం మండల నోడల్ అధికారి రాజ్‌మనోహర్‌ను వివరణ కోరగా మండల పరిధిలో సుమారు రెండు వేల మందితో కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు.

వైకాపా నుంచి తెదేపాలోకి చేరిన వారితో ఎమ్మెల్యే మద్దిపాటి

రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోంది

నల్లజర్ల, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం తూర్పు చోడవరం గ్రామానికి చెందిన 35 మంది వైకాపా పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పార్టీలతో సంబంధం లేకుండా నియోజకవర్గంలోని వైకాపా పార్టీ శ్రేణులకు కూడా సీఎం సహాయ నిధితో పాటు ఎల్‌వోసీ పత్రాలను అందజేశామన్నారు. గతంలో వైకాపా కార్యకర్త దొబ్బిడి గణేష్ మృతి చెందితే అతని భార్యకు అండగా ఉండి వారి ఇద్దరి పిల్లలకు చదువు నిమిత్తం చెరో రూ.లక్ష నగదును ఇచ్చామని అన్నారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు జమ్ముల సతీష్, ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, తెదేపా మండలశాఖ అధ్యక్షుడు తాతిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు ప్రభుత్వం అండ

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : స్వయం ఉపాధి అవకాశాలు, విద్య ద్వారా మహిళా సాధికారత సాధ్యమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రధానమంత్రి వీధి విక్రేతల ఆత్మనిర్భర్ నిధి 2.0లో భాగంగా 85 మంది వీధి వ్యాపారులకు రూ.25.10 లక్షల విలువైన రుణాల చెక్కును శుక్రవారం అందజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో తెదేపా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వీధి వ్యాపారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. వ్యాపార అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. మెప్మా సీఎంఎం భవాని, తెదేపా పక్ష నాయకుడు సూరపనేని చిన్ని, అర్బన్‌బ్యాంకు అధ్యక్షుడు మద్దిపట్ల శివరామకృష్ణ, సూర్యదేవర రంజిత్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అర్జెల్లి రామకృష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కషాయాలతో పంటల సంరక్షణ

తాళ్లపూడి: కషాయాలతో పంటలను సంరక్షించుకోవాలని ప్రకృతి వ్యవసాయం డీపీఎం తాతారావు తెలిపారు. మండలంలోని వేగేశ్వరపురంలో ఎనీటైం మోడల్(ఏటీఎం)పై గురువారం ఐసీఆర్‌పీలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంటలకు ఉపయోగపడే బీజామృతం, జీవామృతం, ఆర్గానిక్ పొటాష్ తదితరాల తయారీపై వివరించారు. అందరూ ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించి ఆరోగ్యకరమైన పంటలను పండించాలని ఏవో రుచిత తెలిపారు.

మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు

కొవ్వూరు : పేదలకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, నాయకులు

కొవ్వూరు పట్టణం: రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విజన్‌తో రాష్ట్రానికి మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మంత్రి లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా కొవ్వూరు పట్టణంలో పూజలు, సేవా కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. పార్టీ కార్యాలయం, బస్టాండు కూడలిలో ఎమ్మెల్యే కేకు కోశారు. తెదేపా పట్టణ వ్యవస్థాపక కార్యదర్శి పొట్రు మురళి ఆర్థిక సహకారంతో అన్న క్యాంటీన్ వద్ద పేదలకు అన్నదానం చేశారు. ద్విసభ్య కమిటీ సభ్యుడు రామకృష్ణ, తెదేపా పక్ష నాయకుడు సూరపనేని చిన్ని, శివరామకృష్ణ, రంజిత్ పాల్గొన్నారు.

● చాగల్లులో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకును కోసి అభిమానులకు, కార్యకర్తలకు పంచారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు ఆళ్ల హరిబాబు, ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి, తాళ్లూరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలులో కేక్ కోస్తున్న శేషారావు, కూటమి నాయకులు

సేవా కార్యక్రమాలు..

● తాళ్లపూడి మలకపల్లిలో ఎంవీడీటీ ట్రస్ట్ సహకారంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరంతో పాటు క్యాన్సర్ పరీక్షలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, తెదేపా సీనియర్ నాయకుడు పెండ్యాల అచ్చిబాబు, ద్విసభ్య కమిటీ సభ్యులు సుబ్బారాయచౌదరి, రామకృష్ణ, సర్పంచి రాపాక రాజేశ్వరిలు ఆయా విభాగాలను ప్రారంభించారు. 60 మంది రక్తదానం చేశారు. సుమారు 100 మందికి క్యాన్సర్ నిర్ధరణ పరీక్షలు చేశారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చేవారికి ఉచిత బస్సు సర్వీసు, అల్పాహారం, భోజన వసతి కల్పించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 90 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. సుమారు 30 కిలోల కేకు కోశారు. మాజీ సర్పంచి మద్దిపాటి ప్రకాశం, తెదేపా పార్లమెంటరీ అధికార ప్రతినిధి నామన పరమేశ్వరరావు, మండల అధ్యక్షుడు సిద్దా దుర్గారావు, ఆయా విభాగాల వైద్యులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు. ● నిడదవోలు తెదేపా కార్యాలయంలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు సింహాద్రి రామకృష్ణ, అతికాల రామకృష్ణమ్మ, ఏఎంసీ ఛైర్మన్ గాలింకి జిన్నాబాబు, పాల్గొన్నారు. ● ఉండ్రాజవరం, తాడిపర్రు, వేలివెన్ను, పాలంగి, వెలగదుర్రు, వడ్లూరు, సూర్యారావుపాలెం, కాల్దరి తదితర గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. ● దేవరపల్లి మండలం గౌరీపట్నంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ఆంద్రు అనిల్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, తంగేళ్ల మునేశ్వరరావు, కొయ్యలమూడి చిన్నబాబు, సుంకర దుర్గారావు తదితరులు, పాల్గొన్నారు.

కూడలిలో మానవహారం చేస్తున్న విద్యార్థులు

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

నల్లజర్ల: రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026లో భాగంగా ఎన్‌హెచ్‌ఏటీ, వీరవల్లి టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో నల్లజర్ల ఏకేఆర్జీ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. దేవరపల్లి ఎంవీఐ వెంకటరమణ మాట్లాడుతూ శిరస్త్రాణం, సీటు బెల్టు ధరించి ప్రయాణించాలని, ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. నల్లజర్ల సీఐ రాంబాబు అందరు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. అనంతరం విద్యార్థులంతా ర్యాలీ చేస్తూ ప్రధాన కూడలిలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఏటీ జీఎం కృష్ణారావు, వీరవల్లి టోల్‌ప్లాజా మేనేజర్ రమేష్, ఫార్మసీ ప్రిన్సిపల్ సాయి పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

నిడదవోలు మండలం, అట్లపాడు గ్రామ కాపురస్తులు అచ్యుత ఉమామహేశ్వరరావు, S/o పోతురాజు డాక్యుమెంట్ నెంబర్ 4237/2013 ది. 2-1-2026న జిరాక్స్ కొరకు నిడదవోలు వెళ్తుంటే మధ్యలో ఎక్కడో పడిపోయాయి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించగలరు.

అచ్యుత ఉమామహేశ్వరరావు
అట్లపాడు గ్రామం, నిడదవోలు మండలం
E.G.Dt., Ph: 73374 93178

ఒరిజినల్ దస్తావేజు పోయినది

నా క్లయింటు తూర్పుగోదావరి జిల్లా, చాగల్లు మండలం, చాగల్లు గ్రామం వాటర్ ట్యాంకు శ్రీ రాజరాజేశ్వరి కాన్వెంట్ రోడ్డు, డో.నెం. 4-2 కాపురస్తులు **దండమూడి సాంబశివరావు** గారి భార్య **దండమూడి మల్లేశ్వరి** ఇచ్చిన సంజాయిషీ ప్రకారం,

నా క్లయింటు తాలూకు **ఒరిజినల్ దస్తావేజు నెం. 80/1985** నెంబరు గల దస్తావేజు **ది. 20-1-2026వ తేదీన** నా క్లయింటు తన ఇంటి నుండి బ్యాంకు పని నిమిత్తం వెళ్ళుచుండగా చాగల్లు మెయిన్‌రోడ్డు మార్గ మధ్యలో పడిపోయినది. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము.

ఎస్.కాశీవిశ్వేశ్వరరావు
అడ్వకేట్, నందిగంపాడు
చాగల్లు, తూ॥గో॥జిల్లా
సెల్: 8978554125

బీటలువారి.. రాకపోకలకు అవస్థలు

గోపవరం నుంచి డి.ముప్పవరం మీదుగా పందలపర్రు వెళ్లే ర.భ.శాఖ ప్రధాన రహదారి విద్యుత్తు సబ్‌స్టేషన్ దాటిన తర్వాత బీటలు వారడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సుమారు రూ.2 కోట్లతో 2022 నవంబరు నెలలో కొంత మేర సిమెంట్, మిగిలినది తారు రోడ్డు నిర్మించారు. తారు రోడ్డు పలు ప్రాంతాల్లో గుంతలు పడటంతో ఇటీవల మరమ్మతులు చేపట్టారు. విద్యుత్తు సబ్‌స్టేషన్ సమీపం నుంచి డి.ముప్పవరం వరకు సిమెంట్ రహదారి పలు చోట్ల బీటలు వారి ఒక పక్కకు కుంగిపోతోంది. రహదారి దుస్థితిని ర.భ.శాఖ ఏఈ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

అమ్మేందుకు దారి లేదు... దాచేందుకు చోటు లేదు..

చాగల్లు మండలం దారవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పనుల అనంతరం మిగిలిన ఇనుప చువ్వలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఆటలు ఆడుకునే సమయంలో ఈ చువ్వలు తగిలి చిన్నారులు గాయపడే ప్రమాదం పొంచి ఉంది. సమస్యను ఎంఈవో శుభాకర్ దృష్టికి తీసుకువెళ్లగా వీటిని అమ్మేందుకు వీలు కావడం లేదని, దాచేందుకు చోటు లేకపోవడంతో ఇలా ఉంచేశామన్నారు. విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరుగకుండా చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, చాగల్లు,

పెచ్చులూడుతూ.. ప్రమాదకరంగా

దేవరపల్లి మండలం యర్నగూడెంలోని పంచాయతీ భవనాన్ని 1981లో నిర్మించారు. ప్రస్తుతం స్లాబు పెచ్చులూడి వర్షం కురిసినప్పుడు నీరు కారుతోంది. ప్రతి గదిలోను ఇదే పరిస్థితి. ఎప్పుడు ఏ పెచ్చు మీద పడుతుందోనని సిబ్బంది, స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. భవనం దుస్థితిపై పంచాయతీ కార్యదర్శి అమ్మిరాజును సంప్రదించగా నూతన భవనం నిర్మాణానికి ఉన్నతాధికారులకు నివేదిక పంపామని, ఆలోగా ఇబ్బందిలేకుండా మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

చెత్తకు నిప్పు. ఆరోగ్యానికి ముప్పు..

కొవ్వూరులోని రైల్వే బైపాస్ రోడ్డు పక్కన (వేములూరు గేటు నుంచి కాటన్ విగ్రహం వరకు) భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్తను పోసి నిప్పు పెట్టి పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం బైపాస్ మార్గంలో పురపాలక ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి వెళ్తుండగా దట్టంగా మంటలు వ్యాపించడంతో ఆమె తక్షణమే స్పందించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారొచ్చి మంటలను అదుపు చేశారు. ఆమె మాట్లాడుతూ చెత్త, ఇతర వ్యర్థాలను తెచ్చి ఇక్కడ నిప్పు పెడుతున్నారని, ప్రత్యేక నిఘా పెడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు: **నల్లజర్ల:** ప్రకాశరావుపాలెం, నల్లజర్ల, గ్రామాల్లో విద్యుత్తు ఉపకేంద్రాల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈఈ నారాయణ అప్పారావు ఓ ప్రకటనలో తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజినల్ ఆఫీస్ : ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు జిల్లా.
ఫోన్ నెం. 08812-230938 / 233227

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

E-Auction Sale Notice for Sale of Immovable Assets under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 read with proviso to Rule 8(6) / Rule 9 (1) of the Security Interest (Enforcement) Rules, 2002.

[illegible]

వేలం తేది & సమయం: 13-02-2026 ఉ. 12.00గం. నుండి సా. 05.00గం. వరకు
బిడ్ల సమర్పణకు చివరి తేది: 12-02-2026

ఐ సంగిడి బ్రాంచి (35450), ఫోన్ నెం. 9133113532
ఇ-మెయిల్: ubin0535451@unionbankofindia.bank.in

ఋణగ్రహీతలు / శ్యూరిటీలు / హామీదారులు: 1) శ్రీమతి పామర్తి లక్ష్మి [illegible]
బకాయి మొత్తం: ది. 18-12-2025 నాటికి రూ. 7,51,110.25 [illegible]

[illegible]

రిజర్వు ధర: రూ. 13,10,000/- ధరావత్తు (EMD): రూ. 1,31,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 15,000/-

[illegible] https://baanknet.com and https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx [illegible]

తేదీ: 23-01-2026 అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్
ప్రదేశం: ఏలూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విద్యాదేవతకు విశేష పూజలు

ఉషోదయ పాఠశాలలో అక్షరాభ్యాసం చేస్తున్న చిన్నారులు

కొవ్వూరు పట్టణం, ఉండ్రాజవరం, తాళ్లపూడి, నల్లజర్ల: వసంత పంచమి పర్వదినం సందర్భంగా సరస్వతీదేవికి శుక్రవారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్రంలోని జ్ఞాన సరస్వతి మందిరంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు, శ్రీసూక్త విధానంలో కుంకుమార్చనలు, సరస్వతి హోమం నిర్వహించారు. గోష్పదేశ్వర స్వామి ఆలయంలోని సరస్వతి మందిరంలో అర్చకులు సుబ్రహ్మణ్యశాస్త్రి ఆధ్వర్యంలో అక్షరాభ్యాసాలు చేశారు. చిన్నారులకు పుస్తకాలు అందించారు.

● వేలివెన్ను, తాడిపర్రు, మోర్త, ఉండ్రాజవరం, చివటం, సత్యవాడ, సూర్యారావుపాలెం తదితర గ్రామాల్లోని సరస్వతీదేవి ఆలయాలు, పాఠశాలల్లో పూజలు చేశారు. ● నవదుర్గాదేవి ఆలయంలో సరస్వతీదేవికి పూజలు నిర్వహించారు. చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ● పెరవలి మండలం ఖండవల్లిలోని శ్రీ మహాగణపతి ఆలయంలో సరస్వతీ దేవికి కుంకుమ పూజలు నిర్వహించారు. ● భగవత్కథా శ్రవణమనే మార్గంలో ముక్తిని పొందవచ్చని త్రిదండి శ్రీమద్భక్తి విబుధవామన మహారాజు అన్నారు. కొవ్వూరు శ్రీరామానంద గౌడీయమఠంలో శ్రీకృష్ణ వసంత పంచమి, విష్ణుప్రియాదేవి ఆవిర్భావం, శ్రీమద్భక్తి సుధీర దామోదర మహారాజు తిరోభావ కార్యక్రమాలను శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ● వసంత పంచమి సందర్భంగా మండలంలోని దూబచర్ల సంఘమిత్ర, అనంతపల్లి ఉషోదయ, తెలికిచెర్ల ఎస్‌కేఎస్ పాఠశాలల్లో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ● గోష్పద క్షేత్రంలోని శ్రీసుందర సాయినాథ్ మందిర 31వ ప్రతిష్ఠా వార్షికోత్సవాలు కొనసాగాయి. శిర్డీ సాయినాథ్ ఆధ్యాత్మిక కేంద్రం ఆధ్వర్యంలో పండితులు సాయినాథునికి ఏకాదశ రుద్రాభిషేకం, అర్చన చేశారు. మధ్యాహ్నం మద్దుకూరి సుగుణ బృందం సంపూర్ణ భగవద్గీత పారాయణ, కూచిపూడి నృత్య కదంబం జరిగింది.

రూ.23 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

గోపాలపురం: వాదాలకుంట ప్రజలు ఎన్నో ఏళ్లగా శ్మశాన వాటికకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గ్రామంలో పర్యటించిన సమయంలో సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి రూ.23 లక్షల నిధులు మంజూరు చేయడంతో 430మీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు వడ్లమూడి రమేష్‌బాబు ప్రారంభించారు. మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు మోహన్‌రావు, సుభాష్ చంద్రబోస్, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరామ్ ఉన్నారు.

హైకోర్టు అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా కటకం

ఉండ్రాజవరం: మండల కేంద్రమైన ఉండ్రాజవరానికి చెందిన **కటకం వీరరాఘవులు** విజయవాడ హైకోర్టులో సెక్షన్ ఆఫీసర్‌గా పని చేస్తూ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగోన్నతి పొందారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు వచ్చాయి.

డిప్యూటీ ఎంపీడీవోకు అదనపు బాధ్యతలు

దేవరపల్లి: మండల కేంద్రమైన దేవరపల్లి పంచాయతీకి డిప్యూటీ ఎంపీడీవో వై.రాజారావుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు పనిచేసిన నిట్టా రవికిషోర్ సెలవులో ఉండడంతో ఆయన్ను నియమించారు.

సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం

గోపాలపురం, న్యూస్‌టుడే: 2024-25 ఏడాది ఉపాధి హామీ పథకంలో మండల పరిధిలో చేసిన పనులపై 17వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమంపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. మండల పరిషత్తు సమావేశ మందిరంలో ఎంపీడీవో జి.రాజ్‌మనోహర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. 26వ తేదీ నుంచి వచ్చే నెల 25 వరకు మండల పరిధిలోని అన్ని పంచాయతీల్లో మూడు బృందాలు తనిఖీలు నిర్వహిస్తాయని ఏపీవో జి.వి రమణ తెలిపారు. పంచాయతీ రాజ్, హౌసింగ్, అటవీ, తదితర శాఖల్లో చేసిన పనులపై తనిఖీలు ఉంటాయన్నారు.

బాష్పాంజలి



జననం: 15-08-1947
నిర్యాణం: 21-01-2026

కీ.శే. **నందిగం సురేంద్రమోహన్‌ప్రసాద్** గారు, తణుకు

అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ.. మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన మీరు మా నుండి దూరమైనా.. మీ జ్ఞాపకాలు ఎప్పటికీ మా మదిలో చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య: శ్రీమతి వసుంధరాదేవి
కుమారులు: నందిగం శ్రీకుమార్ కోడళ్ళు: మైథిలి
నందిగం లక్ష్మీశ్రీనివాస్ (నల్లబాబు) శ్రీమహాలక్ష్మీకళ్యాణి
మనుమరాండ్రు: లక్ష్మీవైష్ణవి, షణ్ముఖవసుంధరాదేవి

పెద్దకార్యం: ది. 2-2-2026 సోమవారం తణుకు- NSC బోస్‌రోడ్‌లో ఉన్న మా స్వగృహము నందు జరుగును. కావున తెలియపర్చడమైనది.

మండపేట

•మండపేట • అనపర్తి

తాగునీటి ట్యాంక్ పనులు ప్రారంభం

రాయవరం, న్యూస్‌టుడే: చెల్లూరులోని తూర్పుపేటలో తాగునీటి ట్యాంక్ పనులను తెదేపా గ్రామ అధ్యక్షుడు, వార్డుసభ్యుడు చంద్రు వీర్రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 90 వేల లీటర్ల నిల్వ సామర్థ్యంతో నిర్మించనున్న ట్యాంక్‌తో కాలనీవాసులకు తాగునీటి సమస్య పరిష్కారం కానుందన్నారు. కార్యక్రమంలో చంద్రు రామారావు, ఎస్.హరికృష్ణ, మురకొండ విజయదుర్గారావు, జనసేన నాయకులు గొల్లపల్లి రమణ, చెల్లూరు సహకార సంఘం డైరెక్టర్ తలాటం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సేవలు అభినందనీయం

అంగర, న్యూస్‌టుడే: పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్న దాతల సేవలు అభినందనీయమని ఎంఈవో-2 కె.విజయ్‌కుమార్ అన్నారు. కపిలేశ్వరపురంలోని శ్రీసర్వారాయ జడ్పీ ఉన్నత పాఠశాలలో దాత సహకారంతో ఆధునికీకరించిన గ్రంథాలయం గదిని హెచ్‌ఎం వంగా శ్రీనివాస్‌తో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. అసంపూర్తిగా మిగిలిన ఓ గదికి హైదరాబాద్‌లో స్థిరపడిన పూర్వ విద్యార్థి చాగంటి వెంకట రమణమూర్తి రూ.50 వేలతో టైల్స్ వేయించారని, ఆ గదిని గ్రంథాలయానికి వినియోగిస్తామని హెచ్‌ఎం శ్రీనివాస్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
మండపేట: 80085 74183 ద్వారపూడి: 98490 93850
అనపర్తి: 95333 66637 అంగర: 97044 16418
రాయవరం: 80085 74185

డ్రెయిన్‌లో వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

సమస్య: మండపేట మండలం తాపేశ్వరం గ్రామం శివాలయంవీధి డ్రెయిన్‌లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారడం లేదు. దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువగా ఉంది.
- సుబ్రహ్మణ్యం, తాపేశ్వరం

పరిష్కారం: సమస్యను ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి పి.రమేష్‌కు తెలియజేయగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి వ్యర్థాలు తొలగించే చర్యలు చేపట్టారు.
- న్యూస్‌టుడే, ద్వారపూడి

కొద్దిపాటి వర్షం.. కొంతకాలం తటాకం

మండపేటలోని ఎస్‌వీఎస్‌ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం కొద్దిపాటి వర్షానికే చిత్తడిగా మారుతోంది. క్రీడా సాధనకు ఆటంకంగా మిగులుతోంది. పాఠశాలలో మైదానం మెరక చేయాలనే డిమాండ్ దశాబ్దకాలంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో రూ.60 లక్షలు వెచ్చించి మెరక పనులు చేపట్టినా పూర్తి చేయకుండా మధ్యలోనే వదిలేశారు. ఈ నేపథ్యంలో ఏమాత్రం వర్షం కురిసినా మైదానం బురదలా మారుతోంది. కొన్నిచోట్ల నీరు నిలిచి క్రీడలకు పనికి రాకుండా పోతోంది. గౌతమి మున్సిపల్ పాఠశాలకు క్రీడా మైదానమే లేదు. సైకిళ్లు కూడా ఎండలో రోడ్డుపై పెట్టుకోవాల్సి వస్తోంది. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు మైదానం ఉన్నా సగం వరకు పిచ్చిమొక్కలు, తుప్పలు పెరిగి నిరుపయోగంగా మారింది. జవహర్‌లాల్ మున్సిపల్ పాఠశాలకు కూడా మైదానం లేక విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, మండపేట

బకాయిలు చెల్లించాలని వినతి

మండపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం బకాయిలను వెంటనే చెల్లించాలని ఫ్యాప్టో ఛైర్మన్ లంకలపల్లి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మండపేటలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు 11వ పీఆర్సీ, బకాయిలు, నాలుగు డీఏ బకాయిలు, సరెండర్ లీవులు చెల్లించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. సీహెచ్‌వీ సత్యనారాయణ, వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

చదువుల తల్లి ఒడి.. ప్రమాదాల సుడి

నాడు-నేడు అసంపూర్తి నిర్మాణాలతో తీవ్ర సమస్యలు

పరిశీలన

చివరి దశలో నిలిచి..

రంగంపేట: రంగంపేటలోని శ్రీవుండవిల్లి సత్యనారాయణ మెమోరియల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు అసంపూర్తిగా మిగలడంతో వాటికి ఎదురుగా నిర్మించిన సిమెంట్ ట్యాంకు ప్రమాదకరంగా మారింది. నాడు-నేడులో భాగంగా రూ.1.30 కోట్లతో 10 గదులు, నాబార్డు పథకంలో రూ.2.30 కోట్లతో మరో పది గదులు, మరుగుదొడ్ల నిర్మాణాలు మూడేళ్ల క్రితం చేపట్టగా చివరి దశలో పనులు నిలిచిపోయాయి. మరుగుదొడ్లు అసంపూర్తిగా మిగిలి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రామకృష్ణాపురంలోని ప్రాథమిక పాఠశాల భవనం శిథిలమవడంతో నాలుగేళ్ల క్రితం చేపట్టిన కొత్త భవనం పునాది దశలోనే నిలిచిపోవడంతో సమీపంలోని సామాజిక భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. పెదరాయవరంలో ప్రాథమిక పాఠశాల (మెయిన్) భవనం అసంపూర్తిగా మిగలగా సుదూరంలోని ప్రాథమిక పాఠశాల (స్పెషల్) ఈ పాఠశాలను మూడేళ్లుగా కొనసాగిస్తున్నారు. పనులు పూర్తిచేయాల్సిన నాబార్డు నిధులను వేరే పనులకు మళ్లించడంతో ఈ దుస్థితి ఎదురవుతోందని స్థానికులు చెబుతున్నారు.

రంగంపేటలో అసంపూర్తి మరుగుదొడ్ల ముందు ప్రమాదకరంగా మారిన సిమెంట్ ట్యాంకు

నాడు-నేడు పనుల్లో చోటు చేసుకున్న పర్యవేక్షణ లేమి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం జి.పెదపూడిలోని ప్రాథమిక పాఠశాల (మెయిన్)లో శుక్రవారం ఓ బాలిక మృతికి కారణమైంది. రెండో తరగతి విద్యార్థిని దివి జాహ్నవి (7) సిమెంట్‌తో తయారుచేసిన జింక విగ్రహంపై ఆడుతుండగా అది పడి ప్రాణాలు కోల్పోయింది. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వ హయాంలో పాఠశాలల్లో నిర్మించిన భవనాలు, ఇతరత్రా కట్టడాల ప్రస్తుత పరిస్థితిని ఓసారి పరిశీలించగా పలు చోట్ల ప్రమాదకర పరిస్థితులు కనిపించాయి.

అసంపూర్తి నిర్మాణాలు..

మండపేట గ్రామీణం: నాడు-నేడులో భాగంగా వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన భవనాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. పనులు ప్రారంభించినా సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయి. ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు పూర్తికాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండపేట మండలంలో ప్రాథమిక పాఠశాలలు 56, ఉన్నత పాఠశాలలు 13 ఉన్నాయి. ఫేజ్-1, ఫేజ్-2 దశల్లో 32 చోట్ల నాడు-నేడు పనులు ప్రారంభించారు. మొదటి దశ పనులు పూర్తిచేసినా రెండో దశలో భూమిపూజ చేసిన అన్నీ అసంపూర్తిగానే వదిలేశారు. 32 పాఠశాలల్లో కొన్ని పునాది దశ, కొన్ని శ్లాబు దశలో అసంపూర్తిగా కనిపిస్తున్నాయి. మొండిగోడల నడుమ విద్యార్థులు నూతన విద్యా సంవత్సరాన్ని ప్రారంభించాల్సిన దుస్థితి నెలకొంది. ద్వారపూడిలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో నిర్మాణ సామగ్రి అడ్డుగా ఉండి క్రీడా సాధనకు కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కేశవరంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సిమెంట్ బస్తాలు గడ్డకట్టి ప్రజాధనం వృథా అయినట్లు వెల్లడవుతోంది.

కేశవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిలిచిపోయిన అదనపు తరగతి గదుల నిర్మాణం

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

అనపర్తి గ్రామీణం: అనపర్తిలో శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నటరాజన్ తెలిపారు. అనపర్తి సబ్‌స్టేషన్ వద్ద మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో అనపర్తిలోని ఇందిరానగర్, మార్కెట్ ఏరియా, శేషగిరిరావుపేట, కెనాల్‌రోడ్డు, మార్కండేయపురం ప్రాంతాలతో పాటు లక్ష్మీనరసాపురం, కొప్పవరం గ్రామాల్లో సరఫరా నిలిపివేస్తామని వివరించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పెదపూడి: పెదపూడి మండలం కరకుదురు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని నాలుగు గ్రామాల్లో శనివారం సరఫరాకు అంతరాయం కలుగుతుందని కాకినాడ విద్యుత్తు శాఖ ఈఈ ఉదయ్‌భాస్కర్ శుక్రవారం తెలిపారు. వార్షిక మరమ్మతుల కారణంగా కరకుదురు, దోమాడ, పెదపూడి, అచ్యుతాపురత్రయంతో పాటు ఆ గ్రామ పరిధిలోని ఆక్వా చెరువు ప్రాంతాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

రంగంపేట: రంగంపేట మండలంలోని రంగంపేట, జి.దొంతమూరు విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో శనివారం మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్తు ఏఈ తోట శిరీష తెలిపారు. ఈ రెండు ఉపకేంద్రాల పరిధిలోని పలు గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని వివరించారు.

లోకేశ్ సేవలు ఆదర్శనీయం

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట, న్యూస్‌టుడే: విద్యా శాఖ, ఐటీ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అనతికాలంలోనే తండ్రిని మించిన తనయుడిగా నారా లోకేశ్ పేరు తెచ్చుకుంటున్నారని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. లోకేశ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం తెదేపా కార్యాలయంలో ఆయన కేక్ కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఐటీ, విద్యా శాఖ మంత్రిగా ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ తెదేపా అధ్యక్షుడు మత్సా నాగు, మాజీ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రాయవరం: రాయవరంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ వుండవిల్లి రాంబాబు ఆధ్వర్యంలో తెదేపా కార్యకర్తలు, కూటమి నాయకుల హర్షధ్వానాల మధ్య కేకు కోసి వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, సంజయ్ గాంధీ వృద్ధాశ్రమంలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ప్రధాన వీధుల్లో జిందాబాద్ లోకేశ్ అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు.

పెదపూడి: పెదపూడిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగు యువత ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డీసీ ఛైర్మన్ సానా శ్రీను, పెదపూడి సొసైటీ అధ్యక్షుడు పుట్టా గంగాదర చౌదరి కేకు కోసి కార్యకర్తలకు అందించారు. కార్యక్రమంలో తెదేపా నేతలు ఆరుమిల్లి అమ్మన్న చౌదరి, మార్ని కాశీ, ఆరుమిల్లి వాసు, కోరా రామన్నచౌదరి, టి.గణేష్, జుత్తుక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాహన చోదకులకు హెల్మెట్ల పంపిణీ

రంగంపేట: ఏడీబీరోడ్డులో శిరస్త్రాణం లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న పలువురికి మంత్రి లోకేశ్ జన్మదినం సందర్భంగా నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి హెల్మెట్లను పంపిణీ చేశారు. శిరస్త్రాణ ధారణతో కలిగే ప్రయోజనాలను కూటమి నాయకులు ఆళ్ల గోవిందు, గిరిజాల సత్తిబాబు, ఉద్దండ్రావు శ్రీనివాసరావు, ఎలుబండి సత్తిబాబు వాహన చోదకులకు వివరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జుత్తుగ సూర్యకుమారి పాల్గొన్నారు.

వాహన చోదకుడికి శిరస్త్రాణం పెడుతున్న మనోజ్‌రెడ్డి, గోవిందు తదితరులు

నేడు స్వచ్ఛాంధ్ర ర్యాలీ

మండపేట: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నాలుగో శనివారం సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర ర్యాలీ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఎరువులు సరఫరా చేయడం లేదు..

మండపేట: రైతులకు సక్రమంగా ఎరువులు సరఫరా చేయడం లేదని శాసనమండలి సబార్డినేట్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆరోపించారు. శుక్రవారం వైకాపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. యూరియా కొరత కారణంగా రైతులకు ఎరువులు సక్రమంగా సరఫరా చేయక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.

ఆంజనేయస్వామికి వార్షికోత్సవ పూజలు

చిన్నకొరుమిల్లిలోని ఆంజనేయస్వామి

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం చిన్నకొరుమిల్లి పంచాయతీ వద్ద పావన గౌతమి గోదావరి నదీతీరాన కొలువైన 45 అడుగుల అభయాంజనేయ విగ్రహ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నాగవల్లి దళాలు, గంగాసిందూరంతో విశేష అర్చనలు జరిపించారు. ఆలయం వద్ద అఖండ రామనామ సంకీర్తన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న సమారాధనలో చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జడ్పీ పాఠశాలకు సౌండ్ సిస్టమ్ అందిస్తున్న పూర్వ విద్యార్థులు

పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

రాయవరం: వెల్లూరు సర్వరాయ జడ్పీ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు సౌండ్ సిస్టమ్‌ను శుక్రవారం బహూకరించారు. హెచ్‌ఎం జి.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు 1990-91 బ్యాచ్ చెందిన విద్యార్థులు అందించిన సహకారం అభినందనీయమన్నారు. 2015-16 బ్యాచ్ విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ వాయిద్య పరికరాన్ని హెచ్‌ఎంకు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటీ ఛైర్మన్ మేకా సత్తిబాబు, కోఆప్షన్ సభ్యులు బీమరాజు భద్రరాజు, ఉపాధ్యాయులు ఎన్.రాము వరాజు, శ్రీ రత్నం, షేక్ ఇబ్రహీం షా, ఎస్.కృష్ణారెడ్డి, కె.సత్యబాబు, పి.నాగేశ్వరరావు, వీఎస్ కుమారి, వి.సత్యవేణి, పి.సునీత పాల్గొన్నారు.

డెంగీపై అప్రమత్తంగా ఉండాలి

మండపేట, న్యూస్‌టుడే: డెంగీ, మలేరియా, స్క్రబ్ టైఫస్‌లపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలేరియా అధికారి ఎన్.వెంకటేశ్వరరావు సూచించారు. శుక్రవారం మండపేట యూపీహెచ్‌సీ వైద్యాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మలేరియా విభాగం అసిస్టెంట్ అధికారి పి.శ్రీనివాస్, మండపేట యూనిట్ అధికారి పి.డి.వి. బిషప్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

మాచరలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి

భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం మాచర పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. ఆత్మ పథకంలో భాగంగా వ్యవసాయాధికారి బలుసు రవి ఆధ్వర్యంలో 8, 9 తరగతుల విద్యార్థులకు పరీక్షలు ఎలా చేయాలి, వాటితో ఉపయోగాలు, నివేదిక ఆధారంగా ఎరువుల వినియోగం తదితర అంశాలు వివరించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌ను అభినందిస్తున్న సిబ్బంది

స్వర్ణ వార్డు సచివాలయాల మేనేజర్‌గా శ్రీనివాస్

మండపేట, న్యూస్‌టుడే: స్వర్ణ వార్డు, సచివాలయాల కొత్త మేనేజర్ పోస్టులో దంటు శ్రీనివాస్‌కు పదోన్నతి కల్పించి నియమించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు ఆయనకు ఉత్తర్వులు అందించగా సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

సరస్వతీ నమస్తుభ్యం

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: వసంత పంచమి సందర్భంగా అనపర్తి నల్లకాలువ సమీపంలోని జ్ఞాన సరస్వతి ఆలయ ఆవరణలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు నాగదేవర వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు జరిపించారు. పలువురు చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు.

బిక్కవోలు: పందలపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సరస్వతీ పూజ, ప్రార్థనలు చేశారు. పాఠశాల ఆవరణలోని సరస్వతీదేవి విగ్రహం వద్ద పుష్పాలు, పుస్తకాలు. పెన్నులు ఉంచి పూజలు చేశారు. బలభద్రపురం అష్టాదశ అమ్మవారి పీఠాలు ఏర్పాటుచేసి ఇటీవల ఆలయం నిర్మించారు. ఇందులో కాశ్మీర్‌లోని వాగ్దేవి అమ్మవారుగా చదువుల తల్లిని పూజించారు.

అనపర్తిలోని జ్ఞానసరస్వతి అమ్మవారు

ఓటరు దినోత్సవంపై అవగాహన

రాయవరం, న్యూస్‌టుడే: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ నౌడు వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ అర్హులైన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో-2 యరమాటి సూర్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో కృష్ణారావు, అధికారులు, స్వర్ణ గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బిక్కవోలు: ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ ప్రతినిధులు, ఏపీఎం, ఏపీవో, ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, స్వయం సహాయ సంఘాల మహిళలు ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.

బిక్కవోలులో మహిళలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

శాంతిభద్రతల పరిరక్షణపై చర్చ

ఎస్పీకి మొక్క అందిస్తున్న సీఐ దొరరాజు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేసి మండపేట గ్రామీణ పరిధిని ఈస్ట్ జోన్‌లో కలిపిన నేపథ్యంలో రూరల్ సీఐ పి.దొరరాజు, ఎస్‌ఐలు వి.కిషోర్, డి.సురేష్ శుక్రవారం జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్, ఈస్ట్ జోన్ డీఎస్పీ బి.విద్యను మర్యాదపూర్వకంగా కలిశారు. సర్కిల్ పరిధిలోని శాంతిభద్రతలు, పరిపాలనకు సంబంధించిన వివిధ అంశాలను ఎస్పీకి వివరించి ఆయన సూచనలు స్వీకరించామని సీఐ వెల్లడించారు.

ఇల్లపల్లిలో పశు వైద్య శిబిరం

బిక్కవోలు: ఇల్లపల్లిలో శుక్రవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. పలు జీవాలకు గర్భకోశ చికిత్సలు చేసినట్టు ఏడీ శ్రీనివాసరావు తెలిపారు. లేగ దూడలు, గొర్రెలకు నట్టల నివారణ మందు వేశామని వివరించారు. రైతులకు పశు వైద్య శిబిరాలు, బీమా సౌకర్యంపై అధికారులు వివరించారు.

దేశభక్తిని చాటిన ప్రదర్శన

నేతాజీకి ఘన నివాళి

మండపేట, న్యూస్‌టుడే: నేతాజీ జయంతి వేడుకలు దేశభక్తిని చాటాయి. నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ధర్మగుండం చెరువు వద్ద వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నాటిక, దేశభక్తి గేయాలు, సాంస్కృతిక నృత్య ప్రదర్శన, ప్లాస్టిక్ నిషేధం తదితర అంశాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బళ్ల నాగు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి పాల్గొన్నారు. కౌన్సిలర్ గ్రంధి శ్రీనివాస్, ఎంపీఎస్ పాఠశాల కరస్పాండెంట్ వల్లూరి చిన్నారావు, అక్షర పాఠశాల కరస్పాండెంట్ వంక రాంబాబు, వల్లూరి సత్యనారాయణ, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

మండపేట గ్రామీణం: మండపేట మండలం ద్వారపూడి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. తొలుత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వసంత పంచమి సందర్భంగా విద్యార్థులు సరస్వతి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బత్తిన రాజరాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశభక్తి గేయ నృత్య ప్రదర్శనలో విద్యార్థులు

అంగర: కపిలేశ్వరపురం మండలం వల్లూరు మండల పరిషత్తు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పరాక్రమ్ దివస్ సందర్భంగా హెచ్‌ఎం చిట్టూరి వెంకట శ్రీధర్ ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు నేతాజీపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

అనపర్తిలో నేతాజీ చిత్రపటానికి నివాళి

వల్లూరులో నేతాజీ చిత్రాలతో విద్యార్థులు

ఈ-పంట నమోదులో వేగం పెంచాలి

పెదపూడి, న్యూస్‌టుడే: రబీలో రైతులు సాగుచేసే పంటల వివరాలను ఈపంటలో వేగంగా నమోదు చేయాలని ఏవో సత్యప్రసాద్ కోరారు. శుక్రవారం మండలంలోని 17 రైతు సేవా కేంద్రాల సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 18,236 ఎకరాలకు ఇప్పటివరకు 5,327 ఎకరాల్లో పంటల వివరాలను మాత్రమే నమోదు చేశారని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమలో ప్రమాదం.. ఇద్దరికి గాయాలు

గోకవరం: గుమ్మళ్లదొడ్డి గ్రామంలోని అస్సాగో ఇథనాల్ పరిశ్రమలో శుక్రవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు గాయపడ్డారు. వివరాలివీ.. పరిశ్రమలో బాయిలర్ వద్ద నుంచి వేడి నీళ్లు చిమ్మి అక్కడ ఉన్న ఇద్దరు కార్మికులపై పడ్డాయి. దీంతో ఆ ఇద్దరు కార్మికులు గాయపడ్డారు. అక్కడ ప్రథమ చికిత్సకు సంబంధించిన సామగ్రి లేకపోవడంతో తారు వంటిది అంటించినట్లు తెలిసింది. దీంతో దెబ్బల తీవ్రత పెరగడంతో గోకవరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తెచ్చి చికిత్స అందించారు.

మెరుగైన ఫలితాల సాధనకు కృషి

శ్యామలాసెంటర్: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఎంఈవోలు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రాంతీయ విద్యా సంచాలకులు జోన్-2 జి.నాగమణి అన్నారు. స్థానిక ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

(c) eenadu

నగర జీవనం కలగా మారి.. నవ వివాహిత ఆత్మహత్య

కలబురగి, న్యూస్‌టుడే : వివాహమైన రెండు నెలల్లోనే అనసూయ (22) అనే గృహిణి తన నివాసంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మేనత్త కుమారుడు అవినాశ్‌తో వివాహమైన అనంతరం కలబురగి ఆజాద్ నగరలో కాపురం పెట్టారు. తన అక్కలు అందరూ బెంగళూరు, ఇతర నగరాల్లో ఉంటున్నారు, తాను మాత్రం చిన్న ఊరిలో ఉంటున్నానని భర్త, అత్తమామల వద్ద చెప్పుకొని బాధపడేది. ఆమె తల్లిదండ్రులు, ఆత్మీయులు ఆమెకు పలుసందర్భాల్లో ఓదార్చారు. బెంగళూరుకు వెళ్లి సంసారం మొదలుపెట్టాలన్న తన కల నెరవేరదని బాధతో ఆమె ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

తుపాకీతో కాల్చుకుని బలవన్మరణం

కార్వార : అంకోలా తాలూకా అవర్స గ్రామ నివాసి రాజు పిక్లె (50) అనే వ్యక్తి తన డబుల్ బ్యారెల్ తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కార్వారలోని ఒక నర్సింగ్ హోం ఫార్మసీలో రాజు పని చేసేవారు. గురువారం విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన ఆయన అర్ధరాత్రి అనంతరం ఆత్మహత్య చేసుకున్నారు. అవధి మీరిన మాత్రలను విక్రయించారని, పది రోజులుగా కొందరు ఆయనపై ఆరోపణలు చేశారు. మాత్రలు ఇస్తున్న వీడియో ఒకటి స్థానికంగా వైరల్‌గా మారింది. దీనిపై ఆయన బహిరంగ క్షమాపణలు కూడా కోరారు. ఇదే ఒత్తిడితో రాజు బలవన్మరణానికి పాల్పడ్డారని అంకోలా రాణా పోలీసులు అనుమానిస్తున్నారు.

అమ్మ మందలించిందని..

హుబ్బళ్ళి, న్యూస్‌టుడే : అమ్మ మందలించిందని మంజునాథ సవదత్తి (18) అనే యువకుడు విషం తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. అమినభావి గ్రామానికి చెందిన మంజునాథ్ తన ఖర్చులకు డబ్బు కావాలని తల్లిని అడిగాడు. తన వద్ద డబ్బు లేదని, ఖర్చులను అదుపు చేసుకోవాలంటూ మందలించింది. ఇదే బాధతో శుక్రవారం విషం తాగి పడిపోయిన అతణ్ని ధార్వాడ జిల్లా ఆసుపత్రికి, అక్కడి నుంచి కిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ అతను మరణించాడు. ధార్వాడ గ్రామీణ రాణా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

భార్యపై మచ్చుకత్తితో దాడి

బెంగళూరు (గ్రామీణం): గోవిందపురలో గన్నా (25) అనే గృహిణిపై ఆమె భర్త సల్మాన్ (26) మచ్చుకత్తితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన బాధితురాలిని పోలీసులు రక్షించి, చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. బళ్లారికి చెందిన ఈ దంపతులు రెండేళ్ల కిందట నెలమంగలకు వచ్చి కూలి పనులు చేసుకుంటూ ఉపాధి కల్పించుకున్నారు. శుక్రవారం దాడి విషయం తెలుసుకుని అక్కడకు వచ్చిన నెలమంగల గ్రామీణ రాణా పోలీసులు, నిందితుడ్ని అరెస్టు చేసి, బాధితురాలిని ఆసుపత్రిలో చేర్పించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

జన జాతర

హుబ్బళ్లి- ధార్వాడలోని ముడతని మురుగేంద్ర మహా శివయోగి రథోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మురుగ మఠం ఆధ్వర్యంలో సాగిన ఈ వేడుకల్లో వేలాది మంది భక్తులు పాల్గొని.. వీధుల్లో రథాన్ని లాగుతున్న దృశ్యమిదీ. భక్తులకు ఎలాంటి ఇక్కట్లూ ఎదురుకాకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు.

- న్యూస్‌టుడే, ధార్వాడ

చర్చ మరచి.. గవర్నర్ ప్రసంగంపై అధికార, విపక్షాల గలాట

రోజంతా అదే రచ్చ

ఈనాడు, బెంగళూరు : విధానసభ సమావేశాలు.. శుక్రవారమంతా కేవలం గవర్నర్ ప్రసంగంపై రచ్చకే పరిమితమయ్యాయి. గవర్నర్ ప్రసంగంపై చర్చ కంటే అధికార, విపక్షాల మధ్య వాగ్వాదాలే నడిచాయి. ఇరు పక్షాల సభ్యుల మధ్య మాటల వాడితో సభ రెండు సార్లు వాయిదా పడింది. చివరి వరకూ ఇదే రగడ కొనసాగటంతో సభను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ యు.టి.ఖాదర్ ప్రకటించారు. గవర్నర్ ప్రసంగం తీరుతెన్నులను రాజ్యాంగ నిబంధనలతో సరిపోల్చేందుకు ఇరు పార్టీల సభ్యులు పోటీ పడినా స్పీకర్ రూలింగ్ ఇచ్చేందుకు మరింత సమయం కావాలని ప్రకటించారు. రాజ్యాంగ నిపుణులతో చర్చించిన తర్వాతనే రూలింగ్ ఇచ్చేలా కనిపించారు. కానీ ఈ సమావేశాల్లోనే రూలింగ్ ఇవ్వాలని విపక్ష సభ్యులు పట్టుబట్టారు. మధ్యలో అబ్కారి మంత్రి అక్రమాలపై చర్చకు డిమాండ్ చేసిన విపక్షం ఆయన రాజీనామా నినాదాలతో సభలో ఆందోళన చేపట్టింది. మరోవైపు గవర్నర్ ప్రసంగమే చేయలేదని ఆందోళన చేస్తున్న ప్రభుత్వం ఆ ప్రసంగాన్ని ఆమోదిస్తూ సభలో ప్రవేశపెట్టడమే అంతుచిక్కని వ్యవహారం. ఇదే విషయాన్ని విపక్ష నేత కూడా తప్పుబట్టడం కొసమెరుపు.

సురేశ్‌తో భైరతి గొడవ

● గవర్నర్ ప్రసంగంపై మాట్లాడుతున్న సమయంలో భాజపా సభ్యుడు సురేశ్‌కుమార్- మంత్రి భైరతి సురేశ్ మధ్య అభ్యంతరకరమైన మాటలు తూలాయి. గవర్నర్ ప్రసంగానికి సంబంధించిన నియమాలను చదువుతున్న సురేశ్‌కుమార్‌ను మంత్రి భైరతి సురేశ్ అడ్డుకోగా ఏడు నెలలకు పుట్టిన వారికి అర్థం కావంటూ సురేశ్ కుమార్ నోరు జారారు. ఈ సమయంలో కాంగ్రెస్ సభ్యులు విపక్షంపై విరుచుకుపడ్డారు. వెంటనే ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని ఈ పదాలను రికార్డుల నుంచి తొలగించాలని సూచించారు.

● మంగళవారం నుంచి గవర్నర్ ప్రసంగంపై చర్చ ప్రారంభం కానుండగా, 28న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సభకు బదులివ్వనున్నారు. ఈ మధ్యలో వీబీ జీ రామ్ జీ చట్టంపై ప్రభుత్వ తీర్మానాలపై చర్చ, 31న ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వనున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

ప్రసంగిస్తున్న విపక్ష నేత ఆర్.అశోక్

సీనియర్ ఎమ్మెల్యే సురేశ్‌కుమార్

గవర్నర్ తప్పేంటి?

సభ మొదలు కాగానే గవర్నర్ ప్రసంగాన్ని స్పీకర్ సభలో ప్రవేశపెట్టారు. ఈ సమయంలో.. గవర్నర్‌పై మంత్రులు దురుసుగా ప్రవర్తించారని విపక్ష నేత ఆర్.అశోక్, డాక్టర్ అశ్వత్థనారాయణ, సునీల్ కుమార్ తదితరులు ఆరోపించారు. గవర్నర్ సభ నుంచి బయటకు వెళ్తుండగా మంత్రి హెచ్‌కే పాటిల్‌తో పాటు ఎమ్మెల్సీ బీకే హరిప్రసాద్, బాలకృష్ణ తదితరులు అడ్డుకున్నారని ఆరోపించారు. మొత్తంగా సభలో ప్రభుత్వం గూండా దర్బారును ప్రదర్శించినట్లు ఆరోపించారు. గతంలో స్పీకర్‌పై దురుసుగా ప్రవర్తించారని భాజపా సభ్యులను సస్పెండ్ చేయగా లేనిది నేడు గవర్నర్‌ను అవమానిస్తే చర్యలు తీసుకోరా? అంటూ ప్రశ్నించారు. గతంలో హంసరాజ్ భరద్వాజ్, ఖుర్షీద్ ఆలంఖాన్ కూడా గవర్నర్ల హోదాల్లో ప్రసంగాన్ని మూడు ముక్కల్లోనే తేల్చినట్లు ఆర్.అశోక్ గుర్తు చేశారు. ప్రస్తుతం.. గవర్నర్ వెళ్లేలోగా జాతీయ గీతాన్ని ప్రసారం చేయకపోవటం ప్రభుత్వం చేసిన తప్పంటూ విపక్ష సభ్యులు మండిపడ్డారు. ఇదే సమయంలో భాజపా సీనియర్ సభ్యులు సురేశ్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని 176-1లోనూ ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగాన్ని చదివేందుకు గవర్నర్‌కు స్వేచ్ఛ ఉందన్నారు. పార్లమెంట్, రాష్ట్రపతి నుంచి ఆమోదం పొందిన ఓ చట్టాన్ని(వీబీ జీ రామ్ జీ) అదే రాష్ట్రపతి నియమించిన గవర్నర్‌తో తప్పని చెప్పించే ప్రయత్నం చేస్తారా? అంటూ ప్రశ్నించారు.

క్షమాపణకు పట్టు..

విపక్షాల ఆరోపణలకు బదులిచ్చిన శాసనసభ వ్యవహారాల మంత్రి హెచ్.కె.పాటిల్ గవర్నర్ రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించారని ప్రకటించారు. తనకు ఇష్టం లేని ప్రసంగాన్ని చదవకుండా వెళ్లటం ఆయన వ్యక్తిగతమే అయినా చివరిగా జాతీయ గీతం పూర్తి కాకుండానే సభ నుంచి బయటకు వెళ్లటం సరికాదన్నారు. తాను గవర్నర్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశానని చేస్తున్న ఆరోపణలో వాస్తవం లేదని చెప్పిన మంత్రి.. ముఖ్యమంత్రి ఆదేశం మేరకే గవర్నర్‌కు వీడ్కోలు పలికేందుకు ఆయన వైపు వేగంగా వెళ్లానన్నారు. మంత్రివర్గ మండలికి అధినేత అయిన గవర్నర్ ఆ మంత్రివర్గమే ఆమోదించిన ప్రసంగాన్ని తప్పకుండా చదవాల్సిందేనన్నారు. ప్రజలకు హాని కల్గించే చట్టాన్ని మా తరపున గవర్నర్‌తో చదివించటం సభా నియమాల్లో భాగమేనన్నారు. ఎవరో ఒత్తిడి తెచ్చినట్లుగా ఆయన సభ నుంచి వడివడిగా వెళ్లటం సరికాదన్నారు. జాతీయ గీతాన్ని అవమానించిన గవర్నర్ తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు.

ఖాదర్, హొరట్టితో కలిసి అన్ని పార్టీల నేతల సమావేశంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

విధానసభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

తిమ్మాపుర.. రాజీనామాకు పట్టు

ఈనాడు, బెంగళూరు : విపక్ష సభ్యులు అబ్కారి మంత్రి తిమ్మాపుర రాజీనామా కోసం పట్టుబట్టారు. ఈ అంశంపై ప్రత్యేక చర్చకు పట్టుబట్టిన విపక్ష నేత ఆర్.అశోక్.. ఆ మంత్రి అక్రమాలు బయటపెట్టే అవకాశం ఇవ్వాలన్నారు. గవర్నర్ ప్రసంగంపై చర్చ అనంతరం అవకాశం ఇస్తానని స్పీకర్ హామీనిచ్చారు. గతంలో ఈశ్వరప్పపై ఆరోపణలు వచ్చిన వెంటనే ఆయన రాజీనామా చేయాలని పట్టుబట్టిన కాంగ్రెస్.. నేడు తిమ్మాపుర విషయంలో మీనమేషాలు లెక్కపెడుతోందన్నారు. ఆయన రాజీనామా తర్వాత విచారణ చేపట్టాలని పట్టుబట్టారు. మంత్రిపై లోకాయుక్త ఫిర్యాదుతో పాటు ఇప్పటికే మూడుసార్లు ఆరోపణలు వినిపించాయి. లైసెన్స్‌లకు నగరాల వారీగా లంచాలు నిర్ణయించిన ఈ శాఖ రూ.2,500కోట్ల అక్రమాలకు పాల్పడినట్లు విపక్ష సభ్యులు ఆరోపించారు. మా వద్ద మంత్రి మాట్లాడిన ఆడియో పెన్‌డ్రైవ్‌లు ఉన్నాయని విపక్ష సభ్యులు చెప్పారు. తాను తప్పు చేస్తే రాజీనామాకు సిద్ధమని మంత్రి తిమ్మాపుర సవాలు చేశారు. తనపై కుట్రతోనే ఇలాంటి ఆడియోలు సృష్టించారని ఆరోపించారు. ఈ అక్రమాలపై చర్చకు అవకాశం కల్పించాలని భాజపా సభ్యులు వెల్‌లోనికి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు.

దిగువసభలో మాట్లాడుతున్న సునీల్‌కుమార్

నోకియా, అమెజాన్ సేవల విస్తరణ

దావోస్‌లో అగ్రశ్రేణి సంస్థలతో చర్చలు

నోకియా ప్రతినిధులతో ఎంబి.పాటిల్, అధికారులు

ఈనాడు, బెంగళూరు : దావోస్ ఆర్థిక సదస్సులో ప్రపంచ అగ్రశ్రేణి సంస్థలతో చేస్తున్న చర్చలు సత్ఫలితాలిస్తున్నట్లు రాష్ట్ర భారీ పరిశ్రమలు, వాణిజ్యశాఖ బృందం వెల్లడించింది. శుక్రవారం నోకియా, అమెజాన్, వోల్వో వంటి ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో ప్రాజెక్టుల విస్తరణకు ఆసక్తి చూపాయి. కేవలం నగరాల్లోనే కాకుండా ద్వితీయశ్రేణి నగరాల్లో పెట్టుబడులకు ఆయా సంస్థలు ముందుకు వచ్చాయని సంబంధిత మంత్రి ఎం.బి.పాటిల్ వెల్లడించారు. రాష్ట్రం అందిస్తున్న ప్రోత్సాహకాలు, నిధులు, ఇక్కడి వ్యాపారాలకు అనువైన వాతావరణంపై పలు సంస్థలు కొనియాడాయని మంత్రి తెలిపారు. కల్యాణ కర్ణాటక, కిత్తూరు కర్ణాటకల్లో పెట్టుబడులకు ఈసారి దావోస్ పర్యటన అవకాశం కల్పించిందన్నారు.

● ఇప్పటికే బెంగళూరులో ప్రపంచంలోనే అతిపెద్ద రీసెర్చ్ సెంటర్‌ను నిర్వహిస్తున్న నోకియా కార్పొరేషన్ ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ), పరిశోధన కేంద్రాలను స్థాపించేందుకు ఆసక్తి చూపింది. ఈ మేరకు సంస్థ ప్రతినిధులతో ఎల్ఓఐ (లెటర్ ఆఫ్ ఇంటెంట్) వినిమయం చేసుకున్నారు. ఇదే సమయంలో సుస్థిర నగరాభివృద్ధి పథకాలను అమలు చేసేందుకు అప్‌లింక్ సంస్థ అధిపతి జాన్ డట్టన్‌తో చర్చించగా త్వరలో బెంగళూరులో ఎస్-బెంగళూరు పథకాలను రూపొందించేందుకు అంగీకరించారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో ప్రముఖ సంస్థ క్లౌడ్‌ఫేర్ బెంగళూరులో ఏర్పాటు కానున్న 'క్విన్ సిటీ'లో ప్రాజెక్టు స్థాపించేందుకు ఆసక్తి చూపింది. అమెరికాకు చెందిన అంతరిక్ష సాంకేతిక సంస్థ వ్యాస్ట్ స్పేస్ అడ్వాన్స్‌డ్ మ్యానుఫాక్చరింగ్‌లో, అంతరిక్ష సాంకేతికతలో ప్రాజెక్టులకు సిద్ధంగా ఉంది. అరబ్ ఎమిరేట్స్ బహుళజాతి వాణిజ్య సంస్థ క్రెసెంట్ ఎంటర్‌ప్రైజెస్, అమెరికాకు చెందిన మరో అంతరిక్ష సాంకేతిక సంస్థ వ్యోగర్ టెక్నాలజీస్ ఇస్రోతో కలిసి ప్రాజెక్టులు రూపొందించేందుకు ఆసక్తి చూపాయి.

లిచ్‌టెన్‌స్టైన్ ప్రధానితో భేటీ

ద్వైపాక్షిక వాణిజ్య వ్యవహారాల్లో భాగంగా రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ బృందం సభ్యులు లిచ్‌టెన్‌స్టైన్ ప్రధాని బ్రిగిట్టె హాస్‌తో భేటీ అయ్యారు. ఓసారి రాష్ట్రాన్ని సందర్శించాలని ఆహ్వానించారు. ఈ చర్చల వేళ రాష్ట్ర వాణిజ్య, భారీ పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి సెల్వ కుమార్, కమిషనర్ గుంజన్ కృష్ణ..ఎమ్మెల్యే ఎన్.ఎ.హ్యారిస్ తదితరులు హాజరయ్యారు.

హత్యకేసులో.. 29 ఏళ్లకు అరెస్టు

మంగళూరు, న్యూస్‌టుడే : మంగళూరు ఉర్వ మార్వగుడి క్రాస్ వద్ద అన్వర్‌మహల్ నివాసంలోకి చొరబడి లూవిస్ డిమెల్లో (80), రంజిత్ వేగస్ (19)లను హత్య చేసి పరారైన చిక్క హనుమ అలియాస్ చిక్కహనుమంతప్ప అలియాస్ కృష్ణప్ప (55)ను 29 ఏళ్ల అనంతరం పోలీసులు అరెస్టు చేశారు. హొసకోటె తాలూకా దండుపాళ్యం గ్యాంగ్‌కు చెందిన చిక్కహనుమ 1997 అక్టోబరు 11న తన అనుచరులు దొడ్డహనుమ చ వెంకటేశ, మునికృష్ణ, నల్లతిమ్మ, దండుపాళ్య కృష్ణలతో కలిసి హత్య చేసి ఆభరణాలను దోచుకున్నారు. ఈ కేసులో చిక్కహనుమ మినహా మిగిలిన వారందరినీ పోలీసులు అరెస్టు చేసి పరప్పన అగ్రహార కారాగారానికి పంపించారు. వారికి దిగువ న్యాయస్థానం విధించిన ఉరిశిక్షను, ఉన్నత న్యాయస్థానం జీవిత ఖైదుగా మార్చింది. వీరిపై పలు కేసులు ఇప్పటికీ విచారణలో ఉన్నాయి. చిక్కహనుమ తన పేరును కె.కృష్ణప్పగా మార్చుకుని, ఆంధ్రప్రదేశ్‌లో తలదాచుకున్నాడు. ఇతని ఆచూకీ తెలుసుకున్న ఉర్వ ఠాణా పోలీసులు కార్యాచరణ చేపట్టి, అరెస్టు చేసి శుక్రవారం తీసుకొచ్చారు. ఇతనిపై 13 కేసులు ఉన్నాయని ఇన్‌స్పెక్టర్ హెచ్‌ఎం శ్యామ్‌సుందర్ తెలిపారు. నిందితుడ్ని అరెస్టు చేసిన పోలీసు బృందాలను నగర పోలీసు కమిషనర్ అభినందించారు.

రక్తం రుచిచూసిన చిరుత ఆటకట్టు

చామరాజనగర, న్యూస్‌టుడే : మలెమహదేశ్వర బెట్ట పరిధి తాళబెట్ట సమీపంలో గత బుధవారం ఒక భక్తుడిపై దాడి చేసి కడతేర్చిన చిరుతను అటవీ శాఖ అధికారులు శుక్రవారం ఎట్టకేలకు బంధించారు. మండ్య జిల్లా చీరనహళ్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ (30)ను కడతేర్చిన చిరుతకు మూడేళ్లు ఉంటాయని గుర్తించారు. తాళబెట్ట చుట్టుపక్కల రెండు బోనులు ఏర్పాటు చేసి 50 మంది సిబ్బంది డ్రోన్ కెమెరాలతో గాలింపు చేపట్టారు. రంగస్వామి ఒడ్డు వద్ద కనిపించిన చిరుతపైకి మత్తు మందు ఇంజక్ట్ చేసి పట్టుకున్నారు.

చిరుత

పోలీసుల పంట పండింది!

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై అత్యాచారం కేసు విచారణ చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు దళానికి ఉన్నతాధికారులు రూ.25 లక్షల బహుమతిని ప్రకటించింది. గతంలో ప్రకటించిన రూ.10 లక్షలతో కలిపి ఈ బహుమతి మొత్తం రూ.35 లక్షలకు చేరుకుంది. సిట్‌కు నేతృత్వం వహించిన బీకే సింగ్, డీఐజీ సీమా లాట్కర్, ఎస్పీ సుమన్ డి పన్నేకర్, ఏసీపీ సత్యనారాయణ సింగ్, ఇన్‌స్పెక్టర్లు రావ్ గణేశ్ జనార్దన్, శోభా, సుమారాణి, హేమంత్ కుమార్, సైమన్ తదితర 30 మందికి ఈ నగదును హోం శాఖ ప్రకటించింది.

మళ్లీ.. పవిత్రా పిటిషన్

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : తనకు ఇంటి భోజనం కావాలని పవిత్రా గౌడ మరోసారి వేసుకున్న అర్జీని ఉన్నత న్యాయస్థానం ఫిబ్రవరి 2కు వాయిదా వేసింది. గతంలో ఆమెకు 57వ సీసీహెచ్ న్యాయస్థానం ఇచ్చిన అనుమతిని కారాగారం అధికారులు జారీ చేయలేదని పవిత్రా గౌడ న్యాయవాది సునీల్ తెలిపారు. కారాగారంలోని ఆహారంతో ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న కొందరు ఖైదీలకు ఇప్పటికీ ఇంటి భోజనాన్ని అనుమతించారని వాదనలు వినిపించారు. ఇంటిభోజనాన్ని అందుకునేందుకు ప్రత్యేక కార్యసూచికను రూపొందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించి, తదుపరి విచారణను జస్టిస్ ఎం నాగప్రసన్న వాయిదా వేశారు.

నాగేంద్ర కేసు మలుపు..

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : మహర్షి వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్ కుంభకోణం కేసులో మాజీ మంత్రి బి.నాగేంద్రకు ముందస్తు బెయిలు ఇస్తూ న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను ప్రశ్నిస్తూ సీబీఐ అధికారులు హైకోర్టులో అర్జీ వేసుకున్నారు. కార్పొరేషన్‌కు సంబంధించిన నగదును ముంబయిలోని ఒక మహిళ ఖాతాకు బదిలీ అయ్యాయని సీబీఐ అధికారులు ఇప్పటికే గుర్తించారు. ఆమె.. నేనే నాగేంద్ర భార్యను అని చెప్పుకొంటోందని, విచారణకు అనుమతి ఇవ్వాలని కోరారు. నాగేంద్రను అదుపులోనికి తీసుకుని విచారణ చేయవలసిన అవసరం ఉండడంతో ముందస్తు బెయిలు రద్దు చేయాలని అర్జీలో కోరారు. దీనిపై ఆక్షేపణలకు అవకాశం కల్పిస్తూ నాగేంద్రకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ సునీల్‌దత్ యాదవ్ తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేశారు.

మళ్లీ.. బైకు ట్యాక్సీ సేవలు

అనుమతించిన హైకోర్టు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : కర్ణాటకలో బైకు ట్యాక్సీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై బైకు ట్యాక్సీలను వాణిజ్య వాహనాలుగా పరిగణిస్తూ, ప్రభుత్వ అనుమతి కోరుతూ లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకునే చర్యలు తీసుకోవాలని జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ సీఎం పుణచ్చల పీఠం ఆదేశించింది. గత ఏడాది జూన్‌లో సింగిల్ బెంచ్ ఆదేశాలతో కర్ణాటకలో బైకు ట్యాక్సీ సేవలు నిలిచిపోయాయి. ఆ ఆదేశాలను ప్రశ్నిస్తూ ఓలా, ఉబర్, ర్యాపిడో సంస్థలతో పాటు బైకు ట్యాక్సీ సేవల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఉన్నత న్యాయస్థానంలో దావా వేసుకున్నారు. మోటారు వాహన చట్టం 1988 ప్రకారం మార్గదర్శకాలు, నియమావళి రూపొందించేంత వరకు బైకు ట్యాక్సీలకు అనుమతి ఇవ్వకూడదని రవాణాశాఖ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. గత ఆరు నెలలుగా నిబంధనలను రూపొందించలేదని అర్జీదారుల తరపు న్యాయవాదుల వాదనలను ధర్మాసనం ఆలకించింది. బైకు ట్యాక్సీలపై నిషేధం ఉన్నప్పటికీ కొందరు అగ్రిగేటర్లు తమ యాప్‌ల నుంచి ఆ సేవలను తొలగించలేదు. గత ఆరు నెలలుగా పరిమిత సంఖ్యలో కొనసాగిన బైకు ట్యాక్సీ సేవలు శుక్రవారం మధ్యాహ్నం నుంచి తిరిగి పూర్తి స్థాయిలో ప్రారంభమయ్యాయి. న్యాయస్థానం ఆదేశాలను అనుసరించి నియమావళి, అనుమతుల జారీకి సంబంధించి తదుపరి చర్యలు తీసుకుంటామని రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి తెలిపారు.

పూలతోరణాలు.. సంబరాల పరిమళాలు!

చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు ప్రమాణపత్రాల అందజేత

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బెంగళూరు లాల్‌బాగ్ ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన 219వ ఫలపుష్ప ప్రదర్శనకు సోమవారం రాత్రి తెరపడనుంది. గణతంత్ర దినోత్సవం నాడు మిలటరీ బ్యాండ్ 150 ఏళ్లు పూర్తి చేసుకున్న వందేమాతర గీతాన్ని ఇక్కడే ఆలపిస్తుందని ఉద్యానవన శాఖ అధికారి డాక్టర్ జగదీశ్ తెలిపారు. శనివారం నుంచి సోమవారం వరకు వరుస సెలవుల నేపథ్యంలో కనీసం రెండున్నర లక్షలకు పైగా సందర్శకులు లాల్‌బాగ్‌కు వస్తారని అంచనా వేస్తున్నారు. ఫలపుష్ప ప్రదర్శనలో తమ పుష్పాలు, పూల కుండీలు ప్రదర్శించిన పౌరులు, సంస్థలు, చిత్రలేఖనాలు, వ్యాస రచన పోటీల్లో విజేతలకు అధికారులతో కలిసి ఆయన ప్రమాణ పత్రాలు, నగదు ప్రోత్సాహకాలను అందించారు. జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత ఆచార్య కువెంపు తనయుడు పూర్ణచంద్రతేజస్వి అభిరుచులు, రచనా వ్యాసంగం, ఇతర అంశాలను తెలుసుకునేందుకు ఈ ప్రదర్శన తమకు సహకరించిందని నేటి తరం యువత నుంచి అభినందనలు వచ్చాయని ఆయన చెప్పారు.

లాల్‌బాగ్ ఉద్యానవనంలో శుక్రవారం సాయంత్రం కనిపించిన రద్దీ

ప్రమాదంలో నుజ్జయిన రెండు వాహనాలు

రెండు వాహనాలు ఢీ.. ముగ్గురి దుర్మరణం

ఉడుపి, న్యూస్‌టుడే : కార్కళ తాలూకా మియారు గ్రామ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం సంభవించిన రోడ్డుప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. జాతీయ రహదారి- 169పై ప్రైవేటు ట్రావెల్స్ బస్సును ఎదురుగా వచ్చిన క్రూసర్ వాహనం ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. బాధితులను చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మృతులు ఎవరనేది తేలలేదు. వారిని గుర్తించవలసి ఉందని కార్కళ గ్రామీణ ఠాణా పోలీసులు తెలిపారు. సంబంధీకుల కోసం ఆరాతీస్తున్నారు. ఈ ప్రమాద నేపథ్యంలో జాతీయ రహదారిపై కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

ప్రేమించినోడే.. కడతేర్చాడు

ధార్వాడ, న్యూస్‌టుడే : పారామెడికల్ కోర్సు పూర్తి చేసి, ఉద్యోగం కోసం వేచి చూస్తున్న రుకియా (19)ను హుబ్బళ్లి- ధార్వాడలో హత్య చేసిన నేరారోపణపై సాబీర్ ముల్లా అనే యువకుడిని ధార్వాడ గ్రామీణ ఠాణా పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. నిందితుడు ఆమెకు ప్రియుడని గుర్తించారు. వీరి ప్రేమ విషయం గుర్తించిన అనంతరం వీరికి వచ్చే నెల నిశ్చితార్థం చేయాలని ఇరు కుటుంబాలు నిర్ణయించాయి. వివాహం చేసుకునేందుకు ఇష్టపడని సాబీర్ ముల్లా.. ఆమె గొంతుకు వేల్ బిగించి, హత్య చేశాడని దర్యాప్తులో తేలింది. అనంతరం శరీరాన్ని ముక్కలు చేసి, మనసూరు రోడ్డు డెయిరీ వెనుక స్థలంలో పడేశాడు. నిందితుడి నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు విచారణను తీవ్రం చేశారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 9121167525

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 9945050116

(c) eenadu

గాలి మోడల్ హౌస్‌కు నిప్పు

బళ్లారిలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు

మోడల్ హౌస్ నుంచి ఎగసిపడుతున్న మంటలు

బళ్లారి, న్యూస్‌టుడే: కొన్ని రోజులుగా స్తబ్దుగా ఉన్న బళ్లారి నగరంలో మరోసారి పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. వరుస ఘటనలతో భయాందోళనకు గురైన నగరవాసులు ఇప్పుడిప్పుడే కాస్త ఊపిరిపీల్చుకుంటున్నారు.. అంతలోనే చోటుచేసుకున్న ఘటన ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది..

ఏం జరిగిందంటే..

నగర శివారు ప్రాంతంలోని రుక్మిణమ్మ, చెంగారెడ్డి లేఅవుట్‌లోని గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి మోడల్ హౌస్‌కు గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టిన ఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. కంటోన్మెంట్‌లోని ప్రదేశంలోని జి-స్క్వేర్ లే అవుట్‌లో గాలి జనార్దన్‌రెడ్డి సుమారు రూ.3 కోట్లతో మోడల్ ఇంటిని నిర్మించారు. శుక్రవారం సాయంత్రం కొంత మంది దుండగులు ఇంటికి ఉన్న తలుపులు, కిటికీలు అద్దాలను పగలగొట్టారు. ఆపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే లోపల తలుపులు, ఇతర వస్తువులు కాలిపోయాయి. ఈ సంఘటనపై ఎమ్మెల్యే జనార్దన్‌రెడ్డి సోదరుడు గాలి సోమశేఖర్‌రెడ్డి కాలిపోయిన ఇంటిని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనార్దన్‌రెడ్డి ఇంటికి నిప్పంటించింది బళ్లారి నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి అనుచరులేనని ఆరోపించారు. బ్యానర్ కట్టే సమయంలో తలెత్తిన అల్లర్ల సందర్భంగా జనార్దన్‌రెడ్డి ఇంటికి నిప్పంటిస్తామని ఎమ్మెల్యే అప్పట్లో వ్యాఖ్యలు చేశారని ఆయన అన్నారు. జనార్దన్‌రెడ్డి నివాసముంటున్న ఇంటిని తగలబెట్టడం సాధ్యం కాదు. అందువల్ల బళ్లారి మోడల్ ఇంటిని మద్దతుదారులతో తగలబెట్టించారు. జనార్దన్‌రెడ్డి మోడల్ హౌస్‌కు నిప్పుపెట్టిన ఓ యువకుడు ఫొటో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. ఘటనా స్థలానికి ఏఎస్పీ రవికుమార్, పోలీసులు చేరుకుని పరిశీలించారు. నిప్పుపెట్టిన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని భాజపా నేతలు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఇంటికి నిప్పుపెట్టిన యువకుడిని పోలీసులు అదుపులోకి విచారణ చేస్తున్నట్లు నిఘా వర్గాల సమాచారం. దీనిపై పోలీసులను వివరణగా కోరగా ఎవర్నీ అరెస్టు చేయలేదు. దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కాలిపోయిన ఇంటిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి

గడిగి చెన్నప్ప కూడలిలో బైఠాయించిన భాజపా శ్రేణులు

ఆందోళనకు దిగిన భాజపా

జనవరి 1న కాంగ్రెస్ - భాజపా కార్యకర్తల మధ్య జరిగిన అల్లర్లు, ఘర్షణ, కాల్పుల్లో ఓ యువకుడు మృతిచెందిన విషయం తెలిసిందే. ఇటీవల రెండు వర్గాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు తగ్గుముఖం పట్టాయి. నగర వాసులతో పోలీసులు కూడా ప్రశాంతంగా ఉంటున్నారు. శుక్రవారం సాయంత్రం గాలి జనార్దన్‌రెడ్డికి చెందిన మోడల్ హౌస్‌కు నిప్పు పెట్టడంతో మరోసారి రెండు వర్గాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు ప్రారంభమవుతున్నాయి. మరోవైపు ఇంటికి నిప్పు పెట్టడాన్ని ఖండిస్తూ భాజపా నేతలు, కార్యకర్తలు శుక్రవారం రాత్రి స్థానిక గడిగి చెన్నప్ప కూడలిలో బైఠాయించారు. కారకులను తక్షణమే అరెస్టు చేయాలని నినాదాలు చేశారు. పోలీసులు ఆందోళనాకారులతో చర్చించి నిరసన విరమింపజేశారు.

19వ గేటు స్టాప్‌లాగ్‌ల తొలగింపు

హొసపేటె, న్యూస్‌టుడే: ఆగస్టు నెల 2024లో కొట్టుకుపోయిన తుంగభద్ర 19వ గేటు స్థానంలో అమర్చిన స్టాప్‌లాగ్‌ల తొలగింపు పనులను ఇంజినీర్లు ప్రారంభించారు. ఆ గేటు కుడి, ఎడమవైపు ఉన్న 18, 20 గేట్లలో కొత్త క్రస్ట్‌గేట్లు అమర్చే పనులు పూర్తయి, ప్రస్తుతం 19వ గేటు బిగింపు పనులు షురూ అయ్యాయి. కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో అమర్చిన సుమారు 40 టన్నులున్న నాలుగు స్టాప్‌లాగ్ ఎలిమెంట్లను తొలగిస్తున్నారు. దీనికోసం రెండు ప్రత్యేక క్రేన్‌లను వినియోగిస్తున్నారు. స్టాప్‌లాగ్ అమర్చే సమయంలోనే గర్డర్, స్లైవాక్‌లను తొలగించారు. ఈ నేపథ్యంలో స్టాప్‌లాగ్‌లను తొలగించడం సులభమైనని ఇంజినీర్లు స్పష్టం చేస్తున్నారు. వాటిని తొలగించిన తరువాత కొత్త క్రస్ట్‌గేటు బిగింపు పనులు చేపడతారు.

19వ గేటు నుంచి స్టాప్‌లాగ్‌లను తొలగిస్తున్న యంత్రాలు

త్వరలో రాగుల కొనుగోలు

హొసపేటె, న్యూస్‌టుడే: జిల్లాలో ఇప్పటికే ప్రారంభమైన జొన్న, రాగుల కొనుగోలు కేంద్రాల్లో పేర్ల నమోదు ప్రక్రియ జరుగుతోంది. రైతుల నుంచి త్వరలో ధాన్యాలను కొనుగోలు చేస్తామని జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి తెలిపారు. ఆహార, ప్రజాపంపిణీ, ఏపీఎంసీ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆరు తాలూకా కేంద్రాల్లో 9 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 4.02 క్వింటాళ్ల రాగులు, 33,637 క్వింటాళ్ల జొన్నలను కొనుగోలు చేయాలని ప్రభుత్వం నుంచి సూచనలు అందాయన్నారు. రాగులు, జొన్న పండించిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. క్వింటాల్ రాగులకు రూ.4,886, జొన్నలకు రూ.3,699 ధర ఖరారు చేశామన్నారు. ధాన్యాలను కొనుగోలు చేసే సమయంలో వాటి నాణ్యత పరీక్షించాలని ఆమె అధికారులకు సూచనలిచ్చారు. తేడా వస్తే మిమ్మల్ని బాధ్యులు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ధాన్యాలను నిల్వ చేయటానికి జిల్లాలో గోదాముల కొరత లేదు, ఒకవేళ అవసరం అయితే పొరుగు జిల్లాల అధికారులతో చర్చలు జరిపి, అక్కడ నిల్వ చేస్తామని చెప్పారు. ఆహార, ప్రజాపంపిణీ శాఖ ఉప సంచాలకుడు రియాజ్, ఏపీఎంసీ అధికారి ఓంకారప్ప, ఏపీఎంసీ మేనేజర్ గురుప్ప కబజూర్ పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి

25న హంపీలో వారసత్వ పరుగు

హొసపేటె, న్యూస్‌టుడే: హంపీ ఉత్సవాల్లో భాగంగా 25వ తేదీన హంపీలో వారసత్వ పరుగు(హెరిటేజ్ రన్)ను నిర్వహిస్తున్నట్లు జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆమె ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను విడుదల చేసి మాట్లాడారు. హంపీ పర్యాటకం, సంప్రదాయం, సంస్కృతిని ఇతరులకు పరిచయం చేయటానికి 2014 నుంచి ఈ కార్యక్రమాన్ని ఏటా చేపడుతున్నామని చెప్పారు. పరుగులో వెయ్యిమంది పాల్గొనే అవకాశం ఉంది. ఇప్పటికే హైదరాబాద్, తిరుపతి, చెన్నై, ముంబయి, బెంగళూరు, దిల్లీ నుంచి ఔత్సాహికులు పాల్గొంటున్నట్లు జిల్లా యంత్రాంగానికి సమాచారం ఇచ్చారని తెలిపారు. 8 ఏళ్ల బాలల నుంచి 77 ఏళ్ల వృద్ధుల వరకూ పాల్గొనే అవకాశం ఉందన్నారు. హంపీ ట్రాఫిక్ పోలీస్ ఠాణా నుంచి ఉదయం 6.30 గంటలకు వారసత్వ పరుగు కార్యక్రమం ప్రారంభమై గాయత్రీపీఠం, కృష్ణ ఆలయం, చండికేశ్వర ఆలయం, మహాగర్త శివాలయం, రాణి స్నానగృహం గుండా తళారి ఘట్ వద్ద ముగియనుందని డీసీ వివరించారు. ఔత్సాహికులు 24వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

జిల్లా సమగ్రాభివృద్ధి దార్శనిక ప్రణాళికపై చర్చ

సమావేశంలో మాట్లాడుతున్న డీసీ కె.నాగేంద్ర ప్రసాద్ తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా మానవ అభివృద్ధి-2025 జిల్లా సుస్థిర సమగ్రాభివృద్ధి దార్శనిక ప్రణాళిక-2031 నివేదిక తయారీకి అన్ని శాఖల అధికారులు సమగ్ర వివరాలు పొందుపరచాలని జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ నజీర్ సభాభవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా మానవ అభివృద్ధి దార్శనిక ప్రణాళిక-2031 నివేదిక తయారీకి సంబంధించి జిల్లా, తాలూకా స్థాయి అధికారులకు నివేదిక తయారీ, డేటా, సూచికలు, జిల్లా స్థాయి శిక్షణ కార్యాగారాన్ని డీసీ ప్రారంభించి మాట్లాడారు. మానవ అభివృద్ధిని కొలవడం ద్వారా ఒక దేశాభివృద్ధిని చెప్పవచ్చన్నారు. ప్రతి రాష్ట్రం అలాంటి నివేదికలను సిద్ధం చేస్తుంది. ఆర్థిక వృద్ధి పరంగా భారత దేశం ప్రపంచంలో 5వ స్థానంలో ఉందని, మానవాభివృద్ధి సూచీలో 130వ స్థానంలో ఉందన్నారు. దీనికి కారణం మానవ వనరుల అభివృద్ధి చెందకపోవడమేనని ఆయన విచారం వ్యక్తం చేశారు. జిల్లా మానవాభివృద్ధి నివేదిక అనేది జిల్లా ప్రజల సంక్షేమం, విద్య, ఆరోగ్యం, ఆదాయం వంటి అంశాలను కొలిచే ముఖ్యమైన నివేదిక అన్నారు. నివేదిక తయారీ ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని అందించడం ద్వారా అన్ని శాఖల అధికారులు జిల్లాభివృద్ధికి సహకరించాలన్నారు. కచ్చితమైన సమాచారాన్ని అందిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. 2014-15 సూచీలో కళ్యాణ కర్ణాటక ప్రాంతంలోని బళ్లారి జిల్లా 0.513 శాతం, 2019-2020లో 0.730 శాతం వృద్ధి చెందిందన్నారు. తాజా సమాచారాన్ని మాత్రమే అందించాలన్నారు. జిల్లా పంచాయతీ సీఈవో మహమ్మద్ హారిస్ సుమేర్ అభివృద్ధి డేటా, మౌలిక సౌకర్యాలను వివరించారు. విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఆర్థిక విభాగం ఆచార్యుడు నిరంజన్ మానవాభివృద్ధి, జీవన ప్రమాణాలు, విద్య, ఆరోగ్యం, ఆదాయం గురించి వివరించారు. ఏడీసీ మహమ్మద్ జుబేర్, ఉప కార్యదర్శి శశికాంత్ శివపూర్, వాగీష్ శివాచార్య ప్రమోద్ పాల్గొన్నారు.

నిరాశ్రితుల వసతి కేంద్రం నిర్వాహకుడిపై దాడి

హొసపేటె, న్యూస్‌టుడే: పట్టణంలోని నిరాశ్రితుల వసతి కేంద్రం నిర్వాహకుడిపై నగరసభ సిబ్బంది పేరు చెప్పుకుని వచ్చిన ఇద్దరు వ్యక్తులు గొడవకు దిగి దాడి చేసిన ఘటన శుక్రవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన కేసు వివరాలు ఇలా ఉన్నాయి. పటవారా విజయ కాలనీలో ఉన్న నగరసభకు చెందిన నిరాశ్రితుల వసతి కేంద్రాన్ని జనశక్తి సేవా సంస్థ (ఎన్.జి.ఒ.) నడుపుతోంది. గురువారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో నగరసభ ఉద్యోగులుగా చెప్పుకుని కేంద్రానికి వచ్చిన కొప్పళ జిల్లా వాసులు ప్రభు చెన్నదాసర, లోకేశ్ అనే వ్యక్తులు తమకు రెండు పడక (బెడ్)లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది నిరాశ్రితులకు మాత్రమే అని కేంద్రం నిర్వాహకుడు భీమసేనారావ్ చెప్పినప్పటికీ, అతనితో వాగ్వాదానికి దిగి దాడికి పాల్పడ్డారు. అడ్డుకున్న ఇద్దరు నిర్వాహకులపై కూడా దాడిచేసి బలవంతంగా రెండు పడకలను లాక్కొని నిద్రకు ఉపక్రమించారు. ఉదయం కేంద్రం నిర్వాహకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పట్టణ ఠాణా పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.

స్తంభం తుత్తునియలు.. తంతి తునాతునకలు

సింధనూరు తాలూకా బప్పూరు మార్గంలోని దేవీక్యాంపులో శుక్రవారం సాయంత్రం త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఓ లోడ్ లారీ ఎత్తుగా ధాన్యం బస్తాలతో వెళ్తూ క్యాంపులోని విద్యుత్తు సర్వీసు తంతులను లాక్కెళ్లింది. దీంతో ఓ కరెంటు స్తంభం మూడు ముక్కలుగా విరిగింది. దాని నుంచి నిప్పు రవ్వలు విద్యుత్తు తంతులు రహదారిపై పడ్డాయి. అదే సమయంలో లారీ వెనుక వైపు రెండు ద్విచక్ర వాహనాలపై నలుగురు వ్యక్తులు వస్తున్నారు. వాళ్లు రెప్పపాటులో ఈ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. విషయం తెలుసుకుని జెస్కాం సిబ్బంది అక్కడకు చేరుకుని లారీని నిలిపివేశారు. విద్యుత్తు తంతులను స్తంభం నుంచి వేరు చేశారు. దీంతో రహదారిపై వాహనాల రాకపోకలు సాగాయి. ఈ సంఘటనతో దేవీక్యాంపులోని కొన్ని ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలిగింది. - న్యూస్‌టుడే, సింధనూరు

సరఫరా నిలిచి స్తంభం నుంచి తంతులు వేరు చేస్తున్న జెస్కాం సిబ్బంది

వాల్మీకి భవనంలో దేహదారుఢ్య పోటీలో పాల్గొన్న క్రీడాకారులు

పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి అభినందిస్తున్న శాసనసభ్యుడు భరత్‌రెడ్డి, జి.కె.స్వామి తదితరులు

యువకులను అన్నివిధాలా ప్రోత్సహిస్తాం

బళ్లారి (గ్రామీణ, న్యూస్‌టుడే: యువకులు అన్నిరంగాల్లో రాణించేలా ప్రోత్సాహం అందిస్తామని నగర శాసనసభ్యుడు నారా భరత్‌రెడ్డి పేర్కొన్నారు. జి.కె.ఫౌండేషన్, బళ్లారి ఫిట్నెస్ సంఘం సంయుక్తాధ్వర్యంలో వాల్మీకి భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కల్యాణ కర్ణాటక విభాగస్థాయి దేహదారుఢ్య పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పోటీల్లో గెలుపోటములు సహజమన్నారు. పోటీల్లో పాల్గొనడం ముఖ్యమని పిలుపునిచ్చారు. యువతకు అన్ని రకాల ప్రోత్సాహం అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జి.కె.ఫౌండేషన్ అధ్యక్షుడు విజయ్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనంతరం వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు దేహదారుఢ్య ప్రదర్శన చేశారు. వీరిలో విజేతలకు భరత్ జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. మాజీ మేయర్ రాజేశ్వరీ, భాజపా మహిళా నాయకురాలు ఉజ్వలశ్రీధర్, ప్రముఖులు కట్టేస్వామి, లోకేష్, సుబ్బరాయుడు, సురేష్ పాల్గొన్నారు.

ఇంటి స్థలాల పంపిణీకి డిమాండ్

తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తున్న బాదనహట్టి వాసులు

కురుగోడు(బళ్లారి), న్యూస్‌టుడే: తాలూకా బాదనహట్టి గ్రామంలోని హరిజన కాలనీ ఖాళీగా ఉన్న స్థలాన్ని ఇంటి స్థలాలు లేని వారికి పట్టాలు ఇవ్వాలని కోరుతూ దళిత సంఘర్ష సమితి ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ నరసప్పకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ హరిజన కాలనీలో ఉన్న సర్వే నంబరు 251లో 1.30 ఎకరాల స్థలం ఖాళీగా ఉంది. ఈ ఖాళీ స్థలం సమీపంలో దేవదాసీ మహిళలకు ఇంటి స్థలాలను మంజూరు చేశారు. మిగిలిన స్థలాలను ఇళ్లు లేని వారికి పట్టాలు ఇవ్వాలన్నారు. ఆందోళనలో బసవరాజు, కల్లు కంబ బాబు, రామాంజిని, కరిబసవ కరియప్ప, బిళిబాయప్ప, మారెప్ప, ఈరణ్ణ, రాజశేఖర్, పరశురామ పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోండి

ప్రతిజ్ఞ చేయిస్తున్న సింధనూరు తహసీల్దారు అరుణ్‌దేశాయ్

సింధనూరు, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వినియోగం ప్రతిఒక్కరి లక్ష్యం, ఇది అందరి బాధ్యత అని తెలుసుకోవాలని సింధనూరు న్యాయమూర్తి రూపా సి.వగ్గా సూచించారు. స్థానిక తాలూకా పంచాయతీ సభాభవనంలో శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఆచరించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన రూపా మాట్లాడుతూ యువత ఓటుహక్కు వినియోగించుకోవడంలో ముందు నిలవడం చాలా అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దారు అరుణ్‌దేశాయ్ కార్యక్రమానికి విచ్చేసిన అందరితో ప్రతిజ్ఞ చేయించారు. నా దేశం-నా ఓటు అనే నినాదం చాటించారు. ఇదే సందర్భంలో కొత్త ఓటర్లకు ఎపిక్ గుర్తింపు చీటీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈవో చంద్రశేఖర్, నగరసభ కమిషనరు పాండురంగ ఇటగి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.భీమనగౌడ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారిలో ఏఐడీఎస్‌వో ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 129వ జయంతిని శుక్రవారం నిర్వహించారు. అమరావతి గ్రామంతోపాటు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, తదితర ప్రాంతాల్లో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఏఐడీఎస్‌వో జిల్లా కార్యదర్శి మంజునాథ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర, స్వాతంత్ర్య పోరాట విషయాలను వివరించారు. జయంతిలో సభ్యులు తిప్పేస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ జయంతిలో ఏఐడీఎస్‌వో సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు

రాయచూరు రైల్వే సమస్యలకు పరిష్కారం చూపండి

దక్షిణభారత రైల్వే అధికారులతో సమావేశమైన లోక్‌సభ సభ్యుడు కుమార్‌నాయక్

మాన్వి,న్యూస్‌టుడే: రాయచూరు రైల్వేస్టేషన్ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి సహకరించాలని రాయచూరు లోక్‌సభ సభ్యుడు జి.కుమార్‌నాయక్ రైల్వే అధికారులను కోరారు. ఆయన శుక్రవారం సికింద్రాబాద్ రైల్‌భవన్‌లో దక్షిణభారత రైల్వే ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి రాయచూరు స్టేషన్ అభివృద్ధిపై చర్చించారు. రాయచూరు, యాదగిరి స్టేషన్లను ప్రయాణికుల హిత స్టేషన్లగా తీర్చిదిద్దాలని కోరారు. రాయచూరు గూడ్స్‌షెడ్‌ను అభివృద్ధి చేయటమో లేక తరలించటమో చేయాలని విజ్ఞప్తి చేశారు. రాయచూరు-హైదరాబాద్, రాయచూరు-కలబురగి, బెంగళూరు రైలు మార్గాల పటిష్ఠత, రాయచూరు స్టేషన్‌లో 4,5 ప్లాట్‌ఫారాలు నిర్మించటం, పట్టణానికి బైపాస్ రైలు మార్గం ఏర్పాటు, అరబ్‌మొహల్లా, మంచలాపూర్ అండర్‌పాస్‌లు విస్తరించాలని, బసవేశ్వర బ్రిడ్జిని విస్తరించటం, విశాఖపట్టణం-మహబూబ్‌నగర్ రైలు రాయచూరు వరకు పొడిగింపు, రాయచూరు-కాకినాడ రైలును పునఃప్రారంభించటం తదితర అంశాల్ని చర్చించినట్లు ఎం.పీ కుమార్‌నాయక్ వెల్లడించారు.

వాహనం అడ్డదిడ్డంగా నడిపితే లైసెన్సు రద్దు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : ఇకపై ఏకముఖ సంచార మార్గంలో వెళుతూ దొరికితే డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేస్తామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. వన్‌వే డ్రైవింగ్‌తో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసులు గుర్తించారు. వన్‌వేలో డ్రైవింగ్, మోటారు వాహన చట్టాలను ఉల్లంఘించడం ద్వారా ఎదురయ్యే సమస్యలను వివరిస్తూ కామాక్షిపాళ్య ట్రాఫిక్ ఠాణా పోలీసులు ఒక జాగృతి వీడియోను రూపొందించి, సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు.

స్వాధీనం చేసుకున్న నిషేధించిన ప్లాస్టిక్ వస్తువులు

ప్లాస్టిక్ వస్తువుల స్వాధీనం

కురుగోడు(బళ్లారి), న్యూస్‌టుడే: పట్టణంలోని పలు వాణిజ్య దుకాణాలపై శుక్రవారం పురసభ అధికారులు, సిబ్బంది దాడి చేసి నిషేధించిన ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకుని జరిమానా విధించారు. పురసభ ముఖ్య అధికారి ఆదేశాల మేరకు అధికారులు, సిబ్బంది పట్టణంలోని ప్రధాన రహదారిలోని ఇరువైపులా వాణిజ్య దుకాణాలను పరిశీలించారు. మొత్తం 45 కిలోల నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకుని రూ.3500 జరిమానా విధించారు. ఈ సందర్భంగా ముఖ్య అధికారి దత్తాత్రేయ హెగ్డె మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు 75 మైక్రాన్ల పరిమాణం గల ఒకే సారి ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులను నిషేధించారన్నారు. వాటిని వాణిజ్య దుకాణాల్లో వినియోగిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసినట్లు తెలిపారు. దాడిలో అధికారులు ఆదికేశవ, నాగరాజ, రాజశేఖర్, రాజేశ్, కుమార తదితరులు పాల్గొన్నారు.

EENADU eClassifieds
JOBS

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్‌, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. శ్రీవసతి, ఫో, జీ. 20K. © 99120 11499, 99120 11899

'ముడా' విచారణ వాయిదా

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : మైసూరు నగరాభివృద్ధి సంస్థ (ముడా) నుంచి అక్రమంగా నివేశనాలను పొందిన ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతిపై ఉన్న కేసు విచారణను ఈ నెల 28కి చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానం వాయిదా వేసింది. లోకాయుక్త పోలీసులు ఇచ్చిన బి-రిపోర్టును ఇప్పటికే తిరస్కరించడంతో మరోసారి కొత్తగా విచారణను న్యాయస్థానం చేపట్టింది.

కల్లడ్క ప్రభాకర్‌భట్‌పై కేసు

మంగళూరు, న్యూస్‌టుడే : మత ఘర్షణలు రెచ్చగొట్టేలా ప్రసంగించారని ఆర్‌ఎస్‌ఎస్ సీనియరు నాయకుడు కల్లడ్క ప్రభాకర్ భట్‌పై పుత్తూరు ఠాణాలో కేసు నమోదైంది. పుత్తూరు నివాసి కె రామచంద్ర అనే వ్యక్తి ఫిర్యాదుతో భట్, ఆయన ప్రసంగాన్ని ప్రసారం చేసిన వికసన యూట్యూబ్ ఛానెల్‌పై మతవిద్వేషాల నిషేధ చట్టం కింద పుత్తూరు ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్ళారి : 9121167525
బెంగుళూరు : 9121167527
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

గనినాడు బియ్యం.. గుజరాత్‌కు భోజ్యం

పుల్లయ్య కాంపౌండ్‌లో నిలబడిన బియ్యం తరలించే వాహనాలు

523 బస్తాల సరకు స్వాధీనం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నుంచి గుజరాత్‌కు అక్రమంగా రవాణా చేయడానికి సిద్ధం చేస్తున్న 523 బస్తాల అన్నభాగ్య బియ్యంను అధికారులు దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. గురువారం అర్ధరాత్రి బళ్లారి ఉప విభాగం అసిస్టెంట్ కమిషనర్ హెచ్.డి.రాజేష్ నేతృత్వంలో దాడి చేసి అన్నభాగ్యంతో పాటు ఒక లారీ, రెండు పికప్ వాహనాలను పట్టుకున్నారు. చోదకులతో పాటు ఐదుగురు హమాలీలను అరెస్టు చేశారు. ఆయన వివరాల మేరకు.. బళ్లారి నగరానికి చెందిన ఏజెంట్లు చౌకదుకాణాల నుంచి సేకరించిన అన్నభాగ్య బియ్యాన్ని పికప్ వాహనంలో నగరంలోని ఎస్.ఎల్.ఎన్. మాల్ సమీపంలోని పుల్లయ్య కాంపౌండ్ ప్రాంగణానికి తరలించి అక్కడ లారీలో లోడ్ చేశారు. దీనిపై ముందుగా అందిన సమాచారంతో ఏసీ రాజేష్ తన ప్రభుత్వం వాహనంలో వెళ్తే గుర్తిస్తారని గురువారం అర్ధరాత్రి దాటిన రాత్రి 2 గంటలకు ద్విచక్రవాహనంపై వెళ్లి దాడి చేశారు. తన చరవాణి లైట్ ఆన్ చేసి హమాలీలను పలకరించినా వారు పికప్ వాహనాల నుంచి లారీలోకి లోడింగ్ చేస్తున్నారు. ఆగ్రహించిన ఏసీ తన లారీకి పని చెప్పడంతో వారు నియంత్రణలోకి వచ్చారు. మిగిలిన ఐదుగురు హమాలీలు, ఓ డ్రైవర్ పరారయ్యారు. హమాలీలు, డ్రైవర్‌ను అక్కడే కూర్చోబెట్టిన తర్వాత ఏపీఎంసీ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఏసీతో పాటు అధికారులు, సిబ్బంది, లోడు లారీ, పికప్ వాహనాలను పరిశీలించగా 523 బస్తాల బియ్యం ఉన్నట్లు గుర్తించారు. నగరంలో సేకరించిన బియ్యాన్ని గుజరాత్‌కు తరలిస్తున్నట్లు అరెస్టు అయిన లారీ చోదకుడు తెలిపాడు. బళ్లారికి చెందిన శ్రీధర్ అనే వ్యక్తి బియ్యాన్ని సేకరించి గుజరాత్‌కు రవాణా చేస్తున్నట్లు విచారణలో తెలిసింది. ఈ విషయంపై ఏసీ రాజేష్ బళ్లారి ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హమాలీలను విడిచి, అన్నభాగ్య బియ్యం అక్రమంగా నల్లబజారుకు తరలిస్తున్న వారిపై దాడులు చేసి పూర్తిగా నివారించాలని నగర వాసులు కోరుతున్నారు.

వాహనంలో ఉన్న బియ్యం పరిశీలన

అదుపులోకి తీసుకున్న హమాలీల వివరాల కోసం కర్రకు పనిచెబుతున్న ఏసీ

టిప్పర్లు పట్టివేత

బళ్లారి, న్యూస్‌టుడే: అనుమతి లేకుండా, నిబంధనలు ఉల్లంఘించి కంకర, ఇసుక తరలిస్తున్న టిప్పర్లను బళ్లారి గ్రామీణ పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. బళ్లారి నగర సరిహద్దులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండలం వ్యాప్తిలోని నేమకల్లు సమీపంలోని క్వారీల నుంచి కంకర, ఇసుకను టిప్పర్లలో బళ్లారి నగరం, వేర్వేరు ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామీణ పోలీసులు దాడి చేసి 12 టిప్పర్లను స్వాధీనం చేసుకుని గ్రామీణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కొన్నింటికి భూ విజ్ఞానశాఖ కార్యాలయం నుంచి అనుమతులు తీసుకుని దాని ప్రకారం టిప్పర్లలో తరలిస్తున్నారు. మోతాదుకు మించి ఎక్కువ టన్నుల కంకర, ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్‌లో అనుమతులు తీసుకున్న వాటిని పరిశీలించి కొన్ని టిప్పర్లను విడిచి పెట్టారు. మరికొన్నింటిని నిబంధనల ప్రకారం జరిమానా విధించి విడిచి పెట్టాల్సి ఉండగా, పోలీసులు అందుబాటులో లేకుండా పోతున్నారు. టిప్పర్ల యజమానులు, చోదకులు పోలీస్ స్టేషన్ ఎదుట పడిగాపులు కాస్తున్నారు.

పోలీసు స్టేషన్ వద్ద కంకర లోడు టిప్పర్లు

ట్యాంకర్ బోల్తా-పెట్రోలు నేలపాలు

బోల్తాపడిన పెట్రోలు ట్యాంకర్ ఇదే

హొసపేటె, న్యూస్‌టుడే: పెట్రోలు ట్యాంకర్, కారు ఒకటినొకటి ఢీకొని అదుపు తప్పిన ట్యాంకర్ బోల్తాపడటంతో పెద్ద ప్రమాణంలో పెట్రోలు నేలపాలైంది. ఈ ఘటన హొసపేటె - బళ్లారి మార్గం గాదిగనూరులో శుక్రవారం సాయంత్రం జరిగింది. జిందాల్ వెళ్లాల్సిన ట్యాంకర్ బోల్తా పడగానే చోదకుడు నజీర్ కిందకు దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. కారు ముందుభాగం దెబ్బతింది, కాని ఎవరికీ ఏమీ కాలేదని ఘటనా స్థలాన్ని పరిశీలించిన విజయనగర ఎస్పీ ఎస్.జాహ్నవి తెలిపారు. రెండూ వాహనాలు వేగంగా రావడంతో ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. సుమారు 12 వేల లీటర్ల సామర్థ్యంతో వెళ్తున్న ట్యాంకర్ బోల్తా పడగానే సగం పెట్రోలు నేలపాలైంది. స్థానికులెవరూ ట్యాంకర్ వద్దకు రాకుండా పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. హొసపేటె గ్రామీణ ఠాణాలో కేసు నమోదైంది.

బళ్ళారి
● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యాబోధన

కంప్లి, న్యూస్‌టుడే: విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యా బోధన చేయాలని కంప్లి విధానసభ క్షేత్ర శిక్షణ సమన్వయాధికారి హెచ్.కుమారస్వామి ఉపాధ్యాయులకు సూచించారు. తాలూకాలోని దేవసముద్ర ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడారు. గ్రామంలో పిల్లల సంఖ్యను తెలుసుకుని వారు బడికి వస్తున్నారా లేదా అన్న విషయాన్ని గమనించాలి. బడిలో పేరు నమోదు చేసుకుని బడి మానేసిన పిల్లలు తిరిగి పాఠశాలకు రప్పించాలి. విద్యార్థుల సంఖ్య తగ్గితే భవిష్యత్తులో బడులు మూసివేసే ప్రమాదం ఉందన్నారు. పాఠశాల సమస్యలు, పరిష్కారం గురించి ఉపాధ్యాయులతో చర్చించారు. ప్రధానోపాధ్యాయుడు హెచ్.సోమశేఖర్, నంద కిషోర్, కె.శివ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

25న మధుమేహ జాగృతి వాకథాన్

హొసపేటె, న్యూస్‌టుడే: భారతీయ వైద్యుల సంఘం హొసపేటె విభాగం, విజయనగర శస్త్రచికిత్సకుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 25న మధుమేహ జాగృతి వాకథాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు విజయనగర కళాశాల నుంచి ప్రారంభమయ్యే వాకథాన్ ప్రజాసుపత్రి మీదుగా డ్యాం రోడ్డులోని సిటీ ఆసుపత్రికి చేరుకుంటుంది. మధ్యాహ్నం నుంచి మధుమేహంతో బాధపడుతున్న రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహిస్తారు. కాళ్లలో ఏర్పడే మధుమేహ పుండ్లను పరీక్షించడానికి బెంగళూరు నుంచి నిపుణ వైద్యుడు ప్రదీప్‌కుమార్ వస్తున్నారు. 26వ తేదీ కూడా పరీక్ష శిబిరం కొనసాగుతుంది. ఈ అవకాశాన్ని మధుమేహం వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

జొన్న రైతుకు ప్రభుత్వ కానుక

● 3.14 లక్షల క్వింటాళ్ల సరకు కొనుగోలుకు అవకాశం ● ఈ నెల 27న ప్రారంభం

బళ్లారి, న్యూస్‌టుడే కనీస మద్దతు ధర పథకం కింద 2025-26 ఏడాది ఖరీఫ్‌లో రైతులు పండించిన తెల్ల జొన్నలను విక్రయించడానికి జిల్లా రైతులు నుంచి విశేష స్పందన లభించింది. రిజిస్ట్రేషన్ ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే 5,863 మంది రైతులు మొత్తం 3.14 లక్షల క్వింటాళ్లను విక్రయించడానికి నమోదు చేసుకున్నారు. రైతులు నుంచి కర్ణాటక ఆహార పౌరసరఫరాల శాఖ (కె.ఎఫ్.సి.ఎస్.సి.) జనవరి 14 నుంచి జిల్లాలోని 18 కొనుగోలు కేంద్రాల ద్వారా జొన్నల కొనుగోలు నమోదు ప్రక్రియను ప్రారంభించింది. జొన్నలు పండించిన రైతులు నమోదు చేసుకోవడానికి చాలా మంది ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం దీన్ని గుర్తించింది. మరింత మంది నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించింది. ప్రతి రైతు 15 క్వింటాళ్ల గరిష్ఠంగా 150 క్వింటాళ్ల విక్రయించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. తెల్లజొన్నలు క్వింటాల్ రూ.3,699, మాల్దండి జొన్నలు క్వింటాల్ రూ.3,749 ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. జనవరి 17వ తేదీ వరకు రైతులు 5,863 మంది రైతులు మొత్తం 3,14,068.50 క్వింటాళ్ల నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించారు.

కేంద్రాల వారీగా వివరాలు

జిల్లాలో ఐదు తాలూకాల్లో రైతులకు అనుకూలం కోసం 18 కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తాళూరులో 746 రైతులు (35,170 క్వింటాళ్లు), కరూరు 693 మంది రైతులు (37,862.50), ఎమ్మిగనూరు కేంద్రంలో 583 మంది రైతులు(26,923) ఈ మూడు కొనుగోలు కేంద్రాల్లో అత్యధిక మంది పేర్లు నమోదు చేసుకున్నారు. చోరనూరులో ముగ్గురు రైతులు(92క్వింటాళ్లు) అతి తక్కువ మంది నమోదు చేసుకున్నారు. అమరాపురంలో 72 మంది (4232 క్వింటాళ్లు), రూపనగుడి కేంద్రంలో 351 మంది (22,908), బళ్లారి పీసీలో 377 మంది (25,654), కంప్లి పీసీ కేంద్రంలో 223 మంది(12,018), ఎమ్మిగనూరు-1 కేంద్రంలో 439 మంది (21,384), అరిగనూరు కేంద్రంలో 476 మంది (23,754), బి.ఎం.సూగూరు కేంద్రంలో 41 మంది (2,643), బూదిగుప్ప కేంద్రంలో 388 మంది (20,352), కె.బెళగల్లు కేంద్రంలో 405 మంది (21,535), ముద్దటనూరు కేంద్రంలో 191 మంది (11,215), సిరుగుప్ప కేంద్రంలో 493 మంది (27,085), హచ్చొళ్లి కేంద్రంలో 225 మంది (13,170) సిరిగేరి కేంద్రంలో 10 మంది (633), కురుగోడు కేంద్రంలో 147 మంది రైతులు (7,042 క్వింటాళ్లు) నమోదు చేసుకున్నట్లు అధికారులు వివరించారు.

సాగు చేసిన జొన్న పంట

జిల్లాలో 19,630 హెక్టార్లలో పంటసాగు

2025-26 ఏడాదిలో ఖరీఫ్‌లో మొత్తం 19,630 హెక్టార్లలో జొన్న పంటను సాగు చేశారని వ్యవసాయశాఖాధికారులు గుర్తించారు. రైతులు ఎకరాకు 15 క్వింటాళ్ల చొప్పున 3 లక్షల క్వింటాళ్ల దిగుబడి సాధిస్తారని వ్యవసాయశాఖాధికారులు అంచనా వేశారు. రైతులు అధునాతన పద్ధతులు, అధిక దిగుబడి కోసం రసాయన ఎరువులను ఉపయోగించడం వల్ల దిగుబడి పెరిగింది. గతేడాది ఖరీఫ్‌లో 5,193 మంది రైతులు నమోదు చేసుకోగా 3,12,536 క్వింటాళ్ల జొన్నలను కొనుగోలు చేశారు. రబీలో 3,739 మంది రైతులు పేర్లు నమోదు చేసుకోగా 2,33,746 క్వింటాళ్ల సరకును ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ నెల 23 నుంచి నమోదు చేసుకున్న రైతులు నుంచి కొనుగోలు చేయాల్సి ఉండగా, సాంకేతిక సమస్యలు, తదితర కారణాలతో ఈ నెల 27 నుంచి కొనుగోలు కేంద్రాల్లో జొన్నలు కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతుంది.

కొనుగోలు కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకున్న రైతులు

ఇంకా నమోదు చేసుకోవాలి

జిల్లాలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్‌లో జొన్నలు పండించిన రైతులు తమ పేర్లను కొనుగోలు కేంద్రాల్లో నమోదు చేసుకోవాల్సి ఉందని ప్రభుత్వం గుర్తించింది. ఈ విషయం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. మరోసారి రాష్ట్ర వ్యాప్తంగా 80 వేల క్వింటాళ్ల సరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరోసారి రైతులు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించే అవకాశం ఉంది.

- సకీనా, ఉప నిర్దేశకులు, ఆహార పౌరసరఫరాల శాఖ, బళ్లారి

వీధి వ్యాపారులకు వరం పీఎంస్వానిధి పథకం

సిరుగుప్ప, న్యూస్‌టుడే: వీధి వ్యాపారులకు పీఎంస్వానిధి పథకం కింద అందిస్తున్న ఆర్థిక తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని నగరసభ కమ్యూనిటీ విభాగాధికారి అమరేశ్ పిలుపునిచ్చారు. నగరసభ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ పథకం కింద వివిధ బ్యాంకుల నుంచి ఆర్థిక రుణ మంజూరు పత్రాలను బ్యాంకు మేనేజర్లతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 167 మంది పథకానికి దరఖాస్తు చేసుకున్నారన్నారు. దశల వారీగా అందరికీ మూడు విడతలుగా తక్కువ వడ్డీతో రుణాలను అందిస్తారన్నారు. ఎస్‌బీఐ, యూనియన్, ఇండియన్, కెనరా, కర్ణాటక బ్యాంకు, బీడీసీసీ బ్యాంకుల మేనేజర్లు, నగరసభ ఉద్యోగులు పాల్గొన్నారు.

నగరసభలో లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలను అందిస్తున్న అధికారి అమరేశ్, బ్యాంకు మేనేజర్లు

సంచార నియమాలు పాటించకనే ప్రమాదాలు

గంగావతి,న్యూస్‌టుడే: వాహన చోదకులు సంచార నియమాలను పాటించకపోవడమే రహదారి ప్రమాదాలకు కారణమని కొప్పళ జిల్లా పాలనాధికారి సురేశ్ ఇట్నాళ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం కొప్పళలో రహదారి సురక్షతా జాతాను ప్రారంభించి మాట్లాడారు. రహదారి సురక్షతా ప్రాధికార, ఐటీ చెన్నై సహకారంతోజిల్లాలో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కొప్పళను ప్రమాదాల రహిత జిల్లాగా చేయడమే దీని ఉద్దేశమన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. రహదారులు ఎంత బాగున్నా నియమాలు పాటించకుంటే ప్రయోజనం లేదన్నారు. కొప్పళ గవిమఠం గవిసిద్ధేశ్వర స్వామీజీ, ఆర్టీవో ప్రభుస్వామి హిరేమఠ, న్యాయమూర్తి మహంతేశ దరగద, వార్తాధికారి జి.సురేశ్ పాల్గొన్నారు.

కొప్పళలో రహదారి సురక్షతా జాతాను ప్రారంభిస్తున్న పాలనాధికారి సురేశ్ ఇట్నాళ

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

కారటగి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా స్థాయి క్రీడల్లో కారటగి తాలూకా ఉద్యోగులు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి రాష్ట్ర పోటీలకు అర్హత సాధించారు. ఖోఖో, హర్డిల్స్, పరుగు పందెం, స్విమ్మింగ్, సంప్రదాయ, కళాత్మక యోగాసనాలు తదితర పోటీల్లో పురుషులు, మహిళలు రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. కొప్పళ జిల్లా క్రీడా మైదానంలో క్రీడాకారులకు జిల్లా పాలనాధికారి సురేశ్ ఇట్నాళ, జడ్పీ సీఈవో వర్ణిత్ క్రీడాకారులకు ప్రమాణ పత్రాలు, బహుమతులు అందించి అభినందించారు.

జిల్లా పాలనాధికారి నుంచి బహుమతులు అందుకున్న ఉద్యోగులు

చిక్కేనకొప్ప జాతరకు 5,100 రొట్టెలు

కంప్లి, న్యూస్‌టుడే: ఈనెల 25న జరగనున్న బళగనూరు చిక్కేనకొప్ప చెన్నవీర శరణర జాతర అన్న దాసోహానికి కంప్లి తాలూకా దేవసముద్ర గ్రామ మహిళలు రొట్టెలు సిద్ధం చేస్తున్నారు. గ్రామంలోని లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో తురుముంది బసవేశ్వర మహిళా సంఘం సభ్యులు మూడు రోజుల నుంచి జొన్న రొట్టెలు తయారు చేస్తున్నారు. గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజల అందరి సహకారంతో 25 క్వింటాళ్ల బియ్యం, 5,100 రొట్టెలు పంపిస్తున్నామని తెలిపారు.

రొట్టెలు సిద్ధం చేస్తున్న మహిళలు

నేడు ఆర్టీసీ సిబ్బందికి చట్టాలపై అవగాహన

హొసపేటె, న్యూస్‌టుడే: జిల్లా పోలీస్ శాఖ, న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శనివారం హొసపేటె ఆర్టీసీ సిబ్బందికి చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. రహదారి భద్రత, ప్రయాణికుల సురక్షత, పార్కింగ్ ఇతర నియమాలు, చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారు. న్యాయమూర్తులు కుమారస్వామి, ప్రశాంత్ నాగలాపూర్ తదితరులు పాల్గొంటారన్నారు.

వీధి కుక్కల బెడదను నియంత్రించండి

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: గంగావతి తాలూకా శ్రీరామనగర్‌లో వీధి కుక్కలను నియంత్రించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి నాగేశ్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. పలువురు మాట్లాడుతూ గ్రామంలోని ఆరో వార్డు బంజార కాలనీలో వీధి కుక్కలు వీధిలో వెళ్లే వారిని కరుస్తున్నాయి. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారి వెంట పడుతున్నాయి. పిల్లలు, వృద్ధులు వీధిలోకి వెళ్లాలంటే భయపడుతున్నారు. ఇప్పటికే చాలా మందిని కరిచిన కుక్కలు మరింత మందిని గాయపర్చక ముందే వాటిని నియంత్రించాలని కోరారు.

గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారికి వినతి పత్రం సమర్పిస్తున్న గ్రామస్థులు

సిద్ధరామానందస్వామీజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

మాన్వి,న్యూస్‌టుడే: కాగినెలె మహాసంస్థాన గురుపీఠం శాఖా మఠం తింథిణి బ్రిజ్ సిద్ధరామానందస్వామీజీ శాఖా మఠాన్ని ఏర్పాటు చేసి హాలుమత వైభవాన్ని చాటారని పలువురు వక్తలు, ప్రముఖులు కొనియాడారు. స్థానిక విశ్వజ్యోతి కనకదాస వసతి నిలయంలో స్వామీజీకి ఏర్పాటు చేసిన సంతాపసభలో సిద్ధరామానందస్వామీజీ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కురుబ సముదాయాన్ని రాష్ట్రం గుర్తించే విధంగా కృషి చేసిన మహనీయుడన్నారు. కురుబ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ ముస్టూరు, ప్రముఖులు బి.కె.అమరేశప్ప, బీరప్పపూజారి, డాక్టర్ యంకనగౌడ, కె.బసవంతప్ప, వెంకటేశ్, బసవరాజ్, రణ్ణ మర్లట్టి, రాహుల్ కలంగేరా, శివశంకర్‌గౌడ, అజయ్‌కుమార్, విజయ్‌కుమార్, మహంతేశ్ ఓలేకార్, దేవేగౌడ, అయ్యప్ప మేటి, భీమనగౌడ తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కురుబ సముదాయం ప్రముఖులు

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

23-01-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1604.12	1619.93
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	537	11,173
నీటి నిల్వ (టి.ఎం.సి)	27.330	61.126

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

మాకు అవకాశం ఇవ్వండి..మద్యం నిషేధిస్తాం

హొసపేటె, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మద్యనిషేధం చేసేవరకూ ఉద్యమం ఆగదని కర్ణాటక రాష్ట్ర సమితి (కేఆర్‌ఎస్) పార్టీ రాష్ట్రాధ్యక్షుడు రవికృష్ణారెడ్డి స్పష్టం చేశారు. కూడ్లిగి తాలూకా అమ్మనకెరెలో శుక్రవారం ఏర్పాటు చేసిన మద్య నిషేధం జనజాగృతి అభియాన్‌లో ఆయన మాట్లాడారు. మద్యనిషేధం మీ వల్ల కాకపోతే..మాకు ఓ అవకాశం ఇవ్వండిని కోరారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మా పార్టీకి అధికారం ఇస్తే, మద్య నిషేధానికే మొదటి ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. మొదటి దశలో కల్యాణ కర్ణాటక ప్రాంతంలో ఐదు జిల్లాల్లో చేపట్టిన మద్య నిషేధ జాగృతి అభియాన్‌కు మంచి స్పందన లభించిందని హర్షం వ్యక్తం చేశారు. రెండో విడతలో మరో ఐదు జిల్లాల్లో జాగృతి అభియాన్ చేపడతామని తెలిపారు. కూడ్లిగి తాలూకా అమ్మనకెరెలో అక్రమ మద్యం వరదలై పారుతున్నా, పోలీస్, అబ్కారీ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని దుయ్యబట్టారు. రైతులు, కూలీ కార్మికుల కుటుంబాలు వీధినపడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన స్థలానికి వచ్చిన పోలీస్, అబ్కారీ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. పార్టీ ప్రముఖులు ప.య.గణేశ్, నజీర్, వరుణ్ తోరణగట్టె, చిత్తారరాధ తదితరులు పాల్గొన్నారు.

కూడ్లిగి తాలూకా అమ్మనకెరెలో ఏర్పాటు చేసిన మద్య నిషేధం జనజాగృతి అభియాన్‌లో మాట్లాడుతున్న కేఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రవికృష్ణారెడ్డి

ప్రజాస్వామ్యంలో ఓటరే కీలకం

హొసపేటె, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్య దేశాల్లో ఓటరు కీలకపాత్ర పోషిస్తారని జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం ఇక్కడ ఏర్పాటు చేసిన జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుపొందాలన్నది లక్ష్యమన్నారు. ఓటు హక్కు కలిగినవారు ఎట్టి పరిస్థితుల్లోనూ తమ హక్కును కోల్పోకూడదని హితవు పలికారు. కార్యక్రమంలో అదనపు పాలనాధికారి బాలకృష్ణప్ప, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఓటరు దినోత్సవంలో ప్రతిజ్ఞ చేస్తున్న విజయనగర జిల్లాస్థాయి సిబ్బంది

ఓటు వేస్తామంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపన్యాసకులు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ ఓటరు దినోత్సవం జరిగింది. ఆంతరిక గుణమట్ట భరవసా కోశ ఆధ్వర్యంలో రాజ్యశాస్త్ర విభాగం, ఎన్నికల సాక్షరతా సమితి సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాయి. ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అందరి హక్కు. ఎలాంటి ఒత్తిడి, లాభాపేక్షకు లోనవకుండా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలని సూచించారు. రాజ్య శాస్త్ర విభాగ ఉపన్యాసకురాలు టి.ఎం.ఆర్.రాజ్మా విద్యార్థులకు ప్రతిజ్ఞా విధి బోధించారు. ఉపన్యాసకులు డాక్టర్ అన్నపూర్ణ గుడదూరు, నాగమ్మ, సిద్ధరూఢ, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వార్షికోత్సవ పూజలు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీనివాస, ఆంజనేయ, శనైశ్వర ఆలయ 20వ వార్షికోత్సవ పూజలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ, ఇతర పూజలు నిర్వహించారు. విగ్రహమూర్తులకు వెండి ఆభరణాలు, పూలతో ప్రత్యేక అలంకరించారు. అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి పూజ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అలంకరణలో శ్రీనివాస, ఆంజనేయ, శనైశ్వర విగ్రహమూర్తులు

రామాలయంలో పూజలు

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని గంగావతి తాలూకా జంగమర కల్లుగి గ్రామ రామాలయంలో గురువారం రాత్రి ప్రత్యేక పూజలు జరిగాయి. మహిళలు సామూహికంగా దీపాలు వెలిగించారు. ప్రసాద వితరణ జరిగింది.

ఆలయంలో దీపాలు వెలిగించిన మహిళలు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన అనిల్

కురుగోడు(బళ్లారి), న్యూస్‌టుడే: జిల్లా స్థాయి ప్రతిభాకారంజి పోటీల్లో అనిల్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. గుత్తిగనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న హెచ్.అనిల్ ప్రతిభా కారంజి పోటీల్లో పాల్గొన్నాడు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

హెచ్.అనిల్

పాఠశాలలో పరాక్రమ దివస్

కంప్లి,, న్యూస్‌టుడే: కంప్లి తాలూకా ఎమ్మిగనూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పరాక్రమ దివస్ సందర్భంగా శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఆచరించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పూజలు జరిపారు. ప్రధానోపాధ్యాయుడు మంజప్ప హూగార నేతాజీ ధైర్య సాహసాలు, స్వాతంత్ర్య సమరంలో ఆయన పరాక్రమం గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంప్లి: ఎమ్మిగనూరు పాఠశాలలో జయంతిలో పాల్గొన్న ఉపాధ్యాయులు

ముగిసిన విజ్ఞాన ప్రదర్శన

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: రెండురోజులుగా సత్యనారాయణ పేట శారద విద్యాపీఠంలో నిర్వహిస్తున్న సించన-2 విజ్ఞాన, గణిత ప్రదర్శన శుక్రవారంతో ఘనంగా ముగిసింది. విద్యార్థులు ఎంతోచక్కగా ప్రదర్శనలో వివిధ విభాగాలపై పోషకులకు వివరించారు. ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని కవితవాదిరాజ్ మాట్లాడుతూ ఈ ప్రదర్శనకు సహకరించిన యాజమాన్యకమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. విద్యాపీఠం ఉపాధ్యక్షురాలు డా.నాగరత్న, సభ్యులు హరికుమార్, రంగనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అడవుల గురించి వివరిస్తున్న విద్యార్థులు

ప్రదర్శనను తిలకిస్తున్న ప్రముఖులు హరికుమార్, డా.రత్నసుయజ్ఞ, కవిత తదితరులు

ఘనంగా వసంతపంచమి వేడుకలు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: వసంత పంచమిని పురస్కరించుకుని శుక్రవారం సంగనకల్లు రోడ్డులోని శృంగేరి శారదమఠంలో అక్షరాభ్యాస పూజలు వైభవంగా జరిపారు. అమ్మవారికి, శంకరాచార్యులు, చంద్రమౌళేశ్వరస్వామికి అభిషేకాలు, పూజలు చేపట్టారు. పుష్పాలతో అలంకరించారు. అనంతరం వందలాది మంది పిల్లలకు పోషకులతో అక్షరాభ్యాస పూజలు చేయించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మఠం కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

శంకరమఠంలో అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపిక

కురుగోడు(బళ్లారి), న్యూస్‌టుడే: హెచ్.వీరాపురం గ్రామానికి చెందిన మౌలబీకి ఈనెల 26న దిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవంలో పాల్గొనడానికి ఆహ్వానం అందిందని తాలూకా పంచాయతీ ఈవో కె.వి.నిర్మల తెలిపారు. కురుగోడు తాలూకా హెచ్.వీరాపురం గ్రామానికి చెందిన మౌలబీ ఎన్.ఆర్.ఎల్.ఎం. మహిళా స్వసహాయ సంఘ సభ్యురాలు.. ఆమె రుణం తీసుకుని రొట్టెల తయారీయంత్రం తీసుకుని జీవనం సాగిస్తున్నారు. జిల్లాలో పలువురు రొట్టెల తయారీ యంత్రాలు తీసుకోగా వారిలో మౌలబీ పలువురికి ఆదర్శంగా నిలిచారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకున్నారు. సమాజంలో అత్యంత వెనుబడిన వర్గానికి చెందిన మహిళ మౌలబీ సక్రమంగా సద్వినియోగం చేసుకోవడంతో ప్రభుత్వం గుర్తించి దిల్లీలో గణతంత్ర దినోత్సవానికి ఆహ్వానం పంపింది.

మౌలబీ

మహనీయుల జయంతుల నిర్వహణపై సమీక్ష

బళ్లారి, న్యూస్‌టుడే: మడివాల మాచిదేవ జయంతిని ఫిబ్రవరి 1న, కాయక శరణ జయంతి ఫిబ్రవరి 10న ఆర్భాటంగా నిర్వహించడానికి సర్వం సిద్ధం చేసుకోవాలని అదనపు జిల్లా పాలనాధికారి మహమ్మద్ ఝుబేర సూచించారు. జిల్లా పాలనాధికారి కార్యాలయంలో శుక్రవారం జయంతులపై ముందస్తు సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక డా.రాజ్‌కుమార్ రహదారిలోని కన్నడ సముచ్ఛయ భవనం ఆవరణలోని సభాభవనంలో నిర్వహిస్తామన్నారు. శివశరణ చాటిన సామాజిక విలువలు, ఆదర్శాలపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. శరణులు కేవలం ఒక సమాజానికే పరిమితం కాకుండా..వారు జీవితం ఆలోచనలు తాత్విక జీవితాన్ని తదుపరి తరానికి తెలియజేయడానికి ప్రభుత్వం జయంతులను నిర్వహిస్తున్నట్లు వివరించారు. సమావేశంలో అధికారి నాగరాజు, కార్పొరేషన్ సభ్యులు, పోలీసులు విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏడీసీ మహమ్మద్ ఝుబేర

అవగాహనతోనే డెంగీ నివారణ సాధ్యం

బళ్లారి, న్యూస్‌టుడే: దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టడంలో ప్రజలు సహకరించాలని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖాధికారి డా.యల్లా రమేష్‌బాబు పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, పంచాయతీ, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ, కౌల్‌బజార్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంయుక్తంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డెంగీ నివారణ, తీసుకోవాల్సిన చర్యలపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీహెచ్‌వో మాట్లాడారు. ఇంటి లోపలి పరిశుభ్రతకు ఎంత ప్రాముఖ్యం ఇస్తారో.. ఇంటి వెలుపలా పరిశుభ్రతకు అంతే ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. దోమలతో సంక్రమించే వ్యాధులను నివారించవచ్చన్నారు. పారేసిన టైర్లు, డబ్బాలు, ప్లాస్టిక్ కప్‌లు, పూల కుండీలు ఫ్రిజ్ వెనుక భాగంలో వారానికిపైగా నీరు నిలిచి ఉండే ప్రదేశాలను శుభ్రం చేయాలన్నారు. డెంగీ వ్యాపించే దోమలు శుభ్రమైన నీటితో ఉత్పత్తి అయ్యే దోమల నివారణపై వివరించారు. గృహ వినియోగం కోసం సేకరించిన నీటిపై మూత వేయకపోతే దోమలు ఆ నీటిలో గుడ్లు పెట్టి సంతానోత్పత్తి చేస్తాయన్నారు. వారానికి ఓ సారి నీటిని పారబోయాలన్నారు. సమావేశంలో వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న అధికారులు, వైద్యులు, సిబ్బంది

(c) eenadu

ఎగువసభలో ఆద్యంతం రభస

అధికార, విపక్ష సభ్యుల వాగ్యుద్ధాన్ని నిలపాలని సూచిస్తున్న హొరట్టి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : శాసనసభ సమావేశంలో ప్రసంగించి బయటకు వెళుతున్న గవర్నరు థావర్‌చంద్ గహ్లోత్‌ను అడ్డగించి, అనైతికంగా ప్రవర్తించిన కాంగ్రెస్ విధానపరిషత్ సభ్యుడు బి.కె.హరిప్రసాద్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని భాజపా డిమాండు చేసింది. ఆయనపై విపక్షం ఒంటికాలిపై లేచి నిరసన వ్యక్తం చేయడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. పెద్దల సభ కార్యకలాపాలు అదుపు తప్పడంతో సభాధ్యక్షుడు బసవరాజ హొరట్టి రెండు సార్లు కార్యకలాపాలను వాయిదా వేశారు. సభ తిరిగి ప్రారంభమైనప్పుడు ప్రతిపక్ష నేత చలవాది నారాయణస్వామి మైకు అందుకుని గురువారం నాటి సంఘటనను ప్రస్తావించేందుకు ప్రయత్నించారు. ఆయనను అడ్డుకుంటూ పాలకపక్ష సభ్యులు స్వరాలు సవరించుకున్నారు. ఇరువైపులా మాటలు తూటాల్లా పేలాయి. సభా కార్యక్రమాల నిబంధనలను సభ్యుడు బి.కె.హరిప్రసాద్ ప్రస్తావించగా మరోసారి విపక్షం మండిపడింది. సభా నేత బోసురాజు జోక్యం చేసుకుని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభా కార్యకలాపాలను నాశనం చేసేందుకు విపక్ష సభ్యులు వచ్చినట్లుందని మండిపడ్డారు. 'రాజ్యాంగాన్ని ఎవరు వ్యతిరేకించారు? జాతీయ గీతాన్ని ఎవరు అవమానించారు?' అంటూ నిప్పులు చెరిగారు. భాజపా సభ్యుడు రవికుమార్, జేడీఎస్ నేత భూజోగౌడ మాట్లాడుతూ 'పాలకపక్షం సభ్యుడికి ఉన్న అధికారమే ప్రతిపక్ష నాయకుడికీ ఉంటుంది. అవసరమైన అంశాన్ని ప్రస్తావించేందుకు ప్రతిపక్ష నేతకు అవకాశం ఇవ్వకపోవడం సరికాదు. నారాయణస్వామి రాసిన లేఖను పరిశీలించి చర్చించేందుకు అవకాశం కల్పించాలి' అని పట్టుబట్టారు. ఆ క్రమంలో మరోసారి మాటలు జోరుగా సాగాయి. ఎవరేమి మాట్లాడుతున్నారో అర్థంకాని పరిస్థితి నెలకొంది. గవర్నర్ విషయంలో రౌడీషీటర్ తరహాలో ప్రవర్తించిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపించాలని భాజపా నినదించింది. కాంగ్రెస్ సభ్యులు మరో అడుగు ముందుకేసి కేంద్రం తక్షణమే గవర్నరును వెనక్కి పిలిపించుకోవాలని డిమాండు చేశారు. ఆగ్రహించిన సభాధ్యక్షుడు బసవరాజ హొరట్టి కల్పించుకుని 'మీరు ప్రజాప్రతినిధులా? గౌరవ మర్యాదలు ఉన్నాయా? సహనానికి ఓ పరిమితి ఉంటుందని గుర్తుంచుకోండి. మీరిలాగే ప్రవర్తిస్తే సభ నుంచి బయటకు పంపిస్తా'నని హెచ్చరించారు. చలవాది నారాయణస్వామి మాట్లాడుతూ సభ నిబంధనల ప్రకారమే గవర్నర్ నడుచుకున్నారని చెప్పారు. ఆయన ఎలాంటి తప్పు చేయలేదన్నారు. ప్రసంగం ముగించి వెళ్లే సమయంలో హరిప్రసాద్ అడ్డుకోవడానికి ప్రయత్నించారని, గూండాలా వ్యవహరించారని ఆరోపించారు. కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. 'గూండా' అనే పదాన్ని రికార్డుల నుంచి తొలగించాలని డిమాండు చేశారు. ఈ విషయంలో పాత అంశాలపైనా విశ్లేషణలు చేస్తూ సభ్యులు మాట్లాడారు. ఇరుపక్షాల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం చెలరేగడంతో కార్యకలాపాలు అదుపుతప్పాయి. కార్యకలాపాలను సభాధ్యక్షుడు రేపటికి వాయిదా వేశారు.

పరిషత్‌లో మాట్లాడుతున్న మంత్రి ప్రియాంక్ ఖర్గే

ఎగువ సభలో మాట్లాడుతున్న బీకే హరిప్రసాద్

స్వచ్ఛ సేవల సంగమం

త్రివేణి సేవలకు గుర్తింపు

మంగళూరు, న్యూస్‌టుడే : దిల్లీలో గణతంత్ర దినోత్సవ వేళ నిర్వహించే కార్యక్రమాలకు దక్షిణ కన్నడ జిల్లా ఒకెమొగ్రు గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు త్రివేణి పల్లత్తార్ ప్రత్యేక ఆహ్వానాన్ని అందుకున్నారు. చిన్న గ్రామమైన అక్కడ స్వచ్ఛ కార్యక్రమాలు మిన్న. చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ స్నేహపూర్వక జాగృతి కార్యక్రమాలతో త్రివేణికి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల నుంచి చక్కని మద్దతు లభిస్తోంది. ఈ ఏడాది కర్ణాటక నుంచి ఐదు గ్రామ పంచాయతీల అధ్యక్షులకు 76వ గణతంత్ర దినోత్సవంలో పాల్గొనేందుకు ఆహ్వానం లభించగా, అందులో త్రివేణి ఒకరు. గ్రామస్తుల ఇళ్లకు రోజూ వెళ్లడం, తడి, పొడి చెత్తలను వేరుగా అందించేలా జాగృతి కల్పించడం, సెలవులు ఉన్నప్పుడు గ్రామస్తులందరితో కలిసి స్వచ్ఛత కార్యక్రమాలు చేపడుతూ చైతన్యవంతంగా వ్యవహరిస్తున్నారు. ఒకెమొగ్రు గ్రామంలో కొత్త పంచాయతీ భవనం, మన వ్యర్థాల సేకరణ, సంస్కరణ కేంద్రం, చెరువు అభివృద్ధి, జలజీవన్ మిషన్ పథకంలో ప్రతి ఇంటికీ తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు భూగర్భ మురుగునీటి వ్యవస్థను గ్రామంలో ఆమె అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్రం నుంచి ఆహ్వానం వచ్చింది. స్వస్థ సహాయ సంఘం సేవా ప్రతినిధిగా ఆమె సేవలు అందిస్తుండగా, భర్త ప్రవీణ్ వ్యాపారవేత్త, కుమార్తె స్మృతి, కుమారుడు సృజన్‌లతో కలిసి ఒకెమొగ్రు సమీపంలోని పల్లత్తార్ గ్రామంలో ఆమె ఉంటున్నారు. తనకు దక్కిన గౌరవం వెనుక గ్రామస్తుల శ్రమ ఉందని త్రివేణి కృతజ్ఞతలు తెలిపారు.

స్థానికులతో కలిసి జాగృతి కార్యక్రమంలో త్రివేణి

త్రివేణి పల్లత్తార్

సర్ఫరాజ్ ఆస్తులు ప్రకటించిన లోకాయుక్త

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : వక్ఫ్ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ వ్యక్తిగత కార్యదర్శి సర్ఫరాజ్ ఖాన్ ఆస్తుల వివరాలను లోకాయుక్త విడుదల చేసింది. ఆయనకు నాలుగు ఇళ్లు, రూ.8 కోట్ల విలువైన 37 ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించిన దాఖలాలను లోకాయుక్త జప్తు చేసుకుంది. ఆయన నివాసంలో దాడి సమయంలో రూ.66,500 నగదు, రూ.2.29 కోట్ల విలువైన ఆభరణాలు, విలాసవంతమైన కారు, రూ.1.29 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలు ఉన్నాయని గుర్తించారు. వీటన్నింటి విలువను రూ.14.38 కోట్లుగా లెక్కించారు. గత ఏడాది డిసెంబరు 12న లోకాయుక్త అధికారులు మొత్తం 13 చోట్ల ఏకకాలంలో దాడులు నిర్వహించారు. మడికేరి తాలూకా గాళిబీడు గ్రామపంచాయతీ పరిధిలోని వణచలు ప్రదేశంలో సర్ఫరాజ్ ఖాన్ అక్రమంగా రిసార్టు నిర్మాణాన్ని చేపట్టారని వచ్చిన ఆరోపణలపై ఆయన నివాసాలు, కార్యాలయాలపై లోకాయుక్త దాడి చేసిన విషయం తెలిసిందే.

పోరాటాల వీరుడు.. నేతాజీ

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : ఆంగ్లేయ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాటం చేయడంతో పాటు ప్రజలను ముందుకు నడిపిన ఘనత నేతాజీ సుభాష్ చంద్రబోసుకే దక్కుతుందని, ఆయన నిజమైన భారతమాత వీరపుత్రుడని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీర్తించారు. నేతాజీ జయంతి సందర్భంగా శుక్రవారం బెంగళూరులోని విధానసౌధ తూర్పు వైపు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇటీవలే ఆ విగ్రహాన్ని కొత్తగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిద్ధు మాట్లాడుతూ 'మీరు నాకు రక్తం ఇస్తే.. మీకు స్వాతంత్ర్యం తెచ్చిపెడతా'నని నేతాజీ చేసిన ప్రకటన అప్పటి యువతను ఆకట్టుకుందన్నారు. ఆయన పిలుపుతో అనేక మంది స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని, త్యాగాలతో ధన్యులయ్యారని మననం చేసుకుని నివాళులర్పించారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగం నేటికీ మరువలేమన్నారు. నేతాజీ ఫౌండేషన్ సభ్యులు ఇదే వేదికపై సీఎంకు జ్ఞాపిక అందించారు.

ముఖ్యమంత్రికి నేతాజీ విగ్రహాన్ని అందిస్తున్న స్మారక సమితి సభ్యులు

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	50
క్యారెట్-	55
బీరకాయలు-	55
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	45
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	70
కాకర కాయలు-	55
టమాటా(సాధారణ)-	45
టమాటా-	35
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	40
ఉల్లి(సాధారణ)-	35
వెల్లుల్లి-	180
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	395
సిమ్లా ఆపిల్-	255
గ్రీన్ ఆపిల్-	345
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	115
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

రథసప్తమికి మేలుకోటె సిద్ధం

సూర్యమండల వాహనోత్సవంపై చెలువనారాయణ స్వామి

మండ్య, న్యూస్‌టుడే : రథసప్తమి వేడుకల ఆచరణకు మేలుకోటెలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే జానపద ప్రదర్శనల కోసం కళాకారులు ఇప్పటికే మేలుకోటెకు చేరుకున్నారు. ఆదివారం ఉదయం ఆరు గంటలకు సూర్యమండల వాహనోత్సవాన్ని నిర్వహిస్తారు. యతిరాజదాసర్ గురుపీఠం ప్రతినిధి స్థానికం నాగరాజ అయ్యంగార్ సాంస్కృతిక వేదిక నిర్వహిస్తోన్న 27వ వార్షిక జానపద కళామేళాలో 60కు పైగా జానపద ప్రదర్శనలను ఇచ్చేందుకు 800 మందికి పైగా కళాకారులు మేలుకోటెకు చేరుకుని అభ్యాస ప్రక్రియను ప్రారంభించారు. దేవాలయం రాజగోపురం, రాజవీధులను విద్యుత్తుదీపాలతో అలంకరించారు. సూర్యుని మార్గం మార్చుకునే సమయంలో ఆచరించుకునే రథసప్తమికి చెలువ నారాయణనుడిని దర్శించుకుంటే అన్ని కష్టాలూ మంచులా కరిగిపోతాయన్న ప్రతీతి ఉందని స్థానాచార్యుడు శ్రీనివాస నరసింహన్ గురూజీ పేర్కొన్నారు. వేడుకల్లో పాల్గొనేందుకు తమిళనాడు, కర్ణాటకలోని వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం పలు ఏర్పాట్లు చేశామని ఆలయం ఈవో శీలా తెలిపారు.

ఆలయం వద్ద కళా బృందాలు

చిత్ర కాలమానిని

గదగ జిల్లా డ్రాయింగ్ ఉపాధ్యాయుల సంఘం సిద్ధం చేసిన కాలమానిని విద్యా శాఖ మంత్రి మధు బంగారప్ప, ఎమ్మెల్సీ ఎస్‌వీ సంకనూరు శుక్రవారం ఆవిష్కరించారు. సంఘంలోని సభ్యులు తాము గీచిన 48 చిత్రలేఖనాలు ఈ కాలామానినిలో ముద్రించారు. బెంగళూరు విధానసౌధ, వికాససౌధ నడుమ మహాత్ముని విగ్రహం వద్ద గదగ జిల్లా విద్యా, శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ జీఎం ముందినమని, చిత్రకారులు విజయ కీరేసొర, ఎస్‌సీ వస్త్రద్, విశ్వనాథ్‌సిరి, నాగరాజ, అశోక భావి, రమేశ్ మురగోద, బాలరాజ్, ఎస్‌బీ కెళగినమని తదితరులు తాము గీచిన చిత్రలేఖనాలను ఇదే సందర్భంలో ప్రదర్శించారు.

- న్యూస్‌టుడే, శివాజీనగర

'ముడా' విచారణ వాయిదా

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : మైసూరు నగరాభివృద్ధి సంస్థ (ముడా) నుంచి అక్రమంగా నివేశనాలను పొందిన ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతిపై ఉన్న కేసు విచారణను ఈ నెల 28కి చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానం వాయిదా వేసింది. లోకాయుక్త పోలీసులు ఇచ్చిన బి-రిపోర్టును ఇప్పటికే తిరస్కరించడంతో మరోసారి కొత్తగా విచారణను న్యాయస్థానం చేపట్టింది.

అడ్డదిడ్డంగా వాహనం నడిపితే లైసెన్సు రద్దు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : ఇకపై ఏకముఖ సంచార మార్గంలో వెళుతూ దొరికితే డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేస్తామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. వన్‌వే డ్రైవింగ్‌తో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసులు గుర్తించారు. వన్‌వేలో డ్రైవింగ్, మోటారు వాహన చట్టాలను ఉల్లంఘించడం ద్వారా ఎదురయ్యే సమస్యలను వివరిస్తూ కామాక్షిపాళ్య ట్రాఫిక్ ఠాణా పోలీసులు ఒక జాగృతి వీడియోను రూపొందించి, సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు.

కల్లడ్క ప్రభాకర్‌భట్‌పై కేసు

మంగళూరు, న్యూస్‌టుడే : మత ఘర్షణలు రెచ్చగొట్టేలా ప్రసంగించారని ఆర్‌ఎస్‌ఎస్ సీనియరు నాయకుడు కల్లడ్క ప్రభాకర్ భట్‌పై పుత్తూరు ఠాణాలో కేసు నమోదైంది. పుత్తూరు నివాసి కె రామచంద్ర అనే వ్యక్తి ఫిర్యాదుతో భట్, ఆయన ప్రసంగాన్ని ప్రసారం చేసిన వికసన యూట్యూబ్ ఛానెల్‌పై మతవిద్వేషాల నిషేధ చట్టం కింద పుత్తూరు ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ట్రాక్టర్‌తో రీల్స్ చేస్తూ మృత్యువాత

కలబురగి, న్యూస్‌టుడే : కలబురగి జిల్లా కమలాపుర శివార్లలోని పొలంలో ట్రాక్టర్ నడుపుతూ రీల్స్ చేస్తున్న సమయంలో సంభవించిన ప్రమాదంలో లోకేశ్ పూజారి (23) అనే యువకుడు మరణించాడు. ట్రాక్టర్ ఒక పక్కకు వాలడంతో కిందపడిన అతని పైనుంచి పెద్ద చక్రం వెళ్లడంతో అక్కడికక్కడే మరణించాడు. కమలాపుర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

25న హంపీలో వారసత్వ పరుగు

హొసపేటె, న్యూస్‌టుడే: హంపీ ఉత్సవాల్లో భాగంగా 25వ తేదీన హంపీలో వారసత్వ పరుగు(హెరిటేజ్ రన్)ను నిర్వహిస్తున్నట్లు జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆమె కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను విడుదల చేసి మాట్లాడారు. హంపీ పర్యాటకం, సంప్రదాయం, సంస్కృతిని ఇతరులకు పరిచయం చేయటానికి 2014 నుంచి ఈ కార్యక్రమాన్ని ఏటా చేపడతున్నామని చెప్పారు. పరుగులో వెయ్యిమంది పాల్గొనే అవకాశం ఉంది. ఇప్పటికే హైదరాబాద్, తిరుపతి, చెన్నై, ముంబయి, బెంగళూరు, దిల్లీ నుంచి ఔత్సాహికులు పాల్గొంటున్నట్లు జిల్లా యంత్రాంగానికి సమాచారం ఇచ్చారని తెలిపారు. 8 ఏళ్ల బాలల నుంచి 77 ఏళ్ల వృద్ధుల వరకూ పాల్గొనే అవకాశం ఉందన్నారు. హంపీ ట్రాఫిక్ పోలీస్ ఠాణా నుంచి ఉదయం 6.30 గంటలకు వారసత్వ పరుగు కార్యక్రమం ప్రారంభమై గాయత్రీపీఠం, కృష్ణ ఆలయం, చండికేశ్వర ఆలయం, భూగర్భ శివాలయం, రాణి స్నానగృహం గుండా తల్లారి ఘాట్ వద్ద ముగియనుందని డీసీ వివరించారు. ఔత్సాహికులు 24వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

జలవేణికి కొత్త రెక్కలు!

రాజధాని జలవేణి.. పుట్టనహళ్లి తటాకం

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : రాష్ట్ర రాజధాని బెంగళూరు నగర శివార్లలో విస్తరించిన యలహంక సమీప పుట్టనహళ్లి తటాకం ఆధారంగా పక్షుల కేంద్రం విస్తరిస్తోంది. ఆ పక్షిధామను సంరక్షించాలని జాతీయ హరిత న్యాయస్థానం ఆదేశించడంతో గ్రేటర్ బెంగళూరు ప్రాధికార అధికారులు తీసుకున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. పక్షుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలిగించకుండా అవసరమైన సస్య వేదికలు రూపొందించారు. దేశ, విదేశాల నుంచి ఇక్కడికి వచ్చే రెక్కల జీవుల అందాలు సామాన్యులను కట్టిపడేస్తున్నాయి. ఒకప్పుడు వ్యవసాయం, తాగునీటి అవసరాలకు ఉపయోగపడిన ఈ చెరువును ప్రస్తుతం పక్షిధామ సంరక్షణ కేంద్రంగా మార్చేశారు. అటవీశాఖ ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. మొత్తం 150 ఎకరాల విస్తీర్ణంలోని పుట్టనహళ్లి చెరువు పూర్తిగా వృక్షాల మయం. చుట్టూ ఏపుగా పెరిగిన గడ్డి పొదలు ఆకట్టుకుంటాయి. వివిధ ప్రాంతాల పక్షులు ఇక్కడే సంతానోత్పత్తి సాగిస్తాయి. పక్షులకు కావల్సిన ఆహారం ఇక్కడ దండిగా లభిస్తోంది. వేసవితో పాటు అన్ని కాలాల్లోనూ చల్లదనం ఇక్కడి ప్రత్యేకం. శ్రీలంక, మలేషియా, బంగ్లాదేశ్, మాల్దీవులు, కొరియా, జపాన్ దేశాల పక్షి జాతుల రాకపోకలతో యలహంక పరిసరాలు కొత్త అందాలను సంతరించుకున్నాయి. పక్షులు జీవించే వాతావరణాన్ని నాశనం చేయరాదనే జాతీయ హరిత న్యాయస్థానం సూచనలతో ఇక్కడ కొన్ని ప్రగతి పనులను వేగంగా పూర్తి చేశారు. చెరువులోకి మురుగునీరు ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. స్వచ్ఛమైన వాననీటిని ఇందులో నింపి సంరక్షిస్తున్నారు. పక్షి ప్రేమికుల విహారంగా విరాజిల్లుతోన్న పుట్టనహళ్లిని వారాంతాల్లో మనమూ ఓ లుక్కేద్దామా!

వచ్చి వాలిన కింగ్‌షిషర్ పక్షి

చెరువు ఒడ్డున చెట్టుపై విదేశీ పక్షి

బాలల సంక్షేమానికి చర్యలు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : బాలలు భిక్షాటన చేయకుండా అడ్డుకోవడం, వారికి పునర్వసతి కల్పించే అంశంలో సమగ్ర క్రియా యోజన రూపొందించేందుకు, అన్ని శాఖలతో సమన్వయం సాధించేందుకు నోడల్ అధికారిని నియమించాలని ప్రభుత్వానికి ఉన్నత న్యాయస్థానం సూచించింది. భిక్షాటనను నిర్మూలించే దిశలో, ముఖ్యంగా భిక్షాటనలో ఉన్న బాలలకు పునర్వసతి కల్పించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ లెట్స్ కిట్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ లక్ష్మి హొళ్ల వేసుకున్న అర్జీని జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ పుణచ్చల పీఠం విచారణ చేపట్టింది. గ్రేటర్ బెంగళూరు ప్రాధికార పరిధిలో 2024-25లో రూ.86.26 కోట్లను భిక్షుకుల సెస్‌గా సేకరించగా, అందులో రూ.10.32 కోట్లు మాత్రమే కేంద్ర పరిహార సమితికి అందించారు.

'బైరతి'పై కోర్టుకు ఫిర్యాదు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : రౌడీషీటరు బిక్లు శివ హత్య కేసులో ఐదో నిందితుడు, కేఆర్‌పుర ఎమ్మెల్యే బైరతి బసవరాజ్ విచారణకు సహకరించడం లేదని ప్రభుత్వ న్యాయవాది ఉన్నత న్యాయస్థానానికి తెలిపారు. బసవరాజ్‌కు ఇచ్చిన ముందస్తు బెయిలు అవధిని రద్దు చేయాలని కోరుతూ వేసుకున్న అర్జీని జస్టిస్ ఎస్.సునీల్ దత్ యాదవ్ విచారించారు. భూవ్యాజ్యానికి సంబంధించి ఒకటో నిందితుడు జగదీశ్, 20వ నిందితుడు అజిత్‌కు బసవరాజ్ ఫోన్ చేసి మాట్లాడిన సీడీఆర్ దాఖలాలు ఉన్నాయని, ప్రయాగరాజ్‌లో 2025 ఫిబ్రవరిలో నిర్వహించిన కుంభమేళాకు జగదీశ్‌తో కలిసి ఒకే పీఎన్ఆర్ నంబరుపై ప్రయాణించారని తెలిపారు. విచారణ సమయంలో తనకు జగదీశ్ ఎవరో తెలియదని బసవరాజ్ చెప్పారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వాదనలను ఆలకించిన న్యాయమూర్తి తదుపరి విచారణను 27వ తేదీకి వాయిదా వేశారు.

'మైలారి'లో సిద్ధు సందడి

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : మైసూరులో పేరొందిన 'మైలారి హోటల్'ను శాఖను బెంగళూరు పాత తిప్పసంద్రలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శుక్రవారం ప్రారంభించారు. ఆపై అక్కడే పలువురు ప్రముఖులతో కలిసి ఉపాహారాన్ని ఆరగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ '1938 సంవత్సరంలో మైసూరులో మైలారి హోటల్ ప్రారంభమైంది. రుచి, నాణ్యతకు ఎక్కువ ప్రాధాన్యమిస్తారు. నేను విద్యార్థి దశ నుంచి ఆ హోటల్‌కు వెళ్లడం అలవాటుగా మారింది. ఇప్పటికీ మైసూరు వెళితే.. తీరిక సమయంలో అక్కడికెళ్లి మసాలా దోసె ఆరగించాల్సిందే! అక్కడి రుచులను బెంగళూరుకూ పరిచయం చేయడం సంతోషంగా ఉంది' అన్నారు. శాసనసభ్యులు జి.టి.దేవేగౌడ, రిజ్వాన్ హర్షద్ తదితరులు సీఎం వెంట ఉన్నారు.

శాసనసభ్యులతో కలిసి ఉపాహారాన్ని ఆరగిస్తున్న సిద్ధరామయ్య

ప్రపంచాన్ని చుట్టేస్తున్న రాజా, రాణి పాదుకలు!

నటుడు దాలి ధనుంజయకు మేజోళ్లు అందిస్తున్న లిడ్కర్ ప్రతినిధులు

మైసూరు, న్యూస్‌టుడే : మహారాజ, మహారాణి పేరిట ప్రభుత్వ లిడ్కర్ సంస్థ అందుబాటులోకి తీసుకువచ్చిన పాదరక్షలకు చక్కని గిరాకీ ఏర్పడింది. రాజ, మహారాజులు విభిన్నమైన తోలు చెప్పులను ధరించేవారు. అటువంటి వారసత్వ సంపద (హెరిటేజ్ లుక్)ను ప్రతిబింబించే పాదరక్షలను మైసూరులోని 'లిడ్కర్' విభాగంలో తయారు చేసి విక్రయిస్తున్నారు. డిజైన్‌కు అనుగుణంగా రూ.3 వేల నుంచి రూ.30 వేల విలువైన పాదరక్షలను తయారు చేయిస్తున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మహదేవప్రసాద్ వెల్లడించారు. గతంలో మహారాష్ట్ర నుంచి కొల్హాపూర్ బ్రాండెడ్ పాదరక్షలు దేశ వ్యాప్తంగా అందుబాటులో ఉండేవి. వాటికి భిన్నంగా తోలుతో, పాదాలకు రక్షణ కల్పించే రీతిలో వీటిని తయారు చేస్తున్నామని లిడ్కర్‌లో కార్మికుడు రాజు వివరించారు. బెంగళూరులోని లిడ్కర్ షోరూమ్‌కు వచ్చిన వెంటనే ఆకట్టుకునేలా పది అడుగుల పాదరక్షను మైసూరులోనే తయారు చేశారు. తాము తయారు చేస్తున్న రాజా, రాణి బ్రాండ్ మేజోళ్లకు విదేశాల నుంచి ఆర్డర్లు వస్తున్నాయని అధికారులు తెలిపారు. నటులు, ప్రజాదరణ పొందిన వారి సహకారంతో వీటికి మరింత ప్రాచుర్యం తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు.

మహా పాదుక వద్ద.. మంత్రి మహదేవప్రసాద్

పాదరక్షలు సిద్ధం చేస్తున్న కార్మికుడు

EENADU eClassifieds
JOBS
శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్‌, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్ళారి : 9121167525
బెంగుళూరు : 9121167527
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

ఆర్టీసీ సిబ్బందికి ఉత్పత్తుల వితరణ

ఉత్పత్తులను అందుకొన్న సిబ్బందితో ప్రతినిధులు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే: జాతీయ డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కేఎస్‌ఆర్టీసీ డ్రైవర్లు, సిబ్బందితో పాటు కర్ణాటకను వచ్చి వెళ్లే వేర్వేరు ఆర్టీసీ సంస్థల ఉద్యోగులు, సిబ్బందికి తమ ఉత్పత్తులను అందించామని సైబిల్ ఫ్యూర్ అగర్‌బత్తీ సంస్థ తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల ఎయిర్ ఫ్రెషనర్ సాచెట్లను సంస్థ ప్రతినిధులు బస్టాండ్లు, ట్యాక్సీ స్టాండ్లు, కూడళ్ల వద్దకు వెళ్లి వితరణ చేశారని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అర్జున్ రంగా తెలిపారు.

కొత్తగా అధ్యయన కేంద్రాలు షురూ

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే: కౌశల్యాభివృద్ధి శిక్షణ పొందుతున్న విద్యార్థుల కోసం జయనగర, మారతహళ్లి, హెచ్ఎస్ఆర్ లేఅవుట్లలో మూడు లెర్నింగ్ సెంటర్లను ప్రారంభించామని అప్‌గ్రాడ్ సంస్థ ప్రకటించింది. సాంకేతిక రంగంలో ఉద్యోగావకాశాలను వెతుక్కుంటూ, బెంగళూరుకు వస్తున్న యువత తక్కువ సమయంలో కౌశల్యాభివృద్ధి కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని సంస్థ ప్రతినిధి మనీష్ కల్లా తెలిపారు. ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అప్‌స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆన్‌లైన్ తరగతులు, కోర్సుల కన్నా ఆఫ్‌లైన్ తరగతులకు హాజరయ్యేందుకు యువత మొగ్గు చూపుతున్నట్లు చెప్పారు. ప్రతి ఏటా లక్షలాది మంది యువత పట్టభద్రులై బయటకు వస్తున్నప్పటికీ, తమ అర్హతకు తగిన ఉద్యోగాలను అందిపుచ్చుకోలేక ఇబ్బంది పడుతున్నారని, వారికి తగిన శిక్షణ లేకపోవడమే కారణమని పేర్కొన్నారు. ఈ మార్చి నాటికి దేశ వ్యాప్తంగా తాము ఈ తరహా 40 కేంద్రాలను ఏర్పాటు చేసే లక్ష్యాన్ని కలిగి ఉన్నామని వివరించారు.

హో సూ రు క బు ర్లు

అభివృద్ధి పనులకు మేయర్ శ్రీకారం

నూతన భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్న మేయర్ ఎస్.ఎ.సత్య

హోసూరు, న్యూస్‌టుడే: స్థానిక రాయకోట రోడ్డులో నిర్వహిస్తున్న ఆర్.వి.ప్రభుత్వోన్నత మాధ్యమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యం కోసం మేయర్ ఎస్.ఎ. సత్య తన నిధి నుంచి రూ.25 లక్షలు మొత్తాన్ని కేటాయించారు. మధ్యాహ్న భోజనాలు, విద్యార్థుల టేబుళ్లు మీద ఆహారం తినడానికి సౌకర్యం కల్పించాలని ప్రధానోపాధ్యాయిని వలర్‌మతి, పోషక ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శెంథిల్‌కుమార్ వినతి మేరకు మేయర్ ఈ మంజూరు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వసంత పంచమి రోజున భూమి పూజ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ పాఠశాలలోనే రాజాజీ తన బాల్య విద్యను పూర్తి చేశారు. మేయరు సత్య కూడా ఇక్కడే చదువుకున్నారు. ప్రస్తుతం ఈ పాఠశాల్లో 1800 మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. కార్యక్రమంలో కార్పొరేటరు వెంకటేష్, డి.ఎం.కె. ప్రముఖులు జి.రామ, శక్తివేల్, ఎ.జె.అక్రమ్, శ్రీధర్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అందరికీ ఈ సందర్భంగా మిఠాయిలు పంచారు.

25న ఉచిత వైద్య శిబిరం

హోసూరు, న్యూస్‌టుడే: తళి రహదారిలోని చిన్న ఉబ్బనూరు ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో ఆదివారం ఉదయం 8.30 గంటలకు ఉచిత వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. బెంగళూరు మారతహళ్ళి శ్రీసత్యసాయి సేవా సమితి, నారాయణ నేత్రాలయ, సాయి వైబ్రానిక్ చికిత్స కేంద్రం సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ శిబిరంలో నేత్ర, దంత, చక్కెర, వ్యాధులకు, మోకాళ్ల నొప్పి తదితరాలకు చికిత్స అందిస్తారు. శిబిరంలో పాల్గొనే వారికి ఉచితంగా భోజన వసతి కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సీఎం స్టాలిన్‌ను దూషించిన వ్యక్తిపై కేసు

డెంకణీకోట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి స్టాలిన్‌ను అసభ్య పదజాలంతో దూషించిన వ్యక్తి గురించి పోలీసులు గాలిస్తున్నారు. డెంకణీకోట శివారు గోపాలయ్యన్‌దొడ్డి గ్రామానికి చెందిన గోపాల్(55) అందేవనపల్లి బస్సు నిలయానికి శుక్రవారం వచ్చాడు. అక్కడే కార్పొని సీఎంను బూతులు తిట్టాడు. డీఎంకే యూనియన్ కార్యదర్శి ఆట్టా మాట్లాడొద్దని వారించినా వినలేదు. డీఎంకే యూనియన్ కార్యదర్శి తనికాచలం డెంకణీకోట పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ డీడీపీఐ రత్నయ్య మృతి

ముళబాగిలు, న్యూస్‌టుడే: కోలారు విద్యాశాఖ పదవీ విశ్రాంత డీడీపీఐ రత్నయ్య(65) శ్రీనివాసపుర తాలూకా శెట్టిహళ్లి గ్రామంలో కన్నుమూశారు. మంచి అధికారిగా సేవలందించిన రత్నయ్య మృతి పట్ల ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు.

నేటి నుంచి అదనంగా బస్సుల సంచారం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో నగరం నుంచి సొంత ఊర్లకు వెళ్లే ప్రజల కోసం కె.ఎస్.ఆర్టీసీ ఈనెల 24 నుంచి అదనంగా 500 బస్సులను వివిధ ప్రాంతాలకు నడపనుంది. నగరం నుంచి రాష్ట్రంలోని ప్రముఖ నగరాలు, పట్టణాలకు ప్రత్యేక బస్సులు సంచరిస్తాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు. మరోవైపు నగర ప్రజల కోసం అదనం 265 బస్సులను నడుపనున్నారు. ఈనెల24న నాల్గో శనివారం, 25న ఆదివారం, 26న గణతంత్ర దినోత్సవం వరుస సెలవులు కావడంతో అన్ని ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడుపుతామని తెలిపారు.

పనుల ఉన్నతీకరణకు భూమి పూజ

శంకుస్థాపన చేస్తున్న అశ్వత్థ నారాయణ

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: మత్తికెరె లేఅవుట్ నుంచి జయరామ్ కాలని వరకు భూగర్భ మురుగునీటి వ్యవస్థను ఉన్నతీకరించేందుకు ఎమ్మెల్యే అశ్వత్థ నారాయణ భూమి పూజ చేశారు. రామయ్య కళాశాల బస్టాప్ చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ పనులు పూర్తి చేసేందుకు జలమండలి రూ.50 లక్షలు విడుదల చేసిందని ఆయన తెలిపారు. మాజీ కార్పొరేటర్లు మునిస్వామి గౌడ, జయప్రకాశ్, జలమండలి అధికారులు ఎస్ రఘు, హరీశ్, గుత్తేదారులు బీసీ హరీశ్, తేజస్, భాజపా నాయకులు సత్యనారాయణ, కేవీ రాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సిద్ధగంగా మఠంలో మంత్రి ఖండ్రే పూజాకైంకర్యాలు

సిద్ధగంగా మఠంలో శివకుమార స్వామి గద్దుగె దర్శనం పొందిన మంత్రి ఈశ్వర్ ఖండ్రే

తుమకూరు, న్యూస్‌టుడే: అఖిల భారత వీరశైవ లింగాయత మహాసభ నూతన జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే శుక్రవారం సిద్ధగంగా మఠానికి విచ్చేశారు. శివకుమార మహాస్వామీజీ గద్దుగెకు ప్రత్యేకపూజలు, పూజాకైంకర్యాలు నెరవేర్చారు. అనంతరం సిద్ధలింగస్వామీజీ ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా మహాసభ జాతీయ ఉపాధ్యక్షుడు సచ్చిదానంద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.ఎమ్.రేణుకప్రసన్న, జిల్లా అధ్యక్షుడు ఎస్.పరమేష్, కార్యదర్శి టీ వారనహళ్లి విజయకుమార్ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యానవనాలు ఉల్లాసానికి వేదికలు

మానసిక ప్రశాంతతకు నిలయం

చిన్నపాటి స్థలంలోనే ఆరోగ్యం కోసం నడక

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: ఉద్యాననగరి, పచ్చదనాల నగరం, వృద్ధుల నివాసధామం తదితర పేర్లున్న బెంగళూరులో ఉద్యానవనాల నిర్వహణ పెద్దభారంగా మారింది. ఇందుకు ప్రైవేటు సంస్థలు, వ్యక్తులు, విద్యాసంస్థలు తదితర సంస్థలను ఆహ్వానిస్తున్నాయి. కొన్ని సంస్థలు స్పందిస్తూ ముందుకు వస్తున్నాయి. నిర్వహణ మెరుగుపడితేనే ఉన్నా నగర వాతావరణం ఆహ్లాదకరంగా ఉండటానికి పచ్చదనమే కారణం. వృద్ధులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఉద్యానవనాలు సేద తీరేందుకు చక్కగా అక్కరకొస్తున్నాయి. పచ్చదనం పెంచేందుకు గ్రేటర్ బెంగళూరు ప్రాధికారంలో ఎక్కడ ఖాళీ ప్రదేశం ఉంటే అధికారులు కబ్జా కాకుండా ఉద్యానవనాలుగా అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం నగరంలో 1146 ఉద్యానవనాలు ఉన్నాయి. వాటిలో బాగా అభివృద్ధి చెంది అందమైనవిగా గుర్తింపు పొందినవి 273 వరకు ఉన్నాయి.

పీఎంఎస్ విధానం అమలు: ఉద్యానవనాల నిర్వహణకు ప్రాధికార సంస్థ నిర్వహణ వ్యవస్థ (పీఎంఎస్) విధానాన్ని అమలులోకి తెచ్చారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న ఉద్యానవనాలను అభివృద్ధి నిర్వహణ బాధ్యతలను ప్రైవేట్ సంస్థలు, విద్యాసంస్థలతో పాటు వివిధ కంపెనీలకు అప్పగించి సీఎస్ఆర్ నిధులు ఖర్చు చేసేందుకు పథకాలను సిద్ధం చేసినట్లు జీబీఏ ఉన్నతాధికారులు తెలిపారు. ఉద్యానవనాల చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు, వివిధ జాతి మొక్కలు నాటడం, గడ్డి పెంచడం, నడక దారి అభివృద్ధి తదితరాలను ఆయా సంస్థలు చేసే విధంగా చర్యలు చేపట్టారు. ప్రాధికారంలో కొత్తగా విలీనమైన 110 గ్రామాల్లో ఖాళీ భూములను గుర్తించి అక్కడ కొత్తగా 85 చిన్నతరహా ఉద్యానవనాలను అభివృద్ధి చేసేందుకు పథకాలను సిద్ధం చేశారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులు, సంస్థలను ఉద్యానవనాల అభివృద్ధిలో భాగస్వాములను చేయనున్నారు. నిర్వహణ బాధ్యతలను చేపట్టేందుకు సంస్థలు, వ్యక్తులు ముందుకు రావాలని పిలుపు ఇస్తున్నారు.

లోకేశ్ చిత్రపటం వద్ద అభిమానుల సందడి

యలహంకలో లోకేశ్ పుట్టినరోజు వేడుకలు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే: తెదేపా జాతీయ కార్యదర్శి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజును పార్టీ అభిమానులు యలహంకలో శుక్రవారం ఘనంగా ఆచరించారు. ఖాదీ బోర్డు డైరెక్టర్ దేవాంగం పాపన్న నేతృత్వంలో, పార్టీ అభిమానులు చిన్నప్ప, రెడ్డప్ప, పురుషోత్తం, చెన్నకేశవులు తదితరులు కేక్ కోసి స్వీట్లను పంచారు. రానున్న రోజుల్లో లోకేశ్ మద్దతుగా, ప్రవాసాంధ్రుల తరపున ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తామని పాపన్న తెలిపారు.

నూతన నందిని ఉత్పత్తులు విడుదల

ఉత్పత్తులను విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తదితరులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే: కర్ణాటక సహకార పాలు ఉత్పత్తిదారుల మహామండలి ఉత్పత్తి చేసిన నందిని నూతన ఉత్పత్తులను శుక్రవారం విధానసౌధలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య విడుదల చేశారు. నూతన ఉత్పత్తులు గుడ్ లైఫ్(హైఅరోమ్), పన్నీర్(మీడియంఫ్యాట్), ఎన్-ప్రోమిల్క్, ప్రోబయోటిక్ పెరుగు,ప్రోబయోటిక్ మామిడి లస్సీ, ప్రోబయోటిక్ స్ట్రాబెరీ లస్సీ, తదితర ఉత్పత్తులను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ప్రస్తుతం మార్కెట్లో 175 నందిని ఉత్పత్తులు మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఈ సందర్భంగా కేఎంఎఫ్ పాల సమాఖ్య అధ్యక్షుడు ఎమ్మెల్యే కె.వై.నంజేగౌడ, పుత్తూరు శాసనసభ్యుడు అశోక్‌కుమార్‌రై, కేఎంఎఫ్ పరిపాలన అధికారి టి.హెచ్.ఎం.కుమార్ తదితరులు హాజరయ్యారు.

విజయవంతంగా నా భారతదేశం, నా ఓటు ప్రతిజ్ఞ

విధానసౌధలో అధికారులు ఉద్యోగులతో కలిసి ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శాలిని రజనీశ్ తదితరులు, ప్రతిజ్ఞలో పాల్గొన్న వీసీ రమేశ్, విజయలక్ష్మీ తదితరులు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: డాక్టర్ మన్మోహన్‌సింగ్ బెంగళూరు నగర విశ్వవిద్యాలయంలో శుక్రవారం 'నా భారత దేశం, నా ఓటు' పేరిట జాతీయ ఓటర్ల దినాచరణను నిర్వహించారు. జ్ఞానభారతి సెంట్రల్ కళాశాల క్యాంపస్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ బి.రమేశ్ ప్రతిజ్ఞ విధిని పాటింపజేశారు. రిజిస్ట్రార్ నవీన్‌జోసెఫ్, ఆర్థికాధికారిణి ఎం.వి.విజయలక్ష్మి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని ప్రతిజ్ఞ విధిని స్వీకరించారు.

బెంగళూరు(యశ్వంతపుర): జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఇక్కడి విధానసౌధ సమావేశమందిరంలో అధికారులు, ఉద్యోగులచేత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శాలిని రజనీశ్ ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ఓటుపై ఆధారపడి ఉందని, అవ్యవస్థను సంరక్షించుకోవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ఆమె అన్నారు.

సైనికాధికారి మూలకణ దానం

సుఖ్విందర్ సింగ్(ఎడమ)కు ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న ప్యాట్రిక్ పాల్

బెంగళూరు, (కెంగేరి), న్యూస్‌టుడే: మాజీ సైనికాధికారి సుఖ్విందర్ సింగ్ ఇచ్చిన మూలకణాలను స్వీకరించిన ఆ నిండు రోగులకు దానం చేశారు. రక్త క్యాన్సర్ బాధితులకు సేవలందించే బెంగళూరుకు చెందిన స్వచ్ఛంద సంస్థ డీకేఎంఎస్ బీఎంఎస్‌టీకి ఆయన తన మూలకణాల(స్టెమ్ సెల్)ను దానం చేశారు. సైన్యంలో ఉండగా మూలకణ దానం కోసం పేరు నమోదు చేసుకున్న సుఖ్విందర్ సింగ్ సేవల నుంచి విరమణ పొందిన తర్వాత మాట నెరవేర్చుకున్నారు. సుఖ్విందర్ సింగ్ సేవను గుర్తిస్తూ డీకేఎంఎస్ ఇండియా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ప్యాట్రిక్ పాల్ శుక్రవారం ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏటేటా రక్తక్యాన్సర్ బాధితుల సంఖ్య పెరుగుతున్నా వారికి తగిన మూలకణాలు అందుబాటులో లేవన్నారు. ఒక వ్యక్తి ఇచ్చిన మూలకణాలు మరొకరికి జీవితాన్ని అందించగలవన్నారు. జన్యు కణాలకు సరిపోలే మూలకణం దొరకాలంటే దాతల సంఖ్య ఎక్కువగా ఉండాలన్నారు.

వార్డుల రిజర్వేషన్లపై 700 అభ్యంతరాలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) పరిధిలోని ఐదు నగర పాలికెల పరిధిలోని 368 వార్డుల రిజర్వేషన్లకు సంబంధించి వివిధ సంస్థలు, వ్యక్తులు, రాజకీయ పార్టీలు 700కు పైగా అభ్యంతరాలు వ్యక్తం చేశారు. వార్డుల రిజర్వేషన్ జాబితాను రాష్ట్ర నగరాభివృద్ధి శాఖ ఇటీవల ప్రకటించి అభ్యంతరాలు తెలిపేందుకు 12 రోజులు గడువు ఇచ్చిన విషయం తెల్సిందే. 50శాతం వార్డులను మహిళలకు రిజర్వ్ చేస్తే 185 వార్డులు మహిళలకు రావాల్సి ఉండగా ప్రస్తుతం 176వార్డులు వచ్చాయని, తొమ్మిది వార్డులను మహిళలకు కేటాయించాలని ఎక్కువ మంది ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు. అభ్యంతరాలను పరిశీలించి లోపాలు ఉంటే సవరిస్తామని తెలిపారు.

ఘనంగా వసంతపంచమి ఆచరణ

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: శుక్రవారం పవిత్రమైన వసంతపంచమి నేపథ్యంలో కర్ణాటక సర్కిల్ తపాలాశాఖ విశేషంగా జ్ఞాన పోస్ట్-విద్యా, తపాలాటికెట్ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాచార పుస్తకాలను పంపిణీ చేయడంతో పాఠశాల బాలలు లేఖలు రాసే విధానాన్ని తెలిపేందుకు ఈ జ్ఞానపోస్ట్ కార్యక్రమాన్ని వినూత్నంగా ఏర్పాటు చేశారు. బెంగళూరు తూర్పు, దక్షిణ పోస్టల్ డివిజన్‌లో నాలుగు ఐదు తరగతులు చదువుతున్న వెనుకబడ్డ పేద విద్యార్థులను ఎంపిక చేసుకుని వారికి నైతిక కథలున్న 70 పుస్తకాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థికి కమ్యూనికేషన్ల మంత్రి సందేశానుసారంగా పుస్తకాల సెట్‌తో పాటు తపాలా కార్డును అందించారు. విద్యార్థులు తమ ఉత్తరాలు రాసే కళను ఈ కార్యక్రమంలో వివరించారు. వసంతపంచమి సందర్భంగా పుస్తకాలు అందుకున్నందుకు విద్యార్థులు తమ భావాలను తెలియచేస్తూ, పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాలయంలో పోస్ట్‌కార్డ్ నమూనా సెట్‌ను పంపించారు. ఆటో ఇటువంటి కార్యక్రమంలో బాలబాలికలు పాల్గొన్నారు. పోస్ట్‌మెన్, పోస్ట్‌ఉమెన్‌లతో సహా శాఖ ఉద్యోగులు సిబ్బంది సంపూర్ణమైన సమన్వయంతో బాలలతో పాల్గొని తపాలా గురించి చర్చించారు. విద్యార్థులు రాసిన ఉత్తరాలను వెంటనే పోస్ట్ చేసేందుకు అక్కడే పోస్ట్‌బాక్స్‌ను సిద్ధం చేశారు. తపాలాశాఖ సిబ్బందితో బాలబాలికలు పాల్గొనడం ఈ కార్యక్రమం వారిలో వినూత్న అనుభూతిని కల్పించింది.

కోలారు జిల్లాకు కొత్త ఆర్డీవో

ముళబాగిలు, న్యూస్‌టుడే: కోలారు జిల్లా కొత్త సబ్ డివిజనల్ అధికారిగా జంబగి రేణుక ప్రసాద్ దిలీప్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆర్డీవోగా ఉన్న మైత్రిని బదిలీ చేశారు. తన కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరి సమస్యలను, ఇబ్బందులపై స్పందించి పరిష్కరించి తద్వారా మంచి పాలన అందిస్తానని ఆయన పేర్కొన్నారు.

సిద్దు ఆప్తుడి ఆస్తుల జప్తు

మైసూరు, న్యూస్‌టుడే: మైసూరులో ముడా అక్రమాలకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న సిద్దరామయ్యకు ఆప్తుడు మరిగౌడకు చెందిన 10 స్థిరాస్తులను ఈడీ అధికారులు శుక్రవారం జప్తు చేసుకున్నారు. ఇందులో ముడా నుంచి పొందిన ఆరు నివేశనాలు, మూడు స్థిరాస్తులు, ఒక వాణిజ్య భవంతి ఉన్నాయి. వీటి విలువ రూ.20.85 కోట్లు ఉంటుందని ఈడీ అధికారులు ప్రకటించారు.

భార్యను కడతేర్చిన భర్త అరెస్టు

బెళగావి, న్యూస్‌టుడే: వివాహమై మూడేళ్లవుతుంది. ఇక పిల్లల్ని కనేందుకు ప్రయత్నిద్దాం అని సూచించిన రాజేశ్వరి (22) అనే గృహిణిని భర్త పకడ్బందీ హత్య చేశాడని సంబంధిత పోలీసులు తెలిపారు. బైలహొంగల తాలూకా నేగినహాళకు చెందిన ఆమె గత కొద్ది రోజులుగా బిడ్డను కందాం అని ఒత్తిడి తేవడం ఆయనకు నచ్చలేదు. భార్యపై ఇటీవల దాడి చేసి, గొంతు నులిమి హత్య చేసి- గుండెపోటుగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడని గుర్తించారు. నిందితుడ్ని బైలహొంగల గ్రామీణ ఠాణా పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు.

పన్ను చెల్లించేందుకు వెళ్తే.. దాడి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: విజయపుర పట్టణంలో పన్ను చెల్లించేందుకు పురసభ కార్యాలయానికి వెళ్లి సాదత్ పాషా అనే వ్యక్తిపై దాడి జరిగింది. పురసభలో కాంగ్రెస్ సభ్యుడు హనీఫుల్లా, ఆయన సోదరుడు కలిసి ఆయనను దాడి చేసి గాయపరిచారు. బాధితుడ్ని చికిత్స కోసం దేవనహళ్లిలోని ఆసుపత్రికి తరలించారు. దాడి ఘటనను స్థానికులు తమ చరవాణుల్లో చిత్రీకరించారు. పరారీలో ఉన్న నిందితుల కోసం విజయపుర ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

ఇద్దరు బాలలపై..

బెంగళూరు (గ్రామీణం): దొడ్డబళ్లాపుర ముత్యాలమ్మ దేవాలయ సమీపంలోని ఇంట్లో ఒంటరిగా ఉన్న నాలుగు, ఏడేళ్ల మగపిల్లలపై అపరిచితుడు దాడి చేసి పరారయ్యాడు. దాడిలో ఒళ్లు, కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. ఒక బాలుడి చేయి విరిగింది. బాధితులకు దొడ్డబళ్లాపుర ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేసి, మెరుగైన చికిత్స కోసం బెంగళూరు విక్టోరియా ఆసుపత్రికి తరలించారు. బాలల తల్లి బెంగళూరు నుంచి వచ్చిన సోదరి పరిశ్రమలో ఉద్యోగిని. ఇంట్లో పిల్లలు ఇద్దరూ ఉన్నప్పుడు దాడి జరిగింది. నిందితుడ్ని గుర్తించేందుకు దొడ్డబళ్లాపుర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఇద్దరికి అరదండాలు

మైసూరు, న్యూస్‌టుడే: మాంసాన్ని విక్రయించుకునేందుకు ఆవులను దొంగిలించుకు వెళుతున్న మైసూరు నివాసులు సులేమాన్, సిద్ధిక్ పాషా అనే నిందితులను నంజనగూడు ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. మరో ఇద్దరు సహచరుల కోసం పోలీసులు గాలిస్తున్నారని గుర్తించారు. ఒక్కులగెరెలో ఇటీవల ఐదు ఆవులు దొంగతనం అయ్యాయి. సీసీ ఫుటేజీలోని చిత్రాల ఆధారంగా కార్యాచరణ చేపట్టి వీరిని అరెస్టు చేశారు. నంజనగూడు, హెచ్‌డీ కోట, టి నరసీపుర, బిళిగెరె, బిలికెరె ఠాణాల పరిధిలోనూ వీరు ఆవులు దొంగిలించినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు.

వ్యాను.. బైకు ఢీ: రైతు మృతి


పూజారి లోకేశ్

పావగడ, న్యూస్‌టుడే: ఓమిని వ్యాను, ద్విచక్ర వాహనం ఢీ కొన్న ప్రమాదంలో పూజారి లోకేశ్(45) అనే వ్యక్తి మృతి చెందారు. తాలూకాలోని అరసికెరె పోలీసుస్టేషన్ పరిధిలోని ఆ నకలు గొల్లరహట్టి గ్రామాల మధ్య ఈ ఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. మడకశిర తాలూకా అమరాపురం మండలం అగ్రహారం గ్రామానికి చెందిన రామప్ప, ఓబుళమ్మ కుమారుడు లోకేశ్ వ్యవసాయం చేస్తున్నారు. తాలూకాలోని రంగసముద్రం గ్రామంలో తన అక్క లక్ష్మీదేవి ఇంటికి 10 రోజుల క్రితం వచ్చారు. ఈ మధ్యాహ్నం పనిమీద ద్విచక్రవాహనంలో లింగదహళ్లి గ్రామానికి వెళ్లి పని ముగించుకొని రంగసముద్రానికి తిరిగి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఓమిని వాహనం లోకేశ్ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొంది. ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన లోకేశ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ గిరీశ్ మృతదేహాన్ని పంచనామా కోసం పావగడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థి ఆత్మహత్య.. ఉపాధ్యాయులపై కేసు నమోదు

యాదగిరి, న్యూస్‌టుడే: వడగెరె పట్టణం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థి పవన్ (15) బలవన్మరణం కేసులో ఆరుగురు ఉపాధ్యాయులపై వడగెరె పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. బడిలో 9వ తరగతి చదువుతున్న అతను గత బుధవారం సాయంత్రం పాఠశాల వెనక ఆవరణలోని చెట్టుకు ఉరి బిగించుకున్నాడు. పవన్‌ను ఉపాధ్యాయులు అందరూ కలిసి మందలించడంతో ఆత్మహత్య చేసుకున్నాడని అతని తండ్రి మల్లప్ప ఫిర్యాదుతో ప్రధానోపాధ్యాయుని అయ్యప్ప, మరో ఐదుగురు ఉపాధ్యాయులపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

కుస్తీ వీరుడికి అపూర్వ స్వాగతం

పతకాన్ని ప్రదర్శిస్తున్న విక్రమ్ చిల్లాళ

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: మిషన్ ఒలింపిక్ వింగ్ సంఘం తరపున థాయిలాండ్‌లో జరిగిన అంతర్జాతీయ కుస్తీ పోటీలు 61కిలోల విభాగంలో పాల్గొన్న హుబ్బళ్లి ఉణకల్ గ్రామానికి చెందిన విక్రమ్‌చిల్లాళ రజత పతకాన్ని సొంతం చేసుకుని తన సత్తాను చాటాడు. గ్రామీణ ప్రతిభావంతుడైన యువ ఆటగాడు విక్రమ్ థాయిలాండ్ పోటీల్లో 19 ఏళ్ల విభాగంలో పాల్గొన్నాడు. వివిధ దేశాల నుంచి వచ్చిన 30 మంది పాల్గొన్న పోటీల్లో పతకాన్ని సాధించడంతో ఉణకల్ గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. తన సొంతగడ్డకు తిరిగొచ్చిన విక్రమ్‌ను గ్రామస్థులు అభినందించి ఘనంగా సత్కరించి ఊరేగింపు నిర్వహించారు. కుస్తీ క్రీడలో పట్టును సాధించిన ఈ యువ యోధుడు ఉణకల్ వాయుపుత్ర స్పోర్ట్స్ ఫౌండేషన్‌లో శిక్షణ పొందుతున్నాడు. మిషన్ ఒలింపిక్ వింగ్ సంఘం తరఫున బెళగావిలో జరిగిన ఎంపికలో పాల్గొని పోటీలకు అర్హత సాధించాడు. 61 కిలోల విభాగంలో 10 మంది కుస్తీ వీరులను మట్టికరిపించాడు. సాధనతో అంతర్జాతీయ పోటీలకు ఎన్నికయ్యాడు. అదే ఊపులో ఈనెల 17న థాయ్‌లాండ్ పోటీల్లో పతకం సాధించి భారత ఖ్యాతిని నిలబెట్టాడు. తన ప్రతిభా సామర్థ్యాన్ని ప్రదర్శించి గ్రామస్థుల అభిమానం పొందాడు. సహోదరుల సంతానం కూడా వేర్వేరు ప్రాంతాల్లో కుస్తీ క్రీడలో తర్ఫీదు పొందుతున్నారు.

తండ్రి మంజునాథ హర్షం: కుస్తీ అనేది మీలో శిక్షణ పొందిన తన కుమారుడు అంత దూరం వెళ్లడం సంతోషంగా ఉందని మంజునాథ హర్షం వ్యక్తం చేశారు. విక్రమ్ బాల్యం నుంచే కుస్తీపై ఆసక్తి పెంచుకున్నాడు. దీన్ని గుర్తించి కొల్హాపూర్‌లో శిక్షణ ఇప్పించారు. ఆ తర్వాత జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి కుస్తీ పోటీల్లో పలు అవార్డులు పొందాడు. ఒలింపిక్స్‌లో పాల్గొని పతకం తేవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.

కుస్తీ కుటుంబంతాత, ముత్తాతల కాలం నుంచి వీరి కుటుంబం కుస్తీ క్రీడను సాధన చేస్తూ వస్తున్నారు. తాలూకా, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న విక్రమ్ ఉణకల్ ప్రభుత్వ పీయూ కళాశాల్లో ద్వితీయ పీయూసీ చదువుతున్నాడు. ఈ వంశపారంపర్యంగా అందిపుచ్చుకుంటూ తన విక్రమ్ చిల్లాళ ఈ క్రీడలో కొనసాగుతున్నాడు. విక్రమ్ చిన్నాయన అశోక్ చిల్లాళ. అతని కుమార్తె భూమిక డిగ్రీలో కుస్తీ పోటీలో ఆసక్తి కనబరిచి పోటీలో పాల్గొంటోంది. విక్రమ్ సోదరుడు కూడా కెదగల్లుపై మంజునాథ హర్షం చేస్తున్నాడు.

వైభవంగా నాగలమడక చిన్న జాతర

విశేష అలంకరణలో అంత్య సుబ్రహ్మణ్యస్వామి

పావగడ, న్యూస్‌టుడే: తాలూకాలోని నాగలమడక గ్రామంలో శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి చిన్నజాతర (పాలపొంగుల షష్ఠి) శుక్రవారం వైభవంగా ప్రారంభించారు. మాఘ శుద్ధ పంచమి సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు జరిగాయి. ఈరోజు నుంచి ఆదివారం వరకు మూడు రోజుల పాటు జాతర కొనసాగుతుంది. అనంతరం రాత్రి 7 గంటలకు భక్తిశ్రద్ధలతో గజవాహన ఉత్సవం జరిగింది. అదే విధంగా 24న రాత్రి 7 గంటలకు హంసవాహన ఉత్సవం, చివరి రోజు 25న రాత్రి 7 గంటలకు నెమలి గజవాహన ఉత్సవం జరుగనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు బద్రీనాథ్ తెలిపారు.

లోక కల్యాణం కోసమే శతచండికా యాగం

జీబీఏ ఆవరణలో నిర్వహిస్తున్న శతచండికా యాగంలో పాల్గొన్న ప్రముఖులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: జీబీఏ కేంద్ర ఆవరణలో సప్తమాతృక ఆలయాన్ని ప్రారంభించిన నేపథ్యంలో లోకకళ్యాణార్థం శతచండికా యాగాన్ని నిర్వహించారు. భానుప్రకాశ్ శర్మ నేతృత్వంలో 40 మందికి పైగా అర్చకులు, ఆగమ పండితులు పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య కమిషనర్ మహేశ్వరరావు, జీబీఏ పాలికె అధికారి నౌకరుల సంఘం అధ్యక్షుడు ఎ.అమృత్‌రాజ్, సంఘం పదాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమృత్‌రాజ్ మాట్లాడుతూ జీబీఏ పాలికెలో ఉద్యోగులు, సిబ్బందికి ఉద్యోగంలో యశస్సును పొందాలని దేవిని కృప ఉండాలన్నారు. ప్రజలు సుఖ శాంతులతో జీవించేందుకు ఈ హోమం చేపట్టినట్లు తెలిపారు. తుమకూరు నొణబినకెరె శ్రీకాడసిద్ధేశ్వర ట్రస్ట్ కు చెందిన గురుకులం సిద్ధేశ్వర స్వామీజీ రక్షణలో బాధ్యత చేపట్టారు. యాగంలో ఈ హోమం సందర్భంగా సుమారు ఐదువేల మందికి భక్తులకు భోజనం ఏర్పాటు చేశారు.

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

రథ సప్తమి రోజు ఊరేగింపు

రాయచూరు, న్యూస్‌టుడే: రథ సప్తమిని పురస్కరించుకుని ఈ నెల 25న నగరంలో సూర్యనారాయణ భావ చిత్రంతో ఊరేగింపు నిర్వహిస్తామని సూర్య వంశ క్షత్రియ కటిక సమాజం అధ్యక్షుడు శివశంకర్ నిజామకారి వెల్లడించారు. ఆయన శుక్రవారం పత్రికా భవన్‌లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. స్థానిక జవహరి గల్లిలోని సమాజం భవనం వద్ద మెరవణ ప్రారంభించి, సరాఫ్ బజార్, బట్టె బజార్, మహావీర కూడలి మీదుగా ఆర్య సమాజానికి చేరుకుంటుందని వివరించారు. అక్కడ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. సామాజిక వర్గం ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నగర పరిధిలో సూర్యనారాయణ మందిరం నిర్మాణానికి రెండెకరాల భూమిని కేటాయించాలని సర్కారుకు విజ్ఞప్తి చేశారు. వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని జరపాలని ఒత్తిడి తెచ్చారు.

ఓటు హక్కు వినియోగించుకోండి

ప్రతిజ్ఞ చేయిస్తున్న సింధనూరు తహసీల్దారు అరుణ్‌దేశాయ్

సింధనూరు, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వినియోగం ప్రతిఒక్కరి లక్ష్యం, ఇది అందరి బాధ్యత అని తెలుసుకోవాలని సింధనూరు న్యాయమూర్తి రూపా సి. వగ్గా కోరారు. స్థానిక తాలూకా పంచాయతీ సభాభవనంలో శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఆచరించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన రూపా మాట్లాడుతూ యువత ఓటుహక్కు వినియోగించుకోవడంలో ముందు నిలవడం చాలా అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దారు అరుణ్‌దేశాయ్ కార్యక్రమానికి విచ్చేసిన అందరితో ప్రతిజ్ఞ చేయించారు. నా దేశం-నా ఓటు అనే నినాదం చాటించారు.

గవర్నర్ తీరు సరికాదంటూ నిరసన

ప్ల కార్డులు పట్టుకుని ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

రాయచూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం రూపొందించిన పూర్తి ప్రసంగాన్ని చదవక విధాన సభ నుంచి నిష్క్రమించిన గవర్నర్ గహ్లోత్ తీరును వ్యతిరేకిస్తూ 'జిల్లా యువజన కాంగ్రెస్' ఆందోళనకు దిగింది. శుక్రవారం ఇక్కడి అంబేడ్కర్ కూడలిలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనకు దిగారు. జిల్లా అధ్యక్షుడు మరిస్వామి మాట్లాడుతూ రాజ్యాంగ నిబంధనల మేరకు సర్కారు తయారు చేసిన మొత్తం ప్రసంగాన్ని చదివి విన్పించాల్సిన గవర్నర్ అర్ధాంతరంగా వెళ్లిపోవడం తగదని హితవు పలికారు. కేంద్రం తన తప్పును కప్పిపుచ్చుకోవటానికి గవర్నర్‌తో అలా చేయించిందని ఆరోపించారు. జాతీయగీతాన్ని ఆలపిస్తున్న వేళ సభ నుంచి బయటికి వెళ్లి దేశభక్తి గీతాన్ని అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. భాజపా ఏజెంట్‌గా వ్యవహరిస్తున్న గహ్లోత్ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండు చేశారు.

ఉత్సవ్ వెబ్‌సైట్ లోకార్పణం

వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

రాయచూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర చిన్న నీటి పారుదల శాఖ మంత్రి బోసురాజు రాయచూరు ఉత్సవ్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 5 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న ఉత్సవ్‌కు సంబంధించిన సమాచారం, ఫొటోలు, పోస్టర్లు, వీడియోలను, ప్రతి రోజూ కార్యక్రమాలను ప్రజలు వీక్షించేందుకు సైట్ తెరవడం అభినందనీయమన్నారు. వెబ్‌సైట్‌ను ప్రపంచంలోని అనేక దేశాల్లో ఉన్న కన్నడిగులు, ఇతరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా పాలనాధికారి నితీశ్, జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్ కాందూ, జిల్లా అదనపు పాలనాధికారి శివానంద, నగర పాలక సంస్థ ఉప కమిషనర్ సంతోషి రాణి, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కృష్ణ శావంతగేరా, రాయచూరు తహసీల్దార్ సురేష్ వర్మ పాల్గొన్నారు.

ఎగువసభలో ఆద్యంతం రభస

అధికార, విపక్ష సభ్యుల వాగ్యుద్ధాన్ని నిలపాలని సూచిస్తున్న హొరట్టి

పరిషత్‌లో మాట్లాడుతున్న మంత్రి ప్రియాంక్ ఖర్గే

ఎగువ సభలో మాట్లాడుతున్న బీకే హరిప్రసాద్

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: శాసనసభ సమావేశంలో ప్రసంగించి బయటకు వెళుతున్న గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్‌ను అడ్డగించి, అనైతికంగా ప్రవర్తించిన కాంగ్రెస్ విధానపరిషత్ సభ్యుడు బి.కె.హరిప్రసాద్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని భాజపా డిమాండు చేసింది. ఆయనపై విపక్షం ఒంటికాలిపై లేచి నిరసన వ్యక్తం చేయడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. పెద్దల సభ కార్యకలాపాలు అదుపు తప్పడంతో సభాధ్యక్షుడు బసవరాజ హొరట్టి రెండు సార్లు కార్యకలాపాలను వాయిదా వేశారు. సభ తిరిగి ప్రారంభమైనప్పుడు ప్రతిపక్ష నేత చలవాది నారాయణస్వామి మైకు అందుకుని గురువారం నాటి సంఘటనను ప్రస్తావించేందుకు ప్రయత్నించారు. ఆయనను అడ్డుకుంటూ పాలకపక్ష సభ్యులు స్వరాలు సవరించుకున్నారు. ఇరువైపులా మాటలు తూటాల్లా పేలాయి. సభా కార్యక్రమాల నిబంధనలను సభ్యుడు బి.కె.హరిప్రసాద్ ప్రస్తావించగా మరోసారి విషయం మండిపడింది. సభా నేత బోసురాజు జోక్యం చేసుకుని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభా కార్యకలాపాలు నాశనం చేసేందుకు విపక్ష సభ్యులు పట్టుబట్టుతున్నారని మండిపడ్డారు. 'రాజ్యాంగాన్ని ఎవరు వ్యతిరేకించారు? జాతీయ గీతాన్ని ఎవరు అవమానించారు?' అంటూ నిప్పులు చెరిగారు. భాజపా సభ్యుడు రవికుమార్, జేడీఎస్ నేత భోజేగౌడ మాట్లాడుతూ 'పాలకపక్షం సభ్యుడికి ఒక అధికారం ఉంటే ప్రతిపక్ష నాయకుడికీ ఉంటుంది. అపూర్వమైన అంశాన్ని ప్రస్తావించేందుకు ప్రతిపక్ష నేతకు అవకాశం ఇవ్వవద్దా? నారాయణస్వామి రాసిన లేఖను పరిశీలించి చర్చించేందుకు అవకాశం కల్పించాలి' అని పట్టుబట్టారు. ఆ క్రమంలో మరోసారి మాటలు జోరుగా సాగాయి. ఎవరేమి మాట్లాడుతున్నారో అర్థంకాని పరిస్థితి నెలకొంది. గవర్నర్ విషయంలో రౌడీషీటర్ తరహాలో ప్రవర్తించిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపించాలని భాజపా నినదించింది. కాంగ్రెస్ సభ్యులు మరో అడుగు ముందుకేసి కేంద్రం తక్షణమే గవర్నరును వెనక్కి పిలిపించుకోవాలని డిమాండు చేశారు. ఆగ్రహించిన సభాధ్యక్షుడు బసవరాజ హొరట్టి కల్పించుకుని 'మీరు ప్రజాప్రతినిధులా? గౌరవ మర్యాదలు ఉన్నాయా? సహనానికి ఓ పరిమితి ఉంటుందని గుర్తుంచుకోండి. మీలాగే ప్రవర్తిస్తే సభ నుంచి బయటకు పంపిస్తా'నని హెచ్చరించారు. చలవాది నారాయణస్వామి మాట్లాడుతూ సభ నిబంధనల ప్రకారమే గవర్నర్ నడుచుకున్నారని చెప్పారు. ఆయన ఎలాంటి తప్పు చేయలేదన్నారు. ప్రసంగం ముగించి వెళ్లే సమయంలో హరిప్రసాద్ అడ్డుకోవడానికి ప్రయత్నించారు, గూండాలా వ్యవహరించారని ఆరోపించారు. కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. 'గూండా' అనే పదాన్ని రికార్డుల నుంచి తొలగించాలని డిమాండు చేశారు. ఈ సమయంలో పాత అంశాలపైనా విశ్లేషణలు చేస్తూ సభ్యులు మాట్లాడారు. ఇరుపక్షాల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం చెలరేగడంతో కార్యకలాపాలు అదుపుతప్పాయి. కార్యకలాపాలను సభాధ్యక్షుడు రేపటికి వాయిదా వేశారు.

మళ్లీ.. బైకు ట్యాక్సీ సేవలు

● అనుమతించిన హైకోర్టు

బెంగళూరు (శివాజీనగర): కర్ణాటకలో బైకు ట్యాక్సీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై బైకు ట్యాక్సీలను వాణిజ్య వాహనాలుగా పరిగణిస్తూ, ప్రభుత్వ అనుమతి కోరుతూ లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకునే చర్యలు తీసుకోవాలని జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ సీఎం పుణచ్చల పీఠం ఆదేశించింది. గత ఏడాది జూన్‌లో సింగిల్ బెంచ్ ఆదేశాలతో కర్ణాటకలో బైకు ట్యాక్సీ సేవలు నిలిచిపోయాయి. ఆ ఆదేశాలను ప్రశ్నిస్తూ ఓలా, ఉబర్, ర్యాపిడో సంస్థలతో పాటు బైకు ట్యాక్సీ సేవల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఉన్నత న్యాయస్థానంలో దావా వేసుకున్నారు. మోటారు వాహన చట్టం 1988 ప్రకారం మార్గదర్శకాలు, నియమావళి రూపొందించేంత వరకు బైకు ట్యాక్సీలకు అనుమతి ఇవ్వకూడదని రవాణా శాఖ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. గత ఆరు నెలలుగా నిబంధనలను రూపొందించలేదని అర్జీదారుల తరపు న్యాయవాదుల వాదనలను ధర్మాసనం ఆలకించింది. బైకు ట్యాక్సీలపై నిషేధం ఉన్నప్పటికీ కొందరు అగ్రిగేటర్లు తమ యాప్‌ల నుంచి ఆ సేవలను తొలగించలేదు. గత ఆరు నెలలుగా పరిమిత సంఖ్యలో కొనసాగిన బైకు ట్యాక్సీ సేవలు శుక్రవారం మధ్యాహ్నం నుంచి తిరిగి పూర్తి స్థాయిలో ప్రారంభమయ్యాయి. న్యాయస్థానం ఆదేశాలను అనుసరించి, నియమావళి, అనుమతుల జారీకి సంబంధించి తదుపరి చర్యలు తీసుకుంటామని రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి తెలిపారు.

30 నుంచి కుష్టు వ్యాధి అభియాన్

అధికారులతో సమావేశమైన సీఈవో

రాయచూరు: జిల్లా వ్యాప్తంగా ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్టురోగ అవగాహన అభియాన్‌ను కట్టుదిట్టంగా చేపట్టాలని జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్ కాందూ అధికారులకు సూచించారు. ఆయన జిల్లా పంచాయతీ కార్యాలయంలో అభియాన్ నిర్వహణపై ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. కుష్టు నిర్మూలన సాధ్యమని, మాత్రలతో సంపూర్ణంగా నయం చేయొచ్చని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స అందుతున్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. శరీరంలో ఏ భాగంలోనైనా మచ్చలు ఏర్పడినా, స్పర్శ లేకపోయినా కుష్టుగా అనుమానించి పరీక్ష చేయించుకోవాలని సలహా ఇవ్వాలన్నారు. గ్రామ ప్రజలకు, పంచాయతీ సభ్యులకు, స్త్రీ శక్తి సంఘాలకు, విద్యార్థులకు, యువతలో చైతన్యం కల్పించాలని సూచించారు. డీహెచ్‌ఓ డాక్టర్ సురేంద్రబాబు, వైద్యాధికారులు విజయ శంకర్, మహ్మద్ షాకీర్, చంద్రశేఖరయ్య, శివకుమార్‌తో కలసి అవగాహన గోడపత్రాన్ని విడుదల చేశారు.

నోకియా, అమెజాన్ సేవల విస్తరణ

దావోస్‌లో అగ్రశ్రేణి సంస్థలతో చర్చలు

నోకియా ప్రతినిధులతో ఎంబి.పాటిల్, అధికారులు

ఈనాడు, బెంగళూరు : దావోస్ ఆర్థిక సదస్సులో ప్రపంచ అగ్రశ్రేణి సంస్థలతో చేస్తున్న చర్చలు సత్ఫలితాలిస్తున్నట్లు రాష్ట్ర భారీ పరిశ్రమలు, వాణిజ్యశాఖ బృందం వెల్లడించింది. శుక్రవారం నోకియా, అమెజాన్, వోల్వో వంటి ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో ప్రాజెక్టుల విస్తరణకు ఆసక్తి చూపాయి. కేవలం నగరాల్లోనే కాకుండా ద్వితీయశ్రేణి నగరాల్లో పెట్టుబడులకు ఆయా సంస్థలు ముందుకు వచ్చాయని సంబంధిత మంత్రి ఎం.బి.పాటిల్ వెల్లడించారు. రాష్ట్రం అందిస్తున్న ప్రోత్సాహకాలు, నిధులు, ఇక్కడి వ్యాపారాలకు అనువైన వాతావరణంపై పలు సంస్థలు కొనియాడాయని మంత్రి తెలిపారు. కల్యాణ కర్ణాటక, కిత్తూరు కర్ణాటకల్లో పెట్టుబడులకు ఈసారి దావోస్ పర్యటన అవకాశం కల్పించిందన్నారు.

● ఇప్పటికే బెంగళూరులో ప్రపంచంలోనే అతిపెద్ద రీసెర్చ్ సెంటర్‌ను నిర్వహిస్తున్న నోకియా కార్పొరేషన్ ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ), పరిశోధన కేంద్రాలను స్థాపించేందుకు ఆసక్తి చూపింది. ఈ మేరకు సంస్థ ప్రతినిధులతో ఎల్‌ఓఐ (లెటర్ ఆఫ్ ఇంటెంట్) వినిమయం చేసుకున్నారు. ఇదే సమయంలో సుస్థిర నగరాభివృద్ధి పథకాలను అమలు చేసేందుకు అప్‌లింక్ సంస్థ అధిపతి జాన్ డట్టన్‌తో చర్చించగా త్వరలో బెంగళూరులో ఎస్-బెంగళూరు పథకాలను రూపొందించేందుకు అంగీకరించారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో ప్రముఖ సంస్థ క్లౌడ్‌ఫేర్ బెంగళూరులో ఏర్పాటు కానున్న 'క్విన్ సిటీ'లో ప్రాజెక్టు స్థాపించేందుకు ఆసక్తి చూపింది. అమెరికాకు చెందిన అంతరిక్ష సాంకేతిక సంస్థ వ్యాస్ట్ స్పేస్ అడ్వాన్స్‌డ్ మ్యానుఫాక్చరింగ్‌లో, అంతరిక్ష సాంకేతికతలో ప్రాజెక్టులకు సిద్ధంగా ఉంది. అరబ్ ఎమిరేట్స్ బహుళజాతి వాణిజ్య సంస్థ క్రెసెంట్ ఎంటర్‌ప్రైజెస్, అమెరికాకు చెందిన మరో అంతరిక్ష సాంకేతిక సంస్థ వ్యోగర్ టెక్నాలజీస్ ఇస్రోతో కలిసి ప్రాజెక్టులు రూపొందించేందుకు ఆసక్తి చూపాయి.

లిచ్‌టెన్‌స్టైన్ ప్రధానితో భేటీ

ద్వైపాక్షిక వాణిజ్య వ్యవహారాల్లో భాగంగా రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ బృందం సభ్యులు లిచ్‌టెన్‌స్టైన్ ప్రధాని బ్రిగిట్టె హాస్‌తో భేటీ అయ్యారు. ఓసారి రాష్ట్రాన్ని సందర్శించాలని ఆహ్వానించారు. ఈ చర్చల వేళ రాష్ట్ర వాణిజ్య, భారీ పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి సెల్వకుమార్, కమిషనర్ గుంజన్ కృష్ణ.. ఎమ్మెల్యే ఎన్.ఎ.హ్యారిస్ తదితరులు హాజరయ్యారు.

విరిగిపడిన స్తంభం తెగిపడిన తీగలు

సరఫరా నిలిపి స్తంభం నుంచి తీగలు వేరు చేస్తున్న జెస్కాం సిబ్బంది

సింధనూరు తాలూకా బప్పూరు మార్గంలోని దేవీక్యాంపులో శుక్రవారం సాయంత్రం త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఓ లోడు లారీ ఎత్తుగా ధాన్యం బస్తాలతో వెళ్తూ క్యాంపులోని విద్యుత్తు సర్వీసు తంతులను లాక్కెళ్లింది. దీంతో ఓ కరెంటు స్తంభం మూడు ముక్కలుగా విరిగింది. దాని నుంచి నిప్పు రవ్వలు విద్యుత్తు తంతులు రహదారిపై పడ్డాయి. అదే సమయంలో లారీ వెనుక వైపు రెండు ద్విచక్ర వాహనాలపై నలుగురు వ్యక్తులు వస్తున్నారు. వాళ్లు రెప్పపాటులో ఈ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. విషయం తెలుసుకుని జెస్కాం సిబ్బంది అక్కడకు చేరుకుని లారీని నిలబెట్టి, విద్యుత్తు తంతులను స్తంభం నుంచి వేరు చేశారు. దీంతో రహదారిపై వాహనాల రాకపోకలు సాగాయి. ఈ సంఘటనతో దేవీక్యాంపులోని కొన్ని ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలిగింది.

-సింధనూరు, న్యూస్‌టుడే

రాయచూరు రైల్వే సమస్యలకు పరిష్కారం చూపండి

దక్షిణ మధ్య భారత రైల్వే అధికారులతో సమావేశమైన లోక్‌సభ సభ్యుడు కుమార్‌నాయక్

మాన్వి,న్యూస్‌టుడే: రాయచూరు రైల్వేస్టేషన్ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి సహకరించాలని రాయచూరు లోక్‌సభ సభ్యుడు జి.కుమార్‌నాయక్ రైల్వే అధికారులను కోరారు. ఆయన శుక్రవారం సికింద్రాబాద్ రైల్‌భవన్‌లో దక్షిణ మధ్య భారత రైల్వే ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి రాయచూరు స్టేషన్ అభివృద్ధిపై చర్చించారు. రాయచూరు, యాదగిరి స్టేషన్లను ప్రయాణికుల హిత స్టేషన్లగా తీర్చిదిద్దాలని కోరారు. రాయచూరు గూడ్స్‌షెడ్‌ను అభివృద్ధి చేయటమో లేక తరలించటమో చేయాలని విజ్ఞప్తి చేశారు. రాయచూరు-హైదరాబాద్, రాయచూరు-కలబురగి, బెంగళూరు రైలు మార్గాల పటిష్ఠత, రాయచూరు స్టేషన్‌లో 4,5 ప్లాట్‌ఫారాలు నిర్మించటం, పట్టణానికి బైపాస్ రైలు మార్గం ఏర్పాటు, అరబ్‌మొహల్లా, మంచలాపూర్ అండర్‌పాస్‌లు విస్తరించాలని, బసవేశ్వర బ్రిడ్జిని విస్తరించటం, విశాఖపట్టణం-మహబూబ్‌నగర్ రైలు రాయచూరు వరకు పొడిగింపు, రాయచూరు-కాకినాడ రైలును పునఃప్రారంభించటం తదితర అంశాల్ని చర్చించినట్లు ఎం.పీ కుమార్‌నాయక్ వెల్లడించారు. రైళ్ల పొడిగింపునకు కొంత సమయం పడుతుందని, రైళ్ల స్వచ్ఛత, నీటి వనరులు, ప్లాట్‌ఫారాల లభ్యత వంటి సాంకేతిక సమస్యలున్నాయని దశలవారీగా సమస్యల్ని పరిష్కరించిన తర్వాత రైళ్ల పొడిగింపునకు అవకాశమేర్పడుతుందని ఈ సందర్భంగా రైల్వే అధికారులు తమ అభిప్రాయాల్ని తెలిపినట్లు సమాచారం. సమావేశంలో దక్షిణ భారత రైల్వే ఉన్నతాధికారులు సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ్, కె.పద్మజా, బిజయ్‌కుమార్‌రథ్, సందీప్ జైన్, శ్రీనివాస్ మల్లాడి, ఉదయ్‌నాథ్ కోట్లా, ప్రముఖులు రమేశ్‌బోస్ తదితరులు పాల్గొన్నారు.

జొన్నల కొనుగోళ్లు పరిమితి పెంచాలని వినతి

మాన్వి: జొన్నల కొనుగోలు విషయంలో ప్రభుత్వం వింతపోకడలకు పోతుందని, రైతులు పండించిన పంటలకు ప్రభుత్వ కొనుగోళ్ల ఆదేశాలకు పొంతన లేకుండా పోయిందని కర్ణాటక రక్షణవేదిక జనపర బణ ఆరోపించింది. రైతుల నుంచి సగం ఉత్పత్తుల్ని కొనుగోలు చేయక ముందే ప్రభుత్వం నిర్దేశించిన పరిమితి ముగిసిందని అధికారులు రైతుల నుంచి జొన్నల కొనుగోలుకు సంబంధించి పేర్లని నమోదు చేయటంలేదని నిందించారు. తాలూకాలో కేవలం 40శాతం మేరకు రైతులు మాత్రమే జొన్నల విక్రయం చేయగలిగారని గుర్తుచేశారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ పరిమితిని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై వేదిక సభ్యులు తహసీల్దార్ అబ్దుల్‌వాహిద్‌కి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రంగరావ్ కులకర్ణి, అమరేశ్‌పాటిల్, కృష్ణదాని పాల్గొన్నారు.

సిద్ధరామానందస్వామీజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కురుబ సముదాయం ప్రముఖులు

మాన్వి,న్యూస్‌టుడే: కాగినెలె మహాసంస్థాన గురుపీఠం శాఖా మఠం తింథిణి బ్రిజ్ సిద్ధరామానందస్వామీజీ శాఖా మఠాన్ని ఏర్పాటు చేసి హాలుమత వైభవాన్ని చాటారని పలువురు వక్తలు, ప్రముఖులు కొనియాడారు. స్థానిక విశ్వజ్యోతి కనకదాస వసతి నిలయంలో స్వామీజీకి ఏర్పాటు చేసిన సంతాపసభలో సిద్ధరామానందస్వామీజీ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కురుబ సముదాయాన్ని రాష్ట్రం గుర్తించే విధంగా కృషి చేసిన మహనీయుడన్నారు. కురుబ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ ముస్టూరు, ప్రముఖులు బి.కె.అమరేశప్ప, బీరప్పపూజారి, డాక్టర్ యంకనగౌడ, కె.బసవంతప్ప, వెంకటేశ్, బసవరాజ్, రణ్ణ మర్లట్టి, రాహుల్ కలంగేరా, శివశంకర్‌గౌడ, అజయ్‌కుమార్, విజయ్‌కుమార్, మహంతేశ్ ఓలేకార్, దేవేగౌడ, అయ్యప్ప మేటి, భీమనగౌడ తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

23-01-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1604.12	1619.93
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	537	11,173
నీటి నిల్వ (టి.ఎం.సి)	27.330	61.126

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

బస్సు కిందపడి బాలిక దుర్మరణం

రాయచూరు: దేవదుర్గ తాలూకా గబ్బూరులో చిన్నారిని ఆర్టీసీ బస్సు బలి తీసుకుంది. మృతురాలిని దివ్యశ్రీ(5)గా గుర్తించారు. బాలల వెనుకబడిన విద్యార్థుల వసతి నిలయానికి దగ్గర్లోని ఇంటి ముందు ఆడుకుంటున్న సమయంలో గురువారం సాయంత్రం ప్రమాదం చోటుచేసుకుంది. గబ్బూరు నుంచి గూగల్ వైపు వెళ్తున్న బస్సు కింద పడటంతో బాలిక చక్రాల మధ్య నలిగిపోయి మృతి చెందింది. దివ్యశ్రీ మృతితో కుటుంబంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. గబ్బూరు పోలీస్ ఠాణాలో కేసు నమోదైంది.

మావిన చెరువులో మహిళ మృతదేహం

రాయచూరు: నగరంలోని మావిన చెరువులో తేలియాడుతున్న ఒక మహిళ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతురాల్ని స్థానిక మక్తలపేట నివాసి రేణుకా(40)గా గుర్తించారు. శుక్రవారం చెరువులో కన్పించిన మృతదేహాన్ని చూసిన స్థానికులు సదరబజార్ ఠాణాకు సమాచారం అందించారు. వెలికి తీశాక పోస్టుమార్టానికి రిమ్స్‌కు తరలించారు. ప్రమాదవశాత్తు పడి చనిపోయిందా? లేక అందులో దూకి బలవన్మరణానికి పాల్పడిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఎన్నికలు ద్వారా ప్రజాస్వామ్యం పటిష్ఠం

ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్లు

మాన్వి,న్యూస్‌టుడే: భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలది కీలకపాత్రని, దేశ, రాష్ట్రాభివృద్ధికి ఓటర్లు కీలకంగా నిలుస్తున్నారని తహసీల్దార్ భీమరాయ రామసంద్ర పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం సభాంగణంలో తాలూకా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల ప్రతిజ్ఞ విధి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఏటా జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా ఆచరిస్తున్న క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఈ రోజు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఓటర్ ప్రతిజ్ఞా విధి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గ్రేడ్-2 అబ్దుల్‌వాహిద్, ఆర్‌ఐలు, వీఏలు, గ్రామలెక్కాధికార్లు, శిరస్తేదార్లు, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు నేడు అంతరాయం

రాయచూరు, న్యూస్‌టుడే: నగర ఉప విభాగం-2 పరిధిలోని గాజుగారపేట, ఫారుక్ అన్వరీ కంపెనీ, చౌడమ్మ కట్ట చుట్టు పక్కల ప్రాంతాల్లో శనివారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తారు. వడవట్టి 110 కేవీ ఉప కేంద్రం వద్ద విద్యుత్తు మార్గం, నిర్వహణ పనులు చేయాల్సిన నిమిత్తం సరఫరాను స్తంభింప చేస్తున్నారు. ఈ అంతరాయానికి సహకరించాలని కోరుతున్నారు.

నేతాజీ ధైర్య సాహసాల్ని యువత పుణికి పుచ్చుకోవాలి

రాయచూరు, న్యూస్‌టుడే: ఏఐడీవైఓ ఆధ్వర్యంలో స్థానిక స్టేషన్ రహదారి సమీప ఉద్యానవనంలో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఆచరించారు. అందరూ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షుడు చెన్నబసవ మాట్లాడుతూ బాల్యం నుంచే పోరాట లక్షణాలను పుణికి పుచ్చుకున్న నేతాజీ అన్యాయాలను ప్రశ్నించే వారని తెలిపారు. ఆంగ్లేయులు భారతీయుల పట్ల చూపిస్తున్న వివక్షను చూసి రగిలిపోయే వారన్నారు. యుక్త వయసులో స్వాతంత్ర్య పోరాటంలో దూకిన ఆయన తెల్లదొరలను గడగడలాడించిన గొప్ప యోధుడని పేర్కొన్నారు. సుభాష్ చంద్రబోసు పోరాటం ఉద్యమాన్ని మలుపు తిప్పిందని తెలిపారు. భారత్ గురించి నేతాజీ కన్న కలలను సాకారం చేయాలని యువతకు పిలుపునిచ్చారు.

మాన్వి,న్యూస్‌టుడే: నేతాజీ సుభాష్ చంద్రబోస్ ధైర్యం, సహసాలు, దేశభక్తిని యువత పుణికిపుచ్చుకోవాలని విరూపాక్షేశ్వర సహకార పత్తిన బ్యాంకు మేనేజర్ జగదీశ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కల్మఠం పాఠశాలలో పాఠశాలలో నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంత్యుత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ పాఠశాలలో చదివిన తాను బోసు జయంత్యుత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావటం తన అదృష్టమన్నారు. ఈ సందర్భంగా కల్మఠం పాఠశాల, కళాశాలలకు చెందిన ఎం.ఎం.హిరేమఠ, మంజునాథ్ కమతర్, జయశ్రీ, మహాదేవి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఎస్‌డీఎంసీ అధ్యక్షురాలిగా పద్మమ్మ

సిరివార,(మాన్వి): తాలూకాలోని గణదిన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధి మండలి అధ్యక్షురాలిగా పద్మమ్మ మల్లేశ్, ఉపాధ్యక్షుడిగా హనుమంత ఎన్నికయ్యారు. శుక్రవారం పాఠశాల ఎస్‌డీఎంసీకి ఎన్నిక నిర్వహించారు. సీఆర్‌పీ ఆశా ఎస్‌డీఎంసీ నూతన కార్యవర్గ సభ్యుల బాధ్యతల్ని వివరించారు. పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి నూతన పాలక వర్గం కృషి చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా సభ్యులు నింగయ్య వడగేరి, మీనాక్షి, సీమా, సుమంగళ, రవినాయక్, బసవరాజ్, శ్రీదేవి, రాజాసాబ్, అంబికా, దేవరాజ్, సరస్వతి, రాఘవేంద్ర, లక్ష్మి స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రపంచాన్ని చుట్టేస్తున్న రాజా, రాణి పాదుకలు!

నటుడు డాలి ధనుంజయకు మేజోళ్లు అందిస్తున్న లిడ్కర్ ప్రతినిధులు

మైసూరు, న్యూస్‌టుడే : మహారాజ, మహారాణి పేరిట ప్రభుత్వ లిడ్కర్ సంస్థ అందుబాటులోకి తీసుకువచ్చిన పాదరక్షలకు చక్కని గిరాకీ ఏర్పడింది. రాజ, మహారాజులు విభిన్నమైన తోలు చెప్పులను ధరించేవారు. అటువంటి వారసత్వ సంపద (హెరిటేజ్ లుక్)ను ప్రతిబింబించే పాదరక్షలను మైసూరులోని 'లిడ్కర్' విభాగంలో తయారు చేసి విక్రయిస్తున్నారు. డిజైన్‌కు అనుగుణంగా రూ.3 వేల నుంచి రూ.30 వేల విలువైన పాదరక్షలను తయారు చేయిస్తున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మహదేవప్రసాద్ వెల్లడించారు. గతంలో మహారాష్ట్ర నుంచి కొల్హాపూర్ బ్రాండెడ్ పాదరక్షలు దేశ వ్యాప్తంగా అందుబాటులో ఉండేవి. వాటికి భిన్నంగా తోలుతో, పాదాలకు రక్షణ కల్పించే రీతిలో వీటిని తయారు చేస్తున్నామని లిడ్కర్‌లో కార్మికుడు రాజు వివరించారు. బెంగళూరులోని లిడ్కర్ షోరూమ్‌కు వచ్చిన వెంటనే ఆకట్టుకునేలా పది అడుగుల పాదరక్షను మైసూరులోనే తయారు చేశారు. తాము తయారు చేస్తున్న రాజా, రాణి బ్రాండ్ మేజోళ్లకు విదేశాల నుంచి ఆర్డర్లు వస్తున్నాయని అధికారులు తెలిపారు. నటులు, ప్రజాదరణ పొందిన వారి సహకారంతో వీటికి మరింత ప్రాచుర్యం తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు.

పాదరక్షలు సిద్ధం చేస్తున్న కార్మికుడు

మహా పాదుక వద్ద.. మంత్రి మహదేవప్రసాద్

(c) eenadu

నవీన్ నివాస్ వద్ద ఎమ్మెల్యే మద్దతుదారుల ఆందోళన

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంద్రపడ జిల్లా పట్కురా ప్రాంత ఎమ్మెల్యే అరవింద మహాపాత్ర్ మద్దతుదారులు శుక్రవారం సాయంత్రం భువనేశ్వర్‌లోని నవీన్ నివాస్‌కు వచ్చారు. అరవిందను బిజద నుంచి సస్పెన్షన్ చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిజాయతీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవడం తగదని పునః పరిశీలించాలని బిజద అధినేత నవీన్‌పట్నాయక్‌ను కోరారు. దీనిపై పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని నవీన్ వారికి పేర్కొన్నారు.

జాతీయ మహిళా అంధుల క్రికెట్ ఛాంపియన్ ఒడిశా

ట్రోఫీతో క్రీడాకారులు. చిత్రంలో అతిథులు, నిర్వాహకులు

బ్రహ్మపుర క్రీడలు, భువనేశ్వర్, న్యూస్‌టుడే: భారత, ఒడిశా అంధుల క్రికెట్ సంఘాల తరపున కొద్దిరోజులుగా జరిగిన ఆరో జాతీయ మహిళా అంధుల క్రికెట్ టోర్నీ గురువారం ముగిసింది. భువనేశ్వర్‌లోని హైటెక్ క్రీడా మైదానంలో నిర్వహించిన తుదిపోరులో ఒడిశా జట్టు 32 పరుగుల తేడాతో మధ్యప్రదేశ్ జట్టుపై గెలుపొంది ఛాంపియన్‌గా నిలిచింది. ఈ మ్యాచులో తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఒడిశా జట్టు క్రీడాకారిణులు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేశారు. జట్టుకు చెందిన పార్వతి మరాండి 55 పరుగులు, ఫుల్మో సొరెన్ 38 పరుగులు, సుకాంతి దొలపతి 30 పరుగులు చేశారు. తర్వాత బ్యాటింగ్ బరిలోకి దిగిన మధ్యప్రదేశ్ జట్టు క్రీడాకారిణులు మొత్తం ఓవర్లలో 5 వికెట్లకు కేవలం 141 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు. టోర్నీలో ఉత్తమ క్రీడాకారిణిగా పార్వతి మరాండి ప్రత్యేక బహుమతి అందుకుంది. ముగింపు కార్యక్రమంలో అతిథులుగా హాజరైన హైటెక్ ఆసుపత్రి, కళాశాల అధ్యక్షుడు తిరుపతి పాణిగ్రహి, పర్లాఖెముండి ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహిలు విన్నర్, రన్నర్ జట్లకు ట్రోఫీలు, నగదు పురస్కారాలు ప్రదానం చేశారు. భారత అంధుల క్రికెట్ సంఘం అధ్యక్షుడు బుసె గౌడ, క్రికెట్ అసోసియేషన్ ఫర్ దివిజువల్లీ ఇంపెయిర్డ్, ఒడిశా (సీఏవీఐ) తదితరులు పాల్గొని జట్లకు అభినందనలు తెలిపారు.

వైభవంగా ముగిసిన గజపతి ఉత్సవాలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పర్లాఖెముండి పట్టణంలోని గజపతి క్రీడా మైదానంలో ఐదు రోజులపాటు జరిగిన గజపతి ఉత్సవాలు-2025, పల్లెశ్రీ మేళ, ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం గురువారం రాత్రి ఘనంగా ముగిసింది. సబ్ కలెక్టర్ అనూప్‌పండా అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ అధ్యక్షుడు గవర తిరుపతిరావు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి.

2 కోట్ల వ్యాపారం

పల్లెశ్రీ మేళాలో సుమారు 208 స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా వివిధ ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన సామగ్రి, నిత్యవసర సరుకులు, పప్పు దినుసులు రకరకాల వస్తువులు కొనుగోలులో ఈ ఐదు రోజుల్లో సుమారు రూ.2 కోట్ల వ్యాపారం జరిగింది.

ఒడిస్సీ కళాకారుల నృత్య అభినయం

ప్రదర్శన అదిరింది..!

భువనేశ్వర్‌లోని జనతా మైదానంలో మత్స్య, ప్రాణి మేళాలో మూగజీవాల విన్యాసాలు ఆకట్టుకుంటున్నాయి. గురువారం ముర్రా జాతికి చెందిన ఓ దున్నపోతు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కేవలం 4-5 ఏళ్ల వయసున్న ఈ దున్నపోతు ధర రూ.4 కోట్లు అని యజమాని తెలిపారు. 5 లీటర్ల పాలు, 2 కిలోల పెరుగు, గోధుమలు, సోయాబీన్ ఇతర ఆహార పదార్థాలను తింటుందని యజమాని తెలిపారు. శుక్రవారం డాగ్ షో అదరహో అనిపించింది. శిక్షణ పొందిన జాగిలాల విన్యాసాలకు వీక్షకులు మైమరిచిపోయారు.

–న్యూస్‌టుడే, భువనేశ్వర్, రాయగడ పట్టణం

కార్యక్రమంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి, గవర్నరు, ముఖ్యమంత్రి తదితర ప్రముఖులు

భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నేతాజీ సుభాష్‌చంద్రబోస్ భరతమాత ముద్దు బిడ్డ అని, స్వాతంత్య్ర సంగ్రామంలో ఆ మహనీయుడి తెగువ, ధైర్యసాహసాలు యువతకు ఆదర్శప్రాయమని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ చెప్పారు. శుక్రవారం కటక్‌లోని నేతాజీ భవన్‌లో సుభాష్‌బోస్ 129వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పరాక్రమ్ దివస్ పేరిట ఏర్పాటైన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉపరాష్ట్రపతి నేతాజీ విగ్రహానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. స్వాతంత్య్ర సంగ్రామంలో గాంధీ, బోస్‌ల ఆశయం ఒక్కటేనని, అభిప్రాయాలు వారు ఎంచుకున్న మార్గాలు భిన్నమైనవని చెప్పారు. దేశ సమైక్యత, అఖండత, సమగ్రత నేటి యువత ధ్యేయం కావాలని, నేతాజీ ఆశయ సాధనకు ఉద్యమించాలని కోరారు. గవర్నరు కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ నేతాజీ దేశ ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులై ఉన్నారని, ఆ మహనీయుని దేశభక్తి జాతికి ప్రేరణగా చెప్పారు. ముఖ్యమంత్రి మోహన్ చరణ్‌మాఝి మాట్లాడుతూ మహనీయునికి జన్మనిచ్చిన కటక్‌లోని నేతాజీ భవన్ సందర్శనీయ స్థలమని, మరింత సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. నూతనంగా నిర్మించిన నేతాజీ సాంస్కృతిక భవనాన్ని ఉపరాష్ట్రపతి ప్రారంభించారు. కార్యక్రమంలో కటక్ ఎంపీ భర్తృహరి మెహతాబ్, సాంస్కృతిక శాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్, ఎమ్మెల్యేలు సోఫియా ఫిర్దోస్, సౌబిక్ బిశ్వాల్, ప్రకాష్ చంద్రసెఠి, కటక్ నగర మేయర్ సుభాష్‌సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

విమానాశ్రయంలో ఘనస్వాగతం

ఉదయం వాయుసేనకు చెందిన ప్రత్యేక విమానంలో భువనేశ్వర్ చేరుకున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు గవర్నరు, ముఖ్యమంత్రి, ఇతర నాయకులు, అధికారులు స్వాగతించారు. ఇక్కడ నుంచి నేరుగా కటక్ వెళ్లిన రాధాకృష్ణన్ కార్యక్రమం ముగిసిన తర్వాత భువనేశ్వర్‌లోని లోక్‌భవన్‌కు వచ్చారు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్న ఆయన మధ్యాహ్నం 2.30 గంటలకు కోల్‌కతా ప్రయాణమయ్యారు. విమానాశ్రయంలో ప్రముఖులు ఉపరాష్ట్రపతికి వీడ్కోలు పలికారు.

పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: బాలేశ్వర్ జిల్లా రుప్సా రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. రైల్వే వర్గాల సమాచారం మేరకు సరకును దింపేసి(అన్‌లోడు) తిరిగి వెళుతున్న క్రమంలో నాలుగో లైనులో పట్టాలు తప్పింది. ప్రమాదానికి గల కారణాలు తెలియలేదని, దీనిపై విచారణ చేపట్టనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులకు ఆదేశించారు.

ప్రమాదంలో పైకి లేచిన బోగీ

సేకరణ.. సంతృప్తికరం..!

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణ పురోగతి సాధించడం అన్నదాతలకు ఊరట కలిగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 30 జిల్లాల్లో ఇంతవరకు 30.49 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ జరిగింది. ప్రభుత్వ వర్గాల సమాచారం మేరకు సంబల్‌పూర్, సోన్‌పూర్, బరగడ్, బొలంగీర్, ఝార్సుగుడ జిల్లాల్లో నిర్దేశించిన లక్ష్యంలో 60 శాతానికి మించి సేకరణ పూర్తయింది. సంబల్‌పూర్‌లో 96 శాతం సేకరణ పూర్తి కాగా, గురువారం(జనవరి 22) నాటికి 61,650 మంది రైతులు పంటను విక్రయించారు. గతేడాదిలో ఇదే సమయానికి వీరి సంఖ్య 56,831గా నమోదైంది.

ఎక్కువశాతం ఎక్కడంటే...

2025 జనవరి 22తో పోలిస్తే ఈ సారి ఇదే సమయానికి ధాన్యం సేకరణ పూర్తి చేసుకున్న లబ్ధిదారుల సంఖ్య కొన్ని జిల్లాలో పెరిగింది. ఆ వివరాలను పరిశీలిస్తే.

జిల్లా	2025లో	2026లో
సంబల్‌పూర్	56,831	61,650
సోన్‌పూర్	51,500	57,217
గంజాం	18,121	45,255
రాయగడ	9,655	10,490

ధాన్యం బస్తాలకు తూకం వేస్తున్న రైతులు

రాష్ట్రవ్యాప్తంగా 6,93,097 మంది కర్షకుల నుంచి 30,49,560 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయింది. కనీస మద్దతు ధర కింద ప్రభుత్వం 7,914.15 కోట్లను అన్నదాతలకు చెల్లించింది. ఆధార్ కార్డుతో ఈకేవైసీ అనుసంధానం ద్వారా అసలైన రైతుల

అన్నదాతలకు రూ. 7,914.15 కోట్లు చెల్లింపు

ఖాతాల్లోకి నగదును జమచేశారు. బాలేశ్వర్, భద్రక్, జగత్సింగ్‌పూర్, పూరీ, జాజ్‌పూర్, కేంద్రపడ జిల్లాల్లో ధాన్యం సేకరణ ఇప్పుడే మొదలు కాగా, త్వరలోనే ఊపందుకోనున్నట్లు ప్రభుత్వ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. ధాన్యం సేకరణ, నగదు చెల్లింపులు విషయంలో ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఎదురైనా 1967 అనే టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ సంప్రదించవచ్చని సర్కారు స్పష్టం చేసింది.

రాష్ట్రపతి పర్యటనపై సమీక్ష

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆరు రోజుల పర్యటనలో భాగంగా ఫిబ్రవరి 2న రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో శుక్రవారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) అనూగార్గ్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఆయా శాఖల అధికారులంతా పాల్గొన్నారు. రాష్ట్రపతి భువనేశ్వర్, మయూర్‌భంజ్, జాజ్‌పూర్, బాలేశ్వర్ జిల్లాల్లో పర్యటించనున్న సంగతి తెలిసిందే. ఆయాచోట్ల ద్రౌపదీముర్ము పాల్గొనే కార్యక్రమాల వద్ద భద్రత కట్టుదిట్టం చేయాలని సీఎస్ పోలీసు యంత్రాంగానికి ఆదేశించారు. అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పర్యవేక్షించాలని కోరారు.

ప్రసంగిస్తున్న అనూగార్గ్, కార్యక్రమంలో ఇతర అధికారులు

15 లక్షల హెక్టార్లకు సాగునీరు

ప్రసంగిస్తున్న సీఎం మోహన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రానున్న అయిదేళ్లలో భారీ, మధ్య, చిన్ననీటి పారుదల పథకాల ద్వారా 15 లక్షల హెక్టార్ల పంట పొలాలకు సాగునీరు సరఫరా ధ్యేయంగా ప్రాజెక్టుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝి చెప్పారు. భువనేశ్వర్ లోక్‌సేవాభవన్‌లో ఏర్పాటైన రాష్ట్ర పాని(నీటి) పంచాయతీల పక్షం ముగింపు సదస్సులో మాట్లాడారు. మయూర్‌భంజ్ జిల్లాలో ఖయిరిబంధీ, బొలంగీర్‌లో అప్పర్‌లాన్స్, నయాగడ్‌లో వృత్తంగ, బరగడ్‌లో పార్వతిగిరి భారీ నీటి పారుదల ప్రాజెక్టుల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. పాని పంచాయతీల పనితీరు ఆశాజనకంగా ఉందని రాష్ట్రంలో 40,380 పంచాయతీలు క్రియాశీలంగా విధులు నిర్వహిస్తున్నాయని, 24.12 లక్షల హెక్టార్లకు నీరు సరఫరా అవుతోందన్నారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్, వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అరవిందపాఢి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా
18 వాహనాలు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న వాహనాలు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 18 వాహనాలను నవరంగపూర్ జిల్లా గనుల శాఖ అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. బాస్కేల్ నదిలో తవ్వకాలు చేపట్టి కొరాపుట్, ఛత్తీస్‌గఢ్ మొదలైన ప్రాంతాలకు వాహనాల ద్వారా అక్రమంగా రవాణా చేస్తున్నారు. బడగుముడ సమీపంలోని బాస్కేల్ నదిలో అనుమతులు చోట నుంచి ఇష్టారీతిన తోడేస్తున్నారు. గనులశాఖ అధికారులకు సమాచారం అందడంతో ఘటనాస్థలానికి చేరుకుని 18 టిప్పర్లు, ఇతర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాహనాలకు నిబంధనల ప్రకారం.. జరిమానాలు విధించారు.

వ్యవసాయోత్పత్తుల్లో రాష్ట్రం అగ్రగామి కావాలి

ప్రదర్శనలో ట్రాక్టరు నడుపుతున్న ఉపముఖ్యమంత్రి సింగ్‌దేవ్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: వ్యవసాయోత్పత్తుల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా మర్చాలన్న ధ్యేయంతో అన్నదాతలను ప్రోత్సహిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్ చెప్పారు. భువనేశ్వర్‌లోని బర్మూండ మైదానంలో 'కృషి ఒడిశా-2026' రాష్ట్రస్థాయి మూడు రోజుల సదస్సు సింగ్‌దేవ్ ప్రారంభించి మాట్లాడారు. అన్నదాతలు వరిపైనే ఆధారపడకుండా లాభసాటి ఇతర ఉత్పత్తులపై దృష్టి సారించాలన్నారు. పప్పులు, నూనెగింజలు, రాగులు, పత్తి, చెరకు పంటలు వేయాలన్నారు. ఉద్యాన పంటలు, పండ్లు, పుష్పాలు, పుట్ట గొడుగులు సాగుచేయాలని, తేనెటీగల పెంపకానికి రాయితీ కల్పిస్తున్నామన్నారు. పంటలు వేయడానికి ముందుగా మట్టి పరీక్షలు చేయించాలని, సేంద్రియ ఎరువులు వినియోగించాలని, వ్యవసాయ సిబ్బంది సూచనలు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అన్నదాతల ఆర్థిక పుష్టి ధ్యేయంగా ప్రభుత్వం సహాయ సహకారాలందిస్తున్న నేపథ్యంలో అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సింగ్‌దేవ్ వ్యవసాయ ప్రదర్శన ప్రారంభించి ట్రాక్టరు నడిపించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అరవింద పాఢి, ఒడియా వ్యవసాయ, సాంకేతిక విశ్వవిద్యాలయం(ఓయూఏటీ) ఉపకులపతి ఆచార్య ప్రభాత్‌కుమార్ రౌళొ, వ్యవసాయశాఖ సంచాలకుడు శుభం సక్సేనా, ఉద్యానవనశాఖ సంచాలకుడు విజయ్ అమృత కుళంగె తదితర అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. శనివారం వరకు 'కృషి ఒడిశా' సదస్సు జరగనుండగా నిపుణులు రైతన్నలకు ఆధునిక తరహా పంటలు, నీటి వినియోగానికి సంబంధించి అవగాహన కల్పిస్తున్నారు.

పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కండి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలని, బూత్‌స్థాయిలో పార్టీని పటిష్ఠం చేయాలని మాజీ ముఖ్యమంత్రి, బిజద అధినేత నవీన్‌పట్నాయక్ కోరారు. భువనేశ్వర్‌లోని నవీన్ నివాస్‌లో రాజకీయ వ్యవహారాల సంఘం(పీఏసీ) సమావేశం నవీన్ అధ్యక్షతన జరిగింది. 2027 జనవరి జూన్‌లో ఎన్నికలు జరగనున్నాయని ఈ నేపథ్యంలో బిజద నేతలు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని, భాజపా పాలనా వైఫల్యాలను ఎండగట్టి, బిజద హయాంలో జరిగిన సంక్షేమాన్ని తెలియజెప్పాలన్నారు.

పీఏసీ ప్రతినిధులతో నవీన్ చర్చలు

రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుంది

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాజ్యసభ ఎన్నికల బరిలో కాంగ్రెస్ పోటీలో ఉంటుందని, పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్‌దాస్ చెప్పారు. శుక్రవారం భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ గెలుపోటములతో పని లేదని, అసెంబ్లీలో కాంగ్రెస్‌కు సంఖ్యాబలం లేనంత మాత్రన వెనక్కి తగ్గబోమన్నారు. ఏఐసీసీ అధిష్ఠానానికి నలుగురి పేర్లు పంపిస్తున్నామని, వారిలో ఒకరు అభ్యర్థిగా దిగుతారని తెలిపారు.

భక్తచరణ్‌దాస్

తీర సంబరాలకు సర్వం సిద్ధం

గోపాలపూర్, న్యూస్‌టుడే: గోపాల్‌పూర్ తీర సంబరాలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభకు నిలువుటద్దంగా మారుతాయని జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన కళాకారులు అభినయంతో సందర్శకుల్ని మెప్పిస్తారని గోపాల్‌పూర్ తీర సంబరాల సంఘం అధ్యక్షుడు, వాణిజ్య, రవాణా, ఉక్కు గనుల శాఖ మంత్రి బిభూతి భూషణ్ జెనా చెప్పారు. ఈ నెల 27 నుంచి 30 వరకు(4 రోజులు) గోపాల్‌పూర్ తీర సంబరాలు-2026 ఏర్పాటవుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ సర్క్యూట్ అతిథిభవనంలో మంత్రి విలేకరులకు వివరాలు వెల్లడించారు. గవర్నరు కంభంపాటి హరిబాబు వేడుకలు ప్రారంభిస్తారని, ఆయన సమక్షంలో హరిద్వార్‌కు చెందిన వేద పండితులు సామూహిక వేద పారాయణ చేసి సముద్రహారతిస్తారు. అంతకు ముందుగా గంజాం జిల్లాకు చెందిన తరాతరిణి, వ్యాఘ్రదేవి, బంకేశ్వరి శక్తిపీఠాల నుంచి జ్యోతులు వేదిక మీదకు చేరుకుంటాయని, తర్వాత ఉత్సవాలు మొదలవుతాయన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి బిభూతి, జిల్లా పాలనాధికారి, ఇతర అధికారులు

సంగీత ప్రదర్శనలు

ఉత్సవాల్లో ప్రముఖ గాయకుడు కైలాస్‌ఖేర్, రాహుల్ సిప్లిగంజ్ ప్రదర్శనతోపాటు ఒడియా సినీ పరిశ్రమకు చెందిన తారలు, సంగీత దర్శకులతో ప్రదర్శన ఏర్పాటు కానుంది. శాస్త్రీయ, జానపద, ఆధునిక నృత్యాలతో అలరిస్తారని చెప్పారు. 300 ప్రదర్శన స్టాళ్లు ఏర్పాటవుతాయని, మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయాలు జరుగుతాయన్నారు. బీచ్‌లో నాలుగురోజుల పాటు క్రీడల పోటీలు, మాస్ మారథాన్, యోగా సాధన, బీచ్ క్లీనింగ్ పనులు జరుగుతాయన్నారు. 30న ముగింపు ఉత్సవంలో ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి పాల్గొంటారని, నాలుగు రోజుల వేడుకల్లో శాసనసభాపతి సురమాపాఢి, ఇతర మంత్రులు పాల్గొంటారని చెప్పారు. భద్రత, సౌకర్యాలు, రాకపోకలకు ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి తెలిపారు. సమావేశంలో జిల్లా పాలనాధికారి వి.కీర్తివాసన్, బ్రహ్మపుర నగర కమిషనర్ ప్రథమేష్, సబ్ కలెక్టర్ అవినాశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ.3.50 కోట్ల విలువైన గంజాయి మొక్కలు ధ్వంసం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్ పాఢి ఆదేశాల మేరకు శుక్రవారం బొయిపరిగుడ సమితిలో భారీ ఎత్తున గంజాయి మొక్కలను ధ్వంసం చేశారు. బొయిపరిగుడ ఠాణా అధికారి ధంబరుధర్ బత్రియా అందించిన వివరాల ప్రకారం జిల్లాలో గంజాయి అక్రమంగా సాగు చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు 'ఆపరేషన్ గ్రీన్ క్లీన్' కార్యక్రమంలో భాగంగా ఆబ్కారీ, పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. బొయిపరిగుడ పోలీస్ స్టేషన్ పరిధిలోని జి.మజ్జిగూడ పంచాయతీ, సెమిలిపాడులోని తోటపడ గ్రామ సమీపంలోని అడవిలో 30 ఎకరాల అక్రమ గంజాయి తోటను, అదేవిధంగా మరో ప్రదేశంలో 16 ఎకరాలలో 19,220 గంజాయి మొక్కలను నాశనం చేశారు. వీటన్నిటి విలువ రూ.3.50 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. నందపూర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సుధీర్ కుమార్ సాహు నేతృత్వంలో పోలీస్ స్టేషన్ ఎస్సై సంజీబ్ కుమార్ బెహరా, డీఎస్ఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్ర శేఖర్ పాధిహరి, అదనపు తహసీల్దార్ ఝుడేశ్వర్ సౌరా, ఎక్సైజ్ ఇన్‌ఛార్జి అజయ్‌కుమార్ నాయక్, ఎస్సై సరోజ్ కుమార్ నాయక్, తదితరులు ఈ దాడిలో పాల్గొన్నారు.

దాడుల్లో పాల్గొన్న ఆబ్కారీ సిబ్బంది

రహదారిపై బిందెలు ఉంచి నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

నీరిస్తే.. దారిస్తాం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: తాగునీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ బాలేశ్వర్ జిల్లా నీలగిరి సమితి ఛాత్రపూర్ పంచాయతీకి చెందిన గ్రామస్థులు రాస్తారోకో నిర్వహించారు. బసుద యోజన కింద కొత్త పైపులైను అనుసంధానం చేసే పనుల్లో భాగంగా ఇది వరకున్న నీటి సరఫరా గొట్టాలు దెబ్బతినడంతో మూడు రోజులుగా నీరు దొరకక నానా అవస్థలు పడుతున్నామన్నారు. ఈ సమస్య వెంటనే పరిష్కరించాలంటూ రాష్ట్ర హైవే-19పై బిందెలను ఉంచి నిరసన తెలిపారు. సుమారు రెండు గంటల పాటు వాహనాలు నిలిచిపోయాయి. మంకిడియా సాహి, సారుచంపా, చతురిపొడ, ముఖిసాహి తదితర ప్రాంతాల ప్రజలు ఇందులో పాల్గొన్నారు. సమాచారం అందుకున్న నీలగిరి ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ జేఈ మహేశ్వర్‌సింగ్, బీడీవో బిక్రం కేసరి పరిడా ఘటనా స్థలానికి చేరుకొని నిరసనకారులతో మాట్లాడారు.

కూల్చివేశారు.. నిరాశ్రయులను చేశారు
హాల్ అధికారుల తీరుపై నిర్వాసితుల ఆగ్రహం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సునాబెడ హాల్ టౌన్‌షిప్ సమీపంలో ఉన్న తలాపుట్ గ్రామంలో శుక్రవారం హాల్ భద్రత సిబ్బందికి చెందిన 6 ఇళ్లను కూల్చివేశారు. హాల్ అధికారులు, పోలీసులు భద్రత సిబ్బంది కలిసి ఇళ్లను కూల్చివేశారు. కూల్చివేతకు ముందు ఎటువంటి నోటీసు ఇవ్వలేదని బాధిత కుటుంబాలు హాల్ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు త్రిలోచన్ ముదులి ఆరోపించారు. 1961లో హాల్ కర్మాగారం ఏర్పాటుతో తలాపుట్ గ్రామస్థులు తమ స్థలాలు కోల్పోయారు. హాల్ యజమాన్యం నిర్వాసితులకు పునరావాసం కల్పించలేదు. చాలా కాలంగా బాధితులు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. హాల్ టౌన్‌షిప్ సమీపంలో గత 25 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. అక్కడ నిర్మించుకున్న ఇల్లు అక్రమంగా ఉన్నట్లు హాల్ అధికారులు ఆరోపించి బాధితుల ఇళ్లు కూల్చి వేశారు. దీంతో వారంతా రోడ్డున పడ్డారు. నిబంధనల ప్రకారం, కూల్చివేతకు వారం రోజుల ముందు నోటీసు ఇవ్వాలి. కాని ఎటువంటి సమాచారం లేకుండా, హఠాత్తుగా కూల్చివేతను హాల్ నిర్వాసితుల సంఘం వ్యతిరేకిస్తోంది. దీనిపై పాలనాధికారికి ఫిర్యాదు చేయడంతో పాటు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. కూల్చివేత సమయంలో, హాల్ భద్రతా విభాగం సీనియర్ అధికారులు, సునాబెడ ఎస్‌డీపీఓ సుమిత్ర జెనా ఉన్నారు.

నేలమట్టమైన గృహం



(c) eenadu

చదువుల తల్లికి పూజలు

పర్లాఖెముండిలో సరస్వతి దేవికి పూజలు చేస్తున్న భక్తులు

బ్రహ్మపురలో ..

వసంత పంచమి సందర్భంగా జిల్లా అంతటా సరస్వతి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో విద్యా సంస్థలు, కళాశాలలు, పాఠశాలల్లో సరస్వతి విగ్రహాలు ప్రతిష్ఠించి, భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. భక్తులు మొత్తంలో పూజల్లో పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే బృందం


కొరాపుట్‌లో పూజలందుకున్న సరస్వతీదేవి

ఖరగ్‌పూర్ ఆంధ్ర భవన్ పాఠశాలలో

విద్యతోనే వెలుగు

చిన్నారితో అక్షరాలు దిద్దిస్తున్న ధర్మేంద్ర

భువనేశ్వర్, న్యూస్‌టుడే: చదువుతోనే ఇంటికి వెలుగు సాధ్యమని, సమృద్ధ ఒడిశా ఉపాధికి బాటలు వేస్తున్న నేపథ్యంలో తల్లిదండ్రులు బాధ్యతగా పిల్లల్ని చదివించాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం సంబల్‌పూర్ వచ్చిన కేంద్రమంత్రి నగరానికి చేరువలోని నువాఖండ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి వచ్చారు. విద్యా ప్రదాయిని సరస్వతీదేవి సన్నిధిలో పూజలు చేసిన ఆయన చిన్నారులతో అక్షరాలు దిద్దించి ఆశీర్వాదించారు.

జాతీయ పాఠశాలల క్రీడల్లో రాష్ట్రానికి పతకాలు

సాధించిన పతకాలతో క్రీడాకారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రాంచీ, కోల్‌కతా, రాజస్థాన్ లలో జరిగిన జాతీయ పాఠశాలల సైక్లింగ్, జిమ్నాస్టిక్స్, ఖోఖో పోటీల్లో ఒడిశా బాలబాలికలు సత్తా చాటి పతకాలు సాధించారు. సైక్లింగ్‌లో అండర్-14 బాలికల విభాగంలో బారిక్‌పూర్ పాఠశాల (భద్రక్ జిల్లా)కు చెందిన శశ్మిత పండా 6 కిలోమీటర్ల టైం ట్రయల్, 500 మీటర్ల ట్రాక్ అంశాలలో పోటీ పడి రజత, కాంస్య పతకాలు గెలుచుకుంది. జిమ్నాస్టిక్స్‌లో అండర్-17 బాలబాలికల కేటగిరీలో అంసుమాన్ సుందర, ధనలక్ష్మి (పూరీ జిల్లా పాఠశాల)లు చెరో కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. ఖోఖోలో అండర్-14 బాలబాలికల విభాగంలో రాష్ట్ర జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం గెలుచుకున్నట్లు గంజాం వ్యాయామ విద్యాధికారి భగీరథ స్వాయిన్ శుక్రవారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

పీఎం స్వనిధి లబ్ధిదారులకు రుణాల అందజేత

రుణాల పత్రాలతో మేయరు దొళాయి, ఉపకమిషనర్ పరిడా, ఎంపీ, ఎమ్మెల్యే ప్రతినిధులు

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలోని పీఎం స్వనిధి పథకం కింద పలువురు లబ్ధిదారులు, చిరు వ్యాపారులకు రుణాలు, క్రెడిట్ కార్డులు అందజేసే కార్యక్రమం శుక్రవారం జరిగింది. బీఈఎంసీ మేయరు సంఘమిత్ర దొళాయి, ఉపమేయరు వివేక్ రెడ్డిలు అతిథులుగా హాజరై దీన్ని ప్రారంభించారు. బీఈఎంసీ ఉపకమిషనర్ ఆశీర్వాద్ పరిడా, బ్రహ్మపుర ఎంపీ ప్రతినిధి బాలకృష్ణ సామంత్రాయ్, ఎమ్మెల్యే ప్రతినిధి అశోక్ కుమార్ శుక్లా, బ్యాంకుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బ్రహ్మపుర పరిధిలోని పలువురు లబ్ధిదారులకు రుణాలు, నలుగురికి క్రెడిట్ కార్డులను అందజేశారు. బీఈఎంసీ సీవోలు స్మిత పట్నాయక్, గీతా సామంత్రాయ్ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై నిరసన

రైతులతో మాట్లాడుతున్న నవనిర్మాణ రైతు సంఘం జిల్లా కన్వీనర్ రంజిత్ పట్నాయక్, పక్కన జడ్పీ సభ్యుడు ఎస్.బాలరాజు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: మండీలలో ధాన్యం కొనుగోలు సరిగా జరగకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నవనిర్మాణ రైతు సంఘం జిల్లా కన్వీనర్ రంజిత్ పట్నాయక్ అన్నారు. శుక్రవారం గుసాని సమితి ఉప్పలాడ గ్రామ ప్రాంతంలో ఉన్న మండీ ప్రాంతంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీ సభ్యుడు ఎస్.బాలరాజు, రైతు నేత రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవడం లేదని, ఈనెల 28వ తేదీన ఫారెస్ట్ కూడలి ప్రాంతంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

రాయగడ జిల్లాలో రూ.642 కోట్లతో రహదారులు

వేదికపై సప్తగిరి, అప్పలస్వామి, కులకర్ణి తదితరులు

రాయగడ, న్యూస్‌టుడే: రాయగడ జిల్లాలో జాతీయ రహదారి పనులతో పాటు బైపాస్ రహదారి, నాగావళి నదిపై వంతెన, పట్టణంలో ఫ్లైఓవర్ వంతెన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కొరాపుట్ పార్లమెంట్ సభ్యుడు, దిశ కమిటీ అధ్యక్షుడు సప్తగిరి ఉలక అధికారులను ఆదేశించారు. శుక్రవారం జడ్పీ సమావేశ భవనంలో జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. జాతీయ రహదారిలో 326 పనులకు రూ.153 కోట్లు, నాగావళి వంతెన పనులకు రూ.17కోట్లు, రాయిపంకా నుంచి తండికొన వరకూ రహదారి నిర్మాణానికి రూ.325 కోట్లు, రాయగడ లక్ష్మీపురం రహదారి నిర్మాణానికి రూ.147 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రాయగడ పట్టణంలో పై దారి వంతెన మరమ్మతు పనులు వచ్చేనెల 15 నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు.

తైక్వాండోలో ప్రతిభ

పతకాలతో బాలబాలికలు. చిత్రంలో కోచ్‌లు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రాజస్థాన్‌లో ఈ నెల 18 నుంచి 23 వరకు జరిగిన రెండో జాతీయ తైక్వాండో ఫెడరేషన్ కప్ -2026 పోటీల్లో ఒడిశాకు బాలబాలికలు ప్రతిభ చాటి 19 పతకాలు గెలుచుకున్నారు. ఇందులో వివిధ కేటగిరీల్లో నిర్వహించిన పోటీల్లో తలపడిన రాష్ట్ర తైక్వాండో సంఘం క్రీడాకారులు ఒక పసిడి, మూడు రజత, 15 కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.

పాఠశాలలో వివాదంపై ఇరువర్గాల ఘర్షణ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా కళ్లికోట పోలీసుస్టేషన్ పరిధిలో పొధర గ్రామంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న వివాదం రెండు వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండటంతో బోధనలో అంతరాయం ఏర్పడుతోందంటూ ఇటీవల సమావేశమైన పాఠశాల నిర్వహణ కమిటీ పేర్కొంది. విద్యార్థుల ఒత్తిడిని తగ్గించేందుకు గ్రామంలోని రెండు వీధులకు చెందిన విద్యార్థులను పాఠశాలకు రావొద్దని పేర్కొన్న కమిటీ ప్రతినిధులు, వారిని వేరే పాఠశాలలో చదువుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. దీంతో ఆ రెండు వీధుల విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా విద్యాధికారులకు ఫిర్యాదు చేయగా, పాఠశాలలో అధికారుల కమిటీ ప్రతినిధులు, ఆయా వీధి ప్రజలతో చర్చించారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో రెండు వర్గాల వారు రాళ్లతో పరస్పరం దాడి చేసుకున్నారు.

తప్పిపోయి.. పదేళ్ల తరువాత ఇంటికి..!

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: తప్పిపోయిన బాలలు, మహిళల్ని కాపాడేందుకు గంజాం పోలీసు జిల్లా యంత్రాంగం చేపట్టిన 'ఆపరేషన్ అన్వేషణ్' పలు కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతోంది. జిల్లాలో కళ్లికోట సమితిలోని ఓ గ్రామానికి చెందిన బాలుడు 2015లో తప్పిపోయాడు. ఆపరేషన్ అన్వేషణ్‌లో భాగంగా పోలీసులు పదేళ్లుగా తప్పిపోయిన బాలుణ్ని కాపాడి అతడి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చినట్లు గంజాం ఎస్పీ కార్యాలయం అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత రెండు రోజుల్లో జిల్లాలోని వివిధ ఠాణాల పరిధుల్లో తప్పిపోయిన ఆరుగురు బాలలు, 24 మంది మహిళల్ని కాపాడి వారి కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆలయ వార్షికోత్సవం

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

కొరాపుట్, న్యూస్‌టుడే: స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయ వార్షికోత్సవం శుక్రవారం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు సరిపాక సురేష్ శర్మ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. ఉదయం కలశ యాత్ర, ప్రత్యేక అభిషేకాలు చేశారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి కుంకుమ పూజలు నిర్వహించారు.

సరస్వతీ నమస్తుభ్యం!

చదువుల తల్లి సరస్వతీ దేవి పూజలు సందర్భంగా బ్రహ్మపురలోని వివిధ మందిరాల్లో శుక్రవారం విశేష కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక నీలకంఠనగర్ హౌసింగ్ బోర్డులోని వేదమాత గాయత్రీ మాతను సరస్వతీ దేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు.

సరస్వతీ దేవి అవతారంతో గాయత్రీ మాత అలంకరణ

– బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే

ఇంటర్‌సిటీకి అదనపు బోగీ

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రవుర్కెలా-జగదల్‌పూర్ ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌కు అదనపు బోగీని సమకూర్చనున్నారు. రైల్వే వర్గాల సమాచారం మేరకు బసంతి పంచమి, గణతంత్ర దినోత్సవ రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈనెల 24 నుంచి 26 వరకు ఒక స్లీపరు బోగీని జతచేయనున్నారు.

నెగ్గిన అవిశ్వాసం

రాయగడ–గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుడారి సమితి అధ్యక్షురాలు లక్ష్మి సబర్‌పై సమితి సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. గతేడాది జులై 4న ఆమెపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఆమె హైకోర్టును ఆశ్రయించగా ఓట్ల లెక్కింపు నిలిపివేశారు. ఉన్నత న్యాయస్థానం ఓట్లు లెక్కించవచ్చని తీర్పు వెలువరించడంతో గురువారం ఆమెకు వ్యతిరేకంగా 16 ఓట్లు రావడంతో పదవి కోల్పోయారు.

నేతాజీ చిరస్మరణీయుడు

కాశీనగర్‌లో నేతాజీ బ్యానర్‌తో ర్యాలీ


సిమిలిగుడలో నేతాజీ విగ్రహం వద్ద

పట్టణంలోని పలు ప్రాంతాల్లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

న్యూస్‌టుడే బృందం

రాయగడలో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న భాస్కరరావు

నాల్కో ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

పరుగు పోటీల దృశ్యం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: దమన్‌జోడి నాల్కో ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థుల మధ్య శుక్రవారం నుంచి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీలను నాల్కో జనరల్ మేనేజర్ ఆనంద్ బాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖేల్ ఇండియాలో భాగంగా డిల్లీ పబ్లిక్ స్కూల్, సరస్వతి విద్యా మందిర్‌తో పాటు నిర్వాసిత గ్రామానికి చెందిన పాఠశాలల విద్యార్థులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల మధ్య క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.

కోర్టు భవన సముదాయం ప్రారంభం

((కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా జయపురం సమితి కేంద్రంలో కోర్టు భవన నిర్మాణ సముదాయాలను, కమ్యూనిటీ హాల్‌ను ఒడిశా హైకోర్టు చీఫ్ జస్టిస్ హరీష్ టాండన్, సిరాజుద్దీన్ అహ్మద్‌లు ప్రారంభించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఒడిశా హైకోర్టు చీఫ్ జస్టిస్ హరీష్ టాండన్, సిరజుద్దీన్ అహ్మద్ తదితరులు

చిరు వ్యాపారులను ప్రోత్సహించడమే లక్ష్యం

చిరు వ్యాపారికి రుణాన్ని అందజేస్తున్న అధ్యక్షుడు రాజేంద్ర

సిమిలిగుడ, న్యూస్‌టుడే: చిరు వ్యాపారులను ప్రోత్సహించడమే స్వనిధి పథకం లక్ష్యమని సునాబెడ పురపాలక సంస్థ అధ్యక్షుడు రాజేంద్రకుమార్ పాత్ర్ అన్నారు. ప్రధాన మంత్రి స్వనిధి పథకం కింద పురపాలక సంస్థ ద్వారా వీధి విక్రేతల ఆత్మనిర్భర్ నిధి కింద రుణాలు అందజేసే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.

నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి కృషి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి హిందాల్కో ఎల్లప్పుడూ కృషి చేస్తోందని ఆ సంస్థ యూనిట్ అధికారి మనోజ్ నాయక్ అన్నారు. సిమిలిగుడ సమితి డోలాయిగుడ పంచాయతీకి చెందిన డోలియాంబాలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 13 మంది మహిళలకు కుట్టు మిషన్ ధ్రువపత్రాలు 40 మంది రైతులకు పవర్ టిల్లర్ యంత్రాలు అందజేశారు.

ధ్రువపత్రం అందుకుంటున్న యువతి

ఒడియా సాహిత్యంలో 'కవిసూర్య బలదేవ్ రథ్' స్థానం సుస్థిరం!

బలదేవ్ రథ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శివశంకర సహాని, వివిధ సంస్థల ప్రతినిధులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ఒడియా సాహితీ రంగంలో 'కవిసూర్య' బలదేవ్ రథ్ స్థానం సుస్థిరమని, ఆయన సాహిత్యానికి చేసిన సేవ ఎనలేనివని వక్తలన్నారు. బలదేవ్ రథ్ జయంత్యుత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక రెండో గౌడ వీధిలోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. బలదేవ్ రథ్ గంజాం జిల్లాలో జన్మించారని, ఆయన సాహిత్యంపై ఎందరో సాహితీవేత్తలు పరిశోధనలు చేశారని వక్తలు పేర్కొన్నారు.

పద్మపురంలో ట్రాఫిక్ గండం

రాయగడ జిల్లా పద్మపురం సమితి కేంద్రంలో ట్రాఫిక్ సమస్య పీడిస్తోంది. పద్మపురం సమితి కార్యాలయం నుంచి పూర్వపు సినిమా హాలు కూడలి వరకు ప్రధాన రహదారి. ఈ రోడ్డులో నిత్యం వాహనాల రాకపోకల సమస్య అధికంగా ఉంది. పలుచోట్ల బస్సులు ఇతర వాహనాలు నిలిపితే రాకపోకలు జరగవు. పోలీసులు పోలీసులు ట్రాఫిక్ సిబ్బంది లేకపోవడంతో ఆటంకం ఏర్పడుతోంది. పద్మపురంలో నూతన బస్టాండ్ కోసం స్థలం చూశారు. నిర్మాణం పనులు జరగడం లేదు. అధికారులు నిధులు వస్తే పనులు జరుగుతాయని అంటున్నారు. పద్మపురం ఎన్ఏసీ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ప్రజల గోడు వినేవారు లేరు. కనీసం ట్రాఫిక్ సమస్య పరిష్కారం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, గుణుపురం, రాయగడ

గణతంత్ర వేడుకలు ప్రారంభం

బ్యాండ్ వాయిస్తున్న కళాకారులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఆగ్నేయ రైల్వే, ఖరగ్‌పూర్ డివిజన్ ఆధ్వర్యంలో పట్టణ సౌత్ సైడ్ సర్క్యులేటింగ్ ఏరియా ప్రాంతంలో గురువారం సాయంత్రం గణతంత్ర దినోత్సవ ముందస్తు వేడుకల్లో భాగంగా దేశభక్తి గీతం వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తి సందర్భంగా వందేమాతరం కూడా వేడుకలు జరిపారు.

పురపాలక బోర్డు అసంతృప్తి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ పురపాలక బోర్డు పని తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మున్సిపల్ అఫైర్స్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కొద్ది రోజుల కిందట పట్టణ పురాధ్యక్షురాలు కల్యాణి ఘోష్‌కు డిసెంబర్ 21వ తేదీన జారీ చేశారు. దానికి ఆమె బోర్డు సభ్యులతో సమావేశమై చర్చలు జరిపి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చింది.

ఏనుగుల అలజడి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఝార్‌గ్రామ్ జిల్లాలోని నయాగ్రామ్ పరిధి బాలీబాసా ప్రాంతంలోకి ఏనుగుల గుంపు పదేపదే ప్రవేశిస్తూ గ్రామస్థులకు భయాందోళనకు గురిచేస్తున్నాయి. పంట నష్టం అవుతోందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

బైరాగి పంచాయతీ అభివృద్ధికి కృషి

గిరిజన మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పవిత్ర

సిమిలిగుడ, న్యూస్‌టుడే: బైరాగి పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని లక్ష్మీపూర్ ఎమ్మెల్యే పవిత్ర శాంత హామీ ఇచ్చారు. నారాయణ పట్టణం సమితిలో బైరాగి పంచాయతీని ఎమ్మెల్యే పవిత్ర శుక్రవారం సందర్శించారు. పంచాయతీ పరిధిలో బైరాగి, కొండ బైరాగి, నీలా పోద్ర గ్రామాలను సందర్శించి, సమస్యలను పరిశీలించారు.

జాగ్రత్తే అమూల్యమైన జీవితానికి నాంది

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ప్రతి విషయంలోనూ ఉద్యోగులు జాగ్రత్త వహిస్తే వారి అమూల్యమైన జీవితాలకు రక్షణ ఉంటుందని నాల్కో కార్యనిర్వాహక సంచాలకులు నిరంజన్ సామల్ అన్నారు. దమన్‌జోడి నాల్కో కర్మాగారానికి సంబంధించి పర్యావరణ భద్రతా విభాగం ఆధ్వర్యంలో భద్రత వారోత్సవాలు, మాస ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఈడి సామల్ చైతన్య కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కళ్లికోటలో ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టుకు వినతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: గంజాం జిల్లా అస్కా ఎంపీ అనితా శుభదర్శిని శుక్రవారం దిల్లీలోని రైల్‌భవన్‌లో రైల్వే, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిశారు. గంజాం జిల్లాలోని కళ్లికోట రైల్వేస్టేషన్‌లో అంతరరాష్ట్ర ఎక్స్‌ప్రెస్ రైళ్లు హాల్ట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.

ఠాణాల అధికారులు బదిలీలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లాలోని కాశీనగర్, గురండి, గారబంద, రాయగడ, ఆర్.ఉదయగిరి, మోహన, అడవా, సెరంగో ఠాణాల అధికారులను బదిలీ చేస్తున్నారు. జిల్లాలోని వేర్వేరు ఠాణాలకు బదిలీ చేస్తున్నట్లు ఎస్పీ జేకే పండా గురువారం రాత్రి ఓ ప్రకటనలో తెలిపారు.

వంశధార ఉత్సవాలు ప్రారంభం

రాయగడ, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురం వంశదార వసంతోత్సవాలు శుక్రవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. పురాధ్యక్షురాలు మమతాగౌడ, సమితి అధ్యక్షురాలు జిల్లీ సబర్‌లు జగన్నాథ మందిరం నుంచి కలశాలను తీసుకుని శోభాయాత్రగా బయలుదేరారు.

పరీక్షలకు సన్నద్ధతపై అవగాహన

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో స్థానిక కేంద్రీయ విద్యాలయంలో పరీక్షపై చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ సందేశాన్ని విద్యార్థులకు చదివి వినిపించారు. అనంతరం పరీక్షలకు విద్యార్థులు ఎలా తయారు కావాలి, మానసిక స్థితి ఎలా ఉంచుకోవాలన్న అంశాలపై చర్చ జరిపారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న మో బస్సు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని జనపథ్ కూడలి వద్ద మో బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ఘటనలో ద్విచక్ర వాహన చోదకుడికి గాయాలయ్యాయి. స్థానికులు ఘటనపై ఆగ్రహించడంతో మూడు మో బస్సుల అద్దాలు పగులగొట్టి, టైర్లు కోశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులపై ఎదురు తిరిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. భువనేశ్వర్ డీసీపీ జగ్మోహన్ మీనా బలగాలతో ఘటనా స్థలానికి చేరుకుని నియంత్రణలోకి తీసుకొచ్చారు. బస్సులను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

నదిలో మునిగిన ఇద్దరు బాలురు మృత్యువాత

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా చికిటి సమితిలో నువాపడ వంతెన వద్ద బాహుదా నదిలో గురువారం సాయంత్రం ప్రమాదవశాత్తూ మునిగిన ఇద్దరు బాలురు మృతిచెందినట్లు ఎమ్కేసీజీ వైద్యులు గురువారం రాత్రి ధ్రువీకరించారు. మృతి చెందిన బాలురు చందపూర్ గ్రామానికి చెందిన శాశ్వత్ పాత్ర్ (13), బొమకెయి గ్రామానికి చెందిన బిశ్వాస్ ప్రధాన్ (12)లుగా గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శుక్రవారం ఇద్దరి మృతదేహాలకు పరీక్షలు జరిపించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనతో ఆయా గ్రామాల్లో శోకఛాయలు అలముకున్నాయి. ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న బాలురంతా గురువారం సాయంత్రం నువాపడ వంతెన వద్ద బాహుదా నదిలో స్నానాలకు దిగారు. వీరిలో శాశ్వత్, బిశ్వాస్‌లు ప్రమాదవశాత్తూ నదిలోని ఓ గోతిలో చిక్కుకున్నారు. తోటి స్నేహితులు కేకలు వేయగా, సమీపంలో ఉన్న గ్రామస్థులు ఇద్దర్నీ కాపాడి, అగ్నిమాపక కేంద్రం సిబ్బంది సహకారంతో బొమకెయిలోని ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. ఉభయుల ఆరోగ్యం విషమించడంతో వారిని రాత్రి ఎమ్కేసీజీ ఆసుపత్రికి స్థానాంతరం చేయగా, వారిని పరీక్షించిన వైద్యులు బాలురు మృతిచెందినట్లు తెలిపారు.

EENADU Classifieds
JOBS
శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899.
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ప్రధానోపాధ్యాయురాలిపై ఫిర్యాదు

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో స్థానిక కేంద్రీయ విద్యాలయానికి చెందిన 11వ తరగతి విద్యార్థుల ప్రధానోపాధ్యాయునిపై ఆరోపణ చేస్తూ జిల్లా కలెక్టర్ మనోజ్ సత్యావాన్ మహాజన్‌ను కలిశారు. ఆమె మానసికంగా వేదిస్తోందని వాపోయారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

పాలనాధికారి కార్యాలయంలో శివ, ఆశిష్‌లు

మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయాలి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సిమిలిగుడ సమితి డొలాయిగుడ పంచాయతీలో మొబైల్ టవర్‌ను ఏర్పాటుచేయాలని సమితి ఉపాధ్యక్షులు శివ బంగారి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉపాధ్యక్షులు శివ గురువారం రాత్రి జిల్లా కేంద్రం కొరాపుట్‌లో పాలనాధికారి మనోజ్ సత్యవాన్ మహాజన్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

క్రీడా ప్రముఖులకు సత్కారం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో గుర్తింపు పొందిన రాష్ట్ర క్రీడా ప్రముఖులను హాకీ ఇండియా సత్కరించింది. భువనేశ్వర్‌లోని కళింగ మైదానంలో కొనసాగుతున్న జాతీయ హాకీ ఇండియా లీగ్ టోర్నీలో భాగంగా గురువారం రాత్రి జేఎస్‌డబ్ల్యూ సూర్మ హాకీ క్లబ్, ఎస్‌జీ పైపర్స్ జట్ల మధ్య మ్యాచు నిర్వహించారు. అతిథులుగా హాజరైన రాష్ట్ర క్రీడాశాఖ కార్యదర్శి సచిన్ యాదవ్, రాష్ట్ర పర్యటక శాఖ సంచాలకుడు దీపాంకర్ మహాపాత్ర్, భారత మహిళా ఫుట్‌బాల్ జట్టు మాజీ కెప్టెన్ శ్రద్ధాంజలి సామంత్రాయ్ (ఒడిశా), నమిత టొప్పో (ఒలింపియన్), హాకీ ఇండియా సంచాలకుడు బీఎన్ భూషన్‌లను భారత హాకీ అధ్యక్షుడు దిలీప్ తిర్కీని జ్ఞాపికలందజేసి సత్కరించారు.

శ్రద్ధాంజలి సామంత్రాయ్‌ను సత్కరిస్తున్న దిలీప్ తిర్కీ

మహనీయులు ఎన్టీఆర్, ఏఎన్ఆర్, అంజలి

రవీంద్ర((ను సత్కరిస్తున్న గౌరీ ప్రసాద్, సభ్యులు

రాయగడ, న్యూస్‌టుడే: తెలుగు సినీ ప్రపంచానికి వన్నె తెచ్చిన మహనీయులు అక్కినేని నాగేశ్వరరావు, నందమూరి తారక రామారావు, అంజలీదేవి అని విశాఖపట్నం నుంచి వచ్చిన ధనిక్ భారత్ విద్యాసంస్థల అధికార ప్రతినిధి రావుల రవీంద్ర అన్నారు. గురువారం రాత్రి రామలింగేశ్వర ఆలయ కల్యాణ మండపంలో స్పందన సాహితీ సాంస్కృతిక సంస్థ ఏర్పాటు చేసిన నాగేశ్వరరావు, రామారావు, అంజలీదేవి వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఖరగ్‌పూర్ ఐఐటీతో ఈ-కళాకార్ సంస్థ ఒప్పందం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: భారతీయ జ్ఞాన పరంపరల ఆధారంగా 'క్రియేటివ్ లీడర్ షిప్' కోర్సు ప్రారంభించేందుకు ఐఐటీ ఖరగ్‌పూర్ ఈ-కళాకార్‌తో అవగాహన ఒప్పందం గురువారం కుదుర్చుకుంది. ఈ విషయాన్ని ఐఐటీ డైరెక్టర్ ఆచార్య సుమన్ చక్రవర్తి ఓ ప్రకటనలో తెలిపారు.

(c) eenadu

ఒడిశా అమ్మకు.. ఉద్దానం కొబ్బరి

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం ప్రాంత కొబ్బరికి ఉత్తరాది రాష్ట్రాల్లో మంచి ఆదరణ ఉంది. పూజాది కార్యక్రమాలతోపాటు నిత్య వినియోగానికి కూడా తీసుకెళ్తుంటారు. ఇక్కడ కొబ్బరికాయలు ఒడిశా అమ్మవారికి నిత్యం వెళ్తుంటాయి. ఇచ్ఛాపురం పట్టణానికి 350 కిలోమీటర్ల దూరంలో కొలువుదీరివున్న గొట్టగో తరణి అమ్మవారికి మొక్కుకున్న వారు, అమ్మవారి ఆశీర్వాదం లభించిన వెంటనే ప్రత్యేక అలంకార రూపంతో కొబ్బరిని ఆలయానికి పంపిస్తారు.

అమ్మవారి కోసం సిద్ధమైన కొబ్బరి కాయలు

* ఒడిశా కెందుజర్ జిల్లా గొట్టగో గ్రామంలో వెలసిన అమ్మవారికి కొబ్బరికాయలంటే ప్రీతికరం. కోరిన కోర్కెలు తీర్చే దైవంగా భక్తులు విశ్వసిస్తారు. సంక్రమణం, మంగళవారాల్లో వేల సంఖ్యలో భక్తులు తరలి వెళ్లి, అమ్మవారికి మొక్కులు చెల్లించడం అక్కడ ఆనవాయితీ. పుత్ర సంతానం, వివాహం, వ్యాపారనష్టాలు, ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకునేందుకు 11 మంగళవారాలు, 21 వారాలపాటు కొబ్బరిని నివేదిస్తారు.

* 'ఇచ్ఛాపురం నుంచి బ్రహ్మపురకు వెళ్లే ఏ బస్సుకు కాయలు ఇచ్చినా, వారు ఉచితంగా బ్రహ్మపుర కాంప్లెక్స్‌కు చేరుస్తారు. ఆలయానికి చెందిన వాహనంలో అవన్నీ అమ్మవారి సన్నిధికి చేరిపోతాయి. అదే రోజున అమ్మవారికి నివేదిస్తారు. ఈ విధానం గత పదేళ్లుగా సాగుతోంది. తాము చేసేది కొబ్బరి వ్యాపారమే అయినా, ఫలాపేక్ష లేకుండా వాస్తవ ధరలకే భక్తులకు కొబ్బరిని అందిస్తాం. పూర్తిగా ముదిరిన కాయలు, లోపాలు లేని వాటినే అమ్మవారికి చేర్చాలని ప్రత్యేకంగా నిల్వ చేసి, భక్తులు కోరిన వెంటనే అమ్మసన్నిధికి పంపిస్తుంటాం. ఇదో భక్తికార్యమ'ని కొబ్బరి వ్యాపారి కైలాస్ గౌడో అన్నారు.

గొట్టగో తరణి అమ్మవారు

* ఇది వ్యయప్రయాసలతో కూడింది కాబట్టి ప్రతి వారం అమ్మవారి గుడికి వెళ్లలేని వారి కోసం ఇచ్ఛాపురం బస్టాండులోని కొబ్బరి వ్యాపారి కైలాస్ గౌడో ఓ సదుపాయం కల్పించారు. అతనికి సొమ్ము చెల్లిస్తే చాలు.. ఎర్రటి వస్త్రాన్ని చుట్టి, దానిలో దక్షిణ వేసి, కొబ్బరికాయను ఆలయానికి చేరుస్తారు. ఇందుకు కొద్దిపాటి పీచుతో ఉన్న కాయలనే ఎంపిక చేసి అమ్మవారికి సమర్పిస్తారు.

ఉపాధికని వస్తారు.. ఉన్నదంతా ఊడ్చేస్తారు..!

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే నేరవార్తావిభాగం

● గత నెల 12న జిల్లా కేంద్రంలో ఓ విశ్రాంత ఉద్యోగి ఆటోలో ప్రయాణిస్తుండగా.. ఆయన బ్యాగ్‌ను కత్తిరించి బ్యాంకు నుంచి తీసుకెళ్తున్న రూ.4 లక్షల నగదును దుండగులు దోచేశారు. అంతర్రాష్ట్ర ముఠా పక్కాగా రెక్కీ చేసి ఇలా చేసినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.

● కొన్ని నెలల కిందట వజ్రపుకొత్తూరు మండలం పూండిలోని ఓ బంగారం దుకాణంలో 18 తులాల ఆభరణాలను మధ్యప్రదేశ్‌కు చెందిన ముఠా ఎత్తుకెళ్లిపోయింది. స్థానికంగా వ్యాపారుల ముసుగులో కొన్ని రోజులు తిరిగి.. ప్రణాళిక ప్రకారం దోచుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.

ఉపాధి పేరుతో ఎక్కడెక్కడి నుంచో జిల్లాకు వస్తారు. పగటి పూట చిరు వ్యాపారుల ముసుగులో వీధుల్లో తిరుగుతారు. ఆ సమయంలో రెక్కీ చేసి.. చీకటి పడిన తర్వాత నేరాలకు పాల్పడుతున్నారు. తాళాలు వేసిన ఇళ్లు, బంగారు దుకాణాలు, బ్యాంకులే లక్ష్యంగా చోరీలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనుమానిత వ్యక్తులు, అపరిచితుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

చెలరేగుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాలు

జిల్లావ్యాప్తంగా గతేడాది నమోదైన వాటిల్లో 281 కేసులు పరిష్కరించారు. పట్టుబడిన నిందితుల్లో 50 శాతంపైగా అంతరాష్ట్ర దొంగలే ఉన్నారు. మహిళలు, పురుషులు వేర్వేరుగా ప్లాస్టిక్ సామగ్రి, దుస్తులు, దుప్పట్లు, విద్యుద్దీకరణ పరికరాలు అమ్మే పేరుతో వీధుల్లో తిరుగుతున్నారు. కొన్ని చోట్ల ఇళ్లల్లోకి వచ్చి పాడైపోయిన టీవీలు, ఫ్రిడ్జ్‌లు, ఇతర పనికిరాని వస్తువులు కొంటామని చెబుతామని మాటల్లోకి దించి రెక్కీ నిర్వహించి.. రాత్రి వేళ దొంగతనాలకు పాల్పడుతున్నారు.

వివరాల సేకరణ..

ఈ ముఠాలపై పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి జిల్లాలో వ్యాపారాలు చేస్తున్న వారి వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటి వరకు 360 మంది నుంచి వేలిముద్రలు, ఫొటోలు, ఆధార్ వంటి వివరాలు తీసుకున్నారు. శ్రీకాకుళం డివిజన్ నుంచి 180, పలాస 120, టెక్కలిలో 60 మందికిపైగా అంతర్రాష్ట్ర వ్యక్తులను గుర్తించారు.

జిల్లాలో వివరాలిలా...
- గతేడాది నమోదైన చోరీ కేసులు: 396
- అపహరించిన సొత్తు విలువ: రూ.3.79 కోట్లు
- రికవరీ చేసింది: రూ.2.90 కోట్లు
- పట్టుబడిన నిందితులు: 260

అప్రమత్తంగా ఉండాలి..: జిల్లాలో అంతర్రాష్ట్ర దొంగల ముఠాలపై దృష్టి సారించాం. ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలి. నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారమివ్వాలి. రాత్రి పూట బందోబస్తును పటిష్ఠం చేశాం. ఇంటి తాళాలు వేసి దూరప్రాంతాలకు వెళ్లేవారు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్(ఎల్‌హెచ్‌ఎంఎస్)ను సద్వినియోగం చేసుకోవాలి. - కె.వి.మహేశ్వరరెడ్డి, ఎస్పీ

ప్రైవేటు బస్సుల సమ్మె రద్దు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రైవేటు బస్సుల ఆపరేటర్ల సంఘం సమ్మె రద్దయింది. శుక్రవారం సాయంత్రం కటక్‌లోని కార్యాలయంలో ఆపరేటర్ల సమావేశమయ్యారు. ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. శనివారం(24) నుంచి 'చక్కాబంద్' చేస్తామని సంఘం హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి విశాల్‌దేవ్, రవాణా శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఉషాపాఢి, రవాణా కమిషనర్ అమితాబ్ ఠాకూర్‌లు సంఘం ప్రతినిధులతో చర్చలు జరిపారు. లక్ష్మీ బస్సులు పంచాయతీల నుంచి సమితి కేంద్రాల వరకే తిరుగుతాయని, జిల్లా కేంద్రాలకు రాకపోకలు చేయవని అధికారులు హామీ ఇచ్చారు. ఇదే డిమాండుతో ఆపరేటర్లు సమ్మెకు దిగారు.

చిన్నారి ప్రాణం నిలిపారు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆ వైద్యుల పోరాటం వృథా కాలేదు. 46 రోజులు నిర్విరామంగా వైద్యం అందించి పసి ప్రాణాన్ని నిలబెట్టి ఓ కుటుంబంలో సంతోషం నింపారు జిల్లా ఆసుపత్రి నవజాత శిశుకేంద్రం వైద్య నిపుణులు. ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతం అలమండ సమీపంలోని సీదివలస గ్రామానికి చెందిన గర్భిణికి నొప్పులు రావడంతో డిసెంబరు 5న ఆసుపత్రిలో చేరింది. నెలలు నిండకుండానే ఆడశిశువుకు జన్మనిచ్చింది. కేవలం 780 గ్రాముల బరువు ఉండటంతో నవజాత శిశు కేంద్రంలో చేర్పించారు. వైద్య నిపుణులు గణేష్‌చైతన్య, రాజీవ్ పర్యవేక్షణలో వైద్యం అందించారు. వారి ప్రయత్నం ఫలించి శిశువు 1.740 కిలోలకు చేరింది. పూర్తిగా కోలుకోవడంతో శుక్రవారం డిశ్చార్జి చేశారు. ఆసుపత్రి పర్యవేక్షకురాలు నాగశివజ్యోతి, ఆర్‌ఎంవో శ్యామల వైద్యులను అభినందించారు.

సూపరింటెండెంటు నాగశివజ్యోతి, వైద్యులతో తల్లి, పసికందు

అడవులపై ఆక్రమణల నీడ

– న్యూస్‌టుడే, అయ్యన్నపేట, బాడంగి, గజపతినగరం

ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 214.10 హెక్టార్ల భూమి ఆక్రమణలను గుర్తించారు. అదేదో ప్రైవేటు భూమి కాదు.. అటవీశాఖ పరిధిలో ఉన్నా.. కొందరు యథేచ్ఛగా పాగా వేశారు.. వేల మొక్కలు నాటారు.. హద్దులు చెరిపేశారు.. కొన్నేళ్లుగా జరుగుతున్న ఈ తంతుకు ఎట్టకేలకు అటవీ అధికారులు అడ్డుకట్ట వేశారు. డీఎఫ్‌వో ఆర్.కొండలరావు ఆధ్వర్యంలో గురువారం క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు.

కొండూరులో అటవీ భూములను పరిశీలిస్తున్న డీఎఫ్‌వో కొండలరావు తదితరులు

45 వేల చెట్లు..

భూముల ఆక్రమణతో పాటు విస్తారంగా వ్యవసాయం చేసి ఫలసాయం పొందారని అధికారులు పేర్కొన్నారు. సుమారు 45,700 చెట్లు గుర్తించామన్నారు. మామిడి, జీడిమామిడి, జామ, వేప, ఎర్రచందనం, ఆకేషియా తదితర రకాలున్నట్లు చెప్పారు. వీటిని త్వరలోనే వేలం వేయనున్నారు.

అక్కడే ఎక్కువ..

బాడంగి మండల పరిధిలో వేల ఎకరాల్లో అటవీ భూములు విస్తరించాయి. కొన్నేళ్లుగా సమీప గ్రామాల వారు, కొండల బయట వ్యక్తులు, భూస్వాములు ఆక్రమించి తిష్ట వేశారు. ఎకరా.. ఎకరా కలుపుకొంటూ ఏకంగా 212.06 హెక్టార్ల మేర ఆక్రమించేశారు. ఇదంతా కంపార్టుమెంటు నంబరు 165 పరిధిలోనే ఉండడం గమనార్హం. ఆకులకట్టకు చెందిన 9 మంది, రామచంద్రాపురంలో ఆరుగులు, బ్రాహ్మణవలసలో నలుగురు, కోడూరులో 12 మందికి నోటీసులు ఇచ్చారు. గతంలోనూ రెండు సార్లు హెచ్చరించారు. అయినా స్పందన లేకపోవడంతో బీట్ అధికారి ఆధ్వర్యంలో ఆక్రమణలను గుర్తించి, స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు.

ఆ రెండు ప్రాంతాల్లోనూ..

పూసపాటిరేగ మండలం కుమిలి, కోనాడ రిజర్వు ప్రాంతాల్లో సుమారు 2.4 హెక్టార్ల ఆక్రమణలను గుర్తించారు. కుమిలి రిజర్వ్‌లోని పెదబత్తివలస గ్రామానికి చెందిన వ్యక్తి కొబ్బరి, మామిడి చెట్లు వేశారు. కోనాడ రిజర్వ్‌లో 36 మంది తోటలు పెంచుతున్నారు. ఇప్పటికే స్వాధీనం చేసుకున్నట్లు డీఎఫ్‌వో వెల్లడించారు.

కఠిన చర్యలు తప్పవు..

అటవీ భూముల ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎఫ్‌వో కొండలరావు, జిల్లా రేంజ్ అధికారి రామ్‌నరేష్ హెచ్చరించారు. మొక్కల పెంపకం, భవనాల నిర్మాణం, ఆనిమల్ కార్యకలాపాల్లో పాల్గొన్నా.. పర్యావరణానికి విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే కేసులు పెడతామన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయాలనుకుంటే 94408 10038, 94408 10201 నంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

లక్షలు వెచ్చించారు.. గాలికొదిలేశారు

గుమ్మలక్ష్మీపురం మండలంలోని జేకే పాడులో ఉన్న ఐటీడీఏ అడ్వెంచర్ పార్కు అభివృద్ధి చేసేందుకు రూ.30 లక్షల వ్యయంతో ఏడాది క్రితం ఇక్కడ వ్యాపార సముదాయాలు, క్యాంటీన్, మరుగుదొడ్లు నిర్మించారు. కానీ నిర్వహణను మాత్రం గాలికొదిలేశారు. దీంతో ఇక్కడి పరిసరాలలో పనికిరాని మొక్కలు పెరిగి అధ్వానంగా తయారయ్యింది. ఇక్కడ ఏర్పాటుచేసిన పరికరాలు తోటపల్లి పార్కుకు తరలించారు. దీంతో పర్యాటకులు సందడి కరవైంది. అభివృద్ధిపై దృష్టి సారిస్తే గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని గిరిజన సంఘాల నాయకులు అంటున్నారు. ఐటీడీఏ అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టనున్నట్లు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. – న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

రథసప్తమి ఏర్పాట్లపై సమీక్ష

కొమరాడ, న్యూస్‌టుడే: రథసప్తమి సందర్భంగా మండలంలోని సూర్యపీఠం వద్ద చేపడుతున్న ఏర్పాట్లను సీఐ రంగనాథం పీఠాధిపతి వేమకోటి నరహర శాస్త్రితో కలిసి శుక్రవారం పరిశీలించారు. భక్తులు రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు ఉండాలని, క్యూలైన్లో తోపులాటలు జరగకుండా బందోబస్తును ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. భక్తులు తాగునీటికి ఇబ్బందిపడకుండా అందుబాటులో ఉంచాలన్నారు. ప్రసాదం పంపిణీ సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఎస్సై జగదీష్‌నాయుడు ఉన్నారు.

రీసర్వేతో రైతుల సమస్యలు తొలగుతాయి

కొమరాడ, న్యూస్‌టుడే: భూముల రీసర్వేతో రైతుల సమస్యలు తొలగుతాయని జిల్లా సర్వే భూ రికార్డుల అధికారి ఎం.శ్రీనివాసరావు అన్నారు. కొమరాడ గ్రామ రెవెన్యూలో జరుగుతున్న రీసర్వేను శుక్రవారం పరిశీలించారు. రైతుల సమక్షంలోనే కొలతలు, హద్దులు వేయాలని సిబ్బందికి సూచించారు. హక్కుదారునికి సంబంధించిన పత్రాలు విధిగా పరిశీలించాలన్నారు. వివాదాలకు తావు లేకుండా సర్వే చేపట్టాలన్నారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి ఎ.మన్మథరావు, తహసీల్దారు సత్యనారాయణ, మండల సర్వేయరు ఎస్.వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వినిపించుకోం.. వరే వేస్తాం..!

నష్టపోతారని చెబుతున్నా పట్టించుకోని రైతులు

భగీరథపురం సమీపంలో వరి నాట్లు వేసేందుకు సిద్ధం చేసిన పొలాలు

– న్యూస్‌టుడే, హిరమండలం

ఓ వైపు వంశధార నదీ పరివాహక ప్రాంతాల్లో కరకట్టలు నిర్మించేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. మరోవైపు అన్నదాతలు వరి నాట్లు వేయడంలో తలమునకలై ఉన్నారు. ఎడమ ప్రధాన కాలువ పరిధిలో ఈ ఏడాది రబీలో వరి సాగు చేయొద్దని అధికారులు, ప్రజాప్రతినిధులు పదేపదే చెప్పినా రైతులు వినిపించుకోకుండా ముందుకు సాగుతున్నారు.

వంశధార ఎడమ కాలువ పరిధిలోని 13 మండలాల్లో 50 వేల ఎకరాల్లో వరి సాగుకు రైతులు సిద్ధమయ్యారు. మరో 20 వేల ఎకరాల్లో మొక్కజొన్న, వేరుశనగ సాగు చేస్తున్నారు. ప్రస్తుతం గొట్టబ్యారేజీ వద్ద 36 మీటర్ల నీరు నిల్వ ఉంది. కరకట్టలు ప్రమాదకరంగా ఉన్న తుంగతంపర, కొండరాగోలు, గులుమూరు తదితర గ్రామాల వద్ద పనులు చేయాలంటే కచ్చితంగా ఆ నీటిని దిగువకు విడిచిపెట్టి బ్యారేజీని ఖాళీ చేయాలి. ఇదేమీ పట్టించుకోకుండా చాలా మంది ఆయకట్టు రైతులు నాట్లు వేస్తున్నారు.

ప్రస్తుతం వరికి ఎకరాకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు పెట్టుబడి పెడుతున్నారు. బ్యారేజీ నుంచి నీరు విడిచిపెడితే పంటలకు నీటి తడి అందక ఎండిపోయే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు.

విషయాన్ని గుర్తించాలి..

ప్రభుత్వం ఈ ఏడాది ఎలాగైనా కరకట్టల పనులు చేయాలనే కృత నిశ్చయంతో ఉంది. ఇప్పటికే గొట్టాబ్యారేజీ నుంచి తుంగతంపర వైపు పొదల తొలగింపు పనులు మొదలయ్యాయి. కరకట్టల పనులు పూర్తిస్థాయిలో జరగాలంటే బ్యారేజీ వద్ద నీరు దిగువకు విడిచిపెట్టాలి. రైతులు రబీలో వరి వేయొద్దని చెప్పిన విషయాన్ని గుర్తించాలి. పట్టించుకోకపోతే పెట్టుబడులు నష్టపోయే అవకాశం ఉంది. - సుధాకరరావు, ఎస్‌ఈ, వంశధార సర్కిల్, శ్రీకాకుళం

కరి.. ఇక రా మరి

ప్రస్తుత పరిస్థితి ఇదీ..
- ★ దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయి
- ★ సోలార్ కంచె కింద మూడు పిల్లర్లు వేయాలి
- ★ షెడ్లు దాదాపు అందుబాటులోకి వచ్చాయి. రంగులు వేయడం వంటి తుది పనులు చేయాలి

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో ఏనుగుల సమస్యను అధిగమించేందుకు.. వాటిని సురక్షిత ప్రాంతానికి తరలించడమే సరైన మార్గమని అధికారులు నిర్ణయించారు. దీని కోసం 2017-18లోనే మక్కువలోని జంతి కొండ ప్రాంతాన్ని అనువైనదిగా గుర్తించి, అక్కడికి తరలించే ఏర్పాట్లు చేయాలని ప్రతిపాదించింది. అయితే అప్పట్లో స్థానికంగా ఎదురైన అవాంతరాలతో అది గమించలేక మిన్నకుండిపోయారు. తాజాగా సీతానగరం మండలం గుచ్చిమి దగ్గరకు తరలించి, సంరక్షించే దిశగా చర్యలు చేపట్టారు.

గుచ్చిమిలో ఏర్పాటు చేసిన క్రాల్

నెలాఖరుకు సంరక్షణ కేంద్రం సిద్ధం?

దీనికోసం రూ.3 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నెలాఖరుకు ప్రారంభించాలని భావిస్తున్నారు.

ఏ పనులు చేయాలంటే..

● కరిరాజులు బయటకు రాకుండా ఉండేందుకు 'ఎలిఫెంట్ ప్రూఫ్ ట్రెంచ్'ను గుచ్చిమి రిజర్వు అటవీ ప్రాంతం చుట్టూ తవ్వాలి. సుమారు అయిదు కిలోమీటర్ల పొడవున కందకాల ఏర్పాటుకు రూ.24.18 లక్షలతో ప్రతిపాదించారు.

గజరాజులను అదుపులోకి తీసుకొచ్చేందుకు వీలుగా 'క్రాల్'లో ఉంచాలి. వాటిని ముందుగానే ఇక్కడకు తీసుకురావాలి. ఈమేరకు ప్రత్యేక మార్గం అవసరం. ఎంతమేరకు అక్కడకు చేరుతాయో చూడాల్సిందే.

స్థలం కోసం ప్రతిపాదన

ఏనుగుల సంరక్షణ కేంద్రాన్ని సిద్ధం చేశాం. చిన్నచిన్న పనులే మిగిలి ఉన్నాయి. అప్రోచ్ రోడ్డు వేయాలి. దీనిపై రెవెన్యూ శాఖకు స్థలం కోసం ప్రతిపాదనలు పంపించాం. గజరాజులను తీసుకువచ్చి, ఇక్కడ ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. – జీవీపీ.ప్రసూన, డీఎఫ్‌వో

ఇవెప్పుడు చేస్తారో?

★ సంరక్షణ కేంద్రంలో విద్యుత్తు శాఖ అయిదు స్తంభాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. డబ్బులు కూడా చెల్లించారు.

★ ఈ కేంద్రానికి చేరుకునేందుకు బిలక పాలెం - రాయగడ రోడ్డు (అప్పయ్యపేట) నుంచి గుచ్చిమి రిజర్వు అటవీ ప్రాంతానికి కిలోమీటరు పొడవున అప్రోచ్ రోడ్డు వేయాల్సి ఉంది.

● బోరు బావులు, సోలార్ పంప్ సెట్, పైప్ లైన్లు, ట్యాంకు, ఇసుక స్నానాల నిర్మాణానికి రూ.15 లక్షలు

● క్రాల్ కమ్ షెడ్డు నిర్మాణానికి రూ.7.97 లక్షలు

● సంరక్షణ ప్రాంతాన్ని బాగు చేయడానికి రూ.1.40 లక్షలు

● మూడు పెర్క్యులేషను ట్యాంకుల తవ్వకానికి రూ.2.86 లక్షలు ఖర్చు చేయాలని నిర్ణయించారు

బారువ నారుమడికి జవసత్వాలు..!

రూ.40 లక్షలతో అభివృద్ధికి కార్యాచరణ

న్యూస్‌టుడే, సోంపేట

మూడు దశాబ్దాల కిందట ఉత్తరాంధ్ర కొబ్బరి సాగు విస్తరణలో ప్రధాన పాత్ర పోషించిన బారువ నారుమడి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. తిత్లీ తుపాను సమయంలో ప్రహరీ, ఇతర నిర్మాణాలు దెబ్బతిన్నప్పటికీ మరమ్మతులు చేపట్టలేదు. వాటిని పునరుద్ధరించడానికి కూటమి ప్రభుత్వం రూ.40 లక్షలు మంజూరు చేయడంతో కొత్తరూపు సంతరించుకోనుంది.

తిత్లీ తుపాను సమయంలో ధ్వంసమైన బారువ నారుమడి ప్రహరీ

ఇదీ పరిస్థితి

● సోంపేట మండలం బారువలో కొబ్బరి నారుమడి సుమారు 7 ఎకరాల్లో ఉంది. ఇక్కడ కొబ్బరి మొక్కలు పెంచడానికి అనువైన పరిస్థితులున్నాయి. ఏటా 1.5 లక్షలకు పైగా ఉత్పత్తి చేస్తున్నారు. వాటిని నిర్ణీత మొత్తానికి రైతులకు విక్రయిస్తున్నారు.

● తిత్లీ తుపాను సమయంలో నారుమడికి భారీగా నష్టం వాటిల్లింది. వైకాపా పాలనలో దీని అభివృద్ధికి చర్యలు తీసుకోకపోవడంతో ఇబ్బందులు నెలకొన్నాయి. అరకొర వసతులతో ఇక్కడ ఉత్పత్తి చేసిన కొబ్బరి మొక్కల్ని రైతులు సద్వినియోగం చేసుకుని తోటల పునరుద్ధరణకు ముందుకొచ్చారు.

● ఉద్యానాధికారి, విస్తరణాధికారి పోస్టులు భర్తీ చేశారు. ఇక్కడి మొక్కలకు మంచి గిరాకీ ఉంది. విస్తీర్ణం మేరకు దశల వారీగా ఉత్పత్తి పెంచుతున్నారు. ఆరేళ్ల కిందట లక్ష మొక్కలు పెంచగా ఈ ఏడాది 2.5 లక్షలు ఉత్పత్తి చేశారు. సముద్ర తీరానికి అర కి.మీ. దూరంలో ఉండటంతో పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు.

● కూటమి ప్రభుత్వం ఏర్పడగానే రెండు బోర్లు అందుబాటులోకి తెచ్చింది. విద్యుత్తు సౌకర్యం పునరుద్ధరించింది. ఇతర వసతులు సమకూర్చడంతో మొక్కలు పెంచడానికి ఇబ్బందులు తప్పాయి.

● తిత్లీ తుపాను సమయంలో ప్రహరీ దెబ్బతినడంతో పశువులు తోటలోకి ప్రవేశిస్తున్నాయి. నారు పెంచడానికి నీటి గుంతలు అభివృద్ధి చేయాలి. అంతర్గత రహదారులు, ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. శిథిలమైన మూడు వసతిగృహాలు, దెబ్బతిన్న ఇతర నిర్మాణాలు తొలగించి నారుమడిని సుందరంగా తీర్చిదిద్దాలి.

● ఇప్పటి వరకు మొక్కలు పెంచడం, వాటిని రైతులకు అమ్మడం వరకే ఇక్కడ కార్యకలాపాలు సాగుతున్నాయి. గతంలో మాదిరిగా అధికారులు ఇక్కడ ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. వన భోజనాలు నిర్వహించుకోవడానికి వసతులు కల్పిస్తే బీచ్‌కు వచ్చే సందర్శకులు పిక్నిక్ స్పాట్‌గా వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుంది.

సుందరీకరణకు చర్యలు తీసుకుంటాం

బారువ నారుమడి సుందరీకరణ, అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం రూ.40 లక్షలు మంజూరు చేసింది. త్వరలో పనులు చేపట్టేలా కార్యాచరణ రూపొందిస్తాం. ప్రహరీ నిర్మాణం, అంతర్గత రహదారుల అభివృద్ధి, ఇతర పనులు త్వరలో ప్రారంభమవుతాయి. తిత్లీ తర్వాత ఇప్పటి వరకు మొక్కలు విక్రయించడం ద్వారా ప్రభుత్వానికి రూ.5 కోట్ల మేర ఆదాయం సమకూరింది. ఏటా 2.5 లక్షల మొక్కలు రైతులకు అందజేసేలా ప్రణాళిక సిద్ధం చేశాం. – రత్నాల వరప్రసాద్, జిల్లా ఉద్యాన శాఖాధికారి, శ్రీకాకుళం

బీమా కుటుంబానికి రక్షణ

వీరఘట్టం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు ప్రమాద బీమా పాలసీ తీసుకుంటే కుటుంబానికి రక్షణ కలుగుతుందని ఎస్‌బీఐ బొబ్బిలి ప్రాంతీయ కార్యాలయం చీఫ్ మేనేజర్ కె.విజయకుమార్ అన్నారు. వీరఘట్టం మండలం బిటివాడ గ్రామంలో ప్రమాదవశాత్తు పి.సంపతిరావు ఇటీవల మరణించారు. ఆయన భార్య పార్వతీకి రూ.40లక్షల బీమా పరిహారాన్ని మంజూరు చేస్తూ నమూనా చెక్కును శుక్రవారం స్థానిక బ్యాంకు కార్యాలయంలో అందజేశారు. కేవలం రూ10,700 ప్రీమియం చెల్లించి ప్రమాదవశాత్తు మరణించాడని చెప్పారు. దీంతో ప్రమాద బీమా మంజూరు చేశామని తెలిపారు. సీవీఈ మేనేజర్ షరీఫ్, స్థానిక బ్యాంకు మేనేజర్ కె.అల్లెనబాబు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి బీమా నమూనా చెక్కును అందజేస్తున్న బ్యాంకు అధికారులు

సొంత నిధులతో.. సుందరంగా తీర్చిదిద్ది

గుమ్మలక్ష్మీపురం మండల పరిషత్తు కార్యాలయం పక్కన ఉన్న అంబేడ్కర్ విగ్రహం ఆవరణలో అపారిశుద్ధ్యం నెలకొనడంతో అధ్వానంగా ఉండేది. దీనిని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ఎంపీడీవో ఐవీ లక్ష్మీ తన సొంత నిధులు రూ.35వేలు వెచ్చించి విగ్రహం చుట్టూ ఫైబర్ కంచె ఏర్పాటుచేసి, మొక్కలు నాటించారు. పలువురు ఈమెకు అభినందనలు తెలిపారు. – న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

సాగు చేసిన పంటలను ఈ-క్రాప్‌లో నమోదు చేయాలి

భామిని, న్యూస్‌టుడే: రైతులు సాగు చేసిన ప్రతి పంటను ఈ-క్రాప్‌లో నమోదుకి తీసుకురావాలని జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భామినిలో గోదాంని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆహార ధాన్యాల నిల్వను భౌతికంగా పరిశీలించి స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేసి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం పాడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, గోదాం బయట ఉన్న నిల్వను క్యూఆర్ కోడ్ వేసి భద్ర పర్చాలన్నారు. పలు వివరాలను అడిగి తెలుసుకొని, వివిధ అంశాలను సూచించారు. వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి సలహాలు, సూచనలు చేయాలన్నారు.

అనుమతులు కొంత.. తవ్వకాలు కొండంత..!

ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా మట్టి, కంకర దోపిడీ

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

జిల్లాలో మట్టి, కంకర తవ్వకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. భూగర్భ గనులు, రెవెన్యూశాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో దందా 'మూడు పువ్వులు.. ఆరు కాయలు' మాదిరిగా సాగుతోంది. కొండలు, గుట్టలు కళ్లెదుటే కరిగిపోతున్నా పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. అనుమతులకు మించి తవ్వకాలు చేపడుతున్నా అధికారులు కన్నెత్తి చూడట్లేదు. సామాన్యులు అడ్డుకుంటున్నా అక్రమార్కులు లెక్క చేయట్లేదు.


కంకర తవ్వకాలతో కరిగిపోతున్న బెండికొండ

వజ్రపుకొత్తూరు, నందిగాం మండలాల పరిధి బెండిగేటు-నారాయణపురం మధ్య ప్రభుత్వ భూముల్లో కంకర, మట్టి తవ్వేస్తున్నారు. పూడిలంక రహదారి పనులకు బెండికొండపై కంకర తవ్వకాలకు కొంత అనుమతి ఉంది. దాన్ని ఆసరాగా తీసుకుని అక్రమార్కులు సిండికేటుగా మారి ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపడుతున్నారు. రహదారి పనులు పూర్తయినా కంకర తరలించుకుపోతున్నారు. బెండికొండను ఆనుకుని అటవీ భూములున్నాయి. సర్వే నంబరు 1లోని ఈ కొండ చుట్టూ పొక్లెయిన్లతో తవ్వేసి.. రాత్రి వేళ తరలిస్తున్నారు. పీఎంపురం, కొండవూరు, ఉంద్రుకుడియ, తాడివాడ ప్రాంతాల్లోని కొండల్ని సైతం పిండి చేస్తున్నారు.

వాటినీ వదలట్లేదు..

కవిటి అగ్రహారం వద్ద ప్రైవేట్ వ్యక్తులు సుమారు 40 ఎకరాల భూమి కొనుగోలు చేసి 10 ఏళ్ల కిందట లేఅవుట్ వేసి.. స్థలాలు అమ్మేశారు. ఇందులో అక్రమాలు జరగడంతో అప్పటి నుంచి ఆ భూమి కోర్టు పరిధిలో ఉంది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో పొక్లెయిన్లతో భారీ ఎత్తున మట్టి తవ్వేస్తున్నారు. ఫలితంగా భారీ గుంతలు ఏర్పడటంతో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తహసీల్దార్ సీతారామయ్యను 'న్యూస్‌టుడే' సంప్రదించగా బెండికొండ పరిధిలో తవ్వకాలపై దృష్టిసారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

(c) eenadu

డీఎంకే సంకెళ్ల నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పిస్తాం

- తమిళనాడులో ఎన్డీయే గెలుపు అత్యవసరం
- మధురాంతకం ఎన్డీయే సభలో ప్రధాని మోదీ

ఈనాడు-చెన్నై, న్యూస్‌టుడే-మామల్లపురం

'ప్రపంచదేశాల ప్రేమను భారత్ సాధిస్తోంది. ఎన్డీయే కారణంగానే ఇది సాధ్యమవుతోంది. ఈ క్రమంలో తమిళనాడులోనూ ఎన్డీయే రావడం అత్యవసరం. అప్పుడే ఇక్కడ మరిన్ని నిధులిచ్చేందుకు సులువవుతుంద'ని రాష్ట్ర ఓటర్లను ఉద్దేశించి ప్రధాని మోదీ తెలిపారు. కేరళ పర్యటన ముగించుని శుక్రవారం మధ్యాహ్నం చెన్నైకి విమానం ద్వారా వచ్చిన ఆయన ప్రత్యేక హెలికాప్టర్‌లో మధురాంతకం చేరుకున్నారు. భారీగా తరలొచ్చిన ఎన్డీయే కూటమి శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. మార్పునకు సిద్ధంగా ఉన్నట్లు ఈ సభ నుంచి గట్టి సందేశం తమిళనాడుకు, దేశానికి ఇస్తున్నారని అభివర్ణించారు. ప్రతి ఒక్కరూ డీఎంకే అవినీతి నుంచి విముక్తి కావాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ఆ పిల్లలకు లేఖ రాస్తా..

సభలో భరతమాత, ప్రధాని చిత్రాలను చూపిన చిన్నారుల్ని మోదీ అభినందించారు. ఆ చిత్రాలను తనవరకు వచ్చేలా చేయాలని భద్రతా సిబ్బందిని కోరారు. ఆ చిత్రాలు ఇచ్చిన పిల్లలకు తాను స్వయంగా లేఖ రాస్తానని వివరించారు.

కాశీలోనూ తమిళం మాట్లాడుతున్నారు

తమిళనాడు అంటే సంఘకాలం సాహిత్యం, సైన్స్, ఆలయాలు, సాంకేతికత, సంప్రదాయాలని.. ఇవి భారత గౌరవాన్ని పెంచాయని చెప్పారు. వికసిత భారత్‌లో రాష్ట్రం పాత్ర ఎంతో ఉందని చెప్పారు. అలాంటి రాష్ట్రాన్ని డీఎంకే సంకెళ్ల నుంచి విముక్తి కల్పిస్తామని హామీ ఇచ్చారు. తమిళనాడు వికసితమైతే దేశం వికసితమవుతుందని తెలిపారు. విదేశీ అతిథులకు తిరుక్కురళ్ బహుమానాలు ఇచ్చి ఇక్కడి సంస్కృతిని ప్రపంచానికి చాటుతున్నామని వివరించారు. కాశీ తమిళ్ సంగమం ద్వారా కాశీలోని పిల్లలు సైతం తమిళంలో మాట్లాడుతున్నారని, అక్కడి ఎంపీనైనందుకు తనకు గర్వంగా ఉందని చెప్పారు.

అన్నాడీఎంకే, ఇతర పార్టీ కార్యకర్తల ఉత్సాహం

అభివాదం చేస్తున్న మోదీ

ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాం

గత 11ఏళ్లలో కేంద్ర ఎన్డీయే ప్రభుత్వం అద్భుతంగా పనిచేసిందని, రూ.3లక్షల కోట్లను రాష్ట్రానికి ఇచ్చిందని మోదీ వివరించారు. కాంగ్రెస్, డీఎంకే కూటమి ప్రభుత్వం కంటే 3 రెట్లు ఎక్కువగా నిధులిచ్చామని, రైల్వే బడ్జెట్ విషయానికొస్తే 7రెట్లు పెంచామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 80 రైల్వేస్టేషన్లు ఆధునికీకరిస్తున్నట్లు వెల్లడిచారు. రాష్ట్రానికి బలం రైతులు, మత్స్యకారులేనని చెబుతూ.. వారికి మద్దతుగా తమిళనాడు రైతులకు 12,700కోట్లు, పీఎం మత్స్యసంపద యోజన కింద 50వేల కిసాన్ క్రెడిట్‌కార్డులిచ్చామని వివరించారు. ఇక్కడి ప్రజలకు రూ. 6కోట్లు ముద్ర రుణాలిచ్చినట్లు గుర్తుచేశారు. తమ ప్రభుత్వం వస్తే ఇక్కడి ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మెడికల్ డివైజ్‌ల ఉత్పత్తుల్ని పెంచుతామని తెలిపారు. ప్రతి ఇంట్లో కుళాయినీరు వచ్చేలా చూస్తామన్నారు.

ముఖ్యనేతల ప్రసంగాలు..

రాష్ట్రంలో ప్రభుత్వం మార్పు కోసమే ఎడప్పాడి, మోదీ చేతులు కలిపారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ అన్నారు. పురట్చి భారతం అధ్యక్షుడు, ఎమ్మెల్యే జగన్‌మూర్తి మాట్లాడుతూ.. నిన్నటిదాకా అన్నాడీఎంకేనే లేదని చెప్పిన వారు ఇప్పుడు మోదీ బహిరంగ సభను చూసి హడలెత్తిపోతారన్నారు. టీఎంసీ అధ్యక్షులు జీకే వాసనన్ మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని, అందుకు మనమంతా ఒక్కటై ఎన్నికల్లో డీఎంకేను ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఎడప్పాడి పళనిసామి ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. పుదియ నీది కట్చి అధ్యక్షుడు ఎ.సి.షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

చెన్నై విమానాశ్రయంలో మోదీకి స్వాగతం పలుకుతున్న రాష్ట్ర మంత్రి అన్బరసన్, చిత్రంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి

ప్రధాని మోదీకి ఆయన తల్లి తిలకం దిద్దుతున్నట్లు వేసిన చిత్రాన్ని చూపుతున్న విద్యార్థినులు ◆ వేదికపై చేతులు కలిపి అభివాదం చేస్తున్న మోదీ, కూటమి పార్టీల నేతలు

అన్ని శాఖల్లోనూ అవినీతి: ఎడప్పాడి

డీఎంకే ప్రభుత్వంలో అవినీతి జరగని శాఖే లేదని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ఆరోపించారు. కుటుంబ మనుగడ కోసం ప్రజల్ని దోపిడీ చేయడం న్యాయమా అని ప్రశ్నించారు. ఎలాంటి అర్హత లేని ఉదయనిధిని ఎమ్మెల్యేఆ చేసి, తర్వాత ఉప ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టారని చెప్పారు. డీఎంకేకు ఇవి చివరి ఎన్నికలని, కుటుంబ పాలనకు ముగింపు తప్పదన్నారు. ఎంజీఆర్, జయలలిత కలలను నెరవేర్చుతామని, 210 నియోజకవర్గాల్లో ఎన్డీయే కూటమి విజయం ఖాయమన్నారు.

రాష్ట్రం కోసం కలిశాం: టీటీవీ దినకరన్

రాష్ట్రంలో ప్రభుత్వ మార్పిడి జరిపి, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికే ప్రధాని మోదీ వద్దకు ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ తెలిపారు. తాము జయలలిత కార్యకర్తలమని, ఎంజీఆర్ వారసులమని చెప్పారు. తమ మధ్య తగాదాలు, వివాదాలుండటం నిజమేనని, రాష్ట్ర ప్రయోజనాల కోసం కోపాన్ని పక్కనపెట్టి ప్రధాని ఆహ్వానం మేరకు ఎన్డీయేలోకి వచ్చామన్నారు.

ముఖ్యమంత్రి ఎడప్పాడే: అన్బుమణి

మరో రెండునెలల్లో ప్రభుత్వ మార్పిడి తప్పదని, ముఖ్యమంత్రిగా ఎడప్పాడి పళనిసామి బాధ్యతలు స్వీకరిస్తారని పీఎంకే నేత అన్బుమణి రామదాస్ అన్నారు. ప్రజలు తమ ఓటుతో డీఎంకేను ఇంటికి సాగనంపాలని కోరారు. ఎన్డీయే ప్రభుత్వంతోనే రాష్ట్రానికి మంచి రోజులొస్తాయని ఆయన చెప్పారు.

ఆల్ ఇండియా ఆజాద్ హింద్ ఫౌజ్ అసోసియేషన్ తరపున పాడియనల్లూర్‌లోని నేతాజీ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులు, ఐఎన్ఏ కుటుంబ సభ్యులకు పురస్కారాలు ప్రదానం చేసి సత్కరించారు. - న్యూస్‌టుడే, చెన్నై

తిరుపరంకుండ్రం ఆలయాన్ని పురావస్తుశాఖ ఆధీనంలోకి తీసుకోవాలి

- సుప్రీంకోర్టులో పిటిషన్

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరుప్పరంకుండ్రం సుబ్రహ్మణ్యస్వామి ఆలయాన్ని భారత పురావస్తు శాఖ ఆధీనంలోకి తీసుకోవాలని దాఖలైన పిటిషన్‌పై జవాబివ్వాలని తమిళనాడు, కేంద్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. సుప్రీంకోర్టులో మదురైకి చెందిన హిందూ ధర్మ పరిషత్ దాఖలు చేసిన పిటిషన్‌లో.. ఆలయాన్ని భారత పురావస్తు శాఖ ఆధీనంలోకి తీసుకోవాలని, కొండపై ఉన్న దీపస్తంభంలో నిత్యం 24 గంటలూ వెలిగేలా దీపం ఏర్పాటు చేయాలని కోరారు. విచారణ జరిపిన సుప్రీంకోర్టు ప్రభుత్వాలు జవాబివ్వాలని నోటీసులు జారీ చేసింది.

షటిల్ ఆడుతున్న ఉప ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నైలో మెట్రోస్ పార్కు ప్రారంభం

సైదాపేట, న్యూస్‌టుడే: చెన్నై నందనంలోని మెట్రో రైలు ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో మెట్రోస్ పార్కు, క్రీడా మైదానాలను ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ శుక్రవారం ప్రారంభించారు. మొత్తం 3,750 చదరపు మీటర్ల విస్తీర్ణంలో చెన్నై మెట్రో రైలు సంస్థ తరఫున రూ.3.50 కోట్లతో వాటిని ఏర్పాటు చేశారు. అందులో మూడు బ్యాడ్మింటన్, రెండు పికిల్‌బాల్ మైదానాలు, వ్యాయామశాల ఉన్నాయి. పార్కులో పలు వసతులు కల్పించారు. ఉదయం 5 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటలకు వరకు పార్కు, క్రీడా మైదానాలను ప్రజలు ఉపయోగించుకోవచ్చు. ప్రారంభోత్సవంలో మేయర్ ప్రియ, ఎమ్మెల్యే వేలు, స్థానిక సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చెన్నై కామరాజర్ సాలైలోని శ్రామికుల విగ్రహం వద్ద శుక్రవారం నిర్వహించిన తుది పూర్వాభినయం – ప్యారిస్, న్యూస్‌టుడే

రాష్ట్ర అభివృద్ధిపై కేంద్రం సవతితల్లి ప్రేమ

- పలు పథకాలకు నిధులు మంజూరు చేయలేదు
- శాసనసభలో ముఖ్యమంత్రి స్టాలిన్ వెల్లడి

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతోందని, పలు పథకాలకు నిధులు మంజూరు చేయలేదని ముఖ్యమంత్రి స్టాలిన్ ఆరోపించారు. శాసనసభ శుక్రవారం ఉదయం 3వ రోజుగా సమావేశమైంది. జమ్మూకశ్మీర్‌లో వాహన ప్రమాదంలో మరణించిన సైనికులకు సంతాపంగా తీర్మానం చేశారు.

- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంపై ప్రభుత్వ ప్రత్యేక తీర్మానాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టి మాట్లాడారు. తమిళనాడులో మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న గ్రామీణుల జీవనాధారాన్ని, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసేలా ఉపాధిహామీ పథకానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని తీసుకొచ్చిందన్నారు.
- కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలు ఐకానిక్ పథకాలను అమలు చేయడంలో తమిళనాడు పనితీరు భేషుగ్గా ఉన్నా రాష్ట్రాన్ని వంచించడమే కేంద్రం లక్ష్యంగా చేసుకుందని విమర్శించారు.
- కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల్లో పనుల పురోభివృద్ధికి అనువుగా నిధులను మంజూరు చేయకుండా ఉద్దేశపూరితంగానే జాప్యం చేస్తోందని పేర్కొన్నారు.
- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రూ. 2,1013 కోట్లు, జల్‌జీవన్ ప్రాజెక్టులో రూ. 3,112 కోట్లు, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రూ. 516 కోట్లు ఇంకా మంజూరు చేయలేదని తెలిపారు. ఈ కారణంగా రాష్ట్రంలోని గ్రామీణ ప్రజలు, రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. వీబీ జీ రామ్ జీ పేరిట పథకం ప్రజల అవసరాలకు అనుగుణంగా లేదన్నారు. ఈ విషయమై డిసెంబరు 18న ప్రధానికి లేఖ కూడా రాశానన్నారు. ఈ పథకం కింద ఉపాధి అవకాశాలను హక్కుగా కాకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే ఉద్దేశ కేటాయింపు మేరకు కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

ప్రభుత్వ ప్రత్యేక తీర్మానంలో.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం 2025 మేరకు గ్రామీణ ప్రజలకు ఉపాధి హక్కును నెలకొల్పాలని, ప్రజల ఉపాధి అవసరాల మేరకు పథకానికి రాష్ట్ర కార్యాచరణ నైపుణ్యం ఆధారంగా నిధులు కేటాయించడాన్ని నిర్ధారించాలని, రాష్ట్రాల కేటాయింపులను, ఉపాధి అవసరాలు మేరకు విధానాలను రాష్ట్ర ప్రభుత్వమే రూపొందించుకోవడానికి అనుమతి

తీర్మానంలోని అంశాలు..

ఇవ్వాలని, కొత్త పథకంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక భాగస్వామ్యాన్ని పాత పథకం తరహాలో సవరించాలని, ముపటిలాగానే మహాత్మాగాంధీ పేరుతోనే పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ తీర్మానంపై సభ్యులు ఈ.ఆర్. ఈశ్వరన్, జవాహిరుల్లా, చిన్నప్ప, మారిముత్తు, చిన్నదురై, బాబు, జీకే మణి, సెల్వ పెరుంతగై, ప్రతిపక్ష ఉపనేత తదితరులు అభిప్రాయాలు వెల్లడించారు. ప్రతిపక్ష ఉపనేత వెల్లడించిన అభిప్రాయాలను ప్రధాని మోదీ దృష్టికి ప్రతిపక్ష నేత తీసుకెళ్తారని నమ్ముతున్నట్లు ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ తీర్మానాన్ని సభ్యులు ఏకగ్రీవంగా నెరవేర్చారు. ప్రధాని రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా సందర్భంగా ఎడప్పాడి పళనిసామి సభకు హాజరు కాకపోవడం గమనార్హం.

ఐదేళ్లలో 2 వేల కొత్త వైద్య భవనాలు..

పోళూర్ సభ్యుడు లేవనెత్తిన ప్రశ్నకు మంత్రి మా.సుబ్రమణియన్ సమాధానమిస్తూ... 2002లో రూ.500 వేతనానికి విధుల్లో చేరిన రీప్రొడక్టివ్ ఛైల్డ్ హెల్త్ (ఆర్‌సీహెచ్) సిబ్బంది ప్రస్తుతం రూ.27వేలు వరకు వేతనాలు పొందుతున్నారని తెలిపారు. ఐదేళ్లలో 2వేల కొత్త వైద్య భవనాలను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

ప్రతిపక్షాల నియోజకవర్గాల్లోనూ మినీ స్టేడియాలు

రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలోనూ మినీ స్టేడియాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. తగిన స్థలం సిద్ధంగా ఉన్న 82 నియోజకవర్గాల్లో నిర్మాణాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయగా వాటిలో 8 ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. 35 నియోజకవర్గాల్లోని స్టేడియాలను పునరుద్ధరించినట్లు తెలిపారు. అన్నాడీఎంకేకు చెందిన 62 మంది ఎమ్మెల్యేల్లో 32 మంది నియోజకవర్గాల్లో, భాజపాకు చెందిన నలుగురు ఎమ్మెల్యేల్లో ముగ్గురి నియోజకవర్గాల్లోనూ ఈ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అన్నాడీఎంకే పదేళ్ల హయాంలో క్రీడా వసతులకు రూ.380 కోట్లను కేటాయించగా డీఎంకే ఐదేళ్ల పాలనలో రూ.600 కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు.

77ఏళ్ల ప్రాయం.. 50ఏళ్లుగా పోరాటం

- మద్యపాన నిర్మూలనపై సైకిల్‌పై తిరుగుతూ ప్రచారం
- ఆదర్శంగా నిలుస్తున్న కూత్తన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: సేలం జిల్లా సింగిపురం గ్రామానికి చెందిన కూత్తన్(77) సుమారు 50ఏళ్లుగా మద్యపాన నిర్మూలనపై ప్రచారం చేస్తున్నారు. ఈయనకు భార్య రాజమ్మాల్, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. మద్యం వల్ల కలిగే అనర్థాల గురించి చిన్నతనంలోనే చూసిన కూత్తన్.. మద్యపాన నిర్మూలన అవగాహన ప్రచారంలో పాల్గొంటున్నారు. గాంధీ సిద్ధాంతాలతో ప్రేరణ పొందిన ఆయన తన 20వ ఏట నుంచి మద్యపాన నిర్మూలన కోసం తనవంతు ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రతిరోజు తెల్లవారుజామున తెల్లని దుస్తులు, తలపై గాంధీ కుల్లా, జేబుపై 'మద్యాన్ని నిర్మూలిద్దాం.. ప్రజలను కాపాడుదాం' అనే నినాదం కలిగిన బ్యాడ్జ్‌ని ధరించి ఇంటి నుంచి సైకిల్‌పై బయలుదేరుతారు. ఇలా 50ఏళ్లకుపైగా వందలాది గ్రామాల్లో పర్యటించి అవగాహన ప్రచారం చేశారు.

సైకిల్‌తో కూత్తన్

కూలీ డబ్బులతో కరపత్రాలు

దీని గురించి కూత్తన్ మాట్లాడుతూ... మద్యపానం వల్ల చాలామంది యువకులు తమ ప్రాణాలు, ఆస్తి, ఆనందాన్ని కోల్పోతున్నారు. కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మద్యం వల్ల కలిగే నష్టాలను నేను చూశాను. 20ఏళ్ల ప్రాయం నుంచి పలువురు విద్యావంతులను కలిసి ఆలోచనలు పంచుకుంటున్నాను. వ్యవసాయ కూలీ పనులు చేస్తే వచ్చే డబ్బుతో కరపత్రాలను ముద్రించి పంచుతున్నాను. సాయం కావాలని వచ్చే వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రభుత్వ పింఛన్ ఇప్పించడం తదితర ప్రభుత్వ సంక్షేమ సాయాలు అందేలా చేస్తున్నాను. సింగిపురంలో పెరుమాళ్ కొండ ఆలయానికి రోడ్డు, విద్యుత్ సౌకర్యం కల్పించడానికి కృషి చేశాను. నేను చేస్తున్న ప్రచారానికి వేలాది కుటుంబాలు మారిపోయి ఇప్పుడు మంచిగా జీవిస్తున్నాయి. ఇందుకోసం ఎవరి నుంచీ ఏమీ ఆశించలేదు. నేను చిన్నప్పుడు బడికి వెళ్లలేదు. వయోజన విద్య ద్వారా అభ్యసించాను.

పుదుచ్చేరిలో పుష్ప ప్రదర్శనకు ఏర్పాట్లు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలోని బొటానికల్ గార్డెన్‌లో పుష్ప ప్రదర్శనకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. వ్యవసాయశాఖ తరపున పుష్పాలు, పండ్లు, కూరగాయల ప్రదర్శన 30, 31, ఫిబ్రవరి ఒకటో తేదీన జరగనుంది. 20 రకాల పువ్వుల మొక్కలు, 35వేల రకాల ఇతర మొక్కలు, ఆర్గానిక్ కూరగాయలు, పండ్లు కనువిందు చేయనున్నాయి. 70 స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు.

పువ్వుల మొక్కలు సిద్ధం చేస్తున్న సిబ్బంది

టీవీకేతో కాంగ్రెస్‌లోని ఓ వర్గం చర్చలు: సెంగోట్టైయన్

చెన్నై: తమతో ఎన్నికల పొత్తుకు కాంగ్రెస్‌లోని ఓ వర్గం ఆశిస్తోందని, చర్చలూ జరుపుతోందని టీవీకే ఎగ్జిక్యూటివ్ కమిటీ చీఫ్ కో-ఆర్డినేటరు సెంగోట్టైయన్ వెల్లడించారు. చెన్నైలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. డీఎంకేలో తాను చేరనున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. ఎంజీఆర్, జయలలితను వ్యతిరేకించిన డీఎంకేలో చేరడం ఎన్నటికీ జరగదని తెలిపారు. ఎంజీఆర్, జయలలిత వంటి మంచి నాయకుడిగా విజయ్ ఉండటంతో టీవీకే తనకు ఉత్తమ ఎంపికగా ఉందని పేర్కొన్నారు. కూవత్తూర్ ఘటన సమయంలో తనను ముఖ్యమంత్రి పదవి చేపట్టాలన్న శశికళ అభ్యర్థనను నిరాకరించానని తెలిపారు. అన్నాడీఎంకే చీలికవర్గాలను ఏకం చేసేందుకే అప్పట్లో భాజపాతో మాట్లాడానని, ఆ ప్రయత్నం ఫలించలేదని పేర్కొన్నారు. ఎడప్పాడి పళనిసామిని జయలలితకు పరిచయం చేసింది తానేనని, తన ద్వారా ఎదిగిన వ్యక్తి తనను పార్టీ నుంచి తొలగించడంతో 2 రోజులు నిద్ర లేకుండా కుమిలిపోయానని తెలిపారు. కాంగ్రెస్‌లో రెండు వర్గాలు బయలుదేరాయని, వారు ఏ మార్గంలో పయనిస్తారనే విషయాన్ని అంచనా వేయడం కష్టమని పేర్కొన్నారు. భాజపా-అన్నాడీఎంకే కూటమిలో టీవీకే చేరబోదని స్పష్టం చేయగలరా? అని విలేకరులు ప్రశ్నించగా.. అది అధిష్ఠానం మానసిక పరిస్థితిని బట్టి ఉంటుందని వెల్లడించారు.

విజయ్ అధ్యక్షతన రేపు నిర్వాహకుల సమాలోచన

చెన్నై, న్యూస్‌టుడే: టీవీకే అధ్యక్షుడు విజయ్ అధ్యక్షతన 25న ఆ పార్టీ నిర్వాహకుల సమావేశం జరగనుంది. పార్టీ ప్రధానకార్యదర్శి బుస్సి ఆనంద్ విడుదల చేసిన ప్రకటన మేరకు... మామల్లపురంలోని ఫోర్ పాయింట్స్ బై షెరటాన్‌లో ఆదివారం ఉదయం 10.30 గంటలకు టీవీకే రాష్ట్ర, జిల్లా స్థాయి పార్టీ నిర్వాహకుల సమాలోచన జరగనుంది. ఇందులో క్యూఆర్ కోడ్‌తో కూడిన పాస్‌లు అందుకున్న నిర్వాహకులు మాత్రమే పాల్గొనాలని తెలిపారు. సమావేశంలో శాసనసభ ఎన్నికల పనులు గురించి చర్చించనున్నారు.

గుర్తు రావడంతో సంబరాలు

చెన్నై: రానున్న శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 234 నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు టీవీకేకు ఉమ్మడి చిహ్నంగా విజిల్ గుర్తును ఎన్నికల కమిషన్ కేటాయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చెన్నైలోని పార్టీ కార్యాలయంలో బుస్సి ఆనంద్ కార్యకర్తలు, స్థానికులకు మిఠాయిలు, విజిల్‌లు పంచి సంబరాలు చేసుకున్నారు.

విజిల్ ఐడియా నాదే: కస్తూరి

సైదాపేట: విజయ్ విజిల్ గుర్తును కోరాలని ఏడాది కిందటే తాను చెప్పానని నటి, భాజపా నిర్వాహకురాలు కస్తూరి తెలిపారు. ఆ గుర్తునే ఎన్నికల కమిషన్ కేటాయించిందని సంతోషం వ్యక్తం చేశారు.

విజిల్ పంపిణీ చేస్తున్న అజితా ఆగ్నల్

ప్యారిస్: తూత్తుకుడిలో టీవీకే నిర్వాహకురాలు అజితా ఆగ్నల్ ప్రజలకు విజిల్ పంపిణీ చేశారు. ఎన్నికల కమిషన్ గుర్తు కేటాయించిన నేపథ్యంలో విజిల్ కొట్టి సంతోషం వ్యక్తం చేశారు. స్థానికులకు స్వీట్లు అందించారు. ఇటీవల పదవి వ్యవహారమై పార్టీ అధ్యక్షుడు విజయ్ కారును ముట్టడించి ఆందోళన చేపట్టిన అజితా ఆగ్నల్ ఆ తర్వాత ఆత్మహత్యకు యత్నించిన విషయం తెలిసిందే.

ఎంఎన్‌ఎం కార్యవర్గ సమావేశం నేడు

చెన్నై, న్యూస్‌టుడే: ఎంఎన్‌ఎం కార్యవర్గ సమావేశం ఆ పార్టీ అధ్యక్షుడు, ఎంపీ అయిన కమల్‌హాసన్ అధ్యక్షతన శనివారం జరుగనుందని పార్టీ అధిష్ఠానం ఓ ప్రకటనలో తెలిపింది. చెన్నై ఆళ్వార్‌పేట్టైలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కానుందని, నిర్వాహకులు, కార్యవర్గ సభ్యులు తప్పక పాల్గొని కోరింది.

వరుస సెలవులు

చెన్నై నుంచి ప్రత్యేక బస్సులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: వరుసగా శని(24వ తేదీ), ఆదివారం(25)తో పాటు గణతంత్ర దినోత్సవం(సోమవారం) సెలవు కూడా కలిసి రావడంతో ప్రభుత్వం ప్రత్యేక బస్సులు నడపనుంది. బయటప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య పెరిగే అవకాశం ఉండడంతో కిళాంబాక్కం నుంచి శనివారం 450 బస్సులు, కోయంబేడు నుంచి తిరువణ్ణామలై, నాగపట్టిణం, హోసూర్, బెంగళూర్‌కు, తిరుప్పూర్, ఈరోడ్, కోయంబత్తూర్ నుంచి పలు ప్రాంతాలకు 200 బస్సులు నడపనున్నారు. మాధవరం నుంచి 24 ప్రత్యేక బస్సులు అదనంగా తిరగనున్నాయి. సొంతూళ్లకు వెళ్లిన వారు చెన్నై తిరిగొచ్చేందుకు 26న 800 ప్రత్యేక బస్సులు పలు నగరాల నుంచి నడపనున్నారు. రద్దీ లేకుండా ప్రయాణం చేసేందుకు రిజర్వేషన్ చేసుకోవాలని రవాణశాఖ సూచించింది.

వాననీటి కాలువ మూతలకు దోమల వల

- నెటిజన్ల నుంచి విమర్శలు

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై నగరంలో దోమల బెడద ఎక్కువైన నేపథ్యంలో చెన్నై మహానగర పాలక సంస్థ వినూత్నంగా ఆలోచించింది. దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మురుగు కాలువలు మారుతున్న నేపథ్యంలో వాననీటి కాలువల నీటి సేకరణ తొట్టెల మూతలకు దోమల వలలు ఏర్పాటు చేస్తోంది. తొలి విడతగా తిరువొత్రియూర్, తిరు.వి.క.నగర్ తదితర జోన్లలో ఈ పనులు చేపట్టారు. దీనిని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. అన్నాడీఎంకే హయాంలో జలవనరుల్లోని నీరు ఆవిరి కాకుండా అడ్డుకునేందుకు వాటిని థర్మాకోల్ షీట్లతో కప్పేందుకు ప్రయత్నించి విఫలమైన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఈ ప్రయత్నం కన్నా అదెంతో ఫర్వాలేదని విమర్శిస్తున్నారు. దోమల వలలకు చెదపట్టకుండా, చిలుము పట్టకుండా చర్యలు చేపడతారా? అని కొందరు ప్రశ్నిస్తున్నారు. జీసీసీ యంత్రాంగాన్ని సిటీ సైంటిస్టులంటూ మరికొందరు ఎద్దేవా చేస్తున్నారు.

మూతకు ఏర్పాటు చేసిన దోమల వల

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

కమ్మ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు కమ్మ/ నాయుడు కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ సంబంధాలకు అత్యంత వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', 'కమ్మ/నాయుడు' కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (24 జనవరి 2026, శనివారం), రేపు (25 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

గ్రానైట్ పరిశ్రమలకు గడ్డుకాలం
ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లాలో గ్రానైట్ పరిశ్రమలు పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రభుత్వ ఆదరణ కరవైందని వాపోతున్న యజమానులు రాయితీలు కల్పించాలని కోరుతున్నారు. కృష్ణగిరి, బర్గూర్, అవ్వ మంగళం ప్రాంతాల్లో గ్రానైట్ క్వారీలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం పెరిగిన విద్యుత్తు, కూలీల చార్జీలు, బ్యాంకు రుణాల సమస్యలు వేధిస్తున్నాయి. దీంతో విక్రయాలు తగ్గుముఖం పట్టాయి. దీని గురించి కృష్ణగిరి జిల్లా గ్రానైట్ ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ.. సూక్ష్మ, లఘు కర్మాగారాలు ప్రారంభించడానికి సిడ్కో ప్రాంతాన్ని ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిపారు. సిడ్కోలో స్థలం తీసుకున్నా పలు పారిశ్రామికవాడల్లో విద్యుత్తు, రోడ్లు, తాగునీరు తదితర కనీస సౌకర్యాలు అందుబాటులో లేవని అసహనం వ్యక్తం చేశారు.

బ్యాంకు రుణాలు అందక అవస్థ

స్థలానికి పూర్తి మొత్తం చెల్లించి తీసుకున్న పత్రాలు అందజేయని కారణంగా బ్యాంకు రుణాలు పొందలేకపోతున్నామని వాపోయారు. 'టిక్' ద్వారా తీసుకుంటున్న స్థలాలకు 75శాతం వరకు బ్యాంకు రుణం అందజేసినట్లు తెలిపారు. అందుకు 12శాతం వడ్డీ విధించిన నేపథ్యంలో గత ప్రభుత్వ హయాంలో 6శాతం వడ్డీ తగ్గించి మిగిలిన 6శాతం ప్రభుత్వమే చెల్లించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత డీఎంకే ప్రభుత్వంలో 12శాతం వడ్డీ చెల్లిస్తే 6శాతం అసలు నుంచి తగ్గిస్తామని చెప్పారని, కానీ అది ఇంకా అమలుపరచలేదని చెప్పారు. 2023 నుంచి సిడ్కో కేటాయించిన స్థలంలో 51శాతం భవనం నిర్మించాలని పేర్కొన్నట్లు తెలిపారు. గ్రానైట్ రాళ్ల పాలిష్, రాళ్లను పేర్చడం, హాలో బ్లాక్ తదితర పనులకు సూక్ష్మ, లఘు కర్మాగారాలకు ఖాళీ స్థలం ఉండాలని, అందులో భవనం నిర్మించాలని చెప్పడం సబబు కాదన్నారు. అలాగే విద్యుత్తు చార్జీలు తగ్గించాలని పలుమార్లు వినతి అందజేశామని, కానీ రెండింతలు పెంచారని వాపోయారు. కర్ణాటక, ఆంధ్ర, రాజస్థాన్‌లో గ్రానైట్ పాలిష్ సంస్థలకు రాయితీ అందజేస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో కూడా అందజేయాలని కోరారు.

పలు మార్గాల్లో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనపు హాల్ట్

వడపళని, న్యూస్‌టుడే: రైల్వే బోర్డు ఆదేశాల మేరకు పలు మార్గాల్లో నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈనెల 26వ తేదీ నుంచి అదనపు హాల్ట్ కల్పించినట్లు దక్షిణ రైల్వే గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది.

* **12633** ఎగ్మూరు-కన్నియాకుమరి కోవిల్‌పట్టిలో, **12676** కోయంబత్తూరు-చెన్నై సెంట్రల్ తిరువళ్లూర్, **12686** మంగళూరు సెంట్రల్-చెన్నై సెంట్రల్ పెరంబూర్, **12694** ట్యుటికోరిన్-చెన్నై ఎగ్మూరు ట్యుటిమేలూర్, **12696** తిరువనంతపురం సెంట్రల్-చెన్నై సెంట్రల్ పెరంబూర్, **16089** చెన్నై సెంట్రల్-జోలార్‌పేట్టై అంబత్తూర్, **16103** తాంబరం-రామేశ్వరం అధిరామపట్టినం, ముత్తుపేట్, పేరవురని, **16104** రామేశ్వరం-తాంబరం అధిరామపట్టినం, ముత్తుపేట్, పేరవురని, **16115** చెన్నై ఎగ్మూర్-పుదుచ్చేరి ఓలక్కూర్, **16127** ఎగ్మూర్-గురువాయూర్ అంబాళపుళ, **16128** గురువాయూర్-ఎగ్మూర్ అంబాళపుళ, **16175** తాంబరం-కారైక్కాల్ చిదంబరం, **16176** కారైక్కాల్-తాంబరం చిదంబరం, **16179** ఎగ్మూర్-మన్నార్‌గుడి తిరుప్పాదిరిపులియూర్, **16180** మన్నార్‌గుడి-ఎగ్మూర్ తిరుప్పాదిరుపులియూర్, **20683** తాంబరం-సెంగోట్టై చెంగల్పట్టు, శివగంగై, పేరవురని, **20684** సెంగోట్టై-తాంబరం చెంగల్పట్టు, శివగంగై, పేరవురని, **20691** తాంబరం-నాగర్‌కోయిల్ మనప్పారై, తిరుమంగళం, నాంగునేరి, **20692** నాగర్‌కోయిల్-తాంబరం మనప్పారై, తిరుమంగళం, నాంగునేరి, **22158** ఎగ్మూర్-ఛత్రపతి శివాజి మహారాజ్ టెర్మినస్ అరక్కోణం, **22625** చెన్నై సెంట్రల్-కేఎస్సార్ బెంగళూరు డబుల్ డెక్కర్ తిరువళ్లూర్, **22626** కేఎస్సార్ బెంగళూరు-చెన్నై సెంట్రల్ డబుల్ డెక్కర్ తిరువళ్లూర్, **22651** చెన్నై సెంట్రల్-పాలక్కాడ్ కొల్లెన్‌గోడ్, **22652** పాలక్కాడ్-చెన్నై సెంట్రల్ కొల్లెన్‌గోడ్, ఎగ్మూర్-తిరుచ్చిరాపల్లి తిరువెరుంబూర్, **22676** తిరుచ్చిరాపల్లి-ఎగ్మూర్ తిరువెరుంబూర్ స్టేషనులో 26వ తేదీ నుంచి ఆగుతాయి. **22920** అహ్మదాబాద్-చెన్నై సెంట్రల్ పెరంబూర్‌లో ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఆగుతుంది.

డీఎంకేలో చేరిన ఏఎంఎంకే నిర్వాహకులు

స్టాలిన్‌తో పార్టీలో చేరినవారు

చెన్నై, న్యూస్‌టుడే: ఏఎంఎంకే నిర్వాహకులు పలువురు ఆ పార్టీ నుంచి వైదొలగి ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో డీఎంకేలో చేరారు. ఏఎంఎంకే ఉప ప్రధాన కార్యదర్శి, దక్షిణ ప్రాంతీయ ఇన్‌చార్జి మాణిక్యరాజా నేతృత్వంలో కన్నియాకుమరి పశ్చిమ జిల్లా కార్యదర్శి స్టెల్లస్, కన్నియాకుమరి మధ్య జిల్లా కార్యదర్శి రత్నరాజ్, తెన్‌కాశి ఉత్తర జిల్లా కార్యదర్శి రామచంద్రమూర్తి అలియాస్ వినోద్ శుక్రవారం అన్నా అరివాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో డీఎంకేలో చేరారు. తర్వాత విలేకర్లతో మాణిక్యరాజా మాట్లాడుతూ... తాము వ్యతిరేకించినా ఎన్డీయేలో ఏఎంఎంకే ప్రధానకార్యదర్శి టీటీవీ దినకరన్ చేరడం తమకు మనస్తాపం కలిగించిందన్నారు. పార్టీని ఎందుకు ప్రారంభించామనే విషయాన్ని మర్చిపోయి ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని, ఎన్డీయేలో కొనసాగడం ఇష్టంలేక పార్టీ నుంచి బయటకు వచ్చేసి డీఎంకేలో చేరామని తెలిపారు. సీఎం వెంట డీఎంకే కోశాధికారి ఎంపీ టి.ఆర్.బాలు, ఉప ప్రధానకార్యదర్శి ఎంపీ కనిమొళి, వ్యవస్థాపక కార్యదర్శి ఆర్.ఎస్.భారతి, కరూర్ జిల్లా కార్యదర్శి మాజీ మంత్రి సెంథిల్‌బాలాజీ, తూత్తుకుడి ఉత్తర జిల్లా కార్యదర్శి మంత్రి గీతాజీవన్ ఉన్నారు.

పార్టీ నుంచి తొలగింపు

సైదాపేట: ఏఎంఎంకే ఉప ప్రధాన కార్యదర్శి మాణిక్యరాజాను పార్టీ కనీస సభ్యత్వం సహా అన్ని బాధ్యతల నుంచి తప్పిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ ప్రకటించారు. ఆయన పార్టీ నిబంధనలకు విరుద్ధంగా, ప్రతిష్ఠకు భంగం వాటిల్లేలా నడుచుకున్నారన్నారు. పార్టీ సభ్యులు అతనితో ఎలాంటి సంబంధాలు కొనసాగించరాదని సూచించారు.

బ్రాడ్వేలో నేడు 'నలం కాక్కుం స్టాలిన్' శిబిరం

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై మహానగర పాలక సంస్థ పరిధిలో జోన్‌కు ఒకటి చొప్పున 15 జోన్లలోనూ 'నలం కాక్కుం స్టాలిన్' పథకం కింద వైద్య శిబిరాలను నిర్వహించడానికి చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు 12 శిబిరాలను నిర్వహించగా 31,912 మంది లబ్ధిపొందారు. ఈ నేపథ్యంలో రాయపురం జోన్ బ్రాడ్వేలోని సీఎస్ఐ బిషప్ కోరి మహోన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం వైద్య శిబిరం జరగనుంది. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జీసీసీ కోరింది.

అన్నాడీఎంకే కొన్నిరోజులైనా సురక్షితంగా ఉండాలి: ఎంపీ కనిమొళి

మహానాడు ఏర్పాట్లను పరిశీలిస్తున్న కనిమొళి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఇంక కొన్నిరోజులైనా అన్నాడీఎంకే సురక్షితంగా ఉండాలన్నదే తమ ఆవేదన అని ఎంపీ కనిమొళి ఎద్దేవా చేశారు. తంజావూర్ జిల్లా సెంగిపట్టి వద్ద 26వ తేదీ డీఎంకే మహిళా విభాగ మహానాడు జరుగనుంది. ఏర్పాట్లను గురువారం సాయంత్రం కనిమొళి పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... పశ్చిమ ప్రాంతంలో జరిగిన మహిళా విభాగ మహానాడుతో మహిళల మద్దతు ఎవరికో స్పష్టమైందని చెప్పారు. తంజావూర్‌లో జరుగనున్న మహానాడులో 1.25లక్షల మందికిపైగా మహిళలు పాల్గొంటారని పేర్కొన్నారు. అన్నాడీఎంకే మేనిఫెస్టో విడుదల చేయలేదని, కొన్ని ప్రకటనలనే విడుదల చేసిందన్నారు. తనతో ఏకీభవించని వారితో పొత్తు పెట్టుకుంటే అన్నాడీఎంకే ఎలా గెలవగలదని? ప్రశ్నించారు. ఆ పార్టీ ఇక కొన్నిరోజులైనా సురక్షితంగా ఉండాలన్నదే తమ ఆవేదనగా ఎద్దేవా చేశారు.

భాజపా కూటమికి రాష్ట్రంలో ఓటమి తప్పదు: స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: వరుసగా ద్రోహాలు మాత్రమే చేసే భాజపా కూటమికి రాష్ట్రం ఎప్పుడూ ఓటమినే ఇస్తుందని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో.. ఎన్నికల సీజన్‌లోనే రాష్ట్రానికి ప్రధాని మోదీ తరచూ వస్తున్నారన్నారు. రాష్ట్రానికి ఇవ్వాల్సిన రూ.3,458 కోట్ల సమగ్ర శిక్ష విద్యానిధి, నియోజకవర్గాల పునర్విభజనలో రాష్ట్ర స్థానాలను తగ్గించబోమన్న హామీ, భాజపా ఏజెంట్‌లా వ్యవహరించే గవర్నర్ అరాచకానికి ముగింపు ఎప్పుడు వస్తాయని ప్రశ్నించారు. తమిళానికి తగిన నిధుల కేటాయింపు, ఎంజీఎన్ఆర్ఈజీఏను కొనసాగించే రాష్ట్రాలపై ఆర్థికభారాన్ని మోపి గ్రామీణుల జీవనాధారాన్ని నాశనం చేసే వీబీజీఆర్ఏఎంజీను విడిచిపెడుతున్న హామీ, పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న మదురై ఎయిమ్స్, ప్రకృతి విపత్తుల కోసం కోరిన సహాయం, హోసూర్ విమానాశ్రయం, కోవై, మదురై మెట్రో ప్రాజెక్టులకు అనుమతి ఎప్పుడు వస్తాయన్నారు. కీళడి నివేదిక ఎప్పుడు బయటికొస్తుందని, నీట్ మినహాయింపు ఎప్పుడు అమలుకు వస్తుందనీ ప్రశ్నించారు.

ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక ఓటరు శిబిరాలు

రిప్పన్ బిల్డింగ్ ప్రాంగణంలోని శిబిరంలో పాల్గొన్న ట్రాన్స్‌జెండర్లు

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై మహానగర పాలక సంస్థ పరిధిలో ఓటర్ల జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ-2026కు సంబంధించి ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పు, సవరణ తదితర పనుల కోసం సహాయక కేంద్రాలు, ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ట్రాన్స్‌జెండర్ల కోసం 5 చోట్ల గురువారం శిబిరాలు నిర్వహించారు. రిప్పన్ బిల్డింగ్ ప్రాంగణం, తిరువొత్రియూర్ జోన్ 10వ డివిజన్‌లోని పశ్చిమ మాతా వీధి, చేపాక్కం-తిరువల్లికేణిలోని వి.ఆర్.పిళ్లై వీధిలో ఉన్న కమ్యూనిటీ హాలు, షోళింగనల్లూర్ జోన్ కణ్ణగి నగర్‌లోని చెన్నై ప్రాథమిక పాఠశాల, తిరువాన్మియూర్‌లోని కార్పొరేషన్ యూనిట్ కార్యాలయంలో ఈ శిబిరాలను నిర్వహించారు. పలువురు ట్రాన్స్‌జెండర్లు ఈ శిబిరాలకు హాజరై పేర్ల చేర్పు, సవరణ వంటివాటి కోసం పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలను అందించారు.

EENADU Classifieds
JOBS

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్‌, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

తిరుమలకు శ్రీవారి భక్తుల పాదయాత్ర

ఆలయంలో భక్తులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: చెన్నై కొడుంగైయూరులోని శ్రీ సిద్ధి వినాయక, శ్రీనివాస వేంకట ముడయాన్ తిరుక్కోవిల్ సేవార్థిగల్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి మంగళ శాసనాలతో 24వ వార్షిక తిరుమల తిరుపతి పాదయాత్ర శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయాన్ని అలంకరించి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. దీక్ష చేపట్టిన సుమారు 200 మంది భక్తులకు ఉపకరణాల కిట్లు అందజేయగా జాతీయ హరిత ట్రైబ్యునల్ చెన్నై బెంచ్ జడ్జి పుష్పా సత్యనారాయణన్ పాదయాత్ర ప్రారంభించారు. సంఘ నిర్వాహకులు రవిచంద్రన్, బోడి శ్రీనివాసులు, కోడి భావనారాయణ, జీవీఆర్ భాస్కర్, బీహెచ్ శ్రీనివాస్, జగన్నాథన్, భాస్కర్ తదితరులు ఏర్పాట్లు చేశారు.

శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహావిద్యాలయంలో ప్రవేశాలు ప్రారంభం

అడ్మిషన్ల సావనీర్ విడుదల చేస్తున్న శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి

కాంచీపురం, న్యూస్‌టుడే: వసంత పంచమి సందర్భంగా కాంచీపురం సమీపం ఏణాత్తూర్‌లోని పమరాచార్య శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వవిద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాలను శుక్రవారం ఉప కులపతి డాక్టర్ జి.శ్రీనివాసు అధ్యక్షతన కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి ప్రారంభించారు. అనంతరం వర్సిటీ అభివృద్ధికి సైబర్ సెక్యూరిటీ ల్యాబ్‌ను ప్రారంభించారు. తర్వాత చెన్నై శాస్త్ర, శంకర సంస్కృత అకాడమీతో కలిసి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. అనంతరం విశ్వవిద్యాలయం ప్రాంగణంలో సీఎస్ఆర్ నిధుల కింద సుమారు 500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. అదేవిధంగా కొడైకెనాల్, కొమ్మిడికోట శంకర పాఠశాలలకు వాహనాలను అందజేశారు.

రామేశ్వరంలో తీరానికి కొట్టుకొచ్చిన తాబేళ్లు

ప్యారిస్, న్యూస్‌టుడే: రామేశ్వరం సముద్రతీరంలో తాబేళ్ల కళేబరాలు తీరానికి కొట్టుకొచ్చిన ఘటన కలకలం సృష్టించింది. రామేశ్వరం వద్ద శంగుమాల్ సముద్రతీరంలో గురువారం ఒక్కరోజే 3 ఆలివ్ రిడ్లీ తాబేళ్లు మృతి చెంది తీరానికి కొట్టుకొచ్చాయి. తీర ప్రాంతాల్లో తాబేళ్ల రక్షణపై అటవీశాఖ పరిశీలించి చర్యలు చేపట్టాలని పర్యావరణ కార్యకర్తలు కోరుతున్నారు.

'పీహెచ్‌డీ'కి అర్హత సాధించిన మద్రాస్ వర్సిటీ విద్యార్థిని

ఎల్బీ శంకరరావు, విస్తాలి శంకరరావు, ఎస్.శశికళ, శ్రీపురం యజ్ఞశేఖర్

వడపళని, న్యూస్‌టుడే: మద్రాస్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పరిశోధక విద్యార్థిని ఎస్.శశికళ 'పీహెచ్‌డీ'కి అర్హత సాధించింది. 'మద్రాసులోని తెలుగు రచయిత్రుల ఆధునిక సాహిత్యం-పరిశీలన (2000-2020)' అంశంపై సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి శుక్రవారం మౌఖిక పరీక్షానంతరం పీహెచ్‌డీ ప్రకటించారు. సిద్ధాంత వ్యాసానికి ఆచార్య విస్తాలి శంకరరావు, మౌఖిక పరీక్షకు మద్రాస్ క్రైస్తవ కళాశాల, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ శ్రీపురం యజ్ఞశేఖర్ పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఆచార్య విస్తాలి శంకరరావు పరిశోధనాంశాన్ని వివరించారు. అనంతరం ఎస్.శశికళ తన పరిశోధనాంశాన్ని సంక్షిప్తంగా సభకు పరిచయం చేశారు. కార్యక్రమానికి హాజరైనవారు అడిగిన సందేహాలకు శశికళ సమాధానాలిచ్చారు. శశికళకు డాక్టరేట్ పట్టాలను అందించాల్సిందిగా మద్రాస్ వర్సిటీ అధికారులకు నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎల్బీ శంకరరావు దంపతులు, డాక్టర్ కాసల నాగభూషణం, డాక్టర్ కె.వెంకట కృష్ణశాస్త్రి, డాక్టర్ ఎం.మురళి, తమ్మినేని బాబు, గుడిమెట్ల చెన్నయ్య, డాక్టర్ తిరుమల ఆముక్త మాల్యద, జోస్యుల ఉమ, క్రొవ్విడి రమాదేవి, డాక్టర్ పాండురంగం కాళియప్ప, డాక్టర్ మాదా శంకరబాబుతో పాటు తెలుగు శాఖ విద్యార్థులు, ఇతర కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'హెచ్‌సీసీ'లో 80వ వార్షిక వేడుకలు

హెచ్‌సీసీ మాజీ అధ్యక్షులకు పురస్కారాలు అందజేస్తున్న మంత్రి మనో తంగరాజ్

వడపళని, న్యూస్‌టుడే: హిందుస్థాన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (హెచ్‌సీసీ) 80వ వార్షిక వేడుకలు జరుపుకుంటోంది. ఈ సందర్భంగా గురువారం రాత్రి జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి మనోతంగరాజ్ ముఖ్య అతిథిగా, ఆసియా ఇంజినీరింగ్ ఛైర్మన్, సహ వ్యవస్థాపకుడు మహిందర్ కె.జైన్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. పలు రాష్ట్రాల హైకోర్టు జడ్జిలు, ప్రభుత్వ శాఖల కార్యదర్శులతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలు హాజరయ్యారు. ప్రముఖ కాటన్ వస్త్రాల విక్రయ సంస్థ రామ్‌రాజ్ కాటన్‌ను ఛాంబర్ హ్యూమానిటీ అవార్డుతో, సంఘానికి అందిస్తున్న సేవలకు గుర్తుగా అమర్ సేవా సంఘాన్ని ఛాంపియన్ ఆఫ్ హ్యూమానిటీ అవార్డుతో మంత్రి సత్కరించారు. రామ్‌రాజ్ కాటన్ సంస్థ తరఫున వ్యవస్థాపక ఛైర్మన్ కేఆర్ నాగరాజన్, అమర్ సేవా సంఘం తరఫున వ్యవస్థాపక ఛైర్మన్ ఎస్.రామకృష్ణన్, కార్యదర్శి శంకర రామన్‌లు పురస్కారాన్ని అందుకున్నారు. ఛాంబర్ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న మాజీ అధ్యక్షులను కూడా మంత్రి సత్కరించారు.

రేషన్ దుకాణం ప్రారంభం

లబ్ధిదారులకు బియ్యం అందజేస్తున్న మేయర్ ప్రియ

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై 108వ డివిజన్‌లోని మేయర్ రామనాథన్ రోడ్డులో కార్పొరేషన్ కౌన్సిలరు డివిజన్ అభివృద్ధి పథకం కింద బహుళార్థ సాధక కేంద్రం నిర్మించారు. ఈ కేంద్రంలోని రేషన్ దుకాణాన్ని శుక్రవారం మేయర్ ప్రియ ప్రారంభించి రేషన్ కార్డుదారులకు సరకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మధ్య ప్రాంతీయ డిప్యూటీ కమిషనరు కౌశిక్, జోన్ కమిటీ ఛైర్మన్ జైన్, కార్పొరేషన్ కౌన్సిలరు సుందర్‌రాజన్, సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రార్ షణ్ముగవల్లి, డిప్యూటీ రిజిస్ట్రార్లు, అధికారులు పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకున్న ట్రాన్స్‌జెండర్ జెన్నీ

డాక్టరేట్ చూపుతున్న జెన్నీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: మద్రాసు విశ్వవిద్యాలయం 167వ స్నాతకోత్సవం గురువారం జరిగింది. ఇందులో గవర్నర్ ఆర్ఎన్ రవి పాల్గొని విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్ జెన్నీ డాక్టరేట్ అందుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తాను అనేక ఇబ్బందులు ఎదుర్కొని డాక్టరేట్ సాధించినట్లు తెలిపారు. తిరుత్తణిలో పాఠశాల విద్య ముగించి చెన్నై లయోలా కళాశాలలో ఆంగ్ల విభాగంలో పరిశోధన చేశానన్నారు. విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్నానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి అనేక పథకాలను అమలుచేస్తోందని తెలిపారు. తమకు కూడా ఒక శాతం రిజర్వేషన్ కల్పించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ఉద్యోగులు

చెన్నై, న్యూస్‌టుడే: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చెన్నై మహానగర పాలక సంస్థ తరఫున అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. జీసీసీ ప్రధాన కార్యాలయమైన రిప్పన్ బిల్డింగ్ ప్రాంగణంలో శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు జిల్లా ఎన్నికల అధికారియైన జాయింట్ కమిషనరు (విద్య) కర్పగం అధ్యక్షతన కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (ఎన్నికలు) భూషణ దేవి, సహాయ కమిషనరు (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్) ఉమామహేశ్వరి, జాయింట్ డైరెక్టరు సెంథిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఐడీఈసీ'తో 'సీఎంఏఎంఎల్' ఒప్పందం

ఒప్పందాలతో ఇరు సంస్థల ప్రతినిధులు

వడపళని, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా ఊటీలో 'హై ఆల్టిట్యూడ్ కేబుల్ ప్రొపెల్డ్(రోప్‌వే)' నిర్మాణానికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై సమగ్ర నివేదిక అందించేందుకు చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్(సీఎంఆర్ఎల్) అనుబంధ సంస్థ అయిన 'చెన్నై మెట్రో అస్సెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్(సీఎంఏఎంఎల్).. బెంగళూరుకు చెందిన 'ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఐడీఈసీ)', ఔట్ డోర్ ఇంజినీర్స్ ఏజీ స్విట్జర్లాండ్ సంస్థలను కన్సల్టెంట్‌గా నియమించింది. ఈ మేరకు సీఎంఆర్ఎల్ గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. సీఎంఏఎంఎల్ ఛైర్మన్ ఎంఏ సిద్ధిక్, సీఈఓ శ్వేతా సుమన్, డైరెక్టర్ టి.అర్జునన్ తదితరుల సమక్షంలో ఒప్పంద కార్యక్రమం జరిగింది.

మోదీకి నిజాయతీ ఉంటే సమాధానమివ్వాలి: వీరపాండియన్

చెన్నై, న్యూస్‌టుడే: ప్రధాని మోదీకి నిజాయతీ ఉంటే రాష్ట్ర ప్రజల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వీరపాండియన్ డిమాండ్ చేశారు. ఆయన తన ప్రకటనలో... నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి రోజుని ఎన్నికల ప్రచార సభకు మోదీ ఎంపిక చేయడం యాదృచ్ఛికంగా జరిగి ఉండదన్నారు. గతంలో 40సార్లకు పైగా తమిళనాడుకు వచ్చినా రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి చేసిందేమీ లేదంటూ విమర్శించారు. రాష్ట్రానికి ప్రకటించిన ప్రాజెక్టులను పూర్తి చేయలేదని, కొత్త ప్రాజెక్టులు ప్రకటించలేదని, విపత్తు సాయాలు అందించలేదని, రాష్ట్రానికి మంజూరు చేయాల్సిన నిధులనూ నిలిపివేశారని ఆరోపించారు. వీటి గురించి రాష్ట్ర ప్రజలు లేవనెత్తే ప్రశ్నలకు నిజాయతీ ఉంటే మోదీ సమాధానాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రత్యర్థులు మోకరిల్లేలా చేసిన బ్రహ్మోస్: శివథాణు పిళ్లై

చెన్నై, న్యూస్‌టుడే: ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రత్యర్థులను మోకరిల్లేలా బ్రహ్మోస్ క్షిపణి చేసిందని బ్రహ్మోస్ ఎయిరోస్పేస్ మాజీ సీఈవో, శాస్త్రవేత్త శివథాణు పిళ్లై తెలిపారు. చెన్నైలో గురువారం జరిగిన మద్రాసు విశ్వవిద్యాలయం 167వ స్నాతకోత్సవంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... భారతీయులు సుమారు 2వేల ఏళ్ల కిందటే తమ మేధస్సుతో ప్రపంచంలో ఆధిక్యత కనబరిచారని, నేడు పలు భారతీయ శాస్త్రవేత్తలు ఆధిక్యత కనబరుస్తున్నారని తెలిపారు. చంద్రుడి దక్షిణ ధ్రువంలో చంద్రయాన్-3ను విజయవంతంగా దించామని, సూర్యుడిని అధ్యయనం చేసే ఆదిత్య ఎల్-1 ప్రాజెక్టు మైలురాయిగా ఉందని పేర్కొన్నారు. క్షిపణి సాంకేతికతలో భారత్-రష్యా ఉమ్మడి ప్రయత్నమైన బ్రహ్మోస్ కీలక మలుపుగా ఉందని, ఇలాంటి సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి కలిగిన ఏకైక దేశంగా భారత్ మారిందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బ్రహ్మోస్ క్షిపణి సామర్థ్యం నిరూపితమైందని, ఆ సాంకేతికత ప్రత్యర్థులను మోకరిల్లేలా చేసిందని వెల్లడించారు.

ఎండీఎంకే జిల్లా కార్యదర్శుల సమావేశం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: చెన్నై నగరంలో శుక్రవారం జరిగిన ఎండీఎంకే జిల్లా కార్యదర్శుల సమావేశంలో 5 తీర్మానాలను ఆమోదించినట్లు ప్రధాన కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. సమావేశం ఉదయం 10 గంటలకు పార్టీ ప్రధాన కార్యాలయం తాయగంలో ప్రిసీడియం ఛైర్మన్ అర్జున్‌రాజ్ నేతృత్వంలో నిర్వహించినట్లు తెలిపింది. కోశాధికారి సెంథిలదిబన్, ప్రధాన కార్యదర్శి, ఎంపీ అయిన దురై వైగో, డిప్యూటీ కార్యదర్శులు సెంజి ఏకే మణి, ఆడుతురై మురుగన్, రాజేంద్రన్, డాక్టర్ రెహైయా, జిల్లా కార్యదర్శులు పాల్గొన్న సమావేశంలో వైగో కీలకోపన్యాసం చేశారని, ఈ సందర్భంగా 5 తీర్మానాలు ఆమోదించినట్టు పేర్కొంది.

టీఎన్‌యూహెచ్‌డీబీ నివాస ప్రాంతాల అభివృద్ధి

46వ డివిజన్ మూర్తినగర్‌లో అభివృద్ధి చేసిన క్రీడా మైదానం

చెన్నై, న్యూస్‌టుడే: తమిళనాడు అర్బన్ హాబిటాట్ డెవలప్‌మెంట్ బోర్డుకు చెందిన 74 నివాస ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులను చెన్నై మహానగర పాలక సంస్థ చేపట్టింది. టీఎన్‌యూహెచ్‌డీబీ నివాస ప్రాంతాల్లోని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, సురక్షితమైన పర్యావరణాన్ని అందించడానికి అవసరమైన వసతులను, పౌర అభివృద్ధి చర్యలను జీసీసీ చేపడుతోంది. అందులో భాగంగా 74 నివాస ప్రాంతాల్లో రూ.15.11 కోట్ల వ్యయంతో తారు రోడ్లు, పేవర్ బ్లాక్ రోడ్లు, సిమెంట్ కాంక్రీట్ రోడ్లు తదితర 104 రోడ్లను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టింది. ప్రస్తుతం వాటిలో 81 రోడ్ల పనులు ముగిశాయి. నివాస ప్రాంతాల్లో సామాజిక మౌలిక వసతులను పటిష్ఠం చేసేందుకు 37 బాలల కేంద్రాలు, 15 చౌక దుకాణాలు, 3 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఓ అమ్మ క్యాంటీను, ప్రహరీని రూ.13.33 కోట్ల వ్యయంతో పునరుద్ధరణ, నిర్వహణ, నిర్మాణం వంటి పనులు చేపట్టింది. 9 పార్కులు, 2 క్రీడా మైదానాలను రూ.98.99 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసి నిర్వహిస్తోంది. 964 విద్యుత్తు దీపస్తంభాలు, 7 హైమాస్ట్ లైట్లు, 1,651 ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసింది. రూ.32 కోట్ల వ్యయంతో ఘన వ్యర్థాల నిర్వహణ చేపట్టింది.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మాధవరం, కుండ్రత్తూరు ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్తు శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది.

జీవన్మృతుడి అవయవాల దానం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లా హోసూర్ సమీపం ఉత్తనపల్లి వద్ద ఉన్న కణ్ణచందిరం ప్రాంతానికి చెందిన మురుగేశన్(50) మెదడులో రక్తస్రావం కావడంతో ఈ నెల 18వ తేదీ ధర్మపురి ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రిలో చేరారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో గురువారం జీవన్మృతుడయ్యారు. దీంతో కుటుంబీకులు అవయవాలు దానం చేయడానికి ముందుకొచ్చారు. ఆ ప్రకారం రెండు మూత్రపిండాలు, గుండెను వైద్యులు శస్త్రచికిత్స ద్వారా తొలగించి మృతదేహాన్ని ప్రభుత్వ లాంఛనాలతో కుటుంబానికి అప్పగించారు.

పార్టీ అధిష్ఠాన ఆదేశాలు శిరోధార్యం: శరత్‌కుమార్

సైదాపేట, న్యూస్‌టుడే: పార్టీ అధిష్ఠాన ఆదేశానుసారం పనిచేస్తానని ప్రముఖ సినీ నటుడు, భాజపా నాయకుడు శరత్‌కుమార్ తెలిపారు. ఎన్నికల పనుల నిమిత్తం చెన్నైకి వచ్చిన తమిళనాడు భాజపా ఎన్నికల ఇన్‌ఛార్జి పీయూష్ గోయల్‌ను శరత్‌కుమార్ గురువారం కలిసి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధిష్ఠాన ఆదేశాలను నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. డీఎండీకే ఎన్డీయేలోకి రావడంపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. విజయ్‌ను కూటమిలోకి ఆహ్వానించారా? అని విలేకరులు అడగ్గా.. దాని గురించి తనకు తెలియదన్నారు.

25, 26 తేదీల్లో డ్రోన్ల ఎగురవేతకు నిషేధం

ప్యారిస్, న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని 26వ తేదీ డ్రోన్ల ఎగురవేతకు నిషేధం విధిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. 26వ తేదీ చెన్నై మెరినా బీచ్‌లో ఉన్న శ్రామికుల విగ్రహం వద్ద గణతంత్ర దిన వేడుకలు జరగనున్నాయి. వేడుకల్లో రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి తదితరులు పాల్గొంటారు. కావున భద్రత దృష్ట్యా 25, 26 తేదీల్లో ప్రైవేటు వ్యక్తులు శ్రామికుల విగ్రహం, చుట్టుపక్కల ప్రాంతాలు, లోక్‌భవన్ నుంచి మెరినా బీచ్ వరకు వెళ్లే మార్గాలను రెడ్ జోన్‌గా ప్రకటించినట్లు, ఆ ప్రాంతాల్లో డ్రోన్లు, ఆర్‌పీఏఎస్ మొదలైనవి ఎగురవేయకూడదని పోలీసులు పేర్కొన్నారు.

కూటమిపై వారం రోజుల్లో నిర్ణయం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కూటమిపై వారం రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తామని పుదియ తమిళగం పార్టీ అధ్యక్షుడు కృష్ణస్వామి పేర్కొన్నారు. కోయంబత్తూరు కునియముత్తూరులోని తన నివాసంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తమ పార్టీ వైఖరిపై మీడియాలో చాలా వార్తలు వస్తున్నాయని చెప్పారు. కూటమిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, వారం రోజుల్లోగా నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు.

ప్రకృతి సోయగాలకు ఆలవాలం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి మౌంటెయిన్ రైలుకు సేవలందిస్తున్న కేత్తి రైల్వేస్టేషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. సముద్ర మట్టానికి 2,092 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ స్టేషన్ పొడవైన చెట్లు, పచ్చటిలోయలు తదితర ప్రకృతి సోయగాలతో అలరారుతోంది. ఈ స్టేషన్‌లో శ్రీదేవి, కమల్‌హాసన్ నటించిన 'మూండ్రాంపిరై' క్లైమాక్స్‌ను 5 రోజుల పాటు చిత్రీకరించారు. నీలగిరి మౌంటెయిన్ రైలు ద్వారా కేత్తి చేరుకోవచ్చు. ఐఆర్‌సీటీసీ అధికారిక వెబ్‌సైట్, యాప్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చు.



కేత్తి రైల్వేస్టేషన్

(c) eenadu

కార్యక్రమంలో చిత్రబృందం

పీరియాడిక్ యాక్షన్ చిత్రం రైజ్ ఆఫ్ అశోక

చెన్నై, న్యూస్‌టుడే: కన్నడ నటుడు సతీశ్ నినాసం కథానాయకుడిగా నటించిన చిత్రం 'రైజ్ ఆఫ్ అశోక'. వినోద్ వి. తోండాలే దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్‌గా రూపొందిన ఈ బహుభాషా చిత్రం త్వరలో థియేటర్లలోకి రానుంది. చెన్నైలో జరిగిన ప్రచార కార్యక్రమంలో నిర్మాత వర్ధన్ హరి మాట్లాడుతూ... ఇదో కంటెంట్ ఓరియెంటెడ్ మూవీ అన్నారు. సహ నిర్మాత దేవరాజ్ కృష్ణప్ప మాట్లాడుతూ... ఇది అణగారిన వర్గానికి చెందిన యువకుడు తన హక్కు కోసం పోరాడే కథ అని, ఆ పోరాటం గెలిచిందా? లేదా? అన్నది తెరపైన చూడాల్సిందే నని తెలిపారు. నటి సప్తమి గౌడ మాట్లాడుతూ... చిత్రంలో 80, 90ల్లోని మహిళ కథాపాత్రను పోషించానని, అప్పటివారికి ప్రత్యేకంగా ఓ కల, లక్ష్యం ఉండేవని, వాటి కోసం ఎలా పోరాడారన్న సన్నివేశాలు చిత్రానికి పరాకాష్టగా నిలుస్తాయని పేర్కొన్నారు. నటుడు సతీశ్ నినాసం మాట్లాడుతూ... తాను కథల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తారని, భావోద్వేగాలతో కూడిన కథలను ఎంపిక చేసుకుంటానని తెలిపారు. దీంతో పదేళ్ల సినీ ప్రస్థానంలో సుమారు 12 చిత్రాల్లో మాత్రమే కథానాయకుడిగా నటించానని పేర్కొన్నారు. చిత్రంలోని కథ తమిళనాడు, కర్ణాటక సరిహద్దులో జరిగేలా ఉంటోందని, అందువల్ల ఈ కథ తమిళనాడు స్థానికతకు తగినట్లు ఉంటుందని తెలిపారు.

చివరి దశలో అక్షయ్‌కుమార్ సినిమా చిత్రీకరణ

చెన్నై, న్యూస్‌టుడే: సెవెన్ గ్రీన్ స్టూడియోస్ పతాకంపై ఎస్.ఎస్. లలిత్‌కుమార్ నిర్మిస్తున్న చిత్రానికి వర్ధమాన దర్శకుడు విఘ్నేశ్ వడివేల్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో 'సిరై' చిత్రం ద్వారా గుర్తింపు పొందిన ఎల్.కె.అక్షయ్‌కుమార్ కథానాయకుడిగా నటిస్తున్నారు. జాఫర్ సాధిక్, నోబుల్ కె.జేమ్స్, అరుణాచలేశ్వరన్, షారిక్ హాసన్, 'డ్యూడ్' నటి ఐశ్వర్య శర్మ తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. జెన్ మార్టిన్ సంగీతం అందిస్తున్నారు. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ చిత్రాన్ని ప్రస్తుతం ప్రొడక్షన్ నంబరు 13గా పిలుస్తున్నారు. తుది దశ చిత్రీకరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని, అన్ని వర్గాల ప్రేక్షకులు ఆస్వాదించేలా ఫన్ ఎంటర్‌టైనర్‌గా చిత్రం ఉంటుందని చిత్రబృందం వెల్లడించింది. తమిళం, మలయాళం భాషల్లో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వేసవి సెలవుల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

చిత్రబృందం

గ్రానీ 30న విడుదల

చెన్నై: సుదీర్ఘ విరామం తర్వాత సీనియర్ నటి వడివుక్కరసి ప్రధానపాత్రలో నటిస్తున్న చిత్రం 'గ్రానీ'. 'బ్రహ్మ.కామ్' చిత్ర దర్శకుడు విజయకుమారన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో హాస్యనటుడు సింగం పులి, 'పత్తికుచ్చి' ఫేమ్ దిలీపన్ తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఓ వృద్ధురాలు, ఇద్దరు పిల్లల చుట్టూ నడిచే థ్రిల్లర్, హారర్ ఘటనలతో ఈ చిత్రం రూపొందుతోంది. ఇది విజయమేరి యూనివర్సల్ మీడియా పతాకంపై రూపొందుతున్న తొలి చిత్రం. ఇటీవల ఫస్ట్‌లుక్ పోస్టరును విడుదల చేశారు. చిత్రానికి సెన్సార్ బోర్డు యు/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. ఈ సందర్భంగా 'అళివిల్లాద ఆబత్తు' (నాశనంలేని ప్రమాదం) అనే వాక్యం పోస్టరులో చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో చిత్రాన్ని ఈ నెల 30న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

ఓటీటీలోకి సముద్రకని వెబ్ సిరీస్

చెన్నై: తమిళ సినిమాలో ప్రత్యేకమైన కథలకు, సామాజిక స్పృహ కలిగిన నటనకు పేరుపొందిన నటుడు సముద్రకని మళ్లీ ఓటీటీ ప్లాట్‌ఫారంపైకి వస్తున్నారు. ఆయన నటించిన 'తడయం' వెబ్ సిరీస్ జీ5లో విడుదల కానున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. నవీన్‌కుమార్ పళనివేల్ దర్శకత్వంలో అజయ్ కృష్ణ ఈ వెబ్ సిరీస్‌ను నిర్మించారు. ఇది పోలీసుశాఖ నేపథ్యంతో నిర్మితమైనట్లు పోస్టరు ద్వారా తెలుస్తోంది. ఇప్పటికే సముద్రకని నటించిన 'వినోదయ చిత్తం' జీ5లో విడుదలై సినీ విమర్శకుల ప్రశంసలు సైతం అందుకోవడం గమనార్హం.

వెబ్ సిరీస్‌లో సముద్రకని

తొలి చిత్రం విడుదలకు ముందే రెండో సినిమాకు ఒప్పందం

చెన్నై: వర్ధమాన దర్శకుడు కె.జె.సురేందర్ దర్శకత్వంలో రూపొందిన 'మాయబింబం : ఏ2005 లవ్ స్టోరీ' చిత్రం శుక్రవారం విడుదలైంది. అంతకుముందే ప్రత్యేక ప్రదర్శనను చూసిన దర్శకులు కె.భాగ్యరాజ్, అమీర్, రామ్ తదితరులు చిత్రాన్ని ప్రశంసించారు. ఈ చిత్రం విడుదలకు ముందే దర్శకుడితో ఓ చిత్రాన్ని నిర్మించడానికి వేల్స్ ఫిలిమ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఐశరి కె.గణేశ్ ఒప్పందం కుదుర్చుకున్నారు. దీని గురించి ఆయన మాట్లాడుతూ... కొత్త నటీనటులు, కొత్త సాంకేతిక బృందం, కొత్త దర్శకుడు కావడంతో అంచనాలేవీ లేకుండా చిత్రాన్ని చూశానన్నారు. సినిమా నడిచే కొద్ది చిత్రంలో లీనమయ్యానని, ఈ చిత్రం తన యుక్తవయసు జ్ఞాపకాలను గుర్తు చేసిందని తెలిపారు. చిత్రంలోని తొలి అర్ధభాగం తనను హాయిగా నవ్వించిందని, రెండో అర్ధభాగం భావోద్వేగంతో కదిలించిందని, క్లైమాక్స్ రోమాంచితంగా ఉందని పేర్కొన్నారు. ఈ చిత్రానికి దర్శకుడే కథ రాసి నిర్మించడం గమనార్హం.

ఒప్పందపత్రంతో ఐశరి గణేశ్

త్వరలో సెట్‌పైకి పురుషన్

చెన్నై: దర్శకుడు సుందర్.సి, నటుడు విశాల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'పురుషన్'. బెంజ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ తరపున ఏసీఎస్ అరుణ్‌కుమార్, అవ్ని సినిమాక్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున ఖుష్బూ సుందర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. హిప్‌హాప్ తమిళ ఆది సంగీతం అందిస్తున్నారు. ఇది సుందర్.సి, విశాల్ కాంబినేషన్‌లో 4వ చిత్రం కాగా వారితో పాటు హిప్‌హాప్ తమిళ ఆది కాంబినేషన్‌లో రెండో చిత్రం. కుటుంబ సమేతంగా చూడదగ్గ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణ త్వరలో ప్రారంభం కానుందని చిత్రబృందం వెల్లడించింది. ఇందులో నాయికగా తమన్న, ముఖ్యపాత్రల్లో యోగిబాబు నటిస్తున్నారు.

తిరువాసగం తొలి పాట...

చెన్నై: సంగీత దర్శకుడు, గాయకుడు, నటుడు జీవీ ప్రకాశ్‌కుమార్ తమిళ ప్రాచీన ఆధ్యాత్మిక సాహిత్యమైన 'తిరువాసగం'లోని భాగాలను సంగీత రూపంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. దానికి సంగీతంతో పాటు గళం కూడా అందించారు. ఇందులోని తొలి పాటను శుక్రవారం తన అధికారిక యూట్యూబ్ ఛానెల్‌లో విడుదల చేశారు.



ఆల్బమ్ పోస్టరు

పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

తిరుచ్చెందూర్ ఆలయం వద్ద వెనక్కి వెళ్లిన సముద్రం

గిండి, న్యూస్‌టుడే: తిరుచ్చెందూర్ సుబ్రమణ్యస్వామి ఆలయం వద్ద సముద్రం 60 అడుగులు వెనక్కి వెళ్లింది. ప్రతినెలా అమావాస్య, పౌర్ణమి రోజులు, వాటికి ముందు, తర్వాతి దినాల్లో ఉదయం సముద్రం వెనక్కి వెళ్లి సాయంత్రం సాధారణస్థితికి వస్తుంటుంది. అమావాస్య నేపథ్యంలో గురువారం సముద్రం వెనక్కి వెళ్లింది. భక్తులు ఎప్పటిలానే పుణ్యస్నానాలు చేశారు.

నెల్లైయప్పర్ ఆలయంలో తైపూసం వేడుకలు ప్రారంభం

అన్నానగర్, న్యూస్‌టుడే: తిరునెల్వేలిలోని నెల్లైయప్పర్ ఆలయంలో వార్షిక తైపూసం వేడుకలు శుక్రవారం ఉదయం 5 గంటలకు ప్రారంభమయ్యాయి. ఈ నెల 26వ తేదీ ఉదయం 11 గంటలకు వరి పొలానికి కంచె వేసే కార్యక్రమం జరగనుంది. సాయంత్రం 6 గంటలకు పంచమూర్తుల ఊరేగింపు ఉంటుంది. తర్వాత ఫిబ్రవరి 1న సాయంత్రం తిరునెల్వేలి కూడలిలోని కైలాసపురం తైపూసం మండపంలో స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తామ్రభరణి నదిలో తీర్థవారి నిర్వహిస్తారు. 2వ తేదీ ఊరేగింపు జరుగుతుంది. 3వ తేదీ రాత్రి 7 గంటలకు తెప్పోత్సవం ఉంటుంది.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

చెన్నై, న్యూస్‌టుడే: తమిళనాడు జల్లికట్టు క్రీడల మహాసభ అధ్యక్షుడు రాజశేఖర్ నేతృత్వంలో పలువురు నిర్వాహకులు శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కలిశారు. జల్లికట్టు క్రీడల్లో పాల్గొని ఎక్కువ ఎద్దులను అదుపుచేసే క్రీడాకారులకు పశుసంవర్ధకశాఖ ఉద్యోగ అవకాశాల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు, అలంగానల్లూర్‌లో జల్లికట్టు ఎద్దులకు చికిత్స, శిక్షణ కేంద్రాన్ని రూ.2 కోట్లతో ఏర్పాటు చేయనున్నట్లు తదితర ప్రకటనలు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. వెంట మంత్రులు ఐ.పెరియసామి, పెరియకరుప్పన్, మూర్తి, అన్బిల్ మహేశ్ పొయ్యామొళి తదితరులు ఉన్నారు.

స్టాలిన్‌తో జల్లికట్టు క్రీడల నిర్వాహకులు

మూడు ఏనుగులు కంచి కామకోటి పీఠానికే అప్పగించాలి: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: కాంచీపురం కంచి కామకోటి పీఠానికి చెందిన మూడు ఏనుగులను పీఠానికే అప్పగించాలన్న సింగిల్ జడ్జి ఉత్తర్వులను మద్రాసు హైకోర్టు సమర్థించింది. పీఠంలో పూజల కోసం సంధ్య, ఇందు, జయంతి ఏనుగులను సరైన పత్రాలతో ఆలయ తిరునాళ్ల తదితర వాటికి అప్పుడప్పుడు ఉపయోగించేవారు. గజరాజులను పర్యవేక్షించే మావటి 2015లో మృతిచెందడంతో మూడు ఏనుగులను అటవీశాఖకు అప్పగించారు. ఏనుగులను అవసరమైన అన్ని వసతులను కల్పించడంతో మళ్లీ పంపాలని కామకోటి పీఠం తరపున మద్రాసు హైకోర్టులో కేసు వేశారు. మూడు ఏనుగులను వారం రోజుల్లో పీఠానికి అప్పగించాలని సింగిల్ జడ్జి ఉత్తర్వులు ఇచ్చారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ అటవీశాఖ తరపున అప్పీల్ దాఖలైంది. ఈ అప్పీల్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనంలో శుక్రవారం విచారణకు వచ్చింది. ఏనుగులకు వయసైపోయిందని, వాటిని పంపితే మళ్లీ అనారోగ్యం ఏర్పడే అవకాశం ఉందని, గడువు ఇవ్వాలని అటవీశాఖ తరపున కోరారు. ఏనుగులను తగిన వైద్య పరీక్షల అనంతరం అందించాలని, సింగిల్ జడ్జి ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవడం కుదరదని తెలిపి పిటిషన్ కొట్టివేస్తూ న్యాయమూర్తులు ఉత్తర్వులిచ్చారు.

వీసీకే ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి: భాజపా

సైదాపేట, న్యూస్‌టుడే: చెన్నై కోవలంలోని ప్రైవేటు హెలికాప్టర్ సంస్థను బెదిరించి లంచం అడిగిన వీసీకే ఎమ్మెల్యే బాలాజీపై చర్యలు తీసుకోవాలని భాజపా అధికార ప్రతినిధి నారాయణన్ తిరుపతి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేపై సదరు సంస్థ స్పీకర్ అప్పావుకు ఫిర్యాదు చేశారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతితో పని చేస్తున్న సంస్థను బెదిరించిన బాలాజీపై కేసు నమోదు చేయాలన్నారు.

కాగడాలతో నిరసన తెలుపుతున్న మాజీ ఎంపీ విశ్వనాథన్ తదితరులు

మోదీ పర్యటనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన

మామల్లపురం, న్యూస్‌టుడే: ప్రధాని మోదీ పర్యటనను నిరసిస్తూ మధురాంతకంలో గురువారం రాత్రి కాంగ్రెస్ మాజీ ఎంపీ పి.విశ్వనాథన్ తదితరులు కాగడాలతో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు మాజీ ఎంపీ సహా పలువురు కాంగ్రెస్ నిర్వాహకులను అరెస్టు చేశారు.

పీఎం సభలో అధికార దుర్వినియోగం: రామదాస్

సైదాపేట: ప్రధాని మోదీ పాల్గొన్న మధురాంతకం సభలో అధికార దుర్వినియోగం జరిగిందని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ ధ్వజమెత్తారు. ఇందుకు సంబంధించి విడుదల చేసిన ప్రకటనలో... ఎన్డీయే కూటమి సభలో తాను స్థాపించిన పీఎంకే గుర్తు మామిడి పండును ఉపయోగించటం దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. భారత ఎన్నికల సంఘ నిబంధనల ప్రకారం ప్రస్తుతం పీఎంకేలో నెలకొన్న గొడవల కారణంగా మామిడి పండు గురించి ఇంకా చివరి నిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ఎడప్పాడి పళనిసామి నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో చేరిన ఒక వర్గం.. ఎన్నికల కమిషన్ ద్వారా ఇంకా అంగీకరించబడని గుర్తును ప్రధాని పాల్గొనే సమావేశంలో ఉపయోగించటం చట్టవిరుద్ధమని తెలిపారు.

ఓపీఎస్ త్వరలో మంచి నిర్ణయం తీసుకుంటారు: అన్నామలై

సైదాపేట, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం ఆయన రాజకీయ వైఖరిపై త్వరలో మంచి నిర్ణయం తీసుకుంటారని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై తెలిపారు. చెన్నై విమానాశ్రయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఉపాధ్యాయుల పోరాటం, ఇతర సమస్యలకు రాష్ట్రంలో ఏర్పడనున్న ఎన్డీయే ప్రభుత్వం పరిష్కారం చూపుతుందన్నారు. టీటీవీ దినకరన్ తనతో మాట్లాడుతున్నారని, డీఎంకే ప్రభుత్వాన్ని తొలగించాలనే ఉద్దేశంతోనే ఎన్డీయే కూటమిలో చేరారన్నారు.

ఎద్దు దాడిలో గాయపడిన వ్యక్తి మృతి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లా గురుబరపల్లి సమీపం గంగచంద్రం గ్రామంలోని మారియమ్మన్ ఆలయం వద్ద ఈ నెల 17వ తేదీ పొంగల్‌ను పురస్కరించుకొని మంజువిరట్టు నిర్వహించారు. పోటీ తిలకిస్తున్న అదే గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణన్‌ని ఓ ఎద్దు పొడిచింది. తీవ్రంగా గాయపడిన అతన్ని స్థానికులు కృష్ణగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ధర్మపురి ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. గురుబరపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కుమారుడికి వాతలు పెట్టి హింసించిన తండ్రి

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా వేలూరు సమీపం గుడియాత్తం పెరుంగుడి కొల్లమేడు ప్రాంతానికి చెందిన పూవరసన్ రైతు. ఈయనకు భార్య హైమావతి, కుమారుడు తంగగురునాథన్(10) ఉన్నారు. కొన్నేళ్లుగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఉన్నాయి. దీంతో హైమావతి ప్రస్తుతం పుట్టింట్లో ఉంటోంది. తంగగురునాథన్ తండ్రి వద్దే ఉంటూ వేలూరుపేట ప్రాంతంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడు. చదువుపై శ్రద్ధ చూపకపోవడంతో తండ్రి తరచూ మందలించేవాడు. అప్పుడప్పుడు కొట్టి హింసిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో బాలుడు ఇంట్లో నిద్రపోతుండగా పూవరసన్ లేపేందుకు ప్రయత్నించాడు. ఎంతకూ నిద్ర లేవకపోవడంతో కోపంతో కత్తిని బాగా కాల్చి కుమారుడి రెండు చేతులు, కాళ్లపైన వాతలు పెట్టాడు. బాలుడి అరుపులు విన్న తాత నటరాజన్ పరుగున వచ్చి గాయాలతో పడి ఉన్న మనవడిని గుడియాత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాడు. ఇందుకు సంబంధించి అందిన ఫిర్యాదు మేరకు గుడియాత్తం తాలూకా పోలీసులు పూవరసన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ వసతిగృహంలో విద్యార్థి ఆత్మహత్య

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా శివగిరి గాంధీజీ వీధికి చెందిన నేత కార్మికుడు మురుగేశ్‌కు కవలలు సంతోష్(16), సంజీవి(16) ఉన్నారు. వీరు పెరుందురై పళనిసామి సైన్స్ కళాశాల ప్రాంగణంలోని ప్రభుత్వ పాఠశాల వసతి గృహంలో బస చేస్తూ ప్లస్‌వన్ చదువుతున్నారు. ఇదిలా ఉండగా గురువారం ఇద్దరూ పాఠశాలకు వెళ్లారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో సంజీవి హాస్టల్‌కు వెళ్తున్నానని సోదరుడికి చెప్పి వెళ్లాడు. కాసేపటికి పక్క గదిలోని విద్యార్థి పుస్తకం కోసం వెళ్లి చూడగా సంజీవి ఉరికి వేలాడుతూ కనిపించాడు. సమాచారం మేరకు పెరుందురై పోలీసులు అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టానికి పెరుందురై ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

పురుగుల మందు తాగి యువకుడు...

వేలూరు: వేలూరు జిల్లా వేలూరు సమీపం కాట్పాడికి చెందిన రెహమాన్ స్థానికంగా బిర్యానీ దుకాణం నడుపుతున్నారు. ఈయన కుమారుడు ఆరిఫ్(20) ప్లస్‌టూ వరకు చదివి దుకాణంలో తండ్రికి సాయంగా ఉన్నాడు. గురువారం మధ్యాహ్నం ఆరిఫ్ దుకాణం నుంచి ఇంటికి వచ్చి మళ్లీ వెళ్లలేదు. సోదరుడు సాయంత్రం ఇంటికి వచ్చేసరికి అపస్మారక స్థితిలో ఉండటంతో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు పురుగుల మందు తాగడంతో మృతిచెందినట్లు తెలిపారు. ఘటనపై కాట్పాడి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసు స్టేషన్ ఎదుట యువకుడి ఆత్మాహుతియత్నం

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా నాట్రాంపల్లి పంచాయతీ చున్నంబుకుట్టై ప్రాంతానికి చెందిన మోహన్‌రాజ్(35), అదే ప్రాంతానికి చెందిన ఇళయరాజా(35) స్నేహితులు. రాళ్ల క్వారీ ఏర్పాటు విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఇందుకు సంబంధించి కొన్ని రోజుల క్రితం ఇళయరాజా తన సామాజిక మాధ్యమంలో మోహన్‌రాజ్‌పై విమర్శలు చేస్తూ పోస్టు చేశాడు. దీంతో మానసికంగా కుంగిపోయిన మోహన్‌రాజ్ బుధవారం పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబీకులు నాట్రాంపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొంది ఇంటికి వచ్చి నాట్రాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వాణియంబాడి డీఎస్పీ శుక్రవారం ఉదయం నాట్రాంపల్లి పోలీసు స్టేషన్‌లో మోహన్‌రాజ్‌ను దర్యాప్తు చేస్తుండగా ఉన్నట్టుండి బయటకు వచ్చిన మోహన్‌రాజ్ స్టేషన్ ముందు ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకునేందుకు యత్నించాడు. పోలీసులు అడ్డుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నాలుగేళ్ల బాలికపై హత్యాచారం

తల్లి ప్రియుడి అరెస్టు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ఉడన్‌కుడిలో నాలుగేళ్ల బాలికపై హత్యాచారం జరిగింది. ఇందుకు సంబంధించి తల్లి, ఆమె ప్రియుడిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు... తూత్తుక్కుడి ఆరోగ్యపురానికి చెందిన ఇసక్కిరాజా(20) కార్మికుడు. ఇతనికి కన్నియాకుమరి జిల్లాకు చెందిన వివాహితతో పరిచయం ఏర్పడింది. ఆమె ఉడన్‌కుడి ప్రాంతంలో తన నాలుగేళ్ల కుమార్తెతో జీవిస్తోంది. తర్వాత ఇద్దరి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. తరచూ ఇసక్కిరాజా ఆమె ఇంటికి వెళ్లి వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బుధవారం బాలిక అకస్మాత్తుగా అనారోగ్యానికి గురవడంతో తల్లి, ఇసక్కిరాజా ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. సమాచారం మేరకు కులశేఖరపట్టినం పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టానికి తరలించారు. పోస్టుమార్టం నివేదికలో బాలిక హత్యాచారానికి గురైనట్లు తెలిసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇసక్కిరాజా, బాలిక తల్లిని విచారించారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికపై సక్కిరాజా అత్యాచారానికి పాల్పడ్డానని, అనంతరం బాలికకు శ్వాస సమస్య తలెత్తి చనిపోయినట్లు ఇసక్కిరాజా చెప్పాడు. దీంతో పోలీసులు అతన్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించారు.

పోక్సో కేసులో యువకుడికి ఐదేళ్ల జైలు శిక్ష

వేలూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చిత్తూరు జిల్లా పెద్దపంజాని ప్రాంతానికి చెందిన కాలేషా(23) వేలూరు జిల్లా గుడియాత్తం కృష్ణానగర్‌లోని బంధువుల ఇంట్లో ఉంటూ దుకాణాలకు అగరుబత్తులను సరఫరా చేశాడు. 2023 నవంబరు 23వ తేదీ అగరుబత్తులు ఇవ్వడానికి ఓ దుకాణానికి వెళ్లాడు. ఆ సమయంలో దుకాణంలో ఒంటరిగా ఉన్న యజమాని కుమార్తె ఐదేళ్ల బాలికపై కాలేషా లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. గమనించిన బాలిక తల్లి అతనికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించింది. గుడియాత్తం ఆల్ ఉమెన్ స్టేషన్ పోలీసులు వేలూరు పోక్సో కోర్టులో కేసు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తుది విచారణ గురువారం జరిగింది. నేరం రుజువు కావడంతో కాలేషాకు ఐదేళ్ల జైలుశిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించకుంటే అదనంగా మరో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు.

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రులు, అధికారులు

నేతాజీకి ఘన నివాళి

చెన్నై, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 130వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున శుక్రవారం వేడుకలు నిర్వహించారు. చెన్నై కామరాజర్ రోడ్డులో ఉన్న నేతాజీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు సామినాథన్, మా.సుబ్రమణియన్, అనితా రాధాకృష్ణన్, పి.కె.శేఖర్‌బాబు, చెన్నై మహానగర పాలక సంస్థ మేయర్ ప్రియ, డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్, పలువురు అధికారులు నివాళులర్పించారు.

గిండి లోక్‌భవన్ ప్రాంగణంలో ఉన్న నిలువెత్తు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న గవర్నర్ ఆర్.ఎన్.రవి

ఎంపీ సి.వి.షణ్ముగంపై నమోదైన కేసు కొట్టివేత

ప్యారిస్, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే ఎంపీ సి.వి.షణ్ముగంపై నమోదైన కేసు కొట్టివేస్తూ మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. షణ్ముగం దాఖలు చేసిన పిటిషన్‌లో.. మహిళలకు వ్యతిరేకమైన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న డీఎంకేకు చెందిన వ్యక్తిని అరెస్టు చేయాలని విళుపురంలో ఆందోళన చేపట్టారని, ఇందుకు అనుమతి లేదని తనపై, 129 మంది అన్నాడీఎంకే నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఈ కేసును గురువారం విచారించిన జస్టిస్ జగదీశ్‌చంద్ర.. షణ్ముగం, అన్నాడీఎంకే నేతలపై నమోదైన కేసు కొట్టివేశారు.

కుక్క కరవడంతో బాలుడికి తీవ్ర గాయం

అన్నానగర్, న్యూస్‌టుడే: చెన్నై సెక్రటేరియట్ కాలనీలో నివసించే డేనియల్ తన పెంపుడు శునకాన్ని శుక్రవారం ఉదయం వాకింగ్‌కు తీసుకెళుతుండగా అక్కడే పార్కులో ఆడుతున్న అదే కాలనీకి చెందిన అర్జున్(10) అనే బాలుడిపైకి దూకిన కుక్క కరిచింది. తీవ్రంగా గాయపడిన బాలుడిని ఆసుపత్రికి తరలించారు. అతని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రౌడీషీటర్‌పై గూండా చట్టం

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా గుమ్మిడిపూండి సమీపం అండవాయల్‌కు చెందిన విజయ్ రౌడీషీటర్. హత్యాయత్నం కేసులో అతనిని పోలీసులు కొన్ని రోజుల క్రితం అరెస్టు చేశారు. నేర చరిత్ర కలిగిన ఇతనిపై గూండా చట్టం ప్రయోగించాలని జిల్లా ఎస్పీ వివేకానంద శుక్లా కలెక్టర్ ప్రతాప్‌కు సిఫారసు చేశారు. దీంతో అతనిపై గూండా చట్టం ప్రయోగించాలని కలెక్టర్ శుక్రవారం ఆదేశించారు.

ఆలయంలో చోరీ

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: కోయంబత్తూరు జిల్లా పులియకుళంలోని కామాక్షి అమ్మవారి ఆలయంలో గురువారం రాత్రి తలుపులు మూసిన తర్వాత దుండగులు చొరబడి అమ్మవారికి అలంకరించిన బంగారు ఆభరణాలను చోరీ చేశారు. ముందుగా సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. శుక్రవారం ఉదయం ఆలయానికి వచ్చిన అర్చకులు, నిర్వాహకులు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఎమ్మెల్యే అరుళ్‌కు ముందస్తు బెయిల్

ప్యారిస్, న్యూస్‌టుడే: హత్యాయత్నం కేసులో పీఎంకే ఎమ్మెల్యే అరుళ్, మరో 14 మందికి మద్రాసు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అరుళ్, ఆయన మద్దతుదారులపై అన్బుమణి వర్గీయులు దాడిచేసినట్లు, అరుళ్ తరఫు వారు అన్బుమణి మద్దతుదారులపై దాడిచేసినట్లు సేలం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో అరుళ్, మరో 14 మంది ముందస్తు బెయిల్‌కు మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా మంజూరు చేసింది.

తండ్రిని హత్య చేసిన కుమారుడి అరెస్టు



నరసింహన్ (పాతచిత్రం)

శోళింగర్, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా శోళింగర్ సమీపం ఐపేడు గ్రామానికి చెందిన నరసింహన్ (70) రైతు. ఈయనకు భార్య చిన్నమ్మాళ్, కుమారులు శివలింగం, సెల్వం, కుమార్తె శకుంతల ఉన్నారు. ఈ ముగ్గురికి వివాహాలై అదే గ్రామంలో వేర్వేరుగా కాపురం ఉంటున్నారు. ఇదిలా ఉండగా నరసింహన్ తన పొలంలో గురువారం సాయంత్రం విగతజీవిగా కనిపించారు. సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేశారు. ఆస్తి పంచి ఇవ్వాలని తండ్రితో చిన్న కుమారుడు సెల్వం(40) గొడవపడేవాడని, ఇందుకు సంబంధించి జరిగిన గొడవలో సెల్వం తండ్రిపై చేయి చేసుకున్నాడని, దీంతో నరసింహన్ స్పృహకోల్పోయి కిందపడి మృతి చెందారని భార్య వాంగ్మూలం ఇచ్చింది. దీంతో పోలీసులు సెల్వంను అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోక్సో కేసులో మరో ముగ్గురు...

గిండి: తంజావూరుకు చెందిన 16ఏళ్ల బాలికకు మాయమాటలు చెప్పి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో తాజాగా ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన కొన్ని నెలల క్రితం తంజావూరు జిల్లా ఒరత్తనాడు ప్రాంతంలో జరిగింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు మహిళా పోలీసులు కేసు నమోదు చేసి గతంలో ఓ యువకుడిని పోక్సో చట్టం కింద అరెస్టు చేశారు. నిందితుడిని విచారించి అదే ప్రాంతానికి చెందిన రమణ(24), తమిళ్‌సెల్వన్(26), లక్ష్మణన్(19)ను పోక్సో చట్టం కింద అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మత్తుపదార్థాలతో ఉన్న వ్యక్తి...

గిండి: చెన్నై మధురవాయిల్ మెట్టుకుప్పం వద్ద మత్తు పదార్థాలతో ఉన్న పురసైవాక్కానికి చెందిన అమీర్ బాషా(32)ను గురువారం పోలీసులు అరెస్టు చేశారు. ఇతను గ్రిండర్ యాప్ ద్వారా పరిచయమైన వ్యక్తి ద్వారా మత్తుపదార్థాలను కొనుగోలు చేశాడని, అతనిపై ఇదివరకే కేసు నమోదైనట్టు పోలీసులు తెలిపారు. అతని నుంచి 3 గ్రాముల మత్తుపదార్థం, ఓ వాహనం, సెల్‌ఫోను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు.



నిందితుడు అమీర్ బాషా

పోలీసు వాహనాన్ని ఢీకొట్టిన కేసులో పరారీ నిందితుడు...

గిండి: కేరళలో పోలీసు వాహనాన్ని ఢీకొట్టి పరారీలో ఉన్న నిందితుడిని తెన్‌కాశిలో పోలీసులు అరెస్టు చేశారు. కేరళ రాష్ట్రం, కొల్లం జిల్లా పడవూర్ గ్రామంలో ఈనెల 19వ తేదీ గొడుగుల ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా పోటీలు నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన దేవన్ తన పెంపుడు శునకంతో రాగా, ఆలయ నిర్వాహకులు, దేవన్ మధ్య వాగ్వాదం జరిగింది. అక్కడున్న పోలీసులు దేవన్‌ను ఇంటికెళ్లమని చెప్పగా ఆక్రోశించిన దేవన్.. తన జీపుతో పోలీసు వాహనాన్ని ఢీకొట్టి పరారయ్యాడు. దీంతో వాహనంలో ఉన్న ముగ్గురు పోలీసులకు గాయాలయ్యాయి. పరారీలో ఉన్న దేవన్ తెన్‌కాశిలో ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు గురువారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించారు.

క్రైం కార్నర్

నగల చోరీకి పాల్పడిన మహిళ...

అముద

వేళచ్చేరి: కళ్లకురిచ్చి జిల్లా చిన్న సేలం రామచంద్రన్ నగర్‌కు చెందిన పెరుమాళ్ ఇంటి పైఅంతస్తులో సదయన్ కుటుంబం నివసిస్తోంది. ఇదిలా ఉండగా సదయన్ భార్య అముద(40) కింద పెరుమాళ్ ఇంట్లోకి వెళ్లి ఆయన భార్య భాగ్యం ధరించే రూ.3 లక్షల విలువైన బంగారు ఆభరణాలను చోరీ చేసింది. పెరుమాళ్ ఫిర్యాదు మేరకు చిన్న సేలం పోలీసులు దర్యాప్తు చేపట్టి అముదను అరెస్టు చేసి ఆమె నుంచి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. గురువారం కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

మద్ది, పారిజాతగిరి క్షేత్రాలను దర్శించిన భువనేశ్వరి

మద్ది క్షేత్రంలో భువనేశ్వరికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో శుక్రవారం పర్యటించారు. ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన ఆమె జంగారెడ్డిగూడెం నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీ ఎండీ ఉషతో కలిసి పట్టణంలోని పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి, గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయాలను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సిబ్బంది భువనేశ్వరికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. పండితులు వేదాశీర్వచనాలు అందించారు.. పారిజాతగిరి, మద్ది ఆలయ ఈవోలు కలగర శ్రీనివాస్, ఆర్వీ చందన స్వామివార్ల చిత్రపటాలను అందించారు.

నేత్రపర్వం... వాహనోత్సవం

విద్యుత్తు వెలుగుల్లో క్షేత్రం

పెద్ద శేష వాహనంపై శోభాచలుడు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: మాఘమాస రథ సప్తమి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శోభాచలం వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి పెద్ద శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారి కల్యాణ మండపంలో మంచిర్యాలకు చెందిన శ్రీరాజరాజేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో శాంతి కల్యాణం, రాత్రికి నిత్య కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో సీహెచ్ సాయి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రానున్న గోదావరి పుష్కరాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి ఎస్పీ ప్రతాప్ శివకిశోర్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో శుక్రవారం దూర దృశ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జులై 7 వరకు పుష్కరాలు ఉంటాయన్నారు. పుణ్య స్నానాలకు పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో 44 ఘాట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. పోలవరం మండలంలో 36, కుక్కునూరులో 3, వేలేరుపాడులో 5 ఘాట్లలో వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పుష్కర ఘాట్ల వద్ద భక్తుల రద్దీ తగ్గట్టు ఏర్పాట్లు చేయాలని ఎస్పీ సూచించారు. రద్దీ సమయంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా భక్తులను స్నానాలకు అనుమతించాలని ఆయన కోరారు. జేసీ అభిషేక్ గౌడ, డీఆర్వో విశ్వేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముద్ర పడక.. ముగించలేక!

సాంకేతిక సమస్యలతో సాగని ఏకీకృత సర్వే

• చాట్రాయి మండలంలో 18,132 కుటుంబాలుండగా.. కేవలం 387 సర్వే చేసి యాప్‌లో నమోదు చేశారు. ఈ ప్రక్రియ 5.55 శాతం మాత్రమే పూర్తయింది. ముదినేపల్లి మండలంలో 21,265కు 1,181 కుటుంబాలను సర్వే చేశారు.

• జంగారెడ్డిగూడెం పురపాలక సంఘంలో 17,480కి 1,631; నూజివీడులో 17,501కు 649 కుటుంబాల వివరాలను మాత్రమే యాప్‌లో పొందుపరిచారు.

ఏలూరు అర్బన్ పేట, ఉంగుటూరు- న్యూస్‌టుడే: అర్హతలున్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందజేయాలన్న లక్ష్యంతో.. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏకీకృత కుటుంబ సమగ్ర సర్వే చేపడుతోంది. ఈ ప్రక్రియ ఒకడుగు ముందుకు.. నాలుగడుగులు వెనక్కి అన్న చందాన మారింది. గతేడాది డిసెంబర్ 15న సర్వే ప్రారంభించాల్సి ఉండగా.. సాంకేతిక కారణాలతో ఆలస్యమైంది. ఆరంభం నుంచే సాంకేతిక సమస్యలు అడ్డంకిగా మారాయి. తొలుత ఈ నెల 12న వరకు గడువు విధించగా.. జిల్లాలో పది శాతం కూడా పూర్తి కాలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉండటంతో.. ఫిబ్రవరి 10 వరకు ప్రభుత్వం గడువు పొడిగించింది. శుక్రవారం సాయంత్రానికి జిల్లాలో 12.85 శాతం మాత్రమే పూర్తయింది.



యర్రమల్లలో సర్వే చేస్తున్న సిబ్బంది

సగటున 30 నిమిషాలు..

ఏకీకృత సర్వే నిర్వహణకు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే(యూఎఫ్ఎస్) పేరిట ప్రత్యేక యాప్ రూపొందించారు. తరచూ సర్వర్ సమస్య తలెత్తుతుండటంతో.. సిబ్బంది సైతం చేతులెత్తేస్తున్నారు. ప్రతి కుటుంబం నుంచి 20 రకాల వివరాలు సేకరించాల్సి ఉంది. కొన్ని ధ్రువపత్రాలను స్కాన్ చేసి యాప్‌లో నిక్షిప్తం చేయాలి. వేలిముద్ర, ఓటీపీ, ముఖ ఆధారిత గుర్తింపులో ఏదో ఒక దానితో కుటుంబ సభ్యుల సమాచారాన్ని ధ్రువీకరిస్తేనే సర్వే పూర్తవుతుంది. ఇందుకు సగటున 30 నిమిషాల మేర సమయం పడుతోంది. ఉదయం 10, సాయంత్రం 5 గంటల్లోపు మాత్రమే యాప్ వేగంగా పని చేస్తోంది. ప్రస్తుత యాప్ వెర్షన్ 1.6 వినియోగంలో ఉండగా.. వేలిముద్రలు, ఓటీపీలు సర్వేకు ప్రతిబంధకంగా మారాయి.

జిల్లా వివరాలిలా..	
(గ్రామ/ వార్డు) సచివాలయాలు:	605
కుటుంబాలు:	6,84,201
సర్వే పూర్తయినవి:	87,919
రోజుకు చేస్తున్నవి:	2,254

మాదిగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు మాదిగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **మాదిగ కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (24 జనవరి 2026, శనివారం), రేపు (25 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం.** వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా **చేసుకోవచ్చు.** రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

జగన్ నిర్ణయాలతో అప్పుల ఊబిలో రాష్ట్రం: మంత్రి

ప్రారంభోత్సవంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, కొలుసు పార్థసారథి, ఎంపీ మహేశ్‌కుమార్, ఎమ్మెల్యేలు రోషన్‌కుమార్, చింతమనేని తదితరులు

లింగపాలెం(చింతలపూడి, పట్టణం), న్యూస్‌టుడే: వైకాపా హయాంలో జగన్ నిర్ణయాలతో రాష్ట్రం అప్పుల ఊబిలో కురుకుపోయిందని విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో నూతనంగా నిర్మించిన విద్యుత్తు ఉప కేంద్రం ప్రారంభోత్సవంలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. 2019 వరకు మిగులు విద్యుత్తు రాష్ట్రంగా ఉన్న ఏపీ జగన్ అనైతిక పాలనతో నాశనం అయిందన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యుత్తు ప్లాంట్లను మూసి.. ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయడంతో ప్రజలపై రూ.30వేల కోట్ల భారం పడిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత విద్యుత్తు వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ.. క్రెడిట్ లేని జగన్.. క్రెడిట్ చోరీ గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. జగన్ పాలనలో రాష్ట్రానికి ఎన్ని కంపెనీలు వచ్చాయో చెప్పాలంటూ ఆయన సవాల్ విసిరారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్, జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యేలు సొంగా రోషన్‌కుమార్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, మద్దిపాటి వెంకటరాజు, రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ ఛైర్మన్ మందలపు రవి తదితరులు పాల్గొన్నారు.

సజావుగా జేఈఈ మెయిన్స్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో జేఈఈ మెయిన్స్ సజావుగా సాగుతున్నాయి. ఏలూరు సమీప వట్లూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఉదయం నిర్వహించిన పరీక్షకు 150కి 149 మంది విద్యార్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం 150కి వంద శాతం మంది పరీక్ష రాశారు. సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ పాఠశాలలో ఉదయం 150కి 149, మధ్యాహ్నం 150కి 148 మంది హాజరయ్యారు.

'పర్యావరణ విద్య' పరీక్షకు 451 మంది గైర్హాజరు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం 'పర్యావరణ విద్య' పరీక్ష నిర్వహించారు. మొత్తం 130 కేంద్రాల్లో పరీక్ష జరగ్గా.. 97 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. 17,573కి 17,122 మంది పరీక్ష రాశారు. 451 మంది గైర్హాజరయ్యారు. ఎక్కడా చూచిరాత కేసు నమోదు కాలేదని ఆర్ఐవో కె.యోహాన్ తెలిపారు.

10లో
• ఎర్రబంగారమే..!
• ఆస్తి తగాదాలే హత్యలకు కారణం

తెదేపాను మరింత బలోపేతం చేస్తా: బడేటి

ఘనంగా జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం

తెదేపా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా చంటి, ముత్తారెడ్డితో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఆప్కాబ్ ఛైర్మన్ వీరాంజనేయులు, పక్కన ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో తెలుగుదేశం పార్టీని అందరి సమన్వయంతో మరింత బలోపేతం చేస్తానని ఆ పార్టీ జిల్లా నూతన అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక క్రాంతి కల్యాణ మండపంలో తెదేపా ఏలూరు పార్లమెంటరీ కమిటీ ప్రమాణ స్వీకారం శుక్రవారం నిర్వహించారు. తొలుత పార్టీ వ్యవస్థాపకుడు దివంగత ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా భారీ కేకు కోసి పంచిపెట్టారు. తెదేపా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బడేటి చంటి, జగ్గవరపు ముత్తారెడ్డి, కమిటీ సభ్యులతో ఆప్కాబ్ ఛైర్మన్, తెదేపా జిల్లా మాజీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు ప్రమాణ స్వీకారం చేయించారు.

రోజూ అందుబాటులో ఉంటా..

చంటి మాట్లాడుతూ.. జిల్లాలో నియోజకవర్గాల వారీగా తెదేపాను పటిష్ఠం చేసేందుకు అందరం సమష్టిగా పని చేద్దామని పిలుపునిచ్చారు. ఏలూరులోని విడిది కార్యాలయంలో ప్రతిరోజు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. ముత్తారెడ్డి మాట్లాడుతూ తొలిసారి పార్టీ పదవి లభించడం ఆనందంగా ఉందన్నారు.

రాజకీయ లబ్ధికి పాకులాట: కొలుసు

మాజీ సీఎం జగన్ రాజకీయ లబ్ధికి పాకులాడుతూ.. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీ మహేశ్ కుమార్ పిలుపునిచ్చారు. కొన్ని నియోజకవర్గాల్లో కూటమి పార్టీల్లోకి కోవర్టులు ప్రవేశిస్తున్నారని, వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని దెందులూరు ఎమ్మెల్యే ప్రభాకర్ సూచించారు. తెదేపా జోనల్ ఇన్‌ఛార్జి రవి, చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్, మాజీ మంత్రి పీతల సుజాత తదితరులు ప్రసంగించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మశ్రీ, నగర మేయర్ నూర్జహాన్, ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ రాజశేఖర్, మాజీ మంత్రి మరడాని రంగారావు, మాజీ ఎమ్మెల్యేలు అంబికా కృష్ణ, ఘంటా మురళి, ఇడా ఛైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ పార్థసారథి, మీడియా సమన్వయకర్త ప్రసాద్‌రావు, తెదేపా అధికార ప్రతినిధి నిరంజన్, నాయకులు కిశోర్, ఐ.తాతారావు, వెంకటరమాదేవి, రాజేంద్రప్రసాద్, శ్రీనివాసరావు, చౌడే వెంకటరత్నం, పెదబాబు, బలరాం తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు

సరస్వతీ నమస్తుభ్యం..

విశేష అలంకరణలో అమ్మవారు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ బాసరగా ఖ్యాతి గడించిన నూజివీడు సరస్వతీ దేవాలయంలో శుక్రవారం వసంత పంచమి మహోత్సవం వైభవంగా జరిగింది. వేలాదిగా భక్తులు సరస్వతీ మాతను దర్శించుకుని ప్రణమిల్లారు. చిన్నారుల అక్షరాభ్యాసాలతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా పండితుల వేద మంత్రాల మధ్య చిన్నారులు బియ్యంలో, పలకలపై అక్షరాలు రాసి విద్యారంభం చేశారు. వేకువ జామున అమ్మవారికి ఏక వింశతి ద్రవ్యాలతో అభిషేకం చేసి, అనంతరం పుష్పాలతో అలంకరించారు. లక్ష్మీగణపతి హోమం, భక్తులకు అన్నదానం, సాయంత్రం వైభవంగా రథోత్సవం నిర్వహించారు.

పోషణ లేని వాటికలు

అంగన్‌వాడీల్లో చతికిలపడిన లక్ష్యం

పరిశీలన

• కొయ్యలగూడెం మండలం సీతంపేటలోని 41వ నంబరు కేంద్రంలో పోషణ వాటిక లేదు. గతంలో నాటిన మొక్కలు అక్కడక్కడా ఉండటంతో వాటిని తొలగించి మళ్లీ నాటే ప్రయత్నం చేస్తున్నామని కార్యకర్త చెప్పారు.

• చింతలపూడి ప్రాజెక్టు పరిధి ఏపీగుంట కేంద్రానికి నీటి సదుపాయం లేక కూరగాయల మొక్కల పెంపకానికి ఇబ్బంది పడుతున్నారు. నీటి తొట్టె ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ చేయలేదు.

• కుక్కునూరు ప్రాజెక్టు పరిధి కమ్మరిగూడెం కేంద్రంలో పోషణ వాటిక ఆనవాళ్లే లేవు. ప్రాథమిక పాఠశాలకు చెందిన భవనంలో నిర్వహిస్తున్న ఈ కేంద్రానికి ప్రత్యేకంగా నీటి వసతి, మరుగుదొడ్డి తదితర సౌకర్యాలేవీ లేవు. పాఠశాల వనరులనే వినియోగించాల్సిన పరిస్థితుల్లో సిబ్బందికి మొక్కల పెంపకం భారంగా మారింది.

"కైకలూరు ప్రాజెక్టు మండవల్లి మండలం అయ్యవారిరుద్రవరం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ వాటికలో ఒక్కటంటే ఒక్క మొక్క లేదు. ప్రారంభంలో ఉత్సాహంగా చేసినా.. ప్రస్తుతం మొక్కల పెంపకం వదిలేశారు. నిర్వహణ లేక తోట స్థలం వెలవెలబోతోంది. ప్రాజెక్టు పరిధిలో 79 సక్షం కేంద్రాలు ఉండగా.. దాదాపు అన్ని చోట్ల ఇదే పరిస్థితి."

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు:	226
సక్షం కార్యక్రమంలో ఎంపికైనవి:	855
6 నెలలు- మూడేళ్లలోపు చిన్నారులు:	40857
3 నుంచి ఆరేళ్ల లోపు పిల్లలు:	23732
గర్భిణులు:	7837
బాలింతలు:	7520

కొయ్యలగూడెం గ్రామీణ, మండవల్లి, టి.నరసాపురం, వేలేరుపాడు, న్యూస్‌టుడే: జిల్లాలో సక్షం కార్యక్రమంలో ఎంపిక చేసిన పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ వాటికల నిర్వహణ మూణ్నాళ్ల ముచ్చటగా మిగిలింది. చిన్నారులు, కిశోరబాలికలు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని తగ్గించే లక్ష్యంతో కేంద్రం పోషణ్ 2.0లో భాగంగా గతేడాది నుంచి సమగ్ర పోషకాహార పథకం(సక్షం) అమలు చేస్తోంది. దీనిలో భాగంగా ఎంపిక చేసిన కేంద్రాలకు ఒక్కోదానికి రూ.53,800 వెచ్చించింది. పోషణ వాటికల పేరుతో ఆకుకూరలు, కూరగాయల మొక్కల పెంపకం, సంరక్షణ కోసం రూ.10వేలు విడుదల చేసింది. ప్రారంభంలో ఉత్సాహంగా కొనసాగిన పోషణ వాటిక నిర్వహణ ప్రస్తుతం అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పడకేసింది.

'పోషణ వాటికల నిర్వహణపై క్షేత్రస్థాయి యంత్రాంగానికి దిశానిర్దేశం చేస్తున్నాం. ఇబ్బందులు ఉన్న చోట్ల అవసరమైన చర్యలు చేపడతాం.' అని ఐసీడీఎస్ జిల్లా పథక సంచాలకురాలు పి.శారద పేర్కొన్నారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళితే పది నిమిషాల్లో ప్రక్రియ పూర్తి చేసి పంపుతున్నారు. క్రయ, విక్రయదారులు ఒకప్పుడు గంటల తరబడి వేచి ఉండేవారు. స్లాట్ విధానం వచ్చాక వెంటనే పని పూర్తవుతోందని చెప్పడం సంతోషమనిపించింది. ఈ విధానాన్ని మరింత పకడ్బందీగా ముందుకు తీసుకెళ్లండి.– **ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలివీ.**

రిజిస్ట్రేషన్ శాఖలో సాంకేతిక విప్లవం!

9 నెలల్లో 50,757 క్రయవిక్రయాలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన స్లాట్ బుకింగ్‌కు మంచి స్పందన లభిస్తోంది. క్రయ, విక్రయదారులు గంటల తరబడి నిరీక్షించే అవసరం లేకుండా కేవలం 10-15 నిమిషాల్లోనే ప్రక్రియ పూర్తవుతోంది. మంచి సమయం, ముహూర్తం సైతం చూసుకొని రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుండగా.. గతేడాది ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు 50,757 మంది స్లాట్ విధానంలో ఆస్తుల్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. తద్వారా ప్రభుత్వానికి రూ.297.84 కోట్ల ఆదాయం సమకూరింది. గతేడాదితో పోలిస్తే ఆదాయం రూ.కోట్లలో అధికంగా రావడం విశేషం.

నిర్ణీత సమయానికి వెళితే..

స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్‌లోకి వెళ్లి అనుకూల సమయాన్ని నమోదు చేసి స్లాట్ బుక్ చేసుకోవచ్చు. నిర్ణీత సమయానికి కార్యాలయానికెళ్తే అధికారులు ప్రక్రియను పూర్తి చేసి వెంటనే దస్తావేజు అందజేస్తారు. రిజిస్ట్రేషన్లు సులభంగా, వేగంగా పూర్తవుతోంది. 'స్లాట్ బుకింగ్ విధానానికి విశేష స్పందన వస్తోంది. అధికారులు, సిబ్బందిపై ఒత్తిడి తగ్గింది. క్రయ, విక్రయదారులను సత్వరం పూర్తి చేస్తున్నారు' అని జిల్లా రిజిస్ట్రార్ కె.శ్రీనివాసరావు తెలిపారు.

తుది దశకు గంగానమ్మ జాతర

ఏలూరు గ్రామ దేవత గంగానమ్మ జాతర ముఖ్య ఘట్టాలు ఆది, సోమవారాల్లో నిర్వహించనున్నారు. ఏలూరు తూర్పువీధి, దక్షిణపు వీధి, పవరుపేట, లక్ష్మీవారపుపేట, ఆదివారపుపేటలో జాతర ప్రక్రియ చివరి దశకు చేరింది. 25న మేడలో అమ్మవార్లకు మహా కుంభం నివేదన, ప్రత్యేక పూజలు, మొక్కుల చెల్లింపు తదితరాలు నిర్వహించనున్నారు. 26న అమ్మవార్లను సాగనంపడం, కొర్లబండిలో పంబలిని మహిళ వేషధారణలో కూర్చోబెట్టి ఊరేగింపుగా పొలిమేరకు పంపనున్నారు. శుక్రవారం పవరుపేట మేడలోని అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం**

ఈ-నారీ సర్వశ్రేయో భేరి !

పొదుపు సంఘాల సభ్యులకు శిక్షణ

అవగాహన కల్పిస్తున్న ఏపీఎం రాజశేఖర్

నూజివీడు, న్యూస్‌టుడే: డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహించడంతోపాటు ఆరోగ్య సంరక్షణపైనా అవగాహన కల్పిస్తూ ఈ-నారీ పేరుతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం అమలు చేస్తోంది.

డీఆర్డీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలపై మహిళలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వం ఈ-నారీ వ్యవస్థను అమలు చేస్తుందని, వారికి ఈ నెల 24 వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీఆర్డీఏ పీడీ విజయరాజు తెలిపారు.

అర్హత ఇదే..

• జిల్లాలోని గ్రామ స్థాయిలో పది సంఘాలకు ఒక ఈ-నారీని ఎంపిక చేస్తారు. • కనీసం 25 సంఘాలున్న గ్రామంలో ముగ్గురిని నియమించే అవకాశం ఉంది. • అంతకంటే ఎక్కువ సంఘాలుంటే బాగా చదువుకున్న వారికి జీవనోపాధుల కింద మరో ఇద్దరిని సీఆర్పీలుగా గుర్తిస్తారు.

• ఈ-నారీలకు 18-40 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. • పదో తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్హత తప్పనిసరి.

జిల్లా సమాచారం ఇలా..	
స్వయం సహాయక సంఘాలు:	41,533
సభ్యులు:	4,06,660
గ్రామైక్య సంఘాలు:	1,353
ఈ-నారీల అవసరత:	4,100
సీఆర్పీలు:	1778

నెలకు 8 రోజులే పని..

• ఈ-నారీ సీఆర్పీలకు నెలకు 8 రోజులు మాత్రమే పని ఉంటుంది. •ఆ రోజుల్లో మాత్రమే సేవలు అందిస్తారు. • రోజుకు రూ.300 చొప్పున గౌరవ వేతనం ఇస్తారు. • అంటే నెలకు గరిష్ఠంగా రూ.2,400 పొందే వీలుంది.

చేయాల్సిన పనులు..

• పొదుపు సంఘాల ద్వారా ఎంపికైన ఈ-నారీలు మన డబ్బులకు.. మన లెక్కలు యాప్, పుస్తకాల నిర్వహణ చేయాలి. • బ్యాంకుల అనుసంధాన రుణాలు, నెలవారీ వాయిదాల చెల్లింపులు చేయాలి.

• మహిళలకు జీవనోపాధుల కల్పన, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి.

• శారీరక వ్యాయామం, యోగా, ధ్యానం, సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణకు కృషి చేయాలి.

• నరసాపురం మండలం పెదమైనవానిలంక, చినమైనవానిలంక ప్రాంతాల్లో కొందరు సాగుదారులు ఒక్కో ఎకరాలో ఇటీవల టైగర్ రొయ్యలు సాగుచేసి 10 కౌంట్ టన్నుకు పైగా దిగుబడులు సాధించి ఖర్చులు పోను రూ.8 లక్షల ఆదాయం పొందారు. ప్రస్తుతం మార్కెట్‌లో 10 కౌంట్ టైగర్ రొయ్య కిలో రూ.1,100 పలుకుతుంది. 6 నెలల వ్యవధిలో ఈ స్థాయి దిగుబడి సాధించడంతో ఇతర రైతులూ టైగర్ రొయ్యల సాగుపై ఆసక్తి చూపుతున్నారు.

టైగర్ రొయ్య.. తస్సాదియ్యా!

జిల్లాలో క్రమేపీ విస్తరిస్తున్న సాగు

పాలకొల్లు, న్యూస్‌టుడే: టైగర్ రకం రొయ్య చాలా ఏళ్ల తర్వాత మొనోడాన్ టైగర్ రొయ్యగా రూపాంతరం చెంది మళ్లీ మీసం మెలేస్తోంది. అంతర్జాతీయ విపణిలో దీనికి ఉన్న గిరాకీ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా రైతులు వీటి సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ఉప్పునీటి వనరులు ఎక్కువగా ఉండే మొగల్తూరు, నరసాపురం, యలమంచిలి, భీమవరం సరిహద్దు తీర ప్రాంతాల్లో ప్రస్తుతం 2 వేల ఎకరాల వరకు టైగర్ రొయ్య సాగవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. తక్కువ పెట్టుబడితో నికర లాభాలు వచ్చే అవకాశం ఉండటంతో వీటి సాగు క్రమేపీ పెరుగుతోంది.

తక్కువ కౌంట్‌తోనే ..

వనామీతో పోల్చితే టైగర్ రొయ్యలో తక్కువ కౌంట్ అంటే 20 లోపు దిగుబడి తీస్తేనే లాభాలు మెరుగ్గా ఉంటాయి. టైగర్ రకం సీడ్‌ను తక్కువగా వేయడంతో 6 నెలల్లో 20 కౌంట్ దిగుబడి సాధించవచ్చని యలమంచిలి మండల మత్స్యశాఖాధికారి ఏడుకొండలు తెలిపారు.

సీడ్ నాణ్యత కీలకం

టైగర్ రొయ్య సాగులో రాణించాలంటే సీడ్ నాణ్యత ఎంతో ముఖ్యమని యలమంచిలి మండలం చించినాడకు చెందిన ఆక్వా రైతు రుద్రరాజు పెదవర్మ చెబుతున్నారు. కనీసం 18 పీఎల్ పరిమాణం ఉన్న సీడ్ ఉండాలంటున్నారు. ఈ అంశంపై మత్స్యశాఖ ఏడీ(నరసాపురం) ఎల్ఎల్ఎన్ రాజు స్పందిస్తూ ఆక్వా రైతులకు మార్కెటింగ్ పరంగా వస్తున్న వ్యత్యాసాలపై అవగాహన కల్పిస్తూ టైగర్ రొయ్య సాగు ప్రోత్సహిస్తున్నామన్నారు. సాధారణ వ్యాధులను తట్టుకుని వేగంగా ఎదిగే గుణం వీటికి ఉందన్నారు.

బాల్య వివాహాల నిరోధానికి కృషి

రత్నప్రసాద్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిరోధానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని న్యాయ సేవాధికార సంస్థ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. స్థానిక న్యాయ సేవాధికార సంస్థ భవనంలో ఆశా కార్యకర్తలకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే అధికారులు, న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తేవాలన్నారు. ఉచిత న్యాయ సలహాలకు టోల్‌ఫ్రీ నంబరు 1500ను సంప్రదించాలన్నారు.

(c) eenadu

25న రథ సప్తమి వేడుకలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమలలో ఈ నెల 25న రథ సప్తమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఈవో భద్రాజీ తెలిపారు. ఉదయం సూర్యప్రభ వాహనంపై, రాత్రి చంద్రప్రభ వాహనంపై స్వామివారి గ్రామోత్సవాలు జరుగుతాయన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 257 చికెన్ స్కిన్‌లెస్ - 292. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 172, 181, 192 చికెన్ విత్ స్కిన్ - 334 చికెన్ స్కిన్‌లెస్ - 344.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

9000180626, 9989993175

ఎర్ర బంగారమే..

రోజురోజుకు పెరుగుతున్న ధర
నాలుగేళ్ల తర్వాత మిరప రైతుల్లో ఆనందం

కుక్కునూరు, న్యూస్‌టుడే

మిరప పంట ఈ ఏడాది రైతుల పాలిట ఎర్రబంగారం గానే మారింది. వరుసగా నాలుగేళ్ల నుంచి నష్టాలు చవిచూస్తున్న రైతన్నల ఇంట ఈ ఏడాది పండగ వాతావరణం నెలకొంది. 2022 తర్వాత మిర్చి క్వింటాలు ధర రూ.20 వేలు స్థాయికి చేరలేదు. గత నాలుగేళ్లలో రూ.12 - 15 వేలు వరకు మాత్రమే ధరలు పలికాయి. డిమాండ్ తక్కువగా ఉండటంతో రైతులు వ్యాపారులను బతిమాలి, పంటను అమ్ముకోవాల్సిన దుస్థితిని ఎదుర్కొన్నారు. వరుసగా నష్టాలు రావటంతో చాలామంది రైతులు ఆ పంట సాగును వదిలేశారు. ఎరువులు, పురుగు మందులు, ఇతరత్రా వ్యవసాయ పెట్టుబడులు పెరగటం, ధర మాత్రం తగ్గిపోతుండటంతో, ఆ పంటకో నమస్కారం చేశారు. ఈ ఏడాది ఊహించని రీతిలో ధర పెరగటం రైతులను ఆనందంలో ముంచెత్తుతోంది.

కుక్కునూరు మండలం దాచారం వద్ద ఆరబోసిన 341 రకం మిరప.. ఇది క్వింటాలు రూ.29వేలు పలుకుతోంది.

ఊహించలేదు.. సాగు చేస్తుంటే.. ఏదో ఒక ఏడు కాలం కలిసిరాకపోతుందా.. అన్న ధీమాతోనే కొంతమంది రైతులు వరుస నష్టాలు భరిస్తూ ఇంకా ఆ సాగులో ముందుకు పోతున్నారు. అయితే ఈ ఏడాది కూడా ధరను ఊహించలేదు. దిగుబడులు పెంచుకొని, కొద్దోగొప్పో లాభాలు ఆర్జిద్దామన్న ఆలోచనతోనే సాగు చేశారు. పది రోజుల కిందటి వరకూ ధరలు యథావిధిగానే ఉన్నాయి. అకస్మాత్తుగా ఈ వారంలో ధరలు పెరుగుతూ వచ్చాయి. 341 రకం మిర్చి ఒక్కరోజు తేడాలోనే రూ.5 వేలు పెరిగింది. బుధవారం ఆ రకం పంట క్వింటాలు రూ.24 వేలు పలుకగా, గురువారం రూ.29 వేలకు చేరింది. విదేశీ ఎగుమతులు లేనప్పటికీ, దేశీయంగా పలు రాష్ట్రాల్లో పంట దెబ్బ తినటంతో దిగుబడులు తగ్గి, డిమాండ్ పెరిగింది. దీంతో ధర పెరుగుతూ వస్తోంది. నం.5 తేజ వంటి రకాల ధరలు ఆశాజనకంగా మారాయి.

పసుపు మిర్చికి గిరాకీ..

పసుపు రంగులో ఉండే మిరపకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఈ పంటను ఎక్కువగా సౌందర్య వస్తువులకు ఉపయోగిస్తుంటారు. ఈ పంట క్వింటాలు బుధవారం వరకూ రూ.44 వేలు పలుకగా, గురువారం రూ.48-49 వేలకు చేరుకుంది. ఈ పంటను కొద్దిమంది రైతులు మాత్రమే సాగు చేస్తున్నారు.

ఉపాధ్యాయుడికి తాకీదు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: కుక్కునూరు మండలం రాజీవ్‌నగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కాకరపర్తి సత్యనారాయణ దీర్ఘకాలంగా విధులకు గైర్హాజరవుతుండటంతో.. ఆయనకు సంజాయిషీ తాకీదు ఇచ్చినట్లు డీఈవో వెంకట లక్ష్మమ్మ తెలిపారు. ఆయన 2025 జనవరి 31 నుంచి ఇప్పటి వరకు విధులకు అనధికారంగా గైర్హాజరవుతున్నట్లు కుక్కునూరు ఎంఈవో నివేదిక ఇచ్చారన్నారు. ఉపాధ్యాయుడు ఎక్కడున్నారు? ఏమి చేస్తున్నారు? అన్న వివరాలు తెలుసుకునేందుకు పలుమార్లు లేఖలు పంపినా, స్పందన లేదన్నారు. సీసీఏ నిబంధనల ప్రకారం ఆయనకు తాకీదు ఇచ్చినట్లు వివరించారు. వారం రోజుల్లోపు సత్యనారాయణ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో వ్యక్తిగతంగా హాజరై నివేదిక సమర్పించాలని, లేనిపక్షంలో ఇకపై ఎలాంటి నోటీసు ఇవ్వకుండా నిబంధనల ప్రకారం విధుల నుంచి తొలగిస్తామని ఆమె శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గంగానమ్మ జాతరకు పటిష్ఠ బందోబస్తు: ఎస్పీ

ఏలూరు నగరం, గ్రామీణ- న్యూస్‌టుడే: నగరంలోని తూర్పువీధి, దక్షిణపు వీధి, పవరుపేట, ఆదివారపు పేట, లక్ష్మీ వారపుపేటలో గంగానమ్మ జాతరకు పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ అన్నారు. స్థానిక సురేశ్ చంద్ర బహుగుణ పాఠశాల ఆవరణలోని పోలీసు కల్యాణ మండపంలో జాతర బందోబస్తు, జాగ్రత్తలపై ఆయా కొలువుల కమిటీల నిర్వాహకులతో శుక్రవారం ఆయన సమావేశమై మాట్లాడారు. ఈ నెల 25, 26 తేదీల్లో నిర్వహించనున్న జాతరకు సుమారు రెండున్నర లక్షల మంది భక్తులొచ్చే అవకాశముందని అంచనా వేస్తున్నామన్నారు. తదనుగుణంగా ర.భ.శా., నగరపాలక సంస్థ, వైద్యం, రెవెన్యూ, అగ్నిమాపక తదితర శాఖల అధికారుల సమన్వయంతో పని చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొలుపుల ప్రయాణ మార్గాల్లో తొక్కిసలాటలు చోటుచేసుకోకుండా రోప్ పార్టీ ఏర్పాటు చేస్తామన్నారు.

మాట్లాడుతున్న ప్రతాప్ శివకిశోర్, చిత్రంలో శిక్షణ ఐపీఎస్ జయశర్మ, ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్ తదితరులు

వాహనాల మళ్లింపు.. ఏలూరు నుంచి కైకలూరు, భీమవరం వైపు వెళ్లే వాహనాలు పెద్ద రైల్వేస్టేషన్ సమీప కొమడవోలు వంతెన నుంచి చాటపర్రు, జాలిపూడి మీదుగా వెళ్లాలన్నారు. భీమవరం నుంచి ఏలూరొచ్చే వాహనాలు మాదేపల్లి నుంచి జాలిపూడి, చాటపర్రు, కొమడవోలు వంతెన మీదుగా నగరంలోకి ప్రవేశించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అమ్మవార్ల దర్శనానికొచ్చే భక్తులు తమ వాహనాలను ప్రేమాలయం, వెంకన్న చెరువు వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాల్లో నిలుపుదల చేయాలన్నారు. విజయవాడ వైపు నుంచి వచ్చే భక్తులు జూట్‌మిల్లు, పంపుల చెరువు ప్రాంగణాల్లో పార్కింగ్ చేయాలని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో శిక్షణ ఐపీఎస్ జయశర్మ, ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్, జిల్లా ప్రజా రవాణాధికారి షబ్నం, డీఎస్పీలు శ్రావణ్‌కుమార్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

వెబ్‌సైట్‌లో మెరిట్ జాబితా

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని సెకండరీ ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న వివిధ 31 పోస్టులను ఏడాది కాలానికి పొరుగు సేవల విధానంలో భర్తీ చేస్తున్నట్లు జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి డాక్టర్ బి.పాల్ సతీశ్‌కుమార్ తెలిపారు. అర్హులైన అభ్యర్థుల మెరిట్ జాబితాను ఎన్ఐసీ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జూదానికి బానిసై.. చోరుడిగా మారి..

గోదాములో నగదు అపహరణ కేసులో నిందితుడి అరెస్టు

కైకలూరు, న్యూస్‌టుడే: జూదాలకు బానిసగా మారి అప్పుల పాలైన యువకుడు చోరుడుగా మారి పోలీసులకు చిక్కిన సంఘటన ఇది. కైకలూరు పట్టణ సీఐ ఏవీఎస్ రామకృష్ణ కథనం మేరకు.. కైకలూరు ఇస్లాంపేటకు చెందిన మహ్మద్ అసిఫ్ బాషా అనే యువకుడు స్థానికంగా ఓ బీరువాల తయారీ సంస్థలో పని చేస్తున్నాడు. సంక్రాంతి నేపథ్యంలో జూద క్రీడలు ఆడి నగదు కోల్పోయి అప్పుల పాలయ్యాడు. వాటిని తీర్చేందుకు దొంగ అవతారం ఎత్తాడు. ఈ నెల 18న అర్ధరాత్రి సమయంలో కైకలూరు-కొరుకొల్లు రోడ్డులోని మువ్వా నాగేశ్వరరావు అరటి పండ్ల గోదాములోకి వెళ్లాడు. నిఘా నేత్రాలు ఉంటాయని తెలుసుకుని ముఖానికి రుమాలు కట్టుకుని.. వెంట తెచ్చుకున్న సామగ్రితో గోదాములో ఉన్న టేబుల్ డెస్కులను తెరిచాడు. అందులో ఉంచిన రూ.3 లక్షల నగదు అపహరించి పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదుతో దర్యాప్తు ప్రారంభించిన పట్టణ ఎస్సైలు వెంకట్ కుమార్, శ్రీనివాస్ నిఘా కెమెరాల ఆధారంగా ఇస్లాంపేటకు చెందిన అసిఫ్ బాషాగా గుర్తించారు. శుక్రవారం ఉదయం కైకలూరు పంచాయతీ కార్యాలయ సమీపంలో ఎస్సై శ్రీనివాస్ నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా నేరాన్ని అంగీకరించగా చోరీ చేసిన నగదులో రూ.2.80 లక్షలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీసు కార్యాలయంలో సీఐ రామకృష్ణ, ఎస్సైలతో కలిసి నిందితుడిని చూపుతూ పూర్తి వివరాలను వెల్లడించారు. కేసు ఛేదనలో ప్రతిభ చూపిన హోంగార్డు రామును అభినందించి నగదు పురస్కారం అందించారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ రామకృష్ణ, ఎస్సైలు వెంకట్ కుమార్, శ్రీనివాస్

ఆస్తి తగాదాలే హత్యలకు కారణం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఆస్తి తగాదాల నేపథ్యంలో మేనత్త, ఆమె కుటుంబ సభ్యులపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడి.. ఇద్దరి చావుకు కారణమైన నిందితులను జంగారెడ్డిగూడెం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. జంగారెడ్డిగూడెం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇన్‌ఛార్జి డీఎస్పీ యు.రవిచంద్ర వివరాలు వెల్లడించారు. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన కలపాల జీలుగులమ్మ, ఆమె తల్లి ముప్పిడి చుక్కమ్మ, జీలుగులమ్మ కుమార్తెలు కలపాల ధనలక్ష్మి, పెడపట్ల ఉషారాణి, మరికొంత మంది కుటుంబసభ్యులతో కలిసి స్థానిక ఎస్సీపేటలో నివాసముంటున్నారు. జీలుగులమ్మకు వారి మేనల్లుడైన ముప్పిడి వివేక్ కుటుంబానికి కొన్నేళ్లుగా పొలం తగాదాలు నడుస్తున్నాయి. దీనికి తోడు ఇరు కుటుంబాలు పక్కపక్క ఇళ్లల్లోనే ఉండటంతో తరచూ ఘర్షణలు పడేవారు. ఈ నెల 20న జీలుగులమ్మ కుటుంబసభ్యులే తమ ఇంటికి వెళ్లే మార్గంలో మంత్రించిన నిమ్మకాయలు, ఎండుమిరపకాయలు వేశారంటూ.. వివేక్ కుటుంబసభ్యులు 112కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేశారు. దీంతో ఇరు కుటుంబాలను స్టేషన్‌కు పిలిచిన పోలీసులు సర్ది చెప్పి పంపించారు. ఇంటికెళ్లిన అనంతరం మళ్లీ గొడవ చెలరేగింది. దీంతో ముప్పిడి వివేక్ ఇంట్లోని గొడ్డలిని తీసుకుని జీలుగులమ్మ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి విచక్షణా రహితంగా జీలుగులమ్మ, ముప్పిడి చుక్కమ్మ, ధనలక్ష్మి, ఉషారాణిలను నరికేశాడు. అడ్డు వచ్చిన జీలుగులమ్మ బంధువులపై ముప్పిడి మణిమహేంద్ర అలియాస్ పవన్, ముప్పిడి నాగేశ్వరి, కొత్తూరి శ్యామ్‌కుమార్‌తో పాటు మరో బాలుడు కర్రలు, ఇటుకరాళ్లతో దాడి చేశారు. గమనించిన స్థానికులు జంగారెడ్డిగూడెం పోలీసులకు సమాచారం అందించగా.. వారు ఘటనాస్థలికి చేరుకునేసరికి నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. ఘటనలో జీలుగులమ్మ అక్కడికక్కడే మృతి చెందగా.. ఆమె తల్లి చుక్కమ్మ ప్రాంతీయాసుపత్రిలో చికిత్స పొందుతూ అదే రోజు అర్ధరాత్రి మృతి చెందారు. తీవ్రగాయాలైన ఉషారాణి, ధనలక్ష్మి చికిత్స పొందుతున్నారు. దీనిపై ఉషారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముప్పిడి వివేక్, ముప్పిడి మణిమహేంద్ర అలియాస్ పవన్, ముప్పిడి నాగేశ్వరి, కొత్తూరి శ్యామ్‌కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని డీఎస్పీ తెలిపారు. నిందితుల్లో ఓ బాలుడు ఉండటంతో అతడిని జువైనల్ కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన వివరించారు. సమావేశంలో జంగారెడ్డిగూడెం, చింతలపూడి సీఐలు ఎంవీ సుభాష్, టి.క్రాంతికుమార్, ఎస్సై వీరప్రసాద్ పాల్గొన్నారు.

నిందితుల అరెస్టు చూపుతున్న డీఎస్పీ రవిచంద్ర

నిర్దేశిత లక్ష్యాలు అధిగమించండి: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్ ఆదేశానుసారం జిల్లాలో పురపాలక సంఘాలకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ స్థితిపై ఏలూరు నగరపాలక సంస్థ, పురపాలక సంఘాల కమిషనర్లతో శుక్రవారం సమీక్షించి మాట్లాడారు. ఎన్జీటీ ఆదేశాలకు అనుగుణంగా ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై సమగ్ర నివేదిక సేకరిస్తున్నామన్నారు. జిల్లాలో కమిటీలు ఏర్పాటు చేసి 2028 నాటికి వ్యర్థాల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచి సత్ఫలితాలు సాధించాలన్నారు. పురపాలక సంఘాల ద్వారా ప్రజలకు మంచి సేవలందిస్తూ.. పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత కమిషనర్లదేనన్నారు. ఈ అంశంలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. నగరపాలక సంస్థ కమిషనరు భానుప్రతాప్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ఏఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పుష్కర ఏర్పాట్లకు ప్రణాళిక..

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు పటిష్ఠ ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై రాష్ట్ర సచివాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు, కలెక్టర్లతో దూర దృశ్య సమావేశం నిర్వహించారు. ఏలూరులోని కలెక్టరేట్ నుంచి వెట్రిసెల్వి పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పుష్కర స్నానాలకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం 36 ఘాట్లు ఉన్నాయని, కొత్తగా మరో 7 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదిస్తున్నామని వివరించారు. ఆయా ఘాట్లలో పుష్కర స్నానాలు ఆచరించేవారు సమీప ద్వారకాతిరుమల వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు సందర్శించేలా పర్యాటక ప్రణాళిక రూపొందిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

కామవరపుకోట, కల్లూరు, న్యూస్‌టుడే: ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని లింగాల గ్రామం సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేపై ద్విచక్ర వాహనంపై వేగంగా ప్రయాణించి రెయిలింగ్‌ను ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన దుర్ఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్సై హరిత తెలిపిన వివరాల ప్రకారం.. వీరు చింతలపూడి నుంచి ద్విచక్ర వాహనంపై ఖమ్మం వెళ్తున్నారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కొమ్ము సాయిమహేష్(35) వాహనాన్ని నడుపుతుండగా.. కామవరపుకోట మండలం కండ్రికగూడేనికి చెందిన గట్టు రాంబాబు(39) వెనుక కూర్చొని వస్తున్నారు. ప్రమాదం చోటుచేసుకుంది. వీరిద్దరు ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం పంగిడిలో ప్రైవేటు కంపెనీ ద్వారా మొక్కజొన్న విత్తనాలను రైతులతో సాగు చేయిస్తుంటారు. రైతులు మొక్కజొన్న పంట పెరుగుదలను పరిశీలిస్తూ క్రిమిసంహారక మందులు, ఎరువుల వాడకాలను తెలియజేస్తుంటారు. వీరు పంగిడి నుంచి గురువారం రాత్రి తమ దుస్తులు మాసిపోయాయని తమ స్వగ్రామాలకు వచ్చారు. ఉతికిన దుస్తులను తీసుకుని విధి నిర్వహణకు శుక్రవారం ఉదయాన్నే ద్విచక్ర వాహనంపై బయలుదేరి ప్రమాదం బారినపడ్డారు. వీరి మృతదేహాలను పోస్టుమార్టంకు పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడు సాయిమహేష్‌కు భార్య రహిత, రెండేళ్ల కుమారుడు ఉన్నారు. రాంబాబుకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సాయిమహేష్, రాంబాబు (పాత చిత్రాలు)

WALK-IN-INTERVIEW

MARGADARSI CHIT FUND PRIVATE LIMITED

REQUIRES ASSISTANTS IN BUSINESS DEVELOPMENT CUM RECOVERIES & OFFICE BOY FOR OUR PROPOSED NEW BRANCH AT TADEPALLIGUDEM

Business Development Cum Recoveries Assistants:

Male graduates with pleasing personality below 30 years with 2/3 years of experience in the relevant fields. Candidates having valid two wheeler driving licence are preferred. The above posts are mainly field oriented. Experience in chit fund/financial iinstitutions will be given preference.

Office Boy - 1 Position:

SSC Passed male candidate with pleasing personality below 30 years of Age.

Note: The selected candidates will have to undergo training at our Tanuku Branch for about 1 to 2 Months in all areas of operations of chit fund transactions and therafter will be posted at our proposed new branch at Tadepalligudem.

Please attend **WALK-IN-INTERVIEW ON 25TH JANUARY, 2026 (SUNDAY) AT EITHER OUR TANUKU OR BHIMAVARAM BRANCH from 10.30 A.M. to 2.00 P.M** alongwith latest Resume, xerox copies of certificates/ testimonals, recent colour Passport size photographs and copy of Pan Card, Aadhaar card & Bank Passbook First page at the following addresses:

Tanuku branch
The Senior Branch Manager,
MARGADARSI CHIT FUND PVT. LTD.
D.No.26-3-19, 1st Floor,
Satya Sneha Central,
Above Union Bank of India,
Alamurivari Street,
Tanuku - 534 211, A.P.
Ph.No. 08819 - 223505/ 221059

Bhimavaram branch
The Chief Manager,
MARGADARSI CHIT FUND PVT. LTD.
D.No.3-1-150, UNDI Road,
Near Town Railway Station,
Bhimavaram - 534 201,
West Godavari Dist., A.P.
Ph.No. 08816 - 223174/ 224967

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

PLOT FOR SALE

Vizag Commercial Venture Newly Launched at Bhogapuram, Airport Road. Suitable for all Types of Business. 9992273747.

కొమ్మగూడెం, ద్వారకాతిరుమలలో కృష్ణమందిరం సెంటర్ దగ్గర ఉత్తరం& పడమర రోడ్లు గల 1360చ॥గ॥ రిజిస్ట్రేషన్ వాల్యూకే అమ్మబడును. ✆ 90302 25566

COMMERCIAL SPACE FOR SALE

AP NTR జిల్లా పెనుగంచిప్రోలు 6ఎ॥ మామిడితోటతో మంచి ఆదాయం కలిగిన కళ్యాణ మండపాలు-2 (A/C, Non A/C) అన్ని వసతులతో 12.5CRకే అమ్మకం. ✆ 77997 95599.

AGRICULTURE LANDS

133 ఎకరాలు, రెండు పక్కల వాగు, పుష్కలమైన నీటి వసతి. ఒంగోలుకు 45 KM. మర్రిపూడి (M), చిమట(v). Ph: 8977500558

JOBS

ఏలూరు MRF షోరూమ్ నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వెంటనే సంప్రదించండి. ✆ 77801 29624.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ప్రైవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

కావలెను: నిడదవోలు మం. శంకరాపురంలో హృదయాలయం మానసిక దివ్యంగుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు జీతం18,000, వార్డెన్లు స్త్రీ/పు జీతం14,000, కేర్‌టేకర్ స్త్రీ/పు జీతం16,000, వంట చేయువారు జీతం 14,000. ✆ 94933 08199, 94920 07476

SECURITY GUARDS

జై గణేష్ సెక్యూరిటీ సర్వీసెస్‌లో కొవ్వూరు, సగ్గొండ, తాడువాయిలలో సెక్యూరిటీ గార్డ్స్, 8గ డ్యూటీ, జీతం Rs. 15,000/-, PF, ESI, W/H, ✆ 63030 40953.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.75 పైII

తణుకు ఆఫీసు: 08819-224254

అయిదు రోజుల పని దినాలు అమలు చేయండి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జాతీయ బ్యాంకుల అధికారులు, ఉద్యోగులకు వారానికి అయిదు రోజుల పని దినాలు అమలు చేయాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ జిల్లా కన్వీనరు కె.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక ఆర్‌ఆర్ పేటలోని యూనియన్ బ్యాంకు నుంచి ఎన్‌ఆర్ పేటలోని ఎస్‌బీఐ వరకు శుక్రవారం ప్రదర్శన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులకు పని భారం పెరిగిన నేపథ్యంలో, పని దినాలను తగ్గించాలని కోరారు. తమ డిమాండ్ సాధనకు ఈ నెల 27న దేశవ్యాప్తంగా సమ్మె చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాయకులు ఎస్.శ్రీనివాసరావు, ఎన్.లక్ష్మణ్ పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న బ్యాంకు అధికారులు, ఉద్యోగులు

'పీఆర్సీని వెంటనే నియమించాలి'

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 12వ పీఆర్సీ నియమించాలని ఏపీఎన్జీవోల సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ శ్రీనివాస్, రామారావు డిమాండ్ చేశారు. నగరంలో శుక్రవారం నిర్వహించిన సంఘ జిల్లా నూతన కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యోగులకు అపరిష్కృత 3 డీఏలను మంజూరు చేయాలన్నారు. సరెండర్ లీవ్‌లు, వైద్య బిల్లులను తక్షణం చెల్లించాలన్నారు. త్వరలో జరగనున్న ఏపీఎన్జీవో రాష్ట్ర ఎన్నికల్లో ఏ.విద్యాసాగర్, డీవీ రమణ ప్యానెల్‌కు, జిల్లా తరపున సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పోటీ చేస్తున్న హరినాథ్‌కు మద్దతు ఇవ్వాలని తీర్మానించారు.

26న అంబేడ్కర్ విగ్రహాలకు అర్జీలు: వ్యకాసం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి కేంద్ర ప్రభుత్వం పేదల ఉసురు తీస్తోందని వ్యకాసం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ విమర్శించారు. స్థానిక అన్నే భవనంలో సంఘ నాయకులతో శుక్రవారం సమావేశమయ్యారు. తామా ముత్యాలమ్మ అధ్యక్షత వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ.. ఉపాధిహామీ పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ.. ఈ నెల 26న రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేసి వినూత్న నిరసన తెలపాలని ఆయన పిలుపునిచ్చారు.

దివ్యాంగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని దివ్యాంగులు, హిజ్రాలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల, హిజ్రాల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుడు రామ్‌కుమార్ తెలిపారు. ఆన్‌లైన్ విధానంలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఔత్సాహికులు apdascac.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, మరిన్ని వివరాలకు 08812-234146 నంబరును సంప్రదించాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బుట్టాయగూడెం ఎంపీపీని తొలగిస్తూ ఉత్తర్వులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం ఎంపీపీ కారం శాంతిని ఆ పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది నవంబర్‌లో ఈమెకు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం మండల పరిషత్తు సమావేశంలో ఆమోదించారు. దీంతో ఉన్నతాధికారులు పంపిన నివేదికలను పరిశీలించి ఈ ఉత్తర్వులు జారీ అయినట్లు అధికారులు పేర్కొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్ : ఆర్.ఆర్. పేట, ఏలూరు, ఏలూరు జిల్లా.
ఫోన్ నెం. 08812-230938 / 233227

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

E-Auction Sale Notice for Sale of Immovable Assets under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 read with proviso to Rule 8 (6) / Rule 9 (1) of the Security Interest (Enforcement) Rules, 2002.

సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / కో-ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తము** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, ఆర్.ఆర్. పేట, ఏలూరు వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 13-02-2026న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది.

మెగా ఇ-వేలం తేది & సమయం : 13-02-2026, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు
బిడ్లు సమర్పించుటకు చివరి తేది : 12-02-2026 (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపుతో)

తంగెళ్ళమూడి బ్రాంచి (21731), ఫోన్ నెం. 8008803311,
ఇ-మెయిల్ : UBIN0821730@unionbankofindia.bank.in

ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1 ఎ) శ్రీ మరిశెట్టి రాంబాబు, తండ్రి : మారిశెట్టి సత్యనారాయణ, హెచ్.నెం. 3-124/1, రామసింగపరం, పెదవేగి మండలం, పశ్చిమ గోదావరి - 534450. **బి) శ్రీమతి మారిశెట్టి గీతా వెంకట లక్ష్మి,** భర్త : మరిశెట్టి రాంబాబు, హెచ్.నెం. 3-124/1, రామసింగపరం, పెదవేగి మండలం, పశ్చిమ గోదావరి - 534450.

బకాయి మొత్తం : ది. 18-12-2025 నాటికి రూ. 14,50,233.70 (అక్షరాలా పద్నాలుగు లక్షల యాభై వేల రెండు వందల ముప్పై మూడు రూపాయల డెబ్బై పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్ట్‌లు మరియు ఇతర ఖర్చులు

ఆస్తి వివరములు : శ్రీ మారిశెట్టి రాంబాబు, తండ్రి : మారిశెట్టి సత్యనారాయణ గారి పేరిట ఏలూరు జిల్లా - 534450, పెదవేగి మండలం, రామసింగవరం, హౌస్ నెం. 3-124/1, ఆర్.ఎస్.నెం. 159 వద్ద 484.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి మరియు అందలి నిర్మించిన రెసిడెన్షియల్ హౌస్. **హద్దులు : ఉత్తరం :** పూజారి శ్రీనివాసరావు గారి స్థలము, **దక్షిణం :** సర్వే నెం. ప్రకారం మారిశెట్టి సత్యనారాయణ గారి మిగిలిన స్థలము, **తూర్పు :** వెన్నపల్లి రాఘవరావు గారి స్థలము, **పడమర :** పంచాయితీ రోడ్డు.

(గమనిక : సదరు ఆస్తి బ్యాంకు వారి భౌతిక (Physical) స్వాధీనంలో ఉన్నది)

రిజర్వు ధర : రూ. 19,40,000/- ధరావత్తు (10%) : రూ. 1,94,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com and https://www. unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం సంప్రదించవచ్చు.

తేది : 23-01-2026
ప్రదేశం : ఏలూరు

అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఏలూరు
●ఏలూరు ●దెందులూరు ●ఉంగుటూరు

ఇష్టా దైనందిని ఆవిష్కరణ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా ఇష్టా జిల్లా కార్యాలయంలో.. రాష్ట్ర కమిటీ ముద్రించిన నూతన సంవత్సర దైనందినిని శుక్రవారం నాయకులు ఆవిష్కరించారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్ధా వెంకట్రావు మాట్లాడుతూ.. కర్షక, కార్మిక, ఉద్యోగుల సంక్షేమానికి తమ సంఘం కృషి చేస్తోందని తెలిపారు. శ్రీనివాసరావు, నెహ్రూబాబు, శ్రీను, సత్యనారాయణ, వర్మ, రత్నబాబు, చంద్రశేఖర్, సూరిబాబు, సాయిచరణ్, విక్రమ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'పది'లో మెరుగైన ఫలితాల సాధనకు కృషి

నిడమర్రు, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని ఎంఈవో-1 అనురాధ అన్నారు. పెదనిండ్రకొలను ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆమె సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న వంద రోజుల ప్రణాళికపై ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా చొరవ చూపాలన్నారు. సీఆర్పీ నారాయణరావు, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాజు తదితరులున్నారు. ● పెదనిండ్రకొలను-2, దేవరగోపవరం ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో-1 అనురాధ శుక్రవారం తనిఖీ చేశారు. 75 రోజుల ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ఎలా అమలు చేస్తున్నారన్న అంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ? పడమర వీధిలోని కొత్త గంగానమ్మ గుడి వద్ద మురుగు కాలువల్లో పూడిక తీయడం లేదు. దుర్వాసన వస్తుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. - కృష్ణరాజ కుమార్, స్థానికుడు
✔ సమస్య నా దృష్టికి రాలేదు. సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయిస్తాం. - భానుప్రతాప్, కమిషనర్

పెదపాడు, న్యూస్‌టుడే: ? వెంకటాపురం గ్రామ శివారుల్లో కోళ్ల వ్యర్థాలు పూడ్చివేస్తున్నారు. ఫలితంగా భరించలేని దుర్వాసన వస్తోంది. గ్రామస్థులు ముక్కులు మూసుకొని జీవించాల్సి వస్తోంది. - నారాయణరావు, గ్రామస్థుడు
✔ కోళ్ల వ్యర్థాలను గ్రామానికి దూరంగా పూడ్చేందుకు చర్యలు తీసుకుంటాం. - గజపతిరావు, ఏఎస్సై

సారం పెంచేలా.. భారం దించేలా

రసాయన ఎరువుల తగ్గింపునకు ప్రత్యేక కార్యక్రమం

దెందులూరు, ఏలూరు గ్రామీణ- న్యూస్‌టుడే: వ్యవసాయంలో అధిక రసాయనిక ఎరువుల వినియోగంతో భూసారం దెబ్బతింటోంది. దీనివల్ల పంటలకు నష్టం వాటిల్లి అన్నదాతకు ఆర్థికంగా భారం అవుతోంది. ఈ నేపథ్యంలో పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకం తగ్గించేలా ప్రభుత్వం ధాత్రి మాతా బచావో అభియాన్ (భూమాత పరిరక్షణ కార్యక్రమం) చేపట్టింది.

రసాయనిక ఎరువుల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరిస్తారు. ఎరువులు నల్లబజారుకు అక్రమ రవాణా కాకుండా, అధిక ధరలకు విక్రయించకుండా ఉండేలా పర్యవేక్షిస్తారు. నానో యూరియా, నానో డీఏపీ వినియోగంతో కలిగే లాభాలను వివరిస్తారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకంపై అవగాహన కల్పిస్తారు. వీటికోసం గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు కమిటీలను నియమిస్తూ గత నెలలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

కమిటీల నియామకం: ● గ్రామస్థాయిలో సర్పంచి, పంచాయతీ కార్యదర్శి, ఇద్దరు ఆదర్శ రైతులు, వ్యవసాయ సహాయకులు, సొసైటీ డైరెక్టర్లు సభ్యులుగా ఉంటారు. ● మండలస్థాయిలో తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారి, డివిజన్ స్థాయిలో ఆర్డీవో, ఏడీఏ, జిల్లా స్థాయిలో కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి ఉంటారు. ● ఏలూరు జిల్లాలో 547 పంచాయతీలుండగా వీటిలో 96 గ్రామాల్లో ఆక్వా సాగు అవుతోంది. మిగిలిన 451 పంచాయతీలకు కమిటీలు ఏర్పాటు చేశారు.

అవగాహన కల్పిస్తున్నాం: రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి ప్రకృతి వ్యవసాయంతో సేద్యం చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన ప్రకారం ఏలూరు జిల్లా జాతీయస్థాయిలో అధిక రసాయనిక ఎరువులు వినియోగించే అయిదో జిల్లాగా ఉండేది. గత ఖరీఫ్ సీజన్‌కు వచ్చేసరికి రాష్ట్రంలో ఎరువులు అతి తక్కువగా వాడే జిల్లాలో ఆరోదిగా ఉందని జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ బాషా తెలిపారు.

'ఈ-నారీ'తో పారదర్శక లావాదేవీలు

భీమడోలులో మాట్లాడుతున్న రత్నకుమారి

భీమడోలు, న్యూస్‌టుడే: డ్వాక్రా సభ్యులకు డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత మెరుగు, పారదర్శక ఆర్థిక లావాదేవీలకు ఈ-నారీ, సీఆర్పీలు దోహదపడతాయని ఏపీఎం రత్నకుమారి అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. నాలుగు రోజులపాటు శిక్షణ తరగతులుంటాయని చెప్పారు. ఆర్థిక లావాదేవీల యాప్‌ల నిర్వహణ, సంఘ సమాచారం, పొదుపు, అప్పులు తదితరాలపై అవగాహన కల్పించారు.

పెదవేగి: పెదవేగి వెలుగు కార్యాలయం, విజయరాయి రైతు సేవా కేంద్రంలో ఈ-నారీ, సీఆర్పీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎం ఏసురత్నం అధ్యక్షత వహించారు. మన డబ్బులు- మన లెక్కలు యాప్‌పై అవగాహన కల్పించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: గుడివాకలంక విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, తీగల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ అంబేడ్కర్ తెలిపారు.

● పోణంగి ఉపకేంద్రం పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్న 12.30 గంటల వరకు, శ్రీపర్రు ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ పేర్కొన్నారు.

పెదవేగి: రాయన్నపాలెం విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని ఈఈ తెలిపారు.

ఉంగుటూరు: బాదంపూడి ఫీడర్‌లో మరమ్మతుల నిమిత్తం శనివారం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రాచూరు, రావులపర్రుకు విద్యుత్తు నిలిపివేస్తున్నట్లు అంబేడ్కర్ చెప్పారు.

పెదపాడు: పాతముప్పర్రు, ఏపూరు విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఈఈ తెలిపారు.

ఉంగుటూరు: గొల్లగూడెం ఉపకేంద్రం పరిధిలోని వ్యవసాయ ఫీడర్లకు శనివారం విద్యుత్తు సరఫరా వేళల్లో మార్పు చేసినట్లు ఈఈ అంబేడ్కర్ తెలిపారు. ఉదయం 5 నుంచి 9 గంటల వరకు, మధ్యాహ్నం 1 నుంచి 6 గంటల వరకు వ్యవసాయ విద్యుత్తు సరఫరా చేస్తామన్నారు. గొల్లగూడెంలోని గృహాలకు ఉదయం 5 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

కిసాన్ సభల విజయవంతానికి పిలుపు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: గుంటూరులో ఈ నెల 30 నుంచి ప్రారంభమయ్యే అఖిల భారత కిసాన్ సభలను విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో శుక్రవారం కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కబంధ హస్తాలకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, కట్టా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్య దక్షుడు లోకేశ్

వాడవాడలా జన్మదిన వేడుకలు

ఏలూరు: కేక్ కోస్తున్న దెందులూరు ప్రభాకర్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: క్రమశిక్షణ, కార్యదక్షత కలిగిన నాయకుడు లోకేశ్ అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రం కూడలిలో శుక్రవారం నారా లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కేక్ కోసి పంచిపెట్టారు. అనంతరం సర్వజన ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

● లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా పవరుపేటలోని విడిది కార్యాలయంలో.. 11 మంది చిరు వ్యాపారులకు ఎమ్మెల్యే బడేటి చంటి సొంత నిధులతో తోపుడు బండ్లు పంపిణీ చేశారు. కోటదిబ్బపైనున్న విభిన్న ప్రతిభావంతుల ప్రభుత్వ వసతి గృహం విద్యార్థులకు అన్నదానం చేశారు.

పెదపాడు: వట్లూరులో ఏఎంసీ ఛైర్‌పర్సన్ గారపాటి రామసీత ఆధ్వర్యంలో కేక్ కోశారు. అప్పనవీడు ఆశాజ్యోతి మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులకు విజయా డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు.

భీమడోలు: స్థానిక తెదేపా కార్యాలయంలో ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు కేక్ కోసి.. సీహెచ్‌సీలోని రోగులకు పండ్లు అందజేశారు.

ఉంగుటూరు: పడాల వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఆప్కాబ్ ఛైర్మన్ వీరాంజనేయులు, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు చందు నూతన వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు.

గణపవరం: పిప్పర తెదేపా మండల కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఆప్కాబ్ ఛైర్మన్ వీరాంజనేయులు ప్రారంభించారు.

ఉంగుటూరు: వృద్ధుడికి వస్త్రాలు ఇస్తున్న వీరాంజనేయులు

ఏలూరు: తోపుడు బండ్ల వద్ద చంటి తదితరులు

సహజ ప్రసవాలను ప్రోత్సహిద్దాం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: శస్త్రచికిత్సలు తగ్గించి సహజ ప్రసవాలు ప్రోత్సహించాలని డీఎంహెచ్‌వో అమృతం సూచించారు. స్థానిక సర్వజన ఆసుపత్రిలో రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యాన నాలుగు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా సహజ ప్రసవాలపై వైద్యులు, నర్సులు, ఆపరేషన్ థియేటర్ సిబ్బందికి సూచనలిచ్చారు. అనంతరం శిక్షణ పొందిన వారికి ధ్రువపత్రాలు అందజేశారు.

పెద్దింట్లమ్మకు ప్రత్యేక పూజలు

నిడమర్రు, న్యూస్‌టుడే: పెదనిండ్రకొలను కొల్లేరు రోడ్డులోని పెద్దింట్లమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దారు. మధ్యాహ్నం అఖండ అన్నసమారాధన చేపట్టారు.

నేత్రపర్వంగా గంగానమ్మ జాతర

పద్మశ్రీకి సారె ఇస్తున్న నిర్వాహకులు ● నూర్జహాన్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తూ..

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: నగరంలో గంగానమ్మ జాతర శాస్త్రోక్తంగా సాగుతోంది. ఏడు జాతర కొలుపుల కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం మేడల్లోని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు గంగానమ్మను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. తూర్పువీధి గంగానమ్మను ఇంటెలిజెన్స్ డీఎస్పీ భాస్కరరావు, దక్షిణపువీధి, పడమర వీధిలోని అమ్మవార్లను ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్ దంపతులు, పడమర వీధి గంగానమ్మను జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ప్రసాద్ దంపతులు, లక్ష్మీవారపుపేట, ఆదివారపుపేటలోని అమ్మవార్లను నగర మేయర్ షేక్ నూర్జహాన్, పెదబాబు దంపతులు, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ దంపతులు దర్శించుకుని పూజలు చేశారు. వారికి నిర్వాహకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

అమ్మకు నమస్కారం.. చదువుకు శ్రీకారం

ఘనంగా వసంత పంచమి

సరస్వతీమాత, పాల్గొన్న బాలబాలికలు

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: నగరంలోని పలు ఆలయాల్లో వసంత పంచమి వేడుకలను శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సరస్వతీ అమ్మవారి విగ్రహాల ముందు తల్లిదండ్రులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అగ్రహారం పాత శివాలయం, పాత బస్టాండ్ సమీప పాండురంగస్వామి ఆలయాల్లో చదువుల తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. మేయర్ నూర్జహాన్, పెదబాబు దంపతులు పిల్లలకు విద్యా సామగ్రి పంచిపెట్టారు. సత్రంపాడు లక్ష్మీగణపతి ఆలయంలో స్వామివారిని విశేషంగా అలంకరించారు. అంబికాదేవి ఆలయంలో అమ్మవారిని మహాసరస్వతి దేవిగా అలంకరించారు. విద్యార్థులు ఆలయాలకు తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

నిడమర్రు: పెదనిండ్రకొలను వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వీర వెంకటేశ్వరరావు, ఉదయగిరి లక్ష్మి దంపతులు పర్యవేక్షించారు.

అంచులు.. తొలగని వ్యర్థాలు

ఏలూరు చోదిమెళ్ల బైపాస్ వంతెన నుంచి చింతలపూడి కెళ్లే ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న తమ్మిలేరు గట్టు పొడవునా చెత్తాచెదారం, డ్రెయినేజీ వ్యర్థాలు పేరుకుపోయాయి. వీటిని రోజుల తరబడి తొలగించకపోవడంతో.. వాహనదారులు, పాదచారులు ముక్కులు మూసుకొని ప్రయాణిస్తున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు

మలుపుంది.. సూచిక లేకుంది..

పెదవేగి మండలం కవ్వగుంట నుంచి గోపన్నపాలేనికి వెళ్లే మార్గంలో.. మలుపులు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. ఎక్కడా సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో... ఎదురొచ్చే వాహనాలను గుర్తించలేక చోదకులు, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. - న్యూస్‌టుడే, కవ్వగుంట(పెదవేగి)

ఘాట్.. దుర్గంధం వచ్చేట్టు!

ఏలూరు ఒకటో పట్టణం సత్యనారాయణపేటలోని కృష్ణా కాలువ ఘాట్‌లు చెత్తాచెదారం, వ్యర్థాలతో నిండిపోయాయి. వాటిని రోజుల తరబడి తొలగించకపోవడంతో దుర్గంధం వస్తోంది. దోమల బెడద సైతం అధికంగా ఉండటంతో.. సమీప నివాసితులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు నగరం

కూడలి.. ట్రాఫిక్ లోగిలి

పెదపాడు మండలం అప్పనవీడు కూడలిలో తరచూ ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. శుక్రవారం ఏలూరు రోడ్డులో లారీ రహదారికి అడ్డుగా నిలిచిపోవడంతో.. వాహనాలు ముందుకు వెళ్లలేక ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దాంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. - న్యూస్‌టుడే, అప్పనవీడు(పెదపాడు)

నాణ్యత లేక.. నిలవలేక

ఏలూరు జూట్ మిల్లు నుంచి అగ్నిమాపక కేంద్రం కూడలి మార్గంలోని ప్రధాన వంతెనపై రక్షణ గోడ నిర్మించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో.. కొంత భాగం మూణ్నాళ్లకే నేలకూలింది. అధికారులు స్పందించి గోడ పునర్నిర్మించాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు నగరం

బాల్య వివాహాలు సామాజిక దురాచారం

గుండుగొలను(భీమడోలు), న్యూస్‌టుడే: బాల్య వివాహాలు సామాజిక దురాచారమని, దీన్ని నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీడీపీవో ఎం.రాజశేఖర్ అన్నారు. 'బాల్య వివాహ్ ముక్త్ భారత్'లో భాగంగా మండలంలోని పలు ప్రాంతాల్లో ఐసీడీఎస్ అధికారులు, చైల్డ్ రైట్స్ అడ్వొకసీ ఆధ్వర్యాన శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఐసీడీఎస్ గుండుగొలను పర్యవేక్షకురాలు ఎం.కవిత, ఎస్.వెంకటలక్ష్మి, వినోద్‌కుమార్, రాజు, బి.రాజమణి, ఎం.విజయలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

తలసీమియా బాధితులకు రక్త మార్పిడి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక సర్వజన ఆసుపత్రిలోని రెడ్‌క్రాస్ భవనంలో శుక్రవారం 12 మంది తలసీమియా బాధితులకు రక్త మార్పిడి చేశారు. సంస్థ జిల్లా ఛైర్మన్ డాక్టర్ ఎంబీఎస్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్ భవనంలో తలసీమియా, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నామన్నారు. వ్యాధిగ్రస్థులకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 25న స్థానిక సీఆర్ఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఏరనుకునేరు.. కోనేరు!

నిరుపయోగంగా మారిన వైనం

గణపవరం, న్యూస్‌టుడే: సరిపల్లెలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపానికి ప్రాముఖ్యం ఉండేది. అప్పట్లో సుమారు ఆరెకరాల విస్తీర్ణంలో వేద పాఠశాల కొనసాగేది. నాలుగు దశాబ్దాల కిందట తితిదే కల్యాణ మండపం నిర్మించారు. మూడున్నర ఎకరాల్లో విశాల మండపం, వాహనాల నిలుపుదల ప్రదేశం, రెండున్నర ఎకరాల్లో రెండు కోనేరులుండేవి. కాలక్రమంలో వేద పాఠశాల మూతబడింది. తితిదే కల్యాణ మండపం సైతం దెబ్బతినడంతో.. రెండున్నరేళ్ల భాజాభజంత్రీలు మోగడం లేదు. ప్రస్తుతం రూ.2 కోట్లతో మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చారు.

ప్రజల దాహార్తి తీరుస్తూ.. రెండు కోనేరులు సైతం ఏళ్లుగా స్థానికులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజల దాహార్తి తీర్చేవి. అప్పట్లో పంచాయతీ తరఫున కోనేరులను బాగు చేయించి.. మంచినీటితో నింపేవారు. ప్రస్తుతం నిర్వహణ లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. దాంతో ప్రజలు గొంతు తడుపుకొనేందుకు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం అటు తితిదే, ఇటు పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో.. తూడు, జమ్ము పేరుకుపోయి మైదానాన్ని తలపిస్తున్నాయి.

చెరువులో పేరుకుపోయిన తూడు

దృష్టి సారిస్తేనే.. కోనేరులు అలంకారప్రాయంగా మారడంతో.. కల్యాణ మండపంలో శుభకార్యాలు చేసుకునే వారు తాగేందుకు, వాడేందుకు బయట ప్రాంతాల నుంచి నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. తితిదే ఇకనైనా స్పందించి ఒకప్పుడు ప్రజల దాహార్తి తీర్చిన కోనేరులను వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. 'ఇటీవలే విధుల్లో చేరా. సమస్యను తితిదే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తా' అని కల్యాణ మండపం కార్యనిర్వాహణాధికారి వీరనారాయణ తెలిపారు.

నేతాజీ జీవితం స్ఫూర్తిదాయకం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుండి నడిపిన నేతాజీ సుభాశ్ చంద్రబోస్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని ప్రధానాచార్యుడు గిరిబాబు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'మేరా యువ భారత్- మినిస్ట్రీ ఆఫ్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్' ఆధ్వర్యాన శుక్రవారం నేతాజీ జన్మదినం వేడుకలు నిర్వహించారు. ఉపప్రధానాచార్యుడు అజయ్‌బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గణపవరం: స్థానిక బాలుర ఉన్నత, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో సుభాశ్ చంద్రబోస్ జయంతి వేడుక నిర్వహించారు. ఆయన విగ్రహాలకు వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు అల్లూరి గంగరాజు, ప్రధానాచార్యులు నిర్మలాకుమారి, శ్రీనివాస గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నిడమర్రు: నగదు ప్రోత్సాహకాలు చూపుతున్న విద్యార్థినులు

ఏలూరు నగరం: స్థానిక సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో సుభాశ్ చంద్రబోస్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు పుష్పాంజలి ఘటించారు. ఆలపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఘంటసాల స్వర పీఠం ప్రతినిధులు జాతీయ జెండాలు పంపిణీ చేశారు.

నిడమర్రు గ్రామీణం: నేతాజీ జయంతి సందర్భంగా బువ్వనపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ నిలిచిన విద్యార్థులకు అఖిల భారత చేనేత బోర్డు మాజీ డైరెక్టర్ నంద్యాల రామలింగరాజు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.

మంత్రులకు తేనీటి విందు

దుగ్గిరాల(పెదవేగి), న్యూస్‌టుడే: దుగ్గిరాలలోని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ విడిది కార్యాలయానికి శుక్రవారం సాయంత్రం మంత్రులు గొట్టిపాటి రవికుమార్, కొలుసు పార్థసారథి, ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్, తెదేపా జోన్-2 కన్వీనర్ మందలపు రవి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి వచ్చారు. వారికి చింతమనేని స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తేనీటి విందు ఇచ్చారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై చర్చించారు. దెందులూరు నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునివ్వాలని మంత్రులను చింతమనేని కోరారు. గ్రామాల్లో ప్రగతి పనులకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దెందులూరును రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వారి వెంట ఏఎంసీ ఛైర్‌పర్సన్ గారపాటి రామసీత, నాయకులు బొప్పన సుధ, ఉప్పలపాటి రాంప్రసాద్, దేవరపల్లి ఆదామ్, అనిల్, నాగరాజు, ఎం.రవి తదితరులు పాల్గొన్నారు.

చింతమనేనితో రవికుమార్, పార్థసారథి, మహేశ్‌కుమార్ తదితరులు

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	మన శంకర వరప్రసాద్ గారు
అంబిక మినీ	మన శంకర వరప్రసాద్ గారు
సాయి బాలాజీ	మన శంకర వరప్రసాద్ గారు
బాలాజీ	రాజాసాబ్
సత్యనారాయణ 1	మన శంకర వరప్రసాద్ గారు
సత్యనారాయణ 2	అనగనగా ఒక రాజు
సత్యనారాయణ 3	భర్త మహాశయులకు విజ్ఞప్తి
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	మన శంకర వరప్రసాద్ గారు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	మన శంకర వరప్రసాద్ గారు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	అనగనగా ఒక రాజు
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	భర్త మహాశయులకు విజ్ఞప్తి
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	మన శంకర వరప్రసాద్ గారు
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	అనగనగా ఒక రాజు

ఓటు హక్కు విలువైంది

భీమడోలు, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు బి.రమాదేవి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీవేంకటేశ్వర కళాశాలలో విద్యార్థులకు 'మై ఇండియా, మై ఓటు'పై శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. పద్దెనిమిదేళ్లు నిండిన యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు కావాలని కోరారు.

భక్తులకు ఇబ్బంది రానీయొద్దు

దెందులూరు, న్యూస్‌టుడే: గాలాయిగూడెం అచ్చమ్మ పేరంటాలు తల్లి ఉత్సవాలను విజయవంతం చేయాలని తహసీల్దారు సుమతి పిలుపునిచ్చారు. గ్రామంలో శుక్రవారం ఆమె పర్యటించారు. ఉత్సవ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అనంతరం కమిటీ సభ్యులు, రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

సచివాలయ సిబ్బందిపై పని భారం తగ్గించండి

ఫ్లెక్సీ వద్ద సంతాపం తెలుపుతున్న ఉద్యోగులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామ/ వార్డు సచివాలయాల సిబ్బందిపై పని భారం తగ్గించాలని పలువురు డిమాండ్ చేశారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో విధి నిర్వహణలో అసువులు బాసిన సచివాలయ సిబ్బంది ఫ్లెక్సీ వద్ద శుక్రవారం అంజలి ఘటించారు. ఫోన్లలో టార్చిలు వేసి సంతాపం తెలిపారు. అనంతరం కమిషనర్ భానుప్రతాప్‌కు వినతిపత్రం అందజేశారు.

విధులకు ఆటంకం.. కేసు నమోదు

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగి విధి నిర్వహణకు ఆటంకం కలిగించి, దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. ఆయన కథనం మేరకు.. పెదనిండ్రకొలనులో సంతోశ్‌కుమార్ పోస్ట్‌మ్యాన్‌గా పని చేస్తున్నారు. దేవరగోపవరానికి చెందిన కొమ్మన రాముడుకు స్పీడ్ పోస్ట్ వచ్చింది. దాన్నిచ్చేందుకు శుక్రవారం పోస్టుమ్యాన్ రాముడు ఇంటికెళ్లారు. అక్కడ రాముడు కుమారుడు హరికృష్ణ స్పీడ్ పోస్ట్ తీసుకుని సంతకం చేశాడు. అక్కణ్నుంచి తిరిగి వెళ్తున్న సంతోశ్‌కుమార్‌ను హరికృష్ణ ఆపాడు. ఈ పోస్టు తీసుకోవద్దని మా నాన్న చెప్పారని.. సంతకం చేసిన కాగితం తిరిగివ్వాలని అడ్డుకున్నారు. దీంతోపాటు దుర్భాషలాడినట్లు సంతోశ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారని ఎస్సై పేర్కొన్నారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి
(జూనియర్ డివిజన్) భీమడోలు
E.P.No.7/2024
O.S.No. 77/2022
Between:
Saketi Venkanna ...D.H.R
మరియు
Macha@Mathsa Ramesh ...J.D.R
పైనెంబరు E.P. గ్రంథంలో J.D.R కి సంబంధించి ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై కోర్టు వారు ది.09.02.2026 తేదీ ఉదయం 10.30 ని॥లకు వేలం వేయుదురు కావలసిన వారు వేలం పాటలో పాల్గొనవచ్చును..
షెడ్యూలు : ప॥గో॥జిల్లా భీమడోలు సబ్ రిజిస్ట్రీ దెందులూరు మండలం, పోతునూరు గ్రామం నందు గల ఆర్.ఎస్.నెం.41/2లో యు॥0.48 జిరాయితీ వ్యవసాయ భూమి కి హద్దులు :
తూర్పు : జరజపు రామస్వామి గారి భూమి,
దక్షిణం : అసగపల్లి సీతారాముడు గారి భూమి
పడమర : గరగా వెంకట సత్యనారాయణ గారి భూమి,
ఉత్తరం : కరుమూజి సూర్యనారాయణ గారి భూమి.
డి.హెచ్.ఆర్ విలువ 5,00,000/-
అమీనా విలువ 15,00,000/-
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
KTV BHASKARAM and L. SUDHARANI
Advocates,Bhimadole

(c) eenadu

పోలవరం

•పోలవరం •చింతలపూడి

ప్రజలకు అవగాహన కల్పించండి

దస్త్రాలు పరిశీలిస్తున్న ప్రభుకుమార్

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్‌ను ఆ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రభుకుమార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో ఆయన మాట్లాడుతూ.. నవోదయం-2.0 మాదక్ కార్యక్రమం ద్వారా మత్తుతో కలిగే అనర్థాలు, నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సారా విక్రయాలు, తయారీ వదిలేసిన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సాయం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం కార్యాలయంలో దస్త్రాలు పరిశీలించారు.

ఏలూరు తరలిన తెదేపా శ్రేణులు

కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారోత్సవానికి తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ● పోలవరం నియోజకవర్గం నుంచి ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏలూరు వెళ్లారు. ● కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు తెదేపాలో ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందని జిల్లా ఉపాధ్యక్షుడు రావూరి కృష్ణ అన్నారు. నూతన కార్యవర్గంలో తనకు చోటు దక్కడంపై అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరులో జరిగిన కార్యక్రమానికి జంగారెడ్డిగూడెం నుంచి తరలివెళ్లారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

టి.నరసాపురం, న్యూస్‌టుడే: ? గ్రామంలో రహదారిపై పెద్ద గోతులు ఏర్పడ్డాయి. రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - శ్రీనివాసరావు, మక్కినవారిగూడెం
✔ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం. - హరికృష్ణ, ఆర్‌అండ్‌బీ డీఈ

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? స్థానిక ఎస్సీ బాలుర వసతిగృహం సమీపంలో ప్రధాన రహదారి వెంబడి వ్యర్థాలు పడేస్తున్నారు. - ముత్యయ్య
✔ వ్యర్థాలు పడేయకుండా చర్యలు తీసుకుంటాం. - రాంబాబు, కమిషనర్
? బోయగూడెం ఎస్సీ కాలనీలో డ్రైనేజీ పూడిపోయి మురుగునీరు ప్రవహించడం లేదు. డ్రైనేజీ శుభ్రం చేయాలి. - రాంబాబు, స్థానికుడు
✔ డ్రైనేజీ పూడిక తీసి సమస్య పరిష్కరిస్తాం. - రాంబాబు, కమిషనర్

చింతలపూడి, న్యూస్‌టుడే: ? పట్టణ శివారు సాయినగర్ ప్రాంతంలో పక్కా డ్రైనేజీ లేదు. మురుగు పారడం లేదు. - శ్రీనివాస్, ఆర్‌కే నగర్
✔ మురుగు నిలిచిపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నాం. ఆ ప్రాంతంలో బ్లీచింగ్ చల్లించేలా చర్యలు చేపడతాం. - రాంబాబు, కమిషనర్
? పట్టణంలోని ప్రధాన రహదారిపై యువకులు వేగంగా వాహనాలు నడుపుతున్నారు. భయభ్రాంతులకు గురవుతున్నాం. - రంజిత్, చింతలపూడి
✔ తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. - సతీశ్, ఎస్సై

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ? జంగారెడ్డిగూడెం పట్టణంలోని రామచంద్రుడు చెరువు ప్రాంతంలో మురుగు కాలువలు చెత్తతో నిండి నీరు పారేందుకు వీలు లేకుండా ఉంది. - రామ్, స్థానికుడు
✔ పూడిక తీయిస్తాం. - కేవీ రమణ, జంగారెడ్డిగూడెం

రహదారి భద్రతపై అప్రమత్తత అవసరం

'ఈనాడు-ఈటీవీ' అవగాహన సదస్సులో వక్తలు

కొయ్యలగూడెం, గ్రామీణ, న్యూస్‌టుడే

పాల్గొన్న విద్యార్థులు

మాట్లాడుతున్న ప్రాంతీయ రవాణా అధికారి రంగనాయకులు

వాహన చోదకులు రహదారి భద్రతపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని జంగారెడ్డిగూడెం ప్రాంతీయ రవాణా అధికారి ఎస్ఎస్ రంగనాయకులు తెలిపారు. కొయ్యలగూడెంలోని ప్రకాశం కళాశాల వద్ద 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'రహదారి ప్రమాదాలు- భద్రత చర్యలు' అనే అంశంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. దానికి రంగనాయకులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా ద్విచక్ర వాహన చోదకులు శిరస్త్రాణం లేకుండా ప్రయాణిస్తున్నారని, దీంతో చిన్న ప్రమాదాలతోనే ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని పేర్కొన్నారు. లైసెన్సు లేకుండా మైనర్లు వాహనాలు నడపడం, నిబంధనలు పాటించకుండా మరికొందరు ఇద్దరు కంటే ఎక్కువ మందితో వాహనాలపై వెళ్లడంతో ప్రమాదాలు అధికమవుతున్నాయన్నారు.

అందుకే వారోత్సవాలు..

ఏ.ఎంవీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడంతో ఇటీవల చాలా ప్రమాదాలు చోటుచేసుకున్నాయని కొన్ని ఉదాహరణలతో వివరించారు. సహాయ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ మాట్లాడుతూ.. తరచూ సరైన భద్రత చర్యలు తెలియక కొందరు.. పట్టించుకోక కొందరు రహదారి ప్రమాదాలకు గురై ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం ఏటా జనవరిలో ఒక వారం పాటు భద్రతా వారోత్సవాలు నిర్వహించేదని, ఇప్పుడు నెలంతా భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తోందన్నారు.

అతివేగం తగదు

'అవగాహనతోనే ప్రమాదాలను నివారించగలం. యువత భద్రత నిబంధనలు తెలుసుకోవాలి. ప్రయాణాల్లో అతివేగం తగదు. లైసెన్సు ఉన్నవారే హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి.' - హనుమాన్ చౌదరి, ప్రిన్సిపల్, ప్రకాశం డిగ్రీ కళాశాల

ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి

మెప్పు కోసం, ఫేక్ చేస్తూ కొందరు, రీల్స్ చేస్తూ మరికొందరు యువకులు ద్విచక్ర వాహనాలను నడుపుతున్నారు. దీంతో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనల ప్రకారం వాహనాలు నడపాలి. - హెప్సీబా, విద్యార్థిని

నేడు ఎంపీ పర్యటన

కొయ్యలగూడెం, గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ శనివారం కొయ్యలగూడెం మండలంలో పర్యటించనున్నారు. రాజవరంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటైన ఏఐ ల్యాబ్‌, యర్రంపేట, బయ్యనగూడెం గ్రామాల్లో రూ.20 లక్షల చొప్పున ఉపాధి హామీ నిధులతో శ్మశానవాటికల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెదేపా నియోజకవర్గ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది.

విద్యుత్తు సరఫరా నిలిపివేత

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని 132 కేవీ ఉపకేంద్రం మరమ్మతుల నిమిత్తం జంగారెడ్డిగూడెంలోని బైపాస్ రోడ్డు, సుబ్బంపేట, ముత్యాలమ్మగుడి, ఏల్లినగర్, గరుడపక్షినగర్, అశ్వారావుపేట రోడ్డు, సుబ్బారెడ్డి కాలనీ, సాలిపేట, జేపీ సెంటర్ ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: వెదుళ్లగూడెం మండలంలోని నాయుడుగూడెం-చింతలపూడి-టి.నరసాపురం ప్రధాన రహదారి నిర్మాణం ప్రారంభమైంది. రోడ్డు మొత్తం పాదవ దంతో మొత్తం తవ్వి అనంతరం కంకర వేసి రహదారి నిర్మిస్తున్నట్లు ఆర్‌అండ్‌బీ అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు దారి మొత్తం పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో ప్రయాణానికి ప్రజలు నరకం అనుభవించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేస్తుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చింతలపూడి-టి.నరసాపురం ప్రధాన రహదారిని రూ.2 కోట్లతో నిర్మిస్తున్నామని, మరో రెండు వారాల్లో పనులు పూర్తి చేస్తామని డీఈ శ్రీకర్ తెలిపారు.

తలసీమియా బాధితులకు రక్త మార్పిడి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక సర్వజన ఆసుపత్రిలోని రెడ్‌క్రాస్ భవనంలో శుక్రవారం 12 మంది తలసీమియా బాధితులకు రక్తమార్పిడి చేశారు. సంస్థ జిల్లా ఛైర్మన్ డాక్టర్ ఎంబీఎస్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్ భవనంలో తలసీమియా, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నామన్నారు. వ్యాధిగ్రస్థులకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 25న స్థానిక సీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

గ్రామగ్రామాన మంత్రి లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా ఉచితంగా వైద్య సేవలందించడం అభినందనీయమని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. ద్వారకాతిరుమలలో తెదేపా యువ నేత మొగతడకల ఓం ప్రకాశ్ చౌదరి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య, రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాజమహేంద్రవరం జీఎస్ఎల్ ఆసుపత్రి సౌజన్యంతో 30 మంది వైద్యులతో 2500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. 110 మంది అభిమానులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ముందుగా ఎమ్మెల్యే శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి పేరున అర్చనలు జరిపించి పూజలు చేశారు.

రక్తదానం చేసిన అభిమానికి ధ్రువపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే వెంకటరాజు

బుట్టాయగూడెం: బర్రింకలపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కేకు కోసి పంచారు. మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ● బుట్టాయగూడెం మండలం కన్నారప్పాడు, ఉర్రింకలలో ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు, తెదేపా మండలాధ్యక్షుడు మొగపర్తి సోంబాబు ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు, వితంతువులకు చీరలు పంపిణీ చేశారు.

జంగారెడ్డిగూడెం పట్టణం: జంగారెడ్డిగూడెంలోని తెదేపా కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిశోర్ ఆధ్వర్యంలో భారీ కేక్ కోసి పంచారు. నాయకులు పాల్గొన్నారు.

టి.నరసాపురం: వెలగపాడు, వీరభద్రవరం, బొర్రంపాలెం అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో చదువుకునే సుమారు 500 మంది విద్యార్థులకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వరరావు విద్యా సామగ్రిని అందించారు.

పోలవరం: చేగొండపల్లి స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

ఉర్రింక: దుప్పట్లు పంపిణీ చేస్తున్న శ్రీనివాసులు

పోలవరం: చీరలు అందజేస్తున్న జగదీశ్వరి

గ్రామీణ విద్యార్థులకు కృత్రిమ మేధ పాఠాలు

ఎంపీ చొరవతో 4 జడ్పీ పాఠశాలల్లో ల్యాబ్‌ల ఏర్పాటు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: వేగంగా మారుతోన్న సాంకేతికతలో భాగంగా తాజాగా వినిపిస్తోన్న పేరు కృత్రిమ మేధ(ఏఐ). ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు అనేక రంగాల్లో వివిధ సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం సైతం ఏఐ సేవలను వినియోగించుకుంటోంది. ఇంతటి ప్రాధాన్యం కలిగిన ఏఐ పాఠాలను గ్రామీణ విద్యార్థులకు చేరువ చేయాలన్న సంకల్పంతో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ చొరవ చూపడంతో భారత ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ జిల్లాలోని నాలుగు జడ్పీ ఉన్నత పాఠశాలలు, ఏడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో రూ.2.50కోట్ల వ్యయంతో ఏఐ ల్యాబ్‌లను ఏర్పాటు చేసింది. దీంతో ఏటా 3 వేల మంది విద్యార్థులకు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కృత్రిమ మేధ నైపుణ్యాలను నేర్చుకునే అవకాశం కలిగింది. ఏలూరులో ఏర్పాటైన ఏఐ ల్యాబ్‌ను ఎంపీ ఇటీవల ప్రారంభించగా.. రాజవరంలో ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను శనివారం ప్రారంభించనున్నారు.

రాజవరంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్

● రాజవరం పాఠశాలలో 20 కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. 6 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కృత్రిమ మేధకు సంబంధించిన ప్రాథమిక అంశాలపై మూడు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. అనంతరం పరీక్ష నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ రీ కన్‌స్ట్రక్షన్(ఓఆర్ఆర్‌సీ) అనే స్వచ్ఛంద సంస్థ ఏడాది పాటు పర్యవేక్షించనుంది. శిక్షణకు అవసరమైన బోధకులను స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో నియమించనున్నారు.

ఉపాధ్యాయ ఉద్యోగాలను అప్‌గ్రేడ్ చేయాలని వినతి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న భాషా పండితులు, వ్యాయామోపాధ్యాయుల ఉద్యోగాలను అప్‌గ్రేడ్ చేయాలని ఏపీ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొడియం గంగరాజు కోరారు. కేఆర్‌పురం ఐటీడీఏలో పీవో రాములు నాయక్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అప్‌గ్రేడ్ చేసేందుకు గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని విన్నవించారు. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాయం పోసియ్య, ఉపాధ్యక్షుడు కంగాల వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు మూలెం లింగరాజు, జిల్లా అధ్యక్షుడు చోడెం నాగేశ్వరరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి మొడియం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

నేపథ్యం గ్రామీణం.. క్రీడల్లో ప్రావీణ్యం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే

పేదింటి బిడ్డలు క్రీడల్లో సత్తాచాటుతున్నారు. జంగారెడ్డిగూడెం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు వాలీబాల్‌లో సత్తా చాటుతూ అందరి మన్ననలు పొందుతున్నారు. పీడీ విజయశాంతి వద్ద తర్ఫీదు పొందుతూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారు.

వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారిణులు

జాతీయస్థాయిలో మెరిసి..

అయిదేళ్లుగా వాలీబాల్ ఆడుతున్నా. 2022లో మొదటిసారి రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొన్నా. తరువాత 2023లో ఒడిశాలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటా. 2024లో విశాఖపట్నంలో, 2025 నవంబర్‌లో ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయస్థాయిలో పోటీల్లో మెరిశా. నేవీ అధికారి కావాలనే లక్ష్యంతో నిత్యం సాధన చేస్తున్నా. - మానికల మహాలక్ష్మి, 10వ తరగతి

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఏడాది నుంచి వాలీబాల్ ఆడుతున్నా. ఎస్‌జీఎఫ్‌లో ఆడా. ఈ ఏడాది జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు తర్ఫీదు పొందుతున్నా. అలాగే సీనియర్ క్రీడాకారిణుల నుంచి మెలకువలు నేర్చుకుంటున్నా. ఆడటంతో నాలో మనోధైర్యం, ఏకాగ్రత పెరిగాయి. పోలీస్ కావాలన్నది నా ఆశయం. - ఎం.భవ్యశ్రీ, 7వ తరగతి

చిన్ననాటి నుంచి..

చిన్ననాటి నుంచి వాలీబాల్ క్రీడంటే మక్కువ. ఆ ఇష్టంతోనే రెండేళ్ల నుంచి సాధన చేస్తున్నా. పలు ప్రాంతాల్లో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నా. 2023లో అరకులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 3వ స్థానం కైవసం చేసుకున్నా. 2026లో జరగబోయే జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని విజయం సాధించాలనే సంకల్పంతో నిరంతరం కష్టపడుతున్నా. పోలీస్ కావాలన్నది నా కల. - పి.మైథిలి, 10వ తరగతి

సామాజిక వర్గాల అభ్యున్నతికి తోడ్పాటు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలరాజు

జీలుగుమిల్లి(బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: గ్రామాల్లో ఎస్సీ, ఓసీ సామాజిక వర్గాల ప్రజల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. బర్రింకలపాడులోని తన కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎస్సీ, ఓసీ సామాజిక వర్గాల నేతలతో శుక్రవారం వేర్వేరుగా సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. ప్రజల సమస్యలు, స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

విద్యార్థినికి ఎమ్మెల్యే అభినందన

టి.నరసాపురం: న్యూస్‌టుడే: కాకినాడలో గురువారం జరిగిన ఏడు జిల్లాల జోనల్ స్థాయి స్పెల్‌బీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన టి.నరసాపురం ఉన్నత పాఠశాల ప్లస్ ఇంటర్ విద్యార్థిని సయ్యద్ అరిశాను బర్రింకలపాడులో శుక్రవారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అభినందించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని, కూటమి ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌరసరఫరాల గిడ్డంగిలో తనిఖీ

కుక్కునూరు, న్యూస్‌టుడే: కుక్కునూరులోని పౌరసరఫరాల శాఖ గిడ్డంగిలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. గిడ్డంగిలో ఉన్న నిల్వల్లో తేడాలు బయటపడ్డాయి. దీనిపై పౌరసరఫరాల జిల్లా మేనేజరుకు తగు చర్యల నిమిత్తం నివేదిక పంపించారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు, పౌరసరఫరాలు, తూనికలు కొలతల అధికారులు సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు. ఇక్కడి గోదాములో గతంలో జీసీసీ నిర్వహణ సమయంలో కూడా పెద్దఎత్తున అవకతవకలు చోటుచేసుకున్నాయి. గిడ్డంగి ఇన్‌ఛార్జులు సస్పెన్షన్‌కు గురయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇటీవల ఈ గోదామును పౌరసరఫరాల శాఖ తన ఆధీనంలోకి తీసుకుంది. అయినా నిల్వల్లో తేడాలు షరామామూలుగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పాల్గొన్న వారిలో విజిలెన్స్ తహసీల్దార్ కన్యాకుమారి, విజిలెన్స్ ఎస్సై రంజిత్‌కుమార్, పౌరసరఫరాలు, తూనికలు కొలతల శాఖల అధికారులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గురవాయిగూడెం అయ్యప్పస్వామి ఉపాలయమైన జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ● పిల్లల చదువు, ఆరోగ్యం విషయాలపై తల్లులు శ్రద్ధ వహించాలని సీడీపీవో బ్యూలా అన్నారు. చక్రదేవరపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు.

గురవాయిగూడెం: సామూహిక అక్షరాభ్యాసం

చదువుల తల్లీ నమోస్తుతే

పోలవరం: పోలవరంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. సరస్వతీదేవి విగ్రహం ముందు పూజలు, హోమం నిర్వహించారు.

కొయ్యలగూడెం: పూజలో బాలికలు, మహిళలు

కొయ్యలగూడెం గ్రామీణ: కొయ్యలగూడెం వాసవీ కన్యకా పరమేశ్వరి త్రిశక్తి పీఠంలో అమ్మవారికి 108 కమలాలతో పుష్పార్చన చేశారు. వివిధ పాఠశాలలకు చెందిన 200 మంది చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.

బుట్టాయగూడెం: బుట్టాయగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తెదేపా మండల మాజీ అధ్యక్షుడు ఎన్.కృష్ణమోహన్ పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు.

నూకాలమ్మకు విశేష పూజలు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని నూకాలమ్మ ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకాలు, మూలవిరాట్‌కు ఆలయ ప్రధానార్చకులు కాళ్లకూరి శంకర మహేశ్‌శర్మ పూజలు చేశారు. వసంత పంచమి సందర్భంగా ఆలయంలో చిన్నారులతో సరస్వతి పూజలు చేయించారు.

కొనసాగిన టెండరు ప్రక్రియ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏడాది కాలానికి పూల దండలు, పుష్పాలంకరణ, కూరగాయలు, కిరాణా సామగ్రి సరఫరా నిమిత్తం టెండర్ల ప్రక్రియ శుక్రవారం నిర్వహించినట్లు ఈవో కలగర శ్రీనివాస్ తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా ఇన్‌స్పెక్టర్ సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో టెండర్లు ప్రక్రియ కొనసాగినట్లు ఈవో వివరించారు.

తవ్వుకోవడం.. దండుకోవడం..

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే

రెచ్చిపోతున్న మట్టి మాఫియా

గ్రామీణ ప్రాంతాల్లో ఆయకట్టుకు సాగు నీరందించాల్సిన చెరువులు అక్రమార్కులకు ఆదాయ వనరులుగా మారాయి. దీంతో ఉన్న చోట తవ్వుకోవడం.. అందినకాడికి దండుకోవడమే పనిగా మట్టి మాఫియా రెచ్చిపోతోంది. ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెం గొల్లవాని చెరువు కింద 137 ఎకరాలు, నారప్ప చెరువు కింద 319 ఎకరాల ఆయకట్టు ఉంది. రాత్రి పగలూ తేడా లేకుండా చెరువుల్లో మట్టి అక్రమ తవ్వకాలు చేపడుతున్నారు. నిత్యం వందలాది ట్రాక్టర్ల మట్టి బయటకు తరలిస్తూ వ్యాపారాలు సాగిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఈ తంతు కొనసాగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ట్రాక్టర్ మట్టి దూరాన్ని బట్టి రూ.500 నుంచి రూ.1000 వరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇళ్ల స్థలాలు మెరక చేయడానికి, లేఅవుట్లకు తోలుతున్నారు. రాజకీయ నాయకుల అండతో చెరువులను తవ్వించి మట్టిని అక్రమంగా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.

తిరుమలంపాలెం నారప్ప చెరువులో మట్టి అక్రమ తవ్వకాలు

ప్రమాదకరంగా మారుతూ..

అక్రమార్కులు ఆయా చెరువుల్లో ఎక్కడబడితే అక్కడ అడ్డదిడ్డంగా తవ్వేస్తుండటంతో ప్రమాదకరంగా మారుతున్నాయి. పెద్ద పెద్ద గోతులు పడి చెరువుల ఆకృతి దెబ్బతింటోంది. నీటితో నిండుగా ఉన్న సందర్భాల్లో పశువులు దాహార్తి తీర్చుకోవడానికి వెళ్లినప్పుడు మృత్యువాతపడే అవకాశం ఉందని పాడి రైతులు గగ్గోలు పెడుతున్నారు. మట్టి అక్రమ తవ్వకాలతో ఆయకట్టు పొలాలకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని రైతులు వాపోతున్నారు.

● 'చెరువుల్లో మట్టి తవ్వకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. వెంటనే సిబ్బందిని అప్రమత్తం చేసి తవ్వకాలు అడ్డుకొని, చర్యలు తీసుకుంటాం.
- జె.వి.సుబ్బారావు, తహసీల్దారు, ద్వారకాతిరుమల

వివాహితను వేధిస్తున్న వ్యక్తిపై కేసు

పోలవరం, న్యూస్‌టుడే: వివాహితను వేధిస్తున్న వ్యక్తిపై బాధితురాలి ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పోలవరం మండలంలోని గూటాల గ్రామానికి చెందిన ఓ వివాహితను తూర్పుగోదావరి జిల్లా తాడిపూడి గ్రామానికి చెందిన అత్తిలి లోకేశ్ గత సంవత్సరం డిసెంబర్ 14వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో వెళ్లి కోరిక తీర్చమంటూ బలవంతం చేశాడు. అదే సమయంలో ఆమె భర్త రావడంతో పరారయ్యాడు. దీంతో బాధితురాలు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ జుత్తిగ భీమశేఖర్ తెలిపారు.

అధిక కట్నం కోసం..

పోలవరం, న్యూస్‌టుడే: అధిక కట్నం తీసుకురావాలంటూ భర్తతో పాటు అత్తమామలు వేధిస్తున్నారంటూ ఓ వివాహిత పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేసిన ఘటనపై కేసు నమోదైంది. కేసుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పోలవరం గ్రామానికి చెందిన రేలంగి రమాదేవికి 2023లో తెలంగాణ రాష్ట్రం మెదక్ జిల్లా పూచరం గ్రామానికి చెందిన కేదార్ ఈశ్వర్‌తో వివాహం జరిగింది. ఆ సమయంలో కట్నం కంద రూ.10 లక్షల నగదు, 20 కాసుల బంగారం, అరెకరం పొలం ఇచ్చారు. ఇటీవల కాలంలో మరింత కట్నం తీసుకురావాలని భర్తతో పాటు అత్తమామలు వేధిస్తున్నారంటూ ఆమె ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

జూద స్థావరాలపై దాడి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: మండలంలోని వల్లంపట్ల వద్ద నిర్వహిస్తున్న జూద స్థావరంపై పోలీసులు గురువారం రాత్రి దాడి చేశారు. ఆరుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.83,740 నగదుతో పాటు ఒక కోడి పుంజు, కోడి కత్తి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎం.జయబాబు తెలిపారు.

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: జి.కొత్తపల్లి శివారులో నిర్వహిస్తున్న జూద స్థావరంపై పోలీసులు శుక్రవారం దాడి చేశారు. 8 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.21,500 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సుధీర్ తెలిపారు.

సమ్మెకు సీఐటీయూ మద్దతు

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: బ్యాంకు ఉద్యోగులు ఈ నెల 27న చేపట్టనున్న సమ్మెకు సీఐటీయూ మద్దతు తెలిపినట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి మడివి దుర్గారావు అన్నారు. శుక్రవారం స్థానిక బ్యాంకు ఉద్యోగులకు కరపత్రాలు అందించారు. నాయకులు ధర్మాల రమేశ్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని కోరుతూ సీపీఎం కొయ్యలగూడెం మండల శాఖ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించింది. మహదేవపురం, కొత్తూరు కాలనీ, బిల్లిమిల్లి, మర్రిగూడెం, కిచ్చప్పగూడెం, సీతంపేట గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆ పార్టీ మండల శాఖ కార్యదర్శి శుక్లబోయిన రాంబాబు ప్రజలకు కరపత్రాలు అందించి ఉపాధి హామీ చట్టంలో కేంద్రం తీసుకొస్తున్న మార్పులను వివరించారు. కార్యక్రమాల్లో ఆకుల వెంకటేశ్వరరావు, గట్టు శ్రీరామమూర్తి, బండి నాగేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టులు పోయినవి

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామానికి చెందిన సత్యవరపు భాగ్యశ్రీలక్ష్మి, W/o. నల్లజర్ల నవీన్ బాపిరాజు గుప్త నాకు సంబంధించిన ఇండియన్ పాస్‌పోర్ట్ నెం. Z6118975, నా కుమార్తె నల్లజర్ల నిర్విక అమెరికా పాస్‌పోర్ట్ నెం. A36603950, మరొక కుమార్తె నల్లజర్ల రుహిక అమెరికా పాస్‌పోర్ట్ నెం. 683481099 మరియు OCI Card కన్నాపురం సెంటర్‌లో జిరాక్స్ నిమిత్తం బండిపై వెళ్ళి వస్తుండగా పడిపోయినవి. దొరికిన వారు ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

99484 75959

(c) eenadu

నూజివీడు

•నూజివీడు •కైకలూరు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

రికార్డులు పరిశీలిస్తున్న డా.అనిల్ కుమార్

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విధుల్లో అలసత్వం వహించే వారిపై చర్యలు తప్పవని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు సంచాలకుడు డా. అనిల్ కుమార్ స్పష్టం చేశారు. ఆగిరిపల్లి పీహెచ్‌సీని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని దస్త్రాలు, ఉద్యోగుల హాజరు రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించారు. టీకాలు, ప్రసవాలపై ఆరా తీశారు. పీహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని, అంకిత భావంతో రోగులకు వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డా. జి.జగన్మోహనరావు, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల పంపిణీ

చిన్నారులతో ఎంవీఐ, ఏఎంవీఐ, ఉపాధ్యాయులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: జాతీయ రహదారి భద్రత 37వ వారోత్సవాలను పురస్కరించుకుని రవాణాశాఖ అధికారులు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు శుక్రవారం ఎంవీఐ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో బహుమతులు అందించారు. ఎంవీఐ ఎస్.బలరామ్ శేఖర్, ఏఎంవీఐలు టీటీ కృష్ణవేణి, అన్నపూర్ణ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పాఠశాల, కళాశాల యాజమాన్యాలు బస్సుల భద్రత పైన పలు సూచనలు సలహాలను అందించారు. పాఠశాల నిర్వాహకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు :80085 74698	ఆగిరిపల్లి: 9121229090
ముసునూరు: 93983 81268	చాట్రాయి: 8008574700
కైకలూరు :73060 88555	మండవల్లి: 8106099008
కలిదిండి :90594 84862	ముదినేపల్లి: 8008574693

కలిదిండి, న్యూస్‌టుడే: ? గ్రామంలోని రక్షిత పథకం ద్వారా సరఫరా చేస్తున్న తాగునీరు కలుషితంగా ఉంటుంది. తాగడానికి పనికిరాని విధంగా ఉంది. - రాజు, కోరుకొల్లు

✓ ఓవర్ హెడ్ ట్యాంకు, సంపులు శుభ్రం చేయించి, బ్లీచింగ్ పిచికారీ చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. - లీలాకనకదుర్గ, సర్పంచి

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని సీతనపల్లి ఎస్సీ కాలనీలో పంటకాలువ చెంతన చెత్త, వ్యర్థాలు డంప్ చేస్తున్నారు. వ్యర్థాల నుంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. దీనిపై స్థానికుడు శ్రీనివాస్ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆమె చెత్త వ్యర్థాలను తొలగించేలా సమస్య పరిష్కరించారు.

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని రామవరంలో పంచాయతీ కార్యాలయం పక్క వీధిలో మురుగునీరు నిలిచి దుర్గంధం వస్తుండటంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. దీనిపై స్థానికుడు రాజేశ్ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ కార్యదర్శి జీవన్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సమస్య పరిష్కరించారు.

ఊరన్నారు.. నూరన్నారు!
ఉసూరంటున్న పేదల కాలనీ

సౌకర్యాలు లేక వెలవెలబోతూ ఇలా..

కలిదిండి, న్యూస్‌టుడే: కాలనీల పేరుతో ఊరు కడతామన్నారు. నూరు మాటలన్నారు. తీరా చూస్తే.. కలిదిండిలో ఒక్క ఇల్లూ నూరు శాతం పూర్తి కాలేదు. వైకాపా హయాంలో పేట కలిదిండి శివారు పొలాల మధ్య 17.94 ఎకరాల విస్తీర్ణంలో 755 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించారు. ఈ ప్రాంతం బాగా పల్లంగా ఉండటంతో లక్షలాది రూపాయలు వెచ్చించి మెరక చేయించారు. అయినప్పటికీ ఇంకా చాలా పల్లంగా ఉంది. ఈ కాలనీకి వెళ్లడానికి రహదారి లేదు. పుంత మార్గం చాలా అధ్వానంగా ఉంది. చినుకు పడితే చిత్తడిగా మారుతోంది.

తాగునీరు, విద్యుత్తు పోలు లేవు

తాగునీరు, విద్యుత్తు సదుపాయమూ ఏర్పాటు చేయలేదు. దీంతో ఇక్కడ గృహాలు నిర్మించుకోవడానికి లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. కూటమి ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందన్న ఆశతో ఉన్నారు. తమ దయనీయ స్థితిపై నేటికీ ఎవరూ దీనిపై దృష్టి సారించకపోవడంతో దిగాలు పడుతున్నారు. సొంతింటి కలకు అడుగు దూరంలో ఉండి పోయామన్న బాధ వాళ్లల్లో గూడుకట్టుకుంటోంది. ఇప్పటికైనా పాలకులు స్పందించి.. సొంతింటి భాగ్యం దక్కించాలని వేడుకుంటున్నారు.

మౌలిక వసతుల కల్పనకు అంచనాలు పంపాం

ఈ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు 2019లో అంచనాలు తయారు చేసి పంపించాం. నిధులు మంజూరు కాలేదు. నిర్మాణం ప్రారంభించిన వాళ్లకు బిల్లులు వస్తున్నాయి. సకాలంలో గృహ నిర్మాణం చేపట్టని లబ్ధిదారులకు మంజూరైన రుణాలు రద్దయ్యాయి. వీళ్ల తాజా సర్వే చేయించుకుని మళ్లీ దరఖాస్తు చేసుకుంటే రుణాలు మంజూరవుతాయి. దీనిపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తాం. రహదారులు, తాగునీరు, విద్యుత్తు వంటి సదుపాయాల ఏర్పాటుకు తాజాగా మరోసారి ప్రతిపాదనలు తయారు చేసి పంపిస్తాం.

- నాగబాబు, గృహ నిర్మాణ సంస్థ ఇన్‌ఛార్జి ఏఈ

నేత్రపర్వంగా గంగానమ్మ జాతర

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: నగరంలో గంగానమ్మ జాతర నేత్రపర్వంగా సాగుతోంది. ఏడు జాతర కొలుపుల కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం మేడల్లోని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు గంగానమ్మను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. తూర్పువీధి గంగానమ్మను ఇంటెలిజెన్స్ డీఎస్పీ భాస్కరరావు, దక్షిణపువీధి, పడమర వీధిలోని అమ్మవార్లను ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్ దంపతులు, పడమర వీధి గంగానమ్మను జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ప్రసాద్ దంపతులు, లక్ష్మీవారపుపేట, ఆదివారపుపేటలోని అమ్మవార్లను నగర మేయర్ షేక్ నూర్జహాన్, పెదబాబు దంపతులు దర్శించుకున్నారు.

కమనీయం.. శ్రీవారి కల్యాణం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పెద[illegible]మాలయంలో సీతారామచంద్రస్వామి ఆధ్వర్యంలో పంచమి వార్షికోత్సవం సందర్భంగా ఆంజనేయస్వామికి హనుమాన్ చాలీసా, 108 సార్లు పారాయణం నిర్వహించారు. అనంతరం స్వామివారి శాంతి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మారుతీ కుమార్, భక్తులు పాల్గొన్నారు.

పెద్దింట్లమ్మ దేవస్థానం కమిటీ నియామకం

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు మండలం కొల్లేటికోట పెద్దింట్లమ్మ దేవస్థానం నూతన ధర్మకర్తల మండలిని రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. ఇందులో కూటమి పార్టీలకు చెందిన 11 మందికి చోటు కల్పిస్తూ దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ధర్మకర్తల మండలి సభ్యులుగా జల్లూరి వెంకన్నబాబు, కె. రాంబాబు, ఎస్.మాచిరాజు, ఎస్.శ్రీనివాసరావు, పి.వెంకటసుబ్బారావు, జి.సౌందర్య, ఐ.ఇందిరమ్మ, ఎస్.శ్రీదేవి, సీహెచ్ దేవి, కె.అన్నపూర్ణ నియమితులయ్యారు. దేవస్థాన ప్రధాన అర్చకుడు పి.పరమేశ్వర శర్మ ఎక్స్ అఫీషియో సభ్యుడిగా కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ధర్మకర్తల మండలి సభ్యుల్లో ఒకరిని ఛైర్మన్‌గా ఎన్నుకోవాల్సి ఉంది. అయితే ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ నేతృత్వంలోని కూటమి నాయకులు తెదేపాకు చెందిన వెంకన్న బాబును ఇప్పటికే ఛైర్మన్‌గా నిర్ణయించారు. దీంతో ఎన్నిక లాంఛనం కానుండటంతో అమ్మవారి దేవస్థాన ఛైర్మన్‌గా వెంకన్నబాబు త్వరలోనే ప్రమాణస్వీకారం చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

ప్రతి పేద మహిళకు చేయూత

మాట్లాడుతున్న రాంబాబు

ముసునూరు, న్యూస్‌టుడే: గ్రామ స్థాయిలో ప్రతి పేద మహిళ అవసరాలను గుర్తించి వారికి కావాల్సిన చేయూత అందించేందుకు ఈ-నారీ సీఆర్పీల ముఖ్య ఉద్దేశమని ఏపీఎం రాంబాబు అన్నారు. శుక్రవారం ముసునూరు వెలుగు కార్యాలయంలో ఈ-నారీ సీఆర్పీలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ.. 146 మంది ఈ-నారీలు, 68 మంది సీఆర్పీలకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల నిర్వహణలో ఆర్థిక అవగాహన కలిగి ఉండే సంఘాలకు ఆర్థిక బలం చేకూరుతుందన్నారు.

మండవల్లి, న్యూస్‌టుడే: ప్రతి పేదమహిళ ఆర్థిక శక్తిగా మారేందుకే ప్రభుత్వం ఈ నారీ సీఆర్పీలను ఏర్పాటు చేసినట్లు ఏపీఎం రాజేశ్వరి పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. సభ్యులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేసి రుణాల సులువుగా చెల్లించేందుకు ఈ నారీలు సహాయాన్ని అందిస్తారని తెలిపారు. డ్వాక్రా సంఘాలు బలోపేతం చేసేందుకు ఈ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి 10 సంఘాలకు ఒక ఈ నారీ ఉంటుందని, ఇందులో బాగా చదువుకున్న వారు సీఆర్పీలుగా వ్యవహరిస్తారని వివరించారు. ఇందులో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆవుల స్వర్ణభారతి, సీసీలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో జీవితాలు నాశనం

మండవల్లి, న్యూస్‌టుడే: బాల్యవివాహాలతో చిన్నారుల జీవితాలు నాశనం అవుతున్నాయని ఐసీడీఎస్ సూపర్‌వైజరు నాగలక్ష్మి తెలిపారు. మండవల్లి వెలుగు కార్యాలయంలో బేటీ పఢావో బేటీ బచావో కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల అరికట్టేందుకు అవగాహన కల్పించారు. ఎక్కడైనా బాల్య వివాహం జరిగితే టోల్ ఫ్రీ నంబరు 1098కు సమాచారాన్ని అందిస్తే వెంటనే సహాయం అందుతుందన్నారు.

పట్టణంలోనూ అమలు చేయాలి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధి హామీ పనులను పట్టణ ప్రాంతాల్లో అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు జి.రాజు కోరారు. శుక్రవారం పట్టణంలోని 15వ వార్డులో ఉపాధి హామీ పట్టణంలో అమలు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

బీమాతో పోషకులకు ధీమా

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పశువులకు బీమా చేయించడం ద్వారా పోషకులు ధీమాగా ఉండవచ్చని వైద్యాధికారి క్రాంతికుమార్ చెప్పారు. పెనుమల్లిలో శుక్రవారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. మొత్తం 60 పశువులకు వైద్య చికిత్సలు నిర్వహించి, 150 పశువులకు నట్టల నివారణ మందులు వేశారు.

పశువుల మందులు పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారి

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని సింగరాయపాలెం, ముదినేపల్లిలోని 33 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో మరమ్మతులు నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తామని గుడివాడ విద్యుత్తు డీఈ జీబీ శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. శ్రీహరిపురం, పెదగొన్నూరు, విశ్వనాద్రిపాలెం, ఉప్పరగూడెం, ముదినేపల్లి, పెయ్యేరు, పేరూరు, దాకరం, గురజ, పెనుమల్లి, అన్నవరంలోని గృహ, వాణిజ్య, ఆక్వా వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

కైకలూరు: రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి

నూజివీడు: మహిళలకు చీర ఇస్తున్న కాపా శ్రీనివాసరావు

నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రిలో బేబీ కిట్లు అందిస్తున్న తెదేపా నాయకులు, వైద్యులు

యువతరానికి మార్గదర్శకుడు లోకేశ్: జయమంగళ

కైకలూరు, న్యూస్‌టుడే: ఎన్నో అవమానాలను ఎదుర్కొని.. ఎగసిపడే కెరటంలా ముందుకు సాగుతూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు పాటుపడుతున్న మంత్రి నారా లోకేశ్ యువతరానికి మార్గదర్శకుడని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. శుక్రవారం లోకేశ్ పుట్టినరోజు వేడుకలను కూటమి శ్రేణులు వాడవాడల అట్టహాసంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా కైకలూరు-కలిదిండి కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెదేపా కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావుతో కలిసి కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ★ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు పీజేఎస్ మాల్యాద్రి ఆధ్వర్యంలో తలసీమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించగా వంద మందికిపైగా యువకులు రక్తదానం చేశారు. ★ కలిదిండి రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగు యువత నాయకుడు రామచంద్రరావు వెయ్యి మందికి అన్నదానం చేశారు.

లోపూడిలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మంత్రి కొలుసు పార్థసారథి సూచనలతో నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రిలో శిశువులకు ఉయ్యాల, వస్త్రాలు, బేబీ కిట్లు, బాలింతలకు చీరలు, పండ్లు అందించారు. ★ మండలంలోని రావిచర్లలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్సిళ్లు అందించారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పేదలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు చల్లగుల్ల శోభనాద్రి చౌదరి, చలమయ్య,శేషుబాబు, శ్రీనివాస్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముసునూరు, న్యూస్‌టుడే: లోపూడిలో నాయకులు చలమాల వెంకటేశ్వరావు, కాంతారావు, శ్రీనివాసరావు తదితరులు విద్యార్థులకు పుస్తకాలు, పంపిణీ చేశారు.

ఉప్పుటేరు తీరంలో మురుగు దారులు!

సున్నంపూడిలో రోడ్డుపై నాచుపట్టి ఇలా..

కలిదిండి, న్యూస్‌టుడే: ఉప్పుటేరు తీర గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించింది. మురుగు యథేచ్ఛగా రోడ్లపై ప్రవహిస్తోంది. తాడినాడ పంచాయతీ శివారులోనున్న సున్నంపూడిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ప్రధాన రహదారిలో డ్రెయినేజీ లేకపోవడంతో వాడకం నీరు రహదారిపైకి పొంగుతోంది. గ్రామంలో అంతర్గత రోడ్ల పక్క నున్న డ్రెయినేజీల్లో నెలల తరబడి పూడిక తీయక పోవడంతో అక్కడా అదే దుస్థితి దాపురించింది. దీంతో దోమలు ఉద్ధృతంగా ఉన్నాయి. ఈ దుర్గంధం తట్టుకోలేక పోతున్నామంటూ స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రమేశ్‌బాబు స్పందిస్తూ.. రెండ్రోజుల కిందటే ఈ గ్రామ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టానని, సున్నంపూడిలో డ్రెయినేజీల ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపడతానని వివరించారు.

కార్యదర్శులు లేక.. సేవలందక

మూసి ఉన్న ముసునూరు సచివాలయం

ముసునూరు, న్యూస్‌టుడే: కార్యదర్శుల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చిన వారికి సకాలంలో సేవలందని దుస్థితి నెలకొంటోంది. గత కొంతకాలంగా ముసునూరు మండలంలోని పంచాయతీల్లో కార్యదర్శుల కొరత తీవ్రంగా ఉంది. మొత్తం 16 పంచాయతీలకుగానూ కేవలం 9 మంది మాత్రమే ఉన్నారు. అక్కిరెడ్డిగూడెం, బలివే, చింతలవల్లి, గుళ్లపూడి, లోపూడి, ముసునూరు, రమణక్కపేట పంచాయతీలకు ఇన్‌ఛార్జులతో నెట్టుకొస్తున్నారు. కొందరు కార్యదర్శులు రెండేసి పంచాయతీల బాధ్యతలు చూడటం సాధ్యం కావడం లేదు. దీంతో జనన, మరణ ధ్రువపత్రాలు, ఆస్తి, పన్ను, తాగునీటి సమస్యలు, సంక్షేమ పథకాలకు దరఖాస్తులు వంటివి సకాలంలో అందడం లేదు. దీనిపై ఎంపీడీవో ఏసుబాబును వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

రహదారికి ఆనుకుని నిర్మాణం.. కాలువకు లేదు ఆస్కారం

సీసీ రహదారిపైనే పంచాయతీ కుళాయి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: అల్లూరులోని పలు చోట్ల నిర్మాణాలు రహదారులపై వరకు వచ్చేశాయి. దానికితోడు పలువురు సీసీ రహదారులను ఆనుకుని మరీ కొబ్బరి ఆకుల దడులు, పరదాలు కట్టేశారు. దీనితో మురుగు వెళ్లే దారి లేకుండా పోయింది. ఓ బజారులో గతంలో ఉన్న కుళాయిని రహదారిపైనే ఉంచి మరీ రోడ్డు నిర్మాణం చేశారంటే పరిస్థితి తేటతెల్లమవుతుంది. వర్షాకాలమైతే పరిస్థితి మరింత దయనీయంగా ఉందని, డ్రెయినేజీ నిర్మాణాలు చేయాలని గ్రామానికి చెందిన పలువురు 'ఈనాడు- మీతోడు'కు తెలియజేశారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి శివను సంప్రదించగా ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, అవసరమైతే కచ్చా డ్రెయిన్లు అయినా నిర్మాణం చేయిస్తామని వివరించారు.

తూడు, గుర్రపు డెక్కతో చావలిపాడు కాలువ

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం చావలిపాడు కాలువతో పెద్ద ఎత్తున తూడు గుర్రపు డెక్క పట్టేయడంతో నీటి పారుదల సక్రమంగా ముందుకు సాగడం లేదు. ఎటుచూసినా పచ్చని తివాచీ పరిచినట్లు తూడు, పనికిరాని మొక్కలు పరచుకున్నాయి. దీంతో కాలువ వెడల్పు తగ్గిపోయి నీరు కిందకు పారేందుకు వీల్లేకుండా పోయింది. ఈ కాలువపై సుమారు 800 ఎకరాల విస్తీర్ణంలో చెరువులు ఉన్నాయి. రెండు నెలల కిందటే తూడును తొలగించినా మళ్లీ పెద్దఎత్తున కమ్మేయడంతో ఏం చేయాలో అర్థంకాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై నీటిపారుదల డీఈ శిరీషను వివరణ కోరగా త్వరలో కాలువలో తూడు తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు.

కొండంగిలో నివాళులర్పిస్తున్న నాయకులు, విద్యార్థులు

భారతీయుల గుండె చప్పుడు సుభాష్ చంద్రబోస్

కొండంగి (కలిదిండి), న్యూస్‌టుడే : భారతీయుల గుండె చప్పుడు 'సుభాష్ చంద్రబోస్' అని భాజపా మండలాధ్యక్షుడు అంకాల దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. కొండంగిలో శుక్రవారం బోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. భాజపా సీనియర్ నేతలు చిట్టూరి రవీంద్ర, కోకా శ్రీనివాసరావు, రమేశ్‌బాబు, రాజేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మద్దాయికుంట జడ్పీ ఉన్నత పాఠశాలలో డీవైఈవో సుధాకర్, ఎంఈవో-1 దేవ వరప్రసాద్‌లు శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయంలో గదుల స్వాధీనంపై వాగ్వాదం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ప్రఖ్యాతి గాంచిన వెంకటాచల స్వామి దేవస్థానంలో అర్చకులు, ఈవోల మధ్య శుక్రవారం ఆలయ ఆవరణలో ఉన్న గదుల స్వాధీనం విషయంలో వాగ్వాదం చోటు చేసుకుంది. శుక్రవారం నూజివీడు గ్రూపు 2 ఆలయాల ఈవో పామర్తి సీతారామస్వామి, ఆలయ ఈవో అలివేణి, కమిటీ ఛైర్మన్ కస్తూరి రాము, సభ్యులు మాటూరి ఇందుమతి, వెంకటేశ్ తదితరులు ఆలయ ఆవరణలో ఉన్న గదులను స్వాధీనం చేసుకునేందుకు వచ్చారు. అర్చకుడు శ్రీనివాసాచార్యుడు తదితరులు అడ్డుకోవడంతో వాగ్వాదం జరిగింది. ఆలయం ఆవరణలో కుటుంబ సభ్యులు దుస్తులు తదితరాలను ఆరవేయడంపై ఈవోలు, ఆలయ కమిటీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ఇది పద్ధతి కాదని, అర్చకులకు సూచించారు. అర్చకులకు సంబంధించిన సామగ్రి తొలగించాలని ఈవోలు ఆదేశించారు.

సహాయ మాత ఉత్సవాలపై ప్రత్యేక నిఘా

కమిటీ సభ్యులకు సూచనలు చేస్తున్న శుభశేఖర్

ఈదర(ఆగిరిపల్లి), న్యూస్‌టుడే: ఆగిరిపల్లి మండలం ఈదర సహాయ మాత ఉత్సవాలు సందర్భంగా సాంకేతికతతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్సై శుభశేఖర్ తెలిపారు. ఆలయం దగ్గర ప్రత్యేక ఔట్ పోస్టను ఏర్పాటు చేశామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నట్లు శుక్రవారం తెలిపారు.

సహనానికి మారు పేరు మరియమాత

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: లోక రక్షకుడైన ఏసు క్రీస్తు తల్లి మరియమాత అనుగ్రహ పూర్ణురాలని నెల్లూరు పీఠాధిపతి రెవ.పిల్లి ఆంథోని దాస్ తెలిపారు. ఈదరలో సహాయమాత మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు శుక్రవారం రాత్రి దివ్య పూజా బలిని ఫాదర్లు ఘనంగా నిర్వహించారు. దివ్య సందేశంలో ఫాదర్లు మాట్లాడుతూ... మరియ మాత సహనానికి మారు పేరని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రేమ, శాంతి, సమాధానాలతో మెలగాలని సూచించారు. ఈదర యూత్ బృందం ఆలపించిన గీతాలు, ఏసేపు విజయం బైబిల్ నాటకం, గాన కచేరి ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఫాదర్లు ఎం.ప్రకాశ్, జోసఫ్, సంఘ పెద్దలు, మహోత్సవాల కమిటీ సభ్యులు, విశ్వాసులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

ఎంఈవోకు వినతిపత్రం అందిస్తున్న ఫ్యాప్టో నాయకులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఈవో-1 డి.రామారావుకు వినతి పత్రం అందించారు. స్థానిక జడ్పీ పాఠశాలలో ఆయనను కలిసిన ఫ్యాప్టో నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ ఉపాధ్యాయులు డీఏ బకాయి బిల్లుల సమాచారాన్ని, ప్రస్తుత స్థితిని తెలియజేయాలని కోరారు. ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్లు, బకాయి బిల్లుల విషయంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి సకాలంలో అందించాలన్నారు. ఎమ్మార్సీలో రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడంతో ఉపాధ్యాయులు సమాచారాన్ని పొందలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మార్సీ సిబ్బంది స్పందించకపోగా అవమానకర రీతిలో మాట్లాడుతున్నారని వాపోయారు. ఎస్టీయూ, యూటీఎఫ్ మండలాధ్యక్షులు పి.గణేశ్ బాబు, యశోదకృష్ణ, ఏపీటీఎఫ్ సభ్యుడు జాన్సన్‌బాబు, జి.సింహాచలం, సత్యనారాయణ పాల్గొన్నారు.

వీడని మిస్టరీ.. దొరకని బాలుడి ఆచూకీ..

నాలుగో రోజూ కొనసాగిన గాలింపు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: శ్రీహరిపురం బీసీ కాలనీలో ఆడుకుంటూ మంగళవారం అదృశ్యమైన రెండున్నరేళ్ల ఆకేటి మోక్షిత్ ఆచూకీ నాలుగో రోజు శుక్రవారం దొరకలేదు. ఎన్ని రకాల గాలింపు చర్యలు చేపట్టిన ఉపయోగం లేకపోయింది. ప్రమాదవశాత్తు సమీపంలోని క్యాంప్‌బెల్ కాలువలో పడిపోయాడా లేక ఎవరైనా అపహరించారా అనే కోణాల్లో ఎస్సై వీరభద్రరావు ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. శుక్రవారం పోలీసు సిబ్బంది కాలువలో స్థానిక యువకుల సాయంతో మరోసారి గాలించారు. ఒక చోట దుర్వాసన వెదజల్లడంతో కాలువలో దిగి చూడగా సంచిలో మృతి చెందిన దూడ కళేబరం ఉండటంతో అందరూ ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఎవరైనా అపహరించే అవకాశం ఉందా అంటే.. ఆ కుటుంబం ఎవరిపైనా అనుమానం వ్యక్తం చేయడం లేదు. మరో పక్క సీసీ పుటేజీల్లోనూ ఆధారాలు కానరావడం లేదు. దీంతో ఈ కేసు పోలీసులకు పెను సవాల్‌గా మారింది.

శారీరక, మానసిక మార్పులపై అవగాహన తప్పనిసరి

శిక్షణ పొందుతున్న అంగన్‌వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: యుక్త వయసులోకి పిల్లలకు వచ్చే శారీరక, మానసిక మార్పులపై ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ వర్కర్లు అవగాహన కల్పించాలని ముదినేపల్లి వైద్యాధికారిణి ఎన్.శ్వేత సూచించారు. ఎమ్మార్సీ భవనంలో శుక్రవారం పిల్లలపై లైంగిక దాడుల నివారణపై ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ వర్కర్లు, ఎంఎల్‌హెచ్‌పీలకు శిక్షణ ఇచ్చారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రి సైకాలజిస్ట్ కేసీహెచ్ వీర్రాజు మాట్లాడుతూ చిన్న పిల్లలపై జరిగే లైంగిక అకృత్యాలు అరికట్టడంపై అవగాహన కల్పించారు. సామాజిక కార్యకర్త సురేంద్ర ఆర్‌బీఎస్‌కే ద్వారా చిన్న పిల్లలకు అందుతున్న సేవల గురించి వివరించారు.

విమలాదేవి జీవితం ఆదర్శం

మాట్లాడుతున్న వెంకట రామారావు

ముసునూరు, న్యూస్‌టుడే: పేదల పక్షాన ఎన్నో భూ పోరాటాలు చేసిన అమరజీవి అబ్బినేని విమలాదేవి జీవితం నేటి సమాజానికి ఆదర్శమని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు చలసాని వెంకట రామారావు అన్నారు. శుక్రవారం వేల్పుచర్లలో విమలా దేవి వర్ధంతి సందర్భంగా ఆమె స్మారక స్థూపం వద్ద పార్టీ నాయకుడు అబ్బూరి రంగారావు అధ్యక్షతన పార్టీ జెండా ఆవిష్కరించారు. ఆమె చిత్రపటం వద్ద పూల మాల వేసి నివాళులర్పించారు.

ప్రభుత్వ బడుల పరిరక్షణే యూటీఎఫ్ ధ్యేయం

ముసునూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ బడుల పరిరక్షణే ధ్యేయమని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జి.పద్మకిశోర్, ప్రధాన కార్యదర్శి గుడిమెళ్ల రాంబాబు అన్నారు. శుక్రవారం ముసునూరు మండలం చెక్కపల్లిలో వారు మాట్లాడుతూ.. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చిన ఉపాధ్యాయులందరూ అదే పాఠశాలలో కొనసాగాలంటే విద్యార్థుల నమోదు ఉండాలన్నారు. కాసాని గాంగేయుడు, నారాయణ, యోగిత విద్య పాల్గొన్నారు.

పాత పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్

ముసునూరు, న్యూస్‌టుడే: పేదలకు పని కల్పించలేని నూతన ఉపాధి హామీ పథకం రద్దు చేసి పాత పథకాన్ని పునరుద్ధరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జి.రాజు, మండల కార్యదర్శి కొడవలి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ముసునూరులో పాత ఉపాధి హామీ పథకం పునరుద్ధరించాలని కోరుతూ పోస్టర్లు ఆవిష్కరించారు.

అవి ఇవి అన్నీ

ఎంవీఎల్ తెలుగు సాహిత్యానికి చేసిన కృషి మరువలేనిది.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** తెలుగు సాహిత్యానికి ఎంవీఎల్ చేసిన కృషి మరువ లేనిదని విశ్రాంత అధ్యాపకుడు డి.కృష్ణమూర్తి తెలిపారు. శుక్రవారం సూరి సీతారామ మందిరంలో స్నేహశీలి ఎంవీఎల్ పుస్తకావిష్కరణ చేశారు. పుస్తక రచయిత, ప్రముఖ కవి అత్తిలి వెంకటరమణ, అధ్యాపకులు కె.దవేజి, వేంపాటి మోహన్, ఎం.బలరామకృష్ణమూర్తి, బొబ్బిలి వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు. రచయిత అత్తిలి వెంకట రమణను సమాఖ్య కార్యదర్శి వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు.

'మద్దాయికుంట పాఠశాలను విడగొట్టండి'.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** మద్దాయికుంట పాఠశాలను శుక్రవారం నూజివీడు డీవైఈవో సుధాకర్ ఆకస్మికంగా సందర్శించారు. హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలను విడగొట్టాలని తల్లిదండ్రులు డీవైఈవోకు లేఖ రాశారు. ఈ నేపథ్యంలో పాఠశాలలను డీవైఈవో సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళతానని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు తొమ్మండ్రు యువరాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి ట్రై సైకిల్ వితరణ.. **కైకలూరు, న్యూస్‌టుడే:** నారా లోకేశ్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టరు పీజేఎస్ మాల్యాద్రి ఆర్థిక సహకారంతో మండలంలోని రామవరం గ్రామానికి చెందిన దివ్యాంగుడు ఎన్. దుర్గారావుకు ట్రై సైకిల్ వితరణగా అందించారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, తెదేపా కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు తదితరులు పాల్గొన్నారు..

సహకార సంఘం అభివృద్ధికి కృషి.. **ముసునూరు, న్యూస్‌టుడే:** వ్యవసాయ పరపతి సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని పీఏసీఎస్ నూతన ఛైర్మన్ పిన్నిబోయిన సుజాత అన్నారు. శుక్రవారం ముసునూరు మండలం కాట్రేనిపాడు పీఏసీఎస్ ఛైర్మన్‌గా సుజాత, సభ్యులుగా జువ్వనపూడి కనకయ్య, చంద్రమోహనరావు ప్రమాణ స్వీకారం చేశారు. నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ విజయ్‌కుమార్

ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితం.. **ఆటపాక(కైకలూరు), న్యూస్‌టుడే:** కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధ్యపడతాయని మానవత స్వచ్ఛంద సంస్థ ఉమ్మడి కృష్ణా జిల్లా కెరీర్ గైడెన్స్ ఛైర్మన్ ప్రొఫెసర్ సుధాబత్తుల విజయ్‌కుమార్ అన్నారు. సంస్థ కైకలూరు శాఖ అధ్యక్షుడు గుర్రం శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని తామరకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-25 విద్యా ఏడాదిలో 6, 7, 8, 9 తరగతుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందించారు. సంస్థ కైకలూరు శాఖ ఛైర్‌పర్సన్ కొండ్రెడ్డి చిట్టెమ్మ, ప్రతినిధులు వాసవి, సత్యప్రభ, కనకదుర్గ, రత్నాకరరావు, విఠల్ పాల్గొన్నారు.

(c) eenadu

నిబంధనలు పాటించు..
ప్రమాదాలు నివారించు..!

అవగాహన ప్రదర్శనలో పాల్గొన్న ఎస్పీ బిందు మాధవ్, డీటీసీ శ్రీధర్, సబ్‌డివిజనల్ పోలీస్ అధికారి మనీష్ దేవరాజ్ పాటిల్

రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించేందుకు శనివారం రవాణా, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడలో ద్విచక్రవాహనాల ప్రదర్శన నిర్వహించారు. ఎస్పీ బిందు మాధవ్, రవాణా శాఖ ఉప కమిషనర్ కె.శ్రీధర్, సబ్‌డివిజనల్ పోలీస్ అధికారి మనీష్ దేవరాజ్ పాటిల్, ప్రాంతీయ రవాణా అధికారి బీవీ మురళీకృష్ణ తదితరులు శిరస్త్రాణాలు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. వాహనచోదకులందరూ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు.
– సాంబమూర్తినగర్, మసీదు సెంటర్ (కాకినాడ)

వీణాపాణి.. విద్యాప్రదాయిని

ఆత్రేయపురం జ్ఞాన సరస్వతి క్షేత్రంలో శుక్రవారం వసంత పంచమి మహోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం పంచామృతాభిషేకం చేయించి, పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు.
– న్యూస్‌టుడే, ఆత్రేయపురం

అప్పులిచ్చి.. తిప్పలు

నాడు హామీ పత్రాలు లేకుండానే డీసీసీబీ రుణాలిచ్చేసిన వైనం

ఈనాడు, కాకినాడ: వైకాపా హయాంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నుంచి బలవంతంగా ప్రభుత్వ పథకాలకు రుణాలు ఇప్పించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 53 డీసీసీబీ బ్రాంచిల ద్వారా సుమారు రూ.42 కోట్లను ఇలా అందజేశారు. వాటిలో చాలావరకు రుణగ్రహీతల పూచీకత్తు లేకుండానే ఇచ్చేయడం గమనార్హం. కొంతమంది యూనిట్లు పెట్టకుండానే ఆ నగదు సొంతానికి వాడేసుకున్నారు. బ్యాంకర్లు వెళ్లి అడిగినా తిప్పి పంపిస్తున్నారు.

ఇవీ ఉదాహరణలు

● నాగమల్లితోట డీసీసీబీ బ్రాంచి పరిధిలో ఫిష్ ఆంధ్రా, టిడ్కో రుణాలకు పత్రాలు, కేవైసీ లేకుండానే రుణాలిచ్చేశారు. బ్యాంకు మేనేజర్ సంతకాలు లేకుండానే ఖాతాలకు జమ చేశారు. ● ఆలమూరు, అల్లవరం, అనపర్తి, అంగర, ఆత్రేయపురం, ద్రాక్షరామం, గండేపల్లి, జగ్గంపేట, కడియం, కాట్రేనికోన, కొత్తపేట, మలికిపురం, ముమ్మిడివరం, పి.గన్నవరం, పెదపూడి, పెద్దాపురం, పిఠాపురం ఇలా అన్ని డీసీసీబీ బ్రాంచిల్లోను కస్టమ్ హైరింగ్ కేంద్రాలకు (సీహెచ్‌సీ) రుణాలివ్వడంలో నిబంధనలు పాటించలేదు. ట్రాక్టర్లకు సంబంధించి బీమా పత్రాలు, పూచీకత్తులు చూపకుండానే రుణాలిచ్చినట్లు ఆడిట్‌లో గుర్తించారు. ● మామిడికుదురు బ్రాంచిలో యూనిట్లు ఏర్పాటు చేసిన ఫొటోలు, కొటేషన్లు, బ్యాంకు మేనేజర్ సంతకాలు లేకుండానే ఫిష్ ఆంధ్రా రుణం ఇచ్చేశారు.

ఇది మామిడికుదురు బ్రాంచి. ఇక్కడ యూనిట్ ఫొటోలు, కొటేషన్లు లేకుండానే ఫిష్ ఆంధ్రా రుణాలు ఇచ్చారు..

డీసీసీబీ బ్రాంచిల నుంచి ఇచ్చిన రుణాల వివరాలు

రుణ అంశం	రూ.కోట్లలో
పాలవెల్లువ	7.22
కస్టమ్ హైరింగ్ సెంటర్లు	30.61
జగనన్న తోడు	0.67
ఫిష్ ఆంధ్రా	3.41

నిర్వహణలోనూ నిర్లక్ష్యం..

డీసీసీబీ బ్రాంచిల నిర్వహణలో లోపాలను ఆడిట్ బృందం గుర్తించింది. సీసీ కెమేరాల పుటేజీలు 90 రోజుల పాటు నిక్షిప్తం అయ్యే సదుపాయం ఎక్కడా లేదు. నగదు పుస్తకాల నిర్వహణ సక్రమంగా లేదు. బంగారు రుణాల మదింపునకు అప్రైజర్ల నియామకంలో ప్రమాణాలు పాటించలేదు.

రికవరీ నిత్య ప్రక్రియ..

రుణాలను వాయిదాలు మీరకుండా రికవరీ చేయడంపై దృష్టిసారిస్తున్నాం. రుణగ్రహీతల దగ్గరకు వెళ్లి బ్యాంకుకు కలిగే నష్టాన్ని వివరించి డబ్బులు వసూలు చేస్తున్నాం. ఇది నిరంతర ప్రక్రియ. ఆడిట్‌లో గుర్తించిన లోపాలను సరిదిద్దేలా చర్యలు తీసుకున్నాం.
– ప్రవీణ్‌కుమార్, డీసీసీబీ సీఈవో

25న జిల్లాస్థాయి ఓటర్ల దినోత్సవం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి కార్యక్రమాన్ని ఉదయం 9 గంటలకు కాకినాడ స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటలకు జడ్పీ కూడలి నుంచి సమావేశ మందిరం వరకు యువ ఓటర్లతో ర్యాలీ నిర్వహించనున్నారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్, డీఆర్వో వెంకటరావు ఆదివారం విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఓటర్ల దినోత్సవానికి హాజరై, అవార్డులు స్వీకరించనున్నారు. ఈ నేపథ్యంలో ఎస్పీ బిందుమాధవ్, జేఎన్‌టీయూకే ఉపకులపతి జిల్లాస్థాయి కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరు కానున్నారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం: 12-09-1942
మరణం: 13-01-2026

కీ॥శే॥ యాగలపాటి వెంకట దొరయ్య గారు
వైస్‌ప్రెసిడెంట్: బెవరేజ్ డివిజన్ శ్రీ సర్వారాయ షుగర్స్ లిమిటెడ్
రాజమహేంద్రవరం

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, మా అందరికీ ప్రేమానురాగాలను పంచి, అందరినీ చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించే మహోన్నత వ్యక్తి కీ॥శే॥ యాగలపాటి వెంకట దొరయ్య గారి మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య : యాగలపాటి అమ్మాజి
కుమారులు : యాగలపాటి శ్రీనివాస రావు — కోడళ్లు : చరిత ప్రియ
యాగలపాటి కనక విజయ భాస్కర్ — : కృష్ణ తులసి
కుమార్తె : ఆరుమిల్లి అనంతలక్ష్మి సత్యవతి — అల్లుడు : వెంకటేశ్వరరావు
మనుమలు : వెంకట దొరయ్య, అభిరామ్ సాయి
మనుమరాండ్రు : శ్రీ రాజ రాజేశ్వరి - ఇంద్రసాయి పట్టాభిరామ్, రాధిక, సాహిత్య, శ్రియ
మునిమనుమడు : గీత్ వెంకటసాయి మరియు కుటుంబసభ్యులు

పెద్దకార్యం : ది.26-01-2026 సోమవారం, OAK రెసిడెన్సి, తిలక్‌రోడ్, రాజమహేంద్రవరం నందు జరుగును. Cell : 98496 97659, 94408 92902

26న పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌లు రద్దు

కాకినాడ కలెక్టరేట్: ఈ నెల 26న కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్‌లను గణతంత్ర దినోత్సవం సందర్భంగా రద్దు చేసినట్లు జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని సూచించారు.

విమానాశ్రయంలో అప్రమత్తం

కోరుకొండ: రాజమహేంద్రవరం విమానాశ్రయంలో శుక్రవారం నుంచి రెడ్ అలర్ట్ ప్రకటించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెలాఖరు వరకు ఆంక్షలు విధించారు. ప్రయాణికుల రాకపోకలను క్షుణ్నంగా పరిశీలిస్తారు. అనుమానితులను ఆరా తీసి, వాహనాల రాకపోకలనూ పరిశీలించనున్నారు. విమానాశ్రయం చుట్టూ గస్తీ పెంచారు.

పుష్కర కాలం గుర్తుండేలా..!

● శాశ్వత ప్రాతిపదికన పనులు
● యంత్రాంగానికి సీఎం దిశానిర్దేశం

ఈనాడు రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: మరో 516 రోజుల్లో (వచ్చే ఏడాది జూన్ 26 నుంచి) గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పనుల ప్రతిపాదనలు, ప్రగతి, చేపట్టాల్సిన కార్యాచరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరు జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం సమీక్షించి పలు సూచనలు చేశారు. ప్రత్యేకాధికారి వీరపాండ్యన్ పుష్కరాల ఏర్పాట్లు, సన్నద్ధతపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో వివరించారు. ఈ నెలాఖరులోగా సమన్వయకమిటీ సమావేశం నిర్వహించాల్సి ఉంది. ప్రతి నెలా పుష్కర పనుల ప్రగతిపైనా సమీక్షించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

పుష్కరఘాట్ అభివృద్ధి నమూనా చిత్రం

297 చోట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు..

✦ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో 297 ఘాట్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పోలవరం 14, తూర్పుగోదావరి 102, కాకినాడ 6, కోనసీమ 175 చొప్పున ఘాట్‌లు అవసరమని వివరించారు. ✦ సుమారు రూ.1411.86 కోట్లతో 2571 పనులు చేసినట్లు పేర్కొన్నారు. ✦ గత పుష్కరాల్లో ప్రత్యేక రోజుల్లో 58.26 లక్షల మంది చొప్పున పుణ్యస్నానాలు చేయగా, వచ్చే ఏడాది పుష్కరాల మొదటి, చివరి రోజు, వారాంతాలు, అమావాస్య ప్రత్యేక రోజుల్లో కోటి మంది పుణ్యస్నానాలు చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

పరివాహక ప్రాంత విస్తరణకే రూ.1500 కోట్లు..?

పుష్కరాల పేరుతో గోదావరి పరివాహక ప్రాంతాన్ని శాశ్వత ప్రాతిపదికన విస్తరించేందుకు ముందుగా దాదాపు రూ. 1500 కోట్ల విడుదలకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

పురాణప్రాముఖ్య ఘాట్‌లుగా గుర్తించినవి

తూర్పుగోదావరి : రాజమహేంద్రవరంలో పుష్కరాల రేవు, కోటిలింగాలు, సరస్వతి, గౌతమి, కొవ్వూరు, నిడదవోలు, సీతానగరం, మండపేట. కోనసీమ: కపిలేశ్వరపురం, ఆలమూరు, రావులపాలెం ఘాట్, కోటిపల్లి, ర్యాలీ, అమలాపురం, అంతర్వేది (సంగమం) పోలవరం జిల్లా: పాపికొండలు, కూనవరం సంగమం, ఎటపాక

నదీ తీరంలో 44 కి.మీ. మేర..

● పుష్కర ఘాట్‌లను ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా నదీ తీరంలో ధవళేశ్వరం నుంచి అటు సీతానగరం, ఇటు విజ్జేశ్వరం వరకూ 44 కి.మీ. మేర శాశ్వత ప్రాతిపదికన వీటిని ఏర్పాటు చేస్తారు. ● నిడదవోలులో నూతనంగా పుష్కర వనాల పేరుతో తీర్చిదిద్దనున్నారు. అక్కడే పుష్కర స్పోర్ట్స్ హబ్ ఏర్పాటు చేస్తున్నారు.

వీఐపీలకు ప్రత్యేకంగా..

ప్రముఖుల తాకిడిని తగ్గించడానికి గామన్ బ్రిడ్జి వద్ద రెండు వీఐపీ ఘాట్‌లు నిర్మిస్తారు. పుష్కర నగరాలు, రవాణా, వసతి సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లపై మరోసారి సమావేశంలో చర్చించి నిర్ణయించనున్నారు. దీని కోసం బడ్జెట్ ప్రత్యేకంగా కేటాయిస్తారు.

కృత్రిమ మేధ సాయంతో రద్దీ నియంత్రణ

ప్రయాగరాజ్ కుంభమేళాలో రద్దీ నియంత్రణలో కీలకంగా వ్యవహరించిన కృత్రిమ మేధ సాంకేతికతను ఇక్కడా వినియోగిస్తారు. ఉమ్మడి జిల్లా పరిధిలో గుర్తించిన 63 రద్దీ ఘాట్లలో ఏఐ టెక్నాలజీ పోల్స్ ఏర్పాటు చేస్తారు.

(c) eenadu

మాదిగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు మాదిగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (24 జనవరి 2026, శనివారం), రేపు (25 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సప్ ద్వారా పంపవచ్చు.

బాలికల భవితకు భరోసా..!

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ), కొవ్వూరు పట్టణం

నేడు జాతీయ బాలికా దినోత్సవం

మరింత మెరుగైన రేపటి భవితవ్యం కోసం ఆడపిల్లలకు సాధికారత అవసరం. వారి హక్కులు, విద్య, పోషకాహారం, ఆరోగ్యం వంటి అంశాల్లో ఇప్పటికీ చిన్నచూపు కనిపిస్తోంది. పుట్టబోయేది ఆడ బిడ్డ అని తెలియగానే భ్రూణ హత్యలు, పుట్టిన తర్వాత అనేక అంక్షలు ఎదురవుతూనే ఉన్నాయి. బాలికలు ఎదుర్కొంటున్న వివక్షను తొలగించి సమాన అవకాశాలతో సామాజికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జనవరి 24న బాలికా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఒక అమ్మాయి శక్తిమంతమైతే ఆ కుటుంబం, సమాజం తద్వారా దేశమంతా శక్తిమంతం కానుందని భావన.

కాకినాడలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఏటా ఓ ఇతివృత్తంతో..

బాలికల పక్షాన ఏటా ఒక ఇతివృత్తంతో అవగాహన, ప్రచార ప్రణాళిక అమలవుతోంది. 2024లో 'భవిష్యత్తు కోసం బాలికల దృక్పథం, 2025లో 'బాలికల సాధికారత.. భారతదేశ సాధికారత' ఇతివృత్తాలను ఇచ్చారు. ఈ ఏడాది 'ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలకు సాధికారత' అనే అంశాన్ని ప్రకటించారు.

లక్ష్యాలు నిర్దేశించి..

● బాలికలకు విద్య, ఆరోగ్యం, పోషకాహార ప్రాముఖ్యతను తెలియపర్చాలి.

● విద్య, ఉపాధిలో బాలురతో సమాన అవకాశాలు కల్పించాలి.

● లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, లింగ వివక్షకు వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశం.

ఈ నంబర్లకు సమాచారం ఇవ్వొచ్చు..

బాలల హక్కులకు భంగం కలిగినా, బాల్య వివాహాలు చేసినా **1098**, అత్యవసర స్థితిలో **112**, మహిళల రక్షణ కోసం **181**, టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతారు.

కాకినాడ జిల్లాలో..

● జిల్లాలో ఐసీడీఎస్ శాఖకు సంబంధించి 9 ప్రాజెక్టులు ఉన్నాయి. వీటి పరిధిలో నమోదైన కిశోర బాలికలు (11 నుంచి 19 ఏళ్లలోపు) 27,000 మంది ఉన్నారు. వీరిని 2300 బృందాలుగా విభజించారు. ● మిషన్ వాత్సల్య పథకం ద్వారా 503 మంది ప్రభుత్వం ద్వారా ఆర్థిక లబ్ధి పొందుతున్నారు. ● గతేడాది నవంబరు 27 నుంచి మార్చి 8వ తేదీ వరకు 'బాల్య వివాహ ముక్తభారత్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బాల్యవివాహాల నిరోధం, లైంగిక వేధింపుల నియంత్రణ, చట్టపరమైన చర్యలు, సాధికారత సంకల్పంతో జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

52 బాల్య వివాహాలకు అడ్డుకట్ట..

● 2024లో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు 28 చోట్ల నుంచి సమాచారం రాగా 26 వివాహాలను ప్రత్యేక బృందాలు ఆపించాయి. అప్పటికే జరిగిన రెండు వివాహాలపై కేసులు నమోదయ్యాయి.

● 2025లో 30 బాల్య వివాహాలపై ఫిర్యాదు అందగా వాటిలో 26 నిలిపివేశారు. జరిగిన నాలుగు వివాహాలపై కేసులు పెట్టారు.

అవగాహనతోనే సాధికారత..

బాలికల హక్కులు, బాల్య వివాహాలు, అక్రమ రవాణా, పోక్సో బాలికా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నాం. బాలికా సాధికారత సంకల్పాన్ని నెరవేర్చేందుకు సమన్వయం అవసరం. వ్యక్తిగత శుభ్రత, మంచి, చెడు రకాల స్పర్శ, వేధింపులపై చైతన్యపరుస్తున్నాం.

- సీహెచ్ లక్ష్మి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్

27న ఈపీఎఫ్‌ఓ 'నిధి ఆప్‌కే నికట్'

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌ఓ) రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని ఆయా జిల్లాల్లో 'నిధి ఆప్‌కే నికట్' ఈ నెల 27న నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ రాధాకాంత్ పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి అనపర్తి లోని జీబీఆర్ విద్యాసంస్థ వద్ద ఉదయం 9 గంటల నుంచి నిధి జరుగుతుందన్నారు. మురమళ్లలోని వీరేశ్వరస్వామి ఆలయం (డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా), పిఠాపురం మునిసిపాలిటీ (కాకినాడ జిల్లా), యనమదుర్రు లోని ఆశ్విన్ ఫిషరీస్ ప్రైవేట్ లిమిటెడ్ (పశ్చిమ గోదావరి జిల్లా), తుపాకులగూడెంలోని రాగూర్ లేబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్-1 (ఏలూరు జిల్లా) వద్ద నిధి ఆప్‌కే నికట్ శిబిరాలు ఉంటాయని తెలిపారు. ఆయా జిల్లాల పరిధిలోని పీఎఫ్ సభ్యులు, పింఛనుదారులు, ఎస్టాబ్లిష్‌మెంట్లు హాజరై తమ సమస్యలపై ఫిర్యాదులు అందించవచ్చన్నారు. డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించవచ్చని అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ తెలిపారు.

పాదగయ క్షేత్రంలో అర్చకుల నిరసన

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం పాదగయ క్షేత్రంలో కొంతకాలంగా అర్చకులు, చాత్తాద వైష్ణవులకు మధ్య వివాదం నడుస్తోంది. దాంతో ఇక్కడి పుష్కరిణిలో తమ పితరులకు పిండ ప్రదానాలు చేయించుకునేందుకు వచ్చిన వారు ఇబ్బందులకు గురవుతున్నారు. శుక్రవారం చాత్తాద వైష్ణవులకు చెందిన వ్యక్తి భక్తులతో పిండ ప్రదానం జరిపిస్తుండగా పలువురు అడ్డుకున్నారు. పూర్వపు ఆచారాలు కొనసాగించాలని, ఆలయ పవిత్రతను కాపాడాలని ఉమా కుక్కుటేశ్వర బ్రాహ్మణ పురోహిత సంఘం నాయకులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాత్తాద వైష్ణవులు పుష్కరిణి చుట్టూ కార్యక్రమాలు చేసుకోవాలని, అర్చకులు ఆలయ మండపం వద్ద పిండ ప్రదానాలు జరిపించాలని నిబంధన ఉందన్నారు. సమస్యను పరిష్కరించేంతవరకు ఇక్కడ ఇతర కార్యక్రమాలు జరగనివ్వమన్నారు. దీనిపై ఈవో జగన్మోహన్‌శ్రీనివాస్ స్పందిస్తూ.. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు రథ సారథి నారా లోకేశ్

పిఠాపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర భవిష్యత్తు రథ సారథి మంత్రి నారా లోకేశ్ అని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. శుక్రవారం పిఠాపురంలో లోకేశ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక తెదేపా కార్యాలయం నుంచి ఉప్పాడ బస్టాండ్ సెంటర్ వరకు ఫ్లకార్డులతో వర్మ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ర్యాలీ చేశారు. అనంతరం భారీ కేక్ కోసి, అభిమానులకు పంచారు. వర్మ మాట్లాడుతూ విద్యా, ఐటీశాఖలకు లోకేశ్ ఎన్నడూ లేని గుర్తింపు తెస్తున్నారన్నారు. యువగళం పాదయాత్రతో తెదేపాకు పూర్వవైభవం తెచ్చి, కూటమి అధికారంలోకి రావడానికి ముఖ్యమైన నేతగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. రాష్ట్రానికి రూ.లక్షల కోట్ల పెట్టుబడులు రావడంలో, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనలో అండగా నిలుస్తున్నారన్నారు. కార్యకర్తలకు బీమా, కోటి సభ్యత్వాలు, ఆన్‌లైన్ సభ్యత్వాల నమోదుకు కృషి చేశారన్నారు. నాడు వైకాపా హయాంలో జగన్ ఎన్ని ఇబ్బందులు పెట్టినా పాదయాత్ర పూర్తిచేసి, నియోజకవర్గాల్లో సమస్యలు గుర్తించి, వాటిని పరిష్కరిస్తున్నారని వర్మ కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పార్టీ బలోపేతం, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఎంతో పాటుపడుతున్నారన్నారు.

భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల నడుమ కేక్ కోస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

రెడ్‌క్రాస్ క్యాన్సర్ బ్లాక్ నిర్మాణానికి విరాళాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడలోని ప్రభుత్వ ఐటీఐ వెనుక రూ.7.08 కోట్లతో నిర్మిస్తున్న రెడ్‌క్రాస్ క్యాన్సర్ బ్లాక్ నిర్మాణానికి కొత్తగా రూ.50 లక్షల విరాళాలు అందినట్లు రెడ్‌క్రాస్ రాష్ట్ర ఛైర్మన్ వై.డి.రామారావు తెలిపారు. సీటీ స్కాన్, ఎక్స్‌రే విభాగ నిర్మాణానికి జెమిని ఎడిబుల్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సంస్థ రూ.25 లక్షలు, పైడా వెంకట నారాయణ సుశీల రాఘవ రత్నమ్మ అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు రూ.10 లక్షలు, ఆదిత్య విద్యాసంస్థల అధినేత ఎన్.శేషారెడ్డి రూ.10 లక్షలు, కె.పెద్దిరాజు రూ.5 లక్షలు అందించారని చెప్పారు. క్యాన్సర్ బ్లాక్ నిర్మాణం త్వరితగతిన జరుగుతుందని, ఇటీవల స్లాబు నిర్మాణం పూర్తయిందని రామారావు వెల్లడించారు.

యువత ఓటు నమోదు చేసుకోవాలి

ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ పిలుపు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో 18 ఏళ్లు నిండిన యువత ఓటు నమోదు చేసుకోవాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ ఓటు నమోదు నిరంతర ప్రక్రియ అని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత ప్రాధాన్యమైనదని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. కేఆర్‌సీ ఎస్‌డీసీ జి.రత్నమణి, ఐసీడీఎస్ పీడీ సీహెచ్.లక్ష్మి, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎస్.రామ్మోహన్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్

బాలల భిక్షాటనను నిర్మూలించాలి

జిల్లాలో బాలల భిక్షాటన నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ కోరారు. ఆయన శుక్రవారం మిషన్ వాత్సల్య పథకం, జిల్లాస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ బాలల భిక్షాటన మాఫియాలా తయారైందని, కొందరు ఈ ముసుగులో మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నారని, ఇలాంటి వారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఇలాంటి బాలలను గుర్తించి, వారికి వైద్య పరీక్షలు చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. బాల్య వివాహాల నిర్మూలనపై ఆయన సమీక్షిస్తూ.. జిల్లాలో వివిధ శాఖలతో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. చైల్డ్ హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ నంబరు 1098పై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. జడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీఎస్పీ(ఎస్‌బీ) సత్యనారాయణ, డీఎస్‌డీవో సతీశ్‌కుమార్, జిల్లా బాలల సంరక్షణ అధికారి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం-గొంటివానిపాలెం రోడ్డును బాగుచేయండి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ, పోలవరం జిల్లాలను అనుసంధానం చేసే ఏలేశ్వరం-గొంటివానిపాలెం రహదారిని బాగు చేయాలని పలువురు సర్పంచులు, సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్‌కు సర్పంచులు కె.సూరిబాబు, ఎస్.చంద్రుడు, పోలవరం జిల్లా సీపీఎం కార్యదర్శి బి.కిరణ్ వినతి పత్రం అందజేశారు. గత కొన్నేళ్లుగా ఈ రహదారి అధ్వానంగా ఉందని, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని వివరించారు. అలాగే రమణయ్యపేట నుంచి జె.అన్నవరం వరకు రహదారికి నిధులు కేటాయించాలని కోరారు.

హాకీ క్రీడాకారుల ఎంపిక రేపు

మసీదుసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: వచ్చేనెల 4వ తేదీ నుంచి 14 వరకూ కాకినాడ డీఎస్ఏ మైదానంలో కోకనాడ హాకీ గోల్డ్ కప్ టోర్నమెంట్ నిర్వహించనున్నామని క్లబ్ అధ్యక్షుడు ఎ.బాబ్జి తెలిపారు. స్థానిక పురుష హాకీ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ నెల 25న ఆదివారం ఉదయం 10 గంటలకు క్రీడాకారుల ఎంపిక జరుగుతాయన్నారు. పాల్గొనేవారు వివరాలకు 7075609268 నంబరులో సంప్రదించాలని సూచించారు.

40 సం॥ల సేవా తపస్వి కి శుభాభినందనలు

శ్రీ Y.D.రామారావు గారు

ఒక వ్యక్తి ఒక రంగంలో విజయం సాధించి పేరొందడం సాధారణమే కానీ ఒక వ్యక్తి విభిన్న సేవా రంగాల్లో ఒకేసారి కృషి చేసి చేపట్టిన ప్రతి బాధ్యతలోనూ తన ముద్ర వేయడం ఒక్క రామారావు లాంటి వారికే సాధ్యం. జనవరి 12, 1986 స్వామివివేకానంద పుట్టినరోజున కాకినాడ సూపర్ బజార్ చైర్మన్‌గా తన సేవా ప్రస్థానాన్ని ప్రారంభించి గత 4 దశాబ్దాలుగా, జాతీయ స్థాయిలో సహకార రంగం, క్రీడా రంగం, కాలనీ సంక్షేమ సంఘాలు, రేట్ పేయర్, వినియోగదారులు, ప్రయాణికుల సంఘం, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షునిగా ప్రజోపయోగమైన 25 భవనాల నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించి ఇప్పుడు కాకినాడలో రెడ్‌క్రాస్ క్యాన్సర్ సెంటర్, విజయవాడలో రెడ్ క్రాస్ భవన్‌లు నిర్మిస్తున్న సామాజిక భవన నిర్మాతగా,

7 సార్లు ZRUCC సభ్యుడిగా, కళా సాంస్కృతిక సాహితీ సామాజిక రంగాలలో పని చేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించి, ప్రస్తుతం రెడ్ క్రాస్ జిల్లా, రాష్ట్ర శాఖల చైర్మన్‌గా జాతీయ కార్యవర్గ సభ్యునిగా దేశంలో రెడ్ క్రాస్ అత్యున్నత పురస్కారం రాష్ట్రపతి బంగారు పతకాన్ని పొంది నిరంతర సేవా కార్యక్రమాలతో తన జీవన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న శ్రీ వై.డి. రామారావు గారికి రామకృష్ణ సేవా సమితి అనపర్తి వారు ప్రతిష్ఠాత్మక "వివేకానంద జీవన సాఫల్య పురస్కారం" మరియు ఇటీవల జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో "సేవా రంగం" లో "జీవన సాఫల్య పురస్కారాన్ని" అందుకున్న సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు

Er. SVM చంద్రశేఖర్
స్వప్న సౌధ
ఆర్కిటెక్ట్స్ & డిజైనర్స్
కాకినాడ

డా॥ నెక్కంటి నగేష్ బాబు
డా॥ నెక్కంటి రాఘవ చౌదరి
రాఘవ 24 గం॥ల ఎమర్జెన్సీ హాస్పిటల్

PHANEESH ADDURI
Member: DRUCC, South Central Railway
Secretary: The East godavari district & Cocanada Town Passengers Association
Ex. Sarpanch: Turangi, Kakinada Rural

పి.కనకరాజు
చైర్మన్
ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, కాకినాడ

COASTAL ADS, KAKINADA

బంగారయ్య కుటుంబానికి అండగా ఉంటాం

కోటనందూరు, న్యూస్‌టుడే: అల్లిపూడి ఘటనలో ఇటీవల మరణించిన తెదేపా కార్యకర్త లాలం బంగారయ్య చిత్రపటానికి ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సీపట్నం తెదేపా నేత చింతకాయల విజయ్ నివాళి అర్పించారు. తన సోదరుడు చింతకాయల రాజేష్, తెదేపా నేతలు అంకంరెడ్డి బుల్లిబాబు, గాడి రాజుబాబు, అంకంరెడ్డి రమేష్, పోతల సూరిబాబు, వెలగా కృష్ణారావు, రుత్తల శ్రీనివాస్ తదితరులతో కలిసి బంగారయ్య కుటుంబానికి విజయ్ సంఘీభావం తెలిపారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఘటనలో గాయపడిన చింతకాయల శ్రీరామ్‌ను ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఘటనను మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లి రానున్న రోజుల్లో ఇటువంటి ఘటనలు గ్రామాల్లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరతానన్నారు. తాండవ ప్రాజెక్ట్ ఛైర్మన్ కరక సత్యనారాయణ, వైస్ ఛైర్మన్ జోగిబాబు తదితరులు ఉన్నారు.

బంగారయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న విజయ్

ఆలయ నిర్మాణ పనుల నిలిపివేత

గొల్లప్రోలు: స్థానిక కొత్తపేటవీధిలోని నగర పంచాయతీకి చెందిన స్థలంలో ఆలయ నిర్మాణ పనులు చేపట్టడంపై వివాదం నెలకొంది. గతంలో బహిరంగ మరుగుదొడ్డిగా వినియోగించిన స్థలంలో దేవుళ్ల విగ్రహాలు ఏర్పాటు చేసి గుడి నిర్మిస్తుండగా అధికారులు పనులను నిలిపివేశారు. నగర పంచాయతీకి చెందిన స్థలాన్ని ఆక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డుసైతం ఆ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. గుడి నిర్మాణానికి సంబంధించిన ప్రతినిధులతో కమిషనర్ శ్రీనివాసులు, టీపీవో నీలిమాదీప్తి, సీఐ శ్రీనివాస్, ఎస్సై రామకృష్ణ శుక్రవారం రాత్రి నగర పంచాయతీ కార్యాలయంలో చర్చలు జరిపారు. గతంలో ప్రజాప్రతినిధుల అనుమతితోనే ఆ స్థలంలో గుడి నిర్మాణం ప్రారంభించామని ప్రతినిధులు వివరించారు.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

జాతీయ చేనేత సమాఖ్య కార్యవర్గ ప్రమాణస్వీకారం రేపు

కాకినాడ నగరం: జాతీయ చేనేత సమాఖ్య (ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఆదివారం కాకినాడలో నిర్వహిస్తున్నట్లు ఆ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పప్పు దుర్గారమేష్ తెలిపారు. ఆయన శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ కార్యక్రమానికి పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, చేనేత సంఘ జాతీయ, రాష్ట్ర నాయకులతో పాటు హాజరవుతారని వివరించారు.

రోడ్డు కోసం ఆందోళన.. రాతపూర్వక హామీతో విరమణ

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా ఏలేశ్వరం-జడ్డంగి రోడ్డు నిర్మించాలనే డిమాండుతో రహదారి సాధన కమిటీ, పలు ప్రజా సంఘాల ఆందోళన శుక్రవారం కూడా కొనసాగింది. జె.అన్నవరం, మర్రివీడు, తిమ్మాపురం గ్రామస్థులు ఆందోళనకు దిగారు. రోడ్డు వేసే వరకూ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. రహదారిపై బైఠాయించి రాకపోకలకు అంతరాయం కలిగించడంతో పెద్దాపురం డీఎస్పీ డి.శ్రీహరిరాజు, ప్రత్తిపాడు సీఐ సూర్యఅప్పారావు, ఎస్సై రామలింగేశ్వరరావు, ఆర్అండ్‌బీ అధికారులు ఆందోళనకారులతో చర్చించారు. ప్రజల ఆందోళనను ఎస్ఈ ఉన్నతాధికారులు, మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఫిబ్రవరిలో రోడ్డు పనులు చేపడతామని ర.భ ఏఈఈ రాఘవరావు తెలిపారు. రాతపూర్వకంగా హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

డీఎస్పీ, సీఐ సమక్షంలో హామీపత్రం అందిస్తున్న ర.భ. శాఖ అధికారి

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-18,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.లో

ఫారంరేటు	150-00
రిటైల్ లైవ్	177-00
డ్రెస్డ్	257-00
స్కిన్‌లెస్	292-00

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368.

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BUSINESS OFFER

బంగారంబ్యాంకులలో, ముత్తూట్, మణప్పురం ఇతర ప్రైవేటుసంస్థల్లో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 9849138626

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్‌ల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, ఋణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

HEALTH & CARE

సంక్రాంతి శుభాకాంక్షలు
రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు
MD, DM (Rheumatology, NIMS, HYD)
24-1-2026న (శనివారం) 11 Am to 5 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సిసిసి ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద
ఫోన్: 94929 41177
మరియు
25-1-2026న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

PROFESSIONAL SERVICES

VAASTU

మీ ఇల్లు, ఆఫీసు, స్థలాలకు వాస్తు సరిచేసుకోండి. కొత్త ఇంటి నిర్మాణంకై వాస్తు డ్రాయింగ్స్ ఇస్తాం. వాస్తు సలహాలకు ✆ 9246624248.

REAL ESTATE

LAND FOR SALE

KAKINADA RURAL

కరప గ్రామంలో 1.4 ఎకరాల మెట్టభూమి మరియు 150 గజాల ఇండ్ల స్థలము అమ్మకమునకు కలవు. Cont. Cell: 80748 99712, 86888 84081.

GENERAL

పెద్దాపురం జగ్గంపేట రోడ్డు దగ్గర, కాట్రావులపల్లి గ్రామం, 2.5 ఎకరాల హౌస్ సైట్లకు అనుకూలం. ఫోన్: 96204 74470.

PLOT FOR SALE

BHOGAPURAM

Vizag Commercial Venture Newly Launched at Bhogapuram, Airport Road. Suitable for all Types of Business. 9992273747.

KAKINADA CITY

KKD పల్లంరాజునగర్ పవన్ గార్డెన్స్ పక్కన 50x80 స్థలం, తుని-అన్నవరం మధ్యన హైవేకి 1 కి.మీ.లో 30 సెం॥, గంగరాజునగర్‌లో బిల్డింగ్ అమ్మకం. 9912130247.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

AP NTR జిల్లా పెనుగంచిప్రోలు 6ఎ॥ మామిడితోటతో మంచి ఆదాయం కలిగిన కళ్యాణ మండపాలు-2 (A/C, Non A/C) అన్ని వసతులతో 12.5CRకే అమ్మకం. ✆ 77997 95599.

EENADU for Advertisement Contact: 8008597607

TO LET

WANTED

అమలాపురంనందు కార్పెట్ ఏరియాలో 1200-1500 చ॥అ॥ గల బిల్డింగ్ గవర్నమెంట్ ఆఫీస్ పెట్టుటకు అద్దెకు కావలెను. ఆసక్తి ఉన్నవారు ఎర్రవంతెన రోడ్లోని లీగల్ మెట్రాలజీ ఆఫీసును సంప్రదించగలరు.

JOBS

Wanted Male Counselors and Admission Dept. Staff Qualification any Degree. Age Limit: 25 to 45 Years having Experience in Educational Organisations will be preferable. Salary upto: 18,000/- working Location: Master Minds College, Rajahmundry. Contact: 9248733370.

Wanted Experienced Social Teacher for High School, Primary Teachers Akshara School, Razole. Ph: 08862-295566, 7672020375.

ఫ్యాక్టరీలో తేలికపాటి పనిచేయుటకు యువతీ/యువకులు కావలెను. 9 గంటలు డైలీ పని ఉండును. నెలకు రెండు ఆదివారములు సెలవు. సంప్రదించండి: 9000557999.

ల్యూమినైన్ Pvt. Ltd., రావులపాలెంలో పనిచేయుటకు 1. లైన్ సూపర్‌వైజర్, 2. పర్చేజ్ అసిస్టెంట్ (MBA/ BBA/ B.Tech./ ఏదైనా డిగ్రీ) Fresher, 3. RM స్టోర్స్ అసిస్టెంట్ (స్టోర్‌లో 2Y అనుభవం), 4. అకౌంట్స్ అసిస్టెంట్ (ఫ్రెషర్ లేదా అనుభవం ఉన్నవారు, అకౌంటింగ్‌పై అవగాహన). కాల్స్/వాట్సాప్: 7032876262.

హౌస్‌కీపింగ్ సిబ్బంది అవసరం, శుభ్రపరచడం మరియు నిర్వహణ పని, ఉచిత ఆహారం మరియు వసతి. Contact Cell: 93816 35350.

సూరంపాలెం ప్రగతి ఇంజినీరింగ్ కాలేజ్ ఎదురుగాపున్న హాస్టల్‌కు బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ (BDM) ఫుల్‌టైమ్ కావలెను. భోజనం+ వసతి కలదు. 8309798009.

కావలెను: నిడదవోలు మం. శంకరాపురంలో హృదయాలయం మానసిక దివ్యంగుల ఆశ్రమంలో పని చేయుటకు ఆయాలు జీతం18,000, వార్డెన్లు స్త్రీ/పు జీతం14,000, కేర్‌టేకర్ స్త్రీ/పు జీతం16,000, వంట చేయువారు జీతం 14,000. ✆ 94933 08199, 94920 07476.

రాజమండ్రిలో ప్రముఖ ఫర్నీచర్ షోరూం హోమ్ కంఫర్ట్స్ నందు పనిచేయుటకు ★ అకౌంటెంట్ ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ టెలీకాలర్ కావలెను. ✆ 93470 23002.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, ఫో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

వైజాగ్, మధురవాడలోని లేడీస్ హాస్టల్ నందు వంటపని చేయుటకు భార్యాభర్తలు మరియు వర్కర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 94934 90100.

SECURITY GUARDS

జై గణేష్ సెక్యూరిటీ సర్వీసెస్‌లో కొవ్వూరు, సగ్గొండ, తాడువాయిలలో సెక్యూరిటీ గార్డ్స్, 8 గంటల డ్యూటీ, జీతం: Rs. 15,000/-, PF, ESI, W/H. ✆ 63030 40953.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **4-75** పైౣ

అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కాకినాడ

రైతుబజార్లో కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాట- 13, 15, వంకాయలు- 46, 48, బెండకాయలు- 48, పచ్చిమిర్చి- 45, 50, కాకరకాయ- 52, బీర- 40, 46, క్యాలీఫ్లవర్- 20, 25, క్యాబేజీ- 24, క్యారెట్- 28, 20, దొండకాయలు- 46, 48, బంగాళాదుంపలు- 18, 24, ఉల్లి- 25, 32, దోసకాయలు- 36, చిక్కుడు- 20, చేమదుంపలు- 30, బీట్‌రూట్- 28, కీరదోస- 38, బీన్స్‌కాయలు- 70, అల్లం- 70, క్యాప్సికం- 60, బొబ్బర్లు- 26, చిలకడదుంపలు- 36, ఒకటి చొప్పున అరటికాయ- 18, 22, పొట్లకాయ- 20, 25, అరటికాయ- 6, 8, మునగకాడ- 12, 15, మామిడికాయ- 16, 20, నిమ్మకాయలు(డజన్) - 18, 24.

గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- ది రాజాసాబ్, మన శంకరవరప్రసాద్ గారు, భర్త మహాశయులకు విజ్ఞప్తి, అనగనగా ఒకరాజు, నారీనారీ నడుమ మురారి, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- మన శంకరవరప్రసాద్ గారు, భర్త మహాశయులకు విజ్ఞప్తి, నారీనారీ నడుమ మురారి, లక్ష్మి- నారీనారీ నడుమ మురారి(ఉ.సా), అనగనగా ఒకరాజు(మ,రా), సత్యగౌరి - మన శంకరవరప్రసాద్ గారు, తిరుమల- మన శంకరవరప్రసాద్ గారు, సీఎండీస్ 1- అనగనగా ఒకరాజు, సీఎండీస్ 2- నారీనారీ నడుమ మురారి, శ్రీప్రియ - ది రాజాసాబ్, పద్మప్రియ- అనగనగా ఒకరాజు, సూర్య(వాకలపూడి) - అనగనగా ఒకరాజు(ఉ.సా), నారీనారీ నడుమ మురారి(మ,రా), సూర్య 2.- మన శంకరవరప్రసాద్ గారు.

నగరంలో సినిమాలు

పీడీ లక్ష్మికి నోటీసు అందజేస్తున్న అంగన్‌వాడీ నాయకులు

12న అంగన్‌వాడీల సమ్మె

సాంబమూర్తినగర్: అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఫిబ్రవరి 12న చేపట్టే జాతీయ సమ్మెలో తాము కూడా పాల్గొనే నున్నట్లు ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి.పద్మావతి, ప్రధాన కార్యదర్శి ఈ.చంద్రావతి తెలిపారు. ఈ మేరకు శనివారం ఐసీడీఎస్ కార్యాలయంలో ప్రాజెక్టు డైరెక్టర్ సి.హెచ్.లక్ష్మికి సమ్మె నోటీసు అందజేశారు. కోశాధికారి జి.రామలక్ష్మి, జిల్లా నాయకులు కె.సునీత, ఎంకే జ్యోతి పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరుడి కల్యాణ మహోత్సవం

గాంధీనగర్, న్యూస్‌టుడే: సాంబమూర్తినగర్‌లోని శ్రీ వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణం శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈనెల 25వరకు కల్యాణోత్సవాలు నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బాలిక.. కావాలి కాళిక

▲ ఆత్మరక్షణ విద్యలతో ప్రయోజనం

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

ఇటీవల కాలంలో ఆకతాయిలు మద్యం, గంజాయి మత్తులో పేట్రేగిపోతున్నారు. మరో పక్క ప్రేమ, పెళ్లి అంటూ యువతులు, బాలికలు వెంటపడి వేధిస్తున్నారు. కొందరు దాడులకు పాల్పడుతున్నారు. దీంతో తమ పిల్లలను పాఠశాలలు, కళాశాలలు, ఇతర ప్రాంతాలకు ఒంటరిగా పంపాలంటే తల్లిదండ్రులు సైతం భయాందోళనకు గురవుతున్నారు. ఇటువంటి తరుణంలో ప్రతి బాలిక ఆత్మరక్షణ విద్యల్లో శిక్షణ తీసుకుంటే, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనే ధైర్యం వస్తుంది. ఆ దిశగా అందరిలో చైతన్యం రావాల్సిన అవసరముంది.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత శిక్షణ

జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుకుంటున్న బాలికలకు ఆత్మరక్షణపై శిక్షణ ఉచితంగా అందిస్తున్నారు. 2017లో ప్రారంభమైన శిక్షణ కరోనా నేపథ్యంలో మధ్యలో ఆగింది. ఇటీవల తిరిగి ప్రారంభమైంది. ప్రతి ఏడాదిలో అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తారు. ఆపద సమయంలో ఉన్న బాలికలు తమను తాము ఎలా కాపాడుకోవాలి, డిఫెన్స్ చేసుకోవడం, ఎటాక్ చేయడం వంటి వాటిపై తర్ఫీదునిస్తున్నారు. ●

శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

డీఎస్‌పీలో కూడా త్వైక్వాండో, జూడో తదితర వాటిల్లో శిక్షణ రుసుము కట్టించుకుని నేర్పిస్తున్నారు. పోటీల్లో రాణించిన వారికి శాప్ సాధించి క్రీడా కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా అందిపుచ్చుకోవచ్చు. బాలికలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవశ్యకత ఉంది.

నేడు బాలికా దినోత్సవం

ఆత్మవిశ్వాసం పెరిగింది...

గతేడాది మా పాఠశాలలో ఆత్మరక్షణ విద్యలో తరగతులు నిర్వహించారు. శిక్షణ పొందాక నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. ఎటువంటి ఆపద వచ్చినా ఎదుర్కొనే విధంగా తరగతులు ఉపయోగపడ్డాయి. నేను త్వైక్వాండో నేర్చుకుంటున్నా. అనేక జిల్లాస్థాయి పతకాలు సాధించా. ఏదైనా ఆపద ఎదురైతే ఎలా ఎదుర్కోవాలి, మనల్ని ఎలా రక్షించుకోవాలి అనే దానిపై అందరూ శిక్షణ పొందాలి.

- షకీనా ఫాతిమా, తొమ్మిదో తరగతి, శ్రీనగర్

ఎంతో ధైర్యం వచ్చింది..

శ్రీనగర్ బాలికోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నా. ఇటీవల నెల రోజుల పాటు ఆత్మరక్షణ విద్యల్లో శిక్షణ పొందాను. ఆ తరగతులు మాకు చాలా ఉపయోగపడేలా ఉన్నాయి. త్వైక్వాండోలో కూడా శిక్షణ పొందుతున్నా. దీంతో ఆత్మవిశ్వాసంతో పాటు, శారీరక దారుఢ్యం, ధైర్యం పెంపొందుతోంది. ఇప్పటివరకు సుమారు 10 రాష్ట్రస్థాయి పతకాలు సాధించా.

- సాయిసుత్య, తొమ్మిదో తరగతి

సుకన్య పథకం.. భవిష్యత్తుకు వరం

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ(ఐసీడీఎస్) ఆధ్వర్యంలో చిన్నారి బాలికలకు సుకన్య సమృద్ధి యోజన పథకం(ఎస్ఎస్‌వై)పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 'బేటీ బచావో-బేటీ పఢావో' కార్యక్రమంలో భాగంగా కాకినాడ అర్బన్ సీడీపీవో జ్యోతి ఆధ్వర్యంలో స్పెషల్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు.. బాలికల తల్లిదండ్రులకు ఈ పథకంపై వివరిస్తున్నారు.

వారి భవిష్యత్తుకు ఉపయోగం

మాది కాకినాడ ఏటిమొగ ప్రాంతం. సుకన్య యోజన పథకం పై ఐసీడీఎస్ సిబ్బంది తెలిపారు. నా కుమార్తె పేరిట ఖాతా తెరిచాను. మాలాంటి మధ్య తరగతి కుటుంబాలకు ఇది ఎంతో ప్రయోజనం. పిల్లల చదువుకు, పెళ్లి ఖర్చులకు ఇది ఉపయోగపడుతుంది.

-ఎన్.కుమారిరత్నం, జగన్నాథపురం

పోస్టాఫీసుల్లో ఖాతా

2015లో కేంద్రం సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా బాలికల పేరుతో పోస్టాఫీసుల్లో ఖాతా తెరవాలి. నెలవారీ కొంత మొత్తాన్ని ఖాతాలో జమ చేయాలి. గరిష్ఠంగా రూ.1.5 లక్షలు జమ చేయొచ్చు. దీనికి ఎలాంటి పన్ను ఉండదు. ప్రస్తుతం 8.2 శాతం వడ్డీ వస్తున్నది. బాలికకు 21 ఏళ్లు వచ్చే వరకు ఖాతా కొనసాగించొచ్చు. 18 ఏళ్లు నిండిన తర్వాత ఆమె చదువు కోసం అందులో నుంచి 50 శాతం నగదును ఉపసంహరించుకునే వెసులుబాటు ఉంది. పదేళ్లలోపు వయస్సు ఉన్న బాలికలకే ఈ పథకం వర్తిస్తుంది.

అర్బన్ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలు: 253	0-6 ఏళ్ల వయసు బాలికలు: 6805
	ఇప్పటివరకు తెరిచిన ఖాతాలు: 5325 (సుమారు)

వీధి వ్యాపారికి క్రెడిట్ కార్డు అందజేస్తున్న అధికారులు, బ్యాంకు ప్రతినిధులు

వీధి వ్యాపారులకు క్రెడిట్‌కార్డులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పీఎం స్వానిధి క్రెడిట్ కార్డుల ఉత్సవ్‌ను శుక్రవారం స్థానిక భానుగుడి కూడలిలోని పాత మీ-సేవ కేంద్రంలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. పీఎం స్వనిధి రెండు విడతల రుణాలు సక్రమంగా చెల్లించి, మూడో విడతగా రూ.50 వేలు పొందిన రుణాలు పొందిన వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులపై అవగాహన కల్పించారు. మెప్మా జిల్లా జీవనోపాధుల అధికారి పి.రవిశంకర్, నగరపాలక సంస్థ మిషన్ మేనేజర్ దేగల వెంకటరావు మాట్లాడుతూ వీధి వ్యాపారుల తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించడం ద్వారా మరింత ప్రయోజనం పొందవచ్చని తెలిపారు. వివిధ బ్యాంకుల ప్రతినిధులు సుబ్బారావు, సత్యకిరణ్, మాధురి, గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

విద్య, ఐటీ రంగాల అభివృద్ధికి లోకేశ్ కృషి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: విద్యాశాఖ మంత్రి లోకేశ్ సంస్కరణలతో విద్యా రంగాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని, రాష్ట్రానికి ప్రముఖ ఐటీ సంస్థలు వచ్చేలా కృషిచేస్తున్నారని కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. లోకేశ్ జన్మదిన వేడుకలను స్థానిక జిల్లా పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించారు. మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావుతో కలిసి కేక్ కోశారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. నగర తెదేపా అధ్యక్షుడు మల్లిపూడి వీరు, పెరిక కార్పొరేషన్ డైరెక్టర్ వనమాడి ఉమాశంకర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

● ఎమ్మెల్యే వనమాడి కొండబాబు జగన్నాథపురంలోని తన నివాసం వద్ద శుక్రవారం సాయంత్రం దివ్యాంగులకు దుప్పట్లు, నూతన వస్త్రాలు అందజేశారు. ● 41వ డివిజన్ తెదేపా కో క్లస్టర్ మైలవరపు విద్యాసాగర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు, చేతి గ్లౌజులు, స్వీట్లు అందజేశారు. ●

లోకేశ్ భారీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న యువజన ఫౌండేషన్ సభ్యులు

పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు, చిత్రంలో మాజీ మంత్రి చిక్కాల తదితరులు

స్థానిక సంతచెరువు వద్ద నారా లోకేశ్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 అడుగుల లోకేశ్ భారీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. పేదలకు బియ్యం, దుప్పట్లు అందించి, అన్నదానం నిర్వహించారు. ● జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసబాబా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, మాజీ ఎంపీపీ వాసిరెడ్డి ఏసుదాసు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

కాకినాడ కలెక్టరేట్: లోకేశ్ పుట్టిన రోజున పురస్కరించుకుని దుమ్ములపేటలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షుడు మోసా అబ్రహం ఆధ్వర్యంలో కేకు కోసి, ప్రార్థనలు చేశారు.

సరస్వతీ నమస్తుభ్యం

గాంధీనగర్, న్యూస్‌టుడే: వసంత పంచమి సందర్భంగా నగరంలోని పలు పాఠశాలల్లో సామూహిక సరస్వతి పూజలు నిర్వహించారు. సురేష్‌నగర్‌లోని శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాల ప్రాంగణంలోని సీతారామాంజనేయ క్షేత్ర ఆడిటోరియంలో సరస్వతి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ సామూహిక సరస్వతి పూజలు నిర్వహించారు. పాఠశాలల డైరెక్టర్ సి.హెచ్. విజయప్రకాష్ దంపతుల తోపాటు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. నగరంలోని పలు పాఠశాలల్లోనూ సామూహిక సరస్వతి పూజలు జరిగాయి.

శ్రీప్రకాష్ పాఠశాలలో సామూహిక సరస్వతి పూజల్లో పాల్గొన్న విద్యార్థులు

బాల్య వివాహాల నిర్మూలనకు కృషిచేయాలి

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి.హెచ్.వెంకట రావు అన్నారు. బాల్య వివాహ ముక్త భారత్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాల బాలల పరిరక్షణ సిబ్బంది దుమ్ములపేట, దుమ్ములపేట, బ్యాంకుపేట తదితర ప్రాంతాల్లో చర్చిలు, మసీదుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మానవహారం ఏర్పాటుతో పాటు ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ 112, ఉమెన్ హెల్ప్‌లైన్ 181కి సమాచారం అందించాలన్నారు. అర్బన్ సీడీపీవో జ్యోతి, అరుణ దుర్గాంబ, ఎస్.చిన్నబాబు, దుర్గా భవానీ, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమ్మోహనంగా సంగీత కచేరి

గాంధీనగర్, న్యూస్‌టుడే: సంగీత విద్వత్సభ వార్షికోత్సవాల్లో భాగంగా ఆదిత్య డిగ్రీ శుక్రవారం సంగీత కార్యక్రమాలను ముఖ్య అతిథిగా హాజరైన దుర్గా సోము ప్రసాద్, జయంతి సత్యనారాయణ, పెద్దాడ సూర్యకుమారి ప్రారంభించారు. చెన్నైకు చెందిన రత్నప్రభ గాత్ర కచేరి సంగీత ప్రియులను ఆకట్టుకుంది.

యువతకు ఆదర్శం నేతాజీ

గాంధీనగర్, న్యూస్‌టుడే: నేతాజీ సుభాష్‌చంద్రబోస్ దేశభక్తి, ధైర్యం, త్యాగనిష్ఠ యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని అలయెన్స్‌క్లబ్ అధ్యక్షుడు యాళ్ల రత్నారావు, వ్యవస్థాపకుడు దివిరెడ్డి ఎన్‌సి శ్రీధర్ పేర్కొన్నారు. అలయెన్స్‌క్లబ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో నేతాజీ జయంతిని శుక్రవారం నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లక్ష్మీనారాయణ నగర్ లోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో నేతాజీ చిత్రపటానికి నివాళులర్పించారు. అకడమిక్ డైరెక్టర్ బీఈవీఎల్ నాయుడు, ప్రోగ్రాం ఆఫీసర్లు తేజేశ్వరరావు, అశ్విని, వాలంటీర్లు పాల్గొన్నారు.

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

బడుల్లో అసంపూర్తి పనులు..
ప్రమాదాలకు నిలయాలు

నగర పరిధిలో పలు పాఠశాలల్లో అసంపూర్తి పనులు.. కొన్ని చోట్ల శిథిల భవనాలతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో స్మార్ట్‌సిటీ, 'నాడు-నేడు' కార్యక్రమాల కింద పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం చేపట్టారు. వీటిలో కొన్ని చోట్ల పనులు ఇంకా పూర్తికాలేదు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం జి.పెదపూడిలోని ఎంపీపీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సిమెంటు జారుడు బల్ల.. మీద పడి రెండో తరగతి విద్యార్థిని మృతిచెందింది. ఈ నేపథ్యంలో నగర బడుల్లో ఉన్న పరిస్థితులపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో ఆందోళన నెలకొంది. అధికారులు ఆయా చోట్ల పరిశీలించి, వెంటనే చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

పరిశీలన

సంతచెరువులోని నగరపాలక సంస్థ మౌలానా అబుల్ కలామ్ ప్రాథమిక పాఠశాల వద్ద శిథిలావస్థలో ఉన్న భవనం ప్రమాదకరంగా ఉంది. విరామ సమయంలో పిల్లలు ఇక్కడ ఆటలు ఆడుతుంటారు. ఏదైనా అనుకోని ఘటన జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

● ఆనందభారతి ఉన్నత పాఠశాల వద్ద స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో అదనపు గదుల నిర్మాణాన్ని తలపెట్టారు. గత నాలుగేళ్లుగా ఈ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. పునాదుల కోసం వినియోగించిన ఇనుప ఊచలు తుప్పుపట్టి ప్రమాదకరంగా మారాయి. పనుల కోసం తెచ్చిన కంకర, ఇసుక ఆవరణలో అలాగే ఉన్నాయి. ● ప్రతాప్‌నగర్ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల వద్ద స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు కింద తలపెట్టిన పైఅంతస్తు అదనపు గదులు అసంపూర్తిగా ఉండిపోయాయి. విరామ సమయంలో పిల్లలు అంతస్తుపై ఎక్కుతున్నారు. గోడల నిర్మాణం జరగకపోవడంతో అదుపు తప్పి ప్రమాదం జరిగే అవకాశం పొంచి ఉంది. గతంలో నగరంలోనే పగోడ ప్రాథమిక పాఠశాల అంతస్తుపై నుంచి పడి ఒక చిన్నారి మృతి చెందిన ఉదంతాన్ని గుర్తుచేస్తున్నారు. ● శ్రీనగర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల ఎదురుగా కాలువపై బల్లలు లేవు. కాలువ లోతుగా నీటితో నిండి ప్రమాదకరంగా ఉంటుంది. అలాగే పాఠశాల ఆవరణలో మరుగుదొడ్ల వైపు పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. పాములు, విషపురుగులు సంచరించే అవకాశముంది.

నగరంలో ఇదీ పరిస్థితి

యాళ్లవారి గరువులో రెండేళ్ల కిందట రూ.2 కోట్ల వ్యయంతో 'నాడు-నేడు' కింద చేపట్టిన పనులు ఇంకా పూర్తికాలేదు. ప్రధానంగా ఆవరణలో రోడ్లు ఎత్తులో నిర్మించారు. ఆవరణ మెరక పనులు చేయలేదు. దాంతో కొద్దిపాటి వర్షానికి అక్కడ చెరువులా మారుతోంది. పైగా తరగతులకు వెళ్లే విద్యార్థులు ఎత్తురోడ్డు నుంచి అదుపు తప్పి కింద పడుతున్నారు. ఇదే పాఠశాలలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద చేపట్టిన అదనపు గదుల నిర్మాణం పునాదులకే పరిమితమైంది. ఇక్కడ ఊచలు సైతం ప్రమాదకరంగా ఉన్నాయి.

గోదావరి పుష్కరాలపై సమీక్ష

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జరుగనున్న గోదావరి పుష్కరాలపై సీఎం చంద్రబాబు రాష్ట్రస్థాయి అధికారులతో కలిసి శుక్రవారం అమరావతి నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్, జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యారు. కాకినాడ జిల్లాలో గోదావరి నది ప్రవహించే ప్రదేశాల్లో ఘాట్ల నిర్మాణం, ఇతర సౌకర్యాల వివరాలను తెలియజేశారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి ఉమర్ అలీషా

సర్పవరం జంక్షన్: చరిత్ర కలిగిన పీఠానికి అధిపతిగా, సమాజ సంస్కర్తగా 50కిపైగా గ్రంథాలు రచించిన కవిశేఖరుడు డా.ఉమర్‌అలీషా బహుముఖ ప్రజ్ఞాశాలి అని శ్రీవిశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం ప్రస్తుత పీఠాధిపతి డా. ఉమర్ అలీషా తెలిపారు. రమణయ్యపేట బోటుక్లబ్ ఉద్యానం ప్రాంగణంలో విగ్రహం వద్ద శుక్రవారం పూర్వ పీఠాధిపతి వర్ధంతిని పురస్కరించుకుని ప్రస్తుత పీఠాధిపతి డా.ఉమర్ అలీషా, కేఎంసీ అదనపు కమిషనర్ సుధాకర్, పీఠాధిపతి సోదరుడు అహ్మద్ అలీషా తదితరులు నివాళి అర్పించారు.

మెరుగైన సేవలందించాలి

మసీదు సెంటర్, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇటీవల పలువురు హెడ్ కానిస్టేబుళ్లు ఏఎస్సైలుగా పదోన్నతులు పొందారు. కాకినాడ జిల్లాకు చెందిన వారు ఎస్పీ బిందుమాధవ్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు.

పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్స్‌తో ఎస్పీ బిందుమాధవ్

సిబ్బంది సమస్యల పరిష్కారంపై దృష్టి

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: పోలీసు సిబ్బంది తమ వ్యక్తిగత, ఉద్యోగ సంబంధిత సమస్యలను నేరుగా విన్నవించుకునేందుకు మెన్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎస్పీ బిందుమాధవ్ స్వయంగా అర్జీలు స్వీకరించారు. వాటిపై సానుకూలంగా స్పందించారు. పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రపంచ బ్యాంకు ఆర్థిక సాయంతో ఎంఎస్ఎంఈ కార్యక్రమం కింద కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు భానుగుడి కూడలిలోని సైస్ కంప్యూటర్స్ డైరెక్టర్ జంగం బాబ్జీ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన 18-40 ఏళ్లలోపు యువత శిక్షణకు అర్హులని, ఆసక్తిగలవారు ఈనెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9912300248 ఫోను నంబరులో సంప్రదించాలన్నారు.

కట్నవేధింపులపై కఠిన చర్యలు

కాకినాడ కలెక్టరేట్: వరకట్న వేధింపులు, హింస, మరణాలకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశాన్ని ఆయన అధ్యక్షతన నిర్వహించారు. బాధిత మహిళలకు కౌన్సెలింగ్‌తో పాటు పోలీసు సంరక్షణ, న్యాయ సహాయం అందించాలని సూచించారు. కమిటీ ప్రతినిధులు ఆర్.రవికుమార్, వై.పద్మలత, బి.నందివర్ధిని, తదితరులు పాల్గొన్నారు.

చోదకులకు ఏకాగ్రత అవసరం

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: డ్రైవర్లు వాహనాలు నడిపే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఏకాగ్రతతో ఉండాలని కాకినాడ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ కమిషనర్ మనోహర్ అన్నారు. బస్టాండులో హెవీ మోటారు డ్రైవింగ్ శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా అభ్యర్థులకు శనివారం ధ్రువపత్రాలు అందజేశారు. అనంతరం పలు సూచనలు చేశారు. అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ, డ్రైవింగ్ స్కూల్ ఇన్‌స్ట్రక్టర్ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ధ్రువపత్రం అందజేస్తున్న ఏసీ మనోహర్, బాలకృష్ణ

జిల్లా గ్రంథాలయ సంస్థ పింఛనుదారుల కార్యవర్గం ఎన్నిక

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఉమ్మడి తూ.గో.జిల్లా గ్రంథాలయ సంస్థ పింఛనుదారుల సంక్షేమ సంఘ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం కాకినాడ మెయిన్‌రోడ్డులోని జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనంలో నిర్వహించారు. పింఛనుదారుల సమస్యలపై చర్చించారు. అనంతరం రాష్ట్ర సంఘ ప్రతినిధులు కె.త్రిమూర్తులు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా సలాది సాయి సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడిగా గట్టి రామారావు, సలహాదారులుగా సి.హెచ్.నాగేశ్వరరావు, ఐ.వి.రామరాజు, ప్రధాన కార్యదర్శిగా ఏ.రామారావు, కోశాధికారిగా ఆర్.వీరభద్రరావు, మహిళా కార్యదర్శిగా డి.వాణిశ్రీలను ఎన్నుకున్నారు. అనంతరం సీనియర్ పింఛనుదారులను అతిథులు సత్కరించారు. ఎం.సంజయ్‌శ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికైన కార్యవర్గ ప్రతినిధులు

TRIVENI Super Speciality Dental Hospital & Implant Centre

MEDICAL & HEALTH

AP State Government Medical Reimbursement facility available at

TRIVENI SUPER SPECIALITY DENTAL HOSPITAL & IMPLANT CENTRE

Venkat Nagar, KAKINADA

✆89783 99222

డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ల్యాప్‌టాప్‌లు అందజేత

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ డీఎంహెచ్‌వో కార్యాలయంలో కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని 104 డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సిబ్బందికి ఈహెచ్ఆర్(ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు)పై శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. అనంతరం ల్యాప్‌టాప్‌లను అందజేశారు. ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో డా.చలమయ్య, 104 జిల్లా మేనేజర్ సుబ్రహ్మణ్యం, ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ పిరాట్ల సురేష్, ఎన్టీఆర్ సేవా ట్రస్ట్ కోఆర్డినేటర్ రాధాకృష్ణ, నోడల్ ఆఫీసర్ ప్రశాంతి, ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు శిరస్త్రాణం ధరించాలి

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ద్విచక్రవాహనదారులంతా విధిగా హెల్మెట్ ధరించాలని కాకినాడ ట్రాఫిక్-1 సీఐ ఎన్.రమేష్ అన్నారు. శుక్రవారం రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా స్థానిక మెయిన్‌రోడ్డు, టౌన్‌హాల్ వద్ద వాహనదారులకు, పాదచారులకు ట్రాఫిక్ నియమనిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన నెంబర్లు ప్లేటనే వాడాలన్నారు. ట్రిపుల్, మైనర్ డ్రైవింగ్, బైక్ స్టంట్స్ చేయొద్దని, వేగంగా వాహనాలు నడపరాదని, అధిక శబ్దాలు చేసే సైలెన్సర్లు వాడొద్దని సూచించారు. సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ రమేష్

మురుగు నిలిచి.. వ్యాధులు పెరిగి

కాకినాడ వాజేపాయులవారివీధిలోని వికాస జూనియర్ కళాశాల సమీపంలోని రహదారి పక్కన కాలువలో చెత్తాచెదారం తొలగించకపోవడంతో అధ్వానంగా దర్శనమిస్తోంది. మురుగు పారేవీలు లేకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని, దోమల వ్యాప్తి చెంది వ్యాధుల బారిన పడుతున్నామని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని నగరవాసులు విజ్ఞప్తిచేస్తున్నారు.

- న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన కాకినాడ మేకావారి వీధి, డో.నెం.2-41-11కు వాస్తవ్యులు నాగిశెట్టి (లేటు) అయోధ్య రామయ్య గారి కుమారుడు **నాగిశెట్టి సాయిబాబా అనే కోదండ రామయ్య** గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా,

వారి పూర్వార్జితం బాపతు అనగా 1908 సం॥రం నుండి వంశానుక్రమముగా క్రయపర్చుచూ మరియు స్వాధీన సంపూర్ణ హక్కు భుక్తములలో గల మిగులు ఆస్తులలో ఒకటైన మరియు కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, జగ్గమ్మగారి పేటకు చెందిన మరియు సామర్లకోట మండల రెవెన్యూ అధికారి వారిచే ధృవీకరించబడిన సర్వే నెం.18/5లో గల భూమి య.2.79 సెంట్లుపై కొంతమంది వారి యొక్క అంగ మరియు అర్థ బలములతో బాటుగా వార్కి గల రాజకీయ బలములను ఉపయోగించి సామర్లకోట వాస్తవ్యులు మరియు గత కొన్ని దశాబ్దాలుగా ఇండియాలోనే లేని శ్రీమతి చలికి స్వరాజ్యలక్ష్మి అను వారిపేర రెవెన్యూరికార్డులను సృష్టించి, ఇప్పుడు ఆ తప్పుడు ధృవీకరణ ఆధారముగా ఇతరులకు అమ్మజూపుచున్నట్లు తెలియవచ్చినది.

సదరు నా క్లయింటు అయిన శ్రీ నాగిశెట్టి కోదండ రామయ్య గారు గతములోనే గౌరవ ఉన్నత న్యాయస్థానము, అమరావతి నందు W.P. No.30168 of 2025గా ఒక వ్యాజ్యమును దఖలుపర్చియున్నారు. ఆ వ్యాజ్యములో 23వ రెస్పాండెంటుగా శ్రీమతి చలికి స్వరాజ్యలక్ష్మిని చేర్చియున్నారు మరియు విచారణ నిమిత్తము సామర్లకోట సబ్-రిజిస్ట్రారు వారిని, మండల రెవెన్యూ అధికారి వారిని కూడా అఫీషియలు రెస్పాండెంట్లుగా చేర్చియున్నారు.

గాన సదరు సామర్లకోట మండలంలోని జగ్గమ్మగారి పేటకు చెందిన సర్వే నెం.18/5లో గల య.2.79 సెంట్లు భూమిపై ఎవరైనను ఏ విధమైన క్రయ, విక్రయ బాపతు లావాదేవీలు నా క్లయింటు అనుమతి లేకుండా జరిగించినను సదరు విషయముపై నా క్లయింటు చట్టపరముగా తీసుకొను సివిలు, క్రిమినలు చర్యలకు బాధ్యులు అగుదురనియు మరియు సదరు లావాదేవీలు నా క్లయింటును ఏ విధముగాను బైండ్ చేయజాలవు అని ఈ ప్రకటన మూలకముగా ఈ చర్యలకు పాల్పడు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయుచూ హెచ్చరించడమైనది.

ఇట్లు నా క్లయింటు నాగిశెట్టి కోదండరామయ్య తరఫున

V.S.K.రామగోపాల్, అడ్వకేట్ AP/622/2009

డో.నెం.1-7-7, GF-2, శ్రీరామ్‌నగర్, కాకినాడ-3

సెల్: 7702557148, 7288869942

కాకినాడ
ది.23-01-2026

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

చిరు వ్యాపారులకు ఆర్థిక భరోసా

పిఠాపురం: చిరువ్యాపారులకు ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి అన్నారు. శుక్రవారం పిఠాపురం ఎమ్మెల్యే కార్యాలయంలో పీఎం స్వనిధి పథకం కింద రుణాలు అందజేశారు. నాయకులు లక్ష్మి, సూర్యప్రకాశ్, జగదీష్, అప్పారావు, భవానీశంకర్, బాబ్జీ నాయకులు పాల్గొన్నారు. ● సామర్లకోట: సామర్లకోటలో వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డుల పంపిణీ పురపాలిక కమిషనర్ శ్రీవిద్య, ఎన్యుఎం అర్బన్ లీవ్ మేనేజర్ కోరంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ప్రజల ఫిర్యాదులు స్వీకరణ

పెద్దాపురం: పెద్దాపురం పట్టణంలో శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఎమ్మెల్యే చినరాజప్ప ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కోసి పంపిణీ చేశారు. రోటరీ క్లబ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు గంధం సత్యనారాయణ, తూతిక రాజు, మార్ని చిన్న, కాకినాడ రామారావు, నూనె రామారావు, కంటే జగదీశ్వరరావు, యార్లగడ్డ చిన్ని, వంద, అడబాల మహాలక్ష్మి పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం

కరప: ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వజ్రాయుధమని, రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. కరప మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఏవో నరసింహం, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీవో ప్రభాకర్, తలాటం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వృత్తివిద్యా పరిచయం

సర్పవరం: రమణయ్యపేటలోని ఏపీఎస్పీ జడ్పీ ఉన్నత పాఠశాల 6, 7, 8 తరగతుల విద్యార్థులకు ఒకేషనల్ విద్యను పరిచయం చేయడానికి శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు సత్యవోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాకినాడలోని పలు ప్రాంతాల్లో స్టడీ టూర్ నిర్వహించారు. టీవీఎస్ షోరూం, రాజరాజేశ్వరి బజార్, వెంకటదుర్గా నర్సరీలు సందర్శించారు. శిక్షకులు అల్లాబుదీన్, గణేష్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఒకరికొకరు.. కొలువులో కుదిరారు..

వివాహమై కుటుంబ బాధ్యతలు నెరవేరుస్తూనే.. పట్టుదలగా చదివి సర్కారు కొలువుల్లో కుదురుకుని ఉజ్వల భవిష్యత్తు ఏర్పరుచుకున్నారు.. గొల్లప్రోలుకు చెందిన దాడిశెట్టి సూరిబాబు, పదాల అరుణ దంపతులు. పేదరికంతో ఇంటర్ ఆపేసిన అరుణ వివాహానంతరం భర్త ప్రోత్సాహంతో ప్రైవేట్‌గా డిగ్రీ, బీఈడీ పూర్తి చేసి డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించారు.

దాడిశెట్టి సూరిబాబు, అరుణ

ప్రస్తుతం అరుణ కిర్లంపూడి మండలం వీరవరం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారు. పదో తరగతితో చదువు ఆపి తాపీ పనిచేసే భర్త సూరిబాబు హైకోర్టులో ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగం సాధించేలా అరుణ చేయూతనిచ్చారు. ఆ ఉద్యోగం రావడంతో విజయవాడలో ఉంటున్నారు. చదువే పెట్టుబడిగా జీవితాలను మార్చుకున్నామని గర్వంగా చెబుతున్నారు.

చదువే ఉత్తమం విజయ గీతం

చదువు.. మనిషి జీవితాన్ని తద్వారా సమాజాన్ని మార్చుతుంది. ప్రగతిపథానికి ఊతమిస్తుంది. ముఖ్యంగా యువత ఆలోచనల్లో మార్పు రావాలి. ఉన్నత చదువులతో తమను తాము తీర్చిదిద్దుకోవడంతోపాటు అందరి హితం కోరుతూ పాటుపడాలి. అప్పుడు భవిష్యత్తరాలు బాగుంటాయి. ఆ కృషి ఎప్పటికప్పుడే జరుగుతుండాలి. కొందరి ప్రస్థానం పై నేడు అంతర్జాతీయ విద్యాదినోత్సవం సందర్భంగా కథనం.

– న్యూస్‌టుడే, సర్పవరం, పిఠాపురం, గొల్లప్రోలు

పాఠాలు చెప్పడమే మక్కువని..

కేవీవీఎస్ రాజశేఖర్

పిఠాపురం మండలం కుమారపురానికి చెందిన కేవీవీఎస్ రాజశేఖర్ ప్రభుత్వ పాఠశాల, కళాశాలలోనే చదివారు. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ పీహెచ్‌డీ పూర్తి చేశారు. మంచి ఉద్యోగమే లక్ష్యంగా చదువు కొనసాగించారు. తొలుత స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా ఇన్‌కం ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం వచ్చింది. ఏపీపీఎస్సీ నిర్వహించిన జూనియర్ లెక్చరర్ రిక్రూట్‌మెంట్ పరీక్షల్లో విజయంతో అధ్యాపకుడిగా విధుల్లో చేరారు. సీనియర్ లెక్చరర్‌గా, డిప్యూటీ తహసీల్దార్‌గానూ ఉద్యోగం సాధించారు. ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో జూనియర్ కళాశాల అధ్యాపకుడిగా ఉండిపోయారు. ప్రస్తుతం ఏలేశ్వరం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా పని చేస్తున్నారు.

కుంగిపోలేదు.. కలనెరవేర్చుకున్నారు..

కాకినాడ గ్రామీణం రమణయ్యపేటకు చెందిన గుండు పావని చదువుల్లో ఎప్పుడూ ముందుండేవారు. ఎమ్మెస్సీ కెమిస్ట్రీతోపాటు బీఈడీ పూర్తి చేశారు. ఈమెకు ప్రైవేటు ఉద్యోగి అయిన తాతాజీతో వివాహమైంది. వీరి కుమారుడు నిఖిల్ బుద్ధిమాంద్యంతో బాధపడుతున్నాడు.

కుమారుడు నిఖిల్‌తో పావని

తనకు తానుగా ఏమీ చేసుకోలేని బిడ్డను చూసి.. కుమిలిపోకుండా అతనికి మంచి జీవితం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు పావని. ఎలాంటి శిక్షణ తీసుకోకుండా పట్టుదలతో చదివి 2019లో మూడు ఉద్యోగాలు సాధించారు. మొదట ఉపాధ్యాయురాలు, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల అధ్యాపకురాలిగా ఎంపికయ్యారు. ప్రస్తుతం కాకినాడ పీఆర్ డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. జీవితంలో ఎదురయ్యే ఒడుదొడుకులను తట్టుకుని.. లక్ష్యం దిశగా సాగితే విజయం సాధించొచ్చని, అందుకు చదువే సాధనమని చెబుతున్నారు పావని.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

గొల్లప్రోలు: కొత్తగా విద్యుత్తు లైను నిర్మాణ పనులు చేస్తున్నందున ఈఈ ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. ఆ కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు చేబ్రోలు, తాటిపర్తి, చెందుర్తి, వన్నెపూడి, కొడవలి, దుర్గాడ, మల్లవరం, ఏ.విజయనగరం గ్రామాల్లో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. ● పెదపూడి: కరకుదురు, దోమాడ, పెదపూడి, అచ్యుతాపురత్రయం లో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు ఉండదని ఈఈ ఉదయభాస్కర్ పేర్కొన్నారు.

పాఠశాలల్లో పోటీలు

పిఠాపురం: బాలికల ఏ విషయంలోనూ తక్కువ కాదనే దృఢ సంకల్పంతో ఉండాలని ఐసీ డీఎస్ పీడీ పిఠాపురం ఫౌండేషన్ వృత్తిశాఖ సుధ తెలిపారు. శుక్రవారం పిఠాపురం మహిళా పాఠశాలలో బాలికా దినోత్సవం నిర్వహించారు.

వేతనాలకు నిరసన

పెద్దాపురం: ప్రభుత్వ పాఠశాలల్లో ఆయాలుగా పనిచేస్తున్నవారికి వేతనాలు చెల్లించాలని శుక్రవారం పెద్దాపురం మండల విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి రామలక్ష్మీదేవికి వినతి పత్రం అందజేశారు.

యుగ పురుషుడు ఎన్టీఆర్

తాళ్లరేవు: తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన యుగ పురుషుడు ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే బుచ్చిబాబు అన్నారు. సుంకరపాలెంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్యే శుక్రవారం మధ్యాహ్నం భూమిపూజ చేశారు. యానాం రీజెన్సీ సిరామిక్ పరిశ్రమ వ్యవస్థాపక ఛైర్మన్ జి.ఎన్.నాయుడు రూ.20 లక్షలతో 13 అడుగుల ఎత్తు కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. యానాం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి తెలప్రోలు విశ్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, రీజెన్సీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ ఆదర్శం

పిఠాపురం: యువత సుభాష్‌చంద్రబోస్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని నాయకులు తెలిపారు. శుక్రవారం పిఠాపురం పాత పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో చంద్రబోస్ జయంతి వేడుకల సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. నాయకులు రాంబాబు, రామయ్య, కృష్ణదేవరాయులు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి

గొల్లప్రోలు: గొల్లప్రోలు జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని స్వచ్ఛ గొల్లప్రోలు ప్రతినిధులు శుక్రవారం ఎంఈవో శివప్రసాద్ చేతుల మీదుగా అందించారు. స్వచ్ఛ గొల్లప్రోలు, విశ్రాంత ఎంఈవో దుర్గాప్రసాద్ సమకూర్చినట్లు తెలిపారు. 145 మందికి ప్యాడ్‌లు, స్కేళ్లు, పెన్నులు, పెన్సిల్, రబ్బరు అందజేశారు. సూర్యప్రకాశ్‌రెడ్డి, కోశిరెడ్డి రాజా, కొండలరావు, పుల్లయ్య, త్రిమూర్తులు, సర్వనారాయణ పాల్గొన్నారు.

ఉపాధి పనుల సామాజిక తనిఖీ

గొల్లప్రోలు: చేబ్రోలు, చెందుర్తిలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో నిర్వహించిన పనుల సామాజిక తనిఖీ శుక్రవారం నిర్వహించారు. బృందాలు గ్రామాల్లో పర్యటించి పనులను తనిఖీ చేసి కూలీలు, మేట్లను కలిసి వివరాలు సేకరిస్తారన్నారు. గ్రామాలవారీగా సామాజిక తనిఖీ మార్చి 20 వరకు కొనసాగుతుందని ఎస్ఆర్‌పీ రాజు తెలిపారు.

వాకలపూడిలో పేదలకు నూతన వస్త్రాలు అందిస్తున్న అనంతలక్ష్మి

ట్రైసైకిల్ అందిస్తున్న ఎమ్మెల్యే కొండబాబు, తెదేపా జిల్లా అధ్యక్షుడు నవీన్, ప్రభాకర్ తదితరులు

గొల్లపాలెంలో దుస్తులు పంపిణీలో మంత్రి సుభాష్

మంత్రి లోకేశ్ పుట్టినరోజున సేవా కార్యక్రమాలు

సర్పవరం: మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజును పురస్కరించుకుని శుక్రవారం అంతటా వేడుకలు నిర్వహించారు. వాకలపూడి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి దంపతులు కేక్ కోసి అందరికీ పంచారు. పేదలకు నూతన వస్త్రాలు అందించారు. సర్పవరం జంక్షన్‌లో కుడుకాచెట్టి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు, జిల్లా తెదేపా అధ్యక్షుడు నవీన్‌కుమార్, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డిసుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథులుగా పాల్గొని దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, ట్రైసైకిళ్లు, పేదలకు నూతనవస్త్రాలు పంపిణీ చేశారు. 50 మంది రక్తదానం చేశారు. కార్పొరేషన్ డైరెక్టర్లు సత్యనారాయణ, ప్రకాష్‌గౌడ్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు. సర్పవరం జంక్షన్‌లో తెదేపా రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి పాల్గొన్నారు. శ్రీనివాసబాబా ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ● కొత్తపల్లి: కొత్త ఇసుకపల్లిలో తెదేపా నాయకుడు అనిశెట్టి సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ● కరప: గొర్రిపూడిలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. గండి వెంకటేశ్వరరావు, జె.అప్పలరాజు, పుణ్యమంతుల అన్నవరం తదితరులు పాల్గొన్నారు. ● తాళ్లరేవు: పోలేకుర్రు జైభీమ్‌పేటలో జక్కల ప్రసాదరావు, పద్మమూరి సతీష్, దున్నా సింహాద్రప్పు, వెంటపల్లి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు కేకును కోశారు. పోలేకుర్రు పంచాయతీలో దుప్పట్లు, చీరలను పంచారు. పి.మల్లవరంలో ధూళిపూడి వెంకటరమణ కృషి అమృత్ గోవు ఆధారిత ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో లోకేశ్ ఆకృతి తయారు చేశారు. ● కాజులూరు: లోకేశ్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు చంద్రు వీర్రాజుచౌదరి, తాడి రామారెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు దుస్తులు, పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా మంత్రి సుభాష్ హాజరయ్యారు.

పి.మల్లవరం ప్రకృతి వనంలో మట్టితో చేసిన లోకేశ్ చిత్రం

అవని సమానం.. శక్తి స్వరూపం

ఆడబిడ్డను ఎదగనిస్తే ఆకాశం తాకగలదు. చక్కగా చదివిస్తే సరస్వతిని మురిపించగలదు. చేయూత అందించగలిగితే చేవ చూపగలదు. స్వేచ్ఛ ఇవ్వగలిగితే ఏ రంగంలోనైనా సత్తా చాటగలదు. క్రీడారంగంలో ప్రోత్సహిస్తే విశ్వవేదికపై మెరవగలదు. వెరసి దేశం మురవగలదు. నేడు జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కథనం. - న్యూస్‌టుడే, రమణయ్యపేట, పిఠాపురం, గొల్లప్రోలు

జూడోలో ధాటి..

ఈ విద్యార్థిని జి.పరమేశ్వరి కాకినాడ గ్రామీణం వాకలపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. యుద్ధవిద్య జూడోలో రాణిస్తోంది. పీడీ శ్రీనివాసరావు, మాలిని ప్రోత్సాహంతో అయిదేళ్లుగా రోజుకు నాలుగు గంటల పాటు సాధన చేస్తోంది. ఇప్పటికి అయిదు సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ఒక స్వర్ణ, రెండు రజత, ఒక కాంస్య పతకాలు సాధించింది. ఇటీవల గుంటూరులో జరిగిన అసోసియేషన్ రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకంతోపాటు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఇటీవల హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటింది. భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధిస్తానని, దేశానికి మంచి పేరు తేవడం లక్ష్యమని చెబుతోంది.

ఆటల్లో మేటి..

పిఠాపురం మండలం విరవ జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పోతుల వీరగనిలక్ష్మి క్రీడలు, చదువులోనూ చక్కటి ప్రతిభ కనబరుస్తోంది. ఖోఖోలో గతంలో రాష్ట్ర స్థాయిలో అనేక పతకాలతో తమిళనాడులో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో తలపడింది. ఇప్పుడు రెండోసారి హరియాణాలో జరిగే ఖోఖో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. కబడ్డీలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటింది. అథ్లెటిక్స్‌లో జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. క్రీడా కోటాలో డిగ్రీ పూర్తిచేసి, ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యమని అంటోంది.

కళల్లో సాటి..

విద్యాబుద్ధులతోపాటు స్వయం ఉపాధికి అవసరమైన శిక్షణనూ సద్వినియోగం చేసుకుంటున్నారీ విద్యార్థులు. గొల్లప్రోలు జడ్పీ బాలికోన్నత పాఠశాల, చెందుర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు కుట్టు శిక్షణతోపాటు కళాత్మక వస్తువుల తయారీ, చిత్రలేఖనంతో సత్తా చాటుతున్నారు. ఈ విద్యాసంవత్సరంలో బాలికలు తయారు చేసిన దుస్తులు, గ్లాస్ పెయింటింగ్‌లు, అలంకరణ, కళాత్మక సామగ్రి ప్రదర్శించగా విద్యాశాఖ అధికారులు, పాఠశాల కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తిలకించి అభినందించారు. నిత్యం గంట సమయం శిక్షకులు రహీమున్నీసా, సూర్యచంద్ర వీరికి ఆసక్తి గల అంశాలు నేర్పుతున్నారు. మొత్తం 300 మంది తమ భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నారని హెచ్‌ఎంలు సూర్యప్రకాశ రెడ్డి, సతీష్ పేర్కొంటున్నారు.

గొల్లప్రోలులో దుస్తులకు పెయింటింగ్ చేస్తున్న బాలికలు

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

ఫోన్ చేయండి: కాకినాడ గ్రామీణం: 80085 74325

పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: రమణయ్యపేట పంచాయతీ ఏపీఐఐసీ కాలనీలోని మురుగు కాలువలో పూడిక తీయడం లేదు. - రామారావు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి పాండురంగరావుకు చెప్పగా కార్మికులతో శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, రమణయ్యపేట

సమస్య: స్థానిక వక్కలంకవారివీధిలో రహదారిపై చెత్తపోగులున్నాయి. తొలగించేలా చర్యలు తీసుకోవాలి. - వెంకటేశ్వరరావు

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు చెప్పగా కార్మికులతో తొలగింపు చేపట్టారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: ఉప్పాడ పంచాయతీ పల్లిపేటలో వీధి కుళాయిలు సరిగా లేకపోవడంతో తాగునీటి కొరత ఏర్పడుతోంది. - స్థానికులు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి నాగన్నదొర సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: వేళంగి పీహెచ్‌సీ ఎదురుగా వీధిలో మురుగు సరిగా వెళ్లక దుర్వాసనతో ఇక్కట్లుపడుతున్నాం. - గణపతి

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరికి చెప్పగా సిబ్బందిని పంపి వ్యర్థాలు తొలగించారు. - న్యూస్‌టుడే, కరప

సమస్య: గొల్లప్రోలు రంగప్పచెరువు వీధి కూడలిలో రోడ్డుపక్కన చెత్తతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. - స్థానికులు

పరిష్కారం: పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో చెత్త ఎత్తించారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: పిఠాపురం మంగాయమ్మరావు పేటలోని కాలువల్లో వారం రోజులుగా పూడిక తీయక దుర్వాసనవస్తోంది. - విజయ్

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా కార్మికులతో కాలువల్లో పూడిక తీయించారు. - న్యూస్‌టుడే, పిఠాపురం

పాదగయలో అక్షరాభ్యాస కార్యక్రమం

పెద్దాపురంలో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

అక్షరాలు దిద్దారు.. ఆనందం పంచారు..

దుర్గాడ విశ్వభారతి స్కూల్‌లో సందడి

పిఠాపురం: పిఠాపురం పాదగయ క్షేత్రంలో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షర్యాభాస కార్యక్రమం జరిగింది. శుక్రవారం సరస్వతీదేవి ఆలయంలో పిల్లలతో అర్చకులు పూజలు చేయించి, అక్షరాలు దిద్దించారు. పలకలు, పుస్తకాలు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ● పెద్దాపురం: రామారావు పేటలోని ప్రకాష్ సినర్జీ స్కూల్‌లో శుక్రవారం కాకినాడకు చెందిన వేద పండితులు రవిస్వామి సరస్వతి పూజ జరిపించారు. స్కూల్ డైరెక్టర్ విజయప్రకాష్, ప్రిన్సిపల్ మూర్తి, రుక్మిణి, ప్రశాంతి, ఉషాచైతన్య, రామకృష్ణ పాల్గొన్నారు. ● కొత్తపల్లి: శ్రీపంచమి సందర్భంగా శుక్రవారం వీవీయస్ పాఠశాలలో అక్షరాభ్యాసం కార్యక్రమం జరిగింది. పాఠశాల విద్యార్థులు సర్వసతీ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను అక్షరాభ్యాసం చేయించి పాఠశాలలో చేర్చారు. ● గొల్లప్రోలు: దుర్గాడ విశ్వభారతి స్కూల్‌లో అక్షర స్వీకార మహోత్సవం నిర్వహించారు. తాటిపర్తి అపర్ణాదేవి ఆలయం, గొల్లప్రోలు జడ్పీ బాలుర, బాలికోన్నత పాఠశాలల్లో సరస్వతి పూజలు చేశారు. దుర్గాడ శివాలయంలో జ్ఞాన ప్రదాయినిని దర్శించుకున్నారు. ● సామర్లకోట: భీమేశ్వరాలయంలో అభిషేకాలు నిర్వహించారు. ఈవో నీలకంఠం, ఛైర్మన్ జగదీష్‌మోహన్ ఆధ్వర్యంలో సరస్వతి హోమం జరిగింది.

కొత్తపల్లి: సరస్వతి పూజల్లో విద్యార్థులు

మంచి మార్గం ఎంచుకోవాలి

కొత్తపల్లి: ప్రతిఒక్కరూ విద్యార్థి దశ నుంచే జీవితానికి మంచి మార్గం ఎంచుకోవాలని కొత్తపల్లి ఎస్సై వెంకటేష్ సూచించారు. శుక్రవారం ఉ.కొత్తపల్లి జడ్పీ పాఠశాలలో మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

పెద్దాపురంలో ప్రదర్శన

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం పట్టణంలో శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రదర్శన నిర్వహించారు. దానిని పురపాలిక కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. పురపాలిక సిబ్బంది పాల్గొన్నారు.

బోటుక్లబ్ ఉద్యానంలో నివాళి అర్పిస్తున్న ప్రస్తుత పీఠాధిపతి

బహుముఖ ప్రజ్ఞాశాలి ఉమర్ ఆలీషా

సర్పవరం జంక్షన్: చరిత్ర కలిగిన పీఠానికి అధిపతిగా, సమాజ సంస్కర్తగా 50కిపైగా గ్రంథాలు రచించిన కవిశేఖరుడు డా.ఉమర్‌ఆలీషా బహుముఖ ప్రజ్ఞాశాలి అని శ్రీవిశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం ప్రస్తుత పీఠాధిపతి డా.ఉమర్ ఆలీషా తెలిపారు. రమణయ్యపేట బోటుక్లబ్ ఉద్యానం ప్రాంగణంలో విగ్రహం వద్ద శుక్రవారం పూర్వ పీఠాధిపతి వర్ధంతిని పురస్కరించుకుని ప్రస్తుత పీఠాధిపతి డా.ఉమర్ ఆలీషా, కేఎంసీ అడిషనల్ కమిషనర్ సుధాకర్, పీఠాధిపతి సోదరుడు అహ్మద్‌ఆలీషా తదితరులు నివాళి అర్పించారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన కాకినాడ మేకావారి వీధి, డో.నెం.2-41-11కు వాస్తవ్యులు నాగిశెట్టి (లేటు) అయోధ్య రామయ్య గారి కుమారుడు **నాగిశెట్టి సాయిబాబా అనే కోదండ రామయ్య** గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా,

వారి పూర్వార్జితం బాపతు అనగా 1908 సం॥రం నుండి వంశానుక్రమముగా క్రయపర్చుచూ మరియు స్వాధీన సంపూర్ణ హక్కు భుక్తములలో గల మిగులు ఆస్తులలో ఒకటైన మరియు కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, జగ్గమ్మగారి పేటకు చెందిన మరియు సామర్లకోట మండల రెవెన్యూ అధికారి వారిచే ధృవీకరించబడిన సర్వే నెం.18/5లో గల భూమి య.2.79 సెంట్లుపై కొంతమంది వారి యొక్క అంగ మరియు అర్థ బలములతో బాటుగా వారికి గల రాజకీయ బలములను ఉపయోగించి సామర్లకోట వాస్తవ్యులు మరియు గత కొన్ని దశాబ్దాలుగా ఇండియాలోనే లేని శ్రీమతి చలికి స్వరాజ్యలక్ష్మి అను వారిపేర రెవెన్యూరికార్డులను సృష్టించి, ఇప్పుడు ఆ తప్పుడు ధృవీకరణ ఆధారముగా ఇతరులకు అమ్మజూపుచున్నట్లు తెలియవచ్చినది.

సదరు నా క్లయింటు అయిన శ్రీ నాగిశెట్టి కోదండ రామయ్య గారు గతములోనే గౌరవ ఉన్నత న్యాయస్థానము, అమరావతి నందు W.P. No.30168 of 2025గా ఒక వ్యాజ్యమును దఖలుపర్చియున్నారు. ఆ వ్యాజ్యములో 23వ రెస్పాండెంటుగా శ్రీమతి చలికి స్వరాజ్యలక్ష్మిని చేర్చియున్నారు మరియు విచారణ నిమిత్తము సామర్లకోట సబ్-రిజిస్ట్రారు వారిని, మండల రెవెన్యూ అధికారి వారిని కూడా అఫీషియలు రెస్పాండెంట్లుగా చేర్చియున్నారు.

గాన సదరు సామర్లకోట మండలంలోని జగ్గమ్మగారి పేటకు చెందిన సర్వే నెం.18/5లో గల య.2.79 సెంట్లు భూమిపై ఎవరైనను ఏ విధమైన క్రయ, విక్రయ బాపతు లావాదేవీలు నా క్లయింటు అనుమతి లేకుండా జరిగించినను సదరు విషయముపై నా క్లయింటు చట్టపరముగా తీసుకొను సివిలు, క్రిమినలు చర్యలకు బాధ్యులు అగుదురనియు మరియు సదరు లావాదేవీలు నా క్లయింటును ఏ విధముగాను బైండ్ చేయజాలవు అని ఈ ప్రకటన మూలకముగా ఈ చర్యలకు పాల్పడు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయుచూ హెచ్చరించడమైనది.

ఇట్లు నా క్లయింటు నాగిశెట్టి కోదండరామయ్య తరపున
V.S.K.రామగోపాల్, అడ్వకేట్ AP/622/2009
డో.నెం.1-7-7, GF-2, శ్రీరామ్‌నగర్, కాకినాడ-3
సెల్: 7702557148, 7288869942

కాకినాడ
ది.23-01-2026

దారిలో ఇలా.. నిలిపితే ఎలా..?

పిఠాపురం ప్రభుత్వాసుపత్రి నుంచి కాకినాడ వెళ్లే రోడ్డులో ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు. ఈ ప్రాంతంలో టింబర్ డిపోలు ఎక్కువగా ఉంటాయి. ఇక్కడికి దుంగలతో వచ్చే ట్రాక్టర్లు రోజులు తరబడి ర.భ.శాఖ రహదారి పక్కనే ఆగి ఉంటున్నాయి. సీఐ శ్రీనివాస్‌ను అడగ్గా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, పిఠాపురం

కాలువ బాలేదు.. మురుగు పోదు..

పెద్దాపురంలోని శివాలయం వీధి నుంచి అమటంవారి వీధికి వెళ్లే ప్రధాన దారిలో మురుగు కాలువ ఛిద్రమైంది. నాలుగు రహదారులకు కూడలి ప్రాంతం కావడంతో నిత్యం వాహనాల రద్దీ ఉంటుంది. కమిషనర్ శ్రీకాంత్ రెడ్డికి సమస్య వివరించగా ఇంజినీరింగ్ సిబ్బందితో పరిశీలింపజేస్తామని, అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

(c) eenadu

తుని

• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

← సూర్యభగవాన్ విగ్రహం

సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు

తుని పట్టణం, న్యూస్‌టుడే: అమ్మాజీపేట శ్రీసాయి దత్తాత్రేయ మందిరం వద్ద శ్రీసూర్య భగవానుని విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. మాఘ మాసం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆరాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

తుని : చిరువ్యాపారులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని పురపాలక ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి, కమిషనర్ ఎ.వెంకట్రావు అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఎం స్వానిధి పథకంలో లబ్ధిదారులకు రూ.22.45 లక్షలు విలువైన చెక్కులు, క్రెడిట్‌కార్డులు శుక్రవారం పంపిణీ చేశారు. కౌన్సిలర్లు వాసంశెట్టి శ్రీను, బుడ్డిగ దారేష్, మెప్మా సిబ్బంది, బ్యాంకర్లు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఛైర్‌పర్సన్, కమిషనర్

ఘనంగా సీతారాముల కల్యాణం

తొండంగి : ఎ.కొత్తపల్లి కదంబ క్షేత్రంలో కొలువై ఉన్న సీతారాముల కల్యాణం శుక్రవారం ఘనంగా జరిగింది. ఆలయ నిర్వాహకులు గంగాధర్ ఆధ్వర్యంలో స్వామిఅమ్మవార్లను అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

వనదుర్గ ఆలయంలో చండీహోమం

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం సత్యదేవుని క్షేత్ర రక్షకులుగా కొలిచే వనదుర్గ అమ్మవారి ఆలయంలో చండీహోమం శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా వైదిక బృందం ఆధ్వర్యంలో హోమం నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అభ్యసనా సామగ్రి అందజేత

రౌతులపూడి: శృంగవరం ప్రాథమిక పాఠశాలలోని 100 మంది విద్యార్థులకు సలాది అవ్యన్ అభ్యసనా సామగ్రి సమకూర్చారు. వీటిని యామన శివకుమార్(బుజ్జిబాబు) తదితరులు విద్యార్థులకు అందజేశారు.

భూసార పరిరక్షణకు జిప్సం

జగ్గంపేట గ్రామీణం: రైతులు పొలాల్లో జిప్సం ఎరువును ఉపయోగించడం ద్వారా భూమి యొక్క స్వభావం మారుతుందని ఏడీఏ జి.శ్రీనివాస్ అన్నారు. ఇర్రిపాకలో రైతులకు జిప్సం వాడకంతో కలిగే ప్రయోజనాలను వివరించారు.

తూకాల్లో తేడా.. ఆది నుంచి ఇలాగేనా..?

ఎఫ్‌సీఐ గోదాముకు చేరుతున్న బియ్యం బస్తాలు

పరిశీలన

న్యూస్‌టుడే, తుని గ్రామీణం.

పేదలకు అందించే రేషన్‌బియ్యంలో పెద్దల చేతివాటం నిరాటంకంగా పెద్దఎత్తున జరిగిపోతోంది. రేషన్ దుకాణాలకు సరఫరా చేసేందుకు ఎఫ్‌సీఐ గోదాములకు వివిధ ప్రాంతాలకు చెందిన మిల్లుల నుంచి వస్తున్న బియ్యం బస్తాలో తూకంలో తేడాలు స్పష్టంగా కనిపిస్తున్నా చెల్లుబాటు చేస్తున్నారు. తుని రేఖవానిపాలెం ఎఫ్‌సీఐ గోదాముకు మిల్లుల నుంచి చేరిన బియ్యం బస్తాల తూకం వేయించే 50 కిలోలు ఉండాల్సిన బియ్యం కిలో తక్కువగా ఉండడం గమనార్హం. ఇలా లోడులో 10 శాతం బస్తాల్లో తూకాల్లో తేడా ఉంటున్నట్లు సంబంధిత గోదాము సిబ్బంది తెలిపారు. ఈ గోదాముకు ప్రతి నెల సుమారు 1,600 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తుని, తొండంగి, కోటనందూరు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లో ఉన్న సుమారు 208 రేషన్ దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ఇక్కడకు వచ్చిన బియ్యం బస్తాల్లో తూకంలో తేడాను సరి చేసి దుకాణాలకు పంపిస్తున్నామని వారు తెలపడం విశేషం. అయితే రేషన్ దుకాణాల్లో తూకాల్లో తేడాతో వినియోగదారులు నష్టపోవడంతోపాటు రేషన్ బియ్యం మార్కెట్‌లో విక్రయించే మాఫియా వీరి చేతుల్లో ఉందనే విషయం అధికారులు గుర్తించినా పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ విషయమై గోదాము సాంకేతిక సహాయకుడు వెంకటేశ్వరరావును వివరణ కోరగా.. బస్తాలు నేలమీద పడి కొన్నింటిలో తూకం తేడా వస్తుంది. మరికొన్ని బియ్యం బస్తాలు ఎత్తేటప్పుడు, దించేటప్పుడు రంధ్రాల్లో నుంచి నేలపాలవుతూ తూకాల్లో తేడా వస్తుందని మళ్లీ ఆ బియ్యాన్ని బస్తాల్లోకి ఎత్తుతున్నామని తెలిపారు.

రేఖవానిపాలెం ఎఫ్‌సీఐ గోదాముకు చేరిన 49 కిలోల బియ్యం బస్తా

శిథిలావస్థకు చేరిన పోలీసు గృహాలు

● మరమ్మతులు లేక సమస్య

(న్యూస్‌టుడే – తుని)

ఏళ్లుగా మరమ్మతులు లేక తుని పోలీస్ క్వార్టర్స్ నిరుపయోగంగా మారాయి. సిబ్బంది కోసం 2002లో రూ.కోట్లు ఖర్చు చేసి పోలీస్ స్టేషన్‌కు సమీపంలోనే నాలుగు బ్లాకులుగా 48 ఫ్లాట్లు నిర్మించారు. తొలి రోజుల్లో పోలీసు కుటుంబాలతో సందడిగా ఉండే ప్రాంగణం, ఫ్లాట్లు శిథిలావస్థకు చేరడంతో ఒక్కొక్కరిగా బయటకు వెళ్లిపోవడం ప్రారంభించారు. ఆయా బ్లాకుల మరమ్మతులు, రంగులు వేయడానికి 2010లో కొన్ని నిధులు కేటాయించి పనులు చేశారు. ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో 2016 నుంచి సిబ్బంది బయట అద్దె నివాసాలకు వెళ్లిపోవడంతో వెలవెలబోతోంది.

దుస్థితిలో ఉన్న క్వార్టర్స్‌లో విరిగిపడ్డ గొట్టాలు, సన్‌షెడ్లు

పాడైన గోడలు, కిటికీలు

బ్లాకుల్లో పలు ఫ్లాట్లు పూర్తిగా నిరుపయోగం కావడంతో తుప్పలు, చెత్త పెరిగి పందులు, కుక్కలు, పాముల సంచారం ఎక్కువైంది. అనేక ఇళ్ల సన్‌షెడ్లు, కిటికీలు, బాత్‌రూమ్‌ల గొట్టాలు ధ్వంసం అయ్యాయి. స్లాబులు, పిల్లర్లు చాలా వరకు బీటలు వారి దెబ్బతిన్నాయి. వీటిని బాగుచేయించాలని గత దశాబ్దకాలంగా సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నా ప్రభుత్వం నిధులు మంజూరు కాలేదు. ఈ సమస్య పట్టణ సీఐ ఎం.గీతా రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా, ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కోటనందూరు, న్యూస్‌టుడే: కోటనందూరు ఉపకేంద్రం పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని జగ్గంపేట ఈఈ వీరభద్రరావు ఓ ప్రకటనలో తెలిపారు. కోటనందూరు, అల్లిపూడి, కాకరాపల్లి, కె.ఓ.అగ్రహారం, కె.ఎ.మల్లవరం, బొద్దవరం, టి.జె.నగరం, బిళ్ళనందూరు, ఇందుగపల్లి తదితర గ్రామాల్లో సరఫరా ఉండదు.

సత్యసాయి ఆలయ వార్షికోత్సవం

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే : రామవరంలో సత్యసాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సత్యసాయి శతజయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నగరకీర్తనలు, ఊరేగింపు, పేదలకు వస్త్రదానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సరస్వతిని కొలిచి..అక్షరాలు దిద్ది..

ప్రత్తిపాడు, తుని పట్టణం, కోటనందూరు, తొండంగి, రౌతులపూడి, న్యూస్‌టుడే: వసంత పంచమి సందర్భంగా సరస్వతీ పూజలు పలు విద్యాలయాల్లో శుక్రవారం ఘనంగా జరిగాయి. చిన్నారులతో తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయించారు. ఒమ్మంగి శ్రీభారతి విద్యానికేతన్, ఉత్తరకంచి ఆక్స్‌ఫర్డ్ పబ్లిక్ స్కూల్, ధర్మవరం ప్రతిభ విద్యాలయ, ప్రత్తిపాడు అఖిల్ స్కూల్, సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం, తుని పట్టణంలోని బ్యాంకుకాలనీలో ఉన్న శ్రీసరస్వతి శిశుమందిర్, శ్రీప్రకాష్ విద్యాసంస్థలు, కోటనందూరు సరస్వతీ విద్యానికేతన్, రౌతులపూడి జడ్పీ ఉన్నత పాఠశాల, శ్రీహర్ష, శ్రీవేద, గ్రీన్‌వుడ్ పాఠశాల, ములగపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు.

ఒమ్మంగిలో చిన్నారులతో తల్లిదండ్రులు

ఆదిత్య విశ్వవిద్యాలయంలో అక్షరాభ్యాస కార్యక్రమంలో చిన్నారులు

ప్రత్తిపాడులో కేకు కోస్తున్న రాష్ట్ర ఖాదీ బోర్డు వైస్ ఛైర్మన్ కొమ్ముల కన్నబాబు, తదితరులు

తునిలో కేకును కోస్తున్న నాయకులు

జగ్గంపేట తెదేపా క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహిస్తున్న జ్యోతుల నవీన్

రాష్ట్రాభివృద్ధిలో లోకేశ్ కృషి భేష్

వాడవాడలా జన్మదిన వేడుకలు

తుని గ్రామీణం, తుని, ప్రత్తిపాడు, రౌతులపూడి, గండేపల్లి, కోటనందూరు, శంఖవరం, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు మంత్రి లోకేశ్ శ్రమిస్తున్నారని ఆ దిశగా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని ఎమ్మెల్యే దివ్య పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ జన్మదినం సందర్భంగా తేటగుంట పార్టీ కార్యాలయంలో పేదలకు దుప్పట్లు, దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. ● తుని పురపాలక సంఘ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి, కౌన్సిలర్లు, డ్వాక్రా మహిళలు కేకుకోసి మిఠాయిలు పంచారు. ● కోటనందూరులో తెదేపా నేతలు గాడి రాజుబాబు, పోతల సూరిబాబు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. శంఖవరం, నెల్లిపూడి, కత్తిపూడి గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు ఆధ్వర్యంలో కత్తిపూడి ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ఈ వేడుక జరిపారు. పైల సాంబశివరావు ఆధ్వర్యంలో రౌతులపూడి సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంచారు. ● ప్రత్తిపాడులోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ ఛైర్మన్ కొమ్ముల కన్నబాబు తెదేపా నేత యాళ్ల విశ్వేశ్వరరావు తదితరులతో కలిసి కేకు కోశారు. ఏలేశ్వరంలో కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి ఆధ్వర్యంలో స్వామి దయానంద ఆశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ● రావులమ్మనగర్‌లో తెదేపా క్యాంపు కార్యాలయంలో తెదేపా జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో కేకుకోసి వేడుకలు నిర్వహించారు.

తేటగుంట పార్టీ కార్యాలయంలో దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందిస్తున్న ఎమ్మెల్యే దివ్య

సార్లంకలో షెడ్డు నిర్మించాలని ఆదేశాలు

రౌతులపూడి, న్యూస్‌టుడే: ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన సార్లంక గ్రామంలో శుక్రవారం ఆర్డీవో శ్రీరమణి పర్యటించారు. 26 ఇళ్లు దగ్ధమైన ఘటనలో నిరాశ్రయులైన 33 కుటుంబాల సభ్యులతో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సాయంపై ఆరా తీశారు. పునరావాసానికి తరలిరావాలని ఆమె వారిని కోరగా, గిరిజనులు అక్కడే ఉంటామని బదులిచ్చారు. దీంతో వసతికి వీలుగా పెద్ద షెడ్డును ఏర్పాటుచేయాలని తహసీల్దారు ఎస్వీనరేష్, రెవెన్యూ సిబ్బందిని ఆమె ఆదేశించారు. గృహాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీరమణి

సాంకేతికతపై కార్యశాల

గండేపల్లి, న్యూస్‌టుడే: సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మెకానికల్ కళాశాలలో 'ఇంట్రడక్షన్ టూ కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్' అనే అంశంపై కార్యశాల నిర్వహించినట్లు రిసోర్స్ పర్సన్ కార్తికేయశర్మ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. నూతన సాంకేతికతలు, వాటి ప్రాథమిక ప్రయోగాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు హాజరయ్యారు.

నేతాజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కొత్త కొండబాబు

ఘనంగా 'పరాక్రమ దివస్'

జగ్గంపేట గ్రామీణం, ఏలేశ్వరం, తొండంగి, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన వారసత్వాన్ని పరాక్రమ దివస్‌గా నిర్వహించారు. ప్రిన్సిపల్ డా. చెన్నారావు మాట్లాడారు. స్థానిక సుభాష్ వీధిలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు), ఎస్‌వీఎస్ అప్పలరాజు, ప్రముఖ న్యాయవాది దారా శ్రీనివాస్ సుభాష్‌వీధిలో నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ● నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఏలేశ్వరంలో నగరపంచాయతీ కౌన్సిలర్ అలమండ చలమయ్య నేతృత్వంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ● నేతాజీ సుభాస్ చంద్రబోస్ గొప్ప దేశభక్తుడని కేశవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మెహర్ అన్నారు.

తెలుగు అధ్యాపకురాలికి సత్కారం

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా పనిచేస్తున్న డి.సత్యలతకు 'అక్షర ప్రవీణ' పురస్కారం లభించిందని ప్రిన్సిపల్ డా. డి.చెన్నారావు తెలిపారు. కళాశాలలో శుక్రవారం సత్యలతను సత్కరించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ. ఈనెల 21న విజయవాడలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో శ్రీకళావేదిక సాహిత్య సాంస్కృతిక పట్టాభిషేక మహోత్సవం, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పురస్కారం అందించారన్నారు.

సత్యలతకు జ్ఞాపిక అందజేస్తున్న ప్రిన్సిపల్ చెన్నారావు తదితరులు

విన్యాసాలా.. రాకపోకలా..?

పలు గ్రామాలకు బస్సు సర్వీసులు లేకపోవడంతో ఆటోల్లో, ప్రైవేట్ వాహనాల్లో రాకపోకలు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో పలువురు గమ్యస్థానలకు చేరేందుకు గూడ్సు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. రద్దీ ఎక్కువైన నేపథ్యంలో ఆటోపైన ఎక్కి ప్రయాణం సాగిస్తున్నారు. పైన కూర్చుని వెళుతున్న ప్రయాణాలను చూస్తే భయం వేస్తుంది. ప్రమాదకర ప్రయాణాలను సంబంధిత రవాణా, పోలీసుఅధికారులు నివారించాలని పలువురు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, తుని గ్రామీణం

మలుపు వద్ద పొంచిఉన్న ప్రమాదం

తుని గ్రామీణ మండలంలోని దొండవాక వెళ్లే మార్గమధ్యలో ఉన్న మలుపు వద్ద ప్రమాదం పొంచి ఉంది. ఈ మలుపు వద్ద ఒక వైపు రోడ్డుపై విస్తరించిన పిచ్చిమొక్కలు మరోవైపు విద్యుత్తు నియంత్రిక ఉండటంతో ఏమాత్రం అప్రమత్తంగా లేకపోయినా నియంత్రికను ఢీకొనే అవకాశం ఉంది. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, తుని గ్రామీణం

ప్రహరీ సమకూరేనా..!

శంఖవరం మండలవ్యాప్తంగా రెండో విడత 'నాడు-నేడు' పనులకు 23 పాఠశాలలను ఎంపిక చేశారు. ఎక్కడా కూడా పనులు పూర్తికాలేదు. కొన్ని పాఠశాలలు ప్రమాదకరంగా ఉన్నాయి. కత్తిపూడిలోని కాకినాడ వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న పాఠశాలకు ప్రహరీ లేకుండా ప్రమాదకరంగా ఉంది. విద్యార్థులు ఆటలు ఆడుకునే సమయంలో రహదారిపైకి వస్తే ప్రమాదం చోటుచేసుకునే అవకాశం ఉంది.

– న్యూస్‌టుడే, శంఖవరం

ప్రమాదకరంగా కల్వర్టు

సోమరాయణింపేట నుంచి బూరుగుపూడి వెళ్లే ర.భ. రోడ్డులో కల్వర్టుకు రక్షణ గోడ కూలిపోవడంతో ప్రమాదకరంగా మారింది. రోజూ రద్దీగా ఉండే రోడ్డులో ఈ పరిస్థితి నెలకొనడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ర.భ.శాఖ అధికారులు స్పందించి కల్వర్టుకు రక్షణగోడ నిర్మించాలి.

– న్యూస్‌టుడే, కిర్లంపూడి

ఓటరు ప్రతిజ్ఞ

తుని పట్టణం, కిర్లంపూడి, గండేపల్లి, న్యూస్‌టుడే: 'దేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ఐయామూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాం' అంటూ... పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలోని విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఐక్యంగా శుక్రవారం ప్రతిజ్ఞ చేశారు. ఈనెల 25న (ఆదివారం) జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందస్తుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఎంఈవో పి.గీతాదేవి, ప్రధానోపాధ్యాయిని జయంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ● ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో డీసీహెచ్ఎస్ మహేశ్వరరావు, సూపరింటెండెంట్ అన్నపూర్ణ, ఆర్ఎంఓ సత్యనారాయణ, వైద్యులు, సిబ్బంది తదితరులు ప్రతిజ్ఞ చేశారు. ● కిర్లంపూడి తహసీల్దారు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. తహసీల్దారు జె.చిరంజీవి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ఓటుహక్కు విలువ తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ● గండేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ముందస్తు జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

తునిలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

తుని ఆసుపత్రిలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు, సిబ్బంది

పంట నష్ట పరిహారం అందించాలి

కిర్లంపూడి: గతేడాది తుపాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు పరిహారం అందించలేదని భాజపా అధ్యక్షుడు శరకణం రాజబాబు పేర్కొన్నారు. అధికారులు రైతులు ఏమేర నష్టపోయారన్న దానిపై అంచనాలు వేసి ఉన్నతాధికారులకు పంపించారని అయినా ఇప్పటివరకు పరిహారం అందలేదని రైతులు వాపోయారు. బాధిత రైతులతో కలిసి భాజపా నాయకులు కిర్లంపూడి తహసీల్దార్ చిరంజీవికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు.

తహసీల్దార్ చిరంజీవికి అర్జీ అందజేస్తున్న రాజబాబు

సక్రమంగా విధి నిర్వహణతోనే ఉన్నత స్థితి

గండేపల్లి, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా ఉన్న ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్సై శివనాగబాబు అన్నారు. గండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా పదోన్నతి పొందిన సయ్యద్ ఇషా సలీంను ఎస్సై ఆధ్వర్యంలో సిబ్బంది సత్కరించారు. రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, పోలీస్ సిబ్బంది వీరబాబు, బాషా పాల్గొన్నారు.

ఏఎస్సైగా పదోన్నతి పొందిన సలీంను సత్కరిస్తున్న పోలీస్ సిబ్బంది

ట్యాంకర్‌ను బయటకు తీయడమెలా..!

మూడు రోజులుగా కాలువలోనే

తొండంగి, న్యూస్‌టుడే: తొండంగి మండలం ఏవీనగరం - రావికంపాడు ప్రధాన మార్గంలో పీబీసీ కాలువ పక్కనే ఉన్న మరో పంట కాలువలో రసాయన వ్యర్థాల లోడుతో వెళ్తున్న లారీ బుధవారం తెల్లవారుజామున బోల్తా పడిన విషయం తెలిసిందే. పంట కాలువలో ప్రమాదకర రసాయనాలు కలిసి సాగు, తాగునీరు కలుషితమవుతుందని స్థానికులు మొదట ఆందోళన చెందారు. అధికార యంత్రాంగం సకాలంలో స్పందించి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే దివ్య అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయడంతో పోలీసు, రెవెన్యూ, మండల పరిషత్, ఆర్‌డబ్ల్యుఎస్, పర్యావరణ అధికారులు సంఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. ట్యాంకర్ నుంచి రసాయనం లీకవలేదని గుర్తించారు. మూడు రోజుల నుంచి జేసీబీ, క్రేన్ల సహాయంతో ట్యాంకర్‌ను బయటకు తీయించేందుకు ఎంపీడీవో సాయినవీన్, కార్యదర్శి రాము ఆధ్వర్యంలో చేపట్టిన ప్రయత్నాలు సఫలం కావడం లేదు. కాకినాడ, కత్తిపూడి, ఇతర పట్టణాల నుంచి యంత్రాలను రప్పించి ట్యాంకర్‌ను తీసేందుకు అధికారులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. పంట కాలువ గట్టు బలహీనంగా ఉండడంతో శుక్రవారం సాయంత్రమైనా బయటకు రాలేదు. దీంతో ట్యాంకరును బయటకు తీయడం అధికారులకు సవాలుగా మారింది.

ట్యాంకర్‌ను తీసేందుకు జేసీబీ యంత్రంతో ప్రయత్నం

పంట పాడవుతుంది

కాలువ పక్కనే మాకు రెండెకరాల పొలం ఉంది. గతంలో అర్ధరాత్రి సమయంలో కూడా ఇలా వ్యర్థాలు ఈ కాలువలో వదిలేసి వెళ్లిపోయారు. ఈ కాలువలో ఇంజిన్‌పెట్టి మేము పంట సాగు చేసుకుంటున్నాం.

– హరిబాబు, రైతు

రెండోసారి నాట్లు వేయాల్సి వచ్చింది

గతంలో రెండు సార్లు, తాజాగా మరోసారి ఇలా వ్యర్థాలను ఈ పంట కాలువలో వేశారు. వేసిన పుడల్లా దుర్వాసన వస్తోంది. గతంలో వేసిన వ్యర్థాల వల్ల వరినాట్లు వేయాల్సి రావడంతో పెట్టుబడి రెండింతలవుతుంది.

– సత్యన్నారాయణ, రైతు

వెండి వస్తువులు చోరీ

తుని : పట్టణంలోని బుల్లిబాబు గారి వీధిలో ఉన్న తన ఇంట్లో రూ.80 వేలు విలువైన వెండి వస్తువులు చోరీకి గురైనట్లు బాధితురాలు వరలక్ష్మీ ఫిర్యాదు చేశారని హెడ్‌కానిస్టేబుల్ విష్ణువర్ధన్ యాదవ్ తెలిపారు. గతేడాది నవంబరు 1న వృద్ధ దంపతులిద్దరూ హైదరాబాద్ బంధువుల ఇంటికి వెళ్లారన్నారు. తిరిగి ఈనెల 12న సంక్రాంతి పండగకు వచ్చి, చూసేసరికి తాళాలు పగలగొట్టి దుండగులు చోరీకి పాల్పడినట్లు గుర్తించారన్నారు. దీంతో తమకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

జూదరుల అరెస్టు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రామవరం శివారు మామిడితోటలో నిర్వహిస్తున్న జూద శిబిరంపై దాడిచేసి ఐదుగురు వ్యక్తుల వద్ద నుంచి రూ.10,120 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచినట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

పూడిక తీయించరూ..!

సమస్య: కృష్ణాపురంలో సామాజిక భవనం పక్కనే ఉన్న మురుగు కాలువ పూడికతో నిండిఉంది.

- మురళి, గ్రామస్థుడు

సమాధానం: పంచాయతీ సిబ్బందికి తెలియజేసి కాలువలో పూడిక తీయిస్తాం.

- సురేష్, పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, తొండంగి

కాలువలు శుభ్రం చేశారు

స్పందనకు వందనం

సమస్య: సీతంపేట కొంతంగి గ్రామంలో కాలువల్లో పూడిక తీయక మురుగు కదలక దుర్వాసన, దోమలతో ఇబ్బందిగా ఉంది.

- లోవరాజు, స్థానికుడు.

సమాధానం: సమస్య తెలిసిన వెంటనే సిబ్బందితో శుభ్రం చేయించాం. దోమల నివారణకు చర్యలు చేపట్టాం.

- సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, కొంతంగి

– న్యూస్‌టుడే, శంఖవరం.

(c) eenadu

పక్కనే ప్రమాదం

పాములపాడు మండలంలో పాముల పాడు-చెలిమిల్ల గ్రామాల మధ్య భవనాసి వాగుపై వంతెన రక్షణ గోడ లేక ప్రమాదకరంగా మారింది. ఈ దారిలో కొలనుభారతి, సంగమేశ్వరం ఆలయాలకు భక్తులు రాకపోకలు సాగిస్తుంటారు. అంతేకాక సమీపంలోనే జాతీయ రహదారి 167కె నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రక్షణ గోడ నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

– ఈనాడు, కర్నూలు

తడిసి మోపెడు

కేసీ కాల్వకు నీటి సరఫరా నిలిపేశారు అధికారులు. దీంతో రైతులకు కష్టాలు మొదలయ్యాయి. పంట సాగుకు సరిపడినంత నీటి లభ్యత లేక అవస్థలు పడుతున్నారు. మొక్కజొన్న రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పంట పొట్టదశలో ఉండగా కేసీలో నీటి సరఫరా ఆగిపోవడంతో ఏమిచేయాలో పాలుపోని పరిస్థితి. దీంతో అర కిలోమీటరు దూరంలో ఉన్న కాల్వ నుంచి ట్రాక్టరు ఇంజిన్ సాయంతో పొలానికి నీటిని మళ్లిస్తున్నారు. రోజుకు అదనంగా రూ.10 వేలు ఖర్చు అవుతోంది.– ఈనాడు, కర్నూలు

కౌమారం రక్తహీనం

1 నగరంలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఓ విద్యార్థిని ఉదయం ప్రార్థన చేస్తున్న సమయంలో ఉన్నట్టుండి కిందపడిపోయింది.. అప్రమత్తమైన ఉపాధ్యాయులు వెంటనే వైద్యుల వద్దకు తీసుకెళ్లారు.. సదరు బాలిక రక్తహీనతతో ఇబ్బంది పడుతున్నట్లు వైద్యులు గుర్తించారు.

2 ఇటీవల నగరంలోని బాలికల వసతిగృహంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థినులకు రక్తపరీక్షలు చేయగా 170 మందిలో హిమోగ్లోబిన్ 9 గ్రాములే ఉన్నట్లు తేలింది.. సాధారణంగా ప్రతి 100 గ్రా. రక్తంలో సగటున 12 గ్రా. హిమోగ్లోబిన్ ఉండాలి.

3 ఉమ్మడి జిల్లాలో కౌమారదశలో ఉన్న విద్యార్థినులను రక్తహీనత వెంటాడుతోంది.. పోషకాహార లోపం ఎక్కువగా కనిపిస్తోంది.. నీరసం, నిస్సత్తువ, ఆయాసంతో ఇబ్బంది పడుతున్నారు.. దీంతో చదువుపై ధ్యాస పెట్టలేకపోతున్నారు. ఇది వీరి ఎదుగుదల, ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

– న్యూస్‌టుడే, కర్నూలు, నంద్యాల వైద్యం

గ్రామీణ విద్యార్థినులే అధికం

● "గ్రామీణ ప్రాంత బాలికల్లో సమస్య తీవ్రత ఎక్కువగా ఉంది.. సరైన పోషకాహారం తీసుకోకపోవడంతో రక్తహీనత తలెత్తుతోంది. తినే ఆహారంలో ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్-ఎ, సి, బి12, నియాసిన్ తదితరాలు లోపించడం వల్ల చాలా మందిలో ఈ సమస్య ఉత్పన్నమవుతోందని" నంద్యాల జిల్లా వైద్యాధికారి డా.వెంకటరమణ పేర్కొన్నారు.

● 10-19 ఏళ్ల విద్యార్థినుల్లో అధికం

● నేడు బాలికా దినోత్సవం

ఇవి తింటే బాగు

● "మనకు సహజంగా దొరికే బీట్‌రూట్, ఆపిల్, దానిమ్మ వంటివి తీసుకోవడం.. నల్లనువ్వులు, బెల్లం, బచ్చలికూర, టమాటా, ఖర్జూరం, కొత్తిమీర, చిక్కుడు గింజలు, బఠానీ, ఎండుద్రాక్ష తీసుకుంటే ఉపయోగకరంగా ఉంటుంది. తేనె, బూడిద గుమ్మడికాయ, గోంగూర, గుడ్లు తదితర వాటిని తినడం వల్ల హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుకోవచ్చని" కర్నూలు సర్వజన ఆసుపత్రి ప్రొఫెసర్ డా.శ్రీలక్ష్మీబాయి పేర్కొన్నారు.

ముక్త్ భారత్ ఎక్కడ

● అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమానికి కేంద్రం శ్రీకారం చుట్టింది. ఆశా కార్యకర్త, ఏఎన్‌ఎం, సూపర్ వైజర్ పాఠశాల నోడల్ అధికారి పర్యవేక్షణలో ప్రతి గురువారం ఓ పాఠశాలకు వెళ్లాలి.. విద్యార్థులు మధ్యాహ్నం అన్నం తిన్న తర్వాత మందులు ఇవ్వాలి. 10-19 ఏళ్ల వయసు ఉన్న బాలికలకు ఐరన్ మాత్రలు ఇవ్వాలి. వ్యక్తిగత శుభ్రతపై కౌన్సిలింగ్ నిర్వహించాలి. మానసిక, ఆరోగ్య సమస్యలు ఉంటే గుర్తించి రెఫరల్ ఆసుపత్రికి పంపాలి. కానీ వైద్యులు పాఠశాలకు వెళ్లడం లేదు. 80 శాతం మంది బాలికలు అనీమియాతో బాధపడుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

80 శాతం మందికి సమస్యలు

● రాష్ట్రీయ కిశోర స్వాస్థ్య కార్యక్రమం(ఆర్‌కేఎస్‌కే) కింద పాఠశాలల్లో వైద్య పరీక్షలు చేస్తున్నారు. కర్నూలు జిల్లాలో 10-19 వయసున్న 54,522 మంది బాలికలకు వైద్య పరీక్షలు చేయగా హెచ్‌బీ 8 గ్రాముల కన్నా తక్కువ ఉన్న వారు 37 మంది, 8-10 గ్రాముల మధ్యలో ఉన్నోళ్లు 5,576, 10-12 మధ్య ఉన్న వారు కేవలం 2,176 మందే ఉండటం గమనార్హం.

● నంద్యాల జిల్లాలో 5-10 ఏళ్ల వయసున్న బాలికలు 28,851 మందిలో 6,059, 10-19 ఏళ్ల వయసున్న బాలికలు 41,255 మందిలో 7,257 మంది మంది రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించారు.

● రక్తహీనతతో బాధపడుతున్న వారిలో శ్వాస సరిగా ఆడదు, ఎదనొప్పి, కాళ్లు, చేతులు చల్లబడటం, చర్మం కళావిహీనంగా మారుతుంది. నీరసంగా ఉంటారు. . ఏ పనిచేయాలనే ఆసక్తి చూపరు, మతిమరుపు మానసిక ఒత్తిడితో ఇబ్బంది పడుతుంటారు.

బావితరం సంకల్పం

ఎస్.కాంత్

'బావి'తరం అవసరాల దృష్ట్యా రాజుల పల్లెల్లో కోనేర్లు, బావులు నిర్మించారు.. అవి ఏళ్ల పాటు వైభవంగా వెలుగొందాయి. కాలక్రమేణా ఆదరణ లేక అవి కాలగర్భంలో కలిసిపోతున్నాయి. . ఎంతో చరిత్ర కలిగిన నాటి కట్టడాలు 'బావి'తరానికి అందించాలని కొలిమిగుండ్ల మండలంలోని బెలుం గ్రామానికి చెందిన ఎస్.కాంత్ సంకల్పించారు. బీటెక్ పూర్తి చేసిన ఆ యువకుడికి చరిత్ర అంటే మక్కువ. పురాతన ఆలయాలు, గుహలు, వింతలు, విశేషాల వీడియోలు, చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో పెడుతుంటారు. ఎనిమిది నెలల కిందట 'పూర్వ సంపద రక్షక సేన' సంస్థను ఏర్పాటు చేశారు. కుర్రాడి సంకల్పానికి మిత్రులు, గ్రామస్థులు తోడయ్యారు. 70 మంది సభ్యులుగా చేరారు. అధ్వానంగా మారిన పురాతన కట్టడాలు బాగు చేస్తున్నారు. వాటి పరిస్థితిపై వీడియోలు, చిత్రాలు తీసి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేస్తారు. బాగు చేద్దామంటూ పిలుపునిస్తారు. అలా యువతలో చైతన్యం తీసుకొచ్చి మొదటి దశలో కోనేరులు, బావులు శుభ్రం చేస్తున్నారు. యూట్యూబ్‌లో 4 లక్షల మంది, ఇన్‌స్టాగ్రామ్‌లో 2 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఇతను చేసే వీడియోలను 10 మిలియన్ల నుంచి 20 మిలియన్ల మంది వీక్షిస్తున్నారు. ఆళ్లగడ్డ, చాగలమర్రి, బనగానపల్లి, సంజామల, కొలిమిగుండ్ల, యాడికి, ప్యాపిలి తదితర ప్రాంతాల్లో ఇప్పటి వరకు 20కి పైగా కోనేరులు, బావులను శుభ్రం చేసి పూర్వవైభవం తీసుకొచ్చారు. – న్యూస్‌టుడే, కోవెలకుంట్ల, కొలిమిగుండ్ల

వ్యాపారికి రూ.కోట్లు..

వాణిజ్య శాఖకు తూట్లు

● ఆటో అప్రూవల్ 14(ఎ) పేరుతో దగా

వ్యాపారాల సౌలభ్యం కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆటో అప్రూవల్(14ఎ)ను ఆసరాగా చేసుకొని వ్యాపారులు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. సరకులు తరలించే సమయంలో అప్పటికప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించి.. ఒకే ఇన్‌వాయిస్‌తో పలువురికిచ్చి అంతా అధికారికంగానే చేస్తున్నట్లు నటిస్తున్నారు. ఈ ఆర్థిక ఏడాదిలో రూ.50 కోట్ల వరకు బడా వ్యాపారులు టోకరా వేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు గుర్తించారు. ఆటో అప్రూవల్ పేరుతో లైసెన్సులు పొందిన లావాదేవీలు చేపట్టిన వ్యాపారులపై 'నిఘా' పెట్టారు.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

ఉక్కుపక్కదారి

● ఉమ్మడి జిల్లాలో నెలలో లక్ష టన్నుల వరకు స్టీలు(ఇనుము) విక్రయాలు సాగుతున్నాయి. జనవరి- జూన్ మధ్యలో రూ.200 కోట్ల వరకు వ్యాపారం జరుగుతుందని అంచనా. ఈ లెక్కన వాణిజ్య పన్నుల శాఖకు సుమారు రూ.36 కోట్ల వరకు జీఎస్టీ రూపంలో రావాల్సి ఉంది. కానీ రూ.50 లక్షల లోపే ఉంది.

● నిర్మాణ రంగంలో కీలకమైన గుత్తేదారులు ఇనుముకు జీఎస్టీ చెల్లించడం లేదు. కర్నూలులో 30, నంద్యాలలో 14, ఆదోనిలో మూడు దుకాణాల్లో రూ. కోట్లలో వ్యాపారం జరుగుతున్నా జీఎస్టీ మాత్రం రూ.వేలల్లోనే ఉంది.

గ్రానైట్‌లో గండి

● ఉమ్మడి జిల్లాలో 30 వరకు గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. అక్కడ మైనింగ్ చేసినందుకు హెక్టారుకు రూ.60 వేల వరకు గనుల శాఖకు రాయల్టీ చెల్లించాలి. ఇదే సమయంలో వాణిజ్య పన్నుల శాఖకు 18 శాతం జీఎస్టీ చెల్లించాలి.

● ఏటా రెండు జిల్లాలో కలిపి రూ.60 కోట్ల విలువైన గ్రానైట్ ఎగుమతులు జరుగుతాయి. దీని ప్రకారం వాణిజ్య పన్నుల శాఖకు రూ.12 కోట్ల వరకు ఆదాయం రావాలి.. వస్తోంది రూ.లక్షల్లోనే ఉంటోంది. ఒక బిల్లుతోనే డిసెంబరు- మే మధ్యలో దందా సాగుతోంది

బడా వ్యూహం

● ట్రేడ్ లైసెన్సు జారీకి ఆలస్యం అవుతోంది.. ఈ నేపథ్యంలో తాత్కాలికంగా ఆటో అప్రూవల్ 14(ఎ) పేరుతో వ్యాపారం చేసుకోవచ్చని ప్రభుత్వం వెలుసుబాటు కల్పించింది. ఈ విధానంలో వాణిజ్య పన్నుల శాఖ త్వరగా అనుమతులు ఇస్తుంది.. అదే క్రమంలో జీఎస్టీ నంబరు వస్తుంది. ఈ నంబరుపై వ్యాపార లావాదేవీలు చేసుకుంటూనే డీలర్‌షిప్ తదితర వాటికోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

● సిమెంట్, గ్రానైట్, ఇనుము, కుక్కర్లు, మిక్సీలు, స్టీలు సామగ్రికి సంబంధించిన వ్యాపారులు కొందరు 2025-26లో ఆటో అప్రూవల్ పేరుతో ట్రేడ్ లైసెన్సులు పొందారు. ఆయా వ్యాపారాలు చేసేటప్పుడు జీఎస్టీ రిజిస్ట్రేషన్ చూపించాలి. ఆటో అప్రూవల్ పొందితే ఏడాదికి రూ.2 కోట్ల వరకు 18 శాతం సుంకంతో లావాదేవీలు చేసుకోవచ్చు. దీన్ని ఆసరా చేసుకొని బడా వ్యాపారులు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. కొత్తవారికి ఆటో అప్రూవల్ ఇప్పించి ఆ ఖాతాలపై పెద్ద ఎత్తున వ్యాపారం చేశారు. ఒకే ఇన్‌వాయిస్‌పై రూ.లక్షల లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

వసంత పంచమి సందర్భంగా కొలనుభారతికి భక్తులు పోటెత్తారు. ఆలయాన్ని శ్రీశైలం క్షేత్ర పరిధిలోకి చేర్చారు.. దీంతో అక్షర పండగను శ్రీశైల ఆలయ అధికారుల సమక్షంలో నిర్వహించారు. తెల్లవారుజామున బ్రహ్మముహూర్తంలో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని సరస్వతీదేవీగా అలంకరించి, చారుఘోషిణి నది జలంతో జలాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన మహామంగళహారతి నిర్వహించిన తర్వాత అక్షరాభ్యాసాలు నిర్వహించారు.

– న్యూస్‌టుడే, కొత్తపల్లి

రాష్ట్రపతి భవన్.. అందాలు చూసొద్దామా

దేశ ప్రథమ పౌరుడి బంగ్లా.. 15 ఎకరాల పూదోట.. విరబూసిన అందాలు రా..రమ్మంటూ ఆహ్వానిస్తోంది. దిల్లీలోని రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలో అమృత్ ఉద్యాన్ అందాలు తిలకించేందుకు ఫిబ్రవరి 3వ తేదీ నుంచి మార్చి 31 వరకు అవకాశం కల్పిస్తున్నారు. నిత్యం ఉదయం 10 గం. నుంచి సాయంత్రం 6 గం. వరకు ఉద్యానవనాన్ని సందర్శించొచ్చని రాష్ట్రపతి భవన్ సచివాలయం తెలిపింది. ఇక్కడ ఎన్నో అరుదైన మొక్కలు ఉన్నాయి.. వాటి వద్ద క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేశారు.. స్కాన్ చేస్తే ఆ చెట్టు వివరాలు ఇట్టే తెలుస్తుంది.

అందరికీ ఉచితమే

- ప్రవేశం ఉచితమే అయినా ముందస్తుగా http://visit.rashtrapatibhavan.gov.in వెబ్‌సైట్‌లో టికెట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. లేదా అక్కడ ఏర్పాటు చేసిన సెల్ఫ్ కియోస్క్‌ల ద్వారా నమోదు చేసుకోవచ్చు.
- ఒక మొబైల్ నంబరు ద్వారా కేవలం ఒకరికి మాత్రమే ప్రవేశం ఉంటుంది. బృందాలుగా వెళ్లే వారు 30 మంది వరకు ఒకేసారి నమోదు చేసుకోవచ్చు. అదే పాఠశాల విద్యార్థులైతే వంద మందిని వరకు రిజిస్టర్ చేసుకునే అవకాశం ఉంది.
- ఉద్యానంలోకి మొబైల్ ఫోన్లు, పర్సులు, హ్యాండ్‌బ్యాగ్‌లు, నీళ్ల సీసా, బేబీ మిల్క్ బాటిళ్లు, గొడుగులు తీసుకెళ్లవచ్చు.
- తోట నిర్వహణ నిమిత్తం ప్రతి సోమవారం సందర్శకులకు అనుమతి ఉండదు. మార్చి 4న హోలీ నేపథ్యంలో ఉద్యానంలోకి ప్రవేశం ఉండదు.
- సందర్శకుల సౌకర్యార్థం సమీప మెట్రో స్టేషన్ నుంచి బస్సు సౌకర్యం అందుబాటులో ఉంటుంది.
- డోన్, కర్నూలు, ఆదోని రైల్వే స్టేషన్ల మీదుగా దిల్లీకి రైలు సౌకర్యం ఉంది. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

నీట్-ఎస్ఎస్‌లో దేవనకొండ యువకుడి ప్రతిభ

రవితేజనాయుడు

దేవనకొండ, న్యూస్‌టుడే: దేవనకొండకు చెందిన వైద్యవిద్యార్థి రవితేజ నాయుడు నీట్-ఎస్ఎస్2025లో ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియాలో 59 ర్యాంకు సాధించారు. డిసెంబరు 27న జరిగిన ఈ పరీక్షకు సంబంధించిన ఫలితాలు శుక్రవారం సాయంత్రం విడుదల చేశారు. వైద్య విద్యలో పీజీ పూర్తయిన తరువాత నీట్-సూపర్ స్పెషాలిటీ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి 59వ ర్యాంకు సాధించారు. కడపలో ఎంబీబీఎస్ పూర్తిచేసి, వారణాసిలోని బనారస్ వైద్య కళాశాలలో జనరల్ మెడిసిన్ చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: జిల్లా పరిధిలోని 9 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కోసం మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ పీడీ విజయ శుక్రవారం తెలిపారు.

- ప్రధాన అంగన్‌వాడీలో 8 కార్యకర్తలు, మినీ అంగన్‌వాడీలో 2 కార్యకర్తలు, 54 ఆయా పోస్టులకు అర్హత ఉన్న మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.
- దరఖాస్తులను కలెక్టరేట్‌లోని ఐసీడీఎస్ కార్యాలయంలో ఈ నెల 23వ తేదీ నుంచి ఫిబ్రవరి 3వ తేదీలోపు సమర్పించాలన్నారు.

లోకేశ్ క్రమశిక్షణ కలిగిన నాయకుడు

లోకేశ్ జన్మదినం సందర్భంగా కేకు కోస్తున్న జి.కృష్ణమ్మ, పూల నాగరాజు యాదవ్, సోమశెట్టి తదితరులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: కర్నూలు పార్లమెంట్ తెదేపా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ఆధ్వర్యంలో తెదేపా జిల్లా కార్యాలయంలో మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను శుక్రవారం నిర్వహించారు. పార్టీ కర్నూలు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పూల నాగరాజు యాదవ్, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్, పార్టీ సీనియర్ నాయకులు ఆకెపోగు ప్రభాకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా పార్టీ కార్యాలయంలో వారు కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. కార్యకర్తలు, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ నారా లోకేశ్ క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. షేక్ ముంతాజ్, సంజీవలక్ష్మి, మారుతీశర్మ, మాలతి, అక్షయకుమారి, చిన్నమ్మి, నాయకులు అబ్బాస్, నాగేంద్ర, సోమిశెట్టి నవీన్, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

పల్లీ పదివేలు

● రికార్డు ధర పలికిన వేరుసెనగ

వేరుసెనగ అ'ధర'హో అంటోంది.. ఎమ్మిగనూరు మార్కెట్లో శుక్రవారం రికార్డు స్థాయిలో క్వింటా గరిష్ఠం రూ.10వేలు పలికింది.. మార్కెట్ చరిత్రలోనే రూ.పది వేల మార్కు దాటడం ఇదే తొలిసారని వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు పేర్కొన్నారు. ఆదోనిలో రూ.9,650, కర్నూలులో రూ.9,519 పలకడం గమనార్హం. రాష్ట్రంలో అనంతపురం జిల్లా తర్వాత కర్నూలులో వేరుసెనగ సాగు అధికంగా సాగవుతోంది. ఈ ఏడాది 66వేల ఎకరాల్లో సాగైంది. ప్రధానంగా పశ్చిమ ప్రాంతంలోని ఎమ్మిగనూరు, గోనెగండ్ల, పత్తికొండ, తుగ్గలి, పెద్దకడబూరు, కోసిగి, ఆదోని మండలాల్లో అధికంగా సాగవుతోంది.

– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు, ఆదోని, కర్నూలు మార్కెట్

సంవత్సరం	సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)
2022-23	1.43 లక్షలు
2023-24	1.08 లక్షలు
2024-25	1.29 లక్షలు
2025-26	65 వేలు

మద్దతు ధరను మించి

● మద్దతు ధర క్వింటా రూ.7,263 ఉండగా బహిరంగ మార్కెట్‌లో సగటున రూ.8 వేల వరకు పలుకుతోంది. ఎమ్మిగనూరు మార్కెట్‌కు శుక్రవారం 71 మంది రైతులు 1,664 సంచులు తీసుకొచ్చారు. క్వింటా గరిష్ఠ ధర రూ.10,001 మధ్యస్థ ధర రూ.8,136 కనిష్ఠ ధర రూ.5,170లకు వ్యాపారులు కొన్నారు.

● ఆదోని వ్యవసాయ మార్కెట్‌కు 1247 సంచుల దిగుబడి వచ్చింది. కనిష్ఠ ధర రూ.6379, గరిష్ఠం రూ.9650, మధ్య ధర రూ.8440 పలికింది.

సాగు తగ్గడంతో డిమాండ్

● ఎమ్మిగనూరు , ఆదోని, కర్నూలు మార్కెట్‌లో వేరుసెనగ క్రయవిక్రయాలు ఎక్కువగా జరుగుతాయి.

● సాగు విస్తీర్ణం తగ్గడంతో మార్కెట్‌కు ఉత్పత్తుల రాక తగ్గింది. వేరుసెనగ సేద్యం, విత్తనాలు, ఎరువులు, కల్లం ఖర్చు ఎకరానికి రూ.40వేల అవుతుంది.

● వాతావరణ పరిస్థితుల కారణంగా ఎకరానికి 10 నుంచి 15 సంచుల దిగుబడి వస్తోంది. పెట్టుబడి పెరగడం.. దిగుబడి తగ్గడంతో రైతులు ఇతర పంటల వైపు మళ్లారు.

పర్యావరణ విద్య పరీక్ష

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ఇంటర్ మొదటి ఏడాది విద్యార్థులకు పర్యావరణ విద్య పరీక్ష శుక్రవారం నిర్వహించినట్లు ఆర్ఐవో లాలెప్ప తెలిపారు. 25,683 మంది పరీక్ష రాశారన్నారు.

గూడు కూల్చి.. చోటు కాజేసి

● పేదల భూములపై.. పెద్దల కన్ను

ఆదోని పట్టణంలో కబ్జాల పర్వం కొనసాగుతోంది.. పేదల స్థలాలు బెదిరించి సొంతం చేసుకొంటున్నారు.. ప్రభుత్వ భూములు అధికారం అండతో చేజిక్కించుకొంటున్నారు. ఆదోని శివారులోని 42, 212, 216, 217, 218 219 సర్వే నంబర్లలో గతంలో 240 ఎకరాలు సేకరించారు. పేదలకు ఒక్కొక్కరికి సెంటున్నర స్థలం చొప్పున 2,191 మందికి పంపిణీ చేశారు. ఇందులో టిడ్కో గృహాలకు వంద ఎకరాలు తీసుకొన్నారు. మిగిలిన స్థలం దస్త్రాలు మాయమైనట్లు ఇటీవల వెలుగులోకి వచ్చింది.

– న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం



శిరుగుప్ప రోడ్డులో పేదలకు కేటాయించిన స్థలం

దస్త్రాలు మాయం

ఈఎస్ఐ ఆస్పత్రి వెనుక భాగం ఆనుకొని 167వ జాతీయ రహదారి నిర్మాణం జరిగింది. శిరుగుప్ప ప్రాంతం వైపు టిడ్కో గృహ సముదాయం, ముందు భాగంలో జాతీయ రహదారి ఉండటంతో అక్కడ సెంటు స్థలం రూ.3-5 లక్షలు పలుకుతోంది. దీంతో అక్కడి స్థలాలపై కన్నేసిన వైకాపా నాయకులు దస్త్రాలు మాయం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఓ వీఆర్వో స్థాయి వ్యక్తిని డిప్యుటేషన్‌పై ఆర్ఐగా తెచ్చి అక్రమాలకు పాల్పడ్డారు.

బాధితుల ఆందోళన

● ఆయా భూముల్లో నాడు మూడో పార్టీతో ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరుతో ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టింది. ఇందుకు ఒక్కో లబ్ధిదారుడు రూ.2,100 చొప్పున డీడీలు చెల్లించారు. చాలా మందికి రుణాలు మంజూరయ్యాయి.

● నాడు కంటి ముందు కనిపించిన ఇళ్లు నేడు కనుమరుగయ్యాయి. హద్దు రాళ్లు తొలగిపోయి, అడవిని తలపిస్తోంది. ఇలాగైతే ప్రజలు ఇళ్ల స్థలాలు మరిచిపోతారనే ఎత్తువేసి. . నాయకులే ఇలా చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

● చేతిలో పట్టాలు పట్టుకొని తమ స్థలాలు చూపాలని కొందరు, తాము చెల్లించిన డీడీలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని మరికొందరు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఇటీవల తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహిళలు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు.

రూ.15 వేలు చెల్లించా

– రంగమ్మ, ఆదోని

నేడు ఆదోని పట్టణంలోని ఏడో వార్డులో ఉంటున్నా. శిరుగుప్ప రహదారిలో 2007లో అప్పటి ప్రభుత్వం ఒకటిన్నర సెంటు స్థలం కేటాయించి ఇల్లు మంజూరు చేసింది. గృహనిర్మాణ శాఖ నుంచి సిమెంట్, ఇనుము తదితర సామగ్రి మంజూరైంది. గృహ నిర్మాణం రుణం కింద రూ. 27,240 చెల్లించాల్సి ఉందని లెక్కగట్టారు. గత వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన ఓటీఎస్ (వన్ టైమ్ సెటిల్‌మెంట్) కింద రూ.15 వేలు చెల్లించి రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటు చెల్లించిన డబ్బులకు రసీదు ఇచ్చారు. ఆ స్థలాన్ని మాయం చేశారు.

పట్టా ఇవ్వలేదు

– దాసరి లక్ష్మి, ఆదోని

అంబేడ్కర్‌నగర్‌లో నివాసం ఉంటున్నా. మా భర్త ఆటో ద్వారా ఉపాధి పొందుతున్నా. 2007 ఏడాదిలో ఇందిరమ్మ ఇంటి స్థలం కోసం రూ.2,100 డీడీ చెల్లించా. ఇంత వరకు ఇంటి పట్టా రాలేదు. ప్రస్తుతం స్థలం కోసం దరఖాస్తు చేసుకుంటే.. ఇంతకుముందే స్థలం కేటాయించినట్లు అంతర్జాలంలో చూపుతోంది.

అప్రమత్తంగా మెలగాలి

ఈనాడు, కర్నూలు

కర్నూలు-కడప జాతీయ రహదారి(40)పై శిరివెళ్ల మెట్ట సమీపంలో బుధవారం అర్ధరాత్రి దాటాక ప్రైవేటు బస్సు టైరు పేలి డివైడర్‌ను దాటి అవతలివైపు కంటెయినర్‌ను బలంగా ఢీకొట్టింది.. ఈ ఘటనలో రెండు వాహనాలు కాలిబూడిదయ్యాయి.. ముగ్గురు మృత్యుఒడికి చేరగా పలువురు గాయపడ్డారు.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో జాతీయ రహదారులు(40, 44) విశాలంగా ఉండటంలో వాహనాలు గంటకు వంద కి.మీ వేగంతో ప్రయాణిస్తున్నారు. ఆ వేగంలో టైర్లు పేలడంతో ప్రాణాలు పోగొట్టుకొంటున్నారు. వాహనదారులు ఎప్పటికప్పుడు టైర్లు పరిశీలన చేయించుకొని ప్రయాణం సాగించాలంటున్నారు నిపుణులు.

కారణాలివి

● టైర్లలో నైట్రోజన్ ఎయిర్‌ను పట్టిస్తుంటారు. ఇది మంచిదే అయినా నిర్దేశిత సమయం తర్వాత ఆ గాలిని పూర్తిగా తీసేసి మళ్లీ పట్టించాలి. లేదంటే టైర్లు బలహీనపడొచ్చు. ఎక్కువ దూరం(లాంగ్ డ్రైవ్) వెళ్లే ముందు తప్పనిసరిగా ఇలా చేయాలి.

● తగిన జాగ్రత్తలతో 70-80 వేల కి.మీ.లు తిరిగే వరకు టైరును ఉపయోగించుకోవచ్చు. కానీ ఇందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ప్రతి 5వేల కి.మీ.కు ఓసారి వాహనంతో పాటు టైర్లను సంబంధిత నిపుణులతో తనిఖీ చేయించాలి.

పూర్తిగా కాలిపోయిన బస్సు చక్రం

● 'వీల్ అలైన్‌మెంట్' సరిగ్గా ఉంటే టైర్ల అరుగుదల సమానంగా ఉంటుంది. లేదంటే కొన్ని టైర్లు వేగంగా దెబ్బతింటాయి. దీంతో పాటు టైర్ పేలే అవకాశం కూడా ఉంటుంది.

● 'వీల్ బ్యాలెన్సింగ్' కీలకం. అప్పుడే టైర్లపై ఒత్తిడి పడకుండా ఉంటుంది. అలాగే ప్రమాదాలకు ఆస్కారం తగ్గుతుంది.

● వాహనాన్ని వాడినా, వాడకపోయినా టైర్లు మూడేళ్లకు పైబడితే సన్నని పగుళ్లు ఏర్పడతాయి. వాటిని గుర్తించకపోతే ప్రయాణిస్తున్న సమయంలో టైరు పేలడానికి అవకాశం ఉంటుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- ముందు, వెనుక టైర్లలో నిర్దేశిత ప్రమాణంలో గాలి ఉండేలా చూసుకోవాలి. లేదంటే తక్కువ ఉన్న చక్రంపై ఒత్తిడి పెరుగుతుంది.
- వాహనం ప్రయాణిస్తున్నప్పుడు టైరు క్రమంగా వేడెక్కి.. గాలి పీఎస్ఐ పరిమాణం పెరుగుతుంది. మధ్యలో కొంత విరామం ఇస్తే వేడి తగ్గుతుంది. మధ్యాహ్నం ప్రయాణం టైర్లు వేడెక్కి పేలేందుకు అవకాశం ఎక్కువ.
- ప్రతి మూడేళ్లకోసారి టైర్లను మార్చితే ప్రమాదాలను పూర్తిగా తగ్గించుకోవచ్చు. తయారీలో లోపాల కారణంగా ఒక్కోసారి ఉబ్బుతుంటాయి. గుర్తించకపోతే ఉబ్బిన భాగం పేలిపోయే అవకాశం ఉంది.
- టైరును కొనుగోలు చేసే సమయంలో ఎప్పుడు తయారు చేశారో ముద్రిస్తారు. ఉదాహరణకు 2025 సంవత్సరంలో 52వ వారంలో టైరును తయారుచేస్తే.. టైరుపై 5225 అనే సంఖ్య ఉంటుంది.
- టైర్లను ఎంత వేగంతో ప్రయాణించడానికి వీలుగా ఉంటుందో ఆమేరకు ప్రయాణించాలి.



(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

వీరశైవ లింగాయత్ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు వీరశైవ లింగాయత్ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలంగాణ, ఏపీ పరివారాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' వీరశైవ లింగాయత్ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నాం. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జనవరి 24న), రేపు(ఆదివారం, జనవరి 25న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099 & 91547 72006

పులకించిన శక్తి పీఠం

◆ నిజరూపంలో కన్పించిన జోగులాంబ
◆ భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

అలంపూర్, న్యూస్‌టుడే: అయిదో శక్తి పీఠమైన అలంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయం శుక్రవారం భక్తులతో పులకించింది. వసంత పంచమి సందర్భంగా అమ్మవారు నిజరూపంలో దర్శనం ఇచ్చి భాగ్యం కలిగించారు. ఏడాదికోమారు నిర్వహించే ఈ దర్శనానికి దేశం నలుమూలల నుంచి భక్తులు తరలి వచ్చారు. అర్చకులు ఆలయ ఆవరణలో హోమం, ప్రత్యేక పూజలు, యాగాలలో దేవతా మూర్తులకు పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం జోగులాంబ, బాలబ్రహ్మేశ్వరుడి కల్యాణోత్సవం కనులపండువగా జరిగింది. ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగింపు పలికారు. జోగులాంబ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ వేషధారణలు, డప్పు వాయిద్యాల నడుమ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

నిజరూపంలో జోగులాంబ

తప్పులు కప్పిపెట్టి.. ఆదేశాలు పక్కనపెట్టి

● సరి చేయకుండానే పాసుపుస్తకాల పంపిణీ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వంలో పంపిణీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాలు తప్పులమయంగా ఉండటంతో.. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మళ్లీ రాజముద్రతో తప్పుల్లేని పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టింది. అయితే అధికారుల తీరుతో అవే తప్పులతో నూతన పాసుపుస్తకాలు జారీ అయ్యాయి. వాటిని గుర్తించిన కర్షకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

లక్ష్యం నీరుగార్చి

ఈ నెల 2 నుంచి 9 వరకు పంపిణీ చేసిన పాస్ పుస్తకాల్లో అధికశాతం మండలాల్లో తప్పులు తడకగా ప్రచురితమైనవే రైతులకు అందాయి. ఉన్నతస్థాయి అధికారుల ఆదేశాల్ని సిబ్బంది పక్కన పెట్టేశారు. తప్పులున్న వాటినే రైతులకు ఇచ్చేసి సంతకాలు తీసుకున్నారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి రావడంతో మిగిలిన వాటి పంపిణీ చేయొద్దని ఆదేశించింది. ఒక్కో నియోజకవర్గంలో రెండు గ్రామాల్ని ఎంపిక చేసి పైలట్‌గా తప్పుల్లేని పాసుపుస్తకాల పంపిణీకి చర్యలు చేపట్టింది. మూడు దశల వడపోత తర్వాత రైతులకు పాసుపుస్తకం అందేలా ప్రణాళిక రూపొందించింది.

తెలిసి కూడా..

తొలివిడత రీ సర్వే చేసిన గ్రామాలకు సంబంధించి పట్టాదారు పాసుపుస్తకాలు ముద్రించి వాటన్నింటినీ సమగ్రంగా పరిశీలించి తప్పులేకుండా చూడాలని, లోపాలున్న వాటిని సరిచేసే ముద్రించాలని ప్రభుత్వం ఆదేశించింది. మండలస్థాయి అధికారులు మొక్కుబడిగా పరిశీలించారు. కొన్ని చోట్ల పుస్తకాల్లో తప్పులున్నాయని నివేదించారు. వాస్తవానికి 40-50 శాతం పుస్తకాల్లో తప్పులున్నాయి. ఈ విషయం అప్పుడే అధికారం మండల రెవెన్యూ అధికారులు, సిబ్బందికి తెలుసు. కొందరు ప్రజాప్రతినిధులు దీనిపై ఆందోళన వ్యక్తం చేశారు. అయినా వాటిని సరిచేయకుండా.. ఐదారు నెలలు తమవద్దనే అట్టిపెట్టుకున్నారు. వాస్తవ పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చే ప్రయత్నం చేయలేదు. దీన్నిబట్టి ఇది రెవెన్యూ అధికారుల తప్పిదమని స్పష్టమవుతోంది.

ఆపేయాలని మార్గదర్శకాలిచ్చినా..

తప్పులున్న పుస్తకాల్ని భూ యజమానులకు ఇవ్వొద్దని ప్రభుత్వం ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. అయినా ఉమ్మడి జిల్లాలో 96 నుంచి 98 శాతానికి పైగా పంపిణీ చేశారు. ఒక్కో మండలంలో ఎన్ని పుస్తకాల్లో తప్పులున్నాయో లెక్కలు చెప్పాలి. ఈ గొడవంతా మనకెందుకని.. తప్పులున్నాయని తెలిసి ఇచ్చేశారు. కొన్నిచోట్ల పాసుపుస్తకాలకు డబ్బులు వసూలు చేశారని ఫిర్యాదులున్నాయి.

తప్పులెందుకు వచ్చాయంటే..

వైకాపా ప్రభుత్వ హయాంలో రీసర్వే అంతా తప్పులతడకగా జరిగింది. పట్టాదారు పాసుపుస్తకాల్లో అనేక తప్పులు దొర్లాయి. ఫొటోలు, ఆధార్, మొబైల్ నంబరు, కులం, జండర్ తేడాలు, ఇంటి చిరునామాలు, ముట్టడిమైన్లు, సబ్ డివిజన్లు, సర్వే నంబర్లు, విస్తీర్ణంలో తేడాలు, పట్టా భూములు ప్రభుత్వ భూములుగా నమోదు ఇలా.. పలు గందరగోళంగా నమోదు చేశారు. కొన్ని సర్వే నంబర్లు గల్లంతయ్యాయి. జాయింట్ ఎల్‌పీఎం సమస్యలను పరిష్కరించలేదు. విస్తీర్ణంలో భూముల సబ్‌డివిజన్ మార్చారు. విస్తీర్ణంలో 5 సెంట్ల నుంచి ఎకరా వరకు వ్యత్యాసాలున్నాయి. దీంతో పాసుపుస్తకాలు అందించినా ఆనందం కొందరు రైతుల్లో ఎంతోసేపు నిలవలేదు. రైతు ఫొటోలు సరిగా లేవు. కొన్నిచోట్ల ఒకరి ఫొటోలు మరొకరి పుస్తకాల్లో ఉన్నాయి. చనిపోయిన వారి ఫొటోలు పెట్టి ఆధార్ నంబర్లు మార్చారు. గతంలో ఉన్న వెబ్‌ల్యాండ్ వివరాల్ని అసలే పట్టించుకోలేదు. కొన్నిచోట్ల చనిపోయిన పట్టాదారుల పేర్లతో పాసుపుస్తకాలిచ్చారు.

సరిచేయని రెవెన్యూ యంత్రాంగం..

ప్రతి నియోజకవర్గంలో రీసర్వే పూర్తయి పాసుపుస్తకాలు వచ్చిన రెండు గ్రామాల్ని ఎంపిక చేసుకోవాలి. అక్కడ భూకమతాల్ని సమగ్రంగా పరిశీలించాలి. వాటిలో తప్పుల్ని సరిచేసేందుకు జేసీ నుంచి తహసీల్దార్ల వరకు అధికారాలు ఇచ్చినా సరి చేయలేదు. తహసీల్దార్లు, ఆర్డీవోలు వంద శాతం, జేసీలు 5 శాతం చొప్పున పాసుపుస్తకాలను పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశించినా.. ఎక్కడా పరిశీలన చేయలేదు.

కరవు సీమలో స్ఫూర్తి కెరటాలు

☛ అన్ని రంగాల్లో దూసుకెళుతున్న బాలికలు

కర్నూలు విద్య, ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: తాళంటే.. తెలియదు. మూడు'ముళ్ల'తో ముడిపడుతున్న బంధం ఏమిటో అర్థం కాదు. ఏడుస్తూ.. ఏడడుగులు ఎందుకు వేస్తున్నారో మరి. చిన్నారి పెళ్లికూతుళ్లు ఎందరో చిక్కుల్లో చిక్కుకుంటున్నారు. 'నువ్వు సాధించగలవు' అన్న ఒక చిన్న మాట.. నీ వెంట నేనున్నాను అన్న ఓ ప్రోత్సాహం.. నిరుత్సాహపడకు గెలుపు నీదే అనే భరోసా.. కొండంత బలాన్నిస్తాయి. కళలున్నా.. కరవు కమ్మేస్తోంది. నైపుణ్యం ఉన్నా.. వెనుకబాటుతనం ముందుకు రానివ్వడం లేదు. సాధించాలని ఉన్నా.. ఆర్థిక ఆటంకాలు తప్పడం లేదు.

వయస్సు	వివాహాలు
16	680
17	850
18	1320

జిల్లాలో పశ్చిమ ప్రాంతమైన ఆదోని డివిజన్ కరవుకు చిరునామాగా కొనసాగుతోంది. ఆచారాలు, మూఢనమ్మకాల ముసుగులో బాలికల భవిష్యత్తును బందీ చేస్తున్నారు. ఆడ పిల్లలకు 15 ఏళ్లలోపు పెళ్లిళ్లు చేసి, బాధ్యతల భారం నెత్తిన మోపుతున్నారు. ఇలాంటి ప్రాంతం నుంచి వచ్చిన వారిలో కూడా కొందరు దేశం మొత్తం తమ వైపు తిరిగి చూసేలా చేసిన వారూ లేకపోలేదు. సాధించాలనే తపన.. కుటుంబ ప్రోత్సాహం.. నిత్య సాధనతో గెలుపు బావుటా ఎగరేశారు. నేడు బాలికల దినోత్సవం సందర్భంగా వారి స్ఫూర్తితో బాలికలు గెలుపు బాటలో పయనించాలని ఆశిద్దాం.

జట్టుకు నాయకత్వం వహిస్తూ..

ఆదోని పట్టణానికి చెందిన మహిళా క్రికెటర్ అంజలీ శర్వాణి అంతర్జాతీయ స్థాయి క్రికెట్‌లో రాణిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. ఎడమ చేతి వాటం, మీడియం పేస్ బౌలింగ్, బ్యాటింగ్‌తో ఆల్‌రౌండర్‌గా ఎదిగింది. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి పలు మ్యాచ్‌లు ఆడింది. గతేడాది కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని కొన్ని రోజులు క్రికెట్‌కు దూరంగా ఉంది. మూడు నెలల కిందట మళ్లీ బరిలో దిగి తన ఫిట్‌నెస్ నిరూపించుకొని.. ఇటీవల ఆంధ్రప్రదేశ్ మహిళా క్రికెట్ సారథిగా ఎంపికై తన సత్తా చాటింది.

పల్లె నుంచి ఎల్లలు దాటి

మద్దికెరకు చెందిన శివాని పల్లె నుంచి ఎల్లలు దాటి తన ప్రతిభను చాటింది. ఒక చేయి లేకపోయినా.. లక్ష్యం సాధించాలనే లక్ష్యంతో సాధన చేసింది. చదువుతో పాటు పారా అథ్లెటిక్స్ క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలు వంద మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్, జావెలిన్‌త్రో తదితర క్రీడల్లో విజయం సాధించి పతకాలు సొంతం చేసుకుంది. గత ఏడాది రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ బాల పురస్కార్ అవార్డు అందుకొని బాలికలకు ఆదర్శంగా నిలుస్తోంది.

కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలోని ఆదోని, ఆస్పరి, హోళగుంద, చిప్పగిరి, మంత్రాలయం, కోడుమూరు, ఆలూరు ప్రాంతాలతో పాటు కర్నూలు నగర శివారు ప్రాంతాల్లో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు ఐసీడీఎస్ అధికారులు గుర్తించారు. నంద్యాల జిల్లాలోని ఆత్మకూరు, చాగలమర్రి, కొలిమిగుండ్ల, అవుకు, సంజామల, రుద్రవరం, శిరువెళ్ల, వెలుగోడు ప్రాంతాల్లో జరుగుతున్నాయి. సామాజిక సమస్యలతో పాటు చదువులు దూరాభారం కావడం.. ఇలాంటి కారణాలతో 1,540 మంది, ఆర్థిక ఇబ్బందులతో 1,670 మంది అమ్మాయిల చదువును మధ్యలోనే మాన్పిస్తున్నారు.

● పత్తికొండ, ఆదోని డివిజన్ పరిధిలో గర్భం దాల్చిన వారిలో నిరక్షరాస్యులైన బాలికలే ఎక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గతేడాదిలో చిన్న వయసులోనే గర్భందాల్చిన వారిలో ఐదో తరగతి విద్యార్థినులు 23 శాతం, తొమ్మిదో తరగతి బాలికలు 14 శాతం, పదిలో అనుత్తీర్ణులు 18 శాతం మంది విద్యార్థినులు ఉన్నట్లు తెలుస్తోంది.

అమ్మాయిల చదువుకు ఊతం

● విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో ఎంతో మంది అమ్మాయిలు ఉత్తీర్ణత సాధించడంతో పాటు షైనింగ్ స్టార్లుగా నిలుస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 53 కేజీబీవీలు ఉండగా.. సుమారు 13 వేల మంది విద్యార్థినులు ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్నారు. అమ్మాయిల చదువును దృష్టిలో పెట్టుకొని కర్నూలు జిల్లాకు మరో 12 కేజీబీవీలు అదనంగా అవసరమని జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. ఇవి మంజూరైతే.. మరో 2,400 మంది విద్యార్థినులు చదువుకొనేందుకు అవకాశం ఉంటుంది. గతంలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఓర్వకల్లు, పంచలింగాల కేజీబీవీ విద్యార్థినులు షైనింగ్ స్టార్ పురస్కారాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అందుకున్నారు. ఇదే స్ఫూర్తితో ఈ ఏడాది పదో తరగతి విద్యార్థినులు సైతం కసరత్తు చేస్తున్నారు. స్వయం ఉపాధి పొందేలా బాలికలకు శిక్షణ కూడా ఇస్తున్నారు.

రబీ పంటలకు నీరివ్వలేమని ముందే ప్రకటించాం

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: కేసీ కాలువ కింద రబీ పంటలు సాగు చేయవద్దని రైతులకు ముందుగానే తెలియజేశామని నీటిపారుదలశాఖ కర్నూలు సర్కిల్ ఎస్ఈ బి.బాలచంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం పత్రికాప్రకటన విడుదల చేశారు. ముచ్చుమర్రి, మల్యాల పంప్‌హౌస్ నుంచి కేసీ కాలువకు నీటివిడుదల చేసేందుకు కేఆర్ఎంబీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని, శ్రీశైలం నుంచి నీటిని తీసుకోవడం సాంకేతికంగా, చట్టరీత్యా సాధ్యం కాదన్నారు. గతేడాది డిశంబరు 2వ తేదీన జరిగిన ఐఏబీ సమావేశంలో నీటి లభ్యతపై చర్చించామని, 2026 జనవరి 15వ తేదీ తర్వాత కేసీ కాలువ కింద రబీ పంటలు సాగు చేసేందుకు అవకాశం లేదని స్పష్టం చేశామన్నారు. ఖరీఫ్‌లో కేసీ కాలువ ద్వారా పూర్తిస్థాయి ఆయకట్టుకు నీటిని విడుదల చేశామని పేర్కొన్నారు. రబీసీజన్‌లో అకస్మాత్తుగా నీటిని నిలిపివేశారనే ప్రచారం వాస్తవం కాదని, ఐఏబీలో తీసుకున్న నిర్ణయం ప్రకారం అమలుచేస్తున్నామని ఎస్ఈ తెలిపారు.

■ కేసీ కెనాల్ రైతుల సమస్యలను సీఈ కబీర్ బాషా, ఎస్ఈ బాలచంద్రారెడ్డి, ఈఈ ప్రతాప్‌లు శుక్రవారం అమరావతిలో జలవనరుల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇంజినీరింగ్ చీఫ్ నరసింహమూర్తిలను కలిసి వివరించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మనోహర్ నాయుడు మంత్రి నిమ్మల రామానాయుడును కలిసి రైతులకు నీరందించి ఆదుకోవాలని కోరారు. ముచ్చుమర్రి, మల్యాల లిఫ్టుల ద్వారా నీరివ్వచ్చని తెలిపారు.

ఎస్సీ ఆదర్శ గ్రామాల పనులు వేగవంతం చేయాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా చేపడుతున్న ఎస్సీ ఆదర్శ గ్రామాల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. వసతి గృహాల్లో సదుపాయాల కల్పనపై కలెక్టరేట్‌లో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమశాఖల అధికారులు ప్రతి వారం వసతిగృహాలను సందర్శించి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. అన్ని సంక్షేమ వసతి గృహాల్లో నెలలోపు దోమ తెరలను ఏర్పాటు చేయాలన్నారు. గురుకులాల్లో వసతులు, తాగునీటి సౌకర్యాల మరమ్మతులకు సంబంధించినన అంచనాలు సిద్ధం చేసి ఇవ్వాలన్నారు. ఏవైనా సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ అధికారిణి రాధిక, బీసీ సంక్షేమాధికారిణి ప్రసూన, మైనార్టీ సంక్షేమాధికారిణి సబిహా పర్వీన్, గిరిజన సంక్షేమాధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు


ఆదోనిలో కేకు కోస్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడుకు కేకు తినిపిస్తున్న ఉమాపతినాయుడు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు మంత్రి నారా లోకేశ్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్సీ బి.టి.నాయుడు, తెదేపా ఆదోని బాధ్యుడు, మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షి నాయుడు, ఆదోని పరిశీలకుడు ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. ఆదోని పట్టణంలో తెదేపా యువ నాయకుడు మారుతినాయుడు ఆధ్వర్యంలో స్థానిక నిర్మల్ థియేటర్ ఆవరణలో నారా లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం 527 మంది తెదేపా నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేసి, తమ అభిమానం చాటుకున్నారు. ఏర్పాటు చేసిన 55 అడుగుల నారా లోకేశ్ కటౌట్‌కు డ్రోన్ కెమెరాల ద్వారా పాలాభిషేకం చేశారు.

ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని నంద్యాల జిల్లా తెదేపా అధ్యక్షురాలు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. కల్లూరు పట్టణం మాధవనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో శుక్రవారం రూ.16.83 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మామిడిలో సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

మామిడి రైతులకు సస్యరక్షణ పద్ధతులను వివరిస్తున్న శాస్త్రవేత్త డా.శ్రీనివాసరెడ్డి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: మామిడి కాయ పిందె దశలో ఉన్న సమయంలో మ్యాంగో కవర్లు తొడగడటం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను డా.వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ శాస్త్రవేత్త డా.శ్రీనివాసరెడ్డి వివరించారు. శుక్రవారం స్థానిక ఎ.క్యాంపులోని ఉద్యాన భవన్‌లో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మామిడి సాగులో మెలకువలు, యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మామిడిలో పూత దశలో పిచికారీ చేయాల్సిన పురుగుమందులు, తెగుళ్ల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను సమగ్రంగా వివరించారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి రాజా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులకు సంబంధించి హెక్టారుకు పది వేల కవర్లతో పాటు వాటి నిర్వహణకు సంబంధించి రూ.15 వేలు రాయితీ ఇస్తోందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కర్నూలు, కోడుమూరు ఉద్యాన అధికారులు, వివిధ మండలాల మామిడి రైతులు పాల్గొన్నారు.

బస్సు ప్రమాదంపై విచారణ సమావేశం

విచారణ బృందం అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డితో ఎస్పీ విక్రాంత్‌పాటిల్, శాంతకుమారి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: గతేడాది అక్టోబరు 24న నగరంలో జరిగిన బస్సు అగ్ని ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ బృందం అధ్యక్షుడిగా విశ్రాంత ఐఏఎస్, ఏఎస్‌సీఐ(అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా) డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, విశ్రాంత అడిషనల్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్ఏవీ ప్రసాద్, ఐదుగురు సభ్యుల బృందం శుక్రవారం ప్రభుత్వ అతిథి గృహంలో సమావేశమయ్యారు. ఈ బృందాన్ని కలెక్టర్ డా.ఎ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ కలిశారు. అనంతరం జిల్లా అధికారుల బృందం సమావేశమయ్యారు. కాలిపోయిన బస్సును పరిశీలించారు. వేరొక స్లీపర్ బస్సును తెప్పించి.. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వివరాలను నివేదిక రూపంలో తీసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ శాంతకుమారి, ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ తరుణ్‌కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి అవినాష్ జయసింహ, జీజీహెచ్ ప్రధాన పర్యవేక్షకుడు డా.సి.వెంకటేశ్వర్లు, కర్నూలు రవాణాధికారి ఎల్.భరత్‌చవాన్, డీఎస్పీ వెంకటరామయ్య, మోటర్ వాహన తనిఖీ అధికారులు కె.రవీంద్రకుమార్, మధుసూదన్, నాగరాజానాయక్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిపాలనా అనుభవం అభివృద్ధికి దోహదం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: డాక్టర్ సాయిసుధీర్ పరిపాలన అనుభవం రిజిస్ట్రార్‌గా ఎన్టీఆర్ విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టినరసమ్మ, ఆసుపత్రి పర్యవేక్షకుడు డా.వెంకటేశ్వర్లు అన్నారు. ఎన్టీఆర్ యూనివర్శిటీ రిజిస్ట్రార్‌గా నియమితులైన ఫోరెన్సిక్ హెచ్‌వోడి ప్రొఫెసర్ డా.సాయిసుధీర్‌కు వైద్యకళాశాలలో శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. చిన్నటేకూరు దుర్ఘటనలో డా.సాయిసుధీర్ ఆధ్వర్యంలో ఫోరెన్సిక్ విభాగం అందించిన సేవలు మరవలేనివన్నారు. ఎన్టీఆర్ యూనివర్శిటీ రిజిస్ట్రార్‌గా కర్నూలు వైద్యకళాశాల, సర్వజన వైద్యశాలల అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ప్రాంతీయ కంటి ఆసుపత్రి పర్యవేక్షకుడు డా.సత్యనారాయణరెడ్డి, స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డా.ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ డా.సింధియా శుభప్రద, డా.శ్రీరాములు, డా.శ్రీనివాసులు, డా.లక్ష్మీబాయి, డా.రామకృష్ణనాయక్, డా.రాజేష్, ఏపీజీడీఏ అధ్యక్షుడు డా.బ్రహ్మాజిమాష్టారు, తదితరులు పాల్గొన్నారు.

డా.సాయిసుధీర్‌ను సన్మానిస్తున్న వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టినరసమ్మ, పాల్గొన్న వివిధ విభాగాధిపతులు

ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ డా.ఎ.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఈ నెల 25వ తేదీన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.సిరి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో కలిసి ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. 'నా భారత దేశం, నా ఓటు' అనే థీమ్‌తో ఈసారి ఓటరు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సీనియర్ ఓటర్లు, కొత్త ఓటర్లను సన్మానిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా, ఎలాంటి ప్రలోభాలు, ఒత్తిళ్లకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇద్దరి ప్రాణం తీసిన వేగం

● మరో వ్యక్తికి తీవ్ర గాయాలు

చెట్టును ఢీకొని బోల్తాపడిన కారు

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: పెద్దకడబూరు మండలం హనుమాపురం గ్రామం వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఆదోని పట్టణానికి చెందిన నలుగురు కారులో ఎమ్మిగనూరు వైపు బయలుదేరారు. హనుమాపురం వద్దకు రాగానే కారు అదుపుతప్పి చెట్టును ఢీకొని బోల్తాపడింది. కారులో ఉన్న మున్నీ గాలిబ్(68) అక్కడికక్కడే మృతి చెందగా, కారు నడుపుతున్న షేక్ షాబీర్(30) తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మరో వ్యక్తి ఈలియాస్‌కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నాలుగో వ్యక్తి గౌస్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. వీరంతా నిత్యం ఎమ్మిగనూరు పట్టణం వద్ద ముగతిలో వేర్‌హౌస్ నుంచి పల్లెలకు చౌక బియ్యాన్ని లారీల ద్వారా సరఫరా చేయడానికి డ్రైవర్లుగా వెళ్తుంటారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం కారులో బయలుదేరారు. గమ్యస్థానానికి చేరుకునేలోగా ఈ ఘటన జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు.

నిరుపేద కుటుంబం

మున్నీ గాలిబ్ (పాత చిత్రం)

ఆదోని పట్టణానికి చెందిన మున్నీగాలిబ్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నిరుపేద కుటుంబం. సొంతిల్లు లేదు. ఇతనికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. పేదరికంతో ఓ కుమారుడిని బంధువులకు దత్తత ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అందరికీ పెళ్లిళ్లు చేశాడు. వయసు మీద పడినా పొట్ట కూటి కోసం బియ్యం సరఫరా లారీకి డ్రైవర్‌గా వెళ్తూ దుర్మరణం చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి.

ఒక్కగానొక్క కుమారుడు

షేక్ షాబీర్ (పాత చిత్రం)

కారు డ్రైవర్ షేక్‌షాబీర్ ఒక్కగానొక్క కుమారుడు. పెళ్లి కాలేదు. తండ్రి చౌక బియ్యం సరఫరా కాంట్రాక్టరు. డ్రైవర్లను వేర్‌హౌస్ వద్దకు కారులో తీసుకెళ్లే క్రమంలో ప్రమాదం జరిగింది. ఒక్కగానొక్క కుమారుడి మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలముకొన్నాయి.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం కర్నూలు నగరంలోని గుత్తి పెట్రోలు బంకు సమీపంలో సూర్యదేవాలయం వద్ద ఎన్‌హెచ్-44 సర్వీసు రోడ్డులో గురువారం అర్ధరాత్రి దాటిన సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో షేక్ హుస్సేన్ బాషా(41) అనే వ్యక్తి మృతి చెందగా... మరో వ్యక్తి గాయపడ్డాడు. నంద్యాల జిల్లా బేతంచెర్లకు చెందిన షేక్ హుస్సేన్ బాషా కర్నూలుకు మకాం మార్చారు. స్థానిక శరీన్‌నగర్‌లో నివాసముంటూ అదే కాలనీలో చిన్న హోటల్ నిర్వహిస్తున్నారు. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత దాదాపు ఒంటిగంట సమయంలో ఆయన తన స్నేహితుడు షేక్ అబ్దుల్లాతో కలిసి ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరారు. గుత్తి పెట్రోలు బంకు వద్ద వీరి వాహనాన్ని మరో ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో అదుపుతప్పి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. దీంతో వెంటనే వీరిద్దరినీ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే హుస్సేన్‌బాషా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కర్నూలు ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఘాట్ రోడ్డు ఘటనలో బాలిక దుర్మరణం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మిరప కోతలకు తల్లిదండ్రుల వెంట వెళ్లిన ఓ బాలిక రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. కోసిగి మండలం కామన్‌దొడ్డి, మూగుల్‌దొడ్డి ప్రాంతాలకు చెందిన వలస కూలీలు బొలెరో వాహనంలో అమరావతి సమీపంలో మిరప కోతలకు వెళ్తున్నారు. ఆత్మకూరు శివారులో ఎన్‌హెచ్-340 సీ హైవేపై దోర్నాల నుంచి కర్నూలు వైపు వెళ్తున్న టాటా కంటెయినర్ సిగ్నల్స్ గుర్తించలేక అటు వెళ్లాల్సిన లారీ ఇటు వైపునకు వచ్చి బొలెరోను ఢీ కొట్టింది. నగేష్, ఉరుకుందమ్మల కుమార్తె కీర్తి(11) మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన మారెమ్మ, హనుమంతులను కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

శ్రీ మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్, వనపర్తి

CMA No 8 of 2024

Between
బి.శ్రీనివాసులు గౌడు ..వాది
మరియు
బి.శివశంకర్ గౌడు మరియు ఇతరులు ..ప్రతివాది
To
3.Kanyakumari W/o Ramesh Goud D/o B.Ramulu Goud, Age: 41 Years, Occ: House Hold, R/o H.No 79/55, Kurnool Town and District, A.P.

ప్రతివాదులకు తెలియజేయునది ఏమనగా వాది అయిన బి.శ్రీనివాసులు గౌడు ద్వారా కొనసాగిస్తున్న పైదావా జిల్లా కోర్టులో మీపై CMA No. 8 /2024 Case దావా వేసినారు. ఈ దావాలో ప్రతివాదులు అయిన 3.Kanyakumari అట్టి దావా నోటీసు మీకు అనేక మార్లు కోర్టు ద్వారా పంపినను తామీలు కానందున ఈ పేపరు (ఈనాడు) ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా పై దావా తేది: 30.01.2026 నాడు మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా వేయబడి ఉన్నది. కావున మీరు పైన తెలిపిన కోర్టులో తేది: 30.01.2026 నాడు ఉదయం 10.30 నిమిషముల సమయంలో వ్యక్తిగతంగా గానీ లేదా ప్లీడర్ ద్వారా గానీ హాజరు అయి ఏమైన ఆక్షేపణలు ఉన్నా తెలియజేసుకోగలరు. లేనియెడల పై దావా మీకు పరోక్షంగా నిర్ణయించబడును.

కోర్టు వారి అనుమతితో...

T.SRINIVASA CHARY BSc., BL., N.RAMDHOOLI, K.YADAGIRI, G.YADAGIRI, Advocates
H.No. 11-86, Brahmin Street, Wanaparthy District, Telangana (TS)

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్‌ల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 90501 30793.

REAL ESTATE

మణికంఠ హోమ్స్ వారి లక్ష్మీగ్రీన్ వ్యాలీ పసుపుల గ్రామ పరిధిలో నూతన వెంచర్ నందు ప్లాట్లు & ఇండ్లు కట్టించి బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఇవ్వబడును. శ్రీరామ్:99853 43829.

JOBS

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆదోని

•ఆదోని •ఆలూరు •పత్తికొండ

వైభవంగా బగళాంబేశ్వరి రథోత్సవం

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామంలో శుక్రవారం సాయంత్రం బగళాంబేశ్వరి దేవి రథోత్సవం వైభవంగా జరిగింది. బీరప్ప డోళ్లు, డప్పుల వాయిద్యాల నడుమ భక్తులు ముందుకు సాగారు. రథోత్సవం గ్రామ వీధుల్లో సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఇస్వీ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే ఫిర్యాదు చేయండి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: విద్యార్థినులతో ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడినా.. వేధించినా వెంటనే పోలీసులను సంప్రదించాలని శక్తి బృందం సీఐ సోనక్క తెలిపారు. పట్టణంలోని కస్తూర్బా విద్యాలయంలో శుక్రవారం విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో శక్తి బృందం సభ్యులు బాలభాస్కర్, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ?: వెల్దుర్తి అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో వీధి దీపాలు లేవు. రాత్రిపూట ఇబ్బందులు పడుతున్నాం. – మధు, వెల్దుర్తి.
✔: వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. – లక్ష్మీనాథ్, పంచాయతీ ఈవో

తుగ్గలి, న్యూస్‌టుడే: ?: గిరిగెట్ల గ్రామం నుంచి పగిడిరాయికి వెళ్లే దారిలో లింగాలవాగుపై ఉన్న వంతెన దెబ్బతిని నెలలు గడుస్తోంది. మరమ్మతులు చేపట్టాలి. – రంగన్న, పగిడిరాయి గ్రామం. ✔: కొత్త వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. – సునీల్, జేఈ రహదారులు భవనాలు శాఖ, తుగ్గలి

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణం సట్టాబజారులోని శంభులింగేశ్వరస్వామి ఆలయం ముందు భాగంలో బారికేడ్ విరిగి, ఇనుప ముక్క రహదారిలో ప్రమాదకరంగా మారింది. ప్రమాదాల బారిన పడుతున్నారు. – మల్లి, ఆదోని ✔: ఆ ప్రాంతంలో పర్యటించి, సమస్యను పరిష్కరిస్తాం. – కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలో భావాజీ మఠం ప్రాంతంలో ఇంటి సంఖ్య 2-122-1 ఎస్‌బీఐ కాలనీ-1 ప్రాంతం ఇంటికి విద్యుత్తు సర్వీసు సంబంధించిన పేరు సరిచేయడం లేదు. – దేశాయి చక్రవర్తి, ఆదోని ✔: దరఖాస్తు పత్రాలు పరిశీలించి, సమస్య పరిష్కరిస్తాం. – పురుషోత్తం, ఏడీఈ, ఆదోని విద్యుత్ విభాగం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: దూదేకొండ పశువైద్య కేంద్రంలో సిబ్బంది సక్రమంగా రాకపోవటంతో పశువైద్యం కోసం వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. – వలి, దూదేకొండ
✔: ప్రస్తుతం గ్రామాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. అక్కడికి వెళ్తుంటారు. వైద్య కేంద్రాలకు వెళ్లేలా ఆదేశాలిస్తాం. – స్వర్ణలత, మండల పశువైద్యాధికారిణి

బ్యాడిగికి తరలుతున్న మిరప...

కర్నూలు జిల్లాలో నీటి వసతి కింద బ్యాడిగి, డబ్బీ రకం మిరపను రైతులు సాగు చేశారు. బ్యాడిగి మార్కెట్‌లో మంచి ధర పలుకుతుంది. దీంతో వచ్చిన దిగుబడిని విక్రయించేందుకు అన్నదాతలు వాహనాల్లో పంట దిగుబడి తీసుకెళ్తున్నారు. హాలహర్విలో భోజనం చేసేందుకు వాహనాలు వరుసలో నిలిచాయి. ఈ నెల 19న కింటాలు ధర రూ.60 వేల నుంచి రూ.65 వేల వరకు పలికింది. మిరప రకాన్ని బట్టి రూ.20 వేల నుంచి రూ.45 వేలు వరకు పలుకుతుండటంతో.. వచ్చిన దిగుబడిని వచ్చినట్లు విక్రయించేందుకు కర్షకులు బ్యాడిగి బాట పడుతున్నారు. ఈ ఏడాది పంట సాగు తగ్గడంతో ఈ సారి ధర పెరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

బాలికలు.. గెలుపు మాలికలు

■ వివిధ విభాగాల్లో రాణిస్తున్న విద్యార్థినులు
■ నేడు బాలికా దినోత్సవం

ఆదోని క్రీడలు, వెల్దుర్తి, హొళగుంద, న్యూస్‌టుడే: మైదానంలో అడుగు పెడితే.. పతకాలు వచ్చిపడాల్సిందే. నిత్య సాధనతో మెలకువలు అందిపుచ్చుకుంటున్నారు. పోటీలో తమ వ్యూహాలతో ప్రత్యర్థులను హడలెత్తిస్తున్నారు. కేవలం క్రీడల్లోనే కాదు.. చదువులోనూ ముందుంటున్నారు. విజ్ఞానంతో వెలుగొందుతున్నారు. చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లో రాణిస్తున్న బాలికల విజయగాథ తెలుసుకుందామా.

ఫలితం త్రీడీలో కనిపించేలా..

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో మండల స్థాయిలో ఉత్తమంగా రాణించి, జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వెల్దుర్తి ఏపీఎస్‌డబ్ల్యూఆర్ ఎస్‌కు చెందిన ఎస్. రెహానా (తొమ్మిదో తరగతి), భార్గవి (ఏడో తరగతి) త్రీడీ సేఫ్ అండ్ ఫైర్ అప్లికేషన్స్‌ను రూపొందించారు. త్రీడీ ఆకారంతో తయారైన వస్తువులను సులువుగా అర్థం చేసుకోవచ్చు. యంత్రాలు, భవనాల రూపకల్పనలో ఇది ఉపయోగపడుతుంది. విద్యార్థులు తమ నైపుణ్యం పెంచుకునేందుకు త్రీడీ ఆకారాలు ఉపయుక్తంగా ఉంటాయి. ఏదైనా అంశాన్ని సులువుగా అర్థం చేసుకునేందుకు దీనిని సద్వినియోగం చేసుకోవచ్చు.

ప్రత్యర్థులకు చుక్కలు చూపుతూ..

ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామానికి చెందిన తిమ్మయ్య దంపతుల కుమార్తె వి.శ్రీలత పెద్దతుంబళంలోని నేషనల్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. ఆటలపై ఆసక్తితో ఖోఖోలో రోజూ సాధన చేస్తోంది. దూసుకుపోతూ.. ప్రత్యర్థులకు చుక్కలు చూపుతూ.. పాయింట్లు సాధిస్తూ జట్టు విజయానికి బాటలు వేస్తోంది. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-14 ఖోఖో పోటీల్లో పాల్గొని విజయం సాధించి పతకం సొంతం చేసుకుంది. భవిష్యత్తులో పలు విభాగాల పోటీల్లో పాల్గొని ప్రత్యేకత చాటుతానని ధీమా వ్యక్తం చేస్తోంది. కష్టపడి చదివి ప్రభుత్వ శాఖలో ఉద్యోగం సాధిస్తానంటోంది క్రీడాకారిణి శ్రీలత.

జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటా

హొళగుందకు చెందిన సి.భూమిక పదో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు వ్యవసాయం, కూలి పనులు చేస్తూ.. జీవనం సాగిస్తున్నారు. భూమిక చదువుతో పాటు కబడ్డీలోనూ రాణిస్తోంది. ఆరో తరగతి నుంచి క్రీడలో మెలకువలు నేర్చుకుంటోంది. రైట్ కార్నర్‌లో పట్టు వదలకుండా ప్రత్యర్థులను కట్టిపడేస్తుంది. ఉత్తమంగా రాణించినందుకు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో కర్నూలు జిల్లా తరఫున నాయకత్వం వహించింది. అక్కడా రాణించి జాతీయ స్థాయికి ఎంపికైంది. ప్రస్తుతం మహారాష్ట్రలో నిర్వహిస్తున్న పోటీలకు వెళ్లింది. జాతీయ స్థాయిలో రాణించి ఉత్తమ క్రీడాకారిణిగా గుర్తింపు తెచ్చుకుంటానంటోంది భూమిక.

జిల్లా సాధనకు ప్రజలంతా కలిసిరావాలి

☛ ఆదోని డివిజన్ బంద్ నేడు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం శనివారం ఆదోని నియోజకవర్గ పరిధిలోని ఆదోని, పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల సంపూర్ణ బంద్ కార్యక్రమాన్ని ప్రజలంతా కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడ, అశోకానందరెడ్డి, దస్తగిరినాయుడు, లలితమ్మ, సుజ్ఞానమ్మ, కోదండ తదితరులు పిలుపునిచ్చారు. ఆదోని పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆదోని డివిజన్ బంద్‌కు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పెద్దఎత్తున మద్దతు తెలిపి విజయవంతం చేయాలన్నారు. రిలే నిరాహారదీక్షలు శుక్రవారం 69వ రోజుకు చేరాయి. దీక్షలో దస్తావేజు లేఖరులు కె.ఎం.శివశంకరయ్య, నాగరాజు, ప్రతాప్‌రెడ్డి, కె.ఎం.మల్లికార్జున, రవి శంకర్‌ప్రసాద్, సత్యనారాయణ, మోహన్‌బాబు, రాజేశ్, రవి, అనిల్‌కుమార్ తదితరులు దీక్షలో కూర్చొని తమ మద్దతు తెలిపారు.

ఆదోనిలో రిలే నిరాహారదీక్షలో దస్తావేజు లేఖరులు

ఐదు నియోజకవర్గాల ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఐదు నియోజకవర్గాల ప్రజల ఆకాంక్షను పరిగణలోకి తీసుకుని ఆదోని జిల్లాగా ప్రకటించాలని ముస్లిం మైనారిటీ సంఘం నాయకులు దాదా కలందర్, మహమ్మద్, షేక్ అహమ్మద్ కోరారు. ఆలూరులో చేపట్టిన దీక్షలు శుక్రవారం నాటికి 43వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఐకాస నాయకులు ఎల్లప్ప, పూలరామాంజినేయులు, చంద్రకాంత్‌రెడ్డి, ముస్లిం మైనారిటీ సంఘం సభ్యులు రజాక్, షేక్షావలి, దద్దు, షాషావలి, మున్నా, జానీ, రఫిక్, అహద్, కోఆప్షన్ సభ్యుడు బాషా, ముజాహిద్, సలాం తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ముస్లిం మైనారిటీ సంఘం నేతలు

మూడో సారి బడ్జెట్ సమావేశం వాయిదా

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పురపాలక సంఘం బడ్జెట్ సమావేశం మూడో సారి వాయిదా పడింది. ఛైర్‌పర్సన్ లోకేశ్వరి అధ్యక్షతన శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. 22వ తేదీ రాత్రి 10.20 నిమిషాలకు పురపాలక మీడియా గ్రూప్‌లో బడ్జెట్‌తో పాటు సాధారణ సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఎప్పటిలాగే బడ్జెట్‌పై చర్చ ఆరంభించకుండా, సాధారణ సమావేశంతో పాటు ఇతర అంశాలను వైకాపా సభ్యులు సభలో లేవనెత్తారు. దీంతో ఎమ్మెల్యే పీవీ.నాయుడు జోక్యం చేసుకుని.. ప్రజలంతా చూస్తున్నారు, బడ్జెట్ ప్రారంభించాలని కోరారు. సిబ్బంది అంశం చర్చకు వచ్చిందని, మధ్య మధ్యలో సభ్యులు అనుమానాలు, ప్రశ్నలు లేవనెత్తి, సవివరంగా వివరించాలని అధికారులను పట్టుబడుతూ వచ్చారు. బడ్జెట్‌పై సవరణలు కోరుతున్నామని, అందుకు సమయం కావాలని, సభ వాయిదా వేయాలని ఛైర్‌పర్సన్‌కు సూచించడంతో.. సభను వాయిదా వేసి వెళ్లిపోయారు. వైస్ ఛైర్మన్ మహ్మద్‌గౌస్, సహాయ కమిషనర్ నాసీర్‌హుస్సేన్, ఎంఈ సత్యనారాయణ, ప్రజారోగ్యాధికారి డా. సందీప్, డీఈలు, ఏఈలు, విభాగాధికారులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోండి

ఆస్పరి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దారు రామేశ్వరరెడ్డి, ఎంపీడీవో గీతావాణి పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం 16వ జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. జిల్లా పరిషత్తు పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సిబ్బంది భీమేష్, రంగన్న, రామాంజనేయులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

చిప్పగిరి: ర్యాలీలో పాల్గొన్న తహసీల్దారు, తదితరులు

చిప్పగిరి, న్యూస్‌టుడే: చిప్పగిరి అంబేడ్కర్ కూడలిలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు ఇజాజ్ అహమ్మద్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లతీఫ్, వీఆర్వోలు గోవిందప్ప, మల్లికార్జున, వీఆర్ఏలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశు వ్యాధులపై అవగాహన అవసరం

జిల్లడబుడకల (దేవనకొండ) న్యూస్‌టుడే: పశువులకు వచ్చే వ్యాధులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బొజ్జమ్మ పేర్కొన్నారు. మండలంలోని జిల్లడబుడకల గ్రామంలో శుక్రవారం పశు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ శిబిరాల కరపత్రాలను వైద్యులతో కలిసి ఆమె విడుదల చేశారు. పశు వైద్యులు పశువులకు చికిత్స చేసి, మందులను పంపిణీ చేశారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న బొజ్జమ్మ

ఘనంగా సుభాష్‌చంద్రబోస్ జయంతి

దేవనకొండ, న్యూస్‌టుడే: బ్రిటిష్ పాలనలో దేశ ప్రజలను స్వాతంత్ర్యం వైపు నడిపిన మేధావి నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అని వక్తలు కొనియాడారు. దేవనకొండలోని గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం నేతాజీ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఉచ్చీరప్ప, రఘునాథ్, విశ్రాంత ఆర్మీ జవాన్ రామాంజినేయులు, ఏఈవో హనుమన్న, భీమేశ్, నాగరాజు, మల్లికార్జున, ఇనూస్, రవీంద్ర, హరి, మల్లి తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్థులు

సంక్షిప్త సమాచారం

హొళగుంద, న్యూస్‌టుడే: ఏటా నిర్వహించే సిద్ధేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలకు ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు రాజపంపన గౌడ, శివశంకర గౌడ, అమర గౌడ, సిద్ధార్థ్ గౌడ కంకణ ధారణతో శుక్రవారం అంకురార్పణ చేశారు. అనంతరం ఆలయంలో సిద్ధప్ప, సిద్ధమ్మలకు నిశ్చితార్థం నిర్వహించారు.

హొళగుంద, న్యూస్‌టుడే: సిద్ధేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం అభిమన్యు కాళగ కన్నడ బయలు నాటకం కరపత్రాలు గ్రామపెద్దలు విడుదల చేశారు. ఈనెల 28న అభిమన్యు కాళగ కన్నడ బయలు నాటకం, 29న కూడిబాళిదరె స్వర్గసుఖ అనే కన్నడ సామాజిక నాటకం ఉంటుందని కళాకారులు తెలిపారు.

ఆస్పరి, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎస్టీయూ జిల్లా ఆసోసియేటివ్ ప్రెసిడెంట్ నాగేంద్రప్ప, జిల్లా నాయకులు శ్రీనివాసులు, జ్యోతిమూర్తి పేర్కొన్నారు. ఆస్పరి, హలిగేర, జోహరాపురం గ్రామాల్లోని జిల్లా పరిషత్తు పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు వారు ఉచితంగా అభ్యసన సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఉరుకుంద, రామాంజనేయులు, లక్ష్మీపతి, నరసింహులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద, న్యూస్‌టుడే: చదువుకుంటు మంచి భవిష్యత్తు ఉంటుందని ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, శివప్రసాద్‌నాయక్, ఎంవీ పౌండేషన్ మండల కో ఆర్డినేటర్ సేవానాయక్ పేర్కొన్నారు. సమ్మతగేరి గ్రామంలో శుక్రవారం పిల్లలను అన్ని పనుల నుంచి విముక్తి చేద్దాం.. విద్యా హక్కును రక్షిద్దామని ప్రజలకు అవగాహన కల్పించారు.

హొళగుంద, న్యూస్‌టుడే: రబీలో జొన్న, మొక్కజొన్న, వరి, శనగ, వేరుసెనగ పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈనెల 31 లోపు ఈ-క్రాప్ పంట నమోదు చేయించుకోవాలని ఏడీఏ చెంగలరాయడు, ఏవో ఆనంద్ లోక్‌దళ్ సూచించారు. మార్లమడికి రైతుసేవా కేంద్రాన్ని శుక్రవారం వారు తనిఖీ చేశారు.

పల్లె కబుర్లు

మిటేతండా(తుగ్గలి): మిటేతండా గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి రాజమణి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పీడీవోగా ఎంపికైనట్లు ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి తెలిపారు.

చెన్నంపల్లి(తుగ్గలి), న్యూస్‌టుడే: చెన్నంపల్లి గ్రామంలో శవాసప్ప స్వామి ఉరుసు శుక్రవారం గంధంతో ప్రారంభమైనట్లు నిర్వాహకులు ఉసేన్‌పీరా, లక్ష్మన్న, రంజాన్, అక్బర్‌వలి తెలిపారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి గ్రామంలో గ్రామసభలను నిర్వహిస్తున్నామని ఇన్‌ఛార్జీ తహసీల్దార్ గురుస్వామిరెడ్డి అన్నారు. మిగులు భూములు, రెండు కోట్ల ఖాతా కలిగిన రైతులు వారి ఆధారాలను అందిస్తే ఆన్‌లైన్‌లో పేర్లను నమోదు చేస్తామన్నారు.

పెండ్లిమానుతండా(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: పశు ఆరోగ్య శిబిరాల నిర్వహణలో భాగంగా పెండ్లిమానుతండాలో శుక్రవారం నట్టల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, జీవాలకు టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారిణి స్వర్ణలత తెలిపారు.

ఆదోని జీవనజ్యోతి ఆశ్రమంలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న కురువ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ దేవేంద్రప్ప తదితరులు

దేవనకొండ: నెల్లిబండలో కేక్ కోస్తున్న మాజీ సర్పంచి మల్లికార్జునగౌడు, గ్రామస్థులు

ఆస్పరి: గాంధీపార్కులో కేక్ కోస్తున్న తెదేపా నాయకులు

పత్తికొండ తెదేపా కార్యాలయం వద్ద కేకు కోస్తున్న నాయకులు

యువత అభివృద్ధే ధ్యేయంగా లోకేశ్ అడుగులు

ఆలూరులో కేక్ కోస్తున్న తెదేపా ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్, తెదేపా నాయకులు

యువత అభివృద్ధే ధ్యేయంగా మంత్రి నారా లోకేశ్ ముందుకు సాగటం అభినందనీయమని తెదేపా నాయకులు అన్నారు. లోకేశ్ జన్మదినం సందర్భంగా ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి, ఆస్పత్రులు, వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. కేకులు కోసి సంబరాలు చేసుకున్నారు. – న్యూస్‌టుడే, బృందం

వెల్దుర్తిలో కేకును కట్ చేస్తున్న తెదేపా నాయకులు

వెల్దుర్తి: బొమ్మిరెడ్డిపల్లి భీమలింగేశ్వరస్వామి ఆలయంలో విద్యార్థుల పూజలు

ఆదోని పట్టణం తిరుమలనగర్‌లోని శృంగేరి శారదా అమ్మవారి సన్నిధిలో

ఆదోనిలో పూజలు అందుకున్న సరస్వతిదేవి

అక్షరాభ్యాసం.. విజ్ఞాన వసంతం

వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతిమాత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు చిన్నారుల చేత అక్షరభాస్యం చేయించారు. ప్రత్యేక పూజలు చేసి చిన్నారుల చేత అక్షరాలు రాయించారు. – న్యూస్‌టుడే, బృందం

ఆలూరు గ్రామీణం: ప్రభుత్వ ఉన్నత పాఠశాల సరస్వతిదేవికి పూజలు చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

భక్తిశ్రద్ధలతో కలశ ప్రతిష్ఠ

హోసూరు(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: హోసూరులో వెలసిన భద్రకాళీ వీరభద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ ధర్మకర్త నాగేంద్ర ఆధ్వర్యంలో కలశ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఆలయం నుంచి స్వామివారి కాంస్య విగ్రహాలను మేళతాళాలతో ఊరేగింపుగా తెచ్చి, తేరు వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం కలశాన్ని తేరుపై ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు పూజలు చేశారు.

అతివల సంరక్షణ.. పోలీసు బాధ్యత

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: మహిళల సంరక్షణకు పోలీసు శాఖ నిరంతరం అండగా ఉంటోందని.. ఎవరైనా ఆపదలో ఉంటే పోలీసులకు ఫోన్ చేస్తే వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని భద్రత కల్పిస్తామని ఆదోని డీఎస్పీ మర్రిపాటి హేమలత అన్నారు. ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామంలో శుక్రవారం రాత్రి పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. రహదారి భద్రత, శక్తి యాప్ తదితర అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాలుకా సీఐ నల్లప్ప, పెద్దతుంబళం ఎస్సై విద్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతే ప్రభుత్వ లక్ష్యం

దేవనకొండ, న్యూస్‌టుడే: మహిళల భద్రతే ప్రభుత్వ లక్ష్యమని సీఐ వేణుగోపాల్ పేర్కొన్నారు. మండలంలోని వెలమకూరు గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామస్థులతో మాట్లాడుతున్న సీఐ వేణుగోపాల్

మేజర్ పంచాయతీలో సమస్యల పరిష్కారానికి కృషి

☛ ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో వాక్‌విత్ మద్దికెర ఎంపీడీవో

మద్దికెర, పత్తికొండ, న్యూస్‌టుడే: మద్దికెర మేజరు పంచాయతీ పరిధిలో పలు చోట్ల నెలకొన్న సమస్యలు గుర్తించామని, వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని ఎంపీడీవో కొండయ్య, డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ పేర్కొన్నారు. ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో వాక్ విత్ ఎంపీడీవో కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని వీధులు, పాఠశాలల్లో పర్యటించి పలు సమస్యలను వారు గుర్తించారు. వాటి పరిష్కారానికి అవసరమైన నిధులు సమకూర్చుకొని పనులు చేపట్టేలా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. వీటిలో కొన్ని నీతి ఆయోగ్ ద్వారా మండలానికి సమకూరే రూ.కోటి నిధులతో పరిష్కరించేలా ఇప్పటికే ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.

మద్దికెరలోని బాలుర ఉన్నత పాఠశాల పరిసరాలు పరిశీలిస్తున్న ఎంపీడీవో కొండయ్య, డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్

? స్థానిక పాఠశాలలో నీరందించే కుళాయి పైపుల్లో వేర్లు కూరుకుపోయి, నీటి సరఫరాకు ఆటంకంగా మారాయి. – వంట నిర్వాహకులు
సమాధానం: పంచాయతీ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం.

? మద్దికెరలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంటు గత ఐదేళ్లుగా నిరుపయోగంగా ఉంది. త్రీఫేస్ విద్యుత్తు సరఫరా లేకపోవడంతో మూలన పడిందని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు వివరించారు. సమాధానం: సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

? పెద్ద మసీదు వీధిలోని సిమెంటు రహదారి పూర్తిగా దెబ్బతింది. రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాం. – స్థానికులు
సమాధానం: మండల పరిషత్తు నిధులు సమకూరితే కొత్తగా సీసీ రహదారి నిర్మాణం చేపడతాం.

? మద్దికెర ఓవర్‌హెడ్ ట్యాంకుల నుంచి ప్రధాన రహదారి వెంట పలు చోట్ల కుళాయిల ఏర్పాటు కోసం గుంతలు తవ్వి, అలాగే వదిలేశారు. వాటిని పూడ్చాలి. – స్థానికులు
సమాధానం: మరమ్మతులు చేపట్టేలా పంచాయతీ అధికారులను ఆదేశిస్తాం.

? మద్దికెర మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని ఆయా శాఖల కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అవసరమైన మరుగుదొడ్లు లేవు. ఈ ప్రాంతంలో వాటిని నిర్మించాలి. – రామచంద్రయ్య
సమాధానం: ఈ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు.

? మద్దికెర బాలుర ఉన్నత పాఠశాల పక్కనే ఉన్న రామనగర్ కాలనీ నుంచి మురుగు వస్తోందని, దాన్ని దారి మళ్లించేలా చర్యలు చేపట్టాలి. – ఉపాధ్యాయులు
సమాధానం: కాలనీవాసులు, పంచాయతీ సిబ్బందితో చర్చించి పరిష్కరిస్తాం.

? రామనగర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరింది. గదుల్లో పందికొక్కులు మొత్తం మట్టిని తవ్వేశాయి. – రామాంజనమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త
సమాధానం: మండల పరిషత్తు నిధులతో పనులు చేపట్టేలా చూస్తాం.

? మద్దికెర పంచాయతీలోని మాల వీధిలో మురుగు పారేందుకు అవసరమైన కాల్వలు లేవు. మురుగు రహదారిపైకి చేరుతోంది. – కాలనీవాసులు
సమాధానం: మండల సమావేశంలో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటాం.

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు

గాంధీ సర్కిల్ వద్ద మురుగు కాల్వలను పరిశీలిస్తున్న కమిషనర్

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మురుగు కాల్వలు, రోడ్లు శుభ్రం చేయాలని ఎక్కడైనా చెత్త కనిపించినా సహించేది లేదని పురపాలక కమిషనర్ గంగిరెడ్డి అన్నారు. పట్టణంలో గాంధీనగర్, గాంధీ సర్కిల్, తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ కాల్వలో పూడిక తొలగించాలని ఆదేశించారు. ఇంటింటికి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుద్ధ్య మెరుగు కోసం ప్రత్యేకంగా అవగాహన సదస్సులను త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

వల్లెలాంబకు ప్రత్యేక పూజలు

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: వసంత పంచమి పురస్కరించుకుని పట్టణంలో హంద్రీ నది ఒడ్డున వెలసిన వల్లెలాంబ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి శుక్రవారం కుంకుమార్చన, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. వివిధ పుష్పాలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం కొంతమంది పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

కోసిగి, న్యూస్‌టుడే: ?: కోసిగి మండలంలోని సాయిబాబా కాలనీలో కొన్ని నెలల క్రితం పైప్‌లైన్ ఏర్పాటు చేసినా కుళాయిలకు నీరు అందజేయలేదు. **- నాగరాజు, స్థానికుడు** ✓: ట్యాంకు పనులు పూర్తి చేసి తాగునీరు అందజేస్తాం. **- తిమ్మారాజు, ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈ**

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: క్రాంతినగర్ కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. బోరుతో నీటితో తోడుకోవాల్సి వస్తోంది. **- నాగరాజు,కాలనీవాసి** ✓: నీటి సమస్యను తీరుస్తాం. **-గంగిరెడ్డి, పురపాలక కమిషనర్**

సస్యరక్షణతో మిరప సాగులో లాభాలు

మిరప పంటను పరిశీలిస్తున్న సీనియర్ శాస్త్రవేత్త డా.శ్రీనివాసరెడ్డి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మిరప సాగులో మీటర్రీజిమ్, వెర్టిసిల్లయం తదితర శిలీంద్రం వాడకం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గి.. దిగుబడులు పెరిగే అవకాశాలున్నాయని ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం తిరుపతి సీనియర్ శాస్త్రవేత్త డా.శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉద్యానశాఖ అధికారి రాజాకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం కులుమాల గ్రామంలో రైతు శ్రీనివాస రెడ్డి సాగు చేసిన మిరప పంటను వారు పరిశీలించారు. ఉల్లి సాగులో ఎత్తు మడులు డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులు పాటించి నాణ్యమైన అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఉద్యాన అధికారి శ్రీవాణి, వ్యవసాయశాఖ సిబ్బంది ప్రకాష్, జగదీష్, నల్లారెడ్డిస్వామి, రైతు ఉత్పత్తిదారుల సంఘం ఛైర్మన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

నందవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ రేషన్ డీలర్లు ప్రజలకు సక్రమంగా బియ్యాన్ని పంపిణీ చేయాలని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు అందరికి రేషన్ బియ్యం పంపిణీ చేయాలన్నారు. కార్డుదారులు మూడు నెలలు బియ్యం తీసుకోకపోతే కార్డు తొలగిస్తారని తెలియజేశారు. వలస వెళ్లిన ప్రజలు రాష్ట్రంలో ఏ రేషన్ దుకాణం దగ్గరైనా తీసుకోవచ్చని తెలిపారు. తక్కువ తూకాలు వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

బాలికలు.. లక్ష్య సాధకులు

■ క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థినులు

ఎమ్మిగనూరు, కోడుమూరు, మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), న్యూస్‌టుడే: బాలికలు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు. నిత్యం సాధన చేసి పట్టుదలతో పతకాలు సాధిస్తున్నారు. కఠోర శ్రమతో రాష్ట్ర స్థాయికి చేరుకున్నారు. మారుమూల ప్రాంతాలకు చెందిన విద్యార్థినులు డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించి అబ్బుర పరిచారు. బాలికా దినోత్సవం సందర్భంగా విద్యార్థినుల విజయాలపై ప్రత్యేక కథనం.

వాక్‌రేస్‌లో నిరంతర సాధన

భాగ్యమ్మ, 8వ తరగతి, ఎమ్మిగనూరు

వాక్ రేస్ అంటే ఇష్టం. మాచాని సోమప్ప బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 తరగతి చదువుతున్నా. అమ్మ నాన్నలు రంగమ్మ, భీమన్న కూలీ పనులు చేస్తున్నారు. ఐదు నెలలుగా సాధన చేస్తున్నా. రోజూ ఉదయం, సాయంత్రం రెండు గంటల పాటు శిక్షణ తీసుకున్నా. పరుగు పందెం మాదిరిగా ఉండడంతో కఠోర సాధన చేశా. ఆదోని డివిజన్ పరిధిలో విద్యానగర్‌లో జరిగిన పోటీల్లో 800 మీటర్ల వాక్ రేస్‌లో ప్రథమ స్థానంలో నిలిచా. కర్నూలులో జిల్లా స్థాయిలో రెండో స్థానంలో నిలవడంతో రాష్ట్రస్థాయికి ఎంపికచేశారు. గుంటూరు జిల్లా వినుకొండలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో నాల్గో స్థానంలో నిలిచాను. జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విజయం సాధించేందుకు నిరంతరం సాధన చేస్తున్నా.

సాఫ్ట్‌బాల్ క్రీడల్లో ప్రతిభ

చాకలి గీతమ్మ (9వ తరగతి), అఖిల (8వ తరగతి)

కౌతాళం మండలం ఉరుకుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నాం. అండర 17, 14 విభాగాల్లో సాఫ్ట్‌బాల్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాం. రాష్ట్ర వ్యాప్త పోటీలను అహోబిలంలో నిర్వహించారు. అందులో ప్రతిభ చూపి పతకాలు సాధించాం. రోజూ రెండు గంటల పాటు సాఫ్ట్‌బాల్ క్రీడల్లో సాధన చేస్తున్నాం. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో క్రీడల్లో రాణిస్తున్నాం. మండలం, నియోజకవర్గం, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాం. భవిష్యత్తులోనూ జాతీయ స్థాయిలో రాణించేందుకు నిత్యం సాధన చేస్తున్నాం.

పోలీసు కావాలన్నదే లక్ష్యం

స్వరూపారాణి, గూడూరు

కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని గూడూరు కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నా. పీఈటీ నజీమా సహకారంలో గతేడాది జూడోలో శిక్షణ తీసుకున్నా. 2025 డిసెంబరులో కర్నూలు పట్టణంలోని డా. కేవీ సుబ్బారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన స్టేట్ మీట్‌లో పాఠశాల తరఫున పాల్గొన్నా. ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకం సాధించాను. జూడోతో పాటు వెయిట్ లిఫ్టింగ్‌లోనూ సాధన చేస్తున్నా. భవిష్యత్తులో బంగారు పతకం సాధించి పోలీసు ఉద్యోగంలో స్థిరపడాలనే లక్ష్యం.

ఎమ్మిగనూరు బంద్‌కు సహకరించండి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా కేంద్రం కోసం ఈనెల 24న చేపట్టిన ఎమ్మిగనూరు బంద్‌కు అందరూ సహకరించాలని ప్రజాసంఘాల జేఏసీ నాయకులు గణేష్ పిలుపునిచ్చారు. పట్టణంలో వైఎస్సార్ కూడలిలో శుక్రవారం రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. నాయకులు సత్యనారాయణరెడ్డి, ఉసేని, శేఖర్, ఉదయ్, నాగరాజు, ఆఫ్రిన్, రఘు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కోసిగి, న్యూస్‌టుడే: ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని ఈనెల 24వ తేదీన నిర్వహించే బంద్‌ను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు ఈరేష్, కోసిగయ్యలు అన్నారు. బంద్‌కు సహకరించాలని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు కరపత్రాలు అందజేశారు. నాయకులు మల్లికార్జున, రవి, కుమార్, ఈరన్న, పృథ్వి, అఖిల్ పాల్గొన్నారు.

సరస్వతి దేవీ అలంకరణలో గాయత్రీదేవి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని గాయత్రీ దేవాలయంలో శ్యామల నవరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం సరస్వతి దేవీ అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు.

మండల సమావేశంలో వెల్లువెత్తిన సమస్యలు

మాట్లాడుతున్న ఎంపీపీ అమరేష్

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: గ్రామాల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఎంపీపీ అమరేష్ పేర్కొన్నారు. కౌతాళంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో సమస్యలు వెల్లువెత్తాయి. బాపురం గ్రామంలో ఐఆర్వాలు ప్రదేశంలో తాగునీటి పైపు లీకయిందని దానిని ఎవరూ పట్టించుకోవడం లేదని ఎంపీటీసీ జయపాల్ అన్నారు. కుంటన హాల్, కౌతాళం గ్రామంలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ భవనాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రాజనగర్ ఎస్ఎస్ ట్యాంకు వద్ద ప్రత్యేక విద్యుత్తు లైన్ లేక గ్రామాలకు తాగునీటిని సరఫరా చేయడానికి ఆటంకం కలుగుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజు తెలిపారు. రౌడూరు స్థలం జాబ్ కార్డు కోసం కార్యాలయానికి వస్తే రూ.300 నుంచి రూ.500 అడుగుతున్నారని సర్పంచి భర్త కిష్టప్ప అధికారులను ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపాల్, తహసీల్దార్ రఊనీకంటేశ్వరరెడ్డి, ఉప ఎంపీపీ బజ్జప్పస్వామి, సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటపతి రాజు పాల్గొన్నారు.

విద్యార్థి జీవితంలో చేతిరాత ప్రధానమైంది

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: విద్యార్థి జీవితంలో చేతిరాత చాలా ముఖ్యమైనదని జిల్లాపరిషత్ బాలుర పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం రమేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జడ్పీ హైస్కూల్‌లో జాతీయ చేతిరాత దినోత్సవాన్ని నిర్వహించారు. చేతిరాత పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బాస్కర్, అలీబాషా, సుబ్బరాయుడు, జ్యోతి, మేరీ తదితరులు పాల్గొన్నారు.

కోసిగి: ర్యాలీగా వస్తున్న మంత్రాలయం తెదేపా బాధ్యుడు రాఘవేంద్రరెడ్డి, సోదరుడు రామకృష్ణారెడ్డి, కార్యకర్తలు

మంత్రాలయం: శ్రీమఠం వద్ద సంబరాలు చేస్తున్న తెలుగు తమ్ముళ్లు

గూడూరు గ్రామీణం: ఎమ్మెల్యే దస్తగిరికి కేకు తినిపిస్తున్న నేతలు

ఎమ్మిగనూరు: కేకు కోస్తున్న తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, తెదేపా నాయకులు

ఘనంగా మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు

ఎమ్మిగనూరు, గూడూరు గ్రామీణం, కోసిగి, న్యూస్‌టుడే: సామాన్య ప్రజల సమస్యలు తెలుసుకొని యువగళం పాదయాత్ర ద్వారా ప్రజలతో మమేకమైన వ్యక్తి మంత్రి నారాలోకేశ్ అని తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలో శుక్రవారం లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ప్రజాసేవ పట్ల అంకిత భావంతో పని చేస్తున్నారని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. కేక్ కోసి ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కోసిగిలో నాలుగు మండలాల తెదేపా నాయకుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మంత్రాలయం తెదేపా బాధ్యుడు రాఘవేంద్రరెడ్డి, సోదరుడు రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. కౌతాళంలో ఉరుకుంద ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్ చెన్నబసప్ప కేకుకోసి సంబరాలు చేసుకున్నారు. తెదేపా మాజీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి తనయుడు దివాకర్ రెడ్డి, పన్నగ వెంకటేశ్వర స్వామి నేతృత్వంలో రాఘవేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేయించారు.

గోనెగండ్ల: సంబరాలు జరుపుకుంటున్న తెదేపా శ్రేణులు

ట్యాంకు వృథా.. ప్రజలకు వ్యథ



మండలంలోని పెంచికలపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ నీటి ట్యాంకు వృథాగా మారింది. నీటి సరఫరా నిలిపోవడంతో నిరుపయోగంగా మారి ఏళ్లు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఆ ట్యాంకులో నీరు ఉంటే అవసరాలకు వినియోగించుకునే వాళ్లం నీరు లేక ఇతర కాలనీలకు వెళ్లాల్సి వస్తోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి నీటి కొరత తీర్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

ప్రమాదం జరిగే వరకు పట్టించుకోరా!

మండలంలోని కల్లుకుంట గ్రామం నుంచి బాపురం వెళ్లే రహదారిలో విద్యుత్తు స్తంభం రోడ్డుపైకి ప్రమాదకరంగా ఒరిగింది. దీంతో నిత్యం ఆటుగా వెళ్లే ప్రయాణికులు ఒరిగిన స్తంభాన్ని చూసి భయాందోళనకు గురవుతున్నారు. స్తంభం వాలి నెలలు గడుస్తున్నా పట్టించుకొనే నాథుడే లేడని వాపోతున్నారు. సంబంధిత విద్యుత్తు అధికారులు ప్రమాదకర స్తంభాన్ని సరి చేయాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, పెద్దకడబూరు

కంపచెట్లలో కనిపించని సూచిక బోర్డు

నందవరం మండలంలోని నాగలదిన్నె గ్రామంలో మంత్రాలయం-కర్నూలు రహదారి, గ్రామాలకు వెళ్లే రోడ్డును సూచిస్తూ బోర్డు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ బోర్డు ముళ్ల కంప చెట్లలో ఉండడంతో ఊరు పేర్లు కనిపించడం లేదు. ఈ రహదారి నుంచి నిత్యం వందల వాహనదారులు మంత్రాలయం దర్శనం కోసం రాకపోకలు కొనసాగిస్తున్నారు. దీంతో కొత్తగా ఆయా గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బోర్డు కనిపించేలా ముళ్లకంపచెట్లు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నాగలదిన్నె(నందవరం)

బండెనక.. బండి..

జిల్లా పశ్చిమ ప్రాంతంలో వలసలు ఊపందుకున్నాయి. ఎమ్మిగనూరు మీదుగా దాదాపు 20 వాహనాలు గుంటూరు ప్రాంతానికి పిల్లాపాపలతో వంద కుటుంబాల వరకు వలస వెళ్లారు. వ్యవసాయ పనులు ముగియడం, ఎల్లెల్సీ కాల్వకు నీటి సరఫరా నిలిపివేత. దీంతో వ్యవసాయ పనులు మందగించాయి. పెద్దకడబూరు, కోసిగి, మంత్రాలయం, ఆదోని మండలాలకు చెందిన పలు గ్రామాల ప్రజలు గుంటూరు, పల్నాడు జిల్లాలో మిరప కోతలకు బయలుదేరి వెళ్లారు. –న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

సంక్షిప్త సమాచారం

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని పిల్లిగుండ్ల గ్రామంలో సాగు చేసిన పంటలను పందులు నాశనం చేస్తున్నాయని రైతులు అంజినప్ప, రామాంజిని, వెంకటేష్, నాగరాజు, తిప్పారెడ్డి, నాగన్న తదితరులు ఎంపీడీవో మణిమంజరికి శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేక బతుకు తెరువు కోసం వలసలు వెళ్తున్నారని, ప్రభుత్వం తక్షణమే పనులు కల్పించాలని సీపీఎం నాయకులు రాముడు డిమాండు చేశారు.

కోసిగి, న్యూస్‌టుడే: వారానికి ఐదు రోజుల పని అమలు చేయాలని బ్యాంకు ఉద్యోగులు ఈనెల 27వ తేదీన చేస్తున్న సమ్మెకు మద్దతు ఇస్తున్నట్లు సీఐటీయూ మండల నాయకులు రాముడు, వీరేష్, ఈరన్న, వెంకటేష్‌లు అన్నారు. బ్యాంకుల ఎదుట నిరసన నిర్వహించారు.

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థుల వంద శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంఈవో1 జె.రామచంద్రుడు సూచించారు. పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాల, మండల పరిధిలోని ప్యాలకుర్తిలోని పాఠశాలల్లో తనిఖీ చేశారు.

సంగాల (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని సంగాలలో డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరీ పర్యటించారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఐవీఆర్ఎస్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు.

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నగర పంచాయతీలోని భువనేశ్వరి నీలకంఠేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి పట్టణానికి చెందిన చెంచుల విజయ్ కుమార్ రూ.లక్ష విలువ చేసే 56 కిలోల భారీ పంచలోహ గంటను విరాళంగా అందజేసినట్లు ఆలయ అర్చకులు నాగరాజు తెలిపారు.

హాలహర్వి(నందవరం), న్యూస్‌టుడే: మహిళల భద్రత, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు గ్రామీణ సీఐ చిరంజీవి తెలిపారు. హాలహర్వి గ్రామంలో ఎస్సై తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా ఏర్పాటు కోసం మండలంలోని ప్రైవేటు విద్యాసంస్థలు ఒక్క రోజు బంద్‌కు పిలుపునిస్తున్నట్లు మండల ప్రైవేటు విద్యా సంస్థల అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు.

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రింటర్, జిరాక్స్, స్కానర్ యంత్రాలను 1990-91 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శంకర్, మాబు,నరసింహమూర్తి,గురునాథ్ రెడ్డి, వెంకటేష్, బస్సప్పలు అందించారు.

తిమ్మందొడ్డి (సి.బెళగల్),న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మందొడ్డి గ్రామంలో శుక్రవారం పశువైద్యాధికారి శృతికీర్తి ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు.

గుండ్రేవుల (సి.బెళగల్),న్యూస్‌టుడే: గుండ్రేవుల గ్రామంలో సేంద్రియ వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన ప్రదర్శన నిర్వహించారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: కోడుమూరు క్రికెట్ అసోసియేషన్ తరఫున అనేక మంది క్రీడకారులు జాతీయ స్థాయికి ఎదిగారని అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రఘురామిరెడ్డి అన్నారు. కోడుమూరు చౌడేశ్వరి దేవి తిరునాళ్ల సందర్భంగా శుక్రవారం క్రికెట్, వాలీబాల్ పోటీలను రఘురామిరెడ్డి, సర్పంచి భాగ్యరత్న, ఎస్సై డీ.వై.స్వామి ప్రారంభించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ అధ్యక్షుడు నాగేశ్వరావు, సురేంద్ర, కేడీసీ కమిటీ సభ్యులు ప్రభాకర్, షాకీర్ పాల్గొన్నారు

మాట్లాడుతున్న క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రఘురామి రెడ్డి

తాగునీటి సరఫరాకు అదనపు మోటారు అవసరం

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని కల్లుకుంట గ్రామానికి తాగునీటి సరఫరా కోసం నౌలేకల్ ఎస్ఎస్ ట్యాంకు వద్ద అదనపు విద్యుత్తు మోటారు ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచి ఇస్మాయిల్ ఆదోని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈకి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని అదనపు మోటారు ఏర్పాటు చేయాలని కోరారు.

మందులు సరఫరా చేయండి

కోసిగి, న్యూస్‌టుడే: మండలంలో 22వేల వరకు గొర్రెలు, మేకలు ఉన్నాయని, పశు వైద్య కేంద్రానికి అరకొరగా నట్టల మందు సరఫరా చేస్తున్నారని ఏపీ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా నాయకులు రాముడు అన్నారు. శుక్రవారం కోసిగి పశువైద్య కేంద్రంలో ఏడీ సుబ్బారెడ్డికి వినతిపత్రం అందజేశారు. సరిపడా మందులు లేక పెంపకందారులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రతిభ పురస్కారాలు అందజేత

బురాన్‌దొడ్డి (సి.బెళగల్), న్యూస్‌టుడే: బురాన్‌దొడ్డి గ్రామంలో వివిధ రంగాల్లో రాణించిన వారికి ప్రతిభా పురస్కారాలు ఇచ్చేందుకు గొల్లబుడ్డన్న గారి లక్ష్మమ్మ ఉదయ్‌కుమార్ స్మారకసేవా సంస్థ ముందుకు రావడం గర్వించదగిన విషయమని ఎంఈవోలు జ్యోతి, ఆదమ్‌బాషాలు పేర్కొన్నారు. బురాన్‌దొడ్డిలో శుక్రవారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు హాకీంబాషా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన వారికి జ్ఞాపికలు అందజేశారు. ట్రస్టు సభ్యులు విజయరామయాదవ్, శ్రీరాముల యాదవ్,రామచంద్ర కుమార్ చంద్రశేఖర్ యాదవ్ ప్రహ్లాద పాల్గొన్నారు.

పురస్కారాలతో విద్యార్థులు

సర్వే నంబర్ల మార్పునకు కుట్ర

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఏళ్ల కిందట కొన్న స్థలాల సర్వే నంబర్లు మార్పులు చేసేందుకు కుట్ర చేస్తున్నారని బాధితురాలు జ్యోతి, మహిళలు వాపోయారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ సిబ్బందిని కలిశారు. బాధితులు మాట్లాడుతూ స్థలాలకు మున్సిపాలిటీ పన్నులు, ఎల్‌ఆర్‌ఐ తీసుకున్నామని తెలిపారు. రెవెన్యూ సిబ్బంది సర్వే నంబర్ మార్పు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో పురపాలక వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్, బాధితులు పాల్గొన్నారు.

భక్తులను వేధిస్తే చర్యలు

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: మంత్రాలయంలో గదులు కావాలా అంటూ భక్తులను కొందరు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతో లాడ్జిలలో పనిచేస్తున్న రూమ్‌బాయ్‌లకు శుక్రవారం మంత్రాలయం పోలీస్ స్టేషన్‌లో సీఐ రామాంజులు మంత్రణం నిర్వహించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఇద్దరు విద్యార్థినులకు అస్వస్థత

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: మంత్రాలయం మండలం వగరూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు శుక్రవారం ఉదయం ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. ఉపాధ్యాయులు వెంటనే వారిని 108 వాహనంలో ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు కుమారి అనే విద్యార్థిని గ్యాస్ట్రిక్ సమస్యతో అస్వస్థతకు గురైందని తెలిపారు. మరో విద్యార్థిని అన్నామణి శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండటంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. ప్రస్తుతం ఇద్దరు ఆరోగ్యంగా ఉన్నారని, వారి పరిస్థితిపై కలెక్టర్, డీఈవో అడిగి తెలుసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ తెలిపారు.

సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసిన ఉపాధ్యాయ బృందం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య ఉద్యమం కోసం సుభాష్ చంద్రబోస్ పోరాటం చేశారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నరసప్ప అన్నారు. చంద్రబోస్ జయంతిని శుక్రవారం గుడేకల్లు పాఠశాలలో నిర్వహించారు. ఉపాధ్యాయులు రంగస్వామి, అనీఫ్, బజారప్ప, రాముడు పాల్గొన్నారు.

విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే చర్యలు

అవగాహన కల్పిస్తున్న అధికారులు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని విద్యుత్తుశాఖ విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ షఫీఉల్లా ఖాన్, పోలీస్ చాందుబాషా అన్నారు. శుక్రవారం మండలంలోని బోదెపాడు గ్రామంలో విద్యుత్తు శాఖ విజిలెన్స్ సీఐ నాగరాజు యాదవ్ సూచనల మేరకు దాడులు నిర్వహించారు. కచ్చితంగా విద్యుత్తు మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. జంతువుల వేటకు విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వకూడదన్నారు. రైతులు పొలాల్లో నియంత్రికలకు సొంతంగా ఫ్యూజులు వేయకూడదని అన్నారు. గ్రామపెద్ద సుంకన్న, విద్యుత్తుశాఖ సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిఘా లేక.. రక్షణ కానరాక

◆ వ్యవసాయ మార్కెట్లో పని చేయని సీసీ కెమెరాలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో రెగ్యులర్ మార్కెట్లలో ఎమ్మిగనూరు పేరు గాంచింది. ఏటా రూ. వందల కోట్ల పంట ఉత్పత్తులు మార్కెట్‌కు రైతులు అమ్మకానికి తెస్తారు. ధర లేనపుడు పంట దిగుబడులు రైతులు యార్డులో నిల్వ ఉంచుతారు. గతంలో మార్కెట్‌లో ఉన్న దుకాణాల్లో చోరీ జరిగాయి. యార్డులో కీలకమైన సీసీ కెమెరాలు నెలల తరబడి పని చేయడంలేదు. పంట ఉత్పత్తులకు రక్షణ కరువైందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

పని చేయని సీసీ కెమెరాలు

■ ఆరు నెలలుగా మూలకు

మార్కెట్ యార్డులో 45సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దశాబ్దం దాటింది. దాదాపు ఆరు నెలలుగా ఒక్క సీసీ కెమెరా పని చేయడంలేదు. మార్కెట్‌కు సీజన్‌లో 10వేల నుంచి 15వేల బస్తాలు వరకు దిగుబడులు రైతులు విక్రయానికి తెస్తారు. అన్ సీజన్‌లో 1000 బస్తాల నుంచి 3వేల బస్తాల వరకు వస్తాయి. మార్కెట్లో ముఖ్యంగా వేరుసెనగ దిగుబడులు అధికంగా వస్తాయి. ఏడాదికి 5నుంచి 6లక్షల బస్తాలు తెస్తారు. మార్కెట్‌లో గత ఏడాది రూ. 800కోట్ల విలువైన పంట ఉత్పత్తులు అమ్మకాలు జరిగాయి. దిగుబడుల అమ్మకాలు ద్వారా సెస్సు రూపేణా మార్కెట్‌కు రూ. 8కోట్ల ఆదాయం వచ్చింది.

■ గతంలో చోరీ జరిగి..

రైతులు మార్కెట్లో సరైన ధర లభించనప్పుడు షెడ్డులో దిగుబడులు నిల్వ ఉంచి ధర పెరిగినప్పుడు అమ్ముకుంటారు. కొందరు రైతులు రోజుల తరబడి పంట ఉత్పత్తులు నిల్వ పెడతారు. యార్డులోనే కూరగాయల టోకు వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇది తెల్లవారుజామున నాలుగున్నర గంటలకే ప్రారంభమై వాహనాలు, వ్యాపారులు, వినియోగదారులు వస్తారు. గతంలో రెండు సార్లు దుండగులు కమీషన్ ఏజెంట్ల దుకాణాల షట్టర్లు ధ్వంసం చేసి చోరీ చేశారు. సీసీ కెమెరాలు పని చేయక వారిని గుర్తించడం కష్టంగా మారింది. రైతులు నిల్వ ఉంచిన వేరుసెనగ, ఇతర దిగుబడులు చోరీకి గురయ్యే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మార్కెట్లో అరకొరగా సెక్యూరిటీ సిబ్బంది ఉన్నా 23ఎకరాల్లో ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డులో గస్తీ కాయడం ఇబ్బందిగా మారింది. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే కర్షకుల పంట ఉత్పత్తులు రక్షణగా ఉంటుంది. సీసీ కెమెరాలు గతంలో యార్డులో అక్కడక్కడ ప్రధాన గేట్లు వద్ద ఏర్పాటు చేశారు. అవి పని చేయనందున ఉన్నా ప్రయోజనం లేదు.

55సీసీ కెమెరాలకు ప్రతిపాదనలు పంపాం

చంద్రమౌళి, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, మార్కెట్ కమిటీ

మార్కెట్ యార్డులో గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని చేయడంలేదు. యార్డులో కొత్తగా 55 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు దాదాపు రూ. 10లక్షలతో ప్రతిపాదనలు పంపాం. నిధులు విడుదలైతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE KURNOOL AT ADONI
E.P.No.64/2022 in O.S.No.38/2014
Upparu Kadiyala Rajkumar S/o. U.K.Urukundappa, Hindu, Merchant, H.No.1/1351, H.B.S.Colony, Yemmiganur Town, Kurnool Dist. ...Decree Holder
V/s.
Upparu Gonabavi Allappa S/o. Late Diddi Eranna, Hindu, Contractor, H.No.5/32 Upstairs, Near Someswara Talkies, Yemmiganur Town, Kurnool Dist. ...Judgment Debtor
PUBLIC AUCTION
It is hereby informed to all the public that the Hon'ble II Additional District Judge's Court, Kurnool at Adoni, has ordered sale of the E.P. Schedule property belonging to the Judgment Debtor by public auction on 20-02-2026 at 10:30 A.M. at the Hon'ble II Additional District Judge's Court, Adoni, for realization of the E.P. amount. Interested persons may participate.
SCHEDULE
Land Situated at Yemmiganur town within the Registration District of Kurnool within the Sub-Registration District of Yemmiganur with the following particulars.
Sy.No.408 Extent Ac.0.71 Cents
Boundaries: East: Mugathi Bheemanna share of land, West: Mugathi Narasayya share of land, North: Road, South: Holi Hanumanthu Site.
D.Hr.Value Rs.30 Lakhs
Market Value Rs.30 Lakhs
Amina Value Rs.70,00,000/-
By Court Order
Sd/- D.MALLIKARJUNA, Advocate
Yemmiganur. Cell:9440606525.

(c) eenadu

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

విద్యా నిబంధనలపై విచారణకు ఆదేశం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: నగర పరిధిలో ఉన్న ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు పాటించడం లేదు. దీనిపై 'మాకు విద్యకు కళ్లు తెరిపించారా' అనే శీర్షికతో 'ఈనాడు'లో ఈ నెల 13వ తేదీన కథనం ప్రచురితమైంది. దీనిపై డీఈవో సుధాకర్ విచారణకు ఆదేశించారు. కర్నూలు అర్బన్, రూరల్ ఎంఈవోలను విచారణ అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నగర, మండల పరిధిలో ఉన్న ప్రైవేటు బడులను చెందిన భవనాల నాణ్యత, విద్యా చట్టం ప్రకారం నిబంధనలు పాటిస్తున్నారా? లేదా? అనే అంశాలను పరిశీలించి ఈ నెలాఖరులోపు నివేదిక అందజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కర్నూలు చేరుకున్న దత్తపీఠాధిపతి

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: దత్తపీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి శుక్రవారం కర్నూలు సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈయనకు ఆలయ కమిటీ ఛైర్మన్ శివరామకృష్ణ, సభ్యులు, డా.ఆంజనేయులు, వేదపండితులు, కమిటీ సభ్యులు స్వాగతం పలికారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు (గ్రామీణ) : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: ?: మురుగు కాలువల్లో దోమల నియంత్రణకు చర్యలు చేపట్టాలి.
- రాజేష్. ?: విద్యుత్ దీపాల్లో మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. శుభ్రం చేయాలి.
- స్థానికులు. ✓: సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం.
- నగరపాలక సంస్థ అధికారులు

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఎ.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణలు కల్పించాలని, ఉద్యోగాలు వచ్చే చర్యలు చేపట్టాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె సాంకేతిక విద్య, వివిధ శిక్షణలకు సంబంధించిన అధికారులతో తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. అప్రెంటిషిప్‌ల కోసం పెద్ద పరిశ్రమలతో ఐటీఐ, పాలిటెక్నిక్ కోర్సులను లింక్ చేయాలని ఆదేశించారు. ఏపీఎస్ఎస్‌డీసీ, సీడాప్, నాక్ సంస్థల ద్వారా స్వల్పకాలిక నైపుణ్య కోర్సుల కోసం నిరుద్యోగులకు అవగాహన కల్పించడం, శిక్షణకు సమాచారం చేయించాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి, జిల్లా ఉపాధికల్పనాధికారిణి పి.దీప్తి, ఏపీఎస్ఎస్‌డీసీ అధికారులు, ఐటీఐ కళాశాల కన్వీనర్ నాగరాజు, కస్టర్ యూనివర్సిటీ డీన్ అక్బర్ బాషా, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి, పాలిటెక్నిక్ కళాశాల కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

అర్బీవో వాహనం వేలం వేయాలని కోర్టు ఉత్తర్వులు

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే: భూమి నష్టపరిహారం చెల్లించేందుకు కర్నూలు ఆర్బీవో వాహనాన్ని ఈ ఏడాది ఫిబ్రవరి 12న వేలం వేయాలని మొదటి అదనపు జిల్లా జడ్జి కమలాదేవి ఆదేశాలు జారీ చేశారు. 1988లో నగర శివారులోని గార్గేయపురం పరిధిలో పేదల ఇళ్ల స్థలాల కోసం భూమిని సేకరించారు. భూ యజమాని రామకృష్ణమ్మకు రూ.18,72,288 చెల్లించాల్సి ఉండగా రాష్ట్రప్రభుత్వం చెల్లించలేదు. బాధితురాలి తరఫున న్యాయవాది మధుసూదన్ రెడ్డి కోర్టులో ఈపీ దాఖలు చేశారు. నష్టపరిహారం చెల్లించాలని పలుమార్లు న్యాయస్థానం ఆదేశించినా స్పందించకపోవటంతో బాధితురాలు దాఖలు చేసిన ఈపీ మేరకు ఆర్బీవో వాహనం వేలం వేయాలని న్యాయమూర్తి ఆదేశించారు.

శివంగులు.. తలపడితే పతకాలు

- క్రీడల్లో రాణిస్తున్న కర్నూలు బాలికలు
- నేడు జాతీయ బాలికా దినోత్సవం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: బాలికలు చదువులోనే కాకుండా క్రీడల్లో దూసుకుపోతున్నారు. సంప్రదాయ కళలను చక్కగా నేర్చుకుంటూ పలు వేదికలపై ప్రదర్శనలిచ్చి ప్రతిభ చాటుతున్నారు. ఆటల్లో పతకాలు కొల్లగొడుతున్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా వివిధ క్రీడల్లో రాణిస్తున్న బాలికలపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనం..

చదరంగంలో రిశ్విత జోరు

నగరంలోని ప్రకాశ్‌నగర్‌కు చెందిన రిశ్వితాబాయి ఆరో తరగతి చదువుతోంది. తండ్రి ప్రోత్సాహంతో రిశ్వితాబాయి చదరంగంపై ఆసక్తి పెంచుకుని సాధన చేసి పలు పోటీల్లో సత్తా చాటింది. 2022 ఏప్రిల్‌లో విజయవాడలో జరిగిన అసోసియేషన్ రాష్ట్రస్థాయి చదరంగం ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో అండర్-9 విభాగంలో బంగారు పతకం గెలిచింది. గతేడాది సెప్టెంబర్ 12వ తేదీన గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి చదరంగం రేటింగ్ టోర్నమెంట్‌లో బంగారు పతకం అందుకుంది. ఈ నెలలో అసోంలో జరిగిన అసోసియేషన్ జాతీయస్థాయి ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో 15వ స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో క్లాసికల్ రేటింగ్‌లో మొదటి స్థానం, అంతర్జాతీయస్థాయిలో 1536 రేటింగ్‌లో కొనసాగుతున్నారు. మెరుగైన ర్యాంకింగ్ కోసం శిక్షణ తీసుకుంటోంది రిశ్విత.

నిఖిత గోల్ కొడితే పాయింట్ రావాల్సిందే..

నగరంలోని ప్రైవేట్ పాఠశాలలో నిఖితరెడ్డి తొమ్మిదో తరగతి చదువుతున్నారు. తండ్రి వృత్తి వ్యాపారం. మూడేళ్లుగా ఫుట్‌బాల్ క్రీడలో శిక్షణ పొందుతూ పతకాలు సాధిస్తోంది. 2024 సెప్టెంబర్‌లో తిరుపతిలో జరిగిన అసోసియేషన్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో జట్టును రెండో స్థానంలో నిలిపింది. 2024 ఆగస్టులో హిందూపురంలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 రాష్ట్రస్థాయి పోటీల్లో నాలుగు గోల్స్ సాధించి ఉత్తమ క్రీడాకారిణి అవార్డు సొంతం చేసుకుంది. 2025 సెప్టెంబర్‌లో మదనపల్లిలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ క్రీడాకారిణిగా ఎంపికయ్యారు. జాతీయస్థాయి పోటీల్లో జట్టుకు ట్రోఫీ అందించడమే లక్ష్యంగా తర్ఫీదు పొందుతోంది.

బిల్వికి ప్రతిభకు శెభాష్ అనాల్సిందే..

ఓ వైపు చదువు, మరో వైపు క్రీడల్లో రాణిస్తూనే... అదనంగా కూచిపూడి నృత్యంతో ప్రదర్శనలిస్తూ అందరి మన్ననలు పొందుతోంది నగరానికి చెందిన బిల్విక. ఓ ప్రైవేటు పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుకుంటోంది. తండ్రి ప్రైవేటు ఉద్యోగి, తల్లి నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్. బిల్విక చిన్నతనం నుంచి కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకుంటూ సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసి డిప్లొమా చేస్తోంది. నరసరావుపేటలో నిర్వహించిన ఏపీ స్కూల్ గేమ్స్ స్విమ్మింగ్ పోటీల్లో మొదటి బహుమతి, భాష్యం పాఠశాలలో నిర్వహించిన చెస్ పోటీల్లో మొదటి బహుమతి అందుకుంది. రాజమండ్రిలో నిర్వహించిన ఉషా పోటీల్లో మొదటి స్థానంలో నిలిచింది.

ముగిసిన మధ్యవర్తిత్వం శిక్షణ తరగతులు

మాట్లాడుతున్న మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి.కమలాదేవి

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే: కర్నూలులోని న్యాయసేవాసదన్‌లో మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు 40 గంటల శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ముఖ్యఅతిథిగా హాజరైన మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి.కమలాదేవి మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హైకోర్టు మధ్యవర్తిత్వ ప్రమేయ కేంద్రాల్లో శిక్షణ ఇచ్చామన్నారు. ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు శిక్షణ ఇచ్చామని, మధ్యవర్తిత్వం ఏ విధంగా చేసి కేసుల పరిష్కరించడంలో రిసోర్స్ పర్సన్లు శశిదేవి, రత్నతరలు శిక్షణ ఇచ్చారన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి మాట్లాడుతూ.. మధ్యవర్తిత్వం వల్ల వివాదాల కేసుల విచారణ వరకు వెళ్లకుండానే పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా న్యాయవాదులు పాల్గొన్నారు.

మలేరియా నివారణపై సమీక్ష

కర్నూలు వైద్యాలయం: జిల్లాలో మలేరియా, ఫ్లూ లైన్స్, ఐడీఎస్‌పీ ప్రోగ్రాంలను జిల్లా మలేరియా అధికారి నూకరాజు, సిబ్బందితో మలేరియా స్టేట్ డైరెక్టర్ రామనారాయణ సమీక్షించారు. కేసుల గురించి ఆరా తీశారు. డా.విశ్వేశ్వర్‌రెడ్డి, ఎపిడమాలజిస్ట్ వేణుగోపాల్, బయాలజిస్ట్ వెంకటేశ్వర్లు, మలేరియా ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఉత్తమ పౌరులుగా ఎదగాలి

కర్నూలు విద్య: విద్యార్థి దశ నుంచే ఉత్తమ పౌరులుగా ఎదగాలని కరస్పాండెంట్ పి.శేషన్న పేర్కొన్నారు. నగరంలోని కృష్ణానగర్‌లో సర్వేపల్లి విద్యా సంస్థలో శుక్రవారం పంచమి వేడుకలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కేవీ అరుణశ్రీ, పి.దీక్షిత్ పాల్గొన్నారు.

అర్బన్ పరిధిలో నేడు గ్రామ సభలు

కర్నూలు సచివాలయం: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అర్బన్ పరిధిలోని గ్రామ సచివాలయాల్లో శనివారం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు కర్నూలు అర్బన్ తహసీల్దారు డి.రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన J.సుబ్బారామయ్య, S/o. J.వెంకట సుబ్బయ్య, వయస్సు 72 సం॥లు, H.No. 15 SS Palm Tree Villas, కర్నూలు సిటీ, కర్నూలు జిల్లా... 12-01-2026న ... దస్తావేజు నెంబరు. 1930/2002, 4780/1992, 4781/1992, 4782/1999... ఇందులో ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోపు తగిన ఆధారాలతో సంప్రదించగలరు... [illegible]

షెడ్యూల్: కర్నూలు జి, కర్నూలు సబ్-డి, కర్నూలు మండలం, ... సర్వే నెం. 20, 21, 22 ... 12.11.1972 ... 372గ ... నెంబరు 162 పూర్తి ప్లాటు, 163వ నెంబరు మిగులు ప్లాటు స్థలమునకు చెక్కుబంది.

Measurements: తూర్పు: 79.5 అ॥, పడమర: 75 అ॥, ఉత్తరం: 107.5 అ॥, దక్షిణం: 130 అ॥, **Extent:** 1019.2 చ॥గ॥.

Boundaries: తూర్పు: N.H.18 రోడ్డు, పడమర: 143, 144 నెం॥ ప్లాట్లు., ఉత్తరం: 163 నెం॥ ప్లాటులో మిగులు స్థలము., దక్షిణం: 161 నెం॥ ప్లాటు స్థలము.

Sd/- S.SANDEEP KUMAR
M.Com., B.Ed., LLB.
Advocate, Kurnool. Cell: 7287893352.

అశోకనగర్ నుంచి ముద్రణాలయం గోడౌన్‌కు వెళ్లే మార్గం మధ్యలో గుంతలు ఏర్పడ్డాయి. మార్కెట్ యార్డుకు సమీపంలో ఉండటంతో నిత్యం వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. అయితే గుంతలను పూడ్చకుండా.. ఇసుక కప్పారు. ఈ ప్రాంతంలో పలువురు వాహనదారులు కిందపడి గాయాలపాలయ్యారు. అధికారులు తక్షణమే స్పందించి గుంతలను శాశ్వతంగా పూడ్చాలని జనం కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు

ప్రమాదాన్ని కప్పేశారు

కర్నూలులోని ప్రభుత్వ ముద్రణాలయం నుంచి కొండారెడ్డిబురుజుకు వెళ్లే మార్గం ఇరుకుగా మారింది. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఈ మార్గంలో విభాగినులను ఏర్పాటు చేశారు. అయితే కొందరు ఈ దారిలో వాహనాలు నిలుపుతున్నారు. పోలీసులు పట్టించుకోకపోవటంతో రోజురోజుకు అక్కడ నిలిపే వాహనాల సంఖ్య పెరుగుతోంది. ట్రాఫిక్ పోలీసులు వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కర్నూలు గాయత్రీఎస్టేట్

నిబంధనలు ఉల్లంఘించి.. అడ్డంగా నిలిపి

విజ్ఞానపీఠంలో సామూహిక అక్షరాభ్యాసం

లలితాపీఠంలో అమ్మవారికి సరస్వతి అలంకరణ

ఇస్కాన్ ఆలయంలో బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథుడు

లలితాపీఠంలో విద్యార్థులకు ప్రవచనం చేస్తున్న పీఠాధిపతి గురు సుబ్రమణ్యం

వైభవంగా వసంత పంచమి వేడుకలు

కర్నూలు బి.క్యాంప, న్యూస్‌టుడే: నగరంలోని బి.క్యాంపు విజ్ఞాన మందిరం, విజ్ఞానపీఠంలో వసంతి పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. విజ్ఞాన మందిరం ఏట సరోజా మాట్లాటారు. తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఏవీ ప్రసాద్, మాణిక్యరెడ్డి, కోశాధికారి రంగారెడ్డి, శశిధర్ తదితరులు పాల్గొన్నారు. కర్నూలు ఆధ్యాత్మికం: కర్నూలులో ప్రధాన ఆలయాల్లో వసంత పంచమి వేడుకలు వైభవంగా జరిగాయి. సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పాతబస్తీ లలితాపీఠంలో అమ్మవారిని విశేషంగా అలంకరించారు. పీఠాధిపతి గురు సుబ్రమణ్యం విద్యార్థులకు సూక్తులు వివరించారు. పాతబస్తీ పెద్దఅమ్మవారిశాల, చిన్నఅమ్మవారిశాల, కల్లూరు కన్యకాపరమేశ్వరీ ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు.

డీఐజీకి ఆహ్వానం



డీఐజీ కోయప్రవీణ్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న పద్మశాలీసంఘం సభ్యులు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: కర్నూలు మున్సిపల్ ఎగ్జిబిషన్ మైదానంలో ఈ నెల 25వ తేదీ సాయంత్రం నిర్వహించే భద్రావతి భావనారాయణస్వామి వార్ల కల్యాణానికి హాజరుకావాలని డీఐజీ కోయ ప్రవీణ్‌ను నగర పద్మశాలీ సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆహ్వానపత్రిక అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్రనాగు శేషయ్య, కార్యదర్శి దాసాపతి జయప్రకాష్ సభ్యులు శ్రీరాములు, ఊట్ల రాఘవేంద్ర, గంజి రమణ తదితరులు ఉన్నారు. అలాగే మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్‌ను పద్మశాలీ సంఘం సభ్యులు ఆహ్వానించారు.

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన బార్ అసోసియేషన్ నాయకులు

హైకోర్టు న్యాయమూర్తితో బార్ అసోసియేషన్ నాయకులు

కర్నూలు గాయత్రీఎస్టేట్: హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్ట్‌ఫోలియో జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్ కర్నూలుకు విచ్చేశారు. స్థానిక ప్రభుత్వ అతిథిగృహంలో శుక్రవారం ఆయన్ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాబార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్‌చౌదరి, కార్యదర్శి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. న్యాయస్థానాల్లో కల్పించాల్సిన సౌకర్యాలను వివరించారు. స్పెషల్‌కోర్టులు ఏర్పాటు చేయాలని విన్నవించుకున్నారు. వారి వెంట సీనియర్ న్యాయవాదులు జోగయ్యశర్మ, జాయింట్ సెక్రటరీ బాలసుబ్రహ్మణ్యం, దీపిక ఉన్నారు.

In The Court of The Jr. Civil Judge Court, Alampur (Jogulamba Gadwal Dist.)

O.S. No. 124/2023

Chand Basha and another ...**Plaintiff**

-Vs-

Syed Neelofor and Others ...**Defendants**

Suit Summons to Defendant No.2

2) B.సూర్యనారాయణ రెడ్డి, S/o. B.నరసింహారెడ్డి, R/o. జన్మభూమి మైనారిటీస్ ఎడ్యుకేషనల్ సొసైటి కరస్పాండెంట్, H.No. 40-814-9, శ్రీనివాస నగర్, కర్నూలు సిటి, కర్నూలు జిల్లా.

పై నెంబర్ దావాలో వాదులు, ప్రతివాదుల పైన ప్లైంట్‌లో కనపరచిన A to D అంశములపైన దావా దాఖలు చేసినాడు.

a) To declaration that the Plaintiffs are the Clause-III legal heirs of the Deceased Late Mahamooda Bee and Declaring that the Plaintiffs are the owners and possessors in respect of the suit schedule property.

b) To granting permanent injunction restraining the defendants 1 to 3 their men and agents and on behalf them anyone from interfering in any manner with the plaintiffs possession and enjoyment of the plaint schedule property.

c) To declaring that the Regd. Sale deeds documents bearing Nos. 683/1998, dt:21-03-1998, 4633/2010, dt:21-08-2010, 5327/2010, dt:22-09-2010 and 1191/2019, dt:14-05-2019 as null and void not binding on the Plaintiffs in respect of the suit schedule property.

d) To rectification of ROR proceedings to insent the Plaintiffs names in the ROR records by deleting the Defendants name in respect of the suit schedule property.

ఇందులో 2వ ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 03-02-2026వ తేదీన పగలు 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

PLAINT SCHEDULE PROPERTY

The agricultural land bearing Sy.No. 500 to an extent of Ac. 3-17 guntas situated at Pullur Village, Undavally Mandal, Jogulamba Gadwal District.

Boundaries as follows: East: GRD plots, Sreedhar Reddy plots, **West:** Land of Miskin Miah, **North:** Bandi rasta, **South:** Land of Maddal sa.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు

సి.వి.రామప్రసాద్, వాదిపరం అడ్వకేటు
కర్నూలు. సెల్: 83339 34426, 94406 45391.

గరుడ వాహనంపై వేంకటేశ్వరుడు

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కర్నూలు సంకల్‌బాగ్ హరిహరక్షేత్రంలో భూదేవి శ్రీదేవి సహిత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం అయిదోరోజుకు చేరుకున్నాయి. వేదపండితులు, రుత్వికులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను గరుడవాహనంపై ఉంచి పల్లకిసేవ నిర్వహించారు.

లబ్ధిదారులకు మెరుగైన సేవలందించండి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలోని లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో శుక్రవారం కర్నూలు డివిజన్ పరిధిలోని అంగన్‌వాడీ సిబ్బందితో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో శుభ్రత పాటించాలన్నారు. అవినీతి, అక్రమాలు జరిగినట్లు తెలిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో సీడీపీవో విజయ, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు చర్యలు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని శ్మశానవాటికల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. 6వవార్డు గడ్డవీధిలోని శ్మశానవాటికను శుక్రవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ప్రజారోగ్యాధికారి డా.నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రతిజ్ఞ చేయిస్తున్న అదనపు ఎస్పీ కృష్ణమోహన్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు ఆయుధం లాంటిదని, ఓటు హక్కును వినియోగించుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా పోలీసు శాఖ ఆర్మ్‌డ్ రిజర్వ్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఐలు నారాయణ, జావెద్, ఆర్ఎస్సైలు, ఏఆర్ సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

కర్నూలు నగరపాలకసంస్థ: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైనదని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. నగరపాలక కార్యాలయంలో పురస్కరించుకొని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఘనంగా నారా లోకేశ్ జన్మదినం

కల్లూరు గ్రామీణ: కేకు కోస్తున్న గౌరు దంపతులు

ఓర్వకల్లు: కేకు తినిపిస్తున్న మల్లెల రాజశేఖర్

మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను నగరంలో తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్‌లు కట చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. లోకేశ్ భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. - న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం, కర్నూలు గ్రామీణం, కల్లూరు గ్రామీణం, ఓర్వకల్లు

కర్నూలు సచివాలయం: కల్పన్‌నగర్‌లో పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న జి.కృష్ణమ్మ

కర్నూలు గ్రామీణం: లోకేశ్ పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తదితరులు

హోరాహోరీగా క్రికెట్ పోటీలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలులోని ఔట్‌డోర్ స్టేడియంలో ఆబ్కారీశాఖ ఉద్యోగుల క్రీడల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. శుక్రవారం చెస్, క్యారమ్స్, క్రికెట్ పోటీలు నిర్వహించారు. క్రికెట్‌లో తుది పోరులో సీఐ విజయ్‌కుమార్ జట్టు సీఐ రాజేంద్రప్రసాద్ జట్టుపై విజయం సాధించి జయకేతనం ఎగురవేసింది. ఆ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు, జిల్లా అధికారి సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కల్లూరు గ్రామీణ : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి తెలిపారు. మాధవనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం పీజీఆర్ఎస్ నిర్వహించారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఎన్వీబీడీసీపీ డిప్యూటీ డైరెక్టర్ ఏటీ రామనాథరావు సూచించారు. కల్లూరు పట్టణం ముజఫర్‌నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. జిల్లా మలేరియా అధికారి నూకరాజు, నగరపాలక ఎంటమాలజిస్ట్ టి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు సచివాలయం: గతేడాది అక్టోబర్‌లో కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బృందం అధ్యక్షుడిగా విశ్రాంత ఐఏఎస్, ఏఎస్‌సీఐ(అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా) డైరెక్టర్ జనార్దన్ రెడ్డిని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి స్టేట్ గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

కర్నూలు గాయత్రీ ఎస్టేట్: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కర్నూలు నాలుగో పట్టణ సీఐ విక్రమ్‌సింహ పేర్కొన్నారు. కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు.

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపునకు కృషి చేస్తామని కళాశాల ఛైర్మన్ జీవీఎం మోహన్ కుమార్ పేర్కొన్నారు. నగర పరిధిలోని జి.పుల్లయ్య ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. జి.పుల్లయ్య ఇంజినీరింగ్ కళాశాల, రవీంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు.

ప్రతిభకు అడుగడుగునా ఆటంకాలు

- పాఠశాలల్లో అభివృద్ధికి నోచుకోని మైదానాలు

ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు క్రీడల్లో రాణించాలని ఆసక్తి, ప్రతిభ ఉన్నా అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. సరైన మైదానాలు లేక విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. గతంలో వ్యాయామోపాధ్యాయులు కొరత ఉండేది. ప్రస్తుతం వారిని నియమించినా సరైన క్రీడామైదానాలు, పరికరాలు కరవయ్యాయి. వైకాపా ప్రభుత్వంలో 'నాడు-నేడు' కింద పాఠశాలల అభివృద్ధి చేస్తున్నామని హడావిడి చేసి క్రీడామైదానాలను మాత్రం పట్టించుకోలేదు. దీంతో విద్యార్థుల ప్రతిభ నీరుగారిపోతోంది.

- న్యూస్‌టుడే, కర్నూలు గ్రామీణ

చిత్రంలో కనిపిస్తున్నది పంచలింగాల జడ్పీ ఉన్నత పాఠశాల మైదానం. పాఠశాలలో దాదాపు 430 మంది వరకు విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ వైకాపా ప్రభుత్వ హయాంలో నాడు-నేడు పనులు చేసినా క్రీడా మైదానాన్ని పట్టించుకోలేదు. గ్రామ యువత దాదాపు 40 ఏళ్లుగా కబడ్డీ క్రీడలో సత్తా చాటుతున్నారు. ఇక్కడి నుంచి ఎంతో మంది కబడ్డీ క్రీడాకారులు ప్రభుత్వ ఉద్యోగాలు సైతం సాధించారు. అలాంటి పాఠశాలలో ప్రస్తుతం సరైన క్రీడా మైదానం లేకపోవడం గమనార్హం.

- కర్నూలు మండల పరిధిలో 16 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉండగా కేజీబీవీ, గురుకుల, ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలు ఒక్కోటి చొప్పున ఉన్నాయి. అందులో 4,500 మంది విద్యార్థులు ఉండగా.. పదో తరగతి విద్యార్థులు 900 మంది వరకు ఉన్నారు. అదే విధంగా ఇ.తాండ్రపాడు గ్రామంలోని టీజీ నగర్ జడ్పీ పాఠశాలలో 250 మంది వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ గ్రామంలో విద్యార్థులు, యువత వాలీబాల్ క్రీడలో బాగా రాణిస్తున్నారు. ప్రతిభ ఉన్న పాఠశాలలో క్రీడా మైదానం నామమాత్రంగానే ఉంది. చాలా గ్రామాల్లో ఇదే పరిస్థితి ఉందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాల్లో క్రీడామైదానాల ఊసే లేకుండా పోతుందని పలువురు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా క్రీడా మైదానాలపై దృష్టి సారించి పరికరాలు అందించాలని కోరుతున్నారు.

IN THE COURT OF THE 1st ADDL DISTRICT JUDGE AT GADWAL
JOGULAMBA GADWAL DISTRICT
I.A.No. 118 OF 2025 IN O.S.No. 17 OF 2017

Between:
D.Radha ..Petitioner/Plaintiff
AND
D. Srinivasa Reddy and others ..Respondents

SUMMONS/NOTICE

1. Whereas the above-named Petitioner/Plaintiff has instituted the above suit for Partition in O.S. No. 17 of 2017 against the Respondents/Defendants, which is presently pending on the file of this Hon'ble Court;
2. Whereas the Petitioner/Plaintiff has also filed the present Interlocutory Application No.118 of 2025 seeking impleadment of a necessary and proper party in the above suit;
3. Whereas the said impleadment petition is filed against: Smt. D. Vimalamma, W/o. D. Srinivasa Reddy, Aged about 73 years. Occupation: Housewife. R/o H.No. 81/251, Udyog Nagar, Kurnool City, Kurnool District, Andhra Pradesh;
4. Therefore, you are hereby summoned / notified to appear before this Hon'ble Court either in person or through a duly engaged and instructed Advocate, on 10th February, 2026 at 10:30 A.M., and to answer all material questions relating to the above Partition Suit and the present Interlocutory Application;
5. You are further directed to file your counter / defence, if any, on or before the said date, along with all documents upon which you propose to rely, duly annexed to your counter statement;
6. Take notice that in the event of your failure to appear on the aforesaid date, the matter shall be heard and decided ex-parte in accordance with law.

//By the order of the Court //

Sd/- Pujari Sreedhar, Pujari Sreenitha, Pujari Sreelekha, Kaviraj, Siraj Ahamed, Advocates, Gadwal, Jogoulamba Gadwal District. Cell NO: 9393322456.

(c) eenadu

సాంస్కృతిక సంబరం

ఒంగోలు నగరంలోని పీవీఆర్ పాఠశాల మైదానం వేదికగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ కళా పరిషత్ ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం ఏర్పాటు చేసిన నాదస్వర కచేరీ, షాద్‌నగర్‌కు చెందిన సంస్కార భారతి వారు ప్రదర్శించిన 'మాకు స్వాతంత్ర్యం కావాలి' బాలల నాటిక వీక్షకులను కట్టిపడేశాయి. ఒంగోలుకు చెందిన వారాహి కోలాట భజన మండలి వారి ప్రదర్శనలు ఉర్రూతలూగించాయి. – న్యూస్‌టుడే, ఒంగోలు సాంస్కృతికం

రైతులు మెచ్చేలా రీసర్వే!

తప్పిదాలకు తావులేకుండా కూటమి సర్కారు చర్యలు

రీసర్వేపై రామచంద్రాపురంలో అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది

న్యూస్‌టుడే – మార్కాపురం

గత వైకాపా ప్రభుత్వం చేపట్టిన భూముల రీసర్వే తప్పుల తడకగా సాగింది. నేటికీ ఆ చిక్కులు వెన్నాడుతుండడంతో రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. తాజాగా కూటమి ప్రభుత్వం... ఆ తప్పిదాలను సరిదిద్దుతూ, ఇకపై చేపట్టనున్న రీసర్వేలో కీలక మార్పులు చేసినట్లు మార్కాపురం ఇన్‌ఛార్జి ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, డివిజన్ సర్వేయర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు అన్ని స్థాయిల్లోనూ రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకునేలా చర్యలు చేపట్టిందని వివరించారు. మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లోని 15 మండలాల్లోని 30 గ్రామాల్లో... 12,568.90 ఎకరాలు రీసర్వే చేయనున్నట్లు వెల్లడించారు.

నూతన మార్గదర్శకాల అమలుకు వెబ్‌ల్యాండ్ 1.0కు లాగిన్ అయ్యే అవకాశాన్ని వీఆర్వోలు, సర్వేయర్లకు కల్పించారు. సర్వేయర్ లాగిన్‌లో కొత్తగా మార్పుల కోసం 'రిమార్క్స్' అన్న అంశం జత చేశారు. సర్వర్ సమస్యతో ప్రస్తుతం ఇది ఓపెన్ కావడం లేదు. మ్యుటేషన్, కరెక్షన్, పేర్లు తప్పులను నివేదించే అవకాశాన్ని వీఆర్వో లాగిన్‌కు ఇచ్చారు.

కొత్త విధానం ఇలా...

- రీసర్వే ఎప్పుడు నిర్వహించేదీ రైతుల చరవాణి నంబర్లకు సందేశం పంపుతారు. నోటీసుల జారీ మొదలు, భూ కొలతలు, అభ్యంతరాల పరిష్కారానికి కాలవ్యవధి నిర్దేశించారు.
- గ్రామస్థాయిలో సర్వే అనంతరం భూములకు ల్యాండ్ పార్సిల్ మ్యాప్ (ఎల్‌పీఎం) నంబర్లు కేటాయించి... విస్తీర్ణంలో దొర్లిన తప్పులను సరిచేస్తారు. సర్వేయర్లు రూపొందించిన డేటా పరిశీలన, నిర్ధారణకు గ్రామసభ నిర్వహిస్తారు.
- గతంలో సర్వే అనంతరం పట్టా భూముల రికార్డును ఆర్డీవో స్థాయిలో ఆమోదించాక జేసీకి పంపాల్సి వచ్చేది. ప్రస్తుతం ప్రభుత్వ భూముల వివరాలు మాత్రమే పంపితే సరిపోతుంది. నోటిఫికేషన్-13 జారీ బాధ్యతను జేసీకి అప్పగించారు.
- ముసాయిదా రికార్డును గ్రామసభలో చర్చించి ఆమోదించేందుకు 15 రోజుల సమయం ఇచ్చారు. రైతుల నుంచి వచ్చే అభ్యంతరాలను వెంటనే పరిష్కరించాల్సి ఉంటుంది.

సాంకేతికతపై పట్టు.. నేరగాళ్ల గుట్టురట్టు

సంచలన కేసులు ఛేదిస్తున్న పోలీసులు

నేరం ఏదైనా, నేరస్థుడు ఎన్ని తెలివితేటలు ప్రదర్శించినా ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ముందు చట్టానికి చిక్కక తప్పదు. సాంకేతికత సాయంతో గత ఏడాది కాలంలో జిల్లా పోలీసులు ఛేదించిన కేసులే ఇందుకు నిదర్శనం. సీసీ కెమెరా ఫుటేజీ, నేరగాళ్ల వేలిముద్రలు, కాల్‌డేటా విశ్లేషణలతో క్లిష్టమైన కేసులను సైతం కొలిక్కి తెచ్చారు.

–న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

త్రోవగుంట కల్యాణమండపంలో జరిగిన చోరీ కేసులో నిందితులను పట్టించిన సీసీ కెమెరా ఫుటేజీ

కొద్ది రోజుల క్రితం... ఒంగోలు త్రోవగుంటలోని కల్యాణ మండపంలో వివాహం జరుగుతుండగా వధువు గదిలోకి అపరిచితులు ప్రవేశించారు. రూ.30 లక్షలకు పైగా విలువైన బంగారు ఆభరణాలతో కూడిన బ్యాగును అపహరించారు. విషయం తెలిసిన వెంటనే రంగంలోకి దిగిన తాలూకా పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యక్తులు చేతివాటం చూపినట్లు గుర్తించి... స్వల్ప వ్యవధిలోనే సొత్తు రికవరీ చేసి బాధితులకు అప్పగించారు.

ఆరు నెలలు శ్రమించి...: గుర్తు తెలియని యువతిపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టి హత్య చేశారు. మద్దిపాడులో మృతదేహం లభ్యమైనా ఎటువంటి ఆధారాలు లభించలేదు. రంగంలోకి దిగిన ఒంగోలు గ్రామీణ పోలీసులు జిల్లా వ్యాప్తంగా అదృశ్యమైన యువతుల వివరాలు సేకరించారు. వాటి ఆధారంగా హత్యాచారానికి గురైంది సింగరాయకొండకు చెందిన యువతిగా గుర్తించారు. తరువాత ఆమె చరవాణి కాల్‌డేటాను విశ్లేషించి... ముగ్గురు వ్యక్తులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు నిర్ధారణకు వచ్చి వారికి అరదండాలు వేశారు. ఈ కేసు ఛేదనకు ఏకంగా ఆరు నెలలు శ్రమించారు.

ఐటీ కోర్‌టీమ్, క్లూస్‌టీమ్ పాత్ర కీలకం..

క్లిష్టమైన కేసుల ఛేదనలో జిల్లా కేంద్రంలోని ఐటీ కోర్‌ టీమ్, క్లూస్‌టీమ్ కీలకంగా వ్యవహరిస్తున్నాయి. సంఘటనా స్థలంలో లభ్యమయ్యే వేలిముద్రలు, ఇతరత్రా ఆధారాలతో క్లూస్‌టీమ్ కేసులను కొలిక్కి తెస్తుంటే... సాంకేతిక ఆధారాలు, కాల్‌డేటా విశ్లేషణ వంటి అంశాలపై పనిచేసి నిందితులను చట్టానికి పట్టించడంలో కీలకభూమిక పోషిస్తోంది ఐటీ కోర్‌టీమ్. జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో సీఐ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఈ రెండు విభాగాలు పని చేస్తున్నాయి.

సాంకేతికతతో ఛేదించిన కేసులు...

సంవత్సరం	ఫింగర్ ప్రింట్స్	సీసీ ఫుటేజి	కాల్ డేటా
2024	32	17	20
2025	35	37	32

- ఉమ్మడి జిల్లాలోని సీసీ కెమెరాలు: 6,239
- అవి విస్తరించిన ప్రాంతాలు: 3,384
- కోణం మార్చినవి: 1,481

కెమెరాల కోణం మార్చి..

తమ భద్రత కోసం ప్రజలు, వ్యాపారులు సీసీ కెమెరాలు వినియోగించటం ఇటీవలకాలంలో పెరిగింది. ఈ కెమెరాల కోణంలో కొద్దిపాటి మార్పులు చేయడం ద్వారా... ఆ పరిసరాలు మరికొంత కనపడేలా చేస్తున్నారు పోలీసులు. తద్వారా ఎప్పుడైనా, ఏదైనా నేరం జరిగితే ఆధారాలు లభించే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తిరుపతి ఎస్పీగా పనిచేసిన సమయంలో ఈ తరహా ప్రయోగంతో మంచి ఫలితాలు సాధించారు. జిల్లాలోనూ ఆ విధానానికి శ్రీకారం చుట్టారు పోలీసులు.

సర్వసిద్ధి మాతంగిగా జగదాంబ

మార్కాపురం పట్టణంలో కొలువుదీరిన జగదాంబ ఆలయంలో శ్యామలా నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం... సర్వసిద్ధి మాతంగిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో మహిళలు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

– న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం

కూత అదిరింది

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఆటల పోటీలు సందడిగా సాగుతున్నాయి. ఆయా అంశాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. కబడ్డీలో తలపడుతున్న కనిగిరి, చింతలపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలల జట్లను దిగువ చిత్రంలో చూడొచ్చు.– న్యూస్‌టుడే, కనిగిరి

విద్యార్థులొస్తున్నా ఆగకుండా వెళ్లిపోతున్న ఆర్టీసీ బస్సు

చోదకులారా... కాస్త కనికరించండి!

వీరంతా ఉలవపాడు మండలం వీరేపల్లిలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు. బడి విడిచి పెట్టాక బస్సు కోసం... పదహారో నంబరు జాతీయ రహదారిపై ఇలా ప్రమాదకరంగా పరుగులు పెడుతున్నారు. ఉలవపాడు, రాజుపాలెం, పాజెర్ల, చాగొల్లు, పెద్దగొండపాలెం తదితర గ్రామాలకు చెందిన దాదాపు 150 మంది పిల్లలు ఇక్కడ చదువుతున్నారు. వీరంతా బస్సుల్లో వస్తుంటారు. బడి విడిచి పెట్టాక... నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే హైవే దాటాల్సి వస్తోంది. పేరుకు బస్టాపు ఉన్నా బస్సులు ఆపడం లేదు. శుక్రవారం... బస్సును చూసి పిల్లలు రోడ్డు దాటుతున్న విషయం గమనించి కూడా సదరు చోదకుడు ఆపకుండా వెళ్లిపోవడం గమనార్హం. బడి వేళల్లో కచ్చితంగా బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

– ఈనాడు, ఒంగోలు; న్యూస్‌టుడే, ఉలవపాడు

430 మంది రక్తదానం

రాష్ట్ర మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కనిగిరిలోని అమరావతి మైదానంలో శుక్రవారం నిర్వహించిన శిబిరంలో 430 మంది రక్తదానం చేశారు. తెదేపా ఒంగోలు పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పర్యవేక్షించారు. దాతలకు బహుమతులతో పాటు ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ధ్రువీకరణ పత్రం అందజేశారు. – న్యూస్‌టుడే, కనిగిరి

ఈసీహెచ్ఎస్... సేవలు తుస్!

స్థలం కేటాయించి ఏడేళ్లు | నేటికీ సొంత వసతి లేక చిక్కులు

రాష్ట్రంలో మాజీ సైనికులు అత్యధికంగా ఉన్న జిల్లాల్లో ఉమ్మడి ప్రకాశం ఒకటి. వీరికి వైద్య సేవలందించేందుకు 2003లోనే ఈసీహెచ్ఎస్ పాలీక్లినిక్ మంజూరైనా... నేటికీ సొంత వసతి సమకూరలేదు. అరకొర సౌకర్యాల మధ్య అద్దె భవనంలో కొనసాగిస్తుండడంతో ఇబ్బందులు తప్పడం లేదు. నూతన భవన నిర్మాణానికి గిద్దలూరు కోర్టు సముదాయం సమీపంలో 15 సెంట్ల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఇందుకుగాను కేంద్ర రక్షణశాఖ 2019లో రూ.10.89 లక్షలు చెల్లించింది. ఏడేళ్లు కావస్తున్నా కేంద్ర మాజీ సైనికుల సంక్షేమశాఖ అధికారులు నిధులు మంజూరు చేయక సమస్య నెలకొంది. –న్యూస్‌టుడే,గిద్దలూరు పట్టణం

అద్దె భవనంలో అరకొర వసతుల మధ్య కొనసాగుతున్న ఈసీహెచ్ఎస్ పాలీక్లినిక్

రోజువారీ ఓపీ 170 పైనే...: ప్రస్తుతం గిద్దలూరు - నంద్యాల రహదారిలోని ఓ ప్రైవేటు భవనంలో ఈసీహెచ్ఎస్ క్లినిక్ నిర్వహిస్తున్నారు. దీని పరిధిలో నమోదు చేసుకున్న మాజీ సైనికులు 14 వేల మందికి పైగా ఉన్నారు. వారి కుటుంబసభ్యులతో కలిసి మొత్తం 30 వేల మంది వైద్య సేవలు పొందుతున్నారు. రోజువారీ ఓపీ 170కి పైగా ఉండడంతో క్యూ కట్టాల్సి వస్తోంది. వసతి చాలకపోవడంతో భవనం బయట వేసిన రేకుల షెడ్డులో నిరీక్షించాల్సి వస్తోంది. ఎండలు, వర్షాల సమయంలో అవస్థలు తప్పడం లేదు. వాహనాల పార్కింగ్‌కు అవకాశం లేక జాతీయ రహదారి పక్కన నిలపాల్సి వస్తోంది. స్పెషలిస్ట్ వైద్యాధికారి పోస్టు కేటాయించినా భర్తీ చేయలేదు. ఈ పరిస్థితులతో కొందరు తమ కార్డులను హైదరాబాద్, బెంగళూరు తదితర పట్టణాలకు మార్పు చేసుకున్నారు.

'వెటరన్' మంజూరుతో మేలు...

ఉమ్మడి ప్రకాశం పరిధిలో 80 వేల మందికి పైగా మాజీ సైనికులున్నారు. గిద్దలూరులో వీరి సంఖ్య ఎక్కువగా ఉన్నందున మినీ కంటోన్మెంట్‌గా పరిగణిస్తూ వెటరన్ హాస్పిటల్ (మల్టీస్పెషాలిటీ) మంజూరు చేయాలని మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు కేంద్రానికి విన్నవించారు. ఇందుకోసం అనంతపురం - అమరావతి జాతీయ రహదారిని ఆనుకుని రాచర్ల మండలం ఎడవల్లి పరిధిలోని నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అర్జీ అందజేశారు. ఇది మంజూరైతే స్థానికంగానే మెరుగైన వైద్యం పొందేందుకు వీలుంటుంది. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు చొరవ చూపి తగిన చర్యలు తీసుకోవాలని సంఘం జిల్లా అధ్యక్షుడు జి.సి.అంకన్న, ఉపాధ్యక్షుడు ఎం.కోటారెడ్డి, ఇతర ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నల్లమల సాగర్‌కు నీరొచ్చేలోగా నిర్వాసితులకు పరిహారం

వెలిగొండ ప్రాజెక్టుపై మంత్రి నిమ్మల సమీక్ష

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: ఈ ఏడాది వ్యవసాయ సీజన్ ఆరంభమయ్యేలోగా వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నల్లమల సాగర్‌కు నీటిని తరలించడంతో పాటు... నిర్వాసితులకు పరిహారం అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గంటవానిపల్లె సమీపంలో జరుగుతున్న ఫీడర్ కెనాల్ రక్షణ గోడ పనులను శుక్రవారం పరిశీలించారు. రెండో సొరంగంలో లైనింగ్ పనుల వివరాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్‌తో పోలిస్తే జనవరిలో తక్కువగా జరగడానికి గల కారణాలు తెలుసుకున్నారు. నిర్దేశిత లక్ష్యం చేరుకోవాలంటే నెలకు 600 మీటర్లకు పైగా లైనింగ్ పూర్తి కావాల్సి ఉన్నందున... ఆ మేరకు వేగం పెంచాలని సూచించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... 18 నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం పనులను కొలిక్కి తెచ్చిందన్నారు. ఫీడర్ కెనాల్‌లో పది క్యూసెక్కుల నీరు ప్రవహించినా కట్టలు తెగి గ్రామాలకు ముప్పు తప్పదని నిపుణుల కమిటీ హెచ్చరించినా గత వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కూటమి సర్కారు వచ్చాక రూ.456 కోట్లతో కాలువ పటిష్ఠం దిశగా లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభించిందన్నారు. వారం రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పనులను పరిశీలించి సమీక్ష నిర్వహిస్తారన్నారు. నిర్వాసితులకు రూ.80 కోట్ల పరిహారం మంజూరు చేశామని... నల్లమల సాగర్‌లో నీరు నింపేనాటికి అందరికీ పరిహారం చెల్లించి ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర ఇరిగేషన్ సలహాదారుడు వెంకటేశ్వరరావు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, తెదేపా యర్రగొండపాలెం నియోజకవర్గ బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు, మార్కాపురం, ప్రకాశం జిల్లాల జేసీలు పులి శ్రీనివాసులు, గోపాలకృష్ణ, వెలిగొండ ఎస్ఈ అబూతలీం పాల్గొన్నారు. మంత్రి నిమ్మల... ద్విచక్ర వాహనంపై రెండు కిలోమీటర్లు ప్రయాణించి ఫీడర్ కాలువ పనులను పరిశీలించడం విశేషం.

ఫీడర్ కాలువ రక్షణ గోడ పనులు పరిశీలిస్తున్న మంత్రి రామానాయుడు, పక్కన ఎమ్మెల్యే నారాయణరెడ్డి, ఎరిక్షన్‌బాబు

బాలారిష్టాలు దాటని యూఎఫ్ఎస్

సర్వర్ మొరాయింపుతో అడ్డంకులు | పది శాతమూ పూర్తికాని ప్రక్రియ

న్యూస్‌టుడే – కలెక్టరేట్

ఏకీకృత సర్వే తీరు నత్తకు నడక నేర్పించేలా సాగుతోంది. సాంకేతిక చిక్కులు ప్రధాన అడ్డంకిగా మారాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో కుటుంబ గణన (హౌస్ హోల్డ్ సర్వే) చేపట్టి మ్యాపింగ్ చేశారు. ఈ ప్రక్రియలో పెద్ద ఎత్తున పొరపాట్లు దొర్లాయి. దీంతో అర్హులు సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల లబ్ధి అందుకోలేని దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో వాటిని సరి చేసేందుకు కూటమి సర్కారు ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఎఫ్‌బీఎంఎస్)కు శ్రీకారం చుట్టింది. ఇందుకోసం ఏకీకృత సర్వే (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే-2025) ప్రారంభించింది. ఇంతవరకు బాగానే ఉన్నా ఈ ప్రక్రియ ఇంకా బాలారిష్టాలను అధిగమించడం లేదు.

చేజర్లలో వివరాలు సేకరిస్తున్న సచివాలయ సిబ్బంది

పూర్తి వివరాలు సేకరణ

ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. అందుకు ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో గతేడాది డిసెంబర్ 20న సర్వే ప్రారంభించారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెలాఖరులోగా పూర్తి కావాల్సి ఉన్నా... ఇప్పటివరకు 9.93 శాతం మాత్రమే పూర్తయ్యింది. సర్వర్ చిక్కుల కారణంగా క్షేత్రస్థాయిలో ప్రక్రియ ముందుకు సాగడం లేదు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను తొలగించాల్సి ఉంది. యూఎఫ్ఎస్ సర్వేకు సంబంధించిన యాప్‌లో వ్యక్తిగత, కుటుంబ స్థాయిలో అన్ని వివరాలు నమోదు చేయాల్సి ఉంది.

ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు...

ప్రభుత్వం అమలు చేస్తున్న... పింఛన్లు, పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ; తల్లికి వందనం, ఆటో డ్రైవర్ల సేవలో, మత్స్యకార భృతి తదితర సంక్షేమ పథకాలు వేర్వేరు శాఖల పరిధిలో అమలవుతున్నాయి. సర్వే పూర్తయితే వీటన్నింటినీ క్రోడీకరించి లబ్ధిదారులకు ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు అందిస్తారు. తరువాత వాటి ఆధారంగానే వారికి ఏయే పథకాలు అందించాలన్న ప్రణాళికలు తయారుచేయాలన్నది లక్ష్యం.

ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో సర్వే వివరాలు

- మొత్తం సచివాలయాలు: 717
- వీటిలోని ఉద్యోగులు: 6,036
- సర్వే ప్రారంభించినవారు: 4,082
- మొత్తం కుటుంబాలు: 7,65,627
- ఇప్పటివరకు పూర్తయింది: 75,998

ఓటుతోనే ప్రజాస్వామ్యం బలోపేతం

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ పి.రాజాబాబు అధ్యక్షతన ప్రకాశం భవన్‌లో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో తమవంతు బాధ్యత నిర్వహిస్తామంటూ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, డీటీసీ సుశీల, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్

జిల్లాకు నాలుగు ఏఐ స్టెతస్కోప్‌లు!

ఈనాడు, ఒంగోలు: వైద్య పరీక్షల్లో కీలకంగా మారిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) స్టెతస్కోపుల వినియోగంపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. వీటిని తయారు చేస్తున్న బెంగళూరుకు చెందిన స్టార్టప్ కంపెనీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ రాజాబాబు, డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు, భూగర్భ గనులశాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ ఆన్‌లైన్‌లో చర్చలు జరిపారు. తొలి విడతగా నాలుగు కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. జిల్లా ఖనిజాభివృద్ధి సంస్థ (డీఎంఎఫ్) నిధులు వెచ్చించనున్నారు.

తుక్కు ఇవ్వండి... సరకులు తీసుకోండి!

నేడు ఆరు మండలాల్లో స్వచ్ఛ రథాలు ప్రారంభం

న్యూస్‌టుడే – ఒంగోలు గ్రామీణం, చీమకుర్తి

పర్యావరణానికి పెను విఘాతం కలిగిస్తున్న ప్లాస్టిక్ భూతం నియంత్రణకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా స్వచ్ఛ రథాలు అందుబాటులోకి తెస్తోంది. గతేడాది జులై 10న గుంటూరు గ్రామీణ మండలంలో ప్రయోగాత్మకంగా వీటిని వినియోగించారు. సత్ఫలితాలు రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా ఉమ్మడి ప్రకాశంలోని ఆరు మండలాలను ఎంపిక చేసి... శనివారం నుంచి స్వచ్ఛరథాలను అందుబాటులోకి తెస్తున్నట్లు డీపీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. మద్దిపాడులో కలెక్టర్ పి.రాజాబాబు, ఎమ్మెల్యే విజయకుమార్; మిగతా చోట్ల స్థానిక ఎమ్మెల్యేలు వీటిని ప్రారంభించనున్నారు.

ఇదీ కార్యాచరణ...

ఈ వాహనాల ద్వారా ప్రజల వద్దకే నేరుగా వెళ్లి ప్లాస్టిక్, గాజు, ఇనుము, అట్టపెట్టెలు, పుస్తకాలు వంటి సామగ్రిని సేకరిస్తారు. వీటికి ధర నిర్ణయించి.. అందుకు సమానమైన కిరాణా సరకులు అందజేస్తారు. ఇందుకోసం టెండర్ ప్రక్రియ ద్వారా 'స్వచ్ఛ రథం' కింద మొబైల్ వాహనాలను సిద్ధం చేశారు. ఆయా మండలాల్లో రోజుకో గ్రామం చొప్పున ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ వాహనాలు తిరగుతాయి. వచ్చే ఫలితాలను బట్టి జిల్లాలోని మిగతా మండలాలకు వీటిని విస్తరిస్తారు. సేకరణ కోసం ప్రత్యేకంగా 'స్వచ్ఛ బంధు'లను నియమించారు. వీరికి మండల ప్రజాపరిషత్ నుంచి నెలకు రూ.25 వేలు చొప్పున పారితోషకం ఇస్తారు.

కొత్తపట్నంలో ప్రారంభానికి సిద్ధమైన స్వచ్ఛ రథం

సేకరించే సామగ్రి	ఇచ్చే ధర (కిలోకు రూ.ల్లో)
ఇనుము	20
పేపర్లు	15
పుస్తకాలు	10
అట్టపెట్టెలు	10
ప్లాస్టిక్ సీసాలు	20
గాజు సీసాలు	2
స్టీల్ వస్తువులు	40
అల్యూమినియం	120

- ఇచ్చే సరకులు: కొబ్బరినూనె, సర్ఫ్ ప్యాకెట్, దుస్తులు, ఒంటి సబ్బులు, టీ/కాఫీ పొడులు, గోధుమ పిండి, వేరుశనగ, మినప గుళ్లు, కందిపప్పు, కంఫర్ట్, లేస్, షాంపు ప్యాకెట్లు, పేస్ట్, ఉల్లిపాయలు, పెన్నులు, పెన్సిళ్లు

ఎంపిక చేసిన మండలాలు: చీమకుర్తి, మద్దిపాడు, కొత్తపట్నం, పామూరు, టంగుటూరు, బల్లికురవ

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

మాదిగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (24 జనవరి 2026, శనివారం), రేపు (25 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006, 9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ఉద్యోగోన్నతులు ఇవ్వకుంటే ఉద్యమం తప్పదు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దామోదరరావు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: దీర్ఘకాలికంగా పలు కారణాలతో ఆర్టీసీ ఉద్యోగులకు నిలిచిన ఉద్యోగోన్నతులను ఈ నెలాఖరులోగా ఇవ్వాలని ఏపీపీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏపీ పీటీడీ (ఆర్టీసీ) ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. . 2020లో ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైన తర్వాత ఉద్యోగోన్నతుల విషయంలో నిరంతర జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల్లో దీపావళిలోపు ఉద్యోగోన్నతులు ఇవ్వాలని ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని విమర్శించారు. ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన సమస్యలు పరిష్కరించకుండా వదిలేశారని పేర్కొన్నారు. అర్హత కలిగిన ఉద్యోగులు పదోన్నతి పొందకుండానే ఉద్యోగ విరమణ అవుతున్న నేపథ్యంలో ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నట్లు వివరించారు. సమస్యలు పరిష్కారం కాకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ.నరసయ్య, జిల్లా అధ్యక్షుడు పి.వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శి శ్రీరామ్ పోలయ్య, నాయకులు పి.సుబ్రహ్మణ్యం, కె.నాగేశ్వరరావు, జి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

భుజంగేశ్వర దేవాలయ భూములపై విచారణ

వివరాల సేకరణలో ఆర్డీవో, తహసీల్దార్, దేవాలయ ఈవో, తదితరులు

పామూరు: పామూరులోని శ్రీవల్లీ భుజంగేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన 3.67 ఎకరాల భూమి తనదేనని ఓ వ్యక్తి గ్రీవెన్స్‌లో ఇటీవల అర్జీ ఇచ్చారు. దీంతో ఆర్డీఓ, తహసీల్దార్ సంయుక్తంగా విచారణ చేపట్టారు. విచారణలో దేవాలయ ఈవో గిరిరాజు, నర్సింహబాబు మాట్లాడుతూ ఈ భూమి పూర్తిగా దేవాలయానికే చెందినదని తెలిపారు. ఇందుకు సంబంధించిన అధికారిక రికార్డులను అధికారుల ముందు సమర్పించారు.

ఘనంగా మజున్‌వలీ సాహెబ్ గంధ మహోత్సవం

దర్గా వద్ద భక్తుల సందడి

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి పాతూరులోని హజరత్ మజున్‌వలీ సాహెబ్ గంధ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. దర్గా ముతవల్లి ఖయ్యూం ఆధ్వర్యంలో స్వామివారికి పూలచద్దర్ సమర్పించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి పూజల్లో పాల్గొన్నారు. కులమతాలకు అతీతంగా గంధ మహోత్సవంలో పాల్గొన్నారు. భక్తులకు గంధాన్ని, ప్రసాదాలను పంపిణీ చేశారు. దర్గాను విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో దర్గాకమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

మృతదేహం అంత్యక్రియల విషయంలో వివాదం

స్థానికులతో మాట్లాడుతున్న పోలీసులు

కొత్తపట్నం: ఓ మహిళ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు శ్మశాన వాటికకు తరలించకుండా రోడ్డుపై నిలిపివేసిన సంఘటన మండలంలోని ఈతముక్కలలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో పద్మశాలీలు, గౌడ కులస్థులు కొంత కాలంగా ఒకే చోట అంత్యక్రియలు నిర్వహించుకుంటున్నారు. గతంలో రెండు కులాల మధ్య మాటామాటా పెరగడంతో ఆ శ్మశాన వాటిక స్థలం తమకే చెందినదని గౌడ కులస్థులు చెబుతున్నారు. దీంతో పద్మశాలీలు ఇక్కడ అంత్యక్రియలు చేసుకోవడానికి వీలు లేదని, స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద ప్రధాన రోడ్డుపైనే మహిళ మృతదేహాన్ని నిలిపివేశారు. దీంతో రెండు వర్గాల మధ్య గొడవ చోటుచేసుకుంది. దాదాపు రెండు గంటల వరకు వాగ్వాదం జరిగింది. స్థానికుల సమాచారంతో సీఐ శ్రీనివాసరావు, తహసీల్దార్ రామానాయుడు అక్కడికి చేరుకుని రెండు వర్గాలకు నచ్చజెప్పి మహిళ మృతదేహాన్ని శ్మశానవాటికకు తరలించి అంత్యక్రియలు పూర్తి చేయించారు. అక్కడ హిందువులు ఎవరైనా అంత్యక్రియలు నిర్వహించుకోవచ్చని చెప్పారు. ఎవరైనా అడ్డుకునేందుకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొమరోలు హత్య కేసుపై సమగ్ర దర్యాప్తు

మాట్లాడుతున్న ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, డీఎస్పీ నాగరాజు

మార్కాపురం: మార్కాపురం జిల్లా కొమరోలులో ఈనెల 20న అనుమానాస్పదంగా మృతి చెందిన మొంజుల రామ్ లష్కర్ అనే వ్యక్తికి సంబంధించి సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు మార్కాపురం ఇన్‌ఛార్జి ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, డీఎస్పీ యు.నాగరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక ఉప కలెక్టర్ కార్యాలయం ఆవరణలో విలేకర్ల సమావేశంలో ఏర్పాటు చేసి మాట్లాడారు.

మగ్గం పనులు చేస్తూ జీవనం..

మొంజులరామ్ లష్కర్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, ఉత్తర బిష్ణుపూర్ జిల్లా 24 పరగణాలలోని మగ్రహత్-1 ప్రాంతానికి చెందిన వ్యక్తి. తన మిత్రులతో కలిసి నాలుగు ఏళ్ల కిందట కంభం వచ్చి చుట్టుపక్కల ప్రాంతాల్లో మగ్గం పనులు చేస్తూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 1వ తేదీన కొమరోలు పట్టణంలోని మహీ ఫ్యాషన్ దుకాణానికి వచ్చాడు. దుకాణం యజమాని మహేశ్వరితో మాట్లాడుకుని మగ్గం పనులు చేసేందుకు పనికి కుదిరాడు. అయితే ఈ నెల 19న ఉదయం మద్యం తాగి భోజనం కూడా సరిగా చేయకుండా తిరిగాడు. అదే రోజు రాత్రి తన గదిలో నిద్రపోయాడు. మరుసటి రోజు 20న ఉదయం నిద్రలేవకపోయేసరికి మహేశ్వరికి అనుమానం వచ్చి తన భర్తకు విషయం చెప్పారు. లష్కర్‌ను లేపేందుకు ప్రయత్నించగా అప్పటికే చనిపోయినట్లు గుర్తించారు. మృతుని స్నేహితుడు సద్దాం హుస్సేన్ పోలీసు స్టేషన్‌లో లష్కర్ మృతిపై విచారణ జరపాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 21వ తేదీన పోస్టుమార్టం నిర్వహించామన్నారు. అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించామన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం మృతుడు అతిగా మద్యం తాగడం వల్ల గొంతు ఎండిపోయి లేదా గుండెపోటుతో గానీ చనిపోయి ఉండవచ్చని భావిస్తున్నామన్నారు.

గూడ్సు రైలు చక్రాల వద్ద మంటలు

గిద్దలూరు పట్టణం: గుంటూరు నుంచి నంద్యాల వైపు బొగ్గు లోడుతో గూడ్సు రైలు వెళ్తుంది. శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో ఓ వ్యాగన్ చక్రాల వద్ద మంటలు వస్తుండటంతో గిద్దలూరు రాచర్ల గేటు వద్ద విధుల్లో ఉన్న గేట్‌మెన్ ఎస్.కె. నాయబ్ రసూల్ గమనించి స్టేషన్ మాస్టర్‌కు సమాచారం అందించారు. వెంటనే స్టేషన్ మాస్టర్ రైలును ఆపి చక్రాల వద్ద వస్తున్న మంటలను సిబ్బందితో ఆర్పివేయించారు. అనంతరం ఆ వ్యాగన్‌ను రైలు నుంచి పక్కకు తప్పించి రైలును ముందుకు పంపారు. విధుల్లో సకాలంలో స్పందించి ప్రమాదాన్ని నివారించిన గేట్‌మెన్ నాయబ్ రసూల్‌ను అధికారులు అభినందించారు.

ది ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, ఒంగోలు
(రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య బ్యాంకు)
The Prakasam District Co-Operative Central Bank Ltd., Ongole
(State Government Partnered Bank)
PDCCB

బంగారు ఆభరణముల వేలం ప్రకటన గిద్దలూరు శాఖ

ఈ క్రింద పేర్కొనబడిన ఖాతాదారులు మా బ్యాంకు బ్రాంచి నందు బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి ఋణము పొంది గడువు తీరిన తదుపరి ఎన్ని నోటీసులు పంపినను తమ బాకీలు చెల్లించియుండలేదు. కావున తేది 24.02.2026 (మంగళవారం) మధ్యాహ్నం 3 గంటలకు మా బ్రాంచి ఆవరణలో బంగారు ఆభరణములు బహిరంగ వేలం వేయబడును. కావున వేలంలో పాల్గొనదలచిన వారు ధరావత్తు క్రింద రూ. 10,000/- తేది: 24.02.2026(మంగళవారం) మధ్యాహ్నం 12 గంటల లోపు బ్రాంచి నందు చెల్లించవలయును. నోటీసు అందని వారు మరణించిన బాకీదారుల చట్టపరమైన వారసులు (legal heirs) ఈ పత్రికా నోటీసును తుది నోటీసుగా భావించవలసినదిగా కోరుచున్నాం. ఈ వేలం రద్దు చేయుటకు మరియు వాయిదా వేయుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

వ. నెం	ఋణ ఖాతాసంఖ్య	ఖాతాదారుని పేరు/ భర్త/తండ్రి పేరు	గ్రామము	చెల్లించవలసిన మొత్తం	బంగారం గ్రాములలో
1	206001580715 (DOL 10.12.2024)	వెన్నపూస సురేష్‌రెడ్డి/ చెంచిరెడ్డి	బురుజుపల్లి గిద్దలూరు	212107/- (As On)	39.00

● షరతులు వర్తిస్తాయి. పూర్తి నియమ నిబంధనల కొరకు బ్రాంచి నందు సంప్రదించగలరు.

సం/ బ్రాంచి మేనేజర్, For THE PRAKASAM DIST, CO- OP, CENTRAL BANK LTD, GIDDALUR BRANCH (808), MANAGER

అద్దె భవనాలు.. అరకొర వసతులు

❖ అంగన్‌వాడీల్లో నిర్వాహకుల అవస్థలు

న్యూస్‌టుడే, బేస్తవారపేట:

పొగుళ్లలో అసంపూర్తిగా నిలిచిన అంగన్‌వాడీ కేంద్ర భవనం

ఆరేళ్లలోపు చిన్నారులకు మానసిక, శారీరక వికాసంతో పాటు వారికి పూర్వ ప్రాథమిక విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ భవన నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోవడంతో అద్దె భవనాలే దిక్కు అయ్యాయి. మరికొన్ని కేంద్రాలు పాఠశాలల్లో అరకొర వసతుల నడుమనే నడుస్తున్నాయి. మార్కాపురం జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణంపై గత వైకాపా ప్రభుత్వం చిన్నచూపు చూడటంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు అవస్థలు పడుతున్నారు. అద్దె భవనాలు, శిథిలావస్థకు చేరిన గదుల్లోనే అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించడంతో కార్యకర్తలు, నిర్వాహకులు పడరాని పాట్లు పడుతున్నారు. వైకాపా ప్రభుత్వం విస్మరించిన భవన నిర్మాణాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనైనా పూర్తి చేయించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పశ్చిమ ప్రకాశంలో వివరాలిలా..

ఐసీడీఎస్ ప్రాజెక్టులు:	08
అంగన్‌వాడీ భవనాలు:	1,628
అద్దె భవనాల్లో కొనసాగుతున్నవి:	631
సొంత భవనాలు:	672
ఉచిత భవనాల్లో నిర్వహించేవి:	325
అసంపూర్తిగా నిలిచిపోయిన నిర్మాణాలు:	208
గర్భిణులు:	5,201
బాలింతలు:	5,656
చిన్నారులు:	51,861

సామగ్రి ఇంటికి తీసుకెళ్లి..

కోనపల్లి పంచాయతీ పొగుళ్లలోని అంగన్‌వాడీ కేంద్రం దాదాపు 10 ఏళ్లుగా అసంపూర్తిగా ఉంది. అక్కడ సుమారు 26 మంది చిన్నారులు, ముగ్గురు బాలింతలు ఉన్నారు. భవనానికి తలుపులు, కిటికీలు లేవు. దీంతో గత్యంతరం లేక దాంట్లోనే కేంద్రాన్ని నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో సాయంత్రం అయితే వంట సామగ్రి, ఇతర వస్తువులు ఇంటికి తీసుకెళ్లడం మళ్లీ మరుసటి రోజు కేంద్రానికి తెచ్చుకోవడం పరిపాటిగా మారింది.

కొద్దిపాటి నిధులు వెచ్చిస్తే అందుబాటులోకి..

గొట్టమిండ్లలోనూ అంగన్‌వాడీ భవనానికి కిటికీలు, తలుపులు ఏర్పాటు చేసి ప్లాస్టరింగ్ పూర్తి చేశారు. పనులన్నీ దాదాపు పూర్తయినా భవనంలో బండలు, రంగులు తదితర చిన్నపాటి పనుల కారణంగా మధ్యలోనే ఆగిపోయింది. కొద్దిపాటి నిధులు వెచ్చిస్తే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

ప్రతిపాదనలు పంపాం..

మార్కాపురం జిల్లా పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్‌వాడీ భవనాలు మొత్తం 208 ఉన్నాయి. వాటిలో కొద్దిపాటి నిధులు వెచ్చిస్తే అందుబాటులోకి వచ్చేవి చాలానే ఉన్నాయి. వాటి పూర్తి కోసం నిధులు కేటాయించాలని ఇటీవలే ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం.

– ఎం.పద్మావతి, ఐసీడీఎస్ ఇన్‌ఛార్జి పీడీ, మార్కాపురం జిల్లా

శనగ పంటను పరిశీలిస్తున్న డీఏవో శ్రీనివాసరావు, సిబ్బంది

పారదర్శకంగా పంట నమోదు

పేర్నమిట్ట(సంతనూతలపాడు): పంట నమోదులో రైతులను తప్పనిసరిగా భాగస్వాములను చేయాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం పేర్నమిట్టలో పంట నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట నమోదులో పారదర్శకతను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం మూడంచెల విధానాన్ని తీసుకువచ్చిందన్నారు. రైతులకు ఎస్ఎంఎస్ విధానంతో ముందుగానే యాప్‌లో నమోదు చేసి పంట నమోదుకు నిర్ణీత రోజున రావడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 25లోపు పంట నమోదు, ఈకేవైసీ పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం పంట నమోదును, శనగ పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకుడు బి.రమేష్‌బాబు, ఏవో పి.పావని, ఏఈవో సుబ్బారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి అవసరం

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు, పక్కన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా వాటిని నియంత్రించాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో శుక్రవారం రహదారి భద్రత జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 22 ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు నెల రోజులపాటు ప్రత్యేక విజిలెన్స్ ఉండాలన్నారు. స్పీడు గన్స్ ద్వారా వాహనాల వేగాన్ని గమనించి, పరిమితికి మించిన స్పీడుతో వెళ్తున్న వాహనాలపై జరిమానా విధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ, జాతీయ రహదారుల్లోకి సర్వీస్ రోడ్లు కలుస్తున్న చోట ప్రమాదాల నివారణకు మిర్రర్లు, రిఫ్లెక్టర్లు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాలు జాతీయ రహదారులపై నిలబడకుండా చూసేందుకు ఆయా మార్గాల్లో ప్రభుత్వం కల్పించిన వాహనాల నిలుపుదల ప్రదేశాలు, ఇతర సౌకర్యాల గురించి టోల్‌ప్లాజాల వద్ద వాహనదారులకు మైకుల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో డీటీసీ సుశీల, మార్కాపురం ఆర్డీవో చందన, ఆర్అండ్‌బీ ఎస్ఈ రవినాయక్, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సుచిత్రను అభినందిస్తున్న మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేలు తదితరులు

గ్రంథాలయ ఛైర్‌పర్సన్ ప్రమాణస్వీకారం

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పర్సన్‌గా ముప్పవరపు సుచిత్ర ప్రమాణస్వీకారం సభ శుక్రవారం ఒంగోలులో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీరయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందనడానికి ఇదే నిదర్శనమన్నారు. గ్రంథాలయం చాలా విలువైందని, జిల్లాలో లైబ్రరీలు, లైబ్రేరియన్ పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. సుచిత్ర వీరయ్య చౌదరికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ.. మార్పు కనిపించేలా గ్రంథాలయాలను తీర్చి దిద్దాలని సూచించారు. సుచిత్ర మాట్లాడుతూ.. ఇంత బాధ్యతలను తనపై ఉంచిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. వీరయ్య చౌదరిని హత్య చేసిన వారిని రాజకీయంగా వెలివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బీఎన్.విజయకుమార్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుమూల అశోక్‌రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, నాయకులు ఎరిక్షన్‌బాబు, దామచర్ల సత్యనారాయణ, మేయర్ గంగాడ సుజాత, వీరయ్య చౌదరి అభిమానులు పాల్గొన్నారు.

ప్రొవిజనల్ మెరిట్ జాబితా విడుదల

ఒంగోలు నగరం: వైద్యవిధాన పరిషత్ పరిధిలోని ఆసుపత్రుల్లో ఖాళీ పోస్టులకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రొవిజనల్ మెరిట్ జాబితాను వెబ్‌సైట్‌లో ఉంచినట్లు జిల్లా సమన్వయకర్త శ్రీనివాసనాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్, ఆడియో మెట్రిషియన్, థియేటర్ అసిస్టెంట్, జనరల్ డ్యూటీ అటెండెంట్, ఆఫీసు సబార్డినేట్ తదితర పోస్టులకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించి మెరిట్ జాబితాను రూపొందించామన్నారు. వెబ్‌సైట్‌లో ఉన్న వివరాలు పరిశీలించుకొని ఏదైనా అభ్యంతరాలుంటే ఈ నెల 28 లోపు పనిదినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల లోపు పాత రిమ్స్ సముదాయంలోని కార్యాలయంలో అందజేయాలన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 157, రిటైల్ లైవ్ - 184, చికెన్ విత్ స్కిన్ - 267, చికెన్ స్కిన్‌లెస్- 304

అడ్డొస్తున్నాడని...అంతమొందించింది

❖ తమ్ముడితో కలిసి భర్తను చంపిన భార్య

లాలుశ్రీనుతో, భార్య ఝాన్సీ

పెద్దారవీడు: పెద్దారవీడు మండల పరిధిలో వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడనే కారణంగా భర్తను తమ్ముడి సాయంతో కళ్లలో కారం కొట్టి ఓ భార్య హత్య చేసిందని డీఎస్పీ నాగరాజు తెలిపారు. ఈ ఘటన బుధవారం జరిగిన విషయం తెలిసిందే. పూర్తివివరాలు సేకరించి శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వెల్లడిస్తున్నట్లు ఆయన తెలిపారు.

❖17 ఏళ్ల క్రితం వివాహం..

దోర్నాలకు చెందిన అడపాల లాలు శ్రీను(38)కు సున్నిపెంటకు చెందిన ఝాన్సీకి 17ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ముగ్గురు సంతానం. లాలు శ్రీను లారీ చోదకుడిగా చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. ఈ క్రమంలో రెండు నెలల క్రితం గంజాయి విక్రయిస్తూ ఒంగోలు జైలులో రిమాండ్‌లో ఉన్నాడు. అప్పటికే నిందితురాలు ఝాన్సీకి తమ్ముడి స్నేహితుడు జమ్మిదోర్నాలకు చెందిన కారు చోదకుడు సూర్యనారాయణతో వివాహేతర సంబంధం కొనసాగుతోంది. రిమాండ్‌లో ఉన్న అతడిని కలిసేందుకు వెళ్లిన భార్యను, తమ్ముడిని బయటకు వచ్చి చంపేస్తానంటూ బెదిరించారు. ఈ నేపథ్యంలో తానే అతన్ని చంపాలని నిర్ణయించుకుని గుంటూరుకు చెందిన మరో నలుగురితో రూ. రెండు లక్షలు సుపారీ ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు.

❖ రెండు చోట్ల విఫలమై...

ఒంగోలు నుంచి బెయిల్‌పై వస్తున్న క్రమంలో ముందుగా అనుకున్న ప్రకారం చీమకుర్తి వద్దగానీ, పొదిలి వద్దగానీ చంపాలనుకుంటే కుదరలేదు. చివరకు పెద్దారవీడు అంకాలమ్మ గుడి సమీపంలో మూత్ర విసర్జనకు కారు ఆపాలని కోరారు. కారులో తమ్ముడు, భార్య ఝాన్సీ పథకం ప్రకారం వేచి ఉండగా వెనుక బండిపై వచ్చిన సూర్యనారాయణ, అతని స్నేహితులు మృతుడి కళ్లలో కారం కొట్టగా, కారులో వెంటతెచ్చుకున్న కత్తితో భార్య, ఆమె తమ్ముడు పొడిచారు. దీంతో లాలుశ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు.

❖ పోలీసులకు నిందితులే సమాచారం ఇచ్చి...

మీరిద్దరూ లొంగిపోతే మేం బయట ఉండి బెయిల్‌పై తెస్తామని ఇతర నిందితులు వారికి చెప్పారు. దీంతో ఝాన్సీ, ఆమె తమ్ముడు పోలీసులకు చెప్పారు. వీరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని, మిగిలిన వారిని త్వరలోనే పట్టుకుని కోర్టులో హాజరు పరుస్తామని డీఎస్పీ నాగరాజు తెలిపారు. సమావేశంలో త్రిపురాంతకం సీఐ జి.అస్సాన్, ఎస్సై సాంబశివయ్య పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోండి

ప్రతిజ్ఞ చేస్తున్న డిప్యూటీ డీఈవో శ్రీనివాసులు, పాఠశాల సిబ్బంది

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈవో ఎం.శ్రీనివాసులు, ఎంఈవో శర్వాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో ఓటరు ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేలా విద్యార్థులు వారి గ్రామాల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు.

బస్సు, ద్విచక్ర వాహనం ఢీ..

❖ భర్త మృతి.. భార్యకు తీవ్ర గాయాలు

తిమ్మాయపాలెం (అద్దంకి), న్యూస్‌టుడే: పాఠశాల బస్సు, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో భర్త చిన్నా(40) దుర్మరణం చెందగా, భార్య రాజమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన అద్దంకి మండలం తిమ్మాయపాలెం సమీపంలోని ఇటుకబట్టీల వద్ద శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. సీఐ ఎ.సుబ్బరాజు కథనం మేరకు.. ముండ్లమూరు మండలం పెదఉల్లగల్లుకు చెందిన టి.చిన్నా.. ఒంగోలు బ్యాడ్మింటన్ స్టేడియం కాపలాదారుగా పనిచేస్తున్నాడు. భార్యతో కలిసి బ్యాంక్ పనినిమిత్తం ఉదయం ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వచ్చి.. సాయంత్రం తిరిగి ఒంగోలు వెళుతుండగా.. విద్యార్థులతో ముండ్లమూరు మండలం అగ్రహారానికి వెళుతున్న అద్దంకికి చెందిన ఓ కార్పొరేట్ పాఠశాలకు చెందిన బస్సు.. సంఘటనా స్థలం వద్ద ఎదురుగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో టి.చిన్నాకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య రాజమ్మ కూడా తీవ్రంగా గాయపడింది. అదే సమయంలో అటువైపు వెళుతున్న దర్శి సీఐ వై.రామారావు క్షతగాత్రురాలిని ఆటోలో ఎక్కించి అద్దంకి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలుకు తరలించారు. చిన్నాకు ముగ్గురు సంతానం ఉన్నారు.

తప్పిన ప్రమాదం..

లారీ మీద పడిన కర్రల ట్రాక్టరు

కనిగిరి, న్యూస్‌టుడే: కర్రల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ తిరగబడి లారీ మీద పడిన సంఘటన శుక్రవారం రాత్రి మున్సిపాలిటీ సమీపంలోని చింతలపాలెం రోడ్డుపై జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం.. వివరాల్లో కెళితే కనిగిరి నుంచి పెద అలవలపాడు కర్రలలోడుతో వెళ్తున్న ట్రాక్టర్ చింతలపాలెం బ్రిడ్జి వద్ద అదుపు తప్పి లారీ మీద పడి పోయింది. అయితే ఈ సమయంలో రోడ్డు మీద ఎవరూ లేక పోవడంతో ప్రమాదం తప్పింది. కర్రలు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ అయింది. పోలీస్‌లు వచ్చి కర్రలు తొలగించి క్లియర్ చేశారు.

పాఠశాల బస్సును ఢీకొన్న టిప్పర్



దెబ్బతిన్న బస్సు ముందు బాగం

పేర్నమిట్ట(సంతనూతలపాడు), న్యూస్‌టుడే: రోడ్డు దాటుతున్న పాఠశాల బస్సును టిప్పర్ ఢీకొన్న సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నగరంలోని శ్రీ చైతన్య పాఠశాల బస్సు విద్యార్థులను దింపి స్థానిక లింగారెడ్డి నగర్ వద్ద రోడ్డు దాటుతుంది. అదే క్రమంలో ఒంగోలు నుంచి వస్తున్న టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో పాఠశాల బస్సులో విద్యార్థులెవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సు డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బస్సు ముందుభాగం దెబ్బతింది. అనంతరం ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా బస్సును పక్కకు తీశారు.

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

EDUCATION

DISTANCE EDUCATION

B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc(IT&CS), B.Sc (Ag), BBA, BCA, D.Pharm, B.Pharm, LLB, Ph.D, 10th, Inter. Noble Institute, Nellore. Ph: 8008303655, 9440278681

REAL ESTATE

PLOT FOR SALE

ఒంగోలులో హైవే ఫేసింగ్ ప్లాట్స్ & తక్కువ బడ్జెట్ ప్లాట్స్ గది 30వేల - 1లక్ష వరకు. సంప్ర: 73864 98389.

LEASE

ఒంగోలులో నూతనంగా ప్రారంభించిన వాటర్‌ప్లాంట్+ షాపుతో సహా లీజుకు ఇవ్వబడును. ఆసక్తి కలవారు సంప్ర|| ✆ 89770 56256

AGRICULTURE LANDS

133 ఎకరాలు, రెండు పక్కల వాగు, పుష్కలమైన నీటి వసతి. ఒంగోలుకు 45 KM. మర్రిపూడి (M), చిమట(v). Ph: 8977500558

TO LET

ఒంగోలు EKB ప్రక్కన ZUDIO షోరూమ్ ఎదురు 2000Sft బిల్డింగులో 2nd ఫ్లోర్ కమర్షియల్స్ అద్దెకు ఇవ్వబడును. 97409 03676.

JOBS

WANTED Female Telecallers to work for reputed Universities Good Salary and Incentives ✆ 98842 77766

Wanted Exp. Female Telecallers for EduConsultancy in Ongole,VIP Road, near Alluraiah Sweets,Sal.15k 20k, Q:Degree.7675998704.

SS ఆటోఫైనాన్స్ లంబాడిడొంక ఒంగోలు నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, కలెక్షన్ మేనేజర్ కావలెను. సంప్ర|| 9AMto8PM. ✆8886663579

చీమకుర్తి శ్రీ శ్రీనివాస స్టోన్ క్రషర్స్‌లో పని చేయుటకు కంప్యూటర్ అనుభవం గల అకౌంటెంట్ కావలెను. మంచి జీతం+భోజనం 8500042999,7729040207.

హైదరాబాద్/ గుంటూరులోని సీసీటీవీ/ నెట్‌వర్కింగ్ కంపెనీకి ఫ్రెషర్స్ కావలెను, శాలరీ 15000/ వరకు. ✆ 9731722666, 9731567105.

ITC కంపెనీ ఒంగోలులో పనిచేయుటకు సేల్స్‌మెన్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. ఆ-10th పైన Age: 20/30, జీతం+ఇన్సెంటివ్. ఇంటర్వ్యూ: 23,24,25. సెల్: 62811 98937.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో. జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

శ్రీరామ్ చిట్స్ ఒంగోలు బ్రాంచి నందు పనిచేయుటకు మార్కెటింగ్&రికవరీ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీ:16వేలు +ఇన్సెంటివ్స్. అ: ఏదైనా డిగ్రీ, టూవీలర్ తప్పనిసరి. వ:32సం||లోపు. ✆ 9849824191.

FACULTY/ TEACHERS

ఒంగోలు EURO - KIDS PRE స్కూల్‌లో పనిచేయుటకు టీచర్స్ (పార్ట్‌టైం/ ఫుల్‌టైం) కావలెను. అర్హత: డిగ్రీ, స్పోకెన్ ఇంగ్లీష్ వార్కి ప్రాధాన్యత. ✆ 9000984429

SECURITY GUARDS

గుంటూరులో పేరుపొందిన కాలేజీలో సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావలెను. 12 గంటలు డ్యూటీ. సంప్ర: 6305140127, 6281938283, SRSF.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కనిగిరి

●కనిగిరి ● గిద్దలూరు

కనిగిరి: రక్తదాతలకు కొబ్బరి బోండాలు కొట్టించి ఇస్తున్న యిరపని సుబ్బారావు

రక్తదానం చేస్తున్న రెండు కళ్లులేని దివ్యాంగుడు నరసింహులుని పలుకరిస్తున్న ఎమ్మెల్యే, తెదేపా పార్లమెంట్ అధ్యక్షుడు ఉగ్రనరసింహారెడ్డి

రక్త దానం.. అన్ని దానాల్లో మిన్న

కనిగిరి, న్యూస్‌టుడే: రక్త దానం అన్ని దానాల్లో మిన్న అని ఎమ్మెల్యే, తెదేపా ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు పట్టణంలోని అమరావతి మైదానంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఆరు మండలాల అభిమానులతోపాటు ఎమ్మెల్యే ఉగ్ర కూడా రక్తదానం చేసి మాట్లాడారు. పామూరు మండలం అయ్యవారి పల్లికి చెందిన దివ్యాంగుడు, రెండు కళ్లులేని పత్తిపాటి నరసింహులు లోకేష్ మీద అభిమానంతో వచ్చి రక్తదానం చేయడం ప్రశంసనీయమన్నారు. అలాగే సీయస్‌పురం మండలం చింతపూడికి చెందిన వరలక్ష్మి, ప్రసాద్ దంపతులు కూడా రక్తదానం చేశారన్నారు. ◗ అమరావతి మైదానంలో రక్త దానం చేసిన వారికి కనిగిరి పట్టణానికి చెందిన కొబ్బరి బోండాల వ్యాపారి యిరపని సుబ్బారావు వెయ్యికి పైగా కొబ్బరి కాయలు ఉచితంగా అందజేశారు.

పామూరు: కేక్ కట్ చేస్తున్న తెదేపా నాయకులు, కార్యకర్తలు

◗ కంభం: రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక చౌక్ సెంటర్‌లో తెదేపా నాయకులు కేకు కోసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బిజ్జాల కిశోర్, కొత్తపల్లి శ్రీనివాసులు, అనీస్ అహమ్మద్, గోన చెన్నకేశవులు, కోటయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

◗ పామూరు, న్యూస్‌టుడే: మండలంలోని బొట్లగూడూరులో నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటపాటి జనార్దన్, మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కంభం: వేడుకల్లో పాల్గొన్న తెదేపా నాయకులు

వ్యాధులపై అప్రమత్తత అవసరం

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే:: సాంక్రమిక వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా ఆరోగ్య, ఆశకార్యకర్తలు గ్రామాల్లో అవగాహన కల్పించాలని వైద్యాధికారి సందీప్ అన్నారు. శుక్రవారం మండలంలోని పీహెచ్‌సీలో ఆరోగ్య, ఆశ కార్యకర్తలకు సమీక్ష నిర్వహించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి లక్ష్మీభార్గవి, సీహెచ్‌వో బాలచెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కంభం, న్యూస్‌టుడే: విద్యుత్తు పరివర్తకాల దిమ్మెలు, మరమ్మతుల కారణంగా కందులాపురం కూడలి, ఏబీఎం చర్చి, నీటి పారుదల శాఖ కార్యాలయం తదితర ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ వెంకట నరసయ్య శుక్రవారం ఒక ప్రకటలో తెలిపారు.

వాగులు.. వరదొస్తే అవస్థలు!

న్యూస్‌టుడే బేస్తవారపేట

☛ వంతెనల ఎత్తు పెంచాలని ప్రజల వినతి

గిద్దలూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని వంతెనలు తక్కువ ఎత్తులో ఉండడంతో ఏటా వర్షాకాలంలో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. భారీ వర్షాలు కురిసినప్పుడల్లా ఆయా వంతెనలపై వాగులు పొంగి పొర్లుతుండటంతో పలు గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. వరద తీవ్రత తగ్గేంత వరకు అత్యవసర పరిస్థితుల్లోనూ వాగులు దాటే మార్గం లేక రోజుల తరబడి గ్రామాల్లోనే తలదాచుకోవాల్సిన దుస్థితి నెలకొంటుందని వాహనదారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరోమారు వరదలు రాకమునుపే లోతట్టు వంతెనలపై చొరవ తీసుకుని వాటి ఎత్తును పెంచేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నిలిచిపోతున్న రాకపోకలు..

మండలంలోని పూసలపాడు నుంచి ఆర్.కొత్తపల్లికి వెళ్లే దారిలో దశాబ్దాల కిందట నిర్మించిన వంతెన పూర్తిగా దెబ్బతింది. సిమెంట్ పెచ్చులు లేచిపోయాయి. వంతెన పైభాగమంతా నీటి ప్రవాహానికి కోతకు గురై పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. గంగమ్మ వాగు వచ్చినప్పుడల్లా వంతెనపై ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీంతో ఆ సమయంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అక్కడ మరో నూతన వంతెన నిర్మించి సమస్యను పరిష్కరించాలంటూ గ్రామస్థులు పలుమార్లు అధికారులకు విన్నవించినా వారు ప్రతిపాదనలతోనే సరిపెడుతున్నారు తప్ప వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. బేస్తవారపేట-చిన్నకంభం వెళ్లే మార్గంలో ఉప్పువాగుపై తక్కువ ఎత్తులో వంతెనను నిర్మించడంతో వాగు ఉప్పొంగితే రోజుల తరబడి రాకపోకలు స్తంభించిపోతున్నాయి.

కీలకమైన రహదారిలోనూ తప్పని ఇక్కట్లు..

బేస్తవారపేట పంచాయతీ పాపాయిపల్లి సమీపంలోని ఒంగోలు-నంద్యాల రహదారిలో పీటిరి వాగు వంతెన సైతం అతి తక్కువ ఎత్తులో ఉంది. అక్కడి వాగుకు కొన్నేళ్ల కిందట వరదలు వచ్చాయి. అప్పుడు ఓ ట్రాక్టర్ చోదకుడు వాగు దాటేందుకు ప్రయత్నించి నీటిలో జారిపడిపోయాడు. అదే వాగుకు గతేడాది మొంథా తుపాను ధాటికి వరదలు రావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. వంగపాడు సమీపంలోని గుండ్లకమ్మ వాగుపై ఉన్న వంతెన, బసినేపల్లి సమీపంలోని వంతెనలు తక్కువ ఎత్తులో ఉండటంతో వాటిపై వాగులు పొంగుతున్నాయి. వీటితో పాటు అర్ధవీడు మండలంలోని అయ్యవారిపల్లిలో జంపలేరుపై ఉన్న కల్వర్టు, బొల్లుపల్లి, అచ్చంపేటలో ఉన్న చప్టాలు, కంభం మండలం రావిపాడులో గుండ్లకమ్మపై ఉన్న వంతెనలపై వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో రోజుల తరబడి రాకపోకలు నిలిచిపోతున్నాయి.

పాపాయిపల్లి సమీపంలోని ఒంగోలు-నంద్యాల రహదారిలో వంతెనపై ఉద్ధృతంగా ప్రవహించిన ఉప్పువాగు (పాత చిత్రం)

పోలేరమ్మకు బోనాలు

ఊరేగింపుగా బోనాలు తీసుకెళ్తున్న భక్తులు

కంభం, న్యూస్‌టుడే: మండలంలోని రావిపాడు గ్రామంలో కొలువైన పోలేరమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గ్రామస్థులు అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులి వాహనంపై అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు అమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి మూలవిరాట్‌కు పూజలు చేశారు. కాయకర్పూరాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

విద్యార్థిని నిజాయతీ

కంభం, న్యూస్‌టుడే: మండలంలోని రావిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థిని వీరిశెట్టి ప్రణవి మూడు రోజుల కిందట పాఠశాలలో బంగారు చెవి బుట్టలు పోగొట్టుకుంది. ఎంత వెతికినా అవి కనిపించలేదు. శుక్రవారం మరో విద్యార్థిని హాఫీపాకు పోయిన బంగారం చెవి బుట్ట దొరికింది. దానిని బాలిక ఉపాధ్యాయులకు అందజేసింది. విషయం తెలుసుకున్న బాధిత విద్యార్థిని తండ్రి రామకృష్ణ బంగారం అందజేసిన విద్యార్థినికి దుస్తులు బహుమతిగా అందజేశారు. దొరికిన బంగారం బుట్టను తెచ్చి ఇచ్చిన విద్యార్థినిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

సరస్వతీ నమస్తుభ్యం!

సీఎస్‌పురం: నాగులవరం పాఠశాలలో సరస్వతీ పూజలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కనిగిరి: సరస్వతీ దేవికి మొక్కుతున్న విద్యార్థులు

కనిగిరి, న్యూస్‌టుడే: వసంత పంచమి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు చదువుల తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ◗ సి.ఎస్.పురం: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శుక్రవారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ◗ పెదగోగులపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అక్షరాభ్యాసం చేయించారు. ◗ కనిగిరి: చింతలపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఫైనల్‌లో కనిగిరి పట్టణ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, చింతలపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రికెట్ పోటీలు హోరాహోరీ జరిగాయి. చివరకు ఫైనల్‌లో చింతలపాలెం జట్టు విజయం సాధించింది. ◗ రాచర్ల: మండలంలోని ఆకవీడు జడ్పీ ఉన్నత పాఠశాలలో సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం.వి.భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని జేపీ చెరువు ప్రాథమిక పాఠశాలలో సరస్వతీ అమ్మవారికి విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు చేశారు. ఉపాధ్యాయుడు వై.వి.నారాయణరెడ్డి 4, 5 తరగతుల విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. అర్చకుడు సత్యనారాయణ శాస్త్రి, ప్రధానోపాధ్యాయుడు ఆదినారాయణ, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ◗ కొమరోలు గ్రామీణం: స్థానిక ఎస్‌బీఎన్ఆర్ఎం ఉన్నత పాఠశాలలో చిన్నారులకు తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అక్షరాభ్యాసం చేయించారు.

అభ్యసన సామర్థ్యాల మెరుగుకు కృషి చేయాలి

బేస్తవారపేట, న్యూస్‌టుడే: విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల మెరుగుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో-1 మధుసూదన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని పెంచికలపాడు ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలోని పలు దస్త్రాలు, వసతులు, సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు.

పింఛన్లు మంజూరు చేయాలని వినతి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. పలు రెవెన్యూ సమస్యలపై అర్జీలు అందజేశారు. నివేశన స్థలాలు అందించాలని, పింఛను మంజూరు చేయాలని కోరారు. అంతకు ముందు గిద్దలూరు - కొమరోలు రహదారిలో రాజుపాలెం వరకు రూ.4 కోట్లతో నిర్మాణం చేపడుతున్న ఆర్‌అండ్‌బీ రహదారి పనుల భూమిపూజలో పాల్గొన్నారు. తహసీల్దార్ ఎం.ఆంజనేయరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు మధుసూదన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలి

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని ఎంఈవో జగన్నాథం ప్రసాదరావు అన్నారు. సి.ఎస్.పురం మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీచేశారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని చెప్పారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

బస్సు, కారు ఢీ!

కంభం, న్యూస్‌టుడే: ఆర్టీసీ అద్దె బస్సు, కారు ఢీకొన్న సంఘటన స్థానిక వై జంక్షన్ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. మార్కాపురం నుంచి నంద్యాల వెళ్తున్న బస్సు జాతీయ రహదారి నుంచి బస్టాండ్ వైపు వచ్చేందుకు మలుపు తిరుగుతుండగా, బేస్తవారపేట నుంచి కందులాపురం కూడలి వెళ్తున్న కారు ఢీకొంది. రెండు వాహనాలు దెబ్బతిన్నాయి. ఎవరికీ గాయాలు కాలేదు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Ongole - I Branch, Prakasam District issue the following notice to the general public. My client intends to grant loan to the applicant **Padarthi Kiran Kumar, S/o Kotaiah,** D.No. 7-957, 3rd Line, Sivaprasad Colony, M.M.Donka, Ongole, Prakasam District, Andhra Pradesh submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents I have submitted my legal opinion as follows for the property as security by way of Registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes etc., shall be informed to the below address within 5 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE OF IMMOVABLE PROPERTIES

Prakasam District Registration, Ammanabrolu Sub- Registration, Naguluppalapadu Mandal, Chekurapadu Panchayat and Village in Sy.no.124 out of an extent of Ac. 1.40 cents, in it Suvarnakuter Layout as per plan plot No. 8 an extent of 205.8 Sq.yds bounded by: **East:** Property of others - 60 ft, **South:** Site in Plot No. 10-31.8 ft, **West:** Site in Plot No. 9 - 60 ft, **North:** 12 Mtrs wide road - 30.1 ft.

Sd/- **M.S.S.PRASAD**
Advocate & Legal Advisor, AP/3706/2023

PUBLIC NOTICE

Under the instructions of my client, The Branch Manager, Shriram Finance Limited, **Giddalur** Branch of Prakasam District, I issued the following **PUBLIC NOTICE** to the General Public.

One, **Srinivasulu Araveeti S/o Pedda Venkateswarlu China Cumbum Village, Cumbum Mandal & Markapur District intended to borrow loan** and create Equitable Mortgage of her Schedule Property in favour of my Client for the loan to be borrowed by him. As such if anyone has any claims, charges, Mortgages, Sale Agreements, Court attachments, Court disputes etc., should be informed by them to me within Five days from the date of this Public Notice, Otherwise later objections will not bind my Client in this regard.

SCHEDULE-I: Prakasam District, Ongole Regd. District, Cumbum Sub District, Cumbum Mandal, China Cumbum Grama Panchayat lands limits, in Sy.No. 457-1, vacant site of Plot No.s 1, 2, 3, 4, 5 & 6 with an extent of 419.44 sq.yards or 352.33 Sq.mts bounded by East: Land of Plot No.s 7 to 13, South: Bestavaripet to Chinna Cumbum Road, West: 15 feet width Road, North: Others Land i.e., Admeasuring that East to West: 50 feet, North to South: 75.6 feet, in total 419.44 Sq.yrds or 352.33 Sq.mts vacant site (Regd. Doc No. 1705/2025, SRO - Cumbum)

GIDDALUR, Date:12.01.2026 — Sd/- **BODDU PRAKASH,** M.Sc., L.L.B., Advocate, GIDDALUR, Cell No:93934 56730

PUBLIC NOTICE

Under the instructions of my client, The Branch Manager, Shriram Finance Limited, **Giddalur** Branch of Prakasam District, I issued the following **PUBLIC NOTICE** to the General Public.

One, Smt. Dudekula Peeramma W/o Meera Hussain in Besthavaripeta, (Village & Mandal), Markapur District, intended to borrow loan and create Equitable Mortgage of her Schedule Property in favour of my Client for the loan to be borrowed by her. As such if anyone has any claims, charges, Mortgages, Sale Agreements, Court attachments, Court disputes etc., should be informed by them to me within Five days from the date of this Public Notice, Otherwise later objections will not bind my Client in this regard.

SCHEDULE-I

Prakasam District, Markapur Registration Cumbum Sub - Registrar, Besthavaripeta Grama panchayat, Besthavaripeta village area, Sy.No. 36/2, Door No. 9-48-33B, and Assessment No. 2449 RCC Building site to the bounded by East: Road, South: Building of Subbaiah and others, West: Road, North: Joint wall of Dudekula Chinna Peera Hussain Midde, Admeasuring that East to West - 69 Feets, North to South 12 1/2 Feets, in total 96 Sq.yards (or) 80.64 Sq.meters building site. including East to west 41 Feet, North to South 12.5 Feets in Total 512.5 Sq.Feet RCC Building. (Doc.No. 2346/2018) Sro Cumbum.

SCHEDULE-II

Prakasam District, Markapur Registration Cumbum Sub - Registrar, Besthavaripeta Grama panchayat, Besthavaripeta village area, Sy.No. 36/1, Door No. 9-93, and Assessment No. 1248 Demolished Building site an extant of 102.66 Sq.Yards or 86.23 Sq Meters, bounded by East: Building of Dudekula Kasim Vali, South: Building of Bontha Venkata Lakshmi, West: Panchayat Road, North: Orsu Subbaiah Midde, Admeasuring that East to West - 28 feets, North to South - 33 Feets, in total 102.66 Sq.yards (or) 86.23 Sq meters vacant site. (Doc No. 2052/2021) - Sro Cumbum

GIDDALUR, Date:23.01.2026 — Sd/- **BODDU PRAKASH,** M.Sc., L.L.B., Advocate, GIDDALUR, Cell: 93934 56730

పామూరులో గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

గ్యాస్ సిలిండర్లను సీజ్ చేసిన అధికారులు..

పామూరు, న్యూస్‌టుడే : పామూరులో అక్రమంగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్న ఇద్దరిపై అధికారులు కేసులు నమోదు చేశారు.. శుక్రవారం ఒంగోలు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆకస్మిక తనిఖీల్లో విరువూరు రోడ్డులో గడ్డం రామారావు ఎలాంటి లైసెన్స్ లేకుండా వివిధ కంపెనీలకు చెందిన 37 డొమెస్టిక్ సిలిండర్లను నిల్వచేశారు. కనిగిరి రోడ్డులో గుంటూరు నారాయణ అనే వ్యక్తి బయటకు కిరాణా దుకాణం నిర్వహిస్తూ, లోపల అక్రమంగా 21 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను నిల్వ చేశారు. ఈ తనిఖీల్లో మొత్తం 58 సిలిండర్లను అధికారులు సీజ్ చేసి భద్రత నిమిత్తం ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారికి అప్పగించారు. ఈ ఘటనపై ఇద్దరిపై 6(ఏ) కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఒంగోలు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు రవిబాబు, రాఘవరావు, డీసీటీఓ రామారావు, ఎస్సై నాగేశ్వరరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రాఘవేంద్ర భూపతితో పాటు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు మైక్‌లు, స్పీకర్లు బహూకరణ

ప్రధానోపాధ్యాయినికి మైక్, స్పీకర్లు అందజేస్తున్న దాత రామచంద్రారెడ్డి

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: సి.ఎస్.పురం జడ్పీ ఉన్నత పాఠశాలకు మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన పులి రామచంద్రారెడ్డి సోదరులు రూ.25 వేలు విలువైన మైక్‌లు, స్పీకర్లను పాఠశాలకు బహూకరించారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని షేక్ ఖాదరున్నీసా బేగం, ఉపాధ్యాయులకు వాటిని అందజేశారు.

కేజీబీవీలో ఓటుహక్కుపై అవగాహన

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటు హక్కును పొందే అవకాశం ఉందని తహసీల్దారు నాగుల్ మీరా అన్నారు. శుక్రవారం మండలంలోని హెచ్ఎంపాడు కేజీబీవీ పాఠశాలలో ఓటు హక్కుపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ దాని విలువను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఓటు హక్కుపై క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ అంజమ్మ, డిప్యూటీ తహసీల్దారు తోపాటు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి



విద్యార్థులకు నేతాజీ చిత్రపటాలను అందజేస్తున్న న్యాయవాది కొల్లూరు మల్లికార్జున నాయుడు

పామూరు: స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పామూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనరసాపురం జెడ్‌పీహెచ్ ఎస్‌లో నేతాజీ విగ్రహానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ న్యాయవాది కొల్లూరు మల్లికార్జున నాయుడు 10వ తరగతి విద్యార్థులు 51 మందికి నేతాజీ చిత్రపటాలను అందజేశారు. అలాగే పామూరులోని భాజపా మండల కార్యాలయంలో నేతలు నివాళులర్పించారు.

దారి పక్కనే చెత్త.. తొలగేదెట్టా?

బేస్తవారపేట మేజర్ పంచాయతీలో చెత్త సేకరణ నామమాత్రంగానే జరుగుతోంది. బేస్తవారపేట నుంచి నేకునాంబాద్ వెళ్లే దారిలో ఓబులరెడ్డి కళాశాల ప్రహరీని ఆనుకుని పెద్ద ఎత్తున చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో సిబ్బంది చెత్తసేకరణ సక్రమంగా చేయకపోవడంతో స్థానికులు ఇంట్లోని చెత్తనంతా తెచ్చి అక్కడ కుప్పలుగా పారబోస్తున్నారు. దీంతో చెత్తంతా రహదారిపైకి చేరింది. ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా మారడంతో పందులు సంచరిస్తున్నాయి. దుర్వాసన సైతం వెదజల్లుతోంది. అధికారులు స్పందించి చెత్తకుప్పలను అక్కడి నుంచి తొలగించి డంపింగ్‌యార్డ్‌కి తరలించాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, బేస్తవారపేట

అడ్డదిడ్డం పనులు.. లక్ష్యం బిల్లులు

గిద్దలూరు రైల్వేస్టేషన్ క్వార్టర్స్ వెనుక వైపు ఉన్న ఆక్స్‌ఫర్డ్ పాఠశాల వీధిలో పురపాలక శాఖ అధికారులు కాలువల కోసం ఇటీవల నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం పురపాలకశాఖ అధికారులు, గుత్తేదారుల సమన్వయ లోపంతో గృహాల ముందు ఉన్న విద్యుత్తు స్తంభాలను పక్కకు తొలగించకుండానే కాలువ మధ్యలోనే ఉంచి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇలా ఉంటే కాలువలో మురుగు నీరు ఎలా ముందుకు వెళుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుత్తేదారుడు కాలువ కోసం గుంతలు తీసిన సమయంలో పలు గృహాలకు చెందిన ఇంటి కుళాయి పైపులైన్లు సైతం పగిలిపోయాయి. మళ్లీ వాటిని గృహ యజమానులు సవరించుకునేందుకు సమయం లేకుండా కాంక్రీట్ వేయడంతో పైపులైన్లు వేసేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయంపై కమిషనర్ ఎ.వి.రమణబాబును వివరణ కోరగా.. కాలువల్లో ఉన్న విద్యుత్తు స్తంభాలను ఆ అధికారులతో మాట్లాడి తొలగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

ఆర్టీసీ బస్సుల్లో మందుల కిట్లు ఏర్పాటు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు ఆర్టీసీ డిపోలోని అన్ని బస్సులకు అత్యవసర మందులు ఏర్పాటుకు ఉచితంగా ఒంగోలు మెడిక్యూర్ వైద్యశాల నిర్వాహకులు అందించడం అభినందనీయమని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి డా.జె.వి.నారాయణ అన్నారు. శుక్రవారం గిద్దలూరు ఆర్టీసీ డిపోలోని 70 బస్సులకు అందజేసిన అత్యవసర మందుల కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిపో మేనేజర్ ఎస్.కె.మౌనిక, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

పూసలపాడు పాఠశాలలో స్టడీ మెటీరియల్స్ అందుకున్న విద్యార్థులతో ఎస్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: ఎస్టీయూ ఆధ్వర్యంలో, ఆ శాఖ మార్కాపురం జిల్లా అధ్యక్షులు టి.కె.ఎస్ ప్రసాద్ సహకారంతో శుక్రవారం మండలంలోని అన్ని జడ్పీ ఉన్నత పాఠశాలల్లోని పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ శాఖ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసింవలి మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి ఎస్టీయూ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్‌ను రూపొందించినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్స్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులను ఎంఈవో-1 మధుసూదన్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రావు, ప్రధానోపాధ్యాయులు ఎస్‌బీవీఆర్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బేస్తవారపేట: విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని పిటికాయగుళ్ల జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు తెదేపా నాయకులు చేగిరెడ్డి పోతిరెడ్డి పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. విద్యార్థులు ఆందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు, ఎస్ఎంసీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, కార్తీక్‌రెడ్డి, బలరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటికీ వరండా చదువులేనా..!

న్యూస్‌టుడే, వెలిగండ్ల

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నామన్న అధికారుల మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు. దీంతో పాఠశాలల్లో గదులు సరిపోక ఎప్పుడో పాతకాలం నాటి శిథిల భవనాల్లో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ పాఠాలు వినాల్సి వస్తోంది. ఇక పలుచోట్ల కూలే దశలో ఉన్న వరండాల్లో తరగతులు నిర్వహించాల్సి వస్తోంది. ఇందుకు వెలిగండ్ల మండలం తాజా ఉదాహరణగా నిలుస్తోంది.

30 ఏళ్ల క్రితం నిర్మించారు..

మండలంలోని గండ్లో సీతారాంపురం పాఠశాలలో 32 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. పాఠశాలను 30 ఏళ్ల క్రితం నిర్మించారు. అవసరమైన మరమ్మతులు చేపట్టకపోవడంతో ఎక్కడికక్కడే పెచ్చులూడి పోయి ఇనుప చువ్వలు బయట పడ్డాయి. శ్లాబు పూర్తిగా దెబ్బతింది. దీంతో పాటు గోడలు నెర్రెలిచ్చాయి. పాఠశాల మొత్తం కుంగి పోయింది. పాఠశాల స్థలం పైన పడుతుందేమోనని ఉపాధ్యాయులు, విద్యార్థులు వరండాల్లోనే ఎండకు, వానకు ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్నారు. ఉపాధ్యాయులు, ఎంతోమంది ద్వారా పాఠశాల కూలే స్థితిలో ఉందని పలుమార్లు అధికార్ల దృష్టికి తీసుకెళ్లారు. నూతన భవనం మంజూరు చేస్తామన్నారే తప్ప ఇంతవరకు మంజూరు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖాధికార్లు స్పందించి పాఠశాల కూలి ప్రమాదం జరగక ముందే నూతన గదులు మంజూరు చేయించి నిర్మించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంఈవో డి.రామిరెడ్డిని వివరణ కోరగా పాఠశాల కూలే స్థితిలో ఉందని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

వరండాలో కూర్చున్న విద్యార్థులు

CITATION

BEFORE THE HONBLE JUDGE FAMILY COURT, AT RAICHUR

M.C.No. 153/2025

Smt. Vijaya Lakshmi
Versus
Pali Reddy Ashok Reddy

To Respondent: Mr. Pali Reddy Ashok Reddy, S/o Kasi Reddy, Reddygari Palli, Chandra Sekhara Puram, C.S. Puram, Prakasam Dist., AP - 523 112.

Whereas the above named Petitioner have filed the above Matrimonial suit before this Court against you for divorce and dissolution of marriage with you, you are the respondent in the above case.

You are hereby summoned to appear before the Court in person or though pleader, duly instructed on 27.02.2026 at 11.00 AM, to show cause against the said suit, with all your submissions, material evidences which are available with you towards defending your case, failing which wherein the said suit will be heard in your absence and determined as exparty

Given under my hand and the seal of the court on this 13th day of January 2026

Through — **//BY ORDER OF THE COURT//**

Sd/-**G.V.N.Pullaiah Advocate, Raichur** — Sd/- **CHIEF MINISTERIAL OFFICER FAMILY COURT JUDGE AT RAICHUR**

(c) eenadu

మార్కాపురం

•మార్కాపురం •యర్రగొండపాలెం

పీఎం స్వానిధి సద్వినియోగం చేసుకోండి

చెక్కును లబ్ధిదారులకు అందజేస్తున్న ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ మనోజ్, సిబ్బంది

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: వీధి వ్యాపారులు పీఎం స్వానిధి సద్వినియోగం చేసుకోవాలని మార్కాపురం ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ మనోజ్ అన్నారు. పథకం ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మెప్మా కార్యాలయంలో 74మంది లబ్ధిదారులకు రూ.18.30లక్షల చెక్కును వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ ప్రతాప్, ఇతర మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
యర్రగొండపాలెం : 8008552658

త్రిపురాంతకం, న్యూస్‌టుడే:

?: వెల్లంపల్లి సచివాలయం సమీపంలో ఉన్న ఆలయం వద్ద కాలువలో మురుగు నీరు నిలబడి ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే సమస్య పరిష్కరించగలరు. - స్థానికులు, వెల్లంపల్లి.

✓: మురుగు నీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తాం. - మురళి, డిప్యూటీ ఎంపీడీవో, త్రిపురాంతకం.

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే:

?: వేగినాటి కోటయ్య కాలనీలో అన్న బజార్లలో చెత్తాచెదారం పేరుకుని పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. దోమలు వ్యాపిస్తున్నాయి. వెంటనే శుభ్రం చేయించాలి. - కోటయ్య, స్థానికుడు

✓: పంచాయతీ సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం. దోమ కట్టడికి చర్యలు తీసుకుంటాం. - ఎల్.శ్రీను, పంచాయతీ కార్యదర్శి

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?: కొనకనమిట్ల శివాలయం ఆలయం వద్ద విద్యుత్తు స్తంభం పగుళ్లిచ్చి ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు కూలుతుందోనని ఆందోళన చెందుతున్నాం. వెంటనే చర్యలు తీసుకోగలరు. - శ్రీనివాసులు, స్థానికుడు

✓: సమస్య మా దృష్టికి వచ్చింది. కొత్త స్తంభం ఏర్పాటు చేస్తాం. - రమణారెడ్డి, ఇన్‌ఛార్జి, విద్యుత్తు ఏఈ.

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని ఇజ్రాయెల్‌పేటలో మురుగు కాలువలు శుభ్రం చేయించాలి. రోజుల తరబడి మురుగు పేరుకుని దుర్గంధం వ్యాపిస్తోంది. - లాజర్, స్థానికుడు

✓: పారిశుద్ధ్య కార్మికులను పంపించి పూడికలు తీయిస్తాం. దోమల కట్టడికి చర్యలు తీసుకుంటాం. - రామసుబ్బయ్య, పీఎస్

బొట్లగూడూరులో హెల్మెట్‌పై అవగాహన

పామూరు: మండలంలోని బొట్లగూడూరులో శుక్రవారం ద్విచక్ర వాహనదారులకు ఎస్సై అనూక్ ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

రుణం తీసుకుని.. ప్రగతి బాట వేసుకుని..

☛ 'స్వయం సిద్ధ' పథకంతో రాణిస్తున్న మహిళలు

న్యూస్‌టుడే, యర్రగొండపాలెం పట్టణం:

మార్కాపురం, వై.పాలెం డివిజన్లలో 'స్వయం సిద్ధ పథకం' ద్వారా సంఘం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతోంది. కేంద్ర ప్రభుత్వం బ్యాంకు లింకేజీ ద్వారా వీరికి రుణాలు మంజూరు చేస్తూ ఉన్నతికి తోడ్పాటునందిస్తోంది.

డీఆర్‌డీఏ వెలుగు కార్యాలయ పరిధిలో..

యర్రగొండపాలెం డీఆర్‌డీఏ వెలుగు కార్యాలయం పరిధిలో గ్రామ సంఘాల మహిళలు బ్యాంకుల ద్వారా అనేక రుణాలు పొందుతూ చిన్న, మధ్య తరహా వ్యాపారాలు చేస్తూ కుటుంబాల అభివృద్ధికి సాధిస్తున్నారు. వై.పాలెం మండలంలో45 గ్రామ సంఘాలున్నాయి. ఇందులో 1497 గ్రూపులున్నాయి. బ్యాంకు లింకేజీ, సీఐఎఫ్, స్త్రీనిధి, ఉన్నతి, స్వయం సిద్ధ తదితర పథకాల కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి మొత్తం సుమారు రూ.60 కోట్ల రుణాలు మంజూరు చేశారు. కొందరు కిరాణా దుకాణాలు, కొంత మంది గేదెలు, జిగ్‌జాగ్ మిషన్లు, బట్టలకొట్లు, టైలరింగ్, తోపుడు బండ్లు తదితర వ్యాపారాల కోసం రుణాలు తీసుకున్నారు. ఈ విధంగా మండలంలో 72 గ్రూపులకు స్వయం సిద్ధ కింద రూ.1.50కోట్ల రుణాలు మంజూరు చేశారు. వీటితో వ్యాపారాల ద్వారా లాభాలు ఆర్జిస్తూ తీసుకున్న రుణం తాలూకా నెలనెలా వాయిదాలు కడుతున్నారు. స్వయం కృషితో తమ కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారు.

పొదుపు మహిళల సమావేశం

సంపాదనకు మార్గం దొరికింది

వెంకట్రాదిపాలెంకి చెందిన నేను తిరుమల గ్రూపు నుంచి స్వయం సిద్ధ పథకం ద్వారా బ్యాంకు నుంచి రూ.లక్ష నగదు పొందా. వీటితో పాలిచ్చే రెండు గేదెలను కొనుగోలు చేశా. ఇవి రోజుకు ఆరు లీటర్ల పాలు ఇస్తాయి. లీటర్ పాలు రూ.60 నుంచి రూ.75ల వరకు పాలు నాణ్యత బట్టి ధర పలుకుతోంది. దీంతో సంపాదనకు మార్గం దొరికినట్లయింది. - బోడా ఈశ్వరమ్మ, వెంకట్రాది పాలెం

చక్కటి అవకాశం లభించింది

విజయలక్ష్మి గ్రూపులో సభ్యురాలిగా ఉండి స్వయం సిద్ధ పథకం నుంచి బ్యాంకు ద్వారా రూ.లక్ష పొందా. పైసా కూడా దుర్వినియోగం కాకుండా కిరాణా దుకాణం ఏర్పాటుచేశా. వచ్చే లాభంతో కుటుంబానికి ప్రయోజనం కలుగుతోంది. జీవనోపాధికి ఎక్కడికీ వెళ్లకుండా చక్కటి అవకాశం లభించినట్లయింది.
- నలగాటి అంజనీదేవి, వై.పాలెం.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని బీ కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కె.బాలవెంకటరమణ, ఎస్. కొండయ్య, తదితరులు పాల్గొన్నారు. ●త్రిపురాంతకం: యర్రగొండపాలెంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని తెదేపా యూనిట్ ఇన్‌ఛార్జి గుర్రం సునీల్ రక్తదానం చేశారు. ●యర్రగొండపాలెం: నారా లోకేశ్ జన్మదిన వేడుకలు తెదేపా ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వై.పాలెంలోని పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏఎంసీ ఛైర్మన్ చేకూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ● తెదేపా సీనియర్ నాయకులు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ డా.మన్నే రవీంద్ర ఆధ్వర్యంలో లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ● పొదిలి: దర్శిరోడ్డులోని సామంతపూడి నాగేశ్వరరావు అర్తిలో కేక్ కత్తిరించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర వైద్యఆరోగ్య కమిషన్ సభ్యురాలు ఎస్.గీత, ఏఎంసీ ఛైర్మన్ ఇమాంసాహెబ్, తెదేపా నాయకులు భాస్కర్ పాల్గొన్నారు.

శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి, నాయకులు

వై.పాలెం: రక్తదానం చేస్తున్న కార్యకర్తలు..

పొదిలి: పెద్దబస్టాండ్ కూడలిలో కేక్ కత్తిరిస్తున్న తెదేపా నాయకులు

రక్షణ గోడ.. పునాదులకే పరిమితం

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: కొనకనమిట్ల మండలంలోని మునగపాడు ప్రాథమిక పాఠశాల వైకాపా పాలనలో చేపట్టిన రక్షణ గోడ నిర్మాణం పునాదులకే పరిమితమైంది. చుట్టూ పొలాలు ఉండటంతో విషసర్పాలు పాఠశాల ఆవరణంలో సంచరిస్తున్నాయి. దీంతో విద్యార్థులు భయం నీడన చదువులు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ప్రహరీ పూర్తి చేయాల్సిందిగా కోరుతున్నారు.

ఇనుప చువ్వలు ఏర్పాటు చేసి వదిలేసిన వైనం

యూరియా లారీని అడ్డుకున్న రైతులు

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని విశ్వనాథపురంలో రైతులు శుక్రవారం యూరియా లారీని అడ్డుకున్నారు. జిల్లా అధికారులు విశ్వనాథ పురం సహకార సంఘానికి లారీ యూరియాను పంపించారు. ఆ సంఘం కార్యకలాపాలన్నీ వెల్లంపల్లిలో నిర్మించిన పీఏసీఎస్ భవనంలో నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో యూరియా లారీ వెల్లంపల్లికి వెళ్లాల్సి ఉండగా ట్రక్కు షీటులో విశ్వనాథపురం సొసైటీ అని ఉండటంతో డ్రైవర్ ఆ గ్రామానికి తీసుకెళ్లాడు. సొసైటీ ఉద్యోగి తేరుకుని ఆ లారీని వెల్లంపల్లికి తీసుకురమ్మని డ్రైవర్‌కు చెప్పడంతో విశ్వనాథపురం నుంచి లారీ బయల్దేరుతుండగా రైతులు అడ్డగించారు. మా సహకార సంఘానికి వచ్చిన యూరియా సగం బస్తాలు ఇక్కడే దించాలంటూ తెదేపా మండల రైతు సంఘం అధ్యక్షులు కటికి ఏడుకొండలు ఆధ్వర్యంలో రైతులంతా కలిసి లారీని అక్కడే ఆపేశారు. 200 బస్తాలు దించుకునేలా పీఏసీఎస్ ఉద్యోగి ఒకరు రైతు సంఘం అధ్యక్షులు ఏడుకొండలుతో చర్చలు జరిపి ఒప్పించడంతో సమస్య సద్దుమణిగింది.

ఎరువుల లారీ వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

కుంట- కాటంరాజు తండా రోడ్డు నిర్మాణానికి మోక్షం

మార్కాపురం: యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న రోడ్డుకు మోక్షం లభించినట్లు అయింది. ముంపు గ్రామల ప్రజలు రహదారి సమస్యను పరిష్కరించాలని కోరిన వెంటనే స్పందించిన రాష్ట్ర ఆర్ అండ్‌బి శాఖ మంత్రి బీజీ జనార్దన్ రెడ్డి రూ.1.65 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు మార్కాపురం ఆర్‌అండ్‌బీ డీఈ గణేష్ శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఆయన అధికారులతో కలిసి రహదారిని పరిశీలించారు.

రోడ్డును పరిశీలిస్తున్న ఆర్‌అండ్‌బీ డీఈ గణేష్, ఏఈ షబ్బీర్

మార్కాపురం: చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న వాసవీ పాఠశాల సిబ్బంది

పెద్దదోర్నాల: గ్రామచావిడి పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఘనంగా వసంత పంచమి పూజలు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీపీఎస్ గ్రామ చావిడి పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు రమణమ్మ ఆధ్వర్యంలో సరస్వతీదేవి పూజ చేశారు. అంగన్‌వాడీ చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, బాలకృష్ణనాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ● మార్కాపురం పట్టణం: పట్టణంలోని వాసవీ విద్యానికేతన్ పాఠశాలలో ప్రిన్సిపల్ కె.రంగయ్య ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలను నిర్వహించి 100 మందికి అక్షరాభ్యాసం చేయించారు. ● పొదిలి: వసంతకాలంలో వచ్చే శ్రీపంచమి మనకు ఆనందాన్ని, కలిగిస్తుందని గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ కె.భాగ్యలక్ష్మి అన్నారు.

మార్కాపురం పట్టణం: బాలుర పాఠశాలలో బోస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు

బోడపాడు పాఠశాలలో చంద్రబోస్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా ఉప విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి

సుభాష్ చంద్రబోస్ ఆశయాలు అనుసరణీయం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: దేశ స్వాతంత్ర్యం కోసం అనునిత్యం కాంక్షించిన మహోన్నత వ్యక్తి శ్రీ సుభాష్ చంద్రబోస్ అని జిల్లా ఉప విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మార్కాపురం మండలం బోడపాడు గ్రామంలోని ఎంపిపి పాఠశాలలో నూతనంగా నిర్మించిన బోస్ విగ్రహాన్ని ఆయన శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. యువతకు బోస్ ఆశయాలు అనుసరణీయం అన్నారు. పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీను మాస్టారుని ప్రత్యేకంగా అభినందించారు.

పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని దరిమడుగు ఉన్నత పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ వారి ఆర్థిక సదుపాయంతో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రయ్య పాల్గొని మాట్లాడుతూ ఎస్టీయూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దరిమడుగు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన భాజపా నాయకుడు వీరారెడ్డి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: కేంద్ర బొగ్గగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని భాజపా సీనియర్ నాయకుడు సురవరం గండి వీరారెడ్డి శుక్రవారం కలిశారు. జనసంఘ్ జాతీయ మహాసభలు జరిగి 60 ఏళ్లైన సందర్భంగా విజయవాడలో జరిగిన సదస్సులో పాల్గొన్న ఆయనను వీరారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎల్ఐసీ పాలసీ అందరికీ అవసరం

మార్కాపురం పట్టణం: మారుతున్న సమాజంలో ప్రతి మనిషికి ఎల్ఐసీ పాలసీఆర్థిక భరోసా ఇస్తుందని మార్కాపురం ఎల్ఐసీ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ డి.చెన్నయ్య అన్నారు. పట్టణంలో ఓ ప్రైవేటు హాలులో శుక్రవారం ఏజెంట్ల ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాలసీలను అందరూ తీసుకోవాలన్నారు.

ఆరోగ్య విషయాలపై జాగ్రత్తలు తీసుకోవాలి

పొదిలి, న్యూస్‌టుడే: ఆర్టీసి సిబ్బంది ఆరోగ్య విషయాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని యూపీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శరత్ చంద్ర చెప్పారు. రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా శుక్రవారం డీఎం శంకరరావు ఆధ్వర్యంలో సిబ్బందికి వైద్యశిబిరం నిర్వహించగా ఆయన మాట్లాడారు.

బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో బీటెక్ విద్యార్థులు

మార్కాపురం పట్టణం: పట్టణానికి సమీపంలో ఉన్న కిట్స్ కళాశాల బీటెక్ ఈసీఈ విద్యార్థులు శుక్రవారం స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సందర్శించారు.

పాడి రైతులు పశువుల షెడ్లు నిర్మించుకోవాలి

పీసీపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో పాడి రైతులు పశువుల షెడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో జీవీ కృష్ణారావు అన్నారు. శుక్రవారం మండలంలోని గుదేవారిపాలెం, ముద్దపాడు, తలకొండపాడు పంచాయతీ పరిధిలోని పాడి రైతులతో సమావేశమయ్యారు.

రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించండి

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లా కేంద్రంలో రథసప్తమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా స్థాయి అధికారులతో రథసప్తమి, జాతీయ ఓటర్ల దినోత్సవం, గణతంత్ర దినోత్సవం నిర్వహించే ఏర్పాట్లపైన జిల్లా స్థాయి అధికారులతో జేసీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25 తేదీన ఉదయం నుంచి రాత్రి వరకు రథసప్తమి వేడుకలు జరుగుతాయన్నారు. రాత్రి వెండి రథోత్సవంతో రథసప్తమి వేడుకలు ముగుస్తాయని అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ అధికారులు సమన్వయం చేసుకుని వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, తహసీల్దారు కె.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీనివాసులు

పోలేరమ్మ ఆలయ ఛైర్మన్‌గా శ్రీనివాసులు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని పోలేరమ్మ దేవస్థానం ఛైర్మన్‌గా **ముని శ్రీనివాసులు**, మరో ఏడు మంది ధర్మకర్తలను నియమిస్తూ కమిషనరు ఉత్తర్వులు జారీచేసినట్లు పొదిలి ఈవో ఎన్.నారాయణరెడ్డి తెలిపారు.

ప్రలోభాలకు దూరంగా మన ఓటు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: భారత పౌరులమైన మనమందరం జాతి, మత, కుల, వర్గ, భాష తదితర ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని మార్కాపురం ఎంపీడీవో బాలచెన్నయ్య అన్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఓటు హక్కు ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు గరీబ్ కాజా, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. ● పొదిలి: ఓటుహక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పొదిలి డిప్యూటీ తహసీల్దార్ షేక్ షాజిదాబేగం అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పొదిలిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

మీకోసం అర్జీలపై క్షేత్ర పరిశీలన

తర్లుపాడు, న్యూస్‌టుడే: గత సోమవారం 'మీకోసం' కార్యక్రమానికి భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులతో మండల రెవెన్యూ తహసీల్దార్ కె.కె కిశోర్ శుక్రవారం క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లారు. మండలంలోని గొల్లపల్లి, మీర్జాపేట, కారుమానుపల్లి గ్రామాలో భూములను పరిశీలించారు. వీఆర్వో మస్తాన్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.


మీర్జాపేటలో పరిశీలన చేస్తున్న తహసీల్దార్ కె.కె.కిశోర్ కుమార్

PUBLIC NOTICE

Under the instructions of my client Shriram Finance Ltd. Rep. by it's Branch Manager, Markapur Branch, Prakasam District, I issue the following PUBLIC NOTICE to general public.

One **Challa Vijay, S/o Bala Chowree** of Rajampalli Village, CHATLAMITLA - Post, Peddaraveedu Mandal, Prakasam District intends to create Equitable Mortgage over the following schedule property of him. As such if any one have any claims, charges, mortgages, sale agreements, Court attachments, Court disputes etc. should be informed by them to me within seven days from the date of this public notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE : Prakasam District, Ongole Registration District, Markapur Sub-District, Peddaraveedu Mandal, Chatlamitla Grama Panchayaty, In Chatlamitla Village Ilakha, Vacant site bearing Plot No.18 measuring East to West on Northern side : 53 feet, East to West on Southern side : 50 feet, North to South : 25 feet, to the extent of 143 Sq.Yrds in Plots formed in the extent of Ac.1-40 cents or 6776 Sq.Yrds in Sy.No.531/2A, Bounded by **East** : Land of Sooreddy Satya Narayana Reddy, **West** : 20 feet width rastha, **North** : Vacant site bearing Plot No.19, **South** : 20 feet width rastha.

Sd/- **SHAIK YUSUF ALI**, B.Com, LL.B., Advocate & Legal Advisor for Shriram Finance Ltd., 10th ward, Markapur -533316, Prakasam District (Cell No. 9440565787)
Markapur
Date:23-01-2026

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

తర్లుపాడు: విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోయిన సంఘటన మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఇంట్లోని విద్యుత్తు తీగలు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా మంటలు వచ్చాయని తెలిపారు. అగ్నికి సుమారు రూ.2 లక్షల విలువైన సామగ్రి కాలిపోయిందని బాధితురాలు మురారి శ్యామల కన్నీరుమున్నీరయ్యారు.

భర్త వేధింపులపై ఫిర్యాదు

మార్కాపురం, న్యూస్‌టుడే: తన భర్త నిత్యం మద్యం తాగి అనుమానంతో వేధించడంతో పాటు తీవ్రంగా కొట్టి చిత్రహింసలకు గురి చేస్తున్నాడని న్యాయం చేయాలని హనుమంతునిపాడు మండలంలోని మంగమ్మ పల్లి గ్రామానికి చెందిన పరిశపోగు పుష్ప సబ్ కలెక్టర్ వెంకట శివరామి రెడ్డి ఎదుట వాపోయారు. శుక్రవారం బాధితురాలు పుష్ప తన భర్త పెట్టే ఇబ్బందులు తాళలేక మార్కాపురం వచ్చి సబ్ కలెక్టర్‌ను కలిసింది. దీంతో ఆయన ఇన్‌ఛార్జి ఐసీడీఎస్ పీడీ పద్మావతికి సమాచారం అందజేశారు. ఆమె సబ్ కలెక్టర్ కార్యాలయం చేరుకుని బాధితురాలి నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా బాధితురాలు పుష్ప భర్త పెడుతున్న చిత్ర హింసలను వివరించింది. స్పందించిన పీడి పద్మావతి ఒంగోలులోని సంరక్షణ కేంద్రానికి పంపిస్తామని చెప్పారు. అంతేకాకుండా బిడ్డకు కూడా చికిత్స చేయిస్తామని తెలిపారు.

బాధితురాలితో మాట్లాడుతున్న జిల్లా అధికారి పద్మావతి

డబ్బులు ఫోన్‌పే చేస్తానని రూ.5 వేలతో మాయం

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురంలో ఓ వ్యక్తి డబ్బులు ఇచ్చి ఫోన్‌పే చేయమని అడిగితే డబ్బులు తీసుకుని ఉడాయించిన సంఘటన చోటు చేసుకుంది. మార్కాపురం పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పల్నాడు జిల్లా నకిరేకల్ మండలంలోని చెల్లగొల్ల గ్రామానికి చెందిన మాలపాటి సాంబశివరావు వ్యక్తిగత పనుల నిమిత్తం మార్కాపురం వచ్చాడు. ఈ నెల 22న సాయంత్రం సమయంలో ఎస్‌బీఐ బజార్ బ్యాంకు దగ్గర సాంబశివరావు పక్కనే ఉన్న ఓ వ్యక్తికి రూ.5వేలు క్యాష్ ఇస్తాను ఫోన్‌పే చేస్తారా అని అడిగారు. గుర్తుతెలియని వ్యక్తి డబ్బులు తీసుకుని నగదు ఫోన్‌పే చేసినట్లు నకిలీ స్క్రీన్‌షాట్ చూపించి వెళ్లిపోయాడు. డబ్బులు పడినట్లు వెంటనే చరవాణికి మెసేజ్ రాలేదని అడిగితే సర్వర్ సమస్య ఉంది, గంట తర్వాత నగదు జమ అవుతాయని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. నగదు ఫోన్‌పే కాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించిన సాంబశివరావు మార్కాపురం పట్టణ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం రాత్రి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై ఎం.సైదుబాబు తెలిపారు.

ఫలించని యత్నం.. పెట్టుబడి మట్టిపాలు

☛ నిండా మునిగిన మినుము రైతులు

న్యూస్‌టుడే, కొనకనమిట్ల:

ఈ ఏడాది మార్కాపురం, వై.పాలెం డివిజన్లలో మినుము పంట సాగు చేసిన రైతులు పూర్తిగా నష్టపోయారు. పైరు పూత దశలో ఉన్న సమయంలో తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు తెగుళ్లు ఆశించి దెబ్బతింది. పంటను రక్షించుకునేందుకు రైతులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో రైతులు పెట్టిన పెట్టుబడి మొత్తం మట్టిపాలైంది. చేసేది లేక మళ్లీ అప్పుల కోసం రైతులు ప్రయత్నిస్తున్నారు.

జీవాలకుమేతగా వదిలేసిన చేను

సాగునీటి వనరుల లభ్యత లేక..

కొనకనమిట్ల, పొదిలి మండలాల్లో సుమారు 1,500 హెక్టార్లలో మినుము పంట సాగు చేశారు. ఈ ప్రాంతంలో సాగు నీటి వనరుల లభ్యత తక్కువ కావడంతో ఎక్కువ మంది మినుము సాగుకు మొగ్గు చూపారు. విత్తు మొదలు ఇప్పటి వరకు ఎకరాకు రూ.15వేలు వరకు రైతులు పెట్టుబడి పెట్టారు. మొక్కలు నిలువుగా ఎండిపోతుండడంతో కొన్ని చోట్ల జీవాల మేతగా వదిలేస్తున్నారు. రబీ సాగులో చేసిన మినుము పైరు దెబ్బతిన్నా నష్ట పరిహారం అంచనాలు వ్యవసాయధికారులు తయారు చేయడం లేదు. నామమాత్రంగా ఈ క్రాప్ నమోదు చేశారని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, బీమా వచ్చే విధంగా చూడాలని అన్నదాతలు కోరుతున్నారు.

ఎకరాకు 50 కిలోలు కూడా రాదు

అయిదెకరాల్లో మినుము వేశా. ఇప్పటి వరకు రూ.75వేల మేర పెట్టుబడి పెట్టా. ఇటీవల వర్షాలు లేకపోవడం పైరు ఎండిపోయింది. ఎకరాకు 50కిలోలు కూడా వచ్చే పరిస్థితి లేదు. మా ప్రాంతంలో రైతులందరిదీ ఇదే పరిస్థితి. - బాలయ్య, కొనకనమిట్ల

పూర్తిగా నష్టపోయాం

నాలుగెకరాల్లో మినుము సాగు చేస్తే రూ.60 వేలు ఖర్చయింది. పరిస్థితులు కలిసిరాక పూర్తిగా నష్టపోయాం. గతంలో చేసిన అప్పులు అలాగే ఉన్నాయి. పంటలు పూర్తిగా ఎండిపోయాయి. కూలీల ఖర్చులూ రావని జీవాలకు మేతగా వదిలివేశాం.
- వెంకటేశ్వర్లు, గార్లదిన్నె

PUBLIC NOTICE

Under the instructions of my client Shriram Finance Ltd, Rep. by it's Branch Manager, Markapur Branch, Prakasam District, I issue the following PUBLIC NOTICE to general public.

One **Pamula Sathya Narayana Raju, S/o Ramaiah** of CHINTHAKUNTA - Village and Post, Markapur Mandal, Prakasam District intends to create Equitable Mortgage over the following schedule property of him. As such if any one have any claims, charges, mortgages, sale agreements, Court attachments, Court disputes etc. should be informed by them to me within seven days from the date of this public notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE : Prakasam District, Markapur Registration District, Markapur Sub-District, Markapur Municipal Limits, In Markapur Village Ilakha, Vacant site measuring East to West 53 feet or 15.0 Meters, North to South : 20.5 feet or 6.15 Meters, to the extent of 120 Sq.Yrds which is part of the Plot No.21 on Northern side out of 294.4 Sq.Yrds out of 4695 Sq.Yrds out of Ac.O-97 cents out of Ac.1-00 cents out of Ac.2-11 cents in Sy.No.217/2B, Bounded By **East** : Vacant site of Plot bearing No.36, **West** : 20 feet width rastha, **North** : Executant land, **South** : Remaining portion site of Plot No.21.

Sd/- **SHAIK YUSUF ALI**, B.Com, LL.B., Advocate & Legal Advisor for Shriram Finance Ltd., 10th ward, Markapur -533316, Prakasam District (Cell No. 9440565787)
Markapur
Date:23-01-2026

(c) eenadu

పక్కకు జరిగితే ప్రాణం పోతుంది

పాములపాడు మండలంలో పాములపాడు-చెలిమిల్ల గ్రామాల మధ్య భవనాసి వాగుపై వంతెన రక్షణ గోడ లేక ప్రమాదకరంగా మారింది. ఈ దారిలో కొలనుభారతి, సంగమేశ్వరం ఆలయాలకు భక్తులు రాకపోకలు సాగిస్తుంటారు. అంతేకాక సమీపంలోనే జాతీయ రహదారి 167కె నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పనుల కోసం భారీ వాహనాలు రేయింబవళ్లు తిరుగుతున్నాయి. రక్షణ గోడ నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. – ఈనాడు, నంద్యాల, న్యూస్‌టుడే, నందికొట్కూరు గ్రామీణం.

అడుగంటిన ఆశలు

కేసీ కాల్వకు నీటి సరఫరా నిలిపేశారు అధికారులు. దీంతో రైతులకు కష్టాలు మొదలయ్యాయి. పంట సాగుకు సరిపడినంత నీటి లభ్యత లేక అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా మొక్కజొన్న రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పంట పొట్టదశలో ఉండగా కేసీలో నీటి సరఫరా ఆగిపోవడంతో ఏమిచేయాలో పాలుపోని పరిస్థితి. కాల్వలో ఇప్పటికే నీళ్లు అడుగంటాయి. దీంతో అర కిలోమీటరు దూరంలో ఉన్న కాల్వ నుంచి ట్రాక్టరు ఇంజిన్ సాయంతో పొలానికి నీటిని మళ్లిస్తున్నారు. రోజుకు అదనంగా రూ.10 వేలు ఖర్చు అవుతోంది. – ఈనాడు, నంద్యాల

కౌమారం రక్తహీనం

1 నగరంలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఓ విద్యార్థిని ఉదయం ప్రార్థన చేస్తున్న సమయంలో ఉన్నట్టుండి కిందపడిపోయింది.. అప్రమత్తమైన ఉపాధ్యాయులు వెంటనే వైద్యుల వద్దకు తీసుకెళ్లారు.. సదరు బాలిక రక్తహీనతతో ఇబ్బంది పడుతున్నట్లు వైద్యులు గుర్తించారు.

2 ఇటీవల నగరంలోని బాలికల వసతిగృహంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థినులకు రక్తపరీక్షలు చేయగా 170 మందిలో హిమోగ్లోబిన్ 9 గ్రాములే ఉన్నట్లు తేలింది.. సాధారణంగా ప్రతి 100 గ్రా. రక్తంలో సగటున 12 గ్రా. హిమోగ్లోబిన్ ఉండాలి.

3 ఉమ్మడి జిల్లాలో కౌమారదశలో ఉన్న విద్యార్థినులను రక్తహీనత వెంటాడుతోంది.. పోషకాహార లోపం ఎక్కువగా కనిపిస్తోంది.. నీరసం, నిస్సత్తువ, ఆయాసంతో ఇబ్బంది పడుతున్నారు.. దీంతో చదువుపై ధ్యాస పెట్టలేకపోతున్నారు. ఇది వీరి ఎదుగుదల, ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

– న్యూస్‌టుడే, కర్నూలు, నంద్యాల వైద్యం

- 10-19 ఏళ్ల విద్యార్థినుల్లో అధికం
- నేడు బాలికా దినోత్సవం

గ్రామీణ విద్యార్థినులే అధికం

● "గ్రామీణ ప్రాంత బాలికల్లో సమస్య తీవ్రత ఎక్కువగా ఉంది.. సరైన పోషకాహారం తీసుకోకపోవడంతో రక్తహీనత తలెత్తుతోంది. తినే ఆహారంలో ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్-ఎ, సి, బి12, నియాసిన్ తదితరాలు లోపించడం వల్ల చాలా మందిలో ఈ సమస్య ఉత్పన్నమవుతోందని" నంద్యాల జిల్లా వైద్యాధికారి డా. వెంకటరమణ పేర్కొన్నారు.

ఇవి తింటే బాగు

● "మనకు సహజంగా దొరికే బీట్‌రూట్, ఆపిల్, దానిమ్మ వంటివి తీసుకోవడం.. నల్లనువ్వులు, బెల్లం, బచ్చలికూర, టమాటా, ఖర్జూరం, కొత్తిమీర, చిక్కుడు గింజలు, బఠానీ, ఎండుద్రాక్ష తీసుకుంటే ఉపయోగకరంగా ఉంటుంది. తేనె, బూడిద గుమ్మడికాయ, గోంగూర, గుడ్లు తదితర వాటిని తినడం వల్ల హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుకోవచ్చని" కర్నూలు సర్వజన ఆసుపత్రి ప్రొఫెసర్ డా. శ్రీలక్ష్మిబాయి పేర్కొన్నారు.

ముక్త్ భారత్ ఎక్కడ

● అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమానికి కేంద్రం శ్రీకారం చుట్టింది. ఆశా కార్యకర్త, ఏఎన్ఎం, సూపర్‌వైజర్ పాఠశాల నోడల్ అధికారి పర్యవేక్షణలో ప్రతి గురువారం ఓ పాఠశాలకు వెళ్లాలి. విద్యార్థులు మధ్యాహ్నం అన్నం తిన్న తర్వాత మందులు ఇవ్వాలి. 10-19 ఏళ్ల వయసు ఉన్న బాలికలకు ఐరన్ మాత్రలు ఇవ్వాలి. వ్యక్తిగత శుభ్రతపై కౌన్సిలింగ్ నిర్వహించాలి. మానసిక, ఆరోగ్య సమస్యలు ఉంటే గుర్తించి రెఫరల్ ఆసుపత్రికి పంపాలి. కానీ వైద్యులు పాఠశాలకు వెళ్లడం లేదు. 80 శాతం మంది బాలికలు అనీమియాతో బాధపడుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

80 శాతం మందికి సమస్యలు

- రాష్ట్రీయ కిశోర స్వాస్థ్య కార్యక్రమం(ఆర్‌కేఎస్‌కే) కింద పాఠశాలల్లో వైద్య పరీక్షలు చేస్తున్నారు. కర్నూలు జిల్లాలో 10-19 వయసున్న 54,522 మంది బాలికలకు వైద్య పరీక్షలు చేయగా హెచ్‌బీ 8 గ్రాముల కన్నా తక్కువ ఉన్న వారు 37 మంది, 8-10 గ్రాముల మధ్యలో ఉన్నోళ్లు 5,576, 10-12 మధ్య ఉన్న వారు కేవలం 2,176 మందే ఉండటం గమనార్హం.
- నంద్యాల జిల్లాలో 5-10 ఏళ్ల వయసున్న బాలికలు 28,851 మందిలో 6,059, 10-19 ఏళ్ల వయసున్న బాలికలు 41,255 మందిలో 7,257 మంది మంది రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించారు.
- రక్తహీనతతో బాధపడుతున్న వారిలో శ్వాస సరిగా ఆడదు, ఎదనొప్పి, కాళ్లు, చేతులు చల్లబడటం, చర్మం కళావిహీనంగా మారుతుంది. నీరసంగా ఉంటారు.. ఏ పనిచేయాలనే ఆసక్తి చూపరు, మతిమరుపు మానసిక ఒత్తిడితో ఇబ్బంది పడుతుంటారు.

బావితరం సంకల్పం

ఎస్.కాంత్

'బావి'తరం అవసరాల దృష్ట్యా రాజుల పల్లెల్లో కోనేర్లు, బావులు నిర్మించారు.. అవి ఏళ్ల పాటు వైభవంగా వెలుగొందాయి. కాలక్రమేణా ఆదరణ లేక అవి కాలగర్భంలో కలిసిపోతున్నాయి.. ఎంతో చరిత్ర కలిగిన నాటి కట్టడాలు 'బావి'తరానికి అందించాలని కొలిమిగుండ్ల మండలంలోని బెలుం గ్రామానికి చెందిన ఎస్.కాంత్ సంకల్పించారు. బీటెక్ పూర్తి చేసిన ఆ యువకుడికి చరిత్ర అంటే మక్కువ. పురాతన ఆలయాలు, గుహలు, వింతలు, విశేషాల వీడియోలు, చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో పెడుతుంటారు. ఎనిమిది నెలల కిందట 'పూర్వ సంపద రక్షక సేన' సంస్థను ఏర్పాటు చేశారు. కుర్రాడి సంకల్పానికి మిత్రులు, గ్రామస్థులు తోడయ్యారు. 70 మంది సభ్యులుగా చేరారు. అధ్వానంగా మారిన పురాతన కట్టడాలు బాగు చేస్తున్నారు. వాటి పరిస్థితిపై వీడియోలు, చిత్రాలు తీసి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేస్తారు. బాగు చేద్దామంటూ పిలుపునిస్తారు. అలా యువతలో చైతన్యం తీసుకొచ్చి మొదటి దశలో కోనేరులు, బావులు శుభ్రం చేస్తున్నారు. యూట్యూబ్‌లో 4 లక్షల మంది, ఇన్‌స్టాగ్రామ్‌లో 2 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఇతను చేసే వీడియోలను 10 మిలియన్ల నుంచి 20 మిలియన్ల మంది వీక్షిస్తున్నారు. ఆళ్లగడ్డ, చాగలమర్రి, బనగానపల్లి, సంజామల, కొలిమిగుండ్ల, యాడికి, ప్యాపిలి తదితర ప్రాంతాల్లో ఇప్పటి వరకు 20కి పైగా కోనేరులు, బావులను శుభ్రం చేసి పూర్వవైభవం తీసుకొచ్చారు. – న్యూస్‌టుడే, కోవెలకుంట్ల, కొలిమిగుండ్ల

వ్యాపారికి రూ.కోట్లు.. వాణిజ్య శాఖకు తూట్లు

- ఆటో అప్రూవల్ 14(ఎ) పేరుతో 'దగా'
- రూ.50 కోట్ల ఆదాయానికి కన్నం

వ్యాపారాల సౌలభ్యం కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆటో అప్రూవల్(14ఎ)ను ఆసరాగా చేసుకొని వ్యాపారులు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. సరకులు తరలించే సమయంలో అప్పటికప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించి.. ఒకే ఇన్‌వాయిస్‌తో పలువురికిచ్చి అంతా అధికారికంగానే చేస్తున్నట్లు నటిస్తున్నారు. ఈ ఆర్థిక ఏడాదిలో రూ.50 కోట్ల వరకు బడా వ్యాపారులు టోకరా వేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు గుర్తించారు. ఆటో అప్రూవల్ పేరుతో లైసెన్సులు పొందిన వ్యాపారుల లావాదేవీలపై 'నిఘా' పెట్టారు. – న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

ఉక్కుపక్కదారి

- ఉమ్మడి జిల్లాలో నెలలో లక్ష టన్నుల వరకు స్టీలు(ఇనుము) విక్రయాలు సాగుతున్నాయి. జనవరి- జూన్ మధ్యలో రూ.200 కోట్ల వరకు వ్యాపారం జరుగుతుందని అంచనా. ఈ లెక్కన వాణిజ్య పన్నుల శాఖకు సుమారు రూ.36 కోట్ల వరకు జీఎస్టీ రూపంలో రావాల్సి ఉంది. కానీ రూ.50 లక్షల లోపే ఉంది.
- నిర్మాణ రంగంలో కీలకమైన గుత్తేదారులు ఇనుముకు జీఎస్టీ చెల్లించడం లేదు. కర్నూలు, నంద్యాల, ఆదోనిలో రూ.కోట్లలో వ్యాపారం జరుగుతున్నా జీఎస్టీ మాత్రం రూ.వేలల్లోనే ఉంది.

గ్రానైట్‌లో గండి

- ఉమ్మడి జిల్లాలో 30 వరకు గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. అక్కడ మైనింగ్ చేసినందుకు హెక్టారుకు రూ.60 వేల వరకు గనుల శాఖకు రాయల్టీ చెల్లించాలి. ఇదే సమయంలో వాణిజ్య పన్నుల శాఖకు 18 శాతం జీఎస్టీ చెల్లించాలి.
- ఏటా రెండు జిల్లాల్లో కలిపి రూ.60 కోట్ల విలువైన గ్రానైట్ ఎగుమతులు జరుగుతాయి. దీని ప్రకారం వాణిజ్య పన్నుల శాఖకు రూ.12 కోట్ల వరకు ఆదాయం రావాలి.. వస్తోంది రూ.లక్షల్లోనే ఉంటోంది.

బడా వ్యూహం

- ట్రేడ్ లైసెన్సు జారీకి ఆలస్యం అవుతోంది.. ఈ నేపథ్యంలో తాత్కాలికంగా ఆటో అప్రూవల్ 14(ఎ) పేరుతో వ్యాపారం చేసుకోవచ్చని ప్రభుత్వం వెలుసుబాటు కల్పించింది. ఈ విధానంలో వాణిజ్య పన్నుల శాఖ త్వరగా అనుమతులు ఇస్తుంది.. అదే క్రమంలో జీఎస్టీ నంబరు వస్తుంది. ఈ నంబరుపై వ్యాపార లావాదేవీలు చేసుకుంటూనే డీలర్‌షిప్ తదితర వాటికోసం దరఖాస్తు చేసుకోవచ్చు.
- సిమెంట్, గ్రానైట్, ఇనుము, కుక్కర్లు, మిక్సీలు, స్టీలు సామగ్రికి సంబంధించిన వ్యాపారులు కొందరు 2025-26లో ఆటో అప్రూవల్ పేరుతో ట్రేడ్ లైసెన్సులు పొందారు. ఆయా వ్యాపారాలు చేసేటప్పుడు జీఎస్టీ రిజిస్ట్రేషన్ చూపించాలి. ఆటో అప్రూవల్ పొందితే ఏడాదికి రూ.2 కోట్ల వరకు 18 శాతం సుంకంతో లావాదేవీలు చేసుకోవచ్చు. దీన్ని ఆసరా చేసుకొని బడా వ్యాపారులు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. కొత్తవారికి ఆటో అప్రూవల్ ఇప్పించి ఒకే ఇన్‌వాయిస్‌పై రూ.లక్షల లావాదేవీలు చేస్తున్నారు.

అక్షర వసంతం

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

వసంత పంచమి సందర్భంగా కొలనుభారతికి భక్తులు పోటెత్తారు. ఆలయాన్ని శ్రీశైలం క్షేత్ర పరిధిలోకి చేర్చారు.. దీంతో అక్షర పండగను శ్రీశైల ఆలయ అధికారుల సమక్షంలో నిర్వహించారు. తెల్లవారుజామున బ్రహ్మముహూర్తంలో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని సరస్వతీదేవీగా అలంకరించి, చారుఘోషిణి నది జలంతో జలాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన మహామంగళహారతి నిర్వహించిన తర్వాత అక్షరాభ్యాసాలు నిర్వహించారు.

–న్యూస్‌టుడే, కొత్తపల్లి

ఓటర్ల ప్రతిజ్ఞ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ శాఖల సిబ్బందితో కలెక్టర్ రాజకుమారి ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు.

రాష్ట్రపతి భవన్.. అందాలు చూసొద్దామా



దేశ ప్రథమ పౌరుడి బంగ్లా.. 15 ఎకరాల పూదోట.. విరబూసిన అందాలు రా..రమ్మంటూ ఆహ్వానిస్తోంది. దిల్లీలోని రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలో అమృత్ ఉద్యాన్ అందాలు తిలకించేందుకు ఫిబ్రవరి 3వ తేదీ నుంచి మార్చి 31 వరకు అవకాశం కల్పిస్తున్నారు. నిత్యం ఉదయం 10 గం. నుంచి సాయంత్రం 6 గం. వరకు ఉద్యానవనాన్ని సందర్శించొచ్చని రాష్ట్రపతి భవన్ సచివాలయం తెలిపింది. ఇక్కడ ఎన్నో అరుదైన మొక్కలు ఉన్నాయి.. వాటి వద్ద క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేశారు.. స్కాన్ చేస్తే ఆ చెట్టు వివరాలు ఇట్టే తెలుస్తుంది.

అందరికీ ఉచితమే

- ప్రవేశం ఉచితమే అయినా ముందస్తుగా http://visit.rashtrapatibhavan.gov.in వెబ్‌సైట్‌లో టికెట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. లేదా అక్కడ ఏర్పాటు చేసిన సెల్ఫ్ కియోస్క్‌ల ద్వారా నమోదు చేసుకోవచ్చు.
- ఒక మొబైల్ నంబరు ద్వారా కేవలం ఒకరికి మాత్రమే ప్రవేశం ఉంటుంది. బృందాలుగా వెళ్లేవారు 30 మంది వరకు ఒకేసారి నమోదు చేసుకోవచ్చు. అదే పాఠశాల విద్యార్థులైతే వంద మందిని వరకు రిజిస్టర్ చేసుకునే అవకాశం ఉంది.
- ఉద్యానంలోకి మొబైల్ ఫోన్లు, పర్సులు, హ్యాండ్‌బ్యాగ్‌లు, నీళ్ల సీసా, బేబీ మిల్క్ బాటిళ్లు, గొడుగులు తీసుకెళ్లవచ్చు.
- తోట నిర్వహణ నిమిత్తం ప్రతి సోమవారం సందర్శకులకు అనుమతి ఉండదు. మార్చి 4న హోలీ నేపథ్యంలో ఉద్యానంలోకి ప్రవేశం ఉండదు.
- సందర్శకుల సౌకర్యార్థం సమీప మెట్రో స్టేషన్ నుంచి బస్సు సౌకర్యం అందుబాటులో ఉంటుంది.
- డోన్, కర్నూలు, ఆదోని రైల్వే స్టేషన్ల మీదుగా దిల్లీకి రైలు సౌకర్యం ఉంది. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

పల్లీ పదివేలు

- రికార్డు ధర పలికిన వేరుసెనగ

వేరుసెనగ అ'ధర'హో అంటోంది.. ఎమ్మిగనూరు మార్కెట్లో శుక్రవారం రికార్డు స్థాయిలో క్వింటా గరిష్ఠం రూ.10వేలు పలికింది.. మార్కెట్ చరిత్రలోనే రూ.పది వేల మార్కు దాటడం ఇదే తొలిసారని వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు పేర్కొన్నారు. ఆదోనిలో రూ.9,650, కర్నూలులో రూ.9,519 పలకడం గమనార్హం. రాష్ట్రంలో అనంతపురం జిల్లా తర్వాత కర్నూలులో వేరుసెనగ సాగు అధికంగా సాగవుతోంది. ఈ ఏడాది 66వేల ఎకరాల్లో సాగైంది. ప్రధానంగా పశ్చిమ ప్రాంతంలోని ఎమ్మిగనూరు, గోనెగండ్ల, పత్తికొండ, తుగ్గలి, పెద్దకడబూరు, కోసిగి, ఆదోని మండలాల్లో అధికంగా సాగవుతోంది.

– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు, ఆదోని, కర్నూలు మార్కెట్

మద్దతు ధరను మించి

- మద్దతు ధర క్వింటా రూ.7,263 ఉండగా బహిరంగ మార్కెట్‌లో సగటున రూ.8 వేల వరకు పలుకుతోంది. ఎమ్మిగనూరు మార్కెట్‌కు శుక్రవారం 71 మంది రైతులు 1,664 సంచులు తీసుకొచ్చారు. క్వింటా గరిష్ఠ ధర రూ.10,001 మధ్యస్థ ధర రూ.8,136 కనిష్ఠ ధర రూ.5,170లకు వ్యాపారులు కొన్నారు.
- ఆదోని వ్యవసాయ మార్కెట్‌కు 1247 సంచుల దిగుబడి వచ్చింది. కనిష్ఠ ధర రూ.6379, గరిష్ఠం రూ.9650, మధ్య ధర రూ.8440 పలికింది.

సాగు తగ్గడంతో డిమాండ్

- ఎమ్మిగనూరు , ఆదోని, కర్నూలు మార్కెట్‌లో వేరుసెనగ క్రయవిక్రయాలు ఎక్కువగా జరుగుతాయి.
- సాగు విస్తీర్ణం తగ్గడంతో మార్కెట్‌కు ఉత్పత్తుల రాక తగ్గింది. వేరుసెనగ సేద్యం, విత్తనాలు, ఎరువులు, కల్లం ఖర్చు ఎకరానికి రూ.40వేల అవుతుంది.
- వాతావరణ పరిస్థితుల కారణంగా ఎకరానికి 10 నుంచి 15 సంచుల దిగుబడి వస్తోంది. పెట్టుబడి పెరగడం.. దిగుబడి తగ్గడంతో రైతులు ఇతర పంటల వైపు మళ్లారు.

సంవత్సరం	సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)
2022-23	1.43 లక్షలు
2023-24	1.08 లక్షలు
2024-25	1.29 లక్షలు
2025-26	65 వేలు

విద్యార్థులకు కిట్లు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేశ్ జన్మదిన్నాని తెదేపా కార్యకర్తలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల రక్తదాన శిబిరాలు, ర్యాలీలు చేపట్టారు. నంద్యాలలో మంత్రి ఎన్ఎండీ ఫరూక్ స్కూల్ కిట్లను పంపిణీ చేశారు. తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్‌తో కలిసి పేద విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ కిట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో లోకేశ్ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి పుస్తకాలు అందజేస్తున్న మంత్రి ఫరూక్

వారధికి వరాలిస్తారా

- శ్రీశైలం పెద్ద వంతెనపై ప్రయాణ పాట్లు

వంతెనపై చీకట్లు.. పడిన పెద్ద గుంత

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల ఆనకట్ట దిగువ భాగాన ఉన్న వంతెనపై ప్రయాణం అంటేనే హడలిపోవాల్సి వస్తోంది. వంతెనపై గుంతలు ఏర్పడడం, వీధి దీపాలు లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శ్రీశైలంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల సమయాల్లో పాదయాత్రగా వచ్చే భక్తులు వారధిపై అవస్థలు పడుతూ శ్రీగిరికి చేరుకుంటున్నారు.

● శ్రీశైలం ఆనకట్ట నిర్మాణ సమయంలోనే పెద్ద బ్రిడ్జిని 1972లో అప్పటి ప్రభుత్వం నిర్మించింది. తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాలను కలిపే వారధి కావడం విశేషం. రాష్ట్ర విభజన తర్వాత వంతెనకు సంబంధించిన ఆరు పిల్లర్లు తెలంగాణ, ఆరు పిల్లర్లు ఆంధ్రా పరిధిలోకి వచ్చాయి. కొన్నేళ్ల క్రితం హైదరాబాద్ నుంచి శ్రీశైలం ఆనకట్ట, సున్నిపెంట, దోర్నాల మీదుగా తోకపల్లి వరకు జాతీయ రహదారి 765గా హైవే అథారిటీ అధికారులు గుర్తించారు. కానీ, వంతెన అభివృద్ధికి నోచుకోవడం లేదు. వంతెనపై విద్యుద్దీపాలు లేవు. విద్యుత్ స్తంభాలు, లైట్లు ఏర్పాటు చేయడానికి ఆస్కారం ఉన్నప్పటికీ హైవే అథారిటీ ఇంజినీర్లు పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. ఇటీవల గుంతలు ఏర్పడినా, వాటికి మరమ్మతులు కూడా చేయలేదు. వంతెనకు ఇరువైపులా ఉన్న రెయిలింగ్‌ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

● లింగాలగట్టు-తెలంగాణ ఈగలపెంట ప్రాంతాలను ఆనుకొని ఉన్న పెద్ద బ్రిడ్జి వంతెన అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. మందుబాబులు రాత్రి వంతెనపైనే మద్యం తాగి సీసాలను వదిలి వెళ్తున్నారు.

శివరాత్రికి వాహనాల జోరు

- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు లక్షలాది మంది భక్తులు శ్రీశైలానికి వస్తారు. తెలంగాణ నుంచే అధిక సంఖ్యలో తాకిడి ఉంటుంది. బ్రహ్మోత్సవాల్లో ఒక్క రోజులోనే కనీసం 6వేలు, సాధారణ రోజుల్లో 2వేల వరకు వాహనాలు పెద్ద బ్రిడ్జిపై రాకపోకలు సాగిస్తుంటాయి. తెలంగాణ నుంచి వేలసంఖ్యలో శివభక్తులు పాదయాత్ర చేస్తూ వంతెన నుంచి శ్రీశైలం చేరుకుంటారు.
- మరో పక్షం రోజుల్లో బ్రహ్మోత్సవాలు ఉండడంతో ఈ లోపు తాత్కాలికంగా విద్యుద్దీపాలు ఏర్పాటు చేయవచ్చు. బ్రహ్మోత్సవాలు ముగిసిన తర్వాత హైవే అధికారులతో చర్చించి శాశ్వతంగా వంతెనపై స్తంభాలు నెలకొల్పి విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలని భక్తజనం కోరుతున్నారు.
- శ్రీశైలం ఆనకట్ట గేట్లు తెరిచినప్పుడు ఆ దృశ్యాలను దిగువన ఉన్న పెద్ద బ్రిడ్జిపై నుంచి పర్యాటకులు తిలకిస్తుంటారు. పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉండే పెద్ద బ్రిడ్జి అభివృద్ధికి అధికారులు చొరవ తీసుకోవాలన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

ప్రమాద ఘటనపై ఫోరెన్సిక్ బృందం పరిశీలన

శాంపిళ్లను సేకరిస్తున్న ఫోరెన్సిక్ నిపుణులు

శిరివెళ్ల, న్యూస్‌టుడే: శిరివెళ్ల మెట్ట వద్ద బుధవారం అర్ధరాత్రి తర్వాత ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు టైర్ పేలి కంటెయినర్‌ను ఢీకొన్న విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతిచెందారు. ఈ నేపథ్యంలో ఫోరెన్సిక్, క్లూస్ టీం, రవాణా శాఖ అధికారుల బృందాలు శుక్రవారం ప్రమాదస్థలికి చేరుకుని ఘటనకు సంబంధించిన వివరాలు, ఆధారాలు సేకరించారు. బస్సులో ఏవైనా పేలుడు వస్తువులు ఉన్నాయా, కిరోసిన్ స్టవ్ రవాణా, ప్రమాదం సమయంలో బస్సు వేగం, ఏసీ తీవ్రత పీడనం ఎంత ఉంది తదితర వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదంపై అన్ని కోణాల్లో విచారిస్తున్నట్లు సీఐ రాము తెలిపారు.

బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు

ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసినట్లు శిరివెళ్ల ఎస్సై మధుసూదన్ శుక్రవారం తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. ట్రావెల్స్ బస్సు డ్రైవర్ ఓబులేసు అలియాస్ భాస్కర్ నిర్లక్ష్యంగా వేగంగా వాహనాన్ని నడపడమే ప్రమాద ఘటనకు కారణంగా భావిస్తున్నామన్నారు. బస్సు ప్రయాణికుడు వైభవ్ ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బస్సు ప్రత్యామ్నాయ డ్రైవర్, క్లీనర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రమాద ఘటన వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం.



అప్రమత్తంగా మెలగాలి

ఈనాడు, కర్నూలు

కర్నూలు-కడప జాతీయ రహదారి(40)పై శిరివెళ్ల మెట్ట సమీపంలో బుధవారం అర్ధరాత్రి దాటాక ప్రైవేటు బస్సు టైరు పేలి డివైడర్‌ను దాటి అవతలివైపు కంటెయినర్‌ను బలంగా ఢీకొట్టింది.. ఈ ఘటనలో రెండు వాహనాలు కాలిబూడిదయ్యాయి.. ముగ్గురు మృత్యుఒడికి చేరగా పలువురు గాయపడ్డారు.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో జాతీయ రహదారులు(40, 44) విశాలంగా ఉండటంలో వాహనాలు గంటకు వంద కి.మీ వేగంతో ప్రయాణిస్తున్నారు. ఆ వేగంలో టైర్లు పేలడంతో ప్రాణాలు పోగొట్టుకొంటున్నారు. వాహనదారులు ఎప్పటికప్పుడు టైర్లు పరిశీలన చేయించుకొని ప్రయాణం సాగించాలంటున్నారు నిపుణులు.

కారణాలివి

- టైర్లలో నైట్రోజన్ ఎయిర్‌ను పట్టిస్తుంటారు. ఇది మంచిదే అయినా నిర్దేశిత సమయం తర్వాత ఆ గాలిని పూర్తిగా తీసేసి మళ్లీ పట్టించాలి. లేదంటే టైర్లు బలహీనపడొచ్చు. ఎక్కువ దూరం(లాంగ్ డ్రైవ్) వెళ్లే ముందు తప్పనిసరిగా ఇలా చేయాలి.
- తగిన జాగ్రత్తలతో 70-80 వేల కి.మీ.లు తిరిగే వరకు టైరును ఉపయోగించుకోవచ్చు. కానీ ఇందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ప్రతి 5వేల కి.మీ.కు ఓసారి వాహనంతో పాటు టైర్లను సంబంధిత నిపుణులతో తనిఖీ చేయించాలి.

పూర్తిగా కాలిపోయిన బస్సు చక్రం

- 'వీల్ అలైన్‌మెంట్' సరిగ్గా ఉంటే టైర్ల అరుగుదల సమానంగా ఉంటుంది. లేదంటే కొన్ని టైర్లు వేగంగా దెబ్బతింటాయి. దీంతో పాటు టైర్ పేలే అవకాశం కూడా ఉంటుంది.
- 'వీల్ బ్యాలెన్సింగ్' కీలకం. అప్పుడే టైర్లపై ఒత్తిడి పడకుండా ఉంటుంది. అలాగే ప్రమాదాలకు ఆస్కారం తగ్గుతుంది.
- వాహనాన్ని వాడినా, వాడకపోయినా టైర్లు మూడేళ్లకు పైబడితే సన్నని పగుళ్లు ఏర్పడతాయి. వాటిని గుర్తించకపోతే ప్రయాణిస్తున్న సమయంలో టైరు పేలడానికి అవకాశం ఉంటుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- ముందు, వెనుక టైర్లలో నిర్దేశిత ప్రమాణంలో గాలి ఉండేలా చూసుకోవాలి. లేదంటే తక్కువ ఉన్న చక్రంపై ఒత్తిడి పెరుగుతుంది.
- వాహనం ప్రయాణిస్తున్నప్పుడు టైరు క్రమంగా వేడెక్కి.. గాలి పీఎస్ఐ పరిమాణం పెరుగుతుంది. మధ్యలో కొంత విరామం ఇస్తే వేడి తగ్గుతుంది. మధ్యాహ్నం ప్రయాణం టైర్లు వేడెక్కి పేలేందుకు అవకాశం ఎక్కువ.
- ప్రతి మూడేళ్లకోసారి టైర్లను మార్చితే ప్రమాదాలను పూర్తిగా తగ్గించుకోవచ్చు. తయారీలో లోపాల కారణంగా ఒక్కోసారి ఉబ్బుతుంటాయి. గుర్తించకపోతే ఉబ్బిన భాగం పేలిపోయే అవకాశం ఉంది.
- టైరును కొనుగోలు చేసే సమయంలో ఎప్పుడు తయారు చేశారో ముద్రిస్తారు. ఉదాహరణకు 2025 సంవత్సరంలో 52వ వారంలో టైరును తయారుచేస్తే.. టైరుపై 5225 అనే సంఖ్య ఉంటుంది.
- టైర్లను ఎంత వేగంతో ప్రయాణించడానికి వీలుగా ఉంటుందో ఆమేరకు ప్రయాణించాలి.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

వీరశైవ లింగాయత్ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు వీరశైవ లింగాయత్ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' వీరశైవ లింగాయత్ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జనవరి 24న), రేపు(ఆదివారం, జనవరి 25న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

ట్రాఫిక్ స్తంభించడంతో భక్తుల అవస్థలు

సరస్వతీ నమస్తుభ్యం

కొలనుభారతి పుణ్యక్షేత్రంలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంతో ఆలయం కళకళలాడింది. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ దారుల్లో ట్రాఫిక్ స్తంభించడంతో వాహనాలు బారులు తీరాయి.

పిల్లలతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో తల్లిదండ్రులు

ఆలయం వద్ద భక్తుల రద్దీ

భక్తులకు అన్నదానం

కరవు సీమలో స్ఫూర్తి కెరటాలు

అన్ని రంగాల్లో దూసుకెళుతున్న బాలికలు

కర్నూలు విద్య, ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: తాళంటే.. తెలియదు. ముడుచుకుపోయే ముడిపడుతున్న బంధం ఏమిటో అర్థం కాదు. ఏడుస్తూ.. ఏడుపులు ఎందుకు వేస్తున్నారో మరి. చిన్నారి పెళ్లికూతుళ్లు ఎందరో చిక్కుల్లో చిక్కుకుంటున్నారు. 'సవ్వ సాధించగలవు' అన్న ఒక చిన్న మాట.. నీ వెంట నేనున్నాను అన్న ఓ ప్రోత్సాహం.. నిరుత్సాహ పడకు గెలుపు నీదే అనే భరోసా.. కొండంత బలాన్నిస్తాయి. కలలున్నా.. కరువు కమ్మేస్తోంది. నైపుణ్యం ఉన్నా.. వెనుకబాటుతనం ముందుకు రానివ్వడం లేదు. సాధించాలని ఉన్నా.. ఆర్థిక ఆటంకాలు తప్పడం లేదు.

వయస్సు	వివాహాలు
16	680
17	850
18	1320

జిల్లాలో పశ్చిమ ప్రాంతమైన ఆదోని డివిజన్ కరవుకు చిరునామాగా కొనసాగుతోంది. ఆచారాలు, మూఢనమ్మకాల ముసుగులో బాలికల భవిష్యత్తును బంధీ చేస్తున్నారు. ఆడ పిల్లలకు 15 ఏళ్లలోపు పెళ్లిళ్లు చేసి, బాధ్యతల భారం నెత్తిన మోపుతున్నారు. ఇలాంటి ప్రాంతం నుంచి వచ్చిన వారిలో కూడా కొందరు దేశం మొత్తం తమ వైపు తిరిగి చూసేలా చేసిన వారూ లేకపోలేదు. సాధించాలనే తపన.. కుటుంబ ప్రోత్సాహం.. నిత్య సాధనతో గెలుపు బావుటా ఎగరేశారు. నేడు బాలికల దినోత్సవం సందర్భంగా వారి స్ఫూర్తితో బాలికలు గెలుపు బాటలో పయనించాలని ఆకాంక్ష.

కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలోని ఆదోని, ఆస్పరి, హాళగుంద, చిప్పగిరి, మంత్రాలయం, కోడుమూరు, ఆలూరు ప్రాంతాలతో పాటు కర్నూలు నగర శివారు ప్రాంతాల్లో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు ఐసీడీఎస్ అధికారులు గుర్తించారు. నంద్యాల జిల్లాలోని ఆత్మకూరు, చాగలమర్రి, కొలిమిగుండ్ల, అవుకు, సంజామల, రుద్రవరం, శిరివెళ్ల, వెలుగోడు ప్రాంతాల్లో జరుగుతున్నాయి. సామాజిక సమస్యలతో పాటు చదువులు దూరాభారం కావడం.. ఇలాంటి కారణాలతో 1,540 మంది, ఆర్థిక ఇబ్బందులతో 1,670 మంది అమ్మాయిలు చదువును మధ్యలోనే మానేస్తున్నారు.

● పత్తికొండ, ఆదోని డివిజన్ పరిధిలో గర్భం దాల్చిన వారిలో నిరక్షరాస్యులైన బాలికలే ఎక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గతేడాదిలో చిన్న వయసులోనే గర్భందాల్చిన వారిలో ఐదో తరగతి విద్యార్థినులు 23 శాతం, తొమ్మిదో తరగతి బాలికలు 14 శాతం, పదిలో అనుత్తీర్ణులు 18 శాతం మంది విద్యార్థినులు ఉన్నట్లు తెలుస్తోంది.

జట్టుకు నాయకత్వం వహిస్తూ..

ఆదోని పట్టణానికి చెందిన మహిళా క్రికెటర్ అంజలీ శర్వాణి అంతర్జాతీయ స్థాయి క్రికెట్‌లో రాణిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. ఎడమ చేతి వాటం, మీడియం పేస్ బౌలింగ్, బ్యాటింగ్‌తో ఆల్‌రౌండర్‌గా ఎదిగింది. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి పలు మ్యాచ్‌లు ఆడింది. గతేడాది కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని కొన్ని రోజులు క్రికెట్‌కు దూరంగా ఉంది. మూడు నెలల కిందట మళ్లీ బరిలో దిగి తన ఫిట్‌నెస్ నిరూపించుకొని.. ఇటీవల ఆంధ్రప్రదేశ్ మహిళా క్రికెట్ సారథిగా ఎంపికై తన సత్తా చాటింది.

పల్లె నుంచి ఎల్లలు దాటి

మద్దికెరకు చెందిన శివాని పల్లె నుంచి ఎల్లలు దాటి తన ప్రతిభను చాటింది. ఒక చేయి లేకపోయినా.. లక్ష్యం సాధించాలనే లక్ష్యంతో సాధన చేసింది. చదువుతో పాటు పారా అథ్లెటిక్ క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పారా అథ్లెటిక్ పోటీలు వంద మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్, జావెలిన్‌త్రో తదితర క్రీడల్లో విజయం సాధించి పతకాలు సొంతం చేసుకుంది. గత ఏడాది రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ బాల పురస్కార్ అవార్డు అందుకొని బాలికలకు ఆదర్శంగా నిలుస్తోంది.

అమ్మాయిల చదువుకు ఊతం

● విద్యార్థినుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో ఎంతో మంది అమ్మాయిలు ఉత్తీర్ణత సాధించడంతో పాటు ప్లేసింగ్ స్థాయిలో నిలుస్తున్నారు. కర్నూలు జిల్లాలో 53 కేజీబీవీలు ఉండగా.. సుమారు 13 వేల మంది విద్యార్థినులు ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్నారు. అమ్మాయిల చదువును దృష్టిలో పెట్టుకొని కర్నూలు జిల్లాకు మరో 12 కేజీబీవీలు అదనంగా అవసరమని జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించారు. ఇవి మంజూరైతే.. మరో 2,400 మంది విద్యార్థినులకు చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. గతంలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఓర్వకల్లు, పంచలింగాల కేజీబీవీ విద్యార్థినులు స్టేట్ ఫస్ట్ సాధించి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఇదే స్ఫూర్తితో ఈ ఏడాది పదో తరగతి విద్యార్థినులు సైతం కసరత్తు చేస్తున్నారు. స్వయం ఉపాధి పొందేలా బాలికలకు శిక్షణ కూడా ఇస్తున్నారు.

కొలనుభారతి.. అక్షర హారతి

కొత్తపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే ఏకైక సరస్వతి క్షేత్రం కొలనుభారతిలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీశైలం ఈ ఆలయాన్ని దత్తత తీసుకున్న తర్వాత తొలి వేడుక కావడంతో భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. తెల్లవారుజామున బ్రహ్మముహూర్తంలో శ్రీశైలం దేవస్థానం నుంచి తీసుకొచ్చిన పట్టువస్త్రాలను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, శ్రీశైల దేవస్థానం ఛైర్మన్ రమేశ్‌నాయుడు, నంద్యాల పార్లమెంట్ తెదేపా బాధ్యుడు మాండ్ర శివానందారెడ్డి చేతుల మీదుగా అందించడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి.



ఆలయంలో శ్రీశైల ఆలయ ఛైర్మన్ రమేశ్‌నాయుడు, ఎమ్మెల్యే జయసూర్య, పార్లమెంట్ తెదేపా బాధ్యుడు మాండ్ర శివానందారెడ్డి దంపతులు

పిల్లల అక్షరాభ్యాసం.. భక్తుల కోలాహలం

● అమ్మవారిని సరస్వతీదేవీగా అలంకరించి, చారుఘోషిణి నది జలంతో జలాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన మహామంగళహారతి నిర్వహించిన తరువాత అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. ● ఉదయం 11 గంటల నుంచి భక్తుల రద్దీ పెరిగింది. ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ● ఆర్యవైశ్య అన్నదాన సత్రం, ఆలయ ఆవరణం, శివపురం సమీపంలో కాశిరెడ్డినాయన ఆశ్రమంలో అన్నదాన సౌకర్యం కల్పించారు. పోలీసులు ఆలయానికి కిలోమీటర్ దూరంలో శివపురం గూడెం వద్ద కార్లు నిలిపేశారు. ఆటోలు, ద్విచక్రవాహనాలు, బస్సులను మాత్రమే క్షేత్రం వద్దకు అనుమతించారు.

● ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అవసరమైన వారికి చికిత్స అందించి మందులు పంపిణీ చేశారు. ఆర్యవైశ్య అన్నదాన సత్రం ఎదుట మజ్జిగ పంపిణీ చేశారు. 820 అక్షరాభ్యాసాలు జరిగినట్లు ఉత్సవ ఏఈవో ఫణింద్ర ప్రసాద్ తెలిపారు ● మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి, రాష్ట్ర సివిల్ సప్లయి డైరెక్టర్ మహేష్ నాయుడు తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు

తప్పని తిప్పలు

శివపురం చెంచు గూడెం నుంచి క్షేత్రానికి వెళ్లే మట్టిదారిలో దుమ్ముతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. శివపురం చివర రహదారిపై చెరువు నీరు పారడంతో ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ సమస్య ఏర్పడి వాహనాలు బారులు దీరాయి. ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్ వచ్చి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ● ఆలయ ప్రాంగణంలో భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు షెల్టర్లు లేక నేలపైనే కూర్చున్నారు. ● గర్భాలయ ముఖ మండపం నుంచే దర్శనం కల్పించారు. పోలీసులు త్వరగా తోసేశారని భక్తులు వాపోయారు. కనీసం హుండీలో స్వయంగా కానుకలు వేసే ఏర్పాటు చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

విజయ డెయిరీ ఎన్నికలు వాయిదా

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: నంద్యాల విజయ పాల డెయిరీలో ఎన్నికల ప్రక్రియ వాయిదా పడింది. కొన్ని రోజులుగా నెలకొన్న ఘర్షణ వాతావరణం నేపథ్యంలో ముగ్గురు డైరెక్టర్ల ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది. రెండు వర్గాల మధ్య పోటాపోటీ నెలకొనడంతో విజయ డెయిరీలో ఎప్పుడు ఎలాంటి వాతావరణం ఏర్పడుతుందో అని భయాందోళన చెందారు. శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ ఉండటంతో విజయ పాల డెయిరీ వద్దకు అడిషనల్ ఎస్పీ జావలి ఆల్ఫోన్స్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఆరుగురు సీఐలు, 150 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. అక్కడికి వచ్చిన వారి వివరాలు పూర్తిగా పరిశీలించి లోపలికి పంపించారు. నామినేషన్లు వేయడానికి ప్రాంగణంలోకి వచ్చిన శాంతినగర్ సొసైటీ నుంచి గంగుల ప్రమీలరాణి, గోరుకల్లు సొసైటీ నుంచి లక్ష్మీదేవి, గంగవరం సొసైటీ నుంచి చంద్రకళ, మునగాల పాల సొసైటీ నుంచి నాగేశ్వరరెడ్డిలకు పోలీసులు వాయిదా పడినట్లు తెలిపారు. దీంతో కొంతసేపు పోలీసులకు, ప్రమీలరాణిల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. నామినేషన్లు వేయడానికి చేరుకున్న వారు మధ్యాహ్నం వరకు అక్కడే ఉన్నారు. కోర్టు ఆదేశాలు ఉంటేనే వాయిదా పడతాయని నామినేషన్ వేయడానికి 2 గంటల వరకు సమయం ఉందని ఎన్నికల అధికారి హరిబాబు పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో శాంతిభద్రతల సమస్య ఉందంటూ పోలీసుల సూచనల మేరకు ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ఎండీ ప్రదీప్‌కుమార్ తెలిపారు. దీంతో అక్కడికి వచ్చిన వారు వెళ్లిపోయారు.

డెయిరీ వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు

వాహనాల మళ్లింపు

నంద్యాల విజయ పాల డెయిరీలో ఎన్నికల నామినేషన్ల నేపథ్యంలో వాహనాలను దారి మళ్లించారు. నూనెపల్లె ఫ్లైఓవర్, అయ్యలూరు మెట్ట వద్ద పోలీసులు పికెట్ ఏర్పాటు చేసి వాహనాలను రైతునగర్ మీదుగా జాతీయ రహదారికి వెళ్లేలా మళ్లించారు. దీంతో ఆళ్లగడ్డ, గిద్దలూరు వైపు వచ్చి వెళ్లే వాహనాలు అటువైపు తిరిగాయి.

'అక్రమాలు నిరూపిస్తే రాజీనామా చేస్తా'

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: విఖ్యాత్‌రెడ్డికి విజయ డెయిరీ ఛైర్మన్ పదవికి పోటీ చేసేందుకు అర్హతే లేదని విజయ డెయిరీ ఛైర్మన్ ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో విజయ డెయిరీని అడ్డం పెట్టుకుని అక్రమాలకు పాల్పడ్డారన్నారు. డెయిరీకి రూ.1.20 కోట్ల అప్పున్న వ్యక్తికి అధికార పార్టీ మద్దతివ్వడం సరికాదన్నారు. బకాయిలను కట్టమని నోటీసు ఇస్తే విఖ్యాత్‌రెడ్డి నుంచి సమాధానం రాలేదన్నారు. తనను బెదిరించేందుకు కేసులు పెట్టారన్నారు. డెయిరీని అక్రమంగా సొంతం చేసుకునేందుకు సీఎం చంద్రబాబు తెచ్చిన చట్టాన్నే వీరు తుంగలో తొక్కుతున్నారన్నారు. తాను ఛైర్మన్‌గా పాడి రైతులకు రూ.25 కోట్ల బోనస్ ఇచ్చానన్నారు. తాను అక్రమాలు చేశానని నిరూపిస్తే తన యావదాస్తిని రాసిస్తానన్నారు. తనపై ఆరోపణలు నిరూపిస్తే ఛైర్మన్ పదవికి రాజీనామాకు సిద్ధమన్నారు. ఎమ్మెల్యే హోదాలో ఉంటూ అఖిలప్రియ అసెంబ్లీ సాక్షిగా అసత్యాలు పలికారన్నారు.

భ్రమరాంబాదేవికి కానుకగా తాళిబొట్లు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలోని శ్రీభ్రమరాంబాదేవికి కృష్ణా జిల్లా ఉయ్యూరుకు చెందిన చెన్నుపాటి తిరుపతిరావు 78 గ్రాముల బంగారు తాళిబొట్లను కానుకగా సమర్పించారు. ఆలయ పర్యవేక్షకులు జి. రవి, అర్చక సిబ్బందికి శుక్రవారం వాటిని అందజేశారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అర్చకులు వేదాశీర్వచనాలు పలుకగా, సిబ్బంది శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేసి సత్కరించారు.

కుటుంబ సభ్యులతో కలిసి బంగారు తాళిబొట్లను దేవస్థానం పర్యవేక్షకుడికి అందజేస్తున్న భక్తుడు

ఉత్సవ మూర్తులను దర్శించుకుంటున్న భక్తులు

నమో నారసింహాయ.. మహాబలాయ

ఆలమూరు(రుద్రవరం), న్యూస్‌టుడే: అహోబిలం నృసింహ స్వామి పార్వేటోత్సవాల్లో భాగంగా ఉత్సవమూర్తుల పల్లకి శుక్రవారం ఆలమూరు, తిమ్మనపల్లె గ్రామాల్లో పూజలందుకుంది. వేదపండితులు ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. దీంతో భక్తులందరూ నరసింహస్వామి నామస్మరణ చేస్తూ దర్శనం చేసుకున్నారు. పల్లకి రాత్రికి నరసాపురం గ్రామానికి చేరుకుంది.

లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలి

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకుని నిరంతరం శ్రమించాలని జాతీయ గ్రీన్ క్రాప్ రాష్ట్ర డైరెక్టర్ స్రవంతి పేర్కొన్నారు.

బాలికలతో నేషనల్ గ్రీన్‌క్రాప్ రాష్ట్ర డైరెక్టర్ స్రవంతి

పట్టణంలోని జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రేరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పదో తరగతి పూర్తయిన తర్వాత తీసుకోవాల్సిన కోర్సులు, లక్ష్యాలను వివరించారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంఈవో స్వరూప, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నీటి లిఫ్టింగ్‌కు కేఆర్‌ఎంబీ అనుమతులు తప్పనిసరి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ముచ్చుమర్రి, మల్యాల పంప్ హౌస్‌ల ద్వారా నీటిని లిఫ్టింగ్ చేసేందుకు కృష్ణా నది యాజమాన్య మండలి నుంచి ప్రత్యేక అనుమతులు పొందాల్సి ఉంటుందని కేసీ కెనాల్ ఈఈ ప్రతాప్ తెలిపారు. అనుమతులు లేకుండా శ్రీశైలం నుంచి నీటిని తీసుకోవడం సాంకేతికంగా, చట్టపరంగా సాధ్యం కాదని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కేసీ కెనాల్‌కు నీటి సరఫరా నిలిపివేత అనేది ఐఏబీ సమావేశంలో ముందుగానే తీసుకున్న నిర్ణయాల ప్రకారమే అమలులోకి వచ్చిందన్నారు. తుంగభద్ర డ్యాంలో గేట్లకు చేపట్టిన అత్యవసర మరమ్మతుల కారణంగా డ్యాం నుంచి నీటి విడుదల పరిమితమైందన్నారు.

లక్ష్యాలను సకాలంలో పూర్తిచేసి 'ఏ' గ్రేడ్ సాధించాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ శాఖలు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి 'ఏ' గ్రేడు సాధించాలని కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌లో ప్రస్తుతం బీ, సీ గ్రేడ్లలో ఉన్న ప్రభుత్వ శాఖలు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ప్రగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని శాఖలకు కలిపి కేటాయించిన 312 పారామీటర్లలో ప్రస్తుత గణాంకాల ప్రకారం జిల్లాలో 30 శాఖలు బీ గ్రేడ్‌లో, 45 శాఖలు సీ గ్రేడ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ శాఖలు సమష్టిగా కృషి చేసి తమ పనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు. జిల్లా స్థూల ఉత్పత్తికి సంబంధించి కీలక ఆర్థిక సూచికలపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సీపీవో ఓబులేసు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

ఆహార శుద్ధి రంగంలో ఉపాధికి విస్తృత అవకాశాలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఆహార శుద్ధి రంగంలో ఉపాధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. బొమ్మలసత్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో పీఎంఎఫ్ఎంఈ పథకం కింద ఏర్పాటు చేసిన రోటీ మేకర్‌ను శుక్రవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ఒక్కో ఇంటి నుంచి ఒక చిన్న పారిశ్రామికవేత్తను తయారు చేయడం' పీఎంఎఫ్ఎం పథకం ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ పథకం కింద యూనిట్ వ్యయంపై 35 శాతం రాయితీతోపాటు బ్యాంకుల ద్వారా 90శాతం రుణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మొత్తం 188 యూనిట్లు మంజూరు కాగా ఇప్పటికే 70 యూనిట్లు ప్రారంభమయ్యాయని, అదనంగా మరో 50మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఈడీ నాగరాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పనే ధ్యేయం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డలో నిరుద్యోగ యువత లేకుండా చేస్తానని తాను ఇచ్చిన హామీని నెరవేర్చుకునే దిశగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డలో ఉద్యోగ మేళా జరిగింది. ఇందులో 2 వేల మంది యువత పాల్గొనగా.. వారిలో అర్హులైన 250 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారా లోకేశ్ పాదయాత్ర సమయంలో ఆళ్లగడ్డలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని మాటిచ్చినట్లు గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ఆయన అండతో ఆళ్లగడ్డకు మరిన్ని పరిశ్రమలు వస్తాయన్నారు. పరిశ్రమలు వస్తే ఆళ్లగడ్డలో నిరుద్యోగం అనే మాట వినపడదన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన వారితో ఎమ్మెల్యే అఖిలప్రియ

ప్రమాదాలు జరుగుతున్నా.. మారరే!

గ్రామీణ ప్రాంతాల్లో సమయానికి ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు ఆటోలు ఇతర వాహనాలను ఆశ్రయిస్తున్నారు. డోన్ పట్టణ శివారులోని జాతీయ రహదారిలో మినీ వ్యానుపై కర్నూలు రోడ్డు వైపు శుక్రవారం అధిక సంఖ్యలో గ్రామస్థులు ప్రమాదకరంగా ప్రయాణించారు. ఏ మాత్రం పట్టు తప్పిన ప్రమాదం తప్పదు. వాహనంపైనా కూర్చొని ప్రయాణించారు. ఏమాత్రం అదుపుతప్పినా ప్రమాదం తప్పదు. జాతీయ రహదారి మాసోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

రహదారి ఏర్పాటు.. తప్పని పాట్లు

రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు కిలోమీటర్‌పైగా కాలినడకన వెళ్లాల్సి వచ్చింది. రెడ్డిపల్లెమెట్ట నుంచి గ్రామంలోకి సీసీ రహదారి నిర్మాణం పనులు చేపట్టడంతో పాఠశాల వరకు బస్సులు వెళ్లేందుకు దారి లేక రెడ్డిపల్లెమెట్టపైన ఆపేస్తున్నారు. దీంతో 500 మంది విద్యార్థులు బస్సు వద్దకు వెళ్లేందుకు పాఠశాల నుంచి రెడ్డిపల్లెమెట్ట వరకు కిలోమీటర్‌పైగా నడవాల్సి వచ్చింది. – న్యూస్‌టుడే, రుద్రవరం

పెద్దపులి గోరు పట్టివేత

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు అటవీ డివిజన్ కొత్తపల్లి మండలం రేంజ్‌లో పెద్దపులి గోరు పట్టుకున్నట్లు ఆత్మకూరు అటవీ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్అపావు తెలిపారు. కొత్తపల్లి మండలం ఎర్రమఠం గ్రామానికి చెందిన విష్ణు, గుమ్మడాపురం గ్రామానికి చెందిన విష్ణులను నిందితులుగా గుర్తించి, వారి వద్ద ఒక పెద్దపులి గోరు పట్టుకున్నట్లు తెలిపారు. నల్లమలలో వేటాడిన ఆనవాళ్లు దొరకలేదన్నారు. సహజంగా మృతి చెందిన పులి నుంచి ఈ గోరు సేకరించినట్లు ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. వారికి గోరు ఎక్కడ చిక్కిందనేదానిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టినట్లు తెలిపారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం నూనెపల్లె వద్ద రైలు కిందపడి సురేంద్రరెడ్డి(22) ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్సై కుమారి తెలిపారు. ఊడుమాల్పురం గ్రామానికి చెందిన సురేంద్రరెడ్డి డిగ్రీ మధ్యలో మానుకున్నారు. పొలం పనులు చేస్తూ ఉండేవాడు. మామయ్య అనారోగ్య సమస్యలతో ఇటీవల మృతి చెందాడు. ఆయనతో సురేంద్రరెడ్డి సన్నిహితంగా ఉండేవాడు. ఆయన మరణం తట్టుకోలేక సురేంద్రరెడ్డి శుక్రవారం రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో బాలిక దుర్మరణం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మిరప కోతలకు తల్లిదండ్రుల వెంట వెళ్లిన ఓ బాలిక రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. కోసిగి మండలం కామన్‌దొడ్డి, మూగుల్‌దొడ్డి ప్రాంతాలకు చెందిన వలస కూలీలు బొలెరో వాహనంలో అమరావతి సమీపంలో మిరప కోతలకు వెళ్తున్నారు. ఆత్మకూరు శివారులో ఎన్‌హెచ్-340 సీ హైవేపై దోర్నాల నుంచి కర్నూలు వైపు వెళ్తున్న టాటా కంటెయినర్ సిగ్నల్స్ గుర్తించలేక అటు వెళ్లాల్సిన లారీ ఇటు వైపునకు వచ్చి బొలేరోను ఢీ కొట్టింది. నగేష్, ఉరుకుందమ్మల కుమార్తె కీర్తి(11) మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన మారెమ్మ, హనుమంతులను కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. హుసేనీ, జయరాజులకు ఆత్మకూరు సీహెచ్‌సీలో చికిత్సలు నిర్వహించారు. వాహనంలో 25మంది పెద్దవారితోపాటు పిల్లలు ఉన్నారు.

కీర్తి(పాతచిత్రం)

ఆటో బోల్తా.. మహిళ మృతి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని జీఎం కళాశాల సమీపంలో జాతీయ రహదారిపై ఆటో బోల్తా పడిన ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా.. మరో ఆరుగురు మహిళలకు గాయాలైనట్లు ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. పాణ్యం గ్రామానికి చెందిన 12 మంది కూలీలు శుక్రవారం నంద్యాల మండలం ఉడుమల్పూరం పరిధిలోని కంది పంటలో కలుపుతీయడానికి వెళ్లారు. మధ్యాహ్నం పని ముగించుకుని ఆటోలో పాణ్యంకు తిరిగి వెళ్తుండగా శాంతిరాం వైద్యశాల దాటిన తర్వాత జీఎం కళాశాల సమీపంలో జాతీయ రహదారిపై ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. గుడిపాటి పెద్దక్క(61) అక్కడికక్కడే మృతి చెందగా.. క్షతగాత్రులను శాంతిరాం వైద్యశాలకు తరలించారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 90501 30793.

REAL ESTATE

మణికంఠ హోమ్స్ వారి లక్ష్మీగ్రీన్ వ్యాలీ పసుపుల గ్రామ పరిధిలో నూతన వెంచర్ నందు ప్లాట్లు & ఇండ్లు కట్టించి బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఇవ్వబడును. శ్రీరామ్:99853 43829.

JOBS

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899.

THE EENADU WAY CLASSIFIEDS

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

పీఎం స్వనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నంద్యాల పురపాలకం: ప్రధానమంత్రి స్వనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పురపాలక ఛైర్‌పర్సన్ మాబున్నిసా, కమిషనర్ బండి శేషన్న, మెప్మా పీడీ వెంకటదాస్ పేర్కొన్నారు. పురపాలక కార్యాలయంలో శుక్రవారం 396మంది వీధి వ్యాపారులకు రూ.73.92లక్షల మెగా చెక్కును అందజేశారు. మహిళలు, వీధివ్యాపారం చేసుకునే వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం క్రెడిట్ కార్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ బేగం, సీఎంఎం భాస్కర్‌రెడ్డి, వయోజన విద్యాధికారి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న అధికారులు

సకాలంలో నీటి పన్ను చెల్లించాలి

నంద్యాల పట్టణం: మున్సిపాల్టీ పరిధిలో నీటి కుళాయి పన్ను సకాలంలో చెల్లించాలని కమిషనర్ శేషన్న తెలిపారు. పన్ను బకాయిలు పెరిగిపోవడంతో మున్సిపాల్టీపై భారం పెరుగుతుందన్నారు. గడువులోగా బకాయిలు చెల్లించకపోతే నోటీసు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే కుళాయి కనెక్షన్ నిలిపివేస్తామని హెచ్చరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు: 94403 61723
ఆత్మకూరు: 90149 09024
నంద్యాల: 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని నామానగర్‌లో మురుగు కాల్వలు శుభ్రం చేయక, దుర్వాసన, దోమల బెడద అధికమైంది. - శ్రీను

?: పట్టణంలోని సిద్ధార్థనగర్‌లో వీధికుక్కల బెడద అధికమైంది. బయటికెళ్లాలంటే భయంగా ఉంది. -సుభాషిణి

?: వీధి కాలనీలో వీధి కుక్కల బెడద అధికమైంది. చిన్నపిల్లలు భయపడుతున్నారు. - బాషా

✔: సిబ్బందిని పంపి కాల్వలను శుభ్రం చేయిస్తాం. మురుగు తొలగిస్తాం. కుక్కలను పట్టేంచి సమస్య పరిష్కరిస్తాం. - లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: పెద్దబజారు వీధిలో కుళాయిలకు నీరు సరిగా అవుతున్నాయి. - సాదిక్, సాగికుడు. ✔: వాల్వ్ అమర్చి నీటి వృథాను అరికడతాం. - షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.

?: ఏటవుసుగారు, అల్లీనగరాలలోని మధ్యలోని కాల్వలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. రమణ, సాగికుడు. ✔: కాల్వను శుభ్రం చేయిస్తాం. -జీవన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

పాడి రైతుల సంక్షేమానికి కృషి

గాజులపల్లె (మహానంది), న్యూస్‌టుడే: పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డా.శ్రీనివాస రావు పేర్కొన్నారు. మండలంలోని గాజులపల్లెలో శుక్రవారం డా.శివానంద్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. పశువుల ఉత్పాదకతను పెంచే లక్ష్యంగా పశువైద్య శిబిరాలను నిర్వహించామని ఆయన తెలిపారు. ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖాధికారులు వెంకటసుబ్బారెడ్డి, చంద్రమోహన్, గోవర్ధనం సింగిల్ విండో ఛైర్మన్ గంగవరపు ఉమామహేశ్వరరెడ్డి, అటవీ శాఖ ఎఫ్ఎస్‌వో విజయకుమార్, ఎఫ్‌బీవో మద్దిలేటిస్వామి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పాడిరైతుకు బహుమతి అందజేస్తున్న అటవీ అధికారులు

చదువులో సత్తా.. ఆటల్లో దిట్ట

■ నేడు జాతీయ బాలికా దినోత్సవం

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం నియోజకవర్గాలకు చెందిన బాలికలు వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. వారు ఎంచుకున్న రంగాల్లో ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంటూ పట్టు సాధించారు. ఆయా స్థాయిల్లో నిర్వహించిన పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తున్నారు. నేడు జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పలువురిపై కథనం.

రగ్బీలో జోష్

నందికొట్కూరు, మిడుతూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని తలముడిపి గ్రామానికి చెందిన ఆనంద రావు, భాగ్యమ్మ దంపతుల కుమార్తె అక్షయ. తండ్రి వంట మాస్టర్, తల్లి వ్యవసాయ కూలీ. అక్షయ సాయి కస్తూర్బా పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. అక్షయ చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తుండడంతో తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు రగ్బీలో శిక్షణ ఇప్పిస్తున్నారు. గతేడాది డిసెంబర్ 27న కర్నూలు బి.క్యాంపులో జరిగిన జిల్లా స్థాయి రగ్బీ పోటీల్లో సత్తా చాటి, రాష్ట్రస్థాయికి ఎంపికైంది. డిసెంబర్ 29, 30వ తేదీల్లో సత్యసాయి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈనెల 15, 16, 17వ తేదీల్లో భువనేశ్వర్‌లో జరిగిన జాతీయ స్థాయిలో ప్రతిభ చూపి సిల్వర్ మెడల్ సాధించింది.

'హిందీ'లో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు

తిమ్మాపురం(మహానంది), న్యూస్‌టుడే: మహానంది మండల కేంద్రం ఎం.తిమ్మాపురం గ్రామానికి చెందిన అడ్డగాళ్ల సుధాకర్, సుప్రియ దంపతుల కూతురు పుష్పర. నంద్యాలలోని రవీంద్ర బాల అకాడమీ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. హిందీ భాషపై మక్కువ. గురువుల సలహాలు, సూచనలతో శ్రద్ధతో చదువుతూ వివిధ పోటీల్లో రాణిస్తోంది. ఇటీవల ఓ టీవీ ఛానల్ నిర్వహించిన రాష్ట్రీయ తెలుగు, హిందీ ప్రతిభ-2025 పోటీల్లో 100 మార్కులకు 98 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండో ర్యాంకర్‌గా నిలిచింది. తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ జీఎస్ఆర్ మూర్తితోపాటు తండ్రి సుధాకర్, పలువురు ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు అందుకుంది.

జ్ఞాపిక, ప్రశంసా పత్రాలతో పుష్పర

శిశిరగ్రేస్.. క్రీడల్లో బేష్

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం వెంకటాచలం కాలనీకి చెందిన మిద్దె చార్లెస్, సుధారాణి దంపతుల కుమార్తె శిశిరగ్రేస్. ఇంటర్ చదువుతోంది. క్రీడలంటే ఇష్టంతో ఏడేళ్లుగా ఫెన్సింగ్‌లో శిక్షణ తీసుకుంటుంది. రోజూ మూడు గంటల పాటు సాధన చేస్తూ ఆటపై పట్టు సాధించి పతకాలు కొల్లగొడుతోంది.

☛ 2021 మార్చిలో ఛత్తీస్‌గఢ్‌లో ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-12 జాతీయస్థాయి పోటీల్లో ప్రశంసాపత్రం, 37వ ర్యాంకు సాధించింది.

☛ 2022 కాకినాడలో ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 రాష్ట్రస్థాయి పోటీల్లో వెండి కైవసం చేసుకుంది.

☛ 2022 జులైలో కర్నూలులో శాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో వెండి పతకం సాధించింది.

☛ 2022 జులైలో కర్నూలులో శాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-17 రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో బృందంతో కలిసి వెండి పతకం పొందింది.

☛ 2023లో ఉత్తరప్రదేశ్‌లో జాతీయ స్థాయి పోటీల్లో ప్రశంసాపత్రం అందుకుంది.

ఫెన్సింగ్ సాధన చేస్తున్న శిశిరగ్రేస్

వైభవంగా భ్రమరాంబాదేవికి ఊయలసేవ

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో శుక్రవారం శ్రీభ్రమరాంబాదేవికి వైభవంగా ఊయలసేవ జరిగింది. ఆలయ ప్రాంగణంలోని నిత్య కళ్యాణమండపంలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఊయలపై కొలువు దీర్చారు. ఆలయ అర్చకులు స్వామిఅమ్మవార్లకు షోడశోపచార పూజలు నిర్వహించారు. అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్ర నామపూజలు, స్వామివారికి సహస్ర నామార్చనలు జరిపారు. అనంతరం విశేష పుష్పార్చనలు నిర్వహించి మంగళహారతులు సమర్పించారు.

స్వామిఅమ్మవార్లకు మంగళహారతులు సమర్పిస్తున్న అర్చకులు

యువత ఓటు విలువ తెలుసుకోవాలి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: 18ఏళ్లు నిండిన యువత ఓటు విలువ తెలుసుకోవాలని తహసీల్దారు నరేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆర్జీఎం ఇంజినీరింగ్ కళాశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు, నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఫాం-6ను నమోదు చేసుకోవాలన్నారు. యువత ప్రలోభాలకు లోను కాకుండా ఓటును వినియోగించుకోవాలన్నారు. మీ ఓటుతోనే దేశంలో చట్టాలను రూపొందించే వారిని ఎన్నుకోవచ్చని, దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఎక్కడ ఉద్యోగం చేస్తున్నా.. ఓటును వినియోగించుకోవచ్చన్నారు. యువత ముందుకు వచ్చి ఓటు నమోదు, ప్రాధాన్యం తదితర విషయాలను తెలుసుకుని అందరికీ వివరించాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ప్రతి ఓటరుకు అనేక హక్కులు కల్పించిందని, వాటితో అవినీతిని అడ్డుకోవచ్చన్నారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు సత్యప్రకాశ్, సురేష్‌కుమార్, అధ్యాపకులు గోపికృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహసీల్దారు నరేంద్రనాథ్‌రెడ్డి

పాల్గొన్న విద్యార్థులు

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు

చదువుల తల్లి సరస్వతీదేవి జన్మదినం సందర్భంగా వసంత పంచమి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలు ఆలయాల్లో, పాఠశాలల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సరస్వతి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.- న్యూస్‌టుడే బృందం

నంద్యాల గాంధీచౌక్: సరస్వతీమాతగా కళికాంబ అమ్మవారు.

నంద్యాల గాంధీచౌక్: సంకల్ప్ పాఠశాలలో వేషధారణలతో ఆకట్టుకున్న విద్యార్థులు

మహానంది: తమడపల్లె మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు, పిల్లల తల్లులు

తెలుగుపేటలో లక్ష్మీమద్దిలేటి స్వామి ఆలయంలో అమ్మవారు

సంక్షిప్త సమాచారం

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని మండల తహసీల్దార్ కేవీ శ్రీనివాసులు శుక్రవారం అన్నారు. సున్నిపెంటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటర్స్ డే సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన విద్యార్థులు ఓటు హక్కును తప్పక నమోదు చేసుకోవాలన్నారు. వకృత్వ, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.పి.హుసేన్‌బాషా, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ యుగంధర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పగిడ్యాల, నందికొట్కూరు గ్రామీణం: పెయ్యాదూడల పెంపకం చేపట్టాలని అసిస్టెంట్ డైరెక్టర్ మల్లన్న వెంకటేశ్వర్లు తెలిపారు. రాష్ట్రీయ గోకుల మిషన్ పథకంలో భాగంగా శుక్రవారం జూటూరు గ్రామంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. 57 మంది రైతులకు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు.

సంతజూటూరు(బండిఆత్మకూరు): గ్రామంలోని గ్రామీణ వైద్యుల క్లినిక్‌లను నారాయణాపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి దినేష్ బాబు తనిఖీ చేశారు. అర్హతకు మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వెలుగోడు: మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ లాలం రమేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధికి పాటుపడాలని ఎంపీపీ సూచించారు. ఎంపీడీవో మధుసుదన్‌రెడ్డి, తహసీల్దారు శ్రీనివాసగౌడు పాల్గొన్నారు.

పాణ్యం గ్రామీణం: ఆర్జీఎం ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్ష ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు పరీక్షల పరిశీలకులు సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం 174 మంది అభ్యర్థులకు 5, మధ్యాహ్నం 175కు 4 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

కొత్తపల్లి: దళితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని రాయలసీమ మాల సంఘాల జేఏసీ ఛైర్మన్ యాట ఓబులేసు అన్నారు. జానాలగూడెంకు చెందిన ఎనిమిది మంది దళితులను రిమాండ్‌కు తరలించిన కుటుంబాలను శుక్రవారం పరామర్శించారు.

పగిడ్యాల నందికొట్కూరు గ్రామీణం: కేసీ కాల్వకు నీరు విడుదల చేయాలని మల్యాల హంద్రీ నీవాఎత్తిపోతల పథకం ముందు రైతులు శుక్రవారం ఆందోళన చేపట్టారు.

శ్రీశైలం ఆలయం: శ్రీశైలంలోని కాకతీయ అమ్మవారి అన్నదాన సత్రంలో శని, ఆదివారాల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు మేనేజర్ కోటేశ్వరరావు తెలిపారు.

పగిడ్యాల: నందికొట్కూరులో మల్యాల హంద్రీనీవా, ముచ్చుమర్రి ఎత్తిపోతుల పథకం ఉన్నా కేసీకి నీరు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మాజీ జడ్పీటీసీ సభ్యుడు పుల్యాల నాగిరెడ్డి పేర్కొన్నారు. పగిడ్యాలలోని కేసీ కాల్వ వద్ద వైకాపా నాయకులతో ఆందోళన చేపట్టారు.

నంద్యాల రైతునగరం: ఎస్టీ జాబితాలో ఇతర కులాలను చేర్చొద్దని జీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్టీ జాబితాలో ఇతర కులాలను చేర్చే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ఈనెల 25న బాపట్లలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నంద్యాల నేరవిభాగం: నంద్యాల రైల్వే స్టేషన్ పరిధిలో దొంగలించబడిన 24 చరవాణులు రికవరీ చేసినట్లు రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్సై కుమారి తెలిపారు.

కేకు కోసి.. అభిమానం చాటి

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం నియోజకవర్గాల్లో శుక్రవారం మంత్రి లోకేశ్ జన్మదినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో కేకులు కోసి, వేడుకలు చేశారు. పలువురు మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధిలో మంత్రి లోకేశ్ కీలకపాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. - న్యూస్‌టుడే బృందం

పాణ్యం గ్రామీణం: పాణ్యంలో తెదేపా నాయకులు

మహానంది: శింగవరంలో కేకు కోస్తున్న తెదేపా నాయకులు

అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటాం: ఫిరోజ్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని నాగులకుంట రోడ్డులోని కార్పెంటర్ దుకాణంలో జరిగిన అగ్నిప్రమాద స్థలాన్ని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ సందర్శించారు. శుక్రవారం ఆయన బాధితులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధితునికి అండగా ఉంటామని తెలిపారు.

బస్సు డ్రైవర్లకు అప్రమత్తత అవసరం

మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు చోదకులు బస్సులను అప్రమత్తంగా నడపాలని ఆత్మకూరు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టరు సత్యనారాయణ రెడ్డి సూచించారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. శివరాత్రి పాదచారులు వెళ్లే సమయంలో బస్సు డ్రైవర్లు అప్రమత్తంగా వాహనం నడపాలన్నారు. జాతీయ రహదారి 340సీ అందుబాటులోకి రావటంతో సర్వీసు రోడ్డుపై వాహనాలు ఎదురెదురుగా ప్రయాణిస్తే ప్రమాదాలు జరుగుతాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే జరిమానా, కేసులు బనాయిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సై వెంకట నారాయణ, డిపో మేనేజరు వినయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి కృషి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో అంతర్గత రహదారుల నిర్మాణానికి కృషి చేస్తున్నామని కమిషనరు రమేష్‌బాబు, కో ఆప్షన్ సభ్యులు ఎం.ఎ.రషీదు పేర్కొన్నారు. పట్టణంలోని తొమ్మిదో వార్డు పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షలతో శుక్రవారం నూతన రహదారి నిర్మాణానికి భూమిపూజ చేశారు. కో ఆప్షన్ సభ్యులు ఎం.ఎ.రషీదు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సహకారంతో సిమెంటు రహదారులు నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెదేపా పట్టణాధ్యక్షులు జెట్టి వేణుగోపాల్, కౌన్సిలరు సుల్తాన్, ఏఈ షాహీర్‌బాషా, కేడీసీసీ సొసైటీ ఛైర్మన్ షహబుద్దీన్, సలాం, ఉపేంద్రారెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: బండిఆత్మకూరు ఆదర్శ పాఠశాలకు చెందిన అర్చన రాష్ట్ర స్థాయి స్పెల్‌బీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మొహమ్మద్ రఫీ శుక్రవారం తెలిపారు. ఈనెల 31న విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ప్రిన్సిపల్ అభినందించారు.

మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

మాట్లాడుతున్న ఎంపీడీవో వాసుదేవగుప్తా

గడివేముల, న్యూస్‌టుడే: గడివేముల మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ఎంపీపీ నాగమద్దమ్మ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశానికి పూర్తిస్థాయిలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు హాజరుకాలేదు. ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సమస్యలపై చర్చ జరుగకుండానే సమావేశం ముగిసింది. మండలంలో చేతిపంపులు చెడిపోతే తమ దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో వాసుదేవగుప్తా తెలిపారు. తహసీల్దారు వెంకటరమణ సభ్యులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. జడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చామకాల్వపై వంతెన నిర్మాణానికి రూ.3.07 కోట్లు మంజూరు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో చామకాల్వపై వంతెన నిర్మాణానికి రూ.3.07 కోట్లు మంజూరు అయ్యాయి. స్థానిక శ్రీరామ థియేటర్ వెనుక భాగంలో చామకాల్వపై 2.5 కి.మీ పరిధిలో ఈ వంతెన నిర్మాణానికి నిధులు కేటాయిస్తూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. చామకాల్వకు వరద నివారణ చర్యల్లో భాగంగా ఈ వంతెన నిర్మాణాన్ని చేపట్టనున్నారు. 40 మీటర్ల పొడవు, 7.5 మీటర్ల వెడల్పున ఈ వంతెనను నిర్మించనున్నారు. వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రోడ్ల నిర్మాణం జరుగనుంది.

'చెంచులపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు'

మాట్లాడుతున్న వెంకటప్ప

వెలుగోడు, న్యూస్‌టుడే: గిరిజనులపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప అన్నారు. వెలుగోడు మండలంలోని దుర్గ చెంచు గూడెంలో శుక్రవారం గిరిజనులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గిరిజనులకు అందేలా అధికారులు చూడాలన్నారు. వెలుగోడు చెంచుగూడెంలో రూ.40 లక్షలతో సీసీరోడ్డు మంజూరు చేయించినట్లు చెప్పారు. పీఎం జన్మాన్ ద్వారా 45 గృహాల మంజూరుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. అనంతరం తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. వెలుగోడు దుర్గ గిరిజన గూడెంలో 45 కుటుంబాలకు టార్పాలిన్ పట్టాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఎంపీడీవో మధుసుదన్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు రుణాల పంపిణీ

నందికొట్కూరు, న్యూస్‌టుడే : నందికొట్కూరు పురపాలకలోని 411 మంది వీధి వ్యాపారస్థులకు రూ.77.55 లక్షల రుణపత్రాలను కౌన్సిలర్ భాస్కరరెడ్డి, సొసైటీ ఛైర్మన్ ముర్తుజావలి అందజేశారు. స్థానిక జైకిసాన్ పార్కులో మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకు అధికారుల సమక్షంలో శుక్రవారం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. వారు మాట్లాడుతూ.. తీసుకున్న రుణాలతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుని బ్యాంకులో రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు.

సౌత్‌జోన్ జాతీయ క్రికెట్ పోటీలకు శాంతిరాం విద్యార్థి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: సౌత్‌జోన్ జాతీయ క్రికెట్ పోటీలకు శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం సీఎస్సీ చదువుతున్న విద్యార్థి విష్ణువర్ధన్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. కళాశాలలో విష్ణువర్ధన్‌ను శుక్రవారం విద్యార్థులు, సిబ్బంది అభినందించారు. ఈనెల 20న మదనపల్లెలో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జేఎన్‌టీయూ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ జట్టు ఎంపిక పోటీల్లో ప్రతిభ కనపరిచారన్నారు. ఎంపికైన జట్టు ఈనెల 27 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు మైసూర్‌లోని జేఎస్ఎస్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించే సౌత్‌జోన్ జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొంటారన్నారు. సీఎస్సీ విభాగాధిపతి ఫరూక్, పీడీ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విష్ణువర్ధన్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం

బహిరంగంగా మాంసం విక్రయిస్తే చర్యలు

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో బహిరంగంగా మాంసం విక్రయిస్తే చర్యలు తప్పవని పురపాలక కమిషనర్ బండి శేషన్న వ్యాపారులను హెచ్చరించారు. పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్, ముల్లాన్‌పేట, మార్కెట్ తదితర ప్రాంతాలను శుక్రవారం 12వ వార్డు కౌన్సిలర్ శ్యాంసుందర్‌లాల్‌తో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వ్యాపారులు మాంసాన్ని బహిరంగంగా కోయడం, విక్రయించడం చేయకూడదన్నారు. దుకాణాల్లోనే విక్రయించాలని, రహదారులపై విక్రయిస్తే జరిమానాలు విధిస్తామన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శనివారం 12వ వార్డులో 'జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, అధికారులు శబరిష్, నరేంద్ర, ఈశ్వరయ్య, సురేష్, తెదేపా నాయకులు శ్యాంసుందర్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎస్‌వో కుటుంబానికి ఆర్థిక సాయం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు అటవీ డివిజన్‌లో ఎఫ్ఎస్‌వోగా పనిచేస్తూ శుక్రవారం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన లక్ష్మణ్‌నాయక్ కుటుంబానికి వైల్డ్‌లైఫ్ ఫండ్ నుంచి రూ.3 లక్షల చెక్కును అందించినట్లు డీడీ విఘ్నేష్‌అపావు తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా ఉండేందుకు ఈ డబ్బు ఉపయోగపడుతుందన్నారు.

చెక్కు అందజేస్తున్న డీడీ విఘ్నేష్‌అపావు

పైపులైను ధ్వంసం.. లీకేజీతో ఇబ్బందికరం

● రోడ్లపైకి నీరు.. గ్రామస్థుల ఆందోళన

వెలుగోడు, న్యూస్‌టుడే: వెలుగోడు పట్టణంలోని కాలేజ్ బైపాస్ రోడ్డులో ఉన్న పైపులైను దెబ్బతింది. కొత్త పైపులైను పనుల్లో భాగంగా పాత పైపులు పగిలిపోయాయి. దీంతో రోడ్లపైకి నీరు ప్రవహించి, పట్టణ ప్రజలు అవస్థలు పడుతున్నారు.

☛ వెలుగోడు పట్టణంలో జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రూ.ఏడు కోట్లతో సుమారు 1800 ఇళ్లకు నూతన కుళాయిలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కాలేజ్ బైపాస్ రోడ్డులో ఉన్న ప్రధాన వీధిలో కొత్త పైపులైను పనులు చేపట్టారు. సీసీ రోడ్లను పగులగొట్టే క్రమంలో పాత పైపులైన్లు పగిలిపోయి నీరు వృథాగా పైకి వస్తుంది. తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దారిలో షాదీఖానాకు ఎదురుగానే మురుగు రోడ్లపై ప్రవహిస్తోంది. విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

వెలుగోడులోని కాలేజ్ బైపాస్ రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు

పూడిపోయిన డ్రైనేజీ కాల్వ

కాలేజ్ బైపాస్ రోడ్డులో ఓ పక్కన ఉన్న డ్రైనేజీ కాల్వ మురుగు, వ్యర్థాలతో పూడిపోయింది. తెలుగుగంగ లీకేజీ నీరు కూడా అధికంగా వస్తుంది. దీంతో డ్రైనేజీ కాల్వ కూడా కొన్నిచోట్ల ధ్వంసం కావడం, మరికొన్ని చోట్ల అసంపూర్తిగా ఉండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. డ్రైనేజీ కాల్వల్లో పెరిగిన గడ్డిని తొలగించడంలో పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు చెబుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదు చేసినా సిబ్బంది స్పందించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

20 రోజుల నుంచి ఇబ్బంది పడుతున్నాం

-మాబాషా, వెలుగోడు

రోడ్లపైకి నీరు రావడంతో 20 రోజుల నుంచి ఇబ్బందులు పడుతున్నాం. అధికారులకు కూడా ఫిర్యాదు చేశాం. అయినప్పటికీ పట్టించుకునే వారు కరవయ్యారు. పైపులైను మొదట పురవీధుల్లో వేసి, తర్వాత ప్రధాన రహదారిలో నిర్మాణం చేపట్టి ఉంటే సమస్య ఉత్పన్నమయ్యేది కాదు.

టీజీపీ లీకేజీలను మళ్లించాం

-నరేంద్ర, ఈవో వెలుగోడు

కాలేజ్ బైపాస్ రోడ్డులో టీజీపీ కాల్వ లీకేజీ నీరు రోడ్లపైకి రాకుండా మరోవైపునకు మళ్లించాం. కొత్త పైపులైను నిర్మాణం కోసం కాల్వలు తీసే క్రమంలో పాత పైపులైను మరమ్మతు పనులను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులే చేపట్టాలి. పైపులైను నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత ఆ రోడ్డుపై నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నాం. త్వరలోనే ఈ రోడ్డుపై సమస్య లేకుండా చూస్తాం.

విద్యార్థులకు అవగాహన

పాణ్యం గ్రామీణం: విద్యార్థులు స్వయం ఉపాధి ఏర్పరుచుకునేలా ఆధునిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని జిల్లా పరిశ్రమలశాఖ అధికారి చంద్రశేఖర్ రావు, శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం అన్నారు. ఇంటర్న్‌షిప్ త్రూస్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అంశంపై అవగాహన కల్పించారు.

తప్పిన పెను ప్రమాదం

కొత్తకోట గ్రామీణం: కడుకుంట్ల సమీపంలో 44వ నంబరు జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న డీసీఎం వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. త్రుటిలో ప్రమాదం తప్పింది. నందికొట్కూర్ డిపోనకు చెందిన బస్సు శుక్రవారం హైదరాబాద్ నుంచి నందికొట్కూర్‌కు వెళ్తోంది. తెల్లవారుజామున కడుకుంట్ల స్టేజీ సమీపంలో ముందు వెళ్తున్న డీసీఎం వాహన డ్రైవర్ ఆకస్మికంగా బ్రేక్ వేయడంతో బస్సు ఢీకొట్టింది. ఎవరికీ గాయాలు కాలేదు.

IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT JUDGE- KURNOOL AT NANDYAL
(In the matter of Minor Punyamurthy Ramnarayan, S/o. Late Punyamurthy Nanda Gopala Krishna Rao, aged about 16 years)
G.O.P. No. 01/ 2026
పుణ్యమూర్తి అనంత భవనాశి శంకర కుమారి - Petitioner
-VERSUS-
Nil - Respondent
ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా!
పై అర్జీలోని పిటిషనర్ (పుణ్యమూర్తి అనంత భవనాశి శంకర కుమారి), తన కుమారుడు అయిన పుణ్యమూర్తి రామనారాయణ S/o. లేట్ పుణ్యమూర్తి నంద గోపాల క్రిష్ణరావు గారికి గార్డియన్‌గా వుంటున్నది. సదరు పుణ్యమూర్తి రామనారాయణ గారి యొక్క పై చదువులకు, వైద్యం మరియు భవిష్యత్ పోషణ వగైరాల కొరకు, పుణ్యమూర్తి రామనారాయణ వగైరా గార్లకు చెందిన క్రింద తెలిపిన షెడ్యూల్ ఇంటిలో పుణ్యమూర్తి రామనారాయణకు గల 1/6వ వంతు వాటాను విక్రయించుటకు కోర్టు వారి అనుమతి కోరుచూ అర్జీ దాఖలు చేసి ఉన్నారు. సదరు షెడ్యూల్ ఇంటిలో పుణ్యమూర్తి రామనారాయణ గారికి చెందిన 1/6వ వంతు ఆస్తిని అతని గార్డియన్ అయినా పుణ్యమూర్తి అనంత భవనాశి శంకర కుమారి గారు విక్రయించుటకు, ఎవరికైనా ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 17-02-2026వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకోవలయును. లేనియెడల అర్జీని కోర్టువారు న్యాయ సమ్మతముగా తీర్మానించెదరు అని ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడమైనది.
SCHEDULE
నంద్యాల జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నంద్యాల మునిసిపల్ లిమిట్స్ పరిధిలో గల ఇంటి వివరం. ఇంటి నెం. 1-288
కడప జిల్లా, సబ్ ఆర్డినేట్ జడ్జి గారి కోర్టులో O.S. 104/ 1959 గల కేసులోని హద్దులు ప్రకారం: తూర్పు: బచ్చు చిన్న ఓబయ్య గారి మిద్దె, పడమర: కడప జిల్లా కోర్టులో జరిగిన కేసులో ఐటం నెం.2గా చూపించబడిన మిద్దె నెం. 289/1, ఉత్తరం: మేడిశెట్టి వెంకట సుబ్బయ్య గారి మిద్దె, దక్షిణం: పబ్లిక్ రోడ్
ప్రస్తుత హద్దులు: తూర్పు: బచ్చు జయంత్ గారి ఇండ్లు, పడమర: పతంగి సత్యనారాయణ గారి ఇండ్లు, ఉత్తరం: ఇతరుల ఇండ్లు, దక్షిణం: పబ్లిక్ రోడ్
సం/- అడ్డగాళ్ళ వెంకటేశ్వర్లు, అడ్వకేట్, నంద్యాల. సెల్ నెం. 94402 90132.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

ఈ నెల 25న మంగపల్లెలో వైద్య శిబిరం

సంజామల, న్యూస్‌టుడే: మండలంలోని మంగపల్లెలో ఈనెల 25న నిర్వహించే మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ డా. పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డి కోరారు. ఆయన మాట్లాడుతూ.. తమ సంస్థ తరపున అవసరమైన వారికి మందులను ఉచితంగా అందిస్తామన్నారు. రోగులకు భోజనం వసతి ఉంటుందన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని డిప్యూటీ ఈఈ శ్రీనివాసులు తెలిపారు. ఉపకేంద్రం నిర్వహణ, ఇతర మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఆయన తెలిపారు.

మౌలాలి స్వామి ఉరుసు ప్రారంభం

పోతుదొడ్డి (ప్యాపిలి), న్యూస్‌టుడే: మండలంలోని పోతుదొడ్డి గ్రామంలో మౌలాలి స్వామి ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వేడుకలో భాగంగా మొదటిరోజు గంధం, ఉరుసు ఉత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. కులమతాలకు అతీతంగా ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రజలు ఫాతెహాలు నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: కోవెలకుంట్లలోని అవుకు మలుపు సమీపంలో పైప్‌లైన్ దెబ్బతింది. - **అక్బర్, స్థానికుడు.** ✔: పైపులైనుకు మరమ్మతులు చేపడతాం. - **ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.**

సంజామల, న్యూస్‌టుడే: ?: ఆకుమల్లలో కొత్తగా నిర్మించిన రైతు సేవాకేంద్రం నిరుపయోగంగా మారింది. - **వెంకటేశ్వర్లు, ఆకుమల్ల** ✔: ప్రారంభానికి చర్యలు తీసుకుంటాం. - **సాల్మన్, ఎంపీడీవో** నల్లగట్ల(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ?: నల్లగట్ల గ్రామంలో నీటి ట్యాంకు శుభ్రం చేయడం లేదు. - **యేసు, నల్లగట్ల.**
✔: ట్యాంకు శుభ్రం చేయిస్తాం. - **నూర్జహాన్, ఎంపీడీవో.**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: యర్రగుంట్ల నుంచి వనికెన్‌దిన్నె వరకు బీటీ రహదారి దెబ్బతింది. - **రామసుబ్బయ్య.** ✔: త్వరలో మరమ్మతులు చేపడతాం. - **శివ మల్లేశ్వరప్ప, ఎంపీడీవో, శిరివెళ్ల.** బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: శేషారెడ్డి సర్కిల్‌లో పెద్ద కాల్వలో వ్యర్థాలు నిండిపోయాయి. - **వెంకటేశ్వర్లు, బేతంచెర్ల.**
✔: కార్మికులతో శుభ్రం చేయిస్తాం. - **మధుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.** ?: గూటుపల్లె శివారులో గోరుకల్లు పైపులైన్ లీకేజీకి గురైంది. గూటుపల్లె గ్రామస్థులు. ✔: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. - **రాజశేఖర్, ఏఈ.**

ఫిబ్రవరి 1న ఆలయ వార్షికోత్సవం

కరపత్రాలను చూపుతున్న ధర్మవరం సుబ్బారెడ్డి తదితరులు

డోన్, న్యూస్‌టుడే: డోన్ పట్టణంలోని శిర్డీ సాయిబాబా మందిరం ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం వార్షికోత్సవ కరపత్రాలను కమిటీ సభ్యులు, అర్చకులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఫిబ్రవరి 1న వేడుక నిర్వహిస్తారన్నారు.

పీఎం స్వనిధి చిరు వ్యాపారులకు వరం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పీఎం స్వనిధి చిరు వ్యాపారులకు వరమని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పురపాలక కార్యాలయంలో చిరు వ్యాపారులకు పీఎం స్వనిధి కి సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు ఆమె పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు మేలు చేసేందుకే పలు పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు.

పల్లె శుభ్రతకు అందరూ సహకరించాలి

డోన్, న్యూస్‌టుడే: గ్రామాలు స్వచ్ఛంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్‌లో భాగంగా గ్రామాలకు వచ్చిన తోపుడు బండ్లు, చెత్తసేకరణ బుట్టలను పంచాయతీ సిబ్బంది ఆయన పంపిణీ చేశారు.

బాలికలు.. చైతన్య దీపికలు

బాలికలు నేడు బాలురతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. తామనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపిస్తున్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. నేడు అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా చదువుతో పాటు ఆటల్లో రాణిస్తున్న బాలికలపై ప్రత్యేక కథనం.

విజయాల రాజేశ్వరి

ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన మామిళ్ల రాజేశ్వరి అటు ఫిడే ర్యాంకింగ్‌లో, ఇటు ఓపెన్ చెస్ పోటీల్లో రాణిస్తున్నారు. విద్యార్థిని జిల్లాస్థాయి పోటీల్లో విజేతగా నిలిచేవారు. దిన్ని కొనసాగిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. 2023లో కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-17 పోటీల్లో పాల్గొని ద్వితీయస్థానంలో నిలిచారు. అదే ఏడాది విజయవాడలో రాష్ట్ర స్థాయి అండర్-17 పోటీల్లో వరుసగా పతకాలు సాధించారు. గుజరాత్‌లో 2023 జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటూ ఎలో రేటింగ్‌లు సాధించారు. స్టాండర్డ్ విభాగంలో 1418, ర్యాపిడ్‌లో 1424, బ్లిడ్జ్‌లో 1423 ఎలో రేటింగ్‌లు సాధించారు. గత నెల కోవెలకుంట్లలో జరిగిన ఓపెన్ చెస్ పోటీల్లో విజేతగా నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

యోగాసనాల్లో మెరికలు



యోగాసనంలో బాలికలు నేహ, లావణ్య

ఆళ్లగడ్డ మండలంలోని పేరాయిపల్లె గ్రామంలోని కాశిరెడ్డినాయన జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులు నేహ, లావణ్యలు యోగాసనాల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయిని సుమన, యోగా శిక్షకుడు షాషావలి శిక్షణలో బాలికలు ఆసనాలు నేర్చుకొని పోటీలకు సన్నద్ధమయ్యారు. గతేడాది నవంబరులో కర్నూలులో జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ యోగాసన పోటీల్లో మెరుగైన ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బాపట్లలో గతేడాది నవంబరులో ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో పాల్గొన్నారు. ఇరువురు కలిసి జట్టుగా చేసే రిథమిక్, ఆర్టిస్టిక్ విభాగాల్లో యోగాసనాలు వేసి అబ్బుర పరిచారు. మూడో స్థానంలో నిలవడంతో రజతం పతకం కైవసం చేసుకున్నారు. జాతీయస్థాయి పోటీల్లో పతకం సాధించడమే లక్ష్యమని ఇరువురు బాలికలు చెబుతున్నారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

అంజుమ్ గాత్రం.. అద్భుతం

పిట్ట కొంచెం.. కూత ఘనం అన్న విధంగా పిన్న వయస్సులోనే తెలుగు భాషపై మక్కువ పెంచుకుని పట్టు సాధించే దిశగా కృషి చేస్తోంది డోన్ పట్టణానికి చెందిన షేక్ లిజా అంజుమ్. డోన్ పట్టణం టీచర్స్ కాలనీకి చెందిన జాకీర్ హుస్సేన్, ఫామీదా దంపతుల కుమార్తె లిజా అంజుమ్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి చదువుతోంది. బాలికలో ఉచ్చారణ, వ్యక్తీకరణ, ధారణ శక్తిని గమనించిన ప్రధానోపాధ్యాయుడు డా. టి. సురేష్‌బాబు ప్రోత్సహించారు. కర్నూలులోని ఆకాశవాణి కేంద్రంలో చిన్నారి లోకం కార్యక్రమంలో మూడుసార్లు వ్యాఖ్యాతగా వ్యవహరించింది. గతేడాది నవంబరులో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(తానా) వారు 'బాల సాహిత్య భేరి' పేరుతో అంతర్జాతీయ బాల రచయిత సమ్మేళనం నిర్వహించగా అందులో లిజా అంజుమ్ ఉండటం విశేషం. - న్యూస్‌టుడే, డోన్ పట్టణం

ప్రయాణికులను కాపాడిన యువకులకు సన్మానం



యువకులను సన్మానిస్తున్న సంస్థ సభ్యులు

శిరివెళ్ల, న్యూస్‌టుడే: శిరివెళ్లమెట్ట వద్ద ఈనెల 22వ తేదీన బస్సు, కంటెయినర్ ఢీకొన్న విషయం తెలిసిందే. రహదారి ప్రమాదాన్ని గుర్తించి తక్షణమే అప్రమత్తతతో వ్యవహరించి బస్సులోని ప్రయాణికులను సురక్షితంగా బయటి వచ్చేందుకు సహకారం అందించిన శిరివెళ్ల గ్రామానికి చెందిన షేక్ మెహరాజ్, షేక్ సమీర్‌ను ఆల్‌మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ తరపున నిర్వాహకులు, సభ్యులు శుక్రవారం సత్కరించారు.

ప్రభుత్వ భవనానికి మరమ్మతులు కరువు

డోన్ పట్టణ నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో నిల్వఉన్న వస్తువుల ఎత్తుకెళ్లిన పట్టించుకునేవారు కరవయ్యారు. భవనంలో కిటికీలకు ఉండే అద్దాలు ధ్వంసం చేయటంతో పాటు, ఇనుప వస్తువులు, గ్రిల్, విద్యుత్తు తీగలు, బల్బులు, ఇతర సామగ్రిని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లటంతో అది నిరుపయోగంగా మారింది. ఇటీవల ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి భవనాన్ని పరిశీలించి భవనాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించినా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని పురప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, డోన్

బస్టాండు అధ్వానం.. సమస్యలే నిత్యం

బేతంచెర్ల ఆర్టీసీ బస్టాండు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. బస్టాండు ప్రహరీ చుట్టూ ముళ్లపొదలు, పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా ఉంది. బస్టాండులో ముందు భాగాన ఉన్న రెండు లైట్లు మరమ్మతులకు గురై నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. శౌచాలయాల్లో శుభ్రత కొరవడిందని, తాగునీటి కుళాయి వద్ద వ్యర్థాలతో అపరిశుభ్రంగా ఉంటోంది. అధికారులు స్పందించి శుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బేతంచెర్ల

ధైర్య సాహసాలకు ప్రతీక నేతాజీ

ఆళ్లగడ్డ: ప్రభుత్వ పాఠశాలలో నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

సుభాష్ చంద్రబోస్ ధైర్య సాహసాలు ఎనలేనివని, స్వాతంత్ర్యోద్యమంలో ఆయన పాత్ర స్ఫూర్తిదాయకమని వక్తలు ప్రసంగాల్లో కొనియాడారు. శుక్రవారం బోస్ జయంతిని పురస్కరించుకుని వాడవాడలా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల, బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, డోన్ పట్టణం.

జాబితాలో పారదర్శకతకు ప్రాధాన్యం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఓటరు జాబితాలో పారదర్శకతకే ప్రాధాన్యం ఇస్తున్నామని ఆళ్లగడ్డ అసెంబ్లీ ఏఈఆర్వో జ్యోతి రత్నకుమారి అన్నారు. శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశాన్ని తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఆర్వో మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణలో భాగంగా 2,336 కొత్త ఓటర్లను చేర్చామని, 648 ఓట్లను తొలగించామన్నారు.

అవుకు పొలాల్లో చిరుత సంచారం

అవుకు, న్యూస్‌టుడే: అవుకు పరిధిలోని పాలేరు వాగు పరిసరాల్లో చిరుత కూనల సంచారం కలకలం రేపింది. వ్యవసాయ పనులకు వెళ్లిన రైతులు తమకు చిరుత కనిపించాయంటూ అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు బనగానపల్లి డిప్యూటీ రేంజర్ మక్బుల్ ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం వాగు పరిసరాలను పరిశీలించి పాదముద్రలు సేకరించారు.

అడవుల పరిరక్షణ అందరి బాధ్యత

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: అడవులు ఉంటేనే పర్యావరణ మనుగడ సాధ్యమవుతుందని, ప్రకృతి మనకు ప్రసాదించిన అమూల్యమైన సంపద అని జిల్లా అటవీ శాఖ అధికారిణి నాగమునేశ్వరి అన్నారు. శుక్రవారం పాతపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అటవీ సంరక్షణ, ఆవశ్యకతపై వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శిరివెళ్ల బ్రాంచ్ (25981)
మెయిన్ రోడ్, శిరివెళ్ల గ్రామం మరియు మండలం,
ఇమెయిల్ ఐడి: ubin0825981@unionbankofindia.bank.in

స్థిరాస్తుల విక్రయం

[illegible]

నిర్మాణాత్మక స్వాధీనం కింద గల ఆస్తి

[illegible]

IFSC CODE: UBIN0825981 A/C.No.25981198005000.

31.12.2025 నాటికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు గల బకాయి సొమ్ము: రూ. 31,04,096.40 (రూపాయలు ముప్పైఒక్కలక్షల నాలుగువేల తొంభైఆరు మరియు నలభై పైసలు మాత్రమే) అదనపు వ్యయాలు, ఖర్చులు మరియు దానిపై వడ్డీతో సహా.

ధరావతు దాఖలు చేయు ఆఖరి తేది: ఇ-వేలం పూర్తి అయ్యేంత వరకు.

ఇ-వేలం తేది మరియు సమయం: 13.02.2026 మ.12.00గం నుంచి సా.5.00గం. వేలం ఆఖరి 10 నిమిషాల్లో బిడ్ వేసినట్లయిన వేలం ముగిసే సమయం ప్రతిసారి 10 నిమిషాలు పొడిగించబడును.

విక్రయం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు దయచేసి www.unionbankofindia.bank.in లో ఇవ్వబడిన లింకును మరియు ఇ-వేలం సర్వీసు ప్రొవైడరు వెబ్‌సైట్ https://baanknet.com ను చూడండి.

తేది: 20/01/2026, స్థలం: శిరివెళ్ల **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

సంక్షిప్త సమాచారం

డోన్, న్యూస్‌టుడే: తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ ఆఫ్ రికార్డ్స్ వారు అక్షర ప్రవీణ జాతీయప్రతిభా పురస్కారాన్ని గోసానిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సంజీవరాయుడుకు ఈనెల 21న ప్రదానం చేశారు.

డోన్, న్యూస్‌టుడే: డోన్ మండలం మల్యాల గ్రామానికి చెందిన డా. సురేష్‌నాయుడుకు తెలుగు రాష్ట్రాల తరపున 2026 గురురత్న అవార్డుకు ఎంపికయ్యారు. ఈనెల 25న చెన్నైలో అవార్డు అందించనున్నారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పశువులు, జీవాలకు వచ్చే వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ మాధవి పేర్కొన్నారు. గొర్లగుట్ట, గొరుమానుకొండ గ్రామాల్లో పశువులకు చికిత్స చేశారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ హరిప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మర్రికుంట గ్రామంలో శుక్రవారం మహేష్ ద్విచక్ర వాహనంలో మంటలు చెలరేగి దగ్ధమైంది.

చాగలమర్రి, న్యూస్‌టుడే: ముత్యాలపాడు గ్రామంలో మహానంది ఉద్యాన పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డా. దీప్తి ఆధ్వర్యంలో మామిడి సాగులో మెలకువలు, యాజమాన్య పద్ధతులపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు.

అవుకు, న్యూస్‌టుడే: రామాపురం ప్రాథమిక పాఠశాలకు మైకు సెట్టును తెదేపా నాయకుడు రామకృష్ణారెడ్డి విరాళంగా అందజేశారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: కోటపాడు గ్రామ పరిధిలోని పొలాలను శుక్రవారం నంద్యాల జేసీ కార్తీక్ పరిశీలించారు. 79 ఎకరాల సాగు భూములను రామ్‌కో సిమెంట్ కర్మాగారం కొనుగోలు చేయగా వీటిని జేసీ పరిశీలించారు.

డోన్, న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించటంతో పాటు, విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్తు తీగల వద్ద ఉండే ప్రమాదకర పరిస్థితులపై అవగాహన కల్పిస్తున్నట్లు ఏఈ నాగేశ్వరరెడ్డి అన్నారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: కష్టపడి పనిచేసే కార్యకర్తలకు అండగా ఉంటామని వైకాపా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. బనగానపల్లిలోని ఓ ఫంక్షన్‌హాలులో శుక్రవారం నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: నియోజకవర్గ స్థాయి పార్టీ స్థాయి సంస్థాగత సమావేశం శుక్రవారం వైకాపా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా వైకాపా జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్దామన్నారు.

పట్టణాల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోట్ల, అధికారులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులను కల్పించి అభివృద్ధి చేపట్టాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్ అధ్యక్షతన పట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం చేపట్టిన సీసీ రోడ్డు, కాల్వల నిర్మాణ పనులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శులు కొట్రికె ఫణిరాజ్, వలసల రామకృష్ణ, వైస్ ఛైర్మన్ కె. హరికిషన్, మాజీ వైస్ ఛైర్మన్ కేశన్నగౌడ్, తెదేపా పట్టణ అధ్యక్షుడు రాఘవేంద్రగౌడ్ పాల్గొన్నారు. మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక క్లబ్‌హౌస్‌లో పీఎం స్వనిధి 2.0 పథకం ద్వారా వీధి వ్యాపారులకు ఉద్దేశించిన రూ. 45.35లక్షల మెగా చెక్కును ఎమ్మెల్యే వీధి వ్యాపారులకు అందజేశారు.

పొలాలు ఇచ్చిన రైతులకు న్యాయం చేస్తాం

గోవిందపల్లె(ఉయ్యాలవాడ), న్యూస్‌టుడే: సౌర విద్యుత్తు సంస్థ ఏర్పాటుకు పొలాలు ఇచ్చిన రైతులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. గోవిందపల్లెలో శుక్రవారం రైతులతో ఏర్పాటైన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. భూములు కోల్పోయిన రైతులు వారి సమస్యలను లిఖితపూర్వకంగా తమకు తెలియపరిస్తే వాటిని మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.

రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ఘనంగా వసంత పంచమి వేడుకలు

బనగానపల్లి గ్రామీణం: పలుకూరులోని పాఠశాలలో విద్యార్థుల అక్షరాభ్యాసం

దేవాలయాలు, పాఠశాలల్లో వసంత పంచమిని పురస్కరించుకుని అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, అర్చకులు ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. డోన్ పట్టణంలోని 13వ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి శుక్రవారం సందర్శించారు. పిల్లలకు ఆయన అక్షరాభ్యాసం చేయించారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, కోవెలకుంట్ల, కోవెలకుంట్ల గ్రామీణం, బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, సంజామల, అవుకు, చాగలమర్రి, డోన్, డోన్ పట్టణం.

యువతకు ఉపాధి అవకాశాలు

రాష్ట్రానికి పెట్టుబడులతో పాటు పరిశ్రమల స్థాపనలో కీలకంగా వ్యవహరిస్తూ లక్షలాది యువకుల కలలను విద్యాశాఖ మంత్రి లోకేశ్ సాకారం చేస్తున్నారని ఆయన జన్మదిన వేడుకల్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర యువతకు లోకేశ్ ఆదర్శంగా నిలుస్తున్నారని వక్తలు ప్రసంగాల్లో కొనియాడారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, కోవెలకుంట్ల, కోవెలకుంట్ల గ్రామీణం, బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, సంజామల, అవుకు, చాగలమర్రి, డోన్, డోన్ పట్టణం.

బేతంచెర్ల: వృద్ధాశ్రమనానికి సరకులను అందిస్తున్న తెదేపా నాయకులు

బనగానపల్లి పట్టణంలో..

డోన్ పట్టణం: కేక్ కోస్తున్న తెదేపా నాయకులు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శిరివెళ్ల శాఖ (25981)
మెయిన్ రోడ్, శిరివెళ్ల గ్రామం మరియు మండలం,
ఇ-మెయిల్: ubin0825981@unionbankofindia.bank.in

స్థిరాస్తుల విక్రయం

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు గ్యారెంటర్(ల)కు (వివరాలు పట్టికలో ఇవ్వబడినవి) ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, గత ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవల్సిన బకాయిలను (పట్టికలో తెలియజేయబడినవి) సదరు రుణగ్రహీత, గ్యారంటర్ మరియు కో-ఆబ్లిగెంట్‌ల నుండి రాబట్టుకోవటానికి, గత ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖాపెట్టబడిన/ఛార్జిచేయబడిన మరియు గత ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే సంభావిత స్వాధీనత చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి **13.02.2026 సమయం: మ.12:00 గం. నుండి సా.5.00 గం. వరకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే"** ప్రాతిపదికన విక్రయించబడును. రిజర్వు ధర మరియు ధరావతు వివరాలు దిగువనివ్వబడిన పట్టికలో కలవు:

ఖాతా, రుణగ్రహీతలు, గ్యారంటర్ల పేరు వగైరా:
1. రుణగ్రహీతలు: 1 ఎ. మెసర్స్ నురని హార్డ్‌వేర్, యజమాని: శ్రీ షేక్ అబ్దుల్ రహీమ్ బాషా, ఇంటి నెం. 7 451/ఎ, నురని మహల్, శిరివెళ్ల గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్-518563.
1 బి. శ్రీ షేక్ అబ్దుల్ రహీమ్ బాషా (యజమాని) తండ్రి అబ్దుల్ రసూల్, ఇంటి నెం. 7 451/ఎ, నురని మహల్, శిరివెళ్ల గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్-518563.
2. కో-ఆబ్లిగెంట్: 2.ఎ. శ్రీమతి షేక్ ముబారక్ భర్త శ్రీ షేక్ అబ్దుల్ రహీం బాషా, ఇంటి నెం. 7 451/ఎ, నురని మహల్, శిరివెళ్ల గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్-518563.

సంభావిత స్వాధీనత క్రింద ఉన్న ఆస్తి
ఆంధ్రప్రదేశ్-518563, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా మరియు శిరివెళ్ల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, శిరివెళ్ల పోస్ట్ మరియు మండలం, 7వ వార్డు, నురని మజీద్ సమీపాన, సర్వే నెం. 440/1ఎలో 1.50 సెంట్లు లేదా 72.60 చ.గజాల విస్తీర్ణంలో డి.నెం. 7-427తో ఉన్న శ్రీ షేక్ అబ్దుల్ రహీం బాషాకు చెందిన నివాస భూమి మరియు భవనం యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** రేలంగి మబూసా స్థలం, **పడమర:** రస్తా, **ఉత్తరం:** కె. దస్తగిరి స్థలం, **దక్షిణం:** రహీం ఇల్లు. విక్రయడీడ్ డాక్యుమెంట్ నెం. 413/2016.

రిజర్వు ధర: రూ.13,00,000/- (పదమూడు లక్షల రూపాయలు మాత్రమే), ఇఎండి: రూ.1,30,000/-, బిడ్ పెంపుదల గుణాంకం: రూ.13,000/-
ఐఎఫ్ఎస్‌సి కోడ్: UBIN0825981, ఖాతా నెం. 259811980050000.

31.12.2025 నాటికి యూనియన్ బ్యాంకుకు ఉన్న బకాయి మొత్తం: రూ. 24,98,580.01 (ఇరవై నాలుగు లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు వందల ఎనభై రూపాయల ఒక పైసా మాత్రమే) ప్లస్ తదుపరి వ్యయాలు, ఖర్చులు మరియు దానిపై వడ్డీ.

ఇఎండి దాఖలుకు చివరి తేది: ఇ-వేలం పూర్తయ్యే వరకు

ఇ-వేలం తేది మరియు సమయం: 13.02.2026 మ.12.00 గం. నుండి సా.5.00 గం. వరకు. వేలం యొక్క చివరి 10 నిమిషాల లోపు బిడ్ చేయబడిన ప్రతిసారి వేలం ముగింపు సమయం 10 నిమిషాలపాటు పొడిగించబడును.

వివరమైన విక్రయ నియమనిబంధనల కొరకు www.unionbankofindia.bank.in మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్: **https://baanknet.com** నందు ఇవ్వబడిన లింక్‌ను చూడండి.

తేది: 14.01.2026 **అధీకృత అధికారి**
ప్రదేశం: శిరివెళ్ల **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

మార్కెట్ యార్డు ఛైర్మన్ బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరించిన రాజారేణుక

డోన్, న్యూస్‌టుడే: డోన్ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్‌గా శుక్రవారం రాజారేణుక బాధ్యతలు స్వీకరించారు. డోన్ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీని ఇటీవల ప్రభుత్వం నియమించి ప్రకటించింది. ఇందులో భాగంగా కమిటీ ఛైర్మన్‌గా రాజారేణుకను నియమిస్తూ ఉత్తర్వులు వచ్చాయి. కమిటీ డైరెక్టర్లు లేకుండా, ప్రమాణస్వీకారం చేయకుండానే బాధ్యతలు చేపట్టినట్లు ప్రచారం కావటంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

సంపూర్ణ అక్షరాస్యతతోనే దేశాభివృద్ధి

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు మెప్మా ఆర్పీలు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మెప్మా టీఎంసీ, ఆర్పీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు

ఈనాడు

మంత్రికి సమస్యలు విన్నవిస్తాం

- శశిభూషణ్, డీఎం, బనగానపల్లి

?: బనగానపల్లి నుంచి అవుకునకు వెళ్లే బస్సుల సంఖ్య పెంచాలి. ప్రధానంగా సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నాం. వచ్చిన బస్సుల్లో ప్రయాణికులు కిక్కిరిసిపోతున్నారు. సాయంత్రం వేళ రెండు బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలి. - **వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయుడు.**

?: కర్నూలుకు వెళ్లేందుకు నిత్యం ఇబ్బందులు పడుతున్నాం. గతంలో అరగంటకు ఓ బస్సు ఉండేది. ఇటీవల పూర్తిగా బస్సులు తగ్గిపోయాయి. సర్వీసులు పెంచండి. - **ప్రవీణ్‌కుమార్, బనగానపల్లి.**

?: బనగానపల్లి నుంచి బెంగళూరు, నెల్లూరుకు బస్సు సౌకర్యం కల్పించండి. బెంగళూరుకు వెళ్లేందుకు నంద్యాల నుంచి వచ్చే సర్వీసుల్లోనే వెళుతున్నాం. ఇక నెల్లూరుకు వెళ్లాలంటే నంద్యాలకు చేరి అక్కడి నుంచి వెళ్లే పరిస్థితి ఉంది. - **శ్రీనివాసరెడ్డి, అవుకు.**

?: స్థానిక బస్టాండు ప్రాంగణం ఇరుకుగా మారిపోయింది. కూర్చొనేందుకు ఇబ్బందిగా ఉంది. బస్టాండు పరిధి పెంచితే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుంది. - **రమణారెడ్డి, ప్రయాణికుడు.**

?: నంద్యాల, తాడిపత్రి రూట్లకు బస్సు సర్వీసులు పెంచాలి. బస్సులు ఎక్కడ పడితే అక్కడ చెడిపోతున్నాయి. బస్సు కండిషన్ పెంచి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోండి. - **సుధీర్‌కుమార్, కొలిమిగుండ్ల.**

?: వర్షం వస్తే బస్సు ప్రాంగణంలో నీరు చేరి దుర్వాసన వస్తోంది. దీంతో పాటు మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. - **గౌసుపీరా, బనగానపల్లి.**

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని డీఎం శశిభూషణ్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో డీఎంతో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికుల నుంచి వచ్చిన సమస్యలను ఫోన్‌లో విని పరిష్కరిస్తామన్నారు. ప్రతి సమస్య పరిష్కారం చేసేందుకు తన వంతు ప్రయత్నం చేస్తామన్నారు. ఫోన్ ద్వారా వచ్చిన సమస్యలను కొన్ని ముఖ్యమైన వాటిని పరిశీలిస్తే..

సమస్య తెలుసుకుంటున్న డీఎం శశిభూషణ్

ప్రయాణికుల నుంచి వచ్చిన సమస్యలతో పాటు ఇతర సమస్యలు గుర్తించి పరిష్కరిస్తాం. సమస్యలు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి విన్నవిస్తాం. మంత్రి సహకారంతో బస్టాండును అన్నివిధాలా అభివృద్ధి చేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తాం. కొత్త బస్సులు కావాలని ఉన్నత స్థాయి అధికారులకు నివేదిక పంపుతున్నాం. కొత్త బస్సులు మంజూరైతే అన్ని మార్గాలకు అవసరమైన బస్సులు ఏర్పాటు చేస్తాం. త్వరలోనే బస్టాండు రూపురేఖలు మారనున్నాయి.

(c) eenadu

ఆర్టీసీకి సంక్రాంతి

గతేడాది కంటే పెరిగిన రూ.3.36 కోట్ల ఆదాయం

సత్తెనపల్లి, ఎన్జీవో కాలనీ (నరసరావుపేట) న్యూస్‌టుడే : తెలుగింటి పెద్ద పండగ సంక్రాంతి రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ)కు కాసులు కురిపించింది. పండగకు దూర ప్రాంతాల నుంచి సొంతూళ్లకు చాలామంది వచ్చారు. హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సులు నడిపారు. జిల్లా పరిధిలో స్త్రీశక్తి ప్రయాణాలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. తద్వారా ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) కూడా గణనీయంగా పెరిగింది. జిల్లాలో గతేడాది సంక్రాంతికి రూ.1474.46 లక్షల ఆదాయం సమకూరగా.. ఈసారి రూ.1810.74 లక్షలు వచ్చింది. అంటే రూ.336.28 లక్షల ఆదాయం పెరిగింది.

● జిల్లావ్యాప్తంగా ఆరు డిపోల్లో కలిపి 2025 సంక్రాంతికి 74 ఓఆర్ నమోదవగా ఈ ఏడాది 90గా నమోదైంది. 16 శాతం ఓఆర్ పెరగడం ప్రయాణికుల రద్దీని తేటతెల్లం చేస్తోంది. సత్తెనపల్లి, పిడుగురాళ్ల డిపోల పరిధిలో ఓఆర్ ఎక్కువగా నమోదైంది. సంక్రాంతికి ఈ సంవత్సరం ఆదాయం గణనీయంగా పెరిగిందని డీపీటీవో అజితకుమారి తెలిపారు.

రాబడి ఇలా.. (రూ.లక్షల్లో)

డిపో	2026	2025
నరసరావుపేట	319.49	284.79
మాచర్ల	376.90	308.56
చిలకలూరిపేట	274.37	228.35
సత్తెనపల్లి	197.34	149.43
పిడుగురాళ్ల	230.00	172.55
వినుకొండ	412.64	330.78

ముందుగానే పది పాఠాలు

మార్చి 16 నుంచి 9వ తరగతి విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు

● జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు : 280
● తొమ్మిదో తరగతి విద్యార్థుల సంఖ్య : 15,661

నరసరావుపేట, న్యూస్‌టుడే: వేసవి సెలవులు ముగిసి నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన రోజు నుంచి పైతరగతి పాఠాలు చెప్పడం ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న విధానం. అయితే విద్యార్థులు చదువులో వెనుకబడుతున్నట్లు గుర్తించిన విద్యాశాఖ ఈ ఏడాది నుంచి కొత్త విధానం అమల్లోకి తీసుకురానుంది. కార్పొరేట్, ప్రైవేట్, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో మాదిరి సెలవులకు ముందే పైతరగతి పాఠాలు బోధించనున్నారు. పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధనకు ఇది దోహదపడుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మార్చి 16వ తేదీ నుంచి బ్రిడ్జి కోర్సు అమలు చేయాలని నిర్ణయించారు. దీనికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఉన్నతస్థాయి నుంచి మార్గదర్శకాలు అందాయి. 9వ తరగతి సిలబస్‌ను ఫిబ్రవరికల్లా పూర్తిచేసి బ్రిడ్జి కోర్సుపై దృష్టి సారించనున్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు మార్చి 2న ఎస్ఏ-2 పరీక్షలు నిర్వహిస్తారు. మిగిలిన తరగతుల వారికి ఏప్రిల్ 16 నుంచి ఎస్ఏ-2 పరీక్షలు నిర్వహించనున్నారు. ● నెల రోజులపాటు బ్రిడ్జి కోర్సు బోధన చేస్తారు. పదో తరగతి సిలబస్‌లోని ముఖ్యాంశాలు, పరీక్ష విధానం, మాదిరి ప్రశ్నపత్రాలతో అవగాహన కల్పిస్తారు. తద్వారా పదో తరగతికి వచ్చేసరికి విద్యార్థులకు సంపూర్ణ అవగాహన వస్తుందని భావిస్తున్నారు. సెలవుల్లో విద్యార్థులు పది పాఠాలపై దృష్టి సారించేందుకు అవకాశం ఏర్పడనుంది.

త్రికోటేశ్వరుడికి పట్టు వస్త్రాలు

ఈనాడు, నరసరావుపేట: మహాశివరాత్రి కోటప్పకొండ తిరునాళ్లలో త్రికోటేశ్వరస్వామి, అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణకు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు దేవాదాయశాఖ నుంచి రూ.20 వేలు విడుదల చేయనున్నారు. ఫిబ్రవరి 15న మహాశివరాత్రి రోజు స్వామివార్లకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

తెల్ల బర్లీ పొగాకు కొనుగోళ్లు ప్రారంభం

వినుకొండ, న్యూస్‌టుడే: తెల్ల బర్లీ పొగాకు కొనుగోళ్లు శుక్రవారం ప్రారంభమయ్యాయి. చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద ఐటీసీ, ప్రకాశం జిల్లా కొరిశపాడు సమీపంలోని సీతారామపురంలో జీపీఐ, ముప్పవరంలో మద్ది లక్ష్మయ్య కంపెనీ ప్రతినిధులు రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేశారు. సగటున మొదటిశ్రేణి పొగాకు క్వింటా ధర రూ.16500, ద్వితీయ శ్రేణి రూ.15,800, మూడో రకం రూ.12 వేలుగా నిర్ణయించారు. సాగు విస్తీర్ణం తగ్గడంతో ధర కాసింత ఆశాజనకంగా ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కేంద్రం పొగాకుపై జీఎస్టీ పెంచినందున ధర తగ్గుతుందని భయపడ్డామని.. కానీ కొంత ఆశాజనకంగానే ఉందని వినుకొండ బర్లీ పొగాకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు ముసికర శ్రీనివాసరెడ్డి తెలిపారు. మందపాటి ఆకుకు గిరాకీ ఉందని.. శుభ్రంగా గ్రేడింగ్ చేసి తీసుకెళితే మంచిదని ఆయన రైతులకు సూచించారు.

నైపుణ్యం పెంచు.. ఉద్యోగం వరించు..

బాపట్ల, చీరాల అర్బన్, న్యూస్‌టుడే

బీటెక్‌లో కంప్యూటర్ సైన్స్‌తో పాటు కృత్రిమ మేధ (ఏఐ), సైబర్ భద్రత కోర్సులు చదివి నైపుణ్యాలున్న యువ ఇంజినీర్లకు రూ.18- 22 లక్షల వేతన ప్యాకేజీలతో ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థలు కొలువులు ఇస్తున్నాయి. 2025-26 విద్యా సంవత్సరం ఇంజినీరింగ్ పూర్తిచేస్తున్న వారికి ఇది మంచి అవకాశమని విద్యా నిపుణులు అంటున్నారు. హెచ్‌సీఎల్, ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ సాఫ్ట్‌వేర్ కంపెనీలు నిపుణులైన యువ ఇంజినీర్లను వివిధ దశల్లో వడబట్టి అధిక వేతన ప్యాకేజీతో ఉద్యోగాలకు ఎంపిక చేస్తున్నాయి.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 50 ఇంజినీరింగ్ కళాశాలలు, ఐదు డీమ్డ్ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. బీటెక్ కోర్సులు పూర్తి చేసి ఏటా 12 వేల మంది ఇంజినీరింగ్ పట్టభద్రులు బయటకు వస్తున్నారు. 2024-25లో ఉపాధి అవకాశాలపరంగా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నారు. యువ ఇంజినీర్లకు రూ.3.5 లక్షల నుంచి రూ.7 లక్షల ప్రారంభ వేతనంలో సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉద్యోగాలిచ్చాయి. గతేడాదిలో ఎంపికైన వారిలో 70 శాతం మందే ఉద్యోగాల్లో చేరారు. ఇంకా 30 శాతం మంది కంపెనీల పిలుపు కోసం ఎదురుచూస్తున్నారు.

పెరిగిన నియామకాలు

ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలు మంచి వృద్ధిని నమోదు చేశాయి. ఆదాయం పెరగడం, కొత్త ప్రాజెక్టులు రావడంతో 2025-26లో ఉద్యోగ నియామకాలను పెంచాయి. పెగా వంటి సంస్థలు రూ.13 లక్షల వేతనంతో ప్రతిభావంతులకు కొలువులు ఇచ్చాయి. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో ఇద్దరు విద్యార్థులు ఈ వేతనంతో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కృత్రిమమేధ, సైబర్ భద్రత రంగాల్లో నిపుణుల అవసరం చాలా ఉంది. హెచ్‌సీఎల్ టెక్ సంస్థ ఈ విభాగాల్లో నైపుణ్యమున్న విద్యార్థులకు రూ.18 నుంచి 22 లక్షల వరకు వేతనమిస్తామని ఆఫర్ చేసింది. ఇన్ఫోసిస్ సంస్థ రూ.7 నుంచి 21 లక్షల వరకు ప్యాకేజీని ప్రకటించింది. టీసీఎస్ గరిష్ఠంగా రూ.12 లక్షల వరకు వేతనం ఇవ్వనుంది.

వీరికి ప్రాధాన్యం

బీటెక్‌తో పాటు గ్లోబల్ సర్టిఫికేషన్ కోర్సులు చేసిన విద్యార్థులకు కొలువుల ఎంపికలో కంపెనీలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. పెగా సీఎస్ఏ, సీఎస్ఎస్ఏ, సర్వీస్ నౌ క్యాడ్, సైబర్ సెక్యూరిటీ సిస్కో, ఎంఈఆర్ఎన్ స్టాక్ డెవలప్‌మెంట్, ఎస్ఏపీ-ఏబీఏపీ, కోకుబెస్, సూపర్‌సెట్, ఏమ్‌క్యాట్, ఎలిట్‌మస్ తదితర కోర్సులు చేయాలని ఉపాధి నిపుణులు సూచిస్తున్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల సీనియర్ ఆచార్యులు షేక్ నజీర్ మాట్లాడుతూ ఏఐ, సైబర్ భద్రతలో నైపుణ్యాలున్న యువ ఇంజినీర్లను ఎలైట్ కేటగిరీగా పరిగణించి సాఫ్ట్‌వేర్ కంపెనీలు భారీ వేతన ప్యాకేజీలు ప్రకటిస్తున్నాయని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కలిగిన వారికి ఇది మంచి అవకాశమన్నారు.

ఏసీబీకి చిక్కిన డీఆర్వో

రూ.3 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారి

నగదుతో పట్టుబడిన మురళి

ఈనాడు, నరసరావుపేట: క్యాటరింగ్ బిల్లు చెక్కు ఇచ్చేందుకు రూ.3 లక్షల లంచం తీసుకుంటూ జిల్లా రెవెన్యూ అధికారి ఏకా మురళి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లోనే రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నరసరావుపేట పట్టణం రామిరెడ్డిపేటకు చెందిన కరీముల్లా సాగరమాత క్యాటరింగ్ సర్వీస్ నడుపుతున్నారు. 2023లో మాచర్లలో జరిగిన వరికపూడిశెల ఎత్తిపోతల ప్రాజెక్టు పనుల శంకుస్థాపనకు మాజీ సీఎం జగన్ భారీ సభ ఏర్పాటు చేశారు. దీనికి హాజరైన ప్రజలకు 41,500 భోజనం ప్యాకెట్లు సాగరమాత క్యాటరింగ్ తరపున సరఫరా చేశారు. అందుకు రూ.36 లక్షల బిల్లు అయ్యింది. రూ.10 లక్షలు ముందుగా చెల్లించగా.. మిగిలిన రూ.26,00,000 చెక్కు ఇచ్చేందుకు డీఆర్వో రూ.3 లక్షల లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు కరీముల్లా ఏసీబీని ఆశ్రయించగా ఏసీబీ అదనపు ఎస్పీ మహేందర్, సీఐలు మన్మథరావు, సురేశ్, నాగరాజు, సుబ్బారావు, ఎస్సైలు దాడులు చేశారు. డీఆర్వో నగదు లెక్కపెట్టి పాలిథిన్ కవర్లో ఉంచి.. తన ఛాంబర్లో దాచి పెట్టగా స్వాధీనం చేసుకున్నారు.

ఒంగోలు గిత్తల రాజసం.. రైతుల ఆనంద పరవశం

చిలకలూరిపేటలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ సహకారంతో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈ నెల 18న ప్రారంభమైన ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఆరు రోజులపాటు ఆద్యంతం ఆసక్తిగా సాగాయి. శుక్రవారం మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు ముగిశాయి. ఒంగోలు గిత్తలు బరిలోకి దిగుతుంటే వేలాదిగా తరలివచ్చిన రైతులు ఆనందంగా ఈలలు వేస్తూ సందడి చేశారు. మొత్తం ఎనిమిది విభాగాల్లో పోటీలు నిర్వహించారు. చివరిగా సీనియర్స్ విభాగంలో రెండు రాష్ట్రాల నుంచి 16 ఒంగోలు ఎడ్ల జతలు పోటీ పడ్డాయి. 2.3 టన్నుల బండరాయిని 300 మీటర్ల దూరాన్ని ఆగకుండా లాగుతుంటే వేలాది మంది రైతులు కళ్లప్పగించి చూస్తుండిపోయారు. కేంద్ర మంత్రి పెమ్మసాని, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు హాజరై ఆసక్తిగా తిలకించారు.

- న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ, పట్టణం

ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు, న్యూస్‌టుడే: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఫిబ్రవరిలో ప్రారంభించనున్న ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వర్సిటీ రిజిస్ట్రార్ ఎం.వి.రమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిరుధాన్యాలు- ఉత్పత్తి, విలువ ఆధారిత ఉత్పత్తులు, వర్మీకంపోస్ట్ - ఉత్పత్తి, సేంద్రియ సూత్రీకరణలు కోర్సుల్లో ప్రవేశానికి ఫిబ్రవరి 7 లోపు రూ.1,500 చొప్పున ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు అర్హులన్నారు. పూర్తి సమాచారం కోసం www.angrau.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 7 గంటల్లోపు 90632 19959, 94413 55595, 80960 85560 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

క్షీర విప్లవ సారధికి నివాళులు

దక్షిణ భారతదేశానికి తలమానికమైన సంగం డెయిరిని అభివృద్ధి పథంలో నడపటమే కాకుండా జిల్లాలోని పాడి రైతులు, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన ప్రజల మనిషి
స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి గారి
32వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ....

క్షీర విప్లవ సారధి
స్వర్గీయ॥ శ్రీ॥ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి గారు
మాజీ రెవెన్యూ శాఖామాత్యులు, దివంగత సంగం డెయిరి ఛైర్మన్

పి.గోపాలకృష్ణన్ - మేనేజింగ్ డైరెక్టర్, సంగం డెయిరి
పి.అనిల్ కుమార్ - సి.ఓ.ఓ, సంగం డెయిరి
వలివేటి ధర్మారావు - డైరెక్టర్ - సంగం డెయిరి
పులుకూరి శ్రీనివాసరావు - డైరెక్టర్ - సంగం డెయిరి
పావులూరి శ్రీనివాసరావు - డైరెక్టర్ - సంగం డెయిరి
కంచర్ల శివరామయ్య - డైరెక్టర్ - సంగం డెయిరి
గడిపూడి ఆంజనేయులు - డైరెక్టర్ - సంగం డెయిరి
పోపూరి శేషగిరి కుమారి - డైరెక్టర్ - సంగం డెయిరి
గొల్లపూడి శ్రీనివాసరావు - డైరెక్టర్ - సంగం డెయిరి
పాతూరి ఆదినారాయణ - సీనియర్ మేనేజర్, సంగం డెయిరి
కాట్రు నరేష్ బాబు - జోనల్ మేనేజర్, నరసరావుపేట
మక్కెన జానకిరామారావు - జోనల్ మేనేజర్, వినుకొండ
డా॥ ఎన్. శివరామకృష్ణ - మేనేజర్, గురజాల
ఎన్.వి. కిరణ్ కుమార్ - మేనేజర్, రొంపిచర్ల
టి. గోపి - మేనేజర్, రెంటపాళ్ళ
ఎ. నవీన్ గౌడ్ - మేనేజర్, గంగిరెడ్డిపాలెం
ఎం. వెంకటేశ్వర్లు I/C, యం. సురేష్, వినుకొండ

వెటర్నరీ డాక్టర్స్: డా॥ పి. సూర్యారావు, డా॥ టి. సుమశ్రీ, డా॥ యస్‌కె.యండి సకీర్, డా॥ ఎన్. రవి తేజ, డా॥ పి. ఆంజనేయులు, డా॥ ఎల్. హర్షిత్, డా॥ టి. సాయి శ్రీనివాస్, డా॥ డి. ఆనంద్ బాబు

కె. వెంకటేశ్వర్లు, అధ్యక్షులు, జె. సాంబశివరావు, సెక్రటరీ, వేలూరు, MPWS
పాల ఉత్పత్తిదారులు, కె. రంగారావు, సెక్రటరీ, తిమ్మాపురం, MPMACS
ఎం. వీరారెడ్డి, అధ్యక్షులు, ఎం. శివారెడ్డి, సెక్రటరీ, మానుకొండవారిపాలెం, MPMACS
పి. కృష్ణారావు, అధ్యక్షులు, కె. రామారావు, సెక్రటరీ, యడ్లపాడు, A MPCS
పి. శివరామప్రసాద్, అధ్యక్షులు, కె. కోటిరెడ్డి, సెక్రటరీ, యడ్లపాడు, MCC
కె. సాంబయ్య, అధ్యక్షులు, జి. శ్రీనివాసరావు, సెక్రటరీ, జగ్గాపురం MPMACS
కె. హనుమంతరావు, అధ్యక్షులు, సిహెచ్. శివకుమారి, సెక్రటరీ, మద్దిరాల MPMACS
ఎ. వెంకట నారాయణ, అధ్యక్షులు, పాల ఉత్పత్తిదారులు, బొప్పూడి MCC
కె. లక్ష్మీదేవి, అధ్యక్షులు, పాల ఉత్పత్తిదారులు, మురికిపూడి MPI
ఎన్. ప్రతాప్, అధ్యక్షులు, ఎన్. సుబ్బారావు, సెక్రటరీ, కనపర్రు MPMACS
కె. లక్ష్మి, అధ్యక్షులు, ఎం. సూర్యనారాయణ, సెక్రటరీ, అప్పాపురం MPMACS
పాల ఉత్పత్తిదారులు, కె. వీర వసంతరావు, సెక్రటరీ, గంగన్నపాలెం MCC
పి. హనుమంతరావు, అధ్యక్షులు, కె. శేషగిరి, సెక్రటరీ, ఇర్లపాడు MPCS
ఎన్. వీరయ్య, అధ్యక్షులు, ఎన్. జయసాయికృష్ణ, సెక్రటరీ, సాతులూరు V.C
యం. వెంకటేశ్వర్లు, అధ్యక్షులు, పాల ఉత్పత్తిదారులు, కావూరు V.C
జి. వెంకటేశ్వర్లు, అధ్యక్షులు, డి. వెంకట్రావు, సెక్రటరీ, సంకురాత్రిపాడు, MPWS

టి. సాంబశివరావు, అధ్యక్షులు, డి. బాలకృష్ణ, సెక్రటరీ, అబ్బూరు
ఎన్. మహేష్, అధ్యక్షులు, ఓ. శ్రీనివాసరావు, సెక్రటరీ, ఫణిదం
వై. అప్పారావు, అధ్యక్షులు, ఆర్. కోటేశ్వరరావు, సెక్రటరీ, భీమవరం
గుర్రం వెంకటేశ్వర్లు, అధ్యక్షులు, రంగకాలని
బండ్లమూడి వెంకట్రావు, మోర్జాంపాడు, బండ్లమూడి లక్ష్మీదుర్గ, వర్కర్, వెండార్ సెంటర్
కోరంపల్లి వెంకట రమణ, గంగిరెడ్డిపాలెం, కోరంపల్లి వెంకట్రావు, వర్కర్, వెండార్ సెంటర్
కె.పెతేరు, చౌటపాపయ్యపాలెం, కె.త్రివేణి, వర్కర్, వెండార్ సెంటర్
అన్నంగి ఏడుకొండలు, మోర్జాంపాడు, వెండార్ సెంటర్

ఫీల్డ్ సూపర్‌వైజర్స్: జె.వి. వసంతరావు, డి. అశోక్ చక్రవర్తి, యస్.అంజిరెడ్డి, ఎ.వి.యస్. రామాంజనేయులు, యస్‌కె. అబ్దుల్ రషీద్, పి. వెంకటేష్, బి. గణేష్‌బాబు, వై. అశోక్ రెడ్డి, సిహెచ్. కృష్ణారెడ్డి, కె. వంశీకృష్ణ, ఈ. వెంకటేశ్వర్లు, జె. సాయితేజ, పి. కోటేశ్వరరావు, యస్. నరేష్, టి. సాల్మన్ రాజు, ఎ. శివ, పి. కాశియ్య, ఎన్.రామకృష్ణ, యం. హనుమంతరావు, బి.శ్రీకాంత్, యం. కోదండరాంప్రసాదు, జి. కిరణ్, కె. రామాంజనేయులు, యు. అనిల్, యం. నవీన్
ఆలూరి రమణయ్య జనరల్ సెక్రటరీ, వేతర కార్యదర్శుల సంఘం మరియు
పల్నాడు జిల్లా పాల ఉత్పత్తిదారులు, పాలకేంద్రాల సిబ్బంది, సంగం డెయిరి ఉద్యోగస్తులు

(c) eenadu

ఏం కష్టమొచ్చిందో!

✿ ముగ్గురు చిన్నారులతో తల్లి ఆత్మహత్యాయత్నం ✿ కాపాడిన పోలీసులు

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: ఆమెకు ఏం కష్టమొచ్చిందో.. వినుకొండ నుంచి ముగ్గురు బిడ్డలను తీసుకుని ఆత్మహత్య చేసుకునేందుకు శుక్రవారం నరసరావుపేట వచ్చింది. రైల్వే స్టేషన్ మొదటి గేటు వద్ద గేట్‌మెన్‌తో మాట్లాడి రైలు ఏ సమయానికి వస్తుందని ఆరా తీసింది. అనుమానం వచ్చిన అతను సమీపంలో ట్రాఫిక్ హెడ్‌కానిస్టేబుల్ తయూబ్‌కు ఈ విషయం తెలియజేశారు. దీంతో ఆ కానిస్టేబుల్ వెంటనే ట్రాఫిక్ సీఐ లోకనాథంకు సమాచారం ఇచ్చారు. ఇంతలో నరసరావుపేట రైల్వేస్టేషన్ వైపు నుండి గుంటూరు వైపు తన పిల్లలతో రైలు పట్టాలపై నడిచి వెళ్తున్న ఆమెను అదుపులోకి తీసుకుని ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎస్సై అరుణ ఆమె నుంచి వివరాలు సేకరించారు. భర్త అతని కుటుంబ సభ్యులు తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అందుకే పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకోవాలని నరసరావుపేటకు వచ్చినట్లు తెలిపారు. దీంతో ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చి బాలల సంరక్షణాధికారులకు అప్పగించారు. సమయానికి అప్రమత్తమై వివాహిత, ముగ్గురు చిన్నారులను కాపాడిన పోలీసు సిబ్బందిని పలువురు అభినందించారు.

లక్షణంగా నీరందేదెప్పుడో?

మరమ్మతులకు నోచని 'ఎత్తిపోతలు'

జిల్లాలో ఇలా..	
ఎత్తిపోతల పథకాల సంఖ్య:	145
పూర్తి ఆయకట్టు :	1.50 లక్షల ఎకరాలు

వినుకొండ, న్యూస్‌టుడే

జిల్లాలో పలు వాగులు, కాలువలపై నిర్మించిన ఎత్తిపోతల పథకాలతో మెట్ట, మాగాణి పొలాలకు సాగునీరు అందుతోంది. 2016లో రెండు విడతలుగా అప్పటి తెదేపా ప్రభుత్వం ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు నిధులు ఇచ్చి, ఆయకట్టు రైతు కమిటీకి నిర్వహణ బాధ్యత అప్పగించారు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న అయిదేళ్లు మరమ్మతులకు నిధులు ఇవ్వకుండా మొండిచెయ్యి చూపింది. దీంతో రైతులు చిన్న చిన్న పనులు చేయించుకున్నా.. ఎక్కువ ఖర్చయ్యే వాటిని వదిలేయడంతో పథకాలు పూర్తిగా మూలకు చేరాయి.

మూడు నెలలుగా నిరీక్షణ... కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐడీసీ అధికారులు గత ఏడాది సెప్టెంబరులో ఎత్తిపోతల మరమ్మతులకు అంచనాలు తయారు చేశారు. పరిమిత ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు సరఫరా అయ్యే 129 పథకాలను గుర్తించి వాటి మరమ్మతులకు సుమారు రూ.139 కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపి మూడు నెలలు దాటినా అనుమతిరాలేదు. మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకొస్తే సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు సక్రమంగా చేరుతుంది. ఇందుకోసం అన్నదాతలు ఆశతో ఎదురు చూస్తున్నారు.

దొంగలు పగులగొట్టిన గోకనకొండ ఎత్తిపోతల పథకం విద్యుత్తు నియంత్రిక

☛ నూజండ్ల మండలం ములకలూరు 1, 2 ఎత్తిపోతల పథకాలు పనిచేయడం లేదు. పైపు లైన్ల లీకేజీలతో పాటు ఇతరత్రా మరమ్మతులకు సుమారు రూ. కోటి వ్యయంతో అంచనాలు పంపించినా నిధులు మంజూరు కాలేదు. సుమారు అయిదేళ్లుగా ఆయకట్టుకు సాగు నీరందడం లేదు. ☛ బొల్లాపల్లి మండలం పలుకూరుతండా, నెహ్రూనగర్ తండా పథకాలు పనిచేయడం లేదు. ☛ వినుకొండ మండలం గోకనకొండ ఎత్తిపోతల పథకం ట్రాన్స్‌ఫార్మర్‌ను దొంగలు పగలగొట్టారు. ఇవే కాదు జిల్లాలో పలు పథకాలదీ ఇదే పరిస్థితి.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా

నేడు, రేపు కమ్మ సామాజిక వర్గం కుల వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ సామాజికవర్గం అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. గుంటూరు ఈనాడు కార్యాలయంలో (9వ లైను, పోలీసుస్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (24 జనవరి 2026, శనివారం), రేపు (25 జనవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు

92475 20500 & 95501 28306

ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఈత పోటీల్లో నరసరావుపేట విద్యార్థి ప్రతిభ

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: స్విమ్మింగ్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ఓపెన్ వాటర్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఇటీవల మంగళూరు బీచ్ ఫెస్టివల్‌లో నిర్వహించిన 5 కిలో మీటర్ల ఈత పోటీల్లో నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థి ఎస్. జగదీష్ ఆరో స్థానం సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్. సుధీర్ శుక్రవారం తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థిని కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్త, అప్పారావు, వైస్ ప్రిన్సిపల్ పి. శ్రీనివాసరావు, పీడీ యక్కల మధుసూదనరావు తదితరులు అభినందించారు.

జగదీష్

చిరు వ్యాపారులకు క్రెడిట్ కార్డులు

నరసరావుపేట అర్బన్, సెంట్రల్, న్యూస్‌టుడే: వీధి వ్యాపారులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం క్రెడిట్ కార్డులు అందజేస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. పట్టణంలోని భువనచంద్ర టౌన్‌హాల్లో శుక్రవారం పీఎం స్వానిధి క్రెడిట్ కార్డులు, రూ.లక్షలోపు రుణాలు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ అవసరానికి చేతిలో సొమ్ములేని సమయంలో క్రెడిట్ కార్డులు ఉపయోగపడతాయన్నారు. ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ ప్రతి కుటుంబం నుంచి ఓ మహిళ పారిశ్రామిక వేత్త కావాలన్నారు. చిరు వ్యాపారం చేసుకునే మహిళలకు ఈ పథకంతో ఆర్థిక భద్రత, స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. నరసరావుపేట, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, వినుకొండ, మాచర్ల, చిలకలూరిపేట పట్టణాల్లో మొత్తం 1000 మంది చిరు వ్యాపారులకు కార్డులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవికుమార్, మెప్మా పీడీ మురళీకృష్ణ, ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ రవికుమార్, యూబీఐ రీజినల్ ఆఫీసర్ సోమేశ్వరరావు, మెప్మా సిటీ మేనేజర్లు పాల్గొన్నారు.

పీఎం స్వానిధి చెక్కు అందిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

రాష్ట్ర స్థాయి స్పెల్‌బీ పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థిని

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరు ఆదర్శ పాఠశాల విద్యార్థిని ఎ.మానస స్పెల్‌బీ పోటీల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పుల్లా పద్మజ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఈ బాలిక గుంటూరులో ఇటీవల జరిగిన జోనల్ (ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల) స్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచిందని ఆమె తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని ఆంగ్ల ఉపాధ్యాయులు వల్లెపు శ్రీను, ఎస్‌కే మహబూబ్ సుభాని, డి.శివన్నారాయణ, విద్యాకమిటీ ఛైర్మన్ బి.ఆంజనేయులు అభినందించారు.

మానస



వ్యాపారులు ఉపాధి పనికి వెళ్లారంట!

✦గుండ్లపల్లిలో రూ.35 లక్షల మేర అవినీతి

✦ సామాజిక తనిఖీలో గుర్తింపు

నకరికల్లు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీల్లో అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. నకరికల్లు మండలంలో ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణ అడ్డగోలుగా మారింది. సామాజిక తనిఖీ బృందం, ఉపాధి హామీ సిబ్బంది కుమ్మక్కు కావడంతో అవినీతిని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారు. త్రిపురపురంలో మిని గోకులం నిర్మించకుండానే పాత రేకుల షెడ్డుకు రూ.80వేలకు రికార్డులు తయారుచేశారు. రూపెనగుంటలో ఓ ఉద్యోగి ఉపాధి పనులకు వచ్చినట్లు రికార్డులు సృష్టించారు. నర్సింగపాడులో తీయకుండా కాలువల్లో పూడిక తీసినట్లు, ఇంకుడు గుంతలు తవ్వినట్లు చూపి రూ.70వేలు పంచుకున్నారు. చేజర్ల గ్రామంలో పండ్ల తోటలు సాగు చేసే రైతులు దగ్గర ఉపాధి సిబ్బంది రూ.6లక్షలు పక్క దారి పట్టించినట్లు గ్రామ సభలో తెలిపారు. ఇలా గుండ్లపల్లిలో మెత్తం రూ.80 లక్షలకు పనులు జరగగా ఆడిట్ బృందం రూ.35 లక్షల మేర అవినీతి జరిగినట్లు గ్రామ సభలో తెలిపారు. తురకపాలెంలో బయట ఉద్యోగాలు చేసే వారు, వ్యాపారులు పనులకు వచ్చినట్లు రికార్డులు నమోదు చేసి ఉపాధి నిధులు స్వాహా చేశారు. మస్టర్లలో సంతకాలు, వేలిముద్రలు లేకుండానే నిధులు వ్యక్తిగత ఖాతాలకు మళ్లించేలా, జరగని పనులు జరిగినట్లుగా చూపి నిధులు దారి మళ్లించారు. జిల్లా ఉన్నతాధికారులు టెస్ట్ ఆడిట్ నిర్వహిస్తే తప్ప అక్రమాలు వెలుగు చూసే అవకాశం లేదని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

నర్సింగపాడు గ్రామ సభలో అధికారులు

అభిమానం.. శ్రేణుల రక్తదానం

మంత్రి లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

వినుకొండ, చిలకలూరిపేట గ్రామీణ, పట్టణం, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా పల్నాడు జిల్లా తెదేపా శ్రేణులు శుక్రవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. వినుకొండలోని గుంటి ఆంజనేయస్వామి గుడి, పెద్ద మసీదు, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తెదేపా కార్యాలయంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఏర్పాటు చేసిన శిబిరంలో 563 మంది రక్తదానం చేశారు. రాష్ట్రంలో ఏర్పాటైన రక్తదాన శిబిరాల్లో వినుకొండ అగ్రస్థానంలో నిలిచినందున మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. చిలకలూరిపేటలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ఐటీడీపీ సహకారంతో ఏర్పాటుచేసిన వేడుకల్లో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొని కేకు కోసి మంత్రి లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 300 మంది రక్తదానం చేశారు.

వినుకొండ: రక్తదానం చేస్తున్న యువకులు, చిలకలూరిపేట: రక్తదానం చేస్తున్న వారితో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చంద్రబాబు పాలనలో ప్రతిరోజూ పండగే

చిలకలూరిపేటలో ముగిసిన ఎడ్ల బలప్రదర్శన పోటీలు

చిలకలూరిపేట గ్రామీణ, పట్టణం, న్యూస్‌టుడే : గత వైకాపా పాలనలో ప్రజలు భయంగుప్పిట్లో బతికారని, చంద్రబాబు పాలనలో ప్రతిరోజు పండగ చేసుకుంటున్నారని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. చిలకలూరిపేటలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ సహకారంతో ఆరు రోజులపాటు జరిగిన జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున ఎడ్ల బలప్రదర్శన పోటీలను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటిని అభినందించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, తానా మాజీ అధ్యక్షులు కోమటి జయరాం, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, జనసేన సెంట్రల్ కమిటీ నాయకులు పెంటేల బాలాజీ పోటీలను తిలకించారు. ఫౌండేషన్ నిర్వాహకులు పేర్ని వీరనారాయణ, తేలప్రోలు వీరయ్య చౌదరి, ముత్తినేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అతిథులందరినీ ఘనంగా సత్కరించారు. మంత్రి లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా తెలుగు యువత అధ్యక్షుడు గట్టినేని సాయి తీసుకొచ్చిన కేకును మంత్రి పయ్యావుల కట్‌చేశారు. నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో సీఐలు పి.రమేష్, బి.సుబ్బానాయుడు, ఎస్సైలు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

రైతులకు జ్ఞాపిక అందజేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, పక్కన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, కోమటి జయరాం, భాష్యం రామకృష్ణ

సహనానికి మారుపేరు

ఎడ్లు సహనం, విశ్వాసానికి మారుపేరని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సీనియర్స్ విభాగంలో పోటీలను రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, భాష్యం ప్రవీణ్, మిర్చియార్డు ఛైర్మన్ కుర్రా అప్పారావుతో కలిసి శుక్రవారం ఉదయం ప్రారంభించారు. విజేతలైన ఎడ్ల యజమానులకు నగదు బహుమతులు అందజేశారు. మంత్రి ఆనం మాట్లాడుతూ పశు సంపద పరిరక్షణలో ఎడ్ల పందేలు ఓ భాగమన్నారు.

పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానం లోకేశ్‌దే

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోటీ పడుతూ పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానం సాధించిన ఘనత మంత్రి నారా లోకేశ్‌కే దక్కిందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వికాస్ నగర్ నుంచి లాడ్జి సెంటర్ వరకు డీజేలతో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు లోకేశ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. లాడ్జి సెంటర్‌లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మాధవి, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, కనపర్తి శ్రీనివాసరావు కేకు కోశారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ చదువు, సంస్కారాన్ని రాష్ట్రాభివృద్ధికి ఏవిధంగా ఉపయోగించాలో స్పష్టమైన ప్రణాళికతో లోకేశ్ ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, తెదేపా నాయకులు సింహాద్రి కనకాచారి, వేములపల్లి శ్రీరాంప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, ఎల్లావుల అశోక్, నూకవరపు బాలాజీ, సుఖవాసి శ్రీనివాసరావు, ఎర్రమాల విజయ్‌కిరణ్, నూల్వారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు కేకు కోస్తున్న ఎమ్మెల్యే మాధవి, కనపర్తి శ్రీనివాసరావు, డేగల ప్రభాకర్

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్కం. ✆ 9050130793.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

గుంటూరు, సిటీ పరిధిలో 1250 చ||గ|| తూర్పు ఫేస్ ప్లాట్స్ సేల్, గోరంట్ల, ఆదిత్రి యెల్లోరా ప్రక్కన రేట్ గజం 15000. 8790894569.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

AP NTR జిల్లా పెనుగంచిప్రోలు 6ఎ|| మామిడితోటతో మంచి ఆదాయం కలిగిన కళ్యాణ మండపాలు-2 (A/C, Non A/C) అన్ని వసతులతో 12.5cr కి అమ్మకం. ✆ 77997 95599.

PROPERTY FOR SALE

GENERAL

85 SQyds (12.9X60) north face commercial building at 7/2 Arundelpet GNT price ₹1.30 cr Rent ₹52k P.M. ✆ 92962 50461.

AGRICULTURE LANDS

GENERAL

133 ఎకరాలు, రెండు పక్కల వాగు, పుష్కలమైన నీటి వసతి. ఒంగోలుకు 45 KM. మర్రిపూడి (M), చిమట(v). Ph: 8977500558.

TO LET

Tolet 1050 Sft, 2BHK Flat, 5th Floor, 100% Vaasthu, at Sai Visista Apartments, Block I Kothapattabipuram, Guntur. 7416881819.

COMMERCIAL

Nice Commercial Building for Long Term Rent 3Fls with Lift & Cellar N/E Corner of 6/1 Arundelpet-Ravi, GNT. ✆ 7330724620.

JOBS

Wanted Phy, Chy JLs -2 Wardens -4 Computer Operator -1 Only ladies (For Hostel) & Office Staff. Contact ✆ 99496 77159.

Req- Supervisors for Working at a renowned packaging Industry in Guntur. Qual: Degree/ B.Tech. Ph: 81799 68499/ 73373 60770.

Wanted Lady AO/ Incharge, English, Science, e.v.s primary ladyteachers. Contact Apple Techno School, Krishna babunagar, Gujjan gundla, Guntur. 63010 36083.

సూపర్‌వైజర్స్, M.S. Office లో అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. బోయపాలెం, వంకాయలపాడులోని ప్రముఖ ఫ్యాక్టరీ కొరకు. ✆: 86869 35606.

గుంటూరులోని రియల్ బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50), టెలికాలర్స్ (10), DDO లు (10) కావలెను. 78010 32689.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజినందు Acedemic Incharge గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము: 25,000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: డిగ్రీ నుండి పి.జి.వరకు. వయస్సు: 30 నుండి 45 సంవత్సరాలు. సంప్ర|| ఫోన్ నెంబర్: 9248713335.

గుంటూరులోని టూవీలర్ షోరూం నందు పనిచేయుటకు 5Yrs. Exp. GM, 3Yrs Exp. మేనేజర్, అకౌంటెంట్, 2Yrs. Exp. సేల్స్/ సర్వీస్/ టెక్నీషియన్స్ (ITI) కావలెను. ✆: 8341622655.

రిసెప్షనిస్ట్, ఆఫీస్ అడ్మిన్ (లేడీస్) కావలెను. అర్హత: ఏదైన డిగ్రీ, అనుభవం గల వారికి ప్రాధాన్యత. మందిర డెవలపర్స్, అరండల్‌పేట, 12/3, గుంటూరు. ✆: 8121020349.

AGM/RM/BM కావలెను. P.G., వివిధ రంగాలలో 10 సం|| అనుభవం, 45 సం||లలోపు వారు గుంటూరులో పనిచేయుటకు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

నిరుద్యోగ యువతకు Tally, MS Office, స్పోకెన్ ఇంగ్లీష్, Java, Python కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించబడును. భోజనం, వసతితో 78423 70066.

AMR IndiaLtd. కృష్ణ జిల్లాలో ఫీల్డ్‌అసిస్టెంట్(M) కావలెను. జీ:21K & వసతి, వ.40సం. అ:10th. ఇంటర్వ్యూస్: 23 to 31st, Jan. గుంటూరు. 0863 4051359, 9515978778.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899.

గుంటూరులో గల నర్సింగ్ కాలేజి నందు పనిచేయుటకు ఇంటర్ మరియు డిగ్రీ చదివిన 30 సంవత్సరాలు పైబడిన లేడి వార్డెన్ మరియు కారు,ఆటో నడుపుటకు డ్రైవర్‌కావలెను. సంప్రదించవలసిన ఫోన్ :81224 61164.

గుంటూరు, గుజ్జనగుండ్ల, నిర్మల్ లేబోరేటరీ నందు పనిచేయుటకు బ్లడ్ శాంపిల్ కలెక్షన్ బాయ్స్ కావలెను. జీ: 10k. 88869 16669, 88860 55669.

గుంటూరు కొత్తపేటలోని ప్రముఖ హాస్పిటల్ నందు స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్ట్, లాబ్ టెక్నీషియన్స్ కావలెను. రెస్యూమ్ వాట్సాప్. 98496 60254.

SECURITY GUARDS

గుంటూరులో పేరుపొందిన కాలేజీలో సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావలెను. 12 గంటలు డ్యూటీ. సంప్ర: 6305140127, 6281938283, SRSF,

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తలు బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour	5 lines Classified B/W
Rs.770/-	Rs.650/-
3Ads Package Rs.1945/-	3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..

ఈనాడులో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి:

8008510541

ముగిసిన పిన్నెల్లి సోదరుల కస్టడీ

ఈనాడు, నరసరావుపేట: పిన్నెల్లి సోదరుల మూడు రోజుల పోలీసు కస్టడీ శుక్రవారంతో ముగిసింది. వెల్దుర్తి మండలం గుండ్లపాడు తెదేపా నేతల జంట హత్య కేసులో ఏ8 కండ్లకుంట సర్పంచి పిన్నెల్లి వెంకటరెడ్డి, ఏ6 మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7 పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ప్రస్తుతం నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న విషయం తెలిసిందే. మొదటిసారి వేర్వేరుగా విచారించిన మాచర్ల గ్రామీణ పోలీసులు రెండోసారి ముగ్గురిని కలిపి జైలులోనే విచారించారు. ముగ్గురిలో పిన్నెల్లి సోదరులు ఒకే మాటపై ఉండగా.. ఏ8 పిన్నెల్లి వెంకటరెడ్డి తడబాటుకు గురై కొన్ని విషయాల్ని బహిర్గతం చేసినట్లు సమాచారం. ఈ విచారణ ద్వారా హత్యలో పిన్నెల్లి సోదరుల హస్తమున్నట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా నిందితులు ముగ్గురికి 14 రోజుల రిమాండ్ పొడిగించారు. అలాగే పిన్నెల్లి సోదరుల బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈ నెల 28వ తేదీకి వాయిదాపడింది. ఈ కేసులో ఏ5 తోట వెంకటేశ్వర్లు హైకోర్టులో బెయిల్ పిటిషన్ వేయగా తిరస్కరణకు గురైంది.

రైలు నుంచి జారి పడి యువకుడి మృతి

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట రైల్వేస్టేషన్ పరిధిలో చీకటీగలపాలెం-గుండ్లకమ్మ రైల్వే స్టేషన్ల మధ్య గుర్తుతెలియని యువకుడు ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి పడి మృతి చెందినట్లు రైల్వే ఎస్సై రాజమోహనరావు తెలిపారు. మృతుడికి 25 నుండి 30 ఏళ్ల వయస్సు ఉండొచ్చని, తెలుపు రంగు చొక్కా ధరించి ఉన్నాడని పేర్కొన్నారు. వివరాలు తెలిసిన వారు 9247585720, 7569211182 నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

91.9FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

సంతకం, వేలిముద్రలు లేకుండా చెల్లింపులు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో మండలంలోని కొన్ని గ్రామాల్లో సంతకం, వేలిముద్రలు లేకుండానే నగదు చెల్లింపులు జరిగినట్లు గుర్తించామని డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి తెలిపారు. కూలీలు పనికి రాకుండా హాజరు నమోదు చేశారని, ఇటువంటివి మరలా పునరావృతమైతే చర్యలు తప్పవని సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లను హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపాధి పనులపై ఏర్పాటుచేసిన సామాజిక తనిఖీలో డ్వామా పీడీ పాల్గొన్నారు. కొన్ని గ్రామాల్లో జాబ్‌కార్డు నవీకరణ చేయకపోవడాన్ని గుర్తించి తప్పనిసరిగా అప్‌డేట్ చేయించాలని సూచించారు. చెక్‌డ్యాం వద్ద జరిగిన పనుల్లో కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఫొటోలు తీయకపోవడం, సమగ్ర సమాచారం అందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో రూ.60,396 రికవరి సొమ్ముగా, రూ.14వేలు జరిమానాగా గుర్తించారు. కార్యక్రమంలో ఏపీడీ సత్యనారాయణ, ఫైనాన్సియల్ మేనేజర్ హరిలాల్‌నాయక్, ఎంపీడీవో నరసింహారావు, ఎంపీపీ సంజీవరెడ్డి, ఏపీవో రేఖాజ్యోతి, పీఆర్ ఏఈ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 157, రిటైల్ ధర - 184, చికెన్ విత్‌స్కిన్ - 267, చికెన్ స్కిన్‌లెస్ - 304.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 257 చికెన్ స్కిన్‌లెస్ - 292.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 170, 179, 190 చికెన్ విత్ స్కిన్ - 330 చికెన్ స్కిన్‌లెస్ - 340.

ఆర్వోబీ, ఆర్‌యూబీలు పూర్తి చేయండి

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో రైల్వేలెవల్ క్రాసింగ్‌ల వద్ద మంజూరైన ఆర్వోబీ, ఆర్‌యూబీలను రైల్వే, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి మొదటి వారంలోగా ప్రతిపాదన దశలో ఉన్న 20 ఆర్వోబీ, ఆర్‌యూబీలకు సంబంధించి సంయుక్త తనిఖీలు పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే డీపీఆర్‌లు పూర్తయిన 11 ఆర్వోబీలు, ఆర్‌యూబీల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో మురళి, ఆర్డీవోలు మధులత, మురళీకృష్ణ, తహసీల్దార్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ డైరీ ఆవిష్కరణ

నరసరావుపేట వ్యవసాయం: జిల్లా వ్యవసాయాధికారుల సంఘం ముద్రించిన 2026 డైరీని కలెక్టర్ కృతికా శుక్లా శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు, డీపీఎం కె.అమలకుమారి, జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం కార్యదర్శి సంధ్యారాణి, జిల్లా కోశాధికారి వెంకట నరసయ్య, డీఏవో కార్యాలయ ఏడీఏ హనుమంతరావు పాల్గొన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

లైంగిక నేరాల నియంత్రణపై అవగాహన

యడ్లపాడు, న్యూస్‌టుడే: బాలికలపై జరిగే లైంగిక నేరాల నియంత్రణ చట్టంపై ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య, విద్యాశాఖ సిబ్బందికి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య సమన్వయకర్త శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు, వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. లైంగింక వేధింపులకు గురైనప్పుడు భయపడకుండా చేపట్టాల్సిన చర్యలను తెలిపారు. ఐసీడీఎస్ సీడీపీవో శాంతకుమారి మాట్లాడుతూ మంచి, చెడు స్పర్శల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో హేమలతాదేవి, పీహెచ్‌సీ వైద్యాధికారి భరద్వాజ, హెల్త్ సూపర్‌వైజర్ రాజశేఖర్, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా తులసిమాత ఆలయ వార్షికోత్సవం

నిమ్మకాయల హారంతో అమ్మ వారు

నూజండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని పమిడిపాడులో శ్రీ తులసి మాత అమ్మవారి ఆలయ మొదటి వార్షికోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ, పూజలు చేశారు. చండీ హోమం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొని, మొక్కులు తీర్చుకున్నారు. అన్నదానం నిర్వహించారు. అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలోని శ్రీరస్తు సమావేశ మందిరం పక్క బజారులో రోడ్డుపైనే వాహనాలు నిలుపుతున్నారు. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- రాంబాబు**
✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి రోడ్డుపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటాం.
- చెన్నకేశవులు, ఎస్సై - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

బస్టాండ్‌లో సమస్యల తిష్ఠ

ప్రయాణికులకు తప్పని అవస్థలు

న్యూస్‌టుడే, పండరీపురం (చిలకలూరిపేట పట్టణం)

ఆవరణలో మురుగునీటి కుంట

చిలకలూరిపేట ఆర్టీసీ బస్టాండ్‌లో పలు సమస్యలు తిష్టవేశాయి. ప్రాంగణంలో బస్సులు ఆగే ప్రాంతానికి పక్కనే కొంత స్థలాన్ని అద్దె ప్రాతిపదికన నర్సరీకి కేటాయించారు. దీని నిర్వాహకులు మొక్కలకు నీటి సౌకర్యం కోసం నర్సరీ మధ్యలో పెద్ద గుంత తవ్వి అందులో నీరు నిల్వ చేస్తున్నారు. దీనికి తోడు బస్టాండ్‌లోని గ్యారేజీ, ఆవరణలో వచ్చే మురుగు నీరంతా కుంటలోకి వచ్చే ఏర్పాటు చేసుకుని ఆ నీటిని మొక్కలకు ఉపయోగిస్తున్నారు. ఈ కుంటలో రోజుల తరబడి నీరు నిల్వ ఉండటంతో దోమలు వ్యాప్తి చెందడంతో పాటు దుర్వాసన వస్తుంది. దీనికి తోడు బస్టాండ్ ప్రాంగణంలో సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. బస్సులు లోపలకు, బయటకు రాకపోకలు సాగించే క్రమంలో ప్రయాణికులు కుదుపులకు గురవుతున్నారు. రోజూ సుమారు 350 బస్సులు చిలకలూరిపేట డిపోనకు వచ్చి వెళ్తుంటాయి. సుమారు 31వేల మంది ఈ బస్టాండ్ మీదుగా ప్రయాణం చేస్తుంటారు. బస్సులు కోసం వేచి ఉండే క్రమంలో పగలు, రాత్రి తేడా లేకుండా దోమ కాటుకు గురవుతున్నామని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరుగు దొడ్లు కూడా అపరిశుభ్రంగా ఉంటున్నాయని, అక్కడ ఉండే నీటి తొట్టెలు నాచు పట్టి ఉన్నాయని వాపోతున్నారు. సమస్యను డిపో మేనేజర్ రాంబాబు దృష్టికి తీసుకెళ్లగా బస్టాండ్‌లో నీటి కుంట లేకుండా చర్యలు తీసుకుంటామని, రహదారికి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

క్రీడా దుస్తులు పంపిణీ

వినుకొండ, న్యూస్‌టుడే: అండర్-19 కబడ్డీ స్త్రీ, పురుషుల రాష్ట్ర జట్లకు రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ రూ.60వేలు విలువైన క్రీడా దుస్తులు అందించింది. నరసరావుపేట సమీపంలోని శంకర భారతీపురంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులను ఇటీవల కలిసి వాటిని అందజేశామని క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కూచి రామాంజనేయులు తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు వెంకటనారాయణ, జోనల్ సభ్యులు ఆలా శ్రీనివాసరావు, గిరిబాబు, గంగినేని ఫౌండేషన్ ఛైర్మన్ రాఘవరావు తదితరులు పాల్గొన్నారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

వేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

అలంకృతుడైన స్వామి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేటలో ఆర్యవైశ్య కల్యాణ మండపం ఆవరణలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన పూజలు అర్చన అనంతరం స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి చేసిన ప్రత్యేక అలంకరణ తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఏర్పాట్లను ఆలయ, ఆర్యవైశ్య కల్యాణ మండప కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఎన్నికల హామీల అమలుకు వినతి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : ఎన్నికల్లో ఎస్టీలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం త్వరితగతిన అమలుచేయాలని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనునాయక్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని దండమూడి గ్రామంలో గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్న ఎస్టీలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలన్నారు. పేదలకు నివేశన స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్‌గా బి.దావీద్‌ను నియమించారు. నాయకులు చప్పిడి బాలస్వామి, కొండ్రముట్ల నాగేశ్వరరావు, కుంభ నాగేశ్వరరావు, ఏసురాజు, రాంబాబునాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ: మాట్లాడుతున్న మక్కెన, లగడపాటి తదితరులు

నరసరావుపేట: పండ్లు పంపిణీ చేస్తున్న జానీసైదా

అభివృద్ధి.. సంక్షేమం లోకేశ్‌తోనే సాధ్యం

నరసరావుపేట అర్బన్, నరసరావుపేట సెంట్రల్, చిలకలూరిపేట గ్రామీణ, పట్టణం, వినుకొండ, న్యూస్‌టుడే: దేశం గర్వించే నాయకుడిగా మంత్రి లోకేశ్ ఎదుగుతున్నారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశంసించారు. చిలకలూరిపేటలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో జేటీడీపీ సహకారంతో ఏర్పాటు చేసిన మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కోశారు. రాష్ట్రం కోసం యువ నేత పడుతున్న కష్టం మాటల్లో చెప్పలేమన్నారు. ఐటీ, విద్యాశాఖలను అద్భుతంగా నిర్వహిస్తూ అటు పార్టీ, ఇటు ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని ఆయనకు ప్రజల అండదండలు ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

శావల్యాపురం: ఎన్టీఆర్ కూడలి వద్ద కేకు కోస్తున్న మహిళలు

నరసరావుపేట జిల్లా తెదేపా అధ్యక్షుడు జానీ సైదా మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం మంత్రి లోకేశ్ అహర్నిశం శ్రమిస్తున్నారన్నారు. నరసరావుపేటలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరాం కార్యాలయంలో కోడెల యువసేన ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గుంటూరు రోడ్డులోని తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే అరవిందబాబు కేక్ కోసి మాట్లాడారు. వినుకొండలో తెదేపా శ్రేణులు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంచి విరాళాలు అందించారు. పాఠశాల విద్యార్థులకు భోజనం వసతి ఏర్పాటు చేశారు. జేటీడీపీ, తెలుగు యువత ఆధ్వర్యంలో 43 కిలోల భారీ కేకును సీనియర్ పార్టీ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు, డీసీడీపీ మాజీ ఛైర్మన్ లగడపాటి వెంకట్రావు కట్ చేశారు. శావల్యాపురం ఎన్టీఆర్ కూడలి వద్ద తెలుగు యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును గ్రామానికి చెందిన మహిళలు కట్ చేశారు. ఆయా మండలాల్లో యువనేత పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పాత్రికేయులు విలువలు పాటించాలి

చిలకలూరిపేట గ్రామీణ, పట్టణం: పాత్రికేయ విలువలు, ప్రమాణాలు నానాటికీ దిగజారుతున్నాయని ఇది సమాజానికి, రాష్ట్రానికి ఎంత మాత్రం క్షేమం కాదని ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, భాష్యం ప్రవీణ్ అన్నారు. చిలకలూరిపేట శ్రీరస్తు సమావేశ మందిరంలో శుక్రవారం ఏపీయూడబ్ల్యూజే నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారంలో వారు మాట్లాడారు. అసత్యాలు, దుష్ప్రచారాన్ని ప్రజలు ఎక్కువగా నమ్ముతున్నారన్నారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్లస్థలాల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. అనంతరం రాష్ట్ర ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావును ఎమ్మెల్యేలు సత్కరించారు.

కార్యకర్త కుటుంబానికి సాయం

చెక్కు అందిస్తున్న జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె

వినుకొండ: ప్రమాదంలో మృతి చెందిన జనసేన పార్టీ కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల బీమా పరిహారం చెక్కు అందజేశారు. పట్టణంలో ఇందిరానగరకు చెందిన వెలమకన్ని వీరరాఘవశర్మ ప్రమాదవశాత్తు ఇటీవల మృతిచెందారు. ఆయన కుటుంబానికి గుంటూరు జిల్లా నంబూరులోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు చేతుల మీదుగా చెక్కు అందజేశామని నియోజకవర్గ బాధ్యుడు కె.నాగశ్రీను తెలిపారు.

నూజండ్ల: సరస్వతి దేవికి పూజలు చేస్తున్న విద్యార్థులు

రొంపిచర్ల: పూజలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

చదువుల తల్లికి ప్రత్యేక పూజలు

నరసరావుపేట సెంట్రల్, చిరుమామిళ్ల (చిలకలూరిపేట గ్రామీణ), రొంపిచర్ల, ఈపూరు, శావల్యాపురం, నూజండ్ల, న్యూస్‌టుడే: చదువుల తల్లి సరస్వతి అమ్మవారి పుట్టినరోజు వసంత పంచమి పురస్కరించుకుని శుక్రవారం పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాలల్లో సరస్వతి అమ్మవారి విగ్రహాలు అలంకరించి పూజలు చేశారు. నరసరావుపేట మండలం ఉప్పలపాడు సమీపంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో వంద మంది పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్పీ బి.కృష్ణారావు దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. నాదెండ్ల మండలం చిరుమామిళ్ల నడికట్టు రామిరెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా సరస్వతి

నరసరావుపేట: ఉప్పలపాడులో..

అమ్మవారికి గోల్కొండ గ్రూపు సంస్థల ఛైర్మన్ నడికట్టు రామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూజండ్ల మండలం కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నూజండ్ల జడ్పీ, కస్తూర్బా పాఠశాలల్లో సరస్వతి దేవి అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ పూజలు చేశారు. రవ్వారం జగన్మాత పీఠంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి విగ్రహం వద్ద ఉంచి పూజలు నిర్వహించిన పెన్నులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈపూరు మండలం బొగ్గరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతీ దేవి అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో విద్యార్థులు పాల్గొన్నారు. శావల్యాపురంలోని శ్రీరామా పబ్లిక్ స్కూల్ లో సామూహిక అక్షరభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కె.వి.ఆర్.మోహన్‌చంద్ తెలిపారు.

మలుపులో పొంచిన ముప్పు

వినుకొండ - అద్దంకి ఆర్అండ్‌బీ రోడ్డులో మండలంలోని పిట్టంబండలో పాలకేంద్రం సెంటర్ వద్ద ప్రమాదకరమైన మలుపు ఉంది. ఈ మార్గంలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మలుపు ఉన్న సంగతి తెలియక ద్విచక్ర వాహనదారులు వేగంగా వచ్చి అదుపుతప్పి కింద పడిపోతున్నారు. వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు వేగాన్ని నియంత్రించుకోలేక ఢీకొని పలువురు గాయాలపాలవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. మలుపునకు ముందు రెండు వైపులా వేగ నియంత్రికలు, సూచికలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ ఏఈ నవ్యను సంప్రదించగా రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే పరిశీలిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, వినుకొండ రూరల్**

పాదచారులకు దారేదీ?

చిలకలూరిపేటలో సాలిపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రం పక్కన ఓ హోటల్ నిర్వాహకులు వంట పాత్రలను రోడ్డుపైనే ఉంచి శుభ్రం చేస్తున్నారు. దీంతో అటుగా రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యర్థాలను తొక్కుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని పాదచారులు వాపోతున్నారు. వ్యాపార సముదాయ ప్రాంతం కావడంతో ఈ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. సమీపంలో ఆసుపత్రి ఉండటంతో రోగులు కూడా ఈ మార్గంలో వస్తుంటారు. సమస్యను పట్టణ ప్రణాళిక విభాగం అధికారి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా రోడ్డుపైన వంటపాత్రలు పెట్టవద్దని గతంలో నిర్వాహకులకు సూచించామన్నారు. మరోసారి వారితో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.
- న్యూస్‌టుడే, గాంధీపేట (చిలకలూరిపేట పట్టణం)

పిట్ట గోడే ఆధారమైంది

పట్టణంలో లింగంగుంట్ల సమీప ప్రాంతంలో ఓ విద్యుత్తు స్తంభం పక్కకు ఒరిగి ప్రమాదకరంగా మారింది. ఈ స్తంభం ఉన్న వీధిలో సుమారు 50 ఇళ్లు ఉన్నాయి. ఈ స్తంభం అడుగున పట్టు కోల్పోయి పక్కనే ఉన్న ఓ ఇంటి పిట్టగోడపై ఒరగడంతో ఆ గోడ పగుళ్లిచ్చింది. ఈ విషయాన్ని విద్యుత్తు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని సంబంధిత ఇంటి యజమానులు ఆవేదన వెలిబుచ్చారు. ఇంటిపైకి ఎవరైనా పిల్లలు వెళ్లి ఆడుకునే క్రమంలో తీగలు తాకితే పెను ప్రమాదం తప్పదని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై నరసరావుపేట గ్రామీణ విద్యుత్తు ఏఈ ఆనంద్‌ను వివరణ అడగ్గా వెంటనే ఆ ప్రాంతానికి సిబ్బందిని పంపి స్తంభాన్ని సరిచేయిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, నరసరావుపేట టౌన్**

కనపర్రులో ప్రత్యేక ప్రార్థనలు

కనపర్రు (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం కనపర్రులోని పునీత జోజప్ప దేవాలయంలో మరియ యోసేపుల నిశ్చితార్థ మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామంలో భక్తిశ్రద్ధలతో తేరు ప్రదక్షిణ నిర్వహించారు. వడియరాజులు ఏర్పాటు చేసిన విద్యుత్తు ప్రభ ఆకట్టుకుంది. ప్రార్థనల్లో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు. గుంటూరు మేత్రాసన పీఠాధిపతి చిన్నాబత్తిన భాగయ్య, విచారణ గురువు ఫాదర్ లూర్దురాజు బందనాథం తదితరులు పాల్గొన్నారు.

వడియరాజులు ఏర్పాటు చేసిన విద్యుత్తు ప్రభ

సనాతన ధర్మపరిరక్షణకు సమష్టి కృషి అవసరం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: హిందూ సనాతన ధర్మపరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కోటప్పకొండపై నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠంలో వేద విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు యోగ్యతా పత్రాలు అందజేసే కార్యక్రమంలో ఆయన శుక్రవారం పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వేద విద్య భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రాణాధారమన్నారు. దీని ద్వారా నైతిక విలువలు పెంపొందుతాయని చెప్పారు. పాఠశాల ప్రిన్సిపల్ సి.హెచ్. షణ్ముఖశర్మ ఆధ్వర్యంలో అధ్యాపకుల సహకారంతో కృష్ణయజుర్వేదం, కృష్ణ యజుర్వేదస్మార్తం, శైవాగమం విభాగాలలో 18 మంది విద్యాభ్యాసం పూర్తి చేశారు. వీరికి ఎమ్మెల్యే యోగ్యతా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వేద పండితులు వంగల కృష్ణమూర్తి అవధాని, పుల్లేటికుర్తి గణపతిశర్మ, సూర్య రాజేశ్వర ఘనాపాటి, కె.వి.ఎస్. కృష్ణప్రసాద్, సాగి ఆంజనేయశాస్త్రి, తితిదే అధికారులు, ఆలయ అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

శావల్యాపురం: కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై శావల్యాపురం మండల పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్సై మోర్ల వెంకటేష్‌బాబు శుక్రవారం తెలిపారు. ఇటీవల మండల కేంద్రంలో పలు ప్రమాదాలు చోటు చేసుకోవడంతోపాటు, పలువురు వ్యక్తులు గాయపడ్డారు. దీనిని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా ఉండాలనే ధ్యేయంతో వాహనాల వేగం తగ్గించడానికి స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమీపంలో, జడ్పీ పాఠశాల వద్ద ప్రత్యేకంగా రేడియం స్టిక్కర్లు అమర్చిన ఇనుప డ్రమ్ములు ఏర్పాటు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. మండలంలో మిగిలిన ప్రాంతాల్లోనూ నివారణ చర్యలు చేపడతామన్నారు. ఏఎస్సై బాజీ, రైటర్ సలీమ్‌బాషా, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ప్రకృతి సేద్యంపై రైతుల్లో అవగాహన పెంచాలి

నరసరావుపేట వ్యవసాయం: జాతీయ సహజ వ్యవసాయ మిషన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా 23,750 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం విస్తరించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు కె.అమలకుమారి అన్నారు. నరసరావుపేటలోని ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో జాతీయ సమీకృత సహజ వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్‌ల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సిబ్బంది ప్రకృతి సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ మధుమోహన్ మాట్లాడుతూ రబీలో సాగు చేస్తున్న మొక్కజొన్న, ఉద్యాన, పండ్ల తోటల్లో అంతర పంటలు సాగు చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు డీపీఎం ప్రేమ్‌రాజ్, జిల్లా ఎన్ఎఫ్ఏలు నందకుమార్, సైదయ్య, మేరీ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్‌లో 'సీఆర్' జట్టు విజేత

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: గెలుపోటములతో సంబంధం లేకుండా విద్యార్థులు క్రీడా స్ఫూర్తి చాటాలని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. చౌడవరంలోని ఆ కళాశాలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర కళాశాలల సాఫ్ట్ బాల్ (మెన్) టోర్నమెంట్ శనివారం ముగిసింది. పోటీల్లో చిలకలూరిపేటకు చెందిన సీఆర్ డిగ్రీ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. పిడుగురాళ్లకు చెందిన కేహెచ్‌అండ్ ఎల్ఎస్ స్కాలర్స్ డిగ్రీ కళాశాల జట్టు రెండో స్థానంలో నిలిచింది. ఆర్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల, నరసరావుపేట వాగ్దేవి డిగ్రీ కళాశాల జట్లు మూడు, నాలుగు స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నాయి.

ట్రోఫీ అందుకున్న జట్టుతో ప్రిన్సిపల్ తదితరులు

సమరయోధుడు బోస్‌కు నివాళి

చిలకలూరిపేట పట్టణం, గ్రామీణ, నరసరావుపేట వ్యవసాయం, శావల్యాపురం, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతిని నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిలకలూరిపేట శాఖా గ్రంథాలయం వద్ద చంద్రబోస్ విగ్రహానికి భాజపా నాయకులు పూలదండలు వేసి నివాళి అర్పించారు.

దస్తావేజులు పోయినవి

తోట లక్ష్మి కుమారి, W/o. తోట శివ మల్లికార్జునరావు, డోర్ నెం. 9-50, రామాలయం వీధి, కావురు గ్రామం, చిలకలూరిపేట మండలం పల్నాడు జిల్లా రిజిస్టర్ ఆఫీసు చిలకలూరిపేట సబ్ రిజిస్టర్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం. 4350/2021 చిలకలూరిపేట నుండి కావురు వెళ్ళు మార్గ మధ్యలో పోయినది. దొరికినవారు తెలియజేయగలరు.

ఇట్లు 99895 92662

వేలం ప్రకటన
మహారాజశ్రీ వినుకొండ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. No: 30/2019 IN O.S. No. 217/2015

Between:
గోనుగుంట్ల లక్ష్మీరాజేష్ కుమార్
S/o Venkata Gurunadha Rao, R/o Old Vegetable Market Bazar, Vinukonda Town, Palnadu District. ..... **Decree Holder**
And
యక్కల భానుప్రకాష్
S/o (Late) Ramamohan Rao, Presently R/o. Near Ramalayam Temple, 11th Line, Shops Employeer Colony, Guntur Town and District. ....**Judgment Debtor**

పై నెంబర్ దావా అసలు E.P.లో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జడ్జిమెంట్ డెటార్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి ఎదుట **ది.11-2-2026 తేదిన ఉదయం గం.10-30ని.ల** నుండి శ్రీ కోర్టు వారు బహిరంగ వేలం జరుపబడును. వేలంలో పాట పాడదలుచుకున్నవారు పై కోర్టు వారి ఎదుట పై తేదీన ఉదయం గం.10-30ని.లకు హాజరు కావలెను. వేలం షరతులు పై కోర్టులో కోర్టు అమీనా గారి ద్వారా తెలుసుకొనవలయును. E.C. దాఖలా ఎటువంటి అన్యాక్రాంతములు లేవు.

వేలం షెడ్యూలు ఆస్తి: పల్నాడు జిల్లా, నరసరావుపేట ఆర్.డి, వినుకొండ సబ్ డి, వినుకొండ మండలం, వినుకొండ మున్సిపాలిటీ లిమిట్స్, వినుకొండ టౌన్, మెయిన్ బజార్, ఫ్యాన్సీ షాపు సెంటర్లో గల, వినుకొండ రెవెన్యూ గ్రామ సర్వే నెం: 390/1ఏ1లో 277-0చ.గ.ల స్థలము అందులో డోర్.నెం:26-75, 26-78, 26-78/1 మరియు 26-178/గల ఆర్.సి.సి. రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ షాప్స్ మరియు ఆర్.సి.సి. రూఫ్ ఫస్ట్ అండ్ సెకండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ హౌసెస్ బిల్డింగుకు హద్దులు:
తూర్పు: తెలగంశెట్టి మోహన్ రావు ఇల్లు, **పడమర:** మెయిన్ బజార్ కొంతవరకు, స్వామి నాగేశ్వర రావు షాపు మరియు ఇల్లు కొంత వరకు మరియు ఇతరులు, **ఉత్తరం:** రోడ్డు కొంత వరకు, స్వామి నాగేశ్వర రావు షాపు మరియు ఇల్లు కొంతవరకు, **దక్షిణం:** బొగ్గుల నాసర్ సాహెబ్ మరియు ఇతని కుమారుడు నబి సాహెబ్ మరియు ఇతరుల ఇల్లు.
ఈ హద్దుల మధ్యగల ఆర్.సి.సి. రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ మరియు సెకండ్ ఫ్లోర్ బిల్డింగ్ నందు జడ్జిమెంట్ డెటార్ అయిన యక్కల భాను ప్రకాష్‌కు గల1/4వ వంతు జాయింట్ భాగము.

వేలం తేదీ:11-02-2026 (బుధవారం)
డిక్రీ హోల్డర్ విలువ:రూ.14,00,000/-లు
కోర్టు అమీనా విలువ:రూ.55,00,000/-లు
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

ఇట్లు, జి.వెంకటేశ్వర్లు, బి.ఎ. బి.యల్.
డిక్రీహోల్డర్ తరపు న్యాయవాది
వినుకొండ, పల్నాడు జిల్లా, సెల్: 7382041343.

పల్లె పాలన.. పరాయి పంచన

పాఠశాలలు, పశువుల ఆసుపత్రుల్లో పంచాయతీ సమావేశాలు

న్యూస్‌టుడే, ఈపూరు

మండలంలో వివిధ గ్రామాలకు పంచాయతీ కార్యాలయాలు లేక పల్లె పాలన ఇబ్బందిగా మారింది. పంచాయతీ పాలనకు అతి ముఖ్యమైన కార్యాలయాలు లేకపోవడంతో పాలకవర్గం, సిబ్బంది కూర్చునేందుకు సరైన వసతి లేదు. దీంతో సక్రమంగా ప్రజలకు అందుబాటులో ఉండటం లేదు. మండలంలో 18గ్రామ పంచాయతీలు ఉండగా మూడు గ్రామ పంచాయతీలకు పంచాయతీ కార్యాలయాలు లేవు. 1995లో ప్రత్యేక పంచాయతీగా ఏర్పడిన ఊడిజర్లకు ఇంతవరకు సొంతంగా శాశ్వత పంచాయతీ కార్యాలయం లేదు. ఇక్కడ పశువుల వైద్యం కోసం నిర్మించిన గోపాలమిత్ర భవనంలో పదేళ్లుగా పంచాయతీ కార్యాలయం కొనసాగిస్తున్నారు. పంచాయతీ సమావేశాలు కూడా ఇక్కడే నిర్వహిస్తున్నారు. 2004లో ప్రత్యేక పంచాయతీగా ఏర్పడ్డ గోపువారిపాలెం గ్రామానికి కూడా ఇప్పటి వరకు పంచాయతీ కార్యాలయం లేదు. అవసరమైనపుడు పంచాయతీ సమావేశాలను ఇక్కడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో ప్రస్తుతం ఇక్కడ పంచాయతీ నూతన కార్యాలయం భవనం నిర్మాణ దశలో ఉంది. 2020లో ప్రత్యేక పంచాయతీగా రూపుదిద్దుకున్న గుండేపల్లి గ్రామానికి పంచాయతీ కార్యాలయం లేదు. దీంతో ఇక్కడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పంచాయతీ సమావేశాలు నిర్వహించుకుంటున్నారు. గ్రామాలకు పంచాయతీ కార్యాలయాలు లేకపోవడంపై ఎంపీడీవో ఉమాదేవిని వివరణ కోరగా ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాలు లేక పాలకులు, సిబ్బంది, ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి తెస్తామని, నూతన పంచాయతీ కార్యాలయం భవనాల మంజూరుపై ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపి నిధుల మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు.

ఊడిజర్లలో పంచాయతీ కార్యాలయంగా గోపాలమిత్ర భవనం

చోరుడికి దేహశుద్ధి

నిందితుడు

నూజండ్ల, న్యూస్‌టుడే: మండలంలో తెల్లబాడులోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో దొంగతనానికి యత్నించిన నిందితుడిని గ్రామస్థులు పట్టుకుని దేహశుద్ధి చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఇద్దరు వ్యక్తులు ఆలయంలో గంటలు చోరీ చేస్తుండగా గ్రామస్థులు గమనించి పట్టుకున్నారు. ఒకరు పరారయ్యారు. పోలీసులకు సమాచారం అందించగా వారు వచ్చి విచారించగా నిందితుడు పసుపుగల్లుకు చెందిన వెంకటేష్ అని తేలింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణారావు తెలిపారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

మేడికొండూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనపై శుక్రవారం కేసు నమోదైంది. మేడికొండూరు పోలీసుల వివరాల మేరకు. నరసరావుపేట మండలం గురువాయిపాలేనికి చెందిన మన్నం రాజేష్‌కుమార్(18) నరసరావుపేటలోని ఓ ప్రయివేట్ కళాశాలలో ఇంటర్ రెండో ఏడాది చదువుతున్నాడు. ఈ నెల 21వ తేదీ సాయంత్రం పేరేచర్లలో ఒక ఫంక్షన్ నిమిత్తం ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. మేడికొండూరు పరిధిలోని ఓ కర్మాగారం వద్ద గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలైన రాజేష్‌కుమార్‌ను స్థానికులు అంబులెన్స్‌లో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 22వ తేదీ రాత్రి మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. శుక్రవారం మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

(c) eenadu

సత్తెనపల్లి

సరస్వతీ నమస్తుభ్యం

సామూహిక అక్షరాభ్యాసం

సత్తెనపల్లి, పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : సరస్వతీ నమస్తుభ్యం అంటూ శ్రీజ్ఞాన విద్యా సరస్వతి అమ్మవారికి శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ✦ పిడుగురాళ్ల పట్టణంలో సరస్వతీదేవి అమ్మవారిని పూలతో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు గుంటుపల్లి వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.

నీటి సమస్యపై అధికారులతో సమీక్ష

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే : మాచర్ల పట్టణ ప్రజల దాహార్తి తీర్చే అమృత్ పథకం పనుల తీరుపై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మున్సిపల్ అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. పట్టణంలోని కేసీపీ అతిథి గృహంలో బుగ్గవాగు నుంచి పైపుల ద్వారా పట్టణానికి నీరు తీసుకొచ్చే రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. రూ.124 కోట్లతో పథకం ఏర్పాటు, పైప్‌లైన్ నిర్మాణాలపై సాధ్యాసాధ్యాలను అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మదార్‌సాహెబ్, కమిషనర్ వేణుబాబు, తాగునీటి సరఫరా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : ? పట్టణంలోని ప్రధాన రహదారి వెంట పిడుగురాళ్ల రోడ్డులోని షాదీఖానా నుంచి నరసరావుపేట రోడ్డు మలుపులోని చెక్‌పోస్టు వరకు సెంట్రల్ డివైడర్‌పై వీధి దీపాలు వెలగట్లేదు. దీంతో చీకట్లు అలుముకున్నాయి. వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలి. **- స్థానికులు, నరసరావుపేట రోడ్డు.** ✔ వెలగని వీధి దీపాల మరమ్మతులుచేసి వెలుగులు ప్రసరించేలా వెంటనే చర్యలు తీసుకుంటాం. **- మధుసూదనరావు, డీఈ. గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే:** ? గంగవరంలోని ఎస్సీ కాలనీలో పలుచోట్ల వీధిదీపాలు వెలగడంలేదు. రాత్రి సమయాల్లో చీకటిలో అవస్థలు పడుతున్నాం. అధికారులు స్పందించి లైట్లు ఏర్పాటుచేయాలి. **- మోహన్, స్థానికులు** ✔ పరిశీలించి వీధిలైట్లు ఏర్పాటు చేస్తాం. **- లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి, గంగవరం**

ఎత్తిపోతలకు ఎక్కిళ్లు..!

✤ కలవరపెడుతున్న నియంత్రికల చోరీలు ✤ సాగునీటికి రైతుల అవస్థలు

అచ్చంపేట, దొడ్లేరు, ధరణికోట, న్యూస్‌టుడే

నియోజకవర్గంలోని గ్రామాల మీదుగా కృష్ణానది ప్రవహిస్తున్నా సాగునీటికి కష్టాలు తప్పడంలేదు. ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా ఉండటం, నిర్వహణ లేక కొన్ని పథకాలు పనిచేయకుండా పోవడం, కొత్త పథకాలు ప్రతిపాదనలకే పరిమితమవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. నియోజకవర్గంలోని అచ్చంపేట, బెల్లంకొండ, అమరావతి, క్రోసూరు, పెదకూరపాడు మండలాల పరిధిలోని సాగు భూములకు నీరందించే విధంగా 32 ఎత్తిపోతల పథకాలు ఉండగా 20 పథకాల వరకు పనిచేయడంలేదు. పైపులైన్లకు లీకులు, విద్యుత్తు నియంత్రికల కొరత, నిర్వహణ లోపంతో వాటి పరిధిలోని రైతులు సాగునీటి కోసం బోర్లు, బావులపై ఆధారపడాల్సి వస్తోంది. నాగార్జునసాగర్ చివరి భూములు కావడంతో కాలువల నీరు సరఫరా అరకొరగా ఉంది. 2008లో నియోజకవర్గంలో రూ.219 కోట్ల అంచనాలతో ఆయా మండలాల్లో 22 గ్రామాల పరిధిలో 27,177 ఎకరాలు ఆరుతడి పంటలకు సాగునీరందే విధంగా 10 ఎత్తిపోతల పథకాలు మంజూరయ్యాయి. చింతపల్లి, గింజుపల్లి, అంబడిపూడి, కస్తల సమీపంలో నిర్మించినా, వేల్పూరు పథకం కార్యరూపం దాల్చలేదు.

పనిచేయని పెదపాలెం పథకం

విద్యుత్తు సరఫరా లేక

అచ్చంపేట మండలం చింతపల్లి కృష్ణానది ఒడ్డున నిర్మించిన క్రోసూరు, అనంతవరం, పెదపాలెం, పుట్లగూడెం ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన 8 విద్యుత్తు నియంత్రికలు గతేడాది చోరీకి గురయ్యాయి. దొంగలు విలువైన రాగితీగ తీసుకెళ్లడంతో సాగునీటి సరఫరా నిలిచిపోయింది. అంబడిపూడి పథకం పూర్తిగా శిథిలమైంది. తాడువాయి పథకం ఆదిలోనే నిలిచిపోయింది.

✤ అచ్చంపేట మండలం తాళ్లచెరువు, పరస, తదితర పథకాలు అంచనాలకే పరిమితమయ్యాయి. శిథిలావస్థకు చేరిన అంబడిపూడి, కస్తల పథకాల స్థానంలో కొత్తవి నిర్మించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు. పనిచేయని పథకాల మరమ్మతుల కోసం అంచనాలు తయారుచేసి ప్రభుత్వానికి పంపినట్లు ఏపీ సాగునీటి అభివృద్ధి సంస్థ ఇంజినీర్లు తెలిపారు.

యజమానుల సమక్షంలోనే భూమి కొలతలు

మాట్లాడుతున్న జేసీ సంజనా సింహా

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: భూయజమానులకు ముందుగా సమాచారం అందించి వారి సమక్షంలోనే సరిహద్దులు, కొలతల సేకరణ చేపట్టాలని సంయుక్త కలెక్టర్ సంజనా సింహా సూచించారు. సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని 9 మండల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, వీఆర్వోలకు భూ సమగ్ర రీసర్వేపై శిక్షణ కార్యక్రమం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. కొత్త మార్గదర్శకాలను జేసీ వివరించారు. మాస్టర్ ట్రైనర్లు తహసీల్దార్లు నగేష్(ముప్పాళ్ల), నాగరాజు(క్రోసూరు) అవగాహన కల్పించారు. సత్తెనపల్లి మండలం అబ్బూరు, పాకాలపాడుల్లో రీసర్వే తీరుపై ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి ఆరా తీశారు. ఎటువంటి వివాదాలు, సందేహాలకు తావులేకుండా పారదర్శకంగా రీసర్వే పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. తహసీల్దార్లు కె.ఎస్.చక్రవర్తి, సి.హెచ్.శ్రీనివాసరావు, ధనలక్ష్మి, దనియేలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో ఒప్పిచర్ల విద్యార్థుల ప్రతిభ

కారంపూడి, న్యూస్‌టుడే: ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో ఒప్పిచర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు కైవసం చేసుకున్నారు. మూడు రోజులుగా మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం విద్యార్థులను అభినందించి సభను నిర్వహించారు. 9వ తరగతి చదువుతున్న చిరుమామిళ్ల సాయి లక్ష్మీ శరణ్య వ్యాసరచనలో జిల్లా ప్రథమ స్థానం, క్విజ్ పోటీలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు మణికంఠ, శివ కోటయ్య, జస్మీలు జిల్లా తృతీయ స్థానం సాధించారు. వారిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

గురురత్న పురస్కారానికి ఎంపిక

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: కరాలపాడు గ్రామానికి చెందిన వేమయ్య బీసీపోగు గురురత్న పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ పురస్కారాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లోని వందమంది అధ్యాపకులు, ఉపాధ్యాయులకు డాక్టర్ రామచంద్రన్ మారిటైమ్ ఫౌండేషన్ ఏఎంఈటీ విశ్వవిద్యాలయం వారు ఈనెల 25న చెన్నైలో అందజేయనున్నారు. మనదేశంలోనే కాకుండా మాల్దీవులు, సౌది అరేబియా, దుబాయ్, ఉజ్బెకిస్థాన్ దేశాల్లో విద్య, పరిశోధన, విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం వంటి రంగాల్లో అందించిన సేవలకు ఈ పురస్కారం అందజేస్తారు. వేమయ్య రాయలసీమ విశ్వవిద్యాలయంలోని ఆంగ్ల విభాగం పరిశోధక విద్యార్థికాగా గుంటూరులోని ఓ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు.

ఆర్టీసీ డీఎం బాధ్యతల స్వీకారం

సత్తెనపల్లి : స్థానిక ఆర్టీసీ డిపో నూతన డీఎంగా ఎ.నాగమణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న డీఎం విజయ్‌కుమార్ పదోన్నతిపై కడప జోన్‌కు బదిలీ అవ్వడంతో ఆయన స్థానంలో ఇన్‌ఛార్జ్ డీఎంగా ఆమెను ఉన్నతాధికారులు నియమించారు. గుంటూరు డీపీటీవో కార్యాలయం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. సమిష్టి కృషితో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించి డిపోను ఆదర్శంగా నిలుపుతామన్నారు. ఈసందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు, డిపో ఉద్యోగులు ఆమెను సత్కరించారు.

తప్పులు లేకుండా పనిచేయండి

గురజాల: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రీసర్వేలో సామాన్య రైతులకు న్యాయం జరగాలంటే వీఆర్వో నుంచి తహసీల్దార్ వరకు ఎలాంటి తప్పులు చేయకుండా పనిచేయాలని ఆర్డీవో మురళీకృష్ణ అన్నారు. గురజాల ఆర్డీవో కార్యాలయంలో 9 మండలాల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బందికి శుక్రవారం జరిగిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడారు.

అమరావతి: కేకు కోస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జూలకంటి

చిన్నారులకు దుప్పట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నా

పిడుగురాళ్ల: సంబరాలు చేసుకుంటున్న కూటమి నాయకులు

రాష్ట్రాభివృద్ధికి లోకేశ్ కృషి

✤ జన్మదిన వేడుకల్లో నేతలు

పిడుగురాళ్ల: తెదేపా నేతల ఆనందం

న్యూస్‌టుడే, బృందం: సత్తెనపల్లి, పెదకూరపాడు, గురజాల, మాచర్ల నియోజకవర్గాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కేకులు కోసి పంచిపెట్టారు. వృద్ధులకు దుప్పట్లు, విద్యా సామగ్రి పంపిణీ చేశారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. రోగులకు పండ్లు అందజేశారు. పలుచోట్ల రక్తదానం చేశారు. ✤ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ ... ధ్యానబుద్ధ ప్రాజెక్టు వద్ద కేక్ కోశారు. రాష్ట్రానికి పెట్టుబడుల లక్ష్యంగా ఐటీ మంత్రి దావోస్ పర్యటన రాష్ట్ర భవిష్యత్తుకు మైలురాయన్నారు. ✤ సత్తెనపల్లిలో పార్టీ నియోజకవర్గ నాయకుడు మన్నెం శివనాగమల్లేశ్వరరావు(మల్లి) ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సత్తెనపల్లి మండలం నందిగామలోని రామాలయం వద్ద తెదేపా శ్రేణులు వేడుకలు నిర్వహించారు. ✤ పిడుగురాళ్లలోని సాయివృద్ధాశ్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ తురక వీరస్వామి తదితరులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ✤ మాచర్లలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ 6 నెలల్లో పూర్తి చేసిన ఇళ్లను 1056 మంది లబ్ధిదారులకు అందించి గృహప్రవేశాలు చేయిస్తామని హామీ ఇచ్చారు. ... పశుపోషణ, వాటి భద్రతకు ... పథకాలను సద్వినియోగం చేసుకొని ఎదగాలని బ్రహ్మారెడ్డి సూచించారు. ✤ సత్తెనపల్లి పట్టణంలోని రఘురామ్‌నగర్‌లోని ప్రజావేదిక, పరివర్తన ఆశ్రమ పాఠశాల, మొల్లమాంబ వృద్ధాశ్రమంలో జరిగిన లోకేశ్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కన్నా పాల్గొన్నారు. లోకేశ్ రాష్ట్రం కోసం అహరిశ్నలు కృషి చేస్తున్నారన్నారు. విద్యారంగంలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు.

సత్తెనపల్లి: మహిళలకు చీరల పంపిణీ..

అనుచిత పోస్టులపై కేసులు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమంలో మాజీ సీఎం, సీఎం, ఐటీ మంత్రిపై అనుచిత పోస్టులు చేసిన వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైలు ... శుక్రవారం తెలిపారు. ... సామాజిక వర్గాన్ని, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు విషయంలో అనుచిత వ్యాఖ్యలు చేశారు. ... పోస్టులు పెట్టడంపై తెదేపా నేత కొండవీటి ప్రసాదరావు, సరిపూడి గోపి, సరిపూడి శివకృష్ణ ఫిర్యాదు చేశారు. ... శుక్రవారం కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

నేడు పిన్నెల్లికి మందకృష్ణ మాదిగ

మాచవరం: ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ శనివారం పిన్నెల్లి రానున్నారు. మందా సాల్మన్ మృతిచెందిన నేపథ్యంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి వ్యక్తం చేయనున్నట్లు స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకుడు రమేష్ తెలిపారు.

మురహరిరావు సేవలు స్ఫూర్తిదాయకం

రెంటపాళ్ల(సత్తెనపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే : రెంటపాళ్లలోని విద్యాదాత మన్నవ మురహరిరావు వర్ధంతి కార్యక్రమం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం జరిగింది. సొంత సొమ్ము వెచ్చించి గ్రామంలోనే పాఠశాల ప్రారంభించి గ్రామీణ విద్యార్థులకు విద్య అందించిన మురహరిరావు స్ఫూర్తి నేటితరానికి ఆదర్శమని యార్డు మాజీ ఛైర్మన్ మన్నవ శ్రీనివాసరావు అన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేసిన మానవతా మూర్తి మురహరిరావు అని కొనియాడారు. ముందుగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు సుమారు రూ.75 వేల వ్యయంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎనిమిది సీసీ కెమెరాలు, ఇన్వర్టర్‌ను ప్రారంభించారు. హెచ్ఎం బసవరాజు, చెన్నమల్లు మోహన్‌బాబు, లక్ష్మీప్రసన్న, సుశీల, కిలారు మల్లికార్జునరావు, మానుకొండ నాగయ్య, ఏకుల రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీకెమెరాల ప్రారంభంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

రసవత్తరంగా కుస్తీ జట్ల ఎంపిక పోటీలు

అచ్చంపేట, న్యూస్‌టుడే: జిల్లా అమెచ్యూర్ కుస్తీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో వివిధ వయసుల పురుషులు, మహిళల జిల్లా జట్ల ఎంపిక పోటీలు రసవత్తరంగా సాగాయి. ఆయా విభాగాల్లో ఎంపికైన వారి వివరాలను అసోసియేషన్ కార్యదర్శి జి.భూషణం వివరించారు. అండర్-15 బాలుర విభాగంలో కె.జాన్‌వెస్లీ, ఆర్.చక్రి, పి.నాగచైతన్య, గోపీప్రతాప్‌రెడ్డి, గుణశేఖర్, యశ్వంత్, మోజెస్‌రత్నసందేష్, దేవకుమార్, టి.సుమంత్, ప్రణీత్. ✤ బాలికల విభాగంలో అనూష, హేమ, సంజన, శ్రీరమ్య, పూజిత, స్వాతి, ధరణి, మేఘన. అండర్-17బాలుర విభాగంలో నాగచైతన్య, గోపీప్రతాప్‌రెడ్డి, గోపయ్య, ప్రసన్నకుమార్, శరత్‌కుమార్, డేనియల్‌రాజ్, మాజస్ కుమార్, అంజినాయక్ ఓబేదు, పృథ్వీ, ఎర్రబాబు, నరసింహానాయక్, శ్రీనాద్‌కుమార్, నాగచరణ్. ✤ బాలికల విభాగంలో దీవెన. మనస్విని, ఐశ్వర్య, కాత్యాయని, చందు, అనూష. ✤ అండర్-20బాలుర విభాగంలో గోపయ్య, శరత్‌కుమార్, ఈశ్వర్ లక్ష్మీరాం, వెంకటేశ్వర్లు, పృథ్వీ, గోపి చంద్, ఎంపికయ్యారు. వీరంతా ఫిబ్రవరి 5,6,7,8 తేదీల్లో చిత్తూరులో జరిగే రాష్ట్ర స్థాయి కుస్తీపోటీల్లో పాల్గొంటారన్నారు.

పరీక్షల భయాన్ని తొలగించేందుకు పరీక్షా పే చర్చ

రామకృష్ణాపురం(సత్తెనపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే : పరీక్షలపై విద్యార్థుల్లో కలిగే మానసిక ఆందోళన, భయాన్ని తొలగించేందుకు పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కేవీ ప్రిన్సిపల్ జగదీష్‌కుమార్ గుప్తా అన్నారు. పరీక్షా పే చర్చ-2026 పురస్కరించుకొని సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురంలోని పీఎంశ్రీ కేంద్రియ విద్యాలయలో క్విజ్ పోటీలు గురువారం జరిగాయి. వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 100 విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. ప్రతిభావంతులకు ప్రశంసాపత్రాలను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అందజేశారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

క్వారీయింగ్ చేస్తే చర్యలు

అమరావతి, న్యూస్‌టుడే : రాజధాని అమరావతి రెండో విడత భూ సమీకరణ గ్రామాల్లో అక్రమ క్వారీయింగ్ చేపడితే చర్యలు తీసుకుంటామని సీఆర్డీఏ విభాగం డైరెక్టర్ చన్నకేశవరావు తెలిపారు. యండ్రాయి, కర్లపూడి గ్రామాలలో అక్రమ క్వారీయింగ్ జరుగుతోందని సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుకు ఫిర్యాదులు రావడంతో ఆర్డీవో రమణకాంత్‌రెడ్డితో కలసి గ్రామాల్లో పర్యటించారు. భూ సమీకరణకు తీసుకునే భూములు నిబంధనలకు లోబడే ఉండాలని తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లలిత, రాజగోపాల్,

హత్యాయత్నం కేసు నమోదు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: కోడికత్తితో ప్రియురాలి ముక్కు కోసిన ఘటనపై శుక్రవారం పట్టణ పోలీసుస్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివనాగరాజు తెలిపారు. లెనిన్‌నగర్‌కు చెందిన చేకూరి మరియమ్మ తొమ్మిదేళ్ల నుంచి భర్తకు దూరంగా ఉంటోంది. మూడేళ్ల నుంచి కంపా వెంకట్రావుతో ఆమె సహజీవనం చేస్తున్నారు. గురువారం సోదరుడు నగేష్‌తో కలిసి వెంకట్రావు మరియమ్మ నిద్రపోతుండగా కత్తితో ముక్కు కోశారు. బాధితురాలు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.శివనాగరాజు చెప్పారు.

మూగజీవాల నేస్తం వెంకయ్య మృతి

ముప్పాళ్ల, న్యూస్‌టుడే : మూగ జీవాల నేస్తంగా పేరొందిన విశ్రాంత పశువైద్యాధికారి డాక్టర్ కొంజేటి వెంకటేశ్వరరావు అలియాస్ డాక్టర్ వెంకయ్య(96) శుక్రవారం చాగంటివారిపాలెం గ్రామంలోని నివాసంలో మృతి చెందారు. వృద్ధాప్యంతో కొంతకాలంగా ఆయన ఇబ్బంది పడుతున్నారు. వెంకటేశ్వరరావు పశువైద్యాధికారిగా ప్రకాశం, ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో సేవలందించారు. ఉద్యోగ విరమణ తర్వాత కూడా సేవలు కొనసాగించారు. మూగ జీవాలకు అనారోగ్య సమస్యలున్నాయని చెబితే ఎంతదూరమైనా కాలినడకన వెళ్లి రుపాయి తీసుకోకుండా వైద్యచికిత్స అందించేవారని పాడిపోషకులు, రైతులు తెలిపారు. ఆయన కుమారుడు జగన్నాధరావు(సాయి) ముప్పాళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. డాక్టర్ వెంకటేశ్వరరావు పార్థివదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు.

28 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

బెల్లంకొండ, న్యూస్‌టుడే: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక గ్రామాల్లో కార్డన్‌సెర్చ్ చేస్తున్నట్లు సత్తెనపల్లి డీఎస్పీ ఎం.హనుమంతరావు పేర్కొన్నారు. శుక్రవారం బెల్లంకొండ మండలం మన్నెసుల్తాన్‌పాలెంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. పత్రాలులేని 28 ద్విచక్ర వాహనాలు, నాలుగు బరిసెలు, నాలుగు గొడ్డళ్లు, 8 వేటకొడవళ్లు, జంతువులను వేటాడేందుకు ఏర్పాటు చేసే తీగెలు స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. సోదాల్లో సీఐలు సురేష్, శ్రీనివాసరావు, బెల్లంకొండ ఎస్సై గోపి, ప్రవీణ్, ఇతర మండలాల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

చోరీల నివారణపై అవగాహన

దాచేపల్లి, న్యూస్‌టుడే: ఇటీవల ఇళ్లల్లో జరుగుతున్న దొంగతనాలను దృష్టిలో ఉంచుకుని ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు దాచేపల్లి పట్టణంలోని పలు విధుల్లో సీఐ పి.భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి వేళల్లో ఇళ్ల తలుపులు వేసుకోవడం, అపరిచితులపై నిఘా ఉంచడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై ఖాసింవలి, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నివాళి

మాచర్ల పట్టణం న్యూస్‌టుడే: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషదాయకమని ఏపీవో టి.నాగశ్రీనివాస్ అన్నారు. నేతాజీ జయంతి సందర్భంగా శుక్రవారం నివాళి అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చని నమ్మి ఆచరణలో పెట్టిన యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఈ మరియదాసు, సీవో లక్ష్మీ, టీఏ గోవిందు, తేజ, ఎలీసమ్మ, అమర్ తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్‌లో 'సీఆర్' జట్టు విజేత

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: గెలుపోటములతో సంబంధం లేకుండా విద్యార్థులు క్రీడా స్ఫూర్తి చాటాలని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. చౌడవరంలోని ఆ కళాశాలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర కళాశాలల సాఫ్ట్ బాల్ (మెన్) టోర్నమెంట్ శనివారం ముగిసింది. పోటీల్లో చిలకలూరిపేటకు చెందిన సీఆర్ డిగ్రీ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. పిడుగురాళ్లకు చెందిన కేహెచ్‌అండ్ ఎల్ఎస్ స్కాలర్స్ డిగ్రీ కళాశాల జట్టు రెండో స్థానంలో నిలిచింది.

కొందరికే నోటీసులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: గుత్తికొండలోని ప్రధానరోడ్డు పక్కన చిరువ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్న కొంతమందికే అధికారులు నోటీసులు ఇచ్చారని, అందరికీ ఇవ్వాలంటూ కొందరు శుక్రవారం ఆర్డీవో మురళీకృష్ణ, తహసీల్దారు మధుబాబుకు, పంచాయతీ కార్యదర్శి రవితేజకు వినతిపత్రాలు అందజేశారు. 150మంది వ్యాపారులు ఉంటే కేవలం 39మందికే నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : రాష్ట్ర విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని సాయికృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కేకు కోసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. నిరుపేదలకు ఉచిత వైద్య సేవలందించడం అభినందనీయమన్నారు. 350 మందికి వ్యాధి నిర్ధారణ పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందజేశారు. 40 మంది రక్తదానంచేసి లోకేశ్‌పై అభిమానం చాటారు. శిబిరంలో ఆసుపత్రి బాధ్యులు, వైద్య దంపతులు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ సేవలందించారు. కూటమి పార్టీల నాయకలు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని వృద్ధుడు..

అమరావతి, న్యూస్‌టుడే : ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అమరావతి క్రోసూరు రహదారిలో ధరణికోట శివారు వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. ధరణికోటకు చెందిన షేక్ హుస్సేన్(60) పొలంలో వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా అమరావతి వైపు నుంచి వెళుతున్న అత్తలూరుకు చెందిన వేల్పూరి కోటేశ్వరరావు ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో హుస్సేన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అమరావతి సామాజిక వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

అనుమానాస్పదంగా ఒకరు..

దుర్గి, న్యూస్‌టుడే: దుర్గి గ్రామానికి చెందిన కె.చినగోవిందసూరి వాంతులు చేసుకోవడంతో ఆసుపత్రికి తరలించారు. మార్గ మధ్యలో అతను మృతి చెందాడు. ఒంటిపై గాయాలు ఉండటంతో తమ సమీప బంధువులతో తన తండ్రికి గొడవలు ఉన్నాయని, వారే గాయపరిచి ఉంటారని కుమార్తె అనుమానం వ్యక్తం చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో శవపంచనామాకు తరలించినట్లు ఎస్సై సుధీర్‌కుమార్ చెప్పారు.

నగలు, నగదు అపహరణ

మాచవరం, న్యూస్‌టుడే : మండలంలోని వేమవరంలో శుక్రవారం చోరీ జరిగింది. గ్రామానికి చెందిన గుర్రం గురవారెడ్డి వేరే ఊరికి వెళ్లగా, ఆయన భార్య పొలం పనులకు వెళ్లింది. బీరువాలో ఉన్న సుమారు ఎనిమిది సవర్ల బంగారం, రూ.2లక్షల నగదు ఎత్తుకెళ్లారు. గుర్తించిన బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రహదారులకు మహర్దశ..!

✤ వ్యాపారులకు నోటీసులు ✤ వేగంగా ఆక్రమణల తొలగింపు

మాచర్ల, కారంపూడి, న్యూస్‌టుడే: జాతీయ రహదారులు ఉన్న పట్టణాల్లో అంతర్గత రహదారులు నిర్మించేందుకు కేంద్రం రూ. 34 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో మాచర్ల, రెంటచింతల, గురజాల పట్టణాల్లో జాతీయ రహదారులను అనుసంధానిస్తూ నిర్మించనున్నారు. ఈ క్రమంలో మాచర్లలో 2.75 కిలోమీటర్లు, రెంటచింతలలో 1.50 కిలోమీటర్లు, గురజాలలో 2.50 కిలోమీటర్ల మేర ప్రధాన రహదారి, 10 అడుగుల మేర సిమెంట్ రాళ్లతో రోడ్లు నిర్మిస్తారు. వీటిని ఆయా మున్సిపాలిటీలు, పంచాయతీలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించనున్నారు. మాచర్లలో ప్రస్తుతం రహదారి నిర్మాణ పనులు ప్రారంభించారు.

దుకాణాలు తొలగిస్తే ఎలా?

మాచర్లలో రహదారికి ఇరువైపులా వ్యాపారులు ఆక్రమించుకుని రేకుల షెడ్లు ఏర్పాటు చేసుకొన్నారు. వీరికి మున్సిపల్ అధికారులు ఇటీవల నోటీసులు ఇచ్చారు. దీంతో రింగు రోడ్డు సెంటర్ నుంచి గుంటూరు రోడ్డు వరకు ఉన్న రహదారి ఆక్రమణలను యంత్రాల ద్వారా తొలగిస్తున్నారు. ఎక్కువ మొత్తంలో పార్కు సెంటర్లో రహదారిపై దుకాణాలు, తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు చేస్తున్న వారు ప్రత్యామ్నాయం చూపాలని అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. రహదారి నిర్మాణం పేరుతో దుకాణాలు తొలగిస్తే తామెలా జీవించాలని ప్రశ్నిస్తున్నారు. పట్టణంలో పెరిగిన ట్రాఫిక్‌కు ఆక్రమణలు ప్రధాన కారణమని, వ్యాపారులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు కోరారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

ఆర్యవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం
నేడు,రేపు ఆర్యవైశ్య అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, ఆర్యవైశ్య అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (24 జనవరి 2026 శనివారం), రేపు (25 జనవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు **9154918858, 8008621414** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా మరియు యాప్ ద్వారా కూడ రిజిస్ట్రేషన్ చేయదలచిన అవివాహితుల బయోడేటా, ఫొటోలు పైన తెలియచేసిన వాట్సాప్ ఫోన్ నంబర్లకు పంపవచ్చు.

27న భారీ ఉద్యోగ మేళా

విజయనగరం మయూరికూడలి, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈనెల 27న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి వహీదా తెలిపారు. విజయనగరంలోని మహారాజా కళాశాల(అటానమస్)లో ఆరోజు ఉదయం 10 గంటల నుంచి ఎంపికలు జరుగుతాయన్నారు. నాలుగు ప్రముఖ సంస్థలు సుమారు 595 ఖాళీలను భర్తీ చేయనున్నాయన్నారు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన 18- 30 ఏళ్ల మధ్య వారు అర్హులన్నారు. www.employment.ap.gov.in లేదా www.ncs.gov.inలో వివరాలు నమోదు చేసుకోవాలని, బయోడేటా, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో నేరుగా హాజరుకావాలన్నారు.

పచ్చని కుటుంబంపై నిప్పుల కుంపటి

ఒకే కుటుంబంలో ముగ్గురి దుర్మరణం
మరో బాలిక పరిస్థితి విషమం

జియ్యమ్మవలస, పార్వతీపురం, న్యూస్‌టుడే

పండంటి కుటుంబం.. రత్నాల్లాంటి నలుగురు బిడ్డలు..
వారే లోకంగా బతుకుతున్న అన్యోన్యమైన దంపతులు..
అపురూపంగా సాగుతున్న వారి జీవితంపై విష వాయువు చిమ్మింది..
ప్రేమానురాగాలు పంచిన తల్లిదండ్రులను శాశ్వతంగా దూరం చేసింది..
ముద్దుముద్దు మాటలు పలికే తమ్ముడి ఉసురు తీసింది..
ముగ్గురు ఆడపిల్లలకు కన్నప్రేమను దూరం చేసి..
అనాథలుగా మిగిల్చింది. రెక్కల కష్టంపై కట్టుకున్న
కలల గూడును మూణ్నాళ్లకే మోడు వార్చింది..

సత్యవతితో మోస్య(నల్ల కళ్లద్దాలు), ఆయేషా (కళ్లద్దాలు పెట్టుకున్న చిన్నారి), మరోఇద్దరు పాపలు

ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృత్యువాత పడిన విషాద ఘటన జియ్యమ్మవలస మండలంలో చోటుచేసుకుంది. డీఎస్పీ రాంబాబు వివరాల మేరకు.. వనజ గ్రామానికి చెందిన మీనక మధు(35) భవన నిర్మాణ కార్మికుడు. అతనికి బొమ్మిక గ్రామానికి చెందిన సత్యవతి(30)తో 16 ఏళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ముగ్గురు ఆడపిల్లలు. ఒక కుమారుడున్నారు. గురువారం సాయంత్రం వరకు భార్యాభర్తలిద్దరూ కలిసి ఇంటి పెరటిలో కంచె వేసుకున్నారు. రాత్రి 10 గంటల వరకు గ్రామంలోని బంధువులు, తోడ బుట్టిన వారితో గడిపారు. ఆపై వెచ్చదనం కోసం ఇంట్లో ఓ మూలన నిప్పుల కుంపటి పెట్టి, పడుకున్నారు. రోజూ తెల్లవారుజామునే లేచి పనులకు ఉపక్రమించేవారు శుక్రవారం పొద్దెక్కినా ఇంటి నుంచి బయటకు రాకపోయేసరికి మధు సోదరుడు ఫోన్ చేశాడు. రింగ్ అవుతున్నా స్పందన రాలేదు. దీంతో ఏమయ్యిందోనన్న అనుమానంతో తలుపులు పగలగొట్టి లోపల చూడగా.. రెండు మంచాలపై ఉన్న దంపతులు, ఇద్దరు పిల్లలు కదలిక లేకుండా కనిపించారు. అసలు ఏమైందో తెలియని పరిస్థితిలో బంధువులు, స్థానికులు నలుగురినీ చినమేరంగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కార్బన్ మోనాక్సైడ్ వెలువడి..

మరణానికి గల కారణాలు తొలుత అంతుపట్టలేదు. ఇంట్లో నిప్పుల కుంపటి పెట్టి వదిలేయడం, కిటికీలు, తలుపులు అన్నీ మూసేయడంతో కార్బన్ మోనాక్సైడ్ వెలువడిందని, నిద్రమత్తులో నలుగురూ పీల్చడంతో మరణించినట్లు డీఎస్పీ రాంబాబు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఇంట్లో అనుమానించదగ్గ ఆధారాలేవీ లభించలేదని చెప్పారు. మంచాలకు సమీపంలో కుంపటి ఉందని, తలుపులు తెరిచేసరికి దట్టమైన పొగ వచ్చిందని బంధువులు చెబుతున్నారన్నారు. కుటుంబంలో ఎలాంటి గొడవలు, ఆర్థిక సమస్యలు లేవని, ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

మధు (పాతచిత్రం)

అప్పటికే మృత్యువాత..

మధు, సత్యవతి దంపతులతో పాటు కుమారుడు మోస్య(4) అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుమార్తె ఆయేషా ఊపిరి అందుకోవడం ఇబ్బందిగా మారడంతో విశాఖ కేజీహెచ్‌కు పంపారు. ఎస్పీ మాధవరెడ్డి, డీఎస్పీ రాంబాబు, సీఐ తిరుపతిరావు, ఎస్సైలు అనీష్, ప్రశాంత్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగదీశ్వరి ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు. దహన ఖర్చుల నిమిత్తం రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. బాధితులకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆమె సూచనల మేరకు వైద్యులు చినమేరంగి ఆసుపత్రిలోనే శవపరీక్షలు పూర్తి చేశారు.

రెక్కలకష్టంతో ఇల్లు కట్టుకుని..

మధు, సత్యవతి తమ రెక్కల కష్టంతోనే గడుపుతున్నారు. అందరితో కలివిడిగా ఉండేవారు. 2023లో సొంత ఇంటి నిర్మాణం ప్రారంభించి, ఇటుక. . ఇటుక పేర్చుకుంటూ గూడు కట్టుకున్నారు. చేతిలో పనైనా మెల్లగా సామగ్రి కొనుగోలు చేసి.. నిర్మించుకున్నారు. వచ్చే కూలి మొత్తంతోనే పిల్లల్ని చదివిస్తున్నారు.

చినమేరంగి ఆసుపత్రిలో ఆయేషా

అనాథలైన ముగ్గురు ఆడపిల్లలు

ఒకే కుటుంబంలోని ముగ్గురు మృత్యువాత పడటంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. కన్నవారు, ముద్దుగా చూసుకుంటున్న తమ్ముడు ఒకేసారి దూరం కావడంతో మాధురి, మోక్ష కన్నీరుమున్నీరయ్యారు. చెల్లి అయేషా ఊపిరి అందక పడుతున్న ఇబ్బంది చూసి విలపిస్తున్నారు. ఊహించని ఘటనతో ముగ్గురు ఆడపిల్లలు అనాథలుగా మారారు.

విద్యా ప్రదాయిని.. వాగ్దేవి

వసంత పంచమి సందర్భంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ఆలయాల్లో సరస్వతీ దేవికి పూజలు నిర్వహించారు. బాలలకు అమ్మ సన్నిధిలో అక్షరాభ్యాసాలు చేయించారు. సాలూరు పట్టణంలోని కామాక్షి, సంతోషి మాత ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతోషిమాతను సరస్వతీదేవిగా అలంకరించారు. – న్యూస్‌టుడే, సాలూరు

ఘనంగా మంత్రి లోకేశ్ పుట్టిన రోజు వేడుక

కేకు కోస్తున్న తెదేపా అరకు పార్లమెంటరీ అధ్యక్షురాలు తేజోవతి

పార్వతీపురం గ్రామీణం/పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని పారిశ్రామిక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారని ఆ పార్టీ అరకు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షురాలు తేజోవతి అన్నారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం పార్వతీపురంలోని పార్టీ కార్యాలయంలో కేకు కోశారు. కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. అనంతరం పలువురు పేదలు, జిల్లా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ జీవీ.నాయుడు, ఏఎంసీ ఛైర్‌పర్సన్ గౌరి, పురపాలిక మాజీ ఉప ఛైర్మన్ జయబాబు, కౌన్సిలర్లు టీవీ.రమణ, నారాయణరావు, నాయకులు సీతారాం, భానుప్రసాద్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రామా.. డ్రామా!!

పదేళ్లుగా ప్రతిపాదనకే పరిమితం

ఈనాడు, పార్వతీపురం మన్యం

రోడ్డు ప్రమాదాల్లో బాధితుల ప్రాణాలు నిలబెట్టడానికి తొలి గంటలో(గోల్డెన్ అవర్) అందించే అత్యవసర వైద్యమే కీలకం. ఈ లక్ష్యంతో ఉమ్మడి జిల్లా పరిధిలో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుకు గతంలో చర్యలు తీసుకున్నారు. అయితే పదేళ్లుగా ప్రతిపాదనలకే పరిమితమవుతోంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం మరో అయిదు నెలల్లో ప్రారంభమైన తర్వాత వీఐపీల తాకిడి సహా.. వాహన రాకపోకలు పెరుగుతాయి. ఈ ఏడాది చివరి నాటికి విశాఖ- రాయపూర్ హరిత రహదారి కూడా ప్రారంభమవుతుంది. దీంతో ప్రయాణికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

విశాఖకే ఎక్కువ..

చాలామంది క్షతగాత్రులను నేరుగా విశాఖ కేజీహెచ్, విజయనగరం మహారాజా ఆసుపత్రులకు తరలిస్తున్నారు. అటు సుమారు 50 కి.మీ.. ఇటు 25 కి.మీ. దూరం కావడంతో దారిలోనే కొందరు ఊపిరి వదిలేస్తున్నారు. గత నాలుగేళ్లలో ఎన్‌హెచ్-16పై జరిగిన 357 రోడ్డు ప్రమాదాల్లో 142 మంది మృతి చెందారు.

ఏర్పాటైతే మేలు..

ట్రామా కేర్ సెంటర్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది. భవన నిర్మాణానికి నిధులు, పరికరాలు సమకూరుస్తుంది. తక్షణ సాయం అందించేందుకు ఎముకల వైద్య నిపుణులు, న్యూరాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్, మత్తు మందు వైద్య నిపుణుడు, ఎంబీబీఎస్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఉంటారు. వీరి నియామకాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సి ఉంటుంది. ఆయా చర్యలు కానరావడం లేదు. భోగాపురంలో ఏర్పాటుకు పదేళ్ల నుంచి స్థల పరిశీలనతో సరిపెట్టేస్తున్నారు. రామభద్రపురంలోనూ సేవలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నా.. కదలిక లేదు.

ఆ ఊసేదీ..

భోగాపురం వద్ద అత్యాధునిక వైద్య సదుపాయాలతో కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని భావించారు. దీంతో మన్యం, విశాఖ, విజయనగరం జిల్లాల పరిధిలో జరుగుతున్న ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు సకాలంలో చికిత్స అందుతుంది. లింగాలవలస, సవరవిల్లి, పోలిపల్లి, పేరాపురం తదితర ప్రాంతాల మీదుగా ఎన్‌హెచ్- 16 వెళ్తోంది. ఈ మార్గం సుమారు 32 కి.మీ. పొడవుంది. ఏటా సుమారు వంద మందికి పైగా మృత్యువాతపడుతున్నారు. విశాఖ- రాయగడ మార్గంలో బొండపల్లి, గజపతినగరం, బొబ్బిలి, సీతానగరం, సాలూరు మండలాల్లో ఒక్కోసారి ఘోర ప్రమాదాలు జరుగుతున్నా సకాలంలో వైద్యం అందడం లేదు. జిల్లా ఆసుపత్రులు లేదా కేజీహెచ్‌కు రిఫర్ చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో జాతీయ రహదారులు ఇలా..

పరిధి	పేరు	దూరం(కి.మీ)
రాజాపులోవ - కందివలసగెడ్డ	ఎన్‌హెచ్-16	32
పెందుర్తి - బొడ్డవర	516బి	42
బొడ్డవర - విజయనగరం	516ఈ	32
కొత్తవలస - పాచిపెంట	గ్రీన్ ఫీల్డ్	75

ప్రాణం నిలిపారు.. ఆనందం నింపారు

పండంటి మగ బిడ్డ పుట్టగానే ఆ తల్లి సంతోషించింది.. ఎత్తుకుని మురిసిపోయింది.. అంతలోనే బరువు తక్కువ ఉన్నాడని తెలుసుకుని కుమిలిపోయింది.. ఆమెకు ధైర్యం చెప్పి.. అత్యాధునిక వైద్యం అందించి కొన్ని రోజుల్లోనే ఆరోగ్యంగా ఉన్న శిశువును అందించారు పార్వతీపురంలోని నవజాత శిశు కేంద్రం వైద్య నిపుణులు. ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతం అలమండ సమీపంలోని సీదివలస గ్రామానికి చెందిన గర్భిణి భవానీకి నొప్పులు రావడంతో గతేడాది నవంబరు 5న జిల్లా ఆసుపత్రిలో చేరింది. నెలలు నిండకుండానే మగ శిశువుకు జన్మనిచ్చింది. కేవలం 780 గ్రాముల బరువు ఉండటంతో నవజాత శిశు కేంద్రంలో చేర్పించారు. వైద్య నిపుణులు గణేష్ చైతన్య, రాజీవ్ పర్యవేక్షణలో వైద్యం అందించారు. వారి ప్రయత్నం ఫలించి శిశువు 1.740 కిలోలకు చేరింది. పూర్తిగా కోలుకోవడంతో శుక్రవారం డిశ్చార్జి చేశారు. ఆసుపత్రి పర్యవేక్షకురాలు నాగశివజ్యోతి, ఆర్‌ఎంవో శ్యామల వైద్యులను అభినందించారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

తల్లీబిడ్డతో సూపరింటెండెంటు నాగ శివజ్యోతి, వైద్యులు

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

సమస్యలు వింటున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి

భామిని, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ప్రభాకరరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం భామినిలో జరిగిన పీజీఆర్‌ఎస్‌లో పాల్గొన్నారు. ● కొండలోయ గెడ్డ జలాశయం పనులు పూర్తి చేస్తే సుమారు 1,200 ఎకరాలకు సాగు నీరు అందుతుందని, స్థానికంగా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని తెదేపా నాయకులు వినతిపత్రం అందజేశారు. ● దివ్యాంగుడినని, డిగ్రీ పూర్తి చేసినప్పటికీ ఉపాధి లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నానని దిమ్మిడిజోల గ్రామానికి చెందిన ఎన్.గోపాలకృష్ణ విన్నవించారు. ● ఇలా 147 మంది తమ కష్టాలపై అర్జీలిచ్చారు. ఇందులో 100కి పైగా భూ సమస్యలవే ఉన్నాయి.

గ్రామస్థాయిలోనే..

అనంతరం జరిగిన మండల స్థాయి అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రజలు తిరిగే పని లేకుండా ప్రత్యేకాధికారులు గ్రామాల్లోనే పీజీఆర్‌ఎస్ నిర్వహించాలని స్పష్టం చేశారు. దరఖాస్తులను పంచాయతీ కార్యాలయంలోనే ఆన్‌లైన్ ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఎంపీడీవో ఎస్.వసంతకుమారి తదితరులున్నారు.

అమృతమూర్తికి శ్రద్ధాంజలి



జననం 1-11-1956 మరణం 14-1-2026

కీ॥శే॥ అల్లు శివున్నాయుడు గారు

Retd. Social Welfare Dept., ఉడా కాలనీ,
Ph: 9885271080

మంచికి మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి కుటుంబ శ్రేయస్సుకై అహర్నిశలు శ్రమించి మమ్మలను ఉన్నతులుగా తీర్చిదిద్దిన మీరు మా నుండి భౌతికంగా దూరమైననూ మీ మధుర స్మృతులు మా మదిలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... భార్య: అల్లు భారతి

కుమారులు - కోడళ్లు - మనుమలు/మనుమరాలు
పార్థసారధి - మాధురి - కోవిద్‌సాయి, ధునిత్‌సాయి
రామమోహన్ - సంధ్యారాణి - చరిత

అన్నయ్య - వదిన
అల్లు అప్పలనాయుడు (లేటు) - అప్పలనరసమ్మ
బావ - చెల్లి
ఏగిరెడ్డి సంగంనాయుడు - సావిత్రమ్మ
బావమరిది - చెల్లి
గుల్ల విద్యాసాగర్ - శ్రీదేవి
అత్తయ్య: సూరమ్మ
తోటి అల్లుళ్లు: చుక్క శివప్రసాదరావు (లేటు) - వాణి
బోను శివున్నాయుడు (లేటు) - వాగ్దేవి

పెద్దకర్మ: తే: 24-1-2026దిన అనగా శనివారం మా స్వగృహం యందు జరుపబడును.

పేదల ఇళ్లా.. చెదల గూళ్లా

ఈ చిత్రాలు చూశారా.. చెదలు పట్టి శిథిలావస్థకు చేరిన నిర్మాణాల్లా కనిపిస్తున్నాయి కదూ.. సాలూరు పట్టణ పరిధిలోని గుమడాం రెవెన్యూలో ఉన్న టిడ్కో గృహ సముదాయాల దుస్థితి ఇది. 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వం 1054 మందికి 300 చదరపు అడుగుల స్థలంలో ఇళ్లు మంజూరు చేసింది. 2024 ఫిబ్రవరిలో లబ్ధిదారులకు తాళాలు అందించారు. రోడ్లు, కాలువలు, తాగునీటి సదుపాయం లేకపోవడంతో అక్కడికి వెళ్లేందుకు ఎవరూ సాహసించలేదు. రెండేళ్లుగా ఖాళీగా ఉండడంతో పలుచోట్ల ఇలా చెదలు పట్టాయి. ద్వారాలు, తలుపులు, కిటికీలు దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాల్లో టైల్స్ విరిగిపోయాయి. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని టిడ్కో డీఈ శశిధర్ తెలిపారు.

– న్యూస్‌టుడే, సాలూరు

* ఈ ఆఫర్ సింగిల్ డిజిట్ తరుగు గల ఆభరణములపై వర్తించదు. నిబంధనలు వర్తిస్తాయి.

వైభవ్ జ్యూయలర్స్: విజయనగరం, 83741 27711 | బొబ్బిలి, 08944 254 777 పార్వతీపురం, 08963 222 100 | రాజాం, 96622 88334 | సాలూరు, 80961 22777 శ్రీకాకుళం, 99897 63007 | పలాస, 80961 88777 | మరిన్ని వివరములకు 91774 03000

Manoj Vaibhav Gems 'n' Jewellers Limited
Shop online @ www.vaibhavjewellers.com

VAIBHAV® JEWELLERS
Relationships, By Design

ప్రయాణికుల కళ్లల్లో బుగ్గికొడుతున్నారు..!

న్యూస్‌టుడే- బొబ్బిలి

శంబర జాతర ఈనెల 25, 26, 27 తేదీల్లో జరగనుంది. ఈ ఉత్సవాలకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి లక్షల్లో భక్తులు తరలివస్తారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల వాసులకు బొబ్బిలి- మక్కువ రహదారి కీలకం. వేలాది వాహనాలు వెళ్తాయి. ఇంతటి కీలకమైన రహదారిపై అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. ఏటా పండగ రెండు రోజుల ముందు మరమ్మతులు చేసి వదిలేస్తున్నారు. రూ.లక్షలు ఖర్చుచేస్తున్నా.. మూన్నాళ్ల ముచ్చటగానే మారుతోంది. శాశ్వత పనులు చేపట్టడం లేదు. ఏటా రూ.10 నుంచి రూ.15 లక్షల వరకు ఖర్చుచేస్తున్నా ప్రయోజనం ఉండడం లేదు.

బొబ్బిలి- మక్కువ రహదారిపై గోతులు కప్పేందుకు వేసిన బుగ్గి

గతేడాది రూ.10 లక్షలు ఖర్చు చేసి, క్రషర్(బుగ్గి) వేశారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బొబ్బిలి నుంచి శంబర వెళ్లేవారంతా సీతానగరం మీదుగా మక్కువ, శంబర చేరుకున్నారు. ఈ ఏడాది కూడా అదే బుగ్గిని గుంతల్లో వేసేందుకు పోగులు సిద్ధం చేశారు. దీనివల్ల ధూళి తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని ప్రయాణికులు చెబుతున్నారు. మెటల్, తారుపూత వేస్తే ప్రయోజనం ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. శాశ్వత మరమ్మతులకు రూ.10 లక్షలతో అంచనాలు పంపామని, నిధులు రాలేదని ర.భ.శాఖ ఏఈ అప్పలరాజు తెలిపారు. శంబర జాతర సందర్భంగా రూ.4 లక్షల నిర్వహణ నిధులతో పనులు చేపడుతున్నామన్నారు.

కుటుంబ ఆదాయం పెంచేలా కార్యాచరణ

కలెక్టర్ ప్రభాకరరెడ్డి

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం ఆదాయం పెంచుకోవడానికి కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని మన్యం జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి అన్నారు. సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను కలెక్టర్ నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన 91 మంది తమ సమస్యలపై వినతులు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులతో సమీక్షా సమావేశం జరిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారికి ఒక్కో గ్రామం(హేబిటేషన్) దత్తత ఇవ్వాలన్నారు. దత్తత అధికారులు ఆయా గ్రామాలకు వెళ్లి ప్రతి ఇంటికి ఏమి సహాయం చేయొచ్చో అనేది తెలుసుకుని నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. చేయగలిగేవి చేయాలని, లేనివి ఎంపీడీవోకు ప్రతిపాదించాలని, వారు తమకు పంపుతారన్నారు. తరువాత గ్రామానికి మీరే రిప్రజెంటేటివ్‌గా వ్యవహరించాలన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

'ఈనాడు' పత్రిక చదవాలి

జిల్లాలో ఎలాంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామో తెలియాలంటే పత్రికలు చదవాలని, 'ఈనాడు' చదవాలని, నెట్‌లో అయినా లభిస్తుందని తెలిపారు. జేసీ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డోలీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అంచనాలు తయారు చేసి పంపాలన్నారు. సబ్ కలెక్టర్, పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఏపీవో జి. చిన్నబాబు, డీడీ ఎం. అన్నాదొర తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు 15 మంది ఎంపిక

గరివిడి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో జీవీకే-ఈఎంఆర్ఐ సంస్థ వారు గరివిడి పశువైద్య కళాశాలలో సంచార పశు వైద్య ఉద్యోగాలకు ప్రాంగణ ఎంపికలు శుక్రవారం నిర్వహించారు. జీవీకే సంస్థ ప్రాజెక్టు మేనేజరు డా. బాగా మిశ్రా, పశువైద్య కళాశాల ప్లేస్‌మెంట్ విభాగం అధికారి డా. బి. దీప్తి, కళాశాల అసోసియేట్ డీన్ డా.శ్రీను ఆధ్వర్యంలో విద్యార్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రంలో గన్నవరం, గరివిడి పశువైద్య కళాశాలలు, గరివిడి, రామచంద్రాపురం పశు సంవర్ధక పాలిటెక్నిక్ డిప్లొమా కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ఎనిమిది మంది గ్రాడ్యుయేట్, ఏడుగురు డిప్లొమా విద్యార్థులున్నారు. మొత్తం 15 మందికి ఎంపిక పత్రాలు అందించారు.

పుష్పగుచ్ఛం అందిస్తున్న మంత్రి కొండపల్లి

సీఎంకు అభినందనలు తెలిపిన మంత్రి శ్రీనివాస్

గజపతినగరం, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధికి విదేశాలకు వెళ్లి పెట్టుబడుల సాధనకు పారిశ్రామిక వేత్తలతో చర్చలు జరిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబును శుక్రవారం ఆయన నివాసంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కలిసి అభినందనలు తెలిపారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	155	280	290

బాలిక.. విజయ దీపిక

ఆపదలో ఉంటే.. ● అంగన్‌వాడీ కేంద్రాలు ● ఐసీడీఎస్ కార్యాలయాలు ● చైల్డ్‌లైన్- 1098 ● పోలీసులు- 100/112

★ గతేడాది జరిగిన పదో తరగతి పరీక్షల్లో సాలూరుకు చెందిన పి.తేజశ్విని 592 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మన్యం జిల్లాలో తొలిస్థానంలో నిలిచింది.

★ గిరిజన ప్రాంతానికి చెందిన పత్తిక షాన్వి బీసీసీఐ పరిధిలోని హైదరాబాద్ క్రికెట్ టీమ్‌కు కెప్టెన్ అయ్యింది

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట, అర్బన్, పార్వతీపురం పట్టణం

'అమ్మో ఆడపిల్లా.. పెంచి పెద్దచేసి.. ఓ అయ్య చేతిలో పెట్టేసరికి నా ఆస్తులు తరిగిపోతాయి..' ఒకప్పుడు సమాజంలో వినిపించే మాటలివి. నేడు ఆ పరిస్థితి మారింది.. బాలికలే భవిష్యత్తు పాలకులుగా మారుతున్న తరుణంలో చిట్టి తల్లులపై శ్రద్ధ పెరుగుతోంది.. అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తూ తల్లిదండ్రులిద్దరూ దగ్గరుండి మరీ విజయాలు సాధించేలా తీర్చిదిద్దుతున్నారు.. అయినప్పటికీ అవగాహన లోపంతో కొందరు పక్కదారి పడుతున్నారు.. సంరక్షణ లోపంతో ఈ పరిస్థితి కనిపిస్తోంది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. **నేడు బాలికా దినోత్సవం** సందర్భంగా 'న్యూస్‌టుడే' కథనమిది.

అవకాశాలివీ..

బాలికల రక్షణ, సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు, కార్యక్రమాలను తీసుకొస్తున్నాయి. కిశోర వికాసం, బేటీ బచావో, బేటీ పఢావో, బాల్య వివాహ ముక్తభారత్, సుకన్య సమృద్ధి యోజన, బాలికా సమృద్ధి యోజన.. ఇందులో భాగమే. విద్య కోసం అంగన్‌వాడీ కేంద్రాలు, బాలికల వసతిగృహాలు, కేజీబీవీలు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్యం, సరైన పోషణ, వైద్యం, విద్య, లింగ వివక్ష లేకుండా జీవించడం తదితర హక్కులు దక్కుతున్నాయి. బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, అవమానం, వేధింపులు, లైంగిక దాడుల నుంచి కాపాడేందుకు వీలుగా సంక్షేమ కమిటీ పనిచేస్తోంది. 18 ఏళ్ల లోపు అనాథలు, నిందితులకు అబ్జర్వేషన్ హోమ్‌లు ఆసరాగా నిలుస్తున్నాయి.

13 కేసులు..

● బాలికలపై దాడులు, లైంగికంగా వేధింపులకు గురిచేస్తే పోక్సో చట్టం ప్రతిఘటిస్తోంది. గత ఆరు నెలల్లో 13 మంది నిందితులకు భారీ శిక్షలు విధించారు.

● బాల్య వివాహాలు చేసేవారిపై కేసులు పెడుతున్నారు. రెండేళ్ల వరకు కారాగార శిక్ష, రూ.లక్ష వరకు జరిమానా విధిస్తున్నారు.

● కార్మికులుగా మార్చి, శ్రమను దోపిడీ చేస్తే యజమానులు ఊచలు లెక్కెట్టాల్సిందే.

● అనాథలు, ఆర్థికంగా వెనుకబడిన వారికి బాలసదన్‌లో ఉచితంగా వసతి, భోజనం, విద్య అందిస్తున్నారు.

గతేడాది ఇలా..

బాల్య వివాహాల రద్దు: 28
బాల కార్మికుల గుర్తింపు: 28
తప్పిపోయిన పిల్లలకు రక్షణ: 3
పారిపోయినవారిని కాపాడడం: 68
లైంగిక వేధింపులకు గురైనవారికి అండ: 2
దత్తత: 410

బాలికల సంరక్షణ కమిటీ ఆధ్వర్యంలో..

సంరక్షణ : 412 మంది
తల్లిదండ్రులు/సంరక్షకుల వద్దకు చేరినవారు: 301
శిశుగృహాలకు తరలింపు: 111

ఆత్మరక్షణపై అవగాహన అవసరం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ఆపద సమయంలో విద్యార్థినులు ధైర్యంగా ఉండాలని ఎస్పీ ఏఆర్.దామోదర్ సూచించారు. తమను తాము రక్షించుకునేందుకు ఆత్మరక్షణ విద్యపై అవగాహన పెంచుకోవాలని కోరారు. బాలికా దినోత్సవం నేపథ్యంలో శుక్రవారం విజయనగరం పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచే గుడ్, బ్యాడ్ టచ్‌ల గురించి తెలుసుకోవాలన్నారు. అనంతరం ప్రాజెక్టులను తిలకించారు. ఏఆర్ డీఎస్పీ ఇ.కోటిరెడ్డి, రిజర్వు ఇన్‌స్పెక్టర్ ఎన్.గోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాలికలు తయారు చేసిన ప్రాజెక్టును తిలకిస్తున్న ఎస్పీ దామోదర్

క్రమశిక్షణతో శ్రమిస్తేనే విజయం

భోగాపురం, న్యూస్‌టుడే: లక్ష్యాన్ని ఎంచుకొని దానికి అనుగుణంగా నిరంతరం క్రమశిక్షణతో శ్రమిస్తేనే విజయం సొంతమవుతుందని రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. భోగాపురంలోని ఏపీఎంఎస్ ఆదర్శ పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంటర్ ప్రాక్టికల్స్ పరిశీలించి సూచనలు, సలహాలు అందించారు. అనంతరం ప్రధాన విధులు, దేశ ఆర్థిక వ్యవస్థలో పాత్ర వివరించారు. డీఈవో యు.మాణిక్యంనాయుడు, గజపతినగరం, బొండపల్లి, భోగాపురం ఎంఈవోలు సాయిచక్రధర్, అల్లు వెంకటరమణ, బి.చంద్రమౌళి, ప్రధానోపాధ్యాయురాలు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న దువ్వూరి సుబ్బారావు

ఎస్.కోట పోలీసు సబ్ డివిజన్‌కు ప్రతిపాదన

విమానాశ్రయానికి రెండు స్టేషన్ల పరిశీలన

ఈనాడు, విజయనగరం

జిల్లాలో ఎస్.కోట పోలీసు సబ్ డివిజన్ సహా పలు పోలీసు స్టేషన్ల ఏర్పాటుకు ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు తెలిసింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అయిదు నెలల్లో ప్రారంభించనున్న నేపథ్యంలో అక్కడ అవసరాలకు ఇమ్మిగ్రేషన్ పోలీసు స్టేషన్ సహా ట్రాఫిక్ పోలీసు స్టేషన్ మంజూరుకు ప్రభుత్వం సుముఖంగా ఉంది. అతి త్వరలో అధికారిక ఉత్తర్వులు విడుదలయ్యే అవకాశం ఉంది.

● ప్రస్తుతం విజయనగరం, బొబ్బిలి, చీపురుపల్లి పోలీసు సబ్ డివిజన్లు ఉన్నాయి. విజయనగరం సబ్ డివిజన్ పరిధిలోని బొండపల్లి, గంట్యాడ పోలీసు స్టేషన్లను ఒక సర్కిల్‌గా, ప్రస్తుత కొత్తవలస, ఎల్.కోట, ఎస్.కోట సర్కిళ్లను కలిపి ఎస్.కోట పోలీసు సబ్ డివిజన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రతిపాదించారు.

● నగర పరిధిలోని కేఎల్ పురం వద్ద మూడో పట్టణ పోలీసు స్టేషన్ ఏర్పాటు ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది. విజయనగరం గ్రామీణ ప్రాంతాన్ని కలిపి గ్రామీణ పోలీసు స్టేషన్ స్థాయి పెంపునకు ఆమోదించాలని జిల్లా అధికారులు ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా ఉన్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు అనువైన స్థలాన్ని పరిశీలించి ఎంపిక చేశారు. స్థాయి పెంచి మూడో పట్టణ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేస్తే ఎస్‌హెచ్‌వోగా సీఐని నియమిస్తారు. దీంతో నగరంలో పోలీసు స్టేషన్ల సంఖ్య మూడుకు పెరుగుతుంది.

● ఈ విషయమై ఎస్పీ ఏఆర్ దామోదర్ వద్ద 'ఈనాడు' ప్రస్తావించగా జిల్లాలో నూతన పోలీసు స్టేషన్ల అవసరాలను వివరిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. పరిశీలన అనంతరం కొన్నింటిని ఆమోదించి మంజూరు చేసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

మలిచర్ల జడ్పీ పాఠశాలకు స్వచ్ఛ కిరీటం

విజయనగరం మండలం మలిచర్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల స్వచ్ఛ ఏవమ్ హరిత విద్యాలయం- 2025(ఎస్‌హెచ్‌వీఆర్)గా గుర్తింపు పొందింది. ఉమ్మడి జిల్లాలో ఈ ఒక్క పాఠశాలకే అవకాశం దక్కింది. పచ్చదనం, ఆహ్లాదకర వాతావరణం, పరిశుభ్రత, స్వచ్ఛమైన తాగునీరు, మెరుగ్గా మరుగుదొడ్ల నిర్వహణ.. తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని కేటగిరీ-2 విభాగంలో రేటింగ్ ఇచ్చారని, ఈనెల 26న విజయవాడలో జరగనున్న గణతంత్ర దినోత్సవంలో ప్రశంసాపత్రం అందుకోనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత తెలిపారు.

– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

నిరసనకారుల సమస్య తెలుసుకుంటున్న ఎమ్మెల్యే లలితకుమారి

భూ సమస్యపై తెదేపా నాయకుల నిరసన

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: రెవెన్యూ అధికారుల పనితీరుపై తెదేపా నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. రంగరాయపురంలో సర్వే నంబరు 422/6లో 70 సెంట్లు, 422/5లో 67 సెంట్లు భూమిని తెదేపా మండలాధ్యక్షుడు కరెడ్ల ఈశ్వరరావు ఏళ్ల క్రితం కొనుగోలు చేశారు. 2025 డిసెంబర్ 11 వరకు రెవెన్యూ దస్త్రాల్లో నమోదై, ఆయన పేరిట 1బీ కూడా వచ్చింది. 15వ తేదీ నుంచి అది సమస్యతో కూడుకున్న భూమిగా మారిందని, దీనిపై రెవెన్యూ అధికారులను సంప్రదించినా స్పందించ లేదని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేబీఏ రామ్‌ప్రసాద్, మాజీ ఎంపీపీ కొల్లి వెంకట రమణమూర్తి, కొత్తవలస ఏఎంసీ కమిటీ ఛైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, నాయకులు, కార్యకర్తలతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి చేరుకుని వారితో చర్చించారు. ఫోన్‌లో కలెక్టర్‌తో మాట్లాడగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ విషయమై తహసీల్దారు రమేష్‌ను వివరణ కోరగా.. ఆ భూమి తనదని మిడతాడ జయంతి అనే మహిళ ఆర్వోఆర్ కోర్టుకు వెళ్లిందని, కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు సమస్యాత్మక భూమిగా నమోదు చేశారన్నారు. ఇది గత ఎంఆర్‌వో కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిందన్నారు. కలెక్టర్ హామీతో వివాదం సద్దుమణిగిందన్నారు.

అమ్మ జాతరకు అన్నీ సిద్ధం

శంబర ఉత్సవ ఏర్పాట్లపై జేసీ సమీక్ష

మక్కువ, న్యూస్‌టుడే: గిరిజన ప్రజల ఆరాధ్య దైవం శంబర పోలమాంబ జాతర మరో రెండు రోజుల్లో ప్రారంభం కానుంది. ఉత్సవానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. శుక్రవారం సాయంత్రం సబ్ కలెక్టర్ వైశాలి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ జాతర జరుగుతున్నందున సిబ్బంది నియామకాలు, పార్కింగ్ స్థలాలు, ఇతర అంశాలపై చర్చించారు.

వనంగుడిలో పోలమాంబ అమ్మవారు

900 మంది పోలీసులతో బందోబస్తు

సుమారు 900 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సాలూరు రూరల్ సీఐ రామకృష్ణ తెలిపారు. ట్రాఫిక్, క్రైం, శాంతిభద్రతలు, నక్సల్ విభాగాల వారితోపాటు రెండు డాగ్ స్క్వాడ్‌లు, 60 సీసీ కెమెరాలు, ఆరు డ్రోన్లు, డీఎఫ్‌ఎండీలు 6 ఏర్పాటు చేశారు. సేవాదళ్‌లో 20 మంది ఉంటారన్నారు.

అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్

సిరిమాను చెట్టు గుర్తింపు

జాతరలో ప్రధాన ఘట్టమైన సిరిమానోత్సవానికి సాలూరు మండలం పండాయివలస పంట పొలాల్లో సిరిమాను, వెలగవలస సమీపంలో గుజ్జుమాను గుర్తించారు. శనివారం వృక్షాలకు పూజలు చేసి పూజారి కుటుంబీకులు నరుకుతారు. ఆదివారం గ్రామస్థులు ఊరేగింపుగా తీసుకొస్తారు. సోమవారానికి సిరిమాను సిద్ధం చేస్తారు.

పార్కింగ్ ప్రాంతాల ఏర్పాటు

మావుడిపల్లి మీదుగా వచ్చే వాహనాలకు వనంగుడి సమీపంలో మూడు, చెముడు మార్గంలో వచ్చే వాటికి గోముఖి నది ఒడ్డున, మక్కువ నుంచి కవిరిపల్లి మీదుగా వచ్చే వాహనాలకు జడ్పీ పాఠశాల సమీపంలో, సీబిల్లి పెద్దవలస మార్గంలో ఒకటి, మావుడి మార్గంలో ఒక పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశామన్నారు.

● కాలువల్లో పూడికతీత, రోడ్లకిరువైపులా చెత్త మొక్కల తొలగింపు, కుళాయిల మరమ్మతులు ముమ్మరంగా చేపడుతున్నారు. వనంగుడి వద్ద చలువ పందిరి ఆకట్టుకుంటోంది.

● జాతరకు సంబంధించి 222 ఆర్టీసీ బస్సులు నడపనున్నట్లు డీపీటీవో పి.వెంకటేశ్వరరావు తెలిపారు.

వెళ్దామా అరసవల్లి ఆధ్యాత్మిక సంబరానికి..

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

అరసవల్లి ఆధ్యాత్మిక శోభతో మెరిసిపోతోంది. సూర్యనారాయణస్వామి ఆలయం రథసప్తమి వేడుకలకు ముస్తాబైంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ● 24న రాత్రి 12 గంటలకు(తెల్లవారితే ఆదివారం) ప్రత్యేక పూజల అనంతరం రాష్ట్ర మంత్రి కె.అచ్చెన్నాయుడు స్వామికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఆ తర్వాత క్షీరాభిషేకాలు ప్రారంభించి.. 25న రాత్రి వరకు భక్తులకు దర్శనం కల్పిస్తారు. అందరికీ స్వామి రూపం స్పష్టంగా కనిపించేలా ర్యాంపులు ఏర్పాటు చేశారు.

క్యూలైన్లు ఇలా... **వీవీఐపీ:** ఆలయ ముఖ ద్వారం(ఆర్చి) నుంచి ఆలయం వరకు వెళ్తుంది. అక్కడి నుంచి ఉత్తరాన బొంపాడ వీధి మీదుగా వైకుంఠ ద్వారం గుండా అంతరాలయం ముందు వరుసలో కలుస్తుంది.

దాతలు, క్షీరాభిషేకం(రూ.500): ఈ టిక్కెట్లపై 24న రాత్రి ఒంటి గంట నుంచి ఉదయం 6 గంటల వరకు అనుమతిస్తారు. రెండు క్యూలైన్లు కళింగ రోడ్డులో డీసీఎంఎస్ కార్యాలయం వద్ద ప్రారంభమై.. ఆర్చి మీదుగా దాతల వరుస బొంపాడవీధిలోని ముందు వైపు ద్వారం గుండా, క్షీరాభిషేకం లైన్ రాజగోపురం మీదుగా లోపలికి చేరుకుంటుంది.

విశిష్ట సేవ(రూ.300): 25న ఉదయం 6 గంటల నుంచి రాత్రి ఆలయం మూసే వరకు క్షీరాభిషేకం టిక్కెట్ల క్యూలైను ద్వారా, వీఐపీ టిక్కెట్లు ఉన్న వారిని దాతల లైన్‌లో పంపుతారు.

రూ.100, ఉచితం: అరసవల్లి నగరపాలకోన్నత ఉన్నత పాఠశాల, కళింగ రహదారిని అమ్మవారి ఆలయం వద్ద నుంచి రెండేసి క్యూలైన్లు ప్రారంభమవుతాయి. రూ.100 లైన్ ఇంద్రపుష్కరిణి పక్కనుంచి రాజగోపురం మీదుగా ఆలయంలోకి వెళ్తుంది. ఉచిత క్యూలైన్‌లో ఉన్నవారిని అన్నదానం భవనం పక్క నుంచి అనుమతిస్తారు.

టిక్కెట్లు కావాలంటే..

ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా కొన్ని టికెట్లు జారీ చేశారు. 24న మధ్యాహ్నం 12 గంటల నుంచి క్యూలైన్ల వద్ద కూడా విక్రయిస్తారు. 25న ఉదయం 5 గంటల వరకు క్షీరాభిషేకం, అనంతరం రూ.300, రూ.100 టికెట్లను ఆరోజు రాత్రి వరకు అమ్ముతారు.

పార్కింగ్ స్థలాలు

ఆలయం ప్రాంగణం, 80 అడుగుల రహదారి, అరసవల్లి మిల్లు కూడలి, పెద్దతోట, అసిరితల్లి అమ్మవారి కోవెల.

గళమెత్తిన గ్రామ సర్వేయర్లు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ గ్రామ సర్వేయర్ల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సర్వేయర్లు చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. విజయనగరం కలెక్టరేట్ ప్రాంగణంలో సర్వే భూముల శాఖ కార్యాలయం ప్రవేశ ద్వారం వద్ద బైఠాయించారు. రీసర్వే ఒత్తిళ్లు, పదోన్నతులపై గళమెత్తారు. జాబ్ చార్ట్‌కు విరుద్ధంగా తమపై విధులు రుద్దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ పరంగా పని ఒత్తిడి పెరిగిందన్నారు. ఇతర శాఖల విధులు మినహాయించాలని, మెమోల వేధింపులు ఆపాలని, రీసర్వే జరుగుతున్న గ్రామానికి తప్పనిసరిగా స్టేషనరీ ఖర్చులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వే అధికారులకు వినతిపత్రం అందజేశారు.

కలెక్టరేట్ ప్రాంగణంలో బైఠాయించిన సిబ్బంది

EENADU Classifieds

BUSINESS SERVICES

Business owners do you need staff Mr. Vijay is for local candidates direct employer - candidate connect www.mrvijay.in ✆ 8309661801.

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్‌ల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

FLAT FOR SALE

Flat for Sale. 930 Sft. Urgent Sale. VUDA Colony, Nr. Rythubazar Ayyannapeta. Full Furniture, Cupboards. ✆ 9346348999.

LAND FOR SALE

18 ఎకరాలు (మామిడితోట & జీడితోట) అమ్మకానికి కలదు దత్తి విలేజ్‌కి 1km దూరంలో ఉంది దత్తిరాజేరు మండలం విజయనగరం జిల్లా ✆8096477999.

PLOT FOR SALE

1355 SqYds Plot NH-5 2KM from 'Y' Jn., to Bheemili, &2KM from Anandapuram Beside Urban Wood Layout. @10K. Per SqYd. 9866281672

విజయనగరం రామనారాయణ టెంపుల్ దగ్గరలో VMRDA & RERA అప్రూవల్ గేటెడ్ కమ్యూనిటీ లే అవుట్‌లో రెడీ టు కన్‌స్ట్రక్షన్, 167, 200 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్స్ 15 బిట్స్ కలవు. 15 రోజులలో రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. ✆ 7330811149.

Newly Launched Commercial Venture at Bhogapuram all Facings & 366 Sq.Yds. Tagarapuvalasa "Y" Jn. towards Airport Road. Suitable for all types of Business. 9992273747.

JOBS

Wanted computer operator Qual: any Degree with 3 yrs Experience contact: 8008083353, 7731900353, 7799772299.

హైదరాబాద్/ గుంటూరులోని సీసీటీవీ/ నెట్‌వర్కింగ్ కంపెనీకి ఫ్రెషర్స్ కావలెను, శాలరీ 15000/ వరకు. ✆ 9731722666, 9731567105.

విజయనగరంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నూతన బ్రాంచిలో పనిచేయుటకు అనుభవం ఉన్న మార్కెటింగ్ లీడర్లు యువతీ, యువకులు, టెలికాలర్లు & అకౌంటెంట్, కారు డ్రైవర్, వంట మనిషి కావలెను. ✆8688796746

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్ను, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, జో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

వైజాగ్, మధురవాడలోని లేడీస్ హాస్టల్ నందు వంటపని చేయుటకు భార్యాభర్తలు మరియు వర్కర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 94934 90100.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

'ప్రాజెక్టుపై మాట్లాడే అర్హత లేదు'

చీపురుపల్లి, న్యూస్‌టుడే: సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి ప్రాజెక్టుపై చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకటరావుకు మాట్లాడే అర్హత లేదని జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం చీపురుపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కాలువ పనులకు రూ.450 కోట్లు వెచ్చించారన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం రూ.1250.79 కోట్లకు చేరిందన్నారు. 2016లో కాలువ నీటిని విడిచిపెట్టి, తామే పూర్తి చేశామంటూ మాట్లాడుతున్నారన్నారు. విజయనగరం మండలంలో ఉపాధిహామీ పథకంలో అవినీతి జరిగిందని ఎమ్మెల్సీ బొత్స వ్యాఖ్యానిస్తే విచారణ చేయాల్సింది పోయి తిరిగి విమర్శలు చేయడం తగదన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

'పరీక్షాపే చర్చ'పై క్విజ్ పోటీలు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం పరీక్షాపే చర్చ-2026కు అనుసంధానంగా పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో శుక్రవారం జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ మాడ్యూల్‌పై నిర్వహించిన పోటీలకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి వందమంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన మొదటి ముగ్గురికి విద్యాలయం ప్రధానాచార్యుడు దిలీప్‌మోదీ బహుమతులు, ధ్రువపత్రాలు ప్రదానం చేశారు.

ధ్రువపత్రం ప్రదానం చేస్తున్న దిలీప్ మోదీ

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: టీ చేసేందుకు గ్యాస్‌స్టవ్ వెలిగిస్తూ ప్రమాదవశాత్తు చీరకు మంటలు అంటుకుని వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఘటనపై గంట్యాడ ఎస్సై సాయికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెంటశ్రీరాంపురం గ్రామానికి చెందిన వృద్ధురాలు ఇమంది సత్యవతి(73) గురువారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో టీ చేసేందుకు గ్యాస్ స్టవ్ వెలిగించగా ఒక్కసారిగా మంటలు చెలరేగి ఆమె చీరకు నిప్పంటుకుంది. మంటల్లో కాలి అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

కానిస్టేబుళ్లూ.. కష్టాన్ని ఇష్టంగా మార్చుకోండి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: సమాజంలో మంచి వ్యక్తులుగా నిలవాలని ప్రముఖ మోటివేషనల్ వక్త గంప నాగేశ్వరరావు శిక్షణ పొందుతున్న మహిళా కానిస్టేబుళ్లకు సూచించారు. పీటీసీలో శిక్షణ పొందుతున్న వారికి ప్రేరణ కలిగించే అంశాలపై శుక్రవారం నగరంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో అవగాహన కల్పించారు. శిక్షణ ఎంత కష్టం అనిపించినా... భవిష్యత్తులో విజయం సాధించాలంటే ఇష్టంగా చేయాలన్నారు. ఉద్యోగ సాధనలో తల్లిదండ్రుల ప్రేరణ ఉంటుందని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపల్ డి.రామచంద్రరాజు, అదనపు ఎస్పీ సౌమ్యలత, వైస్‌ప్రిన్సిపల్ పీవీ అప్పారావు, డీఎస్పీలు పి.శ్రీకాంత్, ఎం.మహేష్, టి.రమేష్, 876 మంది మహిళా శిక్షణ కానిస్టేబుళ్లు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గంప నాగేశ్వరరావు

పాల్గొన్న శిక్షణ కానిస్టేబుళ్లు, పోలీస్ అధికారులు

(c) eenadu

రక్షణ లేదండీ.. జాగ్రత్తగా వెళ్లండి

మొండెంఖల్లు-నీలకంఠాపురం ప్రధాన రహదారిలో కల్వర్టు ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. దీనికి ఇరువైపులా ఉన్న రక్షణ గోడలు పాడవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహన చోదకులు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఈ మార్గం గుండా ప్రయాణం చేయాలంటే భయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరైనా వెంటనే పనులు చేపడతామని ర.భ.శాఖ జేఈ సుశీల అన్నారు. - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

చెప్పడానికే.. పాటించడానికి కాదు

మంచి మాటలు చెప్పడానికే తప్ప పాటించడానికి కాదని నిరూపిస్తున్నారు పుర అధికారులు. దానికి నిదర్శనం 7 వెలుగుల పక్కన పడేసిన ఈ మొక్కలే. పట్టణంలోని ఖాళీ స్థలాలు, పార్కులు, రోడ్ల పక్కన నాటేందుకు గతేడాది జూలైలో ఈ మొక్కలు తీసుకువచ్చారు. కార్యాలయ పనులపై వచ్చిన వారు కొన్నింటిని తీసుకువెళ్లగా మిగిలినవి దాదాపు 200 మొక్కలు ఇలా వృథాగా పడి ఉన్నాయి. పార్కులు, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటిస్తామని పుర కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. - న్యూస్‌టుడే, సాలూరు

గెడ్డ.. వ్యర్థాల గుట్ట

పట్టణంలోని గారమ్మ కాలనీ పంతెన వద్ద ఉన్న గెడ్డలో స్థానికులు నిత్యం వ్యర్థాలు వేస్తున్నారు. దీంతో పూర్తిగా చెత్తతో నిండిపోతోంది. నీరు ప్రవహించే పరిస్థితి కానరావడం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. పరిశీలించి, వ్యర్థాలు తొలగిస్తామని నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్ పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

నిర్లక్ష్యం.. దోమలకు ఆవాసం

దేశంలో మూగజీవాల దాహార్తి తీర్చేందుకు ఉపాధి హామీ పథకంలో నీటి తొట్టెలు నిర్మించారు. ఒక్కో దానికి రూ.40 వేలు చొప్పున మంజూరు చేయగా.. అరసాడ, పదమాయవలస, మిర్తివలస, శివరాంపురం తదితర గ్రామాల్లో కుండీలను ఏర్పాటు చేశారు. అయితే వీటి నిర్వహణను పంచాయతీలు పట్టించుకోవడం లేదు. చాలా చోట్ల నీరు నింపి, వదిలేయడంతో నాచు పట్టి, దుర్వాసన వస్తోంది. దోమలకు ఆవాసాలుగా మారాయని స్థానికులు వాపోతున్నారు. తొట్టెను శుభ్రం చేయిస్తామని మండల పశువైద్యాధికారి జి.గణేష్ అన్నారు. - న్యూస్‌టుడే, బలిజిపేట గ్రామీణం

ప్రధాన రహదారిలో అంధకారం

పాలకొండ పట్టణంలో వీధి దీపాల సమస్య తీవ్రంగా ఉంది. చాలా చోట్ల దీపాలు వెలగకపోవడంతో అంధకారం అలముకుంటోంది. ఆర్టీసీ కాంప్లెక్స్ ఇవిగోటు నుంచి వడమ కూడలి వరకు, కల్యాణి కోనేరు గట్టు, బద్దుకొండవారి వీధి, సీతంపేట రహదారి, సంపత్‌సాయి నగర్ తదితర ప్రాంతాల్లో దీపాలు సక్రమంగా వెలగడం లేదు. దీంతో వాహన చోదకులు రాత్రుల్లో ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పరిశీలించి, కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తామని కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. - న్యూస్‌టుడే, పాలకొండ

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం 8008566244
పాలకొండ 8008574299
సాలూరు 8008786820
కురుపాం 9849044696

? మొండెంఖల్లు పంచాయతీ కేంద్రంలోని పలు చోట్ల వీధి దీపాలు వెలగడంలేదు. - స్థానికులు ★ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - గౌరీశంకర్, సర్పంచి - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

? పెదబొండపల్లి ఎస్సీ వీధికి వెళ్లే దారిలో కొన్ని దీపాలు వెలగడం లేదు. - అప్పారావు ★ కార్యదర్శితో మాట్లాడుతాం. - పాపారావు, ఉప ఎంపీడీవో - న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? గుచ్చిమిలో వయోవృద్ధులకు ఇంటింటికీ బియ్యం సరఫరా జరగడం లేదు. - వెంకట రమణమూర్తి ★ రేషన్ డిపో డీలరును అప్రమత్తం చేస్తాం. - ప్రసన్నకుమార్, తహసీల్దారు - న్యూస్‌టుడే, సీతానగరం

పూడిక తొలగింపు

పార్వతీపురం గ్రామీణం: గంగాపురం పంచాయతీ కొత్తవలస గ్రామం కాలువల్లో ఎట్టకేలకు పూడిక తీశారు. ఇక్కడి సమస్యపై ఈనెల 4న 'ఈనాడు'లో వార్త రావడంతో ఉప ఎంపీడీవో పాపారావు, సర్పంచి లక్ష్మి స్పందించారు.

పలకలు వేశారు

స్పందనకు వందనం

కొమరాడ, న్యూస్‌టుడే: కొమరాడ గ్రామంలో కల్వర్టు పనులు మధ్యలోనే నిలిచిపోవడంపై ఇటీవల 'ఈనాడు'లో కథనం వెలువడింది. స్పందించిన ఎంపీడీవో రమేష్ కల్వర్టుపై తాత్కాలికంగా పలకలు ఏర్పాటు చేయించారు.

ఏళ్లుగా అవస్థ.. పట్టని వ్యవస్థ

- న్యూస్‌టుడే, సాలూరు, మక్కువ

గోతులమయంగా మక్కువ బైపాస్ రోడ్డు

అభివృద్ధికి నోచుకోని వనేవే రహదారి

గత ఆరేళ్లుగా పురదారులు గుంతలతో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. రాకపోకలు సాగించేవారు ప్రమాదాలకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. నిధులు లేక ప్రజలు ఈ కష్టాలు ఎదుర్కొవడం లేదు. పురపాలిక అభివృద్ధికి కేంద్రం మంజూరు చేసిన నిధులు రూ.కోట్లలో ఉన్నాయి. పాలకుల్లో చిత్తశుద్ధి లోపం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనులు జరగక ప్రజలు అవస్థలు పడాల్సి వస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ప్రతిపాదనలే తప్ప పనులు జరగలేదు. కొన్ని పనులు నిర్వహించినా వాటికి బిల్లులు మంజూరు చేయకపోవడంతో గుత్తేదారులు ముఖం చాటేశారు. దీంతో సాలూరు పట్టణం అభివృద్ధికి నోచుకోవడం లేదు.

నిధులకు గండం..

బీటీ, సీసీ రహదారుల పనులకు 15వ ఆర్థిక సంఘ నిధులు కేటాయించారు. మార్చితో గడువు ముగియనుంది. ఈ లోగా పనులు ప్రారంభించకపోతే నిధులకు గండం తప్పదు. గత ప్రభుత్వ పాలనలో రూ.4.95 కోట్లు వెనక్కి వెళ్లిపోయాయి. ఆ పరిస్థితి మళ్లీ వచ్చేలా ఉందని పలువురు అంటున్నారు. మొత్తం రూ.11.50 కోట్ల నిధులు మంజూరు కాగా, ఇప్పటి వరకు రూ.2.50 కోట్లే వినియోగించారు. మిగిలినవాటిలో మురుగునీటి శుద్ధి కేంద్రాలు, తాగునీటి పథకం పనులకు పురపాలిక పరిధిలో రూ.4.50 కోట్లు రాష్ట్ర వాటాగా పంపించాల్సి ఉంది.

అడుగేయలేం..

పట్టణంలోని ప్రధాన రహదారి(ఎన్‌హెచ్) మినహా మిగిలిన దారులన్నీ గుంతలతో గుబులు పుట్టిస్తున్నాయి. తారు రోడ్ల నిర్మాణం చేపట్టి.. దాదాపు 15 నుంచి 20 ఏళ్లు అవుతోంది. కనీసం గోతులు సైతం పూడ్చని పరిస్థితి. కోటవీధి నుంచి మెంటాడ వీధి, పెదహరిజనపేట రోడ్డు, లెప్రసీ ఆసుపత్రి నుంచి రామాకాలనీ మార్గాల్లో రాళ్లు తేలి అధ్వానంగా ఉన్నాయి. అడుగుకో గుంత దర్శనమిస్తోందని పట్టణవాసులు వాపోతున్నారు. మక్కువ బైపాస్ రహదారి, గాంధీనగర్ నుంచి ఎంపీడీవో కార్యాలయం, వేదసమాజం, శివాజీ, బోసు బొమ్మ కూడలి వరకు ఇదే పరిస్థితి నెలకొంది.

త్వరలో పనులు

ప్రతిపాదించి, టెండర్లు పిలిచిన పనులకు పాలకవర్గ, ఉన్నతాధికారుల ఆమోదం తీసుకున్నాం. త్వరలో పనులు ప్రారంభించి సమస్య పరిష్కరిస్తాం. - టీవీ ప్రసాద్, పుర డీఈ

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

ప్రిన్సిపల్, శిక్షకులతో విద్యార్థినులు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: రూర్కెలలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు భద్రగిరి పీవీటీజీ బాలిక పాఠశాల విద్యార్థినులు ఎంపికైనట్లు శిక్షకుడు శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బి.ప్రతీక 200, 400 మీటర్ల పరుగు, సింధుజ 800 మీటర్ల పరుగులో బంగారు పతకాలు సాధించి ప్రతిభ కనబర్చినట్లు చెప్పారు. వీరిని ప్రిన్సిపల్ సత్యవతి, వ్యాయామ ఉపాధ్యాయులు అరుణ, మౌళి, ఇతర ఉపాధ్యాయులు శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు.

మూగజీవాల సంరక్షణ అందరి బాధ్యత

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

భామిని, న్యూస్‌టుడే: మూగజీవాల సంరక్షణ అందరి బాధ్యత అని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి అన్నారు. శుక్రవారం భామిని కేజీబీవీ పాఠశాల ఆవరణలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జీవ జంతు కల్యాణ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణాన్ని కాపాడితేనే మానవ మనుగడ సాధ్యమవుతుందన్నారు. ప్రతి జంతువు నుంచి ఒక మంచి విషయాన్ని నేర్చుకోవచ్చన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారితో ప్రతిజ్ఞ చేయించారు. జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎస్.మన్మథరావుతోపాటు ఇతర అధికారులు ఉన్నారు. ★ పాలకొండ గ్రామీణం: పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పశుసంవర్ధక శాఖ ఏడీ పి.మాణిక్యాలరావు పశువుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

బాధిత కుటుంబానికి సాయం

సీతంపేట, న్యూస్‌టుడే: సవర గొయిదిలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన సవర చంద్రమ్మ కుటుంబానికి శుక్రవారం తెదేపా పాలకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పడాల భూదేవి, తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ జి.రామినాయుడు, పాలకొండ పట్టణ మాజీ అధ్యక్షుడు జి.సింహాద్రి ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు, దుస్తులు, ఆర్థిక సాయం అందజేశారు.

ఈ-క్రాప్ నమోదు చేయాలి

భామిని, న్యూస్‌టుడే: రైతులు సాగు చేసిన ప్రతి పంటకు ఈ-క్రాప్ నమోదు చేయాలని జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భామినిలో గోదాంను పరిశీలించారు. ధాన్యం నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం పాడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, గోదాం బయట ఉన్న నిల్వకు క్యూఆర్ కోడ్ వేసి భద్రపర్చాలన్నారు.

రహదారి నియమాలు పాటించండి

పార్వతీపురం గ్రామీణం, బెలగాం, న్యూస్‌టుడే: సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు అందరూ కృషి చేయాలని ఏఎస్పీ మనీషారెడ్డి అన్నారు. పార్వతీపురం మండలంలోని నర్సిపురం గ్రామంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల వచ్చే అనర్థాలను వివరించారు. రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామీణ సీఐ రంగనాథ్, ఎస్సై రాజేష్, సర్పంచి, నాయకులు పాల్గొన్నారు.

ధ్యానంతో అపారశక్తి

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ధ్యానంతో అపారశక్తి లభిస్తుందని యోగా శిక్షకుడు మిట్టా మనోహర్ పేర్కొన్నారు. పాలకొండ మండలం భాసూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం ధ్యానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతిరోజూ పిల్లలతో ధ్యానం చేయించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాలకొండలోని రుషి యోగా కేంద్రంలోనూ విద్యార్థులు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సభ్యులు ఉన్నారు.

కురుపాం జడ్పీ ఉన్నత పాఠశాలలో అమ్మవారి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఉపాధ్యాయులు

పార్వతీపురం లయన్స్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

సాలూరులో పూజలు చేస్తున్న విద్యార్థులు

పాలకొండ కోటదుర్గమ్మ ఆలయంలో...

ప్రత్యేక అలంకరణలో కోటదుర్గమ్మ

సరస్వతీ నమస్తుభ్యం

పార్వతీపురం పురపాలక, పాలకొండ, సీతానగరం, సాలూరు, గరుగుబిల్లి, గ్రామీణం, జియ్యమ్మవలస, కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: వసంత పంచమి పర్వదినాన్ని పాఠశాలల్లో భక్తితో నిర్వహించారు. శుక్రవారం సరస్వతీదేవి జన్మదినాన్ని పురస్కరించుకుని చిన్నారులతో అక్షరాభ్యాసాలు చేయించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎంల ఆధ్వర్యంలో సరస్వతీదేవి విగ్రహానికి పూజలు చేశారు. గరుగుబిల్లి మండలం పెదగుడబ అంగన్‌వాడీ కేంద్రంలో సరస్వతీదేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. పాలకొండ కోట దుర్గమ్మను ప్రత్యేకంగా అలంకరించి, పూజలు నిర్వహించారు.

తలనొప్పి తగ్గడం లేదని ఆత్మహత్యాయత్నం

పార్వతీపురం పట్టణం, గ్రామీణం, న్యూస్‌టుడే: అనారోగ్య కారణాలతో యువకుడు ఆత్మహత్యకు యత్నించిన ఘటన పార్వతీపురం మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. నర్సిపురానికి చెందిన శ్రీను కొన్నాళ్లగా మైగ్రేన్‌తో బాధపడుతున్నాడు. మందులు వాడినా తగ్గలేదు. దీంతో మనస్తాపానికి గురై పురుగుల మందుతాగాడు. కుటుంబీకులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆపై మెరుగైన చికిత్స కోసం విశాఖ తీసుకెళ్లారు.

భర్త కొట్టాడని.. పార్వతీపురం పట్టణం, గ్రామీణం: మనస్తాపంతో వివాహిత ఆత్మహత్యకు యత్నించిన ఘటన పార్వతీపురం మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎన్.మునగ గ్రామానికి చెందిన జి.రామలక్ష్మి ప్రేమ వివాహం చేసుకుంది. ఆమె అత్త, పెద్దత్త కుటుంబాలకు మాటలు లేవు. కానీ వారు తన భార్యతో మాట్లాడటం చూసిన భర్త కోపంతో కొట్టాడు. మనస్తాపానికి గురైన రామలక్ష్మి గోళ్లరంగులను కలిపి తాగింది. బాధితురాలిని జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

దాడిలో గాయాలు.. పార్వతీపురం పట్టణం, కొమరాడ: కొమరాడకు చెందిన అశోక్ తండ్రికి ఇద్దరు భార్యలు. అతని తల్లి చనిపోయింది. పిన్నికి ఇద్దరు కుమారులు. తండ్రి ఆస్తిని సమానంగా పంచాలని అశోక్ కోరాడు. దీనికితోడు ఇటీవల తన కుమార్తె ఫంక్షన్ కార్డుపై పిన్ని కుమారుల పేర్లు వేయించలేదు. ఈ క్రమంలో జరిగిన గొడవలో వారు అశోక్‌ను గాయపరిచారు. బాధితుడికి జిల్లా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించారు. సిబ్బంది వృత్తి, ఆరోగ్యపరమైన, వ్యక్తిగత సమస్యలపై వినతి పత్రాలు అందించారు. సత్వర పరిష్కారానికి అవకాశం ఉన్న కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. సీసీ సంతోష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

లక్ష్యాలు చేరుకోవాలి

మాట్లాడుతున్న కొండలరావు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీల పరిధిలో కార్యదర్శులకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి(డీపీవో) టి.కొండలరావు ఆదేశించారు. పార్వతీపురం, కొమరాడ, గరుగుబిల్లి మండలాల్లో వెనుకబడిన పంచాయతీ కార్యదర్శులకు పెదబొండపల్లిలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. చెత్త నుంచి సంపద తయారీ, ఇంటి పన్ను వసూలు తదితర అంశాలపై సూచనలు చేశారు. ఎంపీడీవో సత్యం, జిల్లా రీసోర్సుపర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా లేగ దూడల ప్రదర్శన

మక్కువ, న్యూస్‌టుడే: మక్కువ మండలంలోని లేగ దూడల ప్రదర్శన ఉత్సాహంగా సాగింది. పశు ఆరోగ్య శిబిరాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన చేపట్టారు. 50 మంది రైతులు తమ దూడలను ప్రదర్శించారు. గెలుపొందిన వారికి ఏఎంసీ ఛైర్మన్ ముఖి సూర్యనారాయణ, తెదేపా మండలాధ్యక్షుడు గుల్ల వేణుగోపాలనాయుడు చేతుల మీదుగా బహుమతులు అందించారు. సర్పంచి భీమేశ్వరరావు, ఎంపీటీసీ సీహెచ్ గోపాలం, వైద్యాధికారి పోలందొర, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందిస్తున్న నాయకులు

రాష్ట్ర భవితకు లోకేశ్ కృషి అభినందనీయం

కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంత్రి సంధ్యారాణి, నేతలు

సాలూరు, పాలకొండ, గరుగుబిల్లి, కురుపాం గ్రామీణం, సీతంపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న నేత మంత్రి లోకేశ్ అని గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శుక్రవారం ఆయన జన్మదినం సందర్భంగా పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆమె, తెదేపా నేతలు ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలపడానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయని చెప్పారు. చిట్టి, సూర్యనారాయణ, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. ★ పాలకొండ కోటదుర్గమ్మ ఆలయంలో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పడాల భూదేవి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో 300 మంది పేదలకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. ప్రాంతీయాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కోనేరు గట్టుపై వంద మంది పేదలకు అన్నదానం చేశారు. సీనియర్ నాయకులు పల్లా కొండలరావు, జి.సంతోష్, జి.రామినాయుడు తదితరులు పాల్గొన్నారు. ★ సీతంపేట మండలంలో తెదేపా మండల అధ్యక్షుడు తోట ముఖలింగం ఆధ్వర్యంలో లోకేశ్ పుట్టినరోజు వేడుకలు జరిపారు. ★ గరుగుబిల్లి మండలంలోని తోటపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎంపీపీ రామారావు, కురుపాం మండలం మొండెంఖల్లు ఆలయంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టరు రంజిత్‌కుమార్ నాయక్ ఆధ్వర్యంలో పూజలు చేశారు.

పాలకొండ: దుప్పట్లు పంపిణీ చేస్తున్న పడాల భూదేవి

నేతాజీకి నివాళి.. బలిజిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పెదపెంకి గ్రామంలో నేతాజీ గ్రంథాలయ వ్యవస్థాపకుడు ఈర్ల సంజీవి నాయుడు ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బి.జగన్, శ్రీను, తవిటినాయుడు, తాతబాబు, గౌరీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సంకల్పం.. సత్ఫలితం

'న్యూస్‌టుడే'తో డీఐఈవో నాగేశ్వరరావు

- న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంకల్పం కార్యక్రమం సత్ఫలితాలిస్తోందని డీఐఈవో నాగేశ్వరరావు తెలిపారు. గుమ్మలక్ష్మీపురం వచ్చిన సందర్భంగా ఫలితాల సాధనకు తీసుకుంటున్న చర్యలు, ప్రయోగ పరీక్షల ఏర్పాట్లు, సౌకర్యాలు వంటి అంశాలను 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో వెల్లడించారు.

నిఘా నీడలో ప్రయోగ పరీక్షలు

జిల్లాలో మొత్తం ప్రభుత్వ కళాశాలలు 14, కేజీబీవీ 14, ప్రైవేటు 38, గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ 14, హైస్కూల్ ప్లస్ 2, మోడల్ స్కూల్‌లో 17,530 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈనెల 27 నుంచి 3 విడతల్లో వృత్తివిద్య ప్రయోగ పరీక్షలు, ఫిబ్రవరి ఒకటి నుంచి 10 వరకు జనరల్ విద్యార్థులకు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రయోగ పరీక్షలు ఉంటాయి. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 18 వరకు 33 కేంద్రాల్లో సబ్జెక్టు పరీక్షలు జరుగుతాయి. ఎటువంటి సమస్యాత్మక కేంద్రాలు లేవు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్, 4 సిట్టింగ్ స్క్వాడ్‌ల పర్యవేక్షణలో ఉన్నాయి.

పక్కాగా 50 రోజుల ప్రణాళిక

ఈ కార్యక్రమంలో భాగంగా 50 రోజుల ప్రణాళిక పక్కాగా అమలు చేస్తున్నారు. ఎ, బి, సి గ్రూపులుగా విభజించి, ఒక్కో తరగతికి ఒక్కో అధ్యాపకుడికి బాధ్యతలు అప్పగించి, పక్కా ప్రణాళికతో చదివిస్తున్నారు. వెనుకబడిన వారిని ప్రతిరోజు సాయంత్రం గంటపాటు ప్రత్యేక తరగతులను నిర్వహించడంతో చక్కటి ఫలితాలు వస్తున్నాయి. విద్యార్థుల నైపుణ్యం మెరుగుపడుతోంది.

కృషి చేస్తున్నాం

ఇంటర్ విద్యార్థులను ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహిస్తోంది ఇందులో భాగంగా ఈ ఏడాది స్టడీ మెటీరియల్, సైన్సు విద్యార్థులకు రికార్డులు, రాత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందిస్తోంది. గతేడాది 87 శాతం ఫలితాలు నమోదు కాగా.. ఈ ఏడాది శతశాతం సాధనకు కృషి చేస్తున్నట్లు డీఐఈవో తెలిపారు.

భాగస్వామ్యంతో అభివృద్ధి

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండలోని వెంకటరాయుడు కోనేరును ప్రజాభాగస్వామ్యంతో అభివృద్ధి చేయాలని సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ పిలుపు ఇచ్చారు. ఈ మేరకు పట్టణానికి చెందిన తెదేపా అరకు పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు పల్లా కొండలరావు, అధికార ప్రతినిధి గంటా సంతోష్ ఆధ్వర్యంలో శుక్రవారం యంత్రాలతో పూడిక తొలగించారు. గట్టుపై చెత్తను శుభ్రం చేశారు. గత రెండు రోజులుగా ఈ పనులు జరుగుతున్నాయి. కమిషనర్ రత్నరాజ్, ఏఈ దేవీవరప్రసాద్, కౌన్సిలర్ జి.గంగునాయుడు, పలు పార్టీల నాయకులు, సేవా సంఘ ప్రతినిధులు సంతోష్, డి.చిన్ని, ఎస్వీ ప్రసాదరావు తదితరులు పర్యవేక్షించారు.

కోనేరులో పూడిక తొలగింపు

బీమాతో కుటుంబానికి రక్షణ

నమూనా చెక్కును అందజేస్తున్న అధికారులు

వీరఘట్టం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా పాలసీ తీసుకుంటే కుటుంబానికి రక్షగా ఉంటుందని ఎస్‌బీఐ బొబ్బిలి ప్రాంతీయ కార్యాలయం చీఫ్ మేనేజర్ కె.విజయకుమార్ పేర్కొన్నారు. బిటివాడ గ్రామానికి చెందిన పి.సంపతిరావు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. శుక్రవారం స్థానిక బ్యాంకు కార్యాలయంలో ఆయన భార్య పార్వతికి రూ.40 లక్షల బీమా పరిహారాన్ని మంజూరు చేస్తూ నమూనా చెక్కును అందజేశారు. కేవలం రూ.10,700 ప్రీమియం చెల్లించిన తర్వాత ప్రమాదంలో మరణించాడని చెప్పారు. దీంతో ప్రమాద బీమా మంజూరు చేశామని తెలిపారు. సీవీఈ మేనేజర్ షరీఫ్, స్థానిక బ్యాంకు మేనేజర్ కె.అల్లెనబాబు పాల్గొన్నారు.

ఉచిత ధ్యాన శిబిరాలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో మూడు రోజులపాటు ఉచిత ధ్యాన శిబిరాలు నిర్వహించనున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ, శ్రీరామ చంద్ర మిషన్ ఆధ్వర్యంలో శిబిరాలు ఉంటాయన్నారు. పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం యూటీఎఫ్ రూపొందించిన పదో తరగతి స్టడీ మెటీరియల్(టెస్ట్ పేపర్లు)ను విద్యార్థులకు పంపిణీ చేశారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.కృష్ణారావు, హెచ్‌ఎం టి.చంద్రరావు, ఎ.కామేశ్వరరావు, శాంతారావు, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి వితరణ

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ గ్రామ దేవత గారమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి పాలకొండ పట్టణానికి చెందిన జనసేన నాయకుడు కె.రాజేష్ రూ.20 వేలు వితరణగా అందజేశారు.

ఓటు హక్కు విలువైంది

పాలకొండ, న్యూస్‌టుడే: ఓటు హక్కు విలువైందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని పాలకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి.హరగోపాల్ పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన తదితర పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారి వెలమల అప్పారావు, సీనియర్ అధ్యాపకుడు పైల శంకరరావు, గేదెల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పొదల్లో పసికందు

● వారంలో రెండో ఘటన

చింతూరు, న్యూస్‌టుడే: తల్లి వెచ్చని ఒడిలో ఉండాల్సిన పసికందు పొదల్లో ప్రత్యక్షమైన సంఘటన చింతూరు మండలం కల్లేరులో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఒడిశా, ఏపీ రాష్ట్రాల సరిహద్దులోని సీలేరు నది ఒడ్డు సమీపంలో పొదల మధ్య ఈ పసి గుడ్డును తల్లి వదిలి వెళ్లిపోయింది. గుక్కపట్టి ఏడుస్తున్న మగబిడ్డను చూసి స్థానికులు ఐసీడీఎస్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అంగన్‌వాడీ కార్యకర్తలు చింతూరు ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. చింతూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఏఎస్పీ బొడ్డు హేమంత్ సంఘటన స్థలానికి చేరుకుని స్థానికులను విచారించారు. గత వారంలో ఇదే పంచాయతీ పరిధిలోని మదుగూరు అటవీ ప్రాంతంలో ఓ తల్లి ఇదే తరహాలో పసిగుడ్డును వదిలి వెళ్లిపోయింది. ఆ బిడ్డకు నేటికీ చింతూరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స చేస్తున్నారు.

స్థానికులను విచారిస్తున్న ఏఎస్పీ హేమంత్ (అంతర చిత్రం) పసికందు

విద్యుత్తు కేంద్రాల్లో పనుల పరిశీలన

మోతుగూడెం, న్యూస్‌టుడే: ఏపీ జెన్‌కో విజయవాడ విద్యుత్‌సౌధ నుంచి వచ్చిన హైడ్రో ప్రాజెక్టుల నిర్మాణాల(హెచ్‌పీసీ) సీఈ విశ్వేశ్వరరావు శుక్రవారం లోయర్ సీలేరు ప్రాజెక్టులోని పొల్లూరు, డొంకరాయి జల విద్యుత్కేంద్రాలను సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీర్ కేవీ రాజారావుతో కలిసి పరిశీలించారు. తొలుత పొల్లూరు జల విద్యుత్కేంద్రానికి చేరుకుని 5, 6 యూనిట్ల షట్‌డౌన్ పనులను పరిశీలించారు. తదుపరి డొంకరాయి జల విద్యుత్కేంద్రానికి చేరుకుని రూ.30 లక్షలతో చేపట్టిన యూనిట్ క్యాపిటల్ ఓవర్‌హాలింగ్ పనుల పురోగతిపై ఆరా తీశారు. కొన్ని సూచనలు, సలహాలిచ్చి త్వరితగతిన పనులు పూర్తిచేయాలన్నారు. అనంతరం డొంకరాయి 16 కిలోమీటర్ల పవర్ కెనాల్‌కు చేరుకుని అక్కడ చేపట్టిన అత్యవసర పనులను పరిశీలించారు. ప్లాంట్ మేనేజర్ భీమవరపు బాలకృష్ణ, ఏడీఈలు భాస్కర్‌రావు, కాళ్ల శివశంకర్, చంద్రశేఖర్, కొండబాబు పాల్గొన్నారు.

ఓవర్‌హాలింగ్ పనులను పరిశీలిస్తున్న హెచ్‌పీసీ సీఈ విశ్వేశ్వరరావు

పిల్లల ప్రాణాలతో చెలగాటం

గంగవరం ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఇలా..

పోలవరం జిల్లా గంగవరం ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో నాడు-నేడు పనుల్లో నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా వదిలేసిన భవనం ప్రమాదకరంగా ఉంది. స్లాబ్ వేసేందుకు సెంట్రింగ్ అమర్చి ఇనుప చట్రాలు వేశారు. మొత్తం రూ. 96 లక్షల అంచనా వ్యయంతో ఆమోదం లభించగా రూ. 34 లక్షలు మంజూరు చేశారు. మిగిలిన నిధులు రాక పోవడంతో గుత్తేదారు పనుల్ని నిలిపివేశారు. అప్పటివరకు ఉన్న సెంట్రింగ్ ఊచలు, పలకలను తీసేశారు. స్లాబ్ కోసం వేసిన ఊచల చట్రం పడిపోకుండా కర్రలు నిలబెట్టారు. ఈ చట్రం గాలికి ఊగుతుండటంతో ప్రమాదకరంగా మారింది. అదే ప్రాంగణంలోని పాఠశాల, వసతిగృహంలో విద్యార్థులు ఆటలడుతూ అటువైపు వెళ్తారేమోనని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భయందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు రంపచోడవరం ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు తెలిపారు.

– న్యూస్‌టుడే, గంగవరం

ఇంటర్ ప్రయోగ పరీక్షలకు సన్నద్ధం

● 27 నుంచి ఒకేషనల్ కోర్సుల్లో..
● ఫిబ్రవరి 1 నుంచి సైన్స్ ప్రాక్టికల్స్

న్యూస్‌టుడే – రంపచోడవరం

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అధికారులు సన్నద్ధమయ్యారు. 12 మండలాల్లో ఈ నెల 27 నుంచి ఒకేషనల్ కోర్సుల్లో ఎంఎల్‌టీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ, కంప్యూటర్ సైన్స్, ఏఅండ్‌టీ గ్రూపులకు చెందిన విద్యార్థులకు ఐదు రోజులపాటు ల్యాబ్‌లో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఐదు రోజులపాటు జనరల్ ప్రాక్టికల్స్‌కు సంబంధించి ఎంపీసీ, బైపీసీ గ్రూపులకు (కెమిస్ట్రీ, ఫిజిక్స్) ప్రాక్టికల్స్ పరీక్షలు జరగనున్నాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 1,687 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సుల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు చెందిన 706 మంది విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకానున్నారు. జనరల్ ప్రాక్టికల్ పరీక్షల్లో 30 మార్కులకు, ఒకేషనల్‌కు సంబంధించి 50 మార్కులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలోని ల్యాబ్‌ల్లో ఎంఎల్‌టీ గ్రూపు విద్యార్థులు, రోగులు చికిత్స పొందుతున్న వార్డుల్లో ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూపు వారు ప్రాక్టికల్స్ చేస్తున్నారు. కంప్యూటర్స్ సైన్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్‌కు సంబంధించి జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్స్ చేస్తున్నారు.

రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

నిర్వహణకు కమిటీ ఏర్పాటు

కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లాలో ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షల కమిటీ (డీఈసీ)ని శుక్రవారం నియమించారు. కన్వీనర్‌గా అల్లూరి జిల్లా డీఐఈవో భీమశంకర్, సభ్యులుగా రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అనపర్తి శ్రీనివాసరావు, తెలుగు అధ్యాపకుడు కళింకోట కృష్ణ నియమితులయ్యారు.

అన్ని ఏర్పాట్లు చేశాం..

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశాం. జనరల్, ఒకేషనల్ విభాగాల్లో విద్యార్థులకు ఈ నెల 27 నుంచి, జనరల్ గ్రూపు విద్యార్థులకు ఫిబ్రవరి ఒకటి నుంచి ఐదు రోజులపాటు ప్రాక్టికల్స్‌ను నిర్వహిస్తాం. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాం.

- అనపర్తి శ్రీనివాసరావు, డీఈసీ సభ్యుడు

ద్వితీయ ఇంటర్ సైన్స్ విద్యార్థులు **1,687**

ఒకేషనల్ గ్రూపుల వారు **706**

పునరావాస కాలనీ నిర్మాణానికి అడుగులు

దేవీపట్నం, న్యూస్‌టుడే: పోలవరం పునరావాస కాలనీ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు రంగం సిద్ధమవుతోంది. ప్రాజెక్టుతో దేవీపట్నం మండలం దామనపల్లి గ్రామంలో కొంత భాగం ముంపునకు గురవుతుందని గతంలో అధికారులు సర్వేలు చేసి నిర్ధారించి దాదాపు వంద కుటుంబాలు నిరాశ్రయులు అవుతున్నట్లు గుర్తించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలోనే పునరావాస కాలనీ నిర్మించాల్సి ఉన్నా పనులు ముందుకు సాగలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులకు అడుగులు పడ్డాయి. వెలగపల్లి వద్ద సుమారు తొమ్మిది ఎకరాల స్థలం కేటాయించడంతో గుత్తేదారు ఇప్పటికే చదును చేశారు. దామనపల్లిలో కొండను ఆనుకుని ఉన్న 35 కుటుంబాలు తమను కూడా ముంపు బాధితులుగా గుర్తించాలని వేడుకుంటున్నారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం: 12-09-1942

మరణం: 13-01-2026

కీ॥శే॥ యాగలపాటి వెంకట దొరయ్య గారు

వైస్‌ప్రెసిడెంట్: బెవరేజ్ డివిజన్ శ్రీ సర్వారాయ షుగర్స్ లిమిటెడ్

రాజమహేంద్రవరం

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, మా అందరికీ ప్రేమానురాగాలను పంచి, అందరినీ చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించే మహోన్నత వ్యక్తి కీ॥శే॥ యాగలపాటి వెంకట దొరయ్య గారి మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య : యాగలపాటి అమ్మాజి
కుమారులు : యాగలపాటి శ్రీనివాస రావు — కోడళ్లు : చరిత ప్రియ
యాగలపాటి కనక విజయ భాస్కర్ - : కృష్ణ తులసి
కుమార్తె : ఆరుమిల్లి అనంతలక్ష్మి సత్యవతి — అల్లుడు : వెంకటేశ్వరరావు
మనుమలు : వెంకట దొరయ్య, అభిరామ్ సాయి
మనుమరాండ్రు : శ్రీ రాజ రాజేశ్వరి - ఇంద్రసాయి పట్టాభిరామ్, రాధిక, సాహిత్య, శ్రియ
మునిమనుమడు : గీత్ వెంకటసాయి మరియు కుటుంబసభ్యులు

పెద్దకార్యం : ది.26-01-2026 సోమవారం, OAK రెసిడెన్సి, తిలక్‌రోడ్, రాజమహేంద్రవరం నందు జరుగును. Cell : 98496 97659, 94408 92902

పుష్కర కాలం గుర్తుండేలా..!

● శాశ్వత ప్రాతిపదికన పనులు
● యంత్రాంగానికి ముఖ్యమంత్రి దిశానిర్దేశం

ఈనాడు రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: మరో 516 రోజుల్లో (వచ్చే ఏడాది జూన్ 26 నుంచి) గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పనుల ప్రతిపాదనలు, ప్రగతి, చేపట్టాల్సిన కార్యాచరణపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరు జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం సమీక్షించి పలు సూచనలు చేశారు. ప్రత్యేకాధికారి వీరపాండ్యన్ పుష్కరాల ఏర్పాట్లు, సన్నద్ధతపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో వివరించారు. ఈ నెలాఖరులోగా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించాల్సి ఉంది. ప్రతి నెలా పుష్కర పనుల ప్రగతిపైనా సమీక్షించాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

పుష్కర ఘాట్ నమూనా చిత్రం

297 ఘాట్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు..

✦ పూర్వ ఉమ్మడి తూర్పుగోదవరి జిల్లా పరిధిలో 297 ఘాట్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పోలవరం 14, తూర్పుగోదావరి 102, కాకినాడ 6, కోనసీమ 175 చొప్పున ఘాట్‌లు అవసరమని వివరించారు. ✦ సుమారు రూ.1411.86 కోట్లతో 2571 పనులు చేసినట్లు పేర్కొన్నారు. ✦ గత పుష్కరాల్లో అమావాస్య తదితర ప్రత్యేక రోజుల్లో రోజుకు 58.26 లక్షల మంది పుణ్యస్నానాలు చేయగా, వచ్చే ఏడాది పుష్కరాల మొదటి, చివరి రోజు, వారాంతాలు, అమావాస్య ప్రత్యేక రోజుల్లో కోటి మంది పుణ్యస్నానాలు చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ✦ రాజమహేంద్రవరంలో ఒక మోడల్ ఘాట్ (ఆదర్శ స్నాన ఘట్టం) నిర్మాణానికి అనుమతులు కోరారు.

విస్తరణకే రూ.1500 కోట్లు..?

పుష్కరాల పేరుతో గోదావరి పరివాహక ప్రాంతాన్ని శాశ్వత ప్రాతిపదికన విస్తరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీని కోసం ముందుగా దాదాపు రూ 1500 కోట్ల విడుదలకు సీఎం హామీ ఇచ్చారు.

వీఐపీల కోసం ప్రత్యేకంగా..

ప్రముఖుల తాకిడిని తగ్గించడానికి గామన్ బ్రిడ్జి వద్ద రెండు వీఐపీ ఘాట్‌లు నిర్మిస్తారు. పుష్కర నగరాలు, రవాణా, వసతి సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లపై మరోసారి సమావేశంలో చర్చించి నిర్ణయించనున్నారు. దీనికి బడ్జెట్ ప్రత్యేకంగా కేటాయిస్తారు.

కృత్రిమ మేధ సాయంతో రద్దీ నియంత్రణ

ప్రయాగరాజ్ కుంభమేళాలో రద్దీ నియంత్రణలో కీలకంగా వ్యవహరించిన కృత్రిమ మేధ సాంకేతికతను వినియోగించనున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 63 రద్దీ ఘాట్‌లను గుర్తించగా, అక్కడ ఏఐ టెక్నాలజీ పోల్స్‌ను ఏర్పాటు చేస్తారు.

(c) eenadu

మాదిగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు మాదిగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (24 జనవరి 2026, శనివారం), రేపు (25 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

బాలికల భవితకు భరోసా..!

నేడు జాతీయ బాలికా దినోత్సవం

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

మరింత మెరుగైన దేశ భవిష్యత్తు కోసం ఆడ పిల్లలకు సాధికారత అవసరం. వారి సంక్షేమంతో బాలికల హక్కులు, విద్య, పోషకాహారం, ఆరోగ్యం వంటి అంశాల్లో ఇప్పటికీ చిన్న చూపు కనిపిస్తోంది. పుట్టబోయేది ఆడ బిడ్డ అని తెలియగానే భ్రూణ హత్యలు, పుట్టిన తర్వాత అనేక ఆంక్షలు ఎదుర్కోవాల్సి ఉన్నాయి. బాలికలు ఎదుర్కొంటున్న వివక్షను తొలగించి సమాన అవకాశాలతో సామాజికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2008 నుంచి జాతీయ బాలికా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఒక అమ్మాయి శక్తిమంతురాలైతే ఆ కుటుంబం, సమాజం తద్వారా దేశమంతా శక్తిమంతం కానుందని భావన.

బాలిక హక్కులపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి

ఏటా ఓ ఇతివృత్తంతో..

బాలికల సంక్షేమం ఏటా ఒక ఇతివృత్తంతో అవగాహన కల్పించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. 2024లో 'భవిష్యత్తు కోసం బాలికల దృక్పథం', 2025లో 'బాలికల సాధికారత'. ఇటువంటి 'సాధికారత' ఇతివృత్తాలను ఇచ్చారు. ఈ ఏడాది 'ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికల సాధికారత' అనే అంశాన్ని ప్రకటించింది.

లక్ష్యాలు నిర్దేశించి..

● బాలికలకు విద్య, ఆరోగ్యం, పోషకాహార ప్రాముఖ్యతను తెలియపర్చాలి.
● విద్య, ఉపాధిలో వారికి సమాన అవకాశాలు కల్పించాలి.
● లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, లింగ వివక్షత వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశం.

ఈ నంబర్లలో సమాచారం ఇవ్వొచ్చు..

బాలల హక్కులకు భంగం కలిగినా, బాల్య వివాహాలు చేసినా 1098, అత్యవసర స్థితిలో 112, మహిళల కోసం 181, టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతారు.

అవగాహనతోనే సాధికారత..

బాలికల హక్కులు, బాల్య వివాహాలు, ఆడపిల్ల రవాణా, పోక్సో, బాలిక చట్టాలపై అవగాహన కల్పిస్తున్నాం. బాలికా సాధికారత సంకల్పాన్ని నెరవేర్చేందుకు సమన్వయం అవసరం. వ్యక్తిగత శుభ్రత, మంచి, చెడు స్పర్శ వంటివి తెలియపర్చేలా చైతన్యపరుస్తున్నాం.
- టి.శ్రీదేవి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్

తూర్పు గోదావరి జిల్లాలో..

● జిల్లాలో ఐసీడీఎస్ శాఖకు సంబంధించి ఏడు ప్రాజెక్టులు ఉన్నాయి. వీటి పరిధిలో నమోదైన కిశోర బాలికలు (11 నుంచి 19 ఏళ్లలోపు) 20,440 మంది ఉన్నారు. వీరిని 1869 బృందాలుగా విభజించారు. ● మిషన్ వాత్సల్య పథకం ద్వారా 344 మంది ప్రభుత్వం ద్వారా ఆర్థిక లబ్ధి పొందుతున్నారు. ● గతేడాది నవంబరు 27 నుంచి మార్చి 8వ తేదీ వరకు 'బాల్య వివాహ ముక్తభారత్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బాల్యవివాహాల నిరోధం, లైంగిక వేధింపుల నియంత్రణ, చట్టపరమైన చర్యలు, సాధికారత సంకల్పంతో జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

106 బాల్య వివాహాలకు అడ్డుకట్ట

● 2024లో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు 60 ఫోన్ల నుంచి సమాచారం రాగా 53 వివాహాలను ప్రత్యేక బృందాలు ఆపించాయి. అప్పటికే జరిగిన ఏడు వివాహాలపై కేసులు నమోదయ్యాయి.
● 2025లో 55 బాల్య వివాహాలపై ఫిర్యాదు అందగా వాటిలో 53 నిలిపివేశారు. జరిగిన రెండు వివాహాలపై కేసులు పెట్టారు.

27న ఈపీఎఫ్‌వో 'నిధి ఆప్‌కే నికట్'

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని ఆయా జిల్లాల్లో 'నిధి ఆప్‌కే నికట్'ను ఈ నెల 27న నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ రాజానాథ్ పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి అనపర్తిలోని జీబీఆర్ విద్యాసంస్థ వద్ద ఉదయం 9 గంటల నుంచి నిధి ఆప్‌కే నికట్ జరుగుతుందన్నారు. ముమ్మిడివరంలోని వీరేశ్వరస్వామి ఆలయం (డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా), పిఠాపురం మున్సిపాలిటీ (కాకినాడ జిల్లా), యనమదుర్రులోని అక్షిత షిప్పర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (పశ్చిమ గోదావరి జిల్లా), తుపాకులగూడెంలోని ఐల్ రాగూర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్-1 (ఏలూరు జిల్లా) వద్ద నిధి ఆప్‌కే నికట్ శిబిరాలు ఉంటాయని తెలిపారు. ఆయా జిల్లాల పరిధిలోని పీఎఫ్ సభ్యులు, పింఛనుదారులు, ఎస్టాబ్లిష్‌మెంట్లు హాజరై తమ సమస్యలపై ఫిర్యాదులు అందించవచ్చని, పింఛనుదారులు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించవచ్చని అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ తెలిపారు.

యువత భవిష్యత్తు కోసం లోకేశ్ కృషి

టీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో యువత భవిష్యత్తు కోసం ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కష్టపడుతున్నారని తెదేపా నాయకుడు డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ అన్నారు. గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి నివాసం వద్ద లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన కేక్ కోసి, పంపిణీ చేశారు. ఆయన రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. ముందుగా బాణా సంచా కాల్చి, జై లోకేశ్ అంటూ నినాదాలు చేశారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ✦ ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్, మాల కుల్లి గ్రామ అభివృద్ధి ట్రస్ట్, జీఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం, మలకపల్లి గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అభిమానులు, నాయకులు సుమారు వెయ్యి మంది రక్తదానం చేశారు.

గోరంట్ల నివాసం వద్ద కేక్ కోస్తున్న రవి రామ్ కిరణ్

రేపు హాకీ క్రీడాకారుల ఎంపిక

మసీదుసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: వచ్చేనెల 4వ తేదీ నుంచి 14 వరకూ కాకినాడ డీఎస్‌ఏ మైదానంలో కోకనాడ హాకీ గోల్డ్ కప్ టోర్నమెంట్ నిర్వహించనున్నామని క్లబ్ అధ్యక్షుడు ఎ.బాబ్జి తెలిపారు. స్థానిక పురుష హాకీ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ నెల 25న ఆదివారం ఉదయం 10 గంటలకు క్రీడాకారుల ఎంపిక జరుగుతాయన్నారు. పాల్గొనేవారు వివరాలకు 7075609268 నంబరులో సంప్రదించాలని సూచించారు.

విద్యార్థుల నమోదుపై దృష్టి సారించాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాల విద్యపై ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని.. రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదుపై దృష్టి సారించాలని ప్రాంతీయ విద్యా సంచాలకులు (ఆర్జేడీ- కాకినాడ జోన్-2) జి.నాగమణి అన్నారు. కొవ్వూరు మండల విద్యాశాఖాధికారి కేంద్రం ఆవరణలో ఉప విద్యాశాఖాధికారి (డీవైఈవో) నూతన కార్యాలయాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ డీవైఈవోగా బాధ్యతలు తీసుకున్న దిబ్బీష్ మార్ తక్షణ కాలంలోనే కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు మాట్లాడుతూ డివిజన్ కార్యాలయ ఏర్పాటుతో పరిపాలన సౌలభ్యం పెరిగి మంచి ఫలితాలకు ఆస్కారం రానుందన్నారు. ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రతినిధి మంగెన శ్రీరామారావు, డీఈవో కార్యాలయ ఏడీ వెంకట్రాజు, కొయ్యలగూడెం డీవైఈవో రామన్నదొర, ప్రధానోపాధ్యాయుల సంఘ నాయకులు కె.సత్యనారాయణ, రామానుజం, ఫణి శేఖర్ రాజు, ఎంఈవోలు శ్రీదేవి, రామకిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొవ్వూరులో డీవైఈవో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న విద్యాశాఖ ఆర్జేడీ నాగమణి

బుద్ధగయ మాదిరిగా బుద్ధవిహార్

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: బుద్ధగయలో మహాబోధి విహార్ స్థాయిలో బుద్ధవిహార్‌ను నిర్మించనున్నట్లు బౌద్ధభిక్షు దీపదీ అనాలయో అన్నారు. ఉండ్రాజవరంలో నూతనంగా నిర్మించిన బుద్ధ విహార్‌లో ఈ నెల 25న జరిగే కలశ స్థాపన సందర్భంగా బౌద్ధభిక్షు వద్ద విలేకరుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బుద్ధవిహార్‌లో 7 స్తూపాలపై 7 కలశాలు స్థాపించనున్నట్లు వెల్లడించారు. బౌద్ధ సారాంశం, ప్రత్యేకతను తెలిపేలా రెండు పాటలను ఆవిష్కరించారు.

మాట్లాడుతున్న పీఠాధిపతి అనాలయో

రెడ్‌క్రాస్ క్యాన్సర్ బ్లాక్ నిర్మాణానికి విరాళాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడలోని ప్రభుత్వ జీజీహెచ్ వెనుక రూ.7.08 కోట్లతో నిర్మిస్తున్న రెడ్‌క్రాస్ క్యాన్సర్ బ్లాక్ నిర్మాణానికి కొత్తగా రూ.50 లక్షల విరాళాలు అందినట్లు రెడ్‌క్రాస్ రాష్ట్ర వైస్ చైర్మన్ వై.డి.రామారావు తెలిపారు. సీటీ స్కాన్, ఎక్స్‌రే విభాగ నిర్మాణానికి జెమిని ఎడిబుల్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సంస్థ రూ.25 లక్షలు, పైడా వెంకట నారాయణ సుశీల రాఘవ రత్నమ్మ అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు రూ.10 లక్షలు, ఆదిత్య విద్యాసంస్థల అధినేత ఎన్.శేషారెడ్డి రూ.10 లక్షలు, కె.పెద్దిరాజు రూ.5 లక్షలు అందించారని చెప్పారు. క్యాన్సర్ బ్లాక్ నిర్మాణం త్వరితగతిన జరుగుతుందని, ఇటీవల స్లాబు నిర్మాణం పూర్తయిందని రామారావు వెల్లడించారు.

నన్నయలో 'వందేమాతరం' వేడుకలు నేడు

రాజానగరం, న్యూస్‌టుడే: వందేమాతరం రాసి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం నన్నయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వీసీ ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. స్వతంత్ర పోరాటంలో కోట్లమంది భారతీయులో స్ఫూర్తి నింపిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పిలుపుతో నన్నయలో వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ వై.మేఘాస్వరూప్ తదితరులు పాల్గొంటారని, రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, ఎస్‌కేఆర్ మహిళా కళాశాల, ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలల నుంచి ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొంటారని చెప్పారు.

తిరుమలలో సరస్వతీ హోమం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని కాతేరు తిరుమల విద్యాసంస్థల్లో శుక్రవారం నాగాబట్ల కామేశ్వరశర్మ ఆధ్వర్యంలో వింజమూరి సుబ్బారావు బృందంతో సరస్వతీ హోమం వైభవంగా నిర్వహించారు. తిరుమల విద్యాసంస్థల అధినేత నున్న తిరుమలరావు, సరోజినిదేవి దంపతులు హోమాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు మంచి బుద్ధి కలిగి ఉండాలన్నారు. లక్ష్యాలను నెరవేర్చుకోవడంలో శ్రమ ఉన్నా భగవంతుడి ఆశీస్సులు కూడా ఉండాలన్నారు. మనపై మనకు విశ్వాసం పెంపొందించుకోవడానికి ఈ హోమం ఎంతో బలం ఇస్తుందన్నారు. వేల మంది విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ద్రవ్యాలతో హోమంలో పాల్గొన్నారు. విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న తిరుమల విద్యాసంస్థల అధినేత తిరుమలరావు దంపతులు

రోడ్డు కోసం ఆందోళన.. రాతపూర్వక హామీతో విరమణ

రాజవొమ్మంగి: కాకినాడ జిల్లా ఏలేశ్వరం-జడ్డంగి రోడ్డు నిర్మించాలనే డిమాండుతో రహదారి సాధన కమిటీ, పలు ప్రజా సంఘాల ఆందోళన శుక్రవారం కూడా కొనసాగింది. గురువారం రాత్రంతా వారు చలిలోనే ఉన్నారు. జె.అన్నవరం, మర్రివీడు, తిమ్మాపురం గ్రామస్థులు ఆందోళనకు దిగారు. రోడ్డు వేసే వరకూ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. రహదారిపై బైఠాయించి రాకపోకలకు అంతరాయం కలిగించడంతో పెద్దాపురం డీఎస్పీ డి.శ్రీహరిరాజు, ప్రత్తిపాడు సీఐ సూర్యఅప్పారావు, ఎస్సై రామలింగేశ్వరరావు, ఆర్‌అండ్‌బీ అధికారులు ఆందోళనకారులతో చర్చించారు. ప్రజల ఆందోళనను ఎస్‌ఈ ఉన్నతాధికారులు, మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఫిబ్రవరిలో రోడ్డు పనులు చేపడతామని ర.భ ఏఈఈ రాఘవరావు తెలిపారు. రాతపూర్వకంగా హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

డీఎస్పీ, సీఐ సమక్షంలో హామీపత్రం అందిస్తున్న ర.భ. శాఖ అధికారి

ఏలేశ్వరం-గొంటివానిపాలెం మార్గాన్ని బాగుచేయండి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ, పోలవరం జిల్లాలను అనుసంధానం చేసే ఏలేశ్వరం-గొంటివానిపాలెం రహదారిని బాగు చేయాలని పలువురు సర్పంచులు, సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్‌కు సర్పంచులు కె.సూరిబాబు, ఎస్.చంద్రుడు, పోలవరం జిల్లా సీపీఎం కార్యదర్శి బి.కిరణ్ వినతి పత్రం అందజేశారు. గత కొన్నేళ్లుగా ఈ రహదారి అధ్వానంగా ఉందని, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని వివరించారు. అలాగే రమణయ్యపేట నుంచి జె.అన్నవరం వరకు రహదారికి నిధులు కేటాయించాలని కోరారు.

ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్‌కు వినతి పత్రం అందజేస్తున్న సర్పంచులు, నాయకులు

జన్ సాధారణ్ ప్రత్యేక రైళ్లు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: గుంటూరు డివిజన్‌లోని నంబూరులో జరిగే బైబిల్ మిషన్ వార్షిక సదస్సుకు వెళ్లేవారి అదనపు రద్దీ దృష్ట్యా జిల్లా మీదుగా జన్ సాధారణ్ ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26న కాకినాడటౌన్-గుంటూరు(07625), 27న గుంటూరు-కాకినాడటౌన్(07626) ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. సామర్లకోట, బిక్కవోలు, అనపర్తి, ద్వారపూడి, రాజమహేంద్రవరం, నిడదవోలు రైల్వేస్టేషన్లలో ఆగుతాయి.

పాదగయ క్షేత్రంలో అర్చకుల నిరసన

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం పాదగయ క్షేత్రంలో కొంతకాలంగా అర్చకులకు, చాత్తాద వైష్ణవులకు మధ్య వివాదం నడుస్తోంది. దాంతో ఇక్కడి పుష్కరిణిలో తమ పితరులకు పిండ ప్రదానాలు చేయించుకునేందుకు వచ్చినవారు ఇబ్బందులకు గురవుతున్నారు. శుక్రవారం చాత్తాద వైష్ణవులకు చెందిన వ్యక్తి భక్తులతో పిండ ప్రదానం జరిపిస్తుండగా పలువురు అడ్డుకున్నారు. పూర్వపు ఆచారాలు కొనసాగించాలని, ఆలయ పవిత్రతను కాపాడాలని ఉమాకుక్కుటేశ్వర బ్రాహ్మణ పురోహిత సంఘం నాయకులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాత్తాద వైష్ణవులు పుష్కరిణి చుట్టూ కార్యక్రమాలు చేసుకోవాలని, అర్చకులు ఆలయ మండపం వద్ద పిండ ప్రదానాలు జరిపించాలని నిబంధన ఉందన్నారు. సమస్యను పరిష్కరించేంతవరకు ఇక్కడ ఇతర కార్యక్రమాలు జరగనివ్వమన్నారు. దీనిపై ఈవో జగన్మోహన్‌శ్రీనివాస్ స్పందిస్తూ.. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు.

జాతీయ చేనేత సమాఖ్య కార్యవర్గ ప్రమాణస్వీకారం రేపు

కాకినాడ నగరం: జాతీయ చేనేత సమాఖ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఆదివారం కాకినాడలో నిర్వహిస్తున్నట్లు ఆ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పప్పు దుర్గారమేష్ తెలిపారు. ఆయన శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ కార్యక్రమానికి పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, చేనేత సంఘ జాతీయ, రాష్ట్ర నాయకులతో పాటు హాజరవుతారన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీల్లో విజేతగా తూర్పు జట్లు

విజేతగా నిలిచిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహిళల జట్టుకు జ్ఞాపిక ఇస్తున్న దృశ్యం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో గురువారం నుంచి శుక్రవారం రాత్రి వరకు జరిగిన శ్రీమతి గన్నమని భానుమతి మెమోరియల్ 2వ త్రీ అండ్ త్రీ ఆంధ్రప్రదేశ్ సీనియర్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్ షిప్ బాస్కెట్‌బాల్ పోటీల్లో పురుషుల, మహిళల విభాగాల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జట్లు విజేతగా నిలిచాయి. మొత్తం 13 జిల్లాల నుంచి పురుషుల జట్లు, 11 జిల్లాల నుంచి మహిళల జట్లు ఈ పోటీల్లో తలపడ్డాయి. పురుషుల విభాగంలో రన్నర్స్‌గా అనంతపురం జట్టు, 3వ స్థానంలో చిత్తూరు జట్టు, మహిళల విభాగంలో రన్నర్స్‌గా విశాఖపట్నం, మూడవ స్థానంలో కృష్ణా బాస్కెట్‌బాల్ జట్లు నిలిచాయి. ఈ విజేతలకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి, నాయుడు, కొండపల్లి రవికుమార్, డా.కోట సతీష్‌కుమార్, దుర్గారావు, బీఎస్ఎస్ శాస్త్రి తదితరులు జ్ఞాపికలు అందజేశారు. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఎంపికైన ఆంధ్రప్రదేశ్ పురుషుల, మహిళల జట్లుకు శిక్షణా క్యాంపు రామచంద్రపురంలోనే కొనసాగుతుందని చక్రవర్తి తెలిపారు. వీరు ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు దిల్లీలో జరిగే 5వ ఆల్‌ఇండియా త్రీ అండ్ త్రీ ఛాంపియన్ షిప్ బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొనున్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పురుషుల జట్టుకు బహుమతి ఇస్తున్న ప్రముఖులు

చనిపోతానంటూ అదృశ్యమైన బాలిక

● గంటన్నరలో గుర్తించిన పోలీసులు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఫోన్ ఎక్కువగా చూస్తుందని తల్లిదండ్రులు మందలించడంతో చనిపోదామని ఇంటి నుంచి వెళ్లిపోయిన బాలికను రాజమహేంద్రవరం మూడో పట్టణ పోలీసులు గంటన్నరలోనే గుర్తించి క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన ఘటన శుక్రవారం ఉదయం జరిగింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. నగరంలోని ఆర్యేనగర్‌కు చెందిన బాలిక(12) ఓ ప్రైవేటు పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. ఈ నెల 22న సాయంత్రం ఆమెను కుటుంబ సభ్యులు మందలించడంతో 23న తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకోవాలని ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆమె తాత 112కు ఫోన్ చేయగా వెంటనే మూడో పట్టణ పోలీసుస్టేషన్ సీఐ వర్రి అప్పారావు స్పందించారు. ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాలు, బాలిక వెంట తీసుకెళ్లిన ఫోన్‌లో ఇన్‌స్టాగ్రామ్ లొకేషన్ల ఆధారంగా తొర్రేడులో ఉందని గుర్తించి కేవలం గంటన్నరలోనే బాలికను వెనక్కి తీసుకొచ్చారు. బాలిక, ఆమె తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.

రైలు పట్టాలపై మృతదేహం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కొవ్వూరు- రాజమహేంద్రవరం మధ్య డౌన్‌లైన్ స్పీడ్ ట్రాక్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు తాడేపల్లిగూడెం రైల్వే ఎస్సై పి.అప్పారావు తెలిపారు. తెల్లవారుజామున పట్టాల మధ్య ఓ వ్యక్తి చనిపోయి ఉన్నట్లు ట్రాక్‌మేన్ సమాచారం ఇచ్చాడన్నారు. 40 నుంచి 55 ఏళ్ల లోపు ఉన్న వ్యక్తి ప్యాంటు, చొక్కా ధరించాడని, కుడి చేతికి వినాయకుడి ఉంగరం ఉందన్నారు. అంతకుమించి మృతుడి వివరాలు తెలియరాలేదన్నారు. మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. అతని ఆచూకీ తెలిస్తే 9247585733 7013360296 చరవాణులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఆలయ నిర్మాణ పనుల నిలిపివేత

గొల్లప్రోలు: స్థానిక కొత్తపేటవీధిలోని నగర పంచాయతీకి చెందిన స్థలంలో ఆలయ నిర్మాణ పనులు చేపట్టడంపై వివాదం నెలకొంది. గతంలో బహిరంగ మరుగుదొడ్డిగా వినియోగించిన స్థలంలో దేవుళ్ల విగ్రహాలు ఏర్పాటు చేసి గుడి నిర్మిస్తుండగా అధికారులు పనులను నిలిపివేశారు. నగర పంచాయతీకి చెందిన స్థలాన్ని ఆక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డు సైతం ఆ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. గుడి నిర్మాణానికి సంబంధించిన ప్రతినిధులతో కమిషనర్ శ్రీనివాసులు, టీపీవో నీలిమాదీప్తి, సీఐ శ్రీనివాస్, ఎస్సై రామకృష్ణ శుక్రవారం రాత్రి నగర పంచాయతీ కార్యాలయంలో చర్చలు జరిపారు. గతంలో ప్రజాప్రతినిధుల అనుమతితోనే ఆ స్థలంలో గుడి నిర్మాణం ప్రారంభించామని ప్రతినిధులు వివరించారు.

దమ్ము ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి

బోల్తాపడిన ట్రాక్టర్

కాట్రేనికోన, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తూ దమ్ము ట్రాక్టరు తిరగబడి డ్రైవర్ మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వేట్లపాలేనికి చెందిన గుత్తుల వేణుగోపాలరావు(42) అవివాహితుడు. తల్లితో కలసి ఉంటూ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తండ్రి రామకృష్ణ గతంలో మరణించారు. తల్లికి అతనే ఏకైక ఆధారం. శుక్రవారం సాయంత్రం గ్రామ సమీపంలో ఓ చేలో దమ్ము చేస్తుండగా ప్రమాదవశాత్తూ ట్రాక్టరు తిరగబడి వేణుగోపాలరావు దాని కింద బురదలో ఇరుక్కుపోయాడు. స్థానికులు అక్కడకి చేరుకుని మరో వాహనం సాయంతో ట్రాక్టర్‌ను అక్కడి నుంచి తొలగించారు. అతడు అప్పటికే మృతి చెందాడు. భర్త, కుమారుడు దూరమై అనాథగా మారిన తల్లి సత్యవేణి రోదించడం అక్కడివారిని కలచివేసింది. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఎస్సై అవినాష్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-18,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	150-00
రిటైల్ లైవ్	177-00
డ్రెస్డ్	257-00
స్కిన్‌లెస్	292-00

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-75 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368.

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BUSINESS OFFER

బంగారంబ్యాంకులలో, ముత్తూట్, మనప్పురం ఇతర ప్రైవేట్‌సంస్థల్లో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 9849138626

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

HEALTH & CARE

సంక్రాంతి శుభాకాంక్షలు
రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు
MD, DM (Rheumatology, NIMS, HYD)
24-1-2026న (శనివారం) 11 Am to 5 PM వరకు
రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సిపిసి ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద
ఫోన్: 94929 41177
మరియు
25-1-2026న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

PROFESSIONAL SERVICES

VAASTU

మీ ఇల్లు, ఆఫీసు, స్థలాలకు వాస్తు సరిచేసుకోండి. కొత్త ఇంటి నిర్మాణంకై వాస్తు డ్రాయింగ్స్ ఇస్తాం. వాస్తు సలహాలకు ✆ 9246624248.

REAL ESTATE

LAND FOR SALE

KAKINADA RURAL

కరప గ్రామంలో 1.4 ఎకరాల మెట్టభూమి మరియు 150 గజాల ఇండ్ల స్థలము అమ్మకమునకు కలవు. Cont. Cell: 80748 99712, 86888 84081.

GENERAL

పెద్దాపురం జగ్గంపేట రోడ్డు దగ్గర, కాట్రావులపల్లి గ్రామం, 2.5 ఎకరాల హౌస్ సైట్లకు అనుకూలం. ఫోన్: 96204 74470.

PLOT FOR SALE

BHOGAPURAM

Vizag Commercial Venture Newly Launched at Bhogapuram, Airport Road. Suitable for all Types of Business. 9992273747.

KAKINADA CITY

KKD పల్లంరాజునగర్ పవన్ గార్డెన్స్ పక్కన 50x80 స్థలం, తుని-అన్నవరం మధ్యన హైవేకి 1 కి.మీ.లో 30 సెం॥, గంగరాజునగర్‌లో బిల్డింగ్ అమ్మకం. 9912130247.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

AP NTR జిల్లా పెనుగంచిప్రోలు 6ఎ॥ మామిడితోటతో మంచి ఆదాయం కలిగిన కళ్యాణ మండపాలు-2 (A/C, Non A/C) అన్ని వసతులతో 12.5CRకే అమ్మకం. ✆ 77997 95599.

EENADU for Advertisement Contact: 8008597607

TO LET

WANTED

అమలాపురంనందు కార్పెట్ ఏరియాలో 1200-1500 చ॥అ॥ గల బిల్డింగ్ గవర్నమెంట్ ఆఫీస్ పెట్టుటకు అద్దెకు కావలెను. ఆసక్తి ఉన్నవారు ఎర్రవంతెన రోడ్లోని లీగల్ మెట్రాలజీ ఆఫీసును సంప్రదించగలరు.

JOBS

Wanted Male Counselors and Admission Dept. Staff Qualification any Degree. Age Limit: 25 to 45 Years having Experience in Educational Organisations will be preferable. Salary upto: 18,000/- working Location: Master Minds College, Rajahmundry. Contact: 9248733370.

Wanted Experienced Social Teacher for High School, Primary Teachers Akshara School, Razole. Ph: 08862-295566, 7672020375.

ఫ్యాక్టరీలో తేలికపాటి పనిచేయుటకు యువతి/యువకులు కావలెను. 9 గంటలు డైలీ పని ఉండును. నెలకు రెండు ఆదివారములు సెలవు. సంప్రదించండి: 9000557999.

ల్యూమిరైస్ Pvt. Ltd., రావులపాలెంలో పనిచేయుటకు 1. లైన్ సూపర్‌వైజర్, 2. పర్చేజ్ అసిస్టెంట్ (MBA/ BBA/ B.Tech./ ఏదైనా డిగ్రీ) Fresher, 3. RM స్టోర్స్ అసిస్టెంట్ (స్టోర్‌లో 2Y అనుభవం), 4. అకౌంట్స్ అసిస్టెంట్ (ఫ్రెషర్ లేదా అనుభవం ఉన్నవారు, అకౌంటింగ్‌పై అవగాహన). కాల్స్/వాట్సాప్: 7032876262.

హౌస్‌కీపింగ్ సిబ్బంది అవసరం, శుభ్రపరచడం మరియు నిర్వహణ పని, ఉచిత ఆహారం మరియు వసతి. Contact Cell: 93816 35350.

సూరంపాలెం ప్రగతి ఇంజినీరింగ్ కాలేజ్ ఎదురుగాపున్న హాస్టల్‌కు బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ (BDM) ఫుల్‌టైమ్ కావలెను. భోజనం+ వసతి కలదు. 8309798009.

కావలెను: నిడదవోలు మం. శంకరాపురంలో హృదయాలయం మానసిక దివ్యంగుల ఆశ్రమంలో పని చేయుటకు ఆయాలు జీతం18,000, వార్డెన్లు స్త్రీ/పు జీతం14,000, కేర్‌టేకర్ స్త్రీ/పు జీతం16,000, వంట చేయువారు జీతం 14,000. ✆ 94933 08199, 94920 07476.

రాజమండ్రిలో ప్రముఖ ఫర్నీచర్ షోరూం హోమ్ కంఫర్ట్స్ నందు పనిచేయుటకు ★ అకౌంటెంట్ ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ టెలీకాలర్ కావలెను. ✆ 93470 23002.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్‌కు, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

వైజాగ్, మధురవాడలోని లేడీస్ హాస్టల్ నందు వంటపని చేయుటకు భార్యాభర్తలు మరియు వర్కర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 94934 90100.

SECURITY GUARDS

జై గణేష్ సెక్యూరిటీ సర్వీసెస్‌లో కొవ్వూరు, సగ్గొండ, తాడువాయిలలో సెక్యూరిటీ గార్డ్స్, 8 గంటల డ్యూటీ, జీతం: Rs. 15,000/-, PF, ESI, W/H. ✆ 63030 40953.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 రంపచోడవరం 9490877172 అడ్డతీగల 9491575045 దేవీపట్నం 7673936638 గంగవరం 9493541083

సమస్య: మానూడేమిల్లిలోని ఆశ్రమ పాఠశాలలు, చెలకవీధి నుంచి వచ్చే మురుగు కొండవాగులో కలుస్తోంది. ఫలితంగా వాగు నీటిపై ఆధారపడే ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు.
– భాస్కరరావు స్థానికుడు

సమాధానం: వాగులో మురుగు కలవకుండా చర్యలు తీసుకుంటాం.
–శ్రీనివాసరావు గ్రామకార్యదర్శి
– న్యూస్‌టుడే, మారేడుపల్లి

సమస్య: దూసరపాము కూడలి నుంచి నెలిమెట్ల వెళ్లే మార్గంలో చిట్రోలుబోతు వాగు పొంగితే రాకపోకలు నిలిచిపోతున్నాయి. వంతెన నిర్మించాలి.
– అప్పలరాజు, సీతారామపురం

సమాధానం: సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేస్తాం. నిధులు మంజూరుకాగానే పనులు చేపడతాం.
– ప్రదీప్. ఏఈఈ. ర.భ.శాఖ
– న్యూస్‌టుడే, రాజవొమ్మంగి

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మందులు అందిస్తున్న తెదేపా నాయకులు

కూనవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెదేపా మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి ఆదినారాయణ కోరారు. కాచవరంలో శుక్రవారం నిర్వహించిన పశు వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పశువులను పరీక్షించి అవసరమైన మందులను వెటర్నరీ అసిస్టెంట్ కొండయ్య అందించారు. చింతం సాయికిరణ్, బొల్లి నాగరాజు, వినోద్, జంపన్న పాల్గొన్నారు.

‘ఎమ్మెల్యేపై నిందలు మోపడం సరికాదు’

సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

కూనవరం, న్యూస్‌టుడే: మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేపై సీపీఎం నాయకులు ప్రొటోకాల్ పాటించలేదంటూ నిందలు మోపడం సరికాదని తెదేపా మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కర్‌రావు అన్నారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సచివాలయాల ప్రారంభోత్సవాలకు సీపీఎం ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం అందించారన్నారు. సమయానికి రాకపోవడంతో ఎమ్మెల్యే సూచనల మేరకు అధికారులు ఫోన్ చేసినా వారు రాలేదన్నారు. ఆలస్యం అవుతున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహించారన్నారు. ముందస్తుగానే సమాచారం ఇచ్చినా రాకుండా నిందలు మోపడం ఎంత వరకు సమంజసమో వారే ఆలోచించుకోవాలన్నారు. పొడియం అప్పారావు, ఉమామహేశ్వరరావు, వాసు, శివయ్య, రత్తయ్య పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు, ఐసీడీయస్ సిబ్బంది

గంగవరం, న్యూస్‌టుడే: బాల్య వివాహ విముక్త భారత్ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ.. కృషిచేయాలని ఐసీడీయస్ సీడీపీవో సుచరిత ఆదిలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని లక్కొండలో విద్యార్థులతో కలిసి బాల్య వివాహ విముక్త భారత్ కార్యక్రమం నిర్వహించి అందరికి అవగాహన కల్పించారు. ఏబీఎఫ్ హేమమాధురి, హెచ్‌ఎం రఘుబాబు, ఐసీడీయస్ సూపర్‌వైజర్ కుమారి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో దిగుబడులు

గంగవరం, న్యూస్‌టుడే: రైతులు సేంద్రియ ఎరువులతో సాగుచేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాధారికారి కే.విశ్వనాద్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని లక్కొండలో పొలంబడి క్షేత్రదినోత్సవాన్ని నిర్వహించి రైతులకు సేంద్రియ వ్యవసాయం, ఎరువుల వినియోగం కోసం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను, సాగు విధానాలు, జీడీ మామిడి తోటలు పెంపకం తదితర అంశాలపై వారికి ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. ఏపీవో వై. ప్రకాష్, ఏబీఎఫ్ హేమమాధురి, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో ఎంతో మేలు కలుగుతోందని వ్యవసాయ ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం వై. రాబిన్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పురుగు మందులు, ఎరువులు ఎక్కువగా వాడటం వల్ల విషపూరిత ఉత్పత్తులు వస్తున్నాయని, నేల సారం తగ్గుతోందన్నారు. ఏవో చక్రధర్ మాట్లాడుతూ శాస్త్రవేత్తల సూచనల ప్రకారం ఎరువులు వినియోగించాలని, తక్కువ యూరియా వాడాలన్నారు. తదుపరి సీజన్ నుంచి పంట నమోదు చేయించుకున్న వారికే యూరియా సరఫరా ఉంటుందన్నారు. ఏఈవో భవాని, వీఏఏలు భరద్వాజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

లారీ దూసుకెళ్లి 9 ఆవులు మృతి

చింతూరు, గంగవరం: చింతూరు మండలం సరివెల గ్రామంలోని జాతీయ రహదారి 30లో గుర్తు తెలియని లారీ ఢీకొని 9 ఆవులు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాలో గోవులను కొనుగోలు చేసిన వ్యాపారులు చింతూరు, భద్రాచలం మీదుగా ఎటపాక మండలం బాసవాగుకు నడిపించుకుంటూ తీసుకువెళ్తుండగా సరివెల వద్ద చింతూరు వైపు వస్తున్న లారీ ఒక్కసారిగా దూసుకురావడంతో 9 మృత్యువాత పడ్డాయి. మరో ఐదు ఆవులకు తీవ్రగాయాలయ్యాయి. జాతీయ రహదారి రక్తసిక్తంగా మారిందని, ప్రమాదానికి అతివేగమే కారణమని గ్రామస్థులు చెబుతున్నారు. కబేళాకు పశువులను తరలిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నేడు ‘స్వచ్ఛ రథం’ ప్రారంభం

రంపచోడవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ‘స్వచ్ఛ రథం’ కార్యక్రమాన్ని రంపచోడవరంలో శనివారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి ప్రారంభిస్తారని ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. పరిశుభ్రమైన పల్లెలే లక్ష్యంగా ఇళ్లలోని వారు చెత్తను బయట వేయకుండా ఇంటి వచ్చే స్వచ్ఛ రథం వద్ద ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్, పాత ఇనుము, పేపర్లు ఇస్తే వాటి బరువుకు అనుగుణంగా నగదు లేదా గోధుమపిండి, నూనె, కందిపప్పు, సబ్బులు అందజేస్తారన్నారు. ఈ వాహనం రోజుకు రెండు గ్రామాల్లో పర్యటిస్తుందని ఎంపీడీవో చెప్పారు.

పాఠశాలల్లో పొంచి ఉన్న ప్రమాదాలు

పరిశీలన

మారేడుమిల్లి, గంగవరం, న్యూస్‌టుడే: మన్యంలోని పలు పాఠశాలల్లో నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులకు అడుగడుగునా ప్రమాదాలు పొంచి ఉంటున్నాయి. మారేడుమిల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాల స్వాగత ద్వారం (ఆర్చి) పాతకాలం నాటిది కావడంతో ప్రమాదకరంగా ఉంది. ఎప్పుడు కూలిపోతుందో తెలియని దుస్థితికి చేరింది. ప్రహరీకి ఏర్పాటు చేసిన గేటు పూర్తిగా విరిగిపోయి తుప్పుపట్టి పక్కకు పడిపోయి ఉంది. ప్రహరీ కూడా అక్కడక్కడా కూలుతోంది. స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలుర పాఠశాలలో కొత్తగా అదనపు భవన నిర్మాణం చేపట్టడంతో దీనికి సంబంధించిన సామగ్రిని ఆవరణలోనే వేశారు. ఈ ప్రదేశంలోనే విద్యార్థులు ఆడుతుండటంతో ప్రమాదం పొంచి ఉంది.

మారేడుమిల్లి జడ్పీ హైస్కూలులో ప్రమాదకరంగా ఉన్న ఆర్చి, విరిగిన గేటు

శిథిలావస్థలో భవనాలు..

గంగవరం మండలంలోని పలు గిరిజన ప్రాథమిక పాఠశాలలు, ఎంపీపీ పాఠశాలల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. వీటిలో విద్యార్థులకు తరగతులు నిర్వహించేందుకు ఉపాధ్యాయులు, పిల్లలను బడికి పంపేందుకు తల్లిదండ్రులు భయపడుతున్నారు. మండలంలో మొత్తం 61 పాఠశాలలు ఉండగా చిన్నగార్లపాడు, యర్రంపాలెం, బీఎస్ఆర్ పట్నం, పాతన్నదొరపాలెం, పిండికొండవీధి, వేమనపల్లిలో జీపీఎస్ పాఠశాలలు, ఎల్లాపురం, దొరమామిడి, ఒడ్డిచెరువు ఎంపీపీ పాఠశాలల్లో భవనాల స్లాబ్‌లు దెబ్బతిని పెచ్చులూడి పడుతున్నాయి. వర్షాకాలంలో పైకప్పుల నుంచి నీరు కారుతుండటంతో తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు.

మారేడుమిల్లి బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్మాణ సామగ్రితో అవస్థలు

నివేదికలు పంపించాం..

చిన్నగార్లపాడు జీపీఎస్ పాఠశాలకు మాత్రమే నూతన భవనం మంజూరయింది. మిగిలినచోట మరమ్మతులకు రూ.5 లక్షల చొప్పున నిధుల విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. నూతన భవనాలు మంజూరు చేయాలని కోరుతూ ఉన్నతాధికారులకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాం.
– వై.మల్లేశ్వరరావు, ఏజన్సీ డీఈవో, రంపచోడవరం

వ్యక్తిగత పనులు చేయిస్తామంటే నమ్మొద్దు

ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏజెన్సీ ప్రాంతంలో ఎవరైనా వ్యక్తిగత పనులు చేయిస్తామని నమ్మబలికితే ప్రజలెవరూ మోసపోవద్దని ఐటీడీఏ పీవో, జాయింట్ కలెక్టర్ స్మరణ్‌రాజ్ అన్నారు. శుక్రవారం పీవో ఒక ప్రకటన విడుదల చేశారు. రంపచోడవరంలో ఓ వ్యక్తి హ్యూమన్ రైట్స్ జాతీయ మానవహక్కుల సంఘం అధ్యక్షుడినని, తెలంగాణ రాష్ట్రం నుంచి గుర్తింపు కార్డు తీసుకొన్నానని చెప్పుకుంటూ తిరుగుతున్నాడన్నారు. ఆ వ్యక్తికి జాతీయ మానవ హక్కుల సంఘంలో ఎలాంటి సభ్యత్వం లేదని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పీవో పేర్కొన్నారు.

ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ సంఘ సమావేశం రేపు

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఆదివాసీ (గిరిజన) ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం జిల్లా సమావేశాన్ని స్థానిక ఆదివాసీ భవనం వద్ద ఈ నెల 25న నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల ఆదిరెడ్డి, కార్యదర్శి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ఆదివాసీల సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. ఆదివాసీల జేఏసీ నేతలు, ఉద్యోగులు, ఆదివాసీలు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

ప్రతీ అర్జీ పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

వరరామచంద్రాపురం: ప్రజాదర్బార్‌లో వచ్చే ప్రతీ అర్జీ పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. రేఖపల్లిలో శుక్రవారం వెలుగు కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో 100పైగా దరఖాస్తులను స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కస్తూరిబా బాలికల కళాశాలకు వెళ్లారు. పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. ఏఎస్‌డీఎస్‌లో ఏర్పాటు చేసిన తెదేపా కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. తెదేపా నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాస్ యాదవ్, జడ్పీటీసీ సభ్యులు వాళ్ల రంగారెడ్డి, తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు బొర్రా నరేశ్, ఎంపీడీవో ఇమ్మానుయేల్, తహసీల్దార్ సరస్వతి, ఎస్సై సంతోశ్‌కుమార్ పాల్గొన్నారు.

మహిళలకు ఉపాధి అవకాశాలు

గంగవరం: గిరిజన ప్రాంతాల్లో మహిళలకు గిరికిరణం ఆగ్రో ఫారెస్టు ఫౌండేషన్ సంస్థ ద్వారా ఉచిత శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని గంగవరం జడ్పీటీసీ సభ్యురాలు, సంస్థ డైరెక్టర్ అచ్చుత బేబిరత్నం అన్నారు. శుక్రవారం గంగవరంలో గిరి కిరణం ఆగ్రో ఫారెస్టు సంస్థ కార్యాలయాన్ని ఛైర్మన్ వెంకటరమణలతో కలిపి ప్రారంభించారు. ఎంపీడీవో వై. లక్ష్మణరావు, రంపచోడవరం జడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, ఎంపీపీ శ్రీదేవి, గంగవరం వైస్‌ఎంపీపీ గంగాదేవి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు

సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు

మోతుగూడెం, న్యూస్‌టుడే: స్థానిక సద్గురు ప్రసన్నసాయి మందిరంలో శ్రీపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని సరస్వతీదేవికి, సాయినాథుడికి ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృత అభిషేకాలు చేసి నూతన వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. స్థానిక భక్తులు, విద్యార్థులు అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

భక్తి శ్రద్ధలతో వసంత పంచమి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: వసంత పంచమి పురస్కరించుకుని శుక్రవారం రాజవొమ్మంగిలోని షిర్డీ ఆలయ ప్రాంగణంలోని సరస్వతీదేవికి విద్యార్థులు పూజలు నిర్వహించారు. విగ్రహం వద్ద పుస్తకాలు, పెన్నులు ఉంచి పురోహితుడు భానుమూర్తి పుష్పాలతో పూజలు చేశారు.

కొత్త భవనంలోకి ఎంపీడీవో కార్యాలయం

భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి హేమంత్, జడ్పీటీసీ సభ్యురాలు విజయ, నాయకులు

కూనవరం, న్యూస్‌టుడే: కోతులగుట్ట సచివాలయంలో నిర్వహిస్తున్న ఎంపీడీవో కార్యాలయాన్ని టేకులబోరు ఏటీడబ్ల్యూవో కార్యాలయ ఆవరణలోకి మార్చారు. కొత్త భవనాన్ని సర్పంచి హేమంత్, జడ్పీటీసీ సభ్యురాలు విజయ, కూటమి నాయకులు శుక్రవారం ప్రారంభించారు. ఎంపీడీవో ఆశీర్వాదం, కూటమి నాయకులు పొడియం అప్పారావు, ఉమామహేశ్వరరావు, బద్రి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మూగ జీవాల సంరక్షణకు పాటుపడాలి

రంపచోడవరం, న్యూస్‌టుడే: మూగ జీవాల సంరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని పశుసంవర్ధకశాఖ జేడీ షేక్ అహ్మద్ షరీఫ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ రవికుమార్ ఆధ్వర్యంలో జంతుశాస్త్ర విభాగ అధ్యాపకులు బుజ్జి, వేనిక పర్యవేక్షణలో జీవజాతుల సంక్షేమంపై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వెటర్నరీ షరీఫ్ మాట్లాడుతూ జంతువుల సంక్షేమానికి పాటుపడాలన్నారు. విద్యార్థులతో ర్యాలీ చేశారు.

జంతువుల సంక్షణపై ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

దస్త్రాలన్నీ పోర్టల్‌లో నమోదు చేయాలి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: పోలీసుస్టేషన్లలో వివరాలు, దస్త్రాలను ఎప్పటికప్పుడు క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్(సీసీటీఎన్ఎస్) పోర్టల్లో అప్‌డేట్ చేయాలని తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్ పేర్కొన్నారు. ఇటీవల జిల్లాలో విలీనమైన నాలుగు పోలీసుస్టేషన్ల సీఐలు, ఎస్సైలు శుక్రవారం రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈస్ట్‌జోన్ డీఎస్పీ బి.విద్య మండపేట టౌన్, మండపేట గ్రామీణం, అంగర, రాయవరం పోలీసుస్టేషన్ల వివరాలు, భౌగోళిక, రాజకీయ స్వరూపం, కేసులు, శాంతిభద్రతల సమస్యలు వంటివి ఎస్పీకి వివరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహకిషోర్

అనంతరం ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని బ్లాక్ స్పాట్లలో డ్రోన్ నిఘా పెంచాలన్నారు. అనుమానిత ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ చేపట్టాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపటం, బహిరంగ మద్యం తాగడం అంశాలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు.

26న దుకాణాలకు సెలవు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న వ్యాపార సంస్థలకు సెలవు దినమని రాజమహేంద్రవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ తెలిపారు. వర్తకులందరూ ఈ విషయాన్ని గమనించి ఆ రోజు తమ దుకాణాలను మూసివేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

శిరస్త్రాణంతో ప్రాణ రక్షణ

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: శిరస్త్రాణంతో ప్రాణాలకు రక్షణ ఉంటుందని, ద్విచక్రవాహనదారులంతా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రాజమహేంద్రవరం మూడోపట్టణ పోలీసుస్టేషన్ సీఐ వర్రి అప్పారావు పేర్కొన్నారు. శుక్రవారం మూడో పట్టణ పోలీసుస్టేషన్ ఆధ్వర్యంలో శిరస్త్రాణం ప్రాధాన్యాన్ని వివరించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కంబాలచెరువు, చిరంజీవి బస్టాండు, హైటెక్ బస్టాండు, వై జంక్షన్ మీదుగా ర్యాలీ సాగింది. 200 మంది విద్యార్థులతో మానవహారంగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించారు.

ర్యాలీ చేస్తున్న మూడోపట్టణ పోలీసులు

మంత్రి లోకేశ్ పుట్టినరోజు వేడుకలు

ఏటిపాక, చింతూరు, మోతుగూడెం, రంపచోడవరం, కూనవరం, వరరామచంద్రాపురం, గంగవరం, దేవీపట్నం, రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: తోటపల్లిలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, సర్పంచి రాజులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సీతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీఆదిత్య పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలకు సిద్ధపడుతున్న 50 మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, జామెట్రీ బాక్స్‌లు పంపిణీ చేశారు. ● రంపచోడవరం నియోజకవర్గంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ● చింతూరు ఏరియా ఆసుపత్రిలో రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్షుడు జమాల్‌ఖాన్, రామారావు చౌదరి, సాల్మన్‌రాజు, చిట్టిబాబు భాజపా నాయకులు సుప్రజ, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ● చింతూరు మండలం మోతుగూడెంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెదేపా పార్టీ అధ్యక్షులు, స్థానిక ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ● రంపచోడవరం స్థానిక క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. రేఖపల్లి ఎన్టీఆర్ కూడలిలో నిర్వహించిన లోకేశ్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే మిరియాల శిరిషాదేవి పాల్గొని చిన్నారులతో కలిసి కోలాటం ఆడారు. గ్రామస్థులకు చీరల పంపిణీ, అన్నదానం చేశారు. ● కూనవరంలో లోకేశ్ జన్మదిన వేడుకలను తెదేపా నాయకులు నిర్వహించారు.

సీతాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేస్తున్న తెదేపా నాయకులు

రేఖపల్లిలో చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరిషాదేవి

రంపచోడవరంలో కేక్ కోసి వేడుకలను నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

కూనవరంలో పాల్గొన్న తెదేపా నాయకులు

‘స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలి’

డీడీ రుక్మాంగదయ్యను కలిసిన సంఘం ప్రతినిధులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏజెన్సీలో గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను ఇచ్చిందని.. దీనిని వెంటనే అమలు చేయాలని గిరిజన సంక్షేమశాఖ డీడీ రుక్మాంగదయ్యను కోరినట్టు ఏపీ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాంధీబాబు, జాయింట్ సెక్రటరీ పల్లాల బాలురెడ్డి తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై శుక్రవారం స్థానిక ఐటీడీఏలో డీడీ రుక్మాంగదయ్యను కలిసి సమస్యలను విన్నవించారు. కడబాల ధనేశ్వరరావు, బలిజ రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

పోలీసుల సంక్షేమానికి కృషి

కంబాలచెరువు: జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఎస్పీ నరసింహకిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవెన్స్ డే నిర్వహించారు. పోలీసు సిబ్బంది సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. దీనిలో భాగంగా పోలీసు సంపర్క్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

అస్సాగోలో కార్మికులకు గాయాలు

గోకవరం: గుమ్మళ్లదొడ్డి గ్రామంలోని అస్సాగో ఇథనాల్ పరిశ్రమలో శుక్రవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు గాయపడ్డారు. వివరాలివీ.. పరిశ్రమలో బాయిలర్ వద్ద వేడి నీళ్లు చిమ్మి అక్కడ ఉన్న ఇద్దరు కార్మికులపై పడ్డాయి. దీంతో గాయపడ్డారు. అక్కడ ప్రథమ చికిత్సకు సంబంధించిన సామగ్రి లేకపోవడంతో తారు వంటిది అంటించినట్లు తెలిసింది. దీంతో దెబ్బల తీవ్రత పెరగడంతో గోకవరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తెచ్చి చికిత్స అందించారు.

ప్రమాదకరంగా రహదారి

మారేడుమిల్లి నుంచి రాజమహేంద్రవరం వెళ్లే అంతర్రాష్ట్ర రహదారి ప్రమాదకరంగా ఉంది. నీరు రోడ్డు మీదనే నిల్వ ఉండడంతో అధ్వానంగా మారింది. అంచులు కోతకు గరికావడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రహదారికి ఇరువైపులా కాలువ వ్యవస్థ లేకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని చోదకులు చెబుతున్నారు. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మారేడుమిల్లి

నేటి యువతకు స్ఫూర్తి నేతాజీ

తోటపల్లిలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు, యాజమాన్యం

ఎటపాక, న్యూస్‌టుడే: యువత నేతాజీ స్ఫూర్తితో దేశ సంరక్షణలో భాగస్వాములు కావాలని శ్రీఆదిత్యా పాఠశాల ఛైర్మన్ వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీ పేర్కొన్నారు. మండలంలోని తోటపల్లిలోని పాఠశాల్లో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

విద్యార్థులకు అధ్యయన సామగ్రి వితరణ

స్టడీ మెటీరియల్ అందిస్తున్న హెచ్‌ఎం జ్యోతిలక్ష్మి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: తొందరలోనే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధం కావాల్సిన తరుణం ఆసన్నమౌతుంది. ఇటువంటి పరిస్థితుల్లో విద్యార్థినుల్లో నైపుణ్యం పెంచడంతో పాటు, విద్యలో రాణించడానికి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి చొరవ చూపారు. తన స్వంత ఖర్చులతో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) ఆధ్వర్యంలో తయారుచేసిన స్టడీ మెటీరియల్‌ను మారేడుమిల్లిలో గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాల విద్యార్థినులకు అందించారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): జిల్లాలో ప్రాథమిక రంగంలో పరిశ్రమలను నెలకొల్పేలా ఔత్సాహికులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ వై.మేఘాస్వరూప్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ పోస్ట్ హార్వెస్టింగ్, డెయిరీ, పాల ఉత్పత్తులు, చేపల సీడ్స్‌కు సంబంధించిన యూనిట్‌లను స్థాపించేలా తమ పరిధిలోని ఔత్సాహికులను ప్రోత్సహించాలని వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య శాఖల అధికారులకు సూచించారు.

ఏం సూచించారంటే..: ● క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం కింద రంగంపేట మండలం వడిశలేరులో రూ.15 కోట్ల అంచనాతో ఏర్పాటు చేస్తున్న ఫర్నిచర్ క్లస్టర్‌ను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. ● రాజానగరం మండలం కలవచర్లలోని ఎంఎస్ఎంఈ పార్కులో గ్రాఫైట్, బంకమట్టితో క్రూసిబుల్స్ తయారీ పరిశ్రమ, సిరామిక్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధించి ఏపీఐఐసీ నుంచి భూమి కేటాయించాలి. ● 2025-26 సంవత్సరంలో రూ.16.31 కోట్ల మార్జిన్ మనీతో 353 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాయన్నారు.

వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రానున్న ఇంటర్, పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థుల పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. తొలుత లోతట్టు ప్రాంతం తాళ్లపాలెంలోని ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. దాదాపు ఏడేళ్ల కితం ఈ పాఠశాలను ఏకలవ్య పాఠశాలగా మార్పు చేసి రాజవొమ్మంగికి తరలించారని, అప్పటి నుంచి భవనాలు నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుంటున్నాయని స్థానికులు ఛైర్మన్‌కు వివరించారు. సమీప గ్రామాల ప్రజలు ఛైర్మన్‌ను కలిశారు. లాగరాయిలో వసతిగృహం తిరిగి ఏర్పాటు చేయాలని, కేంద్ర పాఠశాలకు అదనపు తరగతి భవనాలు అవసరమని కోరారు. లాగరాయి, రాజవొమ్మంగి పీహెచ్‌సీలను తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. రాజవొమ్మంగి పీహెచ్‌సీని సీహెచ్‌సీగా మార్పు చేయాలని స్థానికులు కోరారు. ఛైర్మన్ వెంట భాజపా మండల శాఖ అధ్యక్షుడు ఎల్.రాజుబాబు, ఆదివాసీ నాయకులు వి.బాలకృష్ణ, జి.నాగరాజు, టి.సూరిబాబు, వి.అప్పారావు తదితరులు ఉన్నారు.

అటవీశాఖ బీట్ అధికారిణి మృతి

విజయదుర్గ (పాత చిత్రం)

దేవీపట్నం, రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: మండలంలోని ఇందుకూరు రేంజ్ అటవీశాఖ బీట్ అధికారిణి రెడ్డి విజయదుర్గ (29) అనారోగ్యంతో తీవ్ర అస్వస్థతకు గురై గురువారం రాత్రి మృతి చెందారు. రేంజ్ అధికారి కొండలరావు తెలిపిన వివరాల ప్రకారం రాజవొమ్మంగి మండలం తంటికొండ గ్రామానికి చెందిన విజయదుర్గ దాదాపు రెండేళ్లుగా ఇందుకూరు రేంజ్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. శుక్రవారం ఉదయం రేంజ్ పరిధిలోని అటవీశాఖ అధికారులు విజయదుర్గ కుటుంబాన్ని పరామర్శించారు. గతేడాది ఆమె గోకవరం మండలం కొత్తపల్లి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి శస్త్రచికిత్స అనంతరం కోలుకున్నారన్నారు. విధి నిర్వహణలో ఎంతో చురుగ్గా ఉండేవారని తెలిపారు. ఆమెకు నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు.

ఈనాడు ప్రకాశం
శనివారం 24 జనవరి 2026

నగర బడ్జెట్ @ 233 కోట్లు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రానున్న ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.233 కోట్లతో ఒంగోలు నగర పాలక సంస్థ బడ్జెట్‌ను ఆమోదించారు. మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన శుక్రవారం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ హాజరయ్యారు. బడ్జెట్‌పై జరిగిన చర్చలో తెదేపా కార్పొరేటర్ దాచర్ల వెంకటరమణయ్య మాట్లాడుతూ నగరాభివృద్ధికి బడ్జెట్ దర్పణం పడుతోందన్నారు. అన్ని విభాగాలకు నిధులు కేటాయిస్తూ సమతూకం పాటించారని పేర్కొన్నారు. ఖాళీ స్థలాల పన్నులు గతం కంటే స్వల్పంగా పెరిగాయని... మరింత శ్రద్ధ పెడితే కార్పొరేషన్‌కు ఆదాయం పెరుగుతుందని కార్పొరేటర్ ఈదర సురేష్‌బాబు సూచించారు. మేయర్ సుజాత, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు.. బడ్జెట్ ప్రత్యేకతలను వివరించారు. గత ఏడాదితో పోలిస్తే బడ్జెట్ రూ.55 కోట్లు పెరిగిందన్నారు. ఓపెనింగ్ బ్యాలెన్స్ రూ.46 కోట్లు బడ్జెట్‌లో కలుస్తుందన్నారు. మొత్తం వార్షిక నిర్వహణ, అభివృద్ధి పనులు, ఇతర ఖర్చులు పోనూ రూ.14.21 కోట్లు మిగులు చూపారు. కాలువలు, రోడ్లు, పార్కులు, పైపులైన్లకు ఎక్కువ నిధుల వ్యయం చేయనున్నట్లు వివరించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అభివృద్ధి పనులకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారు. సమావేశం ముగిశాక... రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కౌన్సిల్ హాలులో కేకు కోశారు.

సాంస్కృతిక వేడుక

ఒంగోలు నగరంలోని పీవీఆర్ పాఠశాల మైదానం వేదికగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ కళా పరిషత్ ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం ఏర్పాటు చేసిన నాదస్వర కచేరీ, పాలనగర్‌కు చెందిన సంస్కార భారతి వారు ప్రదర్శించిన 'మాకు స్వాతంత్ర్యం కావాలి' బాలల నాటిక వీక్షకులను కట్టిపడేశాయి. ఒంగోలుకు చెందిన వారాహి కోలాట భజన మండలి వారి ప్రదర్శనలు ఉత్సాహంగా జరిగాయి. - న్యూస్‌టుడే, ఒంగోలు సాంస్కృతికం

స్వాగతోత్సవం: ఒంగోలు జీజీహెచ్‌కు అనుబంధంగా ఉన్న నర్సింగ్ కళాశాల విద్యార్థుల స్వాగత వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందడిగా సాగాయి. - న్యూస్‌టుడే, ఒంగోలు విద్య

ఎల్ఆర్ఎస్ దరఖాస్తు గడువు పెంపు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్)కు దరఖాస్తు గడువును మూడు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఇచ్చిన షెడ్యూలు ప్రకారం శుక్రవారంతో గడువు ముగియగా... తాజాగా ఏప్రిల్ 23 వరకు అవకాశం కల్పించింది. అనధికారిక లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు సద్వినియోగం చేసుకోవాలని ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు కోరారు.

సాంకేతికతపై పట్టు.. నేరగాళ్ల గుట్టురట్టు

సంచలన కేసులు ఛేదిస్తున్న పోలీసులు

నేరం ఏదైనా, నేరస్థుడు ఎంత తెలివితేటలు ప్రదర్శించినా ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ముందు దొరక్క తప్పదు. సాంకేతికత సాయంతో గత ఏడాది కాలంలో జిల్లా పోలీసులు ఛేదించిన కేసులే ఇందుకు నిదర్శనం. సీసీ కెమెరా ఫుటేజీ, వేలిముద్రలు, కాల్‌డేటా విశ్లేషణలతో క్లిష్టమైన కేసులను సైతం కొలిక్కి తెచ్చారు. -న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

త్రోవగుంట కల్యాణమండపంలో జరిగిన చోరీ కేసులో నిందితులను పట్టించిన సీసీ కెమెరా ఫుటేజీ

కొద్ది రోజుల క్రితం... ఒంగోలు త్రోవగుంటలోని కల్యాణ మండపంలో వివాహం జరుగుతుండగా వధువు గదిలోకి అపరిచితులు ప్రవేశించారు. రూ.30 లక్షల పైగా విలువైన బంగారు ఆభరణాలతో కూడిన బ్యాగును అపహరించారు. విషయం తెలిసిన వెంటనే రంగంలోకి దిగిన తాలూకా పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యక్తులు చేతివాటం చూపినట్లు గుర్తించి... స్వల్ప వ్యవధిలోనే సొత్తు రికవరీ చేసి బాధితులకు అప్పగించారు.

ఆరు నెలల క్రితం...: గుర్తు తెలియని యువతిపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టి హత్య చేశారు. మద్దిపాడులో మృతదేహం లభ్యమైనా ఎటువంటి ఆధారాలు లభించలేదు. రంగంలోకి దిగిన ఒంగోలు గ్రామీణ పోలీసులు జిల్లా వ్యాప్తంగా అదృశ్యమైన యువతుల వివరాలు సేకరించారు. వాటి ఆధారంగా హత్యాచారానికి గురైంది సింగరాయకొండకు చెందిన యువతిగా గుర్తించారు. తరవాత ఆమె చరవాణి కాల్‌డేటా విశ్లేషించి... ముగ్గురు వ్యక్తులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు నిర్ధారణకు వచ్చి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు ఛేదనకు ఏకంగా ఆరు నెలలు శ్రమించారు.

ఐటీ కోర్‌టీమ్, క్లూస్‌టీమ్ పాత్ర కీలకం..

క్లిష్టమైన కేసుల ఛేదనలో జిల్లా కేంద్రంలోని ఐటీ కోర్‌టీమ్, క్లూస్‌టీమ్ కీలకంగా వ్యవహరిస్తున్నాయి. సంఘటనా స్థలంలో లభ్యమయ్యే వేలిముద్రలు, ఇతరత్రా ఆధారాలతో క్లూస్‌టీమ్ కేసులను కొలిక్కి తెస్తుంది... సాంకేతిక ఆధారాలు, కాల్‌డేటా విశ్లేషణ వంటి అంశాలపై పనిచేసి నిందితులను చట్టానికి పట్టించడంలో కీలకభూమిక పోషిస్తోంది ఐటీ కోర్‌టీమ్. జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో సీఐ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఈ రెండు విభాగాలు పని చేస్తున్నాయి.

సాంకేతికతతో ఛేదించిన కేసులు...

సంవత్సరం	ఫింగర్ ప్రింట్స్	సీసీ ఫుటేజ్	కాల్ డేటా
2024	32	17	20
2025	35	37	32

- ఉమ్మడి జిల్లాలోని సీసీ కెమెరాలు: 6,239
- అవి విస్తరించిన ప్రాంతాలు: 3,384
- కోణం మార్చినవి: 1,481

కెమెరాల కోణం మార్చి... తమ భద్రత కోసం ప్రజలు, వ్యాపారులు సీసీ కెమెరాలు వినియోగించడం ఇటీవలి కాలంలో పెరిగింది. ఈ కెమెరాల కోణంలో కొద్దిపాటి మార్పులు చేయడం ద్వారా... ఆ పరిసరాలు మరింతగా కనపడేలా చేస్తున్నారు పోలీసులు. తద్వారా ఎప్పుడైనా, ఏదైనా నేరం జరిగితే ఆధారాలు లభించే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తిరుపతి ఎస్పీగా పనిచేసిన సమయంలో ఈ తరహా ప్రయోగానికి మంచి ఫలితాలు సాధించారు. జిల్లాలోనూ ఆ విధానానికి శ్రీకారం చుట్టారు పోలీసులు.

చదువుల తల్లికి వందనం

వసంత పంచమి సందర్భంగా శుక్రవారం... జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు జరిపారు. పలుచోట్ల సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. పాఠశాలల్లో సరస్వతీ దేవి విగ్రహాల వద్ద పిల్లలతో ప్రత్యేక పూజలు చేయించారు. పై చిత్రం బల్లికురవలో విశేష అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు. - న్యూస్‌టుడే, బల్లికురవ

తెదేపా నేతల సంబరాలు

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకను గుంటూరు రోడ్డులోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కేక్ కోసి సంబరాలు నిర్వహించారు. పార్టీ నాయకులు రాచగర్ల వెంకటరావు, టీవీ శ్రీరామమూర్తి, బండారు మదన్, రావుల పద్మజ, నాళం నరసమ్మ తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

విద్యార్థులొస్తున్నా ఆగకుండా వెళ్లిపోతున్న ఆర్టీసీ బస్సు

చోదకులారా... కాస్త కనికరించండి!

వీరంతా ఉలవపాడు మండలం వీరేపల్లిలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు. బడి విడిచి పెట్టాక బస్సు కోసం... పదహారో నంబరు జాతీయ రహదారిపై ఇలా ప్రమాదకరంగా పరుగులు పెడుతున్నారు. ఉలవపాడు, రాజుపాలెం, పొత్తూరు, చాగొల్లు, పెద్దగొండిపాలెం తదితర గ్రామాలకు చెందిన దాదాపు 150 మంది పిల్లలు ఇక్కడ చదువుతున్నారు. వీరంతా బస్సుల్లో వస్తుంటారు. బడి విడిచి పెట్టాక... నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే హైవే దాటుతూ వస్తారు. పిల్లలు బస్సు కోసం ఎదురుచూస్తున్నా బస్సులు ఆపడం లేదు. శుక్రవారం... బస్సును చూసి పిల్లలు రోడ్డు దాటుతున్న విషయం గమనించి కూడా సదరు చోదకుడు ఆపకుండా వెళ్లిపోవడం గమనార్హం. బడి వేళల్లో కచ్చితంగా బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. - ఈనాడు, ఒంగోలు; న్యూస్‌టుడే, ఉలవపాడు

430 మంది రక్తదానం

రాష్ట్ర మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కనిగిరిలోని అమరావతి మైదానంలో శుక్రవారం నిర్వహించిన శిబిరంలో 430 మంది రక్తదానం చేశారు. తెదేపా ఒంగోలు పార్లమెంట్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పర్యవేక్షించారు. దాతలకు బహుమతులతో పాటు ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున ప్రశంసా పత్రం అందజేశారు. - న్యూస్‌టుడే, కనిగిరి

బాలారిష్టాలు దాటని యూఎఫ్ఎస్

- సర్వర్ మొరాయింపుతో అడ్డంకులు
- పది శాతమూ పూర్తికాని ప్రక్రియ

న్యూస్‌టుడే - కలెక్టరేట్

ఏకీకృత సర్వే తీరు నత్తకు నడక నేర్పించేలా సాగుతోంది. సాంకేతిక చిక్కులు ప్రధాన అడ్డంకిగా మారాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో కుటుంబ గణన (హౌస్ హోల్డ్ సర్వే) చేపట్టి మ్యాపింగ్ చేశారు. ఈ ప్రక్రియలో పెద్ద ఎత్తున పొరపాట్లు దొర్లాయి. దీంతో అర్హులు సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల లబ్ధి అందుకోలేని దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో వాటిని సరి చేసేందుకు కూటమి సర్కారు ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఎఫ్‌బీఎంఎస్)కు శ్రీకారం చుట్టింది. ఇందుకోసం ఏకీకృత సర్వే (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే-2025) ప్రారంభించింది. ఇంతవరకు బాగానే ఉన్నా ఈ ప్రక్రియ ఇంకా బాలారిష్టాలను అధిగమించడం లేదు.

చేజర్లలో వివరాలు సేకరిస్తున్న సచివాలయ సిబ్బంది

పూర్తి వివరాలు సేకరణ

ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. అందుకు

ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో గతేడాది డిసెంబర్ 20న సర్వే ప్రారంభించారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెలాఖరులోగా పూర్తి కావాల్సి ఉన్నా... ఇప్పటివరకు 9.93 శాతం మాత్రమే పూర్తయ్యింది. సర్వర్ చిక్కుల కారణంగా క్షేత్రస్థాయిలో ప్రక్రియ ముందుకు సాగడం లేదు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను తొలగించాల్సి ఉంది. యూఎఫ్ఎస్ సర్వేకు సంబంధించిన యాప్‌లో వ్యక్తిగత, కుటుంబ స్థాయిలో అన్ని వివరాలు నమోదు చేయాల్సి ఉంది.

ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు...

ప్రభుత్వం అమలు చేస్తున్న... పించన్లు, పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ; తల్లికి వందనం, ఆటో డ్రైవర్ల సేవలో, మత్స్యకార భృతి తదితర సంక్షేమ పథకాలు వేర్వేరు శాఖల పరిధిలో అమలవుతున్నాయి. సర్వే పూర్తయితే వీటన్నింటినీ క్రోడీకరించి లబ్ధిదారులకు ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు అందిస్తారు. తరువాత వాటి ఆధారంగానే వారికి ఏయే పథకాలు అందించాలన్న ప్రణాళికలు తయారుచేయాలన్నది లక్ష్యం.

ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో సర్వే వివరాలు

- మొత్తం సచివాలయాలు: 717
- వీటిలోని ఉద్యోగులు: 6,036
- సర్వే ప్రారంభించినవారు: 4,082
- మొత్తం కుటుంబాలు: 7,65,627
- ఇప్పటివరకు పూర్తయింది: 75,998

ఓటుతోనే ప్రజాస్వామ్యం బలోపేతం

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ పి.రాజాబాబు అధ్యక్షతన ప్రకాశం భవన్‌లో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో తమవంతు బాధ్యత నిర్వహిస్తామంటూ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, డీటీసీ సుశీల, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కలెక్టరేట్

జిల్లాకు నాలుగు ఏఐ స్టెతస్కోప్‌లు!

ఈనాడు, ఒంగోలు: వైద్య పరీక్షల్లో కీలకంగా మారిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) స్టెతస్కోపుల వినియోగంపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. వీటిని తయారు చేస్తున్న బెంగళూరుకు చెందిన స్టార్టప్ కంపెనీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ రాజాబాబు, డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు, భూగర్భ గనులశాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ ఆన్‌లైన్‌లో చర్చలు జరిపారు. తొలి విడతగా నాలుగు కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. జిల్లా ఖనిజాభివృద్ధి సంస్థ (డీఎంఎఫ్) నిధులు వెచ్చించనున్నారు.

తుక్కు ఇవ్వండి... సరకులు తీసుకోండి!

- నేడు ఆరు మండలాల్లో స్వచ్ఛ రథాలు ప్రారంభం

న్యూస్‌టుడే - ఒంగోలు గ్రామీణం, చీమకుర్తి

పర్యావరణానికి పెను విఘాతం కలిగిస్తున్న ప్లాస్టిక్ భూతం నియంత్రణకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా స్వచ్ఛ రథాలు అందుబాటులోకి తెస్తోంది. గతేడాది జులై 10న గుంటూరు గ్రామీణ మండలంలో ప్రయోగాత్మకంగా వీటిని వినియోగించారు. సత్ఫలితాలు రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా ఉమ్మడి ప్రకాశంలోని ఆరు మండలాలను ఎంపిక చేసి... శనివారం నుంచి స్వచ్ఛరథాలను అందుబాటులోకి తెస్తున్నట్లు డీపీవో ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. మద్దిపాడులో కలెక్టర్ పి.రాజాబాబు, ఎమ్మెల్యే విజయకుమార్; మిగతా చోట్ల స్థానిక ఎమ్మెల్యేల వీటిని ప్రారంభించనున్నారు.

కొత్తపట్నంలో ప్రారంభానికి సిద్ధమైన స్వచ్ఛ రథం

సేకరించే సామగ్రి	ఇచ్చే ధర (కిలోకు రూ.ల్లో)
ఇనుము	20
పేపర్లు	15
పుస్తకాలు	10
అట్టపెట్టెలు	10
ప్లాస్టిక్ సీసాలు	20
గాజు సీసాలు	2
స్టీల్ వస్తువులు	40
అల్యూమినియం	120

- ఇచ్చే సరకులు: కొబ్బరినూనె, సర్ఫ్ ప్యాకెట్, దుస్తులు, ఒంటి సబ్బులు, టీ/కాఫీ పొడులు, గోధుమ పిండి, వేరుశనగ, మినప గుళ్లు, కందిపప్పు, కంఫర్ట్, లేస్, షాంపు ప్యాకెట్లు, పేస్ట్, ఉల్లిపాయలు, పెన్నులు, పెన్సిళ్లు

ఇదీ కార్యాచరణ...

ఈ వాహనాల ద్వారా ప్రజల వద్దకే నేరుగా వెళ్లి ప్లాస్టిక్, గాజు, ఇనుము, అట్టపెట్టెలు, పుస్తకాలు వంటి సామగ్రిని సేకరిస్తారు. వీటికి ధర నిర్ణయించి.. .. అందుకు సమానమైన కిరాణా సరకులు అందజేస్తారు. ఇందుకోసం టెండర్ ప్రక్రియ ద్వారా 'స్వచ్ఛ రథం' కింద మొబైల్ వాహనాలను సిద్ధం చేశారు. ఆయా మండలాల్లో రోజుకో గ్రామం చొప్పున ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ వాహనాలు తిరుగుతాయి. వచ్చే ఫలితాలను బట్టి జిల్లాలోని మిగతా మండలాలకు వీటిని విస్తరిస్తారు. సేకరణ కోసం ప్రత్యేకంగా 'స్వచ్ఛ బంధు'లను నియమించారు. వీరికి మండల ప్రజాపరిషత్ నుంచి నెలకు రూ.25 వేలు చొప్పున పారితోషకం ఇస్తారు.

☛ ఎంపిక చేసిన మండలాలు: చీమకుర్తి, మద్దిపాడు, కొత్తపట్నం, పామూరు, టంగుటూరు, బల్లికురవ

రాష్ట్రంలో మాజీ సైనికులు అత్యధికంగా ఉన్న జిల్లాల్లో ఉమ్మడి ప్రకాశం ఒకటి. వీరికి వైద్య సేవలందించేందుకు 2003లోనే ఈసీహెచ్ఎస్ పాలీక్లినిక్ మంజూరైనా... నేటికీ సొంత వసతి సమకూరలేదు. అరకొర సౌకర్యాల మధ్య అద్దె భవనంలో కొనసాగిస్తుండడంతో ఇబ్బందులు తప్పడం లేదు. నూతన భవన నిర్మాణానికి గిద్దలూరు కోర్టు సముదాయం సమీపంలో 15 సెంట్ల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఇందుకుగాను కేంద్ర రక్షణశాఖ 2019లో రూ.10.89 లక్షలు చెల్లించింది. ఏడేళ్లు కావస్తున్నా కేంద్ర మాజీ సైనికుల సంక్షేమశాఖ అధికారులు నిధులు మంజూరు చేయక సమస్య నెలకొంది. –న్యూస్‌టుడే,గిద్దలూరు పట్టణం

అద్దె భవనంలో అరకొర వసతుల మధ్య కొనసాగుతున్న ఈసీహెచ్ఎస్ పాలీక్లినిక్

ఈసీహెచ్ఎస్... సేవలు తుస్!

- స్థలం కేటాయించి ఏడేళ్లు
- నేటికీ సొంత వసతి లేక చిక్కులు

రోజువారీ ఓపీ 170 పైనే...: ప్రస్తుతం గిద్దలూరు - నంద్యాల రహదారిలోని ఓ ప్రైవేటు భవనంలో ఈసీహెచ్ఎస్ క్లినిక్ నిర్వహిస్తున్నారు. దీని పరిధిలో నమోదు చేసుకున్న మాజీ సైనికులు 14 వేల మందికి పైగా ఉన్నారు. వారి కుటుంబసభ్యులతో కలిసి మొత్తం 30 వేల మంది వైద్య సేవలు పొందుతున్నారు. రోజువారీ ఓపీ 170కి పైగా ఉండడంతో క్యూ కట్టాల్సి వస్తోంది. వసతి చాలకపోవడంతో భవనం బయట వేసిన రేకుల షెడ్డులో నిరీక్షించాల్సి వస్తోంది. ఎండలు, వర్షాల సమయంలో అవస్థలు తప్పడం లేదు. వాహనాల పార్కింగ్‌కు అవకాశం లేక జాతీయ రహదారి పక్కన నిలపాల్సి వస్తోంది. స్పెషలిస్ట్ వైద్యాధికారి పోస్టు కేటాయించినా భర్తీ చేయలేదు. ఈ పరిస్థితులతో కొందరు తమ కార్డులను హైదరాబాద్, బెంగళూరు తదితర పట్టణాలకు మార్పు చేసుకున్నారు.

'వెటరన్' మంజూరుతో మేలు...

ఉమ్మడి ప్రకాశం పరిధిలో 80 వేల మందికి పైగా మాజీ సైనికులున్నారు. గిద్దలూరులో వీరి సంఖ్య ఎక్కువగా ఉన్నందున మినీ కంటోన్మెంట్‌గా పరిగణిస్తూ వెటరన్ హాస్పిటల్ (మల్టీస్పెషాలిటీ) మంజూరు చేయాలని మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు కేంద్రానికి విన్నవించారు. ఇందుకోసం అనంతపురం - అమరావతి జాతీయ రహదారిని ఆనుకుని రాచర్ల మండలం ఎడవల్లి పరిధిలోని నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అర్జీ అందజేశారు. ఇది మంజూరైతే స్థానికంగానే మెరుగైన వైద్యం పొందేందుకు వీలుంటుంది. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు చొరవ చూపి తగిన చర్యలు తీసుకోవాలని సంఘం జిల్లా అధ్యక్షుడు జి.సి.అంకన్న, ఉపాధ్యక్షుడు ఎం.కోటారెడ్డి, ఇతర ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నల్లమల సాగర్‌కు నీరొచ్చేలోగా నిర్వాసితులకు పరిహారం

- వెలిగొండ ప్రాజెక్టుపై మంత్రి నిమ్మల సమీక్ష

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: ఈ ఏడాది వ్యవసాయ సీజన్ ఆరంభమయ్యేలోగా వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నల్లమల సాగర్‌కు నీటిని తరలించడంతో పాటు... నిర్వాసితులకు పరిహారం అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గంటవానిపల్లె సమీపంలో జరుగుతున్న ఫీడర్ కెనాల్ రక్షణ గోడ పనులను శుక్రవారం పరిశీలించారు. రెండో సొరంగంలో లైనింగ్ పనుల వివరాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్‌తో పోలిస్తే జనవరిలో తక్కువగా జరగడానికి గల కారణాలు తెలుసుకున్నారు. నిర్దేశిత లక్ష్యం చేరుకోవాలంటే నెలకు 600 మీటర్లకు పైగా లైనింగ్ పూర్తి కావాల్సి ఉన్నందున... ఆ మేరకు వేగం పెంచాలని సూచించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... 18 నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం పనులను కొలిక్కి తెచ్చిందన్నారు. ఫీడర్ కెనాల్‌లో పది క్యూసెక్కుల నీరు ప్రవహించినా కట్టలు తెగి గ్రామాలకు ముప్పు తప్పదని నిపుణుల కమిటీ హెచ్చరించినా గత వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కూటమి సర్కారు వచ్చాక రూ.456 కోట్లతో కాలువ పటిష్ఠం దిశగా లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభించిందన్నారు. వారం రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పనులను పరిశీలించి సమీక్ష నిర్వహిస్తారన్నారు. నిర్వాసితులకు రూ.80 కోట్ల పరిహారం మంజూరు చేశామని... నల్లమల సాగర్‌లో నీరు నింపేనాటికి అందరికీ పరిహారం చెల్లించి ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర ఇరిగేషన్ సలహాదారుడు వెంకటేశ్వరరావు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, తెదేపా యర్రగొండపాలెం నియోజకవర్గ బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు, మార్కాపురం, ప్రకాశం జిల్లాల జేసీలు పులి శ్రీనివాసులు, గోపాలకృష్ణ, వెలిగొండ ఎస్ఈ అబూతలీం పాల్గొన్నారు. మంత్రి నిమ్మల... ద్విచక్ర వాహనంపై రెండు కిలోమీటర్లు ప్రయాణించి ఫీడర్ కాలువ పనులను పరిశీలించడం విశేషం.

ఫీడర్ కాలువ రక్షణ గోడ పనులు పరిశీలిస్తున్న మంత్రి రామానాయుడు, పక్కన ఎమ్మెల్యే నారాయణరెడ్డి, ఎరిక్షన్‌బాబు

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

మాదిగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (24 జనవరి 2026, శనివారం), రేపు (25 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006, 9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

అద్దె భవనాలు.. అరకొర వసతులు

❖ అంగన్‌వాడీల్లో నిర్వాహకుల అవస్థలు

న్యూస్‌టుడే, బేస్తవారపేట:

ఆరేళ్లలోపు చిన్నారులకు మానసిక, శారీరక వికాసంతో పాటు వారికి పూర్వ ప్రాథమిక విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ భవన నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోవడంతో అద్దె భవనాలే దిక్కు అయ్యాయి. మరికొన్ని కేంద్రాలు పాఠశాలల్లో అరకొర వసతుల నడుమనే నడుస్తున్నాయి. మార్కాపురం జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణంపై గత వైకాపా ప్రభుత్వం చిన్నచూపు చూడటంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు అవస్థలు పడుతున్నారు. అద్దె భవనాలు, శిథిలావస్థకు చేరిన గదుల్లోనే అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించడంతో కార్యకర్తలు, నిర్వాహకులు పడరాని పాట్లు పడుతున్నారు. వైకాపా ప్రభుత్వం విస్మరించిన భవన నిర్మాణాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనైనా పూర్తి చేయించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పొగుళ్లలో అసంపూర్తిగా నిలిచిన అంగన్‌వాడీ కేంద్ర భవనం

పశ్చిమ ప్రకాశంలో వివరాలిలా..

ఐసీడీఎస్ ప్రాజెక్టులు:	08
అంగన్‌వాడీ భవనాలు:	1,628
అద్దె భవనాల్లో కొనసాగుతున్నవి:	631
సొంత భవనాలు:	672
ఉచిత భవనాల్లో నిర్వహించేవి:	325
అసంపూర్తిగా నిలిచిపోయిన నిర్మాణాలు:	208
గర్భిణులు:	5,201
బాలింతలు:	5,656
చిన్నారులు:	51,861

సామగ్రి ఇంటికి తీసుకెళ్లి..

కోనపల్లి పంచాయతీ పొగుళ్లలోని అంగన్‌వాడీ కేంద్రం దాదాపు 10 ఏళ్లుగా అసంపూర్తిగా ఉంది. అక్కడ సుమారు 26 మంది చిన్నారులు, ముగ్గురు బాలింతలు ఉన్నారు. భవనానికి తలుపులు, కిటికీలు లేవు. దీంతో గత్యంతరం లేక దాంట్లోనే కేంద్రాన్ని నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో సాయంత్రం అయితే వంట సామగ్రి, ఇతర వస్తువులు ఇంటికి తీసుకెళ్లడం మళ్లీ మరుసటి రోజు కేంద్రానికి తెచ్చుకోవడం పరిపాటిగా మారింది.

కొద్దిపాటి నిధులు వెచ్చిస్తే అందుబాటులోకి..

గొట్టమిండ్లలోనూ అంగన్‌వాడీ భవనానికి కిటికీలు, తలుపులు ఏర్పాటు చేసి ప్లాస్టరింగ్ పూర్తి చేశారు. పనులన్నీ దాదాపు పూర్తయినా భవనంలో బండలు, రంగులు తదితర చిన్నపాటి పనుల కారణంగా మధ్యలోనే ఆగిపోయింది. కొద్దిపాటి నిధులు వెచ్చిస్తే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

ప్రతిపాదనలు పంపాం..

మార్కాపురం జిల్లా పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్‌వాడీ భవనాలు మొత్తం 208 ఉన్నాయి. వాటిలో కొద్దిపాటి నిధులు వెచ్చిస్తే అందుబాటులోకి వచ్చేవి చాలానే ఉన్నాయి. వాటి పూర్తి కోసం నిధులు కేటాయించాలని ఇటీవలే ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం.

– ఎం.పద్మావతి, ఐసీడీఎస్ ఇన్‌ఛార్జి పీడీ, మార్కాపురం జిల్లా

శనగ పంటను పరిశీలిస్తున్న డీఏవో శ్రీనివాసరావు, సిబ్బంది

పారదర్శకంగా పంట నమోదు

పేర్నమిట్ట(సంతనూతలపాడు): పంట నమోదులో రైతులను తప్పనిసరిగా భాగస్వాములను చేయాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం పేర్నమిట్టలో పంట నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట నమోదులో పారదర్శకతను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం మూడంచెల విధానాన్ని తీసుకువచ్చిందన్నారు. రైతులకు ఎస్ఎంఎస్ విధానంతో ముందుగానే యాప్‌లో నమోదు చేసి పంట నమోదుకు నిర్ణీత రోజున రావడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 25లోపు పంట నమోదు, ఈకేవైసీ పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం పంట నమోదును, శనగ పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకుడు బి.రమేష్‌బాబు, ఏవో పి.పావని, ఏఈవో సుబ్బారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతులు ఇవ్వకుంటే ఉద్యమం తప్పదు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దామోదరరావు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: దీర్ఘకాలికంగా పలు కారణాలతో ఆర్టీసీ ఉద్యోగులకు నిలిచిన ఉద్యోగోన్నతులను ఈ నెలాఖరులోగా ఇవ్వాలని ఏపీపీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏపీ పీటీడీ (ఆర్టీసీ) ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. 2020లో ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైన తర్వాత ఉద్యోగోన్నతుల విషయంలో నిరంతర జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల్లో దీపావళిలోపు ఉద్యోగోన్నతులు ఇవ్వాలని ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని విమర్శించారు. ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన సమస్యలు పరిష్కరించకుండా వదిలేశారని పేర్కొన్నారు. అర్హత కలిగిన ఉద్యోగులు పదోన్నతి పొందకుండానే ఉద్యోగ విరమణ అవుతున్న నేపథ్యంలో ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నట్లు వివరించారు. సమస్యలు పరిష్కారం కాకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ.నరసయ్య, జిల్లా అధ్యక్షుడు పి.వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శి శ్రీరామ్ పోలయ్య, నాయకులు పి.సుబ్రహ్మణ్యం, కె.నాగేశ్వరరావు, జి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి అవసరం

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు, పక్కన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా వాటిని నియంత్రించాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో శుక్రవారం రహదారి భద్రత జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 22 ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు నెల రోజులపాటు ప్రత్యేక విజిలెన్స్ ఉండాలన్నారు. స్పీడు గన్స్ ద్వారా వాహనాల వేగాన్ని గమనించి, పరిమితికి మించిన స్పీడుతో వెళ్తున్న వాహనాలపై జరిమానా విధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ, జాతీయ రహదారుల్లోకి సర్వీస్ రోడ్లు కలుస్తున్న చోట ప్రమాదాల నివారణకు మిర్రర్లు, రిఫ్లెక్టర్లు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాలు జాతీయ రహదారులపై నిలబడకుండా చూసేందుకు ఆయా మార్గాల్లో ప్రభుత్వం కల్పించిన వాహనాల నిలుపుదల ప్రదేశాలు, ఇతర సౌకర్యాల గురించి టోల్‌ప్లాజాల వద్ద వాహనదారులకు మైకుల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో డీటీసీ సుశీల, మార్కాపురం ఆర్టీవో చందన, ఆర్అండ్‌బీ ఎస్ఈ రవినాయక్, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సుచిత్రను అభినందిస్తున్న మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేలు తదితరులు

గ్రంథాలయ ఛైర్‌పర్సన్ ప్రమాణస్వీకారం

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మపర్సన్‌గా ముప్పవరపు సుచిత్ర ప్రమాణస్వీకారం సభ శుక్రవారం ఒంగోలులో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీరయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందనడానికి ఇదే నిదర్శనమన్నారు. గ్రంథాలయం చాలా విలువైందని, జిల్లాలో లైబ్రరీలు, లైబ్రేరియన్ పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. సుచిత్ర వీరయ్య చౌదరికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ.. మార్పు కనిపించేలా గ్రంథాలయాలను తీర్చి దిద్దాలని సూచించారు. సుచిత్ర మాట్లాడుతూ.. ఇంత బాధ్యతలను తనపై ఉంచిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. వీరయ్య చౌదరిని హత్య చేసిన వారిని రాజకీయంగా వెలివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బీఎన్.విజయకుమార్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుమూల అశోక్‌రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, నాయకులు ఎరిక్షన్‌బాబు, దామచర్ల సత్యనారాయణ, మేయర్ గంగాడ సుజాత, వీరయ్య చౌదరి అభిమానులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు 53 మంది ఎంపిక

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: స్థానిక ఎండ్లూరుడొంకలోని మహిళా ప్రాంగణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 53 మంది ఉద్యోగాలు సాధించినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జె.రవితేజయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ప్రైవేటు కంపెనీలతో జాబ్‌మేళాను నిర్వహించారు. 112 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 10 కంపెనీలు పాల్గొన్నాయి. వచ్చిన అభ్యర్థులకు పలు పరీక్షలు నిర్వహించి మొత్తం 53 మందికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి రమాదేవి, జిల్లా ప్లేస్మెంట్ అధికారి బి.శ్రీనివాస్, ప్రాంగణం ఎకౌంటెంట్ శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రొవిజనల్ మెరిట్ జాబితా విడుదల

ఒంగోలు నగరం: వైద్యవిధాన పరిషత్ పరిధిలోని ఆసుపత్రుల్లో ఖాళీ పోస్టులకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రొవిజనల్ మెరిట్ జాబితాను వెబ్‌సైట్‌లో ఉంచినట్లు జిల్లా సమన్వయకర్త శ్రీనివాసనాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్, ఆడియో మెట్రిషియన్, థియేటర్ అసిస్టెంట్, జనరల్ డ్యూటీ అటెండెంట్, ఆఫీసు సబార్డినేట్ తదితర పోస్టులకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించి మెరిట్ జాబితాను రూపొందించామన్నారు. వెబ్‌సైట్‌లో ఉన్న వివరాలు పరిశీలించుకొని ఏదైనా అభ్యంతరాలుంటే ఈ నెల 28 లోపు పనిదినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల లోపు పాత రిమ్స్ సముదాయంలోని కార్యాలయంలో అందజేయాలన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 157, రిటైల్ లైవ్ - 184, చికెన్ విత్ స్కిన్ - 267, చికెన్ స్కిన్‌లెస్- 304

అడ్డొస్తున్నాడని...అంతమొందించింది

❖ తమ్ముడితో కలిసి భర్తను చంపిన భార్య

లాలుశ్రీనుతో, భార్య ఝాన్సీ

పెద్దారవీడు: పెద్దారవీడు మండల పరిధిలో వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడనే కారణంగా భర్తను తమ్ముడి సాయంతో కళ్లలో కారం కొట్టి ఓ భార్య హత్య చేసిందని డీఎస్పీ నాగరాజు తెలిపారు. ఈ ఘటన బుధవారం జరిగిన విషయం తెలిసిందే. పూర్తివివరాలు సేకరించి శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వెల్లడిస్తున్నట్లు ఆయన తెలిపారు.

❖17 ఏళ్ల క్రితం వివాహం..

దోర్నాలకు చెందిన అడపాల లాలు శ్రీను(38)కు సున్నిపెంటకు చెందిన ఝాన్సికి 17ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ముగ్గురు సంతానం. లాలు శ్రీను లారీ చోదకుడిగా చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. ఈ క్రమంలో రెండు నెలల క్రితం గంజాయి విక్రయిస్తూ ఒంగోలు జైలులో రిమాండ్‌లో ఉన్నాడు. అప్పటికే నిందితురాలు ఝాన్సీకి తమ్ముడి స్నేహితుడు జమ్మిదోర్నాలకు చెందిన కారు చోదకుడు సూర్యనారాయణతో వివాహేతర సంబంధం కొనసాగుతోంది. రిమాండ్‌లో ఉన్న అతడిని కలిసేందుకు వెళ్లిన భార్యను, తమ్ముడిని బయటకు వచ్చి చంపేస్తానంటూ బెదిరించారు. ఈ నేపథ్యంలో తానే అతన్ని చంపాలని నిర్ణయించుకుని గుంటూరుకు చెందిన మరో నలుగురితో రూ. రెండు లక్షలు సుపారీ ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు.

❖ రెండు చోట్ల విఫలమై...

ఒంగోలు నుంచి బెయిల్‌పై వస్తున్న క్రమంలో ముందుగా అనుకున్న ప్రకారం చీమకుర్తి వద్దగానీ, పొదిలి వద్దగానీ చంపాలనుకుంటే కుదరలేదు. చివరకు పెద్దారవీడు అంకాలమ్మ గుడి సమీపంలో మూత్ర విసర్జనకు కారు ఆపాలని కోరారు. కారులో తమ్ముడు, భార్య ఝాన్సీ పథకం ప్రకారం వేచి ఉండగా వెనుక బండిపై వచ్చిన సూర్యనారాయణ, అతని స్నేహితులు మృతుడి కళ్లలో కారం కొట్టగా, కారులో వెంటతెచ్చుకున్న కత్తితో భార్య, ఆమె తమ్ముడు పొడిచారు. దీంతో లాలుశ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు.

❖ పోలీసులకు నిందితులే సమాచారం ఇచ్చి...

మీరిద్దరూ లొంగిపోతే మేం బయట ఉండి బెయిల్‌పై తెస్తామని ఇతర నిందితులు వారికి చెప్పారు. దీంతో ఝాన్సీ, ఆమె తమ్ముడు పోలీసులకు చెప్పారు. వీరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని, మిగిలిన వారిని త్వరలోనే పట్టుకుని కోర్టులో హాజరు పరుస్తామని డీఎస్పీ నాగరాజు తెలిపారు. సమావేశంలో త్రిపురాంతకం సీఐ జి.అస్సాన్, ఎస్సై సాంబశివయ్య పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మాయాజాలం

నాటికలోని ఓ సన్నివేశం

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ కళాపరిషత్ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రదర్శనలు నగరవాసులు, కళాభిమానులను అలరించాయి. ముందుగా రాజంపల్లి వారి శ్రీ అయ్యప్ప బృందం నాదస్వరం ఆహ్లాదంగా సాగింది. మాస్టర్ అంకమ్మరావు ఆధ్వర్యంలో వారాహి కోలాట భజన మండలి ఒంగోలు వారు దేశభక్తి, జానపద పాటలకు తమదైన శైలిలో ఆకట్టుకున్నారు. అనంతరం సంస్కారభారతి షాద్‌నగర్ హైదరాబాద్ వారు ప్రదర్శించిన 'మాకు స్వాతంత్ర్యం కావాలి' బాలల నాటిక సందేశాత్మకంగా సాగింది. అదనపు కట్నకానుకలకు కోసం వేధించే అత్తకు కోడలు ఏ విధంగా బుద్ధి చెప్పిందనే సందేశంతో నాటిక సాగింది. ఈ నాటికకు టి.వి.రంగయ్య దర్శకత్వం వహించారు. ఆ తర్వాత గిరిజన సాంస్కృతిక సేవా సంఘం బొరివంక శ్రీకాకుళం వారి 'మాయాజాలం' సాంఘిక నాటిక ఆలోజింపజేసింది. ఈ దృశ్య రూపకానికి రచన, దర్శకత్వం కె.కె.ఎల్.స్వామి వహించారు. ఈ కార్యక్రమంలో కళాపరిషత్ అధ్యక్షుడు ఈదర హరిబాబు, అన్నమనేని ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

మృతదేహం అంత్యక్రియల విషయంలో వివాదం

స్థానికులతో మాట్లాడుతున్న పోలీసులు

కొత్తపట్నం: ఓ మహిళ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు శ్మశాన వాటికకు తరలించకుండా రోడ్డుపై నిలిపివేసిన సంఘటన మండలంలోని ఈతముక్కలలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో పద్మశాలీలు, గౌడ కులస్థులు కొంత కాలంగా ఒకే చోట అంత్యక్రియలు నిర్వహించుకుంటున్నారు. గతంలో రెండు కులాల మధ్య మాటామాటా పెరగడంతో ఆ శ్మశాన వాటిక స్థలం తమకే చెందినదని గౌడ కులస్థులు చెబుతున్నారు. దీంతో పద్మశాలీలు ఇక్కడ అంత్యక్రియలు చేసుకోవడానికి వీలు లేదని, స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద ప్రధాన రోడ్డుపైనే మహిళ మృతదేహాన్ని నిలిపివేశారు. దీంతో రెండు వర్గాల మధ్య గొడవ చోటుచేసుకుంది. దాదాపు రెండు గంటల వరకు వాగ్వాదం జరిగింది. స్థానికుల సమాచారంతో సీఐ శ్రీనివాసరావు, తహసీల్దార్ రామానాయుడు అక్కడికి చేరుకుని రెండు వర్గాలకు నచ్చజెప్పి మహిళ మృతదేహాన్ని శ్మశానవాటికకు తరలించి అంత్యక్రియలు పూర్తి చేయించారు. అక్కడ హిందువులు ఎవరైనా అంత్యక్రియలు నిర్వహించుకోవచ్చని చెప్పారు. ఎవరైనా అడ్డుకునేందుకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాఠశాల బస్సును ఢీకొన్న టిప్పర్

దెబ్బతిన్న బస్సు ముందు భాగం

పేర్నమిట్ట(సంతనూతలపాడు), న్యూస్‌టుడే: రోడ్డు దాటున్న పాఠశాల బస్సును టిప్పర్ ఢీకొన్న సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నగరంలోని శ్రీ చైతన్య పాఠశాల బస్సు విద్యార్థులను దింపి స్థానిక లింగారెడ్డి నగర్ వద్ద రోడ్డు దాటుతుంది. అదే క్రమంలో ఒంగోలు నుంచి వస్తున్న టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో పాఠశాల బస్సులో విద్యార్థులెవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సు డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బస్సు ముందుభాగం దెబ్బతింది. అనంతరం ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా బస్సును పక్కకు తీశారు.

కెనరా బ్యాంక్ Canara Bank భారత ప్రభుత్వ రంగ సంస్థ A Government of India Undertaking

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్ కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ✆ 7901626759

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 12.02.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 12.02.2026, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిముషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 11.02.2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

1 ఋణగ్రహీతలు: 1) M/s శ్రీ లక్ష్మి గ్రానైట్ ఇండస్ట్రీస్, ప్లాట్ నెం.319, గుండ్లపల్లి, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా-523211. 2) శ్రీమతి అండె లక్ష్మి, భర్త: శ్రీ అండె వెంకటనరసింహారావు, 8-482, నిర్మల్ హైట్స్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం.401, నిర్మల్ నగర్ పార్క్, లాయర్స్‌పేట, ఒంగోలు. హామీదారు : శ్రీ అండె వెంకట నరసింహారావు, తండ్రి: లేటు శ్రీ రామారావు, 8-482, నిర్మల్ హైట్స్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం.401, నిర్మల్ నగర్ పార్క్, లాయర్స్‌పేట, ఒంగోలు.

బకాయి మొత్తం: రూ. 3,03,06,214/- తేది. 30.11.2025 నాటికి + తేది. 01.12.2025 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :

ఆస్తి నెం-1: ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం, అన్నంగి గ్రామం, సర్వేనెం. 270 మరియు 271, ప్లాట్ నెం. 319 లో 2700.56 చ॥గ॥ల విస్తీర్ణంలోని గ్రానైట్ ఫ్యాక్టరీ యావత్తు ఆస్తి శ్రీమతి అండె లక్ష్మి, భర్త: శ్రీ అండె వెంకట నరసింహారావు పేరున కలదు. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.318, దక్షిణం: ప్లాట్ నెం.320, తూర్పు: ప్రస్తుతం ఉన్న 30 మీ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 316.

రిజర్వు ధర: రూ. 81,57,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 8,15,700/-

ఆస్తి నెం-2: మెషినరీ.

రిజర్వు ధర: రూ. 39,00,000/-	ధరావత్తు సొమ్ము: రూ.3,90,000/-

గమనిక: పైన పేర్కొన్న క్రమ సంఖ్య 1 ఆస్తి, మెషినరీకు కొనుగోలుదారుడు ఉన్నట్లయితే మాత్రమే అమ్మబడుతుంది. అదే బిడ్డర్ మెషినరీను విడిగా వేలం వేసి కొనుగోలు చేయవచ్చు, లేదా ఆ మెషినరీ కోసం విడిగా ఒక చెల్లుబాటు అయ్యే బిడ్డర్/కొనుగోలుదారు ఉండాలి. మెషినరీను విక్రయించకుండా, పైన క్రమ సంఖ్య 1 వద్ద ఉన్న ఆ భూమి మరియు భవనాన్ని అమ్మడం/కొనడం సాధ్యం కాదు.

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, తిరుపతి స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7901626759, 9901574353.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com/ ఫోన్ నెం: 7046612345 / 6354910172 / 8291220220 / 9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com

తేది: 22.01.2026, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ)

స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ (CO-SAM), డి.నెం. 9-35, కావూరి టవర్స్, కామయ్య తోపు, కానూరు, విజయవాడ-520007, ఫోన్: 6362844637, ఇ-మెయిల్ : cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 9(1) తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన

[illegible] చెల్లించవలసిన బకాయి మొత్తంను [illegible] సెక్యూర్డ్ క్రెడిటార్‌కు [illegible] "అది" అనే ప్రాతిపదికన దిగువ [illegible] హామీదారులకు ఇందుమూలంగా [illegible] వద్ద తెలియజేయడమైనది.

బ్రాంచ్ పేరు : ఈదర (28220)

ఇ-వేలం తేది & సమయం: 06.02.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 06.02.2026, మ॥ 3.00 గం.ల వరకు

[illegible] డి.నెం. 23-11-58, అవ్వారు [illegible] మాధవరావు, తండ్రి: మాలపర్తి [illegible] ఈదర-523155. మరొక [illegible] రామాలయం దగ్గర, ఈదర [illegible]

రిజర్వు ధర : రూ. 13.10 లక్షలు	ధరావత్తు : రూ. 1.31 లక్షలు	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 0.10 లక్షలు

[illegible] https://baanknet.com & www.pnbindia.in [illegible]

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం [illegible]

తేది: 20.01.2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

EENADU eClassifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

EDUCATION

DISTANCE EDUCATION

B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc(IT&CS), B.Sc (Ag), BBA, BCA, D.Pharm, B.Pharm, LLB, Ph.D, 10th, Inter. Noble Institute, Nellore. Ph: 8008303655, 9440278681

REAL ESTATE

PLOT FOR SALE

ఒంగోలులో హైవే ఫేసింగ్ ప్లాట్స్ & తక్కువ బడ్జెట్ ప్లాట్స్ గది 30వేల - 1లక్ష వరకు. సంప్ర: 73864 98389.

LEASE

ఒంగోలులో నూతనంగా ప్రారంభించిన వాటర్‌ప్లాంట్+ షాపుతో సహా లీజుకు ఇవ్వబడును. ఆసక్తి కలవారు సంప్ర॥ ✆ 89770 56256

AGRICULTURE LANDS

133 ఎకరాలు, రెండు పక్కల వాగు, పుష్కలమైన నీటి వసతి. ఒంగోలుకు 45 KM. మర్రిపూడి (M), చిమట(V). Ph: 8977500558

TO LET

ఒంగోలు EKB ప్రక్కన ZUDIO షోరూమ్ ఎదురు 2000Sft బిల్డింగులో 2nd ఫ్లోర్ కమర్షియల్స్ అద్దెకు ఇవ్వబడును. 97409 03676.

JOBS

WANTED Female Telecallers to work for reputed Universities Good Salary and Incentives ✆ 98842 77766

Wanted Exp. Female Telecallers for EduConsultancy in Ongole,VIP Road, near Alluraiah Sweets,Sal.15k 20k, Q:Degree.7675998704.

SS ఆటోఫైనాన్స్, లంబాడిడొంక ఒంగోలు నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, కలెక్షన్ మేనేజర్ కావలెను. సంప్ర॥ 9AMto8PM. ✆8886663579

చీమకుర్తి శ్రీ శ్రీనివాస స్టోన్ క్రషర్స్‌లో పని చేయుటకు కంప్యూటర్ అనుభవం గల అకౌంటెంట్ కావలెను. మంచి జీతం+భోజనం 8500042999,7729040207.

హైదరాబాద్/ గుంటూరులోని సీసీటీవీ/ నెట్‌వర్కింగ్ కంపెనీకి ఫ్రెషర్స్ కావలెను, శాలరీ 15000/ వరకు. ✆ 9731722666, 9731567105.

ITC కంపెనీ ఒంగోలులో పనిచేయుటకు సేల్స్‌మెన్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. అ-10th పైన Age: 20/30, జీతం+ఇన్సెంటివ్. ఇంటర్వ్యూ: 23,24,25. సెల్: 62811 98937.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ప్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

శ్రీరామ్ చిట్స్ ఒంగోలు బ్రాంచ్ నందు పనిచేయుటకు మార్కెటింగ్&రికవరీ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీ:16వేలు +ఇన్సెంటివ్స్. అ: ఏదైనా డిగ్రీ, టూవీలర్ తప్పనిసరి. వ:32సం॥లోపు. ✆ 9849824191.

FACULTY/ TEACHERS

ఒంగోలు EURO - KIDS PRE స్కూల్‌లో పనిచేయుటకు టీచర్స్ (పార్ట్‌టైం/ ఫుల్‌టైం) కావలెను. అర్హత: డిగ్రీ, స్పోకెన్ ఇంగ్లీష్ వార్కి ప్రాధాన్యత. ✆ 9000984429

SECURITY GUARDS

గుంటూరులో పేరుపొందిన కాలేజీలో సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావలెను. 12 గంటలు డ్యూటీ. సంప్ర: 6305140127, 6281938283, SRSF.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కందుకూరు

● కందుకూరు ● కొండపి

శివారు.. చోద్యం చూస్తున్నారు..!

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే

కాలనీ కష్టాలు

పట్టణానికి తూర్పు ప్రాంతంలో ఉన్న కాలనీలు ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోవడం లేదు. దశాబ్దాల తరబడి శివారు ప్రాంతాలుగానే మిగిలిపోతున్నాయి. ముఖ్యంగా మురుగునీటి పారుదల వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, ఆయా ప్రాంతాల పక్కనే పొలాలు ఉండటంతో దోమల బెడద అధికంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. వైకాపా ప్రభుత్వం అయిదేళ్లలో ఈ ప్రాంతాల్లో కనీసం ఒక్క అభివృద్ధి పని చేపట్టిన దాఖలాల్లేవు. * 13, 14 వార్డులకు సంబంధించి చుట్టుగుంట రోడ్డులోని శ్మశాన స్థలం అధ్వానంగా ఉంది. ఉన్న స్థలాన్ని వర్గాల వారీగా వినియోగించుకుంటున్నా.. కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడినప్పుడు బురదమయంగా ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. ● తూర్పు యాదవపాలెంలో రోడ్లు, కాలువల్లేవు. పారిశుద్ధ్యం దారుణంగా ఉంది. కూడలిలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని, రాత్రి 9 దాటితే అటుగా వెళ్లాలంటే బెంబేలెత్తే పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ● రామ్‌నగర్‌లో పాగింగ్ చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సాలిపాలెం, వడ్డెపాలెం ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు లేవు. ఆనందపురం మార్గం నుంచి చుట్టుగుంట వెళ్లే దారిలో ప్రధాన కాలువ చెత్తాచెదారంతో నిండిపోయింది. సమస్యను స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకపోయింది. దీంతో పుట్ట వెనుక భారీగా మురుగు నిల్వ ఉంటోంది. ● శ్రీనగర్‌కాలనీ రెండో వీధిలో విద్యుత్తు స్తంభాలు ఒరిగి ప్రమాదకరంగా ఉన్నాయి. ● బండపాలెం, ఆనందాపురం రోడ్డు ప్రాంతాల్లో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేదు. కాలువలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వార్డు: 13, 14
ప్రాంతాలు: బండపాలెం, సాలిపాలెం, రామ్‌నగర్, శ్రీనగర్‌కాలనీ, తూర్పు వడ్డెపాలెం, ఆనందాపురంరోడ్డు
నివాసాలు: 900
జనాభా: సుమారు 3 వేలు

శ్రీనగర్‌కాలనీ సమీపంలో అధ్వానంగా ఉన్న కాలువ

పేద విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ

లింగసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని రాళ్లపాడులో పేద విద్యార్థులకు దాత గొల్లపల్లి వెంకటేశ్వర్లు రూ.7 వేలు విలువైన రాత పుస్తకాలను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా దాతను ఎంఈవో మాల్యాద్రి, ప్రధానోపాధ్యాయుడు వసంతరావు అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ ఛైర్మన్ సుమతి, ఉపాధ్యాయుడు కైలసరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

మర్రిపూడి, న్యూస్‌టుడే:

?: చిమట పంచాయతీ తూగుట్లవారిపాలెం ప్రధాన దారిలో కాలువలు లేకపోవడంతో పలు చోట్ల మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది.
–కోటిరెడ్డి, స్థానికుడు

✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి పారిశుధ్య పనులు చేయించి, బ్లీచింగ్ చల్లిస్తాం.
– నాగూర్‌వలి, ఎంపీడీవో

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే

?: మాలకొండ గ్రామంలో పంచాయతీ నిధులతో వేసిన బోరును ప్రైవేటు వ్యక్తి వాడుకుంటున్నారు. ఈ కారణంగా పరిసర ప్రాంతాల్లోని వారు నీటికి ఇబ్బందులు పడుతున్నారు.
–మాల్యాద్రి, స్థానికుడు

✓: వెంటనే పరిశీలించి, గ్రామస్థులంతా బోరు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటాం.
–వెంకటనారాయణ, ఈవోపీఆర్డీ

వర్షాలకు అదును తప్పి.. నీరందక బెట్టకొచ్చి!

ఇంజిన్ సాయంతో భారీ పైపుల ద్వారా తోటలకు నీటి తరలింపు

టంగుటూరు, న్యూస్‌టుడే:

గతేడాది అక్టోబరులో కురిసిన వర్షాలతో ఏర్పడిన అననుకూల పరిస్థితులు పొగాకు రైతులను నేటికీ ఆందోళనకు గురిచేస్తున్నాయి. నెల రోజుల పాటు కురిసిన వర్షానికి భూములు ఆరక.. అదును తప్పి పంట సాగు చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ఎదుగుదల లోపించి ప్రస్తుతం ఎండుముఖం పడుతోంది. ఈ కారణంగా దిగుబడి తగ్గి.. నష్టం వాటిల్లుతుందనే భయంతో శ్రమించి.. అదనపు ఖర్చుతో ఆరుతడులు అందించే పనిలో నిమగ్నమయ్యారు.

● కొండపి నియోజకవర్గంలో పొగాకు పంటను అధికంగా సాగుచేస్తారు. ఏటా నవంబరులో ప్రారంభిస్తారు. అయితే గత అక్టోబరులో కురిసిన భారీ వర్షాలకు పొలాల్లో నీరు నిలిచింది. ఆరేందుకు చాలా సమయం పట్టింది. దీంతో అదునులో సాగు చేయలేకపోయారు. జనవరి వరకు మొక్కలు నాటే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో 40 నుంచి 60 రోజుల వయసు గల మొక్కలు ఉన్నాయి. నాటిన మొక్కలు పురిటిలోనే ఉండగా.. ముందుగా వేసినవి బెట్టకు తేలిపోతున్నాయి. దీంతో అవి ఎక్కడ ఎండుముఖం పడతాయోనన్న భయంతో కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.

● గతేడాది ధరలు లేకపోవడంతో భూములు, బ్యారన్ల కౌలు, కూలి ధరలు కాస్త తగ్గాయి. అదును తప్పి సాగుచేసినా ముందుగా వేసి తోటలు బాగానే కన్పించాయి. ప్రస్తుతం మల్లె కలుపు బెడద అధికంగా ఉంది. దీనికి తోడు ఎండలు ముదరడంతో బెట్టకొచ్చాయి. టంగుటూరు బోర్డు పరిధిలో ఎకరాకు పది క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో 6కు పడిపోయే పరిస్థితి ఉంటుందని రైతులు వాపోతున్నారు. ఈ ఏడాది ఎకరా సాగుకు రూ.2 లక్షల వరకు ఖర్చవుతోందని, దీనికి తోడు రూ.10 వేల నుంచి రూ.14 వేల వరకు నీటి తడికి ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గంలో మండలాల వారీగా సాగు

మండలం	విస్తీర్ణం (ఎకరాల్లో)
టంగుటూరు	13,292
కొండపి	10,300
పొన్నలూరు	9,613
జరుగుమల్లి	6,906
మర్రిపూడి	2,510

రహదారి భద్రతా గీతం ఆవిష్కరణ

గీతాన్ని ఆవిష్కరిస్తున్న సబ్‌కలెక్టర్ హిమవంశీ, ఆర్డీవో నాగలక్ష్మి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఇటీవల రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులు చనిపోతున్న నేపథ్యంలో కందుకూరు ఆర్డీవో టీవీ నాగలక్ష్మి స్వయంగా రాసిన గీతాన్ని శుక్రవారం పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ డి.హిమవంశీ ఆవిష్కరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం గీతాన్ని రాసి స్వయంగా ఆలపించడం అభినందనీయమని సబ్‌కలెక్టర్ అన్నారు. ఆర్డీవో మాట్లాడుతూ ప్రజలకు రహదారి భద్రతపై మరింత అవగాహన కల్పించేందుకు తన వంతు ప్రయత్నం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.అనూష, ఎంవీఐ అనిల్‌కుమార్, సీఐ అన్వర్‌బాషా, రవాణాశాఖ, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలతో రైతులకు ప్రయోజనం

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పశువులు, జీవాలకు తప్పనిసరిగా బీమా చేయించాలని, తద్వారా కాలానుగుణ వ్యాధులతో మృతిచెందితే నష్ట పరిహారం అందుతుందని పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకుడు డాక్టర్ జైచంద్ర తెలిపారు. మండలంలోని సోమరాజుపల్లి రైతుసేవా కేంద్రం వద్ద శుక్రవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశుసంపద, పాల ఉత్పత్తి పెంపునకు సిబ్బంది సలహాలు పాటించాలన్నారు. ప్రభుత్వ పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పశువులకు వివిధ పరీక్షలు నిర్వహించారు.

● వలేటివారిపాలెం: పశువైద్య శిబిరాలతో పాడి రైతులకు ప్రయోజనం కలుగుతుందని పశుసంవర్ధక శాఖ కందుకూరు ఉప సంచాలకుడు జి.శ్రీధరరావు అన్నారు. మండల పశువైద్యుడు డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో శామీరపాలెం, పోలినేనిచెరువు గ్రామాల్లో శుక్రవారం పశువైద్య శిబిరాలు నిర్వహించారు. పశువులకు వచ్చే వ్యాధులపై వాటి పోషకులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

●జరుగుమల్లి: తుమాడు గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భకోశ సంబంధిత వ్యాధులకు ఉచితంగా చికిత్స అందించి మందులు పంపిణీ చేశారు.

శామీరపాలెంలో గొర్రెకు నట్టల నివారణ మందు తాపిస్తున్న ఉప సంచాలకుడు శ్రీధరరావు

సమాచారం ఇవ్వడం లేదని ఆగ్రహం

ఉలవపాడు, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల తీరుపై పలువురు ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాల సమాచారాన్ని ఎందుకు తెలియజేయడం లేదని నిలదీశారు. ఉలవపాడులో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, సమస్య పరిష్కరించాలని ఎంపీటీసీ సభ్యుడు ఫజుల్ కోరారు. కరేడు బాలికల గిరిజన వసతిగృహం నిర్మాణం నిలిచిపోవడంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామ ప్రజాప్రతినిధులు తెలిపారు. రైతులు తప్పనిసరిగా ఈ-క్రాప్ చేయించుకోవాలని ఏవో విజయకుమార్ తెలిపారు. సమావేశం ఎంపీపీ మస్తానమ్మ, ఎంపీడీవో సురేష్, సర్పంచులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

టంగుటూరు, న్యూస్‌టుడే: మండలంలోని తూర్పునాయుడుపాలెంలో రూ.3.35 కోట్లతో చేపట్టిన డ్రెయినేజీలు, సీసీ రోడ్ల నిర్మాణాలను మంత్రి శ్రీబాలవీరాంజనేయస్వామి.. అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

అంబేడ్కర్‌నగర్‌లో తాగునీటి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు

లింగసముద్రం, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్‌నగర్‌లో ఐటీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాగునీటి శుద్ధికేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో గురునాథం, గాలంకి ప్రసాద్, అడపా రంగయ్య, బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్వోప్లాంట్ ప్రారంభం

ఉలవపాడు, న్యూస్‌టుడే: మండంలోని మన్నేటికోట గ్రామంలోని శంకర్‌నగర్‌కాలనీలో ఐటీసీ నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వోప్లాంట్‌ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాంట్ ఏర్పాటుతో కాలనీలో తాగునీటి ఇబ్బందులు తొలగినట్లేనన్నారు. అనంతరం మంత్రి లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా కాలనీవాసులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి, అనివేటి మండపాల నిర్మాణానికి విరాళాలు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కందుకూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు తెదేపా నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లు శుక్రవారం రూ.50వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇంద్రాణి, వైద్యాధికారులు పాల్గొన్నారు. * పట్టణంలోని అంకమ్మ ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న అనివేటి మండప నిర్మాణానికి ఓగూరు గ్రామానికి చెందిన రాయపాటి వెంకటనారాయణ, అనూరాధ దంపతులు రూ.25వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మురళీమోహన్, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఈ-నారీలకు శిక్షణ

పొన్నలూరు, న్యూస్‌టుడే: పొన్నలూరు వెలుగు కార్యాలయంలో ఈ-నారీలుగా ఎంపికైన వారికి శుక్రవారం ఏపీఎం శ్రీనివాసరావు అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

జరుగుమల్లి: స్థానిక వెలుగు కార్యాలయంలో ఈ-నారీ, సీఆర్పీలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు కామేశ్వరమ్మ, ఏపీఎం జయరాజు, శ్రీనిధి మేనేజరు పద్మావతి పాల్గొన్నారు.

విద్యార్థిని అదృశ్యంపై కేసు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు గ్రామీణ ఎస్సై బాల మహేంద్రనాయక్ తెలిపారు. ఈ నెల 21న కళాశాలకు వెళ్లిన విద్యార్థిని తిరిగి ఇంటికి రాకపోవడంపై ఆమె తల్లిదండ్రులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

లారీ ఢీకొట్టడంతో మహిళకు తీవ్ర గాయాలు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: లారీ ఢీకొట్టడంతో మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన మాలకొండ గ్రామంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన నల్లబోతుల సుశీల అనే మహిళ చలి ఎక్కువగా ఉండటంతో దుకాణం ముందు మంట వేసుకుని కాచుకుంటుండగా.. పామూరు వైపు నుంచి కందుకూరు వైపునకు టమాటాల లోడుతో వెళుతున్న లారీ అదుపుతప్పి ఆమెను ఢీకొట్టడంతో కుడి కాలుకు తీవ్ర గాయమైంది. లారీ చోదకుడు ఆపకుండా వెళ్లడంతో స్థానికులు వెంబడించి చుండి వద్ద పట్టుకున్నారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. బాధిత మహిళను 108 వాహనంలో తొలుత కందుకూరు ప్రాంతీయ ఆసుపత్రికి, అనంతరం కావలిలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

కుల దూషణపై విచారణ

గుడ్లూరు, న్యూస్‌టుడే: పొలం ఆక్రమించడంతో పాటు కులం పేరుతో దూషించారంటూ గుడ్లూరు మండలం ఆర్వీ అగ్రహారానికి చెందిన గోవిందమ్మ అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై శుక్రవారం కందుకూరు డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గ్రామంలో విచారణ నిర్వహించారు. ఫిర్యాదుదారు గోవిందమ్మను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పొలం స్థితిగతులను పరిశీలించారు. రెవెన్యూ సిబ్బంది ద్వారా సర్వే చేయిస్తామని చెప్పారు. డీఎస్పీ వెంట ఎస్సై వెంకటరావు ఉన్నారు.

మద్యం మత్తులో దాడి

టంగుటూరు, న్యూస్‌టుడే: మద్యం తాగేందుకు నగదు ఇవ్వలేదని బీరు సీసాతో స్నేహితుడిపై దాడిచేసిన సంఘటన కొణిజేడు గ్రామ శివారులో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన బాలినేని బాలిరెడ్డి, రామా రవిలు స్నేహితులు. ఇద్దరూ కలిసి గురువారం రాత్రి గ్రామ శివారులోని బ్యారన్ల వద్ద మద్యం తాగుతున్నారు. ఆ సమయంలో మరికొంత మద్యం తెచ్చుకునేందుకు నగదు ఇవ్వాలని రామా రవి.. బాలిరెడ్డిని కోరగా.. లేవని చెప్పడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఆ సమయంలో బీరు సీసాతో బాలిరెడ్డిపై రవి దాడిచేశాడు. దీనిపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపారు.

అనారోగ్యంతో మాజీ ఎంపీపీ మృతి

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: వలేటివారిపాలెం మాజీ ఎంపీపీ ఉన్నం లక్ష్మీనరసింహం(80).. అనారోగ్యంతో ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందారు. పోకూరు గ్రామానికి చెందిన ఆయన.. గతంలో సర్పంచిగా, జిల్లా సెంట్రల్ బ్యాంక్ వైస్‌ఛైర్మన్‌గా, వలేటివారిపాలెం ఎంపీపీగా సేవలందించారు.

పొగాకు బ్యారన్ దగ్ధం

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

వలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారిపల్లెలో క్యూరింగ్‌లో ఉన్న పొగాకు బ్యారన్‌లో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించడంతో దగ్ధమైంది. కందుకూరు అగ్నిమాపక కేంద్ర అధికారి చంద్రమౌళి తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ఆవుల నరేష్‌కు సంబంధించిన బ్యారన్‌లో ప్రమాదవశాత్తు అల్లుడు కర్ర గొట్టంపై పడటంతో శుక్రవారం మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. సుమారు రూ.4.50లక్షల మేర నష్టం వాటిల్లినట్లు అధికారి చెప్పారు.

ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం

సీసీ రహదారిని ప్రారంభిస్తున్న మంత్రి స్వామి, నరసింహారెడ్డి, సత్య

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. సింగరాయకొండలో శుక్రవారం సాయంత్రం రూ.1.26 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను మారిటైం బోర్డు ఛైర్మన్ సత్య, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డితో కలిసి ప్రారంభించారు. ముందుగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా కేకు కోసి కార్యకర్తలకు, నాయకులకు పంచి పెట్టారు. అనంతరం స్వామి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత మండలంలో రూ.13 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. చిరు వ్యాపారులకు ఉపాధి కల్పించేందుకు రూ.46 లక్షలతో కూరగాయల మార్కెట్ నిర్మించామన్నారు. రూ.80 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు పూర్తి చేశామన్నారు. త్వరలో అన్న క్యాంటీన్ ప్రారంభిస్తామని తెలిపారు. ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ.. దీర్ఘకాలం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్ర అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో జయమణి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వసంత పంచమి వేడుకలు

గుడ్లూరులో సరస్వతీదేవి గ్రామోత్సవం

గుడ్లూరు, న్యూస్‌టుడే: వసంత పంచమి సందర్భంగా మండలంలోని పలు పాఠశాలల్లో సరస్వతీ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. గుడ్లూరు ప్రధాన వీధిలోని రామ మందిరంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సరస్వతీదేవికి పుష్పాలంకరణ చేశారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.

జరుగుమల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పచ్చవ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి కాశీవిశ్వనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏపీపీగా శ్రీధర్‌నాయుడు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కందుకూరు సబ్‌కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వలేటివారిపాలెం గ్రామానికి చెందిన **వలేటి శ్రీధర్ నాయుడు**ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, మంత్రి డీబీవీ స్వామి, న్యాయవాద మిత్రులు, గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

కరేడులో కేక్ కోస్తున్న తెదేపా నాయకులు, కార్యకర్తలు

టంగుటూరులో పంచిపెడుతూ..

ఘనంగా మంత్రి లోకేశ్ పుట్టినరోజు వేడుకలు

కందుకూరు పట్టణం, గుడ్లూరు, ఉలవపాడు, కొండపి గ్రామీణం, టంగుటూరు, పొన్నలూరు, న్యూస్‌టుడే: ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం కందుకూరు తెదేపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని కేక్ కోశారు. ఈ సందర్భంగా 53 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.45.27లక్షలు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, నాగరాజు, రాచగర్ల సుబ్బారావు, రోశయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీను పాల్గొన్నారు. ❖ లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా కందుకూరు ఏఎంసీ కార్యాలయ ఆవరణలో తెలుగుయువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు.❖ లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా రూ.2.25 లక్షలు విలువైన వైద్య పరికరాలను కందుకూరు ఏరియా ఆసుపత్రికి ఎమ్మెల్యే అందజేశారు. ❖ నియోజకవర్గ కేంద్రం కొండపిలో వసంతరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన లోకేశ్ జన్మదిన వేడుకల్లో మంత్రి స్వామి, ఏపీ మారిటైం బోర్డు దామచర్ల సత్య, తెదేపా ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి రామయ్య చౌదరి పాల్గొన్నారు.❖ గుడ్లూరు, ఉలవపాడు, కొండపి, టంగుటూరు, పొన్నలూరు మండలాల్లో నారా లోకేశ్ జన్మదిన వేడుకలు తెదేపా నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల కేకులు కోశారు.

పొన్నలూరులో..

విదార్థి సౌజన్నారాయణ, చిత్రంలో ప్రధానోపాధ్యాయిని అనూరాధ

క్విజ్ పోటీల్లో ప్రతిభ

జరుగుమల్లి, న్యూస్‌టుడే: ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో కామేపల్లి ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి కౌలు సౌజన్నారాయణ చౌదరి ప్రథమ స్థానం సాధించాడు. కలెక్టర్ చేతుల మీదుగా అతడికి బహుమతి అందజేయనున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పి.మురళి, ఎంపీడీవో రమణమూర్తి విద్యార్థినిని అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవోలు నాగేంద్రవదన్, డి.శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనూరాధ పాల్గొన్నారు.

అధికారిని బెదిరిస్తూ సందేశాలు!

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: డివిజన్‌లో వ్యవసాయ శాఖకు చెందిన ఓ మండల స్థాయి అధికారికి చరవాణిలో గ్రామస్థాయి వీఏఏ అసభ్యకర, బెదిరింపు సందేశాలు పంపడంతో పాటు గ్రూపుల్లో పెట్టడంపై గత 15 రోజులుగా చర్చ జరుగుతోంది. డివిజన్ స్థాయి అధికారి.. సదరు వీఏఏని పిలిచి మందలించాలని చేసిన ప్రయత్నం విఫలమవడంతో చేసేది లేక శాఖాపరమైన చర్యలకు ఆదేశించినట్లు సమాచారం. ఆ మేరకు శుక్రవారం తాకీదు ఇచ్చి మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

సరుగుడు తోట ధ్వంసంపై ఫిర్యాదు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పాలూరు గ్రామంలో సూరే రాధమ్మకు చెందిన మూడు ఎకరాల్లోని కొన్ని సరుగుడు చెట్లను ట్రాక్టర్‌తో గుర్తు తెలియని వ్యక్తులు దున్నినట్లు గ్రామీణ పోలీసులకు బాధితురాలు శుక్రవారం ఫిర్యాదు చేశారు.

ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని చుండిలో బస్టాండ్ వద్ద తెదేపా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో చెరువుపల్లి మాల్యాద్రి, గొట్టిపాటి హరికృష్ణ, మాదాల లక్ష్మీనరసింహం, కామినేని వీరయ్య, అశోక్ పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన ప్రదర్శన

జరుగుమల్లి: ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుమల్లిలో శుక్రవారం తహసీల్దార్ పి.మురళి ఆధ్వర్యంలో మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించి ప్రశంసాపత్రాలు అందజేశారు. బీఎల్వోలు, విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రదర్శన నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, బీఎల్వోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

జరుగుమల్లిలో విద్యార్థుల మానవహారం

(c) eenadu

అద్దంకి

•అద్దంకి • దర్శి

రూ.2.16 కోట్లతో ఇండోర్ స్టేడియం

దర్శి, న్యూస్‌టుడే: దర్శి ఎన్‌ఎస్పీ కాలనీ సమీపంలో రూ.2.16 కోట్ల వ్యయంతో చేపట్టే ఇండోర్ స్టేడియం పునర్‌ప్రారంభ పనులను తెదేపా దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, జిల్లా క్రీడా శాఖాధికారి రాజేశ్వరితో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గత తెదేపా హయాంలో స్టేడియం నిర్మాణానికి పనులు ప్రారంభించగా అనంతరం వచ్చిన వైకాపా నిర్మాణాన్ని విస్మరించింది. కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం గొట్టిపాటి లక్ష్మి చొరవతో నిధులు మంజూరు చేయించారు. ఆమె మాట్లాడుతూ.. దర్శి నియోజకవర్గ పరిధిలో క్రీడాకారులకు, విద్యార్థులకు ఈ స్టేడియం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాపారావు, నాయకులు లలిత్‌సాగర్, మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య, నాయకులు పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన..

దర్శి, న్యూస్‌టుడే: దర్శి మండలం తూర్పువీరాయపాలెంలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, మురుగు కాలువలకు తెదేపా దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి శుక్రవారం పనులకు శంకుస్థాపన చేశారు.

▶ ముండ్లమూరు: కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరుగుతుందని తెదేపా దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని అద్దంకి-దర్శి ప్రధాన రహదారి నుంచి బసవాపురం, శ్రీనివాసనగర్ వరకు 2.5 కిలోమీటర్ల రూ.1.90కోట్లతో తారు రోడ్డు నిర్మాణానికి యువనాయకులు కడియాల లలిత్‌సాగర్‌తో కలిసి ఆమె భూమి పూజ శుక్రవారం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, దర్శి మున్సిపాలిటీ ఛైర్మన్ పిచ్చయ్య, డీసీలు సందాడి సుబ్బారావు, కంచుమాటి శ్రీనివాసరావు, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు ఏలూరి సుబ్బారావు, మండలపార్టీ మాజీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు, డీఈ మాధవ్, ఏఈ వెంకటేశ్వర్లు, భాజపా మండల పార్టీ అధ్యక్షుడు శేషయ్య, నాయకులు వెంకట్, గురవయ్య, శ్రీనివాసరావు, గుత్తేదారు రత్తయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని కూకట్లపల్లి గ్రామంలో రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం పర్యటించనున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రాన్ని ఆయన ప్రారంభిస్తారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేయనున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

దర్శి, న్యూస్‌టుడే: వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం దర్శి తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే పాపారావుతో కలిసి పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని 107 మందికి రూ.87.16 లక్షల విలువైన చెక్కులను బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో డా.లలిత్‌సాగర్, పిచ్చయ్య, సుబ్బారావు, అయిదు మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

వైకాపా పాపం.. మంచినీటి పథకానికి శాపం!

అద్దంకి, న్యూస్‌టుడే

అద్దంకి పుర ప్రజలకు భారీ రక్షిత మంచినీటి పథకం అందని ద్రాక్షగా మారింది. దీనికి సంబంధించి 2019లో ఎన్నికలకు ముందు అప్పటి తెదేపా ప్రభుత్వం రూ.83 కోట్లు మంజూరు చేయగా.. ఎన్నెస్పీ, వ్యవసాయ మార్కెట్ యార్డు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో మూడు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించారు. పట్టణ పరిధిలో 27 కి.మీ. పొడవున పైప్‌లైన్ నిర్మించారు. వీటికి రూ.20 కోట్లు ఖర్చు చేశారు.

ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఆ నిధులను గుత్తేదారులకు చెల్లించకపోవడంతో పాటు రివర్స్ టెండరింగ్ పేరుతో పథకం రూపురేఖలు మార్చింది. దీంతో రెండేళ్ల నుంచి పనులు పూర్తిస్థాయిలో పడకేశాయి.

రూ.వంద కోట్లు అవసరం

భారీ రక్షిత మంచినీటి పథకం పనులు పూర్తి చేయాలంటే రూ.వంద కోట్లు అవసరమని అంచనా వేశారు.

కొత్త ప్రతిపాదనల మేరకు.. వేలమూరిపాడు, బొమ్మనంపాడు, నాగులపాడు, ఎన్టీఆర్‌నగర్‌లో 15 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన నాలుగు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించనున్నారు. 50 కి.మీ. పైప్‌లైన్ వేస్తారు.

ఈ రెండు పనులు ఈ ఏడాది మేలో ప్రారంభించే అవకాశం ఉందంటున్నారు. పథకం అందుబాటులోకి వస్తే 50వేల జనాభా కలిగిన అద్దంకి పట్టణ వాసులకు రెండు పూటలా 65 లక్షల లీటర్ల నీటి సరఫరా జరిగే అవకాశం ఉంటుంది. ఈ విషయమై పురపాలక కమిషనర్ డి.రవీంద్ర మాట్లాడుతూ.. మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషితో భారీ రక్షిత మంచినీటి పథకం పనులు పూర్తి దిశగా అడుగులు వేస్తున్నాం. తక్కువ వ్యవధిలోనే పట్టణ ప్రజల కోరిక నెరవేరుతుందని చెప్పారు.

ఎన్నెస్పీ కాలనీలో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

ముండ్లమూరు, న్యూస్‌టుడే

?: మండల కేంద్రమైన ముండ్లమూరులో అంబేడ్కర్ విగ్రహం ఎదుగా ఉన్న కుళాయి చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచి అపరిశుభ్రంగా ఉంది. – గ్రామస్థులు, ముండ్లమూరు.

✓: వెంటనే చేయిస్తాం. – హనుమాన్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ముండ్లమూరు.

దొనకొండ, న్యూస్‌టుడే

?: దొనకొండ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు తారు రోడ్డు ఇరువైపుల వ్యాపారులు వ్యర్థాలు వేస్తుడటంతో దుర్వాసనతో పాటు పందులకు నివాస గృహాలుగా మారుతున్నాయి. – రాజేష్, దొనకొండ

✓: రెండు రోజుల్లో వ్యర్థాలను తొలగించి వేసే వారికి నోటీసులు ఇచ్చి జరిమానా విధిస్తాను. పందులు గ్రామంలో రాకుండా చర్యలు తీసుకుంటాను. –కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి

తాళ్లూరు, న్యూస్‌టుడే :

?: తాళ్లూరు ఎస్సీ కాలనీలో పలు వీధుల్లో పగటి వేళల్లో విద్యుత్తు దీపాలు వెలుగుతున్నాయి. సమస్యను పరిష్కరించాలి. – కోటేశ్వరరావు, స్థానికుడు.

✓: వెంటనే సమస్యను పరిష్కరిస్తాం. – షహనాజ్‌బేగం, పంచాయతీ కార్యదర్శి, తాళ్లూరు.

దర్శి, న్యూస్‌టుడే:

?: దర్శి పట్టణంలో 5వ వార్డులో గృహాల మధ్య చెత్తా చెదారం, పశువుల వ్యర్థాలతో దుర్వాసన వస్తోంది. సమస్య పరిష్కరించాలి – ముక్కంటి చౌదరి, స్థానికులు.

✓: సమస్యను పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటాం. – మహేష్, కమిషనర్, దర్శి మున్సిపాలిటీ.

రైతులకు అందుబాటులో యూరియా నిల్వలు

తాళ్లూరు, న్యూస్‌టుడే : రైతులకు యూరియా కొరత రాకుండా ఏర్పాట్లు చేశామని, ప్రస్తుతం తాళ్లూరు మండలంలోని పలువురు డీలర్ల వద్ద సుమారు వంద టన్నుల మేరకు నిల్వలు ఉన్నాయని దర్శి ఏడీఏ కె.బాలాజీనాయక్ స్పష్టం చేశారు. తాళ్లూరు, తూర్పుగంగవరం లోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. ఏవో బి.ప్రసాదరావు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

కచ్చితమైన కొలతలు, పేర్లతో భూ దస్త్రాలు

అద్దంకి, న్యూస్‌టుడే: రెవెన్యూ సంస్కరణలతో పాలన మరింత సులభతరంగా మారిందని అద్దంకి ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న అన్నారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపం వద్ద శుక్రవారం రీ-సర్వే ప్రాజెక్టుపై ఒక రోజు కార్యశాల నిర్వహించారు. అద్దంకి తహసీల్దార్ జి.శ్రీచరణ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో మాట్లాడుతూ రీసర్వేలో దొర్లిన పొరపాట్లను సరిచేసి, కచ్చితమైన కొలతలు, పేర్లతో దస్త్రాలు రూపొందించనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా గతంలో జరిగిన పొరపాట్లను వెంటనే సరిచేయాలన్నారు. రిసోర్సుపర్సన్లుగా వ్యవహరించిన దర్శి తహసీల్దార్ ఎం.శ్రావణ్ కుమార్, తాళ్లూరు రీసర్వే తహసీల్దార్ ప్రశాంత్, కొత్తపట్నం మండల ఉపసర్వేయర్ సుదర్శనబాబులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ నెల 25న ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. జె.పంగులూరు తహసీల్దార్ పి.సింగారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్డీవో లక్ష్మీప్రసన్న, ఇతర అధికారులు

చిరు వ్యాపారులకు రూ.కోటి రుణం

అద్దంకి, న్యూస్‌టుడే: మెప్మాలో ద్వారా పట్టణంలోని 400 మంది చిరు వ్యాపారులకు వివిధ బ్యాంకుల నుంచి రూ.కోటి రుణం మంజూరైంది. ఆ మేరకు పురపాలక కార్యాలయం వద్ద మెప్మా సిటీ మిషన్ మేనేజరు సత్యవతి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సంబంధిత చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన పురపాలక కమిషనర్ డి.రవీంద్ర మాట్లాడుతూ రుణాలు పొందిన వారు క్రమం తప్పకుండా కిస్తీలు చెల్లించాలన్నారు. లావాదేవీలను అనుసరించి రుణ పరపతి పెంచే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో యూనియన్, ఎస్బీఐ, బీవోఐ క్షేత్రస్థాయి అధికారులు, మెప్మా సీవో శ్రీలత, రిసోర్సుపర్సన్లు, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

రుణ చెక్కు అందజేస్తున్న పురపాలక కమిషనర్ రవీంద్ర

ఘనంగా మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు

దర్శి, న్యూస్‌టుడే: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం దర్శిలో తెదేపా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో తెలుగు తమ్ముళ్లు ఏర్పాటు చేసిన భారీ కేకును గొట్టిపాటి లక్ష్మి దంపతులు, మాజీ ఎమ్మెల్యే పాపారావుతో కలిసి కేకు కోసి లోకేష్‌కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు లలిత్‌సాగర్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, శ్రీను, నెమిలయ్య, వెంకటేశ్వరరెడ్డి, ఆంజనేయులు, స్టీవెన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.▶ దర్శి మండలం తూర్పు వెంకటాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి గొట్టిపాటి లక్ష్మి లోకేష్ పుట్టినరోజు వేడుకలను జరుపుకుని, విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేశారు. తూర్పువీరాయపాలెంలో తెదేపా నాయకులు, యువకుల ఆధ్వర్యంలో లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో లక్ష్మి పాల్గొన్నారు.

▶ తాళ్లూరు : తాళ్లూరులో శుక్రవారం నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీను, వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వర్‌రెడ్డి, తెదేపా నాయకులు వేణు, కల్యాణ్, నరసింహారావు, శ్రీను, సాగరు, శివారెడ్డి, వీరనాగిరెడ్డి, రమేష్, సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి, సుబ్బయ్య, పాల్గొన్నారు.

▶ అద్దంకి: యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు.. అద్దంకిని తిరిగి ప్రకాశం జిల్లాలో కలపడం ద్వారా నియోజకవర్గ ప్రజల మనసులో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చిరస్థాయిగా నిలిచి పోయారని తెదేపా మండల అధ్యక్షుడు మానం మురళీమోహన్‌దాస్ అన్నారు. శింగరకొండ క్రీడా ప్రాంగణం వద్ద మంత్రి లోకేశ్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నెస్పీ కాలువకట్ట నిర్వాసితులు 163 మందికి నిత్యావసరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోగులమూడి రాజశేఖర్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు. ▶ ఉత్తర అద్దంకి అంగన్‌వాడీ కేంద్రాల వద్ద తెదేపా నాయకులు సామినేని సత్యనారాయణ కుమారుడు భార్గవ్‌జ్ఞానేశ్వర్ సహకారంతో చిన్నారులకు భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు. ▶ జె.పంగులూరు: ముప్పవరంలో తెదేపా మండల కార్యాలయంలో మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు శుక్రవారం కుక్కపల్లి ఏడుకొండలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రావూరి రమేష్, చింతల సహదేవుడు, బాలిన రామసుబ్బారావు, కేవీ సుబ్బారావు, బంగారురాజు తదితరలు పాల్గొన్నారు.

దర్శిలో కేకు కోస్తున్న గొట్టిపాటి లక్ష్మి దంపతులు, మాజీ ఎమ్మెల్యే పాపారావు, నాయకులు

తాళ్లూరులో కేకు కోస్తున్న తెదేపా నాయకులు

ఎన్నెస్పీ కాలువకట్ట నిర్వాసితులకు నిత్యావసర సరకులు అందిస్తున్న తెదేపా నేతలు

ముప్పవరంలో రక్తదానం

దారంతా గోతులే..!

ముండ్లమూరు నుంచి తాళ్లూరు వెళ్లే దారిలో గుంతలపడి వాహనదారులు రాకపోకల సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం ఈ మార్గంలో వందలాది వాహనాలు వెళ్తుంటాయి. రెండు అగుడుల మేర గుంతల పడటంతో వర్షం పడినప్పుడల్లా నీరు నిలిచి వాహనాలు ప్రమాదాలు జరుగుతున్నాయి.. అధికారులు రోడ్డును అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై దర్శి ర.భ డీఈ రఫీ వివరణ కోరగా ముండ్లమూరులో 70 మీటర్ల డబుల్‌రోడ్డు నిర్మాణంకు రూ.7.5లక్షలు, ముండ్లమూరు నుంచి తాళ్లూరు వరకు గుంతలు పూడ్చేందుకు రూ.4లక్షలు మంజూరు అయ్యాయని, నాలుగైదు రోజుల్లో పనులు మొదలు పెడతామని తెలిపారు. - ముండ్లమూరు, న్యూస్‌టుడే

పక్కనే నిలిపి.. ప్రమాదాలు పొంచి

జాతీయరహదారి పక్కన నిలిపిన వాహనాలు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. కొరిశపాడు మండలం మేదరమెట్ల బైపాస్‌లో దాబా హోటళ్లు, వంతెన మలుపుల్లో రోడ్డు పక్కన లారీ చోదకులు వాహనాలను నిలుపుతున్నారు. ఈ రెండు ప్రదేశాల్లో గతంలో పలు ప్రమాదాలు జరిగాయి. నామ్ రహదారిలో బొడ్డువానిపాలెం వద్ద కూడా ప్రమాదకరంగా వాహనాలను నిలుపుతున్నారు. జాతీయరహదారి భద్రత సిబ్బంది, పోలీసులు సంయుక్తంగా చర్యలు తీసుకుంటేనే ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. - న్యూస్‌టుడే, మేదరమెట్ల

ప్రాణాలు పోయేదాకా పట్టించుకోరా!

దర్శి పట్టణంలో పోస్టాఫీసుకు సమీపంలోని వీధిలో సీసీ రోడ్డు గుంతలమయంగా మారటంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోస్టాఫీసుకు వచ్చే ప్రజలు కూడా ఇదే మార్గంలో వెళ్లాలి. గుంతల కారణంగా ఈ రోడ్డులో పలు ప్రమాదాలు జరిగాయి. సమస్య తీవ్రత గురించి అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవటం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులను వివరణ కోరగా నూతన సీసీ రోడ్డుకు ప్రతిపాదనలు తయారు చేసి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, దర్శి

పశువుల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: పశువుల ఆరోగ్యం విషయమై వాటి పోషకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రామకూరు పశువైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. మండలంలోని కొండమంజులూరులో శుక్రవారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు, టీకాలు వేశారు. గేదెలకు చూడి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో చింతల సహదేవుడు, రైతులు పాల్గొన్నారు.

ప్రింటర్ల అందజేత

అద్దంకి, న్యూస్‌టుడే: మండలంలోని ఎనిమిది సచివాలయాలకు మంజూరైన ప్రింటర్లను ఎంపీడీవో బి.వరూధిని శుక్రవారం సిబ్బందికి అందజేశారు. ధేనువకొండ, మోదేపల్లి, వెంపరాల, చిన్నకొత్తపల్లి, కలవకూరు, శింగరకొండపాలెం, జార్లపాలెం, మణికేశ్వరం సచివాలయాలకు ప్రింటర్లు మంజూరైనట్లు ఆమె చెప్పారు. మిగిలిన సచివాలయాలకు త్వరలో అందించనున్నట్లు వెల్లడించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client Shriram Finance Ltd. Rep. by it's Branch Manager, **Markapur** Branch, Prakasam District, I issue the following **PUBLIC NOTICE** to general public.
One **Shaik Thaha, S/o Kareem Ahmed** of Door No.8-61, **Veera Venkatapuram,** DONAKONDA - Town and Post, Donakonda Mandal, Prakasam District intends to create Equitable Mortgage over the following schedule property of him. As such if any one have any claims, charges, mortgages, sale agreements, Court attachments, Court disputes etc. should be informed by them to me within seven days from the date of this public notice. Otherwise later objection will not bind my client in this regard.
SCHEDULE: Prakasam District, Ongole Registration District, Darsi Sub-District, Donakonda Mandal, Donakonda Grama Panchayaty Area, In Badapuram Village Sy.No.209/1, In 2nd Ward of Donakonda Grama Panchayaty, In Markapur Road Residential Area, Vacant site to the extent of 149 1/2 Sq.Yrds, Bounded by **East:** Panchayaty Road for ingress and egress, **South:** Vacant Site of Kambalapaati Veeraiah, **West:** Vacant site of Patan Masthan Khan, **North:** Road leading from Donakondat to Podili.

Sd/- SHAIK YUSUF ALI, B.Com, LL.B., Advocate & Legal Advisor for Shriram Finance Ltd., 10th ward, Markapur
Markapur **-533316, Prakasam District**
Date: 23-01-2026 **(Cell No. 9440565787)**

సుభాష్ చంద్రబోస్ త్యాగం నేటి తరానికి ఆదర్శం

అద్దంకి, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య పోరాటంలో సుభాష్ చంద్రబోస్ త్యాగం ఈతరానికి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కొత్తపేటలోని ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అళహరి హరిప్రసాద్, కోశాధికారి తమ్మన శ్రీనివాసరావు, విశ్రాంత ఆర్జేడీ డాక్టర్ యు.దేవపాలన, సందిరెడ్డి శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, షేక్ మహమ్మద్ రఫీ, పసుపులేటి ఆంజనేయులు, చుండూరి మురళీసుధాకరరావు, గూడా మహాలక్ష్మిరెడ్డి, గుంజి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

▶ కొసరాజు త్రిశూల చంద్రపాణి నాలుగో వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు రాఘవయ్య చౌదరి సహకారంతో రోటరీ క్లబ్ ప్రతినిధులు శింగరకొండ వృద్ధాశ్రమ వృద్ధులకు శుక్రవారం అన్నదానం నిర్వహించారు.

సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నివాళి

రాష్ట్రస్థాయిలో ప్రతిభ



కురిచేడు, న్యూస్‌టుడే: విజయవాడలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి 'రంగోత్సవ్' చిత్రలేఖన పోటీల్లో బోధనంపాడు విద్యార్థి **వేమా బ్రహ్మాంజలి** ద్వితీయ స్థానం సాధించి సత్తా చాటింది. మండలంలోని బోధనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదోతరగతి చదువుతున్నారు. ఇటీవల మైనంపాడు జిల్లా స్థాయిలో జరిగిన 'రంగోత్సవ్' చిత్ర లేఖనం పోటీల్లో ప్రథమ స్థానం సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. విజయవాడలో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరచటంతో పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లా స్థాయిలో రాణింపు

దర్శి, న్యూస్‌టుడే: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో దర్శి జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని కె.చిన్మయి ప్రతిభ చాటి ప్రథమ స్థానంలో నిలిచింది. ఒంగోలు పీవీఆర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిందని ఉపాధ్యాయులు కీర్తి తెలిపారు. ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించే కార్యక్రమంలో బహుమతి అందుకుంటుందని ఆయన వివరించారు.▶ దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు.

రామాలయం నూతన కమిటీ ఎంపిక

దర్శి: దర్శి శ్రీ సీతారామస్వామి ఆలయ నూతన ధర్మకర్త మండలి కమిటీని శుక్రవారం ఎంపిక చేశారు. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ ఉత్తర్వులు విడుదల చేశారు. ఛైర్మన్‌గా మునగా శ్రీనివాసులు, ట్రస్టు సభ్యులుగా శ్రీనివాస్, సంగు నరసవేణి, జూపల్లి రూపావతి, అరికొండ మల్లికార్జునరావు, వెంకటేశ్వర్లు, సీతారామ ప్రదీప్, ఎక్స్ అఫీషియో సభ్యునిగా కలువకొలను చంద్రశేఖర్‌శర్మలను ఎంపిక చేశారు.

పారదర్శకంగా పొదుపు సంఘాల వివరాలు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల వివరాలు సభ్యులు ఎప్పటికప్పుడు తెలుసుకునేలా చర్యలు చేపట్టినట్లు ఏపీఎం సీహెచ్ కోటేశ్వరరావు తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఆయన అధ్యక్షతన ఈ-నారీలకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యుల లావాదేవీల నమోదు, మనలెక్క-మన డబ్బు యాప్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీసీలు సాల్మన్, సురేష్, చంద్రశేఖర్, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

జె.పంగులూరులో మాట్లాడుతున్న ఏపీఎం కోటేశ్వరరావు

జారిపడి కూలీకి గాయాలు

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: శింగరకొండ టిడ్కో గృహాల సమీపంలో నిర్మాణంలో ఉన్న విద్యుత్తు ఉపకేంద్రంలో మరుగుదొడ్డి పనులు చేస్తుండగా.. ప్రమాదవశాత్తూ పడిపోయి పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం భూషాయపాలేనికి చెందిన సీహెచ్ జాన్ అనే వ్యక్తి గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం అతడిని తొలుత అద్దంకి, అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట వైద్యశాలకు తరలించారు.

సచివాలయాల్లో తనిఖీ

తాళ్లూరు: మండలంలోని తూర్పుగంగవరం, లక్కవరం లోని గ్రామ సచివాలయాలను శుక్రవారం ఎంపీడీవో పి.అజిత ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వివిధ రకాల దస్త్రాలను పరిశీలించి వాటి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.

విద్యార్థులకు పోటీలు

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే: ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని.. ఎన్నికల విభాగం అధికారుల ఆధ్వర్యంలో శింగరకొండ, అద్దంకిలోని డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆదివారం బహుమతులు అందజేయనున్నట్లు ఉపతహసీల్దార్ సుబ్రహ్మణ్యం తెలిపారు.

అభ్యసన సామగ్రి పంపిణీ

దర్శి, న్యూస్‌టుడే: దర్శి మండల యూటీఎఫ్ సహాధ్యక్షురాలు స్రవంతి సహకారంతో మండలంలోని తూర్పుచౌటపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు అభ్యసన సామగ్రి శుక్రవారం పంపిణీ చేశారు. యూటీఎఫ్ తయారు చేసిన అభ్యసన సామగ్రిని హెచ్‌ఎం నీతమ్మతో కలిసి ఆమె విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీను, క్రిష్ణ, ఏడుకొండలు, స్నేహల్లత, నాగరత్నమ్మ పాల్గొన్నారు.

తూర్పుచౌటపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు

వాగ్దేవీ వందనం!

అద్దంకి, న్యూస్‌టుడే: సనాతన ధర్మ పరిరక్షణకు అందరూ ముందుకు రావాలని వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ సంయుక్త కార్యదర్శి ఊటుకూరి ఉమాఅన్నపూర్ణ అన్నారు. వసంత పంచమి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మహాత్మాగాంధీ పబ్లిక్ పాఠశాల వద్ద చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసాలు చేయించారు. అద్దంకి వాసవి వనితా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కొత్తమాసు నాగలక్ష్మి, నీలిశెట్టి సుజాత, కోశాధికారి వంకాయల సుజాత నేతృత్వం వహించారు. ముందుగా విఘ్నేశ్వర, సరస్వతి పూజ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు వీరబ్రహ్మం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

▶ బల్లికురవ: వసంత పంచమి సందర్భంగా మండలంలోని పలు ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలు చేశారు.

అద్దంకిలో చిన్నారులకు అక్షరాభ్యాసం

▶ తాళ్లూరు: మండలంలోని బొద్దికూరపాడు జడ్పీ ఉన్నత, ప్రాథమిక, పాఠశాల్లో వెలుగువారిపాలెం ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం వసంత పంచమిని పురస్కరించుకొని సరస్వతీదేవి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. కొందరు చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం, రమణమ్మ, నాగమణి, బేబీ, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు విలువైంది

బల్లికురవ, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో ఓటుహక్కు ఎంతో విలువైందని తహసీల్దార్ రవినాయక్ అన్నారు. ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తహసీల్దార్ పాల్గొని మాట్లాడారు. ఓటు అనే ఆయుధంతో ప్రజాహితమైన ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో-2 కె.రమేష్‌బాబు, కళాశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రావు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd.. Ongole- I Branch, Prakasam District issue the following notice to the general public.
My client intends to grant loan to the applicant **Thammaneni Uma, W/o. Karnati Bhaskar Reddy,** D.No.3-23, Hussainpuram Post, Thammanenipalli Village, Veligandla Mandal, Prakasam District, Andhra Pradesh submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents. I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc.. shall be informed to the below address within 5 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE OF IMMOVABLE PROPERTIES

Prakasam District Registration, Kanigiri Sub-Registration, Kanigiri Mandal, Kanigiri Nagara Panchayat Area, Machavaram Majara, Sankavaram Village Korumetta Sy.No. 398/2 out of an extent of Ac.15.98 cents, an extent of Ac.5.00 cents East to West 52 ft.. North to South 25 ft. as per layout.
Item No.1 Plot No.44 : An extent of 144.44 Sq.yds or 120.77 Sq.mts of vacant site bounded by: East: 24 ft. Passage **South:** Plot No. 45 **West :** Plot No. 57 **North :** Plot No. 43
Item No.2 Plot No.57 : An Extent of 144.44 Sq.yds or 120.77 Sq.mts of vacant site bounded by:- **East:** Plot No. 44 **South:** Plot No. 56 **West :** 18 ft. Passage **North :** Plot No. 58
Item No.3 Plot No.58 Bounded by: An Extent of 144.44 Sq.yds or 120.77 Sq.mts of vacant site bounded by:- **East:** Plot No. 43 **South:** Plot No. 57 **West :** 18 ft. Passage **North :** Plot No. 59
Item No.4 Plot No.47 Bounded by:- An Extent of 144.44 Sq.yds or 120.77 Sq.mts of vacant site bounded by:-**East :** 24 ft. Passage **South:** Plot No. 48 **West :** Plot No. 54 **North :** Plot No. 46
Item No.5 Plot No.48 Bounded by:- An Extent of 144.44 Sq.yds or 120.77 Sq.mts of vacant site bounded by:- **East :** 24 ft. Passage **South :** Plot No. 49 **West :** Plot No. 53 **North:** Plot No. 47
Item No.6 Plot No.53 Bounded by: An Extent of 144.44 Sq.yds or 120.77 Sq. mts of vacant site bounded by:**East :** Plot No. 48 **South :** Plot No. 52 **West :** 18 ft. Passage **North:** Plot No. 54
Item No.7 Plot No.54 Bounded by:- An Extent of 144.44 Sq.yds or 120.77 Sq.mts of vacant site bounded by:- **East :** Plot No. 47 **South :** Plot No. 53 **West :**18 ft. Passage **North:** Plot No.55
The above 7 Plots Total Extent of 1011.08 Sy.yds or 845.40 Sq.mtrs.

Sd/- M.S.S.PRASAD
Advocate & Legal Advisor,AP/3706/2023

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మరమ్మతుల దృష్ట్యా ఒంగోలు నగర పరిధిలోని చిన్న మల్లేశ్వర కాలనీ, కేశవరాజు కుంట తదితర ప్రాంతాల్లో శనివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, ఇస్లాంపేట, మహేంద్ర నగర్, బాపూజీ దుకాణ సముదాయం వెనుక వైపు ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, జిల్లా పోలీసు కార్యాలయం, సుజాతనగర్, సోనియాగాంధీ నగర్, చెన్నకేశవస్వామి మాన్యం, ఎన్టీఆర్ పార్కు, శ్రీనగర్ కాలనీ, కర్నూలురోడ్డు తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ పాండు రంగారావు తెలిపారు.

వీణాపాణి.. మనసా స్మరామి!

ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల్లోని పలు పాఠశాలల్లో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సరస్వతీ దేవి విగ్రహాల వద్ద ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు చేయించారు. ఈ సందర్భంగా బాలబాలికల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ ఛైర్మన్లు పాల్గొన్నారు. ఈ చిత్రం చీమకుర్తి మండలం పులికొండ ఉన్నత పాఠశాలలోనిది. -న్యూస్‌టుడే, బృందం

ఘనంగా మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు

న్యూస్‌టుడే, బృందం

నాయకులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల వ్యాప్తంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కర్నూలు రోడ్డులోని సూర్యశ్రీ దివ్యాంగుల ఛారిటబుల్ ట్రస్టు కార్యాలయంలో దివ్యాంగుల సమక్షంలో వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బీఎన్. విజయకుమార్ హాజరయ్యారు. ట్రస్టు వ్యవస్థాపకుడు మండువ మురళీకృష్ణ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

- ఒంగోలులోని తన కార్యాలయంలోనూ ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ కేకును కత్తిరించి లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.
- శివం ఫౌండేషన్ నిర్వాహకుడు గొల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో శివం శరణాలయంలో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. శివం ఫౌండేషన్ వాహనం ద్వారా నగరంలోని 300 మంది యాచకులకు, అనాథలకు అన్నదానం చేశారు.
- చీమకుర్తిలో తెదేపా పట్టణ అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య అధ్యక్షతన జరిగిన వేడుకల్లో పార్టీ కార్యాలయం, బధిరుల పాఠశాలల్లో కేకు కోశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అన్న క్యాంటీన్‌లో ఉచితంగా భోజనం ఏర్పాటు చేశారు. గొట్టిపాటి రాఘవరావు, మన్నం ప్రసాదరావు, కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.
- నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరులో కనగాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం ఎదుట కేకు కత్తిరించారు. ఆశీర్వాదం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.
- మద్దిపాడు మండలం సీతారామపురంలో సర్పంచి శివానందరావు, మండవ కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. మండవ జయంత్‌బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చీమకుర్తిలో కేకు కోస్తున్న తెదేపా నాయకులు

జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం.. మార్కుల సాధన సులభం

- కాస్త ఆలోచించి రాస్తే తెలుగూ సులువే
- పది విద్యార్థులకు సబ్జెక్టు నిపుణుల సూచనలు

న్యూస్‌టుడే, చీమకుర్తి

ప్రణాళిక ప్రకారం చదివితే పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో తెలుగు, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రాల్లోని ప్రశ్నలను సులభంగా రాయవచ్చని ఆయా సబ్జెక్టు నిపుణులు చెబుతున్నారు. గత పరీక్ష పేపర్లను సాధన చేయడం ద్వారా మంచి మార్కులు సాధించవచ్చని సూచిస్తున్నారు. చక్కని చేతి రాత, ప్రతి ప్రశ్నను ఒకటికి రెండుసార్లు చదివి అర్థం చేసుకొని సమాధానాలు రాయడం ద్వారా ఆశించిన ఫలితాలు సాధించవచ్చంటున్నారు. అన్నింటికి మించి ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు హాజరు కావాలన్నారు.

చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతుల్లో పదోతరగతి విద్యార్థులు

అక్షర దోషాలు లేకుండా రాయగలిగితే..

చక్కని చేతిరాత, అక్షర దోషాలు లేకుండా రాయడం ద్వారా తెలుగులో మంచి మార్కులు సాధించవచ్చు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలోని అంశాలను పూర్తిగా చదివితే సులువుగా అత్యధిక మార్కులు సాధించవచ్చు. వందమార్కుల పేపరు మూడు విభాగాలుగా ఉంటుంది. మొదటి విభాగంలోని 24 మార్కులకు ఒక పరిచిత పద్యం, గద్యం ఇచ్చి నాలుగు ప్రశ్నలకు జవాబులు అడుగుతారు. రామాయణం నుంచి వాక్యాలిచ్చి కాండల పేర్లు అడుగుతారు. రెండో విభాగంలో 44 మార్కులకు కవి పరిచయం. ఒక ప్రక్రియ, పాత్ర స్వభావం ఉంటాయి. సొంతగా ఆలోచించి రాస్తే మంచి మార్కులు సాధించవచ్చు. మూడో విభాగంలో 32 మార్కులకు భాష, వ్యాకరణాంశాలు ఉంటాయి. పాఠం వెనుక ఉండే వ్యాకరణాంశాలను బాగా సాధన చేయాలి.

-యు.జ్యోతివాసు, తెలుగు పండితులు, జడ్పీహెచ్ఎస్ రుద్రవరం

పెద్ద ప్రశ్నలపై ప్రత్యేక దృష్టి అవసరం

జీవశాస్త్రంలో 4, 8 మార్కుల ప్రశ్నలకు జవాబులు రాయడంపై దృష్టి సారించాలి. అనువంశికత పాఠం నుంచి మూడు ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. దీనిపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలి. చిత్రాలు గీసి భాగాలు గుర్తించడం బాగా సాధన చేయాలి. అవయవదానం, పర్యావరణం తదితర అంశాలను మళ్లీ మళ్లీ సాధన చేయడం ద్వారా మంచి మార్కులు పొందవచ్చు. ఒకటి, రెండు మార్కుల ప్రశ్నల కోసం అయిదు, ఏడు, ఎనిమిది.. ఎనిమిది మార్కుల ప్రశ్నల కోసం 5 నుంచి 8 చాప్టర్లను బాగా చదవాలి. 5వ చాప్టరు నుంచి 14 మార్కులు వచ్చే అవకాశం ఉన్నందున దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. అవయవాల పనివిధానానికి సంబంధించి వైద్యులను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు అనే ప్రశ్న ఉంటుంది. దీనిని సాధన చేస్తే మార్కులు సులభంగా వస్తాయి.

-ఎం.విశ్వభారతి, జీవశాస్త్ర ఉపాధ్యాయిని, జడ్పీ ఉన్నత పాఠశాల, బండ్లమూడి

మ్యాపులు, పట్టికలు సాధన చేయాలి

సాంఘిక శాస్త్రంలో పాఠ్యాంశ భావన పూర్తిగా అర్థం చేసుకొని చదవాలి. కీలక పదాలు, నిర్వచనాలను హైలైట్ చేయాలి. ఏదైనా సంఘటనకు సంబంధించిన కారణాలు, వాటి ప్రభావాలను తార్కిక దృష్టితో ఆలోచించి రాయాలి. ఫ్లోచార్టులు, రేఖా చిత్రాలు ఉపయోగించి విషయంపై నిర్మాణాత్మక దృష్టి ఉంచి రాయడం ద్వారా సాంఘిక శాస్త్రంలో మంచి మార్కులు సాధించవచ్చు. మ్యాపులు, పట్టికలను బాగా సాధన చేయాలి. ఇచ్చిన ప్రశ్నలను ఒకటికి రెండుసార్లు చదివి అర్థం చేసుకొని సమాధానాలు రాయాలి.

-ఎన్.శ్రీకృష్ణవర్మన్, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చీమకుర్తి

డేటా భద్రతపై పరిశోధనకు డాక్టరేట్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పేస్ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకుడు విజయ్‌కిరణ్‌కు చెన్నైకు చెందిన సవిత విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. 'డిజైన్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ స్టెగానోగ్రాఫిక్ అల్గారిథమ్ టూ ఎన్ హాన్స్ డేటా సెక్యూరిటీ ఇన్ మల్టీ మీడియా ఫైల్స్' అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనను కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, అధ్యాపక సిబ్బంది శుక్రవారం అభినందించారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

రుద్రవరం(సంతనూతలపాడు): పూర్వ విద్యార్థుల సహకారాలతో పాఠశాలను అభివృద్ధి చేస్తున్నట్లు రుద్రవరం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఈ పాఠశాల పూర్వ విద్యార్థి, చీమకుర్తి మండలం పాటిమీదపాలేనికి చెందిన దుద్దుగుంట వెంకటరెడ్డి రూ.25 వేల విలువ చేసే కుర్చీలను బహూకరించారు.

జనరల్ నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
యస్.ఎ.ఓ.పి.నెం. 2/2026

షేక్ ఫజులున్నిషా బేగం ... పిటీషనర్
మరియు
నిల్ ... రెస్పాండెంట్స్

పైన తెలుపబడిన యస్.ఎ.ఓ.పి.నెం.2/2026 నందు పిటీషనరు తన సోదరి అయిన షేక్ అజీమున్ మరణించగా, వారి మరణానంతరము వచ్చు షెడ్యూలు దాఖలా ప్రామిసరీ నోటు బాకీ మరియు వారసత్వముగా సక్సెషన్ సర్టిఫికేటు పొందుటకు శ్రీ కోర్టులో పిటీషనరు పిటీషన్ దాఖలు చేసుకొని యున్నారు. కావున ఎవరికైన అభ్యంతరములు ఉన్న యెడల సదరు అభ్యంతరములను తేది. 04.02.2026 ఉదయం గం. 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి సమక్షములో స్వయంగాగానీ లేక వకీలు ద్వారాకానీ హాజరుపడి మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. అని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు: షేక్ ఫజులునిస్సాబేగం గారికి షెడ్యూలు దాఖలా బాకీ నిమిత్తము రావలసిన మొత్తము వడ్డీతో సహా రూ.1,12,000/-లు (అక్షరములు ఒక లక్షా పన్నెండు వేల రూపాయిలు మాత్రమే) మరియు వారసత్వముగా ఇవ్వవలసిన సర్టిఫికేట్ నిమిత్తము.

ఒంగోలు
తేది: 23.01.2026

ఇట్లు: షేక్.పి.కరీముల్లా, ... పిటీషనరు తరపు న్యాయవాది

దేశ నిర్మాణంలో ఓటు పాత్ర కీలకం

మద్దిపాడు, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్యంలో ఓటు చాలా ముఖ్యమైనదని, దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తుందని సంతనూతలపాడు నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మాధురి తెలిపారు. శుక్రవారం మద్దిపాడు తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మనిషి జీవనానికి స్వేచ్ఛ అవసరమని, అది ప్రజాస్వామ్యం నుంచి పొందవచ్చన్నారు. అందువల్ల ఓటు హక్కును తప్పక నమోదు చేయించుకుని వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులు, సీనియర్ సిటిజన్లతో ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎంఈవో అంజనేయులు, ఎన్నికల డీటీ, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు. ● చీమకుర్తి: అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొంది వినియోగించుకోవాలని తహసీల్దారు ఆర్.బ్రహ్మయ్య కోరారు. ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడేలా అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సర్వేయర్ మోజెస్, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిపాడులో ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న ఈఆర్వో మాధురి, తహసీల్దార్ ఆదిలక్ష్మి

ఐకమత్యంగా ఉండాలి

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో అయోధ్య భవన్ తృతీయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ హాజరయ్యారు. ప్రాంత కార్యదర్శి పర్రే కోటేశ్వరరావు, సహకార్యదర్శి ప్రాణేష్, ప్రాంత గోరక్ష ప్రముఖ్ బ్రహ్మానంద రెడ్డి, సత్సంగ ప్రముఖ్ సుబ్బారావు, అధ్యక్షుడు మల్లికార్జున, మార్కాపురం జిల్లా అధ్యక్షుడు వీరారావు తదితరులు హాజరయ్యారు. సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించి హిందువులంతా ఐక్యమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP.No 83/2019 in OS.No 372/2017

పత్తి శ్రీనివాసరావు ... డి.హోల్డర్
మరియు
మేడా సుజాత వగైరాలు ... జడ్జిమెంట్ డెటర్

వేలం ప్రకటన

పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము JDR'S తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తులను శ్రీ కోర్టు వారి సమక్షమునందు తేది: 13-02-2026న ఉదయం గం.10.30 ని.లకు బహిరంగ వేలం వేయబడును. కోరిన వారు హాజరు కాగలరు.

షెడ్యూలు: ఐటమ్‌నెం.1- ప్రకాశంజిల్లా రిజిస్ట్రేషన్, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, పేర్నమిట్ట గ్రామం సర్వేనంబరు 60/1 ప్లాటు నెంబరు -68, ఖాళీస్థలం, విస్తీర్ణం 2448.5 చదరపు అడుగులు లేక 38 గదులు 10 అంకణములు 71 1/2 చదరపు అడుగులు అవుట్ ఆఫ్ ఎ. 4.80 సెంట్లకు హద్దులు. తూర్పు: ప్లాటు నెంబరు 69- ఈ దిశ 60 అడుగులు, దక్షిణం: ప్లాటు నెంబరు 67 - ఈ దిశ 40.9 అడుగులు, పడమర: రోడ్ - ఈ దిశ 60 అడుగులు, ఉత్తరం: ఖాళీస్థలం - ఈ దిశ 40.10 అడుగులు.

డి.హెచ్.ఆర్ విలువ = రూ. 6,60,000/-
అమీనా విలువ = రూ. 9,90,000/-
మార్కెట్ విలువ = రూ. 14,40,000/-

ఐటమ్‌నెం. 2- ప్రకాశంజిల్లా రిజిస్ట్రేషన్, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పేర్నమిట్ట గ్రామం సర్వేనంబరు 60/1 ప్లాటు నెంబరు -69, ఖాళీస్థలం విస్తీర్ణం 2160 చదరపు అడుగులు లేక 30 గదులు అవుట్ ఆఫ్ య. 4.80 సెంట్లకు హద్దులు. తూర్పు: ప్లాటు నెంబరు 70- ఈ దిశ 60 అడుగులు, దక్షిణం: గోసు రామారావు ప్లాటు నెంబరు 66 - ఈ దిశ 36 అడుగులు, పడమర: ప్లాటు నెంబరు 68(ఐటమ్ నెం.1) - ఈ దిశ 60 అడుగులు, ఉత్తరం: రోడ్- ఈ దిశ 36 అడుగులు.

డి.హెచ్.ఆర్ విలువ= రూ. 6,00,000/-
అమీనా విలువ = రూ. 9,90,000/-
మార్కెట్ విలువ = రూ. 16,32,000/-

వేలం తేది: 13-02-2026 ఉదయం గం. 10.30 ని.లకు
ఫరదర్ హియరింగ్ = 20-02-2026

ఇట్లు: యం.గంగాధరరావు, బి.ఎ.బి.ఎల్
కె.శివప్రసాదరావు, బియస్సీ, బి.ఎల్
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్స్ సెల్‌నెం.98667 29690

ఒంగోలు
తేది: 23-02-2026

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం: 8008564455
ఒంగోలు అజయ్య రోడ్డు: 8247324766
కొత్తపట్నం: 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

?: మద్దిపాడు మండలం ఇనమనమెళ్లూరు గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడీ పాఠశాలకు ఎదురుగా చెత్తా చెదారం వేస్తున్నారు. దీనివల్ల గాలి వీచినప్పుడు దుర్వాసన వస్తూ చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. -పి.దావీదు, గ్రామస్థుడు

✓: వెంటనే అక్కడి చెత్తా చెదారం తొలగించి, మళ్లీ ఎవరూ వేయకుండా తగు చర్యలు తీసుకుంటాం. -సునీత, పంచాయతీ కార్యదర్శి

?: మద్దిపాడు గ్రామ సచివాలయం పరిసర ప్రాంతాల్లోని నటరాజ కాంప్లెక్స్, అనుపూర్తిగా నిర్మించిన గ్రంథాలయ భవనంలో ఆకతాయిలు రాత్రిపూట మద్యం తాగి గ్లాసులు, సీసాలు అక్కడే పడేసి వెళుతున్నారు. అవి గాలికి ఎగిరి ప్రభుత్వ కార్యాలయాల ముందుకు వస్తున్నాయి. -జి.సునీల్, స్థానికుడు

✓: సిబ్బందితో అక్కడ గస్తీ ఏర్పాటు చేయిస్తాం. ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటాం. -వెంకట సూర్య, ఎస్సై, మద్దిపాడు

?: కొత్తపట్నం మండలంలో మోటుమాల నుంచి గుండమాల ప్రధాన రోడ్డు అధ్వానంగా ఉంది. పెద్దపెద్ద గుంతలు ఉన్నాయి. దీంతో రాకపోకలు సాగించాలంటే ఇబ్బందిగా ఉంది. -బ్రహ్మయ్య, వాహనదారుడు

✓: రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు ప్రారంభిస్తారు. -శ్రీకృష్ణ, ఎంపీడీవో

?: కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామానికి ఉదయం 8.10 నుంచి 11 గంటల మధ్యలో బస్సు సౌకర్యం లేక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. - శ్రీనివాసులు, గ్రామస్థుడు

✓: తక్షణమే డీఎంతో మాట్లాడి బస్సు సర్వీసుకు చర్యలు తీసుకుంటాం. - జి.సత్యనారాయణ, ఆర్ఎం

- న్యూస్‌టుడే, మద్దిపాడు, కొత్తపట్నం, ఒంగోలు గ్రామీణం

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి వెంటనే సహాయం చేసే వ్యక్తి సమాజంలో నిజమైన హీరో అని రవాణాశాఖ సహాయ మోటారు వాహన అధికారి కంభంపాటి జయప్రకాష్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక రైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ సహకారంతో అవగాహన సదస్సు నిర్వహించారు.

పదోతరగతి విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఈవో రేణుక

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం రుచి, సుచిగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఈవో సీవీ రేణుక సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఆమె నగరంలోని బండ్లమిట్టలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ముందుగా పదోతరగతి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం అవుతున్నారని పరిశీలించారు. వందరోజుల ప్రణాళిక ప్రకారం చదివించాలని, స్లిప్ టెస్టులు నిర్వహించాలని, మార్కుల్లో వెనుకబడి ఉన్న వారిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అనంతరం విద్యార్థినులకు మధ్యాహ్నభోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు.

26 నుంచి జ్వాలాముఖి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

ఒంగోలు నగర పరిధిలోని పెళ్లూరు గ్రామంలోని జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు వార్షిక మహోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యుడు ప్రసాద్ తెలిపారు. తొలిరోజు ఉదయం 8 గంటలకు విఘ్నేశ్వరపూజతో ప్రారంభం కానున్నాయి. సాయంత్రం 6 గంటలకు గ్రామోత్సవం, 27న చండీ హోమం, లలిత సహస్రనామ పారాయణం, 28న అమ్మవారి కల్యాణం, అనంతరం అన్నదానం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లను పూర్తి చేశారు.

-న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

స్వాగత వేడుక.. ఆనంద వీచిక

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని జీజీహెచ్ అనుబంధంగా ఉన్న నర్సింగ్ కళాశాల విద్యార్థులకు స్వాగత వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ సుమిత్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఏసుపాదం, జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపి నర్సింగ్ కళాశాలలో చేరిన విద్యార్థులు పవిత్రమైన వృత్తిని అంకితభావంతో నిర్వర్తించాలన్నారు. రోగులు, వైద్యులకు అనుసంధానంగా వ్యవహరించే నర్సింగ్ సిబ్బంది సేవలు నిరుపమానం అన్నారు. శ్రద్ధగా చదివి ప్రాక్టికల్, థియరీ పరీక్షల్లో ప్రతిభ చూపాలన్నారు. ఈ వృత్తిలో చేరడం అదృష్టమన్నారు. అనంతరం సీనియర్ విద్యార్థులు జూనియర్లకు స్వాగతం పలుకుతూ సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ తిరుపతిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ దుర్గాదేవి, సీఎస్ ఆర్ఎంవో మాధవీలత, డాక్టర్ చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

వేడుకలో పాల్గొన్న నర్సింగ్ విద్యార్థినులు

విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పీఎం స్వనిధి లబ్ధిదారులకు క్రెడిట్ కార్డుల పంపిణీ

ఒంగోలు నగరం: ప్రధాని మోదీ తిరువనంతపురంలో స్వనిధి లబ్ధిదారులకు క్రెడిట్ కార్డులు అందజేసిన సందర్భంగా నగరంలో మెప్మా ఆధ్వర్యంలో కార్డులు పంపిణీ చేపట్టారు. కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పాల్గొన్నారు. రూ.3.19 కోట్ల మేర చెల్లింపు లబ్ధిదారులకు అందించారు. ఇప్పటికే ఈ పథకం కింద రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన వారికి యూనియన్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు వారు క్రెడిట్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, మెప్మా సీఎంఎం సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం నగరపాలక సంస్థ రూ.22.15 లక్షలతో కొనుగోలు చేసిన ట్రాక్టర్ డోజర్ లిఫ్టర్‌ను ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. ● చీమకుర్తి: మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య వీధి వ్యాపారులు 72 మందికి రూ.19.95 లక్షలు రుణంగా అందజేసినట్లు చెప్పారు. పురపాలక సంఘం పరిధిలో అనధికార భవనాలు, లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలని కోరారు.

చీమకుర్తి: వీధి వ్యాపారులకు రుణాల చెక్కు అందజేస్తున్న కమిషనర్ తదితరులు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్ : డి.నెం.37-1-41, 1వ అంతస్తు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. ఎ.పి. website: www.shriramfinance.in

భౌతికంగా స్వాధీనత ప్రకటన రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తిపై)

విషయము: లోన్ అకౌంట్ నెం. ONGL3TF2308290003

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ డి.నెం.37-1-41, 1వ అంతస్థు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001, యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12) కు అనుబంధమైన రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలను కోరుతూ 29-06-2025 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు : 1) మన్నెం శ్రీనివాసరావు, తండ్రి: అంకులు, డి.నెం.4-197/2, రామ్ నగర్, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523226.
2) మన్నెం రాధారాణి, భర్త: శ్రీనివాసరావు, డి.నెం.4-197/2, రామ్ నగర్, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523226.
3) బందారు సురేష్, తండ్రి: వెంకటరావు, డి.నెం.4-201, రామ్ నగర్, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523226.

వారు ఈ నోటీసులో పేర్కొన చెల్లించవలసిన మొత్తము, రూ.38,13,689/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల పదమూడు వేల ఆరు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్చువల్ చార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఈ నోటీసు జారీ చేయడమైనది.

ఋణగ్రహీతలు తమ బకాయిలను పూర్తిగా చెల్లించడంలో విఫలమైనందున, వారికి మరియు సాధారణ ప్రజలందరికీ ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ క్రింద సంతకం చేసిన అధీకృత అధికారి, సదరు (చట్టం) లోని సెక్షన్ 13(4) ప్రకారం 05-11-2025 తేదీన సదరు ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, సదరు భూమి ఖాళీగా ఉన్నందున, మా కార్యనిర్వాహక సిబ్బంది సహాయంతో సదరు (చట్టం) లోని రూల్ 8(1) మరియు రూల్ 9 ప్రకారం, ఈ రోజు అనగా 19-01-2026 న నేరుగా సదరు ఆస్తి యొక్క భౌతిక స్వాధీనాన్ని అధీకృత అధికారి చేపట్టారు.

సదరు ఈ ఆస్తి విషయమై సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి ఋణగ్రహీతలకు హెచ్చరించడమేమనగా ఈ ఆస్తి పై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ఈ నోటీసులో పేర్కొన్న చెల్లించవలసిన రూ.38,13,689/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల పదమూడు వేల ఆరు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి ఉండునని తెలియపరచడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు ఆస్తి దస్తావేజు నెం.3333/2023 ప్రకారం శ్రీ మన్నెం శ్రీనివాసరావు, తండ్రి: అంకులు పేరుతో కలదు.

ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, చీమకుర్తి సబ్ జిల్లా, చీమకుర్తి మండలం, నగర పంచాయతి మరియు గ్రామ అకౌంట్స్, వార్డు నెం.3, డి.నెం.3-207(ఎఫ్)కు తూర్పు వైపు గల సర్వే నెం.170/2 నందలి ఎ. 1.35 సెంట్ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.7 మరియు 8లోని స్థలం యొక్క కొలతలు తూర్పు నుండి పడమరకు ఉత్తరం వైపు 59.8 అ॥లు, తూర్పు నుండి పడమరకు దక్షిణం వైపు 43.1 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణానికి తూర్పు వైపు 66.5 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణానికి పడమర వైపు 64.1 అ॥లు మొత్తం 3352.25 చ॥అ॥లు లేదా 372.5 చ॥గ॥లు లేదా 311.47 చ॥మీ॥ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: చంద్రగిరి వెంకటరెడ్డి యొక్క స్థలం, పడమర: బద్రి అంజయ్య యొక్క స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: మోదడుగు రామారావు యొక్క స్థలం.

తేది : 19-01-2026
ప్రదేశం : ఒంగోలు

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

18 నెలల తర్వాత.. రోజూ తాగునీటి సరఫరా

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

నూతన ఆర్థిక సంవత్సరంలో నగరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తెలిపారు. శుక్రవారం నగరపాలక కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న వారు నగరాభివృద్ధిపై మాట్లాడారు. నగరపాలక సంస్థ కార్పొరేటర్ల పదవీకాలం మార్చి 18తో ముగుస్తున్నందున సభ్యుల కోరిక మేరకు దిల్లీకి తీసుకెళ్లి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న తీరును చూపిస్తానని ఎంపీ తెలిపారు. నగరపాలక సంస్థ నూతన భవన నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి మొదట విడతగా రూ.కోటి ఇవ్వనున్నట్లు ప్రకటించారు. మార్చి లోపు శంకుస్థాపనకు ముహూర్తం నిర్ణయించాలని కోరారు. ఈ ఏడాది అమృత్-2, ఐడీఎస్ఎంటీ, బీపీఎస్, ఎల్ఆర్ఎస్, నక్ష, ఒడా, యూఐడీఎఫ్ నిధులు అందుబాటులోకి వస్తున్నందున అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు చేపట్టవచ్చన్నారు. రంగారాయుడు చెరువు ప్రాంతాన్ని చక్కగా ఆధునికీకరిస్తున్నారన్నారు. త్వరలో కార్పొరేషన్‌కు 40 ఈ-ఆటోలు వస్తాయని, చెత్త సేకరణ మరింత మెరుగ్గా ఉంటుందన్నారు.

కౌన్సిల్ సమావేశంలో ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల

● రూ.482 కోట్లతో అమృత్-2 పనులు..

అమృత్-2 ప్రాజెక్టు పట్టాలు ఎక్కబోతుందని, రూ.482 కోట్లతో తాగునీటి పనులకు టెండర్లు పూర్తయి, మెగా కంపెనీ వర్క్ ఆర్డర్ తీసుకుందని ఎమ్మెల్యే దామచర్ల పేర్కొన్నారు. 18 నెలల్లో పనులు పూర్తిచేసి, నగరానికి ప్రతి రోజూ నీరు అందజేస్తామన్నారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ముందు ట్రంకురోడ్డు 80 అడుగులకు విస్తరిస్తున్నట్లు తెలిపారు. తరువాత కొత్తపట్నం రోడ్డు, మంగమూరు రోడ్డు విస్తరణ చేపడతామన్నారు. నగరంలో పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పనకు రూ.750 కోట్లు అవసరమన్నారు. పెద్దకాలువలు 15 నిర్మించాలని వాటికి రూ.130 కోట్లు అవసరం అవుతుందన్నారు. పోతురాజు కాలువ, నల్లకాలువ ఆధునికీకరణ చేపట్టడానికి నిధులు కోరామన్నారు. గతంలో పోతురాజు కాలువకు రూ.69 కోట్లు తెచ్చి దుర్వినియోగం చేసి చివరికి టెండరు రద్దు చేయించారన్నారు.

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం జనవరి 24, 2026

నేడు ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

ఎస్పీ చరణ్

శ్వేత మోహన్

ఈనాడు, నెల్లూరు: తెలుగువారి ప్రియ పుత్రిక 'ఈనాడు' దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ.. మీటీవీ' అంటూ మూడు దశాబ్దాలుగా ఈటీవీని తెలుగు ప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు @ 50, ఈటీవీ @ 30 వసంతాల వేడుకలకు నెల్లూరు వేదిక కాబోతోంది. **నేటి సాయంత్రం 6 గంటల నుంచి ఎ.సి. సుబ్బారెడ్డి క్రీడా ప్రాంగణంలో ఈ వేడుకలు ప్రారంభమవుతాయి.** సినీ గీతాలు, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. ప్రముఖ సినీ నేపథ్య గాయనీ గాయకులు ఎస్పీ చరణ్, శ్వేతమోహన్, రమ్య బెహరా, మాలతి లక్ష్మణ్, దినకర్ శ్రీకృష్ణ సహ పలువురు పాటలతో హుషారెత్తించనున్నారు. బుల్లితెర నటీనటులు మానస్, ఝాన్సీ బృందం డాన్స్‌లతో అలరిస్తారు. జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది, రోహిణి హాస్యంతో కడుపుబ్బ నవ్వించనున్నారు. బుల్లితెర ప్రయోక్త ప్రదీప్ యాంకర్‌గా వ్యవహరిస్తారు. ఆద్యంతం వినోదభరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే.. పాస్‌లు తప్పనిసరి. శుక్రవారం పాసుల పంపిణీ పూర్తయింది. వేడుకల్లో పాల్గొనేవారికి పాస్‌తోపాటు ప్రత్యేక ఆకర్షణగా ఇచ్చిన రిస్ట్ బ్యాండ్‌లను ధరించిన వారికి మాత్రమే వేడుకల్లో పాల్గొనే అవకాశం ఉంటుంది.

సేవ.. మారాలి తోవ!

ప్రభుత్వ ఆసుపత్రుల తీరుపై 30 శాతం అసంతృప్తి

ఈనాడు, నెల్లూరు: వేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంపై కూటమి ప్రభుత్వం దృష్టిపెట్టింది. పీహెచ్‌సీల మొదలు బోధనాసుపత్రుల వరకు నిరంతరం పర్యవేక్షిస్తోంది. గత ప్రభుత్వంలో గాడితప్పిన వ్యవస్థను ఎంతగా మార్చాలని ప్రయత్నిస్తున్నా.. కొందరు సిబ్బంది తీరుతో ఇంకా పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తమవడం లేదు. ప్రభుత్వం ఆర్టీజీఎస్ ద్వారా నిర్వహిస్తున్న 'పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్' సర్వేలో వైద్య సేవల్లో సంతృప్త స్థాయి 70శాతం మాత్రమే ఉంటోంది. వైద్య ఆరోగ్య- కుటుంబ సంక్షేమశాఖతో పాటు జిల్లా యంత్రాంగం, పాలకులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. గత నెల పరిస్థితినే చూస్తే... జిల్లాలోని ఆసుపత్రుల్లో పలు అంశాలపై అసంతృప్తి వ్యక్తమైంది. రోగులకు అందించే ఉచిత సేవలు, మందుల పంపిణీ, వైద్యులు వేళకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సి ఉందని స్పష్టమవుతోంది.

పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీల్లో వైద్య సేవలకు డబ్బులు అడుగుతున్నారని 35.2 శాతం, మందులు ఉచితంగా ఇవ్వడం లేదని 35.9 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశుభ్రత బాగోలేదని 39.7 శాతం తెలిపారు.

సెకండరీ హెల్త్ పరిధిలోనూ ఇదే పరిస్థితి. సర్వేలో అడిగిన నాలుగు ప్రశ్నలకు సుమారు 20-30 శాతం అసంతృప్తి వ్యక్తంచేశారు. వైద్యులు అందుబాటులో ఉండటం లేదని 26.3 శాతం తెలిపారు. సర్వజన ఆసుపత్రిపైనా యంత్రాంగం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

సంతృప్తి స్థాయి (శాతాల్లో)

● సంతృప్తి ● అసంతృప్తి ● రాష్ట్రంలో జిల్లాస్థానం

	సంతృప్తి	అసంతృప్తి	రాష్ట్రంలో జిల్లాస్థానం
పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీల్లో	66.1	33.9	10
సెకండరీ హెల్త్ పరిధిలో	71.5	28.5	6
బోధనాసుపత్రిలో	70.2	29.8	14

ప్రశ్న	అవును/ బాగుంది	కాదు/ బాగా లేదు
ఓపీ విభాగంలో డాక్టర్ అందుబాటులో ఉన్నారా?	71.2	28.8
డాక్టర్ రాసిన మందులు ఉచితంగా ఇచ్చారా?	71.8	28.2
వైద్యసేవలకు ఎవరైనా డబ్బులు అడిగారా?	27.8	72.2
ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది?	64.2	35.8

లోకేశ్.. సంకల్పానికి చిరునామా

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేశ్ జన్మదినాన్ని జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా జరుపుకొన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించారు. యువగళం పాదయాత్ర కీలక ఘట్టాలతో జిల్లా తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రమాలిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. **– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)**

నెల్లూరు: రాజరాజేశ్వరి ఆలయంలో అక్షరాభ్యాసం

చదువుల తల్లికి ప్రణమిల్లి..

వసంత పంచమి సందర్భంగా శుక్రవారం చదువుల తల్లి సరస్వతీదేవికి చిన్నాపెద్ద ప్రణమిల్లారు. ఆలయాలు సామూహిక అక్షరాభ్యాసాలతో కళకళలాడగా.. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ పూజలు చేశారు. **– న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)**

CENTRAL WORLD

అధునాతన
జీవనం నూతన
ప్రపంచానికి
మా కానుక

సెంట్రల్ వరల్డ్‌ను నెల్లూరు నడిబొడ్డున మీకు అందిస్తున్నాము.
50 ఎకరాల సువిశాలంలో ప్రపంచ పోకడలు, అధునాతన
జీవనశైలి కలసి సాంస్కృతిక ఆవిష్కరణకి మీకిదే ఆహ్వానం.

ఇక్కడ మీరు కేవలం ఒక నగరంలో జీవితం గడపటమే కాదు
అధునాతన, చారిత్రికం ప్రతిక్షణం మిమ్మల్ని ఆనందాన్ని, మంచి
జీవితాన్ని ఆస్వాదిస్తారు.

ప్లాట్లు, విల్లాలు
మీకోసం
అందిస్తున్నాము

బ్యాంకు లోన్ సదుపాయం కలదు.

మరిన్ని వివరాలకి సంప్రదించండి | 99000 18075, 99000 18060
08612359992, 08612359993

AP RERA
ఏపి రెరా నం : P09250316286
నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్
ఎఫ్.ఎల్.పి.నెం. 1/2026/1031
ఎఫ్.ఎల్.పి.నెం. 2/2026/1031

GREEN HOME
గ్రీన్ హోమ్ విల్లాస్ ఇండియా ప్రై.లి.
16-10-92, 5వ అంతస్తు,
శ్రీహరినగర్, మిని బైపాస్,
టిడిపి ఆఫీస్ ఎదురుగా
నెల్లూరు - 524004
greenhomegroup.com

(c) eenadu

కలుషితం.. కలవరం

నెల్లూరు నుంచి ప్రవహిస్తున్న సర్వేపల్లి సాగునీటి కాలువలో నగరంలోని మురుగు నీరు కలిసి కలుషితమవుతోంది. మినీ బైపాస్ రోడ్డులోని బాలాజీ నగర్ కాలనీకి చెందిన మురుగునీటి కాలువ దెబ్బతిని సాగునీటి కాలువలో కలుస్తోంది. నీటివల్ల పంటలు నష్టపోతామని రైతులు తెలిపారు. అధికారులు చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు. –ఈనాడు, నెల్లూరు

వేళ్లూనుకున్న నిర్లక్ష్యం

నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ ఎదురుగా స్టోన్‌హౌస్‌పేటలోకి వెళ్లడానికి ఏర్పాటు చేసిన పాదచారుల వంతెనపై మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. వంతెన రక్షణ గోడల్లోకి వెళ్లిన మొక్క చెట్టుగా మారుతూ వేళ్లూనుకొని ప్రమాదకరంగా మారింది. మొక్కను తొలగించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. –ఈనాడు, నెల్లూరు

చిత్రకళా.. భళా

నగరంలోని టౌన్ హాల్ రీడింగ్‌రూంలో కలర్స్ ఆఫ్ నెల్లూరు పేరుతో చిత్రకళా ప్రదర్శన ప్రారంభమైంది. శుక్రవారం కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా అవార్డులు అందుకున్న 12మంది కళాకారులను కలెక్టర్ అభినందించారు. ఈనెల 26వ తేదీ వరకు ప్రదర్శన ఉంటుంది. కార్యక్రమంలో అమరావతి కృష్ణారెడ్డి, ఆగస్టీన్, శ్రీనివాసులు, దొర్నాల హరిబాబు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(సాంస్కృతికం)

పర్యవేక్షణ లోపం.. నిరుపయోగం

తోటపల్లిగూడూరు మండలం నరుకూరు వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన బస్సుషెల్టరు నిరుపయోగంగా మారింది. స్థానిక పాలకుల పర్యవేక్షణ లోపంతో ప్రజలకు నీడనివ్వాల్సింది పోయి ఎవరికీ ఉపయోగపడడం లేదు. ప్రధాన రోడ్డులో ఉన్నా పట్టించుకునే వారే లేరు. ఇప్పటికైనా స్పందించి చుట్టూ వ్యర్థాలు తొలగించి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

రష్యాలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: రష్యా పెర్వోరల్స్క్‌లో ఉన్న ఇండస్ట్రియల్ ఫెసిలిటీలో మెటల్, పైప్ స్ట్రెయిట్‌నర్ పోస్టులకు అర్హులైన ఐటీఐ, డిప్లొమా చదివిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి షేక్ అబ్దుల్ ఖయ్యూం ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ), ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ఆంధ్రప్రదేశ్(ఓంక్యాప్) కలిసి రష్యాకు చెందిన సైబర్ స్టీల్‌తో ఒప్పందం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఐటీఐలో షీట్ మెటల్ వర్కర్, ఫిట్టర్, మెషినిస్ట్, వెల్డర్ కోర్సు చేసిన, మెటలర్జీ, మెకానికల్ డిప్లొమా చదివి.. 20 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయసు గలవారు, ప్రాథమిక ఆంగ్ల పరిజ్ఞానం, సంబంధిత అనుభవం ఉన్న అభ్యర్థులు దరఖాస్తుకు అర్హులని తెలిపారు. జీతం రూ.60,000 రూబుల్స్(రూ.72,500), అదనపు భత్యం కింద రూ.10వేల రూబుల్స్(రూ.12,098) ఇస్తారన్నారు. ఉచిత వసతి, రష్యా కంపెనీ చెల్లించే విమానచార్జీ ఒప్పందం, పూర్తయిన తర్వాత తిరిగి వచ్చే టికెట్, ఉచిత వైద్య, జీవిత బీమా ఉంటాయని వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు https://naipunyam.ap.gov.in అధికారిక పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 99888 53335, 87126 55686 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

పులి ఉంది.. తస్మాత్ జాగ్రత్త

జి.చెర్లోపల్లిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఉదయగిరి అడవుల్లో పెద్ద పులి సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎస్సై ఇంద్రసేనారెడ్డి సూచించారు. జి.చెర్లోపల్లి, బండగానిపల్లి గ్రామాల్లో ప్రజలకు శుక్రవారం వారు అవగాహన కల్పించారు. ప్రధానంగా ఉదయగిరి- బండగానిపల్లి ఘాట్ రోడ్డులో పెద్ద పులి సంచారం ఎక్కువగా ఉందన్నారు. ఆ మార్గంలో రాకపోకలు సాగించే సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. బీబీపల్లిలో ప్రయాణాలు చేయవద్దన్నారు. పశువులకాపరులు ఒంటరిగా అడవుల్లోకి వెళ్లవద్దని సూచించారు. రాత్రివేళల్లో పొలాల వద్దకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలన్నారు. అత్యవసరమైతే సమాచారం అందించాలని కోరారు. డిప్యూటీ ఎంపీడీవో మోహన్‌రావు, ఎఫ్ఎస్‌వో చిన్న వెంకటయ్య, ఎఫ్‌బీవోలు లక్ష్మీప్రసన్న, వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు కరీముల్లా, చిన్నబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టౌను పక్కకెళ్లొద్దురో!

మరుగుదొడ్ల సమస్యతో అగచాట్లు

నగరం, పట్టణాల్లో జనాభా పెరుగుతున్నా.. అందుకు తగ్గట్లు వసతులు లేవు. వివిధ అవసరాల నిమిత్తం ఇతర ప్రాంతాలు, పల్లెల నుంచి వచ్చే ప్రజలకు మరుగుదొడ్ల వసతి గగనమే అవుతోంది. ఎక్కువ చోట్ల అరకొరగానే ఉండగా.. ఉన్న చోట్ల అత్యధికం నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్), ఆత్మకూరు, గూడూరు పట్టణం, కావలి, బుచ్చి

కావలి.. ఉపయోగంలోలేని మరుగుదొడ్లు

కార్యాలయ ప్రాంతంలో నిరుపయోగం

కావలి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని సామూహిక మరుగుదొడ్లు వినియోగంలో లేవు. ఇక్కడ తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయాలు ఉన్నాయి. మరుగుదొడ్లు ఉపయోగంలో లేక నిత్యం ఇక్కడకు వచ్చే వేలాదిమంది ఇబ్బంది పడుతున్నారు. పట్టణంలోని ఉదయగిరి వంతెన కూడలి, పెద్దపవని బస్టాండ్, ఆర్టీసీ డిపోల్లో సామూహిక మరుగుదొడ్లు ఉన్నా.. నిర్వహణ సరిగా ఉండటం లేదని స్థానికులు తెలిపారు.

పాతది తొలగించారు.. కొత్తది విస్మరించారు

ఆత్మకూరు పట్టణంలో పురపాలక, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో మరుగుదొడ్లు లేవు. నెల్లూరుపాలెం సెంటర్ మార్కెట్ ఉంది. ఇది ప్రజల అవసరాలు తీర్చడం లేదు. సోమశిల రోడ్డు సెంటర్ ఎప్పుడూ ప్రయాణికులతో రద్దీగా ఉంటోంది. అనంతసాగరం, చేజర్ల మండలాలకు చెందిన ప్రయాణికులు ఇక్కడ బస్సులు, ఆటోలు ఎక్కుతుంటారు. స్థానికంగా మరుగుదొడ్ల వసతి లేదు. పంచాయతీగా ఉన్న సమయంలో నిర్మితమైన సామూహిక మరుగుదొడ్డిని తొలగించారు. కొత్తది నిర్మించలేదు.

పది సులభ్ కాంప్లెక్స్‌లు అవసరం

గూడూరు.. మూసివేసిన సులభ్ కాంప్లెక్స్

గూడూరు పురపాలక సంఘానికి తగినన్ని సులభ్ కాంప్లెక్స్‌లు లేకపోవడంతో నిత్యం అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం మూడు ఉన్నాయి. ప్రధాన కూడళ్లలో సుమారు పది వరకు అవసరం. పట్టణంలోని వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న సులభ్ కాంప్లెక్స్‌ను మూసి వేశారు. అధికార యంత్రాంగం నూతన నిర్మాణం చేపట్టకపోవడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

రూ.15 లక్షలు వృథా

నెల్లూరు నగరంలో 10 లక్షల జనాభా నివాసం ఉంటున్నారు. నగరపాలకసంస్థ అధికారుల కారణంగా స్వచ్ఛ మరుగుదొడ్లు రోడ్ల పక్కన నిరుపయోగంగా మారాయి. 2019లో రూ.15 లక్షలు ఖర్చు చేసి పది ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణ వదిలేయడంతో ఉపయోగ పడటం లేదు.

● బుచ్చి పురపాలక సంఘంలో సామూహిక మరుగుదొడ్లు ఐదు చోట్ల ఉన్నాయి. వాటిలో మూడుచోట్ల అందుబాటులో ఉన్నాయి. గతంలో తెదేపా ప్రభుత్వం వీటిని నిర్మించింది. వైకాపా పాలనలో నిర్వహణను విస్మరించారు.

అర్హులంతా ఓటు హక్కు పొందాలి: కలెక్టర్

ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని కలెక్టరేట్ ప్రాంగణంలో శుక్రవారం ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్ల నమోదు పెంచడం, ఓటు హక్కుపై అవగాహన కల్పించడం, యువతను ఓటరుగా నమోదు కోసం ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జేసీ ఎం.వెంకటేశ్వర్లు, నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్, డీఆర్‌వో విజయకుమార్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు జిల్లా విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ఆర్ఐవో, వృత్తివిద్యాశాఖాధికారి

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: ఇటీవల సూర్యలంక బీచ్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ బాలుర బీచ్ వాలీబాల్ పోటీల్లో జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటి ప్రథమ స్థానంలో నిలిచారు. వీరిని జిల్లా ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు టి.వరప్రసాదరావు శుక్రవారం నగరంలోని కేఏసీ కళాశాలలో అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కావలి జవహర్ భారతి జూనియర్ కళాశాల విద్యార్థి కె.బాలాజీ, ముత్తుకూరులోని అదాని జూనియర్ కళాశాల విద్యార్థి ఆనంద్‌కుమార్ రాష్ట్ర టీమ్‌కు ఎంపికయ్యారని తెలిపారు. వీరు త్వరలో గోవాలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. వినుకొండలో జరిగిన స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ పోటీల్లో కావలి జేబీ కళాశాల విద్యార్థిని కె.కావ్య ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని. త్వరలో హిమాచలప్రదేశ్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి కృష్ణారెడ్డి, అండర్-19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, కబడ్డీ కోచ్ కోటయ్య, ఫిజికల్ డైరెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నరసింహకొండపై సప్త వాహన సేవలు

నెల్లూరు(గ్రామీణం, న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో రథసప్తమి సందర్భంగా ఈనెల 25న ఉదయం నుంచి రాత్రి వరకు సప్తవాహన సేవలు జరుగుతాయని ఆలయ ఛైర్మన్ అచ్యుత శంకర్‌రెడ్డి, ఈవో గోపి ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30 గంటలకు ముందుగా స్వామి వారు సూర్యప్రభ వాహనంపై గిరిప్రదక్షిణ చేస్తారు. 8.30కు శేషవాహన సేవ, 10కి హనుమంత వాహన సేవ, 11.30కు చిన్న గరుడ వాహన సేవ, 12.30కు చక్రస్నానం, సాయంత్రం 4కి సింహవాహన సేవ, 5కి హంస వాహన సేవ, రాత్రి 7.30గంటలకు చంద్రప్రభ వాహన సేవ జరుగుతాయన్నారు.

క్రీడా సామగ్రికి దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: మేరా యువ భారత్ నెల్లూరు, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ 2025-26 సంవత్సరానికి క్రీడా సామగ్రి పంపిణీకి జిల్లాలోని యువజన క్లబ్‌ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన అధికారి ఎ.మహేంద్రరెడ్డి ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల క్లబ్‌లు ఫిబ్రవరి 10వ తేదీలోపు మేరా యువ భారత్(గతంలో నెహ్రూ యువ కేంద్రం) కార్యాలయానికి వచ్చి స్పోర్ట్స్ కిట్‌లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 0861-2328680, 99635 33440 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

నెట్‌బాల్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కోవూరు, న్యూస్‌టుడే: మండలంలోని పాటూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని నెల్లూరు సింధు అండర్-17 నెట్‌బాల్ జాతీయస్థాయి జట్టుకు ఎంపికయ్యారు. ఈనెల 28 నుంచి 31వ తేదీ వరకు మహారాష్ట్రలో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సదరు విద్యార్థినిని తోటి విద్యార్థులు అభినందించారు.

నిధులున్నా.. నిర్లక్ష్యమే!

ర.భ. శాఖలో ప్రారంభంకాని రహదారి పనులు

తిప్పవరప్పాడు వద్ద అధ్వానంగా ఉన్న గూడూరు ప్రధాన రహదారి

న్యూస్‌టుడే, నెల్లూరు (జడ్పీ), గూడూరు పట్టణం

జిల్లా వ్యాప్తంగా ర.భ.శాఖలో ప్రారంభం కాని పనులు సంక్రాంతి లోపు మొదలు పెట్టాలని ఇటీవల ఆ శాఖ రాష్ట్ర నాణ్యతా విభాగం ఈఎన్‌సీ ఆదేశించారు. అయినా అమలు కాలేదు. ఒకటీ రెండుచోట్ల ప్రారంభమైనా వేగంగా జరగడం లేదు. గత సంవత్సరం సెప్టెంబరు నుంచి నవంబరు వరకు సంభవించిన వరుస తుపాన్ల వల్ల జిల్లా వ్యాప్తంగా ర.భ. శాఖ చెందిన తారు రోడ్లు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, పాత పనులు కూడా ప్రారంభించాలని రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి జిల్లా అధికారులకు ఆదేశాలు అందాయి. అయినా ప్రారంభించడంలో ఆ శాఖ అధికారులు శ్రద్ధ చూపడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

నాలుగు చోట్లే

ర.భ శాఖ ఎస్‌హెచ్ ప్లాన్ కింద జిల్లాలో 9 పనులు గత సంవత్సరం మంజూరయ్యాయి. 64.69 కి.మీ. మేర కొత్త రోడ్ల నిర్మాణానికి దాదాపు రూ.23.80 కోట్లు మంజూరయ్యాయి. అధికారుల నిర్లక్ష్యంతో కేవలం 4 పనులే జరుగుతున్నాయి. మిగిలినవి ప్రారంభానికి నోచుకోలేదు. గూడూరు- దుగరాజపట్నం రోడ్డు పనులు రూ.3 కోట్లతో నిడిగుర్తి వరకు జరగాల్సి ఉంది. పనులు ప్రారంభం కాక.. ప్రయాణికులు, వాహనదారులు ఆ మార్గంలో రాకపోకలు సాగించాలంటే అవస్థలు పడుతున్నారు. పొదలకూరు నుంచి సోమశిల రోడ్డు పనులు గత ఏడాది నవంబర్ మాసానికే పూర్తి కావాల్సి ఉన్నా.. నత్త నడకన సాగుతున్నాయి. సంగం, విరువూరు కలువాయి రోడ్డు పనులు రూ.2.50 కోట్లతో ఇప్పటికే ప్రారంభం కావాల్సి ఉన్నా.. అడుగులు పడలేదు. కోట- చిట్టమూరు మండలాలకు వెళ్లే రోడ్డుకు రూ.3.20కోట్లు మంజూరైనా పనులు మొదలు కాలేదు.

చర్యలు తీసుకుంటాం

ఈ విషయంపై డిప్యూటీ ఎస్ఈ రామకృష్ణప్రసాద్‌ని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా పనుల విషయం ఎస్ఈ దృష్టికి తీసుకెళ్తామని, వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర: (3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	రూ.14,976
సవర ధర:	రూ.1,19,808
వెండి గ్రాము :	రూ.329.30

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	166
లేయర్	90
బ్రాయిలర్స్	290
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	320
లేయర్ మాంసం	153

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

మాల కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు మాల కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', మాల కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహంకోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (జనవరి 24, శనివారం) రేపు (జనవరి 25, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91547 72006 91543 66099 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు లేదా క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ముగిసిన హాకీ శిక్షణా శిబిరం

శిక్షణలో పాల్గొన్న జట్టు

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 బాలికల హాకీ జట్టు శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఈ నెల 20వ తేదీ నుంచి ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో బాలికల జట్టుకు శిక్షణ ప్రారంభమైంది. వివిధ జిల్లాల నుంచి బాలికలు పాల్గొన్నారు. శిబిరం ముగింపు సందర్భంగా డీఈవో బాలాజీ రావు క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారు. అనంతరం నిట్ వరంగల్ ప్రొఫెసర్ డాక్టర్ పి.రవికుమార్ మాట్లాడుతూ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ నెల 27 నుంచి 31వ తేదీ వరకు ఛత్తీస్‌గఢ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో జట్టు పాల్గొననున్నట్లు శిబిరం నిర్వాహకులు పి.థామస్ పీటర్ తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పి.నాగేంద్ర రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిబ్బంది కోసం డయల్ యువర్ ఎస్పీ

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: పోలీస్ సిబ్బంది కోసం ప్రతి శుక్రవారం డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్పీ అజిత వేజెండ్ల తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 40 మంది సిబ్బంది బదిలీలు, సెలవుల మంజూరు, పెండింగ్ మెడికల్ బిల్లులు, అడ్మినిస్ట్రేషన్, ఉద్యోగోన్నతులు ఇలా పలు సమస్యలను ఫోన్ ద్వారా ఎస్పీకి తెలియజేశారు. స్పందించిన ఆమె తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

కాలువ గట్టు.. కొల్లగొట్టు

సంగం, న్యూస్‌టుడే: కనిగిరి జలాశయం ప్రధాన కాలువను మట్టి మాఫియా కొల్లగొడుతోంది. రాత్రిళ్లు యంత్రాల సాయంతో గుల్ల చేసి.. మట్టిని ట్రాక్టర్లలో తరలించి సొమ్ము చేసుకుంటోంది. దీంతో రెండు లక్షల ఎకరాలకు నీటి సరఫరా ప్రశ్నార్థకం కానుండగా- అన్నదాతల్లో ఆందోళన నెలకొంది.

4.96 కి.మీ. వద్ద

కాలువకు 4.96 కి.మీ. వద్ద గాంధీజన సంఘం సమీపంలో బెడ్ రెగ్యులేటర్‌లోని 14 తూములను నియంత్రించి.. సంగం మండలంలోని సుమారు పది వేల ఎకరాల ఆయకట్టుకు నీటిని తరలిస్తున్నారు. సరిగ్గా ఈ ప్రదేశంలో.. రెగ్యులేటర్ వెనుకభాగంలో బుచ్చిరెడ్డిపాలెం మండలానికి కొందరు ఇటుక బట్టీలకు అవసరమైన మట్టి కోసం గత రెండు రోజులుగా కాలువను కొల్లగొడుతున్నారు. దీంతో అక్రమ తవ్వకాలతో గట్టుకు గండిపడితే. కాలువ నీరు పొలాలను ముంచెత్తే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

రెండు లక్షల ఎకరాలకు ఆధారం

సంగం ఆనకట్టకు 9.6 కి.మీ. దూరంలో.. కనిగిరి జలాశయానికి పెన్నానది నుంచి వరద నీటిని తరలించడంతో పాటు ఆరు టీఎంసీల వరకు నిల్వ చేసేందుకు 1882-85 మధ్య ప్రధాన కాలువను నిర్మించారు. అయిదు వేల క్యూసెక్కులను తరలించేందుకు వీలుగా 47 మీటర్ల వెడల్పుతో.. ఎత్తయిన గట్లతో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కోవూరు, ఆత్మకూరు, కావలి నియోజకవర్గాల పరిధిలో సుమారు రెండు లక్షల ఎకరాల ఆయకట్టుకు సంగం బ్యారేజీ నుంచి సాగునీటిని సరఫరా చేస్తోంది.

● దీనిపై జలవనరులశాఖ ఏఈ వినయ్‌కుమార్‌తో మాట్లాడగా.. బుధవారం రాత్రి విషయం తమ దృష్టికి వచ్చిందని, సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశామన్నారు. తవ్వకాలు జరిపితే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని తెలిపారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్

punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ)

స్ట్రెస్సడ్ అసెట్ మేనేజ్‌మెంట్ (CO-SAM), డి.నెం. 9-35, కావూరి టవర్స్, కామయ్య తోపు, కానూరు, విజయవాడ-520007, ఫోన్: 6362844637, ఇ-మెయిల్ : cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 9(1) తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన దిగువ తెలిపిన పట్టికలోని తేదిలో విక్రయించబడునని ప్రజానీకానికి, ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, జమ చేయవలిసిన ధరావత్తు సొమ్ము వివరములు దిగువ పట్టికలోని సంబంధిత ఆస్తుల వద్ద తెలియజేయడమైనది.

బ్రాంచ్ పేరు : నెల్లూరు (03700)

ఇ-వేలం తేది & సమయం: 25.02.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 25.02.2026, మ॥ 3.00 గం.ల వరకు

ఋణగ్రహీత పేరు & చిరునామా : (1). M/s. ఎ యన్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: తుమ్మలపెంట ఆరోన్, డి.నెం. 6-213-A, నార్త్ రాజుపాలెం, కొడవలూరు మండలం, SPSR నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 524366. (2). శ్రీ తుమ్మలపెంట ఆరోన్, తండ్రి: ఆనందం, డి.నెం. 1-157, చర్చి వీధి, నార్త్ రాజుపాలెం, కొడవలూరు మండలం, SPSR నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 524366 & అకౌంట్ నెం. 1230306007810. డిమాండ్ నోటీసు తేది : 18.11.2021, మొత్తం బకాయి: తేది. 31.12.2025 నాటికి బకాయి రూ.18,43,467/- (అక్షరాల పద్దెనిమిది లక్షల నలభై మూడు వేల నాలుగు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.01.01.2026 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలతో కలిపి చెల్లించవలెను.

స్వాధీనత నోటీసు తేది : 22.02.2022, స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా స్వాధీనం.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు

డాక్యుమెంట్ నెం. 1146/2013, తేది 20-04-2013 ప్రకారం ఆస్తి శ్రీ తుమ్మలపెంట ఆరోన్ గారికి చెందినది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కోవూరు సబ్ రిజిస్ట్రేషన్, కొడవలూరు మండలం, నార్త్ రాజుపాలెం గ్రామ పంచాయితీ, హరిజన పాలెం, వార్డు నెం. 6, డోర్ నెం. 1789/A, అసైన్‌మెంట్ నెం. 1563, ప్లాట్ నెం. 73, సర్వే నెం. 47/1-A మరియు 47/1-B లో 30 అంకణములు లేదా 240 చ॥గ॥లో ఆర్‌సిసి బిల్డింగ్ కలదు. హద్దులు: తూర్పు: రాజా వీధి, దక్షిణం: బండి జాన్‌కు చెందిన స్థలం, పడమర: కోవూరు తిరుపాలుకు చెందిన ఇల్లు, ఉత్తరం: చెన్నయ్యకి చెందిన స్థలం.

రిజర్వు ధర : రూ. 9.35 లక్షలు ధరావత్తు : రూ. 0.935 లక్షలు బిడ్ పెంపుదల మొత్తం : రూ. 0.10 లక్షలు

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

ఇ-వేలం నియమ నిబంధనలు : (1). సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును. (2). ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి. (3). అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు. (4). అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://baanknet.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది. 25.02.2026 న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును. 5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://baanknet.com & www.pnbindia.in వెబ్ సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది: 22.01.2026, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

EENADU Classifieds

EDUCATION

DISTANCE EDUCATION

B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc(IT&CS), B.Sc (Ag), BBA, BCA, D.Pharm, B.Pharm, LLB, Ph.D, 10th, Inter. Noble Institute, Nellore. Ph: 8008303655, 9440278681

REAL ESTATE

అం|| 50 వేల నుండి 3 లక్షల వరకు. ద్వారకామయి, కాకుపల్లి, 6వ మైలు, NTR నగర్ హైవే, సాక్షిహైవేలలో ప్లాట్లు, కమర్షియల్ ప్లాట్లు, ఫ్లాట్లు అమ్మ. ✆ 77020 23359

PLOT FOR SALE

నెల్లూరు టౌన్‌కి దగ్గరగా 60 ఎకరాల నుడా అప్రూవ్డ్ కల్గిన ఓపెన్ ప్లాట్స్ & హౌసెస్ అతి తక్కువ ధరకే స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకులోన్ సౌకర్యం Ph: 99633 20167

LEASE/ RENT

నెల్లూరు పొదలకూరు రోడ్డులో 5 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ రెడీ టు Occupy, రెంట్ లేక లీజ్‌కు. ఫ్లోర్‌కు 2000 Sft, ప్రైమ్ లొకేషన్, 150 ఫీట్ డబుల్ రోడ్ వెస్ట్, సౌత్ 2 సైడ్ రోడ్డు ఫేసింగ్. హాస్పిటల్స్, బొటిక్ హోటల్స్, ఫంక్షన్‌హాల్స్, షోరూమ్, బ్యాంకు, ఆఫీస్‌లకు అనుకూలం. Contact 94402 75339, 99125 12624

TO LET

సప్తగిరి కాలనీ మిని బైపాస్ Backside 2300 Sqft, 2 BHK Ground Floor Car పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 9490247720

JOBS

Wanted Male Admin Incharges, Marketing Staff and Female Telecallers (Must be Married). Qualification any Degree. Age Limit: 25 to 45 Years, Salary: 10,000/- to 20,000/-. Working Location: Master Minds College, Nellore. Contact: 9248733309.

Sales Consultant: 10, Sal: 14K to 20K, Fuel & Cug Sim & Incentives, Male. Qual: Any Degree, Kun Auto Company Private Limited (Hyundai Car Dealer). Contact: 70933 33846, 81064 01818

పద్మావతి హాస్పిటల్ నందు పని చేయుటకు నర్సులు కావలెను. జీతం: 12,000 - 20,000 అనుభవాన్ని బట్టి ఇవ్వబడును. బృందావనం, నెల్లూరు. ✆ 95027 18995

నెల్లూరులో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు క్రింది డిపార్ట్‌మెంట్‌లకు 40 సం||లోపు జెంట్స్ స్టాఫ్ కావలెను. అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్, డ్రైవర్లు, ఫోటోషాప్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్. ✆8555993478

నెల్లూరులో ప్రముఖ విద్యా సంస్థలో పని చేయుటకు టెలికాన్సిలర్లు (F), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. జీతం: 10K-18K. అర్హత: డిగ్రీ. సంప్ర: 90327 93999

షణ్ముఖ శ్రీనివాస మెడికల్ డిస్ట్రిబ్యూటర్ నందు పని చేయుటకు అమ్మాయిలు / అబ్బాయిలు కావలెను. జీతం: 10000. నెల్లూరు టౌన్. ✆ 73311 10191

నెల్లూరులోని ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పని చేయుటకు ఫీల్డ్‌ఆఫీసర్స్ (20,000/-ఆపైన) కావలెను. అనుభవాన్ని బట్టి జీతం. Min.Qln: 10th ఆపైన. Age: 25 to 55 years. Cont: 76808 48899, 93469 48878

నెల్లూరు Paytmలో సేల్స్ ఆఫీసర్స్ కావలెను. Q:10th, ఇంటర్, నెలకు 18,500/- to 30,000/-. Bike & స్మార్ట్‌ఫోన్ తప్పనిసరి. Age: 35లోపు. 9063058006, 8886880048

రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పనిచేయుటకు కొంత కంప్యూటర్, కొంత అకౌంట్స్ చేయుట తెలిసిన మహిళలు కావలెను. ✆ 99665 05777

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

DRIVERS

గూడ్స్ ఆటోకి అనుభవం, లైసెన్స్, బ్యాడ్జి కలిగిన డ్రైవర్లు కావలెను. శ్రీ దుర్గా పుడ్స్, నెల్లూరు. ✆ 88854 23099

కరెంటు స్థంబాల లారీలు నడుపుటకు చిత్తూరు, నెల్లూరు, కడప ప్రాంతాలలో అనుభవం కలిగిన డ్రైవర్లు/ క్లీనర్లు కావలెను. Ph: 9849047522

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కావలి

•కావలి •ఉదయగిరి •ఆత్మకూరు

యూరియా కోసం రైతుల పోటీ

అధికారులను చుట్టుముట్టిన రైతులు

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఉదయగిరిలోని కొటాలపల్లి సొసైటీ కార్యాలయం వద్ద యూరియా కోసం రైతులు పోటీ పడ్డారు. ఐదేసి సొసైటీకి 18 టన్నుల యూరియా మంజూరుకాగా శుక్రవారం అధికారులు పంపిణీ చేశారు. ఈ ఏడాది రైతులు అధిక సంఖ్యలో పంటలను సాగుచేయడంతో యూరియా ఎక్కువగా అవసరమైంది. ఒక్కో పట్టాదారు పాసుపుస్తకానికి మూడు బస్తాల చొప్పున రైతులకు అందజేశారు. విషయం తెలుసుకున్న రైతులు అధిక సంఖ్యలో కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఏడీఏ చెన్నారెడ్డి మాట్లాడుతూ యూరియా కొరత లేదని రైతుల అవసరాల మేరకు పంపిణీ చేస్తామని తెలిపారు.

మేలుజాతి పశువులను కాపాడుకోవాలి

చేజర్ల, న్యూస్‌టుడే : పాడిపశువుల్లో మేలుజాతి పశువులను కాపాడుకోవాలని పశుసంవర్ధకశాఖ డీడీ నాగమణి సూచించారు. మండలంలోని పాడేరులో శుక్రవారం నిర్వహించిన పశుఆరోగ్య శిబిరంలో పాల్గొని పలు సూచనలు చేశారు. మేలుజాతి పశువులతో పోల్చితే సాధారణ గేదెలకు పోషణ ఖర్చు అధికమన్నారు. నీటిస్థ వనరుల వ్యాధుల సంరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698
ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు : 8008573949

సమస్య : సంగం మండలం తరుణవాయి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన ఉప్పల వద్ద బస్‌షెల్టర్ ప్రాంగణం అపరిశుభ్రంగా ఉండటంతో ప్రయాణికులకు అసౌకర్యంగా ఉంది. - **వెంకటాద్రి, ఉడ్‌వోస్ పేట**

సమాధానం : శుభ్రం చేసి సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతాం. - **ప్రవీణ, పంచాయతీ కార్యదర్శి**

? ఆత్మకూరు మండల పరిధిలోని ఏపిగుంటలో అంగన్‌వాడీ కేంద్రం సమీపంలో ఉన్న చేతి పంపు మరమ్మతులకు గురై నిరుపయోగంగా మారింది. - **సుధా, స్థానికురాలు**

✓ మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకొస్తాం. - **కృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**

? కలిగిరి మండలంలోని వీర్నకొల్లు-మార్గుల వారిపాలెం గ్రామాల మధ్య రహదారి అధ్వానంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - **రమణయ్య, స్థానికుడు**

✓ ప్రభుత్వానికి మరమ్మతుల విషయమై ప్రతిపాదనలు పంపుతాం. - **రవీంద్ర, పీఆర్ ఏఈ**

? ఏఎస్‌పేటలో దర్గా వద్ద ప్రధాన రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తుండటంతో భక్తులకు ఇబ్బందిగా మారింది. - **షేక్ ఖాదర్‌బాషా**

✓ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. - **షరీఫ్, పంచాయతీ కార్యదర్శి**

? అనంతసాగరం శివారులోని దర్గా ఎదురుగా వ్యర్థాలు వేయడంతో రాకపోకల సమయంలో దుర్వాసన వస్తోంది. - **నాయబ్ రసూల్**

✓ స్థానికి తెలిపి వ్యర్థాలను డంపింగ్ యార్డులో వేసేలా చర్యలు చేపడతాం. - **అంజనేయులు, పంచాయతీ కార్యదర్శి**

ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

వింజమూరు: ఎమ్మెల్యే కాకర్ల ఆధ్వర్యంలో ర్యాలీ.. గోరప్రతులు అవిష్కరణలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

కావలి, ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల్లో శుక్రవారం రాష్ట్ర మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నారా లోకేశ్ మూడేళ్ల క్రితం చేపట్టిన యువగళం కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈనెల 27న పాదయాత్ర చేపడుతున్నట్లు ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి తెలిపారు. లోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కేక్ కోశారు. రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు.

ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని సీతారామపురంలో 500, దుత్తలూరులో 350 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వరికుంటపాడులో 350 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. వింజమూరులో భారీ ర్యాలీ చేపట్టారు. మానవహారం నిర్మించారు. నియోజకవర్గంలోని 115 మందికి రూ.87 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే

కురుగొండ విజయరామిరెడ్డి, ఆయా మండలాల కన్వీనర్లు చంద్ర మధుసూదన్‌రావు, గురవారెడ్డి, గుంజర్ల పెంచల శ్రీనివాసులు పాల్గొన్నారు. మర్రిపాడులో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శాంతకుమారి, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి శ్రీఅయ్యవారిస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా 500 టెంకాయలు కొట్టారు. కేక్ కోసి అందరికి పంచిపెట్టారు. ఆత్మకూరులో తెదేపా నాయకులు అన్న క్యాంటీన్‌లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. దగదర్తిలో తెదేపా యువ నాయకుడు మాలేపాటి లోకేశ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్లు, కేక్ పంపిణీ చేశారు. ఆత్మకూరు సబ్‌జైలులో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఉదయగిరిలో పంచాయతీ బస్టాండ్ సెంటర్లో మండల కన్వీనర్ బయ్యన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కోశారు. ఏఎస్‌పేటలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. - **న్యూస్‌టుడే, బృందం**

దగదర్తిలో విద్యార్థులకు చాక్లెట్లు అందజేస్తున్న మాలేపాటి లోకేశ్

కేకు కోస్తున్న మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, శాంతకుమారి.. ఆత్మకూరులో అన్న క్యాంటీన్ వద్ద తెదేపా నాయకులు

మీనమా.. మౌనమా

అక్కరకు రాని జాతీయ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం

న్యూస్‌టుడే, అనంతసాగరం

చేప.. చేప.. నువ్వు ఎందుకు ఎండలేదంటే గడ్డివాము అడ్డొచ్చిందంటా.. అన్న కథ చందంగా ఉంది మండలంలోని సోమశిలలో ఉన్న జాతీయ చేప పిల్లల ఉత్పత్తి, వృద్ధి కేంద్రం పరిస్థితి. సుమారు 15 ఎకరాల స్థలంలో రూ.కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయగా.. కన్నేళ్లుగా పాలకుల నిర్లక్ష్యం, అధికారుల ఉదాసీనతతో నిరుపయోగంగా మారింది.

చైనా సాంకేతిక పరిజ్ఞానంతో 1994లో కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. పదుల సంఖ్యలో సిమెంటు తొట్టెలను, తల్లి చేపలను నిల్వ చేసేందుకు పాండ్లను ఏర్పాటు చేశారు. అక్కడి ప్రత్యేక గదుల్లో చేప గుడ్లను పొదిగించి పిల్లలను ఉత్పత్తి చేశారు. సోమశిల జలాశయంతో పాటు సొసైటీ, జిల్లాలోని పలు చెరువులకు సరఫరా చేసేవారు. ఇలా

దశాబ్దాల కాలంపాటు సేవలందించిన ఈ కేంద్రం ప్రభుత్వానికి ఆదాయం తీసుకురాగా.. ప్రస్తుతం చిట్టచివరి మొలిచిద్యానంగా మారింది.

నిలిచిపోయిన పనులు

వైకాపా ప్రభుత్వ హయాంలో దీని ఊసే పట్టించుకోలేదు. గతేడాది కేంద్రంలో చేప పిల్లలను పెంచేందుకు కచ్చా పాండ్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పిచ్చి చెట్లను జేసీబీ యంత్రంతో తొలగించారు. ఇందుకు సుమారు రూ.50 వేలకుపైగా ఖర్చు చేశారు. కొన్ని రోజులకే తిరిగి నిలిపివేశారు. కేంద్రం పునఃప్రారంభమవుతుందని ఆశించిన మత్స్యకారులకు నిరాశే మిగిలింది.

కేంద్రంలో నిరుపయోగంగా తొట్టెలు

తగ్గిన మత్స్య సంపద

సోమశిల జలాశయంలో చేప పిల్లలను విడుదల చేసి ఏళ్లు గడిచాయి. మత్స్య సంపద తగ్గిపోయింది. గతేడాది వరదలేసినందుకు రంగం సిద్ధం చేయగా అని వార్తల కారణంతో అడుగులు ముందుకు పడలేదు. ప్రస్తుతం సర్వేపల్లి, నెల్లూరు రిజర్వాయర్లలో చేప పిల్లలను విడుదల చేయగా.. ఇక్కడ ఎప్పుడు చేస్తారోనని మత్స్యకారులు ఎదురు చూస్తున్నారు.

త్వరలో పూర్వ వైభవం - సురేష్, ఎఫ్‌డీవో, సోమశిల

సోమశిలలోని చేప పిల్లల ఉత్పత్తి కేంద్రానికి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నాం. గతంలో ఇక్కడ కచ్చా పాండ్స్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేశాం. సమయం లేనందున నెల్లూరులో ఓ ప్రైవేట్ పాండ్‌లో చేప పిల్లలను పెంచాం. నెల్లూరు ట్యాంకు, సర్వేపల్లి రిజర్వాయర్లలో విడుదల చేశాం. సోమశిలలోనూ త్వరలో విడుదల చేయనున్నాం. మార్చి తర్వాత కేంద్రంలో కచ్చా పాండ్స్‌ను ఏర్పాటు చేసి ఇక్కడ నుంచే అన్ని చెరువులు, రిజర్వాయర్లకు సరఫరా చేస్తాం.

విశిష్ట సంఖ్యతో రైతులకు ప్రయోజనం

దగదర్తి: భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు విశిష్ట సంఖ్యను కలిగి ఉండాలని సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజు అన్నారు. ఆయన శుక్రవారం దగదర్తిలో జరిగిన రైతు అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్‌ను ప్రతి రైతు తన స్మార్ట్ ఫోన్‌లో నమోదు చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తెలుసుకోవాలని సూచించారు. ఈ పంట నమోదు, ఈకేవైసీ ప్రక్రియలను పర్యవేక్షించారు.

అంబేడ్కర్ భవనం పరిశీలన

ఉదయగిరి : పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవనాన్ని శుక్రవారం ఏపీఈడబ్ల్యూఐడీసీ డీఈఈ సుబ్బారావు పరిశీలించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు జెజవాడ గురవయ్య భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి కూలే దశలో ఉందని, నూతన భవనం మంజూరు చేయాలని గతేడాది 13వ తేదీన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్, అప్పటి జిల్లా కలెక్టర్‌లకు వినతిపత్రం అందజేశారు. ఇంజినీరింగ్ అధికారులు పరిశీలించారు. నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు.

కావలిలో కార్డన్ సెర్చ్

స్థానికులకు సూచనలు చేస్తున్న పోలీసులు

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని వైకుంఠపురం వెంకటరత్నాగారం మండలంలో శుక్రవారం డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఆ ప్రాంతంలోని 250 నివాసాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి పత్రాలు లేని 25 బైకులు, రెండు ఆటోలు, మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే అనుమానాస్పదంగా ఉన్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో సీఐలు గిరిబాబు, ఫిరోజ్, ఎస్సైలు తిరుమలరెడ్డి, బాజీబాబు, తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల్లో అధికారుల తనిఖీ

ఆత్మకూరు, న్యూస్‌టుడే: వస్తువులపై తయారీదారు చిరునామా, ఎమ్మార్పీ ధర, కాల్ సెంటర్ నంబరులు తప్పని సరిగా ఉండాలని అసిస్టెంట్ కంట్రోలర్ లీల్లీ అన్నారు. లీగల్ మెట్రాలజీ జిల్లా అధికారులు శుక్రవారం ఆత్మకూరులో పలుదుకాణాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బియ్యం బస్తా 26కిలోలు ఉండాలన్నారు. తక్కువ ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఎలక్ట్రానిక్ కాటా వాడే వ్యాపారులు తేదాల సరిచేసుకుని ముద్ర వేయించుకోవాలన్నారు. పలువురికి జరిమానాలు విధించారు దాడుల సంగతి తెలుసుకొని వ్యాపారులు షాపులు మూసేశారు.

చక్రాలు తెచ్చిన చిక్కులు

పొంగూరు కండ్రిక-భీమవరం మధ్య దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు తిరగడంతో రోడ్డు పూర్తిగా దెబ్బతింది. ఇటువైపు మాగాణి పొలాలు ఉండటంతో రైతులు ట్రాక్టర్లకు దమ్ము చక్రాలను తగిలించి రోడ్డు పై వెళ్లడంతో తారు మొత్తం లేచిపోయి గుంతలు ఏర్పడ్డాయి. సంవత్సరం క్రితం వేసిన రోడ్డు నేడు దుస్థితికి చేరింది. అధికారులు స్పందించి దమ్ము చక్రాలతో తిరిగే వారికి అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, మర్రిపాడు**

వినియోగంలోకి వచ్చేదెన్నడో?...

వైకాపా ప్రభుత్వ డిజిటల్ గ్రంథాలయాల ఏర్పాటుకు భవనాలను మంజూరు చేసింది. దుత్తలూరు మండలంలో ఐదు భవనాలు మంజూరు కాగా ప్రస్తుతం అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో నిర్మాణాలను మధ్యలోనే ఆపేశారు. దీంతో ప్రభుత్వ సొమ్ము రూ.53.20 లక్షలు వృథా అయ్యింది. ఈవిషయమై పీఆర్ ఏఈ హజరత్‌ను వివరణ కోరగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. - **న్యూస్‌టుడే, దుత్తలూరు**

ఆర్టీసీ బస్సులో పొగలు

దుత్తలూరు కూడలిలో శుక్రవారం కావలి డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సుకు త్రుటిలో ప్రమాదం తప్పింది. ఉదయగిరి నుంచి కావలికి వెళుతున్న బస్సు దుత్తలూరులో ఆపి తిరిగి బయలుదేరుతుండగా బస్సు వెనుక టైరు నుంచి అకస్మాత్తుగా పొగలు రావటం మొదలైంది. ఉదయగిరి ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి గమనించి వెంటనే బస్సును ఆపించారు. ప్రయాణికులను వెంటనే కిందకు దించారు. మరో బస్సులు ప్రయాణికులు పంపించారు. - **న్యూస్‌టుడే, దుత్తలూరు,**

మువ్వన్నెల జెండా రెపరెపలు

బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ సమీపంలో సముద్రం ఒడ్డున పాతురు ఐల్యాండ్ పై శుక్రవారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దారు శ్రీనివాసులురెడ్డి, సీఐ పాపారావు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యంలు జాతీయ జెండాను ఎగురవేశారు. దేశ వ్యాప్తంగా తీరంలో గణతంత్ర్య దినోత్సవానికి ముందుగా జరిగే ఈ వేడుకల్లో తాము పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మెరైన్ ఎస్సై జానకిరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, బిట్రగుంట**

మందుబాబులకు అడ్డాగా బస్‌షెల్టర్

అనంతసాగరం లోని ఆత్మకూరు-సోమశిల ప్రధాన రహదారిపై బెడుసుపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో ఆర్టీసీ బస్ షెల్టర్ నిరుపయోగంగా ఉంది. మందు బాబులకు అడ్డాగా మారింది. ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బస్ షెల్టర్‌ను వినియోగంలోకి తీసుకురావాలని సర్వత్రా కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, అనంతసాగరం**

వెండి సామగ్రి చోరీ

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని రామ్మూర్తిపేటలో తాళం వేసిన ఇంటిలో వెండి సామగ్రి చోరీ జరిగిన సంఘటన వెలుగుచూసింది. బాధితురాలి వివరాల మేరకు.. ఆనం రాఘవమ్మ అనే వృద్ధురాలి ఒంటరిగా నివాసం ఉంటున్నారు. ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లో ఉంటోన్న కుమార్తె ఇంటికి వెళ్లారు. తిరిగి శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా.. తాళాలు ధ్వంసం చేసి ఉండటాన్ని గమనించారు. 250 గ్రాముల వెండి వస్తువులు చోరీకి గురికావడంతో కావలి ఒకటో పట్టణ పోలీసులు ఫిర్యాదు చేశారు. ఆ వివరాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతం..గృహోపకరణాల దగ్ధం

జలదంకి : విద్యుదాఘాతంతో ఏర్పడిన అగ్నిప్రమాదంలో గృహోపకరణాలు, దుస్తులు, సరకులు పూర్తిగా దగ్ధమైన సంఘటన మండలంలోని రామవరప్పాడు గ్రామంలో శుక్రవారం జరిగింది. ఇంట్లో విద్యుత్తు తీగల నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాపించటంతో సామన్లు పూర్తిగా దగ్ధమయ్యాయని ప్రభుత్వమే తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు పి.మల్లికార్జున కోరారు.

జాతీయ శిక్షా రత్న అవార్డుకు ఎంపిక

వింజమూరు, న్యూస్‌టుడే: వింజమూరు బీసీ కాలనీకి చెందిన తాళ్లపాలెం సుబ్రహ్మణ్యం జాతీయ శిక్షా రత్న అవార్డుకు ఎంపికయ్యారు. ఆయన సంగం జడ్పీ ఉన్నతపాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్నారు. మోడల్ జీ 20, ఇన్నోవేషన్ డిజైన్ ఎంటర్‌ప్రెన్యూర్షిప్ బ్యూరోక్రాంప్ నిర్వహణలో జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నారు. దేశవ్యాప్తంగా ఈ అవార్డులు ప్రకటించగా రాష్ట్రంలో 8 మందిలో ఎంపికగా జిల్లా నుంచి ఈయన ఒక్కరే ఎంపికయ్యారు.

పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి

పెరటి కోళ్లు పంపిణీ చేస్తున్న మధురెడ్డి

జలదంకి, న్యూస్‌టుడే : పొదుపు మహిళలకు రాయితీపై ప్రభుత్వం అందిస్తున్న పెరటి కోళ్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సోమశిల ప్రాజెక్టు వైస్ ఛైర్మన్ పి.మధురెడ్డి సూచించారు. శుక్రవారం జలదంకి వెలుగు కార్యాలయం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు మంజూరైన 100 యూనిట్ల కోళ్లను తెదేపా మండల అధ్యక్షుడు ఎం.తిరుమలరెడ్డితో కలిసి ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలు స్వయం శక్తితో ఎదిగేలా రుణాల మంజూరుతో పాటు రాయితీ పథకాలు ప్రవేశపెట్టటం సంతోషదాయకమన్నారు.

కాలుష్య కారక కంపెనీలు వద్దు

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న నాయకులు

వింజమూరు, న్యూస్‌టుడే : అధికంగా కాలుష్యాన్ని విడుదల చేసే కంపెనీలను రాష్ట్రానికి తీసుకురావద్దని జిల్లా రైతు సంఘం కార్యదర్శి వెంకయ్య అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో శుక్రవారం మా భూమి-మా హక్కు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాల్లో ఇతర రాష్ట్రాల్లో నిషేధించిన కంపెనీలను కూటమి ప్రభుత్వం తీసుకురావడం సరికాదన్నారు. పేద రైతుల భూములను అన్యాయంగా లాక్కోవడం అడిగిన వారిపై అక్రమ కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు. రైతు సంఘం నాయకులు రాజగోపాల్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి. లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

యువతకు నేతాజీ ఆదర్శం

సర్వాయపాలెం పాఠశాలలో వేడుకలు.. నేతాజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంఈవోలు

సీతారామపురం, కావలి (న్యూస్‌టుడే) : సీతారామపురం జడ్పీ ఉన్నతపాఠశాలలో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంఈవో మస్తాన్‌వలి, ఎంఈవో-2 ప్రవీణ్‌లు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కావలి మండలం సర్వాయపాలెం ఉన్నత పాఠశాలలో నేతాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

క్రెడిట్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలి

చెక్కును అందజేస్తున్న కమిషనర్, కౌన్సిలర్లు మెప్మా అధికారులు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: చిరువ్యాపారులకు ప్రధానమంత్రి స్వనిధి వరమని కమిషనర్ గంగాప్రసాద్ అన్నారు. శుక్రవారం పురపాలక కార్యాలయంలో ఈ పథకం కింద లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వీధి వ్యాపారులకు రుణసాయం కింద ప్రభుత్వం అందజేస్తున్న క్రెడిట్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం కింద మొదట విడతగా రూ పదివేలు, రెండో విడతగా రూ. ఇరవైవేలు, మూడో విడత రూ. యాభైవేలు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా పురపాలక వైస్ ఛైర్మన్ సర్దార్, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, మహిళలు, పాల్గొన్నారు.

శిరస్త్రాణం తప్పనిసరి

అవగాహన కల్పిస్తున్న ఎస్సై ఇంద్రసేనారెడ్డి

ఉదయగిరి, న్యూస్‌టుడే : వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఎస్సై ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా జీవనరక్ష కార్యక్రమంలో భాగంగా రహదారి సిబ్బందితో కలిసి గండిపాళెం మార్గం కూడలిలో 167-బీజీ జాతీయ రహదారిపై పలువురు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ధరించి సురక్షిత ప్రయాణాలు చేయాలన్నారు. కార్యక్రమంలో జాతీయ రహదారి నిర్వహణ సిబ్బంది కె.ప్రభాకర్‌రెడ్డి, షేక్ ఇర్షాద్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీదేవికి పూజలు

సంగం : పూజలో ఉపాధ్యాయులు

వింజమూరు, న్యూస్‌టుడే: వింజమూరు కొండ వద్ద ఉన్న వింజేటమ్మ ఆలయంలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. భక్తులకు అటవీశాఖ ఆధ్వర్యంలో అల్లనేరేడు, నేరేడు, వేప, జామ తదితర మొక్కలు భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. అటవీశాఖ బీట్ అధికారి వి. పెంచలయ్య పాల్గొన్నారు. చేజర్ల: వసంత పంచమి వేడుకల్ని మండలంలోని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. **సంగం :** వెంగారెడ్డి పాళెంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో సరస్వతీ పూజ ఘనంగా నిర్వహించారు. బాలలకు ప్రసాదం పంపిణీ చేశారు.

ఆలయం వద్ద మొక్కలు పంపిణీ చేస్తున్న బీట్ అధికారి పెంచలయ్య

దరఖాస్తులు చేసుకోండి

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు మండలం కప్పరాళ్లతిప్పలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 5,6,8,10 తరగతుల్లో ప్రవేశం కోసం విద్యార్థులు ఈ నెల 20 నుంచి వచ్చే నెల 19 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ పి.నరసమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు నేరుగా వచ్చి సంప్రదించాలని వెల్లడించారు.

విద్యాసామగ్రి పంపిణీ

వింజమూరు, న్యూస్‌టుడే : స్థానిక జీబీకేఆర్ గిరిజనకాలనీ, బీసీ కాలనీలలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు శుక్రవారం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు జూపల్లి రాజారావు పలకలు, పెన్నులు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

కావలి పట్టణం ఉదయగిరి వంతెనకూడలిలో విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ.. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీవో పావని

కావలి, ఉదయగిరి, ఆత్మకూరులో శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఓటు ప్రాధ్యాన్యాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని ఆర్డీవో పావని అన్నారు. ఆత్మకూరు ఆంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారితో ప్రతిజ్ఞచేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటే వజ్రాయుదమన్నారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎం.సన్నీవంశీకృష్ణ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఉదయగిరి, దగదర్తి, సంగం, అల్లూరు, మండలాల్లో ఆయా పాఠశాల విద్యార్థులకు ఓటు హక్కుపై అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. - **న్యూస్‌టుడే, బృందం**

ఉదయగిరిలో..

వంతెన నిర్మాణం.. హామీలకే పరిమితం

నీటితో చింతగుంటవాగు

న్యూస్‌టుడే, వరికుంటపాడు

రామదేవులపాడు- జనార్దనపురం గ్రామాల మధ్యన ఉన్న చింతగుంటవాగు రెండు నెలలు క్రితం కురిసిన వర్షాల ప్రభావంతో నేటికీ చెరువును తలపిస్తోంది. ఏ మాత్రం నీరు తగ్గకపోవడంతో వింజమూరు, వరికుంటపాడు మండలాలకు చెందిన ప్రజలతో పాటు ఇతర ప్రాంతాలవారు ఇబ్బందులు పడుతున్నారు. వాగుపై వంతెనతోపాటు దాదాపు కి.మీ మేర తారు రోడ్డును నిర్మిస్తే ప్రజలతో పాటు రైతులకు సైతం ఇబ్బందులు తొలగుతాయి. మూడు దశాబ్దాలుగా పాలకులు ఎన్నికల సమయంలో హామీలు ఇస్తారే కానీ ఎలాంటి పనులు చేయడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆరు నెలలపాటు..

వింజమూరు మండలం కాటేపల్లి, తమిదపాడు, బత్తినవారిపల్లి, చాకలికొండ, జనార్దనపురం, గొట్టిగుండాల, గోళ్లవారిపల్లి, వరికుంటపాడు మండలం కనియంపాడు, రామదేవులపాడు, దుత్తలూరు మండలం వెంగనపాలెం గ్రామాలతో పాటు పామూరు, ఉదయగిరి, మండలాలకు చెందినవారు రాకపోకలు సాగిస్తున్నారు. వర్షపునీరు వాగులో ఆరు నెలల పాటు ఉండనుండడంతో రావు దేవులపాడు, జనార్దనపురం గ్రామాల ప్రజలు చాకలికొండ నుంచి వెంగనపాలెం మీదుగా సుమారు 5 కి.మీ మేర తిరిగి ఆయా గ్రామాలకు వెళ్లాల్సి వస్తోంది. రాత్రి సమయాల్లో ఇబ్బందులు తప్పడం లేదు. వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. 'ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని గతంలో ఉన్న అధికారులు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక పంపారు. మల్టీపుల్ రోడ్లకు అంచనా వేయమని అడిగితే మరల పంపుతాం' అని పీఐయూ ఏఈఈ మవేక్ రెడ్డి తెలిపారు.

క్యాన్సర్ లక్షణాలున్న వారిని గుర్తించాలి

అనుమసముద్రంపేట : గ్రామాల్లో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి క్యాన్సర్ లక్షణాలున్న వారిని గుర్తించాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి డాక్టర్ ఉమామహేశ్వరి అన్నారు. ఏఎస్‌పేట పీహెచ్‌సీకి శుక్రవారం ఆమె వచ్చారు. సిబ్బందితో సమావేశమయ్యారు. క్యాన్సర్ స్క్రీనింగ్ 18 సంవత్సరాలు నిండిన వారికి చేయాలన్నారు. లక్షణాలున్న వారికి వైద్యం కోసం పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేఎల్ఎన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు

కొండాపురం, న్యూస్‌టుడే: మండలంలోని పది విద్యార్థులకు యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కొండాపురం జడ్పీ పాఠశాలలో ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. విజేతలకు డిప్యూటీ డీఈవో నరసింహులు బహుమతులు అందించారు. యూటీఎఫ్ నాయకులు చలపతి శర్మ, వివి. శేషు, వి. మాధవ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు : కావలి

I.A.No. 360/2025
O.S.No. 203/2024

Between:
కందల కొండారెడ్డి అలియాస్ చిన కొండారెడ్డి ... వాది / పిటిషనర్

వర్సెస్

I) కందల కొండారెడ్డి అలియాస్ కొండారెడ్డి మరియు 10 మంది ఇతరులు ... ప్రతివాదులు / రెస్పాండెంట్స్

నోటీసు

టు: ఆర్.8 : కిస్టాపాటి రమణారెడ్డి S/o వెంకారెడ్డి హిందువు, వయస్సు 44 సం॥లు
ఆర్.9 : కిస్టాపాటి శ్రీనివాసులురెడ్డి S/o వెంకారెడ్డి, హిందువు, వయస్సు 42 సం॥లు, పైవారి నివాసం కందులవారిపాళెం గ్రామం, కలిగిరి మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఈ నెంబరు పిటిషన్ దావాలో పిటిషనర్ / వాది అయివున్నాడు. ఆర్డర్ 5, రూ. 20 సి.పి.సి. ప్రకారం పిటిషన్ దాఖలు చేసుకొని ఉండి ఉన్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం వాయిదా తేది. 05-02-2026 నాడు వేసియున్నారు. కావున మీరు ఆ రోజు ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు నందు స్వయముగా గానీ, లేక మీ తరపు వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై తెలిపిన కేసు మీపైన పరోక్షమున తీర్మానము శ్రీ కోర్టు వారు చేయగలరు.

వాయిదా తేది : 05-02-2026

ఇట్లు: వై.వెంకటేశ్వర్లు, ఎస్.ఎక్స్.కెన్నడీ, ఆర్.పి.ప్రసన్నకుమార్, న్యాయవాదులు, కావలి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

(c) eenadu

వసుంధర

vasundhara@eenadu.in

మాటల్లో చెప్పలేని దైన్యం... కళ్లలో భయం... చుట్టూ మనుషులున్నా ఒంటరితనం... ఎక్కడున్నారో, ఏం చేస్తున్నారో తెలియక ఆగని కన్నీళ్లతో... రైల్వే ప్లాట్‌ఫామ్‌ల మీద విలపించే చిన్నారుల పరిస్థితి ఇది. వీళ్లంతా తప్పిపోయిన, అపహరణ, అక్రమ రవాణా బాధితులే. ఇలాంటి వందల మంది పిల్లల్ని రక్షించి 'అతి విశిష్ట రైల్ సేవా పురస్కార్'ని అందుకున్నారు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) ఇన్‌స్పెక్టర్ చందనా సిన్హా.

వాళ్ల రక్షణ... ఆమె కర్తవ్యం!

'కొన్ని లక్షలమంది ప్రయాణికులతో కిక్కిరిసిన అతిపెద్ద రైల్వే వ్యవస్థ మనది. అత్యంత రద్దీగా ఉండే ఈ ప్రాంతాలు అక్రమ రవాణాకు ఆవాసాలు కూడా. పిల్లల్ని అపహరించడం, పని ఇస్తామంటూ మాయమాటలు చెప్పడం, ప్రేమ పేరుతో మోసం చేయడం ద్వారా రాష్ట్రాలు దాటించి వాళ్ల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్న కేసులెన్నో' అంటారు చందన. ఈమెది ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పుర్. చిన్నప్పట్నుంచీ పోలీస్ అవ్వాలన్నదే లక్ష్యం. దూరదర్శన్‌లో వచ్చిన 'ఉడాన్' సీరియలే ఇందుకు కారణమట. 'దీనిలోని ప్రధాన పాత్ర కల్యాణీ సింగ్ స్ఫూర్తితోనే పోలీస్ కావాలనుకున్నా' అని గుర్తుచేసుకుంటారు చందన.

'చదువయ్యాక లక్ష్యాన్ని సాధించే ప్రయత్నంలో వైఫల్యాలెన్ని ఎదురైనా నిరాశను దరిచేరనివ్వలేదు. ఈక్రమంలోనే ఆర్‌పీఎఫ్ నోటిఫికేషన్ వచ్చింది. పరీక్ష రాసి పాసయ్యాను. దిల్లీ రైల్వేస్టేషన్‌లో నా మొదటి పోస్టింగ్' అనే చందన మొదట్లో డెస్క్ విధులు నిర్వర్తించారు. 'పనివేళలు, కుటుంబ బాధ్యతలు విధి నిర్వహణలో మహిళలకు అడ్డుకట్ట వేస్తాయ'నే భావనతో ఉండేవారట అప్పటి అధికారులు. అందుకే క్షేత్రస్థాయి విధుల్లో మహిళలకి అవకాశం ఇచ్చేవాళ్లు కాదట. వాళ్లందరితో పోరాడి ఫీల్డ్ బాధ్యతలు దక్కించుకున్నారీమె. 'ఛఠ్ పూజ సందర్భమది. వేలమంది జనాలతో రైల్వేస్టేషన్ నిండిపోయింది. ఓ మహిళ కంగారుగా తప్పిపోయిన తన కొడుకు కోసం వెతుకుతూ... అందరినీ వాకబు చేస్తోంది. ఆమె కళ్లల్లో బాధ నాకు ఇప్పటికీ గుర్తే. దాదాపు రెండు గంటలు వెతికితే ఏడుస్తూ కనిపించాడు పిల్లాడు. ఇది కాస్తా అధికారులకు తెలిసింది. దాంతో 'ఆపరేషన్ నన్హే ఫరిశ్తే' నాయకత్వ బాధ్యతలు అప్పగించార'నే చందన అది మొదలు వెనుదిరగలేదు.

అత్యున్నత పురస్కారంతో.. : లఖ్‌నవూ, చార్‌బాగ్ రైల్వేస్టేషన్‌లో ఆమె విధులు ప్రారంభం అయ్యాయి. అక్రమరవాణా, బాలకార్మిక వ్యవస్థను అంతమొందించాలనే లక్ష్యంతో పనిచేశారు. తన ఆశయానికి అనుగుణంగా బలమైన బృందాన్ని తయారుచేసుకున్నారు. రైల్వే ప్లాట్‌ఫామ్‌పై పిల్లల నడవడికలో ఏ కాస్త తేడా కనిపించినా, వాళ్లని ఆపి పరీక్షించే విధంగా వ్యవస్థను డెవలప్ చేశారు. అలా మూడేళ్లలో దాదాపు 1500 మంది పిల్లల్ని అక్రమరవాణా, బాలకార్మిక వ్యవస్థ నుంచి కాపాడారు. గతేడాది అక్రమ రవాణాకు గురైన 152 మంది చిన్నారుల్ని రక్షించి సురక్షిత కేంద్రాలకు తరలించారు. 'మేము చూసే కేసుల్లో చాలావరకూ బాలబాలికలే. ఆన్‌లైన్ గేమింగ్, ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక ఇలాంటి కేసుల సంఖ్య ఇంకా పెరిగింది. తల్లిదండ్రులు కొట్టారనో, తిట్టారనో ఇంటి నుంచి పారిపోయి వచ్చేవాళ్లే ఎక్కువ. అపహరణ కేసులూ చాలానే. ఇలాంటి వాళ్లని రక్షించడమే కాదు... తప్పొప్పులు తెలుసుకోవాలంటే కౌన్సెలింగ్ కూడా ముఖ్యం. అందుకే పిల్లలకు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇప్పించడం కూడా మా చర్యల్లో భాగం' అనే చందన తాజాగా భారత రైల్వే అత్యున్నత పురస్కారాల్లో ఒక్కటైన 'అతి విశిష్ట రైల్ సేవా పురస్కారా'న్ని అందుకున్నారు. అది తీసుకున్న మరు నిమిషమే అపహరణ కేసు వచ్చిందంటూ ఫోన్ రావడంతో, ఫంక్షన్ వదిలేసి విధులకు బయలుదేరారు చందన. ఇది ఆమెకు వృత్తిపట్ల ఉన్న నిబద్ధతకు అద్దం పడుతోంది అంటూ తోటి, పై అధికారులంతా ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. తనను కాదన్న వాళ్లతోనే శభాష్ అనిపించుకుంటున్న చందన ప్రయాణం స్ఫూర్తిదాయకం కదూ!

హక్కులు తెలుసుకునేలా...

జాతీయ బాలికా దినోత్సవం

మనదేశ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లు అనేకం. విద్యావకాశాల కొరత, అనారోగ్య సమస్యలు, నైపుణ్యాల అభివృద్ధి లోపం...వంటివి వారి భవిష్యత్తును అంధకారమయం చేస్తున్నాయి. ఈ పరిస్థితినే చక్కదిద్దాలనుకున్నారు లఖ్‌నవూకి చెందిన శ్వేతా శుక్లా. 'అన్వరత్ ఫౌండేషన్' ఏర్పాటుచేసి లక్షలాది మంది బాలికలకు కొత్త ఆశలు కల్పిస్తున్నారు. 'అన్వరత్' అంటే నిరంతర ప్రయత్నం. పేరుకు తగ్గట్టుగానే ఈ సంస్థ ఆడపిల్లల అభివృద్ధి కోసం నిరంతరాయంగా కృషి చేస్తోంది. ఫలితంగానే... ఇప్పటివరకూ 18 రాష్ట్రాల్లో 3 లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకురాగలిగింది. ముఖ్యంగా గ్రామీణ బాలికల కోసం రూపొందించిన ప్రాజెక్ట్ సురభి ద్వారా జీవన నైపుణ్యాలు, విద్య, వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తోంది. నెలసరి పరిశుభ్రత, పోషకాహారంపై అవగాహన కల్పిస్తోంది. సెల్ఫ్‌డిఫెన్స్‌లో తర్ఫీదు నందిస్తోంది. శ్వేత ఏర్పాటుచేసిన సురభి సెంటర్లు... బాలికలకు సురక్షిత స్థలాలుగా మారాయి. అక్కడ వారు తమ హక్కుల కోసం మాట్లాడగలుగుతున్నారు. తమ కలల్ని పంచుకుంటున్నారు.

మీకు తెలుసా?

కొంతమంది మహిళలు 'సూపర్ హ్యూమన్ విజన్'ని కలిగి ఉంటారు. ఇలాంటి వాళ్లు ఎక్కువ రంగుల్నీ, షేడ్స్‌నీ గుర్తించగలరట. దీన్ని 'టెట్రాక్రోమసీ' అంటారు. ఇది జన్యుపరంగా వస్తుందట. అందరికీ కళ్లలో మూడు రకాల (ఎరుపు, ఆకుపచ్చ, నీలం) రంగుల్ని గుర్తించే కోన్ కణాలు ఉంటే... వీళ్లకి మాత్రం అవి నాలుగు ఉంటాయట. దీనివల్ల వాళ్లు ఎక్కువ షేడ్స్‌ని గుర్తుపట్టగలరట.

'సాంకేతికతతో సమస్యలు పెరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మానవ అక్రమ రవాణా విషయంలో బాధితులకు దోషులను గుర్తించడం మరింత కష్టమవుతోం'దంటారు సామాజిక కార్యకర్త సునీతా కృష్ణన్. తన సంస్థ 'ప్రజ్వల' ద్వారా వేలమంది అమ్మాయిలను రక్షించారు. ఎంతోమంది పిల్లలు వ్యభిచార కూపంలోకి వెళ్లకుండా కాపాడారు. దశాబ్దాలుగా మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆమెను పలకరించగా... కొన్ని విషయాలను పంచుకున్నారిలా...

మాకు జరగవు అనుకోవద్దు!

✦ 'వ్యభిచారం'... ఈ పదాన్నే వ్యతిరేకిస్తాను నేను. కానీ ఇప్పటికీ కొన్ని వర్గాలు లైంగిక సేవలు అందించాలనే చెబుతాయి. అప్పుడే సమాజంలో సమన్వయం సాధ్యమంటారు. అంటే వేరెవరి బిడ్డో బలైతే కానీ తమ పిల్లలు సురక్షితంగా ఉండరన్న భావన. అంతే కాదు, ఆ అమ్మాయిల శరీరాలమీద హక్కు, వాళ్లని ఏమైనా చేసే అధికారం తమకు ఉన్నట్లు భావిస్తారు. పైగా దీనికి అందమైన రంగులద్దుతున్నారు. కానీ ఈ లైంగిక బానిసత్వం ఆ అమ్మాయిల ఆత్మవిశ్వాసాన్నీ, విలువనీ తగ్గించడమే కాదు... వాళ్ల శరీరం, మనసుపైనా దుష్ప్రభావాలను చూపుతుంది.

✦ అక్రమరవాణా 30 ఏళ్ల క్రితంతో పోలిస్తే ఇప్పుడు మరింత పెరిగింది. మరీ చిన్నపిల్లల్నీ 'వ్యభిచారం' కోసం తీసుకెళ్తున్నారు. అది ఇంకా ప్రమాదం. మూడేళ్లు, అంతెందుకు, నెలల పిల్లలపైనా కామవాంఛ తీర్చుకుంటున్న వీడియోలు ఇప్పుడు ఆన్‌లైన్‌లో దొరుకుతున్నాయి. అదీ అక్రమార్కులకు అవకాశమిస్తోంది. అవయవాలు, చర్మం... ఇలా ఎన్నో అవసరాలకూ వీళ్లని తీసుకెళ్తున్నారు. ఫేక్ ప్రొఫైల్‌తో ఆన్‌లైన్ మాటున దాగి ఉద్యోగం, ప్రేమ పేరుతో వల వేసి మోసం చేస్తున్నారు. ఆ వెనక ముఖం ఎవరిదో ఎవరికీ తెలియదు. ఇది దేశ భవిష్యత్తుకీ ప్రమాదమే.

✦ సోషల్‌మీడియా, మెసేజింగ్ యాప్‌లు, డేట్‌సైట్లు, మాట్రిమోనీలు, ఉద్యోగ సంబంధిత సైట్లు కూడా ట్రాఫికింగ్‌కి వేదికలవుతున్నాయి. ఏఐ దీన్ని మరింత జటిలం చేస్తోంది. అయితే దాంతోనే సమస్యకు చెక్ చెప్పొచ్చు కూడా. పిల్లల్లో లైంగిక వేధింపులకు సంబంధించిన వీడియోలను వెతికితే మన దేశమే ముందుంటోంది. కొవిడ్‌లో తెలిసినవాళ్ల 'చైల్డ్ పోర్నోగ్రఫీ' వీడియోల కోసం వెదికితే మూడురోజుల్లో 2 లక్షలు దొరికాయి. వీటిని ఒక ఆఫీసర్ ఒక్కొక్కటి చొప్పున తొలగించడం కష్టం. అలాంటప్పుడు వీటిని తొలగించడానికీ పోస్ట్ చేసేవారిని పట్టుకోవడానికీ సాంకేతికతను వాడొచ్చు కదా!

ఈటీవీ భారత్

✦ పిల్లలు సురక్షితంగా ఉండాలంటే ఆ ప్రయత్నం ఇంటి నుంచే జరగాలి. తల్లిదండ్రులు ఆన్‌లైన్ భద్రత గురించి తెలుసుకోవాలి. మంచీచెడూ, మోసం జరిగే అవకాశాలు, ఎవరికి దూరంగా ఉండాలి వంటి వాటి గురించి మూడునాలుగేళ్ల వయసు నుంచే చెప్పాలి. పిల్లలు ఆడే ఆన్‌లైన్ ఆటలపైనా కన్నేసి ఉంచాలి. పిల్లలకి అర్థమయ్యేలా సున్నితంగా చెప్పడం కష్టమే అయినా తప్పదు. 'ఇలాంటివి మావరకూ రావు, మాకు జరగవు' అన్న ధోరణి ఏమాత్రం పనికిరాదు. ప్రమాదం ఎప్పుడైనా ఎలాగైనా పలకరించొచ్చు. జాగ్రత్తగా ఉండాల్సిందే.

అక్రమ రవాణాకు సంబంధించి సుప్రీంకోర్టు 2015లో కొన్ని సూచనలు ఇచ్చినా అవి సరిగ్గా అమల్లోకి రాలేదు. భారతీయ న్యాయ సంహితలో సెక్షన్ 143, సెక్షన్ 111 వంటివి ఉన్నాయి. కానీ అవి ఎంతవరకూ ప్రభావవంతంగా పనిచేస్తున్నాయన్నదీ ప్రశ్నే.

బంగారం - వెండి

23న ముగింపు

	బంగారం (24క్యా)	ఆర్నమెంట్ (22క్యా)	వెండి (కిలో)
హైదరాబాద్	1,57,580	1,44,450	3,60,000
విజయవాడ	1,55,880	1,46,400	3,36,700
ప్రొద్దుటూరు	1,60,000	1,47,240	3,26,000
రాజమహేంద్రవరం	1,57,150	1,44,050	3,60,000
విశాఖపట్నం	1,57,450	1,44,050	3,25,000
తమిళనాడు	-----	1,45,500	3,45,000

ఆ ముప్పుని తగ్గించే ఆటలు!

కౌమారదశలోని బాలికలు శారీరక వ్యాయామం ఎక్కువగా చేయడం వల్ల వారి రొమ్ము కణజాలం ఆరోగ్యంగా ఉంటుందనీ, భవిష్యత్తులో బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుందనీ చెబుతోంది ఓ కొత్త పరిశోధన. కొలంబియా యూనివర్సిటీ పరిశోధకులు నిర్వహించిన ఈ అధ్యయనం 'బ్రెస్ట్ క్యాన్సర్ రీసర్చ్' జర్నల్‌లో ప్రచురితమైంది. రిక్రియేషనల్ ఫిజికల్ యాక్టివిటీ-ఆర్‌పీఏ బాలికల రొమ్ము కణజాలంలోని నీటిశాతంతో పాటు ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను కూడా తగ్గిస్తుందని గుర్తించారట. రొమ్ములో నీటిశాతం ఎక్కువగా ఉంటే బ్రెస్ట్ క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని గత అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ సమస్యకు దూరంగా ఉండాలంటే ఆటలు, నడక, డ్యాన్స్.. ఇలా ఏ రూపంలో అయినా శరీరానికి శ్రమ అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

జ్ఞాపకశక్తికి ఏకపాద సేతుబంధ సర్వాంగాసనం



చేసే విధానం: మ్యాట్‌పైన ముందుగా శవాసనంలో వెల్లకిలా పడుకోండి. ఇప్పుడు మోకాళ్లను వంచి రెండు పాదాలను నేలపైన ఆన్చి ఉంచండి. తర్వాత భుజాలు, కాళ్ల ఊతంతో నడుమును పైకి ఎత్తండి. ఇప్పుడు అర చేతులతో నడుమును పట్టుకొని మోచేతులను లోపలవైపుగా సరిచేస్తూ నడుమును వీలైనంత పైకి ఎత్తండి. గడ్డాన్ని సాధ్యమైనంత మేర ఛాతీకి నొక్కి ఉంచండి. ఆపై ఒక కాలిని ముందు వైపుగా చాచి, పాదాన్ని ఆన్చి ఉంచండి. ఆ తర్వాత చాచిన కాలు, చేతులు, భుజాల ఊతంతో రెండో కాలిని 90డిగ్రీల కోణంలో పైకి నిటారుగా పైకి ఎత్తి ఉంచండి. ఇలా 10-12 సెకన్లు ఉంచి నెమ్మదిగా కాలిని దించి, నడుమును నేలపైన ఆన్చాలి. ఆపై కాళ్లను చాచి శవాసనంలో విశ్రాంతి తీసుకోండి. రెండు నిమిషాల తర్వాత ఆసనాన్ని మరోవైపు పునరావృతం చేయండి.

జాగ్రత్తలు: మెడ, భుజాలు, వెన్నెముక సమస్యలు, సర్జరీలు అయినవాళ్లు చేయరాదు.

ఉపయోగాలు: జ్ఞాపకశక్తికి అద్భుతంగా పనిచేస్తుంది. తుంటి, నడుము కండరాలకు బలం చేకూరుస్తుంది. థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరుస్తుంది.

ఆహారం: జ్ఞాపకశక్తి పెరగాలంటే మెదడుకు మేలుచేసేలా పోషకాహారం తీసుకోవాలి. మొలకలు, బాదం, వాల్‌నట్స్, తృణ ధాన్యాలు, పండ్లు ఆహారంలో భాగం కావాలి. తగినంత నీరు, నిద్ర అవసరం.

- శిరీష, యోగ గురు

ఉపాధి అవకాశాల సృష్టికి లోకేశ్ కృషి

జన్మదిన వేడుకల్లో జిల్లా తెదేపా నేతలు

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: సంకల్ప బలం మెండుగా ఉన్న నాయకుడు నారా లోకేశ్ అని ఎమ్మెల్సీ, నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు బీద రవిచంద్ర తెలిపారు. శుక్రవారం నెల్లూరులోని తెదేపా జిల్లా కార్యాలయంలో మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన యువగళం పాదయాత్ర కీలక ఘట్టాలు, ప్రజల్లో లోకేశ్ నింపిన చైతన్యం, పార్టీ గెలుపులో కీలకపాత్ర, మంత్రిగా విజయ పరంపర, కుటుంబ జీవితానికి సంబంధించిన చిత్రమాలిక కేంద్రాన్ని వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, ఏపీఐడబ్ల్యూడీసీ ఛైర్మన్ డాక్టర్ జడ్.శివప్రసాద్, ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులతో కలిసి ప్రారంభించారు. ముందుగా ఎన్టీ రామారావు విగ్రహానికి, స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఐటీ సంస్థలను ఆకర్షించేందుకు ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు నారా లోకేశ్ కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, తాళ్లపాక రమేష్ రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, కొమ్మి లక్ష్మయ్యనాయుడు, ధర్మవరపు సుబ్బారావు, నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో.. ఛాంపియన్స్

ఈనాడు ఈటీవీ పరిశీలన

న్యూస్‌టుడే, నెల్లూరు (కలెక్టరేట్)

సాధారణంగా ఆటల్లోనే ఛాంపియన్స్ ఉంటారని అనుకుంటాం.. కానీ వ్యవసాయంలోనూ ఉన్నారు. వీరే ఛాంపియన్ ఫార్మర్స్. కలెక్టర్ హిమాన్షు శుక్లా చేసిన వినూత్న ఆలోచనతో జిల్లాలోని ఆదర్శ రైతులు నూతనోత్సాహంతో ముందుకొస్తున్నారు. అందరూ ఒకే పంట వేసి నష్టపోవద్దని.. యాంత్రీకరణ.. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు వినియోగించుకోవాలనే లక్ష్యంతో 727 గ్రామాల్లో 727 మంది ఆదర్శ రైతులు ముందుకొచ్చారు. వీరు రసాయనాలు వినియోగించకుండా పంటలు పండిస్తున్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో వ్యవసాయ, ఉద్యాన శాఖలు, శాస్త్రవేత్తలు మరికొన్ని శాఖల సహకారంతో రాష్ట్రంలోనే జిల్లాలో వ్యవసాయం రూపురేఖలు మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. వినూత్న కార్యక్రమంపై 'ఈనాడు- ఈటీవీ' కథనం.

సేంద్రియ విధానంలో సాగు చేసిన వరి పైరు

వరి సాగులో 40 శాతం ఖర్చు తగ్గింపు

యుగంధర్, ఆదర్శ రైతు.. రసాయనాలు వినియోగించకుండా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నా. ఉన్న పది ఎకరాల పొలంలో పచ్చిరొట్టె ఎరువులు సాగుచేసి భూమిని సారవంతం చేస్తున్నా. పశువుల పేడ మాత్రమే పొలంలో వేస్తా. వేలాది ఎర్రలు తయారవుతాయి. మొదటి రెండేళ్లు దిగుబడులు తగ్గాయి. ఆ తర్వాత పెరిగాయి. ఎరువులు, పురుగు మందుల ఖర్చు లేదు. వరి సాగులో 40 శాతం ఖర్చు తగ్గింది.

ఎకరాకు నాలుగు పుట్ల దిగుబడి

ప్రభాకర్‌రెడ్డి, పడుగుపాడు.. పడుగుపాడులో అయిదు ఎకరాల పొలం ఉంది. దాంతో పాటు 60 ఎకరాలు కౌలుకు తీసుకున్నా. నన్ను ఛాంపియన్ ఫార్మర్‌గా ఎంపిక చేశారు. ఏటా వరి కోసిన తర్వాత పచ్చి రొట్ట ఎరువులు వాడుతా. ఈ ఏడాది వ్యవసాయశాఖ అధికారులు నవ ధాన్యాలు ఇచ్చారు. వాటిని చల్లా. డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల వినియోగం తగ్గించా. వరి సాగుచేసిన 15 రోజుల్లో ఎకరాకు లీటరు చొప్పున వేప నూనె స్ప్రే చేస్తా. దానివల్ల తెగుళ్లు తగ్గుతాయి. ఎకరాకు మూడు నుంచి నాలుగు పుట్ల వరకు ధాన్యం దిగుబడి వస్తోంది.

విద్యుత్తు వాహనాలతో కాలుష్యం దూరం

కావలి, న్యూస్‌టుడే: రవాణా వ్యవస్థలో విద్యుత్తు ఆధారిత వాహనాల ద్వారా కాలుష్యానికి అడ్డుకట్ట వేయొచ్చని వీఎస్‌యూ ఉపకులపతి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కావలి పీజీ కళాశాలలో రవాణా నిర్వహణ వ్యవస్థ అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ప్రపంచ రైల్వేల్లో దేశం ద్వితీయ స్థానంలో ఉంటూ, నిర్వహణపరంగా సమర్థ విధానాలతో విజయపథంలో పయనిస్తోందన్నారు. దేశంలో 29కిపైగా జాతీయ జలమార్గాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో జలమార్గాల అభివృద్ధికి రూ. కోట్ల పెట్టుబడి పెట్టినట్లు ఇన్‌లాండ్ వాటర్ అథారిటీస్ ఆఫ్ ఇండియా ప్రకటించిందన్నారు. భారతప్రభుత్వం రానున్న దశాబ్దకాలంలో కొత్తగా వంద విమానాశ్రయాల ఏర్పాటుకు ప్రయత్నిస్తోందన్నారు. అనంతరం రవాణా వ్యవస్థ నిర్వాహణకు సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ చిలుమూరు శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన ఈ సదస్సులో ద్రవిడ విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి మధుజ్యోతి, పలు యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు బీ మోహన్‌వెంకట్రామ్, ఎడ్ల వెంకట్రావు, ఎం.చంద్రమ్మ పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణలో విశ్వవిద్యాలయ వీసీ అల్లం శ్రీనివాసరావు, ప్రొఫెసర్లు

కనక దుర్గమ్మ వైభవం

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘం పరిధిలోని దుర్గానగర్‌లో వెలిసిన కనక దుర్గమ్మ అమ్మవారి 13వ వార్షికోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో భాగంగా మహిళలు 108 కలశాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలతో పాటు చండీయాగం నిర్వహించగా.. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కామాక్షితాయి ఆభరణాల లెక్కింపు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: జొన్నవాడ మల్లికార్జున స్వామి కామాక్షి తాయి అమ్మవార్ల బంగారు ఆభరణాల లెక్కింపును శుక్రవారం ఆలయంలో చేపట్టారు. గత ఈవోలు వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వర్లు, గిరికృష్ణ హయాంలో భక్తులు సమర్పించిన బంగారు, వెండి ఆభరణాలను ప్రస్తుతం పనిచేస్తున్న ఈవో అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డికి అప్పగించే క్రమంలో గుంటూరు దేవాదాయ ధర్మాదాయశాఖ ఆభరణాల తనిఖీ అధికారి సాయిదమ్మబాయి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఆలయ ఛైర్మన్ అశోక్‌రెడ్డి, ట్రస్టీలు శివకృష్ణ తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

సీతారామపురం ఎస్సై శివకృష్ణారెడ్డి సస్పెన్షన్

సీతారామపురం, న్యూస్‌టుడే: సీతారామపురం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శివకృష్ణారెడ్డి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఆ మేరకు శుక్రవారం డీఎస్పీ శ్రీధర్ కావలిలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. 2024 అక్టోబర్ 12న సీతారామపురం ఎస్సై బాధ్యతలు చేపట్టిన శివకృష్ణారెడ్డి.. విధుల్లో అలసత్వంతోపాటు, ఇతర కారణాలతో ఆయన్ను సస్పెండ్ చేస్తూ.. ఐజీ నుంచి ఉత్తర్వులు అందాయని డీఎస్పీ తెలిపారు. సీతారామపురం ఇన్‌ఛార్జి ఎస్సైగా ఉదయగిరి ఎస్సై ఆలా శ్రీనివాసులును ఇన్‌ఛార్జిగా నియమించినట్లు పేర్కొన్నారు.

ముగిసిన ఇంటర్ ఎథిక్స్ పరీక్షలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు శుక్రవారంతో ఎథిక్స్, ఎన్విరాన్మెంటల్ పరీక్షలు ముగిశాయని జిల్లా ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు టి.వరప్రసాద్‌రావు తెలిపారు. ఎథిక్స్ పరీక్షకు 26,975 మందికి 26,641 మంది, ఎన్విరాన్మెంటల్ పరీక్షకు 27,007మందికి 26673 మంది హాజరయ్యారని వివరించారు.

సోమశిలకు 2,582 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయానికి శుక్రవారం ఎగువ ప్రాంతాల నుంచి 2,582 క్యూసెక్కుల వరద వస్తోంది. దాంతో నీటి నిల్వ 71.392 టీఎంసీలకు చేరగా.. నీటిమట్టం 327.024 అడుగులుగా నమోదైంది.

భూగర్భ డ్రైనేజీ వ్యవస్థకు అధునాతన యంత్రాలు

నెల్లూరు(నగరపాలకసంస్థ): నగరపాలకసంస్థ పరిధిలోని భూగర్భ డ్రైనేజీ వ్యవస్థకు అధునాతన సాంకేతిక యంత్రాలను సమకూర్చే ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం ట్రయల్ రన్ చేస్తున్న జెట్టింగ్ మిషన్ కన్నా మెరుగైన యంత్రాలు త్వరలో రానున్నట్లు ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, కమిషనర్ వైవో నందన్ తెలిపారు. శుక్రవారం బోసుబొమ్మ కూడలిలో డ్రైనేజీ వ్యర్థాలను తొలగించడంలో జెట్టింగ్ మిషన్ల పనితీరును పరిశీలించారు.

25న అవోపా గోల్డెన్ జూబ్లీ వేడుకలు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అవోపా ప్రతినిధులు

నెల్లూరు(జడ్పీ) : 'ది నెల్లూరు ఆర్యవైశ్య అఫిషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్' (అవోపా) ఏర్పడి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు సంఘం గోల్డెన్ జూబ్లీ ఛైర్మన్ ఆంజనేయులు, సంఘం అధ్యక్షుడు ఏసీఎస్ గుప్తా తెలిపారు. శుక్రవారం నెల్లూరులోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో సంఘం ప్రతినిధులు వేడుకల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 25వ తేదీ ఆదివారం రంగనాయకులపేటలోని బులియన్ మర్చంట్స్ కల్యాణ మండపంలో వేడుకలు జరుగుతాయని, జిల్లాలోని ఆర్యవైశ్య సోదరులంతా తరలివారాలని కోరారు. సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల, గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్ హాజరయ్యే ఈ కార్యక్రమంలో వైద్యులను, వాలంటీర్లను, మాజీ అధ్యక్షులను సత్కరిస్తామన్నారు. సమావేశంలో నెల్లూరు అవోపా ప్రతినిధులు పూర్ణచంద్రరావు, శ్రీరాంభరత్, శ్రీరాం శైలజ, కావ్యశ్రీ, రమాదేవి, ఎస్.వెంకయ్య, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

రంగోత్సవ పోటీల్లో వరిగొండ విద్యార్థుల ప్రతిభ

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: విజయవాడలో శుక్రవారం జరిగిన రంగోత్సవం - 2025-26 పోటీల్లో వరిగొండ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాణించారు. 13 జిల్లాల నుంచి వచ్చిన వారితో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి సాధించారు. వరిగొండ విద్యార్థులు మహీధర్, కేశవర్ధన్, చరణ్‌సాయి గైడ్ టీచర్ శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షణలో 'మహాత్ముడు మళ్లీ పుట్టాలి' నాటిక ప్రదర్శించారు. వికసిత్ భారత్ - 2027 సాధించాలంటే మళ్లీ మహాత్ముడు జన్మిస్తే ప్రజలకు ఎలాంటి సూచనలు చేస్తారు..ఎలా ఉంటుందనే అంశంపై చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఎస్ఎస్ఏ రాష్ట్ర ఏపీడీ రవీంద్రారెడ్డి నుంచి బహుమతి అందుకున్నారు. త్వరలో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. న్యాయనిర్ణేతలుగా జబర్దస్త్ సత్తిపండు బృందం వ్యవహరించారు. ఉపాధ్యాయుడితో పాటు విద్యార్థులను డీఈవో బాలాజీ రావు, నోడల్ అధికారి రజని, ప్రధానోపాధ్యాయులు సురేంద్ర బాబులు అభినందించారు.

ఎస్ఎస్ఏ రాష్ట్ర ఏపీడీ రవీంద్రారెడ్డితో బహుమతి అందుకున్న విద్యార్థులు, గైడ్ టీచర్ శ్రీనివాసులురెడ్డి

పదిలో మెరిసేలా నక్షత్రాలు..!

మెరుగైన ఫలితాలకు గ్రేడ్లకు బదులు స్టార్లు

న్యూస్‌టుడే, టీపీ గూడూరు

పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయి.. శత శాతం ఫలితాలు సాధించేందుకు ఇప్పటికే వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు.. ప్రభుత్వం అందుకు అవసరమైన చర్యలు చేపట్టింది. ఇప్పటి వరకు విద్యార్థులను గ్రేడ్లుగా విభజించారు. దిగువ ఉన్న విద్యార్థుల్లో స్ఫూర్తినింపేలా తాజాగా గ్రేడ్లకు బదులు స్టార్స్ (నక్షత్రాలు) పేరుతో చర్యలు చేపట్టారు.

మార్కుల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి ఎ, బి, సి, డి గ్రేడ్లుగా విభజించేవారు. సి, డి గ్రేడ్లలో ఉన్నవారిని ఉత్తీర్ణత సాధించేలా చదివించేవారు. ఈ గ్రేడ్ల విధానంతో విద్యార్థుల్లో ఆత్మన్యూనత భావం ఏర్పడేది. దీంతో 60 మార్కులు పైన వచ్చిన వారిని షైనింగ్ స్టార్స్‌గా, 60 కన్నా తక్కువ మార్కులు వచ్చిన వారిని రైజింగ్ స్టార్లుగా నిర్ణయించారు.

ప్రతిభను గుర్తించేలా...

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నుంచి షైనింగ్ స్టార్ అవార్డులను అందిస్తోంది. మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి అవార్డులు ప్రదానం చేస్తున్నారు. ఒక్కో మండలానికి అయిదు నుంచి ఆరుగురు విద్యార్థులకు అవకాశం దక్కుతుంది. ఇలా ఎంపికైన వారికి రూ.20 వేలు నగదుతో పాటు, ధ్రువీకరణ పత్రం అందుకునే అవకాశముంది.

● ఎంఈవో వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పదోతరగతిలో శత శాతం ఫలితాల సాధనకు కృషి చేస్తున్నామన్నారు.

ముందడుగు వేసేలా..

జిల్లాలో 340 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉండగా వాటిలో 14,848 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్నారు. వీరిలో 80 శాతం వరకు షైనింగ్ స్టార్లుగా 20 శాతం మంది రైజింగ్ స్టార్లుగా ఉన్నారు. ప్రతి ఒక్కరిని షైనింగ్ స్టార్లుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. అందుకు అవసరమైన పాఠాలు బోధించడం, రోజూ పరీక్షలు నిర్వహించడం, వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. పరీక్షలు నిర్వహించి మరుసటి రోజు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు.

(c) eenadu

గూడూరు

•గూడూరు •కోవూరు •సర్వేపల్లి

భక్తిపారవశ్యంతో అమ్మవారికి సారె సమర్పణ

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిలా బ్రహ్మంగారిమఠంలోని ఈశ్వరీదేవి అమ్మవారికి నెల్లూరు జిల్లా కోవూరు మండలానికి చెందిన మహిళలు శుక్రవారం సారె, చీర, గాజులు, పసుపు, కుంకుమను ఊరేగింపుగా తీసుకువచ్చి అందించారు. మహిళలు కుంకుమార్చన, అమ్మవారిని అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మఠాధిపతి వీరశివకుమారస్వామి వీరికి స్వాగతం పలికి సత్కరించారు.

కుంకుమార్చన పూజలో పాల్గొన్న మహిళలు

కడప ఆధ్యాత్మిక సదస్సుకు తరలిన భక్తులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: కడపలో ఈ నెల 23, 24, 25వ తేదీల్లో జరిగే ఆధ్యాత్మిక సదస్సుకు గూడూరు నుంచి ముస్లిం సోదరులు బయల్దేరి వెళ్లారు. గూడూరులోని జామియా మసీదు సెంటర్ నుంచి శుక్రవారం ప్రత్యేక వాహనాల్లో కడపకు వెళ్లారు. గూడూరు నియోజకవర్గ ముతవల్లి కమిటీ అధ్యక్షుడు రహీమ్ మాట్లాడుతూ సదస్సు నిర్వహణకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ముస్లిం సోదరులకు అండగా నిలవడం సంతోషంగా ఉందని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980

సమస్య : పొదలకూరు మండలం ఇనుకుర్తి, ఆల్తుర్తి, చెర్లోపల్లి తదితర గ్రామాల్లో డొంకరోడ్లు లేక అవస్థలు పడుతున్నారు. పండించుకున్న పంటలు బయటకు తీసుకొచ్చేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – చంద్రయ్య, రైతు

సమాధానం : డొంక రోడ్ల నిర్మించేందుకు ప్రతిపాదనలుపంపాం. నిధులు మంజూరైన వెంటనే నిర్మిస్తాం.– ఇలియాజ్, మార్కెటింగ్ కార్యదర్శి

? తోటపల్లిగూడూరు మండలం కాటేపల్లి సముద్ర తీరానికి వెళ్లే రోడ్డు మార్గంలో మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి – హరిబాబు

✓ పరిశీలించి మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తాం. – రమేశ్, ఏఈ, పంచాయతీరాజ్

? తోటపల్లిగూడూరు మండలం మల్లికార్జునపురం వద్ద పారుదల కాలువలో గుర్రపుడెక్క, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. కాలువ మరమ్మతులు చేసి సాగునీటి పారుదలకు ఇబ్బంది లేకుండా చూడాలి. – రమణయ్య

✓ పరిశీలించి కాలువలో వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం.– అలీ, నీటిపారుదలశాఖ ఏఈ

? బుచ్చి పురపాలక పరిధిలోని 21వ వార్డులో పారిశుద్ధ్య సమస్యలున్నాయి. – కౌశిక్,

✓ పరిశీలించి పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరిస్తాం. – బాలకృష్ణ, పురపాలక కమిషనర్

? కొడవలూరు మండలంలోని గ్రామనత్తంలో వీధిదీపాలు వెలగడం లేదు. – వెంకటేశ్

✓ సిబ్బందికి చెప్పి వీధి దీపాలు వేయిస్తాం. – వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో

? పొదలకూరు రూరల్ పరిధిలోని చాటగొట్లలో సైడు కాలువలు నిర్వహణ లేక పూడిపోయాయి. – రాఘవ, స్థానికుడు

✓ శుభ్రం చేయిస్తాం. –నరసింహారావు, ఎంపీడీవో

? రాపూరు మండల పరిధిలోని పాత గుండవోలులో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. – గుండవోలు ముంపువాసులు

✓ సమస్య పరిష్కరిస్తాం. –భవాని, ఎంపీడీవో

? కోట మండలం నెల్లూరుపల్లి సమీపంలోని ర.భ రోడ్డు మార్గంలో పంట కాలువపై నిర్మించిన కల్వర్టుకు ఇరువైపుల ఉన్న రక్షణ గోడలు ప్రమాదకరంగా ఉన్నాయి. – గోపాల్‌రెడ్డి

✓ పరిశీలించి ప్రతిపాదనలు పంపుతాం. – మల్లికార్జునరావు, ఇన్‌ఛార్జి ఏఈ

భయమెరుగని ధీరుడు నేతాజీ

పొదలకూరు, విడవలూరు, కోవూరు, ముత్తుకూరు, గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య పోరాట సంగ్రామంలో భయమెరుగని ధీరుడిగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ నిలిచారని సెట్నల్ సీఈవో నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం పొదలకూరులో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. జిల్లా యువజన అధికారి మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలు, మహిళల అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. ● జైహింద్ నినాదకర్త నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని విడవలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుజాత తెలిపారు. కళాశాలలో నేతాజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ●కోవూరు టీఎస్సీ జూనియర్ కళాశాల, వైకేఆర్ అండ్ కే కళాశాలలో నేతాజీ గురించి అధ్యాపకులు వివరించారు.● మహనీయులను యువత ఆదర్శంగా తీసుకోవాలని జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్‌రావు తెలిపారు. గూడూరులోని పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ● ముత్తుకూరులోని కళాశాలలో వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

మాట్లాడుతున్న సెట్నల్ సీఈవో నాగేశ్వరరావు

ఎమ్మెల్యే సహకారంతో అదనపు గదుల నిర్మాణం

బుచ్చిరెడ్డిపాళెం : దామరమడుగు జడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణాలు పూర్తి చేయించాలని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు పురస్కరించుకొని ఎమ్మెల్యే స్పందించి సమస్య పరిష్కరించేలా రూ.37 లక్షలతో అయిదు తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు నిధులిస్తామని హామీ ఇచ్చారు. గ్రామపెద్దలు, వివిధ పార్టీల నాయకులు కలిసి శుక్రవారం సంయుక్తంగా శంకుస్థాపన చేశారు.

నైపుణ్య కేంద్రం సిద్ధం.. నిత్యాన్నదానానికి సన్నద్ధం

న్యూస్‌టుడే, వెంకటాచలం

దేశంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాల్లో ఒకటైన కసుమూరులో సరైన వసతుల్లేక భక్తులు ఇబ్బందులు పడేవారు. నిత్యం వేలాది మంది భక్తులు, యాత్రికులు వస్తుంటారు. అక్కడి హోటల్‌లో అధిక ధరలు ఉండడంతో పేదలు అధిక నగదు వెచ్చించలేక పస్తులుండే వారు. కూటమి ప్రభుత్వం వచ్చాక భక్తులకు మంచి వసతులతో పాటు, భోజన సౌకర్యం కల్పించాలని నిర్ణయించింది. మరొక వైపు మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ప్రతిపాదించారు. దర్గా ఈవో షరీఫ్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు.

కసుమూరులో సిద్ధం చేసిన అన్నదాన కేంద్రం

● కసుమూరులో భక్తులకు నిత్యాన్నదానం చేయనున్నట్లు మూడు నెలల క్రితం వక్ఫ్‌బోర్డు రాష్ట్ర ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ప్రకటించగా... ఈమేరకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. దర్గాకు దక్షిణం వైపు కార్యాలయ సమీపంలో కొండపైకి వెళ్లే మార్గంలో అనుకూలంగా ఉన్న డార్మిటరీని అన్నదాన కేంద్రంగా తయారు చేశారు. సుమారు రూ.3 లక్షల వరకు వెచ్చించి ఏర్పాట్లు చేశారు. రోజూ 200 మంది భక్తులకు అన్నదానం చేయాలన్నది లక్ష్యం. వక్ఫ్‌బోర్డు ఏడాదికి రూ.20 లక్షలు వరకు కేటాయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులు రద్దీగా ఉండే గురు, శుక్ర, ఆదివారాలతో పాటు అమావాస్య రోజుల్లో 300 మందికి పెంచనున్నారు.

భక్తులకు అవకాశం

మొక్కుబడి ఉండి భక్తులకు అన్నదానం చేయాలనుకునే వారికి ఇక్కడ అవకాశం కల్పించనున్నారు. వారు నేరుగా దర్గా కార్యాలయంలోని అధికారులను సంప్రదిస్తే వారికి అన్నదాన కేంద్రంలో అన్ని వసతులు కల్పించడంతో పాటు, సిబ్బందిని అందుబాటులో ఉంచుతారు. వారు వచ్చి అన్నదానం చేయొచ్చు. ఆరోజు... అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోర్డులో అన్నదానం చేసే దాతల పేర్లు కూడా ఉంచుతారు.

నైపుణ్య కేంద్రం ఏర్పాటు

అన్నదాన కేంద్రాన్ని ఆనుకొని, చెరువు కట్టపై ఉన్న మరొక డార్మెటరీలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని సిద్ధం చేశారు. కుట్టు మిషన్లలో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. తొలి విడతగా 50 మంది మహిళలకు శిక్షణ ఇవ్వడంతో పాటు, వారికి ఉచితంగా మిషన్లు కూడా అందించనున్నట్లు అధికారులు చెప్పారు. నిరంతరం కొనసాగనున్న శిక్షణలో మహిళల సంఖ్య విడతల వారీగా పెంచనున్నారు. త్వరలో అందుబాటులోకి తేనున్నారు.

త్వరలో ప్రారంభం : షరీఫ్, కసుమూరు దర్గా ఈవో

దర్గాకు వచ్చే భక్తులు భోజనానికి ఇబ్బందులు పడుతున్నారు. వారి ఇబ్బందులను గుర్తించిన వక్ఫ్ బోర్డు రాష్ట్ర ఛైర్మన్ ఇక్కడ భక్తులకు నిత్యాన్నదానం చేయాలని నిర్ణయించారు. దీంతో పాటు మహిళలకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు జరగనున్నాయి. నెలాఖరులో ప్రారంభమయ్యేలా చూస్తాం.

యువతకు స్ఫూర్తి .. లోకేశ్

కోవూరులో విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

గూడూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి బృందం, న్యూస్‌టుడే : రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సేవ చేయాలనుకునే యువతకు స్ఫూర్తి ప్రదాత, నవ్యాంధ్ర ఆశాకిరణం ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. లోకేశ్ జన్మదినం సందర్భంగా కోవూరులోని బాలికల ఉన్నత పాఠశాలలో తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా 226 మంది విద్యార్థినులకు సైకిళ్లు శుక్రవారం పంపిణీ చేశారు. త్వరలో నియోజకవర్గంలోని 8, 9 చదివే బాలికలకు ఉచితంగా అందజేస్తామని ఆమె పేర్కొన్నారు. నెల్లూరులోని మాగుంట లేఅవుట్‌లోని ఆమె నివాసంలో ఎమ్మెల్సీ రవిచంద్రతో కలిసి లోకేశ్ జన్మదినం సందర్భంగా కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. ✦చిల్లకూరులో పెంచలకోన ఆలయ మాజీ ఛైర్మన్ తానంకి నానాజీ ఆధ్వర్యంలో తెదేపా నేతలు స్థానిక లారీ కాటా వద్ద కేకును కట్ చేసి సంబరాలు చేశారు. ✦గూడూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో పాశం సునీల్ కుమార్ సూచనల మేరకు తెదేపా నాయకులు రక్తదాన శిబిరం నిర్వహించారు. ✦ కోటలోని స్థానిక షాదీమంజిల్‌లో రక్తదాన శిబిరం జరిగింది. ✦ విడవలూరు, ముత్తుకూరు, పొదలకూరు, తోటపల్లిగూడూరులో తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగింది. తోటపల్లిగూడూరులో తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ✦ సైదాపురం, రాపూరులో తెదేపా కార్యకర్తలకు పేదలకు పాలు, పండ్లు ఉచితంగా పంపిణీ చేశారు.

తోటపల్లిగూడూరులో మాట్లాడుతున్న సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

గూడూరు: రక్తదానం చేస్తున్న తెదేపా నాయకులు..

రాపూరులో..

చెన్నూరు రోడ్డులో అద్దె దందా..!

చోద్యం చూస్తున్న పురపాలక అధికారులు

న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

జిల్లాలో వ్యాపార కేంద్రమైన బుచ్చిలో ట్రాఫిక్ సమస్యలు నానాటికి జటిలమవుతున్నాయి... నిత్యం రద్దీగా ఉండే చెన్నూరు రోడ్డు ప్రయాణికులకు నరకప్రాయంగా మారింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రోడ్డు విస్తరించినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది... మళ్లీ తోపుడు బండ్లు ఏర్పాటు చేయడంతో పరిస్థితి మొదటికొచ్చింది. పురపాలక అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ● దుకాణాల ఎదుట బండ్లు పెట్టుకోవడానికి సదరు దుకాణ యజమానులు రోజుకు రూ.300 నుంచి రూ.500 వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఒక దుకాణం ఎదుట రెండు తోపుడు బండ్లకు తగ్గకుండా ఉంటున్నాయి.● ప్రభుత్వ స్థలమైన రోడ్డును ఆక్రమించుకొని సొంత ఆస్తిలా అద్దెలు వసూలు చేయడంపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ట్రాఫిక్ సమస్యలు మాకు.. అద్దెలు మీకా..! అని ప్రశ్నిస్తున్నారు.

చెన్నూరు రోడ్డులో దుకాణాల ఎదుట తోపుడుబండ్లు

● కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రధాన సమస్యలపై దృష్టిపెట్టింది. సీఎస్సార్ నిధులతో బుచ్చిలో అత్యాధునిక సౌకర్యాలతో మార్కెట్ నిర్మించారు. త్వరలో ప్రారంభించి తోపుడు బండ్లపై విక్రయిస్తున్న వారిని అక్కడికి తరలించాలని అధికారులు భావిస్తున్నారు.

● పురపాలక కమిషనర్ బాలకృష్ణ మాట్లాడుతూ... త్వరలో మార్కెట్ ప్రారంభించి వారికి అందుబాటులోకి తెస్తామని, అప్పుడే సమస్య పరిష్కారమవుతుందన్నారు.

చెర్లోపల్లి రైల్వే గేటు మూసివేత

మనుబోలు, న్యూస్‌టుడే : రైల్వే లైన్ల మరమ్మతుల నేపథ్యంలో మండలంలోని చెర్లోపల్లి రైల్వేగేటును తాత్కాలికంగా మూసివేస్తున్నారని తహసీల్దారు రమాదేవి తెలిపారు. ట్రాక్ మరమ్మతుల కారణంగా ఈనెల 25 నుంచి 31 వరకు మూసి వేస్తున్నట్లు రైల్వే సెక్షన్ ఇంజినీర్ నోటీసులు జారీ చేశారని ఆమె వివరించారు. అటుగా రాకపోకలు సాగించే ప్రయాణికులు గమనించి వెళ్లాలని పేర్కొన్నారు.

ప్రమాదకరంగా కల్వర్టు

మండలంలోని చిన్నచెరుకూరు-కాకుపల్లి రోడ్డు మార్గంలో కల్వర్టు గోడ రెండు వైపులా కూలిపోయింది. వాహనాలు అదుపుతప్పి కాలువలో పడిపోయే ప్రమాదముంది. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. నెల్లూరు, ముత్తుకూరు ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారు. అధికారులు స్పందించి కాలువపై గోడ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

మందుబాబులకు అడ్డా

ముత్తుకూరు తహసీల్దారు కార్యాలయం రోడ్డు పాయింట్ వద్ద నిర్మించిన బస్సు షెల్టర్ అపరిశుభ్రంగా ఉంది. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రాంగణంలో వ్యర్థాలతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో మందుబాబులకు అడ్డాగా మారింది. అధికారులు స్పందించి ప్రయాణికులకు ఉపయోగపడేలా వినియోగంలోకి తీసుకురావాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, ముత్తుకూరు

తెగిన తీగలతో ప్రాణాలకు ముప్పు

కోవూరు మండలం పడుగుపాడు హరిజనవాడ పరిసరాల్లో విద్యుత్తు స్తంభం తీగలు తెగి కిందకు వాలి ప్రమాదకరంగా ఉన్నాయి. రైతులు, స్థానికులు అటువైపు వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిస్కం అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కోవూరు

నీరు సురక్షితమా..? కలుషితమా..?

గూడూరు మండలం తిరువెంగళాయపల్లి గ్రామంలో వాటర్‌ట్యాంకు చుట్టూ పిచ్చి చెట్లు అల్లుకుని అధ్వానంగా ఉంది. ట్యాంకుపైకి శుభ్రం చేసేందుకు కూడా వీలు లేకుండా ఉంది. చిల్లకూరు, కోట మండలాల్లో పలు చోట్ల తాగునీరు సరఫరా చేస్తే ట్యాంకులు అధ్వానంగా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

గుంతలతో సతమతం

కోటలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సమీపాన ర.భ రోడ్డు గుంతలతో నిండి ప్రమాదకరంగా ఉంది. వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. పది నెలల క్రితం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. పలు చోట్ల గుంతలమయమైంది. అధికారులకు వినతులిచ్చినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని పలువురు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, కోట

వంద రోజుల ప్రణాళికపై పర్యవేక్షణ శూన్యం

కలువాయి, న్యూస్‌టుడే: పదో తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసే వంద రోజుల ప్రణాళిక ప్రక్రియను విద్యాశాఖ ఇప్పటికే ప్రారంభించింది. గతేడాది డిసెంబరు నెల మొదటి వారం నుంచి ప్రణాళికను ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో అమలు చేస్తోంది. శతశాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించింది. ● మండలంలోని అయిదు జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 180 మంది పదో తరగతి విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాలల్లో ప్రణాళిక సరిగ్గా అమలు జరుగుతోందా లేదా పర్యవేక్షణను గెజిటెడ్ అధికారులకు ప్రభుత్వం అప్పగించింది. అయితే ఎక్కడా పాఠశాలలకు వెళ్లిన దాఖలాలు లేవు. కలువాయి జడ్పీ ప్లస్‌కు ఎంపీడీవో, కుల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు తహసీల్దార్, చీపినాపి పాఠశాలకు ఇరిగేషన్ ఏఈఈ, దాచూరుకు ఉద్యానశాఖాధికారిణి, వెరుబొట్లపల్లి పాఠశాలకు వ్యవసాయాధికారులను ఉన్నతాధికారులు నియమించారు. ప్రారంభమై యాభై రోజులు గడుస్తున్నా వీరు పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం గాని, సూచనలు, సలహాలివ్వడం ఎక్కడా జరగడం లేదని తల్లిదండ్రులు పెదవి విరుస్తున్నారు. ● ఉప విద్యాశాఖాధికారి జానకి రామయ్య మాట్లాడుతూ... వంద రోజుల ప్రణాళిక పర్యవేక్షణకు గెజిటెడ్ స్థాయి అధికారులను ప్రభుత్వం నియమించిందన్నారు. తప్పనిసరిగా పరిశీలించాలని పేర్కొన్నారు.

కలువాయిలో ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులు

పేదలకు దుప్పట్ల పంపిణీ

కోట : తిన్నెలపూడిలో మంత్రి లోకేశ్ జన్మదినోత్సవం సందర్భంగా కేజీపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొండేపాటి గంగాప్రసాద్ దాతృత్వంతో 50 మంది నిరుపేదలకు తెదేపా మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం పేదల సమక్షంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేశారు. పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమన్నారు. తెదేపా నాయకులు మద్రిపోలయ్య, యల్లసిరి నాగార్జున పాల్గొన్నారు.

కార్మికుల సమ్మె జయప్రదం చేయండి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యల పరిష్కారానికి వచ్చే నెల 12న నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని చెప్పారు. నాయకులు శశికుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యలు పరిష్కరించేలా చర్యలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని డిస్కం డీఈ ప్రసాద్ తెలిపారు. గూడూరులోని రాణిపేట ప్రాంతంలో కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించి, విద్యుత్తు సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిస్కం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐలాండ్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ

విడవలూరు, న్యూస్‌టుడే: మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్, బోర్డర్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ ఆదేశాల ప్రకారం గణతంత్ర వేడుకల్లో భాగంగా విడవలూరు మండలం ఊటుకూరు పల్లిపాలెం సమీపంలో పెన్నానది సముద్ర తీరం కలుసుకునే ప్రాంతమైన పాతపాల దిబ్బ ఐలాండ్, మూలదిబ్బ ఐలాండ్‌లో జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇస్కపల్లి మెరైన్ పోలీసు సిబ్బంది శేషయ్య, కిశోర్‌బాబు, తహసీల్దారు చంద్రశేఖర్, ఎంపీడీవో నగేష్‌కుమారి, కృష్ణపట్నం కోస్ట్‌గార్డ్ యంజీ రాజు, అంకిత్, ఎస్సై నరేశ్, అటవీ సిబ్బంది నరసయ్య, ఎఫ్‌డీవో సురేష్‌బాబు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పల్లిపాలెంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు

రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు చర్యలు

విద్యార్థినికి శిరస్త్రాణం అందిస్తున్న ఆర్టీవో కిషోర్

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆర్టీవో కిషోర్ తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు శిరస్త్రాణాలు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ విశ్వక్సేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు చైతన్య సామగ్రి పంపిణీ

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని తహసీల్దారు సుధీర్ సూచించారు. మండల తహసీల్దారు కార్యాలయంలో శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సన్నాహక సమావేశం నిర్వహించారు. బీఎల్వోలు, వీఆర్వోలకు పలు సూచనలు చేశారు. కార్యాలయ సిబ్బంది, బీఎల్వో, వీఆర్వోల చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. 25న అన్ని గ్రామాల్లో అవగాహన ర్యాలీలు, సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

పది విద్యార్థులకు గోరుముద్ద

చిల్లకూరు:చింతవరం పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం 'గోరుముద్ద'ను అందజేశారు. సాయంత్రం వేళల్లో విద్యార్థులు అలసటకు గురికాకుండా ప్రతి ఏటా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ట్రస్టు వ్యవస్థాపకుడు శ్రీనివాసులునాయుడు తెలిపారు.

CHANGE OF NAME

I, **JAYESH KUMAR,** S/o **FUTARMAL** (Old Name), has changed my names to **JAYESH KUMAR JAIN,** S/o **FUTARMAL JAIN** (New Name), Resident of D.No.14-82, 4th Floor, Flat No.6, Mandapala Street, Swastik Jewellery, Nellore - 524001, SPSR Nellore Dt, AP.

చెక్ పోయినది

వెలిచెర్ల రఘురామయ్య, తండ్రి లేట్ **వెలిచెర్ల పెంచలయ్య,** కోవూరుపల్లి గ్రామం, బోగోలు మండలం, SPSR నెల్లూరు జిల్లా. అను నాకు చెందిన State Bank of India బిట్రగుంట గ్రామం, బోగోలు మండలం నందు గల SBI బ్యాంకు అకౌంట్ నెంబరు 20401196872 కలిగిన అకౌంట్‌కు సంబంధించిన చెక్‌బుక్ నెంబరు 921679 గల చెక్ నందు సంతకం చేసియున్న చెక్‌ను కోవూరు గ్రామం, కోవూరు మండలం చర్చిరోడ్డు ప్రాంతం నందు గల ఇంటి నుండి జెరాక్స్ నిమిత్తం వెళ్తుండగా మార్గం మధ్యలో పోయినది. దొరికిన వారు క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

90006 23790

చెక్ పోయినది

వెలిచెర్ల దేవిడ్‌రాజు, తండ్రి **వెలిచెర్ల రఘురామయ్య,** కోవూరుపల్లి గ్రామం, బోగోలు మండలం, SPSR నెల్లూరు జిల్లా. అను నాకు చెందిన Axis బ్యాంకు చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు, నెల్లూరు నగరం నందు గల Axis బ్యాంక్ అకౌంట్ నెంబరు 922010054161409 కలిగిన అకౌంట్‌కు సంబంధించిన చెక్‌బుక్ నెంబరు 033477 గల చెక్ నందు సంతకం చేసియున్న చెక్‌ను కోవూరు గ్రామం, కోవూరు మండలం చర్చిరోడ్డు ప్రాంతం నందు గల ఇంటి నుండి జెరాక్స్ నిమిత్తం వెళ్తుండగా మార్గం మధ్యలో పోయినది. దొరికిన వారు క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

97052 03933

సామూహిక అక్షరాభ్యాసం

తోటపల్లిగూడూరు, సైదాపురం, ముత్తుకూరు, న్యూస్‌టుడే: వసంత పంచమి సందర్భంగా తోటపల్లిగూడూరు మండలంలోని వరిగొండ జ్వాలాముఖి ఆలయంలో సరస్వతీ దేవీ ఆలయం వద్ద భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల సమక్షంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ కమిటీ ఛైర్‌పర్సన్ కోడూరు రాజేశ్వరి, అధికారులు పాల్గొన్నారు. ముత్తుకూరులో పలు కార్యక్రమాలు నిర్వహించారు.

● వసంత పంచమి సందర్భంగా సైదాపురం సమీపంలోని సిద్ధలకొండ వద్ద, సైదాపురంలోని బాలత్రిపుర సుందరీదేవి ఆలయం, ఊటుకూరు ఉన్నత పాఠశాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్ధలకొండ వద్ద చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సైదాపురంలోని బాలత్రిపుర సుందరీదేవి ఆలయంలో అమ్మవారికి 108 లీటర్ల పాలతో అభిషేకాన్ని నిర్వహించారు. ఊటుకూరు ఉన్నత పాఠశాలలో సరస్వతీదేవికి విద్యార్థులు పూజలు చేశారు.

పాడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

గత వైకాపా ప్రభుత్వంలో పశు వైద్యశాలల్లో మందులు కొరత అధికంగా ఉండేది.. పాడి రైతులకు కనీస వసతులు కల్పించిన దాఖలాలు లేవు. కనీసం పశు వైద్యశాలలో సరైన వసతులు లేక ఎంతో మంది పశుపోషకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పాడి రైతుల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు వెన్నుదన్నుగా ఉండేలా చర్యలు తీసుకుంటుంది. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామాలకు వెళ్లి చికిత్సలు, మందులు, వ్యాధి నివారణ టీకాలు, పశు గ్రాసాలు గురించి వివరిస్తున్నారు. నెలాఖరు వరకు ఒక మండలంలో రెండు, మూడు బృందాలుగా ఏర్పాటు చేసి సేవలందిస్తున్నారు. ● కూటమి ప్రభుత్వంలో 35 రకాల మందులు ప్రతి ఆసుపత్రికి చేర్చారు. పాడి పశువులన్నింటికి బీమా తిరిగి ప్రారంభించారు. గూడూరు, చిల్లకూరు, కోట మండలాల పరిధిలో సుమారు 3 వేల నుంచి 4 వేల మంది వరకు పాడి రైతులకు ప్రయోజనం చేకూరుతుంది. ● గూడూరు ప్రాంతీయ పశువైద్యశాల ఏడీ సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రెండు వారాలు గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య చికిత్సలందించేలా చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

వ్యాధి నివారణ టీకాలు వేస్తున్న పశు వైద్యులు సురేష్

గూడూరు, చిల్లకూరు, కోట మండలాల పరిధిలో వివరాలు

మండలాలు	గేదెలు	ఆవులు	మేకలు	గొర్రెలు
గూడూరు	12584	2418	7208	26527
చిల్లకూరు	11388	3786	4143	26530
కోట	10976	1845	3656	24580

వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి చర్యలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: వీధి వ్యాపారులు ఆర్థికాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గూడూరులోని మెప్మా కార్యాలయంలో శుక్రవారం పీఎం స్వనిధి ద్వారా మంజూరైన రుణాల చెక్కులను అందజేశారు. పట్టణ పరిధిలోని 568 మంది వీధి వ్యాపారులకు మంజూరైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం చందన, సీవోలు విష్ణు, కృష్ణయ్య, శ్రీనివాసులు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామర్థ్యాలపై ఆరా

చిల్లకూరు, న్యూస్‌టుడే : ప్రాథమిక స్థాయిలో విద్యా సామర్థ్యాలపై డీఎంవో హరిబాబు ఆరా తీశారు. శుక్రవారం చిల్లకూరులోని ప్రధాన ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. బోధన పద్ధతులు, మధ్యాహ్న భోజన నాణ్యత, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కల్పించిన మౌలిక వసతులు తదితరాలపై వివరాలను సేకరించారు. ఆయన వెంట ఎంఈవోలు సనత్‌కుమార్, ఎండీ రవూఫ్ ఉన్నారు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE, GUDUR

E.P. No. 29 /2024

O.S. No. 101/ 2021

Lakku Ramachandra Reddy .. D.Hr.

Vs.

Kandanuru Suresh .. J.Dr.

వేలం ప్రకటన

పై నెంబరు కేసులోని డిక్రీ హోల్డరు డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు జె.డి.ఆర్. తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తేదీ: 10.3.2026**న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల పైన తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore Dt. Gudur District Registration- Gudur Sub- Registration, Gudur Mandal - Gudur Municipality - West Gudur - S.No. 523/3, Ward No. 2- Narasingarao peta - Door No. 190, Assessment No. 1281, 32 ankanams of site and terraced house therein situated within the following boundaries.

East: House of Nelaballi Subba Reddy, **West:** Compound wall of pasupuleti Audilakshmamma, **South:** Municipal Road, **North:** Municipal Conservancy Lane.

D.Hr. Value : Rs. 18,00,000/-
Ameen Value: Rs. 1,10,00,000/-

S.Gangi Reddy, M.A., B.L.,
Advocate for D.Hr. Gudur. Cell No. 94406 58156

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

అనుమతుల మేరకు నిర్మాణాలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ పట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశించిన అనుమతుల మేరకు నిర్మాణాలు జరిగేలా భవనాలకు తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ కొలతలు ఉండేలా పర్యవేక్షించాలని కమిషనర్ వైవో నందన్, నెల్లూరు జిల్లా ఫైర్ సర్వీసెస్ అధికారి వాకా శ్రీనివాసులురెడ్డి తెలిపారు. శుక్రవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో పట్టణ ప్రణాళిక విభాగంతో సమావేశం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు, విపత్తుల నిర్వహణ అంశంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ అందించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఓపెన్ ఫోరంలో కమిషనర్ నందన్ పాల్గొని 19 అర్జీలను స్వీకరించారు. వాటిలో ఏడు సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించారు. సిటీప్లానర్ రఘునాథరావు, ఏసీపీలు, టీపీవోలు, టీపీబీవోలు తదితరులు పాల్గొన్నారు.

జంతు సంక్షేమం అందరి బాధ్యత

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: జంతు సంక్షేమం మనందరి బాధ్యత అని పశుసంవర్ధకశాఖ జేడీ రమేష్ నాయక్ తెలిపారు. జంతు సంక్షేమ పక్షోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహచర ప్రాణికోటి సంక్షేమానికి వీలైనంత వరకు కృషి చేయాలని, జంతు హింసకు పాల్పడరాదని తెలిపారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ ఉపసంచాలకులు సోమయ్య, ఏడీలు యశోద, మాలకొండయ్య, రామచంద్రరావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జంతు సంక్షేమ పక్షోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో కరపత్రం అందజేస్తున్న జేడీ రమేష్‌నాయక్

ఓటు హక్కు వినియోగించుకోవాలి..

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వాస్పత్రిలో ఉద్యోగులతో ఓటు హక్కు వినియోగించుకుంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. **నెల్లూరు(జడ్పీ):** జడ్పీలో జరిగిన కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొన్నారు. ఉద్యోగులతో జడ్పీ సీఈవో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. **నెల్లూరు(పొదలకూరు రోడ్డు):** నగరపాలకసంస్థ కార్యాలయ ప్రాంగణంలో ఓటరు అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, కమిషనర్ వైవో నందన్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు ఆనంద్, కోఆప్షన్ సభ్యులు చాట్ల నరసింహారావు, నాయకులు ఇంతియాజ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్

జడ్పీలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈవో తదితరులు

అధిక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్‌పై ఆగ్రహం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. పొదలకూరురోడ్డులో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు పరిశీలించారు. అదేమార్గంలో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ఓవర్ లోడుతో ఉండటాన్ని గమనించి వాహనాన్ని ఆపి డ్రైవర్‌ను మందలించారు. కార్యక్రమంలో టీపీవో సతీష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

స్వచ్ఛత.. శుభ్రత

ర్యాంకు సాధనకు కసరత్తు ప్రారంభం

స్వచ్ఛభారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది స్వచ్ఛ ర్యాంకులను ప్రకటించనుంది. అందులో భాగంగా ఎంపిక చేసిన నగరాల్లో కేంద్రం సర్వే నిర్వహించనుంది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంకు సాధించేందుకు నగరపాలకసంస్థ అధికారులు ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించారు. నగరాన్ని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టారు. ప్రధానంగా రహదారులను నిత్యం శుభ్రంగా ఉంచడంతో పాటు మురుగు కాలువల్లో వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ ఏడాది మెరుగైన ర్యాంకు పొందేందుకు ప్రయత్నిస్తున్నారు.

ఆహ్లాదకరంగా ఉద్యానవనం

కాలువలపై స్లాబులు

నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలో 54 డివిజన్లు ఉండగా.. దాదాపు 10 లక్షల మంది జనాభా నివాసం ఉంటున్నారు. నిత్యం 320 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. అందులో 20 టన్నుల వ్యర్థాలు నేరుగా పంట కాలువల్లోకి చేరుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని పంట కాలువల నిర్మాణాలను ప్రారంభించారు. కాలువలు నిర్మించి పైన స్లాబ్ వేసేలా ప్రణాళికలు రచించారు. నగరంలో వ్యర్థాలను తొలగించేందుకు 1500 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు.

ప్రజలు సహకరించాలి

వైవో నందన్, కమిషనర్

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఈ ఏడాది ఉత్తమ ర్యాంకు సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలు సహకరించి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఇంటింటి చెత్త సేకరణకు వచ్చే కార్మికులకు అందించాలి.

ఆధునిక యంత్రాల వినియోగం

నగరవ్యాప్తంగా రహదారులు, ప్రైవేటు నలు ఉండటంతో 26 స్వీపింగ్ యంత్రాలను పని చేస్తున్నాయి. స్వర్ణాల చెరువులో గుర్రపు డెక్కను తొలగించేందుకు టక్సర్ యంత్రాన్ని ఉపయోగిస్తున్నారు. నగరంలో నిత్యం ఊడ్చిన చెత్తను సేకరించి తరలించేందుకు 123 ట్రాక్టర్లు, 40 ఆటోలు వినియోగిస్తున్నారు. పెద్ద కాంపాక్టర్లు, చిన్న కాంపాక్టర్లతో పాటు 24/7 విధానంలో పారిశుద్ధ్య పనులు చేస్తున్నారు. పచ్చదనం పెంపొందించేందుకు డివిజన్‌కు రెండు వేల చొప్పున మొక్కలను పెంచుతున్నారు. పార్కులను ఆధునికీకరించారు.

మూలాపేట శివాలయంలో సామూహిక అక్షరాభ్యాసం

ఆలయాల్లో అక్షరాభ్యాసం

నెల్లూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: వసంత పంచమి సందర్భంగా చదువుల తల్లి సరస్వతికి శుక్రవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. మూలస్థానేశ్వరస్వామి దేవాలయంలో సరస్వతీమాతకు వేదపండితులు విశేషపూజలు, ప్రత్యేక హోమాలు చేశారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేపట్టారు. అమ్మవారికి స్వర్ణకవచాన్ని అలంకరించారు. స్టోన్‌హౌస్‌పేటలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో కూడా పూజలు చేశారు. దర్గామిట్టలోని రాజరాజేశ్వరి అమ్మవారి ఆయంలో అక్షరాభ్యాస కార్యక్రమాలతోపాటు విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు, పలకలు అందజేశారు. లక్ష్మీపురం వీవర్స్‌కాలనీలోని శ్రీ పట్టాభిరామస్వామి ఆలయంలో చిన్నారులకు బ్రహ్మశ్రీ ఆలూరి శిరోమణిశర్మ దంపతులు ఉచితంగా అక్షరాభ్యాసం చేశారు.

వైఎస్సార్ నగర్‌లో కార్డన్ సెర్చ్

వైఎస్సార్ నగర్‌లో శుక్రవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నగర డీఎస్పీ దీక్ష, సీఐలు, ఎస్సైలు, స్పెషల్ పార్టీలతో కలిసి ఇంటింటినీ తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 39 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇన్‌స్పెక్టర్లు ఎ.శ్రీనివాసరావు, సాంబశివరావు, ఎస్సైలు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (వేదాయపాలెం)

ఆర్టీసీ కార్మికుల రక్తదానం

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా నెల్లూరు ఆర్టీసీ డిస్పెన్సరీలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. దాదాపు 145 మంది కార్మికులు రక్తదానం చేశారు. జిల్లా ప్రజా రవాణా అధికారి షమీమ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించారు. ఆర్టీసీ అధికారులు శ్రీనివాసరెడ్డి, రమేష్, వెంకటేశ్వర్లు, కరిముల్లా పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(ఆర్టీసీ)

పొంచి ఉన్న ప్రమాదం

నగరంలోని దర్గామిట్ట ఎంజీబీ మాల్ ఎదురుగా రామ్‌నగర్‌కు వెళ్లే చోట గ్రాండ్ ట్రంకు రోడ్డుపై గుంతపడింది. ప్రధాన మార్గం కావడంతో పెద్దఎత్తున వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వాహనదారులు ఏమాత్రం ఆదమరిచినా ప్రమాదం జరిగే అవకాశంఉంది. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట)

చిరునామా ఎక్కడ?

బాలాజీనగర్‌లో ఉన్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని స్టోన్‌హౌస్‌పేట రేబాలవీధిలోని పాత చిన్నపిల్లల ఆసుపత్రి వైద్య సిబ్బంది క్వార్టర్స్ ప్రాంగణంలోకి మార్చారు. పూర్తిస్థాయిలో కార్యాలయం తెలిపే బోర్డు ఏర్పాటు చేయలేదు. కార్యాలయంలోకి వెళ్లే దారిలో ఓ పక్కన విద్యుత్తు స్తంభాలకు కిందివైపున బోర్డు కట్టగా.. వంగిపోయి ఉంది. కార్యాలయానికి వచ్చే వారు బోర్డు కనబడక తికమక పడుతున్నారు.

–న్యూస్‌టుడే, నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట)

తొలగని రాళ్లు.. రాకపోకలకు ఇక్కట్లు



వేదాయపాలెం పుట్ట వద్ద ఇటీవల పైపులైన్ దెబ్బతిని మంచినీరు వృథాగా పోయింది. నగర పాలక అధికారులు స్పందించి గుంత తీసి పైపులైన్‌కు మరమ్మతులు చేశారు. గుంత తీయగా మిగిలిన రాళ్లను అక్కడే ఉంచారు. రెండు రోడ్ల కూడలి కావడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ముఖ్యంగా పుట్టవద్దకు వచ్చే భక్తులు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి రాళ్లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరు రోడ్డు)

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

ప్రజలకు అందుబాటులో ఉంటాం

నెల్లూరు(నగరపాలకసంస్థ): నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి రోజూ ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటామని తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరులోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్‌ను నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కార్యాలయం ఇన్‌ఛార్జి దాట్ల చక్రవర్ధన్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జులు జలదంకి సుధాకర్, మన్నెం పెంచలనాయుడు, సాబీర్‌ఖాన్, కనపర్తి గంగాధర్ పాల్గొన్నారు.

పచ్చని చెట్టుకు చేటే

విద్యుత్తు తీగల కింద మొక్కల పెంపకం

పాలకుల ముందుచూపు కరవై లక్షల రూపాయల ప్రజాధనం వృథా కానుంది. పచ్చదనం పరిరక్షణకు పెంచే మొక్కలను విద్యుత్తు తీగల కింద నాటుతుండటంతో భవిష్యత్తులో వేటు పడే అవకాశం ఉంది. దానివల్ల ప్రభుత్వ ఆశయం నీరుగారే అవకాశం ఉంది. –న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

నెల్లూరు నగరంలోని ప్రతి డివిజన్‌లో రెండు వేల మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే నాలుగు డివిజన్లలో ప్రారంభమైంది. రహదారుల వెంట సిమెంట్ రోడ్డుకు గుండ్రంగా రంధ్రాలు చేస్తున్నారు. ఎర్ర మట్టి ఎరువు నింపి మొక్కలను నాటుతున్నారు. ఇప్పటికే వందల సంఖ్యలో గుంతలు తవ్వి నాటారు. ఒక్కో మొక్కను నాటాలంటే వందలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు.

విద్యుత్తు తీగల కింద నాటేందుకు సిద్ధంగా ఉన్న మొక్కలు

ఇక్కడే సమస్య: బాలాజీనగర్ ప్రాంతంలో పెద్దఎత్తున మొక్కలు నాటుతున్నారు. వీటిని చాలావరకు విద్యుత్తు తీగల కింద ఏర్పాటు చేస్తుండటంతో అవి పెరిగి పెద్దవైతే ప్రమాదకరంగా మారనున్నాయి. తీగలను తాకితే విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగడం.. షాక్ కొట్టే ప్రమాదం ఉంది. తీగలకు దూరంగా నాటాలని నిబంధనలు చెబుతున్నాయి. వర్షాకాలం, నెలలో ప్రతి రెండో శనివారం తీగలను తాకే చెట్లు, కొమ్మలను ప్రత్యేక కార్యక్రమం కింద విద్యుత్తు శాఖ అధికారులు నరికి వేస్తున్నారు. ప్రస్తుతం నాటుతున్న మొక్కల పరిస్థితి ఇలాగే ఉండబోతోంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సమీక్షించి పచ్చదనం పెంపొందించేలా కరెంటు తీగలకు దూరంగా మొక్కలను నాటేందుకు చర్యలు చేపట్టాలని నగర వాసులు కోరుతున్నారు.

పోరాట యోధుడు నేతాజీ

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని జనసైనికులు కొనియాడారు. ఆయన జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నెల్లూరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు నూనె మల్లికార్జునయాదవ్, గనుకుల కిషోర్ తదితరులు పాల్గొన్నారు. **నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట):** నగరంలోని రెడ్‌క్రాస్ ఎమ్మెస్సార్ స్పాస్టిక్స్ సెంటర్‌లో నేతాజీ జయంతిని నిర్వహించారు. చంద్రబోస్ చిత్రపటానికి స్పాస్టిక్ సెంటర్ కోఆర్డినేటర్ దాసరి రాజేంద్రప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. **నెల్లూరు(విద్య):** సుబేదారుపేటలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి 10 ఆంధ్రా నేవల్ యూనిట్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్‌సీసీ అధికారి నరేంద్రబాబు, ఉపాధ్యాయులు మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని రామ్మూర్తినగర్ సబ్‌స్టేషన్ పరిధిలో చెట్లకొమ్మల తొలగింపులో భాగంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు బాలాజీనగర్, అన్నపూర్ణ అపార్ట్‌మెంట్, నారావారి సెంటర్, ఆదిత్యనగర్, వాసవీనగర్, రాంజీనగర్, స్వామిదాస్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదు. హరనాథపురం సబ్‌స్టేషన్ ప్రాంతంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హరనాథపురం, పినాకిని అవెన్యూ, ఆకుతోట, సర్వేపల్లి కాలువకట్ట, చిల్డ్రన్స్ పార్క్, అయోధ్యనగర్, మధురానగర్, అపోలో ఆసుపత్రి పరిధిలో విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని ఈఈ ఎం.శ్రీధర్ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

గవర్నర్ తేనీటి విందుకు మురళీమోహన్

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో గవర్నర్ ఇచ్చే తేనీటి విందుకు పినాకిని యూత్ వెల్‌ఫేర్ అధ్యక్షుడు, యువకవి మురళీమోహన్‌కు ఆహ్వానం అందింది. యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో గత 19 సంవత్సరాలుగా మురళీమోహన్ యువతకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు నిర్వహించారు.

పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఫాగింగ్, స్ప్రేయింగ్, ఆయిల్ బాల్స్ వంటి నివారణ పద్ధతులను ఉపయోగించాలని నగరపాలకసంస్థ వార్డు సచివాలయాల అదనపు కమిషనర్ కె.హిమబిందు సూచించారు. శుక్రవారం నగరంలోని రామచంద్రాపురం, ఉస్మాన్‌సాహెబ్‌పేట, సరస్వతీనగర్ ప్రాంతాల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సేవలు, పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు ఫ్యామిలీ బెనిఫిట్‌కార్డును అందించేందుకు తలపెట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

PASSPORT LOST

I, NANDAVARAM KRISHNAVENI W/o NANDAVARAM VENKATARATHNAM (Late) Residing at 4-2-58 Ramachandrapuram, Nawabpeta, Stonehousepeta Post, SPSR Nellore (Dt) AP. I have Lost my Passport bearing No.B0654505 on 11-12-2025 while I was shifting my house from Podalakur Road Nellore to Nawabpeta, Nellore, If any one found Please inform at the above address.

Contact: 89192 45842

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: నెల్లూరు నగరంలోని బారా షహీద్ దర్గా ఆవరణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. గుంపులుగా తిరుగుతున్నాయి. దర్గాకు వచ్చే భక్తులు, ప్రజలు భయాందోళన చెందుతున్నారు. – షాహుల్, స్థానికుడు

సమాధానం: కుక్కలను పట్టించేందుకు వెంటనే చర్యలు చేపడతాం. – **డాక్టర్ మదన్ మోహన్, వెటర్నరీ అధికారి**

? నగరంలోని జడ్పీ కాలనీలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. - **సరస్వతి, స్థానికురాలు**

? సప్తగిరి కాలనీ చర్చిరోడ్డులో కాలువలు పూడిపోయి మురుగు ముందుకు కదలడం లేదు. పూడికలు తీయించాలి. -**రాజ, స్థానికుడు**

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం.

– **డాక్టర్ కనకాద్రి, ఆరోగ్యాధికారి**

–న్యూస్‌టుడే(పొదలకూరు రోడ్డు, స్టోన్‌హౌస్ పేట)

లోకేశ్‌తో విద్యాశాఖలో కొత్త సంస్కరణలు

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నారా లోకేశ్ విద్యామంత్రిగా కొత్త సంస్కరణలను తీసుకొస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరులోని ఆయన కార్యాలయంలో నారా లోకేశ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కర్తం ప్రతాప్‌రెడ్డి, కరిముల్లా, దామవరపు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కేకు కోసిన వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి

నెల్లూరు(నగరపాలకసంస్థ): మంత్రి లోకేశ్ జన్మదినం సందర్భంగా నెల్లూరులోని బారా షహీద్ దర్గాలో నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్‌ఖాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, జెన్ని రమణయ్య, భానుశ్రీ, సమీహుస్సేనీ, దాట్ల చక్రవర్ధన్‌రెడ్డి, జలదంకి సుధాకర్, షంషుద్దీన్ పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలోని మెటర్నిటీ విభాగంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఎం.శ్రీనివాసులు, సురేష్ పాల్గొన్నారు. 19వ డివిజన్ ముత్యాలపాలెంలోని ప్రాథమిక పాఠశాలలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ అందించారు. 23వ డివిజన్ పడారుపల్లి అర్బన్ హెల్త్ సెంటరులో రోగులకు పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు.

నెల్లూరు(పొదలకూరు రోడ్డు): జేమ్స్‌గార్డెన్‌లోని కార్యాలయంలో మంత్రి నారాయణ ఆదేశాల మేరకు ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి ప్రజలకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. డిప్యూటీ మేయర్ తహసీన్, నాయకులు కర్తం ప్రతాప్‌రెడ్డి, అస్మా మైనుద్దీన్, రామకృష్ణ, గోగుల నాగరాజు, ముజీర్, వందవాసి రంగా, జమీర్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు ఆర్థిక భద్రత

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీధి వ్యాపారులకు ఆర్థిక భద్రతను కలిగించే దిశగా పీఎం స్వనిధి పథకాన్ని రూపొందించారని నగర ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, కమిషనర్ వైవో నందన్ తెలిపారు. పథకంలో భాగంగా శుక్రవారం నగరపాలకసంస్థ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులు, రుణాల అందజేత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా రుణాలు అందించి వ్యాపారాలు విస్తరించేలా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ లీలారాణి, తెదేపా నాయకులు తాళ్లపాక అనూరాధ, బ్యాంకర్లు, సీఎంఎంలు, సీవోలు, ఆర్పీలు, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

పార్వీ సినిమాస్ (ఎం.I) షెడ్యూల్ : స్క్రీన్ 1..నారి నారి నడుమ మురారి, అనగనగా ఒక రాజు(తెలుగు) స్క్రీన్ 2.. మన శంకర వరప్రసాద్ (తెలుగు) స్క్రీన్ 3.నారి నారి నడుమ మురారి, అనగనగా ఒక రాజు (తెలుగు) **పార్వీ సినిమాస్ (స్పైస్)** స్క్రీన్..1. నారి నారి నడుమ మురారి, అనగనగా ఒక రాజు (తెలుగు) స్క్రీన్ 2. నారి నారి నడుమ మురారి, అనగనగా ఒక రాజు, (తెలుగు) బార్డర్ (హిందీ) స్క్రీన్ 3. రాజాసాబ్ (తెలుగు), మెర్సీ 3డి, ప్రైమేట్ (ఇంగ్లిష్) స్క్రీన్.4.. మన శంకర వరప్రసాద్ (తెలుగు) స్క్రీన్.5.. మన శంకర వరప్రసాద్ (తెలుగు) **రైన్ సినిమా షెడ్యూల్ :** స్క్రీన్..1. నారి నారి నడుమ మురారి, (తెలుగు) మెర్సీ 3డి (ఇంగ్లిష్), బార్డర్ (హిందీ) స్క్రీన్ 2. అనగనగా ఒక రాజు, నారి నారి నడుమ మురారి (తెలుగు) స్క్రీన్ 3. మనశంకర వరప్రసాద్ (తెలుగు) స్క్రీన్.4.. రాజాసాబ్ , (తెలుగు) ప్రైమేట్ (ఇంగ్లిష్), భర్త మహాశయులకు విజ్ఞప్తి

తెరపై ఈనాడు

న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

చిరు వ్యాపారానికి.. క్రెడిట్ కార్డు

కూటమి ప్రభుత్వం శ్రీకారం

ఉద్యోగులు, పన్ను చెల్లింపుదారులకే పరిమితమైన క్రెడిట్ కార్డులు.. వీధి వ్యాపారులకు కూడా అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వ్యాపారాభివృద్ధి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వమే రూ.30వేల వరకు రుణ పరిమితి కలిగిన క్రెడిట్‌కార్డులను సమకూర్చుతోంది. శుక్రవారం నగర ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, కమిషనర్ వైవో నందన్, మెప్మా పీడీ లీలారాణి పంపిణీ చేశారు.

పీఎం స్వనిధి 1.0లో..

వీధి వ్యాపారుల ఆర్థిక సాధికారత కోసం.. వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి పథకం (పీఎం స్వనిధి), ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) సంయుక్తంగా పలు ప్రయోజనాలు కల్పిస్తున్నాయి. ఎలాంటి పూచీకత్తు లేకుండా మొదటి విడతలో రూ.10వేల రుణం, సక్రమంగా చెల్లిస్తే రెండో విడతలో రూ.20వేలు, మూడో విడతలో రూ.50వేల వరకు రుణం అందిస్తారు. సకాలంలో చెల్లించిన చిరు వ్యాపారులకు ఏడు శాతం వడ్డీ ఉంటుంది. డిజిటల్ లావాదేవీలు చేసిన వారికి నెలకు రూ.120 క్యాష్‌బ్యాక్ లభిస్తుంది.



క్రెడిట్ కార్డును అందిస్తున్న మేయర్, కమిషనర్

2.0లో ఇలా..

మొదటి విడతలో రూ.15వేలు, రెండో విడతలో రూ.25వేలు, మూడో విడతలో రూ.50వేల రుణం పొందొచ్చు. సక్రమంగా చెల్లించిన వారికి 7 శాతం వడ్డీ రాయితీతో పాటు అదనంగా క్రెడిట్ కార్డు సదుపాయం కల్పిస్తున్నారు. కార్డును పొందిన చిరు వ్యాపారులకు తొలుత రూ.10వేల నుంచి రూ.30వేల వరకు రుణ పరిమితి ఉంటుంది. అయిదు సంవత్సరాలు చెల్లుబాటయ్యే కార్డు ద్వారా 20 నుంచి 50 రోజుల వడ్డీ లేని రాయితీ ఉంటుంది.

శునకాల పట్టివేత

నెల్లూరు(టౌన్): నగర వీధుల్లో సంచరించే పశువులు, శునకాల నియంత్రణలో భాగంగా శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు వెటర్నరీ అధికారి డాక్టర్ మదన్ మోహన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ బీవీనగర్, బ్యాంకు కాలనీ, వెంగళరావునగర్, వేదాయపాలెం, పొదలకూరు రోడ్డు ప్రాంతాల్లో వచ్చిన ఫిర్యాదుల మేరకు 15 వీధి శునకాలను పట్టుకుని స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలోని ఏబీసీ సెంటరుకు తరలించినట్లు తెలిపారు.

(c) eenadu

మహిళకు ఇంటి పట్టా అందజేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, హీరో శివబాలాజీ, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

ప్రతి పేదోడికీ ఇల్లు

■ మడకశిరలో 10వేల మందికి పట్టాల పంపిణీ

మడకశిర, న్యూస్‌టుడే : మడకశిర నియోజకవర్గంలో ఇల్లు లేని పేదోడు లేకుండా చేయడమే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం లోకేశ్ జన్మదిన వేడుకల్లో భాగంగా 10 వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, ఎంపీ బీకే పార్థసారథి, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, సినీ నటుడు శివబాలాజీ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. రాష్ట్రంలోనే అట్టడుగున ఉన్న మడకశిర నియోజకవర్గం నుంచి కర్ణాటక రాష్ట్రానికి వేల సంఖ్యలో వలసలు వెళ్లారని, వారందరికీ ఉపాధి కల్పించి వెనక్కి రప్పించడమే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఇందులో భాగంగానే 2 వేల మెగావాట్లతో సోలార్ ప్రాజెక్టు తీసుకొచ్చామని తద్వారా 20 వేల మందికి, డిఫెన్స్ పరిశ్రమతో 2 వేల మందికి, ఉపాధి కల్పిస్తామన్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారమే రెవెన్యూ డివిజన్, వక్క మార్కెట్ మంజూరు చేశారని అన్నారు. అమరాపురం చెరువుకు ఫిబ్రవరిలో కృష్ణా జలాలు అందించి సీఎం చేతుల మీదుగా జలహారతి నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, ఆర్డీవో ఆనంద్‌కుమార్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నిజమైన సంక్రాంతి జరుపుకొన్నట్లుంది: కలెక్టర్

కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 10వేల ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం చూస్తుంటే లబ్ధిదారులు నిజమైన సంక్రాంతి జరుపుకొంటున్నట్లు ఉందని జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. గత నెల రోజుల నుంచి రెవెన్యూ అధికారులు కష్టపడి ఇళ్ల పట్టాలను సిద్ధం చేశారని అన్నారు.

ఆధ్యాత్మికత, వేదాలకు పుట్టినిల్లు భారత్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పురాతన కాలం నుంచి ఆధ్యాత్మికత, వేదాలకు పుట్టినిల్లు భారత్ అని ఆచరణలో ప్రతి ఒక్కరూ పాటించాలని ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జేరత్నాకర్ పేర్కొన్నారు. శుక్రవారం సాయికుల్వంత్ మందిరంలో ప్రపంచ గ్లోబల్ రెండో సదస్సు ఘనంగా జరిగింది. సదస్సును జ్యోతి వెలిగించి రత్నాకర్ ప్రారంభించారు. యజుర్వేద మందిరం నుంచి సాయి పూర్వ విద్యార్థులు వేదాలు పఠిస్తూ మందిరంలోకి చేరుకున్నారు. ప్రశాంతినిలయం సత్సంగ్‌భవన్‌లో భారతీయ వేద మంత్ర వైభవాన్ని, సత్యసాయి వేద విద్యకు ఇచ్చిన ప్రాధాన్యతను వివరిస్తూ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. సాయిహీరా గ్లోబల్ కన్వెన్షన్ మందిరంలో వేదం ప్రాధాన్యతను చర్చిస్తూ చర్చాగోష్ఠి నిర్వహించారు. సాయంత్రం అనురాధ మహేష్ బృందం సంగీతగాన కచేరి నిర్వహించారు. రెండు రోజులపాటు సాయిసన్నిధిలో జరిగే వేదం భారతీయ విధానం సదస్సులో దేశ, విదేశాలకు చెందిన సాయి భక్తులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న రత్నాకర్

పేరూరు జలాశయం

పట్టాలెక్కనున్న జీడిపల్లి-పేరూరు

❖ ఆగస్టు నాటికి నీరందించేలా ప్రణాళికలు
❖ ఎన్నికల హామీని నిలబెట్టుకోనున్న కూటమి ప్రభుత్వం

ఈనాడు, అనంతపురం: రాప్తాడు, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో 75 వేల ఎకరాలకు సాగునీరందించే పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల (జీడిపల్లి-పేరూరు) పథకం మళ్లీ పట్టాలెక్కనుంది. వైకాపా ప్రభుత్వ హయాంలో పూర్తి నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టు పనులు ఆదివారం నుంచి మొదలుకానున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేరూరుకు కృష్ణా జలాలు తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత కృషి ఫలితాన్నిస్తోంది. 2019 తర్వాత ఆగిపోయిన పనుల్ని పూర్తిచేసేందుకు గుత్తేదారు సంస్థ ముందుకొచ్చింది. ఆగస్టు నాటికి పంపుహౌస్‌లతోపాటు కాలువ నిర్మాణం పూర్తి చేసి పేరూరుకు నీరందించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

గత ప్రభుత్వంలో గందరగోళం

వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీడిపల్లి-పేరూరు పథకాన్ని రీడిజైన్ పేరుతో గందరగోళం చేశారు. కొత్తగా దేవరకొండ, తోపుదుర్తి రిజర్వాయర్లకు శంకుస్థాపన చేశారు. గతంలో తెదేపా ప్రతిపాదించిన పుట్టకనుమను రద్దు చేశారు. అప్పటి స్థానిక ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి అసమర్థతతో పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కనీసం భూములిచ్చిన రైతులకు పరిహారం చెల్లించకుండా మోసం చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే పథకం పనులపై కసరత్తు మొదలుపెట్టింది. హంద్రీనీవాకు రూ. 3,800 కోట్లు కేటాయించడంతో పెండింగ్ ప్రాజెక్టులకు ఊపిరిపోసినట్లయింది. ఇప్పటికే రైతులకు రూ. 10 కోట్లు పరిహారం చెల్లించారు. మరో రూ. 8 కోట్లు త్వరలోనే చెల్లించనున్నారు. మిగిలిన మొత్తాన్ని దశలవారీగా చెల్లించేలా ప్రణాళికలు రూపొందించారు.

★ ప్రధాన కాలువ పొడవు 53 కిలోమీటర్లు కాగా.. గతంలోనే 50 శాతానికిపైగా పనులయ్యాయి. ప్రస్తుతం మిగిలిన కాలువను పూర్తి చేయడంతో పాటు లిఫ్టులు, వందకుపైగా కాంక్రీట్ పనుల్ని పూర్తి చేయనున్నారు. తర్వాత సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ పనులపైనా దృష్టి సారిస్తామని హంద్రీనీవా అధికారులు పేర్కొంటున్నారు.

కరవు ప్రాంతానికి చంద్రన్న వరం

★ 2018లో సీఎం చంద్రబాబు జీడిపల్లి-పేరూరు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. కర్ణాటక ప్రాజెక్టుల కారణంగా పేరూరులోకి నీరు చేరడం తగ్గిపోవడంతో హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు అందించాలని సంకల్పించారు.

★ రూ. 803 కోట్ల అంచనాతో మొదటి దశలో రూ. 565 కోట్లకు టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టారు.

★ పథకంలో భాగంగా సోమరవాండ్లపల్లి, పుట్టకనుమ రిజర్వాయర్లు నిర్మించాలని నిర్ణయించారు.

★ 37 కిలోమీటర్ల ప్రధాన కాలువ పనులు పూర్తి చేశారు.

★ 988 ఎకరాలకు భూసేకరణ చేసి 67 ఎకరాలకు రూ. 4.82 కోట్లు చెల్లించారు. సోమరవాండ్లపల్లి పనులు మొదలుపెట్టి పుట్టకనుమకు డీపీఆర్ సిద్ధం చేశారు.

యోగివేమన మండలంగా పేరు మార్పునకు తీర్మానం

గాండ్లపెంట: గాండ్లపెంట మండలానికి యోగివేమన పేరు పెట్టాలని శుక్రవారం అత్యవసర సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ సోమశేఖర్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తీర్మానం చేయగా సభ్యులు ఆమోదించారు. ఈనెల 19న కటారుపల్లిలో వేమన జయంత్యుత్సవాల్లో మంత్రులు, ఎమ్మెల్యే కందికుంట యోగివేమన మండలంగా ప్రకటించడానికి ప్రతిపాదనలు చేశారు. తీర్మానాన్ని కలెక్టర్‌కు పంపనున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు.

కందుల కొనుగోళ్లు వెంటనే ప్రారంభించండి

తాడిమర్రి, ముదిగుబ్బ: రైతులు పండించిన కందులను కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ జిల్లాలో కందుల కొనుగోలు కేంద్రాలను వ్యవసాయాధికారులు ప్రారంభించలేదు. దీనిపై శుక్రవారం 'కంది కొనుగోళ్లు లేవప్పా' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఆర్డీవో మహేశ్ తాడిమర్రికి చేరుకుని తహసీల్దార్ భాస్కర్‌రెడ్డి, వ్యవసాయాధికారులతో మాట్లాడి కందులను కొనుగోలు చేయాలని ఆదేశించారు. మల్లేపల్లిలో మార్క్‌ఫెడ్ డీఎం గీత వ్యవసాయాధికారి రవీంద్రతో కలిసి కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

నాడు-నేడు పనుల్లో అవినీతి..

తాఖీదులతోనే సరి.. చర్యలేవీ?

న్యామద్దల(చెన్నేకొత్తపల్లి), న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నాడు-నేడు పనుల్లో పెద్దఎత్తున అవినీతి జరిగిందని అధికారులు నిగ్గు తేల్చారు. పాఠశాలలో శౌచాలయాల నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో కాలకృత్యాలు తీర్చుకునేందుకు విద్యార్థులు సమీపంలోని చెరువులోకి వెళ్లి ఇబ్బందులు పడేవారు. ఇక విద్యార్థినుల అవస్థలు వర్ణనాతీతం. దీనిపై 2025 సెప్టెంబర్ 19న 'ఆ పాఠశాలలో నీరు తాగాలంటే వణుకే' శీర్షికన 'ఈనాడు'లో చిత్రకథనం ప్రచురితమైంది. కథనం, గ్రామస్థుల ఫిర్యాదు ఆధారంగా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. సమగ్ర శిక్షా అధికారులు అక్టోబర్ 7న పాఠశాలలో విచారణ చేశారు. క్షేత్రస్థాయిలో జరిగిన పనులు, వెచ్చించిన నిధులకు వ్యత్యాసమున్నట్లు గుర్తించారు. పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల సంతకాలు ఒక్కోచోట ఒక్కో విధంగా, కమిటీ తీర్మానాల కంటే ముందుగానే నిధులు డ్రా చేసినట్లు గుర్తించారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయినట్లు గుర్తించిన ఆర్జేడీ కార్యాలయ అధికారులు అప్పట్లో పని చేసిన ప్రధానోపాధ్యాయుడు రామచంద్రను సస్పెండ్ చేశారు. మరో ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ నాయక్‌కు తాఖీదులు జారీ చేశారు.

ఆనంద్‌నాయక్ 2023 జులై 5న విధుల్లో చేరారు. అప్పటి నుంచి విచారణ జరిగిన నాటికి రూ. 14,43,303 వెచ్చించి పనులు చేపట్టినట్లు విచారణలో తేల్చారు. ఎం. బుక్కులో 8,82,950 మాత్రమే నమోదు చేసినట్లు అధికారులు గుర్తించారు. రూ. 5,60,353 దుర్వినియోగానికి పాల్పడినట్లు ప్రాథమికంగా అంచనా వేసి నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు. సదరు ప్రధానోపాధ్యాయుడిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. ఈ విషయమై డీఈవో క్రిష్ణప్ప వివరణ కోరగా.. నాడు-నేడు కింద పాఠశాలలో చేపట్టిన పనులు, వెచ్చించిన నిధులకు వ్యత్యాసం ఉన్నట్లు సమగ్ర శిక్షా అధికారుల విచారణలో వెల్లడైంది. నివేదికను ఆర్జేడీ కార్యాలయ అధికారులకు అందజేశాం. వారి నుంచి వచ్చే ఆదేశాలను అమలు చేస్తామన్నారు.

గణతంత్ర దినోత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పోలీసు పరేడ్ మైదానంలో పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం పోలీసు పరేడ్ మైదానంలో ఏర్పాట్లను అధికారులతో కలిసి వారు పరిశీలించారు. వేడుకల్లో పాల్గొనే ప్రజలు, ప్రముఖులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కుర్చీలు, తాగునీటి వసతి కల్పించాలన్నారు. వివిధ శాఖల శకటాలు ప్రదర్శన, స్టాళ్ల ఏర్పాటులో సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమష్టిగా వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

చర్చిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్

శిక్షణ పొందుతున్న ఆర్ట్స్ కళాశాల విద్యార్థినులు

మైక్రోగ్రీన్స్.. అవకాశాల వేదిక

ఎస్కేయూ, న్యూస్‌టుడే: పెరట్లో ఆకుకూరలు పెంపకం, సూక్ష్మ వ్యవసాయ ఉత్పత్తుల పంటల సాగు యువతకు, మహిళలకు ఉపాధి మార్గాలుగా మారనున్న నేపథ్యంలో ఆ రంగంలో కాసింత నైపుణ్యం సాధిస్తే అవకాశం ఎప్పుడు దొరికినా అందిపుచ్చుకోవచ్చు.

శిక్షణ : పీఎం ఉషా పథకం కింద 70 మంది విద్యార్థులకు మైక్రోగ్రీన్స్ పేరుతో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు సూక్ష్మ ఆకుకూరల పెంపకం (మైక్రో గ్రీన్స్)పై ఉచిత శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.

ఒప్పందం: శిక్షణకు ఆర్ట్స్ కళాశాలవారు ఎరీన్ అగ్రో లిమిటెడ్‌తో..

పాల్గొన్నవారు: వైస్ ప్రిన్సిపల్ సహదేవుడు, ఎరీస్ అగ్రో సంస్థ జోనల్ మేనేజరు శ్రీనివాసులు నాయుడు, కార్యక్రమ నిర్వాహకులు జయలక్ష్మి, అరుణ, లక్ష్మీ, అధ్యాపకులు చంద్రకళ, వనజ, జంషీద బేగం పాల్గొన్నారు.

నేర్చుకున్న అంశాలు: ఆకుకూరల పెంపకం, సూక్ష్మ వ్యవసాయ ఉత్పత్తుల ఎంపిక, మట్టి మిశ్రమం, విత్తనాలు నాటడం వంటి వాటిపై విద్యార్థులకు శిక్షణ ఇప్పించాం. మైక్రోగ్రీన్స్ వల్ల మహిళా సాధికారత సాధించవచ్చు.

- ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ



(c) eenadu

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నేటి (శనివారం) ఉదయం ఆరు నుంచి 6.45 గంటల వరకు స్వామివారి దర్శనం ఉంటుంది. ఖాద్రీశునికి 7 గంటల నుంచి 9 గంటల మధ్య అభిషేక, స్వర్ణకవచ సేవలు. తర్వాత 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వ దర్శనం ఉంటుంది. భక్తుల రద్దీని బట్టి దర్శన సమయం పొడిగిస్తారు.

గుంతకల్లు పట్టణం: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం వేకువజామున 4.15 గంటల నుంచి పంచామృతాభిషేకం, 5.30 నుంచి 6 గంటల వరకు స్వామివారికి అలంకరణ, 6 గంటల నుంచి ఆర్జిత సేవలు, ఉచిత దర్శనం. 8.30 నుంచి నిత్యహోమం. 11.30 గంటలకు నివేదన. మధ్యాహ్నం ఒంటి గంటకు స్వామికి మహ మంగళహారతి, రాత్రి 7.00కు వెండిరథం ప్రాకారోత్సవం. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది.

పైన ప్రవాహం.. చివరన నైరాశ్యం!

◆ పీఏబీఆర్ కుడి కాలువకు నీటి సరఫరాపై తకరారు!

ఈఈ, డీఈలతో చర్చిస్తున్న ఎస్ఈ సుధాకర్‌రావు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్): రెండు జిల్లాల పరిధిలోని ఉరవకొండ, శింగనమల, రాప్తాడు, అనంత, ధర్మవరం ప్రాంతాల్లో విస్తరించిన పీఏబీఆర్ కుడి కాలువ నీటి ప్రవాహంపై తెరచాటుగా 'రాజకీయ' తకరారు నడుస్తోంది. ఈ కాలువకు నీరు విడుదల చేసి ఇప్పటికి సరిగ్గా 54 రోజులు గడుస్తున్నా ఆఖరుకు (112కి.మీ.) నీరు చేరడం గగనమైంది. పీఏబీఆర్ జలాశయం వద్ద 770 క్యూసెక్కుల మేర ప్రవాహం నమోదైనా. 98 కి.మీ. వరకే చేరాయి. ఇక్కడికి కనీసం 20 క్యూసెక్కులకు మించి ప్రవాహం కొనసాగలేదు. శుక్రవారం ఉదయం నాటికి బత్తలపల్లి సమీపాన 81కి.మీ. వద్ద 100 క్యూసెక్కుల వరకు ప్రవాహం నమోదైనట్లు తెలుస్తోంది. దాదాపు రెండు మాసాలు కావొస్తున్నా ప్రధాన కాలువ ఆఖరుకే నీరు చేరకపోవడంపై హెచ్చెల్సీ అధికారులు తలలు పట్టుకున్నారు. ఇంకా ధర్మవరం ఉప కాలువకు నీరు ఇవ్వాల్సి ఉంది. ప్రధాన కాలువకే దిక్కులేదు. ఉప కాలువపై నీలినీడలు కమ్ముకున్నాయి.

సామర్థ్యం 800.. పారేది 770 క్యూసెక్కులు

డిసెంబరు ఒకటో తేదీన ఈ కుడి కాలువకు నీరు విడుదల చేశారు. వారం వ్యవధిలోనే 4 కి.మీ. వద్ద కాలువ గట్టు తెగింది. దీంతో నీటి ప్రవాహ వేగానికి ఆటంకం ఏర్పడింది. శాశ్వత మరమ్మతు తర్వాత నీటి సామర్థ్యాన్ని పెంచారు. అయినా సరే.. కాలువలో నీటి ప్రవాహ వేగం నత్తనడక కొనసాగుతోంది. ఈ కుడి కాలువ ప్రవాహ సామర్థ్యం 800 క్యూసెక్కులు. ప్రస్తుతం 770 క్యూసెక్కులు ప్రవహిస్తున్నాయి. కాలువ నిండుగా నడుస్తోంది. ఇంతకు మించి ప్రవాహ సామర్థ్యాన్ని పెంచితే కాలువ ఉనికికే ప్రమాదం.

గండ్లు.. గస్తీ..

● గడిచిన 54 రోజుల్లో ఒక టీఎంసీకిపైగా నీరు ఇచ్చారు. అయినా సరే ఆఖరుకు నీరు చేరకపోవడంపై హెచ్చెల్సీ అధికారులు తంటాలు పడుతున్నారు. శుక్రవారం అత్యవసరంగా సమావేశం అయ్యారు. ఎస్ఈ సుధాకర్‌రావు సమక్షంలో ఉప ఎస్ఈ పెంచలయ్య, ఈఈలు వెంకటేశ్వర్లు, శశిరేఖ, డీఈలు విశ్వనాథ్‌రెడ్డి, సూర్యనారాయణ, ఏఈలు ఓబిరెడ్డి, కవిత, శ్రీనివాసులు సమావేశమై చర్చించారు. ధర్మవరం నియోజకవర్గ పరిధిలో అక్కడి ఆర్డీఓ సైతం కాలువపై తిరిగారు. గురువారం అనంత గ్రామీణ మండలం మన్నీల సమీపంలో కాలువకు గండి కొట్టారు. శుక్రవారం దాన్ని పూడ్చారు. ఈ కాలువ మధ్యల్లో రైతులు గండ్లు పెడుతున్నారు. ఆఖరుకు నీరు చేరడం కష్టమైంది. పూర్తి స్థాయిలో గస్తీ లేకపోతే నీటి ప్రవాహం, పంపిణీ వ్యవహారంలో 'రాజకీయ' వివాదం తలెత్తే ఆస్కారం ఉంది.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

విశ్వబ్రాహ్మణ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లి పందిరి', విశ్వబ్రాహ్మణ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, జనవరి 24న), రేపు (ఆదివారం, జనవరి 25న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099, 91547 72006** ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

మడకశిర ఇండోర్ స్టేడియానికి దీపిక పేరు

మడకశిర, న్యూస్‌టుడే : మడకశిర ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని క్రీడా వికాస కేంద్రానికి శుక్రవారం భారత అంధుల మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక పేరును నామకరణం చేశారు. ఇటీవల దీపిక సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆదేశాలు ఇచ్చినట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి బి.కిశోర్ తెలిపారు. ఇందులో భాగంగానే ఆమె పేరును రాయించినట్లు ఆయన పేర్కొన్నారు.

దీపిక పేరుతో క్రీడా వికాస కేంద్రం

కోటంకలో నేటి నుంచి ఉత్సవాలు

గార్లదిన్నె (గ్రామీణం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని కోటంక గ్రామ సమీపంలో కొండల మధ్య వెలసిన గుంటి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 24 నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈవో ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. ప్రతి శని, ఆదివారాలు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సు సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చేనెల 7న రాత్రి రథోత్సవం, 8న స్వామివారి కల్యాణం, తిరునాల జరగనుంది. 14న రాత్రి స్వామి గ్రామోత్సవం, 15న 108 శివలింగాలకు విశేష పూజలు నిర్వహించనున్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విడిది, నీటి వసతిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఈవో వివరించారు.

అలంకరణలో గుంటి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

బ్యాటింగ్‌లో తేలిపోయిన ఆంధ్ర ఆటగాళ్లు

అనంతపురం క్రీడలు: ఆంధ్ర, విదర్భ జట్ల మధ్య జరుగుతున్న రంజీమ్యాచ్ రసకందాయంలో పడింది. అందరూ ఊహించినట్లు గానే విదర్భ జట్టు పడిలేచిన కెరటంలా విజృంభించింది. మొదటి ఇన్నింగ్స్‌లో సవాల్‌గా విసిరిన 295 పరుగుల లక్ష్యాన్ని ఆంధ్ర అధిగమించలేక చతికిలబడింది. రెండోరోజు పిచ్ బౌలింగ్‌కు అనుకూలించడంతో ఏకంగా 13 వికెట్లు నేలకూలాయి. తొలిరోజుతో పోల్చితే రెండోరోజు వికెట్ల పతనం ప్రారంభమైంది. మూడోరోజు ఇలాగే కొనసాగితే మ్యాచ్ ఫలితం తేలుతుంది. విదర్భ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 295 పరుగులకు ఆలౌట్ కాగా.. ఆంధ్ర జట్టు 228 పరుగులకే కుప్పకూలడం విశేషం. జట్టులో అతిరథులంతా ఉన్నా.... జట్టును ఆధిక్యం దిశగా నడిపించడంలో విఫలమయ్యారు. ఆంధ్ర బౌలరు కేవీఎస్ రాజు ఐదు వికెట్లు కూల్చడం కొంత ఊరట. మరో బౌలరు కె.సాయితేజ మూడు వికెట్లు తీయడంతో విదర్భ జట్టు మూడు వందల పరుగుల మైలురాయి దాటలేకపోయింది. ఎం.అభిషేక్‌రెడ్డి (73), సౌరభ్‌కుమార్ (62) కె.నితీష్‌కుమార్‌రెడ్డి (35)లు రాణించినా జట్టుకు భారీస్కోరు అందించలేకపోయారు. విదర్భ బౌలర్లు నల్కండే, ఠాకరే, రెండేలు బౌలింగ్‌లో విజృంభించి ఆంధ్ర బ్యాటింగ్ లయపై దెబ్బకొట్టారు. ఈ మ్యాచ్ ఫలితం తేలేలా నడుస్తోంది. భారత క్రికెట్ జట్టు సెలెక్టర్ ప్రజ్ఞాన్ ఓజా, ఆర్డీటీ పీడీ మాంచోఫెర్రర్, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నూర్‌మహమ్మద్, సంయుక్త కార్యదర్శి ఎస్.సర్దార్, కౌన్సిలర్ అన్సర్‌ఖాన్‌లు మ్యాచ్‌లను పర్యవేక్షించారు. రంజీమ్యాచ్‌ను తిలకించడానికి పలువురు క్రికెటర్లు, అభిమానులు పెద్దఎత్తున హాజరయ్యారు.

భారత క్రికెట్ సెలెక్టర్ ప్రజ్ఞాన్ ఓజాతో మాంచో, మాజీ రంజీ క్రికెటర్లు

అభిషేక్‌రెడ్డి (73)

నాలుగు రోజులు బ్యాంకులకు సెలవు

హిందూపురం, న్యూస్‌టుడే: శనివారం(24) నాలుగో శనివారం, 25న ఆదివారం, 26న గణతంత్ర దినోత్సవం, 27న బ్యాంకు ఉద్యోగుల సమ్మె కారణంగా వరసగా నాలుగు రోజులు బ్యాంకులు పనిచేయవని అధికారులు తెలియజేశారు. ఈ విషయాన్ని బ్యాంకు ఖాతాదారులు గమనించాలని వారు విజ్ఞప్తి చేశారు.

పావురాల పందేలకు కళ్లెం!

పోలీసుల ముమ్మర తనిఖీలు

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం, రాయదుర్గం పట్టణం: శాంతికి ప్రతీకలైన పావురాలతో కొందరు జూదం ఆడుతూ జేబులు నింపుకొంటున్నారు. ఇలాంటి వాటికి కళ్లెం వేసేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా పెడుతున్నా.. వారి కళ్లుగప్పి అడపాదడపా జరుగుతూనే ఉన్నాయి. కళ్యాణదుర్గం- బెంగళూరు వెళ్లే బస్సుల్లో పందెం కోసం తీసుకెళ్తున్న పావురాలను ఇటీవల పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. పట్టణం, చుట్టుపక్కల వీటిపై జూదం ఆట పెచ్చు మీరుతుండడంతో పోలీసులు మరింత దృష్టి సారించాల్సి అవసరం ఉంది.

కళ్యాణదుర్గంలో నిత్యకృత్యం

కొందరు పావురాలు పెంచి వాటికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి జూదంకు సిద్ధం చేస్తున్నారు. వీటి పెంపకంలో ఎక్కడా తేడా లేకుండా చూసుకుంటారు. కిలోమీటర్ల దూరం నుంచి పందేలు పెట్టడం, కళ్యాణదుర్గం- అనంతపురం, పావగడ, చెళ్లికెర, బెంగళూరు తదితర దూర ప్రాంతాల నుంచి పావురాలు వచ్చేలా మార్గాలు చూపుతూ గంటల సమయ వ్యవధిని నిర్ణయిస్తుండటం గమనార్హం. ఉదయం బస్సుల్లో పావురాలను పెట్టెల్లో తీసుకెళ్లి అనుకున్న చోటి నుంచి వదిలేస్తే.. అవి కొన్ని గంటల్లో లక్ష్యానికి చేరుకుంటాయి. దీనిపై రూ.లక్షల్లో పందెం కాయడం రాయదుర్గం, కళ్యాణదుర్గం ప్రాంతాల్లో నిత్యకృత్యమైంది. కూలీలు, చిరు వ్యాపారుల నుంచి బడాబాబుల వరకు ఇదే వృత్తిగా చేసుకుని రోజువారిగా వీటిని నడిస్తున్నారనేది స్పష్టమవుతోంది. పావురాలను ఒకచోట గుంపుగా చేసి పందెం నిర్ణయించాక.. ఆయా మార్గాల్లో నిర్వాహకులు వాహనాలపై వెళ్లి లక్ష్యం వద్ద పావురాల కోసం ఎదురు చూస్తారు. పావురం వాటికి శిక్షణ ఇచ్చిన వారి వద్దకు చేరుకునేలా ఈలలు వేయడం, వాటికి ఇప్పటికే నేర్పిన శబ్దాలు చేయడం తదితరాలు చేస్తుంటారు.

దుర్గంలో పెంచుతున్న పావురాలు

కేసులతోపాటు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం

ఇప్పటికే పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహిస్తున్నాం. బెంగళూరు బస్సుల్లో పది పావురాల పెట్టెలు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశాం. ప్రత్యేక నిఘాతో వీటి పెంకందారులు, జూదం ఆడుతున్న వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నాం. తనిఖీలు ముమ్మరం చేస్తాం.

- హరినాథ్, పట్టణ సీఐ

రాయలసీమ కరవు, వలసలకు నిలయం

పెనుకొండ, న్యూస్‌టుడే: రాయలసీమ కరవు, వలసలకు నిలయంగా మారిందని ఆర్‌వీవీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శ్రీసత్యసాయి డిగ్రీ కళాశాలల్లో రాయలసీమ అస్తిత్వం, కరవు, వలసలు, అభివృద్ధి, సీమ విద్యార్థుల హక్కులను తెలియజేస్తూ రాయలసీమ విద్యావంతుల వేదిక 5వ మహాసభల సందర్భంగా తీసుకువచ్చిన మన రాయలసీమ, గవిగట్టు పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు చూపుతున్న ఆర్‌వీవీ అధ్యక్షుడు, ప్రిన్సిపల్ తదితరులు

జగన్ పాదయాత్రతో రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదు

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్

మడకశిర, న్యూస్‌టుడే : ప్రజలను కష్టాలపాలు చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్ ఏ మొహం పెట్టుకుని పాదయాత్ర చేస్తారని, దీని వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ అన్నారు. శుక్రవారం మడకశిరలో నిర్వహించిన ఇళ్ల పట్టాల కార్యక్రమంలో పాల్గొని అనంతరం విలేకరులతో ఎంపీ బీకే పార్థసారథితో కలిసి మాట్లాడారు. జగన్ చిన్నాన్నను గొడ్డలితో హత్య చేయించి హత్యా రాజకీయాలకు తెరలేపి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేశారని ఆరోపించారు. గతంలో తండ్రి శవాన్ని పక్కనబెట్టుకుని కుర్చీ కోసం ఆరాటపడ్డారని, అది దొరక్కపోవడంతో అప్పట్లో పాదయాత్ర చేశారని, నేడు ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభకు వెళ్లకుండా తిరిగి కుర్చీ కోసం పాకులాడుతూ పాదయాత్ర డ్రామా మొదలు పెట్టారని ఎద్దేవా చేశారు. జగన్ శేష జీవితాన్ని అతి త్వరలో శ్రీకృష్ణ జన్మస్థానంలో గడపడం ఖాయమన్నారు. పాదయాత్ర నిన్ను కాపాడలేదని నీ ఆత్మ విజయసాయిరెడ్డే చెబుతున్నారని ఇది గుర్తుంచుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో తన తాత రాజారెడ్డి, తండ్రి రాజశేఖర్‌రెడ్డి సొత్తులా రైతుల పాసుపుస్తకాలపై తన ఫొటోను ముద్రించుకుని ల్యాండ్ టైట్లింగ్ యాక్టు పేరుతో భూములను కబ్జా చేయాలని ప్రయత్నించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో రాజముద్రతో పాసుపుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేశ్‌లు ఎముకలు కొరికే చలిలో దావోస్‌లో పర్యటించి రాష్ట్రానికి మరో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకువస్తున్నారని అన్నారు.

ఇరవై మూడు మంది విద్యార్థులకు అస్వస్థత

కణేకల్లు, న్యూస్‌టుడే: 43ఉడేగోళం ప్రాథమిక పాఠశాలకు చెందిన 23 మంది విద్యార్థులు శుక్రవారం సాయంత్రం అస్వస్థతకు గురయ్యారు. మధ్యాహ్నం 116 మంది విద్యార్థులు భోజనం తిని ఆటల పోటీల్లో పాల్గొని సాయంత్రం ఇంటికి చేరుకున్నాక వాంతులు చేసుకున్నారు. తల్లిదండ్రులు ఆందోళనతో విద్యార్థులను కణేకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు షరీఫ్, అబ్దుల్ సలామ్ విద్యార్థులను పరీక్షించి ఆరోగ్యం నిలకడగా మారాక రాత్రి 11 గంటలకు ఇళ్లకు పంపించారు. ఎండలో ఎక్కువ సేపు ఆడుకోవడంతో డీహైడ్రేషన్ లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు తెలిపారు. హెచ్ఎం నారాయణస్వామి, ఎస్సై నాగ మధు, డీటీ విశ్వనాథ్, తెదేపా, వైకాపా నాయకులు విద్యార్థులను పరామర్శించారు.

వెనుతిరిగిన దేవాదాయ సహాయ కమిషనర్!

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ గవిమఠం దేవాదాయ సహాయ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకోవడానికి శుక్రవారం వచ్చిన ఆ శాఖ జిల్లా ఏసీ మల్లికార్జున ప్రసాద్ బాధ్యతలు తీసుకోకుండానే వెనుదిరిగారు. ఇక్కడ ఇన్‌ఛార్జి ఏసీగా ఉన్న దేవాదాయ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రాణి బాధ్యతలు ఇవ్వడానికి సమయం కోరడంతో కొత్తగా వచ్చిన అధికారి బాధ్యతలు తీసుకోకుండానే వెనుదిరిగి పోయారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

REAL ESTATE

HOUSE FOR SALE

New House for sale @ KVR Layout, HDP 30x50 సైజు, నార్త్ ఫేసింగ్, 40ft రోడ్, ఆర్కిటెక్ట్ డిజైన్, 3Yrs వారంటీ, టెర్రస్ గార్డెన్. ✆ 7674041416

PLOT FOR SALE

అనంతపురంటౌన్‌కి ఆనుకొని కార్బన్‌సిటీ పక్కన నల్లపురెడ్డి గార్డెన్స్‌లో 4.01 సెంట్ల ప్లాటు అమ్మకమునకు కలదు. పూర్తి వివరాలకు సం.ప్ర: 9014241439.

JOBS

ఎస్.ఆర్ డిఫెన్స్ అకాడమీ, బళ్లారి రోడ్, రాచానపల్లి, అనంతపురం రూరల్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. సెల్: 9780029999

Wanted: డిప్లొమా/B.Tech అర్హత కల్గిన అభ్యర్థులు I.T.I. కాలేజ్ కదిరిలో పనిచేయడానికి అర్హత మరియు ఆసక్తిగలవారు సంప్రదించగలరు. సెల్: 9440566143, 9440968212.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

HUMAN RESOURCES

Claisys Software. Location: Ananatapur. Job Title: IT Recruiter. Openings: 5. Work Timings: 6:30 PM to 03:30 AM. Interview date: 27/01/2026. Interested candidates can apply through whatsapp: 9392696943.

SECURITY GUARDS

కర్నూలులోని ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 12 గ॥ డ్యూటీ 15 వేలు జీతం+ESI, PF. అర్హత: 10th P/F, రూము వసతి కలదు. సంప్ర:81829 64173.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Eenadu Classifieds — 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

పట్టా అందుకుంటున్న విద్యార్థిని

బెస్ట్ ఇన్నోవేషన్ స్నాతకోత్సవం

గోరంట్ల: కమ్మలవాండ్లపల్లి సమీపంలో ఉన్న భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో మూడో స్నాతకోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ అశుతోష్‌శర్మ, ఐఏఎస్ విశ్రాంత అధికారి మహేంద్రజైన్, డాక్టర్ అంజుగుప్తా, డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ ఏబీపాటిల్, అనిల్ భాస్కరన్, మాల్తేష్ సోమశేఖరప్పలు అతిథులుగా హాజరయ్యారు. ఉన్నత విద్యావంతులుగా సమాజంలోకి అడుగు పెడుతున్న యువత మంచి ఆలోచనలతో భవిష్యత్తు బాటలు వేసుకోవాలని ఛైర్మన్ భరత్‌లాల్‌మీనా, ఛాన్సలర్ డాక్టర్ రూపావాసుదేవన్ కోరారు. ప్రతిభావంతులకు బంగారు, వెండి పతకాలను అందజేశారు.

25న జిల్లా తెదేపా కార్యవర్గం ప్రమాణం

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : జిల్లా తెదేపా నూతన కార్యవర్గం సభ్యులను పార్టీ అధిష్ఠానం నియమించింది. వారంతా కొలువుదీరనున్నారు. ఈనెల 25న అనంతపురం రాంనగర్‌లోని కమ్మభవన్‌లో ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని, జిల్లాలోని వివిధ విభాగాల కమిటీల సభ్యులు, డైరెక్టర్లు, ఛైర్మన్లు, తెదేపా శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు పిలుపునిచ్చారు. మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ, ఎమ్మెల్యే, ముఖ్య నాయకులంతా వస్తున్నారు. కార్యవర్గ సభ్యులంతా తప్పక హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బహిరంగ ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా, యాడికి మండలం, **గుడిపాడు** గ్రామంలో ఉన్న **సాగర్ సిమెంట్స్ లిమిటెడ్** యొక్క **1200 TPH** సామర్థ్యం గల కొత్త క్రషర్‌తో పాటు ఓవర్ ల్యాండ్ బెల్ట్ కన్వేయర్‌ను ఏర్పాటు చేయడానికి పర్యావరణ అనుమతిలో సవరణ కోసం భారత ప్రభుత్వం, న్యూఢిల్లీలోని పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ (MOEF) గుడిపాడు సున్నపురాయి గనులకు పర్యావరణ అనుమతి మంజూరు చేసినట్లు తెలియజేయడమైనది. ఈ పర్యావరణ అనుమతి మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల సంఖ్య **F. No. IA-J-11015/231/2012-IA.II (NCM),తేది:20-01-2026** ద్వారా జారీ చేయబడినది. ఈ అనుమతి ఉత్తర్వుల ప్రతిని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (APPCB) కార్యాలయంలో పరిశీలించవచ్చును. అలాగే పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ **http://parivesh.nic.in** లో కూడా చూడవచ్చును.

సాగర్ సిమెంట్స్ లిమిటెడ్, గుడిపాడు

ఆరోపణలు నిరూపించకపోతే ధర్నా చేస్తా

మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి జేసీ ప్రభాకర్‌రెడ్డి సవాల్

తాడిపత్రి, న్యూస్‌టుడే: పంచాయతీ నిధుల విషయంలో తమపై చేసిన ఆరోపణలను నిరూపించాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సవాల్ విసిరారు. వారం రోజుల్లో ఆరోపణలు నిరూపించకపోతే పెద్దారెడ్డి తండ్రి రామిరెడ్డి విగ్రహం ముందు, తర్వాత ఇంటి ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. పెద్దారెడ్డి ఆరోపణలు చేసిన ఆలూరు, వెలమకూరు, గంగదేవిపల్లి, ఇగుడూరు, భోగసముద్రం, దిగువపల్లి గ్రామాల్లో వైకాపా సర్పంచిలే ఉన్నారని.. వారి సంతకాలు లేకుండా నిధులు ఎలా డ్రా చేస్తారని ప్రశ్నించారు. పెద్దారెడ్డి జీవితమంతా ఆరోపణలు చేయడం, నిరూపించమంటే తప్పించుకుని తిరగడమేనని విమర్శించారు. తాడిపత్రిలో రెండు వారాలుగా తెదేపా, వైకాపా నాయకులు అవినీతి ఆరోపణలు చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం పెద్దారెడ్డి ఇంటి వద్దకు వెళ్లి ఐదేళ్లలో ఆయన చేసిన అభివృద్ధిపై చర్చిస్తామని తెదేపా కౌన్సిలర్లు పిలుపునివ్వడంతో ఉద్రిక్తత నెలకొంది. అల్లర్లు జరగకుండా ఏఎస్పీ రోహిత్‌కుమార్‌చౌదరి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి, తెదేపా కౌన్సిలర్లు, నాయకులతో కలిసి పెద్దారెడ్డి తండ్రి కేతిరెడ్డి రామిరెడ్డి విగ్రహం వద్దకు ర్యాలీగా బయలుదేరారు. పోలీసులు అడ్డుకోవడంతో కాసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం రామిరెడ్డి విగ్రహం వద్దకు చేరుకుని వినతిపత్రం అందించారు. పెద్దారెడ్డి కలెక్టర్‌కు అందించిన ఫిర్యాదుపై నిజనిర్ధారణ చేయాలని ఎంపీడీవో చలపతి, తహసీల్దార్ సోమశేఖర్‌కు వినతి పత్రం అందించారు. పెద్దారెడ్డి ఇంటివద్దకు తెదేపా నాయకులు వెళ్లి ఘర్షణ చేస్తారనే ఉద్దేశంతో సుమారు 550 మంది పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

మాదకద్రవ్యాల రహిత సమాజానికి కృషి చేద్దాం

పురంలో డ్రగ్స్ వద్దు బ్రో ర్యాలీ

హిందూపురం, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని జిల్లా ఎస్పీ సతీశ్‌కుమార్ పిలుపునిచ్చారు. యువత మేలుకో.. డ్రగ్స్ మానుకో, డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలో కళాశాల విద్యార్థులు, మెప్మా సిబ్బందితో ర్యాలీ చేశారు. అనంతరం కల్యాణమండపంలో మత్తుపదార్థాలకు బానిసైతే బతుకులు ఎలా ఛిద్రం అవుతాయనే విషయాలను లఘుచిత్రాలు, నాటికల ద్వారా అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత మత్తుకు బానిసై భవిష్యతును నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఇలాంటి వాటికి దూరంగా ఉండేలా అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రగ్స్ ఎవ్వరైనా వినియోగిస్తుంటే 1972 టోల్‌ఫ్రీ నంబరుకు సమాచారాన్ని ఇవ్వాలన్నారు. మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, కమిషనర్ మల్లికార్జున, డీఎస్పీ కేవీ మహేశ్, మానసిక వైద్యనిపుణులు జీవన, సీఐలు రాజగోపాలనాయుడు, అబ్దుల్ కరీం, ఆంజినేయులు, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో ఎస్పీ సతీశ్‌కుమార్, డీఎస్పీ, మున్సిపల్ కమిషనర్

వెంకటాపురంలో పరిటాల రవి వర్ధంతి ఏర్పాట్లు

రామగిరి, న్యూస్‌టుడే: మాజీ మంత్రి, దివంగత తెదేపా నాయకుడు పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి ఏర్పాట్లు వెంకటాపురంలో చేపట్టారు. రామగిరి మండలం వెంకటాపురంలో ఏర్పాట్లను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు పర్యవేక్షించారు. ప్రతి ఏటా రవి వర్ధంతి పురస్కరించుకొని పెద్ద ఎత్తున అభిమానులు, తెదేపా శ్రేణులు వెంకటాపురం తరలివస్తారు. శనివారం నిర్వహించే కార్యక్రమానికి అభిమానుల కోసం అన్నదానం చేసేందుకు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. బెంగళూరు నుంచి తెప్పించిన పూలతో ఘాట్ అలంకరణ చేపట్టారు. శనివారం ఉదయం పరిటాల కుటుంబ సభ్యులు ఘాట్‌కు నివాళులు అర్పించిన తరువాత అభిమానులకు ఘాట్ సందర్శన చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా, పొరుగు రాష్ట్రాలు తెలంగాణ, కర్ణాటక నుంచి వచ్చే అభిమానులకు పార్కింగ్ సదుపాయం, ఘాట్ సందర్శన, అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారని అభిమానులు, తెదేపా శ్రేణులు వారికి సహకరించాలని తెలిపారు.

ఘాట్ అలంకరణకు తెప్పించిన పూలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సునీత, కుటుంబ సభ్యులు

ఫైనాన్స్ కంపెనీ మోసానికి పరిహారం చెల్లించాలని తీర్పు

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: ఫైనాన్స్ కంపెనీ మోసానికి పరిహారం చెల్లించాలని వినియోగదారుల కమిషన్ తీర్పును వెలువరించింది. నగరంలోని తిప్పయ్య ద్విచక్ర వాహనాల దుకాణంలో నగరానికి చెందిన న్యాయవాది అశోక్ శ్రీరామ ఫైనాన్స్ ద్వారా ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేశాడు. రూ.12,500 అదనంగా వాహన యజమాని నుంచి ఫైనాన్స్ కంపెనీ వారు వసూలు చేశారు. వాయిదాలు సకాలంలో చెల్లిస్తున్నప్పటికీ అదనంగా వసూలు చేశారని బాధితుడు అశోక్ వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించాడు. ఈ వివాదంపై కమిషన్ ఇరువర్గాల వాదనలను పరిశీలించింది. ఫైనాన్స్ కంపెనీ సేవాలోపం రుజువు కావడంతో అదనంగా వసూలు చేసిన రూ.12,500 చెల్లించాలని, షోరూం, ఫైనాన్స్ సంస్థ ఇద్దరు కలసి పరిహారం రూ.25 వేలు, కోర్టు ఫీజులు కింద రూ.5000 చెల్లించాలని ఉత్తర్వుల్లో కమిషన్ పేర్కొంది.

యూరియా కలిసిన నీరు తాగి 39 పొట్టేళ్ల మృతి

రాప్తాడు, న్యూస్‌టుడే: కలుషిత నీరు తాగి 39 పొట్టేళ్లు మృతి చెందిన ఘటన శుక్రవారం రాప్తాడు మండల కేంద్రంలో జరిగింది. గ్రామానికి చెందిన బుల్లె గంగాధర్ తన మొక్కజొన్న తోటకు నీటిని అందించేందుకు యూరియా కలిపి డ్రిప్ ద్వారా వదిలాడు. ఆ సమయంలో విద్యుత్తు నిలిచి పోవడంతో యూరియా పూర్తిగా సరఫరా కాక పైపుల్లోనే నిలిచిపోయింది. ఇది గమనించని రైతు తన పొలంలోనే షెడ్డు ఏర్పాటు చేసుకొని పెంచుతున్న 65 పొట్టేళ్లకు అదే నీరు అందించాడు. ఆ నీరు తాగిన అవి అస్వస్థతకు గురయ్యాయి. రైతు స్థానిక పశు వైద్య అధికారి ప్రకాష్‌కు తెలియజేయడంతో అక్కడకు వెళ్లి పరిశీలించారు. చికిత్స చేయడంతో 26 పొట్టేళ్లను కాపాడగా, మిగిలిన 39 పరిస్థితి విషమించి చనిపోయాయి. 4 లక్షల వరకు నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు.

వేటగాళ్ల అరెస్టు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: తలుపుల మండలం కుర్లి అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడటానికి వచ్చిన ముగ్గురిని, వారికి సహకరించిన మరోవ్యక్తిని శుక్రవారం అరెస్టుచేసి రిమాండ్‌కు పంపినట్లు అటవీశాఖ క్షేత్రాధికారి గుర్రప్ప తెలిపారు. కుర్లి సమీపంలోని మల్లేలమ్మపాయ పరిసరాల్లో వేటగాళ్లు ఉన్నట్లు సమాచారం అందుకున్న అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు నరసింహమూర్తి, రామేశ్వరమ్మ, శ్రీనివాసులు, రాజేశ్వరి, శ్రీరాములు, రేణుక దాడిచేసి కడప జిల్లాకు చెందిన ముగ్గురు వేటగాళ్లు సుబహాన్, సైఫ్, సాదిక్‌లను వారికి సహరించిన బత్రేపల్లికి చెందిన మల్లికార్జునను అరెస్టు చేసినట్లు ఆయన చెప్పారు. వారిని నుంచి మూడు నాటుతుపాకులు, 25 బుల్లెట్లు, రెండు కత్తులు, రెండు గిర్‌లైట్లు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించినట్లు ఆయన చెప్పారు.

వేటగాళ్లు, స్వాధీనం చేసుకున్న నాటుతుపాకులు, బుల్లెట్లు

తాళం వేసిన ఇళ్లలో చోరీ

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని మొటుకుపల్లిలో గురువారం రాత్రి పొద్దుపోయాక తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగలు చోరీకి పాల్పడ్డారు. గ్రామీణ పోలీసుల తెలిపిన వివరాల మేరకు గురువారం రాత్రి ఐదుగురు దొంగలు కారులో గ్రామానికి చేరుకున్నారు. ముగ్గురు దొంగలు తాళం వేసి ఉన్న హరికృష్ణ ఇంట్లోకి చొరబడి బీరువాలోని రూ.35 వేల నగదు, రెండు బంగారు ఉంగరాలు, గొలుసులు, జత కమ్మలు అపహరించుకెళ్లారు. ఇదే గ్రామంలోని జ్ఞానేశ్వర్ ఇంట్లోకి వెళ్లిన దొంగలు రెండు ఉంగరాలు, జత కమ్మలు, వెండి గొలుసు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు వాపోయారు. జ్ఞానేశ్వర్ తండ్రి నారాయణ ఇంట్లో బీరువాలోని రూ.32 వేల నగదు, వెండి వస్తువులు చోరీ చేశారు. బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

(c) eenadu

హిందూపురం
• హిందూపురం • పెనుకొండ • మడకశిర

వైభవంగా శ్రీరామలింగ చౌడేశ్వరి దేవి వార్షికోత్సవం

కొలువుదీరిన శ్రీరామలింగ చౌడేశ్వరి దేవి

కొడిగెనహళ్లి(పరిగి), న్యూస్‌టుడే: పెద్దరెడ్డిపల్లిలో వెలసిన శ్రీరామలింగ చౌడేశ్వరిదేవి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని శుక్రవారం భక్తుల వైభవంగా నిర్వహించారు. విశ్వశాంతిని కోరుతూ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటరమణస్వామి(సోమప్ప), ఉపాధ్యక్షుడు రుద్రప్ప, రామకృష్ణప్ప, కృష్ణమూర్తి, రమేశ్, ప్రభాకర్, నారాయణప్ప, శీనప్ప పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

విభేదాలు లేకుండా దైవ కార్యాలు నిర్వహించాలి

గుడిబండ, న్యూస్‌టుడే: గ్రామాల్లో వర్గభేదాలకు తావులేకుండా ఐక్యంగా దైవ కార్యాలు జరుపుకోవాలని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. మోరుబాగల్‌లో తెదేపా నాయకుడు జయన్న గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని మోరుబాగల్ పంచాయతీ గ్రామాల నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. నాచేపల్లి గ్రామంలో ఏళ్ల తరబడి పెండింగులో ఉన్న కరియమ్మ అమ్మవారి ఉత్సవం గ్రూపులు మాని నిర్వహించుకోవాలన్నారు. గ్రామాల్లో ఉన్న వివిధ సమస్యలను అడిగి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సింగిల్‌విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, నాయకులు ప్రసన్నకుమార్, భీమరాజు, జయన్న, గంగాధర్, తిప్పేస్వామి, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: లేపాక్షి నంది విగ్రహం వెనుక ప్రధాన రహదారిపై మురుగు పారుతోంది. **-శంకరప్ప**
సమాధానం: పరిశీలించి శుభ్రతా చర్యలు చేపడతాం. **-నాగరాజు, పంచాయతీ కార్యదర్శి**
సమస్య: శిరివరం పంచాయతీ గోపిందేవరపల్లిలో కాల్వలు శుభ్రం చేయలేదు. **-రామాంజినమ్మ**
సమాధానం: వెంటనే సిబ్బందిని శుభ్రం చేయిస్తాం. **-నేత్రావతి, సర్పంచి, శిరివరం**
సమస్య: కల్లురొప్పంలో వీధి దీపాలు లేక అంధకారంలో ఉంటున్నాం. **- మంజునాథ్**
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. **-లక్ష్మీనారాయణ, సర్పంచి, రాళ్లపల్లి**
సమస్య: పూజారిపల్లిలోని కుళాయిలకు బిరడాలు లేక నీరు వృథా అవుతోంది. **-తిమ్మక్క**
సమాధానం: రెండు రోజుల్లో బిరడాలు బిగిస్తాం. **-కవిత, సర్పంచి, కొంకల్లు**
–న్యూస్‌టుడే, లేపాక్షి, గుడిబండ

3 కిలోలు ఇస్తేనే కందుల కొనుగోళ్లు

క్వింటాపై అదనంగా ఇవ్వాలంటున్న నిర్వాహకులు

రైతులతో మాట్లాడుతున్న డీఏవో కృష్ణయ్య

పెనుకొండ, న్యూస్‌టుడే: ఆరుగాలం కష్టపడి పండించిన కందులను అమ్ముకోవాలంటే రైతన్న నానా తంటాలు పడాల్సి వస్తోంది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నా వాటి నిర్వాహకుల నిర్వాకం రైతన్నకు శాపంగా మారింది. క్వింటాల్‌కు 3 కిలోల కందులు అదనంగా ఇవ్వాలని ఏజెన్సీ నిర్వాహకులు డిమాండ్ చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. దీనికి తోడు డిపాజిట్ మొత్తం సైతం గతంలో రూ.60 ఉంటే ఇప్పుడు రూ.100 ఇవ్వాల్సిందేనని అంటున్నారని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోనె సంచుల కొరతా వేధిస్తోందని, అలాగే మారుమూల మండలాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రొద్దం మండల రైతులు పెనుకొండకు కందులు తీసుకురావడానికి అధికంగా ఖర్చులు అవుతున్నాయని వాపోతున్నారు.

బస్తా తూకం మినహా అదనంగా ఇవ్వొద్దు: డీఏవో కందుల కొనుగోలు కేంద్రంలో రైతులు సంచి తూకం మినహా అధికంగా ఒక్కగ్రాము కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం పెనుకొండలోని కందులు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన న్యూస్‌టుడే మాట్లాడారు. రైతులు కేవలం తేమశాతం 12 ఉండే విధంగా చూసుకోవాలన్నారు. గోనెసంచులు ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందన్నారు. ఇప్పటికే 25వేల గోనెసంచులు రైతులకు ఇచ్చామని, 10వేల బస్తాల కందులు వచ్చాయని, 15వేల సంచులు రైతుల వద్ద ఉన్నాయని, ఇంకా సంచులు సమకూర్చుకునేందుకు ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే రైతులందరికీ అందజేస్తామన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద వ్యవసాయశాఖ సిబ్బందిని నియమించామని, ఏవైనా సమస్యలుంటే ఇక్కడే పరిష్కరిస్తామన్నారు.

నేటి నుంచి రొద్దంలో కొనుగోలు కేంద్రం

రొద్దం మండలంలో 14,500ఎకరాల్లో కందిసాగైంది. రొద్దంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న వ్యవసాయ గిడ్డంగిలోనే నేటి(శనివారం)నుంచి రైతులతో రొద్దంలోనే కందులు కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు.

వసంత పంచమి వేళ చిన్నారుల అక్షరాభ్యాసం

హిందూపురం : అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు

మడకశిర మండలం నీలకంఠాపురంలో..

చదువుల తల్లి సరస్వతీ దేవి పుట్టిన రోజైన వసంత పంచమిని వివిధ మండల కేంద్రాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధ ఆలయాల్లో చిన్నారుల అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. హిందూపురంలోని లక్ష్మీహయగ్రీవ ఆలయంలో వంద మంది చిన్నారుల చేత వారి తల్లిదండ్రుల సమక్షంలో వేద పండితులు ఓంకారం అనే బీజాక్షరాలను రాయించి అక్షరాభ్యాసాన్ని చేయించారు. సరస్వతి విద్యా మందిరాల్లోనూ అక్షరాభ్యాసాలు నిర్వహించారు. **-న్యూస్‌టుడే బృందం**

సమస్యలు పరిష్కారం

గుడిబండ, న్యూస్‌టుడే: మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను ఈనాడు మేమున్నాం..మీకుతోడుగా శీర్షికన ప్రచురించగా బాధ్యులు స్పందించారు. శంకరగల్లు ఇందిరమ్మ కాలనీలో సర్పంచి జయమ్మ, గుండుమలబాగల్ ఇందిరమ్మ కాలనీలో సర్పంచి నారాయణప్ప, కేపీపల్లి ఇందిరమ్మ కాలనీలో డిప్యూటీ ఎంపీడీఓ నాగరాజునాయక్, శంకరగల్లు బీసీ కాలనీలో సర్పంచి జయమ్మ వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. నాచేపల్లి రోడ్డుపై సర్పంచి తిప్పేస్వామి, ఎస్‌ఎస్ గుండ్ల ప్రధాన రోడ్డుపై సర్పంచి కవిత, కేకాతి ఎస్సీకాలనీలో సర్పంచి నరసమ్మ హరిజనాయిబారుల ద్వారా మురుగును తొలగింపజేశారు. మద్దనకుంట రక్షిత నీటి పథకం స్టార్టర్‌ను కార్యదర్శి అమరేశ్ మరమ్మతు చేయించి తాగు నీటి సమస్యను పరిష్కరించారు. దీంతో 'ఈనాడు'కు, స్పందించిన బాధ్యులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

మాస్టర్ ప్లాన్‌లోని లోపాలు సరిదిద్దేందుకు చర్యలు

రహదారిని పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: గతంలో పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు తయారు చేసిన మాస్టర్ ప్లాన్‌ను అమలు చేయడానికి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటిని సరిదిద్దడానికి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ ఛైర్మన్ రమేశ్ పేర్కొన్నారు. పట్టణంలోని నింకంపల్లిలో నివాస గృహాల మీదుగా రహదారిని మాస్టర్ ప్లాన్‌లో చూపడంతో ఆ ప్రాంతవాసులు తమ భవనాలను క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. దీంతో ఆ ప్రాంతాన్ని శుక్రవారం ఛైర్మన్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించారు. దానికి బదులుగా నింకంపల్లి వెళ్లే ప్రధాన రహదారిని బెంగళూరు రోడ్ నుంచి గ్రామం వరకు 60 అడుగులు విస్తరిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే విస్తరణ పనులు చేపడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

శుభ్రతతో వ్యాధులు దూరం

లేపాక్షి, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా ఎటువంటి వ్యాధులు దరిచేరవని రాష్ట్రీయ బాల సురక్షా కార్యక్రమం రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ కిరణ్ సూచించారు. శుక్రవారం ఆయన మెడికల్ ఆఫీసర్ రంజిత, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ సునీల్‌తో కలిసి స్థానిక ఓరియంటల్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఆరోగ్య సిబ్బంది నెలనెలా పాఠశాలను సందర్శించి సేవలు అందిస్తున్నారా...లేదా అనే విషయాలను తెలుసుకున్నారు. వారి వెంట వైద్యాధికారి రాజ్‌కుమార్, ఎంపీహెచ్‌ఈవో సుబ్రహ్మణ్యం, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

భోజనం చేస్తున్న తహసీల్దార్ మనోజ్‌కుమార్

చిలమత్తూరు, న్యూస్‌టుడే: మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ మనోజ్‌కుమార్ వంట మనుషులను ఆదేశించారు. శుక్రవారం పొట్టిశ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన మధ్యాహ్న భోజనం పరిశీలించారు. వంట పనులు చేసేవారు పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో హరికృష్ణ బాలాజీ, ఎంఈవో-2 సాల్మన్‌రాజు, ప్రధానోపాధ్యాయురాలు శశికళ, ఉపతహసీల్దార్ జగన్నాథ్, సీఎస్‌డీటీ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The public in general are hereby informed that my clients **MR. AYAN MAHAJAN S/o MR. ANIL MAHAJAN and MR. ANANT MAHAJAN S/o MR. ANIL MAHAJAN**, have entered into an **Agreement** of Sale with the **M/s NISARGA WOODS PRIVATE LIMITED** for the purchase of Agricultural land area total admeasuring Ac 1-02 Cents in the Survey Number 126 situated at Kalipi Village, Roddam Mandal, Penukonda Sub District, Sri Satyasai District, Andhra Pradesh and have paid substantial amount as an advance part of sale consideration to the vendor.

Any persons have any right, claim title or objection or whatsoever nature in the above sale transaction, in respect of the above said property shall approach the undersigned with all original documents **within 7 days** from date of the publishment of notice failing which the sale transaction will be completed and no claim objection of any nature thereinafter after will be entertained.

A. SAINATHSAGAR (ADVOCATE)
Address: Awfis Oyester Complex, Somajiguda, Greenlands Road, Opp CM Camp Office, Hyderabad, T.S- 500016
Contact No- **9700303669**

పూర్తికాని భవనాలు.. విద్యార్థులకు అవస్థలు

శికెర ప్రాథమిక పాఠశాలలో రెండు భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. నాడు-నేడు కింద నిర్మించిన భవనాల్లో ఫ్లోరింగ్, పెయింటింగ్ పనులు ఆగిపోవడంతో విద్యార్థులకు అసౌకర్యంగా ఉందన్నారు. ఈ విషయమై ఎంఈఓ రవిచంద్రకుమార్ మాట్లాడుతూ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. **-న్యూస్‌టుడే, గుడిబండ**

ఓటు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు

గోరంట్ల: ఉపాధ్యాయులు, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్

గోరంట్ల, న్యూస్‌టుడే: దేశంలో 18 ఏళ్లు పూర్తయిన ప్రతిపౌరుడికి ఓటు అన్నది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని తహసీల్దార్ మారుతిప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం జనవరి 25 (ఆదివారం కావడంతో ముందుగా నిర్వహించారు) కార్యక్రమాన్ని స్థానిక బాలురు ఉన్నత పాఠశాలలో శుక్రవారం తహసీల్దార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు.

లేపాక్షి : స్థానిక ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఓటరు అవగాహన సదస్సును తహసీల్దార్ సౌజన్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.

హిందూపురం: ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని తహసీల్దార్ వెంకటేశ్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎంఈవో ఏహెచ్ గంగప్ప, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు. చిలమత్తూరులోనూ నిర్వహించారు.

వీధి వ్యాపారుల సంక్షేమమే ధ్యేయం

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: వీధి వ్యాపారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ ఛైర్మన్ రమేశ్, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో పట్టణంలోని 679 మంది వీధి వ్యాపారులకు రూ.2.13 కోట్ల రుణాలు మంజూరయ్యాయి. వాటికి సంబంధించిన చెక్కులను శుక్రవారం మేళాపురంలోని మీ సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అందజేశారు.

పెనుకొండలో కేకు కోస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, ఎంపీ బీకే పార్థసారథి, జిల్లా గ్రంథాలయసంస్థ ఛైర్మన్ వడ్డె వెంకట్ తదితరులు

లేపాక్షిలో తెదేపా నాయకులు

ఘనంగా మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను మూడు నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో శుక్రవారం తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేకులు కోసి మిఠాయిలు పంచిపెట్టారు. కొన్ని ప్రాంతాల్లో విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కొన్ని పాఠశాలల్లో తెదేపా నాయకులు మొక్కలు నాటారు. **-న్యూస్‌టుడే బృందం**

హిందూపురంలోని భవిత కేంద్రానికి సామగ్రి అందిస్తున్న మున్సిపల్ ఛైర్మన్, ఎమ్మెల్యే సహాయకులు

గోరంట్ల కస్తూర్బాలో రాతపుస్తకాలు పంపిణీ చేస్తున్న తెదేపా శ్రేణులు

విద్యాసామగ్రి అందజేత

లేపాక్షి, న్యూస్‌టుడే: స్థానిక ఓరియంటల్, ఉర్దూ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ఎస్‌ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకుడు రమేష్ ఆధ్వర్యంలో విద్యాసామగ్రి అందించారు. ఎంఈవోలు నాగరాజునాయక్, కుల్లాయప్ప, ప్రధానోపాధ్యాయుడు వీవీసీ గిరి, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

దేశ నాయకులను స్మరించుకుందాం

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: దేశాభివృద్ధి, దేశసేవ కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కె. బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నేతాజీ సుభాష్‌చంద్ర బోసు జయంతిని జరుపుకొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పశువధశాలకు తరలిస్తున్న గోవుల స్వాధీనం

హిందూపురం, న్యూస్‌టుడే: పట్టణ రెండో పోలీస్‌స్టేషన్ మోడల్‌కాలనీ- 2 లోని పశువధశాలకు గురువారం అర్ధరాత్రి సికిందర్ అనే వ్యక్తి టాటాఏస్‌లో 7 గోవులను తరలిస్తుండగా భాజాపా నాయకుడు రమేశ్ రెడ్డి, స్థానికులు అడ్డుకొని పోలీసులకు అప్పగించారు. అక్రమంగా పశువులు తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేస్తున్నట్లు సీఐ అబ్దుల్‌కరీం తెలిపారు.

వేడుకగా ఉమామహేశ్వరుల కల్యాణం

హిందూపురం సాంస్కృతికం : పట్టణంలోని త్యాగరాజనగర్‌లో ఉన్న ఉమామహేశ్వర ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక వేదికలో శివపార్వతుల ఉత్సవమూర్తులను ఉంచి వేదపండితులు భక్తుల సమక్షంలో కల్యాణం నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో నాగుల ప్రతిష్ఠ

రొద్దం, న్యూస్‌టుడే : బూచెర్ల ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన రచ్చకట్టపై వినాయక, నాగల విగ్రహాలను శుక్రవారం ప్రతిష్ఠించారు. విగ్రహదాత శివకుమార్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. సర్పంచి సోమరెడ్డి, గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

వెంకటాపురం(చిలమత్తూరు), న్యూస్‌టుడే: వీరాపురం పంచాయతీ వెంకటాపురం గ్రామానికి చెందిన వెంకటరమణప్ప(48) ఉరేసుకొని మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ఆయనకు ఆరోగ్యం సరిగ్గా లేక కొద్దిరోజులుగా పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నాడు. జీవితంపై విరక్తి చెంది శుక్రవారం ఇంటిలో ఎవరూలేని సమయంలో ఉరేసుకున్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. అతడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

వ్యాను..బైకు ఢీ: రైతు మృతి

పూజారి లోకేశ్

పావగడ, న్యూస్‌టుడే: ఒమిని వ్యాను, ద్విచక్ర వాహనం ఢీ కొన్న ప్రమాదంలో అమరాపురం మండలం అగ్రహారం గ్రామానికి చెందిన పూజారి లోకేశ్(45) మృతి చెందాడు. అగ్రహారం గ్రామానికి చెందిన రామప్ప, ఓబుళమ్మ కుమారుడు లోకేశ్ వ్యవసాయం చేస్తుండేవాడు. పావగడ తాలూకాలోని రంగసముద్రంలో తన అక్క లక్ష్మీదేవి ఇంటికి 10 రోజుల క్రితం వచ్చాడు. శుక్రవారం మధ్యాహ్నం పనిమీద ద్విచక్రవాహనంలో లింగదహళ్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందినట్లు సీఐ గిరీశ్ తెలిపారు. వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కనులపండువగా కల్యాణోత్సవం

రత్నగిరి(రొళ్ల), న్యూస్‌టుడే: రత్నగిరి శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణోత్సవం శుక్రవారం కనులపండువగా సాగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కు తీర్చుకున్నారు. అన్నదానం చేశారు. శనివారం స్వామి వారి బ్రహ్మరథోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.



నగదు తీసుకోవాలంటే నిరీక్షణే

పరిగిలో ఏటీఎంల కొరత

పరిగి, న్యూస్‌టుడే: పరిగిలో వివిధ బ్యాంకులకు సంబంధించిన ఏటీఎంలు ఏర్పాటు చేయాలని ఖాతాదారులు ఆయా బ్యాంకు శాఖల ఉన్నతాధికారులకు విన్నవిస్తున్నారు. పరిగిలో కెనరా బ్యాంకు ఉంది. దీని పరిధిలో ఐదు వేలకు పైబడి ఖాతాదారులు ఉన్నారు. వీరందరూ నగదు డ్రా చేసుకోవాలన్నా పరిగిలో ఏటీఎం సౌకర్యం లేకపోవడంతో బ్యాంకుకైనా వెళ్లాలి.. లేదంటే ఇతర బ్యాంకుల ఏటీఎంలనైనా ఆశ్రయించాల్సి వస్తోందని వాపోతున్నారు. గతంలో సిండికెట్ బ్యాంకు ఉన్న సమయంలో పరిగిలో ఆశాఖ తరుపున ఏటీఎం ఉండేది. తరచూ సాంకేతిక సమస్య వల్ల అది పనిచేయక పోవడంతో ఖాతాదారులు ఏటీఎం వైపు కన్నెత్తి చూసేవారు కాదు. దీంతో బ్యాంకు అధికారులు ఏటీఎంను తొలగించారు. పరిగిలో ఎస్‌బీఐకి చెందిన ఏటీఎం, మరో ప్రైవేటు బ్యాంకుకు సంబంధించిన ఏటీఎం ఒక్కోటి ఉంది. ఆయా ఏటీఎంలలో నగదును ఉంచిన ఒక రోజు వ్యవధిలోనే వినియోగదారులు మొత్తాన్ని డ్రా చేస్తుండటంతో ఖాళీ అవుతోంది. పరిగిలో ఇండియన్ వస్త్ర పరిశ్రమలో 4 వేల మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. పండగ సందర్భాలలో నగదు డ్రా చేసేందుకు వెళితే ఏటీఎంలలో అవసరమైన నిల్వలు లేక వినియోగదారులు నిరాశతో వెనుదిరిగి పోవాల్సిన పరిస్థితి నెలకొంది. అత్యవసరంగా నగదు కావాల్సిన వారు హిందూపురం పట్టణానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఈ విషయమై సంబధిత బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి పరిగిలో అదనంగా మరో రెండు ఏటీఎంలను ఏర్పాటు చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

> **3 నెలల్లో ఏర్పాటు చేస్తాం**
>
> ఏటీఎం ఏర్పాటు విషయమై ఉన్నతాధికారులకు నివేదించాం. మరో 3 నెలల వ్యవధిలో పరిగిలో కెనరా బ్యాంకు తరుపున ఏటీఎంను ఏర్పాటు చేసి ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకొస్తాం. **-విజయ భాస్కర్, కెనరా బ్యాంకు మేనేజర్**

ఎస్‌బీఐ ఏటీఎం వద్ద నిరీక్షిస్తున్న వినియోగదారులు

నీటి ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ

పరిగి, న్యూస్‌టుడే: పరిగిలోని బోయపేటలో రూ.18లక్షల వ్యయంతో చేపట్టనున్న ఉపరితల నీటి ట్యాంకు నిర్మాణానికి శుక్రవారం తెదేపా నాయకులు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. పార్టీ మండల కన్వీనర్ ఎస్‌ఎన్.గోవిందరెడ్డి, రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణరావు, హిందూపురం పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి వి.హనుమప్ప, నాయకులు బాలాజీ, సూర్యనారాయణ, నాగభూషణం, మహేష్ పాల్గొన్నారు.

అడవి పందుల దాడిలో మొక్కజొన్న ధ్వంసం

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పాపసానిపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్‌రెడ్డి మొక్కజొన్న పంటపై గురువారం రాత్రి అడవి పందులు దాడి చేసి నష్టపరిచాయి. మరో 25 రోజుల్లో పంట కోతకోయాల్సిన సమయంలో దాడులు చేసి నాశనం చేశాయని, దాదాపు రూ.40వేల వరకు నష్టం వాటిల్లిందని రైతు వాపోయారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అటవీశాఖ బీట్ ఆఫీసర్లు దివాకర్, సంజీవరాయుడు, వ్యవసాయాధికారి తిమ్మప్పలు దెబ్బతిన్న పంటను పరిశీలించి నష్టాన్ని అంచనావేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు.

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

వీధి వ్యాపారులకు చెక్కు పంపిణీ

ధర్మవరం పట్టణం: వీధి వ్యాపారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయని కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు. పట్టణంలో సీఎం స్వానిధి పథకంలో గుర్తించిన 93 మంది వీధి వ్యాపారులకు రూ.76,30,000 విలువజేసే మెగా చెక్కును లబ్ధిదారులకు కమిషనర్ వెంకటరమణయ్య శుక్రవారం అందజేశారు. మెప్మా అధికారి విజయ్‌భాస్కర్, సిటీ మేనేజర్ లక్ష్మీనారాయణ, రాజారెడ్డి, సీఆర్పీలు నారాయణ స్వామి, సుగుణ, భువనేశ్వరి, శిరీష, పరమ్‌జ్యోతి పాల్గొన్నారు.



నమూనా చెక్కు అందజేస్తున్న కమిషనర్ వెంకటరమణయ్య

ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: ఈనెల 25న చెన్నేకొత్తపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించే మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామగిరి సర్కిల్ సీఐ శ్రీధర్, సీకేపల్లి ఎస్సై సత్యనారాయణ పేర్కొన్నారు. చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ప్రదర్శించారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాలతో కిమ్స్ సవేరా ఆస్పత్రి వారి సహకారంతో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. గుండె, కంటి, దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. సర్కిల్ పరిధిలోని రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల పరిధిలో అనారోగ్యంతో బాధపడేవారు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అవసరమైన వారికి శిబిరంలో మందులు ఉచితంగా పంపిణీ చేస్తారని చెప్పారు.

ఈవోఆర్డీ కృష్ణప్పకు వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

బత్తలపల్లి న్యూస్‌టుడే: మండలంలోని యర్రాయపల్లి బీసీ కాలనీలోని మహిళలు తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఈవోఆర్డీ కృష్ణప్పకు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలోని రెండు బోర్లలో నీరు రాకపోవడంతో వారం రోజుల నుంచి ఇబ్బందులు పడుతున్నామని కాలనీ మహిళలు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్దకు సీపీఐ నాయకులతో కలిసి వచ్చి నిరసన చేపట్టారు, అనంతరం ఈవోఆర్డీ కృష్ణప్పకు వినతిపత్రాన్ని అందించారు. సీపీఐ నాయకులు కమతం కాటమయ్య, కాలనీ వాసులు రామలక్ష్మి, లక్ష్మి, నాగభూషణ, మమత, శివమ్మ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై దాడి చేసిన వ్యక్తికి రిమాండ్

ధర్మవరం న్యూస్‌టుడే: మండలంలోని నేలకోట తాండాలో ఈనెల 4న ఫీల్డ్ అసిస్టెంట్ రాజా నాయక్‌పై దాడి చేసిన వైకాపా వర్గీయుడు రాంబాబు నాయక్‌ను గ్రామీణ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. అనంతరం ధర్మవరం కోర్టులో హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించిందని గ్రామీణ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

గాండ్లపెంట: చామలగొంది పంచాయతీలోని ఓ గ్రామానికి చెందిన మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన యశ్వంత్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుమతి తెలిపారు. గ్రామంలో మహిళ బహిర్భూమికి వెళ్తుండగా యశ్వంత్ అసభ్యంగా ప్రవర్తించినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె చెప్పారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

గోపినాయక్

తనకల్లు,న్యూస్‌టుడే: మండలంలోని నక్కలాళ్లతాండకు చెందిన గోపినాయక్(45) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గోపినాయక్ గురువారం రాత్రి భోజనం అనంతరం ఇంటిలో నిద్రపోయాడు. శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులు లేచేసరికి మృతిచెందాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించగా గ్రామీణ సీఐ నాగేంద్ర మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి అన్న శంకర్‌నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరిలో శుక్రవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు గాయపడ్డారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు కె.బ్రాహ్మణపల్లి వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో శ్రీన్స్, కేశవ, దావీద గాయపడ్డారు. బ్రాహ్మణపల్లి నుంచి కదిరి వైపు వస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి వచ్చిన కారు వేగంగా ఢీకొంది. ప్రమాదంలో శ్రీన్స్ తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించారు. పట్టణంలోని బేరిపల్లి వద్ద ప్రైవేటు పాఠశాల బస్సు, ఆటో ఢీకొన్న ప్రమాదంలో మహేశ్ గాయపడ్డాడు.

విశ్రాంత సీఈవో మృతికి నివాళి

కొత్తచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని కేశాపురం సహకార సంఘం సీఈవోగా పనిచేస్తూ గత నెలలో పదవీ విరమణ పొందిన చెన్నయ్య (60) శుక్రవారం హఠాన్మరణం చెందారు. నారేపల్లిలోని నివాసంలో శుక్రవారం ఆయన అస్వస్థతకు గురికావడంతో కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. కేశాపురం సహకార సంఘం అధ్యక్షుడు బాబయ్య, సీఈవో ప్రతాపరెడ్డిలు నివాళులు అర్పించి బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందించారు.

హామీల అమలుకు ఎస్టీయూ పోరుబాట

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 20 నెలలు గడుస్తున్నా ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో దశల వారీగా పోరుబాటను నిర్వహిస్తామని జిల్లా ఎస్టీయూ అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటగా 30న తహసీల్దార్‌కు సమస్యలపై వినతిపత్రం ఇస్తామని, ఫిబ్రవరి 10న కలెక్టరు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని వెల్లడించారు. ఫిబ్రవరి 25న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు.

మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి

రైలెక్కాలంటే 33 కి.మీలు వెళ్లాల్సిందే

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ధర్మవరం నుంచి పాకాలకు డబుల్‌లైన్ ఏర్పాటైతే రైళ్ల రాకపోకలు మరింత పెరుగుతాయి. ముద్దనూరు నుంచి ముదిగుబ్బకు కొత్త రైలుమార్గం ఏర్పాటుచేస్తే జంక్షన్‌గా మారుతుంది. అభివృద్ధికి ఎంతో కీలకమైన ముదిగుబ్బలో నేటికీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలపకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధర్మవరం-నర్సాపూర్, గుంతకల్లు- తిరుపతి మాత్రమే ఈ మార్గంలో ప్యాసింజర్ రైళ్లు నడుస్తున్నాయి. కాచీగూడ-మదురై

స్టేషన్ ఉన్నా ఆగని ఎక్స్‌ప్రెస్ రైళ్లు

ఎక్స్‌ప్రెస్(22716), సికింద్రాబాద్-తిరుపతి(12769) సెవెన్‌హిల్స్ ఎక్స్‌ప్రెస్, కాచిగూడ-తిరుపతి(12765) అమరావతి ఎక్స్‌ప్రెస్, ముంబయి-నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్(16340) రైళ్లు వారానికి రెండుసార్లు ముదిగుబ్బ మీదుగా వెళ్తున్నాయి. ముదిగుబ్బ నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో ఉద్యోగులు, ఉపాధికోసం ఇతర ప్రాంతాలకు వెళ్లేవారి సంఖ్య ఎక్కువ. ప్యాసింజర్ రైళ్లు ఉన్నా వచ్చి వెళ్లేందుకు సమయాల్లో మార్పు ఉండటంతో ఉపయోగం లేకుండా పోతోంది. దీంతో ముదిగుబ్బ-కదిరికి 33 కి.మీ లేదా ధర్మవరానికి 45 కి.మీ దూరం వెళ్లి ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఎక్కాల్సిన పరిస్థితి. అనేకసార్లు కేంద్రమంత్రులకు నాయకులు, ప్రజలు వినతిపత్రాలు అందించినా ఫలితం శూన్యం.

ముదిగుబ్బ జంక్షన్ కలేనా?

కడప జిల్లాలోని ముద్దనూరు నుంచి సత్యసాయి జిల్లాలోని ముదిగుబ్బ వరకు 72 కిలోమీటర్ల మేర నూతన రైల్వేలైన్ ఏర్పాటు కోసం 2019లోనే రైల్వే అధికారులు సర్వే నిర్వహించారు. ముద్దనూరు నుంచి ధర్మవరం-పాకాల రైలుమార్గాన్ని ముదిగుబ్బలో కలిపితే వయా ధర్మవరం మీదుగా బెంగళూరుకు కనెక్టివిటీ వస్తుందని భావించారు. ముదిగుబ్బను జంక్షన్‌గా చేయాలని రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదించినా రైల్వే బడ్జెట్‌లో మాత్రం ప్రస్తావించడం లేదు. గతేడాది కూడా ముద్దనూరు-ముదిగుబ్బ ప్రాజెక్టు కాకుండా కడప-బెంగళూరు మార్గానికి నిధులు మంజూరు చేశారు. ఈసారైన కొత్తప్రాజెక్టు నిధులు కేటాయిస్తే ముదిగుబ్బ జంక్షన్‌గా మారుతుంది.

ధర్మవరం-పాకాల డబుల్‌లైన్‌కు మోక్షమెన్నడో

ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి చిత్తూరు, అరుణాచలం వివిధ పుణ్యక్షేత్రాలకు, దూర ప్రయాణాలకు రైలు మార్గంలోనే ప్రయాణికులు ఎక్కువగా వెళ్తుంటారు. అందుకు కీలకమైన ధర్మవరం-పాకాల మార్గంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా డబుల్ లైన్ నిర్మించేందుకు కేంద్రం మూడేళ్ల కిందట నిధులు కేటాయించింది. అయితే ఈమార్గంలో కాకుండా కడప-బెంగళూరు రైలుమార్గానికి నిధులు వినియోగించారు. ఈ మార్గంలో డబుల్‌లైన్ నిర్మాణం చేపడితే రైళ్ల సంఖ్య మరింత పెరిగేది. నేటికీ డబుల్‌లైన్ నిర్మాణానికి మోక్షం లభించకపోవడంతో క్రాసింగ్‌లలో ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: గోకులం పోస్టాఫీసు వెనుక 11వ వార్డులో డ్రైనేజీ పొంగి రోడ్లపైకి వస్తోంది.
- సుబ్బరాము
సమాధానం: సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తాం. **- శివయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్,**
– న్యూస్‌టుడే: పుట్టపర్తి పట్టణం

సమస్య: కుటాగుళ్లలోని బ్రాహ్మణ వీధికి 2 వారాలుగా నీరు రావడం లేదు. **- లక్ష్మి**
సమాధానం: నీరు సరఫరా అయ్యేలా చర్యలు చేపడతాం.
సమస్య: మున్సిపల్ పార్కుకు సమీపంలోని రెండో బజారులో వీధి దీపం వెలగడం లేదు.
- వెంకట్రాముడు
సమాధానం: సిబ్బందికి తెలిపి సమస్యను పరిష్కరిస్తాం. **- సందీప్, మున్సిపల్ ఏఈ**
– న్యూస్‌టుడే: కదిరి

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ధర్మవరంలో కేకు కోస్తున్న పరిటాల శ్రీరామ్

కదిరిలో రక్తదాతలతో ఎమ్మెల్యే కందికుంట

కొత్తచెరువులో..

ఘనంగా మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు

ధర్మవరం, పుట్టపర్తి, కదిరి, రాప్తాడు నియోజకవర్గాల్లో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను శుక్రవారం తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ప్రధాన కేంద్రాల్లో తెదేపా నాయకులు కేకు కోసి తినిపించుకున్నారు. కొన్నిచోట్ల ఆసుపత్రుల్లో రోగులకు ఫలాలు అందించి, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. **- న్యూస్‌టుడే బృందం**

పెన్నదరిలో శుభాకాంక్షలు తెలుపుతున్న కూలీలు

శిక్షణతో భద్రత... సాంకేతికతతో పరివర్తన

గాండ్లపెంట, న్యూస్‌టుడే: శిక్షణతోనే భద్రత సాధించడంతో పాటు సాంకేతికతతో పరివర్తన సాధించవచ్చని ఎంవీఐ వరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు, ఆటో డ్రైవర్లకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై అవగాహన కల్పించారు.

'వృద్ధాలతో ఇంటి నుంచే సంపద తయారు చేయాలి'

తలుపుల, న్యూస్‌టుడే: వ్యర్థాలతో సంపద తయారీ ఇంటి నుంచి చేపట్టేలా చూడాలని డీపీవో సమత పేర్కొన్నారు. తలుపుల ఎల్‌టీసీ కేంద్రంలో ఆమె సిబ్బందికి శుక్రవారం పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రెండు రోజులుగా ఎల్‌టీసీ కేంద్రంలో జరుగుతున్న శిక్షణ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

రహదారికి ఇరువైపులా ముళ్లకంప తొలగింపు

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని చిన్నరామన్నగారిపల్లి పంచాయతీ తురకవాండ్లపల్లికి వెళ్లే రహదారికి ఇరువైపులా ముళ్ల కంప పెరిగి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. గ్రామానికి చెందిన తుమ్మలరెడ్డి సొంత సొమ్ముతో ముళ్లచెట్లను యంత్రం సహాయంతో తొలగించి చదును చేయించారు. దాదాపు కిలోమీటరు మేర ఉన్న చెట్లను రూ.6 వేలు వెచ్చించి తొలగించారు. దీంతో ప్రయాణానికి అడ్డంకులు లేకుండా సులువుగా మారిందని గ్రామస్థులు అభినందించారు.

మేళాలో 61 మందికి ఉద్యోగాలు

కదిరి, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి, జిల్లా ఎంప్లాయిమెంట్, సీడాప్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహించారు. జాబ్‌మేళాకు పది కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఉద్యోగాల కోసం కదిరి పరిసర ప్రాంతాల నుంచి 94 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇందులో 61 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ స్మిత తెలిపారు. నైపుణ్యాభివృద్ధి అధికారి తేజేశ్వరరెడ్డి, సీడాప్ ప్లేస్‌మెంట్ అధికారి నారాయణ స్వామి, ఇర్షాద్, కోఆర్డినేటర్ నాగార్జున పాల్గొన్నారు.

తప్పుల్లేని ఓటరు జాబితా లక్ష్యం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ శాతం పెంచేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు ప్రతిజ్ఞ చేశారు. యువత ఓటు నమోదు వంటి అంశాలపై కలెక్టర్ సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, ఆర్డీఓ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: కేకు కోస్తున్న నాయకులు

ఘనంగా నేతాజీ జయంతి

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని పంచాయతీ కార్యాలయం ఎదుట శుక్రవారం అంబేడ్కర్ సంఘం నాయకులు, భైరవ ఎకనామిక్ ఎన్విరాన్‌మెంట్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను నిర్వహించారు. కేకు కోసి పంచి పెట్టారు. రంగనాయకులు, ఉదయ్, చంద్రబాబు, రాముడు, రవి పాల్గొన్నారు.

ధర్మవరం పట్టణం: పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ కళాశాలలో సుభాష్ చంద్రబోస్ 130వ జయంతిని ఏపీఎస్‌ఎఫ్, ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏపీఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివ, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ పాల్గొన్నారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

ఆర్ఎస్కేల్లో రిజిస్ట్రేషన్ చేసుకోండి

నంబులపూలకుంట: కంది పంట సాగుచేసిన రైతులు రైతు సేవాకేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా రైతులకు గిట్టుబాటు ధర అయ్యే విధంగా కనీస మద్దతు ధర రూ.8 వేలు చెల్లించి ఏపీసీజీ సంస్థ ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.

ఉచిత నేత్ర శిబిరం

ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 25న లయన్స్‌క్లబ్, లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్రచికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు రమేష్‌బాబు, కార్యదర్శి నాగేంద్ర, కోశాధికారి వెంకటేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారని వారు చెప్పారు.

25న సూర్య నమస్కారాలు

ధర్మవరం: రథసప్తమి పురస్కరించుకొని 25న పట్టణంలోని ఆర్డీవో కార్యాలయ ప్రధాన రహదారిపై యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో 108 సూర్య నమస్కారాలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గాజుల సోమేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30 నుంచి 7.30 గంటల వరకు సామూహిక సూర్య నమస్కారాలు చేస్తున్నట్లు వివరించారు.

పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ

ధర్మవరం పట్టణం: పట్టణంలోని గాంధీనగర్ 18వ వార్డులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు దాతలైన లింగం చంద్రశేఖర్, అభిలాష్, శ్రావణి వాటర్ ఫిల్టర్‌ను వితరణగా అందించారు. శుక్రవారం రూ.25వేలు విలువల చేసే వాటర్ ఫిల్టర్లను ప్రధానోపాధ్యాయుడు రాజకుమార్‌కు అందజేశారు.

స్వయం ఉపాధి కల్పనకు అవకాశం

ధర్మవరం పట్టణం: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా విద్యార్థులకు స్వయం ఉపాధి కల్పిస్తోందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

ఉరుసులో గుత్తల వసూళ్లకు వేలం

తలుపుల: బాబా షర్ఫుద్దీన్ ఔలియా ఉరుసులో ఏర్పాటు చేసే దుకాణదారుల నుంచి మూడు రోజులపాటు గుత్తలు వసూలు చేసుకొనేందుకు శనివారం పంచాయతీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు సర్పంచి శ్రీలత ఆధ్వర్యంలో వేలం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నసీమా, కార్యదర్శి రమణప్పనాయుడు తెలిపారు. వీటితో పాటు తలుపుల ప్రధాన కూడలిలో ఎండిపోయిన వేపచెట్టు తొలగించేందుకు వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

మండలవాసికి అరుదైన గౌరవం

నల్లమాడ: ప్రభుత్వ సంక్షేమ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిడిగల్లు సతీష్‌కుమార్‌కు రాజ్‌భవన్‌లో గవర్నర్ నిర్వహించే ఎట్ హోమ్ కార్యక్రమానికి రావాల్సిందిగా గవర్నర్ కార్యాలయం నుంచి శుక్రవారం ఆహ్వానం అందింది. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఆహ్వానం అందడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

పొలంలో బయటపడిన శివలింగం

కొత్తచెరువు: మండలంలోని కొడపగానిపల్లి గ్రామ పరిధిలోని వ్యవసాయ పొలాల్లో శివలింగం బయటపడినట్లు గ్రామస్థులు తెలిపారు. వంగపేరు నుంచి గ్రామానికి చెందిన మాగాణికి నీరందించే కాలువ గట్టున ముళ్లపొదల తొలగింపుతో శుక్రవారం బహిర్గతమైనట్లు స్థానిక రైతు శ్రీరాములు తెలిపారు. దీనిపై పరిసర గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది.

కంకర పరిచారు.. వదిలేశారు

మండలంలోని తూర్పునడిమిపల్లి, జవుకుల, మర్రికొమ్మదిన్నె గ్రామాలకు వెళ్ళే రోడ్డుపై కంకరపరిచి ఏడాదికి పైగా అవుతున్నా తారు వేయడం లేదు. దీంతో ఈ దారిలో అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. వాహనాలు తరచూ మరమ్మతుకు గురవుతున్నాయని చోదకులు వాపోతున్నారు. ఏడాది క్రితం 12 కిలోమీటర్లు రోడ్డు వెడల్పు చేయడానికి పనులు చేపట్టారు. 12 కిలోమీటర్ల పరిధిలో అవసరమైనచోట కల్వర్టులు, సిమెంట్ రోడ్లు నిర్మించారు. మిగిలినచోట వదిలేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రహదారి పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నంబులపూలకుంట**

కూలడానికి సిద్ధం

మండలంలోని వెంగళమ్మచెరువు పశువుల ఆసుపత్రి ప్రహరీ కూలడానికి సిద్ధంగా ఉంది. సగం కూలి ప్రమాదకరంగా మారింది. అయినా సంబంధిత అధికారులు దీనిపై పట్టించుకోవడం లేదు. రైతులు తరుచుగా పశువులను ఆసుపత్రికి తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రహరీ మరమ్మతులు చేయించాలని వెంగళమ్మచెరువు, చెళ్లోపల్లి, నార్పింపల్లి రైతులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం**

అక్రమ మద్యం స్వాధీనంపై పోలీసులతో వాగ్వాదం

ముష్టికోవెల (చెన్నేకొత్తపల్లి), న్యూస్‌టుడే: అక్రమ మద్యం స్వాధీనం చేసుకోవడంతో అక్రమ మద్యందారులు అబ్కారీ పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన సంఘటన చెన్నేకొత్తపల్లి మండలం ముష్టికోవెలలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామంలోని ఓ ఇంటిలో కర్ణాటక మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో సెబ్ ఎస్సై శివప్రసాద్, తన సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించారు. కర్ణాటక మద్యం గుర్తించి స్వాధీనం చేసుకునేందుకు యత్నించగా ప్రతిఘటించారు. తమ విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించడంతో మద్యం విక్రయదారులు దురుసుగా ప్రవర్తించారు. స్థానిక ప్రతినిధులు అక్కడికి చేరుకుని వారించడంతో వివాదం సద్దుమణిగింది.

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి

బుక్కపట్నంలో వాసవాంబ

వసంత పంచమిని పురస్కరించుకొని అమ్మవారి ఆలయాలు కిటకిటలాడాయి. భక్తిశ్రద్ధల నడుమ పంచమి వేడుకలు నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులు సరస్వతి విగ్రహం ఎదుట పూజలు చేశారు. కదిరి పట్టణంలోని మరకత మహాలక్ష్మి ఆలయంలో వసంత పంచమి వేడుకలకు దత్తపీఠాధిపతి శ్రీగణపతి సచ్చిదానందస్వామిజీ విచ్చేశారు. **- న్యూస్‌టుడే బృందం**

ధర్మవరం పట్టణం: చిన్నారులకు అక్షరాభ్యాసం

పూనుకున్నారు.. పట్టించుకోకున్నారు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: పట్టణంలో రోడ్ల విస్తరణ పేరుతో ప్రారంభించిన ఆక్రమణల తొలగింపు పనులు ముందుకు సాగడంలేదు. దీంతో మట్టిరోడ్లపై వాహనాల రాకపోకలతో దుమ్ము రేగుతోందని స్థానికులు వాపోతున్నారు.

రూ.2 కోట్లతో విస్తరణ పనులు

దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఆక్రమణల తొలగింపును గతేడాది జులై నెలలో ప్రారంభించారు. కొన్నిచోట్ల ఆక్రమణలను తొలగించడంతో కూడలిలోని రోడ్లు విశాలంగా మారి ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయని స్థానికులు భావించారు. అయితే ఆరునెలలుగా పనులు ముందుకు సాగకపోవడంతో ఎగుడుదిగుడు మట్టిరోడ్లలో వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. వాహనాల దుమ్ముతో రోడ్లకు ఇరువైపులా ఉన్న దుకాణదారులు అవస్థలు పడుతున్నారు. ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు గత అక్టోబరులోనే ధర్మవరం, పుట్టపర్తి రోడ్లలో రూ.2 కోట్లతో విస్తరణ పనులను ప్రారంభించారు. రోడ్డుకు ఇరువైపులా నాలుగు అడుగుల లోతు మట్టిని తవ్వి బయటకు తరలించారు. అయితే సత్యసాయి నీటి పథకం పైపులు బయటపడటంతో ఆ శాఖ అధికారుల్లో ఆందోళన వ్యక్తమైంది.

టీటీడీ కల్యాణ మండపం వద్ద మట్టితో నిండిన రోడ్డు

కలెక్టర్ ఆదేశించినా..

సమస్యను కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో విచారించిన ఆయన సత్యసాయి జయంతి ఉత్సవాల తర్వాత సత్యసాయి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు సమన్వయంతో పనులు చేపట్టాలని సూచించారు. రోడ్డుపక్కన తవ్విన ట్రెంచ్‌లను మట్టితో పూడ్చాలని ఆదేశించారు. అలాగే ప్రధాన రహదారులకు ఇరువైపులా డ్రైనేజి కాలువల నిర్మాణం, సత్యసాయి పథకం కొత్త పైపులైన్ల ఏర్పాటు, విద్యుత్తు స్తంభాలు మార్చడానికి అంచనాలు తయారుచేసి అందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. బాబా ఉత్సవాలు ముగిసి రెండు నెలలు కావస్తున్నా విస్తరణ పనుల్లో చలనం కనిపించడం లేదు. రోడ్ల మధ్యలో ప్రమాదకరంగా ఉన్న విగ్రహాల తొలగింపు ప్రయత్నాలు కూడా జరగడం లేదు.

ముందుకుసాగని ఆక్రమణల తొలగింపు పనులు

అధికారులు ఏమన్నారంటే..

డ్రైనేజీ, పైపులైన్ల ఏర్పాటుకు రూ. 2.50 కోట్లతో అంచనాలు తయారుచేసి కలెక్టర్‌కు అందించాం. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఓబులేసు తెలిపారు. రహదారి మధ్యలో ఉన్న విద్యుత్తు స్తంభాలను మార్చడానికి ఇంతవరకూ ఆర్‌అండ్‌బీ శాఖ నుంచి ప్రతిపాదనలు అందలేదని ఏఈ వెంకటేష్ నాయక్ చెప్పారు.

ఓటుతోనే ప్రజాస్వామ్యం బలోపేతం: ఆర్డీవో

ధర్మవరం న్యూస్‌టుడే: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శుక్రవారం ధర్మవరం పట్టణంలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ 2కే రన్ నిర్వహించారు. పోతుకుంట శివాలయం కూడలి వద్ద 2కే రన్‌ను ఆర్డీవో మహేశ్ ప్రారంభించారు. ఆర్డీవో, కమిషనర్ వెంకటరమణ, తహసీల్దారు సురేష్ బాబు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు ఈశ్వరయ్య, ఎంపీడీవో సాయిమనోహర్, వివిధ శాఖల అధికారులు, బీఎల్వోలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు 2కే రన్‌లో పాల్గొన్నారు.

తాడిమర్రి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవానికి హాజరైన ఆర్డీవో అధికారులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

బుక్కపట్నం: 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు కావాలని తహసీల్దార్ నరసింహులు, ఎంఈవో గోపాల్‌నాయక్‌లు తెలిపారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాల విద్యార్థులతో తేరుకూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు.

ధర్మవరంలో 2కే రన్‌లో పాల్గొన్న ఆర్డీవో మహేశ్

(c) eenadu

మిన్నంటే సంబరం..
రారండోయ్ చూసొద్దాం

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం, నేరవార్తావిభాగం

అరసవల్లి ఆధ్యాత్మిక శోభతో మెరిసిపోతోంది. ఆదిత్యాలయ పరిసరాల్లో ఉత్సవ సందడి కనిపిస్తోంది. నగరమంతా పండగ వాతావరణం నెలకొంది. వెలుగుల రేడు వైభవాన్ని చూసేందుకు భక్తజనం సిద్ధంగా ఉంది. సూర్యనారాయణస్వామి ఆలయం రథసప్తమి వేడుకలకు ముస్తాబైంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది.

★ 24న రాత్రి 12 గంటలకు(తెల్లవారితే ఆదివారం) ప్రత్యేక పూజల అనంతరం రాష్ట్ర మంత్రి కె.అచ్చెన్నాయుడు స్వామికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఆ తర్వాత క్షీరాభిషేకాలు ప్రారంభించి.. 25న రాత్రి వరకు భక్తులకు దర్శనం కల్పిస్తారు.

★ వీవీఐపీలు, వీఐపీలు, దాతలతో పాటు రూ.500, రూ.300, రూ.100, ఉచిత దర్శనాలకు ఆరు వరుసల క్యూలైన్లు సిద్ధం చేశారు. అందరికీ స్వామి రూపం స్పష్టంగా కనిపించేలా ఈసారి ఎత్తుగా ర్యాంపులు ఏర్పాటు చేశారు.

ఉచిత ప్రసాదం: బొంపాడ వీధి వద్ద 2 లక్షల ఉచిత ప్రసాదాలు భక్తులకు అందించనున్నారు.

★ తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్సులు, అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఎక్కడికక్కడ ఉంచారు.

★ వృద్ధులు, దివ్యాంగులకు నాలుగు వాహనాల ద్వారా ఆలయంలోకి వెళ్లేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

చెప్పుల స్టాండ్: కళింగ రహదారిలోని పెద్దతోట వద్ద..

క్యూలైన్లు ఇలా...

వీవీఐపీ: ఆలయ ముఖద్వారం(ఆర్చి) నుంచి ఆలయం వరకు వెళ్తుంది. అక్కడి నుంచి ఉత్తరాన బొంపాడవీధి మీదుగా వైకుంఠ ద్వారం గుండా అంతరాలయం ముందు వరుసలో కలుస్తుంది.

దాతలు, క్షీరాభిషేకం(రూ.500): ఈ టిక్కెట్లపై 24న రాత్రి ఒంటి గంట నుంచి ఉదయం 6 గంటల వరకు అనుమతిస్తారు. రెండు క్యూలైన్లు కళింగ రోడ్డులో డీసీఎంఎస్ కార్యాలయం వద్ద ప్రారంభమై.. ఆర్చీ మీదుగా దాతల వరుస బొంపాడవీధిలోని ముందు వైపు ద్వారం గుండా, క్షీరాభిషేకం లైన్ రాజో పురం మీదుగా లోపలికి చేరుకుంటుంది.

విశిష్ట సేవ(రూ.300): 25న ఉదయం 6 గంటల నుంచి రాత్రి ఆలయం మూసే వరకు క్షీరాభిషేకం టిక్కెట్ల క్యూలైను ద్వారా, వీఐపీ టిక్కెట్లు ఉన్నవారిని దాతల లైన్లో పంపుతారు.

రూ.100, ఉచితం: అరసవల్లి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల, కళింగ రహదారిలోని అమ్మవారి ఆలయం వద్ద నుంచి రెండేసి క్యూలైన్లు ప్రారంభమవుతాయి. రూ.100 లైన్ ఇంద్రపుష్కరిణి పక్కనుంచి రాజగోపురం మీదుగా ఆలయంలోకి వెళ్తుంది. ఉచిత క్యూలైన్లో ఉన్నవారిని అన్నదాన భవనం పక్క నుంచి అనుమతిస్తారు.

పార్కింగ్ స్థలాలు: ఆలయ ప్రాంగణం, 80 అడుగుల రహదారి, మిల్లు కూడలి, పెద్దతోట, అసిరితల్లి అమ్మవారి కోవెల సమీపంలో..

కేశఖండనశాల, స్నానపు గదులు: అరసవల్లి పోస్టాఫీసు, శ్రీరామమందిరం పాఠశాలల వద్ద..



రథసప్తమి వేడుకలకు సర్వం సిద్ధం

ప్రసాదం కౌంటర్లు: డీసీఎంఎస్ కార్యాలయం తోట వద్ద 3, అసిరితల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో 2, బ్రాహ్మణవీధి శివాలయం వద్ద 2, బొంపాడవీధిలో కౌంటర్లు ఏర్పాటు చేశారు.

టిక్కెట్లు కావాలంటే..: ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా కొన్ని టికెట్లు జారీ చేశారు. 24న 12 గంటల నుంచి క్యూలైన్ల వద్ద కూడా విక్రయిస్తారు. 25న ఉదయం 5 గంటల వరకు క్షీరాభిషేకం, అనంతరం రూ.300, రూ.100 టికెట్లను ఆరోజు రాత్రి వరకు తీసుకోవచ్చు.

విధులు కేటాయించిన వారి సంఖ్య ఇలా..

అదనపు ఎస్పీలు: 6 డీఎస్పీలు: 16 సీఐలు: 50

ఎస్సైలు: 170 సిబ్బంది: 2,500 దేవాదాయశాఖ సిబ్బంది: 100

వాలంటీర్లు: 200 పారిశుద్ధ్య కార్మికులు: 150

నిఘా కెమెరాలు(శాశ్వతం): 53

తాత్కాలికం: 76

ఊరంతా వేడుకే..!

● అట్టహాసంగా 'రథసప్తమి సప్తాహ్' ఉత్సవాలు

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం, సాంస్కృతికం

డప్పుల చప్పుళ్లు.. మంగళ వాయిద్యాలు.. కళా ప్రదర్శనలు.. క్రీడా విన్యాసాలు.. సంప్రదాయాలను గుర్తు చేస్తూ.. సందడిని మేళవిస్తూ.. రథసప్తమి సప్తాహ్ ఉత్సవాల జోరు కొనసాగుతోంది. నగరంలో ఎటు చూసినా పండగ కళ ఉట్టిపడుతోంది. అయిదో రోజు శుక్రవారం ఆధ్యాత్మిక శోభ రెట్టింపైంది.

శ్రీకాకుళం నగరంలోని పాలకొండ రోడ్డు మీదుగా సాగుతున్న శోభాయాత్ర

★ 80 అడుగుల రహదారిలో సామూహిక సూర్యనమస్కారాలు నిర్వహించారు.

★ ఏడు రోడ్ల కూడలి వద్ద గల ఎన్టీఆర్ నగరపాలకోన్నత పాఠశాల మైదానంలో క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి.

జబర్దస్త్ ఆటో రాంప్రసాద్ బృందం ప్రదర్శన

★ కోడిరామ్మూర్తి మైదానం జనాలతో కిటకిటలాడింది. ఫుడ్ ఎగ్జిబిషన్, లేజర్ షోతో పాటు జబర్దస్త్ రాంప్రసాద్ బృందం హాస్యవల్లరి, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్ని చూసేందుకు భారీగా తరలివచ్చారు.

★ ఆర్ట్స్ కళాశాల నుంచి డే అండ్ నైట్, ఏడురోడ్ల కూడలి, మిల్లు జంక్షన్ మీదుగా అరసవల్లి వరకు 56 రకాల కళారూపాలతో శోభాయాత్ర ఆద్యంతం ఆకట్టుకుంది.

★ నేడు కోడిరామ్మూర్తి మైదానంలో సినీ సంగీత దర్శకుడు తమన్ సంగీత విభావరి, వివిధ కార్యక్రమాలు జరగనున్నాయి.

సామూహిక సూర్యనమస్కారాల్లో పాల్గొన్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్, ఇతర అధికారులు

డప్పు కొట్టి యాత్రను ప్రారంభిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, తదితరులు

ఆటలాడుకోవడానికి వచ్చారా..?

బీఆర్ఏయూలో నిధుల దుర్వినియోగంపై పీయూసీ ఛైర్మన్ తీవ్ర అసంతృప్తి

రూ.181 కోట్ల మేర ఆడిట్ అభ్యంతరాలపై అసహనం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: డా.బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో నిధుల దుర్వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ (పీయూసీ) ఛైర్మన్ కూన రవికుమార్ సహ సభ్యుడు ఎన్.ఈశ్వరరావు తదితరులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు రూ.181 కోట్ల మేర ఖర్చుకు సంబంధించి 62 ఆడిట్ అభ్యంతరాలు ఉండటంతో ఉపకులపతి రజనిని ప్రశ్నించారు. తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎక్కడా నిధులు దుర్వినియోగం కాలేదని ఆమె ఇచ్చిన వివరణకు సంతృప్తి చెందలేదు. శ్రీకాకుళం నగరంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం, ట్రిపుల్ఐటీ, జేఎన్టీయూ విజయనగరం తదితర విద్యాసంస్థలకు సంబంధించి ఖర్చుల నివేదికలపై సమీక్షించింది.

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, కమిటీ సభ్యులు

బాధ్యతారాహిత్యాన్ని క్షమించం..

విశ్వవిద్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరుగుతున్నాయని.. కావాల్సిన వారినే నియమిస్తున్నారంటూ ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు ప్రస్తావించారు. వీసీ స్పందిస్తూ ఏడుగురు రెగ్యులర్ ప్రొఫెసర్లు, అయిదుగురు నాన్ టీచింగ్ సిబ్బంది ఉన్నారని, నిర్వహణ కష్టంగా ఉందని..ఆలోచించి పరిష్కారం చూపాలన్నారు. ఛైర్మన్ స్పందిస్తూ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని.. కమిటీ ఏం చేయాలో చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బాధ్యతారాహిత్యాన్ని కమిటీ క్షమించదని ఉద్ఘాటించారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత అధికారి ఆడిట్ వ్యవహారాలు చూడటమేంటి?

అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో నిధుల ఖర్చు, బడ్జెట్‌కు సంబంధించి సభ్యులు ఎన్.ఈశ్వరరావు, గౌతు శిరీష, జి.సత్యనారాయణ అడిగిన ప్రశ్నలకు వీసీ సమాధానాలు ఇవ్వలేకపోయారు. వర్సిటీ ప్రారంభమై 18 ఏళ్లయినా ఫైనాన్స్ అధికారి లేకపోవడమేంటని ప్రశ్నించారు. సమావేశానికి హాజరైన విద్యాసంస్థల ప్రతినిధులు కమిటీ అడిగిన సమాచారం కాకుండా వారికి నచ్చినట్లు తీసుకురావడంతో ఛైర్మన్ అసహనం వ్యక్తం చేశారు. 'కమిటీ అంటే ఏమనుకున్నారు.. ఆటలాడుకోవడానికి వచ్చారా? అంటూ ఆగ్రహానికి గురయ్యారు. అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో ఆడిట్ అభ్యంతరాలపై ప్రశ్నించగా దస్త్రాలు సరిగా లేవని అకౌంట్లు చూస్తున్న విశ్రాంత ఉద్యోగి సమాధానమివ్వడంతో సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. '2013లో ఉద్యోగ విరమణ పొందిన ఆడిట్ అధికారి ఇప్పటికీ అకౌంట్లు చూడటమేంటి.. క్వాలిఫైడ్ వ్యక్తులు లేరా' అని సభ్యుడు జి.సత్యనారాయణ ప్రశ్నించారు. అనుభవం ఉండటంతో కొనసాగించామని వీసీ సమాధానమిచ్చారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నివేదికలు చూపుతున్నారని.. 2024-25 ఖర్చులు, 2025-26 చివరి దశకు వస్తున్నా వాటికి సంబంధించిన వివరాలు ఎందుకు సమర్పించలేదని ప్రశ్నించారు.

నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

● కార్యకర్తల రక్తదానం

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆమదాలవలస, నరసన్నపేట, ఎస్ఎంపురం(ఎచ్చెర్ల)లో తెలుగు యువత రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసింది. మొత్తం 150 యూనిట్ల రక్తం అందించినట్లు రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు పి.జగన్మోహనరావు తెలిపారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు ఎన్.ఈశ్వరరావు, బగ్గు రమణమూర్తి, తెదేపా శ్రీకాకుళం నియోజకవర్గ అధ్యక్షుడు మొదలవలస రమేష్ ఆయా శిబిరాల్లో పాల్గొన్నారు.

ఎస్ఎంపురంలో రక్తదాతలను అభినందిస్తున్న ఎంపీ కలిశెట్టి

10,116 చామంతి పువ్వులతో అర్చన

వసంత పంచమి సందర్భంగా జిల్లాలోని అమ్మవారి ఆలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. జ్ఞాన సరస్వతీ దేవిగా జగన్మాత భక్తులకు దర్శనమిచ్చారు. చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించారు. సారవకోట మండలం అవలింగిలో 10,116 తెల్ల చామంతి పువ్వులతో నీలమణిదేవి అమ్మవారికి అర్చన చేశారు. అదే ఈ చిత్రం.
– న్యూస్‌టుడే, సారవకోట

46,840 ఎకరాల్లోనే ఈ-పంట నమోదు

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో వచ్చే నెల 20లోగా ఈ- పంట నమోదు పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి కె.త్రినాథస్వామి సూచించారు. కోటబొమ్మాళి మండలం జర్జంగి గ్రామంలో శుక్రవారం ఈ- పంట నమోదును శుక్రవారం ఆయన పరిశీలించారు. జిల్లాలో 2,32,450 ఎకరాలకు కేవలం 46,840 ఎకరాల్లో మాత్రమే వివరాల నమోదు జరిగిందని పేర్కొన్నారు. కోటబొమ్మాళి మండలంలో 8,200 ఎకరాలకు 1,832 ఎకరాలు మాత్రమే పూర్తికావడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సహాయ సంచాలకుడు జగన్మోహన్‌రావు, వ్యవసాయాధికారి గోవిందరావు, వ్యవసాయ సహాయకురాలు పద్మజ ఉన్నారు.

మంచినీళ్లు లేవు.. మరుగుదొడ్లు బాలేవు..!

ఆర్టీసీ సేవలపై ఐవీఆర్ఎస్ సర్వేలో అసంతృప్తి

– న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

ప్రజారవాణాశాఖ(ఆర్టీసీ) సేవలపై ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇటీవల ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా అభిప్రాయాలను సేకరించింది. జిల్లాలోని పలాస, టెక్కలి, శ్రీకాకుళం-1, 2 డిపోల పరిధిలోని పలువురికి ఫోన్ చేయగా బస్టాండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎక్కువ మంది తెలియజేశారు.

★ ఐవీఆర్ సర్వేలో ఆర్టీసీ సిబ్బంది ప్రవర్తన, బస్టాండ్లలో వసతుల పరిస్థితి, పారిశుద్ధ్య, మరుగుదొడ్ల నిర్వహణపై జిల్లా ప్రయాణికులు అభిప్రాయాలు వెల్లడించారు.

★ టాయిలెట్స్ సౌకర్యం అందుబాటులో ఉందా అనే ప్రశ్నకు 52.1 శాతం మంది చెప్పగా.. 47.9 శాతం మంది లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, సుదూర ప్రయాణికులకు ఇది పెద్ద సమస్యగా ఉందని అభిప్రాయం వ్యక్తపరిచారు.

★ డ్రైవర్, కండక్టర్ సేవలెలా ఉన్నాయనే ప్రశ్నకు 83 శాతం మంది బాగున్నాయని చెప్పారు.

★ ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితంగా అనిపిస్తుందా అని అడగ్గా 74.5 శాతం మంది అవునని బదులిచ్చారు.

★ బస్టాండ్లలో శుభ్రత, సీటింగ్, వెయిటింగ్ హాళ్లు, ఇతర సౌకర్యాలపై 49.3 శాతం అసంతృప్తి వ్యక్తం చేశారు.

★ తాగునీటి సౌకర్యం కూడా అందుబాటులో లేదని 41.3 శాతం మంది చెప్పారు.

కోనాం.. కొనలేం..!

కోనాం చేపకు ముళ్లు ఉండకపోవడంతో అంతా ఇష్టంగా తింటారు. సాధారణంగా మిగిలినవాటితో పోలిస్తే ధర ఎక్కువగానే ఉంటుంది. ఈ ఏడాది ఈ రకం చేపలు స్థానికంగా చిక్కకపోవడంతో ఒడిశా నుంచి తీసుకురావాల్సి వస్తుండడంతో డిమాండ్ మరింత పెరిగింది. గతేడాది వరకు కిలో రూ.500 వరకు ఉంటే.. ప్రస్తుతం సోంపేట, జిల్లాలోని ఇతర మార్కెట్లలో పెద్ద కోనాం చేప కిలో రూ.1,200 వరకు పలుకుతోంది. ధర అమాంతం ఒక్కసారిగా పెరిగిపోవడంతో కొనేందుకు సామాన్యులు ముందుకు రావట్లేదు. సాధారణంగా నవంబరు నుంచి మార్చి వరకు ఇవి భారీగా దొరుకుతాయి. సముద్రంలో వాతావరణ మార్పులు చోటు చేసుకోవడంతో వివిధ ప్రాంతాలకు వెళ్లి వేట సాగించినా చేపలు కనిపించకపోవడంతో మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
– న్యూస్‌టుడే, సోంపేట

(c) eenadu

విద్యా రంగం బలోపేతమే లక్ష్యం

కలెక్టరేట్(శ్రీకాకుళం): విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు కేటాయిస్తున్న నిధులు పూర్తిస్థాయిలో విద్యార్థుల కోసం వినియోగించాలన్నారు. నియామకాల విషయంలో స్పష్టమైన విధానాలు పాటించాలని స్పష్టం చేశారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, MVP Colony Branch, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. ADARI KANNA RAO** S/o A Narasinga Rao by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

Srikakulam District, Ranasthalam Sub-District, Ranasthalam Mandalam, Pydi Bhimvaram Gram panchayat, Varisam Revenue Village, adjacent Varisam village, approved by DTCP, Hyderabad vide LP No.28/2010/V in which **Plot No.425** an extent of 201.66 sq. yards or 169.39 sq. meters of vacant site covered by S. No. 109-24 part is bounded by: **EAST** : 33 feet wide road - 33 feet ; **SOUTH** : Plot No.426 site - 33 feet ; **WEST** : Plot no.436 feet - 33 feet ; **NORTH** : Plot no.424 site - 33 feet.

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam
Dt.23.01.2026
Mobile No.9885166648
Mail: sreenivaskoduri@gmail.com

యూకో బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)
N.D. కాంప్లెక్స్, కృష్ణా పార్క్ రం, పాలకొండ రోడ్, శ్రీకాకుళం - 532001 (A.P.)
విజయవాడ జోన్, సెల్: 9230502188 - మీ నమ్మకాన్ని గౌరవిస్తున్నాం

ఇ-వేలం ప్రకటన బహిరంగ నోటీసు (స్థిరాస్తి)

(2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) చట్టం ప్రకారం)

[illegible]

డిమాండ్ నోటీసు తేదీ: 23-11-2022 ... రూ.13,98,817.12/- ... స్వాధీనం తేదీ: 08-06-2023 ... రూ.12,82,583.80/- ...

[illegible]

[illegible] ... 2888012000267కు జమ చేయవలెను. (10) బిడ్ ఫారం ఒక ప్రతితోపాటు అనుబంధాలను ఆన్‌లైన్ ద్వారా సమర్పించినవి. (UTR నెబరు కూడా తెలుపుతూ) పైన వివరించిన చిరునామాలోని అధీకృత అధికారి, యూకో బ్యాంకు వారికి సమర్పించవలెను. లేదా వాటి సాఫ్ట్ ప్రతులను ఇ-మెయిల్ ద్వారా wrlkak@uco.bank.in కు సమర్పించవలెను. (11) విజేయుడైన పాటదారుడు అమ్మకం మొత్తంలోని 25 శాతాన్ని (వ్యాలెట్ ద్వారా ఇదివరలో చెల్లించిన ఎర్నెస్టు మనీతో) వెంటనే అనగా ఇ-వేలం అమ్మకం ముగియగానే అదే రోజున లేదా అమ్మకం అయిన మరుసటి రోజున పైన వివరించిన పద్ధతిలో చెల్లించవలెను. మరియు కొనుగోలు ధరలోని మిగతా 75 శాతం మొత్తాన్ని 15 రోజులలోగా లేదా అధీకృత అధికారిచే అమ్మకం నిర్ధారించిన తేదీ నుంచి గల పొడిగించిన సమయంలోగా చెల్లిచవలెను. ఏ సమయంలోనైనా తప్పు జరిగినచో అప్పటికి జమచేసిన అన్ని మొత్తాలతోపాటు డిపాజిట్ చేసిన ఎర్నెస్టు మనీను రద్దు చేయబడును. (12) విజేయులు కాని పాటదార్ల ఇఎండిని, ఇ-వేలం అమ్మకం ముగిసినంతట, 3 రోజులలోగా వాపసు చేయబడును మరియు దీనికి ఏలాంటి వడ్డీ ఉండదు. (13) అమ్మకంను బ్యాంకు నిర్ధారించవలెను. అమ్మకం ముందు పూర్తి మొత్తాన్ని రుణగ్రస్తుడు చెల్లించినచో, అమ్మకం జరుపబడదు. (14) ఆస్తి "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లే" ప్రాతిపదికన అమ్మబడును మరియు ఆసక్తిగల పాటదారుడు బ్యాంకు అభియోగాలతోపాటు ఏ అధికారి ద్వారా ఆస్తికి సబంధించిన వివరాలను బాగా తెలుసుకొనవలెను మరియు తమ బిడ్‌లు సమర్పించే ముందుగా ఆస్తికి సంబంధించిన టైటిల్, విస్తీర్ణం, నాణ్యత మరియు పరిమాణాలపై వారు సంతృప్తి చెందాలి. ఆన్‌లైన్ బిడ్ సమర్పించిన తరువాత అమ్మకానికి ఉంచిన ఆస్తిపై చేరిన ఏవిధమైన క్లైమ్‌లు, అభియోగాలు, ఎన్‌కంబరెన్స్‌లు, ఏ ఇతర విషయం మొ॥నవి వాటిని పరిగణించబడవు. ఏ సమయంలోనైనా తప్పిదం చేసినచో జమ చేసిన ఇఎండీతో అన్ని మొత్తాలు రద్దు చేయబడును. (15) క్రింది సంతకదారునికి ఏ బిడ్‌నైనా తన ఇష్టానుసారం అంగీకరించుటకు లేదా నిరాకరించుటకు లేదా ఎలాంటి ముందస్తు నోటీసు మరియు ఏ కారణం చూపకుండా అమ్మకంలోని ఏ నియమ నిబంధనలకైనా సవరించుటకు/అమ్మకం రద్దుకు/అమ్మకం వాయిదా వేయుటకు/పొడిగించుటకు పూర్తి హక్కు గలదు. (16) అమ్మకందారుడే స్టాంపు సంతకం, ఛార్జీలతోపాటు అమ్మకం పత్రం రిజిస్ట్రేషన్ ఖర్చులు, అన్ని పన్నులు, ధరలు, ప్రభుత్వం లేదా ఏ అధికారి మొ॥ వారికి చెల్లించవల్సిన స్థానిక బకాయిలు, ప్రస్తుతం మరియు భవిష్యత్తు రెండింటిలో మరియు ఆస్తికి సంబంధించిన వాటి ఖర్చును భరించవలెను. విజేయుడైన పాటదారుని పేరిట మాత్రమే అమ్మకం పత్రం ఇవ్వబడును. (17) ఆసక్తి గల కొనుగోలుదారుడు పైన వివరించిన ఆయా ఆస్తులు ఎదురుగా సూచించిన తేదీ మరియు సమయంలలో ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చును. (18) అమ్మకం 2002 సర్ఫేసి చట్టం/ నిబంధనలు మరియు పైన వివరించిన షరతులకు లోబడి యుండును. (19) ఒకవేళ బకాయి మొత్తాలను పూర్తిగా చెల్లించనిచో పైన తెలిపిన తేదీలలో, 2002 సర్ఫేసి చట్టంలోని నిబంధన 9(1) క్రింద పైన తెలిపిన రీతిలో వేలం అమ్మకం నిర్వహణకు పై సదరు రుణంకు చెందిన పై రుణగ్రస్తుడు/ మార్టిగేజుదారులకు ఇవ్వబడిన 30 రోజుల నోటసుగా కూడా ఈ ప్రకటనను భావించాలి. (20) ఒకవేళ ఆస్తి విలువ 50 లక్షలకు మించి యున్నచో 1 శాతం టీడీఎస్‌ను విజేయుడైన పాటదారుడు చెల్లించవలెను. (21) ఇఎండి మరియు పత్రాలు సమర్పణకు గల ఆఖరి తేది మరియు సమయం: BAANKNET నిర్దేశానుసారం.

ప్రత్యేక సూచన/హెచ్చరిక: పాటదారులు తమ ఇష్టానుసారం చివరి నిమిషాలు/ సెంకెడ్లలో బిడ్డింగ్ చేయటం మానుకోవలెను. అమ్మకందారుని విషయంలో మిగెలిన ఏవిధమైన అలసత్వాలకు/ తప్పిదాలకు (ఇంటర్‌నెట్ పనిచేయకపోవడం, విద్యుత్ అంతరాయం మొ॥నవి) యూకో బ్యాంకు గానీ లేదా సర్వీసు ఏర్పాటుదారుడు గానీ బాధ్యులు కారు. అలాంటి సందర్భాలలో అలాంటి క్లిష్ట పరిస్థితులు అధిగమించుటకు పాటదారులు, కావాల్సిన అన్ని సదుపాయాలు/ తరుణోపాయంలు అనగా విద్యుత్ సరఫరా బ్యాక్-అప్ మరియు కావాల్సినది ఏదైనా అనగా అలాంటి సందర్భంను అధిగమించుటకు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొటానికి కావాల్సిన సదుపాయాలను ఏర్పాటుచేసుకోవలెను.

స్థలం: శ్రీకాకుళం
తేది: 23-01-2026

సం/- అధీకృత అధికారి
యూకో బ్యాంక్

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

ఆర్యవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం
నేడు,రేపు ఆర్యవైశ్య అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి
ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, ఆర్యవైశ్య అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (24 జనవరి 2026 శనివారం), రేపు (25 జనవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు **9154918858, 8008621414** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా మరియు యాప్ ద్వారా కూడ రిజిస్ట్రేషన్ చేయదలచిన అవివాహితుల బయోడేటా, ఫోటోలు పైన తెలియచేసిన వాట్సాప్ ఫోన్ నంబర్లకు పంపవచ్చు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: రథసప్తమి వేడుకల్లో భాగంగా శ్రీకాకుళం నగరపాలకోన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు, జిల్లా స్థాయి గ్రామీణ క్రీడా పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే గొండు శంకర్ క్రీడా జ్యోతి వెలిగించిన అనంతరం బెలూన్లు, కపోతాలను ఎగరేశారు. రాష్ట్ర కనీస వేతన బోర్డు కార్పొరేషన్ ఛైర్మన్ పి.శ్రీనివాసరెడ్డి, సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, వంశధార ప్రాజెక్టు ఛైర్మన్ అరవల రవీంద్ర క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.

నేడు ఫైనల్ రౌండ్

జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో 14 జట్లు పాల్గొన్నాయి. తొలి రోజు పల్నాడు, వైఎస్ఆర్, విజయనగరం, నెల్లూరు, కృష్ణా, కాకినాడ, బాపట్ల, నరసన్నపేట, కురుపాం, మన్యం జట్లు పోటీ పడ్డాయి. మంచు కారణంగా పూల్ నిర్ణయించకపోవడంతో శనివారం క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్ రౌండ్లు జరగనున్నాయి. పూల్ గేమ్‌లో 8 జట్ల అనంతరం నాలుగు జట్లు తుది పోరులో పాల్గొంటాయి. కర్రసాము, బరువులు ఎత్తడం పోటీలు నిర్వహించనున్నారు. రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షురాలు కేవీ ప్రభావతి, యాక్టివ్ అధ్యక్షుడు అర్జున్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు నక్క రామకృష్ణ, కార్యదర్శి సాధు ముసలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	165	285	305

జోష్..!

అఘోరా ప్రదర్శన

ఆకట్టుకున్న పల్సర్ బైక్ ఝాన్సీ బృందం

రథసప్తమి సప్తాహ సందర్భంగా శ్రీకాకుళం నగరంలో ఒక వైపు క్రీడలు, మరోవైపు సాంస్కృతిక, కళా ప్రదర్శనలతో సందడి నెలకొంది. కోడిరామ్మూర్తి స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. హాస్య కళాకారులు పంచ్ డైలగులతో కడుపుబ్బ నవ్వించడంతో ప్రేక్షకులు కేరింతలు కొట్టారు. పలువురి నృత్యాలు ఉర్రూతలూగించాయి. అరసవల్లి స్థల పురాణ విశేషాలతో లేజర్ షో, రథసప్తమి ఉత్సవాలు, సిక్కోలు విశేషాలు, ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు చిత్రాలతో లేజర్ షో కనువిందు చేసింది. మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాకారులను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, సహాయ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్‌కుమార్, ఎమ్మెల్యే గొండు శంకర్ సత్కరించారు. శనివారం సాయంత్రం తమన్ సంగీత విభావరి, ఇతర కళా ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం, సాంస్కృతికం

డా.నీరజా సుబ్రహ్మణ్యం శిష్య బృందం శాస్త్రీయ నృత్యం

ఉర్రూతలూగిస్తున్న రమణ బృందం

పాడుతున్న చిన్నారి వాగ్దేవి

కళాకారిణి సంప్రదాయ నృత్యం

కళాకారిణుల ప్రదర్శన

1 నుంచి భూ విలువల ధరల సవరణ అమలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: సవరించిన భూ విలువల ధరలు వచ్చే నెల 1 నుంచి అమలు చేయనున్నట్లు జిల్లా రిజిస్ట్రార్ (ఎఫ్ఏసీ) ఎ.నాగలక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా మారిన విలువలతో కూడిన ప్రతులను ప్రజాభిప్రాయం, అభ్యంతరాల కోసం ఈ నెల 25 నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచనున్నారు. డేటా ఎంట్రీ, చెక్ లిస్టు, పరిశీలన ప్రక్రియ పూర్తిచేసిన అనంతరం 29న ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి 30న గ్రీవెన్స్‌లో అవసరమైన మార్పులు చేపట్టనున్నారు. 31న పూర్తిచేసిన నూతన భూ విలువల సవరణలు జేసీ ఆధ్వర్యంలో కమిటీ ఆమోదానికి పంపనున్నారు.

తాళాలు వేసి ఉన్న ఇళ్లే లక్ష్యం

- ముగ్గురు దొంగల అరెస్టు
- 12 చోరీ కేసుల్లో రూ.35 లక్షల విలువైన బంగారం స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ శ్రీనివాసరావు

నరసన్నపేట, న్యూస్‌టుడే: పగలంతా శుభకార్యాలకు సామగ్రి సరఫరా చేసి తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే ముఠాను జలుమూరు ఎస్సై అశోక్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. జలుమూరు, నరసన్నపేట, సారవకోట, పోలాకి పోలీసుస్టేషన్ల పరిధిలో 12 కేసులకు సంబంధించి ముగ్గురిని జలుమూరు మండలం కొమనాపల్లి కూడలి వద్ద శుక్రవారం అరెస్టు చేశారు. ఈ మేరకు అదనపు ఎస్పీ శ్రీనివాసరావు స్థానిక సీఐ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. జలుమూరు మండలం అంధవరం పంచాయతీ శివారు గ్రామం గంగన్నపేటకు చెందిన చల్ల అచ్యుతరావు శుభకార్యాలకు సామగ్రి సరఫరా చేస్తుంటారు. అతని వద్ద మాకివలసకు చెందిన పొన్నాన యోగేశ్వరరావు, అల్లు నరేంద్రకుమార్‌లు పనిచేస్తున్నారు. వీరు ముగ్గురూ పగలు తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించి రాత్రి దొంగతనాలకు పాల్పడుతున్నారు. జలుమూరు మండలం నగిరికటకం, జలుమూరు, సైరిగాం, అల్లాడ, శ్రీముఖలింగం, కూనలచ్చున్నాయుడుపేట, సారవకోట మండలం బుడితి, నరసన్నపేట మండలం కోమర్తి, పోలాకి మండలం తలసముద్రం తదితర గ్రామాల్లో వీరిపై 12 కేసులు నమోదయ్యారు. వీరి నుంచి రూ.35 లక్షల విలువైన బంగారు నగలు, 800 గ్రాముల వెండి ఆభరణాలు, ఇతర సామగ్రి, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. మీడియా సమావేశంలో టెక్కలి డీఎస్పీ లక్ష్మణరావు, సీఐ ఎం.శ్రీనివాసరావు, ఎస్సైలు అశోక్‌బాబు, రంజిత్, శేఖర్, అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

కార్మికుడి బలవన్మరణం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక మెట్టవీధికి చెందిన ఏదూరు వీరన్న(49) అనే కార్మికుడు ఉరి వేసుకుని గురువారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు.. గత కొన్నేళ్లగా మద్యానికి బానిసైన ఇతడు మద్యం తాగేందుకు ఇంట్లో డబ్బులు ఇవ్వలేదని మనస్తాపానికి గురయ్యారు. ఇంట్లో ఎవరూలేని సమయంలో బలవన్మరణానికి పాల్పడ్డారు. మృతదేహానికి టెక్కలి జిల్లా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. భార్య పున్నమ్మ, కుమారుడు సంతోష్‌కుమార్ ఉన్నారు. టెక్కలి పోలీసులు కేసు నమోదుచేశారు.

13 మందిపై కేసు నమోదు

రణస్థలం, న్యూస్‌టుడే: మండలంలోని నగరప్పాలెంలో పానీయాల పరిశ్రమ నిర్మాణాన్ని అడ్డుకున్నారని, అనుమతి లేకుండా టెంటు వేశారని, గేటు లోపలికి వెళ్లి అడ్డుకున్నందుకు 13 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

పశువులకు బీమా.. పాడి రైతుకు ధీమా

న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పశుపోషకులకు చేయూతనిస్తోంది. మినీ గోకులం, రాయితీపై పశుగ్రాస విత్తనాల సరఫరా వంటి పథకాలు ఇప్పటికే అమలు చేస్తోంది. పశువులు అకాల మరణం చెందినా పాడి రైతులకు నష్టం కలగకుండా ఉండేందుకు తాజాగా పశు బీమా అందించేందుకు చర్యలు చేపడుతోంది. పాడి రైతులకు 85 శాతం రాయితీ ఇస్తోంది. ఇందులో భాగంగా మన జిల్లాకు రూ.10 లక్షల రాయితీ నిధులు విడుదల చేసింది. ఒకసారి ప్రీమియం చెల్లిస్తే మూడేళ్ల వరకు బీమా వర్తించేలా చర్యలు తీసుకుంది. ఈ నెల 19 నుంచి కొత్త బీమా పథకం అమలులోకి వచ్చింది.

జిల్లాలో ఆవులు: 3,41,335
గేదెలు: 25,451
గొర్రెలు: 6,41,490
మేకలు: 3,24,438
పందులు: 2,024

- ఒకసారి ఈనిన రెండు నుంచి పది సంవత్సరాల వయసు గల ఆవులు, మూడు నుంచి పన్నెండు సంవత్సరాల వయసు ఉన్న గేదెలకు ఈ పథకం వర్తిస్తుంది.
- ఒక కుటుంబానికి లేదా రేషన్ కార్డుకు పది పశువుల వరకు ఈ బీమా వర్తిస్తుంది.

పశువు రకం	బీమా మొత్తం (రూ.)	చెల్లించాల్సిన ప్రీమియం (రూ.)	ప్రభుత్వ రాయితీ
మేలు జాతి	30,000	1,920	1,632
నాటు జాతి	15,000	960	816

- మేలు జాతి ఆవులు, గేదెలు ఏదైనా కారణంతో మరణిస్తే ఒక్కో దానికి రూ.30 వేలు, నాటు రకం ఆవులు గేదెలకు ఒక్కో దానికి రూ.15 వేలు వస్తుంది.
- ఈ పథకం 6.40 శాతం ప్రీమియంతో మూడేళ్లు వర్తిస్తుంది.
- ఆరు నెలలు, ఆపైన వయసున్న గొర్రెలు, మేకలు, పందులకు ఈ పథకం వర్తిస్తుంది.
- ఒక కుటుంబానికి లేదా ఒక రేషన్ కార్డుకు ఒక సంవత్సరానికి వంద జీవాలు వరకు బీమా వర్తిస్తుంది.
- గొర్రె, మేక, పంది మరణిస్తే ఒక్కో దానికి రూ.6 వేలు వస్తుంది.

మేకలు, గొర్రెలు, పందులకు..	బీమా మొత్తం(రూ.ల్లో)	చెల్లించాల్సిన ప్రీమియం (రూ.)	ప్రభుత్వ రాయితీ
3 శాతం ప్రీమియంతో ఏడాదికి	6,000	180	153
4.5 " " రెండేళ్లకు	6,000	270	230
4.5 " " మూడేళ్లకు	6,000	375	319

సద్వినియోగం చేసుకోవాలి

బీమా పథకం పాడి రైతులకు చాలా ఉపయోగపడుతుంది. ఏ కారణంతో అయినా పశువులు మరణిస్తే బీమా వస్తుంది. రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ శ్రీకాకుళం జేడీ కె.రాజగోపాలరావు తెలిపారు.

సురభి సౌరభం..

రథసప్తమి సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని అంబేడ్కర్ ఆడిటోరియంలో శుక్రవారం మాయాబజార్ నాటకాన్ని ప్రదర్శించారు. హైదరాబాద్‌కు చెందిన సురభి రేకాందర్ వేణుగోపాలరావు దర్శకత్వంలో సుమారు 40 మంది కళాకారుల ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రేక్షకులు చప్పట్లతో వారిని అభినందించారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

నాణ్యమైన విద్య అందేలా చర్యలు

మేఘనను అభినందిస్తున్న ఆర్జీయూకేటీ వీసీ విజయ్‌కుమార్ తదితరులు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఆర్జీయూకేటీ పరిధిలోని శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన సాంకేతిక విద్యనందించేలా చర్యలు తీసుకొంటున్నామని ఆర్జీయూకేటీ వీసీ ఆచార్య ఎం.విజయ్‌కుమార్, రిజిస్ట్రార్ అమరేంద్ర కుమార్‌లు అన్నారు. ఎచ్చెర్ల మండలం షేర్‌మహ్మద్‌పురంలోని స్థానిక ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్‌ను శుక్రవారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల అంతర్ వర్సిటీ యోగా పోటీల్లో పాల్గొని జాతీయస్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న కె.మేఘనకు బహుమతి అందజేశారు. వారు మాట్లాడుతూ శ్రీకాకుళం క్యాంపస్‌లో విద్యార్థినులపై జరిగిన వేధింపులపై వచ్చిన ఫిర్యాదులపై నివేదిక ఉన్నతస్థాయిలో ఉందన్నారు. ఈ నివేదికపై ఏ నిర్ణయం తీసుకోవాలన్నదానిపై ఎవరికీ స్పష్టత లేకపోవటంతో జాప్యం జరుగుతుందన్నారు. ఏదేమైనా వర్సిటీ, విద్యార్థులు ప్రయోజనాలు ముఖ్యమని చెప్పారు. శ్రీకాకుళం క్యాంపస్‌కు అకడమిక్ పరంగా పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలని, పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆర్జీయూకేటీలో కొన్ని బ్రాంచుల్లో ఆచార్యుల కొరత ఉందని దీనిని దృష్టిలో ఉంచుకొని రెగ్యులర్ ఆచార్యులు నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందన్నారు. క్యాంపస్ డైరెక్టర్ డా. కె.వి.జి..డి.బాలాజీ, ఏవో ముని రామకృష్ణ, అకడమిక్ డీన్ శివరామకృష్ణ పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో టీకా ఘటనపై విచారణ కమిటీ నియామకం

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: గాయమైందని శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ సర్వజనాసుపత్రికి వెళ్లిన బాలుడికి కుక్క కాటు టీకా వేసిన ఘటనపై విచారణకు కమిటీని నియమిస్తూ జీజీహెచ్ సూపరింటెండెంట్ లుకలాపు ప్రసన్నకుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జనరల్ మెడిసన్ విభాగాధిపతి సునీల్‌నాయక్, ఇన్‌ఛార్జి ఆర్ఎంవో బాలసుభాషిణి, జనరల్ మెడిసన్ వైద్యురాలు మాధురీదేవి, నర్సింగ్ సూపరింటెండెంట్ సంధ్యారాణి బృందం బాలుడి ఆరోగ్య పరిస్థితి, కుక్క కాటు టీకా వేసిన వ్యవహారంపై సమగ్ర విచారణ చేసి నివేదిక సమర్పించనుంది.

కాబోయే వైద్యులకు సామాజిక పాఠాలు..!

న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

వైద్య విద్యార్థులు పుస్తకాలు, ప్రయోగశాలలకు పరిమితం కాకుండా సమాజంతో మమేకం కావాలనే లక్ష్యంతో జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) అమలు చేస్తున్న 'కుటుంబ దత్తత కార్యక్రమం' (ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం) కీలకంగా మారుతోంది. ఇందులో భాగంగా ఎంబీబీఎస్ విద్యార్థులు నేరుగా కుటుంబాలతో అనుసంధానమై ప్రజారోగ్య పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభిస్తోంది.

రామజోగిపేటలో ఆరోగ్య వివరాలు సేకరిస్తున్న వైద్య విద్యార్థినులు

ఐదేళ్ల పాటు ఆరోగ్య సంరక్షణ

- శ్రీకాకుళం నగరంలోని బోధనాసుపత్రిలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని తప్పనిసరి చేశారు.
- వైద్య విద్యార్థులకు కమ్యూనిటీ మెడిసన్ విభాగం ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి ఆయా కుటుంబాలకు ఐదేళ్ల పాటు ఆరోగ్య సంరక్షణ అందేలా పర్యవేక్షిస్తారు.
- జీజీహెచ్‌లో ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులు 400 మంది, మూడు, నాలుగు సంవత్సరాల విద్యార్థులు 300 మంది (మొత్తం 700 మంది) 5 కుటుంబాలు చొప్పున 3,500 కుటుంబాలను దత్తత తీసుకున్నారు.
- ఎచ్చెర్ల మండలం ముద్దాడపేట, రామజోగయ్యపేట, శ్రీకాకుళం నగర పరిధి గుజరాతీపేట, సీపన్నాయుడుపేట, పీఎన్ కాలనీ, హయాతీనగరం, ఫాజుల్‌బేగ్‌పేట తదితర ప్రాంతాల్లో కుటుంబాలను దత్తత తీసుకున్నారు.

బాధ్యత పెరుగుతుంది..

జాతీయ వైద్య మండలి కుటుంబ దత్తత కార్యక్రమం ప్రవేశపెట్టింది. వైద్య విద్యార్థులకు, ఆయా కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుతోంది. కుటుంబ వైద్యానికి ప్రాధాన్యం పెరిగి క్షేత్రస్థాయిలో ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తున్నాయో తెలుస్తుంది. ప్రతి విద్యార్థి 5 కుటుంబాలను దత్తత తీసుకుని ఆరోగ్యానికి సంబంధించి సూచనలిస్తారు. అవసరమైన వారికి దగ్గర్లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు సిఫార్సు చేస్తున్నారు.

– వై.పద్మశ్రీ, కమ్యూనిటీ మెడిసన్ విభాగాధిపతి

ఏం చేస్తారంటే..

- ప్రతి విద్యార్థి ఏటా ఐదు సార్లు ఆయా కుటుంబాల ఇళ్లకు వెళ్తారు. తొలి రెండు సంవత్సరాలు వారి కుటుంబాలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తారు. కుటుంబ సభ్యులందరూ పౌష్టికాహారం తీసుకునేలా పర్యవేక్షిస్తారు.
- చివరి రెండు సంవత్సరాల్లో ఆరోగ్య వివరాలు సేకరించడం, జీవనశైలి, ఆహార అలవాట్లు, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, టీకాలు, గర్భిణుల సంరక్షణ, మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులపై సూచనలు, సలహాలు ఇస్తారు.
- అవసరమైన సందర్భాల్లో సమీప ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేస్తూ చికిత్సకు మార్గనిర్దేశం చేస్తారు.

దావోస్ పర్యటన విజయవంతం

ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: దావోస్ పర్యటన విజయవంతమైందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, ప్రహ్లాద్ జోషితో కలిసి వివిధ సమావేశాల్లో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. భారత విమానయాన రంగం విస్తరణ, భవిష్యత్తు లక్ష్యాలను వివరించామని తెలిపారు. ఈ పర్యటనతో దేశీయ విమానయాన రంగంలో అంతర్జాతీయ సహకారం, పెట్టుబడులు, ఆవిష్కరణలకు మార్గం సుగమమైందని పేర్కొన్నారు.

ప్రశాంతంగా దర్శనం చేసుకోండి

రథసప్తమి సందర్భంగా ఆదివారం అరసవల్లిలో సూర్యనారాయణస్వామిని భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకుని వెళ్లాలని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కోరారు. ఎక్కడా అసౌకర్యం కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారని తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

EENADU Classifieds

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్‌ల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

REAL ESTATE

PLOT FOR SALE

1355 SqYds Plot NH-5 2KM from 'Y' Jn., to Bheemili, &2KM from Anandapuram Beside Urban Wood Layout. @10K. Per SqYd. 9866281672

Newly Launched Commercial Venture at Bhogapuram all Facings & 366 Sq.Yds. Tagarapuvalasa "Y" Jn. towards Airport Road. Suitable for all types of Business. 9992273747.

JOBS

కావలెను: నిడదవోలు మం. శంకరాపురంలో హృదయాలయం మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు జీతం18,000, వార్డెన్లు స్త్రీ/పు జీతం14,000, కేర్‌టేకర్ స్త్రీ/పు జీతం16,000, వంట చేయువారు జీతం 14,000. ✆ 94933 08199, 94920 07476

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ప్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

శుద్ధజలం వృథా..

సోంపేట బాలికోన్నత పాఠశాల వద్ద రెండు నెలల కిందట నుంచి పైపులు మరమ్మతులకు గురికావడంతో ట్యాంకుకు నీటి సరఫరా చేసే సమయంలో లీకేజీ వద్ద జలం పెద్ద ఎత్తున వృథా అవుతోంది. తహసీల్దార్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ఇదే మార్గంలో ఉండటంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సమస్యను పంచాయతీ ఈవో శాంతికుమారి వద్ద ప్రస్తావించగా సంబంధిత అధికారులకు తెలియజేసి మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, సోంపేట

పోటీ పరీక్షలతో మేధస్సు

విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న నిర్వాహకులు

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలతో విద్యార్థులతో మేధస్సు పెరుగుతుందని ఎంఈవో-2 వెంకటరమణ అన్నారు. వజ్రపుకొత్తూరు మండలం చినడోకులపాడు ప్రాథమిక పాఠశాలలో గ్రామాభివృద్ధి కమిటీ, పీఎంసీ ఆధ్వర్యంలో శుక్రవారం పలాస నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందించారు. స్థానిక ప్రధానోపాధ్యాయుడు జి.డిల్లేశ్వరరావు, గ్రామస్థులు, యువత పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి.. నేతాజీ

నేటి యువత నేతాజీ సుభాష్‌చంద్రబోస్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకుని పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల వ్యాప్తంగా శుక్రవారం 'పరాక్రమ దివస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలు, కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో నేతాజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వజ్రపుకొత్తూరులోని ఆర్టీసీ, పలాస మండలం బొడ్డపాడులో విశ్రాంత సైనికులు వేడుకలు జరిపారు. - న్యూస్‌టుడే, బృందం

పలాస మండలం బొడ్డపాడులో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న విశ్రాంత సైనికులు

సందడిగా లోకేశ్ జన్మదిన వేడుకలు

పూండిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి శివాజీ

పలాస తెదేపా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే గౌతు శిరీష, తెదేపా నాయకులు

రాష్ట్ర మంత్రి, తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల వ్యాప్తంగా తెదేపా నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాల్లో కేకులు కోశారు. ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఇచ్ఛాపురం స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, బృందం

కాంప్లెక్స్‌లో సౌకర్యాల కరవు.. స్టాండ్‌లో బస్సులు ఆగవు

ఇచ్ఛాపురంలో ప్రయాణికులకు తప్పని ఇబ్బంది

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం పట్టణ ముఖద్వారంలో ఆర్టీసీ కాంప్లెక్స్, పట్టణం మధ్యలో బస్టాండు ఉంది. బస్టాండులో ప్రైవేటు, ఆర్టీసీ బస్సులు కూడా నిలిపి ప్రయాణికులను గమ్యానికి చేర్చేవారు. ఆర్టీసీ అధికారుల నిర్ణయాలతో ప్రస్తుతం బస్సులను కాంప్లెక్స్‌కే పరిమితం చేశారు. పైగా ఆర్టీసీ ఎక్కాలంటే కాంప్లెక్స్‌కే రావాలని హుకుం కూడా జారీ చేయడంతో గత మూడు నెలలుగా ప్రయాణికులు నానాపాట్లు పడుతున్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో బస్సు దిగేందుకు వృద్ధుల పాట్లు

ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి బస్టాండ్‌కు మధ్య అరకిలోమీటరు దూరం ఉంటుంది. వృద్ధులు, బరువైన సామగ్రిని తమ వెంట తీసుకువచ్చిన ప్రయాణికులు ఇబ్బంది పడుతూ కాంప్లెక్స్‌కు వస్తున్నారు. రాలేని వారు అందుబాటులో ఉండే ప్రైవేటు బస్సులను ఆశ్రయిస్తున్నారు.

✤ ఇచ్ఛాపురం మండలం కొళిగాం నుంచి కవిటి, సోంపేటలకు పల్లెవెలుగు బస్సును గతంలో బస్టాండులో ఆపేవారు. ఇక్కడ తినడానికి, తాగడానికి విక్రయకేంద్రాలు ఉన్నాయి. అవి ప్రయాణికులకు, సిబ్బందికి ఆదరువుగా ఉండేవి. కానీ కాంప్లెక్స్‌లో ఈ సౌకర్యం లేదు.

బస్సులన్నీ ఇక్కడికే రావడంతో ప్లాట్‌ఫాం సరిపోక, దూరంగా బస్సులు నిలిపివేస్తున్నారు. బస్సు దిగలేక, ఎక్కలేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కొలిగాం నుంచి వచ్చే బస్సును బస్టాండుకు కాస్త దూరంలో ఉన్న గోర్జీవీధి వద్ద నిలిపడంతో ప్రయాణికులు దిగుతున్నారు. గతంలో ఈ కాంప్లెక్స్ సమస్యలపై 'ఈనాడు'లో కథనం రావడంతో పలాస డిపో మేనేజర్ నాయుడు స్పందించి ప్రయాణికులకోసం కుర్చీలు వేశారు. బస్సుల రాకపోకల వేళలు తెలిపే కంట్రోలర్‌ను నియమించారు. మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకువచ్చారు.

ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తాం..

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో తాగునీటి సమస్య ఉన్నమాట వాస్తవమే. దీనిని అధిగమించేందుకు కొత్తగా ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నాం. బస్టాండులో స్థలం తక్కువ కావడంతో బస్సులు నిలిపేందుకు ఇబ్బందిగా ఉంది. పోలీసుల సహకారంతో సమస్యను పరిష్కరించుకుని, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తాం. – ఎస్‌వీఎస్ నాయుడు, ఆర్టీసీ డిపో మేనేజర్, పలాస

అధికారులను ఆదేశించాం..

ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేలా ఆర్టీసీ అధికారులకు సూచించాం. వారి సమస్యలను సమీక్షించి పరిష్కరిస్తాం. – బెందాళం అశోక్, ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య: ఇచ్ఛాపురం పట్టణంలో రత్నకన్యక వెళ్లే మలుపులో చిదంబరేశ్వరపేట వద్ద మురుగు రోడ్డుపైనే నిలవడంతో ఇబ్బంది పడుతున్నాం. - నాగరాజురెడ్డి, ఇచ్ఛాపురం

సమాధానం: సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి నివేదించి, పరిష్కార చర్యలు తీసుకుంటాం. - డి.విక్రమ, ఏఈ, ఇచ్ఛాపురం

- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

? పలాస మండలం రాజగోపాలపురంలోని ప్రధాన వీధిలో కాలువలు శుభ్రం చేయాలి. - స్థానికులు

★ రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం. - మీనాకుమారి, పంచాయతీ కార్యదర్శి, చింతంబ.

- న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

మందస, న్యూస్‌టుడే: హరిపురం పరిధిలో ఫీడర్ల నిర్వహణ పనుల నిమిత్తం శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ జి.యజ్ఞేశ్వరరావు తెలిపారు. అంబుగాం, బాలిగాం, రట్టి, లోహరిబంద, నారాయణపురం, పిడిమందస, కుంటికోట గ్రామాలకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

అసంపూర్తిగా వదిలేశారు..

వజ్రపుకొత్తూరు మండలం మెట్టూరు ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులు అసంపూర్తిగా వదిలేశారు. దీంతో పాఠశాల ఆవరణలో పశువులు, కుక్కలు సంచరిస్తుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మొక్కల సంరక్షణ కష్టమవుతుందని సిబ్బంది పేర్కొంటున్నారు. ప్రహరీ నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంఈవో-2 వెంకటరమణ తెలిపారు. - న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

అధ్వాన దారి..

చీపి నుంచి బుడంబో వెళ్లే రహదారి ఇది. దాదాపు నాలుగు కిలోమీటర్లు ఉంటుంది. దారి పొడవునా తారు పోయి గుంతలు ఏర్పడ్డాయి. రాళ్లు తేలి ఆ రహదారిపై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బుడంబోలో పీహెచ్‌సీ, గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉన్నాయి. చీపిలో గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉంది. మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాము, నిధులు రాగానే పనులు ప్రారంభిస్తామని పీఆర్ ఏఈఈ డీఈ కృష్ణ కుమార్ తెలిపారు. - న్యూస్‌టుడే, మందస

కాలువలు లేక అవస్థలు

కవిటి మేజర్ పంచాయతీలో ఎంపీడీవో కార్యాలయం నుంచి చింతామణి అమ్మవారి ఆలయం వరకు కాలువలు లేవు. మురుగు నీరు ఎక్కడికక్కడే నిల్వ ఉంటోంది. దీంతో దుర్వాసన, దోమల బెడదతో అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఈవో ఎం.రవిని వివరణ కోరగా సర్పంచితో మాట్లాడి కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

పచ్చదనం హరిస్తున్నారు..

వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం పంచాయతీ రిట్టపాడు ఆలివ గెడ్డ సమీపంలో నీటి కుంట గట్టుపై ఉపాధి పనుల ద్వారా పెంచిన నీలగిరి, టేకు చెట్లు నరికేస్తున్నారు. పచ్చదనం సంరక్షించాల్సిన వనాలను రక్షించడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఉద్దాన, తీర ప్రాంతాల్లో చాలా చోట్ల కలప రవాణా సాగిస్తున్నారు. ఒక వైపు కూటమి ప్రభుత్వం వనాల సంరక్షణకు పెద్ద పీట వేస్తుండగా కొందరు నాయకులు అటవీ పట్టించుకోవడం లేదు. సంబంధిత అధికారులు సైతం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తహసీల్దార్ సీతారామయ్య మాట్లాడుతూ పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

తుప్పుపడుతున్నా పట్టదా?

కవిటిలో ఎన్టీఆర్ సుజల పథకం మదర్‌ప్లాంటు ఏడాదిగా పని చేయకపోవడంతో ప్రభుత్వం అక్కడ ప్లాంటుకు విద్యుత్తు లేని సమయంలో వాడుకునేందుకు జనరేటర్‌ను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం అప్పుడు తుప్పుల మధ్య తుప్పు పట్టిపోతోంది. అధికారులు స్పందించి జనరేటర్ నిర్వహణను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై ఎన్టీఆర్ సుజల ప్రాజెక్టు అధికారి రవిశంకర్‌ను వివరణ కోరగా చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

200 పని దినాలు కల్పించాలని నిరసన

కాశీబుగ్గలో నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: ఉపాధి పథకం ద్వారా ఏడాదిలో 200 పనిదినాలు కల్పించాలని వామపక్ష, రైతు సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఉపాధి పథకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న విధానాన్ని వ్యతిరేకిస్తూ వామపక్షాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో కాశీబుగ్గలోని గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. నాయకులు సన్యాసిరావు, సుందరలాల్, మోహనరావు, వెంకటరావు, కుసుమ, రామారావు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు నీ బాధ్యత

ఓటు హక్కు పొందడం రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని, 18 ఏళ్లు పూర్తయినా ప్రతి పౌరుడు ఆ హక్కును సద్వినియోగం చేసుకోవాలని వక్తలు అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శుక్రవారం పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల వ్యాప్తంగా ప్రత్యేక ప్రదర్శనలు, మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ర్యాలీలు తీశారు. అవగాహన కల్పించారు. - న్యూస్‌టుడే, బృందం

ఇచ్ఛాపురం బస్టాండ్ వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

రోడ్డు పనులు ప్రారంభం

కంచిలి, కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతోందని తెదేపా మండలాధ్యక్షుడు వాసాల రామారావు అన్నారు. శుక్రవారం మండలం పరిధి తలతంప నుంచి రామయ్యపట్నం వరకు రూ.2 కోట్లతో చేపట్టనున్న తారు రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ మద్దిపాటి పూర్ణ, హరిబాబు తదితరులు పాల్గొన్నారు. ★ దశాబ్దాల కలగా మిగిలిన ఏఎస్‌పల్లి తారు రోడ్డు నిర్మాణ పనులు విప్ బెందాళం అశోక్ కృషితో సాకారమైందని ఐతెదేపా మండలాధ్యక్షుడు వాసాల రమేష్ రెడ్డి తెలిపారు. కంచిలి మండలంలో ఎంఎస్‌పల్లి నుంచి ఏఎస్‌పల్లి, బురదపాడు మీదుగా గొల్లకంచిలి వరకు రూ.2.20 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రహదారి పనులను ఆయన పరిశీలించారు.

నాటుసారా నిర్మూలనే లక్ష్యం

సోంపేట, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: నాటుసారా నిర్మూలనే లక్ష్యంగా పని చేస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి చెప్పారు. సోంపేట ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. శుక్రవారం జింకిభద్రలో మద్యం దుకాణంలో తనిఖీ చేపట్టి దస్త్రాలు పరిశీలించారు. సీఐ జీవీ రమణ, ఎస్సైలు జగన్నాథ్, ప్రసాద్ పాల్గొన్నారు. ★ ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉంటూ, వాహనాలను నిశితంగా తనిఖీలు చేస్తే, మాదకద్రవ్య రహిత జిల్లాగా నవోదయం వస్తుందని జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డి.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఇచ్ఛాపురం ఎక్సైజ్ కార్యాలయం, సరిహద్దు తనిఖీ కేంద్రాలను ఆయన సందర్శించారు. పోలీసులతో సమన్వయం చేసుకుని అన్ని రహదారుల్లో తనిఖీలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టరు పీడీ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

సరిహద్దు తనిఖీ కేంద్రంలో దస్త్రాలు పరిశీలిస్తున్న డీసీ శ్రీకాంత్‌రెడ్డి

రుణాలతో ఆర్థిక వృద్ధి పొందాలి

క్రెడిట్‌కార్డుల నమూనాను అందజేస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

పలాస, న్యూస్‌టుడే: వ్యాపారులంతా రుణాలతో ఆర్థిక వృద్ధి పొందాలని పలాస-కాశీబుగ్గ పురపాలకసంఘం కమిషనర్ ఇ.శ్రీనివాసులు అన్నారు. స్థానిక మెప్మా కార్యాలయంలో పీఎం స్వానిధి పథకంలో భాగంగా క్రెడిట్ కార్డులను శుక్రవారం అందజేశారు. 32 మంది లబ్ధిదారులకు రూ.8 లక్షల నమూనా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం పి.మోహన్, పట్టణ సమైక్య అధ్యక్షురాలు టి.రాజ్యలక్ష్మి, వ్యాపారులు పాల్గొన్నారు.

జనన నమోదులో అప్రమత్తంగా ఉండండి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీల్లో జరుగుతున్న జనన, మరణ నమోదులో అప్రమత్తంగా వ్యవహరించి ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి వి.రామనాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన కవిటి ఎంపీడీవో కార్యాలయంలో గతేడాదిలో 50 శాతం వివరాలు నమోదు చేసిన కవిటి, కపాసుకుద్ది, రాజపురం, బెజ్జిపుట్టుగ, ఇద్దివానిపాలెం పంచాయతీలకు సంబంధించిన జనన, మరణ దస్త్రాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో పి.రామకృష్ణ, కె.శ్రీనివాసరావు, కె.కాంతారావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

దస్త్రాలు తనిఖీ చేస్తున్న అధికారులు

దోకులపాడులో గోడ ప్రతులు ఆవిష్కరిస్తున్న కూటమి నాయకులు

పాడితోనే ప్రగతి

వజ్రపుకొత్తూరు, వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పాల సమృద్ధితో పాడి రైతులు ఆర్థిక ప్రగతి సాధించగలరని పలువురు పేర్కొన్నారు. వజ్రపుకొత్తూరు మండలం డోకులపాడులో పశు వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈమేరకు గోడ ప్రతులు ఆవిష్కరించారు. నిల్వ వైద్యుడు దేవేంద్ర, కూటమి నాయకులు పాడి రైతులు పాల్గొన్నారు.

రఘు లెవెన్ జట్టు విజయం

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కంచిలి మండలం మకరాంపురంలో నిర్వహిస్తున్న ఎంపీఎల్ క్రికెట్ పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం గణేష్ లెవెన్, రఘు లెవెన్ జట్లు తలపడగా రఘు లెవెన్ టీం విజయం సాధించింది. నర్తు శివాజీ. కెనరా బ్యాంకు మేనేజర్ వజ్జ నవీన్ సాగర్, పైల గణేష్‌రెడ్డి విజేత జట్టు సభ్యుడు కల్యాణ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేశారు.

నిర్వాహకుల నుంచి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకుంటున్న కల్యాణ్

మహిళల ప్రగతికి కృషి చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం జాంబవతి

పలాస గ్రామీణం, ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి మహిళనూ వ్యాపారవేత్తగా తయారు చేసి మరింత అభ్యున్నతి సాధించేలా ఈనారీ, సీఆర్‌పీలు కృషి చేయాలని పలాస మండల వెలుగు ఏపీఎం జాంబవతి అన్నారు. పలాస మండల స్త్రీ శక్తి భవనంలో ఈనారీ, సీఆర్‌పీలకు మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ శుక్రవారంతో ముగిసింది. ప్రభుత్వం ఇస్తున్న రుణాలు, రాయితీలు, ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ఈ శిక్షణలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎల్‌సీ తారకమోహన్, శాంతమ్మ, త్రివేణి తదితరులు పాల్గొన్నారు. ★ ఇచ్ఛాపురం వెలుగు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎం ఎస్ ప్రసాదరావు మాట్లాడుతూ స్వయం శక్తి సంఘాలను దత్తత తీసుకొని కనీసం వంద మంది సభ్యులు అభ్యున్నతి సాధించేలా కృషిచేయాలని సూచించారు.

సర్వసతీదేవికి ప్రత్యేక పూజలు

ఇచ్ఛాపురం: స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సామూహిక అక్షరాభ్యాసం

వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల వ్యాప్తంగా అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటాలాడాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో సరస్వతీ పూజలు, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. తల్లిదండ్రులు చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. – న్యూస్‌టుడే, బృందం

ప్రయాణికులకు ఆరోగ్య పరీక్షలు

కవిటి గ్రామీణం, పలాస గ్రామీణం, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా కవిటి మండలం కరాపాడు టోల్‌ప్లాజ్ వద్ద శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వైద్యులు పి.రాజేష్, శశిధర్ డ్రైవర్లకు, ప్రయాణికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బ్రహ్మపుర ఎన్‌హెచ్‌ఏఐ పీడీ జేపీ వర్మ, ఆర్‌ఈ సాహు, ప్రాజెక్టు మేనేజర్ సెంథిల్ కుమార్, ఎండీ అలీ అప్పారావు, టోల్ మేనేజర్ అనీష్ జాన్, పాల్గొన్నారు. పలాస మండలం లక్ష్మీపురం టోల్‌ప్లాజా వద్ద శిబిరం ఏర్పాటు చేశారు. ★ ఇచ్ఛాపురం రవాణాశాఖ కార్యాలయ ఆవరణలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.గోవిందరాజు ప్రత్యేక సదస్సును నిర్వహించారు.

కరాపాడు టోల్‌ప్లాజ్ వద్ద ప్రయాణికులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు

మాట్లాడుతున్న పీడీ లవరాజు

కంచిలి, న్యూస్‌టుడే : ఉపాధి పనుల్లో భాగంగా మస్తర్లల్లో దిద్దుబాట్లు చేసి అక్రమాలకు పాల్పిడితే రికవరీతో పాటు చర్యలు తప్పవని ఎన్‌ఆర్‌ఈజీఎస్ పీడీ బి.లవరాజు హెచ్చరించారు. శుక్రవారం కంచిలి మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో తిరుమలరావు సమక్షంలో ఉపాధి పనుల సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభల్లో జరిగిన అవకతవకలు లోటుపాట్లను పంచాయతీల వారిగా అధికారులకు వివరించారు. మండల పరిధిలో అవకతవకలను గుర్తించి రూ.34,350 రికవరీ చేస్తున్నట్లు ఏపీడీలు రాధమ్మ, శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి రాజకుమార్, హెచ్‌ఆర్ మేనేజర్ శ్రావణ్, అంబుడ్స్‌మెన్ గురుమూర్తి, ఎంపీపీ దేవదాసు రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, ఎస్‌ఆర్‌పీ కె.మన్మథరావు, డీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

వాడబలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సోంపేట, న్యూస్‌టుడే: వాడబలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేసి తమ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కోరుతూ సిరిమామిడి పంచాయతీ ఎర్రముక్కాం గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో మత్స్యకార సామాజిక వర్గం పరంగా ఎక్కువ జనాభా ఉన్నప్పటికీ, అత్యంత వెనకబడిన సామాజికవర్గంగా గుర్తింపు పొందినప్పటికీ ఉపాధి కోసం వలసలు సాగించాల్సిన దుస్థితి నెలకొందని పేర్కొన్నారు. మత్స్యకార ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

ఈ-పంటతో అన్నదాతకు భరోసా

– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

రైతులు పండించే ఏ పంట విక్రయించాలన్నా ఈ-పంట తప్పనిసరి. వరి, పెసర, మినుము, నువ్వులు, రాగులు, వేరుశనగ, గిలకలు, మొక్కజొన్న, పలు రకాల కూరగాయలకు పంటల బీమా పొందాలన్నా, పంట నష్టం వచ్చినా, పెట్టుబడి రాయితీ అందుకోవాలన్నా ఇదే ప్రామాణికం. దీంతో రైతులందరూ 2025-26లో ఈ పంట కచ్చితంగా చేయించుకోవాలని వ్యవసాయ అధికారులు కోరుతున్నారు. వచ్చే నెల 20వ తేదీ లోగా నమోదుకు అవకాశం ఉందని చెబుతున్నారు.

వచ్చే నెల 20 వరకు నమోదుకు అవకాశం

పలాస నియోజకవర్గ వివరాలు			
మండలం	సర్వే నంబర్లు	ఈ-పంట నమోదు	చేయాల్సినవి
పలాస	55,826	2,385	52,845
మందస	54,436	2,900	49,346
వజ్రపుకొత్తూరు	34,680	4,467	29,612

★ వీఏఏ, వీహెచ్ఏ ఏఏ సర్వే నంబర్లలో పంట నమోదు చేస్తారో అందుకు 24 గంటల ముందుగానే సంబంధిత రైతులకు సందేశం వెళ్తుంది. ఈ పంట నమోదు చేయడానికి రైతు సేవా కేంద్రం సిబ్బంది ఏఏ తేదీలో వస్తారని, ఏ పంట వేశారు, ఎంత విస్తీర్ణంలో వేశారు అనే వివరాలతో రైతుకు సమాచారం వెళ్తుంది. ఈకేవైసీ పూర్తయ్యాక మరో మరో సందేశం చేరుతుంది. ఈ పంట నమోదు చేసుకునే సమయంలో అన్నదాతలు ఆధార్, ఫోన్ నంబరు, 1బీ పత్రాలు తీసుకుని వెళ్లాలి. పురుషోత్తమపురం, గోదావరిపురం, తాళభద్ర, రాజగోపాలపురం తదితర గ్రామాల్లో ఈ పంట నమోదు ప్రక్రియను అధికారులు పరిశీలిస్తున్నారు.

పలాస మండలం గోదావరిపురంలో ఈ-పంట నమోదు పరిశీలిస్తున్న ఏడీఏ రామారావు

ప్రక్రియ పూర్తి చేయాలి..

రైతులు ఈ పంటకు సంబంధించి రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఈ పంట నమోదు చేయించుకోవాలి. రోజూ సిబ్బంది అందుబాటులో ఉంటారు. పంట వివరాలన్నీ కచ్చితంగా నమోదు చేయించాలి. నీటి సదుపాయం వివరాలూ తెలియజేయాలి. బ్యాంకు రుణాలు, ఇతర ప్రభుత్వ పథకాల కోసం కచ్చితంగా ఈ వివరాలు నమోదు చేయించుకోవాలి.

– ఎం.రామారావు, వ్యవసాయ సహాయ సంచాలకుడు, పలాస

ఘనంగా స్వర్ణోత్సవ పూజలు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే : కవిటి మండలం జగతి గ్రామంలో వెలసిన జగదీశ్వర ఆలయం 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

సౌర కంచెతో రక్షణ

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పంట పొలాలను అడవి పందులు, ఇతర వన్యప్రాణుల నుంచి రక్షించుకొనేందుకు చుట్టూ సౌర కంచె ఏర్పాటు చేసుకోవడం మంచిదని మండల వ్యవసాయ సహాయాధికారి భవానీ శంకర్ తెలియజేశారు. ఇచ్ఛాపురం మండలం పరిధి డొంకూరులో శుక్రవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఏవో అజయ్‌కుమార్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

సోలార్‌పై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

ఘనంగా ఆలయ వార్షికోత్సవాలు

సత్యవరంలో సామూహిక కుంకుమ పూజలు

నరసన్నపేట, టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: సత్యవరంలోని పాదాలమ్మతల్లి వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సామూహిక కుంకుమ పూజల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ★ టెక్కలిలోని కె.కొత్తూరులోని శారద చంద్రమౌళి స్వరూప కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం వేడుకగా నిర్వహించారు. కల్యాణమహోత్సవం జరిపారు. ★ పెద్ద బొరిగివలస గ్రామంలోని ఉమాసహిత మల్లేశ్వరాలయ వార్షికోత్సవం జరిగింది. పిండి వంటలను స్వామికి నైవేద్యంగా అర్పించారు.

సందడిగా ఓటర్ల దినోత్సవం

పోలాకి, హిరమండలం, మెళియాపుట్టి, నరసన్నపేట, న్యూస్‌టుడే: టెక్కలి, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల వ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. అధికారులు, ఉపాధ్యాయులు ఓటు హక్కు ప్రాధాన్యం గురించి విద్యార్థులు, యువతకు వివరించారు. పలు చోట్ల అవగాహన ర్యాలీలు చేపట్టారు. అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు.

మెళియాపుట్టి రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ఘనంగా మంత్రి లోకేశ్ పుట్టినరోజు వేడుకలు

నరసన్నపేట పార్టీ కార్యాలయంలో రక్తదానం చేస్తున్న యువకులు, చిత్రంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

పాతపట్నంలో బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, నాయకులు, కార్యకర్తలు

కోటబొమ్మాళిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న మంత్రి అచ్చెన్న, కూటమి నేతలు

రాష్ట్ర మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. టెక్కలి, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల పరిధిలో తెదేపా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు. కేకులు కోశారు. పలుచోట్ల రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు అందజేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

– న్యూస్‌టుడే, టెక్కలి, నందిగాం, పోలాకి, నరసన్నపేట, పాతపట్నం, కొత్తూరు

సొంతింటి కల.. తీరేదెలా..?

– న్యూస్‌టుడే, సారవకోట, జలుమూరు, నరసన్నపేట గ్రామీణం, పోలాకి

తెదేపా హయాంలో పేదలకు ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ పేరు మీద ఇళ్లు మంజూరు చేశారు. దీంతో నిరుపేదలు సొంతింటి కల నెరవేరుతుందన్న ఆశతో నిర్మాణాలు ప్రారంభించారు. పనులు మొదలు పెట్టాక కొందరి ఖాతాల్లో రూ.1, మరి కొందరికి పునాదులు, శ్లాబ్ ఎత్తు వరకు బిల్లు చెల్లింపులు జరిగాయి. తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం ఆ ఇళ్ల వైపు కన్నెత్తి చూడలేదు. ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందన్న ఆశతో కొంతమంది లబ్ధిదారులు ఇళ్ల పనులు పూర్తి చేయగా, మరి కొంతమంది ఎక్కడి పనులు అక్కడే నిలిపేశారు. కూటమి ప్రభుత్వం రావడంతో వారిలో ఆశలు చిగురించాయి. చెల్లింపుల జరుగుతాయని ఆశపడ్డారు. దాదాపు రెండేళ్లు గడుస్తున్నా ఫలితం లేకపోవడంతో నిరాశ చెందుతున్నారు. అప్పులు చేసి నిర్మించిన ఇళ్లకు మోక్షం కలిగిస్తే మిగతా పనులు పూర్తిచేసి గృహ ప్రవేశాలు చేసుకుంటామని ఎదురుచూస్తున్నారు.

సారవకోట మండలం గొల్లబందలో అసంపూర్తిగా నిర్మాణం

సర్వేతో సరిపెట్టారు

అప్పట్లో ఒక్కొక్క ఇంటికి రూ.1.5 లక్షల చొప్పున చెల్లించాలని నిర్ణయించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే గృహనిర్మాణ శాఖాధికారులు ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్‌పై సర్వే చేశారు. ఎంత వరకు పనులు పూర్తి చేశారు, ఎంతమంది అసంపూర్తి వదిలేశారో గుర్తించారు. నేటికీ ఎటువంటి చెల్లింపులు జరగలేదని నరసన్నపేట నియోజకవర్గంలోని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. ఇళ్లు లేని పేదలకు ప్రస్తుత ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద ఇళ్లు మంజూరుకు నిర్ణయించింది. నాటి లబ్ధిదారులను విస్మరించడంతో అసంతృప్తి వ్యక్తమవుతోంది. చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి..

మండలం	పంచాయతీలు	మంజూరైన ఇళ్లు	చెల్లించింది (రూ.కోట్లలో)
సారవకోట	35	1,179	1.69
జలుమూరు	40	1,249	1.95
నరసన్నపేట	34	959	1.38
పోలాకి	31	754	1.09

ఆదేశాలు రావాల్సి ఉంది

ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్‌పై కూటమి ప్రభుత్వ దృష్టిసారించింది. ప్రభుత్వ సూచనల మేరకు సర్వే చేసి నివేదికలు పంపించాం. ఆదేశాలు రావాల్సి ఉంది. – వైకుంఠరావు, ప్రసాదరావు, రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్, ఏఈలు

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: నందిగాం మండలం బోరుభద్ర గ్రామంలో కొత్త చెరువు గర్భం కబ్జాకు గురైంది. చర్యలు తీసుకోవాలి. – జగన్, స్థానికుడు ★ మండల సర్వేయర్, వీఆర్వోలను పంపించి ఆక్రమణలను తొలగిస్తాం

– పి.సోమేశ్వరరావు, తహసీల్దారు, నందిగాం – న్యూస్‌టుడే, నందిగాం

పనికిరాని మొక్కల తొలగింపు

స్పందనకు వందనం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక పెద్దచేరివీధి శివారున మెళియాపుట్టి కూడలి సమీపంలోని విద్యుత్తు నియంత్రిక వద్ద పనికిరాని మొక్కలను విద్యుత్తుశాఖ అధికారులు తొలగించారు. సమస్యను అధికారుల దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లడంతో స్పందించారు.

యూరియా కోసం బారులు

యూరియా కొరతకు ఈ చిత్రం అద్దంపడుతోంది. సారవకోట మండలంలోని గొర్రిబంద రైతు సేవా కేంద్రంలో శుక్రవారం వ్యవసాయశాఖ సిబ్బంది 1బీ ఆధారంగా యూరియా పంపిణీ చేపట్టారు. దీంతో రైతులు అధికంగా హాజరయ్యారు. ప్రభుత్వం తక్కువ ధరకు విక్రయిస్తుండటంతో ఇలా బారులుతీరి దక్కించుకున్నారు. గొర్రిబంద రైతుసేవా కేంద్రానికి రెండో విడతలో 444 బస్తాలు రావడంతో పంపిణీ చేపట్టినట్లు ఏవో వెంకటరావు తెలిపారు.

– న్యూస్‌టుడే, సారవకోట

తాగునీరు.. తాగలేరు

సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర ప్రధాన మార్గంలో తాగునీటి కుళాయి చుట్టూ మురుగు నీరు నిలిచిపోయింది. దీంతో నీరు పట్టుకోవడానికి ఇబ్బంది పడుతున్నామని, కలుషితమైన నీటిని తాగలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. దుర్వాసన, దోమల బెడద అధికమవుతోందని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి శుభ్రం చేయాలని కోరుతున్నారు. సమస్యను డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

రక్షణ గోడలు నిర్మించరూ

కళింగపట్నం - పాతపట్నం 326ఏ రహదారి నుంచి బసివాడ వెళ్లే మార్గంలో 3 ఆర్ నడగాం కాలువపై కల్వర్టు ఉన్నా రక్షణ గోడలు లేవు. ఈ రోడ్డు గుండా రాకపోకలు సాగించేవారు ప్రమాదాల బారిన పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు. వంశధార కాలువలో ప్రవాహం ఎక్కువగా ఉన్న సమయంలో రోడ్డుపైకి నీరు చేరుతోందని వాపోతున్నారు. సమస్యను వంశధార జేఈ ఎస్.హరీష్‌కు తెలపగా ప్రతిపాదనలు పంపించామని త్వరలో గోడలు నిర్మిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, జలుమూరు

పింఛను ఇచ్చి ఆదుకోండయ్యా..

హిరమండలం, న్యూస్‌టుడే: భగీరథపురం గ్రామానికి చెందిన వికలాంగుడు కొత్తూరు నారాయణ పింఛను మంజూరు చేయాలని కోరుతున్నారు. ఈయన రెండేళ్ల క్రితం పాము కాటుకు గురవడంతో మంచానికి పరిమితమయ్యాడు. వైకాపా అధికారంలోకి వచ్చాక 2022లో ఈయన పింఛను తొలగించారు. కుటుంబంలో పింఛను అందుకుంటున్న మొదటి వ్యక్తి.. తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. అయినప్పటికీ నారాయణకు లబ్ధి చేకూరలేదు. కూటమి ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నారు. ఎంపీడీవో ఆర్.కాళీప్రసాదరావు మాట్లాడుతూ పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

కొత్తూరు నారాయణరావు

అత్యవసరమైతే ఎక్కడికి వెళ్లాలి..

నందిగాం మండలం ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్మించిన మరుగుదొడ్డి శిథిలావస్థకు చేరుకొంది. దీనికి నీటి సదుపాయం లేక నిరుపయోగంగా మారిందని సిబ్బంది వాపోతున్నారు. వివిధ పనులపై కార్యాలయానికి వచ్చే వారు మరుగుదొడ్డి ఉపయోగంలో లేకపోవడంతో అవస్థలు తప్పడంలేదని మండిపడుతున్నారు. శిథిల గదిని కూల్చి కొత్తగా నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కుమార్ పట్నాయక్ స్పష్టం చేశారు. – న్యూస్‌టుడే, నందిగాం

ఆసుపత్రిలో ప్రసవాలు ఎందుకు తగ్గాయి..?

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: అన్ని సౌకర్యాలు కలిగిన సామాజిక ఆసుపత్రిలో ప్రసవాలు గణనీయంగా పెరగాలి గానీ తగ్గటమేంటని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వైద్యులను ప్రశ్నించారు. స్థానిక ఆసుపత్రిని శుక్రవారం ఆయన సందర్శించారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని సూపరింటెండెంట్ పొన్నాడ గణేష్‌కు అచ్చెన్న సూచించారు. రూ.2.10 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ప్రసూతి భవనాల పనులు నిలిచిపోవడంపై ఇంజినీరింగు అధికారులు, గుత్తేదారుతో మాట్లాడారు. అనంతరం ఇటీవల మృతి చెందిన తెదేపా శ్రేణుల కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

వైద్యులతో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

రచనలతో సమాజ ఉద్ధరణ

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : ఒడియా కవి సూర్యబలదేవ రోథ్ రచనలు సమాజ ఉద్ధరణకు దిశానిర్దేశం చేశాయని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ టి.గోవిందమ్మ అన్నారు. శుక్రవారం ఆయన జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ★ కొత్త రచనలతో విద్యార్థుల్లో వికాసం పెంపొందుతుందని ఐతమ్ కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు అన్నారు. కళాశాలలో శుక్రవారం క్రిప్టోగ్రఫీ అండ్ నెట్‌వర్క్ సెక్యూరిటీ అంశంపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తక రచయితలైన కంప్యూటర్‌సైన్స్ ఇంజినీరింగ్ విభాగ అధ్యాపకులు వానపల్లి కిరణ్‌కుమార్, ఎం.దివ్య, కె.మాధురి, వరలక్ష్మిలను అభినందించారు. ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సరస్వతీ నమస్తుభ్యం

పాతపట్నం శిర్డీగిరిపై సామూహిక అక్షరాభ్యాసాలు

వసంత పంచమి వేడుకలు శుక్రవారం వాడవాడలా ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా పాఠశాలలు, సరస్వతీ దేవి ఆలయాల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు ఓనమాలు దిద్దించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు తల్లిదండ్రులు, చిన్నారులతో సందడిగా మారాయి. పలకా బలపం పట్టి చిన్నారులు సరస్వతీ దేవి పూజల్లో పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, బృందం

హిందూ ధర్మంపై దాడులు సరికాదు

సారవకోట, న్యూస్‌టుడే: హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని ఉత్తరాంధ్ర సాధు పరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతీ పేర్కొన్నారు. మండలంలోని కిన్నెరవాడలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ వార్షికోత్సవంలో అర్చకుడు సిద్ధయ్యస్వామి శుక్రవారం ఏర్పాటు చేసిన సత్సంగ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్ వంటి దేశాల్లో హిందువులకు రక్షణ లేదని, దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో హిందువులందరూ సంఘటితం కావాలన్నారు. పలువురు స్వామీజీలు ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. హాజరైన వారికి జ్ఞాపికలు అందించి, సన్మానించారు.

మాట్లాడుతున్న శ్రీనివాసానంద సరస్వతీ

గ్రామీణ ఔత్సాహికులను ప్రోత్సహిద్దాం

నరసన్నపేట, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ఔత్సాహికులను ప్రోత్సహించడం ద్వారా కళానైపుణ్యం పెంపొందించవచ్చని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. నాబార్డు ఆధ్వర్యంలో ప్రముఖ సంస్థ విద్యా ఫౌండేషన్ చేపట్టిన స్వయం సహాయక సంఘాల మేళాను స్థానిక పెద్దపేటలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఇందులో గ్రామీణ కళా వస్తువులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశేష ప్రాముఖ్యం ఉన్న బుడితి ఇత్తడి, సారవకోట చుప్పులు వంటివి మంచి గుర్తింపు తెచ్చాయన్నారు. విద్యా ఫౌండేషన్ అధ్యక్షుడు యు.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాబార్డు జిల్లా మేనేజర్ రమేష్‌కృష్ణ, ఎల్‌డీఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ జయంతి

జలుమూరు, నందిగాం, కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పాఠశాలలు, పలు కార్యాలయాల్లో నేతాజీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్వాతంత్రోద్యమంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన తీరును గుర్తు చేసుకున్నారు.

జలుమూరు: నేతాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నాపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు

టెక్కలి, న్యూస్‌టుడే: తనకు చెందిన జిరాయతీ భూమి వ్యవహారంలో టెక్కలి ఆర్డీవో కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని సినీ నిర్మాత బలగ ప్రకాశ్ ఆరోపించారు. శుక్రవారం టెక్కలిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయపరంగా హైకోర్టు ఉత్తర్వులను అనుసరించామని వివరించారు. దళితుడిని అనే చిన్నచూపుతో తరచూ ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. ఇటువంటి అధికారుల తీరు వల్లే టెక్కలికి పెట్టుబడులు రావడం లేదన్నారు.

ఆర్థికసాయం అందజేత

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలం భావనపాడు గ్రామానికి చెందిన దున్న రాజులమ్మ, ఢిల్లీరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. బాధిత కుటుంబాలకు రూ.5వేలు చొప్పున ఉద్దానం అభ్యుదయ సేవా సమితి ప్రతినిధులు శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తామాడ లక్ష్మణరావు, విజయ్, మహేష్ పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి విరాళం

పాతపట్నం, న్యూస్‌టుడే: మండలంలోని సీతారాంపల్లిలో వినాయక ఆలయాభివృద్ధికి స్థానిక యువకులు రూ.1.30 లక్షలు ఆర్థిక సాయం అందించారు. సంతోష్, పి.లోకేశ్వరరావు, జి.బాలకృష్ణ, కె.రామారావు అందించిన నగదుతో ఆలయ ప్రాంగణంలో రేకుల షెడ్డును నిర్మించారు. యువకులను స్థానికులు అభినందించారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

పాతపట్నం, న్యూస్‌టుడే: కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని కేసులు రాజీ చేసుకోవాలని పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాణి పేర్కొన్నారు. మార్చి 14న జరగబోయే ఈ కార్యక్రమంపై ఆమె మాట్లాడారు. భార్యాభర్తల గొడవలు, సివిల్ కేసులు, భూ వివాదాలు, క్రిమినల్ కేసులు ఇందులో రాజీ చేసుకోవచ్చని తెలిపారు.

వైకాపా బలోపేతానికి కృషి

పాతపట్నం, న్యూస్‌టుడే: గ్రామ స్థాయిలో వైకాపా బలోపేతానికి నాయకులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు రెడ్డి శాంతి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రామ కమిటీల నియామకంలో గుర్తింపు ఉన్న కార్యకర్తలకు చోటు కల్పించాలన్నారు.

రాష్ట్రస్థాయి రంగోత్సవ్‌లో ప్రతిభ

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: విజయవాడలో శుక్రవారం జరిగిన రాష్ట్రస్థాయి రంగోత్సవ్‌లో కొత్తపల్లి ఉన్నత పాఠశాల బాలికలు సత్తాచాటారు. 'వికసించాలి భారత్' అనే అంశంపై హారిక, శిరీష, రోహిణి, సుగుణశ్రీలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వీరికి ప్రత్యేక బహుమతితో పాటు ప్రశంసాపత్రాలను సమగ్ర శిక్షా ఏఎస్‌పీడీ రవీంద్రరెడ్డి, ప్రోగ్రాం డైరెక్టర్ కల్పన అందజేశారు. గైడ్ షణ్ముఖరావు అభినందించారు.

పారాపురం విద్యార్థుల ప్రతిభ

పరీక్ష పత్రాలను ప్రదర్శిస్తున్న ఎంపీడీవో బీవీఆర్ ప్రసాదరావు, ఎంఈవోలు, ఉపాధ్యాయులు

కొత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని పారాపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో మండల స్థాయి ప్రతిభ పోటీలు శుక్రవారం నిర్వహించారు. పరీక్ష పత్రాలను ఎంపీడీవో బీవీఆర్ ప్రసాదరావు, ఎంఈవోలు కె.గోవిందరావు, శ్రీనివాసరావు ప్రదర్శించారు. ఈ పరీక్షలో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో పారాపురం గ్రామానికి చెందిన డి.జాహ్నవి, పి.విఘ్నేష్‌లు మొదటి, రెండో స్థానాల్లో నిలిచారు. పి.కార్తికేయ (గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్‌కాలనీ), ఎల్.జితేంద్రప్రసాద్ మూడు, నాలుగు స్థానాలు సాధించారు. హెచ్‌ఎం విలాసవతి, పాఠశాల కమిటీ ఛైర్మన్ రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బినామీల పేర్లతో దోచేశారు

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలంలోని పాఠశాల పనుల్లో బినామీల పేర్లు పెట్టి సంతబొమ్మాళి మండల ఏపీవోగా పనిచేస్తున్న నరసింహామూర్తి రూ.12 లక్షలు పైగా దోచేశారని వైకాపా రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి సుగ్గు రామిరెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ సుగ్గు పుణ్యవతి ఆరోపించారు. సంతబొమ్మాళి మండలం ఆకాశలఖవరంలో విలేకర్ల సమావేశంలో వారు శుక్రవారం మాట్లాడారు. ఏడాది కాలంలో పెద్దమొత్తంలో ఏపీవో అవినీతి చేశారని, దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

శ్రీముఖలింగేశ్వరస్వామి ఆలయ పాలక మండలి నియామకం జలుమూరు, న్యూస్‌టుడే: శ్రీముఖలింగేశ్వరస్వామి క్షేత్రానికి నూతన కార్యవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర ధార్మిక పరిషత్ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు కార్యవర్గ సభ్యులు తెలిపారు. పాలకమండలి అధ్యక్షుడిగా శ్రీముఖలింగం గ్రామానికి చెందిన శివ ప్రసాద్ పాఢి, సభ్యులుగా ఎన్.వరప్రసాద్ రావు, ఎం.సుహాసిని, ఆర్.గుణ, పి.సతీష్, ఎస్.ఉమామహేశ్వరరావు, పి.అప్పన్న, ఎం.రుక్మిణి, బి.సీతామహాలక్ష్మి, కిరణ్‌చంద్ పట్నాయక్, చిట్టి పావని నియమితులయ్యారు.

అతివల ప్రగతికి ఈ-నారీ వ్యవస్థ

– న్యూస్‌టుడే, పాతపట్నం, ఎల్ఎన్‌పేట, కొత్తూరు, హిరమండలం, మెళియాపుట్టి

మహిళలు అన్ని రంగాల్లో తమ స్థానాన్ని మెరుగుపరచుకునేలా కూటమి ప్రభుత్వం స్వయంశక్తి సంఘాల్లో వినూత్న ఒరవడికి నాంది పలికింది. సామాజిక, ఆర్థిక ప్రగతి సాధించేలా ఈ- నారీ వ్యవస్థను రూపొందించింది. సంఘాల బలోపేతానికి అంచెలంచెలుగా చర్యలు తీసుకుంటోంది.

పాతపట్నంలో మహిళా సంఘ సమావేశం

సంఘాల బలోపేతానికి నూతన విధానం

పది సంఘాలకు ఒకరు

ప్రతి పది సంఘాలకు 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన ఒక ఈ- నారీ నియామకం ఉంటుంది. ఈమె డిగ్రీ నుంచి పదో తరగతి మధ్య విద్యార్హతతో, చరవాణి వినియోగంపై అవగాహన కలిగి ఉంటుంది. 25 సంఘాలు దాటి ఉంటే ఇద్దరు ఈ- నారీలతో పాటు ఒక సీఆర్‌పీని నియమిస్తారు. స్వయంశక్తి సంఘాలు, ఈ- నారీ పనితీరును సీఆర్‌పీ పర్యవేక్షిస్తారు. నిర్వహణకు సంబంధించి ఇప్పటివరకు వెలుగు పరిధిలో ఉన్న ఏపీఎంలు, సీసీలకు ఈ నెల 27 వరకు రోజూ 50 మందికి చొప్పున శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.

పాతపట్నం నియోజకవర్గ వివరాలు

మండలం	ఈ- నారీ సిబ్బంది	సీఆర్‌పీలు
పాతపట్నం	160	62
ఎల్ఎన్‌పేట	72	36
కొత్తూరు	160	68
హిరమండలం	112	48
మెళియాపుట్టి	134	68

సకాలంలో రుణాలు

ఈ- నారీ వ్యవస్థలో సంఘాల సభ్యులకు సూచనలు, సలహాలు ఇస్తారు. సీఆర్‌పీలను నియమించి పుస్తక నిర్వహణ, రుణాలు చెల్లింపు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నారు. ప్రధానంగా వీరి లక్ష్యం సంఘాలకు సకాలంలో రుణాలు ఇప్పించడం, చెల్లింపులు జరిగేలా చూడటం. దీనికి ప్రత్యేకంగా మన డబ్బులు, మన లెక్కలు అనే విధానంతో పుస్తక నిర్వహణ చేపట్టి సంఘాలను బలోపేతం చేస్తారు.

సిబ్బందికి తర్ఫీదు ఇస్తాం

స్వయం శక్తి సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు ఈ నూతన విధానం అమల్లో ఉంటుంది. గ్రామాల్లోని సంఘాలను బలోపేతం చేసేందుకు ఈ- నారీ, సీఆర్‌పీలను నియమించాం. నిర్వహణకు ప్రస్తుతం ఏపీఎం, సీసీలకు శిక్షణ ఇస్తున్నాం.

– పి.కిరణ్‌కుమార్, పీడీ, డీఆర్‌డీఏ, శ్రీకాకుళం

అభయం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

టెక్కలి పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలో అభయం యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రిపబ్లిక్ డే పురస్కరించుకుని ముందస్తుగా నిర్వహించిన శిబిరంలో టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు 15 మంది హాజరై రక్తదానం చేసినట్లు ఆ సంఘ అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు తెలిపారు. పూర్ణాచారి, రాజేశ్, సింహాచలం, వకుళాభరణం ఈశ్వరరావు, ఐతమ్ డీన్ శాంతికుమార్, ఎన్‌సీసీ ట్రైనర్ భుజంగరావు, ఎన్ఎస్ఎస్ పీవో మారుతి ప్రసాద్ పాల్గొన్నారు.

–న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

బాల్య వివాహాలను అరికట్టాలి

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: గ్రామాల్లో బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఐసీడీఎస్ పీడీ కార్యాలయ పీవో మల్లేశ్వరరావు అన్నారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శుక్రవారం కోటబొమ్మాళి, సంతబొమ్మాళి అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలతో 'బాల్యవివాహ ముక్త భారత్' కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీటిపై ప్రతిజ్ఞ చేశారు. పీవో హైమవతి పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు

(c) eenadu

శ్రీకాకుళం

●శ్రీకాకుళం ●ఆమదాలవలస ●ఎచ్చెర్ల

బాలికల నృత్య ప్రదర్శన

ఆకట్టుకున్న వేషధారణలు..

శోభాయమానం

ఆకట్టుకున్న లేజర్ షో..

వేంకటేశ్వర స్వామి అవతారంలో..

శ్రీకాకుళం నగరంలో శుక్రవారం సాయంత్రం శోభాయాత్ర సందడిగా సాగింది. ఆర్ట్స్ కళాశాల నుంచి ప్రారంభమైన యాత్ర అరసవల్లి వరకు ఆద్యంతం సందడిగా సాగింది. జానపద, సంప్రదాయ కళారూపాలు, నృత్యాలు, కాంగో డప్పులు, థింసా నృత్యాలు తదితర ప్రదర్శనలు అబ్బురపరిచాయి. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం, సాంస్కృతికం

స్థానిక సంస్థల ఎన్నికల్లో శత శాతం ఫలితాలు సాధించాలి

లావేరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం ఫలితాలు సాధించే దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని విజయనగరం పార్లమెంట్ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం లావేరు మండల కేంద్రంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. స్థానిక సమస్యలపై పలువురు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం కార్యకర్తలు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు ముప్పిడి సురేష్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ భువనేశ్వరరావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తోటయ్య దొర పాల్గొన్నారు.

లావేరు కనకదుర్గాదేవి ఆలయంలో సరస్వతీదేవి అలంకరణలో అమ్మవారు

వైభవంగా సరస్వతీదేవి పూజలు

వసంత పంచమి పర్వదినం సందర్భంగా పలు ఆలయాల్లో, పాఠశాలల్లో సరస్వతీదేవికి వైభవంగా పూజలు జరిపారు. పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఆయా పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాస వేడుకలు జరిగాయి. - న్యూస్‌టుడే బృందం

పొందూరులో సామూహిక అక్షరాభ్యాసాలు..

గార మండలం కె.మత్స్యలేశంలో..

ఆదిత్యాలయంలో చతుద్వార సూర్య నమస్కారాలు

రథసప్తమి వేడుకల్లో భాగంగా ఆదిత్యాలయంలోని అనివెట్టి మండపంలో శుక్రవారం ప్రధానార్చకుడు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో చతుద్వార సూర్య నమస్కారాలు చేశారు. అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

మీరు కాలయాపన చేయండి.. మేం కలిపేసుకుంటాం

● కాలువ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు
● చోద్యం చూస్తున్న అధికారులు

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలోని కాలనీల్లో రహదారుల పక్కన ఖాళీ స్థలాలను స్థానికులు ఆక్రమించుకుని పలు నిర్మాణాలు చేపడుతున్నారు. నగరంలో లేఅవుట్ల నిబంధనలకు అనుగుణంగా వెలసిన పి.ఎన్.కాలనీ, ఎ.ఎస్.ఎన్.కాలనీ, బలగ హడ్కో కాలనీ, వరం కాలనీ, డీసీసీబీ కాలనీ, తిలక్‌నగర్, విశాఖ ఏ, బీ కాలనీలు, వంశధార కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, న్యూ కాలనీ, అఫీషియల్ కాలనీ, హౌసింగ్‌బోర్డు కాలనీ, ఎల్.బి.ఎస్.నగర్, పద్మావతి నగర్, తెలుగు ముసలయ్య కాలనీతో పాటు దాదాపుగా అన్ని కాలనీల్లో రహదారుల పక్కన ఖాళీ స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయి. ఈ కాలనీల్లో గజం స్థలం రూ.లక్షల్లో ఉంటుంది. ఈ కాలనీల్లో నిబంధనల మేరకు 40 అడుగుల విస్తీర్ణంలో రహదారులు ఉన్నాయి. వీటన్నింటిని స్థానికులు ఆక్రమించుకుని కారు షెడ్లు, ప్రహరీలు, ఇళ్ల మెట్లు, పలు చోట్ల దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. వారి నిర్వాకంతో రహదారులు ఇరుకుగా మారి వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. కాలువలను సైతం ఆక్రమించి నిర్మాణాలు చేపట్టేస్తుండటంతో పూడికతీత చేపట్టే అవకాశం లేక పారిశుద్ధ్య సమస్య సైతం వెంటాడుతోంది.

హౌసింగ్‌బోర్డు కాలనీలోని రహదారి పక్కన ఖాళీ స్థలంలో అక్రమంగా నిర్మించిన షెడ్డు

ఆక్రమణలకు కారణాలు..

ఈ కాలనీల్లో విశాలంగా ఉన్న రహదారుల్లో నగర పాలక సంస్థ నిధుల లేమి తదితర కారణాలతో సీసీ రహదారులు నిర్మించి వాటికి ఇరువైపులా విడిచిపెట్టిన స్థలాన్ని ఆక్రమిస్తున్నారు. రహదారులు నిర్మించిన అధికారులు సీసీ కాలువల నిర్మాణాన్ని విస్మరిస్తున్నారు. ఒక వేళ సీసీ రహదారి నిర్మించినా సీసీ రహదారికి ఆనుకుని ఏర్పాటు చేస్తుంటారు. దీంతో ఇరువైపులా ఉన్న స్థలాలు ఖాళీగా ఉంటున్నాయి. ఇదే అవకాశంగా భావించి వాటికి ఆనుకుని ఉన్న స్థానికులు ఖాళీ స్థలాలను, కాలువలను సైతం ఆక్రమించి కారు షెడ్లు, ఇతరత్రా నిర్మాణాలు చేపడుతున్నారు.

పచ్చదనాన్ని విస్మరిస్తున్న అధికారులు

కాలనీల్లోని రహదారులకు ఇరువైపులా ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించి పచ్చదనం పెంపొందించి పర్యావరణాన్ని కాపాడాల్సిన నగరపాలకసంస్థ అధికారులు ఆ విషయాన్ని విస్మరిస్తున్నారు. పర్యావరణ దినోత్సవం రోజున ఏదో ఓ చోట ఒకటి, రెండు మొక్కలు నాటడం మినహా మిగిలిన ప్రాంతాల్లో, కాలనీల్లో పచ్చదనాన్ని విస్మరిస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం: కాలనీల్లో రహదారుల ఆక్రమణలు గుర్తించి వాటిని తొలగించేలా ప్లానింగ్ కార్యదర్శులకు తక్షణమే స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తాం. ఆక్రమణలపై ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు. - కమలాకర రావు, ఇన్‌ఛార్జి కమిషనర్, శ్రీకాకుళం

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9502198883 8008552704

సమస్య: శ్రీకాకుళంరోడ్డు రైల్వేస్టేషన్ జంక్షన్ వద్ద ఇష్టానుసారంగా ఆటోలు నిలపడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది.
- శరత్, ఆమదాలవలస

సమాధానం: ఆటోలు నిలపకుండా తగు చర్యలు తీసుకుంటాం. - బాలరాజు, ఎస్సై, ఆమదాలవలస

? నాదానపురంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగటం లేదు.
- వాసు, స్థానికుడు

● రోజూ పారిశుద్ధ్య పనులు జరిగేలా చర్యలు చేపడతాం.
- జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే

? కొల్లివలస కూడలిలో ప్రయాణికుల విశ్రాంతి భవనం లేక ఎండలో నిలబడుతున్నాం. - స్థానిక ప్రయాణికులు

● సంబంధిత అధికారులకు సూచించి బస్ షెల్టర్ నిర్మాణానికి కృషి చేస్తాం. - ఆర్.తిరుపతిరావు, ఎంపీడీవో, బూర్జ

? మండలంలోని ప్రధాన రహదారి ఉప్పినివలస కూడలి నుంచి నామాల లక్ష్మీపురం రహదారి గుంతలమయంగా మారి, ప్రమాదాలు జరుగుతున్నాయి. - అన్నంపేట, నీలకంఠపురం, నామాల లక్ష్మీపురం వాసులు

● పరిశీలించి గుంతలను పూడ్చేలా చర్యలు చేపడతాం. - ఆంజనేయ నాయక్, ఆర్అండ్‌బీ జేఈ - బూర్జ, న్యూస్‌టుడే

నేతాజీకి నివాళి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా శుక్రవారం శ్రీకాకుళం నగరంలోని స్వాతంత్ర్య సమరయోధుల స్మృతివనం-గాంధీ మందిరంలో ఆయన విగ్రహానికి మందిరం నిర్వాహకులు జె.బీమశంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగన్మోహ, పద్మావతి, సిహెచ్ రాధాకృష్ణ, డి.విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌చంద్రబోస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న భీమశంకర్ తదితరులు

తండ్రిపై కుమారుడి దాడి

రణస్థలం, న్యూస్‌టుడే: తండ్రిపై కొడుకు కత్తితో దాడి చేసిన ఘటన ఎచ్చెర్ల మండలంలోని చిల్లపేటరాజాంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిల్లపేట రాజాంకు చెందిన కర్నపు రామప్పారావుకు ముగ్గురు కుమారులు. తమకు ఉన్న ఆస్తులను తండ్రితో సహా నాలుగు భాగాలు చేసుకున్నారు. తన వాటా కొబ్బరితోటలో బొండాలను తీయడానికి వెళ్లిన రామప్పారావును రమణ అడ్డుకున్నాడు. అనంతరం గొడవ పెరగడంతో అక్కడే ఉన్న కొబ్బరి బొండాల కత్తితో తండ్రిపై దాడి చేయడంతో ఆయన తల వెనక తీవ్ర గాయమైంది. దీంతో రామప్పారావు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

శిథిలం.. భయం.. భయం

ఆమదాలవలస మండలంలోని దూసి పశువైద్య శాల శిథిలావస్థకు చేరడంతో శ్లాబ్ పెచ్చులూడి పడుతుండటంతో రైతులు, సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. అధికారులకు ఫిర్యాదులు చేసినా ఫలితం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు వైద్య కేంద్రాల భవన నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరైన వెంటనే నిర్మాణ పనులు చేపడతామని ఏడీ డాక్టర్ నారాయణరావు తెలిపారు.
- న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

నేటికీ మట్టి దారే

ఆమదాలవలస మున్సిపాలిటీ ఏర్పడి సుమారు 30 సంవత్సరాలకు పైగా కావస్తున్నా నేటికీ మట్టిదారులే దర్శనమిస్తున్నాయని బీఆర్‌నగర్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని అనుమతులు పొందిన మెట్ట మొదటి లేఅవుట్ బీఆర్‌నగర్ అని, కానీ మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ టి.రవి వద్ద ప్రస్తావించగా త్వరలోనే అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

దిగజారిన పారిశుద్ధ్యం

పొందూరు మండలం తాడివలస పరిధిలోని గల కాలువలో మురుగు నిలిచిపోయి దుర్వాసన రావడంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల బెడద ఎక్కువగా ఉందని, వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు చేపడతామని తెలిపారు.
- న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

పొంచి ఉన్న ప్రమాదం

సరుబుజ్జిలి మండలంలోని వెన్నెలవలస వద్ద సీసీ రహదారికి ఇరువైపులా పేరుకుపోయిన పనికిరాని మొక్కలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. విష సర్పాలు, అడవి పందులు వచ్చి ఈ మొక్కల్లో నివాసం ఉంటున్నాయని, అధికారులు స్పందించి మొక్కలు తొలగించాలని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో పావని వద్ద ప్రస్తావించగా ఉపాధిహామీ పథకంలో భాగంగా వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

మురుగు వెళ్లేదెలా..?

ఎచ్చెర్ల మండలంలోని ఫరీదుపేట పంచాయతీలోని కొయిరాళ్ళ సమీపంలో ఓ అపార్ట్‌మెంట్ సమీపంలో వీధి కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వాడుకనీరు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కాలువలు నిర్మించాలని కోరుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎ.కేశవరావు దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొంటామని చెప్పారు.
- న్యూస్‌టుడే, ఎచ్చెర్ల(కొయిరాళ్ళు)

ఘనంగా మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు

లావేరు: పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న అప్పల నాయుడు, తెదేపా మండలాధ్యక్షుడు సురేష్

శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. నాయకులు, కార్యకర్తలు, యువత ఎక్కడికక్కడ కేకులు కోశారు. బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో పేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు.
- న్యూస్‌టుడే బృందం

ఆమదాలవలసలో కార్యకర్తలతో కలిసి కేకు కోస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు మొదలవలస రమేష్

ఎచ్చెర్ల: షేర్‌మహ్మద్‌పురం రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే ఈశ్వరరావు

శాలిహుండం కొండపై భీష్మ ఏకాదశి ఉత్సవానికి ఏర్పాట్లు

గార (శాలిహుండం), న్యూస్‌టుడే: గార మండలం శాలిహుండం కొండపై కొలువైన కాళీయమర్ధన వేణుగోపాలస్వామి దేవాలయంలో భీష్మ ఏకాదశి ఉత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 28న ప్రారంభం కానున్న వేడుకలకు క్యూలైన్లు సిద్ధం చేశారు. చక్రస్నానానంతరం ఆలయానికి పెద్దఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో భద్రత పకడ్బందీగా ఉండేలా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ● భీష్మ ఏకాదశి రోజున నిర్వహించనున్న తిరుకల్యాణ మహోత్సవానికి హాజరై స్వామి సేవలో పాల్గొనాలని కోరుతూ పలువురు ప్రముఖులకు ఆలయ ధర్మకర్త సుగ్గు మధురెడ్డి, కమిటీ సభ్యులు గుండ భాస్కరరావు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

భూహక్కు చట్టంపై అసత్య ప్రచారం

మాట్లాడుతున్న మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం అర్బన్: ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ డ్రాఫ్టును తీసుకొచ్చింది మోదీ ప్రభుత్వమేనని..వారిని చంద్రబాబు ఎందుకు ప్రశ్నించడం లేదని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యానించారు. పెద్దపాడులోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. 'భూములు కొట్టేయడానికే జగన్ ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేసిందని కూటమి నేతలు చెప్పడం హాస్యాస్పదం. జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలన్నీ మంచివి కావడంతోనే చంద్రబాబు ప్రభుత్వం కొనసాగిస్తోంది' అని పేర్కొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

స్పందనకు వందనం

శ్రీకాకుళం గ్రామీణం(రాగోలు): శ్రీకాకుళం నగరంలోని ఎరువుల దుకాణాలను శుక్రవారం మండల వ్యవసాయాధికారి పి.నవీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. 'ఈనాడు'లో ఈ నెల 23న 'అడ్డగోలుగా అమ్మేస్తున్నారు..అడ్డంగా దోచేస్తున్నారు' శీర్షికతో ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. అమ్మకాలు, స్టాక్, దస్త్రాలు పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

స్కౌట్స్ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోండి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యాలయ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడిని కార్యదర్శి జి.రాజేంద్రప్రసాద్, కార్యవర్గ సభ్యులు కోరారు. నిమ్మాడలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మంత్రిని వారు కలిశారు. విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. క్లబ్ కమిషనర్ తంగి మురళీమోహన్, కార్యవర్గ సభ్యులు పోలినాయుడు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాల్లో సత్తా

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: దన్నానపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 91 మంది విద్యార్థులు ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపల్ బి.జానకీరాం శుక్రవారం తెలిపారు. శ్రీకాకుళం ప్రభుత్వ కళాశాలలో గురువారం చెన్నైకు చెందిన రాయల్ ఎన్‌ఫీల్డ్ ఆటోమొబైల్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

సరుబుజ్జిలి,న్యూస్‌టుడే: విద్యార్థులు మంచి లక్షణాలు, క్రమశిక్షణతో మెలగాలని సత్యసాయి విద్యా జ్యోతి జిల్లా ఇన్‌ఛార్జి ఎం.జనార్దన్ సాయి అన్నారు. రొట్టవలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, శ్రీ వెంకటసాయి హైస్కూల్‌లో శుక్రవారం మానవ విలువలు, వ్యక్తిత్వ వికాసం తరగతులు నిర్వహించారు. ప్రిన్సిపల్ బెండి పురుషోత్తంరావు, హెచ్ఎం. కె.రామకృష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్యాయంగా తొలగించారు...

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో 2024 జనవరి 6న పొరుగు సేవల కింద నియామకం కాగా, 2025 డిసెంబరు 31 వరకు విధులు నిర్వహించామని.. ముందస్తు సమాచారం లేకుండా తొలగించారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం పీయూసీ కమిటీని కలవడానికి బాధిత ఉద్యోగులు వచ్చారు. వీసీని సంప్రదించడానికి వెళ్తే కలవడానికి అవకాశమివ్వలేదన్నారు. దీంతో తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా.. ఈసీ అనుమతి లేకుండా 50 మందిని కొత్తగా నియమించినట్లు పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

తూర్పుకాపులకు అన్యాయం

కలెక్టరేట్(శ్రీకాకుళం),న్యూస్‌టుడే: అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో వివిధ ఉద్యోగాల నియామకాల్లో తూర్పుకాపులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని జిల్లా తూర్పుకాపు సామాజికవర్గ బాధితులు ఫిర్యాదు చేశారు. రిజిస్ట్రార్ కొన్ని సామాజికవర్గాల వారికే ప్రాధాన్యమిస్తున్నారని ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వ లక్ష్యం... చేస్తున్నారు నిర్లక్ష్యం

న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం, బూర్జ, సరుబుజ్జిలి

చదువుతో పాటు యోగా విద్యార్థుల ఏకాగ్రతకు దోహదపడుతుందని భావించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో యోగా శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశాయి. తరగతులను ప్రవేశ పెట్టినా ప్రభుత్వ లక్ష్యం అమలుకు నోచుకోవడం లేదు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించడంతో యోగా శిక్షణ కానరాకుండా పోయిందని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల మానసిక స్థైర్యానికి ఉపయోగపడే యోగాను ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో నిర్వహించక పోవడం శోచనీయం. గతంలో వ్యాయామ ఉపాధ్యాయులు, అనుభవం ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు యోగా శిక్షణ ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడా కనిపించడం లేదు.



బూర్జ: కేకే రాజ్‌పురం జడ్పీ ఉన్నత పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు

గతంలో ప్రారంభించినా..

ఆమదాలవలస నియోజకవర్గంలో 242 ప్రభుత్వ పాఠశాలల్లో 19,854 మంది విద్యార్థులు ఉన్నారు. యోగాతో విద్యార్థులకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో యోగా శిక్షణ తరగతులు నిర్వహించాలని ఐదేళ్ల కిందటే ఆదేశించడంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో యోగా తరగతులు ప్రారంభించారు. దీని కోసం పీఈటీలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చారు. ప్రతీ పాఠశాలలో సుమారు సంవత్సరం ఈ తరగతులు నిర్వహించారు. అనంతరం గాలికొదిలేశారు. కూటమి ప్రభుత్వంలో అయినా యోగా శిక్షణ తరగతులు ప్రారంభిస్తారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కానరాని యోగా శిక్షణ

ఒత్తిడి దూరం చేస్తుంది

ప్రస్తుత విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితమై కంప్యూటర్, చరవాణులతో వారి బాల్యాన్ని గడిపేస్తున్నారు. చదువు భారంతో మానసిక ప్రశాంతత కరవై విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు ప్రస్తుతం పెరిగిపోతున్నాయి. అటువంటి ఒత్తిడిని దూరం చేయడానికి యోగా ఉపయోగపడుతుంది. పాఠశాలల్లో పిల్లలకు ఉదయం, సాయంత్రం సమయాల్లో శిక్షణ అమలు చేస్తే విద్యార్థుల్లో ఏకాగ్రత పెరగడంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని యోగా క్రీడాకారులు, విద్యావేత్తలు చెబుతున్నారు.

చర్యలు చేపడతాం... ప్రస్తుతం కొన్ని పాఠశాలల్లో మాత్రమే యోగ శిక్షణ అందిస్తున్నారు. దీని ప్రాముఖ్యతపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడతాం. వేసవి సెలవుల అనంతరం అన్ని పాఠశాలల్లో యోగా శిక్షణ అందించే విధంగా దృష్టి సారిస్తాం.
- కె.ఎ.రాములు, ఆర్.వెంకటేష్, డి.బాలరాజు, శ్యాంసుందర్‌రావు, ఎంఈవోలు ఆమదాలవలస, పొందూరు, సరుబుజ్జిలి, బూర్జ

వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: అర్హులైన వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి పథకం కింద క్రెడిట్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు మెప్మా పథక సంచాలకుడు ఎస్.వెంకటరావు తెలిపారు. శ్రీకాకుళం నగర పరిధి గుజరాతీపేటలోని ఏపీజీబీ శాఖలో శుక్రవారం క్రెడిట్ కార్డుల జారీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. నగరపాలక సంస్థ పరిధిలో 123 మంది లబ్ధిదారులకు రూ.23.95 లక్షల రుణాలు మంజూరు చేశామన్నారు. 2,824 మంది వీధి వ్యాపారులకు రూ.51 కోట్ల మేర రుణ సదుపాయం కల్పించామన్నారు. 30 మందికి కొత్తగా రుణాలు, 12 మందికి క్రెడిట్ కార్డులు అందజేశారు. ఏపీజీబీ సహాయ మేనేజరు కె.అజిత్, మెప్మా జీవనోపాధుల సాంకేతిక నిపుణుడు జి.కిశోర్‌బాబు, సభ్యులు పాల్గొన్నారు.

రుణాల చెక్కు అందజేస్తున్న మెప్మా పీడీ వెంకటరావు

సర్పంచుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా రజని

రణస్థలం, న్యూస్‌టుడే: రాష్ట్ర సర్పంచుల సంఘ ఉపాధ్యక్షురాలిగా బంటుపల్లి సర్పంచి రజినిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనికి సంబంధించి నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

NAME CONFIRMATION
I, DESETTI DURGA PRASAD (Aaadhar No. 7778 6169 9493) Age: 59 Yrs S/o SuryaRao (Late) R/o Sai Nagar Colony, Ganguvari Sigadam, Srikakulam, AP-532 148 confirm that in my Daughter Desetti Yogeswari Educational Certificates my Name was mentioned as Desetti Prasad instead of DESETTI DURGA PRASAD. I Confirm my name as DESETTI DURGA PRASAD only for all future transactions. By
DESETTI DURGA PRASAD

(c) eenadu

26న ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: తెలుగువారి ప్రియ పత్రిక 'ఈనాడు' దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. ఈటీవీ.. మీటీవీ అంటూ మూడు దశాబ్దాలుగా ఈటీవీని తెలుగు ప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలకు తిరుపతి వేదిక కాబోతోంది. ఈనెల 26న తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ శ్రీతారకరామ స్టేడియంలో ఈ వేడుకలు సాయంత్రం 6 గంటల నుంచి జరగనున్నాయి. సినీ గీతాలు, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి బృందం.. సంగీత విభావరితో అలరించనున్నారు. బుల్లితెర ప్రయోక్త రవి యాంకర్‌గా వ్యవహరిస్తారు. ఆద్యంతం రసవత్తర, ఆహ్లాదకర వినోద భరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి.

25న పాస్‌ల పంపిణీ

జనవరి 25న ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం జరిగే తారక రామ స్టేడియం వద్ద పరిమిత సంఖ్యలో పాస్‌లు పంపిణీ చేస్తారు.

- పాస్‌తో పాటు ప్రత్యేక ఆకర్షణగా ఇచ్చే రిస్ట్ బ్యాండ్‌లను ధరించిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.

డిజిలక్ష్మి కరుణించమ్మా..!

మహిళా విశ్వవిద్యాలయం మార్గంలో రోడ్డుపై నిరుపయోగంగా ఉన్న కియోస్క్

శిక్షణ పొందిన మహిళలు	
తిరుపతి	165
పుత్తూరు	44
శ్రీకాళహస్తి	60
వెంకటగిరి	39
సూళ్లూరుపేట	29
నాయుడుపేట	37

పట్టణాలు, నగరాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా తెరపైకి తెచ్చిన 'డిజి'లక్ష్మి పథకం ఆరంభ శూరత్వంలా మారింది. ఏడునెలల కిందట ప్రారంభం కావాల్సి ఉన్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడలా తయారైంది. సంఘాల సభ్యుల్లో అర్హులను ఎంపికచేసి వారితో 'డిజిలక్ష్మి' సీఎస్‌ఈ కేంద్రాలను ఏర్పాటు చేయించాల్సి ఉంది. అర్హుల శిక్షణ సైతం పూర్తయినా పురోగతి లేదు. – తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే

మెప్మా ఆధ్వర్యంలో ప్రతి 300 పేద కుటుంబాలకు ఒక డిజిలక్ష్మి సీఎస్‌ఈ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందులో భాగంగా నగరపాలికతోపాటు పురపాలక సంఘాల పరిధిలో కియోస్క్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. ఎస్ఎల్ఎఫ్ స్థాయిలో విద్యావంతులైన మహిళలు ఈ కేంద్రాల ఏర్పాటుకు అర్హులు. సంఘాల సభ్యురాలై ఉండి డిగ్రీ విద్యార్హతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం, నైపుణ్యం వారిని ఎంపిక చేశారు. జిల్లాలో 374 మంది అర్హులను గుర్తించి కేంద్రాల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. వీరు మెప్మా ఆధ్వర్యంలో రూ.2.5 లక్షలు, రూ.3 లక్షలు చొప్పున బ్యాంకురుణం సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఐతే ఈ పెట్టుబడి సొమ్ము రుణం రూపంలో అందించే అంశంపై స్పష్టత రాకపోవడం ఆలస్యానికి కారణమని తెలుస్తోంది. ప్రయోగాత్మకంగా తిరుపతికి కియోస్కులు తెప్పించినా స్థలాల గుర్తింపు, విద్యుత్ సరఫరా వంటి సమస్యలతో ప్రారంభానికి నోచుకోలేదు.

బహుళ ప్రయోజనాలు

డిజిలక్ష్మి సీఎస్‌ఈలో బ్యాంకింగ్, బీమా, పెట్టుబడులు, చెల్లింపులు, వ్యవసాయం, ఆరోగ్య సేవలు, ప్రయాణం, ఈ- మొబిలిటీ, నైపుణ్యాభివృద్ధి, రైల్వే, బస్సు టికెట్ల బుకింగ్, పురపాలక పన్నుల చెల్లింపులు తదితర 250 రకాల సేవలు పొందవచ్చు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక పథకాలకు దరఖాస్తు చేసుకొనే సదుపాయం ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంటుంది.



అసంపూర్తిగా మిగిలిన మల్లెమడుగు ప్రాజెక్టు

సీఎం సార్.. కావాలి మీ చేయూత..!

- నేడు నగరిలో చంద్రబాబు పర్యటన
- పలు సమస్యలకు పరిష్కారంపై ఆశలు

ఈనాడు- చిత్తూరు, న్యూస్‌టుడే, పుత్తూరు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. ఉమ్మడి జిల్లాలో ఇంకా పారిశ్రామిక, వ్యవసాయ, చేనేత, సాగునీటికి సంబంధించిన సమస్యలు ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం నగరికి వస్తున్న నేపథ్యంలో సమస్యలు పరిష్కారమవుతాయని.. అవసరమైన నిధులు మంజూరు చేస్తారని జిల్లా ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు.

నేతన్నలకు వెలుగెన్నడు?

నగరిలో దాదాపు 9వేల మరమగ్గాలున్నాయి. 16వేల కుటుంబాలకు చెందిన సుమారు 40వేల మంది ఈ వృత్తిపై ఆధారపడ్డారు. మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తామని గతేడాది ప్రకటించారు. ఆగస్టు 7న చేనేత దినోత్సవం నుంచి ఈ పథకం అమలవుతుందని స్పష్టం చేసినా ఆచరణకు నోచుకోలేదు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు ఇస్తామని తెలిపినా అమలు కావడంలేదు.

కోశలనగరాన్ని త్వరగా అభివృద్ధి చేస్తేనే

విజయపురం మండలంలోని కోశలనగరం పారిశ్రామిక పార్కును 5,801 ఎకరాల్లో ఏర్పాటు చేయాలని తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయించింది. అనంతరం 1,600 ఎకరాల ప్రతిపాదనను విరమించుకున్నారు. ప్రస్తుతం 2,042.13 ఎకరాలు ఏపీఐఐసీ ఆధీనంలో ఉంది. పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. సంబంధిత ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి త్వరగా అభివృద్ధి చేస్తే రెండు- మూడేళ్లలో ఈ ప్రాంత ముఖచిత్రమే మారిపోతుంది.

రంగు నీటి కాలుష్యానికి కళ్లెం వేస్తే

నగరిలో వస్త్రాలకు అద్దిన రంగుల్లో కొంతవరకే శుద్ధి చేస్తున్నారు. ఉన్న ఈటీపీ పూర్తి సామర్థ్యంతో పనిచేయడంలేదు. దాంతో నీటి కాలుష్యం అంతా కుశస్థలిలో కలిసిపోతోంది. భవిష్యత్తులో భూగర్భ జలాలను వాడుకోలేని దుర్భర పరిస్థితి నెలకొనే ప్రమాదం ఉంది. వీకేఆర్‌పురం వద్ద ఉన్న ఏపీఐఐసీ పార్కును అభివృద్ధి చేసి అందులో యూనిట్లను తరలించడంతో పాటు తమిళనాడు తరహాలో శుద్ధి చేయాలి.

గాలేరు- నగరి చకచకా కదిలితేనే

జీఎన్ఎస్ఎస్‌తో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 1.03 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లందుతాయి. 5 లక్షల మంది ప్రజల దాహార్తి తీరుతుంది. 2014- 19 మధ్య తెదేపా హయాంలో కొన్ని పనులు చేసినా వైకాపా హయాంలో తట్టెడు మట్టి ఎత్తలేదు. కూటమి వచ్చాక రెండు బడ్జెట్లలో నిధులు ప్రకటించారు. పర్యావరణ అనుమతులు కష్టమని రూ.వెయ్యి కోట్లతో ప్రత్యామ్నాయ ప్రణాళికలు చేసినా ఆమోదం లభించలేదు. మల్లెమడుగు ప్రాజెక్టు మధ్యలోనే ఆగిపోయింది.

గాడి తీసి.. గండి కొట్టి

మూర్తిరెడ్డిపాళెం వద్ద పొర్లుకట్టకు తీసిన గాడి

నాయుడుపేట, పెళ్లకూరు, న్యూస్‌టుడే: రెండు మండలాల్లోని స్వర్ణముఖిలో ఇసుక తరలింపు కోసం ఇసుకాసురులు నీటి వనరులను యథేచ్ఛగా ధ్వంసం చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. గత నెలలో చిగురుపాడు గ్రామ సమీపంలో నదిలో ఇసుక తరలింపు కోసం యంత్రాలతో పొర్లుకట్టలు ధ్వంసం చేసి దారులు ఏర్పాటు చేశారు. నదీ తీరంలో తాగు, సాగు నీటి పథకాల పైపులైన్లు ధ్వంసం చేయడంతో రైతులు నెల రోజులు తిరుగుబాటు చేశారు దండా నిలుపుదల చేశారు. తాజాగా అయ్యప్పరెడ్డిపాళెం పంచాయతీలో మూర్తిరెడ్డిపాళెం నుంచి ఇసుక తరలింపు కోసం యంత్రం తీసుకొచ్చి పొర్లుకట్టకు గాడి తీశారు. వ్యతిరేకిస్తున్న రైతులను పోలీసులు ఇళ్లకు వెళ్లి మరీ బెదిరించడంపై రైతులు డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఓజిలి మండలం జొమ్మలవారికండ్రిగ, నాయుడుపేట మండలం భీమవరం, తుమ్మూరు, పెళ్లకూరు మండలంలో రాజీగారితోట కలవకూరు, మమ్మిరెడ్డి గుంట, కప్పగుంటకండ్రిగ ప్రాంతాల్లోనూ ఇలాగే ఇసుక తరలింపునకు గాడులు తీశారు. మూర్తిరెడ్డిపాళెం ఘటనను తహసీల్దార్ రాజేంద్రతో ప్రస్తావించగా నదిలో ఉన్న యంత్రం తొలగించకపోతే కేసు నమోదు చేయిస్తామన్నారు.

ఉద్యోగుల గ్రీవెన్స్‌కు 94 వినతులు

సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శుక్రవారం కలెక్టరేట్‌లో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ వెంకటేశ్వర్ అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీ రెవెన్యూ అసోసియేషన్‌ల వినతి మేరకు ఉద్యోగుల గ్రీవెన్స్ ఏర్పాటు చేశామన్నారు. 94 వినతులు వచ్చాయని తెలిపారు.

ఏనుగులొస్తున్నాయ్ జాగ్రత్త

చంద్రగిరి గ్రామీణ,న్యూస్‌టుడే: కల్యాణి డ్యాం వెనుక శేషాచల అడవుల్లో ఏనుగుల గుంపు ఉందని రైతులు, పశువులకాపరులు అప్రమత్తంగా ఉండాలని రంగంపేట అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం రాత్రికి రంగంపేట, రాగిమకులకుంట ఎస్టీ కాలనీ, పెద్దపల్లి, దుర్గం ఎస్టీ కాలనీ, మంగాపురం ఎస్టీ కాలనీ గ్రామ సమీపంలోకి వచ్చే అవకాశం ఉందన్నారు. రాత్రిపూట బేస్ క్యాంప్ సిబ్బందితో కలిసి మూడు బృందాలుగా విడిపోయి పహారా కాస్తున్నట్లు డీఆర్వో చైతన్య తెలిపారు.

సంచారం తెలిస్తే సంప్రదించాల్సిన నంబర్లు: 9000321132, 7661063050

భిక్షాటనకే బాలిక అపహరణ

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: రెండ్రోజుల కిందట తిరుపతిలో అదృశ్యమైన 13 నెలల బాలిక ఆచూకీని పోలీసులు గుర్తించారు. తిరుపతి చింతలచేను రోడ్డులో ఉంటున్న సుచిత్ర, మస్తాన్ దంపతుల కుమార్తె జయశ్రీని వీరి ఇంటి పక్కన ఉండే తమిళనాడుకు చెందిన మురుగన్, మారెమ్మ దంపతులు ఈనెల 20న అపహరించారు. నమోదు చేసిన పోలీసులు మూడు బృందాలతో తమిళనాడులోని కాట్పాడి, కాంచీపురం ప్రాంతాల్లో నిఘా పెట్టారు. నిందితులు బైక్‌పైనే బాలికను కాట్పాడికి తరలించినట్లు గుర్తించారు. అక్కడి మధ్యవర్తి ద్వారా మొదట రూ.25 వేలకు బాలికను విక్రయించగా వారు అదనపు డబ్బుల కోసం చెన్నైకి చెందిన మరోవ్యక్తికి విక్రయించినట్లు సమాచారం. బాలికను చెన్నైకి తీసుకెళ్లి భిక్షాటన చేయించే యత్నంలో ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని బాలికను స్వాధీనం చేసుకున్నారు. దంపతులతోపాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

సుజాత.. పరిశోధనల ఘనత

సీసీఆర్‌హెచ్ నుంచి రూ.33లక్షల ప్రాజెక్టు మంజూరు

హోమియోపతి మందుల పనితీరు, వాటి ప్రభావంపై పరిశోధనలు చేసేందుకు శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఫార్మసీ విభాగం ఆచార్యులు డి.సుజాతకు ముఖ్యమైన పరిశోధన ప్రాజెక్టు మంజూరైంది. హోమియోపతి వైద్య పరిశోధన రంగంలో మెరుగైన పరిశోధనలు చేసేందుకు సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సీసీఆర్‌హెచ్) దేశ వ్యాప్తంగా 30మందిని ఎంపిక చేసింది. ఏపీ నుంచి సుజాతను ఈ ప్రాజెక్టుకు ఎంపిక చేశారు. ఇందులో భాగంగా ఈమెకు రూ.33 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా తన పరిశోధన వివరాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

న్యూస్‌టుడే, తిరుపతి(మహిళా వర్సిటీ)

పరిశోధనల తీరును వివరిస్తున్న సుజాత

నెట్‌వర్క్ ఫార్మకాలజీ విధానంతో...

హోమియోపతి మందులు శరీరంలోని వివిధ జీవక్రియలపై ఎలా ప్రభావం చూపుతాయి, వాటి ఫలితాలపై లోతుగా అధ్యయనం చేసేందుకు సీసీఆర్‌హెచ్ ప్రతినిధులను నన్ను సంప్రదించారు. నేను ఒప్పుకోవడంతో ప్రధాన పరిశోధకురాలిగా ఒక ప్రాజెక్టును మంజూరు చేశారు. 'ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ఫార్మకాలజీ ఆధారంగా దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సకు ఎంపిక చేసిన హోమియోపతి మందుల మూల్యాంకనం' శీర్షికన ఈ పరిశోధన చేస్తున్నాను. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సలో ఉపయోగించే కొన్ని ముఖ్యమైన హోమియోపతి మందుల లక్ష్యాలను గుర్తించడం, వ్యాధులపై వాటి ప్రభావాన్ని శాస్త్రీయ ఆధారాలతో విశ్లేషించడం, వ్యాధుల నమూనాలను రూపొందించి పరీక్షించదగిన సిద్ధాంతాలను అభివృద్ధి చేయనున్నాం. దీంతో కొత్త చికిత్సా అవకాశాలు వెలుగులోకి రావడంతోపాటు హోమియోపతి పరిశోధనకు మరింత శాస్త్రీయ విశ్వసనీయత పెరుగుతుంది. మదర్ టింక్చర్ల వినియోగాన్ని విస్తరించడంలో ఈ పరిశోధన కీలక పాత్ర పోషించనుంది.

ఒత్తిడిని తగ్గించడానికి బయోకెమికల్ కిట్‌ను తయారు చేశా. బ్యాటరీలు, పెన్సిళ్లలో ఉండే లెడ్ చేతికి అంటుకుంటే అంత సులువుగా పోదు. విషపూరితమైన లెడ్ మనం తినే ఆహారంతో కలిసి శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఎముకలపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. అంటుకున్న లెడ్ పూర్తిగా తొలిగేలా హ్యాండ్ రబ్ సొల్యూషన్‌ను తయారు చేశా. గడువు ముగిసిన ప్లేట్‌లెట్స్‌ను వినియోగించి మరో పరిశోధన చేశా. ఈ ప్లేట్లెట్లను సాధారణంగా వినియోగించరు. వీటి నుంచి గాయాలను నయం చేసే త్రీడీ ప్రింటెడ్ బయో స్పాంజిలను తయారు చేశా.

5 మేజర్ ప్రాజెక్టులు

పరిశోధనలో 19, బోధనలో 17 ఏళ్ల అనుభవంతో యూజీసీ, ఐసీఎంఆర్, నిధిప్రయాస్, పీఎం ఉష నిధులతో 5 మేజర్ ప్రాజెక్టులను పూర్తి చేశాను. నా పరిశోధనలకు 4 పేటెంటు హక్కులు పొందాను.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ కేవీఎన్ కుమార్

పదిపై పక్కా ప్రణాళిక

మార్చి 15 వరకు ప్రత్యేక తరగతులు

పది పరీక్షలు సమీపిస్తుండటంతో యంత్రాంగం అధికారులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతోంది. మెరుగైన ఫలితాలే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించి విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. జిల్లా పరిషత్, మున్సిపల్, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, వెల్ఫేర్ సొసైటీ పాఠశాలలన్నింటిలో కలిపి మొత్తం 317 ఉన్నత పాఠశాలల్లో డిసెంబరు 6 నుంచే '100 డేస్ యాక్షన్ ప్లాన్' ప్రారంభించారు. ఇది మార్చి 15 వరకు కొనసాగుతుంది.

రోజుకో పరీక్ష

సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు అదే సబ్జెక్టుపై 20 మార్కులకు స్లిప్ టెస్ట్ నిర్వహిస్తారు. అదే రోజు మూల్యాంకనం చేసి, మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటలకల్లా ఫలితాలను విద్యాశాఖ రూపొందించిన ప్రత్యేక 'లీప్' (లెర్నింగ్ ఎక్సలెన్స్ ఆఫ్ ఏపీ) యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు.

విద్యార్థుల దత్తత

వంద శాతం ఫలితాల సాధనలో భాగంగా వినూత్నంగా 'అడాప్షన్' (దత్తత) విధానాన్ని తెరపైకి తెచ్చారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బోధించే ఉపాధ్యాయులందరికీ (పీఈటీలతో సహా) ఒక్కొక్కరికి ఇద్దరు చొప్పున 10వ తరగతి విద్యార్థులను దత్తత ఇచ్చారు. ఆ విద్యార్థి చదువు, హాజరు, సందేహాలను నివృత్తి చేయడం ఆయా ఉపాధ్యాయుల బాధ్యత.

గ్రూపులుగా విభజించి

ప్రతిభ ఆధారంగా విద్యార్థులను రెండు గ్రూపులుగా విభజించారు. ఇప్పటివరకు 65 శాతానికి పైగా మార్కులు వచ్చే వారిని 'షైనింగ్ స్టార్స్'గా, 35 శాతంలోపు ఉన్న వారిని 'రైజింగ్ స్టార్స్'గా గుర్తించి, వారికి వేర్వేరు స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ఆదివారం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, మధ్యాహ్న భోజనం కూడా అందిస్తున్నారు.

ఈనాడు డిజిటల్, తిరుపతి

విజేతల స్ఫూర్తి.. ఆటలో కీర్తి

క్రికెట్‌లో రాణిస్తున్న బాలికలు

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: ప్రపంచకప్ విజయంతో భారత మహిళా జట్టు నవతరం క్రికెటర్లలో స్ఫూర్తిని నింపింది. ప్రస్తుతం జరుగుతున్న మహిళా ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) బాలికల ఉత్సాహాన్ని మరో మెట్టు ఎక్కించింది. రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్న అమ్మాయిలు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 40 మంది వరకు ఉన్నారు. పురుషులకు తామేం తక్కువ కాదంటూ బరిలో చెలరేగిపోతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ (సీడీసీఏ) సహకారం, శిక్షకురాలు అనిత పర్యవేక్షణలో గత ఏడాది ఆఖరులో జరిగిన అండర్- 15, 19 రాష్ట్రస్థాయి పోటీల్లో పలువురు ఉత్తమ ప్రదర్శన కనబరిచి ప్రశంసలు అందుకున్నారు.

డబ్ల్యూపీఎల్ ఆడాలని..

అమ్మానాన్నలు కె.వాసుదేవరెడ్డి, కె.ప్రసన్న. తిరుపతిలో డీఆర్‌మహల్ రోడ్డు గోవిందరాజపురంలో నివాసం ఉంటున్నాం. పదో తరగతి చదువుతున్నా. నాన్న ప్రోత్సాహంతో 2019 నుంచి క్రికెట్ సాధన చేస్తున్నా. ఇప్పటి వరకు అండర్- 19, 23 రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించా. గతేడాది డిసెంబరులో జరిగిన అండర్-19 రాష్ట్రస్థాయి మ్యాచ్‌ల్లో భాగంగా ఆంధ్ర × సౌరాష్ట్ర జట్టు మధ్య జరిగిన మ్యాచ్‌లో 92 బంతుల్లో 102 పరుగులు తీశా. మహిళా ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్), భారత జట్టులో చోటు దక్కించుకోవడమే నా ధ్యేయం. – కె.శుభశ్రీ

భారత జట్టుకు ఆడటమే లక్ష్యం

అమ్మ ఎం.అనురాధ, నాన్న ఎం.శ్రీనివాసులు. తిరుపతిలోని నేతాజీ నగర్‌లో ఉంటున్నాం. ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నా. అన్న స్ఫూర్తితో 2021లో క్రికెట్ సాధన మొదలుపెట్టా. అండర్- 15 విభాగంలో వన్డే, సీనియర్ విభాగంలో టీ20, అండర్- 19, 23 విభాగాల్లో ప్రాతినిధ్యం వహించా. గతేడాది అండర్- 15 రాష్ట్రస్థాయి పోటీల్లో ఆంధ్ర × సౌరాష్ట్ర మధ్య జరిగిన మ్యాచ్‌లో 50 బంతుల్లో 98 పరుగులు, ఆంధ్ర × ఒడిశా మధ్య జరిగిన మ్యాచ్‌లో 58 బంతుల్లో 100 పరుగులు, అండర్- 19 రాష్ట్రస్థాయి పోటీల్లో ఆంధ్ర × సౌరాష్ట్ర మధ్య జరిగిన మ్యాచ్‌లో 82 బంతుల్లో 76 పరుగులు చేశా. అండర్- 19 ప్రపంచకప్, భారత సీనియర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నా. – ఎం.గ్రీష్మ సైని

భక్తుల సంతృప్తే లక్ష్యంగా రథసప్తమి ఏర్పాట్లు

మాడవీధుల్లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి, చిత్రంలో జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్‌వో మురళీకృష్ణ

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో ఈనెల 25న నిర్వహించనున్న రథసప్తమి వేడుకలకు భక్తుల సంతృప్తే లక్ష్యంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి తెలిపారు. శుక్రవారం సాయంత్రం తితిదే జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్‌వో మురళీకృష్ణతో కలిసి శ్రీవారి ఆలయ మాడవీధుల్లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాడవీధుల్లోని గ్యాలరీలు, అన్నప్రసాదాల పంపిణీకి తీసుకుంటున్న చర్యలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రథసప్తమి సందర్భంగా ఇప్పటికే తిరుమలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. భక్తుల భద్రత, వివిధ విభాగాల సమన్వయం, ప్రవేశ, నిష్క్రమణ మార్గాల వద్ద అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించామని తెలిపారు. గ్యాలరీల్లో కూర్చునే భక్తులకు ఎండకు, వర్షానికి ఇబ్బంది పడకుండా పందిళ్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

104FM Tirupati 104 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజి స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

వైకాపా ప్రభుత్వంలో విద్యుత్తు ఛార్జీల భారంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం పేదలకు వెసులుబాటు కల్పించడంపై దృష్టి సారించింది. గత ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను ఉపయోగించుకునే ఎస్సీ, ఎస్టీలను సైతం వివిధ కారణాలతో బిల్లులు చెల్లించాలని చెప్పడంతో అప్పట్లో వారు ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించిన కూటమి ప్రభుత్వం వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంది. అర్హులందరికీ ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పించింది. తాజాగా వారందరికీ ఉచితంగా సోలార్ ప్లాంట్ మంజూరు చేయాలని నిర్ణయం తీసుకుంది. దీంతో ఆ శాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళికను చేపట్టారు. జిల్లాలో 42,830 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో పనులు చేయడానికి అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారు.

- న్యూస్‌టుడే, తిరుపతి నగరం

పేదింట.. సౌర వెలుగు

- ఎస్సీ, ఎస్టీలకు సోలార్ ప్లాంట్లు
- జిల్లాకు లక్ష్యంగా కేటాయింపు

ఒక్కో ఇంటికి 2 కిలోవాట్లు

కిలోవాట్‌కు రూ.56 వేలు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు. విద్యుత్‌శాఖ సిబ్బంది గ్రామాల వారీగా ఎస్సీ, ఎస్టీలు ఎంత మంది ఉన్నారు, వారిలో నిబంధనలకు అనుగుణంగా ఉచిత విద్యుత్ పొందే లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారనే వివరాలను సేకరిస్తున్నారు. జిల్లాలో అన్ని మండలాల పరిధిలో ఎంతమంది అర్హులున్నా ఈ పథకం వర్తింపజేయాలన్న ఆదేశాలతో నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. సర్వేలో సౌర పలకలు ఏర్పాటు చేయడానికి అనువుగా ఉన్న ఇళ్లను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు. ఉచిత విద్యుత్ పొందుతున్న వారికి పూరి గుడిసెలు, రేకుల షెడ్లు ఉంటే, వారికి సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం సాధ్యం కాకపోవడంతో యథావిధిగా ఉచిత విద్యుత్ సౌకర్యం అందుతోందని అధికారులు చెబుతున్నారు.

త్వరలో పనులు ప్రారంభిస్తాం

ప్రభుత్వ లక్ష్యాలను పూర్తిచేసేందుకు కృషి చేస్తున్నాం. ఇప్పటికే చాలామంది దరఖాస్తు చేసుకున్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయింది. త్వరలో పనులు ప్రారంభిస్తాం.

–చంద్రశేఖరరావు, సూపరింటెండెంట్ ఇంజనీర్, తిరుపతి జిల్లా

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

కమ్మ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు కమ్మ/ నాయుడు కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', "కమ్మ/ నాయుడు" కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (24 జనవరి 2026, శనివారం), రేపు (25 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

పరిశ్రమలపై చిన్నచూపు

● న్యాయ పోరాటంలో కొనుగోలుదారులు
● రెండు రోజులుగా ఆందోళన

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: ప్రసిద్ధి చెందిన ఏపీఎండీసీ మంగంపేట శాఖలో మరో వివాదం నెలకొంది. ఇక్కడి ముగ్గురాయి కోసం 200 మిల్లుల యజమానులు రెండురోజులుగా న్యాయ పోరాటం చేస్తున్నారు. ఖనిజం కొనుగోలులో ఎగుమతిదారులకు ఒక రేటు, స్థానిక మిల్లులకు మరో రేటు ఇవ్వడంతో స్థానికంగా ఉన్న చిన్న పరిశ్రమదారులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలో గురు, శుక్ర వారాల్లో మైనింగ్ నుంచి ఎవరూ ముగ్గురాయిని తీసుకోకుండా వాహనాలు నిలిపారు. స్థానిక మిల్లులకూ అందరికీ ఇచ్చినధరకే ఇవ్వాలని వారు కోరుతున్నారు.

కొత్త టెండర్లలో న్యాయం చేస్తే బాగు : తిరుపతి జిల్లా ఓబులవారిపల్లె మండలంలోని ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ)కి చెందిన మంగంపేట గనుల్లోని ముగ్గురాయి అమ్మకాలకు కొత్త టెండర్లు పిలిచారు. వచ్చేనెల 3వ తేదీ వరకు బిడ్లు దాఖలు చేసుకోవచ్చు. గత ఏడాదే ఈ టెండర్ల ప్రక్రియ జరగాల్సి ఉండగా కోర్టు కేసుల కారణంగా నిలిచిపోయింది. ఇటీవల కోర్టు కేసులు పరిష్కారం కావడంతో ఏపీఎండీసీ అధికారులు టెండర్లు ఆహ్వానించారు. గతంలో సీ, డీ గ్రేడ్ ముగ్గురాయి రూ.1680 ఉంటే రూ.500 తగ్గించి ఎగుమతిదారులకు రూ.1180లకు 50 లక్షల మెట్రిక్ టన్నుల ఖనిజం ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నారు. కొత్త టెండర్లలో స్థానిక మిల్లులకు తీవ్ర నష్టం వస్తుందని కొనుగోలు దారులు సమ్మె నిర్వహిస్తున్నారు.

ముగ్గురాయి లేక ఖాళీగా ఉన్న పల్వరైజింగ్ మిల్లు

ధరలు ఇలా

ప్రస్తుతం ఆహ్వానించిన కొత్త టెండర్లలో ఏ-గ్రేడ్ లక్ష మెట్రిక్ టన్నులు, ప్రతి టన్నుకు రూ.8,100 ధరను ఏపీఎండీసీ నిర్ణయించింది. బి-గ్రేడ్ 5 లక్షల మెట్రిక్ టన్నులు, ప్రతి టన్నుకు రూ.6,172, సీ గ్రేడ్ ముగ్గురాయి 10 లక్షల మెట్రిక్ టన్నుల, టన్ను ధర రూ.1680 మేరకు విక్రయానికి బిడ్లు ఆహ్వానించారు. ఈ ధరలకంటే ఎక్కువగా కోట్ చేసినవారికి టెండర్లు దక్కుతాయి.

ఉన్నతాధికారులకు తెలిపాం

గత రెండు రోజులుగా కొనసాగుతున్న కొనుగోలుదారుల ఆందోళన విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశాం. టెండర్లు విషయం, ముగ్గురాయి విక్రయాలకు సంబంధించి పూర్తి నిర్ణయం విజయవాడ ఏపీఎండీసీ కార్యాలయంలో ఉంటుంది. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకే ముగ్గురాయిని విక్రయిస్తాం.

- గోపీనాథ్, ఏపీఎండీసీ సీపీవో

మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను తెదేపా నేతలు, కార్యకర్తలు శుక్రవారం పెద్దఎత్తున నిర్వహించారు. అలిపిరిలోని పాదాల మండపం వద్ద పెద్దఎత్తున కొబ్బరికాయలు కొట్టారు. పార్టీ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, నేతలు రవినాయుడు, ఆర్సీ మునికృష్ణ, మహేష్ యాదవ్, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు. **- ఈనాడు, తిరుపతి**

ఇంటర్ పరీక్షకు 29,992 మంది హాజరు

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ఎన్విరాన్‌మెంటల్, ఎడ్యుకేషన్ పరీక్షను శుక్రవారం ఉదయం నిర్వహించారు. మొత్తం 30,373 విద్యార్థులకుగాను 29,992 మంది హాజరయ్యారు. పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జి.రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

జేఈఈ మెయిన్స్‌కు 2,076 మంది.. తిరుపతిలోని రెండు కేంద్రాల్లో జరిగిన జేఈఈ మెయిన్స్ సెషన్ వన్ పరీక్షలకు 2,076 మంది హాజరయ్యారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తిరుపతి సమన్వయకర్త టి.కైలాసనాథ్ తెలిపారు.

27 నుంచి బీఈడీ సెమిస్టర్ పరీక్షలు

మహిళా వర్సిటీ, న్యూస్‌టుడే : మహిళా వర్సిటీలో బీఈడీ కోర్సుల సెమిస్టర్ పరీక్షలు ఈనెల 27 నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల కార్యాలయం అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 2 వరకు జనరల్ బీఈడీ, 28 నుంచి ఫిబ్రవరి 3 వరకు స్పెషల్ బీఈడీ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

పంచమి వేదిక.. అక్షర వేడుక

తిరుపతి రైల్వేకాలనీలోని సరస్వతి శిశుమందిరంలో వసంత పంచమి పురస్కరించుకొని నగరంలో శుక్రవారం సరస్వతి పూజలు, విద్యార్థుల అక్షరాభ్యాస కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. స్థానిక రైల్వేకాలనీలోని సరస్వతి శిశుమందిరం, రాములవారి దక్షిణమాడవీధిలోని చిగోరా ఆధ్యాత్మిక కేంద్రంలో సందడి నెలకొంది. చిన్నారులతో కలిసి తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు. పలు ప్రైవేటు పాఠశాలల్లో నూతన విద్యార్థుల చేరికలు జరిగాయి. వారితో ప్రత్యేకంగా సరస్వతీదేవి పూజలు, అక్షరాభ్యాసం చేయించారు. **- న్యూస్‌టుడే, తిరుపతి (విద్య)**

ఎస్సీ, ఎస్టీల సమస్యలు పరిష్కరించాలి

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీల సమస్యలను మరింత బాధ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావేదిక నిర్వహించి వినతులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే పీజీఆర్ఎస్ కాకుండా ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీలకు నిర్వహించామని, సేవలను మరింత బాధ్యతతో సమర్థంగా నిర్వహించాలన్నారు. ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, ఇతర సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. ఇన్‌ఛార్జి జేసీ గోవిందరావు, కమిషనర్ మౌర్య, డీఎఫ్‌వో సాయిబాబా, శిక్షణ కలెక్టర్ రఘువాన్షీ, ఆర్డీవోలు కిరణ్మయి, భానుప్రకాష్‌రెడ్డిలు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు శుక్రవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని పద్మశ్రీ డ్రమ్స్ శివమణి బృందం, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ దర్శించుకున్నారు.

ఆలయం ఎదుట డ్రమ్స్ శివమణి సంగీత కచేరీ బృందం

ఆలయం వెలుపల శివమణి మాట్లాడుతూ.. ఎస్వీబీసీ ఆధ్వర్యంలో తిరుమలలోని నాదనీరాజనం వేదికపై సంగీత సంగమంలో విజయవంతంగా కచేరి నిర్వహించినట్లు చెప్పారు. గాయకుడు ఆర్.రఘురామ్, మాండొలిన్‌పై యు.రాజేష్, మృదంగంపై విద్యాసాగర్, కీబోర్డుపై విశ్‌రామ్ ప్రసాద్ సహకారం అందించారన్నారు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల : నేరుగా వచ్చే భక్తులకు 10 గంటలు, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. గురువారం శ్రీవారిని 64,571 మంది భక్తులు దర్శించుకోగా రూ.3.84 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

నేడు బహుజన్ లాయర్ల ఫోరం రాష్ట్ర సదస్సు

తిరుపతి(లీగల్), న్యూస్‌టుడే: బహుజన్ లాయర్ల ఫోరం(బీఎల్ఎఫ్) రాష్ట్ర సదస్సు తిరుపతిలోని యూత్ హాస్టల్‌లో శనివారం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నాయకులు పేరాల జయచంద్ర, మోరా అజయ్‌కుమార్ తెలిపారు. ఉదయం పది గంటలకు న్యాయవాదుల సమస్యలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

ఫిబ్రవరి నుంచి డ్రోన్ పైలట్ల శిక్షణ

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ డ్రోన్ శిక్షణ కేంద్రంగా ఎదగనుందని, విద్యార్థులు, నిరుద్యోగులకు ఉపయోగపడేలా ఫిబ్రవరి నుంచి డ్రోన్ పైలెట్ల శిక్షణ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు వర్సిటీ వీసీ ఆచార్య నరసింగరావు తెలిపారు. చిన్న, మధ్యస్థ తరగతి రోటర్‌క్రాఫ్ట్ వర్గం కింద రిమోట్ పైలట్ శిక్షణకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) నుంచి అనుమతులు లభించాయన్నారు. ఉపకులపతి శిక్షణకు ఎంపిక చేసిన కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కింద ఎస్వీయూ అధికారిక శిక్షణ భాగస్వామి అయిన పి.బి.సి. ఏరో హబ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ప్రణవ్‌కుమార్ చిట్టే, రితేష్ కుమార్ సింగ్, వైస్-ఛాన్సలర్‌కు డీజీసీఏ ఆమోద పత్రాన్ని వ్యక్తిగతంగా అందజేశారు.

డ్రోన్ శిక్షణ ప్రాంతాన్ని సందర్శిస్తున్న వర్సిటీ వీసీ నర్సింగరావు, రూసా సమన్వయకర్తలు

దక్షిణభారత స్థాయి సైన్స్ ప్రదర్శనలో ప్రథమస్థానం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: పాకాల మండలం ఓబులశెట్టివారిపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టు దక్షిణభారత స్థాయిలో మెప్పించింది.

బహుమతి అందుకుంటున్న విద్యార్థి రాజశేఖర్, ఉపాధ్యాయిని మాధవి, తిరుపతి సైన్స్‌సెంటర్ డైరెక్టర్ కోలా శ్రీనివాసనెహ్రూ

తొమ్మిదో తరగతి చదువుతున్న రాజశేఖర్ ఫైర్‌ఫైటర్ రోబోకు ప్రథమ బహుమతి వరించింది. హైదరాబాదులో ఈనెల 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు జరిగిన ప్రదర్శనలో రాణించిన విద్యార్థితోపాటు ఉపాధ్యాయిని మాధవికి జిల్లా సైన్స్ విభాగం అధికారి భానుప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్, సమగ్రశిక్షా సమన్వయకర్త గౌరీశంకర్ అభినందనలు తెలిపారు.

సబ్‌రిజిస్ట్రార్ ఆనందరెడ్డికి ఊరట

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖలోని సబ్‌రిజిస్ట్రార్ కె.ఆనందరెడ్డికి ఊరట లభించింది. 2017లో తిరుపతి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ ఆనందరెడ్డి మరో అధికారి కలిసి ప్రభుత్వ రికార్డులు తారుమారు చేశారని, రూ.5.05 లక్షల నిధులు దుర్వినియోగం చేశారంటూ ప్రభుత్వం అతనిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టింది. విచారణ అనంతరం ఉద్యోగం నుంచి తొలగించింది. అయితే అతను కోర్టును ఆశ్రయించడంతో ఆ శిక్షను పక్కనపెట్టి ఐదు ఇంక్రిమెంట్లకు కోత విధిస్తూ విధుల్లోకి తీసుకుంది. తర్వాత మరోసారి కోర్టును ఆశ్రయించడంతో ఇంక్రిమెంట్ల కోతను ఉపసంహరిస్తూ అతని సస్పెన్షన్ వ్యవధి, తొలగింపు కాలాన్ని క్రమబద్ధీకరిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీచేసింది.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వ రంగ సంస్థ / A Government of India Undertaking)

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ✆ 7901626759

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 12.02.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 12.02.2026, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 11.02.2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

1 ఋణగ్రహీత(లు): శ్రీ శ్రీకరం పుల్లయ్య, తండ్రి: లేటు శ్రీ శ్రీకరం శేషయ్య, డి.నెం. 2-22/2/2, శ్రీనివాస పురం, తిరుపతి-517501. సహ-ఋణగ్రహీత(లు): 1. శ్రీమతి ధన కొండమ్మ యస్, భర్త: శ్రీ శ్రీకరం పుల్లయ్య, డి.నెం. 2-22/2/2, శ్రీనివాస పురం, తిరుపతి-517501. 2. శ్రీ వెంకట పవన్ కుమార్ శ్రీకరం, తండ్రి: శ్రీ శ్రీకరం పుల్లయ్య, డి.నెం. 2-22/2/2, శ్రీనివాస పురం, తిరుపతి-517501. 3. శ్రీమతి మమతా శ్రీకరం, తండ్రి: శ్రీ శ్రీకరం పుల్లయ్య, డి.నెం. 2-22/2/2, శ్రీనివాస పురం, తిరుపతి-517501. హామీదారు: శ్రీ పోలవరపు రాజా చౌదరి, తండ్రి: పోలవరపు వెంకటేశ్వరరావు, డి.నెం. 19-14-22, రాఘవేంద్ర నగర్, యస్‌జియస్ ఆర్ట్స్ కళాశాల, తిరుపతి-517501.
బకాయి మొత్తం: రూ. 1,98,02,180.18/- తేది. 31.12.2025 నాటికి + తేది. 01.01.2026 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి, తిరుపతి రూరల్ సబ్ జిల్లా, తిరుపతి రూరల్ మండలం, నెం.49, అవిలాల గ్రామ అకౌంట్స్, పద్మావతిపురం గ్రామ పంచాయతీ, శ్రీనివాసపురం రెసిడెన్షియల్ ఏరియాలో పాత వార్డు నెం.1 మరియు కొత్త వార్డు నెం.2, సర్వే నెం.330/1 లో ఎ. 5.29 సెంట్లు విస్తీర్ణంలో 200 చ॥గ॥ల ఖాళీ స్థలం మరియు డి.నెం. 2-22/2/2 తో ఆర్‌సిసి డూప్లెక్స్ మోడల్ ఇల్లు. తూర్పు నుండి పడమర: 36 అ॥లు (10.980 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం: 50 అ॥లు (12.250 మీటర్లు), 1800 చ॥అ॥ లేదా 200 చ॥గ॥ల లేదా 50 అంకణములు. హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: డి.నెం.2-22/3 గల ఉమాపతి రెడ్డి యొక్క ఇల్లు, ఉత్తరం: 20 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: డి.నెం. 2-22-2 గల కాంచన యొక్క ఇల్లు.
రిజర్వు ధర: రూ. 2,14,84,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 21,48,400/-

2 ఋణగ్రహీత(లు): M/s [illegible] ... హామీదారు: [illegible]
బకాయి మొత్తం: రూ. 2,37,91,642.49/- తేది. 30.11.2025 నాటికి + తేది. 01.12.2025 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
ఆస్తి-1 : [illegible]
రిజర్వు ధర: రూ. 25,17,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 2,51,700/-
ఆస్తి-2 : [illegible]
రిజర్వు ధర: రూ. 56,07,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 5,60,700/-
ఆస్తి-3 : [illegible]
రిజర్వు ధర: రూ. 17,52,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,75,200/-
ఆస్తి-4 : [illegible]
రిజర్వు ధర: రూ. 24,37,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 2,43,700/-

[illegible]

www.canarabank.com ... https://www.baanknet.com ... 7046612345 / 6354910172 / 8291220220 / 9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com

తేది: 22.01.2026, ప్రదేశం: తిరుపతి | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పారిశ్రామికాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధికి శ్రీసిటీ ఎంవోయూ

శ్రీసిటీ(వరదయ్యపాలెం), న్యూస్‌టుడే: అంతర్జాతీయ పారిశ్రామిక పోటీ ప్రపంచంలో ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాలు, మన్నిక సామర్థ్యమే ఆ దేశ ప్రతిష్ఠ, గుర్తింపును నిర్దేశిస్తుందని భారతీయ ప్రమాణాల బ్యూరో, ఏపీ జాయింట్ డైరెక్టరు ఎ.సాయికౌశిక్ అన్నారు. శ్రీసిటీ, ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజస్ ఇండియా(ఎఫ్ఎస్ఎంఈ), భారతీయ ప్రమాణాల బ్యూరో(బిస్) సంయుక్త ఆధ్వర్యంలో పరిశ్రమల్లో జాతీయ నాణ్యతా ప్రమాణాల ఆచరణను ప్రోత్సహించే దిశగా శుక్రవారం శ్రీసిటీలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో నాణ్యత ప్రమాణాల ప్రాముఖ్యత, ఎంఎస్ఎంఈలు, సాంకేతిక ప్రమాణాలు, క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్లు, ఐఎస్ఐ నిబంధనలపై అవగాహన కల్పించారు. అనంతరం దక్షిణ భారత దేశంలో పారిశ్రామికాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, చిన్న, మధ్య తరహా పరిశ్రమల భాగస్వామ్యం పెంపు లక్ష్యంగా శ్రీసిటీ ఎఫ్ఎస్ఎంఈ ఇండియా మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డి, ఎఫ్ఎస్ఎంఈ జాతీయ అధ్యక్షుడు ఏపీకే రెడ్డి ఎంవోయూపై సంతకాలు చేశారు.

అవగాహన ఒప్పందం చేసుకుంటున్న శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డి, ఏపీకేరెడ్డి తదితరులు

రైల్వేస్టేషన్‌లో తప్పిన ప్రమాదం

తిరుపతి(రైల్వే), న్యూస్‌టుడే: తిరుపతి రైల్వేస్టేషన్‌లోని ఎస్కలేటర్‌పై ప్రయాణికులు ఒకరిపైఒకరు పడిపోయిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఉదయం 5.30 గంటల సమయంలో స్టేషన్‌లోని 2, 3 ప్లాట్‌ఫాంపై ఉన్న ఎస్కలేటర్ నుంచి మహిళ దిగే క్రమంలో అదుపుతప్పి వెనక్కిపడిపోయింది. దీంతో వెనుక సుమారు 30 మందికిపైగా ప్రయాణికులు ఒకరిపైఒకరూ పడిపోయారు. అప్రమత్తమైన ఆర్పీఎఫ్ సిబ్బంది యంత్రం నిలిపివేయడంతో వారంతా ఊపిరిపీల్చుకున్నారు. ఎవరికీ ఎలాంటి గాయాలు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

నర్సరీ రంగాన్ని వ్యవసాయ అనుబంధంగా గుర్తించాలి

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: నర్సరీ రంగాన్ని వాణిజ్య విభాగంగా చూడకుండా వ్యవసాయ అనుబంధ రంగంగా గుర్తించాలని ఇండియన్ నర్సరీ అసోసియేషన్ అధ్యక్షుడు వైపీసింగ్ పేర్కొన్నారు. చెర్లోపల్లి పరిధిలో ఇండియన్ నర్సరీ అసోసియేషన్, ఏపీ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నర్సరీ రైతుల జాతీయస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని హరిత భారత్‌గా మార్చడంలో, పర్యావరణ పరిరక్షణలో నర్సరీ రైతుల పాత్ర ఎంతో ఉందన్నారు. జీఎస్టీ 18 శాతాన్ని రద్దు చేయడం లేదా ఐదు శాతానికి తగ్గించాలన్నారు. వాణిజ్య విద్యుత్తు కాకుండా వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చి రాయితీ అందించాలన్నారు. కార్బన్ ఉద్గారాలు తగ్గంచడానికి జాతీయ రహదారుల వెంబడి కార్బన్ సింక్ ఏర్పాటులో నర్సరీ రైతులకు భాగస్వామ్యం కల్పించాలన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖకు సమర్పించనున్న 11 అంశాల వినతిపత్రాన్ని వక్తలు వివరించారు. ఐఎన్ఏ జాతీయ కార్యదర్శి ముకుల్ త్యాగి ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇండియన్ నర్సరీ అసోసియేషన్ అధ్యక్షుడు వైపీసింగ్

కాపాడి.. సంపద పెంచాలని!

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: అన్నదాత ఇంటి ముంగిట కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలకు జిల్లాలో ఆదరణ లభిస్తోంది. పశుసంవర్ధక శాఖ ఈనెల 19 నుంచి 31 వరకు పల్లెల్లో ప్రత్యేక ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తోంది. పశువుల ఆరోగ్యాన్ని పరీక్షించి వ్యాధులు సోకకుండా టీకాలు, మందులు వేస్తున్నారు. ప్రతి మండలంలో శాఖ సహాయ సంచాలకుల ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది రైతుల ఇళ్లకు వెళ్లి సేవలు అందిస్తున్నారు.

దూడకు నట్టల నివారణ మందు వేస్తున్న పశుసంవర్ధకశాఖ ఏడీ ధనంజయులు

వైకాపా పాలనలో గాలికొదిలేసి.. : వైకాపా ఐదేళ్ల పాలనలో పశువులు, జీవాలు పాడి పరిశ్రమ వృద్ధిని గాలికి వదిలేశారు. గతంలో తెదేపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బీమా రాయితీ వ్యాక్సిన్లు, పశుక్రాంతి పథకాలను నిలిపేసింది. మందు కొరతతో సీజన్‌లో వ్యాధులతో అనేక గ్రామాల్లో పశువులు మృత్యువాత పడ్డాయి. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే వ్యవసాయ అనుబంధంగా ఉన్న పాడి పశువులను అభివృద్ధి చేసి అనుబంధ ఆదాయం కల్పించే దిశగా అడుగులు వేసింది. పశువుల్లో సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా గ్రామాల్లో పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు, సిబ్బంది రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం

జిల్లాలోని ఆవులు:	86,030
గేదెలు :	89,468
గొర్రెలు, మేకలు:	11.34 లక్షలు
పాడి రైతుల సంఖ్య:	1,84,160
పశువైద్యులు:	62 మంది
సహాయకులు :	295 మంది

ఇంటి దగ్గరే చికిత్స

నిర్ణయించిన తేదీ మేరకు పశువైద్యులు, సిబ్బంది గ్రామాలకు వెళ్లి రైతుల ఇంటి దగ్గర ఉన్న పశువులను పరిశీలించి గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేస్తున్నారు. దూడలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయడంతోపాటు సాధారణ వ్యాధులు గుర్తించి వైద్యం అందిస్తున్నారు. కోళ్లను కూడా పరీక్షించి వ్యాక్సిన్ వేస్తున్నారు.

EENADU Classifieds

EDUCATION

DISTANCE EDUCATION
B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc(IT&CS), B.Sc (Ag), BBA, BCA, D.Pharm, B.Pharm, LLB, Ph.D, 10th, Inter. Noble Institute, Nellore. Ph: 8008303655, 9440278681

FINANCIAL SERVICES
సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, ఋణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్కం. ✆ 9050130793.

TO LET
3 Bed Room House on 2nd Floor with All Facilities, Location: Near Saraswati Sishu Mandir, Railwaycolony, Tirupati ✆ 99123 41800

JOBS
WANTED female hostel incharges qualification any Degree, Age limit: 25 to 45 years, Salary upto: 15000/-. working location: Master Minds College, Tirupati. Contact: 89781 80843.

Wanted Pre-Primary, Primary & High School Teachers for a Reputed School in Mangalam, TPT ✆ 8179467247.

Medical Representatives To Sumana Herbocetical for Both Rayalaseema & Telangana Req: Urgently. Qua: Degree P/F Fluent at Talking Whatsapp: 984914 7330/ 97015 17412.

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్ / మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్, క్లర్క్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆ 7659988728.

PRIMARY TEACHERS all Subjects, ఆయాలు, వాచ్‌మెన్ కావలెను. శ్రీ మాతృశ్రీ హైస్కూల్, రైల్వేకాలనీ, తిరుపతి. ✆ 9440729853.

M.S. హాస్పిటల్, తిరుపతిలో GNM/ B.Sc నర్సులు, DMO's, ఆయాలు, వార్డుబాయిన్, వాచ్‌మెన్, కుక్ కావలెను. ✆ 99490 85759, 98492 84543.

USAలో 2Y బాబును చూసుకోవడానికి వీసా కల్గిన ఆడ కేర్ టేకర్ కావలెను. జీతం+ భోజనం+ ఉచిత వసతి ✆ 9246998571, 9246999571

తిరుపతిలో మెడికల్ ల్యాబ్ టెక్నీషన్స్ కావలెను. Q: DMLT, B.Sc, MLT+ పారా మెడికల్ బోర్డ్ రిజిస్ట్రేషన్. 9030967624, 9492693382.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

DRIVERS
కరెంటు స్తంభాల లారీలు నడుపుటకు చిత్తూరు, నెల్లూరు, కడప ప్రాంతాలలో అనుభవం కలిగిన డ్రైవర్లు/క్లీనర్లు కావలెను. Ph: 9849047522.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/- Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

43 మందికి ఉద్యోగాలు

ప్రిన్సిపల్ పద్మావతమ్మతో విద్యార్థినులు

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: బెంగళూరుకు చెందిన సెంటమ్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ శుక్రవారం శ్రీపద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు చేపట్టింది. డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (డీఈసీఈ) విభాగానికి చెందిన 57 మంది విద్యార్థినులు హాజరవగా 43 మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పద్మావతమ్మ తెలిపారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి: ఎమ్మెల్యే

చంద్రగిరి, న్యూస్‌టుడే: మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశించారు. 80 శాతం పూర్తిచేసుకున్న మండల పరిషత్ కార్యాలయ భవనాన్ని కూటమి నాయకులతో కలసి శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం, బస్టాండు ప్రాంతంలోని అన్న క్యాంటీన్ పనులను పూర్తిచేయాలని సంబంధిత గుత్తేదారులకు సూచించారు. అనంతరం తెదేపా సీనియర్ నాయకుడు తూకివాకం జయచంద్రారెడ్డిని పరామర్శించారు.

రథసప్తమికి సర్వం సిద్ధం

మాడవీధిలోని గ్యాలరీలో చలువ పందిళ్లు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో ఆదివారం రథసప్తమి మహోత్సవాన్ని పురస్కరించుకుని తితిదే సర్వం సిద్ధమైంది. వాహనసేవలు తిలకించేందుకు వచ్చే భక్తులు చలికి, ఎండకు, వర్షానికి ఇబ్బందిపడకుండా నాలుగు మాడ వీధుల్లోని గ్యాలరీల్లో షెడ్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే మాడవీధులను రంగవల్లులతో తీర్చిదిద్దారు. ఎండలో నడిచేందుకు ఇబ్బంది పడకుండా కూల్ పెయింట్ వేశారు.

వైద్యరంగంలో నర్సింగ్ వృత్తి మహోన్నతం

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: వైద్యరంగంలో నర్సింగ్ వృత్తి మహోన్నతమైనదని స్విమ్స్ సంచాలకులు డా.ఆర్వీ కుమార్ పేర్కొన్నారు. స్విమ్స్ నర్సింగ్ కళాశాల - మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో రెండురోజుల నర్సింగ్ విద్యార్థుల సింపోజియం శుక్రవారం శ్రీపద్మావతి ఆడిటోరియంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లింగ వివక్షకు తావులేకుండా మహిళలతోపాటు పురుషులకు నర్సింగ్ విద్యను బోధిస్తున్నట్లు చెప్పారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.సుధారాణి, మైక్రోబయాలజీ విభాగాధిపతి డా.వెంకటరమణ, ఎంఎస్ డా.రామ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక

విద్యార్థిని రమ్యతో వీసీ ఉమ

తిరుపతి (మహిళా వర్సిటీ) : తమిళనాడులో జరగనున్న జాతీయస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు శ్రీపద్మావతి మహిళా వర్సిటీ విద్యార్థిని ఎంపికైంది. బీపీఈడీ మొదటి సంవత్సరం చదువుతున్న పి.రమ్యను రాష్ట్ర జట్టు తరఫున పాల్గొననున్నారు. శుక్రవారం వీసీ ఉమ, రిజిస్ట్రార్ ఉష అభినందించారు. విభాగాధిపతి శారాసరోజిని, అధ్యాపకులు సుబ్రహ్మణ్యం, లత పాల్గొన్నారు.

అటూఇటూ చూసి.. ఆరుబయటే కానిచ్చి

✶ 54 ప్రాంతాల్లో బహిరంగ మలమూత్ర విసర్జన ✶ మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలాలూ కరవే

గాంధీ విగ్రహ కూడలిలో తాళం వేసిన మరుగుదొడ్డి

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: నగరంలో బహిరంగ మలమూత్ర విసర్జన ఎక్కువైంది. 54 ప్రాంతాల్లో ఆ ప్రభావం ఉందని అధికారులు గుర్తించినా ప్రయోజనం లేదు. తగినన్ని మలమూత్ర విసర్జనశాలలు లేకపోవడం, ఉన్నవాటి నిర్వహణ గాడితప్పడమే అసలు కారణం. ప్రతి అర కిలోమీటరుకో మరుగుదొడ్డి అందుబాటులో ఉండాలన్న స్వచ్ఛ సర్వేక్షన్ నిబంధనల అమలులో యంత్రాంగం విఫలం కావడంతో కీలక కూడళ్లు కంపుకొడుతున్నాయి.

ఆక్రమణలతో లభ్యత లేక..

నగరంలో రైల్వేస్టేషన్, భవానీనగర్, ఎన్టీఆర్ విగ్రహం కూడలి, అన్నమయ్య సర్కిల్, ఎమ్మార్‌పల్లె కూడలి తదితర ప్రాంతాల్లో మరుగుదొడ్ల ఆవశ్యకత ఉంది. అయితే ఎక్కడ చూసినా ఆక్రమణలే ఉండటంతో తగిన స్థలాలు లేవంటూ అధికారులు మరుగుదొడ్ల నిర్మాణంలో తాత్సారం చేస్తున్నారు. స్థలాలు ఆక్రమణకు గురికావడంతో ఈ దుస్థితి కలిగింది. రైల్వేస్టేషన్ సమీపంలో ప్రస్తుతం ఓ మరుగుదొడ్డిని నిర్మిస్తుండగా.. ఇతర అవసరం ఉన్న ప్రాంతాల్లో అటువంటి ఆలోచన చేయడం లేదు.

స్వచ్ఛ పోటీలకు..

స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల కోసం నగరంలో 30 వరకు మరుగుదొడ్లు అందుబాటులోకి తెచ్చారు. 9 ఈ-టాయిలెట్లను నిర్మించారు. వాటిలో ఇప్పటికే కొన్ని మూతబడగా.. మరికొన్ని తొలగించారు. ప్రజల రాకపోకలు తాకిడి పెరుగుతున్నప్పటికీ వాటి సంఖ్య మాత్రం పెరగడం లేదు.

✤ నగరంలో ప్రస్తుతం మిగిలిన మరుగుదొడ్లు: 24, మూత్రశాలలు: 17 ✤ ఏటా నగరపాలిక చేస్తున్న నిర్వహణ వ్యయం: రూ.66 లక్షలు

ఇక్కడే అధిక సమస్య

నగరానికి రైలు, రోడ్డు మార్గాల ద్వారా నిత్యం లక్షమందికి పైగా రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా ఆసుపత్రులు, రైల్వేస్టేషన్, బస్టాండ్ల వద్ద రద్దీ ఎక్కువగా ఉంటుంది. అయితే రద్దీకి తగినన్ని మరుగుదొడ్లు ఈ ప్రాంతంలో కనిపించవు. గతంలో ఉన్న ఈ-టాయిలెట్లను అభివృద్ధి పేరుతో తొలగించారు. ప్రస్తుతం ఉన్నవి సైతం నిర్వహణ లేకపోవడంతో వినియోగించుకునేందుకు ప్రజలు ఇష్టపడటం లేదు. బస్టాండ్‌లో ఆర్టీసీ పర్యవేక్షణలోనివాటి పరిస్థితి దయనీయంగా ఉంటోంది. గుత్తేదారు రుసుములు వసూలుకే పరిమితం కావడంతో బస్టాండ్ మొత్తం కంపు కొడుతోంది. నగరపాలక సంస్థ బస్టాండ్ వద్ద పింక్ టాయిలెట్లు, సాధారణ నిర్మాణాలు పరిమితంగా ఉండటంతో బహిరంగ మలమూత్ర విసర్జన కొనసాగుతోంది.

విద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యం

తిరుపతి (వైద్యవిభాగం, గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థి, విద్యార్థినుల విద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నారని తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా ఎస్ఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ జశ్వంత్ ఆధ్వర్యంలో స్థానిక అన్నమయ్య కూడలి సమీపంలోని బీసీ బాలికల వసతిగృహం విద్యార్థినులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. రుయాలోని రోగులకు పండ్లు, దుప్పట్లు వితరణ చేశారు. దుర్గసముద్రంలోని అక్షయ క్షేత్రంలో తెదేపా నాయకులు శివ యాదవ్, శ్రీనివాసులు, మునిశేఖర్ తదితరులు కేక్‌కోసి పంచిపెట్టారు. తిరుచానూరులోని నవజీవన్ అంధుల శరణాలయంలో అన్నదానం చేశారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, ప్రణీత్ తదితరులు

జూదరుల అరెస్టు

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే : కోటబైలులో జూదం ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు భాకరాపేట ఎస్సై రాజా పవన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం గుర్రం హుస్సేన్ మామిడి తోటలో జూదనం ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి వారి నుంచి రూ.2320 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

చంద్రగిరి: కొటాల పంచాయతీ సమీపంలోని అటవీప్రాంతం గుట్టకింద జూదం ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.7,930 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ సురేశ్‌కుమార్, ఎస్సై రవిప్రకాష్‌రెడ్డి, పోలీసు బృందం గురువారం సాయంత్రం దాడిచేశారు.

రైల్వే ప్రయాణికులకు జరిమానా

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: రేణిగుంట రైల్వే కోర్టు పరిధిలో టికెట్ లేకుండా రైలులో ప్రయాణం చేసిన పలువురు నిందితులకు రూ.3,250 జరిమానా విధిస్తూ రైల్వేకోర్టు రెండో తరగతి న్యాయమూర్తి మజ్జిగ చంద్రశేఖర్ శుక్రవారం తీర్పు వెలువరించినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. రేణిగుంట రైల్వే కోర్టు పరిధిలో పదిమంది నిందితులపై కేసులు నమోదు చేసిన రైల్వే టీసీలు వారిని కోర్టు లైజన్ అధికారికి అప్పగించారు.

కోరంలేక సర్వసభ్య సమావేశం వాయిదా

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: తిరుపతి గ్రామీణ మండలం సాధారణ సర్వసభ్య సమావేశం నాటకీయ పరిణామాల నేపథ్యంలో కోరంలేక వాయిదాపడింది. శుక్రవారం సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో సమావేశ మందిరంలో ఏర్పాటుచేశారు. 37 మంది ఎంపీటీసీ సభ్యులకుగాను పుదిపట్ల శ్రీకాంత్, పెరుమాళ్లపల్లి-2 తేజశ్విని, శ్రీనివాసపురం ఎస్.లావణ్య మాత్రమే హాజరయ్యారు.

తెలుగు గంగ.. లీకుల బెంగ

తిరుపతి-కరకంబాడి మార్గంలోని పూర్‌హోమ్ సమీపంలో సీపీఆర్ అపార్ట్‌మెంట్‌కు ఎదుట నీటి వృథా ఆగడం లేదు. నగరవాసుల దాహార్తిని తీరుస్తున్న తెలుగుగంగ పైపులు రోడ్డు కింది భాగంలో దెబ్బతినడంతో ఐదునెలలుగా నీరు వృథాగా పోతోంది. నగరపాలక అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానిక అపార్ట్‌మెంట్ వాసులు చెబుతున్నారు. దీంతో జనం గొంతులు తడపాల్సిన నీరు రోడ్డుపాలవుతోంది. **- న్యూస్‌టుడే, తిరుపతి(మంగళం)**

మాడవీధిలో.. 'భౌ'బోయ్

తిరుమలలో త్వరలో శ్రీవారి రథసప్తమి వేడుకలు వైభవంగా జరగనున్నాయి. స్వామివారు ఆలయ మాడవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించనున్నారు. అయితే మాడవీధిలో శునకాల బెడద నెలకొని భక్తులు ఇబ్బందిపడుతున్నారు. సంబంధిత విభాగం స్పందించి వాటిని తరలించాలని భక్తులు విన్నవిస్తున్నారు. **- న్యూస్‌టుడే, తిరుమల**

ఆటవిడుపు.. అధ్వానం

రాయలసీమ జిల్లాలకే తలమానికమైన రుయా ఆవరణలోని చిన్నపిల్లల విభాగం వద్ద ఏర్పాటు చేసిన పిల్లల ఆటవస్తువులు దుస్థితికి చేరాయి. ఇక్కడికి వచ్చే చిన్నారులు ఆడుకునేందుకు వాటిని ఏర్పాటు చేశారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో జారుడుబల్ల ప్రమాదకరంగా తయారైంది. అధికారులు పర్యవేక్షించి నూతన ఆట వస్తువులు ఏర్పాటు చేయాల్సి ఉంది. **- ఈనాడు, తిరుపతి**

ఆదమరిస్తే.. అంతే

రుయా సెంట్రల్ ల్యాబ్, రేడియాలజీ విభాగం వద్ద నూతనంగా నిర్మించిన మురుగునీటి కాలువపై మ్యాన్‌హోళ్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. అసంపూర్తి నిర్మాణాలు తోడు వాటికి పైకప్పులు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ఇక్కడికివచ్చే రోగులు, సహాయకులు ఇబ్బంది పడుతున్నారు. మధ్యాహ్నం వేళలో ఇక్కడే సేదతీరుతుంటారు. అనుకోని ఘటన జరగకముందే అధికారులు పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని రోగుల బంధువులు కోరుతున్నారు. **- ఈనాడు, తిరుపతి**

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION): TIRUPATI
I.A.No. 557/2023, O.S.No.759/2021
K. Dhananjaya ...Petitioner/Plaintiff
Vs.
Manneri Guravaiah (Died)
Manneri Bangaru & 5 others ...Respondents/Defendants
NOTICE TO RESPONDENTS/ DEFENDANTS No.2, 5 AND 6
2. Manneri Bangaru W/O Late Manneri Guravaian,
5. Manneri Sivakumar, S/O Late Manneri Guravaiah,
6. Manneri Gheetha, D/O Late Manneri Guravaiah,
RESPONDENTS/DEFENDANTS No.2, 5 AND 6 are residing at D.No.5-10-267, Singala Gunta, Tirupati, Tirupati District.
Please take notice that the petitioner/plaintiff filed the above suit for recovery of money against you and the same is posted for your appearance. So, you are hereby called upon to appear before the Hon'ble Court on 29-01-2026 at 10.30 a.m., failing which the matter will be decided exparte.
Hearing Date: 29-01-2026
//'by order of court//
AVULA PURUSHOTHAM
Advocate for Petitioners/Plaintiffs
Tirupati

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION): TIRUPATI
I.A.No.558/2023, O.S.No.759/2021
K. Dhananjaya ...Petitioner/Plaintiff
Vs.
Manneri Guravaiah (Died)
Manneri Bangaru & 5 others ...Respondents/Defendants
NOTICE TO RESPONDENTS/ DEFENDANTS No.2, 5 AND 6
2. Manneri Bangaru W/O Late Manneri Guravaian,
5. Manneri Sivakumar, S/O Late Manneri Guravaiah,
6. Manneri Gheetha, D/O Late Manneri Guravaiah,
RESPONDENTS/DEFENDANTS No.2, 5 AND 6 are residing at D.No.5-10-267, Singala Gunta, Tirupati, Tirupati District.
Please take notice that the petitioner/plaintiff filed the above suit for recovery of money against you and the same is posted for your appearance. So, you are hereby called upon to appear before the Hon'ble Court on 29-01-2026 at 10.30 a.m., failing which the matter will be decided exparte.
Hearing Date: 29-01-2026
//'by order of court//
AVULA PURUSHOTHAM
Advocate for Petitioners/Plaintiffs
Tirupati

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION): TIRUPATI
I.A.No.559/2023, O.S.No.759/2021
K. Dhananjaya ...Petitioner/Plaintiff
Vs.
Manneri Guravaiah (Died)
Manneri Bangaru & 5 others ...Respondents/Defendants
NOTICE TO RESPONDENTS/ DEFENDANTS No.2, 5 AND 6
2. Manneri Bangaru W/O Late Manneri Guravaian,
5. Manneri Sivakumar, S/O Late Manneri Guravaiah,
6. Manneri Gheetha, D/O Late Manneri Guravaiah,
RESPONDENTS/DEFENDANTS No.2, 5 AND 6 are residing at D.No.5-10-267, Singala Gunta, Tirupati, Tirupati District.
Please take notice that the petitioner/plaintiff filed the above suit for recovery of money against you and the same is posted for your appearance. So, you are hereby called upon to appear before the Hon'ble Court on 29-01-2026 at 10.30 a.m., failing which the matter will be decided exparte.
Hearing Date: 29-01-2026
//'by order of court//
AVULA PURUSHOTHAM
Advocate for Petitioners/Plaintiffs
Tirupati

మార్కెట్‌లోకి టీవీఎస్ ఆర్బిటర్ విడుదల

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: టీవీఎస్ ఆర్బిటర్ ఎలక్ట్రికల్ స్కూటర్ మార్కెట్‌లోకి విడుదలైంది. స్థానిక ఎయిర్‌బైపాస్ రోడ్డులోని కెశ్విన్ టీవీఎస్ షోరూంలో శుక్రవారం ఆ షోరూం అధినేత ఆర్.ఉదయ్‌కుమార్‌రెడ్డి నూతన స్కూటర్‌ను ఆవిష్కరించి ఒకేసారి తొమ్మిది మంది వినియోగదారులకు తాళాలు అందజేశారు. సామాన్యులకు సైతం అందుబాటు ధరలో మూడు సంవత్సరాల వారంటీతో 120 కి.మీ. ప్రయాణించే వాహనం లభిస్తోందని ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

వినియోగదారులకు తాళం అందజేస్తున్న షోరూం అధినేత, సిబ్బంది

ఘనంగా నారా లోకేశ్ పుట్టినరోజు

తిరుపతి బృందం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు నగరంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. పార్టీ శ్రేణులన్నీ ఏకతాటిపైకి వచ్చాయి. ఎస్వీయూలో జరిగిన రక్తదానంలో శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఆనంద్ గౌడ్, వెంకటేష్ నాయుడు, రామ్మోహన్, అంజన్ సింగ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ముత్యాలరెడ్డిపల్లి కూడలిలో టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్ అన్నదానం చేశారు. సీనియర్ నేత పులిగోరు మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గోవిందరాజ స్వామివారి పుష్కరిణి సమీపంలో అన్నదానం నిర్వహించారు. ✶ ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరిలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు, బాలింతలకు పండ్లు, రొట్టెలు, పాలు అందించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ఏవీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ✶ భాకరాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రామచంద్రాపురం కూడలిలో జనార్దన్ చౌదరి ఆధ్వర్యంలో భారీ కేక్ కోసి పలువురికి పంచిపెట్టారు.

చంద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో బాలింతకు పండ్లు అందిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

ఎస్వీయూలో రక్తదానం చేస్తున్న టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత నేతలు

పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, జేబీ శ్రీనివాస్

శ్రీవారి ఆలయం ఎదుట కొబ్బరికాయలు కొడుతున్న కోడూరు బాలసుబ్రహ్మణ్యం, రాజుయాదవ్ తదితరులు

శాఖల సమన్వయంతో రథసప్తమి వేడుకలు

మాట్లాడుతున్న ఎస్పీ సుబ్బరాయుడు, చిత్రంలో తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణ

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తితిదే, పోలీసు, విజిలెన్స్ విభాగాల సమన్వయంతో శ్రీవారి రథసప్తమి వేడుకలు విజయవంతం చేయాలని ఎస్పీ సుబ్బరాయుడు, తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో జరిగే అన్ని వాహనసేవలు ఒక్కరోజులో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నందున మరింత నిఘా అవసరమని గుర్తుచేశారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చక్రస్నానం సందర్భంగా కోనేరు ప్రాంతంలో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తులు వచ్చి.. వెళ్లేందుకు వీలుగా మార్గాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సూచించారు. అదనపు ఎస్పీలు రవి మనోహరాచారి, రామకృష్ణ, నాగభూషణం, శ్రీనివాసులు, శ్రీనివాసరావు, వెంకటరాముడు, డీఎస్పీలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి పూజలు

పాకాల, రామచంద్రాపురం, న్యూస్‌టుడే: వసంత పంచమిని పురస్కరించుకుని ఆలయాలు, పాఠశాలల్లో శుక్రవారం సరస్వతీదేవి పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. నేంద్రగుంట మూలస్థానమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిపించారు. చంద్రగిరి ద్వారకానగర్‌లోని శ్రీమిట్టగంగమ్మతల్లికి పెద్దఎత్తున పూజలు చేశారు. రాయలచెరువు సమీపంలోని శ్రీశక్తి పీఠంలో రాజశ్యామలాదేవి సరస్వతిదేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

విశేష అలంకరణతో శ్రీమిట్టగంగమ్మ తల్లి

సరస్వతిదేవి అలంకరణలో రాజశ్యామలాదేవి

పసుపు దారాల అలంకరణలో గంగమ్మ

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో మాఘమాసం (తైనెల) మొదటి శుక్రవారం పురస్కరించుకొని గర్భాలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా 30 వేల పసుపు దారాలతో, పుష్పమాలలతో అలంకరించారు. వేలాదిగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఛైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, ఈవో ఎ.జయకుమార్ పాల్గొన్నారు.

పసుపుదారాల అలంకరణలో గంగమ్మ

తిరుమలలో అగ్నిమాపకశాఖ ప్రదర్శన

తిరుమల, న్యూస్‌టుడే: ఈనెల 26న భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తితిదే అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆక్టోపస్ భవనం వద్ద రిహార్సల్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా భారత జాతీయ జెండాను పోలిన నీటి జల్లులను పరిశీలించారు. అదేవిధంగా అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించే ప్రదర్శనలపై రిహార్సల్స్ చేశారు.

ట్యాక్సీ డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

తిరుమల, న్యూస్‌టుడే: ఈనెల 25న తిరుమలలో శ్రీవారి రథసప్తమి వేడుకలను పురస్కరించుకుని భారీగా తిరుమలకు భక్తులు రానున్న నేపథ్యంలో ప్రైవేటు ట్యాక్సీ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ భక్తులను జాగ్రత్తగా వాహనాల్లో తీసుకురావాలని తిరుమల ట్రాఫిక్ సీఐ హరిప్రసాద్ తెలిపారు. శుక్రవారం వారితో సమావేశమయ్యారు. ప్రతిఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని, పరిమితికి మించి ఎక్కించుకోరాదని ఆదేశించారు. జీఎన్సీ నుంచి ఔటర్ రింగ్‌రోడ్డులో లోకల్ ట్యాక్సీ వాహనాలు నడపాలన్నారు. సీఐ శ్రీరాముడు పాల్గొన్నారు.

నగదు బహుమతితో డ్రైవర్లు, కండక్టర్లు, డిపో మేనేజర్ సురేంద్ర కుమార్

ఇష్టంతో కష్టపడాలి

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: ఇష్టంతో కష్టపడి సంస్థ, డిపో అభివృద్ధికి పాటుపడాలని ఆర్టీసీ తిరుపతి డిపో మేనేజర్ సురేంద్ర కుమార్ పేర్కొన్నారు. స్థానిక డిపో కార్యాలయంలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ శుక్రవారం జరిగింది. ఇందులో అత్యధిక కేఎంపీఎల్, డీజిల్ ఆదా చేసిన డ్రైవర్లకు, అత్యధిక ఈపీకే తీసుకొచ్చిన కండక్టర్లకు డిపో మేనేజర్ నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌ఛార్జి వేణు, గ్యారేజ్ ఇన్‌ఛార్జి జ్యోతిరెడ్డి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

తెదేపా పాకాల పట్టణ అధ్యక్షుడిగా నిఖిల్‌చౌదరి

పాకాల, న్యూస్‌టుడే: తెదేపా పాకాల పట్టణ అధ్యక్షుడిగా కమతంపల్లికి చెందిన ఎల్‌బీ నిఖిల్‌చౌదరి నియమితులయ్యారు. తెదేపా నాయకులు, కార్యకర్తల సమన్వయంతో పార్టీ పటిష్ఠతకు తనవంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. తనకు పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే పులివర్తినాని, మండల కన్వీనర్ నాగరాజనాయుడు, పార్టీ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

రాష్ట్ర ఖజానా శాఖ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేతలు కోరారు. గురువారం తిరుపతి పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఖజానా శాఖ డైరెక్టర్ మోహన్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులు రిటైర్డ్ అయినా రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల నుంచి బెనిఫిట్స్ ఇవ్వడం లేదన్నారు. 2024 నుంచి 40,000 మందికి గ్రాట్యుటీ చెల్లించలేదని తెలిపారు.



(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి •సత్యవేడు •రైల్వేకోడూరు

బ్రహ్మోత్సవ కాంతులు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బ్రహ్మోత్సవ కాంతులతో గోపురాలు కొత్తశోభ సంతరించుకుంటున్నాయి. వచ్చే నెల 10వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల సందర్భంగా నాలుగు ప్రవేశ గోపురాలతో పాటు రాజగోపురం, భిక్షాల గాలిగోపురంతో పాటు వివిధ గోపురాలు, మండపాలకు విద్యుద్దీపాలంకరణ పనులు సాగుతున్నాయి. సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో రాత్రింబవళ్లు పనులు వేగవంతంగా చేయాల్సి వస్తోంది. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర ఐటీ కన్వీనర్‌గా లక్ష్మీనరేష్

పెళ్లకూరు(పుల్లంపేట), న్యూస్‌టుడే: పెళ్లకూరు మండలం ఎన్‌.ఆర్‌.పురానికి చెందిన కాకి లక్ష్మీనరేష్‌ని భాజపా రాష్ట్ర ఎస్సీ మోర్చా ఐటీ కన్వీనర్‌గా నియమించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి సామాన్య ప్రజల సేవలో, పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పని చేస్తానని తెలిపారు. ఐటీ కన్వీనర్‌గా నియమించేందుకు కృషి చేసిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

నీటిశుద్ధి యంత్రం వితరణ

పుల్లంపేట: పీవీజీపల్లె ఉన్నత పాఠశాలకు స్థానిక తెదేపా నాయకుడు కృష్ణమనాయుడు, సర్పంచి చంద్రశేఖర్ నీటి శుద్ధి యంత్రాన్ని వితరణగా అందించినట్లు ప్రధానోపాధ్యాయుడు మురళి తెలిపారు. తాగునీటికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను చూసిన ఆయన నీటి శుద్ధి యంత్రాన్ని అందించినట్లు తెలిపారు.

ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్‌కు వినతి పత్రం అందజేస్తున్న ప్రజా నాట్యమండలి నేతలు

గ్రామీణ కళాకారులకు అవకాశం కల్పించాలి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో గ్రామీణ జానపద కళాకారులకు అవకాశం కల్పించాలని ప్రజానాట్య మండలి సభ్యులు కోరారు. ఈ విషయమై శుక్రవారం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, సభ్యులు గోవిందాను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంచలయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక భావన కల్గిన ఎందరో పేద కళాకారులు వృత్తిని నమ్ముకుని జీవనోపాధిని పొందుతున్నట్లు తెలిపారు. అలాంటి వాళ్లకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గురవయ్య, రవి, చాదలత, నాగరాజు, నారాయణదాసు, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుత వ్యాపార విధానాలపై కార్యశాల

మాట్లాడుతున్న రత్నవేల్ రాజన్

శ్రీసిటీ(వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: ఐక్యరాజ్య సమితి సంస్థలు అజెండా-2030ని సందర్భం చేసే క్రమంలో భాగంగా 'బాధ్యతాయుత వ్యాపార విధానాలు' అనే అంశంపై శుక్రవారం శ్రీసిటీలో వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీసిటీ, దక్షిణ భారత వాణిజ్య, పరిశ్రమల మండలి(ఎస్ఐసీసీఐ) సంయుక్తంగా స్థానిక బిజినెస్ సెంటర్ ఆడిటోరియంలో నిర్వహించారు. అనంతరం పారిశ్రామిక ప్రతినిధుల సమావేశంలో ఎస్ఐసీసీఐ కమిటీ ఛైర్మన్ రత్నవేల్ రాజన్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి ఆమోదించిన అజెండా-2030లో 17 స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలైన పేదరిక నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, సమగ్ర స్థిరమైన అభివృద్ధి అంశాలపై అవగాహన కల్పించారు. ఉత్పత్తుల రంగంలో వ్యాపార విలువలను పెంపొందించేలా వర్క్‌షాప్ ద్వారా అవగాహన కల్పించిన ప్రతినిధులకు శ్రీసిటీ ఎండీ డా. రవీంద్రసన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షేమం, ప్రగతి కూటమికే సాధ్యం

ఆర్వో ప్లాంటును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పిచ్చాటూరు: రాష్ట్రంలో సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. మండలంలోని వేలూరులో ఆయన శుక్రవారం రక్షిత నీటి ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో నారాలోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకుని 43 కిలోల భారీ కేకును కోశారు. అన్నదానం నిర్వహించారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు సుమాంజళి, అరణియార్ ఆయకట్టు సంఘం అధ్యక్షుడు రవిరెడ్డి, పల్లికొండేశ్వరాలయ పాలకవర్గ మాజీ సభ్యుడు వాసురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ స్థలం ఆక్రమణ

స్థలంలో ఏర్పాటు చేసిన కంచె

రేణిగుంట, న్యూస్‌టుడే: రేణిగుంటలో నడిబొడ్డున ఉన్న బస్టాండ్ సమీపంలోని పంచాయతీ స్థలాన్ని కొందరు ఆక్రమించారు. పంచాయతీ దుకాణాల పక్కనే కొంత స్థలం ఉంది. ఇక్కడ ఆటోలు నిలుపుతున్నారు. గ్రామానికి చెందిన వ్యక్తి పక్కనే ఉన్న తన భవనానికి అనుగుణంగా గురువారం చుట్టూ కర్రలు, రేకులు ఏర్పాటు చేశారు. దీనిపై స్థానికంగా అభ్యంతరాలు వ్యక్తమైనా పట్టించుకోవడంలేదు. శుక్రవారం స్థానికులు కొందరు ఈ ఘటనపై పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబును వివరణ కోరగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మహిళలకు మెగా చెక్కు అందిస్తున్న బ్యాంకు రీజినల్ మేనేజర్ శరవణ

మహిళా సంఘాలకు రుణాలు

నాగలాపురం, న్యూస్‌టుడే: మండలంలోని 17 స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్న 170 మంది మహిళలకు యూకోబ్యాంకు ఆధ్వర్యంలో రూ.3,14,52,000 రుణాలను బ్యాంకు రీజినల్ మేనేజర్ శరవణ అందించారు. స్థానిక టీఆర్‌ఆర్ కల్యాణ మండప ఆవరణలో మెగా రుణ మేళాను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళాభ్యున్నతికి ఎల్లవేళలా యూకోబ్యాంకు సహకారం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం మమత, మేనేజర్ జగదీష్, సిబ్బంది పృథ్వీ, సీసీలు కుమార్, గోపి తదితరులు పాల్గొన్నారు.

స్కాన్ చేయండి.. సమస్య తెలపండి..!



పూర్తి చేయాల్సిన ఫీడ్‌బ్యాక్ సర్వే ఫాం

ఆర్టీసీ బస్టాండులో కొత్త క్యూఆర్ కోడ్‌లు

శ్రీకాళహస్తి, తొట్టంబేడు, న్యూస్‌టుడే: నిత్యం లక్షల మందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆర్టీసీ.. ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు వివరాలు సేకరించాలని నిర్ణయించింది. బస్టాండుల్లో నెలకొన్న సమస్యలు, ప్రయాణంలో కలిగిన ఆటంకాలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు గతంలో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ల స్థానంలో కొత్త క్యూఆర్ స్కానర్‌లను తీసుకొచ్చింది. ప్రాంగణంలో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మూడు అంశాలకు సంబంధించి ఇబ్బందులేమైనా ఉంటే ఇప్పుడు ఎవరి వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయనక్కర్లేదు. చరవాణి(సెల్‌ఫోన్‌)తో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సమస్యలు, లోపాలపై ఏపీ సర్వే సైట్‌లో నేరుగా తెలియజేయవచ్చు. ఆయా అంశాలపై ప్రయాణికుల అభిప్రాయాల(ఫీడ్‌బ్యాక్ సర్వే) ఆధారంగా వివరాలు ఉన్నతాధికారుల దృష్టికి వెళతాయి. నిర్వహణ లోపం ఉంటే సరిదిద్దడమే కాకుండా సమస్యలపై స్పందించి వెంటనే పరిష్కరిస్తారు.

కుదించిన అంశాలతో..

అభిప్రాయ సేకరణకు శ్రీకాళహస్తి, సత్యవేడు ఆర్టీసీ బస్టాండుల్లో గత ఏడాది ప్రారంభంలో ప్రత్యేక క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేశారు. క్రితం వరకూ బస్టాండ్‌లో పరిశుభ్రత, తాగునీరు, కుర్చీలు, మూత్రశాలలు, బస్సుల సమాచారం ఇలా ఐదు అంశాలపై ప్రయాణికుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. ప్రస్తుతం ఐదు అంశాలపై కాకుండా బస్టాండ్‌లో లోపాలపై మూడు అంశాలకు సంబంధించి అభిప్రాయ సేకరణ చేస్తున్నారు. పాత క్యూఆర్ కోడ్‌ల స్థానంలో ఇప్పుడు కొత్త స్టిక్కర్లు అందుబాటులోకి తెచ్చారు.

బస్టాండులో ప్రయాణికులు కూర్చునే ప్రాంతాలు, ప్లాట్ ఫాంలు, రిజర్వేషన్ కేంద్రాల వద్ద క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు ప్రదర్శించారు. దాన్ని స్కాన్ చేయగానే ఏపీఎస్ఆర్టీసీ సర్వే కామ్ లింక్ తెరుచుకుంటుంది. ఆర్టీసీ బస్ స్టేషన్‌పై ఫీడ్‌బ్యాక్ సర్వే అంటూ మూడు అంశాలు కన్పిస్తాయి. బస్టాండ్‌లో పరిశుభ్రత, నిరీక్షణ ప్రదేశం నిర్వహణతో సంతృప్తి చెందారా..? తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉందా..? మరుగుదొడ్ల సౌకర్యం అందుబాటులో ఉందా..? అనే ప్రశ్నలకు అవును, కాదు, బాగుంది, బాగాలేదు అనే సమాధానాలు ఎంపిక చేయాలి. ప్రయాణికుల పూర్తి పేరు, చరవాణి(ఫోన్) నంబరు నమోదు చేస్తే ఓటీపీ వస్తుంది. అది ఎంటర్ చేయగానే అభిప్రాయ సేకరణ పూర్తయినట్లు సమాచారం కన్పిస్తుంది. సబ్మిట్ చేయగానే నేరుగా ఏపీ సర్వే సైట్‌కు చేరుతుంది. ఈ మొత్తం 15 నిమిషాల వ్యవధిలో జరగాల్సి ఉంటుంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి : 80085 74555
నాగలాపురం : 98854 43308
ఓబులవారిపల్లె : 99664 67525
రైల్వేకోడూరు : 97035 72572

తొట్టంబేడు, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని చిట్టత్తూరులో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. దీంతో సాయంత్రమైతే దోమలు దాడి చేస్తున్నాయి. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి. **- కుమార్, స్థానికుడు**

సమాధానం: పంచాయతీ కార్యదర్శితో చర్చించి, గ్రామంలో ఫాగింగ్ చేయిస్తాం. **- సురేంద్రనాథ్, ఎంపీడీవో**

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని బృందావన్ కాలనీకి వెళ్లే దారిలో పంచాయతీ అధికారులు కుప్పతొట్లు ఏర్పాటు చేయాలి. అవి లేక పోవడంవల్ల పరిసర ప్రాంతాల ప్రజలు చెత్తా చెదారాలను రోడ్లపైనే పడేస్తున్నారు. **- సుకుమార్, స్థానికుడు**

సమాధానం: ఇది వరకు అక్కడ కుప్పతొట్లు ఏర్పాటు చేయించాం. కానీ అవి పాతబడిపోయాయి. కొత్తవి ఏర్పాటు చేయిస్తాం. చెత్తను శుభ్రం చేయిస్తాం. **- శివయ్య, సర్పంచి, రైల్వేకోడూరు**

స్వనిధితో మహిళలకు చేయూత

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహిళలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు కూటమి ప్రభుత్వం శ్రమిస్తోందని పురపాలక సంఘ కమిషనర్ భవానీప్రసాద్, బృందమ్మలు సంయుక్తంగా అన్నారు. పట్టణంలోని పురపాలక సంఘ సమావేశపు హాలులో శుక్రవారం ప్రధానమంత్రి స్వనిధి పథకం ద్వారా మహిళలకు రుణసాయంగా నగదు చెక్కులను అందజేశారు. 829 మంది లబ్ధిదారులకు రూ.1.58 కోట్లు మేర చెక్కులను పంపిణీ చేశారు. చిరు వ్యాపారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నేతలు విజయకుమార్, చెంచయ్యనాయుడు, బాలాజీరెడ్డి, ప్రకాష్, మునిరాజాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లోకేశ్ పుట్టిన రోజు

సత్యవేడు: కేక్ కోస్తున్న తెదేపా నియోజకవర్గ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి

న్యూస్‌టుడే బృందం: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజక వర్గాల్లోని ఆ పార్టీ నేతలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి బృందమ్మ తదితరులు పాల్గొన్నారు. సత్యవేడులో తెదేపా నియోజకవర్గ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఆయా మండలాల నేతల ఆధ్వర్యంలోనూ కార్యక్రమాలను చేపట్టా.

సమగ్ర పంట యాజమాన్యంతో దిగుబడులు

రైతులకు స్ప్రేయర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రేణిగుంట, న్యూస్‌టుడే: సమగ్ర పంట యాజమాన్యంతో రైతులు మంచి దిగుబడులు సాధించవచ్చని రాస్ ప్రధాన కార్యదర్శి, కేవీకే ఛైర్మన్ డాక్టర్ వెంకటరత్నం, ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకురాలు డాక్టర్ శోభారాణి తెలిపారు. శుక్రవారం రాస్ కేవీకేలో కిసాన్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన పాడిపోషణ, కోళ్లు, గొర్రెల పెంపకంతో అదనపు ఆదాయం, రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించడం ద్వారా అదనపు సాగు ఖర్చు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విశ్రాంత రిజిస్ట్రార్ డాక్టర్ గిరిధర్ కృష్ణ, ప్రాంతీయ పరిశోధన స్థానం అధికారి మురళీకృష్ణ, ఎరువాక కేంద్ర సమన్వయకర్త రామకృష్ణారావు, రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంవీఐ దామోదర్‌నాయుడు

అవగాహన లేకే ప్రమాదాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రోడ్డు భద్రతతో పాటు వాహనాలు నడిపే సమయంలో సరైన అవగాహన లేక పోవడం, నియమ, నిబంధనలు పాటించని కారణంగా ప్రమాదాలకు అవకాశం ఏర్పడుతోందని మోటార్ వాహనాల తనిఖీ అధికారి దామోదర్‌నాయుడు అన్నారు. పట్టణంలోని 'ద స్కూలు' ఆవరణలో రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విశాల, రవి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువతరానికి సుభాష్ చంద్రబోస్ ఆదర్శం

విద్యార్థులకు సామగ్రి అందజేస్తున్న వెంకటేష్, తెదేపా నాయకులు

రైల్వేకోడూరు: స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ నేటి యువతరానికి ఆదర్శప్రాయుడని ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ పేర్కొన్నారు. శెట్టిగుంటలో శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతిలో పాల్గొన్నారు. **తొట్టంబేడు:** మండలంలోని దిగువ సాంబయ్యపాలెం, తంగేళ్లపాలెం పాఠశాలల్లో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

తాగునీరు కలుషితం

శ్రీకాళహస్తి తడ రహదారి బీఎన్‌కండ్రిగ ప్రధాన కూడలి వద్ద తాగునీటి గొట్టాలు పగిలి నీరు వస్తోంది. దీంతో తాగునీరు కలుషితమవుతోంది. గొట్టాలు పగిలి 20 రోజులు కావస్తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని, దీంతో కలిషితమైన తాగునీరు తాగి రోగాల భారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారుల స్పందించి గొట్టాలకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బీఎన్‌కండ్రిగ

అక్షరాభ్యాసం చేయిస్తున్న పిల్లల తల్లిదండ్రులు

శాస్త్రోక్తంగా అక్షరాభ్యాస మహోత్సవం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీసరస్వతి శిశు మందిరంలో వసంత పంచమిని పురస్కరించుకుని సామూహిక అక్షరాభ్యాస మహోత్సవాన్ని నిర్వహించారు. శుక్రవారం శ్రీశుకబ్రహ్మాశ్రమ స్వాముల నేతృత్వంలో పలువురు పిల్లల చేత వారి తల్లిదండ్రులు అక్షరాలు దిద్దించారు. పిల్లలకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీభుజంగేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. అర్చకులు పవన్‌కుమార్‌శర్మ, యోగీశ్వరశర్మ నేతృత్వంలో అమ్మవారికి సరస్వతీ అలంకారం చేశారు. తల్లిదండ్రులు హాజరై పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.

ఆదాయం రూ.100.. వ్యయం రూ.100

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: బీఎన్‌కండ్రిగలో నిర్వహించే వారపు సంతలో కూరగాయలు విక్రయించగా వచ్చిన ఆదాయం రూ.100 అయితే సంత గేటు చెల్లించేందుకే రూ.100 ఖర్చవుతుందని రైతులు, వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. వరదయ్యపాళెం, సత్యవేడు మండలాల్లో నిర్వహించే సంతలో రూ.20, రూ.30, రూ.50లు వసూలు చేస్తారని, కానీ బీన్‌కండ్రిగలో ప్రస్తుతం రూ.100 వసూలు చేస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 5గం. నుంచి రాత్ర 7గం.ల వరకు 2 గం.లసేపు జరిగే వ్యాపారానికి రూ.100 వసూలు చేయడం దారుణమన్నారు. లైట్లు, మరుగుదొడ్డి వంటి కనీస సౌకర్యాలు కల్పించకుండా రుసుములు మాత్రం వసూలు చేస్తున్నారని వాపోయారు. అడిగిన వారిని బెదిరించి మరీ వసూలు చేస్తు న్నారని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వ్యాపారులు, రైతులు కోరుతున్నారు.

నేటి నుంచి రైతులకు 9 గంటల విద్యుత్తు

నాగలాపురం, న్యూస్‌టుడే: స్థానిక ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని నాగలాపురం, పిచ్చాటూరు, సత్యవేడు, వరదయ్యపాళెం మండలాల్లో రైతులకు శనివారం నుంచి 9 గంటల విద్యుత్తును సరఫరా చేయనున్నట్లు ఏడీ రమేష్‌చంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయంతో రైతులకు మెరుగైన విద్యుత్తును అందించనున్నట్లు తెలిపారు.

రైతు సంఘాల అభివృద్ధికి సహకారం

నారాయణవనం, న్యూస్‌టుడే: చిన్న, సన్నకారు రైతు సంఘాల అభివృద్ధికి రైతు ఉత్పత్తి దారుల సంస్థ సహకారం అవశ్యమని వెలుగు ఏపీఎం ధనంజయరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నారాయణవనంలో ఉత్పత్తి దారుల సంస్థ సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలను ఉపయోగించుకొని మెరుగైన, నాణ్యమైన ఉత్పత్తులు సాధించాలన్నారు. డైరీ ఏపీఎం సుదర్శన్‌రాజు, సుధా, రాజేశ్వరి, నాగేంద్రరావు, నిమ్మి, అరుణ్‌కుమార్, మల్లిక పాల్గొన్నారు.

నేరాలు, చట్టాలపై అవగాహన ఉండాలి

రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ నేరాలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రేణిగుంట గ్రామీణ సీఐ మంజునాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక వాల్‌మార్ట్ ప్రాంగణంలో సిబ్బందికి ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, రహదారి నిబంధనలు పాటించాలని సూచించారు. వాల్‌మార్ట్ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలకు భూమిపూజ

ఓబులవారిపల్లె, చిట్వేలి, న్యూస్‌టుడే: చిట్వేలి మండలంలోని కె.కందులవారిపల్లె పంచాయతీలో శుక్రవారం కొత్త భవన నిర్మాణాలకు తెదేపా నాయకులు భూమి పూజ నిర్వహించారు. రూ.30 లక్షలతో పంచాయతీ కార్యాలయం, రూ.30 లక్షలతో హెల్త్‌క్లినిక్ భవనాలను నిర్మిస్తున్నట్లు తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథనాయుడు తెలిపారు. ఏపీ ఖాదీ, గ్రామీణ పరిశ్రమలశాఖ కార్పొరేషన్ ఛైర్మన్ కేకే చౌదరి, పారిశ్రామికవేత్త విశ్వేశ్వర నాయుడు, రాష్ట్ర సాంస్కృతి విభాగ అధ్యక్షుడు నరసింహప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

సత్యవేడు, న్యూస్‌టుడే: వసంత పంచమిని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు 600మంది విద్యార్థులకు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు తెదేపా నాయకులు పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగయ్య, దాతలు ఈశ్వరయ్య, గజేంద్ర, మురళి, సునీల్ జైన్, కృష్ణయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న మైక్రోబయాలజీ అతిథి పోస్టుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.రాజశేఖర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పీజీ (మైక్రోబయాలజీ)లో 55 శాతం ఆపై ఉత్తీర్ణత మార్కులు సాధించిన వారు అర్హులన్నారు. ఈనెల 29న కళాశాలలో నిర్వహించే ముఖాముఖికి హాజరు కావాలన్నారు.

బ్రహ్మోత్సవ కమిటీల ఏర్పాటు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణ కమిటీలు వేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డిలు డిప్‌ల ద్వారా ట్రస్టుబోర్డు సభ్యులకు ఆయా కమిటీలను అప్పగించారు. క్యూలైన్ల నిర్వహణ, అన్నదానం, వీఐపీల దర్శనాలు, భక్తులకు వసతుల కల్పన, ఉత్సవాల నిర్వహణ, సాంస్కృతికోత్సవాలు విభాగాల పర్యవేక్షణ బాధ్యతను ట్రస్టుబోర్డు సభ్యులు పర్యవేక్షించేలా చర్యలు చేపట్టారు. బ్రహ్మోత్సవాల ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు సభ్యులు సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ ఆ కార్యక్రమాలను విజయవంతం చేసే విధంగా బాధ్యతలు అప్పగించారు.

జామాయిల్ తోట ధ్వంసం

దున్నిన తోట

ఏర్పేడు, న్యూస్‌టుడే: భూమి విక్రయించలేదనే కోపంతో జామాయిల్ తోటను కొందరు వ్యక్తులు రాత్రికిరాత్రే ధ్వంసం చేసినట్లు నాగంపల్లికి చెందిన చెంగారెడ్డి కుటుంబ సభ్యులు ఆరోపించారు. తమ కుటుంబానికి చిందేపల్లి రెవెన్యూలో 4.99సెంట్లు భూమిలో రెండేళ్ల కిందట జామాయిల్ మొక్కలను సాగు చేశామని తెలిపారు. అయితే తిరుపతికి చెందిన ఓ రెవెన్యూ అధికారి, ఏర్పేడు మండలంలోని మన్నసముద్రానికి చెందిన ఓ వైకాపా నేత గత కొన్నేళ్లుగా భూములు విక్రయించాలని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. దీనికి మేము అంగీకరించక పోవడంతో గురువారం రాత్రి ట్రాక్టర్ రోటావేటర్‌లతో జామాయిల్ తోటను ధ్వంసం చేశారని వాపోయారు. రికార్డులను పరిశీలించడంతో పాటు క్షేత్ర స్థాయిలో విచారించి తమకు న్యాయం చేయాలని కోరారు.

నియంత్రికల చోరీ

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: మండలంలోని కాటూరు గ్రామ పంట పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తు తెలియని దుండగులు గురువారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పంట పొలాల్లో ఏర్పాటు చేసిన రెండు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను దొంగలు ధ్వంసం చేసి అందులోని విలువైన రాగి తీగలను చోరీ చేసినట్లు తెలిపారు. దీంతో పంటలకు సాగునీరు అందక ఇబ్బంది పడుతున్నామని, సంబంధిత అధికారులు స్పందించి చోరీలు అరికట్టాలని రైతులు కోరారు.

క్రైం కార్నర్

హత్యాయత్నం కేసులో వైకాపా నేతల అరెస్టు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: హత్యాయత్నం కేసులో శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన వైకాపా నేత పులి రామచంద్ర, ఆయన భార్య మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పులి మౌనికతో పాటు వీరి కుటుంబానికి చెందిన మరో వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. రెండో పట్టణ పోలీసుల కథనం మేరకు.. పట్టణానికి చెందిన హామీనుల్లాకు పులి రామచంద్ర మధ్య వ్యాపార లావాదేవీల నిర్వహణ విషయంలో వివాదాలున్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 11వ తేదీన పట్టణ పరిధిలో కారులో వెళ్తున్న హామీనుల్లాను పులిరామచంద్ర కుటుంబం అడ్డగించింది. ఆపై అతడిపై దాడి చేయడంతో పాటు కారుపై వెంటతెచ్చుకున్న పెట్రోల్ పోసి తగలబెట్టే ప్రయత్నం చేశారు. ఈ మేరకు బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు పులి రామచంద్ర, పులి మౌనిక, వీరి కుటుంబానికి చెందిన మరో వ్యక్తిపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. శుక్రవారం వీరి ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

దొంగ అరెస్టు.. వస్తువుల స్వాధీనం

దొంగను అరెస్టు చూపుతున్న జీఆర్‌పీ పోలీసులు

రేణిగుంట, న్యూస్‌టుడే: రైల్లో చోరీలతో పాటు సైబర్ నేరాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు జీఆర్‌పీ పోలీసులు తెలిపారు. శుక్రవారం రేణిగుంట రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జీఆర్‌పీ సీఐ యతేంద్ర, ఆర్పీఎఫ్ సీఐ వెంకటేష్ మాట్లాడారు. పశ్చిమ బెంగాల్ అలీపురుదూర్ జిల్లా మున్సిపారాగ్రామానికి చెందిన హరి బర్మన్ వ్యసనాలకు అలవాట పడి చోరీలకు పాల్పడున్నట్లు తెలిపారు. రైల్లో ప్రయాణికుల చరవాణులు, ఆధార్ కార్డులను చోరీ చేసి ఆధార్‌కార్డులోని పుట్టిన తేదీ వివరాల ద్వారా నగదు అపహరిస్తున్నట్లు తెలిపారు. సుమారు రూ.18 లక్షల వరకు నగదు, బంగారం, ట్యాబ్‌లు, ఏటీఎం కార్డులు ఇతర వస్తువులను అపహరిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం రేణిగుంట రైల్వేస్టేషన్‌లోని 3వ నెంబర్ ప్లాట్‌ఫామ్‌లో అతన్ని అరెస్టు చేసి రూ.9.26 లక్షలు విలువైన ఫోన్లు, బంగారం, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో జీఆర్‌పీ ఎస్సై మధుసూదన్ పాల్గొన్నారు.

ఇదోరకం గలీజు

- అధికారుల అలసత్వం
- ఎట్టకేలకు వైకాపా నేతకు నోటీసులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పురపాలక సంఘానికి సంబంధించిన కూరగాయల మార్కెట్ స్థలంలో ఏళ్లుగా వైకాపా నేత తిష్ట వేసుకోవడం, చెల్లింపు చేయాల్సిన బకాయిలు చెల్లించక పోవడంతో తాజాగా ఆ భవనాన్ని పురపాలక సంఘ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత నేతకు లీజు కాలం ముగిసినా ఖాళీ చేయక పోవడంపై నోటీసులను పంపారు. ఇక్కడున్న స్థలం మార్కెట్ విలువ దాదాపు రూ.30 కోట్లకు పైమాటే. ఇంత విలువైన స్థలం ఏళ్లుగా వృథాగా వదిలేయడం వెనుక సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పదేళ్లుగా నిస్తేజం

ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా పదేళ్లుగా పురపాలక శాఖ నిస్తేజంగా ఉండిపోయింది. కూరగాయల మార్కెట్ స్థలాన్ని ఐడీఎస్ఎంటీ పథకం కింద జ్ఞానప్రసూనాంబిక ఎడ్యుకేషనల్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారు వైకాపాకు చెందిన నేత. లీజుదారుడికి ఇచ్చిన గడువు 2016 మే 31వ తేదీతో ముగిసింది. అప్పటి నుంచి నామమాత్రంగా నోటీసులు ఇవ్వడం, మళ్లీ మిన్నకుండిపోవడం జరిగిపోతోంది. అలా తెదేపాలో అయిదేళ్లు, వైకాపా వచ్చాక మరో ఐదేళ్లు పదేళ్లు కాలం గడిచిపోయింది. 2016 మే నెల వరకు పురపాలక సంఘానికి చెల్లింపు చేయాల్సిన రూ. 15,46,666లు చెల్లింపులు చేపట్టలేదు. గతేడాది డిసెంబరు 31వ తేదీన న్యాయపరంగా ఆఖరు నోటీసును వాళ్లకు అందజేశారు. లీజు దారుడి నుంచి ఎలాంటి స్పందన లేకుండా పోయింది.

భవనాన్ని స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్న కమిషనర్ భవానీప్రసాద్, సిబ్బంది

స్పష్టంగా షరతుల ఉల్లంఘన

లీజుదారుడు షరతులు ఉల్లంఘించడంపై ఫిర్యాదులు అందాయి. ఆ ప్రకారం పోలీసు, రెవెన్యూ, పురపాలక సంఘ అధికారులతో కలసి భవనం పంచనామా నిర్వహించాం. కార్పొరేటింగ్, షామియానాలు, లైటింగ్ ఉపకరణాలు ఉంచుకోవడానికి సబ్‌లీజుకు ఇచ్చినట్లు గుర్తించాం. ఈ మేరకు లీజుదారుడికి నోటీసులు ఇస్తున్నాం. స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు సిద్ధం అవుతున్నాం. – భవానీప్రసాద్, కమిషనర్, పురపాలక సంఘం

(c) eenadu

సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

నేటి నుంచి గ్రామాల్లోకి స్వచ్ఛ రథాలు

నాయుడుపేట, న్యూస్‌టుడే: స్వచ్ఛతలో భాగంగా శనివారం నుంచి గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛ రథాలు పర్యటించనున్నాయి. ప్రతి మండలానికి పంచాయతీ రాజ్ శాఖ ఒక రథాన్ని ఏర్పాటు చేసింది. రథం నిర్ణయించిన తేదీలో గ్రామాల్లో పర్యటించి ఇళ్ల నుంచి ప్లాస్టిక్, తుక్కు, చెత్త కాగితాలు, పుస్తకాలు వంటి వ్యర్థాలు సేకరిస్తారు. ఇచ్చిన ఇంటి యాజమానులకు అవసరమైన సరకులను బదులుగా పంపిణీ చేయనున్నారు. నాయుడుపేట మండలంలో శనివారం భీమవరం, ద్వారకాపురం, చిగురుపాడు, తిమ్మాజీకండ్రిగ.. 26న మేనకూరు, 28న పూడేరు, అరవపెరిమి, 28, 29 తేదీల్లో పుదూరు, 31 పండ్లూరు పంచాయతీల్లో రథం పర్యటించి ఇంటింటా వ్యర్థాలు సేకరించనుంది. ఇకపై ఇళ్లల్లో లభించిన వ్యర్థాలను బయట పడేయకుండా స్వచ్ఛ రథానికి అందజేసేలా ఏర్పాట్లు చేసినట్లు నాయుడుపేట ఎంపీడీవో సురేష్‌బాబు తెలిపారు.

నాణ్యతకు తిలోదకాలు

• తపాలా కార్యాలయం ఆధునికీకరణ పనుల్లో కొరవడిన పర్యవేక్షణ

వాకాడు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ తపాలా శాఖ నిధులతో గూడూరు డివిజన్‌లో చేపట్టిన తపాలా ఉప కార్యాలయం ఆధునికీకరణ పనుల్లో నాణ్యత లేకపోవడంతో పనులు చేసిన కొద్ది కాలానికే వాటికి కాలం చెల్లాయి. చూసిన ఖాతాదారులు నివ్వెరపోతున్నారు. గూడూరు డివిజన్‌లో తపాలా శాఖ సొంత భవనాలు గూడూరు ప్రధాన కార్యాలయం, మాళవ్యానగర్, వెంకటగిరి, సైదాపురం, కోట, వాకాడు ఉండగా, వీటిలో తొలి విడతలో గూడూరులో రూ.60 లక్షలు, కోటలో రూ.8 లక్షలు, వాకాడులో రూ.15 లక్షలు వెచ్చించి పనులను సంబంధిత గుత్తేదారులు చేపట్టారు. వాకాడులో చేసిన పనుల్లో నాణ్యత లేకపోవడంతో టైల్స్ పగిలిపోయాయి. ఇక లోపల చేపట్టిన పనుల్లోనూ నాణ్యత లేదు. పనుల సమయంలో పర్యవేక్షించాల్సిన సంబంధిత తపాలా శాఖ సివిల్ ఇంజినీర్లు పట్టించుకోకపోవడంతో పనులను ఇష్టారాజ్యంగా చేశారని ఆ శాఖ ఉద్యోగులు చెబుతున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు. దెబ్బతిన్న టైల్స్‌ను బాగు చేయించాలని డిమాండ్ చేస్తున్నారు.

వాకాడు తపాలా కార్యాలయం వద్ద పగిలిన టైల్స్

❖ ఈ విషయమై గూడూరు డివిజన్ తపాలా సూపరింటెండెంట్ ఎల్.వీ.మురళీకుమార్‌ను వివరణ కోరగా.. పరిశీలిస్తామని ఈ విషయాన్ని తమ శాఖ ఇంజినీర్లకు వివరిస్తామన్నారు.

త్వరలో రెండో విడతలో..

గూడూరు డివిజన్ పరిధిలో గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి, సర్వేపల్లి, ఆత్మకూరు, నెల్లూరు గ్రామీణం నియోజకవర్గాల పరిధిలో 38 ఉప తపాలా కార్యాలయాలు ఉండగా, వాటి పరిధిలో 297 బ్రాంచి తపాలా కార్యాలయాలు ఉన్నాయి. వీటన్నింటికీ డివిజన్ సూపరింటెండెంట్ ప్రధాన కార్యాలయం గూడూరులో ఉంది. డివిజన్‌లో తొలి విడతలో గూడూరు, కోట, వాకాడులో పనులు జరగ్గా.. రెండో విడతలో సైదాపురం, గూడూరు మాళవ్యానగర్, వెంకటగిరి తపాలా ఉప కార్యాలయాల్లో ఆధునికీకరణ పనులకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో పనులు చేపట్టనున్నారు.

సరస్వతిగా దుర్గామల్లేశ్వరి

నాయుడుపేట, న్యూస్‌టుడే: తిమ్మాజీకండ్రిగ సమీపం స్వర్ణముఖి తీరంలో వెలిసిన దుర్గామల్లేశ్వరి అమ్మవారు వసంత పంచమి సందర్భంగా సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గడియారం సెంటర్‌లోని పోలేరమ్మ, ముకాంబికా వీధిలోని ముకాంబికాదేవి ఆలయాల్లోనూ వసంత పంచమి నిర్వహించారు.

తప్పుడు ప్రచారం సరికాదు

ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: తనపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. ఇది సరికాదని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. శుక్రవారం సూళ్లూరుపేట తెదేపా కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనకు వార్నింగ్ ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, సీఎం తన రిపోర్టు బాగుందని చెప్పారన్నారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులందరినీ కలుపుకొని తాను ముందుకెళ్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కొత్త ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని సీపీఎం నియోజకవర్గ కన్వీనర్ చెంగయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో వీబీ జీ రామ్‌జీ(ఉపాధి హామీ పథకం) చట్టాన్ని రద్దు చేయాలంటూ గోడప్రతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నేతలు రాజయ్య, ఎల్లమ్మ, శ్రీను, గుండాలయ్య, జ్యోతి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ఎండైనా.. వానైనా.. రోడ్డుపైనే

చిట్టమూరు మండలం మల్లాం గ్రామం వాకాడు, చిట్టమూరు మండలాలకు కూడలి. వ్యాపార కేంద్రం. ఇక్కడి నుంచి సుమారు 40 గ్రామాల ప్రజలు నిత్యం పలు ప్రాంతాలకు బస్సులు, ప్రైవేటు వాహనాలు, ఆటోల్లో ప్రయాణాలు సాగిస్తుంటారు. అయినా 15 ఏళ్లుగా వీరికి బస్సు షెల్టరు లేక ఇక్కట్లు పడుతున్నారు. ఎండైనా వానైనా రోడ్డుపై, దుకాణాల ముందు నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. వీరికి గతంలో బస్సు షెల్టరు ఉన్నా కాలక్రమంలో అది ఆక్రమణల్లో చిక్కుకోవడంతో చివరకు రోడ్డుపైనే ఉంటున్నారు. ఇక్కడికి అన్ని ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు వస్తాయి. అయినా వీరికి చోటు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్న బస్టాండును నిర్మిస్తే అటు ప్రయాణికులకు, ఆర్టీసీ ఉద్యోగులకు ఉపయోగకరంగా ఉంటుందని అంటున్నారు. మహిళలు మరుగుదొడ్లు లేక ఇక్కట్లు పడాల్సి వస్తోంది. పాలకులు ఆలోచించాలి మరి. **-న్యూస్‌టుడే, చిట్టమూరు**

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి

నాయుడుపేట, న్యూస్‌టుడే: మండలంలో పలు ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో వసంత పంచమి సందర్భంగా సరస్వతిదేవి పూజలు నిర్వహించారు. నాయుడుపేట పట్టణంలో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతిదేవి విగ్రహం వద్ద వేద పండితుల ఆధ్వర్యంలో హోమం చేసి సర్వసతి పూజ చేశారు. ఉపాధ్యాయులు మంజుల, రేవతి, సావిత్రి, గోపీ, కిరణ్ పాల్గొన్నారు.

❖ **తడ, న్యూస్‌టుడే:** చిన్నమాంబట్టు అన్నపూర్ణాదేవి అన్నదాన ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా అంగన్‌వాడీ పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఉమ్మిటి కుమారస్వామి కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించి విద్యార్థులకు పలకలు, సంచులు, రాత పుస్తకాలు తదితర విద్యా సామగ్రి అందజేశారు. ముందుగా కాశీవిశ్వేశ్వరాలయంలో గణపతి పూజ నిర్వహించారు. అన్నదాన ట్రస్టు వ్యవస్థాపకులు, స్విమ్స్ వైద్యులు మునుస్వామి, ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ కామిరెడ్డి వెంకురెడ్డితోపాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నాయుడుపేట: జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఆసియా నీటి పక్షుల గణన

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేటలోని వన్యప్రాణుల నిర్వహణ విభాగం పరిధిలోని పులికాట్ పక్షుల అభయారణ్యంలో ఈనెల 24, 25 తేదీల్లో ఆసియా నీటి పక్షుల గణన నిర్వహిస్తామని డీఎఫ్‌వో హారిక తెలిపారు. పక్షుల దీర్ఘకాలిక పరిరక్షణ ప్రణాళిక, చిత్తడి నేలల నిర్వహణకు కీలకమైన వలస, నివాస నీటి పక్షుల స్థితి, వైవిధ్యాన్ని అంచనా వేసే లక్ష్యంతో ఈ గణనను చేపడుతున్నట్లు చెప్పారు.

మంత్రి లోకేశ్ పుట్టినరోజు వేడుకలు

రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం సూళ్లూరుపేట, వెంకటగిరి, గూడూరు నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. భారీ కేకులు కోశారు. రక్తదాన శిబిరాలు నిర్వహించారు. అన్నదానాలు చేపట్టారు. సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించేందుకు మంత్రి లోకేష్ అహర్నిలు శ్రమిస్తున్నారని నేతలు తెలిపారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే బృందం**

తడలో కేకు కోసి మత్స్యకార నాయకుడు పళనికి తినిపిస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ. చిత్రంలో పార్టీ నాయకులు

వెంకటగిరి: రక్తదానం చేస్తున్న కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణ

చిట్టమూరు: కొత్తగుంటలో రక్తదానం చేస్తున్న కార్యకర్తలు

గూడూరుకు మెము రైళ్లు పెంచండి

చిట్టమూరు, న్యూస్‌టుడే: గూడూరు రైల్వే జంక్షన్‌కు మెము రైళ్లను పెంచాలని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్‌టేటివ్ కమిటీ సభ్యుడు గొట్టికాటి రవీంద్రరెడ్డి కోరారు. శుక్రవారం విజయవాడలో జరిగిన కమిటీ సమావేశంలో ఆయన రైల్వే రీజనల్ మేనేజరు మోహిత్ సోనాకియాకు విన్నవించారు. చెన్నై నుంచి సూళ్లూరుపేట వరకు వస్తున్న మెము రైళ్లను గూడూరు వరకు పొడిగించాలన్నారు. అలాగే నెల్లూరు-గూడూరు మధ్య నడపాలని కోరారు. గూడూరు రైల్వే స్టేషన్‌లోని 4, 5 ప్లాట్‌ఫాంలకు షెల్టరు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రెండో రిజర్వేషన్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరినట్లు రవీంద్రరెడ్డి చెప్పారు.

రీజనల్ మేనేజరుకు విన్నవిస్తున్న రవీంద్రరెడ్డి

వారంలో మూడు రైళ్ల నిలుపుదల

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక రైల్వేస్టేషన్‌లో వారంలో మరో మూడు రైళ్ల నిలుపుదలకు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, ఎంపీ గురుమూర్తి, ఇతర ప్రజాప్రతినిధులు చొరవ తీసుకున్నట్లు రైల్వే ప్యాసింజర్ల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మస్తాన్, ఉపాధ్యక్షుడు రాఘవన్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఎంవీటీ ఎక్స్‌ప్రెస్ బెంగుళూరు నుంచి బాల్గాట్ వెళ్లే రైలు బుధవారం సాయంత్రం 5.18 గంటలకు నాయుడుపేట రైల్వేస్టేషన్‌లో ఆగుతుంది. బెంగుళూరు నుంచి రాధికాపూర్ వెళ్లే రైలు గురువారం రాత్రి 9.43 గంటలకు ఆగుతుంది. తిరుచునాపల్లి నుంచి కొత్త జల్‌పాయ్‌గురి వెళ్లే రైలు బుధవారం సాయంత్రం 4 గంటలకు నిలువనుంది.

ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై ఏడుకొండలు

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎస్సై ఏడుకొండలు అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని పలు కూడళ్ల వద్ద ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పలువురు యువత ద్విచక్రవాహనంపై ముగ్గురేసి వెళ్లడాన్ని చూసి ఆపారు. శిరస్త్రాణం లేకుండా వెళ్లే వారిని పోలీసులు నిలిపి అవగాహన కల్పించారు. నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానా విధించారు.

పోక్సో కేసులో యువకుడి అరెస్టు

డక్కిలి, న్యూస్‌టుడే: డక్కిలి మండలం దేవులపల్లి యువకుడిని డీఎస్పీ చెంచుబాబు పోక్సో కేసులో అరెస్టు చేసి శుక్రవారం వెంకటగిరి కోర్టులో హాజరుపరిచారు. ఓ బాలికను నమ్మించి అతని వెంట తీసుకెళ్లినట్లు ఈ నెల 20న స్థానిక పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. నిందితుడికి న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారు.

వాహనాన్ని ఢీకొన్న లారీ: తప్పిన ప్రమాదం

వెంకటగిరి, న్యూస్‌టుడే: ఏర్పేడు- రాపూరు జాతీయ రహదారిలోని పాలకేంద్రం వద్ద శుక్రవారం వేకువజామున జరిగిన ప్రమాదంలో లారీ ముందు భాగం నుజ్జునుజ్జైంది. నెల్లూరు నుంచి తిరుపతికి వెళ్లే మార్గంలో ముందు వెళ్తున్న లారీ డ్రైవర్ ఉన్నట్లుండి బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న సిమెంట్ మిక్సర్ లారీ వేగంగా ఢీకొంది. దాంతో మిక్సర్ లారీ ముందు భాగం దెబ్బతింది. ఈ ప్రమాదంలో లారీ అద్దాలు పగిలిపోవడమే కాకుండా గేర్ బాక్స్ సైతం ఊడి రోడ్డుపై పడిపోయింది. ముందు ఆగిన లారీ వెళ్లిపోవడంతో ప్రమాదానికి గురైన లారీ రోడ్డుపై అడ్డుగా నిలబడిపోయింది. పోలీసులు వాహనాన్ని పక్కకు తొలగించారు. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

యువత నేతాజీని స్ఫూర్తిగా తీసుకోవాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే: నేటి యువత నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని సీఐ వెంకటరమణ అన్నారు. శుక్రవారం కాశీపేట కూడలిలోని నేతాజీ విగ్రహం వద్ద చంద్రబోస్ జయంతి నిర్వహించారు. నేతాజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అలిమిలి మల్లికార్జున, గౌరవాధ్యక్షుడు రామాంజునేయులు, న్యాయ సలహాదారుడు భాస్కర్, కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యక్షులు నవీన్, నిర్మల్, సహాయ కార్యదర్శులు తులసీరామ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ విగ్రహానికి పూలమాల వేసిన సీఐ వెంకటరమణ, ఫౌండేషన్ వ్యవస్థాపకులు

బ్రహ్మోత్సవ ఏర్పాట్లు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బ్రహ్మోత్సవ కాంతులతో గోపురాలు కొత్తకళ సంతరించుకుంటున్నాయి. వచ్చే నెల 10వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల సందర్భంగా నాలుగు ప్రవేశ గోపురాలతో పాటు రాజగోపురం, భిక్షాల గాలిగోపురంతో పాటు వివిధ గోపురాలు, మండపాలకు విద్యుదీపాలంకరణ పనులు సాగుతున్నాయి. సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో రాత్రింబవళ్లు పనులు వేగవంతంగా చేయాల్సి వస్తోంది.

చిరు వ్యాపారులకు పీఎం స్వనిధి రుణాలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: చిరు వ్యాపారులకు ఆత్మనిర్భర్ నిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కేంద్ర సహకార సంఘం ఛైర్మన్ గంగొడు నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మెప్మా ఆధ్వర్యంలో 274 మంది వీధి వ్యాపారులకు రూ.51 లక్షల చెక్కు అందించారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, భాజపా కన్వీనర్ ఎస్ఎస్ఆర్ నాయుడు, పోలేరమ్మ దేవస్థానం ఛైర్మన్ మురళీకృష్ణ, పుర కమిషనర్ సాంబశివయ్య, మెప్మా జిల్లా అధికారి ప్రమీల, సిబ్బంది పాల్గొన్నారు. ● **నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే:** నాయుడుపేటలోని 550 మంది వీధి వ్యాపారులకు శుక్రవారం పీఎం స్వనిధి పథకం ద్వారా రూ.92.45 లక్షల చెక్కుల్ని కమిషనర్ ఎస్‌కే. ఫజులుల్లా, బ్యాంకర్లు పంపిణీ చేశారు. మెప్మా సీఎంఎం సురేంద్ర, సీవో నారాయణమ్మ, చెంచులత, ముషీర్ అహ్మద్‌లు పాల్గొన్నారు. ● **సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** సత్యసాయి కల్యాణ మండపంలో మెప్మా ఆధ్వర్యంలో పీఎం స్వనిధి పథకం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ హాజరై వీధి వ్యాపారులకు రూ.58 లక్షల చెక్కు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నాయుడుపేటలో వ్యాపారులకు చెక్కు అందజేస్తున్న కమిషనర్ ఫజులుల్లా, బ్యాంకర్లు

మొహిలేరమ్మకు పొంగళ్లు

జయంపు (బాలాయపల్లి), న్యూస్‌టుడే: జయంపు నడిబొడ్డులోని గ్రామదేవత మొహిలేరమ్మ ఆలయం వద్ద సంక్రాంతి తరువాత తొలి శుక్రవారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామస్థులు సామూహిక పొంగళ్లు పెట్టి నైవేద్యాలు సమర్పించారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ వెందోటి మధుసూదనరెడ్డి, ఎంపీపీ భాస్కర్‌రెడ్డి తదితరులు మొక్కులు తీర్చుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

సూళ్లూరుపేట: 88979 08890
నాయుడుపేట: 80085 73970
వెంకటగిరి: 80085 73966

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: ? పడమర వీధి నుంచి బజారు వీధుల్లో ప్రధాన మురుగు కాలువల్లో పూడిక తీసి రెండు మూడేళ్లు అవుతోంది. పూడిక పేరుకుని నీరు పోక దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంది. జ్వరాలు వ్యాపిస్తున్నాయి. -శ్రీనివాసులు, విశ్రాంత ఉపాధ్యాయులు

? బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా వ్యర్థాలు పడేస్తున్నారు. దుర్వాసన భరించలేకున్నాం. -స్థానికులు

✓ సిబ్బందితో పరిశీలించి కాలువల్లో పూడిక తీయిస్తాం. వ్యర్థాలు తొలగిస్తాం. -ఎస్‌కే ఫజులుల్లా, పుర కమిషనర్

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ? కొమ్మినేనిపల్లి గ్రామంలో విద్యుత్తు దీపాలు వెలగకపోవడంతో రాత్రిళ్లు ఇబ్బందిగా ఉంది. -రవి, స్థానికుడు

✓ బాగు చేయిస్తాం. -మునిరాజ, పంచాయతీ కార్యదర్శి

ట్రాఫిక్ నియంత్రణ చర్యలు

స్పందనకు వందనం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: బజారువీధుల్లో రెండు మూడు రోజులుగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఈనాడులో ట్రాఫిక్ సమస్యపై కథనం ప్రచురితం కావడంతో పోలీసు అధికారులు నాలుగు రోడ్ల కూడలి, దర్గా, గోమతి సెంటర్ వద్ద విధులకు సిబ్బందిని ఏర్పాటు చేశారు.

వ్యర్థాల తొలగింపు: వెంకటగిరి, న్యూస్‌టుడే: 'ఈనాడు'లో మేమున్నాం మీకు తోడుగాలో ప్రచురితమైన వార్తలకు స్పందించిన మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావు సిబ్బందితో పట్టణంలో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. తాజ్‌మహల్ వీధిలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, తాగునీటి చేతిపంపు వద్ద పరిశుభ్రం చేశారు. ● తూర్పువీధిలోని జడ్పీ బాలికోన్నత పాఠశాల ముందు ప్రవహిస్తున్న మురుగు కాలువలోని వ్యర్థాలను తొలగించారు.

రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన

తడ, న్యూస్‌టుడే: నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపితే ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేదని టోల్‌ప్లాజా మేనేజరు రమేష్ అన్నారు. కొండూరు పంచాయతీ పులివేంద్ర పద్మావతి విద్యాలయంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం స్వర్ణ టోల్‌వే ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సంస్థ భద్రత మేనేజరు మనోజ్, ప్రిన్సిపల్ సంజయ్‌కుమార్ పాండాతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థికి బహుమతి అందజేస్తున్న ఉపాధ్యాయులు

కంకర కుప్పలతో ప్రయాణికుల అవస్థ

దొరవారిసత్రం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు కంకర కుప్పలతో ఇబ్బందులు పడుతున్నారు. దొరవారిసత్రం రైల్వేస్టేషన్ వద్ద నిల్వ ఉంచిన కంకరను ఇక్కడి నుంచి చుట్టుపక్కల ప్రాంతాలకు పంపి రైల్వే ట్రాక్‌లను పటిష్ఠం చేస్తున్నారు. ఈ క్రమంలో కంకరను గూడ్సు రైళ్లో నింపేందుకు ముందుగా రైల్వే ప్లాట్‌ఫాంపై గుట్టలుగా పోసి ఉంచుతున్నారు. దీని వల్ల నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టాల్సి ఉంది. **-న్యూస్‌టుడే, దొరవారిసత్రం**

తెదేపా కార్యకర్త మృతికి సంతాపం

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండలంలోని మేలనాలత్తూరుకు చెందిన తెదేపా కార్యకర్త సమయాల రవి(50) కుటుంబ సభ్యులను తెదేపా మండల అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులు నాయుడు, స్థానిక సర్పంచి మణెయ్య తదితరులు శుక్రవారం పరామర్శించారు. రవి గురువారం రాత్రి గుండెపోటుతో నెల్లూరులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

జోరుగా ఈ-పంట నమోదు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ఈ- పంట నమోదు ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతోంది. నిర్దేశించిన లక్ష్యం మేరకు అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో ఎవరెవరు ఏయే పంటలు సాగు చేశారో పరిశీలించి వ్యవసాయశాఖ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 50 శాతం మంది రైతులు 62,254 ఎకరాల్లో పంట నమోదు చేసుకున్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలన్నా, పంట విక్రయించుకోవాలన్నా, విపత్తుల సమయంలో రాయితీ, బీమా పొందాలన్నా ఈ-పంట నమోదు తప్పనిసరి కావడంతో రైతులు ముందుకొస్తున్నారు.

కోటపోలూరులో ఈ-పంట నమోదు చేస్తున్న ఏడీ కాంచన

కౌలు కార్డు లేకున్నా

డిసెంబర్ 24వ తేదీ నుంచి ప్రారంభించిన ఈ ప్రక్రియ ఫిబ్రవరి 20వ తేదీ గడువు ముగుస్తుంది. అప్పటికి వంద శాతం నమోదే లక్ష్యంగా ఆర్‌ఎస్‌కే(రైతు సేవా కేంద్రం) సిబ్బంది పనిచేస్తున్నారు. 90 శాతం మంది కౌలు రైతులే కావడంతో వీరికి పంటసాగు పత్రాలు లేవు. ఈ పరిస్థితుల్లో పంట నమోదుకు ముందుకు రాని పరిస్థితి గతంలో ఉండేది. ప్రస్తుతం సడలించిన నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో వాస్తవ సాగుదారుడి పేరున ఈ-పంట నమోదుకు అవకాశం కల్పించారు. దీంతో రైతులు సీసీఆర్‌సీ కార్డు లేకున్నా.. పంట నమోదు చేయించుకోవచ్చు. ఇది పూర్తయితేనే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడానికి అవకాశం ఉంటుంది.

మండలం	న.చే.ఎ.
సూళ్లూరుపేట	10,890
తడ	7,608
దొరవారిసత్రం	13,151
నాయుడుపేట	10,672
పెళ్లకూరు	13,625
ఓజిలి	6,308

● న.చే.ఎ: నమోదు చేయాల్సిన ఎకరాలు

లక్ష్యం మేరకు చేస్తున్నాం

ప్రతి ఆర్‌ఎస్‌కే పరిధిలో లక్ష్యం మేరకు పంటలు ఆన్‌లైన్ చేస్తున్నాం. రైతుల చరవాణులకు సందేశం పంపించి సరిచూసుకున్న తరువాత పంటంతా ఆన్‌లైన్‌లో నమోదవుతుంది. త్వరలోనే కోతలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 20 వరకు గడువుంది. ఆ లోగా వందశాతం పూర్తి చేస్తాం. **-కాంచన, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి ఏడీ**

వసతి గృహ నిర్మాణంతో ప్రయోజనం

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: దొరవారిసత్రంలోని మావిళ్లపాడు ఆదర్శ పాఠశాల విద్యార్థినులు సరైన వసతి గృహ సదుపాయం లేక నిత్యం రాకపోకలు సాగిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఈ పాఠశాల ఆవరణంలో రూ.2 కోట్ల నిధులు బాలికల వసతి గృహ భవన సముదాయం కోసం మంజూరు చేసింది. పనులు దక్కించుకున్న గుత్తేదారు యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నారు. రానున్న విద్యా సంవత్సరానికి ఈ వసతి గృహ భవన సముదాయం వినియోగంలోకి వస్తే ఎంతో మంది విద్యార్థినులకు ప్రయోజనం చేకూరనుంది.

(c) eenadu

మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్‌ను సత్కరిస్తున్న శ్రీప్రకాష్ విద్యా సంస్థల డైరెక్టర్ వాసు ప్రకాష్ తదితరులు

భళా... బాలల చిత్ర కళ!!

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జీవితంలో ముఖ్య ఘట్టాలతో కూడిన ఇక్కడి చిత్రాల్లో జీవకళ ఉట్టిపడుతోంది. ఇవేమీ చేయి తిరిగిన చిత్రకారులు గీసినవి కాదు. విశాఖలోని శ్రీప్రకాష్ విద్యా నికేతన్‌కు చెందిన 9 నుంచి 16 ఏళ్ల వయసు గల విద్యార్థులు తీర్చిదిద్దినవే. పటేల్ జయంత్యుత్సవాల నేపథ్యంలో 81 మంది విద్యార్థులు.. చార్‌కోల్, వాటర్ కలర్, అక్రిలిక్ వంటి వాటిని ఉపయోగించి 150 అద్భుత కళాకృతులను రూపొందించారు. వాటన్నింటితో ఏర్పాటు చేసిన ప్రదర్శనను శుక్రవారం మార్గదర్శి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శైలజా కిరణ్ ప్రారంభించారు. ఆయా చిత్రాలను తిలకించి ప్రశంసించారు. విద్యార్థులతో మాట్లాడి వాటి విశేషాలు తెలుసుకున్నారు. – ఈనాడు, విశాఖపట్నం

ప్రదర్శనలో ఉంచిన కొన్ని చిత్రాలు

ఉత్కంఠగా 'జాతీయ పారా కబడ్డీ' పోటీలు... 12లో

లాభం లెక్కేసి... నాణ్యత తొక్కేసి...

ఇష్టారాజ్యంగా రహదారుల నిర్మాణం

మధురవాడ, న్యూస్‌టుడే

జీవీఎంసీ మధురవాడ జోన్ పరిధిలోని పలు కాలనీల్లో బీటీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. కొందరు ఇంజినీరింగ్ అధికారులు కమీషన్ల మత్తులో పడి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రహదారుల నిర్మాణం అస్తవ్యస్తంగా జరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏడోవార్డులోని ఎన్‌జీవోస్, ఆర్టీసీ కాలనీల్లో 20 రోజుల క్రితం నివాసాల మధ్య సుమారు రూ.40 లక్షలతో కొత్తగా రోడ్లు అభివృద్ధి చేశారు. ఇందులో కనీస నిబంధనలు పాటించలేదు. తారు మిశ్రమం మందంగా కాకుండా పలుచగా వేసి సరిగ్గా రోలింగ్ చేయలేదు. దీంతో రోడ్లపై రాయి పిక్కలు తారు కలవకుండా చిన్న గోతులుగా మారాయి. కొన్ని చోట్ల కొత్తగా వేసిన తారు రోడ్డులో నుంచి గడ్డి మొక్కలు మొలిచి బయటకు వచ్చాయి. వర్షం పడితే నెలలు తిరగకుండానే రోడ్లు అధ్వానంగా తయారయ్యే అవకాశం ఉంది. రోడ్ల నాణ్యతను పరిశీలించాల్సిన యంత్రాంగం పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత రోడ్లను జీవీఎంసీ విజిలెన్స్ అధికారులు పరిశీలించి గుత్తేదారులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయా కాలనీల వాసులు కోరుతున్నారు. ఈ విషయమై మధురవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శాంతిరాజును వివరణ కోరగా క్షేత్రస్థాయిలో రహదారులను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మధురవాడ ఆర్టీసీ కాలనీలో నాణ్యత లేని బీటీ రోడ్డు

దిగే వరకూ దడే!!

■ ఆటోల అతివేగం... నిర్లక్ష్యంతో ప్రమాదాలు

■ ప్రయాణికుల ప్రాణాలకు గండం

ఈనాడు–విశాఖపట్నం

నగరంలో ఆటోల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. ఫిట్‌నెస్ లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళుతున్నారు. అతివేగం, నిర్లక్ష్యం, మద్యం మత్తు కారణాలతో కొందరు ప్రమాదాలకు తావిచ్చి... అభంశుభం తెలియని చిన్నారులు, ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

కచ్చితమైన లెక్కేది?: నగరంలో ఎన్ని ఆటోలు తిరుగుతున్నాయనే అంశంపై కచ్చితమైన వివరాలు అధికారుల వద్ద లేవు. ట్రాఫిక్, రవాణాశాఖ అధికారుల లెక్కల ప్రకారం నగరంలో సుమారు 22 వేలున్నాయి. వాస్తవానికి ఈ సంఖ్య 50 వేలకంటే ఎక్కువగానే ఉంటుందని సమాచారం. సరిహద్దుల్లోని గ్రామాల నుంచి ఆటోలు నగరంలోకి వస్తున్నాయి. విద్యార్థులను పాఠశాలలకు తెచ్చి, తిరిగి తీసుకువెళ్లే ఆటోలు వందల్లో ఉన్నాయి. వీటితోపాటు కొందరు రోజువారీ అద్దెకు ఇస్తూ వ్యాపారం చేస్తున్నారు. డ్రైవింగ్ అనుభవం లేని కొందరు యువత రాత్రిళ్లు ఆటోలు అద్దెకు తీసుకుని ఇష్టారాజ్యంగా నడుపుతూ ప్రమాదాలకు ఆస్కారమిస్తున్నారు.

సంవత్సరం	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2023	116	17	166
2024	90	20	117
2025	79	12	99

ఆటో ప్రమాదాలు ఇలా..

విద్యార్థులకు భద్రత ఏదీ?: రెండేళ్ల క్రితం ద్వారకానగర్ తెలుగుతల్లి పైవంతెన కింద కూడలిలో రోడ్డును వేగంగా దాటుతూ ఓ ఆటో లారీని ఢీకొట్టింది. ఎనిమిది మంది విద్యార్థులకు తీవ్రగాయాలయ్యాయి. ఆ ప్రమాద సీసీ ఫుటేజీ చూసిన ప్రతి ఒక్కరూ భయాందోళనకు గురయ్యారు. అలాగే మధురవాడలో జరిగిన ఓ ఆటో ప్రమాదంలో 6గురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి. పలు కూడళ్లు దాటగానే బస్‌బేల వద్ద ఒక్కసారిగా ఆటోలు నిలుపుతుండటంతో వెనుక నుంచి వచ్చేవారు ప్రమాదాలకు గురవుతున్నారు. వెంకోజీపాలెం కూడలి వద్ద ఆటోలు అడ్డంగా నిలపడం ట్రాఫిక్‌ను మరింత జఠిలం చేస్తోంది. ట్రాఫిక్ పోలీసులు నగరంలో 4వేల మంది ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ శిక్షణ పూర్తి చేసినట్లు ఏడీసీపీ ప్రవీణ్ తెలిపారు. ఈ శిక్షణ పూర్తిస్థాయిలో ఇస్తేనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయవచ్చని పలువురు సూచిస్తున్నారు.

మంత్రి లోకేశ్ పుట్టినరోజు వేడుకలు

రక్తదానం చేసిన తెదేపా శ్రేణులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం నగర తెదేపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం, తెదేపా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. నగర నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి రక్తదానం చేయడంతో పాటు, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, నాయకులు సీతంరాజు సుధాకర్, లొడగల కృష్ణ, బైరెడ్డి పోతనరెడ్డి, దువ్వారపు రామారావు, కోరాడ రాజబాబు, ఆరేటిమహేష్, ఈతలపాక సుజాత, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... లోకేశ్ ఆలోచనలు, ప్రణాళికల మేరకు రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. పుట్టినరోజును పురస్కరించుకుని కేక్‌లు కట్ చేయొద్దని, సేవా కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కావాలన్న లోకేశ్ పిలుపు మేరకు రక్తదాన, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని నాయకులు పేర్కొన్నారు.

శిబిరంలో ఎమ్మెల్యేలు రామకృష్ణబాబు, గణబాబు, విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్షులు వెంకటపట్టాభిరామ్, తదితరులు

విధి చేసిన గాయం.. అయినా.. వీరిదే జయం

బ్యాడ్మింటన్‌లో రాణిస్తున్న దివ్యాంగులు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే

ఈ ఇద్దరు యువకుల్ని.. విధి అనుకోని గండాల్లోకి తోసేసింది. ఈ క్రమంలో అడ్డంకులు ఎదురైనా వారిలో ఆత్మవిశ్వాసం తగ్గలేదు. నిత్యం కఠోర సాధన చేస్తూ, ఇష్టమైన క్రీడలో రాణిస్తూ శెభాష్ అనిపించుకుంటున్నారు. వారే ఉమ్మడి విశాఖకు చెందిన అప్పారావు, దేవరాజ్.

చిన్నతనం నుంచీ...

■ వీరిద్దరికీ చిన్నతనం నుంచీ బ్యాడ్మింటన్ అంటే ఎంతో ఇష్టం. పాఠశాల, కళాశాల స్థాయిలో అనేక పోటీల్లో పాల్గొని సత్తా చాటారు. అనుకోకుండా జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరికీ ఒక్కో కాలి మోకాలి పైభాగం వరకు తొలగించేశారు.

■ ఆ తర్వాత నెమ్మదిగా కోలుకుని ఇష్టమైన బ్యాడ్మింటన్‌ను సాధన చేస్తూ, పారా బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొంటూ ప్రతిభ చూపుతున్నారు. కోర్టులో సర్వ్‌లు, స్మాష్‌లతో హోరెత్తిస్తున్నారు. 2028లో లాస్‌ఏంజెల్స్‌లో జరిగే పారా ఒలింపిక్స్‌లో బ్యాడ్మింటన్ పోటీల్లో పతకాలు సాధించడమే లక్ష్యంగా సాగుతున్నారు.

ధైర్యంగా ముందడుగు... మాది ఆరిలోవ. డిగ్రీ చదివాను. మొదటి నుంచీ బ్యాడ్మింటన్ అంటే ఇష్టం. 2018లో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా బస్సు ఢీకొన్న ఘటనలో కాలు పూర్తిగా తొలగించారు. తరువాత జీవితంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నా. తల్లిదండ్రులు జోజి, కనక ప్రోత్సాహంతో బ్యాడ్మింటన్‌లో ప్రతిభ చూపాలనే లక్ష్యంతో మళ్లీ ధైర్యంగా సాధన ప్రారంభించా. ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో రజతం, డబుల్స్‌లో కాంస్య పతకాలు సాధించా. ఎంవీపీకాలనీలోని ఎస్-3 స్పోర్ట్స్ ఎరీనాలో రోజూ సాధన చేస్తున్నా. ఇంకా వివాహం కాలేదు. –ఆర్.దేవరాజ్

ఒడిదొడుకులు ఎదుర్కొన్నా.. మాది నర్సీపట్నం సమీప గన్నవరం. డిగ్రీ చదివాను. భార్య నాగలక్ష్మి, కుమార్తె ఉన్నారు. తల్లి దండ్రులు పాపారావు, పార్వతితో కలిసి 2012లో లారీపై ఏలూరు పొలం పనులకు వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆ ఘటనలో అమ్మ మృతి చెందింది. నేను తీవ్రంగా గాయపడ్డా. మోకాలు పైభాగం వరకు తొలగించడంతో విశాఖ మిరాకిల్ చర్చి ప్రతినిధులు రూ.2 లక్షలతో కృత్రిమ కాలు పెట్టించారు. తర్వాత మా కుటుంబం ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొంది. అక్క, బావ, చెల్లి సహకారంతో బ్యాడ్మింటన్ సాధనవైపు దృష్టి సారించా. ఎంవీపీకాలనీ ఎస్-3 ఎరీనా, ఎస్.ఆర్.బ్యాడ్మింటన్ అకాడమీ అందిస్తున్న సహాయసహకారాలతో వివిధ పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తున్నా. వైశ్యరాజు జ్యువెలరీ సంస్థ రూ.2.50 లక్షలు ఆర్థిక సాయం చేయడంతో ఈనెల 13 నుంచి 18 వరకు ఈజిప్టులో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో ఎస్ఎల్-3 విభాగంలో పాల్గొన్నా. ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణ, రజత పతకాలు గెలుపొందా. –ఎం.అప్పారావు

ఇస్కాన్‌లో వసంత పంచమి పూజలు

ప్రత్యేక అలంకరణలో రాధాకృష్ణులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: వసంత పంచమి నేపథ్యంలో ఇస్కాన్ మందిరం(సాగర్ నగర్)లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతీ దేవి నామస్మరణతో భజనల నిర్వహణ, గీతాలాపనలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు. రాధాకృష్ణులు, సుభద్రబలభద్ర, జగన్నాథ స్వామి విగ్రహాల అలంకరణ ఆకర్షణీయంగా నిలిచింది. ఇస్కాన్ అధ్యక్షుడు సాంబాదాస్, మాతాజీ నితాయి సేవిని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సందడికి వేళాయె!

పలు వేదికల్లో 'విశాఖ ఉత్సవ్'

ఈనాడు, విశాఖపట్నం: పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 31 వరకు 'విశాఖ ఉత్సవ్'ను బీచ్ రోడ్డుతో పాటు మరికొన్ని ప్రత్యేక వేదికల్లో నిర్వహించనున్నారు. పిల్లలు, పెద్దలకు నచ్చేలా పలు కార్యక్రమాలను జిల్లా అధికారులు రూపొందించారు. ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి శనివారం ఉత్సవాన్ని ప్రారంభించనున్నారు.

▌ **ఆర్‌కే బీచ్ :** ఆర్‌కేబీచ్ కేంద్రంగా ప్రధాన ఉత్సవ వేదిక ఉంటుంది. ఇక్కడ ప్రతి రోజూ సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు వివిధ కార్యక్రమాలు జరుగుతాయి. డ్రోన్ షో, కార్నివాల్, మ్యూజికల్ షోలు ఉంటాయి. ప్రారంభ ఉత్సవం కూడా ఇక్కడే.

సిద్ధమవుతున్న ప్రధాన వేదిక

▌ **గోకుల్ పార్క్ :** 25 నుంచి 31 వరకు కార్యక్రమాలు ఉంటాయి. స్థానిక కళాకారులతో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు.

▌ **రుషికొండ బీచ్:** రోజూ సాహస క్రీడలు నిర్వహిస్తారు. హెలిరైడ్స్, పారామోటరింగ్, స్కూబా డైవింగ్, పారా సెయిలింగ్, కయాకింగ్..

▌ **భీమిలి బీచ్ :** బోట్ రేసింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

▌ **సిటీ సెంట్రల్ పార్క్ :** 29 నుంచి 31 వరకు మూడు రోజుల పాటు ఫ్లవర్‌షో ఉంటుంది.

▌ **ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం :** రంగోలి పోటీలకు 27లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. 30న నిర్వహిస్తారు.

➠ **వీఎంఆర్‌డీఏ బాలల ప్రాంగణం :** మిస్టర్ వైజాగ్, మిస్ వైజాగ్, మిస్సెస్ వైజాగ్ పోటీలు నిర్వహిస్తారు. ఈ నెల 25 నుంచి 27 వరకు వాటికి సంబంధించిన ఆడిషన్లు ఉంటాయి. 27లోగా దరఖాస్తు చేసుకోవాలి. 30 తుది కార్యక్రమం నిర్వహించనున్నారు.

➠ **స్పోర్ట్స్ లీగ్ :** బీచ్‌లో ఈ నెల 27 నుంచి 29 వరకు కోస్టల్ వాలీబాల్, కబడ్డీ లీగ్, ఫుట్‌బాల్ లీగ్ పోటీలు ఉంటాయి.

➠ **సన్ ఇంటర్నేషనల్ స్కూల్ :** వంటల పోటీలకు 27లోగా దరఖాస్తు చేసుకోవాలి. 30న పోటీ ఉంటుంది.

➠ **చిల్డ్రన్ ఒలింపియాడ్ :** స్వర్ణభారతి స్టేడియం కేంద్రంగా పోటీలు నిర్వహిస్తారు. బేబీ క్రాలింగ్ (6 నెలల- 13 నెలలు); పరుగు పోటీ (13 నెలల నుంచి పదేళ్లు); జంపింగ్ బాల్ (2 నుంచి ఏడేళ్లు), స్కేటింగ్ (4 నుంచి పదేళ్లు)

➠ **ట్రెజర్ హంట్:** 29న నిర్వహించే ఈ కార్యక్రమంలో పలు కళాశాలలకు చెందిన 29 బృందాలు పాల్గొంటాయి.

➠ ఆసక్తి ఉన్న వారు www.visakhautsav.org లో పేర్లు నమోదు చేసుకోవాలి.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు యాదవ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

✦ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' యాదవ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

✦ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జనవరి 24న), రేపు(ఆదివారం, జనవరి 25న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

✦ మరిన్ని వివరాలకు 9154918858, 8008621414 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

'గురుకులం'.. రేపటి వెలుగుల కిరణం

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కొమ్మాది, న్యూస్‌టుడే: క్రమశిక్షణ, సమయపాలన, చదువంటే ఆసక్తి గొలిపే బోధన, ప్రత్యేక తరగతులు, ఆటపాటలు, స్నేహితులతో సరదాలు, పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు.. ఇలా అన్నింటినీ ఒక చోట గుదిగుచ్చితే ఎలా ఉంటుందో.. మధురవాడ రిక్షాకాలనీలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల ప్రతిభా పాఠశాల, కళాశాలలో చేరితే అలానే ఉంటుంది. 2026-27 విద్యాసంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్‌లో బాలికలు ప్రవేశాలు పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. బోధన ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది.

✦ ఫిబ్రవరి 19వ తేదీ సాయంత్రం 4 గంటల్లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. 5వ తరగతిలో ప్రవేశానికి విశాఖ జిల్లాలోని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో 2025-26లో 4వ తరగతి పూర్తి చేయాలి. 01-09-2013 నుంచి 31-08-2017 మధ్య జన్మించి ఉండాలి. ఇంటర్‌లో చేరేందుకు రెగ్యులర్ పద్ధతిలో 10వ తరగతి పూర్తి చేసి ఉండాలి. మార్చి 1న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.

సీట్లు ఇలా..	
5వ తరగతి	: 80
ఇంటర్ (ఎంపీసీ)	: 40
బైపీసీ	: 40

✦ అంబేడ్కర్ గురుకులంలో... చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాలకు ప్రాధాన్యమిస్తున్నాం. దరఖాస్తు చేసుకునేందుకు బాలికలు అన్ని ధ్రువపత్రాలతో మా గురుకులానికి వచ్చినా స్వయంగా సిబ్బంది ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసి సహకరిస్తారు. – ఎస్.సత్యవతి, ప్రిన్సిపల్



(c) eenadu

బీచ్‌లో ఏర్పాటు చేస్తున్న స్టాళ్లు

స్టాళ్ల పేరుతో భారీగా వసూలు

ఈనాడు, విశాఖపట్నం: విశాఖ ఉత్సవ్‌లో భాగంగా పలు చోట్ల స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. అయితే అద్దె పేరుతో కొందరు భారీగా వసూలు చేస్తున్నారు. ఆ సొమ్ములు నేరుగా ప్రైవేటు వ్యక్తుల జేబుల్లోకి వెళ్తున్నాయి. ఉత్సవాల నిర్వహణకు నిధులు లేక కటకటలాడుతున్న ప్రభుత్వ యంత్రాంగం ఈ రూపంలో ఆదాయం వచ్చే మార్గం ఉన్నా పట్టించుకోలేదనే విమర్శలు వస్తున్నాయి. దీంతో దాదాపు రూ. కోటి వరకు ఆదాయం కోల్పోయినట్లేనని పలువురు పేర్కొంటున్నారు. ★ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకశాఖ ఆధ్వర్యంలో జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు విశాఖ, అనకాపల్లి, అరకు ఉత్సవాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా బీచ్ రోడ్డులోని ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు అనేక చోట్ల ఓ సంస్థ ఆధ్వర్యంలో ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో వివిధ అంశాలకు సంబంధించిన స్టాళ్లు దాదాపు 200 వరకూ ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం వసూళ్లు సాగుతున్నాయి. ప్రధాన వేదికకు సమీపంలో బీచ్ వైపు ఏర్పాటు చేస్తే రూ.50 వేల నుంచి రూ.70 వేలు, రోడ్డు వైపు అయితే రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేశారు. కొన్ని చోట్ల ప్రముఖులు చెబితే రూ.25 వేల నుంచి రూ.35 వేలకు కొందరికి అప్పగించారు. ★ గతంలో విశాఖ ఉత్సవాల నిర్వహణ సమయంలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ), జిల్లా పర్యాటక మండలి(డీటీసీ)కు డబ్బులు చెల్లిస్తే స్టాల్ కేటాయించేవారు. ఇదంతా పారదర్శకంగా జరిగేది. ధర నిర్ణయం కూడా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ నిర్ణయించేది. ప్రస్తుతం దానికి భిన్నంగా సాగుతోంది.

నేడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి శనివారం ఉదయం నగరానికి రానున్నారు. స్వాగత కార్యక్రమాల అనంతరం, మంత్రి దసపల్లా హోటల్‌లో బస చేస్తారు. సాయంత్రం 'విశాఖ ఉత్సవ్' ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. 25న నగర తెదేపా కార్యాలయంలో జరిగే జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొని, అదే రోజు విజయవాడకు తిరిగి పయనమవుతారు.

నేడు 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించే 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర (ఎస్ఏఎస్ఏ)' కార్యక్రమంలో ఉద్యోగులు, ప్రజలు స్వచ్ఛంద సంస్థలు పాల్గొనాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు.

నేటి నుంచి టెన్నిస్ పోటీలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే: 'సీఎంఆర్- అయస్కో' టెన్నిస్ టోర్నీ క్వాలిఫైయింగ్ మ్యాచ్‌లు శనివారం నుంచి నగరంలోని ఆఫీసర్స్ క్లబ్ వద్ద ప్రారంభమవుతాయని టోర్నీ డైరెక్టర్ కె.సతీష్ తెలిపారు. వివిధ విభాగాల్లో తలపడే క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆఫీసర్స్ క్లబ్ అధ్యక్షుడు శంతారావు, కార్యదర్శి రమేష్, అయస్కో వైస్ ప్రెసిడెంట్ కె.ప్రేమ్‌చంద్, టోర్నీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.ఎస్.ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

సహ విద్యార్థినిపై అత్యాచారం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: సహ విద్యార్థినిపై ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడిన ఘటన ఇది. భీమిలి సీఐ బి.తిరుమలరావు శుక్రవారం రాత్రి తెలిపిన వివరాలిలా.. విశాఖకు చెందిన దిలీప్‌కుమార్ (24) ఇక్కడున్న ఒక ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో ఎంసీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అదే కళాశాలలో అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రాంతానికి చెందిన యువతి (20) ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఇటీవల వీరిద్దరి మధ్య స్నేహం ఏర్పడింది. కాగా ఈనెల 21న ఇద్దరూ కలిసి భీమిలి బీచ్‌తో పాటు తగరపువలస ప్రాంతానికి వెళ్లారు. అక్కడ ఆమె వ్యతిరేకిస్తున్నా లైంగిక దాడికి పాల్పడి అత్యాచారానికి ఒడిగట్టాడు. బాధితురాలు భీమిలి స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమెను వైద్య పరీక్ష నిమిత్తం కేజీహెచ్‌కు పంపారు. ఈ కేసులో నిందితుడైన విద్యార్థిని అదుపులో తీసుకున్నామని, కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ పేర్కొన్నారు.

ప్రకటన

జిల్లా పరిషత్, విశాఖపట్నంనకు సంబంధించి ... పాన్ షాపు (రేకుల షెడ్లు)ను తేది. 01.02.2026 నుండి అద్దె ప్రాతిపదికన కేటాయింపు చేయుటకు ఆసక్తిగల వ్యక్తుల నుండి సీల్డు కొటేషన్లను తేది. 29.01.2026 లోపు సమర్పించవలసినదిగా తెలియపరచడమైనది. ఇతర వివరములు జిల్లాపరిషత్ కార్యాలయపు నోటీసు బోర్డునందు ఇవ్వబడినవి. -ముఖ్య కార్య నిర్వహణాధికారి, జిల్లా ప్రజాపరిషత్, విశాఖపట్నం.

ప్రతిష్ఠాత్మకంగా 'విశాఖ ఉత్సవ్': కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, చిత్రంలో జేసీ విద్యాధరి, పర్యాటక శాఖ అధికారిణి మాధవి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఈనెల 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరిగే 'విశాఖ ఉత్సవ్' కార్యక్రమాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉత్సవ్ ఏర్పాట్లపై అధికారులతో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఉత్సవాల నిర్వహణ, భద్రత, ట్రాఫిక్, పార్కింగ్, పారిశుద్ధ్యం, విద్యుత్తు సరఫరా, అగ్నిమాపక వాహనాలు, వైద్య సేవలు, ఇతర అంశాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్కేబీచ్ ప్రధాన వేదికగా నిర్వహించే కార్నివాల్, సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రోన్ షో, లైవ్ కాన్సర్ట్‌లు, కళాకారుల ప్రదర్శనలు ప్రజల్ని ఆకట్టుకునేలా ఉండాలన్నారు. ఏయూ కన్వెన్షన్ హాల్ నుంచి ప్రారంభమయ్యే కార్నివాల్ ఊరేగింపు, రుషికొండ, భీమిలి, గోకుల్‌పార్కు తదితర ప్రాంతాల్లో నిర్వహించే సాహసక్రీడలు, హాట్ ఎయిర్ బెలూన్, వాటర్ స్పోర్ట్స్ కార్యక్రమాల్లో భద్రతకు పెద్దపీట వేయాలన్నారు. ఎంజీఎం పార్కుకు బదులుగా గోకుల్ పార్కులో కార్యక్రమాలు జరుగుతాయన్నారు. సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, జేసీ విద్యాధరి, అధికారులు పాల్గొన్నారు.

ఖర్చు రూ.8 కోట్లు: 'విశాఖ ఉత్సవ్' నిర్వహణకు రూ.8 కోట్లు ఖర్చవుతుందని, నిర్వహణ సంస్థను ప్రభుత్వం ఎంపిక చేసిందని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కలెక్టర్‌తో పాటు జేసీ విద్యాధరి, పర్యాటక శాఖ అధికారిణి మాధవీ పాల్గొన్నారు. ఆర్కేబీచ్ కాళీమాత ఆలయం ఎదురుగా ఉత్సవ్ ప్రధాన వేదిక ఏర్పాటు చేస్తున్నామని, 24న జరిగే ప్రారంభ వేడుకలకు మంత్రులు డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, కందుల దుర్గేష్‌తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని కలెక్టర్ పేర్కొన్నారు.

శిరస్త్రాణాల పంపిణీ

సింధియా, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు తనయుడు, నియోజకవర్గ తెదేపా యువ నాయకులు పెతకంశెట్టి మౌర్యసింహ తన సొంత నిధులతో శిరస్త్రాణాలు పంపిణీ చేశారు. నియోజక వర్గంలోని అన్ని బూత్ కన్వీనర్లకు ఉచితంగా వీటిని అందించారు.

శిరస్త్రాణాలు పంపిణీ చేస్తున్న మౌర్యసింహ

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

ప్రమాణ స్వీకారం చేస్తున్న వన్నెంరెడ్డి సతీష్‌కుమార్, చిత్రంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

సీతంపేట, న్యూస్‌టుడే: ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా జనసేన పార్టీకి చెందిన వన్నెంరెడ్డి సతీష్‌కుమార్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీనగర్‌లోని విశాఖ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు, విశాఖ దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పెందుర్తి, ఎలమంచిలి ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్‌బాబు, సుందరపు విజయకుమార్, ఎంఎస్ఎంఈ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠగా జాతీయ 'పారా కబడ్డీ' పోటీలు

జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభిస్తున్న దీపామాలిక్, చిత్రంలో అమిత్‌కుమార్‌శర్మ, దేవికామాలిక్ తదితరులు

పరవాడ, న్యూస్‌టుడే: విశాఖ మెడ్‌టెక్ జోన్‌లోని ఇండియా ఎక్స్‌పోసిటీ ప్రాంగణంలో 3వ జాతీయ స్థాయి పారా కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏఎంటీజెడ్ (ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్) ఆధ్వర్యంలో ఇండియన్ పారాకబడ్డీ అసోసియేషన్, వీలింగ్ హ్యాపీనెస్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ పోటీలను పద్మశ్రీ, ఖేల్‌రత్న అవార్డుల గ్రహీత, వీలింగ్ హ్యాపీనెస్ ఫౌండేషన్ ఛైర్మన్, పారాలింపిక్ విజేత డాక్టర్ దీపామాలిక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారుల్లో ఆత్మస్థైర్యం, శారీరక దృఢత్వం, మానసికోల్లాసం పెంపొందించడానికి ఈ పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అందరూ క్రీడాస్ఫూర్తితో మెలగాలంటూ ప్రతిజ్ఞ చేయించారు. ★ ఈ పోటీల్లో 20రాష్ట్రాల నుంచి 20 కబడ్డీ జట్లకు చెందిన 280 మంది క్రీడాకారులు, 70 మంది కోచ్‌లు, జట్టు మేనేజర్లు, రిఫరీలు పాల్గొన్నారు. ఈనెల 26వ తేదీ వరకు ఈ పోటీలు జరుగుతాయని, అనంతరం విజేత జట్లకు జ్ఞాపికలు అందిస్తామన్నారు. ఈ పోటీలకు హాజరైన వారికి రవాణా, భోజన, వసతి సౌకర్యాలు కల్పించినట్లు మెడ్‌టెక్ జోన్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భరతనాట్యం ప్రదర్శన ఆకట్టుకుంది. ★ తొలి రోజు పోటీలు వివిధ రాష్ట్రాలకు చెందిన జట్ల మధ్య రసవత్తరంగా నువ్వానేనా అన్నట్లు సాగాయి. ఈ టోర్నమెంట్‌లో ఫైనల్‌తో కలుపుకొని మొత్తం 47 మ్యాచ్‌లు జరుగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టివ్ టెక్నాలజీస్ హెడ్ అమిత్‌కుమార్ శర్మ, ఏఎంటీజెడ్ హెచ్‌ఆర్ విభాగ హెడ్ గీతా వరలక్ష్మి, ఏఎంటీజెడ్ ఈవెంట్స్, కమ్యూనికేషన్స్ విభాగ హెడ్ రిమిథాపా, ఇండియన్ పారా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షురాలు దేవికామాలిక్, అసిస్టివ్ టెక్నాలజీస్ బిజినెస్ డిపార్టుమెంట్ ప్రతినిధి కిల్లంపల్లి వెంకటేశ్, మెడ్‌టెక్ జోన్, పారా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏపీ కబడ్డీ జట్టు క్రీడాకారులతో దీపామాలిక్

రూ.3.32 లక్షల నకిలీ కరెన్సీ స్వాధీనం

పోలీసుల అదుపులో బీటెక్ విద్యార్థులు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: వ్యసనాలకు బానిసలై, అడ్డదారిలో డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో ఇద్దరు బీటెక్ విద్యార్థులు నకిలీ కరెన్సీనోట్లు మార్పు చేయడానికి యత్నించారు. వారిని విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో ఆర్పీఎఫ్ సీపీడీటీ బృందం అదుపులోకి తీసుకుంది. శుక్రవారం రైల్వే పోలీసులు తెలిపిన వివరాలివి. వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన జి.గురుప్రసాద్ సామాజిక మాధ్యమాల ద్వారా విజయవాడ, హైదరాబాద్ ప్రాంతాల్లో నకిలీ కరెన్సీ సరఫరా చేసే ముఠాలను సంప్రదించాడు. వారి వద్ద రూ.4.83 లక్షలు తీసుకున్నాడు. సలీమ్ అనే వ్యక్తికి రూ.1.50 లక్షల నకిలీ నోట్లను రూ.50 వేలకు విక్రయించాడు. మిగిలిన రూ.3.33 లక్షల్లో రూ.800లను సొంత అవసరాలకు వాడుకున్నాడు. మిగిలిన సొమ్ము తీసుకుని సంక్రాంతి పండగ రోజుల్లో కాకినాడ వెళ్లాడు. అక్కడ నోట్ల మార్పిడి కుదరకపోవడంతో, విశాఖపట్నం చేరుకున్నాడు. కళాశాలలో తనకు సీనియర్ అయిన ప్రకాశం జిల్లాకు చెందిన వి.నితేష్‌ను సంప్రదించాడు. ఇద్దరూ కలిసి నకిలీ నోట్లు మార్చేందుకు విశాఖ నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు గురువారం విశాఖ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో గస్తీలో ఉన్న ఆర్పీఎఫ్ సీపీడీటీ ఏఎస్ఐ కేయూఎం.రావు బృందానికి పట్టుబడ్డారు. వారి వద్ద ఉన్న నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకుని, విచారించారు. అనంతరం కేసును జీఆర్పీ పోలీసులకు అప్పగించారు. వారు కేసు నమోదు చేసి, నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

రైల్వే పోలీసుల అదుపులో నిందితులు

ఏయూలో నియామకాలపై 'విజిలెన్స్' ఆరా

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో గత కొన్నేళ్లగా జరిగిన అక్రమాలు, నియామకాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దృష్టిసారించారు. టీడీఆర్ హబ్, ఆ సిబ్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ తదితర విభాగాధికారుల నుంచి దస్త్రాలు తెప్పించుకొని పరిశీలిస్తున్నారు. నాలుగు రోజుల నుంచి ఫైనాన్స్ విభాగంలో తనిఖీలు జరుగుతున్నాయి. 2018 నుంచి 2025 వరకు ఎన్ని పోస్టులు భర్తీ చేశారు, ఏ ప్రాతిపదికపై నియమించారు, విద్యార్హతలు, వేతనాలు, తదితర వివరాలు కోరినట్లు తెలిసింది. ఈ మేరకు రిజిస్ట్రార్ ఏయూలోని అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లకు ఈ నెల 22వ తేదీతో ఉన్న ఉత్తర్వులను 23న జారీ చేసినట్లు తెలిసింది. అందులో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఇవ్వాలని తెలియజేసినట్లు తెలిసింది. దీంతో శుక్రవారం అన్ని విభాగాల్లోని అధికారులు ఆయా విభాగాల్లో జరిగిన ఉద్యోగాల భర్తీకి సంబంధించిన వివరాలను బయటకు తీయడంలో తలమునకలయ్యారు. ఇప్పటికే ఇద్దరు మాజీ రిజిస్ట్రార్‌లను పిలిపించి మాట్లాడినట్లు తెలిసింది.

మ్యూల్ ఖాతాల సరఫరా నిందితుల అరెస్టు

ఎండాడ, న్యూస్‌టుడే: అంతర్జాతీయ సైబర్ ముఠా సభ్యులకు మ్యూల్ ఖాతాలు అందించి సహకరిస్తున్న ముగ్గురు నిందితులను నగర సైబర్ క్రైం పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నగరానికి చెందిన ఓ విశ్రాంత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(81)కు గుర్తు తెలియని వ్యక్తులు ఇటీవల ఫోన్ చేశారు. తాము ప్రభుత్వ అధికారులమని 'ఆడిట్' తనిఖీలు చేయాలని పలు విధాలుగా బెదిరింపులకు గురి చేశారు. దీంతో ఆందోళనకు గురైన ఆయన రూ.11 లక్షల నగదును ఆర్టీజీఎస్ ద్వారా వారికి ఖాతాలకు బదిలీ చేశారు. ఆపై తాను మోసపోయినట్లు తెలుసుకుని సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించడంతో ఫిర్యాదు నమోదైంది. పోలీసులు సాంకేతికత ద్వారా దర్యాప్తు ప్రారంభించారు. విశ్రాంత ఉద్యోగి బదిలీ చేసిన నగదు తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లాలోని ఐసీఐసీఐ బ్యాంకులో రాధిక ఎంటర్‌ప్రైజెస్ పేరుతో ఉన్న ఖాతాకు చేరినట్లు గుర్తించారు. ఆపై విచారణలో వరంగల్ జిల్లా వాసులు కాశీబుగ్గ మండలం నరేంద్రనగర్‌కు చెందిన మోర రమేష్ (54), దేశాయిపేట దరి అంబేడ్కర్ కాలనీకి చెందిన కనకం పరశురాములు (48), కాశీబుగ్గలో ఎలక్ట్రానిక్ వ్యాపారం చేస్తున్న గనిశెట్టి సుమంత్ (33)లను అరెస్టు చేశారు. వీరు తక్కువ సమయంలో అధిక నగదు వస్తుందని ఆశపడి సైబర్ ముఠా సభ్యులతో జత కలిసి నేరాలకు పాల్పడుతున్నారని సైబర్ క్రైం పోలీసులు పేర్కొన్నారు.

కాలువలో వ్యర్థాలు.. రహదారిపై మురుగు!

కాలువలో ప్రవహించాల్సిన మురుగు రహదారులపై పారడంతో వాహనచోదకులు, ప్రయాణికుల అవస్థలు అన్నీఇన్నీ కావు. జీవీఎంసీ 53వ వార్డు మర్రిపాలెం ప్రధాన రహదారి పక్కనున్న కాలువ వ్యర్థాలతో నిండిపోయింది. కాలువకు ఆనుకొని ఉన్న దుకాణదారులు, నివాసితులు చెత్తను కాలువలో పారబోయడంతో పూడుకుపోయి ఎక్కడికక్కడ మురుగు నిలిచిపోతోంది. ఈ కాలువ గెడ్డకు అనుసంధానం లేకపోవడం, ఎగువ నుంచి వచ్చే మురుగు నీరు ఎక్కువవడంతో శుక్రవారం రహదారిపై వరదలా ప్రవహించింది. – న్యూస్‌టుడే, మాధవధార

వ్యాపారులకు రుణ చెక్కుల పంపిణీ

కార్యక్రమంలో అదనపు కమిషనర్ సత్యవేణి, యూసీడీ పీడీ సరోజిని

కార్పొరేషన్, న్యూస్‌టుడే : 'పీఎం స్వనిధి'పై వ్యాపారులు అవగాహన పెంచుకోవాలని అదనపు కమిషనర్ పీఎం.సత్యవేణి అన్నారు. శుక్రవారం కేరళలో నిర్వహించిన క్రెడిట్ ప్రారంభోత్సవంలో ప్రధాని నరేంద్రమోదీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆ కార్యక్రమాన్ని జీవీఎంసీ ప్రధాన కార్యాలయం నుంచి పలువురు వ్యాపారులు, అధికారులు, సిబ్బంది వీక్షించారు. అనంతరం సత్యవేణి చేతుల మీదుగా అర్హులైన వారికి వ్యాపారం చేసుకోవడానికి వీలుగా రూ.1.90 కోట్ల విలువైన రుణ చెక్కుల్ని అందించారు. రుణాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని, వ్యాపారాల్లో లాభాలు సాధించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో యూసీడీ పథక సంచాలకురాలు సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ఉచిత శిక్షణ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలతో పాటు నైపుణ్యాభివృద్ధి కోసం విభిన్న ప్రతిభావంతులకు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె.కవిత ఓ ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 0891 2952585 నంబరుకు ఫోనులో సంప్రదించాలని కోరారు.

నేడు ఎస్ఈ గోవిందరావు అంత్యక్రియలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ మెకానికల్ విభాగం పర్యవేక్షక ఇంజినీర్ జి.గోవిందరావు అంత్యక్రియలు శనివారం నిర్వహించనున్నారు. రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం గాజువాకలో నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న గోవిందరావు తీవ్ర అస్వస్థతకు గురై, ఆ తర్వాత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. శుక్రవారం రాత్రి గోవిందరావు కుమారుడు అమెరికా నుంచి విశాఖ వచ్చారు. శనివారం ఉదయం 7 గంటల నుంచి సీతమ్మధారలో ఆయన నివాసం వద్ద భౌతికకాయాన్ని సందర్శనకు ఉంచి, 9 గంటల తర్వాత కేఆర్ఎంకాలనీలోని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తారని జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజినీర్ రాయల్‌బాబు తెలిపారు.

'రైల్వే రిజర్వేషన్ కేంద్రం' చిరునామా మార్పు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విశాఖ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనుల్లో భాగంగా కొన్ని పాత భవనాలను కూల్చేస్తున్నట్టు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. అందులో భాగంగా స్టేషన్ పక్కనే ఉన్న రైల్వే రిజర్వేషన్ కేంద్రాన్ని ఈనెల 26 మధ్యాహ్నం నుంచి మూసివేయనున్నట్లు తెలిపారు. 27 నుంచి విశాఖ రైల్వేస్టేషన్‌లో ప్రాంగణంలోనే గేటు నంబరు 2, 3 మధ్యలో ఉన్న సాధారణ బుకింగ్ కేంద్రం సమీప భవనంలోకి రిజర్వేషన్ కేంద్రాన్ని మార్చనున్నట్టు పేర్కొన్నారు. ప్రయాణికులు గమనించి, సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మార్ఫింగ్ ఫొటోలతో వివాహితకు వేధింపులు

ఎండాడ, న్యూస్‌టుడే: ఫేస్‌బుక్, వాట్సాప్‌లలోని చిత్రాలను డౌన్‌లోడ్ చేసి అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి ఓ వివాహితను వేధిస్తున్న నిందితుడిని సైబర్ క్రైం పోలీసులు రిమాండ్‌కు తరలించారు. నగరానికి చెందిన ఓ వివాహిత అప్పుగా తీసుకున్న నగదును తిరిగి ఇవ్వమని అడగడంతో వ్యక్తిగత వీడియోలు, మెసేజ్‌లు ఉన్నాయని వాటిని సామాజిక మాధ్యమాల్లో పెడతానని ఆమెను బెదిరించాడు. దీంతో బాధిత మహిళ సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన వనరాసి శంకర్‌రావును నిందితుడిగా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని శుక్రవారం పోలీసులు పేర్కొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	140	135
లైవ్	167	155
డ్రెస్డ్	242	280
స్కిన్‌లెస్	276	290

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును. అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

BUILDING CONSTRUCTION

Your Dream Home built with quality from Planning to Finishing. Areas: Atchuthapuram, Yellamanchili & Parawada. 9885824528.

REAL ESTATE

FLAT FOR SALE

AKKAYYAPALEM

2 BHK flats 950 sft Ready to occupy. North & South facing. Opp celebrations restaurant, Narasimha Nagar, NH5 Highway 48 busstop. Ph: 8374764888

MADDILAPALEM

2BHK South Facing HB Colony Nearby Krishna College Apollo Pharmacy Opposite Rs.45Lakh. Ph: 9618630772.

MURALINAGAR

New 2BHK Flat for Sale. Madhavadhara Near East Park, East Facing, Car Parking & Lift available. 9866321992.

PENDURTHI

పెందుర్తి, శారదాపీఠం 1080 Sft., W/F, 4thఫ్లోర్, 2BHK (8y. Old) 32L & మెయిన్‌రోడ్ 5thఫ్లోర్, 930 Sft, S/F, 2BHK (6y. Old) 30L & క్రాంతినగర్, జోగులమ్మబస్‌స్టాప్ 4thఫ్లోర్, E/F, 2 BHK 740+Car పార్కింగ్ 26L అమ్మకం. 7075553377

SEETHAMMADHARA

HB Colony 2450 Sft New 3BHK Fully Smart Ready Flat, Touch Switches, Lift, Generator, Parking, No GST. Ph: 7893126804

SUJATHANAGAR

3BHK with modern wood work, E/F, 1350 sft 6yrs old, 100ft Road 50L & 2BHK 1060 sft, W/F 2yrs old 38L ✆7997274447, 8639168165.

GENERAL

Chinawaltair Road Opp. 3Town Police Station 3BHK E/W 1539 Sft. Ready to Occupy in 3 Months Contact: 9573493811.

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

N-E Corner House for Sale (Cellar+G+1) 121 Sq.yrds. Good Residential area at Veduravada Atchuthapuram. ✆ 9885824528.

GAJUWAKA

218 Sq.Yds. N/F House G+1 Pent House VUDA approved at Official Colony Rd.:1, Srinagar, Gajuwaka. 8125011164, 7989303082.

KURMANNAPALEM

HOUSE FOR SALE 267 Sq.yards Independent Villa 3 Big Specious Bed Rooms and 2 Wash Rooms, North Facing at KURMANNAPALEM VUDA Phase -V Near Duvvada Railway Station @ 2.5 Crores. ✆9866115125

N A D

E/F 120 Sq.yds. Individual Houses for Sale in Yellapuvanipalem, Near Vimannagar, NH-5, Opp. to Airport. ✆ 7398312345.

PENDURTHI

డూప్లెక్స్ హౌస్ N/F. 100 గ॥లో పెందుర్తి దగ్గర రాజయ్యపేటలో 6Lane హైవేకి అతి దగ్గర్లో (200 మీటర్లు దూరం) 8096206939, 9603053573.

VZM ROAD

విజయనగరం కార్పొరేషన్ పరిధిలో 150 SQYDS VMRDA అప్రూవడ్ స్థలంలో ఇండివిడ్యువల్ ఇల్లు సైట్+2BHK హౌస్ 38లక్షలు మాత్రమే 90% బ్యాంకులోన్‌తో అమ్మబడును. ✆ 8247755114.

LAND FOR SALE

VZM ROAD

18 ఎకరాలు (మామిడితోట & జీడితోట) అమ్మకానికి కలదు దత్తి విలేజ్‌కి 1km దూరంలో ఉంది దత్తిరాజేరు మండలం విజయనగరం జిల్లా ✆8096477999.

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

BHEEMILI

1355 SqYds Plot NH-5 2KM from 'Y' Jn., to Bheemili, &2KM from Anandapuram Beside Urban Wood Layout. @10K. Per SqYd. 9866281672

భీమునిపట్నం మండలం చిప్పాడ వద్ద DTCP అనుమతి పొందిన West Facing (36x50) గల 200 గ॥ అమ్మకానికి కలదు. Cont: 9066668787

BHOGAPURAM

Newly Launched Commercial Venture at Bhogapuram all Facings & 366 Sq.Yds. Tagarapuvalasa "Y" Jn. towards Airport Road. Suitable for all types of Business. 9992273747.

CMR Gold Fields @ Savaravelli Jn. towards Sun Ray Resort Road Premium Plots E/N Facing 251, 267, 402, 533 Sq.Yds. 9676283999.

COMMERCIAL PLOTS FOR SALE 366 Sq. yds TAGARAPULVALSA "Y"JN Towards Airport Road Newly launched Commercial venture at BHOGAPURAM Direct highway facing ✆9866844433

భోగాపురం ఎయిర్‌పోర్టు బీచ్‌కి సమీపంలో VMRDA, RERA అప్రూవ్డ్ ప్లాట్స్ AYINADA, KONADA, కొత్తవలసలో ఓపెన్ ప్లాట్స్. సంప్ర: 9701598389.

GAJUWAKA

జగ్గు జంక్షన్ గాజువాక సమీపంలో E/W Facing 100 చ॥గ॥ల ప్లాట్లు అమ్మకానికి కలవు. గజం రేటు 20,000/-. 7093097815, 9000143999

KOTHAVALASA

1274 Sq.Yd. VUDA N/S/W Corner bits, 40 Feet Roads Kothavalasa 500 Mtrs Distance from Raipur 6 Lines Highway. Ph.: 8008770421.

TAGARAPUVALASA

గ॥ రూ. 16,499/- తగరపువలస (V) వెనుక VMRDA ప్లాట్లు & బీచ్‌కి 800 మీ॥లో కోస్టల్‌కారిడార్ ఆనుకుని. Ph.: 9494371119, 9182716948.

VZM ROAD

విజయనగరం రామనారాయణ టెంపుల్ దగ్గరలో VMRDA & RERA అప్రూవల్ గెటెడ్ కమ్యూనిటీ లే అవుట్‌లో రెడీ టు కన్‌స్ట్రక్షన్, 167, 200 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్స్ 15 బిట్స్ కలవు. 15 రోజులలో రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. ✆ 7330811149.

GENERAL

వారాహి ఫామ్‌హౌస్ వైజాగ్‌లో 290Sq.Yd. (6 సెంట్లు) స్థలం ఆఫర్ 5,55,555/- (1 BHK, రెయిన్‌డాన్స్ & పూల్) MNR స్పేస్, 9393120181, 7675873076

LEASE/ RENT

GENERAL

Chinamushidiwada VUDA Layout (BRTS 500 Meters) 1900 Sft. G-Floor Lease/ Rent. Off./ Education/ Godowns etc. 9948521798.

Commercial Space with Sea View for Rent/ Lease 2100 Sft 3rd Flr, Ideal for Clinics Physiotherapy, Wellness, Spa, Yoga Studio At: Visalakshinagar, Vizag. Cont: 8309688292, 9849009429.

TO LET

COMMERCIAL

GENERAL

Comm. Space for Rent for Banks & Offices 2000 Sft G/F, Main road Railway New Colony, Opp. Sri Kanya Theatre. Ct: 9052004158.

JOBS

Wanted Experienced Below 30Yrs. Male Receptionist cum Accountant Office at Akkayyapalem. Cont: 9246624406.

BIM ERA is Hiring Telecallers & Data Entry Operators for Internship & Full Time with 0-1 yrs Exp. Call: 9133665544.

Wanted Branch Manager & Vice President & Sr. Vice President for a reputed Real Estate & Construction Company. Salary + Comm. Contact: 8374373299.

@@ Multinational Co. Needs 1. Admn. Manager (Rtd./VRS) Experience in Office. 2. Telecaller. Good Salary. Ph: 9848551846.

Req Admin & Wealth Managers only for Rtd Govt & Pvt & VRS, LIC, Navy & Army Part/Full sal: 30k. Ph: 9704923618, 7207713145.

Wanted Male Admin Incharges, Marketing Staff and Female Telecallers (Must be Married). Qualification Any Degree, Age Limit: 25 to 45 Years. Salary: 12000/- to 22000/-. Working Location: Master Minds College, Vizag, Contact: 8008557071, 9248722267.

Hiring Manager Automotive experience, Team Management with Customer Skills & Sales. ✆ 8790593333.

Wanted Part -Time Office Boy/ Net Operator. Timings: Morning 6 to 10 & Evening 6 to 10. Cont: 9848281659, 9000920204.

Accountant Walk-in: Tally Prime, GST Filling Min. 3 Yrs. Exp. for a reputed Tourism Firm. 20-22K Salary. Ph.: 9010305305.

Experienced Beautician for Diza's Beauty Clinic. MVP Colony, Sec-2, Behind Vijaya Hospital. Contact: 6304189103.

Wanted Civil Supervisors, Office Asst. Location: SagarNagar, Visakhapatnam Contact: 7674888220, 7674888221

JOB VACANCY POSITION MARKETING EXECUTIVES Experience: 1-2 Years POSITION A.C. TECHNICIANS & HELPERS. Experience: 1-2 Years BLUE STAR MADHURAWADA 9390115553 9390115554

REAL ESTATE REQUIREMENT DRIVE Looking for DYNAMIC, DEDICATED, HARD WORKING AND TALENTED MARKETING TEAM MALE / FEMALE VRS, Govt. & Private Employess, Teachers, Defence who are retired but not tired. We respect your age and experience. INTERVIEWS ON SATURDAY & SUNDAY Cont: M. RAMANA MURTHY B.S. LAYOUT, VIZAG ✆9440584194

విశాఖపట్నంలోని ప్రముఖ ఇంటర్ మీడియట్ విద్యాసంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 20k To 40k. ✆ 85209 34222.

ప్రముఖ పేరుపొందిన కంపెనీలో పనిచేయుటకు రిటైర్డ్ పర్సన్స్ / హౌస్‌వైవ్స్ టెలీకాలర్స్ M/F కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత కలదు. సంప్ర॥ 7330799416.

ప్రముఖ ట్రావెల్స్ కంపెనీనందు విశాఖపట్నంలో పనిచేయుటకు అనుభవం కలిగిన బస్సు మరియు కార్ డ్రైవర్స్ కావలెను. ఫోన్ : 8985532284, 7989331448

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ) కావలెను. ఇంటర్‌నేషనల్ రిప్యూటెడ్ మేట్రిమోనియల్ కన్సల్టెన్సీ వైజాగ్ బ్రాంచి కొరకు. ఫోన్: 9989997766.

ప్రముఖ కార్పొరేటు సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది తక్షణమే కావలెను. రిటైర్డ్/ VRS / ప్రైవేట్/ గృహిణులు / నిరుద్యోగులకు సదావకాశం. ✆ 9676595920.

USAలో 2Y బాబును చూసుకోవడానికి వీసా కల్గిన ఆడ కేర్ టేకర్ కావలెను. జీతం+ భోజనం+ ఉచిత వసతి ✆ 9246998571, 9246999571.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు అనుభవంకల్గిన రికవరి ఎగ్జిక్యూటివ్స్, సిస్టమ్ ఆపరేటర్స్, మేనేజర్స్ కావలెను. మంచి జీతం+ ఇన్సెంటివ్స్. 8019250190, 8885066228.

కూర్మన్నపాలెం గెస్ట్‌హౌస్‌లో పని చేయుటకు రిసెప్షనిస్ట్/ ఇన్‌ఛార్జ్ (M) వెంటనే కావలెను. 10 సం॥ లాడ్జిలో అనుభవం & గాజువాక ఏరియావారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 9848191882.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

SECURITY GUARDS

వైజాగ్ సిటీలో పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ సెక్యూరిటీ గార్డ్స్. జీతం: 25,000/-, 32,000/-. PF, ESI. ✆ 6300071128.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్
స్క్రీన్-1: **అనగనగా ఒకరాజు**
స్క్రీన్-2: **మన శంకర వరప్రసాద్ గారు**

చినముషిడివాడలో రేపు ఉచిత వైద్య శిబిరం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడలోని మసీద్ ఎ నూరానిలో హెల్ప్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మసీదు అధ్యక్షుడు షేక్ బ్రహాన్ తెలిపారు. ఆదివారం ఉదయం 7గంటల నుంచి జరిగే ఈ శిబిరంలో ఉచిత కంటి, మధుమేహ సంబంధిత పరీక్షలు జరుగుతాయని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాడిరైతుల సంక్షేమానికి కృషి

పరవాడ, న్యూస్‌టుడే: పాడిరైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని అనకాపల్లి జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి రామ్మోహన్‌రావు అన్నారు. పరవాడ మండలం నాయుడుపాలెం గ్రామంలో శుక్రవారం ఎన్టీపీసీ యాజమాన్యం సహకారంతో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ప్రభుత్వం 85శాతం రాయితీతో అందిస్తున్న పశుబీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం 463 పశువులకు వైద్య పరీక్షలు చేపట్టి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. పరవాడ ఏడీ కీర్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: పాత సబ్బవరంలో చెత్త పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. -ఎస్.సూర్యనారాయణ. ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి

?: గొట్టివాడ కాలనీ మరిడమ్మ గుడి సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. - జి. నర్సింగరావు, గొట్టివాడ కాలనీ. ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. -చైతన్య, వార్డు సచివాలయ అధికారి

వేపగుంట, న్యూస్‌టుడే: ?: నరవ శివాలయం వీధిలో కాలువలు శుభ్రతకు నోచుకోలేదు. -సత్యనారాయణ. ✓: కాలువలను సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. -కృష్ణ, 88వవార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

అ వీ ఇ వీ

నేడు మెగా ఉద్యోగ మేళా

పెందుర్తి, న్యూస్‌టుడే: శ్రీబాలాజీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం మెగా ఉద్యోగ మేళా జరుగుతుందని ఛైర్మన్ కె.నాగేశ్వరరావు తెలిపారు. పెందుర్తిలోని శ్రీబాలాజీ డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగే ఈ శిబిరంలో 20కిపైగా సంస్థలు సుమారు 500 ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు. ఔత్సాహిక యువత పాల్గొనాలని కోరారు.

క్రీడల్లో బాలికల ప్రతిభ

రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పతకాల సాధన...

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ పరిసర ప్రాంతాల్లోని పలు గ్రామాలకు చెందిన బాలికలు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహంతో చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకుంటున్నారు. క్రీడలకు కొంత సమయం కేటాయించి కోచ్‌ల వద్ద ప్రత్యేక తర్ఫీదు పొందుతూ కఠోరసాధన చేస్తున్నారు. తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా వివిధ పోటీల్లో పతకాలు సాధిస్తున్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పలువురు విజేతల మనోగతం వారి మాటల్లోనే..

“ క్రీడలంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. క్రీడల్లో రాణించాలనే లక్ష్యంతో పీడీ పర్యవేక్షణలో కఠోర సాధన చేస్తున్నా. స్వగ్రామం నాయుడుపాలెం శివారు రాముడుగారి ఊరు. తండ్రి శ్రీనివాసరావు కారుడ్రైవర్. తల్లి శివలక్ష్మీ గృహిణి. ఎన్టీపీసీ బాలభారతి పబ్లిక్‌స్కూల్లో పదోతరగతి చదువుతున్నా. గత నెలలో గొర్లెవానిపాలెంలో జరిగిన జిల్లా, రాష్ట్ర స్థాయి థాంగ్‌టా పోటీల్లో 2బంగారు పతకాలు సాధించి ఈనెల 28న దిల్లీలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. గతంలో 400 × 100 రాష్ట్ర స్థాయి రిలే పరుగు పోటీలో, దిల్లీలో జాతీయ స్థాయి రిలేలో రజత పతకాలు సాధించా. క్రీడల్లో ఆల్‌రౌండర్ కావడంతో పాటు ప్రభుత్వ కొలువు సాధించాలనే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నా. జాతీయస్థాయిలోనూ పతకం సాధిస్తా. -కె.సాయి రాగిని

“ బాల్యం నుంచి స్విమ్మింగ్ పట్ల ఆసక్తి పెంచుకుని రాణిస్తున్నా. నాలుగేళ్లుగా ఎన్నో మెలకువలు తెలుసుకున్నా. నాన్న మధుబాబు స్విమ్మింగ్ కోచ్. అమ్మ మణి టీచర్. కూర్మన్నపాలెం సుదీక్ష కళాశాలలో ఇంటర్ తొలి ఏడాది చదువుతున్నా. గత నవంబరులో విశాఖలో జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి 50మీటర్ల బటర్‌ఫ్లై ఈత పోటీల్లో రజతం కైవసం చేసుకుని డిసెంబరులో దిల్లీలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నా. గతంలో రాష్ట్రస్థాయి ఫిన్‌స్విమ్మింగ్, పెంటాథ్లాన్, ఈత పోటీల్లో 2 పసిడి, 3 కాంస్యం, ఒక రజత పతకం కైవసం చేసుకున్నా. జిల్లా స్థాయి బాక్సింగ్, రైఫిల్ షూటింగ్, సాఫ్ట్‌బాల్ పోటీల్లో పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నా. అంతర్జాతీయస్థాయి స్విమ్మర్ కావాలనేదే లక్ష్యం. -ధార్మిక శివాన్విత

“ అమ్మానాన్నల ప్రోత్సాహంతో అథ్లెటిక్స్‌లో సత్తా చాటుతున్నా. స్వగ్రామం పిట్టవానిపాలెం. ఎన్టీపీసీ బాలభారతి పబ్లిక్‌స్కూల్లో పదోతరగతి చదువుతున్నా. నాన్న శ్రీనివాసరావు ఎన్టీపీసీ ఉద్యోగి. తల్లి ప్రభ గృహిణి. దీపాంజలినగర్‌లో ఉంటున్నాం. గత నవంబరులో శ్రీకాకుళంలో జరిగిన ఎస్‌జీఎఫ్ 400రిలే పరుగు పోటీల్లో పసిడి పతకం సాధించా. గతంలో దిల్లీలో జరిగిన జాతీయస్థాయి 1500, 800, 400 మీటర్ల పరుగులో 3 బంగారు పతకాలు కైవసం చేసుకున్నా. 4 × 100 జాతీయస్థాయి రిలే పోటీలో కాంస్యం సాధించా. జిల్లాస్థాయి త్రోబాల్ పోటీల్లో బంగారు పతకం కైవసం చేసుకున్నా. మున్ముందు అంతర్జాతీయ స్థాయి పోటీల్లోనూ సత్తా చాటుతా. -బి.సంధ్యారాణి

మౌలిక వసతుల కల్పనే ప్రథమ కర్తవ్యం

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మేయర్ పీలా శ్రీనివాసరావు, చిత్రంలో పలువురు అధికారులు, నాయకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులు కల్పించడమే ప్రథమ కర్తవ్యంగా పని చేస్తున్నామని జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. 96వ వార్డులో శుక్రవారం రూ.3.46 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలోని అన్ని వార్డుల్లోనూ సమానంగా అభివృద్ధి జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. తొలుత వార్డు పరిధిలోని పులగవానిపాలెం, నల్లక్వారీ, మహాలక్ష్మీనగర్, బీసీకాలనీ, హనుమాన్ ఆలయం, సూర్యానగర్, తదితర ప్రాంతాల్లో సీసీ రహదారులు, కాలువలు, కల్వర్టులు, బహిరంగ వ్యాయామశాలల పనులను పీలా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి జెడ్పీ శంకర్రావు, డీఈ ప్రవీణ్‌కుమార్, ఏఈ శివరామ్‌ప్రసాద్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు, నాయకులు వేగి దివాకర్, ఆళ్ల రమేశ్, పెంటకోట రాజేంద్రప్రసాద్, పీలా జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత

తక్షణమే ఖాళీ చేసి వెళ్లిపోవాలి: ఆర్డీవో

ఘటనా స్థలంలో ఆక్రమణదారులు, పోలీసులు, పీవోడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మితో మాట్లాడుతున్న ఆర్డీవో సుధాసాగర్

వేపగుంట, న్యూస్‌టుడే: చీమలాపల్లిలో సుమారు ఎకరా స్థలంలో ఆక్రమణలను తొలగించేందుకు అధికార యంత్రాంగం వెళ్లగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ మేరకు శుక్రవారం యంత్రాలతో వెళ్లిన రెవెన్యూ, పోలీసు అధికారులను ఆక్రమణదారులు అడ్డుకుని వాగ్వాదానికి దిగారు. అందరూ బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఆక్రమణదారుల తరఫున పీవోడబ్ల్యూ అధ్యక్షురాలు లక్ష్మి, స్థానిక సభ్యురాలు ఇందిర తదితరులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పెందుర్తి ఎస్.ఐ.లు భాస్కరరావు, స్వామినాయుడు ఎంత చెప్పినా వారు అక్కడి నుంచి కదల్లేదు. మధ్యాహ్నం ఆర్డీవో ఎస్.సుధాసాగర్, తహసీల్దారు ఎ.వెంకటఅప్పారావు ఘటనా స్థలానికి చేరుకుని ఆక్రమణదారులతో మాట్లాడారు. సంబంధిత స్థలంపై ప్రస్తుతం న్యాయస్థానంలో వ్యాజ్యం ఉన్నందున ఇక్కడ ఎవరూ పాకలు వేయడానికి వీల్లేదని, తక్షణం ఖాళీ చేసి వెళ్లిపోవాలని హెచ్చరించారు. ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం కింద దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి నివాసం కల్పిస్తామని ఆర్డీవో చెప్పడంతో వారంతా వెనక్కి తగ్గారు. రెండు రోజులు సమయం కావాలని కోరగా అధికారులు సానుకూలంగా స్పందించారు. రెండు రోజుల్లో ఖాళీ చేయకుంటే సిబ్బందే ఆక్రమణలను నిర్మూలిస్తారని స్పష్టం చేశారు. వీఆర్వోలు, సుమారు 20మంది పోలీసులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్‌కు నివాళి

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా శుక్రవారం చినముషిడివాడ రైల్వే విహార్ కాలనీలోని ఆయన విగ్రహానికి నివాసితులు ఘనంగా నివాళులు అర్పించారు. పుడా కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విస్సకోట రాము నేతృత్వంలో పలువురు ప్రతినిధులు నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం డిగ్రీ కళాశాలలోనూ ఈ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ బి.శంకర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సత్యనారాయణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాలనీవాసులు

మ్యాజిక్ డ్రెయిన్‌తో బహుళ ప్రయోజనాలు

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: గ్రామాల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణంతో బహుళ ప్రయోజనాలు కలుగుతున్నాయని విశాఖ జిల్లా డ్వామా పీడీ రాఘవేంద్ర పేర్కొన్నారు. పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం గ్రామంలో ప్రయోగాత్మకంగా నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్‌ను కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఉప కార్యదర్శి ఆశిష్‌గుప్తా, ఇంజినీరింగ్ డైరెక్టర్ షణ్ముఖ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డ్రెయిన్ పనితీరును పీడీ రాఘవేంద్ర అధికారులకు వివరించారు. కేంద్ర అధికారులు గ్రామస్థులతో మాట్లాడి మ్యాజిక్ డ్రెయిన్ ఉపయోగాలపై ఆరా తీశారు. గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేసి అభినందించారు. సర్పంచి దూడి విజయలక్ష్మి, డ్వామా ఏపీడీ అంజనేయులు, పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు, ఏపీవో గోవిందరావు, ఈసీ రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురంలో మ్యాజిక్ డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉప కార్యదర్శి ఆశిష్‌గుప్తా, తదితరులు

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండడం ద్వారా కుటుంబ వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆర్థికవేత్త సంపతి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆదర్శ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్, కరస్పాండెంట్ ఆధ్వర్యంలో సెబీ ఎల్. మిరై అసెట్ మ్యూచువల్ ఫండ్ సంస్థ సహకారంతో చేపట్టిన ఈ సదస్సులో ఆర్థిక అక్షరాస్యత, పొదుపు, బడ్జెట్, తదితర అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు. పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బాలికల కబడ్డీ పోటీలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం మొగలిపురం సీతారాముల తీర్థాన్ని పురస్కరించుకుని గ్రామంలో రెండోరోజు ఉత్తరాంధ్ర స్థాయి బాలికల కబడ్డీ పోటీలను పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, గండి వంశీ ప్రారంభించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జట్లు దక్కించుకోగా నాలుగో స్థానంలో అనకాపల్లి జిల్లా జట్టు నిలిచింది. వీరికి వరుసగా రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలు, రూ.5వేలు నగదు బహుమతులను గండి బాబ్జీ అందించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

క్రీడాకారులతో గండి బాబ్జీ, వంశీదీప్ తదితరులు

ధ్రువపత్రాలు అందజేత

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అసకపల్లిలోని ఎంఎస్ఎంఈల ప్రపంచ బ్యాంకు పథకంలో శిక్షణ పొందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శుక్రవారం యోగ్యతా పత్రాలు పంపిణీ చేశారు. ఎంఎస్ఎంఈ కన్వీనర్ విజయకుమార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 60మందికి అనకాపల్లి జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారి ప్రసాద్, సబ్బవరం యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్, పరిశ్రమల ప్రోత్సాహక అధికారి త్రివేణి సంబంధిత పత్రాలను అందించి అభినందనలు తెలిపారు.

మండల పరిషత్‌లో వార్షిక తనిఖీలు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ సీఈవో పి.నారాయణమూర్తి శుక్రవారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పలు దస్త్రాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ సమీపంలో నిర్మాణంలో ఉన్న డీపీఆర్‌సీ భవనాన్ని పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయనను పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు, పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. పంచాయతీరాజ్ డీఈఈ రమణమూర్తి, ఏఈ స్వాతి, జూనియర్ సహాయకుడు నవీన్, తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీ సీఈవో నారాయణమూర్తిని సత్కరిస్తున్న ఎంపీడీవో గుండు అప్పలరాజు తదితరులు

పార్టీ అభివృద్ధికి కృషి

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గ వైకాపా సమావేశం సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాంపురంలోని కార్యాలయంలో జరిగింది. ఆ పార్టీ నేతలు గుడివాడ అమర్‌నాథ్, శోభా హైమావతి అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పెందుర్తి కూడలి వద్ద కూలిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పరిశీలించారు. సంబంధిత విగ్రహాన్ని పార్టీ ఆధ్వర్యంలో తిరిగి పునర్నిర్మిస్తామని వారు పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై విజయసాయిరెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. పైలా శ్రీనివాసరావు, గండి రవికుమార్, శరగడం చిన అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు

వృద్ధులకు, వికలాంగులకు దుప్పట్లు, పండ్లు అందిస్తున్న గండి బాబ్జీ, తెదేపా శ్రేణులు

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం పెందుర్తిలో ఘనంగా జరిగాయి. మండల తెదేపా అధ్యక్షుడు కనిగంటి కనకరాజు, ఆదిత్య అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెందుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్డు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. వేగి పరమేశ్వరరావు, రెడ్డి నారాయణరావు, శానాపతి శంకర్రావు, గండి వంశీదీప్ తదితరులు పాల్గొన్నారు.

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంటలో కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు యువసేన, వార్డుకమిటీ నాయకుల ఆధ్వర్యంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు కేక్ కోసి అందరికీ పంచిపెట్టారు. నాయకులు గంట్ల దేముడు, మామిడి కిరణ్, సాలాపు రమణ, కంపర శ్రీను, అమరపిన్ని చిన్న, గనిశెట్టి సూరిబాబు, గంట్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు. వరలక్ష్మీనగర్ గ్రేసియస్ విల్లింగ్‌హోమ్ అనాథపిల్లల ఆశ్రమంలో స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు కేక్ కోసి అనాథ పిల్లలకు పంచిపెట్టారు. అనంతరం అల్పాహారాన్ని సమకూర్చారు. పురుషోత్తపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, మిఠాయిలు అందజేశారు.

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రిలో జీవీఎంసీ 79వ వార్డు అధ్యక్షుడు కరణం జగదీష్ ఆధ్వర్యంలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. స్థానిక కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ★ శాతవాహననగర్ కుంచమాంబ ఆలయంలో 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన చేపట్టారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరంలోనూ ఈ వేడుకలు జరిగాయి. పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ కేక్ కోసి అందరికీ తినిపించారు. అనంతరం పేదలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. మంత్రి నారా లోకేశ్ రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషిని కొనియాడారు. గండి వంశీదీప్, గండి ముత్యాలునాయుడు, గండి దేముడు, పీబీవీఎస్ఎన్ రాజు, రెడ్డి నారాయణరావు తదితరులు కూడా మాట్లాడారు. అంతకుముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వేపగుంట కూడలిలో..

పరవాడ, న్యూస్‌టుడే: భరణికం అనాథాశ్రమంలోనూ స్థానిక తెదేపా నేతలు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు కేక్ కోసి పిల్లలకు తినిపించారు. నిత్యావసరాలు, నోటు పుస్తకాలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ★ జీవీఎంసీ 77వ వార్డు నమ్మిదొడ్డి తెదేపా కార్యాలయం వద్ద పాల అచ్చిలనాయుడు కేక్ కోసి కార్యకర్తలకు తినిపించారు. తర్వాత 100 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. పాల నగేష్, దేముడు, సోమునాయుడు పాల్గొన్నారు. ★ పరవాడ, వాడచీపురుపల్లి పీహెచ్‌సీలలో రోగులతో పాటు గొర్లెవానిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు వియ్యపు చిన్నా, మాసవరపు అప్పలనాయుడు, అట్టా సన్యాసి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

భరణికం అనాథాశ్రమంలో..

పెట్రో ఉత్పత్తుల అక్రమ నిల్వలపై దాడి

పెందుర్తి, పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెందుర్తి మండలం గుర్రమ్మపాలెం ఏపీఐఐసీ లేఅవుట్‌లోని అక్రమ పెట్రో ఉత్పత్తుల నిల్వలపై నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. పౌరసరఫరాల శాఖ ఉప తహసీల్దార్ కె. శ్రీనివాసరావుతో కలిసి ఆ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. రెండు ట్యాంకర్లలో 35వేల లీటర్ల పెట్రో నిల్వలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బాధ్యుడైన పి.శ్రీనివాసరాజుపై చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్సు సీఐ భాస్కరరావు పేర్కొన్నారు.

స్వాధీనపర్చుకున్న లారీతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, అధికారులు

ఇష్టం లేని కోర్సు.. విద్యార్థి ఆత్మహత్య

వసంతకుమార్ (పాతచిత్రం)

చిప్పాడ (తగరపువలస), న్యూస్‌టుడే: ఇష్టంలేని కోర్సులో చేర్పారన్న మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భీమిలి మండలం చిప్పాడ పంచాయతీ సిటీనగర్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలు సీఐ తిరుమలరావు వెల్లడించారు. బోని వసంతకుమార్ (18) తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ జువాలజీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తనకు ఇష్టం లేని సబ్జెక్టు తీయించారంటూ ఒత్తిడికి గురై కళాశాలకు సరిగా వెళ్లకపోవడంతో పలుమార్లు లెక్చరర్లు మందలించారు. తల్లిదండ్రులు సైతం రోజూ కళాశాలకు వెళ్లి బాగా చదువుకోవాలని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ప్రైవేటు పనులు చేసుకునే తల్లిదండ్రులు శ్రీను, రాజ్యలక్ష్మి గురువారం రాత్రి ఇంటికి తిరిగివచ్చేసరికి ఇంటి గది తలుపులు వేసి ఉన్నాయి. ఇరుగుపొరుగు సహాయంతో విరగ్గొట్టి చూడగా గదిలోని సీలింగ్ ఫ్యాన్‌కి ఉరేసుకుని విగతజీవిగా కనిపించాడు. మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించి శుక్రవారం పంచనామా నిర్వహించారు. మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చెప్పారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

పరవాడ, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై మహాలక్ష్మి అన్నారు. పరవాడ మండం లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈగల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ★ పరవాడ సంతబయలు వద్ద పోలీసులు వివిధ చట్టాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఎస్సై కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ★ పరవాడ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న గూడ్స్ వాహనాలపై పోలీసులు చర్యలు చేపట్టారు. ఎన్టీపీసీ, ఫార్మాసిటీ ప్రాంతాల్లో 3 వాహనాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు సీఐ మల్లికార్జునరావు పేర్కొన్నారు.

శ్మశానవాటిక సమస్యకు పరిష్కారం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం మల్లునాయుడుపాలెం గ్రామంలోని శ్మశానవాటిక సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. ఇటీవల ఈ సమస్యపై సబ్బవరం తహసీల్దారు బి.చిన్నికృష్ణకు అంబేడ్కర్ యువజన సేవా సంఘం ఫిర్యాదు చేయగా ఆయన చొరవ చూపి సమస్య పరిష్కరించారు. గ్రామంలోని ఇతర రెవెన్యూ సమస్యలను కూడా పరిష్కరించడంతో తహసీల్దార్‌ను శుక్రవారం సన్మానించారు. ఎంపీటీసీ సభ్యుడు బంగారునాయుడు, ఇన్‌ఛార్జి వీఆర్వో శేఖర్, సర్వేయర్ నాయుడు పాల్గొన్నారు.

సరస్వతీ నమస్తుభ్యం..

శారదాపీఠంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసాల్లో పాల్గొన్న బాల బాలికలు, తల్లిదండ్రులు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పలు పాఠశాలలు, దేవాలయాల్లో సరస్వతీ పూజలు, సామూహిక అక్షరాభ్యాసాలు సంప్రదాయబద్ధంగా జరిగాయి. చినముషిడివాడలోని విశాఖ శారదాపీఠంలో సామూహిక అక్షరాభ్యాసాలు వైభవంగా జరిగాయి. పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి పర్యవేక్షణలో అర్చకులు శారదామాతకు విశేష అర్చనలు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షరాభ్యాసాలు చేయించారు. పెందుర్తి లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల విద్యార్థులు ఈ పూజల్లో పాల్గొన్నారు. తర్వాత పీఠం వార్షికోత్సవాల ప్రారంభం సందర్భంగా విశేష హోమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు.

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం గ్రామంలో కొలువైన కనకదుర్గ సన్నిధిలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ధర్మకర్త కాయిత ఎర్రిబాబు ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరించారు. తర్వాత పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు.

ఎస్ఆర్‌పురంలో

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

సబ్బవరం, న్యూస్‌టుడే: దేవీపురం శ్రీచక్ర ఆలయంలోనూ అక్షరాభ్యాసాలు జరిగాయి. ఈ సందర్భంగా వాగ్దేవి హోమం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఉచిత అన్నసమారాధన చేపట్టారు.

శ్రీనివాసుడికి వైభవంగా తిరుమంజన సేవ

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు చేశారు. వేద మంత్రాల నడుమ పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. నూతన వస్త్రాలతో అలంకరించి ధూపదీప సేవలు చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు కలియుగ దైవాన్ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా పరసలు

పురుషోత్తపురం(వేపగుంట), న్యూస్‌టుడే: పురుషోత్తపురం గ్రామదేవత **బొర్ర పైడిమాంబ** అమ్మవారి పరస శుక్రవారం ఘనంగా జరిగింది. భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయకమిటీ సభ్యులు భక్తులకు ప్రసాదాన్ని అందించారు. వేపగుంట పైడిమాంబ అమ్మవారి పరస కూడా ఘనంగా జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం దిబ్బలగొర్లెవానిపాలెంలో శుక్రవారం శ్రీసీతారాములు పరస ఘనంగా నిర్వహించారు. భక్తులు దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఏర్పాటు చేసిన భజనలు, కోలాటం తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సినిమాహాల్ కూడలిలో శుక్రవారం సిరిపురపు కుటుంబీకుల ఆధ్వర్యంలో బాలపేరంటాలు శ్రీఅక్కులమ్మతల్లి తీర్థం కనులపండువగా జరిగింది. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తదితరులు అక్కులమ్మతల్లిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3వేల మందికి అన్నసమారాధన చేపట్టినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. సాయంత్రం తీర్థంలో కోలాటం తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

అమ్మవారి సన్నిధిలో మాడుగుల ఎమ్మెల్యే బండారు తదితరులు

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గజీ - మన శంకర వరప్రసాద్ గారు

రామలక్ష్మి - భర్త మహాశయులకు విజ్ఞప్తి

తాతా - అనగనగా ఒకరాజు

సప్తగిరి - రాజాసాబ్

ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు

పద్మనాభం: గ్రామీణ ప్రాంత ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా జల్ జీవన్ మిషన్ పని చేస్తుందని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హరే రామ్ నాయక్ అన్నారు. చిన్నాపురంలో జల్ జీవన్ మిషన్ నిధులు రూ.13.30 లక్షలతో ఏర్పాటు చేసిన ఇంటింటి కుళాయిలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఏఎంసీ ఛైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు, మండల ప్రత్యేకాధికారిణి కె.జ్యువేణి, సర్పంచి ఈగల అరుణకుమారి శ్రీరామూర్తి, తెదేపా నాయకులు కె.దామోదరరావు, కె.లీలావతి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: మిథిలాపురి వుడా కాలనీ (మధురవాడ)లో 271/5/11, 12, 13 గల విద్యుత్ స్తంభం దీపాలు వెలగడం లేదు. - స్టీఫెన్ ✓: విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేస్తాం. - సాయిరాం, విద్యుత్ ఏఈ

?: బొహర్ కళాశాల (తగరపువలస) రాయల్ ఆర్కిడ్స్ అపార్ట్‌మెంట్ పరిసరాల్లో మూడు విద్యుత్ దీపాలు వెలగడం లేదు. - డి.అప్పారావు ✓: దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - సురేష్, ఏఈ

?: దాకమర్రి లేఅవుట్ (పీఎంపాలెం)లో ఉన్న కాలువల్లో పూడిక తొలగించక రోడ్లపైకి వ్యర్థాలు వస్తున్నాయి. - స్థానికులు ✓: పూడిక తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - రవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: సాయిరాం కాలనీ(మధురవాడ)లో కనీస మౌలిక వసతులు లేక అవస్థలు పడుతున్నాం. - స్థానికులు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - అయ్యప్పనాయుడు, జెడ్సీ

?: మారికవలస (మధురవాడ) సర్వీస్ రోడ్డులో ఎక్కడికక్కడ వాహనాలు నిలిపేస్తున్నారు. - కృష్ణవర్మ ✓: ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూస్తాం. - పీఎంపాలెం ట్రాఫిక్ పోలీసులు

నడక వంతెన నిర్మాణంలో జాప్యం!

కొమ్మాది, న్యూస్‌టుడే

జాతీయ రహదారిపై చంద్రంపాలెం ఉన్నత పాఠశాల ఎదురుగా చేపట్టనున్న నడక వంతెన నిర్మాణ పనులు ఇప్పటికే తీవ్ర జాప్యమయ్యాయి. శంకుస్థాపన చేసి రెండునెలలు దాటుతున్నా వంతెన నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినా కూటమి ప్రభుత్వం ఆ వంతెన నిర్మాణాన్ని చేపట్టి మధురవాడ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చాలని రూ.3.23 కోట్ల జీవీఎంసీ నిధులు కేటాయించింది. అయితే శాఖాధికారుల మధ్య సమన్వయ లోపంతో పనులు ముందుకు కదలడం లేదు.

★ ఈ వంతెన ఆవశ్యకతపై 'ఈనాడు'లో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ మేరకు సమస్యను ఎమ్మెల్యే గంటా, కార్పొరేటర్లు కౌన్సిల్‌లో ప్రస్తావించారు. అనంతరం గత ఏడాది నవంబరు 10న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆయా పనులను యుద్ధప్రాతిపదికన నిర్వహించి ఆరు నెలల్లో అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే 70 రోజులు దాటుతున్నా పనులు ముందుకు సాగకపోవడం గమనార్హం.

ర్యాంపు ఏర్పాటుకు అడ్డుగా నిలిచిన భారీ వృక్షాలు, విద్యుత్తు స్తంభాలు, దుకాణాలు

ర్యాంపు ఏర్పాటుకు స్థల సేకరణలో ఆలస్యం: వంతెన నిర్మించేందుకు ఇరువైపులా ర్యాంప్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. అందుకు తగ్గ స్థల సేకరణ చేపట్టాలి. కానీ పాఠశాల వైపు కొన్ని దుకాణాలు, రెండో వైపు మధురవాడ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)కు ఆనుకుని ఉన్న మరి కొన్ని దుకాణాలు తొలగించాలి. అంతేకాక విద్యుత్తు స్తంభాలతో పాటు భారీ వృక్షాలను తీసివేయాలి. ఆపరేషన్ లంగ్స్ పేరిట 20 రోజుల కిందట ఆయా దుకాణాలను పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తొలగించారు. దీంతో చిరువర్తకులంతా తమకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని నిరసన చేపట్టారు. చివరకు మళ్లీ అక్కడే చిరువ్యాపారాలు సాగిస్తున్నారు. ఇక విద్యుత్తు స్తంభాలు, భారీ వృక్షాలు సైతం అలానే ఉన్నాయి. దీంతో గుత్తేదారుడు పనులు చేపట్టేందుకు ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆయా శాఖల అధికారులతో చర్చించి పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

త్వరలో పనులు ప్రారంభిస్తాం..

స్తంభాలు తొలగించాలని విద్యుత్తు శాఖ అధికారులతో మాట్లాడాం. వాటిని తీసి భూగర్భ విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేస్తామని, అందుకు తగ్గ అంచనాలు సైతం తయారు చేసి నివేదించామన్నారు. ఆ నివేదిక ప్రకారం రూ.24 లక్షలు విద్యుత్తు శాఖకు చెల్లించాల్సి ఉంటుంది. భారీ వృక్షాలను తొలగించేందుకు ఉద్యానవన శాఖ అధికారులు కొలతలు సైతం తీసుకున్నారు. త్వరలో ఆయా పనులు మొదలుకానున్నాయి.

- శాంతిరాజు, ఈఈ, జీవీఎంసీ

రాష్ట్రస్థాయి రంగోత్సవ్ పోటీల్లో సత్తా

భీమునిపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయిలో విజయవాడ వేదికగా జరిగిన రంగోత్సవ్ పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి పాల్గొన్న రెండు జట్లు సత్తాచాటి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాయి. భీమిలిలోని ప్రభుత్వ డైట్ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 21న స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన జిల్లాస్థాయి రంగోత్సవ్ పోటీల్లో ఆయా అంశాల్లో ప్రథమంగా నిలిచిన వారు రాష్ట్ర పోటీలకు హాజరయ్యారు. మొత్తం 13 జిల్లాల నుంచి పాల్గొన్నారు. ఇందులో ఉమ్మడి విశాఖ జిల్లా పెదగంట్యాడ మండలం నడుపూరు జెడ్పీ హైస్కూలు విద్యార్థులు జానపద నృత్యం పోటీల్లో ప్రథమస్థానం నిలిచారు. అలాగే విశాఖ సీతమ్మధార శ్రీప్రకాష్ స్కూలుకు చెందిన ఎ.చైతన్యతేజ చిత్రలేఖనం వ్యక్తిగత విభాగంలో ప్రథమ స్థానం సాధించారు. అలాగే అనకాపల్లి జిల్లా ఆరిపాక జెడ్పీ హైస్కూలు పాత్రపోషణ (రోల్ ప్లే) పోటీలో తృతీయ స్థానం లభించింది. విజేతలను విశాఖ, అనకాపల్లి డీఈవోలు ఎన్.ప్రేమకుమార్, జి.అప్పారావునాయుడు, సమగ్రశిక్ష ఏపీసీ డా.జె.చంద్రశేఖర్, డైట్ ప్రధానాచార్యులు జి.జి.ఎస్.నాగేశ్వరరావు అభినందించారు.

రంగోత్సవ్ పోటీల్లో సత్తా చాటిన ఉమ్మడి విశాఖ విద్యార్థులు

పీఎంపాలెం స్టేషన్‌కు ఉత్తమ అవార్డు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో ఉత్తమ శాంతిభద్రతల పోలీసు స్టేషన్ (2025)గా పీఎంపాలెం స్టేషన్ నిలిచింది. గతేడాది శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఉత్తమ సేవలు అందించినందుకు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. స్టేషన్ తరఫున సీఐ జి.బాలకృష్ణకు సీపీ శంఖబ్రత బాగ్చీ జ్ఞాపిక అందించారు. ఈ ఏడాది కూడా మెరుగైన సేవలు అందించి ప్రజా పోలీసు స్టేషన్‌గా నిలవాలన్నారు. కార్యక్రమంలో శాంతిభద్రతల డీసీపీ సీహెచ్.మణికంఠ, నార్త్‌సబ్‌డివిజన్ ఏసీపీ ఎస్.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీ శంఖబ్రతబాగ్చీ నుంచి అవార్డు అందుకుంటున్న సీఐ బాలకృష్ణ

ఘనంగా అఖిలాంధ్ర సాధుపరిషత్ మహా సభలు ప్రారంభం

పద్మనాభం, న్యూస్‌టుడే: అఖిలాంధ్ర సాధుపరిషత్ మహా సభలు మద్ది గ్రామ పరిధిలోని ఒక ప్రైవేటు లేఅవుట్‌లో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అఖిలాంధ్ర సాధుపరిషత్ అధ్యక్షులు పూజ్యశ్రీ ఆచార్య పరమాత్మానందగిరి స్వామి చేతుల మీదుగా పతాకావిష్కరణ చేశారు. జ్యోతి వెలిగించి, హోమాది పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆధ్యాత్మిక ప్రసంగాలు కొనసాగించారు. వివిధ రాష్ట్రాల పీఠాధిపతులు, స్వామీజీలు విచ్చేశారు.

మహాసభల వేదికపై మఠాధిపతులు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చిట్టివలస(తగరపువలస):తాళ్లవలస విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకూ విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు జోన్-3 ఈఈ సింహాచలంనాయుడు, డీఈ సాయి సుధాకర్ తెలిపారు. రాజుల తాళ్లవలస, గొల్లల తాళ్లవలస, రాయినిపేట, ఎరుసుపేట, ఒనుముపేట, మహిత, లెజెండ్, హాసిని, హర్మోని లేఅవుట్లలో విద్యుత్తు ఉండదన్నారు.

ఆనందపురం, న్యూస్‌టుడే: బోయపాలెం విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ మండల అప్పలనాయుడు శుక్రవారం వెల్లడించారు. గంభీరం కాలనీ, కల్లివానిపాలెం బీసీ.కాలనీ, జేఎన్ఎన్ఆర్ఎం కాలనీ(పరదేశిపాలెం), యాతపేట, కల్లివానిపాలెం, బోయపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

జాతీయ రహదారిలో అదుపు తప్పిన ట్రాలీ లారీ

ఆనందపురం, న్యూస్‌టుడే: అనకాపల్లి- ఆనందపురం 16వ జాతీయ రహదారిలో శుక్రవారం ఓ ట్రాలీ లారీ అదుపు తప్పి సర్వీసు రోడ్డులోని దుకాణాల పైకి దూసుకొచ్చింది. పోలీసుల వివరాలిలా.. జాతీయ రహదారిలో పెందుర్తి వైపు నుంచి వస్తున్న ట్రాలీ లారీ ఆనందపురం పై వంతెన దాటి వెల్లంకి సాధుబాబా ఆలయం వద్ద అదుపు తప్పింది. ఆ సమయంలో ఎవరూ సర్వీస్ రోడ్డులో లేకపోవడం, రెండు దుకాణాలు మధ్య ఖాళీ ప్రాంతంతో పెను ప్రమాదం తప్పింది. జాతీయ రహదారి రైలింగ్ దెబ్బతింది. ట్రాఫిక్ ఎస్ఐ కె.పాపారావు ఘటనా స్థలానికి చేరుకుని క్రేను సాయంతో లారీని బయటకు తొలగించి రాకపోకలను క్రమబద్ధీకరించారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

ఆనందపురం, న్యూస్‌టుడే: గంభీరం ఐఐఎంవీ రోడ్డులో గురువారం ఓ ఫర్నీచర్ కంపెనీ వర్క్‌షాపునకు చెందిన మినీవ్యాన్ బోల్తాపడిన ఘటనలో తీవ్రగాయాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆనందపురం పోలీసులు శుక్రవారం వెల్లడించారు. ఆ వివరాలిలా.. తగరపువలస ప్రాంతానికి చెందిన ఎం.రామునాయుడు(56) రోజువారీ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. మినీ వ్యాన్‌లో తోటి పనివారితో తిరిగి వస్తుండగా బోల్తా పడి తీవ్రగాయాలతో వైద్యకళాశాలకు చెందిన వైద్యశాలలో చేరి చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతి చెందాడు.

యుద్ధప్రాతిపదికన మౌలిక వసతులు కల్పించాలి

అధికారులతో మాట్లాడుతున్న జెడ్సీ అయ్యప్పనాయుడు

కొమ్మాది, న్యూస్‌టుడే: సొంతింటి కల సాకారం త్వరలోనే నెరవేరబోతుందని, టిడ్కో గృహాల సముదాయాల వద్ద మౌలిక వసతులను కల్పించి లబ్ధిదారులకు త్వరలోనే అందజేయనున్నామని మధురవాడ జోన్ జెడ్సీ అయ్యప్పనాయుడు అన్నారు. కొమ్మాది శివారులో 7 బ్లాకుల్లో నిర్మించిన 336 టిడ్కో గృహాలను శుక్రవారం తన బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. విద్యుత్తు, ప్లంబింగ్, యూజీడీ తదితర పనులు జరుగుతున్నాయని, అన్ని వసతులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సైతం పూర్తికావచ్చిందని, నాణ్యతతో పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు స్టాపర్ల బహూకరణ

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని గోపాలపట్నం ప్రాంతానికి చెందిన ఎస్ఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యం ట్రాఫిక్ నియంత్రణకు 25 స్టాపర్లను బహూకరించింది. గోపాలపట్నం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం పాత గోశాల కూడలి వద్ద జరిగిన కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ ఎస్.వాసుదేవ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్టాపర్లను ప్రారంభించారు. అనంతరం వాహన చోదకులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెస్ట్ జోన్ ట్రాఫిక్ సీఐ కె.సురేష్, గోపాలపట్నం ట్రాఫిక్ ఎస్ఐ ఆర్.సూరిబాబు సిబ్బంది పాల్గొన్నారు.

స్టాపర్లను ప్రారంభిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ వాసుదేవ్

ఏకస్వరంతో 'వందేమాతరం' గేయాలాపన

కొమ్మాది, న్యూస్‌టుడే: చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులంతా ఏకస్వరంతో 'వందేమాతరం' గేయాన్ని ఆలపించారు. ఈ గేయం '150 ఏళ్లు' పూర్తి చేసుకోవడంతో విద్యార్థుల్లో మరింత స్ఫూర్తిని కలిగించేలా విశాఖ (బక్కన్నపాలెం)లో ఉన్న 234 సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో సామూహిక గేయాలాపన చేయించారు. కమాండెంట్ మనోజ్ కుమార్‌యాదవ్, డిప్యూటీ కమాండెంట్స్ కేసరి కుమార్‌సింగ్, మురళీధర్‌ఝా, సుబేదర్ మేజర్ ఎం.కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు మొలుగు వెంకటరావుతో పాటు వేలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘం ఎన్నిక

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీయూఎస్) భీమిలి మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం సాయంత్రం జరిగింది. అధ్యక్షునిగా పచ్చిగుల్ల నారాయణరావు, ప్రధాన కార్యదర్శిగా బంగారు అప్పలరాజు, అసోసియేట్ అధ్యక్షునిగా సీహెచ్. జగదీశ్, కోశాధికారిగా అల్లాడ సురేశ్, ఉపాధ్యక్షులుగా వానపల్లి సతీశ్, కె.రామ్మూర్తినాయుడు, ప్రచార కార్యదర్శిగా ఉప్పల గణేశ్, మహిళా కన్వీనర్‌గా జరీనా భాను ఎన్నికయ్యారు. అనంతరం ఎంఈవో శివరాణి కలిసి కార్యవర్గ నియామక పత్రాన్ని అందించారు. ఆపస్ జిల్లా అధ్యక్షులు అవనాపు అరుణ్‌కుమార్, ప్రధానకార్యదర్శి సుదర్శన్ పట్నాయక్, శ్రీనివాస్, మురళీ, అప్పారావు, కరుణ్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధే లక్ష్యం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: పాడి పరిశ్రమ అభివృద్ధే లక్ష్యంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్‌రావు అన్నారు. భీమిలి మండలం మూలకుద్దు గ్రామంలో శుక్రవారం జరిగిన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

చేపల పెంపకానికి ప్రోత్సాహం

తాటితూరు(తగరపువలస), న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి మత్స్య సంపద పథకం కింద చేపల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని భీమిలి జడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పడు అన్నారు. తాటితూరు స్వదేశీ మత్స్యకార సహకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక పెద్ద చెరువు, చిల్లవాని చెరువు, సింగనబంద మర్రి చెరువు, తుమ్మల చెరువు, దాకమర్రి ఇల్లందేవి చెరువు, చిట్టివలస పెద్ద చెరువుల్లోకి ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేసిన చేప పిల్లలను పెంపకానికి విడిచిపెట్టి మాట్లాడారు.

సింహగిరిపై వేలం పాటలు నిర్వహణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానంలో పలు హక్కులకు సంబంధించి శుక్రవారం సింహగిరిపై వేలం పాటలు జరిగాయి. భక్తులు సమర్పించిన తలనీలాలు, సింహగిరి టోల్‌గేటు రుసుముల వసూలుకు సంబంధించిన వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా టోల్‌గేటు నిర్వహణకు సంబంధించి అత్యధికంగా రూ.1,26,10,000కు గుత్తేదారులు పాడుకోగా ఈవో ఆమోదం మేరకు ఖరారు చేస్తామని అధికారులు తెలిపారు. తలనీలాల వేలంకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది మంది పాటదారులు పాల్గొనగా గత ఏడాది కన్నా తక్కువ ధర పలకడంతో వేలం రద్దు చేశారు. వేలం పాటలను ఏఈవో రమణమూర్తి, పర్యవేక్షకురాలు సత్యవేణి ఆధ్వర్యంలో సిబ్బంది నిర్వహించారు.

ఇసుక తవ్వకాల ఫిర్యాదుపై ఆర్డీవో విచారణ

పద్మనాభం: కృష్ణాపురం గ్రామంలో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు గ్రామానికి చెందిన మొకర నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆర్డీవో సంగీత్‌మాథుర్, గనుల శాఖ అధికారులు సంయుక్తంగా సంబంధిత ప్రదేశానికి వెళ్లి విచారణ చేపట్టారు. తహసీల్దార్ కె.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టం లేని కోర్సు.. విద్యార్థి ఆత్మహత్య

వసంతకుమార్ (పాతచిత్రం)

చిప్పాడ (తగరపువలస), న్యూస్‌టుడే: ఇష్టంలేని కోర్సులో చేర్చారన్న మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భీమిలి మండలం చిప్పాడ పంచాయతీ సిటీనగర్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలు సీఐ తిరుమలరావు వెల్లడించారు. బోని వసంతకుమార్ (18) తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ జువాలజీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తనకు ఇష్టం లేని కోర్సు తీయించారంటూ ఒత్తిడికి గురై కళాశాలకు సరిగా వెళ్లకపోవడంతో పలుమార్లు లెక్చరర్లు మందలించారు. తల్లిదండ్రులు సైతం రోజూ కళాశాలకు వెళ్లి బాగా చదువుకోవాలని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ప్రైవేటు పనులు చేసుకునే తల్లిదండ్రులు శ్రీను, రాజ్యలక్ష్మి గురువారం రాత్రి ఇంటికి తిరిగివచ్చేసరికి ఇంటి గది తలుపులు వేసి ఉన్నాయి. ఇరుగు పొరుగు సహాయంతో విరగ్గొట్టి చూడగా గదిలోని సీలింగ్ ఫ్యాన్‌కి ఉరేసుకుని విగతజీవిగా కనిపించాడు. మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించి శుక్రవారం పంచనామా నిర్వహించారు. మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చెప్పారు.

విద్యా సామగ్రి అందజేత

మధురవాడ, న్యూస్‌టుడే: ఏడోవార్డు ఎన్జీజీఓస్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి శుక్రవారం భాజపా మధురవాడ మండలాధ్యక్షుడు ఎండ అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులతో పాటు ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులతో కూడిన విద్యా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ పోతిన పైడిరాజు, ప్రధానోపాధ్యాయులు కౌసల్య, నాయకులు పి.శ్రీనివాస్, ఎం.డి.రజియా, తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం, న్యూస్‌టుడే: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పద్మనాభంలో మండల భాజపా ఇన్‌ఛార్జి రూపాకుల రవికుమార్ నేతాజీ చిత్రపటానికి నివాళులర్పించారు. మండల భాజపా అధ్యక్షురాలు టి.నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం పోలీసు స్టేషన్‌లో సీఐ వాసునాయుడు నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

పగిలిన పైపులైన్.. చెరువైన రోడ్డు!

మధురవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ ఏడో వార్డు నగరంపాలెం వీఎంఆర్డీఏ బృహత్తర ప్రణాళిక రోడ్డులో శుక్రవారం ఉదయం పైపులైన్ దెబ్బతిని తాగునీరు వృథాగా పోయింది. సుమారు గంటకు పైగా నీరు వృథా కావడంతో రోడ్డు మొత్తం చెరువును తలపించింది. స్థానిక గ్రామాలతో పాటు కాలనీలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. పైప్‌లైన్‌కు మరమ్మతులు చేసి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని సంబంధిత విభాగం అధికారులు పేర్కొన్నారు.

PUBLIC NOTICE

This is to notify the general public that Sri Vadde Venkata Subbaiah, Smt. Vadde Manjula, Sri Garikipati Venkateswara Rao and Smt. Garikipati Lakshmi are the absolute owners of a property admeasuring 1226.64 Sq. Yards, situated at Nerellavalasa Village, Bheemunipatnam Mandal, Visakhapatnam District, covered under Survey Nos. 32/5, 32/6 & 32/7.

The title of the said property is derived through registered Sale Deeds bearing Doc. Nos. 1876/2008 to 1879/2008 executed by Simha Sanyasi Rao and Doc. Nos. 7757/2025 to 7760/2025 executed by Kola Srinu, registered at SRO Bheemunipatnam, Visakhapatnam District.

The owners propose to sell the above property, and Sri Dogga Ashok Kumar and others are the intending purchasers of the above mentioned property.

Any person having any claim, objection or interest over the said property is hereby required to submit the same in writing along with documentary proof within 7 (seven) working days from the date of publication of this notice, failing which the proposed sale shall be completed and no claim whatsoever shall be entertained thereafter.

All such claims or objections, if any, may be addressed to:

B. JAGADEESWARA RAO
Advocate
9-15-6/2, CBM compound,
Visakhapatnam-530003
Mobile: 94405 78338

యువ ఓటర్లలో చైతన్యం అవసరం

పీఎంపాలెం, న్యూస్‌టుడే: యువ ఓటర్లను చైతన్యవంతులను చేసి ప్రజాస్వామ్య వ్యవస్థను ఓటరు ద్వారా మరింత పటిష్ఠం చేసేందుకు ఎన్నికల సంఘం కృషి చేస్తోందని భీమిలి నియోజకవర్గం ఎన్నికల ఉపతహసీల్దార్ బీవీఎస్ నియోగ్ అన్నారు. పీఎంపాలెం సాంకేతిక విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కళాశాలలో స్టూడెంట్ యాక్టివేట్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం 'ప్రపంచ ఓటరు దినోత్సవం', 'ప్రపంచ పర్యాటక దినోత్సవం' ముందస్తు కార్యక్రమాలు నిర్వహించారు. ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించి ఆన్‌లైన్ ద్వారా సులభంగా ఎలా నమోదు చేసుకోవాలో తెలియజేశారు. అనంతరం కళాశాల విద్యార్థి వ్యవహారాల డీన్ ఎస్.భాస్కర్‌బాబు పర్యవేక్షణలో ప్రధాన కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు వ్యాసరచన, షార్ట్‌ఫిలిం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆళ్వార్‌దాస్ గ్రూప్ కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.వి.హెచ్.రాజేంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుంకరి రాహుల్ ఆళ్వార్ దాస్, కళాశాల డీన్ ఎస్.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి నిత్య అన్నప్రసాద పథకానికి విజయనగరం జిల్లా పరిడి గ్రామానికి చెందిన తెన్నేటి వెంకటరావు శుక్రవారం రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామి వారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలతో సత్కరించారు.

దాతలకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న పర్యవేక్షకుడు నరసింగరావు

పింఛన్‌దారుల సంఘం గౌరవాధ్యక్షుడు మృతి

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: చిట్టివలస జ్యూట్‌మిల్ పింఛన్‌దారుల సంఘం గౌరవాధ్యక్షుడు **మల్లిపిరెడ్డి ప్రసాద్** (81) శుక్రవారం మృతి చెందారు. కొద్దిరోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. పలువురు సంఘం నాయకులు ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.

నిడిగట్టు వృద్ధాశ్రమంలో వడ్డిస్తున్న తెదేపా నేత కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్

మానసిక వికలాంగులకు పండ్లు, స్వీట్లు పంచిపెడుతున్న 8వ వార్డు తెదేపా నాయకులు

అమ్మఒడి బాలల సంరక్షణ కేంద్రంలో చిన్నారులకు పుస్తకాలు అందిస్తున్న తెదేపా నేతలు

విస్తృత సేవా కార్యక్రమాలు

ఘనంగా మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు

ఆనందపురం, గ్రామీణ భీమిలి, న్యూస్‌టుడే: వేములవలస ఉప సర్పంచి, తెదేపా నాయకుడు కోరాడ నవీన్‌జ్ఞానేశ్వర్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం భీమిలి మండలం నిడిగట్టు వృద్ధాశ్రమం, తాళ్లవలస భరోసా లిటిల్ హగ్స్ బాల సంరక్షణ కేంద్రంలో వృద్ధులు, చిన్నారులకు ఒక రోజు భోజనాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కోరాడ నాగభూషణరావు అనుచరులు పాల్గొన్నారు.

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం ఆధ్వర్యంలో లండగరువు దరి ఏఎంసీ లెప్రసీ కాలనీలో జరిగిన కార్యక్రమంలో వ్యాధిగ్రస్తులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. వార్డు తెదేపా అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గుసిడి అవినాశ్‌బాబు, ప్రధాన కార్యదర్శి బూర్లె కనకారావు, బీసీ సెల్ అధ్యక్షుడు గండ్రెడ్డి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెంలో రాష్ట్ర పద్మశాలీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి శ్రీనివాస్ వితరణగా మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.

మధురవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ ఏడోవార్డు స్వతంత్రనగర్ యూపీహెచ్‌సీ వద్ద కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ, తెదేపా రాష్ట్ర వాణిజ్యవిభాగం నిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకట్రావు ఆధ్వర్యంలో మంత్రి లోకేశ్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. వార్డు తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు కానూరి అచ్యుతరావు, బి.శ్రీరామూర్తి, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి సూర్యప్రకాష్, పిళ్లా రాము, పిళ్లా మోహన్‌శివకృష్ణ, నాగోతి శివాజీ, నొడగల భవాని తదితరులు పాల్గొన్నారు. సునీల్ శర్మ కాలనీ(వాంబే)లోని ఉన్నత పాఠశాల, వాంబే కాలనీ అంగన్‌వాడీ కేంద్రాల్లో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ, వెంకట్రావు దంపతులు విద్యార్థులకు పెన్నులు, చాక్లెట్లు, బిస్కెట్లు అందించారు.

భీమునిపట్నం, న్యూస్‌టుడే: మంత్రి లోకేశ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే గంటా తనయుడు రవితేజ ఆదేశాల మేరకు తెదేపా ఆధ్వర్యంలో భీమిలిలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. నాయకులు చిక్కాల విజయబాబు, గాడు వెంకటప్పడు, తాత్రాసు అప్పారావు, గంటా నూకరాజు, సరగడ అప్పారావు, గొలగాని నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో భీమిలి సీహెచ్‌సీలో రోగులకు పళ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. నియోజవర్గంలోని భీమిలి, తగరపువలస, మారికవలస, వాంబేకాలనీ వద్ద ఉన్న అన్నక్యాంటీన్ల వద్ద ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ఉచితంగా భోజనాలు అందజేశారు.

పీఎంపాలెంలో మహిళా కార్మికులకు చీరలు అందిస్తున్న దాసరి శ్రీనివాస్

ఆనందపురం, న్యూస్‌టుడే: మండల తెదేపా అధ్యక్షుడు తాత్రాజు అప్పారావు ఆధ్వర్యంలో ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు, రొట్టెలు, పాలు అందజేశారు. నాయకులు మీసాల సత్యనారాయణ, సురాల సత్యవరప్రసాద్, మహంతి శివాజీ, లొడగల వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది, న్యూస్‌టుడే: 6వ వార్డు రేవళ్లపాలెం రహదారిలో ఉన్న అమ్మఒడి బాలల సంరక్షణ కేంద్రంలో మంత్రి లోకేశ్ పుట్టినరోజు వేడుకలను వార్డు అధ్యక్షులు గరే గురునాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురునాథ్ ఆర్థిక సహాయంతో మధ్యాహ్నం చిన్నారులకు భోజనాలు సమకూర్చడంతో పాటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ తదితర సామగ్రి అందజేశారు. నాయకులు దాసరి శ్రీనివాస్, మన్యాల సోంబాబు, లోడగల జానకీరామ్, రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. 5వ వార్డు పరదేశిపాలెం ప్రభుత్వ పాఠశాలలో తన సొంత నిధులతో కార్పొరేటర్ మొల్లి హేమలత పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి విద్యార్థులకు అందజేశారు.

ఎండాడ, న్యూస్‌టుడే: 8వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు ఆధ్వర్యంలో ఎండాలో ఉన్న డీపాల్ భవన్‌లో మానసిక వికలాంగులకు పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. వార్డు తెదేపా అధ్యక్షుడు, కార్యదర్శి సీహెచ్ సన్యాసిరావు, ఎల్.రామ్మోహన్, ఎ.రాంబాబు, ఎస్.శ్రీనివాస్, దొరబాబు, మంగాదేవి, దనరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, MVP Colony Branch, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **SMT. MAVURI KAVERI** W/o Late M Venkata Baba by keeping the below mentioned schedule property **SMT. MAVURI KAVERI** W/o Late M Venkata Baba, **SMT. MAVURI SATYAVATHI** W/o Late Seshagiri Rao, **Mr. MAVURI ROHIT KUMAR** S/o Late M Venkata Baba & **KUM. MAVURI LIKITHA SAI** D/o Late M Venkata Baba as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULES OF THE IMMOVABLE PROPERTY

Item No.01: (Property covered under document No.5221/2019 in the name of **SMT. MAVURI KAVERI** W/o Late M Venkata Baba)

All that site measuring 217 sq. yards or 181.99 Sq. meters being **Plot No.52** covered by S. Nos. 76-P, & 77-2P in the layout SRI SAI NAGAR approved by VUDA vide LP No.26/2016 of **AYINADA** village and panchayat, Padmanabham Mandalam, Visakhapatnam District within the SRO limits Vizianagaram is measured and bounded by: **MEASUREMENTS: East to West:** 39 feet or 11.89 meters; **North to South:** 50 feet or 15.25 meters. **BOUNDED BY: East:** Others land, **South:** 40 feet wide layout road, **West:** Plot No.53 site, **North:** Plot Nos. 50 & 51 site.

Item No.02: (Property covered under document No.288/2021 in the name of Late **Mr. MAVURI VENKATA BABA**)

All that site measuring 166.66 sq. yards or 139.348 Sq. meters being **Plot No.17** In the layout RR Gardens, approved by VUDA vide LP No.98/2017 covered by S.Nos. 359-4, 359-5B & 359-6 of **DAKAMARRI** village and Gram panchayat, Bheemunipatnam Mandalam, Bheemunipatnam Sub-District, Visakhapatnam District is measured and bounded by: **East:** 40 feet wide road - 50 feet or 15.24 meters; **South:** 40 feet wide layout road - 30 feet or 9.144 meters; **West:** Plot No.16 site - 50 feet or 15.24 meters; **North:** Plot No. 18 site - 30 feet or 9.144 meters.

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments,
Seethammadhara,
Visakhapatnam-13.
Mobile No.9885166648
Mail: sreenivaskoduri@gmail.com

Visakhapatnam
Dt.22.01.2026

విశాఖ తూర్పు

ఫిర్యాదుల పరిష్కారానికి హామీ

వినతులు స్వీకరిస్తున్న ప్రభాకరరావు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థలో శుక్రవారం నిర్వహించిన టౌన్‌ప్లానింగ్ ఓపెన్ ఫోరానికి 23 ఫిర్యాదులు వచ్చాయి. ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ఏ.ప్రభాకరరావు ఆయా వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. భీమిలి, మధురవాడ, ఉత్తరం, అగనంపూడి జోన్లకు ఒక్కోటి చొప్పున, తూర్పు జోన్-8, దక్షిణం-4, గాజువాక-2, పెందుర్తి-5 చొప్పున ఫిర్యాదులు వచ్చాయి.

అలరించిన గాత్ర కచేరి

కచేరి చేస్తున్న రంజని శివకుమార్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విశాఖ మ్యూజిక్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో పిఠాపురం కాలనీ కళాభారతి ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌కు చెందిన రంజని శివకుమార్ కర్ణాటక గాత్ర సంగీత కచేరి కార్యక్రమం నిర్వహించారు. రాముడిపై కీర్తనలు, సరస్వతి అరభిరాగం, ముత్తయ్య భాగవతార్ వంటి కీర్తనలను ఆలపించి ఆకట్టుకున్నారు. శ్రీరమ్య(వయొలిన్), పి.మెహర్‌సాగర్(మృదంగం)పై సహకారం అందించారు. రామ్మూర్తి, భుజంగరావు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 13వ వార్డు భగత్‌సింగ్‌నగర్ ప్రాంతంలో వారం రోజులుగా కుళాయిల ద్వారా నీరు సరఫరా జరగడం లేదు. – సత్యనారాయణ, భగత్ సింగ్‌నగర్ ✓: సిబ్బందిని పంపి పరిశీలన చేయిస్తాం. వెంటనే సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటాం. – డి.వి.చంద్రశేఖర్, సూపర్‌వైజర్, నీటి సరఫరా విభాగం.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: జోడుగుళ్లపాలెంలో నెల రోజుల నుంచి భూగర్భ డ్రైనేజీ పొంగి పొర్లుతుంది. తీవ్ర దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – సౌజన్య, గృహిణి. ✓: పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, ఏఈ.

హనుమంతువాక(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : ?: హనుమంతువాక, సింహగిరికాలనీ పరిసరాల్లో దోమల బెడద ఎక్కువగా ఉంటోంది. –కె.గణపతిరావు, విశ్రాంత ఉద్యోగి. ✓: సిబ్బందిని పంపి, దోమల నివారణ మందు చల్లిస్తాం. – శ్రీనివాస్, మలేరియా అధికారి.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: కెఆర్‌ఎం కాలనీలోని రేషన్ డిపో ప్రాంతంలో గత రెండు నెలలు నుంచి వీధి దీపాలు వెలగడం లేదు. – కె.వెంకటరావు ✓: సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – ఆశ, వీధి దీపాల నిర్వహణ అధికారిణి

స్పందనకు వందనం

ఎట్టకేలకు పరిష్కరించారు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విశాలాక్షినగర్ పరిధి శ్రీరామ్‌నగర్, రామాలయం వీధుల్లో గత వారం రోజులుగా వీధి కుళాయిల ద్వారా సన్నటిధార వస్తుందని 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఏఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది అవసరమైన మరమ్మతులు నిర్వహించి నీటిధార పెంచారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 17వ వార్డు ఆదర్శనగర్ ప్రాంతంలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోందని శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ స్పందించారు. సిబ్బందితో వ్యర్థాలు తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేయించారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు అమ్మవారి వీధిలో కుళాయిల ద్వారా కలుషిత జలం వస్తోంది. ఈ సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో వెలువడిన వార్తాంశానికి అధికారులు చర్యలు చేపట్టారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ శంకరరావు ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం తగిన మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఈస్టుపాయింట్ కాలనీ జీసీసీ సమీపంలో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెంటాడుతోంది. ఈ సమస్యపై 'ఈనాడు'లో వెలువడిన వార్తాంశానికి శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రకాశ్ స్పందించారు. సిబ్బందితో చెత్తను తొలగించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

■ రథసప్తమి వేడుకలకు ఏర్పాట్లు

ఆరిలోవ, న్యూస్‌టుడే : చినగదిలి రాధాకృష్ణనగర్‌లోని శ్రీదేవీ భూదేవీ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం రథసప్తమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని అర్చకులు పి.వి.నరసింహాచార్యులు తెలిపారు.

■ ఆలయ వార్షికోత్సవం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పదో వార్డు పాతడెయిరీఫారం సమీప వివేకానందనగర్‌లోని సంపత్ వినాయక ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కమిటీ ప్రతినిధులు గొర్లె అప్పారావు, వి.శ్రీనివాసరావు, డి.అప్పారావు, ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

■ నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఆరిలోవ, న్యూస్‌టుడే : ఆరిలోవ, పైనాపిల్ కాలనీ, దుర్గానగర్, అంబేడ్కర్‌నగర్ ఫీడర్ల నిర్వహణ పనుల నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నట్లు జోన్-3 ఈఈ బి.సింహాచలంనాయుడు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆరిలోవ కాలనీ, పాండురంగాపురం, దుర్గాబజార్, నెహ్రూనగర్, శ్రీకాంత్‌నగర్ లేఅవుట్, ప్రగతినగర్, జైభీంనగర్, భగత్‌సింగ్‌నగర్, లీలా సుందర్యనగర్, ఎస్‌కేఎంఎల్‌నగర్, శివాజీనగర్, జేఎన్ఎన్‌యూఆర్ఎం బ్లాక్స్ తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విశాలాక్షినగర్ 33/11 కేవీ, తెలుగు మ్యూజియం 11 కేవీ ఫీడర్లలో మరమ్మతు పనుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇందిరాప్రియదర్శిని కాలనీ, రెవెన్యూకాలనీ, పోలీస్ నివాస సముదాయాలు, కో-ఆపరేటివ్ కాలనీ, జోడుగుళ్లపాలెం, దయాల్‌నగర్, విశాలాక్షినగర్, తెన్నేటిపార్కు పరిసరాల్లో సరఫరా ఉండదన్నారు.

■ నేడు గణతంత్ర పోటీ పరీక్షలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ భవన్‌లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను శనివారం ఉదయం పదిగంటలకు నిర్వహించనున్నారు. అదే సమయంలో శివాజీపాలెంలోని ఏయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో చిత్రలేఖనం పోటీలు జరగనున్నాయి. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు ఆయా విభాగాధిపతులకు ఉత్తర్వులు జారీ చేశారు.

అటు చదువు.. ఇటు నాట్యం..

నేడు బాలికల దినోత్సవం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే

భారతీయ సంస్కృతిలో నాట్యానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. నగరంలోని కొందరు విద్యార్థినులు చదువుకుంటూ, మరోవక్క నాట్య ప్రదర్శనలు చేస్తూ మన్ననలు పొందుతున్నారు. నాట్యం చదువుకు అడ్డు రావడం లేదని నిరూపిస్తూ ముందుకు సాగుతున్నారు. శనివారం బాలిక దినోత్సవం సందర్భంగా వారితో 'న్యూస్‌టుడే' ముచ్చటించింది. ఆయా వివరాలు వారి మాటల్లోనే.

భవిష్యత్తులో కళను కొనసాగిస్తా..: ఏడేళ్లుగా కూచిపూడిలో శిక్షణ తీసుకుంటున్నాను. ప్రస్తుతం ఏడో తరగతి చదువుతున్నాను. జాతీయ స్థాయిలో వందకు పైగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు చేశాను. దిల్లీ, బెంగళూరు, మైసూర్, హైదరాబాద్‌లో ప్రదర్శనలు చేసి ప్రముఖుల ప్రశంసలు, అవార్డులు పొందాను. డ్యాన్స్ ఇండియా బాలపురస్కార్ అవార్డును గతేడాది అందుకున్నాను. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగం సాధించి కళారంగాన్ని కొనసాగిస్తాను.
– చనగాని తీషా, 7వ తరగతి, టౌన్‌కొత్త రోడ్డు

డ్యాన్స్ ఒలింపియాడ్‌లో ప్రథమ బహుమతి: మాధవధార ప్రాంతంలో నివసిస్తున్నాం. ప్రస్తుతం 7వ తరగతి చదువుతున్నాను. కూచిపూడి నృత్యంలో గత ఐదేళ్లుగా శిక్షణ పొంది ఇప్పటివరకు జాతీయ స్థాయిలో 40కి పైగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇచ్చాను. గతేడాది మైసూర్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా డ్యాన్స్ ఒలింపియాడ్‌లో ప్రథమ బహుమతి సాధించాను. హైదరాబాద్, విశాఖపట్నం కళాభారతి ఆడిటోరియంలో ప్రదర్శనలు ఇచ్చి ప్రముఖుల ప్రశంసలు అందుకున్నాను. భవిష్యత్తులో వైద్యురాలిగా స్థిరపడి నాట్యకళను కొనసాగిస్తాను. – లాస్యవి, 7వ తరగతి మాధవధార

200 పైగా ప్రదర్శనలు: జాతీయ స్థాయి వేదికలపై సుమారు 200లకు పైగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు చేశాను. నా 4వ ఏట నుంచే కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందుతున్నాను. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్నాను. భవిష్యత్తులో ఐఏఎస్ అధికారిణి కావాలన్నది నా లక్ష్యం. దిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, భువనేశ్వర్, విజయవాడలో ప్రాంతాల్లో కూచిపూడి నృత్య ప్రదర్శనలు చేసి ప్రశంసలు అందుకున్నాను. సంప్రదాయ కళలను గౌరవిస్తూ, ఉన్నతమైన ఆశయాలతో ముందుకు కొనసాగుతాను.
– తమరపల్లి రితిషా, 8వ తరగతి, సీతమ్మధార

భవన నిర్మాణ సామగ్రితో ఇక్కట్లు

సూర్యతేజనగర్ వంతెన వద్ద...

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ సమీప శ్రీకాంత్‌నగర్, సూర్యతేజనగర్, హెల్త్ సిటీ రహదారులు పక్కనే భవన నిర్మాణ సామగ్రి అయిన ఇసుక, ఇటుక, పిక్కను పోగులుగా వేసి అమ్మకాలు సాగిస్తున్నారు. వాటిని తరలించేందుకు లారీలు, మినీ వ్యాన్‌లు, ట్రక్ ఆటోలు తరచూ స్థానిక రహదారులపై రాకపోకలు సాగిస్తున్నాయి. దీనికతోడు సరకు ఎగుమతి, దిగుమతి సమయంలో వాహనాలను రోడ్డుపైనే నిలిపేయడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. శ్రీకాంత్‌నగర్‌లో సమస్య తీవ్రత ఎక్కువగా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. సమస్యను పరిష్కరించాలని స్థానిక నివాసితులు కోరుతున్నారు.

సాగరతీరంలో రన్ అండ్ రైడ్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 25న సాగరతీరం ఆర్కేబీచ్‌లో శ్రీసత్యసాయి రన్ అండ్ రైడ్-2026 పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు పి.ఆర్.ఎస్.నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముందస్తుగా పేర్లు నమోదు చేసుకున్న వారికి శుక్రవారం ఎంవీపీకాలనీలో ఉన్న సత్యసాయి ప్రేమసదన్ మందిరంలో టీషర్టులు పంపిణీ చేశారు. ఆసక్తిగల వారు తమ పేర్లు నమోదు చేసుకునే అవకాశం ఉందని మరిన్ని వివరాలకు 8885469869 నెంబరులో సంప్రదించాలన్నారు.

టీషర్టులు పంపిణీ చేస్తున్న సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు పి.ఆర్.ఎస్.ఎస్.నాయుడు తదితరులు

నేతాజీ జీవితం యువతకు స్ఫూర్తి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని జిల్లా భాజపా అధ్యక్షుడు పరశురామరాజు సూచించారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని ఇసుకతోట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో రోటరీ వైజాగ్ మెట్రో ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశం కోసం బోస్ ఎనలేని సేవ చేశారని గుర్తుచేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. న్యాయవాది వెంకటరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, తదితరులు

జాతీయ ప్రతిభా పురస్కారం అందజేత

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర వైద్య కళాశాల అప్తమాలజీ విభాగం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ పాము నిర్మలజ్యోతికి జాతీయ ప్రతిభా పురస్కారం దక్కింది. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సామాజిక సాంస్కృతిక సంఘం, శ్రీశ్రీ కళావేదికల సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు పురస్కారం అందించారు. సాహిత్య రంగంలో అందించిన సేవలతో పాటు, తెలుగు భాష పరిరక్షణకు ఆమె చేసిన కృషికి గుర్తింపుగా పురస్కారానికి ఎంపిక చేశారు. నిర్వాహకులు డాక్టర్ శ్రీనివాసశర్మ, డాక్టర్ శివరామప్రసాద్, కంచర్ల శ్రీనివాసరావు, కత్తి మండప్రతాప్ ఆధ్వర్యంలో జ్యోతిని సత్కరించి, జ్ఞాపిక అందించారు.

డాక్టర్ నిర్మలజ్యోతికి అవార్డు అందజేస్తున్న శ్రీనివాసశర్మ

జైళ్ల నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : జైళ్ల నిర్వహణ, భద్రత, ఖైదీల పునరావాసం మెరుగుదలకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని జైళ్ల శాఖ ఐజీ ఇండ్ల శ్రీనివాస్ అన్నారు. భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా విశాఖ కేంద్ర కారాగారంలో నిర్వహిస్తున్న శిక్షణ శుక్రవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, ఏఐని ఉపయోగించుకుని జైళ్ల నిర్వహణ మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన జైలు అధికారులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. పర్యవేక్షణాధికారి ఎం.మహేష్‌బాబు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జైళ్ల శాఖ ఐజీ ఇండ్ల శ్రీనివాస్

అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా..

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఫిబ్రవరి నెలలో జరగనున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) పురస్కరించుకొని సబ్‌మెరైన్, టి.యు.142, హెలికాప్టర్, సీ హారియర్ మ్యూజియంలలో జరుగుతున్న మరమ్మతులు, సుందరీకరణ పనుల పురోగతిపై వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ శుక్రవారం పరిశీలించారు. సివిల్, ఎలక్ట్రికల్ పనులపై అధికారులతో సమీక్షించారు. ఐ.ఎఫ్.ఆర్-2026ను దృష్టిలో ఉంచుకొని ఈ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టామని, ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కమిషనర్ రమేష్, సెక్రటరీ మురళీకృష్ణ, ఎస్ఈ భవానీశంకర్, కార్యనిర్వాహక ఇంజినీర్ రామరాజు తదితరులు పాల్గొన్నారు. ★ అంతకు ముందు కమిషనర్ తేజ్‌భరత్ వీఎంఆర్డీఏ కార్యాలయంలో కోర్టు కేసుల స్థితిగతులపై సమీక్షించారు. ఈ విషయంలో కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత వ్యవస్థను వినియోగించుకుంటే వివిధ కేసుల్లో వివరాల సేకరణ, పర్యవేక్షణ, దస్త్రాల నిర్వహణ, తదితర విషయాల్లో పని వేగంగా జరిగేందుకు దోహదపడుతుందని అన్నారు.

యుద్ధ విమాన మ్యూజియంలో దస్త్రాలు పరిశీలిస్తున్న వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్

పుస్తకాలు, దుస్తుల పంపిణీ

ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

ఎస్ఐజీనగర్ ప్రాథమిక పాఠశాలలో..

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం తూర్పు నియోజకవర్గంలో తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు. తొమ్మిదో వార్డు విశాలాక్షినగర్‌లో ఎమ్మెల్యే కుమారుడు వెలగపూడి ప్రతాపరుద్ర కేక్ కట్ చేశారు. గోవింద్, సుబ్బరాజు, చిన్నారావు పాల్గొన్నారు. పదో వార్డు ఎస్ఐజీనగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాతపుస్తకాలు పంపిణీ చేశారు. హనుమంతువాక, తోటగరువు, ఎంవీపీకాలనీ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మిఠాయిలు, పండ్లు, రాతపుస్తకాలు అందించారు.

ఆరిలోవ, న్యూస్‌టుడే : జీవీఎంసీ 11వ వార్డు గాంధీనగర్ కూడలిలో గ్రామ అధ్యక్షులు కాకి గంగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వెలగపూడి ప్రతాప్ రుద్ర పాల్గొని వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. నాయకులు అచ్యుతరావు, సత్యం, రేఖా జ్యోతి, నాయుడు, రాము తదితరులు పాల్గొన్నారు. 13వ వార్డు దీనదయాల్‌పురం బాలుర వసతి గృహంలో కార్పొరేటర్ సునీత ఆధ్వర్యంలో బిస్కెట్లు పంచారు. 12వ వార్డు సంతపాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందించారు. నాయకులు సన్యాసిరావు, సత్యం, పోలారావు తదితరులు పాల్గొన్నారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు హిడెన్ స్ప్రౌట్స్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఎమ్మెల్యే రామకృష్ణబాబు తనయుడు వెలగపూడి ప్రతాప్‌రుద్ర కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంస్థ నిర్వాహకుడు కండిపిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. పెదజాలారిపేటలో చిన్నారులకు పలకలు, పుస్తకాలు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థలో లగుడు ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ లగుడు గోవిందరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు తెలుగు దేశం నాయకులు పాల్గొన్నారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డులో మంగాపురంకాలనీలో తెదేపా పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ నేతృత్వంలో పారిశుద్ధ్య కార్మికులు, పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తనయుడు ప్రతాప్‌రుద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని చీరలు అందజేశారు. మాజీ కార్పొరేటర్ బొట్టా నీలిమ, వార్డు అధ్యక్షుడు కె.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. మద్దిలపాలెంలో స్థానిక యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.

గాంధీనగర్‌లో చీరలు పంపిణీ చేస్తున్న ప్రతాపరుద్ర

పెట్రో ఉత్పత్తుల అక్రమ నిల్వలపై దాడి

పెందుర్తి, పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెందుర్తి మండలం గుర్రమ్మపాలెం ఏపీఐఐసీ లేఅవుట్‌లోని పెట్రో ఉత్పత్తుల అక్రమ నిల్వలపై నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. పౌరసరఫరాల శాఖ ఉప తహసీల్దార్ కె.శ్రీనివాసరావుతో కలిసి ఆ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. రెండు ట్యాంకర్లలో 35వేల లీటర్ల పెట్రో నిల్వలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బాధ్యుడైన పి.శ్రీనివాసరాజుపై చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్సు సీఐ భాస్కరరావు పేర్కొన్నారు.

లారీ వద్ద టాస్క్‌ఫోర్స్ పోలీసులు, అధికారులు

పర్యావరణ విద్య పరీక్షకు 99 శాతం హాజరు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ప్రథమ ఏడాది విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన పర్యావరణ విద్య పరీక్షకు 99 శాతం మంది హాజరైనట్లు ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు(ఆర్ఐవో) పి.మురళీధర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 192 కళాశాలల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరిగిందన్నారు. 40,159 మంది విద్యార్థులకు 39,927 మంది హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థుల వీడ్కోలు వేడుక

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలవాలని ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్ సీఈఓ జ్యోతి అన్నారు. ఎంవీపీ కాలనీలోని స్కూల్‌లో శుక్రవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ప్రిన్సిపల్ పద్మజ, డీన్ రమాదేవి పాల్గొన్నారు.

విద్యార్థులతో సీఈఓ జ్యోతి తదితరులు

నూతన నియామకం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు కోచ్ కమ్ మేనేజర్‌గా పెదవాల్తేరుకు చెందిన ఆర్.కె.స్పందన ఎంపికయ్యారు. ఈనెల 27వ తేదీ నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న రైఫిల్ షూటింగ్ పోటీలకు ఆంధ్ర యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ విజయమోహన్ ఎంపిక చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

పుస్తకాల వితరణ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: లాసన్స్‌బేకాలనీ శాంతి ఆశ్రమంలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు టీవీఎస్ అపాజీ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సహకారంతో శుక్రవారం మూడో పట్టణ సీఐ అమ్మినాయుడు చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ అందజేశారు. కట్టా మల్లేశ్వరరావు, మంజుల, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టం లేని కోర్సు.. విద్యార్థి ఆత్మహత్య

వసంతకుమార్ (పాతచిత్రం)

చిప్పాడ (తగరపువలస), న్యూస్‌టుడే: ఇష్టంలేని కోర్సులో చేర్చారన్న మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భీమిలి మండలం చిప్పాడ పంచాయతీ సిటీనగర్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలు సీఐ తిరుమలరావు వెల్లడించారు. బోని వసంతకుమార్ (18) తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ జువాలజీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తనకు ఇష్టం లేని కోర్సు తీయించారంటూ ఒత్తిడికి గురై కళాశాలకు సరిగా వెళ్లకపోవడంతో పలుమార్లు లెక్చరర్లు మందలించారు. తల్లిదండ్రులు సైతం రోజూ కళాశాలకు వెళ్లి బాగా చదువుకోవాలని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ప్రైవేటు పనులు చేసుకునే తల్లిదండ్రులు శ్రీను, రాజ్యలక్ష్మి గురువారం రాత్రి ఇంటికి తిరిగివచ్చేసరికి ఇంటి గది తలుపులు వేసి ఉన్నాయి. ఇరుగుపొరుగు సహాయంతో విరగ్గొట్టి చూడగా గదిలోని సీలింగ్ ఫ్యాన్‌కి ఉరేసుకుని విగతజీవిగా కనిపించాడు. మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించి శుక్రవారం పంచనామా నిర్వహించారు. మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చెప్పారు.

ఏయూలో సంధ్య కార్యక్రమం నిర్వహణ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో 'సంధ్య - అవర్ డిపార్టుమెంట్, అవర్ ఫ్యామిలీ' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కళాశాల విభాగం ఎదురుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విభాగ ఆచార్యులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. విదేశీ విద్యార్థులు సైతం ఉత్సాహంగా పాల్గొని ప్రసంగించారు. విభాగాధిపతి ఆచార్య డి.లలిత భాస్కరి మాట్లాడుతూ విభాగంలో ఆచార్యులకు, విద్యార్థులకు మధ్య మరింత మెరుగైన సత్సంబంధాలు ఏర్పడటానికి ఈ కార్యక్రమం దోహదపడిందన్నారు. కార్యక్రమంలో ఆచార్యులు పాల్గొన్నారు.

నేటి తరానికి పూర్వ విద్యార్థుల విజయాలే ప్రేరణ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులు సాధించే విజయాలు నేటి తరానికి ప్రేరణగా నిలుస్తున్నాయని ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ అన్నారు. ఏయూ ఫార్మసీ కళాశాల 1972-76 బ్యాచ్ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పూర్వ విద్యార్థుల సహకారంతో కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయం, కంప్యూటర్ సదుపాయాలను ప్రారంభించారు. ఫార్మసీ కళాశాల విశ్రాంత ఆచార్యులను, పూర్వ విద్యార్థులను ఆయన సత్కరించి జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.గిరిజాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలపై విద్యార్థులు దృష్టి సారించాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు పరిశోధనలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐఐఎం డైరెక్టర్ ఎం.చంద్రశేఖర్ అన్నారు. ఎంవీపీకాలనీ ఐఐఏఎం బిజినెస్ స్కూల్‌లో రెండురోజుల పాటు నిర్వహించిన ప్రపంచ దృక్కోణాలపై సదస్సు ముగింపు కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులొచ్చాయని వాటికి అనుగుణంగా విద్యార్థులు నడుచుకొని ముందుకు సాగాలని కోరారు. పరస్పర సహకారంతో ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో ఐఐఏఎం డీన్, కార్యదర్శి ఎస్.పి.రవీంద్ర, ఏయూ అంతర్జాతీయ వ్యవహారాల డీన్ పాల్ డగ్లస్, ఐఐఏఎం డైరెక్టర్ జనరల్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ఐఐఎం డైరెక్టర్ చంద్రశేఖర్, నిర్వాహకులు రవీంద్ర తదితరులు

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు

విశాలాక్షినగర్ పరిధిలో..

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : వసంత పంచమి సందర్భంగా శుక్రవారం విశాలాక్షినగర్ బీవీకే పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. హనుమంతువాక భక్తతుకారాం రామాలయంలో, విజయదుర్గమ్మ ఆలయంలో, వివేకానందనగర్ వినాయక ఆలయంలో, ఆదర్శనగర్ సాయిబాబా ఆలయంలో, విశాలాక్షినగర్ కోదండ రామాలయంలో, ఎంవీపీకాలనీ పార్వతీ ముక్తేశ్వర ఆలయంలో పూజలు జరిగాయి.

శివాజీపాలెం(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డు శివాజీపాలెం చిన పోలమాంబ ఆలయంలో అమ్మవారిని సరస్వతీ దేవిగా అర్చకులు అలంకరించారు. శ్రీకృష్ణ సేవా సంఘం ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు నిర్వహించి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు.

శివాజీపాలెంలో..

★ శారదాంబ విద్యానికేతన్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఎస్.ఎస్.వి.క్లాసెస్, ఎస్.ఎస్.వి.గురుకులం సంయుక్త ఆధ్వర్యంలో ఎంవీపీకాలనీ తితిదే కల్యాణ మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

తితిదే కల్యాణ మండపంలో...

రోడ్డు పక్కన పోలీస్ టోపీ..!

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : హనుమంతువాక కూడలి సమీపంలో పోలీస్ టోపీ రోడ్డు పక్కనే పడి ఉంది. ఆ దృశ్యాన్ని కొందరు వ్యక్తులు వీడియో తీయడంతో శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. స్పందించిన సీపీ శంఖబ్రతబాగ్చీ ఆదేశాలతో ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు క్షేత్రస్థాయిలో విచారణ చేస్తున్నారు. ఆ టోపీ ఏ అధికారిది, ఎప్పుడు.. ఎలా కింద పడిపోయింది, ఎవరు వీడియో తీశారు.. తదితర అంశాలపై ఆరా తీస్తున్నారు. అయితే టోపీని చూసిన వ్యక్తులు సమీపంలో ఉన్న ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌లో గాని, ట్రాఫిక్ అవుట్‌పోస్టులో గాని ఇవ్వలేదని పోలీసులు తెలిపారు.

(c) eenadu

భారతీయ కళలు సంప్రదాయాలకు చిహ్నాలు

చిన్నారులతో పరశురామరాజు, రామేశ్వరి తదితరులు

గురుద్వారా, న్యూస్‌టుడే: భారతీయ కళలు మన సంస్కృతి సంప్రదాయాలకు చిహ్నాలని జిల్లా బాలల అభ్యుదయ పరశురామరాజు పేర్కొన్నారు. స్కూల్ ఆఫ్ డిజిటల్ ఆర్ట్స్, ప్రజాపిత బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో సీతమ్మధారలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న జిల్లా స్థాయి నృత్య పోటీలను శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. బ్రహ్మకుమారి రామేశ్వరి, కొండ్రు రామారావు, నాగరాజ్ పట్నాయక్, కె.జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

ఘనంగా సిద్ధేశ్వరానంద భారతి అవతరణోత్సవం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: లలితానగర్‌లోని లలితాపీఠంలో పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతి స్వామి అవతరణోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిని భక్తులు వేదోక్త పుష్పాభిషేకం జరిపారు. ఈ కార్యక్రమంలో పీఠం ఉత్తరాధికారి దత్తేశ్వరానంద భారతి, రమ్యానంద భారతి, పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ తదితరులు పాల్గొన్నారు.

హంస వాహనంపై సిద్ధేశ్వరానందభారతి, దత్తేశ్వరానంద భారతి స్వాములు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ.10 నుంచి మ.12 గంటల మధ్య
విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: గాంధీనగర్ సునీత నర్సింగ్‌హోం వెనుక వీధిలో యూజీడీ లీకై దుర్వాసన వస్తోంది. - రాము, ✓: మరమ్మతులు చేసి ఇబ్బందులు లేకుండా చూస్తాం. - రఫీ, ఏఈ

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 50వ వార్డు అశోక్‌నగర్ కాలువ వ్యర్థాలతో నిండి తీవ్ర దుర్వాసన వస్తోంది. - వి.రాజు, ✓: కాలువల్లో చెత్త తొలగిస్తాం. - వి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

నేడు ఉచిత వైద్యశిబిరం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగరంలోని పాత్రికేయులకు అసోసియేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం న్యూస్‌పేపర్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మాధవ్ ఆసుపత్రి సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు సంఘం ప్రతినిధులు పరశురామ్, కమల్‌కుమార్ తెలిపారు. డైమండ్ పార్క్ సమీప హోటల్ రిట్జ్ కంఫర్ట్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం కొనసాగుతోందన్నారు. పాత్రికేయులు, కుటుంబీకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మాకు మేమే సాటి

▶ పలు రంగాల్లో అమ్మాయిల రాణింపు
▶ నేడు జాతీయ బాలికల దినోత్సవం

బాలలుగా తాము ఏమాత్రం తక్కువకాదని నిరూపిస్తున్నారు కొందరు బాలికలు. వారికి నచ్చిన రంగంలో ప్రతిభ చాటి తామే తమకు సాటి అని సమాజానికి చాటిచెబుతున్నారు. ప్రస్తుత రోజుల్లో మహిళలు సాధిస్తున్న అద్భుత విజయాలను స్ఫూర్తిగా తీసుకొని తమ కలలను సాకారం చేసుకునే దిశగా విద్యార్థి స్థాయి నుంచే శ్రమిస్తున్నారు. చిత్రలేఖనం, నృత్యం, రోలర్ స్కేటింగ్‌లో రాణిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. వారు అందుకున్న విజయాలు, సాధన, భవిష్యత్ లక్ష్యాలు వారి మాటల్లోనే.. - న్యూస్‌టుడే, గురుద్వారా, తాటిచెట్లపాలెం, మురళీనగర్

ప్రొడక్ట్ డిజైనర్ అవుతా: చిత్రలేఖనంపై చిన్నప్పటి నుంచి ఆసక్తి. ఏ బొమ్మ కనిపించినా గీయడం సాధన చేసే దాన్ని. తొలుత పాఠశాల స్థాయి పోటీల్లో పాల్గొని బహుమతి లభించడంతో ఉపాధ్యాయులు గుర్తించి మరింత మెళకువలు నేర్పించారు. ఆ స్ఫూర్తితో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచాను. గతేడాది టయోటా సంస్థ నిర్వహించిన జాతీయ పోటీల్లో సముద్రపు నీటి నుంచి విద్యుత్తును తయారు చేసి దాన్ని మానవ అవసరాలకు వినియోగించే అంశంపై చిత్రలేఖనం గీశాను. ఇందులో ద్వితీయ స్థానం లభించింది. బ్యాచిలర్ ఆఫ్ డిజైనర్ కోర్సు చేసి ప్రొడక్ట్ డిజైనర్ కావాలన్నదే నా కోరిక. - ఐ.వి.ఆర్.లాస్య, 9వ తరగతి

ప్రముఖుల ప్రశంసలు మర్చిపోలేనివి: మాది తాటిచెట్లపాలెం. మేమిద్దరం అక్కాచెల్లెళ్లం. రైల్వే న్యూకాలనీ ఓ పాఠశాలలో 7, 9వ తరగతి చదువుతున్నాం. చిన్నతనం నుంచే నృత్యంపై ఆసక్తి చూపడంతో మా తల్లిదండ్రులు, పాఠశాల డైరెక్టర్ ఐ.భాస్కర్‌రావు క్లాసికల్ డ్యాన్స్‌లో శిక్షణ ఇప్పించారు. రాష్ట్ర, జాతీయ పోటీల్లో పాల్గొని అనేక పతకాలు గెల్చుకున్నాం. నగరంలో గతేడాది సెప్టెంబరులో జరిగిన ఓ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వంటి ముఖ్య నేతలు, ఎందరో పారిశ్రామికవేత్తలు పాల్గొన్న సదస్సులో నృత్య ప్రదర్శన చేశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రితో సహా వచ్చిన ప్రముఖులు అభినందించడం తమకెంతో గర్వంగా ఉంది. మరిన్ని పోటీల్లో పాల్గొని ఈ సంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని ఉంది. - పి.నిహారిక, పి.హాసిని

మానసిక స్థైర్యం పెరుగుతోంది: మురళీనగర్ జాతీయ రహదారి పక్కనున్న గంగా గోదావరి వుడా బహుళ అంతస్తుల్లో నివాసముంటున్నాం. చిన్నతనం నుంచి రోలర్ స్కేటింగ్‌లో శిక్షణ తీసుకుని చదువుతో పాటు ఆటల్లోనూ రాణిస్తున్నాను. 2025 నవంబరులో కాకినాడలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌జీఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన రోలర్ స్కేటింగ్ పోటీల్లో పాల్గొని 2 బంగారు పతకాలు సాధించాను. గతంలో విశాఖలో నిర్వహించిన అంతర్రాష్ట్ర రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో 500 మీటర్లు, 1000 మీటర్లు, 3వేల మీటర్లు విభాగాల్లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నాను. క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక స్థైర్యం పెరుగుతోంది. బెంగళూరు, చండీగఢ్, మైసూర్‌లో జరిగిన పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాను. - విద్యాప్రజాప్రతి, 10వ తరగతి

26న శౌరి పండగ

మురళీనగర్, న్యూస్‌టుడే: సెయింట్ జేవియర్ ఆర్‌సీఎం చర్చి పాలక పునీతులు శౌరి పండగను ఈనెల 26న ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం 6 గంటలకు జెండాను ఎగురవేసి ప్రారంభ ప్రార్థనలు చేశారు. చర్చి విచారణకర్తలు ఫాదర్ జేసుదాసు ఆధ్వర్యంలో జరిగిన ప్రార్థనలో ఫాదర్ జొన్నాడ జాన్‌ప్రకాశ్ ఈ చర్చి విశిష్టతను వివరించారు. సోమవారం పునీత శౌరి చిత్రపటాన్ని మురళీనగర్ ప్రధానవీధుల్లో ఊరేగించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

ప్రార్థనలు చేస్తున్న విచారణకర్తలు

సెల్ టవర్ వద్దంటూ నిరసన

మాధవధార, న్యూస్‌టుడే: నివాసిత ప్రాంతాల్లో సెల్ టవర్ వద్దంటూ కళింగనగర్ నివాసితులు నిరసన వ్యక్తం చేశారు. 51వ వార్డు కళింగనగర్ ప్రధాన రహదారిలో ఒక భవనం మూడో అంతస్తుపై నూతనంగా సెల్ టవర్ ఏర్పాటు చేశారు. స్థానికుల అనుమతి తీసుకోకుండా టవర్ ఏర్పాటు చేశారని, టవర్ నుంచి వచ్చే రేడియేషన్ వల్ల పిల్లలు, వృద్ధులకు భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయని, టవర్‌ను తొలగించాలని కోరారు. మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ టి.పద్మ, ఎం.దమయంతి పాల్గొన్నారు.

'బోడెమ్మ భవనం' వివాదానికి తెర

సీతంపేట, న్యూస్‌టుడే: పాతనగరంలోని బోడెమ్మ బంగ్లా విషయంలో కొద్ది రోజులుగా నడుస్తున్న వివాదానికి తాత్కాలికంగా తెరపడినట్లు విశాఖ విప్ర సమాజం ప్రతినిధులు చెరువు రామకోటయ్య తెలిపారు. పౌర గ్రంథాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 8న స్థానికులు భవనానికి తాళం వేసి జీవీఎంసీ అధికారులకు అందజేశారని చెప్పారు. దీంతో పిండ ప్రదాన కార్యక్రమాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న బ్రాహ్మణులకు ఉపాధి కరువై ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. జీవీఎంసీ అధికారుల సమక్షంలో రాజీ కుదిరిన నేపథ్యంలో ఆరు నెలల్లో మరోచోట భవనం నిర్మించి పిండ ప్రదాన కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చునని అంగీకార పత్రం రాసుకున్నట్లు తెలిపారు.

ఆటోలో మర్చిపోయిన బ్యాగ్ అప్పగింత

మాధవధార, న్యూస్‌టుడే: ఆటోలో మర్చిపోయిన బ్యాగ్‌ను బాధితుడి ఫిర్యాదు మేరకు ఎయిర్‌పోర్టు క్రైం పోలీసులు సకాలంలో స్పందించి అప్పగించారు. జద్చర్ల ప్రాంతానికి చెందిన ఎస్.అశోక్‌కుమార్ కుటుంబ సభ్యులతో శుక్రవారం విశాఖ వచ్చాడు. బీచ్ నుంచి ఎన్‌ఏడీ కూడలికి ఆటోలో వచ్చారు. ఆటో దిగి కొంత దూరం వెళ్లిన తర్వాత బ్యాగు ఆటోలో మర్చిపోయినట్లు గుర్తించి ఎయిర్‌పోర్టు పోలీసులను సంప్రదించాడు. ఎస్సై రవికిశోర్ సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఆటోను పట్టుకొని బ్యాగును బాధితుడికి అప్పగించారు. బ్యాగ్‌లో 8 గ్రాములు బంగారం, రూ.8 వేలు నగదు, వెండి పట్టీలు ఉన్నాయి.

సెలవు దినాల్లో చెల్లింపు కౌంటర్లు కొనసాగింపు

గురుద్వారా, న్యూస్‌టుడే: విశాఖపట్నం ఆపరేషన్ సర్కిల్ పరిధిలోని అన్ని రెవెన్యూ కలెక్షన్ కౌంటర్లు ఈనెల 24 నుంచి 27 వరకు సెలవు దినాల్లో పని చేస్తాయని ఈపీడీసీఎల్ ఎస్ఈ శ్యాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్, ఉప విద్యుత్, ఈ-సేవ, మీ-సేవ కౌంటర్లలో చెల్లించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

విశాఖ-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు నడపనున్నట్టు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ★ **విశాఖ- చర్లపల్లి (08517/18) :** ఈనెల 25న సాయంత్రం 5.30 గంటలకు విశాఖలో బయలుదేరే రైలు, మర్నాడు ఉదయం 8.15 గంటలకు చర్లపల్లికి చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 26న మధ్యాహ్నం 3.30 గంటలకు చర్లపల్లిలో బయలుదేరే రైలు, మర్నాడు ఉదయం 7 గంటలకు విశాఖ చేరుతుంది.

విజేతలు, పోటీలో పాల్గొన్న వారితో ప్రిన్సిపల్ కమల్‌జిత్

'పరీక్షా పే చర్చా-2026' క్విజ్ పోటీలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పరాక్రమ దినోత్సవం సందర్భంగా తాటిచెట్లపాలెంలోని పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయం వాల్తేరులో గురువారం 'పరీక్షా పే చర్చా' కార్యక్రమం నిర్వహించారు. యువతలో దేశభక్తి, బాధ్యతాయుత పౌరసత్వాన్ని ప్రోత్సహించే 'ఆపరేషన్ సిందూర్' స్ఫూర్తితో నిర్వహించిన ఈ క్విజ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ చాటుకున్నారు. ప్రిన్సిపల్ కమల్‌జిత్ మాట్లాడుతూ పరీక్షా పే చర్చా విద్యార్థులకు ఉపయోగపడే ఒక గొప్ప కార్యక్రమమన్నారు. పిల్లల్లో ఒత్తిడి, ఆందోళన తొలగి పరీక్షల పట్ల ఆసక్తి పెరిగి ఉత్సాహంగా పాల్గొంటారన్నారు. శ్రీవిజయనగర్ కేంద్రీయ విద్యాలయం 1 విద్యార్థులు ఒకటి, రెండు, మూడు స్థానాలు సాధించి విజేతలుగా నిలిచారు. వీరికి బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. వాల్తేరు కేవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాన్సర్ రోగికి అధునాతన పద్ధతిలో శస్త్రచికిత్స

గురుద్వారా, న్యూస్‌టుడే: క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న 42 ఏళ్ల మహిళకు సీతమ్మధార కిమ్స్ ఆసుపత్రి వైద్యులు 9 గంటల పాటు అధునాతన పద్ధతిలో హెచ్‌ఐపీఈసీ శస్త్రచికిత్స చేసినట్లు సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ కె.లక్ష్మీనారాయణరావు ఓ ప్రకటనలో తెలిపారు. నగరానికి చెందిన మహిళ తీవ్రమైన కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరగా స్కానింగ్ జరిపి అండాశయంలో క్యాన్సర్ ఉన్నట్లు గ్రహించారు. ఏడు సెంటీమీటర్లు కలిగిన కణితిని 9 గంటల పాటు ఏకధాటిగా చికిత్స జరిపి తొలగించారు. ప్రస్తుతం ఆమె కోలుకొని ఆరోగ్యంగా ఉన్నట్లు తెలియజేశారు.

ఘనంగా మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు

కంచరపాలెం, న్యూస్‌టుడే: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఉత్తరంలో ఘనంగా నిర్వహించారు. కప్పరాడ పాఠశాలలో 54వ వార్డు తెదేపా అధ్యక్షుడు కుట్టా కార్తీక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సామగ్రి, పండ్లు పంపిణీ చేశారు.

గురుద్వారా, న్యూస్‌టుడే: జీవీఎంసీ 14వ వార్డులో తెదేపా అధ్యక్షుడు గొంప ధర్మారావు, మహిళా నాయకురాలు హేమ అంగన్‌వాడీ చిన్నారులకు విద్యా సామగ్రి, పండ్లు, మిఠాయిలు అందజేశారు. మంత్రి లోకేశ్ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ నక్కవానిపాలెం ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో 24వ వార్డు అధ్యక్షురాలు బర్ల పద్మలత, వార్డు నాయకులతో కలిసి పూజలు జరిపారు.

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: అక్కయ్యపాలెం ఎలమంచిలివారి వీధిలోని పావని దివ్యాంగుల విద్యాలయం విద్యార్థులకు తెదేపా నాయకుడు బొడ్డేటి మోహన్, 43వ వార్డు తెదేపా అధ్యక్షురాలు బొడ్డేటి శ్రీదేవి పండ్లు పంపిణీ చేశారు. అక్కయ్యపాలెం పాలబూత్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెదేపా రాష్ట్ర బి.సి.సెల్ ఉపాధ్యక్షుడు కొయిలాడ వెంకటేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 27వ వార్డులో కార్పొరేటర్ గొలగాని వీరారావు ఆధ్వర్యంలో వృద్ధులకు, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు అందజేశారు. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో 26వ వార్డు తెదేపా అధ్యక్షుడు ముక్కా కిశోర్‌కుమార్ పండ్లు పంపిణీ చేశారు.

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: కప్పరాడలోని మాతృప్రేమ వృద్ధాశ్రమంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో వృద్ధులకు అల్పాహారం, వస్త్రాలు అందజేశారు. 46వ వార్డు కస్తూరినగర్‌లో వార్డు అధ్యక్షుడు దయాల్ ఈశ్వరరావు, రైల్వేన్యూకాలనీలోని వృద్ధాశ్రమంలో తెదేపా ఆర్గనైజింగ్ సెక్రటరీ, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఆకిరెడ్డి జగదీశ్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

మాధవధార: జీవీఎంసీ 53వ వార్డు ఆర్అండ్‌బీ అన్నక్యాంటీన్ వద్ద మాజీ కార్పొరేటర్ పి.నర్సకుమారి ఆధ్వరంలో, 51వ వార్డులో తెదేపా అధ్యక్షుడు సనపల కీర్తి ఆధ్వర్యంలో పేదలు, పారిశుద్ధ్య కార్మికులు దుస్తులు అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు పాల్గొన్నారు.

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ 29వ వార్డులో శుక్రవారం మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ ఉరికుటి నారాయణరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్ష, కార్యదర్శులుగా నియమితులైన వెంకటపట్టాభిరామ్, లొడగల కృష్ణ, తెదేపా దక్షిణం బాధ్యులు సీతంరాజు సుధాకర్ పాల్గొన్నారు. పేదలకు వస్త్రాలు, దివ్యాంగులకు మూడు చక్రాల కుర్చీలు అందజేశారు. నాయకులు వెంకటేశ్వరరావు, సతీష్‌కుమార్, శేఖర్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానాపురం, న్యూస్‌టుడే: జ్ఞానాపురం మదర్‌థెరిసా నిర్మల్ హృదయ్ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. దక్షిణం తెదేపా ఇన్‌ఛార్జి సీతంరాజు సుధాకర్, కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, నాయకులు మధుబాబు, రామిరెడ్డి, రవిబాబు, చిన్నిరెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 29వ వార్డు కార్పొరేటర్ ఉరికుటి నారాయణరావు ఆధ్వర్యంలో కేజీహెచ్‌లో రోగులకు పండ్లు, వృద్ధులు, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు.


54వ వార్డు కూటమి నాయకుల ఆధ్వర్యంలో..

14వ వార్డులో..

మాతృప్రేమ వృద్ధాశ్రమంలో..

అక్కయ్యపాలెం పాలబూత్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద వైద్య శిబిరం

దుస్తులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, నాయకులు

29వ వార్డులో..

కేజీహెచ్‌లో రోగులకు పండ్లు అందిస్తూ..

జ్ఞానాపురం మదర్‌థెరిసా నిర్మల్ హృదయ్ ఆశ్రమంలో..

చదువుల తల్లికి నీరాజనాలు

మాధవధార, న్యూస్‌టుడే: వసంత పంచమి సందర్భంగా మాధవధార ల్యాన్‌సమ్ అపార్ట్‌మెంట్స్ ప్రాంగణంలో వెలసిన జ్ఞాన సరస్వతి ఆలయంలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. అంతకుముందు అమ్మవారికి కుంభాభిషేకం, కుంకుమార్చన నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో పూజలు చేశారు.

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-8 బాలభాను విద్యాలయంలో సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులంతా స్వహస్తాలతో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.వి.శుభశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుద్వారా, న్యూస్‌టుడే: సీతమ్మధార నార్త్‌ఎక్స్‌టెన్సన్ సాయిబాబా మందిరంలో చిన్నారులచే అమ్మవారికి పూజలు చేయించారు. సుమారు 80 మంది పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాలు జరిపారు.

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: అక్కయ్యపాలెంలోని వాగ్దేవి పాఠశాలలో ప్రిన్సిపల్ ఎం.వి.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో సరస్వతి పూజలు చేశారు. ఆధ్యాత్మిక గురువు ఎం.వి.రాజశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు.

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: రైల్వేన్యూకాలనీలోని సక్సెస్ ఎన్ సక్సెస్ పాఠశాలలో 'గురువందనం చిత్రాభినందన్' కార్యక్రమం నిర్వహించారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 7 ప్రభుత్వ, 5 ప్రయివేట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగదాంబకూడలి: డాబాగార్డెన్స్ పరిధి నీలమ్మ వేపచెట్టు సమీప శ్రీకశ్యప్ విద్యానికేతన్‌లో శుక్రవారం వసంతి పంచమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల ఛైర్మన్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో సరస్వతీ పూజలు నిర్వహించారు. పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఆలయ అధికారులు ఉచితంగా పలకలు, పుస్తకాలు అందజేశారు. ఏఈఓ కె.రాజేంద్రకుమార్, పర్యవేక్షకులు ఎం.రమణ, వేదపండితులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న బాలభాను విద్యార్థులు

సీతమ్మధార నార్త్‌ఎక్స్‌టెన్సన్ సాయి మందిరంలో..

వాగ్దేవి పాఠశాలలో..

పూజల్లో పాల్గొన్న చిన్నారులు, వారి కుటుంబీకులు

ల్యాన్‌సమ్ అపార్ట్‌మెంట్స్ ప్రాంగణంలో..

డాబాగార్డెన్స్ సమీప శ్రీ కశ్యప్ విద్యానికేతన్‌లో..

సభ్యుల ఐక్యతతో సంఘాలు బలోపేతం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సభ్యుల ఐక్యతతో సంఘాలు బలోపేతం అవుతాయని సీపీ శంఖబ్రతబాగ్చీ అన్నారు. విశాఖ వెల్డింగ్ అండ్ ఫ్యాబ్రికేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన ఏడాది డైరీని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. కమిషనరేట్‌లో జరిగిన కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ... సంఘం సభ్యులు సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. సంఘం అధ్యక్షుడు పి.రఘు, కార్యదర్శి విజయ్, ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు నాగరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ, సభ్యులు

ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె

పూర్ణమార్కెట్(అల్లిపురం), న్యూస్‌టుడే : కార్మిక వర్గానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ... ఫిబ్రవరి 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను కార్మికులంతా జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మన్మథరావు పిలుపునిచ్చారు. శుక్రవారం పూర్ణమార్కెట్ వద్ద ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికులంతా ఏకమై ఉద్యమిస్తేనే, హక్కులు సాధ్యమవుతాయని, సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు బి.సాంబయ్య, పైడిరాజు, సూరిబాబు, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న కలాసీలు

జాతీయ ప్రతిభా పురస్కారం అందజేత

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర వైద్య కళాశాల ఆప్తమాలజీ విభాగం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ పాము నిర్మలజ్యోతికి జాతీయ ప్రతిభా పురస్కారం దక్కింది. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సామాజిక సాంస్కృతిక సంఘం, శ్రీశ్రీ కళావేదికల సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు పురస్కారం అందించారు. సాహిత్య రంగంలో అందించిన సేవలతో పాటు, తెలుగు భాష పరిరక్షణకు ఆమె చేసిన కృషికి గుర్తింపుగా పురస్కారానికి ఎంపిక చేశారు. నిర్వాహకులు డాక్టర్ శ్రీనివాసశర్మ, డాక్టర్ శివరామప్రసాద్, కంచర్ల శ్రీనివాసరావు, కత్తి మండప్రతాప్ ఆధ్వర్యంలో జ్యోతిని సత్కరించి, జ్ఞాపిక అందించారు.

డాక్టర్ నిర్మలజ్యోతికి అవార్డు అందజేస్తున్న శ్రీనివాసశర్మ

ఫిర్యాదుల పరిష్కారానికి హామీ

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థలో శుక్రవారం నిర్వహించిన టౌన్‌ప్లానింగ్ ఓపెన్ ఫోరానికి 23 ఫిర్యాదులు వచ్చాయి. ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ఏ.ప్రభాకరరావు ఆయా వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. భీమిలి, మధురవాడ, ఉత్తరం, అగనంపూడి జోన్లకు ఒక్కోటి చొప్పున, తూర్పు జోన్-8, దక్షిణం-4, గాజువాక-2, పెందుర్తి-5 చొప్పున ఫిర్యాదులు వచ్చాయి.

పని చేసే వారికి ప్రాధాన్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన చోడె వెంకటపట్టాభిరామ్, లొడగల కృష్ణ, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్‌ను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, జనసేన నాయకుడు డాక్టర్ ఎస్.ఎ.రెహమాన్ సత్కరించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడారు. తెదేపాలో కష్టపడి పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో దక్షిణం ఇన్‌ఛార్జి సీతంరాజు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాభిరామ్, కృష్ణ, ప్రణవ్‌గోపాల్, తదితరులతో రెహమాన్

నాయకత్వంతో బాధ్యతలు పెరుగుతాయి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నాయకత్వంతో బాధ్యత పెరుగుతుందని ఏయూ ఆచార్యులు టి.వెంకటకృష్ణ అన్నారు. డాబాగార్డెన్స్ సమీప ఆదిత్య డిగ్రీ బిజినెస్ స్కూల్‌లో శుక్రవారం 'ప్రస్థాన్-2కే26' పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. నాయకత్వ లక్షణాలు, నిర్ణయ సామర్థ్యం, వ్యూహాత్మక ఆలోచనలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య వెంకటకృష్ణ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచి ఉన్నత భవిష్యత్తుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ అనిల్‌కుమార్, శ్రావణ్ షిప్పింగ్ సర్వీసెస్ ఎండీ సాంబశివరావు పలు అంశాలపై మాట్లాడారు. సదస్సులో ఆదిత్య కళాశాల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, కార్యదర్శి సుగుణ, అకడమిక్ డైరెక్టర్ బీఈవీఎల్.నాయుడు, ఇతర ప్రతినిధులు పి.రామకృష్ణ, పి.సుధాకర్, అమల్‌రాజ్, సీహెచ్.కిషోర్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

నేతాజీ పోరాటాలు మరువలేనివి

అల్లిపురం, న్యూస్‌టుడే : దేశ స్వాతంత్ర్యం సాధనలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధైర్యసాహసాలతో పోరాటం చేసిన ఘనత నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు దక్కుతుందని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఛైర్మన్ పద్మనాభరాజు పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం డాబాగార్డెన్స్ సమీప అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కేంద్రం నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సభ్యులు

(c) eenadu

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

తల్లులకు పాదాభివందనం

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక డిఫెన్స్ అకాడమీ, రాఘవేంద్రస్కూలు సంయుక్త ఆధ్వర్యంలో అమ్మకు వందనం పేరుతో తల్లులకు పాదాభివందనం కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు తల్లిదండ్రులకు స్వాగతం పలికి పాదపూజ జరిపారు. డైరెక్టర్స్ కృష్ణకుమార్, బి.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ పి.రమ్య, ఇన్‌ఛార్జి కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

తల్లులకు పాదాభివందనం చేస్తున్న విద్యార్థులు

పైపులైను పగిలింది.. ట్రాఫిక్ స్తంభించింది

ఎన్ఏడీకూడలి(బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే : బాజీకూడలి నుంచి ఎన్ఏడీకూడలి బీఆర్టీఎస్ మధ్యరోడ్డులో శుక్రవారం మంచినీటి ప్రధాన పైపులైను నాణ్యత పనులను పరిశీలిస్తుండగా పైపు పగిలిపోయింది. దీంతో పెద్దఎత్తున నీరు రోడ్డుపాలైంది. ఇటుగా రాకపోకలు సాగించే వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు వాహనాల రాకపోకలకు నియంత్రించారు. మంచినీటి విభాగ సిబ్బంది మరమ్మతులు చేశారు.

నిలిచిన వాహనాలు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ?: సనత్‌నగర్లో రోడ్డుపైనే పశువులను కట్టి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. తగిన చర్యలు తీసుకోవాలి. –రవికుమార్, సనత్‌నగర్ ✔: సిబ్బందిని పంపి నివారణ చర్యలు తీసుకుంటాం. –కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

?: గాజువాక 65వ వార్డులో కొండ ప్రాంతాల్లో నీటి సరఫరా సరిగా జరగడం లేదు. –తమిరి ఖగేశ్వరరావు, గాజువాక ✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.–కేదార్‌నాథ్, ఏఈ

విద్యుత్తు బిల్లుల చెల్లింపు కేంద్రం ప్రారంభం

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురం ఉప విద్యుత్తు కేంద్రం ఆవరణలో శుక్రవారం విద్యుత్తు బిల్లుల వసూళ్ల కేంద్రం ప్రారంభించినట్లు ఈపీడీసీఎల్ ఆపరేషన్ జోన్-2 ఈఈ బి.కె.నాయుడు తెలిపారు. జీవీఎంసీ 40, 58 నుంచి 63 వార్డుల పౌరులు విద్యుత్తు బిల్లులు చెల్లింపులు ఇక్కడ చేయవచ్చన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కేంద్రం తెరచి ఉంటుందన్నారు.

సన్మానాలతో బాధ్యతల రెట్టింపు

గాజువాక, న్యూస్‌టుడే: సన్మానాలు బాధ్యతలను మరింత రెట్టింపు చేస్తాయని దుర్గానగర్ ఆలయ కమిటీ ఛైర్మన్ ఆకుల అప్పలసూరి అన్నారు. శుక్రవారం దుర్గానగర్‌లో జీవీఎంసీ స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితులైన కారి గోవిందరాజును ఘనంగా సత్కరించారు. ఆలయ ప్రతినిధులు వాసుదేవరెడ్డి, బైపిల్లి గాంధీ, సభ్యులు పాల్గొన్నారు.

కోర్టు ఏపీపీకి సీపీ అభినందన

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక న్యాయస్థానం ఏసీజేఎం మూడో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి.వాణికి నగర సీపీ శంఖబ్రత బాగ్చీ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రాలను అందుకున్నారు. క్రిమినల్ కేసుల విచారణలో ప్రత్యేక శ్రద్ధ, కీలక కేసులు పరిష్కరించినందుకు ఉత్తమ పురస్కారం అందుకున్నట్లు కోర్టు వర్గాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపాయి. పలువురు న్యాయవాదులు ఆమెను అభినందించారు.

ఏపీపీ వాణిని అభినందిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అగనంపూడి, న్యూస్‌టుడే : పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని జీవీఎంసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిటూ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు గొలగాని అప్పారావు డిమాండ్ చేశారు. శుక్రవారం అగనంపూడి జోనల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు వచ్చే నెల 12న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనేందుకు సిద్ధం కావాలన్నారు. కార్మిక సంఘం నాయకులు రాజు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

చదువులో రాణిస్తూ.. కూచిపూడిలో మెప్పిస్తూ..

నేడు జాతీయ బాలికా దినోత్సవం

గాజువాక, న్యూస్‌టుడే

ఒకవైపు చదువులో రాణిస్తూనే మరోవైపు తమకు ఇష్టమైన కూచిపూడి కళలో ప్రతిభను కనపరుస్తూ బాలికలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఎలాంటి నృత్యమైనా అలవోకగా ప్రదర్శిస్తూ అందరినీ అబ్బురపరుస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ నృత్య పోటీలున్నా గాజువాకలోని కళారాధన మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు 'సరిలేరు మాకెవ్వర'ంటూ పద నర్తనతో రాణిస్తున్నారు.

వేంకటేశ్వరస్వామి సన్నిధిలో బాలికలు

ముక్కోటికి.. ఒకేసారి ఏడు చోట్ల... ✦ గత నెల గోవాలో ఇంటర్నేషనల్ హ్యూమన్‌రైట్స్ సంస్థ నిర్వహించిన జాతీయ నృత్య పోటీలు, విజయవాడలో 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో కూచిపూడి, భరతనాట్యం, శ్రీనివాస కల్యాణం నృత్య ప్రదర్శనలతో మెప్పించారు. గుంటూరులో తెలుగు మహాసభలు, అరుణాచలం, తాళ్లపాకలో కూచిపూడి ప్రదర్శనల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది.

✦ గత ఏడాది రాష్ట్రంలోని తిరుమల వేంకటేశ్వర స్వామి, కాణిపాకం వినాయకుడు, శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జునస్వామి, శిర్డీసాయి నాథుడు, అన్నవరం సత్యనారాయణస్వామి, సింహాచలం వరాహ నృసింహస్వామి, కూచిపూడిలో.. ఇలా వరుస కళాప్రదర్శనల ద్వారా గుర్తింపు తెచ్చుకున్నారు.

చాలా సంతోషంగా ఉంది.. కూచిపూడి, భరతనాట్యం కళకు సమాజంలో ఎంతో ఆదరణ ఉంది. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, గురువుల ఆశీర్వాదాలు తనను పెద్ద పెద్ద వేదికలపై ప్రదర్శనకు ప్రోత్సహిస్తున్నారు. నాట్య రీతుల్లో పద్ధతులను నాట్యాచార్యులు సందీప్‌కుమార్ ప్రత్యేక శ్రద్ధతో నేర్పుతున్నారు. రాష్ట్రంలో అన్ని ప్రసిద్ధ దేవాలయాల్లో ప్రదర్శనలు ఇచ్చాను. –ఎస్.నిహారిక, 7వ తరగతి

నాట్యకళకు తగిన గుర్తింపు.. సమాజంలో నాట్యకళకు తగిన గుర్తింపు ఉంటోంది. ఎక్కడ ప్రదర్శనలున్నా తమను ప్రత్యేకంగా గుర్తించి ఆదరిస్తున్నారు. శివలీలలు, తరంగం, భరతనాట్యంతో పలు రీతులు నేర్చుకుని అనేక పతకాలు, ప్రశంసాపత్రాలను పొందాను. చదువుతోపాటు తమకు నచ్చిన కళల్లోనూ రాణించి బాలికలు తమదైన గుర్తింపు తెచ్చుకోవాలి. –జె.వేదశ్రీ, 9వ తరగతి

అరుదైన అవకాశాలు... నృత్య కళలో భళా అనిపిస్తున్న బాలల ప్రతిభను గుర్తించిన శిరిడీ సాయిసంస్థాన్ వారు ఫిబ్రవరి 14న శిరిడీలో జరగనున్న శివరాత్రి మహోత్సవాల్లో పాల్గొనేందుకు ఆహ్వానాలు పంపారు. అదే నెలలో తాళ్లపాకలో 333 మందితో అన్నమయ్య పాటలో నృత్యార్చనకు ఈ బాలికలకు అవకాశం దక్కింది. అరుణాచలంలో శివరాత్రి నృత్య వేడుకల్లోనూ వీరు పాల్గొంటున్నారని నాట్యాచార్యుడు సందీప్‌కుమార్ తెలిపారు.

పాలకమండలి ప్రమాణ స్వీకారం

సింధియా, న్యూస్‌టుడే : జింక్ ఆంజనేయస్వామి దేవస్థానం పాలకమండలి ధర్మకర్తలు ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే పి.గణబాబు పాల్గొని వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ ఛైర్మన్‌గా ఎస్.శ్రీనివాస్, ధర్మకర్తలుగా డి.దేవన్‌రాజు, జె.సుబ్రహ్మణ్యం, జి.మోహనకిశోర్, జి.శ్రీదేవి, జి.సంధ్యారాణి, జి.వరలక్ష్మి, ఎ.ఝాన్సీరాణిలు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఏడు వార్డుల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరుబాట : సీపీఎం

మల్కాపురం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు కావస్తున్నా నేటికి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తి విఫలం అయ్యారని సీపీఎం జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు ఆరోపించారు. జీవీఎంసీ 63వ వార్డు క్రాంతినగర్‌లో శుక్రవారం సీపీఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజాసమస్యలు, మౌలిక వసతులను కల్పించాలని కోరుతూ పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కె.పెంటారావు, పైడిరాజు, శ్రీనివాసరావు, భాస్కరరావు, ఆదినారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రాంతినగర్‌లో పాదయాత్ర చేస్తున్న సీపీఎం నాయకులు

శిర్డీసాయికి వెండి కిరీటం బహూకరణ

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: నాతయ్యపాలెం కాశీ విశ్వేశ్వర సంపత్ వినాయక శిర్డీసాయి ఆలయంలో శిర్డీసాయికి గ్రామానికి చెందిన దాత వెండి కిరీటం బహూకరించారు. శుక్రవారం ఆలయ ధర్మకర్తల కుటుంబానికి చెందిన గోపిశెట్టి సురేశ్‌బాబుకు ఆకుల అప్పారావు, యల్లయ్యమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు ఆకుల నర్సింగరావు 300 గ్రాముల వెండితో చేసిన కిరీటం అందజేశారు.

చిక్కు ముళ్లు.. గుండెల్లో రైళ్లు

అడ్డదిడ్డంగా విద్యుత్తు తీగలు

దర్పణం

గాజువాక, న్యూస్‌టుడే : గజిబిజి విద్యుత్తు తీగలు మృత్యు పాశాలుగా వేలాడుతూ నివాసితుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. ఈ పరిస్థితి 65వ వార్డు భానోజీతోట నుంచి సంజీవకాలనీ మీదుగా వికాస్‌నగర్ మార్గంలో కనిపిస్తున్నాయి. ఇరుకు దారిలో ఇరువైపులా దగ్గరిగా ఉన్న స్తంభాలు, దానికి గంపగుత్తగా సర్వీస్ వైర్లతోపాటు, ప్రైవేటు నెట్‌వర్క్ కేబుళ్ల సాలెగూడుగా అల్లుకున్నాయి. గట్టిగా గాలి వీస్తే తీగలు ఊగుతూ ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని నివాసితులు ఆందోళన చెందుతున్నారు. గజిబిజి తీగలను సరిచేయాల్సిన అవసరాన్ని వీరు గుర్తు చేస్తున్నారు.

గుట్టలుగా భవన వ్యర్థాలు

యారాడ ఘాట్‌రోడ్డు మలుపులో భవన వ్యర్థాలు

మల్కాపురం, న్యూస్‌టుడే : అత్యంత కీలకమైన యారాడ ఘాట్‌రోడ్డు వ్యర్థాలతో నిండిపోతుంది. ఈ ఘాట్‌రోడ్డు పొడవునా వాహనాలతో వ్యర్థాలను గుట్టుచప్పుడు కాకుండా తెచ్చి కొందరు డంపింగ్‌యార్డుగా మార్చేస్తున్నారు. ఫలితంగా నిత్యం రాకపోకలు సాగిస్తున్న పర్యాటకులు, యారాడ వాసులు, నేవీ ఉద్యోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇంటి డెబ్రీస్ వ్యర్థాలు రోడ్డుపైకి రావడంతో వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు వాహనాలు అదుపు తప్పి తరచూ ప్రమాదాల పాలవుతున్నారు.

బాలికల సంరక్షణపై దృష్టి

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: బాలికల హక్కులు, సంరక్షణ చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని కొత్తగాజువాక యూపీహెచ్‌ఎస్ వైద్యాధికారి డాక్టర్ పైడి హేమలత అన్నారు. శుక్రవారం నడుపూరు హైస్కూల్లో జాతీయ బాలికా దినం పురస్కరించుకుని సృజన వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలిక చట్టాలు, బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు యశోదర వేదమణి, సంస్థ సీఈఓ హర్‌నాథ్ మెహర్జీ, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం రాజు, హెచ్‌ఓడీ రత్న, ప్రోగ్రాం మేనేజర్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్ హేమలత

విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి దరి ఫార్మాసిటీ పునరావాస కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటుకు జీవీఎంసీ 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి భూమిపూజ చేశారు. శుక్రవారం వసంత పంచమి పర్వదినం సందర్భంగా తన సొంత నిధులతో విగ్రహం ఏర్పాటుకు ముందుకొచ్చారు. 85వ వార్డు తెదేపా అధ్యక్షుడు కర్రి దశేంద్ర, తెదేపా నాయకుడు ఇల్లపు ప్రసాదు, ప్రధానోపాధ్యాయిని జె.అమ్మాజీ, పాఠశాల కమిటీ అధ్యక్షుడు జంపా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న కార్పొరేటర్ వరలక్ష్మి, తదితరులు

భెల్ ఉద్యోగుల సమ్మె నోటీసు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : భెల్‌లోని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు శుక్రవారం భెల్ జీఎం గౌరీశంకర్, హెచ్‌ఆర్ హెడ్ లీలాను కలిశారు. దేశ వ్యాప్తంగా వచ్చే నెల 12న అఖిల భారత సమ్మె చేపడుతున్నందున కార్మిక సంఘాల పిలుపు మేరకు భెల్‌లో 12న సమ్మె చేస్తున్నామని తెలియజేస్తూ సమ్మె నోటీసు భెల్ అధికారులకు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సమ్మె చేస్తున్నామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఎస్.సాహు, పీవీఎస్ రాజు, వి.ఆనందరావు, జీటీవీ ప్రకాశ్, దేముడు, నాయకులు పాల్గొన్నారు.

భెల్ జీఎం గౌరీశంకర్‌కు నోటీసు అందజేస్తున్న భెల్ అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

PUBLIC NOTICE

This is to inform the General public that **Sri Gannamani Kalyan Anand** S/o Venkata Subba Rao has approached my client i.e., State Bank of India to avail commercial loan against below mentioned property, under a Regd. Gift deed dt. 10-06-2004 **vide doct. No. 2530/2004** SRO, Sabbavaram, from his Grandfather Sri Gannamani Ananda Rao but Sri Gannamani Kalyan Anand, has lost his original property document under a Regd. Gift deed dt.10-06-2004 **vide No.2530/2004** by Sub-Registrar, Sabbavaram, registered on his name and original link document under a Regd. Sale Deed Dt. 06-04-1984 **vide No.1356/1984** by Sub-Registrar, Sabbavaram, while travelling from his residence Green City Appreal park Duvvada to Kurmannapalem on his bike when he found at Kurmannapalem junction his property document and link document were missing and he searched around the place, but he could not trace it and same was informed to Station House Officer, Visakhapatnam City, bearing application No.MLD012200209747 dt.14-09-2022. If anyone having any right claim, charge, attachment, mortgage, or any other legal right over the property associated with the aforementioned document is hereby requested to submit their claim **within 7 days** from the date of publication of this notice. Failure to do so within the stipulated period shall be deemed as no existing claim, and the concerned party shall proceed accordingly.

Schedule and Boundaries : All that Site measuring1050 Sq. yards, being Plot Nos. 125, 126 & 127 of Anandnagar Layout covered by Survey No. 16/4-5, Patta No. 352, situated in Duvvada village, within the limits of Greater Visakhapatnam Municipal Corporation, Sabbavaram SRO, Visakhapatnam district present Anakapalle District and bounded by :- **SITE Boundaries: East:** 30 feet wide Road, **South:** Plot Nos. 152, 153 and Plot No. 154, **West:** Plot No.128 of Vallabhaneni Ravi Kumar, **North:** 30 feet wide Road

Date: 22-01-2026 **R. MARY MANI,** Advocate, NGGO'S Colony, Akkayyapalem post, Visakhapatnam-16. Cell No.7893940797

సేవలతోనే వ్యక్తులకు గుర్తింపు

శ్రీనగర్(గాజువాక), న్యూస్‌టుడే: జీవితంలో ఉత్తమ సేవలందించే వారికి తప్పక గుర్తింపు ఉంటుందని గాజువాక తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం శ్రీనగర్‌లోని జేపీ కాంప్లెక్సు వద్ద ప్రముఖ సినీనటుడు ప్రసన్నకుమార్ మాతృమూర్తి ఐవోపేల సరోజని వర్ధంతిని పురస్కరించుకుని అంగన్‌వాడీ చిన్నారులు, ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. మై విజన్ ట్రస్ట్ ప్రతినిధులు సాయిజ, ప్రసన్నకుమార్, శ్రీనివాస్, సీరట్ల వాసు, తంగం కుమార్, పాఠశాల హెచ్‌ఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు అందిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్, సినీనటుడు ప్రసన్నకుమార్ తదితరులు

బాలికలు చదువుతోపాటు అన్నింట్లో రాణించాలి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: బాలికలు చదువుతోపాటు అన్నింట్లో రాణించాలని కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం కణితి హైస్కూలులో సృజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా పిల్లల సంరక్షణ అధికారి హరిప్రియ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చక్రయ్యమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు, సృజన సంక్షేమ సంఘం ప్రతినిధులు జ్యోతిశ్రీ, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

కణితి హైస్కూలులో విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అతిథులు

బహిరంగ ప్రకటన

[illegible] సదరు షెడ్యూలు దాకల ఆస్తిని రిజిస్టర్ చేయించు కొనగలందులకు మా క్లయింటు నిర్ణయించు కొనినందున, సదరు ఆస్తిపై ఎవ్వరికైనను ఎటువంటి క్లైములు, జప్తులు, తనకాలు, చార్జీలు వగైరాలు ఏమియున్నను, ఈ క్రింది చిరునామాకు ఒక వారం లోపు వ్రాత పూర్వకముగా తగు ఆధారములతో తెలియ పరచగలరని యావన్మందికి తెలియ పరచడమైనది. ఒక వేళ ఎటువంటి అభ్యంతరములు రాని పక్షములో, మా క్లయింట్ సదరు షెడ్యూలు దాకల ఆస్తిని రిజిస్టర్డు క్రయ దస్తావేజు పొందుదురని, తదుపరి వచ్చు ఆక్షేపణను ఆరోపణలు వగైరాలు మా క్లయింట్‌ను బంధింపజాలవని ఇందుమూలంగా తెలియపరచడమైనది

షెడ్యూల్ ఆస్తి వివరము

విశాఖపట్నం జిల్లా, దువ్వాడ గ్రామము, మరియు సబ్బవరం సబ్ రిజిస్ట్రీలో గల సర్వే నెంబర్ 37/2లో, పంచాయతీ లేఔట్లో ప్లాట్ నెంబర్లు 14 మరియు 17లలో గల 477చ.గ.ల స్థలమునకు హద్దులు: **తూర్పు:** 20 అడుగుల రోడ్, **దక్షిణం:** ప్లాట్ నంబర్ 26, **పడమర:** ప్లాట్ నంబర్ 13 మరియు 18 **ఉత్తరం:** పంచాయతీ రోడ్

బి.కె.సత్యనారాయణ, న్యాయవాది
డో.నెం. GF-13, సుబ్రమణ్య ఎస్టేట్స్ శ్రీకృష్ణదేవరాయనగర్, పాతకర్నవానిపాలెం, గాజువాక, సెల్: 7780294278, 9177065495

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : వసంత పంచమి సందర్భంగా శుక్రవారం పలు పాఠశాలల్లో, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక అక్షరాభ్యాసాలు జరిగాయి. అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు గతంలో సరస్వతీ దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం వారే పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అక్కిరెడ్డిపాలెంలో వసంత పంచమి పూజల్లో పూర్వ విద్యార్థులు

సింధియా, న్యూస్‌టుడే : వసంత పంచమి సందర్భంగా శుక్రవారం పారిశ్రామిక ప్రాంతంలో పలు ఆలయాల ప్రాంగణాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పిల్లలకు పలకలు, బలపాలు, ప్రసాద వితరణ జరిపారు.

సుభాష్ చంద్రబోస్‌కు నివాళి

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి ధర్మసత్రం కూడలిలో మహాత్మాగాంధీ స్వచ్ఛంద సేవాసంఘం అధ్యక్షుడు చిత్తా రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సద్భావనా సేవా సంఘం అధ్యక్షుడు జి.పూర్ణానందశర్మ, బొర్రమాంబ పారాయణ సమితి ప్రతినిధులు చిత్తా జానకీదేవి, పద్మ, తలారి లలిత తదితరులు పాల్గొన్నారు.

సింధియా(జవహర్‌నగర్), న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం సెయింట్ ఆన్స్ కాలేజీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు శుక్రవారం నేతాజీ జీవిత ఘట్టాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. పలు పోటీల్లో విజేతలకు జిల్లా ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కాలేజీ ఎన్ఎస్ఎస్ పీవో వై. అనసూయాదేవి పర్యవేక్షించారు.

సుభాష్ చంద్రబోస్‌కు నివాళులు అర్పిస్తున్న పూర్ణానందశర్మ తదితరులు

క్విజ్‌లో విజేతలకు బహుమతులు అందిస్తున్న జిల్లా నోడల్ అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి

✦ సింధియా, న్యూస్‌టుడే: జీవీఎంసీ 59వ వార్డు హిమాచల్‌నగర్‌లో నిర్వహించిన నేతాజీ జయంతిలో మానవతా సేవా సంస్థ ప్రాంతీయ అధ్యక్షులు కైవులూరి గురుమూర్తి పాల్గొని మాట్లాడారు. సంస్థ సభ్యులు పి.శివకుమార్, కె.వాసు, జి.గంగరాజు, పి.జగన్నాథం, సీహెచ్.కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నక్యాంటీన్‌లో భోజనాలు వడ్డిస్తున్న ఎమ్మెల్యే గణబాబు, కార్పొరేటర్లు రమేశ్, రమణ

రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ తదితరులు

వేడుకల్లో పాల్గొన్న కూటమి నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఘనంగా లోకేశ్ జన్మదిన వేడుకలు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 68వ వార్డులో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. విశాఖ పార్లమెంటు తెదేపా మహిళా అధ్యక్షురాలు ఎస్.అనంతలక్ష్మీ రామ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు పుస్తక సామగ్రిని ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు తాతారావు, అప్పలరాజు, మురళీ, తమ్మిరాజు, అభిమానులు పాల్గొన్నారు.

కరాస, న్యూస్‌టుడే : జీవీఎంసీ 56వ వార్డు పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కూటమి నాయకులు బింగి రాజురెడ్డి, బండారు అప్పలరాజు, మహేష్, అప్పలనర్సమ్మ, లక్ష్మి, నీరజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నారులకు అన్నదానం చేస్తూ..

గోపాలపట్నం, ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: గోపాలపట్నం, బాజీకూడలిలోని అన్నక్యాంటీన్‌లో ఉచితంగా ఏర్పాటు చేసిన భోజనాలను ఎమ్మెల్యే గణబాబు వడ్డించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దాడి వెంకటరమేష్, బొమ్మిడి రమణ, తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: శాతవాహననగర్ కుంచమాంబ ఆలయంలో 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు కర్రి ఈశ్వరరావు, రాజాన నాయుడు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 87వ వార్డులో వార్డు కార్పొరేటర్ బొండా జగన్ కేక్ కోశారు. కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీచేశారు.

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రిలో జీవీఎంసీ 79వ వార్డు అధ్యక్షుడు కరణం జగదీష్ ఆధ్వర్యంలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. స్థానిక కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థులకు పుస్తక సామగ్రిని అందజేస్తున్న తెదేపా నాయకులు

గాజువాక, న్యూస్‌టుడే: తెదేపా వాణిజ్య విభాగం అధ్యక్షుడు సందిరెడ్డి మురళీ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు నిత్యావసరాలు, డిజైర్, స్ఫూర్తి ఆశ్రమ బాలలకు భోజన ఏర్పాట్లు చేశారు. సభ్యులు శివారెడ్డి, ప్రసాద్ చౌదరి, అజీజ్‌బాషా, మాటూరి రాము, మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

★ గాజువాక 76వ వార్డులో కార్పొరేటర్ గంధం శ్రీనివాస్, బీసీరోడ్డులో కార్పొరేటర్ బీఎన్ పాత్రుడు, అజీమాబాద్‌లో వార్డు అధ్యక్షుడు గోమాడ వాసు ఆధ్వర్యంలో పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

కరాస, న్యూస్‌టుడే: మరమ్మతు పనుల్లో భాగంగా పాత ఐటీఐ కూడలి, 104 ఏరియా, మద్రిపాలెం శ్యామ్‌నగర్‌కాలనీ, రామనాయుడుకాలనీ, బాపూజీనగర్, భవానీగార్డెన్స్, సిదార్థనగర్, గణేష్‌నగర్, మహారాణివీధి, శ్రీహర్షనగర్, భాస్కర్‌గార్డెన్స్‌లలో శనివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తుకు అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు బి.కె.నాయుడు తెలిపారు.

గోపాలపట్నం, న్యూస్‌టుడే : విద్యుత్తు మరమ్మతులో భాగంగా శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అధికారులు పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొత్తపాలెం, నాగేంద్రకాలనీ, సంతోశ్‌నగర్, డీఏఆర్‌నగర్‌లో సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి ప్రాంతంలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏపీ ఈపీడీసీఎల్ ఈఈ మురళీకృష్ణ తెలిపారు. దువ్వాడ వీఎస్ఈజెడ్ ఉప కేంద్రంలో మరమ్మతుల కారణంగా అగనంపూడితో పాటు దువ్వాడ, గంగవరం, అజనగిరి, జేఎన్ఎన్‌యూఆర్‌ఎం కాలనీలకు విద్యుత్తు సరఫరాను నిలుపుదల చేస్తామని తెలిపారు.

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : ఆటోనగర్ ఎఫ్-బ్లాక్ సబ్‌స్టేషన్ 33/11కేవీ నిర్వహణ, పెయింటింగ్ నిమిత్తం విద్యుత్తు నిలిపివేస్తున్నట్లు జోన్-2 ఈఈ బీకే నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు. గ్రీన్‌సిటీ, యాదవజగ్గరాజుపేట, వుడానగర్ ఫేజ్-5, 7, ఫకీరుతక్యా, ఎఫ్-బ్లాక్ పారిశ్రామిక ప్రాంతం, సన్‌రైజ్ సిటీ ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదన్నారు.

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: విద్యుత్తు నిర్వహణ పనుల కారణంగా పెదగంట్యాడ సబ్ స్టేషన్ పరిధి ఆటోనగర్ ఏపీఐఐసీ ప్రాంతంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-2 ఇ.ఇ. బీకే నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే శ్రీనగర్ ఫీడర్ పరిధిలోని విశ్వేశ్వరాయనగర్, శ్రీరామ్‌నగర్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధాహ్నం 2 వరకూ విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇ.ఇ. పేర్కొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED GAJUWAKA Branch, Gajuwaka, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **SMT. AKULA GANGA BHAVANI** W/o Akula Narayana Rao by keeping the below mentioned schedule property of **Mr. AKULA NARAYANA RAO** S/o Late A Lakshmana Rao as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

All that site measuring an extent of 39.3 sq. yards or 32.589 Sq. meters being undivided and unspecified share out of total extent of 888 Sq. yards or 742.48 Sq. meters bearing Plot Nos. 745 & 746 together with Flat No.204 measuring 1080 SFT bearing D. No.3-281/8, assessment No.1086326675 (Including common areas and balconies) in First Floor and car parking measuring 60 SFT in still floor of **SAI PARADISE** covered by S. Nos. 28-4,5, 32, 33, 34, 36, 37, 38 & 39 of Aganapupudi village, Gajuwaka Mandalam within the limits of Greater Visakhapatnam Municipal Corporation and Lankelapalem Sub-District is measured and bounded by: **East:** Plot No.744- 85 feet or 25.91 meters; **South:** 30 feet wide road- 94 feet or 28.65 meters; **West:** Plot no.747- 85 feet or 25.91 meters; **North:** Plot Nos. 735 & 736- 94 feet or 28.65 meters

Boundaries of Flat No.204 in First floor: East: Common corridor; **South:** Open duct and Flat no.203; **West:** Open set back space; **North:** Open set back space

Visakhapatnam Dt.23.01.2026 **KODURI SREENIVASA RAO SMT. SIVA KUMARI JALADI** Advocates,
S-2, Bharat Apartments, Seethammadhara, Visakhapatnam-13. **Mobile No.9885166648**
Mail:sreenivaskoduri@gmail.com

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

ఆర్యవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం
నేడు,రేపు ఆర్యవైశ్య అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి
ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, ఆర్యవైశ్య అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (24 జనవరి 2026 శనివారం), రేపు (25 జనవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 9154918858, 8008621414 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా మరియు యాప్ ద్వారా కూడ రిజిస్ట్రేషన్ చేయదలచిన అవివాహితుల బయోడేటా, ఫోటోలు పైన తెలియచేసిన వాట్సాప్ ఫోన్ నంబర్లకు పంపవచ్చు.

27న భారీ ఉద్యోగ మేళా

విజయనగరం మయూరికూడలి, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈనెల 27న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి వహీదా తెలిపారు. విజయనగరంలోని మహారాజా కళాశాల(అటానమస్)లో ఆరోజు ఉదయం 10 గంటల నుంచి ఎంపికలు జరుగుతాయన్నారు. నాలుగు ప్రముఖ సంస్థలు సుమారు 595 ఖాళీలను భర్తీ చేయనున్నాయన్నారు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన 18- 30 ఏళ్ల మధ్య వారు అర్హులన్నారు. www.employment.ap.gov.in లేదా www.ncs.gov.inలో వివరాలు నమోదు చేసుకోవాలని, బయోడేటా, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో నేరుగా హాజరుకావాలన్నారు.

తల్లి ఒడిలో.. చదువుల గుడిలో

జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా అక్షరాభ్యాసాలు

వసంత పంచమి సందర్భంగా విజయనగరంలోని రింగురోడ్డు జ్ఞాన సరస్వతీదేవి ఆలయం శుక్రవారం కళకళలాడింది. సుమారు 4,500 మంది చిన్నారులు తమ తల్లిదండ్రుల ఒడిలో కూర్చుని బలపాలతో పలకలపై అక్షరాలు దిద్దారు. బియ్యంలో ఓం.. నమః..లు రాశారు. అర్చకులు తాతాచార్యులు, రామగోపాల్ మంత్రోచ్చారణల నడుమ జరిగిన ఈ వేడుకలు ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం వరకు సాగాయి. ఈ సందర్భంగా భక్తులు సరస్వతీదేవిని ఆరాధించారు. చిన్నారుల తలలపై పలక, బలపం పెట్టి ప్రదక్షిణ చేయించారు. అమ్మవార్లు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. శారదా సేవా సంఘం అధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శి శ్రీధర్, కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనాలు అందజేశారు. - న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్


అలంకరణలో లక్ష్మీ భువనేశ్వరి సహిత జ్ఞానసరస్వతి

అక్షరాభ్యాసాల్లో పాల్గొన్న చిన్నారులు, తల్లిదండ్రులు

ఘనంగా లోకేశ్ పుట్టిన రోజు వేడుక

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరిగాయి. పలుచోట్ల రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు చేపట్టారు. విజయనగరంలోని అశోక్ బంగ్లాలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు సహా 308 మంది తెదేపా నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. వీరికి ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున ప్రశంసాపత్రాలు అందజేశారు. పార్టీ నాయకులు అందించిన రూ.3 లక్షల విరాళాలతో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు.

వసతిగృహ విద్యార్థులకు పంకాలు, విద్యుత్తు దీపాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అదితి, చిత్రంలో ఐవీపీ.రాజు, కర్రోతు, వరప్రసాద్ తదితరులు

మలిచర్ల జడ్పీ పాఠశాలకు స్వచ్ఛ కిరీటం

అందంగా విద్యాలయ ముఖద్వారం

విజయనగరం మండలం మలిచర్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల స్వచ్ఛ ఏవమ్ హరిత విద్యాలయం- 2025(ఎస్‌హెచ్‌వీఆర్)గా గుర్తింపు పొందింది. ఉమ్మడి జిల్లాలో ఈ ఒక్క పాఠశాలకే అవకాశం దక్కింది. పచ్చదనం, ఆహ్లాదకర వాతావరణం, పరిశుభ్రత, స్వచ్ఛమైన తాగునీరు, మెరుగ్గా మరుగుదొడ్ల నిర్వహణ.. తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని కేటగిరీ-2 విభాగంలో రేటింగ్ ఇచ్చారని, ఈనెల 26న విజయవాడలో జరగనున్న గణతంత్ర దినోత్సవంలో ప్రశంసాపత్రం అందుకోనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత తెలిపారు. - న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

ట్రామా.. డ్రామా!

● పదేళ్లుగా ప్రతిపాదనకే పరిమితం

ఈనాడు, విజయనగరం

రోడ్డు ప్రమాదాల్లో బాధితుల ప్రాణాలు నిలబెట్టడానికి తొలి గంటలో(గోల్డెన్ అవర్) అందించే అత్యవసర వైద్యమే కీలకం. ఈ లక్ష్యంతో ఉమ్మడి జిల్లా పరిధిలో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుకు గతంలో చర్యలు తీసుకున్నారు. అయితే పదేళ్లుగా ప్రతిపాదనలకే పరిమితమవుతోంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం మరో అయిదు నెలల్లో ప్రారంభమైన తర్వాత వీఐపీల తాకిడి సహా.. వాహన రాకపోకలు పెరుగుతాయి. ఈ ఏడాది చివరి నాటికి విశాఖ-రాయపూర్ హరిత రహదారి కూడా ప్రారంభమవుతుంది. దీంతో ప్రయాణికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

పరిశీలనతో సరి..

ప్రజాప్రతినిధులు, అధికారుల హడావుడి తప్ప ఒక్క అడుగూ ముందుకు పడలేదు. భోగాపురంలో ఏర్పాటుకు పదేళ్ల నుంచి స్థల పరిశీలనతో సరిపెట్టేస్తున్నారు. రామభద్రపురంలోనూ సేవలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నా.. కదలిక లేకుండా పోయింది.

విశాఖకే ఎక్కువ..

చాలామంది క్షతగాత్రులను నేరుగా విశాఖ కేజీహెచ్, విజయనగరం మహారాజా ఆసుపత్రులకు తరలిస్తున్నారు. అటు సుమారు 50 కి.మీ.. ఇటు 25 కి.మీ. దూరం కావడంతో దారిలోనే కొందరు ఊపిరి వదిలేస్తున్నారు. గత నాలుగేళ్లలో ఎన్‌హెచ్-16పై జరిగిన 357 రోడ్డు ప్రమాదాల్లో 142 మంది మృతి చెందారు.

ఏర్పాటైతే మేలు.. ట్రామా కేర్ సెంటర్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తోంది. భవన నిర్మాణానికి నిధులు, పరికరాలు సమకూరుస్తోంది. తక్షణ సాయం అందించేందుకు ఎముకల వైద్య నిపుణులు, న్యూరాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్, మత్తు మందు వైద్య నిపుణుడు, ఎంబీబీఎస్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఉంటారు. వీరి నియామకాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సి ఉంటుంది. ఆయా చర్యలు కానరావడం లేదు.

ఆ ఊసేదీ..

భోగాపురం వద్ద అత్యాధునిక వైద్య సదుపాయాలతో కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని భావించారు. దీంతో మన్యం, విశాఖ, విజయనగరం జిల్లాల పరిధిలో జరుగుతున్న ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు సకాలంలో చికిత్స అందుతుంది. లింగాలవలస, సవరవిల్లి, పోలిపల్లి, పేరాపురం తదితర ప్రాంతాల మీదుగా ఎన్‌హెచ్- 16 వెళ్తోంది. ఈ మార్గం సుమారు 32 కి.మీ. పొడవునుంది. ఏటా సుమారు వంద మందికి పైగా మృత్యువాతపడుతున్నారు. విశాఖ- రాయగడ మార్గంలో బొండపల్లి, గజపతినగరం, బొబ్బిలి, సీతానగరం, సాలూరు మండలాల్లో ఒక్కోసారి ఘోర ప్రమాదాలు జరుగుతున్నా సకాలంలో వైద్యం అందడం లేదు. జిల్లా ఆసుపత్రులు లేదా కేజీహెచ్‌కు రిఫర్ చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో జాతీయ రహదారులు ఇలా..

పరిధి	పేరు	దూరం(కి.మీ)
రాజాపులోవ - కందివలసగెడ్డ	ఎన్‌హెచ్-16	32
పెందుర్తి - బొడ్డవర	516బి	42
బొడ్డవర - విజయనగరం	516ఈ	32
కొత్తవలస - పాచిపెంట	గ్రీన్ ఫీల్డ్	75

రూ.13.91 కోట్లతో అభివృద్ధి పనులు

వీఎంఆర్డీఏ కమిషనర్

ఆనందగజపతి ఆడిటోరియం ఆవరణను పరిశీలిస్తున్న వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్, కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, ఎమ్మెల్యే అదితి, ఆర్డీవో కీర్తి తదితరులు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో రూ.13.91 కోట్లతో తొమ్మిది అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్ తెలిపారు. శుక్రవారం నగరంలోని జోనల్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షించారు. సీతం కళాశాల కూడలి నుంచి జేఎన్‌టీయూ కళాశాల వరకు 80 అడుగుల రోడ్డు విస్తరణ పనులు ఏప్రిల్ నాటికి పూర్తవుతాయని చెప్పారు. రూ. 7.12 కోట్లతో ఈ ప్రక్రియ సాగుతోందన్నారు. మరో రూ. 6 కోట్లతో జీఎన్.వలస, రఘుమండ, గరివిడి ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. రూ. 79 లక్షలతో రాజీవ్‌నగర్ కాలనీలోని పీఎస్ఆర్ కాలనీ పార్కు, ఉడాకాలనీ ఫేజ్-2 గాంధీ పార్కును అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆనందగజపతి ఆడిటోరియం, జోనల్ కార్యాలయాన్ని తీర్చిదిద్దుతామని ప్రకటించారు. అంతకుముందు ఆడిటోరియంను పరిశీలించారు. కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ఆర్డీవో కీర్తి, సీఈ వినయ్‌కుమార్, ఎస్ఈ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

బహుమతి అందుకుంటున్న చీపురుపల్లి విద్యార్థినులు

విజ్ఞానం.. అద్వితీయం

చీపురుపల్లి, గ్రామీణం, న్యూస్‌టుడే: చీపురుపల్లి బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు దక్షిణ భారతదేశ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో మెరిశారు. తెలంగాణ ఎస్‌సీఈఆర్‌టీ, విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నలాజికల్ మ్యూజియం సంయుక్తంగా ఈనెల 19 నుంచి 23 వరకు సంగారెడ్డి జిల్లా కొల్లూరు మండలం గౌడియంలో ప్రదర్శన నిర్వహించాయి. ఇందులో చీపురుపల్లి విద్యార్థులు తయారుచేసిన క్రాప్ డాక్టర్ ప్రాజెక్టుకు గ్రూపు విభాగంలో రెండోస్థానం దక్కింది. 'వ్యవసాయ రంగంలో రైతులు పంటల ఎంపిక, తెగుళ్లు, నేలసారం తెలియక ఇబ్బందులు పడుతున్నారు. వీటికి పరిష్కారం చూపేలా ఏఐ సాయంతో రూపొందించాం. సమస్యలు పొందుపరిస్తే వాటికి పరిష్కారం చూపేలా సూచనలు అందిస్తుంది.' అని విద్యార్థినులు సీహెచ్.మనస్విని, కె.లిఖిత స్వరాజ్, బి.ప్రవల్లిక తెలిపారు. జీవశాస్త్రం ఉపాధ్యాయిని కె.అనురాధ గైడ్‌గా వ్యవహరించారు.

618 పరిశ్రమలకు అనుమతులు: కలెక్టర్

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: పరిశ్రమల స్థాపన కోసం వచ్చిన వాటిల్లో 618 దరఖాస్తులకు సింగిల్‌విండో విధానం ద్వారా అనుమతులిచ్చినట్లు కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు పీఎంఈజీపీ(ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం) కింద 228 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాయన్నారు. కలెక్టరేట్ సమావేశమందిరంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో మాట్లాడారు. అనుమతులతో పాటు భూములిచ్చేందుందుకు సిద్ధంగా ఉండాలని ఏపీఐఐసీ, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పరిశ్రమల శాఖ, ఏపీఐఐసీ మేనేజర్లు కరుణాకరన్, జయచంద్ర పాల్గొన్నారు.

నేటినుంచి వాహనాల దారి మళ్లింపు

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విజయనగరం మండలం ద్వారపూడి వద్ద రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జి పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 24, 25వ తేదీల్లో అటుగా వాహనాల రాకపోకలను నిషేధిస్తున్నట్లు ఎస్పీ దామోదర్ తెలిపారు. కలెక్టరేట్ కూడలి, అయ్యన్నపేట కూడలి, రామవరం బైపాస్, గొట్లాం బైపాస్ మీదుగా గజపతినగరం చేరుకోవచ్చని, అటునుంచి వచ్చేవారు అదే మార్గాలను అనుసరించాలని సూచించారు.

(c) eenadu

ప్రయాణికుల కళ్లల్లో బుగ్గికొడుతున్నారు..!

న్యూస్‌టుడే- బొబ్బిలి

శంబర జాతర ఈనెల 25, 26, 27 తేదీల్లో జరగనుంది. ఈ ఉత్సవాలకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి లక్షల్లో భక్తులు తరలివస్తారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల వాసులకు బొబ్బిలి- మక్కువ రహదారి కీలకం. వేలాది వాహనాలు వెళ్తాయి. ఇంతటి కీలకమైన రహదారిపై అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. ఏటా పండగ రెండు రోజుల ముందు మరమ్మతులు చేసి వదిలేస్తున్నారు. రూ.లక్షలు ఖర్చుచేస్తున్నా.. మూన్నాళ్ల ముచ్చటగానే మారుతోంది. శాశ్వత పనులు చేపట్టడం లేదు. ఏటా రూ.10 నుంచి రూ.15 లక్షల వరకు ఖర్చుచేస్తున్నా ప్రయోజనం ఉండడం లేదు.

బొబ్బిలి- మక్కువ రహదారిపై గోతులు కప్పేందుకు వేసిన బుగ్గి

గతేడాది రూ.10 లక్షలు ఖర్చు చేసి, క్రషర్(బుగ్గి) వేశారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బొబ్బిలి నుంచి శంబర వెళ్లేవారంతా సీతానగరం మీదుగా మక్కువ, శంబర చేరుకున్నారు. ఈ ఏడాది కూడా అదే బుగ్గిని గుంతల్లో వేసేందుకు పోగులు సిద్ధం చేశారు. దీనివల్ల ధూళి తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని ప్రయాణికులు చెబుతున్నారు. మెటల్, తారుపూత వేస్తే ప్రయోజనం ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. శాశ్వత మరమ్మతులకు రూ.10 లక్షలతో అంచనాలు పంపామని, నిధులు రాలేదని ర.భ.శాఖ ఏఈ అప్పలరాజు తెలిపారు. శంబర జాతర సందర్భంగా రూ.4 లక్షల నిర్వహణ నిధులతో పనులు చేపడుతున్నామన్నారు.

కుటుంబ ఆదాయం పెంచేలా కార్యాచరణ

కలెక్టర్ ప్రభాకరరెడ్డి

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రతీ కుటుంబం ఆదాయం పెంచుకోవడానికి కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని మన్యం జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి అన్నారు. సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను కలెక్టర్ నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన 91 మంది తమ సమస్యలపై వినతులు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులతో సమీక్షా సమావేశం జరిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారికి ఒక్కో గ్రామం(హేబిటేషన్) దత్తత ఇవ్వాలన్నారు. దత్తత అధికారులు ఆయా గ్రామాలకు వెళ్లి ప్రతి ఇంటికి ఏమి సహాయం చేయొచ్చో అనేది తెలుసుకొని నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. చేయగలిగేవి చేయాలని, లేనివి ఎంపీడీవోకు ప్రతిపాదించాలని, వారు తమకు పంపుతారన్నారు. కలెక్టర్ తరఫున గ్రామానికి మీరే రిప్రజెంటేటివ్‌గా వ్యవహరించాలన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

'ఈనాడు' పత్రిక చదవాలి

జిల్లాలో ఎలాంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామో తెలియాలంటే పత్రికలు చదవాలని, 'ఈనాడు' చదవాలని, నెట్‌లో అయినా లభిస్తుందని తెలిపారు. జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డోలీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అంచనాలు తయారు చేసి పంపాలన్నారు. సబ్ కలెక్టర్, పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఏపీవో జి.చిన్నబాబు, డీడీ ఎం.అన్నాదొర తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు 15 మంది ఎంపిక

గరివిడి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో జీవీకే-ఈఎంఆర్ఐ సంస్థ వారు గరివిడి పశువైద్య కళాశాలలో సంచార పశువైద్య ఉద్యోగాలకు ప్రాంగణ ఎంపికలు శుక్రవారం నిర్వహించారు. జీవీకే సంస్థ ప్రాజెక్టు మేనేజరు డా. భాగిస్ మిశ్రా, పశువైద్య కళాశాల ప్లేస్‌మెంట్ విభాగం అధికారి డా. బి.దీప్తి, కళాశాల అసోసియేట్ డీన్ ఎం.శ్రీను ఆధ్వర్యంలో విద్యార్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రంలో గన్నవరం, గరివిడి పశువైద్య కళాశాలలు, గరివిడి, రామచంద్రాపురం పశు సంవర్ధక పాలిటెక్నిక్ డిప్లమా కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ఎనిమిది మంది గ్రాడ్యుయేట్, ఏడుగురు డిప్లొమా విద్యార్థులున్నారు. మొత్తం 15 మందికి ఎంపిక పత్రాలు అందించారు.

పుష్పగుచ్ఛం అందిస్తున్న మంత్రి కొండపల్లి

సీఎంకు అభినందనలు తెలిపిన మంత్రి శ్రీనివాస్

గజపతినగరం, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధికి విశేషంగా వెళ్లి పెట్టుబడుల సాధనకు పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబును శుక్రవారం ఆయన నివాసంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కలిసి అభినందనలు తెలిపారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	155	280	290

ఆపదలో ఉంటే.. ● అంగన్‌వాడీ కేంద్రాలు ● ఐసీడీఎస్ కార్యాలయాలు ● చైల్డ్‌లైన్- 1098 ● పోలీసులు- 100/112

బాలిక.. విజయ దీపిక

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట, అర్బన్, పార్వతీపురం పట్టణం

'అమ్మో ఆడపిల్లా.. పెంచి పెద్దచేసి.. ఓ అయ్య చేతిలో పెట్టేసరికి నా ఆస్తులు తరిగిపోతాయి..' ఒకప్పుడు సమాజంలో వినిపించే మాటలివి. నేడు ఆ పరిస్థితి మారింది. బాలికలే భవిష్యత్తు పాలకులుగా మారుతున్న తరుణంలో చిట్టి తల్లులపై శ్రద్ధ పెరుగుతోంది.. అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తూ తల్లిదండ్రులిద్దరు దగ్గరుండి మరీ విజయాలు సాధించేలా తీర్చిదిద్దుతున్నారు.. అయినప్పటికీ అవగాహన లోపంతో కొందరు పక్షపాతం చూపుతున్నారు.. సంరక్షణ లోపంతో ఈ పరిస్థితి కనిపిస్తోంది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. నేడు బాలికా దినోత్సవం సందర్భంగా 'న్యూస్‌టుడే' కథనమిది.

★ గతేడాది జరిగిన పదో తరగతి పరీక్షల్లో సాలూరుకు చెందిన పి.తేజశ్వని 592 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మన్యం జిల్లాలో తొలిస్థానంలో నిలిచింది.

★ గిరిజన ప్రాంతానికి చెందిన ప్రతిభ పాణ్ని టీసీఏ పరిధిలోని హైదరాబాద్ క్రికెట్ టీమ్‌కు కెప్టెన్ అయ్యింది.

అవకాశాలివీ..

బాలికల రక్షణ, సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు, కార్యక్రమాలను తీసుకొస్తున్నాయి. కిశోర వికాసం, బేటీ బచావో, బేటీ పఢావో, బాల్య వివాహ ముక్త భారత్, సుకన్య సమృద్ధి యోజన, బాలికా సమృద్ధి యోజన.. ఇందులో భాగమే. విద్య కోసం అంగన్‌వాడీ కేంద్రాలు, బాలికల వసతిగృహాలు, కేజీబీవీలు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్యం, సరైన పోషణ, వైద్యం, విద్య, లింగ వివక్ష లేకుండా జీవించడం తదితర హక్కులు దక్కుతున్నాయి. బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, అవమానం, వేధింపులు, లైంగిక దాడుల నుంచి కాపాడేందుకు వీలుగా సంక్షేమ కమిటీ పనిచేస్తోంది. 18 ఏళ్ల లోపు అనాథలు, నిందితులకు అబ్జర్వేషన్ హోమ్‌లు ఆసరాగా నిలుస్తున్నాయి.

13 కేసులు..

● బాలికలపై దాడులు, లైంగికంగా వేధింపులకు గురిచేసే పోక్సో చట్టం ప్రకారం.. గత ఆరు నెలల్లో 13 మంది నిందితులకు భారీ శిక్షలు విధించారు.

● బాల్య వివాహాలు చేసేవారిపై కేసులు పెడుతున్నారు. రెండేళ్ల వరకు కారాగార శిక్ష, రూ.లక్ష వరకు జరిమానా విధిస్తున్నారు.

● కార్మికులుగా మార్చి, శ్రమను దోపిడీ చేసే యజమానులు ఉంటే లెక్కెట్టాల్సిందే.

● అనాథలు, ఆర్థికంగా వెనుకబడిన వారికి బాలసదన్‌లో ఉచితంగా వసతి, భోజనం, విద్య అందిస్తున్నారు.

గతేడాది ఇలా..

బాల్య వివాహాల రద్దు: 28
బాల కార్మికుల గుర్తింపు: 28
తప్పిపోయిన పిల్లలకు రక్షణ: 3
పారిపోయినవారిని కాపాడడం: 68
లైంగిక వేధింపులకు గురైనవారికి అండ: 2
దత్తత: 410

బాలికల సంరక్షణ కమిటీ ఆధ్వర్యంలో..

సంరక్షణ : 412 మంది
తల్లిదండ్రులు/సంరక్షకుల వద్దకు చేరినవారు: 301
శిశుగృహాలకు తరలింపు: 111

ఆత్మరక్షణపై అవగాహన అవసరం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ఆపద సమయంలో విద్యార్థినులు ధైర్యంగా ఉండాలని ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. తమను తాము రక్షించుకునేందుకు ఆత్మరక్షణ విద్యపై అవగాహన పెంచుకోవాలని కోరారు. బాలికా దినోత్సవం నేపథ్యంలో శుక్రవారం విజయనగరం పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచే గుడ్, బ్యాడ్ టచ్‌ల గురించి తెలుసుకోవాలన్నారు. అనంతరం ప్రాజెక్టులను తిలకించారు. ఏఆర్ డీఎస్పీ ఇ.కోటిరెడ్డి, రిజర్వు ఇన్‌స్పెక్టర్ ఎన్.గోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాలికలు తయారు చేసిన ప్రాజెక్టును తిలకిస్తున్న ఎస్పీ దామోదర్

క్రమశిక్షణతో శ్రమిస్తేనే విజయం

భోగాపురం, న్యూస్‌టుడే: లక్ష్యాన్ని ఎంచుకొని దానికి అనుగుణంగా నిరంతరం క్రమశిక్షణతో శ్రమిస్తే విజయం సొంతమవుతుందని రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. భోగాపురంలోని పీఎంశ్రీ ఆదర్శ పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంటర్ ప్రాక్టికల్ పరికరాలను పరిశీలించి సూచనలు, సలహాలు అందించారు. ఆర్‌బీఐ ప్రధాన విధులు, దేశ ఆర్థిక వ్యవస్థలో పాత్ర వివరించారు. డీఈవో యు.మాణిక్యంనాయుడు, గజపతినగరం, బొండపల్లి, భోగాపురం ఎంఈవోలు సాయిచక్రధర్, అల్లు వెంకటరమణ, బి.చంద్రమౌళి, ప్రధానోపాధ్యాయురాలు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినితో మాట్లాడుతున్న దువ్వూరి సుబ్బారావు

ఎస్.కోట పోలీసు సబ్ డివిజన్‌కు ప్రతిపాదన

ఈనాడు, విజయనగరం

విమానాశ్రయానికి రెండు స్టేషన్ల పరిశీలన

జిల్లాలో ఎస్.కోట పోలీసు సబ్ డివిజన్ సహా పలు పోలీసు స్టేషన్ల ఏర్పాటుకు ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు తెలిసింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అయిదు నెలల్లో ప్రారంభించనున్న నేపథ్యంలో అక్కడ అవసరాలకు ఇమ్మిగ్రేషన్ పోలీసు స్టేషన్ సహా ట్రాఫిక్ పోలీసు స్టేషన్ మంజూరుకు ప్రభుత్వం సుముఖంగా ఉంది. అతి త్వరలో అధికారిక ఉత్తర్వులు విడుదలయ్యే అవకాశం ఉంది.

● ప్రస్తుతం విజయనగరం, బొబ్బిలి, చీపురుపల్లి పోలీసు సబ్ డివిజన్లు ఉన్నాయి. విజయనగరం సబ్ డివిజన్ పరిధిలోని బొండపల్లి, గంట్యాడ పోలీసు స్టేషన్లను ఒక సర్కిల్‌గా, ప్రస్తుత కొత్తవలస, ఎల్.కోట, ఎస్.కోట సర్కిళ్లను కలిపి ఎస్.కోట పోలీసు సబ్ డివిజన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రతిపాదించారు.

● నగర పరిధిలోని కేఎల్ పురం వద్ద మూడో పట్టణ పోలీసు స్టేషన్ ఏర్పాటు ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది. విజయనగరం గ్రామీణ ప్రాంతాన్ని కలిపి గ్రామీణ పోలీసు స్టేషన్ స్థాయి పెంపునకు ఆమోదించాలని జిల్లా అధికారులు ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా ఉన్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు అనువైన స్థలాన్ని పరిశీలించి ఎంపిక చేశారు. స్థాయి పెంచి మూడో పట్టణ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేస్తే ఎస్‌హెచ్‌వోగా సీఐని నియమిస్తారు. దీంతో నగరంలో పోలీసు స్టేషన్ల సంఖ్య మూడుకు పెరుగుతుంది.

● ఈ విషయమై ఎస్పీ ఏఆర్ దామోదర్ వద్ద 'ఈనాడు' ప్రస్తావించగా జిల్లాలో నూతన పోలీసు స్టేషన్ల అవసరాలను వివరిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. పరిశీలన అనంతరం కొన్నింటిని ఆమోదించి మంజూరు చేసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

నిరసనకారుల సమస్య తెలుసుకుంటున్న ఎమ్మెల్యే లలితకుమారి

భూ సమస్యపై తెదేపా నాయకుల నిరసన

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: రెవెన్యూ అధికారుల పనితీరుపై తెదేపా నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. రంగరాయపురంలో సర్వే నంబరు 422/6లో 70 సెంట్లు, 422/5లో 67 సెంట్లు భూమిని తెదేపా మండలాధ్యక్షుడు కరెడ్ల ఈశ్వరరావు ఏళ్ల క్రితం కొనుగోలు చేశారు. 2025 డిసెంబర్ 11 వరకు రెవెన్యూ దస్త్రాల్లో నమోదై, ఆయన పేరిట 1బీ కూడా వచ్చింది. 15వ తేదీ నుంచి అది సమస్యతో కూడుకున్న భూమిగా మారిందని, దీనిపై రెవెన్యూ అధికారులను సంప్రదించినా స్పందించ లేదని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేబీఏ రామ్‌ప్రసాద్, మాజీ ఎంపీపీ కొల్లి వెంకట రమణమూర్తి, కొత్తవలస ఏఎంసీ కమిటీ ఛైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, నాయకులు, కార్యకర్తలతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి చేరుకుని వారితో చర్చించారు. ఫోన్‌లో కలెక్టర్‌తో మాట్లాడగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ విషయమై తహసీల్దారు రమేష్‌ను వివరణ కోరగా.. ఆ భూమి తనదని మిడతాడ జయంతి అనే మహిళ ఆర్వోఆర్ కోర్టుకు వెళ్లిందని, కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు సమస్యాత్మక భూమిగా నమోదు చేశారన్నారు. ఇది గత ఎంఆర్వో కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిందన్నారు. కలెక్టర్ హామీతో వివాదం సద్దుమణిగిందన్నారు.

In the Hon'ble Court of Senior Civil Judge at Vizianagaram

EP 28/2025 O.S 8/2023

Between:
G. Seshagiri Rao ... Decree Holder
And:
Boddu Ramu ... Judgment Debtor.

వేలం ప్రకటన

పై నెంబరు అమలులో Decree Holder అమలు సొమ్ము తదుపరి వడ్డీ మరియు ఖర్చుల Judgment Debtor నుండి వసలు చేయు నిమిత్తము ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ దఖలా స్థిరాస్తిని తేదీ. 9-02-2026 న ఉదయం 10.30 గం॥ల నుండి సాయంత్రం 5.00 గం॥ల లోపు పై కోర్టులో బహిరంగముగా వేలం వేయబడును. సదరు వేలంలో పాడుకొనువారు పై కోర్టులో ఉదయం 10.30 గం॥లకు హాజరు అయి పాడుకొనవలెను.

Petetion Schedule Property

District: Vizianagaram, Sub Registrar: Vizianagaram, Mandal: Bondapalli, Village: Kothapalem.

Item No.1: Khata No. 467, Survey No. 30/2, measuring extent of Ac. 2.77 cents of dry land bounded by :
East: Ralla Gedda, West : Reserve Forest,
North: Cart Way, South: Ch. Apparao & Ch. Rama Swamy's Dry Land.

Item No.2: Khata No. 471, Survey No. 30/1/B measuring extent of Ac. 2.77 cents of dry land bounded by:
East : Ralla Gedda, West: Reserve Forest,
North: Cartway, South: Ch. Apparao & Ch. Rama Swamy's dry land.

Item No.3: Survey No. 30/1/A measuring extent of Ac. 1.71 cents of dry land and common bounded by:
East: Ralla Gedda, West: Reserve Forest,
North: Cart Way, South : Ch. Apparao & Ch. Rama Swamy's Dry land.

Amin Value : Rs. 40,16,500-00
Market Value : Rs. 72,50,000-00
(By order of the Court)

CHINTAPALLI APPARAO, Advocate for Decree Holder, Vizianagaram, 9348222390

అమ్మ జాతరకు అన్నీ సిద్ధం

మక్కువ, న్యూస్‌టుడే: గిరిజన ప్రజల ఆరాధ్య దైవం శంబర పోలమాంబ జాతర మరో రెండు రోజుల్లో ప్రారంభం కానుంది. ఉత్సవానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. శుక్రవారం సాయంత్రం సబ్ కలెక్టర్ వైశాలి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ జాతర జరుగుతున్నందున సిబ్బంది నియామకాలు, పార్కింగ్ స్థలాలు, ఇతర అంశాలపై చర్చించారు.

వనంగుడిలో పోలమాంబ అమ్మవారు

శంబర ఉత్సవ ఏర్పాట్లపై జేసీ సమీక్ష

900 మంది పోలీసులతో బందోబస్తు

సుమారు 900 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సాలూరు రూరల్ సీఐ రామకృష్ణ తెలిపారు. ట్రాఫిక్, క్రైం, శాంతిభద్రతలు, నక్సల్ విభాగాల వారితోపాటు రెండు డాగ్ స్క్వాడ్‌లు, 60 సీసీ కెమెరాలు, ఆరు డ్రోన్లు, డీఎఫ్ఎండీలు 6 ఏర్పాటు చేశారు. సేవాదళ్‌లో 20 మంది ఉంటారన్నారు.

అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్

సిరిమాను చెట్టు గుర్తింపు

జాతరలో ప్రధాన ఘట్టమైన సిరిమానోత్సవానికి సాలూరు మండలం పండాయివలస పంట పొలాల్లో సిరిమాను, వెలగవలస సమీపంలో గుజ్జుమాను గుర్తించారు. శనివారం వృక్షాలకు పూజలు చేసి పూజారి కుటుంబీకులు నరుకుతారు. ఆదివారం గ్రామస్థులు ఊరేగింపుగా తీసుకొస్తారు. సోమవారానికి సిరిమాను సిద్ధం చేస్తారు.

పార్కింగ్ ప్రాంతాల ఏర్పాటు

మావుడిపల్లి మీదుగా వచ్చే వాహనాలకు వనంగుడి సమీపంలో మూడు, చెముడు మార్గంలో వచ్చే వాటికి గోముఖి నది ఒడ్డున, మక్కువ నుంచి కవరిపల్లి మీదుగా వచ్చే వాహనాలకు జడ్పీ పాఠశాల సమీపంలో, సీబిల్లి పెద్దవలస మార్గంలో ఒకటి, మావుడి మార్గంలో ఒక పార్కిగ్ స్థలం ఏర్పాటు చేశామన్నారు.

● కాలువల్లో పూడికతీత, రోడ్లకిరువైపులా చెత్త మొక్కల తొలగింపు, కుళాయిల మరమ్మతులు ముమ్మరంగా చేపడుతున్నారు. వనంగుడి వద్ద చలువ పందిరి ఆకట్టుకుంటోంది.

● జాతరకు సంబంధించి 222 ఆర్టీసీ బస్సులు నడపనున్నట్లు డీపీటీవో పి.వెంకటేశ్వరరావు తెలిపారు.

గళమెత్తిన గ్రామ సర్వేయర్లు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ గ్రామ సర్వేయర్ల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సర్వేయర్లు చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. విజయనగరం కలెక్టరేట్ ప్రాంగణంలో సర్వే భూముల శాఖ కార్యాలయం ప్రవేశ ద్వారం వద్ద బైఠాయించారు. రీసర్వే ఒత్తిళ్లు, పదోన్నతులపై గళమెత్తారు. జాబ్ చార్ట్‌కు విరుద్ధంగా తమపై విధులు రుద్దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూపరంగా పని ఒత్తిడి పెరిగిందన్నారు. ఇతర శాఖల విధులు మినహాయించాలని, మెమోల వేధింపులు ఆపాలని, రీసర్వే జరుగుతున్న గ్రామానికి తప్పనిసరిగా స్టేషనరీ ఖర్చులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వే అధికారులకు వినతిపత్రం అందజేశారు.

కలెక్టరేట్ ప్రాంగణంలో బైఠాయించిన సిబ్బంది

వెళ్దామా అరసవల్లి ఆధ్యాత్మిక సంబరానికి..

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

అరసవల్లి ఆధ్యాత్మిక శోభతో మెరిసిపోతోంది. సూర్యనారాయణస్వామి ఆలయం రథసప్తమి వేడుకలకు ముస్తాబైంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ● 24న రాత్రి 12 గంటలకు(తెల్లవారితే ఆదివారం) ప్రత్యేక పూజల అనంతరం రాష్ట్ర మంత్రి కె.అచ్చెన్నాయుడు స్వామికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఆ తర్వాత క్షీరాభిషేకాలు ప్రారంభించి.. 25న రాత్రి వరకు భక్తులకు దర్శనం కల్పిస్తారు. అందరికీ స్వామి రూపం స్పష్టంగా కనిపించేలా ర్యాంపులు ఏర్పాటు చేశారు.

క్యూలైన్లు ఇలా... **వీవీఐపీ:** ఆలయ ముఖ ద్వారం(ఆర్చీ) నుంచి ఆలయం వరకు వెళ్తుంది. అక్కడి నుంచి ఉత్తరాన బొంపాడ వీధి మీదుగా వైకుంఠ ద్వారం గుండా అంతరాలయం ముందు వరుసలో కలుస్తుంది.

దాతలు, క్షీరాభిషేకం(రూ.500): ఈ టిక్కెట్లపై 24న రాత్రి ఒంటి గంట నుంచి ఉదయం 6 గంటల వరకు అనుమతిస్తారు. రెండు క్యూలైన్లు కళింగ రోడ్డులో డీసీఎంఎస్ కార్యాలయం వద్ద ప్రారంభమై.. ఆర్చీ మీదుగా దాతల వరుస బొంపాడవీధిలోని ముందు వైపు ద్వారం గుండా, క్షీరాభిషేకం లైన్ రాజగోపురం మీదుగా లోపలికి చేరుకుంటుంది.

విశిష్ట సేవ(రూ.300): 25న ఉదయం 6 గంటల నుంచి రాత్రి ఆలయం మూసే వరకు క్షీరాభిషేకం టిక్కెట్ల క్యూలైను ద్వారా, వీఐపీ టిక్కెట్లు ఉన్న వారిని దాతల లైన్‌లో పంపుతారు.

రూ.100, ఉచితం: అరసవల్లి నగరపాలకోన్నత ఉన్నత పాఠశాల, కళింగ రహదారిని అమ్మవారి ఆలయం వద్ద నుంచి రెండేసి క్యూలైన్లు ప్రారంభమవుతాయి. రూ.100 లైన్ ఇంద్రపుష్కరిణి పక్కనుంచి రాజగోపురం మీదుగా ఆలయంలోకి వెళ్తుంది. ఉచిత క్యూలైన్‌లో ఉన్నవారిని అన్నదానం భవనం పక్క నుంచి అనుమతిస్తారు.

టిక్కెట్లు కావాలంటే..

ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా కొన్ని టికెట్లు జారీ చేశారు. 24న మధ్యాహ్నం 12 గంటల నుంచి క్యూలైన్ల వద్ద కూడా విక్రయిస్తారు. 25న ఉదయం 5 గంటల వరకు క్షీరాభిషేకం, అనంతరం రూ.300, రూ.100 టికెట్లను ఆరోజు రాత్రి వరకు అమ్ముతారు.

పార్కింగ్ స్థలాలు

ఆలయం ప్రాంగణం, 80 అడుగుల రహదారి, అరసవల్లి మిల్లు కూడలి, పెద్దతోట, అసిరితల్లి అమ్మవారి కోవెల.

EENADU e Classifieds

BUSINESS SERVICES

Business owners do you need staff Mr. Vijay is for local candidates direct employer - candidate connect www.mrvijay.in ✆ 8309661801.

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్‌ల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

FLAT FOR SALE

Flat for Sale. 930 Sft. Urgent Sale. VUDA Colony, Nr. Rythubazar Ayyannapeta. Full Furniture, Cupboards. ✆ 9346348999.

LAND FOR SALE

18 ఎకరాలు (మామిడితోట & జీడితోట) అమ్మకానికి కలదు దత్తి విలేజికి 1km దూరంలో ఉంది దత్తిరాజేరు మండలం విజయనగరం జిల్లా ✆8096477999.

PLOT FOR SALE

1355 SqYds Plot NH-5 2KM from 'Y' Jn., to Bheemili, &2KM from Anandapuram Beside Urban Wood Layout. @10K. Per SqYd. 9866281672

విజయనగరం రామనారాయణ టెంపుల్ దగ్గరలో VMRDA & RERA అప్రూవల్ గేటెడ్ కమ్యూనిటీ లే అవుట్‌లో రెడీ టు కన్‌స్ట్రక్షన్, 167, 200 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్స్ 15 బిట్స్ కలవు. 15 రోజులలో రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. ✆ 7330811149.

Newly Launched Commercial Venture at Bhogapuram all Facings & 366 Sq.Yds. Tagarapuvalasa "Y" Jn. towards Airport Road. Suitable for all types of Business. 9992273747.

JOBS

Wanted computer operator Qual: any Degree with 3 yrs Experience contact: 8008083353, 7731900353, 7799772299.

హైదరాబాద్/ గుంటూరులోని సీసీటీవీ/ నెట్‌వర్కింగ్ కంపెనీకి ఫ్రెషర్స్ కావలెను, శాలరీ 15000/ వరకు. ✆ 9731722666, 9731567105.

విజయనగరంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నూతన బ్రాంచిలో పనిచేయుటకు అనుభవం ఉన్న మార్కెటింగ్ లీడర్లు యువతీ, యువకులు, టెలికాలర్లు & అకౌంటెంట్, కారు డ్రైవర్, వంట మనిషి కావలెను. ✆8688796746

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. శ్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

వైజాగ్, మధురవాడలోని లేడీస్ హాస్టల్ నందు వంటపని చేయుటకు భార్యాభర్తలు మరియు వర్కర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 94934 90100.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

'ప్రాజెక్టుపై మాట్లాడే అర్హత లేదు'

చీపురుపల్లి, న్యూస్‌టుడే: సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి ప్రాజెక్టుపై చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకటరావుకు మాట్లాడే అర్హత లేదని జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం చీపురుపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కాలువ పనులకు రూ.450 కోట్లు వెచ్చించారన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం రూ.1250.79 కోట్లకు చేరిందన్నారు. 2016లో కాలువ నీటిని విడిచి పెట్టి, తామే పూర్తి చేశామంటూ మాట్లాడుతున్నారన్నారు. విజయనగరం మండలంలో ఉపాధిహామీ పథకంలో అవినీతి జరిగిందని ఎమ్మెల్సీ బొత్స వ్యాఖ్యానిస్తే విచారణ చేయాల్సింది పోయి తిరిగి విమర్శలు చేయడం తగదన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

'పరీక్షాపే చర్చ'పై క్విజ్ పోటీలు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం పరీక్షాపే చర్చ-2026కు అనుసంధానంగా పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో శుక్రవారం జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ మాడ్యూల్‌పై నిర్వహించిన పోటీలకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి వందమంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన మొదటి ముగ్గురికి విద్యాలయం ప్రధానాచార్యుడు దిలీప్‌మోదీ బహుమతులు, ధ్రువపత్రాలు ప్రదానం చేశారు.

ధ్రువపత్రం ప్రదానం చేస్తున్న దిలీప్ మోదీ

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: టీ చేసేందుకు గ్యాస్‌స్టవ్ వెలిగిస్తూ ప్రమాదవశాత్తు చీరకు మంటలు అంటుకుని వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఘటనపై గంట్యాడ ఎస్సై సాయికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెంటశ్రీరాంపురం గ్రామానికి చెందిన వృద్ధురాలు ఇమంది సత్యవతి(73) గురువారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో టీ చేసేందుకు గ్యాస్‌స్టవ్ వెలిగించగా ఒక్కసారిగా మంటలు చెలరేగి ఆమె చీరకు నిప్పంటుకుంది. మంటల్లో కాలి అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

కానిస్టేబుళ్లూ.. కష్టాన్ని ఇష్టంగా మార్చుకోండి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: సమాజంలో మంచి వ్యక్తులుగా నిలవాలని ప్రముఖ మోటివేషనల్ వక్త గంప నాగేశ్వరరావు శిక్షణ పొందుతున్న మహిళా కానిస్టేబుళ్లకు సూచించారు. పీటీసీలో శిక్షణ పొందుతున్న వారికి ప్రేరణ కలిగించే అంశాలపై శుక్రవారం నగరంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో అవగాహన కల్పించారు. శిక్షణ ఎంత కష్టం అనిపించినా... భవిష్యత్తులో విజయం సాధించాలంటే ఇష్టంగా చేయాలన్నారు. ఉద్యోగ సాధనలో తల్లిదండ్రుల ప్రేరణ ఉంటుందని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపల్ డి.రామచంద్రరాజు, అదనపు ఎస్పీ సౌమ్యలత, వైస్‌ప్రిన్సిపల్ పీవీ అప్పారావు, డీఎస్పీలు పి.శ్రీకాంత్, ఎం.మహేష్, టి.రమేష్, 876 మంది మహిళా శిక్షణ కానిస్టేబుళ్లు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గంప నాగేశ్వరరావు

పాల్గొన్న శిక్షణ కానిస్టేబుళ్లు, పోలీస్ అధికారులు

(c) eenadu

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలి

మాట్లాడుతున్న మంత్రి సంధ్యారాణి

మెంటాడ, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. శుక్రవారం మెంటాడ మండలం కుంటుమర్రువలసలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్టీకి కార్యకర్తలే పునాది, వారి రక్షణ బాధ్యత పార్టీదేనన్నారు. మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా 50 మంది యువకులు రక్తదానం చేశారు. మండలాధ్యక్షుడు సీహెచ్ వెంకటరావు, మండల కార్యదర్శి ఎస్.గురునాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాలువలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

మాట్లాడుతున్న డీఎస్పీ భవ్యారెడ్డి, చిత్రంలో కమిషనర్ రామలక్ష్మి

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని కాలువలను ఆక్రమించి వ్యాపారాలు చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని డీఎస్పీ భవ్యారెడ్డి, పుర కమిషనర్ రామలక్ష్మి హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. రహదారికి ఇరువైపులా వాహనాల పార్కింగ్‌తో ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయన్నారు. ఇష్టారాజ్యంగా రహదారులపై తిరుగుతున్న పశువులను నియంత్రించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఎస్సైలు జ్ఞానప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

పరికరాల కొనుగోలుకు సమ్మతి

రాజాం, న్యూస్‌టుడే: రాజాం ప్రభుత్వాసుపత్రిలో శస్త్రచికిత్సలకు అవసరమైన పరికరాలు కొనుగోలు చేయాలని నిర్ణయించారు. వాటికి రూ.15 నుంచి రూ.20 లక్షల వరకు ఖర్చవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఈసీజీ పరికరాలు 4, అత్యవసర వైద్య పరికరాల ట్రాలీలు 3, డయాథర్మీ యంత్రం, ఆపరేషన్ థియేటర్ లైట్లు, పరీక్షలకు అవసరమైన స్టాండ్ లైట్, ప్రసూతి, నేత్ర పరీక్ష పరికరాల టేబుళ్లు, నేత్ర పరీక్ష పరికరం, తిరిగే స్టూళ్లు 4, డబుల్ సర్జన్ పాట్ డెలివరీ యూనిట్లు 3, వార్మర్‌తో కూడిన సింగిల్ సర్జన్ ఫొటోథెరపీ పరికరాలు 3, చెవి పరీక్ష పరికరం, సీసీ కెమెరాలు 6, కంప్యూటర్లు 11, ప్రింటర్లు 2, తిరిగే కుర్చీలు 15, టేబుళ్లు 5, స్టూళ్లు 50తో పాటు ఆక్సిజన్ పైపులైన్ల ఏర్పాటు చేసేందుకు అనుమతి కోరారు. శుక్రవారం ప్రాంతీయాసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ కొనుగోలుకు సమ్మతించారు. సూపరింటెండెంట్ కరణం హరిబాబు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

రాజాం, న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ ఉద్దేశమని ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ అన్నారు. శుక్రవారం రాజాంలోని పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి 40 వినతులు స్వీకరించారు. వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రహదారులు, కాలువల నిర్మాణానికి పెద్దఎత్తున నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. కార్యకర్తల ఆధినేత కార్యక్రమంలో నాయకులు సమస్యలను వివరించారు. నేతలు గురవాన నారాయణరావు, కొల్ల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాలికా.. విజయ పతాక

న్యూస్‌టుడే- సంతకవిటి, రేగిడి

బాలికలు ఆటల్లో రాణిస్తున్నారు. గ్రామీణ ప్రాంతమైనా.. పాఠశాలల్లో క్రీడా సదుపాయాలు లేకపోయినా.. కృషి, పట్టుదలతో రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడల్లో సత్తాచాటుతున్నారు. ఆటపై ఆసక్తితో పతకాలు పంట పండిస్తున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ముందుకుసాగుతున్నారు. పాఠశాలలకు, ప్రాంతానికి పేరు తీసుకొస్తున్నారు. **నేడు బాలికా దినోత్సవం** సందర్భంగా ప్రత్యేక కథనం.

పద్మశ్రీ.. బంతితో విన్యాసం

ఎన్.పద్మశ్రీ సంతకవిటి ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. చదువుతో పాటు, వాలీబాల్ క్రీడలో రాణిస్తోంది. గతేడాది డిసెంబర్ 11, 12 తేదీల్లో నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో జట్టు మూడోస్థానంలో నిలవడంలో ప్రధాన పాత్ర పోషించింది. హెచ్‌ఎం సాయిశ్వరి, పీడీ భుజంగరావు, ఉపాధ్యాయుల అభినందనలు అందుకుంది. క్రీడల్లో మరింతగా రాణించడమే లక్ష్యమని చిన్నారి చెబుతోంది.

సాయిమోక్షిత.. ఈతలో సత్తా

సంతకవిటి మండలం మండకురిటి ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న జి.సాయిమోక్షిత జిల్లా, రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో సత్తాచాటుతోంది. గతేడాది డిసెంబరు 11 నుంచి 14 వరకు గుంటూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో మూడోస్థానం కైవసం చేసుకుంది. హెచ్‌ఎం ఎం.రమణ, పీడీ యు.సుదర్శనరావు ప్రోత్సాహంతో తర్ఫీదు పొందుతున్నాని బాలిక చెబుతోంది. జాతీయస్థాయి పోటీల్లో రాణించాలని సాధన చేస్తున్నానంటోంది.

వాగ్దేవి రాణిస్తోంది..

రేగిడి మండలం లింగాలవలస ఉన్నత పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతున్న కె.వాగ్దేవి రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో పతకాలు సాధిస్తోంది. గతేడాది నవంబరు 11 నుంచి 14 వరకు విశాఖలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో రెండో స్థానంలో నిలిచింది. ఇప్పటికే జిల్లా స్థాయిలో పలు పతకాలు సొంతం చేసుకుంది. క్రీడా కోటాలో ఉద్యోగం సాధించేందుకు కృషి చేస్తున్నట్లు చెబుతోంది.

గీతిక.. యోగాలో మెరిక

సంతకవిటి మండలం మండకురిటి ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోన్న యు.గీతిక రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో సత్తాచాటుతోంది. గతేడాది నవంబర్‌లో విశాఖలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో మూడో స్థానంలో నిలిచింది. వ్యాయామ ఉపాధ్యాయుడు సుదర్శనరావు శిక్షణలో రాటుదేలుతున్నానని, జాతీయస్థాయికి వెళ్లడమే లక్ష్యమని చిన్నారి చెబుతోంది.

పెంటాథ్లాన్‌లో దేవి..

కె.దేవి రేగిడి మండలం లింగాలవలస ఉన్నత పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతోంది. పెంటాథ్లాన్ పోటీల్లో సత్తాచాటుతోంది. గతేడాది డిసెంబరు నెలలో శ్రీకాకుళంలో నిర్వహించిన మోడరన్ పెంటాథ్లాన్ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో అండర్- 14 విభాగంలో పతకాలు సాధించింది. 2 కి.మీల పరుగు, 200 మీటర్ల స్విమ్మింగ్ పోటీల్లో మూడోస్థానంలో నిలిచింది. పీడీ కె.సన్నాబాబు శిక్షణలో రాటుదేలుతున్నట్లు పేర్కొంది.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74306
గరివిడి - 80085 74348

? రాజాం పట్టణంలోని శ్రీకాకుళం రోడ్డులోని వాసవీనగర్‌లో రహదారులు, కాలువలు లేవు. ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు**
● క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం. చర్యలు తీసుకుంటాం. - **రామచంద్రరావు, కమిషనర్** - న్యూస్‌టుడే, రాజాం పట్టణం

? కొర్లాం శివారువీధిలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్గంధం వస్తోంది. - **స్థానికులు**
● పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తాం. - **విజయకుమార్, డిప్యూటీ ఎంపీడీవో** - గంట్యాడ గ్రామీణం

మురుగు తొలగింపు

మెంటాడ, న్యూస్‌టుడే: మెంటాడ మండలంలోని జక్కువ గ్రామంలో వీధి కాలువల్లో మురుగు, వ్యర్థాలు పేరుకుపోయాయి. ప్రజల ఇబ్బందులపై ఇటీవల 'ఈనాడు'లో వార్త ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. మురుగు తొలగింపజేశారు.

70 కుటుంబాలు తెదేపాలో చేరిక

రేగిడి, న్యూస్‌టుడే: రేగిడి మండలం పెదశిర్లాంలో 70 కుటుంబాలు వైకాపా వీడి తెదేపాలో చేరాయి. శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ వారికి కండువాలు వేసి, ఆహ్వానించారు. మాజీ సర్పంచి పి.రామచంద్రినాయుడు ఆధ్వర్యంలో విశ్రాంత వీఆర్వో పాలవలస లక్ష్మునాయుడు, సంచాన సూరపునాయుడు తదితరులు చేరినట్లు చెప్పారు. అంతకుముందు గ్రామంలో రూ.36 లక్షలతో నిర్మించనున్న వెల్‌నెస్ కేంద్రానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు.

లక్ష్యాలు అందుకోవాలి

మాట్లాడుతున్న డీసీహెచ్‌ఎస్ పద్మశ్రీ

చీపురుపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ నిర్దేశించిన జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల లక్ష్యాలు అందుకునేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని డీసీహెచ్‌ఎస్ పద్మశ్రీ అన్నారు. శుక్రవారం చీపురుపల్లి ప్రాంతీయాసుపత్రిలో జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల ప్రబంధకులు శ్రీనివాస్, తులసీతో కలిసి సమావేశమయ్యారు. ఆసుపత్రిలోని 9 విభాగాలను రానున్న మూడు నెలల్లో ఏ విధంగా తీర్చిదిద్దాలో వివరించారు. సూపరింటెండెంట్ సుధీర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతర తేదీలు ఖరారు

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చీపురుపల్లి మండలం మెట్టపల్లి గొల్లపేరంటాల అమ్మవారి 51వ జాతర తేదీలను నిర్వాహకులు శుక్రవారం ప్రకటించారు. ఫిబ్రవరి 26 నుంచి మార్చి 1 వరకు జరగనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంపడాపు రామ్మూర్తినాయుడు, సర్పంచి పద్మావతి, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఏడాది ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులకు ఇబ్బంది కలగకుండా చూస్తామన్నారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక నేడు

రాజాం గ్రామీణం: మండలంలోని 21 పంచాయతీల్లో 2024- 25 ఏడాదిలో జరిగిన ఉపాధిహామీ పనులకు సంబంధించి, 18వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆనందరావు శుక్రవారం తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయం వద్ద కార్యక్రమం ఉంటుందని, ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

బొబ్బిలి: పదోతరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నామని డిప్యూటీ డీఈవో మోహనరావు అన్నారు. శుక్రవారం బొబ్బిలిలో విలేకరులతో మాట్లాడారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై దృష్టిపెట్టాలని ప్రధానోపాధ్యాయులకు సూచించామన్నారు. డివిజన్‌లో 2,400 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

విద్యార్థినితో ఉపాధ్యాయులు

గజపతినగరం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి సబ్‌జూనియర్ ఖోఖో పోటీలకు గంగచోళ్లపెంట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.జయంతి ఎంపికైనట్లు హెచ్‌ఎం బంగార్రాజు శుక్రవారం తెలిపారు. ఈనెల 22న పశ్చిమ గోదావరి జిల్లా ముందూరులో నిర్వహించిన పోటీల్లో సత్తా చాటడంతో జాతీయస్థాయిలో పాల్గొనే జట్టుకు రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ సభ్యులు ఎంపిక చేశారన్నారు. ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 4 వరకు హరియాణాలో జరగనున్న పోటీల్లో పాల్గొననుందన్నారు.

తప్పుల్లేని పాస్‌పుస్తకాలు అందజేస్తాం

బొబ్బిలి గ్రామీణం: రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రెండో విడత తప్పుల్లేని పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తామని ఆర్డీవో రామ్మోహనరావు అన్నారు. శుక్రవారం గోపాలరాయుడుపేట రెవెన్యూ పరిధిలోని దిబ్బగుడివలసలో రైతులతో మాట్లాడారు. మొదటి విడతలో ఇచ్చిన పాసు పుస్తకాలలో ఉన్న తప్పులను సరిచేశారు. రెండో విడత ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు అందిస్తామన్నారు. తహసీల్దారు శ్రీను ఉన్నారు.

ప్రజారోగ్యమే ధ్యేయంగా పనిచేయాలి

దస్త్రాలు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

పెదమజ్జిపాలెం (గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా వైద్యసిబ్బంది పనిచేయాలని డీఎంహెచ్‌వో జీవన రాణి అన్నారు. శుక్రవారం మండలంలోని పెదమజ్జిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి దస్త్రాలు పరిశీలించారు. అంటువ్యాధులు సోకకుండా అవగాహన శిబిరాలు నిర్వహించాలన్నారు.

మహిళను కొట్టిన కేసులో నలుగురికి జైలు

మెరకముడిదాం, న్యూస్‌టుడే: భూతగాదాలో మహిళను కొట్టి, గాయపర్చిన కేసులో నలుగురికి మూడేళ్ల జైలు, రూ.500 జరిమానా విధిస్తూ చీపురుపల్లి కోర్టు న్యాయమూర్తి పొన్నూరు బుజ్జి తీర్పు ఇచ్చారని మెరకముడిదాం ఎస్సై లోకేష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. 2020 జూన్ 9న మెరకముడిదాం మండలం భగిరథపురంలో భూతగాదా జరిగింది. డి.అప్పలనరసమ్మను అదే గ్రామానికి చెందిన డి.అప్పలనాయుడు, డి.సత్యం, డి.సూర్యనారాయణ, డి.రాములు తలపై కొట్టి గాయపర్చారు. స్పృహ కోల్పోయిన ఆమెను చీపురుపల్లి ప్రభుత్వాసుపత్రిలో చేర్చినట్లు అప్పట్లో కేసు నమోదైంది. విచారణ అనంతరం నిందితులకు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారని ఎస్సై పేర్కొన్నారు.

ధాన్యం, గడ్డివాముల దగ్ధం

మెంటాడ, న్యూస్‌టుడే: మెంటాడ మండలం ఇప్పలవలస గ్రామంలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో 3 గడ్డివాములు, సుమారు 25 బస్తాల ధాన్యం కాలిపోయాయి. ఇప్పలవలస నుంచి కె.ఎల్.వలసకు వెళ్లే మార్గంలో షిర్డీసాయి ఆలయానికి దగ్గరలో తాతబాబు పంట కల్లంలో ఉన్న గడ్డివాములకు ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. పరిసరాల్లో ఉన్న ధాన్యం బస్తాలు, గడ్డివాములు కాలిపోయాయి. స్థానికులు సమాచారం అందించడంతో గజపతినగరం అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపుచేశారు. రూ.లక్ష ఆస్తి నష్టం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రమాదానికి కారణం తెలియాల్సి ఉంది.

స్తంభం ఒరిగింది.. ప్రమాదం పొంచి ఉంది

గంట్యాడ మండలంలోని పెణసాం మీదుగా గంట్యాడ వెళ్లే ప్రధాన రహదారిలో విద్యుత్తు స్తంభాలు ఒరిగి ఉన్నాయి. ఎప్పుడు కూలుతాయోనని ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. తక్షణమే పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని ఏఈ శ్రీనివాసరావు అన్నారు. - న్యూస్‌టుడే, పెదమజ్జిపాలెం

పట్టణం.. పరిసరాలు అధ్వానం

రాజాం పట్టణ పరిధిలోని సత్యనారాయణపురం ప్రాంతంలోని వీధుల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. పందుల సంచారం ఎక్కువగా ఉంది. వ్యర్థాలను చిందరవందర చేస్తున్నాయి. వ్యాధుల బారిన పడుతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ రామచంద్రరావు అన్నారు. - న్యూస్‌టుడే, రాజాం పట్టణం

పనులు వేగవంతం చేయాలి

బొబ్బిలి: పట్టణంలోని తాండ్రపాపారాయ విగ్రహం వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులను కమిషనర్ రామలక్ష్మి శుక్రవారం పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి, పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం పలు వార్డుల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు.

బియ్యాన్ని గోదాములకు పంపండి

రామభద్రపురం: రామభద్రపురంలోని విజయశ్రీ, ఆరికతోటలోని ఎస్‌జీ రైస్ మిల్లులను తహసీల్దారు రఫీజాన్, సీఎస్‌డీటీ సాయికృష్ణ శుక్రవారం తనిఖీ చేశారు. ధాన్యం, బియ్యం నిల్వలను పరిశీలించారు. దస్త్రాలను సరిచూశారు. గోదాములకు బియ్యం త్వరగా పంపించాలని సూచించారు. మండలంలోని అయిదు మిల్లుల్లో 7,959 మెట్రిక్ టన్నులు పంపించాల్సి ఉండగా.. 5,333 టన్నులు పంపించారన్నారు.

స్త్రీలకు అండగా వన్‌స్టాప్ కేంద్రం

మెంటాడ: స్త్రీలకు అండగా వన్‌స్టాప్ కేంద్రం పనిచేస్తోందని ఆ సంస్థ సభ్యురాలు టి.అనిత అన్నారు. శుక్రవారం కుంటినవలస అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

'లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి'

బొబ్బిలి: లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిటు కార్యకర్తలు, ప్రజాసంఘాల నేతలు పట్టణంలోని సిటు కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన చేపట్టారు. వచ్చేనెల 12న దేశవ్యాప్త సమ్మె చేపడుతున్నట్లు వెల్లడించారు. డి.వర్మ, పి.శంకరరావు, శ్రీనివాసరావు, వేమిరెడ్డి లక్ష్మునాయుడు పాల్గొన్నారు.

వరహాలమ్మకు ముర్రాటలతో పూజలు

సంతకవిటి, న్యూస్‌టుడే: సంతకవిటి మండలం మోదుగులపేటలో వరహాలమ్మ పేరంటాల జాతర శుక్రవారం ఘనంగా జరిగింది. మహిళలు ఘటాలు, ముర్రాటలు తీసుకెళ్లి, అమ్మవారికి అభిషేకాలు చేశారు. మోదుగులపేట, మామిడిపల్లి, ముకుందాపురం, చినముకుందాపురం, గోవిందపురం తదితర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

ధాన్యం లోడు ట్రాక్టరు బోల్తా

దత్తిరాజేరు: బిళ్లలవలస స్టాక్ పాయింట్‌కు ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టరు బలభద్రరాజపురం వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి అపాయం జరగలేదు. స్థానికుల సాయంతో ట్రాక్టరును పైకి ఎత్తారు.

గ్రామాలు స్వచ్ఛంగా ఉండాలి

పెదమజ్జిపాలెం (గంట్యాడ గ్రామీణం): స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపట్టినప్పుడే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని ఎస్‌బీఐ ఫౌండేషన్, నేచర్ సంస్థ సమన్వయకర్త బంగారుబాబు అన్నారు. బురదపాడులో పరిశుభ్రత కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. సిబ్బంది భానుప్రకాష్, భవాని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పేరిపి ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు యూటీఎఫ్ తయారు చేసిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఆ శాఖ జిల్లా గౌరవాధ్యక్షుడు మీసాల అప్పలనాయుడు, హెచ్‌ఎం సుధారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రంగోత్సవ్‌లో విద్యార్థుల సత్తా

విద్యార్థులను అభినందిస్తున్న అధికారులు

గరివిడి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో శుక్రవారం నిర్వహించిన రంగోత్సవ్-2026 పోటీల్లో గరివిడి గోదావరి దేవి సరాఫ్ సీనియర్ సెకండరీ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచి బహుమతి అందుకున్నారు. వికసిత్ భారత్-2047 లక్ష్యాలను రంగవల్లిక రూపంలో ప్రదర్శించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ బి.రవి, డీన్ పి.సత్యనారాయణ తెలిపారు. ● **గంట్యాడ గ్రామీణం:** మదనాపురం ఆదర్శ పాఠశాల విద్యార్థులు సీహెచ్ భవ్యశ్రీ, బి.ధనలక్ష్మి, కె.గుణప్రసన్న, కె.తనిష్క బాల్యవివాహాల అనర్థాలపై ప్రదర్శించి ద్వితీయస్థానం సాధించారు. హెచ్‌ఎం రామకృష్ణారావు అభినందించారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి పిరిడి గ్రామానికి చెందిన తెన్నేటి వెంకటరావు శుక్రవారం రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలతో సత్కరించారు.

18 రహదారులు.. రూ.46.75 కోట్లు

న్యూస్‌టుడే- బొబ్బిలి గ్రామీణం

గ్రామీణ రహదారుల రూపురేఖలు మారనున్నాయి. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పూర్తిచేయకుండా వదిలేసిన దారులను తారు రోడ్లుగా మార్చడానికి గ్రామీణ రహదారుల బలోపేతం ప్రాజెక్టు (ఏపీఆర్‌ఆర్‌ఎస్‌పీ)లో భాగంగా నెల రోజుల కిందట నిధులు కేటాయించారు. బొబ్బిలి పంచాయతీరాజ్ డివిజన్ పరిధిలోని రాజాం, బొబ్బిలి, గజపతినగరం సబ్‌డివిజన్లలో 18 రహదారులకు రూ.46.75 కోట్లు మంజూరు చేశారు. ఏడాదిలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

పనులు జరుగుతున్న డొంగురువలస రహదారి

2018లో మంజూరు చేసిన రహదారుల్లో కొన్ని అసంపూర్తిగా నిలిచిపోయాయి. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా పట్టించుకోలేదు. రాళ్లు తేలి, నడవడానికి కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాంటివి గుర్తించి, పూర్తి చేయాలని ప్రభుత్వం భావించింది.

డివిజన్ పరిధిలో ఇలా..

సబ్ డివిజన్	రహదారులు	నిధులు (రూ.కోట్లలో)
బొబ్బిలి	9	24.75
రాజాం	5	9.10
గజపతినగరం	4	13.56

ప్రధానమైనవి కొన్ని..

బొబ్బిలి మండలం పనుకువలస రహదారికి రూ.1.15 కోట్లు, ఎం.బూర్జివలస- చెల్లారపువలస రూ.1.88 కోట్లు, రామందొరవలస- పెదబోరబంద దారికి రూ.7.07 కోట్లు మంజూరు చేశారు. ● రామభద్రపురం మండలం ఆరికతోట- జగన్నాథపురం రూ.95.70 లక్షలు.. కోటశిర్లాం- చింతలవలస రూ.4.84 కోట్లు, బాడంగి, పాల్తేరు రోడ్డుకు రూ.2.30 కోట్లు కేటాయించారు. ● తెర్లాం మండలం నందిగాం- కుసుమూరు రహదారికి రూ.2.30 కోట్లు కేటాయించారు.

టెండర్లు పూర్తయ్యాయి.. తారు రహదారుల పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటాం. టెండర్లు కూడా పూర్తయ్యాయి. గతంలో ఆగిపోయిన రహదారులతో పాటు మరికొన్ని కొత్తగా మంజూరు చేశారు. రామందొరవలస నుంచి డొంగురువలస మీదుగా పెదబోరబంద దారి పనులు జరుగుతున్నాయి.
- రమణమూర్తి, ఈఈ, బొబ్బిలి డివిజన్

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, BOBBILI Branch, Bobbili,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr TEJESH KUMAR CHOWDARI** S/o Taviti Naidu keeping the below mentioned schedule property of **SMT GEDELA ASHA RANI** W/o Tejesh Kumar Chowdari as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Vizianagaram District, Bobbili Sub-District, Bobbili Mandalam, Kasimdoravalasa Gram panchayat, Donguruvalasa Revenue Village accounts covered by S.No. 78, Northern side of road leading from Ramamdoravalasa to Donguruvalasa village, approved by DTCP, Gunturu vide TLP No.103-2016/V in which **Plot No. 259** Measuring East to West 33 feet or 10.06 Meters and North to South 60 feet or 18.30 meters totaling 220 sq.yards or 183.94 Sq.meters of vacant site is bounded by:

East	Plot No. 258 site
South	33 feet wide Road
West	Plot No. 260 site
North	Plot No.270 site

KODURI SREENIVASA RAO
Smt. SIVA KUMARI JALADI
Advocates
S-2, Bharat Apartments, Behind Rythu Bazar, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Dt.22.01.2026 | Mobile No. 9885166648 | Mail: sreenivaskoduri@gmail.com

చదువుల తల్లి.. చల్లగా చూడు

న్యూస్‌టుడే బృందం: వసంత పంచమి సందర్భంగా శుక్రవారం అన్ని మండలాల్లోని ఆలయాలు, పాఠశాలల్లో చదువుల తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. సరస్వతీ దేవి విగ్రహాలను మామిడి తోరణాలతో అలంకరించారు. సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ● రాజాంలోని జ్ఞాన సరస్వతి, రుషింగి దుర్గాభవానీ, బొబ్బిలి దాడితల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. వేకువజాము నుంచి భక్తులు బారులుదీరారు.

దాడితల్లి ఆలయంలో పూజలు

వంగరలో సామూహిక అక్షరాభ్యాసాలు

సుభాష్ చంద్రబోస్‌కు నివాళి

గరివిడి: నివాళులర్పిస్తున్న సహాయ్ సంస్థ సభ్యులు

గరివిడి, చీపురుపల్లి, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతిని శుక్రవారం గరివిడిలో సహాయ్ స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు నిర్వహించారు. ఉపాధ్యాయ కాలనీలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, సహాయ్ సంస్థ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సభ్యులు సత్యశ్రీనివాస్, కుమార్, రాంబాబు పాల్గొన్నారు. ● చీపురుపల్లిలోని వంగపల్లిపేట ప్రాథమిక పాఠశాలలో చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పించారు.

లోకేశ్ జన్మదిన వేడుకలు


రక్తదాన శిబిరం వద్ద ఎమ్మెల్యే కళా వెంకటరావు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యా, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతోనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. శుక్రవారం చీపురుపల్లిలోని పార్టీ కార్యాలయంలో లోకేశ్ జన్మదిన వేడుకలు జరిగాయి. మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పాల్గొన్నారు. ● **రాజాం:** ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. 50 మంది దాతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ● **బొబ్బిలి:** బొబ్బిలిలో పురపాలక అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, పట్టణ తెదేపా అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు తదితరులు వృద్ధులకు చేతి కర్రలు, ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ● **రామభద్రపురం, గరివిడి, తెర్లాం:** రామభద్రపురంలో తెదేపా రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, గరివిడిలో నేతలు శ్రీను, జి.సత్తిరాజు, తెర్లాంలో మండలాధ్యక్షుడు నర్సుపల్లి వెంకటేశ్వరరావు తదితరులు వేడుకలు నిర్వహించారు. ● **గజపతినగరం:** మాజీ ఎమ్మెల్యే కేఏ నాయుడు ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మెగా రక్తదాన శిబిరాన్ని కొండపల్లి కొండలరావు ప్రారంభించారు.

రాజాం: శిబిరం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

బొబ్బిలి: వృద్ధులకు చేతికర్రలు అందజేత

గజపతినగరం: రక్త దాతలతో నాయకులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - దేవాదాయ ధర్మదాయ శాఖ

శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చీపురుపల్లి గ్రామం- విజయనగరం జిల్లా

సీల్డ్ టెండర్లు

ఆర్.సి.నెం. II/2026 తే 22.01.2026 ది

శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం వారిచే ఈ దిగువ తెలిపిన వివిధ అంశములకు సంబంధించి తే 04.02.2026 దిన మధ్యాహ్నం గం.1.00 వరకు శ్రీ అమ్మవారి దేవాలయము వద్ద సీల్డ్ టెండర్లను టెండర్ బాక్స్ నందు వేయవలెను. అదే రోజు మధ్యాహ్నం గం. 2.00 లకు దేవాదాయ శాఖ అధికారులు మరియు హాజరైన టెండర్ దారుల సమక్షమున తెరువబడును. టెండర్ షెడ్యూల్ తేది 24.01.2026 నుండి తే 03.02.2026 వరకు విక్రయించబడును.

క్ర.సం.	వేలంపాట వివరము	కాలపరిమితి	షెడ్యూల్ వెల	ప్రథమ ధరావత్తు
1	దేవాలయ గోపురమునకు మరియు శాలహారమునకు ఆర్చి గేట్లకు విద్యుత్ అలంకరణ పెట్టుటకు	వార్షిక జాతర 3 రోజులు తే 22-02-2026 ది నుండి 24.02.2026 వరకు	100/-	రూ.8000.00
2	మూడు రోడ్ల జంక్షన్ నుండి దేవాలయ ముఖ ద్వారములకు లైటింగ్ పెట్టుటకు	వార్షిక జాతర 3 రోజులు తే 22-02-2026 ది నుండి 24.02.2026 వరకు	100/-	రూ.7000.00
3	మూడు రోజులు సాంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటుకు గాను	అష్టలక్ష్మి అమ్మవార్ల అలంకరణలు, పులివేషాలు, తప్పెటగుళ్ళు, కోలాటం, ఆర్కెస్ట్రా, సంగీత కచేరి, హరిశ్చంద్ర నాటకము, మాతిక దప్పులు, క్లాసికల్ డాన్స్		
4	స్టేజి, సౌండ్ సిస్టమ్స్ జనరేటర్ తదితర ఏర్పాట్లు నిమిత్తం	వార్షిక జాతర 3 రోజులు తే 22-02-2026 ది నుండి 24.02.2026 వరకు	100/-	రూ.5000.00
5	వాటర్ ప్రూఫ్ టెంట్లు, పెండల్స్ క్యూ లైన్స్ బార్కెటింగ్ ఏర్పాటు నిమిత్తం	వార్షిక జాతర 3 రోజులు తే 22-02-2026 ది నుండి 24.02.2026 వరకు	100/-	రూ.5000.00
6	తాత్కాలిక సి సి కెమెరాల ఏర్పాటు నిమిత్తం.	వార్షిక జాతర 3 రోజులు తే 22-02-2026 ది నుండి 24.02.2026 వరకు	100/-	రూ.1000.00
7	పూల అలంకరణ, గజమాలలు సప్లయ్ నిమిత్తం	వార్షిక జాతర 3 రోజులు తే 22-02-2026 ది నుండి 24.02.2026 వరకు	100/-	రూ.1000.00
8	టిఫిన్స్, భోజనములు సప్లయ్ నిమిత్తం.	వార్షిక జాతర 5 రోజులు తే 21-02-2026 ది నుండి 25.02.2026 వరకు	100/-	రూ.1000.00

షరతులు: 1. టెండర్లు విషయమై మరిన్ని వివరముల కొరకు దేవస్థానము పని వేళల్లో అడిగి తెలుసుకొనగలరు.

ఛైర్మన్ & ధర్మకర్తల మండలి సభ్యులు | కార్యనిర్వహణాధికారి

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

వీధి వ్యాపారులకు వరం.. స్వనిధి

నమూనా చెక్కు అందిస్తున్న కమిషనరు, పీడీ

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: వీధి విక్రయదారుల జీవన ప్రమాణాల మెరుగుకు పీఎం స్వనిధి వరం లాంటిదని కమిషనరు కె.అప్పలరాజు అన్నారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో పీఎం స్వనిధి లబ్ధిదారులకు 232 మందికి రూ.52.50 లక్షల విలువైన మెగా చెక్కును అందజేశారు. అనంతరం పథకం వివరాలను మెప్మా పీడీ చిట్టి రాజు వెల్లడించారు. సీఎంఎం సన్యాసిరావు, ఎల్‌హెచ్ గోవిందరావు, సీఓలు, ఆర్పీలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

? కోరుకొండలో బోర్లకు ప్లాట్‌ఫారాలు లేకపోవడంతో నీరు పట్టుకునేందుకు ఇబ్బంది పడుతున్నాం. - **స్థానికులు** ★ త్వరలో నిర్మిస్తాం - **శ్రీనివాసరావు, ఎంపీడీవో**

? గుంకలాం వెళ్లే మార్గంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలి - **స్థానికులు** ★ పరిశీలించి ఏర్పాటు చేస్తాం - **జి.వెంకటరావు, ఎంపీడీవో**

–న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

ధ్రువపత్రాల అందజేత

విజయనగరం అయ్యన్నపేట: ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ కళాశాలలో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు జిల్లా ప్రజారవాణాధికారిణి జి.వరలక్ష్మి శుక్రవారం ధ్రువపత్రాలను అందజేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళా అభ్యర్థిని అభినందించారు. డీఎం జె.శ్రీనివాసరావు, ఆర్టీసీ ఎస్సై కేసీహెచ్ నాయుడు, శిక్షకుడు రాజు పాల్గొన్నారు.

చెత్త తొలగింపు.. శృంగవరపుకోట: మాలినవాని చెరువు వద్ద పేరుకుపోయిన చెత్తను అధికారులు తొలగించారు. దీనిపై 'ఈనాడు'లో వార్త రావడంతో స్పందించిన సీఈవో డీవీ సత్యనారాయణ, డీఎల్‌పీవో శిరీష పరిశీలించారు. ఈవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చెత్త తొలగించారు.

రూ.1.23 కోట్లతో వేసవి కార్యాచరణ

స్టాండింగ్ కమిటీలో చర్చ

సమావేశంలో మేయరు విజయలక్ష్మి, కమిషనరు అప్పలరాజు తదితరులు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: వేసవి వేళ నగరంలో నీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఇప్పట్నుంచే ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. అజెండాలో 40 అంశాలు పొందుపరచగా వాటిపై చర్చ అనంతరం ఆమోదం తెలిపారు. కమిషనరు కిల్లాన అప్పలరాజు, స్టాండింగ్ కమిటీ సభ్యులు సుంకరనారాయణస్వామి, రేగాన రూపాదేవి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

● అజెండాలో అంశాలు చర్చకు వచ్చినప్పుడు ఫ్లోర్ లీడర్ ఎస్వీవీ రాజేష్ మాట్లాడుతూ ఇక్కడ కమిషనరుగా పని చేసి బదిలీపై వెళ్లిన వ్యక్తి.. సాధారణ నిధులను సీడీఎంఏ కార్యాలయానికి పంపించి.. వ్యవస్థను అస్తవ్యస్తం చేశారన్నారు. నిబంధనల మేరకు అధికారులు నడుచుకోవాలన్నారు. ట్రీ గార్డులను అవసరం మేరకు అన్ని డివిజన్లకు పంపిణీ చేయాలన్నారు. వేసవి కార్యాచరణ ప్రణాళిక ఏ విధంగా రూపొందిస్తున్నారని డీఈ నరసింహారెడ్డిని ప్రశ్నించారు.

● 15వ డివిజన్ కార్పొరేటర్ అల్లు చాణక్య మాట్లాడుతూ 15, 12 డివిజన్లకు సంబంధించి శ్మశాన వాటిక అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు.

ఆమోదం పొందిన అంశాలు ఇవే

● వేసవిలో నీటి ఎద్దడి లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌కు రూ.1.23 కోట్లతో టెండర్లు ● 33, 6, 9, 27, 24వ డివిజన్లలో కొత్త ఎలక్ట్రికల్ స్తంభాలు, స్ట్రీట్ కండక్టరు వేయడం ● 48వ డివిజన్ గాజులరేగ శ్మశానంలో కొత్త దీపాలు వేసేందుకు ● దాసన్నపేట ట్రాన్సిట్ స్టేషన్ నుంచి చెత్తను జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు తరలించడానికి అయ్యే రూ.27 లక్షల పనికి ఆమోదం ● 12వ డివిజన్లో రూ.11 లక్షలతో కాలువలు, కల్వర్టులు, సీసీ రోడ్లకు టెండర్లు ● 13వ డివిజన్లో రూ.9.90 లక్షలతో, 2వ డివిజన్‌లో రూ.24 లక్షలతో, 3వ డివిజన్లో రూ.12.90 లక్షలతో అభివృద్ధి పనులు చేసేందుకు టెండర్లు ● అద్దె గదులకు లీజు కాలం పొడిగింపు అంశం. ఎత్తు బ్రిడ్జి సమీపంలోని జింక్ షీట్‌రూఫ్ బిల్డింగ్‌లో అద్దె గదులు లీజు అంశం ● మధుపాడ, నెల్లిమర్ల పంప్ హౌస్ వద్ద మెరుగైన నీటి సరఫరాకు రూ.1.67 కోట్లతో వివిధ రకాల పనులు చేపట్టేందుకు ● 42వ డివిజన్లో రూ.13.95 లక్షలతో, 33వ డివిజన్లో రూ.14.95 లక్షలతో తాగునీటి పైపులైను వేసేందుకు పనులు.

ముందస్తు చర్యలు ఉండవు ఇబ్బందులు

డెంకాడ, న్యూస్‌టుడే: రానున్న వేసవిలో నెల్లిమర్ల నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు గ్రామీణ నీటి సరఫరా విభాగం డీఈఈ జె.వైకుంఠం నాయుడు తెలిపారు. 'న్యూస్‌టుడే'తో ముఖాముఖిలో పలు విషయాలు వెల్లడించారు.

ముఖాముఖి

వైకుంఠం నాయుడు

పాడైనవి బాగు చేస్తాం..

నియోజకవర్గంలో మొత్తం 69,600 గృహాలు ఉన్నాయి. ఇందులో జల్‌జీవన్ మిషన్ పథకం మొదటి విడతగా 26 వేల గృహాలకు రూ.30 కోట్లతో కుళాయి కనెక్షన్లు వేశాం. రెండో విడత కింద మిగతా వాటికి మరో రూ.130 కోట్లు నిధులు అవసరం. గ్రామాల్లో నిరంతరం తాగునీరు సరఫరా చేసేందుకు బోర్లను పరిశీలిస్తున్నాం. పాడైనవి బాగు చేస్తాం. తాగునీటి పథకాలకూ మరమ్మతులు చేస్తాం. ఇందుకు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి మార్చి 15 వరకు 45 రోజుల పాటు క్రాష్ ప్రోగ్రాం చేపడతాం. అవసరమైన చోట అదనపు పైపులైన్లు ఏర్పాటు చేస్తాం. దీనికోసం ఇప్పటికే ఒక్కో మండలానికి రూ.5 లక్షల వరకు మండల పరిషత్తు నిధులు సమకూర్చాలని ప్రతిపాదనలు తయారుచేసి పంపించాం.

రెండు నదులే ఆధారం..

5 సీపీడబ్ల్యూ, 217 పీడబ్ల్యూ, 36 ఎంపీడబ్ల్యూ (మినీ), 10 డైరెక్టర్ పంపింగ్ స్కీమ్‌లు, 2449 తాగునీటి బోర్లు ఉన్నాయి. తాగునీటి ఎద్దడి నివారణకు ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళికలు తయారు చేస్తున్నాం. 5 సీపీడబ్ల్యూ స్కీమ్‌ల ద్వారా నిరంతరం తాగునీరు సరఫరా అవుతోంది. వీటికి చంపావతి, గోస్తనీ నదులే ఆధారమవుతున్నాయి. ముఖ్యంగా డెంకాడ, పూసపాటిరేగ, భోగాపురం మండలాలకు నీరు అందుతోంది.

నీటి ఎద్దడి నివారణకు ప్రణాళిక

తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు పూర్తయితే అక్కడి నుంచి విజయనగరం పట్టణానికి నీరు సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నాం.

డైనందిని ఆవిష్కరణ

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఇంజినీర్స్ అసోసియేషన్ డైరీ-2026ను విజయనగరం సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్ ఎం.శ్రీనివాసరావు శుక్రవారం ఆవిష్కరించారు. అధ్యక్షుడు అప్పారావు, ఉపాధ్యక్షురాలు ఎస్.శారద, ప్రధాన కార్యదర్శి ఎ.శ్రీనివాసరావు, కోశాధికారి పి.శ్రీనివాస్, కార్యనిర్వాక కార్యదర్శి గౌతమ్ పాల్గొన్నారు.

సెమీ కండక్టర్ డిజైన్ ల్యాబ్ ప్రారంభం

నెల్లిమర్ల: సెంచూరియన్ వర్సిటీలో వీఎల్ఎస్ఐ సెమీ కండక్టర్ డిజైన్ ల్యాబ్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఎస్సీసీఐ ప్రొఫెసర్ కేసీబీ.రావు మాట్లాడుతూ అధునాతన సాంకేతిక విద్యలో పరిశ్రమ విద్యా భాగస్వామ్యాల ప్రాముఖ్యతకు ఇది దోహదపడుతుందన్నారు. వైస్ ఛాన్సలర్ ప్రశాంతకుమార్ మహంతి ఉన్నారు.

కబడ్డీ... కబడ్డీ

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: నిరంతరం పుస్తకాలతో కుస్తీ పట్టే ఆర్కే డిగ్రీ కళాశాల విద్యార్థులు రెండు రోజులుగా అయోధ్య మైదానంలో ఆటలతో ఉత్సాహంగా గడుపుతున్నారు. విద్యార్థుల్లో శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించి గెలుపోటములు సమానంగా స్వీకరించే తత్వాన్ని అలవరుచుకునేలా ఈ పోటీలను నిర్వహించారు. బాలికలకు కబడ్డీ, ఖోఖో, బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడల్లో పోటీలు జరిగాయి. ప్రిన్సిపల్ శశివదన నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నారు.

అయోధ్య మైదానంలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా

ట్రోఫీ అందుకుంటున్న క్రీడాకారులు

కొత్తవలస, న్యూస్‌టుడే: విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం శారీరక విద్య, క్రీడల విభాగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అంతర కళాశాలల అథ్లెటిక్స్ పోటీల్లో బలిఘట్టం ప్రగతి వ్యాయామ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. 10కి.మీ. పరుగులో పురుషుల విభాగంలో ప్రకాష్ సింగ్ రాథోడ్ ప్రథమ, కె.డేవిడ్‌కుమార్ ఆరు, మహిళల్లో ఎస్.గాయత్రి మూడు, డి.స్వప్న అయిదో స్థానం సాధించారన్నారు. అఖిల భారత అంతర విశ్వవిద్యాలయాల పోటీలకు వెళ్లనున్నట్లు యాజమాన్యం తెలిపింది.

చదువుతో పాటు నైపుణ్యాలు కీలకం

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: చదువుతోపాటు నైపుణ్యాలు అవసరమని తెదేపా జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. లోకేశ్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో ఎస్‌వీఎస్ఆర్ కళాశాలలో శుక్రవారం మెగా ఉద్యోగ మేళా నిర్వహించారు. వెయ్యి మంది హాజరయ్యారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మినాయుడు, నాయకులు సత్యానారాయణ, కంది చంద్రశేఖర్, ప్రసాదరావు, శంకర్‌రావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

యువతకు దిశానిర్దేశం చేస్తున్న కిమిడి నాగార్జున

ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేయాలి

చిన్నారులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో జీవనరాణి

డెంకాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని, ప్రతి రోగి వివరాలు ఈహెచ్ఆర్‌లో నమోదు చేయాలని డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణి ఆదేశించారు. డెంకాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సందర్శించి, దస్త్రాలు పరిశీలించారు. అనంతరం ఊడికలపేటలో కుటుంబ వైద్యుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. సీహెచ్‌వో యాషయ్య, దుర్గారావు, చాముండేశ్వరి, ఫార్మసిస్ట్ అప్పలనాయుడు, స్టాఫ్ నర్సు మీనాకుమారి తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: తెలంగాణాలోని సంగారెడ్డి జిల్లా కొల్లూరులో జరిగిన దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌లో కొట్టాం జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని పి.స్వప్న తృతీయ బహుమతి సాధించారు. శుక్రవారం ఆ రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ రఘునందనరావు తదితరుల చేతుల మీదుగా బహుమతి, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఆమెను పలువురు అభినందించారు.

బహుమతి అందుకుంటున్న ఉపాధ్యాయిని స్వప్న

విద్యా ప్రదాయినీ నమోస్తుతే

రామనారాయణంలో వేదపారాయణం చేస్తున్న విద్యార్థులు

లక్కవరపుకోటలో పూజలు

వసంత పంచమి సందర్భంగా శుక్రవారం సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలోని పలు పాఠశాలల్లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు చేశారు. ● జామి మండలం సీతానగరం జడ్పీ ఉన్నత పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహాన్ని ఎంఈవోలు జయశ్రీ, గంగరాజు, హెచ్ఎం రజనీ ప్రతిష్ఠించారు. – ఎల్.కోట, ఎస్.కోట, జామి, వేపాడ, కొత్తవలస, విజయనగరం గ్రామీణం

ఎస్.కోట: అక్షరాభ్యాసం చేస్తున్న చిన్నారులు

సీతానగరం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విగ్రహం

రాష్ట్ర జట్టు కెప్టెన్‌గా ఎంపిక

కొత్తవలస, న్యూస్‌టుడే: విశాఖలో 23 నుంచి జరుగుతున్న మూడో జాతీయ పారా కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రాష్ట్ర జట్టు కెప్టెన్‌గా మండలంలోని గనిశెట్టిపాలెం సచివాలయం డిజిటల్ సహాయకుడు పి.శ్రీను ఎంపికయ్యారు. శుక్రవారం పయనమయ్యారు.

గణిత క్లబ్ ప్రారంభం

జరజాపుపేట(నెల్లిమర్ల): జరజాపుపేట ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణిత క్లబ్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్.కామేశ్వరి ప్రారంభించారు. క్లబ్ గౌరవ అధ్యక్షులుగా కామేశ్వరి, ఇన్‌ఛార్జిగా బంగారయ్య, అధ్యక్షులుగా ఎం.చంద్రహాసన్, ఉపాధ్యక్షుడిగా భాను ప్రకాష్, కార్యదర్శిగా ఎం.లాస్య, సహాయ కార్యదర్శిగా బి.మిదిలేష్, కోశాధికారిగా సీహెచ్.మధు, సమన్వయకర్తగా పి.లిప్సిక, తరగతికి ముగ్గురు చొప్పున విద్యార్థులు సభ్యులు ఎంపికయ్యారు.

కార్మిక సమస్యలపై వినతి

విజయనగరం పట్టణం: పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. రంగరాజు, జె.కామేష్ కోరారు. ఈ మేరకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్, నగర పాలక సంస్థ కమిషనరు కె.అప్పలరాజుకు వినతి పత్రం అందించారు.

ఎక్కువ దరఖాస్తులు వచ్చేలా చూడండి

విజయనగరం పట్టణం: రెవెన్యూ వసూళ్లను ముమ్మరం చేసి ఆర్థిక సంవత్సరం ముగింపులోగా లక్ష్యాలను అధిగమించాలని పురపాలక ఆర్డీ రవీంద్ర.. నగరపాలిక అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో మాట్లాడారు. బీపీఎస్, ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చిన దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఎక్కువ వచ్చేలా చూడాలన్నారు. కమిషనరు కె.అప్పలరాజు, ఈఈ ప్రసాద్, ఏసీపీ రమణమూర్తి ఉన్నారు.

మరిడిమాంబ పాహిమాం

కొత్తవలస, న్యూస్‌టుడే: మంగళపాలెంలో మరిడిమాంబ తీర్థం సందర్భంగా శుక్రవారం కరెన్సీ నోట్లతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు.

తెదేపా శ్రేణుల సేవా బాట

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు నగరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అశోక్‌బంగ్లాలో మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ప్రారంభించారు. ఆరు బీసీ వసతి గృహాలకు రూ.69,300తో 55 విద్యుత్తుదీపాలు, 50 పంకాలు పంపిణీ చేశారు. ● వైఎస్ఆర్ నగర్, ద్వారపూడి, జొన్నగుడ్డి పాఠశాలలు, బీసీ బాలుర వసతి గృహానికి రూ.42 వేలు చొప్పున నాలుగు ఆర్వో ప్లాంట్లు అందజేశారు. ● వైఎస్ఆర్ నగర్ పాఠశాల మరమ్మతులకు రూ.12 వేలు విరాళంగా అందజేశారు. ● నగరంలో ఘోషాసుపత్రి, ఆర్టీసీ సముదాయం, నగరపాలక సంస్థ కూడలి మూడు అన్న క్యాంటీన్లలో ఉచిత భోజన సౌకర్యం కల్పించారు. ఘోషాసుపత్రిలో రోగులకు బ్రెడ్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. పినవేమలిలో ఏబీసీడీ వృద్ధాశ్రమం, ద్వారపూడిలో గాంధీ అనాథాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు, ప్రేమ సమాజానికి వంట, డైనింగ్‌కు సంబంధించిన పరికరాలను అందించారు. కార్యక్రమంలో ఐవీపీరాజు, కర్రోతు నర్సింగరావు, ప్రసాదుల వరప్రసాద్, గంటా రవి, కోదండరాం, పోలినాయుడు, నర్సింగరావు, అనూరాధ బేగం, రాధామణి తదితరులు పాల్గొన్నారు. ● శృంగవరపుకోట: పట్టణంలో ఎమ్మెల్యే లలితకుమారి కేకు కోశారు. 150 మందికి చీరలు పంపిణీ చేశారు. డొకుల అచ్చింనాయుడు, చంద్రశేఖర్, వెంకన్న, జీఎస్ నాయుడు, ఎం.శ్రీను, రమణాజీ ఉన్నారు

రక్తదానం చేస్తున్న తెలుగు యువత, విద్యార్థులు

రామతీర్థంలో పూజలు చేస్తున్న ఎంపీ కలిశెట్టి, కర్రోతు బంగార్రాజు

చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

● నెల్లిమర్ల, వేపాడ, డెంకాడ, భోగాపురం, కొత్తవలస: రామతీర్థం దేవస్థానంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. నాయకులు సువ్వాడ రవిశేఖర్, కడగల ఆనంద్‌కుమార్, ఎస్.వనజాక్షి తదితరులు ఉన్నారు. జామిలో వర్రి రమణ, ఎం.శ్రీలక్ష్మి, కొత్తవలసలో 85 మంది యువత రక్తదానం చేశారు. దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ రత్నాజీ, కోళ్ల వెంకటరమణ ఉన్నారు.

విప్లవ తేజం నేతాజీకి నివాళి

విజయనగరం బాబామెట్ట, కంటోన్మెంట్: విప్లవ తేజం నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ ఆరికతోట తిరుపతిరావు, మాజీ ఎంపీ డీవీజీ శంకరరావు అన్నారు. అయ్యన్నపేట మున్సిపల్ నడక మైదానంలో నేతాజీ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. గాజులరేగ నారాయణ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ✦ ఎస్.కోట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేతాజీ చిత్రపటానికి ప్రిన్సిపల్ కేశవరావు, వైస్ ప్రిన్సిపల్ వాసుదేవరావు, తదితరులు పూలమాలు వేసి నివాళులర్పించారు.

నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్న శారదాదేవి

జామి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారిణి, డ్వామా పీడీ శారదాదేవి అన్నారు. శుక్రవారం కుమరాం జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి, పనితీరు అడిగి తెలుసుకున్నారు. వంద రోజులు కార్యాచరణ ప్రణాళిక సక్రమంగా అమలు చేస్తున్నారో లేదో పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో నీలం అప్పలనాయుడు, ఎంఈవో-2 గంగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబూలాల్ ఉన్నారు.

బాలికలకు సైకిళ్ల పంపిణీ

కొత్తవలస, న్యూస్‌టుడే: సీఎస్ఆర్ కింద ఎన్‌కేసీ సంస్థ రూ.10 లక్షలు విలువైన సైకిళ్లను స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన 243 మంది బాలికలకు అందించింది. ఎన్‌హెచ్ఏఐ పీడీ రోహిత్‌కుమార్ చేతుల మీదుగా శుక్రవారం వీటిని అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.ఈశ్వరరావు, ఎన్‌హెచ్ఏఐ సైట్ ఇన్‌ఛార్జి పవన్‌కుమార్, ఎన్‌కేసీ సంస్థ మేనేజరు ఆతవ రమేష్, ఎంఈవోలు జి.శ్రీదేవి, బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అయిదుగురిపై కేసు నమోదు

శృంగవరపుకోట: ధర్మవరంలో మద్యం తాగి హల్‌చల్ చేసిన అయిదుగురు దేవరాపల్లికి చెందిన వినోద్‌కుమార్, ధర్మవరానికి చెందిన రాజు, ఎస్.కోటకు చెందిన పూర్ణకుమార్, మహమ్మద్, గణేష్‌పై కేసు నమోదు చేస్తున్నట్లు సీఐ వి.నారాయణమూర్తి తెలిపారు. వీరు గంజాయి తాగి ఉంటారని భావిస్తున్నామన్నారు. ఇందులో ఒకరిపై ఇంతకుముందే గంజాయి కేసు ఉందన్నారు.



మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

డెంకాడ: విద్యార్థులు మత్తు పదార్థాకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని భోగాపురం గ్రామీణ సీఐ జి.రామకృష్ణ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల వ్యవహారశైలిని ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎస్సై ఎ.సన్యాసినాయుడు పాల్గొన్నారు.

ఎన్‌టీఏ మండల శాఖ ఏర్పాటు

వేపాడ: నోబెల్ టీచర్స్ అసోసియేషన్ మండలశాఖ శుక్రవారం ఏర్పాటైంది. అధ్యక్షుడిగా ఎం.రమేష్, ప్రధాన కార్యదర్శిగా జి.కోటారావు, కోశాధికారిగా కొండమ్మ, ఉపాధ్యక్షుడిగా ఎం.అవతారం ఎన్నికైనట్లు నియోజకవర్గ కన్వీనరు జి.ఎస్.ఎ.నాయుడు తెలిపారు. ఎంఈవో ఎన్.నాగభూషణరావు సమక్షంలో కాలమానిని ఆవిష్కరించారు.

నవదిన ప్రార్థనలు ప్రారంభం

ప్రార్థనలు చేస్తున్న సురేష్‌బాబు తదితరులు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస మండలం గొల్లలపాలెంలోని కొండడాబ వ్యాకులమాత పుణ్య క్షేత్రం యాత్రా మహోత్సవంలో భాగంగా నవదిన పూజా ప్రార్థనలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. విచారణ కర్త గురుశ్రీ గొంగాడ రాజు ఆధ్వర్యంలో విశాఖపట్నం ప్రోవిన్స్ ప్రోవిన్సియల్ సుపీరియర్ గురుశ్రీ బవిరి సురేష్‌బాబు ప్రారంభించారు. మొదటిరోజు పరిశుద్ధ దివ్యబలి పూజ చేశారు. గురుశ్రీ వై.ప్రేమ్, సిరికి థామస్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

కొత్తవలస: నిర్వహణ పనులు కారణంగా కొత్తవలస, చింతలపాలెం, మంగళపాలెం, తాడివానిపాలెం, గనిశెట్టిపాలెం, గులివిందాడ, దెందేరు, గవరపాలెం గ్రామాలకు శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ విజయనగరం గ్రామీణం కార్యనిర్వాహక ఇంజినీరు జి.సురేష్‌బాబు శుక్రవారం తెలిపారు.

పోలీసు స్టేషన్ వద్ద బైఠాయించిన గిరిజనులు

శృంగవరపుకోట: తమకు న్యాయం చేయాలని కోరుతూ కొండమల్లిపూడి గిరిజనులు పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. సాగు చేసుకుంటున్న భూముల్లో చెట్లు నరికినందుకు స్టేషన్ తీసుకెళ్లడం సరికాదన్నారు. ఇది జిరాయితీ భూమి అని పొజిషన్ పత్రాలు ఇవ్వడం కుదరదని తహసీల్దార్ చెప్పారని, భూ యజమాని ఫిర్యాదు మేరకు అయిదుగురిని పిలిపించామని సీఐ వి.నారాయణమూర్తి తెలిపారు. కొర్రా ఆనంద్ జ్వరం, మధ్యాహ్నం భోజనం లేకపోవడంతో అస్వస్థతకు గురవడంతో ఆసుపత్రికి తరలించారు.

(c) eenadu

పడని ముద్ర.. వీడని నిద్ర!

సర్వర్ సమస్యపై దృష్టి పెట్టని యంత్రాంగం

నత్తనడకన ఏకీకృత కుటుంబ సర్వే

● అత్తిలి మండలంలో 23,705 కుటుంబాలుండగా.. కేవలం 868 మాత్రమే సర్వే చేసి సమాచారాన్ని యాప్‌లో నమోదు చేశారు. ప్రక్రియ 3.66 శాతం మాత్రమే పూర్తయింది. గణపవరం మండలంలో 22,591కు 1,703 కుటుంబాలను సర్వే చేశారు.

● నరసాపురం పురపాలక సంఘంలో 18,718 కుటుంబాలకు 1,138; భీమవరం పురపాలికలో 45,169కు 4,916 కుటుంబాల వివరాలు మాత్రమే నమోదు చేశారు.

జిల్లా వివరాలిలా..	
కుటుంబాలు: 6,33,901	గ్రామ/ వార్డు సచివాలయాలు: 535
సర్వే పూర్తయినవి: 53,236	సగటున రోజూ చేస్తున్నవి: 1,401

తాడేపల్లిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: అర్హతలున్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందజేయాలన్న లక్ష్యంతో.. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏకీకృత కుటుంబ సమగ్ర సర్వే చేపడుతోంది. ఈ ప్రక్రియ ఒకడుగు ముందుకు.. నాలుగడుగులు వెనక్కి అన్న చందాన మారింది. గతేడాది డిసెంబర్ 15న సర్వే ప్రారంభించాల్సి ఉండగా.. సాంకేతిక కారణాలతో ఆలస్యమైంది. ఆరంభం తర్వాత సాంకేతిక సమస్యలు అడ్డంకిగా మారాయి. తొలుత ఈ నెల 12న వరకు గడువు విధించగా.. జిల్లాలో పది శాతం కూడా పూర్తి కాలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉండటంతో.. ఫిబ్రవరి 10 వరకు ప్రభుత్వం గడువు పొడిగించింది. శుక్రవారం సాయంత్రానికి జిల్లాలో 8.4 శాతం మాత్రమే పూర్తయింది.

ప్రత్తిపాడులో సమాచారం సేకరిస్తున్న సిబ్బంది

ప్రత్యేక యాప్ రూపకల్పన..

ఏకీకృత సర్వే నిర్వహణకు యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే(యూఎఫ్ఎస్) పేరిట ప్రత్యేక యాప్ రూపొందించారు. తరచూ సర్వర్ సమస్య తలెత్తుతుండటంతో.. సిబ్బంది సైతం చేతులెత్తేస్తున్నారు. ప్రతి కుటుంబం నుంచి 20 రకాల వివరాలు సేకరించాల్సి ఉంది. కొన్ని ధ్రువపత్రాలను స్కాన్ చేసి యాప్‌లో నిక్షిప్తం చేయాలి. వేలిముద్ర, ఓటీపీ, ముఖ ఆధారిత గుర్తింపులో ఏదోక దానితో కుటుంబ సభ్యుల సమాచారాన్ని ధ్రువీకరిస్తేనే సర్వే పూర్తవుతుంది. ఇందుకు సగటున 30 నిమిషాల మేర సమయం పడుతోంది. ఉదయం 10, సాయంత్రం 5 గంటల్లోపు మాత్రమే యాప్ వేగంగా పని చేస్తోంది. ప్రస్తుత యాప్ వెర్షన్ 1.6 వినియోగంలో ఉండగా.. వేలిముద్రలు, ఓటీపీలు సర్వేకు ప్రతిబంధకంగా మారాయి.

మద్ది, పారిజాతగిరి క్షేత్రాలను దర్శించిన భువనేశ్వరి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో శుక్రవారం పర్యటించారు. ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన ఆమె జంగారెడ్డిగూడెం నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీ ఎండీ ఉషతో కలిసి పట్టణంలోని పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి, గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయాలను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సిబ్బంది భువనేశ్వరికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. పండితులు వేదాశీర్వచనాలు అందించగా.. పారిజాతగిరి, మద్ది ఆలయ ఈవోలు కలగర శ్రీనివాస్, ఆర్వీ చందన స్వామివార్ల చిత్రపటాలను అందించారు.

మద్ది క్షేత్రంలో భువనేశ్వరికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు, సిబ్బంది

● నరసాపురం మండలం పెదమైనవానిలంక, చినమైనవానిలంక ప్రాంతాల్లో కొందరు సాగుదారులు ఒక్కో ఎకరాలో ఇటీవల టైగర్ రొయ్యలు సాగుచేసి 10 కౌంట్ టన్నుకు పైగా దిగుబడులు సాధించి ఖర్చులు పోను రూ.8 లక్షల ఆదాయం పొందారు. ప్రస్తుతం మార్కెట్‌లో 10 కౌంట్ టైగర్ రొయ్య కిలో రూ.1,100 పలుకుతుంది. 6 నెలల వ్యవధిలో ఈ స్థాయి దిగుబడి సాధించడంతో ఇతర రైతులూ టైగర్ రొయ్యల సాగుపై ఆసక్తి చూపుతున్నారు.

టైగర్ రొయ్య.. తస్సాదియ్యా!

జిల్లాలో క్రమేపీ విస్తరిస్తున్న సాగు

పాలకొల్లు, న్యూస్‌టుడే: టైగర్ రకం రొయ్య చాలా ఏళ్ల తర్వాత మొనోడాన్ టైగర్ రొయ్యగా రూపాంతరం చెంది మళ్లీ మీసం మెలేస్తోంది. అంతర్జాతీయ విపణిలో దీనికి ఉన్న గిరాకీ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా రైతులు వీటి సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ఉప్పునీటి వనరులు ఎక్కువగా ఉండే మొగల్తూరు, నరసాపురం, యలమంచిలి, భీమవరం సరిహద్దు తీర ప్రాంతాల్లో ప్రస్తుతం 2 వేల ఎకరాల వరకు టైగర్ రొయ్య సాగవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. తక్కువ పెట్టుబడితో నికర లాభాలు వచ్చే అవకాశం ఉండటంతో వీటి సాగు క్రమేపీ పెరుగుతోంది.

తక్కువ కౌంట్‌తోనే ..

వనామీతో పోల్చితే టైగర్ రొయ్యలో తక్కువ కౌంట్ అంటే 20 లోపు దిగుబడి తీస్తేనే లాభాలు మెరుగ్గా ఉంటాయి. టైగర్ రకం సీడ్‌ను తక్కువగా వేయడంతో 6 నెలల్లో 20 కౌంట్ దిగుబడి సాధించవచ్చని యలమంచిలి మండల మత్స్యశాఖాధికారి ఏడుకొండలు తెలిపారు.

సీడ్ నాణ్యత కీలకం

టైగర్ రొయ్య సాగులో రాణించాలంటే సీడ్ నాణ్యత ఎంతో ముఖ్యమని యలమంచిలి మండలం చించినాడకు చెందిన ఆక్వా రైతు రుద్రరాజు పెదవర్మ చెబుతున్నారు. కనీసం 18 పీఎల్ పరిమాణం ఉన్న సీడ్ ఉండాలంటున్నారు. ఈ అంశంపై మత్స్యశాఖ ఏడీ(నరసాపురం) ఎల్ఎల్ఎన్ రాజు స్పందిస్తూ ఆక్వా రైతులకు మార్కెటింగ్ పరంగా వస్తున్న వ్యత్యాసాలపై అవగాహన కల్పిస్తూ టైగర్ రొయ్య సాగు ప్రోత్సహిస్తున్నామన్నారు. సాధారణ వ్యాధులను తట్టుకుని వేగంగా ఎదిగే గుణం వీటికి ఉందన్నారు.

సజావుగా జేఈఈ మెయిన్స్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని రెండు పరీక్ష కేంద్రాల్లో జేఈఈ మెయిన్స్-2026 మొదటి విడత పరీక్షలు శుక్రవారం సజావుగా సాగాయి. డీఎన్నార్ కళాశాల కేంద్రంలో ఉదయం, మధ్యాహ్నం పరీక్షలకు 200 మందికి ముగ్గురు, విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 100 మందికి ఒకరు గైర్హాజరయ్యారని పరీక్ష పర్యవేక్షకులు తెలిపారు.

జిల్లా అంతటా... పెరగనున్న మార్కెట్ విలువలు

☛ ప్రతిపాదనల తయారీలో సబ్‌రిజిస్ట్రార్లు ☛ ఈ సారి పెంచితే గడ్డుపరిస్థితి తప్పదంటున్న నిపుణులు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 1 నుంచి అర్బన్ ప్రాంతాల్లో కొత్త మార్కెట్ విలువలు అమలు చేయాలని కూటమి ప్రభుత్వం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖకు ఆదేశాలు జారీ చేసింది. అర్బన్ అనగానే పట్టణ ప్రాంతాల్లోనే అని అందరూ భావించారు. కానీ దానికి విరుద్ధంగా పట్టణం, పల్లె అనే తేడా లేకుండా జిల్లా మొత్తం విలువలు పెరగనున్నాయి. జిల్లా మొత్తం ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ పరిధిలో చేర్చడమే దానికి కారణం. జిల్లాలోని 15 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో విలువల పెంపు తప్పనిసరి కానుంది. ఏ ప్రాంతంలో ఎంత మేర పెంచొచ్చన్నదానిపై సబ్‌రిజిస్ట్రార్లు ఇప్పుడు కసరత్తు ప్రారంభించారు. కొత్త ప్రతిపాదనలను సంయుక్త కలెక్టర్‌కు నివేదిస్తారు. ఆయనతో పాటు రిజిస్ట్రేషన్‌శాఖ, డీఐజీ, డీఆర్ కలిసి తుది నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి పంపిస్తారు.

జిల్లాలో 15 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలుండగా పట్టణాల పరిధిలో 7, మండల కేంద్రాల్లో 7 ఉన్నాయి. సాధారణంగా పట్టణాల్లో ఏటా, పల్లెల్లో రెండేళ్లకోసారి మార్కెట్ విలువలు పెంచాలి. వైకాపా పాలనలో పలుమార్లు ఇష్టమొచ్చినట్లు మార్కెట్ విలువలు పెంచేశారు. తణుకు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు తదితర చోట్ల గజం విలువ బయటకంటే శాఖాపరంగానే ఎక్కువగా ఉండటం గమనార్హం. పునర్విభజన తర్వాత నుంచి పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. స్థిరాస్తి వ్యాపారం పడకేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాకైనా ఆ రంగం పుంజుకుంటుందని చాలా మంది భావించినా అలా జరగలేదు. ఒక దశలో భీమవరంలో 20రెట్లు పెంచారని, ఇది దారుణమని పునఃపరిశీలన చేయాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు గతంలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మళ్లీ మరోసారి మార్కెట్ విలువ పెంచితే పరిస్థితి మరింత దిగజారే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు.

● గునుపూడి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో ప్రస్తుతం గజం కనీస విలువ రూ.10వేలు గరిష్ఠంగా రూ.66వేలు ఉంది. భీమవరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో రూ.70వేలు దాటిపోయింది.

● అన్ని చోట్ల కనీసం పది శాతం పెంచి వాణిజ్యంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఎక్కువ పెంచే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా జాతీయ రహదారులను ఆనుకుని ఉన్న పల్లెలు,పట్టణాల్లో ఈ ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశముంది. ఆకివీడు నుంచి ఉండి, భీమవరం, పాలకొల్లు మీదుగా కొత్త మార్గంలో అభివృద్ధి చేయనున్న 165 జాతీయ రహదారి వెంబడి విలువలు భారీగా పెంచే సూచనలున్నట్లు సమాచారం.

మాదిగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు మాదిగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **మాదిగ కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (24 జనవరి 2026, శనివారం), రేపు (25 జనవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

యువతకు భరోసా.. నారా లోకేశ్

రక్తదానం చేస్తున్న తెదేపా కార్యకర్తలు, పాల్గొన్న ఎమ్మెల్యే రామాంజనేయులు, సీతారామలక్ష్మి ఇతర నాయకులు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తూ భరోసా కల్పిస్తున్నారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, పార్టీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు అన్నారు. లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా రాయలంలోని జిల్లా రెడ్‌క్రాస్ భవనంలో శుక్రవారం కేక్ కోశారు. తెలుగు యువత ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పాతబస్టాండు వద్ద అన్నదానం, గంధం రాధ ఆధ్వర్యంలో బధిర పాఠశాల విద్యార్థులకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు, తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్, ఏఎంసీ ఛైర్మన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

రాళ్లదారి

ఆకివీడు నుంచి కాళ్ల మండలం జువ్వలపాలెం వెళ్లాలంటే నరకం చూడాల్సిందే. కొన్నేళ్లుగా ఈ రహదారి కనీసం మరమ్మతులకైనా నోచుకోలేదు. సుమారు 6 కి.మీ. పొడవునా రహదారి ఇదే పరిస్థితి. రహదారుల అభివృద్ధిలో భాగంగా రోడ్డును తిరగేసి వదిలేశారు. దీంతో వాహనాలు అదుపు తప్పుతూ తరచూ ప్రమాదాల బారిన పడుతున్నామని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి నిర్మాణం పూర్తి చేయాలని ప్రయాణికులు, వాహన చోదకులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, జువ్వలపాలెం(కాళ్ల)

అన్నా.. భోజనం ఎలా ఉంది?

అన్న క్యాంటీన్‌లో టిఫిన్ చేస్తున్న కలెక్టర్ నాగరాణి, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి తదితరులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అన్న క్యాంటీన్లలో ఆహార పదార్థాల నాణ్యతను కలెక్టర్ చదలవాడ నాగరాణి శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భీమవరంలోని రెండు క్యాంటీన్లను సందర్శించి పరిసరాల శుభ్రత పరిశీలించారు. క్యాంటీన్‌లో అల్పాహారం చేస్తున్న వారితో కలెక్టర్ మాట్లాడారు. పదార్థాలు వేడిగా, రుచిగా ఉంటున్నాయని పలువురు సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లలో పదార్థాల నాణ్యత విషయంలో ఫిర్యాదులొస్తే సహించేది లేదన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ ఎ.రాంబాబు పాల్గొన్నారు.

పౌరసరఫరాల వ్యవస్థ గాడినపడేనా?

స్మార్ట్‌కార్డులిచ్చినా తప్పని అవస్థలు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో తప్పిదాలను సరిదిద్ది పౌరసరఫరాల వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కొత్తగా స్మార్ట్‌కార్డులను అందుబాటులోకి తెచ్చింది. అయినా క్షేత్రస్థాయి పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. ఇప్పటికీ ఎదురవుతున్న పలు సమస్యలతో డీలర్లు, లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. స్మార్ట్‌కార్డులను పూర్తిగా సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానం చేయకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి.

ఎన్నో సమస్యలు

గతంలో ఏ డీలర్ పరిధిలో అయినా రేషన్ తీసుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు లబ్ధిదారుడి వివరాలు ఏ ప్రాంతంలో మ్యాపింగ్ అయి ఉంటే అక్కడే రేషన్ తీసుకోవాల్సి వస్తుంది. ఒక కార్డులో ఇద్దరు వృద్ధులు ఉండి వేలిముద్రలు పడకపోతే స్థానిక వీఆర్వో వేస్తే సరిపోయేది. ఇప్పుడు అలా జరగడం లేదు.

● గతంలో ఎండీయూ వాహనాల నిర్వాహకుల నుంచి ఈపోస్ యంత్రాలు, ఐరిస్ కిట్లు డీలర్లకు ఇవ్వాల్సి ఉన్నా చాలా చోట్ల ఇవ్వకపోవడంతో అధిక దుకాణాల్లో అవి లేవు. దీంతో ఒక డీలరు వద్దకి వచ్చిన వినియోగదారుడ్ని ఐరిస్ ఉన్న చోటుకు పంపాల్సి వస్తోంది.

● సరకులు పొందిన వారికి చివరిలో రసీదు ఇస్తారు. వాటికి సంబంధించిన పేపరు కూడా అన్ని దుకాణాలకు సరఫరా కావడం లేదు. రసీదు ఎవరైనా అడిగితే సమాధానం చెప్పలేక డీలర్లు తలపట్టుకుంటున్నారు.

ప్రభుత్వానికి వివరాలు పంపాం

44 మంది ఎండీయూ వాహనదారుల నుంచి ఇంకా ఐరిస్ కిట్లు రావాల్సి ఉంది. వాటిలో కొన్ని పోయినవి, పని చేయనివి ఉన్నాయంటున్నారు. ఆ వివరాలను ప్రభుత్వానికి పంపించాం. వాటి కోసం ఒక్కొక్కరి నుంచి రూ.6,400 చొప్పున వసూలు చేస్తున్నాం. ఈపోస్ యంత్రాలైతే అన్నీ అప్పగించారు. సరకులు ఏ డీలరు వద్దయినా తీసుకునే అవకాశం ఇప్పుడు కూడా ఉంది.

- రవిశంకర్, పౌరసరఫరాల సంస్థ జిల్లా సహాయ అధికారి

జిల్లాలో ఇలా..	మొత్తం రేషన్ కార్డులు	మొత్తం సభ్యులు	ఇప్పటికీ ఈకేవైసీ చేయించనివారు	రేషన్ దుకాణాలు
	5,57,079	15,88,465	55,998	1052

సాహసాల సేద్యం.. రబీ..!

అధిక ఎరువుల వినియోగంతో అనర్థాలు

ఉండి, న్యూస్‌టుడే: జిల్లాలో రబీ సాగు కోసం మోతాదుకు మించి ఎరువులు చల్లినచోట్ల ఎదురవుతున్న అనర్థాలు బయటపడుతున్నాయి. 20 మండలాల్లోనూ వరి చేలల్లో ఈ దఫా జింకుదాతు లోపం ఎక్కువగా కనిపిస్తోంది. పల్లపు భూములు.. మురుగు నీరు సరిగా ముందుకు పారనిచోట్ల సల్ఫైడ్ ఇంజూరీ తెగులు వ్యాప్తి చెందుతోందని శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు గుర్తించారు. పంట కాలువల్లోకి ఆక్వా చెరువుల నీరు చేరుతున్న చోట సాగు భూముల్లో చౌడు లక్షణాల శాతం రోజురోజుకీ పెరుగుతోందని అన్నదాతలు కలత చెందుతున్నారు. దీంతో ఈ'సారీ రబీ సాగు.. సాహసాల సేద్యం'గా తయారైంది.

90 శాతం నాట్లు పూర్తి

జిల్లాలో 2.30 లక్షల ఎకరాలు సాగు అంచనా. ఇందులో 90 శాతం నాట్లు పూర్తయ్యాయి. రాబోయే పది రోజుల్లో మిగిలినచోట్ల పూర్తవుతాయి. అధిక చోట్ల ఇప్పటికే వ్యవసాయం కౌలు రైతుల చేతుల్లోకి వెళ్లింది. నేల సంరక్షణకు చర్యలు నామమాత్రం అయ్యాయి. మక్తా, సాగు వ్యయం పోయినా.. కొంత మిగలాలంటే అధిక దిగుబడే ప్రధాన మార్గమైంది. దీంతో కౌలు రైతులు మోతాదుకు మించి ఎరువులు చల్లాలనే భావనతో ఉన్నారని వ్యవసాయ నిపుణులు వాపోతున్నారు.

పెదపుల్లేరులో జింకుదాతు లోపానికి గురైన దుబ్బులను పరిశీలిస్తున్న కేవీకే ప్రధాన శాస్త్రవేత్త మల్లికార్జునరావు

ఎర్రబడుతున్న వరి చేలు

ఖరీఫ్ పంట కోసిన వెంటనే రబీ సాగుకి భూములను హడావుడిగా దమ్ము చేసి ఊడ్చేస్తున్నారు. గత పంట తాలూకు మోడులు భూమిలో సరిగ్గా కుళ్లని పరిస్థితి. దీంతో అవసరమైన పోషకాలు అందక పిలకల దశలోనే చేలు ఎర్రబడిపోతున్నాయి. డెల్టాలో 5 ఏళ్ల నుంచి జింకు దాతు లోపం కనిపిస్తోంది. ఈ ఏడాది మరింత అధికమైంది. దమ్ములో జింకును అసలు చల్లడం లేదు. కాంప్లెక్స్ ఎరువులతో కొందరు కలిపి చల్లుతున్నారు. కాంప్లెక్స్ ఎరువులు దమ్ములోనే వేసుకోవాలి. నాట్లేసినచోట్ల జింక్‌లోప నివారణకు జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు లీటరు నీటిలో కలిపి అయిదు రోజుల వ్యవధిలో పైపాటుగా రెండుసార్లు చల్లుకోవాలి. గత పంట అవశేషాలు త్వరగా కుళ్లిపోయేందుకు డీకంపోజర్స్ వాడాలి. భూ సంరక్షణకు రబీ తరువాత చేలల్లో నవధాన్యాలు చల్లుకోవాలి. **- ఎన్.మల్లికార్జునరావు, ప్రధాన శాస్త్రవేత్త, కేవీకే, ఉండి.**

- జడ్.వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయాధికారి, భీమవరం.

పాత వస్తువులివ్వండి.. సరకులు తీసుకెళ్లండి

నేటి నుంచి భీమవరం, వాసవీ పెనుగొండలో స్వచ్ఛరథం ప్రారంభం

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న స్వచ్ఛ రథం కార్యక్రమం జిల్లాలో శనివారం ప్రారంభం కానుంది. ఈ పథకం నిర్వహణకు భీమవరం, పెనుగొండ మండలాల్లో ఇప్పటికే రథాలు సిద్ధం చేశారు. వాటిని నిత్యం ఆయా గ్రామాల్లో తిప్పుతారు. ఎవరైనా పొడైన, పాత వస్తువులిచ్చి దానికి తగినట్లుగా నిత్యావసర సరకులు పొందొచ్చు. పొడి చెత్త సేకరణ లక్ష్యంలో భాగంగా దీన్ని నిర్వహించనున్నారు. ఎంపీడీవో ఆధ్వర్యంలో ఒక వాహనాన్ని సమకూర్చారు. దాన్ని గ్రామాల్లోకి తీసుకెళ్లి నిర్వహించే వ్యక్తికి నెలకు రూ.25వేల చొప్పున చెల్లించనున్నారు.



భీమవరం మండల పరిషత్తు కార్యాలయం వద్ద సిద్ధం చేసిన వాహనం

ఇళ్ల నుంచి సేకరించే పాత వస్తువులు ఇనుము, పేపర్లు, పుస్తకాలు, అట్ట పెట్టెలు, ప్లాస్టిక్ సీసాలు, గాజు, స్టీలు, అల్యూమినియం వస్తువులకు ప్రతిదానికీ ధర నిర్ణయించారు. వాటికి బదులుగా సబ్బులు, కొబ్బరినూనె సీసాలు, టూత్ పేస్టులు, బ్రష్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, గోధుమ పిండి, మినప, వేరుశెనగ గుళ్లు, కందిపప్పు వంటి 17 రకాల సరకులు ఇస్తారు. వాటికి కూడా ఓ ధర నిర్ణయించారు. సేకరించిన పొడి వస్తువులను తీసుకెళ్లి పాత సామగ్రి కొనుగోలు చేసే కేంద్రాల్లో విక్రయిస్తారు. దీని ద్వారా పల్లెల్లో చెత్తను తొలగించినట్లవుతుంది. ఒక రకంగా ఇది వస్తుమార్పిడిలా ఉంటుంది కాబట్టి మంచి ఫలితాలొస్తాయనే అంచనాలో అధికారులున్నారు.

● 'తొలుత భీమవరం, వాసవీ పెనుగొండలో ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నాం. వచ్చే నెల నుంచి జిల్లాలోని మిగిలిన మండలాల్లోనూ ప్రారంభించేలా ఆలోచన చేస్తున్నాం' అని జిల్లా పంచాయతీ అధికారి రామ్‌నాథ్‌రెడ్డి తెలిపారు.

అడిగేవారు.. ఆపేవారు లేరు..!

నిబంధనలు పాటించని ట్రావెల్స్ బస్సులు

జనవరి 20న

ఓ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో భీమవరం పోలీసు బొమ్మ కూడలిలో డివైడర్‌ను ఢీకొట్టింది. స్థానికులు అక్కడికి చేరుకుని బస్సును వెనక్కి లాగారు.

జనవరి 21న

పాలకొల్లు నుంచి భీమవరం మీదుగా హైదరాబాద్ వెళ్తున్న ఓ ట్రావెల్స్ బస్సు నుంచి బుధవారం రాత్రి పొగలు రావడంతో ప్రయాణికులు కంగారుపడి బస్సును ఆపి కిందకు దిగిపోయారు. ఆందోళనకు గురైన ప్రయాణికులు అందులో ప్రయాణించేందుకు నిరాకరించారు.

.. ఇలాంటి ఘటనలతో బస్సు ప్రయాణమంటేనే జిల్లా ప్రజలు హడలిపోతున్నారు. గతేడాది కర్నూలులో జరిగిన రోడ్డు ప్రమాదం ఘటన మరువక ముందే వరుస ఘటనలు జరుగుతుండటం ప్రయాణికులను ఉలికిపాటుకు గురిచేస్తున్నాయి.

ఈనాడు డిజిటల్, భీమవరం, నరసాపురం, తణుకు, న్యూస్‌టుడే: జిల్లాలో భీమవరం-నరసాపురం, తణుకు-తాడేపల్లిగూడెం మీదుగా అరుణాచలం, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు ప్రైవేటు సర్వీసుల్లో ఎంతోమంది రాకపోకలు సాగిస్తున్నారు. ప్రయాణికుల రద్దీకి తగ్గట్టుగా దూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్టీసీలో తగినన్ని సర్వీసులు లేకపోవడంతో చాలామంది ట్రావెల్స్ బస్సులనే ఆశ్రయిస్తున్నారు. వాటి ఫిట్‌నెస్‌ను తనిఖీ చేయాల్సిన సంబంధిత అధికారులు ఏదైనా ప్రమాదం జరిగితేనో.. ఎవరైనా ఫిర్యాదు చేస్తేనో కదలడం లేదనే విమర్శలున్నాయి. వాస్తవానికి బస్సుల్లో పేలుడు స్వభావం ఉన్న వస్తువులు రవాణా చేయకూడదు. స్పీడ్ గవర్నింగ్ 80కి లాక్‌చేసి ఉండాలి. చాలా వరకు నిబంధనలకు దూరంగా ఉంటున్నాయి.

ఎక్కడపడితే అక్కడ..

జిల్లాలోని పట్టణాలు, మండల కేంద్రాల్లో ఎక్కడపడితే అక్కడ రహదారుల పక్కనే బస్సులు నిలుపుతుండటంతో సాయంత్రం 7 దాటాక తీవ్ర రద్దీ నెలకొంటుంది. జిల్లా వ్యాప్తంగా సమీకృత తనిఖీలు చేపట్టినప్పుడు నిషేధిత, పేలుడు స్వభావం ఉన్న వస్తువులను గుర్తించవచ్చు. ఇందుకోసం రవాణా, పోలీసు, ఆబ్కారీ, అటవీ, వాణిజ్య పన్నుల అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేయాలి. అలా చేసిన దాఖలాలు లేవు. పండగ నేపథ్యంలో నాలుగు రోజుల పాటు చేసిన తనిఖీల్లో 54 కేసులు నమోదు చేశారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

'ఇటీవల తరచూ తనిఖీలు చేస్తున్నాం, నిబంధనలు పాటించని యజమానులపై కేసులు నమోదు చేస్తున్నాం' అని జిల్లా రవాణా శాఖ అధికారి కృష్ణారావు తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

(c) eenadu

అభివృద్ధి పనుల పరిశీలన

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలో అభివృద్ధి పనులను కలెక్టర్ నాగరాణి శుక్రవారం పరిశీలించారు. ప్రాంతీయ ఆసుపత్రి సమీపంలో ఆక్రమణలు తొలగించిన చోట పచ్చదనంతోపాటు ద్విచక్ర వాహనాల పార్కింగ్‌గా ఉపయోగించాలని సూచించారు. చిన్న వంతెనపై ద్విచక్ర వాహనాలు మాత్రమే అనుమతించాలని ప్రయాణికులు కోరారు. అన్ని వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని కలెక్టర్‌కు విన్నవించారు. కమిషనర్ రామచంద్రారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

29న పెనుమంట్రలో పీజీఆర్ఎస్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల 29న పెనుమంట్ర మండల పరిషత్తు కార్యాలయంలో ప్రత్యేకంగా పీజీఆర్ఎస్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ నాగరాణి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల్ని వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో దీన్ని ఏర్పాటు చేస్తున్నామని.. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 257 చికెన్ స్కిన్‌లెస్ - 292. ఆహారపు పౌల్ట్రీ ఫార్మర్స్ & బ్రీడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర 172, 181, 192 చికెన్ విత్ స్కిన్ - 334 చికెన్ స్కిన్‌లెస్ - 344.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

ఆశల ఎర.. కష్టాల చెర!

విదేశాల్లో కొలువుల పేరిట మోసాలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే

ఆర్థికంగా స్థిరపడాలనే ఆశతో..

కష్టమైనా కొన్నేళ్ల పాటు తట్టుకొని పని చేస్తే అప్పులన్నీ తీర్చి ఆర్థికంగా స్థిరపడవచ్చని.. కుటుంబానికి మంచి భవిష్యత్తు కల్పించవచ్చనే ఆశతో కొందరు పొరుగుదేశాల్లో పనిచేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి వారి ఆశలను ఆసరాగా చేసుకొని కొందరు ఏజెంట్లు సకల సదుపాయాలతో ఉద్యోగాలు అంటూ మాయమాటలు చెప్పి భారీగా సొమ్ము వసూలు చేస్తున్నారు. తీరా అక్కడికి వెళ్లాక ఇళ్లలో పనులు, ఎడారుల్లో గొర్రెలు, ఒంటెల సంరక్షణ వంటి పనులు చేయాల్సి వస్తుండటం, యజమానులు వేధింపులతో నరకం అనుభవిస్తున్నారు. మరికొందరు సొమ్ము చెల్లించాక వీసాలు రాక, దళారులు పత్తాలేకపోవడంతో మోసపోతున్నారు. గతేడాది ఆరంభం నుంచి ఒక్క పాలకొల్లు నియోజకవర్గ పరిధిలో ఈ తరహా ఏడు కేసుల్లో 20 మంది వరకు మోసపోయి పోలీసులను ఆశ్రయించినట్లు అధికారులు చెబుతున్నారు.

☛ గల్ఫ్‌లోని పరిశ్రమలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ వాసవీ పెనుగొండకు చెందిన అబ్దుల్‌ఆలీం చెప్పిన మాటలు నమ్మి నరసాపురం పట్టణ వాసి రమేశ్ అతడికి రూ.2.78 లక్షలు చెల్లించారు. తీరా అక్కడికి వెళ్లాక ఓ ఇంట్లో పనికి కుదిర్చినట్లు తెలిసింది. కొద్ది రోజులకు అక్కడి యజమాని పెట్టే హింస భరించలేక రమేశ్ ఆ ఇంటి నుంచి బయటకు వెళ్లిపోగా పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. జరిమానా కడితే స్వదేశానికి తిరిగి పంపుతారని తెలియడంతో ఇక్కడి కుటుంబ సభ్యులు ఆ మొత్తాన్ని సమకూర్చి అబ్దుల్ ఆలీంకు ఇచ్చారు. ఈ సొమ్ము సరిపోదని ఇంకా కట్టాలని అతడు డిమాండ్ చేయడంతో రమేశ్ భార్య పోలీసులను ఆశ్రయించారు.

☛ హైదరాబాద్ వాసి బాల నరసింహ, అతడి కుటుంబ సభ్యులు కలిసి ఇతర దేశాల్లో ఉద్యోగాల పేరిట జిల్లాకు చెందిన కొందరు 10 మంది నుంచి కొన్నేళ్ల కిందట రూ.80 లక్షల వరకు వసూలు చేసి మోసగించారు. ఓ బాధితుడు ఫిర్యాదు చేయడంతో ఇటీవల పాలకొల్లు గ్రామీణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది.

గుర్తింపు తప్పనిసరి..

ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లాలనుకునే వారు ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందిన సంస్థలను సంప్రదించి.. నిబంధనలకు అనుగుణంగా అన్ని ప్రక్రియలు పూర్తి చేసుకోవాలని.. గుర్తింపు లేని ఏజెంట్లు, దళారుల మాటలు నమ్మవద్దని పాలకొల్లు గ్రామీణ సీఐ జి.శ్రీనివాస్ సూచించారు.

శిరస్త్రాణం ధరించి ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రాధాకృష్ణ, యువకులు

మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకల్లో శిరస్త్రాణాల పంపిణీ

తణుకు, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను తణుకులో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి భద్రతా మసోత్సవాలు పురస్కరించుకొని ట్రాఫిక్ నిబంధనల్ని గుర్తు చేస్తూ వంద మందికిపైగా యువకులకు ఉచితంగా శిరస్త్రాణాలు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలో ద్విచక్ర వాహనాలతో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శిరస్త్రాణం ధరించి ప్రయాణించాలని.. యువత భద్రతే లక్ష్యంగా మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారన్నారు. యువగళం ద్వారా ఎంతో మంది యువతను ప్రభావితం చేశారని కొనియాడారు.

పాల్గొన్న మహిళా క్రీడాకారులు, కళాశాల అధ్యక్షులు, సిబ్బంది

ప్రారంభమైన మహిళా సీనియర్ జాతీయ కబడ్డీ శిక్షణ శిబిరం

పెదతాడేపల్లి(తాడేపల్లిగూడెం పట్టణం), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలోని వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో 72వ మహిళా సీనియర్ జాతీయ కబడ్డీ శిక్షణ శిబిరం శుక్రవారం ప్రారంభమైంది. ఈ శిబిరానికి రాష్ట్ర నలుమూలల నుంచి ప్రతిభావంతమైన క్రీడాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షుడు గ్రంధి సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడల్లో మహిళల పాత్ర ఎంతో కీలకమని, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకునేలా శిక్షణ పొందాలని సూచించారు. ప్రిన్సిపల్ రత్నాకర్, అసోసియేట్ ప్రతినిధులు, రాష్ట్ర కబడ్డీ సంఘ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంపై శిక్షణ

అవగాహన కల్పిస్తున్న మోహన్‌రావు

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో శాస్త్రీయ పద్ధతుల్లో తేనెటీగల పెంపకంపై శిక్షణ కార్యక్రమాన్ని పెదవేగి మండలం విజయరాయిలోని అఖిల భారత సమన్వయ తేనెటీగల పరిశోధనా స్థానానికి శుక్రవారం క్షేత్ర పర్యటనకు వెళ్లారు. ఫలదీకరణంలో తేనెటీగల పాత్ర, ఆధునిక పరికరం, తేనె ఉత్పత్తి పెంపు మార్గాలు, పంటల దిగుబడిలో తేనెటీగల ఉపయోగాన్ని ప్రధాన శాస్త్రవేత్త మోహన్‌రావు వివరించారు. కేవీకే ప్రధాన శాస్త్రవేత్త పి.విజయలక్ష్మి, విస్తరణ శాస్త్రవేత్త అర్చన పాల్గొన్నారు.

ఆచార్య అఫ్సర్‌కు ఉమర్ అలీషా పురస్కారం

అఫ్సర్‌కు పురస్కారం అందజేస్తున్న పీఠాధిపతి, నిర్వాహకులు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: సర్వ మానవ సౌభ్రాతృత్వం, మహిళాభ్యుదయానికి ఉమర్ అలీషా పెద్ద పీట వేశారని విశ్వ విజ్ఞాన విద్య, ఆధ్యాత్మిక పీఠం (పిఠాపురం) తొమ్మిదో పీఠాధిపతి ఉమర్ అలీషా అన్నారు. భీమవరం ఆర్య వైశ్య వర్తక సంఘ భవనం(త్యాగరాజ భవనం)లో ఉమర్ అలీషా సాహితీ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అలీషా వర్ధంతి సభకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. 33 ఏళ్లుగా సాహితీ సేవలు అందిస్తున్న సమితి నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత కానూరి బదరీనాథ్ (తణుకు) రచించిన ఉమర్ అలీషా (1885-1945) 'జీవిత వైభవం' పుస్తకాన్ని పీఠాధిపతి, అతిథులు ఆవిష్కరించారు. అనంతరం ఉమర్ అలీషా సాహితీ సమితి అందిస్తున్న స్మారక సాహితీ పురస్కారాన్ని ప్రముఖ కవి, యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా, దక్షిణాసియా శాఖ అధ్యాపకుడు ఆచార్య అఫ్సర్ (అమెరికా)ను 'ఉమర్ అలీషా' పురస్కారంతో సత్కరించి జ్ఞాపిక, రూ.50,116 ప్రోత్సాహం అందజేశారు. అతిథులు సినీ గేయ రచయిత రసరాజు (తణుకు), సాహితీవేత్త ఎర్రాప్రగడ రామకృష్ణ (రాజమహేంద్రవరం), సమితి ఉపాధ్యక్షుడు మురళీకృష్ణ, కార్యదర్శి సురేష్‌చంద్రాజీ, కోశాధికారి శ్రీవెంకటేశ్వరశర్మ, సభ్యులు పాల్గొన్నారు.

క్షణాల్లో గుర్తించి.. ఆభరణం అప్పగించి!

హోంగార్డు నిజాయతీ

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న చవ్వాకుల నాగేశ్వరరావు శుక్రవారం పాలకొల్లు పట్టణ పరిధిలో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డుపై నాలుగున్నర కాసుల బంగారు గొలుసు(విలువ సుమారు రూ.5 లక్షలు) దొరికింది. అది తనకు ముందు మరో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మహిళలకు చెందిన గొలుసుగా ఆయన భావించి వెంటనే వారిని వెంబడించి ఆపారు. మీ గొలుసు పోగొట్టుకున్నారేమో చూసుకోండని ఆరాదీయగా.. వారిలో ఓ మహిళ మెడలో వేసుకున్న నల్లపూసల గొలుసు జారిపోయిందంటూ విలపిస్తూ చెప్పారు. దీంతో ఆయన గొలుసు వివరాలు తెలుసుకుని అది తనకు దొరికిందని.. బాధపడొద్దని చెబుతూ దానిని వారికి అందజేశారు. ఈ క్రమంలో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ విషయం తెలుసుకున్న నరసాపురం డీఎస్పీ శ్రీవేద, పాలకొల్లు గ్రామీణ సీఐ శ్రీనివాస్, యలమంచిలి ఎస్సై గుర్రయ్య తదితరులు నాగేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు.

మహిళలకు నల్లపూసల గొలుసు అందజేస్తున్న నాగేశ్వరరావు

ఇసుక నిల్వలు ముందుగానే సిద్ధం చేయండి

జూమ్ సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ నాగరాణి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే జిల్లాలో ఇసుక నిల్వలు ఉంచేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ ప్రతినిధులు, అధికారులతో ఆమె శుక్రవారం జూమ్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత ఏడాది జిల్లాలో ఏడు చోట్ల ఏర్పాటు చేసిన కేంద్రాల్లో 1,32,954 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉంచగా ఇప్పటి వరకు 17,052 మెట్రిక్ టన్నులు మాత్రమే వినియోగించుకున్నారని వెల్లడించారు. ఇసుక అవసరమైన వారు వెంటనే దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత ఏడాది లక్ష్యానికి మరో పది శాతం కలిపి 1,46,249 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉంచాలని స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణా లేకుండా చూడాలన్నారు. వివిధ అంశాలపై సమీక్షించారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, అదనపు ఎస్పీ భీమారావు తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రైతుల నమోదు వేగంగా చేయండి

గూగుల్‌మీట్‌లో మాట్లాడుతున్న రాహుల్‌కుమార్‌రెడ్డి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: అప్సడాలో ఆక్వా రైతుల వివరాలు నమోదు వేగంగా పూర్తి చేయాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దీంతోపాటు రీసర్వే, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన శుక్రవారం గూగుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో ఇంకా 40 వేల ఎకరాలకు సంబంధించిన ఆక్వా రైతులు అప్సడాలో నమోదు చేయించుకోవాలన్నారు. ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేయాలని.. ఎక్కడా తప్పులు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో డీఆర్వో శివన్నారాయణరెడ్డి, ఆర్డీవోలు, సర్వే విభాగం ఏడీ జాషువా, తహసీల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

PLOT FOR SALE

Vizag Commercial Venture Newly Launched at Bhogapuram, Airport Road. Suitable for all Types of Business. 9992273747.

కొమ్ముగూడెం, ద్వారకాతిరుమలలో కృష్ణమందిరం సెంటర్ దగ్గర ఉత్తరం& పడమర రోడ్లు గల 1360చ||గ|| రిజిస్ట్రేషన్ వాల్యూకే అమ్మబడును. ✆ 90302 25566

COMMERCIAL SPACE FOR SALE

AP NTR జిల్లా పెనుగంచిప్రోలు 6ఎ|| మామిడితోటతో మంచి ఆదాయం కలిగిన కళ్యాణ మండపాలు-2 (A/C, Non A/C) అన్ని వసతులతో 12.5CRకే అమ్మకం. ✆ 77997 95599.

AGRICULTURE LANDS

133 ఎకరాలు, రెండు పక్కల వాగు, పుష్కలమైన నీటి వసతి. ఒంగోలుకు 45 KM. మద్దిపూడి (M), చిమట(v). Ph: 8977500558

JOBS

ఏలూరు MRF షోరూమ్ నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వెంటనే సంప్రదించండి. ✆ 77801 29624.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ప్రీవసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

కావలెను: నిడదవోలు మం. శంకరాపురంలో హృదయాలయం మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు జీతం18,000, వార్డెన్లు స్త్రీ/పు జీతం14,000, కేర్‌టేకర్ స్త్రీ/పు జీతం16,000, వంట చేయువారు జీతం 14,000. ✆ 94933 08199, 94920 07476

SECURITY GUARDS

జై గణేష్ సెక్యూరిటీ సర్వీసెస్‌లో కొవ్వూరు, సగ్గొండ, తాడువాయిలలో సెక్యూరిటీ గార్డ్స్, 8గ డ్యూటీ, జీతం Rs. 15,000/-, PF, ESI, W/H, ✆ 63030 40953.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.75 పై॥

తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

అమ్మా..నాన్న.. చిన్ని క్షమించండి

పెన్నాడ రైల్వే క్వార్టర్‌లో వ్యక్తి ఆత్మహత్య

పాలకోడేరు, న్యూస్‌టుడే: నన్ను క్షమించండి.. అందరి కంటే ఎక్కువగా బాధ పెట్టిన అమ్మా.. నాన్న.. చిన్ని.. నన్ను క్షమించండి..అంటూ ఖాళీ సిగరెట్ పెట్టె అట్టపై రాసి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన పెన్నాడలో చోటుచేసుకుంది. పాలకోడేరు హెచ్‌సీ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం. సుమారు 35 నుంచి 38 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వ్యక్తి పెన్నాడ అగ్రహారంలోని పాడు పడిన ఒక రైల్వే క్వార్టర్ వంట గదిలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గుర్తుపట్టలేని విధంగా మృతదేహం ఉందని.. తెలుపు రంగుపై నలుపు చారలు కలిగిన పొడవు చేతుల చొక్కా, నీలం రంగు జీన్ ఫ్యాంటు ధరించి ఉన్నట్లు హెచ్‌సీ తెలిపారు. మృతి చెంది వారం రోజులు కావచ్చని అంచనా వేస్తున్నారు. వీఆర్వో సుబ్రహ్మణ్యం ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ నాగరాజు తెలిపారు. మరోవైపు మృతదేహం వేలాడుతున్న తీరును బట్టి స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

అదనపు కట్నం కేసులో నిందితుడికి అర్నెళ్ల జైలు

ఎన్నార్పీ అగ్రహారం (ఉండి), న్యూస్‌టుడే: అదనపు కట్నం కోసం వేధిస్తున్నారంటూ భార్య ఇచ్చిన ఫిర్యాదులో నేరం రుజువవ్వడంతో భర్తకు ఆర్నెళ్ల జైలు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని ఎస్సై నసీరుల్లా శుక్రవారం రాత్రి తెలిపారు. అదనపు కట్నం తీసుకురావాలని తన భర్త ఆంజనేయులు వేధిస్తున్నారని ఎన్నార్పీ అగ్రహారం గ్రామానికి కోట కనకమహాలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుపై 2019లో నాటి ఎస్సై ప్రసాద్‌కుమార్ కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారన్నారు. నేరం రుజువు కావడంతో భీమవరం సెకండ్ ఏజేఎఫ్ సీఎం కోర్టు న్యాయమూర్తి నామాల జ్యోతి పైవిధంగా తీర్పునిచ్చారన్నారు. అనంతరం తన భర్త ఆంజనేయులు ఎన్నార్పీ అగ్రహారం దారి మధ్యలో అడ్డగించి దాడి చేశారని బాధితురాలు కనకమహాలక్ష్మి ఇచ్చిన మరో ఫిర్యాదుపై నమోదైన కేసులో నేరం రుజువవ్వడంతో నిందితుడికి ఏడాది జైలు విధిస్తూ న్యాయమూర్తి జ్యోతి తీర్పునిచ్చారని ఎస్సై వివరించారు.

కొమరవరం శివాలయంలో భారీ చోరీ

రూ.20 లక్షల విలువైన ఆభరణాల అపహరణ

తణుకు గ్రామీణం,న్యూస్‌టుడే: తణుకు మండలం కొమరవరం శివాలయంలో గురువారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగులు తాళాలు పగులగొట్టి ఆలయంలోకి ప్రవేశించి సుమారు రూ.20 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను అపహరించుకుపోయారు. పోలీసులు, స్థానికుల కథనం.. గ్రామ శివారు ఉన్న శివాలయంలో పూజారి గురువారం రాత్రి ఆలయానికి తాళాలు వేసుకుని ఇంటికి వెళ్లారు. శుక్రవారం తెల్లవారుజామున తిరిగి వచ్చి చూసేసరికి ఆలయానికి వేసిన తాళాలు పగులగొట్టి కనిపించాయి. దీంతో భక్తులు వెంటనే ఆలయ నిర్వాహకులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆలయంలో పరిశీలించగా పార్వతీదేవి అమ్మవారి మంగళ సూత్రం, తాడు, కన్ను రేకులు తదితర నాలుగు కాసుల బంగారపు వస్తువులు, పలు స్వాముల ఏడు కిలోల వెండి కిరీటాలు చోరీ చేసినట్లు ఆలయ నిర్వాహకులు నిర్ధారించారు. అనంతరం నిపుణులు వచ్చి వేలిముద్రలు సేకరించారు. పోలీస్ జాగిలంతో పరిశీలించారు. ఈ సంఘటనపై ఆలయ పూజారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కె.చంద్రశేఖర్ తెలిపారు.

ఇద్దరు యానిమేటర్లపై కేసు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులో డ్వాక్రా మహిళలను బురిడీ కొట్టించి రూ.కోట్లు స్వాహా చేసిన ఇద్దరు యానియేటర్ల(ఆర్పీలు)పై శుక్రవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. ఆకివీడు సంత మార్కెట్ ప్రాంతానికి చెందిన లాభాని సుధారాణి, సుందరయ్య కాలనీకి చెందిన వడ్లమూడి హేమలత డ్వాక్రా సంఘాలకు సంబంధించి ఆర్పీలుగా పని చేస్తున్నారు. వారు డ్వాక్రా మహిళలను నమ్మించి వారికి తెలియకుండా వారి బ్యాంకు ఖాతాల నుంచి నగదు మళ్లించారు. సుధారాణి 19 సంఘాల సభ్యుల ఖాతాల నుంచి రూ.1,32,94,700, హేమలత 12 సంఘాల సభ్యుల ఖాతాల నుంచి రూ.1,08,39,800 నగదు స్వాహా చేసినట్లు, ఈ మోసంలో గతంలో బ్యాంకులో పనిచేసిన అధికారుల పాత్ర కూడా ఉందని ఆకివీడు మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎం.జయకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

25న రథ సప్తమి వేడుకలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమలలో ఈ నెల 25న రథ సప్తమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఈవో భద్రాజీ తెలిపారు. ఉదయం సూర్యప్రభ వాహనంపై, రాత్రి చంద్రప్రభ వాహనంపై స్వామివారి గ్రామోత్సవాలు జరుగుతా యన్నారు.

27న ఈపీఎఫ్‌వో 'నిధి ఆప్‌కే నికట్'

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే : ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని ఆయా జిల్లాల్లో 'నిధి ఆప్‌కే నికట్'ను ఈ నెల 27న నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ రాధానాథ్ పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి అనపర్తిలోని జీబీఆర్ విద్యాసంస్థ వద్ద ఉదయం 9 గంటల నుంచి నిధి ఆప్‌కే నికట్ జరుగుతుందన్నారు. మురమళ్లలోని వీరేశ్వరస్వామి ఆలయం (డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా), పిఠాపురం మున్సిపాలిటీ (కాకినాడ జిల్లా), యనమదుర్రులోని అశ్విని షిషరీస్ ప్రైవేట్ లిమిటెడ్ (పశ్చిమ గోదావరి జిల్లా), తుపాకులగూడెంలోని ఠాగూర్ లేబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్-1 (ఏలూరు జిల్లా) వద్ద నిధి ఆప్‌కే నికట్ శిబిరాలు ఉంటాయని తెలిపారు. ఆయా జిల్లాల పరిధిలోని పీఎఫ్ సభ్యులు, పింఛనుదారులు, ఎస్టాబ్లిష్‌మెంట్లు ఈ శిబిరాలకు హాజరై తమ సమస్యలపై ఫిర్యాదులు అందించవచ్చని, పింఛనుదారులు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌లు సమర్పించవచ్చని అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ తెలిపారు.

WALK-IN-INTERVIEW

MARGADARSI CHIT FUND PRIVATE LIMITED

REQUIRES ASSISTANTS IN BUSINESS DEVELOPMENT CUM RECOVERIES & OFFICE BOY FOR OUR PROPOSED NEW BRANCH AT TADEPALLIGUDEM

Business Development Cum Recoveries Assistants:

Male graduates with pleasing personality below 30 years with 2/3 years of experience in the relevant fields. Candidates having valid two wheeler driving licence are preferred. The above posts are mainly field oriented. Experience in chit fund/financial iinstitutions will be given preference.

Office Boy - 1 Position:

SSC Passed male candidate with pleasing personality below 30 years of Age.

Note: The selected candidates will have to undergo training at our Tanuku Branch for about 1 to 2 Months in all areas of operations of chit fund transactions and therafter will be posted at our proposed new branch at Tadepalligudem.

Please attend **WALK-IN-INTERVIEW ON 25TH JANUARY, 2026 (SUNDAY) AT EITHER OUR TANUKU OR BHIMAVARAM BRANCH from 10.30 A.M. to 2.00 P.M** alongwith latest Resume, xerox copies of certificates/ testimonals, recent colour Passport size photographs and copy of Pan Card, Aadhaar card & Bank Passbook First page at the following addresses:

Tanuku branch
The Senior Branch Manager,
MARGADARSI CHIT FUND PVT. LTD.
D.No.26-3-19, 1st Floor,
Satya Sneha Central,
Above Union Bank of India,
Alamurivari Street,
Tanuku - 534 211, A.P.
☎ Ph.No. 08819 - 223505/ 221059

Bhimavaram branch
The Chief Manager,
MARGADARSI CHIT FUND PVT. LTD.
D.No.3-1-150, UNDI Road,
Near Town Railway Station,
Bhimavaram - 534 201,
West Godavari Dist., A.P.
Ph.No. 08816 - 223174/ 224967

SUZUKI

YOUR JOURNEY TOWARDS EXCELLENCE.
SUZUKI WISHES YOU A
HAPPY REPUBLIC DAY

EXTENDED WARRANTY 10 YEARS & INSURANCE BENEFITS UP TO ₹8000*

LOAN UP TO 100%* | LOW ROI @ 5.99%** | NO HYPOTHECATION*

Ride safe. Wear a helmet.
*T&C apply Customer Offer includes Insurance Benefits & Extended Warranty.
**Above Low ROI scheme is on e-ACCESS
To know more visit our website www.suzukimotorcycle.co.in

Disclaimer The schemes and promotions offered by Sri Lakshmi Krishna motors pvt ltd are independently created and provided by us. They are not issued, endorsed, or affiliated with Suzuki Motorcycle India pvt limited. Any misunderstanding or confusion regarding the origin or terms of these schemes is unintentional. We encourage customers to clarify any concerns they may have with our dealership directly. Dealership reserves the right to withdraw schems/offers either partially or completely at any point of time to any customer. We appreciate your trust and patronage.

For further information, call Suzuki Motorcycle India Private Limited (Toll-Free): 1800-121-7996 (Mon-Sat from 9:00 am to 6:00 pm), or write to us at: customer.queries@suzukimotorcycle.in, Visit website: www.suzukimotorcycle.co.in for T&C or visit nearest Suzuki two-wheeler dealership for more.

శ్రీ కృష్ణా SUZUKI

ఏలూరు, సెల్: 9393794846 | భీమవరం, సెల్: 9393794848
తణుకు, సెల్: 9393494846 | తాడేపల్లిగూడెం, సెల్: 9948357666
మార్టేరు, సెల్: 99668 97599 | కొవ్వూరు, సెల్: 99486 11112

LIC HFL LIC HOUSING FINANCE LTD with you, for your dream home

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్లాట్ నెం.FF U3, 1వ అంతస్తు, కాశీరాజు కాంప్లెక్స్, ప్లాట్ నెం.11, 12, డి.నెం.7-222, జెపి రోడ్డు, తమ్మిరాజు నగర్, భీమవరం-534204. ఫోన్: 08816-255822

స్వాధీనతా ప్రకటన SARFA & ESI Act 2002 (అనుబంధం-IV) రూల్ 8(1) క్రింద స్థిరాస్తి కొరకు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 సెక్షన్ 13(12) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 3 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్‌లిమిటెడ్, ... నోటీసులో పేర్కొన్న బకాయిసొమ్ము నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా ... [illegible]

తేది: 20.01.2026, ప్రదేశం: భీమవరం — సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్యాటరీ వాహనం దగ్ధం

ఆకివీడు, న్యూస్‌టుడే: అజ్జమూరు గ్రామానికి చెందిన ఒక గృహిణి కుప్పనపూడి గ్రామానికి బ్యాటరీ ద్విచక్ర వాహనంపై శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరారు. అజ్జమూరు దాటి వెళ్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన గృహిణి వాహనం దిగి బయటపడ్డారు. ఈ సంఘటనలో వాహనం పూర్తిగా దగ్ధమైంది. చరవాణి కాలిపోయినట్లు స్థానికులు తెలిపారు.

భీమవరం

•భీమవరం •ఉండి

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చినకాపవరం (ఆకివీడు), న్యూస్‌టుడే: చినకాపవరం విద్యుత్తు ఉప కేంద్రంలో మరమ్మతుల కోసం శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పెద కాపవరం, త్రిపురాంతకపురం, చినకాపవరం, మహాలక్ష్మీపురం, రామయ్యగూడెం రోడ్డు, గుమ్ములూరు, తరటావ, ఆరేడు, కొల్లిపర్రు, పాములపర్రు గ్రామాల పరిధిలోని ఆక్వా చెరువుల లైన్లలో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు.

చట్టాన్ని కాపాడుకుందాం

తోకతిప్ప(భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: ఉపాధిహామీ చట్టాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు శ్రీనివాస్ అన్నారు. ఈ అంశంపై భీమవరం మండలం తోకతిప్పలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొత్తగా తీసుకొచ్చిన బిల్లును రద్దు చేయాలని కోరారు.

25న సూర్య నమస్కారాల పోటీలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: సంస్కార భారతి అఖిల భారత సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 25న ఆదివారం రథ సప్తమి సందర్భంగా సూర్య నమస్కారాల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. డీఎన్నార్ కళాశాల మైదానంలో ఉదయం 7 గంటల నుంచి విద్యార్థులకు పోటీలు ప్రారంభించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు కన్వీనర్ సీహెచ్. జగన్మోహన్ శుక్రవారం తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	భీమవరం గునుపూడి: 80085 74474
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? చినరంగనిపాలెంలో దోమలతో ఇబ్బంది పడుతున్నాం. ఫాగింగ్ చేయించండి **- బి.లక్ష్మి, గృహిణి**

? పారిశ్రామికవాడ పరిసరాల్లో చెత్త తీయరు, డ్రెయిన్లు శుభ్రం చేయరు. కార్మికులు ఎప్పుడు వస్తారో తెలియదు. ఇంటింటా చెత్త సేకరణ చేయడం లేదు. **- రాము, ప్రైవేటు ఉద్యోగి**

✔ చినరంగనిపాలెం, పారిశ్రామికవాడలో చెత్త, సిల్ట్ తొలగించి ఫాగింగ్ చేయిస్తాను **- సూర్యనారాయణరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

ఉండి, న్యూస్‌టుడే: ? పెదపేటలో మురుగు నీటి పారుదల వ్యవస్థ సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నాం. దుర్వాసన వెదజల్లుతోంది. డ్రెయినేజీల ప్రక్షాళన పనులు చేయించి బ్లీచింగ్ చల్లించాలని కోరుతున్నాం. **- మేరీ, పెదపేట**

✔ డ్రెయినేజీ ప్రక్షాళన పనులు ఇటీవలే చేయించాం. మరోసారి పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. **- అనిల్‌కుమార్, పంచాయతీ అభివృద్ధి అధికారి, ఉండి**

కాళ్ల, న్యూస్‌టుడే: ? కాళ్ల సినిమా హాల్ కూడలిలో నిత్యం మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. పెద్ద వాహనాలు వచ్చినప్పుడు ఆ నీరు చిమ్మి ఇళ్లలోకి చేరుతోంది. **- నాగేంద్రకుమార్, కాళ్ల**

✔ మురుగునీటి కాలువలు లేకపోవడం వల్ల ఈ సమస్య ఏర్పడుతోంది. కచ్చా డ్రెయిన్లు తవ్వుకునేలా చర్యలు తీసుకుంటాం. **- సతీశ్‌కుమార్, కార్యదర్శి, కాళ్ల**

వీరవాసరం, న్యూస్‌టుడే: ? తోలేరు ఎస్సీ కాలనీలో మురుగు డ్రెయిన్లు లేక ఇళ్ల మధ్యలో నీరు నిలిచిపోతోంది. **- రాజు**

✔ కచ్చా డ్రెయిన్లు తవ్విస్తాం **- ఫణికుమార్, పంచాయతీ కార్యదర్శి, తోలేరు**

వీధి దీపాల పునరుద్ధరణ పనులు

ఉండి, న్యూస్‌టుడే: మహదేవపట్నంలో పని చేయని వీధి దీపాల స్థానే వాటి పునరుద్ధరణ పనులు శుక్రవారం చేపట్టారు. 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో శుక్రవారం ప్రచురితమైన వార్తకు గ్రామ కార్యదర్శి జేవీటీ నాయుడు స్పందించి తగు చర్యలు చేపట్టారు.

వీరవాసరం, న్యూస్‌టుడే: ఈనెల 18న 'ఈనాడు'లో 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన ప్రచురితమైన వార్తకు వీరవాసరం పంచాయతీ కార్యదర్శి కె.లక్ష్మి స్పందించి పెదపేట మురుగు డ్రెయినులో వ్యర్థాల తొలగింపు పనులు చేయించారు. కొణితివాడ వారపు సంతలో వ్యర్థాలు పేరుకుపోయాయంటూ ఈనెల 23న ప్రచురితమైన వార్తకు పంచాయతీ కార్యదర్శి అలివేలుమంగతాయారు స్పందించి వ్యర్థాలు తొలగింపజేశారు.

మహా చండీ హోమం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని రోజువారీ మార్కెట్ ప్రాంతంలోని వనువులమ్మ ఆలయంలో శుక్రవారం మహా చండీ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, విశేష పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి సత్తెమ్మ జాతర

పెదపుల్లేరు (ఉండి), న్యూస్‌టుడే: పెదపుల్లేరు గ్రామ దేవత సత్తెమ్మ జాతర శనివారం నుంచి ప్రారంభమవుతుందని ఆలయ కమిటీ ఛైర్మన్ కలిదిండి రామకృష్ణంరాజు తెలిపారు. ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బంగారు, వెండి ఆభరణాలతో అలంకరించారు. అమ్మవారికి శనివారం ఉదయం దండులాతో జగ్గి జగన్నాధరావు - లక్ష్మీవారి కుటుంబ సభ్యులతో ఊరేగింపు జరుగుతుందని, అమ్మవారి కొలువు, ఊరేగింపు కనుల పండువగా జరిపిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఘనంగా కల్యాణోత్సవాలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని 'జలదుర్గ (పెద్దింట్లమ్మ) శక్తిస్వరూపిణి వార్షిక కల్యాణోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. మోరా శ్రీనివాసరెడ్డి, తోట లలిత దంపతులు పీటలపై కూర్చుని పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బాలాత్రిపురసుందరికి విశేష పూజలు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: వసంత పంచమి సందర్భంగా మెంటేవారితోటలోని బాలాత్రిపురసుందరి ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. శుక్రవారం అమ్మవారిని సరస్వతిదేవిగా అలంకరించి సహస్ర నామ కుంకుమ పూజలు భక్తుల సహకారంతో చేసినట్లు ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

మావుళ్లమ్మకు కాసు బంగారం సమర్పణ

రసీదు అందజేస్తున్న ప్రధానార్చకుడు, ధర్మకర్త

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మావుళ్లమ్మ ఆలయానికి పట్టణానికి చెందిన తోట సూర్యనారాయణ, విజయ భారతిగాంధర్వ దంపతులు కాసు బంగారం సమర్పించారు. శుక్రవారం అమ్మవారి సన్నిధిలో ధర్మకర్తల మండలి సభ్యుడు రామాయణం శ్రీనివాసరావుకు స్వర్ణం అందజేయగా వారితో ప్రధానార్చకుడు మల్లికార్జునశర్మ ప్రత్యేక పూజలు చేయించి అమ్మవారి ఆశీర్వాదం అందించారు. ధర్మకర్త, ప్రధానార్చకుడు రసీదు, శేషవస్త్రం, ప్రసాదం అందించినట్లు ఆలయాధికారి నగేష్ తెలిపారు.

సమస్యల చెంత.. వారపు సంత

వీరవాసరం, ఆకివీడు, న్యూస్‌టుడే: వీరవాసరం వారపు సంతలో రెండేళ్ల క్రితం రూ. 21 లక్షలతో నిర్మించిన షెడ్లను నేటికీ వినియోగంలోకి తీసుకురాలేదు. సంత నిర్వహించే ప్రాంతం పల్లంగా ఉండటం, డ్రెయిను సదుపాయం లేకపోవడంతో వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. షెడ్లు వినియోగంలోకి తీసుకురాకపోవడంతో వ్యాపారులు బరకాలు కట్టుకొని దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు.

ఈ సంతలో ఏటా మార్కెట్ వేలం పాటల ద్వారా పంచాయతీకి రూ.5 లక్షల వరకూ ఆదాయం వస్తోంది.

★ ఆకివీడు నగర పంచాయతీ వారపు సంత ద్వారా పంచాయతీకి పన్నుల రూపంలో ఏటా రూ. 3.30 లక్షలు వస్తోంది. ఎంత ఆదాయం వచ్చినా వారపు సంతలో సౌకర్యాలు కరవయ్యాయి. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

ఆకివీడు: వెలవెలబోతూ..

వసతులు శూన్యం..

భీమవరం, ఉండి నియోజకవర్గాల్లోని పెద్ద పంచాయతీలు, ఆకివీడు నగర పంచాయతీలో వారపు సంతలు ఏర్పాటు చేస్తున్నారు. ఆకివీడు, వీరవాసరం, శృంగవృక్షం, పాలకోడేరు, ఉండి, గొల్లవానితిప్ప, రాయకుదురు తదితర గ్రామాల్లోనూ వాటిని నిర్వహిస్తున్నారు. పెద్ద పంచాయతీలకు ఏటా రూ.30 లక్షల వరకూ ఆదాయం వస్తోంది. చిన్న పంచాయతీల్లో సుమారు రూ.10 లక్షల వరకూ ఆదాయం సమకూరవచ్చు. అయినా వసతులు, సౌకర్యాలు మెరుగుపరచడంలో అధికారులు, పాలకులు శ్రద్ధ వహించడం లేదు. నాయకులు తమకు అనుకూలమైన వారికి వేలం దక్కేలా చక్రం తిప్పుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

వీరవాసరం: నిరుపయోగంగా షెడ్లు

ఆక్రమణలతో ఇబ్బందులు

భీమవరం, ఉండి నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో వారపు సంత స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయి. దీంతో కొందరు వ్యాపారులు రహదారులపై మాంసం, చేపలు, కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేశారు. దుకాణాల వద్దకు శునకాలు చేరడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

ఈ ఘటనలపై పలువురు అధికారులకు ఫిర్యాదు చేశారు.

చర్యలు చేపడతాం

వారపు సంతల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశిస్తాం. వీరవాసరంలో నూతన షెడ్లను వ్యాపారులకు కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నాం.

- కేఎం. వైభవతి, ఎంపీడీవో, వీరవాసరం

రెండు నియోజకవర్గాల్లో ఇలా..	మండలాలు: 6	పంచాయతీలు: 104	ఏటా ఆదాయం: సుమారు రూ. 40 లక్షలు

సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన నాయకుడు లోకేశ్

కాళ్ల, న్యూస్‌టుడే: తెదేపా కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన తొలి నాయకుడు మంత్రి నారా లోకేశ్ అని తెదేపా కాళ్ల మండలాధ్యక్షుడు ఆరేటి వెంకటరత్నప్రసాద్ అన్నారు. ఆయన జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం కాళ్ల ప్రధాన కూడలిలో కేకు కోసి పంచిపెట్టారు. అనంతరం పార్టీ గ్రామ అధ్యక్షుడు పెంటపాటి వెంకటనాగేశ్వరరావు సహకారంతో వృద్ధులకు దుప్పట్లు, పాఠశాలల్లోని విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేశారు. జిల్లా నాయకుడు జీవీ నాగేశ్వరరావు, డీసీ ఛైర్మన్‌లు శివరామరాజు, ఫణిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉండిలో దుప్పట్ల పంపిణీ

ఉండి, న్యూస్‌టుడే: తెదేపా మండల అధ్యక్షుడు కరిమెరక నాగరాజు ఆధ్వర్యంలో మంత్రి లోకేశ్ జన్మదిన కేక్ కోసి పేదలు, మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. గ్రామ తెదేపా అధ్యక్షుడు కాగిత బుజ్జి అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా అధికార ప్రతినిధి వనిమా శ్రీనివాస్, డీసీ వైస్ ఛైర్మన్ మంతెన సాయిలచ్చిరాజు, సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షుడు దాసరి వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాలకోడేరు, న్యూస్‌టుడే: మోగల్లు కూడలిలో తెలుగు యవత ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు కేకు కోసి కార్యకర్తలు, అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా యువతకు క్రికెట్ కిట్లు అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి బాబు, సొసైటీ ఛైర్మన్ కొత్తపల్లి నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: స్థానిక తెదేపా కార్యాలయంలో కేకు కోసి మంత్రి లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం బాలికల ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు, పండ్లు అందజేశారు. ఏఎంసీ ఛైర్మన్ బొల్లా వెంకట్రావు, తెదేపా మండల అధ్యక్షుడు కోపల్లి సాయిబాబు, పట్టణ అధ్యక్షుడు గంధం ఉమా తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆకివీడు: రక్తదాన శిబిరంలో నాయకులు, కార్యకర్తలు

శిరస్త్రాణం ధరిద్దాం

అవగాహన ప్రదర్శనలో పోలీసు అధికారులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రయాణ సమయాల్లో శిరస్త్రాణం ధరించాలని డీఎస్పీ రఘువీర్ విష్ణు తెలిపారు. రోడ్డు ప్రమాద మృతుల్లో తలకు గాయమైనవారు ఎక్కువగా ఉంటున్నారన్నారు. శిరస్త్రాణంపై అవగాహనతోపాటు చట్టం గురించి వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎస్పీ అద్నాన్ నయిం అస్మి ఆదేశాలతో ఈ నెల 28న ఉదయం 9 గంటలకు భీమవరంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. ఉద్యోగులు, రాజకీయ పార్టీలకు చెందినవారు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు, యువత, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొంటారన్నారు.

కళాపరిషత్ నూతన కార్యవర్గం ఏర్పాటు

వీరవాసరం, న్యూస్‌టుడే: మార్చి నెలలో నాలుగు రోజుల పాటు వీరవాసరం కళా పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి నాటిక పోటీలు నిర్వహించనున్నట్లు కళా పరిషత్ అధ్యక్షుడు గుండా రామకృష్ణ తెలిపారు. శుక్రవారం వీరవాసరం కళా పరిషత్ సర్వ సభ్య సమావేశాన్ని రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. పరిషత్ అధ్యక్షుడిగా గుండా రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఆకుల లీలాకృష్ణ, రాయపల్లి వెంకట్, ప్రధాన కార్యదర్శిగా పాలా ఆంజనేయులు, సహాయ కార్యదర్శులుగా గ్రంధి రత్నకిశోర్, సురేశ్‌బాబు, కోశాధికారిగా తోలేటి వెంకటేశ్వరరావుతోపాటు మరో 25 మంది సభ్యులతో కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అసలే మలుపు.. అక్కడే గుంత

భీమవరం-ఎల్‌వీఎన్‌పురం ప్రధాన మార్గంలో కొమరాడ గ్రామ ప్రవేశంలో ఉన్న మలుపు ప్రమాదకరంగా ఉంది. పైగా అదే ప్రాంతంలో భారీ గుంత కూడా ఏర్పడింది. ఈ దారి నిత్యం వాహన రాకపోకలతో రద్దీగా ఉంటోంది. ఎనిమిది గ్రామాలకు చెందిన వేలాది మందికి ఇదే ప్రధాన మార్గం. దీనిపై ర.భ.శాఖ ఏఈ రాజశేఖర్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా రహదారి పనులు చేయాల్సి ఉందని.. అందులో భాగంగా సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, భీమవరం గ్రామీణ**

ఇదండీ.. భీమవరం పచ్చదనం

నిరుపయోగంగా వదిలేసిన కుండీలు

పక్కన పడేసిన మొక్కలు

భీమవరం పట్టణంలో పచ్చదనం అభివృద్ధి కోసం ప్రజాధనంతో కొనుగోలు చేసిన కుండీలు, మొక్కలు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మూలకు చేరాయి. ఇలాగైతే పచ్చదనం ఎలా సాధ్యమని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీనిపై పురపాలక కమిషనర్ కె.రామచంద్రారెడ్డి వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా వెంటనే మొక్కలు నాటిస్తానని తెలిపారు. **- న్యూస్‌టుడే, భీమవరం పట్టణం**

కాలువలున్నది చెత్త కోసమేనా?

భీమవరం మండలం గొల్లవానితిప్ప పంచాయతీలోని చెత్తను సమీపంలోని యనమదుర్రు డ్రెయిన్ వెంబడి గుట్టలుగా పారబోస్తున్నారు. ఈ చెత్తతో డ్రెయిన్ క్రమంగా పూడుకపోతోంది. తీవ్రమైన దుర్వాసనతో ప్రజలు హడలిపోతున్నారు. దీనిపై పంచాయతీ విస్తరణాధికారి రామాంజనేయప్రసాద్‌ను సంప్రదించగా వెంటనే చెత్త తొలగింపజేస్తామన్నారు. **- న్యూస్‌టుడే, గొల్లవానితిప్ప(భీమవరం గ్రామీణ)**

వంతెనపై గోతులు.. చోదకులకు వెతలు

భీమవరం పట్టణంలోని ప్రకాశం చౌక్ వంతెనపై గుంతలు ఏర్పడి ఊచలు బయట పడ్డాయి. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే వంతెనపై ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఊచలు వాహన టైర్లకు గుచ్చుకుంటున్నాయి. వంతెనపై నీరు నిలవకుండా ఏర్పాటు చేసిన గుంతలపై ఇనుప ఛత్రం లేకపోవడంతో పాదచారులు తరచూ గుంతలో పడి గాయాలపాలవుతున్నారు. దీనిపై పురపాలక సంఘం కమిషనర్ కె.రామచంద్రారెడ్డి వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. **- న్యూస్‌టుడే, భీమవరం పట్టణం**

హమ్మయ్య.. వ్యర్థాలు తొలగించారు

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: భీమవరంలో ప్లాస్టిక్, పాలిథిన్ సంచులు నిషేధం పూర్తి స్థాయిలో అమలు కాకపోవడంతో మురుగు కాలువలు దయనీయంగా మారాయి. పట్టణంలో పలు వార్డులకు అనుసంధానంగా ఉన్న పాత యనమదుర్రు మురుగు కాలువలో పాలిథిన్ సంచులు, సీసాలు, చెత్త పేరుకుపోయాయి అంటూ 'ఈనాడు'లో 'ప్లాస్టిక్ వ్యర్థాల కాలువ!' శీర్షికన ప్రచురించిన చిత్ర కథనంపై అధికారులు స్పందించారు. పురపాలక పారిశుద్ధ్య అధికారి చంటి శుక్రవారం ఉదయం సుమారు 10 మంది పారిశుద్ధ్య కార్మికులతో కాలువలో శుభ్రం చేయించడంతో పలువురు ఆనందం వ్యక్తం చేశారు.

సాధనతో మంచి దస్తూరి

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులతో చిన్నప్పటి నుంచి సాధన చేయిస్తే మంచి చేతిరాత అలవడుతుందని అనాకోడేరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్యభగవాన్ రాజు అన్నారు. పాఠశాలలో శుక్రవారం నేషనల్ హ్యాండ్ రైటింగ్ డే నిర్వహించారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు చక్కటి దస్తూరి దోహదపడుతుందన్నారు.

పోలీసులకు యూనిఫామ్ పంపిణీ

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: మావుళ్లమ్మ వార్షికోత్సవాలు, సంక్రాంతి సందర్భంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా సేవలు అందించిన పోలీసుశాఖ సిబ్బందికి భీమవరం క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. డీఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో డీఎస్పీ రఘువీర్‌విష్ణు చేతులమీదుగా శుక్రవారం వాటిని అందజేసినట్లు క్లాత్ మర్చంట్స్ ప్రతినిధులు తెలిపారు.

తాగునీరు రాదు.. మురుగు పోదు

జనాభా: 2,700

ప్రధాన ప్రాంతాలు: ధర్మాపురం అగ్రహారం, శ్రీనగర్ కాలనీ, వివేకనంద కాలనీ, ఆకివీడు ప్రధాన రహదారి ప్రాంతం

ఆకివీడు, న్యూస్‌టుడే: నగర పంచాయతీలోని 15వ వార్డు ప్రజలు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు, మురుగునీరు, రహదారులు, డ్రెయినేజీలు, దోమలు, వీధి కుక్కలు తదితర సమస్యలతో జనం సతమతమవుతున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ కృష్ణ మోహన్ చెప్పారు.

● ధర్మాపురం అగ్రహారంలోని ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకు శిథిలావస్థలో ఉంది. కొత్త ట్యాంకు నిర్మించాలి. ● రెండు ఫిల్టర్‌బెడ్లు, సంపు మరమ్మతులు చేయించాలి. ● ఫిల్టర్‌కాని నీటినే కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్నారు. స్థానికులు కొనుగోలు చేసుకున్న నీటితో దాహార్తిని తీర్చుకుంటున్నారు. ● నాలుగు సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలి. ● శ్రీనగర్ కాలనీలో రెండు సీసీ డ్రెయినేజీలు నిర్మించాలి. ● వివేకనంద కాలనీలో రెండు సీసీ రోడ్లు, ఒక డ్రెయినేజీ నిర్మించాలి. ● ఇదే ప్రాంతంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. కొత్తగా పైపులైన్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్య పరిష్కరించాలి. ● పలు చోట్ల వేలాడుతున్న విద్యుత్తు తీగలను సరిచేయాలి. ● పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపడాలి. ● దోమలు, కుక్కల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి

శిథిలావస్థలో వాటర్ ట్యాంకు

పాడి సంపద మరింత పెరగాలి

విస్సాకోడేరు(పాలకోడేరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని జిల్లాలో పాడి సంపద మరింత పెంచుకోవాలని పశుసంవర్ధకశాఖ జిల్లా ప్రత్యేక అధికారిణి ఎం.రత్నజ్యోతి రైతులకు సూచించారు. శుక్రవారం విస్సాకోడేరు పశువుల ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పశువులకు నట్టల నివారణ మందు తాగించడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆమె రైతులకు తెలియజేశారు. రైతులకు మినరల్ దాణా, మందులు అందజేశారు. జిల్లా పశువైద్యాధికారి కోటిలింగరాజు, డీడీ జావర్‌హుస్సేన్, మండల పశువైద్యాధికారిణి హేమ తదితరులు పాల్గొన్నారు.

పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

కాళ్లకూరు(కాళ్ల), న్యూస్‌టుడే: పాడి రైతులకు మరింత చేరువలో ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తోందని ఏడీఏ డాక్టర్ జి.మల్లేశ్వరరావు అన్నారు. కాళ్లకూరులో ప్రత్యేక శిబిరం నిర్వహించి పశువులకు వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. 12 పశువులకు గర్భకోశ చికిత్స, 82 పశువులకు జలగ మందులు, 200 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను రైతులకు అందజేశారు. సర్పంచి సాదు శ్రీదేవి, పశువైద్యాధికారి కెల్లా భార్గవిసత్య, డాక్టర్ బి. అజయ్, పశువైద్య సహాయకులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా కాలువ గట్టు రహదారి

అంచు దిగితే అంతే..

ఎన్నార్పీ అగ్రహారం - మహదేవపట్నం మధ్య ఉండి పంట కాలువ గట్టు మార్గాలు వివిధ చోట్ల ప్రమాదభరితంగా మారాయి. కాలువ గట్లు ఇప్పటికే వివిధ చోట్ల బలహీనంగా తయారయ్యాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో వీటి సంరక్షణకు ఏమాత్రం పట్టించుకోకపోవడమే దీనికి ప్రధాన కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కాలువ గట్ల మార్గాలపై రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సర్వీబాదులు, తడికెలతో గతంలో తాత్కాలిక చర్యలు చేపట్టినచోట్ల ప్రస్తుతం అవి కనుమరుగైపోతున్నాయని పలువురు ఆవేదన చెందుతున్నారు. బలహీనపడిన మార్గాలతోపాటు గట్ల సంరక్షణకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మహదేవపట్నం(ఉండి)**

రహదారులు శుభ్రం చేస్తున్న రామకృష్ణంరాజు, గోపాలకృష్ణంరాజు తదితరులు

పెదపుల్లేరును శుభ్రంగా తీర్చిదిద్దేందుకు కృషి

పెదపుల్లేరు (ఉండి), న్యూస్‌టుడే: పరిశుభ్రమైన గ్రామంగా పెదపుల్లేరును తీర్చిదిద్దేందుకు పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలతో కలిసి కృషి చేస్తున్నామని ఉండి ఏఎంసీ ఛైర్మన్ కలిదిండి రామకృష్ణంరాజు (శ్రీనుబాబు) తెలిపారు. ఉండి నుంచి పెదపుల్లేరు గ్రామ శివారు వరకూ రహదారులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, చెత్త తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను పెదపుల్లేరు సహకార సంఘం ఛైర్మన్ కలిదిండి గోపాలకృష్ణంరాజు, ఉపసర్పంచి కనుమూరు ఇంద్రావతి శ్రీనివాసరాజు, గ్రామ తెదేపా అధ్యక్షుడు నడింపల్లి సత్తిబాబు తదితరులతో కలిసి శుక్రవారం ఆయన పర్యవేక్షించి మాట్లాడారు.

రహదారి భద్రత.. అందరి బాధ్యత

ప్రదర్శనతో అవగాహన కల్పిస్తున్న విద్యార్థినులు

ఆకివీడు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం ఆకివీడులో రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గాంధీ విగ్రహం కూడలి వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో భీమవరం వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కేఎస్ఎన్ ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. రహదారి భద్రతా నిబంధనలు తెలియజేశారు. ఆదిత్య విద్యా సంస్థల విద్యార్థులు రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం, హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం, వేగ పరిమితి పాటించడం, చరవాణి వాడకుండా ఉండటం వంటి అంశాలను ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించిన తీరు ఆలోచింపజేసింది. రవాణా శాఖ అధికారులు తేజ, నాగేంద్ర పాల్గొన్నారు.

రూ.1.18 కోట్ల రుణాల అందజేత

వ్యాపారులకు నమూనా చెక్కు అందజేస్తున్న కమిషనర్ రామచంద్రారెడ్డి, బ్యాంకు, మెప్మా అధికారులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పీఎం స్వనిధి 2.0లో భాగంగా వీధి వ్యాపారులకు భీమవరంలో శుక్రవారం క్రెడిట్ కార్డులు అందజేశారు. పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ ఎ.రాంబాబు, మెప్మా పీడీ హెప్సిబా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 466 మంది వీధి వ్యాపారులకు రూ. 1.18 కోట్ల రుణాలు అందజేశారు.

నేతాజీ సుభాష్‌చంద్రబోస్‌కు నివాళి

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శుక్రవారం నర్సయ్య అగ్రహారంలో విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి ఫార్వర్డ్‌బ్లాక్ అధ్యక్షుడు లంక కృష్ణమూర్తి పూలమాల వేసి నివాళులర్పించారు. ★ డీఎన్నార్ కళాశాల క్రీడా మైదానంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. క్లబ్ ప్రతినిధులు, వాకర్స్ సభ్యులు, కాఫీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి తెలిపారు. ఆ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ప్రజాఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. తెదేపా పట్టణాధ్యక్షుడు మద్దుల రాము, ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్, భీమవరం మండల కమిటీ అధ్యక్షుడు కొయ్యలగడ్డ గణపతి, ప్రధాన కార్యదర్శి కోళ్ల సీతారాం తదితరులు పాల్గొన్నారు.

అమృతమూర్తికి
9వ వర్ధంతి ఘన నివాళి
ALL THE TIMES MADAM IS GREAT
మీరు భౌతికంగా మా మధ్య లేక పోయినా మా స్మరణలో మీ జ్ఞాపకాలు నిత్యం పదిలం. గునుపూడి-భీమవరం దేవాలయములలో ఒనరించిన నిత్య భగవంతుని సేవ, హిందూ ధర్మ పరిరక్షణ కృషి, బాలికా ఉన్నత విద్యకై ప్రోత్సాహము, స్వయం పోషకత్వానికి బాట స్త్రీ జాతికి గర్వకారణము. ఉన్నత మానవ విలువలు గొప్ప నాయకత్వ లక్షణాలు, సదా భగవంతుని సన్నిధిలో మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ..
భర్త: కందికట్లు ప్రభాకరరావు, Retd. from B.S.N.L.
కుమార్తెలు: నాగ విజయలక్ష్మీ హారిక - Asst. General Manager, B.S.N.L.
అల్లుళ్ళు: దాసరి దేవేంద్ర కుమార్ - TCS Sr. Consultant, Hyd.
మనవరాలు: భావ్య నందన,
అనూష తేజ్ - TAFE, Melbourne
భాస్కర రవికిరణ్ బాబు - Solution Architect, Australian Catholic University, Melbourne
మనవలు: ఆదిత్, నిహిత్
స్వర్గీయ శ్రీమతి కందికట్లు లక్ష్మీభాయి గారు
జననం: 22-03-1957 కాకినాడ
మరణం: 24-01-2017 గునుపూడి - భీమవరం

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

నేడు హోమియో వైద్యశిబిరం

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి కాపు కల్యాణ మండపంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు విశ్వ మానవత సంస్థ సభ్యుడు భాగవతుల సీతారామమూర్తి తెలిపారు. అన్ని రకాల వ్యాధులకు కాకినాడకు చెందిన వైద్యురాలు తిరుపతమ్మ పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందిస్తారని చెప్పారు.

25న పూర్వ విద్యార్థుల సమావేశం

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం వైఎన్ కళాశాలలో 1974-80 మధ్య ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమావేశం ఈ నెల 25న జరగనుంది. ఉదయం 10 గంటలకు నిర్వహించే సమావేశానికి నాటి విద్యార్థులంతా తరలిరావాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు పాలంకి సుబ్బరాయన్ కోరారు.

102 శంఖాలతో అభిషేకాలు

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: వాసవీశాంతిధాంలో నగరేశ్వర సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరం తృతీయ వార్షికోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. నగరేశ్వరస్వామికి, ద్వాదశ జ్యోతిర్లింగాలకు 102 శంఖాలతో అభిషేకాలు, లక్ష నవరత్నాభిషేకం, భస్మాభిషేకం, అన్నకూటోత్సవం నిర్వహించారు. అనంతరం రుద్రహోమం చేశారు. కుసుమ పుత్రి వాసవీ మహిళామండలి, మాధవీ హరినాథ్ బృందం ఆధ్వర్యంలో భక్తి గీతాలు ఆలపించారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం : 80085 74504	ఆచంట: 90631 44737
పాలకొల్లు : 80085 74510	వాసవీ పెనుగొండ: 80085 74469
పోడూరు : 90631 44741	పెనుమంట్ర: 91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? మాధవాయిపాలెంలో రహదారి పల్లంగా ఉండటంతో డ్రెయిన్లో మురుగు పొంగి రోడ్డుపైకి చేరుతోంది. - కె. నాగేంద్ర, నరసాపురం

✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

నరసాపురం, న్యూస్‌టుడే: ? ప్రాంతీయ ఆసుపత్రి సమీపాన వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళ ఆసుపత్రికి వచ్చి వెళ్లే వారు ఇబ్బంది పడుతున్నారు. - మండెల లక్ష్మణకుమార్

✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. - ఆర్ గంగావరప్రసాద్, పురపాలక డీఈ

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? కేపీపాలెంలో విద్యుత్తు ఉపకేంద్రం సమీపాన చెత్త వేస్తున్నారు. వ్యర్థాలు చెల్లాచెదురై పారిశుద్ధ్యం క్షీణిస్తోంది. -కె.చినబాబు, పేరుపాలెం

✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి చెత్త వేయకుండా తగు చర్యలు తీసుకుంటాం. - ఎం.నవీన్‌కిరణ్, డిప్యూటీ ఎంపీడీవో

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? భార్గవి నగర్‌లో కొద్ది రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. - సాయి, పాలకొల్లు

✔ మరమ్మతులు చేయిస్తాం. - రాజ్‌కుమార్, పురపాలక డీఈ

పోగేసి.. పోగేసి!

పల్లె స్వచ్ఛత మూణ్నాళ్ల ముచ్చటే..

ఆచంట, న్యూస్‌టుడే

సంక్రాంతికి ముందు నరసాపురం డివిజన్ పరిధిలో అన్ని పంచాయతీల్లో రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్త కుప్పలు తొలగించి శివారు ప్రాంతాలకు తరలించారు. దీంతో పల్లెలన్నీ పండగ రోజుల్లో కొత్త శోభ సంతరించుకున్నాయి. ఇదంతా మూణ్నాళ్ల ముచ్చటగానే మారింది. వారం రోజుల వ్యవధిలోనే మళ్లీ రోడ్ల పక్కన చెత్తకుప్పలు పేరుకుపోయాయి. వీటికి రాత్రి వేళ సిబ్బంది గుట్టుగా నిప్పుపెడుతున్నారు. వీటి నుంచి వెలువడే దట్టమైన పొగతో వాహనదారులు, చుట్టుపక్కల నివాసితులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు.

మేజర్ పంచాయతీల్లో జటిలం.. మేజర్ పంచాయతీలు, పట్టణాలకు చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో జనావాసాలు వేగంగా విస్తరిస్తుండటంతో చెత్త సమస్య నానాటికీ జటిలమవుతోంది. డంపింగ్ యార్డులు లేకపోవడంతో రహదారులు, చెరువులు, కాలువ గట్ల వెంబడి చెత్త దిగుమతి చేస్తున్నారు. ఆచంట, వాసవీ పెనుగొండ, మొగల్తూరు, మార్టేరు, పాలకొల్లు గ్రామీణ పంచాయతీల్లో ఈ సమస్య ఉంది.

ఆచంట- పాలకొల్లు రహదారి పక్కన పేరుకుపోయిన వ్యర్థాలు

● ఆచంటలో సంపద కేంద్రం వద్ద స్థలం వ్యర్థాల గుట్టలతో నిండిపోయింది. ఇటీవల పొక్లెయిన్ ఆ ప్రాంతాన్ని చదును చేయగా రోజుల వ్యవధిలోనే చెత్త పెరిగిపోయింది. ఆచంట- పాలకొల్లు, ఆచంట- మార్టేరు, ఆచంట- సిద్ధాంతం ప్రధాన రహదారుల్లో అంచుల్లోనూ పలు చోట్ల భారీగా వ్యర్థాలు పేరుకుపోయాయి.

ప్రచారంతో సరి.. పంచాయతీల్లో తగినంత మంది పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడం, చెత్త వేసేందుకు స్థలాలు లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. గ్రామాల్లో నెలకోసారి స్వచ్ఛాంధ్ర పేరిట ప్రచారం చేయడం మినహా ఆచరణ దిశగా అడుగులు పడటం లేదు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం కూడా ప్రచారానికే పరిమితమవుతోంది.

ఈ అంశంపై డిప్యూటీ ఎంపీడీవో కె.బులిసూరన్న స్పందిస్తూ అధిక శాతం గ్రామాల్లో డంపింగ్ యార్డులు లేకపోవడంతో రోడ్ల పక్కన వ్యర్థాలు పోగవుతున్నాయన్నారు. వాటిని ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

చదువుల తల్లీ.. దీవెనలివ్వు!

ఆలయాల్లో సామూహిక అక్షరాభ్యాసాలు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: వసంత పంచమి సందర్భంగా పలు ఆలయాల్లో అమ్మవార్లను శుక్రవారం సరస్వతీ మాత రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు, సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఉల్లంపర్రులో కనకదుర్గమ్మను సరస్వతీ దేవిగా రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉల్లంపర్రు: సరస్వతీమాత అలంకరణలో అమ్మవారు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణ పరిధి రాయపేటలో కనకదుర్గమ్మ, పుంతలో ముసలమ్మ (శీతలమాత), ఆదికేశవ ఎంబెరుమానార్ స్వామి ఆలయాల్లో అమ్మవార్లకు అభిషేకాలు, కుంకుమార్చనలు చేసి పంచహారతులు ఇచ్చారు.

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: నడిపూడి జడ్పీ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. దాత మన్నే రమేశ్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, మిఠాయిలు పంచారు.

గణతంత్ర దినోత్సవ కవాతుకు ఎంపిక

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన భీమవరంలో ఈ నెల 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ కవాతుకు పాలకొల్లు బీఆర్ఎంవీఎం ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం ఎస్.సూర్యలక్ష్మి తెలిపారు. ఎనిమిదో తరగతి విద్యార్థులు కె.గంగాభవాని, వి.జోగులాంబ ముకుంద ప్రియ, జి.సాత్విక్, కె.హర్షవర్ధన్ ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు శ్రీనివాసరావును పలువురు అభినందించారు.

ప్రజా రవాణా పంటులో తనిఖీలు

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం- సఖినేటిపల్లి మధ్య వశిష్ఠ గోదావరిపై ప్రజా రవాణా పంటులో రక్షణ ఏర్పాట్లపై శుక్రవారం తహసీల్దారు ఎ.వి.వి.సత్యనారాయణ తనిఖీలు చేశారు. అంతర్వేదిలో లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాల నిమిత్తం ఈ నెల 26 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు ప్రయాణికులు, భక్తులను రాత్రి సమయంలో కూడా రవాణా చేసేందుకు నిర్వాహకులు కలెక్టర్ అనుమతి కోరారు. ఈ నేపథ్యంలో పంటులో లైఫ్‌జాకెట్లు, ఇతర రక్షణ సామగ్రి, ఏర్పాట్లను తహశీల్దారు పరిశీలించారు. దీనిపై కలెక్టర్‌కు నివేదిస్తానని ఆయన తెలిపారు.

రక్షణ సామగ్రిని పరిశీలిస్తున్న తహసీల్దారు

రాష్ట్ర సమగ్ర ప్రగతే లక్ష్యం

నరసాపురం, పట్టణం, మొగల్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర సమగ్ర ప్రగతే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని తెదేపా నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కోసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామరాజుతో పాటు పలువురు నాయకులు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. అనంతరం 'ప్రజా వినతుల పరిష్కార వేదిక' నిర్వహించి సమస్యలపై వినతులు స్వీకరించారు. ● రాయపేటలోని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు కార్యాలయంలో తెదేపా నాయకుల ఆధ్వర్యంలో లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నరసాపురం: రక్తదానం చేస్తున్న రామరాజు, నాయకులు

ఉండి: వేడుకల్లో పాల్గొన్న నాయకులు

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: వాసవీ పెనుగొండలోని తెదేపా కార్యాలయంలో సర్పంచి నక్కా శ్యామలాసోని తెదేపా నాయకులతో కలిసి వేడుకలు నిర్వహించారు. అనంతరం స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంచారు. తెలుగు యువత మండల అధ్యక్షుడు మండా ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక ప్రశాంత నిలయంలో వేడుకలు నిర్వహించి వృద్ధులకు అల్పాహారం, భోజనం అందించారు.

పాలకొల్లు, న్యూస్‌టుడే: లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను పాలకొల్లులో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్ ప్రారంభించారు. పలువురు యువకులు రక్తదానం చేశారు. వృద్ధులు, దివ్యాంగులకు దుస్తులు, దుప్పట్లు, నిత్యావసర సరకులు పంపిణీ చేశారు.

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంటలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని తెదేపా యువ నాయకుడు పితాని వెంకట్ ప్రారంభించారు. జడ్పీటీసీ సభ్యుడు యు.సురేశ్‌బాబు, తెదేపా నాయకులు గొడవర్తి శ్రీరాములు, సీహెచ్ సీతారాం, కె. మీరయ్య పాల్గొన్నారు.

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి మండలంలో వేడుకలు నిర్వహించిన లోకేశ్ పుట్టిన రోజు వేడుకల్లో జడ్పీ మాజీ ఛైర్మన్ కొత్తిరెడ్డి జయరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పార్టీ నాయకులతో కలిసి లోకేశ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. సర్పంచి బుడితి జయరాజు, మాజీసర్పంచి తమ్మినీడి రామకృష్ణ, తమ్మినీడి రామ పాల్గొన్నారు.

కొండాలమ్మకు కుంకుమార్చనలు

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: దొంగరావిపాలెంలో హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న కొండాలమ్మ ఆలయ వార్షికోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకాలు, కుంకుమ చామంతి పుష్పాలతో అర్చనలు చేశారు.

వారాహిమాత ఆలయంలో..

పెనుమంట్ర, న్యూస్‌టుడే: పంచమి, శుక్రవారం సందర్భంగా మల్లిపూడిలో కొలువైన వారాహిమాతకు పూజాభిషేకాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

కల్యాణోత్సవాలు ప్రారంభం

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు యడ్లబజారు వద్ద ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు అంకురార్పణ, గోపూజలు నిర్వహించారు.

అలంకరణలో స్వామివారు

25న సూర్య నమస్కారాల పోటీలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: సంస్కార భారతి అఖిల భారత సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 25న ఆదివారం రథ సప్తమి సందర్భంగా సూర్య నమస్కారాల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. డీఎన్నార్ కళాశాల మైదానంలో ఉదయం 7 గంటల నుంచి విద్యార్థులకు పోటీలు ప్రారంభించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు కన్వీనర్ సీహెచ్.జగన్మోహన్ శుక్రవారం తెలిపారు.

బాలోత్సవం స్ఫూర్తిదాయకం

తణుకు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని, పరిజ్ఞానాన్ని వెలికి తీసే విధంగా 44 రకాల పోటీలు నిర్వహిస్తూ వినూత్నంగా చేపట్టిన బాలోత్సవం ఎంతో మందికి స్ఫూర్తినిస్తుందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. మూడు రోజులుగా స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న బాలోత్సవం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సామూహికంగా మూడు వేల మందికి పైగా విద్యార్థులు వందేమాతరం ఆలపించి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకోవడం అభినందనీయమన్నారు. ఆయా విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహక కమిటీ సభ్యులను రాధాకృష్ణ అభినందించారు. అనంతరం లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ ధ్రువపత్రాన్ని ఆ సంస్థ ప్రతినిధులు రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేశారు.

పంట కాలువ చెంత వ్యర్థాలు

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: దొంగరావిపాలెంలో వంతెన వద్ద ప్రధాన కాలువ పక్కన గ్రామంలో సేకరించిన చెత్తను వేస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త కాలువలోకి చేరి జలాలు కలుషితం కావడంతో పాటు ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయని, దీంతో శివారు ప్రాంతాలకు నీరు చేరడం లేదని రైతులు చెబుతున్నారు. ఈ అంశంపై డిప్యూటీ ఎంపీడీవో మల్లేశ్వరరావు స్పందిస్తూ చెత్తను సంపద కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఇంకుడు గుంతలే దిక్కు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం దగ్గులూరులో వీరబ్రహ్మం గారి ఆలయం వెనుక వీధిలో డ్రెయినేజీ సదుపాయం లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో సీసీ రహదారులు నిర్మించారు. కానీ డ్రెయిన్లు నిర్మించకపోవడంతో స్థానికులు తమ నివాసాల ముందు ఇంకుడు గుంతలు తవ్వించుకున్నారు. ఇంకుడు గుంతలు నిండిపోయినప్పుడు మురుగు రోడ్డుపై నిలిచిపోయి దుర్వాసన వస్తోందని కాలనీవాసులు వాపోతున్నారు.

పునాదులు దాటని పనులు

వడలి (వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే:), న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో వాటి నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడంతో వాసవీ పెనుగొండ, వడలి పంచాయతీల్లో గ్రామ సమాఖ్య భవనాలు అసంపూర్తిగా నిలిచాయి. వాసవీ పెనుగొండలో ఎంపీడీవో కార్యాలయంలో ఓ చిన్న గదిలో ప్రస్తుతం మండల మహిళా సమాఖ్య ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. దీంతో వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చే మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. వడలిలో వేదికలు లేక ఆలయాలు, ప్రైవేటు భవనాల అరుగులపై సమావేశాలు నిర్వహించుకొని తీర్మానాలు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని డ్వాక్రా మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై పీఆర్ డీఈ ఎన్. కృష్ణమూర్తిని వివరణ కోరగా సమస్యను ఉన్నతాధికారులకు నివేదించామన్నారు.

చదరంగంతో మేధో వికాసం

పాలకొల్లు, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని అంతర కళాశాలల (మహిళల విభాగం) చదరంగం పోటీలు పాలకొల్లు దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రముఖ న్యాయవాది పోలిశెట్టి రాధాకృష్ణ ఈ పోటీలను ప్రారంభించారు. మేధో వికాసానికి చదరంగం తోడ్పడుతుందని వక్తలు పేర్కొన్నారు. 8 కళాశాలలకు చెందిన 70 మంది యువతులు పోటీల్లో పాల్గొంటున్నారని ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు. విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన బీవీ నరసింహ రాజు, వి.పవన్ కుమార్‌రాజు పోటీలను పర్యవేక్షిస్తున్నారు.

పోటీలో తలపడుతున్న యువతులు

రైళ్లను పునరుద్ధరించాలని వినతి

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: విజయవాడ రైల్వే డివిజన్ డీఆర్‌యూసీసీ సమావేశం శుక్రవారం విజయవాడలో జరిగింది. ఈ సందర్భంగా పాలకొల్లు రైల్వే స్టేషన్‌లో సమస్యలపై ఆ కమిటీ సభ్యుడు జక్కంపూడి కుమార్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. పాలకొల్లు పట్టణ పరిధిలో భీమవరం రహదారిలో భూగర్భ వంతెన నిర్మించాలని, విశాఖ రైలును పునరుద్ధరించాలని, వారణాసి, అహ్మదాబాద్‌లకు రైళ్లు వేయాలని కోరినట్లు ఆయన తెలిపారు.

శ్రీవారి సేవలో ఎమ్మెల్యే నాయకర్

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పలువురు నాయకులతో కలిసి శుక్రవారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు.

అందుబాటులో యూరియా నిల్వలు

ఆచంట, న్యూస్‌టుడే: ప్రస్తుతం పంటలకు ఎలాంటి తెగుళ్లు లేవని.. అనవసరంగా ఎలాంటి పురుగు మందులు వాడొద్దని ఏడీఏ రైతులకు సూచించారు. ఆచంటలో ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఆయన శుక్రవారం తనిఖీలు చేశారు. ఆచంట మండలంలో సహకార సంఘాల వద్ద 32 టన్నులు, డీలర్ల వద్ద 207 టన్నుల మేర యూరియా అందుబాటులో ఉందన్నారు. ఈ నెలాఖరు నాటికి రబీ నాట్లు పూర్తి చేయలని రైతులకు సూచించారు.

దస్త్రాలు తనిఖీ చేస్తున్న మురళీకృష్ణ

అతివేగం ప్రమాదకరం

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పాలకొల్లులోని ప్రైవేటు కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రతా నియమాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఏవీఐ అజ్మీర బద్ధు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు వినియోగించే వారు తప్పనిసరిగా లైసెన్సు పొందాలన్నారు. అతి వేగం ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు.

సర్పంచుల సమస్యలు ఎమ్మెల్సీ దృష్టికి

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట నియోజకవర్గ పరిధిలో వైకాపాకు చెందిన సర్పంచులు పలువురు శుక్రవారం ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్‌ను ఆయన కార్యాలయంలో కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచులపై వేధింపులు, ఇతర సమస్యలపై శాసన మండలిలో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారని నాయకులు ఎస్. సీతారామ్, కర్రి వేణుబాబు, కె.ఏడుకొండలు తదితరులు తెలిపారు.

నైపుణ్య వృద్ధితో ఉజ్వల భవిత

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకొంటే ఉజ్వల భవిష్యత్తు సొంతం చేసుకోవచ్చని ఐటీ నిపుణులు, అధ్యాపకులు పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా నరసాపురం రాయపేటలోని శ్రీ గౌతమి డిగ్రీ కళాశాలలో 'క్వాంటమ్ కంప్యూటింగ్- ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు వృద్ధి' అంశంపై శుక్రవారం సదస్సు నిర్వహించారు. తెదేపా యువ నాయకుడు చాగంటి నరేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఐబీఎం పీఈఎం మేనేజర్ తోట రోహిత్ పాల్గొని క్వాంటమ్ కంప్యూటింగ్ మౌలిక సూత్రాలు, వినియోగం, భవిష్యత్తులో సాంకేతిక మార్పులు, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

సదస్సులో పాల్గొన్న విద్యార్థినులు

కొత్త చట్టంతో 'ఉపాధి'కి విఘాతం: సీపీఎం

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ఉపాధి హామీ స్థానంలో కొత్త చట్టం అమలైతే గ్రామీణ మహిళలు, పేదలకు నష్టం తప్పదని సీపీఎం మండల కార్యదర్శి షేక్ పాదుషా అన్నారు. సిద్ధాంతం పరిధి చెరువుపేటలో ఉపాధి శ్రామికులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త చట్టం ద్వారా పని రోజులను 125కు పెంచుతున్నట్లు చెబుతున్నా.. బడ్జెట్ పరిమితి కారణంగా పనులు డిమాండ్ ఆధారంగా కాకుండా ముందుగా నిర్ణయించిన ప్రకారమే ఉంటాయన్నారు. ఈకేవైసీ, డిజిటల్ విధానాల వల్ల మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు నష్టపోయే ప్రమాదముందన్నారు. కొత్త చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించే సమ్మెలో శ్రామికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

స్ఫూర్తిప్రదాత నేతాజీ

మొగల్తూరు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య ఉద్యమంలో చూపిన తెగువ, సాహసంతో నేతాజీ సుభాష్‌చంద్ర బోస్ ఎందరికో స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని వివేకానంద శిలా స్మారక కేంద్రం ఉభయ తెలుగు రాష్ట్రాల సంయోజకుడు చెన్నాప్రగడ సదానంద పేర్కొన్నారు. ముత్యాలపల్లిలోని బండిముత్యాలమ్మ జడ్పీఉన్నత పాఠశాలలో ఆరోగ్యవర్షిణి ట్రస్టు ఛైర్మన్ నాగిడి రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం నేతాజీ జయంతిని నిర్వహించారు. సదానంద ముఖ్య అతిథిగా పాల్గొని పాఠశాల ఆవరణలో నేతాజీ విగ్రహానికి ఉపాధ్యాయులతో కలిసి పుష్పమాలవేసి నివాళులర్పించారు.

మొగల్తూరు: విగ్రహానికి పూల మాల వేస్తున్న సదానంద, ఉపాధ్యాయులు

నరసాపురం పట్టణం, గ్రామీణ, పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: నరసాపురంలో ఎస్ఎన్ఎస్ పురపాలక ఉన్నత, కొప్పర్రు మండల పరిషత్తు మెయిన్ ప్రాథమిక, పాలకొల్లు జీవీఎస్‌వీఆర్ఎం ప్రాథమిక పాఠశాలల్లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

ఆన్‌లైన్ సేవలతో సమయం ఆదా

ఆచంట, న్యూస్‌టుడే: వివిధ ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్లో, వాట్సాప్ ద్వారా తక్కువ సమయంలోనే పొందవచ్చని ఎంపీడీవో బి.కృష్ణమోహన్ సూచించారు. ఆయన సిబ్బందితో కలిసి ఆచంట మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం 'మన మిత్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. చరవాణి ద్వారా అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

అదృశ్యమైన యువకుడి మృతి

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామానికి చెందిన వర్ధనపు కిరణ్‌కుమార్ (20) ఈ నెల 18న అదృశ్యమయ్యారు. దీనిపై పాలకొల్లు గ్రామీణ పోలీసు స్టేషన్‌లో ఈ నెల 21న కేసు నమోదైంది. వెంకటాపురం గ్రామస్థులు రాపాక పంట కాలువలో ఆ యువకుడి మృతదేహం ఉన్నట్లు శుక్రవారం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి వెళ్లి మృతదేహాన్ని బయటకు తీసి పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి.సురేంద్రకుమార్ చెప్పారు. కిరణ్‌కుమార్ తల్లిదండ్రులు ఉపాధి నిమిత్తం విదేశంలో ఉంటున్నారని, అతడి సోదరుడు గ్రామంలో ఉంటారని స్థానికులు తెలిపారు.

కిరణ్‌కుమార్ (పాతచిత్రం)

మూడు ఆలయాల్లో చోరీలు

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: వడలి గ్రామంలో గురువారం రాత్రి మూడు ఆలయాల్లో చోరీలు జరిగాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వాసవీ పెనుగొండ-సిద్ధాంతం రహదారి వెంబడి ఉన్న పడమర వీధిలో భక్తాంజనేయ స్వామి, తూర్పు వీధిలో పుంతలో ముసలమ్మ, మునమర్రు రహదారిలో గణపతి ఆలయాల్లో హుండీలను దొంగలు పగులగొట్టి నగదు అపహరించారు. ఒకే రోజు మూడు చోరీలు జరగడంతో గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు. చోరీ ఘటనలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.గంగాధర్ తెలిపారు.

స్వనిధి పథకంతో ఆర్థిక భరోసా

నరసాపురం, న్యూస్‌టుడే: పీఎం స్వనిధి పథకంతో చిరు వ్యాపారులకు ఆర్థిక భరోసా లభిస్తుందని నరసాపురం పురపాలక కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి పథకంపై మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. అనంతరం 251 మంది లబ్ధిదారులకు మంజూరైన పీఎం స్వనిధి రుణాలకు సంబంధించి రూ.40 లక్షల నమూనా చెక్కు అందించారు.

నరసాపురం: నమూనా చెక్కు అందజేస్తున్న కమిషనర్, మెప్మా సిబ్బంది

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు పురపాలక కార్యాలయంలో చిరు వ్యాపారులకు పీఎం స్వనిధి పథకంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ గతంతో పోలిస్తే రుణ మొత్తాలను రెట్టింపు చేసినట్లు చెప్పారు. సకాలంలో రుణాలు తిరిగి చెల్లించే వారికి తక్కువ వడ్డీతో మరింత ఎక్కువ మొత్తం పొందే సౌలభ్యం ఈ పథకంలో ఉందని తెలిపారు. అనంతరం రుణాల చెక్కులను లబ్ధిదారులకు అందించారు.

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, వాటిని ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు పేర్కొన్నారు. ఐసీడీఎస్ మొగల్తూరు ప్రాజెక్టు సీడీపీవో బి.ఊర్మిళ ఆధ్వర్యంలో పట్టణంలోని 8వ వార్డులో పురోహితులు, మత పెద్దలకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పెద్దిరాజు మాట్లాడారు. మొగల్తూరులోని రామాలయం వీధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో సిబ్బందికి అవగాహనా సదస్సు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.

మొగల్తూరు: ప్రతిజ్ఞ చేస్తున్న మత పెద్దలు, అంగన్‌వాడీ సిబ్బంది

ముందుకు సాగని మురుగు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కొప్పర్రులో మట్ల చెరువు ప్రాంతంలో ఇళ్లలో వాడకం నీరు ముందుకు సాగకపోవడంతో స్థానికులకు అవస్థలు తప్పడం లేదు. రహదారి పక్కన రోజుల తరబడి మురుగు నిలిచిపోవడంతో దుర్వాసనతో పాటు దోమల బెడద పెరిగిపోతోందని స్థానికులు వాపోతున్నారు. తమ ప్రాంతంలో కచ్చాడ్రెయిను తవ్వించి మురుగు నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ అంశంపై ఈవోపీఆర్డీ కె.నాగేంద్రకుమార్ స్పందిస్తూ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిందిగా గ్రామ కార్యదర్శికి సూచిస్తామన్నారు.

(c) eenadu

తాడేపల్లిగూడెం
• తాడేపల్లిగూడెం • తణుకు

యోగా, వ్యాయామంతో ఆరోగ్యం

మాట్లాడుతున్న బాలాజీ

తణుకు, న్యూస్‌టుడే: ప్రతి రోజు యోగా, వ్యాయామం ఆరోగ్యానికి దోహదపడతాయని తణుకు జిల్లా ఆసుపత్రి మానసిక వైద్య నిపుణులు ఎల్.సాయిబాలాజీ, టి.రాజేశ్వరి పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో డిపో మేనేజర్ సప్పా గిరిధర్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆహారపు అలవాట్లు తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

దోమల నియంత్రణ అందరి బాధ్యత

కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది

తణుకు, న్యూస్‌టుడే: శుభ్రతే మనిషికి ఆరోగ్యం, ఆహ్లాదం అని మలేరియా సబ్ యూనిట్ అధికారి జి.వెంకటేశ్వరరావు అన్నారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక జయంతి కాలనీలో కీటక జనిత వ్యాధులపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించి మాట్లాడారు. దోమల పుట్టుక నియంత్రణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మలేరియా కంట్రోల్ సూపర్‌వైజర్ కె.సత్యనారాయణ, వార్డ్ హెల్త్ సెక్రెటరీ కె.ప్రసన్న రాణి, హెల్త్ అసిస్టెంట్ బి.శ్రీనివాస్, ఆశాకార్యకర్త లలిత పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

తణుకు, న్యూస్‌టుడే: తణుకు పట్టణం, తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల్లోని విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో లైన్ల మరమ్మతులు, నిర్వహణ నిమిత్తం శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్తు డివిజనల్ ఇంజినీర్ కె.నరసింహమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పట్టణంలోని సజ్జాపురం, కొండాలమ్మ పుంత, ఎన్టీఆర్ పార్కు, డీఎన్ఆర్ రోడ్డు, సాయి ఆసుపత్రి, శరవణ నగర్, పెరవలి రోడ్, మాతృశ్రీ లేఅవుట్, ఉండ్రాజవరం జంక్షన్, హౌసింగ్ బోర్డు, ఎస్ జీవో కాలనీ, టి.వేమవరం, తణుకు మండలంలో తేతలి, వైలపల్లి, దువ్వ, వేల్పూరు, మండపాక, ఇరగవరం మండలంలో కంతేరు, కొత్తపాడు, పొదలాడ, కాకిలేరు, అత్తిలి మండలంలో కొమ్మర, ఈడూరు, సీహెచ్.చెరువు, స్కిన్నెరపురం, కంచుమర్రు గ్రామాల్లో కరెంటు ఉండదన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 5 గంటల వరకు అత్తిలి, పాలి, ఆరవల్లి, దంతుపల్లి, మంచిలి, ఉరదాళ్లపాలెం, పాలూరు, బల్లిపాడు, గుమ్మంపాడు, తిరుపతిపురం, శివపురం, వరిగేడు, కెవిన్.గట్టు ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని వివరించారు.

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం యాగర్లపల్లి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని కొబ్బరితోట, మార్కెట్ ఏరియా, తణుకు బైపాస్ రోడ్డు, తాళ్లముదునూరుపాడు, బత్తుడిన్నె, పాతూరు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని మహాలక్ష్మీనగర్ ఫీడర్, జడ్పీ ఫీడర్‌లో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందని తాడేపల్లిగూడెం ప్రాంత విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.నరసింహమూర్తి తెలిపారు. దీనిలో భాగంగా రామచంద్రరావుపేట, యాగర్లపల్లి, కడకట్ల కాలవ గట్టు, కొబ్బరితోట, సెంట్‌ఆన్స్, మహాలక్ష్మీనగర్, సత్యవతినగర్, టీటీ కల్యాణ మండపం, రోడ్డు, పీఎస్ఆర్ కాలనీ, గుణ్ణ ఫంక్షన్ హాల్ ఏరియా, మెయిన్‌రోడ్డు, మసీదు రోడ్డు ఏరియాలకు కరెంటు ఉండదన్నారు.

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కొమ్మర, అత్తిలి సబ్ స్టేషన్లలో విద్యుత్తు మరమ్మతుల కారణంగా కొమ్మర, ఈడూరు, స్కిన్నెరపురం, కంచుమర్రు, వరిచెల్లిపాడు గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, అత్తిలి, పాలి, ఆరవల్లి, దంతుపల్లి, మంచిలి, ఉరదాళ్ల పాలెం, పాలూరు, బల్లిపాడు, గుమ్మంపాడు, తిరుపతిపురం, శివపురం, వరిగేడు, కెవిన్ గట్టు గ్రామాల్లో మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు ఉండదని శనివారం డీఈ నరసింహమూర్తి తెలిపారు.

ఈ - నారీమణులు వస్తున్నారు

పెంటపాడు (తాడేపల్లిగూడెం టౌన్), న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాలలో మహిళల్లో చురుకైన, సాంకేతిక పరిజ్ఞానం తెలిసిన వారిని ఈ-నారీమణులుగా ఎంపిక చేశారు. ద్వారా సంఘాల్లో కేవలం ఆర్థిక ప్రగతే కాకుండా, సమాజానికి ఉపయోగపడే అంశాలపై అవగాహన కల్పించి... తోటి మహిళలకు వివరించేందుకు వారి సేవల్ని వినియోగిస్తారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి సిద్ధం చేస్తున్నారు.

శిక్షణ ఇస్తున్న ఏపీఎం నాగరాజు

నియోజకవర్గంలో ఇలా..

మండలం	మహిళా సంఘాలు	సభ్యులు	ఈ- నారీమణులు
పెంటపాడు	1494	14940	154
తాడేపల్లిగూడెం	1799	17940	343

ఏం చేస్తారంటే..

● ప్రతి గ్రామం నుంచి ఇద్దరిని ఎంపిక చేస్తారు. అవసరాన్ని బట్టి మరింత మందిని నియమిస్తారు. ● సంఘంలోని పేద మహిళలకు సంక్షేమ పథకాలు చేరువ చేయడం, వ్యవసాయేతర జీవనోపాధులను తెలియజేస్తారు. ● యాప్‌లపై అవగాహన కల్పిస్తారు. ● పోషకాహారం, ఆరోగ్యం, పిల్లల పోషణ, రక్తహీనత సమస్యలు గుర్తించడం, వైద్య సిబ్బంది సహకారంతో నివారణ మార్గాలు సూచిస్తారు. ● వివిధ వయసుల్లో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పిస్తారు. సంఘంలోని మహిళలకు రుణాలు మంజూరు చేయిస్తారు. 'పెంటపాడు మండలం పరిధిలో సుమారు 1494 మహిళా సంఘాలున్నాయి. వాటి పరిధిలో 14,940 మంది సభ్యులుండగా వారి నుంచి 154 మంది ఈ-నారీమణులుగా గుర్తించి శిక్షణ ఇస్తాం.' - నాగరాజు, ఏపీఎం, పెంటపాడు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99498 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం గాయత్రీదేవి ఆలయం రోడ్డు శివారులో పురపాలక కుళాయి నీరు చాలక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. **- రాజేంద్ర, స్థానికుడు**
✔ కుళాయి నీరు సమృద్ధిగా అందేలా చర్యలు చేపడతాం. **- ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**
? తాడేపల్లిగూడెం హౌసింగ్‌బోర్డు కాలనీ విద్యుత్తు ఉపకేంద్రం రోడ్డులో పందుల సంచారంతో పరిసరాలు కలుషితం అవుతున్నాయి. **- శ్రీకర్, స్థానికుడు**
✔ పందుల సంచారాన్ని అరికట్టేలా చర్యలు చేపడతాం. **-సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

ఆక్రమణల తొలగింపు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక ఎస్.వి.ఆర్. సర్కిల్లో శుక్రవారం సాయంత్రం టౌన్‌ప్లానింగ్ అధికారి జగదీష్ ఆధ్వర్యంలో ఆక్రమణల తొలగింపు చేపట్టారు. బైపాస్ రోడ్డుకు మూల ఆక్రమించుకున్న కొన్ని దుకాణాలను బుల్‌డోజర్‌తో తొలగించారు. ఆ సమయంలో ఆక్రమణదారులతో మున్సిపల్ అధికారుల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఆక్రమణదారులను పంపించి వేశారు. దీంతో మున్సిపల్ సిబ్బంది మిగిలిన ఆక్రమణలను తొలగించారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

తణుకు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, చేసినవారు, ప్రోత్సహించినవారు శిక్షార్హులని ఐసీడీఎస్ సీడీపీవో ఎం.శ్రీలక్ష్మి పేర్కొన్నారు. బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్థానిక మహిళా జూనియర్ కళాశాలలో బాల్య వివాహ నిరోధక చట్టం, పిల్లల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై వివరించారు.

● తణుకు మండలంలోని వేల్పూరులోని చర్చిలు, మసీదులు, దేవాలయాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నివారణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

తాడేపల్లిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే: బాల్యవివాహ ముక్త్‌భారత్ వందరోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని ఇటువంటి పనులకు పాల్పడితే శిక్షలు తీవ్రంగా ఉంటాయని అన్నారు.

లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ పత్రాన్ని అందజేస్తున్న ఆరిమిల్లి, సంస్థ ప్రతినిధులు

బాలోత్సవం స్ఫూర్తిదాయకం

తణుకు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని, పరిజ్ఞానాన్ని వెలికి తీసే విధంగా 44 రకాల పోటీలు నిర్వహిస్తూ వినూత్నంగా చేపట్టిన బాలోత్సవం ఎంతో మందికి స్ఫూర్తినిస్తుందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. మూడు రోజులుగా స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న బాలోత్సవం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సామూహికంగా మూడు వేల మందికి పైగా విద్యార్థులు వందేమాతరం ఆలపించి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకోవడం అభినందనీయమన్నారు. ఆయా విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహక కమిటీ సభ్యులను రాధాకృష్ణ అభినందించారు. అనంతరం లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ ధ్రువపత్రాన్ని ఆ సంస్థ ప్రతినిధులు రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోపిమూర్తి, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా పుష్పయాగోత్సవం

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు మండలం మండపాక గ్రామంలోని యల్లారమ్మ ఆలయంలో వసంతి పంచమి వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, పుష్ప యాగోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సామూహిక సరస్వతి పూజలు చేశారు.

ప్రమాణస్వీకారం చేసిన సభ్యులతో నాయకులు

దేవస్థానం పాలకవర్గాల ప్రమాణస్వీకారం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : అత్తిలిలో ఉమాసిద్ధేశ్వర స్వామి, పెద్ద ఆంజనేయస్వామివారి దేవస్థానాలకు నూతన పాలక వర్గాల ప్రమాణస్వీకారోత్సవాలు అత్తిలి మండల కూటమి నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉమాసిద్ధేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా బండి శ్రీనివాస్, ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్తల మండల ఛైర్మన్‌గా తోట అయ్యప్ప రెండు ఆలయాలకు డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయాల ఛైర్మన్లు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

ఆటో డ్రైవర్లకు దుస్తులు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

కేకు కోస్తున్న బాజ్జీ తదితరులు

ఇరగవరంలో నాయకులు

ఘనంగా లోకేశ్ జన్మదిన వేడుకలు

భాగ్యలక్ష్మిపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ భవిష్యత్తు నాయకుడని ఏపీ భవన నిర్మాణ, ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాజ్జీ అన్నారు. లోకేశ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం తెదేపా శ్రేణులతో కలిసి స్థానిక బలుసులమ్మ తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను అందజేశారు. కేకును కోసి నాయకులకు, కార్యకర్తలకు అందించారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. పడాల వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్ లోకేశ్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ● పెంటపాడు మండలం కస్పాపెంటపాడు ఎస్సీ కాలనీలో పేదలకు తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు గంధం సతీష్ దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కిలపర్తి వెంకట్రావు, గ్రామ సర్పంచి సత్యనారాయణ పాల్గొన్నారు.

కార్యదక్షుడు లోకేశ్: బొలిశెట్టి

మంత్రి నారా లోకేశ్ కార్యదక్షత కలిగిన యువ నాయకుడని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. లోకేశ్ జన్మదిన వేడుకలను తన విడిది కార్యాలయంలో భాజపా నియోజకవర్గ బాధ్యుడు ఈతకోట తాతాజీ, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు బొలిశెట్టి రాజేశ్ ఆధ్వర్యంలో కేకును కోసి నాయకులకు, కార్యకర్తలకు అందించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు దుస్తులు పంపిణీ చేశారు.

కస్పాపెంటపాడులో పేదలకు దుస్తులు అందిస్తున్న సతీశ్ తదితరులు

తణుకు, ఇరగవరం, అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: లోకేశ్ జన్మదినం పురస్కరించుకుని తణుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు, పేదలకు అన్నదానం చేశారు. ● ఇరగవరంలో తెదేపా నాయకులు, అభిమానులు కేకు కోసి స్వీట్లు పంపిణీ చేశారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.● తెదేపా అత్తిలి మండల కార్యాలయంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో మండల నాయకులు కేకు కోసి పంపిణీ చేశారు.

సరస్వతి, సుభాష్‌చంద్రబోస్ చిత్రపటాల వద్ద నిట్ ఆచార్యులు, విద్యార్థులు

విద్యలకు మూలం సరస్వతి

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: విద్యలకు మూల దేవత మేధా సరస్వతి దేవి అని ఏపీ నిట్ డీన్ (స్టూడెంట్స్ కెరీర్, అలుమ్ని ఇంటర్నేషనల్ రిలేషన్స్) జీబీ వీరేష్‌కుమార్ అన్నారు. బీఆర్ అంబేడ్కర్ సెంట్రల్ లైబ్రరీలో వసంత పంచమి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ ఛైర్మన్ ఆచార్యుడు కార్తికేయశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి వీరేష్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం సాయుధ పోరాటాన్ని ఎంచుకుని బ్రిటిషర్లను గడగడలాడించిన ఘనత సుభాష్‌చంద్రబోస్‌కు దక్కుతుందని కొనియాడారు. ముందుగా ఆయా చిత్ర పటాలకు పూలమాలలు వేశారు. ● తాడేపల్లిగూడెం వాసవి పంచాయతన క్షేత్రంలోని వాసవి అమ్మవారి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా అమ్మవారిని సర్వస్వతి దేవి అవతారంలో అలంకరించారు. వాసవిక్లబ్, ఆర్యవైశ్య సంఘం తరపున విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం ఉపాధ్యక్షుడు పెనుగొండ శ్రీనివాసరావు, కార్యదర్శి ఆలపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

● స్థానిక డి.ఆర్.గోయంకా ఉమెన్స్ కాలేజీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో చిన్నపిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం వారికి పుస్తకాలు పంపిణీ చేశారు. రామచంద్రరావుపేటలోని శ్రీకృష్ణ ధ్యాన మందిరంలో అమ్మవారిని సరస్వతిదేవి అవతారంలో అలంకరించారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు పైబోయిన రఘు, అధ్యక్షుడు పిడుగు నాగమోహనరావులు విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, పుస్తకాలు పంపిణీ చేశారు. ● తాడేపల్లిగూడెంలోని బలుసులమ్మవారికి సరస్వతి దేవి అమ్మవారి అలంకరణచేసి భక్తులకు దర్శనం ఏర్పాట్లు చేశారు.

భక్తి శ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు

వీరంపాలెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: మండలంలోని వీరంపాలెంలోని బాలా త్రిపుర సుందరి పీఠంలో వసంత పంచమి వేడుకలను శుక్రవారం పీఠం నిర్వాహకుడు గరిమెళ్ల వెంకటరమణ శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేల సంఖ్యలో దంపతులు తమ చిన్నారులతో అక్షరాభ్యాసానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా వెంకటరమణ శాస్త్రి మాట్లాడుతూ సుమారు 500 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించామన్నారు. ఈ ప్రాంగణంలో అక్షరాభ్యాసం చేసిన వారు ఎంతో మంది కీలక పదవులు అందుకున్నారని తెలిపారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా గ్రామీణ పోలీసులు బందోబస్తు నిర్వహించగా ఆలయ నిర్వాహకులు అన్న ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో శశికుమార్ శర్మ, సందీప్, వాలంటీర్లు, భక్తులు పాల్గొన్నారు.

చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు

మహోన్నత వ్యక్తి నేతాజీ

తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: దేశంకోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా అర్పించిన త్యాగధనుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అని, ఆజాద్ హిందూఫౌజ్‌ను స్థాపించి భారతీయుల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన మహోన్నత వ్యక్తి చంద్రబోస్ అని వక్తలు కొనియాడారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో డైమండ్స్ లయన్స్‌క్లబ్ డైరెక్టర్ లయన్ ఇంద్రవాణి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పేరిచర్ల ఫౌండేషన్ ఛైర్మన్ లయన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు, కె.రామకృష్ణ, శశికళ, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.● స్థానిక సుబ్బారావుపేటలో ఉన్న భవిత దివ్యాంగుల శిక్షణకేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను డైమండ్స్ లయన్స్ అధ్యక్షులు పేరిచర్ల మురళీకృష్ణంరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పౌష్టికాహారం, పుస్తకాలు, విద్యా సామగ్రిని అందచేశారు. కార్యక్రమంలో గట్టిం మాణిక్యాలరావు, మానేపల్లి కిరణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు బి.కోటయ్య, భవిత కేంద్ర ఉపాధ్యాయులు ఎస్.కె.బాల ఈశ్వరయ్య పాల్గొన్నారు. ● తాడేపల్లిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ పి.నాగవేణి ఆధ్వర్యంలో నేతాజీ జయంతి నిర్వహించారు. భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన మొదటి వ్యక్తి నేతాజీ అని కొనియాడారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పి.మాణిక్యం, లైబ్రేరియన్ రామ్మోహన్, రసాయన శాస్త్ర అధ్యాపకుడు సీహెచ్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

భవిత విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజల సహకారం అవసరం

అలంపురం (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: సేవా కార్యక్రమాలు చేసేవారికి ప్రజల సహకారం అవసరమని మాజీ మంత్రి శ్రీరంగనాథ రాజు అన్నారు. అలంపురంలో వెంకటరమణ సేవా ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొలనువాడ పెద రామకృష్ణరాజు ఆధ్వర్యంలో నిర్వహించనున్న సేవాసదనం ప్రాజెక్టు పనులను శుక్రవారం ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అయిదెకరాల ప్రాంగణంలో జాతీయ రహదారి వెంబడి వేంకటేశ్వర స్వామి ఆలయం, వంద పడకల ఆసుపత్రి, వృద్ధాశ్రమం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ప్రయాణికులకు షెల్టర్ల సేవాసదనంలను కోట్లాది రూపాయలతో నిర్మించనున్నారు. ఫిబ్రవరి 8న సాధు, అశ్వ, గో, గజ, సహిత చతుర్వేదం భూశాంతి మహాయజ్ఞాన్ని సేవా సదనం నిర్మించే ప్రదేశంలో నిర్వహించనున్నామన్నారు. 59 మంది సాధు పుంగవులు, 65 మంది వేద పండితులతో శాంతియజ్ఞములు నిర్వహించి 250 ఆవులు, 18 అశ్వాలతో పూజలు చేయనున్నామని పెద రామకృష్ణరాజు తెలియజేశారు.

పనులు ప్రారంభిస్తున్న శ్రీరంగనాథరాజు, పక్కనే పెదకృష్ణంరాజు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME తాడేపల్లిగూడెం బ్రాంచ్, ఫోన్ : 08818-299599
గాంధి రెడ్డి కాంప్లెక్స్, భీమవరం రోడ్డు, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా,-534102
నూతన ఆవరణలోకి SME తాడేపల్లిగూడెం బ్రాంచ్ తరలింపు
తేది.02.02.2026 నుండి మా SME తాడేపల్లిగూడెం బ్రాంచ్ ని మరింత సౌకర్యవంతమైన మరియు విశాలమైన ప్రాంగణములోనికి మార్చుతున్నామని మా విలువైన ఖాతాదారులకు తెలియచేస్తున్నాము.
మా నూతన చిరునామా : ఎన్.కె. గ్రానైట్ బిల్డింగ్, డోర్ నెం: 11-23-5/2,
భీమవరం మినీ బైపాస్ రోడ్, తాడేపల్లిగూడెం.
సెల్ నెం.లు : 92475 02715 (బ్రాంచ్ మేనేజర్),
98852 58447 (సర్వీస్ మేనేజర్)
తేది: 23.01.2026 సం/- బ్రాంచ్ మేనేజర్,
ప్రదేశం : తాడేపల్లిగూడెం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME తాడేపల్లిగూడెం బ్రాంచ్

అవి ఇవి అన్నీ

ఓటరు దినోత్సవం ఏర్పాట్లపై సమావేశం.. ఇరగవరం, న్యూస్‌టుడే: జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఈ నెల 25న ఘనంగా నిర్వహించాలని తహసీల్దార్ ఎం.సుందరరాజు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని బూత్ లెవల్ అధికారులకు సమావేశం నిర్వహించారు. గ్రామంలో సీనియర్ ఓటర్లను, అలాగే కొత్తగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లను సన్మానించాలని చెప్పారు. వారికి ఒక టీ షర్టు, టోపీ, నేషనల్ ఓటరు బ్యాండ్ ఇస్తామన్నారు.

జాబితాలో కుటుంబ సభ్యుల గుర్తింపుపై సమీక్ష.. ఇరగవరం, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితాలో కుటుంబ సభ్యుల గుర్తింపు కార్యక్రమం ఎలా జరుగుతుందనే అంశంపై స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ ఎం.సుందరరాజు అధ్యక్షతన సమీక్ష చేశారు. 2002 ఓటర్ల జాబితాను, 2026 ఓటర్ల జాబితాతో సరిపోల్చి గుర్తింపు చేస్తున్నామన్నారు. గత 24 ఏళ్లలో ఓటరు జాబితా నుంచి చనిపోయిన ఓటర్లను, దూరప్రాంతాలకు వెళ్లి తిరిగి రానివారిని జాబితా నుంచి తొలగించారా లేదా అనే అంశాలను గుర్తించి కొత్తగా మ్యాపింగ్ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఉప తహసీల్దార్ మాలతి, డీటీవోలు పవన్, శివకృష్ణ, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

భారీ అన్నసమారాధన.. తాడేపల్లిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే : తాడేపల్లిగూడెం కొబ్బరితోటలో వేంచేసియున్న శ్రీదేవి మహంకాళమ్మ అమ్మవారి 46వ జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే పసల కనకసుందరరావు ప్రారంభించారు.

కొనసాగుతున్న జేఈఈ మెయిన్స్.. కడకట్ల, పెదతాడేపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: జాతీయ విద్యా సంస్థల్లో ప్రవేశాలకు తాడేపల్లిగూడెం శశి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న జేఈఈ మెయిన్స్ మొదటి విడత పరీక్షలు శుక్రవారం మూడో రోజుకు చేరాయని ప్రిన్సిపల్ మహ్మద్ ఇస్మాయిల్ తెలిపారు. దీనిలో భాగంగా ఉదయం, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 231 మందికి గాను ఒక విద్యార్థి గైర్హాజరయ్యారని వివరించారు. ★ తాడేపల్లిగూడెం మండలంలోని వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో ఉదయం, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 302 మందికి గాను ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారని ప్రిన్సిపల్ రత్నాకర్‌రావు తెలిపారు.

'కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ చర్యలు'.. తణుకు, న్యూస్‌టుడే: కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు, మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ తణుకు శాఖ గౌరవ అధ్యక్షుడు బొద్దాని నాగరాజు విమర్శించారు. లేబర్ కోడ్స్ రద్దు కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు వచ్చే నెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్‌కు సమ్మె నోటీసు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, రవికుమార్, నాగబాబు, పార్వతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ.. తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: కేంద్రప్రభుత్వ పథకం పి.ఎం.స్వానిధి 2.0 నుంచి పట్టణంలోని చిరువ్యాపారులకు రూ.81 లక్షల రూపాయలు విలువైన చెక్కులను పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా పంపిణీ చేసినట్లు తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు తెలిపారు. శుక్రవారం తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో ఉన్న మెప్మా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాల్గొని ఈ మొత్తాన్ని పంపిణీ చేశారు.

బాష్పాంజలి



జననం: 15-08-1947 నిర్యాణం: 21-01-2026

కీ॥శే॥ నందిగం సురేంద్రమోహన్‌ప్రసాద్ గారు, తణుకు
అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన మీరు మా నుండి దూరమైనా.. మీ జ్ఞాపకాలు ఎప్పటికీ మా మదిలో చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
భార్య: శ్రీమతి వసుంధరాదేవి
కుమారులు: నందిగం శ్రీకుమార్ కోడళ్ళు: మైథిలి
నందిగం లక్ష్మిశ్రీనివాస్ (నల్లిబాబు) శ్రీమహాలక్ష్మికళ్యాణి
మనుమరాండ్రు: లక్ష్మివైష్ణవి, షణ్ముఖవసుంధరాదేవి
పెద్దకార్యం: ది. 2-2-2026 సోమవారం తణుకు- NSC బోస్‌రోడ్‌లో ఉన్న మా స్వగృహము నందు జరుగును. కావున తెలియపర్చడమైనది.

(c) eenadu

గరుత్మంతునిపై కలియుగ దైవం

మారుతీనగర్(కడప), న్యూస్‌టుడే: తిరుమల తొలి గడప దేవుని కడప లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కనుల పండువగా సాగుతున్నాయి. శుక్రవారం ఉదయం స్వామి వారు ముత్యపు పందిరి వాహనంపై ఊరేగారు. మధ్యాహ్నం వేళ స్వామి వారికి స్నపన తిరుమంజన సేవ, సాయంత్రం ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి స్వామి వారు గరుడ వాహనంపై విహరించారు. ఈ సందర్భంగా భక్తులు, కళాకారుల కోలాటం, చెక్క భజనలు చేస్తూ గోవింద నామ స్మరణస్తూ నీరాజనాలు పలికారు.

గరుడ వాహనంపై విహరిస్తున్న లక్ష్మీ వేంకటేశ్వర స్వామి

ఆకట్టుకున్న కళాకారుల నృత్యరూపకం

చేసిందెంత! మెక్కిందెంత!

ఈనాడు, కడప: పులివెందుల పాడా పనులపై విజిలెన్స్ నివేదిక

దుల.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం. వైకాపా హయాంలో జగన్ సీఎం కావడంతో ఈ ప్రాంత అభివృద్ధి కోసం పులివెందుల ప్రాంత అభివృద్ధి సంస్థ(పాడా)ను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేనంతగా నిధులు కేటాయించారు. అనుకూలురు పనులు చేపట్టి ఇష్టారాజ్యంగా నిర్వహించారు. గత అయిదేళ్ల కాలంలో పాడా పేరిట ప్రజాధనం దోచుకున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి.

నిరుపయోగంగా మారిన మోడల్ మార్కెట్

ఇవీ పనులు.. నిధులు

పాడా కింద పులివెందుల మోడల్ టౌన్ పేరిట 35 పనులు ఎంపిక చేసి 14 వరకు పూర్తి చేయగా.. 18 అసంపూర్తిగా ఉన్నాయి. మూడింటిని చేపట్టలేదు. మొత్తంగా రూ. 800 కోట్ల పనులకు గాను రూ. 400 కోట్ల విలువైన వాటిని పూర్తి చేసి రూ. 288 కోట్ల బిల్లులు గత ప్రభుత్వంలో చెల్లించారు. సీఎఫ్ఎంఎస్ కింద రూ. 52.94 కోట్లు అప్‌లోడ్ చేయగా.. వివిధ దశల్లో రూ. 211 కోట్ల విలువైన పనులు పెండింగ్‌లో ఉన్నాయి. అదే సమయంలో పాడా కింద ఇతర ప్రాంతాలతో కలిపి గత అయిదేళ్లలో మొత్తం అయిదు అయిదు వేల పనులు చేపట్టి రూ. 141 కోట్లు చెల్లించారు. మోడల్ టౌన్ కింద రూ. 350 కోట్లతో పాటు మరికొన్ని పెండింగ్ బిల్లులున్నాయి.

ఎగ్గొట్టారు బిల్లులు

పాడా పనుల్లో నిధులు దుర్వినియోగమయ్యాయంటూ ఆరోపణలు వెల్లువెత్తడంతో కూటమి ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఇదే తరుణంలో పెండింగ్ బిల్లులపై గుత్తేదారులు ఆందోళన చేపట్టారు. ఈ విషయమై వైకాపా అధినేత జగన్‌పై పలువురు తీవ్రస్థాయిలో ఒత్తిడి తెచ్చారు. వైకాపా ప్రభుత్వం సైతం ఎన్నికల ముందు వరకు నేతలకు పనులు పందేరం చేసింది. దీంతో చాలా వరకు అసంపూర్తి పనులున్నాయి. అక్రమాలపై విచారణ పూర్తి చేసిన విజిలెన్స్ విచారణ కూటమి ప్రభుత్వం చేయించింది. తాజాగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. అందులో ఏ విషయాలుంటాయనేది వెల్లడి కావాల్సి ఉంది.

కరివేపాకు ధరఘుమలు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు మండలంలోని ఎస్.ఉప్పలపాడు కరివేపాకు తోటలకు ప్రసిద్ధి. ఇక్కడ దాదాపు 450 ఎకరాల్లో తోటలు విస్తరించి ఉన్నాయి. పది రోజుల క్రితం కిలో కరివేపాకు రూ. 45 పలికింది. ప్రస్తుతం వారం రోజులుగా రూ. 54కి చేరింది. ధర ఆశాజనకంగా ఉండడంతో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాలకు ఎగుమతి అవుతోంది. చలి కారణంగా ఇతర ప్రాంతాల్లో ఆకు పెరగలేదని.. అందుకే కొద్ది రోజులుగా మంచి డిమాండ్ ఉంటోందని రైతులు చెబుతున్నారు.

కాలువలు మింగిన భూ బకాసురులు

వైకాపా హయాంలో అక్రమార్కుల బరితెగింపు

ప్రధాన కాలువను మూసివేస్తూ విస్తరించిన ఆర్అండ్‌బీ రోడ్డు

నందలూరు, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో కొందరు వైకాపా నేతలు బోర్లక్క అవతారమెత్తారు. ఖాళీ జాగాలు కనిపిస్తే పాగా వేశారు. ఇందుకు నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ ఒక నిదర్శనం. ఇక్కడ ఉన్న పంట కాలువలను పూడ్చేశారు. తొమ్మిది వరకు పంట కాలువలను కనుమరుగు చేశారు.

● **దుకాణాలే కట్టేశారు:** నాగిరెడ్డిపల్లెలోని ఆర్అండ్‌బీ రోడ్డులో చెయ్యేరు నుంచి కన్యకా చెరువు వైపుగా గతంలో తొమ్మిది పంట కాలువలు, ఒక ప్రధాన కాలువ(కయ్యం కాలువ) ఉండేవి. వైకాపా నేతలు తమ ప్రాబల్యం కోసం వీటిపై ఆక్రమణలను ప్రోత్సహించారు. దీంతో పలువురు ఆరింటిపై ఇళ్లు నిర్మించుకున్నారు. మిగిలిన మూడు ఆర్అండ్‌బీ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మాయం అయ్యాయి. గతంలో 30 అడుగులున్న ప్రధాన కాలువ ఇప్పుడు కేవలం 10 అడుగులకే పరిమితమైంది. ఈ జాగాను కొందరు ఆక్రమించి ఏకంగా దుకాణాలు నిర్మించారు. వాటిని అద్దెకిచ్చి జేబులు నింపుకొంటున్నారు.

● **ఏటా తప్పని ముంపు కష్టాలు:** కాలువల ఆక్రమణతో ఏటా వర్షాకాలంలో నీలిపల్లె, విద్యానగర్, గౌతం స్కూల్, బ్రాహ్మణ ప్రాంతాల్లోని దాదాపు 300 వరకు ఇళ్లు వరదలో చిక్కుకుంటున్నాయి. ఫిర్యాదు చేసిన ప్రతిసారీ అధికారులు వచ్చి తాత్కాలిక చర్యలు చేపడుతున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదు. కాలువలు పునరుద్ధరించాల్సిన సాగు నీటి పారుదల శాఖ అధికారులేమో చోద్యం చూస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించాలని.. ముంపు బారి నుంచి తమను రక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పాలకొండపై వెలిగెను అఖండ దీపం

మారుతీనగర్(కడప), న్యూస్‌టుడే: అయోధ్య రామాలయ విగ్రహ ప్రతిష్ఠ తృతీయ వార్షికోత్సవ మహా శోభాయాత్ర కడప నగరంలో గురువారం భక్తిశ్రద్ధలతో సాగింది. అనంతరం అయోధ్య ఐక్య వేదిక ఆధ్వర్యంలో నగర శివారుల్లోని పాలకొండపై శ్రీరామ అఖండ దివ్యజ్యోతిని శుక్రవారం వెలిగించారు. తొలుత హౌసింగ్ బోర్డు కాలనీలోని కోదండ రామాలయం నుంచి ఊరేగింపుగా తరలివెళ్లారు. దేదీప్య కాంతులతో వెలిగే దివ్యజ్యోతిని దర్శించుకున్నారు.

సరస్వతీ నమస్తుభ్యం

సిద్దవటం, కొండాపురం, న్యూస్‌టుడే: వసంతి పంచమి వేడుకలను శుక్రవారం జిల్లావ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాఠశాలల్లో చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. కొండాపురం జ్ఞాన సరస్వతీ ఆలయంలో అమ్మవారిని భక్తులు తెల్లవారుజామునుంచే పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసాలు, ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు చేయించారు. వసంత పంచమిని పురస్కరించుకుని సిద్దవటం మండలం పార్వతీపురంలోని ఎస్వీబీవీడీ సభా పాఠశాలలో సరస్వతీ దేవి, భక్తురాలి వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

కడప: విజయదుర్గ ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం

దారిన పోయే దానయ్యలు కావొద్దు

◆ ప్రాణం నిలిపితే ప్రోత్సాహకం

మకోసం

కొండాపురం, న్యూస్‌టుడే: ప్రమాద బాధితులను తొలి గంట(గోల్డెన్ అవర్)లో చికిత్స అందించగలిగితే ప్రాణాలు నిలిచే అవకాశాలు ఎక్కువ. క్షతగాత్రులు విలవిల్లాడుతున్నా కొందరు గుమిగూడి చూస్తుంటారు. మరికొందరు మనకెందుకులే అని తమ దారిన తాము వెళ్లిపోతుంటారు. పోలీసు కేసు నమోదైతే తామూ స్టేషన్ చుట్టూ తిరగాల్సి వస్తోందన్న అపోహే ఇందుకు కారణం. ఈ భయాలను తొలగించడంతో పాటు, సాయం చేసేవారికి ప్రోత్సాహం అందించేలా కేంద్ర ప్రభుత్వం 'గుడ్ సమరిటన్' పథకాన్ని తీసుకొచ్చింది.

ఏంటీ పథకం?

రోడ్డు ప్రమాద బాధితులను కాపాడే వారిని గుడ్ సమరిటన్‌గా పిలుస్తారు. ఈ పథకం ద్వారా ప్రమాదం చోటు చేసుకున్న మొదటి గంటలో బాధితులను ఆసుపత్రికి చేర్చి వారి ప్రాణాలు కాపాడితే కేంద్ర ప్రభుత్వం వారికి రూ. 5 వేలు నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందిస్తుంది.

ఏం చేయాలంటే!

ప్రమాదం చోటుచేసుకున్న వెంటనే బాధితుడు స్పృహలో ఉన్నాడా లేదా చూడాలి. వెంటనే 108కు లేదా 100కు సమాచారం ఇవ్వాలి. ● అంబులెన్స్ వచ్చే వరకు వేచి చూసే సమయం లేకపోతే, అందుబాటులో ఉన్న ఏదైనా వాహనంలో సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలి. ● బాధితుడిని ఆసుపత్రిలో చేర్చిన తర్వాత, అక్కడ సిబ్బంది నుంచి ఒక లేఖ లేదా రసీదు తీసుకోవాలి. ఇది బహుమతి పొందడానికి ఉపయోగపడుతుంది.

చట్టం నుంచి అండ

కేంద్రం గుడ్ సమరిటన్ పథకం ద్వారా రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు సాయం చేసే వారికి ప్రోత్సాహకంగా రూ. 5 వేలు ఇస్తుంది. దీంతో పాటు పది మంది ఉత్తమ సమరిటన్‌లను ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున నగదు బహుమతి అందజేయనుంది. గంటలోపు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన తర్వాత స్థానిక పోలీసులకు సమాచారం ఇస్తే 'ప్రాణదాత' అంటూ మీ పేరు, వివరాలు, ప్రమాదానికి సంబంధించిన సమాచారంతో లేఖ ఇస్తారు. ఆసుపత్రి వర్గాలు కూడా ప్రాణదాత వివరాలను ధ్రువీకరిస్తూ పోలీసు స్టేషన్లకు సమాచారం ఇస్తాయి. అనంతరం పోలీసులు పరిశీలించి జిల్లా స్థాయి కమిటీకి పంపుతారు. అక్కడి నుంచి ప్రాణదాతకు ప్రోత్సాహం అందించాలంటూ రాష్ట్ర రవాణా కమిషనర్‌కు సిఫారసు చేస్తారు. రవాణా శాఖ సంబంధిత వ్యక్తి ఖాతాలో నగదు జమ చేయడంతో పాటు ప్రశంసాపత్రం అందజేస్తుంది. ప్రమాద బాధితులకు స్వచ్ఛందంగా సహాయం చేసేవారిని వేధింపులు, నిర్బంధం వంటి వాటి నుంచి రక్షణ ఉంటుంది.



ఆధ్యాత్మిక సమ్మేళనం.. వెల్లివిరిసిన సోదరభావం

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- జమ్మలమడుగు, బిల్డప్ సర్కిల్, సీకే దిన్నె: కడప శివారు కొప్పర్తి వద్ద మూడు రోజులపాటు నిర్వహించే ఇస్తేమాకు మొదటి రోజైన శుక్రవారమే దేశ నలుమూలల నుంచి ముస్లిం సోదరులు భారీగా తరలివచ్చారు. పారిశ్రామికవాడ వద్ద సుమారు 350 ఎకరాల్లో ఏర్పాటు చేసిన సామూహిక ప్రార్థనల ప్రాంగణం నిండిపోయింది. అడుగడుగునా వాలంటీర్లు సహాయ సహకారాలు అందించారు. ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా నిర్వాహకులు ఏర్పాట్లు కల్పించారు.

● **ప్రేమే ఇస్లాం ధర్మం:** ఇస్లాం అంటే అందరితో ప్రేమగా ఉండడం, ప్రేమను పంచడమని దిల్లీ నుంచి వచ్చిన మత పెద్దలు పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న వారే కాదు సమస్యలతో బాధపడుతున్న వారూ మనస్ఫూర్తిగా దేవున్ని ప్రార్థిస్తే తొలగిపోతాయన్నారు. దేవునికి ఇష్టమైన ప్రకృతి, ప్రకృతి సంపదను నాశనం చేస్తే వినాశం తప్పదని హెచ్చరించారు.



తరలివస్తున్న ముస్లిం సోదరులు

వజూకు ఏర్పాటు చేసిన నీటి కుళాయిలు

అంబా అని అరిచినా అందని వైద్యం

◆ వెంటాడుతున్న భవనాలు, మందుల కొరత

బద్వేలు, న్యూస్‌టుడే: జిల్లాలో పశువైద్యశాలల భవనాల పరిస్థితి దయనీయంగా మారింది. కొన్నిచోట్ల ఎప్పుడు కూలుతాయోనని వైద్యులు సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వర్తించాల్సిన దుస్థితి. బద్వేలు ప్రాంతీయ పశువైద్యశాల కూలేందుకు సిద్ధంగా ఉంది. మర్రి చెట్టు ఊడలు దిగి గోడలు, పైకప్పు దెబ్బతింది. విధి లేక ప్రస్తుతం వేరేచోట తాత్కాలిక భవనంలో నడుపుతున్నారు. బద్వేలు మండలం చిన్నకేశంపల్లె, గానుగపెంట, తిరువెంగళాపురం, రాజుపాళెం, గోపవరం, బ్రాహ్మణపల్లెలోనూ భవనాలు శిథిలావస్థకు చేరాయి. దీంతో మందులు, దస్త్రాలు, వైద్య పరికరాలకు భద్రత కొరవడింది.

జిల్లాలో అన్ని రకాల పశువైద్యశాలలు	254
శిథిలావస్థకు చేరిన భవనాలు	46
గేదెలు :	3,99,000
జీవాలు	9,84,000
ఆవులు, ఎద్దులు:	44,600
మేకలు	3,62,500

కూలేలా ఉన్న బద్వేలు ప్రాంతీయ పశు వైద్యశాల

నష్టపోతున్న పోషకులు: ప్రస్తుత సీజన్‌లో పశువులు గొంతువాపు వ్యాధి బారిన పడుతున్నాయి. సకాలంలో వైద్యం అందడం లేదు. కొన్నిచోట్ల మందులు బయట తెచ్చుకోమంటూ పశు వైద్యులు చీటీలు రాయిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పశువులు మృతిచెందుతుండడంతో పోషకులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ విషయమై జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. అవసరమైన మందులను ఆన్‌లైన్‌లో నమోదు చేయమని పశు వైద్యులను ఆదేశించినట్లు చెప్పారు. త్వరలో మంజూరవుతాయన్నారు. పశువులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తుగా వ్యాక్సిన్ ఇచ్చామని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 46 పశువైద్యశాలల భవనాలు శిథిలావస్థకు చేరాయని, నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు.

ఉపాధ్యాయ ఖాళీలపై కసరత్తు

కడప విద్య, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా సుమారు 700 పోస్టులు భర్తీ చేసింది. ఈ సంవత్సరం కూడా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని తాజాగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లాల వారీగా ఖాళీల వివరాల సేకరణను రాష్ట్ర కార్యాలయం చేపట్టింది. అక్కడి నుంచి అందిన ఉత్తర్వుల మేరకు జిల్లా విద్యాశాఖలో అంతర్గతంగా కసరత్తు సాగింది. ఉమ్మడి కడప జిల్లా ప్రాతిపదికన 51 మండలాల్లోని ఉపాధ్యాయ పోస్టుల ఖాళీల వివరాలను రాష్ట్ర కార్యాలయానికి నివేదించినట్లు సమాచారం.

ఖాళీల వివరాలు ఇలా...

గ్రేడ్-2 హెచ్‌ఎం 36, పీఎస్‌హెచ్‌ఎం తెలుగు 18, పీఎస్‌హెచ్‌ఎం ఉర్దూ 3, స్కూల్ అసిస్టెంట్ బీఎస్(తెలుగు) 44, బీఎస్(ఉర్దూ) 11, ఇంగ్లిష్ 49, హిందీ 10, గణితం(తెలుగు) 5, గణితం(ఉర్దూ) 6, ఫిజికల్ ఎడ్యుకేషన్ 28, పీఎస్(తెలుగు) 15, పీఎస్(ఉర్దూ) 9, సంస్కృతం 1, స్పెషల్ ఎడ్యుకేషన్ 13, సాంఘికశాస్త్రం(తెలుగు) 31, సాంఘికశాస్త్రం(ఉర్దూ) 12, తెలుగు 34, ఉర్దూ 10, ఎస్జీటీ తెలుగు 782, ఎస్జీటీ ఉర్దూ 108.. మొత్తం 1,225 ఖాళీలు. వీటిల్లో 70 శాతం ఉద్యోగోన్నతులకు కేటాయిస్తారు. మిగిలిన 30 శాతం పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తారని సమాచారం.

సామగ్రితో ఓటరు చైతన్యపర్వం

ఒంటిమిట్ట రెవెన్యూ కార్యాలయానికి చేరిన ప్రచార సామగ్రి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: తలరాతలు మార్చే వజ్రాయుధం ఓటు. ఎన్నికల్లో పౌరుల భాగస్వామ్యం పెంచేందుకు 2011 నుంచి ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం క్షేత్రస్థాయిలో విస్తృత స్థాయి ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు పింగాణితో తయారు చేసిన టీ కప్‌లు, టీ షర్టులు, టోపీలు, చేతికి వేసుకునే రబ్బరు బ్యాండ్‌లు వంటి ప్రచార సామగ్రి మండల రెవెన్యూ కార్యాలయాలకు చేరింది. వీటిని అధికారులకు అందించనున్నారు. 65 ఏళ్లు వయసు దాటిన సీనియర్ ఓటర్లను గుర్తించి టీ షర్టు, టోపీ అందజేసి సత్కరిస్తారు. ఎన్ఈసీ ఉత్తర్వుల మేరకు పల్లె, పట్టణ ప్రాంతాల్లో ఓటు హక్కు, వినియోగంపై విస్తృత ప్రచారానికి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

బాలల నోటికి ఇక అమృతం

అరవిందనగర్(కడప), న్యూస్‌టుడే: కడప అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని కడప, ఒంటిమిట్ట, సిద్దవటం మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు అందించేందుకు గాను సీడీపీవో కార్యాలయానికి లారీల్లో బాలామృతం చేరింది. వీటిని ఆయా మండలాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు తరలించనున్నారు. బాలామృతంలో ఎనర్జీ, ప్రొటీన్, కాల్షియం, ఐరన్, మిటమిన్ ఏ, బీ1, బీ2, బీ12, సీ, ఫోలిక్ ఆసిడ్ వంటి పోషకాలుంటాయి. చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో ఇవి కీలకమవుతాయి.

అతివలకు ఆమె రక్షణ

ఠాణాల్లో పెరుగుతున్న మహిళల శక్తి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: పోలీసు ఉద్యోగమంటేనే ఎన్నో సవాళ్లు.. ఒత్తిడులు ఎదురవుతుంటాయి. కొన్ని సందర్భాల్లో పురుషులే అవస్థలు పడుతుంటారు. అలాంటిది పోలీసు శాఖలో మహిళా సిబ్బంది రాణిస్తున్నారు. ప్రస్తుతం పలువురు ఈ ఉద్యోగాల్లో చేరి పురుషులతో పాటు సమానంగా విధులు నిర్వహిస్తున్నారు. తమ పనితీరుతో గుర్తింపు తెచ్చుకుంటూ శభాష్ అనిపించుకుంటున్నారు. ప్రతి ఠాణాలో మహిళా సిబ్బంది ఉండడంతో పలువురు యువతులు వ్యక్తిగత సమస్యలు కూడా వారికి చెప్పుకొంటూ న్యాయం చేయాలని కోరుతున్నారు. మరీ ముఖ్యంగా జిల్లా కేంద్రమైన కడప మహిళా ఠాణాలో కుటుంబ గొడవలను పరిష్కరిస్తున్నారు. మహిళా బాధితులకు కౌన్సెలింగ్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. బస్టాండ్లు, కూడళ్లు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో పని చేస్తున్న అధికారిణులు, సిబ్బందితో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేయించడంలో విశేషంగా కృషి చేస్తున్నారు.

కడప ఆర్టీసీ బస్టాండ్‌లో శక్తియాప్ డౌన్‌లోడ్ చేయిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు

జిల్లాలో పని చేస్తున్న మహిళా అధికారిణులు, సిబ్బంది వివరాలు...

- ఎస్సైలు: 10
- ఏఎస్సైలు/ హెచ్‌సీలు: 50
- కానిస్టేబుళ్లు: 150
- హోంగార్డులు: 50

అన్నింటా మేమున్నామంటూ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళల రక్షణకు తెచ్చిన శక్తియాప్‌పై అవగాహన కల్పించేందుకు ఎస్సైతో పాటు పలువురు మహిళా కానిస్టేబుళ్లు విధులు నిర్వహిస్తున్నారు. క్లూస్ టీం, డీసీఆర్‌బీ, మహిళా ఠాణా, ఏఆర్ విభాగంలో పలువురు విధులు నిర్వహిస్తున్నారు. కొన్ని ఠాణాల్లో కంప్యూటర్ విభాగాల్లో చాలా వరకు మహిళా కానిస్టేబుళ్లు పని చేస్తున్నారు. వీరిలో పలువురు శాంతిభద్రతల పరిరక్షణ, కేసుల ఛేదనలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ముఖ్యమంత్రి బందోబస్తు, వీఐపీల రక్షణ, సభలు, సమావేశాలు, ఆందోళనలు, ధర్నాలు, ముట్టడి, జాతరలు, ఊరేగింపులు తదితర కార్యక్రమాల్లో విధులు నిర్వహిస్తున్నారు.



అడవిలో ఆహ్లాదం

బద్వేలులో నగర వనం ఏర్పాటు

నగర వనం ప్రవేశ ద్వారం.. సందర్శకులు సేద తీరేందుకు హట్

బద్వేలు, న్యూస్‌టుడే: నియోజకవర్గానికి ఒక నగర వనం ఏర్పాటు చేయాలన్నది కూటమి ప్రభుత్వ సంకల్పం. ఇప్పటికే ప్రొద్దుటూరు, పులివెందుల కడప, బద్వేలులో ఏర్పాటయ్యాయి. జమ్మలమడుగులోని గండి కోటలో పనులు సాగుతున్నాయి. రాజంపేట, మైదుకూరులలో ఏర్పాటుకు యోచిస్తోంది. బద్వేలుకు చేరువలో సెంచరీ ప్లైవుడ్ ఫ్యాక్టరీ వద్ద నెలకొల్పిన నగర వనం కొత్త అందాలు సంతరించుకుంది. రూ. 1,70,00,000 నిధులతో నక్షత్ర వనం, సందర్శకులు భోజనం చేసేందుకు హట్స్, క్యాంటీన్, చిన్న పిల్లలు ఆడుకునేందుకు పరికరాలు, వన్యప్రాణులు తాగేందుకు నీటి కుంటలు ఏర్పాటు చేశారు. ఇక్కడే అందమైన జలపాతం ఉంటుంది. ఇక్కడికి ఉదయం పూట జింకలు, నెమళ్లు వంటివి వస్తుంటాయి. వీటిని కూడా సందర్శకులు తిలకించేందుకు అవకాశం ఉంది.

కాబోయే కానిస్టేబుళ్లకు కావాలి యుద్ధ విద్య

సిద్దవటం, న్యూస్‌టుడే: ఏపీఎస్పీ శిక్షణ కానిస్టేబుళ్లు యుద్ధ విద్యలపై ఆసక్తి పెంచుకుని నైపుణ్యాలు పెంపొందించుకోవాలని బెటాలియన్ కమాండెంట్ ఆనంద్‌రెడ్డి సూచించారు. సిద్దవటం మండలం భాకరాపేట శివారులోని ఏపీఎస్పీ పదకొండో బెటాలియన్‌లో ఏపీఎస్పీ శిక్షణ కానిస్టేబుళ్లకు ప్రాచీన, శాస్త్రీయ యుద్ధకళలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ.. శిక్షణలోని కానిస్టేబుళ్లకు భారతీయ యుద్ధ విద్యలైన కత్తిసాము, కుస్తీలతో పాటు శరీర దృఢత్వం, ఆత్మరక్షణ, క్రమశిక్షణ, ధైర్య సాహసాలు చాలా అవసరమన్నారు. వీటిపై అవగాహన కల్పించేందుకు కేరళ నుంచి మాస్టర్ జయచంద్ర, సిబ్బంది బ్రహ్మానందం, శ్వేతాంజలి, దీక్షిత, శృతి, మహతి ద్వారా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు ప్రసాద్, రాజశేఖర్, ఆర్ఐ, ఆర్ఎస్సై, ఏఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

యుద్ధవిద్యను ప్రదర్శిస్తున్న శిక్షకులు

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ
తస్మాద పరిహార్యేర్థే న త్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్టే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోగలం మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో
నివేదించడం తప్ప
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
స్మృతి, వర్ధంతి, జయంతి ప్రకటనల వివరాలకు
ఈనాడు కార్యాలయం, ఆలంఖాన్‌పల్లె, కడప.
కడప : 99899 97626

(c) eenadu

లక్ష్యాల సాధనకు మెరుగైన సేవలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఆకాంక్షల జిల్లాల లక్ష్య సాధనలో అన్ని ప్రామాణికాల్లో ప్రగతి సాధించేలా ప్రణాళికలతో ముందుకెళ్లాలని కలెక్టర్ శ్రీధర్ ఆదేశించారు. దిల్లీ నుంచి నీతి ఆయోగ్ సీఈవో సుబ్రమణ్యం సంపూర్ణతా అభియాన్ 2.0 లక్ష్య సాధనపై శుక్రవారం జిల్లా అధికారులతో దృశ్య మాధ్యమంలో సమీక్ష చేపట్టి పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో సీపీవో హజరత్తయ్య, ఐసీడీఎస్ పీడీ రమాదేవి, డీఎంహెచ్‌వో డాక్టర్ నాగరాజు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ శ్రీధర్, అధికారులు

నత్తనడకన.. చాపాడు కాలువ మరమ్మతులు

నెలలు గడుస్తున్నా పూర్తవ్వని దుస్థితి

రూ.50 లక్షల పనుల తీరిలా

-న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు

కుందూ నదిపై నిర్మించిన రాజోలి ఆనకట్ట వద్ద నుంచి కేసీ చాపాడు కాలువ 41 కి.మీ దూరం ప్రొద్దుటూరు, రాజుపాళెం, చాపాడు మండలాల్లో ప్రవహిస్తోంది. దీనిని అనేక సమస్యలు వెంటాడుతున్నాయి. కాలువ ఇరువైపులా ఉండే తనిఖీ రహదారుల్లో గుంతలు, దట్టమైన ముళ్లకంపలు, కాలువలో గుర్రపుడెక్క తీగలు, పిచ్చిమొక్కలు, సైఫన్‌ల్లో పూడిక వంటి సమస్యలు తిష్ఠ వేశాయి. దాంతో సాఫీగా సాగునీరు అందక, అధికారులు తనిఖీలు చేయడానికి, రైతులు ధాన్యపు గింజలను తీసుకెళ్లేందుకు వీల్లేని దుస్థితి దాపురించింది. వీటిని గత వైకాపా సర్కారు నిర్లక్ష్యం చేసింది. వాటిని అధిగమించి, ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చింది. కాలువ పరిధిలో 21 పనులను గుర్తించి రూ.50 లక్షలు మంజూరు చేసింది. నామినేషన్ పద్ధతిలో నీటి సంఘాలకు పనులు అప్పగించింది. ఇవి క్షేత్రస్థాయిలో నత్తనడకన సాగుతున్నాయి. ప్రొద్దుటూరు, రాజుపాళెం, చాపాడు మండలాల్లో చాలా చోట్ల పనులు పూర్తవలేదు. ఇంకా ముళ్లకంపలు, పూడిక తొలగించని పరిస్థితి ఉంది. తమ పొలాలకు వెళ్లేందుకు, పండిన ధాన్యపు గింజలను తీసుకెళ్లేందుకు అవస్థలు పడుతున్నామని, త్వరగా పనులు పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ సమస్యలపై కేసీ చాపాడు, మైదుకూరు ఏఈలు ఆశాజ్యోతి, గురుమోహన్‌రెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా రూ.50 లక్షల పనుల్లో ఇప్పటి వరకు 80 శాతం పూర్తయ్యాయి. మిగతా పనులను కూడా పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రొద్దుటూరు మండలంలో కేసీ చాపాడు కాలువపై తొలగించని ముళ్లకంపలు, పూడిక

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

మాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు మాల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' మాల కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, జనవరి 24న), రేపు (ఆదివారం, జనవరి 25న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154366099 &
9154772006
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

ఫిబ్రవరి 11, 12, 13 తేదీల్లో బైక్ జాతా

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: రాయలసీమ సమగ్రాభివృద్ధిపై ఫిబ్రవరి 11, 12, 13 తేదీల్లో ఆర్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టే బైక్ జాతాను విజయవంతం చేయాలని ఆర్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసుయాదవ్ అన్నారు. కడప ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం రాయలసీమ సమగ్రాభివృద్ధిపై ముద్రించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. రాయలసీమ అభివృద్ధికి కీలకమైన కడప ఉక్కుపై ఇంకెన్నాళ్లు ఎదురు చూడాలన్నారు. ఇప్పటికీ వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ బెంగళూరు రైల్వేలైన్ పూర్తి కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాయలసీమపై పాలకులకు చిన్నచూపు ఉందని ఆరోపించారు. ఈ బైక్ జాతా కన్యతీర్థం నుంచి మొదలై పులివెందుల వైద్యకళాశాల, కడప-బెంగళూరు రైల్వేలైన్ నిలిచిన పెండ్లిమర్రి వరకు ఉంటుందన్నారు. అనంతరం కడపలో బహిరంగ సభ ఉంటుందన్నారు. రాయలసీమ సమగ్రాభివృద్ధికి జరిగే బైక్ జాతాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాయలసీమ అభివృద్ధి వేదిక కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జోగిరామిరెడ్డి, వివిధ పార్టీల నాయకులు ప్రతాప్‌రెడ్డి, సంగటి మనోహర్, ప్రసాద్, రామాంజినేయులు, శ్రీకృష్ణ తదితరులున్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆర్‌ఎస్‌ఎఫ్ నాయకులు, వివిధ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు

రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి

ప్రభుత్వ పాలనలో లోకేశ్‌ది చురుకైన పాత్ర

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: భవిష్యత్తులో రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యే గుణగణాలు, అర్హతలు మంత్రి నారా లోకేశ్‌లో ఉన్నాయని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి అన్నారు. మంత్రిగా పనిచేసే విధానం, ప్రభుత్వాన్ని నడిపించే విషయంలో లోకేశ్ ఎంతో చురుకుగా ఉన్నారన్నారు. నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం స్థానిక కామిశెట్టి కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డితోపాటు యువకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు. చల్లా రాజగోపాల్ యాదవ్ జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు వృద్ధాశ్రమాల్లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ జాకీర్‌అహ్మద్, నాయకులు నంద్యాల రాఘవరెడ్డి, ఈవీ.సుధాకర్‌రెడ్డి, బచ్చల ప్రతాప్, ఆసం రఘురామిరెడ్డి, తోట మహేశ్వరరెడి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహ రహిత జిల్లాగా మార్చాలని ప్రతిజ్ఞ

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: బాల్యవివాహ రహిత జిల్లాను చేయడం ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్యమని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పీడీ రమాదేవి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఎన్జీవో సభా భవనంలో పట్టణ అర్బన్ ప్రాజెక్టు అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన పీడీ మాట్లాడుతూ బాల్యవివాహం వలన కలిగే అనర్థాలను కుటుంబాల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. చిన్నారికి కూడా చదువు ప్రాధాన్యతను, వివాహం వలన కలిగే అనర్థాలను వివరించాలన్నారు. ఈ మేరకు కార్యకర్తలు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. చిన్నారులందరికీ పోషకాహారంతో పాటు చదవడం, నేర్చుకునే విధానాన్ని చిన్నారుల్లో ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో భాగ్యలక్ష్మి, సూపర్‌వైజరు తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహ రహిత జిల్లాగా మారుస్తామని అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐసీడీఎస్ పీడీ రమాదేవి

ఎర్రకుప్ప చెరువు ఆక్రమణలపై పరిశీలించి, చెరువులో వేసిన బోర్లను సీజ్ చేస్తున్న తహసీల్దారు ఖాజాబీ, సిబ్బంది

ఎర్రకుప్ప చెరువు ఆక్రమణలపై చర్యలు

● రెండు బోర్లు సీజ్, కంచె తొలగింపు

వీరబల్లి, న్యూస్‌టుడే : మండలంలోని వీరబల్లి పంచాయతీ సుగాలితండా సమీపంలోని ఎర్రకుప్ప చెరువు ఆక్రమణలపై రెండు రోజులుగా అధికారులు కొరడా ఝుళిపించారు. గురు, శుక్రవారాలు తహసీల్దారు ఖాజాబీ సిబ్బందితో వెళ్లి ఆక్రమణలు సర్వే చేయించి కంచెను తొలగించడంతో పాటు చెరువులో సమీప రైతులు వేసిన బోర్లను సీజ్ చేశారు. చెరువు ఆక్రమించడంతోపాటు, చెరువులో బోర్లు వేశారని జిల్లా కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు అందింది. ఆ మేరకు స్పందించిన తహసీల్దారు ఖాజాబీ, సిబ్బందితో, పోలీసులతో వెళ్లి ఆక్రమించిన ప్రాంతంలో వేసిన కంచెను తొలగించారు. బోర్లను సీజ్ చేశారు. చెరువును సర్వే చేయించి చుట్టుపక్కల కూడా హద్దులు నాటారు. కార్యక్రమంలో వీఆర్వో లోకనాథ్‌రెడ్డి, నీటి పారుదలశాఖ ఏఈ రెడ్డెయ్య, ఏఎస్ఐ జోసఫ్, ఫిర్యాదు దారుడు కె.వెంకటరమణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు వాహనాలకే అధిక ప్రాధాన్యం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే : నేటి ప్రపంచంలో విద్యుత్తు వాహనాలకే అధిక ప్రాముఖ్యత ఉంటుందని దుబాయి పెట్రోలియం పరిశ్రమకు అంతర్జాతీయ సలహాదారుడు కె.రమేశ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం రాజంపేట అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో 'విద్యుత్తు వాహనం నడుపు - పచ్చదనం వైపు ఒక అడుగు' అనే అంశంపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ కార్బన్ ఉద్గారాల తగ్గింపు, పర్యావరణ హిత రవాణా వ్యవస్థ, వాతావరణ మార్పుల నివారణలో విద్యుత్తు వాహనాల పాత్ర, జీవ ఇంధనాలపై ఆధారాన్ని తగ్గించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యుత్తు వాహనాల సాంకేతికత, ఛార్జింగ్‌కు అవసరమైన మౌలిక వసతులు, బ్యాటరీ నిర్వహణ వ్యవస్థలు అభివృద్ధి చేయడంలో భారత ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ఇంజినీరింగ్ విద్యార్థులకు అందుతున్న ఉద్యోగ అవకాశాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎం.వి.నారాయణ, మెకానికల్ హెచ్‌వోడీ డాక్టర్ సురేశ్‌బాబు, ఎలక్ట్రికల్ హెచ్‌వోడీ చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కె.రమేశ్‌రెడ్డి

ఏపీ హాకీ జట్టు కోచ్, మేనేజర్లుగా జిల్లా వాసులు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఏపీ అండర్-17 బాలుర హాకీ జట్టుకు కోచ్, మేనేజర్లుగా జిల్లా వాసులు నియమితులయ్యారు. స్పోర్ట్స్ స్కూల్‌లో శిక్షకుడిగా పని చేస్తున్న జి.ఎల్. అనిల్‌కుమార్ కోచ్‌గానూ, చెమ్ముమియాపేట జడ్పీ హెచ్‌ఎస్‌లో ఎస్‌ఏ పీఈగా పని చేస్తున్న మిద్దె ప్రవీణ్‌కిరణ్ మేనేజర్‌గా వెళ్లనున్నారు. కడపకు చెందిన వీరిద్దరూ హాకీ సీనియర్ ప్లేయర్లు కావడం విశేషం. [illegible] ఈ నెల 26 నుంచి 31వ తేదీ వరకు ఝార్ఖండ్‌లో జాతీయ స్థాయి అండర్-17 బాలుర హాకీ ఛాంపియన్‌షిప్ జరగనుంది. అందులో భాగంగా ఏపీ హాకీ జట్టు ఈ నెల 25న విజయవాడలో బయలుదేరి ఝార్ఖండ్‌కు వెళ్లనుంది. వీరితో పాటు కోచ్, మేనేజర్లుగా వెళ్లనున్నారు.

కోచ్ అనిల్‌కుమార్

మేనేజర్ ప్రవీణ్‌కిరణ్

వీధి వ్యాపారులకు రూ.3.16 కోట్ల రుణాలు

మైదుకూరు, న్యూస్‌టుడే : ఆత్మ నిర్భర్ నిధి ద్వారా మైదుకూరు పురపాలకలోని 1342 మంది వీధి వ్యాపారులకు రూ.3.12 కోట్ల రుణాలను శుక్రవారం పంపిణీ చేశారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో బ్యాంకు అధికారులు, పట్టణ పేదరిక నిర్మూలన సిబ్బంది, వీధి వ్యాపారులతో కలిసి నిర్వహించిన సమావేశంలో కమిషనర్ వై. [illegible] కింద రూపే క్రెడిట్ కార్డులను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిటీ మిషన్ మేనేజర్ కేజియా, వై. పెద్దపుల్లయ్య, వి. నాగలక్ష్మి, ఎన్. హేమలత, టీఎల్‌ఎఫ్ అధ్యక్షురాలు సూర్యనాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

చెక్కును అందుకుంటున్న లబ్ధిదారురాలు

సగిలేరు ప్రాజెక్ట్‌కు నిధుల మంజూరు

ఈనాడు, కడప: బి.కోడూరు మండలం మున్నెల్లి గ్రామ సమీపంలోని లోయర్ సగిలేరు ప్రాజెక్టు గేట్ల మార్పిడికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. సవరించిన పరిపాలనా అనుమతులను ఆమోదించడంతో పాటు రూ.4.67 కోట్ల నిధులు మంజూరు చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంతకు ముందు ఈ పనులకు రూ.3.87 కోట్లతో అనుమతి ఇచ్చిన ప్రభుత్వం జీఎస్టీ వ్యత్యాసాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతిపాదనలకు సవరణలు చేపట్టగా ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది.

జీఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక కలెక్టర్‌గా నిధి మీనా

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: గాలేరు నగరి సుజల స్రవంతి ప్రత్యేక కలెక్టర్‌గా జేసీ నిధి మీనాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ పని చేసిన ఆదర్శ్ రాజేంద్రన్ బదిలీపై వెళ్లడంతో ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

నేడు క్యాంపస్ డ్రైవ్

కడప విద్య: కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీంబాషా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు 'డోనో బీపీవో, ఐటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో బీపీవో ఉద్యోగానికి ఇంటర్వ్యూలు జరగనున్నాయని తెలిపారు.

ఏడీకి రాష్ట్ర స్థాయి పురస్కారం

వై.ఉమా

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట ప్రాంతీయ పశువైద్యశాలలో సహాయ సంచాలకులు డాక్టర్ వై.ఉమా ప్రచార విభాగంలో రాష్ట్ర స్థాయి అత్యుత్తమ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ ఎం.శ్రీనివాసరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా గుంటూరు ఏపీఎల్‌డీఏ సీఈవో కార్యాలయంలో పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ఒంటిమిట్టలో ఏడీగా నాలుగేళ్ల నుంచి పనిచేస్తున్నారు. ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఉమా పేర్కొన్నారు.

ఉత్సవ కమిటీ సభ్యులపై కేసు నమోదు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: శ్రీరాముడి శోభాయాత్రలో భాగంగా కడప ఒకటో పట్టణ ఠాణా పరిధిలోని ఏడురోడ్ల కూడలిలో గురువారం రాకెట్ (తారాజువ్వ) తగిలి హరి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటనకు సంబంధించి ఉత్సవ కమిటీ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. ఈ ఘటనపై ఉత్సవ కమిటీ నిర్వాహకుడు చిన్న కృష్ణారెడ్డితో పాటు పలువురిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు వెల్లడించారు.

షార్ట్ సర్క్యూట్‌తో విద్యుత్తు వాహనంలో మంటలు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలోని వినాయకనగర్ కూడలి వద్ద పార్కింగ్ చేసి ఉన్న స్కూటీ నుంచి మంటలు వ్యాపించడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. కడపకు చెందిన ఓ వ్యక్తి తన స్కూటీని శుక్రవారం అక్కడ పార్కింగ్ చేసి ఉంచగా కొద్దిసేపటికే షార్ట్ సర్క్యూట్‌తో పొగలొచ్చాయి. స్థానికులు వెంటనే గుర్తించి ఆర్పేశారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

కమలాపురం, న్యూస్‌టుడే: మనస్తాపంతో వివాహిత ఉరేసుకుని మృతి చెందిన ఘటన మండలంలోని ఎర్రబల్లెలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ప్రొద్దుటూరుకు చెందిన కవిత(28) ఎనిమిది నెలల కిందట ఎర్రబల్లెకు చెందిన మునికృష్ణను వివాహం చేసుకున్నారు. కవిత తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణించడంతో ప్రొద్దుటూరులోని చెల్లితో కలిసి తన తాత వద్ద పెరిగారు. ఇదిలా ఉండగా మూడు నెలల క్రితం అవివాహితురాలైన తన చెల్లెలు ప్రొద్దుటూరులోని ఇంట్లో ఉరేసుకుని మృతి చెందింది. నాటి నుంచి కవిత మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చింతలపల్లెలో అంగన్‌వాడీ కార్యకర్త..

జయలక్ష్మి (పాత చిత్రం)

వేముల: మబ్బుచింతలపల్లెకు చెందిన కానాల జయలక్ష్మి(51) ఆత్మహత్య చేసుకుంది. ఆమె గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్తగా పనిచేస్తున్నారు. శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని మృతి చెందారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదు. మృతురాలి కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

కమలాపురం, న్యూస్‌టుడే: మోతాదుకు మించి రసాయన ఎరువులు, పురుగు మందులు వాడటంతో భూమి నిస్సారమై పంట దిగుబడి తగ్గుతుందని ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం కమలాపురం, పెండ్లిమర్రి, వీఎన్‌పల్లె మండలాల రైతులకు 20 ఒంగోలు జాతి కోడె దూడలను ఉచితంగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే ప్రకృతి వ్యవసాయ పంటలు సాగు చేసుకోవాలన్నారు. దేవరాజుపల్లె నుంచి దాదిరెడ్డిపల్లెకు, జీవంపేట నుంచి పెద్దచెప్పలి వరకు రూ.3 కోట్లతో రహదారులు వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ రాఘవరెడ్డి, పెండ్లిమర్రి, వీఎన్‌పల్లె మండల కన్వీనర్లు గంగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, పశువైద్యశాఖ జేడీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రైతుకు కోడె దూడను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి, పక్కన తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి

మాట్లాడుతున్న సంస్థాగత నిర్మాణ జిల్లా ప్రాజెక్టు మేనేజరు లావణ్య

స్వయం సమృద్ధి దిశగా తీసుకెళ్లడమే లక్ష్యం

పెద్దముడియం, న్యూస్‌టుడే: డ్వాక్రా మహిళలకు డిజిటల్ అవగాహనతో పాటు ఆధునిక సాంకేతికత, ఆర్థిక అవగాహనతో మహిళలకు స్వయం సమృద్ధి దిశగా తీసుకెళ్లడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ఈ-నారీగా బాధ్యతలు అప్పజెప్పినట్లు సంస్థాగత నిర్మాణ జిల్లా ప్రాజెక్టు మేనేజరు లావణ్య తెలిపారు. శుక్రవారం పెద్దముడియంలో ఎంపిక చేసిన ఈ-నారీ, సీఆర్‌పీలకు నిర్వహించిన శిక్షణలో ఆమె మాట్లాడారు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు సృష్టించేందుకు ఈ-నారీ పథకాన్ని అమలు చేసిందని తెలిపారు. గ్రామీణ మహిళలు ప్రభుత్వ సేవలను సులభంగా వినియోగించగలిగేలా డిజిటల్ సహాయం అందించేందుకు ప్రతి పది గ్రూపులకు ఒక ఈ-నారీని ఎంపిక చేసి బ్యాంకుల ద్వారా రుణాలు అందించడం, నెలవారీ వాయిదాలను సకాలంలో చెల్లించడంవంటి బాధ్యతలను ఈ-నారీలు నిర్వర్తిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటసుబ్బయ్య, సీసీలు పాల్గొన్నారు.

యువత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

పులివెందుల, న్యూస్‌టుడే: యువత కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తిరుపతి ఇస్కాన్ ప్రతినిధులు రాధా మనోహర్‌దాస్ అన్నారు. ఇస్కాన్ స్థాపించి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పులివెందులలో జరిగిన యూత్ ఫెస్టివల్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై యువతకు మంచి సందేశాన్ని అందించారు. అనంతరం ఆయన్ను శ్రీకృష్ణ భక్తులు, ఇస్కాన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. పట్టణంలోని శ్రీవాసవీ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని భగవద్గీత శ్లోకాలను, ప్రవచనాలను ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు రాఘవ గోస్వామి దాస్, శ్రీకృష్ణ కాంతదాస్, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

గవర్నర్ ఎట్ హోమ్‌కు ఇరువురికి పిలుపు

వేంపల్లె, న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ నేతృత్వంలో నిర్వహించే ఎట్ హోం కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితుల కింద ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో చదువుతున్న ప్రొద్దుటూరు దస్తగిరి బాషా, కడప యోగివేమన యూనివర్సిటీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కనుసు శ్రీనివాసరావులు హాజరు కావాలని కబురందింది. వీరు వివిధ రంగాల్లో చేసిన సేవలను గుర్తించి ఈ నెల 26న సాయంత్రం విజయవాడ లోక్‌భవన్‌లో నిర్వహించే ఎట్ హోం కార్యక్రమానికి హాజరు కావాలని గవర్నర్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జిల్లా కలెక్టర్ ఆయా యూనివర్సిటీల అధికారులకు పంపిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ప్రతిపక్ష హోదా ఇస్తేనే శాసనసభకు వెళ్తామనడం హాస్యాస్పదం

వేంపల్లె, న్యూస్‌టుడే: ప్రతిపక్షనేత హోదా ఇస్తేనే శాసనసభకు హాజరవుతానని మాజీ సీఎం జగన్ చెప్పడం హాస్యాస్పదం, ఆక్షేపనీయమని మాజీ ఎంపీ తులసిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ జిల్లా వేంపల్లెలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ప్రతీకార రాజకీయాలు ఎలా ఉంటాయో మూడేళ్ల తర్వాత సీఎం చంద్రబాబుకు తెలుస్తాయని జగన్ చెప్పడం శోచనీయమన్నారు. కక్ష సాధింపు రాజకీయాలతో వైకాపా గత సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా ఓటమి పాలై 151 సీట్ల నుంచి 11 స్థానాలకు పడిపోయిందన్నారు. అయినప్పటికీ జగన్‌కు జ్ఞానోదయం కాలేదన్నారు. పులివెందుల ప్రజలు జగన్‌ను ఎన్నుకున్నది ఎమ్మెల్యేగా మాత్రమేనని ప్రతిపక్ష నేతగా కాదన్నారు. ప్రతిపక్ష నేత హోదా రావాలంటే అసెంబ్లీ నియమ నిబంధనలు సంప్రదాయాలు ఉంటాయని అవి జగన్‌కు తెలియవా అని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ ప్రతిపక్షనేత హోదా ఇవ్వలేదని జగన్ అసెంబ్లీకి పోకపోయినా మిగిలిన పది మంది వైకాపా ఎమ్మెల్యేలు శాసనసభకు ఎందుకు వెళ్లలేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా జగన్ జ్ఞానోదయం తెచ్చుకొని ఆయనతో సహా 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లాలని హితవు పలికారు.

తులసిరెడ్డి

EENADU Classifieds

AUTO

BUSINESS SERVICES

VEHICLES FOR SALE

Sundaram Finance Ltd, Maruti Ertiga Model 2024, AP-40-BE-3102 ఎక్కడ ఎలా ఉన్నా కండిషన్లో కారు అమ్మకం కలదు. ✆ 94409 09832, 85006 67209.

Sundaram Finance Ltd, TAFE 254 DYNA Track Model 2023, AP-40-AS-9640 ఎక్కడ ఎలా ఉన్నా కండిషన్లో ట్రాక్టర్ అమ్మకం కలదు. ✆ 94409 09832, 85006 67209.

Sundaram Finance Ltd Escorts Powertrac 439 Model 2025, AP-40-FB-2189 ఎక్కడ ఎలా ఉన్నా కండిషన్లో ట్రాక్టర్ అమ్మకం కలదు. ✆ 94409 09832, 85006 67209

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

JOBS

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి, బో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

పల్లా హాస్పిటల్, 7 రోడ్స్ సర్కిల్, కడప నందు మెడికల్ షాపులో పని చేయుటకు ఫార్మసిస్ట్ కావలెను. Contact: 9849040153.

DRIVERS

కరెంటు స్తంభాల లారీలు నడుపుటకు చిత్తూరు, నెల్లూరు, కడప ప్రాంతాలలో అనుభవం కలిగిన డ్రైవర్లు/క్లీనర్లు కావలెను. Ph: 9849047522

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 330/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఎస్సీ, ఎస్టీ కేసులో సిద్దవటం వాసికి జైలుశిక్ష

సిద్దవటం, న్యూస్‌టుడే : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కేసులో శుక్రవారం సిద్దవటం వాసి గుర్రంపాటి వెంకట సుధాకర్‌రెడ్డి అలియాస్ బోయినపల్లి సుధాకర్‌రెడ్డికి న్యాయమూర్తి జైలుశిక్ష, జరిమానా విధించినట్లు సిద్దవటం ఎస్ఐ మహమ్మద్‌రఫీ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. సిద్దవటంలోని ఎగువపేటకు చెందిన సుధాకర్‌రెడ్డి సిద్దవటం ఫ్యామిలి వాట్సాప్ గ్రూపులో సభ్యునిగా ఉన్నారు. ఈయన ఒక పులి, నాలుగైదు శునకాలను కాళ్ల పక్కన చిత్రీకరించుకుని మాల, మాదిగలు కూడా వీటితో సమానమని ఒక వీడియో తీసి 2020 మే 16వ తేదీ రాత్రి ఆ వాట్సాప్ గ్రూప్‌లో మెసేజ్ చేశారు. దీనిపై స్పందించిన ఎస్సీ వర్గానికి చెందిన సిద్దవటం వాసి కల్లోజి వినోద్‌కుమార్ సుధాకర్‌రెడ్డిపై అప్పటి ఎస్ఐ రమేశ్‌బాబుకు ఫిర్యాదు చేశారు. అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. దీనిపై అప్పటి కడప ఎస్సీ, ఎస్టీ సెల్-2 డీఎస్పీ సుధాకర్ సమగ్ర విచారణ చేసి న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో నిందితుడైన సుధాకర్‌రెడ్డిపై నేరం రుజువు కావడంతో ఎస్సీ, ఎస్టీ విభాగం నాల్గో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి దీనబాబు.. అతనికి నాలుగేళ్ల జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు ఎస్సై తెలిపారు. నిందితుడిని సకాలంలో న్యాయస్థానంలో హాజరు పరిచి శిక్షపడేలా కృషి చేసిన కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఒంటిమిట్ట సీఐ నరసింహారాజు, సిద్దవటం ఎస్ఐ మహమ్మద్ రఫీ, కానిస్టేబుల్ మల్లికార్జునరావును జిల్లా ఎస్పీ విశ్వనాథ్ అభినందించారు.

సుధాకర్‌రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు

27న బ్యాంకుల సమ్మె

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: ఈ నెల 27న దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులు సమ్మె చేపడుతున్నట్లు ఏపీజీబీ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.మహమ్మద్, ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు కడప నగరంలో చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కడప ఏడురోడ్ల కూడలి వద్ద చేపట్టనున్న ర్యాలీలో బ్యాంకు ఉద్యోగులంతా పాల్గొనాలని కోరారు.

రూ.3.32 లక్షల నకిలీ కరెన్సీ స్వాధీనం

● పోలీసుల అదుపులో బీటెక్ విద్యార్థులు

విశాఖపట్నం(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: వ్యసనాలకు బానిసలై, అడ్డదారిలో డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో ఇద్దరు బీటెక్ విద్యార్థులు నకిలీ కరెన్సీనోట్లు మార్పు చేయడానికి యత్నించారు. వారిని విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో ఆర్పీఎఫ్ సీపీడీటీ బృందం అదుపులోకి తీసుకుంది. శుక్రవారం రైల్వే పోలీసులు తెలిపిన వివరాలివి. వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన జి.గురుప్రసాద్ సామాజిక మాధ్యమాల ద్వారా విజయవాడ, హైదరాబాద్ ప్రాంతాల్లో నకిలీ కరెన్సీ సరఫరా చేసే ముఠాలను సంప్రదించాడు. వారి వద్ద రూ.4.83 లక్షలు తీసుకున్నాడు. సలీమ్ అనే వ్యక్తికి రూ.1.50 లక్షల నకిలీ నోట్లను రూ.50 వేలకు విక్రయించాడు. మిగిలిన రూ.3.33 లక్షల్లో రూ.800లను సొంత అవసరాలకు వాడుకున్నాడు. మిగిలిన సొమ్ము తీసుకుని సంక్రాంతి పండగ రోజుల్లో కాకినాడ వెళ్లాడు. అక్కడ నోట్ల మార్పిడి కుదరకపోవడంతో, విశాఖపట్నం చేరుకున్నాడు. కళాశాలలో తనకు సీనియర్ అయిన ప్రకాశం జిల్లాకు చెందిన వి.నితేష్‌ను సంప్రదించాడు. ఇద్దరూ కలిసి నకిలీ నోట్లు మార్చేందుకు విశాఖ నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు గురువారం విశాఖ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో గస్తీలో ఉన్న ఆర్పీఎఫ్ సీపీడీటీ ఏఎస్ఐ కేయూఎం.రావు బృందానికి పట్టుబడ్డారు. వారి వద్ద ఉన్న నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకుని, విచారించారు. అనంతరం కేసును జీఆర్పీ పోలీసులకు అప్పగించారు. వారు కేసు నమోదు చేసి, నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

(c) eenadu

ఘనంగా నేతాజీ జయంతి

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

బి.కోడూరు, న్యూస్‌టుడే : మండలంలోని పాయలకుంట్లలో శుక్రవారం సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలను మండల భాజపా అధ్యక్షుడు రవిచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ నేతాజీ అడుగు జాడల్లో నడవాలని తెలిపారు. కార్యక్రమంలో నవీన్, సుబ్బారెడ్డి, గుర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట

•రాజంపేట • బద్వేలు

చిరు వ్యాపారులకు చేయూత

వ్యాపారులకు చెక్కు అందజేస్తున్న పురపాలక కమిషనర్ లక్ష్మీనారాయణ

పీఎం స్వానిధి రూ.4.76 కోట్ల చెక్కును వీధి వ్యాపారులకు అందజేస్తున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి

రాజంపేట, న్యూస్‌టుడే: పీఎం స్వానిధి 2.0 పథకం కింద చిరు వ్యాపారులకు బ్యాంకుల ద్వారా రుణ చేయూత అందిస్తున్నట్లు పురపాలక కమిషనర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం రాజంపేట పురపాలకలోని తోపుడుబండ్ల వ్యాపారులకు రుణ సాయం కింద రూ.1.85 కోట్ల చెక్కు అందజేశారు. ఈ పథకం ద్వారా బ్యాంకులు అందిస్తున్న సాయాన్ని అందిపుచ్చుకుని సక్రమంగా చెల్లిస్తూ రుణ పరపతిని పెంచుకోవాలని సూచించారు. మెప్మా అధికారి అయ్యవారయ్య, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బద్వేలు: పీఎం స్వానిధి వీధి వ్యాపారులకు వరమని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి అన్నారు. స్థానిక బీవీఆర్ కళాశాలలోని సభాభవన్‌లో శుక్రవారం రూ.4.76 కోట్ల మెగా చెక్కును వీధి వ్యాపారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారులు ఈ నిధి ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ నరసింహారెడ్డి, యూనియన్, కెనరా బ్యాంక్ మేనేజర్లు బాలనరేశ్, వెంకటసుబ్బయ్య, మెప్మా సీవోలు పాల్గొన్నారు.

నేడు సాగునీటి ప్రాజెక్టులపై సదస్సు

సుండుపల్లి, న్యూస్‌టుడే : రాయలసీమలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని కోరుతూ కడపలోని పాత రిమ్స్‌లోని బీసీ భవన్‌లో శనివారం నిర్వహిస్తున్న సదస్సుకు అన్ని వర్గాల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.శివయ్య కోరారు. ఈ సదస్సులో విశ్రాంత ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రామచంద్రయ్య, సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాసరావు, ఈశ్వరయ్య, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌తో పాటు పలు పార్టీల ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు.

ఎంఈవోపై సస్పెన్షన్ ఎత్తివేత

సుండుపల్లి, న్యూస్‌టుడే : సుండుపల్లి ఎంఈవో-2 రవీంద్రనాయక్ సస్పెన్షన్ రద్దు చేస్తూ ఆర్జేడీ ఉత్తర్వులు జారీ చేశారు. రవీంద్రనాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గత నెల 31వ తేదీ రాయవరం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని కొందరు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఆ రోజు సెలవులో ఉన్న ఎంఈవో రవీంద్రనాయక్‌ను సస్పెండ్ చేశారు. రాజంపేట సబ్ కలెక్టర్, రాయచోటి ఉప విద్యాధికారి విచారణ, పరీక్షల్లో ఫుడ్ పాయిజన్ జరిగినట్లు నివేదిక ఆధారంగా, ఎంఈవో సస్పెన్షన్ ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

25న ఉచిత వైద్య శిబిరం

సుండుపల్లి, న్యూస్‌టుడే : పీకే పల్లి పంచాయతీ ఆవరణలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో తిరుపతి వినూత్న ప్రసాద్ అడ్వాన్స్‌డ్ న్యూరో సైన్స్ కేంద్రం వైద్యులు వినూత్న ప్రసాద్‌రెడ్డి ఉచిత వైద్య సేవలందిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మండల పరిషత్ సమావేశం నేడు

సుండుపల్లి, న్యూస్‌టుడే : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుధాకర రెడ్డి తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు సమావేశానికి రావాలని, అన్నిశాఖల అధికారులు సమగ్ర వివరాలతో హాజరు కావాలని కోరారు.

పేదోడి గూడు.. గోడు!

✧ గోడలు కట్టి వదిలేసిన వైనం ✧ అన్నమయ్య బాధితుల ఆవేదన

పులపుత్తూరులో కంపచెట్ల మధ్య నిర్మాణాలు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే : గతంలో అన్నమయ్య జలాశయం మట్టికట్ట తెగిపోవడంతో వచ్చిన వరదల కారణంగా మండలంలోని మందపల్లి, పులపుత్తూరు, తొగురుపేట, రామచంద్రాపురం గ్రామ పంచాయతీలు తీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లు, పశువులు, వ్యవసాయ పొలాలు, ధాన్యం ఇలా సర్వం ప్రజలు కోల్పోయారు. బాధితులకు గూడు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం ఐదు లేఅవుట్లు వేసి.. 5 సెంట్ల స్థలం చొప్పున 480 ప్లాట్లు బాధితులకు ఇచ్చారు. అందులో 380 ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేశారు. గృహ నిర్మాణ శాఖ పర్యవేక్షణలో గుత్తేదారు ఇళ్ల నిర్మాణం చేపట్టారు. చాలా వరకు పైకప్పు వరకే పనులు చేశారు. ఆ తరువాత నిర్మాణం పూర్తి చేయకుండానే గుత్తేదారు ఆపేశారు. చేసిన పనుల్లో కూడా నాణ్యత లేదు. మొత్తం బిల్లులు డ్రా చేసుకున్నారు. పర్యవేక్షణ అధికారుల ఉదాసీనత వల్ల గుత్తేదారు నాసిరకంగా పనులు చేశారు. నిర్మించిన గోడలు కంపచెట్లమయంగా మారాయి. పైకప్పు పూర్తయిన గృహాల్లో నివాసం ఉండలేని పరిస్థితి ఉంది. చిన్నపాటి వర్షం పడితే అవి ఎక్కడ కూలిపోతాయోననే భయం లబ్ధిదారుల్లో నెలకొంది. పులపుత్తూరు, మందపల్లి, ఎస్సీ ఎస్టీ కాలనీల్లో సొంతంగా ఇంటి నిర్మాణాలు చేసుకున్న ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించలేదు. తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు, కాలువలు తదితర వసతులు లేకపోవడంతో వారు అవస్థలు పడుతూ జీవనం సాగిస్తున్నారు. ఈ సమస్యను రాజంపేట హౌసింగ్ డీఈ మురళీ దృష్టికి తీసుకెళ్లగా ఇప్పటికే గుత్తేదారుకు నోటీసులు ఇచ్చామన్నారు. ఆయన స్పందించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.

వీధి పేరు మార్చొద్దని వినతి

రాజంపేట: ఊరు పుట్టినప్పటి నుంచి ఉన్న మా వీధి పేరును ఇప్పుడు మార్పు చేయాలని భావించడం సరికాదు.. ఆ పేరునే కొనసాగించాలని కోరుతూ రాజంపేట పట్టణం మన్నూరులోని మంగళవీధికి చెందిన నాయీబ్రాహ్మణులు శుక్రవారం పురపాలక కమిషనర్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. తమ పూర్వీకుల నుంచి ఉన్న మంగళవీధి పేరును ఇప్పుడు మార్చాలని భావించడం మనోభావాలను దెబ్బతీసినట్లు అవుతుందన్నారు. అంతగా మార్చాల్సి వస్తే నాయీబ్రాహ్మణ వీధి లేదా త్యాగరాజవీధి అని పెట్టాలని విన్నవించారు.

నేడు రాజంపేటకు కలెక్టర్

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే : రాజంపేట మండలం కూచివారిపల్లి గ్రామంలో స్వచ్ఛ రథాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో వరప్రసాద్ శుక్రవారం తెలిపారు. కడప జిల్లాలో ఏడు మండలాలను ఈ కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు.

డ్రైవింగ్‌లో ఏకాగ్రత ముఖ్యం

రాజంపేట, న్యూస్‌టుడే : ఏకాగ్రతతో వాహనాలు నడపడం వల్ల భద్రంగా ఇంటికి చేరుకుంటారని ఎంవీఐ వినోద్ కుమార్, ఆర్టీసీ డీఎం గోవర్ధన్ తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని స్థానిక ఆర్టీసీ డిపోలో శుక్రవారం డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకాగ్రత కోల్పోతే డ్రైవింగ్‌పై పట్టు కోల్పోతారని, తద్వారా ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు. రహదారి ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి మంచాన పడిన వారి జీవితాలు దారుణంగా ఉన్నాయన్నారు. విధి నిర్వహణలో ఇంటి సమస్యలకు తావివ్వరాదని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో సహాయ మేనేజర్ మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

కారు ప్రయాణంలో సీట్ బెల్ట్ తప్పనిసరి

బద్వేలు: కారు ప్రయాణంలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని ఎంవీఐ శేఖర్ రావు అన్నారు. శుక్రవారం బద్వేలు మడకలవారిపల్లె గురుకుల కళాశాలలో రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రహదారిపై వెళ్తున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. పట్టణ సీఐ లింగప్ప మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. ఆటోలలో సామర్థ్యం మించి ప్రయాణికులను రవాణా చేయరాదన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ భానుమతి విద్యార్థినులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంవీఐ వినోద్‌కుమార్, పక్కన ఆర్టీసీ డీఎం గోవర్ధన్

ట్రాఫిక్‌కు అంతరాయం

నందలూరు: కడప - చెన్నై జాతీయ రహదారిలోని నందలూరు చెయ్యేరు వంతెన వద్ద పెద్ద లారీ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో ట్రాఫిక్ స్తంభించింది. బ్రేక్ వేయడంతో లారీలోని ఇనుప చైన్లు తెగిపోయి ఇనుప రోల్ ఒకటి పక్కకు ఒరిగిపోవడంతో ఒకవైపు గంట సేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో ఇరు వైపులా గమ్యానికి చేరవలసిన ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకుని ఇబ్బందులు పాలయ్యారు.

నిలిచి పోయిన వాహనాలు

విజేత సూపర్ ఎలెవెన్ జట్టు

కప్పుతో ప్రీమియర్ లీగ్ విజేత సూపర్ ఎలెవెన్ జట్టు

సుండుపల్లి, న్యూస్‌టుడే : సుండుపల్లిలో గత 20 రోజులుగా జరుగుతున్న సుండుపల్లి ప్రీమియర్ లీగ్ పోటీలలో శుక్రవారం జరిగిన తుదిపోరులో శుక్రవారం సూపర్ ఎలెవెన్ జట్టు, సుండుపల్లి ఎలెవెన్ జట్టుపై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. విజేత జట్టుకు రూ.20 వేలు, రన్నర్స్ జట్టుకు రూ.15 వేలు నగదు బహుమతితోపాటు కప్పులు అందజేశారు. ముఖ్య అతిథులుగా లివిన్ ఎండీ జి.వివేకానందరెడ్డి, వైకాపా నాయకుడు రహిమాన్‌ఖాన్, నిర్వాహకులు జయరాం, తిరుపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు వాచ్‌మెన్ మృతి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: నిచ్చెన తలపై పడి వాచ్‌మెన్ మృతిచెందిన ఘటన మండలంలోని కేఎస్ఆర్ఎం కళాశాల సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పెండ్లిమర్రి మండలం మమ్ముసిద్దిపల్లెకు చెందిన గంగిరెడ్డి(60) ఓ సూపర్ మార్కెట్‌లో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గోడౌన్ లోని వస్తువులను మారుస్తుండగా ప్రమాదవశాత్తు ఇనుప నిచ్చెన వచ్చి ఆయనపై పడింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బద్వేలు : బీవీఆర్ కళాశాలలో రక్తదానం చేస్తున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి, నాయకులు

సిద్ధవటం : భాకరాపేటలో..

సుండుపల్లి : రక్తం ఇస్తున్న యువకులు

పోరుమామిళ్లలో ర్యాలీ

సామాజిక సేవల్లో తెదేపా శ్రేణులు

రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం రాజంపేట, బద్వేలు నియోజకవర్గాల్లో తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేకు కోసి అందరికీ పంచి సంతోషం వ్యక్తం చేశారు. ఆలయాల్లో లోకేశ్ పేరిట పూజలు చేశారు. రక్తదాన శిబిరాలు నిర్వహించారు. అనాథ ఆశ్రమాల్లో, ఆసుపత్రుల్లో అన్నవితరణ, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. బద్వేలులో క్రేన్‌తో తీసుకొచ్చిన భారీ కేకును కోసి పార్టీ శ్రేణులకు పంచారు. సుండుపల్లి, రాజంపేటలో భారీగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయగా.. అట్లూరు పేదలకు చీరలు పంపిణీ చేశారు. వైద్య శిబిరాలు నిర్వహించి.. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ద్విచక్ర వాహన ర్యాలీ చేశారు.

– న్యూస్‌టుడే, రాజంపేట క్లస్టర్ బృందం

గుంతల రోడ్డుపై చోదకుల చింత

బద్వేలు - పోరుమామిళ్ల రహదారి గుంతలమయంగా ఉండటంతో వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. ప్రతి కి.మీ. దూరంలో ఐదారు పెద్దపెద్ద గుంతలు ఉన్నాయి. వాటిని తప్పించి ముందుకెళ్లే క్రమంలో అదుపుతప్పి ప్రమాదాలబారిన పడుతున్నట్లు చోదకులు వాపోయారు. గుంతల వల్ల వాహనాలు పంక్చర్ అవుతున్నాయని వారు పేర్కొంటున్నారు. ఈ మార్గంలో గుంతలు పూడ్చించాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ప్రజలు విన్నవించినా ప్రయోజనం లేకపోయింది. సమస్యను ఆర్‌అండ్‌బీ డీఈ సలీం దృష్టికి తీసుకెళ్లగా బద్వేలు - పోరుమామిళ్ల మార్గంలో త్వరలో గుంతలు పూడ్చించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, బద్వేలు గ్రామీణ

తిమ్మసముద్రం విద్యార్థుల ప్రతిభ

సుండుపల్లి, న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డిలోని గ్లాడియం ఇంటర్నేషనల్ పాఠశాలలో ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు జరిగిన దక్షిణభారత సైన్స్‌ఫెయిర్‌లో తిమ్మసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థులు ప్రదర్శించిన త్రీడి ఆకారాలను అవగాహన చేసుకుని వినియోగించడం అన్న అంశంపై ప్రదర్శించిన నమూనా నాల్గో స్థానం పొందింది. తెలంగాణ రాష్ట్ర ఎస్ఈఆర్‌టీ డైరెక్టర్ రమేశ్, సంగారెడ్డి డీఈవో ద్వారా రూ.1400 నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. అన్నమయ్య జిల్లా నుంచి ఈ బృందం ఈ ప్రదర్శనలో పాల్గొంది. పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థులు హర్షప్రియ, కాశీవిశ్వ గౌడ్, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు, గైడ్‌గా వ్యవహరించిన పి.అశోక్‌రాజులను డీఈవో సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్షా అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ అనూరాధ, జిల్లా సైన్స్ అధికారి ఓబుల్‌రెడ్డి, ఉన్నత పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్‌లు అభినందించారు.

బహుమతి అందుకుంటున్న తిమ్మసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

ప్రైవేట్ బస్సుల ఢీ

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని ఆదిత్యా బిర్లా గార్మెంట్స్ కంపెనీకి సంబంధించిన రెండు బస్సులు ఢీకొని పలువురికి గాయాలయ్యాయి. శుక్రవారం రాత్రి విధులు ముగించుకుని కదిరి వైపు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న రెండు బస్సులలో సిబ్బంది ఎక్కారు. అయితే బస్సులు కదిలించే ప్రయత్నంలో ముందు ఉన్న బస్సును వెనుక ఉన్న కదిరి-2 బస్సు ఢీకొట్టింది. బ్రేక్ విఫలమై ఇలా జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో రెండు బస్సుల్లో ఉన్న 15మంది సిబ్బందికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని పట్టణంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు.

విద్యార్థినికి అభినందనలు

కడప విద్య, న్యూస్‌టుడే: జోనల్ స్థాయి స్పెల్ బీ పోటీలలో ప్రతిభ చూపిన కడప నగరంలోని నాగరాజుపేట నగరపాలక ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని సయ్యద్ ఆనియా అజిన్‌ను ప్రధానోపాధ్యాయిని షేక్ అఫ్రపున్ శుక్రవారం అభినందించారు. తమ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు శ్రీధర్‌రావు, పీవీ సుబ్బారెడ్డి, వెంకటాచలపతి పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తాం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: మధ్యలో ఆగిపోయిన జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణ పనులను తిరిగి ప్రారంభిస్తామని జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ భానుప్రకాష్ అన్నారు. కడపలో మధ్యలో ఆగిపోయిన జిల్లా గ్రంథాలయ భవనాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. గ్రంథాలయ భవనాన్ని పూర్తి చేసేందుకు మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఏడాది చివరికల్లా పనులు పూర్తి చేయిస్తామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఒంటిమిట్ట విద్యార్థిని

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి ఆంగ్ల అక్షర క్రమ నైపుణ్య పోటీలకు ఒంటిమిట్ట హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి సి.విహిత ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రవీంద్రకుమార్ శుక్రవారం తెలిపారు. ఈ నెల 21న మండల స్థాయిలో జరిగిన స్పెల్‌బీ పోటీల్లో సత్తా చాటింది. అదేవిధంగా జిల్లా స్థాయిలో కడపలో నిర్వహించిన పోటీలో ప్రతిభ చాటింది. గురువారం రాయలసీమ జోనల్ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. కడప డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి నుంచి ప్రశంసాపత్రం విద్యార్థి అందుకుంది. తమ విద్యార్థిని రాయలసీమ జోన్-4లో ప్రథమ స్థానంలో నిలవడం చాలా సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయుడు చెప్పారు. విద్యార్థిని విహితను హెచ్ఎంతోపాటు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

డిప్యూటీ డీఈవో నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న విహిత

యువకుడికి గాయాలు

పోరుమామిళ్ల : మైదుకూరు రహదారిలోని వసుంధర కల్యాణ మండపం సమీపంలో ట్రాక్టర్ నుంచి పడి రంగసముద్రం చెందిన యువకుడు సుబాన్‌బాషాకు తీవ్రగాయాలయ్యాయి. వెళ్తున్న ట్రాక్టర్ ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. ట్రాక్టర్ ఈడ్చుకెళ్లడంతో కాలు విరిగింది. ఆయన్ను కడప రిమ్స్‌కు తరలించారు.

పశు పోషణతో ఆదాయం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: పశు పోషణతో స్థిరమైన ఆదాయం పొందొచ్చని పశు సంవర్ధక శాఖ ఒంటిమిట్ట ప్రాంతీయ సహాయ సంచాలకులు వై.ఉమా పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రాచగుడిపల్లెలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. జీవాలు, పశువులకు చికిత్స చేశారు. వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అనంతరం ఏడీ మాట్లాడుతూ ఈ సీజన్‌లో పశువుల సంరక్షణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వీఎల్ఓ రాణి, వీహెచ్ఏ రమణ నాయక్ పాల్గొన్నారు.

బి.కోడూరు : పశు వైద్య శిబిరాలను పాడి, పశుపోషకులు, జీవాల పెంపకదారులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి హేమలత సూచించారు. శుక్రవారం మండలంలోని తిప్పరాజుపల్లెలో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి.. చూడి పరీక్షలు నిర్వహించారు. మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది నరసింహారావు, శివనాగరాజు, దేవేంద్ర వ్యాస్, విద్యాసాగర్, రవి పాల్గొన్నారు.

అట్లూరు : మండలంలోని వేమలూరులో శుక్రవారం నిర్వహించిన పశు వైద్య శిబిరంలో కమలకూరు పశువైద్యాధికారి నిత్యానంద్ జీవాలకు, పశువులకు వైద్య చికిత్సలు చేశారు. పాడి రైతులు ఉపాధి హామీ పథకం కింద గడ్డి మొక్కల పెంపకం చేసి పశువులకు మేతగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగుల వేదన పట్టదా?

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే : పోరుమామిళ్ల మండలంలోని టేకూరుపేట సచివాలయంలో మరుగుదొడ్లు వినియోగంలో తీసుకురాకపోవడంతో మహిళా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంవత్సర కాలం నుంచి వీటి నిర్వహణ లేక పక్షులకు ఆవాసంగా మారాయి. గదులకు పైభాగంలో మెస్ లేదు. మరుగుదొడ్ల గదులు పిచుకలు, పావురాల గూళ్లుగా మారాయి. ఇక్కడి పరిసరాలు అపరిశుభ్రంగా మారి దుర్వాసన వస్తున్నాయి. మహిళా ఉద్యోగులు మూత్రశాల, మరుగుదొడ్ల లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రెడ్డిని వివరణ కోరగా మరుగుదొడ్లు వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

అపరిశుభ్రంగా మరుగుదొడ్డు

గదిలో ఉన్న పక్షుల గుడ్లు

25న కోదండ రాముడి గ్రామోత్సవం

ఒంటిమిట్ట: రథసప్తమిని పురస్కరించుకుని ఈ నెల 25న ఆదివారం ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రాములోరి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తామని ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మహిళా సంఘాల బలోపేతంపై దృష్టి

మాట్లాడుతున్న ఏపీఎం ఖాదర్‌వలి

వీరబల్లి, న్యూస్‌టుడే : మహిళా సంఘాల బలోపేతానికే ఈ నారీ, సీఆర్పీలు కీలకమని వెలుగు ఏపీఎం ఖాదర్‌వలీ అన్నారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఈ నారీ, సీఆర్పీల, వీవోఏలకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కనీసం 10 సంఘాలకు ఒక సీఆర్పీ, ఈ నారీని కేటాయించి సంఘం సుస్థిర అభివృద్ధికి పని చేస్తారన్నారు. సభ్యుల జీవనోపాధుల ప్రణాళిక తయారీ, పుస్తక నిర్వహణ, రికవరీ, మన లెక్కలు, యాప్ నిర్వహణ, పారిశుద్ధ్యం, ప్రభుత్వం పథకాల అమలుపై అవగాహన కల్పించడం మొదలగు విధులు నిర్వహిస్తారన్నారు.

PASSPORT LOST

I, Nagipogu Ravanaiah, S/o Nagipogu Obaiah, residing at D.No.2-100A, Dinnemeedapalli Village, Atlur Mandal, YSR Kadapa District, AP hereby inform that I have lost my Indian Passport bearing No.F4872314 on 16.01.2026 while taking xerox copies at Atlur. If any body found said Passport please handover to me at above address or Contact: 8008923768

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి

సుండుపల్లి : పూజలందుకున్న సరస్వతీదేవి

వసంత పంచమి సందర్భంగా శుక్రవారం బద్వేలు, రాజంపేట నియోజకవర్గాల్లోని వివిధ విద్యాలయాల్లో, ఆలయాల్లో సరస్వతీ పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అక్షరాభ్యాసం నిర్వహించారు. సరస్వతీపూజ, హోమం చేసి తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. వివిధ పాఠశాల ప్రాంగణాల్లో ఉన్న సరస్వతీదేవి విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరి కాయలు కొట్టారు. చదువుల తల్లీ మంచి విద్యాబుద్ధులు ప్రసాదించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రార్థించారు.– న్యూస్‌టుడే, రాజంపేట క్లస్టర్ బృందం

బద్వేలు సరస్వతీ శిశు మందిరంలో..

కలసపాడు: అక్షరాభ్యాసం చేయిస్తున్న ప్రధానోపాధ్యాయిని ప్రభావతి

ఒంటిమిట్ట : కొండమాచుపల్లెలో..

పోరుమామిళ్ల శ్రీవైష్ణవి పాఠశాలలో

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • మైదుకూరు

భక్తిపారవశ్యంతో అమ్మవారికి సారె సమర్పణ

కుంకుమార్చన పూజలో పాల్గొన్న మహిళలు

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: స్థానిక ఈశ్వరీదేవి అమ్మవారికి నెల్లూరు జిల్లా కోవూరు మండలానికి చెందిన మహిళలు శుక్రవారం సారె, చీర, గాజులు, పసుపు, కుంకుమను ఊరేగింపుగా తీసుకువచ్చి అందించారు. మహిళలు కుంకుమార్చన, అమ్మవారిని అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మఠాధిపతి వీరశివ మహా స్వామి వీరికి స్వాగతం పలికి సత్కరించారు. మూడు రోజులపాటు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

వేడుకగా వసంత పంచమి

వసంత పంచమి సందర్భంగా పలు పాఠశాలల్లో అక్షరాభ్యాస కార్యక్రమాలు వేడుకగా జరిగాయి. శుక్రవారం విద్యాలయాల్లో పండగ వాతావరణం నెలకొంది. సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు జరిపారు. అనంతరం తల్లిదండ్రులు తమ చిన్నారులకు బలపాలు తీసుకురాగా వారితో అక్షరాభ్యాసం చేయించారు. - న్యూస్‌టుడే, బృందం

ప్రొద్దుటూరులో అక్షరాభ్యాసానికి విచ్చేసిన తల్లిదండ్రులు

ఆర్థికంగా బలోపేతం కావాలి

జమ్మలమడుగులోని మెప్మా కార్యాలయంలో డ్వాక్రా సంఘం మహిళలకు చెక్కును అందజేస్తున్న కమిషనరు వెంకటరామిరెడ్డి

జమ్మలమడుగు, ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు వ్యాపారాలను విస్తరించుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని మునిసిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం స్థానిక మెప్మా కార్యాలయంలో సీఎం పథకం మూడో విడత రుణాలు తీసుకున్న లబ్ధిదారులకు రూ.2.25 కోట్ల విలువైన చెక్కును అందజేశారు. ● ఎర్రగుంట్ల పురపాలక కమిషనర్ శేషపాణి ఆధ్వర్యంలో 799 మంది వీధి విక్రయదారులకు రూ.1.65 కోట్ల మెగా చెక్కు అందజేశారు.

ఎర్రగుంట్ల పరిధిలోకి కలమల్ల పోలీస్ స్టేషన్

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: జిల్లా పునర్విభజనలో భాగంగా ఎర్రగుంట్ల సర్కిల్ పరిధిలోకి కలమల్ల పోలీసుస్టేషన్ తీసుకువచ్చినట్లు సీఐ విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పోలీసు ఉన్నతాధికారుల నుంచి జీవో విడుదలైనట్లు ఆయన వివరించారు.

కాలువలు అస్తవ్యస్తం.. రహదారులు అధ్వానం

- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

రోటరీక్లబ్ వీధిలో దెబ్బతిన్న మురుగు కాలువలు

ప్రొద్దుటూరు పురపాలక సంఘ పరిధిలో బాలప్పగారివీధి, రోటరీక్లబ్‌వీధి, రంగయ్యగారిసత్రంవీధుల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. ఈ ప్రాంతాల్లో మురుగుకాలువలు దెబ్బతిన్నందంతో మురుగు ప్రవహించడం లేదు. దీంతో రోడ్లపైకి ఆ నీరంతా వస్తున్నట్లు రోటరీక్లబ్ వీధి వాసులు తెలిపారు. పూడిక తొలగింపు కూడా సకాలంలో చేపట్టడం లేదు. దోమల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు ఆందోళన వెలిబుచ్చారు. రోటరీక్లబ్‌వీధి, బాలప్పగారివీధి పురపాలక సంఘ కార్యాలయానికి సమీపాన ఉన్నా పారిశుద్ధ్యం మెరుగ్గా లేదు. రంగయ్యగారిసత్రంవీధి ప్రధాన వీధిలోనూ నెలల నుంచి సకాలంలో మురుగు తొలగించడం లేదు. ఈ వీధుల్లో మురుగుకాలువలు దెబ్బతిన్నాయి. పూడిక పూర్తిస్థాయిలో తొలగించకపోవడంతో ఎక్కడికక్కడ నిలిచిపోయి దోమలకు ఆవాసంగా మారింది. దోమల మందు కాలువల్లో పిచికారీ చేయకపోవడం వలన జ్వరాలతో అల్లాడుతున్నామన్నారు.

పూడికలు తొలగించక అవస్థలు

● పట్టణంలో పారిశుద్ధ్య డివిజన్ పరిధిలోని కంపాక్టర్లు నిత్యం మరమ్మతులకు గురవుతున్నాయి. 3, 4వ పారిశుద్ధ్య డివిజన్ పరిధిలో ఉన్న కంపాక్టర్లు 15 రోజుల నుంచి మరమ్మతులు లేవు. కొన్ని వాహనాలు తాత్కాలికంగా నిలిచిపోతున్నాయి. ఈ వీధుల్లో పారిశుద్ధ్య పనులు చేస్తామని సూపర్‌వైజర్ నూర్‌బాషా తెలిపారు. ఒక కంపాక్టర్ ఆదివారంలోగా మరమ్మతుల నుంచి డివిజన్ కేంద్రానికి వస్తుందన్నారు.

● రంగయ్యగారిసత్రం ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారి తారురోడ్డులో రెండు పెద్ద గుంతలు పడ్డాయి. నిత్యం తాగునీటి పైపు లీకేజీ కావడం వలన గుంతలు పెద్దవి కావడం వలన వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నట్లు ఆ ప్రాంతవాసులు చెప్పారు.

పెన్నానదిలో ఇసుక అక్రమ రవాణాకు కట్టడి

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక పరిధిలోని రామేశ్వరం పంప్‌హౌస్ సమీపాన ఉన్న పెన్నానదిని కమిషనర్ రవిచంద్రారెడ్డి, తహసీల్దారు గంగయ్య శుక్రవారం పరిశీలించారు. ఈప్రాంతం నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు ఆధారాలు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డికి ఇటీవల ఫిర్యాదు చేశారు.

నాఫెడ్ స్థల పరిశీలన

నాఫెడ్ స్థలం వద్ద చర్చిస్తున్న రెవెన్యూ, ఉద్యానశాఖ అధికారులు తదితరులు

మైదుకూరు: జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (నాఫెడ్) కోసం స్థలం కేటాయింపు అంశంపై శుక్రవారం మైదుకూరులో ఉద్యానశాఖ డీడీ సతీష్ పరిశీలించారు. స్థానిక అధికారి రామకృష్ణతోపాటు తహసీల్దారు రాజసింహ నరేంద్ర, సర్వేయరు శరీమల్లు, బాషా నాయకులు వెంకట ప్రతాపరెడ్డి, నారాయణరెడ్డితో చర్చించారు.

ఓటు హక్కు ఓ వజ్రాయుధం

చాపాడులో ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దారు, సిబ్బంది

జమ్మలమడుగులో ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్డీవో సాయిశ్రీ, ఉద్యోగులు

ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు అన్నారు. ఈనెల 25వ తేదీన జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు నియోజకవర్గ పట్టణాలు, గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో ముందస్తు ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కును ఎట్టి పరిస్థితిలోనూ దుర్వినియోగం చేయమని మంచి వ్యక్తిని ఎన్నుకునేందుకు ఉపయోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, బృందం

దువ్వూరులో సీనియర్ ఓటర్లను అభినందిస్తున్న తహసీల్దారు వై.సంజీవరెడ్డి

పనిభారం తగ్గించాలని వినతి

చాపాడు, న్యూస్‌టుడే: పంట నమోదులో 20 మీటర్ల జియో ఫెన్సింగ్‌తో మహిళా ఉద్యోగులను ఇబ్బందులు పెడుతున్నారని వ్యవసాయ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు తెలిపారు. శుక్రవారం కడప వ్యవసాయ శాఖ కార్యాలయంలో జిల్లాలోని వ్యవసాయ సహాయకులు తమకు పనిభారం తగ్గించాలని జేడీకి వినతిపత్రం ఇచ్చారు. వ్యవసాయ శాఖ, సచివాలయానికి సంబంధించిన సర్వేలు ఒకే సమయంలో చేయలేకపోతున్నట్లు చెప్పారు.

ఘనంగా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు

మైదుకూరులో జరిగిన వేడుకల్లో పాల్గొన్న తెదేపా నాయకులు

ప్రొద్దుటూరు: కేకు కోస్తున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, పక్కన నాయకులు

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు నియోజకవర్గ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని తెదేపా కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. రక్తదాన శిబిరం, వృద్ధులకు అన్నదానం, పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు పాల్గొని కేకు కోసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిన్న వయసులోనే రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశీ పెట్టుబడిదారులతో చర్చించి ఎన్నో కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి ప్రపంచ వ్యాప్తంగా పేరు సంపాదించిన నాయకుడని కొనియాడారు. రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, పరిశ్రమల స్థాపనకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన రాజకీయంగా ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. - న్యూస్‌టుడే, బృందం

కొండాపురంలో కేకు కోస్తున్న తెదేపా మండలాధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, తదితరులు

టోల్‌గేట్ వసూళ్లపై అధికారులకు నోటీసులు

గండికోట సమీపంలో టోల్‌గేట్ నిర్వహణ

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: గండికోట పర్యాటకుల నుంచి అక్రమ వసూళ్లు చేయడంపై సర్వత్రా విమర్శలు వినపడుతున్నా. అధికారులు మౌనం వహించడంతో గండికోటలో జరుగుతున్న వ్యవహారంపై స్పందించిన న్యాయవాది సుబ్బారాయ జమ్మలమడుగు న్యాయస్థానంలో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ క్రమంలో కేసు విచారణలో భాగంగా జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి భార్గవి సంబంధిత శాఖల అధికారులు ఈ నెల 24వ తేదీన తగిన సమాచారంతో హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. దీంతో గండికోటలో టోల్‌గేట్ అక్రమ వసూళ్ల అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మైదుకూరు, న్యూస్‌టుడే: గంజాయితోపాటు ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజు తెలిపారు. శుక్రవారం మైదుకూరు మండలం వనిపెంట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఐక్య వేదిక ముద్రించిన కరపత్రాలను పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలతో తలెత్తే పరిణామాలు, సమాజానికి తలెత్తే ముప్పుపై సామాజిక ఉద్యమంగా యూటీఎఫ్ కరపత్రాలను ముద్రించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేకల గురయ్య, సంఘ నాయకులు వై. రవికుమార్, ఎస్. అనిల్‌కుమార్, జిల్లా కౌన్సిలర్ వనమాల రాము, విజయ్‌కుమార్, శీలం పుల్లయ్య, పెనుగొండ రమణ తదితరులు పాల్గొన్నారు.

కరవు భత్యం, నూతన వేతన సవరణకు డిమాండ్

మాట్లాడుతున్న యూఈఈయూ జిల్లా అధ్యక్షుడు నాగసుబ్బయ్య

దువ్వూరు, న్యూస్‌టుడే : దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న కరవు భత్యం, నూతన వేతన సవరణలాంటి సమస్యలను పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (యూఈఈయూ) జిల్లా అధ్యక్షుడు నాగసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి నాయబ్ రసూల్, డివిజన్ అధ్యక్షుడు రామ్మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దువ్వూరు విద్యుత్తు ఉప కేంద్రం వద్ద శుక్రవారం మైదుకూరు డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్తు శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఎనర్జీ అసిస్టెంట్‌లకు కోర్టు తీర్పు మేరకు జూనియర్ లైన్‌మెన్‌గా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు నరసింహులు, సుధాకర్‌రెడ్డి, శివతేజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభకు పదును

చాపాడు, న్యూస్‌టుడే: విద్యార్థులను మంచి వక్తలుగా తీర్చిదిద్దాలని, వారి ప్రతిభకు పదును పెట్టేందుకు జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తోందని జవివే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం చాపాడు, లక్ష్మీపేట, చియ్యపాడు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో వక్త కార్యక్రమ గోడ పత్రాలను నేతలు ఆవిష్కరించారు. మూఢనమ్మకాలపై అవగాహన, మానవ సంబంధాలు, తల్లిదండ్రులు, గురువుల పట్ల అవగాహన కల్గించడంపై జవివే చైతన్యం తీసుకొస్తుందని ఎంఈవోలు రవిశంకర్, వంశీకృష్ణ చెప్పారు. విద్యార్థులను జూనియర్స్, సీనియర్స్ విభాగాలుగా గుర్తించి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజేతలకు నగదు బహుమతులు అందజేస్తారని పల్లవోలు రమణ వివరించారు.

వెలుగులను కప్పేస్తున్న నిర్లక్ష్యం

చాపాడు మండలంలోని కుచ్చుపాపలో ఓ విద్యుత్తు స్తంభానికి ఏర్పాటుచేసిన వీధి దీపాలు కనిపించకుండా పిచ్చి మొక్కలు అల్లుకున్నాయి. గ్రామంలోని ప్రధాన వీధిలో ఒకే స్తంభానికి రెండు దీపాలు కనుమరుగవుతున్నా ఎవరూ పట్టించుకోలేదు. ఇలాగే వదిలేస్తే ఈ ప్రాంతం పూర్తి చీకటిమయం కానుంది. పెరిగే మొక్కలతో విద్యుత్తు ప్రమాదాలు జరిగే అవకాశముంది. అధికారులు స్పందించి దీపాలతో వెలుగునిచ్చే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, చాపాడు

ప్రమాదకరం.. కల్వర్టుపై రంధ్రం



చాపాడు మండలంలోని నక్కలదిన్నె విద్యుత్తు ఉప కేంద్రం ఎదురుగా పొలాలకు వెళ్లే దారిలో కల్వర్టుకు పెద్ద రంధ్రంపడి ప్రమాదకరంగా మారింది. వ్యవసాయ పనులు చేసుకునేందుకు ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు వెళ్లాలంటే రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సమస్యపై పీఆర్ ఇంజినీరు చంద్రమౌళిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా స్థానిక సర్పంచితో కల్వర్టు నిర్మాణ విషయమై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, చాపాడు

వీధి దీపం ధ్వంసం.. రాత్రి అంధకారం

జమ్మలమడుగు పట్టణంలోని పలు వీధుల్లో విద్యుత్తు దీపాలు అస్తవ్యస్తంగా మారాయి. రాత్రి వేళ వెలగక అంధకారం నెలకొంది. దీంతో వీధుల్లో చీకటి పడితే స్థానికులు రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక నెహ్రూనగర్ వీధిలో విద్యుత్తు స్తంభంపై కోతులు చేరి దీపాన్ని విరగ్గొట్టాయి. ఇది జరిగి రోజులు గడుస్తున్నా మరమ్మతులు చేసేందుకు సైతం మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి దీపాన్ని బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, జమ్మలమడుగు గ్రామీణ

బతుకు ప్రయాణం.. ప్రాణాలే పణం

పొలం పనులకు వెళ్లే మహిళా కూలీలు ఆటోల్లో ప్రమాదకరంగా ప్రయాణాలు చేస్తున్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రమాదకరంగా ప్రయాణం చేయడం పరిపాటిగా మారింది. సరకులు సరఫరా చేసే ఆటోలో సుమారు 20 మందికిపైగా ప్రయాణం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితిల్లో పట్టుతప్పితే ప్రాణాలకే ప్రమాదం. కిక్కిరిసి పోయిన ఆటో కొండాపురం వైపు ప్రమాదకరంగా వెళ్తుండగా శుక్రవారం 'న్యూస్‌టుడే' కెమెరా క్లిక్‌మనిపించింది. - న్యూస్‌టుడే, కొండాపురం

ఊడదీసి.. మరమ్మతులు మరిచి

పెద్దముడియం మండలం కొండసుంకేసుల గ్రామంలోని ఎస్సీ కాలనీలో చేతి పంపు బోరు పనిచేయడం లేదు. రానున్నది వేసవికాలం. మరమ్మతుల కోసం ఊడదీసి అలానే వదిలేశారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి వీటిని వినియోగంలోకి తీసుకురావాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ విషయంపై శుక్రవారం ఎంపీడీవో శంషాద్‌భాను మాట్లాడుతూ చేతిపంపును వాడుకంలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడతామని తెలిపారు.
- న్యూస్‌టుడే, పెద్దముడియం

చికిత్స పొందుతూ కౌన్సిలర్ మృతి

మైదుకూరు, న్యూస్‌టుడే : వాయు బండ లీకేజీతో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మైదుకూరు పురపాలక కౌన్సిలర్ **ఎం.వెంకటసుబ్బన్న** (78) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు. బాలాజీనగర్‌లో నివాసం ఉంటున్న ఈయన ఈనెల 14వ తేదీ రాత్రి ప్రమాదంలో గాయపడడం తెలిసిందే. కడప రిమ్స్ నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. వెంకటసుబ్బన్నకు భార్య, కుమారుడు ఉన్నారు. ఈయన 2014-19 కాలంలో 7వ వార్డు తెదేపా కౌన్సిలర్‌గా, 2021లో 22వ వార్డు వైకాపా కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు.

వేర్వేరు గ్రామాల్లో వాహనాల బోల్తా

కొండాపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గండ్లూరు గ్రామం వద్ద టమోటాలను తీసుకెళ్తున్న వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు తాడిపత్రి నుంచి ప్రొద్దుటూరుకు వెళ్తున్న వాహనం అదుపుతప్పి బోల్తా పడటంతో అందులోని టమోటాలు రోడ్డుపై పడిపోయాయి. ఈ ప్రమాదంలో వాహన చోదకుడికి స్వల్ప గాయాలయ్యాయి. ● కడప - తాడిపత్రి ప్రధాన రహదారిలోని కొండాపురం మండలం ఏటూరు గ్రామ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున లారీ అదుపుతప్పి బోల్తా పడింది. స్థానికుల వివరాల మేరకు చెన్నై నుంచి బళ్లారికి కెమికల్ పౌడర్‌ను తీసుకెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ గాయపడటంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు.

వేర్వేరు చోట్ల ఇద్దరి బలవన్మరణం

దువ్వూరు, న్యూస్‌టుడే: దువ్వూరు గ్రామం ఇందిరమ్మ కాలనీకి చెందిన ఎం.చంద్రమౌళి (40) అనే వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకొని బలవన్మరణం చెందినట్లు ఎఎస్సై భూషణం తెలిపారు. ఎఎస్సై వివరాల మేరకు.. చంద్రమౌళి అనే వ్యక్తి మద్యానికి బానిసై గత కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధ పడుతుండేవారు. రెండేళ్లుగా భార్యా పిల్లలను వదిలేసి ఒక్కడే జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన ఆయన రేకుల ఇంటికి పైభాగాన పైపునకు చీరెతో ఉరి వేసుకొని మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై తెలిపారు.

ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పైకాజీనగర్‌లో ఓ అద్దె ఇంట్లో నివాసముంటున్న సుదర్శన్‌రెడ్డి (39) ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. సీఐ బాలాజీ వరప్రసాద్ కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా బ్రహ్మంగిరిమఠానికి చెందిన సుదర్శన్‌రెడ్డి కొంత కాలంగా ఇక్కడే వ్యాపారం చేసుకుంటూ ఓ మహిళతో కలిసి నివసిస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఉరేసుకున్నట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు వెళ్లి పరిశీలించారు. ఏడాది కాలంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి భారీ నష్టాలు చవిచూసి ఆర్థిక ఇబ్బందులకు గురయ్యాడు. సూసైడ్ నోట్‌లో తన మరణానికి స్వర్ణలత, హేమ, రవి బాధ్యులని, అప్పు తీర్చాలని వారు తనపై చేసిన ఒత్తిడితోనే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు రాసి ఉందని సీఐ పేర్కొన్నారు. మృతుని కుటుంబ సభ్యులు రావడం ఆలస్యం అవుతుందని తెలియడంతో కానిస్టేబుల్ దత్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రయాణికుల భద్రత అందరి బాధ్యత

కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్న ఆర్టీవో మనీష పక్కన అధికారులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చే బాధ్యత చోదకులపై ఉంటుందని ఆర్టీసీ బస్సు డ్రైవర్లు మరింత బాధ్యత వహించాలని ఆర్టీవో మనీష అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపోలో చోదకులు, కండక్టర్లు, సిబ్బందికి ఆమె అవగాహన కల్పించారు. ఎంవీఐలు తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు ఫారెస్ట్ డివిజన్ ఏర్పాటుకు విన్నపం

ప్రొద్దుటూరు న్యూస్‌టుడే: అటవీ విభాగ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో ప్రొద్దుటూరు ఫారెస్ట్ డివిజన్ ఏర్పాటు చేయాలని ప్రొద్దుటూరు అటవీ సంఘ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. కడప డివిజన్‌లో విలీనం చేసిన ప్రొద్దుటూరు అటవీ విభాగాన్ని ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు కరుణాకర్, జి.వి.రమణ, పద్మనాభయ్య, సుంకరమయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఆర్‌వోగా మధుసూదనబాబు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక సంఘ కార్యాలయంలో రెవెన్యూ విభాగాధికారి (ఆర్‌వో) ఎన్.మధుసూదనబాబు శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. కర్నూలు జిల్లా నందికొట్కూరు పురపాలక సంఘ కార్యాలయం నుంచి ఉద్యోగోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఈయన 1995 నుంచి 2008 వరకు ప్రొద్దుటూరులో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించారు.

రూ.7.5 కోట్ల పనులపై ప్రజావేదిక

మైదుకూరు : ఉపాధి హామీ పథకం పనులపై శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. రూ.7.5 కోట్ల పనులపై అధికారులు ఆరా తీశారు. డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి జుబేదా, బద్వేలు డివిజన్ ఏపీడీ మైథిలి, డిప్యూటీ ఎంపీడీవో సురేష్‌కుమార్, ఏపీవో రామచంద్రారెడ్డి, సోషియల్ ఆడిట్ సీఆర్పీ నాగార్జున పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి

జమ్మలమడుగులోని ఐటీఐలో నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

ప్రొద్దుటూరులో విజేతలతో ఉప విద్యాశాఖాధికారులు మీనాక్షి, నేతాజీ సోషల్ క్లబ్ కన్వీనర్ భాస్కరరావు తదితరులు

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని శుక్రవారం ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు నియోజకవర్గ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు, స్టూడెంట్ అసోసియేషన్లకు చెందిన విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రొద్దుటూరులో పదో తరగతి విద్యార్థుల జిల్లా స్థాయి ప్రతిభా పరీక్ష నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. నాయకులు మాట్లాడారు. - న్యూస్‌టుడే, బృందం

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలంటూ నిరసన

రైల్వే ట్రాక్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: కడప ఎర్రముక్కపల్లెలో నిర్మితమవుతున్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని సీపీఎం నగర కార్యదర్శి రామ్మోహన్ డిమాండ్ చేశారు. నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. వీరికి డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి సంఘీభావం తెలిపారు. అంగడి వీధి నుంచి వచ్చే మార్గంలో ఇంకా పనులు మొదలు కాలేదని ఇదంతా కడప కార్పొరేషన్ నిర్లక్ష్యమేనన్నారు. తక్షణమే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

పీఎం స్వానిధి క్రెడిట్ కార్డుల పంపిణీ

పీఎం స్వానిధి క్రెడిట్ కార్డును అందజేస్తున్న పురపాలక కమిషనర్ సురేష్, తదితరులు

పులివెందుల, న్యూస్‌టుడే: పీఎం స్వానిధి కింద పొందే క్రెడిట్ కార్డులను చిరు వ్యాపారులంతా సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని పురపాలక కమిషనర్ సురేష్‌బాబు అన్నారు. పురపాలక కార్యాలయంలో శుక్రవారం ఆయన చిరు వ్యాపారులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటుచేసి అందులో అర్హులైన వారికి క్రెడిట్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పురపాలక కార్యాలయ మేనేజరు మునికుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆట ఏదైనా.. గెలుపు వారిదే

• సత్తా చాటుతున్న రామనపల్లె విద్యార్థులు

నెట్‌బాల్ క్రీడలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినులు

చెన్నూరు, న్యూస్‌టుడే: వారంతా నిరుపేద కుటుంబాలకు చెందిన వారు. ఆటలతో ఉత్సాహం, ఆరోగ్యంతో పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అటు చదువులో రాణిస్తూనే ఇటు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. వారే చెన్నూరు మండలం రామనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన నేషనల్ స్కూల్ గేమ్స్‌లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. క్రీడాకరుల మనోగతం వారి మాటల్లోనే.

జాతీయ స్థాయిలో రాణిస్తా

నాకు క్రీడలంటే చాలా ఇష్టం. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ఎస్‌ఎస్‌జీ పోటీల్లో పాల్గొని నెట్ బాల్ క్రీడలో అండర్-17 బాలికల విభాగంలో ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఈ నెల 29న మహారాష్ట్రలోని నాందేడ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటేందుకు సన్నద్ధమవుతున్నా. తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తెస్తా. **- మోక్షిత, 9వ తరగతి**

కత్తిసాముపై మక్కువతో..:

చిన్నప్పటి నుంచి కత్తిసాము అంటే ఇష్టం ఏర్పడింది. దీనికి తోడు తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నా. ఇటీవల జరిగిన ఎస్‌ఎస్‌జీలో అండర్-19 బాలుర విభాగంలో మండల, జిల్లా స్థాయిల్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఇటీవల కర్నూలులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కత్తిసాము క్రీడా పోటీల్లో ప్రతిభ చూపి రజత పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యా. భవిష్యత్తులో కత్తిసాములో బంగారు పతకం సాధించాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నా. **- నాగ చైతన్య, 9వ తరగతి**

బంగారు పతకం సాధిస్తా

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఎస్‌ఎస్‌జీ అండర్-19 విభాగంలో రగ్బీ క్రీడలో మండలం, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచాను. ఇటీవల కర్నూలు జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఈ నెల 28న దిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధిస్తాననే నమ్మకం ఉంది. **- దుర్గా ప్రసాద్, 9వ తరగతి**

పులివెందుల కూడలిలో బందోబస్తును పరిశీలిస్తున్న ప్రొద్దుటూరు ఏఎస్పీ విభుకృష్ణ, డీఎస్పీ బాలస్వామిరెడ్డి

ఇస్తెమా ఆవరణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం

షామియానాల కింద సేద తీరుతున్న ముస్లిం సోదరులు

జనసంద్రంగా కొప్పర్తి పారిశ్రామికవాడ

• ఇస్తేమాకు తరలి వచ్చిన ముస్లిం సోదరులు

కడప రైల్వేస్టేషన్‌లో వచ్చిన ముస్లిం సోదరులు

చిన్నచౌకు, సీకేదిన్నె, కడప ఏడు రోడ్లు, న్యూస్‌టుడే: నగర శివారులోని కొప్పర్తిలో శుక్రవారం ప్రారంభమైన ఇస్తేమాకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దక్షిణాది రాష్ట్రాల నుంచి ముస్లిం సోదరులు వివిధ వాహనాల్లో బయలుదేరి కడపకు చేరుకున్నారు. దిల్లీ నుంచి పలువురు ముస్లింలు నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్ రైలు ద్వారా తరలి వచ్చారు. ఉదయం నుంచే వాహనాల రద్దీ పెరిగింది. ఆర్టీసీ తరపున కడప నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఆయా రాష్ట్రాలకు సంబంధించిన వారికి వేర్వేరుగా వసతులు ఏర్పాటు చేశారు. సందర్శకులకు అత్యవసర వైద్య సేవలకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. అయిదు 108లను అందుబాటులో ఉంచారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

విద్యార్థులు మేధస్సును పెంపొందించుకోవాలి

విద్యార్థులతో డైరెక్టర్ కుమారస్వామిగుప్తా

వేంపల్లె, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ విద్యార్థులు తమ మేధస్సును మరింత పెంపొందించుకోవాలని డైరెక్టర్ ఆచార్య కుమారస్వామి గుప్తా అన్నారు. వికసిత్‌భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్స్ 2026 జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీలకు చెందిన పది మంది విద్యార్థులను శుక్రవారం డైరెక్టర్ కుమారస్వామిగుప్తా అభినందించారు. వికసిత భారత్ 2047 లక్ష్యంగా వారికి వివిధ స్థాయిల్లో నిర్వహించిన పోటీల్లో దస్తగిరి బాషా, కంబగిరిస్వామి, సంకీర్తనారెడ్డి, మానస రెడ్డి, లోహిత్ ఈశ్వర్‌రెడ్డి, మహమ్మద్ ఇర్ఫాన్, దనుంజయ్, సాయినాథ్, మహేంద్ర, నాగజ్యోతిలు ఇటీవల దిల్లీకి వెళ్లి పలు అంశాలపై ప్రధాని మోదీ సమక్షంలో దేశాభివృద్ధికి చేయాల్సిన పలు అంశాలపై పలు ఆలోచనలను పంచుకున్నారు. ఈ క్రమంలో సదరు విద్యార్థులను డైరెక్టర్ అభినందించారు. మరిన్ని రంగాలలోను ట్రిపుల్ ఐటీ విద్యార్థులు రాణించాలని డైరెక్టర్ ఆకాంక్షించారు.

పులివెందులలో కేకు కోస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి

కడపలో కార్యకర్తలతో కలిసి కేకు కోస్తున్న ఎమ్మెల్యే మాధవి

కమలాపురం: దయానంద సరస్వతి సేవాశ్రమంలో అల్పాహారం వడ్డిస్తున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి

ప్రజల హృదయాల్లో లోకేశ్‌ది చెరగని ముద్ర

• ఘనంగా మంత్రి పుట్టిన రోజు వేడుకలు

మంత్రి నారా లోకేశ్ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ప్రజా ప్రతినిధులు, తెదేపా నేతలు అన్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు. కడప, కమలాపురం, పులివెందుల నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల కేకులు కోసి పంచి పెట్టారు. కమలాపురంలోని దయానంద సరస్వతి సేవ బాలుర ఆశ్రమంలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కడపలో ఎమ్మెల్యే మాధవి తన నివాసంలో భారీ కేకు కోసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. వైవీయూలో టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. **- న్యూస్‌టుడే, కడప క్లస్టర్, బృందం**

వైవీయూలో టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థుల రక్తదానం

విద్యార్థినికి అభినందనలు

కడప విద్య, న్యూస్‌టుడే: జోనల్ స్థాయి స్పెల్ బీ పోటీలలో ప్రతిభ చూపిన కడప నగరంలోని నాగరాజుపేట నగరపాలక ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని సయ్యద్ ఆనియా అజిన్‌ను ప్రధానోపాధ్యాయిని షేక్ అష్రఫున్ శుక్రవారం అభినందించారు. తమ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు శ్రీధర్ రావు, పీవీ సుబ్బారెడ్డి, వెంకటాచలపతి పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తాం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: మధ్యలో ఆగిపోయిన జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణ పనులను తిరిగి ప్రారంభిస్తామని జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ భానుప్రకాష్ అన్నారు. కడపలో మధ్యలో ఆగిపోయిన జిల్లా గ్రంథాలయ భవనాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. గ్రంథాలయ భవనాన్ని పూర్తి చేసేందుకు మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఏడాది చివరికల్లా పనులు పూర్తి చేయిస్తామని భరోసా ఇచ్చారు.

ప్రమాదవశాత్తు ఒకరి మృతి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: నిచ్చెన తలపై పడి వాచ్‌మెన్ మృతిచెందిన ఘటన మండలంలోని కేఎస్‌ఆర్‌ఎం కళాశాల సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పెండ్లిమర్రి మండలం మమ్ముసిద్దిపల్లెకు చెందిన గంగిరెడ్డి(60) ఓ సూపర్ మార్కెట్‌లో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గోడౌన్‌లోని వస్తువులను మారుస్తుండగా ప్రమాదవశాత్తు ఇనుప నిచ్చెన వచ్చి ఆయనపై పడింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బస్సుల ఢీ.. పలువురికి గాయాలు

పులివెందుల: పులివెందులలోని ఆదిత్యా బిర్లా గార్మెంట్స్ కంపెనీకి సంబంధించిన రెండు బస్సులు ఢీకొని పలువురికి గాయాలయ్యాయి. శుక్రవారం రాత్రి విధులు ముగించుకుని కదిరి వైపు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న రెండు బస్సులలో సిబ్బంది ఎక్కారు. అయితే బస్సులు కదిలించే ప్రయత్నంలో ముందు ఉన్న బస్సును వెనుక ఉన్న కదిరి-2 బస్సు ఢీకొట్టింది. బ్రేక్ విఫలమై ఇలా జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో రెండు బస్సుల్లో ఉన్న 15మంది సిబ్బందికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని పట్టణంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు.

రోడ్డు నియమాలు పాటిస్తేనే భవిత

మాట్లాడుతున్న పులివెందుల ఎంవీఐ ప్రసాద్

పులివెందుల, న్యూస్‌టుడే: రోడ్డు నియమాలు పాటించి మీ కుటుంబాలను రక్షించుకోవాలని పులివెందుల ఎంవీఐ బి.వి. ప్రసాద్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం వైఎస్‌ఆర్ ఉద్యాన కళాశాలలో విద్యార్థులకు, సిబ్బందికి ట్రాఫిక్ నిబంధనలపై ట్రాఫిక్ సీఐ హాజీవల్లీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

అరవిందనగర్ (కడప): సిరివెళ్ల ప్రమాద ఘటనలో మృతిచెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే మాధవి భరోసా ఇచ్చారు. కడప మరియాపురానికి శుక్రవారం వచ్చిన నవీన్‌కుమార్, అభిషేక్‌ల మృతదేహాలను ఆమె సందర్శించి నివాళులర్పించారు. ● కడప ఏడు రోడ్ల కూడలి వద్ద శోభాయాత్రలో గాయపడి రిమ్స్‌లో చికిత్స పొందుతున్న హరిని ఎమ్మెల్యే పరామర్శించారు. అతని పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

భక్తిశ్రద్ధలతో మాంగల్య పూజ

మారుతీనగర్: మున్సిపల్ మైదానంలోని వెలసిన శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం మాంగల్య పూజ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి అమ్మవారికి సహస్రదీపాలంకరణ, పుష్పాలంకరణ, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

వీధి వ్యాపారులకు పీఎం స్వానిధి చెక్కుల పంపిణీ

కడప గ్రామీణ: ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను అందిపుచ్చుకోవాలని కడప ఎమ్మెల్యే మాధవి అన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పట్టణ విభాగ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వం చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులకు ఆర్థిక చేయూతనిస్తోందన్నారు. అనంతరం పీఎం స్వానిధి కింద రూ.20.30 కోట్ల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. రుణం తీసుకున్న లబ్ధిదారులకు క్రెడిట్ కార్డులు పంపిణీ చేశారు. మెప్మా పీడీ కిరణ్‌కుమార్, పట్టణ విభాగం అధికారి రాజేశ్వరి పాల్గొన్నారు.

ఈసీ గంగిరెడ్డికి నివాళి

పులివెందుల, న్యూస్‌టుడే: మాజీ సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి తన తండ్రి డాక్టర్ ఈసీ గంగిరెడ్డి జయంతి వేడుకలు కుటుంబ సభ్యులతో కలిసి పులివెందులలో నిర్వహించారు. శుక్రవారం పులివెందులలోని సమాధుల తోటలో ఉన్న తన తండ్రి సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో వైఎస్ భారతి తల్లి సుగుణమ్మ, సోదరుడు ఈసీ దినేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సమాధి వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్ భారతి

జగన్ పాదయాత్ర చేస్తాననడం హాస్యాస్పదం

మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి

పులివెందుల, వేముల, న్యూస్‌టుడే: మాజీ సీఎం వైఎస్ జగన్ పాదయాత్ర చేసినా... పొర్లు దండాలు పెట్టినా ప్రజలు మెచ్చరని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారథిరెడ్డి అన్నారు. పులివెందులలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్ పాదయాత్ర చేస్తానని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో పొరపాటున విశ్వసించి ఓట్లువేసి గెలిపిస్తే పరదాల మాటున పాలన సాగించి ప్రజలకు ఏమీ చేయలేదన్నారు. అదే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి కావాల్సిన పెట్టుబడులను ఇతర దేశాలకు వెళ్లి సమకూర్చిపెట్టి అభివృద్ధి చేస్తున్నారన్నారు. 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలను కూడా ప్రస్తావించడంలేదని ఎద్దేవా చేశారు. సొంత చిన్నాన్నను హత్యచేసిన విషయాలను తెలిపేందుకు పాదయాత్ర చేయాల్సిందేనన్నారు. అనంతరం రైతుసేవా కేంద్రంలో నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని రైతులకు జింకుసల్ఫేట్, కేఎస్‌బీ, వేపపిండిని పంపిణీచేశారు.

విద్యార్థులకు నైతిక విలువలపై పరీక్ష

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

లింగాల, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం నైతిక విలువలు, పర్యావరణ విద్య మీద పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తేనే మిగతా పరీక్షలు రాసేందుకు అర్హత సాధిస్తారు. లింగాలలో 61 మంది విద్యార్థులకు గాను 61 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని ఆ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరాములు తెలిపారు.

కార్మికుల హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యం

మాట్లాడుతున్న భవన కార్మిక సంఘం నాయకులు

వేంపల్లె, న్యూస్‌టుడే: కార్మికుల హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యమని భవన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ బాదుల్లా అన్నారు. వేంపల్లెలో శుక్రవారం జిల్లాస్థాయి ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం కార్మికుల పనిగంటలు పెంచుతూ చట్టం చేయడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో భవన కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజి, శీను, వెంకటసుబ్బయ్య, బాబాఫక్రుద్దీన్, ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ విభాగం యూనియన్ నేతలు ప్రసాద్, మల్లేష్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఓటు హక్కు తప్పనిసరి

పులివెందుల, న్యూస్‌టుడే: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు తాము కృషి చేస్తామని తహసీల్దారు నజీర్ అహమ్మద్ అన్నారు. ఈ మేరకు రెవెన్యూ సిబ్బందితో కలిసి శుక్రవారం స్థానిక కార్యాలయంలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు.

కడప నగరపాలక: ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమంపై ముందస్తుగా నగరపాలక కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కమిషనర్ రాకేశ్‌చంద్రం మాట్లాడుతూ ప్రతి పౌరుడూ ఓటరుగా నమోదుకావాలని ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

కమలాపురం: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈ నెల 25న స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి నగర పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శివరామిరెడ్డి, డీటీ అహల్య చెప్పారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, బ్యాంకుల్లో ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు.

సాహితీ వేత్తల సేవలు మరువలేనివి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: ఆధునిక కాలంలో సాహిత్యం కోసం సేవలందించిన వావికొలను సుబ్బారావు, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మలు చేసిన సేవలు మరువలేనివని సీపీబ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య పార్వతి అన్నారు. సీపీబ్రౌన్ పరిశోధన కేంద్రంలో శుక్రవారం ప్రసిద్ధ సాహితీవేత్తలు వావికొలను, రాళ్లపలి జయంతి కార్యక్రమాలను పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

IN THE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE AT KADAPA
S.O.P. No. 2/2026

P.Govindaiah having died his L.Rs
1. P.Venkata Subbamma (Wife), W/o Late Govindaiah, age 74 years,
2. P.Hari Krishna (Son), S/o Late Govindaiah, age 52 years,
3. P.Bhaskar (Son), S/o Late Govindaiah, age 46 years,
4. P.Chandra Khanth (Son), S/o Late Govindaiah, age 41 years,
All are residing at D.No.44/82, Chemmumeahpet, Kadapa City.
... PETITIONERS
Vs
-- Nil -- ... RESPONDENTS

The above petitioners filed above SOP before the Hon'ble Court for issue of succession certificate in respect of the securities and debts show in the petition schedules and the above SOP stands posted to **09.02.2026** at 10:30 AM before the above Court and if anyone gets objection they have to appear before the Hon'ble Court on **09.02.2026** at 10:30 AM failing which the matter will be decided exparty by the Hon'ble Court.

SCHEDULE

An amount of Rs. 1,63,447/- (Rupees one lakh sixty three thousand four hundred and forty seven only) lying to the credit of the suit in O.S. No. 292/2011 on the file of this Hon'ble Court.

ADVOCATE FOR PETITIONERS
K.KRISHNA MURTHY, B.A., B.L.,
ADVOCATE, KADAPA.

కడప శ్రీభాష్యం పబ్లిక్ స్కూల్‌లో అక్షరాభ్యాసం చేయిస్తున్న కరస్పాండెంట్ నాగసుబ్బారెడ్డి, సిబ్బంది

సింహాద్రిపురం: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులతో అక్షరాలు దిద్దిస్తున్న హెచ్‌ఎం రామసుబ్బారెడ్డి

వల్లూరు ఎంపీపీ పాఠశాలలో సరస్వతీదేవికి పూజలు చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి

• విద్యాలయాల్లో అక్షరాభ్యాసం

కడప, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాల పరిధిలో పలు విద్యాలయాలు, ఆలయాల్లో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతీదేవి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు. **- న్యూస్‌టుడే, కడప క్లస్టర్ బృందం**

విద్యార్థులకు బహుమతుల అందజేత

వేంపల్లె, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులుగా రాణించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. స్పెల్‌బీ పోటీలలో ప్రతిభ కనబరచి జోనల్‌స్థాయి పోటీలకు ఎంపికైన అబ్దుల్ రెహమాన్, సుశాంత్‌లకు స్థానిక ప్రభుత్వ భారతి ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకట్రామిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పగడాలపల్లె గంగమ్మ దేవాలయం, వెల్లటూరు చెన్నకేశవస్వామి ఆలయాల వద్ద మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ముజిబ్ శుక్రవారం తెలిపారు. పగడాలపల్లె గంగమ్మదేవాలయం వద్ద నిర్మాణానికి రూ.18 లక్షలు, వెల్లటూరు చెన్నకేశవస్వామి ఆలయం వద్ద రూ.12 లక్షలు చొప్పున నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే టెండర్లు నిర్వహించి ఈ పనులు చేపడతామని ఆయన చెప్పారు.

ఆదర్శప్రాయుడు.. సుభాష్ చంద్రబోస్

సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి

వేంపల్లె, న్యూస్‌టుడే: ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ అందరికీ ఆదర్శప్రాయుడని మాజీ ఎంపీ తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

కడప విద్య: కడప నగరంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్దన్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. స్థానిక ప్రేమాలయ నిరాశ్రయుల వసతిగృహంలో శుక్రవారం సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అన్నదానం చేశారు.

● కడప కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ సలీంబాషా ఆధ్వర్యంలో హిస్టరీ విభాగం, ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల ఆధ్వర్యంలో పరాక్రమ దివస్ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణవేణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వరైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468